Andhra Prabha Madras THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd No M 3938

సంపుటి 12 సంచిక 179
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
1-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఇండొనేసియనుల సమైక్యత

బటేవియా, జులై 30—

తమతో సమావేశానికి బటేవియాకు వచ్చిన రిపబ్లికన్ ప్రతినిధుల గౌరవార్థం ఇండొనేసియన్ ఫెడరలిస్టులు చేసిన విందు సందర్భంలో డచ్, ఇండొనేసియన్ జాతీయ గీతాలు వరుసగా పాడబడినప్పుడు డచ్, ఇండొనేసియన్ రిపబ్లికన్, ఫెడరలిస్టులు అందరు గౌరవపురస్సరంగా లేచి నిలబడ్డారు. ఈ రెండు జాతీయ గీతాలు వరుసగా గానం చేయబడ్డం ఇదే తొలిసారి.

వర్కింగ్ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, జులై 31—

నేటి ఉదయం 11 గంటలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ గృహంలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశమై రెండుగంటలసేపు చర్చించిన పిమ్మట, ఆగస్టు 2 వ తేదీ సాయంత్రం 3 గంటలవరకు వాయిదా పడింది.

ఈ సమావేశానికి రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు. సర్దార్ పటేల్, యస్ కె పాటిల్, దేవేశ్వర శర్మగారలు మిగతా సభ్యులందరు ఈ సమావేశానికి హాజరైనారు (యు పి ఐ

విపరీత విపత్కర పరిస్థితులలో రాష్ట్రీయ పరిపాలనా బాధ్యత

గవర్నర్లకు కాకుండా, ఇండియన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ కే పూర్తి అధికారం

లోగడ చేసిన నిర్ణయ సవరణకు పరిషత్తు కాంగ్రెసుపార్టీ సమ్మతి

న్యూఢిల్లీ, జులై 30—

విపరీత విపత్కర పరిస్థితులు యేర్పడినప్పుడు, రాష్ట్రప్రభుత్వాన్ని రద్దు చెయ్యడానికి రాష్ట్రగవర్నర్‌కు విశేషాధికారాల నివ్వకూడదని రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్ పార్టీ నేడిక్కడ నిశ్చయించినట్టు తెలియవచ్చింది.

విపరీత విపత్కర పరిస్థితులు ఏర్పడినట్టు ప్రకటించే అధికారం ఒక్క రిపబ్లికన్ ప్రెసిడెంట్‌కు మాత్రమే వుండాలని రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షుడు డాక్టర్ అంబేద్కర్ చేసిన సూచనను కాంగ్రెస్ పార్టీ ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోగల రాష్ట్రంలో పరిపాలనను ఎలా నిర్వహించాలనే విషయమై రిపబ్లికన్ పార్లమెంట్ నిర్ణయం చేయాలని కూడా కాంగ్రెసు పార్టీ తీర్మానించింది.

ఇంతకు పూర్వం పార్టీచేసిన నిర్ణయం దీనికి భిన్నం. అవసరమైతే, ముందుగా పదిహేను రోజులపాటు ప్రభుత్వాన్ని రద్దు చెయ్యడానికి గవర్నర్‌కు అధికార మిటుందనీ, తదనంతరం ప్రెసిడెంట్ మరి కొంతకాలంపాటు విపరీత విపత్కర పరిస్థితులు యేర్పడినట్టు ప్రకటించవచ్చుననీ ఆదిలో నిర్ణయించబడింది. బయట ప్రాంతాలనుంచి దురాక్రమణ ప్రమాదం యేర్పడినప్పుడు కాని, అంతరంగిక సంక్షోభం రేకెత్తినప్పుడుగాని, కేంద్రప్రభుత్వం రాష్ట్రాలన్నింటికీ సహాయపడాలన్న కొత్త సూత్రాన్ని రాజ్యాంగవిధానంలో చేర్చడానికి కాంగ్రెస్ పార్టీ సమ్మతించింది. ఎంచేతనంటే యూనియన్ల సైన్యాలు ఇండియన్ సైన్యంలో లీనంచేసివెయ్యబడుతుండడంవల్లనే ఈ నిర్ణయం జరిగింది.

రాష్ట్రాలలో లెజిస్లేటివ్ కౌన్సిల్స్ విషయమై చర్చించింది. ఈ సమస్యను రాజ్యాంగ రచనా సంఘం నిర్ణయించాలని రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ చేసిన సూచనను కూడా నేటి సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ కొంతవరకు చర్చించినట్టు తెలుస్తున్నది. ఈ సమస్యపై రాజ్యాంగ రచనాసంఘం ప్రతిపాదన వెలువడిన తరువాత చర్చ కొనసాగించడానికి తుదకు నిర్ణయించబడినట్టు తెలుస్తున్నది

కరాచీకి పాముల రవాణా

కరాచీ, జులై 30—

12 త్రాచుపాములు, కట్ల పాములు కలకత్తానుంచి నేడు ఇక్కడకు విమానంలో తీసుకురాబడ్డాయి పాకిస్తాన్ ప్రభుత్వం జరపదలచిన పరిశోధనలకోసం. పాకిస్తాన్‌లో ఒక వన్యజంతు వర్తకుడు విషపు జంతువులను నెలనెలా సరఫరా చేయడానికి అంగీకరించాడని, ఆ కాంట్రాక్టు ప్రకారమే ఇవి దిగుమతి చేయబడ్డాయని తెలుస్తున్నది

శ్వేతజాతీయులచే నీగ్రో రేడియో స్టేషన్ గోపురం విధ్వంసం

అలబామాలో మత్సర చర్య

బర్మింగ్‌హామ్ (అలబామా) జులై 30—

కేవలం నీగ్రోజాతివారి ఉపయోగంకొరకు ఉద్దేశించి ఇక్కడ నిర్మించబడిన ఒక కొత్త రేడియో స్టేషన్ గోపురాన్ని నిన్న రాత్రి ఎవరో ద్రోహులు నేలగూల్చి పూర్తిగా ధ్వంసం గావించారు.

[illegible]10 అడుగుల ఎత్తున కట్టబడిన ఈ గోపురానికి ఆధారంగావున్న కేబుల్ రంపంతో కోయబడినందున అది ఒక్కసారిగా నేల కూలిపోయిందని పోలీసులు చెప్పుతున్నారు

అయిదుగురు శ్వేతజాతి వ్యక్తులతో ఒక కారు గోపురంవద్ద వచ్చి ఆగినదనీ ఇంతలో ఒక పెద్ద శబ్దం కూలిపోయినట్టు బ్రహ్మాండమైన ధ్వని వినబడిందనీ అయితే తనకు భయం వేసినందున దాని దగ్గరకు పోలేదని ఆ సమయంలో కాపలావున్న ఒక నీగ్రో తెలియజేశాడు

ఇండో - చైనాలో ఇండియా రాయబారి కార్యాలయం

హోదాలో మార్పు

న్యూఢిల్లీ, జులై 30—

ఫ్రెంచి ప్రభుత్వంతో సంప్రదించిన పిమ్మట ఇండో చైనాలో ఇండియా ప్రాతినిధ్యం హోదాను కాన్సలేట్‌నుంచి కాన్సలేట్ జనరల్‌కు హెచ్చించడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించిందని ప్రభుత్వ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

సైగాన్‌లోని ఇండియా రాయబారి కార్యాలయంలో మొదటి కార్యదర్శిగావున్న మిస్టర్ ఎస్. ఎం. డి. మెల్లో ఫ్రెంచి ఇండో చైనాలో ఇండియా కాన్సల్ జనరల్‌గా నియమించబడ్డాడు ఆయన త్వరలోనే సైగాన్‌కు బయలుదేరి వెడతాడు

వాషింగ్టన్, జులై 30—

ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక క్రింద సైనిక సంఘాన్ని స్థాపించడం సందర్భంగా సంభాషణలు జరపడానికై అమెరికన్ సైనిక తంత్ర కార్యాలయ ప్రధానులు నేడు [illegible] ఫ్రాంక్‌ఫర్ట్‌కు రాగలరని భావించబడుతున్నది.

కటక్ సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు అరెస్టు

లంచాలు పుచ్చుకున్నాడని ఆరోపణ

కటక్, జులై 30—

ఒక కేసు విచారణ సందర్భంలో లంచం పుచ్చుకొన్నాడనే ఆరోపణతో జులై 27 వ తేదీన యిచ్చటి ఒక సబ్ డివిజనల్ మేజిస్ట్రేటును పోలీసులు అరెస్టుచేశారు. అతని యిల్లు సోదాచెయగా రు 7874 ల విలువగల కరెన్సీ నోట్లు పట్టుబడినాయి అతనిని ఉద్యోగంనుంచి సస్పెండ్ చేశారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది

ఇండియా విభజన ఫలితంగా రెండుకోట్ల మంది ప్రజలకు నష్టం

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ అంచనా

జినీవా, జులై 30—

1947 లో ఇండియాను విభజించిన ఫలితంగా మరణించినవారు, అపహరించబడినవారు, నిరాధారులైనవారు కలిసి రెండుకోట్లమంది వుండగలరని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ అంచనా వేస్తుంది.

కాశ్మీర్ యుద్ధంవల్ల స్వగృహాలు విడిచిపోయిన 7 లక్షల మంది శరణార్థుల సమస్య ప్రస్తుతం చాలా క్లిష్టంగా వున్నదని, మిత్రరాజ్య సమితి కాకపోయినా, ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలు రెండూ కలిసి ఈ సమస్యను పరిష్కరించవలసి వున్నదని రెడ్‌క్రాస్ సంస్థ ప్రకటించింది ఆయా ప్రాంతాల భద్రతా పరిరక్షణదృష్ట్యా వీరు తమ యిండ్లకు తిరిగి వెళ్ళగల అవకాశాలు లేనందున, ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి వీలు కల్పించడంలేదని ఒక ప్రకటనలో పేర్కొనబడింది

ఇండియాకంటె పాకిస్తాన్‌చేతిలో యుద్ధఖైదీలు ఎక్కువగావున్నారు ఈ ఖైదీలను పరస్పరం మార్చుకోవాలని ఇండియా కోరుతున్నది. కాని పాకిస్తాన్ యిందుకు అంగీకరించడంలేదు ప్రకటించబడిన సంఖ్యకంటె ఇండియా స్వాధీనంలో ఎక్కువమంది ఖైదీలున్నారనే అనుమానంకొద్దీ ఖైదీల మార్పిడి సమాన సంఖ్యలో జరగాలని పాకిస్తాన్ కోరుతున్నది ఈ విషయాన్ని తుదకు పరిష్కరించగలిగేది రెండు ప్రభుత్వాలే కాని యిందుకు అనుకూలవాతావరణం సృష్టించడానికి రెడ్‌క్రాస్ కమిటీ కృషిచేస్తున్నది

ఆదివాసులకు ప్రత్యేక సౌకర్యాలు

ఉద్యోగుల విషయంలో

న్యూఢిల్లీ, జులై 30—

ఇండియా ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగాలలో చేరడానికిగాని, అందుకు సంబంధించిన పరీక్షలకు హాజరుకావడానికిగాని ఆదివాసులకు నిర్ణయించబడిన వయః పరిమితిని మూడు సంవత్సరాలు పెంచడానికి, పరీక్షలకు నిర్ణయించబడే రుసుములో నాలుగింట ఒకవంతుమాత్రమే చెల్లించే అవకాశాన్ని వారికి యివ్వడానికి ఇండియాప్రభుత్వం నిర్ణయించింది

జావాలో యుద్ధ విరమణ

అన్ని గెరిల్లా దళాలకు ఉత్తరువులంది అమలుజరగడానికి కొన్ని వారాలు పట్టవచ్చునట

బటేవియా జులై 30—

ఇండొనేసియన్ రిపబ్లికన్ ఫెడరలిస్ట్ ప్రతినిధులమధ్య నేడుజరగవలసివున్న రెండవ సమావేశం, రిపబ్లికన్ ప్రతినిధులు జోగ్జకార్తానుంచి బటేవియాకు రావడంలో ఆలస్యమైనందున రేపటికి వాయిదా వెయ్యబడింది

జోగ్జకార్తాలో జరిగిన తొలి సమావేశంలో ఇండొనేసియా యునైటెడ్ స్టేట్స్ పరిపాలనకు సంబంధించిన [illegible] ఒడంబడిక కుదిరింది

[illegible]

రిపబ్లికన్ సైన్యానికి సంబంధించిన గెరిల్లా దళాలు, దూర ప్రాంతాలలో చెదరి వుండడంవల్ల యుద్ధవిరమణ ఉత్తరువులను వాటికి అందజేయడానికి కనీసం 14 రోజులు పట్టవచ్చునని, కాగా ఉత్తరువును సమగ్రంగా అమలు జరపడానికి కొన్ని వారాలు పట్టవచ్చునని కూడా ఈ అభిజ్ఞ వర్గాలవారు అన్నారు

ఈ యుద్ధవిరమణ ఒడంబడికవల్ల 1,00,000 మంది డచ్ సైనికులు, [illegible]000 మంది రిపబ్లికన్ సైనికులు యుద్ధరంగాల నుంచి ఉపసంహరించబడవలసి వున్నారు డచ్ వారి దగ్గర 2,000 మంది రిపబ్లికన్ సైనికులు యుద్ధఖైదీలుగా వున్నారు వీరి విడుదలను గురించి [illegible] ఈ ఒడంబడికలో పేర్కొన్నారు ఈ సమస్యను పరిష్కరించడానికి [illegible] ఏర్పాటు కాగలదని అనుకొంటున్నారు.

జపానులో కొత్తనూనెగని

టోకియో, జులై 30—

ఉత్తర జపానులో గల [illegible]వద్ద జపాన్ ఇంజనీరు కొత్త నూనెగనులను కనుగొన్నట్టు మిత్రరాజ్య సైనిక కార్యాలయం ప్రకటించింది మిత్రరాజ్యాల అధికారుల సలహాపై కనిపెట్టబడిన ఈ కొత్త గని వలన జపానులో నూనె ఉత్పత్తి నూటికి 50 వంతులు హెచ్చుగలదని, ఈ గనిలో ఏటా 60 లక్షల బారెల్స్ నూనె ఉత్పత్తికాగలదని, ఇందువలన నూనె దిగుమతులు తగ్గించుకోవడానికి వీలుకలుగుతుందని భావిస్తున్నారు

బెంగాల్ [illegible]

రౌండ్ టేబుల్ సమావేశానికి దక్షిణాఫ్రికా అంగీకారం?

కరాచీ, జులై 30—

దక్షిణాఫ్రికాలోని భారతీయుల స్థితిగతుల విషయమై ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాలతో ప్రాథమిక సంభాషణలు జరపడానికి మలాన్ ప్రభుత్వం సమ్మతించినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నదని పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ ప్రకటించింది.

ఈ సమస్యపై భవిష్యత్తులో విపులమైన చర్చలు జరపడానికి ఈ సంభాషణలు కేవలం ప్రాతిపదిక ప్రాయములేననీ, అయితే ఈ సమస్య కేవలం తన అంతరంగిక వ్యవహారమనియే దక్షిణాఫ్రికా ఇప్పటికీ భావిస్తున్నదనీ, కూడా ఈ వర్గాలవారు తెలియజేశారు

కరాచీలోనే ఈ సమావేశం జరగడం సముచితమని పాకిస్తాన్ ప్రభుత్వం కోరింది కాని దక్షిణాఫ్రికాలోనే ఇది జరగడానికి ఎక్కువ అవకాశాలు కలవని తెలుస్తున్నది.

ప్రపంచం మొత్తంలో నౌకా పరిశ్రమపై కంట్రోల్‌కు మాస్కో ఎత్తు?- లండన్ రేవు కార్మికుల సమ్మెపై అమెరికాలో విచారణ

వాషింగ్టన్, జులై 29—

హవాయి రేవు కార్మికుల సమ్మెకు, మొత్తం ప్రపంచ మంతటిలోను గల రేవు కార్మికుల యూనియనులను తన కంట్రోల్‌క్రింద పెట్టుకొనడానికి రష్యా చేస్తున్న యత్నాలకు సంబంధమేమైనా కలదేమో అని తాము పరిశీలిస్తున్నట్లు అమెరికన్ ప్రతినిధులసభ విచారణ కర్తలు శుక్రవారంనాడు పేర్కొన్నారు.

ఈ సందర్భంలో పెక్కుమంది సాక్షులను పిలిపించి రహస్యంగా విచారణ చెయ్యడానికి ఏర్పాట్లు జరిగినవని అమెరికా వ్యతిరేకచర్యల పరిశీలన సంఘ సభ్యుడు ఒకరు నేడు అన్నారు నేషనల్ మారిటైమ్ యూనియన్ అధ్యక్షుడు జోసెఫ్ కొర్రాన్ మంగళవారంనాడు విచారణ చేస్తాడని ఇతడు వెల్లడించాడు.

మరికొన్ని రోజులకు పిమ్మట 1920 ప్రాంతంలో మాస్కోలోవుండి చాలకాలం కమ్యూనిస్టుగావున్న ఒక ప్రముఖుని సాక్ష్యం వినుకొంటామన్నారు. ప్రపంచం అంతటిలోను రేవు కార్మికుల యూనియనులను కంట్రోల్ చెయ్యడం ద్వారా నౌకా పరిశ్రమను చేజిక్కించుకొనడానికి యోచనలు జరిగిన అంతర్జాతీయ కమ్యూనిస్టుసమావేశాలలో ఈ ప్రముఖుడు పాల్గొన్నాడనికూడా తెలుపుతూ ఈ సభ్యుడు ఇంకా ఈ విధంగా అన్నాడు:

"హవాయి లండన్ రేవులలో జరిగిన సమ్మెలకు సమాన స్వామ్యం వుండవచ్చు ఈ రెండు సమ్మెలు పెంపకినే ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో సమ్మెలు రేగితే ఆశ్చర్యపడవలసిన పని వుండదు

"మంగళవారంనాడు సాక్ష్యం ఇవ్వనున్న జోసెఫ్ కొర్రాన్ మారిటైమ్స్ యూనియన్‌లో విభేదాలు ఏర్పడి విడిపోయాడు 1939 లో అమెరికా వ్యతిరేక చర్యల విచారణపరిశీలన సంఘం ఇతనిని సాక్ష్యానికి పిలిపించింది కాని, అప్పట్లో ఇంకా [illegible] సాక్ష్యం వ్యతిరేకంగా ఇచ్చాడు

ఈ సమావేశంలో ఇతడు సహకారం [illegible] పరిశీలన సంఘ సభ్యులు ఆశిస్తున్నారు కార్మికుల యూనియనులను తమ ఆధీనం చేసుకొనడానికి కమ్యూనిస్టులు చేస్తున్న యత్నాలనుగురించి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తానని కొర్రాన్ సూచించాడు.

పరిశీలన సంఘంవారి లాయర్ ఫ్రాంక్ టావెన్నర్ హవాయి, లండన్ రేవు కార్మికుల సమ్మెలకు ఒక్క విషయంలో సంబంధంవున్నట్లు కనిపిస్తున్నదని వెల్లడించాడు.

లండన్ సమ్మెకు ప్రేరేపకులుగా అనుమానించబడిన, స్వదేశానికి పంపివేయడానికి బ్రిటన్ ఏర్పాట్లు చేసిన ఇద్దరు అమెరికనులలో ఒకరైన లూయిస్ గోల్డ్‌బ్లాట్, హవాయి రేవు కార్మికుల సమ్మెను నడిపిస్తున్న లాంగ్‌షోర్‌మెన్ యూనియన్‌కు కార్యదర్శిగను, కోశాధికారిగాను వున్నాడు ఇతడు కమ్యూనిస్టుపార్టీ సభ్యుడని ఈ వరకే ఇద్దరు సాక్ష్యమిచ్చారు.

బ్రిటిష్ కాలనీలలో కమ్యూనిస్టు చర్యలు

[illegible]

బ్రిటిష్ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు

లండన్, జులై 29—

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ బ్రిటిష్ కాలనీలలో తన ప్రాబల్యాన్ని వ్యాపింపచెయ్యడానికి గాఢంగా ప్రయత్నిస్తున్నదని కాలనీల శాఖ మంత్రి మిస్టర్ ఆర్థర్ క్రీచ్ జోన్స్ నేడు పార్లమెంటులో అన్నారు.

ఈ ప్రాంతంలోని కమ్యూనిస్టులు అక్కడ కల్లోలం రేపడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారనీ అయితే ఈ యత్నాల నరికట్టడానికి కాలనీల ప్రభుత్వాలు సిద్ధంగా వున్నవనీ మిస్టర్ క్రీచ్ జోన్స్ కాలనీల వ్యవహారాలపై సాగిన చర్చకు సమాధానమిచ్చిన సందర్భంలో అన్నారు

కొన్ని బ్రిటిష్ కాలనీలు కమ్యూనిస్టుల ప్రచారానికి మిక్కిలి వీలుగాకలవనీ, అయితే అక్కడి ప్రజల సాంఘిక వ్యవస్థను దక్కజరచడంద్వారా ప్రభుత్వ నిర్వహణలో ప్రజల సహకారాన్ని పొందగలుగడంద్వారా మాత్రమే కమ్యూనిస్టు ఉపద్రవం తొలగగలదనీ ఆయన అన్నారు

ఈ ప్రాంతాలలో కల్లోలానికి కమ్యూనిస్టుల ప్రచారం ఒక్కటే కారణమని భావించరాదని చెప్పి, మిస్టర్ క్రీచ్‌జోన్స్ ఇలా అన్నారు.

తమ జీవన ప్రమాణాలను హెచ్చించవలసిందని కాలనీల ప్రజలు ఆందోళన చెయ్యడానికి దోహదమిస్తున్న పరిస్థితులను మనం గుర్తించక తీరదు. వారు ఎట్టి బాధలు అనుభవిస్తున్నది గమనించకతీరదు.

"మన కాలనీలలోని సాంఘిక రాజకీయ వ్యవస్థల నిర్మాణంగావుండవలెనంటే ఆందోళన జరగడం కూడా అవసరం. అయితే ఈ ఆందోళన [illegible]గా వుండాలి.

ఇక ఆఫ్రికామధ్యభాగంలోని బ్రిటిష్‌ప్రొటెక్టొరేటులలో [illegible] ఆఫ్రికన్ ప్రజలు, ఈ ప్రజల విషయంలో బ్రిటన్‌పై కొన్ని బాధ్యతలు కలవు వీటికి విరుద్ధమైన ఎలాటి ఏర్పాట్లను బ్రిటన్ ఒప్పుకొనజాలదు."

రష్యాలో కార్మిక శిబిరాలు

బ్రిటన్ ఆరోపణ "పచ్చి అబద్ధమట"

లండన్, జులై 30—

మిత్రరాజ్యసమితి సాంఘిక ఆర్థిక సమస్యల సంఘటన సమావేశంలో బ్రిటన్ చేసిన ఆరోపణ బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంనుండి కల్పించిన 'పచ్చి అబద్ధం' అని మాస్కో రేడియో నిన్నరాత్రి తీవ్రంగా విమర్శించింది.

రష్యాలో నేరస్తులకు విధించబడే శిక్షలు అత్యంత కారుణ్యమయమైనవిగా వుంటాయనీ ఆ దేశంలో తమ విశిష్ట ప్రవర్తనవలన తిరిగి [illegible] పొందుతు కావచ్చుననీకూడా మాస్కో రేడియో అన్నది.

కలకత్తా, జులై 30—

కలకత్తాలో నేడు రెండు గంటలసేపు కుంభవృష్టిగా వర్షించింది [illegible]

కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణి

ఒడంబడిక - ఢిల్లీ, కరాచీల ధ్రువీకరణ

త్వరలోనే ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలతో ఇతర విషయాలను గురించి కమిషన్ చర్చలు

(ఆంధ్రప్రభ ప్రత్యేక విలేఖరి) శ్రీనగర్, జులై 30—

మొత్తం కాశ్మీర్ సంస్థానాని కంతకు వర్తింపగల యుద్ధవిరమణ శ్రేణి విషయమై కరాచీ మిలిటరీ సమావేశంలో ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాలమధ్య కుదిరిన ఒడంబడికను నేడు ఇండియా ప్రభుత్వం ధ్రువపరచింది.

దళవాయ్ శ్రేణికంటె ఈ కొత్త యుద్ధవిరమణశ్రేణి పశ్చిమంగా ఆవలి తట్టునుంచి దుండగులు దండెత్తిరాకుండా నిరోధించడానికి, ప్రబలమైన రక్షణ ఏర్పాటులను చేసుకోడానికి ఇండియా సేనలకు మిక్కిలి అనువైన కీలక స్థావరాలు కలిసివచ్చాయని నిపుణులైన మిలిటరీ పరిశీలకులు చెప్పుతున్నారు.

ఈ ఒడంబడికను పాకిస్తాన్ ప్రభుత్వం కూడా ధ్రువీకరించిందని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చినట్టు కరాచీనుంచి వార్త చేరింది

ఈ నిర్ణయం గురించి ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ సెక్రటరీ - జనరల్ నేటి వుదయమే కాశ్మీర్ కమిషన్ అధ్యక్షునికి తంతిమూలకంగా తెలియజేశారు

ఇండియా ప్రభుత్వ ధ్రువీకరణకు సంబంధించిన అధికార పత్రం త్వరలోనే ఇక్కడకు పంపించబడుతుంది.

పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధులు రెండు రోజుల క్రిందటనే, యుద్ధ విరమణశ్రేణి సంబంధ పత్రాలకు స్వయంగా తమ ఆమోదం తెల్పినట్టు తెలుస్తున్నది. ధ్రువీకరణకు సంబంధించిన అధికార పత్రం కూడా రెండు రోజులలో కాశ్మీర్ కమిషన్‌కు అందజేయ్య బడుతుంది.

కాశ్మీర్ కమిషన్ సభ్యులందరు నేటివుదయం ఇక్కడ సమావేశమైనారు 1948 ఆగస్ట్ తీర్మానంలోని రెండవ భాగంలో పేర్కొనబడిన యుద్ధ విరమణ ఒడంబడికను రూపొందించడంలో ప్రతి అంశంగానూ నిలిచి, నేటికి అపరిష్కృతంగావున్న తదితర విషయాలను గురించి ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాల అభిప్రాయాలను తెలిసికొనే నిమిత్తం కమిషన్ సభ్యులైన మిస్టర్ కాంపెల్, మిస్టర్ కాల్బ్రెన్‌లను ఢిల్లీ కరాచీలకు పంపించాలని ఈసమావేశంలో నిర్ణయించబడింది.

యుద్ధ విరమణ శ్రేణిపై ఇప్పుడు ఒడంబడిక కుదిరింది కనుక, ఇక ముందు యుద్ధ విరమణ సంధికి సంబంధించిన రాజకీయాంశములపై చర్చలు జరుగవచ్చునని తెలుస్తున్నది.

మిస్టర్ కాంపెల్ రేపే శ్రీనగర్‌నుంచి ఢిల్లీకి బయలుదేరుతున్నాడు అక్కడనుంచి ఆయన కరాచీ వెడతాడు

దుండగుల దాడుల నివారణ

ఒడంబడిక లక్ష్యంపై ఢిల్లీ వివరణ

న్యూఢిల్లీ, జులై 30—

కరాచీ మిలిటరీ సమావేశంలో జరిగిన యుద్ధవిరమణశ్రేణి ఒడంబడికలో రాజకీయాంశాల ప్రసక్తి ఏమీలేదని 1947 ఆగస్టు 13 వ తేదీన కాశ్మీర్ కమిషన్ చేసిన తీర్మానపు రెండవ భాగంలోని అంశాలను ఈ ఒడంబడికను కలగాపులగంగా కలిపి పరిశీలన జరపకూడదని విశ్వసనీయ వర్గాలవారు నేడిక్కడ వక్కాణించారు

పాకిస్తాన్‌నుంచి అక్రమంగా దుండగులు దాడులు జరుపుతూంటే, నివారించే వుద్దేశంతోనే ఈ ఒడంబడిక చేసుకొనబడిందని వీరు వివరిస్తున్నారు

1949 వ సంవత్సరం జనవరి 1 వ తేదీన కాశ్మీర్‌లో సైనిక చర్యలు నిలిచిపోయే నాటికి, ఇరుపక్షాల యుద్ధ విరమణ శ్రేణి ఏమిటేదు ఉభయ పక్షాల సైనికదళాలు ఎక్కడెక్కడ నిలిచి వెయ్యబడినాయి

కాని, జనవరినుంచి పాకిస్తాన్ ప్రాంతంనుంచి అక్రమమైన దాడులు జరుగుతూనే వున్నాయి పరిస్థితులు క్షీణించడం ప్రారంభించినాయి అందువల్ల ఈ దాడులను నివారించడానికి తద్వారా వాటి విషయమై తగు విచారణ జరపడంలో కాశ్మీర్ కమిషన్‌కు తోడ్పడడానికి వీలుగా ఉభయ పక్షాలకు ఆమోదయోగ్యమైన యుద్ధవిరమణ శ్రేణిని నిర్ణయించడం అవసరమయింది. మొదట మార్చిలో ఇండో-పాకిస్తాన్ ప్రతినిధుల సమావేశం జరిగినప్పుడు [illegible]లోని 800 మైళ్ళ పొడవుగల రంగంలో ఈ నిర్ణాయకం జరిగింది కాని ఆ ప్రాంతంలోనే గల ఆయువు స్థావరాల విషయమై మాత్రం ఎట్టి ఒడంబడిక జరగలేదు [illegible] ఈ కరాచీ సమావేశంలో ఈ సమస్య తొలగిపోయి, మొత్తం కాశ్మీర్ సంస్థానంలోని కంతకు యుద్ధ విరమణ శ్రేణి నిర్ధారణ జరిగింది.

కొత్తయుద్ధ విరమణ శ్రేణి

ఇండియాకే లాభసాటిగా వున్నదట

న్యూఢిల్లీ, జులై 30—

గతవారం కరాచీ మిలిటరీ సమావేశంలో నిర్ణయించబడిన యుద్ధ విరమణ శ్రేణికి అవతలివైపున పాకిస్తాన్ సైనికాధికారులు విశేషంగా సైనిక సన్నాహం చేస్తున్నారని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఉదాహరణకు, ఆజాద్ కాశ్మీర్ సైన్యాన్ని రద్దు గావించడానికి నిర్ణయించబడిన గడువును, [illegible] పాకిస్తాన్ సైనికాధికారులు గిల్గిత్, బాల్టిస్తాన్‌లలోని దాడులను సైనికులుగా సమీకరిస్తూ, వారికి సైనికశిక్షణ ఇస్తున్నారంట కొత్త రోడ్లను వేస్తున్నారట కూడా.

కాగా, దళవాయ్ శ్రేణికంటె ఈ కొత్త యుద్ధవిరమణశ్రేణివల్ల దానికి అవతలినుంచి దుండగులు దండెత్తి రాకుండా నివారించడానికేమి, గట్టిరక్షణ ఏర్పాట్లను చేసుకోడానికేమి మిక్కిలి అనుకూలమైన కీలక స్థావరాలు ఇండియాసేనలకు లభించి వచ్చాయని నిపుణులైన మిలిటరీ పరిశీలకులు చెప్పుతున్నారు

కొత్తయుద్ధ విరమణశ్రేణి ఫలితంగా దీనిని అతిక్రమించి శత్రువుల [illegible] రహస్యంగా ఇండియన్ సైనిక స్థావరాలవైపు దాడులకు ప్రవేశించడానికిగాని, స్థానికంగా దాడులు జరపడానికిగాని ఇకముందు సాధ్యపడదు

కరాచీ సంభాషణలలో ఇండియన్ సేనానులు కడునమ్మకంగా వాదించి కిషన్ గంగానదికి దక్షిణంగా కొంత ప్రాంతాన్ని, [illegible] ఇండియా వైపున 35 నుంచి 50 వరకుమైళ్ళవరకు [illegible] ప్రాంతాన్ని గెల్చుకున్నారు దీనివల్ల ఇండియా సేనలు తమ రక్షణ ఏర్పాట్లను దుర్భేద్యమైనవిగా చేసుకోవడానికి మంచి అవకాశం లభించింది

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపడానికి సంబంధించిన భద్రతాసంఘ తీర్మానంలోని మూడవ భాగం అమలు జరపబడాలంటె దానికి ముందుగా పాకిస్తాన్ దుండగీండ్ర జట్లను ఉపసంహరించుకొని, ఆజాద్ సైన్యాన్ని నిరాయుధులు గావించి, రద్దు చేయవలసివున్నది. అయితే, ఈ ముఖ్యమైన షరతులను పాలించే ఉద్దేశం పాకిస్తాన్‌కు వున్నట్టులేదు. ప్రస్తుతానికి కాశ్మీర్ కమిషన్ తీర్మానంలోని ప్రథమభాగం మాత్రం అమలు జరపబడుతుంది. అయితే ఇదైనా పూర్తిగా అమలులోనికి వచ్చేసరికి ఒక నెలరోజులు పడుతుంది

ఇంతవరకు తమ ఆధీనంలో వుంటూ కొత్త యుద్ధ విరమణ శ్రేణి ఫలితంగా రెండవపక్షానికి స్వాధీనం చేయవలసివచ్చిన ప్రదేశాలనుంచి తమ తమ సైనికదళాలను, యుద్ధసాధన సంపత్తిని ఉపసంహరించుకోడానికి ఉభయపక్షాలకు నెలరోజులు గడువు యివ్వబడిందని తెలుస్తున్నది

ఉభయప్రభుత్వాల మధ్య జరగవలసిన యుద్ధఖైదీల మార్పిడిని గురించి చర్చించడానికి కాశ్మీర్ కమిషన్ ఆహ్వానం చేసిందనికూడా తెలుస్తున్నది. ఈ సందర్భంలో పాకిస్తాన్ చెరలో 600 మంది ఇండియన్ యుద్ధఖైదీలు, ఇండియా ఆధీనంలో 100 మంది పాకిస్తాన్ యుద్ధఖైదీలు గలరని చెప్పబడుతున్నది

బటేవియా, జులై 30—

డచ్ - ఇండొనేసియన్ యుద్ధవిరమణ ఒడంబడిక [illegible] డచ్ ప్రతినిధులు హేగ్‌లోని [illegible] ప్రభుత్వానికి తంతిద్వారా తెలియజేశారని, [illegible] అభిజ్ఞ డచ్ వర్గాలవారు నేడు అన్నారు

క్రొత్త ప్రత్యేక నమూనాలు!

మా గడియారములు 'గంట' వలె నూతన మైనవి. మార్పులేని శ్రమరహితమైనవి. ఈ క్రింది "జాన్సన్" వారి నరిక్రొత్త "గడియారములు" ఇటీవలనే దిగుమతి అయినవి. ప్రతి గడియారం క్రిస్టల్ ప్లాస్టిక్ బాండులో అమర్చబడి, సొగసైన పెట్టెలో ప్యాకింగు చేయబడినవి. మూడు సం॥లు గ్యారంటీ



4 జ్యూయల్స్, రేడియం లేక సాదా డైయల్ ఫ్యాన్సీ షేప్ సైజు 7¾" ధర—
క్రోమ్ కేసు రూ 36.0.0
రోల్డుగోల్డు రూ 48.0.0



6 జ్యూయల్స్, రేడియం లేక సాదా డైయల్, రోమన్ లేక అరబిక్ అంకెలు, ఫ్యాన్సీ షేప్ సైజ్ 7¾"— క్రోమ్ కేసు రూ 37.4.0
రోల్డుగోల్డు రూ 63.8.0
[10 సం గ్యారంటీ]



7 వికరమైన జ్యూయల్స్, రేడియం లేక సాదా డైయల్స్, వింతు అంకెలు, ఫ్యాన్సీ షేప్ సైజు 7¾" క్రోమ్ కేసు రూ 38.8.0
రోల్డుగోల్డు రూ 64.0.0



15 జ్యూయల్స్, రేడియం లేక సాదా డైయల్ సైజు 7¾". బ్రైట్ క్రోమ్ కేసు రూ 44.0.0
రోల్డుగోల్డు, సీలబాక్ రూ 49.0.0
వింతు రోల్డుగోల్డు రూ 56.0.0
రోల్డుగోల్డు (10 సంగ్యారంటీ) రూ 70.0.0

JOHNSON WATCH CO, (AP),
137, Cotton St, Calcutta-7.

హిందీ నేర్చుకొండి.

మీరు చదవను, వ్రాయను, మాట్లాడను ట్యూటరు లేకుండానే 'Self Hindi Teacher' ను చదివి సులభముగా హిందీ నేర్చుకొనవచ్చును. ఖరీదు రూ. 3/- పోస్టేజి అణాలు 0.7.0

ఆర్డర్లు ఇంగ్లీషులో పంపవలెను

DEEN BROTHERS, ALIGARH-17

ఫలహారశాలకు ఒక సూపర్ వైజరు

కావలెను. లోగడ అనుభవము, యోగ్యతలు వయసు, జీతం కావలసినది వగైరా వివరములతో అర్జీలు యీ క్రింది చిరునామాకు తే 10.8.1949 దీ లోగా పంపుకొనవలెను

The Hon Secretary-
The Sirpur Paper Mills Employees
Consumers Co-Operative Society Ltd
P O Sirpur-Kagaznagar
N S Railway

ది 24-7-1949

ప్రకటన

కనిగిరి పంచాయితీ బోర్డు

ఈ దిగువ వివరించిన గ్యాస్ లైట్లకు పీల్డు టెండర్లు 1.8.49 తేదీలోగా కనిగిరి పంచాయితీ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారికి చేరునట్లు పంపు కోవలెను

1 ఆస్టిమస్ లైట్లు 12 లేక
2 ప్రెషన్ లైట్లు 12

పంచాయితీబోర్డు, శ్రీ సిరాజామయ్యా
కనిగిరి ఎక్జిక్యూటివ్ ఆఫీసరు.

కావలెను

మా పత్రికకు ఏజంటులు ఈ దిగువ స్థలములలో వెంటనే కావలెను.

1 తిరుపతి (చిత్తూరు)
2 పేటపాడు (గుంటూరు)
3 ఆలమూరు (తూర్పు గోదావరి)

మేనేజరు,
"ఆంధ్ర ప్రభ".

గుణపురం హైస్కూలులో విద్యాబోధ

1951 వరకు ఇంగ్లీషులో జరుగగలదని వివరణ

గుణుపూర్, జులై 30—

గుణుపూర్ హైస్కూల్లో లోగడ ఒరియా లోనే బోధించడానికి నిర్ణయించబడిన పాఠ్యవిషయాలను 1951 సంవత్సరంవరకు తాత్కాలికంగా, ఆంధ్ర ఒరియా విద్యార్థులందరికి ఇంగ్లీషు లోనే బోధించబడగలవని, పరీక్షలలో ఈ విషయాలను తమ మాతృభాషలోనే విద్యార్థులు సమాధానాలు వ్రాయవచ్చునని రేపాక ఉత్తర్వు ఒకటి జారీ చేయబడిందని శ్రీ పట్నాయక్ సన్యాసిరాజు గారు వ్రాస్తున్నారు.

వేసంగి సెలవుల సందర్భంలో జులై 30 వ తేదీనుండి (విటిష్ శాసనసభవిరమించబడింది.

ఆర్. యస్. యస్. ఎట్టి హామీ యివ్వలేదట

శ్రీ గోల్వాల్కర్ ప్రకటన

నాగపూర్, జులై 30—

రాష్ట్రీయ స్వయంసేవకసంఘంపై నిషేధం తొలగింపు సందర్భంలో ఇండియా ప్రభుత్వానికి తానెట్టి హామీ ఇవ్వలేదని, నేడు సర్ సంఘ చాలక్ శ్రీ యం. యస్. గోల్వాల్కర్ వెల్లడించారు.

తనకు సన్మానం చేయడానికి నాగపూర్ పెద్దలు నలుగురు ఏర్పాటుచేసిన సభలో ఉపన్యసిస్తూ పై విషయాన్ని రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సర్ సంఘచాలక్ వెల్లడించారు.

సంఘంపై నిషేధాన్ని తొలగిస్తూ జులై 12 వ తేదీన ఇండియా ప్రభుత్వం చేసిన ప్రకటనలో వివరించబడిన షరతులు ప్రభుత్వందృష్ట్యా సక్రమమే కావచ్చునని, హామీ ఇవ్వడం సంఘం ఆత్మగౌరవానికి కళంకం కాబట్టి వాదానని, వ్రాతపూర్వకంగాని తాను ప్రభుత్వానికి ఎట్టిహామీ ఇవ్వలేదనికూడా ఈ సభలో శ్రీ గోల్వాల్కర్ వెల్లడించారు.

ఒక పార్టీవిధానంగానిగాని లేదా ఒక సంస్థ నియమావళిగాని వివరించవలసిందిగా కోరడం ప్రజాస్వామిక ప్రభుత్వాలు, తమ హక్కులను జయప్రదమే నని తాను భావిస్తున్నప్పటికీ శ్రీ టి ఆర్. వెంకట్రామశాస్త్రిగారి సలహా ననుసరించి, తనసభ్యులను విడనాడి సంఘనియమావళిని వ్రాత పూర్వకంగా రూపొందించడానికి తాను సమ్మతించినట్లుగా శ్రీ గోల్వాల్కర్ అన్నారు.

వ్రాతపూర్వకంగా నియమావళి వుండాలని శ్రీశాస్త్రిగారు చెప్పినపుడు పెద్దల సలహాను ఆమోదించడం తన విధ్యుక్తధర్మంగా భావించినానని, ప్రభుత్వానికి తాను ఎలాంటిహామీని యివ్వివుండలేదని శ్రీ శాస్త్రిగారు తనకు స్పష్టంగా వివరించే సినారని కూడా అన్నారు.

భవిష్యత్తులో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఇతోధిక శక్తిసామర్థ్యాలతో కృషి చేయడానికి గాను నిర్మాణయుతమైన సూచనలను చేసినైనా ఆహ్వానించగలనని కూడా గోల్వాల్కర్ అన్నారు.

ఈ సభలో "హితవాద" సంపాదకుడు శ్రీ ఎ. డి. మణి మాట్లాడుతూ ఇండియాలో ప్రజాస్వామికం ప్రారంభదశలోవుండడంచేత క్రమశిక్షణ, సమైక్యత ప్రాథమిక యాత్రాలుగా గల సంఘం దేశాన్ని సమీకరించడంలో ఎంతగానైనా కృషి చేయవచ్చునని, దేశంలో శాంతిభద్రతల సంరక్షణకు అది పూనుకోవచ్చునని, అయితే పొరపొచ్చాలను తగ్గించవలసిన ఏ పార్టీ ప్రాబల్యానికైనా లోనుగాకుండా జాగ్రత్తగావుండాలని కూడా హెచ్చరించారు.

బొంబాయిలో అరెస్టుల విచారణ

నాగపూర్, జులై 30—

బహిరంగసభలపై గల నిషేధాన్ని ధిక్కరించినారన్న ఆరోపణపై బొంబాయిలో అరెస్టు గావించబడిన రాష్ట్రీయ స్వయం సేవకుల సంగతి తాను విచారించగలనని నేడు శ్రీ గోల్వాల్కర్ ప్రెస్ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నారు.

ఈ విషయాన్ని గురించి బొంబాయి హోం శాఖ మంత్రితో సంప్రదింపులు జరపడానికి ప్రయత్నించగలమని సంఘ కార్యదర్శి పి. బి. దాని అన్నారు.

పశ్చిమ పంజాబు శాసనసభ్యులపై కేసులు

ఆస్తులపహరణ, పదవీదుర్వినియోగం మున్నగు ఆరోపణలు చేయబడగలవట

లాహోరు, జులై 29—

పశ్చిమ పంజాబుకు చెందిన 71 మంది మాజీ శాసన సభ్యులపై—వీరిలో కొందరు మాజీ మంత్రులుకూడా వున్నారు—చేయబడిన ఆరోపణల సంబంధంలో రహస్యంగా చేయబడుతున్న దర్యాప్తు పూర్తిఅయినట్లు అధికార పూర్వకంగా తెలిసింది. వీరిలో 18 మందిని బొత్తిగా అవినీతి పరులుగా యెంచి వారిపై కేసులు రిజిష్టరుచేసి, పోలీసు దర్యాప్తు కొనసాగించాలని గవర్నరు ఆజ్ఞాపించినట్లు తెలుస్తున్నది. ఆస్తుల అపహరణ పదవీదుర్వినియోగం మున్నగు తీవ్రమైన ఆరోపణలు వారిపై చేయబడగలవు

కొత్తగా నిర్వాసితులనిగాని అవినీతిపరులనిగాని నిర్ణయించడానికి వీలులేనివారు ఎరో 18 మంది వున్నారట. వీరిపై కేసులు పెట్టడానికి గట్టి సాక్ష్యం దొరకడంలేదు

పశ్చిమ పంజాబులో రాజకీయంగా ప్రస్తుతంగల అనిశ్చిత పరిస్థితులకు స్వస్తి చెప్పడానికి ఏదారిలోగా ఎన్నికలు జరపడం అవసరమని పదవినుంచి విరమించిన గవర్నర్ సర్ ఫ్రాన్సిస్ మూడీ నేడొక విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

శరణార్థులను దోచుకొని తిన్న లుబ్ధుని అరెస్టు

బొంబాయి, జులై 30—

సింధు రాష్ట్రంనుంచి వచ్చిన శరణార్థులకు కొత్తగా కట్టబడిన బ్రహ్మాండమైన సౌధం "కేంద్ కేసిల్"లో వసతి సౌకర్యాలు చూపించడంకోసం దాదాపు రెండు లక్షల రూపాయలు 'పగిడీ' పుచ్చుకున్నందుకు బొంబాయి సి ఐ డి పోలీసులు నిన్న ఈ సౌధం యజమాని జనాపతి గులాబ్‌చాన్స్ ను ఎదంటినీ ఆయన ధార్మిక తుల్పాకాయ ఎదంటినీ మరి యిద్దరిని నిన్న అరెస్టు చేశారు. ఈ సందర్భంలో మిస్టర్ ఎదంటికి ఈ శరణార్థులు ఇచ్చిన అనేక చెక్కులను పోలీసు నగరంలోని అనేక బ్యాంకులనుంచి స్వాధీనం చేసుకున్నారని తెలుస్తున్నది.

పటేల్‌కు ప్రత్యేక విమానం

న్యూఢిల్లీ, జులై 30—

విమానాలలో ఎక్కువ ఎత్తున ప్రయాణం చేయవలదని ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు వైద్యులు సలహా యిచ్చినందున బెంగుళూరులోని హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీవారు ప్రత్యేకంగా తయారుచేసిన కేబిన్‌గల విమానంలోనే ఇకముందు ఆయన ప్రయాణం చేస్తారు. దీనిలో కూర్చుంటే, విమానం ఎంత ఎత్తుకుపోయినా, వాతావరణ పరిస్థితులలో ఎలాంటిమార్పు కూర్చున్నవారికి వుండదు.

వ్యవసాయ పరిశ్రమాభివృద్ధి

బిల్లు—మద్రాసు ప్రధాని సమర్థన

గడువులోగా ఆహార స్వయం సమృద్ధికి ప్రణాళికలను సమన్వయపరచాలని ఉద్బోధ

(మన విలేఖరి) కోయంబుత్తూరు, జులై 30—

ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ననుసరించి నిర్ణీతకాలంలో మన రాష్ట్రం ఆహార స్వయంసమృద్ధిని సాధించడం అత్యవసరమని కోయంబుత్తూరు వ్యవసాయ కళాశాల 32 వ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించిన మద్రాసు ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా హెచ్చరించారు.

శ్రీ కుమారస్వామిరాజా తమ అధ్యక్షోపన్యాసంలో ఇంకా యిలా వివరించారు

"విదేశ పరిపాలన కారణంగా మనదేశంలో లోగడ నగదు పంటలకే ప్రాముఖ్యం యివ్వారు. అందువలన ప్రస్తుతం మనకు ఆహారంకోసం యితర దేశాలమీద ఆధారపడవలసిన దుర్గతి పట్టింది. మన రైతుల జీవన ప్రమాణం పడిపోయింది. విభజన కారణంగా ఆహార ధాన్యాలను అధికంగా ఉత్పత్తిచేసే సింధు, పంజాబు రాష్ట్రాలు మనకు దూరమైనాయి. మనకు ఆహార ధాన్యాల కొరత తీవ్రతరమైనది. ఈ దుస్థితిని నివారించి మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఆహార స్వయం సమృద్ధిని సాధించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి అందరికి విదితమే.

నూతుల ప్రణాళిక

"వ్యవసాయంకోసం త్రవ్వించే నూతులకు ప్రభుత్వం విరాళాలు యిస్తున్నది. ఇందువలన మెట్ట ప్రాంతాలలో చాలా నూతులు త్రవ్వబడినాయి. ఈ ప్రణాళిక రైతులకు చాలా ఉపయోగపడుతున్నదనడంలో సందేహంలేదు. కొన్ని సందర్భాలలో ఈ విరాళాలు దుర్వినియోగమైనట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. ఈ దుష్కర్మలను నిరోధించడానికి అధికారులు, అనధికారులు కలిసి కృషి చేయాలి. అపరాధులను శిక్షించడానికి ప్రజలు తోడ్పడాలి

వ్యవసాయాభివృద్ధి బిల్లు

"అధికోత్పత్తిని సాధించడానికి చెరువులు, ఇతర నీటి వనరులు మరమ్మతుచేయడానికి వీలుగా ఈ మధ్య ఒక చట్టం చేయబడినది. ఇంతేకాక రాష్ట్రంలో వ్యవసాయం అభివృద్ధికి ప్రస్తుతం ఒక బిల్లు ప్రకటించబడిన విషయం మీ కందరికి తెలుసు. ఇంతవరకుగావడివున్న భూమిని చేరెడు కూడా వదలకుండా సాగుకోకితెచ్చి ఆహారధాన్యాలను, యితర పంటలను అధికంగా ఉత్పత్తి చేయడానికి రైతును ప్రోత్సహించడమే ఈ బిల్లు ప్రధాన లక్ష్యం

"స్వంత సేద్యం చేయకుండా తమ భూములకు దూరంగా నివసించేవారికి ఈ బిల్లులోని నిబంధనలు కొన్ని అభ్యంతరకరంగా కన్పించవచ్చు. కాని, ఆహార స్వయంసమృద్ధిని మనం సాధించవలసి వున్నపుడు, ప్రజలందరికి తిండి లభించేకోసం ఉత్పత్తిని అధికంచేయ పూనినప్పుడు సమష్టి శ్రేయం దృష్ట్యా వ్యక్తి హక్కులను త్యాగంచేయక తప్పదు. ఈ బిల్లునుగురించి చేసే విమర్శలు నిర్మాణాత్మకంగా సద్దర్శకంగా వుండాలని నేను కోరుతున్నాను. ఆహార సమస్యను పరిష్కరించడానికి మద్రాసు ప్రభుత్వం సర్వవిధాల కృషిచేయగలదని నేను హామీ యిస్తున్నాను. వ్యవసాయశాఖాధికారులు వ్యవసాయకళాశాలలలో తర్ఫీదు పొందుతున్నవారు తాము నిర్వహించవలసిన మహత్తర బాధ్యతలను గురించి ప్రభుత్వానికి తోడ్పడాలని కోరుతున్నాను

"ఈ సందర్భంలో వ్యవసాయశాఖ బాధ్యతలు చాలా హెచ్చుగా వున్నాయి. ఆహారధాన్యాలేకాక, ఎరువుల అభివృద్ధికి అవసరమైన పంటలనుకూడా అధికం చేయవలసి వుంది. మంచి విత్తనాలు, ఎరువులు ఉపయోగించి, ఆధునిక పద్ధతులపై వ్యవసాయం కొనసాగించాలని అధికారులు రైతులకు ఒప్పించి, నేర్పుగా బోధించవలసివుంది

"రాబోవు వ్యవసాయ డిమాన్‌స్ట్రేటర్లకు పద్ధతి ప్రణాళికను అమలుజరిపే బాధ్యతలేకుండా చేయవలసిన అవసరం కలదని నేను అంగీకరిస్తాను. వ్యవసాయ కళాశాలలో పుత్తీర్ణులైనవారికి పుద్యోగాలు యివ్వడానికి ప్రభుత్వం పూర్తిగా సహాయపడగలదు"

ప్రధాని పున్యాసానికి ముందు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ యం. సి. చెరియన్ సమావేశానికి వచ్చినవారికి స్వాగతమిస్తూ పున్యసించారు. శ్రీ కె మీనాక్షిసుందరంపిళ్ళె ప్రముఖుల పంపిన కాలను చదివారు

ఉపన్యాసం అనంతరం మద్రాసు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ బి షెట్టి వ్యవసాయ ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ ఉపన్యసించారు. నీటి వనరుల కోసం, ఎరువుల సప్లయికోసం ప్రభుత్వం అమలు జరుపనున్న ప్రణాళికలను వివరించి ప్రదర్శనల ప్రాముఖ్యాన్ని తెలియజేశారు. ఆహార ధాన్యాలను తినే వారు లభిస్తే తప్పు లేదు పంటల వ్యామోహం తగ్గిస్తున్నారు

జనసంఖ్య సమస్య

ఆహార సమస్యతో బాటు జనాభా సమస్యను కూడా పరిష్కరించవలసివున్నదని శ్రీ ఎ. బి. షెట్టి పేర్కొన్నారు. ఇండియాలో ఏటా జన సంఖ్య 40 లక్షలు పెరుగుతున్నదని, మనరాష్ట్రంలోనే 6 లక్షలకుపైగా పెరుగుతున్నదని ఆయన వివరించారు. కుటుంబాలలో సంతానోత్పత్తిని తగ్గించే విషయమై దర్శకులు తీసుకొనవలసివున్నదని ఆయన అన్నారు.

కేరళ యూనియన్ మంత్రులపై ఆరోపణలు

వెంటనే విచారణ జరగాలని థానుపిళ్లై వర్గం పట్టుదల

తిరువేంద్రం, జులై 30—

కేరళ యూనియన్ మంత్రివర్గం హయాంలో దుష్పరిపాలన ఘోరంగా జరుగుతున్నదని ఆరోపణలు చేస్తూ, కేరళ యూనియన్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు కొందరు కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు ఫిర్యాదుచేసినట్లు తెలుస్తున్నది. తమ ఫిర్యాదులను గురించి విచారణ జరిగితీరాలని పట్టం థానుపిళ్లై వర్గానికిచెందినవారు గట్టిగా పట్టుబట్టగలరని తెలుస్తున్నది.

తిరువాన్కూరు మాజీ ప్రధాని పట్టం థానుపిళ్లై తాను కాంగ్రెస్ పార్టీనుంచి రాజీనామా చేయదలచానని కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు సంపినట్లు తెలుస్తున్నది. మంత్రులు పక్షపాతబుద్ధితో వ్యవహరిస్తున్నారని ఈయన తన లేఖలో ఆరోపణచేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ శంకరరావుదేవ్ దగ్గరనుంచి ఆహ్వానం వచ్చినందున మాజీ మంత్రి శ్రీ నటరాజపిళ్లై ఢిల్లీకి నేడు బయలుదేరారు.

శాసనసభలో ప్రతిపక్షాన్ని ఏర్పాటు చేయడానికి తాను సంసిద్ధుడనని శ్రీ పట్టం థానుపిళ్లై ఇదివరకే తెలియపరిచారు.

శ్రీ కళా వెంకట్రావుగారిపై ఆరోపణలు

తాను ఉపసంహరించుకోలేదని శ్రీ ప్రకాశంగారి ప్రకటన

మద్రాసు, జులై 29—

"రాజకీయ నేరాలనేకారణంచేత కళా వెంకటరావుగారి మీదవున్న ఆరోపణలను నేను ఉపసంహరించుకొన్నానని ప్రచారమైన వార్త నాకు ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది" అంటూ శ్రీ టంగుటూరి ప్రకాశం ఎందుబుగాడు నేను ఒక ప్రకటన చేశారు

ఆ ప్రకటనలో శ్రీ ప్రకాశం పంతులుగారు ఇంకా ఇలా పేర్కొన్నారు జులై 16 వ తేదీన సర్దార్ పటేల్‌కు, వర్కింగ్ కమిటీ సభ్యులకు నేను అందచేసిన ఆరోపణ పత్రంలో ఏడవ ఆరోపణ కళా వెంకట్రావుగారికి సంబంధించినదే, ఇది రాజకీయ స్వభావంకల ఆరోపణ కానేకాదు. ఇటీవల సంస్కరించబడిన కొత్త నేరాల జాబితాయే నేను వర్కింగ్ కమిటీ వారికి అందచేశాను అందులో ఏడవ ఆరోపణ శ్రీ కళా వెంకట్రావుగారికి సంబంధించినదే.

'జలకేతు' నౌక

కరాచీ సమీపంలో నేలతగిలిన వైనం

బొంబాయి, జులై 30—

కరాచీ రేవుకు రెండుమైళ్ళ దూరంలో గల మనోరా దీవివద్ద, ఫిలడెల్ఫియానుంచి వస్తున్న సింధియా స్టీమ్‌షిప్ కంపెనీకి చెందిన 'జలకేతు' అనే 10,000 టన్నుల నౌక నేలతగిలి ప్రయాణం నిలిచిపోయింది. అమెరికానుండి ఇతరసరుకులతో పాటు ఆయుధ రైలు ఇంజన్లను కూడా ఈ నౌక తెస్తున్నది

ఈ సాయంత్రంలోగా ఈ నౌక నీటిలో తేల్పబడగలదని తెలుస్తున్నది

తమకు రావలసిన బోనస్ కొరకు సగం నష్టపరిహారం కోసం తమ యూనియన్‌లోను పుప్పుకో దానికి బొంబాయిలోని ఔక్స్‌ప్రెస్ మిల్లు కార్మికులు దాదాపు 60 వేల మంది ఆమరణ నిరాహారదీక్ష దిగినారని బొంబాయి వార్త.

ప్రయాణికులతో రైల్వే పోర్టర్ల సంఘర్షణ

కలకత్తా సంఘటనలలో ఒకవ్యక్తి మరణం

కలకత్తా, జులై 30—

సీల్దాస్టేషన్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రయాణికులకు పోర్టర్లకు జరిగిన సంఘర్షణలో అనేకమంది గాయపడినందున గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు. ఈ సందర్భంలో గాయపడ్డ నలుగురిని వెంటనే కాంప్‌బెల్ ఆస్పత్రికి తీసుకువెళ్ళి చేర్చారు

కూలి డబ్బులకోసం ఒక పోర్టర్‌కు ప్రయాణికునకు మధ్యవచ్చిన వాక్కలహం ఇప్పుడు సల్దా స్టేషన్ చుట్టుపట్ల ప్రాంతాలకుకూడా ప్రాకింది. ఈ ప్రాంతంలో దోపిడు పోయేవారిపై దెబ్బలాటగా రాళ్లు విసరడం సంభవించింది. ఇందువల్ల ఒక డజను మందిని ఆస్పత్రికి పంపవలసి వచ్చింది. ఇక్కడి దుకాణాలు అన్ని మూసివేయబడ్డాయి. ఈ ప్రాంతాలను పోలీసులు కాపలా కాస్తున్నారు.

మధ్య కలకత్తాలో రాత్రి తొమ్మిదిగంటలవరకు జరిగిన దెబ్బలాట సంఘటనల ఫలితంగా ఒకవ్యక్తి మరణించాడని, 30 మంది గాయపడ్డారని తెలుస్తున్నది

ఈ గాయపడ్డవారిలో 26 మందిని ఆస్పత్రిలో చేర్చారు. స్వల్పగాయాలు తగిలిన మిగతావారిని కట్టుకట్టి పంపివేశారు. ఈ కల్లోలప్రాంతంలో ముఖ్యమైన వీధులన్నింటిని పోలీసులు కావలా కాస్తున్నారు. ఉద్రిక్త పరిస్థితి క్రమంగా సద్దుకుంటున్నది

ఈ దెబ్బలాట సంఘటనల సందర్భంలో రాత్రి పది గంటలవరకు పోలీసులు 26 మందిని అరెస్టు చేశారు

జయప్రకాశ్ ఆగమనం

కలకత్తా, జులై 30—

సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆగస్టు 2 వ తేదీని ఇక్కడకు వచ్చి ఒక వారం రోజులు ఇక్కడ వుండగలరని తెలుస్తున్నది.

సోషలిస్టు పార్టీ కార్యక్రమాన్నిగురించి, దేశ పరిస్థితులను గురించి ఆయన ఇతర పార్టీలతో చర్చించగలరని తెలుస్తున్నది

సోషలిస్టుపార్టీ కార్యవర్గం, సర్వసభ్య సమావేశాలు ఆగస్టు 17-19 తేదీలలో ఇక్కడ జరుగనున్నవి.

ఈ సందర్భంలో సోషలిస్టుపార్టీ రాష్ట్ర సంఘం ఒక ప్రత్యేక ఉపసంఘాన్ని నియమించింది. ఆగస్టు తొమ్మిదవ తేదీనుంచి ఆగస్టు విప్లవవారం ఉత్సవాలు జరపడానికి ఈ కమిటీ నిర్ణయించింది

ఆఫ్ఘన్ సరిహద్దు ప్రజలపై పాకిస్థాన్ విమానాల దాడి

పొరపాటున జరిగిందని విచారణ సంఘం నివేదిక

కరాచీ, జులై 30—

జూన్ 12 వ తేదీని పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులలో జరిగిన సంఘటనలను విచారించడానికినియమించబడ్డ ఉమ్మడి విచారణ సంఘం తననివేదికను తయారుచేసింది. పాకిస్థాన్ విమానాలకు చెందిన విమానం ఒకటి పొరపాటున తమ సరిహద్దులోనే నమావేశమైన ఆఫ్ఘన్ ప్రజలపై కాల్పులు సాగించడం జరిగిందని ఆ నివేదికలో పేర్కొనబడింది.

ఈ సంఘటన జరిగిన ప్రాంతాన్నంతటినీ పరిశీలించిన తరువాత ఈ విచారణ సంఘసభ్యులు తమ నివేదికలో ఇలా వ్రాశారు

"పాకిస్థాన్ సరిహద్దులకు 2100 గజాల దూరంలోవున్న లొగరగాయ్‌నగర ఈ సంఘటన జరిగింది. ఈ ప్రాంతంపై ఎగురుతున్న పాకిస్థాన్ వైమానికుడు వీరిపై కాల్పులు సాగించడం కేవలం పొరపాటువల్లనేకాని, కావాలని చేసింది కాదు. అందువల్ల పాకిస్థాన్ ప్రభుత్వంకాని, ప్రభుత్వోద్యోగులుకాని ఈ సంఘటనకు బాధ్యులు కారని మా విశ్వాసం

'ఈ సందర్భంలో 23 మంది మరణించారని, ఒకరు కానరావడంలేదని 24 మంది గాయపడ్డారని ఆఫ్ఘన్ ప్రభుత్వ ప్రతినిధివర్గం సూచించింది. పాకిస్థాన్ ప్రభుత్వం ఈ వివరాలను అంగీకరించింది

నష్టపరిహారం

ఈ సంఘటనకు నష్టపరిహారం ఎంత చెల్లించవలెనో ఇప్పుడే నిర్ణయించి ఈ సమస్యను శాంతంగా పరిష్కరించం చెయ్యవలసిందని పాకిస్థాన్ ప్రతినిధివర్గం పట్టుబట్టింది కాని, ఎంత పరిహారం కోరవలెనో వివరాలు తెలియనందున ఆఫ్ఘన్ ప్రభుత్వం, కాబూల్‌లో పాకిస్థాన్ రాయబారి ద్వారా రాయబారాలు జరిపి దానిని పరిష్కరించవలెనని సిఫారసు చెయ్యబడింది.

న్యూఢిల్లీనుంచి మనవిలేఖరి ఇంకా ఇలా వ్రాస్తున్నారు.

సర్దార్ అబ్దుర్రబ్‌నిష్తార్ నాయకత్వాన సంయుక్త విచారణలో పాల్గొన్న పాకిస్థాన్ ప్రతినిధివర్గం జులై 12 వ తేదీని మొగల్‌గాయ్‌పై దాడులు పచ్చుయంగతి నిజమే అని అంగీకరించిన ఆసంగతిని పాకిస్థాన్ ప్రభుత్వానికి తెలియపరచినట్లుతెలుస్తున్నది. ఈ సందర్భంలో తాము నామమాత్రంగా పరిహారం నిర్ణయించడానికి సిద్ధంగా వున్నామని, ఉభయదేశప్రభుత్వాల మధ్య ఇతోధిక సత్సంబంధాలు నెలకొనడమే తమ అభిమతమని, స్పష్టం చేస్తూ. పాకిస్థాన్ ప్రతినిధివర్గం ఈ దుస్సంఘటన జరిగినందుకు తమ ఆసమ్మతిని తెలియపరిచినట్లుగా తెలుస్తున్నది

ఈ సంబంధంలో న్యూఢిల్లీకి ఆఫ్ఘన్‌రాయబారికి పిలుపు వచ్చిందని తెలుస్తున్నది. ఆయన నేటి ఉదయం కాబూల్ బయలుదేరి వెళ్ళారు

చాలా రోజులనుంచి న్యూయార్క్‌లో చాలా ఎండలు కాస్తున్నవని జులై 29 వ తేదీన 97 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు అయిందని వార్త.

కృష్ణాజిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘం ప్రకటన

విజయవాడ, జులై 30—

పశ్చిమ కృష్ణాజిల్లాబోర్డు ఎన్నికల పెలక్షను కమిటీ క్రింద పేర్కొనబడ్డవారు ఆయా నియోజకవర్గాలకు కాంగ్రెసు అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చెయ్యాలని నిర్ణయించింది.

మైలవరం, జనరల్ 1 వెలుతురుపల్లి వెంకటేశ్వరరావు, రిజర్వు (హరిజన్) 2 దేవళ్ళ వెంకటరత్నందాను
కొండపల్లి జనరల్ 1 చిమ్మగడ్డ వెంకట సుబ్బయ్య
బెజవాడ జనరల్ 1 చెన్నుపాటి రామకోటయ్య.
కంకిపాడు, జనరల్ 1 కేసరనేని జనార్దనరావు. రిజర్వు (స్త్రీ) 2 మద్దాలి వెంకట సుబ్బమ్మ.
ఐల్లూరు జనరల్ 1 కొడాలి అచ్యుతరామయ్య
గన్నవరం జనరల్ 1 నాయు సుబ్బయ్య
ఉయ్యూరు జనరల్ 1 కొడాలి వీరాస్వామి
తిరువూరు జనరల్ 1 ముసునూరు వెంకటప్పయ్య, తిరువూరు రిజర్వు (హరిజన్) 2 పలచాసు అప్పయ్య
పీరవల్లి జనరల్ 1 దేవినేని రామకోటయ్య
పీరవల్లి రిజర్వు (క్రిష్టియన్) 2 అప్పికట్ల జోసెఫ్
గన్నవరం జనరల్ 1 బొబ్బా వాసుదేవ ప్రసాద రామయ్య
ఉయ్యూరు జనరల్ 1 కాకాని వెంకటరత్నం
కపిలేశ్వరపురం జనరల్ 1 తాతినేని సుబ్బయ్య
తుమంగూడెం జనరల్ 1 మాదల రాఘవయ్య
మాజేరు జనరల్ 1 అన్నేనేని అచ్యుత రామయ్య
మాజేరు రిజర్వు (ముస్లిం) 2 కొవ్వాలి అబ్బుసల్లీ
గోపవరం జనరల్ 1 దాసరి వెంకటసుబ్బయ్య
నందిగామ జనరల్ 1 రేపాల బుచ్చిరామ శేషయ్య శ్రేష్ఠి
నందిగామ రిజర్వు (స్త్రీ) 2 సూర్యదేవర అన్నపూర్ణమ్మ
కంచికచర్ల జనరల్ 1 చిమ్మలపాటి వెంకటప్పయ్య
పెనుగంచిప్రోలు జనరల్ 1 కాకాని వెంకట నర్సయ్య
మక్కపేట జనరల్ 1 మద్దినేని సూర్యనారాయణ
జగ్గయ్యపేట జనరల్ 1 బోలేపల్లి లక్ష్మీపతి
జగ్గయ్యపేట రిజర్వు (ముస్లిం) 2 సయ్యద్ అద్దుర్ ఖాదర్.

వస్తువుల రవాణాపై స్థానిక సుంకాలు

రద్దు చేయబడాలని తీర్మానం

న్యూఢిల్లీ, జులై 30—

వస్తువులు ఒకచోటినుంచి మరొకచోటికి స్వేచ్ఛగా రవాణా చేయడానికి గల అభ్యంతరాలన్నీ తొలగించబడాలని వాటిపై స్థానికంగా విధింపబడుతున్న అక్ట్రాయి సుంకాలు మున్నగునవి రద్దు చేయబడాలని ఇప్పట జరిగిన రవాణా సలహాసంఘం సమావేశంలో నేడు తీర్మానించారు. ఈ సమావేశానికి ఇండియా రవాణాశాఖామంత్రి శ్రీ యన్ గోపాలస్వామి అయ్యంగార్ అధ్యక్షత వహించారు

సన్నులు వసూలుచేసి తిరిగి యిచ్చే ప్రస్తుత విధానం రవాణా యిబ్బందులను తొలగించదలేదని పక్షంలో రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలు ఈ విషయాన్ని పరిశీలించి, ఇండియా ప్రభుత్వానికి అవసరమైన సూచనలు చెయ్యాలని సమావేశంలో కోరారు.

అపహృత వ్యక్తుల పునరుద్ధరణ

ఢిల్లీనుంచి ఆర్డినెన్సు ప్రకటన

న్యూఢిల్లీ, జులై 30—

రేపటితో అంతంకానున్న అపహృత వ్యక్తుల పునరుద్ధరణ ఆర్డినెన్సును ఇండియా ప్రభుత్వం తిరిగి ప్రకటించి, గాంధీజీ సిద్ధాంతాలపట్ల తనకు గల అచంచల విశ్వాసాన్ని నిరూపించింది. వచ్చే పార్లమెంటు సమావేశంలో ఈ ఆర్డినెన్సు చట్టం చేయబడుతుంది

1947 సంవత్సరంలో జరిగిన విషాద సంఘటనలనిమిత్తం, 1949 జూన్ 27 వ తేదీవరకు జరిగిన 20 నెలలలోను ఇండియా లో సంఘ సేవకులు 11,451 మంది అపహృత స్త్రీలను పునరుద్ధరించి పాకిస్థాన్‌కు పంపించారు. పాకిస్థాన్ నుంచి ఇండియాకు 5,846 మంది మాత్రం పంపబడినారు. 1949 జూన్‌లో సుమారు 45 మంది అపహృత స్త్రీలను మాత్రం పాకిస్థాన్ కనుగొనగలిగింది. మే 31 వ తేదీవరకు పాకిస్థాన్ అంతటిలో 3,801 మందిని మాత్రం తిరిగి స్వాధీనం చేసుకొనగలిగారు. ఇదేసమయంలో ఇండియానుంచి 10,818 మంది ముస్లిం స్త్రీలు పాకిస్థాన్‌కు పంపబడ్డారు. అయితే ఇండియాలో ఈ పునరుద్ధరణ కార్యక్రమం నిలిపివేస్తే పాకిస్థాన్‌లో ఈ పని అసలే మూలబడుతుంది. అందుచేత ఇండియా ఈ కార్యకలాపాలను కొనసాగించడానికే నిశ్చయించింది. మొదట ఈ ఆర్డినెన్సును ఇండియా 1949 జనవరి 31 వ తేదీనే ప్రకటించింది. మే ఆఖరువరకుగాని ఈ సందర్భంలో పాకిస్థాన్ ఆర్డినెన్సు ప్రకటించబడలేదు. పాకిస్థాన్‌లో అపహృత వ్యక్తుల పునరుద్ధరణ కార్యక్రమం త్వరితగతిని కొనసాగించబడగలదని వాగ్దానం చేయబడినట్లు ప్యాకిస్థాన్ అధికారులు చెప్పారు. ఏమైనా మానవ శ్రేయస్సు దృష్ట్యా ఇండియా తన కర్తవ్యాన్ని నిర్వహించడానికే నిశ్చయించింది.

రేడియో

(మంగళవారం, ఆగస్టు 2)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 7.30 మోపిదేవి రామచంద్రయ్య (గాత్రపాట). 8.0 ఇంగ్లీషులో వార్తలు; 8.15 విజయవాడ ఆర్కెస్ట్రా; 8.30 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి; (గాత్రపాట); 9.0 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.0 రాగరంజని (రికార్డులు). 1.30 ఇంగ్లీషులో వార్తలు; 1.40 రికార్డులు; 1.50 తెలుగులో వార్తలు. 2.0 గానసుధ (రికార్డులు); 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 2.45 ప్రసార సమాప్తి. సాయంత్రం 4.0 ప్రాథమిక విద్యార్థుల కార్యక్రమం; 4.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5.30 మోపిదేవి రామచంద్రయ్య (గాత్రపాట); 6.0 ఇంగ్లీషులో వార్తలు; 6.10 నాటిక ప్రకటనలు; 6.20 గిరాముంజరి రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 పి భువనేశ్వరి హైమవతి (గాత్రపాట) 7.45 సారంగి; 8.0 "ఎందిన ప్రేమ" (రూపకం); 8.30 మద్దులపల్లి లక్ష్మీ నరసింహశాస్త్రి (గాత్రపాట); 9.0 ఇంగ్లీషులో వార్తలు; 9.15 యూనివర్సిటీల కార్యక్రమం, 9.30 చిత్రావళి; 10.0 ప్రసార సమాప్తి

మద్రాసు

211.3 31.28 మీటర్లలో ఉదయం 7.1 స్వాగతం; 7.30 జి వి. కృష్ణమూర్తి (గాత్రపాట), 9.0 ప్రసారం సమాప్తి. మధ్యాహ్నం 1.40 సినిమా సంగీతము 3.0 ప్రసార సమాప్తి. సాయంత్రం 5.30 ఓ. వి. వెంకట్రామయ్య (గాత్ర పాట); 6.20 టి. వి. విశ్వనాథన్ (గాత్ర పాట); 7.30 గానమాలిక; 10.0 వాద్యసంగీతం, 10.30 ప్రసార సమాప్తి

41.34 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 8.30 పి కె రాజలక్ష్మి (గాత్ర పాట);

31.28 మీటర్లలో మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం, 1.0 మహిళామండలి, 1.30 తెలుగులో వార్తలు; 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం సాయంత్రం 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం;

60.98 మీటర్లలో సాయంత్రం 5.30 మద్రాసు "ఎ" వలె, 6.20 గానమంజరి; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.45 మద్రాసు "ఎ" వలె, 9.30 జి ఎ నటరాజయ్యర్ (గాత్ర పాట); 10.0 మద్రాసు "ఎ" వలె 10.30 ప్రసార సమాప్తి

1949 విరోధినామ సంవత్సర
శ్రావణ శుద్ధ సప్తమి
సోమవారం ఆగస్టు 1-వ తేదీ
సప్తమి ఉదయం 7.4 గంటలవరకు
స్వాతి నక్షత్రం రాత్రి 1-10 గంటలవరకు
వర్జ్యం: ఉ 7.0 నుంచి 8.28 గంటలవరకు

శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్యగారి అరెస్టు

అనకాపల్లి, జులై 30—

విశాఖజిల్లా కమ్యూనిస్టు నాయకుడు, ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీలో ప్రముఖవ్యక్తి శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్యగారిని నిన్న రాత్రి అనకాపల్లి తాలూకా మూలపేట గ్రామంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామచంద్రమూర్తి, స్పెషల్ బ్రాంచి హెడ్‌కాన్‌స్టేబుల్ శ్రీ వి అప్పలస్వామిగారలు అరెస్టు చేశారు. గత సంవత్సరం నుంచి కూడా రామలింగయ్యగారు పోలీసులకు పట్టుబడకుండా అజ్ఞాతంగా తిరుగుతున్నారు. అతనిని అప్పగించినవారికి తగిన బహుమతి ఇస్తామనికూడా ప్రభుత్వం ఇదివరలో ప్రకటించింది. శ్రీ రామలింగయ్యకు ఆశ్రయమిచ్చిన వ్యక్తినికూడా పోలీసులు అరెస్టు చేశారు.

కొన్ని రైళ్లలో మొదటి తరగతి రద్దు

మద్రాసు, జులై 30—

ఆగస్టు ఒకటవతేదీనుంచి మద్రాసు—విశాఖపట్నం పాసింజర్, చిత్తూరుగుంట కాకినాడ ఫ్యాసింజరు బళ్లలోను; మద్రాసు—బెంగుళూరు పాసింజర్ లోను, మద్రాసు రాయచూర్ పాసింజర్‌లోను, రాయచూర్ మద్రాస్ పాసింజర్‌లోను మొదటి తరగతిపెట్టెలు రద్దు చేయబడ్డవని అందువల్ల, ఈ రైళ్లలో రెండవ తరగతి, మూడవ తరగతి పెట్టెలుమాత్రమే వుండగలవని రైల్వే అధికారులు ప్రకటించారు

విజయవాడ మునిసిపాలిటీ బై - ఎలెక్షన్

విజయవాడ, జులై 30—

విజయవాడ మునిసిపాలిటీకి మొదటి వార్డులో జరిగిన బై-ఎలెక్షన్ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నరిసింద్ది చిరఅప్పలస్వామిగారు గెలిచారు. వారిపై పోటీ చేసిన ఇద్దరు ప్రత్యర్థులకు డిపాజిట్లు కూడా పోయినవి

మద్రాసు, జులై 31—

మద్రాసు ప్రధాని శ్రీ పి యస్ కుమారస్వామిరాజాగారు నేటి ఉదయం కోయంబత్తూరు నుండి తిరిగి వచ్చారు

ఆహార శాఖమంత్రి మిస్టర్ జె పి మాల్ రోన్ విక్టోరియా నేటి ఉదయం విమానంలో ఢిల్లీకి వెళ్ళారు.

కోమింటాంగ్ సైనిక స్థావరంపై కమ్యూనిస్టులదాడి

పోరు అనంతరం కాంటన్‌దళాల లొంగుబాటు

హాంగ్‌కాంగ్, జులై 30 —

300 మంది కమ్యూనిస్టులు నిన్న ఆకస్మికదాడిపూర్వకంగా హాంగ్‌కాంగ్‌కు 40 మైళ్ళ దూరంలో నున్న ఒక చైనీస్ నేషనలిస్టు సైనిక ప్రధాన కార్యాలయంపై ముట్టడి జరిపి, అక్కడి ఆయుధాలను వశపరుచుకొని పారిపోయారు.

ప్రధాన కార్యాలయంలోని ప్రభుత్వ సైనికులు మూడు గంటలపాటు కమ్యూనిస్టులను ప్రతిఘటించి ఆతర్వాత లొంగిపోయారు. ఈ ముట్టడిలో కమ్యూనిస్టులు చేతి బాంబులను ప్రయోగించారు.

నేషనలిస్ట్ సైనిక ప్రధాన కార్యాలయం చైనా నదీగట్టుమీద పోర్చుగీస్ కాలనీ మకావో సరిహద్దుకు వుంది.

హాంగ్‌కాంగ్‌లో పోలీసు బందోబస్తు

హాంగ్‌కాంగ్, జులై 30 —

బ్రిటిష్‌కాలనీలోని పోలీస్‌బలాల ఇన్‌స్పెక్టర్ జనరల్ మిస్టర్ జాన్‌స్టన్ నేడు ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ హాంగ్‌కాంగ్‌లోని పోలీసుల బలం, శిక్షణ, ధైర్యోత్సాహాలు అతి ప్రశంసనీయంగా వున్నవని, ఎప్పుడు ఎట్టి పరిస్థితి ఉత్పన్నమైనప్పటికీ ఎదుర్కొనదగు ఇంకో అస్త్రాలు కలవని అన్నాడు.

"అమెథిస్ట్" నౌక పలాయనం

చైనీస్ కమ్యూనిస్టుల నిర్బంధంనుంచి

హాంగ్‌కాంగ్, జులై 31 —

గత ఏప్రిల్‌నుంచి యాంగ్సీనదిలో ముందుకుగాని వెనుకకుగాని పోకుండా చైనీస్ కమ్యూనిస్టులచే ఆటకాయించబడిన బ్రిటిష్ ఫ్రిగేట్ నౌక "ఎమెథిస్ట్" నిన్న నదికి దిగువగా తప్పించుకొని పోవడానికి యత్నించగా కోస్తానున్న కమ్యూనిస్టు దళాలు తిరిగి తీవ్రంగా కాల్పులు జరిపినవని దూరప్రాచ్యంలోని బ్రిటిష్ నౌకాదళ కార్యాలయం ప్రకటించింది.

ఈ నౌకను ధ్వంసంచేసే ఉద్దేశంతో కమ్యూనిస్టులు పదేపదే ప్రయత్నించారు.

యాంగ్సీనదిలో అతి నిపుణంగా ప్రయాణం సాగిస్తూ కమ్యూనిస్టు కవచమ్ముం చెబ్బతినకుండ తప్పుకొని కియాంగ్‌సీన్ రేవు చేరుకొని అక్కడ తిరిగి కాల్పుల నెదుర్కొన్నది.

సురక్షితంగా బ్రిటిష్‌నౌకలను చేరుకొన్నట్లు "ఎమెథిస్ట్" నావికులు బ్రిటిష్ అడ్మిరాలిటీకి తెలియజేశారు

కమ్యూనిస్ట్ చైనాలో రాకపోకలు యథాతథం

న్యూ చైనా న్యూస్ ఏజన్సీ ప్రకటన

లండన్, జులై 28 —

కమ్యూనిస్టుల ఆధీనంలోగల చైనాలో షాంగ్‌హై, నాన్‌కింగ్, హాన్‌కౌ, టిన్‌సిన్‌ మొదలగు ఇతర నగరాలమధ్య రవాణా, రాకపోకలు పునః ప్రారంభం కావడమేగాక జోరుగా కొనసాగుతున్నవని న్యూ చైనా (కమ్యూనిస్టు) న్యూస్ ఏజన్సీ నేటిరాత్రి రేడియోలో ప్రకటించింది

టిబెట్‌నుంచి చైనీస్ ఉద్యోగుల బహిష్కృతి

కాంటన్‌కు లాసా అధికారుల సూచన

కాంటన్, జులై 30 —

కమ్యూనిస్టు వర్గాలు టిబెట్‌లో ప్రవేశించకుండా నివారించడంకోసం టిబెట్ అధికారులు లాసాలోని చైనీస్ ఉద్యోగులను దేశంనుంచి బహిష్కరించినట్లు ప్రెసిడెంట్ లీసుంగ్ జెన్‌కు నేడు అందిన ఒక తంతివార్త తెలుపుతున్నది.

నేషనలిస్టు మంగోలియన్,టిబెటియన్ వ్యవహారాల కార్యదర్శి ఈ చర్య అక్రమమని, విషమ పరిస్థితి తమకు తెలిసినరోజనే చర్యతీసుకొంటామని అన్నారు

పంచన్‌లామా పట్టాభిషేకం

చైనానుంచి క్వాన్‌చియో ప్రయాణం

కాంటన్, జులై 29 —

మంగోలియా టిబెట్‌లకు చైనీస్ ప్రభుత్వంచే నియమించబడిన ప్రతినిధివర్గాధ్యక్షుడు డాక్టర్ క్వాన్‌చియో నేడు ఇక్కడనుంచి పదవ పంచన్‌లామా పట్టాభిషేకాన్ని సందర్శించడం కోసం టిబెట్‌కు బయలుదేరివెళ్లారు.

మార్షల్ చాంగ్-కై-షేక్, ప్రెసిడెంట్‌లీసుంగ్ జెన్, ప్రధాని ఏన్‌సీషాన్‌లనుంచి, ఇంకా ప్రముఖ ప్రభుత్వోద్యోగులనుంచి పంచన్‌లామాకు కానుకలను కొనిపోతున్నాననికూడా డాక్టర్ క్వాన్ అన్నాడు

ఈయనతోకూడా టిబెట్ వ్యవహారాలలో అభిజ్ఞులైనవారు అయిదుగురు వెళుతున్నారు

అమెరికాలో విమాన ప్రమాదం

14 మంది మరణం

న్యూయార్క్, జులై 30 —

అమెరికాలోని పోర్టోరికో సమీపంలో ఈస్ట్రన్ ఎయిర్‌లైన్సువారి ఒక రవాణావిమానం ఆకాశంలో మరొక మిలిటరీ విమానంతో ఢీకొని నేలకూలింది. విమానంలోగల 14 మంది ప్రయాణీకులు మరణించినట్లు తెలుస్తున్నది.

కెమేరా పరాఙ్ముఖుడు బెర్నార్డ్ షా

లండన్, జులై 30 —

ఆకస్మిక ఆంగ్ల నాటక రచయిత జార్జి బెర్నార్డ్ షా గృహనిర్వాహకురాలు మొన్న గడచిన ఆయన జన్మదినోత్సవంనాడు సంప్రదాయం ప్రకారం పుట్టినరోజు రొట్టె ను తయారు చేస్తున్నానని చెప్పగా, ఈ రోజులలో 93 కొవ్వువత్తులనుకొనడానికి సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌కు కూడా తాహతులేదని షా సమాధానమిచ్చాడట (పుట్టిన రోజు చేసుకొనే వ్యక్తికి ఎన్ని సంవత్సరాలు వుంటే అన్ని కొవ్వు వత్తులను ఈ రొట్టె మీద వుంచి వెలిగించడం ఆచారం)

ఆయనతో ఇంటర్వ్యూచేసే ఉద్దేశంతో వచ్చిన అనేకమంది పత్రికా విలేఖరులు షా కార్నర్ (ఆయన గృహం వున్నచోటు) వద్దవున్న పచ్చికమైదానంలో ఎదురుచూస్తూ ఎదివుండి ఆయన ఎప్పటికీ బయటికి రానందున ఆశాభంగంతో తిరిగి వెళ్ళిపోయారు. నిన్న మధ్యాహ్నం మాత్రం షా మేడమీది కిటికీలోనుండి ఒక్కసారి కనిపించారు. ఇంతలో ఒక విలేఖరి ఆయన ఫోటో తీయడానికి తన కెమేరాను పైకి ఎత్తగా చప్పున ఆయన కిటికీ తెరమరుగునకు తప్పుకొని ఇంక మళ్ళీ కనిపించలేదు

షా నివసిస్తున్న వీధిలో నే వుంటున్న ఆయట్ సెయింట్‌లారెన్స్ పోస్టు మిస్ట్రెస్ మిసెస్ జేక్ జెల్లా షా దస్తూరీలోవున్న ఒక లేఖను ఒకనికి (సుమారు 14 రూపాయలు) అమ్మింది. ఫోటోలు తీయించుకోడానికి, నలుగురిలోకి రావడానికి షా ప్రదర్శిస్తున్న విముఖత్వం అంతా ఆయన కావాలనిచేస్తున్నదే అని తాను భావిస్తున్నాననీ, వృద్ధాప్యంవల్ల ఆయనలోని చురుకుతనం క్షీణిస్తున్నదనుకోవడం కేవలం అపోహ అని ఆమె వివరణ చేసింది ఆమె ఇంకా యిలా అన్నది:

"ఆయన తోటలోని తేనెపట్టు వద్దంచేపెట్టికి గతవారం కొంచెం మరమ్మతు అవసరమైందట అంతే; దానిని బాగుచేసేవానిని పిలుచుకుని పోవడానికి ఆయన రోడ్డుమీద దరదర నడిచివెళ్లారు షా నూరేండ్లు నిండేవరకు జీవించి తీరతారు"

(యు పి ఐ)

అట్లాంటిక్ రక్షణలో అమెరికా బాధ్యత

యాటంబాంబు ప్రయోగమేనట

వాషింగ్టన్, జులై 28 —

అట్లాంటిక్ రాజ్యాల సంయుక్త రక్షణ కార్యక్రమంలో యుద్ధతంత్రరీత్యా ప్రాధాన్యంగల కీలక స్థావరాలపై యాటంబాంబువేసే బాధ్యతే అమెరికాపై పెట్టబడవచ్చునని అమెరికన్ సైన్యాధ్యక్షులలో ఒకడైన జనరల్ ఓమర్ బ్రాడ్లీ నేడు అమెరికన్ ప్రతినిధుల సభకు చెందిన విదేశ వ్యవహారాల సంఘసమావేశంలో అన్నాడు

ఈ బాధ్యతను నిర్వహించడానికి అమెరికా అంగీకరించినపుడే ఈ రక్షణచర్యలలో అమెరికా అగ్రస్థానం కాగలదన్నాడు.

అమెరికన్ నౌకాదళం, పశ్చిమ యూరోపియన్ రాజ్యాల నౌకాదళాలు కలిసి అతి ముఖ్యమైన చర్యలను జరుపుతవనీ, బ్రిటన్, ఫ్రాన్స్, ఏటి సమీపస్థరాజ్యాలు తమకు దగ్గరగావున్న శత్రుస్థానాలపై విమానాలద్వారా ముట్టడులు జరపడానికి ఆకాశమార్గాల రక్షణకు నియుక్తం కాగలవనీ, స్వదేశ రక్షణను అమెరికా తన భూతల నౌకా వైమానిక దళాలు నెత్తిన పెట్టుకొనగలదనీ కూడా జనరల్ బ్రాడ్లీ అన్నారు.

అట్లాంటిక్ సంధికి ఇటలీ సెనేట్ ఆమోదం

రోమ్, జులై 29 —

ఇటలీ సెనేట్ నేటి ఉదయం అట్లాంటిక్ ఒడంబడికను ఆమోదిస్తూ చేసిన నిర్ణయాన్ని ధ్రువపరచింది

ఈ ధ్రువీకరణకు అనుకూలంగా 175 మంది, వ్యతిరేకంగా 81 మంది వోటుచేశారు.

ఒడంబడికను సమర్థిస్తూ ఇటాలియన్ ప్రధాని ఆల్చిడి డి గాస్పెరీ అరగంటసేపు ఉపన్యసించారు.

ఇతడు ఉపన్యసిస్తున్నంతసేపు వామపక్షాలవారు 'యుద్ధపిపాసుడు' 'దాసుడు' అని కేకలువేస్తూనే వున్నారు

లూజాన్ చర్చలలో ముందడుగు

శరణార్థుల విషయంలో అరబ్‌ల సుముఖత్వం

లూజాన్, జులై 29 —

పెక్కుమంది అరబ్ శరణార్థులను - తమ స్వస్థానాలకు రానిచ్చి తోడ్పడగలమని, ఇజ్రాయల్ కొత్త ప్రతిపాదనను తాము అంగీకరించవచ్చునని అరబ్‌ప్రతినిధులు నేడు వాదించడంతో పాలనుంచి ఇక్కడ సాగుతున్న సంభాషణలలో ఒక ముఖ్యపరిణామం ఏర్పడిందని చెప్పవచ్చు

ఈ కొత్త ప్రతిపాదనపట్ల నలుగురు అరబ్ ప్రతినిధివర్గాలు సుముఖ వైఖరిని చూపినవనీ, మంగళవారంనాడు తమ అభిప్రాయాన్ని అందజేయగలమన్నారనీ పాలస్తీనా రాజీ సాధకసంఘం ప్రతినిధి అన్నారు

అమృతసర్, జులై 28 —

కొన్నిరోజులనుంచి పరారీలోవున్న కమ్యూనిస్టు సర్దార్ రఘుపాల్‌సింగ్‌ను నేడు సి. ఐ. డి. పోలీసులు అరెస్టుచేశారు. తూర్పుపంజాబు ప్రజారక్షణ చట్టం ప్రకారం ఆయన డిటెయిన్ చేయబడినాడు.



తూర్పు ఆఫ్రికా "గాంధీ" పీటర్ కోయినాంజ్

సెప్టెంబర్ 7 వ తేదీని చెన్నపురికి రాక

మద్రాసు, జులై 30 —

తూర్పు ఆఫ్రికా ప్రముఖ విద్యావేత్త, కెన్యా ఆఫ్రికన్ యూనియన్ సభ్యుడు అయిన మిస్టర్ పీటర్ కోయినాంజ్ "ఇండియాకు, తూర్పు ఆఫ్రికాకు మధ్య సన్నిహిత సంబంధ బాంధవ్యాలను పెంపొందింపజేసే నిమిత్తం" ఆగస్టు 20 వ తేదీని మనదేశం వస్తున్నాడు.

ఈయన ఇండియాలోని ప్రముఖ విద్యాకేంద్రాల నన్నింటిని సందర్శిస్తాడు ప్రస్తుతం జరిగిన ఏర్పాట్ల ప్రకారం మిస్టర్ కోయినాంజ్ సెప్టెంబర్ 7 వ తేదీకి మద్రాసు వచ్చి, ఒక వారంరోజులపాటు చెన్నరాష్ట్రంలో పర్యటన చేస్తాడు.

చెన్నరాష్ట్రంలో ఈయన పర్యటన కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ లతో సంప్రదించి డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ తయారుచేస్తున్నాడు.

(మిస్టర్ కోయినాంజ్ జీవితచరిత్రను 'ఆంధ్రపత్రిక' నిన్న నే ఒక వ్యాసరూపంలో ప్రచురించింది — ఎడిటర్)

డబ్లిన్‌లో శ్రీ కృష్ణమీనన్

ఐర్లెండ్ అధ్యక్షునికి నియామక పత్రాల సమర్పణ

డబ్లిన్, జులై 30 —

లండన్‌లోని ఇండియన్ హైకమిషనర్ ఐర్లెండులో ఇండియా రాయబారి అయిన శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు ఇక్కడ ఐర్లెండ్ అధ్యక్షునికి తన నియామక పత్రాలను సమర్పించాడు

శ్రీ కృష్ణమీనన్ తాను విడిది చేసిన హోటల్ నుంచి అధ్యక్షుని ఇంటకు వెడుతూవుండగా కుంభవృష్టి కురిసింది

హోటల్‌వద్ద వీధి కిరుపైపులా సైనికదళాలు వుండబడినవి అనేక మంది ప్రజలు అక్కడ గుమిగూడి ఇండియా రాయబారికి సౌహార్దపూర్వకమైన స్వాగత మిచ్చారు. శ్రీ వి. కె. కృష్ణమీనన్ తన అంతరంగిక కార్యదర్శి శ్రీ పి. శ్రీనివాసన్ తోను, లండన్‌లోని తన కార్యాలయానికి చెందిన సైనిక, నౌకాదళాల ప్రతినిధులతోను కలిసి అధ్యక్షుని ఇంటకు వెళ్ళారు

డబ్లిన్‌కు ఆగమనం

డబ్లిన్, జులై 29 —

ఐరిష్ రిపబ్లిక్‌లో ఇండియా తొలిరాయబారిగా నియమించబడిన శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటిరాత్రి డబ్లిన్ చేరారు

ఐర్లెండ్‌లో తన రాయబారిని నియమించుకొనడం విషయంలో కామన్‌వెల్త్ దేశాలన్నింటిలోనికి ఇండియాదే అగ్రతాంబూలం.

ఒక్క బ్రిటన్‌కు తప్ప తక్కిన కామన్‌వెల్త్ దేశాలన్నిటికి ఐర్లెండ్‌లో వాటి హైకమిషనర్లే ఇప్పటికీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వారికి రాయబారిహోదాలేదు బ్రిటన్‌కు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగిని "బ్రిటిష్ ప్రతినిధి" అంటారు

శ్రీ కృష్ణమీనన్ బ్రిటన్‌లో ఇండియా హైకమిషనర్‌గా వుంటూ, డబ్లిన్‌లో ఇండియా రాయబారి పదవిని కూడా నిర్వహిస్తారు అయితే ఈ ఏర్పాటు తాత్కాలికమైనది మాత్రమే కాలక్రమేణ డబ్లిన్‌లో ప్రత్యేకంగా ఒక రాయబారిని నియమించడానికి ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది.

శ్రీ కృష్ణమీనన్ ఇక్కడకి రాగానే ఆయన చిరకాల మిత్రుడైన ఐరిష్ విదేశవ్యవహారాల శాఖామంత్రి మిస్టర్ సీన్ మెక్‌బ్రైడ్ స్వాగతమిచ్చారు. ఆయన మిస్టర్ మెక్‌బ్రైడ్‌కు అతిథిగా వుంటారు. ఈ మిత్రులు ఉభయులు లండన్‌లో ఒకరినొకరు కలుసుకొని దాదాపు 20 ఏళ్లయినదట

బొంబాయి విమాన ప్రమాద విచారణ పరిసమాప్తి

న్యూఢిల్లీ, జులై 30 —

మొన్న జులై 12 వ తేదీని బొంబాయి దగ్గర కూలిపోయిన విమాన ప్రమాద విచారణ సంఘం, నేడు పాలం విమానాశ్రయంలో తన విచారణను పూర్తి చేసింది

ఈ విచారణలో పాల్గొన్న డచ్ నిపుణులు అందరూ హాలెండుకు తిరిగి వెడుతున్నారు ఈ నివేదిక పదిరోజుల తరువాత ప్రకటింపబడగలదట

మిస్టర్ ఎం. ఎ. అన్సారీ అధ్యక్షతన ఆగస్టు 7 వ తేదీన కలకత్తాలో పశ్చిమబెంగాల్ ముస్లిమ్ మజ్లిస్ కార్యనిర్వాహకసమావేశం జరుగుతుంది.

ఇండియాలో చేరితే ఫ్రెంచి స్థావరాలకు స్వీయప్రభుత్వం

—ఢిల్లీ వాగ్దానం

న్యూఢిల్లీ, జులై 30 —

ఇండియన్ యూనియన్‌లో చేరిపోవడానికి ఫ్రెంచి ఇండియా స్థావరాల ప్రజలు సమ్మతించే పక్షంలో వాటిని స్వయం నిర్ణయాధికారయుత ప్రాంతాలుగా యూనియన్‌లో చేర్చుకొనడానికి సమ్మతించగలనని ఇండియా ప్రభుత్వం తెలియజేసినదని ఫ్రెంచి ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు మిస్యూర్ గోబర్ట్ ఇక్కడ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలియజేశాడు.

ఈ ప్రతినిధివర్గ సభ్యులు నిన్న నే ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను, ఇండియా విదేశాంగ శాఖ ఉద్యోగులను కలిసికొని, ఫ్రెంచి ఇండియా భవిష్యత్తు గురించి చర్చ జరిపారు

(ఫ్రెంచి ఇండియా ప్రజలకు ఇండియన్ పార్లమెంట్‌లో స్థానం కల్పించే విషయంలో రాజ్యాంగరీత్యా ఇండియా ప్రభుత్వానికి చిక్కు కలుగుతున్నదని రాబర్ట్ వక్కాణించాడు. దాదాపు ఏడు లక్షలమంది ప్రజలకు పార్లమెంట్‌లో ఒక్కొక్క ప్రతినిధి చొప్పున వుండాలని భారత రాజ్యాంగ విధాన పాఠంలో పొందుపరచబడింది. కాని ఫ్రెంచి ఇండియా జనాభా మూడు లక్షలు మాత్రమే ఈ విషయమై కూడా ఇండియా ప్రభుత్వం పరిశీలిస్తున్నదట

ప్రతినిధివర్గ సభ్యులు పుదుచ్చేరికి వెళ్ళిన పిమ్మట తాము ఇండియా ప్రభుత్వంతో జరిపిన చర్చలపై వ్యాఖ్యానాన్ని పుదుచ్చేరిలో సమావేశంకాగల మునిసిపల్ కాంగ్రెస్‌కు తెలియజేస్తారు ఇండియా ప్రభుత్వం తెల్పినదానికి సమ్మతించడమో, మానడమో నిర్ణయించవలసింది ఇదే ఫ్రెంచి ఇండియా ప్రజలందరికీ నేడు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ ఇదొక్కటే

ఈ ప్రతినిధివర్గంతోపాటు వచ్చిన ఫ్రెంచి రిపబ్లికన్ సెనేట్ సభ్యుడు శ్రీ పక్కిరిస్వామి పిళ్లై ఈ విషయమై ప్రసంగిస్తూ ఇండియా ప్రభుత్వం తెల్పినదానిని గురించి ఫ్రెంచి రిపబ్లికన్ పార్లమెంట్ కూడా అక్టోబర్ 21 వ తేదీన చర్చించగలదని అన్నాడు

ఫ్రెంచి ఇండియాలో ఇటీవల నిర్మించబడిన సోషలిస్టు పార్టీకి ఇండియన్ సోషలిస్టు పార్టీకి ఏమీ సంబంధంలేదని ఫ్రెంచి ఇండియాలో నానాటికి అధికమౌతున్న కమ్యూనిస్టు ప్రమాదాన్ని విరోధించడానికే ఈ పార్టీ నిర్మాణం జరిగిందని మిస్యూర్ గోబర్ట్ అన్నాడు.

పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం

డాలర్ల ఋణానికి ప్రపంచబ్యాంకి ప్రతినిధితో ఇండియా ప్రభుత్వం సమాలోచనలు

న్యూఢిల్లీ, జులై 30 —

దేశంలో ఇరిగేషన్ సౌకర్యాలు కలిగించగల కొన్ని పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం నిమిత్తం డాలర్ల అప్పును తీసికొనే విషయమై ఇండియా ప్రభుత్వం వర్క్సు శాఖ ప్రతినిధులు, ప్రపంచ బ్యాంకి సీనియర్ సభ్యుడు మిస్టర్ ఎ డి స్పాట్స్ వుడ్‌తో, నేడిక్కడ చర్చలు ప్రారంభించారు.

మిస్టర్ స్పాట్స్ వుడ్ నిన్నరాత్రి అమెరికా నుంచి విమానంలో న్యూఢిల్లీకి చేరుకున్నాడు ఆగస్టు మూడవతేదీ వరకు యిక్కడవుండి, అనంతరం ఆయన కలకత్తా వెళ్లగలడు.

న్యూఢిల్లీలో ఆయన వర్క్సుశాఖ కార్యదర్శి శ్రీ వి. జి. గోఖలేతోను సెంట్రల్ వాటర్ పవర్ ఇరిగేషన్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఖోస్లాతోను, కేంద్ర విద్యుచ్ఛక్తి సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎన్. అయ్యంగార్‌తోను చర్చలు జరుపుతున్నారు. భాక్రా, నంగాల్ ప్రాజెక్టుల విషయమై ఆయన తూర్పు పంజాబ్ ప్రభుత్వ ప్రతినిధులతో కూడా చర్చ జరుపుతారు.

కలకత్తాలో ఆయన దామోదర్‌లోయ కార్పొరేషన్ సభ్యులను కలిసికొని సంప్రదిస్తారు.

బొకారో థర్మల్ విద్యుచ్ఛక్తి ప్రణాళిక నిమిత్తం, మరి కొన్ని యితర ప్రాజెక్టుల నిమిత్తం ఈ కార్పొరేషన్ కూడా డాలర్లఋణం కోరింది.

ఆహారోత్పత్తికోసం చిన్నచిన్న ప్రణాళికలు

త్వరితంగా అమలుజరపడానికి అధికారుల ప్రయత్నాలు

మద్రాసు, జులై 30 —

ఆహార స్వయం సమృద్ధిని సాధించగల పెద్ద ప్రణాళికలను ఉన్నత ప్రభుత్వవర్గాలు పరిశీలిస్తున్న సమయంలోనే త్వరగా ఫలితం యివ్వగల చిన్న ప్రణాళికలను గురించి వివిధ డిపార్టుమెంటుల అధికారులు సంప్రదింపులు జరిపి వెంటనే అమలు జరపడానికి పూనుకున్నారు.

జిల్లా కలెక్టరు తమంతతాము కొనసాగించగల చిన్న ప్రణాళికలను గురించి మద్రాసు ఆహారశాఖ కమిషనర్ శ్రీ సి కె విజయరాఘవన్ మధుర, మలబారు, తిరునల్వేలి, తిరుచి కలెక్టరులతో సంభాషించారు ఈ ప్రణాళికలను త్వరగా అమలు జరపడానికి అవసరమైన సాధన సంపత్తిని గురించి కలెక్టర్లతో చర్చలు జరిగాయని డిప్యూటీసివిల్ సప్లయిస్ కమిషనర్ శ్రీ ఎస్. ఎస్ అరుణాచలం నేటి ఉదయం విలేకరులతో చెప్పారు.

మైనరు ఇరిగేషన్ ప్రణాళికల నిమిత్తం కలెక్టరు తమంతతాము మంజూరు చేయగల మొత్తం 7500 రూపాయలవరకు హెచ్చింపబడిందని ఆయన వివరించారు. నూతుల ప్రణాళిక క్రింద ప్రభుత్వం యిస్తున్న విరాళంకాక, పెద్ద నూతులు తవ్వించడానికి ఎటుగా వాయిదాలమీద తీర్చుకునే పద్ధతిలో రైతులకు అప్పులు కూడా ఇవ్వాలని సూచింపబడినట్లు చెప్పారు.

మలబారులో 2,000 ఎకరాలను సాగుచేయగల 25 మైనరు ఇరిగేషన్ ప్రణాళికలు ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేయగలదని, వర్షపు నీరు వృధాపోకుండా ఆనకట్టలు నిర్మించడానికి, వర్షాధారంతో సాగవుతున్న భూములకు ఎక్కువ నీటి సౌకర్యం కలిగించడానికి ఈ ప్రణాళికలు ఉపయోగిస్తాయి.

ఢిల్లీకి మద్రాసు అభ్యర్థన

మద్రాసు, జులై 30 —

మద్రాసు రాష్ట్రంలో లెవీకింగంటుపై కంట్రోల్ విధానాలను మార్పు చెయ్యడానికి, లేదా సడలించడానికి అంగీకరించవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని మద్రాసు ప్రభుత్వం కోరగలదని ఆహార శాఖా మంత్రి మిస్టర్ రోషి నేడు పత్రికా విలేఖరులతో అన్నారు.

ఢిల్లీలో ఆగస్టు 1 వ తేదీన జరగగల ఆహార శాఖామంత్రుల సమావేశంలో మద్రాసు ప్రభుత్వం కోరికను తెల్పగలనన్నారు.

"మద్రాసు రాష్ట్రానికి సాలీనా కేటాయించబడుతున్న నాలుగు లక్షల టన్నుల బియ్యం కాక, ఇంకా రెండు లక్షల టన్నులను రానున్న ఖరీఫ్ సంవత్సరంలో కేటాయించవలసిందని కోరగలను" అని కూడా ఆయన అన్నారు

ధోండ్‌వద్ద విమాన ప్రమాదం

వైమానికుని మరణం

పూనా, జులై 30 —

రాయల్ ఇండియన్ వైమానికదళానికి చెందిన ఒక విమానం నిన్న ఉదయం 11 గంటలకు పూనాకు దాదాపు 80 మైళ్ళ దూరంలో ధోండ్‌కు సమీపంలో నేలపై కూలిపోయి ధ్వంసమైపోయినదనీ, తత్ఫలితంగా దానిని నడుపుతున్న వైమానికుడు, పైలట్ ఆఫీసర్ గానన్, వెంటనే మరణించాడని పూనాలోని రాయల్ ఇండియన్ వైమానికదళ ప్రధాన కార్యాలయం ప్రకటించింది. విమానంలో వైమానికుడు ఒక్కడే వున్నాడట.

మద్రాసు హార్బరులో యిద్దరు అమెరికన్ నావికుల అరెస్టు

మోటారుకారు దొంగిలించారని ఆరోపణ

మద్రాసు, జులై 30 —

ఒక మోటారుటాక్సీని దొంగిలించారనే ఆరోపణపై మద్రాసు హార్బరులోగల ఒక ఓడలో యిద్దరు అమెరికన్ నావికులను నేడు పోలీసులు అరెస్టుచేశారు

గతరాత్రి పొద్దుపోయిన తర్వాత యిద్దరు నావికులు మరొక యిద్దరితో కలిసి ఒక టాక్సీలో నగరం మధ్యగల ఒక హోటల్‌కువెళ్ళి కాఫీకోసం నలుగురు టాక్సీదిగారు డ్రైవరు కూడా కారుదిగి అవతలకువెళ్ళాడు ఇదిచూచి డిక్ లిక్టీ, సెల్‌కిర్క్ అనే అమెరికన్ నావికులిద్దరు కారులో ఎక్కి నడిపించుకుపోయారట నేటి ఉదయం కారు తిరువత్తియూర్‌లోని అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ సమీపంలో తలక్రిందులుగా పడివుండగా దొరికింది. కారు చాలాభాగం చెడిపోయింది క్రైంబ్రాంచి ఇన్స్పెక్టర్ రామస్వామి, సబ్ ఇన్స్పెక్టర్ కన్నియప్పన్ నావికులజాడ తెలుసుకుని హార్బరులోగల ఒక ఓడలో వారిని అరెస్టు చేశారు. ఇంకా దర్యాప్తు జరుగుతున్నది

మద్యనిషేధంవలన నష్టపడినవారికి సహాయం

కన్ననూరు, జులై 28 —

మద్యనిషేధం కారణంగా మలబారులో వృత్తులు పోయిన కల్లు గీతగాండ్రకు వైనాడులో భూములు యిచ్చే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇందుకై సెంట్లమీద తీర్చుకునే వడ్డీలేని ప్రతివారికి రు 2000 లు అప్పుకూడా యిచ్చే విషయం ఆలోచనలో వున్నదని మద్రాసు విద్యాశాఖా మంత్రి శ్రీ మాధవమీనన్ ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ చెప్పారు

రష్యా, పాకిస్థాన్‌ల మధ్య వర్తక, వాణిజ్య సంభాషణలు ఆదివారంనాడు కరాచీలో ప్రారంభం కాగలవు.

31-7-49 తేదీన సమావేశమయిన హిందూస్థాన్ ఐడియల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్‌వారు 13 వ వార్షిక సమావేశమునకు కంపెనీ డైరెక్టర్ల బోర్డుకు అధ్యక్షులు శ్రీ జబ్బరుల్ అక్రాన్, శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహద్దుర్, చల్లపల్లి - జమీందారుగారు ఒసంగిన

ఉపన్యాసము

అయ్యా!

ఈ కంపెనీ 13 వ వార్షిక సమావేశమునకు హాజరయిన మీ అందరకు స్వాగతము 48 వ సంవత్సరమునకు కంపెనీయొక్క రిపోర్టు బేలెన్సుషీటులు మీకు అందించుట నాకెంతయు సంతోషముగానున్నది ఈ రిపోర్టు బేలెన్సుషీట్లు మీకు కొంతకాలము క్రిందటనే పంపబడివుండుటచేత మీ అనుమతితో వాటిని యిక్కడ చదివినట్లు గానే భావిస్తున్నాను

ఈ గతించిన సంవత్సరము చాలా ఒడుదుడుకులతో నిండినది ఎప్పటికప్పుడు సంవత్సరం పొడుగునా హైదరాబాదు పరిస్థితి క్రమేపి విషమిస్తూ మన అందరికీ ఆదుర్దా కలిగిస్తూ వచ్చింది ఈ సంవత్సరము పొడుగునా హైదరాబాదునుండి మాకు ఏమిన్ని వ్యాపారము రానే లేదు ఈ హైదరాబాదు సమస్య సత్వరంగా ముగియుట మనకందరికిని గొప్ప సంతోషకరమయినది

ఈ సంవత్సరములో రు 21,80,150 లకు కొత్త వ్యాపారము జరిగింది ఈ వ్యాపారము పెద్ద కంపెనీలు చేసిన వ్యాపారముతో పోల్చిచూస్తే కొద్దిగా కనుపించుమాట నిజమేగాని, శ్రేష్ఠమయిన వ్యాపారమును మాత్రమే సముపార్జింపవలెననే మా ఆశయము. మనకు చేరిన యెక్కువ వ్యాపారము సంవత్సరవారీ అర్ధసంవత్సరవారీగా ప్రీమియములు చెల్లబడితీయేది.

31 వ డిశెంబరు తేదీకి కంపెనీ వాల్యుయేషను ప్రొఫెసర్ కె. బి. మాధవ యం. ఏ. యఫ్. యస్. ఐ. ఏ. ఐ. ఏ. యాక్చుయరీ గారిచే చెయించబడినది ఈ వాల్యుయేషను రిపోర్టువలన కంపెనీ స్థితిగతులు చాలా ఉత్సాహకరముగా వున్నవని తెలుసుకుని మీ రందరు సంతోషించగలరు. 48 వ సంవత్సరములో మన కంపెనీ వడ్డీ—రాబడి 4.04 పర్సెంటు అయినప్పటికీ వాల్యుయేషను 3 పర్సెంటు చొప్పుననే చేయబడినది. ఇటువంటి కఠినతరమైన సూత్రములు అవలంబించబడినప్పటికీ వాల్యుయేషను ఫలితము రు. 33,081-11-10 లు సర్‌ప్లస్ అని తెలిపేయుటకు నేను ఆనందించుచున్నాను మీరు అందరుకూడా ఈ ఫలితముకు సంతోషిస్తారని ఆశించుచున్నాను ఈ విమర్శ సంవత్సరములో అగ్ని, మోటారు, వగయిరా జనరల్ భీమా వ్యాపారము కూడా చేయుటకు ఇండియా గవర్నమెంటువారిచేత కంపెనీ రిజిస్టరు చేయబడినది. ఈ వ్యాపారము ప్రారంభించుటకు మదరాసులో కంపెనీయొక్క ప్రిన్సిపల్ ఆఫీసు స్థాపించుటకు కావలసిన ఏర్పాటులన్నీ జరుగుతున్నవి. ఈ జనరలు వ్యాపారము ఈ సంవత్సరాంతమునాటికే ప్రారంభించగలమని ఆశిస్తున్నాను

జరుగుచున్న ఈ సంవత్సరములో మనవ్యాపారాన్ని వృద్ధి చేయుటకు చురుకయిన కార్యక్రమమును అనుసరిస్తున్నాము ఇంతవరకు సముపార్జిత ఫలితములు చాలా ప్రోత్సాహకరముగా యున్నవని నేను చెప్పగలిగినందుకు సంతసించుచున్నాను ఈ సంవత్సరము చివరివరకు ఇట్లు సక్రమముగా జరిగితే జనరలు భీమా వ్యాపారము ప్రారంభించడమే కాకుండా జీవిత భీమా వ్యాపారములోకూడా గొప్ప రికార్డు చూపించగలమని ఆశిస్తున్నాను. ఈ ప్రకారముగా మన సంస్థను వృద్ధిలోకి తీసికొని రాగలందులకు మనషేర్‌హోల్డర్లు అందరూ, వారి సంపూర్ణ సహకారమును యివ్వగలరని నేను ఆశిస్తున్నాను.

ప్రపంచములోని పరిస్థితులు అతివేగముగా మారిపోతున్నవి. యిప్పటికిప్పుడు కొత్త సమస్యలు ఒకదానికంటె ఒకటి క్లిష్టతరములైనవి యెదుర్కొనవలసివస్తున్నది మన పూర్వ అనుభవం కొన్ని సంవత్సరములుగా యెదుర్కొన్న అవసరము లేనన్ని సమస్యలు మనకు నానాటికి వస్తున్నవి ప్రస్తుతము యూనియన్ పార్లమెంటు ముందువున్న ఇన్సూరెన్సు బిల్లుమీద జరగబోయే నిర్ణయముల సాధకబాధకములపై మనము ఆలోచన చేయవలసి వస్తున్నది. అది చివరికి యేరీతిగా ఉద్భవించునో ఇప్పుడే మనకు తెలియదు మేనేజిమెంటులోని వారు కొంత పోటీ కొంత ప్రోత్సాహకర్వము చూపిస్తే తప్ప యేవ్యాపారము వృద్ధిపొందదు కనుక జీవిత భీమా వ్యాపారముకూడా ఒకరి స్వాధీనములోవుంటే వృద్ధిపొందదని నా అభిప్రాయము. ఆ ఒక్కరు గవర్నమెంటువారవచ్చు. లేకపోతే మార్కెట్టును స్వాధీనము చేసుకొన్న ఒకరిద్దరు వ్యక్తులు కావచ్చు చిన్నచిన్నవయినప్పటికీ సరిగా మేనేజిమెంటు చేయబడిన సంస్థలు పెద్దవాటితోకూడా అవి చేయుపనిలోను, అవి కలిగించు భద్రతలోను సమానంగాపోటీచేయగలవు ఇన్సూరెన్సులో తప్ప మరి యే యితర రంగములోను లేదని చెప్పవచ్చు కనుక రాబోవు భీమా చట్టమునకు యెమెండుమెంట్లలో మేనేజిమెంటువారి ప్రమోటర్ల కర్తృత్వమును తుంచే అనవసరమయిన నిబంధనలు గవర్నమెంటువారు చేయకుందురని నమ్ముచున్నాను.

మనదేశములో భీమా వ్యాపారము యింకను వృద్ధిపొందవలసి వున్నది. అమెరికాలో ఆర్థిక వ్యవస్థ "ఉయ్యాలనుండి స్మశానమువరకు భీమాయే" అనే నినాదాన్ని ఆధారము చేసుకొని వున్నది మనము దీనికి చాలా దూరములో వున్నాము మన దేశపు ఆర్థిక వ్యవస్థ యెప్పటికప్పుడు మారుతూ హిందూ సమిష్టి కుటుంబము విచ్ఛిన్నమగుచున్న యీ రోజులలో మనముకూడా యీ సిద్ధాంతాన్ని అనుసరించక పోయినట్లయితే తప్పక అధోగతిపాలు కావలసి వచ్చును. కనుక మీ మీ వర్గములలో యీ భీమా ఆదర్శములు అన్నీ ప్రచారము చేయగలందులకు మిమ్ములను కోరుచున్నాను.

ఈ గత సంవత్సరములో మాతో సహకరించి వ్యాపార అభివృద్ధికి తోడ్పడిన కంపెనీ ప్రతినిధి సోదరులకు, ఆఫీసర్లకు, సిబ్బందికి మా ధన్యవాదాలు అర్పిస్తున్నాము. ఈ కొద్ది మాటలతో యీ కంపెనీయొక్క రిపోర్టు అక్కౌంట్లు బేలెన్సు షీటులకు మీయొక్క ఆమోదమును కోరుచున్నాను.

యస్. ఆర్. వై. శివరామప్రసాద్ బహద్దర్,
డైరెక్టర్లబోర్డు అధ్యక్షులు.

భారత ప్రభుత్వం

డిస్పోజల్స్

ఎక్స్‌పాన్‌డెడ్ మెటల్ షీట్లు అమ్మకము

అనేక సైజులలో ఇ యస్ డి ఆర్/కుర్లా/కలకత్తాలలోవున్న ఎక్స్‌పాన్‌డెడ్ మెటల్ షీట్లుకొని తీసికొనిపోవుటకు, డబుల్ సీల్డు కవర్లలో టెండర్లు పంపుకొనవలెను. టెండర్లమీద టెండరు నెం. డి జి డి/యస్ ఆర్/-34870/యం యం హెచ్ -IV అని నోటు చేయవలెను

టెండర్లు విక్రయించిన ఫారములలోనే పంపుకొనవలెను. సెట్టు 1 కి రూ 5/- లు మనియార్డరుద్వారా, లేక క్యాషుగా చెల్లించి, ఈ టెండరు ఫారములు న్యూ ఢిల్లీ, మద్రాసు, కలకత్తా కాన్పూరు, బొంబాయిలలోని డిస్పోజల్సు ఆఫీసులలో పొందవచ్చును టెండరు ఫారములు, సామాను వివరము, టెండర్లకు సూచనలు, టెండరు ఓపెనింగ్ తేదీ, సేలు కండిషన్‌లు, ఇన్స్పెక్షన్ ఏర్పాటు వగైరా వివరములు వుండును

టెండర్లు డైరెక్టరు జనరల్ ఆఫ్ డిస్పోజల్స్ యం యం అండ్ హెచ్ డైరెక్టరేటు, షాజహాన్ రోడ్డు న్యూ ఢిల్లీ అని అడ్రసుచేస్తూ, 25-8-1949 తేదీన మధ్యాహ్నం 4 గంటల లోపుగా చేరునట్లు పంపుకొనవలెను.

డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిస్పోజల్సు,
న్యూ ఢిల్లీ.



ఆభరణాలు - రిస్టువాచీలు

రు 10,000/- లు విలువగలవి.

ఉచితంగా ఇవ్వివేయబడుతున్నవి.

ప్రసిద్ధిపొందిన మా బాలకులా తైలం నెలరోజులు తెల్లవెంట్రుకలను సహజంగా నల్లబరచడమే కాకుండా తెల్లవెంట్రుకలు పెరగకుండా శాశ్వతంగా నిరోధించగలదు. తలవెంట్రుకలు ఉంగరాలు చుట్టుకొని నల్లగా నిగనిగలాడుతూ ఉండడమేకాకుండా కుదురు రాలిపోకుండా చేస్తుంది కొత్తవెంట్రుకలను పెంచడమే కాకుండా, కంటికికూడా మంచిది ... వారికి మంచిదని సిఫారసు చేయబడింది ... ఒక సీసా వెల రు 2-8-0 లు ... మూడు సీసాలతో ... రు 6-8-0 లు ... ఒక సీసా తెప్పించుకొన్నవారికి ఒక వ్యాపీ మూగ చెవిగడియారం, ఒక చేతి ఉంగరం, ఒక మినర్వా న్యూ కోయిహానూర్ పేన ఉచితంగా ఇవ్వడానికి కంపెనీ నిర్ణయించింది ఆలస్యం కాకముందే నేడే వ్రాయండి

THE HILSON WATCH IMPORT CO BARA KOTHI MEM (A F M) DELHI

గొంతు నొప్పి
జ లు బు
ఇన్‌ఫ్లుయెంజా
నివారణకు
మీకు కావలసింది
బాధోప-
శమనం



కలిగించే క్రిమివిధ్వంసకసాధనం పెప్స్

శక్తివంతమైన ఒక పెప్స్ బిళ్లను సేవించి, అది ఎంత త్వరలో దాని సారం బాధోపశమనం కలిగిస్తుందో పరీక్షించండి. పెప్స్ మిక్కిలి శక్తివంతమైనవి. క్రిమి సంహారకములైన దీని ఆవిరి శ్వాసతోపాటు గొంతుక రొమ్ము, శ్వాసకోశంలో ప్రవేశించి, క్రిములను సంహరించి, బాధోపశమనం కలిగిస్తుంది. గొంతువాపు, మంట, పుండ్లు మున్నగువాటిని నివారించి సులభంగా శ్వాస రానిస్తుంది

PEPS

పెప్స్ అంటే ప్యూర్ ఆంటి థ్రోట్ అండ్ చెస్ట్ పెల్లెట్స్

ఏజంట్లు: మెసర్స్ వాచా అండ్ కో., నైనియప్పనాయక్ వీధి, మద్రాసు

ఆంధ్ర ఫోటో హౌస్

బీసెంటు రోడ్డు, విజయవాడ

ఫీల్డు కెమేరాలు, ప్లేటు కెమేరాలు,
బాక్స్ కెమేరాలు, రోల్ ఫిలింలు,
ప్లేట్లు-పేపర్లు-అన్నిరకముల
ఫోటో సామానులు-హోల్ సేలు-రిటైలుగాను
దొరుకును

వివరములకు వ్రాయండి

రాబోవు ప్యాక్సురా 13/14 హెచ్ పి. కాంపెల్, హారిజాంటల్, కొత్త యింజన్‌లు 12/13 అండ్ 16/17 హెచ్ పి నేషనల్ హారిజాంటల్ యింజన్‌లు లభించును. ఆగస్టు ఆఖరుకు తెలిపిన యీయబడును.

వివరములు

ఆర్. నారాయణ్ అండ్ కో.,

20, లింగచెట్టివీధి, మద్రాసు—1.

అద్దెకు

గోదావరి రైల్వే స్టేషనుకు సమీపంలో ఆర్యాపురంలో గోదావరినది గట్టున చేరి ఫ్యాక్టరీలకు, మిల్లులకు అనుకూలమైన సుమారు 1,500 చ॥ గజముల స్థలం

వివరాలకు:

"కృష్ణభవన్"

దానవాయిపేట :: రాజమండ్రి

కొద్ది పెట్టుబడితో
కుటీరపరిశ్రమలు ప్రారంభించండి

24 కుటీర పరిశ్రమలను గురించి చక్కని బొమ్మలతో తయారు చేయబడిన మా తాజా పుస్తకాలకు వ్రాయండి. ఈ పరిశ్రమలకు కావలసిన ముడిపదార్థాలు అవి ఎక్కడ దొరకేది, పరిశ్రమను ప్రారంభించడానికి కావలసిన పెట్టుబడి, ఉత్పత్తులను అమ్మేవిధానం, లాభసాటిగల ఉపాయాలు పూర్తిగా ఈ పుస్తకములో పొందుపర్చబడినవి వెల 1-8-0 పోస్టేజి అదనం

A DEWAN CHAND & CO
(10) Opp G P O P B 260 DELHI

లితో ప్రింటింగ్

[illegible] కొద్దిపాటి రేట్లకు త్వరగా అందజేయగలవారము

వివిధములు ఇతర పరిశ్రమలు బహువర్ణాలలో కావలసిన

వాల్ పోస్టర్లు

ఫోటో [illegible]
[illegible] తక్కువ ధరలు
ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే
క్రింది విలాసానికి వ్రాయుము:
ది వారణాసి లితో వర్క్సు
పోస్ట్ బాక్స్ నం. 2 శివకాశి ఎస్. ఐ. ఆర్.

నిజాం విదేశాంగశాఖ మాజీ కార్యదర్శి

హైద్రాబాదుకు పునరాగమనం

(మన విలేఖరి)

సికింద్రాబాద్, జులై 29—

హైద్రాబాదు ప్రభుత్వంలో లోగడ విదేశ వ్యవహారాల కార్యదర్శిగా పనిచేసిన మిస్టర్ జహీర్ అహమ్మద్ నగరానికి తిరిగివచ్చారు. ఇండియాపై నిజాం ప్రభుత్వం చేసినఫిర్యాదు సందర్భంలో మొయిన్ నవాజ్ జంగ్ ప్రతినిధివర్గానికి సలహాదారుగా ఆయనను మిత్రరాజ్యసమితి పారిస్ సమావేశానికి లాయిక్ అలీ ప్రభుత్వం పంపించింది. ఆయినా ఆయన ప్రభుత్వాజ్ఞలను పాలించడం మినహా మరేమీ చేయలేదని తెలుస్తున్నది.

మిస్టర్ జహీర్ అహమ్మద్ తనకు అప్పగించబడిన సొమ్మును సరిగా లెక్కలు చెప్పాడనికూడా జనరల్ చౌదురి విలేకరులకు చెప్పారు. లండనులో గల హైద్రాబాదు ప్రభుత్వం నిల్వను స్వాధీనం చేసుకోడానికి ఆస్పటల ఇండియాలో హైకమిషనర్‌కు మిస్టర్ జహీర్ తోడ్పడినట్లు కూడా తెలుస్తున్నది.

ప్రస్తుతం నిజాం విదేశాంగశాఖ ఏర్పాటు నందున ఆయన వెక్రటేరియట్‌లో చేరేది లేనిది యింకా తెలియలేదు. లోగడ ఆయన హోంశాఖా కార్యదర్శిగాకూడా పనిచేశారు. హైద్రాబాదు ఏజన్సీగా పనిచేసిన వెంకటలక్ష్మణరెడ్డితో కలిసి లక్షల దోచుకున్న పోలీసువాళ్ళను స్వయంగా అన్వేషించి పట్టుకున్నారుకూడా. దీని ఫలితంగానే హోం శాఖనుంచి ఆయనను విదేశాంగశాఖకు మార్చివేశారు. సర్ అమీన్‌జంగ్ జీవిత విశేషాలను ఆయన ఇంగ్లీషులో రచించి పుస్తకరూపంలో ప్రచురించారు.

మాజీ హిందూ మంత్రులకు స్వేచ్ఛ

ఆస్తుల ట్రాన్స్‌ఫర్ రద్దుచేసే నిబంధనావళి క్రింద ప్రకటించబడిన పట్టికనుంచి, పోలీసు చర్యకు ముందు 15 రోజులపాటు సంస్థాన మంత్రులుగా పనిచేసిన శ్రీ శంకరరావు పుల్కీకర్, గోవిందరావు చక్కీకర్‌ల పేర్లను తొలగించారు. శ్రీ రామాచారి, శ్రీ జె. వి. జోషీలు రాజీనామాచేయగా, వీ రిద్దరు పోలీసుచర్యకుముందు 15 రోజులు మంత్రులుగా పనిచేశారు. పోలీసుచర్య ముగియగానే ఇతర మంత్రులతోపాటు వీరినికూడా ఇండ్లలోనే నిర్బంధించివుంచారు. దర్యాప్తు పూర్తికాగానే వారిపైగల నిర్బంధాలను పూర్తిగా రద్దుచేసి స్వేచ్ఛను ప్రసాదించారు.

అసిస్టెంట్ టెక్స్‌టైల్ కమిషనర్

మద్రాస్ బకింగ్‌హామ్ మిల్లులో పనిచేస్తున్న మిస్టర్ వి. కె. ఎరాడీని హైద్రాబాదుకు అసిస్టెంటు టెక్స్‌టైల్ కమిషనర్‌గా నియమించారు. ఆగస్టు 1 వ తేదీన ఆయన ఛార్జీ తీసుకొనగలడని తెలుస్తున్నది.

కాశీంరజ్వీ డిఫెన్సు

సలహాలిచ్చే నిమిత్తం

లండన్ బారిస్టర్ నియమించబడ్డాడా?

కరాచీ, జులై 30—

లండన్ బారిస్టర్ మిస్టర్ జి. డి. రాబర్ట్స్ నేడిక్కడనుంచి బయలుదేరి బొంబాయిమీదుగా హైదరాబాద్ వెళ్ళారు. కాశీంరజ్వీ విచారణలో డిఫెన్సుకు సహాయ పడేనిమిత్తం ఆతని బంధువులు ఈయనను నియమించారని తెలుస్తున్నది.

తన డిఫెన్సుకు విదేశీయుల తోడ్పాటును కాశీంరజ్వీ అభిలషించినట్లు తనకేమీ తెలియదని కరాచీలోని ఇండియన్ హైకమిషనర్ కార్యాలయ ప్రతినిధి నేడు తెలియజేశారు.

షోయబుల్లా హత్యకేసులో ఖాశీంరజ్వీతోపాటు ముద్దాయిలైన మసీహ్‌ఖాన్, మోహిన్ రాజాలకు లోగడ నైజాంహైకోర్టులో జడ్జిగా పనిచేసిన మిస్టర్ ముస్తఫా ఖాన్ డిఫెన్సు న్యాయవాదిగా పనిచేయడానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది. న్యాయవాదిగా పనిచేయడానికి తన హక్కును ఇందుకోసం ప్రత్యేకంగా నియమించబడిన ట్రిబ్యునల్‌కు తెలియజేశారు. ఆగస్టు 1 వ తేదీన ట్రిబ్యునల్ సమావేశమైనపుడు ఈ షరతును అంగీకరించబడితే ఆయన న్యాయవాదిగా పనిచేయగలరు.

మసీదుల ముందుగా మేళతాళాలతో ఊరేగింపులు

జరుపుకోవచ్చునని

హైదరాబాద్ ప్రభుత్వ ప్రకటన

సికింద్రాబాద్, జులై 30—

బహిరంగ స్థలాలను, రహదారులను గుండాను మేళతాళాలతో ఊరేగింపులు జరుపుటకు దేశ ప్రజానీకానికి హక్కుకలదనే విషయాన్ని హైదరాబాద్ ప్రభుత్వం గుర్తించి మసీదుల ముందు మేళం వాయించకూడదనే పూర్వ నిబంధన లన్నిటిని రద్దు చేసిందని నేడొక ప్రకటన చెయ్యబడింది.

బయటి వారి జోక్యం లేకుండా ప్రార్థనలు జరుపుకోడానికి ముస్లిములకు హక్కుకలదనే విషయాన్ని కూడా ప్రభుత్వం గుర్తించిందని ఏ ఒక్క వర్గానికి చెందిన మత సంబంధమైన హక్కుంలోను జోక్యం చేసికొనడం ప్రభుత్వ విధానం కాదని ఈ ప్రకటనలో వివరించబడింది కూడా.

టెక్స్‌టైల్ కంట్రోల్ రద్దు అసంభవం — ఢిల్లీ విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, జులై 30—

ప్రస్తుత పరిస్థితులలో టెక్స్‌టైల్ కంట్రోల్ విధానాన్ని మార్చుకొనవలసిన అగత్యంలేనట్టు ఇండియా ప్రభుత్వం విశ్వసిస్తున్నది. అందువల్ల ఈ కంట్రోలును రద్దుచేసే ఉద్దేశమేదీలేదని పార్లమెంటరీ శాఖ నేడొక ప్రకటన చేసింది.

వస్త్రాలపై కంట్రోలును అమలు పరచడానికి వస్త్రాలను పంపిణీ చెయ్యడానికి నియమింపబడిన సిబ్బంది విషయంలో లోగడనే కొన్ని సర్దుబాట్లు చెయ్యబడినవని ఇక ముందుకూడా అవసరమైన సర్దుబాట్లు చెయ్యబడగలవని ఈ ప్రకటనలో వివరించబడింది.

ఈ ప్రకటనలో ఇంకా క్రింది వివరంగా పేర్కొనబడింది:

"మిల్లులలో గుట్టలుగా బట్టలుపేరుకుపోతున్నవని, విపరీతంగా సరుకులు నిల్వ చెయ్యబడుతున్నవని, ప్రకటించబడిన వార్తలు పూర్తిగా నిజంకాదు. కొన్నికొన్ని మిల్లులలో మాత్రం ఇలా సరుకు నిల్వచెయ్యబడుతున్నమాట వాస్తవమే. ప్రస్తుతం 361 మిల్లులలో వస్త్రాలు నిల్వవున్న మిల్లులు 46 మాత్రమే. రెండు నెలలలో ఉత్పత్తి చెయ్యబడిన సరుకు కంటె ఎక్కువ సరుకు ఈ మిల్లులలో నిల్వవున్నదన్నమాట. ఇట్టి పరిస్థితులలో మిల్లులను మూసివేస్తున్నామని యజమానులు తమ పనివారికి నోటీసు యివ్వడం కూడా జరిగింది. ప్రభుత్వం వీటికి తగు ఏర్పాట్లను చేసి, స్థితిగతులను చక్కదిద్దుతున్నది. అప్పుడే ఆయిదు మిల్లుల యజమానులు తామిచ్చిన నోటీసులను ఉపసంహరించుకున్నారు కూడా.

'ఇప్పటి కంట్రోల్ విధానం ప్రకారం, దేశావసరాల నిమిత్తం ఉత్పత్తి చెయ్యబడేసరకు ఎవరెవరికి ఎంతెంత సరఫరా చెయ్యబడాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుంది కాని, ఆయా రాష్ట్ర సంస్థానాలలోనివారు నిర్దిష్టమైన ఏదో ఒక గడువులోపల ఆ సరకు కొనుక్కోక పోయినట్లయితే, దానిని యితరవిధాల విక్రయించుకొనడానికి అవసరమైన యేర్పాట్లను కలుగజెయ్యడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది. అందువల్ల ప్రభుత్వం ఉత్తరువు జారీచేసిన తేదీ లగాయతు ఒక నెలరోజులలోగా, ఆయా ఏజన్సీలు ఆ సరకును కొనుక్కోక పోయినట్లయితే, మిల్లులు తమ యిష్టవచ్చినవారికి ఆ సరకును విక్రయించుకోవచ్చు. కాని, వారు రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాల వద్దనుంచి పైసెన్సులు పొందిన వ్యాపారస్తులై వుండాలి. ఈ మధ్యనే ఢిల్లీలో సమావేశమైన రాష్ట్ర, సంస్థాన ప్రధానులతో సమాలోచించిన పిమ్మటనే ఈ యేర్పాటు జరిగింది.

'ఇలా జరిగిన అమ్మకాల విషయం ఎప్పటికప్పుడు రాష్ట్రీయ, సంస్థాన ప్రభుత్వాలకు నివేదించాలి. ఏ పరిస్థితిలోను చిల్లర ధరలు మించి వసూలు చేయడానికి ఈ విధంగా బొంబాయి, అహమ్మదాబాదులలో దొమ వ్యాపారులు వాణిజ్యం సాధించడానికి బొంబాయి ప్రభుత్వం సమ్మతించింది.

"ప్రతి ప్రాంతంలోను తగినంతమంది చిల్లర వర్తకులు వుండేట్లుగా పంపిణీలను విస్తృతం చేయవలసిందిగా రాష్ట్రీయ, సంస్థాన ప్రభుత్వాలకు సూచించబడింది. మామూలుగా బట్టల వర్తకం చేస్తున్నవారు విరివిగా ఈ వస్త్రాలను అమ్మేటట్లు చూడాలని శిఫారసు చేయబడింది.

దిగుమతుల తగ్గింపు

అత్యవసర వస్తువుల దిగుమతి చేసుకోడానికి గాను డాలర్లను, తదితర సాధన సంపత్తిని నిలవ వుంచుకోవాలనే దృష్టితో, విదేశాలనుంచి దిగుమతి అయ్యే వస్త్రాలను, నూలును పరిమితం చేయడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

వస్త్రాలపై ఎగుమతి సుంకం పూర్తిగా రద్దు గావించబడింది. ఏప్రాంతానికైనా జరిగే ఎగుమతులకు సాధ్యమైనంతవరకు గరిష్ఠ ధరలను ఆమోదించడానికికూడా నిర్ణయించబడింది. కొంతకాలం నుంచి 20 వ నెంబరువరకు నూలు, వస్త్రాల ఎగుమతికి ధారాళంగా లైసెన్సు లివ్వబడుతున్నవి.

"ఇటీవల పాకిస్థాన్ ప్రభుత్వంతో ఇండియా ప్రభుత్వం చేసుకున్న ఒడంబడిక ప్రకారం పాకిస్థాన్‌కు జరిగే వస్త్రాల ఎగుమతులు ఓపెన్ జనరల్ లైసెన్సుక్రింద చేర్చడానికి నిశ్చయించబడింది. అందుచేత త్వరలోనే ఇండియానుంచి నూలు, వస్త్రాల ఎగుమతులకు గిరాకీ తగినంతగా కలదని ప్రభుత్వం విశ్వసిస్తున్నది.

ప్రస్తుతం ఇండియా ప్రభుత్వం చేసిన నిర్ణయాలవల్ల మిల్లులలోగల వస్త్రాల నిల్వలు తగ్గిపోగలవని ప్రభుత్వం భావిస్తున్నది.

ఎక్కువగా సరుకు నిల్వవున్న మిల్లుల విషయం తరుచు ప్రభుత్వం పరిశీలిస్తూ అవసరమైన చర్యలను అవసరమైనప్పుడల్లా ప్రభుత్వం తీసుకుంటుంది."

అహ్మదాబాదులో బట్టలమిల్లులమూసివేత

అహ్మదాబాదు, జులై 30—

సరకు విపరీతంగా నిలవవుండి పోయినందున ఇక్కడి రెండు బట్టల మిల్లులు పూర్తిగా మూసివేశారు. మరి రెండు మిల్లులలో కొంత భాగం మూసివేయబడ్డాయి. ఇందువల్ల దాదాపు 6000 మంది కార్మికులు కాలపరిమితి లేకుండా మూసివెయ్యడానికి అధికారులు నిశ్చయించినారు

ఆగస్టు ఒకటవ తేదీన నాగపూరులో ప్రారంభం కానున్న రాష్ట్రీయ ఆహారశాఖ మంత్రుల మహాసభ [illegible] ప్రతిపత్తికి ఆహారధాన్యాల కోటాలు తగ్గించే విషయం చర్చించబడగలదని తెలుస్తున్నది

[illegible] ప్రవండ వ్యాపారసంస్థల అమెరికా యూనియన్ [illegible] తమ వ్యాపారాలకు [illegible] వివాదం ఆర్బిట్రేషన్‌కు పంపుటకు అంగీకరించినవి.

లెజిస్లేటివ్ కౌన్సిల్స్‌లో స్థానాల ప్రత్యేకింపు

రాజ్యాంగ పరిషత్తులో చర్చల నిలుపుదల

న్యూఢిల్లీ, జులై 31—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు నిన్న ఉదయం డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతను రాజ్యాంగ పరిషత్తు భవనంలో సమావేశమైంది. ఆ సమావేశంలో నవభారత రాజ్యాంగ పాఠంపై జరిగిన చర్చా వివరాలను అందినంతవరకు 'ఆంధ్రప్రభ' నిన్ననే ప్రకటించింది. మిగతా వివరాలను ఇప్పుడు ప్రకటిస్తున్నాము. —ఎడిటరు

నవభారత రాజ్యాంగ పాఠంలో 150 వ సూత్రంపై ఆచార్య రంగా ప్రసంగిస్తూ రచనా సంఘం ప్రతిపాదనను బలపరచారు. ఈ సందర్భంలో రాజ్యాంగ రచనాసంఘం వివేచనవంతమైన నిర్ణయం చేసిందని ఇప్పుడు రాష్ట్రాలలో కౌన్సిలు వుండాలని అందులో వివిధవర్గాలవారికి ప్రాతినిధ్యం ఇవ్వాలని సభవారు నిర్ణయించనందున మిగతా వివరాలను పార్లమెంటు నిర్ణయానికి వదలి పెట్టడం సమంజసమేనని సమర్థించారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ప్రసంగిస్తూ, రాజ్యాంగ రచనా సంఘం ప్రతిపాదనను బలపరిచారు.

ఏమైనా ఈ సందర్భంలో పార్లమెంట్‌లో ఒక శాసనాన్ని ప్రతిపాదించేటప్పుడు అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను, హక్కులను కనుగొని వాటిని సమగ్రంగా పరిశీలించడంకోసం ప్రభుత్వం ఒక ఉపసంఘాన్ని నియమించగలదని ఈ పరిస్థితులలో డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదన సమంజసమైనదని అన్నారు.

శ్రీమతి పూర్ణిమా బెనర్జీ ప్రసంగిస్తూ విస్తారమైన విషయం ఏమీ తెలియకుండా విస్మరించడం కష్టమని అన్నది.

శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ ప్రసంగిస్తూ కౌన్సిల్ సభ్యులను రాష్ట్రీయ గవర్నర్‌గాని, యూనియన్ అధ్యక్షుడుగాని యావజ్జీవిత సభ్యులుగా నియమించాలని పేర్కొన్నారు.

ఈయనే ఇదివరకు ఒకసారి ప్రసంగిస్తూ ఎన్నికలోను నియోజకాధికారంవల్ల భారతీయ నాగరికత ఉత్తమ సంప్రదాయాలన్నీ ధ్వంసమై పోతాయని చెప్పిన సంగతి పాఠకులకు విదితమే.

చర్చకు డాక్టర్ అంబేద్కర్ జవాబు చెబుతూ అసెంబ్లీ, కౌన్సిల్ సభ్యత్వాలను, నిష్పత్తిని గురించి, వాటి నిర్మాణ బాధ్యతను పార్లమెంటుకు అప్పగించడాన్ని గురించి సభ్యులు చేసిన విమర్శలకు జవాబు చెప్పిన తరువాత అధ్యక్షుడు ప్రసంగిస్తూ ఈ సందర్భంలో రాజ్యాంగరచనాసంఘాన్ని నిందించవలసిన పని ఏమీలేదని అన్నారు. అంతట ఈ సూత్రాన్ని గురించి తరువాత చర్చించవచ్చునని సభవారు అంగీకరించినట్లు డాక్టర్ అంబేద్కర్ ప్రకటించారు.

రాష్ట్రాలలో కౌన్సిల్ అసెంబ్లీ సభల సంయుక్త సమావేశాలకు సంబంధించిన 17 వ సూత్రంపై చర్చ శ్రీ టి. టి. కృష్ణమాచారిగారి సలహాపై నిలిపివేయబడింది.

అంతట అసెంబ్లీ రాష్ట్రీ శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదించే పద్ధతిని, పార్లమెంటు ఆమోదించిన శాసనాలను ప్రెసిడెంటు ఆమోదించే పద్ధతిని నవరిస్తూ 175 వ సూత్రానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన సవరణను రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది. అంతటితో సభ సోమవారం ఉదయం 9 గంటలకు వాయిదా వేయబడింది.

రాజ్యాంగపరిషత్తు సభ్యులకు పెట్రోలు కరువు

న్యూఢిల్లీ, జులై 31—

సెనేటువంటి రాజ్యాంగ పరిషత్తులో శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ప్రసంగిస్తూ రాజ్యాంగ పరిషత్తు సభ్యులకు పెట్రోలు కొరత మనుగుతుంది. (నవ్వులు) ఈ సందర్భంలో అధ్యక్షుని నుద్దేశించి ఆయన ఇలా ప్రశ్నించారు. "ఒక వారంలో రాజ్యాంగ పరిషత్తు సభ్యులు పెట్రోలుకొరతనుబట్టి యిస్తున్నారు. వారిమీద క్రమశిక్షణచర్య తీసుకోవలసిందని మీ సిబ్బందికి ఎవరికైనా ఆదేశం చేశారా?" 'ఈ అసెంబ్లీకి సంబంధించిన ఒక ఉద్యోగి సభ్యులపై ఇటీ చర్య తీసుకున్నారు' రాజేంద్రప్రసాద్ నా సిబ్బంది ఎవ్వరికి నేను ఇలాంటి ఉత్తరువులు జారీచేయలేదు. ఆయినా నేను ఈ సంగతిని ఎంచి దర్యాప్తు చేస్తాను.

'సాన్ మెరినో' ఆర్థిక దిగ్బంధం?

రోమ్, జులై 30—

మధ్య ఇటలీలోని పర్వతోద్యానవనం "సాన్ మెరినో"ను దిగ్బంధించి ఆంక్షలు విధించగలదని ఇటలీ బెదిరిస్తున్నది.

ఇక్కడి 'సాన్ మెరినో' ప్రజాస్వామికులకు ఆ ఇన్నీ [illegible] ఎన్నికలు [illegible] స్వాధీనం [illegible] సాన్ మెరినో గ్రాండ్ కౌన్సిల్ ఇక్కడ ఒక 'జూదశాల'ను ప్రారంభించడానికి నిర్ణయించింది. ఇటలీ కవాటం పుట్టిస్తున్న యాత్రికులను ఆకర్షించే మార్గమిది. దీనిని ప్రతిఘటిస్తున్నారు. దీనితో ఈ విషయము ఇటలీ 'గ్యాంబ్లింగ్' ప్రస్తావించదలచినట్లు తెలుస్తున్నది.

చెన్నపురి

మద్రాసు, జులై 30—

వాషర్‌మన్‌పేటలో గల శ్రీ త్యాగరాయచెట్టి హైస్కూల్ విధికి విలువైనకట్టడం శ్రీ నల్లతంబి మొదలియారు 25000 రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ మ్యూజిక్ నిధి సేకరించడం కోసం శ్రీ దండపాణిదేశికర్ గారిచే ఏర్పాటు చేయబడిన సంగీత సమ్మేళనం నిన్నటితో ముగిసినది.

మంచినీటి సరఫరా మురుగు సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి మద్రాసు కార్పొరేషన్‌కు ప్రభుత్వం రు 14,20,000 లను అప్పుగా మంజూరు చేసింది.

తిరువత్తియూర్ హైస్కూలులో గల హిందూ బాలికా పాఠశాలలో విస్తృతపరచబడిన సందర్భంలో నిన్న సాయంత్రం శ్రీమతి సీతాలక్ష్మి కుమారస్వామి ప్రారంభోత్సవం చేసింది. మ్యూజిక్ లోకాధికారి శ్రీ డి. కిన్నయ్య నాయుడు పాఠశాలను హైస్కూలుగా మార్చడానికి ఒక నిధిని ఏర్పాటు చేసి సభలోనే రు 2000 విరాళంగా యిచ్చారు.

360 చ॥ అడుగుల చొప్పున 60 ఎకరాలు గల స్థలంలో [illegible] పట్టిలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

యుద్ధ సమయంలో బర్మాలో నష్టపడిన భారతీయులు

నష్టపరిహార మిప్పించాలని విజ్ఞప్తి

మద్రాసు, జులై 30—

బర్మా, బ్రిటిష్ ప్రభుత్వాలతో రాయబారాలు జరిపి యుద్ధసమయంలో బర్మాలో నష్టపడిన భారతీయులకు నష్టపరిహారం ఇప్పించాలని దక్షిణ భారత వాణిజ్యసంఘం నియమించిన కమిటీ ఇండియా ప్రభుత్వ విదేశాంగశాఖకు విజ్ఞప్తిచేసింది.

తమ సర్వస్వం బర్మాలో పెట్టుబడిపెట్టి యుద్ధసమయంలో జపాను ఆక్రమణకింద కోటానుకోట్లు నష్టపడిన భారతీయుల దుస్థితినిగురించి ఇండియా ప్రభుత్వానికి వివరించి, యుద్ధనష్టాలసంఘం తమ విచారణ పూర్తిచేసి రెండేళ్ళయినా ఇంతవరకు ఏమీ చేయలేదని విజ్ఞప్తిలో పేర్కొన్నారు. నష్టాలకు గురిఅయినవారిలో అధికాంశం మధ్యతరగతికి చెందినవారని, వారికోర్కెలు న్యాయమైనవేనని వివరించారు.

బర్మాతో నష్టపడిన బ్రిటిష్ వ్యాపారస్థులకు కోటిపౌనుల విరాళం ఇవ్వబడగలదని పార్లమెంటులో సర్ క్రాఫర్డ్ క్రిప్స్ ప్రకటించాడని, యుద్ధసమయంలో నష్టపడిన బర్మా ప్రజలకు బ్రిటన్‌నుంచి నష్టపరిహారం రావాలని 1945 లో బర్మా పార్లమెంటు తీర్మానించినదని వివరించారు.

భారతీయ ప్రముఖులు, బర్మా సైనికాధికారులు ఆమోదించిన భూవర్గ విధానం మున్నగు చర్యలవల్ల భారతీయుల ఆస్తులు నష్టమైనవని, నష్టాలను భరించేశక్తిగల బ్రిటిష్‌కంపెనీలతో మధ్యతరగతికి చెందిన సర్వస్వం కోల్పోయిన భారతీయులకే పరిహారం కోరడానికి హక్కు కలదని స్పష్టపరిచారు.

నష్టపరిహారాలకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించవలసిన బాధ్యత బ్రిటన్‌కు కలదని, భారతీయుల నష్టాలవిషయమై వెంటనే దర్యాప్తు చేయడం అవసరమని, ఏ దేశానికి చెందినవారికి ఏమి ఏర్పాట్లు చేసినప్పటికీ సంక్షేమం సరళనకు ప్రయత్నించడం ఎంతమాత్రం ఉచితంకాదని విజ్ఞప్తిలో భావించారు.

మిలిటరీ గవర్నర్ పదవి విరమించబోడట

నిజాం పత్రికలలో ప్రకటితమైన సిలివార్తల ఖండన

సికిందరాబాద్, జులై 30—

హైదరాబాద్ సంస్థానంలో మిలిటరీ ప్రభుత్వ సంస్థ త్వరలోనే సమాప్తి చెందబడుతుందని మిలిటరీ గవర్నర్ హైదరాబాద్‌నుంచి వెళ్ళిపోతారని పత్రికలు ఇటీవల ప్రచురించిన వార్తలను ఖండిస్తూ, నేడొక ప్రకటన వెలువడింది

ఢిల్లీలో మరొక పదవిని స్వీకరించే నిమిత్తం మిలిటరీ గవర్నర్ వెళ్ళిపోతున్నాడనీ, మిలిటరీ ప్రభుత్వస్థానే మరొక ప్రభుత్వాన్ని యేర్పాటు చేయాలని ఇండియా ప్రభుత్వం తలపోస్తున్నదని పత్రికలలో ప్రచురించబడింది

హైదరాబాద్‌లో స్థానికసంస్థల ఎన్నికలు

పోటీచేసే విషయమై పరిశీలనకు స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

సికిందరాబాద్, జులై 30—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామిరామానంద తీర్థ నేడు మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌదురిని కలిసికొన్నారు.

మునిసిపాలిటీలు, ఇతరస్థానికసంస్థలకు జరుగగల ఎన్నికలలో పోటీ చేసేవిషయం పరిశీలనకు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అత్యవసర కార్యవర్గ సమావేశం ఆగస్టు రెండవ తేదీన జరుగగలదు

[illegible] ఇండియా రాయబారి పదవిని విరమించి మిత్రరాజ్యసమితి [illegible] పైనాటీల వాక్కుల ఉపసంఘంలో ఇండియా ప్రతినిధిగా వ్యవహరించిన శ్రీయుత [illegible] ఇండియాకు తిరిగి చేరారు.

1949 ఆగస్టు నెలలో స్వాతంత్ర్య దినము నిమిత్తం 6¼ వంతు ప్రత్యేక తగ్గింపు ధరలు



వి. పి. పి. ద్వారా గడియారములు అందమైన స్ట్రాప్, పెట్టెతో పంపబడును. పోస్టేజి, ప్యాకింగ్, సేలుటాక్సు ఛార్జీలు అదనము.

Shree Bombay Watch Co.,

160, Hornby Road, FORT, BOMBAY.

GOVERNMENT OF INDIA

DISPOSALS

టెండరు నోటీసు

ఇంజనీరింగు స్టోర్సుడిపో అవడిలోనున్న నెం. 227 పంపుసెట్లు (8 రకముల అమెరికను మేక్) జనరల్ పర్పస్ సుమారు 16'×12'×4', రాల్స్‌గలు, 1" అండ్ 1½" (6, 10, 12 గేజ్) కొని తీసికొనిపోవుటకు. సీల్డు టెండర్లు, డబుల్ కవర్లలో పంపుకొనవలసినది

కవరుపైన వ్రాయవలసిన వివరము :- టెండరు నెం. ఆర్ సి యం/కలెక్షన్ 44/యం. యస్. 2.

దాఖలు చేసుకొనవలసిన ఆఖరుతేదీ :- 23-8-1949 మధ్యాహ్నం 3 గంటలకు.

టెండర్లు బహిరంగంగా పరీక్షించుతేదీ.- 23-8-1949 సాయంత్రం 4 గంటలకు.

ఆఫర్లు వొప్పుదలకు - 22-9-1949 తేదీవరకు గడువు గలదు.

డిపాజిట్ సొమ్ము :- టెండరు విలువమీద 10% ఇంపీరియల్ బ్యాంకు/రిజర్వు బ్యాంకు/గవర్నమెంటు ట్రెజరీ/ సబ్ ట్రెజరీల ద్వారా డిపాజిట్టు క్రింద జమకట్టవలెను. నగదు లేదా టెండరుకు జతపరచవలెను బ్యాంకి డ్రాఫ్టులు, చెక్కులు అంగీకరించబడవు

అమ్మకము పారము కాన్. 117 లోని నిబంధనలు, షరతుల ప్రకారము జరుగును. వీనిని ప్రతి డిస్పోజల్సు ఆఫీసులోను చూడవచ్చును

రొక్కముగా రూ ½/- లు కట్టినచో టెండర్లకు సంబంధించిన యావత్తు వివరములు, స్టోర్సు వివరములతోసహా రీజనల్ కమీషనరు (డిస్పోజల్సు) మద్రాసు ద్వారా పొందవచ్చును. టెండరు ఫారము ఇతరులకు మార్చరాదు.

రీజినల్ కమీషనర్ (డిస్పోజల్స్)
సదరన్ సర్కిల్,
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్స్,
ఎస్ప్లనేడ్, మద్రాసు.

సుగంధ [illegible]
5 రోజులుపరిమళముగ్గారం
[illegible]

కుష్ఠు ★ బొల్లి
మా నూతన చికిత్సకు వివరములకు
రెడ్డి అండ్ కో (రిజిస్టర్)
గోపాలపురం, తూ గో జిల్లా [illegible]

స్వతంత్ర బ్లాక్ మేకింగ్ కంపెనీ, విజయవాడ

(స్వతంత్ర ప్రైవేట్ ఫౌండ్రీ వారి ఆఫీసు ప్రక్కన)

20/380, ఏలూరురోడ్డు, బకింగ్‌హామ్‌పేట (పి. ఓ.), విజయవాడ.

అచ్చుకు ఎక్కువలుతో హాఫ్‌టోన్ అండ్ లైన్ బ్లాక్సు, సినిమా స్లయిడ్స్, బ్రాస్ వైర్ బోర్డు, రబ్బరు స్టాంపు, కలరు బ్లాక్సు వగైరాలు త్వరలో తయారుచేసి యివ్వగలము.

మా ప్రత్యేకతను ఒకసారి పరీక్షించండి. వివరములకు పైఅడ్రసుకు వ్రాయండి

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express" Press, Old Madras Club Compound 'CLUB HOUSE', Mount Road Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 180
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు మంగళవారం
2-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

పరారీలో వున్న గాంధీజీ హంతకులలో ఒకని అరెస్టు

గ్వాలియర్, ఆగస్టు 1—

గాంధీజీ హత్యాభియోగంలోని ముద్దాయిలలో పరారీలోనున్న ముగ్గురిలోను ఒకడైన గంగాధర శఖారామ్ దండవాతే నేటి తెల్లవారు జామున పోలీసులచే అరెస్టు గావించబడినాడు. ఇక గంగాధర మాధవ్, సూర్యదేవశర్మ దొరకవలసి వున్నారు.

చైనీస్ కమ్యూనిస్టుల కొత్త ముట్టడి

కాంటన్, ఆగస్టు 1—

చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు దాయువ్య దిశనున్న కాన్సూ రాష్ట్రంలోనికి నేడు కొత్త ముట్టడి ప్రారంభించినవని, గత రెండు మాసాలుగా కమ్యూనిస్టులను దిటాయిస్తున్న ముస్లిం సేనాని జనరల్ మాపుఫెంగ్ సైన్యాలను విచ్ఛిన్నం చేయడానికే ఈ కొత్త ముట్టడి ప్రారంభింపబడిందని తెలుస్తున్నది.

(కొరిజా ర్తల టూకడటీఫో)

లెజిస్లేటివ్ కౌన్సిల్ అధికారాల నిర్ధారణ

అసెంబ్లీ ఆమోదించిన బిల్లును మూడు నెలలలోగా కౌన్సిల్ కూడా ఆమోదించాలన్న సవరణకు రాజ్యాంగ పరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

శాసనాలు చేయడంలో రాష్ట్రాలలోని లెజిస్లేటివ్ కౌన్సిల్స్‌కు గల అధికారాలకు సంబంధించిన ఇండియా నూతన రాజ్యాంగంలోని 172 వ క్లాజు నేటి రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో ఆమోదింపబడింది.

రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లును లెజిస్లేటివ్ కౌన్సిల్ మూడు నెలలలోగా చర్చించి ఆమోదించవలసి వుంటుందని, అసలు క్లాజుకు డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన సవరణ మార్పుకు శ్రీ టి. టి. కృష్ణమాచారి చేసిన సూచనలోపై క్లాజు ఆమోదించబడింది.

నేటి ఉదయం ప్రారంభమైన ఇండియా రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో నూతన రాజ్యాంగంలోని 172 వ క్లాజుపై దాదాపు మూడు దివసాల సేపు చర్చ జరిగిన పిమ్మట డాక్టర్ అంబేద్కర్ సవరణతో ఆమోదించబడింది. శాసనాలు చేయడంలో రాష్ట్రాలలోని లెజిస్లేటివ్ కౌన్సిల్స్‌కు గల అధికారాలకు సంబంధించిన విషయాలు ఈ క్లాజులో పేర్కొనబడినవి.

ఆర్థిక ఆదాయాలకు సంబంధించిన బిల్లులు గాక మిగతా బిల్లులను చర్చించి చేయడంలో లెజిస్లేటివ్ కౌన్సిల్ అధికారాలను తగ్గించడానికి డాక్టర్ అంబేద్కర్ ఈ క్లాజుకు ఒక సవరణ ప్రతిపాదించారు.

అసలు క్లాజు డాక్టర్ అంబేద్కర్ సవరణ ప్రకారం ఒక బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన తరువాత దానిని లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదానికి పంపించగా దానిని కౌన్సిల్ తిరస్కరించవచ్చు లేదా ఆ బిల్లు కౌన్సిల్‌లో ప్రతిపాదించిన తేదీ లగాయతు మూడు నెలలపాటు చట్టంలేకుండా కాలయాపన చేయవచ్చు లేక కొన్ని సవరణలతో ఆమోదించిన సందర్భంలో దానికి అసెంబ్లీ తిరిగి అంగీకరించవచ్చును. ఈ సవరణలతోగాని లేక సవరణ లేకుండాగాని ఆ బిల్లును తిరిగి అసెంబ్లీ ఆమోదించి తిరిగి కౌన్సిల్‌కు పంపినా దానిని లెజిస్లేటివ్ కౌన్సిల్ తిరస్కరించవచ్చు లేక మూడు నెలలలోగా ఆమోదించకపోయినా లేక అసెంబ్లీ ఆమోదించని సవరణలతో తిరిగి ప్యాసు చేసినా అప్పుడు అసెంబ్లీ ఆమోదించిన ప్రకారం ఆ బిల్లును ఉభయ సభలు ఆమోదించినట్లు పరిగణించడం జరుగుతుంది. ఇలాంటి వివాదగ్రస్తమైన బిల్లుపై అసెంబ్లీ, లెజిస్లేటివ్ కౌన్సిల్ సమిష్టి సమావేశంలో అంతిమ నిర్ణయం జరుగగలదని అసలు క్లాజులో సూచితమైవుంది.

ఈ సవరణను గురించి డాక్టర్ అంబేద్కర్ వ్యాఖ్యానిస్తూ బ్రిటిష్ పార్లమెంటు విధానాన్ని తాము ఈ సందర్భంలో అనుసరిస్తున్నామని అన్నారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్ ఒక బిల్లును ఆమోదించవలసిన మొదటిసారి కాలపరిమితిని రెండు నెలలనుండి మూడు నెలలకు పొడిగించాలని శ్రీ టి. టి. కృష్ణమాచారి దానికి ఒక సవరణ ప్రతిపాదించారు.

శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ సవరణను వ్యతిరేకిస్తూ అసలు లెజిస్లేటివ్ కౌన్సిల్ అనేది వుండవలసిన అవసరం లేదని, దానికి గల అధికారాలు తప్పక ఉన్నాయని అంటూ అసలు క్లాజులో సూచితమైనట్లుగా వివాదగ్రస్తమైన బిల్లుపై రాష్ట్ర శాసనసభల సమిష్టి సమావేశంలో అంతిమ నిర్ణయం జరగడమే సముచితమని అన్నారు.

ప్రొఫెసర్ శిబ్బన్‌లాల్ సక్సేనా, డాక్టర్ అంబేద్కర్ సవరణను బలపరచగా మిర్ తాజ్ మహల్ హుస్సేన్ కూడా సవరణను బలపరచారు.

మిస్టర్ వజీరుద్దీన్ సవరణకు వ్యతిరేకిస్తూ లెజిస్లేటివ్ కౌన్సిల్ అధికారాలను పరిమితం చేయడం తగదని, దీనివలన అనేక ప్రమాదాలు సంభవించ గలవని హెచ్చరిక చేశారు.

సర్దార్ హుకుంసింగ్ సవరణకు వ్యతిరేకిస్తూ డాక్టర్ అంబేద్కర్ సూచన ప్రకారం శాసన సభల కార్యక్రమం త్వరితంగా జరగడానికి వీలుండదని అన్నారు. డాక్టర్ పంజాబ్ రావు దేశముఖ్ మాట్లాడుతూ అసలు లెజిస్లేటివ్ కౌన్సిల్స్ అవసరం లేదని వీటికి వివరీతంగా ధనం వ్యయం చేయడం దండుగ అని విమర్శించారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ సవరణను బలపరుస్తూ అసలు లెజిస్లేటివ్ కౌన్సిల్స్ అవసరం లేదని అధిక సంఖ్యాకులు వాదిస్తున్నప్పుడు వాటికి విపరీతాధికారాలు ఇవ్వకూడదని, కాగా వీటిని వలెనే సంపూర్ణంగా ఎరిగిపెంచడం ఉచిత మని అన్నారు.

పండిట్ హృదయనాథ కుంజ్రూ మాట్లాడుతూ ఈ సవరణను అంగీకరించడంవలన లెజిస్లేటివ్ కౌన్సిల్ వ్యవహారాలు సగుణాలుగా కాగల విధంగా జరుగగలవని హెచ్చరిక చేశారు.

శ్రీ వి. ఐ. మునుస్వామిపిళ్లై మాట్లాడుతూ లెజిస్లేటివ్ కౌన్సిల్స్‌కు తగు అధికారాలు లేని సందర్భంలో అనేక వెనకబడిన జాతులకు విపరీతమైన నష్టం కలుగుతుందని హెచ్చరిక చేశారు. ఆచార్య ఎస్. జి. రంగా మాట్లాడుతూ అంతలు లెజిస్లేటివ్ కౌన్సిల్ అవసరంలేదని అన్నారు. అప్పుడు వ్యతిరేకవాదాలను విని సునుతు ఎన్నిక శాసనసభలు నిలువునని విమర్శించారు. శ్రీ శ్యామానందన్ సహాయ్ మాట్లాడుతూ అంకాలు లేకుండా అలంకారాల్యం ఎందుకు శాసనసభలు నిర్మాణం చేయకూడదంటూ దీని అంతటి వద్దవేయకపోవడమే ఉత్తమమని అన్నారు.

[మిగతా 2 వ పేజీలో]

లాయర్లకు గాంధి టోపీలు

న్యూఢిల్లీ, జూలై 31—

పాటియాలా, తూర్పు పంజాబు సంస్థానాల యూనియన్ ప్రధాని సర్దార్ జ్ఞానసింగ్ నేడు ఇచ్చట జరిగిన పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, గాంధీ టోపీలు పెట్టుకొని కోర్టులకు లాయర్లు హాజరు కావచ్చునని పాటియాలా హైకోర్టు ఉత్తరువు చేసినట్లు వెల్లడించారు.

ఇండో-చైనాలో పరిష్కారానికి ఫ్రాన్సు యత్నం: కొత్త ప్రతిపాదనలతో పిగ్నాన్ ప్రయాణం

న్యూఢిల్లీ, జూలై 31—

ఇండో-చైనా వివాద పరిష్కారానికై కొనసాగుతున్న ప్రయత్నాలకు తోడ్పడగల కొన్ని కొత్త ప్రతిపాదనలను ఫ్రెంచి ప్రభుత్వం తమ హైకమిషనర్ మష్యూర్ లియోన్ పిగ్నాన్ ద్వారా పంపించినట్లు నేటిరాత్రి ఇక్కడ తెలియవచ్చింది.

మష్యూర్ పిగ్నాన్ ఇటీవల పారిస్ వెళ్ళి ఫ్రెంచి విదేశాంగ శాఖాధికారులతో సంప్రదింపులు జరిపి, సైగాన్‌కు తిరిగి వెళుతూ నేడు ఇక్కడకు వచ్చారు. ఈ ప్రతిపాదనల వివరాలు తెలియడం లేదు.

ఇండో-చైనా వివాద పరిష్కారానికి ఇప్పుడు అవకాశాలు విశేషంగా కనిపిస్తున్నప్పటికీ, ఈ పరిష్కారం వాస్తవ ప్రధానంగా ప్రజలదే నని మష్యూర్ పిగ్నాన్ అన్నారు.

మష్యూర్ పిగ్నాన్ ఇంకా యిలా అన్నారు: "డాక్టర్ హోచిమిన్ నాయకుడుగా వున్న వియట్‌మిన్ స్వాతంత్ర్యోద్యమంలోని కమ్యూనిస్టులకు చైనీస్ కమ్యూనిస్టుల విజయాలు అత్యధిక ప్రోత్సాహ ప్రోద్బలాలను కలిగించినవి. ఇండో-చైనాని గెరిల్లా దళాలకు చైనీస్ కమ్యూనిస్టులు తోడ్పడుతున్నారనడానికి తగిన నిదర్శనలేమీ లేకపోయినా ఈ సమస్య ముఖ్యంగా చైనా సరిహద్దు దగ్గరనే ఉత్పన్నమౌతున్నది. చైనా సయాం, బర్మాల సరిహద్దు దగ్గర తప్పితే లావోస్‌లో పరిస్థితి శాంతంగానే వుంది.

హోచిమిన్ పార్టీతో జాగ్రత్తగా రాయబారాలు కొనసాగుతున్నవి. అయితే ఇవి "అధికార పూర్వకంగా" జరగడంలేదు. ఉభయపక్షాలు తమ తమ అభిప్రాయాలను పరస్పరం తెలుసుకొంటున్నవని మాత్రమే తెలుసు."

ఫ్రెంచి సేనలు ఇండో-చైనా నుంచి ఎప్పుడు ఉపసంహరించబడగలవన్న ప్రశ్నకు శాంతిభద్రతలు నెలకొన్న ఉత్తర క్షణంలో అవి వైదొలగగలవని సమాధానమిచ్చారు.

హోచిమిన్ మరణించినట్లు కొన్ని వర్గాలు చేసిన వాదన నిజంకాదని పెక్కు సంవత్సరాల నుంచి రేడియోలో ఆయన ప్రసంగాలు వినరాలేదని అన్నట్లుగా వున్నారని కొందరంటున్నారని కూడా మష్యూర్ పిగ్నాన్ పేర్కొన్నారు.

జావా యుద్ధ విరమణ

ఉత్తరువు బుధవారం జారీ కాగలదట

బటేవియా, ఆగస్టు 1—

డచ్-ఇండోనేషియన్ ప్రతినిధి వర్గాలమధ్య త్రైరాజ్యమధ్యస్థ సంఘం అధ్యక్షతన నేడు జరిగిన సమావేశంలో యుద్ధవిరమణ ఒడంబడిక రూపొందించబడింది.

ఒడంబడిక వివరాలు వేటిరాత్రి 8-30 గంటలకు ప్రకటించబడునవి.

రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో వరికెలకు ఒడంబడిక ప్రతికటి జోగ్యకార్తాకు విమానంలో పంపబడుతుంది.

బుధవారంనాడు ఉత్తరువులు

ఈ ఒడంబడికనుబట్టి డచ్ రిపబ్లికన్ అధికారులు తమతమ బలాలకు యుద్ధం విరమించవలసినదిగా బుధవారంనాడు ఉత్తరువు చేస్తారని అధికారవర్గాలవారు తెలుపుతున్నారు.

యుద్ధఖైదీల విషయం విమర్శించడానికి ఒక సంయుక్త సంఘం ఏర్పాటు కాగలదనీ, యుద్ధవిరమణ ఉత్తరువును పాలించడంలో ఉభయ సైన్యాలు ప్రత్యేక బాధ్యత వహించగలవనీ నిర్ణయమైంది.

(తొలివార్తలు 4 వ పేజీలో)

ఉత్తరకొరియాలో విధ్వంసక చర్యలు

దక్షిణ కొరియానుంచి వచ్చిన దుండగీండ్రు జరిపారట

మాస్కో, ఆగస్టు 1—

దక్షిణ కొరియా నుంచి వచ్చి విధ్వంసక చర్యలను సాగించ బూనుకొన్న పెక్కు మంది విప్లవకారులను ఉత్తర కొరియా పోలీసులు పట్టుకొని పారిపోయారని 44 గురిని బందీలుగా పట్టుకొన్నారని రైఫిల్స్ పిస్టళ్ళు, గ్రెనేడ్లు మొదలైన ఆయుధాలనుకూడా స్వాధీనపరచుకొన్నారని ఉత్తర కొరియా రక్షణ మంత్రివర్గాన్ని పేర్కొంటూ సోవియెట్ వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటించింది.

హంగరీ రష్యా సరిహద్దు సంధి

లండన్, ఆగస్టు 1—

హంగరీ రష్యాల సరిహద్దులను నిర్ణయించే ఒక ఒడంబడికపై ఉభయదేశాలమధ్య మాస్కోలో నేడు సంతకాలు జరిగినవని మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

పశ్చిమ బెంగాల్‌లోని విష్ణుపూర్ సమీపంలో కరణాలు ప్రత్యేకంగా త్వరలో ఒక నగరం నిర్మించబడగలదని తెలుస్తున్నది.

"మీ బ్రతుకు మీరు బ్రతికితే మాకు తోడ్పడినంత ఫలం"

పాకిస్తాన్ ప్రధాని చేసిన అధిక ప్రసంగానికి ఇండియన్ ముస్లిముల ప్రత్యుత్తరం

న్యూఢిల్లీ, జూలై 31—

"ఈద్" ప్రసంగంలో ఇండియన్ ముస్లింల నుద్దేశించి పాకిస్తాన్ ప్రధాని కుత్సితబుద్ధితో చేసిన దుష్ట ప్రకటనను ఖండిస్తూ ఇండియాలోని ముస్లింలందరూ నిరసనదినం జరపాలని, ఆ సభలలో ఇండియా పట్ల తమకుగల భక్తి ప్రపత్తులను పునరుద్ఘాటించాలని కోరుతూ ఆలిండియా మోమిన్ కాన్ఫరెన్సు అధ్యక్షుడు మిస్టర్ అబ్దుల్ కయాం అన్సారీ విజ్ఞప్తి చేశారు.

మిస్టర్ అన్సారీ తన విజ్ఞప్తిలో కింది విధంగా పేర్కొన్నారు:

పవిత్రమైన ఈద్ మహోత్సవ సమయాన్ని ఏ ఇస్లాం మతస్థుడు గాని ఇలాంటి తప్పుడు ప్రచారానికి వినియోగించడం చాలా విచారం. రాజకీయ దారుణ్యం మతసిద్ధాంతాలను గాని, నైతిక న్యాయాలను గాని గౌరవించడు అందుకనే మిస్టర్ లియాకత్ అలీఖాన్ పాకిస్తాన్ ప్రారంభించినప్పటినుండీ అదను తన తప్పుడు ప్రచారానికి ఈ పవిత్ర సమయాన్ని వినియోగించడం వారి సిద్ధాంతాలకు అనుగుణంగా వుంది.

ఇండియా ముస్లింలు "ఈద్" మహోత్సవాన్ని స్వతంత్ర పౌరులుగా జరుపుకొనలేదనడం వింతే. ఎవ్వరైనా నవ్వుతారు కాని ముసింలీగ్ నాయకుడు యిలా అనడంలో వుద్దేశం లేకపోలేదు. పాకిస్తాన్ ప్రజలను, ఇతర ముస్లిం దేశాలను మోసగించడమే ఆయన వుద్దేశం. ఆయన ఇండియన్ యూనియన్ పౌరుడైవుండి పాకిస్తాన్‌కు వలసపోయిన విషయం అందరికి తెలిసినదే. ఆయన అవకాశవాదిత్వానికి ఈ ప్రకటన అనుగుణంగానే వుంది.

"పాకిస్తాన్ దర్శకుడు పరికిస్తే తన రక్తబంధువులపట్ల మిస్టర్ లియాకత్ అలీఖాన్‌కు గల ఆదర్శ ఎంతవాటిదో తెలిసిపోతుంది. రక్తబంధువులకు చెందిన అప్ఘన్ భూభాగంపై పాకిస్తాన్ వాయుబలం బాంబులు కురిపించింది. పఠాన్ జాతికి చెందిన వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో గాంధిమూర్తి అయిన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌తో పాటు 2000 మంది రక్తబంధువులను జైళ్ళలో కుక్కడం జరిగింది. అదే రాష్ట్రంలో రెండు వేలమందిని తుపాకులతో కాల్చిచంపడమే కాక మరికొన్ని వేలమందిని గాయపరిచింది. కొండజాతి ప్రజల యిండ్లపై విమానాలలో నుంచి బాంబులువేసి ఎన్నో హత్యాకృత్యాలకు అంతేలేదు. పీరంతా రక్తబంధువులే. ఇక ప్రకటనలద్వారా ఇండియా ముస్లింలను మోసగించడం సాధ్యంకాదు.

'ఇండియా' ముస్లింలు సర్వస్వాతంత్ర్యాలు అనుభవిస్తూ స్వేచ్ఛగా జీవిస్తున్నారనే విషయం ఎవరు కాదనలేరని నేను చెప్పగలను. ఇండియా మత ప్రమేయంలేని రాజ్యం. ఇక్కడ మత పక్షపాతంలేదు. అన్ని మతాలు సమానమేనని గుర్తించబడినది. ఈద్ ప్రార్థనలకోసం ఢిల్లీలోని జుమ్మామసీదులో చేరిన మహాజనసమూహాన్ని చూచి ఇండియా నిజంగా మతప్రమేయం లేనిరాజ్యం అని అమెరికన్ యువజననాయకుడు మిస్టర్ ఇత్ర శీవర్ అన్నారు. ఇండియాలో మరేప్రాంతం ఈద్ మహోత్సవాలను చూచినప్పటికి అమెరికన్ సందర్శకులకు యిదే అభిప్రాయం కలగగలదు. "మిస్టర్ లియాకత్ ఆరోపణలు ముస్లింలందరికి అవమానకరంగా వున్నాయి. పాకిస్తాన్ ప్రధాని ఇండియా ముస్లింలతోటికి రాకుండా పాకిస్తాన్‌కు ఎదుర్కొంటున్న విషమ సమస్యలను పరిష్కరించుకోడానికి ప్రయత్నం చేయడం మంచిది. ముఖ్యంగా ఆయన ప్రస్తుతం వాయువ్య సరిహద్దురాష్ట్రము, అవతలకొండ జాతుల విషయంలో సమస్యలను పరిష్కరించగలిగితే ఇండియా ముస్లింలు తమ దారి తాము చూచుకోగలరు. అప్పుడప్పుడు పాకిస్తాన్ ప్రధాని చేస్తున్న దుష్ప్రచారం వారికెంతమాత్రం నమ్మకం కాదు.

పశ్చిమ బెంగాల్‌కు పాన్ ప్రధానికి ఎక్కువ సంబంధంలేదని ఆయన అన్నారు. ఇండియా ముస్లింలు తోటి ప్రజలతోపాటు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో జీవిస్తున్నారనడంలో సందేహం లేదన్నారు. ఇలాంటి అభిప్రాయ ప్రసంగాల ద్వారా రెండు దేశాల మధ్య పొరపొచ్చాలు తెచ్చుకోవడం కూడదని ఇరు దేశాలవారు, ముఖ్యంగా అధికార పదవులలో వున్నవారు చెప్పుకోవడం ప్రసంగాలను వదిలి పరస్పరం మైత్రీభావం పెంపొందించడానికి కృషిచేయాలని ఆయన పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఖండన

కలకత్తా, జూలై 29—

పాకిస్తాన్ ప్రధాని చేసిన సత్యవిరుద్ధమైన ప్రసంగం తనకెంతో బాధ కలిగించిందని పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కట్జూ ఒక ఈద్ సమావేశంలో పునస్పష్టీకరిస్తూ చెప్పారు. ఇచ్చట సమావేశమైన ముస్లింలు ఆయనకు సమాధానం చెప్పగలరన్నారు. (ముస్లింల వాగ్దానాలు)

ఇండియాలో ఒక మతంపై మరొక మతం పెత్తనం చెలాయించగల అవకాశంలేదని, ఇక్కడి అన్నిమతాలు సమానమైనవేనని ఆయన పేర్కొన్నారు.

సర్ మీర్జా ఇస్మాయిల్ నిరసన

బెంగుళూరు, జూలై 31—

'ఈద్ మహోత్సవ సందర్భంలో పంపబడిన పేరుతోటిగా పాకిస్తాన్ ప్రధాని ఇండియన్ ముస్లింలను గురించి ప్రసంగించడం విచారకరం' అని సర్ మీర్జా ఇస్మాయిల్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఇండియా ముస్లింలతో ఈద్... ప్రధాని మాటలు విరిగిల సంబంధంలేదని, పాకి...

మన దేశంపేరు, జాతీయభాష, గీతం

ప్రజాభిప్రాయ సేకరణకు విద్యార్థి పరిషత్తు నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 31—

దేశంపేరు, దానికి వుండవలసిన జాతీయ భాషను, జాతీయగీతాన్ని, నూతన రాజ్యాంగం ఏ భాషలో వుండవలెనన్న సమస్యను గురించి ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికై "గాలప్ పోల్"ను తీసుకోడానికి అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ నిర్ణయించింది.

వివిధ రాష్ట్రాలకు, ఆ రాష్ట్ర భాషలలో ప్రశ్నావళి పంపించబడింది. తద్వారా ఒక కోటిమంది ప్రజల అభిప్రాయమైనా తెలుసుకోవచ్చునని పరిషత్తు ఆశిస్తున్నది.

ప్రశ్నావళి పత్రంలోగల ప్రశ్నలివి:—

"(1) మనదేశంపేరు ఇండియా అనడం మీ కిష్టమా లేక భారత్ అనడం మీ కిష్టమా? (2) హిందీ, హిందూస్థానీలలో ఏది జాతీయభాష కావలెను? (3) నూతన రాజ్యాంగం హిందీ, ఇంగ్లీషు భాషలలో దేనిలోవుండాలి? (4) "జనగణ మన", "వందే మాతరం" గీతాలలో ఏది జాతీయగీతం కావాలని మీ అభిప్రాయం?

ఇండియన్ యూనియన్‌పేరు, జాతీయభాష, జాతీయగీతం మున్నగు అతి ముఖ్యసమస్యలను గురించి గతవారంలో ఇండియా రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షునికి చాలా కరపత్రాలు లేఖలు వస్తున్నవని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా తెలుపుతున్నది.

అప్పుడే యువజన ప్రశ్నావళికి ఇవ్వబడిన సమాధానాలలో నూటికి 90 వంతులదాకా ఇండియన్ యూనియన్ పేరు 'భారతవర్షం' గా మార్చాలని, హిందీ జాతీయభాష కావాలనీ ఇంగ్లీషు మాత్రమేగాక హిందీలోకూడా నూతన రాజ్యాంగం వుండాలని కోరుతున్నట్లు తేలింది. వచ్చిన సమాధానాలనుబట్టి నూటికి 50 మంది వందేమాతరం గీతాన్ని, మిగతా 50 మంది జనగణమన గీతాన్ని జాతీయగీతంగా వుండాలని కోరుతున్నట్లుకూడా తేలింది.

(యు పి ఐ.)

కాశ్మీర్‌ను గురించి కుదిరిన కొత్త ఒడంబడిక నెలలో అమలు జరగగలదట

శ్రీనగర్, జూలై 31—

జమ్ము కాశ్మీర్ సంస్థానంలో యుద్ధవిరమణ శ్రేణి విషయమై కరాచీ మిలిటరీ సమావేశంలో ఇండియా పాకిస్తాన్ మిలిటరీ ప్రతినిధులమధ్య కుదిరిన ఒడంబడిక పూర్తి పాఠాన్ని నేడు కాశ్మీర్ కమిషన్ ప్రకటించింది.

కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణి ఒడంబడికను ఢిల్లీ కరాచీలు ధృవపరిచిన తేదీ తరువాత 30 రోజులలోగా ఈ కొత్త యుద్ధవిరమణ శ్రేణులకు అవలవైపునున్న తమ తమ సైనికబలాలను ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలు వెనకకు తరలించవలసి వుంటుందని పై ఒడంబడికలో పేర్కొనబడింది.

ఈ గడువులోపుగా పై ఒడంబడిక ప్రకారం ఏ యుద్ధవిరమణ శ్రేణి ప్రాంతాలను కూడా స్థానిక సైనికాధికారుల పరస్పరాంగీకారం లేకుండా ఇండియా పాకిస్తాన్‌లు అక్రమించుకొనరాదనే ఒక షరతు పెట్టబడింది.

1800 మాటలతోకూడిన ఆ ఒడంబడిక అధికారపత్రంలో ఇంకా ఈ క్రింది ముఖ్య విషయాలుకూడా వున్నవి.—

(1) ఒడంబడిక ప్రకారం పైరెండు ప్రభుత్వాలు పైన్యాలు ప్రస్తుతపు తమ స్థావరాలను ఖాళీ చేసిన సందర్భంలో, కృష్ణ గంగానది యుద్ధవిరమణ శ్రేణి హద్దుగల ప్రాంతంలో మినహా మిగతాచోట్ల, యుద్ధవిరమణ శ్రేణి హద్దులకు 500 గజాల దూరంలో ఆ వుండాలి.

(2) ఒక పార్టీకి చెందినట్టు పేర్కొనబడిన ప్రాంతం ఆ పార్టీ ఆక్రమించుకొనవచ్చు కాని రెండవ పార్టీ సైన్యాలు దానికి 500 గజాల దూరంలోనే వుండగలవు.

(3) నూతన యుద్ధవిరమణ శ్రేణి హద్దులకు లోపలవున్న భూ ప్రదేశాలను తమ రక్షణ స్థావరాలనుగా చేసుకోవచ్చు. అయితే రక్షణ స్థావరాల నిర్మాణం సందర్భంలో తీగలను గాని, మందుగుండు గనులను ఉపయోగించడం గాని జరగరాదు.

నూతన యుద్ధవిరమణ శ్రేణి హద్దుల విషయాన్ని బట్టి వెనుకటి శ్రేణులు అతిక్రమించబడినా ఏ ప్రాంతాన్ని ఆక్రమించుకొనే బలాలను చేర్చడం గాని, అదనపు రక్షణ నిర్మాణాలు తీసికోవడం గాని జరుగరాదు. అయితే హద్దులలో ఈ స్వల్పమైన మార్పులను అమలుపరచడం గాని, లేదా అవి జరిగిన వెంటనే గాని ఇరుపక్షాలవారు అవసరమైన మిలిటరీ బలాలను జమ్ము కాశ్మీర్ సంస్థానానికి రప్పించ కూడదు.

(4) ఈ ఒడంబడిక ప్రకారం అంగీకరింపబడిన యుద్ధవిరమణ శ్రేణుల తప్పిన చిన్న చిన్న మార్పులు ఏటాలమీద పేర్కొనబడిన రెండు పక్షాల స్థానిక మిలిటరీ నాయకులు పరస్పరం ఒప్పుకొంటేనే కాని, కమిషన్ మిలిటరీ పరిశీలకుల పర్యవేక్షణలో రెండు పక్షాల సైనిక స్థావరాలకు మధ్య 'ఎవరికీ చెందని భూమి' ప్రాంతాలు మిగిలిపోయిందా చూడడం జరుగుతుంది.

అయితే స్థానిక మిలిటరీ అధికారులు ఒకవేళ అంగీకారానికి రాలేనిపక్షంలో, ఆ విషయం కమిషన్ మిలిటరీ పరిశీలకులకు నివేదింపబడి వారు తీసుకునే నిర్ణయమే అంతిమ నిర్ణయం కాగలదు.

ఈ నిర్ణయం ప్రకారం కమిషన్ మిలిటరీ పరిశీలకులు యుద్ధవిరమణ శ్రేణి అవతల హద్దులను గురించి ఆ ప్రాంతపు భూగోళ పటంలను సంబంధిత మిలిటరీ నాయకులకు ఆయన అందజేస్తారు.

(5) యుద్ధవిరమణ హద్దుల వరకు ఉన్న మార్గాలనుండి ఇరుపక్షాల సైన్యాలు వెనక్కు వుండవలసిన విధంగా సైన్యాల దళాలు ఉండాలి.

నూతన శ్రేణుల నిర్ధారణ ప్రాంతాలు మినహా మిగతా ప్రాంతాలలో 1949 జనవరి ఒకటవ తేదీన యుద్ధవిరమణ శ్రేణుల విషయమై ఆ ఒడంబడిక అమలు జరుగుతుంది.

పాకిస్తాన్ ధృవీకరణ

కరాచీ ఒడంబడికను పాకిస్తాన్ ప్రభుత్వం అధికారపూర్వకంగా ధృవపరచిన వర్తమానం నేడు కాశ్మీర్ కమిషన్‌కు వచ్చింది.

మొన్నను రావల్పిండికి పంపించిన ఒక రాష్ట్ర మిలిటరీ స్పెషల్ విమానం పాకిస్తాన్ ధృవీకరణ పత్రాలను తీసుకొని శ్రీనగర్ వచ్చింది.

దాని వాళ్లా కరాచీ ఒడంబడికను ధృవపరచిన విషయాన్ని ఇండియా ప్రభుత్వం టెలిగ్రామ్ ద్వారా కమిషన్‌వారికి తెలియజేసింది. ఇక పటికి సంబంధించిన పత్రాలు రేపు అందగలవని తెలుస్తున్నది.

(కమిషన్ ప్రకటన 3 వ పేజీలో)

15 JEWEL PIERCE WATCHES

At 25% Reduced Prices

These watches are manufactured by the world famous "PIERCE" Factory Specially made to suit Indian Climate Highly appreciated and extensively used in Foreign Countries

Each carries a Guarantee of 10 years



1061 — 8¾'''Size WATERPROOF SHOCK-PROOF Non-Magnetic Dust-proof with Radium dial centre second. Price: Chrome case ... 120/- 90/-

1030 — 8¾'''Size WATERPROOF SHOCK-PROOF Non Magnetic Dust proof with Radium dial centre second. Price: Chrome case 120/- 90/; Rolled gold (10Yrs gtd) 150/ 112/8

979 — 8¾ Size Tonneau Shape Rolled gold (10 Yrs gtd) 96/ 72/-

641 — 7¾ Size Curved Shape Rolled gold (10Yrs gtd.) 88/- 66/-

A velvet case and a High Class Fancy strap Free Postage and Packing Free

1084 — 8¾ Size Extra Flat Shape: Bright Chrome Case 72/- 54/-; Rolled gold (10yrs gtd) 88/ 66/-; 3/- extra for Centere second.

105 — 6¾ Lady's Size. Bright Chrome Case 72/- 54/; Rolled gold (10yrs gtd) 88/ 66/-

431 — 6¾ Size Bright Chrome 72/- 54/; Rolled gold (10yrs gtd) 88/ 66/-; 3/ extra for Centera second.

PIONEER WATCH CO.

Post Box No 11428, Calcutta. Show Room-318A, Chitaranjan Avenue.

సుకుమార రసాయనం.

మందుద్వంను ఉదరపుమాపినుండి విరేచనమును చేయును మరేదియూ, పోడ్పు రోగములు దరిచేరవు శారీరమానసికానందము కలుగును.

కొండ డబ్బు 0 2 6 | డజను సీసాలు 1 8 0
8 ఔ. పెద్ద సీసా 1 4 0 | ప్రతి షాపులో దొరకును

మార్తాండ ఆయుర్వేద ఫార్మసీ రాజమండ్రి.

ఆంధ్రప్రభ
అనుదిన ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక
1949 ఆగస్టు 2, మంగళవారం

హిందీ మధ్యమపరీక్ష నోట్సు

లేఖక్.— విద్వాన్ ప్రకాశ్

మదరాసుప్రాంత పరీక్షలకేది ఉపయుక్తము కలిగించు చక్కని పుస్తకము వెల రూ 1-4-0 పోస్టేజి 8 అ కొన్నిప్రతులు మాత్రమే మిగిలినవి ఎలయువారు:
పెట్లో ఎడిషనో ఏయూనివ్రాయండి

పసుపు

మేము కమీషన్ ఏజంటుపై ఢిల్లీలో మిరపకాయలు, మిరియాలు, జీడి గింజలు, ఏలకులు, గోలా, (కొప్పా) పక్కలు, లవంగములు, శొంఠిపప్పు, అజవాన్, సాగో మరియు యితర రకములు అమ్మెదము.
ఉత్తరములు హిందీ, ఉర్దూ లేక ఇంగ్లీషులో వ్రాయవలెను
BANSI DHAR KOORIA MAL
SPICES COMMISSION AGENTS
GADODIA MARKET, DELHI

మునిసిపాలిటీలలోని 'నేషనల్ హైవేస్' నిర్వహణ

కేంద్ర ప్రభుత్వం ఇకనుంచి రెట్టింపు విరాళం ఇవ్వగలదట

మద్రాసు ఆగస్టు 1—

మునిసిపల్ ప్రాంతాల గుండా వెళ్లే నేషనల్ హైవేస్ సంరక్షణార్థం కేంద్రప్రభుత్వం ఇతర ప్రాంతాలలో వాటికిచ్చే మొత్తంకన్న ఎక్కువ విరాళం ఇవ్వవచ్చునని ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్న సాయంత్రం ఢిల్లీనుంచి తిరిగివచ్చినవెంటనే పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ వివరించారు. మొన్న ఢిల్లీలో జరిగిన సెంట్రల్ ట్రాన్స్‌పోర్టు ఎడ్వయిజరీబోర్డు సమావేశంలో కేంద్రప్రభుత్వ ప్రతినిధి ఈ అంశాన్ని సూచించారనికూడా శ్రీ గోపాలరెడ్డిగారు పేర్కొన్నారు

మునిసిపాలిటీల మధ్యనుంచి వెళ్ళే "నేషనల్ హైవేస్" మరమ్మత్తు ఖర్చులన్నింటిని ఇండియా ప్రభుత్వమే భరించాలని కొందరు రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు వాదించారని ఆయన అన్నారు

ఈ వాదనను కేంద్రప్రభుత్వం అంగీకరించకపోయినా, మునిసిపాలిటీలలో వుండే నేషనల్ హైవేస్‌కు రెట్టింపు గ్రాంటు ఇవ్వగలమని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి సూచించారు కాని మునిసిపాలిటీలు ఈ రోడ్లను అదునుదల ఎక్కువగా వుండటంచేత, కేంద్రప్రభుత్వం అదనంగా ఇవ్వదలచిన విరాళం మూడింట రెండువంతులకు మాత్రమే సరిపోతుంది, ఇక మిగిలిన ఖర్చును రాష్ట్రప్రభుత్వం, మునిసిపాలిటీలు సరిసమానంగా భరించవలసివస్తుందని శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు

1930 లో శ్రీ యస్. గోపాలస్వామి అయ్యంగార్ ఈ రాష్ట్రంలో రోడ్లనిర్వహణకు బాధ్యత వహించిన ఉద్యోగిగా పనిచేసినప్పుడు మునిసిపల్ ప్రాంతాలలో వుండే ట్రంకురోడ్ల నిర్వహణకు ప్రత్యేకంగా విరాళాలు ఇచ్చే ఒక ప్రణాళికకు అమలు జరిపారని శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు.

హిందీభాష ప్రాధాన్యం

ప్రధాని కుమారస్వామి రాజాగారి వివరణ

మద్రాసు, ఆగస్టు 1—

మద్రాస్ హిందీపీఠం ఎనిమిదవ వార్షికోత్సవం, హిందీ కళామందిరం ప్రథమ వార్షికోత్సవం ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామి రాజాగారి అధ్యక్షతను నిన్న సాయంత్రం త్యాగరాయనగర్ కో-ఆపరేటివ్ సొసైటీ హాలులో జరిగాయి ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి వి రాజమన్నార్ పరీక్షలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచి పెట్టారు.

గంగా గౌరి సోదరీ మణుల ప్రార్థనతో సమావేశం ప్రారంభమైంది.

విద్వాన్ ఆర్. సుందర కృష్ణమాచారి విద్యాపీఠం తరపున శ్రీ వై జి దొరస్వామి కళామందిరం తరపున ప్రధానికి, ప్రధాన న్యాయమూర్తికి స్వాగతం ఇచ్చారు

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్య సంసిద్ధితో హిందీభాషను మన పౌరులందరూ అభ్యసించవలసిన ఆవశ్యకత ఎక్కువైందని ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా అన్నారు. దేశంలో అధిక సంఖ్యాకులు ప్రసంగిస్తున్న భాష కనుక హిందీభాషయే జాతీయభాష కావగి యున్నదని ఆయన అన్నారు

హిందీభాషను నేర్చుకోవడంవల్ల తమిళానికి హానికలుగగలదన్న వాదాన్ని ప్రధాని ఖండితంగా విమర్శించారు

ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నార్‌గారు 60 మంది పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికేట్స్ పంచిపెట్టారు.

జస్టిస్ బషీర్ అహ్మద్ సయీద్ ప్రసంగిస్తూ జాతీయభాష లిపికి సంబంధించినంతవరకు ఏక కాలంలో హిందీ, ఉర్దు లిపులను వాడడంలో ఇబ్బందిలేదని అన్నారు

శ్రీ హరీంద్రనాథ ఛటోపాధ్యాయ ఈ సందర్భంలో మూడు హిందీ పాటలు పాడారు ఇందులో రెండు ఆయన రచించినవి విద్యాపీఠం కార్యదర్శిని శ్రీమతి సరస్వతి వందన సమర్పణతో సభ ముగిసింది

బొంబాయి ఆగస్టు 1—

బొంబాయిరాష్ట్ర సెకండరీ టీచర్సు అసోసియేషన్ వారూ, ఫెడరేషన్ వారు చేసిన నిర్ణయం ప్రకారం బొంబాయి రాష్ట్రంలో సెకండరీ ఉపాధ్యాయులందరూ నేడు ఉపవాసం చేశారు

ఇండియన్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు ఇద్దరు ఉపాధ్యాయులను బర్తరఫ్ చేయడంతో ప్రారంభమైన ఆందోళనలో భాగంగానే ఈ నిరశన వ్రతం. -

దుష్ప్రచార ఖండన

చెప్పదగు ప్రత్యుత్తరాన్ని చెప్పడం ఎంత ముఖ్యమో, దాన్ని చెప్పవలసినవారు చెప్పడంకూడా అంతే ముఖ్యం.

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ మొన్నను కరాచీలో ఈద్ సందర్భంలో ప్రసంగిస్తూ, ఇండియాలోని ముస్లిములు స్వేచ్ఛగా ఆ పవిత్ర దివసాన్ని జరపుకొనలేక పోతున్నారని పేర్కొన్నాడు.

ఇందుకు ఎవరు చెప్పినా ఒక్కటే ప్రత్యుత్తరం. "ఇండియన్ ముస్లిములు స్వేచ్ఛలేనివా రనడం శుద్ధ అబద్ధం"—ఇదే ఆ ప్రత్యుత్తరం.

కాని, ఈ ప్రత్యుత్తరం ఇండియన్ ముస్లిములనుంచే వస్తే, దానికిగల విలువ వేరు. వారినుంచి ఈ ప్రత్యుత్తరం తప్పక రాగలదన్న విశ్వాసంతోనే పాకిస్థాన్ ప్రధాని ప్రసంగంపై అది జరిగిననాడే వ్యాఖ్యానించబోయి కూడా మేము నాటికి ఆ యత్నాన్ని విరమించాము

మా విశ్వాసం నిర్హేతుకమైనది కాదనడానికి మిస్టర్ అబ్దుల్ కయూం అన్సారీ, సర్ మీర్జా ఇస్మాయిల్, మిస్టర్ షేక్ మహమ్మద్ జాన్, సర్ సుల్తాన్ అహమ్మద్ ప్రభృతులు నిన్న చేసిన ప్రకటనలే తార్కాణం

ఈ ముస్లిం ప్రముఖులందరు ముక్తకంఠంతో పాకిస్థాన్ ప్రధాని ప్రకటనను తీవ్రంగా ఖండించడమే కాక, "మాతో మీరేమి జోక్యం పెట్టుకోవద్దు సుమీ!" అని స్పష్టంగా హెచ్చరించారు కూడా.

మిస్టర్ లియాకత్ అలీఖాన్‌కు తక్కినవారు చెప్పిన జవాబులన్నీ ఒకయెత్తు, మిస్టర్ అబ్దుల్ కయూం ఖాన్ చెప్పింది ఒక్కటి ఒకయెత్తు

ఈ ప్రత్యుత్తరంలో మణిపూస లనదగు వాక్యాలను మేము ఈ క్రింద ఉపహరిస్తున్నాము.—

"ఈద్‌ను బోలిన పవిత్ర దివసాన్ని ఒక పచ్చి అబద్ధాన్ని ప్రచారం చేయడానికి పాకిస్థాన్ ప్రధాని వినియోగించుకోవడం ఆశ్చర్యకరం, శోచనీయం.

"ఇండియన్ ముస్లిములు స్వేచ్ఛలేని వారనడం హాస్యాస్పదం. కాని, ముస్లింలీగ్‌కు మూలస్తంభాలలో ఒకడైన మిస్టర్ లియాకత్ అలీఖాన్ స్వయంగా ఈ ఆరోపణ చేస్తున్నందున హాసించి మిన్నకుండడానికి వీలు లేదు పాకిస్థాన్ పౌరులను, ఇతర ముస్లిం దేశాలవారిని మోసగింపడానికే ఈ దుష్టసూచన చేయబడింది.

"ఇండియాలోని ముస్లిములు తమ రక్తబంధువులని పాకిస్థాన్ ప్రధాని పేర్కొన్నాడు అయితే, పాకిస్థాన్ విమానాలు ఈ మధ్య ఆఫ్ఘన్ ప్రాంతాలపై ఎందుకు బాంబులను వేసినవి? ఆ ప్రాంతాలలోనివారు తమకు రక్తబంధువులు కారా? ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ సమేతంగా సరిహద్దు రాష్ట్రంలో 20,000 మందిని ఎందుకు కారాగారబద్ధులను చేసింది? మరి కొన్నివేల మందిపై తుపాకి గుండ్లను ఎందుకు ప్రయోగించింది? కొండజాతులవారి ప్రాంతాలపై ఎందుకు అత్యాచారాలను జరిపింది? వీరందరు తమ రక్తబంధువులు కారా?

"మిస్టర్ లియాకత్ అలీ దుష్ట సూచన ముస్లింసంఘంపట్ల ఘోరావమానం.

"ఇండియన్ ముస్లిములను గురించి జోక్యం కలిగించుకోకుండా, పాకిస్థాన్ ప్రధాని తన ఇంటిని తాను చక్కబెట్టుకొంటే, అదే పదివేలు."

—ఇంత చక్కగా చెప్పవలసిన జవాబును చెప్పినందుకు మిస్టర్ అన్సారీకి మా ధన్యవాదాలు

ఆంధ్రదేశంలోని ముస్లిం ప్రముఖులు సయితం మిస్టర్ అన్సారీ అడుగు జాడలలో నడువగలరని, ఆయన కోరినట్లు "పాకిస్థాన్ ప్రధాని దుష్ప్రచారఖండన" దినాన్ని జరపగలరని ఆశిస్తున్నాము.

యాంగ్సీనదినుంచి "ఎమెథిస్ట్" బ్రిటిష్ నౌక పలాయనం

మరికొన్ని వివరాలు

లండన్, ఆగస్టు 1—

చైనీస్ కమ్యూనిస్టులచే ఏప్రిల్ 28 వ తేదీ నుంచి యాంగ్సీనది ముఖద్వారందగ్గర నిర్బంధింపబడి మొన్నరాత్రి తప్పించుకొని పారిపోయిన బ్రిటిష్ స్లూప్ నౌక 'ఎమెథిస్' నావికులను మనఃపూర్వకంగా అభినందిస్తూ ఆరవ జార్జిరాజు, బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ నిన్న సందేశాలు పంపించారు

"ఎమెథిస్" నావికులుచేసిన యత్నం "సాహసోపేతమైనదని మిస్టర్ అట్లీ ప్రశంసించారు.

ఏభైన్నర గంటలలో 150 మైళ్ళ దూరం ప్రయాణం సాగించి నేటిరాత్రి వైస్ అడ్మిరల్ ఎల్బ్యూ జి మాడిన్ నాయకత్వంలోని జమైకా, ఎతాక నౌకను ఫార్మోజాకు ఉత్తరంగా ఒకచోట కలుసుకొన బోతున్నది

జమైకా, ఎమెథిస్‌తోని 86 గురు నావికులకు స్వదేశంనుంచి వచ్చిన ఉత్తరాలను మరమ్మత్తుకు అవసరములైన ఉపకరణాలను గొనిపోనున్నది

ఈ ప్రయాణం సందర్భంలో కంకార్డ్ అనే డిస్ట్రాయర్ నౌక తోడుగావున్నది కోస్తానుంచి కమ్యూనిస్టులు సాగించిన కాల్పులకు ఒకచోట 'ఎమెథిస్' తిరిగి కాల్పులు జరిపింది

ఈ నౌక మొన్నరాత్రి 10-12 గంటలకు యాంగ్సీనదిలో ఒక స్టీమరు చాటున ప్రయాణమై

(మిగతా 4 వ కాలంలో)

1వ పేజీ తరువాయి

రాజ్యాంగ పరిషత్తు

శ్రీమతి రేణుకా రే మాట్లాడుతూ ఎగువ శాసనసభలకు అదనపు వ్యయాన్ని చిన్న రాష్ట్రాలు భరించలేవని, కనుక ఒక బిలును పునః పరిశీలనకు అసెంబ్లీకి పంపించే అధికారం యూనియన్ ప్రెసిడెంటుకు వుండాలని సూచించారు

ఇంతలో ఈ విషయంపై ఇంక చర్చ ముగింపాలనే తీర్మాన ప్రతిపాదనను సభ్యులు ఆమోదించారు

పిమ్మట డాక్టర్ అంబేద్కర్ చర్చకు సమాధానంచెబుతూ ముసాయిదా రాజ్యాంగంలోని 67వ ఆర్టికల్ అనుగుణంగా తన సవరణ ప్రతిపాదన జరిగిందని ఎగువ శాసనసభ అధికారాలను గురించి ఏర్పడుచేస్తున్న మూడు విషయాలను గురించి ప్రస్తావించడం జరిగిందని అంటూ ఇలా అన్నాడు

ఒకటి అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు ఒక బిల్లు ఎన్ని దఫాలు 'ప్రయాణం' చెయాలి అనేది ఇలాంటి ప్రయాణాలకు ఎంతకాలపరిమితి వుండాలి అనేది రెండవది, ఇంక ఈ కాలపరిమితి ఏతేదీ నుంచి లెక్కగట్టాలనేది రెండవ విషయం

దీనికిగాను రాజ్యాంగ రచనా సంఘంవారు చేసిన నిర్ణయం ఏమంటే ఒక బిల్లు రెండు దఫాలు మాత్రమే ప్రయాణంచెయాలి. ఇలాంటి ప్రయాణాలు ఎన్నిదఫాలయినా చేయించవచ్చు అయితే దీనివలన చిక్కులు అధికం కాగల ప్రమాదం

కాలపరిమితివిషయంలో మొదటి ప్రయాణానికి మూడునెలలు—అంటే శ్రీ కృష్ణమాచారి సవరణ ఆమోదించాము—అని. రెండవ ప్రయాణానికి ఒక నెల అని నిర్ణయించాము "

ఇంక కాలపరిమితిని లెక్కగట్టడంలో అసెంబ్లీ బిల్లును ఆమోదించిన తేదీనుంచి లెక్కగట్టాలన్న లేక ఈ బిల్లు కౌన్సిల్ ఏజెండాలో చేర్చిన తేదీనుంచి లెక్కగట్టాలన్న అనేకచిక్కులుగలవు. ఇష్టంవచ్చినట్టు వ్యవహరించ దలచిన రాష్ట్రమంత్రివర్గం దీనిని ఆధారంగా తీసుకొని వ్యవహరించగల ప్రమాదం వున్నదిగనుకనే అంటు ఒక బిల్లు కౌన్సిల్‌లో ప్రతిపాదన జరిగిన తేదీనుంచి కాలపరిమితి లెక్కగట్టాలని తీర్మానించాము

కనుక కాలపరిమితిలోగా ఒక బిల్లును లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదించలేదంటే ఆ బిల్లు దానిచే కాగలదు కాని మరొకరిని నిరోధించడానికి వీలుండదన్నమాట అంతేకాదు దాని అధికారాన్ని తగ్గించడానికి ఎవరికి అవకాశంకూడా గలగదన్న మాట"

పిమ్మట శ్రీ కృష్ణమాచారి సవరణ ప్రకారం 172 వ క్లాజు డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన సవరణ ఆమోదింపబడింది

పిమ్మట 175 వ క్లాజు సభ్యులు ఆమోదించారు అయితే నేటి సమావేశంలో ప్రధానంగా ఈ క్లాజుపై చర్చ జరగవలసింది. కాని అందులో ఎగువ శాసనసభ అధికారాలనుగురించి ఉండటంచేత చర్చించాలని కొందరు సభ్యులు చేసిన వాదన ప్రకారం దీనిపై చర్చ ప్రథమంలో ఆపివేయడం జరిగింది

శాసనసభలు ఆమోదించిన బిల్లు గవర్నరు ధృవీకరణ చేసేసందర్భంలో [illegible] తిరిగి సభకు పంపించడానికి 175 వ క్లాజు అధికారకల్పిస్తున్నది

కాశిం-రజ్వీ విచారణ

ముద్దాయిలకు డిఫెన్సు సౌకర్యాలపై ట్రిబ్యునల్ నిర్ణయం

సికిందరాబాద్, ఆగస్టు 1—

షోయెబుల్లాఖాన్ హత్యకేసులో ముద్దాయిలుగా పేర్కొనబడ్డ సయ్యద్ కాశిం రజ్వీ, మొహిద్దీన్ జబ్బారీ మొదలైనవారిని విచారించడానికి ఏర్పాటు చెయ్యబడ్డ ప్రత్యేక న్యాయస్థానం నేటి ఉదయం 11-30 గంటలకు సమావేశమైంది ఇందులో చివరి ఇద్దరు ముద్దాయిలకు కోర్టువారు ఆమోదించిన న్యాయవాదుల ద్వారా రెండవ, మూడవ ముద్దాయిలకు డిఫెన్సు సౌకర్యాలు కల్పించడానికి ఆక్షేపణ లేదా అన్నసంగతిని గురించి నిర్ణయించడానికి ఈ సమావేశం జరిగింది

ఈ సందర్భంలో ముద్దాయిలు తమ యిష్టం వచ్చిన న్యాయవాదులను ఏర్పరచుకోడానికి యావత్తు అనుమతించాలని ట్రిబ్యునల్ అధ్యక్షుడు చదివి వినిపించారు. న్యాయవాదులను కోర్టువారే నియమించవలసి వున్నదని చెప్పి ఆయన రెండు పేర్లు సూచించి ఆయిద్దరిలో ఏదో ఒకరిని ఎన్నుకోవలసిందని సూచించారు ఆయా వారికి వారి ఆమోద యోగ్యములైన మరిద్దరి పేర్లను యాచించ వలసిందని కోరాడు.

అంతట ట్రిబ్యునల్ అధ్యక్షుడు మిస్టర్ పింటో రజ్వీ ప్లీడర్ నవాబ్ ఆస్పర్ యార్ జంగ్‌ను పిలిచి, ఈ సమయంలో వచ్చిన న్యాయవాదిని "అంగీకరించేది" అన్ని తమ మొదటి నిర్ణయంవల్ల కలుగగల బాధక తనకాలను ముద్దాయిలకు వివరించవలసిందని కోరాడు

అంతట ఆయన ముద్దాయిలు ఇద్దరితో 10 నిముషాలసేపు మాట్లాడారు కాని వారు ఇదమిత్థమని నిర్ణయం చేసుకోలేకపోయారు అంతట ముద్దాయిలను ప్రోత్సహించడానికి వీలుగా కోర్టు సమావేశాన్ని కొంత సేపు వాయిదా వేయవలసిందని అభ్యర్థించారు. ట్రిబ్యునల్ అధ్యక్షుడు ఆయన కోరికను అంగీకరించి అరగంటసేపు కోర్టు సమావేశాన్ని వాయిదా వేశారు

అరగంట ఆయిన తరువాత కోర్టువారు తిరిగి సమావేశమయ్యారు అప్పుడు కోర్టువారు సూచించిన రెండు పేర్లను ముద్దాయిలు అంగీకరించలేదని చెప్పి కొత్తపేర్లను సూచించారు.

అప్పుడు కొత్తగా పేర్కొనబడ్డ ఇద్దరు న్యాయవాదుల అభిప్రాయాలను కోర్టువారు తెలుసుకోగలరని, వారు అంగీకరించిన తరువాత కోర్టు ఎలాంటి అభ్యంతరాలు లేనివిషయం ముద్దాయిలను కలుసుకొని, వారివారి కేసును తయారు చేయడానికి అవకాశం కలిగించబడుతుందని అధ్యక్షుడు ప్రకటించారు

ఇక కొంత సేపటికి కోర్టు వాయిదా పడుతుందనగా మొదటి ముద్దాయి రజ్వీ న్యాయవాది, కాశిం రజ్వీని గురించి ఒక స్థానిక పత్రికలో ప్రచురించబడ్డ వ్యాఖ్యలను తెలియచెప్పి కోర్టువారికి ఒక ఫిర్యాదును దాఖలు చేశారు కేసు విచారణలో వుండగా ఇలాంటి వ్రాతలు ప్రచురించడం కోర్టుధిక్కారణ నేరం కాగలదు కనుక కోర్టువారు తగు చర్యతీసుకోవాలని విన్నవించారు ఈ పిటిషన్ పై మొదటి ముద్దాయి కూడా సంతకం చెయ్యాలని ఆయన కోరాడు కాని అవసరం లేదని కోర్టు అభిప్రాయపడింది.

షోయెబుల్లాఖాన్ హత్యకేసులో పోలీసు నివేదిక, అప్రూవర్ ప్రకటన, ఇతర దస్తావేజులు కావాలని రజ్వీ న్యాయవాది రెండవ దరఖాస్తు దాఖలు చేయదలచారు

కోర్టు పరిశీలించిన తరువాత వీటి ప్రతులను ఇవ్వగలమని ట్రిబ్యునల్ అధ్యక్షుడు మిస్టర్ పింటో అన్నారు అంతట, కోర్టు సమావేశంకాక పూర్వమే ఇది వచ్చి ఉండాలని డిఫెన్సు న్యాయవాది అన్నాడు.

అసలు విచారణ ఆగస్టు 8 వ తేదీనుంచి ప్రారంభం కావలసివున్నా. న్యాయమూర్తులు [illegible] లక్ష్మివారంనాడు సమావేశం కావడానికి జడ్జి అంగీకరించారు

ఒక గంట సేపు సమావేశమైన తరువాత 1 గంటకు కోర్టు వాయిదా పడింది.

రజ్వీ న్యాయవాది తిరుమలగిరికి ఆగమనం

సికిందరాబాదు ఆగస్టు 1—

రజ్వీ తరఫున వాదించడానికి ఇండియాకు వచ్చిన లండన్ బారిష్టరు మిస్టర్ జి. డి రాబర్ట్సు ఆయన కార్యదర్శి మిస్టర్ లెక్ నేటి ఉదయం తిరుమలగిరికి వెళ్ళారు కాని కోర్టు వాయిదా కాలేదని పాపం ఇందుకు కారణమని తెలుస్తున్నది.

(3 వ కాలం తరువాయి)

దీనిచాటున ముందుకు పోయింది. యాంగ్సీ ముఖద్వారంలో కమ్యూనిస్టుల నావల ప్రవేశానికి అడ్డంగా కట్టిన అడ్డ గొలుసులను తెంచుకొని పోవలసివచ్చినపుడు ఆ గొలుసులు ఎదుట తెలియక నావికులు ముందు కొంచెం [illegible] కాని తరువాత ధైర్యంగా ప్రయాణం సాగించారు.

ఈ నౌక 'జమైకా' 'కంకార్డ్' నౌకలతో కలిసి గురువారంనాడు హాంగ్‌కాంగ్‌కు చేరగలదని ఈ ప్రాంతంలో తిరుగుతున్న 'కోసాక్, కాన్‌స్టెన్స్, కోమస్, గ్రీన్ లిండం' నౌకలు కూడా హాంగ్‌కాంగ్‌కు వచ్చుచేరి పెడుతున్నవనీ తెలుస్తున్నది.

పలాయన కారణం

ఓడలోని 80 గురు నావికుల [illegible] కమ్యూనిస్టులు అనుమతించవలసి కోరినప్పటికి నిరాకరించి 'అమెథిస్ట్'పై కమ్యూనిస్టులు జరిపిన కాల్పులు బ్రిటన్ దే బాధ్యత అని అంగీకరిస్తూ ఒక పత్రం వ్రాసియిమ్మని షరతు పెట్టడంచే, ఈ పలాయనానికి సాహసించవలసి వచ్చిందని ఓడ అధికారి ప్రకటించారు.

ఎమెథిస్ట్ నౌక మూడు నెలలనుంచి యాంగ్సీలో 100 మైళ్ళ దూరంలో వుండి బ్రిటిష్ దూరప్రాచ్య నౌకాదళాధికారి ఆమోదంపైన ఈ పలాయనం జరిగించారు.

కేంద్ర-రాష్ట్రాలమధ్య ఆదాయం పంపకం

సెప్టెంబర్‌లో విచారణసంఘం నియామకం

మద్రాస్, ఆగస్టు 1—

ఆదాయం పన్ను, ఎక్సైజు సుంకాలు వగైరాలవల్ల వచ్చేఆదాయాన్ని రాష్ట్రాలకు కేంద్రాలకు మధ్య పంపకం సమస్యను గురించి పరిశీలించడానికి ఒక కమిషన్ ఈ ఏడాది నవంబర్ నెలలో నియమింపబడగలదని, ఈ కమిషన్ తన నివేదిక వచ్చేమార్చినెల నాటికి తయారు కాగలదని మన ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్న సాయంత్రం మీనంబాకం విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ వివరించారు ఆర్థికమంత్రుల సమావేశానికి హాజరై శ్రీ గోపాలరెడ్డిగారు నేటి సాయంత్రమే చెన్నపురికి తిరిగి వచ్చారు.

నూతన రాజ్యాంగంతోపాటే రాష్ట్రాలకు, కేంద్రాలకు మధ్య ఆదాయం పంపకానికి సంబంధించిన కొత్త ఏర్పాట్లుకూడా అమలులోకి రాగలవని శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు

ఆర్థికమంత్రుల మహాసభ కార్యక్రమాలను వివరిస్తూ ఆ సభలో ఏ సమస్యనుగురించి సమగ్ర నిర్ణయాలు ఏమీ జరుగలేదని రాష్ట్రాలకు కేంద్రాలకు మధ్య ఆదాయం పంపకం సమస్య అలాగే వుండిపోయిందనీ శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు నూతన రాజ్యాంగం అమలులోకివచ్చిన అయిదు సంవత్సరాల తరువాత రాష్ట్రాలకు కేంద్రాలకు ఆదాయం పంపకం సమస్యపై ఒక కమిషన్‌ను నియమించడం కంటె ముందు నెహ్రూ వారు నాటికి తమ నివేదికను ప్రభుత్వానికి అందచేసేటట్లుగా ఇప్పుడే ఒక కమిషన్‌ను నియమించడానికి తాను ఏర్పాటు చేయగలనని పండిట్ నెహ్రూ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ, రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు హామీ ఇచ్చాడట ఈ కమిషన్ విచారణ పూర్తి అయి సిఫారసులు అందేవరకు ప్రస్తుత ఏర్పాట్లే యథాతథంగా కొనసాగగలవని ఆర్థిక మంత్రుల మహాసభ నిర్ణయించిందని శ్రీ గోపాలరెడ్డిగారు వివరించారు

ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ప్రసంగిస్తూ, కొన్ని ఆర్థిక సమస్యలను గురించి కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులను వివరించారని రాష్ట్రప్రభుత్వం అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారని, అమ్మకాల పన్నుకు సంబంధించినంతవరకు దేశమంతటా ఒకే విధానం అమలు జరగడం కొంతవరకు అవసరమనే అభిప్రాయాన్ని చాలామంది వెల్లడించారని శ్రీ గోపాలరెడ్డిగారు వివరించారు

ప్రభుత్వ వాణిజ్యప్రణాళికలు

ప్రభుత్వ వాణిజ్య ప్రణాళికలకు ఆదాయం పన్ను విధించాలన్న అంశంపై సభలో చాలా చర్చ జరిగిందని అప్పుడు పబ్లిక్ వ్యాపారీలు సిమెంటు ఫ్యాక్టరీలవగైరా వ్యాపార సంస్థలను ప్రభుత్వం నిర్వహించిన వాటిపై ఆదాయం పన్ను విధించవలసివున్నదని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి సూచించారని అయితే హైడ్రో ఎలక్ట్రిక్ సంస్థలపై పన్ను విధించరాదని యాచించబడిందని ఆయన వివరించారు

మరికొందరు ప్రతినిధులు ఈ సమస్యపై ప్రసంగిస్తూ అలాగయితే రైల్వే పోస్టులు టెలిగ్రాఫ్ డిపార్టుమెంటులపైకూడా ఎందుకు విధించరాదని ప్రశ్నించారని చివరకు ఆర్థిక మంత్రి డాక్టర్ జాన్ మత్తయ్ ఈ సమస్యను జాగ్రత్తగా పరిశీలించాలని నిర్ణయించబడిందని శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు

ప్రజాహిత సంస్థలు, వ్యాపార సంస్థలను విడివిడిగా పరిగణించడానికి తగు ఆధారాలు కలగచెయ్యాలని అనేకమంది ఆర్థిక మంత్రులు యాచించారని ఇందుకు ఉదాహరణగా రోడ్డు ట్రాన్స్‌పోర్టు ప్రజాహిత సంస్థ అని, కాలికట్టులోని రెవెల్ రోవ్ ఫ్యాక్టరీ వగైరాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నా, వాణిజ్య సంస్థలే అని పేర్కొనబడిందని ఆయన అన్నారు

మోటారు బండిపై సుంకాల విధింపు ధర్మాన్ని గురించి అనేక విజ్ఞప్తులు ఈ రాష్ట్రాలనుండి కేంద్ర ప్రభుత్వానికి చేరుచున్నవి తెలుస్తున్నది అనేక రాష్ట్రాలలో, ముఖ్యంగా ఎక్కువ ఆదాయం వస్తున్న మద్రాసు రాష్ట్రంలో ఈ చట్టం ఎలా పనిచేస్తున్నదో పరిశీలించడానికి ఒక కమిటీ నియమించబడగలదని తెలుస్తున్నది

"సయామీస్ కవల"లను వేరు చెయ్యడానికి ప్రయత్నం

బొంబాయి, జులై 31—

గత [illegible] సంవత్సరాలుగా కలిసి పుట్టిన ఏకశరీర కవలలు గంగమ్మ, గౌరమ్మ ఇద్దరిని ఇప్పుడు శస్త్రచికిత్సద్వారా విడదీయడానికి వీలువుందేమో నని ఇక్కడి ప్రభుత్వ వైద్యాలయంలోని ప్రముఖ వైద్యులు పరిశీలిస్తున్నారు.

ఈ ఇద్దరిలో ఒకరు ఇప్పుడు జ్వరపడి బాధపడుతున్నారు

[illegible] ఈ కవలలు ఇద్దరి [illegible] యూరోపియన్ వైద్యులు పరీక్షించారు కాని ఈ ఇద్దరిలో ఇప్పుడు ఒకరు జబ్బు పడటంతో ఈ సమస్య తిరిగి తలఎత్తింది

ఈ కవల బిడ్డలు ఇంతవరకు [illegible] ఆరోగ్యంగా వుండేవారు ప్రపంచంలో వీరిని పోలిన మరొకజంట ఒక్క ఫిలిప్పీన్స్ దీవులలో వున్నారు

మద్రాస్, ఆగస్టు 1—

రాష్ట్రంలో జరుగుతున్న జిల్లాబోర్డుల ఎన్నికలు, ఎన్నికలు జరిగే నియోజకవర్గాలలో పోటీచేసే అభ్యర్థికి [illegible] 50 గంటలు [illegible] మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది

పోటీలేని నియోజకవర్గాలలో అభ్యర్థులు [illegible]

కృష్ణాజిల్లాలో పోలీసు జులుం

కాంగ్రెసు సేవాదళం అండతోనే జరుగుతున్నదని శ్రీ కూర్మయ్యగారి ప్రకటన

గొల్లపల్లి, సాలెంపాలెం, బొమ్మపాడులపై కూడా దాడులు

విజయవాడ, జులై 31—

కృష్ణాజిల్లా గ్రామాలలో పోలీసు జులుంగురించి నేను లోగడచేసిన ప్రకటనలో అతిశయోక్తులు అసలేలేవని, ఈ దాడులు కాంగ్రెసు సేవాదళం అండదండలతోనే జరుగుతున్నవని వివరిస్తూ, ఇటీవల ఆచార్య రంగాగారు చేసిన ప్రకటనకు సమాధానంగా మాజీ మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు నేడొక ప్రకటన చేశారు.

'కృష్ణాజిల్లాలో పోలీసు జులుం, కొన్ని అతిశయోక్తులున్నా రెండు చోట్ల అత్యాచారాలు జరిగినవి' అనే శీర్షికతో శ్రీ ఆచార్య రంగాగారు గత 30 వ తేదీని "ఆంధ్రపత్రిక" మొదటి పేజీలో చేసిన ప్రకటన చదివాను కాంగ్రెస్ మంత్రివర్గానికి చెడ్డపేరు రావలెన్న ఉద్దేశంతో మాజీమంత్రి శ్రీ వేములకూర్మయ్యగారు, మరి కొందరు కాంగ్రెసువాదులు జరిగిన సంఘటనలను గురించి అతిశయోక్తులతో ఏవో ప్రకటనలు చేసినారని ఈ సందర్భములో వ్రాసినట్లున్నది. 'అని శ్రీ ఆచార్య రంగాగారు ప్రకటన ముగించారు ఆచార్య రంగాగారు పైవిధంగా అనడంలో వారి ఉద్దేశ్యమేమిటో? ఆ విధంగా అనడంవల్ల నేను, కొందరు కాంగ్రెసువాదులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వున్నామని ప్రజలకు ప్రచారం చేయదలచిరా? లేక వారుమాత్రమే ప్రభుత్వాన్ని బలపరచడానికి కంకణము కట్టుకొన్నారని లోకానికి తెలుపుతున్నారా? నేను మంత్రివర్గపు కక్షకు చెందినవాడనని ప్రజలకు తెలియదా? శ్రీ ఆచార్య రంగాగారు గత మూడు సంవత్సరాలనుంచి ఎప్పుడైనా ఏ సందర్భములోనైనా ప్రభుత్వాన్ని ప్రభుత్వ ప్రణాళికలను బలపరచినారా? వారి భావములు ప్రజలందరికి విదితమే కదా!

కృష్ణాజిల్లాలో, ముఖ్యముగా [illegible], జరుగుతున్న పోలీసు అత్యాచారాలు పూర్తిగా, యింకా ప్రభుత్వ దృష్టికి పోలేదని నాకు తెలుసు ఈ అత్యాచారాలు, [illegible] జరగడానికి కాంగ్రెసు గల రాజకీయ పరాభవం, సేవాదళములు, గ్రామకమిటీలు, ముఖ్యంగా కాంగ్రెసు సేవాదళములు. గ్రామకమిటీలు ముఖ్యంగా ఒక కక్షకు చెందిన శ్రీ రంగాగారి మూలా [illegible] నడుపుకొంటున్నారు. అందుచేతనే రెండుకక్షకు చెందిన కాంగ్రెసువారిని కమ్యూనిస్టులని, వారికి ఇష్టంలేని కమ్యూనిస్టులను కాంగ్రెసువారుగా చిత్రించుచూ, [illegible] పోలీసులతో ఈ అత్యాచారాలు చేయిస్తున్నారు

ఈ విధంగా జరుగుతుండడంవల్ల ప్రభుత్వానికి కాంగ్రెసు సంస్థకు అపకారం అవుతున్నదని కాంగ్రెసువారేనని శ్రీ రంగాగారు గ్రహించవలసి వున్నది

పెద్దపెద్ద ప్రకటనలవలన కమ్యూనిస్టుల దురంతాలు ఆగవు ప్రజలలో ప్రచారం చాల అవసరం స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెసు సంస్థ ప్రజలకు [illegible] కాంగ్రెసు వ్యతిరేకులు అగుచున్నారు ఈ పోలీసు దాడులు [illegible]

శ్రీ రంగాగారు కృష్ణా, గుంటూరు జిల్లాలలో, నాతో కలిసి పర్యటించినచో ఆయనకు నిజపరిస్థితులు తెలియగలవు నేను చెయు ప్రతిపని కాంగ్రెసును, కాంగ్రెసు ప్రభుత్వాన్ని బలపరచుటకేనని [illegible] గ్రహించగలరు, కమ్యూనిస్టులపై వ్యతిరేక ప్రచారం నా కంటె శ్రీ రంగాగారు ఎక్కువ చేయలేరని నా భావం. నేను వారి గ్రూపునకు చెందినవాడను కానందుచేత శ్రీరంగాగారు [illegible] చేస్తున్నారని నాకు తెలుసు

'హరిజనులు, వ్యవసాయ కూలీలు, వారిమధ్యే చేరకపోవుటవల్ల వారినందరిని బలవంతంగా [illegible] చేయించి, తమ చెప్పుచేతలలో పెట్టుకోవటానికి ఈ పోలీసుదాడులు జరిపిస్తున్నారనడానికి నేనుమాత్రము సందేహించను ఈ విషయం ప్రభుత్వ దృష్టికి [illegible]

కృష్ణాజిల్లాలో జరుగుతున్న దాడులను [illegible] నా ప్రకటనలో [illegible] ప్రభుత్వ దృష్టికి తేవడానికి నా ప్రయత్నం. [illegible] గొల్లపల్లి, సాలెంపాలెం మున్నగు గ్రామాలలో జరిగిన దాడులు [illegible]

ధాన్య సేకరణ ప్రారంభమైన రోజులలో శ్రీ ఆచార్య రంగాగారు, ధాన్యములను [illegible] ప్రభుత్వంతో సహకరించవద్దని, సత్యాగ్రహము చేయవలసినదని రైతులను ప్రోత్సహించలేదా? [illegible] వ్యవసాయకూలీలు వైపుకు ఈ దాడులు జరుగుతుండడమును [illegible] ఈ విషయాలు ప్రభుత్వము, ప్రజలు విశ్వసించగలరని నమ్ముచున్నాను'

ఆచార్య రంగాగారు వారి కక్షవారు, [illegible] అత్యాచారాలు అన్యాయాలు చేయిస్తున్నారు. వారిని [illegible] ఆచార్య రంగాగారు యథార్థాన్ని తెలుసుకున్నందుకు నా వందనములు.

'హిందీ వ్యతిరేక ఉద్యమం ఉన్మాద జనితం'

శ్రీ మాధవమీనన్ అభిభాషణ

మద్రాసు, ఆగస్టు 1—

పెద్దనాయకపేటలోని భారతదేవి జాతీయ యువజన సంఘం 12 వ వార్షికోత్సవం సందర్భంలో ప్రసంగిస్తూ, హిందీకి వ్యతిరేకంగా చేయబడుతున్న ఆందోళన ఉన్మాదంతప్ప మరేమీ కాదని మద్రాసు విద్యాశాఖా మంత్రి శ్రీ కె. మాధవమీనన్ పేర్కొన్నారు

ఈ సభకు శ్రీ కె రామదాసు అధ్యక్షత వహించారు, యువజనసంఘం ఉపాధ్యక్షుడు కె. [illegible] మంత్రిగారికి స్వాగతం యిచ్చారు

'ఇప్పుడు "బ్లాక్‌షర్ట్స్" పేరుతో హిందీకి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నవారంతా వెనుకటి జస్టిస్‌పార్టీలో సభ్యులే, జస్టిస్‌పార్టీ అధికారంలో వుండగా విదేశీ ప్రభుత్వం ఆజ్ఞానుసారం ఇంగ్లీషును తెచ్చిపెట్టి తమిళ భాషను రూపుమాపడానికి ప్రయత్నించింది పాఠశాలలలో ప్రార్థనగీతాలను నిషేధించింది.

ఇందుకు విరుద్ధంగా కాంగ్రెసు మంత్రివర్గం విద్యాలయాలలో తమిళ భాషకు విశిష్ట స్థానాన్ని చేకూర్చింది శ్రీభారతి గేయాల కాపీరైటును కొనివేసి వాటిని తమిళ ప్రజలందరి ఆస్తిగా పరిగణింపజేసింది కాంగ్రెసు మంత్రివర్గం. బ్రాహ్మణ జాతి సాధించిన ఈ సత్ఫలితాలను చూచి ఓర్వలేక చెందడం వలనే వీరు హిందీకి, బ్రాహ్మణులకు వ్యతిరేకంగా ఆందోళన కొనసాగిస్తున్నారు బ్రాహ్మణులను దూషించి ప్రయోజనంలేదు వారు తెలివిగలవారు కాబట్టి అవకాశం లభించినంతనే ఇంగ్లీషు నేర్చుకొని, ఉద్యోగాలు సంపాదించుకొని క్రమంగా కీలక స్థానాలను ఆక్రమించుకున్నారు ఇతర కులాలవారు విద్యార్జనపట్ల అశ్రద్ధ చేసినకారణంగా వెనుకబడ్డారు ఇప్పుడు బ్రాహ్మణులను నిందిస్తే వచ్చే ప్రయోజనం ఏముంటుంది?" అని శ్రీ మాధవమీనన్‌గారు ప్రశ్నించారు ఇంకా యిలా అన్నారు

ఇంతవరకు ఇంగ్లీషు ఆక్రమించుకున్న స్థానాన్ని హిందీ ఆక్రమించుకుంటుంది వాళ్ళ స్థానంలా ద్రావిడస్థాన్ ఇండియన్ యూనియన్ నుంచి విడిపోగలదని వివేకవంతులెవరూ అనుకోరు, అందుచేత ఇప్పటి నుంచి హిందీని అభ్యసించడం అత్యవసరం. అలా అభ్యసించని వారికి భవిష్యత్తులో [illegible] ఈ పరిస్థితులలో హిందీకి ప్రతికూలంగా ఆందోళన సాగించడం ఉన్మాదం తప్ప మరేమికాదు ఇలాంటి ఆందోళన ద్వారా హిందీ నేర్చుకోవాలనుకునేవారికి అభ్యంతరాలు కలిగించడం పొరపాటు బ్రాహ్మణజాతినంతటిని దూషించడం ఎంతమాత్రం పుణ్యకార్యం కాదు, వారికి తమిళ సంస్కృతి [illegible]

మద్యనిషేధంపై

శ్రీ పిఠాపురం యువరాజా తీర్మానం

త్యాగి మంత్రి మాకు కమ్యూనిస్టుపార్టీ విధానాలను విమర్శించి, ప్రభుత్వం అనుసరిస్తున్న మద్యపాన విధానాన్ని వ్యతిరేకిస్తూ మద్యనిషేధం రద్దుచేయాలని శ్రీ పిఠాపురం యువరాజా చేసిన ప్రతిపాదనను గురించి ప్రస్తావిస్తూ, ఆయన అటువంటి ప్రతిపాదన చేయడంలో వింత యేమీ లేదన్నారు -

త్యాగి సభలో చాలా తీర్మానాలు చేశారు. మద్యనిషేధం రద్దు చేయాలనే తీర్మానానికి నోటీసు యిచ్చినందుకు శ్రీ పిఠాపురం యువరాజాను కాంగ్రెసుపార్టీనుంచి తొలగించాలని [illegible] వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై శిక్షణ చర్య తీసుకోవాలని మద్యనిషేధ కార్యక్రమంలో ప్రజల తోడ్పాటు ఉండాలని [illegible] మద్యం తయారుచేస్తున్నవారిపై చర్య తీసుకోవాలని [illegible] ఒక కారాగారశిక్ష [illegible] విధించాలని కాన్ఫరెన్సు కోరింది

కాంగ్రెసు మంత్రివర్గం సాధించిన విజయాలను గురించి ఎందరో వక్తలు ప్రశంసించారు

హిందీకి అనుకూలంగా లక్నోలో విద్యార్థి ప్రదర్శనం

లక్నో, జులై 31—

అఖిల భారత విద్యార్థి పరిషత్తుకు చెందిన 600 మంది విద్యార్థులు నేడు వరుసగా [illegible] లక్నో ముఖ్యవీధులగుండా ఊరేగుతూ హిందీకి అనుకూలంగా ప్రదర్శనం చేశారు. ఊరేగింపు అనంతరం జరిగిన బహిరంగసభలో హిందీని జాతీయ భాషగా నిర్ణయించాలని 'వందేమాతరం' జాతీయగీతంగా నిర్ణయింపబడాలని ప్రార్థించారు

ఆంధ్రా యూనివర్సిటీ

యం. కాం. పరీక్ష ఫలితాలు

వాల్తేరు జులై 29—

1948 వ సంవత్సరం జూలైలో ఆంధ్రా యూనివర్సిటీ జరిపిన యం కాం పరీక్షలో ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు యూనివర్సిటీ రిజిస్ట్రారు ప్రకటించారు

ఫస్టుక్లాసు —410 మాత్రమే

సెకండుక్లాసు —412 413

థర్డుక్లాసు —411 మాత్రమే

మిస్టర్ ఎం ఎ. అన్సారీ అధ్యక్షతన ఆగస్టు 7 వ తేదీన కలకత్తాలో ఆల్ ఇండియా మోమిన్ మహాసభ కార్యవర్గ సమావేశం జరుగనుంది

తుది ఒడంబడిక తప్పక కుదరగలదని కాశ్మీర్ కమిషన్ ఆశాభావం

శ్రీనగర్, జులై 31—

కాశ్మీర్ కమిషన్ అధ్యక్షుడు మిస్టర్ హెర్నాండో కాంబర్ నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై ఇండియా—పాకిస్తాన్‌లమధ్య సంధి ఒడంబడిక అచిరకాలంలో జరగగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

"సంధి కుదర్చాలని మేము ఆశిస్తున్నాం. ఈ ఆశయ సంసిద్ధికి కృషి చేయుటంలో టెక్నికల్‌గా కంటె కొంచెం స్వేచ్ఛగా వ్యవహరించాలని అనుకుంటున్నాం" అని కూడా అన్నారు.

కాశ్మీర్ సమస్యను గురించి విశాల దృక్పథంలో ఆలోచించవలసిందిగాను ఇండియా-పాకిస్తాన్‌లకు నచ్చచెప్పగలనని కూడా పేర్కొన్నారు. ఇండియా-పాకిస్తాన్‌లను తృప్తిపరిచే విధంగా ఒక సమాధానమార్గం సుదర్శనానికి కమిషన్ కృషిచేయ గలదని, ఢిల్లీ-కరాచీలమధ్య ఇంకా రాయబారాలు జరగడానికి అవకాశం వున్నదని, తాను ఢిల్లీ-కరాచీలకు వెళ్ళినప్పుడు సందిగ్ధం తీర అవులజరగడంలో ఇండియా-పాకిస్తాన్‌ల అభిప్రాయాలను సేకరించగలదనికూడా వివరించారు.

ఇకముందు సంప్రతింపులు అనేవి దీర్ఘకాలం జరగవని ఆదీగాక విడివిడిగాను, ఒకేసమయంలోను సంప్రతింపులు జరిపే పద్ధతిలోగాకుండా, పరస్పరాభిప్రాయాలు తెలుసుకొని సుహృద్భావంతో వ్యవహరించడానికి అవకాశం కలిగించే విధానాలను తాము అవలంబించగలమనికూడా ఉద్ఘాటించారు.

కాశ్మీర్ యుద్ధ విరమణ హద్దుల అతిక్రమణ అంటే ఏమిటి? అలాంటి అతిక్రమణలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి? అసలు అతిక్రమణ అనేది లేకుండా చేయడం ఎలా? అన్న సమస్యలను గురించి కమిషన్ మిలిటరీ సలహాదారు మిస్టర్ డెల్వాయి ప్రస్తుతం ఇండియా పాకిస్తాన్ మిలిటరీ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నారనికూడా మిస్టర్ కాంబర్ బహిరంగపరచారు.

కాశ్మీర్ సంధి ఒడంబడికను గురించి ఇండియా—పాకిస్తాన్‌ల అభిప్రాయాలను తెలుసుకొనడమే తన ప్రథమ కర్తవ్యమని మిస్టర్ కాంబర్ తెలియజేసినట్లు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి తెలియజేస్తున్నారు. రెండు ప్రభుత్వాలతో సంప్రతింపులు జరిపిన పిమ్మట, తన సంప్రతింపుల ఫలితాలను గురించి, ఆయన తన నివేదికను కమిషన్‌కు అందజేయగలడని, తదుపరి ఏ విధమైన చర్య తీసుకోవలసింది కమిషన్ నిర్ణయిస్తుందనికూడా తెలుస్తున్నది.

ఆర్. ఎస్. ఎస్. నియమావళికి ఆర్గనైజర్ల ఆమోదం

నాగపూర్, ఆగస్టు 1—

శ్రీ టి ఆర్ వెంకట్రామశాస్త్రిగారు తయారు చేసిన రాష్ట్రీయ స్వయం సేవక సంఘం నియమావళిని మొన్న యిక్కడ సమావేశమైన సంఘం రాష్ట్రీయ ఆర్గనైజర్లు నేడు ఆమోదించారు.

నేటితో ఈ సమావేశం పూర్తి అయింది. రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సాగిస్తున్న సాంస్కృతిక ప్రచారాన్ని ఇకముందుకూడా నిర్వహించాలని నేటి సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ఈ సమావేశానికి పత్రికా ప్రతినిధులను రానివ్వలేదు.

మొన్న సమావేశం ప్రారంభంకాగానే పరిస్థితులను సమీక్షిస్తూ సర్ సంఘ చాలక్ శ్రీ గోల్వాల్కర్ ఉపన్యసించినారని తెలుస్తున్నది.

నిన్నల్లా శ్రీ వెంకటరావు శాస్త్రిగారు తయారు చేసిన సంఘ నియమావళిపై చర్చ జరిగిందట.

దేశం మొత్తంలోగల సంఘ సేవకులలో ప్రముఖులైనవారు మొత్తంమీద 100 మంది దాకా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇండియాలోని రాజకీయ పక్షాలు

హిందూమహాసభ కార్యదర్శి అభిభాషణ

పాట్నా, జులై 31—

అఖిలిండియా హిందూమహాసభ కార్యదర్శి శ్రీ అశుతోష్ లహరీ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సుస్పష్టమైన ఆదర్శాలతో పనిచేస్తున్న రాజకీయ పార్టీలు ఇండియా కమ్యూనిస్టు పార్టీ-హిందూమహాసభ మాత్రమేనని అన్నారు. అధికారంకోసం ప్రాకులాడుతున్న మిగతా రాజకీయ పక్షాలన్నీ యిప్పుడు కాకపోయినా మరొకప్పుడు దేశంలో రాజకీయోద్యమం తీవ్ర రూపందాల్చినప్పుడు నామరూపాలు లేకుండా పోగలవనికూడా పేర్కొన్నారు.

అసలు కమ్యూనిస్టుపార్టీకి ఇండియాలో తావు లేకుండా చేయడంకూడా జరగగలదని ఉద్ఘాటించారు.

ఇండియన్ కమ్యూనిస్టు పార్టీకి, హిందూ మహాసభకు మధ్యగావున్న సోషలిస్టుపార్టీ విశాలంగా ఆలోచిస్తే నేటి కాంగ్రెసులో ఒక రకమైన ప్రత్యేక సంస్థ అని చెప్పవచ్చునని అన్నారు.

నేటి కాంగ్రెసు ప్రభుత్వాలు దేశంలో ఆర్థిక సాంఘిక, సాంస్కృతిక రంగాలలో కాలానుగుణ్యమైన మార్పులు తీసుకొని రాలేకపోగా విదేశీయమైన పద్ధతిలో అభివృద్ధి చెందిన వ్యవస్థను యథాతథంగా నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నదని కూడా విమర్శించారు.

దేవాదాయ, ధర్మాదాయ చట్టం విషయమై ఇంతవరకు జాయింట్ సెలెక్టు కమిటీ చేసిన చర్చలు ఒక ప్రత్యేక సమావేశంలో పరిశీలించబడగలవని తెలుస్తున్నది.

ఆసియా ఖండంపై అమెరికా దృష్టి — కమ్యూనిజం వ్యాప్తి నిరోధానికి కృషి

వాషింగ్టన్, జులై 31—

యూరప్, జపాన్‌ల విషయంలో యునైటెడ్ స్టేట్స్ అవలంబిస్తున్న విధానంపట్లనే ప్రపంచ ప్రజలదృష్టి విశేషంగా కేంద్రీకరించబడి వున్నప్పటికీ, అమెరికన్ విదేశాంగశాఖ మట్టుకు సోవియట్ రష్యా దక్షిణ పార్శ్వం పొడుగున కీలక స్థానాలలో గల దక్షిణ ఆసియా, మధ్య ప్రాచ్యదేశాలతో తన సంబంధ బాంధవ్యాలను దృఢతరం చేసుకోడంకోసం గోప్యంగా, నిర్దుష్టంగా తీవ్రమైన కృషిని సాగిస్తున్నది.

ప్రజాస్వామిక లక్ష్యాలపట్ల ఈ రాజ్యాలకు గల ఆసక్తిని పురస్కరించుకొని దురాక్రమణ ప్రతిఘటనకు అనువుగా వీటి శక్తిసామర్థ్యాలను హెచ్చించడానికిగాను అమెరికా ఈ రాజ్యాలతో సాంస్కృతిక, ఆర్థిక, సైనిక విషయాలలో ఇతోధికంగా సహకారం నెరపుకొనడానికి యత్నిస్తున్నది.

ఆర్థిక, సైనిక సమస్యలలో సలహాలు కోరడానికి, తమ రక్షణ కార్యక్రమాల అమలు జరుపుకొనడానికి అవసరమైన "డాలర్" సహాయాన్ని అర్థించడానికి ఇటీవల మధ్యప్రాచ్య, ఆసియా రాజ్యాలనుంచి పెక్కు రక్షణ, ఆర్థిక రాయబారాలు అమెరికాకు వచ్చినవి. ఇట్టి రాయబార వర్గాలు ఇప్పుడు అమెరికాలో ఎన్నో వున్నవి.

ఇదేసమయంలో అమెరికన్ ప్రభుత్వానికి, ప్రయివేటు సంస్థలకు సంబంధించిన టెక్నిషియనులు బాంగ్‌కాక్‌లో పరిశ్రమల అభివృద్ధికి విస్తృతమైన కృషి చేస్తున్నారు.

థాయ్‌ప్రభుత్వానికి కావలసిన ఆయిన ఖర్చులు కాకుండా ఈ మధ్యనే జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ బాంగ్‌కాక్‌లో విద్యుచ్ఛక్తి ఉపయోగావకాశాలనుగురించి విశేషంగా పరిశోధనలు సాగించింది.

మధ్యప్రాచ్య, ఆసియారాజ్యాలహృద్భావాన్ని చూరగొనడానికి అమెరికా చేస్తున్న కృషిలో ఒక ముఖ్య యత్నం వచ్చే అక్టోబరు మాసంలో ప్రెసిడెంట్ ట్రూమన్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ వాషింగ్టన్‌కు వచ్చినపుడు జరగగలదని చెప్పవచ్చు.

అమెరికా ఈవిధంగా స్నేహ సహకార సాధనకు యత్నిస్తున్న రాజ్యాలలో పెక్కు రాజ్యాలు ఇటీవలనే స్వాతంత్ర్యం పొందాయి.

దక్షిణ దిశగా రష్యా ప్రాబల్యం విస్తరించకుండా అరికట్టడానికిగాను నిర్ణయించుకొన్న కార్యక్రమంలో ఈక్రింద పేర్కొన్న రాజ్యాలను బలపరచడానికే యునైటెడ్ స్టేట్స్ ఇప్పుడు సంకల్పించుకొన్నది:

టర్కీ, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, ఇండియా, బర్మా, సయాం, ఇండొనేసియా.

టర్కీ, ఇరాన్‌లకు సహాయం

ఈ సందర్భంలో అమెరికా నుంచి ఏ రాజ్యానికి బ్రహ్మాండమైన సహాయం అందినట్లు కనిపించక పోయినప్పటికీ, ఈ సహాయం విషయమై సమీక్ష చేస్తే గత కొంది మాసాలలో అమెరికనులు సాగించిన ప్రయత్నాలు చాలావరకు ఫలించినవని విదితమౌతుంది. క్రిందటి సంవత్సరం టర్కీ ప్రభుత్వం, ప్రజలు 1 కోటి 50 లక్షల డాలర్ల విలువగల సైనిక సహాయాన్ని కొంత ఆర్థిక సహాయాన్ని పొందారు. సైనికంగాను, ఆర్థికంగాను టర్కీ ఈ సంవత్సరంకూడా అమెరికానుంచి సహాయంపొందుతుంది.

అమెరికన్ సైనికోద్యోగులు టర్కిష్ సైన్యాలకు తర్ఫీదునిస్తున్నారు. ప్రపంచంలోని శాకలు తీరిన సైనికదళాలలో ఒకటిగా టర్కిష్ సైనికదళాలను కూడా ఎంచవచ్చునని ఈ ఉద్యోగులు తలపోస్తున్నారు. టర్కీ నౌకాదళాధిపతి అడ్మిరల్ మహమ్మద్ అలీ ఉల్గెన్, టర్కీ నౌకాదళ వైమానిక దళాధిపతి జెఫెస్ డెనిజ్మన్‌లు అమెరికాకు గొనివోయిన రెండు రాయబారాల ఫలితంగా ఉభయరాజ్యాలమధ్య ఇప్పుడు సైనిక సహకారానికి అవకాశం ఏర్పడ్డది. ఈ రాయబారవర్గాలు అమెరికన్ నౌకాశాఖ నవ్వయి విధానాన్ని, నౌకా, సైనిక స్థానాలను పరిశీలించినవి.

ఇరాన్‌కు రెండుకోట్ల డాలరు ఋణంగా ఇస్తే అమెరికా ఆ ఋణం మింజావలె ఇరానియన్ సైన్యానికి విమానాలు, టాంకులు, ఇతర సామగ్రి పంపిస్తున్నది.

కాబూల్‌లోని అమెరికన్ రాయబార కార్యాలయంవారు రోడ్లు, కాలువలు, విద్యుచ్ఛక్తి మున్నగు వాటిని నిర్మించే కార్యక్రమం కొనసాగిస్తున్నారు. ఇటీవల ఒక ఆఫ్ఘన్ ఆర్థిక రాయబారం వాషింగ్టన్‌కు వెళ్ళినపుడే వెనుకబడివున్న దేశాల అభివృద్ధికి ప్రెసిడెంట్ ట్రూమన్ తలపెట్టిన కార్యక్రమాన్నిబట్టి తాముకూడా సహాయం పొందగోరుతున్నామని సూచించారు.

ఇండియా, పాకిస్తాన్‌లు

పాకిస్తాన్ రక్షణమంత్రి ఇస్కందర్ మీర్జా నాయకత్వాన ఒక సైనిక రాయబారవర్గం అమెరికాకు బయలుదేరి వచ్చింది. ఒక నెల రోజుల పాటు అక్కడి సైనిక స్థావరాలను దర్శించి అమెరికన్ ఉద్యోగులతో తమ సైన్యాలకు కావలసిన విమానాలను, యుద్ధసామగ్రిని గురించి చర్చలు సాగిస్తుంది.

పాకిస్తాన్ ఆర్థికమంత్రి గులాం మహమ్మద్ కూడా ఇక్కడకువచ్చి పాకిస్తాన్‌లో వేర్వేరు ప్రాజెక్టుల నిర్మాణానికి అమెరికన్ ప్రభుత్వంగాని, ప్రయివేట్ సంస్థలుగాని సహాయంచేసే అవకాశాలను గురించి చర్చిస్తాడని అనుకొంటున్నారు.

ఇండియానుండి శ్రీ కిచ్‌రాయ్ నాయకత్వంలో ఇక్కడకు వచ్చిన ఒక ఆర్థిక రాయబారవర్గం ప్రపంచ బ్యాంకినుంచి ఋణంకోసం యత్నిస్తున్నది. ప్రపంచ బ్యాంకికి ఈ ఋణాల విషయమై ఇండియా పెట్టుకొన్న దరఖాస్తును ఆమోదించవలసినదిగా అమెరికా గట్టి సిఫారసు చేసింది. ఇండియా కోరితే డబ్బు అప్పు ఇవ్వడం ఎట్ల అమెరికా ఎక్స్‌పోర్ట్ ఇంపోర్ట్ బ్యాంకుకూడా సుముఖంగావుంది.

జన బలాలకు విమానాలు, యుద్ధ సామగ్రి కావాలని ఇండియాకూడా కోరుతున్నది. ఇండియా ప్రభుత్వ రక్షణశాఖ కార్యదర్శి హెచ్. ఎం. పటేల్ ఈ మధ్యనే అమెరికాకు వెళ్ళి రక్షణ స్థావరాల సందర్శనకై విస్తృతంగా పర్యటన చేసి, అమెరికన్ రక్షణశాఖకు చెందిన ఉన్నతోద్యోగులతో సమాలోచనలు జరిపారు.

ఇండియాలోని పరిశ్రమల అభివృద్ధి విషయంలో ప్రయివేటు సంస్థల పెట్టుబడులకు గల అవకాశాలను గురించి ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ జి డి బిర్లా పెక్కుమందితో సంభాషించారు.

బర్మా ప్రయత్నాలు

బర్మా రక్షణమంత్రి, ఉపవిదేశాంగమంత్రుల ఆధ్వర్యాన ఒక సైనిక రాయబారం అమెరికాకు వచ్చివున్నది. తమ రాజకీయ పరిస్థితిని చక్కబెట్టుకొనడానికి బర్మీస్ ప్రభుత్వం చేస్తున్న యత్నాలకు మద్దతు నివ్వడమేగాక, బర్మాలో తన పు గల ద్రవ్యంతో అక్కడి పాఠశాలలకు విద్యార్థులను అమెరికా పంపి చదువుచెప్పించడం మొదలైన సౌకర్యాలకు వినియోగించడానికి, ఇంకా ఇతరవిధాల సాంస్కృతిక సంబంధాలను పెంపొందించడానికి అమెరికా కృషిచేస్తున్నది.

సయాం పరిస్థితి

ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం అమెరికా యిచ్చిన రెండు కోట్ల డాలర్ల ఋణంతో సయాం తన వరి ఉత్పత్తి పునఃప్రతిష్ఠ చేసుకొన్నది. విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే నిమిత్తం రేవులకు పంపడానికి రైలు ఇంజన్లు, ట్రక్కులు, షిప్పులు, ఉక్కు పట్టాలు మొదలైనవి ఎన్నో పంపింది.

యుద్ధం ముగిసినపిమ్మట రెండు సయామీస్ సైనిక రాయబారాలు యునైటెడ్‌స్టేట్స్‌ను సందర్శించినవి.

ఇండొనేసియా సమస్య

ఇండొనేసియాలో డచ్ రిపబ్లికన్ పక్షాలమధ్య ఏర్పడివున్న విభేదాలపరిష్కారానికి అమెరికాచేసిన కృషి జగద్విదితం. ఉభయపక్షాలు తమ చిక్కులను పరిష్కరించుకొన్నట్లు స్పష్టమైన ఉత్తరక్షణంలో కోటిడాలర్లు అమెరికన్ ఆర్థిక సహకార సంఘంద్వారా సహాయంచేస్తామని అమెరికా వాగ్దానం చేసిందికూడా.

రష్యా దక్షిణ సరిహద్దు పొడగున గల ఈ రాజ్యాల సైనిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను దృఢతరంచెయ్యడానికై అమెరికన్ ప్రభుత్వం తలపెట్టిన చర్యలు అత్యధికంగా ఫలించగలవని ఇక్కడి అధికారులు విశ్వసిస్తున్నారు.

మార్షల్ పథకం క్రింద యూరప్‌కు చేస్తున్న విధంగా—భిన్నపరిస్థితులుగల ఈ ప్రాంతాలకు సహాయం చెయ్యడానికి కాంగ్రెసు అనుమతించక పోవచ్చునని, అనుకూలించక పోవచ్చునని గ్రహించినమీదట పైకి ఆర్భాటంగా కనిపించక పోయినప్పటికీ అతినిర్దుష్టంగా ప్రత్యేకంగా సాగుతున్న ప్రస్తుత సహాయం కమ్యూనిజం వ్యాప్తి నిరోధానికి తీరగలదని ఈ ఉద్యోగులు భావిస్తున్నారు.

ఈ కృషి ఫలితంగా ఆసియాలో కమ్యూనిజానికి అడ్డుకట్టవేయడం జరగగలదనే వీరు విశ్వసిస్తున్నారు.

ఆగ్నేయ ఆసియాలో ప్రాబల్యానికి అమెరికా యత్నం

మాస్కో పత్రిక "రెడ్ ఫ్లీట్" విమర్శ

మాస్కో, జులై 30—

ఆగ్నేయ ఆసియాలో బ్రిటన్‌కు బలమైన కేంద్రాలు మలయా, బర్మా, సయాం, ఇండొనేసియాలలో అమెరికన్ కొత్తదారులు అప్పుడే చొరబడుతున్నారని, ఆఫ్రికాలోని బ్రిటిష్ స్థావరాలకుకూడా ముప్పు తెచ్చిపెట్టనున్నారని సోవియట్ పత్రిక "రెడ్‌ఫ్లీట్" నేడు ఆరోపించింది.

యుద్ధానంతరం బ్రిటన్ ఆర్థికంగా ఎదుర్కొంటున్న చిక్కులను, అమెరికాపై విశేషంగా ఆధారపడడాన్ని అవకాశంగా తీసుకొని అమెరికన్ క్రొత్తదారులు స్టెర్లింగ్ ప్రాంతాలలో చొరబడుతున్నారని ఈ పత్రిక అన్నది.

ఇండొనేసియాలో యుద్ధానికి ముందు అమెరికన్ యాజమాన్యంలో 1,00,000 యకరాలలో మాత్రమే రబ్బరు తోటలు వుండేవని, అవి ఇప్పుడు 10 లక్షల యకరాలకు పెరిగినవని యుద్ధతంత్రరీత్యా అవసరమైన ముడి పదార్థాలు లభించే కేంద్రాలనుకూడా ఒక్కొక్కటిగా అమెరికనులు వశపరచుకొంటున్నారనీ కూడా 'రెడ్‌ఫ్లీట్' అన్నది.

1946-47 నాటి మద్రాస్ ప్రభుత్వం జమాఖర్చు లెక్కలను పరిశీలించడానికి లోగడ ప్రభుత్వంచే నియమించబడిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఆగస్టు 4 వ తేదీనుండి సమావేశం కాగలదని తెలుస్తున్నది.

ఆగస్టు 8 వ తేదీనుండి ఎస్. టి. విజయరాఘవాచారియర్ అధ్యక్షతన నియమించబడిన పంచదార పరిశ్రమ ఎంక్వయిరీ కమిటీ చెన్నపురిలో చర్చలు ప్రారంభిస్తుంది.

యుగోస్లావియా ప్రభుత్వంతో ఒడంబడికల రద్దు—చెక్ ప్రభుత్వ చర్య

ప్రాగ్, జులై 31—

చెకోస్లావాకియాపట్ల యుగోస్లావియా అదేపనిగా వైరుధ్యవిధానాన్ని అవలంబిస్తూ వున్నందున టిటో ప్రభుత్వంతోగల ఒడంబడికలను రద్దు చేసుకుంటున్నామని చెక్ ప్రభుత్వం యుగోస్లావియాకు ఒక లేఖ పంపినదని ఇక్కడి రాయబార వర్గాలద్వారా తెలుస్తున్నది.

యుగోస్లావియా విధానాన్ని పై లేఖలో చెక్ ప్రభుత్వం తీవ్రంగా విమర్శించింది. టిటో ప్రభుత్వంపై వ్యతిరేకప్రచారం తీవ్రతరం చెయ్యబడుతున్నదని భావించబడుతున్నది.

చెక్ ప్రభుత్వ ప్రతినిధులు, వార్తా పత్రికలు తనపై చేస్తున్న విమర్శలపట్ల అసమ్మతి తెల్పుతూ యుగోస్లావియా ప్రభుత్వం రెండు లేఖలు పంపినది.

ఒక మిత్రరాజ్యంపై ఆరోపణలు వేసేవారు శిక్షించబడగలరనే చెక్‌ప్రభుత్వశాసనాన్ని యుగోస్లావ్ ప్రభుత్వం తన అసమ్మతి లేఖలలో పేర్కొని, తనపై వ్యతిరేకప్రచారం చేస్తున్న వారిని శిక్షించాలని కోరింది.

యుగోస్లావ్ ప్రభుత్వం పంపిన అసమ్మతి లేఖలను చెక్ ప్రభుత్వం నిరాకరించింది. చెక్-యుగోస్లావ్ పరస్పరమైత్రి ఒడంబడిక యుగోస్లావ్ వైఖరివల్ల నిరుపయోగం చెయ్యబడ్డదని తన విమర్శలో చెక్‌ప్రభుత్వం తెల్పి, యుగోస్లావియా ఇకమీద తనకు మిత్రరాజ్యం కాదని సూచించింది.

యుగోస్లావియాపట్ల అభిమానం చూపుతూ చెకోస్లావేకియావారు ఎవరైనా మాట్లాడారంటే శిక్షించబడగలరని కూడా చెక్ ప్రభుత్వం ప్రకటించింది.

ప్రాగ్‌లోని పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులు క్రిందివిధంగా అన్నారు:

'మార్షల్ టిటోపై నైతికంగా, రాజకీయంగా, ఆర్థికంగా తీసుకోబడిన చర్యలన్నీ విఫలమయాయి' క్రెమ్లిన్ ప్రతిష్ఠ తగినంతగా భంగపడ్డదని వీటి తాత్పర్యం.'

చాంగ్షే కమ్యూనిస్టుల కైవసం

ఉత్తర హొనాన్‌లో ముఖ్య నగరం

జాతీయ సైనికదళాలచే చూచౌ పునరాక్రమణ

కాంటన్, జులై 31—

చైనాలో వరిపంటకు ముఖ్యమైన హ్యూనాన్ రాష్ట్రం గుండా పురోగమించిన కమ్యూనిస్టు సైన్యాలు ఉత్తర హొనాన్ రాష్ట్రంలోని చాంగ్షేను వశపరచుకొన్నవని చైనీస్‌వర్గాల నుంచి ఇక్కడకు చేరుతున్న వర్తమానాలు తెలుపుతున్నవి.

చాంగ్షే, హ్యూనాన్ రాజధానీనగరం చాంగ్షాకు వాయవ్యంగా 100 మైళ్ళ దూరంలోవుంది.

చాంగ్షా తమ కైవసమైందని కమ్యూనిస్టులు... నగరానికి అయిదు మైళ్ళ దూరంలో ముమ్మరంగా పోరుసాగుతున్నదని నేషనలిస్టులు అన్నారు.

చాంగ్షేను వశపరచుకొన్న పిమ్మట కమ్యూనిస్టులు అక్కడకు దక్షిణ దిశను 17 మైళ్ళ దూరంలోని శపోయువాన్ వైపుగా పురోగమిస్తున్నారని కూడా ఈ వార్తలు సూచిస్తున్నవి.

శపోయువాన్ పశ్చిమ యూనాన్‌లోని చికియాంగ్‌కు పోయే రాజమార్గంపైవుంది. కమ్యూనిస్టులు దీనిని వశపరచుకొంటే చాంగ్షాకు నైరుత్యంగా 125 మైళ్ళ దూరంలోని షావోయాంగునుండి తప్పించుకొని పోవడానికి నేషనలిస్ట్ సైన్యాలకు గల మార్గాలన్నీ తెగిపోతాయి. హ్యూనాన్‌లోని రైల్వేకేంద్రమైన చూచౌను చైనీస్‌ప్రభుత్వ సేనలు పునరాక్రమించుకొన్నవని ఒక సైనిక ప్రతినిధి అన్నారు.

చూచౌను ఇంతకుముందు వశపరచుకున్న కమ్యూనిస్టులు నగరరక్షణకు 1500 మంది సైనికులను ఉంచిపెట్టి నగరానికి దక్షిణ, పశ్చిమ వాయవ్య దిశలలోని స్థానాల నాక్రమించుకొనడానికి ముందుకు చొచ్చుకొనిపోయారని ఇంతకుముందు వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

చైనీస్ ప్రభుత్వ సైన్యాలు కియాంగ్సీ రాష్ట్రంలోని టీన్వాకు యూవ్యన 16 మైళ్ళ దూరంలోని ఒక స్థానంవరకు పురోగమించారు.

అనేకచోట్ల చైనీస్ ప్రభుత్వ సైన్యాలు కమ్యూనిస్టులను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నవని కూడా ఇక్కడకు చేరుతున్న వార్తలు తెలుపుతున్నవి.

అప్పులపాలైన ప్రభుత్వోద్యోగులు

చెన్నరాజధానిలో నూటికి 80 మంది దాకా కలరట

న్యూఢిల్లీ, జులై 31—

ఇండియాప్రభుత్వోద్యోగుల్లో మధ్యతరగతి వారిలో చాలామంది అప్పులపాలై వున్నట్లుగా తేలింది.

మధ్యతరగతి ఉద్యోగుల కుటుంబఖర్చులను గురించి ఇటీవల ప్రభుత్వం జరిపిన విచారణ ఫలితంగా ఢిల్లీలో నూటికి 40 మంది, కలకత్తాలో నూటికి 75 మంది ఋణగ్రస్తులై వున్నారని తేలింది.

వీరు అప్పులపాలు కావడానికి పెండ్లిండ్లు, వ్యాధులు ముఖ్యకారణాలు.

కుటుంబం మొత్తంమీద వచ్చేఆదాయానికి, కుటుంబఖర్చుకు చాలా వ్యత్యాసం వున్నదని వీటి లెక్కలు పొంతన లేదనికూడా ఈ విచారణలో వెల్లడి అయింది.

చెన్నరాష్ట్రం ఢిల్లీలో ఆదాయానికి, ఖర్చుకు పెద్ద వ్యత్యాసం లేకపోయినప్పటికీ, ఇతర ప్రాంతాలలో ఈ వ్యత్యాసం చాలా ఎక్కువగా వున్నది.

బొంబాయి, మద్రాసురాష్ట్రాలలో ప్రతి ఆయిదుగురికి ఒకరు ఇంటో, ఆంటో, పెనకపేను కుంటున్నారు ఢిల్లీలో ఆయిదింట రెండువంతుల మంది సొమ్ము నిల్వ చేయుచుంటున్నారు.

యు. పి. సి. పి రాష్ట్రాలు పంజాబ్, బీహార్ రాష్ట్రం చెన్నపురిలోను గల ఉద్యోగులలో ఆదాయంకంటె ఖర్చు పెరగడంచేత, నూటికి 80 మందిదాకా అప్పులలో వున్నారు మిగతా ప్రాంతాలు మధ్యస్థంగా వున్నవి.

మనోహరీదేవి ఎమ్మేంలో నేరపరిన సింధియా కంపెనీవారి "జలదేష" నౌక ఎర్రసముద్రంలో ప్రవేశించగలదని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా వార్త.

సోమనాథ దేవాలయ పునర్నిర్మాణం

ప్రాచీనశిల్పకళ విశిష్టత రక్షణకు కృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

మహమ్మద్ గజ్నీ సర్వనాశనం చేసిన సోమనాథ దేవాలయ పునర్నిర్మాణానికి కృషి అతి చురుకుగా సాగుతున్నది.

ఒక కొత్త నగరం, అఖిలభారత సంస్కృత విశ్వకళాపరిషత్తు, హిందూ సంస్కృతి పునరుద్ధరణ కేంద్రం, లలితకళల, శిల్పకళల ప్రదర్శనాలయం మున్నగు వాటిని ఇక్కడ నిర్మించడానికికూడా ఈ ప్రణాళికలో తగు ఏర్పాటులు చేయబడినవి.

సోమనాథదేవాలయ పునర్నిర్మాణానికి తగు ప్రాథమిక సూచనలు చేయవలసిందిగా శ్రీ కె. యం. మున్షీ అధ్యక్షతన ఇండియా ప్రభుత్వం నెలకొల్పిన సలహాసంఘం గతవారంలో ఢిల్లీలో సమావేశమై చర్చలు జరిపింది.

దేవాలయం ధర్మకర్తృత్వానికి సంబంధించిన ట్రస్ట్‌డీడ్ ముసాయిదాలో వుండదగు షరతులను గురించి ఈ సలహాసంఘం చర్చించిందని, సోమనాథ దేవాలయ శిథిలాలు సౌరాష్ట్రలో వుండడంచేత, ఇందునుగురించి సౌరాష్ట్ర ప్రభుత్వంతో చర్చించాలని నిర్ణయించిందని తెలుస్తున్నది.

దేవాలయ పునర్నిర్మాణానికి కావలసిన స్థలాలను, అక్కడికి ఒక మైలు దూరంలో శ్రీ కృష్ణుడు నిర్యాణం పొందిన దేహోత్సర్గ ప్రాంతాన్ని పరిశీలించి, ఆ ప్రాంతాలను స్వాధీనం చేసుకొనడానికిగాను వాటి యజమానులతోను, అధికారులతోను రాయబారాలు జరపడానికి ఒక ఉపసంఘం నియమించబడింది.

సోమనాథ దేవాలయాన్ని ఆదిలో చాళుక్య వంశీయులు నిర్మించినపుడు విగ్రహం ఎక్కడ వుండేదో, అక్కడే తిరిగి ఇప్పుడు దానిని ప్రతిష్ఠాపించాలని, ప్రాచీనమైన దేవాలయ శిల్పకళా సౌభాగ్యం సాధ్యమైనంతవరకు యథాతథంగా వుండేటట్లుగానే తిరిగి నిర్మించాలని కూడా సలహాసంఘం సభ్యులు చాలామంది అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తున్నది.

"అర్థంలేని ప్రసంగం"

పాకిస్థాన్ ప్రధాని ప్రకటనపై సర్ సుల్తాన్ అహమ్మద్ విమర్శ

పాట్నా, జులై 31—

ఇదివరకు ఒక తడవ, సమావేశంలో ఉపన్యసిస్తూ, లోగడ వైస్రాయి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా పనిచేసిన సర్ సుల్తాన్ అహమ్మద్ పాకిస్తాన్ ప్రధాని ప్రసంగం అర్థంలేనిదని, అందరు ఖండించదగినదని పేర్కొన్నారు. మిస్టర్ లియాకత్ అలీఖాన్ ప్రకటనలో సత్యం లేశంకూడా లేదని, ఇండియా ముస్లింలు పూర్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో ... వారు సౌఖ్యాన్నారని ఆయన వ్యక్తపరిచారు. పాకిస్తాన్ ప్రధాని ఇలాంటి ప్రకటనలు చేయడం వలన ఇక్కడి ముస్లింల చిక్కులు అధికం కావడం మినహా వేరే ప్రయోజనం లేదన్నారు.

ప్రస్తుతం వెలంరోగుల వివిధ వైద్య విధానాలను ఎన్నుకొనుటయందు ... కమిటీ నివేదికలో సూచించబడిన సలహాలను అమలు జరపడానికి మద్రాసు ప్రభుత్వం త్వరలో తగు చర్యలు తీసుకొనగలదని తెలుస్తున్నది.

"మత, వర్గ పక్షపాతం లేని అగ్రరాజ్యం": ఇండియాపట్ల అమెరికన్ యువజనసంఘం ప్రశంస

న్యూఢిల్లీ, జులై 30—

"ఇండియా నిజంగా మతపక్షపాతంలేని రాజ్యమే" నని విమానంలో ప్రపంచపర్యటనం గావిస్తూ యిక్కడ వచ్చిన అమెరికన్ యువజన సంఘం డైరెక్టర్ మిస్టర్ ఎర్నెస్ట్‌లీ పీవర్ నిన్న ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు. ఈ సంఘం వారు నేటి ఉదయం ఇక్కడనుంచి బయలుదేరి కరాచీ వెళ్ళారు.

మిస్టర్ పీవర్ ఇంకా యిలా అన్నారు:

"రెండు సంవత్సరాల క్రిందట మతకలహ కల్లోలాల ఫలితంగా రక్త వాహినులు ప్రవహించిన ఢిల్లీ నగరమధ్యంలోగల జుమ్మా మసీదువద్ద నిన్న రంజాన్ పండుగ సందర్భంలో సుమారు ఒక లక్షమంది ముస్లిములుచేరి ప్రశాంతంగా జరిపిన ప్రార్థనలే దీనికి ప్రబల తార్కాణం.

తన వీడ్కోలు సందేశంలో ఆయనిలా ఉద్బోధించారు: ఆసియాకు, తక్కిన ప్రపంచానికి మధ్య అత్యంత కీలకస్థానం ఆక్రమిస్తున్న ఇండియాలోని ప్రజలు, ముఖ్యంగా యువతీ యువకులు, విద్యార్థులు ప్రపంచ వ్యవహారాలలో ప్రముఖపాత్రను నిర్వహించవలసివున్నది. వీరు రాజకీయ, సాంఘిక రంగాలలో అతివాదానికి దాదస్థానికి తావీయకుండా మధ్యేమార్గాన్ని అవలంబించడమే తక్కిన ప్రపంచానికంతకు మార్గదర్శకం కాగలదు.

"ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ అప్రతిమాన ప్రతిభావంతుడు. ఆయన కేవలం ఒక్క ఆసియా ఖండానికి మాత్రమే నాయకుడు కాదు ప్రపంచ అగ్రనాయకులలో ఒకడు."

కలకత్తా, ఢిల్లీలలో తమపట్ల చూపబడిన ఆదరానికి ఈ సంఘం డైరెక్టర్ తన కృతజ్ఞతను తెలియజేశారు.

ఈ అమెరికన్ యువజన పర్యటన సంఘంలో మొత్తం 30 మంది సభ్యులున్నారు. వీరు రాజఘాట్‌లోని గాంధీ మహాత్ముని సమాధిని సందర్శించారు. మొన్నరాత్రి గవర్నర్-జనరల్ శ్రీ రాజగోపాలాచారిని, ప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకొన్నారు.

ఇండొనీసియా ప్రధాని డాక్టర్ హటా

కరాచీలో దిగగలడట

కరాచీ, జులై 31—

ఇండొనీసియా ప్రధాని డాక్టర్ హటా, విదేశాంగ మంత్రి మిస్టర్ మ్యాక్సిన్ కలిసి రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం హేగ్‌కు వెళుతూ కరాచీలో ఆగస్టు రెండవ వారంలో దిగగలరని తెలుస్తున్నది.

(యు పి ఐ.)

పారిస్, జులై 29—

విషీ ప్రభుత్వ నాయకుడుగావున్న 93 ఏళ్ళ ఫ్రెంచి యోధుడు మార్షల్ పెటాన్ ఇప్పుడు చెప్పలేని గుర్తుపట్టలేనంత జబ్బుగావున్నాడని ఏమి జరిగినా ఆలా తనపర్ప్‌లో కున్నానే కాలక్షేపం చేస్తున్నాడని ఆయన అటార్నీ నేడు చెప్పారు.

లోకమాన్యుని వర్ధంత్యుత్సవం

బొంబాయి ప్రజల జోహార్లు

బొంబాయి, ఆగస్టు 1—

లోకమాన్య బాలగంగాధరతిలక్ 29 వ వర్ధంత్యుత్సవం నేడు బొంబాయిలో బాగా జరిగింది.

తెల్లవారకుండానే ఎంతో మంది కూడుకున్నప్పటికీ, కాంగ్రెసు వలంటీర్లు వైభవంగా ఊరేగింపుతో 1920 ఆగస్టు 1 వ తేదీన లోకమాన్యుని అంత్యక్రియలు జరిగిన చౌపాటీకి వెళ్లారు.

మేయర్ శ్రీ యస్ కె పాటిల్ పతాకాన్ని ప్రతిష్ఠాపించి, లోకమాన్యుని విగ్రహానికి పూలమాలవేసి, బొంబాయి పురజనుల తరఫున జోహారు అర్పించారు.

"స్వరాజ్యం నా జన్మహక్కు అని లోకమాన్యుడు బోధించిన మంత్రం" ప్రజల మనస్సులో నాటడం 1947 ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్యం సిద్ధించడానికి ప్రాతిపదిక అయినదని, స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేసుకోవడమే ఆయన దివ్యస్మృతి చిహ్నం కాగలదని ఈ సందర్భంలో శ్రీ పాటిల్ అన్నారు.

ఇండియాకు సర్వవిధ్వంసం

వయోజనులకు ఓటింగ్ విధానమేనట

బీహార్ సభ్యుని వింతవాదం

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

నేడు రాజ్యాంగపరిషత్తులో ఉపన్యసిస్తూ శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ (బీహార్) వయోజనులకు ఓటింగ్ అధికారం, ప్రజాస్వామిక విధానం ఇండియాకు సర్వనాశనం చేకూర్చగలవని తిరిగి హెచ్చరించారు.

శ్రీ ప్రసాద్ మాట్లాడుతూవుండగా సభ్యులంతా పకపక నవ్వారు.

చదువుకున్నవారు, విజ్ఞులైనవారు మాత్రమే అధికారాన్ని నిర్వహించేందుకు అవకాశంవుండక పోతే స్వతంత్ర భారతానికి సర్వనాశనం తప్పదని వివరిస్తూ, వయోజనులకు ఓటింగ్ అధికారంపై ఎన్నుకొనబడగల లెజిస్లేటివ్ అసెంబ్లీ ఉచితానుచిత పరిజ్ఞానంతో వ్యవహరించజాలదని, ఇండియాలో నిరక్షరాస్యులు మాత్రమేగాకుండా మతాంధపట్ల మూఢవిశ్వాసం కలవారు అనేకమంది వుండడమే దీనికి కారణమని కూడా శ్రీ ప్రసాద్ అన్నారు.

ఆగస్టు ఒకటవ తేదీన నాగపూర్‌లో ప్రారంభంకానున్న రాష్ట్రీయ ఆహారశాఖా విద్యా సమావేశంలో ప్రతిరాష్ట్రానికి ఆహార ధాన్యాల కోటాలు తగ్గించే విషయం చర్చించబడగలదని తెలుస్తున్నది.



బ్రాంచీలు — బెంగుళూరు, ఉదకమండలము, ... హైదరాబాదు (దక్కన్)
డిపో:— కోయంబత్తూరు

కాట్లకు, గాయాలకు, చర్మవ్యాధులకు కూటికురా CUTICURA అవసరం

రక్షణకోసం ప్రతీ చర్మపు గాయానికి కూటికురా ఆయింట్‌మెంట్ CUTICURA OINTMENT నే వాడండి దానివల్ల గాయాలు మాన్పి సుఖం చర్మాన్ని తిరిగి ఆరోగ్యవంతం చేయడం తగ్గిస్తుంది



కూటికురా ఆయింట్‌మెంట్
CUTICURA OINTMENT

ఇండోనీసియా భవితవ్యం

రిపబ్లికన్-ఫెడరలిస్టు చర్చలలో తుదిఘట్టం ప్రారంభం

బటేవియా, జులై 31—

ఇండొనీసియన్ యునైటెడ్ స్టేట్సు సంస్థాపన విషయమై ఒక ఒడంబడికకు రావటానికిగాను, రిపబ్లికన్ ఫెడరలిస్టు ప్రతినిధివర్గాలు నేడు తుది దర్శలను ప్రారంభించారని ఇండొనీసియాలోని ఇండియా ప్రెస్‌ట్రస్ట్ విలేఖరి వ్రాస్తున్నారు.

పెక్కువిషయాలపై ఇదివరకే ఉభయ ప్రతినిధి వర్గాలు ఒక సమాధానానికి వచ్చారన్నది సంగతి పాఠకులకు విదితమే.

ప్రస్తుతంలో రక్షణ, ఆర్థికవ్యవహారాలు, రాజ్యాంగిక ప్రభుత్వ స్థాపనమునుగురించి మాత్రమే తగు చర్చలను కేంద్రీకరిస్తున్నారు.

పాకిస్థాన్‌కు వనస్పతి ఎగుమతి

కొద్ది కాలంవరకు అనుమతి పొందనక్కరలేదని ప్రకటన

న్యూఢిల్లీ, జులై 30—

1949 ఆగస్టు 15 నుంచి పాకిస్థాన్‌కు ఇండియానుంచి దుంపనెయ్యిని లైసెన్సుతో పని లేకుండా స్వేచ్ఛగా ఎగుమతి చేసుకొనవచ్చునని ఇండియా ప్రభుత్వం ప్రకటించింది. ఈ అవకాశం కొద్దికాలం మాత్రమే వుండగలదు. పాకిస్థాన్‌కు కేటాయించిన కోటా పూర్తికాగానే ఈ వుత్తరువు రద్దు చేయబడుతుంది.

పాకిస్థాన్ నుంచి ప్రత్తి ఎగుమతిపై నిషేధాల సడలింపు

కరాచీ, జులై 31—

1949 సెప్టెంబర్ 30 వ తేదీవరకు, ఒక్క ఆసాన్‌కు మినహా మిగతా దేశాలన్నిటికి ప్రత్తిని విచ్చలవిడిగా ఎగుమతి చెయ్యటానికి పాకిస్థాన్ ప్రభుత్వం అంగీకరించగలదని పాకిస్థాన్ వాణిజ్యశాఖ మంత్రివర్గం నేడు ఒక ప్రకటన చేసింది.

ఇదివరకటినుంచి వ్యాపారం జరిగినట్లు తగు నిదర్శనాలు చూపిస్తే ఎగుమతి, దిగుమతుల చీఫ్ కంట్రోలర్ ఇందుకు అవసరమైన లైసెన్సులు ఇవ్వగలడని కూడా ఆ ప్రకటనలో కలదు.

ఈ లైసెన్సుల ననుసరించి ప్రత్తిని సెప్టెంబర్ 30 వ తేదీలోగానే ఎగుమతి చెయ్యాలి. ఆ తరువాత ఎగుమతి చెయ్యటానికి ఏసందర్భంలోను అంగీకరించబడదని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

బొంబాయి రాష్ట్రానికి మరనాగళ్ల అవసరం

బొంబాయి, జులై 30—

1951 నాటికి బొంబాయిరాష్ట్రం ఆహార స్వయం సమృద్ధిని సాధించాలంటే చిన్న, పెద్ద కలిపి వెయ్యి మరనాగళ్లు కావలసి వుంటాయని బొంబాయి వ్యవసాయ శాఖామంత్రి శ్రీ యం. పి. పాటిల్ నేడిక్కడ అన్నారు. వ్యవసాయ పరిశ్రమను కొనసాగిస్తున్న ప్రైవేటు కంపెనీలను సహకారసంస్థలను తమ అవసరాలను తెలియజేయవలసినదిగా ప్రభుత్వం కోరింది. వివరాలు చేరగానే ఈ సందర్భంలో అవసరమైన డాలర్లను కేటాయించవలసినదిగా తాము కేంద్రప్రభుత్వాన్ని అర్థించగలమని ఆయన తెలిపారు.

రూత్ విలియమ్స్ సెరోవి వెళ్లవచ్చు

బెచువానాలాండులోని బ్రిటిష్ కమిషనర్ సూచన

కేప్‌టౌన్, జులై 28—

బెచువానాలాండ్ ఆదివాసి జాతినాయకుడు సెరెట్సె పెళ్ళిచేసుకున్న బ్రిటిష్ యువతి రూత్ విలియమ్స్ బెచువానాలాండ్ రాజధాని సెరోవీకి వచ్చేయడంలో తాము వారించబోమని అక్కడి బ్రిటిష్ హైకమిషనర్ సర్ ఎవలిన్ బారింగ్ నేటి రాత్రి అన్నారు.

ఆమె తన ఇచ్ఛవచ్చిన విధంగా ప్రయాణాలు చెయ్యవచ్చునని, సెరెట్సె రాజ్యాధిపత్యం విషయమై విచారణకు ఒకన్యాయమూర్తుల సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ఈ సంఘం తన నివేదికను తెలిపేవరకు జిల్లా కమిషనరే ఆదివాసుల కోశాగారాన్ని తన ఆధీనంలో వుంచుకొని వ్యవహరిస్తాడనికూడా ఆయన అన్నారు.

డాక్టర్ జగన్నాథ్ వేరాపై నిషేధాజ్ఞ

రాజకోట, జులై 31—

రైతు సేవకుడైన డాక్టర్ జగన్నాథ్ వేరా సౌరాష్ట్రం వదలిపోవాలని సంస్థాన ప్రభుత్వం నిషేధాజ్ఞను జారీచేసింది. ఆయనపై గోహిల్‌వాడ్ జిల్లాలో అడుగుపెట్టరాదనే ఉత్తరువు చాలాకాలం క్రిందే అమలులో వున్నది.

శాన్‌ఫ్రాన్సిస్కో, జులై 31—

వచ్చే సంవత్సరంలో మనమందరం స్వతంత్ర ప్రజాస్వామిక నూతన చైనా అవతరణకు కృషి చెయ్యాలని అఖిల చైనా కార్మిక ఫెడరేషన్ అధ్యక్షుడు లినాన్ నేడు పీపింగులో జరిగిన ఒక సమావేశంలో అన్నాడని పీపింగ్ కమ్యూనిస్ట్ రేడియో ప్రకటించింది.

చైనీస్ కార్మికులు, సోవియెట్ రష్యా కార్మికులనుంచి విశేషంగా నేర్చుకోవలసివుందని కూడా ఆయన అన్నారు.

బీహారులో సోషలిస్టు పార్టీ సత్యాగ్రహం: పౌరస్వత్వాలకై సంభవమని శ్రీ జయప్రకాశ్ సూచన

పాట్నా, జులై 30—

బీహార్ రాష్ట్రంలో పౌరస్వత్వాలకై సోషలిస్టుపార్టీవారు సత్యాగ్రహం ప్రారంభించవచ్చునని నేటిసాయంత్రం సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ సూచించారు.

పౌరస్వత్వాల సమస్య మాత్రం ప్రాయమైనది మాత్రమే కాదని, ప్రజల జీవన్మరణాలకు సంబంధించినటువంటిదని కూడా ఆయన అన్నారు.

కాలేజి విద్యార్థులు, ప్రొఫెసర్లుగల అభ్యుదయ సాంస్కృతిక సంఘ సమావేశంలో జయప్రకాశ్ నారాయణ్ "పౌరస్వత్వాల సమస్య"పై ఉపన్యసిస్తూ, మొత్తంపై దేశంలోగల పౌరస్వత్వాలను గురించి, ముఖ్యంగా బీహారులోగల వాటినిగురించి చర్చించి ఇంకా క్రిందివిధంగా అన్నారు:

"పౌరస్వత్వాలు లేని స్వాతంత్ర్యం అర్థంకానిదైనటిది. ప్రగాఢ ప్రజాస్వామ్య ప్రియులు వాటి సాధనకై తమ జీవితాన్ని సయితం త్యాగం చెయ్యటానికి సిద్ధపడాలి"

"జాతీయ ప్రభుత్వంలో పౌరస్వత్వాల ప్రసక్తి లేనేలేదంటూ కాంగ్రెస్ ప్రచారం చేస్తూవుండడం వల్ల దేశంలో ఫాసిజం పెరుగుతున్నదని తెలియగలదు. విద్యార్థులందరు ఫాసిజం విధ్వంసానికి యత్నంతో సహకరించాలి"

'ఆజ్ఞానుసారిగా, పౌరస్వత్వాలంటే కూడా అర్థం చేసుకోలేని ప్రజలుగల మనదేశంలో ఫాసిస్టు శక్తులను విధ్వంసించడం మరింత అవసరం"

ఉపన్యాసం ముగిస్తూ, సోషలిస్టు నాయకుడు క్రిందివిధంగా అన్నారు:

"ప్రస్తుతం తయారవుతున్న మన రాజ్యాంగ చట్టంలో ఎయితం ప్రజల పౌరస్వత్వాలకు హామీ యివ్వబడలేదు. పండిట్ నెహ్రూవంటి వ్యక్తి ఇందుకు ఎలాగ ఒడంబడ్డాడో నాకు ఆశ్చర్యంగా వుంది"

"ఈ నాడు పౌరస్వత్వాలకుగల ప్రమాదం ఇంకా హెచ్చింది. మెజారిటీతో రాజ్యాంగ పరిషత్తువారు ఆమోదించిన సూత్రాన్ని, ఇందుమించు అసాధ్య పరిస్థితులలో తప్ప మార్చు చెయ్యలేరు"

హైద్రాబాదు స్థానిక సంస్థలకు విరాళాలు

ఇకనుంచి నిలిపివేయబడగలవని ప్రకటన

(మన విలేఖరి)

సికింద్రాబాదు, జులై 28—

ఇకనుంచి, మునిసిపాలిటీలకు, యితర స్థానిక సంస్థలకు ఎట్టి పరిస్థితులలోను ప్రభుత్వం విరాళాలు యివ్వబోదని హైద్రాబాదు స్థానిక స్వపరిపాలన శాఖ ప్రకటించింది.

చరఖా సంఘాల స్థాపన

సికింద్రాబాదు, బోలారం ప్రాంతాలలో మూడు చోట్ల శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు చరఖా సంఘాలకు ప్రారంభోత్సవం చేశారు.

కాశిం రజ్వీ ప్లీడరు

హైదరాబాదుకు రాక

సికింద్రాబాద్, జులై 31—

స్పెషల్ ట్రిబ్యునల్‌వారు విచారణ జరుపుతున్న కాశిం రజ్వీ ప్లీడరుగా పని చెయ్యగలడని భావించబడుతున్న లండన్ బారిస్టర్ జి. డి. రాబర్ట్స్ నేటి మధ్యాహ్నం కరాచీనుంచి విమానంలో వచ్చాడు. ఇతడు ప్రెస్ హోటల్‌లో బస చేశాడు.

మిలిటరీ గవర్నర్‌తో సంభాషణ

మిస్టర్ రాబర్ట్స్ నేటి సాయంత్రం హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ మేజర్-జనరల్ జె. ఎన్. చౌదురితో సంభాషించాడు. ఏ కేసువిషయాన్నిగురించి చర్చించినది తెలియరాలేదు, బహుశా కాశిం రజ్వీ కేసునుగురించి వీరు మాట్లాడి వుండవచ్చునని ఊహించబడుతున్నది.

విచారణస్థలానికి రాకపోకలు

పోలీసు కమిషనర్‌చే కంట్రోలు

సికిందరాబాదు, జులై 31—

స్పెషల్ ట్రిబ్యునల్ వారు సయ్యద్ కాశిం రజ్వీని విచారణచేస్తున్న పాతబ్రిటిష్ మిలిటరీ ఆస్పత్రికు రాకపోకలను పోలీసు కమిషనర్ కంట్రోలులో వుంచారు.

మైసూరు రాజ్యాంగ పరిషత్తు సమావేశం

ఆగస్టు 10 వ తేదీని జరగగలదట

బెంగుళూరు, జులై 31—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు తయారుచేసిన నమూనా రాజ్యాంగాన్ని ఆమోదించడంకోసం మైసూరు రాజ్యాంగ పరిషత్తు ఆగస్టు 10 వ తేదీని సమావేశం కాగలదని తెలుస్తున్నది.

1940 మైసూరు చట్టానికి కొన్ని సవరణలను సిఫారసు చేస్తూ కార్యదర్శి శ్రీ వెంకటాచల అయ్యర్ మైసూరు ప్రభుత్వానికి తన నివేదికను అందచేశారు.

గోండ్ దంపతుల ధైర్యసాహసాలు

రెండు పులులను చంపిన వైనం

జబల్‌పూర్, జులై 30—

ఇక్కడికి దక్షిణంగావున్న పర్వత ప్రాంతంలోని పల్లెపట్టున నివసిస్తున్న ఇద్దరు గోండ్ దంపతులు పురాతనకాలంనాటి గొడ్డళ్లు, బల్లెములు పుచ్చుకొని తమ పశువులను ఎత్తుకుపోవటానికి వచ్చిన రెండు పెద్దపులులను సంహరించివేశారు.

మొదట పశువుల అరుపు విని ఈ గోండ్ బల్లెం పుచ్చుకొని పశువులపాకలోకి వెళ్ళి చూచే సరికి ఒక ఆడుపులి కనబడింది. వెంటనే తన బల్లెం ఉపయోగించి భార్య సాయం వచ్చేవరకు ఒక్కడే పెద్దపులిని అవులచేసి వేశాడు. ఆతరువాత భార్య గొడ్డలి తీసుకువచ్చి, పులిపైనవేసి దానిని చంపివేసింది.

ఆరాత్రి కొంత సేపటికి పశువులపాకలనుంచి మరొక అరుపు వినబడింది. అప్పుడు మరొక పులివచ్చి, ఇతడు తొట్రుపాటు లేకుండానే ఒంటరిగా తన బల్లెంతో ఈ పులిని చంపివేశాడు.

ఈ రెండు పులుల కళేబరాలను సాగర్‌రోడ్ జిల్లా మేజిస్ట్రేటుకు అప్పగించబడినవి.

జునాగడ్ సమస్య

ఇంకా ఏదో పరిష్కారం కావాలని జఫ్రుల్లా ప్రకటన

కరాచీ, జులై 31—

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఎజెండాలో జునాగడ్ సమస్యకలదని ఇండియా పాకిస్థాన్ మధ్యల త్రీవ్ర సంబంధాలు కాశ్మీరు సమస్యను ఏదోవిధంగా తేల్చివేసిన తరువాత జునాగడ్ సమస్యా పరిష్కారానికి పూనుకోగలరని నేటి రాత్రి పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ జఫ్రుల్లా ఖాన్ ప్రకటించారు.

"పాకిస్థాన్— మిత్రరాజ్యసమితి" గురించి సర్ జఫ్రుల్లాఖాన్ ఉపన్యసిస్తూ ఇంకా క్రిందివిధంగా అన్నారు:

"కాశ్మీరువివాదంగురించి భద్రతా సంఘానికి ఫిర్యాదుచెయ్యటానికి ముందు ఇండియా ప్రధాన మంత్రి పాకిస్థాన్‌కు 1947 నవంబరులో టెలిగ్రామ్‌ద్వారా, పాకిస్థాన్ గనుక కొన్ని పనులు చెయ్యటానికి సమ్మతిస్తే, కాశ్మీరునుంచి ఇండియా ప్రభుత్వం తన సైన్యాన్ని తరలించగలదని, మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన ప్లెబిసైట్ జరపగలమని తెలియచేశాడు.

"ఆప్రకారమే చెయ్యవలసిందని 1948 జనవరినుంచి పాకిస్థాన్ ఇండియాను కోరుతున్నది.

'1947 నవంబరులో ఇండియా ప్రధాని యిచ్చినటెలిగ్రాంలో, కాశ్మీరునుంచి కొండజాతి వారిని ఉపసంహరించవలసిందని పాకిస్థాన్ ప్రధానిని కోరాడు, ఎంస్థానంనుంచి కొండజాతివారిని వెడలగొట్టడానికి సైనిక చర్యలు తీసుకోవడానికి సయితం ఇండియాతో సహకరించగలమని మనం భద్రతా సంఘం వారికి చెప్పాము.

"అయ్యు, కాశ్మీరు సంస్థానంనుంచి మనం కొండజాతివారిని తరలించ గలిగాము కాని, సంస్థానంలో శాంతి భద్రతలు ఏర్పడినప్పటికీ ఇండియామాత్రం తన సైనికదళాలను తరలించలేదు.'

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఎజెండాలో జునాగడ్ సమస్యకలదా అని ఒకరు ప్రశ్నించగా సర్ జఫ్రుల్లా పైన పేర్కొన్న సమాధానం యిస్తూ ఇంకా క్రిందివిధంగా అన్నారు:

"మిత్రరాజ్యసమితి సర్వసత్తాక సంఘాన్ని ఇండియా, పాకిస్థాన్‌ల సమస్యపై మిత్రరాజ్యసమితి కమిషన్" అన్నారుగాని," కాశ్మీరు కమిషన్" అనలేదు కదా"

బొంబాయి హోటళ్లకు గోధుమపిండి సప్లయి

వేరుసెనగపిండి కలిపి యిస్తారట

బొంబాయి, జులై 31—

నూటికి 5 వంతుల గొప్పన వేరుసెనగపిండి చిలగడదుంపలపిండి గోధుమపిండి బొంబాయి హోటళ్ళకు సప్లయిచేయబడగలదని బొంబాయి సివిల్ సప్లయి మంత్రి శ్రీ దినకరరావు దేశాయి వివరించారు. ఇందువల్ల ఆహారపు విలువ ఎంతమాత్రం తగ్గదని, ఈ కలిసిన ఆయత్రవమైతే హాయిల తేడలేదు, కూడా వేరుసెనగపిండి చిలగడదుంపల పిండి కలవబడగలదని ఆయన అన్నారు.

గృహ పరిశ్రమలపట్ల సౌరాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ

రాజకోట, జులై 30—

సౌరాష్ట్ర యూనియన్‌లో గృహ పరిశ్రమాభివృద్ధికోసం ఈ ఏడాది 7 లక్షల 50 వేల రూపాయలను సౌరాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి పథకాలలో రకరకాల కేంద్రాలు, ప్రదర్శనశాలలు, విద్యార్థి వేతనాలు వగైరా ఏర్పరచడానికి ఆలోచనలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

న్యూజెర్సీలో విమాన ప్రమాదం

16 గురి మరణం

పోర్ట్‌డిక్సి, న్యూజెర్సీ, జులై 30—

ఈస్టర్న్ ఎయిర్ లైన్స్ ఏకోటావిమానం అమెరికన్ నౌకాదళానికి చెందిన విమానం నేవీ ఇక్కడకు దగ్గరగా ఒకదానితో ఒకటి ఢీకొని కూలిపోయిన సందర్భంలో 12 గురు ప్రయాణీకులు, నలుగురు వైమానికులు మరణించారు. మరణించినవారిలో ఒక చిన్నపిల్లకూడా వుండట.

కలకత్తా నగరంలో కొట్లాటలు

84 మందికి గాయాలు 21 మంది అరెస్టు

కలకత్తా, జులై 31—

బౌ బజార్ స్ట్రీట్‌లో నేడు రెండు వర్గాలవారు రాళ్ళను, సోడాబుడ్లను విసరుకొని కొట్లాడిన సందర్భంలో పోలీసువారు 21 మందిని అరెస్టు చేశారు.

నేటిరాత్రికి పరిస్థితి శాంతపడింది. నిన్నరాత్రి సీల్దా ప్రాంతంలో జరిగిన అల్లరులలో గాయపడిన నలుగురు నేటిఉదయం ఆస్పత్రిలో చేర్చబడ్డారు. నిన్నటితో కలిసి గాయపడ్డవారి సంఖ్య 84 అయింది. నిన్న ఆస్పత్రిలో చేర్చబడ్డవారందరు కోలుకుంటున్నారు.

సాయుధులైన పోలీసులు నగరంలో గస్తీ తిరుగుతున్నారు. సీల్దాలో కొన్ని దుకాణాలు మాత్రం ఇంకా మూయబడివున్నాయి.

నిన్నటి సంఘటన అనంతరం కొంతసేపు నిలిచిపోయిన రైళ్ళు తిరిగి యథాప్రకారం నడుస్తున్నవి.

మనిక్‌తోలా పోలీసు స్టేషన్ ప్రాంతంలో జరిగిన మరొక సంఘర్షణలో ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలినవి. అక్కడే ముగ్గురు వెంటనే అరెస్టు గావించబడినారు.

సీల్దా ట్రాముడిపోకు, కెనాల్ వెస్ట్‌రోడ్డుకు మధ్యగల ప్రాంతంలో టపాకాయలు ప్రేలినవి. కాని, ఎవ్వరికి గాయాలు తగులలేదట.

ఎంటాలీ పోలీసు స్టేషన్ ప్రాంతంలో ఒక యింటిపై పోలీసులు దాడిచేసి టపాకాయలు కట్టుతున్న నలుగురు కుర్రవాళ్ళను అరెస్టు చేశారు.

కార్న్‌వాలిస్ స్ట్రీట్‌లోను, పామర్ బజార్‌లోను గుమిగూడిన ప్రజలను పోలీసులు తరిమివేశారు.

ఇండియన్ అసోసియేషన్ హాల్‌లో సమావేశం జరిగినపిమ్మట వివాదాలు వ్రాయబడివున్న అట్టలతో కొంతమంది ప్రజలు ఊరేగింపు జరిపారు గాని, తుదకు వారు ప్రశాంతంగా వెళ్ళిపోయారు.

పశ్చిమ బెంగాల్ రాజ్యాంగిక హోం శాఖ మంత్రి శ్రీ కాళీపాద ముఖర్జీ పోలీసు అధికారులతో కాంప్‌బెల్ ఆసుపత్రికి వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్నవారిని పరామర్శచేసి వచ్చాడు.

అమాయకులైనవారిని దోవన వెళుతున్నవారు గూండాల ఉత్తి పన్నానికి అనుమానించి దాడమోదినారని హోంశాఖ మంత్రి అన్నాడు.

కాంగ్రెసు వాలంటీరులు మాత్రమే గాకుండా హిందూమహాసభ, తదితర స్థానిక సంస్థలకు చెందిన వాలంటీరులు కూడా గతరాత్రి పోలీసులకు సహాయంగా వచ్చి శాంతిని రక్షించ బూనడం చాలా హర్షదాయకమని, ఇతర ప్రాంతాలలోను ప్రారంభంలో వీరు పోలీసులకు సహాయం చేసినారని హోంశాఖ మంత్రి అన్నాడు.

లంకలో కొత్త వలస నిబంధనలు

పౌరసత్వం కోరని భారతీయులకు ప్యాస్‌పోర్టులు అవసరమట

కొలంబో, జులై 30—

లంకప్రభుత్వం కొత్త వలస నిబంధనలను నేడు ప్రకటించింది. ఈ నిబంధనలు బహుశా అక్టోబర్ మొదటితేదీనుంచి అమలుకు వస్తాయి.

లంకకు వలసవచ్చేవారి విషయాలను లంకనుంచి ఇతరదేశం వలసపోయేవారి విషయాలను పరిశీలించి పరిష్కరించేందుకు ఒక కార్యాలయం సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చెయ్యబడుతుంది. ఆతరువాత లంక పౌరులు కాని వారందరుకూడా తమ తమ దేశాల ప్యాస్‌పోర్టులను సంపాదించుకోవలసివుంటుంది.

ప్యాస్‌పోర్టులు వెన్వెంటనే లభ్యంకాని సందర్భాలలో ప్రత్యేకపు గుర్తు పత్రికలు, అత్యవసర గుర్తు పత్రికలు ఇవ్వబడుతవి. లంకకు రాదలచినవారైనా లంకనుంచి పోదలచినవారైనా వీటిని ఉపయోగించుకోవచ్చు.

ఈ గుర్తు పత్రికలు ముఖ్యంగా లంక పౌరులుగా నమోదు చేసుకొనగోరుతున్న ఇండియా, పాకిస్థాన్ పౌరుల అవసరాలను తీర్చడంకోసమే నిర్దేశించబడినవి.

రబ్బరు తోటలలో పనిచేస్తున్న భారతీయ కార్మికులకు ఇప్పుడు ఈ గుర్తు సర్టిఫికెట్లు ఇవ్వబడుతున్నవి. కార్మికులు తమ స్వదేశాలకు వెళ్ళి రావడం విషయంలో ప్రత్యేకానుమతి పత్రాలు జారీ చెయ్యబడేలోపున లంకలోని భారతీయులు ఈ సర్టిఫికేట్లపై ఇమ్మిగ్రేషన్ ఆఫీసర్ అనుమతి పొంది తమ దేశాలకు వెళ్లిరావచ్చు.

లంకకు వచ్చేవారికి అనుమతి పత్రాలను ఇచ్చే విషయంలో ఢిల్లీ, లండన్, కాన్‌బెరాలలోని లంక ప్రభుత్వ ప్రతినిధులలో ఏర్పాట్లు చెయ్యబడుతున్నవి. కొన్ని రాజ్యాలలో ఈ అనుమతి పత్రాలను బ్రిటిష్ ప్రతినిధులు, మరికొన్ని రాజ్యాలలో వాటిప్రభుత్వాల అధికారులు జారీ చేస్తారు.

లంకలోని 7,00,000 మంది కార్మికులలోను 6,00,000 మంది భారతీయులు.

వీరందరుకూడా లంక పౌరులు కాగోరని పక్షంలో తమతమ ప్రభుత్వాలనుంచి ప్యాస్‌పోర్టులు పొందాలి. అయితే వీటి సేకరణకు తగు వ్యవధి ఇవ్వబడుతుంది.

విదేశాలకు అమెరికా ఆయుధ సహాయం

ట్రూమన్ కార్యక్రమం సవరణకు సూచన

వాషింగ్టన్, జులై 30—

విదేశాల సహాయానికి ప్రెసిడెంట్ ట్రూమన్ తలపెట్టిన 1450 కోట్ల డాలర్ల కార్యక్రమం పరిమాణాన్ని, అవసరాలను కొంతవరకు తగ్గించి వేయవలెననే ప్రతిపాదనను గురించి అమెరికా ప్రభుత్వం యోచిస్తున్నది.

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీకి ఆంధ్ర రాయబారుల నివేదన

—ఆగస్టు 2 వ తేదీని సంభవమట

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ రేపు సమావేశమైనపుడు ఆంధ్ర రాయబారవర్గం కమిటీని కలుసుకొని, ప్రత్యేకాంధ్రరాష్ట్రం విషయమై సభ్యులకు తమ కోరికలు తెలియజేయగలదని తెలుస్తున్నది. ఒరిస్సా, దక్షిణాంధ్ర, తదితర ద్విభాషా ప్రాంతాలలో భాషాసమస్యనుగురించి నిన్నటి సమావేశంలో కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ చర్చించిందని వినికడి.

"అత్యంత వివాదగ్రస్తమైన సమస్యలపై" నిన్న కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీచర్చించినట్లు తెలుస్తున్నది. ఈ సమస్యలపై నిర్ణయాలు జరిగేవరకు ఎట్టి సమాచారం తెల్పరాదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు పత్రికా విలేకరులతో నిన్న అన్నారు.

ద్విభాషా ప్రాంతాల భాషా సమస్య గురించి, విద్యాలయాలలో వివిధరాష్ట్రీయ భాషలలో విద్యాబోధన విషయమై అనుసరించవలసిన సూత్రంగురించి వర్కింగ్‌కమిటీసభ్యులు చర్చించారని హైకమాండ్‌కు సన్నిహితులైనవర్గాలవారంటున్నారు.

ద్విభాషా ప్రాంతాల భాషా సమస్య బీహార్‌లోని మన్‌భూమ్, సింగభూమ్‌ల విషయాలలో సత్వరమే పరిష్కరించబడవలసివున్నది. ఈ రెండు ప్రాంతాల ప్రజలు బెంగాలీ, హిందీలను మాట్లాడుతారు.

ఈ సమస్య ఒరిస్సా, అస్సాం, దక్షిణాంధ్ర ప్రాంతాల విషయంలో కూడా కలదు.

వర్కింగ్ కమిటీవారు ఆగస్టు 2 వ తేదీన తిరిగి సమావేశమైనప్పుడు ఆంధ్ర రాయబారవర్గం వారు వర్కింగ్ కమిటీతో చర్చ జరపగలరని భావించ బడుతున్నది.

స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంపై చర్చ

ఆగస్టు 15 వ తేదీన భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఏవిధంగా జరపవలెనో గురించి కూడా నిన్న వర్కింగ్‌కమిటీవారు చర్చించారు. ఆనాటి కార్యక్రమంలో సంపుపేప, మొక్కలు నాటడం ప్రధానాంశాలుగా వుండాలని మెజారిటీ సభ్యులు అభిప్రాయపడ్డారట. ఈ విషయంపై రేపు తుది నిర్ణయం జరగగలదు.

[నిన్నటి సమావేశం జరిగినట్లు నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రచురించింది. —ఎడిటర్]

యూరప్‌పార్లమెంట్‌లో టర్కీ చేరగలదా?

ప్రథమ సమావేశం చర్చలలో పాల్గొనవలసిందని ఆహ్వానం

ఇస్తాంబూల్, ఆగస్టు 1—

ఆగస్టు 8 వ తేదీన స్ట్రాస్‌బర్గ్‌లో జరగగల యూరపియన్ రాజ్యాల పార్లమెంటు ప్రథమ సమావేశం చర్చలలో పాల్గొనటానికై టర్కీ అధికారరీత్యా ఆహ్వానించవలసిందని ఇస్తాంబూలులోని ఫ్రెంచి రాయబారి బెన్క్యూమోర్‌కు ఉత్తరువు చెయ్యబడింది.

బెన్క్యూమోర్ నిన్న టర్కిష్ విదేశాంగమంత్రి నెక్‌మెద్దీన్ సాదక్‌ను కలుసుకొని ఆహ్వానాన్ని అందచేశాడు. ఈ విషయమై సాదక్ తన సహచరులైన మంత్రులలో సంప్రదించడానికి నేటి రాత్రి అంకారా వెళ్ళగలడు.

హిందూ దేవాదాయాల బిల్లు

దేవాలయ సంస్కరణ మహాసభ హర్షం

మద్రాసు, జులై 31—

దేవాలయ సంస్కరణ మహాసభ నేటి ఉదయం పరశువాకం ముత్తయ్యాచెట్టియార్ హైస్కూలులో శ్రీ చెంగల్‌రాయన్ అధ్యక్షతను తిరిగి సమావేశమైంది.

అధ్యక్షుడు శ్రీ చెంగల్‌రాయన్ ప్రసంగిస్తూ కమ్యూనిజం బారినుంచి ప్రపంచాన్ని కాపాడాలంటే ప్రపంచంలో మతాలన్ని సురక్షితంగా వుండాలని అన్నారు.

శ్రీ రాజమాణిక్యంపిళ్లె ప్రసంగిస్తూ ఆనాదినుంచి దేవాలయాల చరిత్రను వివరించి, దేవాలయాలను సంరక్షించవలసిన ఆవశ్యకతనుగురించి నొక్కి వక్కాణించారు. వీటినిర్వహణ బాధ్యతను ఒక ప్రత్యేకశాఖ పర్యవేక్షణక్రింద ఒక ప్రత్యేక మంత్రి ఆధీనంలో వుంచవలెననిసూచించారు.

శ్రీ యస్. నటేశన్‌గారు ప్రసంగిస్తూ దేవాలయాలను సంరక్షించడమే తమిళ సంస్కృతి, విజ్ఞానాన్ని సంరక్షించడానికి ఉత్తమ మార్గం అన్నారు.

మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన దేవాదాయ ధర్మాదాయ చట్టంపట్ల ఈ సభవారు తమహర్షాన్ని వెలిబుచ్చుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

హరిజనులతోసహా అన్నికులాలవారు తమిళ వేదాలను అభ్యసించి, త్రికరణ శుద్ధిగా హిందువులుగా వుండేటట్లయితే అందరూ అర్చకులుగా వుండడానికి అవకాశంవుండాలని మరొక తీర్మానాన్ని ఆమోదించారు.

దేవాలయ ధర్మకర్తలను ఎన్నుకోవాలని, హిందూమతాన్ని పూర్తిగా అవలంబించుకొన్నవారే కార్యనిర్వాహకులుగా వుండాలనికూడా తీర్మానించారు.

అనంతరం శ్రీ యం. త్యాగరాజన్ వందన సమర్పణతో సభ ముగిసింది.

పెరాక్ కోర్టు జడ్జి సర్ సయ్యద్ వజీర్ అలీ నేటి ఉదయం విమానంలో ఇంగ్లండు వెళ్ళారు.

స్విట్జర్లెండుకు ఇండియా ప్రధాని సందేశం

న్యూఢిల్లీ, జులై 31—

ఆగస్టు 1 వ తేదీన జరగనున్న స్విట్జర్లెండు ఫెడరల్ ప్రభుత్వం వార్షికోత్సవ సందర్భంలో ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ స్విట్జర్లెండు విదేశాంగమంత్రికి క్రిందిసందేశం పంపారు:

"మీ ఫెడరల్ ప్రభుత్వం వార్షికోత్సవం సందర్భంలో ఇండియాతరపున అభినందనాలు తెలియజేయగలిగినందుకు సంతోషంగా వున్నది. ఈ మధ్య మీ దేశాన్ని సందర్శించిన ఫలితంగా మీతోను, స్వేచ్ఛ, ప్రజాస్వామిక సూత్రాలకు కట్టుబడిన యితర రాజ్యాలతోను కలిసి కృషి చేస్తే ప్రపంచ శాంతి సాధించగలమనే విశ్వాసం నాలో బలపడింది"

స్విట్జర్లెండు విదేశాంగ మంత్రి క్రింది ప్రత్యుత్తరం పంపించారు:

"మా జాతీయ దినోత్సవం సందర్భంలో మీరు పంపిన సందేశానికి కృతజ్ఞులం. మీరు మీప్రజలు సర్వసౌభాగ్యాలతో వర్ధిల్లాలని మా ఆకాంక్ష. ఈ మధ్య మీరు మా దేశానికి వచ్చినపుడు ఏర్పడిన మైత్రి కారణంగా మన రెండుదేశాల ప్రజలమధ్య సన్నిహిత సంబంధాలు వృద్ధికాగలవని ఆశిస్తున్నాము"

హిందూదేశము! పేటెంటు మందులు!!

(ద్వితీయ భాగము)

421 రకముల పేటెంటు మందుల రహస్యమును తెలియజేయగల అమూల్యమగు పుస్తకము. తగ్గింపు ధర 2-0-0 మాత్రమే:

పొతుటూరు పోస్టు, గుంటూరు జిల్లా. మేనేజర్, సాహిత్య సదనము.

నాయకుల ఫోటోలు

మహాత్మాగాంధి, నెహ్రూ, సుభాస్, పటేల్, రాజాజీ, పట్టాభి, ప్రకాశం, రంగా, బుద్ధుడు, కస్తూరిబాయి, సరోజినీదేవి, రామకృష్ణ పరమహంస, వివేకానంద, టాగూరు, లక్ష్మి, సరస్వతి, శివ, ఏసుక్రీస్తు మొదలైన రంగు సైజు బొమ్మలు 20"×14 సైజు అట్టమీదనున్న బ్లాక్‌గ్రౌండుతో, ఏదైనా 1 కాపీలు రు 5/-లు 25 కాపీలు రు. 10 ఇండియాలో నాయకుల లైఫ్‌సైజు బొమ్మలు ప్రచురణకు యిదే ప్రథమం. గోల్డెన్ పిక్చర్ కంపెనీ, చింతాద్రిపేట, మద్రాసు

"గ 7 చీరలు"

గ్యారంటీ రంగులలో తయారు చేస్తున్నాము. ధరలు వివరములకు వ్రాయండి.

UNITED HANDLOOM TEXTILES
11/34 Teppakulam Street, COIMBATORE.

మెషినరీ అమ్మకము:

చాలా కొద్దికాలమే వాడినదియు, అన్ని భాగములుగల ఒక క్రాస్‌లీ హారిజాంటల్ "హెచ్ హెచ్, 9" 38/42 హెచ్ పి ఆయిల్ ఇంజను 311 ఆర్. పి. యం. అమ్మకమునకు సిద్ధముగా నున్నది. వివరములకు: కేరాఫ్ బాక్సు నెం 381 "ఆంధ్రప్రభ", మద్రాసు.

దేవాలయ పరిశుభ్రతకు



పరిశుభ్రతకు దైవత్వమునకు దగ్గర సంబంధము కలదు. ఆచారవిధులమునుముందు క్రమముగా స్నానము చేయుటకు మనకు పరిశుభ్రమైన సబ్బునే వాడవలెను. సబ్బులో ఏదో యుండవచ్చును కాని గోద్రెజ్ యొక్క అన్ని టాయిలెట్టుల వలెనే గోద్రెజ్ చందన సబ్బులో గూడ స్వచ్ఛమైన, మేలైన నూనెలు, ఎస్సెన్సులు ధారాళముగా వాడబడినవి. ఏ విధమగు జంతు క్రొవ్వు వాడియుండదు. గోద్రెజ్ చందనపు సబ్బు, స్వచ్ఛమైన మైసూరు చందనతైలముతో తయారుచేయబడినది. అది హాయినిగొల్పు, చల్లని మనోహరమగు సువాసనగల నురుగును పుట్టించును. మీగడ వంటి యీ నూనె తైలముల నురుగు రోమకూపములను శుభ్రపరచి, చర్మమును మొహమల్‌వలె మనుపుగాజేయును. చల్లదనము చేకూర్చును. గోద్రెజ్ వెజిటబుల్ చందన సబ్బుకంటె స్నానమునకు మంచిది వేరేకలదా యని మనలో మనము ప్రశ్నించుకొని నిష్పక్షపాతముగా సమాధానము చెప్పుకొనవచ్చును. ఎందువల్ల నవగా శరీరమే దేవుని యొక్క ఆలయము.

గోద్రెజ్ చిందక్రిమి సంహారకం, చికిత్సా గుణములుగల వేపనూనె లక్షణములు గలది.

No. 1. వర్ని". బింద టర్కిష్ షేవింగ్ స్టిక్ — No. 2 శాండల్ (పింక్) బాత్ షేవింగ్ రౌండ్

నూటికి నూరుపాళ్ళ పరిశుద్ధమైన దనియు జంతువుల క్రొవ్వు చేర్చబడలేదనియు గ్యారంటీ యివ్వబడినది

Godrej Sandal

గోద్రెజ్ శాండల్ (చందన) టాయిలెట్ (మస్తాలు) సబ్బులు

ఇతర చందనపు సబ్బులకంటె రెట్టింపు కాలముండి ఎక్కువ మేలైన సబ్బు.

గోద్రెజ్ సోప్సు, లిమిటెడ్

మద్రాసు: 164, బ్రాడ్వే, కొచ్చిన్: 6/38, ...

కావలెను

పశ్చిమగోదావరి తూర్పుగోదావరి, విశాఖపట్టణం జిల్లాలకు, ఒరిస్సా రాష్ట్రమునకు, ఒక పెద్ద ఇన్‌ష్యూరెన్సు కంపెనీలో మంచి జీతము, భత్యములతోగాని, లేక చాలామంచి కమీషన్ పద్ధతిమీదగాని, ఇన్‌స్పెక్టర్లు, స్పెషల్ యేజెంట్లు కావలెను.

పలుకుబడి కలవారు మాత్రమే దరఖాస్తు చేసికొనవలెను.

బాక్సు నెం. 393. కేరాఫ్ "ఆంధ్రప్రభ"

మౌంటురోడ్డు, మద్రాసు

నూజివీడు తాలూకాలో చెరువుల మరమ్మత్తు

అయ్యా!

నూజివీడు తాలూకాలో లోగడ మేజర్ ఇరిగేషన్ శాఖవారు కొన్నికొన్ని పెద్దచెరువులను సర్వేచేసినా, చేయించడానికి సమ్మతించినట్లు చూచిందారు కాని అన్నిగ్రామాలలో పెద్ద చెరువులకంటె చిన్న చెరువులే అనేకంగావున్నవి. కాబట్టి ప్రభుత్వం పెద్ద చెరువుల మరమ్మత్తుకు కేటాయించిన ధనంతో పెద్ద చెరువులతోపాటు చిన్న చెరువులనుకూడా బాగుచేయించడం ఎక్కువ ఉపయోగకరం.

ఈమీ గ్రామాలలోవున్న చెరువులకు జమీందారు లోగడ మరమ్మతులు చేయించనందున చెరువుల గర్భాలు మెరకలుపేరినవి అలా మెరకవేసినందున నీరుపట్టే అవకాశంలేక కట్టలు తెగిపోయినవి అందువల్ల రైతులు సాగుచెయ్యడానికి నీరులేక పోతున్నది ఇందువల్ల ఆహారం కొరత, పశువులకు మేత కొరత కలుగుతున్నది

ప్రతి రైతు తన కుటుంబానికి సరిపడే ధాన్యం తన పశువులకు సరిపడేమేత చెర్వునుంచి తెచ్చుకోడానికి వేసవికాలం నాలుగు మాసాలు పడుతున్నది. తదుపరి తొలకరిస్తున్న మెరక భూములకు బలంచేసే ఎరువు లేకపోతున్నది. సారవంతం చెయ్యకుండా మెరకభూములను సేద్యం చేసినందున ఎన్నా విత్తనాలు చల్లిన భూములలో కూడా ధాన్యమే పండుతున్నది. అందువలన రైతులు వ్యవసాయం చెయ్యడానికి నిరుత్సాహపడుతున్నారు.

కాబట్టి చెరువులను మరమ్మతు చేయించి, అధిక ధాన్యాలుపండించడానికి రైతులను ఉత్సాహపరచి నీటివసతులను కాపాడవలసినదిగా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను.

నూజివీడు, 25-7-49. ఇట్లు, పర్వతనేని వెంకటరత్నం.

గుంటూరుజిల్లాబోర్డు సెలెక్షన్ కమిటీ పర్యటన

గుంటూరు, జులై 28—

గుంటూరుజిల్లాబోర్డు సెలెక్షన్ కమిటీ సభ్యులు జులై 28 వ తేదీన గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో సమావేశమై శ్రీ గోగినేని వెంకట సుబ్బయ్యగారిని కమిటీ అధ్యక్షునిగా ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు ప్రస్తుతం జిల్లాలో వున్న పార్టీ విభేదాలను మరచి కమిటీవారు జిల్లా బోర్డుకు ప్రజలకు సేవచెయ్యగల సమర్థులైనవారిని అభ్యర్థులుగా నిర్ణయించవలసిందిగా కమిటీవారికి సలహా యిచ్చారు. కమిటీవారు తెనాలి, గుంటూరు, నర్సారావుపేట, బాపట్ల, ఒంగోలు డివిజన్‌లలో పర్యటనచేసి దరఖాస్తుదారులను కలుసుకొంటారు. ఆగష్టు 2 వ తేదీని నరసరావుపేట డివిజన్‌లోను, 3 వ తేదీని పెదకాకాని డివిజన్‌లోను రహదారి బంగళాలలో సమావేశాలు జరుపుతారు.

కాకినాడ బ్రహ్మసమాజ వత్సరోత్సవం ఆగస్టు 19, 20, 21, తేదీలలో జరుగుతుంది

శారదా నికేతనం నిర్వహణ బాధ్యత

విరమించుకోడానికి ఉన్నవ దంపతుల నిర్ణయం

గుంటూరు, జులై 25—

గుంటూరు శారదా నికేతనం ప్రధానోపాధ్యాయులు శ్రీ శరిపూడి రామచంద్రరావుగారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"సుమారు అర్ధ శతాబ్దంనుంచి వివిధవిధాల దేశసేవ చేస్తున్న శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు, ఆయన సతీమణి శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు తాము స్థాపించి, పోషించిన శారదా నికేతనం నిర్వహణబాధ్యతను అస్వస్థత కారణంగా వదలుకోదలచుకున్నారు

"శ్రీ లక్ష్మీనారాయణగారి వయస్సు 72 సంవత్సరాలు. శ్రీమతి లక్ష్మీబాయమ్మకు 67 సంవత్సరాలు. శ్రీ లక్ష్మీనారాయణగారు ఎనిమిది నెలలనుంచి, శ్రీమతి లక్ష్మీబాయమ్మగారు ఒక సంవత్సరంనుంచి అస్వస్థతగా ఉన్నారు.

'వారు శారదానికేతన నిర్వహణలో సంబంధం వదలుకుంటూ చేసిన రాజీనామాను నికేతనం పరిషత్తువారు ఆమోదిస్తూ దిగువ తీర్మానం చేశారు:

"స్త్రీజన విద్యాభివృద్ధికై శ్రీ శారదానికేతన మునుస్థాపించి అత్యంత సేవ యొనర్చుచూ ఇంతవరకు దానిని జయప్రదముగ నిర్వహించి అనారోగ్య కారణముచేత తమ కార్యదర్శి, ఉపాధ్యక్ష పదవులనుండి విరమించు కొనగోరుచున్న శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మ, శ్రీ లక్ష్మీనారాయణ పంతులుగార్ల సేవాత్యాగములకు కృతజ్ఞతా పూర్వకముగా వారి నభినందించుచూ వారి రాజీనామాం నంగీకరించి వారి స్వేచ్ఛను సారము వారియుభ గురుకులము మునోనుండి తొలివలెనే సేవజేయుచూ గురుకులము గౌరవ ప్రతి పత్తుల నందుచూ వుండవలయునని అభిలషించుచూ వారికి శీఘ్రముగ సంపూర్ణారోగ్య మొసంగుటకు భగవంతుని ప్రార్థించుచూ తీర్మానించడ మైనది."

మంగళగిరి సమీపంలో బస్సు ప్రమాదం

ఒకని మరణం: ఏడుగురికి గాయాలు:

మంగళగిరి, జులై 29—

కృష్ణా సిమెంటు ఫ్యాక్టరీ పనివారిని తీసుకొని వెళ్ళే ప్రయాణీకుల బస్సు పెంగళి కంపెనీ సమీపంలో ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ సందర్భంలో ఒకరు చనిపోయినట్లు ఏడుగురికి బలమైన గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది. గాయాలు తగిలిన వారిని ఆసుపత్రిలో చేర్చారు

చనిపోయిన షేకు కిలారు సాహెబ్ (కంచం) శవం పరీక్ష నిమిత్తం ఆసుపత్రికి కొనిపోబడినది తాడేపల్లి పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

కృష్ణామండల గ్రామోద్యోగియుల బదన మహాసభ ఆగస్టు 7 వ తేదీని బందరు పురమందిరంలో విశాఖజిల్లా గ్రామోద్యోగియుల సంఘాధ్యక్షులు శ్రీ యన్ వి. పట్నాయక్ గారి అధ్యక్షతను జరుగుతుంది, కృష్ణాజిల్లా కలెక్టర్ మిస్టర్ ఏ క్రోఫర్డ్ సభను ప్రారంభిస్తారు.

తెలుగునాడు

మదనపల్లి

మదనపల్లి దివ్యజ్ఞాన సమాజంవారి పాఠశాల ఉపాధ్యాయుల విద్యార్థుల సభలో చిత్తూరుజిల్లా నేషనల్ సేవింగ్స్ ఆర్గనైజర్ శ్రీ వి కొండారెడ్డిగారు ఉపన్యసించారు విద్యార్థులే భావి పౌరులని, విద్యార్థులు తమ పాఠశాలలోని విద్యార్థుల సేవింగ్స్ స్కీమునందుచేరి పొదుపుచేసే పద్ధతిని అలవరచుకోవాలనీ ఉపాధ్యాయులు తమ ప్రావిడెంటుఫండులోని మొత్తాను నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లకిచ్చిన మూల్స్ అందువల్లగలుగులాభాలను పొందవలసిందని చెప్పారు. ఈ ఏర్పాటువల్ల దేశానికికూడా సేవచేసినవారు కాగలరన్నారు సభకు హెడ్మాస్టర్ శ్రీ వి సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు

• • •

మదనపల్లి ముస్లింయువజనసంఘంవారు బకుల్ షరీఫ్ ఉత్సవం జరిపారు ముస్లింయువజన కార్యదర్శి జనాబ్ యం డి. ఖలీల్ రహమాన్ ఉపన్యసిస్తూ ప్రస్తుత పరిస్థితులలో ముస్లింయువకులు ఏ రాజకీయ పార్టీలలోగాని చేరక హిందూ ముస్లిం ఐకమత్యాన్ని పెంపొందించడానికి ప్రయత్నించాలనీ ముస్లిం యువకులు శాంతియుతంగా మాతృదేశానికి సేవ చెయ్యాలని హెచ్చరించారు ఖాజీ సయ్యద్ జఫార్ సాహెబ్ ప్రార్థనలు జరిపారు

నెల్లూరు

జులై 27 వ తేదీని నెల్లూరు పురమందిరంలో జిల్లా నేషనల్ సేవింగ్స్ ఆర్గనైజర్ శ్రీ సి. వి యల్ నరసింహారావు, తహశీల్దార్ శ్రీ నారాయణరావుగార్లచే స్థాపింపబడిన. నేషనల్ సేవింగ్స్ గానసభకు జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. యస్. మలయప్పన్ ప్రారంభోత్సవం జరిపారు. ఈ గానసభలో 108 మంది సభ్యులుగా చేరారు. కలెక్టర్ శ్రీ మలయప్పన్ మాట్లాడుతూ యిట్టి సభలో చేరుటవలన తమ ధనం కూడబెట్టుకుంటూ గానం విని ఆనందం పొంద వచ్చునన్నారు. జిల్లా ఆర్గనైజర్ ప్రసంగిస్తూ, సభవారు నెలకొకసారి గాన ప్రదర్శనం ఏర్పాటు చేస్తామన్నారు ఈ జిల్లాలో కనీసం 13 లక్షల రూపాయల ప్రజలచే నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లకొరాదు కొనునటుల ప్రభుత్వంవారు నిర్ణయించినారని. యింతవరకు నాలుగున్నర లక్షలు వసూలు చేయబడినవని తెలియజేశారు అనంతరం చిరంజీవి ఎద్మానని గాన ప్రదర్శనం. 'నెల్లూరు జై హింద్ నృత్య మండలి" వారి నాట్య ప్రదర్శనం జరిగినవి.

విస్సాకోడేరు

జులై 25 వ తేదీ రాత్రి 8 గంటలకు కాంగ్రెస్ భవనంలో స్వర్గీయ శ్రీ వల్లూరి సాగరంగారి స్మారకసభ జరుపబడింది తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాగరం మహాశయుని ఉన్నత ఆదర్శాలను గురించి వక్తలు ప్రసంగించారు ఆయన ఆత్మకు శాంతినికోరుతూ ప్రార్థనలు జరిపారు.

నిడుబ్రోలు

కళావర్ధక సంఘంవారి తృతీయ వార్షిక సమావేశం జులై 25 తేదీన ఇచ్చట జరిగింది శ్రీ గోటేటి సత్యనారాయణ రావుగారు సభకు అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ గోపాలం వెంకట కృష్ణయ్యగారు సమర్పించిన నివేదిక జమాఖర్చులు ఆమోదించ బడినవి. తరువాత నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగినవి శ్రీ గోవరాజు సత్యనారాయణ రావుగారు అధ్యక్షుడుగాను శ్రీ కల్లగంటి కోటయ్యగారు ఉపాధ్యక్షుడుగాను, శ్రీ యేంగిశెట్టి సుబ్బారావుగారు కార్యదర్శిగాను, శ్రీ కంగంశెట్టి వెంకటచలపతి రావుగారు కోశాధికారిగాను, మరికొంత మంది కార్యవర్గసభ్యులుగాను ఎన్నుకో బడ్డారు అనంతరం తేనేటి విందు జరిగింది అందరుకలిసి ఫోటో తీయించుకున్నారు

సామర్లకోట

సామర్లకోటలో ఉన్నతవిద్య నభ్యసిస్తున్న మాంగల్య విద్యార్థులందరు ఇటీవల ఒక సభ చేశారు సభకు అధ్యక్షత వహించిన శ్రీ పేరూరి సత్యమూర్తిగారు ప్రజలు అభివృద్ధి పొందడానికి విద్యాభ్యాసం అత్యవసరమన్నారు. ఈ కులం విద్యార్థులందరు ఒక సంఘంగా ఏర్పడడానికి నెలవారీ చందాలను వసూలుజేసి పత్రికలు తెప్పించుకోడానికి సంవత్సరాంతంలో మంచిమార్కులు సంపాదించిన విద్యార్థులకు బహుమానాలివ్వడానికి నిర్ణయించారు. ఆ సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ పేరూరి సత్యమూర్తిగారు, కోశాధికారిగా శ్రీ పేకేటి వెంకటరమణగారు, కార్యదర్శిగా శ్రీ ముమ్మిడివరపు రామానుజంగారు. ఎన్నుకోబడ్డారు.

ఏలూరు

జులై 25 వ తేదీ రాత్రి 8 గంటలకు రామచంద్రరావుపేటలో పట్టణ సోషలిస్టు పార్టీవారి ఆధ్వర్యాన బహిరంగసభ శ్రీ మోగదాల నరసింహంగారి అధ్యక్షతను జరిగింది. సభలో శ్రీయుతులు హనుమాన్ శెట్టి రామారావు, పట్నాల రామారావు, పుష్పాల సూర్య నారాయణ, పెనపాటి హనుమంతరావు గార్లు ఆహార సమస్యను గురించీ, చేనేత పార్శ్రామికులు నూలు దొరకక పడుతున్న యిబ్బందుల గూర్చి ఉపన్యసించారు. హనుమాన్ శెట్టి రామారావుగారు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని చెప్పుకొంటూ, బీద ప్రజల అర్థికబాధలను తొలగించుటకు మారుగా, కోటీశ్వరులపై సూపర్‌టాక్సు తగ్గించడం న్యాయం కాదన్నారు.

చల్లపల్లి

జులై 24 తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు చల్లపల్లి శ్రీ మంతు రాజావారి హైస్కూలు భవనంలో చల్లపల్లి కేంద్రంలో జరిగిన దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి హిందీపరీక్షలలో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు ప్రమాణ పత్రవితరణోత్సవం జరిగింది. ఈ సందర్భంలో ఏర్పాటుచెయ్యబడ్డ సభ శ్రీ యడవల్లి వెంకటప్పయ్యగారి అధ్యక్షతను జరిగింది శ్రీ గొల్లపూడి సత్యనారాయణ శ్రీ కంచిభొట్ల వెంకట్రామ దీక్షితులుగార్లు హిందీభాషావశ్యకతను గూర్చి ప్రసంగించారు, తరువాత "పూజారి" అనే హిందీ నాటకం ప్రదర్శించబడింది.

వేల్పూరు

తణుకుతాలూకా వేల్పూరు గ్రామంలో శ్రీ గంగయ్య, ఆయన సతీమణి మల్లమ్మగార్ల స్మారకార్థం కొడవటి కోటిలింగంగారు ఒక పెద్ద గాంధి విగ్రహాన్ని స్థాపించారు చేనేత యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తాడిశెట్టి వీరన్నగారు విగ్రహాన్ని ప్రతిష్ఠించారు ఈ సందర్భంలో జరిగిన సభకు చల్లా బుల్లయ్యగారు అధ్యక్షత వహించారు రూరల్ రిక్రియేషన్ ఆఫీసర్ యస్. నాగలింగంగారు గాంధి ఆశయాలను గూర్చి ఉపన్యసించారు రాత్రి చేనేత కాంగ్రెస్‌వారు "రైతు విజయం" అనే బుర్రకథ చెప్పారు.

ఈనాముల రద్దు దినోత్సవం

అనకాపల్లిలో తాలూకా రైతు ప్రతినిధుల సభ

యలమంచిలి, జులై 24—

జులై 24 వ తేదీని యలమంచిలిలోని శ్రీ గౌరి సంఘ భవనంలో సర్వసిద్ధి తాలూకా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎప్పుల బాపునాయుడు గారి అధ్యక్షతను జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఆదేశానుసారం ఈనాం రద్దు దినోత్సవం జరుపబడింది సభకు వివిధ గ్రామాలనుంచి సుమారు 500 మంది రైతు ప్రతినిధులు హాజరైనారు సభలో శ్రీయుతులు కర్రి సత్యనారాయణమూర్తి, బిల్లా కన్నయ్యనాయుడుగార్లు ఈనాము రద్దును గురించి ప్రసంగించారు. కంట్రోల్సు రేషనింగ్, ధాన్యసేకరణ విధానాలనుగురించి కూడా విపులంగా ప్రసంగించారు.

తరువాత తరుగు జిల్లాలలో ధాన్యసేకరణ విరమింపచేయవలసిందిగాను, నేటి రేషనింగ్ కంట్రోల్సును రద్దుపరచి చౌక డిపోలను పెట్టించవలసిందిగను ఈనాందారీ రద్దు శాసనాన్ని చెయ్యవలసిందిగను, కోరుతూ తీర్మానించారు. తీర్మానం నకళ్ళను మద్రాసు ప్రధానికి పంపబడినవి

అనకాపల్లి తాలూకాలో

అనకాపల్లి, జులై 28—

జులై 24 వ తేదీని జిల్లా రైతు కాంగ్రెసువారి ఎడ్యుకేషనల్ ననుసరించి అనకాపల్లి తాలూకాలో ఎరికింపల్లి వేంపాడు, బుచ్చెయ్యపేట చింతల విప్పుల అగ్రహారంలలో సభలు జరిపి, ప్రభుత్వానికి రైతులను మధ్య దళారీగా వున్న ఈనాందారులను వెంటనే తొలగించి, ఈనాందారి విధానాన్ని రద్దుచేసి, ఈనాం రైతుల పట్టా ఇవ్వాలనియు వెంటనే పట్టాన్ని ప్రజలకు పెట్టవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

"ప్రజల సహకారమే ప్రభుత్వానికి బలం"

యలమంచిలి సభలో మంత్రులు మాధవమీనన్, సంజీవరెడ్డిగార్ల వివరణ

యలమంచిలి, జులై 26—

మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖామంత్రి శ్రీ కే. మాధవమీనన్, ఆయన సతీమణి కుట్టిమాలు అమ్మ (ఎం ఎల్. ఎ), మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు 19 వ తేదీ మధ్యాహ్నం మెయిలులో తుని స్టేషన్‌లో దిగి శాసనసభ్యులు శ్రీ గద్దం వెన్నెపరావుగారి స్వగ్రామమైన గుంటపల్లిలో ఆయన ఆతిథ్యం స్వీకరించి యలమంచిలి గ్రామానికి 3 గంటలకు వచ్చారు.

వారితో జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎంపత్తి వీరభద్రస్వామి (ఎం ఎల్. ఎ.) గారు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మిస్సుల సూర్యనారాయణమూర్తిగారు కూడా వచ్చారు. వారి గౌరవార్థం అల్పాహారవిందు చెయ్యబడింది. శ్రీ వీరభద్రస్వామిగారి అధ్యక్షతను రేడియోపార్కులో బహిరంగసభ జరుపబడింది మంత్రులకు కిసాన్ కాంగ్రెసు, యలమంచిలి పౌరులు, విద్యార్థి యూనియన్ వారలు సన్మాన పత్రాలు సమర్పించారు

శ్రీ మాధవమీనన్ సతీమణి శ్రీమతి కుట్టిమాలు అమ్మ ప్రసంగిస్తూ, దేశానికి స్వరాజ్యం వచ్చినంత మాత్రాన సౌఖ్యం చేకూరదనీ, ప్రభుత్వానికి ప్రజల సహకారం అవసరమనీ, బాపూజీ నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తిగా కొనసాగించి, స్వశక్తితో జీవితం నేర్చుకోవాలనీ చెప్పారు రాష్ట్రమంతటా పంటలు బాగా పండని కారణాన ఒక జిల్లానుంచి వేరొక జిల్లాకు బియ్యం సరఫరా చెయ్యడానికి కంట్రోల్సు అవసరమైనవనీ ప్రాథమిక వృత్తి విద్యావిధానం ప్రవేశపెట్టాలనీ బ్లాకుమార్కెట్టులో కొనకూడదనీ ప్రజలు నిశ్చయించుకోవాలనీ చెప్పారు.

తరువాత శ్రీ సంజీవరెడ్డిగారు లేచి మద్య నిషేధాన్ని అమలు పరచడంలో ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలని చెప్పారు. లంచగొండితనాన్ని నిందించడంకంటె, లంచగొండులను పట్టుకొని శిక్షించడం ఉత్తమపద్ధతి అనీ సూచించారు, ప్రజలచే ఎన్నుకోబడ్డవారు నడుపుతున్న ప్రభుత్వానికి ప్రజల సహకారం అవసరమని అన్నారు

తరువాత మంత్రి శ్రీ మాధవమీనన్ మాట్లాడుతూ దేశ విభజన జరిగినప్పటినుంచి యింతవరకు సంభవించిన పరిస్థితులను వివరించారు ప్రజల సహకారంలేనిదే ప్రభుత్వం క్షణంకూడా నిలవజాలదన్నారు. బ్లాక్ మార్కెట్లు ప్రజల ప్రోత్సాహంవల్లనే వృద్ధిపొందుతున్నదన్నారు

రాష్ట్రంలోని తరుగుజిల్లాలకు మిగులుజిల్లాల నుంచి ఆహార ధాన్యాలను సరఫరాచెయ్యడానికి కంట్రోల్సు అవసరమనీ చెప్పారు.

ఇక్కడనుంచి మంత్రులు మోటారులో అనకాపల్లికి వెళ్ళారు.

నర్సాపురంలో

తెక్కలి, జులై 27—

మద్రాసుప్రభుత్వ మద్యనిషేధ శాఖామాత్యులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, శ్రీయుతులు వనుము రి వీరభద్రస్వామి (జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు) గద్దం వెన్నెపరావు (ఎం. ఎల్. ఏ), చలమాజీ (ఎం. ఎల్. ఏ). పి ఎల్. ఎన్. రాజు (ఎం ఎల్ ఏ) గార్లతో యిక్కడికి వచ్చిన సందర్భంలో నర్సాపురంలో బహిరంగసభ ఏర్పాటు చెయ్యబడింది.

పార్వతీపురం తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎం వి రామ్మూర్తిగారు ధాన్యసేకరణ విధానాన్నిగురించి ప్రసంగించారు

తరువాత మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ అన్నిటికంటె అధిక ఆహారోత్పత్తి ఎక్కువ ముఖ్య సమస్య అనీ, ఆహారోత్పత్తిని అధికంచెయ్యడానికి అందుకు పరస్పర సహకారంతో శక్తివంచనలేకుండా కృషి చెయ్యాలనీ చెప్పారు మనదేశంలో యిప్పటికీ వ్యవసాయం పాతపద్ధతులపైనే జరుగుతున్నదన్నారు

సాలీనా 140 కోట్ల రూపాయలు, తిండిగింజలకు ఖర్చు చేస్తున్నామనీ, రైతుకష్టం తనకు తెలుసుననీ అన్నారు. దేశములో బ్లాకుమార్కెట్టు లంచగొండితనం నిర్మూలనకు శాసనం చేసినంతమాత్రంచేత చాలదనీ ప్రజలుమనస్సులు మారాలనీ, ప్రజల సహకారం కావాలనీ చెప్పారు, ఉద్యోగుల లంచగొండితనాన్ని రుజువు చెయ్యవలసినబాధ్యత ప్రజలదే నన్నారు

శ్రీ యం. వి రామమూర్తిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

పార్వతీపురంలో

పార్వతీపురం హైస్కూలు ఆవరణలో మంత్రికి పట్టణ కాంగ్రెసు తాలూకా కాంగ్రెసు మున్నగు సంస్థల తరపున శ్రీ బాబు ఎరాంకులంగారు సన్మాన పత్రాలు సమర్పించారు.

పిమ్మట రహదారీ బంగాళాలో కాంగ్రెసు వర్కర్లు సేవకులు మాత్రం మంత్రిగారితో ధాన్య సేకరణలో జరుగుతున్న అన్యాయాలు జమీందారీలరద్దు, మద్యనిషేధం మున్నగు విషయాలను గురించి చర్చించారు. మంత్రి సావధానంగా సంగతులు తెలుసుకొని విడుత్సాహపడవద్దు, ధర్మయుక్తగా కార్యకలాపాలు జరవండి అని కాంగ్రెసు సేవకులకు సలహా యిచ్చినట్లు తెలుస్తున్నది.

నూనెలు కల్తీచేసి అమ్మినందుకు జరిమానా

పొన్నూరు జులై 30—

నూనెలు కల్తీచేసి అమ్మిన నేరానికి సబ్ మేజిస్ట్రేటు మద్రాసు ప్రజారోగ్య చట్టం క్రింద 23 రూపాయలు జరిమానా విధించారు

జగ్గంపేట ఫిరుకాటాలూకా కాంగ్రెసు వర్కర్ల సమావేశం జగ్గంపేటలోని కాంగ్రెసు కార్యాలయంలో ఆగస్టు 5 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందనీ, ఈ సమావేశంలోకూడా గ్రామ కాంగ్రెసు, చేనేత, యువజన కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు సకాలమునకు సమావేశం నాకు జరుపుతుందని శ్రీ యం వెన్నారెడ్డి (కార్యదర్శి) గారు తెలియజేస్తున్నారు

ప్రభుత్వనాటకకళోద్ధరణ సంఘం ప్రశ్నావళికి సమాధానాలు

నాటకకళాభిలాషులకు ఆంధ్రనాటక కళాపరిషత్తు కార్యదర్శి విజ్ఞప్తి

నూజివీడు, జులై 29—

ఆంధ్రనాటక కళాపరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ యర్రోజు మాధవాచార్యులుగారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

'ఆంధ్ర నాటక కళాపరిషత్తు ప్రముఖులు మద్రాసు ప్రభుత్వంతో జరిపిన రాయబారం ఫలితంగా ప్రభుత్వం నాటక కళోద్ధరణ విషయంలో చెయ్యవలసిన కార్యకలాపాలనుగూర్చి ఆలోచించి ఒక ప్రణాళికను సిద్ధపరచడానికి ఒక విచారణ సంఘాన్ని నియమించిన సంగతి ఆ విచారణ సంఘంవారు నాటక కళాభిలాషులు అందరిని ఉద్దేశించి ఒక ప్రశ్నావళిని ప్రకటించిన సంగతి అందరకు తెలిసినేయున్నది

"విచారణ సంఘ సభ్యులు ఆంధ్ర జిల్లాలలో పర్యటనచేస్తూ, ప్రధాన నగరాలలో కళాభిలాషులను రావించి వారితో చర్చలుచేసి తమ ప్రశ్నావళికి సమాధానాలు పొందుతున్నారు ఈ సందర్భంలో ఆంధ్రదేశమందున్న నాటక కళాభిలాషులు, నటులు, నాటక రచయితలు, విమర్శకులు తమ తమ సమీప పట్టణాలకు విచారణ సంఘంవారు వచ్చినప్పుడు వారి యెదుట ప్రశ్నావళికి సమాధానాలను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను

"ఆంధ్రనాటక కళాపరిషత్కార్యవర్గం ఆగస్టు 1వ తేదీన తాడేపల్లిగూడెంలో సమావేశమైనపుడు విచారణ సంఘంవారి ప్రశ్నావళినిగూర్చి చర్చించి సమాధానాలు తయారుచెయ్యగలదు నాటక కళోద్ధరణకై ఆరంభింపబడిన ఈ కార్యక్రమంలో కళాభిలాషులెల్లరును సహకరింపగోరుచున్నాను."

"ఆంధ్రపారిశ్రామికులకు మార్గదర్శకుడు"

శ్రీ అయ్యగారి రామమూర్తికి కాశీపట్నపు కొండయ్యగారి జోహార్లు

విజయవాడ, జులై 29—

ఆంధ్రసైంటిఫిక్‌కంపెనీ మేనేజింగ్ ఏజెంటు శ్రీ అయ్యగారి రామమూర్తిగారు దివంగతులైన సందర్భంలో ఆయన గౌరవార్థం స్థానిక కెమికల్సు లిమిటెడ్ కంపెనీ నిన్న ఒక గంట మూసివేయబడినది కెమికల్సు లిమిటెడ్ ఆవరణలో జరిగిన సానుభూతి సభలో ఆంధ్ర వైజ్ఞానికులు, కెమికల్సు లిమిటెడ్ మేనేజింగ్ ఏజెంటు శ్రీ కాశీపట్నపు కొండయ్యగారు ప్రసంగిస్తూ, యిలా అన్నారు:

"శ్రీ అయ్యగారి రామమూర్తిగారు ఫిజిక్సు టీచరుగా కొంతకాలం పనిచేశారు. ఆ రోజులలో సైన్సులో ఉపయోగించే పనిముట్లన్నీ విదేశాలనుంచి తెప్పించుకొనవలసివచ్చింది ఇవి మనమే తయారుచేసుకోవాలనే ఆలోచన గలిగి, రామమూర్తిగారు తన ఉద్యోగానికి రాజీనామా నిచ్చి, ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీని స్థాపించారు, మొదట ఆయనకు ఎక్కువగా సహాయపడినవారు శ్రీ వేమూరి విశ్వనాథ శర్మగారు, నుసర్ల రాజుగారు (కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో లెక్చరర్) మరికొందరు మిత్రులు క్రమక్రమంగా ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ భారతదేశంలో పెద్ద కంపెనీలలో ఒకటి అయింది దేశంలోని అనేక ప్రాంతాలకు, ఈ కంపెనీలో తయారైన వస్తువులు సప్లయి చెయ్యబడుతున్నాయి శ్రీరామమూర్తిగారు పోవడం ఆంధ్ర పరిశ్రమకు తీరనిలోటు. ఆయన ఆంధ్ర పారిశ్రామికులకు ఆదర్శప్రాయుడు.

లిమిటెడ్ కంపెనీల భవిష్యత్తును శంకించే ప్రజలకు ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ ద్వారా రామమూర్తిగారు ధైర్యం, విశ్వాసం కలిగించి, ఆంధ్రుల శక్తి సామర్థ్యాలను లోకానికి వెల్లడించగలిగారు

కెమికల్సు లిమిటెడ్ ఉద్యోగులు పనివారు సభలో పాల్గొని, రామమూర్తిగారి వంటి పారిశ్రామికవేత్తను కోల్పోయినందుకు తమ విచారం తెలియజేశారు.

మద్యనిషేధ చట్టంకింద జరిమానాలు

మంగళగిరిలో

మంగళగిరి, జులై 29—

సబ్ మేజిస్ట్రేటు శ్రీ వి. సీతారామయ్యగారు కుంచనపల్లి గ్రామస్థుడు కె రంగయ్య అనే అతనికిదగ్గర సారా వుంచుకొన్న నేరానికి ప్రొహిబిషన్ చట్టంక్రింద 60 రూపాయలు జరిమానా విధించారు. జరిమానాకు బదులు ఒక నెల కఠినశిక్ష అనుభవించవచ్చునన్నారు

దావులూరి వీరయ్యకు సారా కల్గియుండిన నేరానికి 50 రూపాయలు జరిమానా విధించారు దానికి బదులు ఒక నెల కఠినశిక్ష అనుభవించడానికి అనుమతించారు.

పొన్నూరులో

పొన్నూరు, జులై 30—

ఎస్. వెంకయ్య అనే అతను 3½ తులాల గంజాయి దగ్గరవుంచుకున్న నేరానికి సబ్ మేజిస్ట్రేటు శ్రీ వి. వి. సుబ్బారావుగారు 30 రూపాయలు జరిమానా విధించారు

ప్రొద్దుటూరు తాలూకా దువ్వూరు గ్రామంలో ఆగస్టు 1 వ తేదీనుంచి 5 వ తేదీవరకు వేదాంత మహాసభ, శ్రీ విశ్వకర్మ మహాయజ్ఞం, గ్రామోద్ధరణమహాసభ, ఆంధ్రరాష్ట్ర గ్రామ సౌరీ ఈనాం దారుల మహాసభ, కడపజిల్లా రైతు (వ్యవసాయదారుల) మహాసభ, శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి ఆరాధనోత్సవం జరుగుతుంది. శ్రీ విశ్వకర్మ యజ్ఞపూర్ణ మహాయజ్ఞం జరుపబడును ఆగస్టు 4 వ తేదీన జరిగేరోజు 'కడపజిల్లా రైతు మహాసభ'ను మద్రాసు ప్రభుత్వ గ్రామీణ సహాయ శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ప్రారంభోత్సవం చేస్తారు.

కేసరి త్రి రత్నాలు

★ ★ ★

లోధ్ర

గర్భాశయ రోగ నివారిణి

స్త్రీల వ్యాధు లన్నింటికీ, హిస్టీరియా, కీళ్ళు, నొప్పులు, నిద్ర లేకపోవడం, అజీర్ణం, మలబద్ధకం, దగ్గు, ఉబ్బసం, తలనొప్పి, నడుం నొప్పి మున్నగువాటికి శ్రీరామ రక్ష.

★

అమృత

రక్తాన్ని పరిశుభ్ర పరచగల దివ్యౌషధం

పాండు వ్యాధి, అజీర్తి, మలబద్ధకం, బ్రెయిన్-ఫాగ్, అశక్తత, చెముట, జ్ఞాపకశక్తి విహీనత, మందబుద్ధి, చర్మరోగాలకు ఇది కుదురుస్తుంది.

★

అర్క

జ్వరరోగ నివారిణి

ఇన్‌ఫ్లుయెంజా, టైఫాయిడ్, మలేరియా మున్నగు అన్ని రకముల జ్వరములకు దివ్యౌషధం. స్ప్లీన్, లివర్ వ్యాధులకు కూడా శ్రీరామ రక్ష.

★ ★ ★

కేటలాగు కొరకు వ్రాయండి

కేసరి కుటీరం లిమిటెడ్

రాయపేట — — — మద్రాసు 14.

అమ్మకము

కాకినాడ జగన్నాథపురంలో, నరసింహం రోడ్డు సమీపములో యూస్పెన్‌వార్ కంపెనీకి ఎదురుగా, వార్డు నెం. 7, బ్లాకు నెం. 8, 1 ప్రతి రమారమి 1478 చ. గ రెండవ ప్రతి రమారమి 1245 చ. గ. నివేశన స్థలములు అమ్మకమునకు కలవు, కావలసినవారు తమ అర్జీను యీ క్రింది చిరునామాకు 1949 ఆగస్టు నెలాఖరులోపున తెలుపవలెను.

ది కోరమాండల్ కంపెనీ

కాకినాడ (తూ గో జిల్లా)

Latest

KRP

MODELS



మాడల్ 476 యు/వి-6 వాల్వు 3 బ్యాండు ఆల్‌వేవ్ ఎ సి/డి సి డ్రై బ్యాటరీతో కలిపిన పవర్ హౌస్—ధర రు. 360/-



మాడల్ ఆల్ ఇండియా—4 వాల్వు 2 బ్యాండు షార్టు అండ్ మీడియం వేవ్ డ్రై బ్యాటరీ సూపర్ హెట్—ధర రు. 225/- బ్యాటరీ ప్రత్యేకం—ధర రు. 30/-



మాడల్ 496 బి—6 వాల్వు 3 బ్యాండు ఆల్‌వేవ్ డ్రై బ్యాటరీ సూపర్ హెట్ ధర రు. 360/- బ్యాటరీ ప్రత్యేకం—ధర రు. 30/-



మాడల్ 495 యు—4 వాల్వు 4 బ్యాండు ఆల్‌వేవ్ ఎ సి/డి సి సూపర్ హెట్ ధర రు 238/-

SOLE AGENTS
KAR & CO.
2, THAMBU CHETTY ST MADRAS

ప్యాలుడ్రిన్ (ట్రేడ్ మార్కు)

మలేరియా నుండి రక్షణకు ప్రవేశ పెట్టుచున్నాము

స్వల్పపు వెల కలిగిన ప్యాకింగులో

'ప్యాలుడ్రిన్' క్రొత్త పెద్ద సైజు 0.3 గ్రాముల మాత్రలు ఇప్పుడు దొరుక గలవు ఈ క్రొత్త మాత్ర మలేరియా నుండి వారము రోజుల పాటు మిమ్మలను రక్షింపగలదు మలేరియా జ్వరముతో బాధ పడునప్పుడు జ్వరము తగ్గు నంతవరకు రోజున రెండు మాత్ర తీసికొనుడు

శీతోష్ణములకు చెడిపోకుండునట్లు శాస్త్రోక్తముగా ప్యాకింగు చేయబడిన 8 మాత్రల ప్యాకెట్టులు ఇప్పుడు దొరక గలవు

మోతాదు — ఒకే వారమునకు ఒక మాత్ర — రోగులనంతవరకు దినమునకొకమాత్ర — ఏది వారంకు వైద్య సలహో ననుసరించి తక్కువ మోతాదు

ఒక ప్యాకెట్టు 8 అణాలు లేక ఒక మాత్ర ఒక అణా

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్ ICI

PH 18

"విజయ"

సెంట్రిఫ్యూగల్ పంపులనే

మీ పొలములు బాగుచేయుటకు
ఎక్కువ తిండి గింజలు పండించుటకు
వాడుడు



"విజయా" పంపులు
అన్ని సైజులలో
2" నుండి 8" వరకు దొరకును
100 అడుగుల లోతు నీటిని
గూడా ఎత్తును

మోటారుతో బిగించిన "విజయ" పంపు

మా విజయ పంపుల ప్రత్యేకత!
* ఎక్కువ పనితనము
* ఎక్కువ నీటి సప్లయి
* తక్కువ ఖర్చు
* ఎక్కువ నిలకడ
* తక్కువ శ్రద్ధ



బెల్టుతో పనిచేయు "విజయ" పంపు

VIJAYA FOUNDRY
Pappanaykkanpalayam. COIMBATORE
Sales Branch 110, Pondi Road, VILLUPURAM.

స్వాతంత్ర్య ప్రత్యేక కానుక!



తేది 2-8-1949
జాన్సన్ వాచ్ కో.,
మేలురకము గడియారముల వర్తకులు,
137, కాటన్ వీధి, కలకత్తా—7.

"ఆంధ్రప్రభ పాఠకులకు బహుమతి రూ 5/-

మేము సంతోషముతో మీకు స్వాతంత్ర్య ప్రత్యేక కానుకగా ఈ బహుమతి ఇచ్చుచున్నాము. మీరు ఏ రిస్టువాచ్ కిగాని తే 15-8-49 దీ లోగా పంపు ఆర్డరు మొత్తములో పై మొత్తం తగ్గించుకొనెదము

ఈ కూపన్ దీనిని మీ ఆర్డరుతో జతపరచండి.
మా గడియారముల వివరములకు మా సచిత్ర కేటలాగుకు వ్రాయండి.
లేదా ఈ పత్రికలో మా యొక్క రేపటి ప్రకటన చూడండి.

గవర్నమెంటు రిజిష్టర్ నెం 1168

స్వాతంత్ర్య దినపు ప్రత్యేక కానుక

బహుమతులు రు. 7,000

గ్యారంటీడ్

"అతి సులభం" కాంపిటీషన్ నెం. 1

మొదటి బహుమతి: ఒల్ కరెక్టుకు రు 5,000 గ్యారంటీడ్

రెండవ బహుమతి: ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి రు 2,000 గ్యారంటీడ్

పోస్టుచేయుటకు కడపటితేదీ 13-8-1949 :: ఫలితములు 25-8-1949

ప్రవేశరుసుము: ఎంట్రీ ఒకటికి 1 రూపాయి

10

ఇక్కడ నాలుగు గళ్లు వున్నవి 1 మొదలు 4 వరకు గల అంకెలను కూడితే 10 మొత్తం వచ్చేటట్లుగా ఈ గళ్ళలో వెయ్యాలి కరెక్టుసొల్యూషన్ కొచ్చిన్ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్, మద్రాసులో డిపాజిట్ చేయబడివున్నది యెంట్రీలు మామూలు కాగితంమీద వేసి, మీ పేరు, విరునామా స్పష్టంగా విడివిడి అక్షరాలతో ఇంగ్లీషులో వ్రా. పంపవలెను ఎం. ఓ రశీదులనుగాని బి. పి. ఓ. లనుగాని మీ ఎంట్రీలతో చేర్చవలెను అన్ని విషయాలలోను మేనేజర్ నిర్ణయమే బాధ్యమైనది; కట్టుబడ్డమైనది. నాలుగు అణాల తపాలా బిళ్ళలు పంపితే బహుమతుల పట్టీ కరెక్టు సొల్యూషన్ కాపీ పంపబడుతుంది మీ పేరు. మీ ఎంట్రీలను పేజాను తక్రింది విలాసానికి పంపండి కాంపిటీషన్ విషయమును గురించి ఉత్తరప్రత్యుత్తరములు అంగీకరించబడవు

MONTE CARLO (A)
9, Sembudoss Street, MADRAS-1



అధికాహారోత్పత్తికి తోడ్పడాలంటే మీశ్రమకు మించిన ఫలితాన్ని పొందాలంటే నూతనపద్ధతుల మీద, తక్కువ శ్రమతో పనిచేయాలంటే

దర తక్కువ, ఖర్చు తక్కువ, ఇబ్బందులు పెట్టనివి
పెట్టర్ ఇంజన్లు కిర్లోస్కర్ పంపులు

అన్ని హార్స్ పవర్స్ లోను అన్ని సైజులలోను అమ్మకమునకు సిద్ధముగా యున్నవి
పెట్టర్ యింజన్లు నీళ్లతోడుటకు, బూరింగ్ మిషనులకు, చెరకు గానుగలకు, ధాన్యం హల్లరులకు వాడుకలో యున్నవి. మంచి పనితనముగలవి నేడే ఆర్డరు యివ్వండి.

విశాఖపట్టణం జిల్లాకు డిస్ట్రిబ్యూటర్లు:
ఆంధ్రా ఎలెక్ట్రికల్ హౌస్ లిమిటెడ్, ఏలూరు.

బళ్లారి జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

బళ్లారిజిల్లాలో నిర్ణయాలు

ఆదవాని, ఆగస్టు 1—

బళ్లారిజిల్లా ఆంధ్రకాంగ్రెసు సంఘం కార్యదర్శి శ్రీ హెచ్ వెంకటేశ్వరరావుగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"బళ్లారి జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు తరఫున పోటిచెయ్యడానికి దిగువ అభ్యర్థులు ఎన్నుకోబడ్డారు ఈ నిర్ణయానికి అభ్యంతరమున్నవారు ఆగస్టు 8 వ తేదీలోగా రాష్ట్ర కాంగ్రెసువారికి అప్పీలు దాఖలుచేసుకోవచ్చు

అప్పీలు రుసుము జనరల్ స్థానానికి 20 రూపాయలు. రిజర్వుడుస్థానానికి పదిరూపాయలు చెల్లించాలి"

రాయదుర్గంతాలూకా

కనేకల్లు:— శ్రీ ఎమ్ వెంకటరమణప్పగారు బొమ్మనహాళ — శ్రీ డి నారాయణస్వామిగారు కనేకల్లు:— శ్రీ హొన్నూరప్పగారు (హరిజన) (రిజర్వుడు. (రాయదుర్గం:— శ్రీ ఆర్ ఎస్. జనవనగౌడుగారు.

ఆలూరుతాలూకా

ఆలూరు:— శ్రీ హెచ్. రామిరెడ్డిగారు, హోళలగుంది,— శ్రీ డి మలారెడ్డిగారు, చిన్నగిరి:— శ్రీ పి లోకిరెడ్డిగారు (జనరల్). శ్రీ పి చిన్నప్పగారు (క్రిష్టియన్). పెద్దహోతూరు:— 2×2 సమంగా ఓట్లు వచ్చినందున జనరల్ సీటు రాష్ట్ర కమిటీవారి అభిప్రాయమునకు పంపబడమైనది టి మల్లయ్యగారు హరిజన్ రిజర్వుడు.

ఆదవానితాలూకా

ఆదవాని:— శ్రీ హెచ్ వెంకటేశరావు గారు శ్రీమతిప్రమీలాదేవిగారు (-స్త్రీ-) (రిజర్వుడు). నందవరం.—శ్రీ కే సి తిమ్మారెడ్డిగారు, ఎమ్మిగనూరు:— శ్రీ కె హనుమంతరెడ్డిగారు(జనరల్), జనాబ్ మిర్జా ఇబ్రాహిమ్ బేగ్, పెద్దతుంబళం:— శ్రీ వి శంకరరెడ్డిగారు, కౌతాళం:—శ్రీ పి జనవరాజగౌడుగారు, కోశిగి-సాలె పరమేశ్వరప్పగారు.

తూర్పు కృష్ణాలో

బందరు, జూలై 30—

కృష్ణాజిల్లా బోర్డు ఎన్నికలకు ఆగస్టు 8 వ తేదీని నామినేషన్లు దాఖలు చెయ్యాలని నిర్ణయించబడింది. తూర్పు కృష్ణాజిల్లా తాలూకు వచ్చిన 25 స్థానాలలో 18 స్థానాలకు అభ్యర్థులను నిర్ణయిస్తూ నిన్న యిక్కడ సమావేశమైన జిల్లా కార్యవర్గంవారు తీర్మానించారు. మిగిలిన ఏడు స్థానాలకు అభ్యర్థులను నిర్ణయించే బాధ్యత రాష్ట్ర సంఘంవారికి వదలివేశారు

ఈ ఏటి జిల్లాబోర్డు ఎన్నికలు ఎవరికీ పట్టనట్లున్నవి. జిల్లాలో పెద్దలెవ్వరూ పోటీ చెయ్యడానికి ముందుకురాలేదు ఏ ఒకరిద్దరో తప్ప ఎన్నుకోబడ్డ అభ్యర్థులందరు జూనియర్లు. రాజకీయ రంగానికి కొత్తవారు

నిర్ణయింపబడ్డ అభ్యర్థులు:-నాగాయలంక:- శ్రీ ఉప్పల ఓబులయ్యగారు, అవనిగడ్డ:- శ్రీ కోనూరు రత్తయ్యగారు; కోడూరు:-శ్రీ దాదర నాగన్నగారు; చల్లపల్లి:-శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు; హరిజనరిజర్వుడు:- శ్రీ కాకాని జియ్యరుదాస్‌గారు; కాజ:-శ్రీ కొమ్ముకొల్లు వెంకటవీరరాఘవులునేయులుగారు; బందరు:- శ్రీ కోట పెదమాళ్ళయ్యగారు; పెడనమూరు:-శ్రీ కూనవరెడ్డి వెంకటేశ్వరావుగారు; మల్లేశ్వరం:-పిన్నింటి పమిదేశ్వరావుగారు; గూడూరు:-శ్రీ బూరగడ్డ నాగేశ్వరావుగారు; హరిజన రిజర్వుడు:-శ్రీ చింతగుంట సూర్యనారాయణగారు; గుడివాడ:- శ్రీ కొల్లి రాజారామమోహనరావుగారు; నందివాడ:- శ్రీ బొప్పన గోపాలకృష్ణ మోహనరావుగారు; క్రిస్టియన్ రిజర్వుడు, మిస్టర్ జాలాది ఇమ్మానియేలు కైకలూరు:-శ్రీ మాగంటి సత్యనారాయణమూర్తిగారు; హరిజన్ రిజర్వుడు:-శ్రీ ముర్కాల నరసింహంగారు; కలిదిండి:-శ్రీ కోట గంగారావుగారు; కొమ్ముకొల్లు:-శ్రీ అట్లూరి వెంకటసుబ్బయ్య

తూర్పు గోదావరి జిల్లాలో

కాకినాడ, జూలై 31—

తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు అడ్ హాక్ కమిటీవారు శ్రీ బిక్కిన వెంకటరత్నం (ఎం ఎల్ ఏ) గారి అధ్యక్షతను సమావేశమై తూర్పు గోదావరి జిల్లాబోర్డు ఎన్నికలలో పోటీ చెయ్యడానికి కాంగ్రెసు తరపున దిగువ సభ్యులను నిర్ణయించారు. ఈ నిర్ణయానికి అభ్యంతరమున్నవారు ఈనెం 3 వ తేదీలోగా రాష్ట్ర కాంగ్రెసువారికి 20 రూపాయల రుసుముతో అప్పీలు చేసుకోవచ్చును

నిర్ణయింపబడ్డ అభ్యర్థులు

అంతర్వేదిపాలెం:—శ్రీ సి సత్యనారాయణగారు, రాజోలు —శ్రీ ఎన్ నారాయణరావుగారు, కడలి —శ్రీ ఎస్. వి. స్వామినాయుడుగారు, మానేపల్లి:—శ్రీ ఎన్. సాంబశివరావుగారు, నరేంద్రపురం:—శ్రీ ఎస్. న...గారు, కొత్తపేట:—శ్రీ పి సత్యనారాయణరాజుగారు, కొత్తపేట (హరిజన్):- శ్రీ ఎస్ వినయ్యగారు, ఆత్రేయపురం:- శ్రీ ఎం రామచంద్రరావుగారు, రాజమండ్రి:- శ్రీ ఎం నరసన్నగారు, రాజానగరం:- శ్రీ ఆర్. సూర్యారావుగారు, సముదేవపురం:- శ్రీ ఎస్ వెంకటరామారావుగారు, రఘుదేవపురం (స్త్రీ) - శ్రీమతి ఎమ్ సుబ్బలక్ష్మిగారు, బురుగుపూడి:- శ్రీ పి సూర్యనారాయణమూర్తిగారు, చోడవరం:- శ్రీ యు సత్యనారాయణమూర్తిగారు, జగ్గంపేట - శ్రీ కె తమ్మయ్యగారు, యేలేశ్వరం:- శ్రీ ఓ కొండలరావుగారు, ప్రత్తిపాడు:- శ్రీ పి దొరయ్యగారు, ప్రత్తిపాడు (ముస్లిం):- మహమ్మద్ మీరా సాహెబ్, రౌతులపూడి:- శ్రీ పి గుర్రాజుగారు, పెద్దాపురం - శ్రీ పి సత్యనారాయణమూర్తిగారు, రంగంపేట శ్రీ వై ఎర్కరాజుగారు, తిక్కవోలు - శ్రీ జి వెంకటరెడ్డిగారు తిక్కవోలు (క్రైస్తవ) - మిషనరీ ఏ బొర్కిన్స, మండపేట:— శ్రీ యుం వెంకట్రామరాజుగారు, సోమేశ్వరం:—శ్రీ ఎం రామచెన్ను గారు, ఆలమూరు:—శ్రీ టి సూర్యనారాయణమూర్తిగారు రామచంద్రపురం:—శ్రీ ఎన్ వీరాజు గారు, పామర్రు:—శ్రీ కె వట్టాడి రామయ్య గారు వెంకటాయపాలెం:—శ్రీ వి. గవిరాజు గారు, వెంకటాయపాలెం (హరిజన) శ్రీ కె అప్పయ్య గారు, తొండంగి:—శ్రీ వి శివరామరాజుగారు, అమలాపురం:—శ్రీ బి నాగభూషణం గారు, అమలాపురం:—(హరిజన) శ్రీ టి నాగన్న గారు దేవగుప్తం:—శ్రీ బి. వెంకట్రామరాజు గారు, ఉప్పలగుప్తం.—శ్రీ ఎ భోగయ్య గారు, తెల్లూరు:—శ్రీ జి నరసింహమూర్తిగారు, పోలవరందీవి: శ్రీ జి రామరాజుగారు, పోలవరందీవి:—(స్త్రీ)—శ్రీమతి వి భారతీ దేవిగారు ఎర్లిపాలెం —శ్రీ ఏ వెంకటకొండయ్యగారు, యండమూరు — శ్రీ వి. వి సత్యంగారు.

యండమూరు —(స్త్రీ)శ్రీమతి వి పాపయ్యమ్మగారు. కాకినాడ:— శ్రీ బి బ్రహ్మారాజుగారు, గొల్లల మామిడాడ:— శ్రీ డి వెంకటసుబ్బరాజుగారు. సామర్లకోట:— శ్రీ కె అచ్చన్నగారు, సామర్లకోట.— (హరిజన) శ్రీ పి రాకోయ్య గారు కొత్తపల్లి:—శ్రీ ఆర్. వెంకట...గారు, పిఠాపురం — శ్రీ కె దుగ్గిరావుగారు, గొల్లప్రోలు:— శ్రీ జీ ఎన్నారావుగారు గొల్లప్రోలు (హరిజన) శ్రీ కె సూరాజుగారు, తేటగుంట — శ్రీ వై సూర్యారావుగారు తుని:—శ్రీ వి బ్రహ్మాజీగారు, తుని:— (హరిజన) శ్రీ కె చిన కొండయ్యగారు.

"దూరదృష్టిలేని ఆంధ్ర నాయకులు"

నిఖిలాంధ్ర మహాసభ తీర్మానంపై శ్రీ హరిసర్వోత్తమరావుగారి విమర్శ

ఆంధ్రజాతి భవితవ్యాన్ని వర్కింగ్‌కమిటీవారే నిర్ణయించడం సముచితమని సూచన

విజయవాడ, జూలై 30—

"అఖిలాంధ్రజాతి మహాసభ చేసిన తీర్మానం ఏమాత్రం దూరదృష్టి కలదిగా కన్పించడంలేదు. గతానికి ప్రస్తుతానికి గలభేదాన్ని ఆ మహాసభ గుర్తించలేదని ఆ తీర్మానం స్పష్టపరుస్తున్నది పాతకాలపు వాసనలు, ఈర్ష్యలు, పోరాటాలు నాయకులలో ఇంకా ప్రబలి వుండటంచేత ఆంధ్ర నాయకత్వానికి ఈ విషయం వదిలివేస్తే సరైనమార్గం ఏర్పడదు. కనుక కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమగ్రంగా ఈ సంగతిని పునరాలోచించాలి అంటూ శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు నేడొక ప్రకటన చేశారు.

ఆంధ్రమహాసభ కార్యవర్గం అధ్యక్షులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు తమ ప్రకటనలో యిలా అన్నారు:—

ముగ్గురు పెద్దల కమిటీవారు మదరాసు నగరానికి, అందులోనూ ఆంధ్రులకు కలిగే కడపటి గతేమి టనేవిషయాన్ని స్పష్టపరచకుండా "చెన్నపురిపై ఆంధ్రుల హక్కు వదులుకుంటే వెంటనే ఆంధ్రరాష్ట్రం సిద్ధిస్తుంద నే" భావాన్ని వెలిబుచ్చడంచేత ఆంధ్రరాష్ట్ర సమస్య అగాధమైన గందరగోళంలో పడిపోయింది. ఏ విమర్శలూ లేకుండా యిప్పుడు మదరాసు కోస్తాలోని వివాదములేని 11 తెలుగు జిల్లాలను ఆంధ్రరాష్ట్రంగా ఇండియా ప్రభుత్వం ఏర్పాటు చేసివుంటే తక్కిన వివరాలనుగురించి ఆంధ్రులు, తదితరులు తమ నాయకత్వాల సంప్రదించుకొని తమకు రావలసిన యితర ప్రాంతాలను క్రమేణా సంపాదించుకొనడానికి వీలుండేది అలా చేయక పరదా ఒకటి పెట్టడం, మదరాసుకు బొంబాయికి ఒకే తారతమ్యం లేదంటూ తారతమ్యం కల్పించడానికి యీ పెద్దలు పూనుకోవడంచేత ఒరిస్సాలోని అనుభవాలవల్ల, మరేమి జరుగునోయని ఆంధ్రులు తహతహ పడవలసివచ్చింది. ఈ విషయములో సందేహ మేమాత్రం లేదు."

"భాషారాష్ట్రాల సమస్య వట్టి సరిహద్దుల సమస్య కాదు. నాయకుల నాయకత్వాల సమస్య కాదు. ఒకభాషవారిని మరొక భాష మాటాడేవారు లోబరచుకొని రాజ్య మేలేసమస్య కూడా కాదు. భాషాభేదంగల ప్రజావర్గాలకు భేదాలు కలుగవలసినసమస్య కానేకాదు. పోరాటమురేర్పడవలసిన సమస్యాకాదు కానీ ఆంధ్రరాష్ట్ర మేర్పరచడమంటే ప్రజాపరిపాలనకు పునాదియైన భాషారాష్ట్ర విభాగానికి ఆరంభం చేయడమన్నమాట. ఇట్టి స్థితిలో ఆలోచించదగిన అంగాలు అన్ని రాష్ట్ర పుత్రులకు సమంగా అన్వయమయ్యేదొకాని ఈ విధమైన విభాగం జరిగేటప్పుడు సరిహద్దులలోవుండే స్వల్పసంఖ్యలవారు కొంతవరకు సర్దుబాటుచేసుకోవలసిఉంటుందనడానికి సందేహంలేదు. వారు ఏభాషవారైనా కావచ్చు అంతవరకు ఏభాషవారు మెజారిటీగా ఉన్నారనే సూత్రము పనిచేయవలసిందే. అయితే లక్షలకొలది గుంపులు గుంపులుగా మిశ్రమైపోయి వేరు వేరు భాషలవారు మదరాసునగరంలోవలె ఒకే చోట నివసించేటప్పుడు మెజారిటీ మైనారిటీలనే మాటవుట్టనే రాదు ఆ మాట వుట్టినయెడల అది శాంతికి మార్గం చూపేదికాదు."

అఖిల తెలుగువారు అఖిల అరవవారు చేరిన మదరాసువంటి నగరాన్ని వారిసక మోపీరవమోచేసి రెండవవారి అభివృద్ధి మార్గాన్ని నిరోధించడం పొరపాటవుతుంది వారు చెప్పిన కారణమేమైనా ఈ సత్యమును గ్రహించే థార్‌కమిటీవారు మదరాసును గూడ బొంబాయివలెనే ప్రత్యేక పరిపాలిత ప్రదేశంగా ఉంచవలసిందని సిఫార్సుచేసినారు భాషా ధారక సూత్రాన్ని ఎక్కువగా అంగీకరించే ముగ్గురు పెద్దల కమిటీవారు దీనిని త్రోసిపుచ్చడం విషాదకరం, ఆశ్చర్య జనకం

"మదరాసు నగరం ప్రత్యేక రాష్ట్రంగా యేర్పడడమే ప్రయోజనకరం హైదరాబాదు, మైసూరు సంస్థానాలు భాషాధారక రాష్ట్రాలలో ఇమిడేకాలం సమీపించింది. అట్టితరిని ఆంధ్రుల రాజధానిగా మదరాసుకు స్థిరమైన అవకాశముందని యెవరుకూ చెప్పలేరు అలాగే తమిళనాడు విషయంకూడా మహానగర స్వభావమునా మదరాసుతో తులతూగే కోయంబత్తూరు తిరుచూరపల్లి తమిళనాడుకు నడిబొడ్డున వున్నవి మదరాసే రాజధానిగా అయ్యేటట్లుంటే తూత్తుకుడి కది 400 మైళ్ళ దూరమైపోతుంది. కాబట్టి తమిళనాడు వారు కూడ మదరాసును ప్రధాన నగరంగా పెట్టుకుంటారని యెవ్వరూ జోస్యము చెప్పలేరు; మదరాసువంటి భారతీయ నగరపు భవిష్యత్తు ఆలోచించినా, ఆంధ్రులకూ, అరవలకూ మదరాసులో బలమైన వర్గాలుగా నివసిస్తూవుండే యితర భాషాపుత్రులకూ సఖ్యము కుదిర్చి, న్యాయము జరుపవలెనని ఆలోచనచేసినా కలగాపులగంగా మదరాసుకు ఉత్తరాన, దక్షిణాన, పడమట కొంతదూర మేర్పడివుండే పల్లెపట్టుల (శ్రేయస్సు) చూచినా, మదరాసు నగరాన్ని ప్రత్యేక రాష్ట్రంగా యేర్పర్చడం సర్వశ్రేయస్కమనీ శాంతిమార్గమనీ తోచకపోదు ఈ దృష్టితో చూస్తే ముగ్గురు పెద్దల కమిటీ రిపోర్టుగాని, దానిమీద అభిప్రాయాన్ని తేల్చడానికని 1949 జూలై 28 వ తేదిన బెజవాడలో నిఖిలాంధ్రజాతి మహాసభవారు చేసిన తీర్మానం యేమాత్రం దూరదృష్టికలదిగా కన్పించడంలేదు గతానికి, ప్రస్తుతానికి గల భేదాన్ని కనిపెట్టి వీరు ప్రవర్తించడలేదనుట స్పష్టం. ఇంకా పాతకాలపు వాసనలు, ఈర్ష్యలు, పోరాటాలు నాయకులలో అట్లేనిలబడి ఉండడం చేత ఆంధ్రనాయకత్వానికి యీ విషయాన్ని వదలిపెడితే సరియైన మార్గమేర్పడుతుందని నాకు తోచదు. అఖిల భారత కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు సమగ్రంగా యీ సంగతిని పునరాలోచించి థార్ కమిటీ వారి రిపోర్టును మదరాసుకు సంబంధించినంతవరకూ అంగీకరించి, ఇండియా ప్రభుత్వంచేత తదనుకూలంగా ప్రత్యేకాంధ్రరాష్ట్రాన్ని వెంటనే నిర్మించడం కర్తవ్యమని నా సంకల్పం."

"మరొక మాట, మదరాసు నగరం, దాని పరిసరాలను గురించి నిజంగా ఆలోచించి ఒక మార్గం చూపవలసినవారు నగరంలోనూ, ఆ ప్రాంతాలలోనూ నివసించే ఆంధ్ర, తమిళ, కర్నాటక, కేరళ, గుజరాతి, మరాటీ వగైరా వివిధవర్గాలవారుగాని, బయటివారు కాదంటే తప్పుకాదేమో: వారిలో ప్రముఖులందరు సమావేశమై మదరాసును గురించి సమరసంగా సాహచర్య దృష్టితో నిర్ణయించుకోవడం దివ్యంగావుంటుంది అట్టి సుదినం కలుగుతుందని ఎదురుచూస్తున్నాను."

ఇంతలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి అవకాశంలేదా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి ప్రకటన

విజయవాడ, జూలై 28—

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"అయింది ఆంధ్రప్రతినిధుల సమావేశం జరిగింది అయిదారు వేలమంది ప్రేక్షకులు, 140 మంది ప్రతినిధులు. పెక్కుమంది నాయకులు సభలో పాల్గొన్నారు. ఆవేశంతో సమావేశం సాగిపోయింది. విషయ నిర్ణయసభ పేరిట ఆరు గంటలసేపు రహస్య సమావేశం జరిగింది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘం చేసిన తీర్మానం కూడా రద్దు అయింది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం నిర్వివాదమైన 11 జిల్లాలతో చెన్నపురి తాత్కాలిక ముఖ్య పట్టణంగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణం వెంటనే కోరివుండగా, ఈ 11 జిల్లాలతోపాటు చెంగల్పట్టు జిల్లాలోని నాలుగు తాలూకాలను, చెన్నపురిలోని మూడవవంతు గల తెలుగు ప్రాంతంతో సహా ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించమని సభవారు కోరారు.

"నాయకత్రయ నివేదికను త్రోసివేసి ఆంధ్రరాష్ట్రం సాధించడమంటడం బాగానేవున్నది కాని, అది సాధించేందుకు మార్గాలు చెప్పలేదు

'ఢిల్లీకి వెళ్లనున్న రాయబారవర్గానికి నాయకత్వం వహిస్తున్న ఆచార్య రంగాగారు, మద్రాసును ఆంధ్రరాష్ట్రవాదులు వదులుకోవాలి అన్న నివేదికను కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో అంగీకరించారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గంలో ఏప్రిల్ 28 వ తేదిని మద్రాసును వదులుకోవలసిందా ఎలాగా యివ్వలేమంటూ, మద్రాసు విషయం సరిహద్దు నిర్ణాయక సంఘానికి వదిలివేసి, 11 జిల్లాలతో ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పరచమని అంగీకరించారు మద్రాసు తాత్కాలిక ముఖ్యపట్టణంగా, వివాదాయిలేని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం ఆధ్వర్యంక్రింద వున్న 11 జిల్లాలతో రాష్ట్రాన్ని ఏర్పరచమని. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ నవ్యసమితి సభలో తీర్మానించారు అదే ఆంధ్ర రాష్ట్ర నాయకులు మద్రాసులోని తెలుగువారు నివసించుచుగల ప్రాంతంతో ఆంధ్రరాష్ట్రం నిర్మించవలసినదని తీర్మానించారు

'ఈ రాయబారంతో ఎంతవరకు రాష్ట్రం సాధించగలుగుతారో చూడవలసివున్నది దీని కింకోసం ఎదురుచూడంటి విశాలాంధ్ర నిర్మాణానికి అవకాశాలు కల్పించుటకుగాను ఆంధ్రరాష్ట్రాన్ని సాధించడంవరకు ఆంధ్రరాష్ట్రమూ లేదు, విశాలాంధ్రం లేదు

"ఈ నాడు రాష్ట్రం సాధించడం అవసరం కర్నాటక యువకులు ముందుకు సాగిపోతున్నారు. మహారాష్ట్రులు సాగిపోతున్నారు ఈ ఆదునులో ఆంధ్రులు రాష్ట్రవాంఛను తీవ్రతరం చేసి సాధించడమే జరిగితే, ఈ మూడు రాష్ట్రాలాంతాల సమైక్య ఉద్యమమే సాగితే, ఆంధ్ర విశాలాంధ్ర, విశాల మహారాష్ట్ర, లేక, కర్నాటక్ రాష్ట్రం నిర్మాణానికే దారితీయును

'ఆంధ్రరాష్ట్రం ఈ రాయబారంతో వస్తుందని ఆశించలేము కనక మధ్యేమార్గంగా ఆంధ్ర ప్రజానీకం ఆలోచించాలి ఆంధ్రరాష్ట్రం మాత్రమే త్రోసివేయుటయేనా? లేక సాధించి రాష్ట్రాలికావివృద్ధికై పునాదుల వేయుటమా?

ఆంధ్రాభివృద్ధికి ప్రత్యేకపాలన యంత్రాన్ని ఉపయోగించుకపోయి చెప్పంగా ఆలోచించండి"

గుంటూరుజిల్లాలో కాంగ్రెసు సెలెక్షన్ బోర్డు

జిల్లా కాంగ్రెసు అధ్యక్ష,కార్యదర్శుల రాజీనామా

(మన విలేఖరి)

తెనాలి, జూలై 31—

గుంటూరు జిల్లాబోర్డు సెలెక్షన్ కమిటీకి రాష్ట్ర కాంగ్రెసువారు నామినేటుచేసి ఐదుగురు సభ్యులలో ఇద్దరు—గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు, కార్యదర్శి శ్రీ ఆర్. వీరారెడ్డిగారు తమ సెలెక్షన్ కమిటీ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు వారు సెలెక్షన్ కమిటీ కార్యక్రమంలో పాల్గొనడంలేదు.

తక్కిన ముగ్గురు సభ్యులు శ్రీగోగినేని వెంకటసుబ్బయ్య (అధ్యక్షుడు) గారు, శ్రీ ఐదుగుంపాటి గోవిందరావుగారు, శ్రీ పోతరాజు విశ్వనాథశర్మగారు ఈ నెల 3 వ తేదీ వరకు గుంటూరు జిల్లాలో పర్యటన చేసి జిల్లాబోర్డు ఎన్నికలకు సెలెక్టు చేసిన కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను 4 వ తేదీని ప్రకటిస్తారని తెలుస్తున్నది

సెలెక్షన్ కమిటీసభ్యులు ముగురు జూలై 30 వ తేదీని తెనాలిలోని జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో సమావేశమై తెనాలి డివిజన్‌కు సంబంధించిన బోర్డు అభ్యర్థుల నామినేషన్లను గురించి విచారణ చేశారు.

విజయవాడలో ఆంధ్రా ప్రెస్‌క్లబ్

స్థాపించడానికి ఆంధ్రా జర్నలిస్టుల అసోసియేషన్ తీర్మానం

విజయవాడ, జూలై 30—

బుధవారంనాడు ఇక్కడ శ్రీ ఎం. చంద్రశేఖరంగారి అధ్యక్షతను జరిగిన ఆంధ్రరాష్ట్ర జర్నలిస్టుల అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో జూలై 12 వ తేదీని బొంబాయివద్ద విమాన ప్రమాదం సంభవించిన సందర్భంలో 13 మంది అమెరికన్ జర్నలిస్టులకు మరణించినందుకు సంతాపం తెలియజేస్తూ తీర్మానం చేశారు.

వర్కింగ్ జర్నలిస్టుల హక్కులకు కాపాడ్డం నిమిత్తం యావద్భారత దేశానికి ఒక సంఘాన్ని స్థాపించడానికి యు. పి. వర్కింగ్ జర్నలిస్టులు చేస్తున్న కృషికి ఆమోదం తెలియజేస్తూ తీర్మానించారు.

విజయవాడలో ఆంధ్రాప్రెస్ క్లబ్‌ను స్థాపించడానికి, ఇందుకు అవసరమైన చర్య తీసుకొనటానికిగా అసోసియేషన్ ప్రధానికి అధికారమిస్తూ తీర్మానం చేశారు.

అసోసియేషన్ కార్యకలాపాలను విస్తృతం చెయ్యడంకోసం సభ్యులను ఎక్కువమందిని చేర్చుకోడానికి అనుసరించదగు కార్యక్రమాన్ని తయారుచేశారు.

జూపూడి సంఘటన

ముద్దాయిలకు జామీను నిరాకరణ

(మన విలేఖరి)

నిడుబ్రోలు, జూలై 30—

జూపూడి సంఘటన సందర్భంలో అరెస్టు చెయ్యబడి జామీనుకు అప్పీలుచేసిన నలుగురు ముద్దాయిలకు గుంటూరుజిల్లా సెషన్సుజడ్జి జనాబ్ అబ్దుల్ సత్తార్ సాహెబ్ జూలై 28 వ తేదీన జామీను నిరాకరిస్తూ క్రింది కోర్టు వుత్తర్వులను ధ్రువపరిచారు.

జూపూడి సంఘటనకు సంబంధించిన 99 మంది ముద్దాయిలలో మొక్కపాటి వెంకటరత్నం, సూరపాటి వెంకటేశ్వర్లు, కత్రు రాఘవయ్య, మూప్పానేని శివరామకృష్ణయ్య అనే నలుగురు జామీను నిమిత్తం పొన్నూరు సబ్ మేజిస్ట్రేటు శ్రీ బి వి సుబ్బారావుగారియొదుట పిటీషన్ పెట్టుకోగా 16 వ తేదీన నిరాకరించబడింది. అందుమీద వీరు సెషన్సుకోర్టులో అప్పీలు చెయ్యగా క్రిందికోర్టు వుత్తర్వులను ధ్రువపరుస్తూ అప్పీలు త్రోసివేశారు.

జూన్ నెల 10 వ తేదీన కొందరు కమ్యూనిస్టులు జూపూడి పోలీసు స్టేషన్ మీద దాడిసల్పిన సందర్భంలో పోలీసులు కాల్పులు చెయ్యగా ఒకరు మరణించిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే

పొన్నూరు పోలీసువారు 99 మందిమీద ఇండియన్ పీనల్ కోడ్ 307, 148, 149, 332, 337 సెక్షన్ల క్రింద పెట్టినకేసు విచారణలో వున్నది మరి కొంతమంది ముద్దాయిలు పరారీలో వున్నారు

ఈ అప్పీలులో పై నలుగురితరపున అడ్వకేటు శ్రీ బి యస్ శాస్త్రిగారు వాదించారు ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు హాజరైనారు

[illegible]

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 1—

అమ్మకం వస్తు	రు అ పై
సవరం రిల్లరధర	74 8.0
పాళ్లా బంగారం	114 0.0
మూషా బంగారం	1 1 0.0
వెండి వందతులాలు	104. 0.0
వెండి తులం	1-11.0

వేరుశెనగ గింజలు

(581 వీసులు) మెషిన్ వరకు		
బజారు ధర	180-0-0	181-8-0
వేరుశెనగనూనె బజారు ధర		
(గ్యారంటి)	363-0-0	364-8-0

కొబ్బరినూనె

(87 వీస్లు) గలధర్నా 1 కి	81-12-0

ఆముదం

"తిరువత్తూరు"		
(500 వీస్లు) నాటువ	290-0-0	300-0-0

పంచదార

కాన్‌పూర్ (2 అందరు)	10-10-0
ఉయ్యూరు (2 అందరు)	స్టాకులేదు
పాలొప్పేట (2 అందరు)	స్టాకులేదు
చిల్లర ధర) వీశె 1-3	1. 0.0
బోరా (తెలుపు) (25 వీసెలు)	10- 0.0
షుగర్ (క్యాండీ) ..	12- 0.0
ఫ్లవర్ షుగర్ (క్యాడీ) ..	18- 8.0

1949 విరోధినామ సంవత్సర శ్రావణ శుద్ధ నవమి మంగళవారం ఆగస్టు 2-వ తేది

నవమి తెల్లవారి 8.23 గంటలవరకు
విశాఖ నక్షత్రం రాత్రి 12.8 గంటలవరకు
వర్జ్యం ఉ. 8.31 నుండి 9.8 గంటలవరకు
దుర్ముహూర్తం ఉ. 4.21 నుండి 5.5 గంటలవరకు

రేడియో

(బుధవారం, ఆగస్టు 3)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7-15 ఎస్. కె. దొరైకన్ను (నాదస్వరం); 7.30 పేలూరి కనకదుర్గాంబ (పాట); 8.15 శ్రీనివాసమూర్తి (గిటారు); 8.30 గరిమెళ్ళ శ్రీరామమూర్తి (ఫిడేలు); మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.0 రికార్డులు; 1.40 వాద్య సంగీతము (రికార్డులు); 1.50 తెలుగులో వార్తలు; 2.0 రికార్డులు; 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమికపాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; సాయంత్రం 5.30 గరిమెళ్ళ శ్రీరామమూర్తి (ఫిడేలు); 6.0 స్థానిక ప్రకటనలు; వాతావరణము; 6.20 జి. శ్రీనివాసమూర్తి (గిటారు) 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రికార్డులు; 8.0 అంతర్జాతీయ నాట్యము (రీలు); 8.30 పెల్లూరి కనకదుర్గాంబ (పాట); 9.15 రికార్డులు; 9.30 అంతర్జాతీయ నాట్యము (రీలు); 10.0 సమాప్తి.

మద్రాసు

311.8, 41.26 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7.30 ఎస్. వి. శేషాద్రియ్యంగార్ (వీణ); 8.15 రికార్డులు; 8.30 ఆర్ సరస్వతి రామమూర్తి (పాట);

211 8, 41.32 మీటర్లలో 4.30 రికార్డులు. సాయంత్రం 5.30 వి హయగ్రీవాచార్ (పాట); 6.10 స్థానిక ప్రకటనలు; వాతావరణము; వార్తలు; 6.20 వి. వి. సంపూర్ణం (పాట); 7.0 నరకృష్ణంతేరి రామభాగవతార్ (పాట); 7.30 పి. ఎస్. కావల్లి; కె. పి. కె. పటేల్ వీణా యుగళం; 8.30 తంజావూర్ పి. కృష్ణమూర్తి పిళ్లే (పాట); 9.30 జి కృష్ణమూర్తి అయ్యర్ (వేణువు); 10.0 రికార్డులు.

41 82 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 8.30 ఆర్. సరస్వతి రామమూర్తి (పాట);

31 28 మీటర్లలో మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.50 తెలుగులో వార్తలు; 2.0 గోటువాద్యం; నిలువు విద్యాంసులు; 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 2.45 రికార్డులు; 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4.30 రికార్డులు

60 98 మీటర్లలో సాయంత్రం 5.30 హయగ్రీవాచార్ (పాట), 6.20 రికార్డులు, 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 8.30 తంజావూర్ వి కృష్ణమూర్తిపిళ్ళే (పాట); 9.30 జి కృష్ణమూర్తి అయ్యర్ (వేణువు), 10.0 రికార్డులు; 10.30 ముగింపు

గాంధీ స్మారకనిధికి మద్రాసు కిరాణా వర్తకుల విరాళం

మద్రాసు జూలై 28—

మద్రాసు కిరాణావర్తకసంఘం గౌరవ కార్యదర్శి సంఘం తరఫున గాంధీ జాతీయ స్మారకనిధికి 3,001 రూపాయలు ఒక చెక్కు ... రాజేంద్రప్రసాద్‌కు అందజేసినట్లు తెలియజేస్తున్నారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express Press Old Madras Club Compound 'CLUB HOUSE', Mount Road Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No M. 3938

సంపుటి 12 సంచిక 181
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
3-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807413

పాకిస్థాన్‌కు ఇస్లాం రాజ్యాంగం

కరాచి, ఆగస్టు 1—

పాకిస్థాన్ నూతన రాజ్యాంగ సూత్రాలను ఇస్లాం దృష్టితో పరిశీలించి తగు సలహా లివ్వడానికై అయిదుగురు సభ్యులతో తాలిమిత్-ఇ-ఇస్లాంబోర్డు నియమింపబడింది. ఈ బోర్డును నియమించిన రాజ్యాంగ పరిషత్తు ఉపసంఘంలో మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ కూడా సభ్యుడు. ప్రస్తుతం ఈ సంఘం ఆ బోర్డు నియమావళిని తయారు చేస్తున్నది

సిరియా సాయుధ బలాల అభివృద్ధి

ప్రభుత్వం 25 లక్షల పౌనులను ప్రత్యేకించిందట

డమాస్కస్, ఆగస్టు 1—

సిరియా సాయుధబలాల అభివృద్ధికై 25,00,000 పౌనులు ప్రత్యేకించ బడ్డాయని నేడు సిరియా ప్రభుత్వం అధికారరీత్యా ప్రకటించింది

విపత్కర పరిస్థితులలో ఇండియా ప్రెసిడెంట్ అధికారాలు

దేశ స్థితి ఆందోళనకరంగా పరిణమిస్తే రెండు నెలలు సర్వాధికారాల స్వీకరణ

నూతనరాజ్యాంగపథానానికి చెందిన 275 వ సూత్రంపై పరిషత్తులో చర్చ

న్యూఢిల్లీ ఆగస్టు 2—

దేశంలో విపరీత విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు రిపబ్లికన్ ఇండియా ప్రెసిడెంటు అధికారాలకు సంబంధించిన 275 వ క్లాజుపై ఇండియా రాజ్యాంగ పరిషత్తులో నేడు చర్చ ప్రారంభమైంది

ఇండియా భద్రతకు, లేదా దేశంలోని ఒక ప్రాంతానికి యుద్ధం లేక విదేశ దురాక్రమణ, లేదా అంతరంగిక కల్లోలం వలన ప్రమాదం సంభవించనున్నట్టు నమ్మకంకలిగినపక్షంలో ఒక ప్రకటన ద్వారా విపత్కర పరిస్థితులు ఏర్పడినట్టు ప్రకటించడానికి ఈ క్లాజువలన ప్రెసిడెంటుకు అధికారం కలుగుతుంది.

విపత్కర పరిస్థితులు ఏర్పడినట్టు చేసిన ప్రకటనను మరొక ప్రకటనద్వారా రద్దుచేయడానికి కూడా వీలుంటుంది

అయితే ప్రెసిడెంటు చేసిన ప్రకటన పార్లమెంటులోని ఉభయ సభల ముందూ ప్రతివాదించబడాలి. ప్రకటన జరిగిన రెండు నెలలవరకు మాత్రమే అది అమలులో వుంటుంది. కాని ఈ కాల పరిమితి ముగింపు అగుదాగా పార్లమెంటు తీర్మానం రూపంలో దీనిని ఆమోదించవలసి వున్నదికూడా.

ఒకవేళ ఈ ప్రకటన ఇండియా పార్లమెంటు దిగువసభ (అసెంబ్లీ) రద్దు అయిఉన్నప్పుడు లేదా ఈ రెండునెలలూ రద్దుచేయడం జరిగిన సందర్భంలో, ప్రెసిడెంట్ చేసిన ప్రకటనకు ఆ అంగీకారం లేనిపక్షంలో అసెంబ్లీ తిరిగి నిర్మాణం జరిగి ప్రథమ సమావేశం జరిగిన తేదీనుంచి 30 రోజులు జరిగిన తరువాత ప్రెసిడెంట్ చేసిన ప్రకటన రద్దు కాగలదు.

విపత్కర పరిస్థితులు ఏర్పడక పూర్వమే దేశపరిస్థితి ఆందోళనకరంగా వున్నదని విశ్వసించిన సందర్భంలోకూడా పై ప్రకటన చేయడానికి ప్రెసిడెంటుకు అధికారం వుంటుంది



ద్వితీయ స్వాతంత్ర్యదినోత్సవం (1949 ఆగస్టు 15) సందర్భంలో అనాడు విష్ణుచిత్రంతో అమ్మబడనున్న పోస్టల్ కవరు. నటరాజ విగ్రహంతో కూడిన కొత్త రెండణాల బిళ్లను ఈ కవరుపై చూడవచ్చు. ఈ బిళ్లపై చిత్రంలో చూపబడినట్టు కొత్త నమూనా ముద్ర వేయబడుతుంది



టోకియో జంతు ప్రదర్శనశాలకు పండిట్ నెహ్రూ బహూకరించనున్న ఏనుగు "ఇందిర". మైసూర్ ప్రభుత్వం దీనిని జపాన్‌కు పంపిస్తున్నది

అమెథిస్ట్ నౌక కెప్టెన్‌కు పతక బహూకరణ

లండన్, ఆగస్టు 1—

యాంగ్ట్సీనదినుంచి బ్రిటిష్ పోకను కమ్యూనిస్టు కాల్పులనుండి తప్పించి తప్పించుకొని వచ్చినందుకు కెప్టెన్‌కు వెంటనే పతక బహూకరణకు జార్జి రాజు అనుమతి యిచ్చారు

సర్ ఫ్రాన్సిస్ మూడీ

లాహోరు, ఆగస్టు 1—

గత నెల ప్రారంభంలో పశ్చిమ పంజాబు గవర్నర్ పదవికి రాజీనామా యిచ్చిన సర్ ఫ్రాన్సిస్ మూడీ నేటి ఉదయం కరాచీకి బయలు దేరారు. అక్కడినుంచి దక్షిణాఫ్రికా వెళ్లి, కొంది రోజుల పిమ్మట బ్రిటన్‌కు బయలుదేరగలరు

పశ్చిమపంజాబు గవర్నరుగా నియమింపబడిన సర్దార్ అబ్దుర్ నిష్తార్ నేటి ఉదయం రైలులో లాహోరుకు బయలుదేరారు.

వర్ణజాతులపట్ల మలాన్ విద్వేషం

సినిమాపై, పత్రికపై నిషేధాజ్ఞలు

('ఆంధ్రప్రభ' ప్రత్యేక విలేకరి)

జోహాన్స్‌బర్గ్, ఆగస్టు 1—

నీగ్రో జాతివల్ల విద్వేషాన్ని అంతింపుడు, మానవ సౌభ్రాతృత్వాన్ని నిరూపించడమే ఆదర్శంగా అమెరికన్ కంపెనీ తీసిన "హోమ్ ఆవ్ ది బ్రేవ్ (వీరవరుల దేశం)" అనే చిత్ర ప్రదర్శనాన్ని దక్షిణాఫ్రికాలో మలాన్ ప్రభుత్వం నిషేధించింది

అమెరికన్ తెలిపిన సంచికలో నీగ్రో లకు, బ్రిటన్‌లోని ఎంబాసీలకు సంబంధించిన వివరాలను ప్రముఖంగా ప్రకటించి నందువల్ల అమెరికన్ "పిక్చర్ పోస్ట్" పత్రిక కూడా నిషేధించబడింది

టీవోలో (ఎముప్పదీవాలు) కూడా వర్ణ వివక్షతను పాటించవలసి దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఆచరించుచున్న కొత్తవిధానం వల్ల చాలా ప్రకటన జయించేదింది అది వామలలో అనేకరకాలవారు, ముఖ్యంగా వర్తకవృత్తి స్వీకరించినవారు శ్వేతజాతి దక్షిణాఫ్రికాకు రాకపూర్వంనుంచి వచ్చినవారు తిరిగి స్వాధీనాలు చేస్తున్నారు. అందుచేత అనాదినుంచి వారికి గల హక్కును ఇప్పుడు రద్దుచేయడం అక్రమమని విమర్శలు చెలరేగుతున్నవి.

జర్మన్ నాయకుడు రైమన్ విడుదల

బహిరంగసభలో వేదికకూలి క్రింద పడిపోయాడట

బోర్డ్‌మండ్, జూలై 31—

పశ్చిమ యూరోపియన్ రాజ్యాంతో సహకరించే ఏకైక ప్రతికారదర్శకం కమ్యూనిస్టు జర్మనీలోని జర్మన్ రాజకీయ నేతలను రెచ్చగొట్టినందుకు జైలు శిక్ష విధించబడిన మాక్స్ రీమన్ నేడు విడుదల చెయ్యబడిన సందర్భాన జరిగిన సభలో మహోత్సాహ భరితులైన ప్రేక్షకులు తమ నాయకుని అభినందించడం కోసం ఉంచ్చిన వేదికపైకి ఎక్కడంతో అది కూలిపోగా తనవారుసహితం పెక్కుమంది క్రిందవచ్చారని తెలుస్తున్నది.

క్రిస్టియన్, డెమొక్రాట్, సోషల్ డెమొక్రాట్ నాయకులు అనుసరిస్తున్న విధానం జర్మనీ ఐక్యత విభజనకే దారితీయగలదని, పోట్స్‌డాం ఒడంబడిక ప్రకారం జర్మనీనుంచి యుద్ధకాల సైన్యం తరలింపు 1949 ఫిబ్రవరినెలలో సమాప్తం కావలసి వున్నందున, ఆ తేదీకి పిమ్మట యింకా ఆలస్యం చేయడం అక్రమమని రైమన్ అన్నాడు. ఈ ప్రదర్శనలో 50,000 మంది జర్మనులు పాల్గొన్నారు

లేక్‌సక్సెస్, ఆగస్టు 1—

పాలస్తీనాలో కల్లోల పరిస్థితి తొలగినదని గ్రీన్స్ బంచ్ చేసిన నివేదికగురించి చర్చించడానికి భద్రతాసంఘంవారు గురువారం మధ్యాహ్నం 2.30 నిమిషాలకు సమావేశం కాగలరు

ఉత్తర చైనాలో కమ్యూనిస్టు సైనిక దళాల కొత్త ముట్టడి

దక్షిణ చైనాలో కొన్ని స్థావరాలనుంచి తిరోగమనం

కాంటన్, ఆగస్టు 1—

ఉత్తర చైనాలో ఆరు కమ్యూనిస్టు సైన్యాలు షెన్సీనుంచి పర్వత మయ రాష్ట్రం కన్సుపై కొత్తగా ముట్టడి ప్రారంభించినవని ఇక్కడికి చేరుతున్న సమాచారాలు తెల్పుతున్నవి.

ముస్లిం సైనిక నాయకుడు ఎం. పెంగ్స్ బాయ కత్వనగరం కాకపోతే తిరిన నేపధ్యంలో సైనిక దళాలపై దెబ్బతియ్యడం ఈ కొత్త ముట్టడిలో కమ్యూనిస్టుల ఉద్దేశమని విన్నానే 'ఆంధ్రప్రభ' ప్రచురించింది

కాంటన్ ప్రభుత్వ సైన్యం షెన్సీరాజధాని సియాన్‌వద్ద కమ్యూనిస్టులను గత రెండునెలలలో ఓడించినట్టుని.

కమ్యూనిస్టుబలమంతా సముద్ర మట్టానికి 4600 అడుగుల ఎత్తునకలదు. కీసపై ఒకటవ, రెండవ, మూడవ, ఆరవ కమ్యూనిస్టు దళాలు, 19 వ సైన్యానికి చెందిన మరిరెండు దళాలు ముట్టడి జరుపుతున్నవి.

దక్షిణ చైనాలో కమ్యూనిస్టుదళాలు ఉత్తర గమనం సాగిస్తున్నాయి అయితే, కాంటన్—హాంకోరైలుమార్గానికి తూర్పు కొన్ని ప్రాంతాలనుంచి కమ్యూనిస్టు సైనికులు తిరోగమనంజరుపుతున్నారు. ఈ తిరోగమనం పేషనలిస్టు సైన్యాల శక్తివల్లకాదని, కమ్యూనిస్టులేయుద్ధతంత్రంతో తిరిగిపోతున్నారని నమ్మబడుతున్నది

కొన్ని కమ్యూనిస్టు దళాలు హాంగ్‌కాంగ్‌కు తూర్పున 110 మైళ్ళ దూరంలో గల అన్ను ప్రాంతానికి తిరోగమిస్తున్నాయి.

అన్ను దక్షిణాన ముఖ్యమైన రహదారి పట్టణం రైహో కూర్పున బోటు సాగుతున్నట్టు తెలుస్తున్నది

ఇక్కడకు ఇంకా ఉత్తరాన కమ్యూనిస్టులు హ్యూవాహ్ రాజధాని రాంగ్‌గా తూర్పుదిశలో తమ స్థావరాలను వదిలివెళ్తున్నారు

బ్రిటిష్ నౌక కాంటన్ సేనల వశం

హాంగ్‌కాంగ్, ఆగస్టు 1—

బ్రిటిష్ కొస్టావాక నౌకదళిని నేషనలిస్టు కోమింటాంగ్ సైనికదళాలకు చెందిన కతహ్మి నౌకలు పట్టుకొన్నవని నేడు ఒక చైనీస్ వార్తా సంస్థ ప్రకటించింది పుకిన్ రాష్ట్రంలోని అమాయ్‌కి ఈ బ్రిటిష్ నౌక కొనిపోబడినట్టు ఈ వార్తలో గలదు అయితే, హాంగ్‌కాంగ్‌లోని బ్రిటిష్ నౌకాదళాధికారులు ఈ వార్తను ధ్రువపరచలేదు. ఈ బ్రిటిష్ నౌకపేరును వార్తాసంస్థగాని, తదితరులుగాని ఇంతవరకు బయటపెట్టలేదు.

కమ్యూనిస్టుల ఆశాభావం

ఈ ఏడాదిలోగా సంపూర్తి విజయం సాధించగలరట

షాంగ్‌హై, ఆగస్టు 1—

ప్రజాస్వాతంత్ర్య సాధన సైనికదళాలు దక్షిణ చైనాలో కరవేగంతో కొత్త ముట్టడిని ప్రారంభించినవని, ఈ ఏడాదిలోగానే మొత్తం చైనా విముక్తి పొందగలదని తా విశ్వసిస్తున్నానని నేడు షాంగ్‌హై మేయర్ జనరల్ చెన్ యీ అన్నారు.

సైనిక కర్యలు పూర్తికాగానే అన్ని రంగాలలోను పునర్నిర్మాణ కార్యక్రమం ప్రారంభం కాగలదని కూడా ఆయన అన్నారు.

అమెరికా రాయబారి వాషింగ్టన్ ప్రయాణం

వాషింగ్టన్, ఆగస్టు 1—

చైనాలోని అమెరికా రాయబారి జె లైటన్ స్టూవర్ట్ ప్రభుత్వంతో సమాలోచనలకై వాషింగ్టన్‌కు రానున్నారని చైనా నుంచివచ్చిన వార్తలను నేడు అమెరికన్ విదేశాంగశాఖ ధ్రువపరిచింది.

బెల్జియం రాజు భవితవ్య సమస్య

ప్రధాని రాయబారం

బ్రసెల్స్, ఆగస్టు 2—

ప్రస్తుతం స్విట్జర్లెండులో వున్న లియోపాల్డ్ రాజుతో రహస్య సమాలోచనలు జరిపిన పిమ్మట బెల్జియం కాథలిక ప్రధాని పాల్ హ్యూస్మాన్స్, సోషలిస్టుపార్టీ ప్రతినిధులు నేడు ఇక్కడికి తిరిగి రానున్నారు. కొత్త ప్రభుత్వ నిర్మాణానికి అవరోధంగా నిలిచిన బెల్జియం రాజకుటుంబ సమస్యను పరిష్కరించడమే ఈ సమాలోచన ప్రధానోద్దేశ్యం

బాల్కన్ రాజ్యాలకు అమెరికా లేఖ

వాషింగ్టన్, ఆగస్టు 1—

ప్రత్యేక శాంతి సంధుల విషయమై త్రైపాక్షిక సమావేశంలో పాల్గొనడానికై ప్రతినిధివర్గాలను నియమించవలసిందిగా బల్గేరియా హంగరీ, రుమేనియాలకు అమెరికా నేడు నోటీసులు పంపినట్టు అమెరికన్ విదేశాంగశాఖ ప్రకటించింది ఇదేవిధంగా ఈ మూడు ప్రభుత్వాలకు రోగట బ్రిటన్‌కూడా నోటీసులు పంపింది.

లోకమాన్యునికి జోహార్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

లోకమాన్య బాల గంగాధరతిలక్ 29 వ వర్ధంత్యుత్సవ సందర్భంలో రాష్ట్ర కాంగ్రెస్ సంఘం, ఢిల్లీ సోషలిస్టు పార్టీ, స్థానిక హిందూ మహాసభ నేడు నాయంత్రం మూడు బహిరంగ సభలను ఏర్పాటు చేశారు.

వక్తలు లోకమాన్యునికి జోహార్లు అర్పిస్తూ ప్రసంగించారు.

సక్కర్‌లో కలహాలు

సక్కర్, ఆగస్టు 1—

విగ్రహాలను ఆక్రమం కేటాయించడంపై విన్న ఉదయం నగరంలో కొట్లాటలు జరిగాయి తిరిగి కలహాలు చెలరేగకుండా విన్నరాత్రి 144 వ సెక్షన్ అమలు జరుపబడింది

కలహాలలో "కొందరు నష్టపడ్డారు" అని అధికార వర్గాలవారు అన్నారు. నగరంలో కల్లోలిత ప్రాంతాలలో గస్తీ తిరగడానికి సైనికులు రావించబడ్డారు పరిస్థితి కంట్రోలులో కలదని తెల్పబడింది

సర్ స్టాఫర్డ్ క్రిప్స్

జూరిక్, ఆగస్టు 1—

బ్రిటిష్ ఖజానాశాఖ మంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ క్రమంగా స్వస్థత పొందుతున్నాడని నేడు ప్రకటించబడింది ఆయన ఈనెల 28 వ తేదీవరకు ఇక్కడి బర్చింగ్ క్లినిక్‌లో వుండగలడు.

నల్లమందు కంట్రోల్

బొంబాయి, ఆగస్టు 1—

వివిధరాష్ట్రాల, సంస్థానాలప్రతినిధులు ఇక్కడ మూడురోజుల సమావేశం జరుపగలరు నల్లమందువాడకమును పెంచడం క్రమంగా తగ్గించి, నల్లమందు వాడకాన్ని వైద్యానికి మాత్రమే పరిమితం చెయ్యడం గురించి వీరు యోచించగలరు.

బొంబాయి, ఆగస్టు 1—

ఈ నెలలో ఆస్ట్రేలియా వెళ్లనున్న కామన్‌వెల్త్ దేశాల ప్రతినిధుల మహాసభకు భారత ప్రతినిధుల పంపనున్నట్లు చెప్పింది నాయకత్వం ఒక బ్రతినిధివర్గం పంపబడగలదని తెలుస్తున్నది

ప్రపంచం మొత్తంమీద సాయుధబలాలు

భోగట్టా సేకరణకు నిర్ణయం

లేక్‌సక్సెస్, ఆగస్టు 1—

ప్రపంచంలో యాటంబాంబులు మినహా మిగత ఆయుధాలను, సాయుధబలాల సంఖ్యలను తెలుసుకోవాలన్న ఫ్రెంచి ప్రతిపాదనను మిత్రరాజ్యసమితి ఆయుధాల ఉపసంఘం 8-3 ఓట్లతో ఆమోదించింది.

ఉక్రెయిన్, రష్యా, యుక్రెయిన్ దేశాలవారు ఈ ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఓటు వేశారు. ఈ లెక్కలను పరిశీలించడానికి ఏదో అధికారం లేని ఒక అంతర్జాతీయసంఘాన్ని నియమించాలని కూడా ఈ ప్రతిపాదనలో సూచించబడింది.

ఈ ప్రతిపాదనపై ఏ మైనా చర్యతీసుకొనబోయే ముందు దీనిని భద్రతా సంఘం ఆమోదించవలసివున్నది కాని భద్రతాసంఘంలో రష్యా దీనిని వీటో చెయ్యవచ్చునని ఇక్కడ అందరూ భావిస్తున్నారు.

ఆహార సమస్యా పరిష్కారం

ఆర్. ఎస్. ఎస్. సహకారానికి ఇండియా ప్రభుత్వం విజ్ఞప్తి

నాగపూర్, ఆగస్టు 1—

ఇండియా ప్రభుత్వం ఆహారోత్పత్తిశాఖ కమిషనర్ శ్రీ ఆర్ కె పాటిల్ రాష్ట్రీయ స్వయం సేవక సంఘం సర్ సంఘ్ చాలక్ ఎమ్. ఎస్. గోల్వాల్కర్‌కు ఒక లేఖ వ్రాస్తూ నేటి ఆహార సమస్యను పరిష్కరించడంలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘం ఏవిధంగా తోడ్పడగలదో సూచనలివ్వవలసిందని కోరినట్టు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరికి తెలియవచ్చింది.

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సాంఘిక రంగంనుంచి రాజకీయరంగంలోనికి ఉరుకుతుందేమో, దేశాన్ని ముమ్మరం చేయనున్న ఈ తరుణంలో ప్రభుత్వానికి ఆ సంఘం తోడ్పడగలదట

బొంబాయి సమీపంలో జూలై 1 వ తేదీన కూలిపోయిన విమానంలో మరణించిన 14 మంది అమెరికన్ జర్నలిస్టుల కుటుంబాలకు సాయపడేటట్లుగా సహాయనిధిని ఏర్పాటు చెయ్యాలని వర్కింగ్ కమిటీ ఒక తీర్మానాన్ని చేసింది.

దేశసేవకు దీక్షా కంకణం

స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో భారత ప్రజకు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఆగస్టు 1—

ప్రార్థనాయత్తచిత్తులై, పరస్పర సౌహార్ద సహకారేచ్ఛతో దేశసేవ కొనసాగించడానికి భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవనాడు ప్రజలందరు కంకణబద్ధులుకావాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడొక తీర్మానం చేసింది.

ఆ తీర్మానం వివరాలివి:—

"భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో కాంగ్రెస్‌వారు మాత్రమే గాక, దేశప్రజలందరుకూడా భారతజాతి ఎదుర్కొంటున్న క్లిష్టపరిస్థితి పరిష్కారంలో పరస్పర సహకారాన్ని నెరవవలెనన్న కృతనిశ్చయం ప్రదర్శించాలి. ఇట్టి సహకార, సద్భావం దోహదం చిన్న కలం నిరంతరం రావాలి కాంగ్రెసు సంఘాలు ఆనాటికి తగు కార్యక్రమమును రూపొందించవలసివున్నది ముఖ్యంగా, అధికాహారోత్పత్తి ప్రణాళికలకు ప్రాముఖ్యమివ్వవలసిన ముఖ్యాంశాలమీద వీలున్నచోట్ల కాయగూరలను ఇతర ఆహారపదార్థాలను పండిస్తూ, ఖాదివస్త్రాలను వాడుతూ ప్రతి పౌరుడు ఆహారసమస్యా పరిష్కారానికి పోషించవలసిన కృషి చెయ్యవలసివున్నది"

యాటం బాంబులు: అమెరికాలో విశేషంగా తయారుచెయ్యబడుతున్నవని ప్రకటన

వాషింగ్టన్, జూలై 31—

గత సంవత్సరం ఎనివెటోక్ అట్టాక్ దీవులవద్ద పరీక్షలకై ప్రయోగించబడ్డ కొత్తరకం యాటంబాంబులు ఎక్కువగా తయారు చెయ్యబడుతున్నాయని నేడు అమెరికన్ పరమాణుశక్తి సంఘంవారు ప్రకటించారు.

మామూలు యాటంబాంబులకంటే ఇవి శక్తివంతమైనవని కూడా వారు పేర్కొన్నారు

యాటంబాంబులకు పరమాణుశక్తి వినియోగాలకు ఉపకరించే యురేనియం, ప్లుటోనియం అనే ధాతు ఇంతకుముందుకంటె అధికంగా ఉత్పత్తి చెయ్యబడుతున్నవని వారి ప్రకటనలో తెల్పబడింది

అమెరికన్ కాంగ్రెస్‌కు ఈసంఘంవారు ఆరునెలలకొకసారి పంపవలసిన నివేదికను నేడు ప్రకటిస్తూ పైవిషయాలను ఉదహరించారు

అటంబాంబులు, వాటి ఎన్మాణ రహస్యాలు, అందుకు కెనడాలో ఎక్కువగా లభ్యమయ్యే ముడిపదార్థాల పంపకం, వాటన్నింటిని గురించి కెనడా బ్రిటన్, కెనడాలతో జరుగనున్న సంప్రదింపులనుగురించి ఈ నివేదికలో అంత ఎకువగా ఏమీ పేర్కొనబడలేదు. ప్రాణికోటిపై అణుశక్తి ప్రయోగ పరిణామనుగురించి, వైద్యశాస్త్రీయ అణుశక్తి వినియోగంపై జరుగుచున్న పరిశోధనలనుగురించి, లేక ఆర్థిక సహాయంచేసిన వివరాలనుగురించి ఈ నివేదికలో విశేషంగా పేర్కొనబడింది

ఆ నివేదికలో ముఖ్యాంశాలివి:

మొదటిది: 'అటంబాంబు దాడిజరిగినప్పుడు "రేడియేషన్" వ్యాధిగ్రస్తులైనవారికి చికిత్సచెయ్యడంలో, ప్రొటామిన్ పదార్థాలు వాడడంవల్ల "రేడియేషన్" మూలంగా వచ్చే రక్తస్రావాన్ని అరికట్టవచ్చునని చికిత్సను మరింత సమర్థవంతంగా కొనసాగించ వచ్చునని స్పష్టమైంది

ఇక రెండవది: థైరాయిడ్ కేన్సర్, లూకిమియా, పాలిసెమియా వెరా అనే రెండురకాల సంబంధమైన వ్యాధులను ఎక్కువవంతంగా పరిశోధించడానికి రేడియో ధార్మిక శక్తిగల పదార్థాలు ఎక్కువగా ఉపయోగ పడతాయని తేలింది మెదడులో లేచే కురుపులను, పాక్సోనియం కొరత వల్ల వచ్చే వ్యాధులను కనుగొనడానికి, ఆంగినా పెక్టోరిస్, వ్యాధిముదురునం ఆగిపోవడంవంటి రెండుసరకాల వ్యాధిని వ్యాధులు నావానివారించడం ఈ రేడియో ధార్మికశక్తిగల పదార్థాలను ఉపయోగించడంవల్ల వృద్ధికావచ్చుగాయి"

కొంచెం ఉత్పత్తికి సంబంధించినంతవరకు ఆ నివేదికలో క్రింది అంశాలు పొందుపరచబడినవి.

"అణుశక్తిని సైనిక ప్రయోజనాలకు ఉపయోగించుకోవడానికి సంబంధించిన కృషి గత ఆరు మాసాలలోను ఇతోధికంగా కొనసాగింది ప్రస్తుత శక్తివంతములైన, కొత్తరకం అటంబాంబులు—ఇదివరలో పరీక్షింపి నిర్ధారించబడినవి—ఇప్పుడు తయారవుతున్నవి ఈ బాంబునిర్మాణానికి ఉపయోగించేవన్నీ దేశంలో, ప్రభుత్వం ప్రత్యేక పౌర ర్యాల తోడ్పాటుతో పెద్ద పెద్ద పారిశ్రామికసంస్థలు పెద్దఎత్తున తయారు చేస్తున్నవి."

అటంబాంబుల ఉత్పత్తికి విశేషంగా ఉపకరించగల యురేనియం — 235, ప్లుటోనియం ఉత్పత్తికి సంబంధించినంతవరకు గత ఆరు మాసాలలో విశేషమైన అభివృద్ధి సాధించబడింది ఇదివరకటికంటే చాలా రెట్లు ఎక్కువ ఇవి ఇప్పుడు ఉత్పత్తి చేయబడుతున్నాయి 1947 లో ఒక యూనిట్‌ను ఉత్పత్తి చెయ్యడానికి అయ్యే ఖర్చు కంటే ఇప్పుడు నూటికి 30 వంతులు తక్కువగా ఖర్చు అవుతున్నది"

ఇప్పటికే ఈ కృషి శక్తివంతంగా జరగడానికి మెరుగు. కెనడానుంచి, బెల్జియం, కాంగో నుంచి వచ్చే పేరిరకం ముడిపదార్థాలపై ఇప్పటికీ ఆధారపడివున్నామని ఈ కమిషన్ తరపున ఒక ప్రతినిధి వివరించారు. ఈ నరకాలు నిరుపయోగం చేయబడడం తెలా తగ్గించి వేయబడడానికి సంబంధించినంతవరకు, విదేశాలకు వెళ్తున్నట్లు రావడం ఆధారాన్ని ఈ సున్న సెన్సారింగు కాని ఈ విషయాన్ని గురించి ఆ నివేదికలో ఇలా పేర్కొనబడింది.

'అమెరికాలోని ప్రతిప్రాంతం, ప్రతిరాష్ట్రం, ప్రతి ప్రాంతం గత ఆరుమాసాలలో యురేనియం కోసమని విశేషంగా పరిశోధించబడ్డాయి ఈ పరిశోధన ఫలితంగా కొంచెం నాసిరకం పదార్థాలు ఎక్కువగా లభ్యంకాగలవని స్పష్టమైంది వీటిని శుద్ధిచెయ్యడానికి ఖర్చుకాకున్నా కాని యురేనియం దొరకగా లభ్యంకాకపోతే సైనిక ప్రయోజనాలకోసం అణుశక్తి ఉత్పత్తి కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించడానికి ఈ ముడిపదార్థాలను పూర్తిగా ఉపయోగించుకో వచ్చు లేక విదేశాలనుంచి ముడిసరుకు పుష్కలంగా లభ్యంకావడానికి తగు చర్యలు తీసుకోవడమేకాకుండా కార్యాచరణ

[మిగతా 2 వ పేజీలో]

గ్రీసుకు అమెరికా సహాయం

గెరిల్లా దళాలపై ప్రభుత్వసైన్యాల విజయసాధనకు మిక్కిలి తోడ్పడుతున్నదని ట్రూమన్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 1—

అమెరికా సహాయంతో గ్రీక్‌ప్రభుత్వం, అంతర్యుద్ధంలో కమ్యూనిస్టులపై విజయం పొందుతున్నదని నేడు ప్రెసిడెంటు ట్రూమన్ అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రకటించారు.

గ్రీక్ సైన్యాధ్యక్షులు ఇంతకుముందుకంటే నాయకత్వంలో ఎక్కువ దాకదక్షం చూపడం అమెరికన్ మిలిటరీ సలహాలను గ్రీక్ ప్రభుత్వం ఎక్కువగా వినియోగించుకోవడం, గ్రీక్ సైనికులు నైతికశక్తి పెరగడం, సైనికశిక్షణ ఇవ్వడం గ్రీక్ హైకమాండువారు తిరుగులేని ఉత్తరువులు చెయ్యడం మున్నగునవి ప్రభుత్వ విజయాలకు కారణాలని ట్రూమన్ అన్నారు

ఆయన ఇంకా క్రింది విధంగా ప్రకటించారు:

"ఇవి ఆలాగున్నప్పటికీ, గ్రీక్ గెరిల్లాలకు ఇప్పటికీ అంతులేనంతగానే వున్నవి వాటికి ఇప్పటికీ అల్బేనియా, బల్గేరియాలనుంచి సహాయం లభిస్తున్నది"

యుద్ధసరఫరాలకు గ్రీక్‌ప్రభుత్వం పూర్తిగా అమెరికన్ ఆయుధాలమీదనే ఆధారపడివున్నది"

"గత మార్చి 31 వ తేదీకి గ్రీక్ గెరిల్లా సైనికుల సంఖ్య 19,830. క్రిందటి సంవత్సరం మార్చి 31 వ తేదీకి వీరిసంఖ్య 26000"

1948 జూన్ నెల, 1949 మార్చినెలల మధ్య మొత్తం 7000 మంది నష్టగెరిల్లాలు కారాగారం వచ్చారు. ఎట్టకేలకు జరిగిందనీ ఎందరు గాయపడ్డారో తెలియదని కూడా ట్రూమన్ అన్నారు

గెరిల్లాలు తరుముతంచేత గాయాలు తేదివచ్చిన వ్యవసాయదారులు తిరిగివెళ్లాలని అనుకుంటున్న గ్రామసులకు ఆయుధాలు యివ్వబడుతున్నవని, ఇందుమూలంగా సత్ఫలితాలు కానవస్తున్నవని కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నారు.

నమ్మకగిన రక్షకులుగా గ్రామీణులకు గ్రీక్ సైన్యం ఇంకా విరివిగా ఆయుధాలు యివ్వగలదని, వాయుసహాయం ప్రత్యేకదళాలు ఏర్పరచుకోడానికి అవకాశం ఇందుమూలంగా ఏర్పడగలదని కూడా అన్నారు.

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకులు శ్రీ ఖండూభాయ్ దేశాయ్, హరిహరనాథ శాస్త్రి గారలు సోమవారం నాడు కాన్పూర్‌లో కార్మిక నాయకులతో ప్రస్తుత స్థితిగతులను గురించి చర్చించారు.

ప్రకటన

ఎక్కువగా అమ్ముడుపోయే "బ్రతుకు తెరువు" అనే పుస్తకానికి ఏజెంట్లు, బుక్‌స్టాల్సు ఉచితముగా ఎంచుకొనుటకు క్రింది ఎడ్రస్సుకు వ్రాయుడు ప్రకాశ్ - మైలాపూరు - మద్రాసు

సవరణ

14-7-1949 వ తేదీన ఈ పత్రికలో 3 వ పేజీలో 6, 7 వ కాలములలో, డైరెక్టరు జనరల్ ఆఫ్ డిస్పోజల్సు వారి A C 51 నెంబరుగల ప్రకటనయందు నాల్గవ పంక్తిలో పార్ 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్'ను 'పాట్లాస్ ఆఫ్ పారిస్'గా దయచేసి చదువుకోవలెను.

మద్రాసు కార్పొరేషన్

నోటీసు

కంట్రాక్టు ము. అండ్ యం నెం 181.9" తయారైనటు స్టోన్‌వేర్ పైపుల సప్లయి

9" డయామీటరు 2½ అడుగుల పొడవుగల 5,762 స్టోన్ వేరు పైపుల సప్లయికిగాను 12-8-'49 తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలవరకు రిప్పన్ బిల్డింగ్సులో కార్పొరేషన్ కమీషనరు సీల్డు టెండర్లు దాఖలు చేసికొందురు. టెండరు నిర్ణయించిన ఫారముల సంపూర్ణంగా పూరించవలెను. వరదు ఫారము రు 1 కట్టి స్పెషల్ ఇంజినీరు ద్వారా పొందవచ్చును. టెండరుతో, కార్పొరేషను ఖజానాలో టెండరు డిపాజిటు క్రింద రు. 500 కట్టిన రశీదును జతపర్చవలెను.

రిప్పన్ బిల్డింగ్సు, మద్రాసు 30-7-49. వి వరసింహం, కమీషనర్.

ప్రకటన

శ్రీ కె. రంగవేలు గౌండరును, వాణియంబాడి (ఉత్తరార్కాటు జిల్లా)లో మా దినపత్రిక అమ్మకము యేజంటుగా యేర్పాటుచేసినాము.

మేనేజర్, "ఆంధ్రప్రభ"

నెల్లూరు జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

నెల్లూరు, ఆగస్టు 2—

నెల్లూరు జిల్లాబోర్డు ఎన్నికల కమిటీ అధ్యక్షులు శ్రీ సి. పుల్లారెడ్డిగారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు.

'నెల్లూరు జిల్లాబోర్డు ఎన్నికలలో పోటీ చెయ్యడానికి కాంగ్రెసు తరఫున దిగువ ఎన్నుకొబడ్డారు:

కావలి కోట:— శ్రీ వ్రుం మునలా రెడ్డిగారు. దస్లి — శ్రీ టాటు సుబ్బారెడ్డిగారు. రిజర్వుస్థానం:— శ్రీ వ వల చిక్కయ్యగారు తాటాకు.—శ్రీ కావూరు వెంకయ్యగారు. పొదిలి: శ్రీ మారిపేడి వరదయ్యగారు ముస్లిం రిజర్వు.— మిస్టర్ షేక్ అబ్దుర్‌రజాక్ సాహెబ్.— శ్రీ రైవు వీరారెడ్డిగారు. కనిగిరి — శ్రీ వి మాల కొండారెడ్డిగారు. నావీపురం:— శ్రీ దేరెడ్డి అక్కిరెడ్డిగారు. పొదిలి — శ్రీ విప్పగుంట విరాంజనేయులుగారు. వెలిగండ్ల:— శ్రీ పునుగుపాటి రామయ్యగారు (క్రిస్టియన్). మిస్టర్ అబ్రహం, కందుకూరు:— శ్రీ రావి అద్దయ్యనాయుడుగారు. రిజర్వుస్థానం — శ్రీ మెడికొండ నరసింహంగారు కొండపి:— శ్రీ దాగంటి లోకయ్యనాయుడుగారు. సింగరాయకొండ:— శ్రీ నంబోలు వెంకటనారాయణగారు. గుడ్లూరు:— శ్రీ మక్కెన రామయ్యగారు. కావలి — శ్రీ శేరిరెడ్డి వెంకారెడ్డిగారు. బోగోలు: శ్రీ కంటేపు వరదారెడ్డిగారు: జలదంకి:— తిప్పారెడ్డి, రామిరెడ్డి. రిజర్వుస్థానం:— శ్రీ వడియార దాయన్నగారు, కవియంపాడు.—శ్రీ తనంబుల వరసింహంగారు. నాగినేనిగుంట:— శ్రీ అంబవరం వెంకటకర్త గారు. రిజర్వుస్థానం:— మిస్టర్ మదామరుజాఫర్‌సాహెబ్ వందిపాడు:— శ్రీ మద్దిరెడ్డి, చంద్రశేఖరరెడ్డి. కటునాయి:— శ్రీ ముప్పాటి రామిరెడ్డిగారు. రిజర్వుస్థానం:—శ్రీమతి కోటాకు రుక్మిణమ్మగారు. అల్లూరు — శ్రీ ఇత్తిన రామకృష్ణారెడ్డిగారు. కొడవలూరు — శ్రీ వారివర్ల రామిరెడ్డిగారు. బుచ్చి:— శ్రీ వెల్లూరు దశరథరామిరెడ్డిగారు. కోవూరు — శ్రీ బుర్రా రంగారెడ్డిగారు. పెనుబు:— శ్రీ వంగల్లు కోదండరామిరెడ్డిగారు. ముత్తుకూరు:— శ్రీ దువ్వూరు వీరరాఘవరెడ్డిగారు. నెల్లూరు:— శ్రీ పోమిరెడ్డి ఆదినారాయణరెడ్డి. శ్రీ రిజర్వు — మిస్ ఎం ఎల్ ఎన్. నాయుడు, పొదలకూరు. రాపూరు:—శ్రీ పాలకొండ రామిరెడ్డిగారు. శ్రీ రిజర్వు —శ్రీమతి కె. సుబ్బలక్ష్మమ్మగారు. రాపూరు - వెంకటగిరి:— శ్రీ పంనూరు సర్వారెడ్డిగారు. వెంకటగిరి:— శ్రీ కటికినేని కల్యాణరావు. రిజర్వు:— శ్రీ అనవల్లి వెంకయ్యగారు. సిద్ధగుంట — శ్రీ గుట్టంవాడి వెంకటసుబ్బానాయుడుగారు. గూడూరు:— శ్రీ నల్లకొండ చంద్రశేఖర రెడ్డిగారు. ముస్లిం రిజర్వు:— మిస్టర్ వాండూరు హషీంసాహెబ్. తిక్కవరం:— శ్రీ వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు. యల్లసిరి:— శ్రీ వజ్రారెడ్డి సిద్ధిరెడ్డిగారు. నాయుడుపేట:— శ్రీ దువ్వూరు నల్లారెడ్డిగారు. సూళ్ళూరుపేట:— శ్రీ వేనాటి వెంకటరెడ్డిగారు. రిజర్వుస్థానం:— మిస్టర్ రాపూరు జాన్.

కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా

సత్తెనపల్లి, జూలై 31—

తాలూకా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఎట్టకాంగ్రెసు కమిటీ సహాయ కార్యదర్శి శ్రీ కత్తెర రాములు కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారనీ, ఇకమీద తనకు కాంగ్రెసుతో ఏవిధమైన సంబంధంలేదనీ తెలియజేస్తున్నారు.

ఆంధ్రప్రభ

ఆనాను ప్రచారక ఆంధ్ర దినపత్రిక

1949 ఆగస్టు 3 బుధవారం

ద్విభాషా ప్రాంతాలు

ద్విభాషా ప్రాంతాలలో భాషా సమస్యను గురించి ఆదివారంనాడు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ చర్చించిందట.

ఆ నాడు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ. "సున్నితమైన కొన్ని సమస్యలపై చర్చ జరిగింది. ఏదో ఒక నిర్ణయం జరిగితేనే తప్ప, వీటినిగురించి మేము తెలుపబోవడంలేదు" అని పేర్కొన్నారు.

ఆదివారంనాడు చర్చించబడిన విషయాలను గురించి ఎట్టి సాధికార ప్రకటన ఇంకను వెలువడనందుని, తక్కిన అంశాలతోపాటుగా ద్విభాషా ప్రాంతాలలో భాషా సమస్యనుగురించి కూడా ఇప్పటికీ ఒక తీర్మానం జరగలేదనే ఊహించుకోవాలి.

ద్విభాషా ప్రాంతాలలో భాషా సమస్య నిస్సందేహంగా సున్నితమైన సమస్యే.

జాతివలె, మతంవలె, భాషకూడా మానవహృదయంపై రాజ్యం చేసే ఒక ప్రబలశక్తి.

ఎవరిది ఏ జాతి అయినప్పటికీ, సర్వులు మానవాళికి చెందినవారే కావచ్చు "ఏక మానవకుటుంబం" అనే భావం ప్రబలనంతవరకు సుస్థిర ప్రపంచశాంతి నెలకొనదనడం సత్యమే కావచ్చు. అయినా, ఏకజాతివారిలో నెలకొనగల ఆత్మీయత విజాతీయుల మధ్య కానరావడం కష్టమని అంగీకరించక తప్పదు మానవప్రవృత్తి తన పరిసరాలతో సౌమనస్యాన్ని సాధించాలి లేకపోతే, జీవితానికి శాంతి లేదు ఇంతేకాదు అసలు జీవితమే దుర్భరం కావచ్చు. స్వజాతి ఎవరికైనా గాని తమ జీవితం సౌమనస్యాన్ని సాధించిన పరిసరం అందువల్లే స్వజాతినుంచి దూరం కావడం ఎవరికైనా ప్రవాసవ్యథకు కారణం ఔతుంది.

అన్ని మతాలు ఏకత్వాన్ని ఉద్ఘోషించేవే కావచ్చు. లేదా, ఏక గమ్యానికి అవి వేర్వేరు మార్గాలు కావచ్చు. అయినప్పటికీ స్వమతంపై—అఖండ జిజ్ఞాసువులకు సయితం—ఎంతో కొంత ఎక్కువ ప్రేమాభిమానాలు తప్పవు చివరికి గాంధీజీ సయితం అన్ని మతాలు తన దృష్టిలో ఒక్కటైనా, హిందూమతం తనకు "కన్నతల్లి"ని పోలినదని ప్రవచించాడు.

ఇదే భాషకు సయితం వర్తిస్తుంది. భావాలను వ్యక్తీకరించడానికి ఉపకరించేదే భాష కావచ్చు. భావ వ్యక్తీకరణ జరుగుతున్నంతవరకు ఏ భాషను వినియోగించడమైనా ఒక్కటే కావచ్చు. అయినా, నడయాడడాన్ని నేర్చుకొనడంతోపాటు నేర్చుకొన్న భాషపై ప్రత్యేక మమకారం తప్పదు, అందువల్లనే ఆ భాషకు "మాతృభాష" అనిపేరు

మాతృభాషకంటె అన్యభాషలు ఎక్కువ కండ కలిగినవే కావచ్చు: ఎక్కువ జిగి కలిగినవే కావచ్చు, ఎక్కువ సున్నితంగా వినియోగించి, ఎట్టి లలితభావాన్ని, లేదా, ఎంతటి గంభీరభావాన్ని సయితం వెల్లడించడానికి వీలైనవే కావచ్చు. అయినప్పటికీ, హృదంతరాళంలో మాతృభాష స్థానాన్ని పరభాష ఎన్నటికి ఆక్రమించలేదు.

మాతృభాషను పూర్తిగా విస్మరించినట్టు సంభావించుకొనే వ్యక్తి సయితం—అతడు ఆంధ్రుడైతే—పట్టరాని బాధ వచ్చినప్పుడు తప్పనిసరిగా "అమ్మ" అనే మాటుగుతాడు, పట్టరాని కోపం వచ్చినప్పుడు "గాడిద" అనే తిడతాడు.

మానవ హృదయంపై ప్రబలంగా రాజ్యం చేసే సత్తులలో ఒకటి కనుకనే, ద్విభాషా ప్రాంతాలలో భాషా సమస్య ప్రగాఢాభిమానాలతో పాటు తీవ్ర విద్వేషాలను రెకెత్తించడం కద్దు. ఆ ప్రాంతాలలో సంఖ్యాధిక్యత గలవారు తమ భాష కానిదాన్ని స్వరూప నాశనం చేయడానికి ఎంత పూనికను చూపుతారో, తదన్యులు తమ భాషను రక్షించుకోడానికి అంతకు రెట్టించిన పట్టుదలను ప్రదర్శిస్తారు.

ప్రస్తుతం గంజాం, కోరాపుట్టి జిల్లాలలో ఇంతే జరుగుతున్నది. చెంగల్పట్టు, బళ్ళారిజిల్లాలకు చెందిన కొన్ని తాలూకాలలో ఇంతే జరుగుతున్నది బస్తర్ సంస్థానంలో, చాందా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో ఇంతే జరుగుతున్నది. మాన్‌భూమ్, సింగ్‌భూమ్ జిల్లాలలో ఇంతే జరుగుతున్నది ఇందువల్ల ప్రధానంగా కష్టనష్టాలకు పాలౌతున్నది ఆంధ్రులు, వంగీయులు మాత్రమే

వీ రుభయులు భాషాప్రయుక్త రాష్ట్ర విభజనకై తక్కిన వారికంటె తీవ్రాందోళన సాగించడానికి కారణం వీరి భాషా ప్రాంతాలపై కొనసాగుతున్న ముట్టడులే

ఈ ముట్టడులను నివారించాలంటే, భాషా ప్రయుక్తంగా సరిహద్దుల పునర్విభజన జరగాలి అది వెంటనే జాసగదంటే, కొన్ని కొన్నిచోట్ల వారిభాషలను స్వరూపనాశనం చెయడానికి సాగుతున్న దుష్టయత్నాలకైనా కనీసం స్వస్తి చెప్పించాలి.

ఇది బహు సున్నితమైన సమస్యే కావచ్చు అయినా, దీన్ని న్యాయంగా పరిష్కరించడంలో విలంబన దుస్సహం. అది మహా ప్రమాదభరితం కూడా.

అట్లాంటిక్ సంధిని అమలు జరపడానికి అమెరికా సన్నాహాలు

ఇటలీ, లక్జెంబర్గ్ ప్రతినిధులతో చర్చ

ఫ్రాంక్‌ఫర్ట్, ఆగస్టు 1—

అట్లాంటిక్ ఒడంబడిక అమలు జరపడాన్ని గురించి, అమెరికా వైనికాధికారుల ప్రతినిధివర్గం నేటి ఉదయం మూడున్నర గంటలసేపు లక్జెంబర్గ్, ఇటలీ ప్రతినిధులతో సంప్రతింపులు జరిపిన తరువాత ఏకాభిప్రాయానికి వచ్చారని అమెరికా నౌకాదళాధికారి అడ్మిరల్ లూయీ డెన్‌ఫీల్డు నేడు ప్రకటించారు.

ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికను అమలు జరపడానికి అవసరమైన పంపక విధ్యాణాన్ని గురించి సంప్రతింపులు హృదయపూర్వకంగా జరిగాయని ఒకరి అభిప్రాయాలను మరొకరు స్వేచ్ఛగా తెలుసుకున్నారని, అయితే ఈ రెండు దేశాలవారికి అమెరికా సహాయాన్ని గురించి చర్చ జరుగలేదనికూడా అడ్మిరల్ డెన్‌ఫీల్డ్ ప్రకటించారు

బ్రిటిష్ దేశీస్, నార్వేజియన్ ప్రతినిధులతో సంప్రతింపులు జరపడంకోసం అమెరికన్ సైనికాధికారులు రేపు లండన్‌కు రానున్నారు.

ఆగస్టు 31 వ తేదీన కాశీకి రాష్ట్రపతి రాక

కాశీ, ఆగస్టు 1—

కాశీ డివిజనల్ కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం జరిపే నిమిత్తం రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఆగస్టు 31 వ తేదీన యిక్కడికి రానున్నారు.

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళావెంకటరావుగారు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులు డాక్టరు ప్రఫుల్ల చంద్రఘోష్ కూడా రాష్ట్రపతితో యిక్కడకు రానున్నారు

డోర్ట్‌మండ్, జూలై 31—

జర్మన్ కమ్యూనిస్టు నాయకుడు మాక్స్ రైమన్ ఇక్కడ జరిగిన ఒకబహిరంగ ప్రదర్శనలో ఉపన్యసిస్తూవుండగా వేదిక కూలిపోయి పడిపోయాడు. ఈ ప్రదర్శనంలో 30 వేల మంది కమ్యూనిస్టులు పాల్గొన్నారు

ఇటీవలనే జైలునుంచి విడుదల చెయ్యబడ్డ తమ నాయకునికి అభినందనములు ఎమర్పించడానికి అనేకమంది ఈ వేదికపైకి రావడంతో ఆ బరువుకు ఆగలేక అది కూలిపోయింది.'

పారిస్ ఆగస్టు 1—

పారిస్‌లోని ఇండోనేషియారిపబ్లిక్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్యదర్శిగా శ్రీ యం పధుర్ నియమింపబడినారు.

1వ పేజీ తరువాయి

యాటం బాంబులు

యోగం కోసం బ్రిటిష్ హార్వెల్‌లో జరిగే పరిశోధనలలో ఉపయోగింపబడ్డ ఇతర పదార్థాలకు విశేషంగా వినియోగించే ఉత్పత్తి విరంతరాయంగా కొనసాగించడానికి ఈ విధంగా ఉపకరించగలవు

యుద్ధానంతరం యంత్రసామగ్రి వస్తైనా అతిగి దీపపంపేత హార్వెల్‌లోని ఈ ఎర్రిగాయను మూసివేయవలసి వస్తుందనుకొన్నాను కానీ ఈ కమిషన్ కృషివల్ల గండం గడవడమే కాకుండా విరంతర ఉత్పత్తికి గల అటంకం తొలగిపోయినట్లు ఈ నివేదికలో పేర్కొనబడింది

శాశ్వతమైన సాంకేతిక ఏర్పాట్లు సాయం, నిర్మాణంలో అవలంబించిన అభివృద్ధికర పద్ధతుల ఫలితంగా ప్లూటోనియం ఉత్పత్తి ఇటీవల కొంత మాత్రంగా విశేషంగా అభివృద్ధి చెందింది ప్లూటోనియం ఉత్పత్తికి సంబంధించినంతవరకు కొత్తరకం "రియాక్టర్" సౌకర్యాలు కలిగించడం వల్ల ఈ ఏర్పాటు ...

... యాటమిక్ రియాక్టర్ల నుంచి వెలువడే ప్రమాదకరమైన కిరణాల బారినుంచి రక్షించుకోవడానికి ఉపకరించదగిన తెలికగా చౌకగానుండే సాధనం కోసం జరుగుతున్న కృషిలో కూడా కొంత అభివృద్ధి సాధించబడింది

చికాగో సమీపంలో వున్న అర్గాన్ యాటమిక్ లేబరేటరీనుంచి గత శీతాకాలంలో దొంగిలింపబడి—తరువాత దొరికింది 1/8 ఔన్సు యురేనియం సంగతి ఈ నివేదికలో కూడా ప్రస్తావించబడలేదు ...

కేవలం ఆయుధాల ఉత్పత్తికోసమే మాత్రమే కాకుండా అణుశక్తితో నడపబడే ఇంజన్ల విద్యుత్తు మానవాళిపై ఆహారపదార్థాలపై అణుశక్తి ప్రభావం వీటన్నింటిని గురించి కూడా ఈ కమిషను చెప్పదగినంత గొప్ప అభివృద్ధిని సాధించింది ...

అమెరికాకు మాత్రమే అటంబాంబులు కలవట

ఫ్రాంక్‌ఫర్ట్ జూలై 30—

జనరల్ ఓమర్ బ్రాడ్లీ ఇక్కడ ప్రసంగిస్తూ అట్లాంటిక్ ఒడంబడికలో చేరిన దేశాలలో ఒక్క అమెరికాకే అటంబాంబులు కలవని, అదేశం ఒక్కటే వాటిని ప్రయోగించగల స్థితిలో వున్నదని ప్రకటించారు

దానివిబట్టి, అణుశక్తి ప్రయోగాలలో వున్నా బ్రిటన్, ఫ్రాన్సులుగైనా దేశాలకు అటంబాంబులు చెయ్యడం తెలియదని ఇక్కడి అభిజ్ఞులు భావిస్తున్నారు

అయిదేళ్లలో రష్యాకు అటంబాంబులు?

ఎడిన్‌బరో, ఆగస్టు 1—

ఆస్ట్రేలియా వైజ్ఞానికుడు ప్రొఫెసర్ హ్యాగీ హెచ్ మెస్సి సోమవారంనాడు ఇక్కడ ఒక ప్రసంగిస్తూ ఒక అయిదేళ్ళలో రష్యాకు సైతం అటంబాంబులు లభ్యంకాగలవని తాను విశ్వసిస్తున్నట్లుగా ప్రకటించారు

రష్యాలో యాటంబాంబుల విజ్ఞానం ఇంకా కనీసం రెండు సంవత్సరాలకుగాని ప్రారంభం కాదని ఆయన అన్నారు

కొత్తరకం యుద్ధ పద్ధతులు

బ్రిటిష్ విజ్ఞాని ప్రకటన

విక్టోరియా, ఆగస్టు 1—

బ్రిటిష్ అణుశాస్త్ర విజ్ఞుడు ప్రొఫెసర్ మార్క్ ఆలివర్ ఇక్కడ జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ కొత్తరకం యుద్ధపద్ధతులు అమలు జరిగే అవకాశాలు ప్రకటించారు ... ప్రకారం, విషవాయువులను సృష్టించగల పార్మో...

నూనె పరిశ్రమ పరిశోధన కేంద్రం—అనంతపురంలో స్థాపితం కాగలదట

మద్రాసు ఆగస్టు 2—

మద్రాసు ప్రభుత్వం త్వరలోనే అనంతపురంలో ఆయిల్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభిస్తుందని, మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు నిన్నసాయంకాలం పారిస్ బిల్డింగ్సులో జరిగిన మద్రాసు నూనెవిత్తుల వర్తకులసంఘ సమావేశంలో ఉపన్యసిస్తూ ప్రకటించారు.

ఈ వర్తక సంఘం తృతీయ వార్షికోత్సవం మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారి అధ్యక్షత క్రింద జరిగింది. అనేక మంది వర్తక ప్రముఖులు, మంత్రి శ్రీ మాధవమీనన్, లేబర్ కమీషనర్ శ్రీ వి. జి. రెడ్డి, మద్రాసుప్రభుత్వం ఆర్థిక సలహాదారు డాక్టర్ నటరాజన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వర్తక సంఘాధ్యక్షుడు శ్రీ మద్ది సుదర్శనం గారు, పరిశీలకులు, ఆతిథులందరికి స్వాగతం చెబుతూ చెన్నరాష్ట్రంలో నూనె పరిశ్రమాభివృద్ధికి కొన్ని సూచనలు చేశారు. నూనె ఎగుమతిపై గల పరిమితులు ఎగుమతి సుంకాలను తగ్గించడం, పరిశ్రమకు పైన్నులు యివ్వడంలో తగు కట్టుదిట్టాలు, నూనె గింజల ఎర్రిణిమ వర్తకమాభివృద్ధికి తగు కట్టుదిట్టాలు వుండాలని సూచించారు. ఇతరప్రాంతాలకు ఎగుమతిచేయు నూనెవిత్తులు, వాటికి సంబంధించిన పనులపై అమ్మకంపన్ను విధించరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో నూనెవిత్తుల వర్తకుల న్యాయమైన సూచనలు, కోర్కెలను న్యాయమే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు అవసరంగా నూనెగింజల ఉత్పత్తికి పూనుకొనేట్టు చూడాలని కూడా అన్నారు

మంత్రి శ్రీ హెచ్ సీతారామరెడ్డిగారు మాట్లాడుతూ నూనెగింజల ఉత్పత్తిదారుల కష్టసుఖాలను కూడా వర్తకులు దృష్టిలో వుంచుకోవాలని సూచించారు ఈ సందర్భంలో అనంతపురంలో నూనె పరిశోధనశాల స్థాపన త్వరలో జరగగలదని కూడా ప్రకటించారు.

శ్రీ సీతారామరెడ్డిగారి అభినందనంతో సమావేశం ముగిసింది

ఇజ్రాయల్‌కు అరబ్ శరణార్థులు

లక్షమంది పునఃప్రవేశానికి యూదుల సమ్మతి

టెల్‌అవీవ్, ఆగస్టు 1—

పాలస్తీనా సమస్యపై అరబ్ యూదు ప్రతినిధులమధ్య జరుగుతున్న రాజీసంభాషణలలో 1,00,000 మంది అరబ్ శరణార్థులు ఇజ్రాయల్‌లోనికి తిరిగి ప్రవేశిస్తారని ఇజ్రాయల్ ప్రభుత్వం నమ్మించిందని ఇక్కడ విశ్వసించబడుతున్నది

నేడు ఇజ్రాయల్ పార్లమెంటులో ప్రసంగిస్తూ, ఇజ్రాయల్‌లోనికి తిరిగి ప్రవేశిస్తున్న అరబ్ శరణార్థుల మొత్తం సంఖ్య, ఇంతకుముందే ఇజ్రాయల్‌కువచ్చిన 25,000 మంది అరబ్బులు, "బంధువుల పునరాగమనం" పథకం ప్రకారం రాగల అరబ్బులూ, ఇమిడివున్నారని విదేశాంగమంత్రి మోషే షెర్టాక్ వివరించారు

రష్యా-హంగరి సరిహద్దు

బుడాపెస్ట్ ఆగస్టు 1—

కార్పేథో - యూక్రెయిన్ పరిసరాల్లో ప్రక్కగా హంగరియన్, సోవియట్ రష్యాల సరిహద్దు నిర్ణయించబడిందని శాంతి ఒడంబడిక ప్రకారమే ఇది జరిగిందని నేడు వెల్లడించబడింది. సరిహద్దు ఒడంబడికపై జూలై 30 వ తేదీన హంగరియన్ - రష్యన్ ప్రతినిధివర్గాలు సంతకాలు చేసినవి.

శ్రీ జయప్రకాశ్ కలకత్తా పయనం

పాట్నా, ఆగస్టు 2—

సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటి సాయంత్రమే కలకత్తాకు వెళ్ళారు ఆయన కలకత్తాలో వారంరోజులపాటు వుంటారు ఆగస్టు తొమ్మిదవ తేదీన ఆయన తిరిగి యిక్కడకు వస్తారు

...మనను పెంచడం జరగగలదని అప్పుడు సామాన్యప్రజల జీవితకాలంలోనే మానవజాతి ధ్వంసమైపోగలదని ఆయన హెచ్చరించారు. నేడు ఉన్నవారు ఎవ్వరూ ఇలాంటి కిరాతక పద్ధతులను ఆమోదించరని ఆయన అన్నారు

మానవ జాతిని మారణహోమం చెయ్యాలనే ఉద్దేశంతో వైజ్ఞానికులు ఎప్పుడూ కొత్తరకం ఆయుధాలను సృష్టించక పోయినా, ప్రపంచశాంతిని వాంఛించే నైతిక నియంతలు రాజకీయ నేతలు మాత్రమే ఇలాంటి వాటికి పూనుకుంటారని ఆయన అన్నారు

అటంబాంబుల ఇతోధిక ఉత్పత్తి

ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటన

వాషింగ్టన్ ఆగస్టు 1—

ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు ఒక ప్రకటన చేస్తూ "అటంబాంబుల ఉత్పత్తిలో గమనార్హమైన అభివృద్ధి సాధించబడినది ఇందువల్ల అమెరికా బలంపై ఆధారపడే వారందరికి ఇందువల్ల తిరిగి విశ్వాసం కలిగిందని అన్నారు

అమెరికా అణుశక్తి కమిషన్ గత ఆరు మాసాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని అందువల్ల ... దేశ రక్షణకు ... ఇది తోడ్పడగలదని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నారు

కేంద్రప్రభుత్వ పరిపాలనలోని ప్రాంతాలు

అంబేద్కర్ సవరణకు రాజ్యాంగపరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

కేంద్ర ప్రభుత్వం పరిపాలన క్రింద వుండే ప్రాంతాల పరిపాలనకు సంబంధించిన సూత్రాన్ని నేటి రాజ్యాంగపరిషత్తు సమావేశంలో 90 నిముషాలసేపు చర్చ జరిపిన పిమ్మట డాక్టర్ అంబేద్కర్ సవరణ ఆమోదించబడింది

కేంద్రానిపత్యంక్రింద పాలింపబడే ప్రాంతాలలో వ్యవహారాల నెలకొనడానికి అనువుగా ఇండియా పార్లమెంటు ఏ శాసనంచేసినా అది రాజ్యాంగానికి సవరణగా భావించరాదనికూడా ఈ క్లాజు సంబంధంలోనే సభవారు నిర్ణయించారు

నేటి చర్చలో ఢిల్లీ భవిష్యత్ నిర్మాణాన్ని గురించి తీవ్రంగా చర్చ జరిగింది ఢిల్లీ రాష్ట్రం మంది న్యూఢిల్లీ విషయంలో కేంద్రం అజమాయిషీక్రింద వుండాలని, మిగతా ప్రాంతాలను మూడు రాష్ట్రాలు చేర్చాలని అనేక మంది సభ్యులు సూచించారు

పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవా మాట్లాడుతూ మూడు చంపాలు ముఖ్యపట్టణం పాత ఢిల్లీ, వుంచాలని అంటూ ... మంత్రివర్గాన్ని నామినేషన్ల ద్వారా ఏర్పాటు చేయడానికి పార్లమెంటుకు అధికారం వుండకూడదని అన్నారు

శ్రీ మహావీర్ త్యాగి, శ్రీ మోహన్‌లాల్ గౌతమ మాట్లాడుతూ ఢిల్లీ రాష్ట్రాన్ని మూడు చంపాలుగా చేర్చాలని ... శ్రీ దేశబంధు గుప్తా ... వినాయక్ సింగ్ మాట్లాడుతూ ఢిల్లీ భవిష్యత్తు ఢిల్లీ ప్రజలు నిర్ణయించుకొనవలెనని అన్నారు ... శ్రీ విశ్వనాథ్ మాట్లాడుతూ ... ఢిల్లీని యు. పి. లో చేర్చాలని ... అన్నారు. మేస్సార్. సాత్ ... ఢిల్లీని రాష్ట్రాలలో ... చేర్చాలని సూచించారు

మిస్టర్ నజీరుద్దీన్ మహమ్మద్ మాట్లాడుతూ ఢిల్లీ రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించాలని, యమునకు తూర్పుగా వున్న గ్రామాలను యు. పి. లో, పశ్చిమంలోని గ్రామాలను తూర్పు పంజాబులోను చేర్చి కొత్త ఢిల్లీని ఒక కార్పొరేషన్‌ద్వారా నిర్వహించాలని అన్నారు

ఈ విధంగా దాదాపు గంటన్నర సేపు చర్చ జరిగిన పిమ్మట, తిరిగి చర్చను ముగించాలనే ప్రతిపాదనను సభవారు అంగీకరించారు

చివరకు డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన సవరణలోని కొన్ని మార్పులను మినహాయించి పండిట్ హృదయనాథ్ కుంజ్రూ, పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ ప్రతిపాదించిన సవరణలో ఆయా ఖాళీల ... ఢిల్లీ, సౌరాష్ట్రలాంటి దేశాలకు తన సవరణను ఉపసంహరించుకొన్నారు

అప్పుడు డాక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, లాహా దేశాలకు ప్రత్యేక పరిపాలన అంగీకరించడానికి ఇది సమయం కాదని అన్నారు. కొన్ని వెనుకబడిన ప్రాంతాలనుంచి స్వామితుల సభ్యులు ఒక్కరైనా కాని నా... వారికి తగు ప్రాతినిధ్యం కలిగించడానికి తగు ఏర్పాటు జరగవలసి వుంటుందని వివరించారు

కేంద్రాధిపత్యంక్రింద పరిపాలింపబడే ప్రాంతాల హైకోర్టులకు సంబంధించిన 213 (ఎ) క్లాజు తరువాత సభ్యులు ఆమోదించారు. ప్రత్యేక హైకోర్టు లేకపోయినా గుంటూరు హైకోర్టు వీటి వ్యవహారాల విచారణ జరపవచ్చునని పార్లమెంటు ప్రకటించడానికి ఈ క్లాజు అవకాశాన్ని కలిగిస్తున్నది.

కోర్టుల పరిపాలన విషయంలో మార్పులకు ప్రెసిడెంటు చేసేవరకు యిప్పటి విధానాలు అమలులో వుంటాయి. అంపరకు తయారుచేయబడిన 213 వ క్లాజునుకూడా సభవారు ఆమోదించారు.

కలకత్తాకు శ్రీ శరత్‌బోస్ పయనం

బొంబాయి, ఆగస్టు 2—

సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు శ్రీ శరత్‌చంద్రబోస్ వారంరోజులు బొంబాయిలో గడిపిన పిమ్మట నేటి ఉదయము కలకత్తాకు విమానంలో వెళ్లారు

పార్టీ పక్షాన నిధి సేకరించే నిమిత్తం తగు ప్రణాళికలను రూపొందించడానికి ఆయన బొంబాయిలో వుండగా, పార్టీ ఎందరో నాయకులను కలుసుకొన్నారు

తన గౌరవార్థం జరిగిన అనేక సభలలో ఆయన ఉపన్యసించారుకూడా

మరొక అంతర్జాతీయ సంస్థలో ఇండియాకు సభ్యత్వం

పారిస్, ఆగస్టు 1—

ఇక్కడ సమావేశమౌతున్న అంతర్జాతీయ వ్యవసాయదారుల యూనియన్ 11 వ మహాసభలో ఇండియాకు సభ్యత్వం ఇవ్వడానికి ఏకగ్రీవంగా ఆమోదించబడింది ఈ మహాసభలో 27 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు

మద్రాసు, ఆగస్టు 2—

ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డైరెక్టర్‌గా నియమింపబడిన శ్రీ యం టి రాజా (ఐ సి ఎస్) గారు నేడు కొత్తపదవిని స్వీకరించారు.

వార్తావాహిని

పాకిస్తాన్ గవర్నర్ - జనరల్ ఖ్వాజా నజిముద్దీన్ పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తులో తన సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు

•

బి బి అండ్ సి ఐ రైల్వేలోని వరదల వల్ల కొన్ని ప్రాంతాలలో తెగిపోయిందున రాకపోకలు తిరిగి రైళ్లు పంపివేసిందని ఢిల్లీనుంచి సోమవారంనాడు ప్రకటించబడింది.

•

రాజస్థాన్ యూనియన్‌లో కరణాలను ఆదివారంనాటినుండి రాజస్థాన్ ప్రభుత్వం రద్దుచేసింది

•

దక్షిణాది సేనాని లెఫ్టినెంట్ జనరల్ మహారాజ్ శ్రీ రాజేంద్ర సింహాజీ సోమవారంనాడు విమానంలో బయలుదేరి హైదరాబాదుకు వెళ్ళారు.

•

ముజఫర్‌పూర్ జిల్లాలో వరదలకు పాలైన ప్రాంతాలను సందర్శించవచ్చిన విమ్మట పరిస్థితి ఆందోళనకరంగాలేదని జిల్లా మేజిస్ట్రేటు ప్రకటించారు

•

బొంబాయి రాష్ట్ర కార్మిక ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి మిస్టర్ అబిద్ అలీ వారితోపాటు ఒక ప్రకటన చేస్తూ సోషలిస్టు నాయకులందరు త్వరలోనే కాంగ్రెసులో తిరిగి చేరడం అసంభవమని అన్నారు.

•

40 లక్షల రూపాయల వ్యయంతో పాకిస్తాన్ 9 విమానాశ్రయాలను పునర్నిర్మించడానికి ప్రణాళిక తయారుచేయబడినది.

•

జయపూర్ నగరాన్ని విస్తృతం చేయడానికి తగు ప్రణాళికను రూపొందించడానికిగాను ఒక ఉపసంఘాన్ని రాజస్థాన్ ప్రభుత్వం నియమించింది

అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను

కేంద్రప్రభుత్వం అభ్యంతరం చెప్పలేదని మంత్రి గోపాలరెడ్డి వివరణ

మద్రాసు ఆగస్టు 2—

మద్రాసు ప్రభుత్వం ఆర్థికశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేడిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను విధించడానికి కేంద్రప్రభుత్వం ఎట్టి అభ్యంతరం చెప్పలేదని, ... ఈ సందర్భంలో విధించబడిన సెలెక్ట్ కమిటీ సమావేశంకూడా ఇంకా జరిగి వుండలేదని, త్వరలోనే అది సమావేశమై బిల్లును పరిశీలించవలసివున్నదని అన్నారు

"ఈ పన్ను విషయమై కేంద్రప్రభుత్వం ఏమైనా బాధక చేసిందా?" అన్న ప్రశ్నకు శ్రీ రెడ్డిగారు ఇలా బదులు చెప్పారు.

"దీనిని గురించి ఎవరైనా బాధపడుతూవుంటేనే వుద్దేశంలోనే వీరి శైలిని నేను ఈ విషయాన్ని ఎంతవరకైనా పోరాటంగా పేరిందుకోవాలి. సిద్ధంగావున్నాను పరిపోరాటలు నేను అక్కడ వున్నాను కాని, ప్రభుత్వం కాని దీనిని గురించి ప్రస్తావించలేదు.

రాజ్యాంగపరిషత్ ఏలాంటి సమావేశం మొదలైన తర్వాత, ఈ అడ్వర్టయిజ్‌మెంట్లు ఎన్నుకు కాంగ్రెసువారు మిస్టర్ చెప్పాలని అన్నారు కాని తక్కిన ఎన్నుంచి గోచేపేరికి అంతటితో ఆయన మిన్నకున్నారు

మద్రాసు అసెంబ్లీ

అక్టోబరు 10 నుంచి ప్రారంభం కాగలదా?

మద్రాసు, ఆగస్టు 2—

మద్రాసు అసెంబ్లీ సమావేశం సెప్టెంబరు 15వ తేదీన గాకుండా అక్టోబరు 10 వ తేదీన జరగగలదని తెలుస్తున్నది అంతటి గనక హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల బిల్లు, అడ్వర్టైజ్‌మెంట్లపై పన్నుల బిల్లు, పరిశీలనకు నియమించబడిన సెలెక్టు కమిటీలు తమ రిపోర్టులను తయారుచేసిన సందర్భంలో వాటిపై చర్చ జరగగలదని భావించబడుతున్నది

సెప్టెంబరులో దసరా, బక్రీద్, పండుగల వెలువడుతున్నవని గనక అసెంబ్లీ కార్యక్రమంలో ఈ మార్పు అవసరమైనదట.

మద్రాసు మంత్రివర్గం అత్యవసర సమావేశం

మద్రాసు ఆగస్టు 2—

మద్రాసు మంత్రివర్గం అత్యవసర సమావేశం నేడు ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా అధ్యక్షతక్రింద మంత్రివర్గం గదిలో జరిగింది. వివిధశాఖల కార్యకలాపాలను గురించి చర్చలు జరిగినవట. ప్రభుత్వం రాజ్యాంగ అధికారం త్వరితంగా జరగాలని ప్రధాని మాట్లాడారని తెలుస్తున్నది

సత్తెనపల్లి తాలూకాలో అతివృష్టివల్ల పంటలనష్టం

సత్తెనపల్లి, జూలై 31—

గత నెలరోజులనుంచి ఈ ప్రాంతంలో వితరితంగా వర్షాలు కురుస్తున్నవి రూములు వ్యవసాయం చేసుకోవడానికి వీలులేకుండా వున్నవని తేలిన తరువాత అతివృష్టివల్లన పుస్తపాటువని ఈ సంవత్సరం భయాన్ని, ఎట్టి పంటలు తీవ్రంగా చాలా పడవుతున్నారు

ఆంధ్రరాష్ట్ర మీద రజక విద్యార్థి వసతిగృహ సంఘ సాధారణసభ అత్యవసర సమావేశం విజయవాడ వసతిగృహం కార్యాలయంలో ఈ నెల 7 వ తేదీన జరుగుతుంది

ఇండొనీసియా చరిత్రలో నూతన శక ప్రారంభం

—యుద్ధ విరమణ ఒడంబడికపై వ్యాఖ్య

బటేవియా, ఆగస్టు 1—

యుద్ధవిరమణ ఒడంబడికను చేసుకొన్నందుకు డచ్‌వారిని, ఇండొనీసియన్ రిపబ్లికన్‌లను అభినందిస్తూ, త్రైరాజ్య మధ్యవర్తి సంఘాధ్యక్షుడు మిస్టర్ టి కె క్రిచ్లే (ఆస్ట్రేలియా ప్రతినిధి) ఈ ఒడంబడికలో గత మార్చి 23 వ తేదీని భద్రతాసంఘం జారీచేసిన ఉత్తరువులలో పేర్కొనబడిన మూడు ముఖ్య లక్ష్యాలు ఫలప్రదములైనవని ప్రకటించారు.

డచ్, రిపబ్లికన్ ప్రతినిధివర్గాల సమావేశంలో ఉపన్యసిస్తూ మిస్టర్ క్రిచ్లే ఇంకా యిలా అన్నారు:

"జోగ్జకార్తాలో రిపబ్లికన్ ప్రభుత్వం పునస్థాపించబడింది హేగ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం జరపడానికి తేదీ, దానికి సంబంధించిన షరతులు నిశ్చయించబడ్డాయి. ఇప్పుడు ఉభయపక్షాలు ఇంతటినుంచి శత్రుత్వాలను విరమించుకోవడానికి ఆమోదించాయి.

"ఇండొనీసియా సమస్యా పరిష్కార సందర్భంలో గత కొద్దిమాసాలలోను ఇంతటి సంక్లిష్టమైన కృషిని కొనసాగించినందుకు ఉభయపక్షాలవారిని త్రైరాజ్య మధ్యవర్తి సంఘం అభినందిస్తున్నది.

"నేడు జరిగిన ఒడంబడికను రూపొందించి ఆమోదించడంలో ప్రదర్శించిన పరస్పర సహకార భావాన్నే దీన్ని అమలుపరచడంలో కూడా ఉభయపక్షాలవారు ప్రదర్శించగలరని, తత్ఫలితంగా ఇండొనీసియాను ఇంతవరకు ఆవరించి వున్న భయంకర దుస్వప్నంవంటి పరిస్థితి తొలగిపోయి డచ్ ప్రజలకు, ఇండొనీసియన్ ప్రజలకు మధ్య సుహృద్భావపూర్వక సంబంధ బాంధవ్యాలు నెలకొనగలవని త్రైరాజ్య సంఘం గాఢంగా విశ్వసిస్తున్నది

"పరస్పర సహకారభావంతో కూడుకొన్న ఈ అనుకూల వాతావరణంలోనే త్వరలో హేగ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశంకూడా జయప్రదంగా జరగగలదని ఆశిస్తున్నాము

వీటి అన్నింటి ఫలితంగా మనమందరం వాంఛిస్తున్న ఇండొనీసియా సమస్య సమగ్ర పరిష్కారంకూడా శీఘ్రగతిని పూర్తి గావించబడగలదని ఆశతో ఎదురుచూస్తున్నాము"

గత జనవరి 28 వ తేదీని భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానానికి, అనిమ్మట మార్చి 23 వ తేదీని జారీచేసిన ఉత్తరువులకు అనుగుణంగా ఏప్రిల్ 14 వ తేదీని ప్రారంభమైన బటేవియా సంభాషణలు నిన్న జరిగిన కడపటి సమావేశంలో పరిసమాప్తమైనవనికూడా మిస్టర్ క్రిచ్లే ప్రకటించారు.

రాజమార్గం

డచ్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ వాన్ వాన్ రోయెన్ ఇలా అన్నారు:

"నెదర్లాండ్స్-ఇండొనీసియన్ యూనియన్‌లో సమాన భాగస్వాములుగా వుండగల ఇండొనీసియా యునైటెడ్ స్టేట్సుకు రాజ్యాధికార ప్రదానం గావించడం, దాని ప్రజలతో స్నేహ సహకారాలు పెంపొందించుకోవడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకొని నెదర్లాండ్స్ ప్రజలు చిరకాలంగా కృషి చేస్తున్నారు ఈ లక్ష్యాన్ని చేరడానికి మనమిప్పుడు రాజమార్గంలో ప్రవేశించాము

"యుద్ధవిరమణ ఉత్తరువులు ఖచ్చితంగా అమలు జరపబడడం విషయంలోనేమి వచ్చే రౌండ్‌టేబుల్ సభ ఫలితాల విషయంలోనేమి సందేహాలను పెరిగుపర్చడం నుచితమే

"మన మార్గం వివాదాలకి ఇంకా పూర్తిగా విముక్తంకాలేదు అనేక చిరుమిలైన చిక్కులను, అవరోధాలను ఇంకా మనం ఎదుర్కొనవలసి వున్నది.

'కనుక, ఒకరి సాహచర్యాల నొకరు అవగాహన చేసుకుంటూ, పరస్పర సహకార సుహృద్భావాలతో మన లక్ష్యాన్ని చేరడానికి కృషి చేయవలసివున్నది. ఈ ఉన్నతలక్ష్యాన్ని పూర్తిగా సాధించేవరకు మనకెన్ని అవరోధాలు, ఆటంకాలు వచ్చినా లక్ష్యపెట్టకుండా, ముందుకు సాగిపోవడమే మనకర్తవ్యం.'

సంభాషణల సఫలత్వం కావడానికి తోడ్పడినందుకు డాక్టర్ వాన్‌రోయెన్ త్రైరాజ్య సంఘానికి ధన్యవాదా లర్పించారు.

ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రతినిధి వర్గనాయకుడు ఇలా అన్నారు:

"ఇంతవరకు కానవస్తున్న పరస్పర అవిశ్వాసాన్ని తొలగించి, ఎట్టి కల్మషమూ లేకుండా హృదయాలను విప్పి ఈ సమస్యనుగురించి సావధాన పూర్వకంగా చర్చించబడినే ఇంతవరకు మనం సాధించిన ఘన విజయమని చెప్పవచ్చు.

"ఇప్పుడు ఉభయపక్షాలమధ్య శత్రుత్వం నశించి, పరస్పరవిశ్వాస సహకారభావాలు నెలకొన్నాయి, వీటికింత భంగంకాకుండా మనం ప్రవర్తించడమే ఉభయపక్షాలకు కూడా శాంతి అభ్యుదయాలను చేకూర్చగలదనడానికి ఎట్టి సందేహం లేదు.

"ఇప్పుడు యుద్ధవిరమణ ఒడంబడిక కుదిరినంతమాత్రంచేత ఇండొనీసియా సమస్య పూర్తిగా పరిష్కరింపబడినట్లు కాదు. ఇంకా, ఒక మహత్తరమైన రాజకీయ సమస్య పరిష్కారం కావలసివున్నది నేటి ఒడంబడిక తక్కిన సమస్యలన్నింటి సమగ్రపరిష్కారానికి దారితీయగలదని ఆశిస్తున్నాను"

త్రైరాజ్య సంఘ సహకారానికి డాం రోయెమ్ కూడా వారికి ధన్యవాదా లర్పించారు.

యుద్ధవిరమణ రేఖవద్ద తొలిసంఘటన

జూలై మాసాంతంలో జోగ్జకార్తాలో రిపబ్లికన్ ప్రభుత్వం పునస్థాపితమైన పిమ్మట యుద్ధవిరమణ రేఖవద్ద తొలిసారిగా ఒక సంఘటన జరిగినట్లు ఇండొనీసియన్ అంటారా వార్తాసంస్థ చెప్పుచున్నది

జోగ్జకార్తాకు వాయువ్యంగా ఎనిమిది మైళ్ళ దూరంలోవున్న … అనే గ్రామంలో ఒక డచ్ మిలిటరీ లారీ యుద్ధవిరమణ రేఖను అతిక్రమించి రాగా రిపబ్లికన్‌లు దానిపై తుపాకులను ప్రయోగించవలసి వచ్చిందని అంతట డచ్ సైనికులు తిరగబడి మోర్టార్ బాంబులను వేశారని, అవి పేలినధ్వని జోగ్జకార్తావరకు వినిపించిందని, ఏడు వివరిస్తున్నారు.

ఇట్టి సంఘటన జరిగినట్లు తమ కేమీ సమాచారం రాలేదని ఒక డచ్ ప్రధాన కార్యాలయం ప్రతినిధి తెలియజేశారు. ఒక ఇండొనీసియన్ ప్రభుత్వ ప్రతినిధి ఈ వార్తను ఖండించడానికి గాని, ధ్రువపరచడానికిగాని నిరాకరించారు.

కొత్త యుద్ధవిరమణ ఒడంబడికపై సంతకాలు జరిగిననాటి ఉదయమే న్యాకారేకు తూర్పుగా 45 మైళ్ళ దూరంలో ఒక డచ్ నౌక మందుగుండుకి గుద్దుకొన్న ఫలితంగా 18 మంది మరణించారని డచ్ అధికారులు ప్రకటించారు మరణించిన వారిలో సైనికులు, పోలీసులు, నర్సులు వున్నారట

యుద్ధవిరమణ ఒడంబడిక

అమలుజరిపించడానికి సమష్టి సంఘం

బటేవియా, ఆగస్టు 1—

యుద్ధాన్ని విరమించవలసిందిగా తమ తమ సేనలకు ఉత్తరువులను జారీచేయడంతోపాటు "పరస్పరం శత్రు ప్రతీకారభావాలను, భయసందేహాలను విడనాడవలసిం"దని సమస్త ప్రజలను కోరుతూ డచ్, రిపబ్లికన్ అధికారులు కలిసి ఒక సమష్టి ప్రకటనను చేయబోతున్నారు కూడా.

పరస్పర సహకారానికి భంగకరంగా ఏర్పడగల విధ్వంసక చర్యలకు స్వస్తి చెప్పవలసిందిగాకూడా ఈ ప్రకటనద్వారా ఉభయపక్షాలవారికి విజ్ఞప్తి చేయబడుతుంది

ఉభయ ప్రభుత్వాల సమ్మతిపైన రూపొందించబడిన యుద్ధవిరమణ చర్యలలో భాగంగా యుద్ధవిరమణ ఉత్తరువులు సక్రమంగా పాటించబడేటట్లు చూడడానికి ఒక కేంద్ర సమష్టి సంఘం నియమించబడుతుంది.

ఈ సంఘంలో నలుగురు డచ్ ప్రతినిధులు, నలుగురు రిపబ్లికన్ ప్రతినిధులు ఆరుగురు మిత్రరాజ్య సమితి నియమించిన త్రైరాజ్య మధ్యవర్తి సంఘ ప్రతినిధులు సభ్యులుగా వుంటారు

రిపబ్లిక్‌కు వెలుపల వున్న ప్రాంతాల ప్రతినిధులు మరొక నలుగురు కూడా దానిలో అసోసియేట్ సభ్యులుగా వుంటారు.

కొద్ది రోజులలో ఉభయ పక్షాలవారు కలిసి ప్రకటించగల ఒక తేదీనుంచి యుద్ధవిరమణ ఉత్తరువులు అమలులోనికి రాగలవని వేరువేరుగావిన అధికార ప్రకటన స్పష్టంచేస్తున్నది

రాజకీయ నిర్బంధితులను, యుద్ధ ఖైదీలను సత్వరంగా విడుదల చేయించడానికి తీసుకోవలసిన చర్యలను సూచించే నిమిత్తం ఒక సమష్టి సంఘాన్ని నియమించవలసిన ఆగత్యం గురించి ప్రస్తుతం సమాలోచనలు జరుగుతున్నవి.

విమానాల సర్వీసులకు సంబంధించి సంపూర్ణాంగీకారం కుదిరిందని నేడు ప్రకటించబడింది రాయల్ డచ్ ఎయిర్‌లైన్స్ (కె ఎల్ యం.) వచ్చేవారం నుంచి యథాప్రకారం సర్వీసులను నడప గలదని తెలుస్తున్నది.

ఆరబ్ లీగ్ రాజకీయ సంఘ సమావేశం

ఆగస్టు నెలాఖరులోగా జరగగలదట

కైరో, ఆగస్టు 1—

ఆరబ్‌లీగ్ రాజకీయ సంఘం ఆగస్టు 15, 31 తేదీల మధ్య అలెగ్జాండ్రియాలో సమావేశం కాగలదని తెలుస్తున్నది.

ఈ సమావేశంలో పాలస్తీనా శరణార్థుల సమస్యను భద్రతాసంఘ సమితి పాలస్తీనా మధ్యవర్తి సంఘం లాసేన్‌లో జరిపిన సమావేశ ఫలితాలను గురించి చర్చ జరుగుతుంది. దీనికి బహుశా ఆరబ్ రాజ్యాల ప్రధానమంత్రులు హాజరుకావచ్చు.

మధ్య ప్రాచ్యంలోని వివిధదేశాల మధ్య గల విభేదాలను తొలగించి వాటి సమైక్యం గావించడానికి ఈ సమావేశంలో కృషి జరుగుతుంది.

హెంజాడా తిరిగి బర్మా ప్రభుత్వ సేనల కైవసం

రంగూన్, ఆగస్టు 1—

రంగూన్‌కు వాయవ్యంగా 80 మైళ్ళ దూరంలో ఐరావతీ నది ఒడ్డునగల ముఖ్యమైన రైల్వే జంక్షన్ హెంజాడా తిరిగి బర్మా ప్రభుత్వ సేనల కైవసమైనదని నేటి రాత్రి ఇక్కడ అధికారికంగా ప్రకటించబడింది

హెంజాడాకు దక్షిణంగా వున్న మ్యాంగ్ … జిల్లాలో బర్మా నౌకాదళానికి చెందిన కొన్ని నౌకలు విప్లవకారుల స్థావరాలపై విశేషంగా ఫిరంగిగుండ్లను ప్రయోగించాయి అప్పుడు గల విప్లవకారులలో చాలామంది మరణించారు

ఎగువ బర్మాలో మాండలేకు ఉత్తరంగా వున్న ష్వెబోజిల్లాలో చిన్నచిన్న సంఘర్షణలు జరిగినట్లు కూడా తెలుస్తున్నది.

ప్రపంచ పర్యటన చేస్తున్న అమెరికన్ యువజన నాయకులు ఇటీవల ఢిల్లీ వచ్చినపుడు వారికి తాను రచించిన "భారత స్వరూప సందర్శనం" ("డిస్కవరీ ఆఫ్ ఇండియా") గ్రంథాన్ని బహూకరిస్తున్న పండిట్ నెహ్రూను ఈ చిత్రంలో చూడవచ్చు

ప్రపంచ పర్యటన చేస్తున్న అమెరికన్ యువజన నాయకులు ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ రాజగోపాలాచారిగారిని సందర్శించినప్పటి చిత్రం

రైల్వే కార్మికుల సాధక బాధకాలు: జయప్రకాశ్ ఆరోపణలకు ఇండియా ప్రభుత్వం జవాబు

"విలంబన జరుగుతున్నదనడం నిజం కాదు"

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

రైల్వే కార్మికులు సమ్మెను విరమించినవారి కోర్కెలను ప్రభుత్వం తీర్చలేదని జులై 24 వ తేదీన పాట్నాలో ఉపన్యసిస్తూ, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేసిన ఆరోపణలు సరియైనవికావని ఇండియా ప్రభుత్వం రైల్వేల శాఖ నేడొక పత్రికా ప్రకటన చేసింది.

ఈ సంవత్సరం ప్రారంభంలో రైల్వేశాఖకు అఖిలభారత రైల్వేమెన్స్ ఫెడరేషన్‌కు మధ్య జరిగిన సమావేశంలో ఫెడరేషన్ చేసిన సూచనలు చాలా క్లిష్టమైనవైనప్పటికీ వాటిలో చాలాభాగం పరిష్కరించబడినవని ప్రకటనలో పేర్కొన్నారు ప్రకటనలో యింకా క్రింది విషయాలున్నాయి:

ప్రభుత్వ విధానానికి సంబంధించిన కొన్ని ప్రధాన విషయాలను గురించి మాత్రం ప్రభుత్వం యింకా పరిశీలిస్తున్నది మొత్తం 22 సూచనలను గురించి పరిశీలించి పరిష్కరించడానికి ప్రభుత్వం అంగీకరించింది. వీటిలో 13 సూచనలను ఎప్పుడో పరిష్కరించి ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది మరొక మూడు సూచనలనుగురించి వెంటనే ఉత్తరువులు జారీచేయబడగలవు మిగతా 6 సూచనలు యింకా ఆలోచనలో వున్నాయి ఇప్పటికి పరిష్కరించబడినవాటిలో క్రిందివి ఇమిడివున్నాయి (1) కొన్ని పట్టణాలలోనూ పెంచి అప్పటిగల రైల్వే కార్మికులకు ఇండ్ల వద్దనే అలవెన్సులిచ్చి పొందే అవకాశం కల్పించడం, (2) విశ్రాంతి సమయానికి సంబంధించిన నియమాలను అమలు జరపడం, (3) రైల్వే పాఠశాలలలోని ఉపాధ్యాయులకు నిర్ణీతమైన వేతనాలు, కరువుభత్యం యివ్వడం, (4) రెండవ గ్రేడు అపిసెంటు స్టాఫ్‌కు కనీస వేతనం 300 లకు పెంచడం (5) ప్రావిన్షియల్ సూపర్‌వైజింగ్ ఉద్యోగులకు రు 30—50 ల స్కేలు మంజూరు చేయడం, (6) 1931 సంవత్సరానికి ముందుగల స్కేలు ననుసరించి వేతనాలు పొందేవారికి ప్రత్యేక సదుపాయాలు కలిగించడం, (7) కొందరు తాత్కాలికోద్యోగులు నిర్ణీతమైన స్కేళ్ళ ననుసరించి జీతాలు తీసుకొనడానికి అంగీకరించడం, (8) విశిష్ట సేవకులను మార్చివున్నపుడు ఉద్యోగులు ఆదివరకే తీసుకున్న హెచ్చు వేతనాలను తిరిగి వసూలు చేయక పోవడం, ముఖ్యమైన మార్పు జరిగినపుడు కార్మికుల ఇష్ట ప్రకారం దానిని అమలు జరపడం

సవరించబడిన వేతన విధానములను గురించి తాత్కాలికోద్యోగులకూ కొన్నిసందర్భాలలో శాశ్వతోద్యోగులకు గల పొరపాట్లను ప్రసాదించే విషయమై త్వరలోనే ఉత్తరువులు జారీ కాబడగలవు.

పే కమిషన్ నివేదిక ననుసరించి ఉద్యోగుల జీతాలలోగల వ్యత్యాసాలను పరిశీలించి సూచనలివ్వడానికి రైల్వేబోర్డును, కార్మికులకు ప్రాతినిధ్యంగల సంయుక్త సలహాసంఘం నియమించబడినది ఈ కమిటీ ఈ మధ్యనే మూడు వారాలపాటు సమావేశమై ఈ సమస్యలను పరిశీలించింది తిరిగి ఆగస్టు 11 వ తేదీన సమావేశం కాగలదు.

విదుదు ఆగస్టులో ఢిల్లీలో జరిగిన రైల్వే మెన్స్ ఫెడరేషన్ వార్షిక సమావేశంలో కొన్ని కోర్కెలు సూచించబడినవి వీటిలో కరువుభత్యం యిదివరకే హెచ్చించ బడినది. మరికొన్ని కోర్కెలు రైల్వేమంత్రితో జరిగిన సంభాషణలలో వివరించబడినవి వీటి పరిశీలించి ప్రభుత్వం కొన్నిటిని అంగీకరించి మరికొన్నిటిని నిరాకరించింది.

పై విషయాలను గమనిస్తే ఫెడరేషన్ చేసిన సూచనలను రైల్వే మంత్రివర్గం సాధ్యమైనంత వెంటనే పరిష్కరించినదని, చర్య తీసుకొనలేదనే ఆరోపణ సత్యదూరమని బోధపడగలదు

రాజాధ్యక్ష తీర్పు

పూర్తిగా అమలుజరపాలని తీర్మానం

జబల్‌పూర్, ఆగస్టు 1—

రైల్వే కార్మికుల విషయంలో శ్రీ రాజాధ్యక్ష తీర్పును వెంటనే పూర్తిగా అమలు జరపాలని కోరుతూ ఇక్కడ సమావేశమైన జాతీయ రైల్వే వర్కర్సు ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ తీర్మానించింది రైల్వేల పరిశ్రమలో పనిచేయడానికి వీలుగా, కార్మికులు స్వేచ్ఛగా సహాయపడటానికి వీలుగా ప్రాంతీయ సంఘాలను నెలకొల్పాలని కూడా తీర్మానించారు

రాజీనామా పెట్టిన శ్రీ కాంతిలాల్ షా స్థానంలో శ్రీ హరిహరనాథశాస్త్రిని జనరల్ కౌన్సిల్ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు.

జాతీయ ఫెడరేషన్‌కు రైల్వే స్థలంలో సభలు జరుపుకొనడానికి కొన్నిచోట్ల అధికారులు అనుమతించడంలేదని తెలుస్తున్నందున అలాంటిచోట్ల కూడా అనుమతించాలని అన్ని రైల్వేశాఖలకు మంత్రి వర్గం ఉత్తరువులు జారీచేయాలని కోరారు. కార్మికుల కిద్దరు నివ్వ సందర్భంలో పే కమిషన్ సిఫార్సులను అమలు జరపాలని, గృహవసతి కలిగించాలని మున్నగు తీర్మానాలు చేశారు.

దేశంలో స్వతంత్ర కార్మికోద్యమాన్ని నిర్మించవలసిన అవసరం కలదని 10 లక్షలమంది రైల్వే కార్మికులను ఒకే ఎత్తుగా క్రిందికి తీసుకురావడానికి జాతీయ ఫెడరేషన్ స్థాపించబడిందని శ్రీ హరిహరనాథశాస్త్రి ఉపన్యసించారు.

గుమాస్తాలకు సంబంధించి పే కమిషన్ చేసిన సిఫార్సులను వెంటనే అమలు జరపాలని, రు 130 లకు తక్కువకాని జీతం తీసుకుంటున్న గుమాస్తాలు ప్రమోషనలలో రెండవ తరగతి స్టాఫ్‌ను ఇవ్వాలని ఇదివరలో జరిగిన అఖిలిండియా రైల్వే గుమాస్తాల సంఘం మూడవ వార్షిక సమావేశంలో తీర్మానించారు

ఎదురు అధ్యక్షతవహించిన శ్రీహరిహరనాథశాస్త్రి ఉపన్యసిస్తూ, నష్టదాయకమైన ఎట్టిదురుద్యాహము లేకుండా ఆర్థికకోర్కెలు సాధించ కోరుతున్న గుమాస్తాల సంఘాన్ని అభినందించారు. పోషల్ … లో కల రైల్వే మెన్స్ ఫెడరేషన్ పే కమిషన్ సిఫార్సులను అంగీకరించడం మూలంగా రైల్వే ఉద్యోగులకు చిక్కులు వాటిల్లినాయని పేర్కొన్నారు గుమాస్తాల కోర్కెలు న్యాయమైనవి. దానికి తాను తోడ్పడగలమన్నారు.

కేంద్రం అధికారం కింద పరిపాలించబడే ప్రాంతాలకు స్వపరిపాలనాధికారం

—ప్రధాని పండిట్ నెహ్రూ విశదీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

ఇండియా ప్రభుత్వాధికారం కింద పరిపాలింపబడే ప్రాంతాలకు కేంద్ర శాసనసభలో తగు ప్రాతినిధ్య మివ్వడానికి నూతన రాజ్యాంగంలో ఏదో ఒక విధమైన ఏర్పాటు ఇకముందు జరగాలనే ప్రధాన సూత్రానికి అంగీకరిస్తున్నానని ప్రధాని పండిట్ నెహ్రూ నేడు రాజ్యాంగపరిషత్తు సమావేశంలో ప్రకటించారు.

ఇండియా రాజ్యాంగ ముసాయిదాలోని ఏడవ అధ్యాయంలోని రెండవ భాగంలో పేర్కొనబడిన ప్రభుత్వాల అనగా కేంద్ర ప్రభుత్వాధికారం కింద పరిపాలింపబడే ప్రాంతాలకు సంబంధించిన విషయాలకు సంబంధించిన మొదటి షెడ్యూలుపై నేడు చర్చజరిగిన సందర్భంలో పండిట్ నెహ్రూ మాట్లాడుతూ పై ప్రకటన చేశారు

కేంద్ర ప్రభుత్వాధిపత్యం క్రింద వున్న ప్రాంతాల భవితవ్యం విషయంలో ఇండియా ప్రభుత్వం అభిప్రాయాలను పండిట్ నెహ్రూ వివరిస్తూ, ముందు ఢిల్లీ భవితవ్యం విషయం చాలా ముఖ్యమైనదని అన్నారు. దీని పరిశీలనకు రెండు సంవత్సరాల క్రిందట పరిషత్తువారు ఒక ఉపసంఘాన్ని నియమించిన తరువాత దేశంలో అనేకమార్పులు జరిగినవని పేర్కొంటూ ఇలా అన్నారు:—

"నూతన రాజ్యాంగం అమలుజరిగేనాటికి కూడా ఢిల్లీ భవితవ్యం అగమ్యగోచరంగానేవుండే ఢిల్లీ పౌరుల భావనను మేము గుర్తించాము ఈ విషయాన్ని గురించి ఆలోచిస్తున్నాము కూడా అయితే ఢిల్లీ పరిస్థితి ఎల్లప్పుడూ ఒకేవిధంగా వుంటుందని దానిని ఏదో ఒక విధంగా నిర్ణయం చేయడం పొరపాటు, కాలానుగుణ్యంగా మార్పుచెందే దాని పరిస్థితులకు తగినట్లు రాజ్యాంగరీత్యాకంటె పార్లమెంటు శాసనం ద్వారా నిర్ణయించడం సముచితం కాగలదు"

"అయితే ఇలాంటి శాసనం ఒక్క ఢిల్లీకే వర్తించేటట్లుగావుండదు కేంద్రాధిపత్యం క్రింద వుండే అన్ని ప్రాంతాలకు అది అమలుపరచబడుతుంది అదీగాక అదనంగా మరికొన్ని ప్రాంతాలు కేంద్రాధిపత్యం క్రింద రాగలవు కూడా. కనక వీటిని గురించి రాజ్యాంగంలో ఏ విషయం పేర్కొన్నా, అది అన్నింటికీ వర్తించేటట్లుగా వుండాలి. అయితే ఈనాడే అలా చేయడం సాధ్యంకాదు. కారణం ఏమంటే అజ్మీర్-మేర్వార్, పాంత్ పిప్లోడా, ఢిల్లీ వగైరా ప్రాంతాలలో ఒకే పరిస్థితులు లేవుకదా! అలాంటప్పుడు వీటికి వర్తించే ఏకసూత్ర నిర్ణయం యిప్పుడు చేయడం అసాధ్యం. కనక నూతన రాజ్యాంగం ప్రకారం నిర్మాణం కానున్న పార్లమెంటు దాన్నిగురించి నిర్ధారణ చేయాలనే సూచన ప్రాయంగా ప్రస్తుతం సమోదుచేస్తే సరిపోతుంది. అదే డాక్టర్ అంబేద్కర్ తయారు చేసిన క్లాజులో సమోదు చేయబడింది.

పండిట్ నెహ్రూ ఉపన్యాసం పూర్తి అయిన తరువాత ఈ క్లాజుపై చర్చ పూర్తికాలేదు సమావేశం నేటికి వాయిదా వేయబడింది.

నిన్నటి సమావేశ ప్రారంభంలో రాష్ట్రాలలోని ఎగువ శాసనసభల అధికారాలకు సంబంధించిన 172 వ క్లాజుపై చర్చజరిగి ఆమోదించబడింది. ఈ చర్చకు సంబంధించిన వివరాలను ఆంధ్రప్రభ నిన్ననే ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

శాసననిర్మాణం : గవర్నరు అధికారాలు

తరువాత జరిగిన చర్చలో, ఖజానాబిల్లులు మినహా మిగతాబిల్లులను పునః పరిశీలన చేయవలసిందని రాష్ట్ర శాసనసభలకు గవర్నరు తిప్పి పంపించడానికి అధికారం కలిగివుండటానికి సంబంధించిన 175 వ క్లాజునుకూడా సభవారు ఆమోదించారు.

శాసనాల విషయంలో రాష్ట్రగవర్నరు యూనియన్ ప్రెసిడెంటుకు "వీటో" అధికారాలు వుండాలని శ్రీ బ్రజేశ్వరప్రసాద్ చాలాసేపు వాదించారు గవర్నర్లకు ఏ పరిశీలనాధికారాలు యివ్వడం ప్రమాదకరమని ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా హెచ్చరించారు

చర్చకు శ్రీ టి టి కృష్ణమాచారి సమాధానం చెబుతూ, గవర్నరు మంత్రివర్గం సలహాప్రకారంగా వ్యవహరించడను. గనక ఈ క్లాజువలన ఆయనకు సంక్రమించే అధికారాలవలన ఏమీ ప్రమాదం వుండదని వివరించారు పిమ్మట క్లాజు ఆమోదింపబడింది

తరువాత 176 వ క్లాజుపై చర్చ కేవలం నామమాత్రం; సభ్యులు ఆమోదించారు. ఖజానాబిల్లులు మినహా మిగతా బిల్లులను పునః పరిశీలనకు పంపించవలసిందిగా యూనియన్ ప్రెసిడెంటు రాష్ట్ర గవర్నరును ఆదేశించడానికి ఈ క్లాజుద్వారా అధికారం కలిగించబడింది. ఒక బిల్లును యూనియన్ ప్రెసిడెంటు ఆమోదానికి ఎంపించాలని 'రిజర్వు' చేయడానికి గవర్నరుకు అధికారం వుంటుంది అలాంటప్పుడు ఈ బిలును ప్రెసిడెంటు ఆమోదించవచ్చు లేదా తగు సవరణలు చేయవలెనని ఆదేశంతో గవర్నరుద్వారా శాసనసభకు పునః పరిశీలనకు పంపించవచ్చు ఒకవేళ ఆ బిల్లును రాష్ట్రశాసనసభ అంగీకరించిన పక్షంలో, తిరిగి దీనినికూడా ప్రెసిడెంటు పరిశీలనకు పంపించాలి.

పార్లమెంటు సమ్మతి కాకపోవడానికి సంబంధించిన అనుబంధ ఉపనిబంధనలున్న 81 వ (ఎ) క్లాజు తరువాత ఆమోదించారు. ఈ విషయంలో యూనియన్ ప్రెసిడెంటు ఎలెక్షన్‌కమిషన్ అభిప్రాయం ప్రకారం చేసే నిర్ణయం అంతిమ నిర్ణయంకాగలదు

ప్రభుత్వానికి సంబంధించిన కార్యాల ఆడిట్ రిపోర్టులను శాసనసభలో ప్రతిపాదించాలన్న 117 (ఎ) క్లాజు ఆమోదింపబడింది. దీనికిగాను అంతకు పూర్వమే … చేయబడిన 210, 211 క్లాజులు మినహాయింపబడినవి.

జర్లింటితాలకు సంబంధించిన 137 వ క్లాజుకూడా ఆమోదించబడింది.

ఢిల్లీ నగరభవితవ్యం

పిమ్మట 212 వ క్లాజుపై చర్చ ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వాధికారం కిందవున్న ప్రాంతాల పరిపాలనకు సంబంధించిన విషయాలు ఈ క్లాజులో పేర్కొనబడినవి ఈ క్లాజులోని షెడ్యూలులో పేర్కొనబడిన ప్రాంతాల పరిపాలన యూనియన్ ప్రెసిడెంట్ లేదా ఆ ప్రాంతం ఇరుగు పొరుగు రాష్ట్రప్రభుత్వంద్వారా నియమించబడే చీఫ్ కమిషనర్ లేక లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా జరుగుతుంది. ఈ ప్రాంతాల ప్రజాభిప్రాయం తెలుసుకొనడానికి యూనియన్ ప్రెసిడెంట్ ఆయా ప్రభుత్వాల అభిప్రాయాలను తెలుసుకొనవలసి వుంటుంది.

ఈ క్లాజులో సంస్థానాలకు సంబంధించిన భాగాన్ని మినహాయించాలని డాక్టర్ అంబేద్కర్ ఒక సవరణ ప్రతిపాదించారు

పిమ్మట ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా మాట్లాడుతూ ఢిల్లీ, అజ్మీర్ మేర్వార్ కూర్గు ప్రాంతాల స్థితిగతులను వివరించారు శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతాల విషయంలో ప్రస్తుతపు ఏర్పాటులలో ఎట్టి మార్పు జరగరాదని హెచ్చరిక చేశారు, డాక్టర్ పి ఎస్. దేశముఖ్ మాట్లాడుతూ అటువంటి చిన్న ప్రాంతాలను సమీప రాష్ట్రాలలో లీనంచేసి, అప్పటి ప్రజలకు స్వపరిపాలనాధికారం సిద్ధింపచేయాలని సూచించారు. ఒరిస్సా మాజీ ప్రధాని శ్రీ విశ్వనాథదాస్ మాట్లాడుతూ శ్రీ దేశముఖ్ సూచనను బలపరచారు. శ్రీ ఆర్. కె సిధ్వా మాట్లాడుతూ ఢిల్లీ పరిపాలనలో గల లోపాలను పేర్కొన్నారు

ఇంక చర్చను ముగించాలని శ్రీమతి దుర్గాబాయ్ చేసిన ప్రతిపాదన అంగీకరిస్తూ ఈ క్లాజును సభవారు ఆమోదించారు.

పిమ్మట 213 వ క్లాజును బదులు మరొక క్లాజును తగు సవరణలతో డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించారు. దీని ప్రకారం, తగు శాసనంద్వారా, కేంద్రప్రభుత్వాధికారం కిందవున్న ప్రాంతాలకు ఎన్నికలు, నామినేషన్లు వగైరాలద్వారా శాసనసభగా వ్యవహరించడానికి లేక మంత్రులు లేక సలహాదారులు వుండటానికి తగు సభ్యుల నియామకానికి ప్రభుత్వానికి అవకాశం కలుగుతూ ఈ క్లాజు తయారుచేయబడింది అంటే కేంద్రప్రభుత్వాధికారం కిందవున్న ప్రాంతాలకు శాసనసభ మంత్రివర్గం ఏర్పాటు చేయడానికి అధికారం పార్లమెంటుకు వుంటుందే కాని యూనియన్ ప్రెసిడెంటుకు వుండదన్నమాట.

దీనికి శ్రీ దేశబంధు గుప్తా ఒక సవరణ ప్రతిపాదిస్తూ కేంద్ర శాసనసభలో ఢిల్లీకి తగు ప్రాతినిధ్యం వుండాలని సూచించారు. తన ప్రతిపాదనపై దాదాపు 70 నిముషాలసేపు ఉపన్యసిస్తూ, ఢిల్లీ ప్రజల అభిప్రాయాలన్నీ అట్లా అధికారులు, ఇటు రాజ్యాంగ రచనా సంఘంవారు ఉపేక్ష చూపిస్తున్నారని ఆరోపణ చేశారు.

అప్పుడు పండిట్ నెహ్రూ కలగజేసుకొని ఈ విషయంలో ఇండియా ప్రభుత్వం అభిప్రాయాలను వివరించారు. చర్చ ముగింపు కాకముందే సమావేశం నేటికి వాయిదా పడింది.

పటేల్ హూనికపై సత్యాగ్రహోద్యమం విరమణ

అహమ్మదాబాద్, ఆగస్టు 1—

సర్దార్ వల్లభాయ్‌పటేల్ జోక్యం కలిగించుకొనడంవల్ల బుల్సార్ తాలూకాలో ప్రారంభం కావలసివున్న సత్యాగ్రహోద్యమం విరమించబడింది

సామూహిక జరిమానాల విధింపును నిరసనగా ఈ తాలూకాలో మూడు సంవత్సరాలక్రితం సర్దార్ పటేల్ స్వయంగా సత్యాగ్రహోద్యమం నడిపారు

బొంబాయి రాష్ట్రంలో జకోటా సంస్థానం విలీనం కావడంవల్ల జిల్లాల పునర్విభజనలో బుల్సార్ తాలూకా విభజించబడింది, ఇందుకు నిరసనగా సర్దార్ పటేల్ సహచరులు కొందరు మళ్లీ సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించ దలిచారు

ఈ విషయాన్నిగురించి గుజరాత్ రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘంతో ఎలాటి చేయవలసిందని శ్రీ బాబాభాయ్ పటేల్‌కు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒక ఉత్తరం పంపించారు.

నిన్న సాయంత్రం కోలాహాలంగా జరిగిన బహిరంగసభలో సర్దార్ పటేల్ ఉత్తరాన్ని చదివి వినిపించగా, సత్యాగ్రహోద్యమాన్ని వాయిదా వేయడానికి అధికసంఖ్యాకులు ఓటు చేశారు.

రోగడ జకోటా సంస్థానానికి చెందిన బుల్సార్ తాలూకాలో చేర్చబడిన తాలూకాలోని గ్రామాలు ఎనిమిదింటిని తిరిగి బుల్సార్ తాలూకాలో చేర్చడానికి బొంబాయి ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తున్నది

జకోటా తాలూకాలో చేర్చబడిన మరొక సంస్థానపు గ్రామాలనుకూడా తిరిగి బుల్సార్ తాలూకాలో చేర్పించే విషయమై బొంబాయి ప్రభుత్వంతో సంప్రదించడానికిగాను గుజరాత్ కాంగ్రెసు కార్యదర్శి నేను బయటదేరి బొంబాయి వెళ్లను

మీరు చదివినారా?

జీవిత రహస్యాలు (సుజీవితానికి) యువతి (స్త్రీలను గురించి) సంతానము (సంసారాన్ని గురించి): 500 పేజీలుగల ఈ మూడు పుస్తకాలలో మీ జీవితానికి సంబంధించిన రెండువేల విలువైన సంగతులు తెలుసుకొని హాయిగా జీవించటానికి వీటిని మీరు తప్పక చదవాలి. వెల వి.పి. ఖర్చులతోసహా రూ 7-0-0. క్రింది అడ్రస్సుకు వ్రాయుడు:— ప్రకాష్ - హైదరాబాదు-మద్రాసు.

గొప్ప వేలం పాట!

400 ఇంప్లు—ట్రక్కులు. ఫోర్డు అండ్ చెవరలెట్, ఆర్‌మియర్, వైట్‌కేకర్, కార్‌సీ క్రాపర్, గ్రాసీ, షేరాంము, మారిస్, 15 హం 18 హం 2 టన్నులు, 6 టన్నులు, ఫోర్డు అంబియన్స్ వగైరాలు. మోటారు సైకిళ్ళు. బి ఎస్ ఎ నార్టన్, ఏరియల్, ఏరిల్, ఫోల్డింగ్ ఎక్సెల్సియర్ వెలోసెట్, ఎస్‌పీడ్ వగైరాలు. ట్రైలర్లు, 2, 3, 4, 5, 20, టన్నులు, వాటరు ట్యాంకులు 3 టన్నులు, 13 హం 220 గాలన్లు. 45 గాలన్లు. చెవరలెట్, డాడ్జి వగైరాలు:— తే 10, 11, 12 ఆగస్టు 1949 లో ఉదయం 10 గం మొదలు సాయంత్రం 5 గం వరకు హెన్‌క్యాప్టర్సు డిపో కర్నాటిక్ … (డగ్లాస్) పాటర్ గ్యాసు ప్లాంట్లు. లెక్కపత్రాలు. ఇసుంగో తే 13-8-1949 దీప కరికి ఆర్డినెన్సు డిపో ఉదయం 10-30 గంటలకు వేలం వేయబడును వివరములుగల కేటలాగు ఉచితముగా లీపర్ కమీషను డిపోట్లలో, బల్లాడు యనేట, బొంబాయి ద్వారాగాని. యీ దిగువ సంతకముచేసినవారి ద్వారాగాని పొంద వచ్చును. షరతులు:— 25% సొమ్ము వెంటనే చెల్లించవలెను కొనడ 22-8-49 లోగా చెల్లించవలెను లాట్లు తే 12-9-49 దీ లోగా తీసికొని పోవలెను 858 ఆర్డినెన్సు. డిపో:— కొర్ర 21-8-49 చెల్లించవలెను లాట్లు తే 12-9-49 లోగా తీసికొనిపోవలెను. నోటు—యేలం. మోటారువైకిల్సు అమ్మకంతో ప్రారంభమగును మెస్సర్సు శంకర్ రామచంద్ర అండ్ బ్రదర్సు. గవర్నమెంటు ఆక్షనీర్సు 128, మహాత్మా గాంధి రోడ్డు పూనా—1 ఫోను నెం 2508.

ప్రకటన

నా కుమారుడు గొట్టిపాటి రామారావు వెలా వదిలేసి రోజులక్రితం పరారి అయినాడు. మూగవాడు, ఎవరిని ఏమీ చేయడు మెడకు గుండ్రని ఇత్తడిబిళ్ళ కట్టబడియున్నది ఆ బిళ్ళపై ముంగాపురంగాని. అట్టి పెనమ్మరుగాని పంపిన వారికి తగిన కూలి యివ్వబడును అని వ్రాసి యున్నది. రామారావు అని పిలిచిన పలుకును. నవ్వును. చెవుడులేదు. వయస్సు 20-21 సంవత్సరంబులు ఎత్తు 5-10" వరకు ఉండును. ఇట్టి గుర్తులుగల నా కుమారుని ఈ దిగువ అడ్రసుకు పంపినవారికి ఖర్చులిచ్చి నూరు రూపాయలు బహూకరింపబడును

ఇట్లు,
గొట్టిపాటి వీరరాఘవయ్య,
ముంగాపురం,
దివితాలూకా, కృష్ణాజిల్లా

వెంటనే డెలివరీ యిచ్చుటకు "హెచ్. ఆర్." టైపు "యం" క్లాసు రబ్బర్ బెల్టులు, పెట్టలు, నేషనల్ పరియు యితర రకములు — రకరకాల సైజులలో — సిద్ధముగా యున్నది. ఎలెక్ట్రిక్ మోటార్లు, పంపు సెట్లు, బాల్ బేరింగులు బెరింగులు. మిల్లు స్టోర్సు, — అన్ని రకములలో. నరసమైన ధరలకు లభించును

మీ అవసరములకు వెంటనే వ్రాయండి.
ఆనంద మిల్ స్టోర్సు.
58, అంబుచెట్టివీధి, మద్రాసు 1

ట్రావెలింగు రిప్రజెంటేటివులుగా పనిచేయుటకు ఆంధ్రులు వెంటనే కావలెను

మీమీ వయస్సు, విద్య, అనుభవము కావలసిన జీతము మొదలగు వివరములు తెలుపుతూ వెంటనే వ్రాయండి.

బాక్సు నెం 395 కు. కేరాఫ్ "ఆంధ్రప్రభ" మదరాసు

సవరణ

SRI BOMBAY WATCH CO,
160, HORNBY ROAD, BOMBAY

తే 1-8-1949 దినంధ్రప్రభలో ప్రచురించిన కంపెనీవారి అడ్వర్టైజుమెంటులో నెం 7013 ను. గడియారం ఖరీదు 110/-లు గాదు. రూ 107/-గా చదువుకొనవలెను

అమ్మకము!

1933 మాడల్ ఫోర్డు కారు 24 హార్సు పవర్. ఓవర్‌హాలైనది మంచి స్థితిలో పనిచేయుచున్నది. సుమారు రూ 1500/- క్రయము. వివరములకు. ఎ డి యస్ చక్రవాతారావు పిఠాపురం (వయా) మంగొండ (తూర్పు గోదావరి)

అమ్మకమునకు

విజయ ప్రెస్, గవర్నరుపేట, విజయవాడ.

యీ ప్రెస్ 10 సంవత్సరములనుండి నడుచుచున్నది యిది యిప్పుడు అమ్మదలచితిమి. కావలసినవారు పై అడ్రసుకు వచ్చి వివరములు తెలుసుకోవచ్చును ఇట్లు

1-8-49 చిరందాసు పిచ్చయ్య.

స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి సంస్కరణ

పోటీనుంచి ఉపసంహరణకు అదనపు అవకాశం

మద్రాసు, ఆగస్టు 1—

చెన్నరాష్ట్రంలో మునిసిపాలిటీ, జిల్లా బోర్డుల ఎన్నికలకు సంబంధించిన నిబంధనావళిని ప్రభుత్వం సవరించింది.

ఇప్పుడు ఈ కొత్త నియమావళిని అనుసరించి మునిసిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి ఇక మూడు రోజులకు పోలింగ్ జరుగుతుందనగా కూడా తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవచ్చు. ఇలాగ అందరు ఉపసంహరించుకోగా ఒకేఒక అభ్యర్థి మాత్రమే మిగిలితే ఎన్నికల ఉద్యోగి అతను ఎన్నికైనట్లు ప్రకటించడానికి వీలులేదు. పోలింగ్ జరగవలసిందే. అతను తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవలెనని కోర్టుకు కోరవలసి ఉంటుంది.

ఇక జిల్లాబోర్డు ఎన్నికలకు సంబంధించినంతవరకు ఏ అభ్యర్థి అయినా, పోలింగ్ తేదీకి వారం రోజులకు ముందుగా పోటీనుంచి విరమించుకోదలచిన కొత్త నియమావళిని అనుసరించి అవకాశం కల్పించబడింది. కాని ఆ విధంగా ఉపసంహరించుకునే అభ్యర్థి మాత్రం తన ధరావతు కోల్పోవలసివున్నది. ఈ విధంగా కొందరు పోటీనుండి విరమించుకున్న తరువాత ఒకేఒక అభ్యర్థి వుంటే ఎన్నికలు జరుప వలసిన అవసరంలేదని ఈ కొత్త నియమావళిలో పేర్కొనబడింది.

అనేక నియమాలను అనుసరించి ఏవ్యక్తి అయినా పోటీనుంచి ఉపసంహరించుకోదలచుకుంటే ప్రాంతీయ అధికారి 24 గంటలలోగా ఉపసంహరించుకోవలసి వున్నది. అట్లా కాకుండా ఆ తరువాత ఉపసంహరించుకుని, ఒక్క అభ్యర్థి మిగిలివున్నా, మొదట్లో అనుకున్నట్లు ఎన్నికలు జరుగవలసి వున్నది.

ఇక అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించినంతవరకు, కేవలం నామినేషన్ల కోసమే అనేకమంది అభ్యర్థులు నామినేషన్లు వేసి ఆ తరువాత విత్డ్రా కాలంలోనే ఉపసంహరించుకుంటున్నారు. ఈ ఆచారాన్ని నివారించేందుకోసం ఇలాంటి అభ్యర్థుల డిపాజిట్లో మొత్తం 25 వంతులు మినహాయించి మిగతా 75 వంతులు మాత్రమే ఉపసంహరించుకొనే సమయంలో తిరిగి ఇవ్వడానికి వీలుగా ఇందుకు సంబంధించిన నియమావళిని సవరించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్రమహాసభ ఒంగోలు తీర్మానం

భాషారాష్ట్రసమితి కార్యదర్శి విమర్శ

గుంటూరు, జులై 30—

భాషాప్రయుక్త రాష్ట్రసమితి ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ పానుగంటి వెంకటనారాయణగారు నేడొక ప్రకటన చేస్తూ ఇలా అన్నారు:

అఖిలాంధ్ర మహాజనుల ఆశయం విజయవాడ సమావేశంలో వివరించబడింది. మద్రాసుపై వాక్కులను వదలి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ఎవరు అంగీకరించరు. కాగా ఒంగోలులో సుమారు 20 మంది సభ్యులతో ఆంధ్రమహాసభవారు మద్రాసునందు వాక్కులను వదులుకొని రాష్ట్ర నిర్మాణానికి సుముఖత్వం చూపుతూ ఒక తీర్మానం చేశారు.

"ముగ్గురు సభ్యుల ఆ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటిచ్చారు. వాక్కులను వదులుకొనకుండా తక్షణం రాష్ట్రనిర్మాణం జరగాలని సూచించారు. ఆంధ్రమహాసభ కార్యదర్శి అధ్యక్షులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, ఉపాధ్యక్షులు శ్రీ గిడుగురామమూర్తి ఒంగోలులో ఆంధ్ర మహాసభ పక్షాన గావించబడిన తీర్మానానికి తాము బాధ్యులు కామని ఆంధ్రప్రజాపరిషత్తు సమావేశంలో ప్రకటించారు.

ఆంధ్రమహాసభ అధ్యక్షులు శ్రీ నేమ్మూరు ఒంగోలులో ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సభలో గావించబడిన తీర్మానం శ్రీ పట్టాభిగారి ఆమోదంతో చేయబడినదని వక్కాణించారు.

'విజయవాడ ఆంధ్రమహాసభ సమ్మేళనంలో ప్రతిపాదించబడినతీర్మానవిధానం అఖిలాంధ్ర ప్రజలతో తీవ్రముగా చర్చించిన తర్వాతనే తీర్మానించబడినది. ఒంగోలు గావించబడిన తీర్మానం డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి అభిప్రాయానికి ఇదివరకు మొదటినుంచి అభిప్రాయం ఉన్నదే గావించబడిన దగుటచే అది అఖిలాంధ్రులు చేసిన దనటానికి వీలులేదు."

శ్రీ సి. వి. రాజగోపాలాచారిగారికి వారం రోజుల విశిక్షైదు

మద్రాసు, ఆగస్టు 1—

మద్రాసు సివిల్ లిబర్టీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ సి. రాజగోపాలాచారిగారికి ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు వారం రోజుల శైదు శిక్ష విధించారు. అనుమతిలేకుండా ఒక కరపత్రాన్ని ప్రచురించారని పత్రికా శాసనం క్రింద నేరం మోపబడింది. 181 రూపాయలు జరిమానా చెల్లించకపోతే ఆరు వారాల శిక్ష విధించబడింది.

అందుపై ఆయనఅప్పీలు చెయ్యగా హైకోర్టు జడ్జీగారు 30 రూపాయలకు తగ్గించి దానిని చెల్లించకపోతే వారంరోజుల విధిక్ష అనుభవించాలని తీర్పు ఇచ్చింది.

శైలు శిక్ష అనుభవించ దగినదిగా నిర్ణయించుకున్నందున మేజిస్ట్రేటు ఆయనకు శైలు శిక్ష విధించారు.

విజయవాడ, జులై 28—

రహజాన్‌పూర్ వాస్తవ్యుడు అబ్దుల్లా బేగ్ అనే అతనిని యిదివరకే 15 మైళ్ళదూరానవున్న అద్దేపల్లి పోలీసులో జరిగిన దొంగతనం సందర్భంలో చేబ్రోలు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేశారు.

చెన్నరాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సంస్థలకు పరిహారం

కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాల ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ, జులై 31—

మద్రాసు ప్రభుత్వం త్వరలో స్వాధీనం చేసుకోదలచిన విద్యుచ్ఛక్తి సప్లయి సంస్థలకు ఎంత పరిహారం చెల్లించాలన్న సమస్యపై మద్రాసు ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వానికిమధ్య ఒక అంగీకారం కుదిరినట్లు తెలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వోద్యోగుల మధ్య జరిగిన సమావేశంలో ఈఒడంబడిక కుదిరినట్లు తెలుస్తున్నది. ఈ సమావేశానికి విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీర్ శ్రీ కె. ... ఎలక్ట్రిక్ వర్క్సు శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎ. వర్గీస్, మిస్టర్ కరంట్ ప్రభృతులు మద్రాసు ప్రభుత్వంతరఫున పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అధికారులు ప్రభుత్వోద్యోగులు చీఫ్ ఎలక్ట్రికల్ అడ్వయిజర్ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో అంగీకరింపబడిన ప్రాతికను అనుసరించి పరిహారం చెల్లించడానికి మూడు ప్రత్యామ్నాయ పద్ధతులు పాటించబడుతాయి. అందులో తన ఇష్టం వచ్చిన పద్ధతిని కైవసం పొందిన వారు పరిహారం కోరవచ్చు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించనందే వరకు ఈ ప్రణాళిక వివరాలు అతి రహస్యంగా వుంచబడతాయని తెలుస్తున్నది.

ఈ సమావేశానంతరం మద్రాసు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలం మద్రాసు ప్రభుత్వోద్యోగులతో కలిసి ఇండియా మంత్రి శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగారుతో సంప్రతించగా, ఇండియా మంత్రివర్గానికి ఈ విషయాన్ని గురించి త్వరలో తెలియపరచగలనని శ్రీ గాడ్గిల్ వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది.

తేయాకు అభివృద్ధి కేంద్ర సంస్థ

కలకత్తాలో ప్రారంభోత్సవం

కలకత్తా, ఆగస్టు 1—

ఇండియా తేయాకు వ్యాపారాభివృద్ధి సంఘం స్థానే నెలకొల్పబడిన కేంద్ర తేయాకు అభివృద్ధిసంస్థను నేడు ఇండియాప్రభుత్వం వాణిజ్యశాఖమంత్రి శ్రీ కె. సి. నియోగి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సంస్థకు శ్రీ యస్. కె. సిన్హా అధ్యక్షతన దేశంలో వివిధ ప్రాంతాలలోగల తేయాకు పరిశ్రమ ప్రతినిధులు సభ్యులుగా వున్నారు.

పాతసంస్థకంటె ఈ కొత్తసంస్థ చాలా ప్రాముఖ్యంకలదని తేయాకు పరిశ్రమ పరిశీలకులందరూ ఈ సంస్థ చేతిలో కలదని రద్దుకానున్న తేయాకు వ్యాపారాభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. కె. సేన్ వివరించారు.

తేయాకు పరిశ్రమ ప్రజలకు ఉపయోగకరంగా వుండాలంటే ప్రస్తుతపు హెచ్చుధరలు తగ్గాలని, ఎగుమతి చెయ్యబడుతున్న వరకు నాణ్యం హెచ్చాలని కొత్తసంస్థకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ కె. సి. నియోగి స్పష్టపరిచారు. ప్రస్తుతం పరిశ్రమను ఎదుర్కొంటున్న క్లిష్టసమస్యలను ఈ సంస్థ పరిష్కరించాలని అన్నారు.

పరిశ్రమను ఆవశ్యకమైన ఎరువులు మున్నగు వస్తువులు దొరకడంలేదని, కూలి హెచ్చినదని, రవాణా సౌకర్యాలు అధ్వాన్నంగానున్నాయనియిమోనని ఆయన పేర్కొన్నారు. ఎగుమతులు తగ్గాయి. అమెరికా, కెనడా మున్నగు దేశాలవారు ఇండియా తేయాకు ధరలు హెచ్చుగావున్నవని, పోటీగా పరిశ్రమ వున్నందున ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. ఈ విషయాలన్నీ పరిశీలించి కొత్తసంస్థ ఆవశ్యకమైన చర్యలు తీసుకోవలసి వున్నదని, ప్రభుత్వం పూర్తి సహాయం చేయగలదని శ్రీ కె. సి. నియోగి వివరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఇండియా తేయాకు వ్యాపారాభివృద్ధి సంఘం స్థానే మరొక సంస్థను నెలకొల్పడానికి అవసరం కింద ఇండియా పార్లమెంటులో వేసొక బిల్లును ప్రవేశపెట్టాను. ఈ అధివేశనంలోనే అది ఆమోదించబడడం, దానిప్రకారం ఈ ముఖ్యమైన సంస్థ నెలకొల్పబడడం చాలా హర్షనీయము.

ఇదివరలో తేయాకు వ్యాపారాభివృద్ధిసంఘం చేసిన కృషిని ప్రభుత్వం ప్రశంసిస్తున్నది."

దాక్షిణ భారతంలోని "యునైటెడ్ ప్లాంటర్స్ అసోసియేషన్" ప్రతినిధి శ్రీ వి. ఎస్. కాళికా మానుమాత్, వాణిజ్యశాఖమంత్రిగా శ్రీ కె. సి. నియోగి చేసినకృషికి ఈ సంస్థ కృతజ్ఞతనుకలిగి వుంది అన్నారు.

ఈ నూతన సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. సిన్హా ప్రసంగిస్తూ, తన సహచరులతో కలిసి ఎంతో శ్రద్ధతో పూర్వకంగా కృషిచెయ్యడానికి తాను ఉద్దేశిస్తున్నట్లు అన్నారు. కేంద్రప్రభుత్వంఏలక్కింతో ఈ సంస్థను నెలకొల్పింది అలక్ష్యం నెరవేరగలదనే తాను ఆశిస్తున్నానని మిస్టర్ పి. సి. బిల్ (ఇండియన్ టీ చేంబర్ ఆఫ్ కామర్సు) వక్కాణించారు.

ఈ సంస్థ కార్యకలాపాలలో కార్మికుల ప్రతినిధుల కూడా పాల్గొనగలిగేట్లు కార్యవర్గ నిర్మాణ విధానాన్ని మార్చాలని నేడు జరిగిన మొదటి సమావేశంలో తీర్మానించబడింది.

చట్టనియమావళి ప్రకారం, కార్యవర్గ సభ్యులకు శౌమ్మకివ్వబడిందేమో ప్రభుత్వం నిర్ణయించగలదని గుర్తించాలి కాని, కార్మికుల సహకారాన్ని పొందవలసి ఉంది. ఈ సూత్రం ప్రభుత్వం ప్రతినిధులలో ఒకరిని తగ్గించి ఆ స్థానే ఒక కార్మిక ప్రతినిధిని నియమించాలని ఈ సంస్థ సిఫారసుచేసింది. ఈ సందర్భంలో శ్రీ ఆర్. వెంకటరామన్ పేరు (ఇండియన్ టీ ప్లాంటర్స్ యూనియన్) మొదలైనవారి సంఘాల ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.



ఇటీవల ఢిల్లీలో దక్షిణాది మంత్రులకు సన్మానం జరిగినప్పటి చిత్రం మద్రాసు మంత్రులు శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ పెరుమాళ్‌స్వామిరెడ్డిగారలు, కేరళ యూనియన్ ప్రధాని శ్రీ టి. కె. నారాయణపిళ్లై, మైసూరు ప్రధాని శ్రీ కె. సి. రెడ్డి, కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగార్లు చిత్రంలో కలరు.

1,300 సంవత్సరాలనాటి తేరీగర్వాల్ సంస్థానం: యు. పి. లో విలీనకరణ

నరేంద్రనగర్, ఆగస్టు 1—

అతి ప్రాచీనమైన తేరీగర్వాల్ సంస్థానం నేడు యు. పి. లో విలీనమైంది. ప్రస్తుతానికి ఇది ఒక ప్రత్యేకపు జిల్లాగా పరిపాలించబడుతుంది.

1300 సంవత్సరాలనుంచి ఈ సంస్థానం కుడు వర్మాలంకార గౌరవస్థిత స్టేట్ అనేవారిలో తేరీగర్వాల్ సంస్థానం యు. పి. లో విలీనమైనట్లు యు. పి. ప్రధాని పండిట్ గోవింద వల్లభపంత్ ప్రకటించగా సభ్యులందరు హర్షధ్వానాలు చేశారు.

యు. పి. లో చేరడం సంస్థాన ప్రజల ప్రతిష్ఠ వృద్ధిపొందగలదని, కొత్త జిల్లాగా సర్వ రాజ్యాలను ప్రకాశించగలదని పండిట్ పంత్ ఈ సందర్భంలో హామీ ఇచ్చారు.

గతాన్ని విస్మరించవలసిందని, గడచిన కాలం బ్రిటిష్ పరిపాలన విధానమే పూర్తిగా దారుణ పరిణామం వుంటుందని, అందుచేత వ్యక్తులపై పగ తగదనీ ఆ సందర్భంలో పండిట్ పంత్ ప్రజానీకాన్ని ఉద్బోధించారు.

మహారాజా సందేశం

ఈ సంఘటన వివరానికి, సంతోషానికి కారణభూతమైనదని, శ్రీ బదరీనాథుని కరుణవల్ల తమకు విజయవంతంగా ఈ కృషి జరుగుతున్నదని, రాజు సంస్థాన పరిపాలనను విరమిస్తున్నప్పటికీ, ప్రజానీకానికి సర్వదా సేవచేయగలనని వివరిస్తూ తేరీగర్వాల్ మహారాజా ఒక సందేశాన్ని పంపించారు.

తేరీగర్వాల్ ప్రజలకు సర్దార్ పటేల్ సందేశం

నరేంద్రనగర్, ఆగస్టు 1—

తేరీగర్వాల్ సంస్థానం నేటితో యు. పి. లో కలిసిపోయింది. ఈ సందర్భంలో సంస్థాన ప్రజలను అభినందిస్తూ ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్ ఒక సందేశం పంపించారు.

భౌగోళికంగా, చారిత్రకంగా, ఆర్థికంగా గల సంబంధాలనుబట్టి ఈ సంస్థానం యు. పి. లో లీనంకావడం సహజంగానే వున్నది. సర్దార్ పటేల్ తమ సందేశంలో పేర్కొన్నారు. ఇందుమూలంగ భవిష్యత్తులో సంస్థాన ప్రజలు ఇతోధికంగా అభ్యుదయం చెందగలరని ఆయన ఆశించారు. ఇంకా ఇలా పేర్కొన్నారు:

"రాజకీయ దురంధరుడు, అమరవల్లభుడు, అపూర్వశక్తిసామర్థ్యాలు గల ప్రసిద్ధ దేశభక్తుడు పండిట్ గోవింద వల్లభపంత్ నాయకత్వంలోగల ప్రభుత్వం చేతిలో మీ భవిష్యత్తు భద్రంగా వుండగలదని నేను హామీ యిస్తున్నాను. సంస్థానానికి, ప్రజలు మొదటినుండి చూపిన విశ్వాసానికి అనుగుణంగా వారిశ్రేయస్సును సర్వశక్తులు వినియోగించి శ్రద్ధగా పరిరక్షించగలమని వాగ్దానం చేస్తున్నాను.

"నేను లోగడ చెప్పిన విధంగా పెద్దరాష్ట్రంలో చిన్న సంస్థానాలను కలిపివేయడం సముచితమే. అందువల్ల ఈ చిన్న సంస్థానాలు స్థానికంగా కొన్ని సౌకర్యాలను కోల్పోగలవనడంకూడా నిజమే కాని, పెద్దరాష్ట్రంలో లభించగల కొన్ని సౌకర్యాలు పొందడానికి, అనుభవం, తెలివితేటలు అభివృద్ధి చేసుకొనడానికి యిందుమూలంగా ఏలు కలుగుతుంది. తేరీగర్వాల్ ప్రజలు ప్రభుత్వ పరిపాలనలో భాగస్వాములై ప్రతిఫలం పొందగలరనే నేను ఆశిస్తున్నాను."

గంగా, యమునలు ఉద్భవించిన భూమి

తేరీగర్వాల్ సంస్థానం యు. పి. కి ఉత్తరంగా హిమాలయపర్వతాలలో వున్నది. గంగా, యమునాసదులు ఉద్భవించింది ఈ సంస్థానంలోనే. హిందూమతాధారాలకు అవశ్యం పుణ్యక్షేత్రంగా పరిగణించబడే బదరీనాథ్ దేవాలయంకూడా ఈ సంస్థానంలోనే వున్నది. బదరీనాథ్ దేవాలయాలకు సంస్థానాధిపతి. ధర్మకర్త బదరీనాథ్, కేదార్‌నాథ్ దేవాలయాల విషయంలో లోగడ సంస్థానాధిపతికి వున్న హక్కులు చెక్కుచెదరకుండా ఇక మునుముందు పుంటాయి. అయితే, ఆర్థికంగా ఇది వ్యయాలు పోషకమైనదికాదు.

ఇండియా, ఆస్ట్రేలియాల మధ్య నౌకల రాకపోకలు

ఇతోధికంగా సాగించడానికి కృషి

బొంబాయి, ఆగస్టు 1—

ఇండియా, ఆస్ట్రేలియాల మధ్య రాకపోకలు సాగించగల నౌకల సంఖ్య త్వరలోనే అధికం కాగలదని తెలుస్తున్నది. సింధియా కంపెనీవారి 1,000 టన్నుల బరువుగల "కార్పెంటేరియా" అనే నౌక త్వరలోనే బయలుదేరి ఇతర అవుకులు ఆస్ట్రేలియా చేరగలదు. తర్వాత పదిరోజులకుండా మందుకొంత్రవరచే నౌకాయానంలో ఏడు నౌకలు రెండు దేశాలమధ్య నడుపుతుందని చేరవేస్తాయి. దానికి క్రమం తప్పకుండా రాకపోకలు సాగిస్తాయి. ఇవి కాక "ఏ అండ్ ఓ" కంపెనీ వారి కొన్ని కూడా ప్రస్తుతం ఈ రెండు దేశాలమధ్య ప్రయాణాలు సాగిస్తున్నాయి. అప్పుడప్పుడు బి. ఐ. కంపెనీ నౌకలు కూడా సరుకులు చేరవేస్తున్నాయి. కార్పెంటేరియా" తరగతికి చెందిన మరొక నౌకను కూడా వచ్చే సంవత్సరంనుంచి యిందుకోసం వినియోగిస్తారు.

ఆస్ట్రేలియా తూర్పు కోస్తానుంచి ఈ నౌకలు పాయంలో అన్నిరకాల సరుకులను ప్రతినెల క్రమంతప్పకుండా ఇండియా, పాకిస్థాన్ రేవులకు తెస్తాయి, పశ్చిమ కోస్తా రేవులకు చేరవేయవచ్చునని ఇక్కడి నౌకా వాణిజ్య వర్గాలలో భావిస్తున్నారు.

కలకత్తాలో కార్మికుల కొట్లాట

ఉత్తర భాగంలో బాంబు ప్రేలుడు

కలకత్తా, ఆగస్టు 1—

ఉత్తర కలకత్తాలో నిన్న రాత్రి ఒక బాంబు ప్రేలుడు వలితంగా ఒకరు గాయపడ్డారు.

నేడు ఎంటల్లీ ప్రాంతంలో ఒక పింగాణీ ఫ్యాక్టరీకి చెందిన రెండు వర్గాల కార్మికులు సంఘర్షణలో దగా ముగ్గురు గాయపడ్డారు.

ఒకవర్గం కార్మికులు అధిక వేతనాలకై సుమారు నెలరోజుల క్రిందట సమ్మెచేయగా ఫ్యాక్టరీ మూసివెయ్యబడింది. నేడు తిరిగి దానిని ప్రారంభించినప్పుడు పనిలోనికి రాదలచిన కార్మికులను, సమ్మెలోని కార్మికులను కొట్లాట జరిగింది. పోలీసువారు వచ్చి కొందరిని అరెస్టు చెయ్యగా, పరిస్థితి శాంతపడింది.

కలకత్తాలో 30 మంది అరెస్టు

శని, ఆదివారాల సంఘర్షణలలో పాల్గొన్నవారు

కలకత్తా, ఆగస్టు 1—

శని, ఆదివారాలలో సిద్ధాన్తీసవద్ద జరిగిన కొట్లాటల సందర్భంగా 30 మంది అరెస్టుచేశారు. వీరందరు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు ముందుహాజరు పెట్టబడ్డారు. వీరిలో ఒకరు తప్ప మిగిలినవారందరు జామీనుమీద విముక్తి చెయ్యబడ్డారు.

గత రెండు రోజుల సంఘర్షణలలో ఒకరు మరణించడం, 80 మంది గాయపడడం జరిగింది.

నాగపూర్, ఆగస్టు 1—

ఇండియాలో అక్కర ఉత్పత్తి ఆవశ్యకత ఎగ్గ నానికి తక్షణమే ప్రభుత్వం తగుచర్యలు తీసుకోకపోతే వివేకనాశకాన్ని ప్రోత్సాహకంగా తప్పిపోగలవని ఈ పత్రికలో తెలిపిన ఒక విషయాన్ని ఇండియా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

చేతులుమారిన పుడ బోనస్ కూపనులు

రొక్కమిప్పించవలసినదిగా ఏలూరు తాలూకా రైతుల విజ్ఞప్తి

ఏలూరు, జులై 31—

27 వ తేదీ సాయంకాలం 5 గంటలకు పశ్చిమ గోదావరి జిల్లాకాంగ్రెసు సంఘకార్యాలయంలో ఏలూరు తాలూకా రైతులు శ్రీ వడ్లపట్ల గంగరాజుగారి అధ్యక్షతను సమావేశమైనారు. మద్రాసు ప్రభుత్వంవారు పుడ్ బోనస్‌కూపన్లు 1948 వ సంవత్సరంలో ధాన్యం అమ్మిన రైతులకు బస్తా ఒకటికి అదనంగా ఒక రూపాయ చొప్పున కొనుటకు ఒక రూపాయి ఎరువులను కొనుటకు వినియోగునట్లు కూపనులు యిచ్చారు. వరదలు కూడా ప్రభుత్వంవారు రైతులకు యిచ్చినవన్నియు వాటిని ఒకరిపద్ధతిపై మరొకరు మార్చుకొనకూడదని ఎట్టిప్రకటన చేసియుండలేదు. అందువలన రైతులు ఎరువులకొరకు వ్యవసాయిక డిపోలకు పెట్టి సమయంలో చెల్లుగా మార్చవలసిన వచ్చుటచేతను రైతులకు ఎరువులు వ్యవసాయికాలకు తగినంత దొరకకపోవుటచేతను వివిధ వెంది అమ్ముకొనుట వల్ల కూపనులు మారినవి. కాని, ఆకూపనులకు నగా డిసెంబర్ 31 వ తేదీ వరకు కూడా వానికి ఎరువులు దొరకకపోవుటచే రైతులందరు వారిని కూపనులను తాలూకా సప్లయి ఆఫీసులో యిస్తున్నారు. కొంతకాలం వుంచుకొని తిరిగి యిప్పేస్తున్నారు. కానీ ప్రభుత్వం వారు మొదట మార్చుకొనకూడదని ప్రకటన చేసివున్నచో రైతులు మార్చేవారు కారు. కనుక, ప్రభుత్వం వారు ఈ విషయాలను గుర్తించి వడలు కూపనులు రావలసిన సొమ్ము రైతులకు వెంటనే యివ్వవలసిందిగా ప్రభుత్వంవారిని కోరుతూ, తీర్మానించారు.

శ్రీ వడ్లపట్ల గంగరాజుగారి అధ్యక్షోపన్యాసం ప్రభుత్వంవద్దకు దిగువ సభ్యులతో రాయబారాన్ని పంపుటకు నిశ్చయించటమైనది.

ఈ జిల్లాలోని గాదసవర్యులు, కొమ్మారెడ్డి సత్యనారాయణ, పర్వత్రసాదరావుగారు, ఉండవల్లి సూర్యనారాయణగారు, మొటపర్తి వెంకటనారాయణగారు, చిన్నమనేని నాగయ్యగారు. ఈ రాయబారవర్గానికి కావలసిన వివరాలు సేకరించి తగు ఏర్పాట్లు చేయుటకు శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణ పర్వప్రసాదరావుగారిని కోరడమైనది.

ఈనాముల రద్దు బిల్లు

త్వరలో చెయ్యవలసిందిగా ఆంధ్రరాష్ట్ర ఈనాము రైతుసంఘ కార్యవర్గం అభ్యర్థన

విజయవాడ, జులై 27—

ఆంధ్రరాష్ట్ర ఈనాం రైతు సంఘ కార్యవర్గ సమావేశం విజయవాడ ఆంధ్రరత్న భవనంలో శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను 27 వ తేదీని జరిగింది.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికద్వారా ఈనాం రైతాంగానికి, అఖిలిండియా కాంగ్రెస్ కమిటీవారు దశాబ్దులనుండి ఇచ్చిన హామి మద్రాసు మాజీ రెవిన్యూమంత్రి ఈనాం రద్దు బిల్లు తెస్తానని యిచ్చిన హామీ కార్యరూపం దాల్చక పోవటంచేత ఈనాం రైతులలో తీవ్ర అసమ్మతి చెలరేగింది. ఈ విషయాన్ని ఎన్నో పర్యాయాలు ప్రభుత్వదృష్టికి కమిటీవారు తెచ్చినా, పెక్కుచోట్ల గత సంవత్సరం 14 వ తేదీని జరిగిన రాష్ట్ర ఈనాంరైతు మహాసభద్వారా ఈనాంరద్దుబిల్లు కనీసం జులై 1949 అసెంబ్లీలో ప్రవేశ పెట్టవలసిందిగా కోరినప్పటికీ ప్రభుత్వం యింతవరకు ఆ ప్రయత్నమే చేయనందున అసంతృప్తిని తెలియజేశారు.

ఇప్పటికయినా ప్రభుత్వం ఈనాం రైతాంగంలో చెలరేగిన అసంతృప్తిని ఈనాందార్లు – రైతులమధ్య ఏర్పడుతున్న వివాదాలనైనా గమనించి వెంటనే ఈనాం రద్దుబిల్లును ప్రవేశ పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయాన్ని గురించి అన్నిజిల్లా సంఘాలవారు వరలు జరిపి తీవ్ర ఆందోళన చెయ్యాలని జిల్లా సంఘాలవారిని హెచ్చరించారు.

1908 సంవత్సరం ఎస్టేటుల్యాండు చట్టం అన్వయించు గ్రామాలేవో ప్రకటించవలసిందిగా ప్రభుత్వాన్ని ఈ కమిటీవారు ఎన్నోసార్లు కోరినా ప్రభుత్వ మింతవరకు ప్రకటించనందున ఈనాం రైతులలో అసంతృప్తిహెచ్చి ఈనాందార్లకు — రైతులకు ఏ ఈనాములకు ఈ చట్టం అన్వయించునో, ఏ ఈనామూ గ్రామాలకు అన్వయించదో తెలియక అనేక వివాదాలు యేర్పడి కోర్టులపాలగుచేగాక ఈనాందార్ల నియంతృత్వ దౌర్జన్య విధానాలద్వారా ఏర్పడిన కాల్పులలో అనేకమంది అమాయక రైతులు బలి అయినారు కాన. ప్రభుత్వం యిప్పటికైనా ఏ ఏ ఈనాం గ్రామాలు 1908 సంవత్సరం ఎస్టేటుల్యాండ్ చట్టంక్రిందకు వచ్చునో ప్రకటించవలసిందిగా కోరారు.

ఈనాం గ్రామాలలోని నీటి వనరులు మరమ్మత్తులు జరిగించకపోగా, క్రొత్త నీటి వనరులు కల్పించడానికి ఆటు ఈనాందార్లుగాని యిటు ప్రభుత్వంగాని శ్రద్ధవహించనందున ఈనాం గ్రామాలలో నీటి వనరుల నిర్మాణానికి ప్రత్యేక నిధిని నియమించి ఈ పనికి పూనుకోవలసిందిగ ప్రభుత్వాన్ని కోరారు.

విశాఖపట్నం సాతపట్నంతాలూకా వర్లాక్కిమిడి ఎస్టేటులో శిస్తు తగింపుకు దూసారవారను. నీటి వసతులు సమానముగనుండి దరిమన్న టెక్కలి, శ్రీకాకుళం, నరసన్నపేట తాలూకాలలో పోల్చక, దూరముగ సంబంధించలేక సాంవరమ్మ ఎక్కువ నీటినిచ్చుటంగా పొంగొంత తాలూకా భూములతో పరిపోల్చవలసినదని సాని. శిస్తు తగ్గింపు ఉద్యోగులకుపై అధికారులచ్చినుంచి వ్యతిరేకులు వచ్చినవనే కారణం తెలుపుతూ ఆ ప్రకారం నిర్ణయం జరుపుతున్నట్లు తెలియుచున్నది. ఇదే నిజమైనచో ఈ విధానంవలన రైతాంగానికి చాల నష్టము కలుగగలదని, ప్రభుత్వం ఈ విషయము గమనించి ప్రస్తుతము అనుభవిస్తూ వున్న సాంకొంత తాలూకాలో పరిపోల్చి, సమంజసమైన మార్పు శిస్తు తగ్గించవలసినదిగ అభ్యర్థించారు.

చీరాల మునిసిపల్ కౌన్సిల్ ప్రథమ సమావేశం

ప్రమాణ స్వీకారం

చీరాల, జులై 30—

చీరాల మునిసిపల్ కౌన్సిల్ ప్రారంభ సమావేశం నిన్న సాయంకాలం 4 గంటలకు చైర్మన్ శ్రీ అన్నదాత నాగేంద్రుడుగారి అధ్యక్షతను జరిగింది. కౌన్సిలర్లు శ్రీయుతులు తుమ్మలూరి ఉపేంద్రగుప్త, రావుల దేవేంద్రనాథం, మార్పు నరిపున్నం, ఎర్రా నాగేశ్వరరావు, గ్రంధిసీతారామయ్యలు గుప్త, ఇటుమూరి వ్యాళేశ్వరగుప్తగార్లు ప్రమాణస్వీకారం చేశారు.

తరువాత, ఆగస్టు 14 వ తేదీనుంచి ఈ వూరిలో అమలుపరచబోవు ఆహారరేషనింగ్‌ను ఎదిరిస్తూ కొందరు పౌరులు ప్రభుత్వానికి పంపిన అర్జీలను చైర్మన్ చదివి, ఆ విషయమై చర్చను ఆహ్వానించారు. ఆశింతారులో రేషనింగ్ విషయమై పూర్తి సమాచారం తెలుపలేరని, ప్రజాభిప్రాయం తెలుసుకోడానికి తగిన వ్యవధి తమకివ్వలేదని, అందువల్ల రేషనింగ్ విషయం ప్రస్తుతం చర్చించడానికి వీలుకాదని కొంతమంది కౌన్సిలర్లు తమ అభ్యంతరాలను తెలిపారు.

మిస్టర్ ఇబ్రాహిం, రేషనింగును ప్రవేశపెట్టటం ప్రయత్నం కొరకూ తీర్మానం ప్రతిపాదించారు కాని, శ్రీ ఉపేంద్రగుప్తగారు సవరణవాలంబా చెయ్యడానికి ప్రతిపాదించగా, వీరరాఘవులుగారు బలపరచారు. ఈ సమయాన చైర్మన్‌పోటింగును పెట్టగా, ప్రతిపాదనకు అనుకూలంగా ఏడుగురు, ప్రతికూలంగా చైర్మన్‌తో సహా ఆరుగురు వోటు చేశారు. అందువల్ల సవరణయే నెగ్గబడింది.

శ్రీ రావులదేవేంద్రనాథంగారు, రేషనింగ్ విషయం త్వరితంగా ఆలోచించవలసివున్నది కనుక, ఒక ప్రత్యేక సభను సోమవారంనాడు ఏర్పాటుచెయ్యవలసిందని చైర్మన్‌కు కోరారు కాని, ప్రస్తుతం సభ ముగిసినందువల్ల ఏ ప్రతిపాదన చెయ్యకూడదని కమిషనర్ చెప్పారు.

అశేంతారి సెక్యూరిటీ పారసాటువల్ల సభ వాయిదా వెయ్యబడింది చైర్మన్ ఎన్నిక జరిగిన తరువాత, కౌన్సిల్ సమావేశం జరగడమిదే మొదటిసారి.

రేషనింగ్‌కు ఒంగోలు పట్టణ కాంగ్రెస్ ప్రాతికూల్యం

(మన విలేఖరి)

ఒంగోలు, జులై 31—

ఒంగోలు పట్టణ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం మొన్న సాయంత్రం శ్రీ పెద్దిభొట్ల రామచంద్రరావుగారి అధ్యక్షతను జరిగింది.

"మద్రాసు ప్రభుత్వంవారు అమలుపరచదలచిన్న రేషనింగ్ ప్రజల ఆహార సౌకర్యానికివిరుద్ధమేగాక పరిపోషులుయేగాక, అధికారులు అందరూ సరుకు 8. ఎక్కువ బ్లాక్‌మార్కెటు వ్యాపారానికి ఇందులను సిదితి దోహదమౌతున్నట్లు లోగడ అనుభవంవల్ల విదితమైనది. ప్రస్తుతం ఆహారధాన్యాలు సమృద్ధిగానున్న ఈ జిల్లాలో రేషనింగు ప్రవేశపెట్టడం పౌష్టికద్వారాపూర్ణ రేషనింగ్ అమలుపరచడంవల ప్రజలు అసంతృప్తి మరింత అధికం కాగలదు. అందువల్ల కాంగ్రెసు ప్రతిష్ట ప్రజాభిమానమునకు మరింత దూరము రేషనింగును తొలగింపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము" అని తీర్మానం చేశారు.

20 బస్తాల ధాన్యం జప్తు

విజయవాడ, జులై 28—

స్పెషల్ పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఓ. హెచ్. ఆర్. కాంతారావుగారు 24 వ తేదీ రాత్రి చుండూరునుండి గుంటూరుకు 20 బస్తాల ధాన్యం ఎగుమతి చెయ్యబడుతుండగా పట్టుకుని వరులను స్వాధీనపరచుకున్నారు.

గూడవల్లి శ్రీ పాండురంగ సంస్థవారిచ్చిన వారు పర్మిట్టులేకుండా ధాన్యం మరకపడుతుండగా సబ్‌ఇన్‌స్పెక్టర్ పట్టుకొని కేసు రికార్డు చేశారు.

ఇంటూరులోని దాసరి సూర్యనారాయణ, నరులు శ్రీరాములు మిల్లును సబ్‌ఇన్‌స్పెక్టర్ పరిశీలించి 18 బస్తాల ధాన్యం 7 బస్తాల సారిశ నియ్యం పట్టుకున్నారు.

పొతం వెంకయ్య అనే పామర్రు వాస్తవ్యుని వద్ద ప్రొహిబిషన్ పోలీసువారు 8 1/2 తులాల గంజాయిని పట్టుకుని కేసు పెట్టారు.

క్రొత్త ప్రత్యేక నమూనాలు!

మా గడియారములు "గంట" ఎల నూతనమైనది మాధ్యమికి క్రమము తప్పవు. ఈ క్రిందివి "జాన్‌సన్" వారి సరిక్రొత్త "గడియారములు" ఇటీవలనే దిగుమతి అయినవి ప్రతి గడియారం గ్లాస్ ప్లాస్టిక్ దాంతో అమర్చనది. సొగసైన పెట్టెలో ప్యాకింగు చేయబడినది మూడు సం॥లు గ్యారంటీ



4 జ్యూయల్స్ రేడియం లేక సాదా డైయల్ ఫ్యాన్సీ షేప సైజు 7¾" ధర—
క్రోమ్ కేసు రూ 36.0.0
రోల్డుగోల్డు రూ 48.0.0



5 జ్యూయల్స్ రేడియం లేక సాదా డైయల్స్, రోమన్ లేక అరబిక్ అంకెలు. ఫ్యాన్సీషేప సైజ్ 7¾"— క్రోమ్ కేసు రూ 37.4.0
రోల్డుగోల్డు రూ 63.8.0
[10 సం॥ గ్యారంటీ]



7 విశదమైన జ్యూయల్స్, రేడియం లేక సాదా డైయల్సు ఎంపు అంకెలు. ఫ్యాన్సీషేప్ సైజు 7¾" క్రోమ్ కేసు రూ 38.8.0
రోల్డుగోల్డు రూ 64.0.0

15 జ్యూయల్స్, రేడియం లేక సాదాడైయల్ సైజు 7¾". బ్రైట్ క్రోమ్ కేసు రూ 44.0.0
రోల్డుగోల్డు, స్టీలుబ్యాక్ రూ 49.0.0
నిండు రోల్డుగోల్డు రూ 56.0.0
రోల్డుగోల్డు (10 సం॥గ్యారంటీ) రూ 70.0.0

JOHNSON WATCH CO, (AP),
137, Cotton St, Calcutta-7.

అద్దెకు

గోదావరి రైల్వే స్టేషనుకు సమీపంలో అన్నాచిరంలో గోదావరినది గట్టున వేరి ఫ్యాక్టరీలకు, నివాసాలకు అనుకూలమైన సుమారు 1,600 చ॥ గజముల ఖాళీ స్థలం.

వివరాలకు:

"కృష్ణభవన్"

దానవాయిపేట " రాజమండ్రి

అమ్మకమునకు జనరేటర్లు గలవు:

45 కె. వాట్సు/220 వి/400 ఆర్ పి యం,
(2) 24 కె వాట్సు/80 వి/850 ఆర్ పి యం,
(3) 10 కె వాట్సు/110 వి/350 ఆర్ పి యం,

వివరములకు: సౌత్ ఇండియా ట్రేడింగ్ కంపెనీ, ఆంగ్ స్ట్రీట్, నెల్లూరు.

"శ్రీ వి. వి. వెంకటాచలం
(బ్రాంచి మేనేజరు,)
ఆంధ్రా ఇన్‌స్యూరెన్సు కంపెనీ
లిమిటెడ్, మద్రాసు.

శ్రీయుత వి. యుగంధరంగారి తే 28.7.1949దీని మద్రాసులో జరిగిన వివాహమునకు హృదయపూర్వకాభినందనలు, అభినందన సందేశములు, కానుకలు పంపినట్టియు మిత్రులకు, స్నేహితులకు, హితులకు ప్రత్యేకముగా ఇవాళ పంపుటకు వీలులేక, ఈ పత్రికా మూలకముగా వీరి కృతజ్ఞతాభివందనములు అర్పించుచున్నారు."

మెట్లు ఎక్కినంత మాత్రమున అలసిపోయేవాడు



రెజెసన్ పిల్లలయొక్క ఆకలిశక్తి తీసుకు లేదు. సన్నమైనటువంటియు, బలహీనమైనటువంటియునైన పిల్లలు దానిని తీసుకొనినచో అది వారిని బలముగాను మరియు ఆరోగ్యముగాను చేయును. అది ఎందుచేతనంటే అందులో శరీరము సులభముగా గ్రహించుకొను ఎముక, మాంసము మరియు రక్తము చేర్పించు పదార్థములు యున్నవి. తమ బలమునకు మించి పెరిగిన బాలురకు మరియు అన్ని విధములైన అశక్తి మరియు బలహీనతకు అది అవసరము. దాని మంచి రుచికి పిల్లలు ఇష్టపడుదురు.

రెజెసన్
పిల్లలయొక్క
టానిక్

శరీరమును ఆరోగ్యకరముగను, బలముగను నిర్మించును

RCT. 9-310 TL

లేఖలు

సూలాలు వడుకువారి యిక్కట్లు

అయ్యా

అఖిలభారత చరఖా సంఘం ఆంధ్రశాఖవారు యిప్పటి రాటు తప్ప యితర వారిశ్రామికులు గాని, ప్రయివేటు వస్త్ర ఉత్పత్తిదార్లుగాని స్వంత ఉపయోగానికిగాని, అమ్మకానికిగాని, ఏ విధంగాను వడుకునూలు కొనగూడదనీ అమ్మకూడదనీ వస్త్రాలు తయారు చెయ్యరాదనీ జూలై 15 వ తేదీని ఒక ఉత్తరువు జారీ చేయించారు. ఇందువల్ల యిదివరకెవ్వరు యిక్కడ తయారైన నూలు కొనుగోలు చెయ్యడంలేదు ఎరిగిరా అఖిలభారత చరఖా సంఘంవారు కూడా నూలు కొనుగోలు చెయ్యడం లేదు ఈ విధంగాయిక్కడవారు తయారు చేసిన నూలునువారు కొనకుండా యితరపారిశ్రామికులకు కొనేఅవకాశం లేకుండా చేసినందున, చిరకాలం నుంచి యిదే వృత్తి, గా గ ల ను మా రు 360 రాట్నాల వడుకువారు చాలా యిక్కట్లకు లోనవుతున్నారు. అఖిలభారత చరఖా సంఘంవారు ఈ సంగతి గమనించి, యికనుంచి యిక్కడ తయారు చెయ్యబడుతున్న నూలను వెంటనే కొనుగోలు చేయించి వడుకువారి యిక్కట్టులను తొలగించవలసిందిగా కోరుతున్నాను.

దొంతకోడూరు } ఇట్లు,
31—7—1949 } మాదుగుల సత్యన్నారాయణ

త్వరలో యువజన కాంగ్రెసు ఎన్నికలు

విజయవాడ సభలో కార్యవర్గ నిర్ణయం

విజయవాడ, జూలై 28—

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు కార్యవర్గ సమావేశం శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను విజయవాడలోని ఆంధ్ర రత్న భవనంలో జూలై 27 వ తేదీని జరిగింది.

శ్రీయుతులు వి. వి. రామజగపతి, ఎస్. బాలగోటయ్య, మైనేని రామకోటయ్య, కాకరాల కామేశ్వరరావు, జి. హనుమంతరావు (జి ఓ సి. సీవాడ్), పి. విరూపాక్షిరెడ్డి, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఉపాధ్యక్షులు) 'ప్రత్యేకాహ్వానం'పై హాజరైనారు.

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు మహాసభలు ఆగస్టు మాసంలో ఏలూరులో జరుపుటకు గత సమావేశంలో నిర్ణయించిన పిమ్మట రాష్ట్ర కాంగ్రెసు పెద్దలతో అధ్యక్ష కార్యదర్శులు జరిపిన సంప్రతింపులను ఈ కమిటీవారు పరిశీలించిన పిమ్మట ప్రస్తుతపరిస్థితులలో సభ్యులను చేర్పించకుండా మహాసభలను జరపడం మంచిది కాదని నిర్ణయించారు.

దిగువ నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం సభ్యులను చేర్పించి ప్రాథమిక, పట్టణ, తాలూకా, జిల్లాసంఘాల ఎన్నికలు జరిపించడానికి తద్వారా వచ్చు ప్రతినిధులతో రాష్ట్రమహాసభలను ఏలూరులోనే జరిపించడానికి నిశ్చయించారు.

సభ్యత్వం గడువు సెప్టెంబర్ 15 వ తేదీ వరకు. ప్రాథమిక సంఘాల ఎన్నిక, పట్టణ, తాలూకా ప్రతినిధుల ఎన్నిక సెప్టెంబర్ 25న తేదీ పట్టణ, తాలూకా సంఘాలఎన్నిక, జిల్లాప్రతినిధుల ఎన్నిక అక్టోబర్ 5 వ తేదీ జిల్లా కార్యవర్గం ఎన్నికలు రాష్ట్ర ప్రతినిధుల ఎన్నిక అక్టోబర్ 25 వ తేదీ. రాష్ట్రమహాసభలు—ఏలూరులో—నవంబర్ 14, 15 తేదీలు.

ఆగస్టు 15 వ తేదీని ద్వితీయ వార్షికోత్సవం ప్రతిపల్లెలోనూ అమితోత్సాహంతో జరపవలెనని, యువజన కాంగ్రెసు సంఘాలు, సేవకులు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పరచుకొని ప్రజాహిత సేవా విధానాలను అవలంబించాలనీ కోరుతూ తీర్మానంచేశారు.

మునిసిపాలిటీల ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మునిసిపాలిటీల యాజమాన్యంలో వైస్రేనేటీస్కూళ్లు, "పీటపరపరా ప్రవాణికలు" అమలుజరుపుట అసాధ్యమని ఈ కమిటీవారు అభిప్రాయపడుతూ, విద్యుచ్ఛక్తి ప్రవాణికలపని ప్రైవేటు కంపెనీలద్వారా మురుగుపేటి పనిని వరపరా చేయించవలసిందిగా ప్రభుత్వానికి సూచించారు.

మునిసిపల్ ప్రాంతాలలో ప్రవేశించిన యితర ప్రాంతాల బండ్లకు లైసెన్సు చెల్లించాలని ప్రభుత్వంవారు చేసిన ఏర్పాటువల్ల పట్టణేతర ప్రాంతాల రైతులు, ఇతరత్ర ప్రజానీకం చాలా నష్టం, కష్టం పొందుతున్నారు. ముఖ్యంగా విశాఖ జిల్లా శ్రీకాకుళం పట్టణం నాగావళి నది ప్రక్కనే వున్నందున పై ప్రాంతాలనుంచి వచ్చు బండ్లకు ఒక్కటే మార్గమైనందునూ (టంకురోడ్డు మీదుగా) పట్టణంలో ప్రవేశించక తప్పనిసరియగుటచే ప్రజలు యిబ్బందులకు గురిఅవుతున్నారు.

కాన ప్రభుత్వంవారు ఈ విషయమును పరిశీలించి పట్టణేతర ప్రాంతాల బండ్లకు లైసెన్సు విధానమును రద్దుపర్చవలెనని ముఖ్యముగా శ్రీకాకుళంలో వెంటనే యిట్టి పనుల్ని ఆపు చేయించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరడమైనది.

బందరులో బాలికలకు ఉన్నత పాఠశాల

స్థాపించడానికి నిర్ణయం

బందరు, ఆగస్టు 1—

జూలై 21 వ తేదీ సాయంకాలం ఆజాద్ బాలికా పాఠశాలలో పాఠశాల పాలకవర్గ పరిషత్తు సమావేశం శ్రీ ఉప్పులూరు కుమారరాజాగారి అధ్యక్షతను జరిగింది వచ్చే సంవత్సరంనుంచి ఈ స్కూలును థర్డ్ సెకండరీ స్కూలుగా మార్చుదానికి తీర్మానించారు. నిధి ఏకరణకు ఒక సంఘం నియమించబడింది.

విస్సన్నపేట, జూలై 23—

విస్సన్నపేట, సామవాటి అప్పారావు ఆయనను జీపు దొంగిలించి పోలీసులకు అప్పగించారు [illegible] 110 రూపాయలు ఎత్తుకున్నారు.

గ్రంథాలయాలకు ప్రభుత్వం గ్రాంటుల తగ్గింపు

శ్రీ పాతూరి నాగభూషణంగారి విమర్శ

ఎటపట, జూలై 31—

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు క్రింది ప్రకటన చేస్తున్నారు

"1949—50 వ సంవత్సరంలో మద్రాసు ప్రభుత్వంవారు జిల్లాబోర్డు మునిసిపాలిటీ కో-ఆపరేటివ్ ప్రైవేటు కమిటీలు గ్రంథాలయాలకు 46 000 రూపాయలు, పంచాయతీబోర్డు, మద్యనిషేధ ప్రాంతాలలోని గ్రామసంఘాల గ్రంథాలయాలకు 54 000 రూపాయలు మొత్తం లక్ష రూపాయలను విరాళ మివ్వడానికి నిశ్చయించుకొన్నట్లు విద్యాశాఖవారి గత జూన్ 22 వ తేదీ నాటి 2001 నెంబరు జి వో. ద్వారా ప్రకటించారు. గత సంవత్సరం ప్రభుత్వం బడ్జెటులో రెండులక్షల రూపాయలు ప్రత్యేకించారు.

"ఒకప్పుడు జిల్లాబోర్డు వగైరా గ్రంథాలయాలకు ఒక్కొక్కదానికిచ్చే కనీసపు గ్రాంటు మొత్తం 400 రూపాయలు ఉండేది. గత సంవత్సరం 300 రూపాయలకు దిగినది. ఈ యేడు తిరిగి దీనిని 150 రూపాయలకు తగ్గించారు. ఇటులనే పంచాయతీబోర్డు గ్రామసంఘాల గ్రంథాలయాలకు కనీసపు గ్రాంటు మొత్తాలు రు 150/-, రు 100/-, లనుండి ఈ సంవత్సరం రు. 65/-, రు. 40/-లకు తగ్గిస్తూ నిర్ణయాలు చేశారు.

"గ్రంథాలయాల కార్యకర్తలకు ఈవృత్తాంతం చాలా నిరుత్సాహం కలిగించగలదు. ఏటేటా వృద్ధికావలసిన విరాళాల మొత్తాలు ఈ విధంగా తగ్గిపోవడంవల్ల గ్రంథాలయాల వ్యాప్తికి అంతరాయం కలగడం సహజం. వాటి అభివృద్ధికి మూలకందాలైన గ్రంథాలయాలపట్ల భారత దేశంలో మున్ముందుగ గ్రంథాలయ శాసనాన్ని ఏర్పాటుచేసిన మద్రాసు ప్రభుత్వం యింతకన్న ఉదారంగా ప్రవర్తించి తన గౌరవాన్ని నిలుపుకోవలసి వున్నది. ప్రాథమిక విద్యకు కోట్లకొలది ధనాన్ని వెచ్చిస్తూ, ఇది వ్యర్థంగాకుండా స్థిరంగా కాపాడే గ్రంథాలయాల నిమిత్తం ఒక లక్ష రూపాయలను మాత్రం ఖర్చుపెట్టడంవల్ల ఉపయోగం లేదు. కనుక, ప్రభుత్వం ఈ విషయమై పునరాలోచనచేసి, తగు నిర్ణయాలను సవరిద్దుకోవలసినదిగా ఆంధ్రదేశంలోని గ్రంథాలయాల పక్షాన మనవి చేస్తున్నాను

గ్రాంటు దరఖాస్తులకు గడువు

"క్రొత్త సంవత్సరం గ్రాంటుల నిమిత్తం గ్రంథాలయాలు పెట్టుకోవలసిన దరఖాస్తులు సెప్టెంబర్ 1 వ తేదీలోపుగా జిల్లా విద్యాశాఖాధికారులకు చేరవలసి వున్నది. స్థానికంగా ఉండే రేంజి వ్యాక్సి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లద్వారా ప్రభుత్వం నిర్ణయించిన దరఖాస్తు ఫారాలను తెప్పించుకొని (ఇవి తెలుగులోనూ ఇంగ్లీషులోనూ ప్రకటించబడినవి) వీటిని పూర్తిచేసి వీలైనంత త్వరలో తిరుగు రసీదుతోకూడిన రిజిష్టర్డు టపాలుద్వారా తమతమ జిల్లా విద్యాశాఖాధికారులకు పంపడం విషయమై ఆంధ్ర జిల్లాలలోని గ్రంథాలయాల వారందరు శ్రద్ధ వహిస్తారని నమ్ముతున్నాను

"ఇందుకు సంబంధించిన వివరాలు, దరఖాస్తు ఫారాలు కావలసినవారు రెండు అణాల స్టాంపు 'కార్యదర్శి, ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం, పటమటలంక (వయా) బెజవాడ" చిరునామాకు వ్రాయవచ్చు. దరఖాస్తు ఫారం నమూనా గ్రంథాలయ సర్వస్వం 1949 జూలై నెల సంచిక 40 వ పేజీలో కలదు"

రాజకీయ బాధితులకు భూముల మంజూరు

ప్రభుత్వం ఉత్తరువులు పరస్పర విరుద్ధంగా కలవు

సత్తెనపల్లి తాలూకా సభ నిరసన

సత్తెనపల్లి, జూలై 30—

సత్తెనపల్లి తాలూకా రాజకీయబాధితుల మహాసభ తాలూకాకాంగ్రెసు కార్యాలయంలో గుంటూరు జిల్లా రాజకీయబాధితుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వసుపలేటి కృష్ణమూర్తిగారి అధ్యక్షతను నిన్న సాయంకాలం జరిగింది.

రాజకీయ బాధితుల కష్టాలనుగురించి ప్రభుత్వం వారిమొదల జాపుచున్న వివాదాలనుగురించి పలువురు ప్రసంగించారు

ప్రభుత్వం రాజకీయబాధితులకు భూములు మంజూరుచేస్తూ జారీచేసిన ఉత్తరువులు పరస్పర విరుద్ధంగా వున్నవనీ, జూన్ 11 వ తేదీన జారీచేసిన ఉత్తరువు, జూలై 15 వ తేదీని జారీచేసిన ఉత్తరువు రాజకీయ బాధితులకు పూర్తిగా వ్యతిరేకంగా వున్నవనీ, వీటివల్ల లోగడ కలుగగల అవకాశాలుగూడ పోయినవనీ ఆ ఉత్తరువులను మార్పు చెయ్యవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

సత్తెనపల్లి తాలూకా రాజకీయబాధితుల సంఘం గుంటూరు జిల్లా రాజకీయబాధితుల సంఘానికి అనుబంధసంస్థగా పనిచెయ్యడానికి ఈ సంఘంవారు ఎన్నుకొంటారు

సత్తెనపల్లి తాలూకాలోని వెంకటాయపాలెం రిజర్వు ఫారెస్టులోని బిందుజర్ల ఎక్స్‌టెన్షన్ భూములను రాజకీయబాధితులకు ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరినప్పటికీ ఇంతవరకు ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నందుకు నిరసన తెలియజేస్తూ సదరు భూములను త్వరలో మంజూరు చెయ్యవలసిందిగా కోరారు

సత్తెనపల్లి తాలూకా రాజకీయబాధితుల సంఘానికి కార్యవర్గం ఎన్నుకోబడింది

శ్రీ భీమవరపు లక్ష్మినరసింహారావుగారు అధ్యక్షులు శ్రీ నడింపల్లి సాంబశివరావుగారు కార్యదర్శి [illegible] రామారావు, [illegible] వెంకటేశ్వర్లు, ప్రభల రామకృష్ణమూర్తి, దొగ్గరపు కోటేశ్వరరావు షేక్ [illegible] సాహెబ్ [illegible] గోళ్ళమూడి [illegible] కార్యవర్గ సభ్యులు

తెలుగునాడు

కార్వేటినగరం

కార్వేటినగరంలో స్థాపించబడిన సర్వోదయ యువజనసంఘానికి జూలై 29వ తేదీ సాయంత్రం ప్రారంభోత్సవం శ్రీ ఆర్ బి. రామకృష్ణరాజా (ఎం ఎల్. సి. అధ్యక్షులు) గారి ఆధ్వర్యాన జరిగింది ఉత్సవంలో ఎందరు పుర ప్రముఖులు పాల్గొన్నారు ఇటువంటి సంఘాల ఆవశ్యకత, యువకుల కర్తవ్యాలను గురించి శ్రీ వి. ధర్మారావుగారు, డాక్టర్ కె యస్ రత్నంగారు ప్రసంగించారు. పురజనుల తరఫున ఈ సంఘాభివృద్ధికి కావలసిన సహకారమివ్వగలమని శ్రీ సుదర్శన వర్మగారు చెప్పారు. శ్రీ రామకృష్ణ రాజాగారు ప్రసంగిస్తూ, ఇటువంటి సంఘాలు గ్రామ సౌభాగ్యానికి చాలా అవసరమనీ, సంఘసభ్యులు, రాజకీయాల ప్రసక్తి లేకుండా కేవలం గ్రామాభ్యుదయాన్నే దృష్టిలో పెట్టుకొని పనిచెయ్యాలని ఆదేశించారు కార్యదర్శి శ్రీ మోహనరావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది. తదనంతరం శ్రీ రామకృష్ణరాజాగారు బంతిఆటలో పాల్గొని యువకులకు ఉత్సాహాన్ని కలిగించారు.

కావలి

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు జరుపుతున్న "భారతీయ కరణోత్సవ" సందర్భంలో జూలై 29 వ తేదీని ఈ గ్రామంలో జరిగిన సభకు శ్రీ అమడలశెట్టి వెంకటేశ్వర్లుగారు అధ్యక్షత వహించారు. పరిషత్తు ఆశయాలను వివరిస్తూ, ప్రస్తుతం విద్యార్థులు రాష్ట్రసేవకు ఏవిధంగా పూనుకొనవలెనో వివరించారు. దేశ మంతటను వ్యాపించివున్న నిరక్షరాస్యతను నిర్మూలించ దానికి విద్యార్థులు నిరంతరం కృషి చెయ్యాలని హెచ్చరించారు. శ్రీ గాజుల ఆదిశేషయ్యగారు పరిషత్తు చేస్తున్న కృషిని తెల్పుతూ, వారుచేసే హిందీ ప్రచారాన్ని ప్రశంసించారు. భారత ప్రాంతీయ భాషలన్నింటికిని మూలభాషయగు సంస్కృతము మాతృకగా కలిగి సంస్కృతపద భూయిష్ఠమగు, హిందీభాషను దేవనాగరిలిపిలో రాష్ట్రభాషగా అంగీకరించవలసిందిగాను, ఈ భాషయందే భారత రాజ్యాంగం వ్రాయబడాలనీ, విద్యాలయాలలో ఈ భాషనే బోధించాలని తీర్మానించారు.

కందుకూరు

ఈ పూరిలో అఖిలభారతీయ విద్యార్థి పరిషత్తు తరఫున ఏర్పాటు చెయ్యబడ్డ భారతీయ కరణసప్తాహ సందర్భంలో జూలై 27 వ తేదీ గాంధీ బాగ్‌లో సభ జరిగింది రాష్ట్రకాంగ్రెసు సభ్యులు జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు శ్రీ యిప్పగుంట వీరాంజనేయులుగారు సభకు అధ్యక్షత వహించారు శ్రీ గాజులపల్లి ఆదిశేషశర్మగారు హిందీ ఆవశ్యకతను గురించి ప్రసంగించారు. సంస్కృతం ఆధారంగాగల హిందీ భాషనే నాగరిలిపిలో రాష్ట్రభాషగా అంగీకరించవలసిందిగాను ఆ భాషలోనే భారత రాజ్యాంగ విధానం విరచించబడాలనీ, అట్టి భాషయందే ప్రభుత్వ వ్యవహారాలు నిర్వహింపబడాలనీ, అట్టి భాషనే విద్యాలయాలలో పఠనీయంగా నిర్ణయించాలనీ కోరుతూ తీర్మానంచేశారు.

బందరు

ఈ పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ యాజమాన్యాన జూలై 24 వ తేదీ నుంచి వారంరోజులలో భారతీకరణ సప్తాహం జరిగింది యువకులు జాతీయ సంస్కృతిని గూర్చి విరివిగా ప్రచారం జరిగించారు.

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ స్థానిక శాఖవారు సంఘచాలక్ శ్రీ ధూర్జటి సుబ్రహ్మణ్యంగారి యాజమాన్యాన వివిధ కేంద్రాలలో తమ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు

శ్రీ వి జె. శర్మగారు బందరు జగన్నాథపురంలో స్థాపించిన శర్మ నృత్య నిలయానికి జూలై 30 వ తేదీ ఉదయం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించిన శ్రీ కోంపెల్ల రామకోటేశ్వరరావు గారు, నాట్యకళా ప్రాశస్త్యాన్ని గూర్చి, దేశంలోని వివిధ నాట్యకళా భేదాలను గూర్చి కూచిపూడి వారి భరతనాట్య విశిష్టతను గూర్చి వివరంగా ప్రసంగించారు. శ్రీ యుతులు డి వి సుబ్బారావు, రాపూరు వెంకట సత్యనారాయణరావు బచ్చిరాజు నాగేశ్వరరావుగార్లు కూడా మాట్లాడారు. శ్రీ చినముత్తేవి సూర్యనారాయణగారి నాగస్వర కాలక్షేపంతో సభ ముగిసింది.

విజయవాడ

విజయవాడ దివ్యజ్ఞాన సమాజ మందిరంలో కృష్ణాజిల్లా గ్రంథాలయ కార్యవర్గ సమావేశం శ్రీ మైనేని శ్రీరాములుగారి అధ్యక్షతను జూలై 24 వ తేదీని జరిగింది జిల్లాలోవున్న గ్రంథాలయాల నివేదికలు సేకరించి వచ్చే సమావేశంలో వీటిని కార్యవర్గం ఎదుటపెట్టుటకు, అందుపై అవసరమైన కార్యక్రమాన్ని నిర్ణయించుటకు తీర్మానించారు స్థానిక గ్రంథాలయాలు, గ్రంథాలయ వారాలు, వార్షికోత్సవాలు జరిపి తమ తమ సంస్థలను అభివృద్ధి పరచాలని కోరారు. 1949-50 సంవత్సరానికి మద్రాసు ప్రభుత్వంవారు గ్రంథాలయాల గ్రాంటులు సగానికి సగం తగ్గించినందుకు తీవ్రమైన అసమ్మతిని తెలియజేస్తూ, వీరిని సప్లిమెంటరీ బడ్జెటు ద్వారానైనా, దీనిని కనీసం రెండు లక్షలకు పెంచవలసినదిగా విజ్ఞప్తిచేశారు ప్రతి తాలూకాలోను, తాలూకా గ్రంథాలయ సభలు జరిపించి వుద్యమ దోహదం చెయ్యడానికి తీర్మానించారు

భద్రాచలం

ఇటీవల ఇక్కడ జూలై 25 వ తేదీని శ్రీ ఒరిచేటి శ్రీరామమూర్తిగారి అధ్యక్షతను సమావేశమై వైశ్యసంఘాన్ని స్థాపించుకొని దిగువ సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు అధ్యక్షులు శ్రీ ఒరిచేటి శ్రీరామమూర్తిగారు, ఉపాధ్యక్షులు శ్రీ గద్దుల సూర్యనారాయణగారు, కార్యదర్శి శ్రీ వనమా వెంకటేశ్వరరావుగారు సహాయ కార్యదర్శి శ్రీ యెలిశెట్టి నాగభూషణం గారు, సభ్యులు, వనమా ఎల్లయ్య, కొండపల్లి సత్యనారాయణ, నన్నూరి సర్వేశ్వరరావు చిల్లారి లక్ష్మయ్య, దారా కోటయ్యగార్లు

సత్తెనపల్లి

జూలై 30 వ తేదీ సాయంకాలం 5 గంటలకు కరలయ్యగుప్త హైందవోన్నత పాఠశాలలో విజ్ఞాన సమితి యాజమాన్యాన సాహితీసమితి సమావేశం జరిగింది. సభకు స్థానిక 'సబ్ మెజిస్ట్రేటు శ్రీ సాగరవాలా కేసరిసింగ్ అధ్యక్షత వహించారు నవ్యాంధ్రకవులు ధర్మనాదార్య శ్రీ కొండూరి వీరరాఘవాచార్యులవారు తాను రచించిన 'అమరావతి' అనే కావ్యంనుండి కొన్ని ముఖ్యఘట్టాలు గానంచేశారు. ఆచార్యులవారి శిష్యుడు రామిరెడ్డి అనే విద్యార్థి ప్రస్తుత భారతదేశ పరిస్థితులను గురించి తాను రచించిన "శంఖారావం" అనే కావ్యంలోని కొన్ని పద్యాలు చదివారు సత్తెనపల్లి రేంజి సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్, హెడ్‌మాస్టర్ కవిగారి అమరావతి కావ్యగానపు ప్రశస్తిని గురించి ఉపన్యసించారు.

చీమకుర్తి

ఈ గ్రామంలో చీమకుర్తి దేశసేవ కాంగ్రెస్ ఆధ్వర్యాన సేవాదళాన్ని స్థాపించారు ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ పర్వతం రంగయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ గొల్లపూడి వీరాస్వామిగారు పతాకోత్సవం చేశారు శ్రీ కడవ వెంకటసుబ్బయ్యగారు సేవాదళం ఆవశ్యకతను గూర్చి విపులంగా ఉపన్యసించారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సేవాదళం ఆఫీసర్ శ్రీ జట్ల యల్లమందగారు యువకులకు శిక్షణ యిస్తున్నారు.

"ఆధునిక పద్ధతులలో సేద్యంచేసి దారిద్ర్యాన్ని నిర్మూలించండి"

బాపట్ల వ్యవసాయకళాశాల విద్యార్థులకు ఉద్బోధ

బాపట్ల, జూలై 31—

బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థుల క్లబ్బు నూతన సంవత్సర ప్రారంభోత్సవ సందర్భంలో శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు జూలై 29 వ తేదీ సాయంకాలం స్వతంత్ర భారతదేశ పునర్నిర్మాణాన్ని గురించి ఉపన్యసించారు.

ఇటువంటి క్లబ్బులను కేవలం వినోదార్థమే గాక విజ్ఞానాభివృద్ధికి కూడా వినియోగించవలెనని సూచించారు. నూతన పద్ధతులలో వ్యవసాయంచేసి దేశంలోని దారిద్ర్యాన్ని పారదోలవలసిందిగా హెచ్చరించారు. సమష్టి వ్యవసాయమో, సహకార వ్యవసాయమో చేసి నిరుద్యోగ సమస్యను ఎదుర్కోవలసిందిగా సూచించారు.

జపాన్ దేశం వికేంద్రీకరణ పద్ధతిలో వాణిజ్యంచేసి ఖ్యాతి గాంచినదనీ, మన కర్మాగారాలను, భారీ పరిశ్రమలను, వికేంద్రీకరణంచేసి గాంధీ సూచించిన గృహపరిశ్రమలకు ప్రోత్సహం వల్ల ప్రతి వ్యక్తికి జీవనోపాధి లభించగలదనీ చెప్పారు. దేశసంపదను దాణా, బిల్లాలనుబట్టి నిర్ణయించరా దన్నారు.

కాంగ్రెసువారు ఆత్మపరీక్ష చేసుకొని, గాంధీజీ రక్తాన్ని ధారపోసి ఆర్జించిన స్వాతంత్ర్యాన్ని సార్థకం చెయ్యవలసిందిగా ఉద్బోధించారు విద్యార్థులు రాజకీయాలలోను, సమ్మెలలోను పాల్గొనకుండా విజ్ఞానాన్ని సేకరించి, నిరక్షరాస్యతను నిర్మూలించడానికి, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి కృషిచెయ్యవలసిందిగా హెచ్చరించారు

క్లబ్బు కార్యదర్శి శ్రీ జి నారాయణప్పగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

దివితాలూకాలోని ప్రజల కష్టనిష్ఠురాలు

దర్యాప్తుచెయ్యడానికి కాంగ్రెసు కార్యవర్గం కృషి

చల్లపల్లి, జూలై 29—

దివితాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జూలై 24 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు అవనిగడ్డలో శ్రీ దోనవల్లి మధుసూదన రావుగారి అధ్యక్షతను జరిగింది.

ఈ తాలూకా అంతటా పర్యటనచేసి ప్రజల యిబ్బందులను తెలుసుకొని వాటిని తీర్చడానికి తగిన సూచనలుచేస్తూ ఒక నివేదికను తయారుచేసి సుమారు నెలలోపల తాలూకా కమిటీకి అందచెయ్యడానికిగాను క్రింది సభ్యులతో ఒక ఉపసంఘం నిర్ణయించబడింది

సభ్యులు:— శ్రీ పునుకొల్లు వెంకట శివరామాంజనేయులుగారు, (కన్వీనర్) శ్రీ వేమూరి నారాయణమూర్తిగారు, శ్రీ కొరిపాక వీరభద్రరావుగారు

తాలూకా కాంగ్రెసు కార్యాలయం చల్లపల్లినుంచి మోపిదేవికి మార్చడానికి తీర్మానించారు

జమాఖర్చుల పరిశీలించి అంగీకరించారు

ప్రధాన కార్యదర్శి చల్లపల్లి యస్టేటువారు దివితాలూకాలో అమ్ముతున్న భూములను గురించి ప్రభుత్వానికి పంపిన రిపోర్టును చదివి ఆమోదించారు.

చల్లపల్లి యస్టేటువారు అమ్ముతున్న భూములు కొనడంవల్ల రైతులకు కలిగిబోవు సాధకబాధకాలను గూర్చి వివరంగా కరపత్రాలు వేయించి ప్రజలకు పంచిపెట్టి ప్రచారం చెయ్యడానికి తీర్మానించారు

చల్లపల్లి యెస్టేటులోవున్న రైతుల జమీందారీ వివాద సమస్యను గురించి వివరించి నివేదిక తయారుచేసి సాధ్యమైనంత త్వరలో తాలూకా కమిటీకి అందచేయుటకుగాను దిగువ ఎన్నికలతో ఉపసంఘాన్ని నియమించారు.

ఎన్నికలు: శ్రీ దోనవల్లి మధుసూదనరావుగారు (కన్వీనర్), శ్రీ తోట వెంకట కృష్ణయ్యగారు, శ్రీ ఈడుపుగంటి వేంకటేశ్వర్రావుగారు, శ్రీ కాశీభట్ల చిదంబరరావుగారు

చల్లపల్లి యెస్టేటుకు ప్రజలకు సంబంధించిన వ్యవహారాలను గురించి ప్రభుత్వంవద్దను రాయబారం వెళ్ళడానికి దిగువ సభ్యులతో ఒక కమిటీని నియమించారు

శ్రీ పునుకొల్లు వెంకట శివరామాంజనేయులుగారు, శ్రీ యెడ్లపల్లి కృష్ణమూర్తిగారు, శ్రీ వేమూరి నారాయణమూర్తిగారు.

మార్కెట్-రేట్లు

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 3—

అమ్మకం వస్తు	రు. అ. పై.	
సవరం చిల్లరధర	74 8.0	
పాట్లా బంగారం	114 0.0	
మూపా బంగారం	1 2. 0 0	
వెండి వందతులాలు	161. 0.0	
వెండి తులం	1.11.0	
వేరుశెనగ గింజలు		
(531 పౌనులు) మెషిన్ వరకు బజారు ధర	181.0.0	
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	363.0.0	364.0.0
కొబ్బరినూనె		
(37 పౌన్లు) గలదన్ను 1 కి	31.12.0	
ఆముదం		
"తిరువత్తూరు" (500 పౌన్లు) బారువ	290.0.0	295.0.0
పంచదార		
ఉయ్యూరు (2 అందరు)	స్టాకులేదు	
పాలోప్పేట (2 అందరు)	స్టాకులేదు	
చిల్లర ధర) వీసె 1-3	1- 7-6	
బోరా (తెలుపు) (25 పౌనులు)	12- 0-0	
సుగర్ (క్యాండీ) ..	15- 0-0	
ఫ్లవర్ సుగర్ (క్యాడీ) ..	16- 8.0	
కాన్‌పూర్ (2 అందరు)	108-0-8	110-08.0

న్యూయార్కు ప్రత్తి [అక్టోబర్]

న్యూయార్కు, ఆగస్టు 1—

నేటి ఓపెనింగు	29 65
నేటి క్లోజింగు	29 67

1949 విరోధినామ సంవత్సర శ్రావణ శుద్ధ దశమి

బుధవారం ఆగస్టు 3-వ తేదీ

దశమి రాత్రి 2.0 గంటలవరకు

అనురాధ నక్షత్రం రాత్రి 11.29 గంటలవరకు

వర్జ్యం: తె| 5.1 గంటలవరకు

రేడియో

(గురువారం, ఆగస్టు 4)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు; 7.30 వంకమామిడి వీరరామయ్య (పిడేలు); 8-15 నారణ కామాక్షి (గీరావళి); 8.30 మల్లాది శ్రీరామమూర్తి (పాట); మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.0 రికార్డులు, 1.40 వాద్య సంగీతము (రికార్డులు); 1.50 తెలుగులో వార్తలు; 2.0 రికార్డులు; 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; సాయంత్రం 5.30 మల్లాది శ్రీరామమూర్తి (పాట), 6.0 స్థానిక ప్రకటనలు; వాతావరణము; 6.20 నారణ కామాక్షి (గీరావళి); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 కుందుర్తి చలపతిరావు (పాట); 8.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 8.30 శ్రోతలుకోరిన రికార్డులు; 9.30 వంకమామిడి వీరరాఘవయ్య (పిడేలు); 10-0 ముగింపు.

మద్రాసు

211.3, 31 28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7.30 టి ఎస్. బాలసుబ్రహ్మణ్యం (పాట); 8-15 రికార్డులు, 8.30 టి. ఎస్ మణి (పిడేలు).

211 3,41 32 మీటర్లలో మధ్యాహ్నం 1.0 మహిళామండలి, 1.40 సినిమా పాటలు; 2.45 రికార్డులు, 4-30 రికార్డులు; సాయంత్రం 5.30 సి కరిచిన్నపేస్వామి (నాదస్వరం), 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము, వాణిజ్య వార్తలు, 6.20 సి లీల (పాట), 7.30 రికార్డులు, 8.15 రాగం, తానం, పల్లవి; 9.30 సరోజా రామచంద్రన్ (పాట), 10-0 రికార్డులు

31,28 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు,8.30 టి ఎస్. మణి (పిడేలు); మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం;1.0 మహిళామండలి 1.50 తెలుగులో వార్తలు; 2.0 దిల్‌రూబా విలయ విన్యాసములు; 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 2.45 రికార్డులు; 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం, 4.30 రికార్డులు

60 98 మీటర్లలో సాయంత్రం 5.30 సి కరిచిన్నపేస్వామి (నాదస్వరం); 6.20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 8.15 రాగం, తానం, పల్లవి; 9.30 సరోజా రామచంద్రన్ (పాట), 10.0 సినిమా పాటలు; 10.30 ముగింపు.

ఈ ప్రశస్తమైన సువాసన టాయిలెట్ సబ్బు మామూలు బట్టలసబ్బంత తక్కువ ఖరీదైనదె అంటె మీరు నమ్ముతారా? అయినప్పుడు అన్నివిధాలా ఉత్తమమైన ఈ సబ్బును వాడక ఆ ప్రయోజనాన్ని, ఆనందాన్ని ఎందుకు పోగొట్టుకోవాలి? దీని దట్టంటి పుష్కలమైన నురుగు అలసిన నా శరీరాన్ని శుభ్రపరచి నాకెంత హాయినిస్తున్నది. ఈ 'దావి' బ్రాండు సబ్బు నూటికి నూరుపాళ్లు శుద్ధమైనది టాయిలెట్ సబ్బులు చేయబడవలసినరీతిగా మిక్కిలి శ్రద్ధగా తయారు చెయ్యబడింది ఆ బట్టలసబ్బులమాదిరి ఇందులో నూటికి 30 వాళ్ళు నీళ్ళుండవు ముందుగానే, నాకు తెలిసిఉండే కనపడ్డ సబ్బుల్లావాడి నా చర్మానికి చెరుపుచేసుకొని ఉండేవాడినికాను

నెం 1 నెం 2
'పర్ని' గాండర్
లింద (పిం)
టర్కిష్ బాత్
షేవింగ్ స్టిక్
షేవింగ్ 'రౌండ్'

నూటికి నూరుపాళ్ల పరిశుద్ధమైనదనియు, అంతు పుల్లౌష్యం చేరలేదనియు గ్యారంటీ యివ్వబడినది.

Godrej గోద్రెజ్
Turkish Bath
టర్కిష్ బాత్
గోద్రెజ్ సోప్స్ లిమిటెడ్.,
మద్రాసు : 164, బ్రాడ్వే.
కొచిన్ : 6/36. కర్వెట్.



శారీర శాస్త్రము

ఇది ఆంధ్ర హోమియోపతి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వి. యస్. నారాయణ రావుగారిచే వ్రాయబడినది ఆంధ్ర హోమియోపతి వైద్య విద్యార్థుల పాఠ్యగ్రంథము తెలుగు తెలిసిన ప్రతి వైద్యుడును చదువవలసిన ముఖ్యగ్రంథము. శారీర శాస్త్రము తెలుసుకొని వైద్యముచేయండి వెల రు. 3-0-0 లు.

అనేక చిత్రపటములతో కూడియున్నది

కొలది ప్రతులు మాత్రమే గలవు

హోమియోపతి మెడికల్ హాల్

కింతాడ కోటపాడు పోస్టు

చోడవరం, S O. - - విశాఖపట్నం జిల్లా

GOVERNMENT OF INDIA

DISPOSALS

టెండరు నోటీసు

ఇంజనీరింగు, స్టోర్సుడిపో ఆవడిలోనున్న నెం 227 ఎంపునెట్లు (8 రకములు అమెరికనమేక్) బనపనార ఎరదాలు సుమారు 36'×12"×4", రాల్‌ప్లగ్‌లు, 1" అంట్ 1½" (8, 10, 12 గేజ్) కొని తీసికొనిపోవుటకు. సీల్డు టెండర్లు, డబుల్ కవర్లలో పంపు కొనవలసినది

కవరుపైన వ్రాయవలసిన వివరము :- టెండరు నెం. ఆర్ సి యం/ కలెక్షన్ 44/యం. యస్. 2.

దాఖలు చేసుకొనవలసిన ఆఖరుతేదీ :- 23-8-1949 మధ్యాహ్నం 3 గంటలకు.

టెండర్లు బహిరంగంగా పరిశీలించుతేదీ:- 23-8-1949 సాయంత్రం 4 గంటలకు.

ఆఫర్లు వొప్పుదలకు :- 22-9-1949 తేదీవరకు గడువు గలదు.

డిపాజిటు సొమ్ము :—టెండరు విలువమీద 10% ఇంపీరియల్ బ్యాంకు/రిజర్వు బ్యాంకు/గవర్నమెంటు ట్రెజరీ/ తక్కువ లేకుండా డిపాజిటుక్రింద జతకట్టి, నవరు రశీదును టెండరుకు జతపరచవలెను బ్యాంకి డ్రాఫ్టులు, చెక్కులు అంగీకరించబడవు

అమ్మకము, ఫారము కాన్. 117 లోని నిబంధనలు, షరతుల ప్రకారము జరుగును. పీనిని ప్రతి డిస్పోజల్సు ఆఫీసులలోను చూడవచ్చును

రొఖ్ఖముగా రూ 5/- లు కట్టినచో టెండర్లకు సంబంధించిన యాదస్తు వివరములు, స్టోర్సు వివరములతోటి-సెట్లు రీజినల్ కమీషనరు (డిస్పోజల్సు) మద్రాసు, ద్వారా పొందవచ్చును. టెండరు సొమ్ము వాపసు యివ్వబడదు, టెండరు ఫారము ఇతరులకు మార్చరాదు.

రీజినల్ కమీషనర్ (డిస్పోజల్స్)
సదరన్ సర్కిల్,
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్స్,
ఎస్ప్లనేడ్, మద్రాసు.

కొన్ని షరతులపై డాక్టర్ పర్చూరే విడుదల

గాంధీ హత్యకేసు అప్పీలులో విడుదలచేయబడిన ముద్దాయి

ఇండోర్, ఆగస్టు 1— గాంధీజీ హత్యకేసులో తూర్పుపంజాబు హైకోర్టుచే విడుదలచేయబడి తిరిగి డిటెయిన్ చేయబడిన డాక్టర్ పర్చూరేను నేడు విడుదల చేశారు. కాని మధ్యభారత్ యూనియన్‌లోగల గ్వాలియర్, ఇండోర్, ఉజ్జయిని మున్నగు 8 జిల్లాలలో అడుగుపెట్టరాదని, ఈ సంస్థాన యూనియన్‌లోని మిగతా 7 జిల్లాలలోకూడా ఆయన ఎప్పుడు ఎక్కడవుండేది పోలీసులకు తెలియచేస్తూ వుండాలని మధ్యభారత్ ప్రభుత్వం ఆజ్ఞాపించింది.

శాంతికి భంగకరంగా ప్రవర్తించబోనని డాక్టర్ పర్చూరే రు 5000 లకు ఇండోరు జిల్లా మేజిస్ట్రేటుకు పూచీకత్తు వ్రాసియిచ్చారు. కుటుంబ వ్యవహారాలను సర్దుకోడానికి ఒక వారంరోజులపాటు గ్వాలియర్ వెళ్ళడానికి అనుమతి యివ్వబడినదని, తర్వాత వారాసో స్థిరనివాసం ఏర్పరచుకోవగలనని డాక్టర్ పర్చూరే మధ్యభారత్ యూనియన్ ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తున్నది

శ్రీ గంగాధర సఖారామ్ దండ్వాటే అరెస్టు వివరాలు

పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న గాంధీజీ హత్యకేసు ముద్దాయి శ్రీ గంగాధర ఎఖారాం దండ్వాటేను గ్వాలియర్‌లో ఆనవమ్మద్దంగల "మామాకా బజార్"లో పోలీసులు అరెస్టుచేశారు. ఇదే కేసులో అరెస్టు కాకుండా తిరుగుతున్న శ్రీ సూర్యదేవ్‌శర్మ, జాదవ్ గార్ల కోసం నాలుగువేట్ల పోలీసులు దాడిచేశారు.

నలగొండ జిల్లాలో ప్రశాంత పరిస్థితి

నిజాం ప్రభుత్వ ప్రకటన

సికిందరాబాద్, ఆగస్టు 1— జూలై 27వ తేదీతో అంతమైన వారంలో నల్గొండజిల్లా చాలా ప్రశాంతంగా వున్నదని, ఈ జిల్లాను వరంగల్ జిల్లాలోను పోలీసులు, సైనికదళాలు కలసి అనేక దాడులుచేసి చాలామందిని అరెస్టు చేసినారని నిజాం మిలిటరీ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

కమ్యూనిస్టు ఖైదీల చర్య

హైదరాబాద్ సెంట్రల్ జెయిలులో నిర్బంధించబడివున్న కమ్యూనిస్టులు గత బుధవారం నాడు కల్లోలాన్ని చెలరేపడానికి తీవ్ర ప్రయత్నించగా వారి ఆటలు మొదట్లోనే కట్టించబడినవి.

ఆరోజున జెయిళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్ పరిశీలనకు రాగా జెయిలు అధికారులమీద వినబడని మామూలు తెలీలను ప్రోత్సహిస్తూ కమ్యూనిస్టు ఖైదీలు ఆందోళన ప్రారంభించారట. అయితే, అధికారులు సమంజసమైన చర్యతీసుకొని పరిస్థితి అదుపులోనికి తెచ్చారట. ముమ్ముందు తగు జాగ్రత్తగా వుండడానికిగాను కమ్యూనిస్టు ఖైదీలగల ప్రతిజెయిలువద్ద ఒక సాయుధ సైనికదళం వుండబడుతుంది

కొత్త రెవిన్యూబోర్డు

నిజాం ప్రభుత్వం రెవిన్యూసభ్యుడు శ్రీ యం. శేషాద్రి నేడు కొత్త రెవిన్యూబోర్డుకు ప్రారంభోత్సవం జరిపాడు.

సుంకాల ఆదాయం

ఈ సంవత్సరం బడ్జెట్‌లో సుంకాలవల్ల హైదరాబాద్ ప్రభుత్వానికి 2 1/2 కోట్ల రూపాయలు మాత్రమే ఆదాయం రాగలదని అంచనా వేయగా, ఇప్పటి పరిస్థితినిబట్టి నాలుగు కోట్లవరకు ఆదాయం రాగలదని నేడు కస్టమ్స్ కాళోర్యోగి వెల్లడించాడు.



ముష్యూర్ గొబర్ట్ నాయకత్వాన ఫ్రెంచి-ఇండియా ప్రతినిధివర్గం ఇటీవల ఢిల్లీలో ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూతో సంభాషించిన సందర్భంలో తీయబడిన ఫోటో

ఎగుమతి సరుకులపై అమ్మకం పన్ను మినహాయింపు

రాష్ట్రాలమధ్య స్వేచ్ఛగా వ్యాపారం సాగడానికి వీలుగా ఢిల్లీ చేసిన సూచనకు చెన్నరాష్ట్రం సమ్మతి

మద్రాసు, ఆగస్టు 2— చెన్నరాష్ట్రంనుంచి ఎగుమతి చేయబడే సరుకు లన్నింటిని అమ్మకం పన్ను విధింపును మినహాయించడానికి మద్రాసు ప్రభుత్వం సుముఖంగా వున్నదని తెలుస్తున్నది. దీనికి సంబంధించిన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నేడే ఇండియా ప్రభుత్వానికి తెలియజేస్తున్నది.

ఈ మధ్యను న్యూఢిల్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రుల, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం జరిగినప్పుడు జరిగిన సంప్రతింపుల ఫలితంగానూ, ఒక రాష్ట్రం తాలూకు సరుకులు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసినప్పుడు వీటిమీద అమ్మకం పన్నును మినహాయించుచేసి, దేశం అంతటా ఒకే విధమైన అమ్మకంపన్ను విధింపు విధానం అమలు జరిగేట్టు చూడాలని కేంద్ర ప్రభుత్వం ప్రతినిధుల విజ్ఞప్తి చేయడంవల్లను మద్రాసు ప్రభుత్వంపై నిర్ణయం చేయడం జరిగిందని తెలుస్తున్నది.

వచ్చే ఆరునెలలలోను పై నిర్ణయం అమలు జరగగలదని భావింపబడుతున్నది. దీని ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు కోటి రూపాయలకు పైగా నష్టంరాగలదని అంచనా వేయబడింది.

రాష్ట్రాలకు రాష్ట్రాలకుమధ్య వ్యాపారం స్వేచ్ఛగా జరగడానికి తగు ప్రోత్సాహం యివ్వాలని ఇతర రాష్ట్రాలవారు మన దేశపు సరుకులు వాడుకొనే విదేశాల ప్రజలు అమ్మకం పన్ను చెల్లించవలసిన అవసరం లేకుండా చేయాలని ఇండియా ప్రభుత్వం పూనికతో కృషిచేస్తున్నదని అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది కూడా.

అంతే కాదు విదేశాలనుంచి మన దేశానికి దిగుమతి అగు సరుకుల మీద కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం వసూలు చేస్తున్నది గనక రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వాటిమీద అమ్మకం పన్ను వసూలు చేయడం అనేది దిగుమతి సుంకం మీద "సర్ - చార్జి" కాగలదు గనక, రాష్ట్ర ప్రభుత్వాలు విదేశ సరుకులమీద అమ్మకం పన్ను విధించడానికి కేంద్రం అనుమతి యివ్వదని కూడా తెలుస్తున్నది.

నిన్న సాయంకాలం యిక్కడ జరిగిన మూడెవిత్తుల సంఘం సమావేశంలో మద్రాసు ప్రభుత్వం ఆర్థికశాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ రాష్ట్రంనుంచి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయడానికి ఉద్దేశింపబడిన సరుకులమీద అమ్మకం పన్ను విధించరాదని కేంద్రప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వాలు అంగీకరించక తప్పదని ప్రకటించారు. దీనికి గనక రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించని పక్షంలో, తమ లక్ష్య సిద్ధికి కేంద్రప్రభుత్వం రాజ్యాంగ రీత్యా తగు విధి విధానాలను అమలు జరపగల అవకాశాలు కూడా కలవని సూచన ప్రాయంగా శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పారు.

గాంధి మహాత్ముని బోధనల విశిష్టత

తూర్పు ఆఫ్రికా నాయకుని జోహారు

బొంబాయి, ఆగస్టు 1— "గాంధిమహాత్ముడివల్ల, ఆయన ఆదర్శాలవల్ల ఇండియా ప్రజలకున్నంత శక్తి ప్రపత్తులు తూర్పు ఆఫ్రికా ప్రజలకు కూడా కలద"ని మిస్టర్ పీటర్ కోయినాంజ్ నేడిచ్చట అన్నారు. తూర్పు ఆఫ్రికా నాయకుడైన మిస్టర్ కోయినాంజ్ నిన్న నేరా ఇక్కడ చేరారు. 1934 నుంచి మహాత్మా గాంధి ప్రతిపాదించిన దౌర్జన్యరాహిత్య విధానంవల్ల తనకు శ్రద్ధాభక్తులు కలవని, భారతజాతిపిత గాంధీజీద్వారా ఇండియా, తూర్పు ఆఫ్రికాల మధ్య సాంస్కృతిక సంబంధాలు సుదృఢంగా నెలకొన్నవని తన విశ్వాసమని ఆయన పేర్కొన్నారు

మిస్టర్ కోయినాంజ్ గౌరవార్థం బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు సంఘం ఏర్పాటుచేసిన స్వాగత సభలో ప్రసంగిస్తూ ఆఫ్రికన్ యువకులకు విద్యార్థి వేతనాలు యివ్వగలమని భారతప్రభుత్వం చేసిన సూచనకు హర్షం ప్రకటించారు ఇండియా అభివృద్ధిని ఆఫ్రికనులు శ్రద్ధగా గమనిస్తున్నారని, ఆసియా, ఆఫ్రికా ఖండాల ప్రజలు సువ్యవస్థమైన ఐక్యభారత వర్షం తమకు నాయకత్వం వహించగలదని ఆశిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

తూర్పు ఆఫ్రికాలో నివసించే ఆఫ్రికనులకు, ఇతరులకు మధ్య ఆర్థికంగా అమితమైన వ్యత్యాసం కలదని, నేర్పరితనమైన యూరోపియన్ నెలకు 600 పౌనులు, సంపాదిస్తుంటే భారతీయుడు 400 షిల్లింగులు, ఆఫ్రికన్ 50 షిల్లింగులు మాత్రం సంపాదించ గలుగుతున్నారని ఆయన వివరించారు నేర్పరి కాని ఆఫ్రికన్ నెలకు 10 షిల్లింగులు మాత్రమే సంపాదించ గలుగుతున్నాడని, వారిలో బహుభార్యాత్వం అధికమని, ఒక్కొక్కరికి 40 నుండి 60 మంది వరకు భార్యలు వుంటారని చెప్పారు

మిత్రరాజ్యసమితి వయోజనవిద్యాకేంద్రం

మైసూరులో స్థాపనకు నిర్ణయం

బెంగుళూరు, ఆగస్టు 1— మిత్రరాజ్యసమితి వయోజన విద్యాబోధన సంస్థకు మైసూరు కేంద్రంగా ఎన్నుకోబడినదని ఈ కేంద్రంలో త్వరలోనే వయోజన విద్యాబోధన సాగింపబడగలదని తెలుస్తున్నది

వయోజన విద్యాబోధన సంపర్కంలో మైసూరు సంస్థానం సాధించిన [illegible] ఈ నిర్ణయం చేయడానికి కారణమని అంటున్నారు.

అధికాహారోత్పత్తి సాధనకు రాష్ట్రాలకు, సంస్థానాలకు శ్రీ దౌలత్‌రామ్ విజ్ఞాపన

న్యూఢిల్లీ, ఆగస్టు 1— ఆహారపదార్థాల దిగుమతుల విషయమై ఇండియా ప్రభుత్వం చేసిన నిర్ణయం తిరుగులేనిదనీ, ఏ ప్రాంతంలోనైనా అనూహ్యమైన ప్రతికూల పరిస్థితులు యేర్పడితే తప్ప. రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలు అధికోత్పత్తికీ, అధిక ధాన్య సేకరణకు పట్టుదలతో పాటుపడాలనీ ఆహారశాఖామంత్రి శ్రీ జైరాందాస్ దౌలత్‌రామ్ నేడిక్కడ ప్రారంభమైన రాష్ట్ర సంస్థానాల ఆహార మంత్రుల సమావేశంలో హెచ్చరించాడు

1951వ సంవత్సరం నాటికి, పెక్కురాష్ట్ర సంస్థానాలు అధికోత్పత్తిని సాధించి మిగులు ప్రాంతములై, అప్పటికి తరుగు ప్రాంతములుగా విరిగిపోయిన ప్రాంతాల అవసరాలను తీర్చగలవనే తాను ఆశిస్తున్నట్లు కూడా ఆహారశాఖ మంత్రి అన్నాడు.

వివిధ ప్రాంతాలలోని ధాన్యసేకరణ పద్ధతులు, రేషనింగ్ పద్ధతులు ఒకే విధంగా వుండాలని నొక్కి వక్కాణిస్తూ, ఈ విషయమై, తగు విధానములను చెయ్యడానికి ఒక సంఘాన్ని నియమించాలని ఆహారశాఖ మంత్రి సూచించాడు

తదనంతరం జరిగిన దర్బలో ఆహారోత్పత్తి శాఖ కమిషనర్ ప్రసంగిస్తూ అధికోత్పత్తికి నిర్ణయించిన పరిమాణాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించినవా, అని ప్రశ్నించాడు.

శ్రీ దౌలత్‌రామ్ ఇంకా ఈ విధంగా అన్నాడు.

"1948 సెప్టెంబరులో ఆహార శాఖామంత్రుల సమావేశం ముగిసినపిమ్మట రెండు ముఖ్యమైన సంఘటనలు జరిగినాయి

"మొదటిది—కంట్రోల్సు తిరిగి విధించిన తర్వాత, మనం పదినెలల అనుభవాన్ని గడించాము ఏ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కంట్రోల్సును విధించామో, ఆలక్ష్యసాధనకై తీసికో తగుచర్యలను ఈ అనుభవందృష్ట్యా నిర్ణయించుకోవాలి ఏమైనాసరే, 1951 సంవత్సరంనాటికి తిండిగింజల దిగుమతులను విరిచివెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించడం రెండవది మన ఆహారోత్పత్తి, ఆహారసేకరణ ప్రణాళికలను సంబంధించినంతవరకు ఇది అతి ముఖ్యమైన నిర్ణయం

"తిండి గింజల దిగుమతుల మూలంగా మన విదేశమారకపు సౌకర్యాలు తగ్గిపోతున్నాయి దేశంలో వుత్పత్తిని హెచ్చించడంవల్లనే, ఈ సమస్య పరిష్కారం కాగలదు యుద్ధంవంటి ఆపాంతర పరిస్థితి యేర్పడినప్పుడు, తిండి గింజలకు విదేశాల దిగుమతులపై ఆధారపడితే, మనం నిస్సహాయతకు లోను కావలసివస్తుంది ఓడకేవులకుకూడా ఇండియా చాలా మొత్తాన్ని ఖర్చు పెట్టుతున్నది అందువల్లనే తిండి గింజల దిగుమతులకు 1951 నాటికి స్వస్తి చెప్పాలని ప్రభుత్వం నిర్ణయించింది ఈ ఆశయం సాధించడానికి మిగులు రాష్ట్రాలు తరుగు రాష్ట్రాలు కూడా చాలా కృషిచెయ్యవలసివున్నది ఇండియాలోని వివిధ ప్రాంతాలు ఈ సందర్భంలో ఎంతెంత ఉత్పత్తి చెయ్యవలసివుంటుందో, ప్రభుత్వం తాత్కాలికంగా నిర్ణయించింది

'ప్రధాని పండిట్ నెహ్రూ ఇటీవల రేడియో బ్రాడ్‌కాస్ట్ ప్రసంగం అధికోత్పత్తి కార్యక్రమానికి ఎక్కువ దోహదమిచ్చింది ప్రతి ప్రాంతం కూడా నూటికి 15 వంతుల చొప్పున అయినా అధికాహారోత్పత్తిని సాధించగలదని నా విశ్వాసం

అధికాహారోత్పత్తి విషయంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన కమీషన్ పరిణామాలను గురించి మిరిక్కడ చర్చించవచ్చు కొన్నికొన్న ప్రాంతాలలో మేము నిర్ణయించినదాని కంటె, అధికంగానే వుత్పత్తి కావచ్చు

"కంట్రోల్సు తిరిగి విధించబడిన పిమ్మట నుంచీ, ఎక్కువమందికి రేషన్లను సరఫరా చెయ్యవలసివచ్చింది తిండిపదార్థాల పాలీవరణలు 13 కోట్ల 10 లక్షలు అంటే వీరికి ఆహార పదార్థాలు కంట్రోలు ధరలకు లభ్యమౌతున్న మాట వీరిలో దాదాపు ఆరుకోట్లమంది పట్టణ ప్రాంతాల నివాసులు. ఈ విధంగా పారిశ్రామిక కార్మికులకు, పట్టణ ప్రాంతాలలోని మధ్యతరగతి ప్రజలకు కంట్రోలు ధరలకు ఆహారపదార్థాలు లభ్యమౌతున్నవి.

తూర్పుపంజాబ్, బొంబాయి, చెన్నరాష్ట్రాలు పట్టణప్రాంతాలవారికి సరఫరా చెయ్యబడే బియ్యం ఖరీదు సగానికి సగం తగ్గించబడింది అయితే యుద్ధపూర్వపు ధరలనుబట్టి చూస్తే ఇప్పటి ధరలు చాలా ఎక్కువే. గోధుమ ధరలుకూడా ఇలాగే తగ్గించబడినాయి

"ఆహార ధాన్యాలకు సమంజసమైన ధరలను నిర్ణయించడం యింకా సాధ్యం కాలేదు ప్రపంచమంతటా కూడా ఆహార ధాన్యాల ధరలు తగ్గిపోతున్నవి. వచ్చే రెండు సంవత్సరాలలోను మనం దిగుమతి చేసుకోవలసిన తిండిగింజలు చాలా తక్కువ ధరలకే లభ్యంకావచ్చు అయితే దీని పర్యవసానంగా దేశంలోని ధరలను కూడా మార్చడానికి వీలులేదు పైపెచ్చు ఈ ధరలను సమంజసమైన విధంగా స్థిరీకరించ తలపిన ఆవశ్యకత కూడా వున్నది. ఈ సమస్య అన్నిటిని జాగరూకతతో పరిశీలించ వలసి వున్నది.

వివిధ ప్రాంతాలలో ధాన్యసేకరణ రేషనింగ్ పద్ధతులు ఒకే విధంగా వుండేటట్లు చూడాలి ఈ విషయమై విచారణలు చెయ్యడానికి కొందరు మంత్రులతో ఒక సంఘాన్ని నియమించడం అవసరం.

"ఉపాహారోత్పత్తికి కూడా రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలు కృషిచేస్తూ అలా వుత్పత్తి చెయ్యబడే ఉపాహారాన్ని పట్టణవాసులకు సరఫరా చెయ్యాలి ఉపాహారోత్పత్తి పరిశోధనసంఘం ఈ సందర్భంలో ఒక ప్రణాళికను సిద్ధపరచింది దానికి రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అవసరం బియ్యానికి బదులు ప్రజలు గోధుమను వాడేటట్లు చేసే పక్షంలో చాలా బియ్యం మిగులుతుంది దీనిని ఎలా సాధించాలో, సభ్యులు యోచించాలని నా విజ్ఞప్తి.

"స్వయంసమృద్ధి లక్ష్యాన్ని సాధించాలంటే, ఆహారపదార్థాలు ఏమాత్రం వ్యర్థ పుచ్చకూడదు రేషన్ దుకాణాల ద్వారా న్యాయమైన ఆహారపదార్థాలు సరఫరా చెయ్యబడేటట్లు చూడాలి"

రాష్ట్ర ప్రతినిధుల అభిప్రాయాలు

శ్రీ దౌలత్‌రామ్ ప్రసంగం ముగిసిన పిమ్మట సి. పి. ప్రధాని మాట్లాడుతూ, కంట్రోల్సును సాధ్యమైనంత త్వరలో తొలగించడం మంచిదని. తమ రాష్ట్రంలో అటు తీవ్రమైన కంట్రోలు విధానానికి, ఇటు స్వేచ్ఛా వాణిజ్యానికి మధ్యమ మార్గాన్ని అనుసరించడం జరుగుతున్నదని వక్కాణించాడు.

బొంబాయి ఆహారశాఖా మంత్రి ప్రసంగిస్తూ ప్రజలకు తిండిపెట్టి ఇన్‌ఫ్లేషన్‌ను తగ్గించడమే ఆహార విధానలక్ష్యం కావాలని అన్నాడు

వచ్చే సంవత్సరం జరుగగల అధికాహారోత్పత్తికి అనుగుణంగా బొంబాయిరాష్ట్రానికి తిండి గింజల కోటాను తగ్గించిన విషయమై, ప్రసంగిస్తూ, వచ్చే మే నెలలో పంటలు కోతకువచ్చిన పిమ్మటనే ఈ విషయాన్ని పరిశీలించవచ్చుననీ, అధికోత్పత్తికి తాము చేతనైనవంతా చేస్తున్నామనీ, అయినప్పటికీకూడా అవసరమైనట్లయితే కేంద్రప్రభుత్వం తమకు తోడ్పడవలసివుంటుందనీ ఆయన అన్నాడు.

చెన్నరాష్ట్రంలోకూడా అధికాహారోత్పత్తిని సాధించడానికి తాము అమితంగా కృషి చేస్తున్నామనీ, చెన్నరాష్ట్రంలోని ధరలు తక్కినప్రాంతాలకంటె చాలా తక్కువనీ రేషనింగ్ విషయంలో కేంద్రప్రభుత్వ విధానానికి అనుగుణంగా తాము నడుచుకోగలమనీ మద్రాసు ఆహారశాఖామంత్రి అన్నాడు

తిండి గింజల దిగుమతులను విరిచి వెయ్యడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించినందుకు బీహార్ ఆహార శాఖామంత్రి హర్షించాడు.

కమిషనర్ ప్రశ్న

అధికాహారోత్పత్తి విషయంలో ఆయాప్రాంతాలకు కేంద్రప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలను వారు ఆమోదించారా, లేదా, తదనుగుణంగా తమ ఆహారవిధానాలను రూపొందించుకొనడానికి వారు సన్నద్ధులౌతారో తెల్పియజెయ్యాలని ఆహారోత్పత్తి శాఖ కమిషనర్ శ్రీ ఆర్. కె. పాటిల్ కోరాడు.

ఇటీవలనే తాను ఆహారపదార్థాల రేషనింగ్‌ను హెచ్చించడామనీ, అందువల్ల 1950 వ సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు కావలసి వుంటుందనీ పశ్చిమ బెంగాల్ ఆహారశాఖామంత్రి అన్నాడు.

కరువుల ఆగమనంవల్ల తమ అవసరాలు హెచ్చినవనీ, అధికోత్పత్తి కృషిలో కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని తాము అర్థిస్తున్నామని అస్సాం ఆహార మంత్రి అన్నాడు.

తిండిగింజలకు దిగుమతులకు స్వస్తిచెప్పడం తమ అభిమతమే అయినా, కేంద్ర ప్రభుత్వం తోడ్పాటుతో పల్లె ప్రాంతాలలోకూడా రేషనింగ్‌ను అమలుపరచడం విమర్శనీయమని యు. పి. ఆహార మంత్రి అన్నాడు.

అన్నిరాష్ట్రాలలోను ఒకేవిధమైన కంట్రోలు విధానాన్ని అమలుపరచాలని తూర్పు పంజాబ్ ఆహారమంత్రి తెలియజేశారు.

వచ్చే సంవత్సరం లక్షటన్నులకంటె ఎక్కువ ఆహార పదార్థాలను తమ రాష్ట్రం ఎగుమతిచెయ్యడం సంశయాస్పదమని ఒరిస్సామంత్రి ప్రకటించాడు.

కేరళ యూనియన్ అభ్యర్థన

ఇండియాలోకెల్లా కేరళ యూనియన్ చాలా తరుగు ప్రాంతమనీ, 12 ఔన్సుల రేషన్ ప్రకారమైతే, తమకు దాదాపు 5,80,000 టన్నుల తిండి గింజలను ఎగుమతి చెయ్యవలసి వుంటుందని కేరళ యూనియన్ ఆహారమంత్రి వక్కాణించాడు

హైదరాబాద్, కాశ్మీర్, మధ్యభారత్, మైసూరు, రాజస్థాన్, పాటియాలా ఆహారశాఖ మంత్రులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు

1950 వ సంవత్సరపు ఆహారవిధానాన్ని గురించి, 1950—52 సంవత్సరాలలో ఆహార పదార్థాల సంపకానికి సంబంధించిన ప్రాథమిక ప్రణాళికలను గురించి పరిశీలన జరిపే నిమిత్తం కొందరు మంత్రులతో ఒక సంఘాన్ని నియామకం వాతకం తగ్గించే నిమిత్తం విచారణ జరపడానికి కొందరు వుద్యోగులతో మరొక సంఘాన్ని ఈ సమావేశం నియమించింది

15 రాష్ట్ర సంస్థానాల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశం రేపు కూడా జరుగుతుంది అధిక ఆహార మంత్రి డాక్టర్ ఖాన్ సాహెబ్ అధికాహారోత్పత్తి కమిషనర్ శ్రీ ఆర్. కె. పాటిల్ నేటి సమావేశానికి హాజరైనారు

ప్రపంచ బ్యాంకినుంచి ఇండియాకు ఋణం

త్వరలోనే లభించగలదని అధికారుల హామీ

వాషింగ్టన్, ఆగస్టు 1— అభివృద్ధి కార్యక్రమం కోసం ఇండియా కోరిన అప్పు విషయమై ప్రపంచబ్యాంకి త్వరలోనే నిర్ణయం తీసుకొనగలదని నేడిచ్చటి బ్యాంకు అధికారులు తెలియజేశారు

ఇండియా వాయిదారవర్గ నాయకుడు మిస్టర్ కీర్‌రాయ్ ఈ మధ్య ఇక్కడ లేనందున సంభాషణలు తాత్కాలికంగా విరిచిపోయినవని వరల్డ్ బ్యాంకి అధ్యక్షుడు మిస్టర్ యూజీన్ ఆర్. బ్లాక్ విలేకరులతో అన్నారు మిస్టర్ కీర్‌రాయ్ లండన్ నుంచి బుధవారం తిరిగి వస్తారు

ఈ సంభాషణలు ఎప్పటికి ముగిసేది మిస్టర్ బ్లాక్ స్పష్టపరచలేకపోయినా రాయ్ తిరిగి రాగానే బ్యాంకి అధికారులు ఈ సందర్భంలో చురుకుగా ఏమి చేయగలరని ఆయన వెల్లడించాడు బ్యాంకి అధికారులుమాత్రం ఈ విషయమై త్వరలోనే తుదినిర్ణయం చేయబడగలదని హామీ యిచ్చారు

రైలు ఇంజన్లు, బీహారులో బొకారోవద్ద నిర్మించనున్న థర్మల్ విద్యుచ్ఛక్తి కర్మాగారానికి యంత్రాలు, ఆహారోత్పత్తి కోసం జంజర్ను సాగులోకి తేవడానికిగాను గడ్డిదున్నులను నిర్మూలించగల యంత్రపరికరాలు ఇండియా అమెరికాలో కొనడానికి వీలుగా ప్రపంచ బ్యాంకి అప్పుయివ్వాలనే విషయంపై ప్రస్తుతం సంభాషణలు కొనసాగుతున్నాయని మిస్టర్ ఆర్. బ్లాక్ తెలియ జేశారు.

ఈ సంవత్సరం ప్రారంభంలో మిస్టర్ సేర్ నాయకత్వాన ఇండియాలోని అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించడానికి ప్రపంచబ్యాంకి ఒక ప్రతినిధివర్గాన్ని పంపింది. ఈ ప్రతినిధివర్గం మార్చిలో అమెరికాకు తిరిగి వెళ్ళింది. అప్పటినుంచి వాషింగ్టన్‌లో ప్రపంచ బ్యాంకి ఇండియాకు ఋణం యిచ్చేవిషయమై సంభాషణలు జరుగుతున్నాయి.

బొంబాయి వెండి, బంగారం మార్కెట్

మరి 15 రోజులపాటు వ్యాపారం జరగదట

బొంబాయి, ఆగస్టు 1— బొంబాయి బులియన్ అసోసియేషన్ వారు తమ వ్యాపారాన్ని ఆపివేయడానికి ఇదివరలో అనుమతించిన కాలపరిమితిని మరి 15 రోజుల పాటు పొడిగించడానికి బొంబాయి ప్రభుత్వం అనుమతించింది. గత నెలలో బొంబాయి బులియన్ మార్కెట్‌లో విపరీత విపత్కర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించినఫలితంగా ఈ సంస్థ తన వ్యాపారాన్ని కట్టివేసింది

అసోసియేషన్ కంట్రాక్టులకు సంబంధించి నూతన బైలాస్‌ను తయారుచేయడానికిగాను ఒక ఉపసంఘాన్నికూడా నియమించారు. వీటికి ప్రభుత్వామోదంకూడా పొందవలసివుంటుంది. ఇక ముందు బులియన్ మార్కెట్‌లో విపరీత విపత్కర పరిస్థితులు ఏర్పడడానికి అవకాశంలేకుండా తయారుచేయబడు ఈ బైలాస్‌తో పై ఉపసంఘంవారు ఒకటి రెండు రోజులలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కలుసుకుంటారని తెలుస్తున్నది.

ప్రకటన

కృష్ణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్ - వుయ్యూరు

మేము తయారుచేయు వాణ్యమగల సి ఓ 2 (సోడా) గ్యాసు సరసముగు ధరలకు విక్రయించుటకు సిద్ధముగ నున్నదని తెలుపుటకు సంతసించుచున్నాము. వివరములకు వెంటనే వ్రాయండి:

(సం) యం. సీతారామారావు, జనరల్ మేనేజర్.

పూవు మీ అదృష్టము చెప్పగలదు



ఏ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదో, ఏ సంశయమైన దర్యగురించైన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే. ఒక పోస్టుకార్డుపైన మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది వేళ వివరమున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుడు.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, అనిష్టములు, జీవితమార్గము, మీ వ్యవహారములో మీకు జయమూ కలుగును, మీ ఉద్యోగము విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, ఇతర దేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మా ద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మానవాలికగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం). దుష్టగ్రహము లెవైన వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపుదు చేయగలుగును. వివరములు మా పూచీపైన పంపబడును మేము పంపిన జోస్యము మీకు తృప్తిగా నుండని యెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు

Shree Swami Satyanarain Jyotish Ashram (A P M), Hoshiarpur.

సహజ సౌందర్యం

నెలకొంది ప్రియ ప్రతినం కామినియా ఆయిల్ ఉపయోగించి వారి శిరోజాలు పొందడాన్ని పెంపొందించ గలుగుతున్నారు అది వింతగా లు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది మెదడుకు చలవనిస్తుంది బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్ (రిజిస్టర్డ్)

ఉచిత సాంపిల్‌కి గాను ఒక అణా స్టాంపు పంపండి

ఆటో దిల్ బహార్ (రిజిస్టర్డ్)

మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్‌కిసాకు 4 అణాలస్టాంపు పంపండి. అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుతుంది.

సోల్ ఏజెంట్లు: ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

కుష్టు * బొల్లి

కజ్జిరా మేహవర్ణపు, తెగ, సకాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం ఓ. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

గనోక్యాన్

అన్నిపెగలకు గంటలలోగుణము

[illegible] రాజమండ్రి

నెరసిన కురులులేకుండా చేసికొనండి

రంగులను వాడకండి: ఆయుర్వేదరీత్యా శాస్త్రీయంగా తయారుచేసిన మా సువాసన నూనెను ఉపయోగించండి. మీ నెరసిన కురులు అరవై ఏళ్ళ పర్యంతం నల్లగా నిగనిగలాడుతూ వుండేటట్లు చేసుకొనండి. మీ దృష్టి దక్కవబడుతుంది. మీ తలనొప్పి తగ్గుతుంది కొంచెంగా మాత్రమే నెరిస్తే రు 2-8-0లు విలువచేసే సీసాను కొనండి. అంతకంటె ఎక్కువ నెరిస్తే రు. 3-8-0 సీసా కొనండి. తల చాలాభాగం నెరిస్తే ఆయిదు రూపాయల సీసా కొనండి మందు పనిచెయ్యకపోతే రెట్టింపు ఖరీదు వాపసు.

SHRI INDRA PHARMACY (109) P O Begusarai (Monghyr)

హిందీ నేర్చుకొండి.

మీరు చదవను, వ్రాయను, మాట్లాడను ట్యూటరు లేకుండానే "Self Hindi Teacher" ను చదివి సులభముగా హిందీ నేర్చుకొనవచ్చును. ఖరీదు రూ. 3/- పోస్టేజి అదనం 0-7-0.

అడ్రస్సు ఇంగ్లీషులో పంపవలెను.

DEEN BROTHERS, ALIGARH-17.

మొటిమల నివారణ

3 రోజులలో క్రిమి వినాశనం

నిక్సోడర్మును (NIXODERM) మొదటిసారి ఉపయోగించేసరికే, మొటిమలన్నీ అద్భుతంగా మాయమైపోతాయి సెటాత్రి నిక్సోడర్మ్ ను (NIXODERM) ఉపయోగించండి. మీ చర్మం తిరిగి మృదువుగా, పరిశుభ్రంగా తయారౌతుంది. కొత్తగా సృష్టించబడిన ఈ నిక్సోడర్మ్ (NIXODERM) చర్మంమీద పనిచేసి, మొటిమలు, కురుపులు, పుండ్లు, తిట, తామర, వాపు మున్నగు వాటికి కారణభూతమైన క్రిములను సంహారిస్తుంది. మీ చర్మంలో సూక్ష్మరంధ్రాలలో నివసించే సూక్ష్మ క్రిములను యిది పారదోలినప్పుడే మీకు చర్మవ్యాధులనుంచి విముక్తి కలుగుతుంది కాబట్టి, నేడే మీ కెమిస్టునుండి నిక్సోడర్మ్ (NIXODERM) ను సంపాదించండి నిక్సోడర్మ్ (NIXODERM) మొటిమలను పోగొట్టి, మీ చర్మాన్ని మృదువుగా, పరిశుభ్రంగా చేయగలదన్న హామీపై అమ్మబడుతుంది గుణం కనిపించనిచో, ఖాళీ ప్యాకేజిని తిప్పి పంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది.

Nixoderm చర్మ వ్యాధులకు

నిక్సోడెర్మ్

WANTED candidates (both sexes) to be trained as Signallers Telegraph & Wireless Operators etc. with scholarship Appointment secured Apply with stamps to Superintendent V TELEGRAPH & WIRELESS SCHOOL (Regd) HO Quilon or Branches Trichur Calicut Karaikudi and Tuticorin

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the 'Indian Express" Press. Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

★ ★ ★

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd No M 3938

సంపుటి 12 సంచిక 182

6 పేజీలు వెల :: ఒక అణా

మద్రాసు గురువారం 4-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

801414

దేశాభ్యుదయ కృషి

—5 వ తేదీని నెహ్రూ సమీక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

ఆగస్టు 5 వ తేదీని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ జరపగల పత్రికా విలేఖరుల గోష్ఠిలో స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి నేటివరకు ఇండియాలో దేశాభ్యుదయ సాధనకై జరిగిన కృషిని ఆయన సమీక్షిస్తాడని తెలుస్తున్నది. (యు పి ఐ)

సర్దార్ పటేల్

చికిత్సకొరకు త్వరలో బొంబాయి ప్రయాణం

బొంబాయి, ఆగస్టు 3—

ఇండియా ఉప ప్రధాని సర్దార్ పటేల్ తగు చికిత్స పొందడానికిగాను కొద్ది రోజులలోనే బొంబాయి రాగలరని తెలుస్తున్నది. బొంబాయి ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ గిల్డర్ ఈ మధ్యను సర్దార్ జీని సందర్శించి, చికిత్స విషయమై కొన్ని సూచనలు చేశారట

మద్రాస్ మంత్రులపై ఆరోపణల సంయుక్త విచారణ ప్రారంభం

ప్రధాని కుమారస్వామి రాజా, ప్రకాశం పంతులుగార్ల సమష్టి పరిశీలన

కోటీశ్వరుడు కావడానికి సులభ మార్గం

న్యూయార్క్, ఆగస్టు 1—

"కోటీశ్వరుడు కావడం ఎలా" అన్న విషయంపై ఉత్తమ లేఖను వ్రాసినవారికి పది డాలర్లు బహుమతి ఇవ్వగలమని న్యూయార్క్ నుంచి ప్రకటించబడే "మాజీ సైనికుల" పత్రిక ఒకటి నేడు ప్రచురించింది

మలయాలోని బ్రిటిష్ హైకమిషనర్

సింగపూర్, ఆగస్టు 3—

ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్ హైకమిషనర్ మాల్కొంమాక్డొనాల్డ్ నేడు హాంగ్‌కాంగ్ నుంచి సింగపూర్‌కు తిరిగివచ్చారు.

పది ఆరోపణలు మాత్రమే కలవట

విచారణలో తమ ఉభయులకు ఏకాభిప్రాయం తప్పక కుదరగలదనే మద్రాస్ ప్రధాని ఆశాభావం

మద్రాసు, ఆగస్టు 1—

మద్రాసు ప్రధాని శ్రీ పి. యస్. కుమారస్వామిరాజాగారు, మాజీ ప్రధాని శ్రీ ప్రకాశంపంతులుగారు మధ్యాహ్నం మూడు గంటలకు సెక్రటేరియట్‌లో ప్రధాని కార్యాలయంలో సమావేశమై, కొందరు మద్రాసు మంత్రులపై ఆరోపణలకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్ళను, ఇతర పత్రాలను సంయుక్తంగా పరిశీలించడం ప్రారంభించారు.

ఈ సమావేశానికి పూర్వం ప్రధాని కుమారస్వామిరాజాగారు పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ, కళా వెంకటరావుగారిపై ఆరోపణలు ఉపసంహరించబడ్డా యన్నవార్తకు సంబంధించిన ఇండియా ప్రధాని నెహ్రూ పంపిన "టెలిగ్రాం" పొరబాటు పొందుపరచబడిన లేఖ ఒకటి నేటి ఉదయం ప్రకాశంగారు తనకు పంపించారని అందు మీదట అందులో ప్రస్తావించబడిన కొన్ని అంశాలను వివరించవలసిందని అభ్యర్థిస్తూ తాను హై కమాండ్‌కు ఒక తంతివార్తను పంపించానని అన్నారు.

తనకు అందజేయబడిన ఆరోపణల జాబితా అనుబట్టి శ్రీ కళా వెంకటరావుగారిపై ఆరోపణలు ఉపసంహరించబడ్డటు తాను భావించానని ప్రధాని వివరీకరించారు కాని, నేటి ఉదయం శ్రీ ప్రకాశం పంతులుగారికి పండిట్ నెహ్రూ దగ్గర నుంచి వచ్చిన తంతివార్త, ఈ విషయానికి సంబంధించినంతవరకు అంత స్పష్టంగాలేనందువల్ల హై కమాండు వివరణనుకోరడం సముచితమని తాను భావించానని ప్రధాని వివరించారు. హై కమాండ్ దగ్గర నుంచి జవాబు రావడంలో కొంత విలంబన అయినా ఈలోగా ఇతరమంత్రులపై ఆరోపణలకు సంబంధించిన పత్రాల పరిశీలనను తాను, ప్రకాశంగారు సంయుక్తంగా కొనసాగించ వచ్చునని ప్రధాని శ్రీ కుమారస్వామి రాజాగారు అన్నారు.

శ్రీ కళా వెంకటరావుగారిపై ఆరోపణలకు సంబంధించినంతవరకు ప్రధానికి, ప్రకాశంగారికి మధ్య అభిప్రాయభేదా లున్నందున పత్రాల పరిశీలన మధ్యలో ఆగిపోవచ్చుకదా? అని ఒక విలేకరి ప్రశ్నించగా, అట్టి ప్రతిష్ఠంభన ఎన్నడూ ఏర్పడదని వివరిస్తూ శ్రీ కుమారస్వామి రాజాగారు ఇలాఅన్నారు: కొందరు మంత్రులపై చేయబడ్డ కొన్ని ఆరోపణలను గురించి విచారణ జరగవలసి వున్నదనే అంశాన్నిగురించి ప్రకాశంగారు నేను ఇదివరకే ఏకీభవించాము. ఈ ఆరోపణలకు సంబంధించిన ఫైళ్ళు అన్నింటిని పరిశీలించి మా సిఫారసులను తుదినిర్ణయంకోసం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి పంపడమే మా కర్తవ్యం "నేను ఏమీ తుదినిర్ణయం చేయబోవడంలేదు అలా నిర్ణయించడానికి నాకు అధికారంలేదు నేను ప్రకాశంగారికి అన్ని పత్రాలూ చూపిస్తాను అందుకు సంబంధించిన సంగతులన్నింటిని తెలియపరుస్తాను ఇద్దరం కూర్చొని చర్చించుకుంటాము అంతే"

పది ఫిర్యాదులు

పత్రికా విలేకరుల మరికొన్ని ప్రశ్నలకు ప్రధాని సమాధానంచెబుతూ, కొందరు మంత్రులపై జరిగిన ఆరోపణలు పది మాత్రమే వున్నవని, వీటిని తగు పరిశీలనతో అరడజనుగా తేల్చ వచ్చునని అన్నారు

"శ్రీ ప్రకాశంగారి మీద కూడా ప్రత్యారోపణలు వున్నవా?" అని ఒక విలేకరి ప్రశ్నించగా వున్నవని సమాధానం చెబుతూ ఒక అడవి ప్రాంతాన్ని కౌలుకు ఇవ్వడానికి సంబంధించినదే ఆరోపణ అని అన్నారు

అయితే తన మీద కూడా ఆరోపణ వున్నప్పటికీ శ్రీ ప్రకాశంగారు మీతో కూర్చుని ప్రభుత్వ పత్రాలను పరిశీలించడం మంచిదంటారా? అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ ఇలా చేయడంలో తప్పు ఏమీలేదని అన్నారు కొన్ని ఫైళ్ళు, రిపోర్టులను తాము పరిశీలించి కొన్ని విషయాల్లో వాటిలో వున్న సంగతులను ఒక నివేదికగా తయారుచేసి కాంగ్రెసు హైకమాండ్‌కు పంపించడమే తమ కర్తవ్యమని ఇంక ఈ విషయంమీద అంతిమనిర్ణయ బాధ్యత కాంగ్రెసు హైకమాండ్‌దేనని కూడా వివరించారు

'శ్రీ కళా వెంకటరావుగారిమీద చేయబడిన ఆరోపణలు ఉపసంహరించబడినట్లు మీకు ఎందువలన భావించగలిగారన్న' ప్రశ్నకు సమాధానం చెబుతూ తాను న్యూఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీతో సంప్రతించినప్పుడు "పరిపాలనా నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులను మాత్రమే" విచారించాలని [illegible] ఆరోపణలు [illegible] కమ్యూనిస్టు [illegible] [illegible] జరిగిందని అన్నారు

"అలా అయితే మీకు ఎవరి [illegible]"

[మిగతా 6 వ పేజీలో]

"ఏ మంత్రిపై ఆరోపణలను కొట్టివేయడం జరగలేదు"

ప్రకాశంగారికి పండిట్ నెహ్రూ వర్తమానం

మద్రాసు, ఆగస్టు 2—

మద్రాసు మంత్రివర్గ వ్యవహారాలలో ఏ మంత్రిమీద ఆరోపణలు రద్దు చేయబడలేదని శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి తంతివార్తకు సమాధానంగా పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు టెలిగ్రాంద్వారా తెలియజేశారు.

శ్రీ ప్రకాశం పంతులుగారు సర్దార్ వల్లభాయి పటేల్‌కు క్రింది విధంగా ఒక టెలిగ్రాం పంపారు

"మీరు కోరిన విధంగా జూలై 18 వ తేదీన మీకు, కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి కొందరు మద్రాసు మంత్రులపై గల ఆరోపణల పట్టిక యిచ్చాను శ్రీ కళా వెంకటరావుగారిపై గల ఆరోపణలను లిస్టులో నేను ఉపసంహరించినట్లు ఒక దినపత్రికలో ప్రకటింపబడినది.

ఆయనపైగల ఆరోపణలను లిస్టులో చేర్చక పోవడానికి కారణం అవి రాజకీయ స్వభావం కలిగివుండటమేనని ఆవార్తల' పేర్కొనబడినది. ఇది అసత్యం. ఆ ఆరోపణలను నేను మీ కిచ్చిన లిస్టులో 7, 8 అంశాలుగా వివరించాను. వాటికి ఎదురుగా శ్రీ కళా వెంకటరావుగారు "లేదు" అని వ్రాసి వాటిని గురించి విచారణ చేయనవసరం లేదని ప్రధాని (శ్రీ కుమారస్వామిరాజా)ని కోరారు. అయన (శ్రీ కళా వెంకటరావు) పై చేయబడిన ఆరోపణలు చాలావాటిని రాజకీయ స్వభావం కలవికావు. విచారణకోసం ఎంపికచేసిన అంశాలలో అని వుండటంవల్ల, మునిసిపాలిటీలను రద్దుచేయడం, ఆదే స్వభావంగల యితర ఆరోపణలను మాత్రం విచారించ నక్కరలేదని వర్కింగ్ కమిటీ తీర్మానంలో పేర్కొనబడినది, మీరుగాని, వర్కింగ్ కమిటీగాని శ్రీ కళా వెంకటరావుపైగల ఆరోపణలను తొలగించినట్లయితే దయచేసి తంతిద్వారా తెలియచేయ్యండి"

ఈ టెలిగ్రాం కాపీలు పండిట్ నెహ్రూ, డాక్టర్ రాజేంద్రప్రసాద్, మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్ గార్లకు కూడా పంపబడినాయి. దీనికి పండిట్ నెహ్రూ క్రింది సమాధానం పంపారు

'మీరు సర్దార్ పటేల్‌కు పంపిన తంతివార్త చేరింది ఏ వ్యక్తి మీదగల ఆరోపణలు రద్దుచేయబడలేదు వర్కింగ్ కమిటీ తీర్మానం పూర్తిగా మీకు వర్తింపచేయబడింది. దానిని పత్రికలలో కూడా ప్రకటించాము. మునిసిపాలిటీలను రద్దుచేయడంవంటి ఆరోపణలను ఈ విధంగా విచారించదగినవికావని వర్కింగ్‌కమిటీ భావించింది రాష్ట్రీయ స్వపరిపాలనకు సంబంధించిన వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడం వుచితంగాదని కూడా భావించింది ఈ సిద్ధాంతాన్ని అనుసరించి ఏ ఆరోపణను ప్రస్తుత విచారణకు తగినదిగా వర్కింగ్ కమిటీ ఎంచింది"

పై రెండు టెలిగ్రాంలను నేడు ప్రకాశంగారు పత్రికలలో ప్రకటనార్థం విడుదలచేస్తూ కొందరు మంత్రులపై తాను చేసిన ఆరోపణల సందర్భంలో విచారణ చేస్తున్న మద్రాసు ప్రధాని శ్రీ పి. యస్. కుమారస్వామిరాజాగారిని ఈ సాయంత్రం తాను కలుసుకోగలనని తెలియజేశారు

కృష్ణాజిల్లాలో పోలీసు జులుం

ఫిర్యాదుల విచారణకు పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ ప్రయాణం

మద్రాస్, ఆగస్టు 3—

కమ్యూనిస్టుల పీడను నిరగడ చేయడంలో కృష్ణాజిల్లాలో పోలీసులు కొన్నిచోట్ల మితిమీరి వ్యవహరిస్తున్నారనే ఆరోపణల దర్యాప్తుకుగాను ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా జారీచేసిన ఉత్తరువుల ప్రకారం పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ జె దేవసహాయం నేడు విజయవాడ బయలుదేరివెళ్లారు

కలకత్తాలో దౌర్జన్యాలు చేసిన గుంపుపై పోలీసు కాల్పులు

కలకత్తా, ఆగస్టు 3—

దక్షిణ కలకత్తాలో నేటి సాయంత్రం రుస్సారోడ్డులో ఒక గుంపును చెదరగొట్టడానికి పోలీసువారు మొట్టమొదట బాష్పవాయు ప్రయోగంచేసి, ఆటుపిమ్మట తుపాకి కాల్పులు చేశారు.

హాజ్రా పార్కులో కమ్యూనిస్టులు సభ జరుపుతూ వుండగా, పార్కులోనుంచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలను చేస్తుపెడుతున్నా రని ఒక యువకుని పోలీసు అరెస్టుచేశారు

అందుపై, సభలోని కొందరు వచ్చి పోలీసులపై పడ్డారు పోలీసువారు బాష్పవాయు ప్రయోగం చేసినప్పటికీ, వారు చెదరిపోలేదు. ఇద్దరు పోలీసు ఆఫీసర్లు, ఏడుగురు పోలీసులు గాయపడ్డారు పిమ్మట అదుపులేక తుపాకి కాల్పులు చెయ్యగా గుంపు చెదరిపోయింది అయితే, కాల్పులవల్ల ఎవరు గాయపడలేదని తెలుస్తున్నది.

గుంపులోనివారు ట్రాముల పై దాడిచేశారు రెండు ప్రభుత్వ బస్సులకు నిప్పుపెట్టారు అదనపు పోలీసుదళాలువచ్చి ఆ ప్రాంతంలో గస్తీ తిరుగుతున్నాయి ప్రస్తుతం పరిస్థితులు అదుపులోనే వున్నాయని ప్రకటించబడినది

ఈ ఘటనపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం క్రింది ప్రకటన చేసింది "మంగళవారం సాయంత్రం హాజ్రాపార్కులో కమ్యూనిస్టులు ఒక సభ జరిపారు ఆ సభలో దౌర్జన్యాన్ని ప్రోత్సహిస్తూ ఉపన్యాసాలు యివ్వడమేకాక, విద్వేషాన్ని ప్రేరేపించే కరపత్రాలు విరివిగా పంచబడినాయి. నిషిద్ధసాహిత్యం అమ్ముతున్న ఒక బాలుని పోలీసులు అరెస్టుచేశారు ఇది జరగగానే గుంపు పలుచోట్ల పోలీసు లేకుండా ఉపయోగిస్తున్న కొయ్యసామానును విరగగొట్టి తగలబెట్టారు పోలీసులపై తీవ్రంగా రాళ్లు విసిరారు. ఇద్దరు పోలీసు అధికారులు, 7 గురు కానిస్టేబుళ్ళుగాయపడగా వారిని ఆసుపత్రికి చేర్పవలసివచ్చింది దీనిపై పోలీసులు బాష్పవాయు ప్రయోగించారు అయినా గుంపులు పోలీసులపై దాడులు చేస్తూనే వున్నాయి అందుచేత గుంపులను చెదరగొట్టడానికి ఆరు బారులు తుపాకులు కాల్చవలసి వచ్చింది ఈ కాల్పులవలన ఎవరూ గాయపడలేదు తర్వాత గుంపులు వీధిలో చేరాయి కొంతసేపు ట్రాములు, బస్సులు ఆగిపోవలసి వచ్చింది రెండు ప్రభుత్వ బస్సులకు నష్టం కలిగింది. అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడినది రాత్రి 8 1/2 గంటలకు అంతా ప్రశాంతంగా వున్నట్లు వార్తవచ్చింది"

పశ్చిమబెంగాల్ తాత్కాలికప్రధాని శ్రీ యస్ ఆర్ సర్కార్, ప్రజలను హెచ్చరిస్తూ నేరాల ప్రకటన చేశారు కపటమయూలలో ఉద్రేక, విద్వేషాలను ప్రోత్సహించి వ్యవహారాలను సాధించుకొనగోరే వుంటరి మూకలను ఎదుర్కొనేందుకు దేశభక్తులు వెళ్లి కోరేవారంతా ప్రభుత్వానికి తోడ్పడాలని ఆయన కోరారు. "స్వరతంత్రపోరాటానికి వ్యక్తిని వాడు [illegible] దానికి పోరైన వాతావరణం దేశంలో [illegible] మధ్య చేసిన విజ్ఞప్తిని అందరు మనసులో వుంచుకో వాలి" అని ఆయన పేర్కొన్నారు.

హౌరాలో బ్యాంకు దోపిడీ

ఇద్దరు ఒక బ్యాంకి శాఖకు హౌరా బ్రాంచిపై ముసుగు వాయుధులైన బెంగాలీ యువకులు దాడిచేసి రివాల్వర్లతో ఉద్యోగులను బెదరించి రు 15000 లు వగదు ఎత్తుకొని పారిపోయారు.

వారు ఒక టాక్సీకారులో బ్యాంకికి దగ్గరలో గేటుదగ్గరగల కావలివానిపై కాల్చగా అతని కాలికి గాయం అయింది వెంటనే లోపలికి వచ్చి గత్తి డబ్బు తీసుకొని అదేకారులో పారిపోయారు.

పోలీసులు వెంటనే దుండగులకు వెళ్ళింది తరిమి పగరం సివార్లలో వారు ఉపయోగించిన వదలిపోయిన టాక్సీని పట్టుకున్నారు దోచుకున్న సొమ్ము యావత్తు కారులో విడిచిపోయిన ఒక పెట్టెలో దొరికింది దానిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంలో ఇంకా ఎవరిని అరెస్టుచేయలేదు

లండన్, ఆగస్టు 3—

అట్లాంటిక్ ఒడంబడికలో చేరిన రాజ్యాలకు చెందిన సైనికులకు శిక్షణ ఇవ్వడంలో సైనిక సహాయం కార్యక్రమం రిక్యా రోడ్డవడే నిమిత్తం వేలాది అమెరికన్ సైనిక శాస్త్రవిదులను యూరప్‌కు రానున్నారని నేడిక్కడ అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది

కొన్నిరకాల ఆయుధాల ప్రయోగం విషయంలో యూరోపియన్ నిపుణులకు అమెరికాలో శిక్షణ యివ్వబడవచ్చునని కూడా తెలుస్తున్నది.

చైనా యుద్ధంలో కొత్త ఘట్టం

క్వాంటుంగ్, క్వాంగ్సీ రాష్ట్రాలపై కమ్యూనిస్టు సైన్యాల విజృంభణ

యుద్ధ పరిస్థితిపై కొమింటాంగ్ నాయకులతో ప్రెసిడెంట్ లీ సుంగ్ జెన్ సమాలోచనలు

కాంటన్, ఆగస్టు 2—

చైనాలో వరిపంటకు ప్రసిద్ధికెక్కిన రాష్ట్రం హూనాన్‌గుండా దక్షిణాదిపై ముట్టడి జరుపుతున్న కమ్యూనిస్టు సైన్యాలు తాత్కాలికంగా ఆరాష్ట్రం రాజధాని చాంగ్షాను విడదొక్కి, నేడు రెండు దక్షిణరాష్ట్రాల పరిహద్దులను సమీపిస్తున్నవి. ఇవి నేషనలిస్టు సైన్యాలవశంలోగల కీలకమైన క్వాంటుంగ్, క్వాంగ్సీ రాష్ట్రాలు.

కాంటన్‌కు 200 మైళ్ల పైన కొంతదూరంలో గల స్వీయవన్ వద్ద పోరు ప్రారంభమైనట్లు తెలుస్తున్నది.

కమ్యూనిస్టుదళాలు నేషనలిస్టుల వశంలో గల మూడురాష్ట్రాలలో త్వరలో ప్రవేశించడం ఇప్పుడు సాధ్యమవి, దానితో అంతర్యుద్ధంలో నూతన ఘట్టం ప్రారంభం కాగలదని సైనిక పరిశీలకులు అంటున్నారు

కమ్యూనిస్టుదళాలు లియెన్‌హాంనుంచి తూర్పు దిశగా ముట్టడి జరుపుతున్నవని ఇక్కడ వెలువడిన పత్రికవార్తలు తెల్పుతున్నవి లియెన్‌హా ప్రదేశం తైవాన్గానికి, రోడ్లకు కీలకమైన జంక్షన్ హెంగ్యాంగ్‌కు సమీపంలో కలదు. లియెన్‌హాంనుంచి కమ్యూనిస్టుదళాలు, కియాంగ్సీ సరిహద్దు సమీపానగల యుంగ్సిన్ పట్టణం దిశగా పురోగమిస్తున్నవి

కమ్యూనిస్టుదళాల లక్ష్యాలు బహుశా కాంటన్, క్వెలిన్‌లు అయివుంటాయి

క్వెలిన్‌నగరం క్వాంగ్సీరాష్ట్రం రాజధాని నగరం. ఇది యాక్టింగ్ ప్రెసిడెంట్ లీసుంగ్‌జెన్ జన్మస్థలం నేషనలిస్టు సైన్యాధ్యక్షుడు పై యుంగ్షీ కూడా ఇక్కడివాడే

రెండవ యుద్ధరంగానికి నేషనలిస్టుల యత్నం

కాంటన్, ఆగస్టు 1—

ఆగ్నేయ చైనా అనేక స్థానాలలో చైనీస్ కమ్యూనిస్టులు "రెండవ యుద్ధరంగాన్ని" ప్రారంభించవచ్చునని ఒక చైనీస్ నేషనలిస్ట్ ప్రభుత్వ ప్రతినిధి నేడు అన్నారు

సైనిక నాయకులతో లీ సమాలోచనలు

ప్రెసిడెంట్ లీసుంగ్‌జెన్ నిన్నరాత్రి సైనిక పరిస్థితి గురించి చర్చించడానికి ఉన్నత సైనిక నాయకులతో సమావేశం జరిపారు ఆచర్చలలో జరిగిన నిర్ణయాలు బహిరంగపరచబడలేదు

కమ్యూనిస్టులు విడదొక్కిన చాంగ్షానగరానికి, కాంటన్‌కు నడుమ రేడియో టెలిఫోన్ ద్వారా సంబంధం ఏర్పడింది

చాంగ్షాకు వాయవ్యదిశలోగల యుంకింగ్‌నగరమునుంచి నేషనలిస్టు సైన్యాలు రైలుబండిపై తిరోగమనం చేశాయి

"కమ్యూనిస్టులందర్రాలు" యిచ్చాను రెండవరోజు మిస్సునట్లు తెలియవచ్చింది ఇది చాంగ్షా దక్షిణానగల ముఖ్యమైన రైలు జంక్షన్

సైబీరియానుంచి వచ్చిన జపాన్ యుద్ధ ఖైదిల పేచీలు

టోకియో, ఆగస్టు 2—

సైబీరియానుంచి స్వదేశానికి తిరిగి వస్తున్న జపనీస్ యుద్ధ ఖైదీల మూలంగా చిక్కులు ఏర్పడుతున్నట్లు జపాన్‌లో పెక్కుచోట్లనుంచి వార్తలు వస్తున్నవి.

దక్షిణ జపాన్‌లోని మైజురురేవులో 2,000 మంది యుద్ధ ఖైదీలు నాలుగు రోజులనుంచి ఓడనుంచి దిగమని—తమ పేరు ఊరు నెంబరు మాత్రమే చెప్పవలె' వున్న ప్రశ్న పత్రాలను పూర్తిచెయ్యాలని పట్టుపట్టుతున్నారు

ఓడ కెప్టెన్, నావికులు తోడ్పాటు కలిగించుకొనవని హామీనివ్వేవరకు మరొక ఓడలోని యుద్ధ ఖైదీలుకూడా క్రిందకు దిగిపోమని భీష్మించుకు కూర్చున్నారు

పోలీసుల నిర్బంధంలోవుంచిన ఇద్దరు ఖైదీల విడుదలకోసం నిన్న జరిగిన ఒక ప్రదర్శనలో పాల్గొనడానికి అనుమతి మాకునుంచి వచ్చిన 250 మంది యుద్ధఖైదీలు యోకహామా దగ్గర నిన్న రైలునుంచి దిగిపోగా పోలీసులు వారిని క్యోటోదగ్గర తిరిగి బలవంతాన రైలు ఎక్కించారు.

వాల్‌పోస్టర్ల కేసులో మరి 25 గురి అరెస్టు

టోకియో, ఆగస్టు 2—

కోబ్‌లోని కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలోని 25 గురిని జపనీస్ పోలీసులు నేడు అరెస్టు చేశారు

అమెరికన్ సైనికులు జపనీస్ స్త్రీలపై అత్యాచారాలు సలుపుతున్నారని ఆరోపిస్తూ ఒసాకాలో క్రిందటినెల గోడలమీద పోస్టరు అంటించిన నేరంలో వీరికి సంబంధంకలదనే అనుమానంపైనే ఈ అరెస్టులు జరిగినవి

ఈ కేసుపేరు చెప్పి ఆరెస్టుచేసిన వారి మొత్తం సంఖ్య 108 మంది అరెస్టయినారు. ఈ పోస్టర్లలోని ఆరోపణలు నిరాధారాలని అమెరికన్ అధికారులు అన్నారు.

రాయలసీమ అభివృద్ధికి కొత్త సంస్థ నిర్మాణం

తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలో ఆదర్శప్రాయమైన గ్రామాలు నిర్మించాలని ప్రభుత్వసంకల్పం

మద్రాసు, ఆగస్టు 3—

ప్రస్తుతం వున్న దత్తమండలాల ఆర్థికాభివృద్ధి సంఘాన్ని రద్దుచేసి రాయలసీమ అభివృద్ధిసంఘం అనే పేరుతో కొత్త సంస్థను నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ సంస్థకు రాయలసీమ అభివృద్ధిశాఖ కార్యకలాపాలను నిర్వహిస్తున్న రివిన్యూ మంత్రి శ్రీ హెచ్ సీతారామరెడ్డిగారు అధ్యక్షులుగా వుంటారు. రాయలసీమనుంచి అసెంబ్లీకిగాని కౌన్సిల్‌కుగాని ఎన్నుకొనబడిన సభ్యులలో ఒకరు చొప్పున ఆయన రాయలసీమ జిల్లాల నుంచి సభ్యులను నియమిస్తారు జిల్లాకు ఒకరు చొప్పున ఇంకో అయిదుగురు అనధికార సభ్యులు కూడా నియమింపబడతారు అనధికారులలో అనంతపురం ఎగ్జిక్యూటివ్ సూపరింటెండింగ్ ఇంజనీర్, మద్రాసు సహకారసంఘాల రిజిస్ట్రారు, వ్యవసాయశాఖ డైరెక్టరు, పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరు, అభివృద్ధిశాఖ కమిషనర్ సభ్యులుగా వుంటారు.

అభివృద్ధిశాఖ డైరెక్టరు ఈ కొత్తబోర్డు కార్యదర్శిగా పనిచేస్తూ వివిధ శాఖల కార్యకలాపాలను సమన్వయం చేస్తారు. రాయలసీమ ఆర్థికాభివృద్ధికి సంబంధించి అమలు జరిగే ప్రణాళికలను అమలుపరుస్తూ కూడా ఈ కొత్తబోర్డు స్థాపించబడింది మొదట రెండేళ్ళ వరకు అమలులో వుంటుంది 1949 ఆగస్టు 1 వ తేదీన ఈ బోర్డు నెలకొల్పబడినదని ప్రభుత్వం ప్రకటించింది ఇదివరకటి సంస్థకంటె ఈ కొత్త సంస్థ కార్యకలాపాలు విస్తృతంగా వుండగలవని తెలుస్తున్నది

తుంగభద్ర ప్రాజెక్టు కారణంగా స్థానభ్రంశం కావలసివచ్చే కుటుంబాలకు పునరావాస సౌకర్యాలు ఏర్పాటుచేయడానికి ఈ కొత్త సంస్థ [illegible] [illegible] తెలుస్తున్నది ఇప్పటికింకా [illegible] తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణంవల్ల 21 గ్రామాలు [illegible] [illegible] 1800 కుటుంబాలు [illegible] ప్రణాళిక గలవు ఈ కుటుంబాలన్నిటికీ [illegible] సౌకర్యాలు కల్పించడం ఈ కొత్త సంస్థ ప్రధానంగా చేపట్టవలసిన పనులలో ఒకటి.

ఇదికాక కొత్త ప్రాజెక్టు పూర్తికాగానే సాగుబడికి రాగల ప్రాంతాలలో స్థిరపడే ప్రజలకు గృహ వసతి సౌకర్యం, ఇంజనీరింగు సాంకేతిక వగైరా కార్యకలాపాలను నిర్వహించవలసివుంది గ్రామీణ ప్రాంతంలో లభించే పనులు, వృత్తివిద్య ఉపయోగకరమైనవస్తూర్పత్తులకు వినియోగించడానికి వివిధ ప్రదేశాలు చూసి కొత్త గ్రామాలు నిర్మించవలసి వుంటుంది

తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలో ప్రజల స్థిర నివాసం, వారి వృత్తులకు సంబంధించిన కార్యకలాపాలు యితర ప్రాంతాలలో నిర్మించబడే చిన్న, పెద్ద గ్రామాలకు ఆదర్శప్రాయంగా వుండగలదని భావిస్తున్నారు

అభివృద్ధిశాఖ కార్యదర్శిగాని, ఆయనకు పై అధికారులుగాని యాచించే వివిధ ప్రణాళికలను చర్చించి ఈ బోర్డు ప్రభుత్వానికి సూచనలు చేయగలదు అవసరమైతే ఇతరశాఖల మంత్రులను కూడా సమావేశాలకు ఆహ్వానించవచ్చు డెవలప్‌మెంట్ కమిషనర్ జిల్లా కలెక్టర్లతో కలిసి 1950 మార్చి 31 వ తేదీ వరకు ఆ శాఖలో వుంటారని ప్రస్తుతానికి నిర్ణయించబడినది ఈ కమిషనర్ ముందుగా రాయలసీమ అభివృద్ధి నిమిత్తం శ్రీ పి వి సుబ్బారావుగారు యాచించిన ప్రతిపాదనలను పరిశీలించి తన సిఫార్సులను ప్రభుత్వానికి నివేదించగలరు ప్రస్తుతానికి ఈ శాఖ ప్రధాన కార్యాలయం మద్రాసులోనే వుంటుంది.

వెల్లూర్, ఆగస్టు 2—

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

సలాం [illegible] వున్న [illegible] పాలెంపోతులలోనే [illegible] [illegible].

ద్విభాషా ప్రాంతాలలో భాష

నూటికి 20 వంతులపై గల మైనారిటీవర్గం భాషను కోర్టులలో, మధ్యమ తరగతివరకు స్కూళ్ళలో గుర్తించాలని కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 3—

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు నేటి సాయంకాలం సర్దార్ వల్లభాయ్ పటేల్ భవనంలో రెండున్నర గంటలసేపు సమావేశం జరిపి, ద్విభాషా ప్రాంతాలలోని పాఠశాలలలో విద్యాబోధకు ఉపయోగించవలసిన భాష సందర్భంగా తీర్మానించారు

నేటి సమావేశానికి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు అధ్యక్షత వహించారు. వర్కింగ్‌కమిటీ సమావేశాన్ని తిరిగి ఆగస్టు 4 వ తేదీ సాయంత్రం 3 గంటలకు వాయిదావేశారు

సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా అబుల్‌కలాం ఆజాద్, దేవేశ్వర శర్మలు నేటి సమావేశానికి హాజరు కాలేదు.

ద్విభాషా ప్రాంతాలలో మైనారిటీ వర్గంవారు నూటికి 20 వంతులకు తక్కువ కానిచోట్ల వైరా [illegible] కిటీ ఎన్నింటిని భాషకూడా కోర్టులలో ఉపయోగార్హమైనదని అధికారికంగా గుర్తించాలని వర్కింగ్ కమిటీవారు నిర్ణయించారని తెలుస్తున్నది

ఇక పాఠశాలల విషయంలో క్రింది తీర్మానం చేశారు

"సెకండరీ తరగతులవరకు మైనారిటీవర్గం బాలురకు స్వీయభాషలో విద్యాబోధ గరపాలి హైస్కూల్ తరగతులనుంచి పై తరగతులలో విద్యాబోధ జాతీయభాషలో గరపాలి."

ఆంధ్ర రాజకీయాల్ని నిర్భయంగా విమర్శిస్తూ ప్రస్తుతం ప్రతి ఆదివారం ప్రచురింపబడుతున్న స్వతంత్ర ఆంగ్ల వారపత్రిక

ఆంధ్రా హెరాల్డు

త్వరలో దైనిక పత్రికగా వెలువడుతుంది

ప్రతి ముఖ్యకేంద్రాల్లోను అనుభవజ్ఞులగు పత్రికా విలేఖరులు కావాలి

ఆంధ్రదేశంలోని ప్రతిచోటా న్యూస్ ఏజెంట్లు కావాలి. వ్యాపార నిబంధనలు మామూలే అడ్వర్టయిజ్‌మెంట్లు ఇచ్చే ప్రతి కాపీ ఒక్కింటికి రు 2/- చొప్పున తగిన సొమ్ముతో పంపబడే దరఖాస్తులకే అంగీకారం యివ్వబడుతుంది

వివరాలకు

మేనేజరు, ఆంధ్రా హెరాల్డు

4, స్ట్రింగరు వీధి, జి టి మదరాసు—1

శబ్దార్థ దీపిక రు 4/-
652 పుటలతెలుగు ప్యాకెట్ డిక్షనరి
న్యాయములు & జాతీయములు
225 పుటలు (వివరణములతో) రు 1/8
సుభాషిత రత్నాకరము
200 పుటలు (వివరణములతో) రు 1/-
ము.వెం.శాస్త్రి & సన్సు, రాజమండ్రి

కావలెను లోటస్ బిస్కట్ కంపెనీ బిస్కట్లు కేన్వాసుచేసి, ఆర్డర్లు బుక్ చేయుటకు వ్యాపార అనుభవమీయ ఉన్న, అధమము ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు హాజరైనవారు. నెలకు రూ 50/-, 60/- మధ్యన జీతమున్నూ + టి ఏ మీద, ఆంధ్ర దేశము మొత్తములో టూరు చేయుటకు యిద్దరు ఏజంట్లు కావలెను కావలసినవారు 4 రోజుల లోపల ఇంటర్వ్యూకు రావలెను.

(సం.) తుమ్మల సీతారామకృష్ణయ్య,
పార్టనరు అండ్ మేనేజర్
లోటస్ బిస్కట్ ఫ్యాక్టరీ,
ఆఫీసు 18/67, హనుమాన్‌పేట, విజయవాడ

నోటీసు

శ్రీ యం. యస్. సంబంధప్ప తే 20-10-1948 నుండి, రిజిష్టరు డాక్యుమెంటరీ ద్వారా "వి యస్ బ్రోస్" పేరుతో నెం 1/17 మౌంటురోడ్డు మద్రాసులో చేయువ్యాపారమునకు, దానికి సంబంధించిన గుడ్‌విల్, స్టాకు వగైరాలకు పోర్ ప్రొప్రయిటరు అయినారు. కావున్ని, ప్రజలలో యెవరైనను, మాకు మాదుగా వ్యవహరించు యితరులతో లావాదేవి పెట్టుకొన్నచో, వారి స్వంత పూచీమీద పెట్టుకొనవలెనేగాని, మాకు ఎట్టి సంబంధము లేదు

యం. ఆర్. సంబంధప్ప,
40, సామినాయకన్ వీధి
చింతాద్రిపేట

అమ్మకము

ఆలందూరు, విక్టోరియా టాకీసులో పనిచేయు చున్న ఒక బోయర్ స్టాండర్డు నెం. 5 ప్రొజక్టరు — మాజికొలాన్‌బర్న్ వగైరాల సామగ్రితో విక్రయింపబడును. కొనుటకు తే 16-8-1949 దిలోగా యీ క్రింది అడ్రసుకు చేయవలెను దరఖాస్తులు పంపుకొనవలసినది దరఖాస్తుతో 10% డిపాజిటు క్రింద పంపుకొనవలెను కోట్లువారు ఒక నియమితకాలంలోగా యీ అమ్మకము అంగీకరించునట్లుండవలెను

ముర్రె అండ్ కో,
5 తంబుచెట్టి వీధి, మద్రాసు 1

ప్రకటన

కడపలో 1949-50 సంగ్ని 50 మంది గుడ్డి విద్యార్థులకు ఒక స్పెషల్ స్కూలుపెట్టుటకు గవర్నమెంటు శాంక్షన్ చేసినారు సదరు స్కూలులో విద్యార్థుల చేర్పించుటకు వారి తల్లిదండ్రులు, లేక పోషకులు అర్జీలు పంపుకొనవలెను విద్యార్థుల భోజన వసతి సౌకర్యములకగు ఖర్చులు గవర్నమెంటువారే భరింపగలరు

స్కూలు ప్రారంభించు తేది త్వరలో తెలియపర్చబడును.

ఎ. నారాయణరెడ్డి,
జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్, కడప

కావలెను

మా దినపత్రికలో పనిచెయ్యడానికి అనుభవముగల తెలుగు కంపోజిటర్లు కావలెను

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

ప్రకటన

శ్రీ కే రంగవేలు గౌండరు, వాణియంబాడి (ఉత్తరార్కాటు జిల్లా)ని మా దినపత్రిక ఏజెంటుగా యేర్పాటుచేసినాము

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 ఆగష్టు 4, గురువారం

ఇండొనీసియా

ఇండొనీసియా సమస్య పరిష్కారమిక తథ్యమని తోస్తున్నది డచ్‌వారి హృదయపరివర్తనమే ఈ శుభసూచనకు కారణమంటే మేము నమ్మము

ఇంపీరియలిజం ఒక వ్యక్తికాదు, ఒక వ్యవస్థ హృదయ మనేది వ్యక్తికి వుండగలదుగాని, వ్యవస్థకు వుండదు.

బ్రిటిష్ వారేమి, ఫ్రెంచి వారేమి, డచ్ వారేమి, ఇంపీరియలిజం ప్రతినిధులైన ఇతరులేమి, వ్యక్తిగతంగా మంచివారే కావచ్చు. అయితే, ఒక వ్యక్తిగా మరొక వ్యక్తితో వ్యవహరించే సందర్భానికీ, ఒక వ్యవస్థకు ప్రతినిధులుగా ఒక పరజాతితో వ్యవహరించే సందర్భానికీ వారి స్వభావంలో ఎంతో తారతమ్యం కానవస్తుంది.

తమకు కలిసివస్తుందని వారు అబద్ధాలాడక పోవచ్చు. కాని, తమ జాతికి లాభిస్తుందనితోస్తే, అబద్ధాలకు వెనకాడరు. వీధిలో ఎవ్వరి జేబును వారు కొట్టకపోవచ్చు. కాని, మరొకజాతిని నిలువుదోపిడి చేయడానికి వెనుకాడరు. తమ విరోధి నెత్తురు కళ్లజూచితీరాలని వారు కోరకపోవచ్చు. కాని, తమ వ్యవస్థను ప్రతిఘటిస్తున్నవారిని ఊచకోత కోయడానికి వారు తటపటాయించరు.

ఎంతదూరమో పోవడం దేనికి? మన దేశానికి సంబంధించి లార్డ్ ఇర్విన్ (ఈయన ప్రస్తుతం లార్డ్ హాలిఫాక్స్), లార్డ్ లిన్‌లిత్‌గోల ప్రవర్తననే చూడండి. మొదటి ప్రముఖుడు ఏసుక్రీస్తు బోధనలపట్ల విశేష శ్రద్ధాభక్తులు కలవాడని ప్రతీతి. అయినా, ఉప్పు సత్యాగ్రహాన్ని అణచి వేయడానికి ఎంతటి క్రౌర్యాన్ని ప్రదర్శించలేదు? రెండవ ప్రముఖుడు వ్యక్తిగతంగా మహాత్మునిపట్ల ఎంతో భక్తి ప్రపత్తులు కలవాడు. తన కుమార్తె వివాహమైనంతనే నూతన వధూవరులను గాంధీజీ ఆశీర్వాదం కోసం ఆయనవద్దకు పంపించాడు. అయినా, "క్విట్ ఇండియా" మహోద్యమాన్ని ప్రారంభించినంతనే బాపూజీని అరెస్టు చేయడానికేమి, ఆయనపై అభాండాలను వేయడానికేమి సంకోచించాడా?

ఇంపీరియలిజం హృదయం లేనట్టిది. అందువల్ల డచ్‌వారి హృదయ పరివర్తనవల్ల ఇండొనీసియా సమస్యా పరిష్కార సూచనలు కానవస్తున్నాయనడం అర్థంలేని మాట కాగలదు.

నిన్న, మొన్నటివరకు ప్రదర్శించని సమాధానేచ్ఛను నేడు డచ్‌వారు ప్రదర్శించడానికి హృదయ పరివర్తనం కాకవేరే కారణా లున్నాయి.

వీటిలో మొదటిది.—జోగ్జకార్తాపై దొంగ ముట్టడిచేసి, రిపబ్లికన్ ప్రభుత్వాన్ని ఖైదుచేసినా, పశుబల ప్రయోగంద్వారా ఇండొనీసియన్ స్వాతంత్ర్య సమరాన్ని అరికట్టలేమని నిరూపితం కావడం

రెండవది,—చైనాలో కమ్యూనిస్టుల అప్రతిహత పురోగమనాన్ని చూచిన తర్వాత, దానిఫలితంగా ఇండో-చైనాలో హోచిమిన్ ప్రతిఘటనలోని కొత్త తీవ్రతను గమనించిన వెనుక, ఏదో ఒకవిధంగా త్వరలో రాజీకి రావడమే మేలని స్పష్టంకావడం.

మూడవది,—రాజీకి రావడమే తప్పనప్పుడు ఇండొనీసియన్ రిపబ్లికన్ నాయకులతో రాయబారాలే శరణ్యమని గుర్తించడం.

బలీయమైన ఈ కారణాలవల్లే ఇదివరకెన్నడు లేనంతగా ఈనాడు ఇండొనీసియన్ సమస్యా పరిష్కారావకాశం కానవస్తున్నది.

జోగ్జకార్తానుంచి, దాని పరిసర ప్రాంతాలనుంచి డచ్ సేనల ఉపసంహరణ సమాప్తి చెందింది రిపబ్లికన్ నాయకులు తిరిగి ఆ నగరాన్ని చేరుకున్నారు అక్కడవారి ప్రభుత్వ పునఃస్థాపన జరిగింది. ఆపద్ధర్మప్రభుత్వం తాను తాత్కాలికంగా స్వీకరించిన రాజ్యాధికారాన్ని డాక్టర్ సోకర్నోకు తిరిగి అప్పగించింది యుద్ధవిరమణ సంధి జరగడం, అది అమలులోకి రావడం కొనసాగింది. వీటన్నింటిసీ మించి, ఇండొనీసియా భవితవ్యం విషయమై రిపబ్లికన్ పక్షానికి, ఫెడ్రలిస్ట్ వర్గాలకు ఏకాభిప్రాయం కుదిరింది

ఈ ఒడంబడికలోని ప్రధానాంశాలివి —

(1) యునైటెడ్ ఇండొనీసియన్ రిపబ్లిక్, రిపబ్లికన్ ప్రాంతాలతోపాటుగా తూర్పు, పడమర జావాలకు, తూర్పు, దక్షిణ సుమత్రాలకు, మధురకు, తూర్పు ఇండొనీసియాకు, బోర్నియోకు విస్తరించాలి.

(2) రిపబ్లికనులు, ఫెడ్రలిస్టులు నూతన రాజ్యానికి తమ రాజ్యాధికారాలను అప్పగించాలి.

(3) రిపబ్లిక్ పతాకే, దాని జాతీయ గీతమే నూతన రాజ్యానికి కూడా పతాకం, గీతం కావాలి. ఇండొనీసియన్ భాష రాజభాష కావాలి.

(4) రిపబ్లికనుల, ఫెడ్రలిస్టుల ప్రతినిధులు సమష్టి సమాలోచనల ద్వారా నూతన రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించాలి.

(5) కొత్తరాజ్యం ప్రెసిడెంట్‌ను రిపబ్లికనుల, ఫెడ్రలిస్టుల ప్రతినిధులు కలిసి ఎన్నుకోవాలి.

(6) ఆ ప్రెసిడెంట్ ఫెడలిస్టుల ప్రతినిధులతో సంప్రతించి, నూతన మంత్రివర్గాన్ని స్థాపించే బాధ్యతను ముగ్గురిని నామినేట్ చెయ్యాలి.

(7) ప్రెసిడెంట్‌ను ఎన్నుకొనడం, మంత్రివర్గాన్ని స్థాపించడం జరిగినంతనే సమస్త రాజ్యాధికారాన్ని డచ్ వారినుంచి అప్పగించుకోడానికి అది యునైటెడ్ ఇండొనీసియన్ రిపబ్లిక్ సంసిద్ధమని గుర్తించాలి.

(8) ఎగువ, దిగువ శాసన సభలతో ఇండొనీసియన్ పార్లమెంట్ సాధ్యమైనంత త్వరలో ఏర్పరచాలి.

(9) ప్రెసిడెంటే ఇండొనీసియన్ సాయుధ బలాలకు సర్వాధిపతి కావాలి. సైనిక, నౌకా, వైమానిక దళాధిపతులుగా ఇండొనీసియనులనే నియమించాలి.

(10) యునైటెడ్ ఇండొనీసియన్ రిపబ్లిక్ ఏ షరతులపై నెదర్లాండ్స్—ఇండొనీసియన్ యూనియన్‌లో చేరదగునో హేగ్ రౌండ్ టేబుల్ సభలో చర్చలద్వారా నిర్ణయించాలి

(11) డచ్ సైన్యాలను ఎప్పుడు, ఏవిధంగా ఉపసంహరించాలో కూడా హేగ్ సమావేశంలోనే నిర్ణయించాలి.

ఈ విధంగా ఎన్నో ముఖ్య విషయాలపై రిపబ్లికనులకు, ఫెడ్రలిస్టులకు ఒడంబడిక కుదిరింది. ఇంకను ఒడంబడిక కుదరని విషయాలపై నేడు బటేవియాలో చర్చ జరుగుతున్నది.

ఈ జాతీయ సమైక్యత దిక్కరణకు డచ్‌వారికి గుండె యుండబోవు. అందువల్ల హేగ్ సమావేశంలో ఇండొనీసియన్ సమస్య అంతిమ పరిష్కారం తప్పదనే ఊహించవచ్చు.

సింగపూర్ ఆగస్టు 2—

చైనీస్ నేషనలిస్ట్ ప్రభుత్వం విధించిన బ్లాకేడ్ నిర్బంధాలకు వ్యతిరేకంగా "ఫ్లైయింగ్ క్లిప్పర్" అనే అమెరికన్ నౌక కమ్యూనిస్టు చైనా నీరేవులకు ఇక్కడనుంచి ఆగస్టు 15 వ తేదీని ప్రయాణమై వెళుతుందని తెలుస్తున్నది.

గాంధి హత్యాభియోగంలో ముద్దాయిలు

ప్రీవీకౌన్సిలు అప్పీలుకు ప్రాథమికఏర్పాట్లు పూర్తిఅయినపటు

న్యూఢిల్లీ, ఆగస్టు 3—

గాంధీ హత్యాభియోగంలో మరణశిక్ష విధింపబడిన ముద్దాయిలు నాథూరాంగోడ్సే నారాయణ ఆప్టేలనుగురు అయినుగురు ముద్దాయిలు, తూర్పు పంజాబు హైకోర్టు తీర్పుపై ప్రీవీకౌన్సిలులో అప్పీలు దాఖలు చెయ్యడానికి ప్రాథమిక ఏర్పాట్లు అన్నీ పూర్తిచేశారని తెలుస్తున్నది

ఈ సందర్భంలో గోడ్సే, ఆప్టేల దరఖాస్తుల విచారణ ప్రీవీ కౌన్సిలులో పూర్తయ్యేవరకు వారిపై విధించబడ్డ మరణ శిక్షను నిలుపుచెయ్యవలసిందని డిఫెన్సు న్యాయవాది శ్రీ గణపత్‌రాయ్ ఇండియా ప్రభుత్వానికి విన్నవించారు

తాము ప్రీవీకౌన్సిల్‌కు దరఖాస్తు పెట్టుకోదలచామని ముద్దాయిలందరూ లండన్‌లో ఇండియా హైకమీషనర్‌కు తెలియపరచారు లండన్‌లో డబ్ల్యు డబ్ల్యు బాక్స్ అండ్ కంపెనీవారు వీరితరపున వాదించడానికి అంగీకరించారు

లండన్‌లో ప్రాక్టీసు చేస్తున్న బారిష్టర్ సేన్ కూడా ముద్దాయి తరపున అప్పీలుకు అనుమతించవలసిందని ఉచితంగా వాదించగలడని తెలుస్తున్నది

మరణ శిక్షలను నిలుపు చెయ్యడానికి అవసరమైన షరతులు అన్నీ సకాలంలో పూర్తికాకపోతే గోడ్సే ప్రభృతులపై హైకోర్టు విధించిన మరణశిక్షలు 1949 ఆగస్టు 18 వ తేదీని అమలు జరుగగలవని ఇండియా ప్రభుత్వం హోమ్ మంత్రివర్గం శ్రీ గణపతి రాయ్‌కు తెలియపరచిన సంగతి పాఠకులకు విదితమే.

ఇప్పుడు ఈ షరతులన్నింటిని పూర్తి చేశాము కనుక, ప్రీవీ కౌన్సిల్ తీర్పు వచ్చేవరకు వీరి మరణశిక్షల నిలుపుచేయవలసిందని శ్రీ గణపతిరాయ్ ఇండియా ప్రభుత్వానికి తన క్లయింట్ల తరఫున ఒక పిటీషన్ దాఖలు చేశారు

గోడ్సే న్యాయవాది శ్రీ గణపత్‌రాయ్ ప్రకటన

గోడ్సే న్యాయవాది శ్రీ గణపత్ ఈ సందర్భంలో క్రిందిప్రకటన చేశారు:

"గోడ్సే, ఆప్టే వగైరా గాంధీ హత్యాభియోగంలో ముద్దాయి లందరి తరపున వాదించడానికి డబ్ల్యు, డబ్ల్యు బాక్స్ అండ్ కంపెనీవారు అంగీకరించారు ఇందుకు సంబంధించిన కాగితాలు పంపవలసిందని నాకు వారు తంతినార్తి ఇచ్చారు పైగా గోడ్సే ప్రభృతుల అప్పీళ్ళను అంగీకరించవలసిందని ప్రీవీకౌన్సిలులోఉచితంగా వాదించడానికి లండన్‌లో ప్రాక్టీసు చేస్తున్న బారిష్టర్ శ్రీ బి. సేన్ ఆమోదించారు ప్రస్తుతంలో ప్రీవీకౌన్సిలుకు సెలవులైనందున శ్రీ సేన్ ఇప్పుడు ఇండియాలో వుంటున్నారు. ఒకవేళ తాను సకాలంలో లండన్ చేరలేకపోతే తనకు బదులుగా వాదించడానికి కొందరు ఇతర బారిష్టర్లను ఈయన కేబులు కూడా ఇచ్చారు. అందువల్ల న్యాయవాదులకు ఫీజు ప్రశ్నేరాదు.

కౌన్సెల్ సర్టిఫికేట్ కావలని నేను శ్రీ పి. ఆర్. దాసుగారిని అడిగాను. ఆయన అందుకు అంగీకరించారు, దానికి తోడు హైకోర్టులో మదన్‌లాల్,ఆప్టేల తరపున వాదించిన శ్రీ బెనర్జీ కూడా ఒక సర్టిఫికేట్ ఇచ్చారు.

ప్రీవీకౌన్సిల్ ఏజెంట్ల చిలర ఖర్చులకోసం అప్పుడే విమానటపాలో వారికి ఒక బ్యాంకి డ్రాఫ్టు పంపించాము

ముద్దాయిల అపీలనిట్లు దాఖలు చెయ్యడానికి వీలుగా ప్రభుత్వందగ్గరనుంచి అవసరమైన అనుమతిని సంపాదించి వాటిని ఈ ప్రీవీకౌన్సిల్ ఏజెంట్లకు పంపించాము.

ఇంక రికార్డులు పంపడానికి సంబంధించినంత వరకు ఈ కేసు రికార్డులు అచ్చు ప్రతులు రెండు కావాలని సిమ్లాలోని హైకోర్టుకు దరఖాస్తుచేశాము ఈ అచ్చుప్రతులు సిద్ధంకాగానే ఇతర పత్రాలతో పాటు వీటినికూడా లండన్‌కు పంపిస్తాము

1వ పేజీ తరువాయి

సామాన్య ధోరణి వివరిస్తారా"? అని వివేకరులు ప్రశ్నించారు

దీనికి ప్రధాని సమాధానం చెబుతూ యీ ఆరోపణలన్నీ పత్రికల్లకు సంబంధించినవేనని అన్నారు ఈ సందర్భంలోనే శ్రీ శంకరరావు నివేదిక ప్రచురింపబడటాన్ని గురించి చమత్కారంగా మాట్లాడుతూ తాను రాష్ట్ర ప్రధానుల సమావేశం సమాప్తమైనతరువాత న్యూ ఢిల్లీనుంచి బయలుదేరి వచ్చే రోజున శ్రీదేవ్ నివేదిక కాపీని శ్రీ ప్రకాశంగారికి అందజేశారని అన్నారు

"మీ మంత్రివర్గంలోని ఒక మంత్రిమీద వున్న ఆరోపణలు ఉపసంహరించబడినవని కొన్ని పత్రికలు ప్రకటించినవనే విషయాన్ని గురించి ఒక విలేఖరి ప్రశ్నించగా, "ఆ మంత్రిపై ఫిర్యాదులుకూడా అలాగే వున్నవి అన్నారు.

"మీ ప్రాథమిక పరిశీలన ఒక్కరోజులో పూర్తికాగలదా"? అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ, తాను శ్రీ ప్రకాశం ఒకరోజు కంటె హెచ్చుగానే సమష్టిగా సమావేశమై పరిశీలనలు జరపవలసి వుంటుందని అన్నారు అదీగాక ప్రాథమిక పరిశీలనకు కావలసిన ఫైల్సును తాను యింకా పూర్తిగా ఒక చోట చేర్చలేదని కూడా తెలియజేశారు

శ్రీ ప్రకాశంపంతులుగారు సెక్రటేరియట్ దగ్గరకు సరిగా మూడు గంటలకు వచ్చి వెంటనే ప్రధాని గదిలోకి వెళ్లారు

శ్రీ జె ఆర్ కరంత్ సెక్రటేరియటు ముందుగానే వచ్చి బయట వేచియుండగా, కొన్ని నిముసాల తరువాత ప్రధాని ఆయనకోసం కబురంపారు ఆ తరువాత శ్రీ కరంత్ వచ్చి ఈ ఇద్దరినీ ప్రధానిగదిలో కలుసుకున్నారు.

పెర్త్, ఆగస్టు 2—

ఆస్ట్రేలియా ఖండములో గల యురేనియం గనులన్నింటిలోనికి ముక్కులి పెద్దయురేనియం గను కనుగొన్నట్లు ఒక ఎక్స్‌పుల ఆస్ట్రేలియా గనుల పరిశోధకుడు నేడిక్కడ తెలియజేశారు.

కాశ్మీర్‌లో యుద్ధవిరమణకు కమీషన్ కొత్త సూచనలు

('ఆంధ్రప్రభ' ప్రత్యేక విలేఖరి) న్యూఢిల్లీ ఆగస్టు 3—

కాశ్మీర్ యుద్ధ విరమణ ఒడంబడిక విషయమై ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ సెక్రటరీ—జనరల్ శ్రీ గిరిజా శంకర్‌బాజ్‌పాయ్‌కు కాశ్మీర్ కమిషన్ అధ్యక్షుడు మిస్టర్ హెర్‌మాండో సాంబర్ నేడు కొత్త ప్రతిపాదనలు అందజేశాడని తెలుస్తున్నది.

కమిషన్‌లోని కొత్త చెక్ సభ్యుడు డాక్టర్ ఆల్ఫ్రిడ్ కొయిల్ సర గిరిజాశంకరను నిన్న కలిసికొన్నాడు కాశ్మీర్‌రంగంలో సైనికచర్యలు నిలిపిచెయ్యబడిన తర్వాత ఏడునెలలకు యుద్ధవిరమణశ్రేణి ఒడంబడికపై సంతకాలు జరిగినందువల్ల కమిషన్ సభ్యులు నూతనోత్సాహప్రేరితులై, ఆగస్టు 13 వ తేదీ తీర్మానాన్ని అమలు జరిపే సందర్భంలో రెండవఘట్టాన్ని ప్రారంభించడానికి నన్నాహాలు చేస్తున్నారు

అయితే, కేవలం ఈ యుద్ధవిరమణ శ్రేణి ఒడంబడికపై సంతకాలు జరిగినంతమాత్రంచేత ఒరిగే దేమీలేదని పరిశీలకులు భావిస్తున్నారు.

ఉభయపక్షాల సాయుధబలాలు నిలుపవలసిన పరిస్థితుల నిర్ణయంతప్ప ఈ ఒడంబడికవల్ల సాధించబడ్డ ప్రయోజనమేమీ కానరాదుకదా, అని వీరివాదం 35 బెటాలియన్ల ఆజాద్ కాశ్మీర్ సాయుధ బలాలను రద్దుచెయ్యడానికి పాకిస్థాన్ ప్రభుత్వం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్ణయించి, ఉత్తరానగల కొండప్రాంతాన్ని జిల్‌జిల్ తనుపును పరిరక్షించుకోడానికి ఇండియన్ సాయుధబలాలకు అనుమతి యివ్వబడితేతప్ప యుద్ధవిరమణ ఒడంబడిక జరగడం సంభావ్యం కాబోదన్నమాట మాత్రం స్పష్టంగా కనబడుతూనే వున్నది ఈ విషయాలను గురించి ఇండియా ప్రభుత్వం ఇదివరకే అనేక సందర్భాలలో నొక్కి వక్కాణించింది ఇక, ఈ విషయంలో ఇండియా ప్రభుత్వం దిగిరావడం మాత్రం ఎన్నటికి జరగబోదని మరొకసారి స్పష్టం చెప్పడం మంచిది.

ఈ మధ్య పాకిస్థాన్‌లో ఇండియా ప్రతికూల ప్రచారాన్ని విశేషంగా సాగిస్తున్నారు ఇట్టి పరిస్థితులలో ఇండియా చేసిన సమంజసమైన సూచనలకు పాకిస్థాన్ ప్రభుత్వం ఒప్పుకోగలదనడం సంశయాస్పదం.

శరణార్థుల ఆస్తిపాస్తుల విషయంలో ఇండియా ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఆర్డినెన్సుకు అసమ్మతిగా ఇండియన్ ఎక్స్‌ఛేంజిలోనికి దిగుమతి చేసికొనకూడదని పాకిస్థాన్ వ్యాపారస్థులు ఇటీవల చేసిన నిర్ణయాన్ని పరిశీలిస్తే పాకిస్థాన్ ఇండియా ఎడ్ల ఎట్టిప్రాతికూల్యం లేకితున్నదో గ్రహించవచ్చు ఈ సందర్భంలోనే మరొక్క అంశాన్ని గమనించవలసివున్నది కాశ్మీర్‌ను విభజిస్తే తీరిపోతుందని బ్రిటిష్ పత్రికలు పదే పదే ఇటీవల సూచనలు చేస్తున్నాయి ఈ మధ్య "మాంచెస్టర్ గార్డియన్" పత్రిక ఈ అభిప్రాయాన్ని ప్రకటించింది ఇప్పుడు "స్టేట్స్‌మన్ అండ్ నేషన్" అనే పత్రిక దీనిని బలపరచింది

"సాధ్యమైతే సామోపాయం లేకపోతే దండోపాయం"

కాశ్మీర్ సమస్యను గురించి కయూంఖాన్ ప్రగల్భాలు

పెషావరు, ఆగస్టు 1—

నక్రమమైన ప్లెబిసైటు ద్వారా కాని, అలా సాధ్యంకానిచో ఆయుధబలంతోగాని కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి సరిహద్దు రాష్ట్రీ ప్రజలు కృతనిశ్చయులై వున్నారని మర్దన్ జిల్లా రుసంపద్దు ఒక పెద్ద బహిరంగసభలో ఉపన్యసిస్తూ వాయవ్య సరిహద్దురాష్ట్రం ప్రధాని మిస్టర్ అబ్దుల్ కయూంఖాన్ పేర్కొన్నారు.

ఆఫ్ఘన్ ప్రభుత్వం అనుసరిస్తున్న పాకిస్థాన్ వ్యతిరేక వైఖరిని గురించి ప్రస్తావిస్తూ పాకిస్థాన్‌లో ప్రజాస్వామికం నెలకొన్న కారణంగా ఆఫ్ఘన్ ప్రజలకు ప్రజాస్వామిక సంస్థలపై అభిమానం హెచ్చినదని. దీనివలనే రాజకుటుంబం తనకీకే భంగం రాగలదేమో నన్న భయంకొద్ది ఆఫ్ఘన్ ప్రభుత్వం పాకిస్థాన్‌పట్ల ప్రతికూల ధోరణి అవలంబించుచున్నదని ఆయనఅన్నారు. ప్రస్తుత ఆఫ్ఘన్ ప్రభుత్వానికి బదులుగా ప్రజాస్వామిక ప్రభుత్వం నెలకొని పాకిస్థాన్ ఆఫ్ఘనిస్థాన్‌లు రెండూ ఒకటి కాగలదినం త్వరగానే రాగలదని చెప్పారు.

బ్రిటిష్ నౌక అమెథిస్ట్ పలాయనం "లజ్జాకరం"

పీపింగ్ కమ్యూనిస్ట్ రేడియో నిశిత విమర్శ

ఒక ప్రయాణీకుల నౌకను ముంచివేసి కొన్ని వందల మందిని పొట్టపెట్టుకున్నదని ఆరోపణ

హాంగ్‌కాంగ్, ఆగస్టు 2—

బ్రిటిష్ యుద్ధనౌక "అమెథిస్ట్" యాంగ్సీనదినుంచి సముద్రానికి సాగించిన పలాయనంలో ఒక చైనీస్ ప్రయాణీకుల నౌకను ముంచివేసి, కొన్ని వందల మంది ప్రయాణీకులను తన పొట్టను బెట్టుకొన్నదని పీపింగ్ కమ్యూనిస్ట్ రేడియో నేటిరాత్రి ఆరోపణ చేసింది.

బ్రిటిష్ నౌక పలాయనాన్ని గురించి తొలిసారిగా వర్తమానాన్ని ప్రకటిస్తూ — కమ్యూనిస్టు కోస్తా శతఘ్ని కాల్పులనుంచి రక్షణకు కవచముగా ఉపయోగపడడానికి తన ప్రక్కనే సరాసరిగా నడవవలసినదిగా చైనీస్ ప్రయాణీకుల నౌక "కియాంగ్లిన్"ను "అమెథిస్టు" నిర్బంధించిందని ఈ ప్రకటన తెలుపుతున్నది

ఒక కమ్యూనిస్టు సేనాని ప్రకటనను ఉదహరిస్తు కమ్యూనిస్టులు "అమెథిస్టు"ను ఆగవలని నదిగా సంజ్ఞచేశారని, అయితే అది వెంటనే కియాంగ్లిన్‌పై కాల్పులు ప్రారంభించిందని, పిటిపలితంగా కియాంగ్లిన్ అగ్నికి ఆహుతి అయి మునిగిపోయిందని పీపింగ్ రేడియో అన్నది.

ఒకవంక కమ్యూనిస్టు సైనికులు మునిగిపోయిన ప్రయాణీకులను రక్షిస్తు వుండగానే "అమెథిస్ట్" అతివేగంగా ముందుకు దొమ్ముకుపోతూ, ప్రయాణీకులను కాపాడడంలో నిమగ్నమైన నావలపై కాల్పులుసాగించిందని సూచిస్తు పీపింగ్ రేడియో ఇంకా ఇలా అన్నది

"ఏప్రిల్ 24 వ తేదీని చైనీస్ ప్రజాసైనికస్థావరాలపై ముట్టడులు జరిపిన తర్వాత "అమెథిస్ట్"ను వెళ్ళిపోనీయవలసినదని బ్రిటిష్ నౌకాదళోద్యోగులు కమ్యూనిస్టులను పర్యాయాలు కోరారు

ఆదే రోజున సాగించిన ముట్టడుల తప్పిదానికి బ్రిటిష్‌వారు అంగీకరించి, చైనా ప్రజల సర్వాధికారాన్ని గుర్తిస్తూ, నష్ట పరిహారం చెల్లించడానికి సిద్ధపడితేనే "అమెథిస్ట్" నౌకను వదలిపెట్టడం విషయమై యోచిస్తామని కమ్యూనిస్టులు వక్కాణించారు

"అయితే బ్రిటిష్‌వారు ఈనాల్యతను గుర్తించక, ఏదోఒకవిధంగా కాలయాపనచేస్తు 'అమెథిస్ట్' పలాయనావకాశాన్ని నిరీక్షిస్తూ వచ్చారు

"తమ సైనికస్థావరాలపై కాల్పులు జరిపినందుకుకూడా 'అమెథిస్ట్'నౌకపై తీవ్రచర్య తీసుకొనడానికి కమ్యూనిస్టులు యోచించలేదు

తమకుకావలసిన పెట్రోల్ ఉపా ఇంకా ఇతర నిత్యావసర వస్తుసామగ్రిని షాంగ్‌హై, నాన్‌కింగ్‌లనుంచి తెప్పుకుంటూ వుండడానికి "అమెథిస్ట్" నావికులకు అనుమతి ఇవ్వబడింది.

'ఈ సద్భావానికి, మేముకు, ఇంపీరియలిజం ఏ విధంగా సేమ సంఘటించిందీ చైనీస్ ప్రజలు ప్రత్యక్షంగా చూచారు"

పీపింగ్ రేడియో పేర్కొన్న కమ్యూనిస్ సేనాని జనరల్ యూ ఆన్ బ్రిటన్ మధ్దేశించి, ఈ విధంగా హెచ్చరించారు.

"అమెథిస్ట్" నౌక పారిపోయి వచ్చినందుకు కొందరవరి వేడుకలు జరుపుకొనవచ్చు, ఈ సందర్భంలో దోషులు శిక్షించబడి, బ్రిటిష్ ప్రభుత్వం క్షమాపణచెప్పి, పరిహారం చెల్లించేవరకు ఈ సంఘటన ముగిసినట్లుగా భావించబోము "

హాంగ్‌కాంగ్‌కు "అమెథిస్ట్" చేరిక

హాంగ్‌కాంగ్, ఆగస్టు 2—

బ్రిటిష్ నౌక "అమెథిస్ట్" నేటి ఉదయం 10-30 గంటలకు హాంగ్‌కాంగ్ చేరుకొన్నది

అమెరికన్ పత్రికా రచయితల నిర్బంధం

కమ్యూనిస్టుల చర్యపట్ల ఆక్షేపణ

వాషింగ్టన్, ఆగస్టు 2—

షాంగ్‌హైలోని అమెరికన్ పత్రికా రచయితలను వారి కార్యాలయాలలోనే ఒక పెద్ద గుంపు జూన్ 30 వ తేదీని నిర్బంధించడంవల్ల నాన్‌కింగ్‌లోని అమెరికన్ రాయబార కార్యాలయం కమ్యూనిస్ అధికారులకు నేడు ఆక్షేపణ తెలిపింది

అమెరికన్ నౌకాదళంలో ఇదివరకు పనిచేసిన వారు షాంగ్‌హైలోని యునైటెడ్ స్టేట్స్ కాన్సలేట్ కార్యాలయంపై సాగించిన "ముట్టడి" నేడు తొలగిందనికూడా అమెరికన్ విదేశాంగశాఖ ప్రకటించింది

రష్యన్ పౌరుని బహిష్కృతి

యూగోస్లావియా నుంచి

బెల్‌గ్రేడ్, ఆగస్టు 2—

ఒక సోవియట్ పౌరుడు అరెసుచెయ్యబడి, దేశంనుంచి బహిష్కరించబడినాడని మార్షల్ టిటో ప్రభుత్వం నిన్న ప్రకటించింది

రష్యన్‌పౌరుని అరెస్టుచేసి దేశంనుంచి వెళ్ళగొట్టడానికి యూగోస్లావియా ఇదే మొదటి ఒకప్పుడు తన "పెద్దన్న" అని వ్యవహరించిన రష్యాపట్ల యూగోస్లావియా ఆగ్రహదనం వహించడానికి ఇదే మొదలు.

పశ్చిమగోదావరి జిల్లా బోర్డు

ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

ఏలూరు, ఆగస్టు 2—

పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీవారు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు (ఎం. యల్. ఏ.) గారి అధ్యక్షతను సమావేశమై జిల్లా బోర్డు ఎన్నికలలో పోటీచేయడానికి కాంగ్రెసు తరపున దిగువ ఉదహరించిన సభ్యులను ఎన్నుకొనినట్లు గతరాత్రి ప్రకటించారు సెలెక్షన్ కమిటీసభ్యులు శ్రీయుతులు, వీరమాచనేని వెంకటనారాయణ, భూపతిరాజు సుబ్బరామరాజుగార్లు సభ్యుల నిర్ణయ విధానం ఎట్ల తమ అసమ్మతిని తెలియజేస్తూ కమిటీలో పాల్గొనలేదని తెలియవచ్చినది

నిర్ణయింపబడ్డ అభ్యర్థులు

ఏలూరు తాలూకాలో

ఏలూరు-శ్రీ మాగంటి సీతారామదాసుగారు, పెదపాడు-శ్రీ మూల్పూరి రంగయ్యగారు, భీమడోలు-శ్రీ ఉనికిలి శీతారామరాజుగారు, దెందులూరు.-శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణ వరప్రసాదరావుగారు, దెందులూరు (ఫ్ర) శ్రీమతి మూల్పూరి మన్నెమ్మగారు

చింతలపూడి తాలూకాలో

చింతలపూడి-శ్రీ అబ్బిరెడ్డి సుబ్బారెడ్డిగారు, ధర్మాజీగూడెం-శ్రీ గద్దె వెంకటేశ్వరరావుగారు, కామవరపుకోట-శ్రీ మల్లారెడ్డి శేషయ్యగారు,(హరిజన్ స్థానం) -శ్రీ వక్కా పెదవెంకయ్యగారు

కొవ్వూరు తాలూకాలో

కొవ్వూరు-శ్రీ కోడూరి కృష్ణారావుగారు, (క్రిస్టియన్ స్థానం)- మిస్టర్ గుమ్మడి యేసురత్నం, నిడదవోలు-శ్రీ కొమ్మారెడ్డి సూర్య నారాయణగారు. (ముస్లిమ్ స్థానం) -మిస్టర్ అబ్దుల్ వహాబ్ సాహెబు, దేవరపల్లి-శ్రీ గారపాటి వెంకటప్పయ్యగారు, గోపాలపురం-శ్రీ ఆతెం అప్పలస్వామి రావుగారు

తాడేపల్లిగూడెం తాలూకాలో

తాడేపల్లిగూడెం -శ్రీ చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాదమూర్తిరాజుగారు (హరిజన్) శ్రీ వక్కా పకీరుగారు గణపవరం- శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావుగారు, అత్తిలి-శ్రీ చిట్టవెంకట సుబ్బరాజుగారు, పెంటపాడు-శ్రీ తోట రెడ్డి సత్యనారాయణగారు, ఉంగుటూరు-శ్రీ మాలూరి సుబ్బారావుగారు, నిడమర్రు-శ్రీ చవల శ్రీనివాసరావుగారు

భీమవరం తాలూకాలో

భీమవరం-శ్రీ నాగి నారాయణరాజుగారు (క్రిస్టియన్)-మిస్టర్ పితల ఇశ్రాయేల్, ఉండి-శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజుగారు (స్త్రీ) శ్రీమతి నడింపల్లి వర్ధనమ్మగారు ఆకివీడు-శ్రీ మల్లారెడ్డి శేషగిరిరావుగారు, వీరవాసరం శ్రీ కలిదిండి విజయనరసింహరాజుగారు, కొవ్వాడ శ్రీ దంతులూరి నారాయణరాజుగారు.

తణుకు తాలూకాలో

తణుకు శ్రీ చిట్టూరి సుబ్బారావుగారు,(ముస్లిమ్ రిజర్వుడు) మిస్టర్ మహమ్మద్ హుస్సేన్ సాహెబ్ పెరవలి, శ్రీ పెనుమర్తి వెంకట నరసింహరాజుగారు (హరిజన్ రిజర్వుడు) దేవిరెడ్డి భీమయ్యగారు, పెనుగొండ, శ్రీ మంగిన నారాయణస్వామిగారు, అత్తిలి శ్రీ యడ్లపల్లి వీరన్నగారు, పెనుమంట్ర, శ్రీ అల్లమూరి సుబ్బిరెడ్డిగారు.

నర్సాపురం తాలూకాలో

నర్సాపురం. మిస్టర్ రేవు మీరాసాహెబ్ (హరిజన రిజర్వుడు) శ్రీ గంటా వీరాస్వామిగారు మొగల్తూరు. శ్రీ మేకం సోమయ్యగారు దొడ్డిపట్ల. శ్రీ వద్ది వెంకటస్వామిగారు జిన్నూరు—శ్రీ ఉద్దరాజు సూరపరాజుగారు పాలకొల్లు—శ్రీ వర్ద్యవరాజు రామ గోపాలకృష్ణంరాజుగారు, ఆచంట.—శ్రీ తమ్మిన వీడి వెంకటనారాయణగారు.

ఈ నిర్ణయానికి అభ్యంతరమున్నవారు ఆగస్టు 4 వ తేదీలోగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసువారికి అప్పీళ్లు దాఖలు చేసుకొనవచ్చును అప్పీలుతోను జనరల్ స్థానానికి 25 రూపాయలు రిజర్వు స్థానానికి పదిరూపాయలు.

ఆచార్య రంగాగారి ప్రకటన

ముఖ్య సవరణ

విజయవాడ, ఆగస్టు 3—

"ఆంధ్రప్రభ" విజయవాడ విలేఖరి క్రింది విధంగా తెలియజేస్తున్నారు.

"జూన్ 30 వ తేదీ "ఆంధ్రప్రభ" మొదటి పేజీని కృష్ణాజిల్లాలో పోలీస్ జులుం అన్న శీర్షిక కింద ప్రచురించబడ్డ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య రంగాగారి ప్రకటనలో చివరి పేరాలోని శ్రీ వేముల కూర్మయ్యగారి ప్రకటనకు సంబంధించిన ఆక్షేపణ ఆచార్య రంగాగారి ప్రకటనలో భాగంకాదు "

శ్రీ వేముల కూర్మయ్యగారి ప్రకటనకు సంబంధించిన ఆక్షేపణ ఆచార్య రంగాగారి ప్రకటనలో భాగంగా ముద్రించబడిన పొరపాటుకు చింతిస్తున్నాము —(ఎడిటర్.)

రాష్ట్ర వ్యవసాయ శాఖోద్యోగుల మహాసభ

కోయంబత్తూరు, ఆగస్టు 2—

రాష్ట్రంలో అధికాహారోత్పత్తికి మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళికను అమలుజరపడానికి తీసుకోవలసిన చర్యలనుగురించి చర్చించడానికి చెన్నరాష్ట్రంలో వ్యవసాయశాఖోద్యోగుల సమావేశం వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ ఆర్ సుందరం అధ్యక్షతను నిన్న, నేడు ఇక్కడ జరిగింది

ఈ సమావేశానికి వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎ బి షెట్టిగారు హాజరయ్యారు వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎ బి షెట్టి ఈ సభలో ప్రసంగిస్తూ అధికాహారోత్పత్తి కార్యక్రమంలో వహించవలసిందని విజ్ఞప్తిచేశారు.

ప్రెసిడెంట్ విశేషాధికారాలు

డాక్టర్ అంబేడ్కర్ సవరణకు రాజ్యాంగ పరిషత్తు ఆమోదం

విపత్కర పరిస్థితులలో ఆరునెలల పాటు కాక, రెండు నెలలే సర్వాధికారాల స్వీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 3—

విపరీత విపత్కర పరిస్థితులలో ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్ అధికారాలకు సంబంధించిన నూతన రాజ్యాంగంలోని 275 వ సూత్రానికి నేడు రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది.

దేశస్థితి ఆందోళనకరంగా పరిణమించి నప్పుడేకాక, అలాంటి ప్రమాదం ఏర్పడ్డానికి ముందుగానే సర్వాధికారాలను స్వీకరించి వ్యవహరించడానికి కూడా ప్రెసిడెంటు అధికారం కలిగివుంటాడు.

నూతన రాజ్యాంగంలోని 275 వ సూత్రం ప్రకారం ఇండియాలోగాని లేదా దేశంలోని ఒక ప్రాంతాన్ని యుద్ధంలేక విదేశ దురాక్రమణ లేదా అంతరంగిక కల్లోలం వలన ప్రమాదం సంభవించనున్నట్టు నమ్మకం కలిగినసమయంలో ఒక ప్రకటన ద్వారా విపత్కర పరిస్థితులు ఏర్పడినట్టు ప్రకటించి కేంద్ర పార్లమెంటు ఆమోదం పొందక రెండునెలలపాటు యూనియన్ ప్రెసిడెంటు సర్వాధికారాలను స్వీకరించడానికి అధికారాన్ని కలిగివుంటాడు. అసలు క్లాజులో ఈ కాలపరిమితి ఆరునెలలవరకువుండాలని సూచితమైంది. కాని ఇంత దీర్ఘకాలం సర్వాధికార స్వీకరణాధికారం ప్రెసిడెంటుకువుండరాదని అంటూ డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సవరణ ఆమోదింపబడింది.

ఈ సూత్రంపై జరిగిన చర్చలో ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా, మిస్టర్ నజీరుద్దీన్ అహ్మద్ శ్రీ మహవీర్ త్యాగి, శ్రీ జగత్ నారాయణలాల్, ప్రభృతులు ఖరిపడుస్తూ మాట్లాడారు. ప్రొఫెసర్ కె. టి. షా మాట్లాడుతూ ప్రజాస్వామిక సూత్రాలు, బాధ్యతాయుత ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా యూనియన్ ప్రెసిడెంటును సర్వాధికార సమన్వితునిగా చేయడం తగదని హెచ్చరిక చేశారు.

మిస్టర్ సయ్యద్ కరీముద్దీన్ మాట్లాడుతూ ప్రెసిడెంట్‌కు ఇలా అధికారాలను సంక్రమింపచేయడంవలన రాష్ట్రీయ స్వపరిపాలన అనేదానికి విలువలేకుండా పోగలదని విమర్శించాడు.

శ్రీ బ్రజేశ్వరప్రసాద్ "అసలు ఈ సూత్రం వలన అదనపు అధికారాలు ప్రెసిడెంట్‌కు సంక్రమించనవే" అనుమానాన్ని ప్రకటించారు.

రాజ్యాంగరచనా సంఘం తరపున చర్చకు శ్రీ టి. టి. కృష్ణమాచారి సమాధానం చెబుతూ విపత్కర పరిస్థితులలో తగు విధంగా వ్యవహరించడానికి ప్రభుత్వానికి తగు అధికారాలను యిస్తూ రాజ్యాంగ రచనా సంఘంవారు అన్ని పరిస్థితులలోను ప్రజాభిప్రాయాను గుణంగా పరిపాలన జరిగేట్లుగా క్లాజులను తయారుచేశారని అన్నారు.

[విపత్కర పరిస్థితులలో ఇండియా ప్రెసిడెంటు అధికారాలకు సంబంధించిన 27 వ సూత్రంపై జరిగిన చర్చను అందినంతవరకు సంగ్రహంగా "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది —ఎడిటర్]

చర్చ వివరాలు

275 వ సూత్రాన్ని డాక్టర్ అంబేడ్కర్ చర్చకు ప్రతిపాదిస్తూ సూత్రంలో ప్రథమంగా పేర్కొనబడిన గృహచ్ఛిద్రం అన్నమాటకు బదులు "అంతఃకలహాలు, విదేశ దురాక్రమణ ప్రమాదం" అన్నమాటను చేర్చాలని అన్నాడు. సర్వాధికారాలను ఆరునెలలపాటు గాకుండా రెండు నెలల మాత్రమే ప్రెసిడెంటు స్వీకరించడానికి అధికారం కలిగిస్తూ రెండవమార్పు జరగాలని పేర్కొన్నాడు.

పిమ్మట శ్రీ హెచ్. వి. కామత్ ఈ సూత్రానికి అనేక సవరణలు ప్రతిపాదించాడు. ఒకటి మంత్రివర్గం సలహాలేకుండా ప్రెసిడెంట్ దేశంలో విపత్కర పరిస్థితి ఏర్పడిందని ప్రకటించ కూడదు. రెండు దేశస్థితి ప్రమాదకరంగా వున్నట్టు విశ్వసించినంతనే విపత్కర పరిస్థితి ఏర్పడినట్టు ప్రకటించడానికి ప్రెసిడెంటుకు అధికారం వుండకూడదు. అనగా ఆందోళనకర పరిస్థితులలోనే ఈ అధికారాలను చెలాయించాలన్నమాట. తన సవరణలపై శ్రీ కామత్ మాట్లాడుతూ ఏ దేశంలోనూ ప్రెసిడెంట్‌కు ఇటువంటి అధికారాలు యివ్వడం జరగలేదని విమర్శించాడు ఇలాంటి అధికారాలు యివ్వడం వల్లనే హిట్లర్ లోకనాశకరంగా వ్యవహరించాడని హెచ్చరిక చేశాడు.

ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా చర్చను ప్రారంభిస్తూ ఈ సూత్రం వలన ప్రెసిడెంటుకు సర్వాధికారాలు సిద్ధించినా, రాష్ట్ర ప్రభుత్వాలకు తగు సూచనలు చేయడానికి పార్లమెంటుకు అవకాశం వున్నది. గనక యిందులో ఏవిధమైన ప్రమాదం లేదని అన్నారు దేశంలోని ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా కేంద్రానికి యిలాంటి అధికారాలు వుండాలని అన్నాడు.

శ్రీ బ్రజేశ్వరప్రసాద్ మాట్లాడుతూ ఆందోళనకర పరిస్థితులు అంటే "ఆర్థిక, క్లిష్టత, విచ్ఛిన్నకర ఉద్యమాలు" అన్ని విషయాలను కూడా చేర్చాలని అంటూ రాష్ట్ర స్వపరిపాలనాధికారం కంటె దేశభద్రత అత్యవసరమనే విషయం గుర్తించాలని అన్నాడు.

ప్రొఫెసర్ కె. టి. షా మాట్లాడుతూ కేంద్రానికి విపరీతాధికారాలు యివ్వడం పట్ల తన ఆందోళనను తెలియజేశాడు.

ఇలాంటి అధికారాలు వుండటంవల్లనే 1942 లో ఆర్డినెన్సుల పరిపాలన జరిగిందని, నేడు దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది గనక, ప్రజలకు వాక్, సభా, పత్రికా స్వాతంత్ర్యాలు సిద్ధించవలెను, స్వరాజ్యమనగా రామరాజ్యమనే నమ్మకం కలగజేయాలంటే ఇలాంటి అధికారాలు కేంద్రానికి వుండరాదని హెచ్చరికచేశాడు.

ప్రెసిడెంటు సర్వాధికారాలను చెలాయించడాన్ని తిరస్కరించడానికి, లేక తగు విధి విషేధాలు జారీచేయడానికిగాని పార్లమెంటుకు అధికారం వున్నట్టు ఎక్కడా పేర్కొనబడలేదని, కనక మంత్రివర్గం సలహాను పాటించని ప్రెసిడెంట్ స్వంత ఫూచీమీద వ్యవహరించగల ప్రమాదం వున్నదికదా? అని ప్రశ్నించాడు.

అదీగాక కేంద్ర శాసనసభలు రద్దు కాబోతున్న సందర్భంలో అధికారంలో వున్న వాళ్లు ఈ సూత్రాన్ని ఆధారంగా తీసుకొని చిత్తంవచ్చినట్టు వ్యవహరించదా? అని కూడా అడిగాడు దేశభద్రత పేరుతో కేంద్రానికి విపరీతాధికారాలు యివ్వడం సబబుకాదని ఉద్ఘాటించాడు.

డాక్టర్ పి. ఎస్. దేశ్‌ముఖ్ మాట్లాడుతూ ప్రెసిడెంటు ఈ విషయంలో మంత్రివర్గం సలహా తీసుకోవాలనే శ్రీ కామత్ సవరణను బలపరిచాడు. ఒక వ్యక్తి ఎవరి సలహా లేకుండా చిత్తం వచ్చినట్టు వ్యవహరించడానికి అధికారాలు యివ్వరాదని హెచ్చరిక చేశాడు. కనక మంత్రివర్గం సలహా పొంది సర్వాధికారాలను ప్రెసిడెంటు పొందవలసి వుంటుందనే గ్యారంటీ వుండాలని అన్నాడు.

మిస్టర్ కాజీ సయ్యద్ కరీముద్దీన్ మాట్లాడుతూ ఇలాంటి అధికారాలవలన కేంద్రంలో అధికారంలో వున్న పార్టీ అనుయాయులు మినహా తదితర పార్టీల రాష్ట్రాలలో అధికారానికి రానడానికి వీలుండదని విమర్శించాడు. ఉదాహరణకు ఎక్కడైనా బెంగాలులో కాంగ్రెస్ మినహా మరొకపార్టీ అధికారంలోనికి వచ్చినప్పుడు ఆ రాష్ట్రంలో విపరీత పరిస్థితి ఏర్పడినట్టు ప్రకటించి ప్రెసిడెంటు ఆ రాష్ట్ర పాలన చేయడానికి వీలున్నదికదా? అన్నాడు కనక ప్రస్తుత పరిస్థితులనుబట్టి 'కలవరపాటు' చెంది ఇలాంటి విపరీతాధికారాలు కేంద్రానికి యివ్వరాదని ఉద్ఘాటించాడు

మిస్టర్ నజీరుద్దీన్ మహ్మద్ ఆసలుసూత్రాన్ని బలపరుస్తూ ఇలాంటి అధికారాలు ప్రెసిడెంటుకు వుండాలని అన్నాడు. మిస్టర్ ఠాక్‌దాస్ భార్గవ శ్రీ కామత్ సవరణను బలపరిచాడు

శ్రీ మహవీర్ త్యాగి మాట్లాడుతూ కేంద్రాన్ని సర్వాధికార సమన్వితం చెయడం అవసరమని అన్నాడు యూనియన్ ప్రెసిడెంటు, మంత్రులు ప్రజలచే ఎన్నుకొనబడినవారే గాని "డిక్టేటర్లు" కారు గనక ఈ అధికారాలు వుండాలని వివరించాడు దేశం అంతటా శాంతి నెలకొల్పడం కేంద్ర ప్రభుత్వం ప్రధాన బాధ్యతగా వుండాలని చెప్పాడు

శ్రీ జగత్ నారాయణలాల్ మాట్లాడుతూ డాక్టర్ అంబేడ్కర్ సవరణను బలపరిచాడు ఈ రాజ్యాంగం ద్వారా ప్రెసిడెంటుకు యివ్వబడిన అధికారాలను 93 వ సెక్షన్ అధికారంతో పోల్చరాదని అన్నాడు

పిమ్మట శ్రీ టి. టి. కృష్ణమాచారి చర్చకు సమాధానం చెబుతూ, రాజ్యాంగం శాంతియుతంగా అమలు జరగడానికిగాను యిలాంటి అధికారాలు ప్రెసిడెంట్‌కు యివ్వడం అత్యవసరమని అన్నాడు. అలా కాని సందర్భంలో అసలు రాజ్యాంగానికే ముప్పువాటిల్లగల ప్రమాదం వున్నదని పేర్కొన్నాడు. పౌరులకు తగిన రక్షణ కలిగిస్తూ, అనేకకారణాలవల్ల ఆందోళనకరమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు వారి రక్షణకు తగిన అధికారాలను కార్యనిర్వాహకవర్గానికి సిద్ధింపచేయనప్పుడు రాజ్యాంగ రచనలో పెద్ద తప్పిదం చేసినట్టు కాగలదని అలా ఎలాంటి పరిస్థితులలోనూ ప్రజాభిప్రాయానుగుణంగా పరిపాలన జరగడానికి వీలుగా తాము అధికారాలను రాష్ట్ర-కేంద్రప్రభుత్వాలకు అప్పగింత పెట్టామని తెలియజేశాడు.

అదీగాక పరిపాలనకు సంబంధించిన ప్రతి విషయాన్ని వివరిస్తూ తయారుచేయబడిన రాజ్యాంగంలో ఇలాంటి లోటుపాట్లు వుండకతప్పవని, దీనికి అమెరికన్ రాజ్యాంగచరిత్ర చక్కని ఉదాహరణ అని తెలియజేశాడు. అమెరికా అంతర్యుద్ధ సందర్భంలో ఇలాంటి విపరీతాధికారాలు ప్రెసిడెంటుకు వున్నందువల్లే దేశం అధోగతికి పోకుండా అప్పటి పాలకవర్గం చేయగలిగిందని తెలియజేశాడు ఇంగ్లాండు మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో కూడా యిలాంటి అధికారాలే ఆదేశాన్ని రక్షించినవని అన్నాడు.

ఈ సందర్భంలోనే ఫ్రాంసు, బ్రిటిష్ రాజ్యాంగ విధానాలను గురించి శ్రీ కృష్ణమాచారి వివరించాడు

ప్రెసిడెంటుకు 275 వ సూత్రం ప్రకారం సిద్ధించే అధికారాలు పార్లమెంటు అధికారాలను ఏమాత్రం తగ్గించడం లేదని, కార్యనిర్వాహక వర్గాన్ని తగువిధంగా నడిపించడానికి పార్లమెంటుకు తగిన అధికారాలు వున్నవని వివరించాడు

ఇంక ప్రెసిడెంట్ మంత్రివర్గం సలహా తీసుకొని వ్యవహరించాలనే శ్రీ కామత్ సవరణను గురించి ప్రస్తావిస్తూ ఈ అధికారాలను మంత్రివర్గం సలహా మీదనే ప్రెసిడెంటు నిర్వహించగలడని ప్రకటించాడు; ఒకవేళ ప్రెసిడెంటు డిక్టేటర్ వలె వ్యవహరించిన సందర్భంలో 50 వ సూత్రం ప్రకారం "నిందారోపణతో" పదవినుంచి తొలగించడానికి అవకాశం వుంటుందని అన్నాడు

తదుపరి శ్రీ కామత్ సవరణలను వోటింగ్‌కు పెట్టగా ఓడిపోయాయి. సవరణలను త్రోసివేస్తు, డాక్టర్ అంబేడ్కర్ సవరణతో 275 వ సూత్రాన్ని ఆమోదించారు

పిమ్మట సమావేశం రేపటికి వాయిదా వేయబడింది

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో చర్చకు రాగల ముఖ్యాంశాలు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

సెప్టెంబర్ 19 వ తేదీన మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ చతుర్థ సమావేశం ప్రారంభమైనపుడు, దాదాపు 60 అంశములుగల సుదీర్ఘమైన ఎజెండాను పరిశీలించవలసి వుంటుంది. ఈ ఎజెండా వివరాలు సభ్యదేశాలన్నిటికి తెలియ చెయ్యబడినాయి.

ఈ సమావేశానికి హాజరుకాగల ఇండియన్ ప్రతినిధి వర్గానికి సర్ బి. యన్. రావు నాయకత్వం వహిస్తారు. నవనగర్ జామ్‌సాహెబ్, శ్రీ వి. శివరావు, శ్రీమతి సుచేతా కృపలానీలు ప్రతినిధి వర్గంలో సభ్యత్వం వహిస్తారు

ప్రెసిడెంట్ ట్రూమన్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని అక్టోబర్‌లో అమెరికాకు వెళ్ళనున్న ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకూడా మిత్రరాజ్యసమితి సమావేశానికి హాజరవుతారు

దక్షిణాఫ్రికా భారతీయుల సమస్య; స్వపరిపాలనాధికారంలేని దేశాలను గురించి చర్చ ట్రస్టీ పరిశీలనసంఘం అందచేసిన నివేదిక; స్పెయిను పట్ల దేశాలు కాం పే తిం విధానం సహాయం, పూర్వపు ఇటలీ వలసల భవిష్యత్; ఇంకో పి. సి. యూ. సమస్య, భద్రతా సంఘానికి జరుగగల ఎన్నికలు; కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం నివేదిక—మిత్రరాజ్య సమితిచర్చించదగిన విషయాలలో వీటిపై ఇండియా శ్రద్ధాసక్తులు ప్రదర్శిస్తుంది.

భద్రతా సంఘానికి జరుగగల ఎన్నికలలో ఇండియా కూడా పోటీ చెయ్యడం కాశ్మీర్ సమస్య ఇంకా అపరిష్కృతంగా విడిచివుండడమే దీనికి కారణం.

పాలస్తీనా, ఇండొనేసియా, గ్రీస్, కొరియా, పరమాణుశక్తి కంట్రోలు, ఆయుధాల తగ్గింపు, మిత్రరాజ్యసమితి ఉపసమితి మున్నగు ముఖ్య విషయాలను గురించికూడా చర్చ జరుగుతుంది

వెనుకబడిన దేశాల ఆర్థికాభివృద్ధిని గురించి నివేదిక, కొన్ని దేశాలకు వలసవచ్చిన కార్మికుల పట్ల చూపబడుతున్న వివక్షత; మానవ స్వత్వాల బిల్లు — వీటిని గురించి జరిగే చర్చల పట్ల కూడా ఇండియా శ్రద్ధవహిస్తుంది అంతర్జాతీయ న్యాయ సంఘం నివేదికను రూపొందించడంలో కూడా ఇండియా చాలా తోడ్పడింది.

జాతి నిర్మూలన చర్యలను నివారించడానికి, అట్టి చర్యలను తీసికొనే వారిని శిక్షించడానికి రూపొందించబడనున్న ఒడంబడికలో చేరవలసిందని, సమితిలో సభ్యత్వం వహించని దేశాలను వంద తగు ఆహ్వానాలపై కూడా మిత్రరాజ్యసమితి చర్చిస్తుంది. కొలంబొసు సంస్కరించాలన్న ప్రతిపాదన కూడా పరిశీలించబడవచ్చును. ఇవన్నీ కాక, ఇండియా మీద పాకిస్తాన్ వినిచే వినుప్లు కూడా వుండవచ్చు.

కుట్టువిప్పే మెషన్

న్యూయార్క్, ఆగస్టు 2—

అతుకులను విప్పి, మరుక్షణంలో కుట్టే కొత్తరకం కుట్టుయంత్రం ఒకటి కనిపెట్టబడింది ఈ యంత్రంలోని సూదిని విగించే గొట్టంపైన కొత్తగాఅమర్చబడిన ఒక మీటను నొక్కగానే దారం దానంతటదే సూదిలోకి ఎక్కడమేకాకుండా, పనికాగానే తెగిపోతుందట కూడా.

పాకిస్థాన్ ప్రధాని చేసిన అధిక ప్రసంగంపై లీగ్ సభ్యుల మౌనం-ఢిల్లీవర్గాల విస్మయం

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

ఇండియన్ ముస్లిములు ఈద్‌పండుగను స్వతంత్ర పౌరులవలె స్వేచ్ఛగా జరుపుకొనడంలేదని పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ తన "ఈద్" సందేశంలో చేసిన ఆరోపణకు ఇండియన్ ముస్లింలీగ్ సభ్యులు బదులు చెప్పకుండా మౌనం వహించడం శోచనీయమని భారత రాజ్యాంగ పరిషత్తు వర్గాలవారు భావిస్తున్నారు.

ముస్లింలీగ్‌సభ్యులు ఈ విధంగా మిన్నకుండడంచూస్తే, పాకిస్థాన్ ప్రధాని ప్రకటించిన అభిప్రాయంతో వారు ఏకీభవిస్తున్నట్టుగానే భావించవచ్చునని ఈ వర్గాలవారు తెలుపుతున్నారు అందువల్ల ఈ విషయానికి చాలా ప్రాముఖ్యమివ్వబడుతున్నది కూడా. సర్ మీర్జా ఇస్మాయిల్, నవాబ్ మహమ్మద్ లు చేసిన ప్రకటనలవల్ల ప్రయోజనం లేదనీ ముస్లింలీగ్ సభ్యులపై వీరికి పలుకుబడి లేకపోవడమే దీనికి కారణమనీ చెప్పబడుతున్నది.

మిస్టర్ లియాకత్ అలీఖాన్ వివక్షణరహితముగా చేసిన ఈ ఆరోపణలకు ఇండియా ప్రభుత్వం తన రాయబారి ద్వారా పాకిస్తాన్ ప్రభుత్వానికి అసమ్మతి తెల్పిందో, లేదోనని ఢిల్లీ వర్గాలవారు విస్మయ పడుతున్నారు ఈద్‌పండుగ సందర్భంలో, ప్రభుత్వ భవనంలో, స్వాగతోత్సవాన్ని ఏర్పాటు చెయ్యడంద్వారా. మత ప్రసక్తి లేని భారత ప్రభుత్వం ఎంతో సద్భావాన్ని ప్రదర్శించిందని విమర్శకులు పేర్కొంటున్నారు ఇటువంటి పుత్సవం ప్రభుత్వభవనంలో జరపడం ఇదే మొదటిసారి. కాని పాకిస్థాన్‌లోకాని, భారతరాజ్యాంగ పరిషత్తులోని లీగ్‌సభ్యులు కానీ విదేశ ప్రభుత్వచర్యను ప్రశంసిస్తూ ఒక్క ముక్క అయినా అన్న పాపానపోలేదు.

ముఖ్యంగా ఈస్వాగతోత్సవాన్ని మౌలానా ఆజాద్ జరపడమే దీనికికారణం

రాష్ట్రాలలో శాంతి భద్రతల రక్షణ బాధ్యత

ఆందోళనకర పరిస్థితులలో కేంద్రానికి అప్పగింత

న్యూఢిల్లీ, ఆగస్టు 3—

నేటి ఉదయం రాజ్యాంగ పరిషత్తు సమావేశమైనప్పుడు డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన మూడు నూతన సూత్రాలపై చర్చ ప్రారంభమైంది. ఈ సూత్రాలు (1) అంతఃకల్లోలం విదేశ దురాక్రమణ వలన రాష్ట్రాలకు ప్రమాదం లేకుండా కాపాడవలసిన బాధ్యత యూనియన్ ప్రభుత్వానిదే (2) రాష్ట్రాలలో ప్రభుత్వ వ్యవస్థ విచ్ఛిన్నమైనప్పుడు రాష్ట్రపరిపాలన బాధ్యత యావత్తు ప్రెసిడెంటు స్వాధీనంచేసుకోనడానికి అధికారం, రాష్ట్ర రాజ్యాంగాన్ని రద్దుచేసి. ఇండియా గవర్నమెంటు ఆక్టులోని 93 వ సెక్షన్ ప్రధాన సూత్రాలకు అనుగుణంగా శాసన నిర్మాణాధికారాలను చెలాయించడానికి అవకాశం. అయితే రాష్ట్రపరిపాలనను కేంద్రం స్వాధీనంచేసుకున్న సందర్భంలో అనుసరించే విధానాలకు రాష్ట్రశాసనసభ వ్యతిరేకించిన సందర్భంలోనే యిది అమలుజరుగుతుంది

ఈ సూత్రాంపై చర్చ జరగడానికి ముందు 276 వ సూత్రాన్నికూడా సభవారు ఆమోదించారు విపత్కర పరిస్థితులలో యూనియన్ ప్రెసిడెంట్ విశేషాధికారాలు ఈ సూత్రంలో వివరించబడింది "యూనియన్ ప్రవిడెంట్ విశేషాధికారాలను ఉపయోగించినప్పుడు, యూనియన్ మంత్రివర్గం, రాష్ట్రమంత్రి వర్గాలు పూనావిధంగా వ్యవహరించాలని ఆదేశించడానికి కూడా అధికారం కలిగివుంటుంది. ఈ విషయములో కేంద్ర పార్లమెంటుకు గల శాసన నిర్మాణాధికారాలలో కేంద్ర మంత్రివర్గం లేదా ప్రభుత్వం అధికారులు పూనావిధంగా వ్యవహరించాలని చట్టమూలంలో ఆదేశించడానికి కూడా అవకాశం వుంటుంది.

లండన్ వాషింగ్టన్‌లలోని ఇండియా కార్యాలయాలు

ఆర్థిక వ్యవహారాల పరిశీలనకు శ్రీ మీనన్ ప్రయాణం

బొంబాయి, ఆగస్టు 2—

లండన్, వాషింగ్టన్‌లలోని ఇండియా రాయబారి కార్యాలయాల ఆర్థిక వ్యవహారాల పరిశీలనకు గాను కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖాకార్యదర్శి శ్రీ కె. ఆర్. కె. మీనన్ నేడు బొంబాయి నుంచి విమానంలో బయలుదేరి లండన్ వెళ్ళారు

కొందరు వర్తకులు, వాణిజ్య, ఎక్స్ఛేంజి ఒకే తరగతికి చెందిన వ్యాపారానికి రెండు పోటా ప్రస్తుతం అనాయం ఎన్ను చెల్లిస్తున్నారు, అలాంటివి ఇకముందు జరగకుండా బ్రిటన్‌తో తగు ఒడంబడిక చేసుకొనడానికి కూడా ఇండియా ప్రభుత్వ సంసిద్ధున్నదని శ్రీ మీనన్ పత్రికా విలేఖరులతో చెప్పారు.

అరబ్ శరణార్థుల సమస్య

ఇజ్రాయిలీ ప్రభుత్వాన్ని అమెరికా ఒత్తిడి పెడుతున్నట్టుగా ఆరోపణ

టెల్అవీవ్, ఆగస్టు 2—

ఇజ్రాయల్‌కు అరబ్ శరణార్థుల పునరాగమనానికి సమ్మతించ వలసిందిగా తమను అమెరికా ఒత్తిడి చేస్తున్నదని ఇజ్రాయిలీ ప్రధాని విదేశాంగ మంత్రి కూడా నేటి రాత్రి ఇక్కడ పార్లమెంటులో వెల్లడించారు.

లాజాన్ (స్విట్జర్లెండ్) శాంతి సంభాషణలలో అరబ్ శరణార్థుల పునరాగమన సమస్యను గురించి వెంటనే చర్చించ గలమని ఇజ్రాయిలీ ప్రతినిధివర్గం తెలియ పరుస్తూ చేసిన ప్రకటనపై నేడు ఇజ్రాయిలీ పార్లమెంటులో తీవ్రవాదోపవాదాలు చెలరేగాయి. అతివాద పక్ష సభ్యులు ఈ చర్యను తీవ్రంగా విమర్శించారు.

విదేశాంగ మంత్రి షారెట్ ఇలా అన్నారు.

"ఈ సమస్యా పరిష్కారానికి తోడ్పడం ద్వారా మనం అమెరికా చేస్తున్న ఒత్తిడిని నివారించుకో గలిగినట్టయితే ఇట్టి చర్యకు పూనడం వల్ల ఎట్టిహానీ వుండబోదు

'విజానికి శరణార్థుల సమస్య మనకు తలనొప్పి కలిగిస్తున్నది, దీనిని మనం విస్మరించడానికి వీలు లేదు"

"ఇజ్రాయల్‌కు తిరిగి రావడానికి మనం సమ్మతిస్తున్న అరబ్ శరణార్థుల సంఖ్య ఒకలక్ష అయినట్టయితే దానితో ఇజ్రాయల్‌లో వుండే అరబ్‌ల మొత్తం సంఖ్య 2,50,000 కాగలదు ప్రస్తుతం మన దేశంలో దాదాపు 1,50,000 మంది అరబ్‌లు వున్నారు."

పిమ్మట ప్రధాని డేవిడ్ బెన్‌గూరియన్ ఇలా అన్నారు:

"ఇటీవల లాజాన్‌లో అరబ్ శరణార్థుల సమస్యనుగురించి చర్చించడానికి ఇజ్రాయల్ ప్రతినిధివర్గం సమ్మతించడం, ఇజ్రాయల్‌కు అరబ్ రాజ్యాలకు మధ్య శాంతిని సాధించడానికి ఎంతైనా ఉపకరించగలదు"

సిరియాతో చేసుకొన్న యుద్ధవిరమణ ఒడంబడికను సమర్థిస్తూ, "సిరియా, ఈజిప్టు, జోర్డాన్ లెబనాన్‌లతో మనం యుద్ధవిరమణ ఒడంబడికను చేసుకొన్న ఫలితంగా ఇజ్రాయల్ సరిహద్దులు తొలిసారిగా అధికార రీత్యా గుర్తించ బడ్డాయి. ఈ విధంగా ఇజ్రాయల్ ప్రతిపత్తిని మిత్రరాజ్యసమితికూడా ఇంతవరకు గుర్తించి వుండలేదు."

ఇజ్రాయిలీ ప్రతినిధులతో చర్చకు అరబ్ ప్రతినిధి వర్గం సమ్మతి

లాజాన్, ఆగస్టు 2—

ఇజ్రాయల్‌కు అరబ్ శరణార్థుల పునరాగమన సమస్యనుగురించి ఇజ్రాయిలీ ప్రతినిధి వర్గం కోరినట్టు వెంటనే చర్చించడానికి తాము సంసిద్ధంగా వున్నామని ఇక్కడ పాలస్తీనా శాంతి సంభాషణలలో పాల్గొంటున్న అరబ్ ప్రతినిధి వర్గం మిత్రరాజ్యసమితి మధ్యవర్తి సంఘానికి నేడు తెలియపరచింది.

ఈ సంభాషణలు ప్రారంభమై మూడు మాసాలుపైగా గడచినపిమ్మట ఇప్పుడు వీటి దోరణి ఆశాజనకంగానే కానవస్తున్నదని ఇచ్చటి పరిశీలక వర్గాలవారు తెలుపుతున్నారు.

ఇజ్రాయిలీ ప్రతినిధి వర్గానికి నంయుక్త నాయకుడు, ఇజ్రాయిలీ విదేశాంగ మంత్రికి సలహాదారుడు అయిన మిస్టర్ రూవెన్‌షిలోవా జూన్ 28 వ తేదీని మధ్యవర్తి సంఘం యెదుట ప్రతిపాదించిన రెండు ఇజ్రాయిలీ సూత్రాలకు సిరియా, ఈజిప్టు, లెబనాన్, జోర్డాన్ ప్రతినిధి వర్గాలు కూడా సమ్మతించాయి.

ఈ క్రింది రెండు సూత్రాలను ఇజ్రాయల్ ప్రతిపాదించిందని తెలుస్తున్నది. అవి(1) ఇజ్రాయిల్‌కు తిరిగివచ్చే శరణార్థుల పునరుద్ధరణ సమస్య, పరిసర అరబ్ రాజ్యాలలోవున్న శరణార్థుల సమస్యకూడా ప్రధాన చర్చనీయాంశాలుగా స్వీకరించ బడాలి,(2) శరణార్థి సమస్యా పరిష్కారం వేరే ప్రత్యేక చర్యగా కాకుండా మధ్య ప్రాచ్యంలో శాంతి స్థాపన కృషికి దోహదకర చర్యగా, అరబ్‌లు పరిగణించాలి.

ఇజ్రాయల్ తిరిగి ప్రవేశ మీయదల్చుకొన్న అరబ్ శరణార్థుల సంఖ్యను గురించి నేటివరకు ఇక్కడ అధికార రీత్య ఎట్టి ప్రకటన జరిగివుండలేదు అయితే, ఒక లక్షమంది అరబ్ శరణార్థుల పునరాగమనానికి ఇజ్రాయల్ సమ్మతించ గలదని ఇక్కడ, టెల్అవీవ్‌లోను కూడా అనధికార వర్గాలద్వారా తెలియవస్తున్నది.

పాలస్తీనా యుద్ధం ఎరికంగా మధ్య ప్రాచ్యంలో నిరాశ్రయులై అల్లాడుతున్న అరబ్ శరణార్థులు దాదాపు పది లక్షలమంది వరకు గలరని అరబ్ వర్గాలవారు అంచనా వేసి చెబుతున్నారు.

అరబ్ రాజ్యాల సమైక్యత

అబ్దుల్లారాజు వివరణ

టెహరాన్, ఆగస్టు 1—

పర్షియారాజు ఆహ్వానంపై అధికారరీత్యా ఇక్కడకు వచ్చిన ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా, "ఏ ప్రాచ్యదేశానికి కూడా తన ఇరుగుపొరుగు రాజ్యాలవల్ల ఎట్టి దురుద్దేశంలేదు"ని నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో స్పష్టంచేశారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"అన్ని ప్రాచ్యదేశాల రాజులు, పరిపాలకులు మా తమ ప్రజలు అధిక జీవన ప్రమాణాలను, అభివృద్ధిని స్వేచ్ఛాస్వాతంత్ర్య రక్షణను పూర్ణంగానే ఎంచుతున్నారు

"పరిరక్షణ కోసమయత్నం చెయ్యకొనే ఉద్దేశం మా కెంతమాత్రం లేదు

"అలాగే, దురాక్రమణపరుల శిస్త్రి తంత్రాలకు కూడా మేము ఎన్నడూ లొంగబోము.

ద్దయనే నేడు అరబ్ రాజ్యాలన్నీ సమైక్యంగా వుండడానికి ప్రబలంగా ద్రోహం చేస్తున్నది"

సిరియాపై ఇరాక్ "రాజకీయ యుద్ధం"

త్వరలోనే స్వస్తి జరగగలదని సిరియన్ ప్రధాని ఆశాభావం

డమాస్కస్, ఆగస్టు 1—

"అరబ్‌లందరు సమైక్యమై అపరిమిత ప్రాబల్యాన్ని సంతరించుకోవాలన్నదే సిరియాప్రజల హృదయైకవాంఛ దీనిని సాధించడానికి శక్తివంచనలేకుండా కృషిచేయడానికి మేము కృతనిశ్చయులమై వున్నాము" ని సిరియాప్రధాని ఖాలిద్ అల్అజీజీ నేడిక్కడ ప్రకటించారు

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"అరబ్‌ల పరస్పర సహకార సద్భావాలకు భంగకరంగా వినుస్తున్న అపవాదాలను వచ్చే వారం అలెగ్జాండ్రియాలో జరగనున్న అరబ్ లీగ్ రాజకీయ సంఘ సమావేశం తొలగించి, అరబ్ శరణార్థుల సమస్యను పరిష్కరించగలదని ఆశిస్తున్నాను"

ఇరాకీ, సిరియన్ పత్రికలు పరస్పరం సాగిస్తున్న "రాజకీయ యుద్ధం" ప్రసక్తితెచ్చి ఆయన ఇలా అన్నారు:

"ఈ శోచనీయ పరిస్థితికి ఇరాకీ పత్రికలు ప్రారంభించిన నిందారోపణలు. తీవ్ర విమర్శలే ప్రధాన కారణమని నావిశ్వాసం అయితే త్వరలోనే వివేకం ఉదయించి ఈ రాజకీయ యుద్ధానికి స్వస్తిచెప్పబడగలదని ఆశిస్తున్నాను."

'అక్రమ నిందారోపణలు'

కార్మిక ప్రభుత్వ పాలనపై చర్చిల్ విసురులకు అట్లీ జవాబు

లండన్, జూలై 30—

బ్రిటిష్ ప్రధానిక్లిమెంట్ అట్లీ నేడు "వాల్తామ్‌స్టో" లో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ, కార్మిక ప్రభుత్వంపై విన్‌స్టన్ చర్చిల్ చేసిన విమర్శ అక్రమ నిందారోపణంతో అపోహాజనకముగా వున్నదని పేర్కొంటూ, 1950 లో జరగగల జనరల్ ఎన్నికలకు కార్మికపక్షం ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించాడు.

ఒక వారం రోజులక్రిందట వుల్వర్‌హాంప్టన్‌లో ప్రసంగిస్తూ మిస్టర్ చర్చిల్, కార్మికపక్షం దేశంలో అరాజకం రేకెత్తిస్తూ కమ్యూనిజానికి అవకాశాలను కల్పిస్తున్నదని మాటగా విమర్శించాడు.

ఇటీవల చర్చిల్ ప్రసంగాలు కూడా బాధ్యతారహితంగా వుంటున్నాయని మిస్టర్ అట్లీ విమర్శించాడు.

కార్మిక ప్రభుత్వం డబ్బును వృధా వ్యయం చేస్తున్నదని చర్చిల్ చేసిన విమర్శను ప్రస్తావించి చర్చిల్‌కు వివరాలు ఏమీ తెలియవని చర్చిల్‌వలె బ్రిటన్ ఆర్థికస్థితిని విమర్శించడం మరెవరికైనా లజ్జాకరమని ఆయన అన్నాడు.

కార్మిక ప్రభుత్వం అమెరికానుంచి అప్పు తీసుకువచ్చి, అందరికి పంచిపెట్టిందన్న ఆరోపణను ఖండిస్తూ ఇతరులందరికి స్టర్లింగ్‌లో డబ్బు చెల్లించమని, డాలర్ ప్రాంతంలో ఖరీదు చెయ్యవలసిన వాటికోసంమాత్రమే డాలర్లు అప్పుతీసుకు వచ్చామని మిస్టర్ అట్లీ వివరించాడు.

ఆస్ట్రియా శాంతి సంధి సమాలోచనలు

లండన్, ఆగస్టు 2—

ఆస్ట్రియా శాంతి ఒడంబడికను గురించి చర్చిస్తున్న అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల

నైలులోయనుంచి విదేశీయులకు స్వస్తి

తన ప్రభుత్వ లక్ష్యంపై ఈజిప్టు కొత్తప్రధాని వివరణ

కైరో, ఆగస్టు 1—

"నైలు లోయనుంచి విదేశీయులను వైదొలగించి దానిని సమైక్యం గావించాలనే మన జాతీయ లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన యావత్తు చర్య తీసుకోబడగలదు"ని ఈజిప్టు నూతన ప్రధాని హుస్సేన్ సిర్రీపాషా నేటిరాత్రి పార్లమెంటులో ప్రకటించాడు

ఈజిప్టియన్ పార్లమెంటులో సభ్యులకు తన నూతన మంత్రివర్గంలోని సభ్యులను పరిచయం చేస్తూ సిర్రీపాషా ఇంకా యిలా అన్నాడు:

దేశంలో శాంతిభద్రతలకు ఏవిధంగాను భంగం కలగకుండా తగుశ్రద్ధవహించడానికి నేను కృతనిశ్చయుడనై వున్నాను

ప్రస్తుతం దేశంలోను బయటకూడా మనం ఎదుర్కొనవలసివస్తున్న క్లిష్టపరిస్థితులను, సమస్యలను సమర్థంగా సమైక్యంగా ఎదుర్కొన గలిగే నిమిత్తం ఫరూక్‌రాజు కోరికపై మా నేషనల్ యూనియన్ మంత్రివర్గం స్థాపించబడింది"

అంతట ప్రతికూల పక్షం కోట్లా పార్టీనాయకుడు మక్రం ఎబీద్‌పాషా లేచి, రాజకీయ ఖైదీల విడుదలకు, సైనిక శాసనానికి స్వస్తి చెప్పడం అనే అత్యంత ముఖ్యమైన ఈ రెండు విషయాల ప్రసక్తి రానీయని ప్రధాని సిర్రీపాషా వాటిని అనుకూలంగా విడిచిపెట్టాడని విమర్శించగా ప్రతికూల పక్ష సభ్యులు హర్షధ్వనులు గావించారు.

సైనిక శాసనాన్ని వెంటనే రద్దుగావించి రాజకీయ ఖైదీల నందరిని విడిచిపెట్టాలని మక్రం పాషా కోరగా దానిపై తీవ్ర వాదోపవాదాలు చెలరేగాయి.

పిమ్మట పార్లమెంటు అధ్యక్షుడు వోటింగు తీసుకొనగా మెజారిటీ సభ్యులు ప్రధాని ప్రకటనపై చర్చను ఒక వారం రోజులవరకు వాయిదా వేయడానికి నిశ్చయించారు

వోటింగయిపోయిన వెంటనే ఒక ప్రతికూలపక్ష ప్రతినిధి, "ప్రస్తుతం నిర్బంధ శిబిరాలలో ఖైదీలు సుమారు 20,000 వరకు వున్నారని అనుకుంటున్నారు, నిజమేనా?" అని ప్రశ్నించగా ప్రధాని సిర్రీపాషా ఇలా సమాధానమిచ్చాడు:

"ప్రస్తుతం కైరోలో రాజకీయ ఖైదీలు 2,582 మంది వున్నారు. వీరిలో 1268 మందిని ఒక ప్రత్యేక సంఘం విచారణజరిపి 127 మందిని విడిచిపెట్టవచ్చునని, 1084 మందిని నిర్బంధంలోనే వుంచాలని నిర్ణయిస్తూ తర్కానవారి విషయంలో తీర్పును వాయిదావేసింది. మరొక 295 మంది నిర్బంధితులను విడుదల చేయవలసిందిగా నేను నేను ఉత్తరువులను జారీచేశాను"

అట్లాంటిక్ సంధిలో ఇటలీ చేరిక

రష్యా ఆరోపణలకు బ్రిటన్, అమెరికాల తిరస్కృతి

లండన్, ఆగస్టు 2—

అట్లాంటిక్ యూనియన్‌లోచేరి ఇటలీ తన శాంతిఒడంబడిక షరతులను అతిక్రమించిందని ఆరోపిస్తూ రష్యాచేసిన నిందారోపణలను బ్రిటన్, అమెరికాలు నేడు తిరస్కరించాయి

ఉత్తర అట్లాంటిక్ రక్షణ ఒడంబడిక లక్ష్యం, అంతర్యం గ్రహించక అపోహపడి చేసిన ఆరోపణలివి అని అవి పేర్కొన్నాయి.

అట్లాంటిక్ ఒడంబడికలో దురాక్రమణ పరత ఏదీలేదని స్పష్టీకరించాయి లండన్ వాషింగ్టన్‌లలోని రష్యన్ రాయబారులకు బ్రిటన్, అమెరికాల సమాధానాలు అందచేయబడ్డాయి.

డిన్యూబియా దాన్యూబ్ షిప్పింగ్ కంపెనీ ఆస్తిలో రష్యాకు ఎంత చెందాలనే విషయంపై జరిగిన ప్రతిపాదనల చర్చలో ఒక ఒడంబడికకు రాలేకపోయారు.

వీరు ఈ విషయాన్ని గురించి రేపు కూడా చర్చిస్తారు.

ఒక్క మోతాదు కడుపులోని అశాంతిని పోగొట్టును



భోజనానంతరము మీకు కడుపులో నొప్పి లేక యితర అశాంతులు ఉన్నచో ఒక్క మోతాదు మెక్లీన్ బ్రాండ్ స్టామక్ పౌడరును వాడి చూడండి. సరిపూర్ణమగు సమయోగములో తయారై ప్రపంచ ప్రఖ్యాతి నందిన ఈ ఔషధము అజీర్ణ బాధాలక్షణములను త్వరగా నివారించి సుఖమును జీర్ణశాంతిని కలిగించును. కొనునప్పుడు దీనిపై "ఎలెక్స్ సి. మెక్లీన్" అను సంతకము ఉన్నదేమో గమనించండి. అదే అసలైనది.

ఇంకా: అంత్రవాయువు, హృదయములో మంట, కడుపు నొప్పులు, అమ్లపిత్తము, వికారము, మరియు ఇతర అజీర్ణ లక్షణములను నివారించును.

MACLEAN Brand Stomach Powder

Alex C. Maclean

యునైటెడ్ ఇండొనేసియన్ రిపబ్లిక్ స్వరూప నిర్ణయం — ముఖ్య సూత్రాలపై రిపబ్లికన్, ఫెడరలిస్ట్ వర్గాల ఆమోదం

తాత్కాలిక రాజ్యాంగ విధాన నిర్ణయానికి సంయుక్త ఉపసంఘం నియామకం

బటేవియా, ఆగస్టు 2—

మధ్యజావాకు చెందిన రిపబ్లికన్ ప్రతినిధులు, ఇండొనేసియాలోని ఇతర దీవుల నుంచి వచ్చిన ఫెడరలిస్టు ప్రతినిధులు, యునైటెడ్ ఇండొనేసియా రిపబ్లిక్ సంస్థాపనను గురించి, దాని ప్రతిపత్తిని గురించి ప్రధాన సూత్రాల నేడు ఒక ఒడంబడికకు వచ్చారు.

ఇక్కడ మూడురోజులనుంచి జరుగుతున్న అఖిల ఇండొనేసియన్ రాజకీయపక్షాల ద్వితీయ సమావేశాంతరం పైన పేర్కొన్న అంగీకారం నేడు బహిరంగం చెయ్యబడింది

త్వరలో హేగ్‌లో డచ్‌వారితో ఇండొనేసియా జరపగల చర్చలకు పై ఒడంబడిక ప్రాతిపదికగా వుండగలదు.

ఈ సమావేశ నిర్ణయాలను ప్రాతిపదికగా ఒక తాత్కాలిక రాజ్యాంగ విధానాన్ని తయారు చెయ్యడంకోసం రిపబ్లికన్, ఫెడరలిస్టు ప్రతినిధుల నుంచి ఒక నిపుణుల ఉపసంఘాన్ని నియమించడానికి కూడా నిర్ణయం జరిగింది

ఇండొనేసియన్ రాజకీయ ఐకమత్యంగల విషయం ఈచర్చలవల్ల తేటపడిందని బహిరంగసభలో రిపబ్లిక్ ప్రధానమంత్రి మహమ్మద్ హాటా, పశ్చిమబోర్నియో ప్రెసిడెంట్ సుల్తాన్ హమీద్ ప్రకటించారు.

ఈ ఐకమత్యభావం పెంపొంది, సమావేశం సఫలం కాగలదనే తాను ఆశిస్తున్నానని డాక్టర్ హాటా అన్నారు.

రిపబ్లికనులవల్ల ఫెడరలిస్టుల [illegible] జోగ్జకార్తాలో జరిగిన తొలి సమావేశంలోనే తొలగిపోయిందని సుల్తాన్ హమీద్ అన్నారు.

రిపబ్లికనులతో జరిగిన రెండవ సమావేశానికి ఫెడరలిస్టులు అత్యంత ధైర్యవిశ్వాసాలతో వచ్చారనీ, వారి ఆశయాలు నెరవేరినవనీకూడా సుల్తాన్ హమీద్ అన్నారు.

భావి యునైటెడ్ ఇండొనేసియా రిపబ్లిక్ పతాకంగా ఎరుపు తెలుపురంగులు గల పతాకాన్ని, జాతీయగీతంగా రిపబ్లిక్ జాతీయగీతాన్ని ఉపయోగించడానికి ఈ సమావేశం నిర్ణయించింది ఇండొనేసియన్ భాషే అధికారభాషగా వుంటున్నది

నెదర్లెండ్స్, ప్రభుత్వం, రిపబ్లిక్‌కూడా భావి యునైటెడ్ ఇండొనేసియా రిపబ్లిక్‌కు సర్వాధికారాలను వశపరచాలని నిర్ణయించబడింది

యునైటెడ్ ఇండొనేసియా రాజ్యాంగ విధానం ముసాయిదా తయారుకాగానె చేర్పుల నిమిత్తం హేగ్‌కు పంపబడుతుంది తదుపరి ఫెడరల్ ప్రభుత్వాలకు అందజేయబడుతుంది ఆ తర్వాత తిరిగి రిపబ్లికన్, ఫెడరలిస్ట్, డచ్ ప్రతినిధివర్గాల సంతకాల నిమిత్తం తిరిగి హేగ్‌కు పంపబడుతుంది

ఫెడరల్ రాష్ట్రాల ప్రతినిధులతో సంప్రదించిన మీదట అధ్యక్షుడు మంత్రివర్గాన్ని నిర్మించడానికి ముగ్గురిని నామినేట్ చేస్తాడు.

మంత్రివర్గంలోని రక్షణ, విదేశాంగ, దేశీయ ఆర్థిక, ప్రజాసంక్షేమ శాఖల మంత్రులకు ప్రత్యేక పదవు లివ్వబడుతవి ఈ పదవులు కల వారితో ఒక అంతర్మంత్రివర్గం ఏర్పాటు చెయ్యబడుతుంది.

'అధ్యక్షుని ఎన్నిక, మంత్రివర్గ నిర్మాణం పూర్తి కాగానే నెదర్లెండ్సునుంచి రాజ్యాధికారం అప్పగింత పెట్టుకోవడానికి యునైటెడ్ ఇండొనేసియా రిపబ్లిక్‌కు అర్హతాధికారాలు ఏర్పడినట్లుగా భావించబడుతుంది,

అయితే అధ్యక్షుని ఎన్నిక ఎప్పుడు జరిగేది సమావేశంలో సూచించబడలేదు. ప్రజా సంఘం, సెనేట్ల సంస్థాపన సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చెయ్యడానికి ఈ సమావేశం నిర్ణయించింది

నెదర్లెండ్స్‌తో యూనియన్

యునైటెడ్ ఇండొనేసియా రిపబ్లిక్‌కు, నెదర్లెండ్స్ యూనియన్‌లో వుండగల సంబంధ బాంధవ్యాల సమస్యపైన చర్చ జరిగింది

ఈ సందర్భంలో రిపబ్లికన్ ఫెడరలిస్ట్ ప్రతినిధివర్గాలు పెక్కు సూత్రాలపై ఒడంబడికకు వచ్చారు ఈ విషయంలో ఇంకా అవసరమైన చర్చలు హేగ్‌లో జరుగుతవి.

ఇండొనేసియా (నెదర్లెండ్స్ ఈస్టిండీస్) ఆస్తుల, అప్పుల బాధ్యత యునైటెడ్ ఇండొనేసియా రిపబ్లిక్ వహిస్తుంది

అధ్యక్షుడే యునైటెడ్ ఇండొనేసియా రిపబ్లిక్‌కు సర్వసేనానిగా వుంటారు భూతల, నౌకా, వైమానిక బలాలలో మూడింటికీ ఇండొనేసియనులే నాయకులుగా వుంటారు ఇండొనేసియన్ పౌరసత్వం పొందేవరకూ ఈ బలాలలో విదేశీయులకుకూడా ఉద్యోగాలీయవచ్చు.

ఇండొనేసియాలోని డచ్ సైన్యాలు హేగ్ సమావేశంలో నిర్ణయించబడగల విధంగా ఒక నిర్ణీతమైన గడువునాటికి ఖాళీ చెయ్యగలవు

నెదర్లెండ్స్ యునైటెడ్ ఇండొనేసియా రిపబ్లిక్‌కు రాజ్యాధికారం అప్పగింత పెట్టబడిన పిమ్మట ఒక సంవత్సరంలోపున రహస్యబాలట విధానంద్వారా నిర్నిబంధంగా రాజ్యాంగపరిషత్తుకు ఎన్నికలు జరగాలనికూడా ఈ సమావేశం నిర్ణయించింది

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం అత్యవసర సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 2—

స్వామిరామానందతీర్థ అధ్యక్షతకింద హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గంవారు నేటి మధ్యాహ్నం అత్యవసర సమావేశం జరిపారు

మునిసిపాలిటీలు, స్థానిక సంస్థలకు స్టేట్ కాంగ్రెస్ ప్రతినిధులను నామినేట్ చెయ్యడం సందర్భంగా రామానందతీర్థకు, అధికారులకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను గురించి చర్చించారు.

ఎట్టివిషయం జరగకుండా సమావేశం రేపటికి వాయిదా వెయ్యబడింది.

హైదరాబాద్‌లో ఇళ్ళ అద్దెల కంట్రోలు

సికింద్రాబాద్, ఔరంగాబాద్ కంటోన్మెంటులలో వెంటనే అమలు

హైదరాబాదు, ఆగస్టు 2—

సికింద్రాబాద్, ఔరంగాబాద్‌ల కంటోన్మెంటులలో ఇళ్ళఅద్దెల కంట్రోలు చట్టాన్ని అమలు జరపడానికి మిలిటరీగవర్నరు అనుమతియిచ్చారు వెంటనే ఈ చట్టం ఆచరణలో పెట్టబడగలదు.

న్యాయమైన అద్దెలను నిర్ణయించడానికి, యజమానుల బాధలనుంచి అద్దెకున్నవారిని కాపాడడానికి ఈ చట్టంద్వారా ఇళ్ల కంట్రోలరుకు అధికారాలు కలవు

నలుగురు సోషలిస్టుల అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 2—

"నిజాంనవాబును విచారణచెయ్యాలి" అనిసోషలిస్టులు జరపదలచిన అసమ్మతి ప్రదర్శనా సందర్భంగా వరంగల్‌లో నలుగురు సోషలిస్టులు అరెస్టు చెయ్యబడ్డారు వరంగల్‌లో నేడు సోషలిస్టుల ఊరేగింపు నిషేధించబడింది.

కన్యాకుమారి నుంచి బొంబాయివరకు ట్రంక్ రోడ్డు నిర్మాణం

ప్రతిపాదనకు మద్రాసు ప్రభుత్వం ఆమోదం

మద్రాస్, ఆగస్టు 2—

కన్యాకుమారి అగ్రంనుంచి బొంబాయివరకు ఒక ట్రంకురోడ్డును నిర్మించడంలో మద్రాస్ రాష్ట్రంలో రోడ్డు నిర్మాణానికి సంబంధించినంత వరకు అయ్యే ఖర్చును కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సరిసమానంగా భరించాలన్న ఇండియాప్రభుత్వ ప్రతిపాదనను మద్రాసుప్రభుత్వం ఆమోదించిందని తెలుస్తున్నది.

ఈ ఏడాది ఈ రోడ్డు నిర్మాణంకోసం ఖర్చు పెట్టడంకోసం 602 లక్షల రూపాయల సహాయం చెయ్యాలనిమద్రాసుప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించిందని, కేంద్రప్రభుత్వం ఇందునిమిత్తం మూడు లక్షల నలభై నాలుగువేల రూపాయలు మంజూరు చేసిందని తెలుస్తున్నది.

ఈ ట్రంకురోడ్డు నిర్మాణంపట్ల ఆసక్తికల ఇతరరాష్ట్రాలు బొంబాయి, కేరళ యూనియన్, మైసూరు ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనకు ఇంకా అంగీకరించలేదని తెలుస్తున్నది.

న్యూయార్క్, ఆగస్టు 2—

అమెరికా పశ్చిమకోస్తాలో పర్యటన ముగించుకుని నేడు ఇక్కడికి తిరిగివచ్చిన ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు పత్రికావిలేఖరులగోష్టిలో ప్రసంగిస్తూ ఆమె ఎక్కడికివెళ్ళినా అమెరికా ప్రజలు హృదయపూర్వకంగా స్వాగతం ఇచ్చి మన్నన చేశారని పేర్కొన్నారు తాను ఎక్కడికివెళ్ళినా ఇండియాను గురించి తెలుసుకోవడానికి అమెరికాప్రజలు ఎంతో ఆసక్తిని ప్రదర్శించారని ఆమె అన్నారు.



విమానాల పోటీలో జెట్ విమానం గెలుపు

గరిష్ఠవేగం గంటకు 563 1/2 మైళ్ళు

బర్మింగ్‌హాం ఆగస్టు 1—

ప్రపంచంలోని విమానాలన్నింటిలోనికి అత్యంత వేగంగాపోగలిగె జెట్ విమానంపోటీలో స్క్వాడ్రన్ లీడర్ టి ఎస్ వేడ్ నేడు మొదటి బహుమానం పొందారు. పోటీలో ఇతడు బ్రిటన్‌లో తయారు చేయబడిన హాకర్ జెట్ యుద్ధ విమానాన్ని నడుపుతూ గంటకు 510 మైళ్ళ వేగంతో నడిపారు ఇతని విమానం నడిచిన గరిష్ఠ వేగం గంటకు 563 56 ఇందులో పోటీచేసిన తక్కిన ఇద్దరు వైమానిక నిపుణులు తమవిమానాలను సగటున గంటకు 438,470 మైళ్ళవేగంతో నడిపారు

అమెరికాలోకి కమ్యూనిస్టు ఏజంటుల ప్రవాహం

వాషింగ్టన్, ఆగస్టు 2—

యునైటెడ్ స్టేట్సులోకి కమ్యూనిస్టు ఏజంట్లు "చెప్పశక్యం కానంతమంది" వస్తున్నారని సెనేటర్ పాట్ మెకారన్ అన్నాడు. ఇతడు అమెరికన్ సెనేటులో న్యాయశాస్త్ర సమస్యల పరిశీలన సంఘం అధ్యక్షుడు

సెనేటర్ మెకారన్ ఇంకా క్రిందివిధంగా అన్నారు:

'కొందరు కమ్యూనిస్టు ఏజంట్లు నావికులవేషాలలో వచ్చి, నౌకలనుంచి రహస్యంగా దేశంలోకి వస్తున్నారని నా సంఘం ముందుగల సాక్ష్యాలు బహిరంగ పరుస్తున్నాయి

"కొందరు ఏజంట్లు నౌకలనుంచి రహస్యంగా చిన్నపడవలలో మారుమూల ప్రాంతాలకు వెళ్ళి తీరాన్ని చేరుకుంటున్నారు.

"మరికొందరు ఏజంట్లు కెనడియన్, మెక్సికన్ సరిహద్దులుదాటి వస్తున్నారు."

పైన పేర్కొన్న సంఘంవారు, అమెరికాలోకి విదేశీయుల ప్రవేశంపై విచారణ జరుపుతున్నారు

తమ మధ్యగల సన్నిహితత్వం ఇతోధికం కాగలదనీ, తత్ఫలితంగా బటేవియా సమావేశం విజయవంతం కాగలదని ఆశిస్తున్నాననీ జనరల్ హాటా అన్నారు,

మాస్కోకు పాకిస్తాన్ ప్రధాని ప్రయాణం

నవంబరు మొదటి పక్షంలో

కరాచీ, ఆగస్టు 2—

నవంబరు నెల ప్రథమ పక్షంలో పాకిస్తాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ మాస్కోకు వెళ్ళగలరనీ, ఆయనను, ఆయన సలహాదారులను కొనిరావడానికి సోవియెట్ ప్రభుత్వం ఒక విమానాన్ని పంపగలదనీ విశ్వసనీయంగా తెలుస్తున్నది

లియాకత్ అలీఖాన్ సతీసమేతంగా గత జూన్‌లో టెహరాన్‌లో వుండగా సోవియెట్ రష్యా ఆహ్వానం అందచెయ్యబడింది

అంతర్జాతీయ సమావేశాల సందర్భంగా కాకుండా ఒక కామన్వెల్త్ ప్రధాన మంత్రి మాస్కోకు వెళ్ళడం ఇదె ప్రథమం.

"సోషలిస్టు రిపబ్లిక్ స్థాపనకు యువకులు దీక్ష వూనాలి"

శ్రీ శరత్ బోస్ ఉద్బోధ

బొంబాయి, ఆగస్టు 1—

ఇండియాలో సోషలిస్టు రిపబ్లికను నెలకొల్పడానికి జరుగవలసిన సుదీర్ఘ సమరానికి భారతీయ యువకులు సన్నద్ధులు కావాలని సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు శ్రీ శరత్‌చంద్రబోస్ నేటి సాయంత్రం యిక్కడ జరిగిన బహిరంగసభలో పురోద్బోధించారు.

బొంబాయి, కలకత్తాలలో ఇటీవల జరిగిన బై-ఎలెక్షన్‌లలో విజయం పొందినందుకు శ్రీ పురుషోత్తమదాస్ త్రికందాస్‌ను, శ్రీ శరత్‌చంద్రబోస్‌ను అభినందించే నిమిత్తం ఈసభ యేర్పాటు చెయ్యబడింది. "బ్లిట్జ్" పత్రిక సంపాదకుడు శ్రీ ఆర్. కె. కరంజియా ఈసభకు అధ్యక్షత వహించారు.

శ్రీ శరత్‌బోస్ ఇంకా క్రిందివిధంగా అన్నారు.

"1931 నుంచి 1941 ఆగస్టు 15 వ తేదీవరకు చేసిన వాగ్దానాలను ప్రస్తుతపాలకులు భంగపుచ్చిన విషయాన్ని భారత జనసామాన్యం గ్రహించినట్టు ఈ ఎన్నికలవల్ల విదితమయింది, పెట్టుబడిదారుల పలుకుబడికిందగల నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఇక ముందువారు సహించరని కూడా తెలిసిపోయింది

'సోషలిస్టులు కేవలం నాయకత్వంకొరకు ప్రాకులాడరు. దేశంలో 'సోషలిస్టు రిపబ్లిక్ సంస్థాపనకు సమైక్య కృషి చెయ్యాలని ప్రజాపీఠం కోరుతున్నదని కూడ మనం గ్రహించాలి.'

అనంతరం శ్రీ పురుషోత్తమదాస్ త్రికందాస్ ప్రసంగిస్తూ, దేశంలోని సోషలిస్టు వర్గాలన్నీ "యునైటెడ్ సోషలిస్టు కాంగ్రెస్"గా నిర్మాణం కావడంకంటె దేశంలోని సోషలిస్టులందరు ఒకే ఒక సోషలిస్టుపార్టీలో చేరిపోవాలనే సోషలిస్టుపార్టీ విశ్వసిస్తున్నదని అన్నారు

శ్రీ బోస్, శ్రీ త్రికందాస్‌లను అభినందిస్తూ, శ్రీ ఎస్ ఎమ్ జోషి, శ్రీ అశోక మెహతా, శ్రీ దినకర్ దేశాయిలు ప్రసంగించారు

కలకత్తాకు శరత్‌బోసు ఆగమనం

ప్రజలచే ఘనస్వాగతం

కలకత్తా, ఆగస్టు 2—

సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ సంస్థాపకుడు శరత్చంద్రబోసునేడుబొంబాయినుంచికలకత్తాచేరారు

పరివార సమేతులై యూరపునుంచి తిరిగి వచ్చిన బోసుకు డమ్‌డమ్ విమానాశ్రయంలో వివిధ రాజకీయపక్షాల నాయకులు, ప్రచారకులు, విద్యార్థులు మున్నగువారు ఘనస్వాగతమిచ్చారు "యువరాజీ దళం" వాలంటీర్లు బారులు తీరినిలబడ్డారు.

శరత్చంద్రబోసును విమానాశ్రయంనుంచి నగరంలోకి ఊరేగింపుతో తీసుకువెళ్ళారు

మైదాను పొడవునా ఊరేగింపు పోతుండగా క్రాసింగ్‌వద్దకు వచ్చేటప్పటికి, ప్రజల కోరికపై శరత్చంద్రబోసు అందరికీ కనిపించడానికై టాపు లేని మోటారుకారుకు మారవలసివచ్చింది

దాలాచోట్ల ప్రజలు కారు కదలడానికైనా దారి యివ్వక ఆయన్ను చుట్టుముట్టారు దారిపొడవునా ఆయనపై పుష్పవర్షం కురిపించారు.

ఊరేగింపులోగల అనేక మోటారుకార్లు లారీలు వెళ్ళవలసిన దారిపొడవున ట్రాములు, బస్సులు నిల్చిపోయాయి మూడు గంటలపాటు ఊరేగింపు జరిగినపిమ్మట బోసు వసతిభవనం వుడ్‌బర్న్‌పార్కు చేరుకున్నారు.

నేడు ప్రజలు చూపిన ఉత్సాహాతిరేకం గ్రామ ప్రాంతాలకుకూడా వ్యాపించాలని శరత్చంద్రబోసు తమయింటివద్ద ప్రజల నుద్దేశించి ఉపన్యసించారు.

భారత పరిశ్రమల అభివృద్ధికి విదేశ నిపుణుల నియోగం

బొంబాయి, ఆగస్టు 2—

భారత పరిశ్రమల అభివృద్ధికోసం నిర్దేశించిన ప్రణాళికలను అమలు జరపడానికి బ్రిటన్, అమెరికాదేశాల సాంకేతిక నిపుణులను ఇండియా ప్రభుత్వం త్వరలో నియోగించగల ఈ సందర్భంలో ఇండియా పరిశ్రమలశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సి. సి. ఘోష్ నేడు బొంబాయినుంచి లండనుకు బయలుదేరారు. ఇండియాలోనెలకొల్పబోయేపరిశ్రమలకు సాంకేతికసహాయం పొందడంకోసం ఇండియా ప్రభుత్వం బ్రిటిష్ పారిశ్రామికవేత్తలతో రాయబారాలు జరుపుతున్నదని, తాను లండనులో 5 రోజులు వుండి వారిని కలుసుకొనగలనని డాక్టర్ ఘోష్ పి టి ఐ విలేఖరికి తెలియ జేశారు.

ఆగస్టు 17 వ తేదీన లేక్‌సక్సెస్‌లో జరిగే మిత్రరాజ్యసమితి విజ్ఞాన మహాసభలో ఇండియా ప్రతినిధిగా డాక్టర్ ఘోష్ పాల్గొంటారు. అప్పుడు కొందరు అమెరికన్ సాంకేతిక విద్యా ప్రవీణులను కూడా భారత సంస్థలలో పనిచేయడానికి ఎంచుకోగలమని ఆయన చెప్పారు. తర్వాత ఆయన ఫ్రాంక్‌ఫర్ట్ వెళ్ళి ఇండియాకు జర్మన్ యంత్రాలు లభించగల అవకాశాన్ని గురించి అచ్చటి మిత్రరాజ్యాల ఆక్రమణాధికారులతో చర్చలు జరుపుతారు

అక్కడినుంచివిమానంలో డెన్మార్క్ రాజధాని కోపెన్‌హేగన్‌కు, పిమ్మట పారిస్‌కు వెళ్లి అచ్చట జరిగే అంతర్జాతీయ సమావేశాలలో పాల్గొని అక్టోబర్‌ప్రారంభంలో ఆయనఇండియాకు తిరిగి వస్తారు.

కలకత్తాకు స్విస్ ప్రవీణుల రాక

కలకత్తా, ఆగస్టు 2—

ఇండియాలో యంత్రపరికరాలు తయారుచేసే కర్మాగారం నెలకొల్పడానికి ప్రభుత్వంచే సంప్రదింపులకు ఆహ్వానింపబడిన స్విస్‌ప్రవీణులు నేడు కలకత్తావచ్చారు వీరు పై ఫ్యాక్టరీని నెలకొల్పడానికి వీలైన స్థలాలను కొన్నిటిని పరిశీలిస్తారు.

బొంబాయి అసెంబ్లీలో ప్రతిపక్షాల సమీకరణకు కృషి

బొంబాయి, ఆగస్టు 2—

బొంబాయి అసెంబ్లీలో "ప్రతిపక్షాలను సమీకరించి, శ్రీ శరత్ చంద్రబోస్ సూచించినట్లుగా కొత్తరాజ్యాంగంలో కాంగ్రెసుకు బలమైన ప్రతిపక్షాన్ని నిర్మించేసూచనను గురించి బొంబాయిశాసనసభ సెప్టెంబర్‌లో జరుగనున్న పూనాసమావేశంలో చర్చించగలదని బొంబాయి అసెంబ్లీలో నాలుగవ పక్షంకార్యదర్శి మిస్టర్ యం. యం. ఎ. ఖాంజీ నేడు ఒక ప్రకటన చేశారు.

ఈ సందర్భంలో జూలై 28 వ తేదీన పూనాలో శ్రీ శరత్‌చంద్రబోస్ నాలుగవపక్షం నాయకుడు మిస్టర్ ఎ. ఎ. ఖాన్‌తో చర్చించారని కూడా ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

మద్రాసు, ఆగస్టు 2—

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు నేటి ఉదయం బొమ్మనకోటనుంచి చెన్నపురికి తిరిగి వచ్చారు

బొంబాయి రాష్ట్రంలో హరిజన దినోత్సవం

బొంబాయి ఆగస్టు 2—

హిందూ కాలమానం ప్రకారం సెప్టెంబర్ 2వ తేదీ ఆదివారం గాంధి జయంతి వారంలో ఒక రోజు కానున్నది కనుక ఆ తేదీని సంఘసేవకులు, ప్రజాహిత సంస్థల తోడ్పాటుతో బొంబాయిరాష్ట్రం అంతటా హరిజన దినోత్సవాలు జరగాలని బొంబాయి ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఇండియా ప్రధానితో రోయెన్ సమావేశం

ఇండొనేసియాలోని డచ్ ప్రతినిధివర్గ నాయకుడు

బటేవియా, ఆగస్టు 2—

ఇండొనేసియాలోని డచ్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ జాన్ హెర్మన్ వాన్ రోయెన్ హాలెండ్‌కు తిరిగివెళుతూ న్యూఢిల్లీలో ఒకరోజు ఆగినప్పుడు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకోగలరని తెలుస్తున్నది.

డాక్టర్ రోయెన్ గురువారంనాడు విమానంలో బయలుదేరుతారు "ఇండియా ప్రధానిని కలుసుకొనడానికి నేను ఎంతో ఉత్సాహపడుతున్నా"నని ఈయన అన్నాడు.

రజ్వీని చూడడానికి మిస్టర్ రాబర్ట్సుకు అనుమతి నిరాకరణ

సికిందరాబాదు, ఆగస్టు 2—

తాము సయ్యద్ కాశింరజ్వీ తరఫున వాదించడానికి అనుమతించవలసిందని లండన్ బారిస్టర్ మిస్టర్ రాబర్ట్సు, ఆయన జూనియర్ మిస్టర్ రెక్ పెట్టుకున్న దరఖాస్తులను స్పెషల్ ట్రిబ్యునల్ నేటి ఉదయం సమావేశంలో నిరాకరించినట్లు తెలుస్తున్నది

ప్రస్తుతం పాకిస్థాన్‌లోవున్న బేగం రజ్వీ తమ్ము, తన భర్తతరఫున వాదించడానికి నియమించిందని, తమ్ము హైదరాబాదులో న్యాయవాదులుగా చేర్చుకోవలసిందని హైకోర్టుకు దరఖాస్తు పెట్టుకోదలచామని, ఒకవేళ తమ దరఖాస్తును హైకోర్టు నిరాకరించినా, ఇండియన్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 4 సెక్షన్ (1) (ఆర్) నియమాన్ని అనుసరించి, తమకు అనుమతి ఇవ్వవలసిందిగా ట్రిబ్యునల్‌కు ప్రత్యేకముగా దరఖాస్తు పెట్టగలమని కూడా వారు ట్రిబ్యునల్‌కు విన్నవించినట్లు తెలుస్తున్నది.

రజ్వీ తరఫున వాదించడానికి అతని అనుమతి కంటె హైదరాబాదు హైకోర్టు వారిని న్యాయవాదులుగా చేర్చుకోవడమే ముఖ్యావసరమని చెప్పి ప్రత్యేక ట్రిబ్యునల్ వీరి దరఖాస్తులను నేటి సమావేశంలో త్రోసి పుచ్చినట్లు తెలుస్తున్నది.

మిస్టర్ రాబర్ట్స్, ఆయన జూనియర్ మిస్టర్ రెక్ ఈ ఇద్దరూ హైదరాబాద్ హైకోర్టులో న్యాయవాదులుగా చేర్చుకోవడానికి అవసరమైన కొన్ని ముఖ్య లాంఛనాలను వీరు ఇప్పుడు పాటించవలసివున్నారని తెలుస్తున్నది. నిజానికి హైదరాబాదు హైకోర్టులో న్యాయవాదులుగా చేరదలచుకున్నవారందరికి ఉర్దూ నిర్బంధంగా వచ్చి తీరవలసివున్నా, ట్రిబ్యునల్ కార్యకలాపాలు అన్నీ ఇంగ్లీషులో జరుగగలవు కనుక హైకోర్టు వీరిని ఆ నియమంనుంచి మినహాయించి, ప్రత్యేకంగా అనుమతి ఇవ్వవచ్చునని ఇక్కడి న్యాయవాది వర్గాలవారు భావిస్తున్నట్లు ఇండియా యునైటెడ్ ప్రెస్ విలేకరి వ్రాస్తున్నారు.

హైకోర్టుకు కొత్తదరఖాస్తులు

షోయెబుల్లాఖాన్ హత్యకేసులో మొదటి ముద్దాయిగా ప్రత్యేక న్యాయస్థానంలో విచారింపబడుతున్న కాశింరజ్వీ తరఫున వాదించడానికి తమ్ము బేగంరజ్వీ నియమించిందని లండన్ బారిస్టర్ మిస్టర్ రాబర్ట్స్ నేడు ఇండియా ప్రెస్‌ట్రస్ట్ విలేఖరితో అన్నారు.

మిస్టర్ రాబర్ట్సు ఆయన జూనియర్ మిస్టర్ రెక్ ఇద్దరూ తాము సయ్యద్ కాశింరజ్వీ తరఫున వాదించడానికి వీలుగా హైదరాబాద్ కోర్టులో న్యాయవాదులుగా చేరదలచుకున్నామని హైకోర్టుకు నేడు విడివిడిగా దరఖాస్తులు దాఖలు చేశారు.

గతవారం మిస్టర్ రెక్ ఇలాంటి దరఖాస్తునే ఇంగ్లీషులో దాఖలు చేశారు. కాని, ఇలాంటి దరఖాస్తులన్నీ ఉర్దూ భాషలో వుండాలన్న కోర్టు నియమావళికి అనుగుణం గాలేనందున కోర్టువారు వాటిని నిరాకరించారని వారికి తెలియచేయబడిందట.

హైదరాబాదు న్యాయవాదుల చట్టాన్ని అనుసరించి కొన్ని సర్టిఫికెట్లుకూడా ఇలాంటి దరఖాస్తులతో పాటు దాఖలు చేయబడవలసి వుండడమే కాకుండా, రాజభాష ఉర్దూ కనుక, ఇక్కడి న్యాయవాదులందరూ ఉర్దూ బాగా తెలిసినవారై వుండాలి.

వీరి దరఖాస్తులను ప్రధాన న్యాయమూర్తి విచారించి నిర్ణయించగలరనీ అవసరమైతే "ఫుల్ బెంచి" తీర్పుకు పెట్టగలరని ఇక్కడి న్యాయవాద వర్గాలవారు భావిస్తున్నారు.

మిస్టర్ రాబర్ట్స్ నేడు రజ్వీ న్యాయవాది నవాబ్ యూసుఫ్‌యార్‌జంగ్ బహదూర్‌తో రెండు నిముషాలసేపు హైకోర్టులో సంభాషించారు

మునిసిపల్ ఎలక్షన్‌లో కాంగ్రెస్ విజయం

నాగపూరు ఆగస్టు 1—

చాందాజిల్లా వరోరా మునిసిపల్ ఎన్నికలలో పదకొండింట తొమ్మిది స్థానాలు కాంగ్రెస్‌పార్టీకి లభించినవని, నేడు నాగపూరు కాంగ్రెస్ కమిటీకి వచ్చిన సమాచారం తెల్పుతున్నది వరోరా జనాభా 10,000

స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ చంద్రమౌళిగారు మంగళూరునుంచి నేడు ఇక్కడికి తిరిగి వచ్చారు.

సిడ్నీలో కార్మికులతో పోలీసుల సంఘర్షణ

పలువురకు గాయాలు

సిడ్నీ, ఆగస్టు 2—

జనసమ్మర్దంగల సిడ్నీ నగర వీధులలో వూరేగుతున్న రేవు కార్మికులతో సంఘర్షణ ఫలితంగా 5 గురు పోలీసులు గాయపడినారు ఇద్దరు రేవు కార్మిక నాయకులను ప్రభుత్వం జైలులో పెట్టినందుకుగాను అసమ్మతి సూచకంగా వారం వారం వీరు ప్రదర్శనలు చేస్తున్నారు.

కార్మికుల ఊరేగింపు ముందుకుపోకుండా నిరోధించ యత్నించిన పోలీసు ఇన్స్‌పెక్టర్ గాయపడినారు ఈ వూరేగింపు జరుగుతుండగా కొందరు ప్రేక్షకులు పోలీసులనుచూచి హర్షధ్వనులు చేసినందుకు కార్మికులు [illegible] కలిగిన కారణంగా పలువురు ప్రేక్షకులు తీవ్రమైన ముష్టిఘాతాలకు గురియైనారు. ఈ సందర్భంలో 15 మంది పురుషులపైన, ఒకస్త్రీపైన పోలీసులు కేసుపెట్టినట్లు తెలుస్తున్నది.

సమ్మె చేస్తున్న బొగ్గుగని కార్మికులకు సహాయం చేయడంకోసం బ్యాంకిలోగల కార్మిక నిధులను వినియోగించారనే ఆరోపణతో వీరి నాయకులు జైలు శిక్షకు గురిఅయినారు.

న్యూసౌత్ వేల్స్ బొగ్గుగనులలో సైనికులచే పని ప్రారంభం

సిడ్నీ, ఆగస్టు 1—

ఆస్ట్రేలియాలో గనుల కార్మికుల సమ్మె ప్రారంభించి నేటికి ఆరువారాలైంది. ఇంతలో ఈ సమ్మెముగిసే సూచనలు లేనందున న్యూసౌత్‌వేల్సులోని "మిన్మీ" గనులలో సైనికులే కార్మికులకు బదులుగా పని చెయ్యడం ప్రారంభించారు మరొక ఆరు గనులలో కూడా నేడు సైనికులు పని ప్రారంభిస్తున్నారు.

లండన్‌కు బర్మా విదేశమంత్రి పయనం

రంగూన్, ఆగస్టు 2—

బర్మా విదేశాంగ మంత్రి యు ఇ మౌంగ్ నేడిక్కడ నుంచి విమానంలో లండన్‌కు బయలుదేరి వెళ్ళారు బ్రిటన్, బర్మాల మధ్య ఇంకా పరిష్కారం కాకుండా మిగిలివున్న సమస్యలను గురించి ఈయన బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చిస్తారు

స్త్రీలకు గ్రామ కళాశాల

బళ్ళారి జూలై 31—

మూడవ ఫారమువరకు మాత్రమే చదువుకున్న స్త్రీలకు ఉన్నత విద్యా సౌకర్యాలు కలుగజెయ్యడం నిమిత్తం మద్రాసుప్రభుత్వం గ్రామకళాశాలను స్థాపించడానికి అనుమతించింది. వారానికి మూడు రోజులుమాత్రమే తరగతులు నడుపబడుతవి ఏయేరోజులలో తరగతులు నడిపేదీ ముందుగా తెలియ జెయ్యబడుతుంది గ్రాడ్యుయేట్లు [illegible] విద్యాబోధ చేస్తారు

కోర్సుపూర్తి అయినతర్వాత విద్యార్థినులను పరీక్షచేసి సర్టిఫికెట్లు యిస్తారు,

గంగాధర దండ్వాటె

పోలీసు నిర్బంధంలో వుంచాలని మేజస్ట్రేట్ తీర్పు

గ్వాలియర్, ఆగస్టు 2—

గాంధీజీ హత్యాభియోగంలో ముద్దాయిగావుండి విడుదలైన గంగాధర దండ్వాటెను నేడు గ్వాలియర్ జిల్లా మేజస్ట్రేటు ఎదుట హాజరుపెట్టగా మేజస్ట్రేటు అతనిని పోలీసు నిర్బంధంలో వుంచాలని ఉత్తరువుల జారీచేశారు.

నిన్న పోలీసులచే అరెస్టుచేయబడ్డ గంగాధర దండ్వాటె తూర్పుపంజాబు పోలీసుల స్వాధీనం చేయబడగలడని తెలుస్తున్నది.

నిడుబ్రోలు, జూలై 31—

షహజాన్‌పూర్ వాస్తవ్యుడు అబ్దుల్లా బేగ్ అనే అతనిని యిక్కడికి 16 మైళ్ళదూరానవున్న అద్దేపల్లి మసీదులో జరిగిన దొంగతనం సందర్భంలో చెరుకుపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేశారు.

బాపట్ల జాతీయ కళామందిర్ 4 వ వార్షికోత్సవం ఆగస్టు 13 వ తేదీన సాయంత్రం 6 గంటలకు బాపట్ల సరస్వతి మెమోరియల్ హాలులో శ్రీ స్థానం నరసింహారావుగారి అధ్యక్షతను జరుగుతుంది. నాటి వుదయం 11 గంటలకు శ్రీ చిత్తూరు వి నాగయ్యగారు భవనానికి శంకుస్థాపన చేస్తారు

చెన్నపురిలో గోధుమల వాడకం హెచ్చయిందట

మద్రాసు, ఆగస్టు 2—

మద్రాసులో ప్రజలందరూగోధుమలను వెనకటి కన్న ఎక్కువగా వాడుతున్నట్టు జూలైనెల రేషనింగ్ లెక్కలనుబట్టి తెలుస్తున్నది జూలై 23వ తేదీతో అంతమయ్యేవారంలో 1728 టన్నుల గోధుమలు కొన్నారట. అంతకుపూర్వం వారంలో 1478 టన్నులమాత్రమే అని, ఆ ముందువారంలో 1172 టన్నులు మాత్రమే గోధుమలు ఖర్చు అయ్యాయని ఈ లెక్కలవల్ల తెలుస్తున్నది. ప్రతివారికి ఇస్తున్న రెండు ఔన్సుల గోధుమ రేషన్ను అందరూ ఉపయోగించడంలేదని అందువల్ల మన రాష్ట్రం కోటాలో సగానికిపైగా మిగిలిపోతున్నదని ఆహారశాఖ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

ప్రస్తుతంలో గోధుమవాడకం హెచ్చుకావడం మంచి సూచనే అని ప్రభుత్వాధికారులు భావిస్తున్నారు.

బియ్యం మానుకునేవారికి కట్టింపు గోధుమలు ఇవ్వగలమని ప్రకటించడంద్వారా మిగత గోధుమలను ప్రజలు ఉదారంగా ఉపయోగించేటట్లు ఏర్పాటు చెయ్యాలన్న సూచనపట్ల ఆహారశాఖోద్యోగి తన హర్షాన్ని తెలియచేసి దానిని చేపట్టి జరపడానికి తాను చేయవలసినదంతా చేయగలనని అన్నారు. అయితే పది ఔన్సుల రేషనే చాలని పేద ప్రజలు ఈ కొత్త పథకాన్ని ఎంతవరకు వినియోగించగలరనే విషయంపై ఆయన తన అనుమానాన్ని వెలిబుచ్చారు.

చెన్నరాష్ట్రంలో నదుల నీటిమట్టం

ఆగస్టు 1 వ తేదీవరకు చెన్నరాష్ట్రంలో క్రింది ముఖ్యనదుల రిజర్వాయర్లలో నీటిమట్టం క్రింది విధంగా వున్నది.

మెట్టూర్	88.6 అడుగులు
కృష్ణా	7.6 ,,
గోదావరి	8.7 ,,

వేటపాలెం పంచాయితీబోర్డు ఎన్నికలు

(మన విలేఖరి)

నిడుబ్రోలు, జూలై 31—

తెనాలితాలూకా వేటపాలెంగ్రామ పంచాయతీ బోర్డు ఎన్నికలు ఇటీవల జిల్లా పంచాయతీ ఆఫీసర్ శ్రీ కె వి రామయ్యగారి అధ్యక్షతన జరిగినవి శ్రీ కాపూరు శ్రీరాములుగారు అధ్యక్షులుగాను, శ్రీ రావిపాటి ఆంజనేయులుగారు ఉపాధ్యక్షులుగాను మరి తొమ్మిదిమంది సభ్యులుగాను ఎన్నుకోబడ్డారు.

1947వ సంవత్సరంలో ఈ బోర్డును రద్దుచేస్తూ శ్రీ కాపూరు ఆంజనేయులుగారిని స్పెషల్ ఆఫీసర్‌గా నియమిస్తూ లోకల్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ వుత్తరువుల చేసినసంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

ఏజెన్సీ ప్రాంతంలో బియ్యం కొరత

భద్రాచలం, జూలై 31—

భద్రాచలం సమీపంలోని ఏజన్సీ ప్రాంతాలలో సుమారు 15 రోజులనుంచి బియ్యం దొరకడం కష్టంగావున్నది. భద్రాచలం నూగూరు తాలూకాలలో బియ్యం సేరు 11 అణాలుపోస్తున్నా అమ్ముతున్నారు. ఈధరను వెంటనే తగ్గింప వలసిందిగా ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

కాఫీ పౌడర్ కల్తీచేసి అమ్మినందుకు జరిమానా

తుంగగిరి, జూలై 28—

గుంటుపల్లి భరతల రాముడు అనే అతనికి (చేబాదు) కాఫీపొడరు కల్తీచేసి అమ్మినందుకు 15 రూపాయలు జరిమానా విధించారు, జరిమానాకు బదులు రెండు వారాల విడిశైదు అనుభవించవలసి వున్నాడు.

సభలు : సమావేశాలు

అఖిలభారత కుటీర పరిశ్రమల కాంగ్రెస్ మహాసభ అక్టోబర్ నెలలో కాకినాడలో జరుగుతుంది. సభ ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నవి, సభకు ప్రముఖులు పలువురు హాజరు కావడానికి, ఉపన్యసించడానికి అంగీకరించారని ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కె. ఎస్. నారాయణరావుగారు తెలియచేస్తున్నారు.

ఈ రోజున దొరుకుతుంది

ఆగస్టు "సినీమా"

(సమగ్ర లలిత కళావాణి)

రవీంద్రనాథ్, మాగంటి రామన్ సంపాదకము

- కాంచనమాల సక్కుబాయి నాటకంలో నటించబోతూందా ఆమె ప్రస్తుత స్థితి వివరణ.
- రాజేశ్వరరావుకు సినిమా నుండి ఉద్వాసన చెప్పడానికి కారణమేమిటి, వాసన్‌కి అరవ పక్షపాతంవుందా?

ఎస్ వరలక్ష్మి, సూర్యప్రభలని గురించిన రచనలు గోపీచంద్ హేమ్లెట్‌పై విమర్శ ఇంకా ఎన్నో విజ్ఞానాన్ని వినోదాన్ని ప్రసాదించగల రచనలు వీ? ప్రతి నెల 8 అణాలు సాలు చందా రు 6/-లు.

సినీమా కేంద్ర కార్యాలయం - తెనాలి

"చెన్నపురిపై ఆంధ్రులు తమ హక్కులు వదులుకోబోరు"

గుంటూరు సభలో శ్రీ బులుసు సాంబమూర్తిగారి ఉద్ఘాటన

(మన విలేకరి)

గుంటూరు, జూలై 31 —

"చెన్నపురిపై ఆంధ్రులు తమ హక్కులను వదులుకోబోరు. వదులుకోరాదు" అని విన్న ఋక్కుల హిందూ కిరాణాలలో శ్రీ నడింపల్లి లక్ష్మీ నరసింహారావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ శ్రీ బులుసు సాంబమూర్తిగారు ఉద్ఘాటించారు.

శ్రీ సాంబమూర్తిగారు ఉపన్యాసంలో 17 వ శతాబ్దంలో ప్రారంభమైన చెన్నపురి చరిత్రను వివరించారు. ముస్లిములు దండయాత్ర చేసినప్పుడు వారిని ప్రతిఘటించి ఆంధ్రులు తమరక్తం ధారపోసి చెన్నపురిని విముక్తం చేశారని ఆయన తెలియజేశారు.

స్వస్థాభిమానాన్ని సాధించుకోవడంకోసం, ఉద్యోగాలకోసం తరువాత తరువాత ఆక్రమించుకొని నివాస మేర్పరచుకొన్న తమిళులకు చెన్నపురిపై ఎట్టి హక్కులేదని ఖండితంగా చెప్పారు. చెన్నపురి భవిష్యత్తును ఒక్క జనాభా బట్టే నిర్ణయించడం తగదు.

హిట్లర్ సహితం జర్మనులు అధిక సంఖ్యాకులుగా గల స్యుడేటెన్లాండు తనకు చెందాలని చెప్పలేకపోయిరా అన్నారు.

అగ్రనాయకత్రయ నివేదికను విమర్శిస్తూ నెహ్రూ, పటేల్ చెప్పినదాన్ని డాక్టర్ పట్టాభిగారు శిరసా వహించడం శోచనీయమని చెప్పారు. సర్ శంకర నాయర్, సర్ సి. పి. రామస్వామి అయ్యర్ ప్రభృతులుసహితం ఆంధ్రులరాష్ట్రనిర్మాణం న్యాయమైనదని అంగీకరించారని తెలియజేశారు.

విజయవాడలో జరిగిన నిఖిలాంధ్ర జాతి మహాసభలో చెయ్యబడ్డ తీర్మానం చాలా న్యాయమైనదని ఆనదాంధ్రులు ఆ తీర్మానాన్ని బలపరచవలసిందని హెచ్చరించారు.

తరువాత లెఫ్టినెంట్ కర్నల్ శాస్త్రి, శ్రీ నిస్సార అప్పారావు పంతులుగారు కూడా మాట్లాడారు. అధ్యక్షుని వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీ ఎ. రామమూర్తిగారికి స్మారక చిహ్నం

నిర్మాణ సన్నాహాలను చెయ్యడానికి బందరులో కమిటీ నియామకం

బందరు, ఆగస్టు 1—

ఇటీవల శ్రీ అయ్యగారి రామమూర్తిగారి స్మారక సభ నిన్న సాయంకాలం స్థానిక పురపాలకాధ్యక్షులు డాక్టర్ రాళ్ళపల్లి అచ్యుతరామయ్యగారి అధ్యక్షతను పురమందిరంలో జరిగింది.

శ్రీయుతులు గొంతి రామమూర్తి, కట్టపంచి రామలింగారెడ్డి, నిస్సార అప్పారావు, బెజవాడ రామచంద్రారెడ్డిగార్లు, చల్లపల్లి, మునగాల జమీందార్లు మున్నగు పలువురు ప్రముఖులు పంపిన శరాధిక సంతాపలేఖలు సభలో చదువబడెను.

శ్రీ రామమూర్తిపంతులుగారి అకాల మరణానికి విచారం తెలుపుతూ ఆయన కుటుంబానికి సైంటిఫిక్ కంపెనీ సిబ్బందికి సానుభూతిని అందచేస్తూ చేసిన తీర్మానాన్ని అధ్యక్షుడు ప్రతిపాదించగా సదస్యులెల్లరూ లేచినిలుచుని ఆమోదించారు.

ఆనంతరం డాక్టర్ అచ్యుతరామయ్యగారు అధ్యక్షుడుగా, డాక్టర్ ఇద్దాపురపు రామకృష్ణరావు, శ్రీ కాశీనట్నపు నరసింహమూర్తి, జనాబ్ హుమయూన్ సాహెబుగార్లు కన్వీనర్లుగా, శ్రీయుతులు వాడేపల్లి శ్రీరాములు, శ్రీ కోలవెన్ను రామకోటీశ్వరరావు, శ్రీ కాశీనాధుని పూర్ణమల్లికార్జునుడు గార్లు సభ్యులుగా శ్రీ రామమూర్తిగారికి అర్హమైన స్మారకచిహ్నాన్ని స్థాపించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటుచేస్తూ తీర్మానించారు.

30 వ తేదీ సాయంకాలం సమావేశమైన బందరు పురపాలక సంఘంవారు రామమూర్తిగారి మృతికి సంతాపతీర్మానం చేశారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేశారు సమావేశ కార్యక్రమాన్ని అంతటితో ముగించారు.

బందరు పట్టణకాంగ్రెసునంఘం, సైంటిఫిక్ కంపెనీ వర్కర్సుయూనియన్ మున్నగు సంస్థలవారు సానుభూతితీర్మానాలు చేశారు.

మంగొల్లులో హిందీ తరగతులు

మంగొల్లు, ఆగస్టు. 3—

"సుమారు ఒక సంవత్సరంనుంచి దక్షిణ భారత హిందుస్థానీ ప్రచార సభ యాజమాన్యాన ప్రాథమిక, మధ్యమ, రాష్ట్ర భాషా తరగతులు ఈ ఊరిలో నడుపబడు చున్నవి. ఇప్పుడు ఉన్న పరీక్షలకు ప్రవేశికా, విశారద క్లాసులు జరుపుటకు నిర్ణయించ బడినది, కాన, ఈ క్లాసులకు హాజరగువారు "కోలాహలం శేషంరాజు, ప్రిన్సిపాల్, శ్రీ నేతాజీ హిందీ విద్యాలయము, మంగొల్లు జగ్గయ్య పేట పోస్టు కృష్ణాజిల్లాకు తెలియపరచాలి" అని శ్రీ మోటూరు సత్యనారాయణగారు తెలియ జేస్తున్నారు.

కళోద్ధరణ సంఘం ప్రశ్నావళికి సమాధానాలు

ఆగస్టు 20 వ తేదీవరకు గడువు పొడిగింపు

ఏలూరు, ఆగస్టు 1—

మద్రాసు ప్రభుత్వం నాటకకళోద్ధరణకై నియమించిన సంఘంవారు నిన్న ఉదయం విజయవాడ, గుంటూరు, తెనాలి, మచిలీపట్టణాలలో పర్యటనచేసి ఏలూరు వచ్చారు. వారు ఏలూరులో శ్రీయుతులు రాజ్యాని సుబ్బారావు, బి శ్రీరాములు, బుద్ధిరాజు భూషణరావు, వీరభద్రేశ్వరరావుగార్లు మున్నగువారిని విచారించి వారి అభిప్రాయాలను తీసుకొన్నారు.

సాయంకాలం సంఘసభ్యులు ఏలూరు లలితకళాసమితివారి ప్రదర్శనాలను తిలకించారు. శ్రీ పాండురంగా సినిమా ప్రొప్రయిటర్లలో ఒకరు శ్రీ జె పై కొండలరావుగారు సంఘ సభ్యులకు తేనీటివిందు చేశారు.

రాత్రి సంఘ సభ్యులు శ్రీయుతులు యస్ వి. ఆచార్య, కే వరదాచారి, గిడుగు సీతాపతి, ఎం. ఎల్ సూర్యచంద్రరావుగారు రాజేస్వర్లిగూడెం వెళ్లారు సంఘ కార్యక్రమాన్నిగూర్చి కార్యదర్శి క్రిందివిధంగా తెలియజేశారు —

"ఆగస్టు 2వ తేదీ రాజమహేంద్రవరం, 3 వ తేదీ కాకినాడ, 4, 5 తేదీలలో విశాఖపట్టణం, 6 వ తేదీన విజయనగరం వెళతాము. మొదటి రెండు ఊళ్ళలోను రహదారి బంగళాలలోను, విశాఖపట్టణం, విజయనగరం పట్టణాలలో కలెక్టర్ ఆఫీసులలో మకాంచేస్తాము"

కమిటీవారు ప్రచురించిన ప్రశ్నావళికి ప్రత్యుత్తరాలను పంపడానికి కాల పరిమితి ఆగస్టు 20 వ తేదీ వరకు పొడిగించబడింది ప్రత్యుత్తరాలను పంపవలసినవారు కార్యదర్శి పేర పోర్టుపెంటుకార్టి, మద్రాసుకు ఆగస్టు 20 వ తేదీలోగా పంపవచ్చు

రాయలసీమ జిల్లాలు పర్యటన కార్యక్రమం, ముందు ప్రకటింపబడుతుంది.

శ్రీ దుడ్డు సీతారామయ్య మృతికి సంతాపం

శ్రీరామపురంలో సభ

శ్రీరామపురం, జూలై 31—

వ్యక్తిగత సంగీత విద్వాన్ శ్రీ దుడ్డు సీతారామయ్యగారి స్మారకసభ శ్రీ సచ్చిదానంద భారతిగారి అధ్యక్షతను శ్రీరామపురంలో జరుపబడింది సుమారు 600 మంది హాజరైనారు. "మహామహోపాధ్యాయ" "అష్టావధాని" బిరుదులు ఆయనకు ఏవిధంగా సార్థకమైనవో శ్రీ సామివారు ఉదాహరణ పూర్వకంగా చెప్పారు

శ్రీ దర్భంరాజు కొండలరావుగారు, శ్రీ గొట్టుముక్కల సీతారామరాజుగారు, శ్రీ చింతెలపూడి వెంకయ్య నాయుడుగార్లు ప్రసంగిస్తూ శ్రీ సీతారామయ్యగారి మరణంవల్ల ఆంధ్రలోకానికి తీరని వెలితి కలిగిందని చెప్పారు.

శ్రీ ద్విభాష్యం వట్టాభి రామయ్యగారు, ద్విభాష్యం వెంకటరమణయ్యగారు సీతారామయ్యగారిని గురించి పద్యాలు వ్రాసి చదివారు.

శ్రీ సీతారామయ్యగారి పుత్రులు రామకృష్ణ సుబ్రహ్మణ్యశాస్త్రి, దక్షిణామూర్తిశాస్త్రి, పేరయ్యశాస్త్రిగార్లు ఆయన రచించిన గ్రంథంలోని కీర్తనలు పాడి వినిపించారు, శ్రీ సీతారామయ్యగారి ఆత్మకు శాంతి, వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

జూపూడి సంఘటన

దురాకని అరెస్టు

నిడుబ్రోలు, ఆగస్టు 1—

జూపూడి కేసులో కావలసిన ముద్రబోయిన కోటయ్య అనే అతనిని జూపూడి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ మాణిక్యరావుగారు జూలై 27 వ తేదీని అరెస్టు చేశారు.

నిప్పులకాడివద్ద వాస్తవ్యుడు సింహాద్రి రామయ్య అనే అతనుదగ్గర నాటాయి పుంచుకున్న నేరానికి సబ్ ఇన్స్పెక్టర్ అరెస్టు చేశారు

గూడవల్లి మిల్లులో 14 బస్తాల ధాన్యం జప్తు

నిడుబ్రోలు, ఆగస్టు. 1—

స్పెషల్ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ సి హెచ్ యల్ కాంతారావు గారు గూడవల్లిలో జూలై 28 తేదీని పేకా జగన్నాధంగారు ధాన్యం మరపడుతుండగా ఆయన వద్ద 10 బస్తాల ధాన్యం 4 బస్తాల పాలిసు బియ్యం పట్టుకున్నారు

రేషనింగ్కు సత్తెనపల్లి పౌరుల అసంతృప్తి

సత్తెనపల్లి, ఆగస్టు 1—

సత్తెనపల్లిలో రేషనింగును అమలు జరుపుతున్నందుకు ప్రజలు చాలా అసంతృప్తి చెందుతున్నారు వారానికి కుటుంబానికి రెండు రూపాయల బియ్యం మిస్తున్నారు. ఐదారు గురు ఉన్న కుటుంబాలకు ఈ బియ్యం ఒక రోజుకు మాత్రమే సరిపోతున్నది బ్లాక్ మార్కెట్టులో రూపాయకు మూడు సోలలు చొప్పున పుష్కలంగా బియ్యం దొరుకుతున్నవి

ఆషాడ స్వర్ణ భీజానాం

సకలవిధమైన మారకాయలు పండించుటకు ఇది శ్రేష్ఠమైన కాలము దేశమంతయు పొగడు మిక్కిలి ఖ్యాతిగలిగిన

రాజా మారకాయ విత్తనములు

మిక్కిలి మిదగలిగిన మా వారి మ్పనవి

దొరకు స్థలము: — రాజా ఫారం అండ నర్సరి

ముకుందరాయపురం — సుజాపేట మార్గం

తెలుగునాడు

గుడ్లూరు

జూలై 30 వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ నీలకంఠేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయాలలో హరిజనప్రవేశం మహోత్సవం జరిగింది హరిజనులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ ఉత్సవంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యస్ ధనరాజగారు, తాలూకా సప్లయి ఆఫీసర్ శ్రీ టి కామేశ్వరరావు పంతులుగారు, స్పెషల్ తహశీల్దార్ శ్రీ యస్ వి సుబ్బరామయ్యగారు, మరికొందరు ప్రముఖులు పాల్గొన్నారు సాయంకాలం హరిజనవాడలో శ్రీ కామేశ్వరరావు పంతులుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది

కాకినాడ

ఈ పట్టణంలో అఖిలభారతీయ విద్యార్థి పరిషత్తు భారతీయ కరణసప్తాహం జూలై 25 వ తేదీనుంచి జరుగుతున్నది వరుసగా ప్రముఖులు భారతీయ జీవనాన్నిగూర్చి సంస్కృతినిగూర్చి ప్రసంగించారు ఆఖరురోజు పురమందిరంలో జరిగిన సభలో శ్రీసోమంచి లింగయ్యగారు విద్యార్థుల కర్తవ్యాన్నిగూర్చి ప్రబోధించారు

అధ్యక్షులు శ్రీ పి. బృందావనంగారు వారంరోజుల కార్యక్రమాన్ని సింహావలోకనంచేశారు, ఉత్సవ సందర్భంలో జరిగిన వక్తృత్వపుపోటీ, పాటలపోటీలలో గెల్చినవారికి బహుమతులివ్వబడినవి. సభ సంతృప్తి, పంతులుగారి కరతాళధ్వనులతో ముగిసింది.

నరసారావుపేట

నరసారావుపేట పురపాలక సంఘ సభ్యులు గత నెల 30 వ తేదీన పురపాలక సంఘ భవనములో సమావేశమై పట్టణంలో కార్పొరేషనువారు విద్యుద్దీపాలు చిరకాలంనుంచి సక్రమంగా వెలిగించక పోవడంచేత ప్రజలకు కలుగుతున్న యిబ్బందులను తొలగించడానికి కిరోసిన్ దీపాలు, కూడలిలో గ్యాస్లైట్లు 15 రోజులలో ఏర్పాటు చెయ్యడానికి, విద్యుద్దీపాల ఏర్పాటు మార్చుకొనడానికి కమిషనరుకు అధికార మిస్తూ తీర్మానించారు. పట్టణములో ప్రమాదమగు స్థలమందున్న ఎస్. వి. ఓ. సి వారి పెట్రోలు బంకును అచ్చటనుంచి తీసివేయించడానికి కూడా తీర్మానించారు. మొదటి తీర్మానాన్ని శ్రీ రావిపాటి నారాయణరావుగారు, రెండవ తీర్మానాన్ని శ్రీ ఇత్తి వెంకటాద్రిగారు ప్రవేశపెట్టారు.

టెక్కలి

టెక్కలి పంచాయతీబోర్డు సమావేశం జూలై 30 వ తేదీని శ్రీ గణపావు నీలకంఠంపట్నాయక్ గారి అధ్యక్షతను యిచట జరిగింది. చెరువు కావలాకు ముగ్గురు నౌకర్లు అవసరమని అందుచేత వీరిలో ఎవ్వరిని పనినుంచి తొలగించ నక్కర లేదని తీర్మానం చేశారు. పర్మనెంటు సినిమా మందిరాన్ని టెక్కలి పంచాయితీ పరిహద్దులలో గల గోపినాధపురం దరిని నాపడా గోపీకంకర టాకీసువారు నిర్మించుకోడానికి ఆమోదించారు 11 మంది సభ్యులకు తొమ్మండుగురు సభకు హాజరైనారు.

పెరవలి

జూలై 30 వ తేదీరాత్రి తణుకు తాలూకా పెరవలి గ్రామంలో "గ్రామిక విద్యాకేంద్రం" స్థాపించబడింది వమోజనుమైన హరిజనులకు, యితర కార్మికులకు రాత్రులందు మామూలు విద్య నేర్పడంతోపాటు ఆర్థిక, రాజకీయ సాంఘిక విషయాలలో సు పరిచితులను జేసి సర్వతోముఖమైనవారి అభివృద్ధికి తోడ్పడడమే ఈ కేంద్రం లక్ష్యం. సుశిక్షితులైన శ్రీ కోట సుబ్బారావుగారు దీనికి అధ్యాపకులు సర్వోదయ సమాజసభ్యులు శ్రీ తల్లాప్రగడ నారాయణమూర్తిగారు వ్యవస్థాపకులు ముందుగా తక్లీలపై నూలు వడుకుట నేర్పబడుతుంది. సాధ్యమైనంతవరకు పిక్కు గ్రామాలలో ఇట్టి కేంద్రాలు స్థాపించడం వీరి ఉద్దేశ్యమని తెలుస్తున్నది.

పరవాడ

పరవాడ గ్రామం నంత మైదానంలో పిర్కారైతుజనమహాసభ డాక్టర్ కోరుకొండ సుబ్బరాజుగారి అధ్యక్షతను జరిగింది సభకు సుమారు 500 మంది రైతుసోదరులు, 400 రైతు సోదరులు హాజరైనారు శ్రీ బీశెట్టి అప్పారావుగారు గంధి కన్నాయ్య పంతులుగారు. వాదం గురుమూర్తిగారు సభలో ఉపన్యసించారు. రైతు సోదరుల యిబ్బందులు గూర్చి తెలిపి వారి కష్టసుఖాలు ప్రభుత్వానికి తెలుపుకోడాన్నిగురించి తీర్మానించారు.

ఆదవాని

శ్రీ కె కరియప్పగారి యాజమాన్యాన జూలై 30 వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు శ్రీ కస్తూరిబాయి స్మారక హరిజన బాలిక నిలయం ప్రారంభోత్సవం జరుపబడింది జిల్లా హరిజన యువకసంఘాధ్యక్షుడు, స్థానిక కాంగ్రెసు ప్రముఖులు, రె. స్కూళ్ళ ఉద్యోగులు సభలో పాల్గొన్నారు

బాపట్ల

జూలై 30 వ తేదీ సాయంకాలం బాపట్ల పురమందిరంలో, జయపూర్ సంస్థానానికి చెందిన ఉస్తాద్ తనదుహుస్సేన్ఖాన్ సాహెబ్ పాట కచేరీ జరిగింది. హైదరాబాద్ సంస్థానంలో ప్రసిద్ధికెక్కిన శ్రీ యస్. అంబా ప్రసాద్ నాయుడుగారు హార్మోనియం వాయించారు.

నందిగామ

నందిగామతాలూకా విద్యార్థులు అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యాన భారతీయ కరణోద్యమ ఉత్సవంవ శ్రీ సువర్ణకంటి హాలులో జూలై 30 వ తేదీ సాయంత్రం శ్రీ మాచరి శ్రీనివాసరావుగారి అధ్యక్షతను జరుపబడింది శ్రీ వీరుకొండ గోపాలరావుగారు అధ్యక్షుని ప్రేక్షకులకు పరిచయంచేసి పుష్ప మాలాలంకృతుని చేశారు తత్పరిషత్తు నందిగామశాఖ కార్యక్రమాన్ని గురించి చెప్పారు.

తెనాలి

అఖిల భారత విద్యార్థి పరిషత్తు ఆధ్వర్యాన భారతీయ కరణ మహోత్సవాలు తెనాలి కన్యకాపరమేశ్వరి ఆలయంలో జూలై 28 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జరుపబడినవి. ఎందరోప్రముఖులు ప్రతిరోజు సాయంత్రం సభలలో ఎనిమిదాకయాలను గూర్చి, పరిషత్తు కార్యక్రమాన్నిగూర్చి ఉపన్యసించారు.

సత్తెనపల్లి

ప్రముఖ పత్రికా రచయిత, తాలూకా పత్రికా రచయితల సంఘకార్యవర్గ సభ్యుడు శ్రీ గుండవరపు సోమేశ్వరావుగారు చిత్తూరు జిల్లా పుంగనూరు పంచాయితీ బోర్డు గుమాస్తాగా వెడుతున్న సందర్భంలో ఆయన గౌరవార్థం పత్రికా రచయితల సంఘం తరఫున జూలై 31 వ తేదీని అల్పాహార విందుచేశారు ఆయన సత్తెనపల్లి తాలూకా రచయితల సంఘానికి చేసిన సేవను ఎందరో ప్రశంసిస్తూ మాట్లాడారు, శ్రీ వీరయ్య చౌదరిగారి కృతజ్ఞతా వందనాంతో సభ ముగిసింది

కొణకంచి

కొణకంచి గ్రామకాంగ్రెసుయాజమాన్యాన ఈ నెల 1 వ తేదీని గాంధీ మైదానంలో శ్రీ ముదిగొండ వుమ్మయ్యగారి అధ్యక్షతను తిలక్ వర్ధంత్యుత్సవం జరిగింది తిలక్ మహాశయుని జీవితాన్ని గూర్చి ప్రస్తుత దేశపరిస్థితులు, కమ్యూనిస్టులు చేస్తున్న ఆరాచక చర్యలను గురించి కాంగ్రెస్ సంస్థను కాంగ్రెసు ప్రభుత్వాలను బలపర్చుకోవలసిన ఆవశ్యకతనుగూర్చి శ్రీ అనుముల రామగోవిందశర్మ (పశ్చిమ కృష్ణా జిల్లా కాంగ్రెసు సహాయ కార్యదర్శి)గారు ఉపన్యసించారు వాద్య ఉపన్యాసం చేసిన తర్వాత శ్రీ కోయ రంగనాయకులు (గ్రామ కాంగ్రెసు అధ్యక్షులు)గారు వందనం సమర్పణ చేశారు లోకమాన్యుని ఆత్మశాంతికై ప్రార్థనలు చెయ్యబడినవి.

స్వరాజ్యం సార్థక్యం

అందరికి కనీస సౌకర్యాలు లభించినప్పుడేనని శ్రీ ప్రకాశంగారి అభిభాషణ

జగన్నాధపురం, ఆగస్టు 1—

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఇటీవల ఈ గ్రామానికి వచ్చిన సందర్భంలో వీవర్సు కోపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్ సొసైటీవారు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఉపన్యసించారు.

సభకు శ్రీ కోట సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

చేనేత పారిశ్రామికులు పడుతున్న కష్టాలు తనకు తెలుసునని, స్వరాజ్యం వచ్చినా వారి కష్టాలు తొలగక పోవడానికి కాంగ్రెసు వారు కూడా కొంత వరకు బాధ్యులని ఆయన చెప్పారు.

అన్నం, బట్ట, ఆరోగ్యం మొదలైన కనీస సౌకర్యాలు ప్రతివారికి లభించినప్పుడే మనకు సంపూర్ణ స్వాతంత్ర్యం లభించినట్లు అని ఆయన అన్నారు.

కలకత్తాలో కాంగ్రెస్ ఓడిపోవడాన్ని బట్టి కాంగ్రెసు, నంత్ర వరుసు, ప్రతిష్ట ఎంతవరకు క్షీణించినదో ఆలోచించుకోవలసిందన్నారు కాంగ్రెసు మంత్రులు మిల్లు యజమానులతోగూడి మిల్లులు స్థాపిస్తున్నారని, జమీందారులకు ధనికవర్గాలకు సహాయం చేస్తున్నారని, నిర్మాణ కార్యక్రమంమాట పూర్తిగా మరచిపోయినారని ఆయన విమర్శించారు. చేనేత పారిశ్రామికుల కష్టాలను గురించి ఢిల్లీకి వెళ్ళినపుడు హైకమాండులో చర్చిస్తానని చెప్పారు.

శ్రీ మాదా సుబ్బయ్యలింగంగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

చోప్రాకమిటీ సూచనలు

వెంటనే అమలుపరచవలసిందిగా ఆంధ్ర వైద్యమండలి స్థాయిసమితి విజ్ఞప్తి

గుంటూరు, ఆగస్టు 1—

ఆంధ్రవైద్యమండలి స్థాయిసమితి సమావేశం జూలై 31 తేదీన మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరులో శ్రీ రామమోహన ఆయుర్వేద కళాశాలలో, రాజవైద్య, అగ్నిహోత్రం, ఎజయసార్థి ఆచార్యులుగారి అధ్యక్షతను జరుపబడింది శ్రీ ద్విభాష్యం వెంకటేశ్వర్లుగారి ఆ కాలమరణానికి అఖిలభారత ఆయుర్వేదమహామండలి మాజీ అధ్యక్షులు శ్రీ మణీంద్ర కుసుమముఖ్యగారి, మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానాలు చేశారు

చోప్రాకమిటీ నివేదికను, ఆమోదిస్తూ అందులో చేసిన సూచనలను త్వరలో అమలులో పెట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. గ్రామవైద్యుల శిక్షణ కేంద్రాన్ని ఏపూరులో ఏర్పాటుచేస్తామని వాగ్దానంచేసికూడా ఇంత వరకు వాగ్దానాన్ని నెరవేర్చనందుకు నిరుత్సాహాన్ని తెలియజేశారు వెంటనే ఏలూరులో కేంద్రాన్ని స్థాపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ఆంధ్ర దేశమందలి ఆయుర్వేద వైద్యులందరు.

మార్చునెలలో ఆయన ఆంధ్ర వైద్యమండలిలో, ఆగస్టునెల 30 వ తేదీ లోపుగా సభ్యులుగాచేరి ఏర్పాటు జిల్లా సంఘాలను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.

వెంకటగిరి తాలూకాలో జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

వెంకటగిరి, ఆగస్టు, 1—

నెల్లూరు జిల్లాబోర్డు ఎన్నికల కాంగ్రెసు సెలక్షన్ కమిటీవారు వెంకటగిరి తాలూకా నియోజకవర్గానికి దిగువ తెలియజేసిన వ్యక్తులు కాంగ్రెసు అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చెయ్యాలని నిర్ణయించారు.

జనరల్ స్థానానికి —శ్రీ కె. ఎల్లంరాజు వెంకటసుబ్బయ్యనాయుడు గారు, శ్రీ జి ... రిజర్వుడ్ స్థానానికి (హరిజన్) శ్రీ ఎ ఏంకయ్యగారు.

కాటూరు, యలమర్రు గ్రామస్థులపై పోలీసుల అత్యాచారాలు

వెంటనే విచారణ జరిపించాలని శాసనసభ్యుల విజ్ఞప్తి

బందరు, జూలై 31.—

మద్రాసు శాసన సభ్యులు శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ, శ్రీ కొలివర సూరయ్యగార్లు కృష్ణా జిల్లాలోని కాటూరు, యలమర్రు గ్రామాలకు వెళ్ళి జూలై 14, 16 తేదీలలో పోలీసులు ఆ గ్రామస్థులపై జరిపిన అత్యాచారాలను గురించి దర్యాప్తు చేశారు.

ఈ విషయమై వారు ప్రభుత్వానికి ఒక మెమోరాండం నమర్పించారు వెంటనే పోలీసు చర్యలపై విచారణ జరిపించాలని, పోలీసులపై మోపబడ్డ నేరాలు అతిశయోక్తులతో కూడినవని గాని, కమ్యూనిస్టు అభిమానాలు గలవారు చేస్తున్న ప్రచారమనిగాని చెప్పి త్రోసిపుచ్చడం తగదని వారుమెమోరాండంలో పేర్కొన్నారు.

భీమవరం మునిసిపల్ చైర్మన్

శ్రీ గంధం వెంకయ్యనాయుడుగారి ఎన్నిక

భీమవరం, ఆగస్టు 1—

భీమవరం మునిసిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంలో నేటి వుదయం స్థానిక మునిసిపల్ ఆఫీసులో మిస్టర్ శామ్యూల్ అధ్యక్షతను కౌన్సిల్ సభ్యుల సమావేశం జరిగింది. శ్రీ గంధం వెంకయ్యనాయుడుగారు ఎన్నుకోబడ్డారు. ప్రత్యర్థి శ్రీ గాదిరాజు జగన్నాధరాజుగారికి ఎనిమిది ఓట్లు వచ్చాయి. చైర్మన్ ఎన్నుకోబడ్డ శ్రీ వెంకయ్యనాయుడుగారిని ఊరేగించారు.

వేలాది ప్రజలతో పురపాలక సంఘ ఆఫీసు కిటకిటలాడిపోయింది. మునిసిపల్ కమిషనర్ మిస్టర్ శామ్యుయల్ ఎన్నికల హాలులోకి పత్రికా విలేఖరులు వెళ్ళుటకు వీల్పాటుచేయలేదు. కాని, ఇద్దరు పోలీసు అధికార్లకు మాత్రం సీట్లు ప్రత్యేకించారు.

ఆహార పదార్థాలపై కంట్రోల్స్

వెంటనే తొలగించాలని అనంతపురం జిల్లా కౌనుగోలుదార్ల సభ తీర్మానం

(మన విలేకరి)

అనంతపురం, ఆగస్టు 1—

ఆహార పదార్థాలపై కంట్రోల్స్ను వెంటనే తొలగించాలని, ధాన్యం రవాణాపై నిషేధాన్ని రద్దుచెయ్యాలని—ఈ విధంగా చెయ్యడంవల్లనే ఆహారసమస్య ఏది ప్రత్యగాపం న్యయం పోషకంకాగలదని గత ఆదివారంనాడు శ్రీ వి. రంగారావుగారి అధ్యక్షతను జరిగిన అనంతపురం జిల్లా కౌనుగోలుదార్ల సమావేశంలో తీర్మానంచేశారు.

ఉత్పత్తిని అధికం చెయ్యడానికిగాని, ఇన్ఫ్లేషన్ను ఎదుర్కొనడానికిగాని, మిగులు ప్రాంతాలనుంచి తరుగు ప్రాంతాలకు ధాన్యాలను త్వరగా సరఫరా చెయ్యడానికిగాని, కంట్రోల్స్ ఉపకరించలేదని వారు తీర్మానంలో వివరించారు

ఒకజిల్లానుంచి మరొకజిల్లాను ధాన్యం రవాణా చెయ్యడానికి యిప్పుడున్న ఆటంకాలను పూర్తిగా తొలగించాలనికూడా వారు సూచించారు.

అనంతపురంజిల్లా కోఆపరేటివ్ హోల్ సేల్ స్టోర్సు అధ్యక్షుడు శ్రీ యం. మల్లిరెడ్డిగారు తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ వి. రంగనాధంగారు తీర్మానాన్ని బలపరచారు.

శ్రీయుతులు వి రంగారావు, కె వి. రాఘవాచారిగార్లు కంట్రోల్స్ను రద్దు చెయ్యవలసిన ఆవశ్యకతనుగురించి ప్రసంగించారు.

మద్యనిషేధ చట్టంక్రింద అరెస్టులు, జరిమానాలు

కోవెలకుంట్ల, ఆగస్టు 1—

కోవెలకుంట్ల ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ యం పుల్లారెడ్డిగారు సిబ్బందితో చిన్న కొప్పెర్ల గ్రామంపై ఇటీవల దాడిచేసి 8 గాలన్ల సారాయిని, పనికివచ్చే ఊట, ఒక గాలన్ 2 గ్రాముల వంటసారాయి, పరికరాలు స్వాధీనం చేసుకొని ఎ వెంకటన్న అనే అతనిని అరెస్టు చేశారు సారాయిత్రాగిన దొమ్మాగారి నాగభూషిని కూడా ఎట్టుకొని వీరిద్దరిపై కోవెలకుంట్ల స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటు యెదుట కేసుపెట్టారు

మేజిస్ట్రేటు జూలై 23 వ తేదీన వెంకటన్నకు 3 నెలల కఠినశిక్ష సారాయిత్రాగిన దొమ్మాగారి నాగభూషికి 100 రూపాయల జరిమానా విధించారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో కలరా

113 మంది మరణం

ఏలూరు, ఆగస్టు 1—

పశ్చిమగోదావరిజిల్లాలోని దాదాపు అరవైగ్రామాలలో కలరా వ్యాపించివున్నట్లు ఇక్కడికి వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది ఇంతవరకు 420 మంది ఈ వ్యాధికి గురిఅయినారు వారిలో 113 మంది మరణించారు.

ఆరోగ్యశాఖవారు ఇంతవరకు లక్షమందికి కలరా ఇంజక్షన్లు యిచ్చారు వ్యాధినివారణకు ఆరోగ్యశాఖోద్యోగులు యితర చర్యలు తీసుకుంటున్నారు. కలరా వ్యాపించిన ప్రాంతాలలో జిల్లా ఆరోగ్యశాఖాధికారి శ్రీ కె మల్లిప్పయ్యంగారు సిబ్బందితో పర్యటన చేస్తున్నారు.

వివరాలు: ఫలితాలు

సరకుల రేటు

మద్రాసు, ఆగస్టు 3—

అమ్మకం వస్తు	రు. అ. పై.	
సవరం చిల్లరధర	74. 8.0	
పాళ్లా బంగారం	114 4.0	
మూషా బంగారం	111. 8.0	
వెండి పందరుదారం	164.12.0	
వెండి తులం	1.11.0	

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెషిన్ సరకు		
బజారు ధర		181.8.0
వేరుశెనగనూనె బజారు ధర		
(గ్యారంటి)	363.0.0	364.0.0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గండర్సు 1 కి	32.0.9

ఆముదం

"రిమపత్తూరు"		
(500 పౌన్లు) బారువ	290.0.0	295.0.0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	స్టాకులేదు
ఫ్లోన్పేట (2 అందరు)	స్టాకులేదు
చిల్లర ధర) వీశె 1.3	1. 7.0
బోరా (వెదురు) (25 వీసులు)	12. 0.0
సుగర్ (క్యాండీ) ..	15. 0.0
ఫ్లవర్ సుగర్ (క్యాడీ) ..	16. 0.0
కాన్పూర్ (2 అందరు)	110. 0.0
మోటిపూర్ (2 అందరు)	110.0.0
శివానగర్ (2 అందరు)	20. 0.0

న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

న్యూయార్క్, ఆగస్టు 2—

నేటి ఓపెనింగు	29 65
నేటి క్లోజింగు	29 69

'1949 విరోధినామ సంవత్సర శ్రావణ శుద్ధ ఏకాదశి గురువారం ఆగస్టు 4-వ తేదీ

ఏకాదశి రాత్రి 1.2 గంటలవరకు

జ్యేష్ఠ నక్షత్రం రాత్రి 11.13 గంటలవరకు

వర్జ్యం: ఉదయం 6.36 గంటలవరకు

రేడియో

(శుక్రవారం, ఆగస్టు 5)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు, 7.30 వీణ: గాదిలక్ష్మమ్మ; 8.0 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 8.30 పాట వి అంకయ్య; 9.0 ముగింపు

మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.0 రికార్డులు, 1.40 రికార్డులు; 1.50 తెలుగులో వార్తలు; 2.0 రికార్డులు, 2.15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, 2.45 ముగింపు

సాయంత్రం 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 5.30 వేణుగానం: కె.కల్లెన్, 6.10 స్థానిక ప్రకటనలు: వాతావరణము; 6.20 రికార్డులు, 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రికార్డులు, 7.45 కాలచక్రం, వార్తావిమర్శ; సోమంచి లింగయ్య, 8.0 వీణ గాది లక్ష్మమ్మ 8.30 పాట, వి అంకయ్య, 9.15 'మాయా సుభద్ర' హరికథా కాలక్షేపం టి. వెంకటేశ్వర్లుగారు; 10 గంటలకు ప్రసార సమాప్తి.

మద్రాసు

211.3, 31 28 మీటర్లలో ఉదయం 7.1 స్వాగతం, 7.30 పాట: టి. గోవిందరాయి 8.15 రికార్డులు.

211.3, 41 32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు: సా... 5.30 పాట ఎం. కాంతిమతి 6.20 ... వవలకొ్క్కడి కామయ్యార్; 7.30 రికార్డులు. 7.40 జంత్ర సమ్మేళనం 8.30 వీణ, చంద్రశేఖరయ్య.

41 32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 8.30 వేణుగానం వేలం కె యల్. రంగదాసు.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం 1.50 తెలుగులో వార్తలు; 2.0 వీదేలు, 2.15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం; 2.45 రికార్డులు 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం;

60 98 మీటర్లలో సాయంత్రం 4.20 రికార్డులు 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 8.45 రికార్డులు. 10-0 కృష్ణలీలా తరంగాలు—కె. మల్లికార్జునరావు; 10-30 ప్రసార సమాప్తి

వివాహమహోత్సవం

నంద్యాల, ఆగస్టు 2—

నంద్యాల పట్టణ ప్రముఖులు శ్రీ నూకల మల్లయ్యగారి పుత్రుడు సుబ్రహ్మణ్యంశ్రేష్ఠిగారికి, ప్రొద్దుటూరు వాస్తవ్యులు విస్సెనమెట్ల సుబ్బరాయుడుగారి పుత్రిక చన్నాపరమ్మగారికిని జూలై 30 వ తేదీని ప్రొద్దుటూరులో వివాహం జరిగింది పట్టణపుర ప్రముఖులు శ్రీ నూకల మల్లయ్యశ్రేష్ఠి ... కిసాన్ కాంగ్రెస్ సంఘానికి ... వివాహ మిచ్చారు

సపత్ అండ్ కో

DEPT. MSMS—3 బొంబాయి - 2.

రు 25 రిస్టువాచి ఉచితం



అందమైనది. చాలాకాలం మనును. టైం సరిగా చూపును. స్విస్ తయారు. 5 ఏళ్ల గ్యారంటి. రౌండ్ నికెల్ కేసు రు 15 సెంటర్ సెకండ్ రు 17 గోల్డన్ రు 18 సెంటర్ సెకండ్ క్రోం రు 20 మినాన్ షేప్ 4 రాళ్ల రు 20/8 గోల్డెన్ రు 25 7 రాళ్ల సెంటర్ సెకండ్ రు 27 గోల్డెన్ రు 30 15 రాళ్ల క్రోం రు 50 రోల్డుగోల్డు రు 80 వాటర్ ప్రూఫ్. షాక్ ప్రూఫ్. రేడియం డయల్ సెంటర్ సెకండ్.

15 రాళ్ల క్రోం రు 85/- రోల్డుగోల్డు రు 105/- రెక్టాంగులర్ కర్వు లేవ టాప్సూ.

5 రాళ్ల క్రోంకేసు రు 32	రోల్డుగోల్డు	రు 40
7 ..	..	రు 35	.. ..	రు 45
15 ..	..	రు 60	.. ..	రు 75
ప్రింట్ 16 రాళ్ల క్రోం రు 55	రోల్డుగోల్డు	రు 85

అలారం టైంపీసు రు 15 మేలురకం రు 18 పోస్టేజి వేరు

ఒకసారి 3 మూడు వాచీలు కొన్నా రు 25/- ల ఒక చేతిగడియారం ఉచితము.

H. DAVID & CO.,

Post Box No. 11424, Calcutta.

కుష్ఠు ★ బొల్లి

మా నూతన కేటలాగు ఉచితము

రెడ్డి అండ్ కో (రిజిస్టర్డ్)

గోపాలపురం, తూ. గో. జిల్లా తణుకు వయా



"గ 7 చీరలు"

గ్యారంటీ రంగులలో తయారు చేస్తున్నాము. ధరలు వివరములకు వ్రాయండి.

UNITED HANDLOOM TEXTILES

11|34, Teppakulam Street COIMBATORE.

నూర్జహాన్ సెంటు

5 రోజులుపరిమళముగ్దారం

దయ్యదదదదళ్ళుదసళ్ళ...

దీ ఇండియన్ బ్యాంకి లిమిటెడ్.,

★

హెడ్ ఆఫీసు, మద్రాసు.

మదరాసు రాజధానిలోను, బొంబాయిలోని అన్ని ప్రధాన కేంద్రాలలోను బ్రాంచీలు, సబ్ ఆఫీసులు కలవు.

జారీచేసి, చందావేయబడిన

మూలధనం	రు. 72,00,000
అడిగిన మూలధనం	రు. 53,00,000
రిజర్వు ఫండ్	రు. 62,00,000

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారములు చేయబడును.

ఎన్. గోపాల అయ్యర్. సెక్రటరీ.

కొక్కో కము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు 1-8-1. పోస్టుఖర్చులు అ. 8. రు 1-14-0 పంపువారు చేయవలెను. వి. పి. లేదు హిందీ బుక్ డిపో, ఆరుణాచల మొదలివీధి, 29 బీటు, మద్రాసు

రాష్ట్రాలలో పారిశ్రామిక విచారణ సంఘాల తీర్పులు

పునః పరిశీలనకు కేంద్ర విచారణ సంఘం నెలకొల్పబడే అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 2— పారిశ్రామిక వివాదాలలో రాష్ట్ర విచారణ సంఘాలిచ్చే తీర్పులపై అప్పీలు చేసుకొనడానికి వీలుగా ఒక కేంద్ర విచారణ సంఘాన్ని నెలకొల్పడానికి త్వరలోనే ఇండియా ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును జారీ చేయగలదని తెలుస్తున్నది.

రాష్ట్ర విచారణ సంఘాలు ఇచ్చే తీర్పులను పునః పరిశీలన చేయుటం, పారిశ్రామిక వివాదాల పరిష్కారంలో అన్ని రాష్ట్రాల విధానాలు ఒకే మాదిరిగా వుండేటట్లు చూడడం కేంద్ర సంఘం పని. పారిశ్రామిక వివాదాల చట్టం ఒకే విధంగా అమలు జరిపే విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం సేకరించింది. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వ దళంతో దాల సందర్భాలలో వేసిన రాష్ట్రీయ న్యాయస్థానాల వివాదాల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వాల అవలు జరుపుతున్నాయి.

కేంద్ర విచారణ సంఘాన్ని నెలకొల్పే విషయము కొన్ని మాసాలనుండి ఇండియా ప్రభుత్వం ఆలోచనలో వుంది. ప్రభుత్వం ప్రతిపాదించినట్లు కార్మిక సంఘాల నాయకులు యిందుకు అవకాశం కల్పించాలని కూడా సూచించటమైనది. 1947 పారిశ్రామిక వివాదాల చట్టం 1948 సంవత్సరంలో పారిశ్రామిక వుద్యోగుల విషయంలో అవసరమైనంత వరకు ప్రతిపాదించబడిన గలదని క్రిందటి పార్లమెంటు సమావేశంలో కార్మిక మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రకటించారు.

ప్రస్తుతం పార్లమెంటు సమావేశం త్వరలో జరిగే అవకాశం లేనందున ఈ బిల్లు కొన్ని సూత్రాలతో ముఖ్యంగా పారిశ్రామిక వివాదాల కేంద్ర విచారణ సంఘం నెలకొల్పడానికి అవకాశం కల్పిస్తూ ఒక ఆర్డినెన్సు జారీ చేయబడగలదని వర్తమానం అందింది.

బ్యాంకి వుద్యోగులకు సంబంధించిన వివాదాలు

కేంద్ర ప్రభుత్వం ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 2— ఏ బ్యాంకిగాని తన వుద్యోగులతో ఒక వివాదం ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ విచారణలో వుండగా వారిని ట్రిబ్యునల్ అనుమతిలేకుండా పనినుంచి తొలగించరాదని కేంద్ర ప్రభుత్వం ఉత్తరువును జారీచేసినట్లు నేడు అధికారయుతంగా ప్రకటింపబడినది.

1947 పారిశ్రామిక వివాదాల చట్టం 33వ సెక్షనుకు విరుద్ధంగా కొన్ని సందర్భాలలో వుద్యోగులను తొలగించినట్లు ప్రభుత్వానికి తెలిసింది. అలాంటి చట్ట విరుద్ధ చర్యలు యికముందు జరగరాదని ఆశిస్తూ నేడు ఇండియా ప్రభుత్వం కార్మిక శాఖ ఒక ప్రకటన చేసింది. అలా జరిగితే ప్రభుత్వం చట్టం ప్రకారం చర్యతీసుకొని అపరాధులను శిక్షించక తప్పదని ప్రకటనలో స్పష్టం చేశారు.

కొన్ని బ్యాంకులకు వుద్యోగులతోగల వివాదాలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన విచారణ సంఘం రాబోయే 10 రోజులలో వివాదాలను పరిష్కరించడానికి ఒక వారం రోజులలో తిరిగి సమావేశం అవుతుంది.

బొంబాయి కార్మిక సలహాసంఘం చర్చలు

బొంబాయి, ఆగస్టు 2— మిల్లుల మూసివేతకు సంబంధించి తీసుకోవలసిన చర్యలను గురించి నేడు బొంబాయి రాష్ట్ర కార్మిక సలహా సంఘం చర్చలు జరిపింది. ఈ సమావేశానికి బొంబాయి కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించారు.

ఈ సమస్యను సాకల్యంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించడంకోసం కార్మికుల తరపున ఒకరు, యజమానుల తరపున ఒకరు సభ్యులుగాగల కమిటీ నియమింపబడినది. ఈ కమిటీకి ప్రభుత్వం తరపున ముగ్గురు సభ్యులుగా వుంటే సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు.

ఆ క్రమంగా నిర్వహించవలసిన పోషణ మున్నగు విషయాలను గురించి సంప్రదించిన అంశాలు ప్రభుత్వానికి వ్రాసిన లేఖలో వివరాలను సమావేశంలో సూచింపబడినవి. ఈ మాదిరిగా కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా అభిప్రాయంగా వున్నట్లు తెలుస్తున్నది.

మిల్లులలో నిర్వహించబడినా మున్ముందు వచ్చిన అవకాశం సందర్భంలో ఇండియాప్రభుత్వం ఒక ప్రణాళికను ప్రకటించనున్నందున ఈ రెగ్యులర్ విషయంపై ఎట్టి సిఫారసు చేయరాదని సమావేశంలో నిర్ణయించారు. ఇండియాప్రభుత్వం టెక్స్‌టైల్ కమిషనర్ ప్రస్తుతం ఆ ప్రణాళికను తయారుచేస్తున్నట్లు తెలుస్తున్నది.

లయాకత్ పూర్ ముస్లిం‌లీగ్ నాయకుని అంతర్ధానం

లాహోర్, ఆగస్టు 1— లయాల్‌పూర్ ముస్లింలీగ్ నాయక ప్రముఖుడైన మియాన్ సర్‌హన్ హఠాత్తుగా అంతర్ధానమైన విషయంపై దర్యాప్తు చెయ్యడానికి రాష్ట్ర ముస్లింలీగ్ ఇటీవలనే నియమించిన కమిటీ నేడు కొన్ని వివరాలను సేకరించింది. పంజాబ్ ముస్లింలీగ్ అధ్యక్షుడు మియాఅబ్దుల్ బారీ నేడు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు నుంచి తెలుసుకొన్నారు.

లీగ్ నాయకునికి ఏమి జరిగి వుంటుందో అది ఎట్టిదో తెలియరావటంలేదు. ఏదో ప్రమాదం జరిగి వుంటుందని మాత్రం కమిటీ అభిప్రాయపడినట్లు తెలియవచ్చినది.

ఇండియా జాతీయ పతాకం

పోస్టులో పంపడానికి ప్రత్యేక సౌకర్యం

సింమ్లా, ఆగస్టు 3— నూలును, నూలు బట్టలను పోస్టుద్వారా పంపకూడదని 1946లో జారీ చేయబడ్డ నిషేధాజ్ఞ ఇండియా జాతీయ పతాకానికి వర్తించదని ఇండియా ప్రభుత్వం తంతి తపాల శాఖవారు ప్రకటించారు. జాతీయ పతాకాలను పోస్టు ద్వారా పంపించదలచినవారు తపాలుపైన అనంగీకృతమైనవాటిని ఈ మినహాయింపు 1949 ఆగస్టు 15వ తేదీవరకు అమలులో వుండగలదని కూడా ఆ ప్రకటనలో వివరించడమైనది.

సాలిస్‌బరీ (సౌత్‌రొడీషియా), ఆగస్టు 1— లండన్ మార్కెట్‌లో 15 లక్షల డాలర్లకు మించకుండా దక్షిణ రొడీషియా అప్పుచేయడానికి బ్రిటన్ అమోదించిందని దక్షిణ రొడీషియా ప్రధాని నేడు వెల్లడించారు.

ఇండియాకు లాభసాటే

స్టర్లింగ్ నిల్వల విడుదల: లండన్ చర్చల ఫలితం

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేఖరి) న్యూఢిల్లీ, ఆగస్టు 1— స్టర్లింగ్‌నిల్వల విడుదలకు సంబంధించి ముఖ్యంగా డాలర్లలోనికి స్టర్లింగ్ మారకపు సౌలభ్యానికి సంబంధించి, ఇటీవల లండన్‌లో డాక్టర్ జాన్ మత్తయ్ జరిపిన సంప్రతింపుల ఫలితం ఇండియాకు లాభసాటిగాను, సంతృప్తికరంగాను కలదని ఇచ్చటి ప్రభుత్వవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయమై డాక్టర్ మత్తయ్ ఈ వారాంతంలోగా ఒక ప్రకటన చెయబోతున్నారు.

ఏమైనా కామన్‌వెల్తులోని తక్కిన అన్ని సభ్యదేశాలవలెనే ఇండియాకూడా తన డాలర్ల వినిమోగాన్ని ఎలాగా తగ్గించుకొనక తప్పదు.

1948-49 సంవత్సరంలో "ఓపెన్ జనరల్ లైసెన్సు" అమలులోవున్న కాలంలో ఇండియా వెచ్చించిన 4,20,00,000 పౌనుల పైగావున్న స్టర్లింగు మొత్తాన్ని విడుదల చేయడానికి బ్రిటన్ సమ్మతించిందని తెలుస్తున్నది.

ఇండియా అభివృద్ధి కార్యక్రమానికి అవసరమైన అదనపు స్టర్లింగ్ మొత్తాలను బ్రిటన్ విడుదల చేయగలదని ఇండియా ప్రభుత్వం గత ఏప్రిలులోనే బ్రిటిష్ ప్రభుత్వాన్ని అడిగినప్పటికీ బ్రిటిష్ ప్రభుత్వం తన సమాధానాన్ని పంపడానికి వదినారాలు తీసుకొని, దానినైనా ఏప్రిల్‌లో లండన్‌లో జరిగిన కామన్‌వెల్తు సభ సందర్భంలో ఒక అవగాహన పెమెతిరాండం రూపంలో సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ద్వారా పండిట్ నెహ్రూకు అందజేసినందున, ఈ విషయంలో బ్రిటన్ ఇండియాకు ప్రత్యేక సదుపాయమేమీ చూపించలేదనికూడా ఈ సందర్భంలో పేర్కొనబడుతున్నది.

ఆ పరిస్థితులలోనే ఇండియా అదనంగా నాలుగుకోట్ల 20 లక్షల స్టర్లింగును ఖర్చుచేసింది. ఈ మొత్తాన్నే ఇప్పుడు బ్రిటన్ విడుదలచేస్తున్నది.

1948 జూలైలో జరిగిన ఒడంబడిక ప్రకారం 1949-50, 1950-51 సంవత్సరాలకు విడుదల చేయడానికి అంగీకరించబడిన నాలుగుకోట్ల స్టర్లింగ్‌కాక, స్టర్లింగ్ ప్రాంతంనుంచి అదనపు దిగుమతులను తెప్పించుకోడానికి ఇండియాకు అదనంగా మరికొంత స్టర్లింగ్ మొత్తంకూడా ఇప్పుడు విడుదల చేయబడుతుంది.

ఇండియాకు డాలర్ దిగుమతులను తగ్గించుకోవలసివచ్చినందున కొంత నష్టాన్ని కలుగచేసే వృద్ధికంతో ఈ దర్య తీసుకొనబడుతున్నది.

కాశ్మీర్ ప్రభుత్వం కొత్త విద్యా ప్రణాళిక

కర్నల్ మహమ్మద్‌ఖాన్ వివరణ

శ్రీనగర్, ఆగస్టు 3— జమ్ము, కాశ్మీర్ ప్రభుత్వం విద్యాశాఖామంత్రి కర్నల్ మహమ్మద్‌ఖాన్ ప్రభుత్వ విద్యాశాఖాధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ నవకాశ్మీర్ కార్యక్రమంలోని ఆర్థిక, సాంఘిక వ్యవస్థలను గురించి ప్రజాసామాన్యానికి తెలియపరచవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి వక్కాణించారు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు:

"కాశ్మీర్ కేసరి షేక్ అబ్దుల్లా నాయకత్వాన కాశ్మీర్ ప్రభుత్వం విద్యకు విశేష ప్రాధాన్యం ఇచ్చింది. ఆర్థికంగా ఎంతో విషమ పరిస్థితి ఎదుర్కోవలసి వచ్చినా విద్యా ప్రణాళికలు అమలు జరపడం కోసం ఖర్చును ప్రత్యేకించింది."

నవకాశ్మీర్ నిర్మాణంలో కాశ్మీర్ ప్రభుత్వం విద్యాశాఖ కూడా తన కర్తవ్యాన్ని నిర్వర్తించుకోగలదని ఆయన అన్నారు.

జమ్ము సంస్థానంలో ముస్లిం శరణార్థులకు బ్రతుకు తెరువు

ప్రభుత్వం ఏర్పాట్లు

శ్రీనగర్, ఆగస్టు 3— జమ్ము, కాశ్మీర్ ప్రభుత్వం ఎనిమిదివేల మంది ముస్లిం శరణార్థులకు, జమ్ములోని 31 వేల ఎకరాల కొండభూమిని పంచిపెట్టడం ద్వారా బ్రతుకు తెరువు కల్పించినట్లు తెలుస్తున్నది.

ఈ ఏడాది ఈ భూమిని ఈ శరణార్థులందరూ కలిసి 3 లక్షల మణుగుల ఆహార పదార్థాలను పండించినట్లు తెలుస్తున్నది.

నూతన రాజ్యాంగంలో షెడ్యూల్డు తరగతులు

పరిషత్తులోనివారి ప్రతినిధుల సంప్రతింపులు

న్యూఢిల్లీ, ఆగస్టు 2— ఇండియా రాజ్యాంగపరిషత్తులోని షెడ్యూల్డు తెగలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 18 మంది సభ్యులు నేడు సమావేశమై, నూతన రాజ్యాంగం ప్రకారం తమ భవిష్యత్తు ఎలా వుండగలదనే విషయాన్ని గురించి సంప్రతింపులు జరుపుతున్నారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ మునిస్వామిపిళ్లై మాట్లాడుతూ ఇండియన్ పోలీసు అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులలో షెడ్యూల్డు తరగతుల రిక్రూట్‌మెంటు, ఆ సర్వీసులలో వున్నవారిని కొందరిని ప్రభుత్వం తగ్గించడం, హరిజనోద్ధరణకు రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు వెచ్చిస్తున్న మొత్తాలను గురించి పేర్కొన్నారని తెలుస్తున్నది.

ఈ సభ్యులు మరొకసారి సమావేశమై నప్పుడు ఆమోదించడానికి అనువుగా పై విషయాలను గురించి తగు తీర్మానాల ముసాయిదాను తయారుచేయడానికి ఏడుగురు సభ్యులతో ఒక ఉపసంఘం నియామకం జరిగింది. ఈ తీర్మానాలను కాంగ్రెస్ హైకమాండుకు ప్రధాని నెహ్రూ, ఉపప్రధాని సర్దార్ పటేల్ ప్రభృతులకు పంపించడానికి నిర్ణయించారు నాడు.

ఈ సమావేశంలో శ్రీ ఎస్. నాగప్ప (మద్రాసు) శ్రీ జైపాల్ సింగ్ (బీహార్) శ్రీమతి దాక్షాయణి (మద్రాసు) ప్రొఫెసర్ యశ్వంతరాయ్ (తూర్పు పంజాబు) శ్రీ ఆర్. ఎమ్. నల్వాడే (బొంబాయి) మిస్టర్ లాక్రా (బీహార్) ప్రభృతులుకూడా పాల్గొన్నారు.

జపానుతో స్టర్లింగ్ ప్రాంతాల వాణిజ్యం

టోకియో, ఆగస్టు 2— రాబోవు సంవత్సరానికి జపానుతో చేసుకొనగల వాణిజ్య ఒడంబడికను గురించి సంభాషించడానికి స్టర్లింగ్ దేశాల ప్రతినిధులు నేడు జనరల్ మెకార్థర్ ప్రధాన కార్యాలయం అధికారులను కలుసుకున్నారు. ఈ సందర్భంలో జరిగేటప్పుడు తమ ప్రతినిధులు కూడా హాజరయ్యే అవకాశం కలిగించాలని జపాను ప్రభుత్వం వాణిజ్య శాఖ కోరింది.

టోకియోలోగల బ్రిటిష్‌వాణిజ్య రాయబారవర్గం నాయకుడు మిస్టర్ యస్ రిండిసన్, బ్రిటిష్ ఆర్థిక, వాణిజ్యశాఖల అధికారులు మున్నగువారు బ్రిటిష్ తరపున సంభాషణలలో పాల్గొంటారు. ఆస్ట్రేలియా తరపున మిస్టర్ హెచ్ మెంజిస్, ఇండియా తరపున మిస్టర్ ముతేశ్వార్, శ్రీ కె కె చెట్టూర్, లంక తరపున అమ్మనదాసాగార్లు పాల్గొంటారు.

1948-49 సంవత్సరం ఒడంబడిక 60,000,000 పౌనుల విలువగల సరుకులు జపాను నుంచి కొనడానికి కామన్‌వెల్తు దేశాలు అంగీకరించాయి కాని అదనంగా 90 లక్షల పౌనుల సరుకులు అదనంగా కొన్నవని మొత్తం కార్యాచరణంగా జపాను కారణ దాదాపు ఆ మొత్తం విలువ కనపడినదని ఒక స్టర్లింగు దేశాల ప్రతినిధి అన్నారు. రాబోవు సంవత్సరం ఈ వ్యత్యాసం లేకుండా చేయడానికి ప్రయత్నించడమే కాక, 750 లక్షల పౌనుల విలువగల వ్యాపారం సాగించడానికి కృషి చేయగలమని ఆయన తెలిపారు.

జపాను స్టర్లింగ్ ప్రాంతంలోనిదికాని డాలర్ ప్రాంతంలోనిది కాదని మెకార్థర్ కార్యాలయం స్పష్టపరచింది. ఈ వ్యత్యాసం ఎలా కాదని, జపానునుంచి రాము దిగుమతులు జరిపే సరుకులకు బదులుగా స్టర్లింగ్ ప్రాంతాలనుంచి ఎగుమతులు పెంచడానికి జపాను వెనుకాడదని సమావేశానికి వెళ్లేముందు ఇండియా తరఫున శ్రీ ఆచార్య వివరించారు.

1951 తర్వాత ఆహారధాన్యాల దిగుమతుల నిలుపుదలకు రాష్ట్ర ప్రభుత్వాల సమ్మతి

న్యూఢిల్లీ ఆగస్టు 2

1951వ సంవత్సరం పిమ్మట ఆహారధాన్యాల దిగుమతులను నిలిపివెయ్యాలని ఇండియా ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని నేడిక్కడ తిరిగి జరిగిన ఆహారశాఖ మంత్రుల సమావేశం ఆమోదించింది. ఈ నిర్ణయాన్ని అమలుపరచడానికి కేంద్ర, రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలు శక్తికొలదీ పాటుపడాలని సిఫారసు చేసింది.

నిన్నటి సమావేశంలో నియమింపబడిన రెండు ఉపసంఘాలు అందజేసిన నివేదికలను నేటి సమావేశం పరిశీలించింది. ఇకముందు అనుసరించతగు ఆహార విధానం గురించి, బియ్యం వాడకాన్ని తగ్గించడం గురించి, పౌష్టికాహారం గురించీ, నాణెమైన రేషన్‌లను సరఫరాచేసే విషయంగురించీ నేటి సమావేశంలో కొన్ని తీర్మానాలు చెయ్యబడినాయి.

వచ్చే మూడు సంవత్సరాలకు సమగ్రమైన ఒక ప్రాథమిక ప్రణాళికను అమలుపరచవలసి వున్నది. అధికాహారోత్పత్తి విషయంలో రాష్ట్ర సంస్థానాలు సాధించిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రణాళికను 1950 జనవరిలోను, 1950 జూలైలోను పరిశీలించవలసివున్నది.

గడచిన ఏప్రిల్ నెలలోనే మంత్రుల సమావేశం నిర్ణయించినట్లు, ఖరీఫ్ పంటల ధరలను సెప్టెంబరులో నిర్ణయిందాలి. కొన్ని ప్రాంతాలలో పంటలు త్వరగా వస్తున్నందున, వచ్చే నెల మధ్యలోనే ఈ ధరల విషయంలో తుది నిర్ణయం జరగాలి.

ధాన్య సేకరణ

ధాన్యసేకరణ, రేషనింగ్ విషయంలో ఇప్పుడు అమలులోవున్న విధానమే ఇకముందు కూడా కొనసాగాలి. మామూలుగా చేసే ధాన్య సేకరణ సమృద్ధమేగాక, అధికాహారోత్పత్తి ప్రణాళికవల్ల వుత్పత్తి అయ్యే అదనపు పంటలో నూటికి కనీసం 80 వంతులయినా రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలు సేకరించవలసివుంటుంది.

వివిధ ప్రాంతాలలో ధాన్యసేకరణ రేషనింగ్ పద్ధతులు ఒకే విధంగా వుండేటట్లు చేసే ప్రయత్నంలో, ఆయా ప్రాంతాల పరిస్థితులు భిన్నంగా వుంటవన్న విషయాన్ని మనం గ్రహించవలసి వున్నది. 'కంట్రోల్' ధరలకు కంటె మించిన ధరలకు ధాన్యవిక్రయం జరగకుండా వుండేటట్లు రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలు తమతమ ప్రణాళికలను రూపొందించుకొనవలసివున్నది. ఇందుకు నిమిత్తం ప్రవీణుల సంఘ మొకదానిని ఏర్పాటుచేయాలని సమావేశం సూచించింది.

ఒంటిపట్టు బియ్యం

ఇకముందు ధాన్యాన్ని రెండుపట్లు మరలాడించడం నిలిపివేసి, ఇకముందు ఒంటిపట్టు బియ్యమే సరఫరా చెయ్యాలని నిర్ణయించబడింది. ఇందువల్ల, విదేశాలనుంచి దిగుమతులను తగ్గించడానికి వీలు కలుగడమేకాక, ప్రజలకు పుష్టికరమైన ఆహారం సరఫరా చేసినట్టుకూడా కాగలదు.

అందువల్ల కింది సిఫారసులు చెయ్యబడినాయి.

(1) పొట్టు మాత్రమే పోయేటట్టు ఒకసారి మాత్రమే మరలాడించి, ఒంటిపట్టు బియ్యాన్ని సరఫరా చెయ్యాలి.

(2) ఇందు నిమిత్తం, వరిపంట పండే ప్రాంతాలలోను, బియ్యంవాడకం జరిగే ప్రాంతాలలోను ప్రవీణులొకరు పర్యటనచేసి, అన్ని రాష్ట్రాలలోను ఒకేప్రమాణం వుండేటట్లు రాష్ట్రప్రభుత్వాలకు సహాయపడాలి.

బియ్యంరేషను కార్డులు కలవారు బియ్యానికి బదులు మరొక ధాన్యాన్ని దేనినైనా తీసికోవాలని కోరుకొనే పక్షంలో అందుకు అనుమతి యివ్వడానికి వీలుగా, రేషనింగ్ నిబంధనలను సవరించవలసి వున్నది.

బియ్యంవాడకం తగ్గింపు

ముఖ్యంగా బియ్యం వాడకమే జరిగే ప్రాంతాలలో గోధుమలు, జొన్నలుకూడా అంతకంటె తక్కువధరలకు విక్రయించబడుతాయి. అవసరమైతే బియ్యంతోపాటు వీటినికూడా సరఫరా చెయ్యడానికి ఏర్పాటు జరుగుతాయి.

ప్రతి ప్రాంతంలోను ఎంతెంత మొత్తం ఆహారధాన్యాలు వినియోగమౌతున్నవో పరిశీలించేటప్పుడు, బియ్యం వాడకం ఏవిధంగా తగ్గించడానికి వీలవుతుందో ఆలోచించాలి ముఖ్యంగా, గోధుమ వాడకం జరిగే ప్రాంతాలలో, బియ్యం వాడకాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించడానికి ప్రయత్నించాలి.

దేశంలో ప్రజలకు పౌష్టికాహారం అందజేసేట్టు చెయ్యడానికి తగు చర్యలు తీసికోవాలన్న సూచనను సమావేశం ఆమోదించింది. అయితే ఈ విషయమై వివిధ మంత్రులు తెలియజేసిన అభిప్రాయాలను బట్టి ఈ కర్తవ్యాన్ని నిర్వహించే బాధ్యతను కేంద్ర ప్రభుత్వమే వహించాలని చివరకు నిశ్చయించబడింది.

దిగుమతి చెయ్యబడే ఆహార ధాన్యాలను రేవులవద్ద స్వీకరించి, దేశంలోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేసే విధానాలను ఇప్పటికంటె తక్కువ ఖర్చవలసిన ఆవశ్యకతను గురించి కూడా సమావేశం పరిశీలించింది. ఇప్పటి పద్ధతులవల్ల జరుగుతున్న నష్టాలు పరిశీలింపబడినవి. ఈ విషయంలో రాష్ట్రాలు సంస్థానాలు కేంద్రానికి సహకరించవలసియున్నది.

(1) దిగుమతి అయిన ఎరువు మొదలైనవి తక్కువ లేకపోయినచో అది మరింత చిరవనికి నోటుకుండా జాగరూకత వహించాలి.

(2) అటువంటి సరకును రాష్ట్రప్రభుత్వాలకు సరఫరా చేసేటప్పుడు, ఆ విషయమై వెనువెంటనే రాష్ట్రప్రభుత్వాలకు తెలియజెయ్యవలసి వుంటుంది.

(3) తూకం జాగరూకతతో వెయ్యాలి.

ధాన్యం విడివిడి బస్తాలో కాకుండా, దానిని రేవులకు చేరినప్పుడు ప్రమాణబద్ధమైన బరువుగల సంచులలో దానిని సరఫరా చెయ్యాలి.

ధాన్యసేకరణ జరిగేటప్పుడుగాని, దిగుమతుల ధాన్యం రేవులలో దిగినప్పుడుగాని, లోకల్ గోదాములలోగాని, చిల్లర దుకాణాలలోగాని ఈ ధాన్యం కలుషితం కాకుండా చూడాలి.

అవసరమైన దాన్యాగారాలలో ప్రస్తుతం కొంతవరకును అనివార్యంగా నిల్వచెయ్యవలసివస్తున్నందున, అయినప్పటికీ ఆ అదనపు ధాన్యాగారాలను రాష్ట్రప్రభుత్వాలు నిర్మించాలని సిఫారసు చెయ్యబడింది. ఇప్పుడున్న ఇట్టి ఆగారాలను బాగుచెయ్యాలనికూడా సూచించారు. ఇందుకు అవసరమైన నిర్మాణ సామగ్రిని కేంద్రప్రభుత్వం సరఫరా చెయ్యవలసివుంటుంది.

పైన పేర్కొన్న సిఫారసులను అమలుపరచడానికి తీసికోవలసిన అవశ్యకతను గురించి ప్రజలకు తెలియజేయడానికి, నాణెమైన సరుకును సరఫరా చెయ్యడానికి ప్రభుత్వం తీసికొంటున్న చర్యలను వివరించడానికి, ప్రతి ఆహారశాఖలో ఒక కార్యాలయం ప్రచారశాఖను కూడా నెలకొల్పాలని సూచించబడింది.

ఉపాహారాలు

ప్రారంభంలో, ఉపాహారోత్పత్తి శాఖ సంఘం ఉపాధ్యక్షులు సర్ శ్రీరామ్ ప్రసంగిస్తూ, ఉపాహారాలను గురించి ప్రచారం చెయ్యడానికి జరిగిన కృషిని వివరించారు. అరటిపళ్లను, చిలగడ దుంపలను, కర్ర పెండలాన్ని ఎక్కువగా పండించడానికి మంత్రులు చర్య తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ మూడు ఉపాహారాల ఉత్పత్తికి 1949-50వ సంవత్సరంలో 50,000, 40,000, 62,000 ఎకరాలను అదనంగా సేద్యం చెయ్యాలనే ఆశయం ప్రకటించబడింది. అయితే ఇంతకంటె ఎక్కువ ప్రాంతాలలోనే ఇవి వుత్పత్తి చెయ్యబడగలవని తాను ఆశిస్తున్నట్టు సర్ శ్రీరామ్ పేర్కొన్నారు.

ఈ పంటలకు ఏంతెంత విస్తీర్ణంగల ప్రాంతాలను కేటాయించగలమో తమకు ఏ సహాయం కావలసివుంటుందో, తమకు ఎట్టి చిక్కులు ఎదుర్కోవలసిరావచ్చునో వివరిస్తూ, రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలు ఈ నెల మధ్యలోగా ఒక నివేదికను అందజెయ్యవలసి వుంటుంది.

జాతీయ భాషాసమస్య

తీర్మానాన్ని రూపొందించడానికి రాజెన్ బాబుకు అధికారం

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 1— వివాదగ్రస్తంగా పరిణమించిన జాతీయ భాషా సమస్యకు సంబంధించి ఒక తీర్మానాన్ని రూపొందించే భారం రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌కు అప్పగించబడిందని తెలుస్తున్నది.

ఈ సమస్యపై వివిధ వర్గాల నాయకులు ప్రకటించిన పరస్పర విరుద్ధములైన వాదాలను విన్నమీదట కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పైవిధంగా నిశ్చయించిందట.

జాతీయ భాషగా హిందీ వుండాలా, హిందూస్థానీ వుండాలా అనే సమస్యకు సంబంధించినంతవరకు, దీని నిర్ణయాధికారం ఆయాభాషలు వాడుకలో వున్న ప్రాంతాలకు విడిచిపెట్టవలసిన దని అభిప్రాయంగా వున్నట్లు తోస్తున్నది.

జాతీయ భాషాసమస్య అనగానే దానితోపాటే ఉత్పన్నమయ్యే లిపినిర్ణయ సమస్యను గురించి కాంగ్రెస్ అగ్రనాయక వర్గం ఎందుచేతనో నిర్ణయించలేదు. డాక్టర్ రాజేంద్రప్రసాద్ తీర్మానాన్ని రూపొందించిన పిమ్మట దాని నాధారంగా చేసుకొని భాషా సమస్యపై ఇకముందు చర్చ జరగగలదని తెలుస్తున్నది.

ఈ విషయమై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఒక సుస్పష్టమైన నిర్ణయానికి వచ్చేవరకు ఈ సమస్యపై రాజ్యాంగ పరిషత్తు చర్చ జరపబోదు.

అతివాదపక్షాల సమైక్యత

కిసాన్-మజ్దూర్ పార్టీ కార్యదర్శి ప్రసంగం

కరీంనగర్, ఆగస్టు 2— తమ సమస్యలను పరిష్కరించుకొనడానికి దేశంలో కల అతివాద శక్తులన్నీ ప్రభుత్వానికి ప్రతికూలంగా ఏకంకావాలని కిసాన్-మజ్దూర్ పార్టీ కార్యదర్శి శ్రీ శంకరరావు మోరే నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన బహిరంగసభలో పిలిచారు.

ప్రస్తుత ప్రభుత్వం పేదలకు వ్యతిరేకంగా గూండాయిజాన్ని ప్రోత్సహిస్తున్నదని ఆయన విమర్శించారు. ప్రజాశక్తినంతా కాపాడవలసిన ప్రస్తుతం ఎంతో అవసరమైనదని, కాంగ్రెస్ నాయకులను ఎదిరించడానికి ఎవరి ఆహ్వానం అందినా అంగీకరించవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఇండియాకు విదేశాల ఆర్థిక సహాయం

"మాంచెస్టర్ గార్డియన్" పత్రిక సూచన

మాంచెస్టర్, ఆగస్టు 1— విదేశాలనుండి ఆర్థిక సహాయం కావలసిన దేశాలలో ఇండియా, పాకిస్తానులకు విశేష ప్రాధాన్యం ఇవ్వవలసి వుందని మాంచెస్టర్ గార్డియన్ పత్రిక నేడు వ్రాసింది. ఈ దేశాలలో పెట్టుబడి పెట్టడంవల్ల కామన్వెల్తుకే విశేషంగా లాభం కలుగగలదని, జపాన్, దక్షిణ కొరియా జర్మనీ దేశాల కన్న ఎక్కువగా లాభం వుండవచ్చునని వ్రాసింది.

ఇప్పుడు ఇండియాకు ముఖ్యంగా కావలసిన సహాయం అధికాహారోత్పత్తి కార్యక్రమానికి సంబంధించిన ఎరువులు, ట్రాక్టర్లు వగైరాలను అమ్మేటట్లు ఏర్పాటు చెయ్యడానికి ప్రాధాన్యం ఇవ్వడమేనని కూడా ఆ పత్రిక వ్రాసింది.

ఆగ్నేయ ఆసియాలో కమ్యూనిస్టుల ఆటకట్టించడానికి మొదటి సాధనం ఇండియాకు ఆర్థికంగా తోడ్పడమేననికూడా ఈ పత్రిక వ్రాసింది.

నాన్‌కింగ్‌లోని అమెరికా రాయబారి

వాషింగ్టన్‌కు ప్రయాణం

కాంటన్, ఆగస్టు 2— మిస్టర్ లైటన్ స్టూవర్ట్ నాన్ అమెరికా రాయబారి నేటి ఉదయం నాన్‌కింగ్‌నుంచి బయలుదేరాడని, అమెరికా విదేశాంగశాఖవారితో సంప్రతింపులు జరుపుటకు వాషింగ్టన్ వెళ్లుచున్నాడని నాన్‌కింగ్‌నుండి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. నాన్‌కింగ్‌నుంచి బయలుదేరి వెళ్ళడానికి మిస్టర్ స్టూవర్టుకు కమ్యూనిస్టులు అనుమతి యిచ్చారు.

ఆయన వెంట షాంఘైలోని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ జాన్ కాబట్ గవర్నమెంటు కమ్యూనిస్టులు రెండురోజులపాటు నిర్బంధంలో వుంచిన మిస్టర్ విలియం ఆమిర్, ఆయన సతీమణి కూడా బయలుదేరి వెళ్ళారు.

GOVERNMENT OF INDIA

DISPOSALS

1949 ఆగస్టు మాసమునకు యేలంపాటల ప్రోగ్రాము యీ క్రింద వివరించబడినది. ప్రత్యేకముగా తెలియపర్చినచోతప్ప అన్ని యేలములున్ను ఉదయం 10 గంటలకు ప్రారంభమగును.

నెం	తేదీ	స్థలం	వివరము	పాటపెట్టించువారు
1	10.8.49	స్టేషన్ సప్లయి డిపో, కోయంబత్తూర్	వస్త్రసం: దారము, జెర్కిన్‌సు, డ్రమ్ములు, టిన్నులు, సోడియం ఆర్సెనైట్ వగైరా	మెస్సర్సు ముర్రే అండ్ కో మద్రాసు
2.	10.8.49 (మధ్యాహ్నం 2 గంటలకు)	గారిసన్ ఇంజనీర్ కోయంబత్తూరు	వర్క్‌షాప్: రోడ్డు రోలర్ స్క్రాప్. మిక్సర్ షెడ్‌లో కలిసినది. అల్యూమినియం, స్క్రాప్, గిర్డర్సు, రేడియేటర్సు వగైరాలు.	డిటో
3.	11.8.49	3 ఆ టి. యస్. ఆర్. ఐ. ఎ. ఎఫ్. తాంబరం. ఎం. ఇ. యస్. యార్డ్, తాంబరం.	హార్డ్‌వేర్: వెహికల్సు పీసెస్, ఇంజనులు; వర్క్‌షాప్: టెంట్, కట్టెలు, ఇ. — పొంగర్సు భాగములు	మెస్సర్సు ముర్రే అండ్ కో, మద్రాసు
4.	12.8.49 13.8.49	ఆర్. ఐ. ఎఫ్. కొచ్చిన్.	వర్క్‌షాప్: టెర్మింగ్ ఇత్యాదులు, సూక్ష్మమైన శ్రీ పరికరాలు, ఫ్యాక్టరీ డార్కింగ్ ప్లాంట్లు, ఎవరెడీ సెల్సు, ఇండస్ట్రియల్ సవరు యూనిట్, ట్రాక్టర్లు, ట్రెయిలర్ పంపులు, సైకిళ్ళు, మోటారు, ఇంజిన్ హార్స్ పవర్ వగైరాలు	మెస్సర్సు ముర్రే అండ్ కో., మద్రాసు.
5.	16.8.49 17.8.49	యు. ఓ. పొడన్నూరు, ఆగ్రహారం. బెంగుళూరు.	వర్క్‌షాప్: వెహికల్సు.	మెస్సర్సు స్టాంప్ అండ్ కో.
6.	19.8.49	ఓ ఓ ఎర్ అగ్రహారం బెంగుళూరు	వర్క్‌షాప్: గోనె సంచులు, ఆంటీ మస్కిటో క్రీము, బల్బు, ఇన్‌సెక్టిసైడ్ స్ప్రేయర్లు, సోడియం ఆర్సెనైట్ వగైరాలు.	డిటో.
7.	18.8.49 (మధ్యాహ్నం 2 గంటలకు)	ఓ హీరింగు కెంటటు, కృష్ణరాజపురం	వర్క్‌షాప్: ప్లానర్ పీసెస్, వైర్ బైండింగ్ మెషీనులు, విన్‌చెస్టర్ బాటిల్సు, దార్ కోలు ముక్కలు వగైరాలు.	డిటో.
8.	18.8.49	ఓ ఓ ఓ (ఇ.ఎ.ఐ. గోడౌన్ వద్ద) మద్రాసు పోర్టు.	వర్క్‌షాప్: మైన్ స్వీపింగ్ వించన్, వైర్ స్లింగ్స్, చైన్ కేబిళ్ళు, ఎంకర్లు, కాన్‌వాస్, లాకర్లు, షైరవర్లు, టాంకులు వగైరాలు.	మెస్సర్సు ముర్రే అండ్ కో., మద్రాసు.
9.	19.8.49 (మధ్యాహ్నం 2 గంటలకు)	ఓ పోర్టు ఆప్ రూమ్, యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్‌ప్లనేడ్, మద్రాసు.	వర్క్‌షాప్: స్టేషనరీ కాగితాలు, అర్రేమా ప్లేట్లు, ఫిల్మ్ రోల్సు, పాంపుల్సు వగైరాలు.	డిటో.
10.	20.8.49 (ఉదయం 9 గంటలు.)	యస్. యర్. ఓ. డిపో, తూత్తుకోడిన్	వర్క్‌షాప్: పొంటూన్స్, అవుట్‌బోర్డ్ ఇంజిన్లు, అంబ్ ప్రోపల్షన్ యూనిట్లు.	డిటో.
11.	22.8.49	296 ఓ. ఓ. డి. అవడి	వర్క్‌షాప్: ఎలక్ట్రికల్ సామానులు, రిపేరు భాగములు, ఎలక్ట్రికల్ సామగ్రి, గ్లోవ్సు, స్టీలు హెల్మెట్లు, వగైరాలు.	మెస్సర్సు గారి అండ్ కో., మద్రాసు.
12.	23.8.49	పారాశూట్ వర్క్ డిపో, ఆవడి.	పారాశూట స్క్రాప్	మెస్సర్సు ముర్రే అండ్ కో, మద్రాసు.
13.	24.8.49	502 టి. ఎస్. స్టోర్సు డిపో అవడి	వర్క్‌షాప్. గ్రే మెరైన్ ఇంజనులు, విడిభాగములు, క్రిస్లర్ మెరైన్, ఇంజనులు, విడిభాగములు, యూనివర్సల్ క్రాఫ్ట్ టగ్ హాల్లులు, పంపు వర్క్‌షాప్ మీటరు వగైరా.	మెస్సర్సు గారి అండ్ కో, మద్రాస్
14	25.8.49 26.8.49	వెహికల్ డిపో ఆవడి	వర్క్‌షాప్ వెహికల్సు	డిటో
15.	29.8.49	మెకికల్ స్టోర్సు డిపో, మద్రాసు	వర్క్‌షాప్ పాటూరో రిఫ్రిజిరేటింగు ప్లాంట్, వాటర్ ప్రూఫ్ షీటింగు, టిన్నులు, అల్యూమినియం గ్లాస్ గొట్టములు, పిన్నులు, కార్బైడ్ డ్రమ్ములు వగైరాలు.	డిటో
16	30.8.49	ఆర్ యస్. డిపో అవడి.	వర్క్‌షాప్: టైలర్ పంపులు కారు, వస్తువులు సామగ్రి, కంప్రెసరు, వస్తు కరు వగైరా	డిటో

గమనిక: 1 పై నమూనాకొన్న ఏలములు ఏ కారణములు తెలుపకయే రద్దుపరచబడవచ్చును

2 స్టోర్సు, ఆయా డిపోలలో, యీలమునకు రెండురోజులు ముందు చూడవచ్చును

3 ఇతర వివరములు పాట పెట్టించువారిద్వారా తెలిసికొనవచ్చును

జారీ చేసినది:
రీజినల్ కమీషనర్ (డిస్పోజల్స్)
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్స్,
ఎస్‌ప్లనేడ్, మద్రాసు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

Andhra Prabha Madras THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd No M 3938

సంపుటి 12 సంచిక 183
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం 5-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

అస్సాంలో బంగారు గని

షిల్లాంగ్, ఆగస్టు 3—

అస్సాంలోని సుబాన్సిరీ నదీతీరంలో ఒక బంగారుగని దొరికిందని, ఈ ప్రాంతంలోనే ప్లాటినం, ఇతర ఖనిజాలు లభ్యం కాగలవని, అందుచేత భూగర్భశాస్త్రవేత్తలచేత ఇండియా ప్రభుత్వం వెంటనే ఈ ప్రాంతంలో పరిశోధనలు చేయించాలని రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు శ్రీ కులధర్ చాలియా నేడొక ప్రకటన చేశారు.

యు. పి. లో పోలీసు జులుం

నలుగురు పోలీసుల అరెస్టు

డార్జిలింగ్, ఆగస్టు 3—

[illegible] సమీపంలోనున్న [illegible] గ్రామస్థులపై పోలీసులు జరిపిన కాల్పులను గురించి విచారణ జరిపిన మేజిస్ట్రేటు తీర్పు ఫలితంగా నలుగురు పోలీసులు నేడు అరెస్టు గావించబడినారు.

ఈ కాల్పులు అనవసరంగా జరిపినవని మేజిస్ట్రేటు తీర్పు చెప్పాడు.

"బ్రిటన్‌తో జరిగిన స్టర్లింగ్ ఒడంబడిక మనకే లాభదాయకం"

1948 లో లేని అనేక కొత్త సౌకర్యాలు ఇప్పుడు లభించినవని డాక్టర్ మత్తయ్ వివరణ

నెహ్రూకు జయప్రకాశ్ సలహా

[illegible] ఆగస్టు 4—

కాంగ్రెసును విడనాడి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సోషలిస్టు పార్టీలో ప్రవేశింపవలసిన సమయం వచ్చిందని, కాంగ్రెసుద్వారా తన లక్ష్యాలను ఆయన ఇక సాధించలేడని నేడు సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఒక ప్రకటనచేశారు. సోషలిస్టులు తిరిగి కాంగ్రెసులో చేరాలని ఇటీవల మిస్టర్ అచిద్ ఆలి చేసిన ప్రకటనకు సమాధానమిస్తూ పై విధంగా శ్రీ జయప్రకాశ్ అన్నారు.

పాత ఏర్పాట్ల సందర్భంలో పెద్ద మొత్తాల చెల్లింపుకు బ్రిటన్ ఆమోదం

డాలర్ ప్రాంతాల దిగుమతులలో నూటికి 25 వంతుల తగ్గింపుకు ఇండియా సమ్మతి

న్యూఢిల్లీ ఆగస్టు 4—

డాలర్, స్టర్లింగ్ సమస్యకు సంబంధించి ఇటీవల లండన్‌లో బ్రిటన్, ఇండియా ప్రతినిధివర్గాల మధ్య జరిగిన సంప్రతింపుల ఫలితంగా కుదిరిన ఒడంబడికలో షరతులు ఎంతో వాంఛించదగినవని, స్టర్లింగ్‌లను డాలర్లుగా మార్చుకోవడానికేమి, స్టర్లింగ్ నిల్వల వినియోగానికేమి ఈ షరతులు ప్రస్తుత పరిస్థితికన్న ఎంతో మెరుగా వున్నవని వివరిస్తూ ఇండియా ఆర్థిక మంత్రి డాక్టర్ జాన్ మత్తయ్ నేటి మధ్యాహ్నం పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఒక ప్రకటన చేశారు.

"ఇప్పుడు మనం వాడుకోవడానికి అనుమతించబడ్డ మొత్తాలు చాలా ఎక్కువగా వుండడమే కాకుండా వాటిని డాలర్లుగా మార్చుకొనే ఏర్పాట్లకు సంబంధించినంతవరకు 1948 నుంచి మనకు వ్యతిరేకంగా ప్రదర్శింపబడుతూవుండే వివక్షనా విధానానికి కూడా ఇప్పుడు స్వస్తి చెప్పబడింది" అని డాక్టర్ మత్తయ్ వివరించారు.

ఈ కొత్త ఏర్పాట్ల లక్షణాలను వివరిస్తూ డాక్టర్ జాన్ మత్తయ్ ఇంకా ఇలా అన్నారు.

'ఈ ఏర్పాటుకు అనుగుణంగా 1948—49 సంవత్సరానికి 810 లక్షల స్టర్లింగ్‌లు [illegible] విడుదల చేయబడతాయి. 1950 51 జూన్ నెలతో అంతమయ్యే సంవత్సరంలో [illegible] మొత్తం సంవత్సరానికి విడుదలచేసే మొత్తాన్ని 400 లక్షలనుంచి 500 లక్షల వరకు పెంచడం [illegible] అవసరమైనంత మొత్తాన్ని అవసరంగా విడుదల చేయించడం కొత్త ఏర్పాటు ప్రధానాంశం.'

ఈ కొత్త ఏర్పాటును అనుసరించి కేంద్ర [illegible] సుంచి 140—150 మిలియన్ డాలర్లను వాడుకోవడానికి మనకు హక్కు కలుగుతున్నది. [illegible] డాలర్ [illegible] డాక్టర్ మత్తయ్ వివరించారు.

డాక్టర్ మత్తయ్ ప్రకటన పూర్తిపాఠం: 1951 జూన్ నెలనాటికి విడుదల చేయవలసిన స్టర్లింగుల మొత్తం 1948 లండన్ ఒడంబడికలో నిర్ణయించబడింది. 1951 సంవత్సరంలో విడుదలచేయవలసిన 800 లక్షల పౌనుల [illegible] 1948 [illegible] మొదటి సంవత్సరంలోనే [illegible] ఇండియాకూడా పొందుతున్నది.

నాటునుండి 1949-50 51 [illegible] జూన్ నెలతో [illegible] 1947 జూన్ నెలతో అంతమయ్యే 12 మాసాలకు [illegible] 600 లక్షలపౌనుల్లను మనం [illegible] అంగీకరించబడింది.

ఈ దిగుమతులు [illegible] పెన్ [illegible] ప్రత్యేకించబడిన [illegible] ఏర్పాట్లకు [illegible]

[మిగతా 2 వ పేజీలో]

ఇండోనీసియా యుద్ధ విరమణకు డచ్, రిపబ్లికన్ పక్షాలవారి ఉత్తరువు

జావాలో ఆగస్టు 10 వ తేదీన, సుమత్రాలో 14 వ తేదీన అమలుజరగగలదని సంయుక్త ప్రకటన

బటేవియా ఆగస్టు 3—

ఇండొనీసియాలో యుద్ధాన్ని విరమించవలసిందని నేడు డచ్, రిపబ్లికన్ అధికారులు తమతమ సైన్యాలకు ఉత్తరువులు చేశారు. వీటితోపాటు ఉభయ ప్రభుత్వాలు ఒక సంయుక్త ప్రకటనచేస్తూ, ఇకపై ఇండొనీసియాలో ప్రతివారు పరస్పర వైషమ్యాన్ని, ప్రతీకారభావాన్ని సమయింపచెయ్యడానికి ప్రయత్నించాలని పేర్కొన్నారు.

యుద్ధవిరమణ ఉత్తరువు జావాలో ఆగస్టు 10 11 తేదీల అర్ధరాత్రినుంచి, సుమత్రా విషయంలో ఆగస్టు 14 15 తేదీల అర్ధరాత్రినుంచి అమలు జరపబడుతుంది.

డచ్, రిపబ్లికన్ ప్రభుత్వాల సంయుక్త ప్రకటనలో ఇంకా క్రిందివిధంగా పేర్కొనబడింది:

'డచ్—ఇండొనీసియన్ యుద్ధంలో పాల్గొనిన కారణంచేత ఎవరికీ ఎటువంటి కష్టం [illegible] ప్రభుత్వాధికారులు [illegible] మున్ముందు జరగవు.

[illegible] విచారణలో వున్నవారు [illegible] రద్దు చెయ్యబడగలవు.

డచ్, ఇండొనీసియన్ సహకారాన్ని [illegible] ప్రచారం [illegible] మన్నింపబడుతారు.

డచ్, రిపబ్లికన్ ప్రభుత్వాలు యుద్ధవిరమణను పాటించడం సందర్భంగా మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘంవారు నేడు క్రింది నిబంధనలను చేశారు:

"డచ్ రిపబ్లికన్ సైనికుల గస్తీ ప్రాంతాలను విస్తరించడం ద్వారాగాని, సైనిక స్థావరాలను వృద్ధిచెయ్యడం ద్వారాగాని ఒకరికొకరు ప్రమాదం [illegible] చేయరాదు."

"కేంద్ర సంయుక్త సంఘం సహాయంతో ఉభయపక్షాల వారు [illegible] ప్రాంతాలను నిర్ణయించుకోవాలి. ఈ కేంద్ర సంఘంలో [illegible] ప్రతినిధులుకూడా వుండగలరు."

'యుద్ధవిరమణ [illegible] అన్ని ప్రాంతాలలోను [illegible] సంయుక్త కేంద్రసంఘం బాధ్యత.'

'[illegible] పరస్పరం [illegible] సాగగలవు.'

"అన్నివర్గాల ప్రజలను కాపాడడంలో నేను [illegible] స్వేచ్ఛ [illegible] పరస్పరం సహకారం చేసుకొనగలవు."

'రిపబ్లికన్ ప్రభుత్వం [illegible] ప్రజల రక్షణకు, సౌకర్యాలకు బాధ్యత [illegible] దానికి [illegible]'

[illegible] ఏర్పాట్లు [illegible] విధీయా ప్రభుత్వానికి తెలియజేస్తుంది.

సేనానులకు ఆదేశాలు

యుద్ధ విరమణ ఉత్తరువు [illegible] డచ్ రిపబ్లికన్ సేనానులు [illegible] నిబంధనలను [illegible] ప్రకటించింది.

ఈ నిబంధనల [illegible] ఈ విధంగా తెలుపు తున్నది.

ఉభయ పక్షాల ప్రతినిధులు [illegible] యుద్ధవిరమణ [illegible]

[illegible] దేశంలో [illegible] అవసరమని [illegible] సహాయం చేసుకోవాలని [illegible]

[illegible] కేంద్రసంఘానికి [illegible] పేర్కొన్నాయి.

ఒడంబడికలు [illegible] కేంద్రసంఘం [illegible] ప్రకటించరాదని [illegible]

సేనానులను సైనికులను [illegible] యుద్ధవిరమణ [illegible] ఉత్తరువులు [illegible] తెలుపుతున్నాయి.

'జావాలో ఆగస్టు 10-11 వ తేదీల అర్ధరాత్రి నుంచి సుమత్రాలో ఆగస్టు 14 15 వ తేదీల అర్ధరాత్రినుంచి డచ్ రిపబ్లిక్ సైన్యాల మధ్య యుద్ధ చర్యలు విరమించబడగలవు.

యుద్ధ విరమణకు [illegible] ఒక [illegible] చర్యలను [illegible] సైనిక [illegible] ప్రకారం [illegible]

డచ్ అధికారుల [illegible] రిపబ్లికనుల [illegible] పోయినవారికి [illegible]

బటేవియాలోని డచ్ సేనాని లెఫ్టినెంట్ జనరల్ [illegible]

మద్రాసు శాంతిరక్షణ చట్టంలోని లోపాలు

సవరిస్తూ కొత్త ఆర్డినెన్సు త్వరలో ప్రకటించబడగలదట

మద్రాసు, ఆగస్టు 3—

ఈమధ్య, కొందరు కమ్యూనిస్టు ఖైదీలను [illegible] హెబియస్ కార్పస్ పిటిషన్లపై హైకోర్టు యిచ్చిన తీర్పుల దృష్ట్యా మద్రాసు ప్రజాశాంతి రక్షణచట్టం అమలులో [illegible] వ్యాఖ్యానానికి [illegible] తొలగించడానికి ప్రభుత్వం త్వరలో ఒక ఆర్డినెన్సు ప్రకటించగలదని తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్ ప్రజాశాంతి రక్షణచట్టంలోని [illegible] నిబంధనలు చెల్లనేరవని [illegible] హైకోర్టు [illegible] ఈ సమస్యపై ఫెడరల్ కోర్టుకు అప్పీలు చేయడం జరిగింది. మద్రాసు ప్రభుత్వం ఆర్డినెన్సు ప్రకటించేముందు బెంగాల్ చట్టంలోని వివాదగ్రస్తమైన నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించి మద్రాసు శాంతిరక్షణ చట్టం లోపాలను సవరించగలదని తెలుస్తున్నది.

త్వరలో పాకిస్తాన్ మంత్రివర్గ విస్తరణ

ముగ్గురి నియామకం అత్యంత సంభవమట

కరాచీ, ఆగస్టు 4—

పాకిస్తాన్ మంత్రివర్గంలో త్వరలోనే పెద్ద మార్పులు జరగగలవని, అతి విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది.

పశ్చిమ పంజాబు నవాబ్ [illegible] విస్తార్ [illegible] [illegible] నియమించబడ వచ్చునట.

పాకిస్తాన్ రాజ్యాంగపరిషత్తు సభ్యులు కొందరు [illegible] మంత్రులుగా నియమించబడే అవకాశాలున్నవి. ప్రస్తుతం పాకిస్తాన్ మంత్రివర్గంలో చాలా కొద్దిమంది మాత్రమే [illegible] రాజకీయసన్నాహాలు కొంతకాలంగా అంటున్నారు.

అందుచేత, [illegible] మంత్రులనుంచి [illegible] కొత్త మంత్రులు [illegible] మంత్రులుగా నియమించడం సంభవించ వచ్చునట.

[illegible] డచ్ సైన్యాలను [illegible] ఒక ప్రకటనను [illegible] డచ్ సైన్యాలతో పాటు డచ్ సైనికులు కూడా [illegible] అన్నారు.

జనరల్ [illegible] ఇంకా ఈ విధంగా అన్నారు.

రిపబ్లిక్ సైన్యాలు రిపబ్లిక్‌పట్ల అభిమానంతో [illegible] [illegible] యుద్ధవిరమణ ఉత్తరువు [illegible] శాంతి [illegible] కృషి [illegible]

రిపబ్లికనులకు హోకర్నో వినతి

ఇండొనీసియన్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో నేటి రాత్రి జోగ్జకార్తా రేడియోలో ఒక ప్రకటనలో [illegible] యుద్ధవిరమణ ఉత్తరువు [illegible] రిపబ్లికనులకు విజ్ఞాపనచేశారు.

హేగ్‌లో జరుగనున్న రౌండ్‌టేబుల్ సమావేశాన్ని [illegible] సమావేశం జరుగనున్న దన్నారు.

గత [illegible] పోరాటం [illegible] స్వాతంత్ర్య [illegible] రిపబ్లికన్ సైనికులు [illegible]

నాటి సమరం [illegible] ఇప్పుడు మన గమ్యానికి చాలా [illegible] రిపబ్లికన్ [illegible] స్వాతంత్ర్య [illegible] యుద్ధ విరమణ [illegible] ఇండొనీసియన్ [illegible] ప్రభుత్వం [illegible] ఈ సర్వాన్ని [illegible] అని కూడా ప్రెసిడెంట్ సోకర్నో అన్నారు.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంస్థ—ఆరు నెలలలో నిర్మాణం కావచ్చునట

లండన్ చర్చల పర్యవసానం

లండన్ ఆగస్టు 4—

ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికలో పాల్గొన్న రాజ్యాల రక్షణ [illegible] అమెరికన్ సైనిక, నౌకా వైమానిక [illegible] [illegible] ఇక్కడ సమావేశాలు జరిపారు.

[illegible] అమెరికన్ నౌకాదళాధిపతి అడ్మిరల్ [illegible] సంభాషణలు అతి తృప్తికరంగా జరిగిన వన్నారు.

లండన్ రావడానికి ముందు అమెరికన్ సైన్య [illegible] జనరల్ [illegible] బ్రాడ్లీ [illegible] అడ్మిరల్ [illegible] వైమానిక [illegible] జనరల్ హోయిట్ ఎస్ వాండెన్‌బర్గు [illegible] [illegible] పేరిసులను కలుసుకొన్నారు.

ఫ్రెంచి [illegible] ఆప్ పోర్చుగీస్ రక్షణ [illegible] సంప్రతించడంకోసం వీరు నేడు పారిస్‌కు వెళుతున్నారు.

పారిస్‌కు బయలుదేరి వెళ్ళడానికి ముందు అమెరికన్ నౌకాదళాధిపతి అడ్మిరల్ [illegible] అట్లాంటిక్ రాజ్యాల రక్షణ [illegible] [illegible] జరగవచ్చునన్నారు.

అమెరికన్ వైమానికదళాధిపతి జనరల్ వాండెన్‌బర్గ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ బ్రిటన్‌కు విమానాలద్వారా [illegible] ఇంగ్లండ్‌లోని [illegible] అమెరికన్ విమానదళం [illegible]

[illegible] విమానదళం [illegible] విమానదళం ఏర్పాటు కాగలదనికూడా వారు అన్నారు.

పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ స్థానే 12 రాజ్యాల అట్లాంటిక్ యూనియన్‌ను [illegible] రాము వచ్చామని జనరల్ బ్రాడ్లీ అన్నారు.

ఈ ముగ్గురు సేనానులు యూరప్‌లో పది రోజుల పాటు పర్యటన సాగిస్తారు.

పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ రక్షణ సంఘాధ్యక్షుడు ఫీల్డు మార్షల్ లార్డ్ మాంట్‌గోమరీ వీరితో చిన్న ఇష్టాగోష్ఠి జరిపారు.

[illegible] ఫ్రెంచి దేశాలు [illegible] అన్నారు.

డెన్మార్క్, నార్వేజియన్ సేనానుల సమావేశం

[illegible] అమెరికన్ సేనానులతో నేడు సమావేశం జరుపుతున్నారు. ఈ సమావేశం సందర్భాన ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికకు లోబడి [illegible] గురించి చర్చిస్తారని అనుకొంటున్నారు.

అట్లాంటిక్ రాజ్యాల సేనలకు అమెరికా శిక్షణ

[illegible] ఆగస్టు 3—

అట్లాంటిక్ ఒడంబడికలో చేరిన రాజ్యాలకు చెందిన సైనికులకు శిక్షణ [illegible] అమెరికన్ సైనిక [illegible] మాట్లాడుతారని [illegible] ఆర్మీ [illegible] ద్వారా తెలుస్తున్నది.

కొన్నిరకాల ఆయుధాల ప్రయోగం విషయంలో యూరోపియన్ నిపుణులకు అమెరికాలో శిక్షణ యివ్వడం [illegible] కూడా తెలుస్తున్నది.

పారిస్‌లో అసమ్మతి ప్రదర్శనలకు కమ్యూనిస్టుల యత్నం

అమెరికన్ సైనిక నాయకులు పారిస్ [illegible] అమెరికన్ నాయకుల రాకకు అసమ్మతి ప్రదర్శన జరపాలని కమ్యూనిస్టులు [illegible]

అసమ్మతి ప్రదర్శన [illegible] నిషేధించడంచేత [illegible] పోలీసు [illegible]

ఇండియా అడుగుజాడలనే ఇండొనీసియా పురోగమనం

రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హట్టా ప్రకటన

[illegible] ఆగస్టు 4—

ఇండొనీసియా [illegible] విదేశాంగ [illegible]
ఇండియావలెనే తటస్థరాజ్యంగా వుంటూ, ఆగ్నేయ ఆసియాలో శాంతి స్థాపనకు, ఇండొనీసియన్ ప్రజల పరిస్థితి [illegible] ఆర్థిక వ్యవస్థా నిర్మాణానికి కృషిచెయ్యగలదని ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హట్టా హేగ్‌కు బయలుదేరి వెళుతూ ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

కలకత్తాకు హట్టా ఆగమనం

ఆగస్టు 7 వ తేదీని

న్యూఢిల్లీ ఆగస్టు 3—

ఇండొనీసియన్ ప్రధాని డాక్టర్ హట్టా, రిపబ్లికన్ మంత్రి డాక్టర్ [illegible]తో ఒక ప్రత్యేక విమానంపై ఆగస్టు 7 వ తేదీని కలకత్తాకు వస్తారని తెలుస్తున్నది.

ఆ రోజునే వారు ఢిల్లీకి వెడతారు. [illegible] ఢిల్లీ [illegible] రెండురోజులలోను డాక్టర్ హట్టా ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ అతిథిగా వుంటారు.

డాక్టర్ హట్టా హేగ్‌కు ఆగస్టు [illegible] వ తేదీని బయలుదేరి వెళ్లాలనుకొంటున్నారు.

డాక్టర్ హట్టా రాకకు విశేష ప్రాధాన్యం [illegible] ఇదివరలో ఇండొనీసియా సమస్యపై పండిట్ నెహ్రూ అధ్యక్షతన ఆసియా రాజ్యాల సమావేశం జరిగినప్పుడు డాక్టర్ హట్టా ఇండియాకు వచ్చారు. [illegible]

[illegible] ఇండొనీసియా [illegible] సంగతి ఎంతో సంచలనం [illegible]

[illegible] ఇండొనీసియా [illegible] రిపబ్లిక్ [illegible] పండిట్ నెహ్రూతో సంప్రదించవచ్చునని అనుకొంటున్నారు.

పసిఫిక్ రాజ్యాల యూనియన్

దక్షిణ కొరియా ప్రెసిడెంట్ సింగ్మన్ రీతో చర్చలకు ఫార్మోజానుంచి చాంగ్ కై-షేక్ ప్రయాణం

తైపెహ్ (ఫార్మోజా), ఆగస్టు 3—

పసిఫిక్ యూనియన్ స్థాపనవిషయమై, దక్షిణకొరియా ప్రెసిడెంట్ సింగ్మన్ రీతో చర్చించడానికి జనరలిస్సిమో చాంగ్-కై-షేక్ నేడొక స్పైమాస్టర్ విమానంలో కొరియాకు బయలుదేరారు.

పసిఫిక్ యూనియన్ స్థాపన విషయంలో సంప్రతింపులు జరిపిన ఫిలిప్పీన్స్ పర్యటన [illegible] జనరల్ కార్లోస్ రోములో [illegible] ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ ఎల్పిడియో క్విరినో [illegible] ప్రకటించారు.

యునైటెడ్ స్టేట్స్ సహకారంతో ఆగ్నేయ ఆసియాలోని స్వతంత్ర రాజ్యాలు అట్లాంటిక్ ఒడంబడికను పోలిన పసిఫిక్ యూనియన్‌ను [illegible] క్విరినో పేర్కొన్నారు.

[illegible] యూనియన్ స్థాపన [illegible] రాజ్యాల [illegible] సమావేశానికి [illegible] మన [illegible]

ఆగ్నేయ ఆసియా రాజ్యాల కమ్యూనిస్టు [illegible] క్విరినో [illegible] యూనియన్ [illegible] జూలై 11 వ తేదీన సంయుక్త ప్రకటన చేశారు.

పసిఫిక్ యూనియన్ స్థాపనకు [illegible] యన్ ప్రెసిడెంట్ సింగ్మన్ రీ ఇదివరలోనే అంగీకరించారు.

చిన్నరాత్రి చైనా వైమానికదళానికి చెందిన ఒక విమానంలో [illegible] సైనికులు [illegible] చాంగ్-కై-షేక్ [illegible] సిద్ధంగా [illegible] విమానాశ్రయం [illegible]

కమ్యూనిజం వ్యాప్తి నిరోధానికి పసిఫిక్ రాజ్యాల మిత్రకూటమి స్థాపనకు సంబంధించి చర్చించేందుకు [illegible] కొరియాను [illegible] జనరల్ [illegible] చాంగ్-కై-షేక్ [illegible] ప్రెసిడెంట్ [illegible]

కమ్యూనిస్టు విద్రోహుల అరెస్టు

సియోల్, ఆగస్టు 3—

కొరియా విను చర్యలలో పాల్గొంటున్నారనే నేరంక్రింద నేడు మరొక 22 మంది దక్షిణ కొరియన్ విద్రోహులను పోలీసులు అరెస్టుచేశారు.

కొరియాలోని మిత్రరాజ్యసమితి [illegible] సంఘం తన కార్యక్రమాలను [illegible] విద్రోహులు [illegible] అరెస్టు [illegible] జూలై 15 వ తేదీనుంచి [illegible] గొప్పులను జరపడం విరమించుకొన్నది.

శాన్‌ఫ్రాన్సిస్కోకు ఫిలిప్పీన్ ప్రతినిధి పయనం

లండన్ ఆగస్టు 3—

లండన్‌లోని ఫిలిప్పీన్ ప్రభుత్వ ప్రతినిధి డాక్టర్ [illegible] ఫిలిప్పీన్ ప్రెసిడెంట్ ఎల్పిడియో క్విరినోను కలుసుకొనేనిమిత్తం నేడు రాత్రి విమానంలో ఇక్కడినుంచి శాన్‌ఫ్రాన్సిస్కో బయలుదేరి వెళ్లారు. [illegible] ప్రెసిడెంట్ [illegible] కలుసుకుంటారు.

[illegible] వాషింగ్టన్‌లో [illegible] లండన్‌కు [illegible] అనుకుంటున్నారని [illegible] చేశారు.

ఆగ్నేయ కొరియాకు ప్రెసిడెంట్ రీ పయనం

జనరలిస్సిమో చాంగ్ కై-షేక్‌ను కలుసుకొనే నిమిత్తం

సియోల్ ఆగస్టు 3—

దక్షిణ కొరియా ప్రెసిడెంట్ [illegible] ఒక విమానంలో [illegible] ఆగ్నేయ కొరియాకు [illegible] జనరలిస్సిమో చాంగ్ కై షేక్‌ [illegible] వున్నారు.

అమ్మకము!

ఒక-అమెరికన్ [illegible] 447 [illegible] మౌంట్‌రోడ్డు [illegible]

అవసరమున్నవారు వివరములకు వ్రాయవలెను

బాక్సు నెం. [illegible] C/o ఆంధ్రప్రభ
మౌంట్ రోడ్డు — మద్రాసు

స్వాతంత్ర్య దినోత్సవమునకు కాగితపు త్రివర్ణ నేషనల్ జెండాలు ఉపయోగింపుడు. 10"×6" సైజు 100 కి రు 1.0.0 లు, ద్వితీయ 2"×1½" 100 కి రు 1.0.0 మద్రాసు ఆప్సు ప్రెస్, 19, తేవరసన్ స్ట్రీటు, ట్రిప్లికేన్, మద్రాసు—1.

బుద్రిపాలెము గ్రామమునందు ఆగస్టు 16, 17, 18 తేదీలలో జరుపబడునని ప్రకటింపబడిన పోటీ పందెములు ఆపివేయబడినవని యిందుమూలంగా తెలియజేయనైనది.

ఇట్లు,
బుద్రిపాలెం గ్రామ కాంగ్రెసు కమిటీ.

ఉత్తీర్ణుడైన గ్రేడు II తెలుగు పండితుడు కావలయును. రోజుకు ద్వితీయ శ్రేణి యివ్వబడును. ఎ. వి. యం. మిడిల్ స్కూలు కావలి. నెల్లూరుజిల్లా కరస్పాండెంటుకు అర్జీ పెట్టుకొనవచ్చును.

సవరణ

ఆగస్టు 4 తేదీన ఆంధ్రపత్రికలో రెండవపేజీ మొదటికాలంలో ప్రకటించ "వి. యస్. స్టోర్సు" నోటీసులో, ప్రొప్రయిటరు పేరు యం. ఆర్. వరబందప్ప కాదు. యం. యస్. సంబందప్ప అని చదువుకొనవలెను.

ప్రకటన

శ్రీ చెలమేష టెక్స్టైలు మిల్సు లిమిటెడ్ - చిత్రదుర్గం

పై కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు జూలై నెం 18, 19 వ తారీఖున కంపెనీయొక్క రిజిష్టర్డు ఆఫీసునందు హోసవ్ డిస్ట్రిక్టు బోర్డు ప్రెసిడెంటు గారగు శ్రీ వై. ధర్మప్ప బి. ఎ. బి. యల్. గారి అధ్యక్షాన సమావేశమును జరిపిరి.

కంపెనీయొక్క రూల్సు, జైలాస్ విషయంగా కూలంకషంగా చర్చలు జరిపి, ప్రస్తుతము కంపెనీయొక్క మేనేజిమెంటు దరఖాస్తుతో సహా శ్రీ టి. శివప్పస్వామి వద్దనుండి స్వాధీనము చేసికొని కంపెనీ డైరెక్టర్లే కంపెనీతరపున కార్య కలాపాలన్ని జరపాలని నిర్ణయించిరి.

ముమ్ముందు కంపెనీయొక్క శ్రేయస్సును గమనించి అన్నివిధాలా అభివృద్ధి చేయుటకు ఒక విస్తృతమైన ప్లాను ప్రకారముగా జరపాలి. అందుకుగాను అందరు సహకరించాలని తీర్మానించబడినది.

చిత్రదుర్గం, 28-7-49. డైరెక్టర్లు.

ప్రకటన

"ది చేనేత నంబు పర్మెనెంటు ఫండు లిమిటెడ్" దంగలగేరి—పురవకొండ

ఇందుమూలకముగా అందరకు తెలియజేయునదేమనగా: పై కంపెనీలో కొత్త మల్లన్న భార్య అక్కమ్మ అను నామె 18-1-49 వ తేదీన రూ. 1200-0-0 ఫిక్సెడ్ డిపాజిట్టు వుంచినది. వాయిదా 19-7-49 వ తేదీలో ముగియుచున్నది. ఆమె చనిపోయి యిప్పటికి దాదాపు 2 మాసములగుచున్నది. కాన, ఆమె పేరులోవుండు నదరు మొత్తమును తీసికొనుటకు ఆమె వారసుదారులు ఎవరైనను వుండిన, యీ ప్రకటన వెలువడిన 15 రోజుల లోపనవచ్చి, ఋజువుచేసికొని సదరు మొత్తమును వడ్డీతోకూడా తీసికొనిపోవచ్చును.

పురవకొండ, 25-7-49. పోసా నారాయణప్ప, ప్రెసిడెంటు.

కావలెను

మా దినపత్రికలో పనిచేయుటానికి అనుభవముగల తెలుగు కంపోజిటర్లు కావలెను.

మేనేజర్, "ఆంధ్రపత్రిక"

ప్రకటన

శ్రీ కే. రంగశెట్టి గొండపసు, వాణిపుండాడి (ఉత్తరార్కాటు జిల్లా)లో మా దినపత్రికలు అమ్మటకు ఏజెంటుగా యేర్పాటుచేసినాము.

మేనేజర్, "ఆంధ్రపత్రిక".

ఇండియా రాజభాష

నాగరలిపిలో హిందీ కావాలని 100 మంది సభ్యుల సూచన

నాగరలిపిలో హిందీ ఇండియాకు రాజభాష కావాలని నూరు మంది రాజ్యాంగ పరిషత్తు సభ్యులు నూతన రాజ్యాంగానికి ఒక సవరణ ప్రతిపాదింప దలచినట్టు తెలియవచ్చెను.

ఇండియా రాజ్యాంగంలోని 24 మాత్రానికి మారుగా కొత్తక్లాజుచేర్చాలని. నూతనరాజ్యాంగం అమలులోకి వచ్చిన పది సంవత్సరాల వరకు రోమన్ లిపిలో ఇంగ్లీషు కూడా ప్రభుత్వం భాషగా వుండవచ్చునని వారు సూచించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం తన ప్రాంతీయ భాషను లేదా ప్రభుత్వ భాషగా ఉపయోగించడానికి వీలైన పిలవలైన అవలంబించ వచ్చునని కూడా వీరు సూచిస్తున్నారట.

బిసి వ్యాపారస్థులు తమవద్ద నిల్వవుండిపోయిన సరుకును వినియోగం చేసుకొనడానికి వీలుగా మొదట, సమ్మరకాల గుర్తును పెట్టి నిర్బంధం లేకుండా స్వేచ్ఛగా అమ్ముకోడానికి అనుమతించాలని మధ్యభారత్ యూనియన్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఆంధ్రపత్రిక
అభినవ సమాచార గ్రంథలయము ఆంధ్ర దినపత్రిక
1949 ఆగస్టు 5, శుక్రవారం

రాజభాష

నాగరలిపిలో హిందీయే ఇండియాకు రాజభాష కావాలని రాజ్యాంగ పరిషత్తు సభ్యులు నూర్గురు ప్రతిపాదించ బోతున్నారట.

దక్షిణాపథం వారికి హిందీతో ఎంత పరిచయమో, హిందూస్థానీతో కూడా అంతే. అందువల్లనే హిందీ—హిందూస్థానీ వివాదం ఇక్కడ రానరాదు. ఉత్తర హిందూస్థానంలో మాత్రం ఇది తీవ్రరూపాన్ని ధరించింది. ఉభయపక్షాలవారు కక్షేర్ర జేస్తున్నారు; కత్తులు ఝళిపిస్తున్నారు.

ఆవేశానికీ, ఆలోచనకూ చుక్కెదురు. ఉద్రేకం ప్రబలినపోటినుంచి విజ్ఞత కాలికొద్దీ పరుగుతియ్యవలసిందే. ఈ పరిస్థితిలో హిందీ-హిందుస్థానీ వివాదం వెర్రితలలు వేయడం వింతకాదుగదా?

ఈ రెండు భాషలకేమి, ఈ రెండు భాషా ప్రాంతాలకేమి దూరంగా వున్నందున, ఈ వివాద సందర్భంలో నిశ్చలంగాను, నిష్పాక్షికంగాను న్యాయమైన నిర్ణయాన్ని చేయగలవారు నిజానికి దక్షిణాపథంవారే.

ఆధునిక జీవితావసరాలను తీర్చడంలో హిందీ ఎంత అధ్వాహ్నపు భాషో, హిందూస్థానీకూడా అంత అసంతృప్తికరమైందే. తక్కిన దేశ భాషలవలె ఇవికూడా గడిచిన రెండు, మూడు శతాబ్దాలలో ప్రపంచ ప్రగతితోపాటు పురోభివృద్ధి చెందినట్టివి కావు. తక్కిన ప్రపంచంలో జీవితావధులు విస్తరిస్తుండగా, మన దేశంలో అవి ముడుంచుకుపోయాయి. జీవితాన్నిబట్టే భాష కనక, దాని అవధులుకూడా బహు పరిమితమై పోయాయి.

ఉదాహరణకు సైనిక జీవితాన్నే చూడండి. పోయిన నూరేళ్ళలో ఇది భారతీయ విద్యాధికులకు ప్రవేశం లేకుండా పోయిన రంగం. అందువల్ల సైన్యాలకు, సైనిక వ్యూహాలకు సంబంధించిన పదజాలం మనలో పెక్కుమందికి అపరిచితమైపోయింది. "ప్రచక్రము" అనగా "ప్రయాణమైన సేన" అని "శబ్ద రత్నాకరము" పేర్కొంటున్నది. "ప్రతిసరము" అనేదానికి గల నానార్థాలలో "సేన వెనకటిదిక్కు" అనేదికూడా కలదని అదే నిఘంటువు వివరిస్తున్నది. అయినా, సైన్యానికి సంబంధించి ఈ పారిభాషిక పదాలను ఈనాడు ఎందరు ఉపయోగిస్తున్నారు? ఉపయోగిస్తే, ఇవి ఎందరికి కొరకరాని కొయ్యలు కావు?

జీవితం సరిహద్దులు సంకుచితమై పోవడంవల్ల పాత పదాలకు ప్రయోజనం తగ్గడంతోపాటు కొత్త పదాల సృష్టి జరగకుండా నిలిచిపోయింది. "ప్రచక్రము", "ప్రతిసరము" మొదలైన పదజాలం బహుశ ప్రవరంలో సున్నపుటి చతురంగ బలాలే ఈనాటి సాయుధబలాలుకావు. అందువల్ల ప్రస్తుతం సాయుధబలాల శిక్షణకేమి, వాటి సమీకరణకేమి, వాటి వినియోగానికేమి మనకు పదజాలం పూజ్యం.

కాలానుగుణంగా వృద్ధి చెందనివి కాబట్టి, మన దేశభాషలను కుంటి గుర్రాలతో పోల్చవచ్చు. నిజానికి తక్కిన దేశభాషలు ఒకకాలు కుంటి గుర్రాలైతే, హిందీ, హిందూస్థానీలు రెండుకాళ్ల కుంటిపైన గుర్రాలు. వీటిలో వస్తుతః అందం తక్కువ, చందం తక్కువ, జిగి తక్కువ. అయిదారు మాటలకు మించిన వాక్య రచన చేయాలనేసరికి, "కి" పడి తేవాలి, "నేను చెప్పగోయుచున్నాను, ఏమనగా...." అనవలసి రావడం—దీన్ని వినవలసిరావడం—దేవికి ఎంత వెగటు!

ఇక ఈ భాషలలో స్త్రీ, పుల్లింగాలే కాని, నపుంసక లింగం లేదు. వ్యాకరణంలోని ఈ లోపం కలిగించే తికమకలు ఇన్నన్నికావు.

ఇంతేకాక, ఈ ఉభయ భాషలలో—బెంగాలీ విషయంలో జరిగినట్లు—ప్రపంచ దృష్టిని ఆకర్షించిన రచయిత ఒక్కడైనా రెండు, మూడు శతాబ్దాల కాలోపున తలయెత్తలేదు.

అయినా, ఇవి రెండు రాజభాష యోగ్యత. నాదంటే నాదని వాదులాడ్డం నేను వడిగలదానినంటే నేను వడిగలదానినని రెండు కుంటి గుర్రాలు తగవులాడ్డమే!

అయితే, దేశప్రజలలో మూడింట రెండు వంతుల మందికి ఇవి ఎంతో కొంత పరిచితభాష లైనందున ఈ రెండింటిలో ఏదో ఒకటి రాజభాష కాకతప్పదు.

కాగా, ఈ రెండింటిలో ఎంతో కొంత ప్రగతిని హిందూస్థానీయే ప్రదర్శిస్తున్నది. అందువల్ల రాజభాషకు గల యోగ్యత దానిదే.

పోతే, నాగరలిపి వివాదగ్రస్త విషయం కానవసరంలేదు. ఉర్దూ లిపికంటె అది అన్నివిధాలా శ్రేష్ఠమైనది. తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం లిపులనుకూడా రాజభాష లిపికి మార్చివేయగమే సంభవిస్తే, దేశం మొత్తానికి ఏక నాగర లిపి ఏర్పడగలదు కూడా.

రాయవెల్లూరు జైలులో కమ్యూనిస్టుల దురాగతాలు

సోదా జరిగిన సందర్భంలో

వెల్లూరు, ఆగస్టు 3—

వెల్లూరు సెంట్రల్ జైలులో అల్లరి జరిగిన సందర్భంలో నేటి వుదయం కమ్యూనిస్టు ఖైదీలున్న ప్రతిగది సోదాచెయ్యబడ్డట్టు తెలుస్తున్నది. సోదాలుచేస్తున్న జైలు అధికారులను, వార్డర్లను కమ్యూనిస్టులు ప్రతిఘటించి వారిని పంతంపెట్టెలతో, సీసాలతో గట్టిగా కొట్టి గాయపరచారట.

కమ్యూనిస్టు డిటెన్యూలు తమ గదులలోని బేసిన్లలో గత రాత్రి నిలవ వుంచిన మల మూత్రాలను జైళ్ళ ఇన్స్పెక్టర్ శ్రీ జి. ఎస్. గిల్ పరి కొందరు జైలు అధికారులపై విసిరినారని తెలుస్తున్నది.

వార్డర్లు డిటెన్యూలను బలాత్కారంగా వారివారి గదులలోకి త్రోసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వారిగదులను సోదాచెయ్యగా లాఠీలు, బాకులు, మరికొన్ని ఆయుధాలు దొరికినవి.

గాయాలుతగిలిన జైలు అధికారులు జైలు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు.

విన్నరాత్రి కొందరు కమ్యూనిస్టులు తాము కోరిన వస్తువులు సప్లయి చెయ్యనందుకు నిరసనగా కుటుంబ సభ్యులలోకి పోవ నిరాకరించారు.

అర్ధరాత్రివేళ అందరు గదులలోకి వంపబడ్డారు. నేటి వుదయం జైళ్ళ ఇన్స్పెక్టర్ ఆన ఏలే కమ్యూనిస్టు గదులను సోదా చెయ్యాలోగా పైవెల్లడించిన విధంగా యుద్ధం జరిగింది.

జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. దొరైరాజు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ గోపాలకృష్ణ మీనన్ జైలు ఆవరణలో వుండి పరిస్థితిని శనిపెడుతున్నారు.

తిరిగి అల్లరులు జరిగే వనంతో పరిస్థితిని అదుపులోకి తీసుకొరావడంకోసం డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు, కొందరు రిజర్వు పోలీసులు జైలు ఆవరణలో విడుదిమించబడ్డారు.

ఇప్పుడు పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చింది.

జైళ్ళ ఇన్స్పెక్టర్ శ్రీ జి. ఎస్.గిల్ నేటి సాయంత్రం చెన్నపురికి వెళ్లారు.

వాషింగ్టన్‌కు విజయలక్ష్మి పునరాగమనం

స్వాతంత్ర్య వార్షికోత్సవాలకు సన్నాహం

వాషింగ్టన్, ఆగస్టు 3—

అమెరికాలో ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ పదిహేనురోజులపాటు పశ్చిమ అమెరికా రాష్ట్రాలలో పర్యటనచేసి నేడు వాషింగ్టనుకు తిరిగివచ్చింది.

ఆగస్టు 15 వ తేదీన ఇండియా రాయబారి కార్యాలయంలో జరిగే స్వాతంత్ర్య వార్షికోత్సవాలకు ఆమె ఉపస్థితురాలవుతుంది. శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ఈ ఉత్సవాలకు అధ్యక్షత వహిస్తుంది. ఈ సందర్భంలో ఆమె ఒక ఉపన్యాసంకూడా చేస్తుందని తెలుస్తున్నది.

ప్రధాని, ప్రకాశంగార్ల సమష్టి పరిశీలన

రెండు మూడు రోజులలో పూర్తికావచ్చునట

మద్రాసు, ఆగస్టు 3—

కొందరు మద్రాసు మంత్రులపై జరిగిన ఆరోపణలను గురించి పరిశీలన జరపడానికి ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా, శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారలు నేటి మధ్యాహ్నం జరిపిన సమావేశం సాయంత్రం అయిదు గంటలకు సమాప్తమయింది. ఈ పరిశీలనను తిరిగి కొనసాగించడానికి శ్రీ ప్రకాశంగారు ప్రధాని నివాసానికి రేపు మధ్యాహ్నం 11 గంటలకు తిరిగి కలిసికొంటారు.

సమావేశం ముగిసిన పిమ్మట శ్రీ కుమారస్వామిరాజాగారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఆరోపణలకు సంబంధించిన "ఫైళ్ళు" ను తాను శ్రీ ప్రకాశంగారికి అందజేశానని అన్నారు.

"పరిశీలన జరుపవలసిన విధానం గురించి ఏమైనా భేదాభిప్రాయాలు కలిగినవా?" అని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు:

"శ్రీ ప్రకాశంగారు కోరినవల్లా ఆయనకు అందజేశా. ఆయన కిచ్చిన విధానాన్ని అనుసరించడానికి నేను సిద్ధంగా వున్నప్పుడు, ఇక భేదాభిప్రాయాలు ఎందుకు కలుగుతాయి?"

ఈ పరిశీలన ఎంతకాలం కొనసాగుతుందని ప్రశ్నించగా, ఆయన ఇలా అన్నారు:

"ఆగస్టు అయిదవతేదీ రాత్రి నేను దేశం వెళ్ళవలసివున్నది. అనాటికి విచారణ పూర్తికాకపోతే, కొంతకాలం పిమ్మట తిరిగి అది కొనసాగించబడుతుంది. ఇనంతా త్వరత్వరగా జరిపించి పోవాలని ఏమీ లేదు.

నేటి సమావేశం ముగిసిన పిమ్మట, శ్రీ ప్రకాశంగారిని "ఆంధ్రపత్రిక" విలేఖరి ఇంటర్వ్యూ చెయ్యగా ఆయన ఇలా అన్నారు.

"ప్రాథమిక విషయాలను గురించి పరిశీలనకు అనుసరించదగు విధానం గురించీ ముందు మేము నిర్ణయం చెయ్యదలచుకొన్నాము. అనంతరం ఆరోపణలకు సంబంధించిన కొన్ని ఫైళ్ళను మేము పరిశీలించాము. ఆగస్టు ఐదవ తేదీకి పరిశీలన సమాప్తం కాకపోతే, మరికొన్ని రోజులు దానిని కొనసాగించగలము.

సాయంత్రం శ్రీ కే. ఆర్. కరంత్, శ్రీ టి. విశ్వనాథంగారు, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, శ్రీ కడప కోటిరెడ్డిగారు శ్రీ ప్రకాశంగారిని ఆయన బసలో కలిసికొన్నారు.

ప్రభుత్వం స్వాధీన పరచుకొనే ఆస్తులు

నష్ట పరిహారం చెల్లింపుపై పరిషత్తు కాంగ్రెస్ పార్టీ చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 3—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్ పార్టీ వారు నేడు సమావేశమై నూతన రాజ్యాంగంలోని 24 వ క్లాజుకు సంబంధించిన విషయాలను చర్చించారు. స్వంత ఆస్తులను ప్రభుత్వం వశపరచుకొనడానికి సంబంధించిన నిబంధనలు ఈ క్లాజులో వివరింప బడినవి.

ఈ సమస్యపై పార్టీ సభ్యులలో దాలా తీవ్రంగా వాదోపవాదాలు జరిగినవని తెలుస్తున్నది.

నేటి సమావేశంలో పాల్గొన్న డాక్టర్. జాన్ మత్తయ్ కూడా తన అభిప్రాయాలను పార్టీ సభ్యులకు తెలియజేశారు.

స్వంత ఆస్తిగా వున్న మిల్లులు, భూములు వగైరాలను ప్రభుత్వం వశపరచుకొన్న సందర్భంలో నష్టపరిహారం చెల్లించడం, అనలు యిలా నష్టపరిహారం చెల్లించడం న్యాయం అవునా కాదా అనే విషయంమీద అనేకమంది సభ్యులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. వివిధ వ్యాసాలు ప్రకటించడం ఎల్లనే పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయానికి రాలేక పోయినారు. బహుశా రేపటి సమావేశంలో అంతిమ నిర్ణయం జరుగుతుందని తెలుస్తున్నది.

హైదరాబాదు ప్రభుత్వంతో శ్రీ అశోకమెహతాకు కుదిరిన సమాధాన పరితంగా వంస్థానం జైళ్ళలో గల 10 మంది సోషలిస్టు కార్యకర్తలను 2 వ తేదీన విడుదలచేశారు. మిగతా డిటెన్యూలను కూడా త్వరలోనే వదిలివేస్తారని తెలుస్తున్నది.

1 వ పేజీ తరువాయి

స్టర్లింగ్ నిల్వల ఒడంబడిక

వచ్చింది. ఈ ఓపెన్ జనరల్ లైసెన్సు పద్ధతి 1949 మే నెలలో రద్దుచేయబడింది. ఏమైనా ఈ ఏర్పాటువల్ల ఇండియా, బ్రిటిషు ఆర్థికవ్యవస్థకు అంతర్ప్రమాదం ఏమీవుండదని చెప్పవచ్చు.

దిగుమతులన్నింటిని క్రమంగా తగ్గించుకునే పక్షంలో, ఆ తరువాత సంవత్సరాలలో ప్రత్యేకించి ముందుగా నిర్ణయించబడ్డ మొత్తానికే కాకుండా, ఓపెన్ జనరల్ లైసెన్సు క్రింద అమలుజరుపబడిన ఏర్పాట్ల వ్యయం మినహాయించి ఇండియాకు కావలసిన అనవసర మొత్తాన్ని కూడా ఏడుదల చెయ్యడానికి బ్రిటన్ అంగీకరించింది.

ఈ విషయాలను ఒక తుది ఒడంబడికకు వచ్చుకోవడానికే లండన్ చర్చలు జరిగాయి. ప్రస్తుత దేశపరిస్థితులలో 400 లక్షల పౌనులమాత్రమే విడుదల చెయ్యడం చాలదని ఇండియా ప్రభుత్వం భావించింది. అందువల్ల ఈ మొత్తాన్ని కృషి చెయ్యవలసిందిగా తన ప్రతినిధివర్గాన్ని ఆదేశించింది.

ఇప్పుడు ఆమోదింపబడిన ఒడంబడికలో ప్రస్తుత స్థితిలో 1950 జూన్‌నాటికి అంతమయ్యే 12 మాసాలలో 1 వ కాతాః ఖాతాయిందు ఇప్పుడు కాగలదో ఇప్పుడే అందచేసే లెక్కవెట్టి చెప్పడం కష్టమని పేర్కొనబడింది. జనరల్ లైసెన్సు విధానం అమలుజరిపి తీసిచేయబడిన లైసెన్సులు ఎంత మొత్తం చెల్లించవలసివుంటుందో ఇప్పుడే తెలియరావడానికిలేదు. అందువల్ల 1950 జూన్ 30 వ తేదీతో అంతమయ్యే కాలానికి ఒక సంఖ్యను నిర్ణయించడం సమర్థించలేదు.

ప్రస్తుతపు ఏర్పాట్లను అనుసరించి, నెం 1 ఖాతాలో నిలవలను నరిపుచ్చకోనం నెంబరు 2 ఖాతానుండి వాటంతటవే జరిగే విడుదలలను నవరించవలసి వచ్చింది. అందువల్ల ఓపెన్ జనరల్ లైసెన్సు క్రింద చేసుకునే ప్రత్యేక దిగుమతులు మినహా ఇతర దిగుమతులవల్ల వచ్చిన లోటును పూడ్చుకోడానికి ఆ దిగుమతులు 500 లక్షలకు మించకుండా, ఇండియా తన దిగుమతి విధానం ఏర్పరచుకోగలదనే విశ్వాసంతో ప్రస్తుతపు ఏర్పాట్లనే యథాతథంగా మరికొంత కాలం అమలుజరపాలని అంగీకరించబడింది.

అందువల్ల ఈ కొత్త ఏర్పాట్ల ననుసరించి (1) 1948-49 సంవత్సరానికి 810 లక్షల పౌనులు విడుదలచెయ్యడం—1948 ఒడంబడికలో ఇట్టి ఏర్పాటు ఏమీలేదు—

(2) 1950-51 జూన్ నెలతో అంతమయ్యే సంవత్సరానికి 12 నెలల వాయిదాలలో విడుదల చేసే మొత్తాన్ని 40మిలియన్లనుండి 50 మిలియన్ల వరకు పెంచడం.

(3) ఓపెన్ జనరల్ లైసెన్సును రద్దు చెయ్యకపూర్వం చేసిన వ్యాపారాలను చెల్లించడానికి అనిర్దిష్టమైన మొత్తాన్ని అదనంగా విడుదల చెయ్యడానికి అంగీకరించడం జరిగింది.

ఇక డాలర్లలోకి మార్చుకోవడానికి సంబంధించినంతవరకు 1948 ఒడంబడికలోని, 1948 జూలైనుండి 1949 జూన్‌వరకు గల మధ్య కాలంలో కేంద్ర నిలవలనుండి మారక సౌలభ్యం లేని ద్రవ్యంక్రింద 600 లక్షల డాలర్లను మించి ఇండియా వాడు కోరరాదని నిర్ణయించబడింది.

ఈ ఒడంబడిక కుదిరే సమయంలో మారక సౌలభ్యంలేని దేశాల కరెన్సీ,కొరత ఇండియాకు దాదాపు 180-180 మిలియన్ డాలర్లవరకు వుండవచ్చునని అంచనా వేయబడింది. ఇండియా ఈ మొత్తాన్ని 160 మిలియన్లకు తగ్గించి మిగతా మొత్తాన్ని 100 మిలియన్ డాలర్లను అంతర్జాతీయ ద్రవ్య నిధినుంచి అప్పుతీసుకొని తీర్చివేయదలచింది.

విజానికి ఇండియా ఎగుమతులు అనుకున్నదానికంటె చాలా తగ్గిపోవడంతో, దిగుమతుల అప్పు చాలా ఎక్కువ అవుతున్నది. అందువల్లనే ఈ కొరత ఏర్పడింది. ఈ కొరత ఎంత హెచ్చుగా వున్నదో వివరంగా చెప్పడానికి తగు వివరాలు ఇంకా చేరలేదు. అందువల్ల ఈ కొరత 217 మిలియన్ డాలర్లవరకు వుండవచ్చునని తాత్కాలికంగా అంచనా వేయబడింది. ఈ వ్యవధిలో ఇండియా అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి 56 మిలియన్ డాలర్లు అప్పు పుచ్చుకున్నది. ఈ సంగతి గత ఫిబ్రవరి మాసంలో బ్రిటిష్ ప్రతినిధి వర్గంతో చర్చించాము. అప్పుడు కొత్త ఒడంబడిక కుదిరేవరకు ఇండియాకు కావలసిన మారక సౌలభ్యంలేని కరెన్సీని అప్పుగా ఇవ్వడానికి బ్రిటన్ అంగీకరించింది. ఈ ఏర్పాటు ననుసరించి 1949 జూన్ 30 వ తేదీనాటికి ఇలా వాడుకున్న మొత్తం 84 మిలియన్ డాలర్ల ప్రతంలో చేయబడిన ఏర్పాట్ల కారణంగా ఈ మొత్తాన్ని బ్రిటన్ ఖాతాలో 1949—50 లో ఇండియాకు లభించగల మారక సౌలభ్యం వల్ల స్టర్లింగులనుంచి తిరిగి తీర్చాలని వున్నది.

అందుకు సంబంధించిన రాయబారాలు కొంత నడిచేవరకు ఆవి రెండు రాజ్యాలకు సంబంధించిన రాయబారాలుగా కాక మొత్తం కామన్‌వెల్తు రాజ్యాల ఆర్థికమంత్రుల సమావేశపు చర్చలుగా పరిణమించాయి. వీటి ఫలితంగా ఇండియాకు సర్వహక్కులతో, విముక్తి, స్టర్లింగ్ ప్రాంతంలో పూర్తి సభ్యత్వం తిరిగిలభించింది. అందువల్ల కేంద్రనిలవలనుంచి పరిమితంగానే "మారక సౌలభ్యంలేని" కరెన్సీని వాడుకోవాలనే నిషేధం రద్దయిపోయింది. ఈ సందర్భంలో ఇక ఇప్పుడు ఇండియా పాటించవలసిన విధి నిషేధాలు ఏమైనా వుంటే, కామన్‌వెల్తు రాజ్యాల ఆర్థికమంత్రులు ఆమోదించిన మిగత అందరూ పాటించే విధి నిషేధాలు మాత్రమే. అయితే, ఈ కామన్‌వెల్తు ఆర్థిక మహాసభ నిర్ణయాలను అమలుదేశాల ప్రభుత్వాలు ఆమోదించవలసివున్నది. ఇండియాకు సంబంధించినంతవరకు ఈ విధి నిషేధాలు ఎట్టివో ఈ క్రింద వివరించబడ్డాయి:

"ఇతరత్రా డాలర్లను ఎన్ని ఆర్జించినా—ఈ ఆర్జనకు ఒక పరిమితిలేదు. ఇండియామాత్రం 1948 కాలండర్ సంవత్సరంలో దిగుమతులమీద ఎంత ఖర్చుపెట్టిందో ఆ మొత్తంలో నూటికి 75 వంతులవరకు దిగుమతులు తగ్గించుకోవాలని సూచించబడింది. అయితే అంతర్జాతీయ బ్యాంకి నుంచి అప్పు తీసుకొని ఇండియా తెప్పించుకునే దిగుమతులకు ఈ నంబాట వర్తించదు. ఈ సందర్భంలో "డాలర్ ప్రాంతం" అంటే అమెరికా, కెనడా, న్యూఫౌండ్‌లాండ్, అమెరికాలో భాగాలుగా వున్న మరికొన్ని అమెరికాలోని ఇతర దేశాలు అని నిర్వచించబడింది.

ఈ ఒడంబడికను అనుసరించి కేంద్ర నిలవల నుంచి 140—150 మిలియన్ డాలర్ల వరకు వాడుకోవడానికి ఇండియాకు హక్కువుంటుంది. గత ఒడంబడికలో ఆమోదించబడిన 60 మిలియన్ల డాలర్లతో దీనిని పోల్చిచూస్తే ఈ ఏర్పాటు ప్రాధాన్యం బోధపడుతుంది. అంతేకాకుండా గత సంవత్సరం మనం అదనంగా వాడుకున్న డాలర్లను తిరిగి తీర్చవలసిన అవసరంలేదనికూడా అంగీకరించబడింది.

పైన నిర్వచింపబడిన డాలర్ ప్రాంతాలకు తోడు,అనేక దేశాల కరెన్సీలలో మనకు మారక సౌలభ్యంలేదని పేర్కొనవలసివున్నది. ఇందులో ప్రధానమైనవి బెల్జియం, పశ్చిమ జర్మనీ, జపాన్, స్విట్జర్లాండ్, అర్జంటినా దేశాలు. ఇంతవరకు మారక సౌలభ్యంలేని దేశాలుగా పేర్కొనబడిన పోర్చుగల్‌ను ఇకనుండి అట్లు భావించ నవసరంలేదు. ఈ దేశాలకు సంబంధించినంతవరకు మనం ఎగుమతులను ఎక్కువచేసుకోవడమే కాకుండా, మన దిగుమతులను సాధ్యమైనంతవరకు తగ్గించుకోవడమే కర్తవ్యం. అయినా మనం ఇదివరకు వాణిజ్య ఒడంబడికలు చేసుకున్న పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండులతో మనం జరుపబోయే వాణిజ్యానికి ఎలాంటి ప్రతిబంధకాలూ వుండవు.

ఈ ఒడంబడికలోని షరతులను పరిశీలించి చూస్తే స్టర్లింగుల విడుదల, డాలర్లలోకి మార్చుకోడానికి సంబంధించినంతవరకు ప్రస్తుతం కన్నపరిస్థితి ఎంతో చక్కబడిందని చెప్పవచ్చు. ఇప్పుడు మనం ఇవ్వవచ్చినట్లు ఖర్చుపెట్టుకోవడానికి అనుమతించబడ్డ మొత్తాలు చాలా ఎక్కువగా వుంటాయనే కాకుండా, 1948 ప్రారంభం నుంచి ఇతర కరెన్సీలలోకి మార్చుకోవడానికి మనవద్ద మూసబడే మార్గానికి ఇప్పుడు స్వస్తి చెప్పబడింది.

1949-50 సంవత్సరంలో డాలర్ దేశాల నుంచి మన దిగుమతులు వెనకటికన్న తక్కువగా వుంటాయనుకునే అందుకుకారణం, మారక సౌలభ్యాలు లేకకాదు. మన ఎగుమతులు చాలావరకు తగ్గిపోవడమే ఇందుకుకారణం. ఇందువల్ల కలిగే దుష్పరిణామాలను గురించి ఆలోచించకుండా వుండడానికి వీలులేదు మనకు కావలసిన గోధుమలు ఇకముందు అమెరికాదగ్గర మానివేసి ఆస్ట్రేలియాలో కొనడంవల్ల డాలర్ దేశాలనుంచి మన దిగుమతులు కొంత తగ్గించుకోవడానికి వీలుండగలదని భావించబడుతున్నది. ఇందుకోసం ఇప్పుడు రాయబారాలు జరుగుతున్నవి.

స్టర్లింగ్ ప్రాంతంలో సర్వ హక్కులతో పూర్తి సభ్యత్వం తిరిగి లభించడంవల్ల, మారక సౌలభ్యం లేనిదేశాలకు ఎగుమతులను ఎక్కువచేసి ఆ దేశాలనుంచి దిగుమతులను సాధ్యమైనంత వరకు తగ్గించుకొని, మొత్తం స్టర్లింగ్ ప్రాంతం వారి డాలరు విలువను వృద్ధిచెయ్యడం, వున్నవాటిని కాపాడవలసిన బాధ్యతను కూడా సంక్రమిస్తున్నవి."

[పది లక్షలు ఒక మిలియన్]

డాలర్ దిగుమతుల తగ్గింపుకు సమ్మతి

న్యూఢిల్లీ, ఆగస్టు 3—

1948 సంవత్సరం డాలర్ దిగుమతులలో కామన్‌వెల్తు దేశాలన్నీ నూటికి 25 వంతులు తగ్గించుకోవాలని లండన్ ఆర్థికసభలో జరిగిన సూచన ఆమోదించడానికి ఇండియా తన సంసిద్ధతను తెలియజేసిందనే విషయాన్ని ఆర్థిక మంత్రి డాక్టర్ జాన్ మత్తాయ్ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

లోన్, ఆగస్టు 1—

యు. ఎ. ప్రజాకాంతి రక్షణచట్టాన్ని నేడు లెజిస్లేటివ్ కౌన్సిల్లో ప్రతిపాదిస్తు నేడు దేశాన్ని ఎదుర్కొంటున్న మహోపద్రవం కమ్యూనిస్టు పార్టీయేనని, దానిని ఆణచివేయడం అవసరమని అన్నారు.

రివల్యూషనరీ సోషలిస్టుపార్టీయేమి, ఇటీవలనే నిషేధం తొలగింపబడిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘమేమి ప్రభుత్వంపై విద్వేషాన్ని బహిరంగంగా ప్రచారంచేస్తు ఎంతగాంచేరు, వాటివర్గాలను కూడా అనుమానించక తప్పించవనికూడా ఆయన అన్నారు.

ధర్మ నిరతి

జైళ్ల నిబంధనల సంస్కరణకు కొత్త మార్గం

న్యూయార్కు, ఆగస్టు 3—

ఉత్తర కెరోలినా (యునైటెడ్ స్టేట్సు) స్టేట్ జైళ్ళలోని ఖైదీలకు సెలువు దినాలు చేసి ఏదిన్నదిన్న గదులలో 50 గంటల వరకు తిండి తిప్పలులేకుండా కొరడాం వేయడానికి అవకాశం వున్నది.

జైళ్ళ నిబంధనలు ఇంత అమానుషంగా వుండడంచేత, అవి సంస్కరింపబడే వరకు ఒక్కరికైనా దాను కారాగారవాస శిక్ష విధించబోనని ఉత్తర కెరోలినా మేయర్ ప్రకటించారు. ఇది కారణంగా రకరకాల జైళ్ళ పరిస్థితులను విచారించేందుకు ఒక సంఘాన్ని ఉత్తర కెరోలినా గవర్నర్ నేడు నియమించారు. (యు. పి. ఐ.)

ఆగాఖాన్ మోటారుపై బందిపోటుల దాడి

నగలు అపహరించి పారిపోయారట

నీస్, ఆగస్టు 4—

ఆగాఖాన్ నిన్న నీస్‌లోని తన భవనంనుంచి హ్యూవిల్‌కు మోటారుపై పయనిస్తూ ఉండగా వాయుమధ్యైన బందిపోటు దొంగలు కారు నడిగించి దోచుకున్నారని ఆయన లాకానే పోలీసు వారికి ఫిర్యాదు చేశారు.

ఆగాఖాన్ రనభార్య, ఆమె పరిచారిక, డ్రైవరుతో మోటారులో హ్యూవిల్‌కు బయలుదేరారు. అక్కడ తన కుమారుడు ప్రిన్స్ అలీఖాన్, అతడి భార్య రీటా హేవర్త్‌తో నెలరోజులు గడపదలిచారు.

ఆగాఖాన్ మోటారుకారు భవనంగేటుదాటి వెళ్ళగానే నిర్బంధించబడింది. దోపిడి దొంగలు రోడ్డుకు అడ్డంపెట్టివుండారు. నలుగురు రివాల్వరులతో వచ్చి కారు తలుపులను తీయించారు. డ్రైవరును వారు ప్రశ్నించేసి, కారులోని వారివద్దగల నగలను దోచుకొని పారిపోయారు.

దోపిడి రివాల్వర్లను కాల్చలేదు. మోటారు కారులో ఎవరికీ ప్రమాదాలు జరగలేదు.

పోలీసు స్టేషన్లన్నింటికి వెంటనే ఈవార్త తెల్పబడింది. డ్యూవిల్, రివేరాలు, మధ్యగల అన్నిరోడ్లపైన 300 మందికి పైగా పోలీసులు గస్తీ వుండబడ్డారు.

రైలు పట్టణాలలోను, విమానాశ్రయాలలోను, రైల్వే స్టేషన్లలోను, ప్రాన్సు సరిహద్దులలోను, గట్టిగా బందోబస్తు చేయబడింది. పోలీసు అధికారులు దొంగలను పట్టుకోవడానికి అన్వేషిస్తున్నారు.

అపహరించబడిన నగల విలువ ఎంతో ఇంకా తెలియలేదు. ధ్రువపడని అంచనాలను బట్టి 20 కోట్ల ప్రాంకులు (1,32,000 పౌనులు) విలువగలవై వుంటాయని తెలుస్తున్నది.

ఫ్రెంచి సాయుధ బందిపోటుబృందం దీనితో గత 24 గంటలలోను ఈ ప్రాంతంలో మొత్తం మూడు దార్లు ఈవిధంగా జయప్రదంగా దోపిడులను సాగించారు.

నిన్న ఒక బందిపోటుబృందం 45,000 పౌనుల విలువగల నగలను ఎత్తుకుపోతూ తమను పట్టుకోడానికి వెన్నంటి తరుముతున్న వారినుంచి తప్పించుకోడానికి రోడ్డుపై టాము తుపాకులతో గుండ్ల వర్షం కురిపించారు.

దీని పొదుగున్నారింలో మరొక సాయుధ బందిపోటు ముఠా కారులో వచ్చి సొమ్మును తీసుకుపోతున్న ఇద్దరు బ్యాంకి ఉద్యోగులను అడ్డగించి వారివద్దనుండి 20,000 పౌనులు అపహరించి పారిపోయారు.

దొంగలను అరెస్టుచేయడానికి అవసరమైన సమాచారం తెల్పినవారికి 50,00,000 ప్రాంకుల బహుమానమిస్తానని నిన్న ఆగాఖాన్ భార్య ప్రకటించింది. నేటిఉదయంవరకు దొంగల ఆచూకీ ఏమీ తెలియలేదు.

ఈ సందర్భంలో ఆమె ఇలా అన్నది:

"నాకు, నాభర్తకుకూడా ఈదాడి మిక్కిలి ఆందోళన కలిగించింది. అయితే, మాకు అపాయమేమీ కలగలేదు. ఇది కొంచెం తృప్తి కలిగిస్తున్నది."

బందిపోటుదొంగలు టామీ తుపాకులుచూపి బెదిరించి ఆగాఖాన్ భార్య వద్దనున్న నగల పెట్టెను మాత్రమే పట్టుకుపోయారని, ఆమె ధరించిన నగలను ముట్టుకోలేదని తరవాత వచ్చిన వార్తలనుబట్టి విశదమౌతున్నది.

మద్రాసు మంత్రులపై ఆరోపణలు

రెండవనాటి సంయుక్త విచారణ

మద్రాసు, ఆగస్టు 4—

ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామి రాజా, శ్రీ టి. ప్రకాశం పంతులు గారు నేటి ఉదయం 11 గంటలకు తిరిగి సమావేశమై కొందరు మద్రాసు మంత్రులపై చేయ్యబడిన ఆరోపణలపై సంయుక్త విచారణ కొనసాగించారు. వీరు ఆరోపణలకు సంబంధించిన మరికొన్ని పత్రాలను, ఫైళ్ళను నేడు పరిశీలించారు. శ్రీ ప్రకాశం పంతులుగారితో కూడా వచ్చిన శ్రీ టి. విశ్వనాథం గారు, శ్రీ కె. ఆర్. కరంత్ కూడా సమావేశానికి హాజరైనారు.

మధ్యాహ్నం 2.30 గంటలకు విరామానంతరం వారు చేసిన విచారణ 3 గంటలకు పరిశీలన తిరిగి ప్రారంభమైంది.

వీడుబాత్నే పనివారు పనితపరిస్థితులను పరిశీలించి, వాటిని అభివృద్ధి చేయుటకు మార్గాలను సూచించడంకోసం హరిజనమంత్రి శ్రీ వి. కృ. ఏ. ఐ. ... ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. రెండుమాసాలలో ఈ కమిటీ తన నివేదికను సమర్పించాలి.

అత్యాచారాలు జరగబోవని కృష్ణా జిల్లా గ్రామస్థులకు పోలీసు అధిపతి హామీ

—ఇన్‌స్పెక్టర్ జనరల్ విచారణ సమాప్తి

(మన విలేఖరి)

విజయవాడ, ఆగస్టు 3—

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ మిస్టర్ జి. దేవసహాయం చెన్నపురి నుంచి నేడిక్కడ వచ్చారు. ఆయన కృష్ణాజిల్లాలో ఇటీవలం పోలీసులు అత్యాచారాలు జరిగినట్లు ప్రచురించబడ్డ యలమర్రు, కాటూరు గ్రామాలను వెళ్ళిచూశారు.

నార్తరన్ రేంజి డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ వి. ఆర్. రాజరత్నంగారు, కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంటు మిస్టర్ పింటో కూడా ఆ గ్రామాలకు వెళ్ళి వారితో కలిశారు.

పోలీసు అధికారులు ఆ గ్రామాలలో జరిగిన సంఘటనలను గురించి గ్రామస్థులను విచారించి తెలుసుకున్నారు. ఇక ముందట సంఘటనలు జరుగబోవని వారు గ్రామస్థులకు హామీ యిచ్చారు. అధికారులవద్దు కృష్ణా కష్టమిష్టులు విచారించడంతో గ్రామస్థులను ఉత్సాహపరచింది కమ్యూనిస్టుల ఉపద్రవాన్ని ఆరికట్టడంలో ప్రభుత్వంతో సంపూర్ణంగా సహకరించగలరని హామీ నందేశారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ గన్నవరానికి వెళ్ళిన తర్వాత ఈ ప్రాంతాలలోని యదార్థ పరిస్థితిని గురించి మద్రాసు ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజాగారు ఒక ప్రకటన చేస్తారని తెలుస్తున్నది.

ఈ గ్రామాలలో జరిగిన సంఘటనలను గురించి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు అనార్యంగారు ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించిన సంగతి, ఈ సందర్భంలో కృష్ణా జిల్లాలోని ముఖ్యులు కొందరు విషయాలు ప్రధానమంత్రి వద్దకు రాయబారంపెట్టిన వంటివి "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

శ్రీ దేవ సహాయంగారు నేటిరాత్రి చెన్నపురికి వెళ్ళారు.

కాంటన్ నగర రక్షణకు కోమిన్‌టాంగ్ దృఢసంకల్పం

క్వాంటుంగ్ రాష్ట్రం ఉత్తర సరిహద్దులోని సైన్యాలను ఏడురెట్లు హెచ్చించడానికి నిర్ణయం

కన్సు రాష్ట్రంపై కమ్యూనిస్టుల ద్విముఖ పురోగతి

కాంటన్, ఆగష్టు 3—

కాంటన్ నగరాన్ని కాపాడుకునితీరాలనే దృఢసంకల్పంతో కోమిన్‌టాంగ్ ప్రభుత్వ నాయకులు, చైనా దక్షిణకోస్తాప్రాంతంలోని హైనాన్ దీవిలోగల తమ సేనలను క్వాంటుంగ్ రాష్ట్రం ఉత్తర సరిహద్దుకు రప్పిస్తున్నవని నేడు ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

ఈ సరిహద్దులోవున్న సైనికదళాలు ఏడురెట్లు హెచ్చించబడగలవట.

అమెరికా మంత్రుల, కాంగ్రెసు సభ్యులలో ప్రముఖుల సమక్షంలో అట్లాంటిక్ ఒడంబడికపై సంతకంపెట్టుతున్న ప్రెసిడెంట్ ట్రూమన్

మిస్టర్ కిద్వాయ్

పదవికి రాజీనామాను పండిట్ నెహ్రూకు అందజేశాడా?

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఆగష్టు 3—

ఇండియా ప్రభుత్వం రవాణాదుల శాఖామంత్రి శ్రీ రఫీ అహమ్మద్ కిద్వాయ్ తనపదవికి రాజీనామానిచ్చినట్లు రాజ్యాంగ పరిషత్తులో చాలా వదంతిగా వున్నది.

ఈ సంగతి వర్కింగ్‌కమిటీ సమావేశంలో కూడా వచ్చినట్లు లాబీవర్గాలలో వదంతిగా వున్నప్పటికి, దీనిని ఎవ్వరూ ధ్రువపరచడంలేదు.

కిందటి సారి జరిగిన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో 'కాంగ్రెసులో ముఠాలు ఏర్పడ్డానికి దోహదమిస్తున్న నాయకులను సర్దార్ వల్లభాయిపటేల్ విశదంగా విమర్శించాడు.

యు పి కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో ఒక ఉపపార్టీ ఏర్పడిన విషయమై చర్చిస్తూ ముఖ్యంగా దీనికి బాధ్యతగల నాయకులే కారణమని ఆన ముఖాముఖిని విమర్శించాడు.

మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్ ప్రేరేపణపై జరగక పోయినప్పటికీ, యు పి. కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో మరొకవర్గం ఏర్పడ్డానికి ఆయన ప్రోత్సహించాడని కొన్నివర్గాలవారు అంటున్నారు. ఈ విషయమై చర్చజరుగుతున్నపుడు తన సహజధోరణిలో యు పి. కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ వ్యవహారాలలోను, రాజస్థాన్ వ్యవహారాలలోను మిస్టర్ కిద్వాయ్ పాత్రను బయట పెట్టి, సర్దార్ పటేల్ గట్టిగా విమర్శించినాడట అన్నారు. దీని ఫలితంగా తన పదవికి రాజీనామా ఇవ్వడానికి మిస్టర్ కిద్వాయ్ నిర్ణయించుకొని వుండవచ్చు. ఇప్పటికి మూడుసార్లు తన పదవికి రాజీనామా ఇవ్వడానికి మిస్టర్ కిద్వాయ్ ప్రయత్నించాడని, తుదకు ప్రధాని పండిట్ నెహ్రూకు రాజీనామా పత్రాన్ని ఆయన అందజేసినాడని తెలుస్తున్నది.

కిందట రెండుసార్లు రాజీనామా చేయడానికి యత్నించినపుడు ఆయనను పండిట్ నెహ్రూ వారించినాడని. ప్రధానికి కాకుండా మరొకరికి మిస్టర్ కిద్వాయ్ తన రాజీనామా లేఖను యిచ్చివుంటే అప్పుడే అది ఆమోదించబడివుండేదని, రెండుసార్లు ఆయన రాజీనామా లేఖను పండిట్ నెహ్రూకు యివ్వడం కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సమావేశంలోనే జరిగిందని, ఇప్పుడిక రాజీనామా విచ్చితీరాలని నిర్ణయించుకొని ఆయన పట్టుదలతున్నాడనికూడ లాబీవర్గాలలో వదంతిగా వున్నది.

సోషలిస్టులతో సంధికి మిస్టర్ కిద్వాయ్ కృషి

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు, సోషలిస్టులకు సామరస్యం చేకూర్చడానికి మిస్టర్ కిద్వాయ్ చాలా కాలంనుంచి ప్రయత్నం చేస్తున్నాడని పేర్కొన వదంతికూడా వున్నది. అంతేకాదు ఇండియా మంత్రివర్గంలో సోషలిస్టులనుచేర్చి, దానిని విస్తృతపరచడానికి కూడా ఆయన ప్రయత్నిస్తున్నట్లు వదంతులుకలవు. ఇప్పటికి ఈ విషయమై రాయబారాలు నడుస్తున్నవని, సోషలిస్టులను మంత్రివర్గంలో చేర్చుకోవాలనిగాని కూడా లేదా మంత్రివర్గాన్ని విస్తృతపరచాలనిగాని అందరూ భావించకపోవడంవల్ల ఈ రాయబారాలు అంతగా ఫలించలేదనికూడా వినికిడి.

మిస్టర్ కిద్వాయ్ అంత ఆరోగ్యంగా లేనప్పటికి కూడా నిజమే. జవహర్ వ్యవహారానికి వెళ్లడానికి ఆయన ఉద్యమించుకొని వుండవచ్చు.

ఈ రాజీనామా వార్తను మూడు వారాలక్రితం ఆ వర్కింగ్‌కమిటీ సమావేశం జరిగినవాడే తొలిసారిగా "ఆంధ్రప్రభ" ప్రచురించిన సంగతి పాఠకులకు విదితమే.

కమ్యూనిస్టులు చిన్న విద్రోహకుకూడా ముందుకు చొచ్చుకుపోయిన చాంగ్షాలో దిగిన ఒక చెపీన్ ప్రయాణీకుల విమానం ఏ చిక్కు లేకుండానే తిరిగి ప్రయాణం చేయగలిగింది.

హూనాన్ రాష్ట్రంలోని కమ్యూనిస్ట్ సేనలు తూర్పుదిశగా కియాంగ్సీ రాష్ట్రంపైపు పురోగమిస్తున్నాయి.

కన్సు రాష్ట్రంపై ద్విముఖంగా ముట్టడి

అప్పుడే రెండు నగరాలు కమ్యూనిస్టుల కైవసం

షాంగ్‌హై, ఆగష్టు 3—

జనరల్ పెంగ్‌తే నాయకత్వంలోని కమ్యూనిస్ట్ బలాలు కన్సు రాష్ట్రంపై ముట్టడి ప్రారంభించి అప్పుడే కియాంగ్సులోని రెండు ప్రధాన నగరాలను వశపరుచుకొన్నవని పీపింగ్ రేడియో నేడు ప్రకటించింది.

ఉత్తర దిశనుంచి వస్తున్న కమ్యూనిస్టుదళం కన్సు రాష్ట్రంలో 85 మైళ్ళ దూరం ముందుకు చొచ్చుకపోయి సియాన్, లాంగ్ చౌలకు మధ్య నున్న పింగ్లియాంగ్‌ను వశపరుచుకొంది. ఈ లోవుగా దక్షిణ దిశనున్న జనరల్ పెంగ్తే దళం షెన్సీ - కన్సు సరిహద్దులోని పర్వతాలను దాటి లాంగ్ చౌకు ఆగ్నేయంగా 225 మైళ్ళ దూరంలోని చిన్‌చూయిని వశపరుచుకుంది.

"ఎమెథిస్ట్" నౌక పలాయన కారణం

నౌకాధిపతి ప్రకటన

హాంగ్‌కాంగ్, ఆగష్టు 3—

యాంగ్సీ ముఖద్వారంనుంచి అతి సాహసముతో 140 మైళ్ళ దూరం ప్రయాణం చేసి తన నౌకను కమ్యూనిస్టుల నిర్బంధం నుంచి తప్పించి గొనివచ్చిన లెఫ్టినెంట్ కమాండర్ జాన్ కరెన్స్ నేడు ఒక ప్రకటనచేస్తూ ప్రయాణ సౌకర్యాలర్మన్నా బహు కష్టసాధ్యమైన చర్య అయినప్పటికి తాను సురక్షితంగా నౌకతో బయటపడడం అదృష్టమేనని అన్నాడు.

కమ్యూనిస్టులు చిన్న ప్రయాణీకుల నౌక విషయంలో చేసిన ఆరోపణ అసత్యమని, రెండడుగుల దూరంలో అది అప్పిపోయిందని కమాండర్ కెరెన్స్ అన్నాడు.

ఆరోజు కారోజు పెట్రోలు, ఆహారం తరిగిపోతూవుండడమే పలాయనానికి, తనకు బుద్ధిపుట్టిందన్నాడు కమ్యూనిస్టులతోస్థానికంగా కావలసిన సరంజాలు క్రయంచెయ్యనిచ్చినమాట వాస్తవమే నని. అయితే దారుణమైన ధరలు తీసుకున్నారని అన్నాడు.

ఆత్మరక్షణను ఆశించే కమ్యూనిస్టు కోస్తా కతన్ని దళాలపై కాల్పులు జరిపించానని కూడా ఇతడు అన్నాడు.

హాంగ్‌కాంగ్ పౌరులకు గుర్తుకార్డులు

హాంగ్‌కాంగ్, ఆగష్టు —

ఎవరో కొందరు తప్ప మిగిలిన హాంగ్‌కాంగ్ పౌరులందరుకూడా త్వరలోనే గుర్తుకార్డులకోసం తమ పేరులను నమోదు చేసుకొనగలరని తెలుస్తున్నది. ఈ సందర్భాన ఒక బిల్లు రేపు శాసనసభలో ప్రవేశపెట్టబడుతుంది.

గుర్తుకార్డులు అవసరంలేనివారు గవర్నర్, ఉపరితే అధికారరీత్యా గుర్తుకార్డులు వున్న సాయుధ బలాలలోనివారు, విదేశ ప్రయాణీకులు 12 ఏళ్ళలోపు పిల్లలు, పోలీసులు.

ఈ బిల్లు శాసనరూపం పొందిన పిదప హాంగ్‌కాంగ్‌లో ప్రవేశించేవారు ఏడు రోజులలోపుగా అధికారులకు ఈ గుర్తుకార్డులకోసం దరఖాస్తు చెయ్యాలి దరఖాస్తుదారులు తమకు కావలసిన సంతాయిషీ కోరడానికి వేలి ముద్రలు పోటోలు తీసుకొనడానికి అధికారులకు హక్కు కలదు.

షాంగ్‌హైలో బ్రిటిష్ కన్సులేట్‌పై ముట్టడి?

హాంగ్‌కాంగ్, ఆగష్టు 3—

షాంగ్‌హైలో ఒక పెద్దగుంపు నేటి సాయంత్రం 4-30 నిమిషాలకు బ్రిటిష్ కన్సులేట్ కార్యాలయాన్ని చుట్టివేశారని ఇక్కడ వదంతిగా వుంది. అయితే, ఇది ఇంకా ధ్రువపడలేదు.

నైరుతి ఆఫ్రికా సమస్యను భద్రతాసంఘం విచారించాలి

రెవరెండ్ స్కాట్ సూచన

న్యూయార్క్, ఆగష్టు 2—

దక్షిణాఫ్రికా ప్రభుత్వం తమ భూములను వశపరచుకొనడం విషయమై హెరోరాస్ తెగ ప్రజలు ఇతర ఆఫ్రికా ప్రజలు భద్రతా సంఘంలో వాదించ... అంకారం ఇవ్వాలని రెవరెండ్ మైకేల్‌స్కాట్ నేడు ఒక ప్రకటన చేశాడు.

"ఇది విత్తద్రోహం"

లియాకత్ ఆరోపణలకు మిస్టర్ హకీం అజామీ జవాబు

బొంబాయి, ఆగష్టు 1—

"పాకిస్తాన్ ప్రముఖ లందరిలోను మిస్టర్ లియాకత్ అలీఖాన్ వివరమైనడు. అటువంటివారు ఈద్ పండుగ సందర్భంలో ఇండియా ప్రభుత్వంపై విద్రోహకరమైన ఆరోపణలను చెయ్యడం అత్యంత శోచనీయం" అని బొంబాయి రాష్ట్రం జమయిత్—ఉల్—ఉలేమా కార్యదర్శి మిస్టర్ హకీం అజామీ నేడొక ప్రకటనచేశాడు

"ఏకమతస్థుల నేమై.... మా మిత్రులవలె నటిస్తూ, మాకు ... ముంచే ... రక్షించాలని ప్రార్థిస్తున్నాము" అని కూడా ఆయన అన్నాడు.

భారత రాజ్యాంగ పరిషత్తు:

గవర్నర్ల విశేషాధికారాలు

ఆందోళనకర పరిస్థితులలో కేంద్రం అనుమతి లేకుండానే సర్వాధికారాలు చెలాయించడానికి గల అధికారం రద్దు

న్యూఢిల్లీ, ఆగస్ 4—

రాష్ట్రప్రభుత్వ వ్యవస్థ భగ్నమైనప్పుడు యూనియన్ ప్రెసిడెంట్ తన విశేషాధికారాలను వినియోగించి రాష్ట్రపరిపాలన యావత్తు నిర్వహించడానికి అనువుగా ఇండియా నూతనరాజ్యాంగానికి మూడు క్లాజులు అదనంగా చేర్చడానికి డాక్టర్ అంబేడ్కార్ చేసిన ప్రతిపాదనను రాజ్యాంగపరిషత్తు నిన్ననేడు చర్చించి ఆమోదించింది.

విపత్కర పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం స్థితిగతులను గురించి యూనియన్ ప్రెసిడెంట్‌కు తెలియజేయడానికి ముందు 15 రోజులపాటు రాష్ట్ర పరిపాలనయావత్తు స్వీకరించడానికి గవర్నరుకు అధికారం కలిగిస్తూ ఇదివరలో ఆమోదింపబడిన 188 వ క్లాజును మినహాయింపు చేయాలనికూడా డాక్టర్ అంబేడ్కార్ ప్రతిపాదనలో వుంది.

గవర్నరు రిపోర్టు లేకపోయినా తదితర విధంగా తనకు తెలిసిన విషయాలనుబట్టి ప్రెసిడెంట్ రాష్ట్ర పరిపాలన యావత్తు రెండు నెలల పాటు తన స్వాధీనం చేసుకొనవచ్చు. ఆ ఫిమ్మట పార్లమెంటు ఆమోదం పొంది, మరికొంతకాలం అధికారం చెలాయించవచ్చు. ఈ అధికారం చెలాయించడానికి మూడు సంవత్సరాలపాటు, ఆరునెలల కొకదఫా తమ సమ్మతి సూచిస్తూ పార్లమెంటువారు ప్రెసిడెంట్‌కు అధికారం యిస్తారు

ఇలాంటి పరిస్థితులలో రాష్ట్ర శాసనసభ అధికారాలను కేంద్ర శాసనసభ లేక దాని అధికారం పొందినవారు నిర్వహించడం జరుగుతుంది

దీనిపై నిన్నటి సమావేశంలో నాలుగుగంటలసేపు చర్చజరిగింది. చర్చ పూర్తికాకముందే సమావేశం నేటికి వాయిదా వేయబడింది.

ఈ మూడు సూత్రాలను డాక్టర్ అంబేడ్కార్ చర్చకు ప్రతిపాదించిన వార్తను సంగ్రహంగా ఆంధ్రప్రభ నిన్ననే ప్రకటించింది. మిగతా వివరాలు నేడు ప్రచురిస్తున్నాం. —ఎడిటర్.

278 వ సూత్రానికి సభ్యులు ఆమోదించిన తరువాత డాక్టర్ అంబేడ్కార్ ప్రథమంలో ప్రతిపాదించిన మూడు కొత్త సూత్రాలపై చర్చ ప్రారంభమైంది

రాష్ట్రాలలో విపరీతవిపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు కేంద్రం తీసుకోవలసిన చర్యలకు సంబంధించిన వివరాలు ఈ సూత్రాలలో పేర్కొనబడినవి. డాక్టర్ అంబేడ్కార్ ప్రతిపాదించిన సవరణలలో 188 వ క్లాజును మినహాయించాలని కూడా వుంది 278 వ సూత్రానికి సంబంధించిన అసలు వాక్యాలను విభజించి తగు సవరణలతో ఈ మూడు నూతన సూత్రాలు తయారుచేయబడినవి.

ఈ మూడు నూతన సూత్రాలలోను 277 (ఎ) సూత్రం ప్రకారం ప్రతిరాష్ట్రానికి దురాక్రమణ ప్రమాదం, అంతఃకల్లోలప్రమాదం లేకుండాచేసి రాజ్యాంగ నిబంధనలప్రకారం పరిపాలన జరిగేటట్లు చూడడం కేంద్రంయొక్క బాధ్యత అని పేర్కొనబడింది.

రెండవ సూత్రం ప్రకారం అంటే సవరించబడిన అసలు 278 వ సూత్రం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థ విచ్ఛిన్నమైనప్పుడు కేంద్రం తీసుకోవలసినచర్యలు వివరింపబడినవి ఇందులో హైకోర్టు అధికారాలు మినహా మిగతా అధికారాలను ప్రెసిడెంట్ తగువిధంగా చెలాయించవచ్చు.

పిమ్మట డాక్టర్ అంబేడ్కార్‌తాను ప్రతిపాదించిన సవరణలు, అసలు క్లాజులలో మార్పులు చేయడానికిగల కారణాలను వివరించారు.

గవర్నరు బాధ్యత

276,278 (ఎ) సూత్రాలను గురించి ప్రస్తావిస్తూ అసలు సూత్రాన్ని రెండుగా విభజించి కొన్ని మార్పులతో సవరణగా తాను ప్రతిపాదించానని అంటూ యిలా అన్నాడు

ఇందుకో మొదటిమార్పు గవర్నరు దగ్గర నుంచి వచ్చిన రిపోర్టునుబట్టి లేదా మరో విధంగాను ప్రెసిడెంటు తగు చర్య తీసుకోవడం అసలు క్లాజులో మరొక విధంగా అనే మాట లేదు. 278 వ క్లాజు ప్రకారం ... శాంతి భద్రత రక్షణ కేంద్రం ... గవర్నరు దగ్గరనుంచి ... మీద ఆధారపడి ప్రెసిడెంటు ... వివరాలు పూర్తిగా ... ఆ రాష్ట్ర ...

ఆ రోజు కాను కలుగజేసికోవడం అవసరమని ప్రెసిడెంటు భావించవచ్చు. గనుక "మరొకవిధంగా" అన్నమాట చేర్చవలసినఅవసరం ఏర్పడింది."

'ఇంక రెండవమార్పు ఏమంటే శాసన నిర్మాణాధికారం, పార్లమెంటునే ఆ దేశంప బడినవారు చెలాయించడానికి అవకాశం కలిగించడం అసలు క్లాజులో ఈ అధికారం పార్లమెంటు మాత్రమే నిర్వహించాలని పేర్కొన బడింది శాసన సభలు రద్దుచేయబడిన రాష్ట్రాలకు సంబంధించిన వ్యవహారాలపై చట్టాలు చేయడానికి పార్లమెంటుకు తీరిక లేకుండా పోవచ్చును గనక ఈ మార్పు అవసరమైంది."

"మరొక ముఖ్యమైన మార్పు ఏమంటే, రాష్ట్రంలో సర్వాధికారాలు రెండునెలలమాత్రమే కేంద్రం స్వాధీనంలో వుంటవి. అసలు క్లాజులో ఈ కాలపరిమితి ఆరునెలలు అని వున్నది. ఈ రెండునెలల అనంతరంకూడా రాష్ట్రంలో విపత్కర పరిస్థితులు వున్నసందర్భంలో సర్వాధికారాలను కేంద్రం మరి కొంతకాలం చలాయించడానికి తీర్మానంద్వారా పార్లమెంటు ఆమోదించాలి. అప్పుడు మరి ఆరునెలలు కేంద్రాధికారం వుంటుంది. మరికొంతకాలపరిమితి కావాలంటే తిరిగి పార్లమెంటు ఆమోదం పొందాలి కూడా. ఈ విధంగా మూడుసంవత్సరాలు ఒక రాష్ట్రంలో కేంద్రం అధికారం చలాయించవచ్చు ఆ తదుపరి కేంద్రానికిగాని, పార్లమెంటుకుగాని ఇంక యిలా చేయడానికి వీలుండదు"

"278 (ఎ) సూత్రంప్రకారం రాష్ట్రంలో శాసన నిర్మాణాధికారాన్ని యూనియన్ ప్రెసిడెంటుకుగాని, లేదా మరితర అధికారవర్గానికిగాని పార్లమెంటు అప్పగింత పెట్టవచ్చు బడ్జెట్‌ను కూడా ఆమోదింపచేయవచ్చు కేంద్ర అసెంబ్లీ సమావేశంలో లేనప్పుడు ఒక రాష్ట్ర ప్రభుత్వంకింద కొంతసొమ్మును వ్యయంచేయడానికి కూడా ప్రెసిడెంటుకు అధికారంవుంటుంది. కాని చివరకు ఈ మొత్తానికి పార్లమెంటు సమ్మతి తీసుకోవాలి కేంద్రపార్లమెంటు సమావేశాలు జరగని సందర్భంలో కేంద్రం ఆజమాయిషీకింద వున్న రాష్ట్రీయ పరిపాలనకు కావలసిన ఆర్డినెన్సు అనుకూలా ప్రెసిడెంట్ జారీచేయడానికి అధికారం వుంటుంది రాష్ట్రపరిపాలనా సౌష్ఠవం దృష్ట్యా ఈ అధికారం ప్రెసిడెంటుకు వుండటం అత్యవసరంకూడా"

శ్రీ కామత్ సవరణ

పిమ్మట శ్రీ హెచ్ వి. కామత్ మాట్లాడుతూ 277 (ఎ) సూత్రానికి తన వ్యతిరేకాన్ని తెలియజేశాడు రాష్ట్రీయ స్వపరిపాలనాధికారాన్ని అది కుంచింపచేయగలదని విమర్శించాడు. 'శాంతిభద్రతల సంరక్షణ బాధ్యత" రాష్ట్ర ప్రభుత్వాలవిధులలో చేర్చబడిన సంగతిని సభ్యులకు గుర్తుచేశాడు. అంతఃకలహం పేరుతో కేంద్రం తన అధికారాన్ని రాష్ట్రాలపై చెలాయించడానికి యిది అవకాశం కలిగిస్తున్నదని అంటూ "అంతఃకలహం" అన్నమాటకు బదులు "అంతఃకల్లోలం" అనే సవరించాలని సూచించాడు.

రాష్ట్రప్రభుత్వ వ్యవస్థ విచ్ఛిన్నమైనప్పుడు కేంద్రం తీసుకొనదగు చర్యలను వివరిస్తున్న 278 వ క్లాజును కూడా శ్రీ కామత్ వ్యతిరేకించాడు. రాష్ట్రాలలో గవర్నర్లను ప్రెసిడెంటు నామినేట్ చేయగలడని, అలాంటప్పుడు గవర్నరు రిపోర్టు లేనప్పటికి రాష్ట్ర పరిపాలనాధికారాలను ప్రెసిడెంటు వశంచేసుకోనవచ్చుననే నిబంధన చేర్చడంవలన తన నామినీ మీదనే ప్రెసిడెంటుకు విశ్వాసం వుండదని భావించ... అని ... తన చిత్తం వచ్చినట్టు ... ప్రెసిడెంట్ సిద్ధించడానికి ... ప్రమాదకరమని ... ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా కూడా శ్రీ కామత్ విమర్శను అంగీకరిస్తూ

1935 నాటి ఇండియా గవర్నమెంటు ఆక్టులోని 93 వ సెక్షన్‌కు, ఈ 278 సూత్రానికి ఏవిధమైన భేదంలేదని అన్నాడు.

కల్నల్ డి. హెచ్. జైదీ శ్రీ కామత్ సవరణలను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్యానికి కూడా కొన్ని హద్దులున్నవని గుర్తించాలి అన్నాడు. శ్రీ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ శ్రీ కామత్ సవరణలనుబలపరచాడు. అయితే 277(ఎ) సూత్రాన్ని సవరించ వలసిన అవసరంలేదని వివరించాడు శ్రీ రాజాబహదూర్ మాట్లాడుతూ ప్రజాస్వామిక సిద్ధాంతాల రక్షణకే డాక్టర్ అంబేడ్కార్ ఈ సవరణలను ప్రతిపాదించారని అన్నాడు.

శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, డాక్టర్ అంబేడ్కార్ సవరణలను బలపరుస్తూ రాజ్యాంగ సూత్రాల ప్రకారం ప్రజా స్వామిక పద్ధతిలో రాష్ట్రప్రభుత్వం వ్యవహరించినంతవరకు కేంద్రం ఏవిధంగానూ కలుగజేసుకొనలేదని కలుగజేసుకొనదని అన్నాడు. రాష్ట్రీయ స్వపరిపాలనాధికారాన్ని పూర్తిగా గుర్తించిన అమెరికా రాజ్యాంగంలోకూడా ఇలాంటి అధికారాలు కేంద్రానికి యివ్వబడినవని తెలియజేశాడు.

ప్రెసిడెంటుకు వున్న ఈ అధికారాలను దృష్టిలోవుంచుకొనిరాష్ట్రప్రభుత్వంప్రతినిధులేగాక వివిధప్రాంతాల పార్లమెంటు సభ్యులు ఎంతో అప్రమత్తతతో వ్యవహరించగల అవకాశంవుంటుందని అన్నాడు.

బాధ్యతాయుత ప్రభుత్వంలో, వయోజన వయోజనాధికారంతో వచ్చిన ప్రజా ప్రతినిధుల పరిపాలనకు కొన్ని హద్దులు నిర్ణయించడం ఆనేది ప్రతిదేశ రాజ్యాంగంలోను పేర్కొనబడివుందని తెలియజేశారు

శ్రీ వి. ఎమ్ గుప్తా మాట్లాడుతూ దేశవక్షస్థ

అనుబట్టి యిలాంటి అధికారాలు కేంద్రానికి వున్నా వాటిని అమలుజరపవలసిన అవసరం ఏర్పడకుండా చూడాలని అన్నారు. శ్రీ తే నంతానం మాట్లాడుతూ ఇండియా గవర్నమెంట్ ఆక్టులోని 93 వ సెక్షన్ ప్రకారం రాష్ట్రపరిపాలన గవర్నర్ స్వాధీనం చేసుకొనడానికి వీలుండేదని, కాని ఈ సూత్రం ప్రకారం ప్రజాప్రతినిధులలోకూడా కేంద్ర మంత్రివర్గానికి పార్లమెంటుకు ఈ అధికారాలు అప్పగింత పెట్టడంలో ప్రమాదం ఏమాత్రంలేదని పేర్కొన్నారు.

పండిట్ కుంజ్రూ డాక్టర్ అంబేడ్కార్ సవరణకు వ్యతిరేకిస్తూ రాష్ట్ర రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి 188 వ క్లాజులో గవర్నర్లకు యిచ్చిన అధికారాలను రద్దుచేసినందుకు తన ఎంతో సాన్ని తెలియజేశారు. ఆందోళనకర పరిస్థితులనుంచి రక్షించడానికే గాకుండా సక్రమ పరిపాలన నెలకొల్పాలనికూడా రాజ్యాంగ రచనా సంఘంవారు ఇలాంటి సూత్రాలను తయారుచేస్తున్నారని తాను భావిస్తున్నానని తెలియజేశారు ఇలాంటి అధికారాలు కేంద్రానికి వుండటంవలన రాష్ట్ర ప్రజానీకంలో ఒక వర్గం పదే పదే తమను అప్పటి రాష్ట్ర మంత్రివర్గం బారినుంచి కాపాడవలసిందని, కేంద్రానికి విజ్ఞప్తులు చేయడానికి అవకాశం వుంటుందని ఇలాంటి అవకాశం ప్రజానీకానికి కలగజేయడంలో ప్రమాదాలు వున్నవని హెచ్చరిక చేశాడు 93 వ సెక్షన్ అధికారాలను బ్రిటిష్‌ప్రభుత్వం చెలాయించడంలో రాజకీయోద్దేశ్యం ముఖ్యంగా వుండేదని, ప్రజలకు రాష్ట్రప్రభుత్వం స్వపరిపాలనాధికారం సిద్ధింపచేయకుండా వుండటానికే అది వుద్దేశింపబడిందని, ఈనాడు ప్రజా ప్రతినిధులు పరిపాలన చేస్తున్నప్పుడు తిరిగి అలాంటి అధికారాలు చెలాయించబూనడం ఉచితంకాదని ఉద్ఘాటించారు ఆదిగాక రాజకీయ దృక్పథంలో తమ పరిపాలన బాధ్యత తమ మీదే అధికంగావుందని ప్రజలు గుర్తించేట్టు చేయడం ప్రభుత్వం బాధ్యత అని అన్నాడు.

శ్రీ కృష్ణస్వామి భారతి మాట్లాడుతూ గవర్నర్ల అధికారాలను తగ్గించడానికి తన వ్యతిరేకాన్ని తెలియజేశారు. మిస్టర్ నజీరుద్దీన్ అహ్మద్ మాట్లాడుతూ పదేపదేరాజ్యాంగరచనాసంఘంవారు సవరణలు ప్రతిపాదించడం చూడగా వారు "ముందు చూపు లేకుండా వ్యవహరిస్తున్నారని భావించడానికి వీలు కలుగుతున్నదని" విమర్శించారు. ఈ సూత్రాల ప్రకారం కేంద్రం అనవసరంగా రాష్ట్రవ్యవహారాలు జోక్యంకలగజేసుకుంటే తన ప్రతిఘటను కోల్పోగలదని అన్నాడు.

ఈయన ఉపన్యాసం ముగింపు కాకముందే చర్చనేటికి వాయిదా పడింది.

నేటి సమావేశం ప్రారంభమైనప్పుడు డాక్టర్ నజీరుద్దీన్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రాలలో ప్రెసిడెంట్ విశేషాధి కారాలను ఉపయోగించడానికి తన వ్యతిరేకాన్ని తెలియజేశారు ఇలాంటి అధికారాల వలన ప్రెసిడెంట్ డిక్టేటర్‌గా వ్యవహరించడానికి వీలు కలిగిస్తుందని హెచ్చరిక చేశారు.

పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవా మాట్లాడుతూ 188 వ సూత్రం మినహాయింపుకు తన ఆమోదం తెలియజేశారు. ప్రెసిడెంట్ విశేషాధి కారాలను

తెహరీ-ఘర్వాల్ మాజీ మహరాజా

రాజకీయాలలో ప్రవేశించి భాషారాష్ట్ర నిర్మాణానికి కృషి చేయగలడట

నరేంద్రనగర్, ఆగష్టు 3—

రాజకీయరంగంలో ప్రవేశించి, ఘర్వాల్ ప్రజానీకానికి తన శక్తికొలది సేవచేయగలనని నేడు తెహరీ-ఘర్వాల్ మాజీ మహారాజా ప్రకటించాడు.

దేరాడూన్ జిల్లాకు, దాని పరిసర ప్రాంతాలను తెహరీ-ఘర్వాల్‌లో విలీనంచేసి, భాషాప్రయుక్తరాష్ట్రాన్ని నిర్మించడంద్వారా రెండు గర్వాలుల సమైక్యతకు కృషిచేయుటం తన ఆశయమనికూడా ఎందర్భంలో మాజీ మహారాజా అన్నాడు

అతి ప్రాచీనమైన ఈ సంస్థానం ఆగష్టు ఒకటవతేదీనే యు పి లో విలీనమైన సంగతి "ఆంధ్రప్రభ" వాఠకులకు విదితమే

రాష్ట్రాలలో చెలాయించడానికి తన సమ్మతిని తెలియజేశారు

ఇంతలో అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ కలగజేసుకొని యిప్పటికి ఈ క్లాజును గురించి నాలుగు గంటల 20 నిముషాలు చర్చ జరిగిందనే విషయాన్ని సభ్యులు గుర్తించాలని హెచ్చరిక చేశాడు.

శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వానికి విశేషాధి కారాలు వుండవలసిందే నని అన్నాడు. శ్రీ అల్గురాయ్ శాస్త్రి మాట్లాడుతూ 1935 నాటి ఇండియా ఆక్టును రాజ్యాంగ రచనా సంఘంవారు ఒక బైబిల్‌గా వాడుకున్నారని విమర్శించాడు. రాష్ట్ర గవర్నర్లను అయ్యావార్లనూ ప్రెసిడెంట్ ఏజెంట్‌గా తయారు చేస్తున్నారని విమర్శించాడు. ఇలాంటి సవరణలపై అవసరమైన చర్చ లేకుండా నూతన రాజ్యాంగాన్ని వెంటనే ఆమోదించ దానికి అవకాశం కలిగించాలని అన్నాడు.

పిమ్మట డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఈ సూత్రంపై తర్వాత సభ్యులు అంగీకరిస్తారా? అని ప్రశ్నించాడు. ఈ క్లాజులపై చర్చ ముగించడానికి సభ్యులు సమ్మతించారు.

పిమ్మట డాక్టర్ అంబేడ్కార్ ప్రతిపాదించిన మూడు అదనపు క్లాజులకు సభవారు ఆమోదించారు.

చర్చలో డాక్టర్. పట్టాభిసీతారామయ్య మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాలకోసం ఈ అధికారాలను ఏ కేంద్ర ప్రభుత్వమైన ఉపయోగించదని తాను విశ్వసించడంలేదని అన్నాడు. అయితే ఈ అధికారాలు వున్నా ప్రెసిడెంట్ వాటిని ఉపయోగించడని అంతా విశ్వసించాలని అన్నాడు.

అహమ్మదాబాదు మిల్లులలో గల సరుకు నిల్వలను పాకిస్తాన్ వర్తకులు కొని తీసుకపోతున్నారు. ఆగష్టు 3 వ తేదీ ఒక్కరోజునే 60 లక్షల రూపాయిల విలువగల 5,000 బేళ్ళను వారు ఖరీదుచేశారు.

తప్పించుకోనండి



ఆ దుర్గా అనవసర వ్యయం

తప్పించుకొనండి. రైలుమీద పంపే సామాన్లు దెబ్బతినటంవల్ల, పోవటంవల్ల, ప్రజలకూ, రైల్వేలకూ చాల అనవసర వ్యయప్రయాసలు కలుగుతున్నవి. సామాన్లను బందోబస్తుగా ప్యాక్ చేసి, వాటికి స్పష్టంగా లేబిల్ వేసి, మార్కు చేస్తే అవి రవాణాలో దెబ్బలు తినటం, పోవటం తప్పుతుంది. సామాన్లు పంపేవారికీ అవి చేరవలసినవారికీ ఆదుర్దా తప్పుతుంది. రైల్వేలకు, ఇలాంటి నష్టపరిహారపు క్లెయిముల క్రింద ఏటేటా చెల్లిస్తున్న రెండుకోట్ల రూపాయిలు కలిసిరావటానికి వీలవుతుంది.

మీ సామాన్లకు ప్యాక్ లేబిల్ మార్కు శ్రద్ధ ఇవ్వండి

భారత ప్రభుత్వపు రైల్వేలచే ప్రకటింపబడినది

బర్మా చిక్కులు ఆరునెలలలో తొలగి పోవడం తథ్యం

విదేశాంగ మంత్రి మాంగ్ ప్రకటన

కలకత్తా, ఆగస్టు 3—

బర్మా చిక్కులు ఆరుమాసాలలో తొలగిపోగలవని, 1950 జనవరిలో సాధారణ ఎన్నికలు జరగగలవని, లండన్, అమెరికాలకు బయలుదేరి వెళుతున్న బర్మన్ విదేశాంగ మంత్రి యు మాంగ్ నేడు అన్నారు.

చైనానుంచి బర్మాలో కమ్యూనిస్టులు ప్రవేశించే ప్రమాదంలేదని, బర్మాలో కమ్యూనిస్టులు ప్రజలపై తమ బలగం పట్టుకుని చాలమట్టుకు కోల్పోయినారని, కరెన్‌లు, కమ్యూనిస్టులుకూడా తమ అధీనంలోగల భాగాలను విశేషంగా వదులుకోవలసివచ్చిందనీకూడా యు-ఇ-మాంగ్ అన్నారు.

పరిస్థితులు ఇప్పుడు చాలావరకు స్థిమిత పడినందున బర్మా విదేశాలనుంచి స్వల్పసహాయం మాత్రమే కోరవచ్చునని కూడా ఈయన అన్నారు.

ఇండియా ప్రధానితో రోయెన్ సమావేశం

ఇండొనీసియాలోని డచ్ ప్రతినిధివర్గ నాయకుడు

బటేవియా, ఆగస్టు 2—

ఇండొనీసియాలోని డచ్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ వాన్ హెర్మన్ వాన్ రోయెన్ హాలెండుకు తిరిగివెళుతూ న్యూఢిల్లీలో ఒకరోజు ఆగినప్పుడు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకొంటారని తెలుస్తున్నది.

డాక్టర్ రోయెన్ గురువారంనాడు విమానంలో బయలుదేరుతాడు "ఇండియా ప్రధానిని కలుసుకొనడానికి నేను ఎంతో ఉత్సాహిస్తున్నా"నని ఈయన అన్నారు.

ఇండియా, అమెరికాల మధ్య మిత్రత్వసంధి

సంప్రతింపులు సాగుతున్నవని విజయలక్ష్మి పండిట్ ప్రకటన

న్యూయార్కు, ఆగస్టు 2—

అమెరికాతో వాణిజ్యంనెరపే భారతీయ వర్తకులు ప్రస్తుతం ఎదుర్కొనవలసి వస్తున్న ప్రతిబంధకాలను తొలగించే నిమిత్తం అమెరికాతో మిత్రత్వ వాణిజ్యసంధిని చేసుకోడానికి సంప్రతింపులు జరుగుతున్నవని, ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడిక్కడ విశదం చేసింది.

జర్మనీకి త్వరలోనే అమెరికన్ జెట్ విమాన దళం

బెర్లిన్, ఆగస్టు 2—

జర్మనీలో వనతుగల పాతరకం విమానాల సంఖ్య తగ్గించక యథాతథంగా వుంచడమే గాక, ఒక జెట్ విమానదళాన్ని కూడా అమెరికా త్వరలోనే పంపగలదని నేడు ఇక్కడకు వచ్చిన అమెరికన్ వైమానికదళ జనరల్ వాండెన్ బర్గ్, జనరల్ ఓమర్ బ్రాడ్లీలు వెల్లడించారు.

అమెరికా జనాభా దాదాపు 15 కోట్లు

వాషింగ్టన్, ఆగస్టు 3—

విదేశాలలో ఉన్న సాయుధ సైనికులతోసహా 1949 జూన్ 19 వ తేదీనాటికి అమెరికా జనాభా 14,89,02,000 అని అమెరికా సెన్సస్ బ్యూరో ప్రకటించింది.

ఈ కొత్త లెక్కలవల్ల అమెరికా జనాభాలో నూటికి దాదాపు ఎనిమిదువంతులు పెరిగినట్టు రుజువైందని జనాభా లెక్కల ఉద్యోగులు అన్నారు. 1940 ఏప్రిల్ 1 వ తేదీనాటికి అమెరికాలో 14 16 69 275 మంది పేర్లు జనాభా లెక్కలలో నమోదు చేయబడినవి.

బొంబాయి పత్రికలపై ప్రభుత్వం నిషేధాజ్ఞ

చెల్లనేరదని బొంబాయి హైకోర్టులో పిటిషన్

బొంబాయి ఆగస్టు 2—

"క్రాస్‌రోడ్స్" పత్రికను జూలై 23 వ తేదీ నుంచి మూడు మాసాలపాటు ప్రచురించరాదని బొంబాయి ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు చెల్లనేరదని ఆపత్రికా సంపాదకుడు రమేశ్ థాపర్ బొంబాయి హైకోర్టులో నేడు దాఖలు చేసిన పిటిషన్ను జస్టిస్ కోయాజీ అంగీకరించారు.

ఈ కేసు విచారణ ఆగస్టు 19 వ తేదీన జరుగనున్నది. ఈలోగా ఈ ఉత్తరువును ఎందుకు రద్దు చేయరాదో వివరించవలసిందని జస్టిస్ కోయాజీ బొంబాయి ప్రభుత్వానికి ఒక నోటీసు జారీచేశారు.

ఈ పిటిషన్‌పై తీర్పు అయ్యేవరకు తాత్కాలికంగా ఇంజంక్షన్ ఉత్తరువులో ఎందుకు జారీ చేయకూడదో తెలుపవలసిందని కూడా బొంబాయి ప్రభుత్వానికి జడ్జి మరొక నోటీసు జారీచేశారు. ఈ సంగతి ఆగస్టు 4 వ తేదీని విచారణకు వస్తుంది.

గంగాధర దండ్వాటే

గ్వాలియర్, ఆగస్టు 3—

గాంధీ హత్యాభియోగంలో ఆరువేయబడ్డ గంగాధర శకారం దండ్వాటేను నేడు పోలీసులు ఇండోర్‌కు తీసుకు వెళ్ళారు.

ఈద్ పండుగ సందర్భంలో ఇండియా ప్రభుత్వ విద్యాశాఖా మంత్రి మౌలానా ఆజాద్ చేసిన విందులో ముస్లిం నాయకులను అభినందిస్తున్న గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు

రష్యా ఉపగ్రహ రాజ్యాలకు బ్రిటన్ ఆక్షేపణ

శాంతి సంధిషరతులకు భిన్నంగా వర్తించిన సందర్భంలో

లండన్, ఆగస్టు 2—

బల్గేరియా, హంగరీ, రుమేనియాలు తమ శాంతి ఒడంబడికల షరతులకు భిన్నంగా వర్తించినట్లు జరిగిన ఆరోపణల విచారణకు ఆ ప్రభుత్వాలు విచారణసంఘాలను నియమించాలని సూచిస్తూ బ్రిటన్ పంపిన సందేశం వివరాలు నేడు ప్రకటించబడినవి.

ఈ సందేశాలను సోఫియా, బుడాపెస్ట్, బుకారెస్ట్‌లలోని బ్రిటిష్ రాయబారులు ఆయా దేశాల ప్రభుత్వాలకు నేడు అందజేశారు.

ఈ మూడు దేశాలుకూడా శాంతి ఒడంబడికలలోని మానవ స్వత్వాలకు సంబంధించిన క్లాజులకు విరుద్ధంగా వ్యవహరించినవనీ, హంగరీలో కార్డినల్ మిండ్సెంటీ, రుమేనియాలో జారియన్ మానియా, బల్గేరియాలో డాక్టర్ నికోలా పెట్కోవ్‌లకు విధించబడిన శిక్షలు వీటికి తార్కాణాలనీ బ్రిటన్, అమెరికాలు రెండూ ఇదవరకే ఆరోపణలు చేశాయి.

సార్ రాష్ట్రానికి స్వపరిపాలన

ఫ్రాన్సు తీవ్రకృషి

మాస్కో, ఆగస్టు 2—

గనుల కార్మికుల యూనియనుల కొత్త అంతర్జాతీయ సంస్థ అన్ని దేశాల కార్మికుల సమైక్యాన్ని సాధించడానికి, శాంతిని నెలకొల్పడానికి యత్నించగలదని ఆ సంస్థ కార్యవర్గం ఉపాధ్యక్షుడు మిస్టర్ స్టెగ్లెయిట్సెవ్ నేడు అన్నట్లు సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

ఫ్లారెన్సులో జరిగిన ఈసంస్థ సమావేశంనుంచే మిస్టర్ జెయిట్సెవ్ మాస్కోకు తిరిగివచ్చారు.

ఈ సంస్థ ప్రధాన కార్యాలయం బెల్జియంలో వుండగలదని, రష్యా, ఫ్రాన్సు, ఇటలీ, లగ్జెంబర్గ్, పోలెండ్, జర్మనీ, యూగోస్లావియా, లాటిన్ అమెరికా రాజ్యాలు, ఆఫ్రికా, చైనా, ఇండియాలలోని గనుల కార్మికులకు ప్రాతినిధ్యం వహించగలదని ఈయన అన్నారు.

బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం పద్ధతులు

భారత ప్రభుత్వ ప్రతినిధులు తెలుసుకోడానికై ఏర్పాట్లు

లండన్, ఆగస్టు 3—

లండన్‌లో ఇండియన్ హైకమిషనర్ వి. కె. కృష్ణమీనన్ బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంలో దేశాంగశాఖామంత్రి మిస్టర్ మెక్‌నీల్‌ను సంప్రతించుటకై కలుసుకున్నారు.

విదేశాంగ కార్యాలయంతో కృష్ణమీనన్ వరుసగా సంప్రతింపులు జరుపుతున్నారు. మెక్‌నీల్‌తో ఈయన సమావేశానికి అధికారులు ప్రత్యేక ప్రాధాన్యం యివ్వడంలేదు.

బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ఏవిధంగా పనిచేస్తుందో నవభారత రాజకీయవేత్తలు తెలుసుకోవడానికి ఏర్పాటుచేసే నిమిత్తం కృష్ణమీనన్ పై సమావేశం జరిపినట్లు తెలుస్తున్నది.

యు. పి. జమీందారుల మహాసభ

జమీందారీ బిల్లును గురించి చర్చ

లక్నో, ఆగస్టు 3—

యు. పి. ప్రభుత్వం తలపెట్టిన జమీందారీల రద్దు బిల్లును గురించి చర్చించడంకోసం సెప్టెంబర్ 3, 4 తేదీలలో పండిట్ రామనాథ్ కుంజ్రూ అధ్యక్షతను జరుగనున్నది. యు. పి. అసెంబ్లీలో జమీందారీ పార్టీనాయకుడు శ్రీ జగన్నాథ్ బక్ష్‌సింగ్ ఈ మహాసభను ప్రారంభిస్తారు.

న్యూఢిల్లీ కాంగ్రెస్ కమిటీచే సత్యాగ్రహం: సెప్టెంబరు 1 వ తేదీనుంచి ప్రారంభించడానికి నిర్ణయం

మద్యపాన విక్రయానికి కొత్తగా రెండు హోటళ్ళకు లైసెన్సులను మంజూరు చెయ్యడంపట్ల అసమ్మతి

న్యూఢిల్లీ, ఆగస్టు 3—

న్యూఢిల్లీ కాంగ్రెస్ కమిటీవారు నిన్నరాత్రి తీవ్రంగా చర్చలు జరిపిన పిమ్మట, మద్యపానీయాలను అమ్మడానికి కొత్తలైసెన్సులు యివ్వడంపట్ల అసమ్మతితో సెప్టెంబరు 1 వ తేదీనుంచి న్యూఢిల్లీలో సత్యాగ్రహం ప్రారంభించడానికి తీర్మానించారు.

న్యూఢిల్లీ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గంవారు గత ఏప్రిల్ నెలలో సమావేశమైనప్పుడు ఢిల్లీ ప్రభుత్వం మద్యపాన నిషేధ విధానాన్ని పాటిస్తూ, రెండు న్యూఢిల్లీ హోటళ్ళకు మద్యపాన విక్రయానికై స్థానికప్రభుత్వం లైసెన్సులు యివ్వడం పట్ల అసమ్మతి తెల్పారు.

న్యూఢిల్లీ కాంగ్రెస్ కార్యవర్గం ప్రతినిధి పత్రికావిలేఖరులతో క్రిందివిధంగా అన్నారు:

'న్యూఢిల్లీ కాంగ్రెస్ కమిటీ సిఫారసులను, మునిసిపల్ కమిటీ సిఫారసులను స్థానికాధికారులు బుట్ట దాఖలాచేశారు.'

ఇండియాలో నౌకా నిర్మాణ సంస్థలు

ప్రభుత్వ ప్రణాళిక పూర్తిగా అమలుజరిగే అవకాశాలు లేవట

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

ఇండియా ప్రభుత్వం ఈ ఏడాది మూడు నౌకా నిర్మాణ సంస్థలను స్థాపించ దలచుకున్నది కాని ఏదో ఒక్క సంస్థ మినహా మిగతా రెండింటి స్థాపనకు సంబంధించినంతవరకు గణనీయమైన కృషి ఏమీ జరగలేదని చెప్పవలసివున్నది. ఇందుకు కారణం విదేశాలతో వ్యాపారానుభవంవుండి తగు పెట్టుబడి పెట్టగల దక్షులైన మేనేజింగ్ ఏజెంట్లు ఎవ్వరూ ఇంతవరకు లభ్యం కాకపోవడమేనని అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు.

ఒక్కొక్కదానికి పదికోట్ల రూపాయల పెట్టుబడితో మొత్తం మూడు కార్పొరేషన్లను స్థాపించడానికి ఒక ప్రణాళికను ఇండియా ప్రభుత్వం గత సంవత్సరం ఆమోదించింది. ఆ సందర్భంలో ఇండియా ఎరసముద్రం, ఈజిప్టు, చైనా, జపాన్, ఆస్ట్రేలియా మార్గాలలో ఓడలు నడిపే మొదటి సంస్థకు మేనేజింగ్ ఏజెంట్లుగా సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీని నియమించాలని ఇండియా ప్రభుత్వం నిశ్చయించుకొన్నది.

అయితే ఈ సంస్థను స్థాపించడానికి అయ్యే మొత్తం పెట్టుబడిలో ఇండియాప్రభుత్వం వాటా 51 వంతులు, మేనేజింగ్ ఏజెంట్స్ 26 వంతులు, మిగతా 23 వంతులు ప్రజలదగ్గర నుంచి వాటాలు వసూలు చెయ్యాలని, ప్రజలు కొనగా మిగిలిన వాటాలను సైతం ప్రభుత్వమే కొనాలని నిశ్చయించబడింది.

ఇందులో మొదటిసంస్థ సంస్థాపనకు సంబంధించినంతవరకు మేనేజింగ్ ఏజెన్సీని నిర్ధారించడంలో కొన్ని ఏర్పాటులు ఇంకా జరుగవలసివున్నది. మిగిలిన రెండు సంస్థలకు మేనేజింగ్ ఏజెన్సీలను నియమించడంకోసం ప్రభుత్వం ఇతర నౌకా సంస్థలతో రాయబారాలు జరుపుతున్నది.

ఈ కొత్త సంస్థలకు ఇతర సముద్రాలపై రహదారి హక్కులు ఇవ్వబడగలవని తెలుస్తున్నది. అయితే మొదట్లో రెండున్నరకోట్లరూపాయలు పెట్టుబడిపెట్టగల అనుభవజ్ఞులు ఎవ్వరూ దొరకడంలేదు.

పరిస్థితి ఇలా వుండగా బ్రిటన్, అమెరికా దేశాలనుంచి ఒక్కొక్క సంస్థకు 8 నౌకల చొప్పున మొత్తం మూడింటికి 8 నౌకలను కొనడానికి ఇండియా ప్రభుత్వం తీవ్రమైన సన్నాహాలను చేస్తున్నది. ఇంతవరకు రెండు ఓడలను ఖరీదు చెయ్యడం జరిగింది. కాని [illegible] మరికొన్ని ఓడలను కొనడానికి వీలులేక పోయిందని తెలుస్తున్నది.

అక్టోబర్‌లో అమెరికాలో పండిట్ నెహ్రూ పర్యటన

ఇండియా రాయబారి కార్యాలయానికి ఆహ్వానాల పరంపర

న్యూయార్కు, ఆగస్టు 2—

అక్టోబర్‌లో పండిట్ నెహ్రూ అమెరికా రానున్నాడని ప్రకటించబడడంతోనే వివిధ కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా కోరుతూ ఆయనను ఆహ్వానిస్తూ, పర్యటన కార్యక్రమానికి సంబంధించిన వివరాలను కోరుతూ అనేకమంది అధికార, అనధికార ప్రముఖులు ఆయన పేర వ్రాసిన లేఖలు వాషింగ్టన్‌లోని ఇండియా రాయబారి కార్యాలయానికి అసంఖ్యాకంగా వచ్చి పడుతున్నవని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడిక్కడ విశదం చేసింది.

ఈలేఖల నన్నిటినిపరిశీలించి శ్రద్ధగాపరిశీలించి ఒక సమగ్రమైన కార్యక్రమాన్ని తయారు చేస్తున్నామని, అదిపూర్తికాగానే దానిని పండిట్ నెహ్రూ ఆమోదం కొరకు సమర్పిస్తానని, ఇంతటి నుంచి తాను ఇదివరకు కంటె ఎక్కువ కాలం న్యూయార్కులోనే గడవ గలనని కూడా ఆమె తెలియజేసింది.

గ్రీస్‌కు అమెరికా సహాయం

ఏమాత్రం తగ్గినా విరుద్ధ ఫలితాలు తప్పక పోవచ్చు

గ్రాడీ హెచ్చరిక

వాషింగ్టన్, ఆగస్టు 2—

గ్రీస్‌లోని అమెరికన్ రాయబారి మిస్టర్ హెన్రీ గ్రాడీ నేడు సెనేట్ విదేశ వ్యవహారాల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ గ్రీస్‌కు చేస్తున్న సైనిక సహాయాన్ని కనక అమెరికా ఏ పరిస్థితిలో నైనా తగ్గించే పక్షంలో అది గ్రీక్‌సైన్యం ఉత్సాహాన్ని విశేషంగా తగ్గించి వేయగలదని హెచ్చరించాడు.

అమెరికా సహాయం చెయ్యకుండా వున్నట్లయితే గ్రీక్ ఆర్థిక వ్యవస్థ ఏనాడో శిథిలమై [illegible] కమ్యూనిస్టు ప్రభుత్వ స్థాపనకై చేస్తున్న ప్రయత్నాల ప్రతిఘటన తగ్గుమైపోయివుండేదని కూడా మిస్టర్ గ్రాడీ అన్నాడు.

గ్రీస్‌లో క్రిందటి సంవత్సరం 30,000 మంది గెరిల్లాలు వుండేవారని, వారి సంఖ్య ఇప్పుడు 18,000 కు తగ్గిపోయిందని కూడా మిస్టర్ గ్రాడీ అన్నాడు.

సికిందరాబాదు ఆగస్టు 3—

హైదరాబాదు మిలిటరీ ప్రభుత్వ [illegible] నవాబ్ జైన్ యార్‌జంగ్ బహద్దూర్ [illegible] హైదరాబాద్ మునిసిపాలిటీకి [illegible] ప్రారంభోత్సవం చేశారు.

వివిధ పక్షాలకు చెందిన మునిసిపల్ [illegible] కాంగ్రెస్ ప్రతినిధులు మునిసిపాలిటీ [illegible] సహకరించడానికి అంగీకరించారు.

విమానాల పోటీలో జెట్ విమానం గెలుపు

గరిష్ఠవేగం గంటకు 563 1/2 మైళ్ళు

బర్మింగ్‌హాం ఆగస్టు 1—

ప్రపంచంలోని విమానాలన్నింటిలోనికి అత్యంత వేగంగలపోటీలోని జెట్ విమానాలపోటీలో ఫ్లైట్ లెఫ్టినెంట్ టి. ఎస్. ఎచ్. నెహూ మొదటి బహుమానం పొందారు. పోటీలో ఇతడు బ్రిటన్ తాజాగా తయారు చేయబడిన వాంపైర్ జెట్ యుద్ధ విమానాన్ని సగటున గంటకు 510 మైళ్ళ వేగంతో నడిపాడు. ఇతని విమానం నడిచిన గరిష్ఠ వేగం గంటకు 563.56. ఇతనితో పోటీచేసిన తక్కిన ఇద్దరు వైమానిక నిపుణులు తమవిమానాలను సగటున గంటకు 468.470 మైళ్ళవేగంతో నడిపారు.

మైసూరు దివాన్ గిరికి పూర్తిగా స్వస్తి

ఇక సర్వాధికారాలు ప్రధానివేనట

న్యూఢిల్లీ ఆగస్టు 2—

వచ్చే శనివారంనుంచి మైసూరు దివాన్‌పదవి రద్దు అవుతున్నది. ఆనాటినుంచి దివాన్ సర్ రామస్వామి మొదలియార్ నిర్వర్తించే అధికారాలన్నిటినీ మైసూరు ప్రధాని శ్రీ కె. సి. రెడ్డికి సంక్రమించగలవని తెలుస్తున్నది. దివాన్ విధులను నయితం ప్రధాని నిర్వర్తించే ఈ సందర్భంలో మైసూరు మంత్రివర్గ విస్తరణ జరుగగలదని, మంత్రులశాఖలలో మార్పులు రాగలవని అభిజ్ఞులు భావిస్తున్నారు.

భారత సంస్థానాల రాజ్యాంగం, సంస్థానాల సాయుధదళాలు ఆహార సమస్యకు సంబంధించిన అనేక సమావేశాలలో పాల్గొన్న తరువాత మైసూరు ప్రధాని శ్రీ కె. సి. రెడ్డి రేపు ఉదయం బెంగుళూరుకు బయలుదేరుతున్నారు.

రాజ్యాంగ రచనాసంఘం ప్రతిపాదనలకు మైసూరు ప్రజాపరిషత్తు ఆమోదాన్ని సంపాదించడంలో అంతకష్టం వుండబోదని శ్రీ కె. సి. రెడ్డి ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో వివరించారు.

కమ్యూనిస్టువిద్యార్థులపై నిర్బంధాలు

మద్రాసుప్రభుత్వం ఉత్తరువులు

తిరుపతి, ఆగస్టు 3—

కమ్యూనిస్టు కార్యకలాపాలలోను, విచ్ఛిన్నకర ఉద్యమాలలోనూ పాల్గొంటున్న విద్యార్థులకు సంబంధించిన వివరాలను పాఠశాల అధికారులు ఆ విద్యార్థులపై తగు క్రమశిక్షణ చర్యలు తీసుకొనడానికి వీలుగా వెంటనే పంపించవలసిందని మద్రాసు ప్రభుత్వంవారు పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్‌కు ఉత్తరువులు జారీచేశారు.

ఆదేవిధంగా జిల్లా అధికారులు కూడా విద్యార్థులకు సంబంధించి పోలీసుల నుంచి తమకు వచ్చిన రిపోర్టులతోసహా పాఠశాల అధికారులు విద్యా నిబంధనావళి ప్రకారం తీసుకొనవలసిన చర్యలు సూచిస్తూ విద్యాశాఖాధికారులకు అందజేయాలనికూడా కోరబడింది.

ఏ విద్యార్థిమీదనైనా పోలీసుల రిపోర్టులు హెచ్చుగా వున్నా లేక కమ్యూనిస్టు కార్యకలాపాలలో పాల్గొన్నందుకు కోర్టులో శిక్షింపబడినా, ఆటి విద్యార్థిని మద్రాసు విద్యా నిబంధనల ప్రకారం విద్యాసంస్థలనుంచి బహిష్కరించవలసి వుంటుందని మద్రాసు విద్యాశాఖ డైరెక్టరుకూడా ఒక ఉత్తరువు జారీచేశారు.

బొంబాయిలో గవర్నర్-జనరల్ కార్యక్రమం

న్యూఢిల్లీ, ఆగస్టు 2—

ఇండియా గవర్నర్ జనరల్ ఆగస్టు 7 వ తేదీని బొంబాయికివచ్చి 10 వ తేదీవరకు వుండదలచుకున్నారు. బొంబాయిలో వున్న సమయంలో కోత్ పట్టాలో భారతీయ విద్యాభవనానికి ప్రారంభోత్సవం జరపడం, కల్యాణ్‌దగ్గర కొత్తగా కట్టబడుతున్న ఉల్లాసనగర్‌కు శంకుస్థాపన చేయడం, అదే రోడ్డులో వున్న ప్రభుత్వసాంకేతిక కేంద్రాన్ని సందర్శించడం, సిద్ధార్థ కళాశాల, మొరార్జీ పబ్లిక్‌స్కూల్, విద్యాలయ కళాశాల వీటన్నింటిని సందర్శించగలరని తెలుస్తున్నది.

బళ్లారిలో స్త్రీలకు గ్రామ కళాశాల

బళ్ళారి జూలై 31—

మూడవ ఫారమ్‌వరకు మాత్రమే చదువుకున్న స్త్రీలకు ఉన్నత విద్యా సౌకర్యాలు కలగజెయ్యడం నిమిత్తం మద్రాసుప్రభుత్వం గ్రామకళాశాలను స్థాపించడానికి అనుమతించింది. వారానికి మూడు రోజులుమాత్రమే తరగతులు నడుపబడుతవి. ఏయేరోజులలో తరగతులు నడిపేదీ ముందుగా తెలియ జెయ్యబడుతుంది. గ్రాడ్యుయేట్లు [illegible] విద్యాబోధ చేస్తారు.

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సమావేశం వాయిదా

న్యూఢిల్లీ ఆగస్టు 3—

ఆగస్టు 4 వ తేదీ సాయంత్రం 3 గంటలకు జరగవలసిన కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సమావేశం వాయిదా పడినదని, ఎప్పుడు జరిగేది రేపు ప్రకటించబడ గలదని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు ప్రకటించారు.

న్యూఢిల్లీలోని ఒక కాలేజీలో చదువుతున్న బలభూషణ్ అనే 17ఏళ్ళ విద్యార్థి సైకిల్‌పై యూనివర్సిటీ హాలుకు పరీక్షల నిమిత్తం వెళుతుండగా దారిలో ఒక దొంగ కత్తిచూపి బెదిరించి గడియారం, ఉంగరం యివ్వమన్నాడు. అందుకు విద్యార్థి నిరాకరించగా, అతని కత్తితో పొడిచాడు. ఇంతలో దారిని పోయే వారు సాయంగా రాగా దొంగ ఉడాయించాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విజయవాడనుండి ఆగస్టు 21 ప్రారంభం

సందేశం

ఆంధ్ర అభ్యుదయ వారపత్రిక

ఆకర్షణీయమైన శీర్షికలతో, వ్యంగ్య చిత్రాలతో, విస్పష్టమైన విమర్శనలతో "సందేశం" వెలువడుతుంది

సుస్థిర శాంతిస్థాపనకు, యుద్ధోన్మాదుల చర్యలు అట్టడుగు చేయుటకు, ప్రజావ్యతిరేక ప్రభుత్వంచర్యల నగ్నస్వరూపాన్ని చిత్రించుటకు "సందేశం" పాటుపడుతుంది.

సౌఖ్యప్రదమైన నూతన జీవిత నిర్మాణానికి "సందేశం" నూతన సందేశాన్నిస్తుంది

డిపాజిట్లు కట్టగల ఏజంట్లు అన్నిచోట్లా కావాలి

వివరాలకు: మేనేజరు, సందేశం - 84, ఆచారప్పన్ వీధి, జి. టి. మద్రాసు

చందా రు. 11-0-0; 5-8-0; 3-0-0.

S S.L C. & MATRIC

1950 సంగరం మార్చినెలలో జరుగు S S L C Matric పరీక్షలకు బరాసైన గ్యారంటీ క్రింద Postal tuition యివ్వబడును. ఆంగ్లము, గణితము మున్నగువానిలో తగిన సమర్థత లేని ప్రాథమిక పాఠశాలలోపాధ్యాయులును, ఇతర విద్యార్థులును, ఈ సంస్థలో చేరి పరీక్షలో మొదటి పర్యాయమే ఉత్తీర్ణులు కావచ్చును. 1939 సంగరం నుండి యీ సంస్థ విద్యార్థిలోకమునకు మహత్తరసేవ చేయుచున్నది.

ఇంతకుముందు ఏ పాఠశాలలోను చదువకున్నను ఇతర యోగ్యతాంశములు లేకున్నను 1951 మార్చి 1 వ తారీకునకు 20 సంగరలు వయస్సు పూర్తికాగల యువకులు 1951 మార్చినెలలో జరుగు Madras Matric పరీక్షకు పోవచ్చును. 15-8-49 నుండి యీ సంస్థలోచేరి తపాలా మూలము పాఠములునేర్చి పరీక్షలోజయముపొందవచ్చును. ఈసంస్థ Andhra Matric పరీక్షకును T S L C. Secondary grade పరీక్షకును పోస్టుద్వారా ట్యూషనివ్వగలదు. Andhra Matric పరీక్షకు ఆంగ్లము తప్ప ఇతర పాఠములు తెలుగులో చదివి పరీక్ష తెలుగులో వ్రాయవచ్చును. Madras Andhra Matric సర్టిఫికేట్లు ఉద్యోగార్హత నిచ్చును. పూర్తి వివరాలకు 4 అణాల తపాలబిళ్ళలతో

The Secretary

Murthy's Tutorial Institute, Villupuram, S. I. Rly.

శ్రీ విజయ భారతి డ్రాస్కీం నెం. 1

యిళ్ల చిట్టియ్య సెట్టి అండ్ సన్స్

రిజిష్టర్డు నెం. ఆర్. యస్ 274/49

హెచ్. ఓ. మండపేట — వి. ఓ. మడికి

డ్రా తేది: 2-10-1949

సుమారు 20 వేల రూపాయల విలువగల గెలుపు బహుమతులు 500. గెలుపు నెంబర్లు 500. డ్రాలో కలుపు మొత్తం నెంబర్లు 12 వేలు. నెం. 1 కి రు 2-0-0 ల గెలుపు బహుమతుల వివరములు వగైరా కరపత్రములద్వారా తెల్పడం చేయబడుచున్న ప్రకారమే, మా కంపెనీ లాటరీ టిక్కెట్లు మా కంపెనీ మేనేజరుద్వారాగాని, యేజంట్లువలనగాని టిక్కెట్లు అమ్మబడును. వివరములు మా కంపెనీ మేనేజరువలన తెలుసుకొనవచ్చును. ది 2 అక్టోబరు నెల 1949 సంగ తేదిని (గాంధి జయంతోత్సవమురోజు) ఉదయం 11 గంటల మొదలు సాయంత్రం 5 గంటల వరకు తూ. గో. జిల్లా రామచంద్రపురం తాలూకా, మండపేట గ్రామ పంచాయితీబోర్డు ఆఫీసు వద్ద పెద్దమనుష్యుల సమక్షంలో డ్రా జరుపబడును. డ్రాలో గెలుపొందిన నెంబర్లు, గెలుపు బహుమతుల వివరములతో పత్రికలద్వారా తెలియపర్చబడును. మా కంపెనీ యేజంట్లకు విజ్ఞప్తి ఏమనగా: అయ్యా, మీమీవద్ద చేరిన మా కంపెనీ డ్రాస్కీం టిక్కెట్లు బుక్కులలోని టిక్కెట్లను పూర్తిగా సేల్‌చేసి మా కంపెనీ మేనేజరువలన తెలియపర్చబడిన కమీషన్ తీసుకుని మిగిలిన సొమ్ము మనియార్డరు ద్వారాగాని, మా కంపెనీ మేనేజరువలన రశీదు పొందిగాని సెప్టెంబరు 1 వ తేదీ లోపుగా (ది 1-9-49) మా కంపెనీకి సదరు సొమ్ము చేర్పించవలయును. డూప్లికేటు టిక్కెట్ల బుక్కులుకూడా యీ ప్రకారమే యీ తేదీలోపుగానే చేర్పించవలయును. యిందుమూలముగా తెలియపర్చడమైనది.

మేనేజరు:

యిళ్ల చిట్టియ్య సెట్టి, మడికి

(వయా) మండపేట — తూ. గో. జిల్లా

SAMSONS DRESSES

మా ప్రతినిధులు లేనిచోట్ల యేజెంట్లు డీలర్లు కావలెను

వివరములకు:—

ది బెంగుళూరు డ్రస్ మాన్యుఫాక్చరింగ్ కో

అగ్రనైజర్లు — ఆంధ్ర, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు

జి. వెంకటప్పయ్య అండ్ సన్స్

గాంధీనగరం. - - - విజయవాడ

"స్వాన్ బ్రాండ్" నెయ్యి

తాజా వెన్నను రసాయన శాస్త్రరీత్యా పరీక్షించి, పరిశుభ్రమైన పద్ధతులలో కాచి తయారుచేసిన నెయ్యి అన్ని సైజుల టిన్నులలో దొరకును

తయారు చేయువారు

ది ఇండియా క్యానింగు యిండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ

రెడీగాకుకు యీ క్రిందివారిని కలిసికొనుడు

సి. యమ్. ఆర్. రావు, 275, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.

"నిర్మాణ కార్యక్రమాన్ని అమలుపరచండి"

ఆంధ్రులకు

శ్రీ టి. రామచంద్రన్ ఉపదేశం

రాజమండ్రి, ఆగస్టు 2—

శాంతిసేన సేనానులకు గాంధీజీ నిర్మాణ కార్యక్రమమే శరణ్యం. గాంధీజీ మరణానంతరం నిర్మాణ కార్యక్రమాన్ని సాగించవలసియున్నదని దేశం ఆ పాటికి గ్రహించవలసివుంది. గాంధీ నిర్మాణ కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టి ఈ నిర్మాణ కార్యక్రమంలో ఇమిడివున్న కలవాటి పెట్టి ఎదపెట్టి స్వీకరించాలని అప్పుడుగాని దేశం లోని ఆకలిని పోగొట్టగలము" అంటూ నిన్న సాయంత్రం యిక్కడ విక్టోరియా హాలులో గాంధీ జయంతి నిర్వహణ సంఘంవారు ఏర్పాటుచేసిన బహిరంగసభలో మదరాసు హరిజనాభ్యుదయ శాఖ మంత్రి, అఖిలభారత గ్రామపరిశ్రమల సంఘం కార్యదర్శి, మద్రాసు ప్రభుత్వ ఫిర్కా డెవలప్‌మెంటు స్కీము ఆఫీసర్ శ్రీ టి రామచంద్రన్ తమ ఉపన్యాసంలో వివరించారు.

ఆయన ఇక్కడికి వచ్చిన సందర్భంలో నిన్న సుమారు 120 రాట్నాలతో సూత్రయజ్ఞం జయప్రదంగా జరుపబడింది. విక్రమ హోటలుకి రామచంద్రన్‌గారు, రాష్ట్ర ఫిర్కా డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ జి వెంకటాచలంగారితో కలిసి రాగానే గాంధీ జయంతి నిర్వాహకులు శ్రీయుతులు వెన్నేటి సత్యనారాయణ, లింగం రాజగోపాలరావు, దంటు కృష్ణమూర్తిగార్లు ప్రభృతులు వారికి అఖండస్వాగతమిచ్చి సూత్రయజ్ఞాన్ని చూపించి అక్కడ జరుగుతున్న కార్యక్రమాన్ని వివరించారు.

అనంతరం జరిగిన బహిరంగ సభలో శ్రీ దంటు కృష్ణమూర్తిగారు రామచంద్రన్‌గారిని ఖద్దరు మాలాలంకృతుని చేసిన పిమ్మట వెన్నేటి సత్యనారాయణగారు గాంధీజయంతి ప్రాముఖ్యాన్ని గురించి చెప్పారు.

తర్వాత శ్రీ రామచంద్రన్ తన ఉపన్యాసంలో క్రింది విధంగా తెలియజేశారు.

"గాంధీ నిర్మాణ కార్యక్రమం కూడా విప్లవాత్మకమైనదే. కారల్ మార్క్సు, లెనిన్ కంటె గూడా గాంధీజీ విప్లవకారుడని ఆయన సూచించిన నిర్మాణ కార్యక్రమంవల్ల మనం గ్రహించవచ్చు. హరిజనాభ్యుదయం, ఖాదీ వర్ధనిర్మాణ మొదలైన వన్నీ ఆయన విప్లవానికి ఆయుధాలు. ఈ నిర్మాణకార్యక్రమం అమలులోకి తీసుకురాగల వ్యక్తులే ప్రభుత్వ చక్రాన్ని నడపాలి, 'ఉదాహరణగా "ఆంధ్ర కేసరి" ప్రకాశం పంతులుగారు ప్రధానిగావుండి ఫిర్కాడెవలప్‌మెంటు స్కీము అభివృద్ధికోసం ఆయన ఎంతగా పాటుబడ్డారో మీకు తెలుసు. కుమారప్పవంటి వారు కేంద్రంలో ఆర్థికమంత్రిగా వుంటే ఆర్థికపరిస్థితి విషమించదు.

"త్వరలో మీకు ఆంధ్రరాష్ట్రం సిద్ధించే సూచనలు కనబడుతున్నాయి మీరు నిర్మాణ కార్యక్రమాన్ని ఆచరణలోపెట్టి ఆంధ్ర రాష్ట్రాన్ని ఆదర్శప్రాయమైన రాష్ట్రంగా తయారుచేయడానికి పూనుకోవాలి. ప్రతివారూ విధిగా ఖద్దరు ధరించాలి నేడు మంత్రులు ఖద్దరు ధరిస్తున్నా,వారి చేతికింద పనిచేసే ఉద్యోగులుమాత్రం విదేశ వస్త్రాలు ధరిస్తున్నారు. అలా కాకుండా ప్రతిచోట ఖద్దరు వ్యాపించాలి. ఇటువంటి కార్యక్రమాన్ని ఆచరణ పూర్వకంగా ప్రబోధించడానికి గాంధీ జయంతి నిర్వాహక సంఘంవారు విరివిగా కృషి చేస్తారని ఆశిస్తున్నాను'

అనంతరం ఫిర్కా డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ వెంకటాచలంగారు ఫిర్కా డెవలప్‌మెంటు స్కీముకు సంబంధించిన విషయాన్ని గురించి మాట్లాడినతర్వాత సభ ముగిసింది.

"జలప్రకాశ్" జలప్రవేశ మహోత్సవం

ఆగస్టు 8 వ తేదీని

విశాఖపట్నం, ఆగస్టు 3—

గాంధీగ్రామ్‌వద్ద సింధియా నౌకా నిర్మాణ కేంద్రంలో నిర్మింపబడ్డ "జలప్రకాశ్" అనే ఓడను ఆగస్టు 8 వ తేదీని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి గారు జలప్రవేశ మహోత్సవం చేస్తారు.

తుంగభద్ర ఆనకట్టవద్ద

ఇద్దరు కార్మికులు గాయపడ్డవైనం

హాస్పేట, ఆగస్టు 3—

నిన్న ఉదయం సుమారు 6 గంటలవేళ తుంగభద్రానది ఆనకట్టు చేరినగారి అమ్మగుని అనేకాలవ సెక్షన్‌వద్ద ఒక పెద్ద రాయి వగుల గొట్టడంకోసం మందు దట్టిస్తుండగా వడ్డె ఈరన్న అనే కార్మికునికి కుడిచెయ్యి మణికట్టువరకూ విరిగిపోయింది అతని తమ్ముడు వెంకటేశు అనే అతనికి గాయాలు తగిలినవి.

వారిద్దరు హాస్పేట ప్రభుత్వం ఆసుపత్రిలో చేర్చబడ్డారు.

కార్మికులు పనిచేసేచోట దీపాల సౌకర్యం లేకపోవడంచేత ఈ సంఘటన జరగడానికి అవకాశం కలిగిందని తెలుస్తున్నది.

గుంటూరుజిల్లా కోపరేటివ్

బ్యాంకి రద్దు

తెనాలి, ఆగస్టు 1—

గుంటూరుజిల్లా కోఆపరేటివ్ బ్యాంకిని ఆరు నెలలవరకు ప్రభుత్వంవారు స్వాధీనపరచుకొన్నట్లు ఉత్తర్వులు వారీ చేశారు. గుంటూరు డిప్యూటీ రిజిస్ట్రార్ జిల్లాబ్యాంకి వ్యవహారాలు చూస్తున్నారని తెలుస్తున్నది

ఏలూరు, జులై 31—

ప్రభుత్వ ధనం అపహరించారన్న ఆరోపణపై ఇటీవల అరెస్టు చేయబడ్డ దెందులూరు సొసైటీ అధ్యక్షుని కార్యదర్శి ... మూర్తిగారిని నిన్న ... బి ... ఎం కరిమయ్యగారు జామీనుపై విడుదల చేశారు.

కాంగ్రెసు సేవాదళాలపై శ్రీ కూర్మయ్యగారి ఆరోపణలు

శ్రీ దిరిసాల వీరయ్యగారి విమర్శ

గుంటూరు ఆగస్టు 2—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సేవాదళం బోర్డు ప్రధాన కార్యదర్శి శ్రీ దిరిసాల వీరయ్యగారు క్రిందివిధంగా సెలవిస్తున్నారు:

'కృష్ణాజిల్లాలో పోలీసు జులుం "కాంగ్రెసు సేవాదళం అండతోనే" జరుగుతున్నదన్న శీర్షిక క్రింద మాజీమంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు ఈనెల 2 వ తేదీ ఆంధ్రప్రభలో చేసిన ప్రకటన ఏకపక్ష దృష్టితోను, బాధ్యతా రహితంగాను చెయ్యబడింది అది కేవలం అభూతకల్పనలతో కూడుకొనివున్నది పైపెచ్చు పార్టీ దృష్టితో చేసినట్లుగూడా వ్యక్తమవుతున్నది

'జిల్లాలో పోలీసు జులుంనుగురించి ఆయన చేసిన విమర్శలతో నాకు నిమిత్తంలేదు దీని విచారించి నిర్ణయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెసుసంఘం మాత్రమే బాధ్యత వహించగలవు నా సమాధానమల్లా కాంగ్రెసు సేవాదళాల అండతోనే కృష్ణాజిల్లాలో పోలీసు జులుం జరుగుతున్నదన్న అంశానికి మాత్రమే సంబంధించినది.

"ఆంధ్రదేశంలోని కాంగ్రెసు సేవాదళ శిక్షణ కేంద్రాలు' కృష్ణా, గుంటూరుజిల్లాలలోనే దాదాపు 60 కేంద్రాలవరకు ఉన్నవి కృష్ణాజిల్లాలో హెచ్చుగావున్నాయి. శ్రీ కూర్మయ్యగారు తన ప్రకటనలో పేర్కొన్నకాటూరు,యలవర్రు, గొల్లపల్లి, సాలెపాలెం, పొన్నపాడు గ్రామాలలో కేంద్రాలు లేనేలేవు సరిగదా కనీసం ఒక సేవాదళం వలంటీర్‌కూడా లేడన్నవిషయం తెలుసుకొనివుండవలసుకొంటాను.

"అంతేగాకుండా కృష్ణా, గుంటూరు జిల్లాలలోని సేవాదళం కేంద్రాలు గల గ్రామాలలో ఏ ఒక్క గ్రామంలోనైనా శ్రీ కూర్మయ్యగారు పోలీసు జులుం వున్నట్లు పేర్కొనగలరా? అలా కాంగ్రెసు సేవాదళాలకు పోలీసుజులుంతో సంబంధం కలదని తగు ఆధారములతోరుజువుచెయ్యగలిగితే సేవాదళం బాధ్యత వహించడానికి సంసిద్ధంగా వున్నదని తెలియజేస్తున్నాను.

"కాంగ్రెసు అమలు జాడలలో, నడుస్తూ దేశంలో చెలరేగిన అరాజకశక్తులనుండి సాధారణ గ్రామీణప్రజల రక్షణకై సంయుక్త సంఘటిత శక్తితో పనిచేస్తున్న కాంగ్రెసు సేవాదళాలపై బాధ్యతగల కూర్మయ్యగారి వంటి నాయకులు ఆధారరహితంగా నిందలు మోపడం సమంజసం గాదని మనవిచేస్తున్నాను.

"శ్రీ కూర్మయ్యగారు తానుచేసిన ఆరోపణలను రుజువుచేయగలిగితే న్యాయవిచారణ సంఘం ఎదుట హాజరు కావడానికి సిద్ధంగా వున్నామని కూడా హెచ్చరిస్తున్నాను. ఆధారం లేకుండా బాధ్యతారహితంగా ప్రకటనలు వదిలేదీ చేయడం కూర్మయ్యగారు ఇకనైనా విరమించడం యుక్తమని మనవిచేస్తున్నాము."

గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికః

సత్తెనపల్లి ఫిర్కాకు కాంగ్రెస్ అభ్యర్థి నియామకం

సత్తెనపల్లి, ఆగస్టు 1—

సత్తెనపల్లి తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఐత్తుల రామదాసుగారిని సత్తెనపల్లి ఫిర్కాకు జిల్లాబోర్డు సభ్యుడుగా జిల్లా కాంగ్రెసు సెలక్షన్ కమిటీవారు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

బాపట్లవద్ద రైలులో

తొమ్మిది మూటల బియ్యం జప్తు

బాపట్ల, ఆగస్టు 1—

నిన్న ఉదయం మద్రాసు 10 వ నెంబరు అప్ ప్యాసింజరీకు బాపట్ల తాలూకా సప్లయి ఆఫీసర్ శ్రీ డి. సూర్యనారాయణగారు, స్పెషల్ పోలీసు సిబ్బందితో తనిఖీచేసి ఒంగోలుతాలూకా గ్రామాలకు దొంగ రవాణా చేయబడుతున్న నెల్లిమూటల బియ్యం పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు.

శ్రీ కట్టా సూర్యనారాయణగారి మృతి

రాజమండ్రి, ఆగస్టు 2—

గౌతమ జీవకారుణ్యసంఘ కార్యవర్గ సభ్యుడు శ్రీ కట్టా సూర్యనారాయణగారు గత ఆదివారం స్వర్గస్థులైనారు. ఆయన అంత్యక్రియలలో అనేకులు పాల్గొన్నారు.

ఆయన పట్టణ టైలర్సు యూనియన్ సభ్యుడు కూడా. ఆయన మరణానికి సానుభూతి తెలుపుటకై టైలర్సు యూనియన్‌వారు తమ దుకాణాలను ఒకరోజు మూసివేశారు సాయంకాలం గౌతమ జీవకారుణ్యసంఘ కార్యాలయం ఆవరణలో కారుణ్యానందస్వాములవారి అధ్యక్షతను జరిగిన సంతాపసభలో,సూర్యనారాయణగారి జీవిత విశేషాలను గురించి, కొత్త వీర్రాజు, చిన్ని రాములు,కనకం అప్పలస్వామిగార్లు ఎరికొందరు మాట్లాడారు.

సభలు : సమావేశాలు

రాజోలు తాలూకా యువజనకాంగ్రెస్ కార్యవర్గసమావేశం రాజోలు ఈ తాలూకాలోని వివిధ జాతీయ సంస్థల అధ్యక్షకార్యదర్శులు, ముఖ్య కాంగ్రెసు పెద్దల సమష్టిసమావేశం ఆగస్టు 6 వ తేదీ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు రాజోలు భూమితనఖా బ్యాంక్ (రెండు చింతల వారివీధి)లో జరుగుతుందని రాజోలుతాలూకా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ గోపరాజు సుందరరావుగారు తెలియజేస్తున్నారు తాలూకాలోని జాతీయసంస్థల అధ్యక్ష కార్యదర్శులు ప్రముఖ కాంగ్రెసు వాదులు యువజనకాంగ్రెస్ కార్యకర్తలు ఆహ్వానాలు అందుకోకపోయినా రాజోలు తాలూకాలోని పరిస్థితులను, దుర్భర దరిద్ర పరిస్థితులను, నిర్మాణకార్యక్రమం స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం మొన్నగు విషయాలు చర్చింపబడును.

తెలుగునాడు

నంద్యాల

స్థానిక మోటారు పనివారలసంఘ వార్షిక సమావేశం ఆదివారంనాడు శ్రీ రామకృష్ణ మారుతీవ్యాయామ మండలిలో శ్రీ పాశ్యం సంజీవశాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. యూనియన్ గత సంవత్సరం జరిపిన కార్యకలాపాలను జమా ఖర్చులను కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షుడు:—శ్రీ శైలం రాధాకృష్ణమూర్తిగారు, ఉపాధ్యక్షుడు:— జనాబ్ యస్ మహమ్మద్ గౌస్, కోశాధ్యక్షుడు:—శ్రీ డి. ఎక్కిరెన్నగారు, ప్రధాన కార్యదర్శి:—శ్రీ పి సంజీవశాస్త్రి, సహాయ కార్యదర్శులు:—శ్రీయుతులు అం. వెంకటప్ప, శ్రీ గద్దం రామయ్యగార్లు, పదిమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు ఇతరులను కో ఆప్టు చేసుకోడానికి అధ్యక్షునికి అధికారమివ్వబడినది.

విశాఖపట్టణం

విశాఖపట్టణ వెనుకబడిన జాతులవారి మహాజన సభ జులై 31 వ తేదీ సాయంత్రం 5 గంటలకు పురమందిరంలో శ్రీ కొల్లూరు వీరభద్రరావు (ఎం ఎల్ సి) గారి అధ్యక్షతను జరిగింది. విశాఖపట్టణ మందును,పరిసర ప్రాంతము లందును గల వెనుకబడిన జాతులవారును పలువురు యితర సంఘీయులను సభకు హాజరైనారు. శ్రీ ఉరిటి రామయ్యగారు ఉపన్యసిస్తూ సంఘం ఆశయాలను తెలియజేశారు. శ్రీయుతులు చింతలపూడి అంజలీకుమార్, వజ్జాల సాంబశివరావు, కొత్తపల్లి పున్నయ్యగార్లు ఉపన్యసించారు. వెనుకబడిన జాతులవారికి ప్రభుత్వం విద్యాసౌకర్యాలు, వుద్యోగసౌకర్యాలు గలిగించాలని, వెనుకబడిన జాతుల వారి వృత్తులను పోషించాలనీ చెప్పారు బాసుజా కవిగారు వెనుకబడిన జాతులవారిని ప్రబోధిస్తూ రచించిన గేయాలు పాడబడినవి.

బందరు

"యునైటెడ్ నేషన్స్ బిడ్డల క్షేమనిధి" కృష్ణా జిల్లా కమిటీవారు జిల్లా మెడికల్ ఆఫీసర్ శ్రీ వన్నిపీను కృష్ణారావుగారి అధ్యక్షతను జులై 31 వ తేదీ సమావేశమైనందరు డివిజన్‌లో నేటి వరకు జరిగిన వసూళ్ళను సమీక్షించారు. ఇంతవరకు వసూలైనసొమ్ము 6,83,137 రూపాయలు. ఇంకా వసూలుచేస్తున్న వ్యక్తులవద్దనుండి కొన్ని మొత్తాలు రావలసివున్నవన్నారు. నిధి వసూళ్ళలో తోడ్పడిన స్త్రీ, పురుషులు యావన్మందినీ అభినందించారు

ప్రొద్దుటూరు

జులై 31వతేదీ సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్రీ బి మాధవరావు నాయుడుగారి అధ్యక్షతను ఈ పూరిలో బహిరంగసభ జరిగింది జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ జనాబ్ ముస్తఫాఖాన్ సాహెబ్ బహదూర్ మద్యనిషేధ కార్యక్రమాన్ని గురించి ప్రసంగించారు 1937 లో వలె ప్రజానుసహకారం లేకపోవడంచేత చేసములు ఎక్కువ అవుతున్నవన్నారు ఇన్‌ఫ్లేషన్‌ను అరికట్టడానికి ప్రజలు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లద్వారా తమడబ్బును నిల్వచేసుకోవచ్చునని సూచించారు. మద్యనిషేధ శ్రీ గజ్జెల కృష్ణమూర్తిగారు నాటా ఉపన్యసించారు కాంగ్రెసు స్వచ్ఛంద సేవకులు ప్రతిగ్రామంలోను సంఘాల నేర్పాటుగావించి సత్రము పద్ధతులపై ప్రచారం చెయ్యడం అవసరమని చూపించారు

ఏలూరు

ఏలూరు పట్టణ యువజన సంఘ కార్యవర్గ సమావేశం సంఘాధ్యక్షుడు శ్రీ మాలే వెంకటనారాయణగారి అధ్యక్షతను జులై 31 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరిగింది. ఆగస్టు 9 విప్లవ దినోత్సవం జరుపనానికి ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో యువకులకు ఆటపాటలు, వైజ్ఞానిక, వక్తృత్వ, వ్యాసరచన వగైరా పోటీలు ఏర్పాటుచెయ్యడానికి తీర్మానం చేశారు. ఏలూరు పట్టణ జాతీయ బండ్ల కార్మికుల విజ్ఞప్తిపై సదరు కార్మికులు కోరిన న్యాయసమ్మతమైన కోర్కెలను తీర్చుటకై కృషి చెయ్యడానికి ఉపసంఘం నియమింపబడింది. సభ్యులు: శ్రీయుతులు కొప్పే పుట్టయ్య. తేలం అప్పలస్వామి, కమ్మెల మాణిక్యాలరావుగార్లు.

నెల్లూరు

జులై 28 వ తేదీ నుండి ఒకవారం రోజులపాటు, అఖిల భారత విద్యార్థి పరిషత్ (నెల్లూరు శాఖ) వారి ఆధ్వర్యాన నెల్లూరులో, సభలు ఊరేగింపులు జరిగినవి, వేలకొలది పౌరులు ఉత్సవంలో పాల్గొన్నారు. సభలలో శ్రీయుతులు బి రామస్వామిఅయ్యర్, మరుపూరు కోదండరామరెడ్డి, గాజులపల్లి ఆదిశేషశర్మ, వెన్నెలకంటి సుబ్బరాయుడు, జి. వి. సుబ్రహ్మణ్యం, పైడా సుబ్బరామయ్య మున్నగు పుర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. మనదేశం పేరు భారతవర్షమని, జాతీయగీతం వందేమాతరం అని, మున్నగు విషయాలను గురించి సభలలో చర్చలు జరిగినవి. మనదేశం పేరు భారతవర్షమని, రాష్ట్రభాష హిందీ,జాతీయగీతం వందేమాతరంగా వుండాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

కృష్ణాజిల్లా బోర్డుకు పామర్రు ఫిర్కా కాంగ్రెసు అభ్యర్థులు

రాష్ట్రకాంగ్రెస్ సంఘానికి సూచన

పామర్రు, ఆగస్టు 1—

జులై 31 వ తేదీ సాయంత్రం 3 గంటలకు పామర్రు రహదారి బంగళాలో శ్రీ గుళ్ళపల్లి, రామబ్రహ్మంగారి అధ్యక్షతన, పామర్రు ఫిర్కా కాంగ్రెసుకమిటీ సాధారణ సభ్యులు సమావేశమైనారు.

త్వరలో జరుగనున్న కృష్ణాజిల్లాబోర్డు ఎన్నికలకు, తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు సెలెక్షన్ కమిటీవారు పామర్రు ఫిర్కాకు కాంగ్రెసు అభ్యర్థులను ప్రకటించనందున, పామర్రు ఫిర్కాకు కాంగ్రెసు అభ్యర్థులుగా శ్రీ గుళ్ళపల్లి, రామబ్రహ్మంగారిని (జనరల్‌సీటుకు), శ్రీమతి నంది పాటిమాణిక్యమ్మగారిని(స్త్రీ స్థానానికి)నిర్ణయించి నహా వీరు విరోధశక్తులను నెదిరించి కాంగ్రెసుకు అఖండ విజయం చేకూర్చగలరనే విశ్వాసంతో వీరి నియామకాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ రాష్ట్ర కాంగ్రెసుసంఘం వారికి సిఫార్సు చెయ్యడానికిగాను దిగువ 11 మంది సభ్యులతో ఒక రాయబారవర్గాన్ని నియమించారు.

వీరు ఆగస్టు 4, 5 తేదీలలో రాష్ట్రకాంగ్రెసు సంఘం వద్దకు రాయబారం వెడతారు

రాయబారవర్గం సభ్యులు:— శ్రీ కాడిశెట్టి వీరాంజనేయులుగారు, శ్రీ నందిపాటి. వెంకటరెడ్డిగారు, శ్రీ వెన్నా లక్ష్మయ్యగారు, శ్రీ కుదరవల్లి దేవయ్యగారు, శ్రీ దాస్నే వెంకట నరసయ్యగారు, శ్రీ తిమ్మారెడ్డి సీతారామయ్యగారు, శ్రీ యలమంచిలి రామకోటయ్యగారు, శ్రీ మంగళగిరి, దాశరధిగారు, శ్రీ ఎనిగళ్ళ వెంకటాద్రయ్యగారు, శ్రీ నిమ్మగడ్డ వెంకటాద్రిగారు, శ్రీ నలజాల అక్కయ్యగారు.

పత్రిక విమర్శలపై బెజవాడ మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

విజయవాడ, ఆగస్టు 2—

విజయవాడ మునిసిపల్ ఛైర్మన్ డాక్టర్ టి వి యస్. చలపతిరావుగారి అధ్యక్షతను నిన్న జరిగిన విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో ఛైర్మన్‌పై, కౌన్సిల్‌పై 'ములుకోల' వ్రాస్తున్న వ్రాతలను తీవ్రంగా విరసిస్తూ కొందరు సభ్యులు పంపిన తీర్మానం చర్చకు వచ్చింది రెండురోజులు చర్చ జరిగిన తర్వాత "ములుకోల" వ్రాతలు పత్రికా సంప్రదాయాలకు విరుద్ధమైన వికటిత పత్రికా సంపాదకుల సంఘంవారు ఈ విషయంలో కలగజేసుకోవాలని తీర్మానించారు.

టెక్కలి తాలూకాలో

1,664 టన్నుల ధాన్య సేకరణ

టెక్కలి, జులై 31—

జులై 30 వ తేదీతో అంతమయ్యే వారంలో సేకరింపబడిన సుమారు టన్నులతోసహా టెక్కలి తాలూకాలో మొత్తం 1,664 టన్నులు అనగా సుమారు 44,937 మణుగుల ధాన్యం సేకరించబడ్డట్లు తెలుస్తున్నది.

ప్రొద్దుటూరులో విద్యుచ్ఛక్తి సరఫరా

నిలిచిపోయినందుకు పౌరుల ఆందోళన

ప్రొద్దుటూరు, ఆగస్టు 1—

స్థానిక ఎలెక్ట్రిక్ కంపెనీలోని పనివారు సమ్మె జులై 17 వ తేదీని విరమించినప్పటికి యింతవరకు ఈ పూరికి విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యబడలేదు. యంత్రాలు చెడిపోయినందున దీపాలు లేక ప్రజలు అగచాట్లు పడుతున్నారు. ప్రభుత్వంవారు ఈ కంపెనీని త్వరలో వశపరచుకొని ఈ దుస్థితిని నివారించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

నాటకకళోద్ధరణసంఘం

బందరులో

బందరు, ఆగస్టు 3—

ప్రభుత్వం నియమించిన నాటక కళోద్ధరణ సంఘం సభ్యులు శ్రీయుతులు ఉయ్యూరు కుమారరాజా, వసల సూర్యచంద్రరావు, ఎస్. జే ఆదార్యగార్లు జులై 30 వ తేదీని ఈ ఊరికి వచ్చారు, వారు శ్రీయుతులు డి. వి. సుబ్బారావు మునిమాణిక్యం నరసింహారావు, రాళ్ళబండి సీతారామశాస్త్రి, కాజ వెంకట్రామయ్య, కోట రామబ్రహ్మం మున్నగువారిని విచారించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

సభ్యులకు శ్రీ ముట్నూరి కృష్ణరాయ నాట్యమండలివారు అల్పాహారవిందుచేశారు.

తెనాలిలో

తెనాలి, ఆగస్టు 1—

మద్రాసుప్రభుత్వంచే నియమింపబడ్డ నాటక కళోద్ధరణ సంఘంవారు విజయవాడనుంచి జులై 28 వ తేదీని తెనాలికివచ్చారు. వారు రహదారీ బంగళాలో నలుపురు ప్రముఖులను విచారించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. వారిచ్చట నుంచి విజయవాడకు వెళ్ళారు. సంఘసభ్యులలో శ్రీ వుయ్యూరు కుమారరాజాగారు, శ్రీ స్థానం నరసింహారావుగారు, శ్రీ జె వరదాచారి (యం యల్ ఏ) శ్రీ సూర్యనంద్రరావుగారు, శ్రీ యస్. జె ఆచార్య (కార్యదర్శి) గారు ఉన్నారు.

కసుకుర్రులో హరిజన దేవాలయ ప్రవేశం

పామర్రు, జులై 31—

ఇప్పటికి ఒకమైలు దూరానవున్న కసుకుర్రులో నిన్న హరిజన దేవాలయప్రవేశం జరిగింది. హరిజనదినోత్సవ సందర్భంలో నిన్న కసుకుర్రు శ్రీ వేణుగోపాలస్వామివారి దేవాలయానికి ఎడ్‌మేజిస్ట్రేటు శ్రీ బి వి సుబ్బారావుగారు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వాశిరాజు సీతారామయ్యగారు, జిల్లా హరిజన వెల్‌ఫేర్ కమిటీ సభ్యులు తిరుమలపాటి లక్ష్మీనారాయణగారు, ... శ్రీ కొల్లిపర్ల కామేశ్వరరావుగార్లు ఉత్సవంలో పాల్గొన్నారు ... హరిజనులు, ఎవ్వరు ... అనంతరం ... చెయ్యబడింది.

వినిమయ రేట్లు

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 4—

అమ్మకం వస్తు	రు. అ. పై.
సవరం బిళ్లరదర	74 10.0
పాల్గా బంగారం	114 4.0
మూసా బంగారం	112. 8.0
వెండి వందతులాలు	164 8.0
వెండి తులం	1.11 0

వేరుశెనగ గింజలు

(531 వీసులు) మెసిన్ వరకు	
బజారు ధర	180.0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	382.0.0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గుండర్లు 1 కి	32.8.0

ఆముదం

"తిరుపతూరు"		
(500 పౌన్లు) బారువ	280.0.0	300.0.0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	స్టాకులేదు
హాస్పేట (2 అందరు)	స్టాకులేదు
చిల్లర ధర) వీసె 1-కి	1. 8.0
బోరా (తెలుపు) (20 పౌనులు)	12. 8.0
సుగర్ (క్యాండీకి) ..	15. 4.0
ఫ్లవర్ సుగర్ (క్యాడీ) ..	16. 0.0
కాన్‌పూర్ (2 అందరు)	111. 0.0
మోటిపూర్ (2 అందరు)	111.0.0
శేడ ..	110.0.0

న్యూయార్కు ప్రత్తి [అక్టోబర్]

న్యూయార్కు, ఆగస్టు 3—

నేటి ఓపెనింగు	29 6
నేటి క్లోజింగు	29.64

1949 విరోధినామ సంవత్సర

శ్రావణ శుద్ధ ద్వాదశి

శుక్రవారం ఆగస్టు 5-వ తేదీ

ద్వాదశి రాత్రి 12.22 గంటలవరకు

మూల నక్షత్రం రాత్రి 11.11 గంటలవరకు

వర్జ్యం: ఉదయ 7.12 నుంచి 8.45 గంటలవరకు

నక్షత్ర త్యాజ్య 9.35 నుంచి 11.11 గంటలవరకు

తెనాలిలో కొందరు వర్తకుల అరెస్టు. జామీనుపై విడుదల

(మన విలేఖరి)

తెనాలి, ఆగస్టు 1—

బ్లాక్ మార్కెటింగ్ నిర్మూలనశాఖ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు (విజయవాడ) తెనాలిలో బైండింగ్ వర్క్సు ప్రొప్రయిటర్ అరెస్టుచేసి 28 వ తేదీన ఆయనను జామీనుపై విడుదల చేశారు.

నారాయణగార్లకు ఇనుము, ఎరువుల హెచ్చుధరలకు అమ్మినారనే ఆరోపణపై మరి ఇద్దరు వర్తకులను అరెస్టుచేసి మరునాడు జామీనుమీద విడుదల చేశారు.

స్త్రీలకు హిందీ తరగతులు

మద్రాస్, ఆగస్టు 2—

మద్రాసు ముత్యాలపేటలోని పగడాలవీధి యందలి 82 వ భవనంలోని బాలికా పాఠశాలలో ఆగస్టు 4 వ తేదీనుంచి ప్రతిరోజు సాయంకాలం 5 గంటలకు ప్రత్యేకంగా స్త్రీలకొఱకు హిందీ తరగతులు నడుపబడుతవనీ, యిందుకు సంబంధించిన వివరాలు కార్యదర్శినివద్దనుంచి తెలుసుకోవచ్చునని శ్రీమతి ఎ. వెంకటలక్ష్మమ్మ (కార్యదర్శి)గారు తెలియజేస్తున్నారు.

సర్ రామస్వామి మొదలియార్‌కు తుంకూర్ ప్రజల వీడ్కోలు

తుంకూరు, ఆగస్టు 2—

తుంకూరు మునిసిపల్ కౌన్సిల్, జిల్లాబోర్డు, తుంకూరు స్టేట్ కౌన్సిల్ సంస్థలు, త్వరలో తన పదవినుంచి విరమించనున్న మైసూరు దివాన్, రాజనీతిజ్ఞ ప్రవీణ సర్ రామస్వామి మొదలియార్‌కు నిన్న సాయంత్రం పురమందిరంలో వీడ్కోలు పత్రాలను సమర్పించారు, అందులో మైసూరు దివాన్‌గా ఆయన చేసిన కృషి ప్రశంసించడమే కాకుండా ఆయనకు చిరాయురారోగ్య భాగ్యాలు కలగవలెనని పేర్కొనబడింది.

ఈ వీడ్కోలు పత్రానికి జవాబుచెబుతూ ఇరవై సంవత్సరాల క్రితం తన అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో మైసూరులో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పరచవలెనని తీర్మానించబడిందని, ఇప్పుడు తన పాలనలోనే మైసూరులో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడిందని ఆయన అన్నారు.

అనంతరం ఆయన శ్రీ కంఠీరవ నరసింహరాజ ఒడయార్ హాస్టల్ మందిరానికి శంకుస్థాపన చేశారు.

పుంగనూరు, ఆగస్టు 1—

పుంగనూరు తాలూకాలో జిల్లాబోర్డు ఎన్నికలలో సోషలిస్టు పార్టీవారు తమ అభ్యర్థులను నిలువబడలేదు.

తెనాలి, ఆగస్టు 1—

శ్రీ కొల్లూరు కోటయ్యగారు తెనాలి కో-ఆపరేటివ్ సోప్సు అధ్యక్షుడుగా డైరెక్టర్ల సమావేశంలో ఎన్నుకోబడ్డారు

అధిక సౌకర్యాలకోసం హాస్పెటల్ నైటు విరామవ్రతం చేస్తున్న మునుపటి సోషలిస్టు నర్సు ... వారి కోర్కెలను ప్రభుత్వం అంగీకరించినందుకు ఆగస్టు 2 వ తేదీ సాయంత్రం దీక్షను విరమించారు.

ప్రదర్శనములో గమనించదగినది!

ఆదర్శప్రాయమైన అభినేత్రి నూతనోత్సాహము కలిగించును:

కథ: కె. అహమద్ అబ్బాస్



ప్రజను అధికముగా ఆకర్షించుచున్నది. టిక్కెట్లు పట్టుటలేదు

ఈ కేంద్రాలలో 2 వ వారం

సరస్వతి	—	బెజవాడ
రామ	—	రాజమండ్రి
మిలాన్	—	గొంటూరు

ఫిలిమిస్తాన్ వారి

ఏక్‌ట్రెస్

రేహాన ప్రేమ్‌అదిబ్ మీనా-డేవిడ్

డైరెక్టర్—నజం నక్వీ

కాదోపు చిత్రం

లైట్ హౌస్ - కోయంబుత్తూరు

హోమియోపతి వైద్య గ్రంథములు

అనుభవ హోమియోపతి వైద్యచింతామణి	రు. 6-0-0
ద్వాదశ లవణ వైద్యము	1-4-0
శారీర శాస్త్రము	3-0-0
అనుభవ హోమియోపతి పశువైద్య చింతామణి	5-0-0
హోమియోపతి పశువైద్యశాస్త్రము	0-8-0

వలయువారు:—హోమియోపతి మెడికల్ హాల్

కింతాడ కోటపాడు, పోస్టు, చోడవరం, ఎస్ ఓ, విశాఖపట్నంజిల్లా.

మరియు, రామకృష్ణ హోమియోస్టోర్సు, బెజవాడలో పై గ్రంథములన్నియు దొరకును.

పండు వీరా జీవితం ఆఖరివరకు ఫలితం చెప్పను



పితురార్జితం, స్వార్జితం, యితర ప్రాప్తి సంప్రాప్తయోగం, శాయిలా గండములు, యెన్ని వివాహాల వివరం, సంతాన సంప్రాప్తం, బంధుమిత్ర శత్రు కారణములు, భూములు, గృహ యోగ లక్షణములు, విద్య పుద్యోగ వివరం, బిజినెస్ లేక యితర వృత్తులు, ధనజాతకమూలు జాతకమూ, భక్తి స్వార్జితయోగ, దేశాంతరప్రయాణం, స్థానం మార్పు వివరములతో, తీరుమానం అంత్యం చెప్పవరకు భూత భవిష్యత్ వర్తమానంలో తెలుసుకొనగోరితే వెంటనే ఒక కార్డుపై మీరు యిష్టముగు ఒకపండు పేరున్ను, మీ యింటిపేరు, తండ్రిపేరు, మీ పేరు సుమారు వయస్సుపేసి, కార్డువ్రాసే టైంన్రాస్తా మి సరియగు అడ్రసుతో పంపితే, 3 రోజులలో మీ జాతకము వ్రాసి పంపుతాము. యిందుకు ఛార్జీ వీ పి తో సహా రు. 3-8-0 లు మేము పంపిన భోగట్టా సరిలేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించి చూడుడు.

మరియు నవగ్రహశాంతిగల సబుకట్టు వశీకరం

కొందరికి దుష్టనవగ్రహములవల్ల దశదుర్యంకలిగి పట్టినపనులు యిష్టప్రకారం జరగక, విద్య భిన్నం, ఉద్యోగ చిక్కులు, బిజినెస్ నష్టములు, జాయింటు అపకారం, లావాదేవీ ఋణ కారణం, సర్కార్ వ్యవహార చిక్కులు, ఆటంకములు, వృత్తులు చెడిపోవడం, బంధువులలో యితరులతో చేసే పనులలో శత్రువులు, స్త్రీ సమంద ఉచితమూతక వ్యతిరేకములు, అనవసర ఖర్చులు, త్రిప్పట, తనకున్న యింట్లోవారికి శరీరదోషములు, సుఖంపోషణ తగ్గి, విచారములు, యితరులతో అనవసర ఆలోచనలు, గృహవృద్ధితగ్గి అన్ని క్షీణింపుల కలిగిపుంచును. యిలాంటి ఖర్మదోషములు గలవారికి యీ మహాయోగనమందం ఆపరియాత్వల్ల 41 రోజులు సాధనలో తయారు చేయబడిన బీజ అక్షరములుగల నవగ్రహశాంతిగల సబుకట్టు వశీకరం పై దోషములుగాను 3 సంవత్సరములు గ్యారంటిగా శాంతిపర్చి మంత్రశాసనం చేసబడి ప్రయోగం సాగక పై దోషములకు పనిచేయును. యిందుకు ఛార్జి తాయిత్తు వి. పి. తో సహా రు. 7-10-0 లు. ఆడవారికి గ్రహ రత్తకాడేరి దోషంకు పద్ను మొగపిల్లవారికి, ఆడపిల్లలకు మోహిని దోషంకు, సంతతిబిడ్డలకు, బాలగ్రహను గ్యారంటీ తాపీజలు వున్నవి. కోరేవారికి వివరములు తెల్పుతాము.

20 సంII నుంచి గుంటూరుకో ప్రఖ్యాతిగాంచిన— ఇట్లు,

M IBRAHIM KHAN

Astrologer, Pothurivari Thota, Guntur (M & S M Ry)

GOVERNMENT OF INDIA

DISPOSALS

సుమారు 400 అదనపు బండ్ల యాలం అమ్మకము

బండ్ల వివరములు: ఫోర్డు, చెవర్లెట్ ట్రక్కులు, అల్‌బియన్, సబ్ బేకర్, జి యం. సి. కాన్‌టీకార్పిట్, క్రాస్లీ, లేలాండ్, మారిస్, 15 హంII 30 హంII 2 1/2 టన్నులు, 3 టన్నులు, 5 టన్నులు, 5 వాII పొడ్డు అంబిలెన్సులు. మోటారు సైకిళ్ళు: బి యస్. ఏ, నార్టన్, ఇండియన్ యేరియల్, ఫ్లోర్ఫింగ్ ఎక్సెల్సియర్ వెల్‌బైక్, జేమ్సు, ఎన్‌ఫీల్డు వగైరా. ట్రైలర్లు, 2, 3, 5, 20 టన్నులు. ట్రైలర్లు ఎర్‌డోరన్ కంప్రెసర్ వగైరా

వాటర్ టాన్‌కర్లు 3 టన్నులు: 30 హంII 15 హంII 220 గ్యాలన్, 450 గ్యాలన్, కెపాసిటీ, చెవర్లెట్, డాడ్జి, బెడ్‌ఫోర్డు వగైరా.

తేదీ, గంట: 10, 11, 12 ఆగస్టు 1949 ఉదయం 10 గంటలు

పాట పెట్టించువారు: మెసర్సు. శంకర్ రామచంద్రా అండ్ బ్రదర్సు, 128, మహాత్మాగాంధి రోడ్డు, పూనా.

నేలు జరుగు స్థలము: బండ్ల కార్ఖానా, డెహూ రోడ్డు.

మా ఆఫీసునుండిగాని, లేక పాట పెట్టించువారివద్దనుండిగాని బండ్ల వివరములు తెలుపు కేటలాగు ఉచితముగా పొందవచ్చును. ఈ కేటలాగు బండ్లను చూచుటకు పర్మిటుగా ఉపయోగించును.

ఇన్‌స్పెక్షన్ 5-8-1949 ఉదయం 9.30 మొదలు 12.30 వరకు. మధ్యాహ్నం 2 మొదలు 4 వరకు.

జారీచేసినది:

రీజినల్ కమిషనర్ [డిస్పోజల్సు]

గ్రహామ్సు రోడ్డు, బల్లార్డు ఎస్టేటు, బొంబాయి

(ఫోను - 30041)

AC/RCD-B/17

చెన్నరాష్ట్రానికి బియ్యంకోటా క్రమంగా తగ్గింపు: 1952 లో ఒకటిన్నర లక్షల టన్నులే

మిగులుజిల్లాలలో రేషనింగ్ అమలు జరపడం విషయమై ఆదివారంనాడు ఒక నిర్ణయం

మద్రాసు ఆగస్టు 3—

రాష్ట్రాలకు ఆహారపదార్థాల కేటాయింపు సందర్భంలో ఇండియా ప్రభుత్వం తయారు చేసిన కొత్త ప్రణాళిక ననుసరించి మద్రాసు రాష్ట్రానికి 1952 వ సంవత్సరంలో 1,50,000 టన్నుల ఆహారధాన్యాలు మాత్రం ప్రత్యేకిస్తారు ఈ సంవత్సరం కేటాయించింది 4,00,000 టన్నులు

ఈ కొత్త నిర్ణయం దృష్ట్యా మిగులు జిల్లాలలో తిరిగి రేషనింగు అమలు జరపాలా, లేదా అనే విషయంపై ఆదివారం నాడు మద్రాసు మంత్రి వర్గం తుదినిర్ణయం చెయ్యగలదని తెలుస్తున్నది.

మద్రాసు రాష్ట్రానికి ఇండియా ప్రభుత్వం సప్లై చేసే ఆహారపదార్థాలు ఈ కొత్త నిర్ణయం ప్రకారం 1950 లో 3,00,000 టన్నులు 1951 లో 4,00,000 టన్నులు కాగా 1952 లో 1 1/2 లక్ష టన్నులు మాత్రం సప్లై చేస్తారు

ఈ సంవత్సరం (1949) అదనంగా 2,00,000 టన్నుల ఆహారం సప్లై చేయాలని మద్రాసు ప్రభుత్వం కోరగా 30,000 టన్నులు మాత్రం సప్లై చేయగలమని ఇండియా ప్రభుత్వం వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది

మద్రాసు రాష్ట్రానికి ఈ సంవత్సరం 4 లక్షల టన్నుల బియ్యంలో 1,20,000 టన్నుల గోధుమలుగా ప్రత్యేకించాలని మన రాష్ట్రం గోధుమలు 70,000 టన్నులకు మించి లేదం టూ మిగతా 50,000 టన్నుల బియ్యం యివ్వాలని కోరినప్పటికీ అంగీకరించలేదని మద్రాసు ఆహారశాఖామంత్రి శ్రీ రోషి విక్టోరియా ఆక్షేపించారు ... టన్నులు బియ్యం మొత్తం 281,100 టన్నులు నాలు 171,200 టన్నులు మొక్కజొన్న 131,600 టన్నులు మిగతా మొత్తంలో గోధుమ పిండి, వి. ఇ. ఇతర మెట్టధాన్యం కలిసి వున్నాయి

ఇండియా దిగుమతి చేసుకోవలసిన 40 లక్షల టన్నుల ధాన్యంలో 25 లక్షల టన్నులకు పైగా ఇప్పటికే ఇండియాకు చేరాయి గత సంవత్సరం దిగుమతి చేసుకున్న మొత్తం 28 లక్షల 40 వేల టన్నులు మాత్రం

మిగులు జిల్లాలలో రేషనింగ్

ఆదివారంనాడు మద్రాసు మంత్రివర్గంచే తుది నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 4—

ఆదివారంనాడు జరగనున్న మద్రాసు మంత్రివర్గ సమావేశంలో మిగులు జిల్లాలలో రేషనింగు అమలు జరపడం విషయంలో తుదినిర్ణయం చేయబడగలదని తెలుస్తున్నది

ఈ జిల్లాలలో ఆగస్టు 15 నుండి రేషనింగు తిరిగి అమలు జరపాలని మొదట నిశ్చయించారు, కాని ఆహారశాఖ మంత్రుల సమావేశంలో జరిగే నిర్ణయాల ననుసరించి ఏవైనా మార్పులు చేయవలసి వుంటుందేమోనన్న కారణంతో ఈ సందర్భంలో కలెక్టర్లు తమ ప్రయత్నాలను నిలుపు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది 1951 నాటికి ఆహార స్వయంసమృద్ధిని సాధించాలనే నిర్ణయానికి భంగం లేకుండా రాష్ట్రాలు తమయిష్టానుసారం విధానాలను అమలు జరపవచ్చునని ఢిల్లీ సమావేశంలో నిర్ణయించారు ఇందుకనుగుణంగా మద్రాసు మంత్రివర్గం ఈ సమస్యను తిరిగి పరిశీలించి నిర్ణయిస్తుంది

ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ అధికారులతో మద్రాసు ఆహారశాఖ కార్యదర్శి శ్రీ కుట్టి లింగంపిళ్లె ఢిల్లీ సమావేశ నిర్ణయాలను అమలు జరిపే సందర్భంలో వివరాలను గురించి చర్చలు కొనసాగిస్తున్నారు ఈయన రాకకోసం మద్రాసు ప్రభుత్వం ఎదురుచూస్తున్నది. వచ్చే మంత్రివర్గ సమావేశంలో ముఖ్యంగా ఢిల్లీ సభ సిఫార్సులపైనే చర్చలు జరుగుతాయి

శ్రీ ఘోష్ విజ్ఞప్తి

1952 నాటికి దేశంలో ఆహార స్వయంసమృద్ధిని సాధించాలని ఇండియా ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని అమలు జరపగలమని ఢిల్లీలో జరిగిన ఆహారశాఖామంత్రుల సభలో అన్ని రాష్ట్రాల మంత్రులు గట్టిగా వాగ్దానం చేశారని మద్రాసు ఆహారశాఖ మంత్రి శ్రీ రోషి విక్టోరియా ఆంధ్రప్రభ విలేకరి ఇంటర్వ్యూలో చెప్పారు ఆయన నిన్న సాయంత్రమే ఢిల్లీనుంచి తిరిగి వచ్చారు

1952 నాటికి ఆహార దిగుమతులు నిలిపివేయాలనే నిర్ణయానికి భంగంరాకుండా రాష్ట్రప్రభుత్వాలు ఆహార విషయంలో తమ ఇష్టమైన ప్రణాళికలు అమలుజరుపుకోవచ్చునని ఇండియా ప్రభుత్వం అంగీకరించిందని ఆయన వివరించారు మద్రాసు రాష్ట్రంలో ఆహారోత్పత్తి విధానాలు జయప్రదం కావడానికి మనకుగల్గిన ఇతర వ్యవసాయ పరికరాలు కేంద్ర ప్రభుత్వం సప్లయి చేయాలని సభలో కోరామని చెప్పారు

పురాతన పంటల ధరలు పెంచుకోవాలనే విజ్ఞప్తి వాటిని సభలో తిర్మానించినప్పటికీ మన రాష్ట్రంలో సంవత్సరం ఆఖరులోగాని రైతులు పంటలను అమ్మరని, అందువల్ల డిసెంబరుకు ముందుగా ధరలు నిర్ణయించడం సాధ్యం కాదని మంత్రిగారు పేర్కొన్నారు

ప్రతిరాష్ట్రంలోను మొత్తం ఆహార పరిస్థితిని పరిశీలించి, ఆయా రాష్ట్రాలు తమకవసరమైన ఆహార పదార్థాలను సమకూర్చుకొనడానికి వీలుగా వలసిన చర్యలు తీసుకోనే విషయాలు కమిటీ నియమింపబడవచ్చునని ఆయన చెప్పారు ధాన్యసేకరణకు సంబంధించినంత వరకు ఇతర రాష్ట్రాలకంటే మనరాష్ట్రం బాగా కృషిచేసినదని అన్నారు

విదేశాలనుంచి దిగుమతుల వివరాలు

న్యూఢిల్లీ ఆగస్టు 3—

అధికారుల అందిన సమాచారం ప్రకారం 1949 జనవరి 1 వ తేదీనుంచి ఇప్పటి వరకు విదేశాలనుంచి మన దేశానికి దిగుమతి అయిన ఆహారధాన్యాల మొత్తం 2,673,700 టన్నులు ఇందులో 1,421,600 టన్నులు గోధుమలు, 380,000



ఇండియా ప్రభుత్వం ఖరీదుచేసిన డిస్ట్రాయర్‌నౌక "రాజపుత్"ను ఇండియా హైకమిషనర్ శ్రీ కృష్ణమీనన్ అప్పగించుకున్నపిమ్మట బ్రిటిష్ పతాకాన్నిదించి వేసినప్పటి దృశ్యం

"తగు ఉత్పత్తిలేకపోవడమే హెచ్చు ధరలకు కారణం"

భారత ఆర్థిక పరిస్థితులపై శ్రీ బిర్లా సమీక్ష

"త్వరలో సమస్యను పరిష్కరించకపోతే ముప్పు"

లండన్, ఆగస్టు 3—

భారతదేశం నేడు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని యెదుర్కొంటున్నదనీ, దీనిని త్వరగా పరిష్కరించకపోతే, స్వాతంత్ర్య ప్రతిపత్తికే భంగంకలుగు తుందనీ, అందువల్ల దేశానికి తీరని నష్టం కలుగగలదనీ ప్రముఖ భారతీయ పారిశ్రామికవేత్త శ్రీ జి. డి. బిర్లా నేడిక్కడ వక్కాణించారు.

తూర్పు ఇండియా సంఘం "ఓవర్‌సీస్‌లీగ్" యేర్పాటు చేసిన సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు:

"ఇండియా నేడు అత్యంత విషమపరిస్థితిని యెదుర్కొంటున్నది త్వరలోనే ఇది దక్కదిద్దవచ్చు కాని, దీనికి మనం తీవ్రంగా కృషిచెయ్యవలసి వున్నది"

కమ్యూనిజంను గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు:

"దేశంలోని ఆర్థిక పరిస్థితిని దక్కదిద్దకపోతే కమ్యూనిజం వాతపడకుండా ఇండియా ఎంతకాలమని భద్రంగా వుండగలదు? ఇండియాలో దారిద్ర్యాన్ని నిర్మూలించామంటే, ఆసియా అంతటా కమ్యూనిజాన్ని నిర్మూలించామన్నమాటే. ఇది ఇండియా నిర్వర్తించవలసిన కృషి అయితే ఇది మొత్తం ప్రపంచం నిర్వహించ వలసిన ధర్మం కూడా. ఈ బాధ్యత బ్రిటన్ పై కూడా వున్నది

భారత దేశానికి సముజ్జ్వల భవిష్యత్తు కలదని చెబుతూ శ్రీ జి డి బిర్లా ఇంకా కిందివిధంగా అన్నారు.

'యుద్ధసమయంలో ధరలు విపరీతంగా పెరిగిపోవడానికి కారణం కరెన్సీ విశేషంగా జారీ చెయ్యబడడమేనని అన్నారు. కాని, నేనెన్నడూ ఆ అభిప్రాయంతో ఏకీభవించలేదు ఈ విషయంలో నన్ను చాలామంది విమర్శించారు కూడా ఉత్పత్తి పరిమితం కావడమే ధరలు పెరుగుదలకు కారణమని మొదటినుంచీ నేను చెబుతూ వున్నాను కంట్రోల్స్‌గానీ, డిఫ్లేషన్ కలిగించాలనే ప్రయత్నంగానీ ఈ ధరలను తగ్గించలేవు ఉత్పత్తి అధికతరమైనప్పుడే ఇది సాధ్యమౌతుంది"

నా వాదన ఎంతవరకూ సరియైనదో రుజువైనది 1948 జూన్‌నుంచి 1949 జూన్ నాటికి దేశంలో చెలామణీలోవున్న కరెన్సీ 52 కోట్లు, బ్యాంకుల డిపాజిట్లలో 158 కోట్ల రూపాయలు తగ్గినవి, అయినాగాని ధరలమీద దీని ప్రభావం ఏమీ లేకపోగా మార్కెట్‌లో డబ్బుకు గిజగిజ హెచ్చింది"

"ఇదివరకు ఎన్నడూ డబ్బుకు ఇంత గిజగిజ ఏర్పడలేదు. మార్కెట్‌లో డబ్బు లభ్యంకానందున్న యాచించే బ్యాంకి వడ్డీ రేటును ఎంత తక్కువగా లెక్కించినా వ్యక్తుల వడ్డీ వ్యాపారంలో వడ్డీ రేటు నూటికి ఎనిమిదరు హెచ్చింది"

కనక కరెన్సీని తగ్గించడం వలన ఉత్పత్తిని ... అనే నా అభిప్రాయాన్ని మార్చుకోలేదు కూడా'

"ఇండియాకు విశేషమైన ఆహార సంపద వుంది దానిని ఎక్కువగా అభివృద్ధిచేస్తే ... ప్రతివ్యక్తికి కావలసిన ... రాబడి మొత్తంగా వుండి వినియోగం పెరుగుతుంది. ఇండియా విస్తీర్ణం అమెరికా విస్తీర్ణం సగంలో ఇండియాలో జనాభా రెట్టింపుపైగావుంది ఇండియా సహజ సంపద అభివృద్ధి కాకపోయినా, అమెరికన్ పౌరునికి అమెరికాలో లభ్యమగు సహజ సంపదలో అయిదవవంతు మేరకు ఇండియాపౌరునకు లభ్యం కాగలదు అమెరికన్ పౌరుని సాలుసరి ఆదాయం ఈ నాడు 1200 డాలర్లు ఇండియా పౌరుని ఆదాయం డాలర్లలో లెక్కవేస్తే 60 డాలర్లు మాత్రమే.

"ఇండియాలో జీవనవ్యయం 1939 కంటె రెట్టింపు పెరిగింది అలాగే అమెరికాలోనూ పెరిగింది ఈ విషయాన్ని గుర్తిస్తే, ఈ నాడు ఇండియా పౌరుని నిజమైనసాలుసరి ఆదాయం అమెరికన్‌పౌరుని ఆదాయంతో పోల్చినప్పుడు 40 వ వంతు మాత్రమే అని తేలగలదు."

ఇండియా జనాభా త్వరితంగా పెరుగుతున్నదన్నదాన్ని మేముకాదనం దానినిఅరికట్టవలసి వుంది ప్రతిఒక్క వ్యక్తి జీవిత కాలపరిమితి హెచ్చవలసి వుంది అమెరికాపౌరుని జీవిత కాలపరిమితి 66 సంవత్సరాలుకాగా, ఇండియాపౌరుని జీవిత కాలపరిమితి 28 సంవత్సరాలు మాత్రమే

"ఇండియా జనాభాలో పనిచేయగలిగిన శక్తి వున్నవారు అమెరికా జనాభాలో పోల్చి చూడగా నూటికి 20 మంది మాత్రమే ఇండియాలో జీవిస్తున్న వందమంది రాము చేయగలిగిన పని చేయక పోగా 40 మంది చేసేపని మాత్రమే చేయగలరు దీనికి తోడు అనేక పెంపు రోజులలో అధికోత్పత్తి జరగడంలేదు ఇలావుంది ఇండియా విషమస్థితి"

"ఈ క్లిష్టస్థితి పరిష్కారానికి ఏదోఒక మార్గం అనుసరించక తప్పదు. ఇండియా ప్రభుత్వం వారు అనేక నూతన పరిశ్రమలను నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నారు. ఇదంతా పూర్తి కావడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది, ఒక్కొక్క పరిశ్రమ మినహా, మరే ఇతర పరిశ్రమను కూడా ఇండియా ప్రజలు చేయగలిగినంత సప్లయి చేయడంలేదు"

వ్యక్తిగత వ్యాపారం

"కనుక పారిశ్రామిక పురోభివృద్ధికిగాను ప్రయివేటు వ్యాపారంమీద ఆధారపడక తప్పదని నా నమ్మకం. మరొక విధంగా నాకు మార్గం కనిపించడంలేదు"

"పారిశ్రామిక పురోభివృద్ధికి స్వదేశీయులు విదేశీయులు కలిసి వెంటనే పెట్టుబడులు పెట్టాలి వచ్చే అయిదు సంవత్సరాలలో నూ 1260 కోట్లు లేక సాలీనా 300 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టగలిగిన సందర్భంలో మాత్రమే వ్యయాన్ని నూటికి 20 వంతులు హెచ్చుచేయడానికి అవకాశం వుంటుంది"

"ఇదేమంత పెద్ద దురాశకాదు కాని నేటి పరిస్థితులలో ఇండియాలో ఇది దుస్సాధ్యంకాదు ... మాకు కావలసిన పెట్టుబడులు విదేశాలనుంచి ... ఆర్థికపరిస్థితి ... మేము చేసిన ఆదాయం ... ఆదాయపు పన్నులు హెచ్చుగా వుండడం ... పెట్టుబడి పెట్టడానికి ... దారులు ... ప్రభుత్వ విధానాల ... ధనికవర్గాల వ్యాపారస్థుల దురాశ ... కలగడంలేదు. రెండు మూడు సంవత్సరాలనుండి ... నూటికి పదిహేను మందికి మాత్రమే ... పెట్టుబడి పెట్టే ఉత్సాహం ... అధికోత్పత్తి ... హెచ్చుదరల ... ఆర్థికాభివృద్ధి ... ఆధారపడి ఉన్నది ... కొద్దిపాటి ... ఆర్థిక విష్పత్తి ... మార్కెట్ పెట్టు... బడులు నూటికి మూడువంతులు తగ్గిపోయినవి, విపరీతంగా పెట్టుబడులు పెట్టగలిగిన సంస్థానాధిపతులు ప్రస్తుతం ఆమలులో లేరు. కొందరు మంత్రులు, రాజకీయ ప్రచారకులు కొందరనిచ్చే తీవ్రవాదోరణితో ఉపన్యాసాలు చేయడం పెట్టుబడిదారుల ఆందోళనకు కారణమైంది అనవసరంగా ప్రభుత్వం కలగజేసుకోవడం, ప్రతిదానికి విధినిషేధాలవలన మార్కెట్‌లో డబ్బుకు గిజగిజ ఏర్పడింది"

"కంట్రోల్స్‌ద్వారా ప్లాను ప్రకారం అధికోత్పత్తిని ప్రోత్సహించి వ్యయం తగ్గించాలనే ప్రధాన ఆర్థిక సూత్రాన్ని ప్రభుత్వాధికారులు యింకా గుర్తించలేదు"

"ప్రభుత్వం ఆశయాలు ఎక్కువమైనవే వారి పారిశ్రామిక విధానం మొత్తంమీద ... అది ... లేకపోతే ... ప్రస్తుత ... ఆశయం ... ఉద్యమాన్ని ... నెలకొల్పుతున్నది ... వచ్చే ... చెల్లించని ... కమ్యూనిజానికి దారితీయవచ్చు ... ఆర్థిక విష్పత్తి ఎల్ల మార్కెట్ పెట్టు



గోద్రెజ్ తయారు వతని ఇంకా చిన్న ['టిని'] సైజు మార్కెట్టులో యున్నది

ఇది రకపు మెత్తని నురగ యిచ్చే గుణములు యీ సబ్బునుండి కలదు యీ సుగంధమైన ఆకుపచ్చని సబ్బు, ఈ రోజునే వాడి ఆనందించండి—దీని సువాసన చివర వరకు వుంటుంది— ఎటువంటి చర్మములకు కూడా కాంతిని, సౌకుమార్యమును అందమును యిచ్చి 'టానిక్'వలె పనిచేయును



ఉత్తమమైన

అది సాటిలేని విలువగల స్వదేశీ సబ్బు

మరికొన్ని ప్రసిద్ధమైన గోద్రెజ్ సబ్బులు

నెం 1 నెం 2. శాండల్ లింటా [కేక] షేవింగ్ స్టిక్ షేవింగ్ రౌండు

బంగాకో నీలనికల్, కలమనే, బడుకోరోన్

నూటికి నూరుపాళ్ళు పరిశుద్ధమైనవి తయారీలో కొవ్వు చేరలేదని గ్యారంటీ యివ్వబడియున్నది

గోద్రెజ్ సోప్స్, లిమిటెడ్ మద్రాసు: 164. బ్రాడ్వే.

పశ్చిమ బెంగాల్ ఎన్నికలు

సోషలిస్టుపార్టీ పోటీ చేయగలదని శ్రీ జయప్రకాశ్ ప్రకటన

కలకత్తా ఆగస్టు 3—

పశ్చిమ బెంగాల్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయడానికి సోషలిస్టుపార్టీ నిర్ణయించిందని శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడిచ్చట పత్రికా విలేఖరులతో అన్నారు

శ్రీ జయప్రకాశ్ నిన్ననే కలకత్తా వచ్చారు పశ్చిమ బెంగాల్ అతివాదులు వచ్చే ఎన్నికల ఎంతవరకు ఏకం కాగలరో పరిశీలించడమే ప్రస్తుతం తన రాకకు ఉద్దేశమని ఆయన వివరించారు

అతివాద పక్షాల ఐక్యతకు శ్రీ శరత్‌చంద్రబోసు చేసిన సూచనపై మాట్లాడుతూ సోషలిస్టు పద్ధతుల ప్రయత్నం కావాలంటే సోషలిస్టులంతా ఒకే పక్షంగా సంఘటితం కావాలని ఆయన పేర్కొన్నారు స్వతంత్ర అతివాద పక్షాలు వేరువేరుగా వ్యవహరిస్తే కలిసి పని చేయడం సాధ్యంకాదని స్పష్టంచేస్తూ సోషలిస్టు సిద్ధాంతాలను అంగీకరించే అన్ని అతివాదపక్షాలు చేరడానికి వీలుగా ఒకే ఒక సోషలిస్టు పార్టీని నిర్మించాలని కోరారు.

శ్రీ జయప్రకాశ్ కలకత్తాలో శ్రీ శరత్ చంద్రబోసుతో, వివిధరంగాలలో పనిచేస్తున్న సోషలిస్టు పార్టీ సభ్యులను కలుసుకుని సంభాషిస్తారు.

కమ్యూనిస్టు మహిళ సాహసం

పోలీసులను తప్పించుకోడానికి నిష్ఫల ప్రయత్నం

కాశి, ఆగస్టు 3—

నిన్న రాత్రి ఒక్కసారిగా అనేక ప్రాంతాలపై దాడులుచేసి అయిమగుడు కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టుచేశారు. నిర్బంధితులలో ఇద్దరు మహిళలుకూడా కలరు.

అరెస్టు గావింపబడినవారిలో శ్రీమతి ప్రేమలతా గోయెల్ అన్న కమ్యూనిస్టు నాయకురాలు పోలీసుల కనుగప్పి పారిపోవడానికి ప్రయత్నించింది కాని ఆమె కృతకృత్యురాలు కాజాలకపోయింది ఆమె వున్న భవనాన్ని పోలీసులు చుట్టుముట్టగా, ప్రక్కనేవున్న ఇంటి ప్రహరీ గోడమీదికిదిగి, పది అడుగుల ఎత్తువున్న ఆ గోడమీది నుంచి కిందకు దూకి పారిపోవడానికి ఆమె యత్నించింది కాని, ఈలోగా పోలీసులు ఆమెను పట్టుకున్నారు.

కమ్యూనిస్టు అగ్రనాయకురాలుగా పేరెన్నిక గాంచిన శ్రీమతి పద్మ (శ్రీ వత్సవా (పోస్టుగాడ్యుయేట్, కార్మిక విద్యార్థిని)ను అరెస్టు చేయడానికిపోలీసులు కాశీవిశ్వవిద్యాలయం స్త్రీల వసతి గృహానికి వెళ్లగా కొంచెం ఆలజడి జరిగింది. పోలీసులు తనవద్దకు రాగానే, తనను అరెస్టు చేయాలంటే బలవంతాన తనను అక్కడినుంచి వాళ్లు ఈడ్చుకొని వెళ్ళవలసిందే నని ఆమె చెప్పింది. ఇంతలోకే ఆమె సహాధ్యాయులు అనేక మంది ఆమెచుట్టుముట్టిరి. ఈలోగాఆడవారి పోలీసు దళాలు కూడా వచ్చినవి తుదకు రెండు గంటలు గడిచిపోయిన తర్వాత పద్మ పోలీసులవెంట వచ్చింది.

కలకత్తాలో కమ్యూనిస్టు ప్రముఖుని అరెస్టు

కలకత్తా, ఆగస్టు 3—

కమ్యూనిస్టుపార్టీ అత్యంత ప్రముఖుడని భావించబడుతున్న ఒక వ్యక్తిని నేడు స్పెషల్ బ్రాంచి పోలీసులు సౌత్ కలకత్తాలో అరెస్టు చేశారు.

ఈయన చాలాకాలంనుండి అరెస్టు కాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడట, (యు. పి. ఐ.)

కాంగ్రెస్ నాయకునిపై కమ్యూనిస్టుల దౌర్జన్యం

పాట్నా, ఆగస్టు 3—

బీహార్ కాంగ్రెసు సంఘ సభ్యుడు శ్రీ రామనందన్ చౌధరి ఇంటిపై జులై 31 వ తేదీన 25 మంది కమ్యూనిస్టులు మారణాయుధాలతో వచ్చి దాడిచేసినారని ఇక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

దాడిచేసినవారు శ్రీ రామానంద చౌధరిని పట్టుకొని లాఠీలతో బాదుతూవుండగా, గ్రామస్థులు పరుగెత్తుకుంటూవచ్చారని, వారిని చూచి కమ్యూనిస్టులు పారిపోయినారనికూడా తెలుస్తున్నది

ఇటీవలనే జెయిలునుంచి బెయిలుమీద విడుదల చేయబడిన ఒక కమ్యూనిస్టు నాయకత్వాన ఈ దాడి జరిగిందట. (యు పి ఐ)

రేడియో

(శనివారం, ఆగస్టు 6)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 7.30 వేణుగానం: చెరుకుపల్లి సత్యనారాయణశాస్త్రి. 8.10 శ్రోతలు కోరిన రికార్డులు; 8.30 పాట సరుమంచి పాండురంగారావు

మధ్యాహ్నం 1.0 రికార్డులు. 1.40 రికార్డులు; 1.50 తెలుగులో వార్తలు. 1.0 బొమ్మరిల్లు;

సాయంత్రం 5.30 వేణుగానం: చెరుకుపల్లి సత్యనారాయణశాస్త్రి. 6.10 స్థానిక ప్రకటనలు; వాతావరణము. 6.20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 ఉభయభాషలలో ఎరి. 7.45 పాట: ఎస్ వి పార్థసారథి (మదరాసు నుండి రిలే). 9.30 రికార్డులు; 9.40 పాట: వి రవీంద్రనాథ్: రేడియో ఆర్కెస్ట్రాతో; 10.0 ముగింపు.

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7.30 పాట: డి. వి. పాలూస్కర్; 7.55 హిందూస్తానీలో స్థానిక వార్తలు. 8.20 పాట: ఎస్ మాలతీదేవి. 8.50 తెలుగులో వార్తలు; 9.0 హిందూస్తానీలో వార్తలు. 9.15 నుండి 9.30 వరకు పాట: నూర్జహాన్ బీగమ్

మధ్యాహ్నం 12.30 బెంగాలీ సంగీతం (రికార్డులు). 12.45 హిందూస్తానీలో ప్రసంగం 1.0 జంట పాటలు (రికార్డులు); 1.25 తెలుగులో ప్రసంగం; 1.40 రికార్డులు; 1.50 తెలుగులో వార్తలు.

సాయంత్రం 5.0 పాట. సురేష్ బాబు, 5.20 పాట: నూర్జహాన్ బీగమ్; 5.35 పాట. డి. వి పాలూస్కర్, 5.50 స్థానికవార్తలు; 6.30 తెలుగు కార్యక్రమం; 8.30 ఉత్తర ప్రత్యుత్తరాలు, 8.45 పాట. ఎస్ మాలతి; 9.15 గుట: ఎస్. సురేష్ బాబు, 9.35 పాట: అకీర్ పాటీ; 9.55 పాట; సురేష్ బాబు; 10.25 పాట: నూర్జహాన్ బీగమ్ 10.35 నుంచి 11.0 వరకు పాట: డి. వి పాలూస్కర్.

మద్రాసు

211.8, 31.28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7.30 పాట: కాంతారావు మాధవరావు 8.15 రికార్డులు;

411 3,41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు; సాయంత్రం 5.30 వీణ, గాత్రం: రాజేశ్వరి మీనన్; 6.10 స్థానిక ప్రకటనలు; వాతావరణం, వాణిజ్యవార్తలు; 6.20 పాట, ఎన్నావరం: వి. రామచంద్రన్; 7.0 పాట: ఎస్. కె. దొరైస్వామి. 7.30 రికార్డులు; 7.45 పాట: ఎస్. వి. పార్థసారథి. 10.0 పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

41.32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 8.30 బాలానందం.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 1.0 మహిళా మండలి కార్యక్రమం; 1.50 తెలుగులో వార్తలు, 2.0 ప్రేమగానం.

60.98 మీటర్లలో సాయంత్రం 6.20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 9.30 రికార్డులు; 9.45 రేడియో స్ట్రింగ్ ఆర్కెస్ట్రా; 10.0 రికార్డులు; 10.30 ముగింపు.

రజాకార్ నాయకుడు కాశిం రజ్వీపై కేసు

లండన్‌నుంచి వాదించవచ్చిన బారిస్టర్లకు హైకోర్టుచే అనుమతి నిరాకరణ

హైద్రాబాద్, ఆగస్టు 3—

రజాకార్ నాయకుడు కాశిం రజ్వీతరఫున వాదించడానికి లండన్‌నుంచి వచ్చిన మిస్టర్ రాబర్ట్స్ మిస్టర్ లెక్ అనే బారిష్టర్లు హైకోర్టులో వాదించడానికి అవకాశంలేదని హైద్రాబాదు హైకోర్టు నేడు ఉత్తరువుచేసింది. ఈ ఉత్తరువు బారిష్టర్లకు అందచేయబడినది.

తన తరపున కేసులో ప్రత్యేకన్యాయస్థానంలో వాదించడానికిగాను ఈ లండను బారిష్టర్లను రజ్వీ నియోగించింది, అందుకోసం హైద్రాబాదులో వకీళ్లుగా తమపేర్లను నమోదుచేయాలని కోరుతూ వారు హైకోర్టుకు దరఖాస్తుచేశారు.

హైదరాబాదు సంస్థానంలో వకీళ్లుగా చేరేవారికి ఉర్దూభాష బాగా తెలిసివుండాలని నియమంకలదు తమకు ఉర్దూతెలియదని లండను బారిష్టర్లు స్వయంగా అంగీకరించినందున వారిని న్యాయవాదులుగా చేర్చుకొనడానికి అవకాశంలేదని హైకోర్టు ఉత్తరువులో పేర్కొనబడినది హైకోర్టు ఉత్తరువు ఉర్దూభాషలోనే జారీచేసింది.

తిరిగి దరఖాస్తులు

సికిందరాబాద్, ఆగస్టు 4—

కాశింరజ్వీ తరఫున తాము వాదించడానికి అనుమతి నివ్వవలసిందిగా కోరుతూ, స్పెషల్ ట్రిబ్యునల్‌కు లండన్ బారిష్టర్లు నేడు తిరిగి దరఖాస్తులు దాఖలు చేశారు

బ్రెజిల్‌లో విమాన ప్రమాదం

అయిదుగురి మరణం

రయోడిజనీరో ఆగస్టు 3—

ఒక బ్రెజిల్ విమానం క్రిందకూలి నలుగురు ప్రయాణీకులు ఒక చోదకుడు మరణించినట్లు నేడు ప్రకటింపబడినది విమానంలో 30 మంది ప్రయాణీకులు వున్నారట

విమానం కూలడానికి ముందు విమానానికి నిప్పు అంటుకుని ప్రయాణీకులు అందరు చక్కనైన ... క్రిందికి దిగడానికి ప్రయత్నిస్తున్నారని ఒక రేడియో సందేశం వినబడింది

జీవామృతము

ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్ మద్రాసు

మేలు రకము గడియారములు

స్విస్‌మేడ్ - సరియైన గంటచూపునవి, గట్టి పనితనముగలవి. ప్రతి ఒక్కటి మూడు సంవత్సరాల గ్యారంటీ, 4 జ్యూయల్సు క్రోమియంకేసు. రౌండుషేపు రూ 10-8-0. సెంటరు సెకండు రూ 13-0-0. లేడీస్ సైజు రూ. 17/–గోల్డుప్లేటెడ్ రూ. 19 రెక్టాంగ్యులర్ బ్రైట్ క్రోమియం కేసు 5 జ్యూయల్సు రూ 21/– రోల్డుగోల్డు (పది సం॥ గ్యారంటీ) రూ. 33/- 15 జ్యూయల్సు రూ. 55/- క్రోమ్‌ప్లేట్ షేపు రూ. 23/- పాకెట్ గడియారం రూ. 9/- టైమ్‌పీస్ రూ 12/- బెస్ట్ రూ. 14/. పోస్టేజి అదనం. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.

ORIENTAL FANCY STORE (Sc 20T)
15|1 Joymitra Street, Calcutta-5



కుష్ఠు ★ బొల్లి

మా నూతన కేటలాగు ఉచితము

రెడ్డి అండ్ కో (రిజిష్టర్డ్)

గోపాలపురం, తూ. గో. జిల్లా తణుకు వయా

హిందీ నేర్చుకొండి.

మీకు చదవను, వ్రాయను, మాట్లాడను ట్యూటర్లు లేకుండానే "Self Hindi Teacher" ను చదివి సులభముగా హిందీ నేర్చుకొనవచ్చును. ఖరీదు రూ. 3/– పోస్టేజి అదనం 0-7-0.

ఆర్డర్లు ఇంగ్లీషులో పంపవలెను.

DEEN BROTHERS, ALIGARH-17.

"డ్యూకో ఎనామిల్ పెయింట్లు

వలసినంత మా స్టాక్సులో లభించును. ధర సరసము

కె. మోహన్ అండ్ కో.,

పోస్టుబాక్సు నెం 1272 • • మద్రాసు—1.

"కాంప్‌బెల్"

CAMPBELL

హెచ్ డాంటల్ ట్రాక్ లాయిర్ ఇంజను ... 18/14 హెచ్ పి 450 లిబ్ పి యం. రవానాచేసిన్నవ స్టాలునుండి అమ్మబడును తే 25 8 1949 వరకు టెండరు ఇవ్వవలెను వివరములకు వ్రాయండి

కోదండరామన్ అండ్ కో

88 సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు

మీ పాత టైర్లను మా ఎర్ వర్కర్ ... ప్రైస్ ... సైజు కు ఎంచి ...

Calicut Tyre Retreading Co,
2nd Railway Gate Calicut.

Edited Printed and Published by N. VENKATESWAR RAO at the Indian Express Press Ltd. M... Club House ... CLUB HOUSE Mount Road, Madras.

Andhra Prabha Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd No M 3938

సంపుటి 12 సంచిక 184
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం 6-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఇండియా ఆసియాకు ఆశాజ్యోతి

న్యూయార్కు, ఆగష్టు 3—

"భారత రాజకీయరంగంలో నేటికీ ప్రబలమైన గృహచ్ఛిద్రాలు కానవస్తున్నప్పటికీ, ఇండియాకు సామర్థ్యపూర్వక సుస్థిర ప్రభుత్వం ఏర్పడింది. భారతదేశమే ఆసియాకు అఖండమైన ఆశాజ్యోతి అనడాని కెట్టి సందేహం లేదు"ని 'హెరాల్డ్ ట్రిబ్యూన్' పత్రిక రాజకీయ విలేకరి న్యూఢిల్లీనుంచి పంపిన ఒక వ్యాసంలో ఉల్లేఖించాడు.

బర్మా విదేశాంగమంత్రి బ్రిటన్ ప్రయాణం

కరాచీ, ఆగష్టు 4—

బర్మా విదేశాంగమంత్రి యూ హ్లాంగ్ నేడు కరాచీ మీదుగా బ్రిటన్ వెళ్ళారు.

1947 లో జరిగిన ఆంగ్లో-బర్మీస్ సంధివల్ల ఉత్పన్నమైన కొన్ని సమస్యలను గురించి చర్చించే నిమిత్తమే తాను లండన్ వెళుతున్నట్లు ఆయన విలేకరులతో అన్నాడు.

సుస్థిర ప్రపంచ శాంతికి స్టాలిన్ పెట్టిన అయిదు షరతులు

వాటిలో మొట్టమొదటిది బ్రిటన్, ఫ్రాన్సు వగైరాలను విడిచిపుచ్చి రష్యా, యునైటెడ్‌స్టేట్స్‌ల మధ్య సంధి

న్యూయార్కు, ఆగష్టు 4—

సుస్థిర ప్రపంచ శాంతిస్థాపనకు మార్షల్ స్టాలిన్ గత వేసవిలో పేర్కొన్న అయిదు షరతులను అంతర్జాతీయ సమస్యల స్వతంత్ర పత్రిక "యునైటెడ్ నేషన్స్ వరల్డ్" నేడు ప్రకటించింది.

ఈ అయిదు షరతులను మార్షల్ స్టాలిన్ సోవియెట్ ఉప విదేశాంగ మంత్రి మిస్టర్ ఆంద్రీ గ్రోమికో ద్వారా తెలియజేశాడట.

అవి ఇవి:—

మొదటిది: యాల్టా పోట్స్‌డాం ఒడంబడికల షరతులకు లోబడి యునైటెడ్ స్టేట్స్, సోవియెట్ యూనియన్ల మధ్య ఒక ఒడంబడిక.

రెండవది: జర్మనీ విషయంలో అగ్రరాజ్య చతుష్టయం మధ్య సంపూర్ణమైన ఏకీభావం.

మూడవది: రష్యాకు రావలసిన యుద్ధనష్టపరిహారం విషయంలో పశ్చిమ యూరోపియన్ రాజ్యాల సముదార ప్రవర్తన.

అయిదవది: వాణిజ్య విధానాలలో విచక్షణను వ్యక్తి చేయరాదు. 1946 లో అమెరికా నుంచి బ్రిటన్‌కు లభించిన ఋణం షరతులపైనే 20 లక్షల డాలర్ల ఋణ సహాయంతో ఉభయ రాజ్యాల మధ్య యథాపూర్వకమైన వాణిజ్య సంబంధ బాంధవ్యాల పునస్థాపన.

ఈ అయిదు షరతులను 1948 వేసవిలో న్యూయార్కులోని సోవియెట్ ఉపవిదేశాంగమంత్రి మిస్టర్ ఆంద్రీ గ్రోమికోను ఇంటర్వ్యూ చేసిన ఒక అమెరికన్ వ్యాపార ప్రముఖుడు, రివర్లి కన్‌హార్టీ వద్ద చెప్పాడు. ప్రభావాయకుడు బ్రాసు కొన్నాడని "యునైటెడ్ నేషన్స్‌వరల్డ్" ప్రకటించింది.

మొదటి షరతు విషయంలో మార్షల్ స్టాలిన్ అభిప్రాయాన్ని గ్రోమికో ఈ విధంగా వివరించాడట:

"వాస్తవికవాదియైన మార్షల్ స్టాలిన్ ఈ ఒడంబడిక కేవలం యునైటెడ్ స్టేట్స్, సోవియెట్ యూనియన్ల మధ్య మాత్రమే జరగాలని అభిలషిస్తున్నారు. వీటిల బ్రిటన్‌గాని, ఇతర పశ్చిమ యూరోపియన్ రాజ్యాలుగాని వుండ రాదంటున్నారు. అవి అంత ముఖ్యమైనవి కావనే ఆయన భావం.

రెండవ షరతు విషయంలో గ్రోమికో ఈ విధంగా అన్నాడట:

"జర్మనీకి సంబంధించిన ప్రతి విషయంలోను అగ్రరాజ్య చతుష్టయం మధ్య సంపూర్ణ ఏకీభావం వుండి తీరాలన్న వ్యవధను మార్షల్ స్టాలిన్ ఏ సందర్భంలోను సడలించుకొనబోడు. ఒక్క తూర్పు యూరపుగాని, పశ్చిమ యూరపుగాని జర్మనీ పునర్నిర్మాణ పునఃప్రతిష్ఠాపనలకు పూనుకొనడం యుద్ధానికి దారితీయగలదనే ఆయన నమ్మకం.

ఇక యుద్ధనష్టపరిహారం విషయంలో కూడా పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు సముదార వైఖరి వహలంబించాలని ఆయన (స్టాలిన్) అనడంలో అర్థం లేక లేదు. జర్మనీతో జరిగిన సంగ్రామంలో సోవియెట్ యూనియన్ ఎంతటి దారుణ రక్తపాతానికి గురి అయినదీ పాశ్చాత్య రాజ్యాలు గుర్తించిన వనడానికి తార్కాణంగానే ఈ పరిహారాలు చెల్లించబడాలని ఆయన కోరిక."

జాతివిచక్షణా విధానాల నిర్మూలనకు ఇండియా దీక్ష

మన విదేశాంగ విధానం తదనుగుణంగానే రూపొందించబడిందని పండిట్ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగష్టు 4—

ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో నేడు పాటించబడుతున్న జాతి విచక్షణా విధానానికి స్వస్తి చెప్పించేటట్లుగానే ఇండియా ప్రభుత్వ విదేశాంగ విధానం రూపొందించబడిందనీ, భారత రాజ్యాంగవిధానంలో కూడా ఈ విషయాన్నే స్పష్టంచేసి, ఆశయాల తదనుగుణంగా వ్యవహరించడానికి తాము కృతనిశ్చయులమై వున్నామని, ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ వక్కాణించారు.

తూర్పు ఆఫ్రికా నాయకుడు మిస్టర్ పీటర్ కోయినాన్జ్ ఇండియాకు వచ్చిన సందర్భంలో ఆయన గౌరవార్థం ఢిల్లీరాష్ట్ర కాంగ్రెస్ సంఘం వారు ఏర్పాటుచేసిన స్వాగతసభలో పండిట్ నెహ్రూ ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

ఈ ఆఫ్రికా నాయకునికి స్వాగతం పలుకుతూ భవభారత స్వరూపం గురించి సమగ్రంగా తెలిసికోగలిగే నిమిత్తం దేశమంతా పర్యటించ వలసిందని ఆయనను పండిట్ నెహ్రూ కోరారు.

ఆయన ఇంకా క్రిందివిధంగా అన్నారు:

"ప్రస్తుతం మాదేశాన్ని ఎదుర్కొంటున్న వివిధసమస్యలను మేము బహిరంగంగా సామర్థ్యంతో పరిష్కరించ బూనుకొంటున్నాము.

"మీ దేశస్థులవల్ల మాకుగల ప్రేమ సౌహార్దాలగురించి, ఆదరాభిమానాలను గురించి వారికి తెలియ చెయ్యండి. తూర్పు ఆఫ్రికాను సౌభాగ్యవంతం చెయ్యడంలో తోడ్పడడానికి భారతదేశం ఎల్లప్పుడు సన్నద్ధమయ్యే వుంటుందని కూడా మీ దేశీయులకు చెప్పండి.

"తూర్పు ఆఫ్రికాలో భారతీయులు చాలామంది వున్నారు. వారు క్రమంగా తూర్పు ఆఫ్రికావారలై పోయారు. అందువల్లనే తూర్పు ఆఫ్రికా సమస్యలవల్ల ఇండియాకు ఇంతగా శ్రద్ధాసక్తులు. విదేశాలకు అలా వలస వెళ్ళిన భారతీయుల శ్రేయస్సును పరిరక్షించే బాధ్యత తనపై కలదని ఇండియా ప్రభుత్వం గుర్తెరిగి వున్నది. కాని ఆదేశాలలో తమకు కల్పవృక్షాలను అవకాశంగా తీసికొని, భారతీయులు పరపీడనకు తల పెట్టరాదు.

విదేశాలలోని భారతీయుల విధి

విదేశాలలో నివసిస్తున్న భారతీయులు, తాము ఏదేశంలో నివసిస్తున్నారో ఆ దేశం అభ్యున్నతికి, అది సౌభాగ్యవంతం కావడానికి కృషిచేయాలి. తమకు ఒనగూర్చబడిన సౌకర్యాలను అవకాశంగా తీసుకొని ఆ దేశం పురోభివృద్ధికి ఏదు ప్రతిబంధకం కారాదనీ ఇండియా ప్రభుత్వం ఆశిస్తున్నట్లు వివరించి పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:—

"ఈ సూత్రాన్ని మేము పాటించడంవల్ల ఇండియాకేగాక ఇతరదేశాలకు కూడా అది లాభదాయకం కాగలదు."

తూర్పు ఆఫ్రికా చాలా వెనుకబడివున్న దేశమని, స్వేచ్ఛాలాలసతో దానిని విదేశీయులు దోచుకొనివున్నారని ఇప్పుడిప్పుడే అది జాగ్రత్తమై స్వాతంత్ర్యకాంక్షతో నడుస్తున్నదని, అంతమేరకు అత్యంత తీవ్రమైన సమస్యలు తలెత్తగలవని తాను భావిస్తున్నానని కూడా పండిట్ నెహ్రూ అన్నారు.

ఇండియాపై తూర్పు ఆఫ్రికా ఆశ

డాక్టర్ పీటర్ కోయినాన్జ్ సమాధానమిస్తూ విదేశీయుల దోపిడిని అరికట్టడంలో ఇండియాపైనే తూర్పు ఆఫ్రికా ఆశపెట్టుకున్నదని అన్నారు.

తమ ప్రతినిధులను ఎన్నుకొనే హక్కుకూడా తూర్పు ఆఫ్రికావాసులకు లేదని, అనుపక్షులు, విద్యాసంస్థలు చాలా తక్కువగా వున్నవని ప్రజాస్వామిక వ్యవస్థలో శిక్షణ యివ్వగల సంస్థ ఒక్కటికూడా లేదని అన్నారు.

తూర్పు ఆఫ్రికా విద్యార్థులకు ఇండియా విద్యా సౌకర్యాలు కల్పించాలని కోరుతూ, గతాన్ని విస్మరించి భవిష్యత్తును గురించి మాత్రమే భారతీయులు ఆలోచించాలని వక్కాణిస్తూ డాక్టర్ కోయినాన్జ్ ఇలా అన్నారు:

"తూర్పు ఆఫ్రికా వాసులకు భారతీయులకు ఇప్పుడు బాగా సాన్నిహిత్యం కలదు. భారతీయుల వద్దనే తూర్పు ఆఫ్రికావాసులు అనేక విషయాలు నేర్చుకొన్నారని ఆమోదించడానికి నేను వెను కాడను.

ఇతరదేశాలకంటే, ఇండియా ఆదాయాలు సాంప్రదాయాలను తూర్పు ఆఫ్రికా వాసులు తేలికగా అనుసరించగలరు. అందుచేతనే తూర్పు ఆఫ్రికాకు ఇండియా ఎంత సహాయకారి కాగలదు.

దినదిన ప్రవర్ధమానమౌతున్న నవభారతాన్ని, ప్రపంచంలో నాటిలేని పండిట్ నెహ్రూ నాయకత్వాన గల ఇండియా ప్రభుత్వ రథ చోదకులను కళ్ళారా చూడాలని ఎంతోకాలంగా మేము ఆశిస్తున్నాము.

"భారతీయులకు సహాయం చెప్పగలస్థితిలో నేను లేకపోయినప్పటికీ, కడు ప్రయాసతో వారు సాధించుకొన్న స్వాతంత్ర్యాన్ని సుస్థిరంచేసుకో డానికి వారు ఇంకా కష్టపడవలసి వుంటుందని మాత్రం సలహా యివ్వగలను.

"సకల ప్రపంచం నేడు ఇండియాను వేయికళ్ళతో గమనిస్తున్నది. మహోజ్జ్వలమైన ఈ దేశం ప్రపంచానికి మార్గదర్శకం కావడంలో ఎంతమాత్రం వెనకబడరాదు."

జిబ్రాల్టర్‌కు లెజిస్లేటివ్ కౌన్సిల్

లండన్, ఆగష్టు 4—

జిబ్రాల్టర్‌కు ఎన్నుకోబడిన సభ్యులతో కూడిన ఒక లెజిస్లేటివ్ కౌన్సిల్ స్థాపించబడడానికి అనువుగా ఒక క్రొత్త రాజ్యాంగం ప్రవేశపెట్టబడనున్నది.

ఈ విషయాన్ని పొందుపరుస్తూ జిబ్రాల్టర్ గవర్నర్ - జనరల్ సర్ కెన్నెత్ ఆండర్సన్‌కు బ్రిటిష్ కలోనియల్ శాఖామంత్రి ఆర్థర్ క్రీచ్ జోన్స్ పంపిన లేఖ నేడిక్కడ ప్రకటించబడింది. జిబ్రాల్టర్ అట్లాంటిక్, మెడిటరేనియన్ సముద్రాల సంగమస్థానంలో బ్రిటిష్‌వారికి గల గిరి దుర్గమని చెప్పవచ్చు.

బ్రిటిష్ ప్రభుత్వం హాంకాంగ్‌లో నిషేధించిన పొందినవారి ఆ నిబంధనలను ఉపయోగించుకో రాదని నిషేధిస్తూ ఎక్సిక్యూటివ్ ప్రభుత్వం బుధవారంనాడు ఒక ప్రకటన చేసింది.

ఉప్పుపై పన్ను తొలగింపు

నూతన రాజ్యాంగంలోని క్లాజు రద్దు సూచనకు డాక్టర్ రాజేంద్రప్రసాద్ తీవ్ర ప్రాతికూల్యం

న్యూఢిల్లీ ఆగష్టు 5—

రిపబ్లికన్ ఇండియాలో ఉప్పుపై పన్ను విధించరాదనే 253 వ క్లాజుపై చర్చను చివరి నిముషంలో అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ కలగ జేసుకొనడంతో, నేటి రాజ్యాంగపరిషత్తులో వాయిదా వేయడం జరిగింది.

ఈ క్లాజులోని మొదటి సూత్రం - ఉప్పు పన్నుకు సంబంధించినది తొలగించాలని డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించదలచిన సవరణ ప్రతిపాదించబడకపోగా, శ్రీ మహావీర్‌త్యాగి ఆ సవరణను ప్రతిపాదించారు. తానుకూడా ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నానని, ఆయినా ఉప్పుమీదపన్ను విధించాలా లేదా అనేది పార్లమెంటు చేయవలసిన నిర్ణయమని, అదిగాక ముందు తరాలవారు మళ్ళా ఉప్పుపన్ను విధించరాదని రాజ్యాంగంలో పేర్కొనడం సబబుకాదని అన్నారు. సాలీనా దీనివలన వచ్చే తొమ్మిది కోట్ల రూపాయలను ఇండియా ఎంతోకాలం ఎమఋకొనగలదని ప్రశ్నించారు. కనక భావి కేంద్రప్రభుత్వం నిర్ణయానికి దానిని వదిలివేయడం ఉచితమని విజ్ఞప్తిచేశారు.

ఈ సవరణను డాక్టర్ అంబేద్కర్ ఆమోదించారు కాని డాక్టర్ రాజేంద్రప్రసాద్ కలగ జేసుకొని ఇండియా స్వాతంత్ర్య ధ్యమంలో ఉప్పు సత్యాగ్రహ ఘట్టాన్ని సభ్యులకు గుర్తుచేయడంతో ఈక్లాజుపై చర్చ నిలుపు చేయబడింది.

నేడు జరిగిన సమావేశంలో 245 వ క్లాజు నాలుగు చిన్న సవరణలతో ఆమోదించబడింది.

కేంద్ర ప్రభుత్వమే కొన్ని పన్నులు విధించి తానే వసూలుచేసి రాష్ట్రాలకు పంచిపెట్టడానికి సంబంధించిన వివరాలతో కూడిన 250 వ క్లాజుపై చర్చ ప్రవర్తనానికి నిలుపుచేయాలని డాక్టర్ అంబేద్కర్ చేసిన సూచనను సభ్యులు ఆమోదించారు.

ఆదాయపు పన్నువలన వచ్చే రెవిన్యూను రాష్ట్రాలకు పంచియివ్వడానికి సంబంధించిన 251 వ క్లాజు డాక్టర్ అంబేద్కర్ (శ్రీ టి టి కృష్ణమాచారి ప్రతిపాదించిన రెండు చిన్న సవరణలతో ఆమోదించబడింది. దీనికి డాక్టర్ ఉపేంద్రనాథ్ ప్రతిపాదించిన సవరణ ఉపసంహరించబడింది. ప్రొఫెసర్ షిబ్బన్‌లాల్ సక్సేనా సవరణ వీగిపోయింది.

ఈక్లాజులకారం వ్యవసాయాదాయం మినహా మిగిలిన ఆదాయాలపై యూనియన్ ప్రభుత్వం పన్నులు విధించి వసూలుచేయాలి. ఆర్థిక కమిషన్ నియామకం జరిగేవరకు ప్రెసిడెంట్

ఆదాయంపన్ను పంపిణీ

శ్రీ ఉపేంద్రనాథబర్మన్ తాను ప్రతిపాదించినసవరణను వివరిస్తూ కేంద్రం వసూలుచేసే ఆదాయం పన్నులో అరవైశాతంకు తక్కువగాకుండా రాష్ట్రాలకు పంచిపెట్టాలని అన్నాడు. నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చిన అయిదుసంవత్సరాల తరువాతగాని ఆర్థిక కమిషన్ నియామకం జరగదని, ఈలోగా ఏవిధానాలు అవలంబించాలో వెంటనే విధ్యారణ ఒక ఉపసంఘం నియమించబడాలని సూచించాడు.

ఈ కమిటీవారైనా అన్ని రాష్ట్రాలు కోర్కెలు తీర్చలేరని కనక కేంద్రం వసూలుచేసే మొత్తంలో ఇన్నవ వంతుమాత్రమే పంపిణీ చేయు బడుతుందనే నిర్ణయం జరగడం అవసరమని అన్నారు. ఆనాడు ప్రాతిపదికమీద రాష్ట్రాలకు కేంద్రం పాక్షికం పంపిణీ చేయాలనికూడా అన్నారు.

ప్రొఫెసర్ సక్సేనా ప్రతిపాదించిన సవరణ ప్రకారం కేంద్రం వసూలుచేసే ఆదాయం పన్ను పంపిణీ ఆర్థిక కమిషన్ నియమించబడేవరకు ప్రెసిడెంట్ నిర్ణయాలలో గాక పార్లమెంటు చట్టంతో జరగాలని సూచించారు. ప్రతి రాష్ట్రం తన అవసరాన్ని బట్టి కొన్ని సూచనలు చేస్తుందని, కొల్ల కొంది రూపాయలుగా వచ్చే ఈ ఆదాయం పంపిణీ దార్యత పార్లమెంటుకు వుండాలని శ్రీ సక్సేనా ఈ సందర్భంలో చెప్పారు.

క్లాజులో కొన్ని మార్పులు అవసరంగా చేర్చాలని శ్రీ టి టి కృష్ణమాచారి డాక్టర్ అంబేద్కర్ రెండు చిన్న సవరణలను ప్రతిపాదించారు.

పిమ్మట శ్రీ విశ్వనాథదాస్ మాట్లాడుతూ ఆదాయం పన్నును కొన్ని రాష్ట్రాలకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో శ్రీ ... కమిటీ సూచించిన 40 పంతులు కేంద్రం మిగిలిన 60 పంతులు రాష్ట్రాలకు పంచిపెట్టడానికి తాను అంగీకరించనని అన్నారు. ...

[మిగతా 6 వ పేజీలో]

షాంగ్‌హైలో బ్రిటిష్‌వారిపై ఆవేశ కావేషాల పెరుగుదల

హాంగ్‌కాంగ్, ఆగష్టు 4—

షాంగ్‌హైలో కమ్యూనిస్టులకు బ్రిటిష్ వారికిమధ్య పెరుగుతున్న ఆవేశ కావేషాలు, "కియాంగ్‌లింగ్ లిబరేషన్" అనే చైనీస్ నౌకనుంచి బ్రతికి ఎయిటపడినవారు షాంగ్‌హై రావడంతో, నేడు మరింత తీవ్రరూపం దాల్చినవని తెలియ వస్తున్నది.

బ్రిటిష్‌నౌక 'అమెథిస్ట్' యాంగ్‌ట్సీనదినుంచి పలాయనం చిత్తగిస్తూ ఈ చైనీస్ నౌకనే పొట్టబెట్టుకొన్నదని కమ్యూనిస్టులు ఆరోపించారు. ఆ నౌకనుండి తప్పించుకొని, ప్రాణంతో బయటపడ్డవారిలో మొదటి జట్టు నేడు షాంగ్‌హై చేరిందన్న మాట.

అనేక సంస్థలలో పనిచేసేకార్మికులు ఈ నౌక మునుపుదలనల్ల తమ క్రోధావేశం తెల్పుతూ, బహిరంగ సభలు జరిపారు.

'బ్రిటిష్ ఇంపీరియలిజం' ను ఖండిస్తూ, యిక్కడి దేశవాళీ పత్రికలన్నీ నేడు సంపాదకీయాలవ్రాశాయి. అమెథిస్ట్‌నౌకలో పనిచేసేవారిని శిక్షించాలని కూడా అవి పేర్కొన్నాయి.

"అమెథిస్ట్" కాప్టెన్ అయిన లెఫ్టినెంట్ కమాండర్ ఎస్ కెరాన్స్, తాను చైనీస్‌నౌకను ముంచివేశామన్న ఆరోపణను ఖండించాడు.

షాంగ్‌హైలోని విదేశీయులను విశేషంగా రూమివన్ను కట్టాలని కమ్యూనిస్టు ప్రభుత్వం ఆదేశిస్తున్నదని, హాంగ్‌కాంగ్‌లోని బ్రిటిష్ వర్గాలవారికి చేరినవార్తవల్ల తెలుస్తున్నది.

కంపెనీల అధిపతులైన వారికి తప్ప తక్కిన విదేశీయులందరికీ వెళ్ళిపోవడానికి సులభంగానే పర్మిట్లు దొరకుతున్నాయి. ఆయా కంపెనీలలో పనిచేసేవారు నమ్మరించిన మీదటనే, ఆయా కంపెనీల యజమానులకు ఎగ్జిట్లు యివ్వబడుతున్నవట.

తమ కంపెనీలను మూసివేసి, దలచుకొన్న విదేశీయులు, తమవద్ద పనిచేసేవారికి ఒక సంవత్సరం జీతం యివ్వాలని ఆదేశించబడింది.

బ్లాకేడ్ ఫలితంగా షాంగ్‌హైలో క్లిష్టస్థితి

కోబ్ ఆగష్టు 3—

చైనీస్ నేషనలిస్టు విమానాలు జూన్ నెలలో షాంగ్‌హైపై జరిపిన విమాన దాడులలో దెబ్బ తిన్న బ్రిటిష్ నౌక "ఆంకిసెస్" నేడు మరామత్తుల నిమిత్తం కోబ్‌రేవు చేరుకొంది.

దీనిలో ఇక్కడకు వచ్చిన ప్రయాణీకులు చైనీస్ నేషనలిస్టు ప్రభుత్వం అమలుజరిపిన బ్లాకేడ్ మూలకంగా సూరుపాన పరిస్థితి నగరంలో దుర్భర జీవిత పరిస్థితులు ఏర్పడినవని అన్నారు.

విదేశాలనుంచి షాంగ్‌హైకు బియ్యం రావడం లేదని, ముడిపదార్థాలు లేక పరిశ్రమలు స్తంభించిపోయినవని, కార్మికుల వేతనాలు, బియ్యంధర విపరీతంగా పెరిగిపోయినవని వీరు అన్నారు.

పెట్రోల్ అసలు నగరంలో ఎక్కడా దొరకడంలేదని, కమ్యూనిస్టు అధికారులు కార్మికుల విషయంలో తీవ్రసమస్యలు నెదుర్కొంటున్నారనీ కూడా వీరు తెలుపుతున్నారు.

కొందరు మద్రాసు మంత్రులపై ఆరోపణలు

ప్రధాని, ప్రకాశంగార్ల సంయుక్త విచారణ

అయిదు ఆరోపణలపై రికార్డుల పరిశీలన పూర్తిఅయినదట

మద్రాసు, ఆగష్టు 5—

మద్రాసు ప్రధాని శ్రీ పి ఎస్ కుమారస్వామి రాజా, శ్రీ టి ప్రకాశం పంతులుగారలు నేడు మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి సమావేశమై కొందరు మద్రాసు మంత్రులపై చేయబడిన ఆరోపణలకు సంబంధించిన పత్రాలు, ఫైళ్ళు పరిశీలన సాగించారు.

సమావేశానికి శ్రీ కె ఆర్ కారంత్, శ్రీ టి విశ్వనాథంగారలు కూడా హాజరైనారు.

ఏం మధ్యాహ్నం రెండు గంటలకు లేచి ... తిరిగి మూడు గంటలకు సమావేశమైనారు.

నేటి మధ్యాహ్నానికి మొత్తం అయిదు ఆరోపణలకు సంబంధించిన రికార్డులను పరిశీలించడం పూర్తి అయిందని తెలుస్తున్నది.

(హిందూస్థాన్ స్టాండర్డ్)

... స్వాతంత్ర్య ... జరిగిన ... 60 ... ప్రభుత్వం ...

చాంగ్షాలోని నేషనలిస్టు సైనిక బలాల శరణాగతి

కాంటన్, ఆగష్టు 4—

హూనాన్ రాజధాని చాంగ్షాలోని చైనీస్ ప్రభుత్వ సైన్యాలు కమ్యూనిస్టులకు నిన్నరాత్రి లొంగిపోయినవని, కమ్యూనిస్టు సేనలు నగరంలో ప్రవేశించనున్నవని హాంగ్‌కాంగ్‌లోని, "వెన్" అనే పత్రిక (కమ్యూనిస్టుల పట్ల ఆనుకూల్యం ప్రదర్శించేది) నేడు ప్రకటించింది.

చాంగ్షాకు సంబంధించినంతవరకు కమ్యూనిస్టులతో రాజీ రాయబారాలు జరుపుకొనడానికి వీలుగా అక్కడి ప్రభుత్వసేనావి యుద్ధం విరమించవలసి నదిగా తన బలాలకు ఉత్తరువు చేశాడు.

కాంటన్, చాంగ్షాలమధ్య సంబంధం తెగిపోయిందని ఆక్కడి నేషనల్ వర్గాలవారు అన్నారు.

చాంగ్షాను కమ్యూనిస్టులు ఆక్రమించు కొన్నారన్న వార్తపై కాంటన్‌లోని చైనీస్ మిలిటరీ ప్రతినిధి నేడు వ్యాఖ్యానిస్తూ, నిన్నరాత్రి వరకు చైనీస్ నేషనలిస్టు సైన్యాలు చాంగ్షాలో వుండినవి అయితే నేటిమాత్రం అక్కడనుంచి వార్తలేమీ రాలేదని, చాంగ్షాకు ఆగ్నేయంగా 150 మైళ్ళ దూరంలోగల "సూయిచువాన్" మాత్రం కమ్యూనిస్టులు పట్టుకొన్నారని అన్నాడు.

హ్యూనాన్ గవర్నర్ అరెస్టుకు ప్రెసిడెంట్ లీ ఉత్తరువు

కాంటన్ ఆగష్టు 4—

రక్షణ చైనాలో పరిపాలకు విధేయునిగా పేరొందిన హ్యూనాన్ రాష్ట్రం గవర్నర్ జనరల్ చెన్‌చాన్‌ను వెంటనే అరెస్టు చెయ్యవలసినదిగా ప్రెసిడెంట్ లి సుంగ్‌జెన్ ఉత్తరువు చేశారు అని జనరల్ చెన్‌మింగ్-ఎన్ కమ్యూనిస్టులతో చేతిపోయినని అక్కడున్న చేరిన వార్తలు తెలుపుతున్నవి.

సోషలిస్టు రాజ్యంగా యూగోస్లావియా పునర్నిర్మాణం

ఎవరి జోక్యం సహించమని టిటో హెచ్చరిక

బెల్‌గ్రేడ్, ఆగష్టు 4—

మార్షల్ టిటో నేడు ఒక ప్రకటన చేస్తూ యూగోస్లావియాకు సోషలిజంపట్ల అచంచల విశ్వాసం కలదని, దేశాన్ని సోషలిస్టు రాజ్యంగా పునర్నిర్మించడంకోసం తాము శాంతియుతంగా సాగించే ప్రయత్నాలను ఎవరు ప్రతిఘటించినప్పటికీ, వారిని తమ శత్రువులుగా పరిగణిస్తామని పేర్కొన్నారు.

స్కోప్ల్జేలో 300 మంది యూగోస్లావ్ ఉద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ తమ దేశం సరిహద్దు నతిక్రమించడానికి యత్నించేవారిపై తిరిగి దెబ్బతీయగలమని అన్నారు.

తూర్పు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మధ్య వైశిక హార్బుడి ఆగస్టు ఒకటవ తేదీనుంచి జరుగుతున్నట్లు ఆగస్టు 20 వ తేదీకి పూర్తి కానున్నట్లు ... ప్రభుత్వం ప్రకటించింది.

కాశ్మీర్ కమిషన్ పాతపాట

యుద్ధవిరమణ సంధిపై సంయుక్త సమావేశానికి సూచన

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఆగష్టు 4—

కాశ్మీర్ కమిషన్ తిరిగి పాతపాటనే పాడబోతున్నదని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

కాశ్మీర్ సమస్యనుగురించి చర్చించడానికి గాను ఇండో-పాకిస్థాన్ సమావేశాన్ని జరపాలని కమిషన్ రాజకీయ అధ్యక్షుడు మిస్టర్ కాంటర్ సూచించినాడట.

అయితే, ఆ సమావేశం ఏజెండాను ముందుగా విస్తారంగా నిర్ణయించడమేగల పక్షంలోనే అట్టి సమావేశానికి తాను హాజరుకాగలనని కమిషన్ అధ్యక్షునికి ఇండియా ప్రభుత్వం తెలియజేసిందట.

బహుశా ఈ సమావేశం కమిషన్ అధ్యక్షుని ఆధ్వర్యవంలో జరుగవచ్చు. ఈలోగా ఇండియా ప్రభుత్వాభిప్రాయాన్ని కమిషన్‌కు తెలియజేసి పాకిస్థాన్ అభిప్రాయాన్ని కూడా అధ్యక్షుడు తెలుసుకోగలడు.

యుద్ధవిరమణ సంధిని గురించి చర్చించడానికై సమష్టి సమావేశం జరగవలెనని చాలాకాలంగా పాకిస్థాన్ ప్రభుత్వం కోరుతున్నది. అయితే, పాకిస్థాన్ నాయకత్వం క్రింద ఆగస్టు పోరాడిన "ఆజాద్ కాశ్మీర్" ప్రభుత్వానికి చెందిన సైనికదళాలను విరాయుధం చేయడానికి, మరికొన్ని ప్రాథమిక షరతులకు పాకిస్థాన్ ఆమోదించేవరకు అట్టి సంయుక్త సమావేశంవల్ల ప్రయోజనమేమీ వుండబోదని ఆదినుంచి ఇండియాప్రభుత్వం ఒంటిరంగా చెబుతుంది.

ఆజాద్ కాశ్మీర్ దళాలను నిరాయుధం చేసే దుకు పాకిస్థాన్ ఎన్నటికీ అంగీకరించడంలేదు.

సంయుక్తసమావేశంలో చర్చించగల విషయాలేవో తేలినప్పుడు అట్టి సమావేశం ప్రయోజనకారి కాగలదనే ఇండియా అంగీకరించవచ్చు.

"ఆంధ్రప్రభ"
భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సంచిక
32 పేజీలతో-అనేక చిత్రాలతో ప్రముఖుల వ్యాసాలతో వెలువడనున్నది
వెల: పావలా
మీ ప్రతి విషయమై ముందుగానే జాగ్రత్తపడండి

కావలెను

పశ్చిమగోదావరి తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాలకు, ఒరిస్సా రాష్ట్రమునకు, ఒక పెద్ద ఇన్‌ష్యూరెన్సు కంపెనీలో పనిచేసిన అనుభవజ్ఞులు, లేక చాలాకాలం కమీషన్ ప్రాతిపదికపై ఇన్‌స్పెక్టర్లు, స్పెషల్ ఏజెంట్లు కావలెను

ఎయినబడి కలవారు పూర్తి వివరాలు వ్రాసి దరఖాస్తు చెయవలెను.

బాక్సు నెం. 393. కేరాఫ్ "ఆంధ్రప్రభ" మౌంటురోడ్డు, మద్రాసు

బ్రాంచి: సత్యనారాయణపురం, బెజవాడ

మాటలు మాటకట్టుకుని ప్రతిచే తెలుగు సినిమా పత్రికలపై దాని విర్వయంగా పట్టుకుని నిలబడిగేస్తుంది

నటన

పక్షపత్రిక

ప్రతినెల 10, 25 తేదీలలో వస్తుంది

నెల 1 ఒకా మొదటి సంచిక 10 ఆగస్టు 49

ఏజంట్లు త్వరపడాలి

వివరాలు నటన - రాయపేట - మద్రాసు

కుష్టు ★ బొల్లి

మా నూతన చేటగాను ఉచితము

రెడ్డి అండ్ కో (రిజిస్టర్డ్)

గోపాలపురం, తూ గో జిల్లా శణుపు వయా

కుష్టు ★ బొల్లి

వగైరా మెహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితం శి. వి రెడ్డి, ప్రొప్రయిటరు. బి రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

యం. అండ్ యస్. యం. రైల్వే

గ్రైన్‌షాపులకు మువ్వలనూనె

సప్లైచేయుటకు టెండర్లు.—

మువ్వలనూనె సప్లైకి, తే 25-8-49 ది మధ్యాహ్నం 15.0 గంటలవరకు సీల్డు కవర్లలో పంపిన టెండర్లు క్యాయింటు పర్చేసింగు బోర్డు, పదరన్‌గ్రూప్ పాడ్కుటౌను, మద్రాసుకుగాను మావరెంటెండెంటు (గ్రైన్‌షాప్సు) యం. అండ్ యస్ రైల్వే దాఖలు చేసికొనెదరు.

టెండర్లు పెట్టదలచువారు విక్రీతపారములో వంపుకొనవలెను పదరుపారము—(షెడ్యూలు, స్పెసిఫికేషన్ తోసహా) పేమాస్టర్ అండ్ క్యాషియర్ యం. అండ్ యం. యస్ రైల్వే. పాడ్కుటౌన్ మద్రాసుకు ఒకరూపాయి చెల్లించి, యీక్రింద సంతకముచేసిన వారి ఆఫీసులో పొంద వచ్చును టెండరు పారము ఇతరులకు మార్చకూడదు. ఇందుకుగాను కట్టినసొమ్ము తిరుగురాదు

జెనరల్ మేనేజరులపేరు (జి యస్) ఎం అండ్ ఎస్ ఎం. రైల్వే, పాడ్కు టౌన్ మద్రాసు 4-8-1949

సూపరెండెంటు (గ్రైన్‌షాప్సు) ఎం.అండ్ఎం ఎస్ రైల్వే ఫాన్, జాయింట్ పర్చేసింగ్ బోర్డు ఎం అండ్ ఎస్ ఎం ఎస్ ఐ, అండ్ ని ఎస్ రైల్వేలు

బ్రిటన్‌లో అమెరికన్ పెట్టుబడులు

నానాటికి హెచ్చడానికి గల కారణాల వివరణ

లండన్, ఆగస్టు 4—

మార్షల్ ప్రణాళికను బ్రిటన్‌లో అమలుజరుపు తున్న అమెరికన్ ఉద్యోగుల ప్రోత్సాహంతో బ్రిటిష్ పరిశ్రమలలో అమెరికన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి సంసిద్ధమౌతున్నవి

బ్రిటిష్ పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టడం వలన వచ్చే లాభాలను డాలర్ల రూపంలో తమ దేశానికి తీసుకొనిపోవడానికి వీలుండదనే అనుమానంతో ఇంతవరకు తటపటాయిస్తున్న అమెరికన్ కంపెనీ యజమానులకు మార్షల్ ప్రణాళిక అధికారులు 14 సంవత్సరాలవరకు బ్రిటన్‌లోని అమెరికన్ కంపెనీలు తమ లాభాలను డాలర్ల రూపంలో స్వదేశానికి తీసుకొని పోవడానికి అవకాశం వుండగలదనే హామీ యిస్తున్నారు. దీనికి సంబంధించి ఆంగ్లో-అమెరికన్ ఒడంబడిక కాలపరిమితి పూర్తియైనప్పటికీ, అమెరికన్ కంపెనీల అసలు పెట్టుబడిలో నూటికి 7½ వంతుల మేరకు వాటికి వచ్చిన లాభాల మొత్తాలనుంచి, డాలర్లను స్వదేశానికి తీసుకొనిపోవచ్చునవే గ్యారంటీ-కూడా వున్నది

ఈ గ్యారంటీ ప్రకారం ఇప్పటికి బ్రిటన్‌లో ఆరు ప్రాజెక్టులలో అమెరికన్ కంపెనీలు 860,250 పౌండులు పెట్టుబడి పెట్టినవి

యూరప్ ఆర్థిక పునరుద్ధరణ ప్రణాళికకు చెందిన దేశాలమధ్య జరిగిన పరస్పరం వాణిజ్యం చెల్లింపు ఒడంబడిక ప్రకారం గత నెలలో బ్రిటన్, బెల్జియం, స్విట్జర్లాండులకు 72,99,000 పౌనులు విలువగలిగిన బంగారం, డాలర్లను చెల్లించినది ఎక్కువ అక్కడి పంచి బ్రిటన్ కు 6 03,000 స్టెర్లింగు మదరావచ్చిందికూడా స్విట్జర్లాండ్. బెల్జియంలకు ఇంతపెద్ద మొత్తం చెల్లించవలసిన రితి లండన్ వర్గాలకు ఆశ్చర్యం కలిగించినది.

ఆంధ్రప్రభ

1949 ఆగస్టు 6 శనివారం

స్టాలిన్ : ట్రూమన్

యునైటెడ్ స్టేట్స్, సోవియట్ రష్యాలు ఎంత దూరానికిపోతే, ప్రపంచ యుద్ధం అంత దగ్గరికి వస్తుంది. అవి ఎంత దగ్గరికివస్తే, ప్రపంచ యుద్ధం అంత దూరానికి పోతుంది

ఎవరు ఔనన్నా, ఎవరు కాదన్నా ఇది నిజమని ట్రూమన్‌కు తెలుసు, ఇది నిజమని స్టాలిన్‌కు తెలుసు

ఈ నిజం వీరుభయులకు తెలిసినదైనప్పటికీ దీన్ని పైకి స్టాలిన్ ఒక్కడే ఒప్పుకుంటాడు గాని, ట్రూమన్ ఒప్పుకోడు

ఒకరు దీన్ని పైకి ఒప్పుకొని, మరొకరు ఒప్పుకొనక పోవడానికి, ఒప్పుకొనే వారి స్వాతిశయంకాని, ఒప్పుకొననివారి వినయభూషణత్వం కాని కారణాలు కావు.

రష్యన్, అమెరికన్ వ్యవస్థలలో వైరుధ్యం గర్భితమై వున్నది ఒకటి కాలిడినచోట, రెండవది దొడ్డిదారి చూచుకోవలసిందే.

అయితే, ఒకటి ఎక్కడున్నదో అక్కడ రెండవది విధిగా కాలిడవలసిన ఆగత్యం లేదని, ఒకదాని సరసను మరొకటి మనవచ్చునని స్టాలిన్ పలుకుతున్నాడు, ఇది అసంభవమని ట్రూమన్ నమ్ముతున్నాడు.

స్టాలిన్ వాస్తవికవాది. అందువల్లనే నాజీ హిట్లర్‌తో నిరాక్రమణ సంధి చేసుకోగలిగాడు; ఇంపీరియలిస్ట్ చర్చిల్‌తో పరస్పర సైనిక సహాయ సంధి చేసుకోగలిగాడు, కేపిటలిస్ట్ రాజ్యాధినేత రూజ్‌వెల్ట్‌తో చేయివేయి కలపగలిగాడు. వాస్తవిక దృష్టికారణంగానే ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్‌తో మైత్రిని వాంఛిస్తున్నాడు.

ట్రూమన్‌కూడా వాస్తవిక వాది. వెలుపలినుంచి ముట్టడి జరపగల శక్తితోపాటు లోపలినుంచి తిరుగుబాటు చేయగల తాహతుకూడా కమ్యూనిజానికి కలదని ఆయనకు తెలుసు అందువల్లనే దానికి దూరంగా వుండాలంటున్నాడు.

వీ రుభయులవాదం సమంజసమైనదైతే, మరి ప్రపంచయుద్ధం అనివార్యమేనా?

ప్రపంచయుద్ధం అనివార్యం కానక్కరలేదు కమ్యూనిజం లోపలినుంచి తిరుగుబాటు చేయగగలడం కూడు గుడ్డలకు సంబంధం లోటు ఏర్పడినప్పుడే, న్యాయాన్యాయాల విచక్షణ అంతరించినప్పుడే, నిరంకుశత్వం స్వైరవిహారం చేసినప్పుడే, దారిద్ర్య దైన్యాలతో దేశం సంక్షుభితమై పోయినప్పుడే.

ఈ ప్రమాదాలురాకుండా జాగ్రత్త పడగల ఏదేశం తన వ్యవస్థను కమ్యూనిస్ట్ వ్యవస్థ గ్రాసిరాజన గలదని భయపడ నవసరంలేదు

ఈ నిశ్చింతనే రూజ్‌వెల్ట్ ప్రకటించగలిగాడు ఇది ట్రూమన్‌కు ఎందుకు అసాధ్యం కావాలి?

"నిశ్చింతగా మన ఉభయుల మధ్య సంధి" అని స్టాలిన్ ట్రూమన్‌కు ఇటీవల తిరిగి చేసిన ప్రతిపాదనలను నేటి సంచికలోనే వెరొకచోట చూడవచ్చు. "మనం కలిస్తే, ప్రపంచంలో మన కెదురాగగలవారెవరు?" అనే ధీమా వీటిలో లేదా?

ఏమైనా, ఈ సూచనలకు ట్రూమన్ సమ్మతించబోడు. "నిలకడలేని మైత్రికై ప్రాపులాడి నమ్మిన మిత్రులను ఎందుకు కోల్పోవడం?" అనే వైఖరినే ఆయన అవలంబించగలడు

కాని, ఒక్క విషయాన్ని గమనించకపోవడం ప్రపంచ శాంతిపట్ల మహాపచారమే కాగలదు ఇంగ్లండు రష్యా ఉద్దేశాలెమైనా, అది ప్రస్తుతం శాంతినే అభిలషిస్తున్నది బెర్నార్డ్ షా ఈ మధ్య చెప్పినట్టు, ఇంతలో మరొకయుద్ధం వస్తే, తన ప్రజలే తనను కాల్చివేయగలరని స్టాలిన్‌కు తెలిసినా, తెలియకపోయినా, తన దేశం నాశనమై పోగలదని మాత్రం ఆయనకు పూర్తిగా తెలుసు అందువల్లనె ఆయన పదే పదే సంధి ప్రతిపాదనలను చేస్తున్నాడు

ఈ ప్రతిపాదనలను పరిగణిస్తే. ఒకటి, రెండు దశాబ్దాలపాటైనా ప్రపంచశాంతి పదిలం కాగలదు ఆ పిమ్మట ప్రపంచంలో ఏయే శక్తులు తలమెత్తుతాయో, అవి ఏయే పరిణామాలకు దారితీస్తాయో ఎవరికి తెలుసు? అందువల్ల స్టాలిన్ సూచనలను తృణీకరించడం భావ్యంకాదు

ఈ నాడు జరుగుతున్నది యునైటెడ్ స్టేట్స్, సోవియెట్ రష్యాలు అంతకంతకు దూరానికి పోవడమే, ప్రపంచ యుద్ధం అంతకంతకు దగ్గరికి రావడమే.

ప్రభుత్వం వశంచేసుకునే ఆస్తిపాస్తులకు తగు నష్టపరిహారం

రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్ పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 4—

ఆస్తులను ప్రభుత్వం వశపరచుకొన్నప్పుడు చెల్లించవలసిన నష్టపరిహారాన్ని గురించిన ఇండియా రాజ్యాంగంలోని వాల్గవ క్లాజును రూపొందించడంలో పరిషత్తు కాంగ్రెసుపార్టీవారు నేవాక నిర్ణయానికి వచ్చారని తెలుస్తున్నది ఈ విషయాన్ని గురించి పార్టీలో నేడు కూడా చర్చ జరిగినా అది ముగింపుకాలేదని తెలుస్తున్నది

పై నిర్ణయం ప్రకారం రాజ్యాంగ రచనా సంఘంవారు తయారుచేసిన నాల్గవ సూత్రం ప్రకారం, ఏ విధమైన నష్టపరిహారం చెల్లించకుండా ప్రజోపయోగంకోసం ప్రభుత్వం ఏ విధమైన శాసనం ద్వారా, ఎవరి ఆస్తినిలేక పరిశ్రమను లేదా వాణిజ్యపు కంపెనీను స్వాధీనం చేసుకొనడానికి వీలుండదు అంతేకాదు చట్టప్రకారం ఇంత నష్టపరిహారం చెల్లించాలని నిర్దేశింపబడిలేదా ఫలానా ప్రాతిపదికపై నష్టపరిహారం నిర్ణయించి ఫలానా రూపంలో చెల్లించాలని ఆదేశించిన పిమ్మటనే ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనవలసి వుంటుంది.

ఇంక వ్యవసాయభూముల విషయంలో భూస్వామి హక్కులను రద్దుచేసి, భూమిపై హక్కు సమూలవరంచేసినా లేక భూస్వామ్యపు హక్కులలో మార్పులు చేసినా ప్రభుత్వానికి, రైతుకు మధ్యదళారులుగా వున్నవారికి రెవిన్యూ విషయంలోగల అధికారాలు, హక్కులను మార్చు చేసినా, చెల్లించవలసిన నష్టపరిహారం చట్టంలో నిర్దేశింపబడినప్పటికి అలా చెల్లించే మొత్తం న్యాయంగను, సబబైనదిగాను వుండాలని పేర్కొనబడింది.

అదేగాక వ్యవసాయభూములకు వర్తింపజేసే ఏ బిలు లేక వెనకటి చట్టాలకు ఎవరణగాని ముందుగా యూనియన్ ప్రెసిడెంట్ అనుమతి లేకుండా పార్లమెంటులో గాని, రాష్ట్ర శాసన సభలలోగాని ప్రతిపాదించరాదని కూడా ఈ క్లాజులో పేర్కొనబడింది

ఈ క్లాజును ఉన్నత అధికారవర్గాలు తిరిగి పునఃపరిశీలనచేసి రేపు కాంగ్రెసు పార్టీ సమావేశంలో అంతిమ నిర్ణయానికి ప్రతిపాదించగలరని తెలుస్తున్నది (యు పి ఐ)

10 కోట్ల అప్పుకోసం ఢిల్లీకి మద్రాసు అభ్యర్థన

ప్రస్తుతానికి సాధ్యంకాదని కేంద్రప్రభుత్వం సమాధానం

మద్రాసు, ఆగస్టు 5—

మద్రాసురాష్ట్రంలో అమలుచేయవలసిన నీటి పారుదల, విద్యుచ్ఛక్తి ప్రణాళికలకోసం 10 కోట్లు రూపాయలు ఋణం యివ్వాలని ఇండియా ప్రభుత్వాన్ని మద్రాసుప్రభుత్వం కోరినట్టు తెలుస్తున్నది

ఇంత మొత్తం ఋణంగా యివ్వడానికి దేశంలో ఆర్థిక పరిస్థితి అనుకూలంగాలేదని ఇండియా ప్రభుత్వం ప్రపంచ బ్యాంకితో కొనసాగిస్తున్న సంభాషణలు ఫలించి అక్కడ ఏమైనా అప్పు దొరికితే తక్కువగనైనా కొంత మొత్తం మద్రాసుకు అప్పుగా యివ్వగోరుతున్నామని ఇండియా ప్రభుత్వం సమాధానం యిచ్చింది

దేశంలో గల ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ ప్రపంచ బ్యాంకిని ఇండియా కోరిన మొత్తంలో చాలాభాగం అప్పుగా లభించగలదని డాక్టర్ జాన్‌మత్తయి సహవాసంలో వాదించారు ఈ వాదాల ఆధారంతో మద్రాసు కోరిన అప్పులో అధికభాగం కేంద్రప్రభుత్వం నుంచి లభించగలదని మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ వి పర్వలంగారు భావిస్తున్నారు

మానవాళిలో సగానికి సగం మంది నిరక్షరాస్యులు

(మన విలేఖరి)

రమోడీ జసిరో (ఆపాద్వారా)

విమానాలు, రేడియోలు, పరమాణుతత్వ పరిశోధనలు విస్తారంగా ప్రచారంలో వున్న ఈ ఆధునిక యుగంలో ప్రపంచంలోని మొత్తం జనాభాలో సగానికి సగం మంది వ్రాయడం, చదవడం ఎరగనివారున్నారని ప్రపంచ విజ్ఞాన సమితి డైరెక్టర్-జనరల్ డాక్టర్ జైమ్ టొరెస్ బోడెట్ నేడు విశదంచేశాడు

ఉరితీత నిలపవలసిందిగా గోడ్సే దరఖాస్తు

గవర్నర్-జనరల్ చర్చ

(మన విలేకరి)

న్యూఢిల్లీ ఆగస్టు 4—

గాంధీజీ హత్యాభియోగంలో ఉరిశిక్ష విధింపబడిన ముద్దాయిలు నాథూరాం గోడ్సే నారాయణ్ ఆప్టేలు తాము ప్రీవీకౌన్సిల్‌కు దాఖలుచేసుకొన్న అప్పీల్సుపై తీర్పుచెప్పుందేవరకు తమఉరిశిక్షలను నిలిపివుంచాలని పెట్టుకొన్న దరఖాస్తులను ఇండియా ప్రభుత్వోద్యోగుల సహాయంతో నేడు గవర్నర్-జనరల్ శ్రీ సి రాజగోపాలాచారిగారు పరిశీలించారు

ఇండియా ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి మిస్టర్ ఎచ్ వి ఆర్. అయ్యంగార్, న్యాయశాఖ కార్యదర్శి మిస్టర్ కె వి కె సుందరం గార్లతో ఈ దరఖాస్తులను గురించి గవర్నర్-జనరల్ సమాలోచనలు జరిపారు

అప్పీల్ చేసుకోడానికి ముద్దాయిలకు ఆగస్టు 18 వ తేదీవరకు వాయిదా యివ్వబడినదన్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే

నేటి సమాలోచనలను గురించి అధికార ప్రకటన వెలువడలేదు గాని, ముద్దాయిలు ప్రీవీకౌన్సిల్‌కు అప్పీలు చేసుకొనినందువల్ల వారి ఉరితీత ఆపివేయబడవచ్చు

ఇండోర్‌లో గంగాధర సభాదేదండవాటే నిర్బంధం

ఇండోర్, ఆగస్టు 4—

ఇటీవల గ్వాలియర్‌లో అరెస్టు గావించబడిన గంగాధర్ సభారావు దండవాతేను పోలీసు వహారాలో నే దిక్కుడికి తీసికొనివచ్చారు

గాంధీజీ హత్యాభియోగంలో ఉద్దాయిలలో ఇతడు ఒకడని "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే

అతనిపై గలఆరోపణలను గురించి ఇంకా అవసరమైన సరికిన పూర్తిఅయ్యేవరకు రిమాండులో వుంచవలసిందిగా మేజిస్ట్రేటును పోలీసులు కోరగలరు

సక్కర్‌లో మతకలహం

హిందువులకు విశేషంగా నష్టం

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 4—

సంస్థానమైన సక్కర్‌కు తిరిగి వచ్చిన ఒక హిందువుకు, అతని ఇల్లు తిరిగి ఇప్పించడంలో తగాయిదా వచ్చి అది మతకలహంగా మారిందని కరాచీనుంచి ప్రయివేటుగా వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది

ఆ యింటిలో ప్రస్తుతం స్థానిక పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ నివసిస్తున్నాడట అతడు ఆ యింటిని ఖాళీ చేయక పోవడంచేత మొదట కలహం ప్రారంభమైనదని, అందుపై ముస్లిమేతరుల ఇండ్లపై విరివిగా దాడులు జరిగినవని తెలుస్తున్నది

ఒక వార్తాసంస్థ కరాచీ నుంచి పంపిన వార్త ప్రకారం 9 మంది మరణించారని, 38 మందికి గాయాలు తగిలినవని తెలుస్తున్నది, కాని, ప్రయివేట్ వార్తలవల్ల ఇంకా ఎక్కువ మంది మరణించారని తెలుస్తున్నది.

సక్కర్ పరిస్థితి పరిశీలించడానికి వెళ్ళిన సింధు ప్రధాని యూసఫ్ హారూన్ నేడే కరాచీకి తిరిగివచ్చి అక్కడి పరిస్థితి అదుపులోనికి వచ్చిందని అన్నాడు

తల్లంపాడులో ముగ్గురు కాంగ్రెసువాదుల అరెస్టు

సికిందరాబాద్, ఆగస్టు 5—

రైపెన్నులేని ఆయుధాలను కలిగివున్నారనే నేరారోపణపై తల్లంపాడులో ముగ్గురు కాంగ్రెసువాదులు అరెస్టు చేయబడినట్లు తెలుస్తున్నది

కమ్యూనిస్టులతో సంబంధంగల, కమ్యూనిస్టు అభిమానులైన కాంగ్రెసు వాదుల అరెస్టులను గురించి జిల్లా పోలీసు అధికారులతో చర్చించే నిమిత్తం నిన్న రాత్రి కాంగ్రెసు వాయకుల రాయబారవర్గం ఒకటి వరంగల్‌కు బయలుదేరి వెళ్ళింది (యు పి ఐ)

ప్రాగ్, ఆగస్టు 3—

వ్యాధిగ్రస్తులైన ఒక కమ్యూనిస్టు వివరకు చెల్లించని 53 పౌన్ ఉత్సాహపు కారణంగా ప్రాయశ్చిత్తం చేయుందరానికి నిరాకరించిన ఒక ఎటరోమన్ కేథలిక్ మతగురువుకు దేశద్రోహ నేరంక్రింద నేడు ఎనిమిది సంవత్సరాలు కఠినశిక్ష విధింపబడింది.

"ఒకటికి రెండు"

ఔన్సు బియ్యం వదులుకున్నవారికి రెండు ఔన్సుల గోధుమ లిస్తారట

రేషన్ సందర్భంలో మద్రాస్ ప్రభుత్వం ఆలోచన

మద్రాసు, ఆగస్టు 5—

మన రాష్ట్రంలో రేషన్‌కార్డులు గలవారు తమంత తాము వదులుకునే ప్రతి ఔన్సు బియ్యానికి రెండు ఔన్సుల గోధుమ లిచ్చే విషయమై ప్రభుత్వం ఆలోచించనున్నదని మద్రాసు ఆహారశాఖ కార్యదర్శి శ్రీ యం. ఎ కుట్టిలింగం పిళ్లై నిన్న సాయంత్రం ఢిల్లీనుంచి రాగానే మీనంబాకం విమానాశ్రయంలో "ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరితో సంభాషిస్తూ వెల్లడించారు

శ్రీ కుట్టిలింగంపిళ్లై ఆహార శాఖమంత్రి మిస్టర్ రోషి విక్టోరియాతో కలిసి ఢిల్లీలో జరిగిన ఆహార శాఖామంత్రుల సభలో పాల్గొన్నారు

"మనదేశంలోకి బియ్యంకంటె గోధుమలు ఎరికింగా దిగుమతు అవుతున్నమాట నిజం ప్రపంచమంతటా బియ్యం కొరతగావున్నా యిగాని గోధుమలు సమృద్ధిగా దొరుకుతున్నాయి ఇంతే కాకుండా మనం ప్రతి టన్ను బియ్యానికి యిచ్చే ధరచెల్లిస్తే రెండు టన్నుల గోధుమలు లభించగలవు అని ఆయన వివరీకరించారు

చెన్నరాష్ట్రంలో అధికాహారోత్పత్తి కృషి

ఈ ఏడాది కొత్తగా 40 వేల ఎకరాలభూమిని సాగులోకి తేవడానికి ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 4—

ఆహారం విషయంలో స్వయం సమృద్ధిసాధన కార్యక్రమంలో ఒకభాగంగా ఈ సంవత్సరం కొత్తగా 40 000 ఎకరాలభూమిని సాగుబడిలోనికి తీసుకురావడానికి మద్రాసు ప్రభుత్వం ఒక ప్రణాళికను రూపొందించింది గత మూడుసంవత్సరాలలోను సుమారు 35 000 ఎకరాలభూమి ఈవిధంగా కొత్తగాసాగుబడిలోనికి తీసుకురాబడింది ఇలాగే వచ్చే సంవత్సరం మరొక 80 000 ఎకరాల భూమిని సాగులోనికి తేవడానికి నిశ్చయింపబడింది

వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ బి షెట్టి గారు నేడు ఆంధ్రప్రభ విలేకరితో ముచ్చటిస్తూ పై విషయాలను విశదంచేశారు.

ఆయన ఇంకా యిలా అన్నారు

ఈ భూములను వ్యవసాయ యోగ్యములుగా చేయడంలో బుల్‌డోజర్లు ట్రాక్టర్లుకూడా వినియోగించబడతాయి ఇదివరకే సాగుబడి క్రింద వున్న ప్రాంతాలలో కూడా ట్రాక్టర్లు విశేషంగా ఉపయోగించబడుతున్నవి

ప్రస్తుతం చెన్నరాష్ట్రంలో 152 ట్రాక్టర్లు వున్నవి మరొక 100 ట్రాక్టర్లను సప్లయి చేయండవలసిందిగా మద్రాసు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది

'ఇటీవల కొద్దిసంవత్సరాలుగా మన రాష్ట్రంలో ఆహార ధాన్యాలను పండించే భూముల విస్తీర్ణం తగ్గినమాట నిజమే, అయితే, ప్రస్తుతం అమలులో వున్న చట్టాల ప్రకారం, అధికలాభం వచ్చే వ్యాపారపు పంటలనుమాని ఆహారపు పంటలనే పండించాలని వ్యవసాయదార్లను నిర్బంధ పెట్టడానికి ప్రభుత్వానికి అధికారంలేదు విశేషంగా విమర్శలకు గురిఅయిన మద్రాసు ప్రభుత్వపు వ్యవసాయంబిల్లు" ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఫలానా పంటనే పండించవలసిందిగా రైతులను శాసించడానికి ప్రభుత్వానికి అధికారమిస్తుంది. ఆహారధాన్యాల ఉత్పత్తిని హెచ్చింప చేయడానికి వ్యవసాయశాఖ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నది'

లోగడ సాగుచేసినభూమి 6 లక్షల ఎకరాలు బీడుగా పడివున్నదట

లోగడ సాగుచేసిన భూమి దాదాపు 6 లక్షల ఎకరాలు గడచిన అయిదు సంవత్సరాలనుంచి సాగులేకుండా బీడుగా పడివున్నట్టు విచారించగా తెలుస్తున్నది. కూలీలు దొరక్కపోవడం, నదిమైన నీటివసతులు లేకపోవడం, ఎక్కువ ప్రతిఫలం లభించే వృత్తులు చూచుకొనాలనే ఆశ ఈ భూమి బీడుపడటానికి ముఖ్య హేతువులు

1948 49 సంవత్సరంలో 43 000 ఎకరాల భూమిని కొత్తగా సాగులోకి తేవాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది ఈ లక్ష్యంలో నూటికి 90 వంతులు, అనగా 35 000 ఎకరాలు సాగుచేయబడినట్టు తెల్పింపవలసి తెలుస్తున్నది మన రాష్ట్రానికి ప్రత్యేకింపబడిన మరనాగళ్ళు, యితర పరికరాలకోటా పూర్తిగా వచ్చివున్నట్టయితే మిగతా ఎదివంతులుకూడా నాగులోకి వచ్చిఉండేదే 1947-48లో కంటె 1948-49 లో మూడురెట్లకు పైగా భూమి కొత్తగా సాగులోకి వచ్చింది మొదటి సంవత్సరంలో సాగులోకి వచ్చిన భూమి 10 000 ఎకరాలు మాత్రమే.

1949 50 సంవత్సరంలో 80,000 ఎకరాల భూమిని-అనగా ఇంతకుముందుసంవత్సరంకంటె రెట్టింపుకు పైగా-సాగులోకి తేవాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది ఈ కార్యక్రమం అమలు జరపడానికి తగినన్ని మరనాగళ్ళు వగైరా వ్యవసాయక యంత్రాలను ప్రత్యేకించవలసినదిగా మద్రాసు ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరింది ఇందుకోసం కేంద్రప్రభుత్వం తగినకోటా పూర్తిగా ప్రత్యేకించకపోతే కఠినం విదేశాలనుంచి మద్రాసు ప్రభుత్వం స్వయంగా ఈ యంత్రాలను తెప్పించుకొనడానికి ముందుగా పాకిస్తాను కలిగించాలని కోరుతున్నది ఇలా అదనంగా రాష్ట్రప్రభుత్వం తెప్పించే యంత్రాలకు అయ్యే ఖర్చుపెట్టుబడి జరుగును లక్షలు వుంటుంది

నెల్లూరు, అనంతపురం, బళ్ళారి, రామ్నాడు, తిరునల్వేలి జిల్లాలలో బీడుపడినభూముల అత్యధి

కంగా వున్నందున ప్రభుత్వం సాగు ప్రణాళికలలో ఈ జిల్లాలు ప్రాముఖ్యంగా వున్నాయి

ట్రాక్టర్ల మరమ్మతుకు కోయంబత్తూరులో కర్మాగారం

మరనాగళ్ళు వగైరా వ్యవసాయక యంత్రాల మరమ్మతుకు సంబంధించిన కార్ఖానా తిరుచిరపల్లికి బదులుగా కోయంబత్తూరులో శాశ్వతంగా స్థాపించాలని ప్రభుత్వం ఆదేశించింది

రేషన్ షాపులలో ధాన్యం

బాగుండకపోతే ఫిర్యాదు చేయవలసిన విధానం

రేషన్ దుకాణంలో సప్లయిచేసే ఆహార ధాన్యాలు బాగుండకపోతే జిల్లాలలో జిల్లా సప్లయి ఆఫీసర్లకు, మద్రాసులో సిటీ రేషనింగు ఆఫీసరుకు ఫిర్యాదుచేయాలని ప్రభుత్వం వేరొక ప్రకటన చేసింది ఫిర్యాదులో క్రింది వివరాలు వుండాలి, లేనిచో చర్య తీసుకొనడం సాధ్యంకావడం లేదని తెలియజేసింది (1) ఫిర్యాదీ రేషన్‌కార్డు నెంబరు (2) రేషన్‌షాపు పేరు నెంబరు చిరునామా, (3) ఆహారధాన్యాలు సప్లయిచేసిన తేదీలు (4) రేషన్ దుకాణదారు యిచ్చిన నగదు రశీదు నెంబరు

ఆహార సమస్య పరిష్కారానికి భారత సైన్యాల తోడ్పాటు

న్యూఢిల్లీ ఆగస్టు 4—

దేశంలో అధికంగాను, ఆహార విషయంలోను గల క్లిష్టసమస్యలను పరిష్కరించడంకొరకు ఇండియా సైన్యంకూడా తోడ్పడనున్నది ఇందుకోసం రెండు ముఖ్యమైన సైనిక కార్యక్రమాలు నిర్ణయింపబడినవి

ఆహారం విషయంలో అధికంగా ఉత్పత్తి చేయడానికి కృషి చేయడమేకాక, ఆహారం వృథా కాకుండా కూడా సైనికశాఖ కృషిచేస్తుంది.

"దేశంలోగల ఆర్థిక సమస్యలను, ఆహార సమస్యలను పరిష్కరించడానికి ఇండియా సైన్యం కూడా ఓపినంతవరకు తోడ్పడగలదని ప్రజలు నిరూపించాలి" అని భారత సర్వసైన్యాధిపతి రూప్సు,సెప్చు,దక్షిణ ప్రాంతాల సైన్యాధ్యక్షులకు వ్రాసిన లేఖలో పేర్కొన్నాడు

జమ్ము-కాశ్మీర్‌వంటి యుద్ధరంగాలలో ప్రాణాలను త్యాగం చేయడమేగాక, ఇతర సమయాలలో కూడా దేశంలోగల క్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి దేశస్థు పక్షాన గృహవసతి మున్నగు సౌకర్యాలను త్యాగం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశాడు

ఆర్థిక సమస్యా పరిష్కారానికి సైన్యాలవారు వివిధ పరికరాలను జాగ్రత్తగా, శ్రద్ధవహించి ఎక్కువకాలం మన్నేటట్లు చూడటం రెండవ కార్యక్రమం, ఈ కార్యక్రమాలను అమలుపరచడంలో స్థానిక సైన్యాధికారులు తీసుకోగల చర్యలను ఆగస్టు 31 వ తేదీలోగా తమకు సూచించాలని సర్వసైన్యాధిపతి కోరాడు

సైనికులకోసం చేపబడే వంటల విధానం

మద్రాసు ఆగస్టు 4—

భారత విమానదళాలకు ఆహారపదార్థాలను సప్లయిచేసే అధికారి వింగ్ కమాండరు మిస్టర్ గోర్డన్ నేడు మద్రాసు వచ్చారు ఆయన తాంబరం, బెంగుళూరు, బెల్గాం వైమానికులకు సప్లయిచేయబడే ఆహారపదార్థాలను పరిశీలించగలరు ఆహార పదార్థాలు ఎంతమాత్రం వృథాకాకుండా వైమానికులకు మంచి ఆహారం యివ్వడానికి ఆయన శ్రద్ధవహిస్తున్నారు తమకు లభించిన పదార్థాలలో ఎంతమాత్రం వృథాకాకుండా చక్కని వంటకాలు చేసేవిధానాన్ని గురించి వైమానికదళాల ప్రధాన కార్యాలయం ఒక పుస్తకం ప్రచురించిందని, ఈ పుస్తకం సంగ్రహరూపంలో త్వరలోనే ప్రజలకుకూడా అందజేయబడగలదని ఆయన చెప్పారు దీని సహాయంతో భారతీయులు ఆరోగ్యమైన చక్కని వంటకాలు తయారు చేసుకోవచ్చునన్నారు ఆయన రేపు విమానంలో బెంగుళూరు వెళ్ళుతారు

సర్దార్ వల్లభాయ్ పటేల్

చికిత్సనిమిత్తం ఒకటి, రెండు రోజులలో బొంబాయి రాగలడట

బొంబాయి ఆగస్టు 5—

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చికిత్స చేయించుకొనే నిమిత్తం రేపో ఎల్లుండో బొంబాయి వస్తున్నాడని ఇక్కడ పరిని అనధికార వార్తలను బట్టి తెలుస్తున్నది

ప్రస్తుతం జరిగిన ఏర్పాటు ప్రకారం ఆయన ఒక ప్రత్యేక విమానంలో బొంబాయికి వచ్చి, నగరంలోని బిర్లాహౌసులో బసచేస్తారు

ఆయన ఇక్కడ ఎంతకాలం వుంటారో ఏచికిత్స విధానాన్ని స్వీకరిస్తారో ఆయన ఇక్కడకు వచ్చిన పిమ్మటే నిర్ణయింపబడగలదని తెలుస్తున్నది.

1వ పేజీ తరువాయి

రాజ్యాంగపరిషత్తు

వ్యతిరేకిస్తూ అదర్కార్ కమిటీ సూచించినట్లు రాష్ట్ర జనాభా విస్తీర్ణం పమానంగు మొత్తాన్ని బట్టి పంపిణీ జరగాలని అన్నాడు

పండిట్ హృదయనాథకుంజ్రూ శ్రీ ఐర్మన్ సవరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా ఆలోచించినా ఈ సవరణవలన అపాయం. ఒరిస్సా, సి పి వంటి రాష్ట్రాలకు ఏవిధమైన లాభంకగలదని అవి పూర్వంవలనే ధనలోపంతో వెనకబడివుండగలవని అన్నాడు సర్కార్ కమిటీ సూచనలను ఇండియా ప్రభుత్వం తిరస్కరించినందుకు తన ఆమోదాన్ని తెలియజేశాడు ధనవంతులు బీదలకు సహాయం చేయాలనే ఆధునిక సాంఘిక నీతివలెనె పెద్ద రాష్ట్రాలు చిన్న రాష్ట్రాలకు సాహాయ్యం చేయాలనేది ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థ ప్రధాన సూత్రమని అన్నాడు. అదీగాక ఒక రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధిచెందినంత మాత్రంచేత—అది హెచ్చు ఆదాయం పన్ను చెల్లిస్తున్నా—ఆరాష్ట్రంలో తయారైన సరుకులను ఆరాష్ట్రంవారే గాకుండా ఇతర రాష్ట్రాల వారు కూడా ఉపయోగించడం వల్లనే అది అభివృద్ధి చెందుతుందన్న విషయం గుర్తించాలి కనుక ఒక రాష్ట్రంలో జరిగిన ఆదాయం పన్ను వసూలును బట్టి దాని పంపిణీ జరగాలనే సూత్రం న్యాయమైనది కాదని అన్నాడు. అదర్కార్ కమిటీ హుక్రాలు అనుసరణీయమని పేర్కొన్నాడు

బ్రొఫెసర్ పక్సేనా సవరణకూడా ఆదరణ సాధ్యంకాదని అంటూ అనలు క్లాజునే సభ్యులు ఆమోదించాలని సూచించాడు

శ్రీ బి దాస్ మాట్లాడుతూ రాష్ట్రవిస్తీర్ణం, జనాభా ప్రాతిపదికపై ఆదాయం పన్ను పంపిణీ జరగాలని విజ్ఞప్తి చేశాడు ఆదాయం పన్నులో నూటికి అరవై వంతులు రాష్ట్రాలకు పంపిణీచేయాలనే సర్కార్ కమిటీ సూచనను కేంద్రం పక్షాలు పనే అన్నిరకాల పన్నులకు వర్తింపచేయాలని విజ్ఞప్తిచేశాడు

పిమ్మట డాక్టర్ అంబేద్కర్ చర్చకు సమాధానం చెబుతూ ఈ అర్థాను వాల్గి, కేంద్ర ప్రభుత్వాల ప్రతినిధులు న్యూఢిల్లీలో సమావేశమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య వుండవలసిన ఆర్థిక సంబంధాలను గురించి తగు ఆలోచనలు చేశారని, తాత్కాలిక ఏర్పాట్లను గురించి అంతిమ నిర్ణయాధికారం ప్రెసిడెంటుకు వదిలి వేయాలనే నిర్ణయాన్ని రాజ్యాంగంలో పేర్కొనరాదని ఆ సంప్రదింపులవలన తేలిందని అన్నాడు

ఆదాయంపన్ను పంపిణీలో ఆర్థిక కమిషన్ నియామకం జరిగేవరకు ప్రెసిడెంటుకుగాకుండా పార్లమెంటుకు ఈ విషయంలో అంతిమ నిర్ణయాధికారం వుండాలనే శ్రీ సక్సేనా సవరణను వ్యతిరేకిస్తూ దీనికి ఆమోదించిన ఎడంలో పార్లమెంటులోని వివిధ రాష్ట్రాల ప్రతినిధుల వాదోపవాదాలకు అవకాశం కలుగుతుందని కొన్ని రాష్ట్రాలకు తీరని నష్టం సంభవించగలదనికూడా అంటూ కొన్ని రాష్ట్రాలకు హెచ్చుమంది ప్రతినిధులు. చిన్న రాష్ట్రాలకు చాలా తక్కువమంది ప్రతినిధులు పార్లమెంటు సభ్యులుగా ఎన్నుకోబడటానికి అవకాశం వుందని తెలియజేశాడు ఈ విషయంలో రాష్ట్ర ప్రధానుల సమావేశం నిర్ణయాలను కూడా పేర్కొనగా శ్రీ బి దాస్ దానికి తన అభ్యంతరం తెలియజేశాడు. దీనిపై అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రప్రధానుల సమావేశం నిర్ణయాలతో ఈ సభవారికి ఎట్టి సంబంధంలేదని అన్నాడు ఆర్థిక మంత్రి డాక్టర్ మత్తయ్ ఈ చర్చలలో పాల్గొనలేని సూచన ఆయనకు తెలియజేయగలనని కూడా చెప్పాడు

ఆదాయం పన్ను పంపిణీకి ప్రెసిడెంట్ అనుసరించే విధానాలను వివరించాలని పండిట్ లక్ష్మీకాంత మైత్ర అడిగిన ప్రశ్నకు డాక్టర్ అంబేద్కర్ సమాధానం చెబుతూ, వెనకటి విధానాలే కొద్ది మార్పులతో అమలుజరిగేట్లు చూడడం జరుగుతుందని అన్నాడు.

పిమ్మట శ్రీ ఐర్మన్ తన సవరణ ఉపసంహరించుకున్నాడు శ్రీ సక్సేనా సవరణ త్రోసివేయబడింది డాక్టర్ అంబేద్కర్ సవరణతో అనలు క్లాజు ఆమోదింపబడింది

యూనియన్ ప్రభుత్వం ఆదాయానికిగాను కొన్ని వస్తువులమీద సుంకాలమీద వర్తక-వాణిజ్యాలమీద విధించే పన్నుల్ని వసూలుచేయడానికి కేంద్రానికి అధికారంయిస్తూ తయారుచేయబడిన 252 వ క్లాజును నారా చర్చ లేకుండా సభవారు ఆమోదించారు

గవర్నర్-జనరల్‌కు లైబీరియన్ ప్రెసిడెంట్ ధన్యవాదాలు

న్యూఢిల్లీ ఆగస్టు 5—

లైబీరియా స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంలో పంపిన అభినందన సందేశానికి సమాధానంగా ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి రాజగోపాలాచారి గారికి లైబీరియన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ మిస్టర్ విలియం వి. ఎస్ టబ్‌మన్ ఈ క్రింది సందేశం అందజేశాడు

మా స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంలో మీరు దయతో పంపిన అభినందన సందేశానికి నా తరఫున లైబీరియా ప్రజల తరఫున మీకు కృతజ్ఞత తెలుపుతున్నాను. మీరు, ఇండియా ప్రజలకు కూడా సంతసైశ్వర్యాభ్యుదయాలు కలగాలని కోరుతున్నాను

అబిసీనియా చక్రవర్తి ధన్యవాదాలు

తన జన్మ దినోత్సవం సందర్భంలో ఇండియా గవర్నర్-జనరల్ పంపిన అభినందన సందేశానికి అబిసీనియా చక్రవర్తి హెయిల్ సెలాసీ ఈ క్రింది ప్రతిసందేశం పంపినారు:

"నా జన్మ దినోత్సవం సందర్భంలో మీరు అభినందన సందేశం పంపినందుకు ఎంతో సంతోషిస్తున్నాను"

పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో సింధురాష్ట్ర మంతటా విశేషంగా ఉత్సవం నాటించడానికి సింధు ప్రభుత్వం తగు ప్రణాళిక తయారుచేసింది.

క్విరిన్ - ట్రూమన్ సమావేశం

ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు కోరిన సమస్యలపై చర్చకు ట్రూమన్ సంసిద్ధత

వాషింగ్టన్, ఆగస్టు 4—

ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఎల్పిడో క్విరినో తనతో ఏవిషయాలనుగురించి చర్చించగోరినప్పటికి తాను అందుకు సిద్ధపడగలనని ప్రెసిడెంటు ట్రూమన్ నేడు పత్రికాప్రతినిధుల సమావేశంలో అన్నారు

మరొక విలేకరి ప్రశ్నకు సమాధానమిస్తూ ఏ దేశపు నాయకుడు అమెరికా వచ్చినప్పటికి తాను స్వయంగా విమానాశ్రయానికివెళ్లి కలుసుకొంటున్నట్లే ప్రెసిడెంట్ క్విరిన్ ను కూడా విమానాశ్రయంకడనే కలుసుకొని తన బస "బ్లెయిర్ హౌస్"కు తీసుకు వెడతానని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నారు.

బ్లెయిర్ హౌస్ చిన్నది కనుక తాను ఆ రాత్రి ప్రెసిడెంట్ క్విరిన్ గౌరవార్థం కారల్టన్ హోటల్లో ఒక విందు చేస్తానని తరువాత ప్రెసిడెంట్ క్విరిన్ స్టేట్లర్ హోటల్లో విందు చేస్తారని కూడా ఆయన తెలిపారు.

శ్రీనగర్ ... నాడు సంయుక్తరాష్ట్ర రక్షణ పాకిస్థాన్ లోని ఇండియా కమిషనర్ ... ఒక ప్రకటన చేశారు.

అట్లాంటిక్ రాజ్యాల రక్షణకు ప్రాంతీయ కూటాల నిర్మాణం జరగడం సంభవమట

లండన్, ఆగస్టు 4—

అట్లాంటిక్ ఒడంబడిక పరంగా ఒక సైనిక సంస్థ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై అమెరికన్ సైనిక, నౌకా, వైమానిక శాఖాధిపతులు లండన్ లో తమ చర్చలను పూర్తిచేశారు బ్రిటిష్ సాయుధబలాల నాయకులతో వీరు నిన్న జరిపిన సంప్రతింపులలో ఒక ప్రణాళిక రూపొందిందనీ, అట్లాంటిక్ రాజ్యాల రక్షణకు ప్రాంతీయ కూటాలను స్థాపించే ఏర్పాటు ఈ ప్రణాళికలో కలదనీ పరిశీలకులు సూచిస్తున్నారు

బ్రిటిష్ అమెరికన్ సైనికోద్యోగులు చర్చించిన ఈ పథకం వివరాలు స్కాండినేవియన్ రాజ్యాల రక్షణమంత్రులకు నేడు సూచించబడినవి

అట్లాంటిక్ రాజ్యాల రక్షణ పథకం గురించి చర్చించడంకోసమే డెన్మార్క్, నార్వేల రక్షణమంత్రులు ప్రత్యేకంగా లండన్ కు వచ్చారు

చర్చలు ముగిసినపిదప అమెరికన్ నౌకాదళాధిపతి అడ్మిరల్ లూయిస్ డెన్ ఫీల్డ్ ఈ విధంగా అన్నారు:

"బ్రిటిష్ డెన్మార్క్ నార్వేజియన్ రక్షణ శాఖాధిపతులలో మేము అతి ముఖ్యమైన సంభాషణలు జరిపాము సంపూర్ణ సామరస్యం పొసగించుకొన్నాము

చర్చలలో ఎట్టి నిర్దిష్ట నిర్ణయాలకు రాకపోయినప్పటికీ, కొన్ని ఉపయోగకరమైన సూచనలు రూపొందినవని అమెరికన్ సైనికశాఖాధ్యక్షుడు జనరల్ ఓమర్ బ్రాడ్లీ అన్నారు

ఈ సందర్భంలో సాధ్యమైనంత తోగట్టా చేకరించి, యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వానికి సలహా నీయడమే తమ పని అనికూడా జనరల్ బ్రాడ్లీ అన్నారు.

ఫ్రాన్సు, బెల్జియం, హాలెండ్ పోర్చుగల్ దేశాల రక్షణశాఖాధిపతులతో ఇదేవిధమైన సమాలోచనలు సాగించడంకోసం ముగురు అమెరికన్ సాయుధబలాల అధిపతులు నేటి సాయంకాలం పారిస్ కు బయలుదేరి వెడుతున్నారు

అట్లాంటిక్ ఒడంబడికలో పాల్గొంటున్న రాజ్యాలలో ఇంకా కొన్నింటితో సంభాషణలు జరగవలసివున్నందున లండన్ చర్చల పర్యవసానంపై అధికారవర్గాలు ఎట్టి అభిప్రాయమూ చెప్పక మౌనంగా వున్నప్పటికీ 12 అట్లాంటిక్ రాజ్యాల రక్షణకు ప్రాంతీయ కూటాలను నిర్మించడానికే యోచన జరుగుతున్నట్లు తోస్తుందని పరిశీలకులు భావిస్తున్నట్లు రాయిటర్ విలేఖరి తెలుపుతున్నారు.

స్కాండినేవియన్ రాజ్యాల కూటమిస్థాపనకు డెన్మార్క్, నార్వేలు హర్షిస్తాయి ఫ్రాన్సు బ్రిటన్, హాలెండ్ బెల్జియంలకు సంబంధించినంతవరకు ఫీల్డ్ మార్షల్ లార్డ్ మాంట్ గోమరీ అధ్యక్షతను పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ ఈపరకే వున్నది

మెడిటరేనియన్ ప్రాంతస్థములైన రాజ్యాలు ఇటలీ పోర్చుగల్-బహుశా ఫ్రాన్సులతో ఒక కూటమిని స్థాపించే విషయమై పారిస్ లో చర్చ జరగవచ్చు.

అమెరికాయు కెనడాయు యుద్ధతంత్రరీత్యా ప్రధాన అట్లాంటిక్ వర్గంగా ఏర్పడవచ్చు ఐస్లండుపై సైనికబలం లేకున్నప్పటికీ అట్లాంటిక్ యూనియన్ లో ఐస్ లెండ్ కూడా చేరవచ్చు

దక్షిణ కొరియాపై ఉత్తర కొరియన్ సేనల ముట్టడి

పోరులో రష్యన్ సైనికులుకూడా పాల్గొంటున్నారట

సియోల్, ఆగస్టు 4—

ఉత్తర కొరియా సైనికులు 4,000 మందికి పైగా ఓంగ్ జిన్ ద్వీపకల్పం మీది సరిహద్దును దాటి, దక్షిణ కొరియాపై దండయాత్ర ప్రారంభించారని దక్షిణ కొరియన్ సైన్యాధికారులు నేడు ప్రకటించారు.

ఓంగ్ జిన్ ద్వీపకల్పం కొరియా పశ్చిమ కోస్తాలో ఉభయమండలాలకు మధ్యన వుంది

ఇదివరలో రష్యా ఆక్రమణలో గల ఉత్తర కొరియా ఇటీవలనే పీపుల్స్ రిపబ్లిక్ గా అవతరించింది.

దక్షిణ కొరియానుంచి అమెరికన్ బలాల ఉపసంహరణకు పిమ్మట ఈ సరిహద్దు ప్రాంతంలో ఉత్తర, దక్షిణ కొరియన్ సైనికుల మధ్య పెక్కు సంఘర్షణలు జరుగుతూవచ్చినవి

ఉత్తర కొరియన్ సైనికులను ప్రతిఘటించడానికి తమకు ఆయుధాలు ఇవ్వవలసినదిగా కోరుతూ దక్షిణ కొరియన్ పౌరులు ఈమధ్యనే కొన్ని ప్రదర్శనలు కూడా జరిపారు

ఓంగ్ జిన్ ప్రాంతంలో రేగుతున్న పోరులో రష్యన్ సైనికులు పాల్గొంటున్న వార్త నిజమేనని దక్షిణ కొరియా రక్షణశాఖా మంత్రివర్గం నేడు ధ్రువపరిచింది ఈ పోరాటంలో ఎవమందు సోవియట్ సైనికులు గాయపడ్డట్లు నిర్ధారించబడిందని కూడా ఈ మంత్రివర్గం ప్రకటించింది

కమ్యూనిజానికి వ్యతిరేకంగా ఒడంబడిక కుదుర్చుకోవడం విషయమై దక్షిణ కొరియా అధ్యక్షుడు సింగ్మన్ రీతో సంభాషణలపై జనరలిస్సిమో చాంగ్ కై-షేక్ రేపు వస్తాడనగా సంభవించిన ఈ పోరాటంలో 250 మంది దక్షిణ కొరియన్ సైనికులు విహతులైనారని సైనిక వర్గాలవారు అన్నారు.

ఓంగ్ జిన్ ద్వీపకల్పానికి కొత్తసైన్యాలను పంపడంవిషయమై దక్షిణ కొరియన్ సైన్యానికి చెందిన ప్రధాన అమెరికన్ సలహాదారుడు బ్రిగేడియర్ జనరల్ విలియం జె రాబర్ట్స్ నేడురోజంతా రక్షణ మంత్రి సిన్ సున్ మోతో సంప్రతిస్తూనే వున్నారు

ఉత్తర కొరియన్ సైన్యాలు దూరదూరంగా వున్న మూడు స్థానాలలో సరిహద్దునుదాటి దక్షిణ కొరియా భూభాగంలో సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకొన్నారని ఇక్కడకు చేరినవార్తలు తెలుపుతున్నవి.

కొన్ని దళాలు ఓంగ్ జిన్ నగరంపై ఫిరంగి గుండ్లు దూరానికి చేరుకొన్నవనికూడా ఈ వార్తలు సూచిస్తున్నవి.

ఓంగ్ జిన్ కు అప్పుడే దక్షిణ కొరియన్ అదనపు సైనిక బలాలు పడవలపైవెళ్ళినవని మరొక వార్త చెబుతున్నది

సరిగడ్డతో ఏవిధమైన సంబంధంలేని ఓంగ్ జిన్ ద్వీపకల్పానికి అదనపు బలాలను పంపడం అంత అభిలషణీయంకాదనీ, ఒకవేళ పరాజయాన్నే కనక ఎదుర్కొనవలసినట్లయితే అమూల్యమైన సామగ్రిని నష్టపడతామనీ అమెరికన్ సలహాదారులు దక్షిణ కొరియన్ సేనానులతో, ఇటీవల చెప్పినట్లు కొన్ని వర్గాలవారు అన్నారు.

అమెరికన్ ఆక్రమణబలాల ఉపసంహారణకు పిమ్మట దక్షిణ కొరియన్ సైనికులు ఇప్పుడు వాటి ఆయుధాలనే ఉపయోగిస్తున్నారు

అమెరికా సాయుధ బలాలపై అధికారం

సంపూర్ణంగా రక్షణమంత్రికే అప్పజెప్పడానికి నిర్ణయం

వాషింగ్టన్, ఆగస్టు 2—

అమెరికన్ సాయుధ బలాలు అనుసరించదగిన విధానం విషయంలోనేమి తీసుకోదగు చర్యల విషయంలోనేమి ఇదివరలోవలె మొత్తంమీదగాక ప్రత్యక్షాధికారం వహించడానికి రక్షణమంత్రి లూయీస్ జాన్సన్ కు అవకాశమిచ్చే ఒక బిల్లును అమెరికన్ ప్రతినిధులసభ నేడు ఆమోదించింది.

సాయుధ బలాల వ్యయపరిశీలనాధికార్యాలయ నిర్వహణకు ఒక ఉపమంత్రిని నియమించడానికి కూడా ఈ బిల్లు అవకాశమిస్తుంది

ప్రస్తుతపు జాతీయ రక్షణ సంస్థ, మూడు సాయుధ బలాలు శాఖలుగా గల కొత్త రక్షణ సంస్థగా మార్పు చేయబడుతుంది.

ప్రభుత్వపు ఉపసంఘాలకు కేటాయింపు

అయిదు రోజులపాటు మార్షల్ పథకం క్రింద విదేశాలకు అందజేసే సహాయంపై తర్జనభర్జనలు రేగినమీదట పరరాష్ట్ర వ్యవహారాల సంఘం, నౌకా ఎంపుం మొదలైన ప్రభుత్వ ఉపసంఘాల కోసం 760 కోట్ల డాలర్లను సెనేట్ నేటిరాత్రి ఆమోదించింది.

జర్మన్ ఫ్యాక్టరీలనుంచి యంత్రాల తొలగింపు

పత్రికలకు బ్రిటిష్ కమిషనర్ బిషప్ హెచ్చరిక

డూసెల్డార్ఫ్, ఆగస్టు 2—

జర్మనీలోని నార్త్ రైన్ వెస్ట్ ఫాలియా బ్రిటిష్ రీజనల్ కమిషనర్ మేజర్ జనరల్ డబ్ల్యు హెచ్ ఏ బిషప్ నేడు జర్మన్ ఫ్యాక్టరీలనుంచి యంత్రాల తొలగింపు విషయమై జర్మన్ పత్రికలు అనుసరిస్తున్న ధోరణిని విమర్శించారు

పరిస్థితిని వక్రమంగా గ్రహించడంవల్లను, ఈ పత్రికలు జర్మన్ కార్మికులలో నిరుద్యోగ సమస్య తలఎత్తగలదనే ఆందోళనను కలిగిస్తున్నవనీ, నిజానికి నార్త్ రైన్ వెస్ట్ ఫాలియాలో కార్మికుల కొరత ఏర్పడవచ్చుననే యజమానులు భయపడుతున్నారనీ ఆయన అన్నారు

ముఖ్యంగా ఈ రాష్ట్రంలోనే యంత్రాల తొలగింపు ఎక్కువగా జరుగుతూవుంది

జ్యోతి
ఆగస్టు ఒకటవ తారీఖున వెలువడదు
తన మూడవ జన్మదినాన
150 పేజీలతో చక్కటి త్రివర్ణ ముఖచిత్రంతో, ఎన్నో ఆర్టు పేపర్లతో
గోపీచంద్ కొడవగంటి, శ్రీనాథ ... అవసరాల రమణారెడ్డి మొదలు ... ప్రముఖుల రచనలతో
స్వతంత్ర దినోత్సవానికి ఆగస్టు 15 న వెలువడుతుంది
వెల 1 రూపాయి
జ్యోతి కార్యాలయం - తెనాలి

మధ్య ప్రాచ్యానికి ఆయుధాల దిగుమతి

నిషేధాన్ని తొలగించవలసిందిగా భద్రతాసంఘానికి బంచ్ విజ్ఞప్తి

లేక్ సక్సెస్ ఆగస్టు 4—

మధ్య ప్రాచ్యానికి ఆయుధాల దిగుమతిపై గల నిషేధాన్ని తొలగించ వలసిందిగాపాలస్తీనా రాజ్యాంగానికి మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంచ్ నేడు భద్రతా సంఘానికి విజ్ఞప్తిచేశారు

ఆయుధాల దిగుమతి నిషేధాన్ని గురించి ప్రత్యేకంగా పేర్కొనకుండా, దిగుమతులు, వలసలు మున్నగు వాటిపై గల వాటితో సహా సమస్త నిర్బంధాలు తొలగించబడాలనీ పాలస్తీనాలో యథాపూర్వ పరిస్థితులు ఏర్పడ డానికి తగుచర్య తీసుకోనడమే ప్రస్తుత కర్తవ్యమని డాక్టర్ బంచ్ విజ్ఞప్తిలో స్పష్టంచేశారు

మిత్రరాజ్య సమితిలో ఇజ్రాయెల్ ప్రతినిధి మిస్టర్ అబ్బా ఎబాన్ ఆయుధాల దిగుమతుల నిషేధాన్ని కొనసాగించాలని భద్రతా సంఘాన్ని కోరుతూ ఇలా అన్నారు: "పెద్ద ఎత్తున ఆయుధాలను సమాయత్తం చేసుకోడానికే అరబ్బులు ... చేస్తుంటున్నారని అరబ్ ప్రసంగ సందర్భాలలో నుంచి వార్తలు వస్తున్నవి ఈ సన్నాహాలతో పాటు ఇజ్రాయెల్ తో యుద్ధం ఇంకా పరిసమాప్తం కాలేదనీ, మరొక పోరు యుద్ధం ప్రజ్వరిల్లగలదనీ అధికారరీత్యా అరబ్బులు బాహాటంగా ప్రచారం చేస్తున్నారు కూడా"

అరబ్ లీగ్ రాజకీయ సంఘ సమావేశం

ఈజిప్టు ప్రతిపాదనకు లెబనాన్ ఆమోదం

బీరూట్, ఆగస్టు 3—

అరబ్ లీగ్ రాజకీయ సంఘసమావేశం ఆగస్టు 20 వ తేదీని అలెగ్జాండ్రియాలో జరగాలని ఈజిప్టు చేసిన ప్రతిపాదనకు లెబనాన్ ఆమోదించిందని నేటిరాత్రి ప్రధాని రియాద్ ఎల్ సోల్ ప్రకటించారు.

"లీగ్ పని అయిపోయింది" అంటూ బయలుదేరుతున్న వదంతులకు ఈ ఆమోదంతో స్వస్తి చెప్పబడడమే కాకుండా, లీగ్ కార్యకలాపాలను పునరుజ్జీవింపజేసి తద్వారా తమ విభేదాలను పరిష్కరించుకోవాలని అరబ్ రాజ్యాలన్నీకూడా ప్రబలంగా వాంఛిస్తున్నవని నిరూపితం కాగలదని కూడా ఆయన తెలియజేశారు

ఇండొనీసియన్ రిపబ్లికన్ మంత్రివర్గంలో మార్పు

బటేవియా, ఆగస్టు 4—

ఇండొనీసియన్ రిపబ్లికన్ మంత్రివర్గంలో మార్పులు జరిగినవని డచ్ అర్థాధికార వార్తా సంస్థ అనెటా నేడు ప్రకటించింది

హట్టా ప్రధాన మంత్రి పదవిని అట్టే పెట్టుకొన్నారని మంత్రివర్గంలో నలుగురు ముస్లిములు, ఇద్దరు నేషనలిస్టులు ఒక క్రిస్టియన్, ఒక కేథలిక్ విశాల ఇండొనీసియా పక్షం సభ్యులు ఏ పార్టీకి చెందనివారు అయిదుగురు కలరని ఈ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది

జావాకు ఉపప్రధానిగా జోగ్జకార్తా సుల్తాన్, సుమాత్రాకు ఉపప్రధానిగా ఇండొనీసియన్ అత్యవసర ప్రభుత్వ నాయకుడు డాక్టర్ షరిఫుద్దీన్ ప్రవీరనగర నియమింపబడ్డారని కొత్త మంత్రివర్గంలో సోషలిస్ట్, వామపక్షవర్గాలు కలిసించబడనికూడా ఈ ప్రకటన సూచిస్తున్నది.

త్రైరాజ్య మధ్యవర్తి సంఘం నివేదిక

బటేవియా ఆగస్టు 4—

హేగ్ లో జరగనున్న రౌండ్ టేబుల్ సభలో పాల్గొనడంకోసం ఆగస్టునెల 20 వ తేదీ నాటికి సుమారు 130 మంది రిపబ్లికన్ ఫెడరలిస్ట్ డచ్ ప్రతినిధులు వారి సలహాదారులు బయలుదేరి వెడతారని త్రైరాజ్య మధ్యవర్తిసంఘం నేడు ప్రకటించింది

ఇండొనీసియాలో ఇటీవల సంభవించిన పరిణామాలపై తమ తాత్కాలిక నివేదికను మిత్రరాజ్యసమితికి పంపించామనీ, అది అక్కడకు చేరగానే ప్రకటించబడుతుందనీ కూడా ప్రకటించబడింది

డచ్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ వాన్ రోయెన్, త్రైరాజ్య సంఘంలోని ఆస్ట్రేలియన్ సభ్యుడు మిస్టర్ క్రిచ్లీ రిపబ్లికన్ ప్రతినిధి ... సింగపూర్ లో నేడు హేగ్ కు బయలుదేరి వెళ్లారు

మరొక రైల్వే పట్టణం బర్మా సేనల కైవసం

రంగూన్ ఆగస్టు 4—

మాండలేకు వాయవ్యంగా సుమారు 100 మైళ్ళ దూరంలోవున్న ప్రముఖ రైల్వేపట్టణం కాన్ బాలును దానిని ఆక్రమించుకొనివున్న కమ్యూనిస్టులనుతరిమివేసి ప్రభుత్వ సేనలు తిరిగిస్వాధీనం గావించుకొన్నవని బర్మా సైనికశాఖ రేడియో నేటి రాత్రి ప్రకటించింది

ఇక్కడజరిగిన పోరాటంలో ఆరుగురు కమ్యూనిస్టులు మరణించారు తక్కినవారు పరిసరారణ్యాలలోనికి పారిపోయారు

బర్మా-చైనా సరిహద్దు సమీపంలో ఉత్తర షాన్ సంస్థానాలలో విప్లవకారులకు గల మరొక ప్రబల స్థావరాన్నికూడా బర్మాసేనలు స్వాధీనం చేసుకొన్నవని ఈ రేడియో ప్రకటన తెల్పుతున్నది.

బర్మా ప్రభుత్వంచే డెల్టారేవు పునరాక్రమణ

రంగూన్, ఆగస్టు 3—

రంగూన్ కు నైరుతిగా 80 మైళ్ళదూరంలో గల బోగేల్ అనే ముఖ్యమైన ఐరావతి డెల్టా రేవును ప్రభుత్వ సేనలు పునరాక్రమించినవని బర్మా ప్రభుత్వం నేడు ప్రకటించింది ఆగ్నేయ కోస్తాలో గల తావాయ్ జిల్లాలో గంటసేపు యుద్ధంచేసి ప్రభుత్వ సేనలు చాలా మంది కరెన్ విద్రోహులను సంహరించాయనికూడా ప్రకటించబడినది

మాండలేకు 27 మైళ్ళ ఈశాన్యంగా గల ఆవి పాకాన్ వద్ద ప్రయాణీకుల బస్సులపై విప్లవకారులు దాడిచేయగా బర్మా ఎయిర్ వేస్ కాలూరు యిద్దరు ఉద్యోగులు మరణించారని, ఎగ్గురు గాయపడినారని ఆ కంపెనీ ప్రకటించింది

భారతీయులపట్ల బర్మా ప్రభుత్వ వైఖరి

కలకత్తా, ఆగస్టు 5—

తన ఆధీనంలోగల ప్రాంతాలలో భారతీయులను బర్మా విద్రోహులు హింసిస్తున్నారని, కొన్ని చోట్ల కమ్యూనిస్టులతోను, కరెన్లతోను తమకుగల మైత్రిని ఆసరాగా తీసుకొని భారతీయులే బర్మా ప్రజలను హింసిస్తున్నారని రెండు విధాలైన వార్తలు తనకు చేరినవని బ్రిటనుకు వెళుతూ నిన్న యిచ్చటకు వచ్చిన బర్మా విదేశాంగమంత్రి మిస్టర్ యు ఇ మౌంగ్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు

ప్రభుత్వాసేనలలోగల ప్రాంతాలలో ... [illegible] ... అన్నారు.

యూరప్ కౌన్సిల్

శాసనానికి నాలుగురాజ్యాల ఆమోదం

లండన్, ఆగస్టు 2—

వచ్చేవారం స్ట్రాస్ బోర్గ్ లో సమావేశమౌతున్న యూరప్ కౌన్సిల్ శాసనం నేడు అమలుకు వచ్చిందని ఒక్క బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి అన్నారు

ఈ శాసనానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలను ఇటలీ లగ్జెంబర్గ్ నార్వేలు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయానికి అందజేసినవని దీనితో ధృవీకరణ పత్రాలు అందజేసిన వాటి సంఖ్య ఏడింటికి హెచ్చింది

నిన్నటికి డెన్మార్క్, ఐర్లండ్ స్వీడన్ బ్రిటన్ లు మాత్రమే ఈ ధృవీకరణ పత్రాలను అందజేసినవి ఫ్రాన్సు బెల్జియం, హాలెండ్ లనుంచి ఇవి ఇంకా అందవలసివున్నవి

న్యూఢిల్లీ ఆగస్టు 4— ... [illegible]

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలమధ్య రివెన్యూ పంపకం ఏర్పాట్లు

నూతన రాజ్యాంగం పదవ అధ్యాయంలోని క్లాజులపై రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 5—

రిపబ్లికన్ ఇండియాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య రివెన్యూ సంబంధాలను నిర్వచిస్తున్న నూతన రాజ్యాంగంలోని పదవ అధ్యాయంలోని క్లాజులపై ఇండియా రాజ్యాంగ పరిషత్తులో నిన్న చర్చ ప్రారంభమైంది.

విపరీత పరిస్థితులలో యూనియన్ ప్రెసిడెంట్ విశేషాధికారాలకు సంబంధించిన క్లాజులపై చర్చ సమాప్తం కాగానే డాక్టర్ అంబేద్కర్ 245 క్లాజును చర్చకు ప్రతిపాదించారు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మధ్య రెవిన్యూ పంపిణీకి సంబంధించిన వివరాలు ఈ క్లాజులలో పేర్కొనబడినవని రాజ్యాంగ రచనా సంఘం తరఫున ప్రతిపాదించబడిన 248 248 (ఎ) క్లాజులను పండిట్ కుంజ్రూ ప్రతిపాదించిన 248 (బి) క్లాజును సభవారు ఆమోదించారు.

249 వ క్లాజుపై చర్చ ముగింపు కాకపూర్వమే సమావేశం రేపటికి వాయిదా వేయబడింది

248 248 (ఎ) క్లాజు పూర్తిపాఠం యిలా వుంది —

'248 (బి) యూనియన్ కి లోబడి తగు శాసనం ద్వారాగాకుండా ఎట్టి పన్నులనూ విధించి వసూలు చేయకూడదు ఈ అధ్యాయంలో నమోదు చేయబడిన ప్రకారం రాష్ట్రాలు వసూలుచేసే కొన్ని పన్నులు-సుంకాల మొత్తంలో కొంత భాగంగాని పూర్తిగాగాని ఇండియా ప్రభుత్వం వసూలుచేసే పన్నులు రాబడ్డే ఆదాయం ఒకచోట కేంద్ర నిధిగా చేర్చాలి (దానినే కన్సాలిడేటెడ్ ఫండ్ అని పిలుస్తారు) రాష్ట్ర ప్రభుత్వం వసూలుచేసే పన్నులు, రాబడ్డే ఆదాయం ఒకచోట రాష్ట్ర నిధిగా చేర్చాలి చట్టసమ్మతంకాకుండా ఈ నిధిని వ్యయంచేయడానికి వీలులేదు ఈ సొమ్ము వ్యయం చేయడానికి చేసే శాసనాల విధానాలను గురించి తగు నిబంధనలు ఈ రాజ్యాంగంలో పేర్కొనబడినవి

పండిట్ కుంజ్రూ ప్రతిపాదించిన 248 (బి) క్లాజు ప్రకారం కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ అత్యవసర పరిస్థితులలో వ్యయంచేయడానికి కొంత నిధిని (కంటిన్ జెన్సీ ఫండ్) చేర్చి దానికి ఎప్పుడు ఎంతమొత్తం చేర్చాలనే విషయం శాసనాలద్వారా నిర్ణయం చేయవలసి వుంటుంది

పిమ్మట డాక్టర్ అంబేద్కర్ తన సవరణలను గురించి ప్రస్తావిస్తూ ఇదివరకు సభ్యులు ఆమోదించిన సూత్రాలనే తాను క్లాజుల రూపంలో ప్రతిపాదించానని అన్నారు

పండిట్ హృదయనాథ కుంజ్రూ తన తీర్మానాన్ని గురించి వివరిస్తూ 1948 49 లో ఇండియా ప్రభుత్వం పార్లమెంటు ఆమోదం లేకుండా కొన్నికోట్ల రూపాయలను వ్యయం చేసిందని ఇలాంటి అనుకోనవి అత్యవసరపు వ్యయానికి ఉపయోగపడేటట్లుగా కొంత నిధిని ఏర్పాటు చేయడం అనేది బ్రిటన్ లో జరిగిందని కనుక అలాంటి ఏర్పాటు ఇండియాలోకూడా చేయడము అత్యవసరమని అంటూ శాసనసభల ఆమోదం లేకుండా ఒక్క చిల్లిగవ్వ కూడా వ్యయము చేయరాదని ఈ క్లాజు నిర్దేశిస్తున్నదని చెప్పారు

పిమ్మట ఈ క్లాజులను సభవారు ఆమోదించారు తిరువాత రాష్ట్ర - కేంద్ర ప్రభుత్వాల మధ్య రెవిన్యూ పంపిణీకి సంబంధించిన 249 వ క్లాజును డాక్టర్ అంబేద్కర్ చర్చకు ప్రతిపాదించారు

పార్లమెంటు శాసనం ప్రకారం విధించబడే స్టాంపు డ్యూటీలు యూనియన్ అధికారాల పట్టికలో పేర్కొనబడిన మందులు, టాయిలెట్ల వగైరాలమీద ఎక్సైజ్ సుంకాలు ఇండియా ప్రభుత్వం విధిస్తుందని వాటిని రాష్ట్రాలు వసూలు చేయవలసివుంటుందని ఈ క్లాజులో పేర్కొనబడింది అయితే రాష్ట్రాలలో ఈ విధంగా వసూలు చేయబడిన సుంకాలు కేంద్రనిధిలో ఒక భాగంగా చేర్చబడక రాష్ట్రాలకు వాటావారీగా పంచడం జరుగుతుందనికూడా పేర్కొనబడింది

దానిపై శ్రీ బ్రజేశ్వరప్రసాద్ మాట్లాడుతూ 249 వ క్లాజులోని ప్రధాన సూత్రాలకు తన వ్యతిరేకాన్ని తెలియజేశారు అన్ని సుంకాలను పన్నులను కేంద్రమే విధించి, వసూలు చేయాలని, ఆర్థిక విషయాలలో రాష్ట్రాలకు సర్వస్వాతంత్ర్యం వుండరాదని, దీనివలన దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదం సిద్ధిస్తుందని అంటూ బొంబాయి, మద్రాసు రాష్ట్రాలను ఉదాహరణగా చూపిస్తూ, రాజకీయోద్రేకంలో కొన్ని రాష్ట్రాలు సర్వస్వతంత్రాన్ని ప్రకటించగలవు కూడా అన్నారు

ఈ క్లాజుపై చర్చ నేటికి వాయిదావేస్తూ డాక్టర్ రాజేంద్రప్రసాద్ యిలా అన్నారు —

'సోమవారంనాడు శ్రావణ పూర్ణిమ గనక ఆనాడు పరిషత్తు సమావేశం జరగరాదని ఒకరు యాచన చేశారు కాని ఒక్క రోజును కూడా మనం వృధా కానివ్వరాదు అందువల్ల ఆనాడు ఉదయానే సమావేశం కాకుండా మధ్యాహ్నం మూడు గంటలనుంచి ఏడు గంటల వరకు సమావేశం జరుగుతుంది "

"నా కింక నగలు లేవు, చోరభయమూ లేదు"

ఇప్పుడే సుఖంగావున్నది ఆగాఖాన్ ప్రకటన

లండన్, ఆగస్టు 4—

"దొంగలు అపహరించడానికి నావద్ద ఇంక నగలేమీ లేవు నా కిప్పుడు సుఖంగా వున్నది దొంగలు దారికాచి అడ్డగిస్తారనే భయం లేకుండా నేనిప్పుడు స్వేచ్ఛగా ఎక్కడికైనా అక్కడికి వెళ్ళగలను నా వేలుకి వుండే ఏవో కొద్దిపాటి రూపాయలకోసం ఎవ్వరూ అడ్డగించబోరు అని ఆగాఖాన్ 'డేస్పాచ్' లండన్ స్టార్ పత్రికా విలేఖరి నేడు టెలిఫోన్ ద్వారా ఇంటర్వ్యూ చేసినప్పుడు తెలియజేశారు

ఆయన ఇంకా యిలా అన్నారు:

పోయిన నగలేమీ ... పిమ్మట వాటి విలువ దాదాపు 40 00 000 రూపాయలు వుంటుందని తేలింది నా నగలు ఎక్కడో ... ఇంతవరకు ఎట్టి ఆచూకీ లభించలేదు '

దొంగలు అపహరించకుండా ... తన భార్యకు ఆత్మరక్షణకోసం ... అని ప్రశ్నించగా ఆయన ఇలా జవాబు చెప్పారు

నా వెంట ... మాకు దిగగల లాభంకంటె అన్నమే ఎక్కువ వుంటుందని నా నమ్మకం

నగలను తిరిగి మాకు అప్పగించినవారికి 20 000 పౌనుల పారితోషికం ... ఇంతవరకు నా కేటి ... లేదు

అపహరణకారులను పట్టుబడానికి తోడ్పడగలవారికి దాదాపు మూడున్నర లక్షల రూపాయల వరకు గుర్తువానంపాను బహుమానాలు ప్రకటించబడ్డాయి ఈనగలు ... పీటినీ భీమా చేసిన కంపెనీలకు సుమారు అరున్నర లక్షల రూపాయలవరకు నష్టం సంభవిస్తుందట. ఈ కంపెనీలన్నీకలిసి దొంగలను పట్టిచ్చినవారికి రెండుకోట్ల ఫ్రాంకులను బహుమానమిస్తామని ప్రకటించాయి ఇది కాక దొంగలను పట్టియిచ్చినవారికి ఆగాఖాన్ సుమారు 50 వేల రూపాయలను ఆయన భార్య వేరే సుమారు 25 వేల రూపాయలను బహుమానాలు యిస్తామని ప్రకటించారు

ముసుగులు వేసుకొన్న నలుగురు బందిపోటు దొంగలు నిన్న మరతుపాకులతో బెదిరించి ఆగాఖాన్ నగలను అపహరించి పారిపోయారని తెల్పి, వారిని అన్వేషించవలసిందిగా కోరుతూ ఫ్రాన్సునుంచి అమెరికాకుకూడా రేడియోద్వారా వర్తమానం అందజేయబడింది

అహ్మదాబాద్ ఆగస్టు 4—

ఇండియా తన ప్రాచీన సంస్కృతిని అనుసరించి వ్యవహరించడంతో ప్రపంచ శాంతికి తగు మార్గదర్శి కాగలదని ఇండియా ... స్పీకరు శ్రీ జి వి మౌలంకర్ నిన్న సాయంకాలం యిక్కడ "సేవమందిర్"కి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు

అపూర్వమైన గొప్ప విడుదల

6-8-49 నుండి
బ్రాడ్వే - సన్
థియేటరులలో
★
ఆర్. పద్మనాభన్ ప్రొడక్షన్స్
ప్రతిదినము 3 ఆటలు

రక్తరేఖ
భానుమతి,,, అంజలిదేవి, ,నాగేశ్వరరావు... శివరావు... నటించిన,
డైరెక్షన్. R. పద్మనాభన్.
CHANDRA

ఇండొనేసియా విదేశాంగనీతి

డాక్టర్ హటా వివరణ

జోగ్జకార్తా ఆగస్టు 4—

సర్వస్వతంత్ర రాజ్యంగా అవతరించిన పిమ్మట ఇండొనేసియా - యునైటెడ్ స్టేట్స్ ప్రపంచ రాజ్యాలన్నింటితోను శాంతి సామరస్య సహకారాలు పెంపొందించుకొనడానికి దోహద మిచ్చే విధానాన్నే అనుసరించగలదని ఇండొ నేషియన్ రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ హటా జోగ్జకార్తానుండి హేగ్‌కు బయలుదేర డానికి ముందు ప్రెస్‌బ్యూరో ఆఫ్ ఇండొనేసియా విలేఖరితో అన్నారు

(ఇండొనేసియా విదేశాంగ విధానాన్ని వివరిస్తూ డాక్టర్ హటా చేసిన ప్రకటనను విన్న సంగ్రహంగా ప్రకటిస్తాము ఆ ప్రకటన పూర్తి పాఠ మిది ఎడిటర్)

ఏడుకోట్ల ఇండొనేసియన్ ప్రజలకు డచ్‌వారు రాజ్యాధికారం అప్పగింత పెట్టడాన్ని గురించి, ఇండొనేసియా యునైటెడ్ స్టేట్స్ నిర్మాణాన్ని గురించి హేగ్‌లో రౌండ్‌టేబుల్ చర్చలు చేయ తున్న డాక్టర్ హటా ఈ విధంగా అన్నారు:

"భావికాలంలో ఏర్పడ దగు ఇండొనేసియా యునైటెడ్ స్టేట్స్ ఆగ్నేయ ఆసియాలో ఉన్నటువంటి పరిస్థితిలోనున్న రాజ్యం- శాంతిభద్రతల సంస్థాపనకే ముఖ్యంగా కృషి చెయ్యగలదు

"ఒకవర్గాన్ని సృజించుకోడానికి గాని, ఏ వర్గంలోను చేరడానికి గాని మేము యోచించ డంలేదు మా యీ తలంపు నెరవేరడానికి శాంతి, సుహృద్భావాల వ్యాప్తికి దారితీయదగు విధానం తోడ్పడగలదే కాని ఏదో ఒక కూటమితో ముడిపెట్టుకోవడంవల్ల సంభవించనేరదు

"ఇండొనేసియా ఈ సందర్భంలో ఇండియా అడుగుజాడలనే అనుసరించగలదు ఇండియా ఏకాటమితోగాని చేర నిరాకరించి శాంతి ప్రియ వర్గాలను ఏకం చెయ్యడానికే యత్నిస్తూ వున్నది

"పొరుగురాజ్యమైన ఇండియాతో మేము సద్భావసంబంధాలు నెరపుకొంటాము ఉభయదేశాలను ఏకంచేసే ఇతర సంబంధ బాంధవ్యాలు ఎన్నటికి కొనసాగుతూనే వుంటాయి, వైజ్ఞానిక సాంస్కృతిక, ఆర్థిక రంగాలలో ఇండియాతో సన్నిహిత సౌభ్రాతృత్వ భావం కలిగివుంటాము దీనినే హోర్డర్‌ఐ భావం (హోదర్ అంటే సోదరుడు అని అర్థం) అంటాం.

"ఇండొనేసియన్ ప్రజల పరిస్థితులను చక్కబరచడమే ఇండొనేసియా ఆర్థిక వ్యవస్థకు లక్ష్యం కాగలదు. రైతులు కార్మికులకు విశేషంగా అభివృద్ధి చెందగలిగే విధానం—ఇండొనేసియా వంటి దేశాలలోకల సోషలిస్టు విధానాన్నే మేము అనుసరించ గోరుతున్నాము వేర్వేరు రూపాలలో దేశాన్ని పీల్చి పిప్పిచేసిన కలోనియల్ ఆర్థిక విధానానికి పూర్తిగా వ్యతిరేకంగా

"దేశంలోని వ్యవసాయక ఖనిజ పారిశ్రామిక సంపదలను సాధ్యమైనంతవరకు అభివృద్ధి చేసుకొంటాము.

"ఇండొనేసియా ఆర్థిక వ్యవస్థకు భంగకరం కాని పద్ధతిని విదేశీ పెట్టుబడులకు సమ్మతిస్తాము పరిశ్రమ లన్నిటినీ జాతీయం చేసే యోచన చెయ్యడంలేదు దీనికి తగిన సంపత్తి స్తోమత కూడా ఇప్పుడు లేవు.

"ప్రజావసరములైన ఎలెక్ట్రిసిటీ, రైల్వేలు, విద్యుచ్ఛక్తి వంటివి కొన్నిటినే ప్రభుత్వం యాజమాన్యంలో నిర్వహిస్తాము మిగిలిన వాటిని ప్రజలే వాణిజ్యసంస్థలే నడపగలవు

"డచ్‌వారితో మాకు వైరభావానికి తావులేదు ఇతర రాజ్యాలతోవలెనే నెదర్లెండ్స్‌తో కూడా సుహృద్భావ పూర్వక సంబంధాలు కొనసాగగలవు

"డచ్‌వారికి దేశ పరిస్థితులు అమూలాగ్రంగా తెలుసును కనక ఉభయదేశాలమధ్య రాజ్యాధికార ప్రదానంలో కూడా ఏ వైమనస్యాలు లేకుండా వాగిపోతే ఏ సాంకేతిక సహాయమునైనా ముఖ్యంగా డచ్‌వారినుంచే పొందగలం

"నెదర్లెండ్స్ ఆర్థిక వ్యవస్థకు దోహదమీయదగు పద్ధతినే మా ఆర్థిక వ్యవస్థనుకూడా పెంపొందించుకొనవచ్చు. అక్కడ భారీ పరిశ్రమలకు తోడ్పడదగు చేతిక పరిశ్రమలను మేము ఏర్పాటు చేసుకొంటాము అకస్మాత్తుగాభారీ పరిశ్రమలకు మేము యత్నించడం అసంభవం,

"విదేశీయులు నడుపుతున్న రబ్బరు తగరం పెట్రోల్‌వంటి పరిశ్రమలపై సంయుక్తాధిపత్యం ఏర్పాటు చేసుకొన గోరుతున్నాము

కార్మికుల వేతనాలను హెచ్చించి, వారి జీవన ప్రమాణం వృద్ధి కావడానికి అవసరమైన చాన నాలను చేస్తాము

ఉభయ రాజ్యాల మధ్య సైనికంగా గాని ఆర్థికంగా గాని ఏపెనా ఒడంబడిక జరగాలని ప్రతిపాదించ బడితే వాటి షరతులు మా లాభకరంగా వుంటేనే అందుకు సమ్మతిస్తాము హేగ్‌లో ఈ సందర్భాన ఎట్టి షరతులు ప్రతిపాదించబడగలవో చెప్పలేము అవి ప్రతిపాదింపబడిన పిమ్మటనే నిర్ణయమైనా చెయ్యగలము ఉభయ దేశాలమధ్య వెనుకటి అనుమానాలు, ద్వేషం తొలగిపోయి భావిసంబంధాలకు భంగకరం కాగల ఎట్టి క్రొత్త ఒడంబడికలు జరగరాదనే నేను ఆశిస్తున్నాను

హటాతో సమావేశానికి ఇండొనేసియన్ ప్రతినిధులకు ఆహ్వానం

న్యూఢిల్లీ ఆగస్టు 5—

ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హటా

స్వాతంత్ర్య ప్రదీప్తి

ప్రతిదేశం స్వేచ్ఛ పొందినప్పుడేనని

శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ఉద్ఘాటన

న్యూయార్కు, ఆగస్టు 5—

అమెరికా ప్రజల ఉన్నత్యాలి సందశానికి కారణభూతములైన వారి నాయకులు - లింకన్ జెఫర్‌సన్‌ల ఉత్తేజకర సందేశాలకు నేడు విఘాతం కలిగే సూచనలు కానవస్తున్నవని ఇండియారాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉపన్యసిస్తూ నేడు హెచ్చరించింది

ఆమె ఇంకా యిలా అన్నది:

అట్టి ఉత్తమసందేశాలను హృదయాలకు హత్తుకొని, వాటిని ఆచరణలోకి గొనివస్తే తప్ప మీరు అత్యంతకష్టయుతంగా నిర్మించిన మహోన్నతసౌధాలుగాని మీయాటంబాంబులుగాని మిమ్మల్ని రక్షించజాలవు

అమెరికా మహాకార్యాలను సాధించింది ఇంకా మహత్తర కార్యాలను సాధించవలసి వున్నది అయితే, యుగయుగాల అనుభవంపై తేలిన విజ్ఞాన వివేకాలను అది ఇంకా సమగ్రంగా ఆకళించుకోవలసి వున్నది

"ఒక దేశం దాదాపు తక్కిన అన్ని దేశాలకు ఏదో ఇంత 'ముష్టివడవేస్తున్నాము'అని సంతృప్తి పడడంవల్ల ఎట్టి ప్రయోజనం చేకూరబోదు అనేక దేశాలు నేడు ఇంకా అజ్ఞానంతో, దారిద్ర్యంతో వెనుకబడివున్నవి.

"స్వాతంత్ర్యం ఒక్క దేశమే అనుభవించేదికాదు, దానిని సమస్త దేశాలు సమానంగా అనుభవించవలసివున్నది నేడు ప్రపంచం ఎదుర్కొనవలసివస్తున్న అన్ని చిక్కులకు, విషమ సమస్యలకు మన స్వార్థపరత్వమే ప్రధాన కారణమనడానికెట్టి సందేహంలేదు మనం వరికి మాలిన విషయాలకు లేనిపోని విలువలను ఆరోపించుకుంటున్నాము

"అమెరికన్ జాతి ఏర్పడిన మొదటి రోజులలో ప్రజలు తమ అపూర్వమైన ఆధ్యాత్మిక శక్తితో, దీక్షతో ముందుకు నడిచారు కాని, నేడో! ఆ ఆధ్యాత్మికశక్తి మందగిస్తున్నట్టు తోస్తున్నది

"అమెరికా ప్రజలు నన్ను దత్తత చేసుకున్నారని నేను భావిస్తున్నాను. అందుచేతనే అమెరికాకు ఇండియా సందేశాన్ని నేనింత చనువుగా అందజేయ గలుగుతున్నాను.

"సంస్కృతీ సంప్రదాయాల విషయంలో నేమి, మత విశ్వాసం విషయంలోనేమి ఇండియా అపారానుభవంతో పండిన అత్యంత ప్రాచీనమైన వృద్ధదేశం. భౌతిక నాగరికతా సాధనలో పారం ముట్టిన అమెరికా, దానితో పోల్చి చూస్తే యౌవనంలో వున్నదని చెప్పవచ్చు

"ఇండియా అమెరికాల అత్యంత సన్నిహిత స్నేహ పూర్వక సంబంధ బాంధవ్యాలు కలిగి వుండగలవనే కాకుండా ఈ ఉభయ దేశాల మధ్య ఈ విశాలమైనచెలిమి నెలకొనవలెనని ప్రపంచంలో శాంతి సుస్థిరంగా వుండజాలదని కూడా నేను గాఢంగా విశ్వసిస్తున్నాను.

"విశేషమైన విజయం సాధించేనిమిత్తం అవలంబించిన అవిరళదీక్ష ఫలితంగానే ఇండియాస్వాతంత్ర్యాన్ని వశముచేసుకొనగలిగింది, ఈ కృషిలో అది ఒక ఉత్కృష్టమైన అపూర్వ సంస్కృతిని రూపొందించుకొన్నది

ఇండియా చరిత్రను చక్కగా పరిశీలించినట్టయితే అది ఎన్నడూ ఆక్రమయుద్ధానికి ఒడిగట్టివుండలేదని స్పష్టపడగలదు అహింసాప్రయోగం ద్వారా కాక, హృదయపరివర్తనం కలిగించడంద్వారా విజయాలను సాధించడమే ఇండియాఅవలంబిస్తూ వచ్చిన విశిష్టవిధానం ఈ సందేశాన్నే గాంధి మహాత్ముడు భారతప్రజలకు తిరిగి అందజేశారు.

"ఈ సందేశం భారతీయులకు చిరపరిచితమైనదే కావడంవల్ల, ప్రస్తుతం వారు రాజకీయరంగంలో కృషి చేస్తున్నప్పటికీ దానిని పూర్తిగా అనుసరించడానికి కష్టంకాలేదు

'మీకు అపారశక్తి సంపన్నులు అయితే ఈ శక్తి గొప్పతనాన్ని అది చేసే విధ్వంసాన్ని బట్టికాక, అది చేయగల సృష్టినిబట్టి మనం నిర్ణయించవలసి వుంటుంది

క్రిందటిసారి జరిగిన యుద్ధంలో విజయు లెవరో నిర్ణయించడంకష్టం అన్ని పక్షాలకూ ఓటమే సిద్ధించిందని చెప్పడం ఉచితం

'ఈ సందర్భంలో నేనొక ముఖ్యమైన హెచ్చరిక చేయదల్చుకున్నాను పాశ్చాత్య నాగరికత రెండు తరాల స్వల్పకాలంలో రెండు ఘోర ప్రపంచ మహాయుద్ధాలను తెచ్చిపెట్టింది;

'కనుక, మనం ప్రస్తుతం నిలువగలగడానికి ఏది మనకు అత్యంతం ఉపకరించగలదో మన మిప్పుడు ఆలోచించ వలసి వున్నది అదే హృదయ పరివర్తనం

"తక్కినవాటి తోడ్పాటుతో నిమిత్తంలేకుండా ఏ ఒక్క జాతికూడా ఏ మహాకార్యాన్ని సాధించలేదు

ఈ వారాంతాన ఢిల్లీకి వచ్చినపుడు ఆయనను కలుసుకొనడానికి రావలసినది అనిపాకిస్థాన్, ఆఫ్ఘన్ బర్మా, థాయిలెండ్‌లలోని ఇండొనేసియన్ రిపబ్లికన్ ప్రతినిధులు ఆహ్వానించబడి నటు తెలుస్తున్నది

ఒంటరిగా సాధించజాలదని మనం ముఖ్యంగా గుర్తుంచుకోవాలి

ఇండియాలో పేదరికం, దేవుని ఆర్థికాపాయం, అమెరికాను ఇండియాలో ఏవగించుకుంటున్నారా అని ప్రశ్నించగా శ్రీమతి విజయలక్ష్మి ఇలా సమాధానమిచ్చింది:

యుద్ధకాలంలో 'అట్లాంటిక్ ప్రణాళిక'పై మిస్టర్ చర్చిల్ చేసిన వ్యాఖ్యానంపై పరిస్థితిని స్పష్టీకరించకుండా అమెరికా మిన్నకుండడంతో అమెరికా 'ఆర్థిక ఆధిపత్యం' కొరకు కృషి చేస్తున్నదని భారతీయులు భయపడితే సహజంగా భయపడి వుండవచ్చు అయితే, ఇప్పుడట్టి అభిప్రాయ మేమీలేదు

'అమెరికావల్ల ఇండియాకు ఇక ఏదేనా యెటువంటి అపాయమైనా కలిగినట్లు అనుకుంటే అది అమెరికాను ఆవినీతి పూరిత దేశంగా చిత్రిస్తున్న హాలీవుడ్ ఫిల్ములేనని చెప్పాలి దీనికి అమెరికన్ ఫిలిం నిర్మాతలే పూర్తిగా బాధ్యులు

ఇండియాలో కమ్యూనిజం వ్యాపించగల ప్రమాదం ప్రస్తుతానికేమీ లేదు శోచనీయమైన సాంఘిక అసమత్వాలు అసంతృప్తి విస్తృతిగా కమ్యూనిజంకు ఆలవాలములు గనక హృదయ సంశోధనంద్వారా కమ్యూనిజంను దూరం చేయగలుగుతాము స్పష్టమైన వాస్తవ పరిస్థితులే కమ్యూనిజం వ్యాపించడానికి మూలకారణాలు కనక దానిని వాస్తవ పరిస్థితుల సంస్కరణ ద్వారానే ఎదుర్కొనవలసి వున్నది

"సమస్త ప్రపంచం అవిరళ సుఖసౌభాగ్యాలతో తులతూగాలంటే దానికి మార్గం అన్వేషిస్తే గౌతమ బుద్ధుని కాలానికి యాటంబాంబు యుగానికి మధ్య ఎక్కడో లభిస్తుంది

'అమెరికా నేడు మహత్తర కార్యభారాన్ని, నాయకత్వాన్ని ఎర్వహించవలసి వున్నది నీటిని అది జయప్రదంగా నిర్వహించ గలగాలంటే అమెరికా ప్రజలు తమ నాయకులు ఉపదేశించిన ఉత్తమ సందేశాలను ఆచరణలో పెడుతూ, ప్రాచ్య ప్రజల అనుభవాలను చూసి తమ ప్రవర్తనను చక్క దిద్దుకొన వలసి వుంటుంది"

కొలంబియా విశ్వ విద్యాలయంలో జరిగిన ఈ సభకు 2 000 మంది హాజరైనారు. శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఉపన్యాసం ముగించిన పిమ్మట కొన్ని నిముషాల వరకు కూడా విన్న ముక్తకంఠంగా హర్షధ్వానాలు వినబడుతూనే వున్నవి

ఢిల్లీకి దలైలామా సోదరుని రాక

ప్రభుత్వోద్యోగులతో చర్చ

న్యూఢిల్లీ ఆగస్టు 5—

దలైలామా (టిబెట్ పరిపాలకుడు) సోదరుడు నీకుసో నిన్న ఢిల్లీ చేరాడు

నేడు ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ సెక్రటరీ జనరల్ సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ కార్యదర్శి శ్రీ కె పి. యస్ మీనన్‌లతో నేడు ఆయన సంభాషించాడు

నేటి ఉదయం భాష్యపమేతుడై ఇండియా రాజ్యాంగ పరిషత్తుకు వెళ్ళి అక్కడ కొంచెం సేపు కూర్చుండి చర్చలను విన్నాడు

(యు. పి ఐ)

మద్రాసు మంత్రులపై ఆరోపణలు

రెండు మూడు రోజులలో పూర్తికావచ్చునట

మద్రాసు, ఆగష్టు 4—

కొందరు మంత్రులపై జరిగిన ఫిర్యాదులపై శ్రీ ప్రకాశం కుమారస్వామిరాజాగారల సమిష్టి పరిశీలన నేటి సాయంత్రం అయిదు గంటల వరకు కొనసాగింది అనంతరం ప్రధాని శ్రీ కుమారస్వామి రాజా పత్రికా ప్రతినిధులకు క్రింది విషయాలను తెలియజేశారు:

నేను శ్రీ ప్రకాశంగారు కలసి ప్రారంభించిన ఫైళ్ళ పరిశీలన ఇంకా సమాప్తం కాలేదు రేపు మధ్యాహ్నం 12 గంటలకు మేమీ పరిశీలనను తిరిగి ప్రారంభిస్తాము రేపు కనుక ఇదిముగియక పోయినట్టయితే తిరిగి ఆదివారంనాడు దీనికొన సాగించను శనివారంనాడు నేను సేలం వెళ్ళ అని ప్రయాణం పెట్టుకోవడమే దీనికి కారణం'

తాను, ప్రధాని కలిసి కొన్ని ఫైళ్ళను పరిశీలించామని తప్ప శ్రీ ప్రకాశంగారు మరేమీ చెప్పలేదు

మద్రాసు ప్రభుత్వం కొత్త ఆర్డినెన్సు

గవర్నర్-జనరల్ ఆమోదానికి ఎంపబడిందట

మద్రాసు ఆగస్టు 4—

ప్రజాశాంతి రక్షణచట్టంలోని కొన్ని లోపాలను సవరించే నిమిత్తం మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన ఆర్డినెన్సు గవర్నర్-జనరల్ ఆమోదానికి పంపబడిందనీ ఆయన ఆమోదించగానే ఆ గాదారణ గెజెట్‌లో అది ప్రకటించబడవచ్చునని తెలుస్తున్నది.

వెల్లూరు జైలు సంఘటన వివరాలు

ప్రభుత్వం ప్రకటన

మద్రాసు ఆగస్టు 5—

వెల్లూరు జైలు సంఘటనను గురించి మద్రాసు ప్రభుత్వం క్రింది ప్రకటన చేస్తున్నది:

వెల్లూరు జైలులోని కమ్యూనిస్టు డిటెన్యూలు కొంతకాలంగా జైలు నిబంధనలను మన్నించక ధిక్కారం చూపుతున్నారు

గత జూలై 31 వ తేదీని డిటెన్యూలు తమ గదులలోకి పోవనిరాకరించారు వారిగదులను సోదాచెయ్యగా వారు భద్రపరచిన రాళ్ళు ఇటుకలు దొరికినవి జైలు అధికారులపై దౌర్జన్యం జరిపే తలంపుతో వారు వాటిని సేకరించి జాగ్రత్త పెట్టి వుండవచ్చు వాటిని గదులలోనుంచి తీసి వెయ్యడానికి చర్య తీసుకోబడింది

"ఆసమయంలో నే డిటెన్యూల ఆధీనంలో కొన్ని కర్రలు కూడా ఉన్నట్లు అధికారులు గమనించారు అవి వాలాభాగం వారికి సప్లయిచేసిన కుర్చీలు బల్లలు, మంచాలు వంటవెరుకు మొదలైన వాటికి సంబంధించినవి, డిటెన్యూల వల్ల వెంటనే ప్రమాదం సంభవించే సూచనలు కనబడనందున వాటిని వారివద్దనుంచి తీసుకోడానికి అధికారులు చర్య తీసుకోలేదు

"సెక్యూరిటీ ఖైదీల నియమావళి 15 వ నిబంధన ప్రకారం ఆయుధాలుగా ఉపయోగించడానికి వీలైన వస్తువులను ఖైదీల వద్ద ఉంచకూడదు అందుచేత సామానులకు సంబంధించిన విడివస్తువులను డిటెన్యూల గదులలో ఉంచడం మంచిది కాదు దీనికితోడు జైలు అధికారులు అప్పుడప్పుడు డిటెన్యూల గదులను సోదా చేస్తుండాలి కూడా ఇటీవల మామూలు ప్రకారమే సోదాచెయ్యగా డిటెన్యూలు అత్యంతం పెట్టి జైలు అధికారులను అడ్డగించారు,

'అందుచేత ప్రభుత్వం డిటెన్యూల వద్ద ఉన్న వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకో వలసిందనీ డిటెన్యూలు అధికారులకు వాటిని అప్పగించవలసిందని ఉత్తరువు చేసింది డిటెన్యూలు తమవద్ద ఉన్న వస్తువులను అధికారులకు అప్పగించ వలసిందని ఉత్తరువుచేసి చాలాకాలమైనా వారు అవని చెయ్యడానికి నిరాకరించారు వారు ధిక్కారం చూపడం వల్ల జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు వెల్లూరు వెళ్ళి, జైలునిబంధనల ప్రకారం సోదాలు జరిపి ఆయుధాలుగా ఉపయోగ పడదగిన వస్తువులను డిటెన్యూలవద్దనుంచి స్వాధీనం చేసుకోవలసిందనీ ఈ పని మంచితనంచేత సాధ్యపడక పోతే బలాత్కారంగా నైనా చేయ్య వలసిందని ఉత్తరువు జారీచెయ్యబడింది

ఆగస్టు 3 వ తేదీని ఆయన ఆ విధంగా చేశారు అనుమానించినట్టుగానే డిటెన్యూలు ప్రభుత్వం ఉత్తరువును నిరసించారు ప్రతి గదిలోను గుమ్మందగ్గర సామాను అడ్డపెట్టి అధికారులు లోనికి రాకుండా అడ్డంకొన పెట్టారు జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్, జైలు అధికారులు గదులను ఒక్కొక్కటొక్కటే తెరువబోగా డిటెన్యూలు తేకలు వేసి, అధికారులను, ప్రభుత్వాన్ని, పోలీసులను బండబూతులు తిట్టారు అంతటితో ఆగక, వారు మలమూత్రాలను అధికారులపై కుమ్మరించారు వారివద్ద వున్న కర్రలు సీసాలు — దొరికిన వస్తువులను అధికారులపై విసిరారు జైలు అధికారులు దౌర్జన్యం ప్రయోగించలేదు కాని, డిటెన్యూల చర్యలవల్ల ఇన్స్‌పెక్టర్ జనరల్ గాయపడ్డారు ఆయన కుడిచేతి మూపుడు వేలు చితికిపోయింది ఆయన దేహంపై కర్ర దెబ్బలు అనేకంగా తగిలినవి 15 మంది వార్డర్లు కూడా గాయపడ్డారు వారిలో ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలినవి అప్పుడులో ఒక డిటెన్యూ క్రిందపడిపోయినాడు అతనికి మాత్రమే గాయాలు తగిలినవి; డిటెన్యూలు తమ ధిక్కార వైఖరిని విరమించుకోదలచుకున్నట్టు లేదు పరిస్థితి యిప్పుడు అదుపులో ఉన్నది

లెఫ్టినెంట్ కర్నల్ జి ఎస్ గిల్ వివరణ

మద్రాసు, ఆగస్టు 4—

రాయవెల్లూరు జైలు సంఘటనను గురించి జైళ్ల ఇన్స్‌పెక్టర్ జనరల్ లెఫ్టినెంటు కర్నల్ జి ఎస్ గిల్ "ఆంధ్రప్రభ విలేకరికి నేటి వుదయం ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో క్రింది విధంగా తెలియజేశారు:

"వెల్లూరు జైలులోని కమ్యూనిస్టు డిటెన్యూలు కొంతకాలంనుంచి జైలు నిబంధనలను మన్నించక ఇంకా చిక్కులు పెడుతున్నారు ఇతర ఖైదీలతో సంబంధంలేకుండా వారిని వేర్వేరు గదులలో బంధించారు వారిని అదుపులో పెట్టడంలో జైలు అధికారులు విశేషశ్రమ తీసుకోవలసి వస్తున్నది పరిస్థితులను న్యాయంగా పరిశీలించడం నిమిత్తం నేను అక్కడికి వెళ్ళాను

డిటెన్యూలు తమ గదులలో కర్రలు రహస్యంగా దాచివుంచారు వాటిలో కొన్నిటిని వారు బయటనుంచి తెప్పించుకొన్నారు కొన్ని జైలుకు సంబంధించిన సామానులను జైలు ఆవరణలోని చెట్లకొమ్మలను విరగకొట్టి తయారు చేసుకొన్నారు

'జైలు నిబంధనల ప్రకారం అధికారులు వారి గదులు సోదాచెయ్యబోగా డిటెన్యూలు అధికారులను ప్రతిఘటించి వారిపై మూత్రం కుమ్మరించారు. అధికారులు వార్డర్లను గట్టిగా కొట్టారు జైలు డిప్యూటీ సూపరింటెండెంటుకు, 15 మంది వార్డర్లకు దెబ్బలు తగిలినవి,

"నన్ను వారు మన్నించలేదు అందరిలోకి ఎక్కువగా నేనే మల మూత్ర వర్షానికి గురి అయినాను నా కుడి ముంజేతి ఎముక విరిగింది ఎడమ ముంజేతి మీద కొన్నిచోట్ల పెచ్చులేచి పోయింది

డిటెన్యూలలో చాలామంది యుల్లు కార్మికులు వారి నాయకుడు ఆనందనంబియార్ ఆయనకూడా ఆ జైలులోనే ఉన్నారు

ఎక్కడైతే యిప్పుడు ప్రశాంతంగా ఉన్నట్టు కర్నల్ గిల్ తన ఎన్న రావాలని తెలిపారు వారి గదులలో నుంచి బయటకి రావడానికి అనుమతి యివ్వబడింది నేను ప్రతి వారిని గదుల లోకి పొమ్మని చెప్పినప్పుడు యిల్లి అల్లరి జరగవచ్చునని ఊహించలేకుంటున్నది

నేటి మధ్యాహ్నం కర్నల్ గిల్ సిల్లూరు వెళుతారు. తేపు యిక్కడికి తిరిగివస్తారు.

ట్రేడ్ యూనియన్ రంగంలో పాటించదగు నియమాలు

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, హింద్ మజ్దూర్ సభల కొత్త ఒడంబడిక

బొంబాయి ఆగస్ట్ 4—

కాంగ్రెస్‌చే నెలకొల్పబడిన ఇండియన్ నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధులకు సోషలిస్టుల ఆధ్వర్యానగల హింద్ మజ్దూర్‌సభ ప్రతినిధికి ఇటీవల ఢిల్లీలో జరిగిన సంప్రతింపుల పర్యవసానంగా, ఉభయ సంస్థలవారు ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలలో అవలంబించదగు ఎన్నినియమాలను గురించి చతుస్సూత్ర ప్రణాళికలు ఒకటి రూపొందించబడింది ఇండియన్ నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కందూభాయ్ దేశాయ్ కార్యదర్శి శ్రీ హరిహరనాథశాస్త్రి హింద్ మజ్దూర్‌సభ కార్యదర్శి శ్రీ అశోక్ మెహతా ఈ సంప్రతింపులలో పాల్గొన్నారు

ఈ ప్రణాళికనుగురించి వివరిస్తూ శ్రీ అశోక్ మెహతా ఇలా అన్నారు:

ఈ ఉభయసంస్థల కార్యకర్తలమధ్య ఈ మధ్య వైరుధ్యం పెరిగి మొత్తం కార్మికోద్యమ శ్రేయస్సుకే భంగపాటు కలిగే ప్రమాదం దాపురించింది నిజానికి ఈ విభేదాలను తొలగించి అట్టిప్రమాదం యేర్పడకుండా నివారించడం కష్టసాధ్యమైన పనికాదు. అందువలనే ఉభయసంస్థల వారు అవలంబించదగు కొన్ని నియమాలతో ఒక ప్రణాళిక రూపొందించబడింది

ఈ రెండు సంస్థలలో ఏఒక సంస్థకుచెందిన వారు కూడా, రెండవ సంస్థపట్ల ప్రతికూల ప్రదర్శనాలు జరపడం కానీ వారు యేర్పాటుచేసుకొనే బహిరంగ సభలను భగ్నపరచడం కానీ చెయ్యకూడదు

యజమానుల ప్రతినిధులతో వ్యవహరించవలసి వచ్చినప్పుడు మాత్రం, ఈ నియమావళి ప్రకారం ఉభయ సంస్థల ప్రతినిధులు పరస్పర సహకారం నెరపుకొంటారు అయితే ఉభయ సంస్థలు వేర్వేరుగానే పనిచేస్తూ వుంటాయి ఆదర్శాలలో ఇప్పుడున్న భేదం అలానే వుంటుంది

శ్రీ బాజ్‌పాయ్‌తో కాశ్మీర్ కమిషన్ అధ్యక్షుని చర్చలసమాప్తి

న్యూఢిల్లీ ఆగస్ట్ 4—

కాశ్మీర్ కమిషన్ అధ్యక్షుడు యునైటెడ్ స్టేట్స్ కు చెందిన కమిషన్ సభ్యుడు మిస్టర్ ఎరిక్ కోల్బాన్ ఇండియా ప్రభుత్వం విదేశాంగ శాఖ సెక్రటరీ-జనరల్ శ్రీ గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌తో జరుపుతున్న ప్రాథమిక చర్చలు నేటితో సమాప్తమైనాయి పాకిస్థాన్ ప్రభుత్వంతో సంప్రదించుటకై వారిక కరాచివెళ్లారు

ఇండియా ప్రభుత్వంతో ఇప్పుడు జరిపిన చర్చలు, పాకిస్థాన్ ప్రభుత్వంతో ఇక జరుప నున్న చర్చలు, ఆగస్ట్ తీర్మానాన్ని అమలుపరచడానికి తగుయత్నాన్ని రూపొందించడానికి తోడ్పడగలవని తెలుస్తున్నది

తనపని తృప్తికరంగానే ముగిసిందని మిస్టర్ కాంపర్ నేడిక్కడ తెలియజేశారు

శ్రీ అరవిందయోగికి జయప్రకాశ్ కైమోడ్పు

కలకత్తా ఆగస్టు 4—

శ్రీ అరవిందయోగి 78 వ జన్మదినోత్సవ సందర్భంలో సోషలిస్టు నాయకుడు, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ క్రింది విధంగా ఒక సందేశం యిచ్చారు:

స్వతంత్ర భారతంలో తొలిసారిగా, శ్రీ అరవిందయోగి జన్మదినోత్సవం జరగడం ఎంతో తగివున్నది భారత స్వాతంత్ర్యోద్యమంలో పాలనే మహోద్యమం పట్టినవారికి శ్రీ అరవిందయోగి ఆధ్యాత్మిక రంగంలోమాత్రమే గురూత్తముడుకాదు, ఆయన స్వాతంత్ర్య సమర నాయకుడుకూడా

"స్వతంత్ర భారత జన్మదినం నాడే అరవిందుని జయంతి భారతదేశానికి సంస్కృతీ వైభవం సిద్ధింపజేసే నిమిత్తం ఆయన—మరి 78 సంవత్సరాలపాటు జీవించాలని ఈ శుభముహూర్తాన భక్తి ప్రపత్తులతో ప్రార్థిస్తాము '

విపత్కర పరిస్థితులలో పౌరస్వత్వాలు రద్దు

280 వ క్లాజుపై పరిషత్తులో చర్చ సిలువుదల

న్యూ ఢిల్లీ ఆగస్టు 4—

విపరీత విపత్కర పరిస్థితులలో పౌరసత్వాలకు గ్యారంటీ లేకుండా చేయడానికి ఇండియా పార్లమెంటుకుగాని ప్రెసిడెంట్‌కుగాని అధికారం వుండదని వివరిస్తూ ఇండియా నూతన రాజ్యాంగం ముసాయిదాలోని 280 వ క్లాజును డాక్టర్-అంబేడ్కర్ నేడు చర్చకు ప్రతిపాదించారు కానీ ఈ క్లాజు పునఃపరిశీలన చేయవలసివుందని డాక్టర్ అంబేడ్కర్ చేసిన సూచనకు సభవారు ఆమోదించి దానిపై చర్చకు వాయిదా వేయడానికి నిర్ణయించారు

ఎటువంటి పరిస్థితులలో పౌరసత్వపు హక్కుల వగైరా పౌరసత్వాల అమలు జరపడాన్ని తాత్కాలికంగా కొంతకాలం వాయిదా వేయాలని ప్రెసిడెంటు కోర్టులను ఆదేశించడానికి ఈ క్లాజు అధికారం కలిగిస్తున్నది

ఈ క్లాజును గురించి మాట్లాడుతూ ప్రొఫెసర్ కె టి షా 'రాజ్యాంగంలోని ఈ క్లాజు అభివృద్ధి నిరోధక సిద్ధాంతాలకు సంపూర్ణ విజయం చేకూర్చగలదని' విమర్శించారు

వ్యవసాయ పరికరాల దిగుమతి

ఇండియా ప్రణాళిక

మధుర, ఆగస్టు 4—

మద్రాసు ఆహారశాఖామంత్రి మిస్టర్ రోష్ విక్టోరియా నేడు కూత్తుకొడికి వెళుతూ మధురకు అయిదు మైళ్ళ దూరంలోవున్న వ్యవసాయ పరికరాల నిర్మాణ కేంద్రాన్ని సందర్శించారు ఇక్కడి కార్మికులసభలో ప్రసంగిస్తూ దేశంలో అధికాహారాన్ని పండించేవారికి తోడ్పడడం కోసం వ్యవసాయ పరికరాల దిగుమతికి విశేష

నిమ్నజాతులకు మంత్రివర్గాలలో ప్రాతినిధ్యం

ఇండియా ప్రభుత్వానికి రాజ్యాంగపరిషత్తు సభ్యుల వినతి

న్యూఢిల్లీ ఆగస్టు 4—

ఇండియా రాజ్యాంగ పరిషత్తులోని నిమ్నజాతి ప్రతినిధులు 26 మంది నేడు శ్రీ వి ఐ మునిస్వామిపిళ్ళెగారి అధ్యక్షతను సమావేశమై నిమ్నజాతి ప్రజలశ్రేయస్సుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయవలెనని ఇండియా ప్రభుత్వానికి వినతిచేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు ఈ సమావేశాన్ని శ్రీ యస్ నాగప్పగారు ఏర్పాటుచేశారు

కేంద్రరాష్ట్ర సంస్థాన ప్రభుత్వంలో నిమ్నజాతి ప్రజలకు వారి ప్రాతినిధ్యాన్ని అనుసరించి మంత్రిపదవులు ఇవ్వాలని విదేశాలలో రాయబారులు, హైకమిషనర్లు రాష్ట్రాల గవర్నర్లు మున్నగుపదవులలో వివిధప్రతినిధివర్గాలలో నిమ్నజాతి ప్రజలకు సైతం అవకాశాలు కలిగించాలని విదేశాలలో శిక్షణపొందడానికి ప్రభుత్వమే ఖర్చుపై నిమ్నజాతి విద్యార్థులను విశేషంగా పంపాలని ఎజ్జస్తిచేస్తూ మొత్తం తొమ్మిది తీర్మానాలను ఆమోదించారు నవభారత రాజ్యాంగంలో సైతం పెట్టుబడి జాతుల జాబితాను యథాతథంగా వుండాలని కూడా వీరు తీర్మానించారు.

సరికెల్లా సంస్థానం

బీహార్‌లో విలీనంపట్ల మాజీ మహారాజా అసమ్మతి

న్యూఢిల్లీ ఆగస్టు 5—

తన సంస్థానం బీహారులో విలీనం చేయబడినందువల్ల తనకు, తన సంస్థాన ప్రజలకు చాలా అశాభంగంకలిగిందని పదవిచ్యుతి సరికెల్లా సంస్థానాధీశుడు నేడొక ప్రకటనచేశారు'

తూర్పుసంస్థానాల ఏజెన్సీలో చేర్చబడిన 23 సంస్థానాలలోను సరికెళ్ళ సంస్థాన ఒకటి

తన సంస్థానం ఒరిస్సాలో విలీనం కావడానికి తాను ఆమోదించినానని బీహారులో లీనంకావడానికి తా నెన్నడు సమ్మతించలేదని కూడా ఈ ప్రకటనలో సరికెళ్ళ మహారాజా పేర్కొన్నాడు

బీహారులో తన సంస్థానాన్ని చేర్చడంవల్ల ఒడ్రులతో యుగాల తరబడిగా తన ప్రజానీకానికిగల సంబంధ బాంధవ్యాలు తెగిపోయినవని, ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోకుండా ఇలా చేయడం ఇండియా ప్రభుత్వానికి మంచిది కాదనికూడా ఆయన అన్నాడు

అజ్మీర్ - మేర్వారా సంస్థానం

అజ్మీర్ - మేర్వారా సంస్థానం రాజస్థానంలో విలీనమయ్యే విషయమై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోడానికి హోం శాఖా కార్యదర్శి శ్రీ హెచ్ వి అయ్యంగార్ రేపు బయలుదేరి అజ్మీర్ వెళుతున్నారు

తిరుపతిలో "బోయాలు"

తిరుపతి, ఆగస్టు 4—

ఇక్కడ విస్తారంగా వుండే "బోయా"లను కూడా వెనుకబడ్డ జాతులవారిలో చేరుస్తూ మద్రాసు ప్రభుత్వం ఇటీవల ఉత్తరువులు జారీ చేసింది.

ప్రాధాన్యం ఇస్తూ ఇండియా ప్రభుత్వం ఒక ప్రణాళికను తయారుచేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో పండే ఇతర ఉపాహారాలను వినియోగించి బియ్యం వాడకం తగ్గించ వలసిందని ఆయన ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

పాలు బలవంతమైన ఎముకలను నిర్మించునా?

2 000 సంవత్సరములకు పూర్వము కాశ్యపసంహిత అనే, పొగడ గ్రంథము పాలు శరీరమును నిర్మించేటువంటిది అని చెప్పింది శరీరమునకు ఆవశ్యకమైన ఆహారపదార్థములు ఇంచుమించుగా అంత పాలలోనున్నవని ఆధునిక విజ్ఞానము రూఢిచేయుచున్నది అయితే దురదృష్టవశాత్తు ఇండియాలో పాలు కావలసినదానికంటె చాల తక్కువగానున్నది ఈ సందర్భములో దాని మొట్టమొదటి ప్రాధాన్యత పిల్లలకుండవలెను ఎందుచేతనంటే పాలు వారి పెరుగుదలకు మరియు ఆరోగ్యమునకు ఆవశ్యకము వారు ఇంక పెద్దవారుగా వచ్చునపుడు సరియైన ఆహారము వారు పొందేటట్లు ఎల్లప్పుడు ఉద్దేశించవలెను వారి ప్రతిదినపు ఆహారములో ఇతర ఆహారపదార్థములకు ఎక్కువగా చేర్చవలెను సరియైన ఆహారమంటే ఏమిటంటే ప్రోటీన్లు కార్బొహైడ్రేట్లు విటమినులు లోహములు (ఇవి తాజాయైన పండ్లు కూరగాయలు, పప్పులు చేపలు గ్రుడ్లు మాంసము గింజలు మరియు ధాన్యములలో అగుపడును) మరియు క్రొవ్వు పదార్థములతో గూడిన ఆహారము పెద్దలకంటె పిల్లలు సాధారణముగా మిక్కిలి ఎక్కువ శక్తిని వాడుదురు కావున క్రొవ్వు పదార్థము ముఖ్యముగా వారికి అవసరము వారికియు ఉత్తమమైన క్రొవ్వుపదార్థములలో డాల్డా ఒకటి మిక్కిలి పరిశుద్ధమైన నూనెలనుండి తయారుచేయబడి అది క్రొత్తగాను శుభ్రముగాను సీలు చేయబడిన డబ్బాలలో ఇల్లును చేరును

మాంసమునకు బదులుగా పప్పును వాడవచ్చునా?
ఉచిత సలహాలకొరకు ఇన్నాళ్ళకో—లేక ఈరోజైనను వ్రాయుండి

DALDA VANASPATI

ది డాల్డా అడ్వైసరీ సర్వీస్
పోస్టుబాక్సు నంబరు 353, బొంబాయి 1

HVM 93 103 TL

"వోల్గానుంచి గంగాతీరము"

రచన: మహాపండిత రాహుల్ సాంకృత్యాయన్

అనువాదం: శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఎం ఎల్ ఏ.

మానవ జీవనము చక్కని కథల రూపములో చిత్రించబడిన ఉద్గ్రంథము

క్యాలికో బైండింగు — పేజీలు 600

ప్రకాశకులు:

రవీంద్ర పబ్లిషింగ్ హౌస్ - తణుకు ప గో జిల్లా

[illegible]

ఆగస్టు 6 వ తేదీ శనివారం సాయంత్రం 6.30 గంటలకు ఆంధ్ర మహాసభలో శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రిగారు భాగవతాన్నిగురించి ఉపన్యసిస్తారు.

నిన్న పురదయం కొర్వాల్ బజారులో ఒక జేబు దొంగను పట్టుకోడానికి ప్రయత్నించగా రివర్ సైడ్ యూరు లైస్టెన్సెన్ అస్టెంటు మాసన్ మరొక కార్మికుడు కత్తిపోటులకు గురి అయ్యారు. ఈ సందర్భంలో గత రాత్రి రాయపురంలో మద్యం తాగి వున్న యిద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టుచేశారు

మద్రాసు కార్పొరేషన్ రాయపు ప్లానింగ్, అభివృద్ధి, పన్నుల ఆర్థిక స్థాయి సంఘాల సంయుక్త సమావేశంలో చూళైలోని అంజనేయ దేవాలయం ఎదుటగల గుడిసెల్లన్నింటిని స్వాధీనం చేసుకొని లక్ష రూపాయల ఖర్చుతో కార్మికులకు యిండ్లు నిర్మించాలని నిన్న తీర్మానించారు

దేవవిగ్రహం లేనిదికూడా దేవాలయం కావచ్చు

మద్రాసు హైకోర్టు తీర్పు

మద్రాసు, ఆగస్టు 4—

దేవవిగ్రహం లేకపోయినా ఒక ప్రదేశాన్ని హిందూ ధర్మాదాయ చట్టంక్రింద దేవాలయంగా ప్రకటించవచ్చునని నేడొక కేసులో మూడవజడ్జిగా నియమింపబడిన జస్టిస్ శ్రీ విశ్వనాథశాస్త్రి తీర్పు యిచ్చారు.

ఈ కేసును మొదట విచారించిన న్యాయమూర్తులు జస్టిస్ శ్రీ వి సత్యనారాయణరావు, జస్టిస్ శ్రీ గోవిందమీనన్‌ల భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చడంచేత పరిష్కారం నిమిత్తం న్యాయమూర్తి శ్రీ విశ్వనాథశాస్త్రిగారిని మూడవజడ్జిగా నియమించారు.

ఈ కేసులో మధురజిల్లా నివాసి శ్రీ వెంకటస్వామి సెర్వాయి అలగిరిస్వామి అలయం అనే ఒక దేవాలయం కట్టడం ప్రారంభించి దానితో పాటు మరి యిద్దరు ధర్మకర్తలుగా కొంత ఆస్తి ఆలయంపేర వ్రాసియిచ్చారు. ఆలయ నిర్మాణం పూర్తికాకుండానే ఆయన చనిపోయారు. మిగతా ధర్మకర్తలైనా పని పూర్తి చేయించలేదు 1938 లో దేవాదాయ బోర్డు వారు ఈ ఆలయంపై అధికారం స్వీకరించి ఒక ధర్మకర్తమండలి ఏర్పాటుచేశారు రెండో ధర్మకర్త ఈ చర్యను ఆక్షేపిస్తూ హిందూ ధర్మాదాయాల చట్టం 84 (1) సెక్షన్‌క్రింద పిటిషన్ పెట్టగా దానిని బోర్డు త్రోసివేసింది

1940 లో ఈ దేవాలయ నిర్వహణకు స్కీం ఏర్పాటు చేయడానికి బోర్డు నోటీసు యివ్వగా అది అసలు దేవాలయమే కాదని ట్రస్టీలు ఆక్షేపించగా, బోర్డులోని మెజారిటీ సభ్యులు లేని వేళారు దానిపై ధర్మకర్తయి మధుర జిల్లాకోర్టులో దావా వేయగా అదిదావా కొట్టివేయబడినది జిల్లా కోర్టు తీర్పుపై హైకోర్టుకు అప్పీలు చేశారు ఈ అప్పీలును న్యాయమూర్తులు శ్రీ వి సత్యనారాయణరావు, శ్రీ గోవిందమీనన్‌గార్లు విచారించారు అక్కడ దేవాలయమనే లేదని, అందుచేత ధర్మాదాయబోర్డువారి పూర్వపు ఉత్తరువు చెల్లనేరదని న్యాయమూర్తి సత్యనారాయణరావుగారు తీర్పుయిచ్చారు బోర్డువారి పూర్వపు ఉత్తరువుపై చట్టంలో పేర్కొనబడిన రివిజన్ ట్రస్టీలు కోర్టులో పిటిషన్ పెట్టనందున ఉత్తర్వు చెల్లగలదని న్యాయమూర్తి శ్రీ గోవిందమీనన్ తీర్పుయిచ్చారు మూడవ జడ్జి న్యాయమూర్తి శ్రీ విశ్వనాథశాస్త్రిగారు శ్రీ గోవింద మీనన్‌తో ఏకీభవిస్తూ 84 (1) సెక్షన్ ప్రకారం ఒకానొక సంస్థను దేవాలయంగా ప్రకటించే అవకాశం బోర్డుకు కలదని అక్కడ నిధిగా ఒక విగ్రహం అంటూ వుండనక్కరలేదని ఒకానొక కాలకు చెందిన ఆగమ శాస్త్రనియమాల ననుసరించి ఒక విగ్రహం, వుండిదానికి పూజా పునస్కారాలు జరుగుతూవుంటేనే అది దేవాలయంకాగలదని భావించరాదని, ప్రజలలో ఏ కొందరకుండైనా ఒక ప్రదేశంలో పూజలు జరుపుతూ అచ్చట దైవ సాన్నిధ్యం కలదని, అందువలన తమకు భగవదాశీర్వాదం లభించగలదని నమ్మితే ఆ ప్రదేశాన్ని చట్టంప్రకారం దేవాలయంగా ప్రకటించగల అధికారం బోర్డుకు కలదని తమ తీర్పులో పేర్కొన్నారు.

లెవెల్ క్రాసింగుల స్థానే కొత్త వంతెనల నిర్మాణం

మద్రాసు ఆగస్టు 4—

రైల్వే రైనుపైగల లెవెల్ క్రాసింగుల స్థానే పైగా కాని క్రిందుగా కాని వంతెనలు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం కొంత ఖర్చు భరిస్తే తాము సిద్ధంగావున్నామని రైల్వే శాఖ తెలియజేసింది దానిపై జిల్లాబోర్డులు మున్సిపాలిటీలను జిల్లా కలెక్టర్లను కార్పొరేషన్ కమిషనర్లను సంప్రదించి ఆయా ప్రాంతాలలో గల లెవెల్ క్రాసింగుల దారికాను వంతెనలు అచ్చట వంతెనలు నిర్మించడానికి రైల్వే శాఖ యిచ్చేసొమ్ము పోను మిగతా ఖర్చును ఆయా స్థానిక సంస్థలు భరించుటకు [illegible] తెలియజేయాలని హైకోర్టు [illegible] మద్రాసు ప్రభుత్వం ఆదేశించింది రైల్వే బడ్జెటు [illegible] సంవత్సరం ఇందుకోసం [illegible] లక్షల రూపాయలు [illegible] నిర్మాణం సాగించబడుతుంది

నెల్లూరు ఆగస్టు 3— [illegible] 4 0 [illegible] 18 [illegible]

ఆగస్టు 15 నాడు గ్రామస్థుల కర్తవ్యం — శ్రీ కుమారస్వామి రాజా విజ్ఞప్తి

“వీలైనన్ని చెట్లు నాటండి; వంటచెరకు బెడదతీరి, పేడ చేలకు ఎరువుగా ఉపయోగపడుతుంది”

మద్రాసు ఆగస్టు 3—

ఆగస్టు 15 నుంచి ప్రారంభమయ్యే స్వాతంత్ర్య దినోత్సవవారంలో గ్రామాలలోని ప్రజలందరు వంటచెరుకుగా ఉపయోగపడగల చెట్లను విరివిగానాటి, పేడను ఎరువుగా వాడుకోడానికి వీలుకల్పించుకొని అధికాహారోత్పత్తికి తోడ్పడాలని మద్రాసు ప్రధాని శ్రీ పి. యస్. కుమారస్వామిరాజా నేడొక విజ్ఞప్తి ప్రకటించారు.

మద్రాసుప్రధాని తన ప్రకటనలో క్రింది విధంగా విజ్ఞప్తిచేశారు

ఆగస్టు 15 వ తేదీన మనం రెండవ స్వాతంత్ర్య వార్షికోత్సవం జరుపుకుంటున్నాము మనం స్వాతంత్ర్యంపొందిన ఈ రెండు సంవత్సరాలలోను ప్రజాసామాన్యం జీవిత పరిస్థితులు ఏమంత చక్కబడలేదనే చెప్పాలి. స్వాతంత్ర్యం సాధించగానే వారెన్నో ఆశలు పెట్టుకున్నారు కాని, వాటికి స్వాతంత్ర్యానుభూతి లేశమైనా కలగలేదు. ఇందుకు గలకారణాలను విమర్శించినందువల్ల ప్రస్తుతం ప్రయోజనం ఏమీలేదు ప్రస్తుత ప్రభుత్వం ఆర్థికంగా, సాంఘికంగా గ్రామప్రజల అభివృద్ధిని సాధించగలదని విశ్వసించడానికి నూతన ప్రయత్నం చేయవలెను.

నూతనప్రాంతాలకు విద్యుచ్ఛక్తిని, నీటి సాధనం సౌకర్యాలను కల్పించగల అభివృద్ధి ప్రణాళికలు విస్తరింపబడుతున్నాయి కొన్ని అమలు జరుగుతున్నాయి కూడా. ఆప్రాంత ప్రజల ఆర్థిక పరిస్థితులు యిందు వల్ల చక్కబడగలవు కాని, ఈ ప్రణాళికల ఫలితాలను అనుభవించడానికి కొంతకాలం పట్టుతుంది ప్రజల అభ్యుదయాన్ని సాధించగల మరికొన్ని యితర ప్రణాళికలుకూడా అమలు జరుపబడుతున్నాయి 1951 తర్వాత విదేశాలనుంచి ఆహారం దిగుమతి చేసుకోనక్కర్లేకుండా దేశాన్ని స్వయం సమృద్ధం చేయగల తీవ్రమైన వ్యవసాయ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది.

ఈ సందర్భంలో తమ ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి చేసుకొనడానికి గ్రామీణులు స్వయంగా ఏదో కార్యం కొనసాగించడం చాలా బాగుంటుంది ఇందు కనుగుణమైన స్వయంకృషితో వారు ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్యదినోత్సవం ప్రారంభించాలి అలాగే పట్టణ ప్రజలు కూడా ఆరోజున తమ ఆర్థికాభివృద్ధికి దోహదం చేయగల కార్యక్రమం అమలు జరపడానికి పూనుకోవాలి

ఆరోజున గ్రామాలలోని ప్రజలు నూతన కార్యప్రణాళికలను స్వయంగా ఆరంభించాలి దేశంలోగల వ్యవసాయదారులందరు అధికోత్పత్తి ప్రణాళికలను అమలు జరపగల విధంగా వీరిని సంఘటితపరచడం సాధ్యమైతే మంచిదే ఈ ప్రణాళికలు వారు నిర్వహించగలిగినవిగాను, సర్వోపరిగాను యివ్వగలిగేవిగాను వుండాలి.

ఆగస్టు మధ్యకాలంలో చాలా సందర్భాలలో దేశమంతా ఒకే కార్యక్రమం అమలుజరపడానికి కాలమానం అనుకూలం కాకపోవచ్చు కాని, ఈ కాలంలో అన్ని గ్రామాలలోను అమలుపరచగల కార్యక్రమం ఒకటి వుంది

పంటలకు అవసరమైన పశువుల ఎరువు ఎంతో మన దేశంలో వ్యవసాయదారులు వృధా చేస్తున్నారని అనుభవజ్ఞులు చెబుతున్నారు. ఈ ఎరువును పొలాలకు ఉపయోగిస్తే ప్రస్తుతం దేశంలోకల ఆహార కొరత తీరి కొంత మిగిలి పోయేటంత పంట వుండగలదని వారిఅభిప్రాయం ఐశ్యము కావలసిన వంట చెరకు లభించక వ్యవసాయ దారులు ఇలా పశువుల ఎరువును వృధా చేయవలసి వస్తున్నది

ఈ సమస్య పరిష్కారం కావాలంటే త్వరగా పెరిగే చెట్లను విరివిగా పెంచాలి రోడ్లు రైలు దారుల ప్రక్కన, చేలగట్లపైన పెరిగే ఈ వృక్ష సముదాయం గ్రామపరిసరాలను రామణీయకంగా చేయడమేకాక గ్రామస్థుల వంట చెరకు సమస్య పరిష్కరించడానికి తోడ్పడ గలవు ఇందువల్ల పంట పొలాలకు అత్యవసరమైన పశువుల ఎరువు వృధా కాకుండా వుంటుంది.

ఈ ప్రణాళికను ఆచరణలో పెడితే రెండు లాభాలు వున్నాయి ఒకటి, దేశంలో ఆహారోత్పత్తి హెచ్చుతుంది రెండు, ఇలా మిగిలిన పశువుల ఎరువును పొలాలకు వాడి ఎక్కువ పండించడంద్వారా రైతుకు వ్యక్తిగతంగా లాభం కలుగుతుంది అందుచేత స్థానికంగా త్వరగా పెరిగే చెట్లను ఆగస్టు 15 నుంచి వారం రోజుల పాటు క్రమపద్ధతిని నాటడానికి అధికారులు పూనుకోవాలని నా విజ్ఞప్తి స్వంత గృహాలు, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు మున్నగు వాటి ఆవరణలలోను, సామూహిక భూములలోను [illegible] లో పంట చెరుకుగా ఉపయోగపడగలిగి త్వరగా పెరిగే చెట్లు నాటాలి ఈ పని సులభమే కాక, గ్రామ పరిస్థితుల కనుగుణంగావుంటుంది ఇందు వల్ల పంటలు ఎక్కువ పండి గ్రామ ప్రజల జీవిత పరిస్థితులు బాగుపడతాయి ఈ దేశంలో ఉత్పత్తి హెచ్చుతుంది

అనేకాని గ్రామాలలో ఈ బ్రహ్మాండమైన కార్యక్రమం జయప్రదంగా అమలు జరగాలంటే ప్రజలు స్వయంగా పూనుకొని సహాయ సహకారాలు చేస్తేనే సాధ్యమవుతుంది పంచాయితీబోర్డులు గ్రామాధికారులు, [illegible] మాస్టర్లు, పాఠశాలలోని విద్యార్థులు అంతా స్థానికంగా కార్యక్రమాన్ని నిర్వహించి, దానిని ఆ పనుల [illegible] లో ప్రజలకు నాయకత్వం వహించాలి ఈ విధంగా వారంతా ప్రత్యేక [illegible] త్వరగా పెరిగే చెట్లను నాటడంద్వారా పొలాలకు ఎరువు [illegible] దేశంలో అధికాహారోత్పత్తి ప్రణాళిక, [illegible] తోడ్పడినవారవుతారు

రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ ఆగస్టు 3—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

“భారతదేశం స్వతంత్రమై రెండు సంవత్సరాలయినా యింకా దేశాన్ని అనేక సమస్యలు ఎదుర్కొంటున్నవి ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించబడాలంటే, వివిధ వస్తువుల ఉత్పత్తిని అధికతరం చెయ్యడం అత్యవసరం అధికోత్పత్తి చురుకుగా సాగవలసిన ఈ క్లిష్ట సమయంలోనే రాజకీయ స్వప్రయోజనాలను సాధించే తలంపులో, ప్రజాశక్తినన్నీ ఉత్పత్తిని, దేశీయ ఆర్థిక వ్యవస్థను తారుమారు చెయ్యడానికి కమ్యూనిస్టులు, మరికొందరు పూనుకొంటున్నారు

‘వేరొకవంక దేశంలో నైతికస్థాయితగ్గి లంచగొండితనం అవినీతి ప్రబలి పోతున్నవి

“ఇట్టి క్లిష్ట సమయంలో ఆగస్టు 15 వ తేదీని జరుపబోతున్న భారతస్వాతంత్ర్యదినోత్సవంనాడు జాతీయ విద్రోహశక్తులను నిర్మూలించడంకోసం దేశంలోని కాంగ్రెసు వాదులందరు, తమలో తమకు గలఅంతరంగిక విభేదాలను తొలగించుకోడానికి సాంఘిక వ్యతిరేక, అరాచక శక్తులదారినుండి, ప్రజలను, దేశాన్ని రక్షించడానికి లంచగొండితనాన్ని అవినీతిని తుదముట్టించడానికి, జాతీయ ప్రభుత్వంతో పూర్తిగా సహకరించడానికి, అధికోత్పత్తిని సాధించడానికి దీక్షవహించి తమ దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటించవలసివున్నది. పూజ్య బాపూజీ ఆశయమైన సహకార ప్రజాస్వామిక రాజ్య సంస్థాపనకు బద్ధ కంకణులు కావలసిందిగా కోరుతున్నాను.

“స్వాతంత్ర్యదినోత్సవం క్రింది కార్యక్రమం ప్రకారం ప్రతిపల్లెలో జరపవలసిందిగా సూచిస్తున్నాను.

కార్యక్రమం

“ఉదయం 6 గంటలకు ప్రభాత భేరి. 7గంటల నుంచి 8 గంటలవరకు జాతీయ పతాక వందనం మామిడి, నారింజ కొబ్బరి వగైరా ఫలవృక్షాలను, రావి జువ్వివగైరా వచ్చితలు ఎరువుచెట్లను, పలురకాల కూరగాయ మొక్కలను, నాటాలి

“మధ్యాహ్నం 11 గంటలనుంచి3గంటలవరకు సూత్రయజ్ఞం నూలువడకు పోటీలు, ఆటల పోటీలు

“సాయంత్రం 4 గంటలకు పుర వీధులగుండా జాతీయ జెండాతో, పూజ్య చిత్రపటంతో ఊరేగింపు.

“సాయంత్రం 6 గంటలకు బహిరంగసభ ఉపన్యాసాల అనంతరం, ప్రజలందరు భారత ప్రజాస్వామిక స్వాతంత్ర్య సంరక్షణకు, అధికాహారోత్పత్తికి అవసర వస్తువుల అధికోత్పత్తికి దీక్షగైకొని, జాతీయ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ రాజకీయ నాయకత్వాన్ని అనుసరించ గలమనే సంకల్పాన్ని పునరుద్ఘాటించాలి ’

జాతీయ పతాకాల అమ్మకంపై పన్ను మినహాయింపు

బొంబాయి ప్రభుత్వ చర్య

బొంబాయి, ఆగస్టు 3—

మిల్లునూలుతో చేనేత వస్త్రాలపైన, చేనేత నూలుతో చేనేత వస్త్రాలపైన తయారుచేయబడిన జాతీయ పతాకాల అమ్మకంపై పన్నును మినహాయించడానికి బొంబాయి ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడు ప్రకటించబడింది ఏప్రిల్‌నుంచి ఈ అమ్మకం పన్ను మినహాయించబడగలదు

(యు పి ఐ)

మండిపోతున్న బంగారం ధర

విజయలక్ష్మిని చేపట్టిన విద్యార్థినులకు ఆశాభంగం

జయపూర్, ఆగస్టు 3—

బంగారం ధర మండిపోయి వుండడంచేత నాలుగేళ్ళనుంచి స్వర్ణ పతకాలు యివ్వకుండా వాయిదా వేస్తూవచ్చి ఇప్పుడు ఆ పతకాలకు బదులు బంగారుపూత పూయబడిన పతకాలను యివ్వడానికి స్థానిక మహిళా కళాశాల అధికారులు నిర్ణయించారు

తమ తరగతులలో అందరికంటె ఎక్కువ మార్కులు సంపాదించిన విద్యార్థినికి ప్రతి ఏటా బంగారు పతకమివ్వడం ఆ కాలేజీ ఆచారంగా వున్నది

అయితే, బంగారంధర ఎంతకీ తగ్గకపోవడం చేత, ఇందునిమిత్తమై కేటాయించబడిన రొఖ్ఖానికి బంగారుపతకం రానందున బంగారుపూత పూసిన పతకాలను విజయంపొందిన విద్యార్థినులకు యివ్వడానికి కాలేజీ అధికారులు నిర్ణయించారు.

గతవారంలో ఈ పతకాలను నలుగురు విద్యార్థినులకు బహూకరిస్తు రాజస్థాన్ విద్యాశాఖామంత్రి ఇలా అన్నారు:—

ఇందులో విచిత్రమేమీలేదు ఇది మహిళా కళాశాల, బహుమతులు పొందగలవారంతా విద్యార్థినులు తమ పెళ్లిలనే తమ [illegible] లాంటిగా, [illegible] తయారు చేయించుకోడానికి బంగారం ధర [illegible] తగ్గుతుంది అని ఎదురుచూస్తూ [illegible] న్నారని వారికి పూర్తిగా [illegible] లభ్యం కానందున వారి [illegible] ఎలాగని విద్యార్థినులు సంతోషించవచ్చు

గుంటూరు జిల్లాబోర్డు సెలెక్షన్ కమిటీ నియామకం

అపోహలను తొలగిస్తూ రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, ఆగస్టు 3—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:—

గుంటూరుజిల్లా కాంగ్రెస్ కమిటీ, ఆగస్టు 2 వ తేదీ ఎగ్జిక్యూటివ్ సమావేశం నా ఆదేశం వల్ల ఆగిపోయినదని, రాష్ట్ర కాంగ్రెసువారు గుంటూరు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షునికి యిచ్చిన హామీకి వ్యతిరేకంగా మైనారిటీ పక్షంవారికి అనుకూలంగా పక్షపాత బుద్ధితో, సెలెక్షన్ కమిటీ నియామకం జరగడంవల్ల తాను నిరసన పూర్వకంగా, సెలెక్షన్ కమిటీకి రాజీనామా యిచ్చినానని గుంటూరు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు చేసిన పత్రికా ప్రకటన చూచాను ఇది సత్య దూరమైనది

“రాష్ట్ర కాంగ్రెసువారు సెలెక్షన్ కమిటీని సర్వసభ్య సమావేశంలో ఎన్నుకోవలసిందిగా ఆదేశించారు. పశ్చిమ గోదావరి గుంటూరుజిల్లా, కాంగ్రెసు అధ్యక్షుల మాత్రం పై ఆదేశాన్ని అనుసరించలేదు అయినప్పటికీ కాంపు [illegible] మున్నారు పొడిగింపబడింది అప్పటికి పని జరగలేదు. ఈ రెండు సంఘాల విషయంలో చూపవలసినదానికంటె ఎక్కువ ఔదార్యం చూపవలసి ఢిల్లీకి వెళ్ళదలచుకున్నారు వివరం మైంది అతడు క్షణంలో పశ్చిమ గోదావరివారు సమావేశం జరిపారు. గడువు మీరిపోయినా అంగీకరించాము గుంటూరుజిల్లా అధ్యక్షుడు ఆగస్టు 2 వ తేదీని సమావేశం జరుగుతుందని నోటీసు జారీచేశారు. ప్రభుత్వం నామినేషనులు 8 వ తేదీని ఎవరెందరో "సెలెక్షన్ కమిటీని గురించి చర్చించుటకు" అన్నారు. ఇందులో మంచిఉద్దేశ్యం కనిపించలేదు. గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు, రాష్ట్ర కాంగ్రెసు మొదట 2 వ తేదీ సమావేశం నిర్వహించి అంగీకరించారు రాష్ట్ర కాంగ్రెసు నిర్ణయానికి కట్టుబడి ఉండగలనని లిఖితపూర్వకంగా వాగ్దానం చేశారు రాష్ట్ర కాంగ్రెసువారు సెలెక్షన్ కమిటీ నియమిస్తూ, సర్వసభ్య సమావేశంలో నిమిత్తం లేదన్నారు. ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానాన్ని అమలు జరిపాను.

“నిష్పాక్షికంగా కమిటీ నియామకం జరిగింది 28 వ తేదీ సెలెక్షన్ కమిటీ అధ్యక్షుని నియామకం. తెనాలి వెళ్లాను. అధ్యక్ష, కార్యదర్శుల రాజీనామాలు ఉపసంహరించుకోవలెనని కోరాను కమిటీ పట్ల వారికి ఇష్టంలేకుంటే వారి యిష్టంవచ్చిన ముగ్గురి పేర్లు సూచిస్తే వారినే నియమిద్దామన్నాను అన్నిటికీ వారు నిరాకరించారు. రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్సు సమైక్యం చేయాలని వచ్చే ఆవేదనను అనుసరించి గుంటూరు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుని పూర్తిగా సంతృప్తిపరచేందుకు, ఎంతో శ్రద్ధ చూపెటాను కృషిచేశాను గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మా కృషిని, శ్రద్ధను మన్నించలేదు ఆ విషయం మధ్యవరదారు అపోహలకు అవకాశం కలిగే ప్రకటన చేయడం శోచనీయం బాధ్యతారహితం అట్టి ప్రకటనలు కాంగ్రెసు బలహీనతకు కారణమవుతవి

బందరులో పోలీసువాన్ ప్రమాదం

ఇద్దరి మరణం: మరి ఇద్దరికి గాయాలు

డ్రైవర్ అరెస్టు

(మన విలేకరి)

బందరు, ఆగస్టు 3—

నిన్న సాయంకాలం కోర్టునుంచి బందరు కోటలోని స్పెషల్ సబ్‌జైలుకు విచారణలోనున్న కమ్యూనిస్టు ఖైదీలను తీసుకొని ఎస్కార్టు పోలీసులు ప్రయాణం చేస్తున్న వాన్ బందరుకోట ప్రవేశించగానే ప్రమాదం సంభవించింది

ఎదురుగావస్తున్న ఎనుపుల మందనుండి వానును తప్పించడానికి డ్రైవర్ ప్రయత్నించిన సందర్భంలోవాన్ కోటిపక్కాణంవద్దఉన్నమీద [illegible] నివున్న ఆయుల వెంకటస్వామి (60) ఎల్లంశెట్టి నాగేశ్వర్రావు (14) ల మీదుగా పోయింది వారిద్దరు మరణించారు ప్రక్కన నిలిచియున్న పేపేటి సుబ్బయ్య, బొర్రా సీతారామయ్యగార్లకు తీవ్రంగా గాయాలు తగిలినవి వారు స్థానిక ఆసుపత్రిలో చేర్పబడ్డారు వారివద్దనుంచి వాఙ్మూలాలు తీసుకోబడ్డాయి

డ్రైవర్ మహమ్మద్ ఇబ్రహీం కరీముల్లాను అరెస్టుచేసి రిమాండులో ఉంచారు

రైతు సత్యాగ్రహం

యు. పి. బీహార్‌లలో ప్రారంభం కావచ్చునని డాక్టర్ లోహియా సూచన

లండాలా, ఆగస్టు 4—

యు పి బీహార్ రాష్ట్రాలలో వ్యవసాయ సంస్కరణలను అనుసరించి ఎక్కువ భూమి సాగుకావడానికి రాష్ట్రీయ ప్రభుత్వాలు కృషి చేయనివారాయనుకుంటే ఆ రెండు రాష్ట్రాలలోను రైతుల సత్యాగ్రహోద్యమం ప్రారంభించవచ్చునని [illegible] ఈ వ్యవసాయ సంస్కరణలను [illegible] ప్రభుత్వానికి [illegible] ఈ సందర్భంలో డాక్టర్ లోహియా అన్నారు

[illegible]

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 5—

అమ్మకం పన్ను	రు అ పై
సవరం చిల్లరధర	74 8-0
పాల్లా బంగారం	114 12-0
మూపా బంగారం	112- 0-0
వెండి పందతురాలు	104- 0-0
వెండి తులం	1-11-0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	స్టాకులేదు	
హాస్పేట (2 అందరు)	స్టాకులేదు	
చిల్లర ధర) వీశె 1-3		1- 8-0
బోరా (పెంకు) (25 పౌనులు)		12- 4-0
సుగర్ (క్యాండీ) ,,		15- 8-0
ఫ్లవర్ సుగర్ (క్యాండీ) ,,		16- 0-0
కాన్‌పూర్ (2 అందరు)		111- 0-0
మోటిపూర్ (2 అందరు)		110-8-0
లేత ,,		100-0-0

న్యూయార్కు ప్రత్తి [అక్టోబర్]

న్యూయార్కు, ఆగస్టు 4—

నేటి ఓపెనింగు	29 82
నేటి క్లోజింగు	29 76

1949 విరోధినామ సంవత్సర

శ్రావణ శుద్ధ త్రయోదశి

శనివారం ఆగస్టు 6-వ తేదీ

త్రయోదశి రాత్రి 12-7 గంటలవరకు పూర్వాషాఢ నక్షత్రం రాత్రి 11-40 గంటలవరకు వర్జ్యం: పగలు 8-58 నుంచి 10-38 గంటలవరకు

రేడియో

(ఆదివారం, ఆగస్టు 7)

విజయవాడ

857 1 మీటర్లలో ఉదయం 7-0 తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు; 7-30 పాట: సి రంగనాయకమ్మ; 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8-30 విరామం.

మధ్యాహ్నం 1-0 గంటకు రికార్డులు; 1-40 రికార్డులు; 1-50 తెలుగులో వార్తలు; 4-0 గంటలకు పేరంటము; సాయంత్రం 6-0 గంటలకు వీణ: శేషం రామమూర్తి; 6-10 స్థానికప్రకటనలు: వాతావరణము; 6-20 రికార్డులు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; "దివ్యస్మృతి" రవీంద్రకవి ప్రసంగం 7-30 పాట: సి రంగనాయకమ్మ; 7-45 రికార్డులు; 8-0 గంటలకు పాట ద్వారం రామమూర్తి; 9-15 రికార్డులు; 10-0 గంటలకు సమాప్తి

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7-30 పాట హీరాబాయి బరోడ్కర్; 7-45 స్థానిక వార్తలు 8-15 స్థానిక వార్తలు; 8-20 సంగీత శిక్షణ 8-30 పాట: శివరామ నాగరాజు; 8-50 తెలుగులో వార్తలు, 9-0 గంటలకు హిందూస్థానీలో వార్తలు; 9-15 నుంచి 9-30 వరకు పాట: ఖ్వాజా మహ్మద్ బియాగ్

మధ్యాహ్నం 12-30 (రికార్డులు); 12-45 హిందూస్థానీలో ప్రసంగం 1-0 గంటకు (రికార్డులు), 1-25 తెలుగులో ప్రసంగం; 1-40 రికార్డులు; 1-50 నుంచి 2-0 గంటలవరకు తెలుగులో వార్తలు

సాయంత్రం 5-0 గంటలకు పాట. హీరాబాయి బరోడ్కర్; 5-30పాట: ఖ్వాజామహ్మద్ బియాగ్ 5-50 స్థానిక వార్తలు. 6-30 మహిళామండలి కార్యక్రమం; 7-0 గంటలకు తెలుగులో వార్తలు 7-15 తెలుగు కార్యక్రమం; 7-45 'స్త్రీయ దృక్పథము' ప్రసంగం: వి. సుబ్బరాజు; 7-55 భజన వేణుగానంలో, 8-0 గంటలకు హిందూస్థానీలో వార్తలు; 8.25 స్థానిక వార్తలు; 8-30 'అంజుమ'—హిందూస్థానీ నాటిక 8-50 పాట: హీరాబాయిబరోడ్కర్, 9 15 పాట హీరాబాయి బరోడ్కర్ 9-30 గంటలకు స్థానికవార్తలు 9-55 పాట శివరామ నాగరాజు 10-25 రికార్డులు 10-35 నుంచి 11 0 వరకు పాట శివరామ నాగరాజు

మద్రాసు

211.3, 31 28 మీటర్లలో ఉదయం 7-1 గంటలకు స్వాగతం; 7-30 రికార్డులు; 8-15 రికార్డులు 9-0 గంటలకు వాద్య సంగీతం

211 3,41 32 మీటర్లలో మధ్యాహ్నం 1 0 గంటకు ఇందిరా పార్థసారథి రేడియో ఆర్కెస్ట్రాతో; 1-40 రికార్డులు; 3 0 గంటలకు పాట: మధురై టి వెంకటేశన్ 4 30 పాశ్చాత్య సంగీతము: సాయంత్రం 5-30 పాట ఎం ఎ నరసింహాచారి 6-10 స్థానిక ప్రకటనలు: వాతావరణం, వాణిజ్యవార్తలు, 6-15 పాట వి రంగనాయకి; 6.45 పాట: మాయవరం తె వి వేణు 7-30 రికార్డులు; 9-15 పాట: టి: పృథ్వీ స్వామయ్య; 9.45 పాశ్చాత్యసంగీతం (రికార్డులు)

41 32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 1-50 తెలుగులో వార్తలు. 2-0 గంటలకు వీణ 2-15 [illegible], 4 0 గంటలకు (రికార్డులు)

60 98 మీటర్లలో సాయంత్రం 6 15 రికార్డులు 6-30 గ్రామస్థుల కార్యక్రమం, [illegible] 7 0 గంటలకు తెలుగులో వార్తలు 7-15 [illegible] 'దివ్యస్మృతి' రవీంద్ర [illegible] ప్రసంగం, 7-45 [illegible] 8-30 [illegible] 9 45 [illegible] 10 30 ముగింపు

DISPOSALS

1949 ఆగస్టు మాసమునకు వేలంపాటల ప్రోగ్రాము యీ క్రింద వివరింపబడినది ప్రత్యేకముగా తెలియపర్చిననేతప్ప అన్ని వేలములున్ను ఉదయం 10 గంటలకు ప్రారంభమగును.

నెం.	తేదీ	స్థలం	వివరము	పాటపెట్టించువారు
1.	10-8-49	స్టేషన్ సప్లయి డిపో, కోయంబత్తూర్	సర్‌ప్లస్: వాహనాలు, జెరికన్‌లు, డ్రమ్ములు, టిన్నులు, సోడియం ఆర్సెనైట్ వగైరా	మెస్సర్స్ ముర్రె అండ్ కో మద్రాసు
2.	10-8-49 (మధ్యాహ్నం 2 గంటలకు)	గారిసన్ ఇంజనీరు కోయంబత్తూరు	సర్‌ప్లస్: రోడ్డు రోలర్ (స్క్రాప్), మిక్స్చర్ పెట్రోల్‌లో కలిసిన అల్యూమినియం, స్క్రాప్, గిర్డర్లు, రేడియేటర్లు వగైరాలు.	డిటో
3.	11-8-49	2 ఆ టి యస్. ఆర్ ఐ ఏ ఎఫ్. తాంబరం; యం ఇ యస్ యార్డు, తాంబరం.	సాల్వేజ్: వెహికల్సు సిస్టన్ ఇంజనులు; సర్‌ప్లస్: యస్ డబ్ల్యు డి హేంగర్లు భాగములు	మెస్సర్స్ ముర్రె అండ్ కో మద్రాసు
4.	12 8-49 13-8-49	ఆర్ ఐ, యస్. కొచ్చిన్.	సర్‌ప్లస్: వెల్డింగ్ సెట్లు, మొబైల్ క్రేనులు, వ్యాటర్ దార్టింగ్ ప్లాంట్లు, జనరేటర్లు, ఇండస్ట్రియల్ సర్దారు యూనిట్, ట్రాక్టర్లు, ప్రెయింటర్ కంప్రెషర్లు, వైర్‌రోపులు, మేకులు, జంగిల్ బోర్డు వుడ్ వగైరాలు	మెస్సర్స్ ముర్రె అండ్ కో., మద్రాసు,
5.	16-8-49 17-8-49	యు ఏ పాలెమ్కో, ఉగ్రపు, పలాసు కూరు	సర్‌ప్లస్: వెహికల్సు.	మెస్సర్సు ఫ్రాంక్ అబ్రహాం అండ్ కో., మద్రాసు
6.	19-8-49	ఏ ఓ ఏ ఆర్ ఉగ్రప్ బెంగుళూరు	సర్‌ప్లస్: గోనె సంచులు, ఆకిటి మస్కిటోక్రీము, బల్బు, ఇన్‌సెక్టిసైడ్ స్ప్రేయర్స్, రబర్, సోడియం ఆర్సెనైట్ వగైరాలు	డిటో
7.	18 8-49 (మధ్యాహ్నం 2 గంటలకు)	బి హాటింగ్ కెంటరు కృష్ణరాజపురం.	సర్‌ప్లస్: ప్లానర్ పీసెస్, డ్రైయింగ్ మెషీనులు, విన్‌చెస్టర్ బాటిల్సు, వార్ కోట్లు ముక్కలు వగైరాలు	డిటో.
8.	19-8-49	డి సేల్ ఫ్లాగ్ (ఆ సి ఐ గోడౌన్ సదు) మద్రాసు హార్బరు	సర్‌ప్లస్: మెషీన్ సీవింగ్ బండర్, వైర్ స్లింగ్సు, చైన్ లింక్స్, సెక్షర్లు కాన్రెక్టు, లాకర్లు, ప్రైసర్లు, టాంకులు, వగైరాలు	మెస్సర్సు ముర్రె అండ్ కో మద్రాసు
9.	19-8-49 (మధ్యాహ్నం 2 గంటలకు)	డిస్పోజల్సు షోరూమ్, యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసు	సర్‌ప్లస్: ప్లెమర్‌కాడ, ఆల్యూమినియం ప్లేట్లు, చిల్లర్ సామాన్లు, టాపిక్ డబ్బాలు సాంపిల్సు వగైరాలు.	డిటో.
10	20-8-49 (ఉదయం 9 గంటకు)	యస్ యల్. ఆ డిపో, ట్యుటికోరిన్	సర్‌ప్లస్: పాంటూన్స్, ఆవర్‌రన్ ఆంగిల్సు, అండ్ ప్రోవర్షన్ యూనిట్లు.	డిటో.
11.	22-8-49	206 ఆ ఓ డి. అవడి.	సర్‌ప్లస్: ఎలక్ట్రికల్ సామానులు, తుపాకి భాగములు, వైర్‌లెస్ సామగ్రి, ప్లైయర్లు, స్టీలు ట్రంకులు, బ్రిడ్జింగు సామగ్రి వగైరాలు	మెస్సర్సు గారి అండ్ కో., మద్రాసు.
12.	23-8-49	సాల్వేజ్ సబ్ డిపో, అవడి.	సాల్వేజ్ స్క్రాప్	మెస్సర్సు ముర్రె అండ్ కో., మద్రాసు.
13.	24-8-49	502 టి ఎస్. స్టోర్సు డిపో అవడి	సర్‌ప్లస్ గ్రే మెరైన్ ఇంజనులు, విడిభాగములు క్రిస్లర్ మెరైన్, ఇంజనులు, విడిభాగములు, యూవి క్రాఫ్ట్ బగ్ హట్లు, పంపు సర్‌వో మీటరు వగైరా	మెస్సర్స్ గారి అండ్ కో., మద్రాస్
14	25 8-49 26-8-49	వెహికల్‌డిపో అవడి	సర్‌ప్లస్ వెహికల్సు	డిటో
15.	29-8-49	మెడికల్‌స్టోర్సు డిపో, మద్రాసు	సర్‌ప్లస్ పోటాటో డిహైడ్రేటింగు ప్లాంట్, వాటర్ ప్రూఫ్ షీటింగు, టిన్నులు, అట్టపెట్టెలు, గ్లాస్ గొట్టములు, పిన్నులు, కార్‌బాయిస్ డ్రమ్ములు వగైరాలు	డిటో
16	30 8 49	ఆర్ యస్. డిపో అవడి.	సర్‌ప్లస్: ఫ్రైట్ వంపులు రాడు, ఎక్విప్‌మెంట్ సామగ్రి కంప్రెసరు పర్నిచరు వగైరా	డిటో

షరా:- 1 పై నమూనుపర్చిన వేలములు, ఏ కారణముచే తెలుపకనే రద్దుపరచబడవచ్చును

2 స్టోర్సు, ఆయా డిపోలలో, యీ వేలములకు రెండురోజుల ముందు తనిఖీ చేసుకొనవచ్చును

3 ఇతర వివరములు పాట పెట్టించువారిద్వారా తెలిసికొనవచ్చును

జారీ చేసినది

రీజినల్ కమీషనర్ (డిస్పోజల్స్)

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్స్,

ఎస్ప్లనేడ్, మద్రాసు.



[illegible] 14 [illegible] 14 [illegible]
దేశ నీస్ ఇండియా [illegible] వ్రాయండి.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం

పని చురుకుగా సాగిపోతున్నదట

హైదరాబాద్, ఆగస్టు 4—

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన కార్యకలాపం చాలా చురుకుగా సాగిపోతున్నది. 1952 వ సంవత్సరం నాటికి, వ్యవసాయానికి నీరు లభ్యంకావచ్చు 1950 లో అనకట్ట నిర్మాణం సమాప్తి కావచ్చు అని హైదరాబాద్ ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు శాఖ నేడొక ప్రకటన చేసింది.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణంపై అజమాయిషీ విషయమై పొడసూపిన అపోహలకు సమాధానమిస్తున్నట్టు వివరిస్తూ, ఈ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొనబడింది.

తుంగభద్ర ప్రాజెక్టువల్ల చెన్నరాష్ట్రం, నిజాం సంస్థానాలలోని ప్రాంతాలకు లాభం చేకూరగలదు. కనుక ఆ రెండు ప్రభుత్వాలు కలిసి సమష్టిగా దానిని ప్రారంభించినవనడం సత్యం. అందుచేత, ఎవరో ఒకరికి నిర్మాణంపై పూర్తి అజమాయిషీ అప్పగించే ప్రశక్తి రాదు—రాబోదు. ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమాన్ని పరిశీలించిన పిమ్మట ఇండియా ప్రభుత్వం వర్క్సుశాఖామంత్రి శ్రీ యన్ వి గాడ్గిల్ పని చురుకుగా సాగడానికి కొన్ని సలహాలిచ్చారు. ఆ సలహాలు ఆమోదించబడినవి" (యు పి ఐ)

ఉస్మానియా యూనివర్సిటీ

ప్రాంతీయ భాషలను విధిగా నేర్పాలని నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 3—

ప్రాంతీయభాషలలో దేనినో ఒకదానిని విధిగా విద్యార్థులు నేర్చుకోవాలని నిన్న ఇక్కడ సమావేశమైన ఉస్మానియా యూనివర్సిటీ ఎకడమిక్ కౌన్సిల్ తీర్మానించింది.

యూనివర్సిటీలో ప్రాంతీయ భాషలను విధిగా నేర్పాలని ఎంతో కాలంగా ఆందోళన జరుగుతున్నది.

డిగ్రీకోర్సు వాళ్లు గెండ్లలోను, ప్రాంతీయభాషలైన తెలుగు మరాఠీ కన్నడ ఉర్దూ, హిందీ భాషలలో దేన్నో ఒకదాన్ని ఎన్నుకోవాలి. అయితే, దానినే ప్రధాన విషయంగా అభ్యసించే విద్యార్థులు సంస్కృతం, అరబిక్, పర్షియన్ భాషలలో దేనినైనా ఒకదానిని తీసుకోవచ్చు. ఇంతవరకు ప్రాంతీయ భాషగా కోరినవారికి నేర్పబడుతున్నవి.

వృత్తి పన్ను

సికిందరాబాద్, ఆగస్టు 4—

సికిందరాబాద్ మునిసిపల్ పరిధులలో వృత్తిపన్ను విధించడానికి సికిందరాబాద్ మునిసిపాలిటీ నేడు తీర్మానించింది.

ఇందు నిమిత్తమై నిర్ణయించబడిన రేట్లను పరిశీలించి, అక్టోబర్‌లో కొత్త సంవత్సరం ప్రారంభమయ్యేలోగా ఈ పన్ను ప్రతిపాదనను తయారుచేయడానికి ఒక ఉపసంఘం నియమించబడింది. నెలకొక్కపై రు 1-4-0 నుంచి రెండు రూపాయల వరకు పన్నును పెంచడానికి కూడా తీర్మానించబడింది.

బ్లాక్‌మార్కెట్ వ్యాపారులపై దాడి

సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ల సహాయంతో సికిందరాబాద్ పోలీసులు నేడు నగరంలోని బ్లాక్ మార్కెట్ వ్యాపారం సాగిస్తున్న దుకాణాలపై దాడిచేశారు.

లైసెన్సులులేకుండా నది బజారులలో వస్త్రాలను అమ్ముతుండేవారిని దాదాపు 100 మందిని అరెస్టుచేసి తరువాత బెయిలుపై వదులుచేశారు. మొత్తంమీద ఈదాడిలో రెండులక్షల రూపాయల విలువగల వస్త్రాలు దొరికినవి.

పిల్లల వ్యాధి

హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాలలో పిల్లలకు ఎకవాతం వచ్చినట్టు ఈ వారంలో రిపోర్టులు వచ్చినవని నేడు ఆరోగ్యశాఖ ప్రకటించింది.

బొంబాయినుంచి ఈ వ్యాధి ఇక్కడికి చేరిందని అనుమానించడం జరుగుతున్నది.

నిజాం సోషలిస్టుపార్టీ వార్షికమహాసభ

సికిందరాబాద్, ఆగస్టు 4—

హైదరాబాద్ సోషలిస్టుపార్టీ ద్వితీయ వార్షిక మహాసభ రేపటినుంచి శ్రీ అచ్యుత్ పట్వర్ధన అధ్యక్షతకింద జరుగుతుంది.

శ్రీ అచ్యుత్ పట్వర్ధన్ రేపు ఉదయం బొంబాయినుంచి ఇక్కడికి వస్తున్నారు.

ఆచార్య నరేంద్రదేవ్ కూడా వస్తామనుకొన్నారు కాని అనారోగ్య కారణాలవల్ల ఆయన ప్రయాణం విరమించుకొన్నారు.

శ్రీ ఎం … త్రివేండ్రం … ఆగస్టు 7 వ తేదీన విమానంలో వస్తారు.

రాజకీయ పరిస్థితి, వ్యవసాయ సంస్కరణలు కార్మిక సమస్యలు, తెలంగాణా రైతుల సమస్యలు వాటికి సంబంధించిన ముఖ్యతీర్మానాలు మహాసభలో చెయ్యబడవచ్చు.

ఆహార సంఘాలలో స్త్రీలకు ప్రాతినిధ్యం

హైదరాబాద్ సికిందరాబాద్‌లలో పనిచేస్తున్న ఆహారసలహాసంఘాలలో మహిళలనుకూడా నియమించడానికి హైదరాబాద్ ప్రభుత్వం నిశ్చయించింది.

యునైటెడ్ … పార్టీ కార్యదర్శి స్వామి సహజానంద బుధవారం నాడు కలకత్తాలో శ్రీ శరత్ చంద్రబోసుతో 80 నిమిషాలసేపు సంభాషించారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express Press Old Madras Club Ground "CLUB HOUSE", Mount Road, Madras.

"స్టర్లింగ్ నిల్వల తగ్గింపునకు సమ్మతించడం కల్లో వార్త"

చర్చిల్ ప్రభృతుల అట్టహాసాలకు ఆందోళన అనవసరమని డాక్టర్ మత్తయ్ అభయం

ఢిల్లీ, ఆగస్టు 4—

ఇండియా తనకు కొంత మొత్తం బాకీయుడిపున్నదనే నెపంతో స్టర్లింగ్ నిల్వలను తగ్గించడానికి బ్రిటన్ చెయ్యగల ఎట్టి ప్రయత్నాన్ని అయినా తాము ప్రతిఘటించి తీరగలమని ఇండియా ప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి డాక్టర్ జాన్ మత్తయ్ నేడిక్కడ జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో స్పష్టీకరించారు.

ఇండియా, బ్రిటన్‌ల స్టర్లింగ్ ఒడంబడిక మూలంగా విదేశ మారకపు సౌకర్యాల పరిస్థితి పూర్వంకంటె ఇప్పుడు మనకు ఎక్కువ అనుకూలంగానే వున్నప్పటికీ, ఈ సంవత్సరం విదేశ మారకపు సౌకర్యాలను బహుజాగరూకతతో, చాలా పొదుపుగా వినియోగించుకోవలసిన ఆవశ్యకత కలదని ఆయన హెచ్చరించారు కూడా. డాక్టర్ మత్తయ్—ఇంకా కిందివిధంగా అన్నారు.

'బ్రిటన్ ఎంతవరకు స్టర్లింగ్ నిల్వలను ఇండియాకు విడుదల చెయ్యడానికి సిద్ధంగా వున్నదన్నది కాదు, నేడు మనలను యెదుర్కొంటున్న సమస్య మన విదేశమారకపు సౌకర్యాలను ఎలా అధికం చేసుకోగలమన్నదే ముఖ్య సమస్య.

గతయుద్ధంలో ఇండియాను రక్షించినందుకు గాను, అది బ్రిటన్‌కు బాకీపడివున్నదనీ దానికి బదులుగా, స్టర్లింగ్ నిల్వలలో కొంతమొత్తాన్ని బ్రిటన్ తగించి వెయ్యాలనీ మిస్టర్ చర్చిల్ చేసే ఆందోళనమాట ఏమిటని ప్రశ్నించగా డాక్టర్ మత్తయ్ ఇలా బదులు చెప్పారు.

ఈ విషయాన్ని ప్రస్తావించడం బ్రిటన్‌కే క్షేమంకాదు. అటువంటి ప్రయత్నాలను ఇండియా ప్రతిఘటించి తీరుతుంది అంతేకాదు. మన ప్రతిఘటన వల్ల ప్రతిసమయ్యేట్టు తగుచర్యలు కూడా తీసుకోగలము.

"స్టర్లింగ్ సంప్రతింపులు జరుగుతున్న సమయంలో బ్రిటన్ ఎన్నడు అట్టి కోర్కెలను వెలిబుచ్చి వుండలేదు అయినా, ఈ విషయాన్ని—అధికారంలోవున్న వారుకాకపోయినా, కామన్స్ సభలోని సభ్యులు—తిరిగి ప్రస్తావిస్తే ప్రస్తావించవచ్చు కాని, ఇండియా అట్టి వాటిని చూచి ఆందోళన చెందవలసిన పనిలేదు.

డాలర్ల పరిస్థితినిగురించి ఆయన ఇలా అన్నారు:

ఈ సంవత్సరం ఎక్కువ స్టర్లింగ్ విడుదల చెయ్యబడిన మాట వాస్తవమే అయినప్పటికీ విదేశ మారకపు సౌకర్యాలను పెంపొందించుకొనే పద్ధతిని తలపెట్టకుంటే వచ్చే సంవత్సరం ఏమీ అధికంకాలేదు పైపెచ్చు డాలర్ల విషయంలో మనం బహుజాగరూకతతో మెలగవలసి వున్నదికూడా డాలర్ ప్రాంతాలనుంచి మనం దిగుమతులను తగించుకొని, అక్కడకు ఎగుమతులను అధికం చెయ్యవలసిన అవసరం చాలా వున్నది స్టర్లింగ్ నిల్వలు అందరికంటె అధికంగా వున్నది ఇండియాకే అందువల్ల స్టర్లింగ్‌ప్రాంతపు సౌష్ఠవాన్ని పరిరక్షించుకోవలసినబాధ్యత ఇండియాపైనే ఎక్కువగావున్నది"

"స్టర్లింగ్ విలువ తగ్గించబడదు"

-"స్టర్లింగ్ విలువ తగ్గించబడుతుందని వ్యాపించిన వదంతులలో ఏమైనా సత్యమున్నదా?" అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు బదులుచెబుతూ స్టర్లింగ్ సంప్రతింపులలో అసలు ఈ విషయమై ప్రస్తావించబడలేదనీ, కామన్‌వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశంలో కూడా ఇది చర్చకు రాలేదనీ ఈ వదంతుల ఎంతమాత్రం నిజంకావని నొక్కి వక్కాణించారు.

డాలర్ దిగుమతులు తగ్గింపు

స్టర్లింగ్ ప్రాంతాల డాలర్ రిజర్వు తగ్గిపోకుండా చేయడానికి వివిధ దేశాలు డాలర్ ప్రాంతాల దిగుమతులను తగించడానికి ఇండియా సమ్మతిస్తున్నదని కాగా స్టర్లింగ్ దేశాల ఆర్థిక సౌష్ఠవాన్ని, బట్టి ఈ తగ్గింపు జరగాలని తాను చేసిన సూచనకు లండన్ ఆర్థిక సభ ఆమోదించిందని అంటూ నూటికి 25 వంతులు డాలర్ దిగుమతులు తగ్గింపు ఏ దేశాలు ఏ విధంగా అమలు జరపాలనేది ముందుముందు నిర్ణయం కావలసి వుంటుందని ఇండియాకు సంబంధించినంతవరకు ఈ షరతు వుంచబడిందని అన్నారు.

డాక్టర్ మత్తయ్ ఇంకా క్రింది విధంగా అన్నారు.

1948 లో మన డాలర్ దిగుమతులను లెక్కవేసి వాటిలో నూటికి 25 వంతులు తగ్గింపు చెయడం ద్వారా వచ్చిన మొత్తాన్ని, ఈ ఏడాది డాలర్ ప్రాంతాలను మనం చేసే ఎగుమతుల మొత్తం విలువతో పోల్చి చూస్తే, మనకు దాదాపు 14 కోట్ల డాలర్ల కొరత ఏర్పడవచ్చునని అంచనా వేయబడింది.

'మన డాలర్ దిగుమతులను నూటికి 25 వంతులు తగ్గించుకోవాలనే నిబంధన మనకు ఎంత నష్టదాయకమైనా అంగీకరించాము. ఈ షరతుకు మనం అంగీకరించడంవలన ఏర్పడు డాలర్ల కొరతను భర్తీచేయడానికి స్టర్లింగ్ రిజర్వులనుంచి కొంత వాటా చేయగలము దీన్నిబట్టి 1949 50 లో మనం పై 14 కోట్ల డాలర్లను అనగా మూడున్నరకోట్ల పౌండులను పొందగలుగుతాము అనగా గత ఏడాది ఇదేవిధంగా కోటిన్నర పౌండులుమాత్రమే పొందడానికి అంగీకరించడం జరిగింది"

"స్టర్లింగ్ దేశాలన్నీ కలిసి ఈ నిర్ణయాలను చేసినవి గనక గత ఏడాదిలోవలె డాలర్ల విడుదల సందర్భంలో మనమీద కొన్ని ఆంక్షలు విధించడం జరగలేదు. ఆఖరుకు లండన్ ఆర్థికసభ ఫలితంగా డాలర్లకొరతను స్టర్లింగ్ దేశాలన్నీ సమష్టిగా భర్తీ చేయాలనే నిర్ణయం జరిగింది ఈ విషయంలో ఇదివరలో వలెగాక ఇప్పుడు ఇండియా ఇతర స్టర్లింగ్ దేశాలతో సమాన ప్రతిపత్తి పొందడం అనేది మనకు గర్వించదగిన విషయం."

మహాబోధి సంఘానికి బుద్ధ భగవానుని విగ్రహ బహూకరణ

కలకత్తా ఆగస్టు 5—

ఇటీవల తాను నేపాల్ సందర్శనకు వెళ్లినప్పుడు మహారాజా తనకు బహుమానంగా యిచ్చిన ఇత్తడి బుద్ధ విగ్రహాన్ని చైనా దౌత్య ప్రముఖ్య విదేశాంగశాఖ సలహాదారు మిస్టర్ షెన్ చంగ్ ల్యూ ఇండియాలోని బౌద్ధులకు కానుకగా సమర్పించారు ఒకటిన్నర అడుగుల ఎత్తుగల ఈ విగ్రహం ఇప్పటి మహాబోధి సంఘ దేవాలయంలో వుంచబడింది.

ఈ విధంగా జరిగే డాలర్ల విడుదలకు ప్రపంచ బ్యాంకినుంచి మనం తెచ్చుకొను డాలర్లకు ఏలాంటి సంబంధంలేదు. ఈ ఒడంబడికలో పేర్కొనబడిన డాలర్ల మొత్తంనుంచి, ప్రపంచ బ్యాంకినుంచి ఇండియా అప్పుగా తెచ్చుకొనే మొత్తాలను మినహాయించడంకూడా జరగదు"

లండన్ - వాషింగ్టన్ సంప్రతింపులు

"డాలర్ల క్లిష్టతకు సంబంధించి సంతవరకు లండన్ ఆర్థికసభ పైపైనిర్ణయాలు చేసింది. ఇంకా మిగతా విషయాలలో దీర్ఘకాలిక తాత్కాలిక సమస్యలపై పర్యాలోచన జరిగింది దీనిపై జరిగిన సూచనలు ప్రాతిపదికగా తీసుకొని బ్రిటిష్ కోశాంగశాఖవారు అమెరికాతో సంప్రతింపులు జరుపుతారు.

వీటిలో విదేశాలలో అమెరికన్ పెట్టుబడులు, సరుకుల ధరలు తగ్గించి అమెరికాకు అవసరంగా ఎగుమతులు చేయడం, అమెరికాలో వసూలు జరిగే సుంకాల తగ్గింపు విదేశ నాణ్యాల పేరట్లు మారకం, బహుదేశాల ఒడంబడిక ప్రాతిపదికపై ప్రపంచ వాణిజ్యాభివృద్ధి మొదలగు సమస్యలు ముఖ్యమైనవి"

వీటన్నింటిమీద అమెరికా సంప్రతింపులు మీదనే అంతిమ నిర్ణయాలు జరగాలి కామన్‌వెల్త్ దేశాలు మాత్రమే ఏదో ఒక నిర్ణయంచేయడంవలన పరిష్కారంకాదు సెప్టెంబర్‌లో అమెరికన్-బ్రిటిష్ అధికార వర్గాల మధ్య జరిగే సంప్రతింపులనుబట్టి అసలు ఫలితం తెలుస్తుంది.

'ఇంకపోతే ఆర్థిక వ్యవహార సంబంధమైన ఒకటి రెండు నిర్ణయాలనుకూడా లండన్ ఆర్థికసభ చేసింది అందులో స్టర్లింగు ప్రాంతాలలో లభ్యమగు సరుకుల వివరాలు వగైరాలు తెలుసుకొని వీటికై అనవసరంగా డాలర్లను వ్యయంచేయకుండా వుండటానికిగాను స్టర్లింగ్ ప్రాంతపు స్థాయీసంఘం ఏర్పాటు చేయడం ఒకటి. దీనిలో ఇండియాకు ప్రాతినిధ్యం వుంటుంది వాషింగ్టన్ చర్చలు ప్రారంభం కావడానికి ముందుగానే ఈ కమిటీ నియామకం జరుగుతుంది"

స్టర్లింగు ప్రాంతాల సమస్యలపై అంతిమ నిర్ణయం స్టర్లింగ్‌దేశాల సమష్టి నిర్ణయంగా వుండాలిగాని, ఇదివరలోవలె బ్రిటన్‌తో ఏదేశానికాదేశం ఒడంబడిక చేసుకోవడంగా వుండకూడదనేది రెండవ నిర్ణయం అందు స్టర్లింగ్‌దేశాలన్నీ తమ సమస్యలను ఎప్పటికప్పుడు సంప్రతించుకుంటూ వుండాలన్నమాట.

డాలర్ దిగుమతుల తగ్గింపు ఎలా అమలు జరపాలో సంవత్సరం మొత్తంమీద అనేకదఫాలు పరిశీలించి కాలానుగుణ్యంగా తగు మార్పులు చేస్తూవుండటం జరగగలదనికూడా తెలియజేశారు.

ఒక విలేకరి ప్రశ్నకు సమాధానం చెబుతూ స్టర్లింగ్ ప్రాంతంలో సభ్యత్వం కలిగివుండటం ఇండియాకు లాభదాయకం యుద్ధ సమయంలో ఇండియా ఎక్కువగా డాలర్లను కూడబెట్టి స్టర్లింగ్ రిజర్వు పెరగడానికి సహాయం చేసింది గాని ప్రస్తుతం పరిస్థితి దీనికి వ్యతిరేకంగా వుంది, కనుకనే స్టర్లింగ్ ప్రాంతపు సభ్యత్వం ఇండియాకే లాభదాయకం అని వివరించారు.

"లండన్‌లో జరిగిన ఒడంబడికలను బట్టి ఇంక మన దేశానికి సంబంధించిన 'విదేశాలలో వ్యయం బడ్జెట్'ను తయారుచేయవలసి వుంటుంది ఈ సందర్భంలో మనం అంగీకరించిన నిబంధనలను బట్టి అనేక విషయాలలో వ్యయం తగ్గించవలసి వుంటుంది గదా' అని అన్నారు.

నేటి పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొన్న వాణిజ్య శాఖామంత్రి శ్రీ కె సి నియోగి మాట్లాడుతూ ఈ బడ్జెట్ తయారు చేయడానికి ఎంతో ఒక నెలరోజులు కాల వ్యవధి కావలసి వుంటుందని అన్నారు.

డాలర్ దిగుమతుల తగ్గింపుకు సమ్మతి

డాక్టర్ మత్తయ్ ప్రకటన పూర్తిపాఠం

1948 సంవత్సరం డాలర్ దిగుమతులలో కామన్‌వెల్త్ దేశాలన్నీ నూటికి 25 వంతులు తగ్గించుకోవాలని లండన్ ఆర్థికసభలో జరిగిన సూచన ఆమోదించడానికి ఇండియా తన సంసిద్ధతను తెలియజేయాలనే విషయాన్ని ఆర్థిక మంత్రి డాక్టర్ జాన్ మత్తయ్ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

[ఈ వార్తను ఆంధ్రపత్రిక నిన్ననే ప్రకటించింది వివరాలు నేడు ప్రకటిస్తున్నాం ఎడిటర్]

అయితే కామన్‌వెల్త్ రాష్ట్రాలన్నీ ఈ నిర్ణయాన్ని అమలుపరచడానికి సిద్ధమైతే ఇండియా కూడా దానికి అంగీకరించ గలదని అంటూ ఈ కింది విషయాలను ఆ సమావేశంలో ఇండియా పేర్కొన్నదని కూడా డాక్టర్ మత్తయ్ తెలియజేశారు.

(1) డాలర్ల కేటాయింపులోను స్టర్లింగు … (2) డాలర్ల దిగుమతులను ఇండియా తగ్గించుకొన్నప్పుడు, దానికి కావలసిన సరుకులను స్టర్లింగ్ ప్రాంతాలనుంచి సప్లయి చేయాలి (3) డాలర్ల వ్యయంలేకుండా స్టర్లింగు ప్రాంతాలవారు తమ అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ స్టర్లింగ్ ప్రాంతాలలోనే వాటిని లభ్యపరచుకొనడానికి వీలుగా కొన్ని ఏర్పాట్లు జరగాలి (4) డాలర్ల దిగుమతుల తగ్గింపు జరిగేందుకు వీలైన విషయ పరిశీలనకు సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు జరగడం అవశ్యకరం"

ఈ సూచనలకు మొత్తంమీద లండన్ ఆర్థికసభ తన ఆమోదాన్ని తెలియజేసింది.

డాక్టర్ మత్తయ్ తన ప్రకటనలో యింకా వివరించారు కూడా.

1949 కాలెండర్ సంవత్సరం మొదటి ఆరు నెలల్లోనూ స్టర్లింగ్ ప్రాంతంపు సెంట్రల్ రిజర్వు నుంచి అదనపు వాడకం అనేక కారణాలవలన జరిగింది 1949 ప్రారంభంలో ఆ రిజర్వు 1932 మిలియనుల డాలర్లు వుంటే జూన్ 30 నాటికి 1624 మిలియనుల డాలర్లు మాత్రమే వున్నవి బ్రిటన్‌కు యూరపు పునరుద్ధరణ ప్రణాళికింద సహాయం జరిగినా ఏప్రిల్, మే జూన్‌లలో విపరీతంగా వీటి వాడకంజరిగింది ఇలా జరగడానికి ముఖ్యకారణాలలో (1) డాలర్ ప్రాంతాల సరుకులతో పోల్చినప్పుడు స్టర్లింగ్ ప్రాంతాల సరుకుల ధరలు చాలా హెచ్చుగా వుండటంవలన డాలర్ ప్రాంతాలు స్టర్లింగ్ సరుకుల దిగుమతి తగ్గించడం (2) అమెరికా వ్యాపార పరిస్థితులు … ఏర్పడడంవలన స్టర్లింగ్-డాలర్ ప్రాంతాల సరుకుల ధరలలో విపరీతమైనతేడా కన్పించడం.

ఈ కారణాలవల్ల స్టర్లింగ్ రిజర్వుల విపరీతవాడకం ఇంకా కొంతకాలం ఇప్పటి ప్రకారం జరిగితే ఒక నెలలోనే ఆరిజర్వు … వుండదని జూన్ నాటికి స్పష్టపడింది. ఇలాంటి ప్రమాదం సంభవిస్తే స్టర్లింగ్ ప్రాంత వ్యాపారం విచ్ఛిన్నం కావడమేకాకుండా ప్రపంచ స్వేచ్ఛా వాణిజ్యానికి తీవ్రనష్టం సంభవించేది అందువలనే కామన్‌వెల్త్ ఆర్థికమంత్రులను సమావేశపరచి, 1949-50 పరిస్థితులను పర్యాలోకనచేసి, స్టర్లింగ్ రిజర్వు తగ్గిపోకుండా డాలర్ దిగుమతులను తగ్గింపు చెయడాన్నిగురించి, ప్రపంచ వాణిజ్యం బహుదేశాల ఒడంబడికల ప్రాతిపదికపై పునర్నిర్మాణం చేయడాన్నిగురించి నిర్ణయించాలని బ్రిటిష్ కోశాంగశాఖ మంత్రి నిర్ణయించారు. ఈనిర్ణయం ప్రకారం మే 1949 జూలై 13 వ తేదీన లండన్‌లో కామన్‌వెల్తు ఆర్థికమంత్రుల సభ జరిగింది.

'ఈ సమావేశంలో బ్రిటిష్ ఆర్థిక మంత్రి ఉపన్యసిస్తూ స్టర్లింగ్ రిజర్వు వాడకం తగ్గించడానికిగాను నూటికి 25 వంతులు డాలర్‌ప్రాంతాల దిగుమతులు తగ్గించవలసి వుంటుందని సూచించారు ఈమేరకు బ్రిటన్ అప్పుడే తన దిగుమతులు తగ్గించిందని కలోనియల్ దేశాలుకూడా దీనికి తగు చర్యలు తీసుకున్నవని అంటూ, స్టర్లింగ్ ప్రాంతాల డాలర్ క్లిష్ట నివారణకు కామన్‌వెల్తు దేశాలుకూడా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

'దీనిపై కామన్‌వెల్త్ ఆర్థిక మంత్రులు చర్చించిన పిమ్మట డాలర్ దిగుమతుల తగ్గింపును గురించి తమ ప్రభుత్వాలకు సూచనలు చేయాలని తీర్మానం చేశారు ఈ సందర్భంలోనే ఇండియా కూడా డాలర్ దిగుమతులు తగ్గించుకొనడానికి సమ్మతిస్తూ పైన పేర్కొన్న సూచనలు చేయగా దానికి ఆ సమావేశం అంగీకరించింది కూడా.

ఇంకపోతే స్టర్లింగ్ ప్రాంతాల ఎగుమతులకు సంబంధించిన దీర్ఘకాల సమస్యలను గురించి కూడా ఈ సభలో చర్చ జరిగింది వీటిలో ముఖ్యమైనది స్టర్లింగ్ ప్రాంతాల ఎగుమతులు హెచ్చు చేయడంద్వారా అదనపు డాలర్లు సంపాదించడం, దీనికి స్టర్లింగ్ ప్రాంతాల సరుకుల ధరలు తగ్గించడం అవశ్యకరం, అనగా ఇన్‌ఫ్లేషన్ నిర్మూలన … మార్గాలద్వారా దీనికి తగు కృషి జరగాలన్నమాట.

జూలై నెల ప్రారంభంలో అమెరికా బ్రిటన్ కెనడాలమధ్య జరిగిన సంప్రదింపుల వివరాలు కూడా ఈ సభకు తెలియజేయబడ్డాయి. సెప్టెంబర్ లో ఈ సంప్రదింపులు తిరిగి వాషింగ్టన్‌లో ప్రారంభం కాగలవనే విషయం గుర్తింపబడింది కూడా.

డొమినియన్ రాజ్యాలలో డాలర్ దిగుమతుల తగ్గింపు ప్రణాళికలు

ఆగస్టులో బ్రిటనుకు యావత్తు సమాచారం చేరగలదట

లండన్ ఆగస్టు 1—

లండన్‌లో ఇటీవల జరిగిన కామన్‌వెల్తు ఆర్థికమంత్రుల మహాసభ … ప్రకారం డాలర్ దిగుమతులను తాము ఎంతవరకు తగ్గించుకోదలచుకున్నారో ఆ వివరాలన్నింటిని ఆగస్టు చివరివారంలో బ్రిటిష్ ప్రభుత్వానికి డొమినియన్ ప్రభుత్వాలు తెలియపరచగలవని ఇక్కడి అధికారులు భావిస్తున్నారు.

డాలర్ దిగుమతులను ఎంతవరకు తగ్గించికోగలరో ప్రకటించబడినా డాలర్-స్టర్లింగ్ సమస్యలకు సంబంధించినంతవరకు ఆయా అధినివేశ ప్రభుత్వ విధానాలు ప్రచురించబడవని తెలుస్తున్నది ఆయా అధినివేశ ప్రభుత్వాలు అవలంబించదలచిన విధానాలను అన్నింటిని బ్రిటిష్ కోశాంగశాఖ కార్యాలయంలో పరిశీలించి తరువాత సెప్టెంబర్ నెలలో వాషింగ్టన్‌లో జరగనున్న మహాసభలో మొత్తం కామన్‌వెల్తు తరఫున సర్ స్టాఫర్డ్ క్రిప్సు వాదించడానికి అధినివేశ ప్రభుత్వాలతో సంప్రదించ గలరని తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా కామన్‌వెల్తు ప్రభుత్వాల మధ్య ఆర్థిక సమస్యలకు సంబంధించి … ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి … నియమించే విషయమై ఇప్పుడు రాయబారాలు జరుగుతున్నవి.

పాకిస్తానుకు ఆరున్నరకోట్ల డాలర్ల కేటాయింపు

కరాచి ఆగస్టు 4—

లండన్ ఆర్థికసభ నిర్ణయాల ఫలితంగా పాకిస్తాన్ ప్రభుత్వం … 1950 జూన్ 30 వరకు ఆరున్నరకోట్ల డాలర్లను వ్యయం చేయడానికి వీలు కలుగుతుందని ఇక్కడి ప్రభుత్వాధికార వర్గాలు నేడు తెలియజేశాయి.

ఆంగ్లో-పాకిస్తాన్ వాణిజ్య ఒడంబడికపై ఇరుపక్షాల సంతకాలు జరుగుతవని లండన్ అధికారవర్గాలద్వారా నేడు తెలియవచ్చింది.

పాకిస్తాన్ తాలూకు 1-1/2 కోట్ల స్టర్లింగులు బ్రిటన్‌లో నిల్వవున్నవి వీటిలో ఈ ఏడాది ఎన్ని స్టర్లింగ్ విడుదల జరిగేదీ గత తొమ్మిది వారాలుగా లండన్‌లో చర్చలు జరిగినవి … ప్రస్తుతం అమలులో వున్న ఒడంబడిక 1949 … ఒడంబడికననుసరించి … ఈ ఏడాది మాత్రమే అమలులో వుంటుంది.

బ్రిటన్‌లోని తన రాయబారికి కాబూల్ పిలుపు: అతి ముఖ్యమైన చర్చల నిమిత్తమట

కొండప్రాంతాల భవితవ్యం గురించి లండన్ ప్రదర్శిస్తున్న వైఖరికి నిరసన

లండన్ ఆగస్టు 4—

డ్యూరాండ్ రేఖకు అవ్వలివున్న పాకిస్తాన్ ప్రాంతంలోని కొండ ప్రాంతాల భవితవ్యం గురించి అత్యవసరమైన చర్చలను జరిపే నిమిత్తం వెంటనే స్వదేశం రావలసిందని బ్రిటన్‌లోని ఆఫ్ఘన్ రాయబారి సర్దార్ ఫైజ్ మహమ్మద్ జక్రియాఖాన్‌కు పిలుపు వచ్చింది.

ఏమిరోజులలోగా విమానంలో లండన్‌నుంచి ఆయన బయలుదేరగలరు. ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరితో నేడు సంభాషిస్తూ ఆయన ఇలా అన్నారు.

అంతర్జాతీయ న్యాయసూత్రాల ప్రకారం ఆ ప్రాంతాలకు సంబంధించిన … పూర్వపు భారత ప్రభుత్వంనుంచి బ్రిటిష్ ప్రభుత్వంనుంచి పాకిస్తాన్ ప్రభుత్వానికి సంక్రమించెనని బ్రిటన్ ప్రకటించిన అభిప్రాయాన్ని మా ప్రభుత్వం అంగీకరించజాలదు.

ఆ ప్రాంతాల వారసత్వం పాకిస్తాన్‌కు సంక్రమిస్తుందని కామన్‌వెల్తు రిలేషన్స్ శాఖ మంత్రి మిస్టర్ ఫిలిప్ నోయెల్ బేకర్ చేసేవాదం మాకు నమ్మకంగాదు అంతర్జాతీయ న్యాయసూత్రాల ప్రకారం, వారసత్వం సంక్రమించడమంటూ ఏమీలేదు.

భారత దేశంలో బ్రిటన్ తన పరిపాలనాధికారాన్ని పరిత్యజించింది ఒక రాజ్యం చిన్నాభిన్నమైన పిమ్మట అలా చీలిపోయిన ప్రాంతాలు స్వతంత్రములైనప్పుడు పూర్వపు ప్రభుత్వం అంతరించిపోయింది అదిగాక భారతదేశంలో బ్రిటిష్ పరిపాలన అంతరించిపోయింది ఇలా అంతరించిపోయిన దానినుంచి మరొకరికి సంక్రమించేదేమీ వుండదనే అంతర్జాతీయ న్యాయసూత్రాలు పేర్కొంటున్నవి ఈ సూత్రాలు ఆఫ్ఘనిస్తాన్ వాదాన్నే బలపరుస్తున్నవి.

ఆ వాక్కుల విషయంలో పరిష్కారం సాధించే నిమిత్తం పాకిస్తాన్‌తో రాయబారాలు జరపడానికి మేము సిద్ధమే.

శాంతియుత పరిష్కారానికి మేము అన్ని విధాల ప్రయత్నిస్తాము ఆ ప్రయత్నాలు విఫలమైతే, మేము మిత్రరాజ్యసమితికి విజ్ఞప్తి చేసుకొంటాము మొత్తంమీద ఏది జరిగినప్పటికీ మా రక్తంలో రక్తమైన 70 లక్షలమంది ఫఠానులను పాకిస్తాన్‌లో చేరిపోనివ్వము"

నాజీ నౌకాదళాధిపతి ఎరిక్ రీడర్ సతి

రష్యన్ మండలంనుంచి పశ్చిమ జర్మనీకి పారిపోయి వచ్చిందట

బెర్లిన్, ఆగస్టు 3—

నాజీ నౌకాదళాధిపతి ఎరిక్ రీడర్ సతి … కిందటి నెలలో … రష్యన్ మండలంనుంచి పశ్చిమ జర్మనీకి పారిపోయి వచ్చిందని అమెరికన్ కంట్రోల్‌లో గల బెర్లిన్ రేడియో ప్రకటించింది.

కిందటి నెలలో రష్యన్ ఉద్యోగులు ఈమెను విడుదల చేస్తూ అప్పుడప్పుడు పోలీసులకు తన ఉనికిని గురించి తెలుపుతూవుండాలని విధించారు.

అహమ్మదాబాద్ మిల్లు యజమానుల చర్య

14 వేలమంది కార్మికుల ఉద్యోగాలకు భంగం

అహమ్మదాబాద్, ఆగస్టు 3—

వస్త్రాల పన్ను ఎక్కువ విధింపు ఫలితంగా మూడవషిఫ్టును మూసివేస్తున్నామని నేడు లోకల్ మిల్లు యజమానులు ప్రకటించారు. వీటితో మూతపడిన మిల్లుల సంఖ్య 21 ఇందుమూలంగా 14 వేలమంది కార్మికులకు జీవనవృత్తి పోయింది.

జోధ్‌పూర్‌లోని పాక్ శరణార్థి కేంద్రంలో వున్న సింధు శరణార్థులు 35 మంది బుధవారం నుంచి నిరాహారదీక్ష ప్రారంభించారు.

AT HALF PRICE! Special Independence Sacrifice

3 YEARS GUARANTEE For each Timepiece and Wrist Watch for Accuracy and Durability

ALARM TIME PIECE—
4' dial - Rs 27/- Rs 13/8
5 dial (Repeater Alarm) Rs 36/- Rs 18/-
WRIST WATCH (Fancy sq)
Nickel case Rs 25/- Rs 12/8
Rolled gold Rs 32/- Rs 16/-
Centre Second Rs 36/- Rs 18/8
-Do-P/gold Rs 44/- Rs 22/-
Postage Extra
YOUNG INDIA WATCH CO
Post Box 6744 Calcutta 7

"ఏ 7 చీరలు"
గ్యారంటీ రంగులలో తయారు చేస్తున్నాము.
ధరలు వివరములకు వ్రాయండి
UNITED HANDLOOM TEXTILES
11/34 Teppakulam Street COIMBATORE.

మేము ప్లెయిను మరియు డిజైన్ సిల్కులలో అత్యాధునికమైన నవనాగరిక రకాల బంగారు జరీ అంచు చీరలూ, ధోవతులూ, అంగవస్త్రాలూ నిగనిగలాడు ఛాయలలో తయారుచేయుచున్నాము.
జార్జెట్, సైనన్, క్రేప్-డి-షీన్ సాటినులను అందమైన రంగులలో తయారుచేయుట మాయొక్క ప్రత్యేకత.
ఆకర్షణీయమైన మాదిరీలలో ప్రింటెడ్ చీరెలు, బ్లౌజు ముక్కలు దొరకగలవు.
ప్రశస్తమైన చౌక పిలేచరు పట్టుతో అత్యుత్తమ రకాల బట్టలు తయారుచేయుటలో దక్షిణ ఇండియాలో ప్రఖ్యాతమైన ఏకైక సిల్కు మిల్లు.
స్టాకిస్టుల, డిస్ట్రిబ్యూటర్ల గురించి క్రింది విలాసంలో అడగండి.—



"ఎనాసిన్"-బాధకు శత్రువు

అనవసరముగా బాధ పడుచున్నారా? బాధ నివారణకు ద్రవ్యములు కలిసిన ఆశ్చర్యకరమగు మిశ్రమము ఎనాసిన్. … దొరుకును.
ఈ ప్రఖ్యాతి చెందిన ఔషధముయొక్క … వలన ఎనాసిన్ … శరీరము … పూర్తిగా … వస్తువు.
… ఆస్పిరిన్ … ఎనాసిన్ …
ఆయాసము వంటినొప్పి అయినను లేక జలుబు … వలన కలుగు బాధలు గానివాటన్నియు ఎనాసిన్ వలన తగ్గిపోవును.
ఎనాసిన్ … మీ కడుపులో … ద్రవ్యములను వ్యాపింపజేయును ఇది నిర్మాణమైన … గుణమిచ్చును.
… పెద్దలకు పిల్లలకు … మందు
ప్రతిపొట్లము 2 బిళ్లల పొట్లముగాను, 12 గల ట్యూబుగాని లేక 50 బిళ్లలుగల సీసాలోగాని దొరుకును
మీ మందులషాపు … "ఎనాసిన్" … నేడే తప్పక కొనండి
ఇండియాలో తయారుచేయువారు
జియోఫ్రీ మెనర్స్ అండ్ కంపెని లిమిటెడ్
బొంబాయి — కలకత్తా — మద్రాసు — ఢిల్లీ

ప్రశస్తమైనది కావలెనే … అరచేతి 786 మార్కు … వెన్నెముక … పరిరక్షించును



ఆదివారం ☆ ☆ ☆

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd No M 4475.

సంపుటి 11 సంచిక 31
12 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం
7-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఇండియాకు అప్పు

వాషింగ్టన్, ఆగస్టు 5—

ఇండియా ఆర్థికాభివృద్ధికోసం "త్వరలోనే" కొంత అప్పు మంజూరు చెయ్యగలమని ప్రపంచబ్యాంకి నేడు ప్రకటించింది

మొత్తం ఎంత అప్పు ఇచ్చేది ఆ వివరాలన్నీ వారం పదిరోజులలో ప్రకటించబడగలవని తెలుస్తున్నది

జోధపూర్ రైలుమార్గంపై రైళ్ళ రాకల పునరుద్ధరణ

ఇండో-పాక్ రాయబారాలు

కరాచీ, ఆగస్టు 4—

జోధపూర్ రైల్వేమార్గంమీదుగా పశ్చిమ పాకిస్థాన్ నుంచి ఇండియా రైళ్ళ రాకపోకలను పునరుద్ధరించే విషయమై ఇండియా, పాకిస్థాన్ల మధ్య తిరిగి రాయబారాలు ప్రారంభం కాగలవని తెలుస్తున్నది

దేశాన్ని అల్లకల్లోలం చెయ్యడానికి కమ్యూనిస్టు పార్టీ కుట్ర

హత్యలను, హింసాకాండను పురికొల్పే పెక్కు రహస్యపత్రాలు తమకు చిక్కినవని పండిట్ నెహ్రూ ప్రకటన

'ఆర్.ఎస్.ఎస్. ను నమ్మడం కల్ల' — పండిట్ నెహ్రూ విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, రాష్ట్రీయ స్వయం సేవక సంఘం విషయమై ప్రస్తావించి ఇలా అన్నాడు:

"నిజానికి రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని మేము ఎక్కువగా విశ్వసించము. అందువల్ల ఈ సంస్థపై తప్పకుండా ఒక కన్ను వేసివుంచి, చాలా అప్రమత్తతతో వ్యవహరిస్తాము."

హైదరాబాద్, ఆంధ్ర, బెంగాల్ ప్రాంతాలలో వారు తలపెట్టిన ప్రయత్నాలు విఫలమైనవని వివరణ

నిజాం సంస్థానంలో డిశెంబరు నెలలోగా ఎన్నికలు సంభవమని సూచన

స్వాతంత్ర్యం అవతరించిన నాటినుంచి జరిగిన దేశాభ్యుదయ కృషి సమీక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 5—

హత్యలను, హింసాకాండను, విధ్వంసచర్యలను బాహాటంగా పురికొల్పుతూ, ఇండియన్ కమ్యూనిస్టుపార్టీ జారీచేసిన సర్క్యులర్‌లు, పెక్కు రహస్య పత్రాలు—లేదా, కమ్యూనిస్టుపార్టీ తరఫున జారీచెయ్యబడిన పత్రాలు—ప్రస్తుతం ఇండియా ప్రభుత్వంవద్ద కలవని ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించాడు.

గంటన్నరకు పైగా జరిగిన ఈ సమావేశంలో పండిట్ నెహ్రూ ఇండియా జాతీయ ప్రభుత్వం అంతరంగిక, విదేశ విధానాలను సమీక్షించాడు.

కమ్యూనిస్టుల విధానం జయప్రదం కాలేదంటే, అది వారి తప్పు కాదని చెబుతూ, కమ్యూనిస్టులకు ఈ సందర్భంలో చాలా అపజయాలు కలిగినవనీ, అందువల్ల దీనికి మార్గాంతరం ఏమిటనే విషయమై వారు ప్రస్తుతం ఆత్మపరిశోధనకు గడంగినట్టు తనకు తెలియవచ్చినదనీ కూడా పండిట్ నెహ్రూ వక్కాణించాడు

పౌరస్వత్వాల ప్రసక్తి తెచ్చి పండిట్ నెహ్రూ యిలా అన్నాడు:

"భద్రతను కాపాడడం సందర్భంగా ప్రభుత్వంపైగల బాధ్యతకు, పౌరస్వత్వ రక్షణ సందర్భంగా దానిపైగల బాధ్యతకు తరుచు సంఘర్షణ ఏర్పడుతూ వుంటుంది. ఈ రెండింటినీ కూడా కాపాడవలసిన విధ్యుక్తధర్మం ప్రభుత్వానిదే కాని, విషమపరిస్థితులలో భద్రతను కాపాడడం ప్రభుత్వం ప్రధానవిధి. దాని తరువాతనే పౌరస్వత్వాల రక్షణబాధ్యత నిర్వహించబడాలి.'

పరిశ్రమలను జాతీయం చెయ్యడం సందర్భంగా పండిట్ నెహ్రూ క్రిందివిధంగా అన్నాడు.

"పరిశ్రమల విషయంలో మనకు ముఖ్యంగా కావలసినదేది వస్తువుల అధికోత్పత్తి. వస్తువుల అధికోత్పత్తికి ఉపకరించగలదంటే పరిశ్రమలు జాతీయం చెయ్యబడగలవు. అయితే, వాటిని జాతీయం చెయ్యాలనే వారు మాత్రప్రాయమైన వాదమే తెల్పుతూ, ఈ సమస్యకోగల వాస్తవిక విషయాలను విస్మరిస్తున్నారు.

"ప్రస్తుత పరిశ్రమలను యధాతథంగా వుంచి, ప్రభుత్వం తన సాధన సంపదలతో కొత్త పరిశ్రమలను స్థాపించుకో దానికి ప్రయత్నించడం వివేకతరం కాగలదని నా అభిప్రాయం.

తాను కలకత్తానుంచి వచ్చినప్పుడు, అక్కడి పరిస్థితులలో అసాధారణమైన మార్పు వచ్చిందనీ, ఇప్పుడు అక్కడ అంతా చక్కబడిందనీ, చిన్నచిన్న సంఘటనలు తప్ప, కలకత్తాలో నేడు కల్లోలమేమీలేదనీ ఆయన అన్నాడు.

పండిట్ నెహ్రూ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, తాను అక్టోబర్ 11 వ తేదీన అమెరికా వెళ్ళి, ఆ నెలాఖరువరకు అక్కడనే గడపదలచినవనీ, రెండు మూడురోజులు కెనడాలోకూడా గడుపుతాననీ, ఈ సందర్భంలో తాను రూపొందించగల కార్యక్రమం నిర్దిష్టమంగా వుండగలదనీ అన్నాడు

రాజపుటానా ఎడారిలో నీళ్ళు పడడం ఆశ్చర్యకరంగా వున్నదనీ, వది ఎన్మిదు అడుగుల లోతు వరకు నేలను త్రవ్వేటప్పటికి నీళ్ళు ఎక్కడయినీ ఆ నెలలో 12000 ఎకరాల భూమిని సాగుచెయ్య వచ్చునని ప్రభుత్వం ఆశిస్తున్నదనీ నెహ్రూ చెప్పాడు.

"నిర్మొగమాటంగా చెప్పాలంటే ఆర్. ఎస్. ఎస్. ను పూర్తిగా విశ్వసించజాలము దాని విషయంలో బహు మెలకువగా వుండగలము అని నెహ్రూ బహిరంగ పరిచాడు.

ఇండొనీసియా ప్రధాని డాక్టర్ మహమ్మద్ హటా ఢిల్లీ వస్తున్న విషయమై ప్రస్తావించి, నెహ్రూ యిలా అన్నాడు:

'హేగ్‌కు వెళ్ళుచున్న ఇండొనీసియా నాయకుడు డాక్టర్ హటా యిండియా దిగుదారు ఇండొనీసియా ప్రభుత్వంలో ముఖ్య అధికార పాత్ర వహిస్తున్నాడు. డాక్టర్ హటా నాకు ఎన్నాళ్ళ నుంచో పరిచయం. బ్రసెల్స్‌లో కాంగ్రెస్ సమావేశం 1927 లో జరిగినప్పుడు మేము కలుసుకున్నాము. అప్పటినుంచి ఆయన నేను చాలాకాలం డిటెన్షన్‌లో గడిపాము అందు వల్ల తిరిగి మేము కలిసికొన్నప్పుడు ఎన్నో సంగతులనే విషయాలను గురించి చర్చించుకొంటాము"

దక్షిణాఫ్రికా సమస్య

దక్షిణాఫ్రికాలోని రాజా పరిస్థితి గురించి ప్రశ్నించగా ఆయన ఇలా బదులు చెప్పాడు.

"మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం జరగనున్నది. ఈ సమస్యను పాకిస్థాన్ ప్రభుత్వానికి తెలియచేశాము—మిత్రరాజ్యసమితి తీర్మానం ప్రకారం రౌండ్‌టేబుల్ సమావేశాన్ని జరిపే విషయంలో ఇండియా, పాకిస్థాన్లు సంయుక్తంగా చర్య తీసుకోవాలని.

"కాని, పాకిస్థాన్ ప్రభుత్వం కొంతకాలం వరకు ఏమీ సమాధానమివ్వలేదు. ఇండియా అప్పుడు, వేరుగా దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో రాయబారం ప్రారంభించింది ఈ విషయాన్ని పాకిస్థాన్‌కుకూడా తెలియజేశాము అప్పటినుంచి ఇండియా దక్షిణాఫ్రికాల మధ్య కొన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినాయి ఇప్పుడు తిరిగి దక్షిణాఫ్రికానుంచి సమాధానంకొరకు ప్రతీక్షిస్తున్నాము"

విదేశాంగవిధానం గురించి ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"ప్రాచ్య, పాశ్చాత్య ప్రపంచాలమధ్య నూతన సంబంధాలను నెలకొల్పి, సాధారణ పరిస్థితులు యేర్పడేటట్లు చెయ్యడంలో తోడ్పడడమే ఇండియా లక్ష్యం ఇంతవరకు, ప్రాచ్య, పాశ్చాత్య ప్రపంచాల సంబంధబాంధవ్యాలు అస్వాభావికంగా వున్నవని చెప్పాలి"

గడచిన రెండు సంవత్సరాలలోను కార్మికుల దరఖాస్తుల క్రమంగా తగ్గుముఖం పట్టినవని పండిట్ నెహ్రూ అన్నాడు

కాశ్మీర్ విషయమై ప్రధాని ప్రస్తావిస్తూ యుద్ధవిరమణ సంధి సిద్ధాంతంలో ఎక్కువ కృషి ఏమీ జరుగలేదని, ఈ క్రియా కలాపం ఎప్పుడు సమాప్తమౌతుందో చెప్ప జాలనని అన్నాడు.

హైదరాబాద్‌లో ఎన్నికలు

హైదరాబాద్ భవితవ్యం గురించి ప్రశ్నించగా ఆయన ఇలా అన్నాడు:

"హైదరాబాద్‌లోని ప్రస్తుత ప్రభుత్వాన్ని మిలిటరీ ప్రభుత్వం అనిపించడం పొరపాటు. అది కేవలం నామమాత్రపు ప్రభుత్వం మాత్రమే. పోలింగ్ జాబితాలు తయారౌతున్నాయి. ఏడో డిశెంబరులోగా ఎన్నికలు జరుపుతామని తలపోస్తున్నాము

"ఈ సంవత్సరాంతానికి అక్కడ ఓటర్ల జాబితాలు పూర్తి అయిపోతాయి ప్రజలు రాజ్యాంగపరిషత్తు నొకదానిని ఎన్నుకొంటారు ఆ రాజ్యాంగపరిషత్తు తన కార్యక్రమాన్ని కొనసాగించదనడానికి నా కెట్టి సందేహం లేదు. రాజ్యాంగ పరిషత్తు నిర్ణయంపై హైదరాబాద్ భవితవ్యం ఆధారపడి వుంటుంది ఈ లోపల హైదరాబాద్ పరిపాలనలో ఏ మార్పూ వుంటుందో, లేదో నేను చెప్పజాలను"

కాశ్మీర్ విషయమై ఆయన ఇలా అన్నాడు

"విచ్చిన్నమైన యుద్ధ విరమణ తరువాత సైనిక పరిస్థితిలో ఏ మార్పూ లేదు. ఇది సైనిక సమస్య దీనికి రాజకీయ ప్రాముఖ్యం మేము లేదు కాని, దీని క్రమంగా దర్యాప్తు చేయడం నివారించగలం వరకు ఇది చాలా ప్రమాదకరమైన విషయం ఇంకా ఆ ప్రమాదం అనుకోని ఉన్నది అది రాజకీయ సంబంధమైనది'

ఫ్రెంచి ఇండియా సమస్య

ఫ్రెంచి ఇండియా స్థావరాలనుగురించి ఆయన ఇలా అన్నాడు:

"పీటి పరిస్థితి పూర్వం ఎలా వున్నదో ఇప్పుడు కూడా అలాగే వున్నది చందనగర్ ఇండియాలో చేరిపోవడానికి అంగీకరించింది బహుశా మూడు నెలలో విలీన కరణ కార్యక్రమం పూర్తి కావచ్చు ఈ విషయంలో అనవసరంగా త్వరపడడం నాకిష్టంలేదు

"ఇక పుదుచ్చేరి మున్నగు తదితర స్థావరాలలో డిసెంబరులో రెఫరెండం జరుగుతుంది వాటి విషయమై జయపూర్ కాంగ్రెస్ మహాసభ చేసిన తీర్మానం మా వైఖరిని వివరిస్తూనే వున్నది. ఇండియాలో ఇవి లీనమైతే తప్పదు అయితే వాటి ఆశయాలు సంస్కృతి పరిరక్షించబడేవిధంగా వీటికి కొంతకాలం స్వయం ప్రభుత్వం ప్రసాదించబడుతుంది ఇది అల్పకాలాల ప్రజాభిప్రాయంతోనే కొనసాగుతుంది

"పుదుచ్చేరివంటి స్థావరాలు గత 200 లేదా 300 సంవత్సరాలు ఫ్రెంచి ప్రాబల్యంలో వున్నందున అక్కడ అనేక ఫ్రెంచి ఆచార వ్యవహారాలు, సంస్కృతి నాటుకొని పోయివున్నాయి

"వాటికి మనం సమ్మతించగలముకూడా ఫ్రెంచి ఇండియా ప్రజలనుంచి వాటిని తొలగించదలచలేదు పైగా, ఇండియాలో ఫ్రెంచి సంస్కృతికి పుదుచ్చేరి కేంద్రంగా వుండాలంటూ కోరుతున్నాము దీనికి వచ్చిన ఫ్రెంచి ఇండియా రాయబారవర్గానికి ఈ విషయాన్ని తెల్పాము ఈ కారణంచేతనే వాటికి స్వపరిపాలనాధికారాన్ని యిచ్చి, రెండు మూడు సంవత్సరాల పిమ్మట అవి ఎట్టి ప్రభుత్వాన్ని కలిగివుంటాయనగలరో సంప్రదింపులద్వారా తేల్చదలిచాము"

ఒక జర్నలిస్టు నెహ్రూను క్రింది విధంగా ప్రశ్నించాడు

"ఇండియాలో మీకుగల స్థావరాలు బ్రిటిష్ వారు బహుమానంగా యిచ్చినట్లే ఫ్రెంచివారికి తప్పడం రావలసిందేనా? బ్రిటిష్‌వారు ఇండియా నుంచి గౌరవప్రదంగా వైదొలగి పోయారు గనుక, మీరు కూడా వైదొలగి పోవలసిందని ఫ్రెంచివారికి చెప్పవచ్చుగదా?"

పై ప్రశ్నలకు నెహ్రూ క్రింది విధంగా అన్నాడు:

"ఫ్రెంచివారికి ఆ విధంగా చెప్పడం పూర్తిగా న్యాయమేనని నాకు తెలుసు ఎవరికి మనం అవలంబిస్తున్న విధానం సమంజసమైనదికాదు ప్రజల నిర్ణయాన్నిబట్టే ఫ్రెంచి స్థావరాల భవిష్యత్తును తేల్చాలని మన అభిప్రాయం దానికే మనం కట్టుబడి వుండగలము

"అంతేకాదు ప్రజలు వోటింగు జరిగినా ఎప్పుడు జరగకపోయినా ఎటే, ఏ విదేశానికి కూడా ఇండియాలో స్థావరం వుండరాదన్నది సహించజాలమని కూడా మనం చెబుతున్నాము అయితే, ఇండియాలో చేరమని ఫ్రెంచి ఇండియా ప్రజలు నిర్ణయిస్తే అందుకు రాజ్యాంగికంగా సమ్మతించడం కాని అంతిమంగా ఈ సమస్య పరిష్కారం కాదు ఆ విధంగా జరిగేదాకా అలాగుననే వున్నాయి

పోర్చుగల్ విషయంలో ఆయన ఇలా అన్నాడు

పోర్చుగీసు స్థావరాల విషయంలో మన వైఖరి ఏమిటి పోర్చుగీసువారికి ఏమీచెప్పలేదు

(మిగతా 12 వ పేజీలో)

లియాకత్ ఆలీఖాన్ ఆరోపణకు ఇండియా అధిక్షేపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 5—

ఈద్ సందర్భంలో పాకిస్థాన్ ప్రధాని లియాకత్ ఆలీఖాన్ ఇచ్చిన సందేశంలో ఇండియాలోని మూడుకోట్ల ముస్లిములు ఇంకా స్వాతంత్ర్యం పొందలేదని చేసిన ఆరోపణ గురించి నేడు జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ప్రస్తావనరాగా ప్రధాని పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:—

"అది కేవలం అనుచితమైన ఆరోపణ అందులోనూ బాధ్యతగలిగివున్న పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ ఇట్టి ఆరోపణ చేయడం పూర్తిగా అనుచితం"

ఈ విషయమై ఇండియా ప్రభుత్వం అధిక్షేపణ తెలిపిందా అని ఒక విలేకరి ప్రశ్నించగా, అవుననే పండిట్ నెహ్రూ తలూపాడు

"కోమింటాంగ్‌కు చేసిన సహాయమంతా గంగపాలు"

అమెరికన్ విదేశాంగ మంత్రి ప్రకటన

కమ్యూనిస్టుల బారినుంచి ఇక చైనాను రక్షించడం తమకు తలకుమించిన కార్యమయిందట

వాషింగ్టన్, ఆగస్టు 6—

చౌంగ్‌కై-షేక్‌కు తాను ఎంత సహాయంచేసినప్పటికీ, చైనాలో కమ్యూనిస్టుల విజయయాత్రను అది నిరోధించలేకపోయిందన్న విషయాన్ని అమెరికా ప్రభుత్వం నేడు అధికారరీత్యా ఒప్పుకొన్నది.

ఇది చాలా దురదృష్టకరమైన విషయమనీ, దీనిని గుర్తించక తప్పదనీకూడా ఈ సందర్భంలో పేర్కొనబడింది

"చైనాతో అమెరికాసంబంధబాంధవ్యాలు"అనే వైట్‌పేపర్‌తోపాటు (1,054 పేజీలు) విదేశాంగ శాఖామంత్రి డీన్ ఆచిసన్ ప్రెసిడెంట్ ట్రూమన్‌కు ఒక నివేదికను అందజేస్తూ, చైనా అంతర్యుద్ధంవల్ల కలిగిన ఈ ప్రమాదకరిత పరిణామాన్ని నివారించడం అమెరికాకు సాధ్యంకాక పోయిందని తెలియజేశాడు.

"తనకున్న పరిమితులలో, ఆట్టి ఫలితం కలుగకుండా నివారించడం ఈదేశానికి సాధ్యమయ్యేదని కాదు. అంతేకాదు, అయినా, అందునిమిత్తం అమెరికా తన చేతనైనదంతా చేసిందికూడా.

చాంగ్‌కైషేక్‌కు, కోమింగ్‌టాంగ్ పక్షానికి చేసిన సహాయం వృథామోగ వదలేదని చెబుతూ మిస్టర్ ఆచిసన్ ఇలా అన్నాడు:

"చైనాలోని అంతరంగిక శక్తుల ప్రభావంవల్లనే కమ్యూనిస్టులకు విజయం సిద్ధించింది, ఈ శక్తులను—వండుకొని రావాలని అమెరికా ప్రయత్నించింది. కాని, నెగ్గలేదు.

"ఆయుధసామగ్రి కొరవడిన కారణంగా, నేషనలిస్టు సైన్యాలు 1948 లో ఒక్క యుద్ధంలోనైనా గెలువలేదని చైనాలోని అమెరికన్

(మిగతా 7 వ కాలంలో)

'గండం గడచి బయటపడినట్టే'

అంతర్యుద్ధ పరిస్థితిపై బర్మా ప్రధాని వివరణ

రంగూన్, ఆగస్టు 6—

బర్మాప్రధాని థాకిన్ నూ నేడిక్కడ సివిల్, మిలిటరీ ఆఫీసర్ల సమావేశంలో ప్రసంగిస్తూ, బర్మా విప్లవంలో ప్రమాద భరితమైన పట్టం గడచి పోయిందనీ, అయితే తిరుగుబాటుదార్లపై పూర్ణవిజయం కలగడానికి ఎంతకాలం పడుతుందో చెప్పజాలననీ అన్నాడు.

ఆయన ఇంకా కిందివిధంగా అన్నాడు:

"ఆయుధ సామగ్రిలోనేమి, ధైర్యసాహసాలలోనేమి, రాజనీతిలోనేమి మనదే పైచెయ్యి కావడంవల, శత్రువు క్రమక్రమంగా కాలికి బుద్ధి చెప్పక తప్పిందికాదు.

"అయితే విప్లవకారులు ఒక్కసారిగా అణగారి పోయేటట్లు ధర్మబలంతో దెబ్బతియ్యడానికి అవసరమైన సమైక్య భావం మనలో ఇంకాకొరవడి వున్నదని చెప్పాలి

"శత్రువును పూర్తిగా నిర్జించడానికి నిర్విరామ కృషి సలుపవలసిందని ప్రజలకు నా అభ్యర్థన.

గత సంవత్సరం కల్లోలం ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 30 కోట్ల రూపాయల ఖరీదుగల ప్రజల ఆస్తిపాస్తులు ధ్వంసమై వుంటాయని నా అంచనా."

భిషగ్వర పండిత గండికోట దూర్వాసశాస్త్రి, ఎ. ఎమ్. ఎస్.



సిద్ధ మకరధ్వజ

దాతుపుష్టికి తు 15 రు. 40 21 మా॥ తు 40

వసంత కుసుమాకరము

అగ్నిమాంద్యము, మధుమేహము పోగొట్టును తు 15 రు 25. మా॥ 21 తు రు 10 మరియు సమస్త ఆయుర్వేద మందులు ఎరవమయిన ధరలకు దొరకును సొమ్ము ముందుగా పంపుడు. 10 రు మందులు ఆర్డరుచేసిన పోస్టేజి వున్ను 'మేము భరింతుము రు 25 లకు ఆర్డరుచేసిన 20% న్ను. రు 70 ఆర్డరుచేసిన 25% న్ను, రు 100 ఆర్డరుచేసిన 33 1/3% న్ను కమీషను ఇవ్వబడును ముక్తిమాల రసాయనము - బ్రహ్మాతీయము ప్రత్యేక దంతల మాత్రమే సప్లయి చేయబడును

మార్తాండ ఆయుర్వేద ఫార్మసీ - రాజమండ్రి

కాంటన్ సేనల తిరుగుబాటు

హ్యూనాన్‌రాష్ట్రంలోని మూడు ముఖ్యపట్టణాలలో

హాంగ్‌కాంగ్, ఆగస్టు 6—

హ్యూనాన్ రాష్ట్రంలోని హెంగ్యాంగ్, హెంగ్షాన్, షియావాంగ్ నగరాలలో గల చైనీస్ ప్రభుత్వ సైన్యాలలో కొన్ని దళాలు విప్లవం ప్రారంభించినట్లు కమ్యూనిస్ పక్షపాతంగల "హువాచింగ్ పావో" పత్రిక నేడు ప్రకటించింది

కమ్యూనిస్టు పక్షపాతంగల మరొక పత్రిక "వెన్‌వీపావో" కాంటన్ నుంచి నేటి ఉదయం వచ్చిన టెలిఫోన్ వార్తను పేర్కొంటూ కియాంగ్సీ రాష్ట్రంలోని కాంచౌపట్టణంలో కమ్యూనిస్టులు ప్రవేశించారని వ్రాసింది.

ఇది కాంటన్‌కు ఉత్తరంగా 125 మైళ్ళ దూరంలోవుంది

కాంచౌని ప్రభుత్వ సైనికదళాలు కమ్యూనిస్టులను ప్రతిఘటించలేదు

కియాంగ్సీలో కమ్యూనిస్టుల పురోగతి

హాంకౌపై మరింతగా ఉమ్మలబిగింపు

హాంగ్‌కాంగ్ ఆగస్టు 6—

జనరల్ పీమూపాన్ నాయకత్వం కిందగల అయిదు కమ్యూనిస్టు సైనికదళాలు కియాంగ్సీ నిరాయాసంగా వెంటనే ముందుకు చొచ్చుకొనిపోయినవని కాంటన్‌నుంచి వచ్చిన వైనీస్ వార్తలవల్ల తెలుస్తున్నది

కమ్యూనిస్టులు పశ్చిమ రంగంలో పన్నిన వ్యూహం ఎంతవరకు నిశ్చయమౌతున్నదని తెలుస్తున్నది ఇందుమూలంగా హెంగ్‌యాంగ్ రైల్వే జంక్షన్ పరిసరాలనుంచి నేషనలిస్టు సైన్యాలకు పెద్ద ప్రమాదమున్నది.

ఈ విధంగా హాంకౌ నుంచి అయిదు వందల మైళ్ళ వరకు, అటు ఇటు గల కీలక పట్టణాలకు కమ్యూనిస్టుల విధ్వంసకర ప్రమాదం యేర్పడిందట

వాయువ్య పరిసరప్రాంతంలోగల ముస్లిం ప్రాంతాలలో కూడా తీవ్రమైన అంతర్యుద్ధం కొనసాగుతున్నది కమ్యూనిస్టు జనరల్ పెంగ్ తెహువాయి సైనికదళాలు, రాష్ట్ర రాజధానీ నగరమైన లాంచౌకు ముట్టడించబోతున్నట్టు వింటున్నాము. కొన్ని పర్యాయాలు దాడిచేస్తున్నారు

ఇటీవల కొన్ని వారాలనుంచి కమ్యూనిస్టులపై దెబ్బతీస్తున్న ముస్లిం జనరల్ మాపుఫాంగ్ సైనిక బలాలను తిప్పికొట్టడానికే ఈ పిరియాడులో వెనుకబడింది

వీ రాష్ట్రంలోని కమ్యూనిస్టు బలాలు ప్రస్తుతం దక్షిణాభిముఖంగా పురోగమిస్తూ, యుద్ధసమయంలో నేషనలిస్టుల రాజధాని నగరమైన చుంకింగ్‌పై ఎదురుదాడికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది

రాజస్థాన్‌లో వివాద ప్రాంతాలు కొరకు కావడము చేత, ఆ ప్రాంతాన్ని ఆయన స్వాధీనపరచుకోవడానికి ప్రభుత్వానికి అధికార మివ్వగల ఆర్డినెన్సును బుధవారం నాడు రాజస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది.

కమ్యూనిస్టు బలాలచే చాంగ్షా ఆక్రమణ పరిసమాప్తి

కాంటన్, ఆగస్టు 6—

హ్యూనాన్ రాజధానీ నగరమైన చాంగ్షాను కమ్యూనిస్టులు పూర్తిగా ఆక్రమించుకొన్నారన్న విషయాన్ని చైనీస్ నేషనలిస్టు మిలిటరీ ప్రతినిధి ఒకరు నేడు ధృవపరచాడు హ్యూనాన్ గవర్నర్ అయిన జనరల్ చెన్ మింగ్-జెన్ జాతిచేసి కమ్యూనిస్టులు డిఫెక్ట్ చేసి వుండవచ్చునని కూడా ఆయన అన్నాడు

జనరల్ చెన్‌స్థానే జనరల్ హువాంగ్ జీ ను నియమించాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించిందని ఆయన అన్నాడు.

కమ్యూనిస్టులతో చేరిపోయిన జనరల్ చెన్‌ను పట్టిచ్చినవారికి ప్రభుత్వం బహుమతి ఇవ్వనున్నది కమ్యూనిస్టులు ఈ రాష్ట్రానికి ఒక గవర్నర్‌ను నియమించినట్లు కూడా ఈ వార్తలవల్ల తెలుస్తున్నది

చాంగ్షా పతనానంతరం నేషనలిస్టు సైనికుల ఆచూకీ తెలియకుండా ప్రభుత్వం పినీ నాయకుల మీద 1,00,000 వెండి డాలర్లను వెదజల్లింది

చాంగ్షా పతనము యిప్పటికి, అందువల్ల నగరంనుంచి జనరల్ చెన్ మింగ్ జెన్ ద్వారా చెరగలు పుట్టిస్తున్నను వెంటనే కదిలి పెట్టు ప్రవర్తించినట్లు ఈ పత్రికలలో తెలియవచ్చింది

నేషనలిస్టు సైనికులు తమ కమాండర్ తో సంబంధాలు విచ్ఛిన్నమై పోయినందువల్ల చాంగ్షా బయట ప్రాంతాలలోని పరిస్థితి చాలా అయోమయంగా వున్నదని తెలుస్తున్నది దీనిని బట్టి నేషనలిస్టుల చాలా నష్టపోయింటారని తెలుస్తున్నది.

కొంతమంది కమ్యూనిస్టు పౌరపక్షవారు నిన్న పురమందు చాంగ్షా ప్రవేశించారని, రాష్ట్ర ప్రభుత్వం, మునిసిపల్ పాలనను స్వీకరించి వున్నట్లు ఒక సైనిక ప్రతినిధి తెలిపాడు.

(2 వ కాలం తరువాయి)

పరిశీలకులు తెలిపారు

యుద్ధం ప్రారంభమైనప్పుడే మన పరిశీలకులు నేషనలిస్టుల పక్షంలో పనసలక్షణాలను కనిపెట్టారు చివరకు, కోమింగ్‌టాంగ్ ప్రభుత్వానికి క్షీణ అవినీతి వ్యాపించిపోయినాయి

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము

ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములు లభించును

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు కలవు

సంతోషవార్త

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు, రాజమండ్రి వారికి

అయ్యా, మీ ఆఫీసు వారి శ్రీ సుఖ ఆయుర్వేదమందులను మా ప్రాంతాలకు వ్రాసినవెంటనే ఒక బుడ్డి ఒక పిల్ల పిల్లకు రెండు బుడ్లు ఇంకొక పిల్లకు పంపినారు వాటి వలన ముగ్గురికి సంతానము ప్రాప్తించింది నా పెద్ద కుమారునకు సంతానము కలిగినది ముగిసిన పిదప ఎంతో సంతోషము కలిగినది మీ యొక్క ఔషధము పంపించినందుకు మా కృతజ్ఞతలు దాచుకుంటాము (సం.) ఏ. నారాయణ అలిపిరాజుపేట. 14-2-'49

స్వాతంత్ర్య దినోత్సవ కానుక

నవభారతం

1948-49

స్వతంత్ర భారతదేశంలో రెండవ సంవత్సరంలో జరిగిన రాజకీయ, ఆర్థిక వ్యవహారాల విషయ సమీక్ష ముద్రితమైన [illegible], అందమైన ముద్రణ పేజీలు 160 వెల రూపాయిన్నర

రచన - శ్రీ ఓటంరాజు సుబ్రహ్మణ్యశర్మ

వ్యాపారస్థులు వెంటనే వ్రాయండి: సుదర్శన పబ్లిషర్స్ 10/3 తంబుచెట్టి వీధి, మద్రాసు 1.

సినిమా మాసపత్రిక

అనివార్య కార్యాలవల్ల ఆగస్టు సంచిక వెలువడలేదు. సెప్టెంబరు సంచిక ఆగస్టు 28 కి వెలువడుతుంది. ఏజంట్లు, పాఠకులు గ్రహించవలసిందిగా మనవి. త్రివర్ణ ముఖచిత్రంతో, ఆకర్షణీయమైన బొమ్మలతో, చక్కటి రచనలతో క్రొత్త రూపులో అన్నివిధాల ప్రత్యేకత వహిస్తుంది. విడిప్రతి 0-7-0 సం॥ చందా రు 5-0-0 గుంటూరు, తెనాలి, హైదరాబాదు, విజయవాడ, కడప, అమ్మంపేట్, మదిర ఇంకా ఏజెన్సీ లేనిచోట్ల ఏజెంట్లు కావలెను

వివరాలకు —మేనేజరు ఉష, ఏలూరు

15/16½ హెచ్. పి రస్టన్ హారిజాంటల్ ఆంబ్ 6. హెచ్. పి. 12 హెచ్ పి. లిష్టర్ వర్టికల్ బ్రాండు క్రొత్త యింజనులు స్టాకులో సిద్ధముగా వున్నవి. వివరములకు: మెసర్స్ ఏషియాటిక్ ఏజెన్సీ, 193 గోవిందప్ప నాయక్ వీధి, మద్రాసు 1. ఫోను. 55002.

బ్రహ్మశ్రీ దోగుపర్తిస్వామి గుప్తాగారి

విరోధినామ సం॥ పంచాఙ్గమ్

ఇందు పంచాంగం విషయములేగాక గొప్ప అనుభవవస్తు విషయములు, పిల్లలకు పేర్లు పెట్టవలగు పరిశములు, మంత్రములు, తంత్రములు, గొప్పవైద్య విషయములు, ఇంకా యెన్నో క్రొత్త విషయములు కలవు. ప్రతి 1 కి. రు 1-4-0.

యస్. అప్పలస్వామి అండ్ సన్సు, రాజమండ్రి.

శుక్రశక్తి

వీర్యదౌర్బల్యము, నపుంసకత్వము పోగొట్టును. సంసార సుఖము, బలము, ఉత్సాహమును అధికము చేయును. పెద్దసైజు రు. 6/- చిన్నసైజు రు 4/- వి. పి. ఛార్జీలు 0-14-0

అగ్నిరాజ్

అజీర్తి, అగ్నిమాంద్యము, మొదలగు ఉదరమునకు సంబంధించిన సమస్త వ్యాధులు నివారించును. వెల రు. 3/- వి. పి ఛార్జీలు 0-14-0. ఉత్తరములు వివరముగా ఇంగ్లీషులో వ్రాయవలెను.

DACCA OUSHADHALAY
LTD (A.P.)
56-C, Beadon Street,
CALCUTTA.

స్టాకిస్టులకు ఉదారమైన షరతులు

కావాలి

మేజెంట్లు, స్టాకిస్టులు మా శ్రేష్ఠమైన కొమ్ము, కుత్తెపుచిప్పు, గుండీల (బత్తాసుల)ను కావలెను

J SMITH & CO,
P O. BOX NO 2209,
CALCUTTA

ఆంధ్ర విశ్వవిద్యాలయము

రాబోవు కాన్వకేషన్ 1949 సం॥ డిసెంబరు 10 ది శనివారం సాయంత్రం 5 గంటలకు వాల్తేరులోని విశ్వవిద్యాలయ ఆవరణములో డిగ్రీలు, టైటిల్సు, పోస్టుగ్రాడ్యుయేటు డిప్లొమాలు ఇచ్చుటకు జరుపబడును. నేరుగా గాని, పోస్టుద్వారాగాని, డిగ్రీలు లేక టైటిల్సు లేక పోస్టుగ్రాడ్యుయేటు డిప్లొమాలు తీసికొనదలచినవారు 1949 సం॥ నవంబరు 24 లోగా రిజిస్ట్రారుకు నిర్ణయించిన ఫారమును, నిర్ణయించిన ఫీజు చెల్లించిన రసీదుతో సహా దరఖాస్తులు పంపుకొనవలెను. ఇందుకుగాను విశ్వవిద్యాలయ ఆఫీసుద్వారా అచ్చు దరఖాస్తు ఫారములు పొందవచ్చును

(సై అర్డరు)

విశ్వవిద్యాలయ ఆఫీసు, వాల్తేరు. తే 2, ఆగస్టు 1949 — వి. గోపాలరావు, రిజిస్ట్రార్.

పాఠన గ్రంథమండలి, తెనాలి. శక్తిరన ఉత్తమ ఆధ్యాత్మిక గ్రంథము. 1 ఆశ్వినమాహాత్మ్యము. 2 గీతాసారం 3 కాశీ [illegible] (విపుల పీఠిక) మొత్తం 500 పేజీలు, ఖరీదు రు. 3-4-0 పంపిన రిజిస్టరు పోస్టులో పంపెదము [illegible].

ఆంధ్రపత్రిక

1949 ఆగస్టు 7, ఆదివారం

సముచిత తీర్మానం

సంస్కృతమే రాజభాష కావాలని "సంస్కృత రాష్ట్రభాషా ప్రచార సమితి"వారు భారత రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షునికి, సభ్యులకు సమర్పించిన విజ్ఞాపన ప్రతి మా కార్యాలయానికి చేరింది.

ఈ విజ్ఞాపన విశదపరుస్తున్నట్లు సంస్కృతం అతి ప్రాచీనభాషే. అది ప్రపంచ భాషలలో ఒకటిగా పరిగణింపబడుతున్నమాట నిజమే. సంస్కృతం విషయంలో ప్రాంతీయాభిమానాలుగాని, దురభిమానాలుగాని లేవనడం సత్యమే కావచ్చు. వాల్మీకి, వ్యాసుడు, కాళిదాసు, భవభూతి మున్నగు సంస్కృత కవులు యావద్భారతంచే పూజింపబడుతున్నారనడం నిర్వివాద విషయమే.

ఫెడ్రిక్ ష్లెగెల్ చెప్పినట్టు "సంస్కృతం దానిపేరుకు తగినట్టు సంస్కృతి మూర్తీభవించిన భాషే" కావచ్చు. ప్రొఫెసర్ మాక్స్ ముల్లర్ పలికినట్టు "దానికి ఈడురాగల భాష మరిలేక" పోవచ్చు. సర్ విలియం జోన్స్ నుడివినట్టు "గ్రీక్ కంటె అది శిష్టమైనది, లాటిన్‌కంటె విస్తారమైనది, ఆ రెండింటికంటె లలితమైనది" కావచ్చు. సర్ విలియం హంటర్ అభిప్రాయపడినట్టు "ప్రపంచ వ్యాకరణాలలో పాణిని వ్యాకరణానిదే అగ్రతాంబూలం" కావచ్చు. ముష్కర్ దూబే పరిశోధనల ఫలితం ప్రకారం "ఆధునికపు యూరోపియన్ భాషలన్నింటికి అది మాతృభాష" కావచ్చు.

ఈ అభిప్రాయాలన్నింటితో ఏకీభవించడానికి అభ్యంతరం లేకపోవచ్చుగాని, ఢాకా యూనివర్శిటీ ప్రొఫెసర్ షహీదుల్లా "ఎవరు ఏ జాతికి చెందినవారైనా, సంస్కృతం సర్వజనీన భాష" అని చెప్పినదానితో ఏకీభవించడం కష్టం. ఈ అభిప్రాయాన్ని బలపరుస్తున్న "సంస్కృత రాష్ట్రభాషా ప్రచారసమితి"ని సమర్థించడం నయితం కష్టం.

సంస్కృతం కావ్యభాషగా అపూర్వమైనట్టిది, పండితభాషగా అపరూపమైనట్టిది. కాని, సామాన్య ప్రజాభాషగా అది ఉపకరించదు. అది సామాన్య ప్రజాభాష కాదు గనకనే దాదాపు 2,500 సంవత్సరాలనాడే గౌతమబుద్ధుడు తన మతాన్ని పాళీభాషలో ప్రచారం చేయవలసివచ్చింది. సంస్కృతంలో మహాకవి కాళిదాసు తన నాటకాలలో పాత్రౌచితికి భంగం రాకుండా సామాన్య పాత్రలకు ప్రాకృతాన్ని వాడవలసివచ్చింది.

సామాన్య ప్రజాభాష కానిది రాజభాష కాలేదు; కారాదు.

ప్రజాబాహుళ్యానికి నిరుపయోగభాషగా పరిణమించినందునే, సంస్కృత స్థానాన్ని ముందు ప్రాకృతం, పాళీభాషలు, తర్వాత ఈనాటి దేశభాషలు ఆక్రమించవలసి వచ్చింది. కాలప్రభావమే, చరిత్ర పరిణామాలే సార్వజనీన స్థానంనుంచి త్రోసిపుచ్చిన ఒక భాషను తిరిగి ఆ స్థానంలో అధిష్ఠింపజేయడం సాధ్యమా? సాధ్యమైనా, వాంఛనీయమా?

స్వతంత్రభారతం ఏదో ఒక రాజు పరిపాలిస్తున్న రాజ్యమైతే, సంస్కృతం సార్వజనీనభాష ఔనా, కాదా అనే ప్రశ్నకు తావులేకపోవచ్చు. కాని, మనది ప్రజాస్వామిక రాజ్యంకాదా? అట్టి రాజ్యాన్ని ప్రజలకు అందని భాషలో నిర్వహించగోరడం కంటె అసమంజసాన్ని ఊహించగలమా?

సంస్కృతం రాజభాష కారాదనడం ఎంత స్పష్టమో, ఇంగ్లీషుకు ఆ స్థానమివ్వరాదనడంకూడా అంత స్పష్టమే.

అయినప్పుడు ఇక మిగిలింది హిందీ; లేదా, హిందూస్థానీ. ఈ రెండింటిలో రెండవదే రాజభాషగా ఉత్తమమైనదని మొన్ననే మేము వివరించి వున్నాము అంచేత ఈ విషయాన్ని గురించి తిరిగి ఇక్కడ ప్రస్తావించడం అనవసరం.

అయినప్పుడు ఇక మిగిలింది హిందీ; లేదా, హిందూస్థానీ. ఈ రెండింటిలో రెండవదే రాజభాషగా ఉత్తమమైనదైనప్పటికీ, ఈ భాషా సమస్యపై ఉత్తర హిందూస్థానంలో ప్రబలివున్న ఆవేశకావేశాలదృష్ట్యా కాబోలు, విస్పష్టంగా కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఒక తీర్మానాన్ని చేయలేదు. కాని, రాజభాష ఒకటి రూపొందేవరకు— పదిహేను సంవత్సరాలవరకు— ఇంగ్లీషు వాడుకలో నుండవచ్చునని చెప్పింది. ఇది సమర్థించదగు నిర్ణయమే.

ద్విభాషా ప్రాంతాలలో భాషా సమస్య విషయమై అది చేసిన తీర్మానం కూడా హర్షించదగిందే.

మద్రాసు మంత్రులపై ఆరోపణలు

ప్రధాని, ప్రకాశంగార్ల సంయుక్త విచారణ

మద్రాసు, ఆగస్టు 6—

కొందరు మద్రాసు మంత్రులపై జరిగిన ఆరోపణలనుగురించి ప్రధాని, ప్రకాశంగార్ల సంయుక్త పరిశీలన నేటి సాయంత్రం అయిదు గంటలవరకు జరిగింది.

ఆ తరువాత ప్రధాని శ్రీ కుమారస్వామిరాజాగారు పత్రికావిలేఖరుల ప్రశ్నలకు జవాబులిస్తూ ఇంతవరకు సగం ఆరోపణల పరిశీలన అయినా పూర్తికాలేదని అన్నారు.

రేపు మీరు వేలం వెళ్ళినప్పుడు మీరు లేకపోయినా ఇందుకు సంబంధించిన పత్రాల పరిశీలన జరుగుతుందా? అని ప్రశ్నించగా ప్రకాశం పంతులుగారు ఈకాగితాలను పరిశీలించడానికి సెక్రటేరియట్‌లోని నాగదిలో అన్ని సౌకర్యాలు కలిగించబడగలవని, ఈ సందర్భంలో తన ప్రయివేటు కార్యదర్శి ప్రకాశంగారికి అన్నివిధాలా సహాయం చెయ్యగలడని అన్నారు. అదివారంనాడు తాను మంత్రివర్గ సమావేశంలోవున్న కాలాంచే ప్రకాశంగారు ఇందుకు సంబంధించిన పత్రాలను పరిశీలించవచ్చునని ప్రధాని సూచించారు.

ఈ పద్ధతిలో పని జరుగుతూవుంటే మొదట్లో అనుకున్నట్టు ఆగస్టు 15 వ తేదీనాటికి ఈ పరిశీలన పూర్తికాగలదా అని ప్రశ్నించగా, ఆనాటికి పూర్తికాకపోవచ్చునని సూచిస్తూ అంత హడావుడి దేనికని ప్రధాని ప్రశ్నించారు. కొన్ని రోజులు విలంబన జరిగిన అంతలో మునిగిపోయేది ఏమీలేదని ప్రధాని అన్నారు.

శ్రీ వెంకట్రావుగారిపై ఆరోపణలు ఉపసంహరించుకోవడానికి సంబంధించినంతవరకు హైకమాండుదగ్గరనుంచి మీరు కోరిన వివరణ వచ్చిందా? అని ప్రశ్నించగా ఇంతవరకు లేదని శ్రీ రాజాగారు అన్నారు.

నేటి విచారణ పూర్తి అయిన తరువాత ప్రకాశం పంతులుగారు విలేఖరులతో మాటాడుతూ రేపు ప్రధాని గ్రామాంతరం వెళినా తాను ప్రభుత్వ పత్రాలను పరిశీలించగలనని అన్నారు. ఈ పరిశీలన బహుశా ఆగస్టు 15 వ తేదీనాటికి పూర్తికాకపోవచ్చునని కూడా ఆయన అన్నారు.

నేటి వివరాలు

మద్రాసు, ఆగస్టు 6—

కొందరు మద్రాసు మంత్రులపై జరిగిన ఆరోపణలకు సంబంధించిన ప్రభుత్వపత్రాలను శ్రీ టంగుటూరి ప్రకాశం, శ్రీ కె. ఆర్. కరంత్, శ్రీ తెన్నేటి విశ్వనాథంగార్లు నేడు సెక్రటేరియట్‌లో పరిశీలించారు.

ప్రధాని గ్రామాంతరమేగినందున ఆయన స్థానే ప్రధాని ప్రయివేట్ కార్యదర్శి ఈ పరిశీలనకు హాజరైనారు.

లియోపాల్డ్ రాజు

తిరిగి సింహాసనానికి రావడంపై రెఫరెండంపట్ల అసమ్మతి

బ్రస్సెల్స్, ఆగస్టు 5—

తను సింహాసనానికి రావడానికి అధికారం కలదో, లేదో నిర్ణయించగల అధికారం పార్లమెంటుకు మాత్రమే కలదని లియోపాల్డ్ రాజు అన్నాడు

లియోపాల్డ్ రాజు సింహాసనానికి రావడానికి ప్రజల అంగీకారం లేదో రెఫరెండం జరపడంపట్ల ఆయన అసమ్మతి తెల్పాడు. అయితే, రెఫరెండం జరగాలని పార్లమెంటు నిశ్చయిస్తే ఆయన [illegible] నేడు రాత్రి ప్రకటించబడింది.

"కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలద్రోయండి"

చైనాలోని ప్రజాస్వామిక వర్గాలకు అమెరికా విదేశాంగమంత్రి ఉద్బోధ

చైనా సరిహద్దులనుదాటి ప్రాబల్య విస్తృతికి యత్నిస్తే సహించబోమని పీపింగ్‌కు హెచ్చరిక

చైనాపై ప్రకటించిన వైట్ పేపర్ వివరాలు

వాషింగ్టన్, ఆగస్టు 6—

చైనా విషయంలో తాను అవలంబించనున్న వైఖరిని వివరిస్తూ యునైటెడ్ స్టేట్స్ నేడు ప్రకటించిన వైట్ పేపర్ ఉపోద్ఘాతంలో అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ డీన్ అచిసన్ కమ్యూనిస్టు చైనాలోని ప్రజాస్వామిక వర్గాలను మాస్కో-దాస్యబంధాలను త్రెంచుకొనడానికి విప్లవం గొనిరావలసినదిగా ప్రోత్సహించాడు.

కమ్యూనిస్టు ప్రభుత్వపతనానికై ఇకనుంచి సాగే ప్రతి ప్రయత్నానికి యునైటెడ్ స్టేట్స్ సాయపడగలదని మిస్టర్ అచిసన్ వాగ్దానం చేశాడుకూడా.

చిరవిశేషితమైన ఈ వైట్ పేపర్‌లో యునైటెడ్ స్టేట్స్ ఆసియాలో కమ్యూనిజం పరివ్యాప్తికి నేడు ఒక హద్దును స్పష్టంగా గీస్తూ చైనా పరిహద్దులను దాటి తన ప్రాబల్యాన్ని విస్తరింపకొనడానికి కమ్యూనిస్టులు చేసే యత్నాన్ని ప్రపంచశాంతికి ప్రమాదకరంగా భావించగలమని హెచ్చరించినట్లు అమెరికా యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నారు.

చైనా అమెరికాల మధ్య గత అయిదు సంవత్సరాలుగా సాగిన సంబంధ బాంధవ్యాలను వివరిస్తూ విదేశాంగ శాఖవారు వెల్వరించిన ఈ 1054 పుటల పత్రం పీఠికలోను జనరలిస్సిమో చాంగ్-కై-షేక్ నేషనలిస్టు ప్రభుత్వం ఇక చైనాలో లేనట్లే లెక్క అని పేర్కొన్నారు.

కమ్యూనిస్టులు గట్టిగా ప్రయత్నంచేస్తే చైనా సంకటిని [illegible] కొనగలరన్నారు.

చైనా వెలుపల తన ప్రాబల్యాన్ని విస్తరింపకొనడానికి చైనీస్ కమ్యూనిస్టులుగాని, సోవియట్ యూనియన్‌గాని చేసే యత్నాలను ఎంత మాత్రం సహించబోమని విస్పష్టంగా హెచ్చరిస్తూ మిస్టర్ అచిసన్ ఇలా అన్నాడు.

"ఒక్క విషయం మటుకు రూఢిగా చెబుతాను. చైనీస్ కమ్యూనిస్టు ప్రభుత్వం సోవియట్ రష్యన్ సామ్రాజ్యవాద లక్ష్యంనే గురించి చైనా పొరుగు రాజ్యంపై దురాక్రమణకుగాని యత్నించే పక్షంలో మేము, మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం గల ఇతర రాజ్యాలు కూడా మిత్రరాజ్య ప్రణాళిక సూత్రాలకు భిన్నమై, ప్రపంచ శాంతి భద్రతలకు ఉపద్రవకరం కాగల పరిస్థితి ఎదుర్కొనవలసి వస్తుంది."

చైనీస్ నేషనలిస్టులను, కమ్యూనిస్టులను, సోవియట్ రష్యాను వైట్ పేపర్ అతివిశితంగా విమర్శిస్తూ చైనాలో ఈనాడు ఏర్పడివున్న కోదవ పరిస్థితికి ముఖ్యంగా కోమిన్‌టాంగ్ ప్రభుత్వందే బాధ్యత అని అన్నది.

కోమిన్‌టాంగ్ ప్రభుత్వాన్ని ఆత్మ విశ్వాసం లేనిప్రభుత్వమని తీవ్రంగా విమర్శిస్తూ, కమ్యూనిస్టులు దక్షిణచైనాపై విరుచుకు పడకుండా నిరోధించడంలో న్యాయసమ్మతంగా అమెరికా చెయ్యగల సహాయం ఇక ఏమీలేదని అన్నారు.

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలద్రోయవలసిందిగా ప్రజాస్వామిక వర్గాలకు చేసిన విజ్ఞాపన పీఠికకుదిపుట్టంలో కలదు.

ఈ సందర్భంలో మిస్టర్ అచిసన్ అన్నదిది "అత్యంత భావిలో చైనావర్తి ఎంతటి విషాదకరంగా వున్నప్పటికీ, విదేశీ ఇంపీరియలిస్టు ఆదేశాలనుబట్టి అధికారానికివచ్చినపార్టీ దేశప్రజలలో అధికసంఖ్యాకులను ఎంతనిర్దయగా పీడించినప్పటికీ చివరకు నాగరికత, ప్రజాస్వామిక లక్ష్య సముపేతమైన వ్యక్తిత్వం విలువ విదేశదాస్యశృంఖలాలను త్రెంచివేసుకో గలవనే మేము ఇప్పటికీ విశ్వసిస్తున్నాము. ఈ సంబంధమైన మేరకు చైనాలో ఇప్పుడు ఇటువైన జరిగే ప్రతిప్రయత్నాన్ని మనం ప్రోత్సహించి తోడ్పడడం అవసరమనికూడా నేను విశ్వసిస్తున్నాను"

అచిసన్ ఇప్పుడుచేస్తున్న ప్రకటనకు జలంగా చైనాలో అమెరికన్ రాయబారిగావున్న మిస్టర్ లైటన్ స్టువార్ట్ ఏడాదిక్రితమే ఒక సూచనచేశాడు.

అప్పట్లో మిస్టర్ లైటన్ స్టువార్ట్ అమెరికన్ ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాస్తూ — అమెరికా నుంచి లభించే ఏ మాత్రపు సహాయంతోనైనా తాను కమ్యూనిస్టులను ప్రతిఘటించగలననీ, రష్యా అమెరికాల యుద్ధంవల్లనే చైనాకు రక్షణ ఏర్పడగలదనీ కోమిన్‌టాంగ్ నాయకులు భావిస్తూ వచ్చినట్లు మిస్టర్ స్టువార్ట్ తెలియజేశాడు.

వెడిమెయర్ సిఫారసులు

అమెరికన్ సేనాని లెఫ్టినెంట్ జనరల్ ఆల్బర్ట్ వెడిమెయర్ చైనాలో వున్నప్పుడు 1947 లో అందచేసిన నివేదిక పాఠంకూడా దీనిలో చేర్చబడింది

ఈ నివేదికలో జనరల్ వెడిమెయర్ మంచూరియాను అయిదేళ్లపాటు అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సు, చైనాల ధర్మకర్తృత్వంలో వుంచవలెనని పేర్కొన్నాడు. అయితే చాంగ్-కై-షేక్ ప్రభుత్వానికి కష్టం కలిగించవచ్చుననే సంకోచంతోనే జనరల్ వెడిమెయర్ నివేదిక ప్రచురించబడలేదు

ఈ నివేదికలోనే చైనాకు అయిదేళ్లపాటు ఆర్థిక, సైనిక సహాయం చెయ్యాలనీ, సైనిక [illegible]రణలనుంచి యుద్ధచర్యలవరకు అమెరికా ప్రత్యక్ష పర్యవేక్షణలో జరగాలనే షరతుపెట్టాలని జనరల్ వెడిమెయర్ సూచించాడు. అమెరికానుంచి తనకు కావలసిన యుద్ధసామగ్రిని [illegible] చైనా కొనుక్కొనుటకు తగు ఏర్పాటు చేయ్యాలన్నాడు.

మంచూరియా సోవియట్ ఉపగ్రహరాజ్యం కాకుండా వారించడానికి, కమ్యూనిస్టు ప్రాబల్య విస్తృతి నరికట్టడానికై చైనీస్ ప్రభుత్వం చేసే యత్నాలకు దోహదమివ్వడానికి చైనాలో సుస్థిర శాంతి పరిస్థితుల సంస్థాపనకు దారితీయదగు విధంగా అమెరికా సాధ్యమైనంత త్వరలో వస్తుసామగ్రి సహాయాన్ని, నైతిక సహాయాన్నికూడా చెయ్యాలని వెడిమెయర్ నివేదిక పాఠం తెలుపుతూ వుంది.

గోప్యంగా పంపిన ఈ నివేదికలో జనరల్ వెడిమెయర్ ఇంకా ఇలా అన్నాడు.

"మంచూరియాలో యుద్ధవిరమణకు అవసరమైన చర్యలను వెంటనే తీసుకొనవలసినదని, మంచూరియాను అయిదు రాజ్యాల సంరక్షణలో గాని, మిత్రరాజ్య ప్రణాళిక ప్రకారం ధర్మకర్తృత్వం క్రిందగాని పెట్టే ఏర్పాటు చెయ్యమని మిత్రరాజ్యసమితిని కోరవలసినదిగా చైనాకు సలహా ఇవ్వాలి.

"ప్రభుత్వం బడ్జెట్లో సైనిక వ్యయాన్ని తగ్గించుకొంటూ, సైన్యంలో యుద్ధ నిపుణత పెంపొందడానికి కృషి చెయ్యవలసినదిగా చైనాకు ఆదేశించాలి.

"అమెరికా సలహాప్రకారం సైనిక సంస్కరణలను తాను అమలుజరుపుతున్నట్లు చైనా నిరూపించాలి.

"చైనాకు కావలసిన మందు గుండు సామగ్రిని సేకరించుకొనడంలో అమెరికా తోడ్పడాలి.

"చైనీస్ నేషనలిస్టు ప్రభుత్వంతో సంప్రదించి జపాన్ ఆక్రమణ కార్యక్రమాన్ని అమెరికా నిర్ణయించాలి.

నేషనలిస్టు ప్రభుత్వ వైఫల్యానికి కారణం

చైనీస్ నేషనలిస్టు ప్రభుత్వం వైఫల్యానికి అమెరికన్ విదేశాంగమంత్రి అచిసన్ అయిదు కారణాలను తెలియజేశాడు

మొదటిది: ప్రభుత్వ నాయకులు ఈ పరిస్థితి నెదుర్కొనదగు సమర్థులు కాకపోయారు. సైన్యాలు యుద్ధోత్సాహాన్ని కోల్పోయినాయి. ప్రభుత్వంపట్ల ప్రజల అభిమానం తగ్గిపోయింది

రెండవది: కమ్యూనిస్టులు గొప్ప కట్టుదిట్టాలతో, ప్రజావిమోచకులమనే మిషతో తమ బలాన్ని హెచ్చింపుకున్నారు

మూడవది: నేషనలిస్టు సైన్యాల విచ్ఛిత్తి విభేదాలు.

పేరుకుపుటుకులేక ఎర్రపక్ష ప్రాతినిధ్యంగల ప్రభుత్వం ఏర్పడి, కొన్ని షరతులు నెరవేరే పక్షంలో శాంతిస్థాపనకు ఆకొద్దిమైన అవకాశాలు వుండినవని అమెరికా భావించింది.

మార్షల్ జోస్యం

ఈ షరతులను నేటిపీ నెరవేర్చక చాంగ్-కై-షేక్ ప్రభుత్వం 1946 లో కమ్యూనిస్టులపై పెద్ద ఎత్తున యుద్ధానికి పూనుకొంది. అప్పట్లో అమెరికా తరఫున ప్రత్యేక ప్రతినిధిగా జనరల్ జార్జిమార్షల్— "ఈ యత్నం వినాశానికే దారితీయగలదన్న" హెచ్చరికను చెవిని పెట్టింది

కమ్యూనిస్టు సైన్యాలను ఓడించడం అసంభవమనీ, తిరోగతి తప్పదని ఆనాడే జనరల్ మార్షల్ హెచ్చరించాడు.

"జనరల్ మార్షల్ జోస్యం అక్షరాల నిజమయింది.

స్టువార్ట్ నివేదిక

కమ్యూనిస్టు రాజ్యంగానో, ప్రజాస్వామిక రాజ్యంగానో చైనా రూపొందడం నేటి చైనీస్ యువజనంపై ఆధారపడివుందని చైనాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ లైటన్ స్టువార్ట్ వెలువరించిన అభిప్రాయం గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వానికి ఆయన పంపిన నివేదికల సారాలు కూడా వైట్ పేపర్ చేర్చబడ్డాయి

చైనాలో శాంతి ప్రజాస్వామికాల సంస్థాపనాసక్తులు ఏవిధంగా విఫలమై పోతూవచ్చినది మిస్టర్ స్టువార్ట్ వివరించాడు

ట్రూమన్‌కు ప్రెసిడెంట్ లీ లేఖ

చైనా అంతర్యుద్ధంలో నేషనలిస్టుల పరాజయానికి కారణం అమెరికా సహాయం దుర్వినియోగం కావడమేనని ఒప్పుకుంటూ ప్రెసిడెంట్ లీ సుంగ్ జెన్ గత మాసంలో ప్రెసిడెంట్ ట్రూమన్‌కు అంతరంగికంగా వ్రాసిన లేఖలోని కొన్ని భాగాలు కూడా ఈ వైట్ పేపర్‌లో ప్రకటించబడ్డాయి

చైనాదుస్థితికి బాధ్యతను చాంగ్-కై-షేక్ పూర్తిగా వహించాలి. లేదా చైనానుంచి వైదొలగాలన్న అమెరికా సూచనవల్ల ప్రెసిడెంట్ లీ నాయకత్వం [illegible] వైట్ పేపర్ వెల్లడించింది

గట్టి యత్నంచేస్తే కమ్యూనిస్టులు యాంగ్ట్సీ నదిని సులభంగా అతిక్రమించబోగలరన్న సంగతిని తన పీఠికలో మిస్టర్ అచిసన్ రెండు పార్లు పేర్కొన్నారు.

ఈ అంతర్యుద్ధం అమెరికాకు అదుపులోని విషయమనీ, అంతర్యుద్ధం అవివేకపు ఫలితమనీ ఆయన అన్నాడు

గత మార్చినెలలో సెనేట్ విదేశీ వ్యవహారాల సంఘాధ్యక్షుడు సెనేటర్ టాంకోనెల్లీకి ఒక లేఖ వ్రాస్తూ దక్షిణ చైనా [illegible] కమ్యూనిస్టులను నేషనలిస్టు ప్రభుత్వం ఇక నిరోధింపజాలదని అన్నాడు.

చాంగ్‌కై-షేక్‌కు ట్రూమన్ లేఖ

నేషనలిస్టు ప్రభుత్వం అసమర్థతను, అవినీతిని, [illegible] నిందిస్తూ చైనాలోని అమెరికన్ ప్రతినిధులు పెక్కుమంది చేసిన విమర్శలు కూడా వైట్ పేపర్‌లో చేర్చబడ్డాయి.

అయితే నేషనలిస్టు ప్రభుత్వం పట్ల అమెరికా అసంతృప్తి తీవ్రంగా వెల్లడించబడినది ప్రెసిడెంట్ ట్రూమన్ లేఖలో

1946 ఆగస్టు 10 వ తేదీని ప్రెసిడెంట్ ట్రూమన్ చాంగ్‌కై-షేక్‌కు లేఖ వ్రాస్తు కోమిన్‌టాంగ్, కమ్యూనిస్టు పార్టీలలోని అతివాదుల "స్వార్థపరత్వమే" చైనీస్ ప్రజల సంక్షేమాన్ని అవరోధిస్తున్నవని అన్నాడు.

అమెరికా సహాయాన్ని చైనా జులైలోకూడా అర్థించింది

వాషింగ్టన్, ఆగస్టు 5—

చైనాలోని నేషనలిస్టు ప్రభుత్వం అమెరికా సహాయానికి జూలై మాసంలో కూడా విజ్ఞాపన చేసినట్లు యునైటెడ్ స్టేట్స్ విదేశాంగశాఖ నేడు వెల్లడించింది.

జూలై మొదటి తేదీని ప్రెసిడెంట్ లీ అంతరంగిక ప్రతినిధి డాక్టర్ కాన్ ఎన్, మిస్టర్ అచిసన్‌ను కలుసుకొని చైనీస్ నేషనలిస్టు ప్రభుత్వం పట్ల సానుభూతి పూర్వకంగా ఒక ప్రకటన చేయమని, ఒక ప్రముఖ సైనికోద్యోగిని పంపమని, చైనాకు అమెరికా చేస్తున్న ఆర్థిక సహాయంలో కొంతభాగాన్ని వెండి కొనుగోలునకు వినియోగం చెయ్యమని కోరాడు.

విజ్ఞాపనకు ఇదివరలో తెలిపిన కోర్కెలనే పునరుద్ఘాటించాడు

ద్విభాషా ప్రాంతాలలోని భాషాసమస్యా పరిష్కారానికి కొన్ని సూత్రాలు: కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

యావద్భారతదేశానికి వర్తించగల రాజభాషకు సంబంధించి, ప్రస్తుత పరిస్థితులనుబట్టి ఇంతటి నుంచి 15 సంవత్సరాలకు మించకుండావుండే ఈ మధ్యకాలంలో కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలుకూడా తమ వ్యవహారాలను ఆంగ్లభాషలోనే నడిపించవచ్చుననీ, ఈలోగా ఆంగ్లభాష స్థానంలో క్రమక్రమంగా రాజభాషను ప్రవేశపెట్టడానికి కృషి జరగాలనీ వర్కింగ్‌కమిటీ అభిప్రాయపడుతున్నది.

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ తిరిగి నేటి మధ్యాహ్నం 3 గంటలకు సర్దార్ పటేల్ ఇంటిలో రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి అధ్యక్షత క్రింద సమావేశమైంది రెండు గంటలసేపు చర్చలు జరిగినపిమ్మట సమావేశం వాయిదా వేయబడింది. తిరిగి ఎప్పుడు సమావేశమయేది ముందు ప్రకటించబడుతుంది.

నేటి సమావేశానికి సర్దార్ పటేల్‌తో కలుపుకొని మొత్తం 13 మంది సభ్యులు హాజరైనారు. భాషా సమస్యపై ఒక తీర్మానం ఆమోదించబడింది

ఈ తీర్మానంలో పేర్కొనబడిన ముఖ్యాంశము లివి:

(1) అఖిలభారత వ్యవహారాలను నిర్వహించు నిమిత్తం రాజభాష ఒకటివుంటుంది. యూనియన్ కార్యకలాపాలన్నీ రాజభాషలోనే నిర్వర్తించబడుతాయి.

(2) పరిపాలనకార్యకలాపాల నిమిత్తం రాష్ట్రభాషగాని, ప్రాంతీయభాషగాని వినియోగించబడాలి

(3) బహుభాషీయులుగల రాష్ట్రాలలో, ఆయా భాషలకుచెందిన వివాదగ్రస్తములుకాని ప్రాంతాలను నిర్ణయించాలి ద్విభాషా ప్రాంతాల పరిహద్దులను కూడా నిర్ణయించాలి.

(4) బాల బాలికలందరికి ప్రాథమిక విద్యాశిక్షణ, వారి తలిదండ్రుల అభీష్టాన్నిబట్టిగాని సంరక్షకుల అభీష్టాన్నిబట్టిగానీ వారివారి మాతృభాషలలోనే జరగాలి.

(5) సెకండరీవిద్యా శిక్షణ ప్రారంభించగానే రాజభాషను "ద్వితీయ భాషగా" నేర్పాలి.

(6) యూనివర్సిటీ విద్య రాష్ట్రభాషలో బోధించబడుతుంది.

(7) ఉరుదుకూడా, ఆయా భాషలతో ఒకటిగా పరిగణించబడుతుంది,

ఇటీవల భాషాసమస్య ప్రజల దృష్టిని ప్రబలంగా ఆకర్షిస్తున్నది దానికి సంబంధించి త్వరలో ఒక నిర్ణయం జరగాలని అందరు ఆతురత ప్రదర్శిస్తున్నారు కనుక, కొన్నికొన్ని ప్రత్యేక ప్రాంతాలకువుండే అసాధారణ పరిస్థితులను దృష్టిలోవుంచుకొని ఈ విషయమై ఆదరణ యోగ్యములైన కొన్ని సూత్రాలను రూపొందించడం అత్యంత వాంఛనీయమని వర్కింగ్‌కమిటీ విశ్వసిస్తున్నది.

ఈ భాషాసమస్య ద్విముఖమైనది అని ఒకటి పరిపాలనా వ్యవహారాలకు సంబంధించినది రెండు, విద్యావిధానంలో ఉపయోగించబడవలసినది ఇదికాక, యావద్భారతదేశానికి ఒకే ఒక రాజభాష కూడావుండాలి. ఈ భాషలోనే వివిధ భాషలనుమాటాడే ప్రాంతాలమధ్య వ్యవహారాలన్నీ జరగవలసివున్నది

ప్రస్తుతం ఒకదేశంలో రెండుగాని, అంతకంటె ఎక్కువగాని భాషలు వ్యవహారంలోవున్న రాష్ట్రాలు, సంస్థానాలు కొన్నివున్నవి. వీటిలో చాలా భాషలు కొంత సాహిత్యసంపదకలిగి ప్రముఖస్థానం ఆక్రమిస్తున్నవి. వీటికి తగు రక్షణ కల్పించడమే కాకుండా, వీటి ఇతోధిక వికాసానికి దోహదమివ్వవలసివున్నది కూడా.

బహుభాషీయులుగల రాష్ట్రాలు సంస్థానాలలో పూర్తిగా ఏదో ఒకేభాష వాడబడే స్పష్టమైన ప్రాంతాలు వున్నవి ఇదికాక కొన్ని రాష్ట్రాలలో ద్విభాషా ప్రాంతాలు కూడా వున్నవి

తమ భాష ఏదో నిర్ణయించు కొనవలసిన భారం రాష్ట్రాలకు, సంస్థానాలకు విడిచి పెట్టవలసివున్నది బహుభాషలు వాడుకలో వున్న రాష్ట్రాలలో వివిధ భాషలకు చెందిన స్పష్టమైన ప్రాంతాలను, ద్విభాషా ప్రాంతాలను నిర్ణయించి, ఏప్రాంత భాష ఏదో ఆయా రాష్ట్రాలు, సంస్థానాలు నిర్ణయించాలి

రాష్ట్రం పరిపాలనా వ్యవహారాలకు సంబంధించినంత వరకు ఆయారాష్ట్రాలలో అమలులో వున్న భాషే వినియోగించబడాలి ఇంక, ద్విభాషా ప్రాంతాల విషయంలో మైనారిటీ భాషను వాడే వారిసంఖ్య రాష్ట్రంలోని మొత్తం జనాభాలో కనీసం 20 శాతంల వరకు వున్నట్టయితే ప్రజలందరకు సంబంధించిన ప్రభుత్వపు నోటీసులు, పోట్లపత్రికలు, రేషన్ కార్డులు మున్నగునవి రెండుభాషలలోనూ కూడా ప్రకటించబడాలి

పరిపాలనా వ్యవహారాల విషయంలో కోర్టులలోను ప్రభుత్వపు కార్యాలయాలలోను ఆ రాష్ట్రంలోని భాష వినియోగించబడాలి. అయితే, ఏ వ్యక్తి అయినా మహజరు మున్నగునాటిని తన మాతృభాషలో వ్రాసి సమర్పించినట్లయితే అవి కూడా పరిశీలనార్హ్యాలు అంగీకరించబడతాయి.

రాజభాష

ఇండియన్ యూనియన్ వ్యవహారాలను నడపడానికి యావద్భారత దేశానికి వర్తించగల రాజభాష ఒకటివుంటుంది కేంద్రానికి, రాష్ట్రాలకు సంస్థానాలకుమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఈ భాషలోనే జరుగుతాయి కేంద్రప్రభుత్వానికి సంబంధించిన రికార్డులన్నీ ఈ భాషలోనే వ్రాయబడతాయి. రాష్ట్రాలు, సంస్థానాలు పరస్పరం [illegible]కునే వాణిజ్యం మున్నగు వ్యవహారాలకు సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాలు కూడా ఈ భాషలోనే జరుగుతాయి

విద్యావిధానం: భాష

తలిదండ్రుల లేక సంరక్షకుల అభీష్టానుసారం బాలబాలికలకు ప్రాథమిక విద్య వారి మాతృభాషలోనే బోధించబడుతుంది సర్వసాధారణంగా ఇది రాష్ట్రభాషగాని, ప్రాంతీయభాషగాని అయివుంటుంది బహుభాషీయులు వుండే ప్రాంతాలలోను పెద్ద పెద్ద నగరాలలోను మైనారిటీ వర్గాల భాషలో విద్యాబోధన జరిగే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు స్థాపించబడడమో, మైనారిటీవర్గాల భాషలలో బోధించే తరగతులను ఇదివరకేవున్న పాఠశాలలలో ఏర్పాటుచేయడమో జరుగుతుంది. అయితే, అట్టి ప్రత్యేకపు తరగతులను ఏర్పాటుచేయడానికి మైనారిటీ భాషలో విద్యనేర్చుకొనే పిల్లలు మొత్తం స్కూలుకు కనీసం 40 మంది లేక ఒక తరగతికి కనీసం 15 అయినా వుండాలి అయినా, అట్టి ప్రత్యేక పాఠశాలలోను, మైనారిటీ భాషాతరగతులు చేర్పబడిన పాఠశాలలలోను కూడా ఆయారాష్ట్ర ప్రధానభాష మిడిల్‌స్కూల్ తరగతులుండగ మొదలు మైనారిటీ భాషకు చెందిన పిల్లలకుకూడా బోధించబడుతుంది నాలుగవఫారం దగ్గరనుంచి అన్ని విషయాలు సాధారణంగా రాష్ట్రభాషలోనే బోధించబడతాయి. అయితే, ఎవరైనా మైనారిటీవర్గాలవారు తమ పిల్లలకు తమ భాషలోనే విద్యాబోధన జరగాలని కోరేపక్షంలో అట్టి మైనారిటీ వర్గానికి చెందిన విద్యార్థులు తగినంతమంది వుండి, స్థానికంగా వారికి ఇట్టి సౌకర్యాలు గల ప్రత్యేక పాఠశాలలు లేని పక్షంలో, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి అదనపు ఖర్చును భరించ గలిగినట్లయితే, అట్టి మైనారిటీ వర్గ విద్యార్థులకు నాలుగవ ఫారం నుంచి వారి భాషలోనే బోధించే పాఠశాలలు స్థాపించబడతాయి. లేదా, అట్టి సౌకర్యాలతో కొత్త తరగతులు ఇదివరకేవున్న పాఠశాలలకు చేర్చబడతాయి

నాలుగవ ఫారంనుంచి అఖిలభారత రాజభాష 'రెండవ భాష'గా బోధించబడుతుంది.

ఇంక, విశ్వవిద్యాలయాలలో పాఠ్యవిషయాలన్నీ ఆయా రాష్ట్రాల భాషలలో బోధించబడతాయి.

ఈ తీర్మానానికి సంబంధించినంతవరకు ఉర్దూకూడా ఒక ముఖ్యభాషగా పరిగణించబడుతున్నది.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్

ఈ ఏడాది జరగదని మిత్రరాజ్యసమితి అధికారి ప్రకటన

లేక్‌సక్సెస్, ఆగస్టు 6—

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ ఒడంబడిక కుదరడం, ఆ సమస్యా పరిష్కారానికి ప్రోత్సాహకారి కాగలదని మిత్రరాజ్యసమితి సహాయకార్యదర్శి మిస్టర్ బైరన్ ప్రైస్ నేడు చెప్పారు

"అయితే కాశ్మీర్ ప్లెబిసైట్ నిర్వాహకుడు అడ్మిరల్ నిమిట్జ్ ఎప్పుడు అక్కడికి [illegible] ప్రయాణంకూడా నిర్ణయింపబడలేదు. ఈ ఏడాది ప్లెబిసైట్ జరగడానికి ఏర్పాట్లు జరుగుతున్నవని నేను భావించడంలేదు," అని కూడా అన్నారు.

ఆంధ్ర ప్రభ వివిధవ్యాసానుబంధం

వాన్ గాగ్ - కళను ప్రజాసామాన్యానికి అందజేసిన కళాతపస్వి

హంసవాకు, విశిష్టతకు భంగం లేకుండా, కేవలం పండితులకు, శ్రీమంతులకే కాకుండా ప్రజాసామాన్యానికికూడా లభ్యమై, ఆనందాన్ని యివ్వగలిగిందే ఉత్తమకళ. ఈ ఉన్నతాశయంతో కృషిచేసి ప్రపంచ ప్రఖ్యాతి గడించిన డచ్ చిత్రకారుడు వాన్ గాగ్ ఉత్కృష్టప్రదర్శన వివరణమే ఈ వ్యాసం. —ఎడిటర్

రచన

గేబ్రియల్ వైట్

వాన్‌గాగ్ రచించిన చిత్రాలు గత ఎన్నో మిడి మాసాలుగా యూరోపులో ఎటువంటి గౌరవంగా ప్రదర్శిత మవుతున్నవి. ప్రతిచోటా ఇవి ప్రేక్షకుల, కళాభిమానుల మన్ననను పొందాయి. అన్నీ కూడా అయినా ఈ చిత్రాల గొప్పతనం బ్రిటన్‌లో గ్రహించబడినంతగా మరెక్కడా గ్రహించబడలేదంటే అతిశయోక్తి కాదు. ఇంగ్లాండు ప్రేక్షకులను ఆకర్షించగలుగుతున్న ఈ చిత్రకారుని రచనా విన్యాసాన్ని గురించి ఇంగ్లీషు పాఠకులకు చెప్పవలసి వున్నది.

తాను గీసిన చిత్రాలు లక్షలాదులకు అందుబాటులో వుండవలెనని ప్రతిభావంతుడు వాంఛించాడు. ఈ చిత్రకారునిలో వుండే ఈ వాంఛ ప్రాబల్యమే ఇతని చిత్రాల వింత శక్తి అని చెప్పవచ్చును. ఉత్తమ కళకు అందుబాటైన మార్గం, విశిష్టతకు భంగం లేకుండా కేవలం పండితులకు శ్రీమంతులకే కాకుండా ప్రజాసామాన్యం కూడా మెచ్చుకొనగల కళను సృష్టించాలన్నదే ఇతని జీవితాశయం. ఇది ఇతని కృషికి గీటురాయి. 'చిత్రకారుడు గీసిన చిత్రంలో కళాత్మకత్వం కాపాడబడిన మాట నిజమే అయితే సామాన్య మానవుడికి కూడా అర్థమై, అది అతనికి ఎంతో కొంత ఆనందాన్ని సంతృప్తిని యివ్వగలగాలి' అని ఇతని అభిప్రాయం. ఎక్కువగా ఈ విధంగా పోస్టరు చిత్రాలను వేయించాలనే ఇతని కోరిక. ఇలాంటి చిత్రాలు జనసామాన్యానికి అందుబాటులో వుండాలి. ఇతనికి అద్భుత ఖ్యాతి కలగడానికి అవి ఎంతగానో దోహదంచేసింది.

చిత్రకారుడు అన్నింటికి వారికి, కళా వేత్తలు చిత్రకారులు ముందుగా గీసే రేఖా చిత్రాలలోనే చిత్రకారుని గొప్పతనం గోచరిస్తుంది. అయితే, వాన్‌గాగ్ చేసే కళాసృష్టికి రేఖా చిత్రరచనకు, దానికి వివిధ వర్ణాలను ఉపయోగించడానికి అత్యంత సన్నిహిత సంబంధం వున్నది. తన భావాలను వ్యక్తం చేయడానికి ఇతడు రంగులను ఎక్కువగానే వినియోగించుకున్నాడు. ఇతడు రంగులలో వేసిన చిత్రాలను రచించేవాడు. ఇదే చిత్రాలకు ఎక్కువైన శక్తి అనిపిస్తే ఇతడు రంగులను అవిచ్ఛిన్నంగా ఎక్కువగా వాడలేదు.

ఇతడు రచించిన రేఖా చిత్రాలను మూడు విభాగాలుగా విభజించవచ్చు. ఒకటి, ప్రకృతి దృశ్యాల వీధిలో అమూర్తాలైనవి, ప్రతిచిన్న అంశాన్ని కూడా విడిచి పెట్టకుండా ఇతడు చిత్రించాడు. రెండు, ఇతడు స్టూడియోలో కూర్చుని తక్కువగా ఆలోచించి, తన భావాలకు అనుగుణంగా చిత్రించిన బొమ్మలు. ఇంక మూడవరకం, ఇది వరకే వున్న చిత్రాలను ఎదుట పెట్టుకొని రూపొందించిన చిత్రాలను వస్తువిశేషాలను చూసి తయారు చేసిన చిత్రాలు. ఇతడు అత్యంత అభిమానంతో రచించిన కొన్ని చిత్రాలు వాన్‌గాగ్‌ను కూడా రేఖా చిత్రాలను గీయడమంటే అమిత ఇష్టం. చిత్రాలను చిత్రించి చిత్రించి అలసిపోయి, ఇతడు రేఖా చిత్రాలను గీస్తూవుండేవాడు.

1880 లో సంపూర్ణంగా పొందుపడిన వాన్ గాగ్ చాలాకాలం శ్రమపడ్డాడు. రేఖాచిత్రం అంటే ఇతనికి అంతులేని అభిమానం. రేఖా చిత్రరచన అత్యంత ఎట్టిదో దీనిని నేర్చుకొనడం ఎలాగో మన భావాలను, వాటిని వ్యక్తంగా వ్యక్తీకరించగలగడానికి మనం చేసే కృషికి మధ్య ఒక సాంద్రమైన తెర అడ్డంగా వున్నట్లు తోస్తుంది" — అని ఇతని దాంపత్యానంతరం రాసిన సందేహాన్ని బట్టి ఇతడు ఏకాగ్రత చూపుతున్న విధం. తాను స్వయం కృషిపైనే ఆధారపడి ఇతను అనంతర కాలంలో గీచేవాడు. ప్రఖ్యాత ఫ్రెంచి చిత్రకారుడు మిల్లే ఇతనికి అన్ని విధాల ఇంగ్లీషు చిత్రకారులు ఇతని అభిరుచిని ప్రభావితం చేశారు. ఇతను గొప్ప గొప్ప చిత్రకారుల చిత్రాలను తన కాపీలు చేశాడు. ఇతని కాపీలు కొన్ని ఇప్పటికీ లభ్యమవుతున్నాయి. అంటే, పారిస్ నగరంలో ఇతను చేసిన కాపీలు చాలా అద్భుతమైనవి. ఈ కాపీలు చేయడం ఇతనికి అధికాభిమానంతో పాటు కొత్త అనుభవాన్ని ఇచ్చేవి.

1881 లో వాన్ గాగ్ పారిస్‌కు వచ్చి తన సోదరుని వద్ద నివసించాడు. అప్పుడు ఆ నగరంలో ఉన్న ప్రముఖ చిత్రకారులను కలుసుకొని కొత్త పద్ధతులు నేర్చుకోవడానికి మంచి అవకాశం కలిగింది. ఇదికాక, సమకాలిక చిత్రవిన్యాసంపై విశేష ప్రభావం కలిగివున్న జపానీస్ చెక్కు చిత్రాలతో ఈయనకు ఇక్కడే పరిచయం కలిగింది. అంతట ఈయన అచ్చు వేసిన ఈ జపనీస్ అపూర్వ చిత్రాల రచనలను విరివిగా కొని వాటిలోని రచనా వైశిష్ట్యాన్ని శ్రద్ధగా పరిశీలించడం ప్రారంభించాడు. ఈ చిత్రకారుల విశాలదృష్టి జీవన విధాన చిత్రణ అద్భుతమైన ప్రావీణ్యం మెప్పినట్లు ఈయన గ్రహించాడు.

వారి చిత్రవిన్యాస విధానం, ఒక అపూర్వ విశేష సంప్రదాయం ఈయనకు గోచరించింది. ఒక్కొక్క గీత పోవడంలో ఒక్కొక్క భావం విలాసంగా వుండకపోవడం ఈయన హృదయం గమనించగలిగాడు. చిత్రంచగల వారి నేర్పు ఈయనను ముగ్ధుని చేసింది. చిత్రరచనకు వారు యోగ్యమైనగా స్వీకరించిన వస్తువులు, పొంకమైన అతిరమ్యం. చిత్రాలలో ప్రదర్శించబడిన రంగుల మిశ్రమం అనేకంగా ఆకర్షించింది. అందుచేతనే ఈ ఎడిషనుల నమ్మిటిని ఈయన ఎక్కువగా అభిమానించేవాడు. గరిమా కూడా 1888 లో ఆర్ల్స్‌ను చేరిన పిమ్మట ఈయన చిన్న రంగు కలంతో చిత్రాలను గీయడం ప్రారంభించాడు.

ఆర్ల్స్‌లో ఈయన ఎంతో నిశితమైన కళాజీవి రాసిన కలిపాదిని చెప్పవలసివుంది. ఇక్కడే తన దారాలు పొందవలెనన్నుకుంటూ వేగంగా ఈయన చిత్రాలను వ్రాసుకుంటూ పోయాడు. అయినా, ఈయన ఇక్కడ రచించిన చిత్రాలను ఇవ్వడానికి రచించివుంచలేదు.

ఈయన వస్తువైశిష్ట్యం విషయంలో ఎంతగా ఆలోచించాడో రేఖా చిత్రరచనలో కూడా అంతగా శ్రద్ధవహించాడు. ఎవరూ వస్తు చిత్రణలో, నెరవేర్చ కొన్ని సూచనలను ఈయన రేఖా చిత్రవిన్యాసంలో ఎంతో యోగించేవాడు. తాను గీసిన చిత్రాల నన్నింటిని కట్టలుగా కట్టి తన సోదరునకు ఏమోను పంపించేవాడు. తరచు ఈయన వంపే అంతంత పెద్దపెద్దపలకలను చూసి పోస్టల్ ఉద్యోగులు విసుక్కొనేవారుకూడా.

అవసరమైనంతకంటే ఈయన ఎంత వేగంగా చిత్రాలను గీసేవాడో ఉక్కుగా బోధపడుతుంది.

ఈయన కాగితాలమీద రేఖా చిత్రాలను గ్రాసినంత వేగంగాను, లావుగాను కాన్వాస్‌పై ఎన్ని చిత్రాలనుకూడా రూపొందించగలిగారు. ఎముద్దుకు సూర్య బింబం గాంభీర్యం, తన్యత ఉండేలా కాగితంలో కానవచ్చే వాటిలో, తరంగిత ఉంగా ద్యోతకమయే నాగేటిచాలులు, గడ్డిమైదానాలు, పంట ఎంతచేలలో ప్రదర్శిత మయే వంపుల — వీటి అన్నింటిలో ఈయన ప్రకృతి ఆరాధనా తత్త్వం, సృష్టివైచిత్ర్యం ప్రస్ఫుట మాయింది.

ఈయన రేఖాచిత్రాలను మూడు తరగతులుగా విభజించవచ్చు ఒకటి, పారిస్‌లో ఈయన రచించిన దక్, పెన్సిల్ చిత్రాలు. రెండు, మధ్య కాలంలో పారిస్‌లో రచించిన వర్ణచిత్రాలు. మూడు ఆర్ల్స్‌లో కలంతో రచించిన చిత్రాలు. అయితే, రాను రాను ముఖ్యంగా సెయింట్ రెమీలో ఈయన పెన్సిల్‌నే ఎక్కువ విరివిగా ఉపయోగించాడు.

వాన్‌గాగ్ తన చిత్రరచనకు స్వీకరించదగిన యోగ్యవస్తువు లేమిటో ఆదిలోనే నిర్ణయించుకున్నాడు. ఈయన రైతు జీవితంపై మక్కువ ఎక్కువ. అటుపిమ్మట డచ్‌వారికి సహజంగా ప్రీతికరమైన ప్రకృతి సౌందర్యచిత్రణ. విశ్వ రంగావుండే కట్టడాలు, శిల్పాలు మున్నగువాటిపై కూడా ఈయనకు అభిమానం లేకపోలేదు. ఆర్ల్స్‌కు వెళ్ళినప్పటినుంచి ఈయన తన విన్యాసానికి పంపించిన తన గృహం, వడిలల్లు, మొక్కలు మున్నగు వాటిపై తన దృష్టిని విశేషంగా కేంద్రీకరించాడు. ఇది కాక, వంతెనలు, వీధులు, విద్యాలయాలు, ఉద్యానవనాలు మున్నగునవి కూడా ఈయన చిత్రాలలో ప్రముఖ స్థానం ఆక్రమించుకొన్నవి.

ఈ వ్యాసంలో ప్రకటించబడుతున్న చిత్రాలు ఆయన రచనా వైదగ్ధ్యాన్ని స్థూలంగా తెలుసుకోడానికి మాత్రమే ఉపకరిస్తాయి.



ఒక పల్లెటూరి రమణీయ దృశ్యం



శె సెయింట్స్—మారిజ్ వద్ద సముద్రతరంగాలపై తేలియాడుచున్న నావలు



ఆర్ల్స్‌లో వాన్‌గాగ్ నివసించిన గృహం



పంటచేను—వర్షంకురిసి వెలిసిన పిమ్మట



ఉన్న పొలం: వాన్ గాగ్ చిత్రణ నైపుణ్యం దీనిలో స్పష్టంగా కానవస్తుంది

గ్రామీణ జీవితం

చక్కని చిత్రాలకు బహుమానాలు యివ్వడానికి ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం

క్రొత్త ఢిల్లీ, ఆగస్టు 6—

గ్రామీణ జీవితాన్ని చక్కగా చిత్రించగల పదిమిదిమంది యువకులైన (30 ఏండ్ల లోపు) చిత్రకారులకు తలకొక 2,500 రూపాయలు బహూకరించడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది. ఈ పోటీలో పాల్గొనదలచిన చిత్రకారులు మూడు మాసాలు గ్రామసీమలలో నివసించిన పిమ్మట చిత్రరచనను ప్రారంభించవలసి వుంటుంది.

ఆ 16 వ తేదీలోగా తమ చిత్రాలను తెప్పించి విద్యాశాఖ కార్యదర్శికి పంపితే, వారిలో పోటీలో పాల్గొనేవారు ఎన్నుకొనబడు తారు.

భద్రతా సంఘంలో ఇండియా సభ్యత్వం

లేక్‌సక్సెస్‌వర్గాల ఊహాగానం

లేక్ సక్సెస్, ఆగస్టు 5—

మిత్రరాజ్యసమితి తాలూకు భద్రతా సంఘం సభ్యత్వానికి జనరల్ అసెంబ్లీలో జరుగు ఎన్నికల పరిణామంగా ఏ దేశాలకు సభ్యత్వం సిద్ధించగలదనే విషయాన్ని గురించి యిక్కడివర్గాలు అత్యంత శ్రద్ధగా పరిశీలిస్తున్నవి.

ఢిల్లీ నుంచి అధికారికంగా ఏ విషయం తెలియనప్పటికీ, భద్రతాసంఘ సభ్యత్వానికి జరుగు ఎన్నికలలో ఇండియా తప్పక పోటీ చేయగలదని వీరు భావిస్తున్నారు.

సావర్కార్ ఆశయం

రాజేన్‌బాబుకు తంతి

బొంబాయి, ఆగస్టు 5—

మహరాష్ట్రానికి "రాష్ట్ర" అని పేరుపెట్టడానికి దేవనాగరిలిపిలో హిందీని జాతీయభాషగా నిర్ణయించాలని కోరుతూ రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు రాజేన్‌బాబుకు వి. డి. సావర్కార్ నేడొక తంతి పంపారు.

బౌద్ధమత గ్రంథాలు

నయామీరిపిలో రచించబడ్డ 'త్రిపిటక' అనే బౌద్ధమత గ్రంథాలను తాండి ఎమీవలంలో వున్న మహిలిన్నాలోని ఒక దేవాలయానికి బహూకరించడం నిమిత్తం బౌద్ధభిక్షులిద్దరు నయాంనుంచి సింహళానికి తీసుకువచ్చారు. మని విన్నా దేవాలయానికి ఈ గ్రంథాలు రాజబహుమానం ఈ ఆలయానికి పెద్ద గ్రంథాలయ మున్నది.

ఆంగ్లో-పాకిస్తాన్ స్టర్లింగ్ ఒడంబడిక

లండన్, ఆగస్టు 5—

1949-50 సంవత్సరానికి స్టర్లింగ్ నిల్వల విడుదల విషయమై నేడు ఆంగ్లో-పాకిస్తాన్ ఒడంబడికపై సంతకాలు జరిగినవి.

సుందరీబాయ్ లక్సు టాయ్‌లెట్ సబ్బులోని క్రొత్త పరిమళమంటే మిక్కిలి ఇష్టపడే సినీమా తారలలో మరియొకతె



సినిమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

LTB 209-179 TL

భాషాసమస్యలు

☆ ☆ తెలుగుపై దాని పరిసర దేశీయభాషల ప్రభావం ☆ ☆

ఆంధ్రదేశంలో ఒకనాడు ఆంధ్రేతరులైన కొన్ని జాతులవారు—నేరు కన్నడులని, తమిళులని, మలయాళీలని వ్యవహరింపబడుతున్న వారు—నివసించినారని, వారి భాషలనుంచి కూడా కొన్ని పదాలు ఆంధ్రంలో చేరినవని సకారణంగా వివరిస్తూ, బౌద్ధం క్షీణించడంతోపాటు పాత పోయినా, సరిగా అదే కాలంలో ప్రాకృతానికి ప్రాధాన్యం తగ్గిపోయి, సంస్కృతానికి అగ్రస్థానం ఎలా సంభవించిందో ఈ వ్యాసంలో శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు వ్రాశారు.

శ్రీ
మల్లంపల్లి సోమశేఖరశర్మ

ఆంధ్రదేశంలో ఆంధ్రేతరులైన తెగలవారు దేశీయులు కొందరుండేవారని, వారి భాష ఆంధ్రభాషకు భిన్నంగా ఉండదనే విషయం మనదేశంలోని ప్రాకృత శాసనాలలో కానవచ్చే ఊళ్ళపేర్లను ఎరిశీలిస్తే తెలుస్తుంది.

ఆంధ్రేతరులయిన దేశీయులు ఇప్పుడు మనం కన్నడములని, తమిళములని, మలయాళమని అంటున్న దేశాలలో ఉంటూవచ్చిన ఆదిమకాలం వారితో సజాతీయులని, వారందరూ ఒకానొక ప్పుడు ఒకటేభాష మాట్లాడేవారని. వీరందరి భాషావదజాలంలోను వరిసమానంగా కనబడే అనేక వదాలవల్ల నిర్ధారించవచ్చును.

తమిళములోని "కుదై" వదము మన భాషలోని "గొడుగు"కు వరిసమానమైనది; "కుదై" వదమే మన భాషలోనికి గొడుగురూపం ధరించి ప్రవేశించింది. తమిళంలో "అడు" మన 'ఏడు'; "అదుం" మన "ఏండు" ఇట్లా స్వల్పభేదముతో ఒకటే అర్థముగల మాటలను తమిళంలో నుంచి మన భాషలోనుంచి ఎన్నిటినయినా చూపవచ్చును.

ఈ విధంగా మన భాషలోని వదాలలో సరిపోలిన, వరిసమానమయిన అర్థముగల సమాన వదాలను ఒక్క తమిళములోనుంచే కాక కన్నడంలో నుంచి, మలయాళంలోనుంచి కూడా అనేకము ఉదహరించవచ్చును.

మన భాషలోను, తమిళము, కన్నడము, మలయాళము భాషలలోను కొద్దిపాటి రూపభేదముతో ఇన్ని సమానపదాలు ఉన్నవంటే వీటిని మాట్లాడే తెగలవారు, దేశీయులు ఒకప్పుడుండేవారనీ వారందరిది ఆర్యభాషలకు భిన్నమయిన ఒక ప్రత్యేక భాషాకుటుంబమనీ, వీరు కాలక్రమాన ఉత్తర దేశాగతులైన ఆర్యజాతులవారిలో కలిసిపోయినమీదట వారివలెనె వారి భాషకూడా ఆర్యజాతిభాషలో కలిసిపోయిందనీ చెప్పవచ్చును.

దేశీయులయిన అట్టి తెగలవారు మాటాడే ఒక ప్రత్యేక భాషాకుటుంబము ఉండేదనే విషయాన్ని మనకు వట్టియిచ్చేవి వదుగుపేరులుగా ఆర్యభాషా కుటుంబానికి చెందిన సంస్కృత, ప్రాకృతములలోను, తత్సము భాషలలోను కలిసిపోయి, కమ్మి క్రమముగా ఇట్టి దేశ్యపదములే ఇట్టి దేశ్యపదములను అన్నిటిని విడదీసి, వాటివల్ల ఆగిమ దేశీయుల వర్యత ఎట్టిదిగా ఉండివుండవచ్చునో విమర్శించవచ్చునుకూడాను.

ఆర్యభాషా కుటుంబానికి భిన్నమయిన ఆదిమ దేశ్యభాషాకుటుంబానికి ద్రావిడభాషా కుటుంబమని భాషా శాస్త్రజ్ఞులు పేరు పెట్టారు. ద్రావిడమని ఆభాషా కుటుంబానికి ఎందుకు పేరు పెట్టారో ఆపేరు దానికి ఉచితమయింది అగునో కాదో ఇక్కడ చర్చించడం అనవసరం ఏదో ఒక పేరుతో వ్యవహరించడం అవసరం గనుక ప్రస్తుతం దానిని మనం ద్రావిడభాషా కుటుంబ వ్యవహరిద్దాము.

ఈ కుటుంబానికి చెందిన భాషలు ఆర్యభాషా కుటుంబంలోని భాషల లక్షణాలకు భిన్నములయిన లక్షణాలుగల భాషలనడానికి మాత్రం సందేహం లేదు

ద్రావిడభాషా కుటుంబానికి చెందిన భాషలలోని మాటలు విచిత్రంగా ఉంటవి. వీనిలోని మూలపదం సాధారణంగా ఏకాక్షరాత్మకం (ఒక్క అక్షరంతో కూడినది) లేదా ద్వ్యక్షరాత్మకం (రెండక్షరాలతో కూడినది). గా ఉంటుంది ఆ మూలపదానికి వేరువేరు ప్రత్యయాలు చేరిస్తే వేటవేరర్థాల మాటలు ఏర్పడుతవి. "కాడు", "పోడు", "నేడు", "గడి", గురి, "మడి," "ఒడి", "నడి", ఒడి, కల, వెల, మెల, గెల—ఈ మాటలలో డు, డి, ల లు సహాయక ప్రత్యయాలు మిగిలిన మూలపదం ఏకాక్షరాత్మకము కా, పో, గో, గ, గు, మ, ఒ ప, వ, క, మె, వె, గె,—ఇవి మూలపదములు. అన్ను, మిన్ను, మన్ను, కోయు, కాయు, వేయు, మేయు, వేయు—ఈ విధంగా ఎన్ని ఉదాహరణలు ఇయ్యవచ్చును దేశమంలోని ఈ మాటలనా ప్రత్యేకార్థము వాదించడం కష్టం.

పైనిచ్చిన ఈ ఉదాహరణం ననుసరించి మూలప్రత్యయములుగా ఉండే పదాలను ఒకదానితో ఒకటి కాని, వేరువేరు సహాయక ప్రత్యయాలతో కాని చేరిస్తే వేరువేరర్థ మిచ్చేమాట లేర్పడడం, మూలప్రత్యయాలు సాధారణంగా ఒకటి రెండక్షరాలవిగానే ఉండడం దేశవాళం, అందే ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన భాషల ప్రధాన లక్షణమని తేలుతుంది.

పై లక్షణానికి సరిపడ ఊళ్ళపేరులు మనకు ప్రాకృత భాషాశాసనాలలో కనబడినట్లయితే అట్టి లక్షణాలుగల భాష మాటాడే దేశీయులు ఆర్యేతరులదాంలో ఉండిఉండాలని ప్రాయికంగా ఆ పేర్లుకలవూళ్ళలో ఆయా తెగలవారు నివసిస్తూ వచ్చినారని అవి ఆదిమ ఆదివాసులయింద్దని వచ్చునని నిర్ధారించడం సాధ్యం కాకపోదు

ఇటువంటి వూళ్ళపేరులు ప్రాకృత శాసనాలలో అదికంగాకాక ఒకటి రెండు కనబడినా ఆర్యేతరులైన ఆంధ్రజాతివారి జనపదంలో దేశీయులయిన భిన్న తెగలవారూ, ఆర్యభాషా సంప్రదాయానికి భిన్నమయిన భాషా సంప్రదాయం గల వారు ఉండేవారన్న విషయం ఎన్వారణ అవుతుంది

ఈ క్రింద పొందుపరిచిన ఊళ్ళపేర్లు మన దేశంలోని ప్రాకృతభాషా శాసనాలలోనుంచి తీసినవే చూడండి.

కుటుకూరు, పాలూరు, కోడమూరు, కంగూరు, ఏలూరు, కూడూరు, కవురూరు, హిరలూరు, కావూరు, పొంటూరు.

ఈ పై పదాలకు పదవిభాగమెట్లో, పైవిచ్చిన పేర్లలోని మూలపదమేదో, అమూల పదానికి అర్థమేదో,ఇవేమీ మనకు తెలియవు.

ప్రాకృత శాసనములలోని గ్రామ నామాలను మాత్రమే కాదు. సంస్కృత శాసనములలోని గ్రామనామాలను పరిశీలించినా ఈ విషయం ఇక్కడ ఆర్యేతర జాతివారికి భిన్నమయిన తెగలవాడుండేవారనే విషయం వ్యక్తమవుతుంది.

ప్రాకృత శాసనాల తరువాతిది సంస్కృత శాసనకాలం దక్షిణ హిందూదేశంలో ప్రాకృతం కొంతకాలంవరకు ప్రచారభాషగా సాగిన తరువాత దాని స్థానం సంస్కృతం ఆక్రమించింది. ప్రాకృతం ప్రచారభాషగా అంతరిస్తూ వచ్చిన కాలంలోనే బౌద్ధమతంకూడా క్షీణదశ పొందింది. ఈ రెండూ కాకతాళీయంగా ఒకదాని కొకటి సరిపోయినా బౌద్ధమతం అంతరించింది గనుక దానితోపాటు ప్రాకృత భాష ప్రాధాన్యం తగ్గిందనడమంత్రం వరికాదు ఎందుచేతనంటే, ప్రాకృతం ప్రచారభాషగా అంతరించేనాటికే బౌద్ధం ఎన్నో మార్పులు పొందింది బౌద్ధులు కూడా సంస్కృతాన్ని అభిమానించి ఆదరిస్తూవచ్చారు. అందువల్ల ప్రాకృతం ప్రాధాన్యం తగ్గడం బౌద్ధమతం క్షీణించినందువల్ల కాదని చెప్పవచ్చును

క్రీస్తుశకం మూడవ శతాబ్ది చివరినుంచి ఉత్తర హిందూస్థానంలో నయితం ప్రాకృతం ప్రచారం అడగిపోయి సంస్కృతం కోటాను వేసింది. ధారనీయులయిన గుప్తవంశ మహారాజులే కాకుండా దేశాంతరాలనుంచి వచ్చి మన హిందూదేశంలో స్థిరపడి రాజ్యాలు కల్పించుకొని రాజ్యాలు నిర్మించిన శక, పహ్లవ రాజులు కూడా సంస్కృత కవులను, సంస్కృత భాషా పండితులకు ఆశ్రయమిచ్చి వారిని పోషించారు. ఆనాడు ఉత్తర హిందూస్థానాన్ని పరిపాలించిన గుప్తసామ్రాట్టుల నమున రించి దేశీయులయిన ఇతర భూపతులూ, విదేశాగ నృపతులూ కూడా సంస్కృతమును ఆదరించవట్టు కనబడుతుంది సంస్కృత భాషను ప్రాచీన వైదిక సంస్కృతిని పునరుజ్జీవింప జేయుటకు ప్రయత్నం ఉత్తర హిందూస్థానంలోనే గుప్త వంశ మహారాజుల నాయకత్వంక్రింద సాగింది

దీనికి కారణం ఏమంటే గుప్తులనాటికి ఉత్తర హిందూస్థానంఅంతా విదేశాగతులైన అన్యజాతుల వారి దండయాత్రలవల్ల చిందరవందరై, అది వరకున్న రాజకీయ, సాంఘిక వ్యవస్థలన్నీ శిథిలమై వారి శిథిలములు వాయువని సాంఘికం గాను, మతవిషయకంగాను బౌద్ధాచార్యులు నాయకత్వం వహించి, ముక్కి వ్యవస్థను చక్కదిద్ది దేశీయులైన ఆపుల విశ్వాసాన్ని చూరగొనలేక పోయినారు బౌద్ధం ఆనాటికి దానిలో ప్రవేశించిన అనేక వివరీత ఆచార, వ్యవహారాలవల్ల సామాన్యజనుల విశ్వాసాన్ని కోల్పోయింది ఇక దేశం చిన్నచిన్న రాజ్యాల అధిపతులు ప్రభా సామ్యులు, బలవన్నాక్రమోపేతులు కాకపోవడం వల్ల క్రమంగా దేశంలో పెంపొందుతూవున్న అరాజకాన్ని అరికట్టడానికి సమర్థులు కాలేకపోయినారు

ఇట్టి పరిస్థితులలోనే గుప్తవంశజులఅధికారపు కత్తెం చేతబట్టి రాజ్యరథ చోదకులయినారు ఈ కాలంలో వేదవేదాంగవిదులయిన బ్రాహ్మణులును, ధర్మ సంరక్షకులయిన మహారాజులును, ఏకీభవించి మూ సహకరించి, సాంఘిక, రాజకీయ వ్యవస్థలను పునర్నిర్మించడానికి నడుం బిగించి, ప్రాచీన వైదిక సంస్కృతిని అప్పటి పరిస్థితులకు తగినట్లు సంస్కరించి దానిని నవ్యవిధాకంగా తెలియజేయు నాయకత్వం మహారాజులవి, బ్రాహ్మణుల విద్యావైశద్యము, బుద్ధి ప్రాభవము, ప్రజ్ఞాపాటవము, సంస్కారబలము—అన్నీ మహారాజులకు అండ. ఈవిధంగా మహారాజులు, బ్రాహ్మణులు ఉభయులు చేరుతూ చేతులు కలిపి, శిథిలమై కూలిపోతున్న ప్రాచీన భారతీయ వ్యవస్థకు క్రొత్త ఊపు ఇచ్చి జీవంపోసి, ఇప్పటి ఎరిభాషలో ఒక విధమయిన జాతీయ పునర్నిర్మాణానికి కారకులైనారు.

ఆనాటిది అపూర్వ మహోద్యమము. అంతా ప్రాచీనమే. కాని ఇప్పుడు క్రొత్త తీర్పువల్ల అంతా నవ్యనూతనమే; ఆదర్శములు కొత్త, లక్ష్యములు కొత్త; రాజ్యాల చరిత్రము క్రొత్త; నూతన దర్శ దృక్పథంతో ప్రతిదానిని సంస్కరించవగా అంతా క్రొత్తగానే కనబడింది; దేశానికి క్రొత్తపెరుగు వచ్చింది సూతనంగా వికసించినట్లైన పూరాతన సూతన ఆదర్శ, ఉన్మేషయు నూతనకళలోనవని ప్రాచీన భారతీయ విజ్ఞానము అంతవరకు దేశంలో చిల్లాచెదరుగా ఉన్నది ఏకాకారంలో సంచిత మయింది అది భారతీయ విజ్ఞానకోశముగా ఆయురున్న చిరస్థాయి విజ్ఞానకోశమయి భారతీయ సంస్కృతికి పునాదులయినవి

గుప్తులకాలం మహోన్నతాన్ని అవతరించిన సామ్రాజ్యంలో ఆయుర్దాయమైన ఈ ప్రయత్నము దాని

బస్తర్ సంస్థానం చరిత్ర
పదహారణాల ఆంధ్ర ప్రాంతం

సర్దార్
శ్రీపాద వెంకటేశ్వర్లు

దక్షిణ బస్తరు ఏ పి లోని దాండా జిల్లా అంతా ఆంధ్రులదే అని, భాషాసంబంధం ఇట్టి, తరిగ్రాదారాంటట్టి, కాకతీయవంశంవారు, నాగవంశంవారు ఈ రాజ్యాన్ని పరిపాలించారని సందేహానికి అవకాశంలేకుండా చెప్పవచ్చు.

(1) క్రీస్తుశకం 28-6-1061 నాటి తెలుగు శిలా శాసనమే దంతవాడలో మున్నది ఇంతకు పూర్వపు శిలా శాసనాల వివరములు ఇవి —

(2) బారసూర్ లో "జగదేక భూషణదేవ వారి కాలంలో ఒక శిలాశాసనం తెలుగులోకలదు

(3) "పోతనార్" లో తెలుగుశాసనం "జగదేకభూషణ" వారికాలంలో నైగాపనందు స్థాపించారు

(4) "సోమేశ్వరదేవ" వారి భార్య అయిన గంగామహాదేవిగారిచే దాతుముకమైన శిలా శాసనం స్థాపించబడింది ఇప్పుడు ఈ తెలుగు శాసనం నాగపూరు మ్యూజియమ్ లోవున్నది

(5) "సోమేశ్వరదేవ" వారికాలంలో గాడియం లో క్రీస్తుశకం 1037 నాటి తెలుగుశాసనం కలదు

(6) "దంతివాడ" లో 13-6-1274 నాటి ఒక స్తంభం, శిలాశాసనం తెలుగులిపిలో కలవు

(7) జగదల్ పూర్ కు ఎనిమిదిమైళ్ళ దూరంలో వున్న "ఎర్రకోట, గ్రామం" "నృపతి భూషణదేవ" అనే వారి కాలంలో తెలుగులో దుదిరోద్గారి సంవత్సరం లక్ష్మీవారం వెన్నెలరాత్రి నాటి (25-4-1023) శిలాశాసనం ఉన్నది. ఇంకా అనేక శిలాశాసనాలు అక్కడక్కడ ఉన్నవి

ఈ బస్తరు పరిపాలించిన ప్రముఖుల వంశావళి వల తెలుగురాజులు దీనిని ఎరిపాలించినట్లు రుజువు కాగలదు

బస్తరు పరిపాలించిన రాజులు, కాకతీయ వంశజులకు పూర్వపువారి వంశావళి జాబితా —

(1) క్రీస్తుశకం 1028, నృపతి భూషణ
(2) ,, 1060, జగదేక భూషణ.
(3) ,, 1097, సోమేశ్వర దేవ
(4) ,, 1111, కన్నరదేవ
(5) ,, 1218, జగదేక భూషణ—నరసింహదేవ.
(6) ,, 1247, కన్నరదేవ.
(7) ,, 1342, హరిశ్చంద్రదేవ.

కాకతీయ వంశంవారు బస్తరు పరిపాలించిన వంశావళి:—

(1) ప్రతాపరుద్రుడు, వరంగల్ నుంచి వచ్చాడు. (2) ప్రతాపరుద్రుని తమ్ముడు అన్నమరాజు (3) హమిరదేవ. (4) భైరవదేవ, (5) పురుషోత్తమదేవ, (6) జయసింహదేవ, (7) నరసింహదేవ, (8) జగదీశరాయదేవ, (9) వీరనారాయణదేవ, (10) వీరసింహదేవ, (11) దిక్పాలదేవ, (12) రాజపాలదేవ, (13) దలపతి దేవ, (14) దర్యాదేవ, (క్రీస్తుశకం 1763) (15) మహిపతిదేవ, (16) భూపాలదేవ, (17) భైరవ దేవ, (18) రుద్రప్రతాపదేవ, (19) ప్రఫుల్లకుమారి, మహారాణి ప్రఫుల్లకుమారి దేవి ఈమె ఇంగ్లండులో 1936 ఫిబ్రవరి 28 వ తేదీన మరణించింది (20) ప్రవీర్ భంజిదేవ మహారాజు ప్రవీరచంద్ర భంజదేవ

ఇప్పటివరకూ ఈ వంశంవారు బస్తరు రాజ్యాన్ని పరిపాలిస్తూ వచ్చారు. 1913 జనవరి ఒకటవ తేదీని ఈ సంస్థానం పరిపాలన సి పి కి అప్పగించబడింది 10-7-1947 తేదీన ప్రవీరచంద్ర భంజ్ దేవరకు పట్టాభిషేకం జరిగింది కేవలం బిరుదుకు.

బస్తరు చరిత్ర

బస్తరు దక్షిణ బస్తరని, ఉత్తర బస్తరని విభజింపబడియున్నవి దక్షిణబస్తరు ఆరు తాలూకాలుగా విభజింపబడింది

దక్షిణ బస్తరు

తాలూకా పేర్లు	గ్రామాలసంఖ్య	జనాభా
(1) బీజపూరు	159	26,063
(2) కొంటా	186	18,766
(3) భూపాలపట్నం (జమీందారీ)	198	21,660
(4) కుర్రా (జమీందారీ)	128	47,861
(5) దంతవాడ	159	89,303
(6) కుటు (జమీందారీ)	444	19,761
	12,4	2,24,560
దాండాజిల్లా తెలుగు జనాభా		90,000
	మొత్తం	3,14,560

దక్షిణ బస్తరు, ఉత్తర ఎరిహద్దు-ఇంద్రావతి, దక్షిణం, గోదావరినదిలో చెయూవున్న శబరి నది:— తూర్పు—జయపూరు (ఒరిస్సా) సంస్థానం, పశ్చిమం; సి. పి. (రాయపూర్ నకు మార్గం.)

దక్షిణ బస్తరులో మోకాసాదారు జమీందార్లు, తెలుగువారే ఈ ప్రదేశమంతా ఎక్కడ చూచినా తెలుగువారే కొండజాతివారుకూడా తెలుగే మాట్లాడుతారు ఈ ప్రదేశం యావత్తు ముఖ్యపట్నం బస్తరు, దీనినే 'జగదల్ పూర్' కూడా అంటారు, ఈ జగదల్ పూర్, కోరాపుట్టి జిల్లా జయపూర్ కు 52 మైళ్ళదూరంవున్నది జయపూర్ సరిహద్దుకు పదకొండుమైళ్ళ దూరంలోనే బస్తరు.

ఈ ప్రదేశాల మిక్కిలి అడవులున్నవి ఈ అడవుల మిక్కిలి కలప, తెలుగు అడవి దినుసులు, కలిసినదిమినుగా, గోదావరినదికి పశ్చిమంగా రాజమహేంద్రం వస్తుంది ఈ ప్రాంతాలలో రాజభాష తెలుగు వర్తకము, కంట్రాక్టు, సంస్థానం తరువున తెలుగువారే సంస్థానం కచేరీలోని ముఖ్యమయిన ఉద్యోగులు తెలుగువారే — ఈ వంశపురాజులు యావన్మందికి తెలుగువారియందే మిక్కిలి విశ్వాసం. ఇప్పటి మహారాజా ఈ ప్రాంతాలలో తెలుగు ప్రాథమిక పాఠశాలలను స్థాపించారు. ఈ పాఠశాలకు ఇన్స్పెక్టర్ గారు తెలుగువారే. మహారాజా దర్బారుహాలు ఎదుట గోడపై తెలుగు లిపితో, దక్షిణ రాష్ట్ర ఉత్సవంలో వున్నవి దర్బారుహాల్ లో వైనవిచరించిన మహారాజుల చిత్రపటములున్నవి ఈ మహారాజా తాను తెలుగు వంశస్థుడనని, తాను తెలుగువాడనని, తన కిరీటమందున్న ప్రతి నెమలి ఈకలో తెలుగు వెలుగునని చెప్పుకుంటున్నాడు

దక్షిణ బస్తరును, ముఖ్య ఎరగాలకు ఎరి అయిన రోడ్లు లేవు ... [illegible]

(మిగతా 10వ పేజీలో)

జులై 12 వ తేదీన బొంబాయి సమీపంలో డచ్ విమానం కూలిపోవడంవల్ల మరణించిన అమెరికన్ పత్రికా రచయితలలో కొందరిని ఈ చిత్రంలో చూడవచ్చు. జోగ్జకార్తా సుల్తాన్‌ను జూన్‌లో వీరు ఇంటర్వ్యూ చేసిన సందర్భంలో ఈ ఫోటో తీయబడింది. చికాగో డైలీ, టైమ్, క్రిస్టియన్ సైన్స్‌మోనిటార్ పత్రికల ప్రతినిధులు ఈ చిత్రంలో కలరు

బాటా పాదరక్షలలోమేటి
బాటా పాదరక్షలకవే సాటి!
బాటా షూస్ కంపెనీ
బాటానగర్, ఆంధ్ర

(Yanmar & Daihatsu Engines)
యాన్‌మర్ అండ్ డైహట్సూ ఇంజనులు
సిద్ధముగా నున్నవి
దినేషనల్ ఇంజనీరింగు కో.,
మద్రాసు-1
పి బి నెం 1616 . . టెలిఫోను 55188

సెరాజీ సిమెంటు వర్క్సు
రామానగరం-విజయవాడ
వాయిపులు, దేవతా విగ్రహములు, దీపములు, కిటికీలు వగైరా యిస్తకు, వ్యవసాయదారులకు కావలసిన సిమెంటుతో తయారుచేయబడునయినవన్నియు సిద్ధముగా దొరకును.

ప్రకటన

గ్రామకరణము, మునసబ్, సర్వే ఎరీక్ష పుస్తకము తెప్పించుకొనువారు ఈ క్రింది చిరునామాకే ఆర్డర్లు పంపవలెను. నా పేరిట గుంటూరుకు వ్రాయకూడదు కాలేజి ... (S/o Late Lakshminarasimham) ... గుంటూరు జిల్లా

"ఆంధ్రప్రభ"
భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సంచిక
32 పేజీలతో-అనేక చిత్రాలతో
ప్రముఖుల వ్యాసాలతో
వెలువడనున్నది
వెల: పావలా
మీ ప్రతి విషయమై ముందుగానే జాగ్రత్తపడండి

మీ సామాన్లు క్షేమంగా రవానా అవటానికి

ప్రార్థనతో



పనిలేదు.

"భరణిప్రజ లూహచేసెకి దానికన్న
పెక్కు విషయాల ప్రార్థిన చక్కబరచు."

టెనిసన్ మహాకవి పై విధంగా వ్రాసినప్పుడు, రైలుమీద పంపేసామాన్లు భద్రంగా రవానా అవటమున్న విషయం నిశ్చయంగా అతని మనసులో ఉండియుండదు రైలుమీద పంపే సామాన్లు చేరవలసినవారికి సరైన వేళకు సరైనస్థితిలో నిశ్చయంగా చేరాలంటే అది సామాన్యాలంచే కాదు, ప్యాక్ లేబిల్, మార్కు శ్రద్ధతీసికొనడంవల్ల సాధ్యపడుతుంది.

మీ సామాన్లకు ప్యాక్ లేబిల్ మార్కు శ్రద్ధ ఇవ్వండి

భారత ప్రభుత్వ రైల్వేలచే ప్రకటించబడినది.

ఆంధ్రప్రభ "సీరియల్"

శ్రీ సంజీవనారాయణగారు కోరికపైన హేమప్రభ తన కథాంతాన్ని చెప్పడానికి సమ్మతించింది తల్లి బాల్యంలోనే గతించింది తండ్రి దేశాంతరాలకు పోయాడు. పినతల్లి పంచను కొన్నాళ్లు, మేనత్త ఇంట కొంతకాలం గడిపింది మేనత్త తన కొడుకుతో ఆమె పెళ్ళి కిష్టపడక యాత్రలకు వమోవృద్ధుని కట్టబెట్టింది లక్ష్మణ నరకయాతనను భరించలేక, కాపురం వదులుకొని, తిరిగి మేనత్త ఇంటికె పో నిర్ణయించుకొని, పొరుగింటి యువకుని తోడురాగా బయలుదేరింది. ఆ రాత్రి కథావిశేషమే ఈ తుది ఘట్టం.
—ఎడిటర్

ఆ రాత్రి నాకు నిద్రపట్టలేదు. నా మనస్సులో హేమప్రభ ఉదంతం పెద్దతుపాను లేపింది ఎప్పుడు ఆమె శేషచరిత్రను వింటామా అన్న కౌతుకంతో ఎదనిండిపోయింది. మరునాటి సాయంకాలం కొంటాలా వీధికివెళ్లాను 70వ నెంబరు మేడ తలుపుల వేసివున్నవి పరిస్థితి ఏమవుతుంటుందో అని ఒకసారి. ఒకవేళ నన్ను తప్పించుకొనడానికి తప్పు అడ్రసు చెప్పి వుండదు కదా అని మరొకసారి మనస్సుకు తట్టింది. వినోదానికి ఇది మరొక రిహార్సల్ అయితే బలేపేరి ఎదురై వుంటే దవనించింది.

అయితే అలా మనస్సువిప్పి మర్మం తెలుసుకొని తన చరిత్రను చెప్పడానికి సిద్ధపడిన వ్యక్తి అబద్ధమాడడం అసంభవమని తట్టింది

తెగువచేసి తలుపుతట్టాను. రెండు మూడు నిమిషాలకు ఒక పరిచారికవచ్చి తలుపు తెరిచింది.

"హేమప్రభ ఇల్లు ఇదేనా" అని అడిగాను.

"అవును ఇదే మీపేరు"

"అనంత నారాయణ చౌదరి"

వెంటనే చెబుతానని ఆమె మేడమీదికి వెళ్లింది

ఆమేడ-అవర్ణనీయం-అన్నీ చూసి హేమప్రభతో తొలినాటిరాత్రి అవసరమైతే సహాయం చెయ్యడానికి ప్రయత్నిస్తానని నేను అన్న మాటకు ఎంతో సిగ్గుపడ్డాను ఆ చూసి అర్థానలు నాతో మాట్లాడడంకూడా నా అదృష్టమే అయివుండాలని తోచింది

ఇంతలో హేమ దడదడ క్రిందికి దిగివచ్చి "అలస్యానికి క్షమించాలి పైకి రండి" అంది

ఆమెతో మేడమీదికి వెళ్లాను అగరు ధూప పరిమళం చూచి నేను విభ్రాంతుడనయ్యాను

నన్ను—కూర్చోపెట్టి— తను— అక్కడనే వున్న ఎలక్ట్రిక్ స్టౌమీద టీకాచి, బిస్కట్లుంచా ఒకప్లేటు ఒక కప్పుటీ తెచ్చి ముందుపెట్టి. ఒక ప్రక్కన కూర్చుంది

తలిరాతిరాత్రి ఆమె ముఖమండలంపై తోచిన దైన్య, విచార మేఘాలు తొలగిపోయి కించిత్ ప్రసన్నత తోచింది.

"ఎందుకు ఈ అకాస్య. నిమీద మీకింత దయ" అని అడిగింది

"దయా! అంతమాట అనకు హేమా! నిన్న రాత్రి నేను అన్నమాటలకు ఎంతో కించపడుతున్నాను నన్ను మన్నించవూ!"

"ఏమన్నారని మన్నించడానికి!"

"నీకైనంతవరకు సాయం చేస్తానని—"

"దానిలో తప్పేముంది దీనకష్ట ఏ స్త్రీకైనా శిక్షా పోరహా! ఇక్కడనే కూర్చుందామా!

ఏమయినా మీ మనసు వెళ్ళాలని వుంటే. కూడా రావడానికి నాకు అభ్యంతరం లేదు"

"అయితే హుగ్లీనదికి పోదాం" అంది

కారులో నా ప్రక్కనే ఆమెకూర్చుంది ఓ అరగంటలో హుగ్లీతీరం చేరుకున్నాము అక్కడ ఎంతో అందంగా ఎవ్వరూ లేనిచోట కూర్చున్నాం.

"హేమా. నేను వస్తానని అనుకోలేదన్నావా?"

"అహా! నాకు నిన్న రాత్రి ఇంటికివచ్చిన తర్వాత నిద్రపట్టలేదండీ. ఎంతసేపు మన సమావేశాన్ని గురించి ఆలోచనతో ఎడిపోయింది. మనిషిని ఎవరో కలచివేసినట్లయింది మీరు వచ్చేందుకు. వివరించడంకూడా ఎక్కడికైనా పోవాలా అనుకొన్నాను. కాని మీ మిమ్మల్ని మోసం చేయడమూ అనిపించింది. నా కథ మిగిలినభాగాన్ని వినడానికొనమే వచ్చారు, అవునా."

"కేవలం అందుకోసమే వచ్చానని ఒప్పుకోను. నిన్ను/మాడాలన్న కోరికకూడా అందులో వుంది అసలు ఉదయమే రావాలనుకున్నాను. కాని ఒకవేళ నీకు విసుగా వుంటుందేమో. రాత్రి అక్కడ/పాటలకు విస్మటం. ఇకలిగా వుంటుందేమోనని భయపడ్డాను చెప్పు ఆ తరువాతి సంగతి"

"దేవీపురం చేరేసరికి రాత్రి తొమ్మిది గంట అయింది మా మేనమామగారి ఇంటికి వెళ్లాను అప్పటికే వారు అంతా నిద్ర పోతున్నారు తలుపు తట్టగా తట్టగా మా మేనత్త వచ్చి తలుపు తెరచింది. నన్ను నా ప్రక్కనున్న ఆ యువకుణ్ణి చూసింది.

"ఇంత రాత్రివేళ ఎలావచ్చావు! ఆ అబ్బాయి ఎవరూ" అంది

"నేను జరిగినదంతా చెప్పి. ఆమె పాదాలపై బడి ఏడ్చాను.

"నన్ను ఇక్కడ వుండనీ అత్తా నేను నీ ఇంట దాసీనై బ్రతకగలను. ఆ నరక కూపంలో ఒక్క క్షణం వుండలేను" అన్నాను.

"అక్కడ వాళ్లతో చెప్పకుండా ఇలా లేచి వస్తే, మా వదువు ప్రతిష్ఠ మంట కలిసిపోదూ! పైగా అతడెవర్నో వెంటపెట్టుకు వస్తావూ! నువ్వు ఎవరితోనో లేచిపోయావనుకుంటారా. ఇక్కడను వద్దావనుకుంటారా. మీ మామయ్య ఊర్లోలేరు. నిన్ను నెత్తిన పెట్టుకోవడం — నీ మూలంగా మరింత అప్రతిష్ఠపాలు కావడం నాకు చేతకాదు సిగ్గుమాలినదానా. వెళ్లు. అక్కడికే పోయి. చేసిన తప్పును క్షమించమని వాళ్ల కాళ్ళపైన బడు ఇక్కడ— ఈ పరిస్థితిలో నిన్ను ఇంట్లోకి రానివ్వను" అని ఖచ్చితంగా చెప్పింది.

"ఈ రాత్రివేళ ఎక్కడకు పొమ్మంటావు అత్తా" అని జాలిగా అడిగాను.

ఎక్కడో! ఎక్కడనుంచి వచ్చావో అక్కడకే వెళ నాతో చెప్పవద్దా ఏమీ అని తలుపు గడియ వేసుకొంది.

ఓ పది నిముషాలపాటు అక్కడనేవుండి ఎంతో ప్రాధేయపూర్వకంగా అడిగాను ఆమె తలుపు తియ్యలేదు అక్కడనే అలా వీధిగా వింటూ చూస్తున్న ఆ యువకుడు ముందుకు వచ్చి చెయ్యిపట్టుకొని లేపి 'రా పోదాం, అన్నాడు

ఇద్దరమూ తిరిగి నావనెక్కి రాధాపురం వచ్చాం. నావలో ఆ యువకుడు నాకు దగ్గరగా కూర్చున్నాడు

'ప్రయాణం ఎక్కడికి!' అని ప్రశ్నించాను

"కలకత్తా" అన్నాడు

నేను అప్పుడు గ్రహించాను ఆ యువకుని మనస్సులోని అంతర్యం ఇన్ని రోజులనుంచి అతడు నా వంక ఏమో ఆశగా చూడ్డంలోని మర్మం నాకు బోధపడింది నాకు కొంత భయం కలిగింది

"పద్దు వచ్చుఫుంది నన్ను రాధాపురంమే తీసుకు వెళ్ళండి" అని బతిమాలాను

అతడు ఏరేవన్నాడు.

ప్రయాణం పొడుగున ఎన్నెన్నో మాటలూ ఆడాడు

నావ రాధాపురం చేరింది రేవులో అగగానే ఏవిదిన ఇంటికి నడిచాను అప్పటికి పన్నెండు గంటలయింది. ఆయువకుడు నాతోకూడా ఎప్పటి లాగే నీకలా వచ్చాడేగాని ఏమీ అనలేదు.

ఇల్లు చేరగానే తలుపు తట్టాను మా అత్తగారు తలుపుతెరిచి నన్ను చూసి నవ్వుతు కన్నెర్రచేస్తూ ఎముకున వెళ్ళావు కాలవరికి.! ఎక్కడనుంచి వచ్చావు! తిండి పెట్టింది! ఇంతసేపు ఎవరితో కులుకుతున్నావు!' అని బిగ్గరగా కేకలు వేయనారంభించారు ఇరుగుపొరుగు వారు అక్కడకువచ్చి నన్ను వింతగా ఏదో జంతువును చూసినట్లు చూడసాగారు

అంత కూడా ఆమెతో ఏకీభవించి "నువ్వు ఎవరివి దైర్యం చూసుకొని వెళ్ళావో. అక్కడకే వెళ్ళు. ఇకలకు ఈ ఇంట స్థానంలేదు అన్నారు

వారి అవమానవాక్యాలు వింటూ ఇక అక్కడ వుండలేకపోయాను ఆ క్షణంలో ప్రాణాన్ని అర్పించివుంటే ఎంత బాగవుండేది అనిపించింది

తిన్నగా బయటకు వచ్చాను ఆ యువకుడు ఈ దృశ్యాన్నంతా చూస్తూ ద్వారంవద్దనే నిలబడి వున్నాడు

'ఇక పోదాం ఎక్కడికైనా సరే ఏ నరకానికైనా సరే తీసుకుపొండి' అన్నాను

అతడు ముందు.నేను వెనక తిరిగి నడుస్తూ కాలువదగ్గరకు వెళ్ళాం. నావ సిద్ధంగా వుంది. నావ బయలుదేరింది ఆ నావలోనే నేను నిద్రపోయాను. తెల్లవారేసరికి కలకత్తా చేరుకున్నాం.

ఆ యువకుడు బాగా డబ్బున్నవాడు ఈ మేడనే అద్దెకు తీసుకొన్నాడు ఒక నెలరోజులు. నన్ను సుఖపెట్టాలని వచ్చేవాడుగా వున్నాడు

ఆ తర్వాత వ్యాపారం పనిమీద వెళ్ళిపోతానని బయలుదేరి వెళ్ళాడు. అతడు తిరిగి రాలేదు. ఒకసారి మూడువందల రూపాయలు. మరోసారి రెండువందల రూపాయలు పంపించాడు.

ఆ తర్వాత అడిగాను

ఇక నాకు గతిచేమార్గం లేకపోయింది పెద్ద త్రోవను పడిపోయాను కలకత్తాని ధనికులు.


న్యూ పూసాలో 35 ఏండ్లక్రితం సంస్థాపించబడిన భారత వ్యవసాయ పరిశోధన కేంద్రంలో భూమిని సారవంతం చేయడానికిగాను తగిన రసాయనికపదార్థాలను కనిపెట్టడానికి పరిశీలనలు సాగిస్తున్న భారతీయ విద్యార్థులు

క్షమించారుట. రాజా. నా సౌందర్యానికి దాసానుదాసులై నా పాదాలకడ లక్షోపలక్షలు ధనం ఎరిపించారు ఆ భాగ్యమే. ఈ సౌధాలు, ఈ అలంకరణ ఈ ఆర్భాటం తెచ్చిపెట్టాయి కాని. ఈ భాగ్యం నాకు సంతృప్తి నిచ్చిందా! తృప్తి నిచ్చిందా! లేదు ఇది నా ఆవేదనను మరింత దుస్సహం చేసింది అమ్మో! ఏ స్త్రీనో నుంచి ఎవ్వరు రక్షించలేకపోయినా భారతనారీ శిరోభూషణమైన నా శీలాన్ని నా మహాభాగ్యంగా ప్రాణపదంగా కాపాడుకోవలసిన మానాన్ని "ఓటి - లోకం దృష్టిలో" దరిద్ర హీనను చేసింది— నాకు ఇక ముక్తి ఎన్నటికి. ఈ నరకంనుంచి నాకు ఉద్ధరణ లేనేలేదా. ఈ పాపానికి నిష్కృతి లేదా! ఈ పాపానలం నుంచి బయటపడె మార్గం లేదా అని నాటికి నేటికి నేను ఏడవని రోజులేదు' అని హేమ ఆ మాటలకు బొటబొట కన్నీరు నా వక్షంపై పెట్టుకొని వెక్కి వెక్కి ఏడ్చింది

ఆ ఉద్రేకాన్ని ఆ ఆవేదనను, ఆ విషాదభావాన్ని చూసి నేను చలించిపోయాను నా మనస్సులో కూడా మహాసంక్షోభ రేగింది

"నిజంగా నన్ను మీరు ప్రేమిస్తున్నారా! నిజమా! ఇంతవరకు నాకవని కాబా నన్ను ప్రేమించగలరా! మీరు ఇదివరలో ఎందుకు నన్ను కలుసుకొనలేకపోయారు! ఆనాడే లోకానికి నేను ప్రంగిపోకుండా మిమ్ము నన్ను ఎందుకు ఉద్ధరించలేకపోయారు! ఇప్పుడు మీరు నన్ను ప్రేమించినప్పటికీ నేను మిమ్ము ప్రేమించలేను నా హృదయం ఎప్పుడో కలుషితమైపోయింది నా ఆత్మ ఏనాడో తన చైతన్యాన్ని పోగొట్టుకుంది. ఇక నేను మిగిలినది హృదయంలేని ఒక మానవాకృతి మాత్రమే రక్తమాంసమయమైన ఈ ఆకృతితో మిమ్మల్ని చూసా ప్రలోభపెట్టి. అక్క ఎందుకు పూనుకోలేను ఇప్పటికి చేసిన పాపమే చాలు'

ఆమె అన్న ప్రతిమాట — నా హృదయాంతరాళంలోనికి దూసుకుపోయింది ఆమె—ఆమెతో వారు నేను ఎంతసేపు వివరించినా మా చెప్పాను ఎందుకెంతనో నా జాగ్రదవస్థనే మరచిపోయాను. అది మరొక లోకంలావుంది మరొక ప్రపంచంలా వుంది హెచ్చరించలేదు నేను. హేమ మాత్రమే. ఒక చిన్నవి ఉద్యానవనం. ఎదుట కొంత ఆ కాలను ప్రక్కనే విలాసవిక. ఆ వేదికపై కూర్చుని. కొంతసేపటి ఇచ్చిన తాంబూలపు లను. ప్రయాణను రాదపేసి విన్నారా లను. ఆ చెట్లమంది వినే చల్లనిగాలిని అనుభవిస్తూ. ఎంతసేపున్నామో. ఎన్నినాళ్లు అక్కడి మల్లెలను. పలాశీలను తెచ్చి ఆమె నడచిన ఆ పాగు తాకలను వాడ చేశానో. ఎన్నిసార్లు ఆమె తెంచెదపులను ముద్దిడుకొని. ఆమె పాట ఆకు పాఠ వక్కాణించింది సరిక్క పంచలావిన్ని మరచిపోయానో చెప్పలేను యుగాయుగాలు కాలకదలక గడచిపోయిన ఆ మధుర స్వప్నాలు ఇంకా అలా ఎంతసేపు విహరించానో—

మోహన వ్యాళి కాల నివేదించింది రాత్రి పది గంటలు కార్మికులకు విలువు కాలోలు

ఏవేవో రహస్యాలను వాళ్ళు మిగులుతున్న ఉద్యానం కూడా ఆ పిలుపుకు ఉలికి పడ్డాము. వేరి గడియారం చూస్తే కదా తెల్లవారిపోతున్నది దానిది

భారమైన మనస్సుతో. మెల్లగా ఆమె పోదాం అంది

కారులో కూడా ఆమె మౌనం వీడదనిపించింది ఎంచి ఇంటిదగ్గర దిగిపోయి. 'జారీ—సెలవా' అంది

నేను ఏమంటా ఆమెతో ఇంకా కొంతసేపుండి పెద్దందుకొలిని పెంచాలని ఎంతో ఆశించాను కాని. ఆమె. 'సెలవు' అని ఒక్కటి అనేసి. లోనికి చక్కా పోయింది

ఆమె ఏమిటన్నదని నాకు తట్టింది. కనుకనే మౌనం అబ్బుర్లా నా పెట్టుకొని సెలవు అంది భావోద్రేకమైన మనస్సుతో ఇంటిపైపు మరలినాను

ఆరాత్రి తొలిరాత్రి కంటే పెయిరెట్లు ఎక్కువ బాధపడ్డాను ఆమె ఎవరో అపరిచిత. ఉభయులం బంధుత్వులంకాము. స్నేహితులమైనా కాము. తుదకు పరిచితులమైనా కాము మరి ఆమెకోసం ఇంత ఆవేదన ఎందుకో. ఇంత బాధ ఎందుకో. ఇంత వానుభూతి ఎందుకో తెలియదు.

ఏమైనప్పటికీ ఆమె జీవితాన్ని చక్కదిద్దాలి అనేకాను ఆమెను బాహాటంగా వివాహం చేసుకొంటాను. సంఘం నన్ను బహిష్కరిస్తుందా! బహిష్కరించినా సరే ఒక్కపెట్టానని నిశ్చయించుకొన్నాను

మరునాటి ఉదయం ఎనిమిది గంటలకు సరిగా కారులో బయలుదేరి వెళాను తలుపు తట్టగానే పరిచారిక వచ్చి. తలుపు తెరిచి "అమ్మగారు వెళ్లిపోయింది మీకు ఈ ఉత్తరం ఇమ్మంది" అని ఒక కవరు నా చేతికి ఇచ్చింది

ఆవేగంతో ఉద్విగ్నతతో. ఆ ఉత్తరం చింపి చదువుకొన్నాను అందులో ఇలా వుంది.

"నా కోసం. మీరు ఈ రోజు ఉదయం వస్తారని తెలుసు కాని ఒక్కటే కోరిక. ఈ సేపు రాలేనందుకు మీరు ఇక ప్రయత్నించవలదు. నేను మీ విషయమై రాత్రి బాగా ఆలోచించాను నా యీ పతిత జీవితంనుండి నన్ను ఉద్ధరించి సుఖపెట్టాలనే మీ ఆలోచన నాకు తెలియకపోలేదు. మీకు ఇంత దయవచ్చునని కూడా ఊహించ గలిగాను అయినా నాకు ఈ జీవితంపట్ల ఆసక్తి లేదు ఎప్పటికీ మాయనేరని గాయాలతో. మళ్ళీ జీవితం ప్రారంభించ గలనని. కళంకితజీవితాన్ని విస్మరించగలనని నాకు నమ్మకంలేదు ఇప్పటికీ నా మనస్సులో రేగుతున్న తుఫానె చాలును. ఇక మీ హృదయానికి కూడా సంక్షోభ తెచ్చిపెట్టి. జన్మజన్మాలకు విముక్తిలేని పాపాన్ని మెడకు చుట్టివేసుకోదలచాను

"కాని ఒక్కటే తృప్తి పుట్టిన తర్వాత ఎప్పుడు అనుభవించని ఎరుగని ఆత్మీయతను మీలో చూడగలిగాను. మీ మాటలతో నాతరి నుంచికూడా ఏ నాడూ కలనైనా ఎరుగని ఆదరణను పొందగలిగాను. ఇద్దరి హృదయాలు ఏకమైనవని గ్రహించి ఎంతో పొంగిపోయాను అదే మన ఉభయులకు ఈ శేషజీవితాలకు అనంతమైన తృప్తి నిచ్చగలదు

వేశ్యలు ప్రాణం తీసుకోలేని స్వార్థపరత్వం ఇంకా నన్ను పీడిస్తున్నది నన్ను చుట్టుకొన్న పాపపంకిలంలో ఎన్నటికైనా నేను నాశం కావడమే. మరొక మార్గంలేదు.

'ఏనాడో బ్రోడై పోయిన మనస్సు మీ మాటలతో భ్రాంతికి లోనౌతూవుంది. దీనిని తొలగించుకొనడంకోసమే కొన్నాళ్ళపాటు ఎక్కడైనా గడపవద్దామని బయలుదేరాను తిరిగి ఎప్పుడు వస్తానో చెప్పలేను.

"మరోజన్మ అనేదివుంటే మనం పరలోకంలోనే కలుసుకోగలం. ఈ జన్మకు మన ఆత్మిక స్నేహం సంబంధం చెల్లిపోయినట్లే నాకోసం మీరు బాధపడవద్దు నేను మీ శ్రేయస్సును కోరే మనఃపూర్వకంగా చెబుతున్నాను

"నేను ఇంత కఠినంగా వ్రాసినందుకు నన్ను క్షమించరూ!

'మీ యెడల నాకు కలిగిన అపారప్రేమను మధురస్మృతిగా భావించుకొంటాను మరు జన్మలోనైనా పవిత్రులైన మీకు దాసిదాసిని కాగల భాగ్యం ప్రసాదించమనే నేను ఎల్లప్పుడూ పరమాత్మని నిత్యం కోరుకొంటాను ప్రియతమా! ఇక సెలవా! మీ హేమ"

(సమాప్తం)

మాండలిక పదాలు

నెల్లూరు మండలంలోనివి

సేకరణ — శ్రీ సోమరాజుపల్లి చెంచయ్య

అ

అగుహారము—అగ్రహారము
అచ్చుకట్టు—వాలమును పుడిగ వేయు
అటిక—ఓడక (మూతి వెడల్పు గల చిన్న కుండ)
అటికమామిడి — ఒకనొక మొక్క; దీనిని కూరగాగూడ నుపయోగింపవచ్చు
అడపము—హడపము తాంబూలాదుల నుంచుకొని మోసుకొను చిన్న సంచి
అడిలిపోవు—(యా) హడలిపోవు
అడుగుంట్లు—అడుగంటిన పదార్థములు
అడ్డకట్ట—అనకట్ట
అడ్డ—గుంటక మొదలగువాని కమర్చిన దిండు వంటి కొయ్య
అడ్డాలు (వి) అడ్డదూలము (బహు వి)
అడ్డాల, అడ్డపాల—చిన్నవాడు
అనాటు (క్రి) అని తర్వాత
అమాంట (యా) అదురుపెట్టు
అన—అనకట్ట
అణపు—దప్పపోవుట
అలుగు—తటాకాదులయందధికమైన నీరు పోవుటకుండు మార్గము
అండ—ఆధారము
అప్పయ్య, అబయ—బాలుని పిలుచునప్పుడు వాడే పదాలు
అమ్మయ్య, అమియ—బాలికను— —"
అపరికయ—ఒకజాతి తెలుపుమొక్క
అసుడు—జంట
అయ—తండ్రి
అగుసు—లోకువచేయుట
అలాదుగా, అప్పారా—ప్రత్యేకముగా
అపరోసము, అవరోధము—గుర్తింపకయు

ఆ

ఆదటపు—అపు
ఆమడ—పదిమైళ్ళ దూరము
ఆమగాలము—సంవత్సరకాలమంతయు
ఆటమూడి—వెల్లావెదకై పోవుట
ఆరిక, ఆయక—ఒక జాల మెరుపైన

ఇ

ఇంపు ఇంపై—ప్రియమైనది
[illegible]
[illegible]

ఈ

ఈటిపేను—ఈటెపెట్టు గుచ్చబడి పొడుచుట
ఈపి—పేలయొక్క గ్రుడ్లు

ఉ

ఉమ్మడిగా—కలగలుపుగా
ఉపరయము—పశువులయందమసానము
ఉంగిడి— ఇప్పలకు గిలిగిడి ఒకవిధమైన వ్యాధి ఇది పొలమునందలి జొన్నపైని (కంకి తీయనిది) తినవుకు కలుగును

ఊ

ఊరుపుగిము—గ్రామమందలి జనసమూహమంతయు

ఏ

ఏవిల—చిప్పిరొట్ల ముంత

ఒ

ఒలక—వాగు

ఓ

ఓలి—ఓలి—పెండ్లిలో వధు తండ్రికి పెండ్లికొడుకు ఇచ్చు కట్నము ఇది బలిజ జాతులలో నున్నది

అం

అంగ్ర—పీల్చు మొదలగునవి బయటికి లాగునప్పుడు వేయు పాత్రకముదురకు పేరు
అంగిరిల్లు—తలుపులు, తాళములు పెగ్గిరాలు లేని గృహము

క

కారవపరవలు—మిరిగినపెరుగూ సంస్కృతముగా
కటుకట—పేలని కాకిపదార్థములను నోటితో నమలునప్పుడు గిలిగిడి ధ్వని వచ్చును
కంటకము—అట్టుగా
కంకర—కోపము యొక్క వికారము
కంచికము—పొలమునందలి పిటిని బయటకు పోవనట్లు రాయిలు తీయుకాలవ

గ

గోటు — రవికెపుయుముక్క చివర అంచుల యందు బట్టదానికి పేరు
గబ్బిలి — పిరికి
గబ్బగిలు—కారు చీకటి

చ జ

చప్పడి — మోసముచేయుటకి
జం[illegible] — యాదవులయొక్క మంచు వాద్యవిశేషము

త

తొ[illegible]—ఏమి మీఅమ్మ ఆయన "ఆమె ఇంత ఆ[illegible] ఏమంటున్నారు"
తొలి[illegible] — ఎవరో [illegible] వారు [illegible] ఎద్దుల [illegible] పేరు
తొడిక — ఇంద్లు మొదలగు వాని తిర్రేళ్లకు కొల్లి — ప్రతిష్ఠ
మరద అంటుకొనుటకు పేరు
తొమ్మందుము — తొమ్మిది తూములు [వీని కొలత (సమానము ఒక్కొక్క తాలూకాకు కూడా వ్యత్యాసముగ నుండును]

ద

దబదబ—త్వరగా
దవరము—అడ్డము "ఇది నాకెన్నాళ్ళకు వచ్చి దానిమైందిరా! దేముడా!"—మున్నగునవి
దాక్షిణ్యము — మోహిటము
దాపుణము—శరీరమునకు వేడి యెక్కువగుట

న

నగ—నాగలి మొదలైనవానియందు పాఱుగు పాటి కొయ్య ఎనిమిది పేరు
నక్కెక్కు—దపుకలు
నాము—జొన్నపైరు లేతదిగా నున్నప్పుడు ఎండి పోయిన "నాము" అను వ్యాధి తగిలి దని పొలపు అందుచేత దీనిని నాము అందురు కొంచెము పొట్టకొమ్ముండి కంకిపాయు దానిని తరుకుట తినిన దానిని—నాముయాకులు. నాము యాకులు అని అందురు

ప

పాపుఠేకు—11/' వలము
పాటకము—ఒక వ్యవసాయపరికరము
పందుము—పదితూములు
పరక—37 1/2 సెంట్లు
పాతిక—18 సెంట్లు

మ

మణుము — మణుగు పిలిచే పశువు అనిగూడా అందురు
మబ్బు — చీకటి
మారి — రెండు రూపాయలు
మద్దుగలము — పన్నెండు అణాలు
ముప్పవలము — 8/' రూపాయలు
మునుము — పంటపొలమును పనిమప్రమముగా కోయుటకు పేరు
మొప్పె — మూప్పని

య అ

యూరాల్తి — వ్యవసాయమునకు కావలసిన తాళ్ళు మున్నగునవి
యాగ్నెలు — కాన్నిపో నూరిన పేసు

ల వ

లబ్బ — విషయము
లాడ — లావైనది
వరికె, వల్లపాము, వరికిముద్ద — శృంగారము

*

అమృతాంజనం

రోమ నిర్మూలనకు వాడండి
రిజిష్టర్డ్ నం.790
వెంట్రుకలుగల పెట్టె వెల ఒక రూపాయ

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.
హెచ్చరిక:-ఆశ్చర్యమైన మందును వాడ ఎద్దు పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజిష్టర్డు) "రజోనియోమాహిని" తీసికొనుడు విరహాయమైనది. ఎటువంటి పరిస్థితులలోను 4, 5 మాసములుగా నిలిచిపోయినను. 24 గంటలలో తిరిగి ఋతుస్రావము ప్రారంభమగును. గ్యారంటీ ఇవ్వబడును ఖరీదు రు 3—8—0. వి.పి ల 0—13—0 లు రోధకి: సంతాన నిగ్రహమునకు శ్రేష్ఠమైన మందు ఒక మారె కడుపులోనికి తీసికొనవలెను ఆరోగ్యం. బహిష్టు మామూలుగా వుండును వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది గ్యారంటీ యివ్వబడును. ఖరీదు శాశ్వతమునకు రు 5/- తాత్కాలికము రు 2-8 వి ల 13 అణాలు యింగ్లీషులో వ్రాయుడు KAVIRAJ—M BHATTACHARYA (AM) KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA, 120 1/1 Upper Circular Road Calcutta 9

నారసింహ లేహ్యము
(బంగారు చెరివది)
మేహములు, నిస్సత్తువ, నిద్రపట్టమి, శుక్లనష్టము, అతిమూత్రము, పాలుపూరిత మొదలగువాని నివారించి మిక్కిలి బలము, వీర్యవృద్ధి, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది 2 సీసాలు దాటను 20 ఉలములు డప్పి రు 3-4-0 వి పి ఛార్జి ప్రత్యేకం.



పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద వమాలం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

గనోక్వేల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

నరిసిన వెంట్రుకలకు స్వస్తి
రంగులేవీ ఉపయోగించవద్దు. ఆయుర్వేద శాస్త్రరీత్యా సిద్ధపరచిన మా సుగంధ తైలాన్ని వాడండి. నెరసిన వెంట్రుకలు నల్లబడతాయి ఇక నెరసిపోవు ఈ సుగంధ తైలం మెదడుకు శక్తి నిస్తుంది మైకాన్ని, తలనొప్పిని పోగొడుతుంది. దృష్టికి బలాన్నిస్తుంది కొంచెం నెరసివుంటే రు 2.8.0 వెలగల సీసాను వాడండి. అంతకంటె ఎక్కువగా నెరసివుంటే రు 3.8.0 సీసా. తల పూర్తిగా నెరసివుంటే రు 5.0.0 లు సీసా. గుణం ఇవ్వకపోతే డబ్బు వాపస్ వివరాలకు:
VISHWAKALYAN AUSHADHALOY (2)
Post Box No 7895, Calcutta-12

సెప్టెర్
కున్నార
రిజిష్టర్డు
వాడండి!! ఎన్నో చర్మ వ్యాధులు.
లక్ష్మీ అండ్ కో
హెడ్డాఫీసు - వాల్తేరు ఆర్ యస్ పోష్టు

జండు
హెపోఫెర్రిన్
జండు లివర్ యక్స్ట్రాక్టు, ఐరన్, అయం క్యారియం. గ్లిసరోఫాస్పేట్లు. పాలు గలవు టానిక మయింది దీనిని సేవించుటవలన పొందువ్యాధిని పోగొట్టి, మాతన రక్తమును, బలమును, శక్తిని కలుగజేయును
ధర 2 పౌన్సుల బుడ్డి రూ. 2-0-0
ఆయుర్వేద చికిత్సాసార సంగ్రహం 1-8-0
జండు పార్మసీ ఏజంట్లవద్ద దొరుకును
బాహాదర్ అండు కంపెని
114, ప్రొవిన్సియల్ నాయుదాన్ వీధి, పిటి మద్రాసు.1
బ్రాంచి: [illegible] బెజవాడ.
ZANDU

ఢిల్లీకి రాయబారం దేనికి?

మనలో మనమే ఒక నిర్ణయానికి రాజాలకపోయినపుడు మొత్తుకోళ్లద్వారా ఆంధ్రరాష్ట్రం సిద్ధించడం కల్లగదా?

ఆంధ్రరాష్ట్రం విషయంలో అందరు అనేక రకాలుగా వ్రాస్తూవున్నారు ఎవరిని ఏమి అనేందుకు వీల్లేదు ఎవరి అభిప్రాయాలు వారివి

ఈ మధ్య స్వరాష్ట్ర సాధనకై గురించి ముఖ్యంగా బెజవాడలో సభలు జరిగినవి కాని, అవేమీ లాభంలేనివి అనిపిస్తూవున్నది. రాష్ట్ర రాజకీయాలు ఈ విషయాలను చాలా చురుకుగా తెలిసికొని మన ఆంధ్ర నాయకత్వాన్ని, ఆంధ్రత్వాన్ని అర్థం చేసుకుంటున్నారు.

అందరికి రాష్ట్రం కావాలసిందే కాని, ఇందులో రెండు రకాలుగా ఎనిపెస్తున్నారు ఒకరు రా ష్ట్రం కోసం. మద్రాసు కూడా మాకు కావలెనని

ఢిల్లీ ఆంధ్రుడు

మరొకరు మద్రాసు విషయం తేలక పోయినా తక్కిన జిల్లాలతో వెంటనే రాష్ట్రం ఇవ్వమని అంటున్నారు. కాని, దురదృష్ట వశాత్తు అంతకూ కలిసి నిఖిలాంధ్ర జాతి మహాసభ ఒకటి తీర్చరవారు, కాని ఆ సమావేశానికి రెండు వర్గాలవారు వెళ్ళినట్లు కప్పించలేదు అలా జరిగితే ఆ సభలో ఒక తీర్మానాన్ని ఆమోదించి తదితర వర్గాలకూడా ఆ తీర్మానం ప్రకారం నడుచు కోవాలసిందేగా.

ఏది ఎట్లావున్నా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసువారి పాత తీర్మానం ప్రకారమే అఖిలాంధ్రజాతి మహాసభ తీర్మానంకూడా తయారుచేయబడింది. అందు వల్ల దీనికి ఆంధ్రమహాసభవారు ఒప్పుకున్నట్లు లేదు. శాస్త్రాలాష్ట్ర సమితివారు మహాసభవారికో ఏకీభవిస్తున్నట్లుగా వున్నది. పోనీ, విశాలాంధ్ర సభవారు నాయకత్రయంలో ఒకరైన డాక్టరు పట్టాభిగారి వలహాగాని, దృక్పథంగాని తీసి కొన్నట్లు లేదు "ఎవరికివారే, యమునాతీరే" అన్నట్లుగా ఆ సభ జరిగినట్లుంది

ఈ పరిస్థితులలో ఈ మహాసభ ఎందుకు జరి గిందో, ఏమి తేల్చిందో అర్థం కావడంలేదు రాయబారాలు ఎందుకో తెలియదు. అఖిలాంధ్ర సభవారు ఒక రాయబారం ఎంపుతూవుంటే, భాషా రాష్ట్ర సమితివారు ఇంకొక రాయబారం పంపు తున్నారు దూరానవుండేవాళ్ళకు, తదితరులకు, మన ఆంధ్రులకు, ఆంధ్ర నాయకులకు మతి పోయిందేమోనని అనిపిస్తూ వుంటుంది

ఇప్పుడు మన పరిస్థితి ఇది:

(1) ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసువారి సంఘాను తీసికొని రాష్ట్ర మివ్వాలంటే అది అగ్రనాయక త్రయ నివేదికకు వ్యతిరేకం కాబట్టి ఇవ్వరు

(2) ఆంధ్రమహాసభవారు నాయకత్రయంతో ఏకీభవించినా, రాష్ట్ర కాంగ్రెసు వ్యతిరేకంగా వున్నది కాబట్టి రాష్ట్రమివ్వడానికి ఒప్పుకోరు

(3) అఖిలాంధ్ర జాతి మహాసభవారు చేసిన తీర్మానం రాష్ట్ర కాంగ్రెసు వారికి అనుకూలంగా వున్నది కాని, ఆ సభ ముఖ్యమైంది కాదని ఢిల్లీ ప్రభువులు చెప్పవచ్చు

(4) అఖిలాంధ్ర మహాసభను అందరూ సుస్థిరం చినట్లయితే వేరే రాయబారాల ప్రసక్తిరాదు అన్ని ముఠాలు కలిసి ఒకే రాయబారాన్ని పంపేవారు అందువల్ల ఈ అఖిలాంధ్రమహాసభ అక్షేపణీయం కావచ్చు

ఇంత గందరగోళము, అలజడి వుంటే పెద్ద నాలైనవారు ఏమీ తోక్యం కలుగజేసుకోకుండా పూరికే గోడమీదపిల్లి వాటంగా నంచేశం పంపారు ఢిల్లీకోనివాళ్ళ ఢిల్లీకోనే వున్నారు, మద్రాసువారు మద్రాసులోనే వున్నారు కాబట్టి నభ్యులు 'నన్ను ముట్టుకోకు నామాలకాకి' అన్నట్లుగా తట్టంగా వున్నారు ఢిల్లీలో మనకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజ్యాంగపరిషత్తు నభ్యులుకూడా ఏక్యాభిప్రాయం కలుగజేసు కొన్నట్లు లేదు

ఈ పరిస్థితులలో రాష్ట్రం ఎలావస్తుంది? ఎవ రిస్తారు, ఎవరు పుచ్చుకుంటారు?

పత్రికలు చదువుతూవుంటే, రాష్ట్రేతర ప్రాంతాలలో వున్నవారికి తెలిసినంతగా, స్వరాష్ట్ర వక్కతీత రాష్ట్రంలో వున్నవారికి తెలిసినట్లు కని పించడమేలేదు.

ఇప్పుడు మన కర్తవ్యమేమిటి:—

1 రాయబారవర్గాలన్నీ లాభంలేదని తెలుసుకో వాలి;

2 అలజడివల్ల ప్రభుత్వంమీద ఒత్తిడి తేను గాని రావాలి

3 విషయాలన్నీ సంపుటీకరణ చేసి కొని దానికి ఏది చేయటానికి ఢిల్లీలో అత్తిదాన్ని సార్వ మైనంతత్వరలో అమలుపరచవలసిందేగా ప్రభుత్వంపై ఒత్తిడి చెయ్యాలి

4 ప్రజాందోళనను గ్రహించి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఒక తాఖీదు ఇచ్చేటట్లు చూడాలి

ఆందోళన తెలిసింది, తెలియనిది; కేంద్ర ప్రభుత్వంవారు రాష్ట్రం ఇవ్వదలచినది, లేనిదీ, ఎప్పుడిచ్చేదీ, ఏ విధంగా ఇచ్చేదీ వెంటనే తెల్పాలి

కేంద్ర ప్రభుత్వంవారు ముఠాలుకట్టుకొని మరచిపోయి ప్రజాందోళనే ముఖ్యంగా తీకొని ఆంధ్రరాష్ట్ర విషయంలో వారికి నచ్చచెప్పగా చేయవలసిందిగా మనం కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలి

లేనిపోతే ఎన్ని త్రికరణలేదాలు, ముఠా రాజ కీయాలు ఉన్నంతకాలం రాయబారాలు, సమా వేశాలు, సభలు ఏమీ లాభం లేకపోవడమే కాకుండా కేంద్రప్రభుత్వంలోను, ఇతర రాష్ట్రాల లోను మనం అవహేళనకు గురికాగలము

అయితే అగ్రనాయకత్రయం అనిధంగా నివే దిక తయారు చేసినపుడు వారికి ఈ ఉకరుకుల వస్తవని తెలియదా? విజానికి ఈ సంగతి తెలిసే కావని అనుకోవలసి వసుంది అవిధంగా తెలిసి చేసే రాష్ట్రంవిషయంలో విభేదాలవస్తవి అప్పుడు దానిని అవకాశంగా తీసుకొని రాష్ట్రంగతి దాటి వేయవచ్చునని అనుకొనివుంటారు ఈ విభేదాలు వస్తవని వారు అప్పుడే గ్రహించ లేదంటే నమ్మటానికి వీలుకాకుండా వుంది మూలం ఏమంటే రాష్ట్రం రాకుండా వీలుగా వుండే విధంగా నివేదిక తయారుచేయడమే ప్రభుత్వ లేత ఏదొ ఒకటి తేల్చి చెప్పించాలి అప్పుడు ఈ సభలు, సమావేశాలు, రాయబారాలు అనవసరం అందరు కలసికట్టుగా విడిపోవచ్చు

విజయవాడ సభ ఆంధ్రజాతికి ప్రాతినిధ్యం వహిస్తున్నదా?

ఒకరు "అవును" అంటే రెండవవారు "కాదు" అనడం — ఒకరు చెప్పితే నేను వినడమా?— "మన్ను" అంటే "మన్ను"

ఈ ధోరణిలో నేను ఆంధ్రకాంగ్రెసు నాయకుల మన స్తత్వాలు ఎనిచేస్తున్నారు నేను మరొక సారి విజయవాడ నిఖిలాంధ్రమహాసభలో దృష్ట పడలేదా

శ్రీ

గుడిపాటి హరికృష్ణ

ప్రపంచములో "భాషారాష్ట్రాల నిర్ణయ సూత్రా నికి ఇప్పట్లో సమయము వచ్చినట్టు" అని పండిట్ నెహ్రూ, ఎడెల్గారలు హెచ్చరిస్తూ వచ్చారు చిట్టచివరకు అగ్రనాయకత్రయ నివేదిక లో మదరాసుపై హక్కువదలుకుంటే నివాద గ్రస్త ప్రాంతాలతో కూడుకొనబడిన ఒకటో, ఆంధ్రరాష్ట్ర నిర్మాణం సుసాధ్యం కాగలదని సూచించారు

దీనిపై ఎంతో దుమారంరేగింది. ఆంధ్రమహా సభ మదరాసును వదులుకొని రాష్ట్రసిద్ధికి సిద్ధ పడింది ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ మదరాసు వదల రాదని తీర్మానించింది. ఎందరో వ్యక్తులు, 'ఆంధ్రప్రభ' లాంటి ప్రముఖ పత్రికలు నేటి పరి స్థితులలో సత్వర స్వరాష్ట్రసిద్ధికిగాను మదరాసును పోనాడుకొన్నా చింతింపవలసిలేదని హెచ్చరిం చారు

ఇందరు, ఇన్నివిధాలచెప్పినా, చిట్టచివరకు విజయవాడలో జూలై 28 వ తేదిన నిఖిలాంధ్ర మహాసభ ప్రతినిధులు, తిరిగి రాష్ట్ర కాంగ్రెసు తీర్మానాన్నే పునరుద్ఘాటించారంటే ఈ సమా వేశం సమస్యా పరిష్కారానికి కాక, తమ తీర్మానానికి బలంచేకూర్చుకోటానికే జరిగిందని స్పష్టం కావడంలేదా?

ఇంతకీ ఈ సమావేశాన్ని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు నుడివినట్లు 'అఖిలాంధ్ర మహా సభ' అనడం ఎలా పొసగుతుంది? కాంగ్రెసుసినా ఇతర రాజకీయపార్టీలకు తావులేదు. తెలంగాణ, రాష్ట్రేతరాంధ్రప్రతినిధులకు ప్రాతినిధ్యంలేదు ఆంధ్రలోని ఆంధ్రమహాసభ, ఆంధ్ర జర్నలిస్టుల సంఘం లాంటివి కొన్ని మినహాయిస్తే మిగతా వన్నీ చాలావరకు రాష్ట్రకాంగ్రెసు అనుబంధ సంస్థలే. ఆంధ్రమహాసభ ఇంతకుపూర్వమే మద రాసునువదిలి సత్వర రాష్ట్రసిద్ధికి దోహద మిచ్చింది. ఆంధ్ర జర్నలిస్టుల సంఘంకూడా జూన్ లో విజయవాడలో సమావేశమయినపుడు, అలానే నిర్ణయించింది. అంటే ఇక్కన్నీ నామ మాత్రంగా ఈ సమావేశంలో పాల్గొన్నాయనక తప్పదు విటలలం బహుకొద్ది ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు, తన అనుబంధ సంస్థల బలంతో తనతీర్మానాన్నే "అఖిలాంధ్రమహాసభ" రూపంలో ఒప్పించినట్లు చేసింది

ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే ఆ విషయాన్ని తేల్చాలని ఎవరైనా అఖిలాంధ్ర మహాసభ ప్రతి నిధులలో పెక్కుమంది తలపోసి వుండవచ్చు కాని, వీరు వాస్తవికపరిస్థితుల దృష్ట్యా ముందు చూపుతో విజ్ఞతతో వ్యవహరించలేనేది స్పష్టం వీరు ఒక్కోటి ఆంధ్ర జాతికార్యాన్ని దృష్టిలో పెట్టుకొనిగాని, ఆంధ్రాభ్యుదయాన్ని ఆశించిగాని వుంటే యిలాకాకుండా మరొకవిధంగా తీర్మానం చేసి సత్వర స్వరాష్ట్ర సంసిద్ధికి దారితీసి వుండే వారు

"సమగ్రాంధ్రం, విశాలాంధ్రం-మా ఆశయం మద్రాసుపోతే ఎలం తిరిగి వుండే ఆంధ్రులకు ద్రోహంచేసినవారమవుతాం." అని వాదించవచ్చు సమగ్రాంధ్ర, విశాలాంధ్ర నిర్మాణంలో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలకన్నా, ఇతరులకూ మద్రాసు వదులుకోమని, సత్వరరాష్ట్రసిద్ధికి పూనుకో మని సలహా ఇచ్చినవారు హెచ్చుగా అంకితలిగే వున్నారనేది వీరు విస్మరించారు పై ఎల్ల ఈ సూచన చేసినవారు ఏదో ద్రోహం చేస్తున్నారని, తాము ఆ ద్రోహం జరగకుండా ఆంధ్ర ప్రజా నీకాన్ని సంరక్షించగలిగినవారికి కంకణం కట్టు కొన్నామని ప్రజలను మభ్యపెట్టటానికి పూను కొన్నారు తద్వారా ప్రజలను వాస్తవికపరిస్థితుల నుంచి దూరంచేసి, మూఢాచార స్వదేశాభిమాన ఆవేశాలకు తావిచ్చి రాష్ట్రానికి నిలువిపోయారు

వీరు మదరాసు ఉత్తర దిక్కుకుగల ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగాలని తీర్మా నించారు ఒక రాయబారవర్గాన్ని అగ్రనాయకుల వద్దకు పంపటానికి నిర్ణయించారు

అగ్రనాయకులు మదరాసు నగరంపై హక్కులు వదులుకొని వివాదగ్రస్త ప్రాంతాల మాట తలపెట్టకుంటే ఆంధ్రరాష్ట్ర సంసిద్ధికి వీలుంటుందని ఖచ్చితంగా చెప్పేశారు మరోలా వారి నిర్ణయం మారదనేది ఆంధ్ర కాంగ్రెసు పెద్దలకు తెలియదా? తెలిసి ఇలా ఎందుకు నిర్ణ యించారనేది హెచ్చుగా బాధిస్తున్నది.

ఇంతకీ భారతనాయకులైన పండిట్ నెహ్రూ పటేలుగారలను ధిక్కరించగలిగే స్థితి ప్రజలకు మన నాయకులకు వున్నాయా? లేనపుడు వీరు ఆశించిన ఫలితం ఎలా సాధించడం? పోనీ వీరి తీర్మానంలో, సామరస్యమైన రీతి భారతనాయకుల అంగీకరించదగినదికంలో ఏమి చేయాలో సూచిం చారా అదీ లేదే

రోగడ అనేక దఫాలు ఎన్నో రాయబారాలు వ్యక్తిగతంగా సంస్థలద్వారా నడవడం, అవన్నీ విఫలమవడం మనం చూశాం ఈ రాయబారం వల్లం ఆశించేకాకుండా, మరొకటి అవుతుందని ఎలా భావించగలం? ఇంతకీ దీనిలో ప్రముఖ ఆంధ్రనాయకులు, ఈ సమావేశ కార్యకర్త లను నడిపినవారిలో ఏ ఒక్కరూ లేకపోవడం లోగల చిదంబర రహస్యం ఏమిటో? వారి లాంటివారే ప్రముఖ భారత నాయకులను ఒప్పించ లేకపోతే వీరు చేయగలది వుంటుందని అనుకో వడం ఎలా పొసగుతుంది? అంటే వీరి "కాటాకు తప్పుకొక్కకు కుండేట్లు బెదురుతాయా?" వీరి తీర్మా నాలు బుట్టదాఖలు కాకుండా కార్యరూపం వహి స్తాయా? వీరి రాయబారాలు సత్వరస్వరాష్ట్రసిద్ధికి ఉపకరిస్తాయా?" అనే ప్రశ్న పరంపరలు తలెత్తు తున్నాయి

విజయవాడ సమావేశంలో పాల్గొనిన ప్రతి నిధులు ఉద్రేకానికి, ఆవేశానికి, విద్వేషాలకు, వైషమ్యాలకులోనై చేజేతులా సత్వర ఆంధ్ర రాష్ట్ర సిద్ధికి తిలోదకాలు వదిలారనటానికి ఎంత గానో నొచ్చుకోవలసి వస్తున్నది

అలాకాకుండా, వారాశించిన ఫలితాన్ని పొంద దానికిగాను ఒక తేదీని నిర్ణయించి, ఆ తేదీలోగా మా కోర్కెనుభారత ప్రభుత్వ నాయకులు మన్నిం చని పక్షంలో ఈ విధంగా ఉద్యమానికి పూనుకో టానికి అధికార మిస్తున్నామని తమ తీర్మానంలో సూచించవలసింది కాని అలాటి పోకడపే కని పించదలేదు.

మొత్తంమీద ఒక్కమాటలో చెప్పాలంటే విజయవాడ మహాసభ సాధించిన దేమిటంటే 'ఆంధ్రప్రభ' జూలై 28 వ తేదీన లాలి పుటలో పేర్కొన్నట్లు 'ఆంధ్ర రాష్ట్ర సిద్ధిని నిర్మాణాన కాకానికి కృష్ణాతీరంలో తిలోదకాలు వదలడమే జరిగిందనాలి

ఇక ఈ సమావేశాన్ని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు లమ రచనలో పేర్కొన్నట్లు "అఖిలాంధ్ర మహాసభ" అనడంకూడా అనుచిత మేమో? తెలంగాణా, రాష్ట్రేతరాంధ్ర తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులులేరు. అయోమయం వర్కింగ్ కమిటీ సభ్యులు మాత్రమే వున్నారు ఇది ఎలా సమగ్ర ఆంధ్ర మహాసభ కాగలుగు తుంది? ఇది పూర్తిగా ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెస్ దాని అనుబంధ సంస్థల స్వరూపమే అన్నది విస్పష్టం అయితే మరికొన్ని ఇతర సంస్థలు లేవా అనవచ్చు కావి వాటి బలం బహుకొద్ది. అంటే ఆంధ్ర కాంగ్రెసు తలలో తమకుగల వైషమ్యాలను వెసుధాగాలను ద్వేషాలను కక్షలను, పురస్కరించుకొని సత్వర స్వరాష్ట్ర సిద్ధి ఇప్పట్లో వచ్చిన మార్గాన్ని ఆమోదించటానికి బదులు బాధించబడిన మార్గాన్ని ద్రోసివుంచింది తమ్ము లంగా ఆంధ్ర కాంగ్రెసు ఆంధ్ర ప్రజానీకానికి, ఆంధ్రాభ్యుదయానికి తీరని అపకృతి చేయవలసివుంటుంది

ఈ సందర్భాన్నిబట్టి ఆంధ్రలోని అభ్యుదయ కాముకు లందరూ ఒక నిర్ణయానికి రావ ఆలోచన కావాలా? ఆ దిశగా ఆంధ్ర కాంగ్రెసు నాయకులు ... కృషి అవసరం ... ఎంతో అవసరము ... ఉంది

మొత్తంమీద రాయబారాలు ఎంతవరకు సఫలంకాగలవనే అనుమానాస్పదం కాని, దీని లోని అభ్యుదయకాముకులు, ఆంధ్రప్రజానీకంలో ఐకమత్యం కలిగించటానికి ఆను ఒక సంఘము నిర్మాణంచేయడం ముఖ్యావ సరం

ఇలాంటి సందర్భంలో ఆంధ్ర దిశలో ... ఆంధ్ర మహాసభలను నిలబెట్టి ఎట్టకేల ఆంధ్రనాయకులు ... సత్వర స్వరాష్ట్ర సిద్ధిలో ఆ నక్తి గల వ్యక్తులను సంఘాలను ఒకటిగా చేర్చి ఒక ఆచరణీయమైన పథకాన్ని తయారుచేయడం అత్యంత సమంజసం.

వండ్లపరిశోధన కేంద్రంలో ఒక భాగం

8 వ పేజీ తరువాయి

చెన్నరాష్ట్రంలో పండ్ల పరిశ్రమ

అభివృద్ధి చేయాలని నిర్ణయం జరిగింది ఈ పరిశ్రమకు కావలసిన నిపుణులను తయారు చేయ డానికిగాను మూడునెలల కోర్సుకో ట్రెయినింగ్ ప్రారంభ మైనది ఈ పరిశ్రమను సంబం ధించిన అన్ని విషయాలు, ప్రయోగాత్మకంగా వర్తకుని దృష్టిలో తెలుసుకొని అనుభవం సంపా దించడానికి వీలుగా చిన్నగరిపు ఫ్యాక్టరీ నెల కొల్పడానికి తగిన సాధనసామగ్రికూడా చేక రించబడింది

మనరాష్ట్రంలో ముఖ్యంగా మామిడి, అరటి, కమలాఫలాలు హెచ్చుగా లభ్యమౌతవి, మన రాష్ట్రంలో ఈ పరిశ్రమాభివృద్ధికి సంబంధించి నంతవరకు వీటినే ప్రాతిపదికగా తీసుకోవాలి ఆదీగాక అనాసగోవా, దోస, పువ్వు, వగైరా కూరగాయలుకూడా భద్రపరచవచ్చు ఇతర దేశాలవారు విరివిగా ఉపయోగించే కొండ ప్రాంతాలలో పండించబడే ప్లమ్స్ పీచెస్ వగైరాలు మన రాష్ట్రంలో లభ్యం కావు

మామిడిపండ్లలో సీసం, బెరిషన్ అనేవి డబ్బాలలో భద్రపరచడానికి వీలైనవి. వ్యాపార దృష్ట్యా చౌకగా లభ్యం కాగలవు కూడా ఎక్కువ కోస్తాలో లభ్యమగు అనాసపండ్లను కూడా భద్ర పరచడం సులభమే. ఇలాగే ఇతర రకాలకు చెందిన అనేక పండ్లను కూడా భద్రపరచవచ్చు

రసాలు తీసి, అనేక పదార్థాలు తయారు చేయ డానికి మనకు అనేక అవకాశాలు వున్నవి. సాను కుడీలు, నిమ్మ ఎండ్లనుండి తీసిన రసాలను పానీయాలుగా ఉపయోగించడం సువరాష్ట్రం ప్రసిద్ధిచెందింది ఈ రసాలను తీసే పద్ధతులను కూడా ప్రభుత్వం పరిశోధనశాలలు తగు పరిశోధనలు చేస్తున్నవి

ఇంక పండ్లరసాలతో వెన్న, జున్ను వగైరాలను ఫ్యాక్టరీలలోనే కాకుండా గృహవరి శ్రమగా విశేషాలలో అభివృద్ధి చేయడం జరిగింది వీటిని తయారుచెయడంలో శాస్త్రీయ విష యాలలో అనుభవం వుండవలసివుంటుంది, కొంత నైపుణ్యంకూడా చూపాలి, గనుకనే చదువుకున్న ప్రతివారు వీటిని తయారుచేయ డానికి ప్రయత్నిస్తున్నారు వీటిని తయారుచేసే మంచి లాభం పొందవచ్చు కూడా, ప్రజల జీవనప్రమాణం హెచ్చనకొలదీ, వీటి వాడకం మరింత హెచ్చుకాగల అవకాశాలు వున్నవి

మన రాష్ట్రంలో అనేక రకాల అరటిపండ్లు పండించబడుతున్నవి, అరటిపండ్లను ఎండబెట్టి పిండి తయారు చేయవచ్చు వాటిని వడుగుగా కూడా వినియోగించవచ్చు. వీటిని ప్రజలు ఉపా హారాలుగా వినియోగిస్తారు.

వరుగు తయారుచేయడంలో, పండ్లను ఎండ బెట్టడం కంటె, ఆరోగ్యకరమైన పద్ధతులలో శాస్త్రోక్తంగా పండ్లలోని నీటిని ఇగిర్చివేయడం మంచిది వీటికి పురుగు పట్టకుండా చక్కని ప్యాకెట్లలో భద్రపరచవచ్చు.

పండ్లనుండి పచ్చళ్ళు, ఊరగాయలుకూడా తయారుచేయవచ్చు వీటిని మామిడి పచ్చడి, మింట, నిమ్మ ఊరగాయలు, చాలా ప్రసిద్ధి చెందినవి, వీటినికూడా సులభంగా తయారుచేసి లాభసాటిగా అమ్ముకోవచ్చు, వీటిని తయారు చేయడంలో ప్రధాన సూత్రాలు ఒకటే అయినా, రుచులనుబట్టి వాటితో చేర్చే పదార్థాల పాళ్ళలో మార్పులు వుంటవి

పండ్ల పరిశ్రమకు ఉప పరిశ్రమగా అభివృద్ధి చేయడానికి వీలైన వానిలో నారింజ నూనె పరి శ్రమ చాలా ముఖ్యమైంది ఇంక నారింజ, నిమ్మ తొనలు, అనాసపండ్లు, దోస, పువ్వు కాయలు వగైరాలను తీయని పదార్థాలతో చేర్చి విక్రయించి అమ్మడం అనేది చాలా దక్షిణవ్యాపారమే వీటిలో అల్లం మర్బా చాలా ప్రసిద్ధిచెందింది.

ఇన్ని అవకాశాలు వున్న ఈ పరిశ్రమ మన రాష్ట్రంలో త్వరలో అభివృద్ధి చెందగలదని ఆశించడంలో సందేహం దేనికి?

ఆంధ్రజాతి సమగ్ర చరిత్ర

ఇకనైనా వెంటనే ప్రచురించవలసిన ఆవశ్యకత

శ్రీ

వావిలాల గోపాలకృష్ణయ్య

శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారి "ఆంధ్రుల చరిత్ర" మూడు భాగముల ప్రకటనతో ఆంధ్రులలో జాతి చైతన్యం ప్రజ్వరిల్లిన సంగతి అందరికి తెలిసినదే. అయినప్పటికి మరల రెండవ ముద్రణం కూడా కానందున ప్రతులు తరువాతి తరంవారికి లభించనేలేదు ఇది ఇట్లుండగా శ్రీ వీర భద్రరావుగారు ఆ భాగాలను సంస్కరించి 7 సంపుటములుగా ప్రకటించ ప్రయత్నించారని, అందులో "శాతవాహనయుగం" అను భాగాన్ని ప్రకటించారని విన్నాను. అయితే అది ప్రజా నీకపు ప్రచారంలోకి రాకపూర్వమే శ్రీ వీరభద్ర రావుగారు గతించడం జరిగింది. అంతటితో ఆ ప్రయత్నం విన్నఫలమైపోయింది మొదటి ముద్రణ ప్రతులు గాని, రెండవ సంస్కరణ ప్రతులుకాని, వ్రాత ప్రతులు గాని ఆంధ్రులకు లభించనేలేదు

ఆంధ్రోద్యమంతో ఆంధ్రులలో ఆంధ్రుల చరిత్ర తెలుసుకోవలెనని కుతూహలం మిక్కుటంగా ప్రబలింది ఈనాడు అది మరింత వ్యాప్తిచెందనున్నదనడంలో సంశ యంలేదు ఆంధ్రుల చరిత్ర జాతీయ దురభి మానాన్నిగాని, దురహంకారాన్ని గాని కలిగిం చేపంథాలో కాకుండా తెలుసుకోవడం అవసరం అంతేకాకుండా, విధిగా ప్రతి విద్యార్థి చదివేటట్లు చూడాలి, అందుకు విశ్వవిద్యాలయం పూనుకో వాలి అయితే అందుకు తగిన పుస్తకాలు లేని లోటు కూడా గణించదగి వున్నది.

'ఆంధ్రులచరిత్ర' అంటూ నిజాం రాష్ట్ర ఆంధ్రసాహిత్య పరిషత్తువారు శ్రీ ఖండవల్లి బాలేందు శేఖరంగారి చేత వ్రాయించబడిన 150 పుటల చిన్నగ్రంథం 1945 లో ప్రకటించారు ఈ మధ్య క్రిందటి సంవత్సరం శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు 'ఆంధ్ర దేశ చరిత్ర సంగ్రహం' అనే పేరుతో శామిచ్చిన రేడియో ఉపన్యాసాలను ఒక చిన్న పుస్తకంగా 150 పుటలది ప్రకటించారు. ఉన్నవానిలో పాఠ శాల విద్యార్థులకు అనువుగా వివిధ కాలాలనాటి వివరాలు యిస్తరించివుంది. అది కూడా ఆంధ్ర చరిత్రను వివరంగా యివ్వజాలకున్నది.

ఆంధ్ర విజ్ఞాన సర్వస్వంలో మూడవసంపు టంగా "ఆంధ్ర" మీద వ్రాయబడిన భాగంలో ఆంధ్రుల చరిత్ర 1336 వరకు వివరంగా వ్రాయ బడి ముద్రణమైనదని అప్పుడు విన్నాను. కాని, తరవాత అదీ వెలువడినట్లు లేదు. అది ఒక మాదిరిగా ఉపయోగపడేదే కాని, అందుబాటులో లేకుండాపోయింది.

ఈనాటివరకు ఆంధ్ర ప్రజల జీవితము సమన్వయ పరుస్తూ, అద్భుతంగా రాజుల చరిత్ర కాకుండా ఇంగ్లీషులో వున్న బ్రిటిష్ ప్రజల చరిత్ర మాదిరిగా, కవీనం శాలాచంద్ వ్రాసిన ఇండియా ప్రజల చరిత్రవలెనైనా ఒక ముఖ్యమైన ఆంధ్ర చరిత్ర వ్రాయడం అందుబాటు చేయడం అవసరం ఎవరయినా వ్రాసివుంటే సంతోషమే అది అందరికి తెలియడం అవసరం. నాకు తెలిసి నంతవరకు లేదని తలుస్తాను.

ఆంధ్ర చారిత్రక పరిశోధకులు ఈ విషయంలో కృషి చేయవలసివుంది ఈ సంవత్సరం ఆఖరుకు అయినా ప్రకటించబడేటట్లు ఆంధ్ర పరిశోధకులు ఆంధ్రాభిమానులు శ్రద్ధవహించవలెనని కోరు తున్నాను ఆంధ్రుల చరిత్ర ఎంతైనా అనుసరం

అతివృష్టివల్ల పంటల నష్టం

బందరు తాలూకాలో

బందరు ఆగస్టు 3—

బందరు తాలూకా గుండుపాలెం, మాజేరు ఎండకుదురు రమన్నపేట కోన, పాజేరు తుమ్మలపెర్వు మున్నగు గ్రామాల రైతులు ఈ మధ్య కురిసిన అధిక వానలవల్ల ద్రెయినేజి కాలవల్ల పొంగిపోయినవనీ, తమ పొలాలు మునిగిపోయి పనినాట్లు కొట్టుకుపోయినవనీ, పరిశ్రమం కలిగించినదని రెవిన్యూ అధికారులకు తెలియ జేశారు

మంగళగిరిలో

మంగళగిరి ఆగస్టు 3—

ఈ ప్రాంతాలలో గత మూడు దినాలుగా రోజువిడిచి రోజు వర్షాలు కురుస్తున్నాయి ఇందు వల గుంటూరు, తెనాలి పూర్తిగా నిండిపోయినవి ఎంటవేసిన పొలాలలో నీరు ఎక్కువయి పంట మునిగిపోతున్నదని రైతులు గోలపెడుతున్నారు

కుష్ఠు ★ బొల్లి

అన్నిరకముల కుష్ఠులకు, బొల్లి వ్యాధులకు, ఇతర చర్మవ్యాధులకు గ్యారంటీగా పనిచేయుచున్నవి—

మా ఔషధరాజములే!

కేటలాగు, ఉచితము

రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డ్)

H.O గోపాలపురం (వయా) కొవ్వూరు, తూ. గోదావరిజిల్లా

బ్రాంచి ఆఫీసులు:

(1) నెల్లూరు - కాపువీధి. (2) విజయవాడ, గాంధీనగరం. (3) సికింద్రాబాద్ - 3500. కింగ్స్వే. (4) వాల్తేరు-R S. (5) ఒంగోలు - దేవరంపాడువీధి. (6) కటక్ - బక్షి బజార్. (7) పటేల్‌నగర్ -(U. P.)—

STORES SUPPLY AGENCY (IMPORTERS) POST BOX NO. 6760 • CALCUTTA.

కొక్కోరకము

24 చిత్రపటములతో 180 పేజీలుగల పుస్తకము ధర రు 1-8-0. పోస్టేజీ రు 1-14-0 మనియార్డరు చేయవలెను. కేడు హైదరాబాదు హిందూ బుక్ డిపో. అరుణాచల మొదలివీధి, 20 వీటు. మద్రాసు

సంజీవి బారు సబ్బు

SANJEEVI SOAP CO (SANJEEVI HOUSE) Telegrams 'IMMORTAL' Post Box No. KAKINADA (East Godavari District.)

దగ్గు : ఆయాసం

ధాత్రీ ప్రభ

క్షయ, దగ్గు, ఆయాసము, దమ్ము, ఎగశ్వాస, ఊపిరితిత్తులు దిగవట్టుట, గుండె దడ హరించును 20 దినముల సీసా రు 6/-. చిన్న 0-12-0 పేకు.

చరకాశ్రమం - పోస్టుబాక్స్ 99 42, టౌన్ పోలీసుస్టేషన్ వద్ద - బెజవాడ 1 (బ్రాంచీలు:— గుంటూరు, బళ్లారి, నరసరావుపేట)

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపునిచ్చును మెదడు బలహీనత, మంద్యము మొదలగునాటిని పోగొట్టును కంటిచూపు హెచ్చించును తెలుపు కొంచమై యుండిన రు 5-0-0 మధ్యరకమై యుండిన రు 4 0-0 పూర్తిగా యుండిన రు 9-0-0 గమనించుడు.— ఇది మెదడుకు కంటికి మంచి పోషణనిచ్చు ఔషధము.

Kesh Kalyan Bhawan (1100) P O Ram Garh (Hazari Bagh).

ధరించుడు

SAMSONS DRESSES

తయారించువారు: ది మైసూరు ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్, మల్లేశ్వరం, బెంగుళూరు.

విక్రయ ప్రతినిధులు బెస్ట్ & కంపెనీ, లిమిటెడ్, పోస్ట్ బాక్స్ నెం. 68, మదరాసు.

కింగ్ లాంపులను వాడండి

అన్నిరకములైన గ్లాసు సామానులు

వ్యాపార వివరములకు యీ క్రింది అడ్రసుకు వ్రాయండి:

The Wel-Win & Co, 80, Perumal Mudali St, G T, MADRAS

బ్రాంచి: మెజెస్టి లేన్ - రాజమండ్రి

ఇతర ప్రదేశములలోని బ్రాంచిలకు కొంతమంది మేనేజర్లు కూడా కావలెను

వరిబీజము (బుడ్డ) లకు

ఆపరేషన్ లేకుండా, గ్యారంటీగా బాగుచేయబడును.

వివరములకు:

రే అండ్ కో., (రిజిష్టర్)

గాంధీనగరం, బెజవాడ.

కాంచీపురంలో విజయనగర శిల్పకళా వైదగ్ధ్యం

బంగారానికి తావి అబ్బించినట్టు పాత దేవాలయాలకు కొత్త శోభ

రచన
డాక్టర్ మీనాక్షి
ఎం. ఎ., పి. హెచ్. డి.

కంచిలో విజయనగర రాజులు కొత్తగా కట్టిన శిలాలయాలు, విస్తృతపరచిన కంచిలోని ప్రాచీన దేవాలయాలను బాగుచేయించడానికి, వాటిని వృద్ధిచెయ్యడానికే వారు విశేషంగా కృషిచేశారు. ఈ విధంగానే వారు శిల్పకళను ఉద్ధరించారు.

విజయనగరరాజుల కాలంలో గోపురనిర్మాణం, మండప నిర్మాణం విశేషంగా జరిగింది వాటిలో అత్యుత్తమమైనవి కొన్ని కంచిలో ఉన్నవి. మహోన్నతమైన గోపురాలను, సుందర శిల్ప విరాజితమైన విశాల మంటపాలను కంచిలో కాంచవచ్చు.

ఏకాంబరేశ్వరుని దక్షిణ గోపురం

విజయనగరరాజులలో సుప్రసిద్ధుడైన కృష్ణదేవరాయలు ఏకాంబరేశ్వరాలయానికి దక్షిణ గోపురం నిర్మించారు. ఇది దక్షిణ భారతంలోని మిక్కిలి పెద్దగోపురాలలో ఒకటి అని భావింపబడుతున్నది. దీని ఎత్తు 188 అడుగులు. ఇది తొమ్మిది అంతస్తులు కలది. శిల్ప ప్రాభవంలో ఇది హంపీలోని విరూపాక్ష ఆలయం గోపురంతోను, చిదంబరంలోని రాయర్ గోపురంతోను తులతూగగలదు.

ఏకాంబరేశ్వరుని ఆలయంలోని కృష్ణదేవరాయని గోపురానికి అభిముఖంగా, గర్భగృహానికి ఎదురుగా కళ్యాణమండప మున్నది ఇది కూడా విజయనగరరాజుల కాలంలోనే నిర్మింపబడిందని చెప్పవచ్చు ఈ మండపంపై నిర్మింపబడ్డ గోపురాలు హంపీలోని మంటపాలపై నిర్మింపబడ్డ గోపురాలను అన్నివిధాలా పోలివున్నవి దేవాలయాలకు ఇటుక, సున్నంతో చిన్నచిన్న గోపురాలు నిర్మించడం విజయనగరరాజుల కాలంనాటి శిల్పంలోని విశిష్టత అని చెప్పవచ్చు

మొదట చిన్నదిగా నిర్మించబడింది తరువాత తరువాత దీనికి గోపురాలు,ప్రాకారాలు,మండపాలు నిర్మింపబడ్డవి మూడవ కులోత్తుంగుడు పెక్కు కట్టడాలు నిర్మించాడు. తర్వాత కృష్ణదేవరాయలు ఈ ఆలయాన్ని మరికొన్ని కట్టడాలచేర్చి వృద్ధి చేశారు ఎవరికి తోచినప్పుడు వారు ఒక కట్టడాన్ని దీనికి చేర్చడంచేత ఆలయం ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ప్రకారం నిర్మించడమనేది జరగలేదు అందుకనే "ఏ రెండు గోపురాలు పరస్పరాభిముఖంగా లేవు ఏ రెండు గోడలు సమాంతరంగా లేవు. సమకోణంగా నిర్మించబడ్డ భాగం ఆలయంలో ఎక్కడా కనుపించదు ఇందువల్ల యిప్పటి అపూర్వ వైచిత్ర్యంలోని రామణీయకత మరెప్పటా కానరాదు కాని. ఈ కట్టడాలన్నీ నిర్దిష్టమైన పద్ధతిని నిర్మించబడ్డయితే స్ఫురింత గంభీరగౌరవం లోపించివుండదని చెప్పక తప్పదు" అని మిస్టర్ ఫెర్గూసన్ అన్నారు

గర్భాలయంలో రాతిలింగం ఉన్నది ఇతర దేవాలయాలలో వలె కాకుండా దీనికి ఎన్నడూ అభిషేకం చెయ్యరు ఈ ఆలయం వెనుక ఉన్న మామిడిచెట్టునుబట్టి ఈ దేవునికి ఈ పేరు వచ్చిందని ఇక్కడి స్థలపురాణంవల్ల తెలుస్తున్నది

వరాసులతో పోరు జరిగిన సంవత్సరంలో ఈ ఆలయానికి శత్రువుల తాకిడి తీవ్రంగా కలిగింది ముఖ్యంగా తూర్పు గోపురానికి ఫిరంగి దెబ్బలు విశేషంగా తగిలినవి.



వరదరాజదేవాలయం ప్రక్కన గల కొనేటిని అనుకొనివున్న నూరుస్తంభాల మండపం

ఏకాంబరేశ్వరుని ఆలయం ప్రాకారంలో పల్లవులు, చోళులు నిర్మించిన కట్టడాల విషయమై ధర్మకర్తలు ఎక్కువశ్రద్ధ వహించడం అవసరం.

కామాక్షి దేవాలయం

మనోజ్ఞమైన కామాక్షిదేవి నేత్రాలు ఈ ఆలయానికి వచ్చే ప్రతి హిందూభక్తుని ముగ్ధుని చేస్తవి.

క్రీస్తుశకం 7 వ శతాబ్దంలోని పల్లవరాజులకాలంలో కామాక్షి దేవాలయాన్ని గురించిన వృత్తాంత మేమీ లభ్యంకాదు దేవాలయం ప్రాకారంలో కొన్ని బుద్ధవిగ్రహాలు దొరకడంచేత ఈ ఆలయం మొదట తారాదేవి (బౌద్ధులలోని తాంత్రికవాదుల దేవత) ఆలయమై వుండవచ్చు నని వ్యక్తీయ శ్రీ గోపీనాథరావుగారు అన్నారు. అన్యమతాలవారికి చెందిన అనేక ఆలయాలవలెనే యిదికూడా హిందూ దేవాలయంగా మార్చబడిం దని ఆయన ఊహ

శ్రీ గోపీనాథరావుగారి ఊహను బలపరచే నిదర్శనాలు తరువాత తెలిసిన దేవాలయం దగ్గరలో దొరికినవి. అద్వైత మత స్థాపకుడైన శ్రీ శంకరాచార్యుడు క్రీస్తుశకం ఎనిమిదవ శతాబ్దంలో కంచిలో బౌద్ధులను ఓడించినట్లు తెలుస్తున్నది కంచిలో శంకరాచార్యునికి బౌద్ధులకు వేదాంత చర్చలు కామాక్షి ఆలయంలోనే జరిగి వుండవచ్చునని అనుకోడానికి అవకాశంకలదు

అటుతర్వాతనే శంకరాచార్యుడు కామకోటి పీఠాన్ని స్థాపించారు నేను కంచిలోఉన్న శంకరాచార్యుని విగ్రహం కామాక్షి దేవాలయంలోనే ప్రతిష్ఠించబడింది.

14 వ శతాబ్దంనుండి కామాక్షి ఆలయం ఎన్నో సార్లు పునర్నిర్మాణం చెయ్యబడింది.

తూర్పు గోపురం తప్ప మిగిలిన భాగాలు–అమేయ మండపం, గర్భగుడిలోని విమానం, యితరకట్టడాలు పురాతన్త ఉత్తరకాలకులకు విశేషమైన ఆసక్తి కలిగించ గలవు

ఆలయం ప్లాను–బహుళిష్టంగా ఉన్నది ఈ ప్లానుకు అంతరార్థ మేదో కలదని సనాతన హిందువుల అభిప్రాయం.

ప్రసిద్ధమైన వరదరాజస్వామి ఆలయం విష్ణు కంచికి చిట్టచివర ఉన్నది కంచిలోని ఆలయాలన్నిటిలో దీనికి ఆస్తి పాస్తులు ఎక్కువగా ఉన్నవి

క్రీస్తుశకం 12 వ శతాబ్దిలో ఈ ఆలయం ఖ్యాతి కెక్కినది అప్పటినుంచి అదివైష్ణవభక్తులకు ప్రముఖ కేంద్రమైనది ఈ ఆలయ ప్రాకారంలో చోళరాజులు విజయనగరరాజులు నిర్మించిన కట్టడాలు ఉన్నవి,వరదరాజస్వామిఆలయంప్రాకారాలు రాతితో కట్టినవి. అవి మిక్కిలి ఎత్తయినవి. ఆలయంలోని స్తంభాలపైన రమ్యమైన నగిషీ పనిని చూడవచ్చు.

వరదరాజస్వామికి అనేక అమూల్యాభరణాలు ఉన్నవి. వీటి విలువ 1,06,335 రూపాయలని అక్కడి పూజారులు చెబుతారు.

ఈ ఆలయంలోని నెమిలి కంఠహారం దేవునికి క్లైవ్‌ప్రభువు బహూకరించారు ఈ హారానికి మకరకాంతి అనిపేరు. ఏటా ఉత్సవ సమయంలో దేవుడు ఈ హారాన్ని ధరిస్తారు.



పల్లవమేడ మంటపం స్తంభాగ్రాలు

అడవి పంది వాటుకు అభిముఖంగా ఉంది. వాటిపైన సూర్యుడు, వెలవంక గుర్తులు గల చిత్రాన్ని విజయనగరరాజులు రాజలాంఛనంగా స్వీకరించారు. అడవి పంది, చెక్కిన నల్లరాళ్ళు కంచిలో విశేషంగా ఉన్నవి.

ఏకాంబరేశ్వరాలయం వెలుపలి ఎత్తయిన ప్రాకారాలను పరిశీలిస్తే విజయనగరరాజుల రాజలాంఛనాలు చెక్కబడిన రాళ్ళు అనేకం కనబడతవి. ఆ రాళ్ళతో ప్రాకారాలు నిర్మించబడినవి కంచిలో దొరికే విజయనగరరాజుల రాజలాంఛనాలు గల నల్లరాళ్ళ శిథిలమైన కట్టడాలకు చెందినవే నని నిశ్చయంగా చెప్పవచ్చు.

కామాక్షి ఆలయంలోని విమానం, అమేయమండపం

క్రీస్తుశకం 1393 వ సంవత్సరంనాటి శాసనం ప్రకారం విజయనగరరాజుల వంశానికి చెందిన హరిహరరాయలు కామాక్షి దేవాలయంలోని విమానాన్ని నిర్మించారు. తరువాత తరువాత దీనిని అనేకమంది మరమ్మత్తులు చేయించినా, దీనిలోని విజయనగరంనాటి శిల్పలక్షణం నేటికి మాసిపోలేదు.

అత్యద్భుతంగా నగిషీచెక్కిన స్తంభాలుగల సుందరమైన అమేయమండపం (హర్ష-భవనం) కూడా దానిలోని శిల్పకళా రీతినిబట్టి కామాక్షి దేవాలయంలోని విమానం నిర్మింపబడ్డ కాలంలోనే నిర్మాణం చెయ్యబడిందని చెప్పవచ్చు ఈ హర్ష మండపంపై రాతితో ప్లాటుఫారమ్ నిర్మించబడింది. ఈ మండపం ఒక చెరువుగట్టున ఉన్నది శిల్పకళ ఉట్టి పడుతున్న ఈ మండపం కన్నుల పండువుగా నున్నది.

వరదరాజస్వామి ఆలయం

వరదరాజస్వామిఆలయంలోని నూరుస్తంభాల మండపంలోకూడా శిల్పకళా సౌందర్యం విశేషంగా కనబడుతుంది ఇందులోని బలుస్తంభాలపై నగిషీపని అద్భుతంగా చెయ్యబడింది గోడలపై గుర్రపుస్వారి చేస్తున్న యోధుల బొమ్మలు ఉన్నవి మండపం మూలలో ఏకశిలపై గొలుసులు చెక్కబడినవి ఈ నూరుకాళ్ళ మండపం విజయనగరరాజుల కాలంలోని శిల్పం ప్రాశస్త్యాన్ని చాటుతున్నది ఈ మండపం వరదరాజస్వామి ఆలయం కోనేటిగట్టునేవున్నది ఈ మండపం సౌందర్యం చూడవచ్చినవారిని ఆలయం లోపలికి ఆహ్వానిస్తుంది.

కంచిలోని ఏకాంబరేశ్వర ఆలయం, కామాక్షి దేవాలయం వరద రాజస్వామి ఆలయము చాలా పెద్దవి వీటిపై ప్రజలకు గురిఎక్కువ

శివకంచిలోని ఏకాంబరేశ్వరుని ఆలయం



కామాక్షిదేవాలయం తూర్పు గోపురం



కైలాసనాథుని స్తంభంపై శిలా విగ్రహాలు

వ్యవసాయకూలీల సంఘాలు

ట్రేడ్ యూనియన్ పద్ధతులపై నెలకొల్పడానికి జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రయత్నం

బొంబాయి, ఆగస్టు 6—

దేశంలోగల 4½ కోట్ల మంది వ్యవసాయ కార్మికులను ట్రేడ్ యూనియన్ పద్ధతులపై సంఘటిత పరచడానికి జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ద్వారా ఉద్యమం ప్రారంభించగలదని అనంత ప్రధాన కార్యదర్శి శ్రీ హరిహరనాథ శాస్త్రి విలేకరుల సభలో నేడు తెలియజేశారు.

మొట్టమొదట రాష్ట్రాలలో కొన్ని ప్రత్యేక జిల్లాలలో మాత్రం స్థానిక కాంగ్రెసు సేవకుల తోడ్పాటుతో అవసరప్రాయమైన వ్యవసాయ కూలీ సంఘాలను నెలకొల్పి క్రమంగా వాటన్నిటిని కలిపి జాతీయ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యాన ఒక అఖిలభారత వ్యవసాయ కూలీల సంఘం నెలకొల్పబడగలదని ఆయన వివరించారు అందువల్ల రైతులకు-కూలీలకు విభేదాలు పెరుగుతాయని భావించడం సరికాదని. కూలీలకు జీవనభృతిని వసూలుచేసేవాడేకాక రైతు. కూలీలపట్ల సామరస్యాన్నిచూపి ఈ సంఘాలు పెంపొందింప గలవని ఆయన పేర్కొన్నారు.

మిల్లుల మూసివేతనుగురించి ప్రస్తావించి దేశంలో ఆర్థికస్థిరత్వం ఏర్పడాలంటే ప్రస్తుత విషమపరిస్థితులకు గల కారణాలను నిష్పక్షపాతంగా పరిశీలించాలని, అంతవరకు మిల్లులను మూసివేయడంకాని, కార్మికులను తగ్గించడంకాని కూడదని ఆయన అన్నారు మిల్లులు మూసివేసిన కాలంలో కార్మికులకు సగం జీతాలు, కరువు భత్యం కలిపి యివ్వాలని సూచించారు.

ఈ మధ్య సోషలిస్టుల ఆధ్వర్యానగల హింద్ మజ్దూర్ సభ నాయకులతో ఢిల్లీలో జరిగిన సంభాషణలు రెండు సంస్థలు కలిపివేసే తలంపుతో జరగలేదని, దేశంలో కార్మికోద్యమానికి రాజకీయాలతో సంబంధం వున్నంతవరకు అది సాధ్యంకాదని ఆయన పేర్కొన్నారు కాని ఈ రెండు సంస్థలు దౌర్జన్యం, పక్షపాతబుద్ధి, ఎన్నప్పటి దిందారో చేయలు చేసేవాళ్ళని అంగీకరించినసంభాషణలు పరిశంగా అంగీకరించబడిందని, కార్మికులు, యజమానులు, ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొనే సమావేశంలో రెండు సంస్థల ప్రతినిధులు కలిసి వ్యవహరించాలని అంగీకరించబడిందని ఆయన వివరించారు తమ ప్రత్యేకతను కోల్పోకుండానే కలిసి పని చేస్తాయన్నారు

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సభ్యత్వం గత ఎనిమిది నెలల్లో రెట్టింపు అయినదని. ప్రస్తుత సభ్యత్వ సంఖ్య 14 లక్షలు కలదని ఆయన పేర్కొన్నారు

ఆయురారోగ్యాలు

21. ఏది ఉత్తమ ఆహారం?

"డాక్టర్"

పోయినవారం కేల్షియం అవసరమును గురించి తెలుసుకున్నాము. ఇప్పుడు అది ఏయేవస్తువుల్లో లభిస్తుందో తెలుసుకుందాము

1 తల్లిపాలు	ప్రతిమీటరుకు	77 గ్రాములు
	ప్రతి నూరు గ్రాములకు	మిల్లిగ్రాములు
2 ఆవుపాలు	..	120
3 ఏక్	..	750
4 గేదెపాలు	..	210
5 మేకపాలు	..	170
6 పెరుగు	..	120
7 వెన్నతీసినపాలు	..	120
8 పాలకోవా	..	990
కూరల్లో		
1 సెనగ ఆకులు	..	340
2 శెరట్ ఆకులు	..	340
3 కేబేజి	..	30
4 కొత్తిమిర	..	140
5 కరివేపాకు	..	810
6 మునగకాయలు	..	440
7 మెంతికూర	..	470
8 బచ్చలి	..	50
9 పుదీనా	..	200
10 స్పైనాచ్	..	60
11 పోయాఆకులు	..	180
గింజలు—కాయలు		
1 బాదం	..	230
2 జీడిబాదం	..	50
3 నువ్వులు	..	1450
4 వేరుసెనగ	..	50
5 అక్రోట్	..	11
ధాన్యములలో		
1 రాగ్గి	..	50
2 జోలం	..	30
3 మొక్కజొన్న	..	10
4 ఓట్సు	..	50
5 వరి	..	10
6 గోధుమ	..	50
7 సెనగలు	..	120
8 మినుములు	..	200
9 పెసలు	..	140
10 బఠాణీలు	..	70
11 కందులు	..	140
12 సోయాబీన్	..	240

ఈ పట్టీలో గ్రాములు మిల్లీగ్రాములు వాడబడినవి. సుమారు 281/3 గ్రాములు ఒక ఔన్సు అవుతుంది. 16 ఔన్సులు ఒక పౌను 1000 మిల్లిగ్రాములు ఒక గ్రాము 65 మిల్లిగ్రాములు ఒక వర్ణగింపబడును. ఈ సంఖ్యలు జ్ఞాపకం పెట్టుకుంటే మన ఆహారములో వీటి విలువను తెలుసుకో వచ్చును.

ఈ పట్టీ చూచిన వారికి ఆకు కాయగూరలు, గింజలు ఆహారంలో కేల్షియం సరఫరా చేయుటకు, ఎంత అవసరమో తెలుస్తుంది. ఈ మాంసము, చేపలు ఎక్కు కొన్ని కూరలు. వీటిలో కేల్షియము చాలా కొంచెం పరిమాణాన్ని వున్నది ధాన్యములలో ఇది పరిలోపింపి వున్నది రోజుకు రెండు గ్రాముల కేల్షియము వయస్కుల్లోనూ అరగ్రాము పిల్లల్లోనూ కేల్షియం అవసరమంటే ఫలం లభికూరలు లేకుండా. అన్నమూ పప్పుదినేసుకు తినేవారు ఎంతలో ఎటూయిష్టపడయిన ఆహారం తీసుకొంటున్నారో అర్థమవుతుంది. మన దేశంలో విరివిగా దొరికే, కొత్తిమిరి, కరివేపాకు మునగ,బచ్చలి,పొంజలో నువ్వులు,పీనేలోవున్న కేల్షియం సంఖ్యలు గమనించ దగ్గవి. కేల్షియం దృష్ట్యా నేయికన్న నువ్వులనూనె ప్రశస్తమని అనుభవజ్ఞులు నిరూపిస్తున్నవి. శక్తి దయుమాగా. మాంసాదులు ప్రశస్తములయినా, రక్షక ద్రవ్యములయిన ఖనిజములు, విటమిన్లు యీ దృష్టిలో, శాకములు ఎంత అవసరములో బోధపడుతుంది ఆవిషయం విపులంగా వ్యష్టా హారము ను గురించి వ్రాసేటప్పుడు దర్శిస్తాను.

శాంతి పరిరక్షణ సంఘం సంస్థాపన

భారతీయ ప్రముఖుల కృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 3—

జాతీయ సంపద సంతటిని సంపూర్ణ పరచి సద్వినియోగం చేసేందుకు అందుకు ముందుగా దేశంలో శాంతి భద్రతల రక్షణకు గల అవసరాన్ని గురించి ప్రజలకు ప్రచారం కొనసాగించడం కోసం జాతీయ సమైక్య శాంతి సారక సంఘం ఒక దానిని న్యూఢిల్లీలో స్థాపించారు.

ఈ సంస్థకు ముఖ్యార్యకర్తలు ప్రఖ్యాత జాతీయ సిక్కు నాయకుడు బాబా ఖరక్ సింగ్, డాక్టర్ వైద్య డీన్ కిష్ణూ కార్య నిర్వాహక వ్యక్తులుగాను, సర్దార్ కాంతసింగ్, దివాన్ భజారాం గాంది శ్రీ జానకిదాసులు ఉపాధ్యక్షులుగాను వుంటారు సర్దార్ సంతోషసింగ్ విద్యార్థి ప్రధాన కార్యదర్శి

ఈ సంస్థకు ఆగస్టు 15 వ తేదిన స్వాతంత్ర్య దినం నాడు ప్రారంభోత్సవం చేస్తారు.

పుదుచ్చేరి, ఆగస్టు 4—

ఈ పద్దనే ఫ్రెంచి ఇండియా రాబి ప్రతినిధి గురించి చిర్చికోను. పారిసరి ను సంధ్య దింపులు జరిపి వచ్చిన రాయబారవర్గం ఉద్యోగులు నేను ఫ్రెంచి ఇండియా కమిషనర్ ఉపాధ్యా దాంబన్‌తో కలిసి చర్చలు జరిపాను చర్చల పర్యవసానాన్ని గురించి అధికార ప్రకటన ఏమీ వెలువడలెను

కలార్‌ప్రదాని ఖాన్ బహదూర్ ఖహామ్మద్ ఆలీఖాన్ వాటి నా మా ఏర్పడనవన్న చాస్తవం అవసరమై వుండవచ్చునని. అలా ఆయన దాని వాడా చేసిపుండే ఊనవికి వాస్తిసిస్ ప్రదుర్భం సైద్ధాంతిక కలార్ నవాబు తెలియజేసి వుండి పదవి సైద్ధాంతిక [illegible] ఇంటర్వ్యూలో అన్నారు.

తయారు చేయునవి.
① మెషీన్ టూల్స్ ④ టెక్స్‌టైల్ మెషినరీ
PSG ② ఎలెక్ట్ మోటారు ⑤ ఆయిల్ మిల్లింగ్ మెషినరీ
③ సెంట్రిఫ్యూగల్ పంపులు ⑥ వ్యవసాయపనిముట్లు



పి.యస్.జి.అండ్.,సన్సు చారిటీ ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూటు.
పీలమేడు. కోయంబత్తూరు యస్.ఇండియా.

SAMSONS DRESSES

మా ప్రతినిధులు లేనిచోట్ల యేజెంట్లు డీలర్లు కావలెను
వివరములకు:—
ది బెంగుళూరు డ్రస్ మాన్యుఫాక్చరింగ్ కో
ఆర్గనైజర్లు:— ఆంధ్ర, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు
జి. వెంకటప్పయ్య అండ్ సన్స్
గాంధీనగరం. - - - విజయవాడ

గోద్రెజ్ వతని టాయిలెట్ సబ్బు

Godrej తయారీ Vatni మాతృభూమి ముద్దు. అంతా చిన్న ['నేని'] సైజు

ఇతర రకపు సబ్బులు యివ్వలేని గుణములు యీ సబ్బుయందు కలవు యీ శుద్ధమైన ఆటువర్ణపు సబ్బు. ఈ రోజునసే వాడి ఆనందించండి–దీని సువాసన చివర వరకు వుంటుంది– దహించిద్దల చర్మములకు కూడా కాంతిని, పరిశుభ్రతను, అందమును యిచ్చి "టానిక్"వలె పనిచేయును.



ధరలు

అది సాటిలేని విలువగల స్వదేశీ సబ్బు

మరికొన్ని ప్రసిద్ధమయిన గోద్రెజ్ సబ్బులు
నెం 1. నెం 2 కాంతర్ తంబా [నేవ]
షేవింగ్ స్టిక్ షేవింగ్ 'రౌండు'
యింకా గ్లిసరిన్, శాంపూ, ఆడుకొలోన్

నూటికి నూరుపాళ్ళు పరిశుద్ధమయిన దవియు. అందువలన క్రొవ్వు చేరలేదనియు గ్యారంటీ యివ్వబడియున్నది.

గోద్రెజ్ సోప్స్, లిమిటెడ్
మద్రాసు: 164, బ్రాడ్వే

"వోల్గా నుంచి గంగాతీరము"
రచన: మహాపండిత రాహుల్ సాంకృత్యాయన్
అనువాదం: శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఎం. ఎల్. ఏ.
మానవ జీవనము చక్కని కథల రూపములో చిత్రించబడిన ఉద్గ్రంథము
క్యాలికో బైండింగు — పేజీలు 600
ప్రచురణ
రవీంద్ర పబ్లిషింగ్ హౌస్ తణుకు - ప. గో. జిల్లా

పండ్ల పరిశ్రమ

ఎంత మేరకైనా పెంపొందడానికి చెన్నరాష్ట్రంలో మహదావకాశాలు

రచన
డాక్టర్ డి. ఎస్. సిద్దప్ప

వ్యవసాయానికి సంబంధించినంతవరకు ప్రతి దేశంలోనూ పండ్లు, కూరలను నిల్వ చేయడం అనేది ముఖ్య పరిశ్రమగా ఉన్నాను అది వృద్ధిచెందుతున్నది. ప్రజలకు శక్తిని కలిగించే వాటిలో పండ్లు, కాయగూరలు ముఖ్యమైనవని, ప్రజారోగ్యాన్ని అభివృద్ధిపరచుకు కావాలనేదని ఆధునిక పరిశోధనల ఫలితంగా విస్తృతం అది గింది విజ్ఞానశాస్త్రసమ్మతమైన ఆహారానికి కావలసిన విటమినులు, లవణాలు, ఖనిజాలు వాటిలో హెచ్చుగా వున్నవనేది


పండ్లడబ్బాలకు మూతలబిగించే యంత్రం

పండ్లు, కూరగాయలు సార్వకాలికంగా లభ్యం కావు. కొన్ని ఋతువులలో మాత్రమే కొన్ని రకాలు దొరుకుతవి. అందువల్లనే సంవత్సరం పొడుగునా వాడకానికి వీలుగా, వీటిని యథాతథంగా భద్రపరచడానికి తగు పద్ధతులకనిపెట్టబడినవని వీటిలో కూడా లభ్యమగు ఏరు. కూరగాయల రకాలను బట్టి అనేకరకాలుగా వున్నవి.

పండ్లను నిల్వచేయడంలో ముఖ్యంగా ఈ క్రిందిపద్ధతులు అవలంబించడం జరుగుతున్నది. డబ్బాలలో భద్రపరచడం, రసంతీసి సీసాలకు ఎక్కించడం, ఈ రసాన్నే వేర్వేరు పానీయాలుగా తయారుచేయడం, ఎండబెట్టి పెట్టెలలో వుంచడం, మంచుగడ్డలతోచేర్చి జాగ్రత్తచేయడం.

వీటిలో ఒకేఋతువులో అధికంగా లభించే పండ్లను డబ్బాలలో పెట్టడంలేదా వాటి రసాన్ని తీసి భద్రపరచడం అనేది ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ ఒకపద్ధతి విపరీతంగా జరిగేది అంతేకాదు అనేక పండ్లను చేర్చి, వాటిలోని పీటిని తీసివేసి, ఒకే 'ప్యాకేజీ'గా వాక్యూమ్‌వేసి, ఎగుమతిచేయడం జరిగేదికూడా డబ్బాలలో భద్రపరచే పద్ధతి పండ్లు కూరగాయలకే గాకుండా చేపలు, మాంసం, పాలతో తయారుచేసే ఇతర పదార్థాలు ఎగుమతులకుకూడా హెచ్చుగా ఉపయోగించేవారు ఉపయోగం పల్లపుభూములకు. వితలేని పదార్థాలను నిల్వచేయడానికి డబ్బాలకు భద్రపరచే పద్ధతి ఎక్కువగా అనుసరించడం జరుగుతున్నది

పండ్లను నిల్వచేసే పరిశ్రమ అమెరికా ఆస్ట్రేలియా, ఇంగ్లండు దేశాలలో ఎక్కువగా అభివృద్ధి చెందింది. ప్రజల జీవన ప్రమాణం హెచ్చుగావున్న ఈ దేశాలలో ప్రజలు విస్తృతం ఉపయోగించే ఆహార పదార్థాలలో 'డబ్బాల పండ్లు' హెచ్చుగా వాడుతారు

ఇండియాలో ఈ పరిశ్రమ కొద్దికాలం క్రిందటే ప్రారంభించబడింది. మన దేశంలో విపరీతంగా తోటలు, వనాలు వున్నా, ఈపరిశ్రమ విషయంలో ఇంతకు పూర్వమే శ్రద్ధ వహించకపోవడం విశేషంగా ఆశ్చర్యకరమైన విషయమనే చెప్పాలి. మనదేశంలో డబ్బాల పండ్లు అనేవి ప్రస్తుతం ధనికులు విలాసార్థం వినియోగించుకొనే తినుబండారాలుగా వున్నా. ఈ పరిశ్రమాభివృద్ధికి పూనిక వహించి కృషిచేస్తే వాటిని చౌకధరలకు పేదవారు అందుకొనుటకుగూడా తీసుకొనిరావచ్చు. ఈ పరిశ్రమకు సంబంధించిన పరిశోధన ఎలి తంగా మన దేశానికి సంబంధించినంతవరకు కొంత సమాచారం యిప్పటికే సేకరించడం జరిగింది. మామిడిపండ్లు, పల్లోనాలు, అనాస మొదలగు పండ్లను డబ్బాలలో భద్రపరచడానికి సంబంధించిన పద్ధతులలో నిర్దిష్ట విధానాల విస్తారణ చేయబడింది కూడా భద్రపరచబడిన కొన్ని రకాలపండ్ల వాడకానికి ప్రజలు అలవాటుపడటమేగాక, వాటిని భద్రపరచిన విధానముకూడా మెచ్చుకుంటున్నారు.

ప్రారంభదశలో ఈ మనదేశపు పండ్ల డబ్బాలు


పండ్లు, పండ్లరసాలు నిల్వచేయబడిన బీరువా

విదేశాలనుంచి పెద్దపొందిన కంపెనీలవారు వసించే వారితో పోటీ చేయవలె. ఎప్పుడూ, నాణ్యంలో ఎనదేశపు వస్తువుకూడా గమనించెప్పు తున్నది.

విదేశాలలో అనేకమంది ఈ పరిశ్రమలకు విపరీతంగా పెట్టుబడులు పెడుతున్నారు. అనేక మంది నిపుణులైన శాస్త్రజ్ఞులు ఇంకా నూతన పరిశోధనలు చేస్తున్నారు. అయితే వారి కృషిని చూసి, మనం నిరాశచెందరాదు. మనదేశంలో లభ్యమగు మామిడిపండ్లు, గోవాలు, అనాస, నారింజ, దోసకాయలు, పుచ్చకాయలు వగైరాలు భద్రపరచి, అనేక పరిశ్రమగా అభివృద్ధిచేసి, ప్రజలకు వాటిని అందజేసుకోవాల్ని మానుకోవడం జరగరాదు కాగా మనం చేయవలసింది ఏమంటే, ఈ పరిశ్రమకు సంబంధించిన అన్ని విషయాల మీద పరిశోధనలు చేస్తూ, పరిశ్రమాభివృద్ధికి నమూ కట్టడం అనదు పరిశ్రమను ప్రారంభిస్తే వాటికి సంబంధించిన ప్రత్యేక వస్తువ్యంలో తీవ్రంగా పరిశోధనలు సాగించడం లభమె

పండ్లను నిల్వచేసే పరిశ్రమకు అనుబంధంగా అనేక ఉపపరిశ్రమలుకూడా అవసరంగా అభివృద్ధిచేసుకోవాలి వాటిలో టిన్నులు, డబ్బాలు, తయారు చేయడం, సీసాలు వగైరాలు తయారు చేయడానికి గాజు పరిశ్రమలద్వారా. ఎండను ఎదుర్కొనే పెట్టెలు తగిన సాధనసామగ్రిని తప్పని సరిగా తయారుచేసుకోవాలి.

ప్రస్తుతం చౌకగా, సులభంగా డబ్బాలు, సీసాలు లభ్యం కాకపోవడం అనేది, మన దేశములో ఈ పరిశ్రమాభివృద్ధికి పెద్ద ఆటంకంగా వుంది కనక ఈ పరిశ్రమలను కూడా అత్యవసరంగా మనం అభివృద్ధి చేయాలి

ఏ దేశంలోని పండ్లను నిల్వచేసే పరిశ్రమ అయినా ఆ దేశ ప్రజల జీవన ప్రమాణాన్ని సూచించేదేగాక దాని జాతీయ జీవితంలో వ్యవసాయ సంపద ప్రతిపత్తిని నిరూపిస్తుంది. అటు యుద్ధసమయంలోను, ఇటు శాంతి కాలంలోనూ జాతీయ జీవితంలో అని ముఖ్యాంశమని చెప్పవచ్చు

ఏప్పొంచటంలో ఈ పరిశ్రమ ప్రత్యేకించి నే వుంది: పండ్లను నిల్వచేయడానికి 'జెల్లీలు, జామ్' లాంటివి తయారుచేయడానికి వీలైన ప్రెషర్ పాన్‌లు ఒకటి రెండు మాత్రమే వున్నవి ఇంత విరగలాయలు, పద్ధతి వస్తువులను తయారుచేసే కంపెనీలు, సంస్థలు, రాష్ట్రం అంతటా అనేచోట్ల విరివిగావున్నవి ఇంకాహెచ్చుగా పండ్లను డబ్బాలలో భద్రపరచే కంపెనీలు (కానింగ్ కంపెనీస్) చాలాకొద్దిగా వున్నవి. ఇందిమా మొత్తంమీద అధికంగా మామిడిపండ్లు పండించబడుతూ ఉన్నప్పటికి చెన్నరాష్ట్రంలో ఈ పరిశ్రమస్థితి ఇలావుండటం విశేషంగా విచారించవలసిన విషయం

ఏ దేశంలో నైనా ఈ పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం వుండితీరాలనడం. అను మానం ఏమాత్రం అవసరంలేదు మనరాష్ట్రంలో కొన్ని ఋతువులలో అధికంగా లభ్యమగుపండ్లను నిల్వచేయుండదానికి వీలైనపద్ధతులను, మార్గాలను అనుసరించదానికి గత ఆరు సంవత్సరాలుగా మద్రాసు ప్రభుత్వం వారితో కృషి చేస్తున్నది. వ్యవసాయ శాఖవారి ఆధ మాయిషికింద కోయూరు (కడప) లోని ఫల పరిశోధన శాలలో, మన రాష్ట్రంలో లభ్యమగు అన్నిరకాల పండ్లను నిల్వ చేయడానికి వీలయిన పద్ధతులను గురించి చక్కని పరిశోధనలు జరపబడుతున్నవి.

పండ్లనుంచి అనేక తినుబండారాలు తయారు చేయడానికి చక్కని మార్గాలు కనిపెట్టబడినవి. ఇలా తయారుచేసిన కొన్ని వరుకులు కొద్దిపాటిగా ప్రజలకు అమ్మజూపడానికి విడుదల చేయబడినవి కూడా.

పండ్లను నిల్వచేయడానికి సంబంధించినఅన్ని సమస్యలమీద వివరంగా పరిశోధనలు జరపడానికిగాను ఈ సంస్థను పెద్దలాటకర్ సంస్థగా

[మిగతా 6 వ పేజీలో]


పండ్లరసం పట్టిన సీసాలకు మూతలు బిగించే యంత్రం

గ్రహస్థితి:

మిథునంలో రవి, కర్కాటకంలో బుధుడు; సింహంలో కుజ, శుక్ర, శనులు; కన్యలో కేతువు, మకరంలో గురువు; మీనంలో రాహువు; మకర కుంభ మీనాలలో చంద్రుడు.

ఈ వారం బంగారు ధర పెరిగే సూచనలున్నవి 8, 9 ల నుంచి, 11 వరకు పెరిగేటట్లు కనబడు తుంది

వెండి పెరిగ వచ్చునని యీ వారం విశేషంగా పెరిగదు తొందరపడి అమ్మివేయ వలసిన అవసరం ఉండదు.

12, 13 తేదీలలో నూనెధర పెరిగే అవకాశం ఉంది 8, 9 లలో పసుపుధర పెరుగుతుంది.

తారాబలం-చంద్రబలం

[ఆగస్టు 7 వ తేదీ ఆదివారంనుంది ఆగస్టు 13 వ తేదీ శనివారంవరకు]

మేషం [అశ్వని, భరణి, కృత్తిక 1వ పా]

ఈ వారంలోని మొదటి రోజులు చాలా తృప్తి కరంగా గడిచేటట్లు కనబడుతుంది. మీవృత్తి, వ్యాపార కార్య కలాపాలలోను, కుటుంబ పరిస్థితులలోను అప్పుడప్పుడు తొందరలు యెక్కువగా ఉంటుంది అందువల్ల అనేక పట్టాలలో విజయం, లాభం పొందగలుగుతారు. కాని వారంయొక్క చివర రోజులలో యిందుకు విరుద్ధమయినఫలితాలు యెక్కువగా కనబడుతవి డబ్బు యిబ్బంది కూడా యెక్కువగానే కనబడుతుంది లోగడ మీకు సహాయంగా వున్నవారే క్రమంగా వ్యతిరేకులయ్యే సూచనలున్నవి. ఆరోగ్యం విషయమై కొంత జాగ్రత్త అవసరం. 12, 13 లలో చిక్కు వ్యవహారాలలో దూరపు స్వజనులతో విరోధము వియోగము సంభవించుట జరుగుతూరదనటున్నవి అధికారుల వలననుకూడ ఇబ్బందులు ఏర్పడవచ్చు.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి మృగశిర 1, 2 పాదాలు]

అనుకూలంగా వున్న దైవబలం మనుష్య ప్రయత్నాన్నిబట్టి అనేక రూపాలలో ఫలిస్తుంది ప్రయత్నంలేనిదే ఫలితం ఉండదు ఈ వారం మీ రాశికి గ్రహాలు యెక్కువ అనుకూలంగా వున్నవి. ఈ అనుకూల గ్రహాలన్ని తగినట్లు వినియోగించుకొని మంచి ఫలితం సాధించండి వృత్తి ఉద్యోగాలలో గౌరవాభివృద్ధి, ధనవృద్ధి కలిగేసూచనలు కనబడుతున్నవి వివాహాది శుభకార్యాలు జరిగినప్పటి స్థిరాస్తి కొనటం, మార్పటం మొదలయినపనులు అనుకూలమవుతవి. కొత్తగా ఆరంభించే ధనాదాయ ప్రయత్నాలు లాభిస్తవి కొత్త వ్యవహారాలలో ఆజయము ఉండదు అప్పులనిచ్చి దివరనాతో చేసిన ఒక వ్యవహారంలో మొండిచిక్కు. ధనహాని, విరోధాలు యేర్పడే సూచనలున్నవి. గనుక తగినంత జాగ్రత్తగా మెలగటం అవసరం 11 12 లలో ధనలాభం, దొంగల భయం, అనారోగ్యం.

మిథునం [మృగశిర 3, 4 పా, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా]

పరాక్రమంతో పనులు సాధించుకొనే కాలమిది. పోగుచేసుకొన్న డబ్బు చేరికిసొంతడిక వినివినియోగానికి సిద్ధంగావున్న వ్యవహారాలు చాలా అనుకూలంగా మారుతవి ఆపెట్టెకొన్న ఎవరిమూలవల్ల ఏమీ ప్రయోజనం లేకపోవటం కూడా జరుగుతుంది ఈ వారం ఆరంభంలో కుటుంబంలో కలతలు, మితిమీరిన డబ్బు ఖర్చు కనబడుతవి. వ్యాపార, ఉద్యోగ సందర్భాలలో

కూడా మొదట కొంత ప్రతికూలలక్షణాలుకనబడి, క్రమంగా ఆ పరిస్థితులు మంచు విడిపోయినట్లు విడిపోతవి. ఆటంకాలకు పోయి వృథా ధన వ్యయం చేసుకోవడం కొత్తగా వృత్తి, వ్యాపారాది ప్రయత్నాలు చేయటానికి అంత అనుకూలంగా కనబడదు. 7, 8 9, తేదీలలో భార్యకు అనారోగ్యం, డబ్బుయిబ్బంది, అధికారులవల్ల ఎత్తిరేక సూచనలు.

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి ఆశ్లేష.]

ప్రతి సందర్భంలోను మనోనిబ్బరం లేనిదే యేమీ ప్రయోజనం ఉండదు. మీరు తలపెట్టే ఎనులన్నియే ఆటంకాలు లేకుండా యిట్టే సులభంగా నెరవేరి పోతవని యెప్పుడూ అనుకోవద్దు. కాని, మీ ఆలోచనలకు, ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురైనప్పుడు పూర్తిగా ధైర్యం పోగొట్టుకొని ప్రయత్నమే విరమించడానికి సిద్ధపడటం వివేకవంతమయిన లక్షణంకాదు. ఈ సమయంలో మీరాశికి అవకాశంజరిగే సూచనలు లేవు. కాని, మీమనసు నిబ్బరాన్ని పట్టి చూపే పట్టాలు కొన్ని వస్తవి ధైర్యంతో ఉండండి. వృత్తిలో మీప్రయత్నం లేకుండానే అభివృద్ధి ఉంటుంది కోర్టులో జయం కలుగుతుంది ఆదికాయల వల్ల మంచిమాట వింటారు 11, 12 లలో దూరప్రయాణాలు, కార్యసిద్ధి ఆలంకారాలు, గౌరవం.

సింహం [మఖ పుబ్బ, ఉత్తర 1 పా.]

మీరు ప్రయత్నించిన కొన్నిపనులు భంగమయిపోతే, మీరు ప్రయత్నించనివి కొన్ని లాభాలు మిమ్మలను వెదకికొని మీదగ్గరకు వస్తవి ఇది విశేషంగా తృప్తిపడదగిన విషయం. డబ్బు విషయంలో యీ వారం కొంత చిక్కుగానే కనబడుతుంది రావలసి ఉన్న డబ్బు నకాలంలో చేతికిరాదు. కాని, సమయంలో ఎవరో సహాయపడి గౌరవం దక్కుతుంది. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలి ప్రయాణాలు నెరవేరుతవి. స్థిరాస్తి వాహనాలుమొదలైనవి కొనడానికి ఈవారం అనుకూలంగా ఉంది కోర్టు కచ్చేరి వ్యవహారాలలో ప్రారంభంలో కొంత వ్యతిరేకత కనబడి, తర్వాత అనుకూలిస్తుంది కుటుంబంలో ఆరోగ్యంత యేర్పడుతుంది 1, 2, 3 లలో సామాన ప్రయాణ సూచనలు; త్రిప్పట, మితిమీరిన ధనవ్యయం, ఆడంబరకార్యాలు.

కన్య (ఉత్తర 2, 3, 4, పా. హస్త, చిత్త 1, 2 పా)

లోగడ కొంతమూలు వారాలుంది విధిన కూడా ఎర్పడిన ప్రముఖమయిన పరిస్థితి యీ వారంలో ఉంటుంది చాలావరకు అనుకూలంగా పరిణాలం యిస్తుంది వృత్తి వ్యాపార సందర్భాలలో మీ ప్రయత్నాలు ఫలించటానికి యింకా కొద్దిరోజులు ఆలస్యం కావచ్చు డబ్బుఖర్చు చాలా యెక్కువగా ఉంటుంది

కుటుంబంలోని పెద్దలు మీ ధైర్యోత్సాహాలను కార్యరూపం పొందకుండా అరికట్టుతూ ఉంటవి అధికారులు అనుకూలంగా ఉండరు సౌఖ్యహానికరమయిన త్రిప్పట యెక్కువ యే సందర్భంలోను యితరుల జోక్యాటుకోవం యెదురుచూడరాదు ధైర్యము, దైవవిశ్వాసము విడువవద్దు 11, 12, 13 లలో ప్రయాణాలు, వార్త; కొద్ది ధనలాభం; అప్తులలో ఎమావేశం.

తుల (చిత్త 3, 4 పా స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

ఈ వారం డబ్బు అప్పుయెక్కువ కుటుంబంలో దాలావరకు వినియోగమైనదిగానే ఉండేటట్లు కనబడుతుంది అయితే ధనాదాయం కొంత రకు అభివృద్ధికరంగా ఉంటుంది గనుక, అంతగా శ్రమ అని అనిపించదు ఆరోగ్యం బాగుండదు; ఆవిష్యమై శ్రద్ధచూపటం అవసరం. వృత్తి, ఉద్యోగాలలో లోగడ ఉన్న చిక్కులు తొలగిపోతవి, అయినా, క్రొత్తఅభివృద్ధికి ఇప్పుడే అవకాశాలు రావు. అప్తులతో విరోధభావాలు పొడచూపుతవి. కుటుంబంలో స్త్రీల ఆరోగ్యం బాగుండదు. కుటుంబ కార్య నిమిత్తంగా ప్రయాణాలు, చేస్తారు రేపు. ఇటు వ్యాపారం వంటి పనులలో దిగరాదు స్థిరాస్తి అభివృద్ధి ప్రయత్నాలు అనుకూలిస్తవి 10, 11 లలో ప్రయాణాలు, ధనలాభం, కార్యసిద్ధి

వృశ్చికం (విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ)

ప్రస్తుతం కాలం అంత అనుకూలంగా లేదు. ప్రతి పనిలోను ప్రతిమూల ఆటంకాలు కనబడుతవి ప్రతివారితోను విరోధాలు యేర్పడుతవి కోర్టులు, కచ్చేరి వ్యవహారాలలో ఈ వారం ఒక విచిత్రమైన సమస్య వస్తే, మనసుకు ఆలోచనలు. అందో కలలు యెక్కువ ఈ వారం ఎక్కువకాలంలో హఠాత్తుగా అనారోగ్యంచెసే సూచనలు కనబడుతున్నవి సుఖంలేని ప్రయాణాలుకూడా యెక్కువ డబ్బు లావాదేవీలలో నష్టంవాగల అవకాశాలు కనబడుతున్నవి అంతేగాకుండా స్నేహితులు డబ్బు ఖర్చుచేసి సాగించే ధనాదాయ ప్రయత్నాలు ఆరంభించటానికి యీ వారం మంచిదికాదు. ఇప్పుడు మిధ్యనవారు వంచన చేయుటంతవల్ల చిక్కులలోవారు కావలసి వస్తుంది కుటుంబ ఎలిప్పు బాగుండవు 7, 8 9 లలో ధనహాని ప్రయాణాలు, పిల్లల మూలంగా ఆశాంతి ధనవ్యయం

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం ఎదవిజయంసై కొంత అనుకూలమైన దినాలు నెనుకుండిని ... (illegible) ... మానసిక్యం చాలనం చేయటంవల్ల ప్రతికూలత

యేర్పడే సూచనలున్నవి కుటుంబంలో అప్పులు పెరుగుతవి అప్తులతో వివాదాలు యేర్పడుతవి సంఘ గౌరవం లభిస్తుంది క్రొత్త ధనార్జన ప్రయత్నాలు ఆరంభించటానికి యీ వారం అనుకూలంగా ఉంది శుభకార్యపు ఆలోచనలు కార్యరూపం పొందుతవి. ఇతరుల కార్యకలాపాలను పైనవేసుకొనడం యుక్తంకాదు, వస్త్రాలంకారాలు కొనగలుగుతారు సంతోషకార్య సందర్భాలలో కుటుంబంలోని వారితో కలతలు రేగవచ్చు 12, 13 లలో ఆప్తులగురించి దుర్వార్త శ్రమకరమైన త్రిప్పట మితిమీరిన ఖర్చులు

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా శ్రవణం ధనిష్ఠ, 1, 2 పా.]

గడచిన వారం కన్నా యీవారం యెక్కువ శుభదాయకంగా కనబడుతుంది. చాలా రోజుల నుంచీ పరిష్కారంకాని మొండి వ్యవహారాలు యీవారంలో విశేషప్రయత్నం లేకుండా చాలావరకు పరిష్కార మార్గానికి వస్తవి. వృత్తి, ఉద్యోగాలలో స్థానం మార్పులువస్తవి, అయితే, ఆ మార్పులవల్ల అభివృద్ధి సౌఖ్యము లభిస్తవి కోర్టు కచేరీ వ్యవహారాలలో అనుకూలత కనబడదు పుణ్య కార్యాలు, సాంఘిక కార్యాలు మీ 'లో చిక్కులు, గౌరవహాని రావచ్చు కొందరు ఆప్తబంధువులతో విరోధాలు రాకుండాకాని, శేరా వీరి మూలంగా మీకు వ్యయ ప్రయాణాలు వదలని రావటంకాని జరుగుతుంది. 12,13 లలో ప్రయాణాలు, పుణ్యక్షేత్ర దర్శనం, స్వల్ప ధనలాభం, పిల్లలకు అనారోగ్యం.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం పూర్వాభాద్ర, 1, 2, 3 పా.]

కుటుంబ విషయాలు అంత శాంతియుతంగా ఉండవు ఆరోగ్యం బాగుండేటట్లులేదు. డబ్బు ఖర్చు కూడా యెక్కువే దూర ప్రయాణాలేవి సాగేటట్లులేదు కాని) త్రిప్పటయెక్కువ పిల్లల శుభ సంతోషకార్యాలు నెరవేరే సూచనలున్నవి. బంధు మిత్రవర్గంలోనివారితో విరోధాలు యేర్పడుతవి. స్థిరాస్తివ్యవహారాలలో పేచీలేర్పడుతవి. వృత్తి ఉద్యోగప్రయత్నాలలోమీకు అడ్డువదటానికి కొందరు సిద్ధంగా ఉంటారు గనుక వారిని జాగ్రత్తగా తప్పుకొనవలసి ఉంటుంది. గాయాలు తగిలే సూచనలున్నవి. నగలు మొదలయిన విలువయిన వస్తువులను యెక్కువ శ్రద్ధతో కాపాడుకొనటం అవసరం. కోర్టులో జయప్రదంగా ఉంటుంది 7, 8, 9 లలో ధనహాని అనారోగ్యం, త్రిప్పట

మీనం [పూర్వాభాద్ర 4 పా ఉత్తరాభాద్ర, రేవతి]

గురుబలం బాగనే ఉన్నది. మీ చేతికి ఏదో సంతోషపు వస్తుంది. అయితే మీరు కొన్ని అనవసర ఖర్చులను తగ్గించుకోకపోతే ఆదాయంలో అభివృద్ధి వచ్చినదాని ఫలితాన్ని పొందలేరు పిల్లల శుభకార్యాలు అనుకూలంగా నిర్వహింపబడతవి ప్రయోజనంలేని త్రిప్పట యెక్కువ వృత్తి వ్యాపారాలలో క్రొత్తవారిని చేర్చుకొనడం ... అంతేకాకుండా ఈవారంలో ... ప్రారంభించటం మంచిదికాదు ... 10, 11 లలో ... ఆరోగ్యం ...

—వాయూరి సుబ్బరాయశాస్త్రి.

ఓరి ఓరి ...!!!
... యస్ ఏ వాచ్ కంపెనీ

స్విస్ మేడ్ గడియారము జ్యూయల్సుగల లివరు రవుండు ఛా 13/- చాలా అందమైనవి గిల్టు పనితనముగలవి ఎరిగిన టైమ్ చూపునవి—ఏడు సంవత్సరముల గ్యారంటీ.

8 జ్యూయల్సు క్రోమ్ కేసు రౌండు లేక స్క్వేర్ ఆకారం రు. 13/. ... రు 13/ ... రు. 13/. ... జ్యూయల్సు వాచ్ ... రు 18/-. ... రు 20 9 0 15 జ్యూయల్సు క్రోమ్ కేసు రు 28/-. ... రు 32/-, 7 జ్యూవెల్సు రెక్టాంగిలర్ ... రు 29/-. ... రు 32/ 7 జ్యూవెల్సు రోల్డుగోల్డ్ (10 సం॥ గ్యారంటీ) రు 35/- ... రు 38/- 15 జ్యూయల్సు రోల్డుగోల్డు రు 60/- ... రు 65/-. అలారం టైంపీసు రు 14/- ... రు 16/-. పోస్టేజి 0-12-0 ... ఒక యస్ ఏ ఫౌంటెన్ పేనా, ...

IMPERIAL WATCH CO (F)
Post Box No 12220 Calcutta 5

కోరింత దగ్గుకు

గుర్తును మరచిపోకండి.
(అన్ని మందుల దుకాణాలలోను దొరుకుతుంది)
మాన్యుఫాక్చరర్స్:
జి. యస్. స్టీర్స్ అండ్ కంపెనీ
మద్రాసు - 1.

మూర్ఛ, అపస్మారకం శాశ్వత నివారణ

అద్భుతమైన ఈ మాత్రలను పిట్స్ వచ్చినప్పుడు వాసనచూస్తే, రోగి ఉమ్మినప్పుడు 1½ అంగళం వాడుగుగా నిల్చి క్రిమి, ముక్కులో నుంచి బైటికి వస్తుంది అంతటితో రోగం శాశ్వత నివారణ కాగలదు ఇంగ్లీషులో వ్రాయండి —
SHRI 108, MAHATMA SIDH BABA,
P O Nagod (Jubbulpore)

మహలక్ష్మి మెటల్ వర్క్సు
విజయవాడ
"లక్ష్మి బ్రాండ్"
అల్యూమినియం వ్యాపారస్తులు అన్ని రకములు దొరికే చోటు
వివరాలకు వ్రాయుడు



వివరములకు తెల్లాగు ఉచితము

మీరు హాయిగా నిద్రపోవచ్చు
ఉబ్బసం బాధ వుండదు

ఒక మాత్రలో అద్భుత గుణం!
30 సెకండ్లలో బాధోపశమనం!

ఉబ్బసంతో నిద్రపట్టకపోతే పడుకోబోయే ముందు ఒక ఇఫజోన్ మాత్ర వేసుకోండి అర నిముసంలో దాని గుణం కనుపిస్తుంది ఊపిరి ఆడకపోవటం వగైరా వ్యాధులకు కారణాలన్నీ మటుమాయమైపోతాయి. దగ్గు తగ్గిపోతుంది. ఊపిరి పీల్చటం సుళువుగా వుంటుంది. చక్కగా నిద్రపడుతుంది. వరిచికిత్స ప్రారంభించండి. పీల్చటంగాని, ఇంజక్షన్‌గాని అవసరం. బ్రోంకైటిస్, బ్రోంకియల్ కటారాలకు కూడా ఇఫజోన్ సాటిలేని మేటి ఔషధం.



రిటైలర్ల కెమిస్టులవద్ద దొరకును. ఎక్కడా దొరకనిచో తక్రిందివిలాసానికి దేనికైనా వ్రాయండి:- జె ఎల్ మారిసన్ సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిం. బొంబాయి పి. బా. బాక్సు 266, కలకత్తా పి. బా. బాక్సు 382, మద్రాసు పి. బా. బాక్సు 1376.

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:—విజయవాడ

బ్రాంచీలు —గవర్నరుపేట [విజయవాడ], నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి.

మూడు మాసముల సీజన్ డిపాజిట్లు

వందరూపాయలకుపైన అంగీకరించబడును.
సం॥ నూటికి రు. 4-0-0 చొప్పున వడ్డీ యివ్వబడును
సదరు డిపాజిట్లు 31-10-1949 తారీఖు దాటకుండా యుండవలెను.
రు 10,000 లు అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేటులు యివ్వబడును.

యం. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టరు.

ఆంస్ట్రాంగ్ సిడ్లీ
క్రూడ్ ఆయిల్ ఇంజన్లు



8 హెచ్. పి.
డెలివరీ (ఎక్స్ - స్టాక్) యివ్వబడును.
వెంటనే రు. 500/- అడ్వాన్సుగా పంపి బుక్కు చేసికొనండి.
ఏజంట్లు:
కే. ఎస్. శివజీ అండ్ కో.,
178/179, బ్రాడ్వే .... మద్రాసు.
N. B. మేము గ్రామములలోకూడ ఈ ఇంజనుల స్థాపించగలము. ఎల్లప్పుడును ఒరిజినల్ విడిభాగములతో సహా సర్వీస్ యివ్వగలము.

గ్రైప్ డిల్ వాటర్ (భారత్ డ్రగ్‌హౌస్—మధుర)

శిశువ్యాధులకు, ఆరోగ్యానికి దివ్యౌషధము

బిడ్డల కోమలదేహాన్ని, ఆరోగ్యాన్ని కాపాడటానికి, పసితనంలోవచ్చే వ్యాధుల అక్రుత కన్నడే అరికట్టి నిర్మూలించాలి. తిరిగి రాకుండా బలం చేకూర్చాలి. కడుపుబ్బరం, నొప్పి, మలబద్ధం, విరేచనాలు, వాంతి, త్రేపులు, తరచు జలుబుచేయటం, దగ్గు, కోరింత దగ్గు, మొదలైన శిశువ్యాధులకు సాటిలేని మేటిమందు. రెండు మూడు మోతాదులలో తప్పక గుణమగుపించును. గ్రైప్‌డిల్‌వాటర్ అనుదినము బిడ్డలకిచ్చిన పై వ్యాధుల నిరోధించడమేగాక, మంచిబలము చేకూర్చగల చక్కని రుచికరమైన టానిక్‌గాను పనిచేయగలదు. 6 ఔన్సుల సీసా 1 కి రు. 1-4-0.

ఉత్తర ఆంధ్ర ఏజంట్లు:
శ్రీ ఎస్. పి. నాగలింగం పిళ్లై అండ్ సన్సు, కెమిస్టులు
35—36 ఉత్తర ఆవణి వీధి, మధుర.

శ్రీ జయంతి కానుక

రు. 20,000 తప్పక గెలవండి!

గవర్నమెంటు రిజిస్టర్డు నెం. 642 పోటీ నెం. 33

దీనియొక్క పీలు అన్సరు మద్రాసు ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ బ్రాంచిలో సీలువేసి వుంచడమైనది. సీలు అన్సరుతో అంతా సరిపడునట్లు రైటుగా పంపినవారికి రు. 12,000 లు మొదటి బహుమతి మొదటి రెండు వరుసలు రైటుగా పంపినవారికి రు. 4,500 లు రెండవ బహుమతి మొదటి ఒక వరుస రైటుగా పంపినవారికి రు 2,000 లు మూడవ బహుమతి. మొదటి రెండు సంఖ్యలు రైటుగా పంపినవారికి రు 1,000 నాలుగవ బహుమతి హెచ్చుతప్పులు పంపినవారికి రు. 500 లు ఐదవ బహుమతిన్నీ యివ్వబడును.

పోస్టుచేయుటకు ఆఖరు దినము 20-8-49
ఫలితములు 30-8-49

ప్రవేశరుసుము 1 చతురమునకు రు. 1-0-0
6 చతురములకు రు. 5-0-0

70

ఈ చతురములో 10 మొదలు 25 వరకుగల సంఖ్యల వాడి అడ్డము, నిలువు, మూలగాగాని వేసి కూడినచో 70 మొత్తం రావలెను చతురములోను ఒక సంఖ్య ఒకసారి మాత్రమే వాడవలెను ప్రవేశరుసుము మనియార్డరుద్వారాగాని, పోస్టల్ ఆర్డర్ద్వారాగాని పంపి, తెల్లకాగితంపైని యెన్ని చతురములైనా వేసికొని పంపవచ్చును. ఫీజుకు రు 5/- లు చొప్పున పంపవలెను. ప్రవేశరుసుము మనియార్డరుద్వారా లేక క్రాసుచేయు పోస్టల్ ఆర్డర్ద్వారా పంపవలెను. సొమ్ము కట్టని ఎంట్రీలు అంగీకరింపబడవు మనియార్డరు కట్టిన రశీదు చతురములతోపాటు పంపవలెను ప్రవేశరుసుము 20 000 కన్న తక్కువ వచ్చినచో, అదామాషా ప్రకారం పంచిపెట్టబడును పై బహుమతుల సొమ్ము మార్చబడును ఈ పోటీ ప్రతి విషయములో మేనేజరుగారి తీర్పు బాధ్యముగా పంపుడు పై షరతులు అంగీకరించినవారే యీ పోటీలో పాల్గొనవలెను ఈ విషయములో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు మీ పేరు, అడ్రసు, ఇంగ్లీషులో వ్రాయవలెను

మనియార్డర్లు, చతురములు ఈ క్రింది అడ్రసుకు పంపవలెను

నెం 34 సీలు అన్సరు
62 మొత్తం

27	19	12	9
6	13	18	23
17	20	11	14
15	10	21	16

THE PRABHAT TRADING CO. (A.P.)
16, Sunkurama Chetty St. Madras




రైలింగ్‌కార్ అన్నిరకాల ఫలహారాలు ఇందులో లభ్యమవుతవి


రైలుగట్టు పొయ్యడం

సర్వేయర్ ఇంజనీర్లు "రైలురోడ్డు" వేసే ప్రాంతాన్ని సర్వే చెయ్యడం

రచన "భాస్కరాచార్య"

"ప్రటారీ: మన ఊరినుంచి మారేడుకు కాని మరేవూరికికాని రైలురోడ్డు వెయ్యాలంటే ఏంచెయ్యాలో తెలుసా?"

'తెలియదు'

'అయితే చెపుతాను విను'

మామూలుగా రైలు వెయ్యాలనుకుంటే ఎల్లా వెయ్యాలో ముందుగా ఆలోచించుకుని [illegible] వేసెయ్యడం తేలిక అని అందరూ అనుకుంటూ వుంటారు. వినాపికి రైలురోడ్డు వెయ్యడం అంటే [illegible] అదే కాని మరోటిలేదు. మోటారుకార్ల ఉపయోగం ఎక్కువైనప్పటినుంచి కొత్తగా రైల్వేలు వేసే అవకాశం తప్పిపోయింది. అప్పటి [illegible] మేమిటి తగ్గిపోయింది అయినా అవసరమైనప్పుడల్లా కొత్తగా రైళ్ళు వెయ్యడమే మంచిది.

మారేడుకు రెండు ఎట్లా మార్గంలో రైలురోడ్డు వెయ్యాలనుకోండి. ఈ రెండు వూళ్ళ దగ్గరనుంచి రైలు నడుపుతున్నదనుకోండి. ఒక వూళ్ళో స్టేషను యం. యస్. యమ్. కంపెనీ వారిదైతే రెండోవూళ్ళో స్టేషన్ నైజాం స్టేట్ రైల్వేవారిదనుకోండి. ఈ రెండింటికీ కలిపి ఒకే రైలువేస్తే లాభసాటిగావుంటుంది ఇన్ని రైళ్ళు మారవక్కరలేదు అని ప్రజలందరూ అంగీకరించినా ఆ రైల్వే కంపెనీలవాళ్ళు సరిగా ఒప్పుకోరు. యం. యస్. యం. కంపెనీవారు [illegible] వేస్తామంటే అందువల్లవచ్చే లాభం అంతా వాళ్ళు ఏమి పోగొట్టుకుపోతారో అని నైజాం స్టేట్ రైల్వేవాళ్ళు అభ్యంతరం పెడతారు. నైజాం రైల్వే వాళ్లు వేస్తామంటే యం. యస్. యం. కంపెనీ అడ్డుపెడుతుంది. అందువల్ల వీళ్ల కీచులాటలతో అసలు పని ఆగిపోతూవుంటుంది.

అప్పుడు ప్రజలు మేలుకొని ముందుకువచ్చి మీరు ఇద్దరూ కలిసి రైళ్ళు వెయ్యకపోతే, మేమే రైలు వేసుకొని రైళ్ళు నడుపుకుంటామని అంటే కాని చేస్తారు.

అప్పుడు ఈ రెండు కంపెనీలవారు ఒక ఒడంబడికకువచ్చి ఇద్దరూ కలిసి ఈ లైను వెయ్యడానికి పూనుకుంటారు. అంటే ఇది వెయ్యడానికైన ఖర్చులు చెరిసగం భరించి పని పూర్తి చేస్తారు. అందుకనే మనదేశంలో యమ్. యస్. యమ్.-రైల్వేలో [illegible] పెట్టెలు, యస్. ఐ. ఆర్. పెట్టెలు కనపడుతూ వుంటాయి. ఇంక అన్ని రైలు మార్గాలవెంట ప్రయాణంచేసే ఎక్స్‌ప్రెస్, మెయిల్ బండ్లలో అన్నికంపెనీల పెట్టెలు కనబడతాయి. ఒకవేళ చాలా దూరం ఇలాగ నడపవలసివస్తే ఈ రెండు కంపెనీలు కలిసి, ఈ లైను వ్యవహారాలను చూడడానికి మూడో కంపెనీని ఏర్పాటుచేస్తారు.

ఏదో ఒకవేళ ఈ రెండు కంపెనీలు ఒక ఒడంబడికకు వచ్చి రైలు లైను వెయ్యడానికి ఈ ప్రాంతమంతా సర్వే చేస్తారు. అప్పుడు ఒక చోట ఒక సొరంగం, ఎరొకచోట చిన్నవంతెన ఇంకోచోట ఈ రెండు వూళ్ళమధ్య ఒకచోట స్టేషన్ కట్టవలసి వస్తుంది అనుకోండి.

ఈ ప్లాను వెయ్యవలసిన ప్రదేశం అంతా సర్వే చేసిన తరువాత మన కేంద్ర శాసనసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టవలసివున్నది. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడమంటే దెబ్బలాటకు సిద్ధం కావడమన్నమాట. రైలు లైను వెయ్యదలచుకున్నప్పుడు ఆ భూమిస్వామి ముందుగా పేచీ పెడతాడు. ఆ తరువాత ఈ రెండు వూళ్ళ మధ్య ఇప్పుడు నడిపేవాళ్ళు ఈ బస్సులు నడిపే వాళ్ళలో అనేకులు [illegible] దుకాణాలు పెట్టుకునేవాళ్ళు రైలు లైను వేస్తే మాకు ఇబ్బంది అవుతుందని పేచీపెట్టడం ప్రారంభిస్తారు.

ఈ రైల్వే వెయ్యకపోతే ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని కేంద్ర శాసనసభకు నమ్మకం కలిగేటట్లయితే, ఎవరు ఏంచెప్పినా లెక్కచెయ్యకుండా రైలు వేసుకుపోండి అని కంపెనీకి అనుమతిస్తారు. ప్రయాణీకులకు సౌఖ్యంగావుండేటట్లయితే మొదటి తయారుచేసిన ప్లానులో మార్పులు చేయమని పార్లమెంటు సూచించవచ్చు. అప్పుడు అసలు పని ప్రారంభమవుతుంది. ఇంజనీర్లు రైలురోడ్డు వెయ్యడానికి పూనుకుంటారు.

మధ్యదోవలో ఒకచోట వంతెన కట్టవలసి వుందనుకోండి. అప్పుడు ఇంజనీర్లు వచ్చి అక్కడ మట్టిత్రవ్వి చూస్తారు. నేల తవ్వి చూస్తే మొదట్లో అనుకున్నట్లు 20 అడుగులకు బదులుగా 30 అడుగుల పునాది త్రవ్వవలసివచ్చింది అనుకోండి.

అంతేకాదు ఎక్కడైనా జరదనేల తగిలితే రోడ్డుగట్టిగా వుండడంకోసం [illegible] దిగగొట్టి నేల గట్టిగా దిమ్మిసాచేసి బురదవచ్చినా రైలు పడిపోకుండా రైలురోడ్డు వెయ్యవలసి వున్నది.

ఒకవేళ కొండలను త్రవ్వి సొరంగం వెయ్యవలసివస్తే రెండు వైపులా రాళ్ళుకోసే యంత్రాలు పెట్టుకుని కొండలను త్రవ్వుతారు. ఈ సొరంగాలు త్రవ్వడంలోవున్న గమ్మత్తు ఏమిటంటే ఇటునుంచి అటునుంచి రెండు యంత్రాలు కొండని త్రవ్వుతూ వుంటే ఈరెండు యంత్రాలు కలుసుకున్నప్పుడు ఒక్క అంగుళమైనా తేడా లేకుండా ఈ రెండూ ఏకసమానంగా త్రవ్వుకుంటూ వస్తాయి. ఇంత అద్భుతంగా సొరంగాలు వెంట్రుకవాసి తేడాలేకుండా జరగడానికి గణిత శాస్త్రజ్ఞానం ఎంతో అవసరం. చాలా సూక్ష్మ వస్తుపరిజ్ఞానంతో లెక్కలుకట్టి ఈ సొరంగాలు త్రవ్వుతూవుంటారు. స్విట్జర్లాండులోను అమెరికాలోను, మన దేశంలోని అస్సాం పర్వతాలలోను ఇలాంటి సొరంగాలున్నవి. ఇలాగే లండన్‌లో ట్యూబులు త్రవ్వి రైళ్లువేశారు. ఇలా ట్యూబులు త్రవ్వేటప్పుడు పైనవున్న ఇళ్ళు ఇంజనీర్ల కృషికి అడ్డం వచ్చేవి.

ఇప్పుడు ఈ సామానుతో కట్టవలసిన వంతెన ఉన్నంటిని పెద్ద పెద్ద మేడల మాదిరిగా అందంగా నిర్మించటంతో కట్టుతూ వుంటారు. ముందుగా కొయ్యతో నమూనాలు తయారు చేస్తారు. ఈ కొయ్య నమూనాలో సిమెంటు పోసిన తరువాత, అది బిగిసిన తరువాత ఈ కొయ్య ముక్కలను తీసివేస్తారు. అయితే ఎప్పుడు ఎంతెనెంతు కట్టడం కన్న ఉక్కు దూలాలు రివెటులు బిగించటాలు వెయ్యడమే మేలు. అప్పుడు రైలుపట్టాలకు అడుగు కంకరను వేయడం ప్రారంభిస్తారు. కొండలను తొలిచి [illegible] తీసిన కంకర నంతటినీ తీసుకువచ్చి ఈ రోడ్డు వెంట గుట్టలుగుట్టలుగా పోస్తారు. అప్పుడు రైల్వేవర్క్‌షాపులలో [illegible] కట్టిన [illegible] ఇంకో చిన్న రైలు వేస్తారు. ఇందుకు సామానులను ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళతారు. ఒకవేళ వర్షం కురిస్తే వస్తువులు తప్పిపోకుండా రోడ్డువేస్తారు. ఈవిధంగా రైలురోడ్డుకి పునాది వేసిన తరువాతనే తేమ కంకరరాయి తీసుకువచ్చి మళ్ళీ రోడ్డు వేసి దానిమీద స్లీపర్లు బిగిస్తారు. ఈ స్లీపర్లు అంటే రైలుకమ్మీల క్రిందవుండే కొయ్య ముక్కలు. [illegible]

8 1/2 అంగుళాలవుతాయి. [illegible] 8 అడుగుల పొడుగుగా కోస్తారు. సాధారణంగా దేవదారుచెక్కతో [illegible] చెక్క ముక్కల్ని ఒక ద్రావణంలో [illegible] వేస్తారు. [illegible]

ఈ రకం [illegible] ఎక్కువకాలం [illegible] ఉండదు [illegible] వెయ్యడానికి [illegible] [illegible] అయిపోతుంది [illegible] వేసిన [illegible]

[illegible] వేసవికాలంలో ఈ అంగుళం [illegible]

(మిగతా 12 వ పేజీలో)

మీసాల చేపలు: పంచరంగుల జెల్లలు

శ్రీ వి. పాల్ ప్రసాదరావు, యం. యస్ సి.
శ్రీమతి వి. హేమలత జాన్, యం. యస్ సి (ఆనర్స్)

చేపలకు మీసాలుండడం చాలా వర్కృత్తు కాని, జెల్ల, వాలుగ జాతి చేపలకు మాత్రం మీసాలు వుంటాయి. అయితే ఈ మీసాలు కొన్నింటికి మూతిమీద ఉంటే మరి కొన్నింటికి గడ్డంకింద నుంచి వ్రేలాడుతున్న పీటల్లో ఒక రకానికి [illegible] క్రింద నుంచి ఉంటాయి.

ఈమీసాలచేపలు అనేక రకాలు. ఇందులో కొన్నింటికి పొట్టిమీసాలు మరి కొన్నింటి మీసాలు శరీరమంత పొడుగు వుంటాయి. పెద్దవి మీసాలు కొన్నింటికి వుంటాయి.

ఎముకమీసాల చేపలది ఇంకొక తీరు. కొన్నింటికి రెండుమీసాలు వుంటే, మరి కొన్నింటికి ఎనిమిదిమీసాలు వుంటాయి. ఇంతకీ చెప్పవలసిందిఏమంటే మూతిమీద మీసం లేని చేప ఈ కుటుంబంలో లేదని మాత్రమే. ఈ చేపలకు బురదలో మీసాలుఎంతో ఉపకరిస్తాయి. ఇవి ఈ మీసాలను పిల్లి లాగ తడిమిచూచుకోడానికి ఉపయోగిస్తాయి. కనుక వాటిని పిల్లి చేపలు అని ఆంగ్ల భాషలో అంటారు. ఈచేపలన్నింటికి పొలుసులుండవు. ఒకవేళ ఏదయినా పొలుసు కనిపించినా అది ఎముక పదార్థం పొలుసు అని మాత్రమే అనుకోవాలి.

ఈరకం చేపలన్నింటికి ఊపిరితిత్తులుంటాయి. ఊపిరితిత్తి గాలి చెవికి 'అనెకేర్స్' అనే ఎముకల గుత్తి ద్వారా సంబంధం ఏర్పడుతుంది. ఈరకం చేపలు సాధారణంగా చెరువులలో నదులలో, నదీముఖ ద్వారాలలో ఉప్పునీళ్లలో కూడ పెరుగుతూవుంటాయి. అసలు ఇండియాలోని నదులలో చేపలకి, మడగాస్కర్‌లో వాటికి, ఆఫ్రికాలో చేపలకి దగ్గరి సంబంధం వుంది. అందువల్ల ఒకప్పుడు ఇండియా మడగాస్కర్ మీదుగా ఆఫ్రికాఖండం కలిసివుండేదని శాస్త్రజ్ఞులు చెప్తున్నారు. మన దేశంలో ప్రజలు ఈ చేపలను అనేక విధాల ఉపయోగిస్తారు. ఆహారంగా వాడుకోవడమే కాకుండా పెద్దచేపల ఊపిరితిత్తులను ఎండబెట్టి చైనా జపాను దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈ ఎండిన ఊపిరితిత్తులను ద్రాక్షసారాయిని శుభ్రపరచడానికి మంచి జిగురు తయారు చెయ్యడానికి ఉపయోగిస్తారు. వాటిలో ప్రక్క రెక్కలదగ్గర [illegible] ముల్లు చాలా విషపువుంటుంది. అరడుగుకు తక్కువగా వుండే ఈ ప్రాంతాలన్నింటిని కోసి బాడిసలో పార్లించి, ఎండబెట్టి చైనాకు ఎగుమతి చేస్తూ వుంటారు. అక్కడ వాటిని కడిగి, [illegible] ప్రతివంటలోనూ మసాలామాదిరిగా మనవాళ్ళు వాడుకుంటూవుంటారు.

ఇక మన ఆంధ్రదేశంలో పైన చెప్పిన క్రింద తెలుపుబడే మీసాల చేపలని వాలుగలంటారు. ఏ మాత్రం రంగువున్నా జెల్ల అని క్రింద జమచేస్తారు.

మన దేశంలోని వాలుగ [illegible] పొడుగు మించదు. మరికొన్ని చేపలు అన్ని రకాల మలినం తింటుంది. ఇది మాంసాహారి కూడా దొరికితే చిన్న చేపలను తినివేస్తుంది. రుచికరమైనది. [illegible] తల ముద్ద [illegible] ఉమ్మడానికి వీలుగావుంటుంది. ఐరోపా [illegible] వాటిని [illegible] తల చేపలు అంటారు. [illegible] మారి చేపలని మనం నామకరణం చేయొచ్చు.

గ్రీసులో వుండే వాలుగలు [illegible] కావి. [illegible] పెట్టెలు [illegible] గ్లనిస్ అనేవాలుగ 400 పౌనులు తూగుతుంది. జర్మన్ కథలలో [illegible] ఇది [illegible] అడుగున గూడుకట్టుకొని [illegible] పిల్లలను సంరక్షించే బాధ్యత మగదే [illegible] అమెరికా సంస్థానంలో దొరికే వాలుగలు 150 పౌనులవరకు బరువుతుంటాయి. వీటిని గాలానికి తగిలించి వలలలోను పట్టవచ్చు. దక్షిణ అమెరికాలో పర్వత ప్రదేశాలలో వుండే సెలయేళ్లలోను, నదీనదులలోను రంగురంగుల వాలుగలు వుంటాయి. అకుపచ్చని రామచిలుకలనుపట్టి ఈ రంగు వాలుగల [illegible] విధంగా మాటిపోగలరట. అప్పటి ప్రజలు వినోదంకోసం ఇలా చేస్తుంటారట కూడా.

ఆఫ్రికాలోని అమెజాన్ నదీప్రాంతంలో ఒక రకం చిన్న వాలుగలు పెద్దచేపల దవడ క్రింద [illegible] ఆహారాన్ని అపహరిస్తూ తింటూ [illegible] గడిపివేస్తాయట. ఇట్టునే కాండిర్ అనే అతి సూక్ష్మమైన వాలుగ ఒకటివుంది. ఎవరైనా [illegible] వీటిలో స్నానానికి పొరపాటున దిగితే, ఈ కాండిర్ మూత్రద్వారంలో ప్రవేశించి రెక్కలను విగిడ్చేసరికి [illegible] బాధ [illegible]. కొన్ని సమయాలలో మరణించే ప్రమాదం కూడా కలదట. అందుకని [illegible] అప్పుడుగాని ఎవరు వీటిలో దిగడానికి సాహసించరు.

అడుగున్నర పొడవు మాత్రం వుండే [illegible] వాలుగలు అన్నిచోట్ల వున్నాయి. ఇవి తుపాను వచ్చే సంగతిని ముందుగా సూచించగలవని ప్రతీతి. [illegible] వాలుగలు చాలా [illegible] పెరిగాయట. ఇందుకు కారణం అద్భుత [illegible] ఆహారం కావచ్చునని ఊహిస్తున్నారు.

మనదేశంలో పొడుగువేసే రంగుచేపలన్నింటిని జెల్లలంటారు. వీటిలో ఎనుపు, ఎరుపు, నీలం, మున్నగు [illegible] జెల్లలు కన్పిస్తాయి. చిన్న జెల్లలు [illegible] గా వుంటాయి. వీటిముల్లు గుచ్చుకుంటే త్వరగా గాయం మానదంటారు. చాలా తీపు పుడుతుంది. [illegible] శరీరం [illegible] వీటికి రకరకాలపేర్లు వుంటాయి. గడ్డంక్రింద రెండు ఎముకమీసాలు వుండే అడుగుపొడవు మాత్రం కలవాటిని "పిల్లి తేలు" అని అంటారు. ఇవి నదీముఖ ద్వారాలలో ఉప్పునీరు అధికంగావుండే ప్రాంతాలలో అధికంగా వుంటాయి. దీనిని ఎవరైనా పట్టుకుంటే [illegible] రక్షించుకుందామనే ఆశతో పొట్టలోగల గుడ్లనన్నిటిని [illegible] వేస్తుంది. [illegible] ఉప్పుకో పెట్ట చేస్తారు.

ఎముక [illegible] జెల్లను తోగలంటే, జెల్ల అని అంటారు. వీటికి శరీరం సన్నగా వుంటుంది. తలమీద మాత్రం ఎముక పొలుసు వుంటాయి. ఇవి గుంపుగా గుంపుగా తిరుగుతూ [illegible]

అడుగు పొడుగువుండే తెల్లజెల్లలలో [illegible] గ్రుడ్లను [illegible] ఆ గుడ్లను నోటిలో పెంచుకొని. [illegible] పోటికీ గాకం.

ఆసియాలో గల ఒక రకం [illegible] తెల్లగా వుండి [illegible] ఇవి పొట్ట పైకి పెన్ను క్రిందికి పెట్టి ఈదులాడుతుంది. నైలునది ప్రాంతాలవారు దీని [illegible] విద్యుచ్ఛక్తి [illegible] అది సునాయాసంగా తోలేస్తుందట.

దక్షిణ అమెరికాలో గల కొన్ని జెల్లలకు ఎముకకవచం శరీరం కప్పివుంటుంది. [illegible] జెల్లలకు పొలుసు ఏమీ వుండదు. వేగమైన ప్రవాహ వేగంలో కొట్టుకు పోకుండా వీటి మూతి మొద్దుగ [illegible] అంటిపెట్టుకుని వుండటానికి అనువుగా వుంటుంది. కొన్నిటికి రాళ్ళను పట్టుకుని ఎగబ్రాకటానికి వీలుగా [illegible] చిన్న కొక్కెములు వుంటాయి. [illegible] అర్జెంటీనాలో [illegible] జెల్లలున్నాయి. [illegible] ఇవి గుడ్లుపెట్టి వాటిమీద పొర్లాడి ఆ గుడ్లను ఒడిలికి అంటించుకుని [illegible] గుడ్లు చూడటానికి చిన్న చిన్న మిరియాలు [illegible] వీటి ప్రేవులు చాలా పొడుగ్గా వుంటాయట.

కొన్ని జెల్లలలో ఆడవి మగవి వేరు వేరు ఆకారాలలో వుంటాయి. ఆడవాటి కంటె మగ వాటి మీసాలు పొడుగాను [illegible] వుంటుంది. [illegible] ఇవి ఎండకాలంలో [illegible] గాలిపీల్చుకుంటూ రాత్రివేళల్లో తిండి కోసం వేటకు బయటదేరుతాయి.

కొన్నిరకాల జెల్లలు వాలుగలు శబ్దం చేయగలవు. [illegible] శబ్దం వస్తుంది. కొన్నిటికి ఎముకలు [illegible] శబ్దం వస్తుంది. [illegible] శబ్దాన్ని ప్రతిధ్వనింపచేయగలవు.

ఆస్ట్రేలియాలో వుండే ఒకరకం జెల్లలు [illegible] గుంటలు త్రవ్వి [illegible] గుడ్లు పెడతాయి. తర్వాత ఆ గుడ్లను చిన్న చిన్న రాళ్ళతో [illegible] కప్పివేస్తాయి. [illegible] శత్రువులతో పోరాడి [illegible] కాపాడుకుంటాయి. [illegible] కాపురం చేస్తాయి.

వాల్టేరు, ఆగస్టు 3— ఆంధ్రా యూనివర్సిటీవారు 1949 జూన్ నెలలో జరిపిన ఎం. ఎ. [illegible] యూనివర్సిటీ రిజిస్ట్రారు తెలియజేస్తున్నారు.

[illegible] 1-2 [illegible] 330 331. 333 334. 334 36 344

రాజమహేంద్రవరంలో ఆంధ్ర సర్వోదయ ప్రదర్శనం

సెప్టెంబర్‌లో జరపడానికి రాజమండ్రిలో ఏర్పాటులు

రాజమండ్రి ఆగస్టు 3— విద్యార్థి యువజన [illegible] గాంధి విద్యాలయ కార్యక్రమంలో నమ్మకం గల కాంగ్రెసు వాదుల సమావేశం జరిగింది. అది భారత గ్రామ పరిశ్రమల [illegible] శ్రీ [illegible] రామచంద్రన్ గారు సర్వోదయ సమాజం ఆశయాలను గురించి ప్రసంగించారు.

సెప్టెంబర్ నెలలో రాజమహేంద్రవరంలో ఆంధ్ర సర్వోదయ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేయడానికి తీర్మానం చెయ్యబడింది. గాంధీజీ చిత్రపటాలు (ఆయా జీవితంలోని వివిధ దశలలో తీసినవి) ఇంగ్లీషు తెలుగు హిందీ భాషలలోగల గాంధీసాహిత్యం, [illegible] కేంద్రాలలో తయారుచేయ్యబడిన వస్తువులు ఈ సందర్భంలో ప్రదర్శింపబడగలవని తీర్మానంలో సూచింపబడింది.

ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదంగా కొనసాగించడానికి దిగువ ఇచ్చిన ఒక కమిటీ ఎన్నుకొనబడింది. శ్రీ వెన్నేటి సత్యనారాయణగారు అధ్యక్షులు, డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు, డాక్టర్ [illegible] ఉపాధ్యక్షులు, శ్రీ [illegible] గోపాలరావు గారు ప్రధాన కార్యదర్శి, శ్రీ దంటు కృష్ణమూర్తి గారు ప్రచారక కార్యదర్శి.

మంత్రిపాలెంలో కమ్యూనిస్టు మహిళల అరెస్టు

కరపత్రాల స్వాధీనం

గుంటూరు ఆగస్టు [illegible] — [illegible] పోలీసువారు ఆగస్టు 1 వ తేదీ రాత్రి [illegible] మంత్రిపాలెం గ్రామం [illegible] కమ్యూనిస్టు [illegible]

[illegible] పోలీసు [illegible]

[illegible]

పరారిపోతున్న కమ్యూనిస్టు అరెస్టు

బెజవాడ ఆగస్టు 3— [illegible]

[illegible]

రాజవిలాస్ (బొంబాయి) [illegible]
పాన్ పసాల్
మరియు ఏలా [illegible]
[illegible]
LILASHANTRAJ CORPORATION
No 1 Lake Terrace Calcutta 29

పరిణామశూలలకు
GASTRIC AND DUODENAL ULCERS
దివ్యౌషధము



[illegible] 100 కి నూరు [illegible] 15 రోజులు [illegible] 2000 [illegible]
(పరిణామశూలలకు స్పెషలిస్టు)

అమ్మకము
[illegible] నెం. 7. [illegible] నెం 8. [illegible] 1178 [illegible] 124 [illegible] 1949 [illegible]
దీ కోరమాండల్ కంపెనీ
కాకినాడ (తూ గో జిల్లా)

మీరు తక్కువ ఖర్చుతో మంచిపైన స్పీడుతో [illegible]
"కాలిసెన్ క్రూడ్ ఆయిల్ ఇంజన్" నే మీరు కొనండి
ఇంజన్లు, స్పేర్లు సిద్ధముగానున్నవి
అమ్మకందారులు, ఏజంటులు:
TRANS OCEANIC LIMITED,
1|163, Mount Road, Madras

Latest [illegible] MODELS


మాడల్ 476 [illegible] 360/-


మాడల్ [illegible] 225/- [illegible] 10/-


మాడల్ 496 [illegible] 360/- [illegible] 30/-


మాడల్ [illegible] 236/-

SOLE AGENTS
KAR & CO.
2 THAMBU CHETTY ST MADRAS

కామన్ వెల్త్
అష్యూరెన్సు కంపెని లిమిటెడ్ - పూనా సిటీ
జీవితము, [illegible] సంబంధములపై
స్పెషల్ - కర్నూలు
జిల్లాలో [illegible] ఆర్గనైజర్లు
కావలెను
మారీసుపేట, తెనాలి.　　బ్రాంచి మేనేజరు, ఆంధ్ర బ్రాంచి



తగ్గింపుధరలు
ఇనుప పెట్టెలు - బీరువాలు
వగైరా
సుదర్శన్ కంపెని
హెడ్ ఆఫీసు
హైదరాబాదు
బ్రాంచీలు:
ఏలూరు రోడ్డు.
విజయవాడ　గుంటూరు

రూపవాణి

వ్యవసాయాభివృద్ధికి అమెరికాలో విద్యా చిత్రాలు

అమెరికా వ్యవసాయ సౌలభ్యానికి దోహద మీయదగు సమాచారాలను సేకరించి, రైతు లోకంలో ప్రచారం చెయ్యవలసిందని 1888 లో కాలేజి యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వం వ్యవసాయ శాఖను నెలకొల్పింది.

అప్పటి నుంచి కరపత్రాల ద్వారా వాల్ పోస్టర్ల ద్వారా ప్రచారాన్ని కొనసాగిస్తూ వచ్చిన అమెరికన్ ప్రభుత్వవ్యవసాయశాఖ 1908 నుంచి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడే చాలు మెంటరీ విద్యా చిత్రాలను ఎన్నింటినో తయారుచేస్తున్నది.

ఈ చిత్రాలను చూడడం మూలంగా అమెరికన్ రైతులు వేరు ధాన్యం విలువలు ... కొత్తా పెర్కించుకోగలుగుతున్నారు. ఎటువంటి రోగాలు ... తెలుసుకోగలుగుతున్నారు. దోమలు, ఇతర చీడ పురుగులు మొదలయిన వాటి బాధనుంచి పంటలు కాపాడగలుగుతున్నారు. అధికంగా పంటలను ఉత్పత్తి చేసుకుని సుఖ జీవనం నెరపుకొనగలుగుతున్నారు.

క్రిందటి సంవత్సరం సుమారు మూడుకోట్ల మంది అమెరికన్ రైతుజనం వ్యవసాయ శాఖవారు తయారుచేసిన ఈ విద్యాచిత్రాలను చూశారు. వీరిలో మారింట 80 మంది ఎమోజనులు—వ్యవసాయంలో అభివృద్ధి దాయకమైన మార్గాలను వెన్నుకొనడానికి ఉత్సహించే రైతు కుటుంబాలకు చెందిన స్త్రీలు, పురుషులూ, విద్యార్థులూను.

ఈ చిత్రాలు—ఒక్క అమెరికన్ ప్రజానీకం దర్శించడంకోసమే పరిమితమై వుండలేదు. అమెరికన్ విదేశాంగశాఖ-పీటిని ఏ దేశంకోరితే-ఆ దేశానికి పంపిస్తూ వుంటుంది.

1908 లో అమెరికన్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ - పేర్కొన్న విధానం - విశేషం ప్రచారానికి ఈలని చిత్రాన్ని సాధనంగా వినియోగించుకొన వచ్చుననే నిశ్చయానికి రావడానికి దారితీసిన సంఘటన చిత్రమైనది.

అప్పట్లో వ్యవసాయశాఖా మంత్రి మిస్టర్ జేమ్సు విల్సన్. ఆయనకు చలనచిత్రాలంటే పెద్ద అభిరుచి వుండేది. పైగా వీటిని ప్రచారానికి వినియోగించుకోవచ్చునన్న నమ్మకం ఆయనకైనా లేనివాడట.

గ్రామీణులైన రైతులలో ప్రచారానికి అప్పట్లో బొమ్మల పోస్టర్లు మాత్రమే ఉపయోగించబడుతూ వుండేవి. అయితే వ్యవసాయశాఖలో పనిచేస్తున్న శెక్కమంది ఉద్యోగులకు మాత్రం చలన చిత్రాలద్వారా రైతులలో సులభంగా ప్రచారాన్ని ప్రభోధాన్ని సాగించవచ్చునని విశ్వాసం వుండి వీరు ఒక కెమెరాను కొన్నారు. రైట్ సోదరులు నిర్మించిన విమానాన్ని ఫోటోగ్రాఫ్ తీయడం కోసమే ముందు వీరు యోచనచేశారు. వ్యవసాయశాఖ భవనంలోనే మిద్దెమీద ఒక లేబరేటరీ ఏర్పాటు చేశారు.

1912 లో వ్యవసాయ మంత్రి మిస్టర్ విల్సన్ కొంతమంది రైతు యువకులకు ఒక ఉపన్యాసం ఇచ్చే సందర్భంలో వీరు రహస్యంగా ఆ కెమేరాతో—ఆ సమావేశాన్నంతనూ ఫిలిం తీశారు. తరువాత దానిని డెవలప్ చేసి - వ్యవసాయ శాఖ భవనంలోనే అమర్చిన ప్రొజెక్షన్ రూములో మిస్టర్ విల్సన్ కు చూపించారు.

తన ఉపన్యాసాన్ని తెరమీద చూసి, మిస్టర్ విల్సన్ ఆశ్చర్యచకితులైరి - ఈ కొత్త సాధనంపట్ల అమానోత్సాహాన్ని చూపినారు.

అప్పటినుంచి వ్యవసాయ శాఖలో—విద్యా చిత్ర నిర్మాణం ఒక ప్రధానవిశేషంగా పరిణమించింది. లేబరేటరీ ఒక విశాల భవనంలోకి మార్చబడింది. కొత్త కెమేరాలు సేకరించబడ్డాయి. 1913-1914 లలో-12 విద్యా చిత్రాల వరకు తయారైనాయి.

ఈనాడు అమెరికాలో విద్యాచిత్రాల నిర్మాణంలో నిమగ్నమైన పెద్ద సంస్థలలో ఈ వ్యవసాయశాఖ ఒకటి. వాషింగ్టన్ లో అన్ని వసతులతో ఒక స్టుడియో ప్రత్యేకంగా వున్నది. సినీ యోధులు ... ఎక్స్పెర్ట్స్ ... ఎందరో ఈ స్టుడియోలో పనిచేస్తున్నారు.

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో తయారయ్యే ఈ చిత్రాలు అమెరికాలోని 78 ఫిల్మ్ లైబ్రరీలద్వారా విడుదల చెయ్యబడుతవి. దేశంలోని ఒక్కొక్క రాష్ట్రానికి ఒక లైబ్రరీ అంటుకు మించినా ఈ లైబ్రరీలు వున్నవి.

సామాన్యమైనంతవరకు ఇవి ఉచితంగానే ఎంపిక చెయ్యబడుతవి. వీటిలోకొన్ని ఇతర చిత్రాలు ... కొనుగోలు ... 16 మిల్లీమీటర్ల ఫిల్ముల చిత్రాలు ... అంటే రెండువేల అడుగుల నిడివి కలిగి వుంటాయి. కొన్ని సందర్భాలలో నాలుగువేల అడుగుల నిడివికలవికూడా తయారౌతాయి.

బోధించడంకోసం ప్రభుత్వం నియమించిన ఏజంట్లు, డిమాన్ స్ట్రేటర్లు వీటిని విశేషంగా ఉపయోగిస్తూవుంటారు. పురమందిరాలలోను పాఠశాలలలోను మత దేవళాలలోను-ఒక్కొక్కప్పుడు బహిరంగ స్థలాలలోను,రెండు స్తంభాలకు ఒక తెర కట్టికూడా ప్రదర్శిస్తూవుంటారు.

అమెరికా దక్షిణభాగంలో ఏళ్ళ తరబడిని ఎకువులను పీడిస్తూవచ్చిన ఒక విధమైన జ్వరం నిర్మూలనకోసం వ్యవసాయశాఖవారు తయారుచేసిన మోరీ అవ్ పైన్ గ్రోవ్ వాట్ అనే చిన్న చిత్రం అసాధారణ సంచలనం కలిగించింది. ఈ చిత్రాన్ని తయారుచెయ్యడానికి 3 000 డాలర్లు (రు 10 000) ఖర్చయింది. కాని రైతులకు కొన్ని లక్షల డాలర్లు మిగిలినవని.

ప్రథమ ప్రపంచ మహా సంగ్రామ కాలంలో 'రైతు కార్మికుని సమస్య'—'కాయగూరల పెంపకం'—వంటి చిత్రాలు తయారైనాయి. ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో అధిక ఆహారోత్పత్తికి ఆహార ధాన్యాలను నిల్వ చెయ్యడానికి ఇంకా యంత్ర కృషికి తోడ్పడే ఇతర చిత్రాలు నిర్మించబడ్డాయి.

ఈ యుద్ధంవల్ల అమెరికాలో విపరీతమైన నారకరువు ఏర్పడ్డది. ఫిలిప్పైన్స్ నుంచి వచ్చే నార మరీ ప్రత్యేకంగా వుండడంచేత — అమెరికన్ రైతులు నారను పండించడమే మానుకున్నారు. వ్యవసాయశాఖ ఈ జనుము పంటను గురించి, తాళ్ళ నిర్మాణాన్ని గురించి—ఒక చిత్రం తయారు చేసింది. దీనిని చూసిన తర్వాత రైతులు - దేశావసరాలకు చాలినంత త్రాటిని ఉత్పత్తి చేసుకొనగలిగారు.

రైతులు తరుచుగా ఎదుర్కొనే సమస్యలు చాలవటుకు స్థానికమైనవే కనక — కొన్ని సందర్భాలలో వ్యవసాయశాఖవారు - స్థానికావసరాలకు తగిన చిత్రాలనే తయారు చేస్తూ వుంటారు.

ఉదాహరణకు అమెరికా దక్షిణ రాష్ట్రాలు మాయిశానా ఫారిడా, టెక్సాస్ రాష్ట్రాలలోని రైతులకోసం, దోమ ప్రజావిరోధి అనే చిత్రం తయారు చెయ్యబడింది.

మలేరియా, ఎల్లో జ్వరం మొదలైనవి సోకడంనుంచి, నిర్మూలించడంవరకు రకరకాల దోమలను వర్ణిస్తూ చూపిస్తుంది ఈ చిత్రం.

మిడ్వెస్ట్ రాష్ట్రాల రైతులకోసం గాలి తుపానులవల్ల దెబ్బతిన్న భూములో చెట్ల-మొక్కలు తిరిగి నాటి లబ్ధిపొందడానికి ట్రీస్ టేమ్ ది విండ్ అనే చిత్రం తయారైంది.

వ్యవసాయశాఖలోని అటవీ శాఖోద్యోగులు గనిగనులు రక్షణ శాఖవారుగాని-ఏదైనా ఒక చిత్రాన్ని తలపెడితే ముందు ఆ చిత్రానికి సంబంధించిన వివరాలను ప్రాధాన్యాన్ని సూచిస్తూ ఒక నివేదిక తయారుచేస్తారు.

ఇది సమాచారశాఖ డైరెక్టర్ ఆమోదం పొందినతర్వాత స్క్రిప్టు వ్రాయించబడుతుంది. తరువాత షూటింగ్ స్క్రిప్టు రూపొందిస్తారు. ఆదికూడా ఆమోదం పొందగానే ఫిల్ము నిర్మాణం ప్రారంభమౌతుంది.

ఫిల్ము షూటింగ్ కు పిమ్మట ప్రాసెసింగ్, ఎడిటింగ్ జరుగుతవి. ఆ తర్వాత-దీని నిర్మాణానికి ప్రతిపాదించిన శాఖగారికి ప్రదర్శించబడుతుంది. వీరు-కూడ ఆమోదాన్ని తెలిపినమీదట—కాపీలు తయారై-ప్రజలకు ప్రదర్శించడం నిమిత్తం పంపబడుతుంది.

'రక్షరేఖ' చిత్రంలో శ్రీమతి భానుమతి

చిత్రజగతి

రాగిణీ పిక్చర్స్ వారు శ్రీ పి పుల్లయ్యగారి దర్శకత్వాన తిరుగుబాటు అనే చిత్రం తెలుగులో తయారు చేస్తున్నారు.

• • •

శరణి పిక్చర్స్ వారి 'శైలామజ్నా' చిత్రం చాలామట్టుకు పూర్తి అయింది.

• • •

జెమినీవారు శ్రీ పి పుల్లయ్యగారి దర్శకత్వంలో వీరకుమారుడు అనే చిత్రం ప్రారంభించారు.

ఇండియాలో ఫిల్ము పరిశ్రమ సాధకబాధకాలు

శ్రీ రాయ్ బహదూర్ చునిలాల్ వివరణ

లండన్ ఆగస్టు 4—

"ఇండియా అంతటికీ కేంద్ర సెన్సారు బోర్డు వుండాలని - భారతీయ చలనచిత్ర పరిశ్రమదారులు అభిలషిస్తున్నారు. దీనివల్ల బొంబాయిలో సెన్సార్ బోర్డు ఆమోదించిన చిత్రం - మద్రాస్ లో గాని, మరో రాష్ట్రంలో గాని నిషేధించబడ్డానికి అవకాశం వుండదు" అని ఇండియన్ మోషన్ పిక్చర్స్ సొసైటీ అధ్యక్షుడు ఫిల్మిస్తాన్ డైరెక్టర్ రాయ్ బహదూర్ శ్రీ చునిలాల్ నేషు ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఏలేటరికో జరిగిన ఇంటర్వ్యూ సందర్భాన పేర్కొన్నారు.

ఇండియా ప్రభుత్వం ఫిలిం పరిశ్రమకు ఆర్థికంగా సాయం చెయ్యడం ద్వారాను, పన్నులను తగ్గించడం ద్వారాను తోడ్పాలని ఆయన అన్నారు.

చిన్న దేశమైన బ్రిటన్ లో 6 000 సినిమా థియేటర్లుండగా ఇండియాలో 2,200 థియేటర్లు మాత్రమే కలవనీ వీటి సంఖ్య ఇంకా హెచ్చడమే తన అభిలాష అనీ ఆయన అన్నారు.

నటీనటులకు టెక్నీషియనులకు శిక్షణ ఇవ్వడం కోసం ఒక ఫిలిం ఇన్స్టిట్యూట్ కూడా అవసరమని ఆయన అన్నారు.

ఆతర్వాత భారతీయ పత్రికా రచయితల సంఘం వారిచ్చిన సమావేశంలో ప్రసంగిస్తూ ఎవరైనా రచయితనుగాని సమర్థుడైన సంగీత దర్శకునిగాని నియమించుకొన్నపుడు, వారు పనిచేసిన చిత్రం విజయం పొందిందే తడవుగా నిర్మాతలు కావడానికి సిద్ధపడడం ఒక పెద్ద చిక్కుగా వున్నదన్నారు.

ఒకటి రెండు చిత్రాలకు సంగీతదర్శకుడుగా వున్న తన కుమారుడే ఒక కంపెనీ వారు తన్ను ప్రొడ్యూసర్ గా రమ్మంటున్నట్లు లేఖ వ్రాశాడని చెప్పి ఆయన నవ్వారు.

పాకిస్థాన్ లో ఇండియా చిత్రాలు చెలామణి కావడానికిగల అవకాశాలను గురించి చర్చిస్తూ-పాండీవాసలోవున్న చిత్రాలు - భారత రాజకీయ సంగ్రామ కథారంగంగావున్న చిత్రాలు పాకిస్థాన్ లో చెల్లవని శ్రీ చునిలాల్ అన్నారు.

ఇండియాకోసం ఒక భాషలోను, పాకిస్థాన్ కోసం మరొక భాషలోను చిత్రాలు తయారుచెయ్యడం లాభసాటికాదని ఎంత ఉత్తమ చిత్రమైనా పాకిస్థాన్ లో రాబడి లక్ష రూపాయలు మించదనీ ఆయన వివరించారు.

ఫిల్ము రంగంనుంచి ఇన్ గ్రిడ్ బెర్ మన్ విరమణ

రోమ్ ఆగస్టు 4—

ప్రఖ్యాత హాలీవుడ్ తార—ఇన్ గ్రిడ్ బెర్ మన్ తన భర్త డాక్టర్ పీటర్ లిండ్ స్ట్రోమ్ నుంచి విడాకులు తీసుకోంటున్నాననీ ప్రస్తుతం ఇటలీలో రాబర్టో రోసెలిని తయారుచేస్తున్న స్ట్రాంబోలి చిత్రం పూర్తి కాగానే ఫిల్ము రంగం నుంచి విరమించుకొంటాననీ ఎ(క్లా) ప్రతినిధులకు తన ఏజంటు ద్వారా తెలియజేసింది.

డైరెక్టర్ రాబర్టో రోసెలిని ఈమె వివాహమాడబోతున్న దంటూ వ్యాపించిన వదంతులను గురించి ఈమె ఏమీ తెలియజేయలేదు.

కాబూలలో ఈ సంవత్సరం విశేషంగా వర్షం కురుస్తున్నవి. లోగడ సగటున ఈ ఋతువు రోజుకు 10 ముక్కుల వర్షం కురుస్తూవుంటే ఈ సంవత్సరం సగటున 16 ముక్కుల వర్షం కురుస్తున్నదట.

కస్పియన్ కాదలి చిత్రసమీక్ష

మురాన్ జాన్ టల్ పిక్చర్స్ వారు షేక్స్పియరుకవి ఎరవైతమైన 'క్వీన్ సెట్' కథను ఆధారంగాగొని తయారుచేసిన ... కస్పియన్ కాదలి చిత్రం రెవ్యూ మొన్న గురువారంనాడు పారగన్ టాకీస్ లో ఇవ్వబడింది.

రాకుమారుడు ఆదిత్యన్, అరవినోదరి చంద్రిక భూమికలను రెంటినీ ప్రతిభావంతంగా నిర్వహించిన కొత్తనటి శ్రీమతి సూమీదేవి తారాపథాన్ని అందుకోగల సూచనలు కనిపిస్తున్నాయి.

అంజలిదేవి, లలిత పద్మినుల నృత్యం సారంగపాణి పాత్రం, రామ్నాథ్ శేఖర్ల నిర్మాణ కౌశలం చిత్రాన్ని జనరంజకం చేస్తున్నాయి. ఈ చిత్రం మద్రాసులోని పారగన్ లక్ష్మి థియేటరులోను, ఇంకా ఇతర కేంద్రాలలోను విడుదల చెయ్యబడింది.

—రాధాకృష్ణ

డిప్పన్ అగోలంలో సెర్బ్యులకు తిన్న వారికి సహాయం చేసేనిమిత్తం ... డిప్పన్ మేయరు ఏరికి 10 వేల మాపాయలను ... పాకిస్థాన్ ప్రభుత్వం విన్నయించింది.

సెప్టంబర్ సంచిక ఆగస్టు 20 న వెలువడుతుంది

ఫిలిమ్ సచిత్ర సినిమా పత్రిక

సంపాదకుడు: డెంపోరావ్ - సినిమా ఎడిటర్: టి ఎస్ వి కుమార్

వెల 6 అణాలు — సాలు చందా, 6 రూపాయలు

• అందమైన త్రివర్ణ ముఖచిత్రం • తారలతో ఇంటర్వ్యూలు
• నాలుగు ఆర్టు పేజీలు • చూసైన వ్యాసాలు
• గోపీచంద్ ప్రత్యేక ఫీచర్ • కొత్త సినీవార్తలు

• ఒక ప్రఖ్యాత సినీమాతార పాఠకుల ప్రశ్నలకు ప్రారంభ సంచికలోనే జవాబిస్తారు

కనుక వెంటనే మీ ప్రశ్నలు పంపండి

రేటు కట్టగలిగినవారు ఏజన్సీకి అప్లయి చెయ్యండి

మా ఆగస్టు రత్ని పత్రిక వెలువడింది మా ఆగస్టు డెంపో 10 న వెలువడుతుంది

మేనేజర్: ఫిలిమ్

14 అలంగాల వీధి, ట్రిప్లికేన్ - మద్రాసు - 5



బస్తర్ - ఆంధ్ర సంస్థాన చరిత్ర

(4 వ పేజీ తరువాయి)

నంలో. చిత్రకూట జలపాతం కలదు. ఇది దురుమా జలపాతానికి సుమారు నూరుమైళ్ళ దూరం వుంటుంది.

ఈ చిత్రకూట జలపాతం 200 అడుగుల ఎత్తునుంచి క్రిందపడుతున్నది. దురుమా—చిత్రకూట జలపాతములు కలిసి విద్యుచ్ఛక్తిగా ఉత్పత్తి చేయుటకు చాలా అవకాశములున్నవి. ఈ ప్రకారం ఈ రెండు జలపాతాలను కలిపినచో విద్యుచ్ఛక్తిని కలిపినచో అటు బెజవాడనుంచి ఇటు ఒరిస్సాలవరకు, జయపురం బస్తరులతో సహా విద్యుచ్ఛక్తిచే ధనవంతంకాగలవు. ఈ బస్తరు ప్రాంతమంతా అటు తూర్పు గోదావరి జిల్లాకు ఇటు జయపూరు సంస్థానం, విశాఖపట్నం జిల్లాలకు సమీపంలో అనుకొనివున్నది. ఆంధ్రులకు నేటికీ రాష్ట్రం లేనందున, ఉత్తర బస్తరు ప్రాంతమంతా సి పి కి అనుకొని వుండడంవల్ల దక్షిణ బస్తరు యావత్తూ తాత్కాలికంగా పరిపాలనా సౌకర్యంకోరకు సి పి కి అప్పగించబడింది.

బస్తరు రాజధాని విస్తీర్ణం 13,725 చదరపు మైళ్ళు దీని రాజధాని జగదల్పూరు, 30 లక్షల రూపాయల దీని ఆదాయం 6 33,888

దక్షిణబస్తరు, దాండాజిల్లాలలో వున్న ఆంధ్రుల జనసంఖ్య 3,14 560.

ఉత్తర బస్తరులో 1081 గ్రామాలువున్నవి మనకు ఆంధ్రరాష్ట్రం త్వరలో ఏర్పడబోతున్నది. అట్టి ఏర్పాటు సరిహద్దు విదాంతసంఘం ఈ బస్తరుదాండాజిల్లాల సంగతి విచారించవలసివుంటుంది. మన నాయకులు, సువాసపత్రులలో తీర్మానాలు చేస్తున్నారు. కనుక సమయం మించిపోకముందే ఆంధ్ర ప్రజానీకం దక్షిణ బస్తరులో చిరకాలంనుంచి అవస్థపాలవుతున్న ఆంధ్ర సోదరుల ఇక్కట్లను గమనించి ఈ ప్రాంతాలను ఆంధ్రరాష్ట్రంలోచేర్చే ప్రయత్నానికి ఇప్పటినుంచే పూనుకోవాలి. ఇందుకు ఆంధ్ర నాయకులు, ఆ ప్రాంతాలలో పర్యటన చేసి పరిస్థితులను బాగుగా తెలుసుకొని, తగినంత ఆందోళన జరిపించడం అత్యవసరం.

"పట్టణాలచే పల్లెల దోపిడిని అరికట్టకపోతే ఆర్థికవ్యవస్థ శిథిలమైపోక తప్పదు"

—శ్రీ జి. రామచంద్రన్ వివరణ

(మన విలేకరి)

ఏలూరు, ఆగస్టు 4—

మద్రాసు రాష్ట్రంలో నడుపబడుతున్న ఫిర్కా అభివృద్ధి కార్యక్రమాన్ని పరిశీలించి సలహా లిచ్చే నిమిత్తం ప్రభుత్వంచే ప్రత్యేకంగా నియమింపబడిన అఖిల భారత గ్రామోద్యోగ సంఘ సహాయ కార్యదర్శి, తిరువాన్కూరు సంస్థాన మాజీ మంత్రి శ్రీ జి రామచంద్రన్ గారు రాష్ట్ర ఫిర్కా అభివృద్ధిశాఖ ఆఫీసర్ శ్రీ జి వెంకటాచలపతి రీజనల్ ఫిర్కా అభివృద్ధి ఆఫీసర్ శ్రీ జి వి రామసవాపు, శ్రీ మోతే నారాయణరావు (ఎం ఎల్ సి) గార్లతో కలసి దెందులూరు ఫిర్కా గ్రామాలను చూచి విన్న నాయంకాలం ఏలూరు వచ్చారు.

ఈ సందర్భంలో హిందూ యువజన సంఘం ఆవరణలో బహిరంగసభ జరిగింది. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వద్దపట్ల గంగరాజుగారు శ్రీ రామచంద్రన్ గారికి స్వాగతమిచ్చి, సభికులకు పరిచయం చేశారు.

శ్రీ రామచంద్రన్ గారు ఫిర్కా అభివృద్ధి కార్యక్రమాన్ని గురించి ఆంగ్లంలో ఉపన్యసించారు. శ్రీ మోతే నారాయణరావుగారు తెలుగులో అనువదించారు. ఆయన తన ఉపన్యాసంలో కింది విధంగా తెలియజేశారు:

మీ స్వాగతానికి వందనాలు అలస్యంగా వచ్చినందుకు క్షమించాలి. పల్లెటూళ్ళకు వెళ్ళినప్పుడు వేళ తెలియదు. పట్టణాలలో గడియారాలను చూచి కాలాన్ని బట్టి కార్యక్రమం ఎత్తుకొంటాయి. మాటిమాటికి గడియారాన్ని చూస్తుంటే పల్లెటూళ్ళలో అదోవిధంగా భావిస్తారు. నేను ఇప్పుడు అఖిలభారత గ్రామోద్యోగ సంఘ సహాయ కార్యదర్శిగా గ్రామాలను అభివృద్ధి జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాన్ని పరిశీలించడానికి వచ్చాను. అందుచేత గ్రామాలే నాకు ముఖ్యం.

పట్టణాలలో ఉండేవారంతా పల్లెటూళ్ళను దోపిడీ చేస్తున్నారు. ఈ దోపిడీ అనేమాట నేను ఆలోచించే ఉపయోగిస్తున్నాను. మనకు కావలసిన ఆహారాన్ని పండించేవి పల్లెటూళ్ళు గుడ్డకు కావలసిన ప్రత్తిని పండించేవి గ్రామాలు. మనకుకావలసిన కార్మికులను ఇస్తున్నవి గ్రామాలు. భాగ్యభోగాలు పట్టణాలనుంచి అనుభవిస్తున్నారంటే దానికి కారణం పల్లెటూళ్ళు అయితే వారికి మనం ఏమిస్తున్నాం? వారికోసం ఏమి చేస్తున్నాం? మనం రాగోసులకు ఎవరూ పనుచున్న వారికి మనం ఏ విధంగాను సహాయపడడంలేదు.

పెద్దపెద్ద ధాన్యాలు, ఉద్యోగులు ఉగాద్యాయులు వర్తకులు మొదలు మీ పట్టణాలలో ... నివసిస్తున్నారు. పల్లెటూళ్ళలో ఈనాడు మనకు కనబడేది ఆనారోగ్యం అజ్ఞానం ... మంచిత్రాణం, ...

నివసిస్తున్నారు. మిగతా 15 మంది పట్టణాలలో నివసిస్తున్నారు. ఈ 15 మంది తమ సౌకర్యాలకై 85 మందిని దోచుకొని తింటున్నారంటే అబద్ధమేమున్నది?

'భారతదేశంలో నాలుగు లేక ఐదువందల పట్టణాలున్నాయి. ఏడు లక్షల గ్రామాలున్నాయి. అందుచేత భారతదేశం ఏది అని అంటే గ్రామమే అని చెప్పాలి. పూర్వం సిరిసంపదలతో, సస్యశ్యామలాలతో, గొప్ప గొప్ప దేవాలయాలు, కటకాలు, మందిరాలు చిత్రాలతో తూలతూగిన పల్లెటూళ్లు ఈనాడు శిథిలావస్థలో ఉన్నాయి. ఇది యదార్థమైన విషయం. అనాటి శిల్ప చాతుర్యం, ఆ కట్టడాల నిర్మాణశక్తి ఈనాడు పల్లెటూళ్ళలో నుంచి మటుమాయమైపోయినట్లున్నది.

"భారతదేశ భావిభాగ్యోదయం పల్లెటూళ్ళమీదనే ఆధారపడివున్నదన్న సత్యాన్ని ఆ భారత స్వాతంత్ర్య ప్రదాత మహాత్మా గాంధీ ఏనాడో గుర్తించి తన జీవితాన్ని పల్లెటూళ్ళకై ధారపోశారు. పల్లెటూళ్ళ ఏకభావ స్వరూపాలు ఆ మహాత్ముని లో మూర్తి భవించి ప్రకటితమైనాయి. భారతదేశ నైతిక పునాదులు మహాత్మునిలో లీనమైనాయి. అందుచేతనే మన నాయకులైన నెహ్రూ, పటేల్ మొదలగువారు ఎంత ప్రయత్నించినప్పటికీ గాంధీజీ రాజ్యాంగపరిషత్తుకు గాని ఢిల్లీలోని అసెంబ్లీ మందిరానికిగాని వెళ్ళలేదు. అడుగు పెట్టలేదు. భారత రాజ్యాంగ చట్టం పల్లెటూళ్ళలో నిర్మించాలని చాటారు. మన నాయకులంతా హాయిగా ఢిల్లీలో రాజ్యాంగభవనలో కూర్చొని చట్టాన్ని తయారుచేస్తుంటే మహాత్ముడు పెదుకుక్ర ఊతంతో గ్రామగ్రామాలకు సంచారం చేశారు. ఢిల్లీలో భంగీకాలనీలో నివసించారు. అయినా మన నాయకులు నెహ్రూ పటేల్ మొదలగువారు నగరాలకు రాత్రనకు పగలనక కాదులలో మహాత్ముని సలహా సంప్రతించుటకు భంగీ కాలనీకిగాక తప్పింది కాదు.

'గాంధీజీ గ్రామాల అభివృద్ధికై నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించి కానోక గ్రామసేవకులై అతులను సేవకులుగా తయారుచేశారు. గ్రామాలలో ఒక పెద్ద విప్లవాన్ని లేవదీశారు. అనుసరిస్తేసేవకుని విప్లవకారులు ఈ ఉద్యమాన్ని లేవదీస్ గ్రామాలు స్వయం పోషకవడానా లవచు కొనేటట్లు చెయ్యాలనితో గ్రామాలు సెద్ద చూస్తున్నది.

నిర్మాణ కార్యక్రమ సేవకుల పేర్లు వారు ... అత్మవిశ్వాసాలు ... 1600 మంది ... బ్రిటిష్

(మిగతా 11 వ పేజిలో)

త్రైలోక్యరు పి. శాంతారాం యొక్క
ఈ అద్భుత చిత్ర నిర్మాణ కౌశల్యాలకు ...
మా దేశభక్తికి ఈ చిత్రం గీటురాయి...

రాజకమాల్ కళామందిర్ వారి

"నమ్ నాడు" (తమిళం)

పాటలు: యం యస్ వసంతకుమారి

★

అప్నా దేశ్ (హింది)

ఇప్పుడు 5 వ వారం

ప్రభాత్ - మద్రాసు, బెంగుళూరులోను

ఇతర 7 సెంటర్లలోనూ ఆడుచున్నది

ఈ వారం ఆఖరునుండి:

గెయిటీ	—	తిరుచూరపల్లి
రాధా	—	విరుదునగర్
కార్నేషన్	—	కాలికట్
శ్రీమతి	—	ఆలెప్పీ
గోవర్	—	పాల్ఘాట్
మేనక	—	ఎర్నాకులమ్

డిస్ట్రిబ్యూటర్లు:

ది అలంకార్ చిత్రా లిమిటెడ్ బెంగుళూరు - 2

టెలిగ్రామ్: 'ALANKAR ఫోన్: 2868.

ఆంధ్రదేశ ముఖ్య కేంద్రములలో ఆగస్టు నెలలో రిలీజు కానున్న చిత్రం

నాట్యరాణి

వసుంధరాదేవి - బి ఎస్. సరోజ - జయమ్మ
చార్లి - బాలయ్య - రాజాఅయ్యంగారు
లలిత అండ్ పద్మిని

డైరెక్టరు: బి. యస్. రావు స్టూడియో: జెమిని

చిత్తూరు ఆంధ్ర, రాయలసీమ నైజాం:
గోకులకృష్ణ ఫిలింకంపెనీ, విజయవాడ
Tel FILMS. PHONE 91.

గొప్ప విడుదల!
బ్రాడ్వే అండ్ సన్ లో
శనివారం తే 6-8-49 నుండి రక్షరేఖ (తెలుగు)

అంజలీదేవి — భానుమతి — నాగేశ్వరరావు — శివరావుతో
ప్రతిదినము 3 ఆటలు :: సాయంత్రం 3, 6-15, 9
కాంప్లిమెంటరీలు కన్ సెషన్లు పూర్తిగా రద్దుచేయబడినవి.
పిల్లలకు (ఎంతవయసు అయినను) పూర్తిటేట

కె. రంగప్పాగారి ప్రపంచ ప్రసిద్ధమైన మూడు అగరువత్తి రత్నములు
ఉత్సవాలకు, పూజలకు బాగా ఉపయోగించబడగిన అత్యుత్తమరకానికి చెందినవి



మైసూరు ప్రభాత్ పెర్ఫ్యూమరీ వర్క్సు
పో.బా.నెం.47 - బెంగుళూరు సిటీ.

గవర్నమెంటు రిజిష్టర్డ్ నెం 376
నమ్మకమైన లీలింగ్సు: కాంపిటీషన్ నెం 9

శ్రీ జయంతి ప్రత్యేక కానుక

బహుమతులు రు. 9.000

(వ్రాతి గ్యారంటీడ్)

ఆగ్ కరెక్టు సొల్యూషన్ పంపిన ప్రతివారికి మొదటి బహుమతికాక 60 రూపాయలు చొప్పున అదనంగా మరొక బహుమతి యివ్వబడును

మొదటి బహుమతి: ఆల్ కరెక్టుకు రు 6 000 గ్యారంటీడ్
రెండవ బహుమతి: ఎక్కువ ఎంట్రీలు ఎంపినవారికి రు 3 000 గ్యారంటీడ్

పోస్టుచేయుటకు కడపటితేదీ 20-8-1949 :: ఫలితములు 1-9-1949

ప్రవేశరుసుము: ఎంట్రీ ఒకటికి 2 రూపాయి

14

ఇక్కడ నాలుగు గళ్లు వున్నవి 2 మొదలు 6 వరకు గల అంకెలను వాడితే 14 మొత్తం వచ్చేటట్లు ఈ గళ్ళలో వెయ్యాలి. కరెక్ట్ సొల్యూషన్ ప్రీమియర్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ మద్రాసులో డిపోజిట్ చేయబడివున్నది. యెంట్రీలు మాయువకాగితంమీద వేసి మీ పేరు చిరునామా స్పష్టంగా వివిధి అక్షరాలతో ఇంగ్లీషులో వ్రాయవలెను ... అన్ని విషయాలలో మేనేజరు నిర్ణయమే కాయమైంది ... మీ ఎంట్రీలను ... కాంపిటీషన్ ...

Competition No 9

GOLD DIGGER (A) 9, Sembudoss St, Madras-1

ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే ఆస్తులకు నష్టపరిహారం

రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ నిర్ణయం

జమీందారులకు చెల్లించవలసిన పరిహారం చట్టబద్ధమైన హక్కు కాకుండా మినహాయింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

ప్రభుత్వం నిర్బంధంగా ఆస్తులను స్వాధీనం చేసుకోవడం, దానికి నష్టపరిహారం చెల్లించడం, వీనికి సంబంధించిన ఇతర సమస్యలపై ఇండియా నూతన రాజ్యాంగంలో పేర్కొనవలసిన క్లాజులను గురించి కొన్ని రోజులుగా లాబీ వర్గాలలో తీవ్రంగా జరుగుతున్న వాదోపవాదాలు వారి నిమిత్తం లేకుండా సమగ్ర పరిష్కారమార్గం కుదిరింది

ఇండియా నూతన రాజ్యాంగంలో ఈ విషయానికి సంబంధించిన నాల్గవ రాజ, కాంగ్రెస్‌పార్టీలో దీనికి సభ్యులు ప్రతిపాదించిన సవరణలపై తీవ్రమైన దీర్ఘ సంభాషణలు జరిగినప్పుడు కేంద్ర మంత్రివర్గం సభ్యులలో ఒకరు తీవ్రమైన ఆర్థిక పరిణామాలకు దారితీయగల ఇలాంటి నిర్ణయాలకు అంగీకరించడమంటే మంత్రివర్గంనుంచే తాను తప్పుకోవలసి వస్తుందని ప్రకటించారని తెలుస్తున్నది. దీనిపై ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించడానికి తీవ్రమైన ప్రయత్నాలు జరిగినవి చివరకు అన్ని వర్గాల కోరికల సంతృప్తిపరచ గలిగేట్టుగా యు. పి. ప్రధాని పండిట్ గోవిందవల్లభపంత్, శ్రీ కె. ఎమ్. మున్షీ కలిసి నూతనంగా ఒక క్లాజును తయారుచేసి, కాంగ్రెస్ పార్టీలోనూ ప్రభుత్వంలోని అధిక సంఖ్యాకుల ఆమోదాన్ని పొంద గలిగారనికూడా తెలుస్తున్నది

నష్టపరిహారం చెల్లించడం అనేది న్యాయశాస్త్ర బద్ధమైన విషయంగా రూపొందిందాలా లేక ప్రభుత్వం, ఒక శాసనసంద్వారా, దానికి తగు నిర్ణయం చేయగలిగేట్టు నిర్ణయించాలా అన్న విషయంమీదనే తీవ్రమైన అభిప్రాయ భేదాలు ఏర్పడినవి

ఈ సమస్యనుగురించి నేడుకూడా ఇంకా చర్చ జరిగినప్పుడు సర్దార్ పటేల్ తన అభిప్రాయాలనుకూడా పార్టీసభ్యులకు తెలియజేశారు. ఈ విషయాన్నిగురించి తన అభిప్రాయాలు వివరిస్తూ సర్దార్‌జీ వ్రాసినలేఖ పార్టీసమావేశంలో చదవబడింది.

సర్దార్ పటేల్ అభిప్రాయం

విస్పష్టమైన వర్గాలు తెలియజేస్తున్న దానినిబట్టి ప్రభుత్వం వశపరచుకొనే ఆస్తులకు సమానమైన నష్టపరిహారాన్ని చెల్లించాలని కాంగ్రెస్ ఇదివరలో చేసిన వాగ్దానాలను నేడు కాదనరాదని సర్దార్ పటేల్ వివరించారని తెలుస్తున్నది ప్రస్తుత ఆర్థిక స్థితిగతులనుబట్టి, వెనకటి వాగ్దానాలనుబట్టి, కాంగ్రెస్‌వారు తమ నైతిక బాధ్యతను నిర్వహించడానికి అనువుగా ఆస్తులను స్వాధీనం చేసుకున్నప్పుడు ప్రభుత్వం న్యాయమైన, సమానమైన నష్టపరిహారం చెల్లించాలనే నిబంధనను రాజ్యాంగంలో పేర్కొని, నష్టపరిహారం చెల్లింపు న్యాయశాస్త్ర బద్ధమైన హక్కుగా చేయాలని సర్దార్ పటేల్ తన లేఖలో పేర్కొన్నాడట

ఈ సందర్భంలో అభిప్రాయ భేదాలు అప్పటికప్పుడే కలిగించిన విషయం ఎక్కడో ఒకచోట ఆస్తులను వశపరచుకొని నష్టపరిహారం చెల్లించడం అనేది కావేరదని, కాగా దేశ ఆర్థిక వ్యవస్థ భవిష్యానికి సంబంధించిన ప్రధాన సూత్రాలను, ప్రభుత్వ స్వభావాన్ని, దానివరి పొందా వ్యవస్థను సంబంధించిన ప్రధాన సూత్రాలు మీదనే తీవ్రమైన అభిప్రాయ భేదాలు ఏర్పడిన వని అనుకొంటున్నారు.

డిప్యూటి ప్రధాని సర్దార్ పటేల్ అభిప్రాయం ప్రకారం, పోషరిస్తు ఆర్థిక వ్యవస్థలో కూడా వ్యక్తులకు తగినంత ప్రత్యేక సంపదవుండటం అత్యవసరమని వ్యక్తిగత వ్యాపార విధానాన్ని అంగీకరించి, దానికి అవకాశం కలిగినప్పుడు ఇలాంటి దానివలన నష్టరీతాలు కలగడానికి అనువుగా తగు రక్షణలు కలిగించే నప్పుడు తీవ్రమైన ప్రమాదాలు సంభవించ గలవని కూడా ఆయన తెలియజేశారని తెలుస్తున్నది

కాంగ్రెస్ పార్టీ తన పూర్వపు ప్రతిష్ఠమీద ఆధారపడి ప్రస్తుతం పదవులకు వున్నదని, ఆర్థిక సమస్యలలో ప్రస్తుతం అది నూతన విధానాలను రూపొందించలేదనే సంగతికూడా పార్టీ సభ్యులకు హెచ్చరికగా తెలియజేయబడిందట ఆదరణ పాత్రమైన సూత్రాలను యథార్థ పరిస్థితులకు అనుగుణంగా అమలుపరచడానికే ప్రయత్నించాలని, ముందుముందు అలా జరుగుతుందేమో అన్న ఉద్దేశం వాస్తవంలో వ్యవహరించడం మంచిదికాదని సూచన జరిగింది

దేశంలో నేటి ఆర్థిక పరిస్థితులనుబట్టి, విదేశాల సహాయం తప్పక పొందవలసివున్నది, ప్రయివేటు పెట్టుబడులు లేకుండా ప్రభుత్వం వ్యవహరించ లేనప్పుడు దేశ ఆర్థికాభివృద్ధికి ప్రయివేటు పెట్టుబడులు తమ పాత్రను నిర్వహించ దానికి తగిన పరిస్థితులను కూడా కల్పించడం అత్యవసరం.

కేంద్ర ప్రభుత్వం న్యాయశాఖ మంత్రి డాక్టర్ అంబేద్కర్, రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, శ్రీ కె. సంతానం, రావుదేవ్, శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, పండిట్ గోవిందవల్లభ పంత్ నేటి చర్చలో పాల్గొన్నారని తెలుస్తున్నది నేటి సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ కె. ఎమ్. మున్షీ చివరకు అధ్యక్ష స్థానాన్నుంచి లేచివచ్చి చర్చలో పాల్గొని వివిధ వర్గాలు సహించ దగినట్టుగా వుండే తీర్మానాన్ని ప్రతిపాదించారు అయినప్పటికీ దానిపై చర్చ ముగింపు కాలేదు తిరిగి ఆగస్టు తొమ్మిదవ తేదీన చర్చ జరగగలదు.

జమీందారుల నష్ట పరిహారం

నూతనంగా తయారుచేయబడిన క్లాజు, జమీందారీ రద్దును (రాష్ట్రీయ శాసనసభలు తయారుచేసిన శాసనాలు) ప్రభుత్వాలు అందు మూలంగా ప్రధాని చేస్తున్న వాదనలను సంతృప్తిపరచగలదని జమీందారులకు నష్టపరిహారం చెల్లించాలనేది "న్యాయశాస్త్రబద్ధమైన హక్కుగా" పరిగణింపబడదని అయితే ఈ ప్రధాన సూత్రం పారిశ్రామిక సంస్థలు వగైరాలకు మాత్రం వర్తించదని తెలుస్తున్నది

ఇలాంటి నిర్ణయాన్ని చేయడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రథమం నుంచి దేశంలోని ఫ్యూడల్ వ్యవస్థను, అందులోనూ జమీందారుల నగైరాలుగా ప్రభుత్వానికి, రైతులకు మధ్యవున్న "దళారులను" రద్దుచేయాలని మొదటినుంచి ప్రచారం చేయడమే ననే సమాధానం చెప్పబడుతున్నది

ఈ క్లాజు ప్రకారం ప్రభుత్వం ఆస్తులన్నింటినీ స్వాధీనం చేసుకోవచ్చునని అనడానికిగాని, భూస్వాములనేవారిని తుడిచిపెట్టడానికి ఉపయోగించబడగలదని గాని చెప్పడానికి వీలులేదు అయితే, ఈ క్లాజు ప్రకారం పార్లమెంటువారు ప్రెసిడెంట్ ఆమోదంతో ప్రభుత్వం వశపరచుకొన్న భూమికి ఏ పద్ధతిలో ఎంత మొత్తం చెల్లించాలనే విషయాన్ని గురించి శాసనాలు చేయడానికి అధికారం వుంటుంది. ఇలాంటి శాసనాలు చేయడాన్నిగురించి కోర్టులలో ఎవరూ ప్రశ్నించడానికిమాత్రం అవకాశం వుండదు.

అసలు ఈ విషయాలకు సంబంధించిన నాల్గవ క్లాజుకు రాజ్యాంగ రచనాసంఘంవారే ఒక పరిష్కారం ప్రతిపాదించారు. ప్రస్తుతం మినహాయింపు చేయబడిన క్లాజు పూర్తి పాఠం ఇలావుంది:—

"స్థిర చరాస్తులనుగాని, పారిశ్రామిక, వాణిజ్య సంస్థలలోని వాటాలనుగాని, లేక వీటికి సంబంధించిన కంపెనీలనుగాని ప్రజోపయోగంకోసం శాసనరీత్యా స్వాధీనం చేసుకొనడానికి వీలులేదు కాని అలా స్వాధీనం చేసుకున్న ఆస్తుల నష్టైరాలకు సమానమైన, న్యాయమైన నష్టపరిహారం చెల్లింపు ఏవిధంగా లేక ఏ ప్రధాన సూత్రాలమీద ఆధారపడి చెల్లించేది ఆ శాసనాలలో పేర్కొనబడి తగు చర్య తీసుకొనవచ్చు."

ఈ క్లాజును చాలామంది తమ వ్యతిరేకాన్ని తెలియజేశారు. అందులోనూ జమీందారీల రద్దుకు ఇది చట్టసంబంధమైన చిక్కులు కలగజేస్తుందని అభ్యంతరం తెల్పారు. నష్టపరిహారం సమానంగాను, సక్రమంగాను, న్యాయంగాను వుండాలనే పదాలకు, కోర్టువారు చేసే వ్యాఖ్యానాలనుబట్టి భూస్వామ్య సంస్కరణల ప్రణాళికలు రద్దు కావడం లేదా ఆలస్యము కావడం జరుగుతుందనికూడా పేర్కొన్నారు

ఈ సమస్యను గురించి పరిశీలించి, తగు సూచనలు చేయడానికి ప్రారంభంలో పండిట్ నెహ్రూ సర్దార్ పటేల్, పండిట్ గోవిందవల్లభపంత్‌గార్లతో ఒక ఉపసంఘం నియమించబడింది.

అనేక రాష్ట్రాలలో జమీందారీల రద్దు అత్యవసరంగా జరగవలసివున్నా, తగు నష్టపరిహారం చెల్లించడానికి ఆ ప్రభుత్వాలకు డబ్బులేదు దాని కోసం ఋణాలుచేయడానికికూడా కేంద్రం ఆమోదించడంలేదని తెలుస్తున్నది.

జమీందారులకు చెల్లించవలసిన నష్టపరిహారం కింద నగదు చెల్లించడంకంటె, దానితో తుల్యమైన గవర్నమెంట్ బాండ్‌లు ఇవ్వాలని ఒక సూచన జరిగింది అయితే, రాజ్యాంగరీత్యా నష్టపరిహారంఅంటే డబ్బు' గాని బాండ్‌లు కాదు అభ్యంతరం తీసుకొని రాబడింది అప్పటినుంచే ఈ క్లాజు అర్థాన్ని విస్తృతం చేయడానికి ప్రయత్నాలు జరిగినా, ఇలాంటిది చేయడంవలన దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన పరిణామాలకు గురి కావడమేగాక ప్రభుత్వానికి పరపతి పుట్టదనే ఆందోళన వెలిబుచ్చడం జరిగింది అందువల్లనే వెనకటి ప్రధాన సూత్రాలనే అనుసరిస్తూ అని వ్యవసాయక భూములకు మాత్రం వర్తించచేసే ఎవరితో శ్రీ మున్షీ నూతనంగా ఒక క్లాజును తయారు చేశారు

శ్రీ మున్షీ తయారుచేసిన క్లాజు పూర్తిపాఠం ఇది —

(1) 'చట్టబద్ధం కాకుండా ఎవరి ఆస్తులను స్వాధీనం చేసుకొనరాదు

(2) స్థిరచరాస్తులనుగాని, పారిశ్రామిక, వాణిజ్య సంస్థలలోని వాటాలను లేదా వాటికి చెందిన కంపెనీలనుగాని ప్రజోపయోగంకోసం ఏ శాసనం ప్రకారం స్వాధీనం చేసుకొనరాదు, ఒకవేళ అలాచేసిన సందర్భంలో తగు నష్టపరిహారం చెల్లింపు, ఎంత ఏవిధంగా చెల్లించబడుతుందనే విషయం శాసనరీత్యా నిర్ణయించబడాలి.

(3) అయితే పైచెప్పిన ప్రకారం చట్టరీత్యా ఎన్నిపైన ప్రధానక్యం నెరవేర్చడానికి లేక [illegible] సబ్-ప్రావయిన్సు, రైతులకు, ప్రభుత్వానికి మధ్యవున్న మధ్యదళారులకు భూమిమీదవున్న హక్కులు, లేక మరి ఇతర వసూలువగైరా హక్కులు వార్చడానికి శాసనరీత్యా తగుమార్పులు లేక రద్దులుచేసిన సందర్భంలో చెల్లించే నష్టపరిహారానికి తయారుచేయబడు శాసనంనుగాని, వాటి ప్రధాన సూత్రాలనుగాని కోర్టుల ద్వారా అభ్యంతరం పెట్టడానికి వీలులేదు

(3) వ్యాతంలోని రెండవ క్లాజులోని విషయాలు (2) నెటికిపున్న చట్టాలు వర్తించవు (బి) ఇకముందు ఏ ప్రభుత్వం అయినా రాష్ట్రాలు పాసుచేయడానికి లేక ప్రజోపయోగ రీత్యా, లేక ఎన్నుకల ఎవాల వడు దానికి చేసే చట్టాలకు వర్తించవు.

(4) రెండవ క్లాజులోని విషయాలు వర్తించవనే ఏ బిలుకూడా పార్లమెంటులోగాని, రాష్ట్ర శాసనసభలోగాని ముందుగా ప్రెసిడెంట్ ఆమోదం పొందకుండా ప్రతిపాదించరాదు

అయితే ఈ రాజ్యాంగం అమలులోకి వచ్చేలోపల ఇలాంటివిషయ ప్రతిపాదించబడిన సందర్భంలో ఈ క్లాజులోని నిబంధనల ఆధారం అదిల్లా శాసనమైన తరువాత దానికి ప్రెసిడెంట్ సమ్మతి పొందవలసి వుంటుంది.

సట్లెజ్ నది నీటి పంపకం తగాయిదా

శ్రీ గోపాలస్వామి అయ్యంగారి ఔదార్యపూర్వమైన సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

సట్లెజ్ నది నీటి పంపకం తగాయిదా ఎంత శ్వంలో నేటి ఉదయం ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ పాకిస్థాన్ ప్రతినిధులకు మహౌదార్యవంతమైన ఒక సూచన చేశారు

పశ్చిమ పంజాబును నేటి సంవత్సరం ఇతర నదులపైన ఆధారపడగలిగేలా రెండు దేశాల ఇంజనీర్లు కలిసి ఎరిగించాలని ఆయన ప్రతిపాదించారు పాకిస్థాన్ విదేశాంగ మంత్రి మిస్టర్ జఫ్రుల్లాఖాన్ ఈ వాదనను అంగీకరిస్తూ అందుకు ఒప్పును ఇండియాగూడా భావించాలని కోరారు 1947 ఆగస్టు 15 వ తేదీన పశ్చిమ పంజాబ్ ఆస్తులలో సట్లెజ్‌నది కాలువలు కూడా చేర్చబడినందున తమకు ఈ నీటిపై హక్కుకలదని మిస్టర్ జఫ్రుల్లా వాదించుచున్నట్టు తెలుస్తున్నది గత సంవత్సరం రెండు ప్రభుత్వాల మధ్య జరిగిన సమావేశంలో పాకిస్థాన్ కాల్వలకు ఎల్లలు చేసే నీటి క్రింద సొమ్ము చెల్లించడానికి, నెమ్మదిమీద నీటికోసం ఇతర ఏర్పాట్లు చేసుకోవడానికి పాకిస్థాన్ అంగీకరించింది. దీని ఒడంబడికను తోసివేసి నీటిపై తమ హక్కును నిరూపించుకోవడానికి ప్రస్తుతం పాకిస్థాన్ ప్రయత్నిస్తున్నది తూర్పు పంజాబుకంటే పశ్చిమ పంజాబుకు సింధునదిద్వారా ఎక్కువ నీటి సౌకర్యాలు కలవనే సంగతి అందరికీ తెలిసినదే ఈసందర్భంలో వేసుకూడా చర్చలు జరుగుతాయి

నేటి సమావేశంలో తూర్పు పంజాబులో ప్రవహించే సట్లెజ్‌నదీ జలాలను పశ్చిమ పంజాబు కాల్వలకు ఎంతవరకు పంచాలనే విషయంపై రెండు దేశాల ప్రతినిధులు పరస్పరం అభిప్రాయాలు తెలుపుకున్నారు ఈ సమస్య మిత్రభావంతో పరిష్కరించుకోవాలని ఇండియా కోరుతున్నదని, పాకిస్థాన్ కూడా అదే భావంతో వుంటే దీనిని పరిష్కరించడం ఏమంత కష్టం కాదని శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ అన్నట్టు తెలుస్తున్నది తూర్పు పంజాబులో ప్రవహిస్తున్న సట్లెజ్ నదీ జలాలను పూర్తిగా ఉపయోగించుకొనడంపైనే ఆ రాష్ట్రం ఆర్థికాభివృద్ధి ఆధారపడి వున్నదనే విషయం పాకిస్థాన్ గమనించాలని ఇండియా ప్రతినిధులు సమావేశంలో విజ్ఞప్తి చేశారని తెలుస్తున్నది

వివాదానికి ఎంతమాత్రం ఆస్కారంలేని న్యాయశాస్త్ర సంబంధమైన వాక్యాలేకాక రెండు దేశాల సమస్యలు సరిగా అర్థం చేసుకుని వాటి అవసరాలను తీర్చడానికి రెండువైపుల కృషి చేయాలని ఇండియా ప్రతినిధివర్గం నొక్కి చెప్పింది

ఈ వాదాలను ఎర జఫ్రుల్లా ఖాన్ అంగీకరించుట్యూమాత్రం తగ్గకుండా యథాతథం నీటి సరఫరా పొందే హక్కు పాకిస్థాన్‌కు కలదని పట్టుపట్టినట్టు తెలుస్తున్నది

కాల్వనీటి విషయమై ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల నేటి ఉదయం 10-20 గంటలకు సమావేశమై ఎవరెవరి అభిప్రాయం తెలుపుకున్న మీదట సమావేశం వాయిదావేయబడిందని తిరిగి రేపు జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది

గత సంవత్సరం మేనెలలో రెండు ప్రభుత్వాల మధ్య జరిగిన ఒడంబడికను గురించి భిన్నాభిప్రాయాలు కలిగినట్టు తెలుస్తున్నది తూర్పు పంజాబుగుండా ప్రవహించేనదుల నీటిని పశ్చిమ పంజాబులోకి పోయే కాల్వలకు ఇవ్వగలనని ఆ ఒడంబడికలో ఇండియాప్రభుత్వం అంగీకరించింది క్రమంగా ఈ నీటి సప్లయి తగ్గించుకొనగలనని పాకిస్థాన్ ప్రభుత్వంకూడా అప్పుడు హామీయిచ్చింది

పశ్చిమ పంజాబులోకి పోయేకాల్వలలోకి నీరు వదిలేటఅధికారం ఇండియాదేనని ఆ ఒడంబడికలో గుర్తించబడినది ఆకాల్వలలోకి ఎంతనీరు వదలాలనే విషయం తూర్పుపంజాబు అవసరాలనుబట్టి నిర్ణయించవలసి వుంటుంది

విభజన కారణంగా పశ్చిమ పంజాబుకంటె తూర్పు పంజాబులో కల నీటిపారుదల కాల్వల సంఖ్య చాలా తగ్గిపోయింది అందుచేత తూర్పు పంజాబులో ప్రవహించే నదుల నీటిని అవసరమైతే ఎక్కువగా వాడుకోవాలని పాకిస్థాన్ మొదట అంగీకరించింది. పాకిస్థాన్ కాల్వలకు నీటి సప్లై వెంటనే ఆపుచేయకుండా వుండటానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించిన కారణం ఇతర ఏర్పాట్లు చూచుకొనే వరకు పాకిస్థాన్‌కు కొంత వ్యవధి ఇవ్వడం పునీతమనే ఉద్దేశమేనని ఇక్కడివారంటున్నారు

ఈ సందర్భంలో పది ఒడంబడిక జరిగే లోగా నీటి సప్లయి తగ్గించే హక్కు ఇండియాకు లేదని పాకిస్థాన్ వాదిస్తున్నది

ఈ వాదాన్ని సమర్థిస్తూ అంతర్జాతీయ ఒడంబడికలను, ఆచారాలను, రాడ్‌క్లిఫ్ అవార్డులోగల కొన్ని భాగాలను పాకిస్థాన్ వుదహరిస్తున్నది ఈ వాదం అంగీకరిస్తే తూర్పు పంజాబు అభివృద్ధికి సంబంధించి పాకిస్థాన్‌కు 'వీటో' అధికారం ఇవ్వడమే కాగలదని ఇండియా తరఫున వాదిస్తున్నారు

ఏమైనా, ప్రస్తుతానికి న్యాయశాస్త్ర సంబంధమైన వాద వివాదాలను కట్టిపెట్టి అధికార పాత్రమైన పద్ధతులలో ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించాలని రెండు ప్రభుత్వాలు అంగీకరించినట్టు తెలుస్తున్నది పంజాబుకు అత్యధికంగా లభించే సింధునదిజలాల యొక్క సక్రమ వినియోగానికి అవసరాలను తర్వాత తీర్చగలిగే విధంగా ప్రయత్నాలు జరగగలవని తెలుస్తున్నది

తొండమయార్పేటం మహాపుర గ్రామంలోని శ్రీ బ్రహ్మేంద్ర హోటల్ దేవాలయంలోని శిలా విగ్రహం దొంగిలించబడి, పస్త్రాలు మున్నగునవి, దాదాపు 5,500 రూపాయలు విలువగలవి ఎవరో దొంగిలించ బడినవి

[illegible] స్వాతంత్ర్య దినోత్సవం జరిగిన వెంటనే [illegible] జరుపుకుంటాం [illegible] కేంద్రాలు. 60 [illegible] మధ్య భారత ప్రభుత్వం నిర్ణయించినది

'భారతీయుల వలసపై నిర్బంధాలు తొలగించండి'

కెనడా ప్రభుత్వానికి సర్దార్ మాలిక్ వినతి

ఒట్టావా ఆగస్టు 6—

కెనడాకు భారతీయులు వలసరావడంలో గల ప్రతిబంధకాలను తొలగించవలసిందిగా ఇండియా హై కమిషనర్ పదవి నుంచి విరమించు కొంటున్న సర్దార్ హార్దిత్‌సింగ్ మాలిక్ కెనడియన్ ప్రభుత్వాన్ని కోరుతూ నేను ఒక ప్రతిపాదన చేశాను

విదేశీయుల వలసరావడం విషయంలో ఏవో కొన్ని నిబంధనలు పెట్టడానికి ప్రతి రాజ్యానికి హక్కున్నదని అయితే భారతీయులను వలసరానివ్వనందున కెనడా ఇకముందుకూడా ఈ నిర్బంధాలను కొనసాగించనగునని సర్దార్ మాలిక్ వాదించారు.

గోవానాయకుల విడుదలకోసం ఇండియా కృషి

బొంబాయి, ఆగస్టు 6—

దీర్ఘకాలం శిక్షలు విధించబడిన గోవా జాతీయ నాయకుల విడుదలకోసం ఇండియా ప్రభుత్వం కృషి చేయగలదని తెలుస్తున్నది పైనిక న్యాయస్థానం విధించిన ఈ శిక్షలు మానవస్వత్వాలకు సంబంధించిన మూలసూత్రాలకే విరుద్ధమైనవని విరూపిస్తూ, కేవల విషయంతో గోవా ప్రజాపక్షం కేంద్రసంఘం ఒక నివేదికను తయారు చేస్తున్నది మిత్రరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో ఈ సమస్యను పరిశీలించవలసినదిగా ప్రతిపాదించడానికి వీలుగా ఈ నివేదికప్రతులు మిత్ర రాజ్యసమితిలోని ఇండియా పాకిస్థాన్ దక్షిణ బ్రిటన్, అమెరికా ప్రతినిధులకు అందచేయబడగలవని తెలుస్తున్నది;

తమ జాతీయ నాయకుల విడుదల సమస్య గోవా ప్రజలకు ఆందోళనకరంగా వున్నదని గోవా ప్రజాపక్షం ప్రధాని కార్యదర్శి మిస్టర్ జార్జి వాజ్ మూర్తెల్స్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలియజేశారు. పోర్చుగీసు ప్రభుత్వంతో ఏదైనా ఒడంబడిక చేసుకోపోతే ముందుగా నిర్బంధంలో గల రాజకీయ ఖైదీలను విడుదల చేయవలసివున్నదని ఆయన పేర్కొన్నారు

వాక్, సభా స్వాతంత్ర్యాలకు విరుద్ధంగా పోర్చుగీసు ప్రభుత్వం కారీచేసిన నిషేధాజ్ఞను ఉల్లంఘించి మార్మగోవాలో సభ జరిపినందుకుగాను గోవా కాంగ్రెస్ సంస్థాపకుడైన ప్రఖ్యాత జాతీయ నాయకుడు మిస్టర్ టి. బి. కున్హాకు మిలిటరీ న్యాయస్థానం ఎనిమిది సంవత్సరాల ఖైదుశిక్ష విధించినదని. ఇలాగే మరెందరో జాతీయ నాయకులు 10 నించి 15 ఏండ్ల వరకు కఠిన శిక్షలకు గురియయ్యారని ఎకరం చెరారు ఆయిదుగురు దేశభక్తులు 6000 మైళ్ళ దూరంలోగల పోర్చుగల్‌లోని 'పెనిచీ ద్వీపంలో' నిర్బంధించబడినారని, మరొక 15 మంది ఆగే వాలో నిర్బంధంలో కలరని చెప్పారు ఈ శిక్షలు నాగరికదేశాల న్యాయశాస్త్ర సిద్ధాంతాలకు, మానవ సత్వాల మూలసూత్రాలకు విరుద్ధమైనవని ఆయన పేర్కొన్నారు.

అమెరికాలోని బ్రిటిష్ సంస్థల పికెటింగ్

ఐరిష్ పౌరుల నిర్ణయం

బెల్ఫాస్ట్, ఆగస్టు 3—

ఐర్లెండ్ విభజన ప్రతికూల సంఘం [illegible] శాఖకు చెందిన సభ్యుడు మిస్టర్ పీటర్ దోరీ విన్నర్‌లాధి ఇక్కడ జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ విభజనకు బ్రిటన్ చూపు తున్న నుమత్వం ముగిసేవరకు వాషింగ్టన్‌లోని ప్రతి రాయబారి కార్యాలయమున్నేగాక అమెరికాలోని బ్రిటిష్ బ్రిటిష్ సంస్థ దగ్గర పికెటింగ్ తీవ్రం చెయ్యడానికే యోచించబడుతున్నదన్నాడు

విభజన విషయంలో ఐరిష్ అమెరికన్ సంఘ సభ్యులు వివసితవైన ఐక్యమత్యం పొందగలిగిరని ఉత్తర ఐర్లెండులోని వెనుకబడిన మెజారిటీం తిప్పకను అమెరికాలోని ఐరిష్ పౌరుల గ్రూపులు సహించేలేదనికూడా ఇతడు అన్నాడు

బొంబాయికి, పటేల్ రాజాజీల ప్రయాణం

న్యూఢిల్లీ ఆగస్టు 6—

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ తన ప్రత్యేక విమానంలో నేటిపుదయం బొంబాయి వెళ్ళారు ఆయనను సాగనంపడానికి మంత్రులు ప్రభుత్వాధికారులు, రాజ్యాంగపరిషత్తు సభ్యులు పెక్కుమంది మిత్రులు వెల్లింగ్టన్ విమానాశ్రయానికి వచ్చారు

సర్దార్ వల్లభాయి పటేల్ బొంబాయిలో కొన్నాళ్ళ ఉన్నాకరితేనే చెప్తున్నది ఆయన ఆరోగ్య అన్నకాలంలో ప్రత్యేకచికిత్స పొందగలరు

ఇండియా గవర్నర్ జనరల్ శ్రీ మాన్ చక్రవర్తుల రాజగోపాలాచారి నేటిపుదయం సైనిక కార్యదర్శి కర్నల్ వి దటక్డీకోను, ఇతర పరివారంతోను బొంబాయి వెళ్ళారు.

ఈ నెల 11 వ తేదీని ఆయన ఢిల్లీకి వస్తారని తెలుస్తున్నది

సర్దార్ పటేల్ మధ్యాహ్నం 1 గంటలు బొంబాయి చేరాడు

[illegible] తాలూకా కాంగ్రెసు మహాసభ ఈ నెల 12 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు దామిని పశ్చిమాద్రి బంగళాలో గుంటూరుజిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారి అధ్యక్షతన జరుగుతుంది

సోషలిస్టులతో ఆర్. యస్. యస్. సంఘర్షణ

ఆరుగురికి గాయాలు

అంబాలా, ఆగస్టు 4—

గత రాత్రి సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్‌లోహియా ఉపన్యసించనున్న సభలో ఆయన రాకముందు సోషలిస్టులకు, ఆర్ యస్ యస్ వారికి సంఘర్షణ జరిగి 6 గురు గాయపడినారు. వీరిలో ఒకరు ప్రమాదకరంగా గాయపడ్డారు

స్థానిక సోషలిస్టు కార్యకర్త ఆర్. యస్ యస్‌ను విమర్శిస్తూ వుపన్యసించగా క్రోధంతో కొందరు అసమ్మతి తెలిపారు క్రమంగా మాటలు పెరిగి రెండు పక్షాల రాళ్ళతోను, కర్రలతోను కొట్టుకున్నారు.

కేరళ యూనియన్‌కు బియ్యం కోటా

క్రమానుగతమైన తగ్గింపు వుండదని వివరణ

మద్రాసు, ఆగస్టు 6—

కేరళ యూనియన్‌కు సంబంధించినంతవరకు బియ్యం కోటాలో క్రమానుగతమైన తగ్గింపు వుండదని ఢిల్లీ సమావేశంలో పాల్గొని, నిన్న సాయంత్రం మద్రాసువచ్చిన తిరువాన్కూరు, కొచ్చిన్ యూనియన్ ఆహారశాఖ మంత్రి మిస్టర్ టి. వి. అబ్దుల్లా ఆంధ్రప్రభ విలేఖరికి తెలియజేశారు గత సంవత్సరం కేరళ యూనియన్‌కు 3,30,000 టన్నుల బియ్యం, 40 వేల టన్నుల గోధుమలు కోటా ఇవ్వబడినదని, 1950-51 కోటా 3,40,000 టన్నులుగా నిర్ణయించబడినదని ఆయన వివరించారు

అధికాహారోత్పత్తి ప్రణాళికలలో కేంద్ర ప్రభుత్వంవంతు ఖర్చు

రాష్ట్రాలలోను, సంస్థానాలలోను అమలుజరిగే అధికాహారోత్పత్తి ప్రణాళికలలో నూటికి 75 పాళ్ళు ఖర్చు కేంద్ర ప్రభుత్వం భరించాలని ఆహారశాఖ మంత్రులు ఢిల్లీ సభలో ఏకగ్రీవంగా తీర్మానించారని, ఈ కోర్కెను కేంద్ర ప్రభుత్వం అంగీకరించగలదనే తాను భావిస్తున్నానని మిస్టర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

కేరళ యూనియన్‌లో పరిమితంగా అనువైన భూమిలేనందున అక్కడ ఉత్పత్తి అధికం చేయడం సాధ్యంకాదని సమావేశంలో స్పష్టపరచానని ఆయన అన్నారు. ఇండియా అంతటిలోకి కేరళ యూనియన్ జనసమ్మర్దం అధికంగా గల ప్రాంతమని, ఇక్కడ చదరపుమైలుకు 900 జనసంఖ్య కలదని, దాంట్లో, ప్రస్తుతం గల సంపాదింపగల మిరియం, తేయాకు, జీడిపప్పు, కొబ్బరి మున్నగు నగదు పంటలను కాదని ఆహార ధాన్యాలను పండించే దీర్ఘకాలిక ప్రణాళికలను కేరళదేశంలో అమలుపరచడం వివేకవంతమైనది కాదని సమావేశంలో తాను స్పష్టపరిచానని మిస్టర్ అబ్దుల్లా వివరించారు.

పెద్ద రేవుల అభివృద్ధి

మంగుళూరు, ట్యుటుకొరినంటి పెద్దరేవుల అభివృద్ధిని గురించి మద్రాసు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి చేసిన సూచనలు అంగీకరించబడితే రాష్ట్రంలో వాణిజ్య వ్యాపారాలు చక్కగా అభివృద్ధి చెందగలవని తెలుస్తున్నది అయితే ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు యీ పెద్ద కార్యక్రమాలను కొనసాగించడానికి అనుకూలంగా లేవని భావిస్తున్నట్టు కనబడుతున్నది ఈ సందర్భంలో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలోకల చిన్నరేవుల పరిపాలనా వ్యవహారాలను కేంద్ర ప్రభుత్వానికి మార్చడం వుచితమని సూచించినట్టు తెలుస్తున్నది

కైకలూరు తాలూకాకు కాంగ్రెస్ స్పెషల్ ఆఫీసర్ నియామకం

బందరు ఆగస్టు 3—

కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఏకేశ్వరపు కృష్ణమూర్తిగారు దిగువ ప్రకటన చేస్తున్నారు —

కైకలూరు తాలూకా కాంగ్రెసు సంఘం పని చెయ్యడంలేదు రాష్ట్ర కాంగ్రెస్ సర్క్యులర్ ప్రకారం జిల్లాలోన్ని ఎన్నికలు జరిగేవరకు తాలూకా కాంగ్రెసు ఎన్నికలు జరుగవు అప్పటి కాలం లేదు త్వరలో జరగనున్న జిల్లాబోర్డు ఎన్నికల సందర్భంలో తాలూకా కాంగ్రెసు కార్యాలయం విధిగా పనిచెయ్యవలసిన అవసరం ఎంతైనా కలదు కావున శ్రీ రాజనాల సుబ్బారావుగారు కైకలూరు తాలూకా కాంగ్రెసు సంఘం స్పెషల్ ఆఫీసర్‌గా నియమింపబడ్డారు కావున వెంటనే తాలూకా కాంగ్రెసు కార్యాలయం ఏర్పాటు చేయని ప్రారంభించి ఈ కార్యాలయానికి తెలియచెయ్యవలసిందిగా శ్రీ రాజనాల సుబ్బారావుగారిని కోరడమైనది

పశ్చిమపంజాబు గవర్నర్ పదవిని స్వీకరించిన సందర్భంలో బుధవారం రాత్రి రేడియోలో ఉపన్యసిస్తూ రాష్ట్ర నాయకులందరు తమ స్వార్థం త్యాగాన్ని సంరక్షించుకోడానికి సమైక్యతతో వ్యవహరించడం అత్యవసరమని కామ్నర్ సమస్య దృష్ట్యా పశ్చిమ పంజాబు బాధ్యం పెరిగిందని అబ్దుర్ రబ్ నిష్తార్ అన్నారు

---

10 వ పేజీ తరువాయి

పల్లెల దోపిడి

పరిపాలన సంప్రదాయంలో తయారైనవే నిర్మాణ కార్యక్రమానికి, గ్రామసౌభాగ్యానికి తమ జీవితాలను అర్పిస్తున్న వినోబాభావే, కుమరప్ప, ఆర్యనాయకంగార్ల పేరులు అందుచేతనే చాలామందికి తెలియవు

"నిజమైన సేవకులు బ్రహ్మచారులై ప్రాదేయపడరు. అగ్నివర్షంలో బ్రిక్స్టర్లో లేచ ఉంచు అమూల్య సారమును బయటికి తీసికొన్నప్పుడు ప్రజలకు ఎలాగతెల్యాస్తున్నదో అలాగే నిర్మాణ కార్యకర్తల సేవలు నేనికూడా తెలుస్తుంది.

కమ్యూనిస్టులు ఆస్తులయందు వైర గ్రామములు పద్మశ్రేణి గ్రామాలలో విప్లవకరమైన మార్పులను తీసుకొని వస్తామని రూయమూలము చెబుతున్నారు నేను చెప్పేది ఏమంటే ఆరూపంలో గ్రామస్థులు మోసపోగూడదు రష్యా సిద్ధాంతాలను దేశానికి వనికిరావు గాంధి మహాత్ముడికంటే విప్లవకారుడు ప్రపంచంలో లేడు.అయితే ఆయన తనదరజాతో రష్యాలువెళ్ళితే ఆయన పిచ్చివాడని అక్కడివారు భావించవచ్చు ఆదేశపరిస్థితులు వేరు. మనదేశపరిస్థితులు వేరు. రష్యానాయకుడు లెనిన్ మనదేశానికి వస్తే ఇక్కడ అతడు ఆ సిద్ధాంతాలు వాటిని ఈ దేశంలో అమలుపరచలేకపోవడం తెలిసిమారిగనని అని నమ్మారి.

"మహాత్ముడు మనదేశమునకు కావలసినదిస్ఫూర్తి తులమువ్విప్ కావలసిన కార్యక్రమాన్ని నిర్మించాడు. ఖాదీ ఉత్పత్తి గౌరవప్రద జీవనంగా గడపడానికి మార్గమని చూపాడు హరిజనసేవక సంఘంద్వారా హరిజనులను ఉద్ధరించాడు. దానితో ప్రపంచమే మేలుక్షన్నది కస్తూరిబానిధి ఏర్పాటుచేసి అనేకమంది దేశసేవికలను తయారుచేశారు గ్రామగ్రామాలలో అనేకమంది ఫీలు ఈ రోజున పని చేస్తున్నారు.

'నేటి' విద్యావిధానం పదేండ్లలో నిర్మూలంగా అపహాస్యంపాలవుతుంది. ఇదివరకున్నత పుస్తకాల చదువు పనికిరాదు వృత్తి శిక్షణతో కూడిన విద్య గరపబడుతుంది.

"మీరు ప్రజలకు, ప్రభుత్వానికి సాన్నిహిత్యం కూర్చగలరు.ఇంక ముందు గ్రామాలకు నిజమైన సేవచేసే వారినే వదవులకు పంపగలరు.

"నేటి ఫిర్కా అభివృద్ధి కార్యక్రమం రేపటి విలేజి పంచాయతీ రాజ్యస్థాపనకు పునాదికాబు అని మీరంతా నమ్మి కార్యకర్తలకు అన్నివిధాలా సహాయం చేయాలని కోరుతున్నారు."

శ్రీ గంగరాజుగారి వందన సమర్పణతో సభ ముగిసింది

స్త్రీ శ్రీ దంతాని లక్ష్మీనృసింహంగారు శత సత్రంలో శ్రీ రామచంద్రరావుగారి గౌరవార్థం విందు చేశారు

తాపేశ్వరం పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అప్పీలులో తీర్పు

కిందికోర్టు తీర్పు కొట్టివేత

మద్రాసు, ఆగస్టు 3—

తాపేశ్వరం పంచాయితీబోర్డు సభ్యుడు శ్రీ వి. గోపాలరావుగారికి బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కె. మాధవశాస్త్రిగారు 250 రూపాయలు పరిహారమివ్వాలని పశ్చిమగోదావరి జిల్లా జడ్జీయిచ్చిన తీర్పుపై శ్రీ మాధవశాస్త్రిగారు పెట్టుకొన్న రివిజన్ పిటిషన్‌ను మద్రాసు హైకోర్టుజడ్జీ శ్రీ దట్లు ఎస్. కృష్ణస్వామి నాయుడుగారు అంగీకరిస్తూ జిల్లాజడ్జీ తీర్పును కొట్టివేశారు

కేసు వివరాలివి:—మద్రాసు స్థానిక సంస్థల చట్టం 61 వ సెక్షన్ (1) లోని (ఇ) నిబంధన ప్రకారం పంచాయితీబోర్డు అధ్యక్షుడుగా వున్న తనకు పంచాయితీబోర్డు సభ్యుడుగాఉండే అర్హత లేదని పంచాయితీబోర్డు తరఫున ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ మాధవశాస్త్రిగారు జిల్లా పంచాయితీ ఆఫీసర్‌కు ఒక లేఖవ్రాశారని, తనకు ఆ విషయం తెలియజేస్తూ ఉత్తరువు జారీ చేశారని శ్రీ గోపాలరావుగారు పశ్చిమ గోదావరిజిల్లా జడ్జీవద్ద కేసు దాఖలుచేశారు

కేసు దాఖలు చెయ్యడానికి ముందు ఆయన చట్టంలోని నిబంధనల అన్యాయాన్ని గురించి సందేహం కలిగి సంశయ నివారణ చెయ్యవలసిందిగా కోరుతూ ఆయన జిల్లా పంచాయితీ ఆఫీసర్‌కు వ్రాశారు.

జిల్లా పంచాయితీ ఆఫీసర్ ఆయనకు పంచాయితీబోర్డు సభ్యుడుగా ఉండే యోగ్యతలేదని ఉత్తరువు చేశారు ఆటుతరువాతనే గోపాలరావుగారు జిల్లా జడ్జీవద్ద పంచాయితీ ఆఫీసర్ల ఉత్తరువును రద్దుచేయించవలసిందిగా కోరుతూ అర్జీ దాఖలు చేశారు

శ్రీ గోపాలరావుగారు పంచాయితీకోరు అర్జీ పని ఆర్డరులో పంచాయితీబోర్డు ఆఫీసరులో కమిషనర్ అధికారాలేని లేనందువల్లనే ఆ నిర్ణయానికి వచ్చారని, సభ్యత్వానికి అనర్హుడనడం తగదని జిల్లా జడ్జీ తీర్పు చెప్పారు.

జడ్జీ ఈ విధంగా నిర్ణయం చెయ్యడంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పదవికే మించి కారుకరణ విమర్శించారు పంచాయితీ బోర్డు సభ్యునికి ఉత్తరువు జారీచెయ్యడం విషయంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మొదటినుంచి చివర వరకు దుష్టబుద్ధితో వ్యవహరించాడని. ఆయన బాధ్యతాయుతమైన ఆపై పదవిలోవుండడానికి అనర్హుడని ఆయనను వెంటనే ఆపదవిలోనుంచి తొలగించదగిన విధంగా ప్రవర్తించాడని జడ్జీ తన తీర్పులో వివరించారు.

కోర్టు ఖర్చులు, పరిహారం కింద ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గోపాలరావుగారికి 250 రూపాయలు చెల్లించాలని కూడా ఆయన తీర్పులో తెలియజేశారు.

పశ్చిమ గోదావరిజిల్లా జడ్జీ యిచ్చిన తీర్పుపై ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కె. మాధవశాస్త్రిగారు హైకోర్టుకు అప్పీలుచేశారు

హైకోర్టుజడ్జీ తన తీర్పులో క్రింది విధంగా తెలియచేశారు

'వాడికి పంచాయితీబోర్డు సభ్యత్వానికి అర్హత కలదా, లేదా అనే విషయాన్నిమించి యితర వివరాలు—ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చర్య న్యాయం అవునా కాదా, సదుద్దేశంతో ఉత్తరువు జారీ చేశాడా దురుద్దేశంతో జారీ చేశాడా అన్న అంశాలు,వ్యక్తిగతంగా వారిద్దరి మధ్యగల వివాదాలను దర్శించే అధికారం జిల్లా జడ్జీకి లేదు

పరిహారం మిస్పిందవాడికి సివిల్ ప్రొసీజర్ కోడ్ 35 వ సెక్షన్ (ఎ) ఈ కేసును అన్వయించదు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తన విధిని నిర్వర్తించాడు, జడ్జీ లస్ప కేసు యదార్థ విషయాలకు అనుగుణంగాలేదు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తన విధిని దురుద్దేశంతో నిర్వహించలేదని నాకు నమ్మకం కలిగింది '

తిరుపతికి వెళ్ళే బస్సు మార్గాలు

వెంటనే జాతీయం చేయబడగల సూచన

మద్రాసు, ఆగస్టు 6—

చెన్నరాష్ట్రంలో మోటారు రవాణాను జాతీయం చేయడానికి రెగడ తయారుచేయబడిన ప్రణాళికను మద్రాసు ప్రభుత్వం తప్పక అమలు జరుపగలదని మోటారు రవాణాశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేడు "ఆంధ్రప్రభ" విలేఖరితో అన్నారు

ఇటీవలనే యు. పి లో మోటార్లు రవాణాను జాతీయం చేసిన విధానాన్ని శ్రీ గోపాలరెడ్డిగారు పరిశీలించి వచ్చారు

ఇప్పుడు చెన్నపురిలో మోటారు రవాణా జాతీయం చేయబడింది. ఇక తిరుపతినుండి నెల్లూరు, చిత్తూరు, మదనపల్లి, మద్రాసు మున్నగు ప్రాంతాలకు వెళ్ళేబస్సు మార్గాలను జాతీయం చేయవచ్చు.

తిరుపతి సమస్య భారతదేశానికి యాత్రిక స్థలం కావడంచేతనే ముందుగా ఇది జాతీయం చేయబడవచ్చు.

మద్యనిషేధ చట్టంకింద అరెస్టులు

భద్రాచలంలో

భద్రాచలం, ఆగస్టు 6—

ఇటీవల ఎక్సైజు ఇన్‌స్పెక్టర్ శ్రీ జి రంగారావునాయుడుగారు తన సిబ్బందితో ఇందారు గూడెం, మారేడుపాక గ్రామాలపై దాడి చేసి మద్యనిషేధ చట్టానికి సంబంధించినకేసులు పట్టుకున్నారు 334 గాలనుల సారాపూట, 2 డ్రాముల సారా స్వాధీనపరుచుకొన్నారు ఈ సందర్భంలో ఐదుగురు అరెస్టు చెయ్యబడ్డారు.

ఆయన కన్నూరిగూడెంపై దాడిచేసి మూడు సేర్లు పట్టుకొన్నారు. ఒక సారాయిబట్టి, ఐదు గాలనుల ఊట, ఎనిమిది డ్రాముల సారాయి పట్టుకుని నలుగురిని అరెస్టుచేశారు.

తునికి చెర్వు అనే మరొక గ్రామంపై దాడిచేసి పంటసారాయి తయారుచేయు పరికరాలను స్వాధీనపరచుకున్నారు ఈ సందర్భంలో ఇద్దరిని అరెస్టుచేశారు.

మంగళగిరిలో

మంగళగిరి, ఆగస్టు 6—

స్టేషనల్ మేజిస్ట్రేటు శ్రీ పి. సీతారామయ్యగారు ఈగ్రామంలో ఒకనికి మద్యనిషేధచట్టం కింద రెండునెలలు కఠినశిక్ష, మరొకనికి 75 రూపాయలు జరిమానా విధించారు.

'పెట్రోల్ రేషన్‌లో కోత'

వలన కలిగిన కష్టం - "సిమ్సన్ గ్యాస్ ప్రొడ్యూసర్ ప్లాంట్"తో లన్ని లారీలు, బస్సులకు తొలగిపోవును. వెంటనే బండ్లకు బిగించుటకు సిద్ధముగా నున్నది. వివరములకు యీ యడ్రసుకు వ్రాయండి

సిమ్సన్ అండ్ కో., లిమిటెడ్

మద్రాసు 2

బ్రాంచీలు:

ఎర్నాకుళం - బెంగుళూరు - తిరుచిరపల్లి - సికింద్రాబాదు

జమ్ము సంస్థానంలో - ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనల సమాప్తి

వాటితో తమకు సంబంధంలేదని

రాజ కుటుంబం ప్రకటన

జమ్ము, ఆగస్టు 6—

జమ్ము-కాశ్మీర్ ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యల ఫలితంగా జమ్మూలో ప్రజా పరిషత్తువారు ప్రారంభించబడిన ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు శాంతించాయి. ఈ ప్రదర్శనలు తీవ్రరూపం వహించగలవనికూడా మొదట్లో అనుకున్నారు

ప్రదర్శనల విషయంలో తమకెంతమాత్రం ప్రమేయం లేదని జమ్ము యువరాజు కరణ్ సింగ్ రాజ కుటుంబం తరఫున ప్రకటించి వాటితో తమకు సంబంధంలేదన్నారు

కాశ్మీర్ ఉప ప్రధాని రెండు రోజులక్రితం ఉద్యమం వచ్చి ప్రదర్శనలు జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు ప్రదర్శకుల కోర్కెలపై ప్రభుత్వ వైఖరిని వీరికి వివరించారు ఈ సందర్భంలో దాదాపు 132 మంది అరెస్టు చేయబడగా తర్వాత ఉపసంహరణ కోరినమీదట వారిలో 70 మందికి పైగా విడుదల అయినారు

మహిషాన్ని మ్రింగిన మకరి సంహారం

కలకత్తా ఆగస్టు 5—

కిద్దర్ పూర్ కింగ్ జార్జి డాక్ సమీపంలో గల ఒక చిన్న సరస్సులో అద్భుత పోక్సేన్‌గా పని చేస్తున్న మిస్టర్ హెచ్ లగ్నం చిన్న కి అను గుల పాదఘల పెద్ద మొసలిని తుపాకితో కాల్చి ఒక్కదెబ్బకు చంపారు

పాలంరోజుల క్రిందట తాగేందుకు నీరు కోసం సరస్సులో దిగిన మహిషాన్ని ఈ మకరి పీకలోకి లాగి చంపివేసిందట

ఈ సరస్సుకు మకరి సరస్సు" అనే అద్భుత పేరు ఇచ్చి తేలగడ మరొక రెండు మొసళ్ళను తాను చంపానని మిస్టర్ లగ్నం చెప్పారు.

సౌరాష్ట్రం రక్షణకు ప్రత్యేక విమానాశ్రయం

రాజకోట ఆగస్టు 5—

జాంనగర్ కు 30 మైళ్ళలోగల సంతానమీపాన వున్న విమానాశ్రయాన్ని సౌరాష్ట్ర ప్రాంతానికి రక్షక విమానాశ్రయంగా ప్రత్యేకించగలరని తెలుస్తున్నది భారత విమానదళాధికారి ఎయిర్ వైస్ మార్షల్ ముఖర్జీ ఈ మధ్యనే దీనిని సందర్శించారు

గత యుద్ధ సమయంలో సమయంలో ఆధునిక వసతులతో ఈ విమానాశ్రయాన్ని నిర్మించారు ఇప్పుడు 16 విమానాలు నిలవడానికి వసతివుంది

—యునైటెడ్ వెస్ట్రన్ కార్యదర్శి స్వామి సహజానంద బుధవారం నాడు కలకత్తా శ్రీ శరత్ చంద్రబోసుతో 90 నిమిషాలసేపు సంభాషించారు

[illegible]

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 6—

అమ్మకం వస్తు	రూ అ పై.
కకరం బిల్లరలక	74. 8.0
పల్లా బంగారం	114 12.0
మూపా బంగారం	1 1 12.0
వెండి వండలులు	164. 8.0
వెండి తుకం	1.11.0

వేరుశెనగ గింజలు

(881 పౌనులు) మెషిన్ వరకు		
ఆజారు దర	180 0 0	180.8.0
వేరుశెనగనూనె ఆజారు ధర (గ్యారంటి)		388.0.0

కొబ్బరినూనె

(87 పౌన్లు) గలడబ్బా 1 8	32.12.0

ఆముదం

దివహ్ట్ "ఆదు" (500 పౌన్లు) కాండి	300.0 0

పంచదార

కమ్మూరు (2 అందలు)	స్టాకులేదు
పోస్పెట (2 అంచలు)	స్టాకులేదు
చిల్లర ధర) విసె 1..	1. 9.0
జోరా (తెలుపు) (20 పౌనులు)	12. 4.0
షుగర్ (క్యాండీ) ,,	15. 0.0
వైట్ షుగర్ (క్యాండి) ,,	16. 0.0
కాన్పూర్ (2 అందలు)	112. 8.0
హైదర్పూర్ (2 అందలు)	110.8.0
కేవ ,,	108.0.0

న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

న్యూయార్క్, ఆగస్టు —

నేటి ఓపెనింగు	.9 78
నేటి క్లోజింగు	29 70

1949 విరోధినామ సంవత్సర శ్రావణ శుద్ధ చతుర్థి

ఆదివారం ఆగస్టు 7వ తేదీ

చతుర్థి రాత్రి 12.16 గంటలవరకు

ఉత్తరాషాఢ నక్షత్రం రాత్రి 12.23 గంటలవరకు

వర్జ్యం ఉ 7.57 నుండి 8 26 గంటలవరకు

[illegible] 4.48

నిజాం సంస్థానంలో మిలిటరీ ప్రభుత్వానికి స్వస్తి చెప్పాలి

శ్రీ అచ్యుత పట్వర్ధన్ హెచ్చరిక

హైదరాబాద్, ఆగస్టు 6—

నేడిక్కడ ప్రారంభమైన హైదరాబాద్ సోషలిస్టుపార్టీ ద్వితీయ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ స్టేట్ కాంగ్రెస్ కమ్యూనిస్టులు చేసిన పొరబాట్లవల్ల సోషలిస్టులు పాఠం నేర్చుకొని, ప్రజలకు మార్గదర్శకులు కావాలని వుద్బోధించారు

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసును విభిన్నవర్గాల విచిత్ర సమ్మేళనంగా' వర్ణిస్తూ, కమ్యూనిస్టులు ఇండియాను ఛిన్నాభిన్నం చెయ్యడానికి కుమ్మక్కైనదంతా చేశారని ఆయన అన్నారు

మిలిటరీ ప్రభుత్వం పని తీరిపోయింది కనుక, ప్రజలకు అవసరమైన కేంద్రక ప్రభుత్వమే ఇక అది రద్దయిపోవాలని ఆయన హెచ్చరించారు

"మా ఉద్యోగాలను తిరిగి మాకిప్పించండి"

మిలిటరీ ప్రభుత్వానికి మాజీ ముస్లిం వుద్యోగుల వినతి

సికింద్రాబాద్ ఆగస్టు 5—

హైదరాబాద్‌పై పోలీసుచర్య తీసుకోబడిన పిమ్మట సంస్థాన సైన్యంలోను పోలీసు ముష్కరుల కాలంలో తమ ఉద్యోగాలకు రాజీనామా పెట్టిన పందలాది ముస్లిములు ఇప్పుడు తిరిగి తమకు తమ ఉద్యోగాలు ఇప్పించవలసిందిగా అభ్యర్థిస్తూ దరఖాస్తులు పెడుతున్నారని నేడిక్కడి అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది

తమ తప్పును తెలుసుకున్నామనీ పశ్చాత్తాప పడుతున్నామనీ చెప్పురూ ఈ మాజీ ముస్లిం ఉద్యోగులు పంపుతున్న దరఖాస్తులు ప్రభుత్వ కార్యాలయాలకు రోజూ కట్టలు కట్టలుగావచ్చి పడుతున్నవి

ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తున్న నిష్పాక్షిక విధానాలకు ఈ దరఖాస్తులే ప్రబల తార్కాణమనీ, హైదరాబాద్ సంస్థానంలో అరాజకం తాండవిస్తున్నదని పాకిస్తాన్ చేస్తున్న అసత్య ప్రచారానికి ఇదే తగిన సమాధానమనీ హైదరాబాద్ మిలిటరీ ప్రభుత్వం భావిస్తున్నది

అయితే, ఒకసారి రాజీనామాపెట్టి వెళ్ళిపోయినవారికి తిరిగి ఉద్యోగాలు ఇయకూడదన్నదే ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తున్న విధానమని ఈ సందర్భంలో తెలియజేయబడుతున్నది

—(యు పీ ఐ.)

విదేశాలకు అమెరికా ఆయుధ సహాయం

కోతకు ట్రూమన్ ప్రాతికూల్యం

వాషింగ్టన్, ఆగస్టు 5—

అమెరికాతో మైత్రిగల రాజ్యాలకు ఆయుధాలు సరఫరాచేసే విషయంలో తాను ప్రతిపాదించిన, 45 కోట్ల డాలర్ల కార్యక్రమాలలోను ఎవరైనా కోతలు ప్రతిపాదించేయెడల తాను వ్యతిరేకిస్తానని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నారు

ఈ బిల్లును సాధ్యమైనంత త్వరలో ఆమోదించవలెనని ప్రెసిడెంట్ ట్రూమన్ సూచించారు

రాజ్యాలవారిగా ద్రవ్యాన్ని ఇంతింత అని కేటాయించడంలో తనకుగల విస్తృతాధికారాలను తగ్గించడానికి 'కాంగ్రెస్ యత్నిస్తే దానిని ప్రతిఘటించదనికూడా ఆయన అన్నారు

తూర్పుగోదావరి జిల్లాలో ఫిర్కా అభివృద్ధి కార్యక్రమం

శ్రీ జి. రామచంద్రన్ పరిశీలన

రాజమండ్రి ఆగస్టు 4—

ఫిర్కా అభివృద్ధి పథకం క్రింద జరుగుతున్న కార్యక్రమాన్ని పరిశీలించి తన అభిప్రాయాన్ని ప్రభుత్వానికి అందజెయ్యడం నిమిత్తం నియమించబడిన అఖిలభారత గ్రామ పరిశ్రమల సంఘ సహాయకార్యదర్శి శ్రీ జి. రామచంద్రన్‌గారు రాష్ట్రఫిర్కా డెవలెప్ మెంటు ఆఫీసర్ శ్రీ వెంకటపతి గారితో కలిసి ఫిర్కా కార్యాలయంవున్న కడియం గ్రామానికి మొన్న వచ్చారు అక్కడనుంచి వీరవరం, దుళ్ళ గ్రామాలకు వెళ్ళారు

ఆగ్రామాల ప్రజలు ఉత్సాహంతో వారిని సందర్శించి శ్రీ రామచంద్రన్ గారడిగిన ప్రశ్నలకు సమాధానంగా తీర ప్రజలు ఈ ఫిర్కా డెవలెప్‌మెంటు స్కీమువల్ల లాభపడుతున్నారని తెలియజేశారు ఈ స్కీమును అభివృద్ధి చెయ్యడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదని శ్రీ రామచంద్రన్ గారు తెలియజెయ్యగానే ఆ తీరప్రజలు మరింత సంతోషాన్ని వెలిబుచ్చారు

కడియంగ్రామంలో స్త్రీ అనాథ్యుదయ కేంద్రాన్ని సందర్శించి అద్భుత రాట్నాలమీద నూలువడుకుతున్న స్త్రీల నుద్దేశించి నూలు వడకడంలో శ్రద్ధ వహించి, విధిగా ఖద్దరు ధరించవలసిందిగా రామచంద్రన్‌గారు ప్రబోధించారు

ఆ కేంద్రానికి 12 రాట్నములు 6 గేదె నేత మగ్గాలు రాష్ట్రీయ డెవలెప్‌మెంటు ఆఫీసర్ చే బహూకరించబడినవి

తరువాత ఆగ్రామంలో జరిగిన గ్రామసేవా సంఘాధ్యక్షుల సమావేశంలో మాట్లాడుతూ ప్రణాళిక క్రింద చిన్న చిన్న పనులు మాత్రమే చేసి కొనసాగి అవశ్యకతను గుర్తించవలసిందని చెప్పి, పెద్ద పనుల ఆమోదార్హత [illegible] కలసింగని శ్రీ రామచంద్రన్‌గారు హెచ్చరించారు అక్కడనుంచి ధవళేశ్వరం వచ్చి అద్భుత ఖద్దరు పరిశ్రమల కార్యాలయాలను పరిశీలించారు.

1 వ పేజీ తరువాయి

రెండేళ్ల స్వాతంత్ర్య కాలంలో దేశాభ్యుదయ సమీక్ష

గల్‌కు మన రాయబారి వస్తారేమో, ఎప్పుడో వెళ్ళాలు ఉన్నారు చెరిపివేస్తారు

ఫ్రెంచి స్థావరాల విషయంలో మనం ఎట్టి వైఖరిని అవలంబిస్తామో పోర్చుగల్ స్థావరాల విషయంలోకూడా అంతే '

కమ్యూనిస్టు చర్యలు

ఇండియాలోని కమ్యూనిస్టు చర్యలను గురించి ప్రశ్నించగా పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"హింసాత్మక విషయంలో ఇంతవరకు ఎక్కువగా ఏమీ ప్రకటించలేదు ఇండియన్ కమ్యూనిస్టు పార్టీ చేసిన—లేదా దానికిందవున్న వారి చేయ్యబడిన—పెక్కు రహస్య పత్రాలు, సర్క్యులర్లు అర్ధరాత్రి మీకు చూపించగలగలవని అనుకుంటున్నాను ఇవన్నీ బాహాటంగా దౌర్జన్య కృత్యాలకు, హింసాకాండను వ్యాప్తి చేయాలని ప్రోత్సహిస్తున్నాయి ఇండియన్ కమ్యూనిస్టు విధానం హింసాత్మకం. మనవారికి ఎట్టి సందేహం లేదు నిజంగా కార్మికుల స్థితిగతులు దక్కడానికి ఆశయమేమీ వారికిలేదు వారు ఎప్పుడు చేయించేది దేశాన్ని అల్లకల్లోలం చెయ్యడానికి

"హైదరాబాద్‌లోను, ఆంధ్ర మద్రాసు రాష్ట్రంలోను, బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలలోను వారి విధానాలను అమలుపరుస్తున్నారు కాని, అక్కడక్కూడ కొద్ది దినాలు చెయ్యడమే కాని, ప్రజలు వారికి ఎదురు తిరిగినందువల్ల వారి ఆటలు సాగనివ్వక పూర్తిగా విఫలమయిపోయింది ప్రభుత్వం అప్రమత్తతతో ఉన్నందువల్ల, వారి ప్రయత్నాలు విఫలమైపోయినాయి

పరిశ్రమలు

పరిశ్రమలను జాతీయం చెయ్యడం సందర్భంగా పండిట్ నెహ్రూను ఒక విలేఖరి క్రిందివిధంగా ప్రశ్నించారు

"పరిశ్రమలను జాతీయంచెయ్యాలనే ప్రభుత్వ విధానంవల్ల, ఇండియాలో విదేశాలు పెట్టుబడి పెట్టడానికి ఆటంకం కలగడంలేదా?"

ప్రధాని నెహ్రూ క్రిందివిధంగా సమాధానమిచ్చారు.

"మనం చెప్పినట్టిది పదిసంవత్సరాలకాలం పిమ్మట ఇది చేస్తాం, అది చేస్తాం అనికాదు. పదిసంవత్సరాలవరకు కొన్ని పరిశ్రమలను జాతీయం చెయ్యమనిమాత్రమే చెప్పాము.

"దేశాన్ని ఎదుర్కొంటున్న చిక్కులను తొలగించడానికి పరిశ్రమలను జాతీయంచెయ్యడం మాత్రమే మార్గాంతరం కాజాలదు జాతీయం చేయడంకంటె అధికోత్పత్తులు ముఖ్యావసరం

"పరిశ్రమలను జాతీయం చెయ్యడంవలన ఉత్పత్తులు అధికంకాగలవంటే ఆ విధంగానే చెయ్యగలము: ఆ విధంగా జరగదంటే వాటిని జాతీయం చెయ్యము అందుచేత వస్తువుల ఉత్పత్తినిబట్టి పరిశ్రమలను జాతీయం చెయ్యడం ఆధారపడి వుండగలదు

"కొన్ని పరిశ్రమలను జాతీయం చెయ్యడమంటే, ప్రభుత్వం పరిశ్రమల యజమానులకు పరిహారం యిచ్చి యంత్రాదులను కొనివెయ్యడమన్నమాట.

"పరిశ్రమలను కొనివెయ్యడంవలన వస్తువుల అధికోత్పత్తి జరగగలవంటే తప్ప వాటిని కొనివెయ్యడానికి ధనం వ్యయపరచడం వివేకవంతమైనపనికాదు మన ధనాన్ని క్రొత్త పరిశ్రమలకు వినియోగించడం అంతకంటె ఎక్కువ వివేకవంతమైనదని భావిస్తున్నాము ప్రభుత్వం పూర్తిగా యాజమాన్యం కలిగివుండగలవాటినీ, ప్రభుత్వానికి కొంత భాగం కలవాటినీ, ప్రభుత్వానికి కొంత భాగం కలవాటినీ క్రొత్త పరిశ్రమలను స్థాపించదలచుకుంటున్నాము

"ఇప్పుడున్న పరిశ్రమలను ప్రభుత్వం కొని వేసిన దనుకుందాం, ప్రభుత్వం సొమ్ము వీటిలో చిక్కుపడిపోవడమేకాక, ఉత్పత్తులు యథావిధంగామాత్రమే వుండగలవు.

'పైగా, ఒక ఫ్యాక్టరీని నిర్మించేలోగా ఉత్పత్తులలో పద్ధతులు మారిపోతున్నాయి అందుచేత ప్రభుత్వమైనా పాత పద్ధతులలో నడిచే యంత్రాల్ని కొని, వాటిలో ధనాన్ని ఎందుకు ఇరికించాలి? మనకు డబ్బు వుంటే ఆధునిక యంత్రాల్ని కొనుక్కుంటాము

"ఈ విషయం ఎలావున్నప్పటికీ ఏ పరిశ్రమ యొక్క గుణ గణాలనుబట్టి దానిని జాతీయం చెయ్యడమో, మానడమో యోచించగలము ఉత్పత్తులు అధికం కాగలవంటే ప్రభుత్వం దానిని కొనగలదు అందుచేత పరిశ్రమలను జాతీయం చేసితీరడమే ప్రభుత్వ విధానంకాదు'

ఆర్థిక విధానం

ఇండియా ప్రభుత్వం ఆర్థిక విధానం గురించి పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

'దేశాన్ని తెగని విషమ సమస్య ఎదుర్కొంటున్నది వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం, వేతనాలు అధికం కావడం—ఈ సమస్య

"వస్తువుల ఉత్పత్తులు అధికం కాకపోతే విదేశాలతో ఇండియా పోటీ చెయ్యలేదనే విషయం నిశ్చయం వస్తువుల ధరలు తగ్గడం కూడా సాధ్యపడదు

'వేతనాలు తగ్గించబడడం కూడా జరగకూడదు అదివిధంగా జరగరాదు కూడా

కార్మికుల యంత్రాల శక్తిని హెచ్చించడం ద్వారా, ఉత్పత్తులను హెచ్చించగల మనేదిసత్యం వాటికి తోడుగా పరిశ్రమ పద్ధతులను ప్రవేశపెట్టాలి

"సాధారణంగా పరిశ్రమ పద్ధతులను కార్మికులు సమ్మతించరు ఎందుకంటే, దానివల్ల కొందరికి నిరుద్యోగ సమస్య ఏర్పడగలదు కాని, పరిశ్రమ పద్ధతులను అనుసరించక తప్పదు [illegible] ప్రభుత్వానికి పనులను చూపగలదు [illegible] విషయాలను గుర్తించాలి

కలకత్తా ఎన్నికల పరిణామం

కలకత్తా ఎన్నికల ఫలితంపై నెహ్రూ క్రింది విధంగా విమర్శించారు

"కొన్ని వారాలక్రితం నేను కలకత్తాకు వెళ్ళినపుడు వానికి పరిరోధంలో పూర్వంనుంచి నన్ను అభివృద్ధి చెందాలని అతి తీవ్రప్రచారం జరుపబడింది కమ్యూనిస్టుపార్టీవారుమాత్రమేకాక, ఇతర చిన్న పార్టీలవారుకూడా ఈ ప్రచారం సాగించారు [illegible] చెప్పడానికి నేను చింతిస్తున్నాను నా కలకత్తా పర్యటనతో తమకు విశేషప్రాబల్యం కలదంటున్న వామపక్షాల [illegible] బయటపడింది.

నాలుగు బాయ్‌కాట్ చెయ్యాలనడంలో వామపక్షాలవారందరూ ఏకీభవించారు నాతో పోటీ పడి తమ బలాబలాలను కొల్చుకోవాలని వీరు తలపోయడం అతి అవివేకమైన పనిగా కానవచ్చింది ఎందుకంటే నన్ను [illegible] బలపరిస్తే, వామపక్షాలను వెయ్యిమంది బలపరచినట్లయింది (నెహ్రూ పథకం, వామపక్షాలవారి పథకాలు వచ్చినవాడు)

కొందిమందిమాత్రం కలకత్తాలో హింసాకాండ కలిగించగలిగారు ఒక దినాన నాయుడు ట్రామ్ కారును తగలబెట్టారు ఇవిజరిగిన పిమ్మట ప్రజలు మాత్రమే తీసుకున్న చర్యల ఫలితంగా ఎన్నిక పూర్తిగా మారిపోయిందని అతిస్వల్పంగా మాత్రం కలుగచేసుకోవలసిందని పోలీసులకి చెప్పాను తత్ఫలితంగా వామపక్షాలవారిని ప్రజలే అదుపులోకి తెచ్చారు

పిమ్మట పండిట్ నెహ్రూ కలకత్తా ప్రజలకు, పోలీసువారికి అభినందనలు తెలియజేశారు.

విదేశాంగ విధానం

ఇండియా విదేశాంగ విధానాన్ని ప్రధాని వివరిస్తూ క్రింది విధంగా అన్నారు:

ఇండియా ఏ అగ్రరాజ్య కూటమితో కూడా చేరదలచలేదు ఒక ఇంపీరియలిస్టు రాజ్యం పరిపాలన క్రింద వుండిన పెద్దదేశం ఇండియా 200 సంవత్సరాలకు పైగా, ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య ఒక విశాలమైన సంబంధ బాంధవ్యం ఏర్పడింది ఇప్పుడు దాని దారా వరకు మారిపోతున్నది.

"మిత్రరాజ్య సమితివారు ఈ మార్పును గుర్తించడంలేదు వారు యూరోపియన్ సమస్యల పట్ల ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు అది ముఖ్యమైనది కాదనికాదు వారి దృష్టి ఆ విధంగా వున్నది ప్రపంచంలో వచ్చిన వాస్తవ పరిణామాలను వారు సరిగా అనుసరించడంలేదు ఆసియా పరిస్థితులను వారు అలక్ష్యం చేస్తున్నారు.

ఇండియా ఎప్పుడు మూడు లక్ష్యాలనే దృష్టిలో వుంచుకున్నది అవి — ఇతర జాతుల స్వాతంత్ర్యం, జాతి విద్వేష నిర్మూలన, సుస్థిర ప్రపంచశాంతి'

ఇండియా అనేక శతాబ్దాలనుండి నిర్విన్నమైన దేశమని, దానికి ఇది సంపూర్ణ శక్తితో పురోగమించగలదని తన విశ్వాసమని నెహ్రూ అన్నారు.

విదేశ సమస్యలవల్లనేమి, ఆంతరంగిక సమస్యలవల్లనేమి ఇండియా సాధ్యాత్యభావన పటిమ, రాజకీయ సిద్ధాంతంతోను, గాంధీజీ ప్రబోధ ప్రాబల్యంతోను వ్యవహరిస్తుందన్నారు '

ఆర్. ఎస్ ఎస్. కమ్యూనిస్టులు

నెహ్రూను ఒక విలేఖరి క్రింది విధంగా ప్రశ్నించారు:

'కమ్యూనిస్టు ఉపద్రవాన్ని తొలగించడానికి ఆర్. ఎస్ ఎస్ సహకారాన్ని అర్థించగలరా?'

నెహ్రూ క్రింది విధంగా సమాధానమిచ్చారు:

"ఆర్ ఎస్ ఎస్ సంస్థకు, కమ్యూనిస్టులకు పద్ధతులలో తగ్గు సంబంధముందని అందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ, ఒక విషయంలో వారిరువురికీ పోలికవుంది ఉభయులు కూడా దౌర్జన్యవాదులు అధికార ప్రియులు.

'కొన్ని విచిత్ర సందర్భాలలో కేవలం కాంగ్రెసును ప్రతిఘటించ దానికి ఇరువురి మధ్య కొంత సహకారం లేకపోలేదు కూడా, ఆర్. ఎస్. ఎస్ పై నిషేధాన్ని తొలగించాము, ఆ సంస్థ సభ్యులందరు జైళ్ళనుంచి విడుదల చెయ్యబడ్డారు కాని, నిజంచెప్పాలంటే మేము ఆర్. ఎస్ ఎస్ ను పూర్తిగా విశ్వసించము అందుచేత, వారిపై ఒక కన్నువేసి వుంచుతాము'

ప్రశ్న: మత విద్వేషం, కమ్యూనిజం-ఈ రెండింటిలో ఏది ఉత్తమ మని మీ అభిప్రాయం?

నెహ్రూ: చాలా విచిత్రమైన ప్రశ్న. వీటిలో ఏది నిగిడాపడిం, ఎక్కుమీద నుంచి పడిదాపడం ఈ రెండింటిలో ఏది ఉత్తమం?

పిమ్మట, టిబెట్‌లో విప్లవమో, తిరుగుబాటో జరుగుతున్నదనే వార్తలు నిరాధారమైనవని కారణాంతరాలవేత అక్కడినుంచి [illegible] వంపి వెయ్యబడుతున్నారు తప్ప మరేమీ లేదని అన్నారు.

బెల్జియం భవితవ్య సమస్య

బ్రస్సెల్స్, ఆగస్టు 5—

అయిదు సంవత్సరాలుగా తీరక తికమక పెడుతున్న రాజరిక పునస్థాపన సమస్యపై రాజ్యాంగికంగా ప్రవాసంలోగల లియోపోల్డ్ రాజు నేడు చెయ్యనున్న ప్రకటనకు బెల్జియన్ పౌరులు ఎదురుచూస్తున్నారు

ఆదివారంనాటి సంధి రిమో పార్డ్ రాజు తీపిరాను చేరిన ట్రిగ్నిరోగల తన భవనంలో కేథలిక్, సోషలిస్ట్, లిబరల్ పార్టీల ప్రతినిధులతో సంభాషిస్తున్నారు

రాజరిక వ్యవస్థపై ఏర్పడ్డ ప్రతిష్టంభన నట్టిసే జూన్ ఎన్నికలకు పిమ్మట [illegible] ప్రభుత్వం రాజీనామా యిచ్చినవారిలో ఇంతవరకు కొత్తప్రభుత్వం ఏర్పడలేదు

[illegible] ఆగస్టు 5—

నేడు శ్రీ శరత్‌చంద్రబోస్ ఇంటిలో ఒక [illegible] వాడుకతల సమైక్యతను గురించి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సంభాషించారు.

గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల నియామకం

గుంటూరు ఆగస్టు 4—

గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు తరఫున నిలుచువారు ఎన్నుకోబడ్డారు

ఒంగోలు తాలూకా

సంతమాగులూరు:—శ్రీ గొల్లపూడి వెంకట సుబ్బయ్యగారు (చిమకుర్తి) ఒంగోలు:—శ్రీ నాగెండ్లపూడి కొండయ్యగారు (కుక్కుటూరు) రిజర్వుడు స్థానం:—శ్రీ మిరియాల యల్లమందగారు (హరిజనుడు) అమ్మనబ్రోలు—శ్రీ పోలవరపు వెంకటసుబ్బయ్య గారు (కరవది), వెల్లంపల్లి—శ్రీ గోగినేని వెంకటయ్యగారు (దేవవారంధ) అద్దంకి:—శ్రీ కరి వెంకటసుబ్బయ్యగారు (నాగులపాడు) దుద్దుపాడు:—శ్రీ కొత్తపల్లి దశరథ రామయ్యగారు (దుద్దుపాడు)

వినుకొండ తాలూకా

వినుకొండ—ఇనవోలు—ఏనుగుపాలెం—శ్రీ దేవినేని మూర్తయ్యగారు (మృత్యుంజయపురం) రిజర్వుడు స్థానం:—శ్రీ వి హెచ్ పుల్లదాసుగారు (కూడవల్లి) ఈపూరు వెల్లటూరు—శ్రీ గోను గుంట్ల బ్రహ్మయ్యగారు (ఇనిమెళ్ళ)

పల్నాడు తాలూకా

గురజాల—దాచేపల్లి:—శ్రీ కాపు వెంకయ్యగారు (గురజాల) మాచర్ల-వెల్దుర్తి:—శ్రీ వెన్న లింగారెడ్డిగారు (కాకిరాల) రిజర్వుడు స్థానం:—మిస్టర్ గాదె రామిరెడ్డి (రెంటచింతల) కారెంపూడి:—శ్రీ కోట రామకోటయ్యగారు (అడిగొప్పల) పిడుగురాళ్ళ:—శ్రీ కొత్త వెంకయ్యగారు (జూలకల్లు)

సత్తెనపల్లి తాలూకా

సత్తెనపల్లి—శ్రీ ఐతం రామదాసుగారు (ఇడుకుపాలెం) ఫిరంగిపురం:—శ్రీ వాలిడుగు వీరరామచంద్రరావుగారు (సిరిపురం) రిజర్వుడు స్థానం:—(ఇంకా నిర్ణయించలేదు) పెదకూరపాడు—(ఇంకా నిర్ణయించలేదు) అచ్చంపేట: బెల్లంకొండ:—శ్రీ భీమనమ్మూరి నాగిరెడ్డిగారు (గణపవరం) రిజర్వుడు స్థానం:—మిస్టర్ సయ్యద్ చినహుస్సేన్ సాహెబ్ (రాష్ట్రెల)

నర్సారావుపేట తాలూకా

నర్సారావుపేట:—శ్రీ నల్లపాటి వెంకటేశ్వర్లుగారు (నర్సారావుపేట) చిలకలూరిపేట:—శ్రీ కందిమళ్ళ సుబ్బయ్యగారు (మురికిపూడి) నాదెండ్ల:—శ్రీ పాటిబండ్ల రామస్వామిగారు (సాతులూరు) మదుమూరు:—శ్రీ గన్నమనేని రామయ్యగారు (పూనూరు) రొంపిచర్ల, కొమ్మలపాడు:—శ్రీ మామిళ్ళపల్లి హనుమయ్యగారు (సంతగుడిపాడు) రిజర్వుడు స్థానం:—మిస్టర్ గరికాముక్కయ్య (రావిపూడు)

బాపట్ల తాలూకా

వేటపాలెం:—(ఇంకా నిర్ణయం జరగలేదు) పర్చూరు:—శ్రీ దుద్దుకూరి సాంబయ్యగారు (పర్చూరు) యాజలి:—శ్రీ తాళా రంగనాయకులుగారు (పోలయపాలెం) రిజర్వుడు స్థానం:—(ఇంకా నిర్ణయం జరగలేదు) బాపట్ల:—శ్రీ అంకిరెడ్డి వెంకటపతిరావుగారు (బాపట్ల) అప్పికట్ల, పొన్నూరు—శ్రీ కల్లూరి వీరయ్యగారు (జూపూడి) రిజర్వుడు స్థానం (ఇంకా నిర్ణయం జరగలేదు) చీరాల—శ్రీ దగ్గుపాటి రాఘవయ్యగారు (కారంచేడు)

గుంటూరుతాలూకా

గుంటూరు:—దాసరి సూర్యనారాయణగారు (ఏటుకూరు) తాడికొండ:—శ్రీ గోగినేని నాగేశ్వరరావుగారు (తాడికొండ) మంగళగిరి:—(ఇంకా నిర్ణయం జరగలేదు) రిజర్వుడు స్థానం:—(ఇంకా నిర్ణయం జరగలేదు) పెదకాకాని—శ్రీ మొవర్తి నారాయణగారు (తక్కెళ్ళపాడు) వట్టిపాడు:—శ్రీ గుమ్మడి సీతారామయ్యగారు (చింతలపల్లిపాడు)

తెనాలితాలూకా

అమృతలూరు:—శ్రీ కరణం రామస్వామి చౌదరిగారు (అమృతలూరు) తెనాలి—చేబ్రోలు:—శ్రీ ఆలవర్తి వెంకటరత్నంగారు (యడవల్లి) రిజర్వుడుస్థానం:—మిస్టర్ ఎన్ యూదర్ (రామయూదు) దుగ్గిరాల:—శ్రీ పాతూరి నాగభూషణంగారు (పెదపాలెం) కొల్లిపర:—అమ్మిరెడ్డి గరువారెడ్డిగారు (కూచుటూరు) కొల్లూరు—వేమూరు:—శ్రీ నల్లూరు రాజయ్యగారు (కూచిపూడి) రిజర్వుడుస్థానం:—(ఇంకా నిర్ణయం జరగలేదు.)

రేపల్లె తాలూకా

రేపల్లె—దోరాయపాలెం—శ్రీ పాతూరి ఆదినారాయణ గారు (నల్లూరు) రిజర్వుడుస్థానం—(ఇంకా నిర్ణయం జరగలేదు) చెరుకుపల్లి—ధూళిపూడి—శ్రీ కారంకి అప్పయ్యగారు (ధూళిపూడి) పెదమట్లపూడి — కూచినపూడి —శ్రీ ఎంకా వెంకటకృష్ణయ్యగారు (నగరం)

అల్బేనియా ఆక్రమణకు టిటో విఫలప్రయత్నం

కామిన్‌ఫారం క్రొత్త ఆరోపణ

లండన్, ఆగస్టు 3—

అల్బేనియాను వలసరాజ్యంగా చేసుకొనడానికి టిటోవిఫలయత్నం అనే శీర్షికగల కామిన్‌ఫారం వ్యాసాన్ని మాస్కోరేడియో నేడు బ్రాడ్‌కాస్ట్ చేస్తూ ఇలా అన్నది

అల్బేనియా ప్రభుత్వ పరిశ్రమల శాఖామంత్రి [illegible] చేస్తున్న యత్నాలు విఫలమైపోతున్నవి.

చింతపల్లి పాడుపై పోలీసుల దాడి

13 మంది అరెస్టు

దర్యాప్తు చెయ్యడానికి గుంటూరుజిల్లా కాంగ్రెసుచే కమిటీ నియామకం

గుంటూరు, ఆగస్టు 5—

రెండు రోజులక్రితం గుంటూరుజిల్లాలోని చింతపల్లిపాడు గ్రామంపై కొంతమంది రిజర్వు పోలీసులు దాడిచేసి గ్రామస్థులను చాలా చిక్కులు పెట్టినట్లు నేటి ఉదయం యిక్కడి సమావేశమైన గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యులకు వార్త వచ్చింది

చింతపల్లి పాడు గ్రామంలో రెండు రాజకీయ పార్టీలు ఉన్నవట ఒక పార్టీవారు రెండవ పార్టీ వారిపై నిగతిస్తుకోదలచి తమకు తమ గ్రామంకు కమ్యూనిస్టుల వల్ల ప్రాణాపాయంకలిగే బాధలు కలుగుతున్నవని రెండు రోజులక్రితం పోలీసులకు తెలియజేశారట

అంతట పోలీసులు ఆగ్రామానికివెళ్ళి తమకు దొరికిన వారిని చెప్పినప్రకారం రెండవపార్టీ వారి యిళ్ళలో జొరబడి సామాను అన్నిటిని ధ్వంసంచేసి విశేషనష్టం కలిగించారట

గ్రామంలోని స్త్రీలు భయపడి గ్రామంవిడిచి పారిపోయినారట

పోలీసులు 13 మందిని అరెస్టుచేసి గుంటూరు తీసుకువచ్చారు

గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యవర్గంవారు గ్రామంలో జరిగిన సంఘటనను గురించి దర్యాప్తు చెయ్యడం నిమిత్తం కార్యదర్శితో సహా ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని నియమించారు

గుంటూరు మునిసిపల్ ఎన్నికలు

కాంగ్రెసు అభ్యర్థులతో కాంగ్రెసువాదుల పోటీ

గుంటూరు, ఆగస్టు 5—

గుంటూరు మునిసిపల్ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చెయ్యవలసిన ఆఖరురోజు నేటి 33 స్థానాలకు 116 మంది నామినేషన్లు దాఖలు చేశారు

కాంగ్రెసువారు కూడా అనేక స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టినా, కొన్నిస్థానాలకు పోటీచెయ్యదలచుకోలేదు

అధికారికంగా నిలబెట్టబడ్డ కాంగ్రెసు అభ్యర్థులకు పోటీగా అనేకమంది కాంగ్రెసువాదులు నామినేషన్లు దాఖలుచేశారు

ఇటీవల కొంతమంది ప్రముఖ కాంగ్రెసువాదులు స్వతంత్ర పార్టీగా ఏర్పడ్డారు వారు యితర పార్టీలవారితోను, వలసుకునిగల మరి కొందరు ప్రముఖులతోనుచేరి అధికారికంగా నిలబెట్టబడ్డ కాంగ్రెసుతో పోటీ చెయ్యడానికి నిర్ణయించుకొన్నారు

కమ్యూనిస్టు ప్రాబల్య నివారణ

భగల్పూర్ కాంగ్రెస్ కమిటీ సముచిత నిర్ణయం

భగల్పూర్, ఆగస్టు 5—

దుమార్, నౌగ చాబియా, గోపాల్ పూర్, తాణా ప్రాంతాలలో కమ్యూనిస్టు ప్రాబల్యాన్ని నిరోధించడానికిగాను, ప్రజలలో ప్రచారం సాగించే నిమిత్తమై ప్రచారకేంద్రాలను స్థాపించడానికి భగల్పూర్ జిల్లా కాంగ్రెసు కమిటీ నిర్ణయించింది.

9వ పేజీ తరువాయి

రైలు కథ

లేకుండా అంతా పూడిపోతుంది కాని, ఎంత నేరి తగ్గిపోయినతరువాత పట్టాలు మామూలుగా మరుపుకపోతాయి. ఇలాగ పట్టాలమధ్య వాళ్ళ పడలక పోతే, వేసవి కాలంలో వేడికి, శీతాకాలం చలికి పట్టాలుసాగి, ప్రుంగి, రైళ్లను పడకొట్టేస్తాయి.

ఈ విధంగా రైలు రోడ్డు వేసినతరువాత మధ్యలో ఒక ఊరిదగ్గర స్టేషన్ కట్టవలసి వచ్చినప్పుడు సిగ్నల్‌ దాళ్ళు ఇతరసరంజామా అంతా నిర్మించేసరికి ఇంక రైలులైను ప్రారంభించడానికి అంతా సిద్ధంచేస్తారు మొట్టమొదటి రైల్వే లైను ప్రారంభించాలంటే ఇదివరకటి రోజులలో అయితే ఎంతో ఆర్భాటం చేసేవారు ఈ రైలు రోడ్డు వెంబడేవున్న ప్రతిఊళ్ళోను తోరణాలుకట్టి చక్కగా అలంకరించేవారు బ్యాండులు మ్రోగించేవారు విందులూ వేడుకలలో రైలును ఆహ్వానించేవారు ఆరోజుల్లో ప్రతివారికీ వెంపులేన్నే వారు. ఈరోజుల్లో క్రొత్తరోడ్లు వేస్తూవుండడం పరిపాటి అయిపోయింది అందుచేత వాటికి ప్రజలు అంతప్రాధాన్యం ఇవ్వడం మానివేశారు కాని, జరుగుతూనన్న రెండు పట్టాలతో ఇదివరకు లేని సంబంధం క్రొత్తగా ఏర్పడినప్పుడు నిజంగా సంతోషించవలసినదేమయినా

మొదట్లో ఈ క్రొత్త రైలుమీద సామానులు మాత్రమే నడిపేవారు ఎక్కడెక్కడ స్టేషన్లు కట్టాలో కట్టి వంతెనలు అవీగట్టిగానే వున్నాయని నమ్మకం కుదిరినతరువాత పాసింజరు బళ్ళు కూడా నడిపేవారు అందుచేనుంచి అంతా మామూలుగానే

అన్నాయ్, రైలురోడ్డు ఎలా వేశారు సరే మరి ఆ రోడ్డుపైనుంచి వెయ్యడానికి [illegible] అప్పుడు ఎలావేస్తారు

సొరంగాలు త్రవ్వి వేస్తారు'

'ఈ సొరంగాలు ఎలా త్రవ్వుతారు?'

"కావేస్తు ఉండు. చెబుతాను."

రేడియో

(సోమవారం, ఆగస్టు 8)

విజయవాడ

337.1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 7.30 వీణ: వి అన్నపూర్ణ 8.15 మద్దూరి సుబ్బన్నశాస్త్రి 8.30 [illegible]

మధ్యాహ్నం: 12 30 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం 1 0 రికార్డులు; 1 40 రికార్డులు 1.50 తెలుగులో వార్తలు; 2.0 రికార్డులు; 2.15 ఉన్నత పాఠశాలావిద్యార్థుల కార్యక్రమం; 4.0 పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం;

సాయంత్రం 5 30 వీణ: వి అన్నపూర్ణ 6 10 [illegible] 6.20 పాట: మద్దూరి సుబ్బన్నశాస్త్రి, 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రికార్డులు; 7.45 ఆంధ్రదేశపు [illegible] 8.0 [illegible] 8.30 పాట: [illegible] 9.30 [illegible] 10.0 గంటలకు సమాప్తం

హైదరాబాద్

411 మీటర్లలో పాట: డి వి పాలుస్కర్; 7.05 హిందూస్థానీలో వార్తలు 8.20 పాట:ఎం సీతారామానుజాచారి,8.50 తెలుగులో వార్తలు;9.0 హిందూస్థానీలో వార్తలు 9.15 నుండి 9.30 వరకు పాట: శంకరరావు

మధ్యాహ్నం 12.30 (రికార్డులు); 12.45 హిందూస్థానీలో ప్రసంగం: 1 0 బృందగానాలు (రికార్డులు); 1.25 తెలుగులో ప్రసంగం; 1.30 నుండి 2.0 గంటలకుతెలుగులో వార్తలు

సాయంత్రం 5.0 గంటలకు పాట: శంకరరావు 5.15 పాట: డి. వి పాలుస్కర్ 5.35 పాట: శంకరరావు 5.50 స్త్రీల వార్తలు, 6.0 గంటలకు మహిళామండలి కార్యక్రమం; 6.30 బాలానందం; 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 తెలుగు కార్యక్రమం; 7.45 హిందూస్థానీలో ప్రసంగం: [illegible] 8.30 శ్రోతలుకోరిన [illegible] 8.40 "నాక' హిందూస్థానీ [illegible] 9.55 శ్రోతలుకోరిన రికార్డులు

మద్రాసు

211.8, 31 38 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు స్వాగతం; 7.30 పాట: ఎస్ ఎస్. రంగనాయకి, ఎస్. ఎస్. రుక్మిణి; 8.15 రికార్డులు

411 3,41 32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు; 2.15 పాట ఎస్ రామయ్య [illegible] పాశ్చాత్య సంగీతము (రికార్డులు); సాయంత్రం 5.30 పాట వి పెరుందేవి; 6.10 స్త్రీల ప్రసంగం; వాతావరణం, వాణిజ్యవార్తలు; 6.23 వీణ: ఎస్ వి పార్థసారథి; 7.30 రికార్డులు; 7.45 ఆంధ్రసమ్మేళనం; 10.0 గంటలకు రికార్డులు 10.30 ముగింపు

41 32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు 7.15 రికార్డులు; 8.30 పాట ఆర్. ఎం [illegible]

31 48 మీటర్లలో మధ్యాహ్నం [illegible];12.30 పిడేలు: [illegible] 1.50 తెలుగులో వార్తలు, 2.0 క్లారినెట్, 2.45 రికార్డులు; 4.0 పాట; [illegible]

60 98 మీటర్లలో సాయంత్రం 5.20 రికార్డులు: 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 గంటలకు తెలుగులో వార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 8.0 గంటలకు పాట: మలోదన పట్టాభిరామన్ 8.15 "[illegible]" రూపకం, రచన [illegible] 9.30 పిడేలు: ఎ ఆర్, ఏకాంబరం; 10.30 ముగింపు

బాపూజీ నిర్యాణానంతరం భారతదేశ పరిస్థితి

"బాపూజీ నిర్యాణానంతరం" అనే విషయాన్ని గురించి అమెరికాలోని ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌తో చికాగో యూనివర్శిటీ ప్రొఫెసర్ టార్బర్ట్. ప్రసిద్ధ అమెరికన్ రచయిత ఎస్ విన్సెంట్ షీన్ జరిపిన చర్చ రికార్డు చెయ్యబడింది ఇది ఈనెల 8 వ తేదీ సోమవారం రాత్రి 9.40 గంటలకు ప్రసారం చెయ్యబడుతుంది ఇది విజయవాడకు కూడా రిలే చెయ్యబడుతుంది.

క్రొత్త పత్రికలు

బాలవినోదం: పిల్లల సచిత్ర మాస పత్రిక

నెల రెండు అణాలు ఎడిటర్: శ్రీ ఏ యమ్ రాఘవాచారి, చిరునామా నెంబరు 32 కృష్ణప్ప నాయక్ వీధి జార్జిటవున్ మద్రాసు, ప్రతి నెల 1 వ తేదీకి వెలువడే పిల్లల సచిత్ర మాసపత్రిక ఈ మొదటి సంచికలో 'మాయ మంత్రం' కథ నడుస్తుంది రంగులరంగుల బొమ్మలతో ఇంకా తేలికైన వినోద విషయాలు చిన్నపిల్లలు చదివితే ప్రతినెలా ప్రచురిస్తే ఈ సంచిక బాలలకు వినోదకరంగా విజ్ఞానదాయకంగా ఉండగలదు

నేపాల్‌లో కమ్యూనిస్టుల అరెస్టు

రాక్సాల్ ఆగస్టు 5—

ఇటీవల నేపాల్‌లో కమ్యూనిస్టులని అనుమానించబడిన వారిని 180 మందిని జూలై నెలలో పోలీసులు అరెస్టు చేసినారని వారిని [illegible] నేపాల్ జాతీయ కాంగ్రెసు నేతలు ప్రకటించింది

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express Press Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, [illegible]

Andhra Prabha Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.

సంపుటి 11 సంచిక 32
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
8-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ప్రపంచ శాంతి దినోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

నాలుగు సంవత్సరాల క్రిందట సరిగా ఇదే రోజున హిరోషిమాపై మొదటిసారి యాటంబాంబు ప్రయోగించబడిన సందర్భంగా "ప్రపంచ శాంతి దినోత్సవం" జరుపుతున్న ఢిల్లీ యువజనమండలివారికి ఇక్కడి విదేశ రాయబారులు సుహృద్భావ సందేశాలు పంపించారు. అంతర్జాతీయ యువజనమండలి "కారవాన్"కు ఢిల్లీమండలి బ్రాంచి సంస్థ. వివిధ రాజ్యాలమధ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందించడం ఈ సంస్థ ఆశయం.

సెలవు

ఆగస్టు 8 వ తేదీ సోమవారం శ్రావణ పూర్ణిమ. 'ఆంధ్రప్రభ' కార్యాలయానికి సెలవు. అంచేత ఆగస్టు 9 వ తేదీన పత్రిక వెలువడదు. పునర్దర్శనం ఆగస్టు 10 వ తేదీ బుధవారం.
మేనేజర్.

"ప్రజలందరు నడుం కడితేనే ఆహార సమస్యా పరిష్కారం"

అంగుళం నేలనైనా అధికాహారోత్పత్తికే వినియోగించాలని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఉద్బోధ

తిండిగింజల విషయంలో శీఘ్రమే స్వయంసమృద్ధిని సాధించలేని పక్షంలో సర్వనాశనం తప్పదని హెచ్చరిక

లార్డ్ బాయిడ్ ఆర్ సిఫారసులను ప్రభుత్వం వెనువెంటనే అమలుపరస్తున్నదని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

ఆహార పరిస్థితిపై ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేటి రాత్రి ఆలిండియా రేడియోనుంచి బ్రాడ్‌కాస్ట్‌చేస్తూ, దేశంలోని ప్రతి ఒక్కరు అధికాహారోత్పత్తికి తోచినంతగా పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.

ఈ లక్ష్యసాధన నిమిత్తం యువకులు—ముఖ్యంగా కాంగ్రెస్‌వాదులు గ్రామ గ్రామానికీ వెళ్ళి కృషిచెయ్యడం అవసరమని, ధాన్య సేకరణ కృషిలో రైతులందరు ప్రభుత్వంతో హృదయపూర్వకంగా సహకరించాలని పండిట్ నెహ్రూ ఉద్బోధించాడుకూడా.

ఆరగంటసేపు హిందూస్థానీలో ప్రసంగిస్తూ పండిట్ నెహ్రూ ఇలాఅన్నారు.

"అధికాహారోత్పత్తిని గురించి చాలా ప్రచారం జరిగింది. కాని, ప్రజలు తమకు అవసరమైన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసుకోనందువల్లనే ఈ ఆహార సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదు. మనం దిగుమతులపై ఆధారపడుతున్నాము. కోట్లకొలది రూపాయలను విదేశాలకు పంపుతున్నాము.

"వస్త్రాలకోసం విదేశాలపై ఆధారపడకుండా వుండడానికి, ప్రజలందరు నూలువడకి, తమకు కావలసిన వస్త్రాలను తామే ఉత్పత్తిచేసుకోవాలని గాంధీజీ మనకుబోధించాడు. వస్త్రంకంటె అన్నం ఇంకా ఎక్కువ అవసరం. వస్త్రదిగుమతులే మనం నిలిపివేసికొనేటప్పుడు, తిండిగింజల దిగుమతులపై ఆధారపడడం దేనికీ. రేపు ఒకవేళ యుద్ధమే కనుక వస్తే, ఎక్కడి వరకు అక్కడ నిలిచిపోతుంది. దిగుమతులు సాధ్యంకావు. అప్పుడు మనం మన కాళ్ళపైనే నిలబడవలసి వస్తుంది. లేదా సర్వనాశనం తప్పదు.

"అధికాహారోత్పత్తి కృషి ఉత్సాహపూరితంగా సాగడంలేదు. అతిముఖ్యమైన ఆహారసమస్యను ఎవ్వరూ విస్మరించడానికి వీలులేదు. అందరి శక్తిసామర్థ్యాలను ఆ సమస్యా పరిష్కారానికి వినియోగించబడవలసిందే.

"ఆహారం విషయంలో ప్రవీణుడైన లార్డ్ బాయిడ్ ఆర్‌ను సలహా నిమిత్తం పిలిచాము. ఆయన మూడు సూచనలు చేశాడు. యుద్ధసమయంలో వున్నంతగా ఈ సమస్యకు ప్రాముఖ్యమివ్వాలని, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయ పద్ధతులతో కృషి చెయ్యాలని, ఏ ప్రణాళికను అనుసరించినా, ప్రభుత్వానికీ రైతులకు మధ్య లంకె వుండాలనీ ఆయన సలహాచెప్పాడు. దానిని మేము ఆమోదించాము. ముందుగా కేంద్రంలో శ్రీ ఆర్. కె. పాటిల్‌ను ఆహారశాఖ కమిషనర్‌గా నియమించాము. ఆయన రాకతో ఆ శాఖలో నూతనోత్సాహం బయలుదేరింది. రాష్ట్రాలలోకూడా త్వరలోనే ఇట్టి కమిషనర్లు నియమించబడుతారు.

"ఇండియాకు కావలసిన ఆహార పదార్థాలలో నూటికి పదివంతులు మాత్రమే లోటు. అందువల్ల ఇది అంత క్లిష్ట సమస్యకాదు. ఆహార సమస్యా పరిష్కారానికి తోడ్పడగల పెద్దపెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులు తలపెట్టబడిన మాట వాస్తవం. కాని, అవన్నీ దీర్ఘకాలికములు. అదిగాక, చిన్న చిన్న ఇరిగేషన్ ప్రణాళికలుకూడా అనుసరించబడుతున్నాయి. ఎక్కువ భూములను సాగుచెయ్యడమే అన్నింటికంటె ముఖ్యవిషయం. రైతులైనా, పట్టణవాసులైనా,—ప్రజలందరు కూడా అధికాహారోత్పత్తికి కృషి చెయ్యవలసిందే. తోటలలో కాయగూరలను, తిండిగింజలను, ఉపాహారాలను పండించవచ్చు. భూములు లేనివారు కుండలలో మొక్కలువేసి పండించవచ్చు. ఈ పద్ధతుల వివరాలన్నిటినీ త్వరలోనే మీకు తెలియజేస్తాము.

వారానికి ఒకరోజు ఉపాహారపదార్థాల అమ్మకం

రాష్ట్రప్రభుత్వాలకు ఢిల్లీ సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

దేశంలోగల పట్టణాలలోని ప్రజలకు వారానికి ఒకరోజు ఉపాహారాలను మాత్రమే అమ్మడం సాధ్యం కాగలదేమో పరిశీలించవలసినదిగా రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలన్నింటికి కేంద్ర ఆహారశాఖ సూచించింది.

ఈ ఉపాహారపు దినము ఎంచవలసి వుంటే, ఆయా ప్రాంతాలలో ప్రస్తుతం వుత్పత్తి అవుతున్న ఉపాహార దినుసులేవిటి, వాటిని ప్రజలు ఎంతగా వుపయోగిస్తున్నది, మరెంత ఎక్కువ వుపయోగించడానికి సాధ్యమయ్యేది మున్నగు వివరాల దృష్ట్యా ఈ విషయం నిర్ణయించబడాలని దేశంలో గల రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలన్నిటికీ కేంద్ర ప్రభుత్వం వ్రాసిన లేఖలో యాచించబడినది.

లేకపోతే చిలగడదుంపలు, కర్రపెండలం, వేరుశనగ ఉత్పత్తిని పెద్ద ఎత్తున కొనసాగించడానికి తగిన ఏర్పాట్లు చేసిన పిమ్మట గోధుమ పిండితో వాటి పిండిని కొంచంగా కలిపి రేషన్ కార్డులుగల వారికి యిచ్చే విషయంకూడా పరిశీలించవలసినదిగా మరొక సూచన చేయబడినది.

కర్ర పెండలం దక్షిణాదిని మాత్రమే పండిస్తున్నారు. అక్కడి ప్రజలు ఆహారంలో భాగంగా వుపయోగిస్తున్నారు. చిలగడదుంపలు మాత్రం దేశంలో చాలా ప్రాంతాలలో పండింపబడుతున్నది.

డక్టర్ హటా కలకత్తా ఆగమనం

ఇండొనీసియా సమస్యపై నెహ్రూతో సంభాషణ

ఇండియా రాజధానిలో రెండు రోజులు వుండగలడట

కలకత్తా, ఆగస్టు 7—

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకోవడానికి ఢిల్లీ వెళుతున్న డాక్టర్ మహమ్మద్ హటా నేడు కలకత్తా మీదుగా వెళ్ళాడు.

హటా ప్రభృతులు ఢిల్లీలో రెండు రోజులు వున్నతరువాత, రౌండ్‌టేబుల్ సమావేశానికి హాజరుకావడానికై హేగ్‌కు బయలుదేరగలరు.

వీరు దారిలో కరాచీలో కూడా దిగగలరని తెలుస్తున్నది.

హటాతో కూడా ఇండొనీసియన్ ఆర్థిక శాఖ మంత్రి మారమిస్ ఇంకా నలుగురు రిపబ్లికన్ ప్రముఖులు వస్తున్నారు.

ఇండియా సహాయంతో ఇండొనీసియా ఆర్థికాభివృద్ధికి ఉత్తమమార్గం గురించి ఢిల్లీలో నెహ్రూతో చర్చించ గలనని డాక్టర్ హటా ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో అన్నాడు.

వియత్‌నామ్ మంత్రుల సమావేశం

సైగాన్, ఆగస్టు 6—

నూతన వియత్‌నామ్ ప్రభుత్వ స్థాపనకు సంబంధించిన సమస్యలను గురించి యోచించడానికై నేడిక్కడ మంత్రివర్గ సమావేశం జరిగింది.

వీటినిగురించి బావోడై చక్రవర్తి, ఫ్రెంచి కాలనీల శాఖామంత్రి ప్లోరెట్‌లు కూడా చర్చించగలరు. ఫ్రెంచిమంత్రి ఇక్కడకు రేపు రాగలడు. మంత్రివర్గం ఎజెండాలో మిత్రరాజ్య సమితికి విదేశాలకు పంపవలసిన లేఖలను గురించి యోచించడం కూడా ఒకటి.

లండన్ రైల్వే స్టేషన్‌లో 33 మందికి గాయాలు

లండన్, ఆగస్టు 6—

లండన్ పెద్ద రైల్వే స్టేషన్‌లలో ఒకటైన యూస్టన్ వద్ద ఆగివున్న రైలును ఒక కాళీ రైలు ఢీకొన్న ఫలితంగా 33 మందికి గాయాలు తగిలాయి. వీరిలో 23 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

వెల్లూరు జైలు కమ్యూనిస్టుల ఆయుధ కర్మాగారం: శ్రీ మాధవమీనన్ వివరణ

మద్రాసు, ఆగస్టు 6—

శనివారం ఉదయం వెల్లూరు జైలులో కమ్యూనిస్టు డిటెన్యూల గదులను అధికారులు సోదాచేసినపుడు 150 నాటుతుపాకులతో సహా మొత్తం 300 ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఈ తుపాకులను జైలులో డిటెన్యూలు స్వయంగా తయారుచేసినట్లు విశ్వసింపబడుతున్నది.

డిటెన్యూలు తయారుచేసిన ఈ ఆయుధాలలో ఒక తుపాకిని, మూడు లాఠీలను జైళ్ళ ఇన్స్పెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ కర్నల్ గిల్ వెల్లూరునుంచి వస్తూ వెంటతెచ్చారు. వాటిని నేను ఆయన జైళ్ళశాఖామంత్రి శ్రీ కె. మాధవమీనన్‌గారికి చూపించారు.

లోగడ నౌకా దళంలో పనిచేసిన ఒక డిటెన్యూ యితర డిటెన్యూలకు ఈ తుపాకులను ఉపయోగించడంలో శిక్షణ యిస్తున్నట్లు కూడా తెలుస్తున్నది. ఈ తుపాకి విడిభాగాలు, ఇనుపగొట్టం, మీటలతోసహా చాలా బాగా తయారు చేయబడింది.

ఇది తయారుచేయడానికి సామగ్రి అంతా డిటెన్యూలకు ఎక్కడనుంచి లభించిందని ప్రశ్నించగా డిటెన్యూల వంటకోసం సప్లైచేసిన కట్టెలను ఇచ్చి తయారుచేయడానికి వుపయోగించినట్లు కన్పడుతున్నదని శ్రీ మాధవమీనన్ పేర్కొన్నారు. ఇనుము, మున్నగు సామగ్రి బయటనుంచి రహస్యంగా లోపలికి చేరవేసి వుండవచ్చునన్నారు. డిటెన్యూల గదులను అజమాయిషీ చేసే వార్డర్ల సంఖ్య చాలా తక్కువగా వున్నందున వారి చర్యల నన్నిటిని జాగ్రత్తగా కనిపెట్టి వుండటం సాధ్యం కానట్లు తోస్తున్నదన్నాడు. ఏమైనా జైలులోపల జరిగిన విషయాలను గురించి విచారణ చేయవలసినదిగా ఉత్తరువులు జారీచేయబడినవని శ్రీ మాధవమీనన్ తెలియజేశారు.

ముందు జాగ్రత్తకోసం ప్రస్తుతం డిటెన్యూలు వంట చేసుకొనడానికి చిన్నచిన్న పేళ్ల మాత్రం సప్లై చేస్తున్నారు.

భూకంపంవల్ల 500 మంది మరణం

వాషింగ్టన్, ఆగస్టు 6—

నిన్న ఆంబాటోలో వచ్చిన భూకంపం పరిణామంగా 500 మంది మరణించారని ఇక్కడి ఇక్వదార్ రాయబారి కార్యాలయంవారు నేడు ప్రకటించారు.

ఇక్వదార్ పీఠభూములలో వస్త్ర పరిశ్రమకు అంబాటో కేంద్రం. ఇది చిన్ననగరం. భూకంపంవల్ల నిన్న అనేక పర్వత నగరాలకు ప్రమాదం వాటిల్లినది. వీటిలో అంబాటో ఎక్కువగా నష్టపడింది.

బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు పునరుజ్జీవనం—కాంగ్రెస్‌వాదుల నిర్ణయం

కార్యకర్తల రాజీనామా; తిరిగి కొత్త కార్యవర్గం ఎన్నిక

పరస్పర నిందలకు ఒడిగట్టే సభ్యుల విచారణకు స్పెషల్ ట్రిబ్యూనల్ ఏర్పాటు

బొంబాయి, ఆగస్టు 6—

కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవింపచేసే కార్యక్రమంలో ఒక అంతర్భాగంగా బొంబాయి రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గ సభ్యులు, నగరంలో దాని ఆధీన సంఘాల కార్యవర్గసభ్యులు తమ తమ పదవులకు స్వచ్ఛందంగా రాజీనామా ఇచ్చి తిరిగి ఎన్నికలకు నిలబడాలని నిర్ణయించుకున్నారు.

బొంబాయి నగరంలో కాంగ్రెస్‌వ్యవహారాలను చక్కబెట్టుతూవుండే కాంగ్రెస్ పెద్దల ఇష్టాగోష్ఠి సమావేశంలో వీరందరూ ఈనిర్ణయానికివచ్చారు.

బొంబాయి ప్రాంత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యస్. కె. పాటిల్ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఈ నిర్ణయాన్ని వివరిస్తూ ఇలా అన్నాడు: "దేశంలో రాజకీయ పరిస్థితిమూల ఆటుపోటుంది. కాంగ్రెస్‌సంస్థను పునరుద్దీపితం చెయ్యడానికి తగు చర్యలు తీసుకోవాలని మాలో ప్రతిఒక్కరూ ఎంతో ఆసక్తితో వున్నారు. ఈ సందర్భంలో చేయబడ్డ సూచనలన్నింటిని వారు అంగీకరించారు. నిన్న జరిగిన ఇష్టాగోష్ఠి సభలో ఈ నిర్ణయం తీసుకోబడింది. ఈ నిర్ణయం కేవలం స్వచ్ఛందమైన నిర్ణయం."

ఈ ప్రణాళికను వివరిస్తూ శ్రీ పాటిల్ ఇంకా ఇలా అన్నాడు.

"నగరంలోవుండే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రతిరోజు కనీసం ఒక గంటసేపైనా కాంగ్రెస్ సంస్థకోసం వినియోగించగలనని ప్రమాణం చెయ్యవలసివున్నది. ఈ షరతును పాటించలేని వారందరూ ఆయా పదవులనుంచి వైదొలగవలసి వున్నది. పెద్దపేరు వున్న ఎవ్వరూ కాంగ్రెస్ సంఘాలలో ఎవరికీ రావడానికి అవకాశం వుండబోదు.

అంతేకాకుండా ఏ కార్యకర్తకూడా మా కార్యక్రమం పూర్తిచెయ్యకపోవడం సాధ్యం కానప్పుడు ఆ కార్యకర్త వచ్చే ఎన్నికలలో అభ్యర్థిగా నిలబడకూడదు.

ఈ ప్రమాణంలో కాంగ్రెస్ కార్యకర్తలు విధిగా పాటించవలసిందే. ఏ కాంగ్రెస్‌వాది వాని పేరున గాని ఇంకొక కాంగ్రెసువాదిని బహిరంగంగా విమర్శించరాదు. ఇతరులెవరైనా బొంబాయిలో కాంగ్రెసువాది అయినా అల్లు సోదర కాంగ్రెసువాదిని విమర్శిస్తున్న పక్షంలో ఆ సంగతిని వెంటనే బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షునికి తెలియపరచాలి. అప్పుడు ఇలాంటి కాంగ్రెసువాదులందరిని విచారించి వెంటనే తగు చర్య తీసుకోవడంకోసం ఒక ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటుగలదు. ఒకవేళ ఆ ఆరోపణ నిరాధారమైనదని బుజువైతే, ఇలాంటి పనికి పూనుకున్న కాంగ్రెసువాదిపై వెంటనే తగు చర్య తీసుకోవడానికి ఈ ట్రిబ్యునల్ ప్రయత్నించగలదు. ఈ పరిస్థితులలో బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు, ఇక్కడినుంచి ఎన్నుకోబడ్డ ఎ. ఐ. సి. సి. సభ్యులు, జిల్లా కాంగ్రెస్ సంఘాల కార్యవర్గ సభ్యులు త్వరలో తమ పదవులకు రాజీనామాలనిచ్చి తిరిగి ఎన్నికలకు నిలబడనున్నారు. ఈపని అంచెలంచెలుగా జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి, రాష్ట్ర కాంగ్రెసు సంఘం, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య ఇతోధిక సన్నిహిత సాహచర్యాన్ని నెలకొల్పడం కోసం రాష్ట్ర కాంగ్రెసు కొంత సిబ్బందిని ప్రత్యేకంగా నియమించింది. ఈ సిబ్బంది తోడ్పాటుతో రాష్ట్ర కాంగ్రెసు ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు ప్రభుత్వ విధానాలనుగురించి పరస్పరం చర్చించుకోవడానికి వీలవుతుంది.

ఈ విధంగా రాష్ట్ర కాంగ్రెసు సంఘము, రాష్ట్ర ప్రభుత్వములకు సన్నిహితంగా చేసిన ప్రయత్నం అనుకున్న ఫలితాలు చేకూర్చకపోతే కాంగ్రెసు రాజకీయరంగంనుంచి వైదొలగి ప్రజాసేవ చేసే సంస్థగా తన కార్యకలాపాలను పరిమితం చేసుకోవాలని గాంధీజీ సూచించినట్లు "లోకసేవక సంఘ"గా పరిణమించడం మంచిది. ఇలాంటి పరిస్థితులలో కాంగ్రెసు రాజకీయ రంగంనుంచి నిష్క్రమించి ప్రజాసేవకు పూనుకున్నట్లయితే చివరకు దానికి విజయం తప్పదనే నా విశ్వాసం.

నెహ్రూతో రోయన్ సమావేశం

ఇండొనీసియా సమస్యపై చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

నేడిక్కడకు వచ్చిన డచ్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ జే. హెచ్. వాన్ రోయన్ ప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకొని, ఆయనతో 45 నిమిషాలసేపు మాట్లాడాడు. ఇండియాలోని డచ్ రాయబారి ఎం. ఏ. లాంప్లింగ్‌కూడా ఈ సమావేశంలో పాల్గొన్నాడు.

ఇండొనీసియన్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ మహమ్మద్ హటా రేపు ఇక్కడకు రానున్నాడు.

డాక్టర్ రోయన్, ఇండియా విదేశ వ్యవహారాల శాఖ ప్రధాన కార్యదర్శి సర్ గిరిజా శంకర్ బాజ్‌పాయిని రేపు ఉదయం కలుసుకోగలడనీ, ఆ పిమ్మట హేగ్‌కు బయలుదేరగలడనీ భావించబడుతున్నది.

ఈ సమావేశాలు రాజకీయ సంభాషణలకు సంబంధించినవనటూ భావించరాదని నేడు ఇండియా విదేశాంగ కార్యాలయవర్గాలవారన్నారు.

డచ్-రిపబ్లికన్ రాజీ ఒడంబడిక పట్ల ఇండియాలో మొత్తంమీద సంతృప్తి జనించింది. ఈ ఒడంబడికలోని షరతులు, న్యూఢిల్లీలో జరిగిన ఆసియా రాజ్యాల మహాసభ తీర్మానానికి అనుగుణంగా వున్నవి.

హేగ్‌లోని రౌండ్‌టేబుల్ సమావేశానికి ఒక ప్రతినిధిగా వెళుతున్న పశ్చిమ బోర్నియో ప్రెసిడెంటు సుల్తాన్ హమీద్ క్రిందివిధంగా అన్నాడు:

ఇండొనీసియాకు సర్వస్వాతంత్ర్య ప్రదానం ఎంత ఆలస్యమైనా రెండు నెలలలో రాగలదు. ఇండొనీసియాలో కమ్యూనిస్టు ప్రమాదం ప్రజలు అనుకుంటున్నంత తీవ్రంగా లేదు.

"కమ్యూనిజానికి, ప్రజాస్వామ్యానికి సంఘర్షణ ఏర్పడకుండా అడ్డునిల్చిన రాజ్యం ఇండియా ఒక్కటే"

డాక్టర్ మహమ్మద్ హటా న్యూఢిల్లీలో మూడురోజులు వుండగలడనీ, పండిట్ నెహ్రూతో అనేక రాజకీయ సమస్యలమీద హేగ్‌లో చర్చకు రాగల సమస్యల మీద సంభాషించ గలడనీ భావించబడుతున్నది.

స్వాతంత్ర్యం రాకపూర్వం ఇండియా ఎట్టి సమస్యలను ఎదుర్కొన్నదో ప్రస్తుతం ఇండొనీసియా కూడా అట్టి సమస్యలనే ఎదుర్కొంటున్నది.

ఢిల్లీలో మహమ్మద్ హటా దూరప్రాచ్య, మధ్య ప్రాచ్యాలలోని ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రతినిధులతో కూడా సమావేశం జరపగలడు. ఈజిప్టులోని రిపబ్లికన్ ప్రతినిధి హాజీ రసీద్‌జీ, బర్మాలోని ప్రతినిధి మర్దనోసో అప్పుడే ఇక్కడకు వచ్చారు.

పాలస్తీనా సమస్యపై భద్రతాసంఘం పూర్వనిర్ణయాలు

ఇక రద్దయిపోయినట్లుగా ప్రకటించవచ్చునట

లేక్‌సక్సెస్, ఆగస్టు 6—

భద్రతా సంఘం పాలస్తీనా సమస్యపై సోమవారం తిరిగి చర్చను జరిపే సందర్భంలో ఇస్రాయిల్‌కు అరబ్ రాజ్యాలకు మధ్య జరిగిన ఒడంబడికల దృష్ట్యా మిత్రరాజ్యసమితి చేసిన యుద్ధవిరమణ ఉత్తరువు, ఆయుధ సరఫరా నిషేధాజ్ఞ రద్దయిపోయి ఇక అనవసరమైపోయినట్లుగా భావించడానికి అంగీకరించగలదని అనుకొంటున్నారు.

ఈ మేరకు భద్రతాసంఘం ఒకతీర్మానం చెయ్యగలదని కూడా విశ్వసించబడుతున్నది.

పాలస్తీనాలో ఇస్రాయిల్‌కు, అరబ్‌రాజ్యాలకు మధ్య యుద్ధం జరిగిన సందర్భంలో ఏర్పడబడిన విరమణ ఒప్పందాలన్నింటిని తొలగించివేయ వలసినదిగా కోరుతూ భద్రతా సంఘానికి పాలస్తీనాసమస్య మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్‌బంచ్ చేసిన ప్రతిపాదనను బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, చైనా, కెనడాలు, ఇస్రాయిల్ ఒకేసారి తెలుపుతున్నప్పటికీ ఆమోదించనని.

కమ్యూనిస్ట్ చైనా ప్రభుత్వం

పీపింగ్ రాజధానిగా అవతరణ?

లండన్, ఆగస్టు 6—

నూతన కమ్యూనిస్ట్ చైనాకు రాజధానిగా పీకింగ్ నగరాన్ని ఎన్నుకొనడానికే కమ్యూనిస్టులు పూర్తిగా నిర్ధరించుకున్నట్లు చైనానుంచి వస్తున్న అనేక వార్తలు సూచిస్తున్నవి.

కమ్యూనిస్ట్ చైనాకంతటికీ కేంద్ర ప్రభుత్వ స్థాపన బహుశా అక్టోబర్ 10 వ తేదీని జరగవచ్చునని బ్రిటిష్ అధికారవర్గాలవారు భావిస్తున్నారు.

కమ్యూనిస్టుల నూతన రాజ్యాంగవిధాన రచన సన్నాహసంఘం అప్పుడే పూర్తిచేసిందనీ, ప్రజారాజకీయ సలహాసంఘం త్వరలో సమావేశమై దీనిని ధ్రువపరచడమే ఇక తరువాయి అనీ అనుకొంటున్నారు.

నవంబర్ నెల ఏడవతేదీని సోవియట్ విప్లవ దినోత్సవంనాడే చైనా యావత్తునూ పూర్తిగా ఆక్రమించుకొని విజయోత్సవం జరుపుకొనడానికి వీలుగా కమ్యూనిస్టులు నవంబర్ లోపుగానే కాంటన్‌ను వశపరచుకొనవచ్చునని భావించబడుతున్నది.

మంచూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటుచేసిన జాతీయదినాన్ని పరిగణించుకొనే అక్టోబర్ 10 వ తేదీనే కమ్యూనిస్టులు తమ ఆధీనంలోగల భూభాగాని కంతటికీ ఒక కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకోవచ్చునని బ్రిటిష్ వర్గాలవారు ఊహాగానం చేస్తున్నారు. కమ్యూనిస్టు వ్యతిరేక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సాగిస్తున్న చర్యలలో కొత్త కమ్యూనిస్ట్ ప్రభుత్వ స్థాపన ఒకటిగా చైనీస్ ప్రజలు భావించవచ్చునని అనుకొంటున్నారు.

"కోమింటాంగ్ చైనా అంతరించినట్లే"

పశ్చిమ యూరోపియన్ రాజ్యాల వైఖరి

లండన్, ఆగస్టు 6—

పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు కోమింటాంగ్ ప్రభుత్వం రద్దయినట్లుగా లెక్కవేసుకొన్నట్లేనని అమెరికా "వైట్‌పేపర్" విడుదలకు పిమ్మట బ్రిటిష్ వర్గాల అభిప్రాయాన్ని క్రోడీకరిస్తూ ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి తెలుపుతున్నాడు.

కోమింటాంగ్ చైనాతో అమెరికా సంబంధానికి స్వస్తిచెప్పినట్లేనంటూ అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ ఆచిసన్ చేసిన ప్రకటన ఇక్కడ ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు.

"చైనాలో అమెరికన్ విధానం వైఫల్యం పొందినట్లు ఒప్పుకుంటే తత్ఫలితంగా ఆసియాలో సంభవించదగు పరిణామాల తప్పించుకోవడానికే పొరుగురాజ్యాల జోలికి పోరాదని ఆచిసన్ కమ్యూనిస్ట్ చైనాను హెచ్చరించి వుంటాడని ఇక్కడ పెద్దమంది భావిస్తున్నారు.

ఏ దేశమైనా తమ ప్రజల అభిమానం, తమ సేనల విశ్వాసం లేక కేవలం విదేశ సహాయంచే యుద్ధాలలో గెలుపొంద జాలనటం అసంభవమన్న మిస్టర్ ఆచిసన్ ప్రకటనను బ్రిటిష్ వర్గాలవారు హర్షించారు.

ఈ ప్రకటన ఇండో-చైనాలో బావోడైని అధికారంలోనిలిపి ప్రజాభిప్రాయాన్ని కూడగట్టుకొన యత్నిస్తున్న ఫ్రెంచివారికి గుణపాఠం నేర్పగలదని భావించవచ్చు.

కమ్యూనిజానికి వ్యతిరేకంగా ఫిలిప్పీన్స్, కొరియాలు కలిసి పరిస్థితి కృతిమించి రాగలవన్న పిదప చేస్తున్న ఒడంబడిక యత్నాలపట్ల అమెరికా సానుభూతి చూపకపోతే వుంటదనికూడా స్పష్టమౌతున్నది.

ఇంతేకాదు కమ్యూనిస్టు చైనాతో రాజకీయంగా సంబంధాలను పెట్టుకొనడం విషయమై బ్రిటన్, అమెరికాలు వాస్తవిక పరిస్థితుల పరిణామాన్ని అనుసరించే తమ వైఖరిని నిర్ణయించుకొనగలవని కూడా చెప్పవచ్చు.

కొరియాకు మార్షల్ చాంగ్‌కై-షేక్ రాక

పసిఫిక్ ఒడంబడికపై చర్చల సందర్భంలో

సియోల్, ఆగస్టు 6—

జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ 18 మంది సలహాదారులతో నేడు ఇక్కడకు వచ్చారు.

ప్రెసిడెంట్ సింగ్‌మన్‌రీ జనరలిస్సిమోను కలుసుకున్నారు.

ఉభయులు కమ్యూనిస్టు వ్యతిరేకమైన ఒడంబడికను చేసుకొనడం విషయమే చర్చిస్తారు.

చాంగ్‌కై-షేక్‌తోపాటు వచ్చిన సలహాదారులలో బాగ్వియోలో జరిగిన క్విరినో-చాంగ్ సమావేశానికి వెళ్ళినవారుకూడా కలరు.

సాంఘిక విద్యాబోధ నిమిత్తం రాష్ట్రాలకు ఢిల్లీ ధనసహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

సాంఘిక విద్యాబోధన నిమిత్తం ఈ ఏటికి కేటాయించబడిన కోటి రూపాయలలోను 90 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వాలకు పంచడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలియవస్తున్నది.

సాంఘిక విద్యాబోధన నిమిత్తం రాష్ట్రప్రభుత్వాలు తలపెట్టిన ప్రణాళికలు ఆమోదించబడిన పిమ్మటనే ఈ మొత్తం మంజూరు చెయ్యబడుతుంది.

రాష్ట్రాలలోని సాంఘిక విద్యాశాఖలకు చెందిన వుద్యోగులు ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమై చేసిన నిర్ణయం ప్రకారం, రాష్ట్రప్రభుత్వాలు తమ ప్రాంతాలలో తలపెట్టిన సాంఘిక విద్యాప్రణాళికలను ఆగస్టునెల రెండవ వారాంతానికి కేంద్రప్రభుత్వం విద్యాశాఖకు పంపించవలసివున్నది.

సాంఘిక విద్యాబోధన చేసే అధ్యాపకులకు, కార్యక్రమం నిపుణమైవుండే కార్యకర్తలకు మార్గదర్శకంగావుండే నిమిత్తం చిన్న చిన్న పుస్తకాలను రచించాలని కేంద్రప్రభుత్వం విద్యాశాఖ కార్యదర్శి అధ్యక్షతకింద సమావేశమైన వుద్యోగులు నిర్ణయించారు. ఈ పుస్తకం సెప్టెంబర్ నెల రెండవవారంలోపుగా తయారుకావచ్చు.

సమావేశాలను రోజుకు రెండుగంటలపాటున్న 90 రోజులపాటు సాంఘిక విద్యను గరపాలని ఈ సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమం ప్రకారం 12 నుండి 40 సంవత్సరాల వరకు వయస్సుగల వారికి సాంఘిక విద్య గరపబడుతుంది. ప్రతి అధ్యాపకుడు 30 మందివయోజనులకు బోధించాలి.

ప్రతికేంద్రంలోను ఏడాదికి మూడుకోర్సులు నిర్వహించబడాలి. ప్రాథమిక పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులను, తక్కిన వంటి వర్గాలను కూడా సాంఘిక విద్యాబోధన నిమిత్తం వినియోగించుకోవలసి వుంటుంది.

వివిధ రాష్ట్రాలలో ఈ కేంద్రాలకు కావలసిన యంత్రపరికరాలు మున్నగు వాటిని టోకుగా వరసగా నిమిత్తమై కేంద్రప్రభుత్వమే వీటి నన్నింటిని ఖరీదు చేయడం మంచిదని ఢిల్లీలో జరిగిన సమావేశంలో సలహా యివ్వబడింది.

విద్యాశాఖ డైరెక్టర్‌కు సంబంధించి ప్రతి రాష్ట్రానికి సాంఘిక విద్యకు గాను ప్రత్యేకంగా ఒక సీనియర్ వుద్యోగి వుండాలనికూడా సూచించబడింది.

సాంఘికవిద్య ప్రచారానికి తోడ్పడ మిన్నరగు చిత్రపటాలు, ఎగ్జిబిట్లు, డయాగ్రమ్స్ మున్నగువాటిని కూడా ప్రచురించాలని, ఇట్టి సాహిత్యాన్ని ప్రతి రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు కూడా పంపుతూ అన్ని రాష్ట్రాలు అన్యోన్యంగా సాహిత్యం చేరేటట్లు చూడాలనికూడా సూచించబడింది. ఈ సాహిత్యాన్ని తయారుచేయడంలో వివిధ రాష్ట్రాలను కేంద్రం సమన్వయపరచవలసి వుంటుందనికూడా సలహా యివ్వబడింది.

హిందూదేశము!
పేటెంటు మందులు!!
(ద్వితీయ భాగము)

421 రకముల పేటెంటు మందుల రహస్యమును తెలియజేయగల అమూల్యమగు పుస్తకము. తగ్గింపు ధర 2-0-0 మాత్రమే!

పొన్నూరు పోస్టు, గుంటూరు జిల్లా. మేనేజర్, సాహిత్య సదనము

లితో ప్రింటింగ్

లగిస్లేటు, ఎబ్బుంం, లేబిల్సు, కాపీ సోనా సెక్యూరిటీ సామగ్రి మున్నగువానికి అన్ని రకాల కలర్ లేబిల్స్

సినిమాలకు ఇతర పత్రికలకు విజ్ఞాపనలకు కావలసిన

వాల్ పోస్టర్లు

జో ప్రా...
ఎమలు మీకు నివ్వగలము
త్వరలో ఇంగ్లీషువారి
క్రింది విలాసానికి వ్రాయుము
ది కారనేషన్ లితో వర్క్సు
పోస్టు బాక్సు నం 2 కాకినాడ, ఎస్ ఐ ఆర్



కొలదికాలములో శుభమైన ఫలితం

అనేకమంది మెచ్చు-శ్రేయస్సు పొంది గొప్పతనము నిలబెట్టుకొన్నవి. మీ తోట, పంట ఏదైననూ, మేయర్సు-స్ప్రేయరు ద్వారా మీరు చల్లవచ్చును. సంపూర్ణ తృప్తినిచ్చును.

అమ్మకము తర్వాత కూడా మా సర్వీసు లభించును

వాటర్ సప్లయి స్పెషలిస్ట్సు లిమిటెడ్, 28-24 సెకండ్ లైన్ బీచ్ - - మద్రాసు
టెలిఫోన్ 4436 టెలిగ్రామ్: "ఎంపైన"

నూతనజీవితము నాకెట్లు లభించినది

డాక్టరు హోమ్లర్ గారిట్లు తెలుపుచున్నారు:

వరము బలహీనతవలన శారీరకపటుత్వము తగ్గిపోవుటచే ఎన్నెండు సంవత్సరములవరకు నేను అనేక దోషములు సేవించితిని కాని ఏ మందువలనగూడ నాకు లాభము కలుగలేదు. జౌవనశక్తి సంపూర్ణముగ కోల్పోయి నిరాశ చెందితిని. ఒకప్పుడు ఒక మిత్రుని సలహా ప్రకారము పునశ్శక్తి నిపుణుడగు డాక్టరు హోహన్ గవర్నమెంటు రిజిష్టరుగారి ప్రత్యేక చికిత్సను పొంద నిశ్చయించుకొంటిని. నాంపల్లి, దమన్ (హైద్రాబాదు) వయోవృద్ధులకు ఎదురుగా ఉన్న ఓరియంటల్ మెడికల్ హాలులోనికి వెళ్ళి డాక్టరు గారితో కలిసి నా ఆరోగ్యస్థితిని, నా బలహీనతను గూర్చిచెప్పి నేను వ్యాయామము ... తెలిపితిని. డాక్టరుగారు నా శరీరమును బాగుగా పరీక్షించి వెంటనే చికిత్స ప్రారంభించిరి. ఆశ్చర్యము! రెండవవారములోనే వారిమందు అద్భుతముగా పనిచేసినది. నా ఆరోగ్యములో గొప్పమార్పు కలిగినది. వారిమందులు నా శరీరమును దృఢపరచి నూతనోత్సాహమును కలిగించి యువ్వనోత్సాహముతో మనిషిగా చేసినది. డాక్టరు గారికి నేను సర్వదా కృతజ్ఞుడను.

ఇట్లు
డాక్టర్ శేషవెంకటేశ్ హోమ్లర్
ఎం. బి బి. యస్. హెచ్.
రాండూరుస్టేషన్
మార్వాడి లేన్
ఎస్. యస్. ఆర్.

అన్నివిధములైన ఆయిల్ ఇంజన్లు

5 హెచ్. పి నుండి 170 హెచ్. పి. వరకు క్రొత్తవి పాతవి తయారుగ దొరకును.
బి యస్. రావ్, అండ్ కంపెనీ,
2/153, బ్రాడ్వే, మద్రాస్-1.

ప్రకటన

నాకు, కమ్యూనిస్టుపార్టీకి సంబంధం వున్నదని ఆరోపించుచున్నారు కాని నాకు ఎట్టి సంబంధం లేదని తెలియజేయుచున్నాను.

పెనుమూరు. ఇట్లు.
32-7-49. కరింటర్లి సత్యనారాయణ.

జాతీయభాషా మహాసభ

దేవనాగరిలిపిలో హిందిని నిర్ణయించాలని, అనేకమంది ప్రముఖుల ఉపన్యాసాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

దేవనాగరి లిపితో హిందీభాషను ఇండియన్ యూనియన్‌లో జాతీయభాషగా అంగీకరించాలని నేడిక్కడ జరిగిన అఖిలభారత జాతీయభాషా మహాసభ ప్రథమసమావేశం చర్చలలో ఇండియాలోని వివిధభాషలకు చెందిన 10 మంది విద్యావేత్తలు తమ అభిప్రాయంగా వెల్లడించారు.

జాతీయభాషను గురించి ఇండియాలోని వివిధ భాషావేత్తల అభిప్రాయాలను తెలుసుకునేందుకుగాను అఖిలభారత హిందీ సాహిత్య సమ్మేళనంవారు ఈ మహాసభను ఏర్పాటుచేశారు. దేశంలో వివిధ ప్రాంతాలలో మాట్లాడబడుతున్న 12 భాషలకు చెందిన 100 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొంటున్నారు.

లోగడ కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో పనిచేసిన డాక్టర్ యస్. యం గాడ్బోలే సభకు అధ్యక్షత వహించారు. దేవనాగరిలిపిలో హిందీని జాతీయభాషగా చేయవలసిన అవసరాన్ని గురించి ఆయన నొక్కి చెప్పారు. మనకు స్వాతంత్ర్యం వచ్చినంతవరకు ఇంగ్లీషు పరిపాలనాభాష అని. అంతర్జాతీయ వ్యవహారాలకు మాత్రం అది కొంతవరకు ఉపయోగపడవచ్చునని అన్నారు.

ప్రపంచంలో మరేభాష హిందీ అంత సులభమైనదికాదు. దేవనాగరిలిపిలోగల హిందీభాషలో భారతీయ సంస్కృతికిగల ఖచ్చితమైన లక్షణాలన్నీ వున్నాయి. అయినా దేశంలో కొంతమంది ఎదో భాషను జాతీయభాషగా చేయాలని కోరడం విచారకరమని ఆయన పేర్కొన్నారు.

అంతకుముందు హిందీ సాహిత్య సమ్మేళనం అధ్యక్షుడు సేఠ్ గోవిందదాసు మాట్లాడుతూ హిందీని జాతీయభాషగా చేయాలనే కోర్కె మతతత్వ పూరితమైనది కాదన్నారు. దానివలన ప్రాంతీయ భాషలకు నష్టంరాదని, దేశంలో అధిక సంఖ్యాకులైన ప్రజలు మాట్లాడేభాష కాబట్టి హిందీని జాతీయభాషగా చేయాలని కోరుతున్నామని చెప్పారు.

ఏ స్వతంత్ర దేశానికైనా ఒక విదేశీభాష జాతీయభాషగా వుండటం లజ్జాకరమని సుప్రసిద్ధ భాషావేత్త డాక్టర్ రాహుల్ సాంకృత్యాయన్ పేర్కొన్నారు. ఈయనకు 22 భాషలు తెలుసు. ఐరోపాలో ఎక్కువ దేశాలవారికి ఇంగ్లీషు తెలుసునన్న సంగతి యథార్థంకాదని, అచ్చట యితర భాషలు మాట్లాడేవారు 29 కోట్ల ప్రజలు కలరని, త్వరలోనే 15 కోట్లకుమించిన చీనాప్రజలు కూడా ఇంగ్లీషు వదిలి రష్యన్‌భాష వైపుకు మరలగలరని ఆయన వివరించారు.

హిందీవలన ప్రాంతీయభాషలకు నష్టంలేదని, భాషాప్రయుక్తంగా విభజింపబడిన రాష్ట్రాలలో ప్రాంతీయభాషల అభివృద్ధికి పూర్తి అవకాశాలు వుండగలవని ఆయన పేర్కొన్నారు. ప్రాథమిక విద్య హిందీలో కాక ప్రాంతీయ భాషలలోనే బోధింపబడాలని అన్నారు.

ఆవేశాలకు లోనుకాకుండా, శాంతంగా సహేతుకమైన పద్ధతులలో ఈ సమస్య పరిష్కరింపబడాలని అలహాబాదు విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ మహమ్మద్ హాఫిజ్ సయ్యద్ సూచించారు. హిందీకి ప్రాంతీయ భాషలపై చాలా ప్రభావం కలదని, దానిని జాతీయభాషగా అమోదించడం సులభమని అన్నారు. ముస్లింలు ఇంగ్లీషును నేర్చుకొనగలిగిన ప్పుడు హిందీ నేర్చుకోవడం కష్టం కాదన్నారు.

అన్నిభాషలకు మాతృభాష సంస్కృతం కనుక సంస్కృతభాషా ప్రాధాన్యంగల హిందీని జాతీయభాషగా అందరు అంగీకరించవచ్చునని తమిళభాషావేత్త డాక్టర్ వి రాఘవన్ చెప్పారు.

దేవనాగరి లిపిలోగల హిందీ మాత్రమే జాతీయభాష కాగలదనే అభిప్రాయాన్ని శ్రీ కె వి. పిలకంఠశాస్త్రి అంగీకరిస్తూ హిందీని అభివృద్ధి చేయవలసిన అవసరంకలదని, ప్రస్తుతం ఆ భాషలోగల విజాతీయ పదాలనన్నిటిని యథాతథంగా అంగీకరించడానికి సంకోచించరాదని సూచించారు.

మళయాళం పండితుడు శ్రీ చంద్రహాసన్ హిందూస్థానీ జాతీయభాష కావాలనే వాదనను నిరసిస్తూ హిందీని తక్షణం జాతీయభాషగా చేయవలసివుందన్నారు. హిందుస్థానీ అంటే హిందీ, ఉర్దూల మిశ్రమంతప్ప మరేమీకాదన్నారు. దేవనాగరిలిపి హిందీకేకాకుండా దేశంలోగల అన్ని భాషలకు లిపిగా వుండాలన్నారు.

మైసూరు విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ నాగప్ప దేవనాగరి లిపిలో గల హిందీని అంగీకరిస్తూ ప్రాంతీయ భాషల అభివృద్ధికి పూర్తి అవకాశాలు వుండాలన్నారు.

ప్రఖ్యాత మళయాళ మహాకవి శ్రీ వల్లతోల్ కూడా దేవనాగరి లిపిలో గల హిందీని జాతీయభాషగా అంగీకరించారు.

హిందీ, దేవనాగరి లిపిలో హిందూస్థానీ మాత్రమే భారతవర్షానికి జాతీయభాషగా వుండాలని మహారాష్ట్ర సాహిత్య పరిషత్ నిర్ణయించిందని శ్రీ ఎ జి. మంగ్లూకర్ (పూనా) వివరించారు.

ముస్లింలు, ఆంగ్లేయులు ఇండియాను చిరకాలంగా పరిపాలించినప్పటికీ ఇంగ్లీషు పూర్తిగా తెలిసినవారి సంఖ్య దేశంలో చాలా తక్కువని, దేవనాగరి లిపిలోగల హిందీ స్వతంత్ర భారతవర్షానికి జాతీయభాషగా వుండాలనడానికి ఈ ఒక్కనిదర్శనం చాలునని శ్రీ గిరిధరశర్మ (రాజస్థాన్) అన్నారు.

చర్చలు ప్రారంభించేముందు బొంబాయి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీ పి వి కానె పంపిన సందేశం సభలో చదివారు. ఇండియాలో అధిక సంఖ్యాకులు మాట్లాడే హిందీభాషకు జాతీయభాషాగల అర్హత ఎక్కువగా గలదని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

సమావేశంలో పాల్గొన్న 100 మంది ప్రతినిధులే కాక రాజ్యాంగ పరిషత్ సభ్యులు, ఇతరులు 300 మంది సభకు వచ్చారు.

చర్చలలో కొందరు ఉపన్యాసకులు హిందీభాషలోనే ప్రసంగించారు. ఇలా అయినా కాని ఈ భాషలలో ఈ చర్చలు కొనసాగించబడి...

అధిక సంఖ్యాకులు హిందీకే అనుకూలురట

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

"భారతీయ కలచ్ ఉద్యోగ్" అనే అఖిలిండియా విద్యార్థి సంస్థ సేకరించిన "గాలప్ పోల్" ఫలితాలనుబట్టి దేశంలో అత్యధిక సంఖ్యాకులైన ప్రజానీకం హిందూస్థానీ కాకుండా హిందీయే జాతీయభాషగా వుండాలని సూచించారని ప్రకటించబడినది. దేశంలోనివివిధ ప్రాంతాలనుండి ఇప్పటికి 26 లక్షల బ్యాలట్ కాగితాలు ఈ సంస్థకు చేరాయి. వీటిలో 22,44,521 మంది హిందీకి అనుకూలంగాను, 1,81,316 మంది హిందూస్థానీకి అనుకూలంగాను ఓటు చేశారు.

దేశం నామం, రాజ్యాంగ చట్టం భాష, జాతీయగీతం ఏవిగా వుండాలనే విషయాలపైన కూడా 'గాలప్ పోల్' తీసుకోగా, 5 23,72,153 మంది దేశానికి "భారత్" అని నామకరణం చేయాలన్నారు. 71,329 మంది మాత్రం ఇప్పటి పేరే వుండాలన్నారు.

జాతీయ గీతం సందర్భంలో 5,19 495 మంది "వందేమాతరం"కు అనుకూలంగాను, 76,472 మంది మాత్రం "జనగణమన"కు అనుకూలంగాను ఓటుచేశారు. భారత రాజ్యాంగచట్టం హిందీ భాషలో రచింపబడాలని 25,27,364 మంది సూచిందగా, 7 873 మంది మాత్రం ఇంగ్లీషులో వుండాలన్నారు.

పై విషయాలను ప్రకటిస్తూ "భారతీయ కలచ్ ఉద్యోగ్" సంఘ ప్రచార శాఖ కార్యదర్శి రాజా జగ్ బహదూర్‌సింగ్ ఇలా అభిప్రాయాలు పంపేవారి సంఖ్య త్వరలోనే కోటివరకు పెరగగలదని ఆశిస్తున్నామన్నారు. ఈ "గాలప్ పోల్"లో చాలా మంది ముస్లింలుకూడా హిందీకి అనుకూలంగా ఓటుచేయడం విశేషమని ఆయన తెలియజేశారు.

ఇండో-బ్రిటిష్ స్టర్లింగు ఒడంబడిక

బ్రిటిష్ పత్రికలలో విమర్శలు

లండన్, ఆగస్టు 6—

ఇండో-బ్రిటిష్ స్టర్లింగ్ నిల్వల ఒడంబడికపై 'మాంచెస్టర్ గార్డియన్' పత్రిక ఫైనాన్షియల్ ఎడిటర్ క్రిందివిధంగా వ్యాఖ్యానించారు:

"ఇండో-బ్రిటిష్ స్టర్లింగ్ నిల్వల విడుదల సందర్భంగా జరిగిన ఒడంబడిక దృష్ట్యా ఇండియా తన పాత్రను మితిమీరినందున అది చింతించగలదు"

ఇతర బ్రిటిష్ పత్రికలుకూడా ఇదే ధోరణిలో విమర్శలు చేశాయి. బ్రిటన్‌కు ఎంతమాత్రం ఎనుకూలంకాని షరతులను పొందడానికి ఇండియా ఎట్టుదల వహించినదని ఇవి పేర్కొన్నాయి.

ఈ ఒడంబడిక ఫలితంగా ఇండియాకు బ్రిటన్ నుంచి ఆవాంఛనీయమైన ఎగుమతులు జరగగలవని చాలామంది అంటున్నారు.

అయితే, బ్రిటన్‌లో తయారయే అనేక జీవితావసర వస్తువులకు ఇండియా మార్కెట్టుగా వుండగలదని, బ్రిటిష్ ఫ్యాక్టరీలకు చేతినిండా పనులు వుండడానికి ఇండియా వాణిజ్యం తోడ్పడగలదని బాధ్యతాయుతులైన ఇండియన్ వర్గాలవారు అంటున్నారు.

బ్రిటన్ తన వాణిజ్యాన్ని, ఫ్యాక్టరీలలో పూర్తిగా పనులను కాపాడుకోగలగడంవలన, స్టర్లింగ్ విలువను తగ్గించాలనే అమెరికన్ వొత్తిడిని అది తప్పించుకోగలదని, తత్ఫలితంగా కామన్వెల్తు రాజ్యాలు వాషింగ్టన్‌కు పూర్తిగా శరణాగతి కావడం తప్పగలదని వారు అంటున్నారు.

ఇది యిలావుండగా ఈ ఒడంబడిక ఇండియాకే కొన్ని విధాల నష్టమని కూడా ఇండియన్ వర్గాలవారంటున్నారు. ధారీయంత్రాలకు బదులు జీవితావసర వస్తువులనే బ్రిటన్ నుంచి ఇండియా తెప్పించుకోవలసిన రీతిగా ఒడంబడిక జరిగినదని అంటున్నారు. తద్వారా ఇండియాలో సత్వరమే భారీయంత్రాల నిర్మించబడడానికి ఈ ఒడంబడిక ఆటంకపడగలదని ఇండియన్ వర్గాలవారు వ్యాఖ్యానించారు.

పోలిష్ మతగురువులపై కఠిన చర్యలు

తీసుకోడానికి వీలుగా ప్రభుత్వం వుత్తరువులు

పోప్ ప్రకటనకు ప్రత్యుత్తరములు

వార్సా, ఆగస్టు 6—

మతవిషయంలోగల స్వాతంత్ర్యాలను దుర్వినియోగంచేసి ప్రజాశాంతికి భంగకరంగా ప్రవర్తించేవారికి శిక్షకు విధించడానికి కోర్టులకు అధికారమివ్వడానికై పోలిష్ ప్రభుత్వం నేడిరాత్రి ఒక డిక్రీని ప్రకటించింది.

కమ్యూనిస్టులపై చర్య తీసుకోడానికి కాథలిక్కులకు పోప్ చేసిన ప్రకటనకు ప్రత్యుత్తరంగా పోలిష్ ప్రభుత్వం ఈ డిక్రీ చేసినదని చెప్పుతున్నారు.

రిస్టులను, ఇతర మతగురువులను అరెస్టు చెయ్యడానికికూడా ఈ డిక్రీ ఎంతో ... అధికారాలను ఇస్తున్నది.

మంత్రులపై జరిగిన పిర్యాదుల పరిశీలన

ఆగస్టు 20 వ తేదీ దాకా కొనసాగ గలదట

మద్రాసు, ఆగస్టు 8—

ప్రధాని శ్రీ కుమారస్వామిరాజాగారు డిప్యూటీ సెక్రటరీ ప్రయివేట్ కార్యదర్శి ఆయన తరఫున ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

కొందరు మంత్రులపై జరిగిన పిర్యాదులను గురించి నేను స్పెషల్ ఆఫీసర్ అధికారపత్రాలను శ్రీ టంగుటూరి ప్రకాశం, శె అర్ కరంత్, చెన్నైట విశ్వనాధంగారలు పరిశీలించారు.

నరిగా సాయంత్రం 4.30 గంటలకు శ్రీ ప్రకాశంగారు సెక్రటేరియట్ నుంచి వెళ్ళిపోయారు అటు పిమ్మట కూడా సాయంత్రం 5.15 గంటలవరకు శ్రీ కరంత్, విశ్వనాధంగారలు పరిశీలన సాగించారు.

శ్రీ ప్రకాశంగారు నేటి సాయంకాలం మెయిలులో బయలుదేరి విజయవాడ వెళ్లారు.

నేటిరాత్రి శ్రీ కరంత్ బయలుదేరి దక్షిణ కెనరా వెళ్లారు.

రేపు సెక్రటేరియట్‌లో శ్రీ విశ్వనాధంగారితో కలసి శ్రీ కడప కోటిరెడ్డిగారు పరిశీలనలో పాల్గొనగలరని తెలుస్తున్నది.

ఆగస్టు 17 వ తేదీవరకు ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా, శ్రీ ప్రకాశంగారు తిరువూరు రాష్ట్రములో పర్యటనసాగిస్తూవుండగలరు. గనుక రేపుకూడా పరిశీలనం పూర్తికానిపిమ్మట, తిరిగి 17 వ తేదీన పరిశీలన ప్రారంభం కావచ్చు.

ఆగస్టు 20 వ తేదీనాటికిగాని వీరి పరిశీలన పూర్తికాదని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

ప్రత్యేకాంధ్ర రాష్ట్ర నిర్మాణావశ్యకత

గవర్నర్ - జనరల్‌కు శ్రీ గుమ్మిడిదల సుబ్బారావుగారి లేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 6—

ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న జాతీయ భాషా మహాసభ సమావేశానికి వచ్చిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ గుమ్మిడిదల సుబ్బారావు గారు ఇండియా గవర్నర్-జనరల్‌కు ఒక లేఖ వ్రాస్తూ వ్యక్తిగతంగా ఏవో కొన్ని సహాయములు వినియమించి ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని తక్షణమే ఏర్పరచ వలసినదని, మద్రాసు నగరంపై హక్కులకు సంబంధించిన వివాద పరిష్కారం కోసం ఒక సరిహద్దు నిర్ణాయక సంఘాన్ని నియమించవలసిందని విజ్ఞప్తి చేశారు. సరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పు ఎప్పుడైనా ఉభయ వారు దాకా ... అక్కడే వుండవచ్చునని శ్రీ సుబ్బారావు గారు సూచించారు. విశ్వాసపాత్రమైన ... విచారించ వెయ్యకుండా, ఆంధ్రులు చెన్నపురిపై హక్కులు వదలుకోవాలని అగ్రనాయకత్రయం ఏవేదికలో సూచించడం అక్రమం. అసలు ఈ సమస్యను గురించి ఈ నివేదిక చర్చించేదు. దార్ కమిటీ మద్రాసు సమస్యను ప్రత్యేకించి ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని సూచించింది గవర్నర్-జనరల్ ఈ సూచనకు కూడా వ్యతిరేకంగా వుండేటట్టయితే చెన్నపురి, దాని పరిసర ప్రాంతాల విషయమై నిర్ణయం కోసం 290 వ సెక్షన్ క్రింద ఒక కమిషన్‌ను నియమించి, దాని నిర్ణయానికి అందరూ బద్ధులై వుండాలని అనుశాసించవచ్చు.

ఏపైనా దేశశ్రేయస్సు దృష్ట్యా రాష్ట్ర నిర్మాణంలో ఇంక విలంబన చెయ్యవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

కాశిం రజ్వీ కేసులో లండన్ బారిస్టర్లకు అనుమతి నిరాకరణ

హైద్రాబాదు, ఆగస్టు 7—

కాశిం రజ్వీ కేసులో స్పెషల్ ట్రిబ్యునల్ ఎదుట వాదించడానికి అనుమతికోరుతూ లండన్ బారిస్టర్లు మిస్టర్ జి. డి. రాబర్ట్సు కె. సి., మిస్టర్ జె. ఇ. లెక్ చేసిన అప్లీలును నేడు ట్రిబ్యునల్ కొట్టివేసింది.

వీరి పిటిషన్‌పులోగడే హైద్రాబాదు హైకోర్టు కొట్టివేసింది. ముద్దాయి తరఫున వాదించగల లాయర్లు ఇప్పుడే చాలామంది లభించగలరని, ఇప్పటికే ఒక పక్షం రజ్వీతరఫున నియమించబడి పనిచేస్తున్నారని, ఈ పరిస్థితులలో ఈ అప్లీలును అంగీకరించవలసిన అవసరం కన్పించడంలేదని ట్రిబ్యునల్ అధ్యక్షుడు శ్రీ జె ఎ సింలో తీర్పులో పేర్కొన్నారు.

మైసూర్ దివాన్‌గిరి రద్దు

బెంగుళూరు, ఆగస్టు 6—

మైసూర్ దివాన్ సర్ ఎ. రామస్వామి మొదలియార్ మూడేండ్లనుండి నిర్వహిస్తున్న పదవిని రేపు విరమిస్తున్నారు రేపటితో దివాన్‌గిరి రద్దు అవుతుంది. రేపు ఈ విషయమై ఒక అధికార ప్రకటన వెలువడగలదు.

ఫ్రెంచి-ఇండియా భావి

పుదుచ్చేరి, ఆగస్టు 6—

నేటి పుదుచ్చేరి ప్రెంచిప్రభుత్వం పుదుచ్చేరిలో క్రింది ప్రకటన చేసింది:

"ఫ్రెంచి-ఇండియా రాయబారపర్గం ఫోర్సులను విదేశాంగమంత్రి విదేశీయవ్యవహార ఫ్రెంచి ప్రభుత్వం గ్రహించిన ... ఫ్రెంచి యూనియన్‌కు రాయబారవర్గం ... సంబంధం ... దక్షిణావీర ... ప్రకారించవలసిన ... ఉప్పటి ... చేయుచున్న ... ఫ్రెంచి ... ఫ్రెంచిప్రభుత్వం కోరుతున్నది

వామపక్షాల సమైక్యత

కలకత్తాలో సోషలిస్టు నాయకుల సమాలోచనలు

కలకత్తా, ఆగస్టు 8—

సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటి సాయంత్రం శ్రీశరత్‌చంద్రబోస్‌ను కలుసుకొని, వామపక్షం సమైక్య కార్యక్రమాన్నిగురించి చర్చించారు.

దేశంలో సోషలిస్టు సమైక్యతను సాధించడం ఎలాగా అన్న సమస్య ప్రాతిపదికగా వీరుభయులూ దాదాపు గంటన్నరసేపు సంభాషించుకున్నట్టు తెలుస్తున్నది.

వీరుభయులు హృదయపూర్వకంగా సంభాషించుకున్నారని, నేటి సంభాషణలను కొనసాగించడంకోసం వీరుభయులు రేపో, ఎల్లుండో తిరిగి కలుసుకోగలరని తెలుస్తున్నది. ఆగస్టు 17, 19 తేదీలలో సోషలిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులందరిని శ్రీ శరత్‌బోస్ కలుసుకోగలరని తెలుస్తున్నది.

అనంతరం ఆయన అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ మృణాళకాంతిబోస్‌ను కలుసుకొని భారతీయ కార్మికోద్యమాన్ని స్వాతంత్ర్య ప్రమేయంలేకుండా నడపడానికి అవలంబించవలసిన మార్గాలను గురించి చర్చించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కూడా నేను శ్రీ మృణాళకాంతిబోస్‌ను కలుసుకొని దేశంలో వామపక్షం సమైక్యతకు సంబంధించిన కార్యక్రమాన్ని గురించి చాలాసేపు చర్చించారు.

ఈ సంభాషణల ఫలితంగా సోషలిస్టుపార్టీతో సహా దేశంలో వామపక్షం వారందరూ సమైక్యతతో వచ్చే ఎన్నికలలో కాంగ్రెసును ఎదిరించవలసిన అవశ్యకత పూర్తిగా గుర్తించబడినట్లు తెలుస్తున్నది.

వారుభయులూ తిరిగి కలుసుకోగలరని తెలుస్తున్నది.

అనంతరం శ్రీ జయప్రకాశ్ నారాయణ్ దేశప్రియ పార్కులో జరిగిన బహిరంగసభలో ఉపన్యసించారు.

ఆ సభలో ప్రసంగిస్తూ కేవలం జనరల్ ఎన్నికలు జరపడంద్వారా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోగలమని ఇండియాప్రభుత్వం నిర్ణయించడంవల్లనే సరిపోదని, పశ్చిమబెంగాల్ సమస్యలను పరిష్కరించడానికి ఆయన పచ్చరమే తగు చర్యలు తీసుకోవలసి వున్నదని వివరించారు. పశ్చిమ బెంగాల్ సమస్యలను పరిష్కరించవలెనంటే కేంద్రప్రభుత్వం శరణార్థుల విషయంలోగల మన్నకలకత్తా ఆదరిపూజలవారా, పారిశ్రామికంగా ఉత్పత్తి తగ్గుదల వగైరా సమస్యలన్నింటిని పరిశీలించి ఒక పరిష్కారమార్గాన్ని సూచించడంకోసం ఒక కమిషన్‌ను నియమించడం మంచిదని అన్నారు.

యూ-ద్భూరత సమస్యలుగా పరిణమించిన వీటన్నింటిపై ఎన్నికలు జరపడం ద్వారా పరిష్కరించగల మనుకోవడం పొరబాటని ఆయన అన్నారు.

ఎన్నికలు జరపడానికైనా పండిట్ నెహ్రూ కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీల నిర్ణయం ఏమీ సమంజసంగా లేదు. సమాజ నియోజకవర్గాల ప్రాతిపదికగా ఎన్నికలు ఎట్లు జరుపుతామని అన్ని రాష్ట్రాలలోను పూర్తి అయివుండగా వచ్చే ఆయుమూలాలలో సమాజ నియోజకవర్గాల ప్రాతిపదికగా ఎందుకు ఎన్నికలు జరపరాదో తనకు అర్థంకావడం లేదని ఆయన విమర్శించారు.

ఈ రాష్ట్ర సమస్యల పరిష్కారానికి కేంద్రప్రభుత్వం వెంటనే పూనుకోకపోతే పరిస్థితి మరింత విషమించగలదని హెచ్చరించారు.

రాష్ట్రంలో కమ్యూనిస్టు దర్యలను విశేషంగా విమర్శిస్తూ వారి చర్యలవల్ల దేశానికి చిన్న కమ్యూనిటీకే ఎక్కువ హాని జరుగగలదని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ప్రజలందరు కాంగ్రెసు అంటే విసుగెత్తి పొయ్యారని. దీనిలో వామపక్షంవారు ఐక్యంగా వుండే విజయం వారిదేనని శ్రీ జయప్రకాశ్ నొక్కి వక్కాణించారు.

ప్రభుత్వ భద్రత, వ్యక్తి స్వాతంత్ర్యం ఈ రెండింటికి మధ్య ఒక విరుద్ధం ఏర్పడిన వచ్చినప్పుడు ప్రభుత్వ భద్రతకే ప్రాధాన్యం ఇవ్వాలని పండిట్ నెహ్రూ చేసిన ప్రకటన అతి ప్రమాదకరమైనదని ఈయన విమర్శించాడు.

పశ్చిమ బెంగాల్‌లో వచ్చే జనరల్‌ఎన్నికలలో వామ పక్షం సమైక్యతనుగురించి ప్రస్తావించి, కాంగ్రెసును ఓడించడం దేశశ్రేయస్సు దృష్ట్యా అత్యవసరమని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలాఅన్నారు.

"దేశంలో వామపక్షంవారందరికీ ఒక్కమాట చెప్పదలచాను. నిజంగా వారు సమైక్యం కాదలచుకుంటే, తమ తమ ప్రత్యేకతలను విడనాడుకొని వారందరూ ఒకేపార్టీగా ఏర్పడాలి ఇలాంటిదని జరిగినపుడు సోషలిస్టుపార్టీ నైతం వ్యక్తిరూపంగా తన ఉనికిని రద్దు చేసుకొని, దేశశ్రేయస్సు దృష్ట్యా భారతీయ వామపక్షం సమైక్య సంఘంలో చేరిపోతుంది అది జరగకపోతే ఇతర పార్టీలతో సహకరించడానికి ప్రయత్నిస్తుంది. కాని తాత్కాలికంగా జరిగే సమైక్య సాధన కృషిలో ఎన్నటికీ చేరడు.

"సోషలిస్టు అందరూ సమైక్యమౌతున్న సూచనలు నాకు స్పష్టంగా కానవస్తున్నాయి. కాంగ్రెస్ సంస్థలో నేను కానవస్తున్న అంతర్హితం, కలహాయింపు ఇకముందు ఇంకా అధికమయ్యేకాని, తొలగిపోవడం మాత్రంకల్లదు. ఇది కూడా మాకు చాలా సహాయకారిగా వున్నది ప్రస్తుతం, కొన్ని పార్టీలు వెనుకంజవెయ్యవచ్చుగాని, దేశం మొత్తంమీద కలిగిన చైతన్యం త్వరలోనే సోషలిస్టులందరినీ ఏకం చెయ్యగలదని నా విశ్వాసం.

సోషలిస్టు ఎకతా, అభ్యుదయకర్తలు ఒక సంఘంగానో, ఫోర్వర్డ్‌బ్లాక్‌గానో చేర్పడి, సన్నాంగీకృతమైన ప్రాతిపదిక సిద్ధాంతాలప్రకారం కలిసి పనిచెయ్యాలి. బొంబాయి పత్రికా ప్రతినిధుల సమావేశంలో నేను పేర్కొన్న ప్రాథమిక సిద్ధాంతాలను అనేకపక్షాలవారు ఆమోదించారు. వాటిప్రకారం పనిచెయ్యడానికి వారు సమ్మతించే పక్షంలో దేశంలో సోషలిస్టు పక్షాల సమ్మేళనం యేర్పడినట్లే.

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలను గురించి ప్రస్తావించి పరిమిత ఓటింగ్‌హక్కులో ఇప్పుడు తిరిగి ఎన్నికలు జరపడం కుదరవచ్చు అని శ్రీ శరత్‌చంద్రబోస్ అన్నాడు. అయినా పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసుకు పలుకుబడి ఏమీలేదని బుజువుచెయ్యడానికి ఒక అవకాశం లభిస్తుంది. కనుక నేను కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ తీర్మానం పట్ల ఎంతో హర్షాన్ని ప్రకటిస్తున్నాను. దీనిని ఇండియాప్రభుత్వం ఆమోదిస్తుందనే నావిశ్వాసం.

కమ్యూనిస్టులపై కొంత అనుమానం ప్రబలి వున్నందున వారిని రాను కృషిచేస్తున్న వామపక్షం సమైక్య ప్రణాళికలో చేర్చుకొనబోమని శ్రీ శరత్‌చంద్రబోస్ ఉద్ఘాటించారు. మన కమ్యూనిస్టులు ఎప్పుడూ విదేశాలనుంచి వచ్చే ఆదేశాలను అనుసరించి పనిచేస్తూ వుంటారని ఈయన అన్నారు. దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానాన్ని విపరీతంగా అణచివేస్తున్నందుకు నెహ్రూ ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం రాజ్యాంగపరిషత్తు తయారుచేస్తున్న రాజ్యాంగం 1935 చట్టంకన్న అధ్వాన్నంగా వున్నదని ఈయన విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తున్న అపారాధికారాలవల్ల మన ప్రజాస్వామిక రాజ్యాంగం కేవలం నిరంకుశ ప్రభుత్వంగా తయారుకాగలదు.

మన ప్రభుత్వం బ్లాక్‌మార్కెటింగ్, ఆశ్రిత పక్షపాతం, లంచగొండితనం వగైరా పాటన్నింటిని అరికట్టడానికి ప్రయత్నించలేదని తమకు విశ్వాసం వుండదలచుకోలేదని ప్రభుత్వాధికారులు చెబుతున్నారు కాని, వారేమంత ఉద్యుక్తమంగా వ్యవహరించడం లేదన్న సంగతి ప్రజలకు బాగా తెలుసు. దీనిలో అతివాదపక్షాలన్నీ ఏకమై, ఏకపక్షంగా సన్నిపాతుల చెప్పినట్లుదే ఈ పరిస్థితి దక్కించగలడు.

వామపక్షాల సమైక్యతకు రాను తలపెట్టిన ప్రణాళికను వివరిస్తూ దేశంలో సోషలిస్టు అభ్యుదయ పక్షాలన్నింటికి ఒక కేంద్ర సంఘంలో ప్రాతినిధ్యం వుండగలదని వీరందరుకలిసి అందరికీ అంగీకారయోగ్యమైన ప్రధానసూత్రాల ప్రాతిపదికగా కృషిచేయగలరని శ్రీ శరత్‌చంద్రబోస్ అన్నారు. అఖిల భారత సమస్యలకు సంబంధించి వీరందరూ ఒకేవిధానాన్ని అవలంబించిన స్థానిక సమస్యలకు సంబంధించినంతవరకు ఎవరి వైఖరివారు అవలంబించవచ్చునని కూడా ఆయన స్పష్టంచేశారు. దేశంలో సోషలిస్టు పక్షాలన్నీ సమైక్యతతో వ్యవహరించినవారు రాష్ట్రంలో కాంగ్రెసును పెద్దమెజారిటీతో ఓడించడం సులభమే అని ఆయన అన్నారు.

భాషాప్రయుక్తరాష్ట్రాలను ఏర్పరచకపోవడం వల్ల ప్రజలలో విశేషమైన ఆగ్రహం కలిగిందని ఆయన అన్నారు.

బొంబాయిలో వామపక్ష నాయకుల సమావేశం

వామపక్షం సమైక్యసాధనకు వీలుగా ఒక పంథాన్ని నిర్ణయించడంకోసం బొంబాయి రాష్ట్రంలోని వామపక్షం వారందరూ రేపు బొంబాయి నగరంలో సమావేశమవుతున్నారు.

ఈ సందర్భంలో అఖిలభారత సమైక్యసాధన సంఘం ఒకటి శ్రీ శరత్‌చంద్రబోస్ అధ్యక్షతను కొంతకాలం క్రిందట ఏర్పడిన సంగతి 'ఆంధ్రప్రభ' పాఠకులకు విదితమే

ప్రజల నిస్పృహకు నివారణోపాయం

సోషలిస్టులు ఏకంకావడమే నని శ్రీ శరత్‌బోస్ అభిభాషణ

గడచిన రెండు సంవత్సరాలనుంచి భారత ప్రజాసామాన్యం పొందుతున్న నిస్పృహను అవలంబిస్తున్న దాస్యాన్ని నిర్మూలించాలంటే సోషలిస్టులు ఏకంకావడమే. అభ్యుదయకాముకులు అందరూ ఏకమై దేశంలో ఒక ఏకపక్షాన్నేర్పరచాలి. ఏకపక్షంగా వ్యక్తి చెయ్యాలని సోషలిస్టు రింగ్ కన్ పార్టీ తన్న ... శ్రీ శరత్‌చంద్రబోస్ నేడిక్కడ జరిగిన ఒక ప్రజా సమావేశంలో ప్రసంగించారు.

ఆయన ఇంకా క్రింది విషయాలను తెలిపారు.

చిత్తూరు జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల నియామకం

కాళహస్తి, ఆగస్టు 6—

చిత్తూరు జిల్లాబోర్డు కాంగ్రెసు ఎన్నికల సెలక్షన్ కమిటీవారు జులై 14 వ తేదీన శ్రీ అం. వెంకటరెడ్డి (అధ్యక్షుడు) గారి గృహంలో సమావేశమై చిత్తూరు జిల్లాబోర్డు ఎన్నికలలో పోటీ చెయ్యడానికి కాంగ్రెసు తరఫున దిగువ అభ్యర్థులను కాళహస్తి తాలూకాకు నియమించారు.

కాళహస్తి —శ్రీ సిరి శ్రీనివాసులురెడ్డిగారు
అక్కుర్తి—గం గారాంరెడ్డిగారు. వెంకటేశ—
శ్రీ ఏ. గోపాలరాయుడుగారు ఎర్లమాల—
శ్రీ ఏ. బలరాంరెడ్డిగారు రిట్టప్పాలెం—
శ్రీ వజ్ర లింగరయ్యగారు శ్రీ యస్ రిబ్బప్ప
చిత్తూరు—శ్రీ పి సి నారాయణరెడ్డిగారు

రామచంద్రపురంలో

మెట్రికులేషన్ పాఠశాల విద్యార్థులకు పంతి సౌకర్యాలు

రామచంద్రపురం, ఆగస్టు 2—

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురంలో స్థాపించబడిన నెట్ బాలిక విద్యార్థి సదనం ... ప్రభుత్వ ... ఉంచడానికి ... నెల 11 వ తేదీని ... తీర్మానించారు.

రేడియో

(మంగళవారం, ఆగస్టు 9)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7 15 రికార్డులు, 7.30 కంచంపాటి కోటయ్య (నాదస్వరం). 8.10 రేడియో ఆర్కెస్ట్రా; 8.30 హేమాద్రి వెంకటేశ్వరశాస్త్రి (గాత్రం)

మధ్యాహ్నం. 1.0 రికార్డులు. 1.40 రికార్డులు. 1.50 తెలుగులో వార్తలు

సాయంత్రం 4.0 సినిమా రికార్డులు; 5.30 కంచంపాటి కోటయ్య (నాదస్వరం); 6.20 రికార్డులు, 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 నేటి శ్రీరామకర్మ. (గాత్రపాట); 7.45 రామదాసు కీర్తనలు. 8.0 "ఎవ్వరికి" రూపకం, 8.30 హేమాద్రి వెంకటేశ్వరశాస్త్రి (గాత్రపాట). 9.30 రికార్డులు

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7.30 భగవద్గీత; 7.45 భగవాన్‌రావ్ (గాత్రపాట); 7.55 స్థానిక వార్తలు; 8.30 రికార్డులు; 8.50 తెలుగులో వార్తలు. 9.15 కమురలాదాస్ (గాత్రపాట);

మధ్యాహ్నం 12.30 హిందూస్థానీ ప్రసంగం; 1.0 జాతీయగీతాలు. 1.25 తెలుగులో ప్రసంగం; 1.40 ఆర్కెస్ట్రా

సాయంత్రం 5.0 మహిళా కార్యక్రమం; 5.45 జహీద్‌అలీ (గాత్రపాట); 6.0 పిల్లల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 తెలుగు కార్యక్రమం. 7.45 ప్రజాస్వామికం (తెలుగు ప్రసంగం); 7.55 భగవాన్‌రావు; 8.30 "విషమ సంబంధం" (తెలుగు నాటకం). 9.15 కమురలాదాస్ (గాత్రపాట); 9.30 జహీద్ అలీ (గాత్రపాట). 10.15 కమురలాదాస్, 10.30 జహావ్‌అలీ (గాత్రపాట), 10.45 కమురలాదాస్.

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7.31 హెచ్ శంకర భాగవతర్ గాత్రపాట; మధ్యాహ్నం 1.40 సినిమా సంగీతం; సాయంత్రం 5.30 మద్రాసు బాల కృష్ణయ్యర్ (వయొలిన్), 6.20 టి, వి. వెంకట్రామయ్యర్ (గాత్రపాట).

41 32 మీటర్లలో ఉదయం 7.8 తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు, 8.30 అన్నపూర్ణ బ్రహ్మణ్యం (గాత్రపాట)

31 28 మీటర్లలో మధ్యాహ్నం 1.0 మహిళా మండలి, 1.50 తెలుగులో వార్తలు; 2.15 తెలుగులో వార్తలు, హెచ్ వి కామేశ్వరమ్మ (గాత్రపాట), సాయంత్రం 4.0 కమలా శంకర (గాత్రపాట);

60 98 మీటర్లలో సాయంత్రం 6.30 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 9.30 అహమహ రావణకథ (హరికథ)

1949 విరోధినామ సంవత్సర
శ్రావణ శుద్ధ పౌర్ణమి
సోమవారం ఆగస్టు 8-వ తేదీ
పౌర్ణమి రాత్రి 12.59 గంటలవరకు
శ్రవణ నక్షత్రం రాత్రి 1.51 గంటలవరకు
వర్జ్యం: ఉ 4.24 గంటలవరకు

రెండువేల రూపాయల దొంగసొమ్ము స్వాధీనం

ఏలూరు, ఆగస్టు 3—

విజయవాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. రామారావుగారు స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. వి నారాయణగారితోకలిసి గత జులై 21 వ తేదీని ఏలూరు శ్రీ కృష్ణా జ్యూట్‌మిల్లు ఆవరణలో దొంగిలించబడిన 2 000 రూపాయల ఖరీదుగల ఎలక్ట్రిక్ సామానును విజయవాడలోని ఒక ఇంటిలో నిన్న పట్టుకొన్నారు

ఈ సందర్భంలో పోలీసువారు కే హనుమంతరావు, పి సూర్యనారాయణలను మర్నాటి అరెస్టుచేసినట్లు తెలియవచ్చినది.

నాయకుల ఫోటోలు

మహాత్మాగాంధి, నెహ్రూ, సుభాష్, పటేల్, రాజాజీ, పట్టాభి, ప్రకాశం. రంగా. బుద్ధుడు, కస్తూరిమాత, సరోజినీదేవి, రామకృష్ణ పరమహంస, వివేకానంద, టాగూరు, లక్ష్మి, పరస్వతి, శివ, ఏసుక్రీస్తు మొదలైన రైపు సైజు 20"×14 సైజు అచ్చువేయబడిన గోల్డు సెక్‌గ్రౌండులో. ఏదైనా 8 కాపీలు రు 5/- 25 కాపీలు రు. 10. ఇండియాలో నాయకుల లైఫ్‌సైజు బస్టులు ప్రముఖుల యిది ప్రకటన గోల్డెన్ పిక్చర్ కంపెనీ, చింతాద్రిపేట, మద్రాసు.

"పద్మరాగ మాలిక"

ఇది అష్ట ఐశ్వర్యములు కొనగి సర్వజన వశీకర మొసెగెడి పద్మరాగ మాలిక దీనిలో ఒక్క పూసవుల కలవ్యమైన పద్మరాగ గుణసామర్థ్యము ... ఈ మాలికను ధరించినవారి కట్టి సత్ఫలితములనొసగి మెరుగును. ధనలాభం, ఆయురారోగ్య, ఐశ్వర్య, సకల సంపదలను ... ఇంద్రభోగములు ... ఈ మాలికను ధరించిన ... వెంటనే తప్పించి ధరించుచున్నారు

వెల రు 2-0-0 లు శ్రీ ఎస్ విశ్వనాథశర్మ, బృందావనపు పేట విశాఖజిల్లా

అట్లాంటిక్ దేశాల సమావేశం

ఈ నెలాఖరుకు వాషింగ్టన్‌లో జరుగవచ్చునట

పారిస్, ఆగస్ట్ 8—

అట్లాంటిక్ ఒడంబడిక చేసుకున్న 12 దేశాల రాజకీయ, సైనిక ప్రతినిధులు ఈనెల చివరి రోజులలో వాషింగ్టన్‌లో సమావేశం కాగలరని యునైటెడ్ స్టేట్స్ నౌకాబలాల ఛీఫ్ ఆఫ్ స్టాఫ్ అడ్మిరల్ లూయీస్ డెన్‌ఫెల్డ్ నేడిక్కడ ప్రకటించారు.

అఖిల ఆఫ్రికారాజ్యాల మహాసభ

జరపాలని మైకేల్‌స్కాట్ సూచన

లేక్‌సక్సెస్ ఆగస్టు 8—

దక్షిణాఫ్రికన్ మిషనరీ మైకేల్‌స్కాట్ మిత్రరాజ్యసమితికి పంపిన మెమొరాండంలో పేర్కొన్న అఖిల ఆఫ్రికన్ రాజ్యాల సమావేశం ఆరంభం అయ్యేంతకూడా పండిట్ నెహ్రూ జరిపిన అఖిల ఆసియా రాజ్యాల మహాసభను పోలివుండగలదని ఆయన నేడిక్కడ అన్నాడు.

నైరుతి ఆఫ్రికాలోని హెరీరో ముఖ్యగు తెగల ప్రాతినిధ్యం వహించవలసివస్తే ఆయన ఇక్కడున్నాడు. నైరుతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికా అన్యాక్రాంతం చేసుకొన కుండడం వల్ల ఈ తెగలవారి అభిప్రాయాలను మిత్రరాజ్యసమితి ప్రత్యక్షంగా గ్రహించాలని కోరడానికి ఆయన రావడం జరిగింది.

అఖిల ఆఫ్రికన్ సమావేశానికి ఆఫ్రికన్ ప్రజలే కాక, కీన్యా టాంగన్యీకాలలోని భారతీయుల ముఖ్యగు వారినికూడా ఆహ్వానించాలని అన్నాడు.

శ్వేత మాత్రమేకాక, కాలనీలుగల రాజ్యాల ప్రతినిధులను ధర్మకర్తృత్వ సంఘ సభ్యులను కూడా ఆహ్వానించాలన్నాడు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వలన దక్షిణాఫ్రికా ఆదివాసుల హక్కులు నశించగలవనీ, తరతరాల వరకు వారు తల యెత్తలేరనీ వివరించాడు.

సైనిక ప్రతినిధులంకంటె ముందుగా, రాజకీయ ప్రతినిధుల సమావేశం కావచ్చునని కూడా ఆయన అన్నాడు.

అయితే ఈ సమావేశం జరుగగల తేదీని ఆయన విస్పష్టంగా చెప్పలేదు.

అట్లాంటిక్ దేశాల ఐక్యత సంస్థ విషయమై పశ్చిమ యూరోపియన్ దేశాల మిలిటరీ నాయకులతో తాము జరుపుతున్న సమాలోచనలను అమెరికన్ ఛీఫ్స్ ఆఫ్ స్టాఫ్ అయిన అడ్మిరల్ డెన్‌ఫెల్డ్ జనరల్ ఒమార్ బ్రాడ్లీ జనరల్ వాండన్‌బర్గ్‌లు నేటితో ముగించారు.

బ్రిటన్, ఫ్రాన్స్, హాలెండ్, బెల్జియం ఇటలీ, డెన్మార్క్, నార్వే, పోర్చుగల్ లగ్జెంబర్గ్‌ల ప్రతినిధులతో వీరు సంప్రతింపులు జరిపారు.

ఈ సంభాషణల పర్యవసానంగా తామేటివ్వాలనలను, నిర్ణయాలను చెయ్యలేదని అడ్మిరల్ డెన్‌ఫెల్డ్ పత్రికా ప్రతినిధులకు తెలియజేశాడు.

ఈ సమాలోచనలలో భిన్నాభిప్రాయాలు ప్రకటింపబడినవన్న వార్తను ఆయన ఖండిస్తూ, ప్రతి విషయంలో ఆయా దేశాల ప్రతినిధులు ఏకాభిప్రాయాన్నే ప్రకటించారని వక్కాణించాడు.

ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఆగ్నేయాసియా రక్షణ విషయమై మాత్రం తామేమి చర్చించలేదని అన్నాడు.

జర్మన్ ఫ్యాక్టరీలనుంచి యంత్రాల తొలగింపు

పూర్వపు నిర్ణయంపై పునఃపరిశీలన

వాషింగ్టన్, ఆగస్టు 5—

జర్మనీలోని 365 పారిశ్రామిక కాగారాలనుంచి యంత్రాలను తొలగించకుండా వారించడానికి నిర్దేశింపబడిన ఒక ప్రతిపాదనను అమెరికన్ సెనేట్ నేడు ఆమోదించింది.

ఈ యంత్రాల తొలగింపు విషయంలో ఇదివరలో జరిగిన నిర్ణయాన్ని పునర్విచారణచేయ్యడానికి వీలుగా విదేశసహాయపు బిల్లులో కేటాయింపుల బిల్లుకు ఒక సవరణ నేడు చేర్చబడింది.

దక్షిణ కొరియాపై దండయాత్ర

న్యూయార్క్ 'టైమ్స్' హెచ్చరిక

న్యూయార్క్, ఆగస్టు 5—

దక్షిణ కొరియాపై ఇటీవల ఉత్తర కొరియా జరిపిన దండయాత్రను కేవలం సరిహద్దు సంఘర్షణగా త్రోసి పారవెయ్యడానికి వీలులేదని న్యూయార్క్ టైమ్స్ పత్రిక నేడు సంపాదకీయంలో వ్రాసింది.

తనకు అతి జరుగుదుగా ఆర్థిక సైనిక సహాయాలు చెయ్యవలసినదిగా కొరియా గత ఆరు మాసాలనుంచి అమెరికాను కోరుతున్నదనీ, ప్రస్తుతపు ముట్టడిలోని ప్రమాదాన్ని సులభంగా త్రోసిపారవెయ్యరాదనీ కూడా ఈ పత్రిక అన్నది.

పులాన్ కుటిల నీతిపట్ల ఇండియా, పాకిస్తాన్ ప్రజల ఆగ్రహం

డాక్టర్ దాదూ ప్రకటన

బొంబాయి ఆగస్టు 5—

దక్షిణాఫ్రికా, భారతీయ నాయకుడు డాక్టర్ వై. యం. దాదూ ఇండియా పాకిస్తాన్‌లలో పర్యటన ముగించుకొని గత రాత్రి ఢిల్లీనుంచి బొంబాయికి వచ్చారు. ఈయన ఈ పర్యటనలో ఉభయ దేశాల ప్రతినిధులను కలుసుకొని దక్షిణాఫ్రికా ప్రభుత్వం అవలంబిస్తున్న జాత్యహంకార విధానాన్ని గురించి చర్చించాడు.

తాము దక్షిణాఫ్రికా ప్రభుత్వం జాత్యహంకార విధాన సమస్య కు ఏకగ్రీవామోదం ఇస్తున్నామని ఇండియా ప్రభుత్వ నాయకులు తనకు చెప్పారని, మిత్రరాజ్య సమితి ప్రణాళికకు అనుగుణంగా తమకు చేతనైనంతవరకు చెయ్యడానికి వీరు తమ సంసిద్ధతను ప్రకటించారని, పాకిస్తాన్ నాయకులు సైతం ఇదే వైఖరితో వున్నారని డాక్టర్ దాదూ ఇండియా ప్రెస్ట్రస్ట్ విలేఖరితో సంభాషిస్తూ స్పష్టంచేశాడు.

ఈ సమస్యను గురించి ఇండియా పాకిస్తాన్ ప్రజలు ఎంతో ఆందోళనను ప్రదర్శించడంవల్ల తమకు సంబంధించినంతవరకు జాతి మతవర్గాల ప్రాతిపదికగా దక్షిణాఫ్రికా ప్రభుత్వం మన ప్రజలను క్రూరంగా హింసించడాన్ని వారు ఆమోదించలేదని తనకుసంతృప్తి కలదనికూడా ఆయన పేర్కొన్నాడు.

డాక్టర్ దాదూ వచ్చేవారం తన స్వగ్రామమైన సూరత్‌కు వెళ్ళనున్నాడు.

కంటి పొరకు శస్త్ర చికిత్స

సోవియెట్ వైద్యుని చాకచక్యం

మాస్కో (వినూనటవార్తా)—

కంటి పొరను పూర్తిగా తీసివేసి తిరిగి అతికించే శస్త్రచికిత్సను ఆజర్ బైజాన్ నేత్ర వైద్యశాలలో సోవియెట్ డాక్టర్ ఎన్ అగాస్ దోవా—బెజిర్ బెకోవా విజయవంతంగా చేశారని 'మెడికల్ వర్కర్స్' పత్రిక ప్రకటించింది.

ఈ శస్త్రచికిత్స ఒక ఫ్యాక్టరీ కార్మికుని కంటికి జరుపబడింది. ఇతడి కంటిలో ఏ వాపు నయంలేదు దూరినందున ప్రమాదం జరుగుదేరింది.

ఫ్యాక్టరీ కార్మికుడు స్వస్థత పొందుతున్నాడు. అయితే, చూపు పూర్తిగా రావాలంటె మరొక ఆపరేషన్ అవసరం అయివుంటుందని 'మెడికల్ రిపోర్టర్' ప్రకటించింది.

వైద్య ప్రపంచంలో ఇటువంటి శస్త్రచికిత్సలు కొద్దిగా మాత్రం జరిగాయి.



2,00,00,000 రూపాయలు

రవాణాలో పోయిన లేదా దెబ్బతిని పాడైపోయిన సరకులకోసం పెట్టే నష్టపరిహారం క్రింద మన రైల్వేలు ఏటా దాదాపు రెండుకోట్ల రూపాయలు చెల్లిస్తున్నవి. సామానులు పంపేవారు వాటిని సరిగా ప్యాక్ చెయ్యకపోవటం, వాటికి సరిగా లేబిల్ వెయ్యకపోవటం, స్పష్టంగా మార్కు చెయ్యకపోవటంవల్ల ఈ నష్టం కలుగుతోంది.

రైల్వేలు ప్రజలసొత్తు, వాటి నష్టం ప్రజల నష్టం.

ప్యాకింగ్, లేబిల్, మార్కుల విషయంలో శ్రద్ధతీసుకుంటే రైల్వేల నష్టపరిహారాల బిల్లు తగ్గటం, రైల్వేల నుపయోగించేవారు తమ సరకులు చేరవలసినచోట, చేరవలసిన వేళకు, చేరవలసిన స్థితిలో చేరకపోవటంచేత ఆశాభంగం పొందటం తప్పగలదు.

మీ సామానుకు ప్యాక్ లేబిల్ మార్కు శ్రద్ధయివ్వండి.

భారత ప్రభుత్వపు రైల్వేలచే ప్రకటించబడినది.

కాంటన్ దిగ్గ విజృంభణకు హూనాన్‌రాష్ట్రంలో కమ్యూనిస్టు సాయుధ బలాల కేంద్రీకరణ

కాంటన్ ఆగస్టు 6—

నేషనలిస్టుల రాజధాని నగరమైన కాంటన్ వైపు దక్షిణాభిముఖంగా విజృంభించే నిమిత్తం ఆరు కమ్యూనిస్టు సైన్యాలు హూనాన్ రాష్ట్రంలో కేంద్రీకరింపబడుతున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

వచ్చే కొద్దిరోజులలోను పోరాపోరిగా పోరు ప్రారంభం కావచ్చునని భావించబడుతున్నది.

జనరల్ లిన్ పియావో నాయకత్వం క్రింద ఈ సైన్యాలు ముకోన్నబారంగా ఎదుర్కొంటున్నట్టు ఇక్కడి విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

కొన్ని సైన్యాలు హాటాహాటిగా ముందుకు సాగిపోతూ అప్పుడే హూనాన్ దక్షిణాగల ప్రాంతంపై చెయ్యిత్తుతున్నవని తెలుస్తున్నది. కాంటన్‌కు ఉత్తరదిశగా 320 మైళ్ళ దూరం. కాంటన్—హాంకౌ రైల్వేమార్గంపై కల కీలక ఎలజమైన హెంగ్‌షాన్ లక్ష్యంగా వారు పురోగమనం సాగిస్తూ వుండవచ్చు.

హెంగ్‌షాన్ వద్ద కమ్యూనిస్టు సైన్యాలను తీవ్రంగా ప్రతిఘటించవలసిందని చెప్పి, మధ్య చైనాలోని నేషనలిస్టు కమాండర్‌ను ఆదేశిస్తూ చైనా తాత్కాలికాధ్యక్షుడు లీయుంగ్-జెన్, ప్రధాని టెలిగ్రాములు పంపించాడు.

దక్షిణ కియాంగ్సీ రాష్ట్రంలో కాంటన్—హాంకౌ రైల్వేకు తూర్పుదిశగల ప్రాంతాలలో జనరల్ లియుపొచెంగ్ నాయకత్వాన కమ్యూనిస్టు సైన్యాలు ద్విముఖంగా విజృంభించడంవల్ల ఎదిరించుటకు విషమిస్తున్నవి. ఈ సైన్యాలు వాటి లక్ష్యానికి 40 మైళ్ళ దూరంవరకు చొచ్చుకుపోయినవట.

'కమ్యూనిస్టుల అగ్రగామి దళాలు అప్పుడే కాంటన్‌లో ప్రవేశించినవని కాంటన్ నుండి తెరిచాన్ ద్వారా ఎర్రభూమం వచ్చినట్టు హాంగ్‌కాంగ్‌లోని 'కమ్యూనిస్టులవల్ల అనుకూల్యంగల' ఒక పత్రిక ప్రకటించింది.

పశ్చిమ హూపేలోని ఉత్తర ప్రాంతాలలో నేషనలిస్టు సైన్యాలు 'సాండోపింగ్'ను తిరిగి కైవసం చేసుకొన్నవని అధికారవార్తా సంస్థ ద్వారా తెలియవచ్చింది.

కమ్యూనిస్టుల ఆక్రమణకిందగల ప్రాంతాలలో దాదాపు 1,50,00,000 మంది ప్రజలకు వరదల వల్ల ప్రమాదం ఏర్పడిందని నేషనలిస్టు సైనిక వార్తాసంస్థ తెలియజేసింది.

చైనాలో, మధ్య, వాయవ్య ప్రాంతాలలో కమ్యూనిస్టు సైనికులు కొత్తగా ప్రారంభించిన విజృంభణలను నేషనలిస్టులు చాలా నష్టపోయారని పీపింగ్ రేడియో నెటిరాత్రి బ్రాడ్‌కాస్ట్ చేసింది.

దక్షిణ కాన్సూలో, పలాయనం చిత్తగిస్తున్న రెండు నేషనలిస్టు కంపెనీలను కమ్యూనిస్టులు తుడముట్టించారనీ, హూనాన్ సరిహద్దులలో గల వాయవ్య పీన్‌ను ఆక్రమించుకొన్న కమ్యూనిస్టు సైనికులు రెండు నేషనలిస్టు డివిజన్లను తుడిచి పెట్టేశారనీ కూడా ఈ బ్రాడ్‌కాస్టులో తెలుపబడింది.

మాచౌ కమ్యూనిస్టు సైన్యాల కైవసం

లండన్, ఆగస్టు 6—

హ్యూనాన్ రాజధానీ నగరం చాంగ్షాకు దక్షిణంగా 40 మైళ్ళ దూరంలోగల మాచౌ ఈ నెల మూడవ తేదీని కమ్యూనిస్టుల కైవసమైనట్లు నేడు ఇక్కడ వినిపించిన పీపింగ్ రేడియో ప్రకటన తెలుపుతున్నది.

మాచౌ కాంటన్ - హాంకౌ, హ్యూనాన్-కియాంగ్సీ—హ్యూనాన్-క్వీచౌ రైలు మార్గాలకు జంక్షన్ మాత్రమేకాక మధ్యచైనాలో పెక్కు రైల్వే స్థావరాలకు కేంద్రం కూడా.

చాంగ్‌కై - షేక్‌చే జానిసీస్ సైనికుల సమీకరణ

షాంగ్‌హై ఆగస్టు 6—

జనరలిస్సిమో చాంగ్‌కై - షేక్ నేషనలిస్టు ప్రభుత్వం అంతర్యుద్ధంలో తమ తరపున పోరాడడానికి రహస్యంగా ఒక లక్ష మంది జపనీస్ సైనికులను సమీకరిస్తున్నదని చైనీస్ కమ్యూనిస్టు పత్రికలు నేడు ప్రకటించినవి.

ఈ సమీకరణయత్నాన్ని సంతోష పూర్వకంగా సమర్థిస్తున్న మెకార్థర్ సేనానితో సంప్రదింపులకోసం జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ త్వరలోనే టోకియోను సందర్శిస్తున్నాడనికూడా ఈ వార్తలు తెలుపుతున్నాయి.

అమెరికన్ ఇంపీరియలిస్టుల ప్రోత్సాహంతోనే చాంగ్‌కై-షేక్ ఒక ప్రక్క కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పసిఫిక్ ఒడంబడికకు యత్నిస్తూ, ఈ సైనిక సమీకరణ సాగిస్తున్నాడనికూడా కమ్యూనిస్ట్ పత్రికలు ఆరోపించాయి.

పోడిమికి చైనీస్ కమ్యూనిస్టుల యత్నం

నేషనలిస్టుల బ్లాకేడ్ ఇబ్బందుల నెమర్కొనే సందర్భంలో

హాంగ్‌కాంగ్, ఆగస్టు 6—

చైనీస్ నేషనలిస్టుల బ్లాకేడ్ ఎరిగించా ఏర్పడ్డ ఇబ్బందులను నెమర్కొనగలిగే టెక్నిక్‌లను ... పోడిమికి ఎన్నుకున్నారని తెలుస్తున్నది.

... కమ్యూనిస్టులు నేడు ఆదేశించారు.

స్వతంత్ర చైనా అవతరణకు పంచసూత్ర ప్రణాళిక

అచిసన్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 6—

చైనాలో స్వతంత్ర సమైక్య ప్రభుత్వం ఏర్పడేందుకు అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ అచిసన్ నేడు ఒక పంచసూత్ర ప్రణాళికను ప్రకటించాడు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో మిస్టర్ అచిసన్ తన ప్రణాళికలోని అయిదు సూత్రాలను ఈవిధంగా వివరించాడు.

మొదటిది: స్థిర స్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యంగా చైనా అవతరణకు తనకు సాధ్యమైన సర్వసహాయాన్ని అమెరికా చెయ్యగోరుతున్నది.

రెండవది: చైనీస్ ప్రజల శ్రేయోభివృద్ధులకు వీలుగా సాంఘిక, రాజకీయ పరిస్థితులు ఏర్పాటు కావడానికి దోహదమిచ్చే యత్నాలకు అమెరికా తోడ్పడ గోరుతున్నది.

మూడవది: పరాయి విదేశం తాభీమలకు అనుగుణంగా సంచరించి, ఆ విదేశం ప్రయోజనాల కోసం చైనీస్ ప్రజలలో భేదవిచ్ఛిత్తులను రేపడగు ప్రయత్నాలను అమెరికా వ్యతిరేకించ గోరుతున్నది.

నాలుగవది: దూరప్రాచ్య ప్రాంతస్థ దేశాల యోగక్షేమాలదృష్ట్యా చైనాలోని పరిస్థితుల పరిణామంతో సంబంధంకల దేశాలతో అమెరికా సంప్రతింపులను కొనసాగిస్తుంది.

అయిదవది: ఈ లక్ష్యం సాధనకు మిత్రరాజ్యసమితి ఏ ప్రయత్నాలను చేసినప్పటికీ వాటిని హర్షిస్తుంది.

ప్రపంచ పరిస్థితుల వాస్తవిక స్వరూపాన్ని గుర్తించక తమ బలంపైన తప్పు దర్పాలు చైనాలోను ఇతర దేశాలలోను కలిగిస్తున్న అభిప్రాయాల పైనపడ్డ అపోహాలతో వ్యవహరిస్తున్నందుకు మిస్టర్ అచిసన్ చైనీస్ కమ్యూనిస్టులను హెచ్చరించాడు.

చైనీస్ ప్రజలతోను, ఆసియాలోని ప్రతిదేశం ప్రజలతోను కలిసి శాంతిస్థాపనకు కృషిచెయ్యడమే అమెరికా సంకల్పమని—ఏ విదేశ ఇంపీరియలిస్టు అధికారుల ఆజ్ఞలకు అనుగుణంగాక, తముకుతామై చేసుకోదగు అభ్యున్నతి యత్నాలకు మారాకుపెట్టడమే అమెరికా అభిమతమని మిస్టర్ అచిసన్ అన్నాడు.

కమ్యూనిస్టు చైనాను గుర్తించే ప్రసక్తి లేనే లేదని అట్టి ప్రస్తావన జరిగినపుడుకాంగ్రెస్‌లోని పెద్దలు ఉపసంఘాలతో ఆ విషయమై చర్చ జరుగగలదనీ ఆయన అన్నాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ ఆదేశానుసారంగా ఈ పంచసూత్రాత్మక పథకాన్ని ఆచరణలో పెట్టడానికి విదేశాంగశాఖ పెక్కుచర్యలను గైకొన్నదనీ, ప్రభుత్వంలోని సైన్య, భద్రత, సహకార సంఘాలతో సన్నిహిత సహకారం నెరపుకొంటున్నదనీకూడా మిస్టర్ అచిసన్ అన్నాడు.

చైనాలో నియంతృత్వ పరిపాలన నేర్పాటు చేసినందుకు అచిసన్ కమ్యూనిస్టులను నిందించాడు కూడా.

అచిసన్ సూచనకు కాంగ్రెసులో పెక్కుమంది ప్రాతికూల్యం

వాషింగ్టన్, ఆగస్టు 5—

కమ్యూనిస్టుల విజయ పరంపర దృష్ట్యా చైనాకు అమెరికా ప్రత్యక్ష సహాయంచేసే ప్రయోజనం వుండబోదంటూ విదేశాంగమంత్రి మిస్టర్ అచిసన్ చేసిన ప్రతిపాదనకు కాంగ్రెస్ సభ్యులలో పెక్కుమంది ప్రాతికూల్య వైఖరి సూచించారు.

ప్రజాస్వామిక వర్గాలు సాగించే విప్లవానికి స్వల్పంగా సహాయపడడంవల్ల ప్రయోజన మేమీ వుండబోదనీ, ఈ విధానం ఫలితంగా ఆసియా అంతా త్వరలోనే కమ్యూనిస్టుల అదుపులోకి పోగలదనీ సెనేటర్ పాట్ మెక్ కారాన్ నేడు అన్నాడు.

కౌంటన్‌వర్గాల సూచన

కాంటన్, ఆగస్టు 7—

అమెరికా వైట్‌పేపర్‌పై కోమిన్‌టాంగ్ ప్రభుత్వం అధికారరీత్యా ఏలాటి వ్యాఖ్యానం చెయ్యక మునావంగా వున్నప్పటికీ, ఉన్నత ప్రభుత్వోద్యోగులనేకులు అందులోని ఆరోపణలను ఆమోదిస్తున్నారు.

ఈ సందర్భంలో కోమిన్‌టాంగ్ ప్రభుత్వం ఆదివారంనాడు ఒక ప్రకటన చెయ్యవచ్చునని కొందరన్నారు.

చైనా సరిహద్దులదాటి కమ్యూనిస్టులు జరగనివ్వకపోతే తమ ప్రాబల్యవిస్తృతికి యత్నిస్తే తాము చర్య తీసుకోగలమంటూ అమెరికాచేసిన హెచ్చరికనుబట్టి హాంగ్‌కాంగ్, కౌలూన్‌లలో బ్రిటిష్ సేనలకు కమ్యూనిస్టులకు సంఘర్షణ జరిగితే అమెరికా తోడ్పడగలదని — కమ్యూనిస్టులతో సంఘర్షణ తప్పదనే బ్రిటన్ భావిస్తున్నదనీ వ్యక్తమౌతున్నదన్నారు.

అంతేకాక ... చైనా పరిధులను దాటితే అనడం ... ఆసియాలోని చైనా పొరుగు రాజ్యాలపై కమ్యూనిస్టులు దాడి చేస్తే ... అని ... మంత్రి అన్నాడు.

పశ్చిమ జర్మనీలో ఎన్నికలు

16 ఏండ్ల పిమ్మట ఆగస్టు 14 వ తేదీన ప్రారంభం

(ఫ్రాంక్‌ఫర్ట్, ఆగస్టు 6—

పశ్చిమ జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్‌కు మొదటిసారిగా పార్లమెంట్‌ను ఎన్నుకొనే నిమిత్తం పశ్చిమ జర్మనీలోని 2,70,00,000 మంది వోటర్లు ఆగస్టు 14 వ తేదీన ఎన్నికలలో పాల్గొనబోతున్నారు.

1933 వ సంవత్సరం జనవరిలో హిట్లర్ అధికారంలోకి వచ్చినసమ్మట, జర్మనీలో ప్రజాస్వామిక పద్ధతుల ప్రకారం స్వేచ్ఛగా ఎన్నికలు జరగడానికి ఇదే మొదటు.

ఈ ఎన్నికల ఫలితం ప్రకారమే పశ్చిమ జర్మనీకి ప్రజాప్రతినిధుల సభ నిర్మించబడుతుంది. ఈ శాసనసభ తిరిగి ఫెడరల్ ఛాన్సలర్‌ను, అతని మంత్రివర్గాన్ని ఎన్నుకొంటుంది.

ఎన్నికల ఫలితం ఎలావుంటుందో వూహించి చెప్పడానికి రాజకీయ పరిశీలకులు నిరాకరిస్తున్నారు. కాని, క్రిస్టియన్ డెమొక్రాట నాయకత్వాన క్రీ డెమొక్రాటులను బ్రిటిష్ ప్రాంతంలోని జర్మన్ పార్టీలను మిశ్రమ మంత్రివర్గ నిర్మాణం జరుగవచ్చునని కొందరు ప్రవీణులు భావిస్తున్నారు.

ఈ వోటర్లు ఎన్నుకొనే శాసనసభ 400 మంది సభ్యులు వుంటారు. వీరు స్టేట్ పార్లమెంట్సులోని 400 మంది సభ్యులతోను కలిసి నూతనంగా యేర్పడిన ఈ పశ్చిమ జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్‌కు ప్రెసిడెంట్‌ను ఎన్నుకొంటారు.

సోషల్ డెమొక్రాట్లకు ఎక్కువ స్థానాలు లభించవచ్చుననీ, అయితే వీరికి మెజారిటీ మాత్రం సిద్ధించదనీ మిత్రదేశాలకు చెందిన పరిశీలకులు చెబుతున్నారు.

నాలుగుజాతీయ పక్షాలు మరి 25 చిన్నచిన్న పక్షాలు ఈ ఎన్నికలలో పాల్గొంటాయి.

పాలస్తీనాకు ఆదిలోవచ్చిన క్రైస్తవుల అస్థిపంజరాలు

సెల్లార్ పరిశోధనలలో బయటపడినవట

జెరూసలెం ఆగస్టు 7—

క్రీస్తును వెనుక నాలుగవ శతాబ్దంలోనే మొదట పాలస్తీనాలో ప్రవేశించి స్థిరనివాసమేర్పరచుకొన్నవారని కనిపించినవి ... అమెరికన్ ప్రాచ్య పరిశోధక కార్యాలయం డైరెక్టర్ డాక్టర్ సెల్లార్ జెరూసలెంకు ఉత్తరంగా 1 1/2 మైళ్ళ దూరంలోని సిటిప్ ఎలెజార్ గ్రామానికి చేరువనున్న ఎస్సేన ప్రాంతాలను త్రవ్వించి పరిశోధనలు సాగించిన సందర్భంలో ఒక పర్వతాన్ని తొలిచి నిర్మించిన 12 సమాధులలో 30 మంది అస్థిపంజరాలు కనిపించినవని రోమన్లు వాడే జటుపంటిదివాలు, వాటిపైన క్రాస్‌గుర్తులు, భూతద్దాలు కనిపించడం వల్ల వీరు క్రైస్తవులైవుండాలనే తోచిందనీ డాక్టర్ సెల్లార్ అన్నాడు. కొన్ని శతాబ్దాలకు పూర్వమే ఎవరో ఈ కొండగుహలో ప్రవేశించి యోచిస్తున్న సూచనలు కూడా కనిపించినవని ఆయన అన్నాడు.



మోటారు ప్రమాదములనుండి తక్షణమే రక్షణ

ప్రయాణ ప్రమాదములనుండి రక్షించు దేవత నెరిగుదురా? మోటారు నడుపుటకు ఎంతో నేర్పు అనుభవం ఉన్ననూ, ప్రమాదమునుండి తప్పించుకొనుటకు ఇతర విధానములు అవసరము. అట్టి ప్రమాదము జరిగినచో దేవతవలె పృథ్వీమోటారు ఇన్‌ష్యూరెన్సు పాలసీ, అప్పటికప్పుడే రక్షణ నిచ్చును. పృథ్విపాలసీ తీసికొని, మీరు చెల్లించు సొమ్మునకు ప్రతి ఫలము పొందండి.

అన్నిరకముల ఇన్స్యూరెన్సు వ్యవహారములకు

పృథ్వీ ఇన్స్యూరెన్స్ కంపెని లిమిటెడ్

12, అంగప్ప నాయక్కన్ వీధి, మదరాస్ 1.

ప్రతి చోట పృథ్వీ ఏజెంట్లు కలరు

కామన్ వెల్త్

అష్యూరెన్సు కంపెని లిమిటెడ్ - పూనా సిటి

జీవిత, అగ్ని, శాశ్వత సంబంధములపై

కృష్ణా - కర్నూలు

జిల్లాలలో పనిచేయుటకు సమర్థులగు ఆర్గనైజర్లు

కావలెను

మారీసుపేట, బ్రాంచి మేనేజరు,
తెనాలి ఆంధ్ర బ్రాంచి.

"ఆషాఢ స్వర్ణ బీజానాం"

సకలవిధమైన కాంకాయలు పండించుటకు ఇది శ్రేష్ఠమైన కాలము. దేశమంతయు పొగడు మిక్కిలి కీర్తిగడించిన

రాజా నారింకాయ విత్తనములు

మిక్కిలి యుక్తి నిప్పించునవి

దొరకుస్థలము — రాజా ఫారం అండ్ నర్సరి

... పెనుగొండ

కేశవృద్ధికి
కాశ్మీర్ కుసుమ్
అను పుష్పమూలికను మీరు వాడుకొను
నూనెలో వానవేసి ఎండలోపెట్టి వాడుకొనవలయును
సాంటలక్స్
సుగంధి మలాము
మొటిమెలు కాటులు తెగగడ్డలు
దురద గజ్జి వగైరా చర్మవ్యాధులకు
ఏజంట్లు: యునైటెడ్ కెమికల్ కంపెనీ మద్రాసు
బ్రాంచి: సత్యనారాయణపురం, బెజవాడ

"స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు"
[1949 మే 1 నుంచి ధరల తగ్గింపు]
గ్యారంటీయైన మెరుగుకం ఎల్లప్పుడూ తళతళ లాడుతూ వుంటవి
ఆకర్షణీయమైన ఆకారములు
వాడుకలో తగ్గ తూకం, సరస మైన ధర.
I. M. M. C MADRAS
మామ్యుఫాక్చరర్స్ షో రూముకు ఒకసారి రండి.
ఇండియన్ మెటల్ & మెటలర్జికల్ కార్పొరేషన్
(1) 498, మింట్ స్ట్రీట్, మద్రాసు.
(2) 22/522, బిగ్‌బజార్ స్ట్రీట్ కోయంబత్తూరు
(3) నెం. 169/1429-30, మెయిన్‌రోడ్ రథం వద్ద, శివపేట, సేలం
(4) (శ్రీ అగస్త్య ఏజెన్సీస్), 67, సౌత్ కార్ స్ట్రీట్, చిదంబరం
(5) ఇండస్ట్రియల్ సర్వీసెస్, 12-ఎ, మీనాక్షి కోయిల్ స్ట్రీట్, (ఈస్ట్ చిత్రా స్ట్రీట్, నార్త్ ఎక్స్‌టెన్షన్) మధుర.
(6) ది కన్నడ కమ్మర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్, 61 టాంక్ బండ్ రోడ్ రామకృష్ణపురం బెంగుళూరు సిటీ
మా సరకులు అమ్మేవా రందరివద్ద తగ్గింపు ధరలకు దొరకును

కుష్ఠు ★ బొల్లి
మా నూతన కేటలాగు ఉచితము
రెడ్డి అండ్ కో (రిజిస్టర్)
గోపాలపురం, తూ. గో. జిల్లా తణుకు వయా

హిందీ నేర్చుకొండి:
మీరు చదవను, వ్రాయను, మాట్లాడను ట్యూటరు లేకుండానే 'Self Hindi Teacher' ను చదివి సులభముగా హిందీ నేర్చుకొనవచ్చును ఖరీదు రూ. 3/- పోస్టేజి అణాలు 0-7-0
ఆర్డర్లు ఇంగ్లీషులో పంపవలెను
DEEN BROTHERS, ALIGARH-17

రజ్వీ విచారణ ప్రారంభం

స్పెషల్ ట్రిబ్యునల్ వద్ద

సికిందరాబాద్, ఆగస్టు 8—

రజాకార్ నియంతృత్వ కాలం రజ్వీని విచారించడానికి నియమించబడ్డ ప్రత్యేక ట్రిబ్యునల్ నేటి ఉదయం 8 ప నారికి తిరిగి సమావేశ మైంది నేటి సమావేశానికి అనేకమంది ప్రేక్షకులు హాజరయ్యారు ఉదయం 10 40 సమయానికి ... దారాలు ఎం... పోలీసులకు ... సిబ్బంది ఫిటులు కాపలాతో ముద్దాయిలందరు కోర్టు హాలుకు పెట్టబడ్డారు ఆ తరువాత ఎనిమిది మంది లకు జడ్జీలు వచ్చారు ఆ తరువాత రెండవ ముద్దాయి ఇమువురూ ... లేకుండా వుండడం కంటె ఎవరైనా వుండడమే మంచిదనుకున్నారో ఏమో—తమ తరపున మహమ్మద్ దావూ ఖాన్ వాదించడానికి వీలుగా ఏకా లవాయిదా ... వేశారు అయితే వీరు తమకు ఇవ్వవచ్చిన వకీలునే నియమించుకోగా ఈ నియామకం కోర్టు విధానానికి విరుద్ధంకానందున కోర్టువారు ఆమోదించారు.

అనంతరం కోర్టువారు అనుసరించవలసిన విధానాన్ని నిర్ణయించడానికి జడ్జీలు పూనుకున్నారు ఈ సందర్భంలో మిలిటరీ గవర్నర్ సూచించిన పద్ధతినే కోర్టువారు అనుసరించాలని నిర్ణయించారు కోర్టుభాష ఇంగ్లీషే అయివుంటుంది. అయినా, అవసరమైతే ముఖ్య విషయాలన్నీ ముద్దాయిలకు ఉర్దూ భాషలోకి అనువదించబడాలని, సాక్షులు చెప్పేదంతా ఇంగ్లీషు కి అనువదించబడాలనీ వాటి సారాంశం చదివి వినిపించి ఆ యా సాక్షుల ఆమోదాన్ని పొందాలని దానిపై వారి సంతకాలు చేయించాలని ఆమోదించబడింది

అనంతరం రజ్వీ వకీలు నవాబు అక్బర్ యార్ జంగ్ కోర్టువారికి నెను ఒక దరఖాస్తును దాఖలు చేస్తూ హైదరాబాదు న్యాయ స్మృతిని అనుసరించి వివరాలన్నిటినీ చలానాతోపాటు ఇతరసరిచబడవలెనన్న తన వాదాన్ని పునరుద్ఘాటించారు

ఈ సందర్భంలో ఈయనకు మొదటి సమాచారం నివేదిక, మేజిస్ట్రేటు నివేదిక, అప్రూవర్ ప్రకటన వగైరా వివరాలన్నీ తప్పక తెలియ పరచ బడగలవని, వాటిని ముందుగా పరిశీలించడానికి కూడా అవకాశం ఇవ్వగలమని కోర్టు అధ్యక్షుడు జడ్జీ పింటో తెలియ పరిచారు

ఒక వారపత్రికపై కోర్టు ధిక్కరణ నేరం క్రింద నోటీసు జారీచెయ్యాలని ఖిసెన్బి న్యాయవాది పెట్టిన పిటీషన్‌ను గురించి ట్రిబ్యునల్ అధ్యక్షుడు ప్రస్తావించినప్పుడు నిజామ్ యార్ జంగ్ లేచి తన కక్షిదారుడు ఏకాకి పెట్టడానికి ఇది తగిన అదను కాదని పత్రికలవారు గుర్తించేటట్లు చెయ్యాలని ఈ మేరకు పత్రికల వారికి ఒక సర్క్యులర్‌ను జారీచేస్తే తన అభ్యంతరం ఉపసంహరించుకోగలనని తెలియచేశారు. ట్రిబ్యునల్ అధ్యక్షుడు ఈ ప్రతిపాదనకు అంగీకరించారు

అంతట కోర్టు సమావేశం ఆగస్టు 9 వ తేదీకి వాయిదా వేయబడింది ఆరోజునుంచి రజ్వీ విచారణ ప్రారంభమవుతుంది మొదటిరోజున ప్రాసిక్యూషన్ ప్రధాన సాక్షిని కోర్టువారు విచారించ గలరని తెలుస్తున్నది.

పల్నాడు తాలూకా రాజకీయ బాధితుల మహాసభ ఆగస్టు 12 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు దాచేపల్లి రహదారి బంగళాలో గుంటూరుజిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి శ్రీ అరె పిరారెడ్డి గారి అధ్యక్షతన జరుగుతుంది

ఫ్రెంచి ప్రభుత్వాధికారులకు చందర్‌నగర్ అల్టిమేటం

ఆగస్టు 15 వ తేదీనాటికి ఇండియాకు అప్పగింత జరగకపోతే, పారిసుతో తెగతెంపులు

చంద్రనగర్, ఆగస్టు 8—

భారతస్వాతంత్ర్య వార్షికోత్సవ వాసరమైన ఆగస్టు 15 తేదీనాటికి చంద్రనగర్‌ను ఇండియా ప్రభుత్వానికి అప్పగించకపోయిన ఎడల, ఫ్రాన్సుతో తమకు గల సంబంధాలన్నిటినీ తెగతెంపులు చేసుకోగలమని చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లీకి, పరిపాలక సంఘానికి అధ్యక్షుడయిన శ్రీ దేబేన్‌దాస్ ఫ్రెంచి అధికారులకు "అంత్యసందేశం" పంపించాడని తెలుస్తున్నది

అగస్టు తొమ్మిదవతేదీన సమావేశం కానున్న మునిసిపల్ అసెంబ్లీలో కూడ అంశాన్నే ప్రతిపాదించ గలనని ఆయన చంద్రనగర్ పౌర సంఘానికి తెలియజేశారట కూడా.

ఇండియన్‌యూనియన్‌కు చంద్రనగర్‌ను క్రమంగా అప్పగించేటట్లుగా తగుచర్య తీసుకొనే నిమిత్తం కిందటి నెలాఖరున జరిగిన ఒక బహిరంగ సభలో ఒక పౌరసంఘం నియమించబడింది అప్పగింతలో విలంబన జరుగుతున్నందుకు అసమ్మతి తెలుపడానికి పౌరసంఘం ఇటీవలనే శ్రీ దాస్‌కు అధికార మిచ్చింది కూడా.

శ్రీ దాస్ తెల్పిన ప్రజా వాంఛితాన్ని పునరుద్ఘాటిస్తూ, చంద్రనగర్ పరిపాలక సంఘం సభ్యుడు శ్రీ అరుణ చంద్రదత్త నేడు ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు ఒక టెలిగ్రామ్ పంపారు

ప్రధాని నెహ్రూ ప్రదర్శిస్తున్న సహనాన్ని బౌదార్యాన్ని ఫ్రెంచి అధికారులు, అవకాశంగా తీసికొని, దక్షిణభారతంలో తమ పట్టం గడుపుకొంటున్నారని ఆయన ఈ టెలిగ్రాంలో పేర్కొన్నారు.

లండన్‌లో భారతస్వాతంత్ర్య వార్షికోత్సవం

లండన్ ఆగస్టు 8—

1949 ఆగస్టు 15 వ తేదీన భారతస్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని జరుపవలసిందిగా బ్రిటన్‌లోని భారతీయులకు శ్రీ వి కె కృష్ణమీనన్ నేడొక విజ్ఞప్తి చేశారు ఇండియా హౌస్ వద్ద జరిగే పతాక వందనోత్సవంలో పాల్గొనవలసిందిగా ఆయన లండన్‌లోని భారతీయులను ఆహ్వానించారు కూడా

ఈ సందర్భంలో ఆయన చేసిన విజ్ఞప్తి ఇది "లండన్‌లోని భారతీయులకు, భారత దేశంపట్ల అనురాగం గలవారు అందరికీ ఆగస్టు 15 వ తేదీన ఇండియా హౌస్ ప్రక్కన జరిగే పతాక వందనోత్సవంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను

'జాతీయ పతాక వందనా నంతరం అక్కడికి వచ్చినవారందరు ఇండియా హౌస్ లోనికివచ్చి అక్కడ జరిగే సమావేశంలో పాల్గొనవలసిందిగా అర్థిస్తున్నాను

అమెరికాలోని బ్రిటిష్ సంస్థల పికెటింగ్

ఐరిష్ వారిల నిర్ణయం

బెల్‌ఫాస్ట్, ఆగస్టు 8—

ఐర్లెండ్ దక్షిణ ప్రతినిధుల సంఘం ... శాఖకు చెందిన సభ్యుడు ... బెల్‌ఫాస్ట్‌లో నిన్న రాత్రి జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ఐరిష్ విభజన ... ముగిసేవరకు వాషింగ్టన్‌లోని ప్రతి రాయబార కార్యాలయానికి అమెరికాలోని పులిష్ బ్రిటిష్ సంస్థ దగ్గర పికెటింగ్ తీవ్రంచెయ్యడానికి యోచించబడుతున్నదన్నారు

విభజన విషయంలో ఐరిష్ ఆమెరికన్ సంస్థల మధ్య వివరీతమైన ఐక్యం ఏర్పడినదని ఉత్తర ఐర్లెండులోని నేషనలిస్టు మైనారిటీల దిక్కును అమెరికాలోని ఐరిష్ పౌరులు గ్రహించకపోదేరనికూడా ఇతడు అన్నారు

ఢిల్లీ, కరాచీలతో కాశ్మీర్ కమీషన్ అధ్యక్షుని నూతన సమాలోచనలు ఫలించినవట

కరాచీ, ఆగస్టు 8—

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ సంధి విషయమై చిరకాలంగా పరిష్కారం కాకుండా వున్న రాజకీయ సమస్యలను గురించి చర్చించే నిమిత్తమై కాశ్మీర్ కమిషన్ ఆధ్వర్యాన ఇండో—పాకిస్థాన్ ప్రతినిధుల సంయుక్త సమావేశం జరగవచ్చునని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

1948 వ సంవత్సరం ఆగస్టు 13 వ తేదీన కాశ్మీర్ కమిషన్ చేసిన తీర్మానంలోని రెండవ భాగాన్ని అమలువరచే నిమిత్తం అనుసరించదగు విధానం విషయమై ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలమధ్య ఒడ ంబడిక కుదిరినట్లు తెలుస్తున్నది

కాశ్మీర కమిషన్ అధ్యక్షుడు మిస్టర్ హెర్నాండో శాంపర్, కమిషన్ సభ్యుడు మిస్టర్ ఎరిక్ కోల్బన్‌లు ఢిల్లీ, కరాచీలలో జరిపిన సంప్రదింపుల ఫలితంగానే ఈ ఒడంబడిక కుదిరిందట

నెటి సాయంత్రం పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాఖత్ అలీఖాన్‌తో ప్రసంగించిన పిమ్మట మిస్టర్ శాంపర్ ఎవరికో ప్రతినిధులతో ప్రసంగిస్తూ కరాచీ, న్యూఢిల్లీలలో తాను సాగించిన సంప్రదింపుల ఫలితం తనకు ' తృప్తి కలిగించింది" అన్నారు

"ఏనాడో జరగవలసివున్న కాశ్మీర్ యుద్ధవిరమణ ఒడంబడికకు సంబంధించిన రాజకీయాంశములపై చర్చ జరిపే నిమిత్తం ఉన్నతస్థాయిని ఇండియా పాకిస్థాన్‌ల సమావేశాన్ని ఏర్పాటు చెయ్యడమే కమిషన్ తదుపరి చర్యకాగలదని అభిజ్ఞులైన పరిశీలకులు తెలుపుతున్నారు"

ఇం యా, పాకిస్థాన్ ప్రతినిధులతో తాను జరిపిన సమాలోచనలను గురించి కాశ్మీర్ కమిషన్‌కు నివేదిక సమర్పించే నిమిత్తమై వీరు ఆదివారం ఉదయాన విమానంలో శ్రీనగర్ వెళుతున్నారు

1948 ఆగస్టు 13 వ తేదీనాటి తీర్మానంలోని రెండవభాగం ఏనాడో అమలు జరుగవలసివున్నది, కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఆ విషయమై ఒడంబడిక జరుగగలదని తానాశిస్తున్నానని కూడా కమిషన్ సభ్యుడు మిస్టర్ ఎరిక్ కోల్బన్ అన్నారు

ఈ సమస్య అత్యంత వివాదగ్రస్తమైనదని ఓరిమి అవసరమని కూడా ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో మనసేనల ఉనికి ప్రపంచశాంతికి భంగకరమట

పాకిస్తాన్‌మంత్రి వింతవ్యాఖ్యానం

లాహోరు, ఆగస్టు 8—

పాకిస్థాన్ ప్రభుత్వంతాలూకు కాశ్మీర్ వ్యవహారాలశాఖామంత్రి మిస్టర్ ముస్తాక్ అహమ్మద్ గుర్మానీ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్‌లో ఇండియా సైన్యాల నిలకడ ఇండియా-పాకిస్థాన్‌ల శాంతిభద్రతలకే గాకుండా ప్రపంచ శాంతికికూడా ప్రమాదం కలిగిస్తుందని ప్రకటించాడు కనక ప్రపంచశాంతి దృష్ట్యా ఆ ప్రమాదాన్ని సాధ్యమైనంతత్వరలో తొలగించవలసి వుంటుందని కూడా తెలియజేశాడు

న్యాయంగానూ శాంతి యుతంగానూ ఈసమస్యా పరిష్కారాన్ని మేము వాంఛిస్తున్నాం 1948 ఆగస్టు 13 వ తేదీన కాశ్మీర్ కమిషన్ చేసిన తీర్మానాన్ని ఇండియా పాకిస్థాన్‌లు శిరసావహించి అమలు జరిపి, సంఘర్షణకు తావుకలిగించే వివాదాస్పదమైన విషయాలు, మిత్రరాజ్యసమితి ప్రయత్నాలను విఫలంచేసే పరిస్థితులు ఎప్పుడకుండా చూడాలి."

గత నెలలో ఢిల్లీ-కరాచీలు ధృవపరచిన యుద్ధవిరమణ రేఖ ఒడంబడికనుగురించి ప్రస్తావిస్తూ ఆగస్టు 13 కమిషన్ తీర్మానం ప్రకారం ఇండియా పాకిస్థాన్ సైన్యాల తొలగింపుకు ఈ ఒడంబడిక ఉద్దేశించబడిందని కూడా అన్నాడు కనక యుద్ధవిరమణ రేఖ హద్దులను నిరివాద్యంగా పేర్కొనడం తప్పనిసాడా ఖండించాడు

జమ్ము-కాశ్మీర ఇండియాలో విలీనమైనదనే అభిప్రాయాన్ని కలిగిస్తూ ఇండియా నాయకులు చేస్తున్న కొన్ని ప్రకటనలు సరికావని ఈతీర్మానం ... అన్నాడు

ఇండియా రాజ్యాంగ ... కాశ్మీర ప్రతినిధులు ... గురించి ... ఇండియాకు చెందిన ప్రాంతాలతో ఇండియా తమ రాజ్యాంగాన్ని ... చేసుకున్నా తమకు సంబంధంలేదని వ్యాఖ్యానించాడు.

'తిరిగి ఉప్పుపన్ను విధిస్తే దేశం మొత్తంపై సంక్షోభం తప్పదు'

రాజ్యాంగ పరిషత్తులో రాజెన్‌బాబు హెచ్చరిక

న్యూఢిల్లీ ఆగస్టు 8

రిపబ్లికన్ ఇండియాలో కూడా ఉప్పుమీద పన్ను విధించరాదని ఇండియా రాజ్యాంగంలోని 253 వ క్లాజులోని మొదటి సూత్రాన్ని మినహాయింపు చేయడానికి శ్రీ మహావీర్ త్యాగి ప్రతిపాదించిన సవరణను డాక్టర్ అంబేద్కర్ ఆమోదించగా దానికి డాక్టర్ రాజేంద్రప్రసాద్ తీవ్రంగా ప్రతిఘటించాడని అంతటా ఆ క్లాజుపై వోటింగ్ అపుచేయబడిందనీ ఆంధ్రప్రభ నిన్ననే ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే

[వివరాలను నేడు ప్రచురిస్తున్నాం—ఎడిటర్]

ఈ సందర్భంలో ఉద్రేకం హెచ్చుకాగా గద్గద స్వరంతో డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇలా అన్నారు:

'ఈ సవరణపై వోటింగ్ తీసుకొనడానికి ముందు నేను కొన్ని విషయాలు చెప్పదలచాను. ఈ సవరణను ఆమోదించడంలో రాజ్యాంగ రచనాసంఘంవారు వారు అవలంబించిన దృక్పథం నాకు ఆశ్చర్యం కలగజేసింది. గాంధీజీ సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించినప్పుడు, మన దేశంలో అనేకమంది ప్రీదలు చెల్లించే వివరీతమైన పన్నులు అనేకంవుండగా, ఉప్పుపన్ను రద్దు కావాలని గాంధీజీ సూచించడంలో కారణం లేకపోలేదు విద్యగాంధుడుకూడా ఈ పన్ను చెల్లించవలసివుంటుందని గాంధీజీయే గాక అందరూ ఆమోదించడంవల్లనే ఈ పన్నునే ఉదహరిస్తూ శాసనోల్లంఘనం చెయ్యాలని విజ్ఞప్తి చేసినప్పుడు ప్రజలంతా దానికి అంగీకరించారు ఈ చిన్న పన్ను విషయంలో అంతపెద్ద ఉద్యమం దేనికని మొదట ఆక్షేపించినవారే చివరకు మూడు వారాలలో దేశంలోని మారుమూలగ్రామాలలో కూడా విజృంభించిన ఈ ఉద్యమ తీవ్రతను గుర్తించగలిగారు '

"చివరకు ఈనాడుకూడా మనం ఈ పన్నును విధించదలచినప్పుడు దేశం అంతా తిరిగి అలాంటి ఉద్యమం విజృంభించగలదని నేను చెప్పగలను (హర్షధ్వానాలు) కనక గాంధీజీ స్మారక చిహ్నంగా ఈ క్లాజును రాజ్యాంగంలో వుంచడాన్ని గురించి సభ్యులందరూ జాగ్రత్తగా పరిశీలించాలని సూచిస్తున్నాను శ్రీ త్యాగి సవరణను వ్యతిరేకించమని నా సలహా అయితే అంతిమనిర్ణయం మీకువదలి వేస్తున్నాను"

శ్రీ త్యాగి సవరణను ఓటింగ్‌పెడుతూవుండగా త్యాగి మాట్లాడుతూ ఈ రాజును మినహాయింపు చెయడం అంటే యిప్పుడే తిరిగి ఉప్పు పన్ను విధించడం జరుగుతుందా? అన్నాడు

డాక్టర్ ప్రసాద్ — అంతే దాని అర్థంఅదే ప్రస్తుత ఆర్థిక స్థితిలో మారి ఈలాగ ... అవసరాన్ని తిరిగి విధించవచ్చు"

పిమ్మట ఈ రాజుపై చర్చ వాయిదావేయబడింది

మద్రాసులో మద్యనిషేధ కార్యక్రమం

మద్యనిషేధ మంత్రి సంజీవరెడ్డి వివరణ

మద్రాసు, ఆగస్టు 8—

"మద్య నిషేధ కార్యక్రమాని తొమ్మిదిగా అమలు జరపాలి అని ఇండియా ప్రభుత్వం ... మద్రాసు ... రాష్ట్రాన్ని ... అమలు జరిగి ... ఉద్యమం తమను ... శ్రీ నీలం సంజీవరెడ్డి ... జరిగిన ... సంపూర్ణ ... సంభాషణ ...

మద్రాసు రాష్ట్రం ... అయితే ... విధించ జరగవలెను కూడా ఏలాం సంజీవరెడ్డిగారు పేర్కొన్నారు.





MARGO SOAP
The ideal soap
మార్గో సబ్బు
అచ్చమయిన వేపనూనెతో తయారైనది

క్రిమి సంహారమునకు, పరిశుభ్రత చేకూర్చ దానికి మిగుల అనిర్దమైనది. మనోజ్ఞ సుగంధ మిళితమై ఆహ్లాదకరమైన సబ్బు ఎంత కుసుమారమైన చర్మమునకు నెట్టి హాని కలిగించదు.
A Calcutta Chemical Product

PANDYAN INSURANCE COMPANY
పాండియన్ ఇన్స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్
(ఇండియాలో స్థాపితము 1933)
హెడ్ ఆఫీసు: మధుర
ఉన్నత సేవచేయుచున్నది
అగ్ని, నౌకా, మోటారు, ప్రమాదములు
మొదలగు భీమాలను నిర్వహించును
మొత్తము ఆస్తులు ... రూ. 70,00,000
బ్రాంచీలు:— బొంబాయి — అహమదాబాదు — కలకత్తా — వాగ్హాతు
చీఫ్ ఏజంట్లు ఏ అండ్ ఎఫ్ హార్వీ లిమిటెడ్, మధుర
కె యం ఎస్ లక్ష్మణ అయ్యరు అండ్ సన్సు, లిమిటెడ్
మధుర, తిండివనం, మద్రాసు, నగరి, బెజవాడ, కాకినాడ, విజయనగరము.

GOVERNMENT OF INDIA
DISPOSALS
1949 సం॥ ఆగస్టుకు యేలంపాటల ప్రోగ్రాము
1 1949 సం॥ ఆగస్టు 16 17 తేదీలకు యు. వి పార్కు, ఆగ్రం, బెంగుళూరులో వేయబడు యేలం 1949 సం॥ ఆగస్టు 19, 20 తేదీ వరుసగా ఉదయం 10, 9 గంటలకు మార్చబడినది
2. 1949 సం॥ ఆగస్టు 19 తేదీ ఉదయం 9 గంటలకు పి. ఒ. యస్. ఆగ్రం, బెంగుళూరులో జరుగు యేలం ఉదయం 10 గంటలకు మార్చబడినది.
3 1949 సం॥ ఆగస్టు 19 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు హి సెంటరు, కృష్ణరాజపురంలో వేయబడు యేలం రద్దు చేయబడినది.
మెస్సర్సు ప్రాన్‌కు అంబోహం, ... తెల్పినట్లు యీ యేలం పాటలను జరిపింతురు.
జారీ చేసినది:
రీజినల్ కమీషనర్ (డిస్పోజల్స్)
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్స్,
ఎస్ప్లనేడ్, మద్రాసు.
AC/RCDM, 30

బ్రైటెక్సు
అగ్నిజ్వాలకు గాని వంటకు
అనగా బ్రైటెక్సు దీపములు, శక్తివంతములగు కుంపట్లు (స్టవ్)లు అని యర్థము.

డేవిల్-ప్రొడక్ట్స్ లిమిటెడ్
42/1, చెట్లా రోడ్, ఆలీపూర్, కలకత్తా
మెసర్సు కె రామన్ అండ్ కో (1916) 228 ... పి టి మద్రాసు

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the 'Indian Express' Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 33
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
10-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807419

సర్ చింతామణి దేశ్‌ముఖ్

న్యూఢిల్లీ, ఆగస్టు 8— ఇండియా రిజర్వుబ్యాంకి మాజీ గవర్నర్ సర్ చింతామణి దేశముఖ్ ఇండియాకు సంబంధించి విదేశాల ఆర్థిక పరిస్థితులను పరిశీలించేందుకై ప్రత్యేకంగా యూరప్, అమెరికాలలో ఇండియా ప్రభుత్వ ప్రతినిధిగా నియమించబడినాడు.

భారతీయ వస్త్ర బహిష్కరణ

పాకిస్థాన్ వాణిజ్య మండలి విపరీత వైఖరి

శరణార్థుల ఆర్డినెన్సుకు ప్రతీకారం

కరాచీ, ఆగస్టు 7— పాకిస్థాన్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 వాణిజ్య సంస్థల ప్రతినిధులతో ఏర్పాటుచేయబడిన పాకిస్థాన్ వాణిజ్యమండలి గత మూడు రోజులుగా సమావేశమై, నేటి నుండి ఇండియా సరుకులన్నింటినీ బాయికాట్ చేయాలని తీర్మానించింది.

ఇండియా ప్రభుత్వం శరణార్థుల ఆస్తుల విషయంలో జారీచేసిన ఆర్డినెన్సు ఉపసంహరించబడేవరకు ఈ బాయికాట్ జరుగుతుందట.

ఇండియా టెక్స్‌టైల్స్ బాయికాట్ తీర్మానానికి తగిన ప్రోత్సాహం చేకూర్చడానికిగాను కరాచీ బట్టల వర్తకుల ఒక కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేశారుకూడా.

ఇండియా, ఇండొనీసియాల ఏక లక్ష్యం, ఏక మార్గం

ఆసియానుంచి సామ్రాజ్యాలకు స్వస్తి పలకడమని ప్రధాని పండిట్ నెహ్రూ, ప్రధాని డాక్టర్ హట్టాల ఉద్ఘాటన

ఇండియాపై మరొక ఫిర్యాదు

పంజాబు నదుల నీటి పంపకం విషయమై పాకిస్థాన్‌ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయస్థానానికి అప్పీలు చేయబోతున్నదట

కరాచీ, ఆగస్టు 8— ఇండియానుంచి పశ్చిమ పంజాబులోనికి ప్రవహిస్తున్న రావి, సట్లెజ్, బియాస్ నదుల నీటి పంపకం సమస్యపై హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానానికి పాకిస్థాన్ అపీలు చేయగలదని అతివిశ్వసనీయవర్గాలవారు చెప్పినట్లు పాకిస్థాన్ అసోసియేటెడ్ ప్రెస్ తెలుపుతున్నది.

పండిట్ నెహ్రూతో నేపాల్ నాయకుని సమాలోచనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 7— నేపాలీ నేషనల్ కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ కొయిరాలా నేడు ప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకొని నేపాల్‌లోని పరిస్థితిని గురించి వివరించారు.

ఈ వారంతంలో ఇక్కడకు వచ్చిన శ్రీ కొయిరాలా ఇండియా ప్రభుత్వం విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి డాక్టర్ కేస్కరును, రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాదును కూడా కలుసుకొన్నారు.

నేపాల్ దరిద్ర్యం విషయంలో ఒక నెల రోజులలో ఇండియా ప్రభుత్వం ఏదో చర్య చేయగలదని తాను ఆశిస్తున్నానని శ్రీ కొయిరాలా పత్రికా విలేఖరులతో చెప్పారు.

అపూర్వ ప్రపంచ సంస్థ

మిత్రరాజ్యసమితికి ట్రిగ్వేలీ జోహార్లు

రష్యాకు చైనా ప్రభుత్వం అధిక్షేపణ

మంచూరియాతో మాస్కో ఒడంబడిక ఫలితం

కాంటన్, ఆగస్టు 7— మంచూరియా అధికారులకు, రష్యాకు మధ్య జరిగిన వర్తక ఒడంబడిక అక్రమమని తెలియజేస్తూ, కాంటన్‌లోని చైనా విదేశాంగ మంత్రి డాక్టర్ జార్జి యే ఒక అధిక్షేపణ పత్రాన్ని నేడు రష్యా ప్రతినిధి మిస్టర్ ......కు అందజేశారు.

రాజ్యాంగ పరిషత్తు సభ్యుల సభలో ఉభయ ప్రముఖుల ప్రసంగాలు

న్యూఢిల్లీ ఆగస్టు 8— ఇండొనీసియా ప్రజలకు నిర్నిబంధమైన సంపూర్ణ రాజ్యాధికార ప్రదానమే ఇండొనీసియా సమస్యకు గల ఏకైక పరిష్కారమార్గమనీ, దీనిని తేల్చుకోడానికే తామిప్పుడు హేగ్‌లో జరుగగల రౌండ్‌టేబులు సమావేశానికి బయలుదేరి వెడుతున్నామనీ ఇండియా రాజ్యాంగ పరిషత్తులో ఉపన్యసిస్తూ నేడు ఇండొనీసియా ప్రధాని డాక్టర్ హట్టా ఉద్ఘాటించారు.

ఇండియా అడుగుజాడలలో ఇండొనీసియా

గాంధీకి జోహార్లు

హట్టా నెహ్రూలమైత్రి

(మిగతా 6 వ పేజీలో)

ప్రధాని పండిట్ నెహ్రూతో ఆంధ్ర రాయబారవర్గ సభ్యుల సమావేశం — ఆగస్టు 20 వ తేదీని

(మన విలేకరి)

ఉప్పుపై పన్ను విధించడానికి భావి ప్రభుత్వాలకు అవకాశం

శ్రీ మహావీరత్యాగి సవరణకు రాజ్యాంగ పరిషత్తు సమ్మతి

ఈ అధికార మున్నప్పటికీ, తమ ప్రభుత్వం తిరిగి ఉప్పు పన్ను విధించబోదని పండిట్ నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 8— యూనియన్ ప్రభుత్వం ఉప్పు పన్నును విధించకూడదని నిర్దేశించే విధిగా రాజ్యాంగ విధానంలో పొందుపరచబడిన క్లాజును ఎత్తివెయ్యాలని కోరుతూ శ్రీ మహావీర్‌త్యాగి ప్రతిపాదించిన సవరణను భారత రాజ్యాంగ పరిషత్తు నేడు ఆమోదించింది.

ఈ విషయమై జరిగిన చర్చలో పండిట్ నెహ్రూ ప్రసంగిస్తూ, ఈ క్లాజును ఎత్తివేసినంతమాత్రంచేత తమ ప్రభుత్వం ఉప్పుపన్ను విధిస్తుందని ఎవ్వరూ భీతిచెందనక్కరలేదనీ, అసలు భవిష్యత్తులో ఏ ప్రభుత్వం కూడా ఉప్పు పన్ను విధించబోదనే తన అభిప్రాయమనీ, రాజ్యాంగ విధానంలో అటువంటి నిషేధం పొందుపరచకూడదని మాత్రమే తన వాదమని వక్కాణించారు.

శ్రీ త్యాగి సవరణపై చర్చ

(మిగతా 6 వ పేజీలో)

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ

ఆగస్టు 17 వ తేదీన సంయుక్త సమావేశానికి ఇండియా, పాకిస్థాన్‌ల ఆమోదం

శ్రీనగర్, ఆగస్టు 8— జమ్మూ—కాశ్మీర్ సంస్థానంలో యుద్ధవిరమణ ఒడంబడికను అమలుజరపడానికిగాను ఇండియా, పాకిస్థాన్ దేశాల ప్రతినిధులు మిత్రరాజ్యసమితి కమిషన్ అధ్వర్యాన సంయుక్త సమావేశంలో పాల్గొనాలని ఉభయదేశాలకు ఆహ్వానాలు పంపడానికి కమిషన్ నిర్ణయించింది. ఈ ప్రతిపాదనను ఉభయ దేశాలు అంగీకరించాయి.

ఈ సంయుక్త సమావేశం ఆగస్టు 17 వ తేదీన న్యూఢిల్లీలో జరుగాలని కమిషన్ సూచించింది.

షేక్ అబ్దుల్లా ఢిల్లీ ప్రయాణం

హిందీ నేర్చుకోండి:

మీరు చదవడం, వ్రాయడం, మాట్లాడడం ట్యూటరు లేకుండానే Self Hindi Teacher' ను చదివి సులభముగా హిందీ నేర్చుకోవచ్చును ఖరీదు రూ 3/- పోస్టేజి అదనం 0-7-0

అర్డరు ఇంగ్లీషులో పంపవలెను

DEEN BROTHERS, ALIGARH-17

కుష్టు * బొల్లి

మా నూతన కేటలాగు ఉచితము

రెడ్డి అండ్ కో (రిజిష్టర్)

గోపాలపురం తూ గో జిల్లా తదుపరి పయా

కావలెను ఏజంట్లు కావలెను. మంచి కమిషన్ 18¾% 0.4.0 స్టాంపులు పంపిన శాంపిల్సు పంపబడును తాబ్రాసు అంటు 6 గజ సిల్కులు రూ 10.8.0 పోస్టేజి ఉచితం, అడ్వాన్సు 1.8.0 పంపవలెను

ఇండియన్ స్టోర్సు టాన్ (హైదరాబాద్)

జమీన్‌రైతు-నెల్లూరు

ఈ వారం ఎడిషను ఉద్యోగారం 12 తేదీగాక, 15 తేదీ స్వాతంత్ర్యదిన సంచికగా వెలువడు ఉంది ఈ మార్పును మా పాఠకులు గమనింప కోరుతాము మేనేజింగ్ ఎడిటర్.

వేలము నోటీసు

కాకినాడ తాలూకా గొల్లలమామిడాడ కాపురస్తులు శర్రి గవరయ్య, రామమూర్తిగార్ల వగైరాల తాలూకు రంగాపురం, కింగంపల్లి, నల్లమిల్లి అనూరు గ్రామములోని యీ దిగువ వివరించిన డి. యస్ మెర్క భూములన్నీ, భీడులు, వారి అప్పులక్కు పరుమించబడిన ట్రస్టీలవల్ల ది 21.8.49 సం॥ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు గొల్లలమామిడాడ గ్రామంలో శర్రి గవరయ్యగారి దైవమిల్లువద్ద విడివిడిగా ల్లాలువారీ వేలపు షరతులకు లోబడి బహిరంగముగా వేలం వేయబడును. వరదు భూములు పాడుకొనదలచినవారు అక్కడ హాజరై పాడుకోవచ్చును యితర విషయములు ట్రస్టీల ఆఫీసులోగాని, లీగల్ అడ్వయిజర్‌గారి వద్దగాని ఎల్లప్పుడు తెలుసుకోవచ్చును.

కాకినాడ, 1.8.49 } శర్రి వెంకటరెడ్డినాడు. బచ్చు వెంకటచలంగారు ట్రస్టీలు

లీగల్ అడ్వయిజరు

దర్భా సూర్యనారాయణ బి. ఏ., బి యల్. వకీలు, కాకినాడ.

ఏలూరు పౌరులకు ఇతోధిక నీటి సరఫరా

ప్రభుత్వానికి మునిసిపల్ కౌన్సిల్ అభ్యర్థన

ఏలూరు, ఆగస్టు 8—

నిన్న సాయంకాలం జరిగిన ఏలూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో ఏలూరు పట్టణానికి గొప్పత పరిస్థితులనుబట్టి 250 ఇళ్ళకు నీరివ్వబడు. 100 పీరి పంపులు ఏర్పాటు చెయ్యడం అత్యవసరం గనుక వెంటనే ప్రభుత్వం వాటిని మంజూరు చెయ్యవలసిందిగా చైర్మన్ శ్రీ శిర్ల బ్రహ్మయ్యగారు వ్రాసిన మసాయిదాను ఆమోదించారు.

ఈ సందర్భంలో ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్ళడానికి శ్రీయుతులు యస్. బ్రహ్మయ్య, కె. అప్పలస్వామి, కట్టా సుబ్బారావు, కందుల రాధాకృష్ణమూర్తి, ఈవర పెంకయ్య పంతులు, శ్రీమతి చుండూరి రత్నమ్మగార్లతో ఒక ఉపసంఘాన్ని నియమించడానికి నిర్ణయించారు.

సమావేశానికి ముందు క్రొత్తగా మునిసిపల్ కౌన్సిలర్లుగా ఎన్నుకోబడ్డ శ్రీ అల్లు కృష్ణయ్యగారు ప్రమాణస్వీకారం చేశారు

శ్రీ శిర్ల బ్రహ్మయ్యగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

తూర్పు గోదావరిజిల్లా రాజకీయబాధితుల మహాసభ, ఆగస్టు 14 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు, రాజమహేంద్రవరం వీరేశలింగం పురమందిరంలో జరుగుతుంది దీనినే ఆహ్వానంగా భావించి తూర్పుగోదావరి జిల్లా రాజకీయబాధితులందరు తప్పక హాజరుకావలసిందిగా తూర్పుగోదావరి రాజకీయబాధితుల సంఘాధ్యక్షులు శ్రీ పాలకోడేటి వార్త్యబ్రకాశరావుగారు కోరుచున్నారు

శాసనసభ

శిస్తు తగ్గింపు చట్టం

ఆర్యా,

శిస్తు తగ్గింపు చట్టంలో 1936 ఫసలీనుండి బాకీపున్న శిస్తులు నూటికి 75 వంతున చెల్లించినచో అంతకు పూర్వపు ఫసలీల బాకీపున్న శిస్తులరద్దు గావించబడునని కాంగ్రెసుప్రభుత్వం ప్రకటించింది. అసుపు వసుదంపేట ఎస్టేటు రైతులు ఆ ప్రకారం ట్రస్టీకి శిస్తులు చెల్లించబోతే ఆయన నిరాకరించారు మునిమ్యూడుచేస్తే వారన్ చేతులు మైగా రద్దుచెయ్యబడుట పనుకొన్న పాత బాకీలతో కలిపి దావాలు వేశారు.

దిటాన్నిబట్టి అమలుజరిపే రైతులకు కొత్తగా నొక్క ముఖ్యోదేశ్యం ప్రభుత్వానికి వున్నది దావాలువేసే అధికారం ట్రస్టీకి ప్రభుత్వం ఇవ్వడం పరిగాదని తోస్తున్నది. చైదట్టం నమూతులోనికి వచ్చేవరకు ఎస్టేటుదారులందు దావాలువేసే హక్కును ప్రభుత్వం తొలగించి బిల్లు సరిగా అమలుజరుపవలసిందిగా కోరుచున్నాను.

వాకలపూడి, ఆత్మకూరు తాలూకా, నెల్లూరుజిల్లా 1-8-49 } ఇట్లు, కే కొండయ్య.

ఆంధ్రపత్రిక

1949 అగస్టు 10, బుధవారం

"బూచి"

జమీందారులవద్దనుంచి జమీందారీలను ఊడదెరికితే, వారిలో చెప్పుమంది కమ్యూనిస్టులలో చేరిపోవచ్చునని యు పి జమీందారుల యూనియన్ కార్యదర్శి కున్వర్ ఎర్ జగదీశ్ సింగ్ బెదిరిస్తున్నారు

జమీందారులలో కొందరు కమ్యూనిస్టులతో చేరడం సంగతి ఏమైనా, ఇట్టి ప్రకటన చేయడంద్వారా ఉన్మాదులతో ఎర్ జగదీశ్ చేయుచున్న దుసడం నిర్వివాదం

ఇక్కడ మరొక మాటకూడా చెప్పాలి జమీందారులు కమ్యూనిస్టులతో చేరి, జాతీయకీపన విధ్వంసన ప్రయత్నాన్ని చేస్తే, ఆ సవాల్‌ను ఎదుర్కొనడానికి భారత ప్రభుత్వమేమి, ప్రజలేమి సంసిద్ధులే.

అయితే, జమీందారులు కమ్యూనిస్టులతో చేరడం ఎంత కల్లో, వీరిని వారు చేర్చుకోవడంకూడా అంత కల్ల.

ఇండియన్ కమ్యూనిస్టులు ఎంతటి విద్రోహ విధానాలను అనుసరించినా, జమీందారులను పార్టీలో చేర్చుకుని, జమీందారీలను నిలబెట్టడానికి సమ్మతిస్తారని మేము అనుకోము

ఇదివరలో రాయివేసిన ప్రకటనలను గౌరవించి, జమీందారులను ఉదారంగా—మహోదారంగా అనడమే ఎక్కువ—నష్టపరిహారమివ్వడానికి కాంగ్రెస్ సంసిద్ధ మౌతున్నది కాని, కమ్యూనిస్టులు అధికారంలోకివస్తే, జమీందారులకు మిగిలేది భిక్షాటనమే.

ఎర్ జగదీశ్ "లవుగో: బూచి" అనవచ్చు కాని, బెదిరేవా రెవ్వరు లేరు

1 వ పేజీ తరువాయి

ఇండియా: ఇండొనీసియా

మైన సంపూర్ణ రాజ్యాధికార ప్రదానాన్ని స్వీకరించవలసిన విధానంపై కూడా సమస్తవర్గాల ఇండొనీసియన్లు ఏకాభిప్రాయులై వున్నారు గత ప్రపంచ యుద్ధంలో జపానీసు ఏనాడు ఇండొనీసియాను ఆక్రమించుకొన్నారో ఆనాడే అక్కడ డచ్‌వారి గత ప్రాభవం పూర్తిగా నశించింది జపానీసు ఆ కటుభాషాలాన్ని వినియోగించుకుని ఇండొనీసియాలో సర్వ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొనడానికి మూవలను మేము వెన్నదులను చేశాము విద్యుల యుద్ధంలో జపానీస్ ఓడిపోవగానే 1945 అగస్టు 17 వ తేదీని సర్వస్వతంత్రమైన ఇండొనీసియన్ రిపబ్లిక్‌ను స్థాపించుకొన్నట్లు మేము ప్రకటించాము గత నాలుగు సంవత్సరాలుగా డచ్‌వారితో మేము సాగిస్తున్న సంగ్రామం ఫలితంగా — ఇంకా డచ్‌వారు రెండు సార్లు ఇండొనీసియా మీద సైనిక చర్యలను జరిపినా టికి ఫలితంగా ... విర్విఘ్నంపై ... ప్రకార ప్రదానమే ఇండొనీసియా ... మది స్పష్టమైంది

"కనుక, ఆదరికాం ... యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనీసియా రిపబ్లిక్ ... సర్వ స్వాతంత్ర్యం సిద్ధించగలదని ఆశిస్తున్నాము.

"అంతర్జాతీయ శాంతి ఎదిరిపేశకు హృదయపూర్వకంగా దోహదం చెయ్యాలని ఇండొనీసియా ప్రజ ఆంగాగా వాం ... సోదర రాజ్యమైన ఇండియాతో ... ఈ మహత్తర దాశ్యకవు ... ఇండొనీసియా సంకల్పించుకొన్నది."

రౌండ్ టేబుల్ సభను హేగ్‌లో కంటె ఇండొనీసియాలోనే జరిపించడం మంచిది కాదా అని ప్రశ్నించగా సభ ఎక్కడ జరగాలనేది ప్రధాన విషయం కాదనీ, ఇండొనీసియాకు నిర్నిబంధంగా సంపూర్ణ రాజ్యాధికార ప్రదానం జరగడమే ముఖ్యమనీ డాక్టర్ హాటా వివరించారు.

డాక్టర్ హాటా ఇంకా యిలా అన్నారు:

డచ్‌వారి ఆటలు సాగలేదు

"రెండుసార్లు సైనికదర్య జరిపివేసి ద్వారా నేమి కీలుబొమ్మ సంస్థానాలను, ప్రభుత్వాలను స్థాపించడం ద్వారానేమి ఇండొనీసియా స్వాతంత్ర్యోద్యమాన్ని అణచి వేయడానికి డచ్‌వారు ప్రబలంగా ప్రయత్నించారు. కాని, ఇండొనీసియన్ ప్రజల స్థిరసంకల్పంవల్ల డచ్‌వారి ఆటలేమీ సాగలేదు

"ప్రస్తుతం ఇండొనీసియాలో వ్యవహిరిపాలనాది కారం వున్నట్టు చెప్పబడే సంస్థానాలు 15 వరకు గలవు.' ఈ సంస్థానాలన్నీ కూడా నేడు రిపబ్లిక్ ఆదర్శాన్ని, సర్వేశ సంపూర్ణ రాజ్యాధికార ప్రదానాదర్శాన్ని ఆమోదిస్తున్నవి. ఇండొనీసియా ఫెడరల్ రాజ్యంగా రూపొందవలసి వున్నమాట నిజమే అయితే ఈ ఫెడరల్ రాజ్యం ఒకేజాతి, ఒకే భాష అనే ప్రాతిపదికపై రూపొందించబడుతుంది.

భావిప్రభుత్వ విధానం

"మా రాజ్యాంగ విధానం ఇంకా రూపొందించబడవలసివుంది. భావి ఇండొనీసియన్ యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెంట్ సర్వాధికారిగా వుండే రిపబ్లిక్‌గా వుండాలని మాత్రంతో అన్ని వర్గాలవారు అంగీకరించారు, ఇండొనీసియాను ప్రెసిడెంట్ అధికారం క్రింద మంత్రివర్గం పరిపాలిస్తుంది. ప్రస్తుతంవున్న రిపబ్లికన్ సైన్యాన్ని ఆధారంగా చేసుకొనే భావి ఇండొనీసియా సైన్యం స్థాపించబడాలని కూడా మేమందరం అంగీకరించిన విషయమే."

అంతట పండిట్ నెహ్రూ లేవి "ప్రస్తుతం ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు ఒక రాజ్యాంగ పరిషత్తును ఏర్పరచుకొని, దీర్ఘదర్శంతో తాపీగా రాజ్యాంగ విధానాన్ని రూపొందించుకొనే టంత తీరిక లేదన్న సంగతి మనం జ్ఞప్తియుంచుకోవలసివున్నది"

కమ్యూనిస్టుల వైఖరి

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ డాక్టర్ హాటా ఇలా అన్నారు:

"అదివో ఇండొనీసియాలో కమ్యూనిస్టులు రిపబ్లికన్ జాతీయవాదులతో కలిసి డచ్‌వారితో పోరాడారు కాని, ఆటుపిమ్మట 1947 సంవత్సరంలో వారు తమవైఖరిని మార్చుకొన్నారు వారలు ఇండొనీసియా తూర్పు కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారం కా జొచ్చింది వారు ఇండొనీసియన్ సైన్యంలో కొంతభాగాన్ని తమ అదుపు ఆజ్ఞలలోనికి తెచ్చుకోగలిగారుకూడా

"గత సంవత్సరం సెప్టెంబరులో వారు ప్రభుత్వాధికారాన్ని హస్తగతం గావించుకోవడానికి విప్లవం బయలుదేరదీశారుకూడా అయితే, ఆ విప్లవాన్ని మా రిపబ్లికన్ సైన్యాలు అణచివేశాయి. అంతటినుంచి ఇండొనీసియాలో చెప్పుకొనదగినంత ప్రబలంగా కమ్యూనిస్టు ఉద్యమం సాగడంలేదు

'ప్రజల ఆర్థిక జీవనాన్ని ఎంత్ర ప్రీకరంగా చేసినదాకు కమ్యూనిస్టు ఉద్యమానికి తావుండదు.

"ఇండొనీసియా స్వాతంత్ర్యోద్యమానికి తోటకూడా అనేక విధాల తోడ్పడ్డారు

ఇండొనీసియన్లు మతపక్షపాతం లేని రాజ్యాన్ని స్థాపించదల్చుకున్నారా? అని ప్రశ్నించగా డాక్టర్ హాటా, 'ప్రజాస్వామిక రాజ్యం స్థాపించుకోవాలని వాంఛిస్తున్నాము"ని సమాధానం చెప్పారు. (సభ్యుల హర్షధ్వానాలు)

వచ్చే మిత్రరాజ్య సమితి సమావేశంలో ఇండియా ఇండొనీసియా తరఫున వాదించాలని కోరుతున్నారా? అని మరొక ఎడిటరు ప్రశ్నించగా, "ఆవిషయం అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయించ బడవలసి వుంటుందని డాక్టర్ హాటా జవాబిచ్చారు

ఇండియా ప్రజారోగ్య శాఖామంత్రి రాజకుమారి అమృత్‌కౌర్ డాక్టర్ హాటాకు ధన్యవాదాలర్పిస్తూ, "డాక్టర్ హాటాను" ఇండొనీసియా స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న ఇతర ప్రముఖులను నేను అభినందిస్తున్నాను, ఇండియా సంపూర్ణంగా అభ్యుదయాన్నే వాంఛిస్తుంది"ని తెలియజేసింది

పండిట్ నెహ్రూతో డాక్టర్ హాటా సంభాషణలు

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

ఇండొనీసియన్ ప్రధాని డాక్టర్ హాటా నేడు పండిట్ నెహ్రూను రెండుసార్లు కలుసుకొని ఆయనతో అంతరంగిక సంభాషణలు జరిపారు. రేపు ఈ మున పండిట్ నెహ్రూను విదేశాంగశాఖ సెక్రటరీ-జనరల్ సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయిని కలుసుకుంటారు హేగ్ రౌండ్ టేబుల్ సభ ఉన్నందంగాగల అనేక విషయమైన సమస్యలను గురించి ఆయన వారితో చర్చించగలడని తెలుస్తున్నది.

డాక్టర్ హాటా నేటి ఉదయం రాజఘాట్‌కు వెళ్ళి అక్కడ గాంధీ మహాత్ముని సమాధిపై పుష్పహారం అర్పించారు మధ్యాహ్నం ఢిల్లీలో గల ఇండొనీసియన్లను కలుసుకొని వారికి ఇండొనీసియాలోని ప్రస్తుత పరిస్థితిని గురించి వివరించారు ఆటుపిమ్మట ఆయన, ప్రస్తుతం ఢిల్లీ వచ్చిన మధ్య ప్రాచ్య దేశాలలోని ఇండొనీసియన్ ప్రతినిధులను కూడా కలుసుకుని చర్చలు జరిపారు.

ఇండియాలోని ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వ ప్రతినిధి డాక్టర్ సోదర్సనో, ఆయన భార్య నేటి సాయంకాలం డాక్టర్ హాటా గౌరవార్థం విందుచేశారు. విందుకు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, వివిధ దేశాల రాయబారులు, ఇంకా అనేకమంది ప్రముఖులు హాజరైనారు.

డాక్టర్ హాటా రేపుమధ్యాహ్నం ఇక్కడ నుంచి బయలుదేరి కరాచీ మీదుగా హేగ్ వెళతారు.

1 వ పేజీ తరువాయి

ఉప్పు పన్నుకు అవకాశం

ఎక్సయిజ్ సామాన్లు ఈ శాఖపై ప్రవేశం గినా, అస్నాంటి ఎక్కువ మొత్తాలను గ్రాంటుగా వివ్వలని కోరారు.

న్యాయమైన ఆస్థాంచ రావలసిన ఆదాయంలో చాలాభాగం బెంగాల్‌రాష్ట్రానికి పెళ్ళిపోతున్నదన్న విషయాన్ని ఆయన ఎత్తి సంస్థా వివాదాలలో వినూచించారు

ఈ మాత్రంపై చర్చ సేపటి: వాయిదావడింది.

దక్షిణ హ్యూనాన్‌లోని చైనీస్ నేషనలిస్ట్ సేనలకు ముప్పు

కమ్యూనిస్ట్ బలాల విజృంభణ ఫలితం

క్యాంగ్సీ-హ్యూనాన్ రైలుమార్గం విచ్ఛేదన

హాంగ్‌కాంగ్, ఆగస్టు 9—

హ్యూనాన్ దక్షిణభాగంలోని చైనీస్ నేషనలిస్ట్ సైన్యాలన్నింటికి ప్రమాదం సంభవించదగు విధంగా మహోద్ధతితో ముందుకు విరుచుకుపడుతున్న కమ్యూనిస్టుబలాలు నేడు షావోయాంగ్ నగరంపై అతి తీవ్రమైన ముట్టడులు సాగిస్తున్నవి

షావోయాంగ్ హ్యూనాన్ రాజధాని చాంగ్షాకు దక్షిణంగా నూరుమైళ్ళ దూరంలో గల పెద్ద పట్టణం.

జనరల్ లిన్ పియావ్ నాయకత్వంలోని కమ్యూనిస్ట్ సేనలు — జనరల్ పాయిచుంగ్సీ క్రిందగల 2,00,000 మంది నేషనలిస్ట్ సైనికులు తిరోగమించడానికి వీలులేకుండా నేడు క్వాంగ్సీ రాష్ట్రం వైపుగా పురోగమించివచ్చి చైనీస్ వర్గాలు తెలుపుతున్నవి

హ్యూనాన్ — క్వాంగ్సీ రైలుమార్గంలో హెంగ్యాంగ్‌కు నైరుతిగా 30 మైళ్ళదూరంలోని హెన్ గ్రహోను ఎదుకొని హ్యూనాన్, క్వాంగ్సీ రైలుమార్గాన్ని అప్పుడే విచ్ఛేదించివేసినవని పరిశీలకులు అంటున్నారు

నేషనలిస్ట్ సైన్యం ఆధీనంలో మిగిలివున్న ఇతర ప్రాంతాలకు కూడా కమ్యూనిస్టులనుంచి నేడు ప్రమాదం ఏర్పడుతూవుంది.

పశ్చిమాన కమ్యూ రాష్ట్రంలోని ప్రధాన పట్టణం లేస్‌హూయ్ పతనంతో పశ్చిమ వాయువ్య ప్రాంతాల్లో నేషనలిస్ట్ రవాణామార్గాలు తెగిపోయాయి లేస్‌చావ్ వశపరచుకొన్న కమ్యూనిస్టులు ఇప్పుడు కమ్యూ రాజధాని లాంచౌ వైపు కూడా విజృంభిస్తున్నారు.

ఇంగ్‌పైపై కమ్యూనిస్టులు విజృంభించడం ద్వారా ముఖ్య కోస్తానగరం ఫూచౌ బయట ప్రపంచంతో సంబంధం లేకుండా పోతున్నది.

షావోయాంగ్ శివార్లలో సాగుతున్న పోరాటంలో జనరల్ లిన్‌పియావ్, నాయకత్వంలోని కమ్యూనిస్ట్ సైనికదళాలకు. దాంగా పతన పడయులలో ప్రధాన సేనలనుండి విడిపోయిన సెంకులు కూడా సాయపడుతున్నారు

షావోయాంగ్ పతనం కూడా తథ్యమేననీ పరిశీలకులు భావిస్తున్నారు

ఫార్మోజా విముక్తికి తిరుగుబాటు

హాంగ్‌కాంగ్, ఆగస్టు 8—

ఫార్మోజానుంచి చైనీస్ నేషనలిస్ట్ సైన్యాలను తరిమివేయడంకోసం హాంగ్‌కాంగ్‌లో ప్రధాన కార్యాలయం గల 13 తిరుగుబాటు ప్రత్యేకంగా ఒక సైన్యాన్ని ఏర్పాటుచేసుకోనున్నామని ప్రకటించినవి

చైనీస్ కమ్యూనిస్టులతోకూడా పార్మోజాలో అనుగు పెట్టనీ బలమ— ఈవి స్వతంత్రంగా ప్రకటిస్తామని ఇవి అన్నవి.

అయితే,నీటి బలం 500 మందిని మించివదని ఒక చైనీస్ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

పెరల్ నదిలో ఓడలపై కాల్పులు

నేషనలిస్టు ప్రభుత్వానికి ఓడ యజమానుల వినతి

హాంగ్‌కాంగ్, ఆగస్టు 8—

కాంటన్, హాంగ్‌కాంగ్‌ల మధ్యగల పెరల్ నదిలో గత 48 గంటలలో ఆయుక్సోడిల్లపై కాల్పులు జరిగినందున తమ ఓడల రక్షణకు గస్తీనావలను కూడా పంపించవలసిందిగా ఓడ యజమానులు నేషనలిస్టు ప్రభుత్వాన్ని కోరారు

ఈ కాల్పులంమూలంగా ఒక ప్రయాణీకుడు మరణించాడు, పలువురు గాయపడ్డారు

చైనా పతనానికి అమెరికా విదేశాంగ విధానమే కారణం

డాక్టర్ స్ట్రోదర్ ప్రకటన

బొంబాయి, ఆగస్టు 9—

చైనాలో 24 సంవత్సరాలపాటు గడిపి ఇటీవల తిరిగివచ్చిన డాక్టర్ ఇ. హెచ్. స్ట్రోదర్ అనే అమెరికన్ మిషనరీ నేడు ఒక ఇంటర్వ్యూలో చైనాపతనం 1946 వ సంవత్సరం ద్వితీయార్థ భాగంనుంచీ అమెరికా అనుసరించవలసిన క్రొత్త విదేశాంగ విధానంతోనే ప్రారంభమైన దన్నాడు

జపాన్ శరణాగతికి పిమ్మటనే— నేషనలిస్ట్ కమ్యూనిస్ట్ పక్షాలను ఐక్యపరచడానికి అమెరికా యత్నించిందని— ఇప్పుడు చైనాలో కమ్యూనిజమో, ప్రజాస్వామికమో పూర్తిగా నాశనం కావడం తప్పితే వేరుమార్గంలేదని డాక్టర్ స్ట్రోదర్ అన్నాడు.

చైనా పూర్తిగా కమ్యూనిజం క్రిందకు వస్తే తర్వాత ఎరిచాలూ ప్రభావం ఆగ్నేయ ఆసియా రాజ్యాలలో పోదగలదన్నాడు.

చైనాదరిస్థితి అమెరికాయొక్క తరఫుగానే క్రిందలేదని కమ్యూనిస్టులు ఎన్నడు దావనీస్‌తో యుద్ధం చేయ కొంతసేపైనా తమకు లభించిన అయుధాలను వారు వదలపయకోలూనా చీనాన్ని పూర్తిగా ఆక్రమించుకొనవగు సమయానికి వికీశిస్తు వచ్చారని ఆయన పేర్కొన్నాడు

ఎన్నపేలు లేకుండా కోటానుకోట్ల డాలర్లను చైనాకు ఇవ్వడం అమెరికావాళ్ళ అత్యంత కార్య మనకు సిరదిక్కాలా డాక్టర్ స్ట్రోదర్ అన్నాడు.

అతను మాగాంతంలో డాక్టర్ స్ట్రోదర్ అంతమన యుద్ధా అమెరికాకు తిరిగి వెళతారు.

వైట్ పేపర్ ప్రకటన ఇప్పట్లో అనుచితం

అమెరికా చర్యపై డాక్టర్ కూ విమర్శ

వాషింగ్టన్, ఆగస్టు 8—

"మా దేశం కమ్యూనిస్టుల దురాక్రమణను అరికట్టడంకోసం ప్రాణాలకు తెగించి పోరుతున్న సమయంలో యునైటెడ్ స్టేట్స్ 'వైట్ పేపర్' ప్రకటనను అతి అసాధారణమైన చర్యగా పేర్కొనక తప్పదని అమెరికాలోని చైనీస్ రాయబారి డాక్టర్ వెల్లింగ్టన్ కూ నేడు అన్నారు

"చైనాప్రభుత్వం ఇదివరలో ఎన్నితప్పులు చేసినప్పటికీ, ఒక విదేశం చెప్పుచేతలకు లోనైన కమ్యూనిస్టుల దురాక్రమణను ప్రతిఘటించడానికి నేషనలిస్ట్ ప్రభుత్వం హోరాహోరీని పోరుతున్నదు చెప్పకతీరదు

ఇతర దేశాల కమ్యూనిస్టులవలెనే-చైనీస్ కమ్యూనిస్టులు కూడా ఒక విదేశపు ఏజంట్లు మాత్రమే

కమ్యూనిజం ప్రతిఘటనకు అమెరికా తోడ్పాటు

వాషింగ్టన్, ఆగస్టు 8—

దూరప్రాచ్యంలో కమ్యూనిజం వ్యాప్తి నరికట్టడానికి అమెరికన్ ప్రభుత్వం గైకొనే చర్యలను మిస్టర్ అచిసన్ మూడుమార్గాలు ప్రాతిపదికగా ఆధేశిస్తాడని కార్యశాఖ ఉద్యోగులు సూచింపారు.

ఆ మూడు విధానాలు ఇవి: బర్మా, ఫ్రెంచి ఇండోచైనావంటి పరరాజ్యాలపై చైనీస్ కమ్యూనిస్టులు దురాక్రమణ జరిపితే ప్రతిఘటించడం.

చైనాలో కమ్యూనిజం దుర్బలం కావడానికి పరిపర రాజ్యాలలో రాజకీయ విధానాలను మార్పొందించడానికి కృషి చెయ్యడం.

కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని ఎదుర్కొంటే స్వాతంత్ర్యం సాధించదగు రహస్యోద్యమాలకు తోడ్పడడం.

హరిజన వసతిగృహాలకు ప్రారంభోత్సవం

రేలంగిలో

రేలంగి, ఆగస్టు 8—

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా రేలంగి గ్రామంలో హరిజన వసతి గృహానికి ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా కలెక్టర్ జనాబ్ షేక్ అహమ్మద్ సాహెబ్ బహద్దూర్ అధ్యక్షత వహించారు రేలంగి బోర్డు హైస్కూలు ఉపాధ్యాయులు, గ్రామంలోని ప్రముఖులు, విద్యార్థులు సభలో పాల్గొన్నారు. సభ జరగడానికి ముందు ఊరేగింపు జరిగింది

వసతిగృహం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి, శ్రీ కృష్ణారావుగారు నివేదికను చదివారు

జిల్లా కలెక్టర్ హరిజన వసతిగృహానికి ప్రారంభోత్సవం చేశారు

శ్రీ ముంత వెంకటరామయ్య, (హోటలు మాదరెం జెండెంటు)గారి అభినందనలతో సభ ముగిసింది

పెనుగొండలో

తణుకు తాలూకా పెనుగొండలో స్థాపించిన హరిజన వసతిగృహానికి ప్రారంభోత్సవ శ్రీ ఆవ్వారి లక్ష్మయ్య నాయుడు జమీందారు అధ్యక్షతను జరిగింది జిల్లా కలెక్టర్ జనాబ్ షేక్ అహమ్మద్ సాహెబ్ బహద్దూర్ సభకు అధ్యక్షత వహించారు, ప్రారంభానికి ముందు ఊరేగింపు జరిగింది స్థానిక హైస్కూలు ఉపాధ్యాయులు ప్రభుత్వోద్యోగులు సభలో పాల్గొన్నారు.

రాజమండ్రికి నాటక కళోద్ధరణ సంఘం ఆగమనం

రాజమండ్రి, ఆగస్టు 8—

మద్రాసు ప్రభుత్వ నాటక కళోద్ధరణ సంఘ సభ్యులు శ్రీయుతులు పుచ్చలపల్లి సుబ్బయ్య కుమారరాజా, పసల సూర్యచంద్రరావు, యస్ జె ఆదారిగార్లు ప్రస్తుతులు నిన్న యిక్కడికి వచ్చారు నాటక కళోద్ధరణకు ప్రభుత్వ మివ్వవలసిన ప్రోత్సాహాన్ని గురించి పెక్కుమంది కళాభిమానులతో సంప్రదించారు:

శ్రీయుతులు కమిడిపాటి కామేశ్వరరావు సూర్యాపురం అప్పారావు, టి వై ప్రసాద్, పైడిమర్రి లక్ష్మీనారాయణ, పైడి వెంకట్రావు ద్రోణంరాజు కామేశ్వరరావుగారు పంచెడ్డ పార్వతంగారు మొదలైనవారు కొండిపర తమకు తోచిన సలహాలిచ్చారు ప్రతి ముఖ్యపట్టణంలో ఒక నాటకరంగ స్థలం నిర్మించాలని వీరు అభిప్రాయం వెల్లడించారు.

ఆసియారాజ్యాల పరాధీనత్వం

'త్వరితగతిని సమాప్తం చెందుతున్నది'

మిత్రరాజ్యసమితిలో వాటి పలుకుబడి హెచ్చుతున్నదని ట్రిగ్వేలీ ప్రకటన

లేక్‌సక్సెస్, ఆగస్టు 8—

"ఆసియా రాజ్యాలు పరాధీనమై వుండేరోజులు, లేదా హీనస్థితిలో కలిగి వుండేరోజులు త్వరితగతిని సమాప్తమౌతున్నాయి" అని మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వేలీ నేడు ప్రకటించబడిన తన వార్షిక నివేదికలో పేర్కొన్నారు

దానిలో ఇంకా క్రింది విధంగా ఉదహరించబడింది:

"బ్రిటిష్ సామ్రాజ్యంలో ఇదివరలో పరాధీన దేశాలుగా వున్న ఇండియా, పాకిస్తాన్ బర్మా, లంకలు మిత్రరాజ్య సమితి స్థాపన పిమ్మట శాంతియుతంగా స్వాతంత్ర్యాన్ని సాధించాయి"

"ప్రపంచ సంస్కృతులలో కొన్ని అమోఘమైనవాటికి ఆసియా ప్రజలు వారసులు ప్రాచీన సంస్కృతుల ప్రాతిపదికపై వారు తమ నూతన ప్రపంచాలను సృష్టించుకుంటున్నారు

మిత్రరాజ్య సమితిలో ఆసియారాజ్యాల పలుకుబడి వృద్ధి అవుతున్నది వారి సాధన సంపదల అభివృద్ధి అయినట్లయితే వారి పలుకుబడి ఇప్పటికంటె ఎక్కువగా హెచ్చగలదు.

"ఇప్పుడు ఇజ్రాయెల్ మిత్రరాజ్య సమితిలో 59 వ సభ్యరాజ్యమయింది ఆసియాలోని మరొక నాలుగు రాజ్యాలు—మంగోలియన్ రిపబ్లిక్, లంక, నేపాల్, కొరియా —దరఖాస్తులు యిచ్చింది పడుతున్నాయి ప్రస్తుతం గల చిక్కులు తొలగగానే ఇండొనీసియాకూడా దరఖాస్తు పంపగలదని భావించవచ్చు.

"ఆఫ్రికా రాజ్యాల స్వాతంత్ర్యోద్యమం మందగమనంతో సాగుతున్నది వాటికో మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వం ప్రధాన పాత్ర వహించగలదు

"50 కోట్ల మందికిపైగా ప్రజలు గల దేశాలలో యుద్ధాలు రాకుండా చెయ్యడంద్వారా, లేదా యుద్ధాలు సమాప్తం చేయించడంద్వారా మిత్రరాజ్య సమితి ప్రపంచంలో పూర్వంకంటె ఎక్కువ శాంతి ఏర్పడడానికి తోడ్పడింది.

"యుద్ధం రాగలదనే భయం ఇదివరలోకంటె తగ్గింది ఈ సందర్భంలో బెర్లిన్ ప్రతిష్టంభనను తొలగించడం ఒకటిగా పేర్కొనదగింది

"బెర్లిన్ సమస్యగురించి మూడు అగ్రరాజ్యాలు నాలుగవ అగ్రరాజ్యంపై ఛద్రత సంఘానికి ఫిర్యాదుచేసినప్పుడు, దీనితో మిత్రరాజ్యసమితి విచ్ఛిన్నం కాగలదని చాలామంది ప్రజలు భయపడ్డారు తృతీయ ప్రపంచయుద్ధం రాగలదనికూడా ఆందోళన చెందారు.

కాని, ఉభయపక్షాలమధ్య సమాధానం సాధించడానికి ప్రయత్నాలు జరిగాయి తత్ఫలితంగా అగ్రరాజ్యాలమధ్య సంభాషణలు ప్రారంభమయాయి శాంతి ఒడంబడికలు పూర్తిగా జరగకముందే అగ్రరాజ్యాలు తమస్థానాలను బలపరచుకోడానికి పూనుకొనడం శోచనీయం

అగ్రరాజ్యాల మధ్య పేచీలు

"అగ్రరాజ్యాల మధ్య పేచీల ఫలితంగా, మిత్రరాజ్య సమితి నిర్ణయాలను అమలుజరగడానికి బలంగా దాని అధికారంక్రింద సాయుధ బలాల నిర్మాణం జరగలేదు.

'మిత్రరాజ్య సమితి నైతిక శక్తి పున్నా ఎరిడమూ పాలస్తీనా, కాశ్మీర్, ఇండొనీషియా వివాదాలు శాంతియుతంగా పరిష్కరించబడుతున్నాయి.

"పెద్దపెట్టున యుద్ధం లేకుండా ఇజ్రాయెల్ రాజ్యం స్థాపన చరిత్రలో మహత్తర సంఘటన

'కాశ్మీరులో యుద్ధ విరమణను మిత్రరాజ్య సమితి మధ్యవర్తిత్వ సంఘంవారు సాధించడం ద్వారా, ఇండియా, పాకిస్తాన్‌లలో 40 కోట్ల మందికి పోరు మకాటల్లోలం తప్పించబడింది

"కాన్‌స్టాంటినోపుల్‌లో పునాది వెయ్యబడిన మిత్రరాజ్యసమితి వివేకవంతమైన సంస్థ అని గత 12 నెలల దర్శిత నిరూపితమవుతున్నది

"అగ్రరాజ్యాలమధ్య వివాదాలను మిత్రరాజ్య సమితి పరిష్కరించలేకపోయింది కాని ఆ వివాదాలు పరిమితిలో వుంచబడ్డాయి అగ్రరాజ్యాల మధ్య ఇతోధిక సహకారాన్ని నెలకొల్పడానికి మార్గం చెయ్యబడింది"

యుద్ధాల విరమణకే కాకుండా, ఇంకా అనేకరంగాలలో అంతర్జాతీయ సహకార సాధనకు మిత్రరాజ్యసమితి చేస్తున్న కృషి అపూర్వమని కూడా ట్రిగ్వేలీ పేర్కొన్నారు

మద్యనిషేధ చట్టంకింద అరెస్టులు

కోవెలకుంట్లలో

కోవెలకుంట్ల, ఆగస్టు 8—

సంజామల పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ జనాబ్ అమీర్‌ఖాన్ తన సిబ్బందితో 25 వ తేదీనరాత్రి సమీపంలోని పాడిగాల సంకయందు 10 పెద్ద బిందెల (810 గ్యాలన్‌ల)సారాయిపూట 2 పీపాల సారాయి స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భమున ముసుగుపోయారు.ముగ్గురు మనిషులను అరెస్టు చెయ్యబడ్డారు.

నెల్లూరులో

నెల్లూరు, ఆగస్టు 8—

కోవూరు తాలూకా ఇనుమడూరు గ్రామంలో పోలీసులు నిన్న సాయంత్రం నాలుగు పెద్దసారాయి పీపాలు, సారాయి స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంలో ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది

మద్యనిషేధ కార్యక్రమం పోలీసులకు అప్పగింపబడినప్పటినుంచి, కోవూరు తాలూకాలో యింతవరకు 48 కేసులు పెట్టబడ్డాయని తెలుస్తున్నది.

చెన్నపురి

ఆంధ్ర విజ్ఞానసమితివారు పుస్తక భాండారం సహాయార్థమై ఆగస్టు 9 వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు వి. పి. హాలులో "ఠాకీ" అనే సాంఘిక నాటకాన్ని ప్రదర్శిస్తారు ఈ సందర్భంలో శ్రీ ఓ. పుల్లారెడ్డిగారు అధ్యక్షతవహిస్తారు

మద్రాసు హైకోర్టు జడ్జీలుగా నియమించబడిన జస్టిస్ పి. చంద్రారెడ్డి, జస్టిస్ డబ్ల్యు యస్ కృష్ణస్వామినాయుడు, జస్టిస్ బషీర్ అహమ్మద్ సయ్యద్‌ల గౌరవార్థమై సోమవారంనాడు తన యింట్లో అడ్వకేట్ జనరల్ శ్రీ కె రాజఅయ్యర్ విందుచేశారు ఈ విందుకు మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్, తదితర జడ్జీలు, అనేకమంది ప్లీడర్లు వచ్చారు.

గ్రామాల స్వయంపోషకత్వం

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారి వివరణ

(మన విలేఖరి)

ప్రొద్దుటూరు, ఆగస్టు 8—

నిన్న సాయంత్రం 3 గంటలకు దుప్పాటు గ్రామంలో గ్రామోద్ధరణ మహాసభ శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ రావుల మునిరెడ్డిగారు ఆహ్వాన సభికులకు ఏదుర్కవలచారు.

సభను ప్రారంభిస్తూ "గ్రామసేవ" పత్రికా సంపాదకులు శ్రీ వి. వీరబ్రహ్మంగారు క్రింది విధంగా తెలియజేశారు:

"గ్రామాలు పూర్వం శాంతి సౌభాగ్యాలతో తులతూగేవి ప్రజలు సఖ్యతతో నివసించేవారు. గ్రామాలకు కావలసిన సౌకర్యాలు సాధించుకొనేవారు. తగాదాలు ఏవైనావున్నా మొదలు సందాయతి ద్వారా పరిష్కరించుకొనేవారు.

"ఇప్పుడు గ్రామాలు కక్షలకు, అశాంతికి నిలయాలైనవి కక్షలవల్ల గ్రామాలు క్షీణిస్తున్నవి పందాయతీ ద్వారా ప్రజలు తమ తగాదాలను పరిష్కరించుకొను స్థితిలో లేరు గ్రామాలు బాగుపడాలంటే గ్రామసంఘాలు స్థాపించి కృషి చెయ్యాలి.

"గ్రామాభివృద్ధికై కావలసిన ద్రవ్యంలో కొంత ప్రజలు భరించడానికి పూనుకొన్నచో ప్రభుత్వం కూడా సాయపడగలదు. గ్రామాలలో గ్రంథాలయాలను స్థాపించి వాటిద్వారా విజ్ఞాన ప్రచారానికి వయోజన విద్యా ప్రదానానికి తోడ్పడాలి"

పిమ్మట అధ్యక్షులు తమ ఉపన్యాసంలో క్రింది విధంగా తెలియజేశారు:

"కాంగ్రెసు కార్యక్రమం రెండువిషయాలలో భారతభూమికి అప్రతిమానవ ఉపకారం చేసింది ఒకటి బ్రిటిష్ అధికారాన్ని దేశంనుండి పారదోలడం రెండు సంపూర్ణస్వాతంత్ర్యం సంపాదించిన నాటినుండి నేటివరకు అనేక క్లిష్టసమస్యలను ఎదుర్కొంటూ ప్రజలకు ప్రజాస్వామ్యాన్ని అప్పచెప్పడానికిగాను సమర్థతకలిగిన వ్యక్తులను దేసింది.

"అనతికాలంలో మీ చేతికివచ్చిన వోటును మీ గ్రామాలకు దేశానికి సేవచేసే నిర్మాణ కార్యవాదులకు యిచ్చి కాంగ్రెస్ ప్రతిష్టను నిలపాలి. రాజ్యమేలే వారిని నిర్ణయించే బాధ్యత మీమీద వున్నది కాబట్టి జరుగబోవు కీడునకు మీరే బాధ్యత వహించవలసివస్తుంది. మీలో ఎంతైనా యోగ్యత సంపాదించితే మీరే ప్రభుత్వాన్ని నడిపించే పదవులను అలంకరింపగలరు కాబట్టి సంగతి సందర్భాలు గట్టిగా ఆలోచించి పనిచేయండి.

"పట్టణంలోని పెట్టుబడిదార్లు గ్రామాలు ఏర్పాటుచేసే గ్రామాలలో వచ్చే ఆదాయంతో నగరాలను సౌఖ్యవంతంగా చేసుకుంటూ అన్ని భోగాలను అనుభవిస్తున్నారు దానిని అరికట్టాలంటే మహాత్ముడు తన నిర్మాణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు కనుకను గుండీవేసు కావి మీ నాటికి సంపాలిస్తూనే అని గ్రామాలను బాగుపరచుకోడానికి ప్రయత్నం చెయ్యకుండా పన్నరి లేదు. నగరవాసుల తమకు చెవనులకు అందవుటచే మనం నయిగాను పట్టణవాసులకు దాసానుదాసులై పోతున్నాము మనం కుడిచే కూడు, కట్టే గుడ్డ, మొదలగు సౌకర్యాలకంతటికి సాధ్యమైనంతవరకు యితరులపై ఆధారపడక మనయొక్క కౌశలాన్ని వుపయోగించుకొని స్వయం పోషకత్వాన్ని సంపాదించాలి తిప్పాక గ్రామాలు సౌభాగ్య వంతం కాగలవు. మనం తలయెత్తుకొని తిరుగగలం"

శ్రీ రావుల మునిరెడ్డిగారు గ్రామాభివృద్ధిని గురించి, కాంగ్రెసు వర్గంకు ఐకమత్యాన్ని పెంపొందించవలసిన ఆవశ్యకతను గురించి ప్రసంగించారు

పిమ్మట కొన్ని తీర్మానాలు చేయబడినవి

సభలు: సమావేశాలు

ఆంధ్రరాష్ట్ర ప్రాంతమిలోపాల్యాయ పరిషత్తు ప్రథమ మహాసభ ఈ నెల 19,20 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలులో మద్రాసు ప్రభుత్వ మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి అధ్యక్షతను జరుగుతుంది పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు (ఎం ఎల్ ఏ)గారు ఎభకు ప్రారంభోత్సవం చేస్తారు శ్రీ మాగంటి బాపినీడు (ఎం ఎల్ ఏ)గారు పతాకోత్సవం చేస్తారు ప్రతినిధి రుసుము రెండు రూపాయలు. తీర్మానాలు (ప్రతినిధుల జాబితా (రుసుముతో సహా) 16 వ తేదీలోగా తనకు పంపవలెను అందిగా శ్రీ తనుకు-సూర్యనారాయణ (కన్వీనర్, నాగూనారి వీధి 331/19 సర్కిల్ ఏది మచిలీపట్టణం) గారు తెలియజేస్తున్నారు ప్రతి పెంటలకు, ఇద్దరు చొప్పున, ప్రతి డిస్ట్రిక్టుకాను తాలూకా యూనియన్ నుండి ఇద్దరు ప్రతినిధుల చొప్పున పంపవలసిందిగా కోరుచున్నారు

• • •

గుంటూరుజిల్లా కాంగ్రెసు సమ్మర్శ, తాలూకా గ్రామ కాంగ్రెసు కార్యకర్తల అధివేశము సమావేశం ఈనెల 11 వ తేదీ ఉదయం 11 గంటలకు తెనాలిలోని రామానాథన్ హాలులో జరుగుతుంది.

ట్రూమన్ విదేశ సహాయం బిల్లు

అమెరికన్ సెనేటు ఆమోదం

వాషింగ్టన్, ఆగస్టు 8—

విదేశాలకు అమెరికా సైనిక సహాయం చెయ్యటానికై ప్రెసిడెంట్ ట్రూమన్ తయారుచేసిన 145 కోట్ల డాలర్ల ప్రణాళికనుంచి కొంతభాగాన్ని వాన్ కమ్యూనిస్టు చైనాకు ప్రత్యేకించడానికై 13 మంది సెనేటర్లు చేసిన ప్రయత్నాన్ని విదేశాంగ మంత్రి అచిసన్ నేడు ప్రతిఘటించారు

అట్లాంటిక్ ప్రణాళికలోని రాజ్యాలకు, కొన్ని ఇతర రాజ్యాలకు సైనిక సహాయం చెయ్యటానికి ఉద్దేశించబడిన ఈ ప్రణాళికపై చర్చలు జరుపుతున్న సెనేటులో ప్రశ్నలడిగినవారికి అచిసన్ క్రింది విధంగా సమాధానమిచ్చారు:

"చైనాకు, దూరప్రాచ్యానికి సైనిక సహాయానికై ధనాన్ని ప్రత్యేకంగా కేటాయించాలని కాంగ్రెస్‌ను కోరడంలో న్యాయంలేదు."

విదేశ సైనికసహాయం బిల్లుపై సాక్ష్యంతీసుకోటానికి జపాన్‌లోని సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ మెకార్థర్‌ను వెంటనే రప్పించాలని రిపబ్లికన్ సెనేటర్ విలియం నోలెండ్ వ్రాత మూలకంగా ఒక ప్రశ్న వ్రాసినందిన పిమ్మట అచిసన్ మౌనంగా ప్రకటించారు. నోలెండ్ ప్రశ్నకు ఏట్టి సమాధానం చెప్పలేదు.

ముందు సంవత్సరం జూన్ నెల వరకు యూరపియన్ రాజ్యాల పునరుద్ధరణ కార్యక్రమానికై 5,70,78,24,000 డాలర్ల విదేశసహాయం సెనేటు ఆమోదించారు.

బిల్లుకు అనుకూలంగా 68 మంది, ప్రతికూలంగా ఏడుగురు వోటుచేశారు. ఆక్రమిత రాజ్యాలలోని అమెరికన్ సైన్యాల ఖర్చులుకూడా దానిలో చేర్చబడ్డాయి.

రెండువారాల చర్చపిమ్మట ఈ బిల్లుపై తుది నిర్ణయం జరిగింది.

జూన్ వెలపరకు విదేశసహాయంబిల్లు మింజదికి ఇంకా సూటికి పదివంతులను ఆమోదించాలని ప్రతినిధుల సభవారు కోరుతున్నారు. అందువేత, ప్రతినిధుల సభవారు, సెనేటు సభవారు సమాధానపడడానికై జరగగల ఒక సభకు ఇప్పుడీ బిల్లు పంపబడగలదు.

పార్లమెంటులో ఏదేశమైనా తనసరిహద్దులను జాతీయం చేస్తే దానికి ఈ బిల్లుక్రింద చెయ్యబడుతున్న సహాయాన్ని నిల్పివెయ్యాలనే ఒక సవరణ ప్రతిపాదనను సెనేట్ సభవారు త్రోసివేశారు

ముఖ్యంగా బ్రిటన్, ఫ్రాన్సుల నుద్దేశించి సెనేటర్ కెమ్ పై ప్రతిపాదన చెయ్యడం జరిగింది

సెనేట్‌లో తీవ్ర వాగ్యుద్ధాలు

వాషింగ్టన్, ఆగస్టు 8—

మార్షల్ ప్రణాళికక్రింద ఆర్థిక సహాయాన్ని పొందుతున్న యూరోపియన్ దేశాలలో సోషలిస్టుల ప్రభుత్వాలకు అరికట్టడానికి ఉద్దేశించబడ్డ ఒక ప్రతిపాదనపై హోరాహోరిగా "యుద్ధం" జరుగుతూవుండగా, అమెరికన్ సెనేట్ సమావేశం వాయిదాపడింది.

ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రతిపాదించిన "విదేశ అమెరికా సహాయం బిల్లు"పై తీవ్ర వాదోపవాదాలు జరిగి ఓటింగ్ తీసుకోవడందాక వచ్చిన పిమ్మట, తన ప్రధాన పరిశ్రమలను జాతీయం చేసుకొంటే దేశాలకు మార్షల్ ప్రణాళిక ద్వారా అందజేయబడవలసిన సహాయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రతిపాదిస్తున్న సవరణపై ఓటింగ్ జరగాలని ఒక రిపబ్లికన్ సెనేటర్ కోరారు.

ఈ సవరణ ఆమోదించడానికి వీలులేదని అధ్యక్షుడు ప్రకటించారు. కాని, సెనేటర్ తిరిగి అప్పీలు చేశారు.

ఈ విషయాన్ని గురించి సోమవారంవరకు ఓటింగ్ తీసుకోబడదని తెలుస్తున్నది.

ఈ బిల్లుపై నేడు జరిగిన చర్చ ఫలితంగానే గ్రీసు, టర్కీలకు 450 లక్షల డాలర్ల సహాయం అందజేయడానికి, 99 కోట్ల డాలర్లు ఆస్ట్రియా, పశ్చిమ జర్మనీలలోని ఆక్రమిత సైన్యాల ఖర్చుల కోసం మంజూరుచేయడానికి, 15 కోట్ల డాలర్లు అప్పుచేయడానికి యూరోపియన్ ఆర్థిక సంస్థకు అధికారమివ్వడానికి, జర్మనీలోని ఆక్రమిత సైన్యాలు తమ అధికారాలను అమెరికా విదేశాంగ శాఖకు అప్పగించేటట్లు చూడడానికి, జర్మనీలోని యంత్రాలను విరగ్గొట్టే కార్యక్రమానికి సంబంధించి సంప్రతింపులను పునఃప్రారంభించడానికి యూరోపియన్ ఆర్థిక సంస్థకు అధికార మివ్వటానికి ఆమోదించబడింది.

బెల్జియన్ మంత్రివర్గ ప్రతిష్టంభన

నూతన ప్రభుత్వంలో చేరడానికి సోషలిస్టుల నిరాకరణ

బ్రస్సెల్స్, ఆగస్టు 8—

బెల్జియం నూతన ప్రధానిగా నియమించబడిన గాస్టన్ ఐస్కెన్స్ నేడు ప్రధాన రాజకీయ పక్షాలతో సమావేశం జరిపినప్పటికీ, మంత్రివర్గాన్ని నియమించలేకపోయారు

ఈ సమావేశంలో మూడున్నర గంటలసేపు చర్చలు జరిగాయి. సోషలిస్టులు మంత్రివర్గంలో చేరడానికి నిరాకరించారు.

రాజరికం పునస్థాపన సమస్యపై గత జూన్ ఎన్నికల విషయంలో ప్రతిష్టంభన ఏర్పడ్డ ఫలితంగా రాజీనామాయిచ్చిన స్పాక్ మంత్రివర్గం స్థానే ఎలాంటి ప్రభుత్వ నిర్మాణానికి ఇతడి ప్రయత్నాలు ఇంతవరకు ఫలించలేదు

స్పాక్ నాయకత్వాన ఇదివరలో సోషలిస్టు - కాథలిక్ మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటు చేసింది

... ఆగస్టు 8—

[illegible]

కమ్యూనిజం బారినుంచి ప్రాచ్య రాజ్యాలకు ప్రమాదం

సింగ్మన్ రీ, చాంగ్ కై-షేక్‌ల సంయుక్త ప్రకటన

సమష్టి చర్యల ద్వారా ప్రమాదం నిర్మూలించని పక్షంలో ఆసియాకు బానిసత్వం తప్పదని హెచ్చరిక

చిన్హాయ్, (దక్షిణ కొరియా) ఆగస్టు 8—

కమ్యూనిజంనుంచి ప్రపంచంలోని ఇతర రాజ్యాలకంటె దూర ప్రాచ్య రాజ్యాలకే ఇప్పుడు అధిక ప్రమాదం సన్నిహితమైనదని, జనరలిస్సిమో చాంగ్-కై-షేక్, దక్షిణ కొరియా అధ్యక్షుడు డాక్టర్ సింగ్మన్‌రీలు నేడు ఇక్కడ సంయుక్తంగా ప్రకటించారు

ఈ ఉపద్రవ నివారణకు ప్రత్యేకంగాను, సమష్టిగాను పోరాడవలసినదిగా దూరప్రాచ్య రాజ్యాలను హెచ్చరిస్తూ "మన ఐకమత్యంపైనే మన భద్రత ఆధారపడివుం"దని వీరు ఉద్ఘాటించారుకూడా

డాక్టర్ సింగ్మన్‌రీతోను, ఆయన మంత్రులతోను జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్, ఆయన సలహాదారులు రెండురోజులపాటు జరిపిన సంభాషణల పిమ్మటనే వీరు పూర్తి ప్రకటన వెలువడింది.

పసిఫిక్ కమ్యూనిస్టు వ్యతిరేక ఒడంబడికను చేసుకొనడానికిగాను ఫిలిప్పీన్సులోని బాగ్వియోలో వెన్వెంటనే ఒక సమావేశాన్ని ఏర్పాటు చెయ్యవలసినదిగా ఈ ప్రకటనలో వీరు ప్రెసిడెంట్ ఎల్పిడో క్విరినోను కోరారు

జనరలిస్సిమో చాంగ్ కై-షేక్ నేడే విమానంలో ఎక్కడికో వెళ్ళిపోతున్నారని ఒక దక్షిణ కొరియన్ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

చాంగ్‌కై-షేక్ ఫార్మోజాకే తిరిగి వెళుతున్నారని సియోల్‌లోని ఒక విశ్వసనీయ వర్గం వారు అన్నారు

ఈ సంయుక్త ప్రకటనను పత్రికా ప్రతినిధులకు జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ స్వయంగా ఇస్తూ ఈ విధంగా అన్నారు:

మానవ, జాతీయ స్వాతంత్ర్యాలకు విరుద్ధమైన అంతర్జాతీయ కమ్యూనిజం ప్రమాదాన్ని నిర్మూలించవలసిన అవసరాన్ని మేము ఉభయులము గుర్తించినాము ఈ ప్రమాద నివారణకు దూరప్రాచ్యరాజ్యాలు విడివిడిగను, సమష్టిగానుకూడా పోరాడాలి."

"ప్రపంచంలోని ఇతర రాజ్యాలకంటె మొత్తంమీద పసిఫిక్ రాజ్యాలు-ముఖ్యంగా దూరప్రాచ్యరాజ్యాలు మాత్రమే ఈనాడు అంతర్జాతీయ కమ్యూనిజం ప్రమాదాన్ని అధికంగా ఎదుర్కొంటున్నవని మేము గట్టిగా నమ్ముతున్నాము."

డాక్టర్ రీ చాంగ్‌కై-షేక్‌ల సంయుక్త ప్రకటన ఇంకా ఈ విధంగా తెలుపుతున్నది:

"ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకంటె ముఖ్యంగా ఈ ప్రాంతపు రాజ్యాలే సమైక్యంగాను సమష్టిగాను చర్యతీసుకోవలసిన ఆవశ్యకతను మేము ఉభయులము భావిస్తున్నాము

ఆసియా పారతంత్ర్య శృంఖలాబద్ధమై పోయే పక్షంలో ప్రపంచం స్వతంత్రంగా వుండజాలదని, మానవజాతిలో సగం బానిసత్వంలో క్రుంగిపోగా, మిగిలిన సగం స్వతంత్రంగా మనజాలదని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము.

"ఈ సైనికయాత్రలో బాగ్వియోలో జూలై 4 వ తేదీన చాంగ్‌కై-షేక్ ప్రెసిడెంట్ క్విరినోల సంయుక్త ప్రకటనలో సూచించబడిన విధంగా పసిఫిక్ యూనియన్ సంస్థాపన ప్రతిపాదనపై మేము పూర్తిగా ఒడంబడికకు వచ్చాం.

"పసిఫిక్ యూనియన్ నిర్మాణం విషయమై అవసరమైన సమస్త చర్యలను ప్రెసిడెంట్ క్విరినో (ఫిలిప్పీన్సు) తీసుకోవలెనని ఒప్పుకొన్నాము. ఈ కారణమునుండే—పసిఫిక్ ఒడంబడికను రూపొందించదగు మార్గాలను నిర్ణయించడం కోసం త్వరలోనే బాగ్వియోలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చెయ్యవలసినదిగా ఆయనను కోరుతున్నాము"

మెకార్థర్ సేనానితో సంప్రతింపులు

టోకియోకు జనరల్ చెన్ ప్రయాణం

చైనీస్ నేషనలిస్టు ప్రముఖులలో ఒకరైన జనరల్ చెన్ నేడు ఇక్కడ ఒక ప్రకటన చేస్తూ, కమ్యూనిజానికి వ్యతిరేకంగా పసిఫిక్ ఒడంబడికను చేసుకొనడం విషయమై మెకార్థర్ సేనానితో సమాలోచించడానికిగాను తాను ఉత్తరవారంలోనే ఫార్మోజానుంచి టోకియో బయలుదేరి వెళుతున్నానని అన్నారు.

పసిఫిక్ యూనియన్ సర్వవిధాల సంభవమనే తాను విశ్వసిస్తున్నానన్నారు.

ఇదివరలో నేషనలిస్టు ప్రభుత్వ ఉపప్రధానిగాను, కొమింటాంగ్ పార్టీ సెక్రటరీ జనరల్‌గాను పనిచేసిన జనరల్ చెన్ తాను చైనీస్ ప్రజల విదేశ సంబంధాల సంచాలకుని హోదాలో ఈ ప్రయాణం చేస్తున్నానని జపాన్‌కు వెళ్ళడానికి ముందు తాను తైపేలో చాంగ్‌కై-షేక్‌ను కలుసుకొంటానని ఆయన అన్నారు.

హాంగ్‌కాంగ్ రక్షణకు కాకలు తీరిన యోధులు

సింగపూర్, ఆగస్టు 7—

దక్షిణ చైనా సరిహద్దుపై 5,00,000 మంది కమ్యూనిస్టు సైనికులు ఒకచోట విరుచుకు పడుతూవున్న సమయంలో, బ్రిటన్ హాంగ్‌కాంగ్ రంగానికి గతయుద్ధంలో గాలిపోయినా యుద్ధవీరులైన అద్వితీయ సామర్థ్యంగల యోధానుయోధులను గొనివచ్చి తన కాలనీని బలపరుచుకొంటున్నదని బ్రిటిష్ యాజమాన్యంలోని 'సండే న్యూస్' పత్రిక నేడు ప్రకటించింది

నేటి ఉదయం ద్వితీయ ... 2,000 మంది ... ఓడ సింగపూరులో ఆగింది.

సంపూర్ణ శాంతి అనర్థదాయకం?

ఆక్స్‌ఫర్డ్, ఆగస్టు 7—

బ్రిటిష్ ఆహార, వ్యవసాయశాఖ మాజీ ప్రధానాధికారి లార్డ్ బోయిడ్ ఆర్ క్రింది విధంగా అన్నారు:

"ప్రపంచంలోని అగ్రరాజ్యాలు తమ ఆదాయాలలో మూడవ వంతును పైగా యుద్ధప్రయత్నాలకై వినియోగించకపోతే నిరుద్యోగ సమస్య ఇప్పటికంటె తీవ్రస్వరూపం దాల్చి వుండేది

"మహాద్భుత సంఘటన ఏదైన జరిగి ప్రపంచంలో సంపూర్ణశాంతి నెలకొనడంవల్ల సైన్యాలనుంచి, ఆయుధ కర్మాగారాలనుంచి అందరూ పంపివెయ్యబడినట్టయితే, ప్రపంచ ఆర్థికవ్యవస్థ విచ్ఛిన్నం కాగలదు"

1951 సంవత్సరం నాటికి ... ఆహార విషయంలో స్వయంపోషకం కాగలదని ఇండియా ప్రభుత్వానికి కార్మిక నాయకులు హామి ఇచ్చినట్టుగా తెలుస్తున్నది

యూరోపియన్ పార్లమెంటు అవతరణ: మూడున్నర గంటలసేపు మంత్రివర్గం సమావేశం

సభ్యత్వాన్ని స్వీకరించవలసిందిగా టర్కీ, గ్రీస్, ఐస్లెండ్ రాజ్యాలకు కూడా ఆహ్వానాలు

స్ట్రాస్‌బర్గ్, ఆగస్టు 8—

ప్రపంచ పార్లమెంటు సంస్థాపనకై ప్రథమ ప్రయత్నంగా ఏర్పడ్డ యూరప్ కౌన్సిలు నేటి మధ్యాహ్నం అవతరించింది. దానిలో సభ్యత్వం గల పది యూరపురాజ్యాల విదేశ మంత్రులు నేడు మొదటిసారి "మంత్రివర్గ సమావేశం" జరిపారు.

యుద్ధంలో విధ్వంసమైన ఈ మధ్యయుగపు నగరంలో పతాకాలతో అలంకరించబడిన సిటీ హాలులో "మంత్రివర్గం" సమావేశమైంది, యూనియన్ కౌన్సిలుకు చెందిన సమస్యలను చర్చించే "సలహాసంఘం" వారు ముందు నెలలో జరపవలసిన చర్చలను గురించి మంత్రివర్గం వారు యోచిస్తారు.

యూనియన్ కౌన్సిలులో చేరవలసిందని టర్కీ, ఐస్లెండు, గ్రీస్‌లకు మంత్రివర్గంవారు ఆహ్వానాలను పంపారు ఇవి మూడు కూడా చేరినట్లయితే యూనియన్ కౌన్సిలులోని రాజ్యాలు పదమూడు కాగలవు. వీటి అన్నింటి ప్రతినిధులు 104 మంది వుండగలరు. యూనియన్ కౌన్సిలులో కమ్యూనిస్టు పార్టీలకు ప్రాతినిధ్యం యివ్వబడదు

నేడు మంత్రివర్గం వారు మూడున్నర గంటలసేపు చర్చలు జరిపినపిమ్మట గ్రీస్, టర్కీ, ఐస్లెండ్‌లకు ఆహ్వానాలు పంపబడ్డాయి

సలహా సంఘంలో టర్కీకి ఎనమండుగురు గ్రీసుకు ఆరుగురు, ఐస్లెండుకు ముగ్గురు ప్రతినిధులు వుండగలరు.

గ్రీస్, టర్కీలు వెంటనే తమసమ్మతిని పంపవలసిందనీ, అందువల్ల ఆ దేశాల ప్రతినిధులు రేపటినుంచే కౌన్సిల్‌లో చేరగలరని వాటికి తెల్పబడింది.

యూరప్ కౌన్సిలులో చేరగలనని ఐస్లెండ్ వెంటనే తనసమ్మతిని తెల్పజాలదు ఎందుకంటే, దాని రాజ్యాంగచట్టం విధిస్తున్న ఆటంకాలవల్ల ఐస్లెండ్ వెంటనే చర్యతీసుకొనజాలదు.

అమెరికాలో భారత స్వాతంత్ర్య దినోత్సవం

ఇండియన్ వర్గాలచే సన్నాహం

న్యూయార్క్, ఆగస్టు 8—

ఇండియా స్వాతంత్ర్య దినోత్సవం కొంది రోజులలో రానున్నందున ఇక్కడి ఇండియన్ వర్గాలు మామూలుకంటె ఎక్కువ ఉత్సాహపూరితులయారని న్యూయార్క్‌లోని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాసున్నారు.

ఆగస్టు 15 వ తేదీన ఇండియా ద్వితీయ స్వాతంత్ర్య దినోత్సవం జరపడానికి చురుకుగా సన్నాహాలు చేస్తున్నారు

ఆగస్టు 15 వ తేదీన భారతీయులు ఇండియన్ రాయబారి కార్యాలయం ముందు సమావేశం కాగలరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ భారత జాతీయపతాకారోహణ జరపగలరు "జనగణమన" గీతంతో ప్రార్థన జరుపబడుతుంది.

సాయంత్రం రాయబారి కార్యాలయంలో, విదేశాల రాయబారులకు, అమెరికన్ విదేశాంగశాఖ కార్యాలయం ఉద్యోగులకు అమెరికన్ కాంగ్రెస్ నాయకులకు విందు యివ్వబడగలదు

న్యూయార్క్‌లో భారత స్వాతంత్ర్య దినోత్సవం ఇండియా కన్సల్ జనరల్ ఆర్. కె. నెహ్రూ జరపబడగలదు.

స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరు కావలసిందని విదేశాల కన్సల్‌లకు, మిత్రరాజ్యసమితి ప్రతినిధులకు, న్యూయార్క్ మేయరు ఓడయర్, న్యూయార్కు ప్రముఖ వాణిజ్యవేత్తలకు ఆహ్వానాలు పంపబడ్డాయి

అమెరికాలోని ఇండియా లీగ్ యాజమాన్యాన రేడియో స్టేషన్లద్వారా బ్రాడ్‌కాస్ట్ ప్రసంగాలు చెయ్యబడగలవు, రెండు సంవత్సరాలు అనుభవించిన స్వాతంత్ర్యం" గురించి రేడియోలలో ఎమాన్యుయెల్ సెల్లర్, డాక్టర్ జాన్ హైన్స్ హోమ్స్, ఎడ్గార్ స్నో, ఇండియా లీగ్ అధ్యక్షుడు జె. జె. సింగ్ మున్నగువారు బ్రాడ్‌కాస్ట్ చెయ్యగలరు.

ప్రపంచ సాధన సంపదల సద్వినియోగం గురించి సమావేశం జరపగల మిత్రరాజ్యసమితి శాస్త్ర పరిశోధన సంఘసభ్యులైన భారతీయులు కొందరు స్వాతంత్ర్యదినోత్సవంనాటికి ఇక్కడకు రాగలరు

ఇండియా ప్రభుత్వం పరిశ్రమలశాఖ డైరెక్టర్ జనరల్ జే. సి. ఘోష్ నేడిక్కడకు వచ్చారు సర్ శాంతిస్వరూప్ భట్నాగర్ నాయకత్వాన వస్తున్న ఇతర శాస్త్రవేత్తలు ముందువారంలో ఇక్కడికి రాగలరు

సర్ సి. వి. రామన్ ఇక్కడే వున్నారు.

ఇది యిలావుండగా, అక్టోబరులో రానున్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పర్యటన సందర్భంగా కూడా విందులను తయారుచేసుకోడానికి ఇండియన్ వర్గాలవారు హడావిడిగా వున్నారు.

పండిట్ నెహ్రూకు యివ్వబడగల స్వాగతోత్సవంలో పాల్గొనాలని అనేక భారతీయసంస్థలు కుతూహలపడుతున్నాయి

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ అమెరికా వచ్చినప్పుడు బాస్టన్‌లోని హార్వర్డ్ యూనివర్సిటీ, న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటీ, మెసాచుసెట్స్ యూనివర్సిటీలు ఆయనకు గౌరవపదవులు ఇవ్వగలవని తెలుస్తున్నది.

ఢిల్లీ, ఆగస్టు 8—

కాశ్మీరునుంచి తూర్పుపంజాబు మైదాన ప్రాంతానికి ... విమానాల ప్రయాణాలు ఏర్పాటు చేయగలగడానికి ... [illegible]

మలయా పరిస్థితిపట్ల ప్రజల ఔదాసీన్యం

శోచనీయమని బ్రిటిష్ అధికారి ఆరోపణ

కౌలాలంపూర్, ఆగస్టు 8—

మలయాలోని విపరీత విప్లవకర పరిస్థితుల పట్ల ప్రజలు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తూ, శోచనీయమైన వైఖరి నవలంబిస్తున్నారని నేడు మలయా ఫెడరేషన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సర్ ఆలెక్ న్యూబోల్డ్ ప్రకటించారు.

ఇంకా క్రింది విధంగా అన్నారు:

"బందిపోటులపై జరుగుతున్న యుద్ధం సెక్యూరిటీ సైన్యాలకు మాత్రమే సంబంధించినదని ప్రజలలో అభిప్రాయం ఎక్కువవుతున్నది ఈ విపరీత విప్లవకర పరిస్థితులు మా ఒక్కరికే సంబంధించినట్లు తలపోయ కాలము"

పోలీసుల కాల్పులవల్ల కార్మిక నాయకుని మరణం

నిన్న సెక్యూరిటీ పోలీసుల కాల్పుల ఫలితముగా పహాంగ్ లేబర్ యూనియన్ మాజీ ప్రెసిడెంట్ టాన్‌కిమ్ మరణించారు

ఈ సంవత్సరం జూలై 31 వ తేదీ వరకు విప్లవకర పరిస్థితుల చట్టం నిబంధనల ననుసరించి 3471 మంది విదేశీయులు, 58 మంది బ్రిటిష్‌వారు మలయానుంచి పంపి వెయ్యబడ్డారు

పెగ్గీ లెజిస్లేటివ్ కౌన్సిలువారు ఈ వారం ... [illegible]

[illegible]

బొంబాయిలో కొత్తమంత్రుల పదవీ స్వీకారం

బొంబాయి, ఆగస్టు 8—

డాక్టర్ జీవరాజ్ మెహతా, రావుసాహెబ్ జీవరావ్ నింబాల్కర్ యిరువురు బొంబాయి రాష్ట్రంలో కొత్త మంత్రులుగా నేడు ప్రమాణ స్వీకారం చేశారు వీరితో బొంబాయి మంత్రుల సంఖ్య 12 అవుతుంది

కొత్త మంత్రిగా పదవిని స్వీకరించిన పల్టన్ సంస్థానాధిపతి రాజా మాలోజీరావ్ వయస్సు 53 సంవత్సరాలు ఈ మధ్యనే పల్టన్ సంస్థానం బొంబాయి రాష్ట్రంలో లీనమయింది డాక్టర్ జీవరాజ్ మెహతా బరోడా ప్రధానిగా పని చేశారు

ప్రమాణ స్వీకరణ సమయంలో బొంబాయి ప్రధాని, యితరమంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హాజరయ్యారు కొత్త మంత్రులకు ఇంకా శాఖలు వొప్పగించబడలేదు. కాని డాక్టర్ జీవరాజ్ మెహతా ఎక్సైజ్‌వర్క్సు శాఖను, రాజాసాహెబ్ పరిశ్రమలశాఖను నిర్వహించగలరని తెలుస్తున్నది. గుజరాత్ దక్కన్ సంస్థానాలలో చాలా భాగం బొంబాయి రాష్ట్రంలో కలిపివేసినందువల్ల మంత్రివర్గాన్ని విస్తృతం చేయవలసివచ్చింది

425 మంది కమ్యూనిస్టుల అరెస్టు

దిబ్రుగర్ సంఘర్షణలో పాల్గొన్నవారు

షిల్లాంగ్, ఆగస్టు 8—

జూలై 17 వ తేదీన దిబ్రుగర్ రైల్వే కాలనీలో జరిగిన కల్లోలం సందర్భంలో ఇంతవరకు 425 మంది వ్యక్తులు అరెస్టు గావించబడినారని వీరిలో చాలమంది కమ్యూనిస్టులేనని వివరిస్తూ నేడు అస్సాం ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఆరోజున రైల్వే కాలనీలో కమ్యూనిస్టు ప్రాబల్యంకింద వున్న ప్రజానాట్యమండలి వారు ఒక నాటకాన్ని ప్రదర్శిస్తూ వుండగా, అక్కడ కొట్లాట జరిగిందని చెప్పి, కొందరు పోలీసులను ముగ్గురు వ్యక్తులు తీసుకొనివెళ్ళినారని, పోలీసులు అక్కడికి వెళ్ళగా సాయుధులైవున్న కమ్యూనిస్టులు వారిని ప్రతిఘటించి, పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరును హత్య గావించినారని, తరువాత ఆ ప్రాంతాన్ని పరిశోధించిన డిప్యూటీ కమిషనర్‌కు అక్కడ చాలా ఆయుధాలు దొరికినవని ఈ ప్రకటనలో వివరించబడింది.

డిప్యూటీ కమీషనర్‌పైన కూడా దాడిజరుగగా అప్పుడు పోలీసులు కాల్పులు సాగించారని అప్పుడు ఇద్దరు స్త్రీలుకూడా మరణించారనీ, తదనంతరంగాని పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ శవం దొరకలేదనికూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది

మిస్టర్ ఖుహ్రో విడుదల

శ్రీ తాహిల్‌రమణికి శిక్ష తగ్గింపు

కరాచీ, ఆగస్టు 8—

నమ్మకద్రోహ నేరంక్రింద 2 సంవత్సరాల జైలుశిక్ష విధింపబడిన సింధు మాజీ ప్రధాని మిస్టర్ యం. ఎ. ఖుహ్రోను విడుదలచేస్తూ నేడు సింధు చీఫ్‌కోర్టు తీర్పుచెప్పింది

సింధు ప్రభుత్వానికి చెందిన ఒక లైనో టైపు యంత్రాన్ని సింధు ఆబ్జర్వర్ ప్రెస్‌కు యిచ్చినందుకు ప్రెస్ మేనేజర్ శ్రీ మంగారాం తాహిల్ రమణి, మిస్టర్ ఖుహ్రోలపైన కేసు పెట్టబడినది కరాచీ మేజిస్ట్రేటు ఇద్దరికి రెండేసి సంవత్సరాల జైలుశిక్ష విధించారు

అప్పీలులో మిస్టర్ ఖుహ్రోను విడుదలచేస్తూ శ్రీ తాహిల్ రమణి చోరీ ఆస్తిపుచ్చుకున్నాడనే ఆరోపణపై శిక్షను రు 4000 ల జరిమానాకు తగ్గించారు. జరిమానా చెల్లించకపోతే 6 మాసాల కఠినశిక్ష విధించబడినది.

ప్రీవీ కౌన్సిల్ అప్పీలులో స్వయంగా వాదించుకోవాలని నాథూరాం గోడ్సే కోర్కె

న్యూఢిల్లీ ఆగస్టు 8—

గాంధీజీ హత్య కేసులో మరణ శిక్ష విధింపబడిన శ్రీ నాథూరాం గోడ్సే ప్రీవీ కౌన్సిల్ అప్పీలులో స్వయంగా వాదించుకోవాలని కోరుతున్నాడు ఇందుకోసం ప్రభుత్వం ఖర్చుతో శ్రీ గోడ్సే లండను వెళ్ళడం సాధ్యంకాగలదేమో తెలియజేయాలని లండన్‌లోని సొలిసిటర్లకు వ్రాశామని గోడ్సే వకీలు శ్రీ గణపతిరాయ్ తెలియజేశారు

గాంధీజీ హత్యకేసులో శిక్షించబడిన ఆయిదుగురు ముద్దాయిల తరఫున ప్రీవీ కౌన్సిల్‌లో అప్పీలు చేయడానికి అవసరమైన పత్రాలు నన్నింటిని లండనులోని ప్రీవీ కౌన్సిల్ ఏజెంట్లకు విమాన టపాలో పంపించామని ఆయన తెలియజేశారు.

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు

పోటీచేయడానికి రాష్ట్రీ హిందూమహాసభ నిర్ణయం

కలకత్తా, ఆగస్టు 7—

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి జరిగే ఎన్నికలలో పోటీచేయాలని నిన్నటి సమావేశంలో పశ్చిమ బంగాల హిందూమహాసభ కార్యవర్గం తీర్మానించింది ... [illegible]

ఇండియాను భారతదేశం అని నామకరణం చేయాలని మరొక తీర్మానం చేశారు

వచ్చే సంవత్సరం, ఆ పై సంవత్సరానికి ... [illegible]

Farm the Fordson way – it pays



పోయిన వ్యవసాయ ప్రాంతాలు "... తయారు చేయండి!!! మీకు లాభము కలుగును

సింసన్ అండ్ కో లిమిటెడ్

ఫోర్డ్సన్ మేజర్ ట్రాక్టర్ డీలర్సు

202 203 మౌంటురోడ్డు మద్రాసు-2

బ్రాంచీలు - బెంగుళూరు, అనంతపురము, తిరుచునాపల్లి

హైదరాబాదు (దక్కన్)

డిపో — కోయంబత్తూరు

నేతాజి ప్రావిషన్ స్టోర్సు

వారు తే 9-8-49 ది నుంచి 94 - 12సి రాయపేట హైరోడ్ మైలాపూరు, మద్రాసుకు మారుచున్నారని తమ ఖాతాదారులకు తెలుపుట సంతోషకరము.

పూర్వ మీ అదృష్టము చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది. మీ సంపూర్ణ చర్యగురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైన మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుడు. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదీ మొదలు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయమగును, ఏ ఉద్యోగము విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, విదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, వివిధవిశేషములు, లాటరీ ఆకస్మాత్ ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము (వి. పి. ఖర్చులు ప్రత్యేకం). దుష్టగ్రహము లేవైన వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపుడు చేయబడునుగును. వివరములు మా వూరిపైన పంపబడును మేము పంపిన లోగటా మీకు తృప్తిగా నుండని యెడల పైకము వాపసు చేయబడును ఒకసారి పరీక్షించి చూడుడు.

Shree Swami Satyanarain Jyotish Ashram (A P M),
Hoshiarpur.

ఆర్నో టైఫాయిడ్

బోదకాలు (ఫైలేరియా)కు మందు

బోదకాలు ఏ స్థితిలో వున్నప్పటికి గుణమిస్తుందని స్పష్టపడింది

కంకణా కెమికల్ వర్క్సు ... 6, బారంగి రోడు — కలకత్తా.

పండు మీ జీవితం ఆఖరివరకు ఫలితం చెప్పను



పితురార్జితం, స్వార్జితం యితర వ్రాతవల్ల సంప్రాప్తయోగం, కాయిలా గండములు ... బంధుమిత్ర శత్రు కారణములు భూములు గృహయోగ లక్షణములు, విద్య వుద్యోగ వివరం, బిజినెస్ లేక యితర వృత్తులు ధనలాభకము ... విపరములతో తిరుమానం అంత్యం వరకు భూత భవిష్యత్ వర్తమానంలో తెలుసుకొనగోరితే వెంటనే ఒక కార్డుపై మీకు యిష్టమగు ఒకపండు పేరున్ను, మీ యింటిపేరు, తండ్రిపేరు, మీ పేరు పుట్టిన వయస్సుపేరి, కార్డువ్రాసినతేదీ మీ సరియగు అడ్రసుతో పంపితే 3 రోజులలో మీ జాతకము వ్రాసి పంపుతాము యిందుకు ఛార్జీ వి పి తో సహా రు 1-8-0 లు మేము పంపిన లోగట్టా నరిలేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించి చూడుడు.

మరియు నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం

కొందరికి దుష్టనవగ్రహములవల్ల దశమధ్యంకలిగి వస్తువులు యిప్పటికాలం జరగక, విద్య విఘ్నం, ఉద్యోగ చిక్కులు, బిజినెస్ నష్టములు, జాయింట్ ఆవకాశం, లాభాలేని ... నర్కారు వ్యవహార చిక్కులు, ఆటంకములు వృత్తులు చెడిపోవడం, బంధువులతో యితరులతో చేసే పనులలో శత్రుపులు, స్త్రీ సమంధ కుదిరకపోవుట, అనవసర అప్పులు, తిప్పలు, ... యింట్లోవారికి ... దోషములు, సుఖంపోవుట ... యిలాంటి ... వారికి యీ ... 41 రోజులు సాధనకో తయారు చేయబడిన ... నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం ... 3 సంవత్సరములు ... ప్రయోగం సాగక పై దోషములకు పనిచేయును. యిందుకు చార్జి ... వి పి తో సహా రు 7-10-0 లు ... కోరేవారికి వివరములు తెల్పుతాము.

20 సం|| నుండి గుంటూరులో ప్రఖ్యాతిగాంచిన— జ్యోతిష్కుడు.

M IBRAHIM KHAN

Astrologer Pothurivari Thota Guntur (M & S M Ry)

ఇండోనేసియా స్వాతంత్ర్య సమరంలో తుదిఘట్టం

హేగ్ రౌండ్‌టేబుల్ సమావేశం తప్పక జయప్రదం కాగలదని ప్రధాని డాక్టర్ హాటా ఆశాభావం

కలకత్తా, ఆగస్టు 7—

ఇండొనేసియా భవిష్య నిర్ణయంలో తాను పాల్గొనబోతున్న హేగ్ రౌండ్ టేబుల్ సమావేశం ఆఖరు సమావేశం కాగలదని తాను తలపోస్తున్నట్లు ఇండొనేసియా ప్రధాని డాక్టర్ హాటా నేడు డం డం విమానాశ్రయంలో పత్రికా విలేకరులకు చెప్పారు.

ఇండొనేసియా ప్రభుత్వ వ్యవస్థ ఎలా వుండాలనే విషయాన్ని దాని రాజ్యాంగ పరిషత్తు అంతిమ నిర్ణయం చేయగలదనికూడా వివరించాడు అందరూ ఐకమత్యం కావాలనే భావం హెచ్చుగా వున్నది గనక యునైటెడ్ స్టేట్స్" గా అది రూపొందడంలో విపరీత వాదనలు లేవే వారివి సమాధానపరచడం అనేది వుండదని, కాగా పరిస్థితులను అర్థంచేసుకొని వ్యవహరించడానికి వీలుగా ఇండొనేసియన్ రిపబ్లిక్ ఫెడరల్ వ్యవస్థగా వుండి దీనిలో రాష్ట్రాలకు ఎక్కువ స్వతంత్రత హెచ్చుగా వుండాలనే వాదానికి అంగీకరించడం జరిగిందని వివరించారు రిపబ్లికన్ ప్రాంతంలో ప్రస్తుతానికి 15 రాష్ట్రాలు కలవని, ఈ విషయమూ అన్నింటిని గురించి తాత్కాలికంగా ఆమోదించడం జరిగినా రిపబ్లిక్ రాజ్యాంగం విషయంలో అంతిమనిర్ణయం చేయవలసిన బాధ్యత రాజ్యాంగ పరిషత్తుదేనని కూడా సూచించారు.

నెదర్లెండ్సుతో వుండగల సంబంధ బాంధవ్యాలను గురించి ప్రస్తావిస్తూ ఇండొనేసియా, నెదర్లెండ్సులు సమాన హోదాగల భాగస్వాములుగా వుండే సంబంధాన్ని కలిగివుంటవని, సమాన ప్రతిపత్తి, పరస్పర సుహృద్భావం ప్రాతిపదికపై వాటి రెంటిమధ్య భావి సంబంధాలు ఏర్పాటుకాగలవని కూడా తెలియజేశారు.

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధితో జరిపిన ఇంటర్వ్యూ సందర్భంలో ఇండియా, పాకిస్థాన్‌ల మాదిరిగా తాము సమస్యా పరిష్కారానికి "విభజన" మార్గంగా నమ్మతించమని అన్నారు

డాక్టర్ హాటా, ఆయన అనుచరులు పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కె ఎన్ కట్జూ అతిథులుగా నేడు డం డం విమానాశ్రయంలో భోజనాలు చేశారు

హేగ్‌సభ దిగ్విజయం కాగల అవకాశాలు

బటేవియా వర్గాల కథనం

బటేవియా, ఆగస్టు 7—

ఇండొనేసియా సమస్యపై గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న సంఘర్షణ, వివాదం హేగ్ సమావేశంలో ముగింపుకాగలదని, 1950 నాటికి నెదర్లెండ్స్ యూనియన్‌లో చేరివుండగల ఇండొనేషియన్ యునైటెడ్ స్టేట్స్ స్థాపన జరగడానికి అనువుగా ఈ సమస్యను జరిగిన ఒడంబడికపై సంతకాలు జరుగగలవని, ఇది ఆసియాలోని జాతీయోద్యమాలకు గర్వకారణంకాగలదని బటేవియాలోని రాయిటర్ విలేకరి తెలియజేస్తున్నాడు

ఈ వారాంతంలో జరిగిన సంఘటనలనుబట్టి పై విధంగా ఊహించడానికి వీలుకలుగుతున్నదని కూడా ఆ విలేకరి వ్రాస్తున్నాడు

(ఒకటి) ఆగస్టు 11 నాటినుంచి అమలు జరగగల యుద్ధవిరమణసంధి ఒడంబడం, (రెండు) సర్వస్వాతంత్ర్యాన్నికోరే రిపబ్లికన్‌లకు డచ్ వారితో సహకరించాలనే ఫెడరలిస్టులకు మధ్య మైత్రికుదిర్చే ఒక ఒడంబడికం కుదిరించడం అనే ఈ వారంలో జరిగిన ముఖ్య సంఘటనలు

రిపబ్లికన్-ఫెడరలిస్టు వర్గాలు, హేగ్ సమావేశంలో రెండు ముఖ్యవిషయాలను గురించి (1) ఎప్పుడు ఏ విధంగా డచ్ సైన్యాలు ఇండొనేసియానుంచి ఉపసంహరిస్తారు (2) నెదర్లాండ్సు—ఇండొనేసియన్ ఒడంబడికను సంబంధించి శాసననిర్మాణం ఎలా జరుగుతుంది అనే విషయాలమీదనే అంతిమనిర్ణయాలు జరగాలని పట్టుబట్టగలరని యొక్కడి పరిశీలకులు భావిస్తున్నారు అయితే ఈ సమస్యలమీదనే గత నాలుగు సంవత్సరాలుగా వాదోపవాదాలు, సంఘర్షణలు జరిగినవికూడా.

హేగ్ సమావేశంలో డచ్‌వారు ఏదోవిధంగా ఇండొనేసియాలో తమ ఆర్థిక పెత్తనాన్ని నిలబెట్టుకొని, కొంత రాజకీయాధికారాన్ని కూడా వుండడానికి ప్రయత్నిస్తారని రిపబ్లికన్‌వర్గాలు భయపడుతున్నవి

అయితే పై రెండు ముఖ్య విషయాలమీద రిపబ్లికన్—ఫెడరలిస్టువర్గాలు గత వారాంతపు సమావేశంలో ఏకీభవమైన అంగీకారానికి వచ్చినవనే విషయం ప్రకటించడం జరగలేదు

ఏమైనప్పటికీ, హేగ్ రౌండ్ టేబుల్ సభలో ఒక ఒడంబడిక కుదరడానికిగాను, రిపబ్లికన్—ఫెడరలిస్టువర్గాలు ఉమ్మడిగా కోరే విషయాలను గురించి డచ్ ప్రతినిధివర్గం ఎదురుచెప్పదని భావించబడుతున్నది

న్యూఢిల్లీకి ఆగమనం

న్యూఢిల్లీ, ఆగస్టు 7—

ఇండొనేసియా ప్రధాని డాక్టర్ మహ్మద్ హాటా హేగ్ రౌండ్ టేబుల్ సభకు వెడుతూ నేడు యిక్కడకు వచ్చారు. వెల్లింగ్టన్ విమానాశ్రయంవద్ద ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, నెదర్లాండ్సు రాయబారి మిస్టర్ లాంపింగ్, పాకిస్థాన్ హైకమీషనర్ మిస్టర్ మహ్మద్ యిస్మాయిల్ గవర్నర్-జనరల్ డిప్యూటీ మిలిటరీ కార్యదర్శి మేజర్ యూసఫ్ ఖాన్, స్థానిక ఇండొనేసియన్ వాయుకులు డాక్టర్ హాటాకు స్వాగతం చెప్పారు

పండిట్ నెహ్రూ అతిథిగా డాక్టర్ హాటా ఆగస్టు తొమ్మిదవ తేదీ వరకు యిక్కడ వుంటారు.

పాకిస్థాన్ స్టర్లింగుల విడుదల ఒడంబడిక

ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులచే సంతకాలు

లండన్, ఆగస్టు 8—

పాకిస్థాన్ స్టర్లింగ్ నిల్వల సందర్భంగా 1949 -50 సంవత్సరంలో విడుదల చెయ్యవలసిన వాటిని గురించి ఆంగ్లో—పాకిస్థాన్ ఒడంబడికపై నేడు సంతకాలు జరిగాయి ఈ ఒడంబడిక వివరాలు లండన్, కరాచీలలో ఒకేసారి త్వరలో విడుదల చెయ్యబడగలవు

పాకిస్థాన్ ప్రభుత్వం తరపున ఆర్థికశాఖ మంత్రి గులాం మహమ్మద్, బ్రిటిష్ ప్రభుత్వం తరపున ఖజానా కార్యాలయం కార్యదర్శి డగ్లస్ జే సంతకాలు పెట్టారు ఖజానాశాఖామంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్సుకు బదులుగా డగ్లస్ జే వ్యవహరించారు

గులాం మహమ్మద్ క్రింది విధంగా అన్నారు:

'1948-49 తో కంటె ముందు సంవత్సరపు లోటు దాలర్ల వ్యయాన్ని నూటికి 25 వంతులు తగ్గించడానికి పాకిస్థాన్ ప్రభుత్వం సమ్మతించింది

"బ్రిటన్, స్టర్లింగ్ ప్రాంతంలో ఇతర కామన్‌వెల్త్ రాజ్యాలుకూడా ఇదేవిధంగా చెయ్యగలవనే అంగీకారంపై పాకిస్థాన్ ప్రభుత్వం పైవిధంగా సమ్మతించింది

'ఒడంబడికలోని వివరాలు సహాయ్యంగా పరస్పర సహృద్భావపూర్వకమైన వాతావరణంలో సంభాషణలు జరిపబడ్డాయి

పాకిస్థాన్‌కుగల సుమారు 1600 లక్షల స్టర్లింగ్ నిల్వలలో ఎంతభాగాన్ని బ్రిటన్ విడుదల చెయ్యాలో ఈ ఏకనాలు ఒడంబడికలో నిర్ణయించబడ్డది

"జలప్రకాశ్" జలప్రవేశ మహోత్సవం

విశాఖపట్టణం, ఆగస్టు 7—

సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీవారు విశాఖపట్టణంలో నిర్మించిన నూతన ఓడ జలప్రకాశ్‌ను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు జలప్రవేశ మహోత్సవం జరుపుతారు ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి నాలుగవ వోడ నిర్మాణానికి సింధియాకంపెనీ అప్పుడే అన్ని సన్నాహాలు చేస్తున్నది

అమెరికా ఆర్థిక సహాయానికి వర్మా విజ్ఞప్తి

రంగూన్, ఆగస్టు 7—

బర్మాలో యుద్ధానంతరపు పరిస్థితులు నెలకొనడానికి వీలుగా 123 లక్షల డాలర్ల సహాయం చేయవలసిందని అమెరికాను అర్థించిందని బర్మా విదేశాంగమంత్రి నేడు ప్రకటించారు.

కరాచీ, ఆగస్టు 7—

ఇస్లాం దేశాలలో సుహృద్భావ పర్యటనకు గాను పాకిస్థాన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు చౌధురీ ఖలీ కుజ్జమాన్ వచ్చేనెలలో బయలు దేరగలడని, ఈ సందర్భంలోనే లండన్ వెడతారని కూడా తెలుస్తున్నది.

"ప్రజలకిచ్చిన వాగ్దానాల ఉపసంహరణ సాధ్యంకాదు"

బొంబాయి ప్రధాని వివరణ

బొంబాయి, ఆగస్టు 8—

బొంబాయిరాష్ట్రంలో మద్యనిషేధం విషయంలో వెనక్కి పంపడం సాధ్యంకాదని ప్రధాని ఖేర్ పత్రికా విలేకరికి తెలియజేశారు

ఆయన ఇలా అన్నారు:

మద్యనిషేధం అమలుజరపడంలో బొంబాయి ప్రభుత్వం ఎంతమాత్రం తొందరపడలేదు

నాలుగు సంవత్సరాలలో క్రమంగా మద్యపానం నిషేధించాలని మాత్రమే మేము నిర్ణయించాము ఈ కార్యక్రమం ఆఖరుదశలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను భంగపుచ్చడం ఎంతమాత్రం సాధ్యంకాదు మద్యనిషేధంవల్ల కలిగే ఆదాయం లోటును భర్తీచేయడానికి ప్రజలపైన పన్నులు వేయడం కూడా జరిగింది కేంద్ర ప్రభుత్వం సలహా ప్రకారం మద్యపానం కొన్ని కొన్ని ప్రాంతాలకే మాత్రమే అమలుజరిపిన రాష్ట్రాలకే వర్తిస్తుంది బొంబాయి ఈ విషయంలో చాలా ముందుకుపోయింది ఏమి మార్పులుజరిగినా రాష్ట్రం అంతటా మద్యనిషేధం అమలుజరుగుతున్నది ఇప్పుడు వెనుదిరగడం సాధ్యంకాదు

మద్యనిషేధం అమలుజరిపేటప్పుడు ఆర్థికపు విలువలకంటె మానవ క్షేమానికే ప్రాధాన్యం యివ్వాలని, ప్రభుత్వాదాయంలో 10 కోట్లు నష్టం వచ్చిన ప్రజల ఆదాయం 40 కోట్లు పెరగగలదని, ఇందువల్ల రాష్ట్రం ఆర్థిక పరిస్థితికూడా లోగడకంటె బాగుపడగలదని ఆయన పేర్కొన్నారు

గుర్రపు పందేల విషయంలో 1953 నాటికి పూర్తిగా నిషేధించాలని ప్రభుత్వ నిర్ణయించినది, అయినా ఈ విషయాన్ని మంత్రివర్గం పునరాలోచించగలదని బొంబాయి ప్రధాని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమధ్యగల ఆర్థిక విభజన వ్యవహారాల విషయమై ఈ నెల 12 వ తేదీన రాజ్యాంగపరిషత్తు కాంగ్రెసుపార్టీ పక్షాల సమావేశమై ఒక నిర్ణయం చేయగలదన్నారు.

బొంబాయి ప్రధాని ఢిల్లీనుంచి నేటిపుదయమే బొంబాయి చేరారు

ఢిల్లీసభ తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

నల్లమందు నిషేధాన్ని గురించి చర్చించడానికి ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖ సమావేశ పరచిన సభ నేటితో ముగిసింది ఔషధాలకోసం, వైజ్ఞానిక పరిశోధనలకోసం మినహా నల్లమందు ఉపయోగాన్ని పదేళ్ళకు మించకుండా సాధ్యమైనంత తక్కువకాలంలో నిషేధించాలని సభ ఏకగ్రీవంగా నిర్ణయించారు నల్లమందును కొందరు ప్రజలు ఔషధంగా వాడటాన్నికూడా బాగా తగ్గించివేయాలని నిశ్చయించబడినది ఆర్థికపరిస్థితులు అనుకూలంగా వున్న రాష్ట్రాలలో ఎక్కువగా నిషేధం అమలుజరగాలని నల్లమందు వాడకం తగ్గించివేయాలని కూడా శాస్త్రి, సంస్థాన ప్రభుత్వాలను యాచించారు

స్పిరిట్ కలిసిన మందులు, విలాస వస్తువుల ఉత్పత్తిపై ఒకే విధమైన ఎక్సైజు వేలుపను విధించే విషయం ఈ సందర్భంలో త్వరలో నెలకొల్పనున్న నిపుణుల కమిటీకి యాచించాలని తీర్మానించారు

1948 - 49లో ధాన్యోత్పత్తి

ప్రపంచం మొత్తంమీద గత ఏడాదికంటె నాలుగు రెట్లు హెచ్చు

వాషింగ్టన్, ఆగస్టు 7—

గత ఏడాదికంటె ప్రపంచం మొత్తం మీద ఈ ఏడాది నూటికి నాలుగువంతులు హెచ్చుగా ధాన్యోత్పత్తి జరిగిందని అమెరికా ప్రభుత్వం వ్యవసాయ శాఖవారు నేడు ప్రకటించారు

యుద్ధానికిపూర్వం సాలీనా జరిగే ధాన్యోత్పత్తి కంటె నూటికి రెండు రెట్లు ఈ ఏడాది అదనంగా జరిగిందనికూడా వివరించబడింది

1948-49 లో ప్రపంచంలో జరిగిన ధాన్యోత్పత్తిని గురించి ఈ శాఖ తయారుచేసిన నివేదికలో యిలావుంది.

"అదనంగా కొన్నివేల ఎకరాలనుసాగులోనికి తీసుకొని రావడంవలన, అనేక దేశాలలో వాతావరణ స్థితి ఎంతలకు మించి వున్నందున హెచ్చు పంట లభించింది. ఇదివరకు ఎన్నడూ లేనంతటి మేరకు ఈ ఏడాది వరిపంట పండించబడుతున్నది

విద్యాలయాలలో బోధన భాషా సమస్య

ఢిల్లీలో సమావేశం

మద్రాసు, ఆగస్టు 7—

వివిధ విద్యాలయాలలో బోధన భాషా సమస్యనుగురించి చర్చించేనిమిత్తమై ఢిల్లీలో ఆగస్టు 19 20 తేదీలలో విద్యా శాఖ మంత్రుల సమావేశంజరుగగలదని తెలుస్తున్నది పిల్లలకు శిక్షణ విధానాన్నిగురించి ఈ సమావేశం చర్చించవచ్చు

మద్రాసు విద్యా శాఖా మంత్రి శ్రీ టి. మాధవమేనన్ ఈ సమావేశానికి హాజరవుతారు ఇక్కడినుంచి ఆగస్టు 18 వ తేదీన బయలుదేరి రాష్ట్ర మంత్రి వెళ్ళి విజయవాడకు తిరిగివచ్చి, అక్కడనుంచి విమానంలో ఆయన ఢిల్లీ వెడతారు

కలకత్తా, ఆగస్టు 7—

బెంగాల్‌రాష్ట్రీయ నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ పశ్చిమబెంగాల్‌లో జరుగనున్న ఎన్నికలలో ...ఎనిమిది కార్మిక నియోజక వర్గాలలోనూ పోటీచేయాలని తీర్మానించింది పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పరిష్కారానికి వర్కింగ్‌కమిటీ చేసిన తీర్మానానికి తన ఆమోదాన్నికూడా సూచించింది.

అరువు, కౌలు పద్ధతిపై అమెరికానుంచి ధాన్యాముల దిగుమతికి ఢిల్లీ యత్నం?

మద్రాసు, ఆగస్టు 8—

డాలర్ ప్రాంతాలనుంచి దిగుమతి చేసుకుంటున్న ఆహార ధాన్యాలకు ఎప్పటికప్పుడు సొమ్ము చెల్లించకుండా అరువు కౌలు ప్రాతిపదికపై తదుపరి సొమ్ము చెల్లించడానికి వీలుగా, తగుఏర్పాట్లకై ఇండియా త్వరలోనే అమెరికాతో సంప్రతింపులు ప్రారంభించగల అవకాశాలు వున్నవి

యుద్ధ సమయంలో అమెరికా తన మిత్రరాజ్యాలకు అరువు – కౌలు పద్ధతిపై యుద్ధానికి అవసరమైన వరుకులను సప్లయి చేసేది అలాగే ఈ నాడు కూడా ఇండియాకు డాలర్ దేశాలనుంచి ఆహార ధాన్యాల సప్లయికిగాను ఇండియా సంప్రతింపులు జరపగలదని అభిజ్ఞవర్గ పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షులు, దినమణి ప్రాంతీయ మద్రాసుకాంగ్రెస్ 'స్వదేశమిత్రన్' పత్రికా సంపాదకులు శ్రీ సి ఆర్ శ్రీనివాసన్ నేడు రాయంకాలం లక్ష్మీపురం యువజన సంఘ సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు

"యూరప్ పర్యటనానుభవాలు" అనే విషయాన్ని గురించి శ్రీ శ్రీనివాసన్, డాక్టర్ అలగప్పచెట్టియార్ అధ్యక్షతకింద సమావేశంలో ఉపన్యసించారు

అరువు-కౌలు ప్రాతిపదికపై ఇక్కడికి ఆహార ధాన్యాల సప్లయికిగాను అమెరికాతో త్వరలో ఢిల్లీ సంప్రతింపులు ప్రారంభించగలదని తాను విశ్వసించడానికి తగుకారణాలు వున్నవనికూడా ఆయన అన్నారు

ఈ ప్రాతిపదికపై తగుఏర్పాట్లు జరిగినసందర్భంలో ఇండియా అంతర్జాతీయ వాణిజ్యంలో తప్పనిసరిగా నాలీదా ఆహారం దిగుమతులకు పెచ్చిస్తున్న పదికోట్లు లేక పదిన్నరకోట్ల రూపాయల వ్యయం జరగనందున ప్రస్తుతం దేశంలో ఏర్పడిన డాలర్ కొరత తొలగడమే గాకుండా స్టర్లింగ్ దేశాల కొరకుమిగిలి వుండి ఇండియా తన యితర వ్యాపారాను నిర్వహించగల అవకాశాలు వున్నవనికూడా ఆయన తెలియజేశారు.

అంటు ఆహారసమస్య ప్రభుత్వాధికారులు పైకి ప్రచారంచేస్తున్నంత క్లిష్టంగా లేదని అధికారులు చేస్తున్న ఈ ప్రచారం వలన విదేశాలలో ఇండియా పరపతికి దెబ్బతగులుతున్నదని కూడా ఉద్ఘాటించారు

నిజాంలో తాత్కాలిక మంత్రివర్గం

స్టేట్ సోషలిస్టుపార్టీ విముఖత్వం

సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనం కావాలా, లేదా అనే సమస్యపై ఎన్నికకు సూచన

హైదరాబాద్, ఆగస్టు 7—

నిజాం సంస్థానాన్ని ప్రాంతీయరాష్ట్రాలలో విలీనం చేయడాన్నిగురించి హైదరాబాదు రాజ్యాంగ పరిషత్తు అంతిమ నిర్ణయం చేసేలోగా తాత్కాలిక మంత్రివర్గ నిర్మాణం జరగరాదనే అభిప్రాయాన్ని హైదరాబాదు సోషలిస్టుపార్టీ ద్వితీయ వార్షిక సమావేశంలో నేడు ప్రకటించింది.

హైదరాబాదుకు ప్రత్యేకంగా రాజ్యాంగపరిషత్తు ఏర్పాటు చేయడం ఎట్ల తమ ప్రముఖ్యాన్ని సూచిస్తూ ఇండియా ప్రభుత్వం దీనికి అనుమతి నిర్ణయాలు చేసింది గనుక అంటు హైదరాబాదు సంస్థానం వెంటనే ఇండియన్ యూనియన్‌లో చేరాలా లేదా అన్న సమస్యమీద ఎన్నికలు జరగాలని మరొక తీర్మానం చేసింది కూడా

నిజాం ప్రజలకు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు ప్రాతినిధ్యం వహిస్తుందనే వాదనను ఖండిస్తూ రెండవ తీర్మానం చేసింది, సాధ్యమైన త్వరలో మిలిటరీ ప్రభుత్వం రద్దుచేసి అవ్యక్తానికంగా వున్న హైదరాబాదు సంస్థానాన్ని నాయకుడు లేకుండా సాధ్యమైనంత త్వరలో అంతిమ నిర్ణయం చేయడం అవసరమని కూడా పేర్కొనబడింది

నిజాం సైనికులపై వరంగల్లు కమ్యూనిస్టులతుపాకికాల్పులు

ఒక సిపాయి మరణం: మరి ఇరువురికి గాయాలు

సికిందరాబాదు, ఆగస్టు 7—

వరంగల్లు జిల్లాలోని కేశముద్రం దగ్గర గస్తీగావున్న హైదరాబాదు సైనికులను సాయుధ కమ్యూనిస్టులు ఎదుర్కొన్నారని వార్తవచ్చింది.

ఇరుపక్షాలవారు తుపాకులు కాల్చుకొన్న సందర్భంలో ఒక సిపాయి మరణించాడని, మరి ఇరువురికి తీవ్రమైన తుపాకి గుండుదెబ్బలు తగిలినవని తెలుస్తున్నది. కేశముద్రం సమీపంలోని అడవిలో దాక్కొని వున్న కమ్యూనిస్టులు సిపాయిలమీద తుపాకీగుండ్లు కాల్చారట (యు.పి ఐ)

తెలంగాణాలో కమ్యూనిస్టు ఉద్యమం

నిజాం ప్రభుత్వ ప్రకటన

సికిందరాబాదు, ఆగస్టు 7—

ఆగస్టు మూడవ తేదీతో ఆఖరగు వారంరోజులలోనూ ఆటు పోలీసు-మిలిటరీ అధికారులు ఇటు సంయుక్తంగా,నల్లగొండ వరంగల్లు జిల్లాలలో కొన్నిచోట్ల దాడులు చేయడం, యిద్దరుల అరెస్టు చేశారని నేడొక ప్రకటన జరిగింది.

నల్లగొండలో ఒక్కచోటనే వాళ్ళు జరిగింది వరంగల్లులో మాత్రం అయిదుచోట్ల కేసులు జరిగినవి మొత్తంమీద జూలై నెలలో నల్లగొండ జిల్లా గ్రామాలలో పరిస్థితులు శాంతంగానే గడిచినవని వ్యవహరించబడింది.

ఔరంగాబాద్ టెక్స్‌టైల్ మిల్లులు

ఔరంగాబాద్, ఆగస్టు 7—

ఔరంగాబాద్ టెక్స్‌టైల్ మిల్లు కార్మికులు సమ్మె చేయాలని నిర్ణయించడంవలన మిల్లు యజమానులు నేడు లాకౌట్ ప్రకటించి కార్మికులు చేయనుంచిన సమ్మె చట్టవిరుద్ధమని ప్రకటించారు

బొంబాయికి గవర్నర్-జనరల్ రాక

బొంబాయి, ఆగస్టు 7—

గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచారిగారు నేడు ఫ్రాంటియర్ మెయిల్‌లో బొంబాయి వచ్చారు ఇచ్చట మూడురోజులపాటు వుంటారు ఆయన గవర్నర్ జనరల్ పదవి స్వీకరించిన తర్వాత బొంబాయి రావడం యిది రెండవసారి, ఈ ఏడు జనవరినెలలో మొదటిసారి వచ్చారు.

చెన్నరాష్ట్రంలో న్యాయ-కార్యవర్గశాఖల విభజన

తొలిసారిగా చెంగల్పట్టు,ఉత్తరార్కాడు జిల్లాలలో అమలు జరుగగలదట

మద్రాసు, ఆగస్టు 7—

చెన్నరాష్ట్రంలో న్యాయ-కార్యవర్గ శాఖల విభజన చెంగల్పట్టు—ఉత్తరార్కాడు జిల్లాలలో తొలిసారిగా అమలు జరుపబడగలదని తెలుస్తున్నది.

పరిస్థితులు అనుకూలంగా వుంటే మరికొన్ని జిల్లాలలో కూడా అమలు జరుపబడగలదని తెలుస్తున్నది అక్టోబర్ నెల నాటికి మరికొన్ని జిల్లాలలో ఇది అమలుజరుపాలని, ప్రధాని కుమారస్వామిరాజాగారి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించినట్లు తెలుస్తున్నది

నేటి సమావేశంలో ఈ ఉపసంఘం మేజిస్ట్రేట్ల నియామకానికి సంబంధించిన నియమావళిని గురించి వివరాలు చర్చించినట్లు తెలుస్తున్నది మేజిస్ట్రేట్లుగా నియమించబడే వారందరూ న్యాయపట్టభద్రులై వుండడం అవసరమని పేరుకావించినట్లు తెలుస్తున్నది ఈ మేజిస్ట్రేట్లలో వాటికి 80 మందిని న్యాయవాదులనుంచి మిగత ఇరవైమందిని ప్రభుత్వ శాఖలనుంచి నియమించగలరని తెలుస్తున్నది మిగత వివరాలన్నింటిని సెప్టెంబర్ 7 వ తేదీన జరిగే మరుసటి సమావేశంలో ఈ ఉపసంఘం చర్చించగలదని తెలుస్తున్నది

బొంబాయి, ఆగస్టు 7—

లండన్, టోకియోల మధ్య విమాన ప్రయాణ పరిశోధన సందర్భంలో టోకియోనుంచి తిరుగు ప్రయాణం చేస్తూ నిన్న మద్రాసునుంచి యిక్కడకు వచ్చిన బ్రిటిష్ ఓవర్సీస్ కార్పొరేషన్ వారి నాలుగు ఇంజన్ల విమానం నేడు కాంటాక్టుకు విమానాశ్రయంనుండి ఇంగ్లాండు బయలుదేరి వెళ్ళింది.

రఫీ అహమ్మద్ కిద్వాయ్ రాజీనామా

ఇంకా ప్రధాని నెహ్రూకు చేరలేదట

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 7—

ఇండియా ప్రభుత్వంలో రవాణాయిల శాఖామంత్రి రఫీ అహమ్మద్ కిద్వాయ్ తన రాజీనామా పత్రాన్ని ప్రధాని నెహ్రూకు ఇంకా అందజేయలేదని లాబీవర్గాలలో మొన్న తెలిసింది

మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్ రాజ్యాంగపరిషత్తులోని మరి కొందరు పక్షాలలో కలిసి పనిచేయాలని పరిశీలిస్తున్నాడని తెలుస్తున్నది ఈ సందర్భంలో తాను ఎప్పుడు వదిలేసే అప్పుడే రాజీనామా ఇవ్వడానికి సంసిద్ధమేనని మిస్టర్ కిద్వాయ్ అన్నట్టు తెలుస్తున్నది అయితే ఇంకా ఎందుకు రాజీనామా ఇవ్వలేదని అడుగగా, వారందరికి వెంటనే తనగదిలోకి తీసుకువెళ్ళి వారందరి ఎదుటే తన రాజీనామా పత్రాన్ని వ్రాశాడని తెలుస్తున్నది

ఈ రాజీనామా పత్రం ఇంకా పండిట్ నెహ్రూకు చేరకుండానే ఆయన రాజీనామా ఇవ్వాడని పదంతులు ప్రబలమయ్యాయి తన రాజీనామాను గురించి ప్రశ్నించగా రఫీ అహమ్మద్ కిద్వాయ్ పకపకా నవ్వాడట కాని ఈ పదంతులను ఆయన ధ్రువపరచడానికి నిరాకరించాడు.

యు. పి. కాంగ్రెస్ వర్గాలలో కలతలు

అలహాబాదు, ఆగస్టు 7—

యు పి కాంగ్రెసు కలతలు ఇంకా సమసిపోలేదని తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ మొన్న లక్నో వెళ్ళడంవల్ల కాంగ్రెసు పార్టీలో నే కొందరు శుష్కవాదులు" వేరే పార్టీ ఏర్పరచే ప్రయత్నాన్ని విరమించుకొన్నారు కాని తిరిగి ఈ కలతలు పొడచూపుతున్నాయి

అందుకనే కేంద్రంలో మంత్రిపదవికి రాజీనామా ఇచ్చి యు. పి. లో ఉండకపోతే కిద్వాయి పార్టీ స్వరాష్ట్రంలో చిన్నాభిన్నమై పోగలదని కిద్వాయ్ అనుచరులు పట్టుబడుతున్నారని తెలుస్తున్నది.

మిస్టర్ కిద్వాయ్ వెంటనే స్వరాష్ట్రానికి మరలివచ్చి వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెసపక్ష అభ్యర్థిగా పిలిచి, మంత్రిఅయి తనపార్టీని తిరిగి బలపరచుకోవాలని కిద్వాయ్ అనుచరులు యాచిస్తున్నారు కాని పండిట్ పంత్ ఇలాంటి ప్రతిపాదనను నిరుత్సాహపరచగలదని, అప్పుడు కొంతకాలం గడచిన తరువాత యు పి కాంగ్రెస్ పక్షం రెండు ఉగ్రయపక్షాలవారు తమ తమ బలాబలాలను పరీక్షించుకోగలరని తెలుస్తున్నది

వ్యయకర్తన సలహాసంఘం సూచనలు

మద్రాసు మంత్రివర్గం చర్చ

మద్రాసు, ఆగస్టు 7—

నేడు సెక్రటేరియట్‌లో ప్రధాని శ్రీ కుమారస్వామిరాజాగారి అధ్యక్షతన మద్రాసు మంత్రివర్గం సమావేశమైంది.

ప్రభుత్వశాఖల వ్యయం తగ్గించడానికై సిఫారసు చేయవలసిందిగా లోగడ నియమించబడిన వ్యయకర్తనసంఘం సమర్పించిన నివేదికపై ఈ సమావేశంలో చర్చ జరిగింది.

సక్రటేరియట్ ఉద్యోగులలో నూటికి 12 మందిని తగ్గించాలని లోగడ మంత్రివర్గంచేసిన నిర్ణయాన్ని దృఢీకరిస్తూ వ్యయకర్తన సంఘం సూచించిన విధంగా కొన్ని పెద్ద ఉద్యోగాలను రద్దు చేయడానికి అది సమ్మతించదలేదని తెలుస్తున్నది

తిరిగి సెప్టెంబర్ 7 వ తేదీన మంత్రివర్గం సమావేశమై మరికొన్ని సూచనలను గురించి చర్చిస్తుంది.

గుర్రపు పందెములపై పందెముల నిషేధం

మద్రాసు, ఆగస్టు 7—

గుర్రపుపందెముల నిషేధం 1950 ఏప్రిల్ ఒకటవతేదీ నాటికి అమలులోనికి రావాలని లోగడ తాను చేసిన నిర్ణయాన్ని, మద్రాసు మంత్రివర్గం పునరాలోచించగలదని తెలుస్తున్నది

కొంతకాలంవరకు ఈ చట్టం అమలులోనికి రాకుండా ఆపివుంచడం అసంభవంకాదని ప్రభుత్వ ప్రతినిధి నేడు "ఆంధ్ర ప్రభ" విలేఖరితో అన్నారు

ఇలాంటి సంస్కరణలను త్వరితగతి అమలు జరుపవలదని ఇటీవల ఢిల్లీలో సమావేశమైనపుడు రాష్ట్రీయ ప్రధానులకు పండిట్ నెహ్రూ సలహా యిచ్చారు.

కొంత వ్యవధి యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని మద్రాసు రేస్‌క్లబ్ అర్థించింది.

8 మంది యుద్ధ ఖైదీలకు ఉరిశిక్ష

ఫ్రెంచి మిలిటరీ కోర్టు ఉత్తరువు

లిలీ, ఆగస్టు 7—

లిల్లీ సమీపాన ఆస్‌క్‌లో 1944 ఏప్రిల్ 2 ఫ్రెంచివారిని నాజీలు 86 మందిని ప్రతివధచేశారని నేరారోపణ చెయ్యబడిన తొమ్మండుగురు నాజీ ట్రూపర్లలో ఎనమండుగురికి ఫ్రెంచి మిలిటరీకోర్టువారు నేడు ఉరిశిక్ష విధించారు. తొమ్మిదవ నేరస్థునికి 10 సంవత్సరాల జరిగిన శిక్ష విధించారు

మద్రాస్, ఆగస్టు 7—

మద్రాసు ప్రధాని శ్రీ పి యస్. కుమారస్వామి రాజా గారు సేలంనుంచి స్థానిక పరిపాలన శాఖామంత్రి శ్రీ కె చంద్రమౌళి గారు కడపనుంచి ఆహారశాఖా మంత్రి మిస్టర్ రోష్ టిన్నెవెల్లి నుంచి నేడు మద్రాసుకు తిరిగి వచ్చారు.

సహజ సౌందర్యం

పెంకొంటి తిలు ప్రతిదినం కామినియా ఆయిల్ ఉపయోగించేవారికి ఆ సౌందర్యాన్ని పెంపొందింప చేసుకుంటున్నారు అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది మెదడుకు చలవనిస్తుంది బుద్ధికి నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్

రిజిస్టర్డ్

ఉచిత శాంపిల్ సీసాకు ఒక అణా సాంపు పంపండి

ఆటో దిల్ బహార్

రిజిస్టర్డ్

మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాచ్య దేశీయులకు ఉల్లాసం కలిగించేది ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత శాంపిల్‌సీసాకు 4 అణాలస్టాంపు పంపండి. అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుతుంది.

హోల్ ఏజెంట్లు

ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

శబ్దార్థ దీపిక రు 4/-
652 పుటలతెలుగు వ్యాకరణ దీర్ఘవరసి
న్యాయములు & జాతీయములు
225 పుటలు (వివరణములతో) రు 1/8
సుభాషిత రత్నాకరము
200 పుటలు (వివరణములతో) రు 1/
ము. వెం. శాస్త్రి & సన్సు, రాజమండ్రి

7 నిమిషాలలో తీట క్రిములు సంహారం

మీ చర్మములో దాదాపు 6 కోట్ల అతిసూక్ష్మమైన గంధ్రాలున్నాయి వాటిలో సూక్ష్మక్రిములుదాగివుండి వికారమైన తీట, తీటలు, దర్మం వాపు, మంటలు, పొరలు పూడిపోడం, గోకుడుపుళ్లు, తామర, సొరియాసిస్, నల్లకురుపులు, మొటిమలు, పాదాలపై కురుపులు మున్నగునవి కలుగుటకు కారణమౌతాయి సామాన్య చికిత్సమూలంగా తాత్కాలికోపశమనం మాత్రమే కలుగుతుంది. ఎందుకంటే, అవి ఈ బాధలకు మూలకారణమైన క్రిములను చంపవు. ప్రస్తుతం క్రొత్తగా కనిపెట్టబడిన నిక్సోడర్మ్ (NIXODERM) ఏడు నిమిషాలలో అట్టి క్రిములను సంహరిస్తుంది. వారంరోజులలో చర్మం యథాతథంగా మృదువుగా, పరిశుభ్రంగా ఆకర్షణీయంగా తయారవడానికి పూచీఇస్తూ అమ్మకపోతే, ఖాళీ ప్యాకేజిని పంపితే సొమ్ము వాపసుచేయబడుతుంది. పూచీగలనిక్సోడర్మ్ (NIXODERM) మీ కెమిస్టునుండి నేడే మీరు కొని, చర్మవ్యాధులకు మూలకారణాన్ని తొలగించుకోండి.

[redacted] చర్మవ్యాధులకు

నిక్సోడెర్మ్

దగ్గు : ఆయాసం ధాత్రీ ప్రభ

క్షయ, దగ్గు, ఆయాసము, దమ్ము, పగర్వాస, ఊపిరితిత్తులు నిగవట్టుట, గుండెదడ హరించును. 20 దినముల సీసా రు. 6/- ఖర్చు 0-12-0 వేరు.

చరకాశ్రమం - పోస్టుబాక్సు 88
42, టౌన్ పోలీసుస్టేషను వద్ద - బెజవాడ 1
(బ్రాంచీలు:—గుంటూరు, బళ్లారి, నరసరావుపేట)

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

గ్రామ కరణము, మునసబ్, సర్వే

పరీక్ష పుస్తకములు తెప్పించుకొనువారు ఈ క్రింది చిరునామాకే ఆర్డర్లు పంపవలెను. నా పేరిట గుంటూరుకు వ్రాయకూడదు బాలేమర్తి నాగభూషణరావు, (S/o Late Lakshminarasimham) బాలేమర్రు పో., గుంటూరు జిల్లా.

కపహ ★ బొలి

ఎగ్జిరా మహామున్నలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం బి. వి. రెడ్డి (ప్రొప్రయిటరు, బి రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

దగ్గును ఆపుటకు సుఖకర మార్గము



సిరోలిన్ 'రోచ్'ని వాడుడు హితకరము, రుచికరము

SIROLIN REGISTERED 'ROCHE'

'రోచ్' తయారు

తెలుగు జిల్లాలలో తిరిగి రేషనింగ్?— వారం రోజులలో నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 9—

చెన్నరాష్ట్రంలోని మిగులు జిల్లాలలోని వరుస ప్రాంతాలలో తిరిగి రేషనింగును అమలు విషయమై మద్రాసు ప్రభుత్వం ఒక వారంరోజులలో నిర్ణయించ గలదని తెలుస్తున్నది

చెన్నరాజధానిలోజిల్లా మిగులుజిల్లాగా పేరు వడ్డ 'తంజావూరు' జిల్లా 'మాత్రంవి ప్రాంతం' లోను రేషనింగును ప్రభుత్వం తిరిగి అమలు జరపవలసిరాలేదని, ఇప్పటికే అమలున్న నావి కంటె ఆ జిల్లానుంచి హెచ్చుగా సేకరించవచ్చు దని మాకా తెలుస్తున్నది.

చెన్నరాజధానిలో-మిగులు(ప్రాంతా)త్తైన తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, నెల్లూరు కృష్ణాజిల్లా ఏరెస్టు తను బాలాలో తిరుగు ప్రాంతాలలో రేషనింగును తిరిగి ఆగస్టు 14 వ తేదీనుంచి అమలుజరపాలని ప్రభుత్వం మొదట్లో ఉత్తరువులు జారీచేసింది కాని వీర్నిం భీ నిల్వలూరు తెలిస్తే/బని విషయం ఆలోచనకు అమలుజరుపు వద్దని ప్రభుత్వం వానిని తిరిగి ఆపేసింది.

ఆహారశాఖామంత్రి మిస్టర్ రోష విష్ణోరియా నేడు పత్రికావిలేఖుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, ఆహార పంట్రల సలహా సంఘం ఈ విషయం చర్చించి పోయినా, ఈ సమస్యను గురించి తమ ఇచ్చవచ్చిన నిర్ణయం చెయ్యడానికి రాష్ట్రాంతు ఆధికారం ఉంటుందనీ, ఏఢా కార్యక్రమాలను ఎరికించగా ఏనమలోదిం దని వివరించారు. మిగులు జిల్లాల రేషనింగును తిరిగి పెట్టవద్దని నిశ్చయిస్తే అనేక అంశాలు వచ్చాయి కాని, మిగులు జిల్లాలైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు నెల్లూరు జిల్లాలో ధాన్యసేకరణ విశేషమైనంతగా జరగలేదు అందువల్ల ప్రభుత్వం ఏర్పాటు తీసుకున్నా ఈ జిల్లాలలో ధాన్యసేకరణ కృషికి భంగం రాలేదు. ధాన్యాన్ని క్రమంగా సేకరిస్తూ ఇతర ప్రాంతాలకు దొంగ తనంగా ధాన్యాన్ని చేరవెయ్యడం జరగకుండా కట్టుకట్లతో సంచరించి ఏదైనా ప్రణాళికను అమలుజరపడానికి వీలుంటే, ఈ జిల్లాలలో రేషనింగును అంతగా జరుపకుండా వాని వెయ్య డంలో అంత కష్టం వుండబోదని ఆహారశాఖ మంత్రి అన్నారు.

ఈ సందర్భంలో తుదినిర్ణయం జరిగేలోగా ఇందుకు సంబంధించిన కాగితాలను పూర్తి పరిశీలించగలనని ఆహారశాఖామంత్రి అన్నారు.

RAINBOW COMPETITIONS

KEY SOLUTION NO. A.7

30	25	29	18
20	27	23	32
19	28	24	31
33	22	26	21

We hereby certify that the above is the solution in original deposited with Rainbow Competitions No. A.7 on 2.7.49 in a sealed cover which was opened in our presence to day and that a copy of the above solution has been lodged with the Bank.

For The Peerdan Jubarmal Bank Ltd.

P. Sreenly 26.7.49

Agent Madras Branch

కొందరు మంత్రులపైగా ఆరోపణల సందర్భంలో రికార్డుల పరిశీలన

తిరిగి 17 వ తేదీన ప్రారంభం

మద్రాసు, ఆగస్టు 9—

కొందరు మద్రాసు మంత్రులపైగల ఆరోప ణల సందర్భంలో ప్రభుత్వ పత్రాల పరిశీలన తిరిగి ఈ నెల 17 వ తేదీన ప్రారంభిస్తారు

ప్రధాని శ్రీ పి. యస్. కుమారస్వామిరాజా గారు నగరంలో లేనందున నిన్నటిరోజున ప్రభుత్వ కార్యాలయంలో శ్రీ టి. ప్రకాశంగారు ఒక్కరే శ్రీ అన్నేటి విశ్వనాథం, కె. కోటిరెడ్డి గార్ల సహాయంతో కొన్ని ఫైళ్ళు పరిశీలించారు

బొంబాయి, ఆగస్టు 9—

గవర్నర్-జనరల్ శ్రీ రాజగోపాలాచారిగారు నేటి మధ్యాహ్నం బిర్లా భవనానికి వెళ్లి అక్కడ విశ్రాంతి తీసుకొంటున్న ఉపప్రధాని సర్దార్ వల్ల భాయ్ పటేల్‌ను కలిసికొని వచ్చారు.

ధర్మవరం తాలూకా ప్రథమ రాజకీయ బాధి తుల సభ, ధర్మవరం తాలూకా కాంగ్రెస్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 12 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు హితమోగ్రామంలో జరుగుతవి తాలూకా కాంగ్రెస్ సర్వసభ్యులు, రాజకీయ బాధితులుగా పరిగణించినవారు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తులు పెట్టుకొన్నవారు వారి రికార్డుతో సమావేశానికి తప్పక హాజరుకావలసిందిగా కార్య దర్శి శ్రీ ఐంది చింతలరాయుడుగారు కోరు తున్నారు.

ఆంధ్రరాష్ట్ర రాజకీయ బాధితుల మహాసభ ఆహ్వానసంఘ సమావేశం తెనాలిలో రామాటాకీస్ పెండు ఈ నెల 11 వ తేదీ మధ్యాహ్నం 3 గంట లకు జరుగుతుంది.

ఆంస్ట్రాంగ్-కెర్ డైరెక్టు కపుల్డ్ పంపుసెట్టులు

డైరెక్టు కపుల్డ్ పంపుసెట్టులు

8 హెచ్. పి. ఇంజన్ డైరెక్టుగా 6" × 6" పంపుతో జోడించబడినది.

8 హెచ్. పి. ఇంజన్ డైరెక్టుగా 3" × 3" పంపుతో జోడించబడినది

డిలివరీ (యిప్పుడు) యివ్వబడును.

వెంటనే రూ 500/- అడ్వాన్సుగా పంపి రిజర్వు చేసికొనండి



వరం: మేము గ్రామంలో యీ ఇంజనులు పెట్టించెదము. ఒరిజనల్ విడిభాగములు మావద్ద శీఘ్రానే వర్తులపై మా సర్వీసుకూడా లభించును

యేజంట్లు:

కె. యస్. శివ్‌జీ & కో.,

176/179, బ్రాడ్వే ॥ మద్రాసు.



సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

స్టాండర్డు ప్రాడక్ట్సు లిమిటెడ్,

9, కంబడాన్ వీధి - - - మద్రాసు

జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

రాష్ట్ర కాంగ్రెసు అధికార ప్రకటన

విజయవాడ, ఆగస్టు 7—

జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల నియామకాన్ని గురించి రాష్ట్రకాంగ్రెసువారు నేడు తుదినిర్ణయం చేశారు. ఆయాజిల్లా ఎలెక్షన్ కమిటీలు ఈ సందర్భంలో చేసిన సిఫారసులు, వాటిపై వచ్చిన అభ్యంతరాలను రాష్ట్రకాంగ్రెసువారు ఆచార్య రంగాగారి అధ్యక్షతను పరిశీలించి క్రిందివిధంగా నిర్ణయించారు.

తూర్పు గోదావరిజిల్లాలో

శ్రీయుతులు ఎ. శ్రీరామమూర్తి (అంతర్వేది పాలెం), సున్న నారాయణరావు (రాజోలు), వీర పరాజు వెంకట సూర్యనారాయణరాజు (కడలి) ఆకాశ్ళ అద్యంకరామయ్య (మామిడికుదురు) డి. సూర్యనారాయణ (నరేంద్రపురం) పెన్మత్స సత్య నారాయణరాజు (కొత్తపేట) సొంపల్లి చినయ్య (రిజర్వుడు) మల్లాది రామచంద్రరావు (ఆత్రేయపురం), మార్ని వరదయ్య (రాజ మండ్రి), రాపుల సూర్యారావు (రాజా నగరం) నిడుగొండ వెంకటరామారావు (రఘుదేవపురం). శ్రీమతి మొగతడకల ఎల్ల లక్ష్మమ్మ (రిజర్వుడు). అత్తిలి సత్యనారాయణమూర్తి (బుదిగు ఘాడి), దంగేటి వెంకటరత్నం (గోకవరం). పిర్రు తమ్మయ్య (జగ్గంపేట) దండక అప్పా రావు (ఏలేశ్వరం). వంటంపార (వత్తిపాడు). జనాబ్ మహ్మద్ మీరాసాహెబ్ (రిజర్వుడు), ఎర్పిక గుర్రాజు (కాటులకాని). పోకం సత్య నారాయణమూర్తి (పెద్దాపురం). వెలమర్తి పెద కాపు లేక అమ్మన్న (రంగంపేట). గొలుగూరి వెంకటరెడ్డి (బిక్కవోలు) డాక్టర్ సాలమన్ -హరా (రిజర్వుడు) మల్లి వెంకట్రాజు (మండ పేట). పిల్లిడి రామిరెడ్డి (సోమేశ్వరం). దంటు లూరి లక్ష్మీపతిరాజు (అలమూరు) ఎం. వెంకట స్వామినాయుడు (రామచంద్రపురం). కుడవ వట్టాభిరామయ్య (పామర్రు). వానంపల్లి గవిరాజు (వెంకటాయపాలెం). కొర్లాపు అర్జయ్య (రిజర్వుడు), మద్దింశెట్టి వెంకటనరసింహారావు (తొత్తరమూడి). దొంతు నాగభూషణం (అపల పురం), తిరుగశ్ళ నాగన్న (రిజర్వుడు). వడిం వల్లి శ్రీరామరాజు (దేవగుప్తం). ఆకుల శోగయ్య (ఉప్పలగుప్తం). గోల్కొటి నరసింహమూర్తి (వెయ్యూరు), గొర్రెల రామ మూర్తి (బోడసకుర్రు). శ్రీమతి వకానేని భారత దేవి (రిజర్వుడు), వెలగ వెంకటరత్నం (వల్లి పాలెం). గిరిద సూర్యనారాయణ (యండమూరు). శ్రీమతి వేమగంటి పాపాయమ్మ (రిజర్వుడు). బందారు ప్రప్పరాజు (కాకినాడ). రాట్ల వెంకటసుబ్బరాజు (గొల్లలమామిడాడ). కొండవల్లి అప్పన్న (సామర్లకోట). కర్రా వత్తయ్య (రిజర్వుడు). రావు వెంకట్రావు (కొత్తపల్లి), డాక్టర్ జజిశెట్టి సత్యనారాయణ (పిఠాపురం). గనెళ్ళ వస్వాని రావు (గొల్లప్రోలు), గంధంసూకలు (రిజర్వుడు). యనమల సూర్యారావు (తేటగుంట). వి కృష్ణంరాజు (తుని), కొర్లాబత్తుని ఎకొండలు (రిజర్వుడు) గార్లు.

బళ్లారి జిల్లాలో

శ్రీయుతులు హెచ్. వెంకటేశ్వర్లు (ఆదోని). శ్రీమతి కడపూరు రామలింగమ్మ (రిజర్వుడు). వి శంకరరెడ్డి (పెదతుంబాలె) లేక వరమెళ్ళ రప్ప (కోసగి). వి. బసవరాజగౌడు (కొత్తాలం) కె. హనుమంతరెడ్డి (యమ్మిగనూరు) జనాబ్ మీర్జా ఇస్మాయిల్ సాహెబ్ (రిజర్వుడు). కె. వి. తిమ్మారెడ్డి (నందవరం). ఎస్. రామకృష్ణారెడ్డి (ఆలూరు) ఎస్ పురుషోత్తమరెడ్డి (పెదహోతూరు). టి మల్లయ్య (రిజర్వుడు). డి మల్లారెడ్డి (హోళగుంది). వి తిక్కారెడ్డి (చిప్పగిరి). ఎ వి పావయ్యచౌదరి (రిజర్వుడు), ఆర్ ఎస్. బస వన్నగౌడు (రాయదుర్గం). (బొమనహాలుకు హీరోహాలుకు ఎవ్వరూ నియమింపడలేదు). ఎం. వెంకటరమణప్ప (కాసేకాల). జె. వన్నూరప్ప (రిజర్వుడు) గార్లు.

కర్నూలు జిల్లాలో

శ్రీయుతులు నాక్కాటి. శంకరరెడ్డి గూడూరు శ్రీమతి మొగతల విశాలాక్షమ్మ (రిజర్వుడు). రెడ్డిగారి వరాశివరెడ్డి (ఉల్వర్). కుండం రామిరెడ్డి (కోడుమూరు). ఓండం ఎద్దారెడ్డి (ఒద్దు వల్లు). వి పెద్దశివరెడ్డి (చింతెకుక్కుడు). జనాబ్ శహాబుద్దీన్ (రిజర్వుడు). కే ఎర్కారెడ్డి (గెన గుండ్ల). శ్రీ సోమిరెడ్డి (రాయసుంది). హెచ్ గండప్ప (రిజర్వుడు). పాటియాల హనుమంతరెడ్డి (దేవన్‌కొండ) కె పురుషోత్తమరెడ్డి (పత్తికొండ). ఎం తమ్మారెడ్డి (తుగలి). కె ఇ. రామన్న (కృష్ణగిరి). ఇ నాగన్నజోషి (వెల్దుర్తి). డి ఆర్ బగ్గారెడ్డి (దేతంచర్ల). కె శేషాద్రయ్యలు (దన్ పెదపలి). తెలికాట ఐయ్య (రిజర్వుడు). వి వెంకటకృష్ణమ రెడ్డి (పాతకోట). బవ్వాజి సుంకన్నగారు (నంది కొట్కూరు), గూరవరాజు వెంకట శేషయ్య (ఆత్మకూరు). జనాబ్ షెంషేర్ జయిస్ మీర్జా (రిజర్వుడు). యరవం పెదపాపిరెడ్డి (తమ్మడ పల్లె ఇందటూరు). ప్రమతి యాటల వారి సుబ్బ నరసమ్మ (రిజర్వుడు). బి రామిరెడ్డి (నంద్యాల) బి వెంకటరెడ్డి లేక మల్లు సుబ్బారెడ్డి (గడి వేముల). మల్లు సుబ్బారెడ్డి (పాణ్యం). ఎ. నారా యణంద్ది లేక బి వి సుబ్బారెడ్డి (బొను). బెల కాయల పెదసుబ్బారెడ్డి (కోయిలకుంట్ల). బి. వి సుబ్బారెడ్డి లేక ఎ. నారాయణరెడ్డి (రొర్నిపాడు). ఎం వి హంజారెడ్డి (లింగందిన్నె) టి వెంకయ్య (రిజర్వుడు). కాసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి (సిరు వెళ్ళగానపాడు). జనాబ్ అబ్దుల్లా (గండికోట- రిజర్వుడు). మర్తలూరు నాగిరెడ్డి (రుద్రవరం), సోముల సుబ్బారెడ్డి (ఆళ్ళగడ్డ). ఆర్ రామ లింగారెడ్డి (భాగలమ్మరి). మాసూమారు నారెయ్య (చూపాడు). అన్నపద్ది బాలకోటయ్య (యర్ర గండపాలెం) ఇమ్మడిసెట్టి హనుమయ్య (త్రిపు రాంతకం). జంతె రామిరెడ్డి (మార్కాపురం). ముదునూరు సోమయ్య (రిజర్వుడు), లింగారెడ్డి సుబ్బారెడ్డి (వార్నల). వేగిరెడ్డి దాలిరెడ్డి (అద్ది వీడు). గార రామిరెడ్డి (రావర్ల). టి జి శామ్యూల్ (రిజర్వుడు). కె. విరూపాక్షారెడ్డి (కంభం). జనాబ్ పేంసాహెబ్ లేక ఆజాద్ ఖాగ్ (రిజర్వుడు). జిల్లాల పాండురంగారెడ్డి (గిద్దలూరు). ముడియం చిన నరసింహారెడ్డి (కొమరవోలు) గార్లు

నెల్లూరు జిల్లాలో

శ్రీయుతులు అనుమల్లపూడి కోటయ్య (కొవ్వూరు కోట), వాల్లపల్లి గురవ్వనాయుడు(దర్శి). కోరబత్తుని చిన్నయ్య (రిజర్వుడు). ఇరమ తంటి బ్రహ్మారెడ్డి (తాళ్ళూరు). మాకినేని వరదయ్య (పొదిలి). మాల్ అబ్దుల్ రజాక్ (రిజర్వుడు) కైపు వీరారెడ్డి (వెదరిపట్ల). వి. మాల్కొండారెడ్డి (కనిగిరి). దానిరెడ్డి లక్ష్మిరెడ్డి (హనుమంతునిపాడు). పువుగుపాటి రామయ్య (వెలిగండ్ల). టి. అబ్రహామ్ (రిజర్వుడు). తూమాటి వెంకటన్ననాయుడు (మోపాడు). రావి అచ్యుతయ్యనాయుడు (కందుకూరు), దొందు కొండయ్య (రిజర్వుడు). దాగంటి రోశయ్య (కొండపి). నంబుమ్మ వెంకురామయ్య (సింగరాయకొండ) మక్కెన రామయ్య (గుడ్లూరు). కనగల్ల సుబ్బరామయ్య (కావలి) వంతేరు వరదారెడ్డి (బోగోలు). రెప్పారెడ్డి రామిరెడ్డి (జలదంకి చినలన్నలూరు) వడియాల కాయన్న (రిజర్వుడు). ధనేకుల నరసింహం (కలిగిరి). అంబవరం వెంకటరెడ్డి (ఉదయగిరి, నాగినేనిగుంట). మహమ్మద్ జావర్ సాహెబ్ (రిజర్వుడు). మన్నెరెడ్డి చంద్రశేఖరరెడ్డి (వందిపాడు). (ఆత్మకూరు చిరమలూరుకు ఎవరు నియమించబడలేదు). (మహిమలూరు— దేవరాయపల్లికి ఎవరు నియమించబడలేదు). బట్టి పాటి రామిరెడ్డి (కాలవాయి —విరూరు). శ్రీమతి వక్కా రంగనాయకమ్మ (రిజర్వుడు). బత్తిన రామకృష్ణారెడ్డి (అలూరు). పాదిలక్ల రామిరెడ్డి (కొడవలూరు), గడిరాజు కాలయ్య (కోవూరు). నెల్లూరు దశరథరెడ్డి (బుచ్చిరెడ్డిపాలెం) రిజర్వుడు స్థానానికి ఎవరు నియమింపబడలేదు). (ఇందుకూరుపేటకు ఎవరు (నియమింపబడలేదు). వంగల్లు కోదండరామిరెడ్డి (సేదూరు), ముబు కూరు ఎందరరామిరెడ్డి (ముత్తుకూరు-సర్వేపల్లి) సోమిరెడ్డి ఆదినారాయణరెడ్డి (నెల్లూరు - కసుమూరు). కోదాక దుర్మణమ్మ (రిజర్వుడు). దళిబొండ రామిరెడ్డి (పొదలకూరు - దబ్బచిట్టూరు). శ్రీమతి కె సుబ్బులక్ష్మమ్మ (రిజర్వుడు). కె రామనాయుడు (రాపూరు - సైదాపురం). కటికనేని కళ్యాణరావు (వెంకటగిరి) మిడిగంటి పెంచలయ్య (రిజర్వుడు). గజెం పూడి వెంకటప్పనాయుడు (డక్కిలి), వల్లరెడ్డి చంద్రశేఖర రెడ్డి (గూడూరుగుంట). పెదురుకు హుస్సేన్ సాహెబ్ (రిజర్వుడు). వేపురెడ్డి శ్రీనివాసులరెడ్డి (తిక్కనరం) నన్నారెడ్డి పిచ్చిరెడ్డి (యల్లగిరి) దువ్వూరి నల్లరెడ్డి (నాయుడుపేట). పేరాటి వెంకటరెడ్డి (సూళూరుపేట). రాయపాటి అన్నప్ప (రిజర్వుడు) గార్లు

చిత్తూరు జిల్లాలో

శ్రీయుతులు ఎ సుబ్రహ్మణ్యదారి (పెద తిప్ప సముద్ర-బద్రంకాయంపేట). మస్తాన్ ఖాన్ (రిజర్వుడు) పి. రామిరెడ్డి, (తంబాలపల్లి). ఎ. నరసింగరావు (పుంగ). కె సుబ్బారావు, (మాదపల్లి). తూర్పు వరదాసి). శ్రీమతి పి సరస్వతమ్మ (రిజర్వుడు) జి శ్రీ రామరెడ్డి (వాయల్పాడు). ఎన్. వెంకట నారాయణరెడ్డి (యేమకుర్తి). అబుల్ రహ్మాన్ సాహెబ్ (రిజర్వుడు). పి వెంకట మునిరెడ్డి (యర్రవారి పాలెం). ఆర్ రామచంద్రారెడ్డి (పాలేరు) జి చినదానయ్య (రిజర్వుడు). కడియాల అమ్మయ్య (పుంగనూరు), ఆం చెన్నారెడ్డి (రాయపేట). వి దాను (రిజర్వుడు). కడియాల రామయ్య (పాదం) వి మునిస్వామినాయుడు (పాకాల). కె కోదండరామనాయుడు (పేరపాకం). ఎన్. ఎట్టారామిరెడ్డి లేక ఎం ఉమాపతి రెడ్డి (చంద్రగిరి). ఎం ముక్కంటిరెడ్డి (తిరుపతి), జనాబ్ షేక్ ఇమామ్ సాహెబ్ (రిజర్వుడు). కె గంగారామిరెడ్డి (ఆక్కుర్తి) ఎన్ శ్రీనివాసులుచెట్టి (కాళహస్తి). ఎ బలరామరెడ్డి (వెంచేడు) జి గోపాలనాయుడు (ఎంపులు), ఎర్రాసింగరాయ (రిజర్వుడు). కె. శ్రీనివాసుచెట్టి (వరదునేను). శ్రీమతి కె విశాలాక్షమ్మ (రిజర్వుడు) ఆర్. రాఘవరెడ్డి (వెంకటగిరి కోట). ఆర్. సోమరామిరెడ్డి (గుడిపల్లి). డి రామబ్రహ్మం (పుత్తూరు) శ్రీసేనచంద్రరామిరెడ్డి (ఇరాల). కె వెంకట్రామారెడ్డి (నుంగంబాకం పట్టి). బి నారాయణస్వామిరెడ్డి (పెంటం). డి ఆంజనేయులునాయుడు (చిత్తూరు) ఎన్ ఎమ్ విరుపన్ (రిజర్వుడు) వి.నారాయణ (ఎనదాం). దాసరి అమ్మయ్య (రిజర్వుడు). ఎన్. ఎ వెంగళరాయనాయుడు (వెదమూరు). గాజుల దొరస్వామినాయుడు (పాలకొండ). కె చెందు రెడ్డి (వడమాలపేట). ఎం. సుబ్రహ్మణ్యంరాజు (కార్వేటినగరం) కాండేపు మునుస్వామి నాయుడు (నారాయణవనం). కె. కుమారస్వామి రెడ్డి (నగరి). శ్రీమతి వి జానకమ్మ (రిజర్వుడు). కె పి వెంకట్రాజు (వెదిమునవనం). టి రామనాథరెడ్డి (అమ్మవారిసత్రం) రిజర్వు స్థానానికి ఎవరు నియమింపబడలేదు) ఎం నాగస్వామి నాయుడు (పుత్తూరు) డి మునిరత్నం నాయుడు (వెల్లూరు). పి గోపాలరెడ్డి (కనకమ్మసత్రం). కేస్తూరాజు నారాయణపిళ్లె (రిజర్వు) గార్లు

రేడియో

(బుధవారం, ఆగస్టు 10)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 7.30 పాట, యామర్తి వరలక్ష్మి, 8.15 తరంగాలు; టి. రామకృష్ణశాస్త్రి 8.30 వయొలిన్: కె వి. రెడ్డి

మధ్యాహ్నం: 1.0 రికార్డులు; 1.40 రికార్డులు. 1.50 తెలుగులో వార్తలు; 4.0 రికార్డులు; 5.30 వయొలిన్ కె వి. రెడ్డి, 6.10 స్థానిక ప్రకటనలు; వాతావరణం; 6.20 గీతావళి టి. రామకృష్ణశాస్త్రి, 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రికార్డులు. 7.45 కవి, కావ్యం-ముదిగొండ వీరభద్రమూర్తి. 8.0 వీణ: కోకా సత్యవతి; 8.30 పాట: యామర్తి వరలక్ష్మి; 9.15 రికార్డులు. 9.30 వీణ: కోకా సత్యవతి; 10.0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్

411 మీటర్లలో: ఉదయం 7.30 పాట, నివృతి బోనోరయక్, 7.55 స్థానిక వార్తలు; 8.15 స్థానిక వార్తలు, 8.20 పాట వి ఆర్. ధనం; 8.50 తెలుగులో వార్తలు. 9.0 హిందూస్థానీలో వార్తలు. 9.15 నుండి 9.30 పాట; కమలాదేవి.

మధ్యాహ్నం 12.30 రికార్డులు; 12.45 హిందూస్థానీలో ప్రసంగం; 12.50 హిందూస్థానీలో వార్తలు; 1.0 (రికార్డులు), 1.25 తెలుగులో ప్రసంగం; 1.40 రికార్డులు, 1.50 తెలుగులో వార్తలు.

సాయంత్రం 5.30 పాట నివృతి బోనోరయక్, 5.20 పాట: అబ్దుల్ ఆజీజ్, 5.30 పాట కమలాదేవి, 5.50 స్థానిక వార్తలు, 6.30 తెలుగు కార్యక్రమం, 7.0 తెలుగులో వార్తలు; 7.15 తెలుగు కార్యక్రమం; 7.55 పాట, అబ్దుల్ అజీజ్; 8.0 హిందూస్థానీలో వార్తలు; 8.30 పాట నివృతి బోనోరయక్; 8.50 పాట: కమలాదేవి; 9.15 పాట అబ్దుల్ అజీజ్, 9.25 పాట కమలాదేవి, 9.40 హిందూస్థానీలో స్థానిక వార్తలు; 9.55 కవి సమ్మేళనం.

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7- స్వాగతం; 7.30 వీణ: వి. రామరత్నం; 8.15 రికార్డులు

211.3 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు; 4.30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు). సాయంత్రం 5.30 వారంగి; ఆరింటి; 6-10 స్థానిక ప్రకటనలు; వాతావరణం; వాణిజ్య వార్తలు, 6.20 పాట; చెన్నమ్మ; 7.0 పాట; టి. వి. కృష్ణమూర్తి; 7.30 సితార్: స్నేహలత, 10.0 రికార్డులు; 10.30 ప్రసార సమాప్తి

41.32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 8.30 పాట; మీనకోటని రామస్వామి

31.28 మీటర్లలో మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.50 తెలుగులో వార్తలు; 2.0 గోలువాద్యం; విలయ విద్యాలయం; 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం. 2.45 రికార్డులు; 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

60.98 మీటర్లలో సాయంత్రం 6.20 రికార్డులు 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 8.0 రక్త కమలం-దర్శికాత్మక రూపకం అదన జంపూర్తం దక్కిణి వావశాస్త్రి 9.30 వేణువు; వి జె. వర్మ 10.30 ప్రసార సమాప్తి.

భూటాన్‌తో ఇండియా కొత్త ఒడంబడిక

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

భూటాన్‌తో ఇండియా ప్రభుత్వం కొత్తగా శాశ్వత మిత్రత్వ సంధిని చేసుకున్నదని భూటాన్ ప్రతినిధివర్గం తరఫున భూటాన్ ప్రతినిధివర్గం ఇండియా ప్రభుత్వం తరఫున సిక్కింం పొలిటికల్ ఆఫీసర్ ఈ ఒడంబడికపై నేడు సంతకాలు చేశారని ఇండియా ప్రభుత్వ విదేశాంగ శాఖ నేడొక ప్రకటన చేసింది. ఈ ప్రకటనలో ఇంకా ఈ క్రిందివిధంగా వున్నది.

"ఇండియాలో బ్రిటిష్ పరిపాలన అంతరించి పోయిన కారణంగా యేర్పడిన వ్యవహారాలను సక్రమపరచే నిమిత్తమే మీ. రెండు ప్రాంతాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను నెలకొల్పే నిమిత్తమేమి కొత్త ఒడంబడికను చేసికొనే విషయమై ఇటీవలనే రాయబారాలు ప్రారంభమయ్యాయి

"ఈ కొత్త ఒడంబడిక ప్రకారం ఇండియా భూటాన్‌ల మధ్య కొత్త శాశ్వత మైత్రి వుంటుంది. భూటాన్ అంతరంగిక పరిపాలనలో తానేమీ జోక్యం చేసుకోబోనని ఇండియా ప్రభుత్వం హామీఇచ్చింది. తన విదేశాంగ వ్యవహారాలలో ఇండియా ప్రభుత్వం యిచ్చే సలహాల ప్రకారం నడుచుకోవడానికి భూటాన్ ప్రభుత్వం సమ్మతించింది. ఇండియా భూటాన్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం జరగాలని, ఇండియాలో నివసించే భూటాన్ ప్రజలను ఇండియా పౌరులతో పాటు సమానంగా చూడాలని ఈ ఒడంబడికలో పేర్కొనబడింది.

ప్రజారిపబ్లికు

భాగ్యవంతులకుకూడ ఆహ్లాదకరమైనది

కృత్రిమైలపు సబ్బుల వరిశోధనలు. కృత్రిమైలపు సబ్బులను తయారు చేయుటకును, ప్రప్రథమంగా గోద్రెజ్ వారు. మువ్వదెంట్ల పరిపక్వమైన అనుభవను నలవరించుకొని, ఎన్నికగన్నది "బాలీ" బ్రాండ్ స్నానపుసబ్బు. ఈ సబ్బు మృదుమధురమైన సువాసనకలిగి. శీఘ్రవారికికూడ అందుబాటులోనుండి సామాన్య స్థితిగల గృహస్థునకు తనకు తన కుటుంబమునకు పరిశుభ్రముగను, ఆరోగ్యవంతముగను ఉంచగల ఆనందమును సమకూర్చుచున్నది.

యితర సబ్బులవలె ఉపరిద్రవ్యములు కలిపి పెద్దదిగాను, ఒరుపుగాను చేయబడలేదు. నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైన సబ్బు.

మీరందరూ ఒకొక్క రోజు పెట్టె నేడే కొని తృప్తి పొందండి.

ప్రతైక రకపు పెండుము!

Turkish Bath Regd Godrej సోప్స్ లిమిటెడ్

గోద్రెజ్ (రిజిస్టర్డు) టర్కిష్ బాత్

గోద్రెజ్‌వారి శ్రేష్ఠమైన ఇతర ప్రొడక్టులు

షేవింగ్ స్టిక్ షేవింగ్ రౌండ్

గ్లిసరిన్ తలనూనె ఉదుకొలోన్

పూర్తిగా నూటికి నూరుపాళ్లు శుద్ధమైనది. జంతువుల క్రొవ్వు చేరలేదు.

గోద్రెజ్ సోప్సు లిమిటెడ్

మద్రాసు: 184 బ్రాడ్వే

SAMSONS DRESSES

మా ప్రతినిధులు లేనిచోట్ల యేజెంట్లు డీలర్లు కావలెను

వివరములకు:—

ది బెంగుళూరు డ్రస్ మాన్యుఫాక్చరింగ్ కో

ఆధరైజుట్లు — ఆంధ్ర, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు

జి. వెంకటప్పయ్య అండ్ సన్స్

గాంధీనగరం. - - - విజయవాడ

మధుమేహము

జగత్ప్రసిద్ధమైన "గిల్‌బర్ట్సు డయబెటిస్ క్యూర్" ప్రస్తుతం ఇండియాలో లభిస్తున్నది ఇది మధుమేహానికి అమోఘమైన ప్రత్యేకౌషధమని అత్యున్నత వైద్యశాస్త్రవేత్తలు కూడా ఒప్పుకుంటున్నారు. వ్యాధి ఎంత తీవ్రమైనా, ఎంతకాలంగాపున్నా, ఇది తక్షణం మహాశక్తిని అరికట్టి, శరీరశక్తిని పునరుద్ధరిస్తుంది ప్రఖ్యాతిపొందిన ఈ "గిల్‌బర్ట్సు డయబెటిస్ క్యూర్"ను వెంటనే వాడి. అది మీ ఎక్కువ జీవితానికి, ఆరోగ్య వికాసానికి ఏ విధంగా తోడ్పడునదో పరిశీలించండి 15 రోజులకు సరిపడే సీసా వెల రు. 10. తపాలాఖర్చు 12 అణాలు అదనం పేరు చెంతూ అమ్ముడుతున్నది

ఏజెంట్లు ఆన్వా అండ్ కంపెనీ. 286, తైనాంబార్ రోడ్డు, మద్రాసు.

గెలవండి! రూ. 25,000 గెలవండి!

గవర్నమెంటు రిజిస్టర్డ్ కంపెనీ నెం. 219 :: పోటీ నెం. ఏ. 9

కీసొల్యూషన్ సీలు అన్నదు (ది ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) లో ఉంచబడినది. మా సీలు అన్నదుతో సరిపోయే కరెక్టు సొల్యూషనుకు మొదటి బహుమతి రూ 12 000 లు మొదటి రెండువరుసలు కరెక్టుగా నున్నవారికి రెండవ బహుమతి రూ 7 000 లు. మొదటి వరుస కరెక్టుగా పంపినవారికి మూడవ బహుమతి రూ 3 000 లు. మొదటి మూడు సంఖ్యలు కరెక్టుగా పంపినవారికి నాలుగవ బహుమతి రూ 2,000 మొదటి రెండు సంఖ్యలు కరెక్టుగా నున్నవారికి అయిదవ బహుమతి రూ 1,000 లు వరుస క్రమమున యివ్వబడును.

పోస్టు ముగింపు తారీఖు 22-8-49 ఫలితము: 3-9-49

ప్రవేశరుసుము 1 చతురమునకు రూ 1/-, 6 చతురములకు రూ. 5/-

110

కనుపరచిన చతురమునకు 20 మొదలు 43 వరకుగల అంకెలను, వాటి విలువ, ఆక్షరము, బి మూలలుగా కూడితే మొత్తం మొత్తం 110 రావలెను ప్రవేశరుసుము మనియార్డరు ద్వారాగాని, లేక క్రాస్‌చేసిన పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవచ్చును ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడవలెను. మనియార్డరు రసీదు సొల్యూషనులతోగూడా జతపరచి పంపవలెను. ఎన్ని చతురములైనను నింపవచ్చును బహుమతులపై మేము మొత్తము వసూలైన బహుమతులు పంపబడును మేనేజరు నిర్ణయమే ముగింపు. 'Rainbow' పత్రికలో ప్రకటింపబడుతుంది. 4 అణాల తపాలా బిళ్ళను పంపినచో ఫలితాలు పంపబడును

THE RAINBOW COMPETITIONS, NO. A 9 306/1, Mint Street Madras 1

తూర్పు ఆఫ్రికా ఎదుర్కొంటున్న రెండు సమస్యలు

పీటర్ కోయినాన్జ్ వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 8—

తూర్పు ఆఫ్రికా దేశసేవాపరాయణుడు మిస్టర్ పీటర్ కోయినాన్జ్ నేటి సాయంకాలం ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ తూర్పు ఆఫ్రికాప్రజలను నేడు ఎదుర్కొంటున్న గొప్ప సమస్య విద్య, రాజకీయ విమోచనమేనని పేర్కొన్నారు.

ఈ సమస్యా పరిష్కారానికి ఇండియా ఏవిధంగానైనా తోడ్పడగలదేమో తెలుసుకొనడానికే తన రాకకు ముఖ్యకారణమన్నారు. మొత్తం జనాభాలో నూరింట ఒకటిగా మాత్రమే కమ వారిలో మాత్రమే చదువను వ్రాయను నేర్చినవారిని, తూర్పు ఆఫ్రికా మొత్తంమీద ఎం. ఏ. పరీక్షలు ఉత్తీర్ణులైనవారు నాలుగైదుగురే నేనని, ఇద్దరు మూడు విశ్వవిద్యాలయాలలో పట్టభద్రులని ఆయన అన్నారు.

తూర్పు ఆఫ్రికా ప్రభుత్వం యూరోపియన్ బిడ్డల విద్యావ్యాసానికి సాలీనా తలకు 24 పౌనులు భారతీయుల బిడ్డలకు నాలుగు పౌనులు చొప్పున ఖర్చుపెడుతూ ఆఫ్రికాలోని బిడ్డలకు ఒక్కొక్కరికి నాలుగు షిల్లింగులు మాత్రమే ఖర్చు పెడుతున్నదన్నారు.

కాంగ్రెస్ ప్రధాని సమావేశానికి పండిట్ నెహ్రూ ఆహ్వానం వచ్చిన సందర్భంలో తాను కెన్యాలోని తూర్పు ఆఫ్రికాలోని ప్రాథమికులకు ఆయన నుండి ఒక లేఖను గొనిపోయిన ఏప్రిల్ ఆప్రికాలోని భారతీయుల అభిమానుల ఉద్యోగులకు పెద్ద ప్రోత్సాహంగా మిస్టర్ కోయినాన్జ్ అన్నారు.

గాంధీజీ కృషిఫలితంగా ఇండియా ప్రభుత్వం పంపిన ప్రజలనుంచి ఆఫ్రికన్ విద్యార్థులకు 2 సీట్లకి సాంకేతిక విద్యలు లభించినవని ఆయన పేర్కొన్నారు.

తూర్పు ఆఫ్రికాలోని ఇతర సమస్యలలో ముఖ్యమైనది భూమి సమస్య అని మిస్టర్ కోయినాన్జ్ అన్నారు.

1915 వ సంవత్సరపు భూస్వామ్య శాసనాన్ని బట్టి ఆఫ్రికా అభివాసులకు స్వంతంగా భూమి లేకుండా పోయినదని, దాము ఆ శాసనం రద్దు చెయ్యవలెనని ప్రభుత్వాన్ని అర్థిస్తున్నామని ఆయన అన్నారు.

శాసనసభలో గాని కేంద్ర కార్యాలయంలో గాని సరైన ప్రాతినిధ్యం లేకపోవడంవల్ల యూరోపియనులకే లాభకరమైన కెన్యా ఆఫ్రికన్ యూనియన్ తూర్పు ఆఫ్రికా స్వాతంత్ర్య ఉద్యమంలో చెయ్యగలిగినంత కృషి చేస్తున్నదని మిస్టర్ కోయినాన్జ్ అన్నారు.

మహాత్మాగాంధీ మహోపదేశమైన అహింసకు భారతీయులకు, ఆఫ్రికనులకు మొత్తంమీద స్ఫూర్తి కలిగించిందని ఆయన అన్నారు.

అష్యూరయిజ్ మెంట్లపై పన్ను విధింపు ఆలోచన

ప్రధాని నెహ్రూగారిపై పత్రికాధిపతుల రాయబారం

న్యూఢిల్లీ ఆగస్టు 8—

ఇండియా, పాకిస్తాన్ వార్తాపత్రికల సంఘం తరఫున లోకమాన్య రామనాథ్ గోయెంకా, ఇతరులు ప్రధాని పండిట్ నెహ్రూను కలిసి వార్తాపత్రికలపై విధించదలచిన పన్ను గురించి చర్చించారు.

ఈ రాయబారవర్గంవారు అడ్వర్టయిజ్మెంట్లపై పన్ను విధించినట్లయితే పత్రికల అభివృద్ధి దెబ్బతినగలదని ప్రధానికి వివరించినట్లు తెలుస్తున్నది.

పత్రికలపై పన్ను విధించడమంటే వార్తా ప్రచారంపై పన్ను విధించడమేనని, ప్రజాస్వామిక సమాజం కావాలంటే పత్రికలు స్వేచ్ఛగా పెంపొందవలసి ఉన్నదని రాజ్యాంగంలో పత్రికా స్వాతంత్ర్యం హామీ ఇవ్వబడిందని, అందువల్ల పత్రికలపై పన్ను విధించడం అవసరం కాదని వారు ప్రధాని నెహ్రూకు చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూతో వారు మొత్తం మీద 45 నిముషాలు సంభాషించారు.

యుద్ధానికి వ్యతిరేకంగా శాంతి సంఘటన

కలకత్తా ఆగస్టు 8—

వచ్చే సెప్టెంబర్ నెలలో బెంగాల్ రాష్ట్రీ శాంతిమహాసభను సమావేశపరచాలని కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో గల బెంగాల్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ తీర్మానించింది.

ఇతర దేశాలలోని ప్రజలతోపాటు ఇండియా ప్రజలకూడా మరొక యుద్ధంలో ఇరుక్కునే ప్రమాదం ఉన్నందున ఇతర ప్రజాస్వామిక పక్షాలతోచేరి యుద్ధానికి వ్యతిరేకంగా రాష్ట్రీయ శాంతి మహాసభను జరపాలని తీర్మానంలో పేర్కొన్నారు.

కాశీ సంస్థానం ఆర్థిక పరిస్థితిని పరిశీలించడానికై ఇండియా ప్రభుత్వం స్టేట్సుశాఖ ఉద్యోగి మిస్టర్ యం. బి. లాల్ కాశీ సంస్థాన రాజధాని రామనగర్‌కు పోవుచున్నారు. అక్కడ సంస్థానం విలీన సమస్యలను గురించి స్టేట్సు శాఖాధికారులతో చర్చలు జరుపుతున్నారు.

"భాషారాష్ట్రాల నిర్మాణంలో ఎంతమాత్రం విలంబనతగదు"

—జయప్రకాశ్ నారాయణ్ హెచ్చరిక

కలకత్తా ఆగస్టు 8—

భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణంలో ఇక నెంతమాత్రం జాగుకూడదని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించవలసి వున్నదని సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ప్రకటించారు.

పత్రికా విలేఖరుల ఎదుట ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు:

"ఆహారం, వస్త్రసమస్యలు పరిష్కరించబడే వరకు ఈ సమస్యను వాయిదా వేయవచ్చునని ఒకప్పుడు సోషలిస్టుపార్టీ భావించింది. ఈ సందర్భంలో దిన దినం పెరిగిపోతున్న ఆవేశాలదృష్ట్యా ఈ సమస్యను ఇక వాయిదావేయడం ఉచితం కాదని నేను భావిస్తున్నాను.

"రాష్ట్రాలమధ్య ఏవైనా తగవులున్నంతే వాటిని ఆయా రాష్ట్రాలకు సంబంధించిన ప్రతినిధుల సమావేశమై ఉమ్మడిగాను చర్చించి పరిష్కరించుకోలేకపోతే ప్లెబిసైట్ ద్వారా ప్రజాభిప్రాయం తెలుసుకోవచ్చును. నిష్పక్షపాతమైన విచారణ సంఘాలన్నిగాని, కమిషన్లనుగాని నియమించి తద్వారా తెల్సుకోవచ్చును. ఏ మార్గమైనా సరే ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా పరిష్కారం కావాలిగాని వాలంటే ఇంతకంటె వేచుదగినది లేదు.

"పరస్పర విందలు వల్లగాని, దెబ్బలాటల వలగాని ఈ సమస్య పరిష్కారం కాదు. కబ్జాన్వేషణ వ్యాప్తి ఫలితంగా దేశ విభజనకు అంగీకరించవలసి వచ్చింది. అందుచేత భాషాప్రయుక్త రాష్ట్రాల సమస్యను విశాలదృష్టితో పరిష్కరించడం ఉచితం."

అతివాదపక్షసమైక్యత

అతివాద పక్షాల సమైక్యతకోసం జరుగుతున్న ప్రయత్నాలను గురించి ప్రసంగిస్తూ అతివాద పక్షాలన్నిటిని రద్దుచేసి ఒకేపార్టీగా ఏర్పాటు చేయాలని సోషలిస్టుపార్టీ ప్రతిపాదించినదని శ్రీ జయప్రకాశ్ వివరించారు. అలా చేస్తే సోషలిస్టుపార్టీని కూడా రద్దు చేయాలనుకున్నారు. లేదేమో ఏకాభిప్రాయం గల కొన్ని ప్రత్యేక సమస్యలకు సంబంధించినంతవరకు మిగతా అతివాదపక్షాలు సోషలిస్టుపార్టీలో చేరాలని తాము ప్రతిపాదించామని వెల్లడించారు. ఎన్నికలు మున్నగు ఏకాభిప్రాయం కల సమస్యలలో మిగతాపక్షాలు సోషలిస్టుపార్టీలోచేరి కాంగ్రెసును ఓడించాలని అన్నారు.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు తప్పక ఓడిపోగలదన్నంతమాత్రాన ఇందుకోసం అభ్యుదయ ప్రతిఘాత పక్షాలతో తాము చేతులు కలపగలమని భావించరాదని, దేశక్షేమంకోసం కాంగ్రెసు ప్రభుత్వాలకు బదులుగా సోషలిస్టు ప్రభుత్వం నెలకొల్పబడాలని మాత్రమే తమ వుద్దేశమని ఆయన వివరించారు.

"కాంగ్రెసు ప్రభుత్వాలే ఇంకా అధికారంలో వుంటే, ప్రస్తుత విధానాలనే అనుసరిస్తూ వుంటే దేశంలో కల్లోలం తప్పదని నా దృఢ విశ్వాసం. ఈ కల్లోలానికి కాంగ్రెసు ప్రభుత్వాలే బాధ్యత వహించవలసి వుంటుంది" అని శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు. ఇంకా ఇలా అన్నారు:

ఎటువంటిదారి ఏదైనాన్ని ఇచ్చిన కాంగ్రెసు ప్రభుత్వాలు దేశానికి, కార్మిక కర్షకులకు దారిచూపలేకపోతున్నాయి. ఈ కారణంగా బెంగాల్‌లోను ఇండియా అంతటా కూడా సోషలిస్టు ప్రభుత్వాలను నెలకొల్పాలని మేము కోరుతున్నాము."

రైల్వే కార్మికుల అసంతృప్తి

ఇండియా ప్రభుత్వం ఆలిండియా రైల్వే కార్మికుల ఫెడరేషన్ బలాన్ని కొంత పడగొట్టడానికి ప్రయత్నిస్తున్నదని, ఇలా చేస్తే ఫెడరేషన్ తన బలాన్ని నిరూపించడానికి లాంఛనప్రాయ సమ్మె చేయవలసి వస్తుందని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆలిండియా రైల్వే కార్మికుల సభలో ప్రసంగిస్తూ నేను చెప్పాను.

ఫెడరేషన్‌కు, రైల్వేశాఖకు మధ్య జరిగిన ఒడంబడికను అమలు జరపక పోవడం మూలంగా కార్మికులలో అసంతృప్తి తీవ్రతరమవుతున్నదని, తమ కోర్కెల కోసం వారు సమ్మె చేయడానికి కూడా సిద్ధపడుతున్నారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సోషలిస్టుపార్టీ నిర్మాణం

వృత్తులవారీ కామందు, కార్మిక సంఘాలు వ్యవసాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఇతర వృత్తి సంఘాలను కూడా సోషలిస్టుపార్టీలో చేర్చుకుని దానిని ప్రజాస్వామ్యయుతమైన ప్రజాపక్షంగా నిర్మించడానికి ప్రయత్నిస్తున్నామని నేను త్వరలో పాట్నాకు బయలుదేరే ముందు పి. టి. ఐ. విలేకరితో శ్రీ జయప్రకాశ్ చెప్పారు.

కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుత విధానాన్ని ప్రజలు వ్యతిరేకించడంలేదని తమ సంభాషణలో వ్యక్తమైనదని, త్వరలోనే కమ్యూనిస్టు ప్రభావం తొలగిపోగలదని తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు. కమ్యూనిస్టుపార్టీ తన ప్రస్తుత విధానాన్ని మార్చుకొని ప్రజాస్వామిక పద్ధతులపై బహిరంగంగా పనిచేస్తూ దేశంలో కల అవకాశాలను వినియోగించుకొనగలదని తాను ఆశిస్తున్నానన్నారు.

కార్యకర్తల సమావేశం

నిన్నరాత్రి పశ్చిమ బెంగాల్ సోషలిస్టు కార్యకర్తల సమావేశంలో శ్రీ జయప్రకాశ్ ఉపన్యసించారు. విలేకరులను సమావేశంలోకి రానివ్వలేదు. దేశంలో సోషలిస్టు ప్రభుత్వం స్థాపించడానికి విప్లవం అవసరమని ప్రజలు ప్రస్తుతం వుద్రేకంగా వున్నారని శ్రీ జయప్రకాశ్ చెప్పినట్లు సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో పేర్కొనబడినది.

రష్యా పత్రికలకు, ఇండియా పత్రికలకు పోలికలేదని, స్వతంత్ర సమాజ పోటీలో ఉపనిలా లోకి రానున్నందున కార్యకర్తలందరు గట్టిగా పనిచేసి ప్రజలతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకుంటే జయం తప్పదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రాలలో కేంద్రం పసూలుచేయు పన్నులు

253 వ క్లాజుపై రాజ్యాంగ పరిషత్తు చర్చ

న్యూఢిల్లీ ఆగస్టు 8—

ఇండియా నూతన రాజ్యాంగంలోని 253 వ క్లాజు ముసాయిదాలో సెంటి వనిలో ఎగుమతి కేంద్ర రాష్ట్రాల వసూలు పన్నులకు సంబంధించిన దానిపై నేటి రాజ్యాంగపరిషత్తులో చర్చ ప్రారంభమైంది.

యూనియన్ పట్టికలో పేర్కొనబడిన పన్నులను మినహాయించి మిగిలిన పన్నులపై కేంద్రం మంజూరు విధించి, ఎవూరు చేయాలని, పార్లమెంటు శాసనం ద్వారా ఆదేశించబడినప్పుడు ఈ మొత్తాన్ని రాష్ట్రాలకు పంచి ఇవ్వవలసివుంటుందని ఈ క్లాజు నిర్దేశిస్తున్నది.

దానిపై అస్సాం ప్రధాని శ్రీ గోపీనాథ బార్దోలాయ్ మాట్లాడుతూ, అస్సాం ఎదుర్కొనవలసిన ఆర్థిక సమస్యలు వర్ణనాతీతాలని పేర్కొంటూ ఆ రాష్ట్రానికి హెచ్చు మొత్తాలను కేంద్రం కేటాయించవలసి వుంటుందని విజ్ఞప్తి చేశారు. ఇండియా తూర్పు సరిహద్దును కాపాడుతున్న ఈ రాష్ట్ర విషయంలో కేంద్రం జాగ్రత్త వహించాలనికూడా హెచ్చరించారు. ఇన్నాళ్లు సరిహద్దులలో నివసించినవారిని అస్సాం కమ్యూనిస్టులు లొంగదీయడానికి చేస్తున్న ప్రయత్నాల దృష్ట్యా అయినా వెంటనే తగు ఆర్థిక సహాయం అస్సాంకు జరగాలని అన్నారు.

అస్సాం మంత్రి రెవరెండ్ నికల్స్ రే మాట్లాడుతూ అస్సాంరాష్ట్రానికి కేంద్రంనుండి కోట్లు రూపాయలు గ్రాంటు యివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఉప్పుమీద పన్ను విధించడాన్నే క్లాజును కూడా మినహాయించి చేయడం అవసరం అన్నారు.

శ్రీ బి దాస్ మాట్లాడుతూ సర్కార్ కమిటీ చేసిన సూచన ప్రకారం రాష్ట్రాలకు కేంద్రం పంచాలని వేసే ఎక్సైజ్ సుంకంలో నూటికి 60 వంతులు వాటికి పంచిపెట్టాలని సూచించారు. ఒరిస్సా ఉత్పత్తిమీద ఎక్సైజ్ సుంకం విధించడంవల్ల రైతులందరూ కమ్యూనిస్టుల అనుచరులుగా అవడానికి వీలుకలుగుతున్నదని హెచ్చరిక చేశారు. ఒరిస్సా రైతుల అనుభవిస్తున్న కష్టాలను వివరించారు. ఉప్పుమీద పన్ను రద్దు చేయడంలో బ్లాక్‌మార్కెట్లు, ఉప్పురయాతుదేవే పాడు దానిధరలను పెంచివేశారని ఒరిస్సాలో ఇదివరకు లేదు అనాకుఅమ్మే ఉప్పు ప్రస్తుతం ఆయాదారు అగారు అమ్ముతున్నారని కూడా పేర్కొన్నారు.

మిస్టర్ తాజ్‌మల్ హుస్సేన్ మాట్లాడుతూ శ్రీ త్యాగి సవరణను బలపరచారు. విదేశాలనుంచి దిగుమతిచేసే ఉప్పుమీద పన్ను ఎందువలన విధించరాదని ప్రశ్నించారు.

మిస్టర్ నజీరుద్దీన్ అహ్మద్ కూడా శ్రీ త్యాగి సవరణను బలపరచారు. ఉప్పుపై పన్ను రద్దు చేయడంవలన ప్రజలకు గాకుండా ఉప్పు వ్యాపారులకు విపరీతమైన లాభం కలుగుతున్నదని అన్నారు. గాంధీజీ బోధించిన అనేక సిద్ధాంతాలను కాదని ఈ విషయంలోనే ఎట్టుబడవలసిన అవసరం లేదని పేర్కొన్నారు.

శ్రీ రాజా బహదూర్ మాట్లాడుతూ శ్రీ త్యాగి సవరణను వ్యతిరేకించారు. ఉప్పుపై పన్ను విధిస్తే రాజస్థాన్‌లో తిరిగి ఉప్పు సత్యాగ్రహం జరగదని హెచ్చరిక చేశారు. దండి సత్యాగ్రహం నాటి రోజులను కాంగ్రెస్ వాదులు తిరిగి జ్ఞప్తికి తెచ్చుకోవాలని అన్నారు.

సర్దార్ హుకుంసింగ్ మాట్లాడుతూ శ్రీ త్యాగి సవరణను బలపరచారు. ఉప్పు పన్నువలన వచ్చే ఆదాయాన్ని కరగ్రాహకుల సమ్మతిలేకుండా వినియోగించడం తమకు యిష్టంలేదని వాదించారు.

ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా శ్రీ త్యాగి సవరణను శాశ్వతంగా వ్యతిరేకించారు. అవసరమైతే ముందుముందు ఉప్పు పన్ను విధించడానికి రాజ్యాంగంలో తగు సవరణ చేసుకొనగలరని అంటూ తగిన సహాయం చేయడం అవసరమన్నారు.

ఇంక చర్చను ముగింపుచేయాలని ఒకసభ్యుడు చేసిన సూచనకు సభవారు ఆమోదించారు.

పిమ్మట డాక్టర్ అంబేడ్కర్ చర్చకు సమాధానం చెబుతూ, శ్రీ త్యాగి సవరణను తాను అమోదిస్తున్నానని అన్నారు. యూనియన్ అధికారాల సంఘం చేసిన సూచనలప్రకారం రాజ్యాంగ రచనా సంఘం ఈ క్లాజును తయారుచేసిందని అన్నారు. కనుక ఇందుకో రాజ్యాంగ రచనా సంఘంవారు చేసిన దేమీలేదని పేర్కొన్నారు. విదేశాలనుంచి దిగుమతి జరుగు ఉప్పు మీద ప్రభుత్వం పన్నులు విధించవచ్చునని ఈ శాసనం అభివృద్ధి చెందదని అన్నారు. కనుక ముందు వర్తమానస్థితి పార్లమెంటు ఆమోదానికి ఈ విషయం వదలివేయడం జరిగిందని కూడా వివరించారు.

ఇంతలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ కలగజేసుకొని శ్రీ త్యాగి సవరణను త్రోసివేయాలని అన్నారు. పిమ్మట ఈ క్లాజు వోటింగు విధించబడింది.

పరిషత్తు సమావేశం సోమవారం మధ్యాహ్నం మూడు గంటలవరకు వాయిదా వేయబడింది.

స్వాతంత్ర్య దినోత్సవం

ఇండియా ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 8—

ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవం ఆడంబరంలేకుండా జరుపడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. దీపాలరి అను పరిగింపడం వుండదు. ఇండియా అంతటా ముఖ్య కేంద్రాలలో సైనిక ప్రదర్శనలు జరుపుతారు.

ఆనాడు న్యూఢిల్లీలోని ఎర్రకోటపై ఉదయం 8.30 గంటలకు ప్రధాని నెహ్రూ పతాకోత్సవం జరుపుతారు. సాయంత్రం ప్రభుత్వ భవనంలో గవర్నర్‌జనరల్ శ్రీ రాజగోపాలాచారి చేసే విందుకో విదేశ రాయబార వర్గాలవారుకూడా పాల్గొంటారు.

ఉదయం 6 గంటలకు రాజ్‌ఘాట్‌వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపి మహాత్మునిసమాధిపై పూలమాలలు సమర్పించడానికి ఢిల్లీ రాష్ట్రీ కాంగ్రెస్ సంఘం నిర్ణయించింది. ఈ ఉత్సవంలో గవర్నర్‌జనరల్, ఇండియా ప్రధాని, ఇతర మంత్రులు కూడా పాల్గొనగలరని తెలుస్తున్నది.

న్యూఢిల్లీలో 100 మంది హోటల్ కార్మికుల అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

నేడు న్యూఢిల్లీలో ఒక హోటలు ఎదుట వెయ్యిమంది హోటల్ కార్మికులు జరిపిన ప్రదర్శన ఫలితంగా వారిలో దాదాపు 100 మందిని పోలీసులు అరెస్టుచేశారు. వారు హోటల్‌సామానును ధ్వంసం చేసినట్లు తెలుస్తున్నది.

అప్పటినుంచి కార్మికులు మరొక హోటల్ వైపుకు ఊరేగింపుగా వెళుతుండగా పోలీసులు వారిని చెదరగొట్టి కొందరిని అరెస్టుచేశారు.

హోటల్ యజమాని కార్మికుల కోర్కెలను అంగీకరించకపోవడమే కాక యూనియన్ కార్యదర్శిని కొట్టినందుకు అసమ్మతిగా ప్రదర్శన జరిగిందని కార్మిక సంఘ ప్రతినిధి తెలియజేశారు.

కొందరు హోటల్ కార్మికులు నేడు సమ్మె చేస్తున్నారు.

డిమిట్రాఫ్ స్థానే ప్రధానమంత్రిగా కోల్వరాఫ్ నియామకం

సోఫియా ఆగస్టు 8—

పోలిట్‌బ్యూరో సభ్యుడు వ్లాదిమిర్ పోప్తొమోవ్ వాసిల్ కోల్వరాఫ్ స్థానే బల్గేరియన్ విదేశాంగమంత్రిగా నియమించబడ్డారు. డాక్టర్ డిమిట్రాఫ్ మరణించడంచేత కోల్వరాఫ్ ప్రధానమంత్రి అయారు.

మంత్రివర్గం పునర్నిర్మాణంలో దేశీయాంగమంత్రి అంటన్ యూగోవ్ ఉపప్రధానమంత్రి అయారు.

కాఫీహోటి కత్తివేసి అమ్మినందుకు

జరిమానా

మదనపల్లి ఆగస్టు 8—

కాఫీహోటి కత్తివేసి అమ్మిన నేరానికి మదనపల్లి సెకండ్‌క్లాసు శ్రీ వి. సీతారామయ్యగారు యిచ్చిన ఒక వర్తకునికి 25 రూపాయల జరిమానా విధించారు.

మిత్రకాజుమియా భ్రమపు వసోరచన సంఘం కృషితో ఎనాకరించిన ప్రొఫెసర్ యస్ బోస్, డాక్టర్ జి సి ఘోష్ తదితర ఇండియాలో ప్రముఖ శాస్త్రజ్ఞుల వలన వాది ఇండియా ప్రభుత్వ ఉద్యోగాలు ప్రకటించబడిను.

గుంటూరు జిల్లా స్థానికసంస్థల ఎన్నికలు

రాష్ట్రీకమిటీ విధానం పట్ల కాంగ్రెస్‌వాదులఅసమ్మతి ప్రదర్శనం

విజయవాడ, ఆగస్టు 7—

గుంటూరుజిల్లానుంచి వచ్చిన దాదాపు రెండువేలమంది కాంగ్రెస్‌వాదులు నేటి మధ్యాహ్నం నిమంతెంట ఊరేగుతూ గుంటూరు పురపాలక సంఘానికి, గుంటూరుజిల్లా బోర్డుకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించడంపట్ల తమ నిరసనను తెలియజేస్తూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంలో అప్పీళ్లను విచారిస్తున్న రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్యరంగా, ఆఫీసునుండి బయటకువచ్చి కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయంలో సర్వామోదకరమైన విధానం అవలంబించబడగలదని వాగ్దానంచేశారు.

అంతకుముందు రాష్ట్రీ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. తిమ్మా రెడ్డిగారు, ఆఫీసుముందు గుమిగూడినవారు, ఎక్కడినుండి అక్కడికి వెళ్ళిపోవాలని విజ్ఞప్తిచేసినా ఫలితం లేకపోయింది.

రాష్ట్రీ కమిటీ అవలంబించిన విధానంవల్ల తమ నిరసనను తెలియజేస్తూ, గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు సెలక్షన్ కమిటీ నుంచి రాజీనామా చేశారు. సెలక్షన్ బోర్డునుండి ఆయుదుగురు సభ్యులలోను మిగతా ముగ్గురు సభ్యులకోసే ఈ అభ్యర్థుల నిర్ణయం జరగడం అసమ్మతిని ప్రకటించడానికి ముఖ్యకారణమని తెలుస్తున్నది.

అప్పీళ్ళ విచారణకు ఆచార్యరంగా గారి సమ్మతి

విజయవాడ, ఆగస్టు 8—

గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు తరపున పోటీచెయ్యడానికి లోగడ అనుమతి నిరాకరించబడిన సుమారు 20 మంది అప్పీళ్ళను ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య రంగా గారు నిన్న సాయంత్రం స్వీకరించారు. నిష్పక్షపాతంగాను, న్యాయంగాను అప్పీళ్ళను విచారించడానికి ఆచార్య రంగాగారు వాగ్దానం చేశారు. రాష్ట్రీ కాంగ్రెసువారు నిన్నరాత్రి ప్రొద్దుపోయిన తర్వాత కొన్ని అప్పీళ్ళను విచారించారు.

జిల్లాబోర్డు ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించడంలో ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెసు వారు తమ విధానాన్ని మార్చుకోకపోతే కొందరు కాంగ్రెసువాదులు స్వతంత్ర సభ్యులుగా పోటీ చెయ్యడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

బొంబాయిలో నవ ఇంగ్లీషు దినపత్రిక "భారత్" మంగళవారంనుంచి వెలువడుతున్నది.

బీహార్‌లో ఒరిస్సా సంస్థానాల విలీనం

కొందరు మాజీ సంస్థానాధిపతుల నిరసన

కలకత్తా, ఆగస్టు 8—

ఒరిస్సా సంస్థానాలైన పాట్నా, సేరైకాలా, కలాహాండీ సోనేపూర్, బౌధ మాజీసంస్థానాధిపతులు ఖర్సవాన్, సరైకెల్లా సంస్థానాలను బీహార్‌లో విలీనంచేయడాన్ని ప్రతిఘటిస్తూ, వీటిని ఒరిస్సాలో లీనంచేయవలెనన్న సమస్యపై ఆ సంస్థానాల ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనడం మంచిదని సూచిస్తూ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు విజ్ఞాపన పంపించారు.

కలకత్తా పౌరుల సముచిత చర్య

బాంబును వేసినవారినిపట్టుకున్నవైనం

కలకత్తా ఆగస్టు 7—

నేటి సాయంత్రం నార్త్ కలకత్తాలోని ఒక ప్రాంతంలో ఒక నాటుబాంబు ప్రేలగా, చుట్టుపక్కలనున్న ప్రజలు మూగి, ఆ బాంబునువేసిన ఇద్దరు వ్యక్తులను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ బాంబు పేలుడులో ముగ్గురికి గాయాలు తగిలినవి. పట్టుబడిన వారివద్ద ఇంకొక నాటు బాంబు వున్నది.

బొంబాయి రాష్ట్రంలో సౌరాష్ట్రం విలీనం

స్టేట్సుశాఖ ఉత్తరువులకోసం నిరీక్షణ

అహమ్మదాబాద్, ఆగస్టు 8—

బొంబాయి రాష్ట్రంలో సౌరాష్ట్రం విలీన సమస్యను గురించి స్టేట్సుశాఖ ఉత్తరువులకోసం సౌరాష్ట్ర ప్రభుత్వం నిరీక్షిస్తున్నదని సౌరాష్ట్ర రాజ్యాంగ ప్రధాని శ్రీ బలవంతరాయ్ మెహతా నేడు పత్రికా విలేకరులతో వెల్లడించారు.

కలకత్తాకు దలైలామా సోదరుని రాక

కలకత్తా, ఆగస్టు 8—

టిబెట్ అధిపతి దలైలామా సోదరుడు మిస్టర్ సిటూనో గ్యాల్‌పోలిన నేడు టిబెట్‌నుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు. ఈయన వయస్సు 27 సంవత్సరాలు. నాలుగేళ్ళనుంచి నాంకింగ్ విశ్వవిద్యాలయంలో విద్య నభ్యసిస్తున్నారు.

తనకు అధికారపదవి ఏమీలేదని, పండిట్ నెహ్రూతో తాను మైత్రీపూర్వకంగా మాత్రం సంభాషించానని ఆయన తెలిపారు. ఏదైనా ఇండియన్ విశ్వవిద్యాలయంలో విద్యార్జన చెయ్యాలనే కోరికను వెల్లడించారు.

ఆయన నేటిసాయంత్రం పశ్చిమ బెంగాల్ గవర్నర్‌ను సందర్శించి రేపు టిబెట్‌కు బయలుదేరి వెళతారు.

సర్దార్ పటేల్ ఆరోగ్యం

బొంబాయి, ఆగస్టు 8—

ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్‌కు బొంబాయి ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ గిల్డర్ నేటి ఉదయం బిర్లా భవనంలో తిరిగి పరీక్షించారు. సర్దార్ పటేల్ ఆరోగ్యస్థితి సంతృప్తికరంగానే వున్నట్లు బిర్లాభవనంలో విచారించగా తెలిసింది. బొంబాయిలోని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ విషయం ఎటువంటి నిర్ణయం చర్చించి నిర్ణయించగలరు.

ఈ రోజున సర్దార్ పటేల్ ఎవరిని దర్శించ కుండా ప్రశాంతంగా గడిపారు.

వాణిజ్య వీధి

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 8—

అమ్మకం పన్ను	రూ	అ	పై
సవరం రిజర్వరేట	74	8	.9
ప్యూర్ బంగారం	114	12	.8
మూపా బంగారం	1	4	.6
వెండి పందటులారా	163	0	.9
వెండి తులం	1	11	.9

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెసిన్ వరకు		
బజారు ధర		188.8.8
వేరుశెనగనూనె బజారు ధర		
(గ్యారంటీ)	382 0.0	383.0.3

కొబ్బరినూనె

(37 పౌన్లు) గంటర్బా 1 8	32 8.8	32.13.9

ఆముదం

బువక్షా "శివ"	
(500 పౌన్లు) జారుల	805.8.9

పంచదార

ఉప్పూరు (2 అందలు)	స్టాకులేదు
హాస్పేట (2 అందలు)	స్టాకులేదు
చిల్లర ధర) ఏసె 1-3	1. 3.8
దోరా (తెలుపు) (20 పౌనులు)	12. 0.0
షుగర్ (క్యాండీ) ,,	15. 0.0
ఫ్లవర్ షుగర్ (క్యాబీ) ,,	16. 0.8
కాన్‌పూర్ (2 అందలు) 110.0.0	112. 8.8

న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

న్యూయార్క్, ఆగస్టు —

నేటి ఓపెనింగు	29.78
నేటి క్లోజింగు	29.78

1949 విరోధినామ సంవత్సర శ్రావణ బహుళ విదియ బుధవారం ఆగస్టు 10-వ తేదీ

విదియ రాత్రి 3.48 గంటలవరకు
శతభిష నక్షత్రం తె॥ 5.54 గంటలవరకు
వర్జ్యం: ప॥ 11.34 మొ॥ 1.19 గంటలవరకు

ఇదివరకు పశ్చిమబంగాళంలో గవర్నర్‌గా పనిచేసిన సర్ ఫ్రాన్సిస్ మూడీ, ఉద్యోగం విరమించి ఆఫ్రికాకు వెడుతూ ఆగస్టు 8 వ తేదీన కరాచీనుంచి బొంబాయి వచ్చారు.



రెక్సోనాలోని కేడిల్ అనే పదార్థమే మీ చర్మమును ఇంకా ఆరోగ్యకరముగను, స్వచ్ఛముగను మరియు మృదువుగను జేయును

రోజుకి రెండుసారులైనను రెక్సోనాను వాడుటకు మొదలు పెట్టండి. కేడిల్‌తోగూడిన దాని నురుగును మీ చర్మములోనికి మెల్లగా ఒత్తి తరువాత దానిని కడిగివేయండి. రెక్సోనాలోని కేడిల్ మీ చర్మమునకు క్రొత్త ఆరోగ్యమును తెచ్చును. అది దానిని స్వచ్ఛముగను, మృదువుగనుజేసి దానికి క్రొత్తదై నటువంటియు, చిరకాలముండునటువంటియునైన మనోహరత్వమును నిచ్చును.



రెక్సోనా

కేడిల్‌తో గూడిన సబ్బు ఇది ఒక్కటే

RP 47 208 TT

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the 'Indian Express' Press Old Madras Club Compound 'CLUB HOUSE', Mount Road, Madras.

★ ★ ★

Andhra Prabha.' Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 34
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
11-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

80742

గౌరీశంకర్ శిఖరం

—అవరోహణ యత్నానికి ఆటంకం

లండన్ ఆగస్టు 9—

గౌరీశంకర్ (ఎవరెస్ట్) శిఖరాధిరోహణకు ఇంకా కొన్నేండ్లవరకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడవని టిబెట్ వార్త పరివాలకుడు, మతాచార్యుడు దలైలామా అన్నారు.

లామా ప్రతికూలంగా బ్రిటిష్‌వారి గౌరీశంకర్ శిఖరాధిరోహణ ప్రయత్నాలు ప్రస్తుతానికి ఆగిపోయాయి.

ఆగ్నేయ ఆసియా ఆర్థిక పరిస్థితి

వాషింగ్టన్‌లో చర్చించబడగలదట

లండన్, ఆగస్టు 9—

ఆర్థిక సంబంధముల సందర్భంగా బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్, ఆర్థికమంత్రి సర్ క్రిప్స్ ఈ నెలాఖరున వాషింగ్టన్ వచ్చినప్పుడు ఆగ్నేయ ఆసియా ఆర్థిక పరిస్థితిని గురించికూడా చర్చించగలరని, ఒక బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు

ఆర్థికంగా అఖండ భారతావని నిర్మాణం

ఆరు మాసాలలో జరిగితీరాలని కృష్ణమాచారి కమిటీ సిఫారసు

ఇండొనీసియా: హేగ్ రౌండ్‌టేబుల్ సభకు తుది ఏర్పాట్లు

ఆగస్టు 22 వ తేదీన ప్రారంభం

హేగ్, ఆగస్టు 9—

హేగ్‌లో ఆగస్టు 22 వ తేదీని ప్రారంభంకానున్న ఇండొనీసియన్ రౌండ్ టేబుల్ సభకు సంబంధించిన తుది సన్నాహాలు త్వరితగతిని పూర్తి చెయ్యబడుతున్నవని తెలుస్తున్నది.

ఈ సమావేశంలో పాల్గొనే ప్రతినిధులు ఇండొనీసియా నుంచి ప్రత్యేక విమానాలమీద వస్తున్నారు...

రౌండ్ టేబుల్ సమావేశం నగర మధ్యభాగంలోని పురాతనసభాభవనంలో జరుగుతుంది. ఈ భవనాన్ని "బినెన్‌హాఫ్" లేక "ఇన్నర్ కోర్టు" అని అంటారు. బహిరంగ సమావేశం పార్లమెంటు ఉభయ శాసనసభల ప్రారంభోత్సవాన్ని ... రాణి జరిపే "రిడ్డర్ జాల్"లో జరుగుతుంది.

సాధారణ సమావేశాలకు, కమిటీల సమావేశాలకు ఇద్దరు గోష్ఠి చర్చలకు చారిత్రాత్మకప్రసిద్ధమైన గదులు ఎన్నో ప్రత్యేకించబడినవి.

సమావేశంలో తన ఆధిపత్యం ఎంతమాత్రం వ్యక్తీకరించకుండా ... సమావేశ కార్యక్రమాలు ... గురించి ... ప్రభుత్వం ...

ఇండొనీసియా ఒడంబడికకు రావడానికి జరిపిన ... ప్రతినిధి బృందానికి డాక్టర్ ... రోమ్ ... రిపబ్లికన్ ప్రధాన మంత్రి హట్టా వచ్చిన ... ప్రతినిధివర్గం ... సమావేశం ... డచ్ విదేశాంగమంత్రి ... సంయుక్త ... ఉంటారని తెలుస్తున్నది

... వ్యవహారాల మంత్రి జె ... ఫొరిస్ట్ ... సభాధ్యక్షులుగా ... గ్రీన్ ... వ్యవహారాల ... అనుకుంటున్నారు

సమావేశ కార్యకలాపాల నిర్వహణ ప్రతినిధుల రాకపోకలు, ఎనోవాటి ప్రతినిధులతో సమావేశాలు, ఇంటర్వ్యూలు, ప్రకటనలు, టెలిఫోన్, ... గురించిన ఏర్పాట్లను సెక్రటరీ జనరల్ డాక్టర్ ఎం. జె. ప్రిన్స్ ... ఏర్పాటు చేశారు. పత్రికా ప్రతినిధులకు ప్రత్యేకమైన ఏర్పాట్లు జరిగినవి. సమావేశంలో చర్చలు డచ్, ఇండొనీసియన్, ఇంగ్లీషు, ఫ్రెంచిభాషలలో జరుగుతవి

సమావేశ ప్రకటనలు డచ్, ఇండొనీసియన్, ఇంగ్లీషు భాషలలో విడుదల చెయ్యబడతవి.

హాలెండ్‌లోని ... కేంద్రాలను, ఇతర దర్శనీయ స్థలాలను సందర్శించడానికి సౌకర్యాలు కలిగించబడతవి.

ఇండొనీసియన్ ప్రతినిధుల ఆహారం విషయంలో కూడా ప్రత్యేకమైన ఏర్పాట్లు జరిగినవి

డాక్టర్ సోకర్నోతో కలిసి ఇండొనీసియన్ ప్రతినిధులు ...

ఇండియా ఇండొనీసియాల సమస్త సమస్యలపై డాక్టర్ హట్టా ... చర్చలు జరిపారు. ఈ చర్చలు జరిగిన సమయంలో ఇండియా విదేశాంగశాఖ సెక్రటరీ జనరల్ సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ ఇండియా ప్రభుత్వపు రాజ్యాంగ సలహాదారు సర్ బి. ఎన్. రావుకూడా వున్నారు

అవకాశాన్ని పురస్కరించుకొని డాక్టర్ హట్టా హేగ్ సమావేశంలో చర్చకు రావలసిన రాజ్యాంగ సమస్యలను గురించి చర్చించాడని తెలుస్తున్నది

డాక్టర్ హట్టా నేటి ఉదయం రాజఘాట్‌కు వెళ్ళి గాంధీజీ సమాధిపై పూలహారం వేసి వచ్చారు.

ఇండొనీసియాలో యుద్ధ విరమణ

హావాలంతటా నేటి రాత్రినుంచి అమలు

బటేవియా, ఆగస్టు 9—

ఇండొనీసియాలో యుద్ధవిరమణ ఉత్తరువులు హావాఅంతటా నేడు అర్ధరాత్రినుంచి అమలులోకి వస్తవి.

యుద్ధవిరమణ ఉత్తరువులు ఏ విధంగా జరుగుతున్నవి ... జాయింట్ బోర్డు ప్రథమ సమావేశం నేడు జరిగింది

ఈ బోర్డులో ఇండొనీసియన్ కమిషన్ ... రిపబ్లికన్, ... ప్రతినిధులు ... ఉన్నారు

పాలార్ హెచ్చరిక

హేగ్, ఆగస్టు 9—

త్వరలో సంఘంలో ఇండొనీసియా ప్రతినిధి డాక్టర్ ఎల్. ఎన్. పాలార్ నేడు లేక్ సక్సెస్‌కు ... నెదర్లాండ్స్-ఇండొనీసియన్ యూనియన్‌లో రెండు రాజ్యాలకు సమాన ... స్వాతంత్ర్య ప్రపత్తి ఉండాలని, ఇండొనీసియాకు సంపూర్ణమైన రాజ్యాధికార ప్రదానం జరగాలని స్పష్టంచేశాడు

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"మిత్రరాజ్య ... ఇండొనీసియా ... హేగ్ ... (illegible)

హైదరాబాదు ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

... (illegible)

... ఢిల్లీని ఇండొనీసియన్ ప్రతినిధి ...

సంస్థానాలకు, రాష్ట్రాలకు సుంకాల రద్దుకు సలహా

ఇండియాప్రభుత్వమే రాష్ట్రాలలోవలె సంస్థానాలలో కూడా ఆర్థిక బాధ్యతను స్వీకరించాలని సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు—

ఇండియా యూనియన్‌లోని సంస్థానాలలోను, సంస్థానాల సమ్మేళనాలలోను వచ్చే ఫెడరల్ ఆదాయాన్ని మొత్తం దేశంలో ఇతర ప్రాంతాలలోవచ్చే ఆదాయంతో కలపడం అత్యవసరమే కాకుండా ఆచరణసాధ్యమేనని కృష్ణమాచారి కమిటీతన నివేదికలో ఇండియా ప్రభుత్వానికి సలహా ఇచ్చింది.

ఈ ఏర్పాటు వచ్చే ఆర్థిక సంవత్సరం అనగా 1950-ఏప్రిల్-జూన్‌నుంచి అమలు జరగాలనీ, కొచ్చిన్ తిరువాన్కూరుకు మాత్రం 1949 ఆగస్టు 17 వ తేదీనుంచి అమలుజరగాలని ఈ కమిటీ సిఫారసు చేసింది.

ఈ కమిటీకి శ్రీ వి. టి. కృష్ణమాచారిగారు అధ్యక్షులు. ఇండియా సంస్థానాల ఆదాయాన్ని గురించి తగు సలహాలు ఇవ్వవలసిందని ఇండియా ప్రభుత్వం శ్రీ యస్. వి. పాటిల్ శ్రీ యస్. దండేకర్లు సభ్యులుగా ఈ కమిటీని గత అక్టోబరులో నియమించింది

వారుగు సంస్థలుగా ప్రభుత్వం ... ఈ నివేదికలో ప్రైవేట్లు. అని సంస్థానాల యూనియన్ల ఇకోర్దనవాల సంగతి ప్రస్తావించబడివున్నది కాశ్మీర్ సంస్థానాన్ని గురించి, ఇండియన్ యూనియన్‌లో ఈ నివేదికలో ప్రస్తావించబడలేదు. హైదరాబాదు సంస్థానాన్ని గురించి ఒక ప్రత్యేక నివేదిక తయారుచేయగలవని తెలుస్తున్నది.

ఇండియా రాజ్యాంగంలో కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య ఏర్పడవలసిన నూతన సంబంధాలలో ఒక అంతర్భాగంగా రాష్ట్రాలు, సంస్థానాలు ఆదాయాలను కలిపివెయ్యాలని ఈ కమిటీ అభిప్రాయపడింది.

రాష్ట్రాలు, సంస్థానాలు సమాన భాగస్వాములుగా ఇండియా యూనియన్ ఏర్పడాలని, ఈ యూనియన్ అధికారం అంతా ప్రజల దగ్గరనుంచే రావాలని, ఈ కొత్త సంబంధాన్ని వివరిస్తూ ఈ నివేదికలో పేర్కొనబడింది.

ఆర్థిక వ్యవహారాలకు సంబంధించినంతవరకు, దేశమంతటా ఒకేవిధానం అమలులో వుండేటట్లు, ఫెడరల్ ప్రభుత్వ ఆదాయాలను సమ్మిళితం చేయడం వాంఛనీయమే కాక అత్యవసరమని కూడా ఆ నివేదికలో పేర్కొనబడింది.

ఈవిధంగా సమ్మిళితం చేసే కార్యక్రమం క్రమంగా జరగడంకంటే ఒక్కసారిగా, పూర్తిగా అమలుజరపడమే ... ప్రాయ ... అమలు ... సూచించబడినవి ... నవభారత రాజ్యాంగంలో ... వచ్చే ఏడి సంవత్సరాల ... అవకాశం కల్పించబడింది

ఈ కార్యక్రమాన్ని అమలు జరిపే ... ప్రస్తుతంలో సంయుక్తంగా వున్న రాష్ట్ర సంస్థానాల ... పాటి విభాగములు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని రెండుగా విభజించవలసి వున్నది

రెండవది: కేంద్రప్రభుత్వ దృక్పథంలో పరిశీలించవలసిన విషయాలు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విధులను ఒకటిగా కలిపివెయ్యడం అంటే ఆర్థిక విషయాల నిర్వహణ బాధ్యతను, కేంద్రప్రభుత్వ ఆదాయాలపై అధికారం, ఉద్యోగులు, అస్తులు, అప్పులు, ఏటన్నింటి ... కేంద్రప్రభుత్వమే తీసుకోవడం ... ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నంకాకుండా చేయడానికి, ఇంతవరకు కేంద్రప్రభుత్వం నిర్వహిస్తున్న విధులను కొన్నింటిని రాష్ట్ర ప్రభుత్వాలకు బదిలీ చెయ్యడానికి తాత్కాలికమైన ఏర్పాట్లు చెయ్యడం ఈ కార్యక్రమంలో మూడవ అంశం

ఆదాయంపన్ను, కార్పొరేషన్‌పన్ను (వ్యవసాయాదాయంపై పన్ను ఇందులో చేరదు) ఎగుమతి సుంకాలతోసహా ... సుంకాలు, సెంట్రల్ ఎక్సైజు పన్నులు, రైల్వేలు పోస్టు, టెలిగ్రాఫ్‌లు, టెలిఫోన్లు, ఎలిమెంటుపంటి, ... అమ్మకంపై వచ్చేఆదాయం, స్టాక్ ఎక్స్‌చేంజి వ్యాపారాలపై పన్నులు (స్టాంపు డ్యూటీ మినహా) వ్యవసాయపు భూములు మినహా ఇతర ఆస్తులపై పన్నులు, కంపెనీల ఆస్తులపై ... కేంద్ర ప్రభుత్వాదాయంగా పేర్కొనబడినవి.

దేశరక్షణ నిర్మాణం, వైమానికశాఖ, బ్రాడ్‌కాస్టింగ్, వాతావరణశాస్త్రం, పురావస్తు పరిశోధన, పేటెంటులు, కాపీరైట్లు ట్రేడ్‌మార్కులు, జాయింట్ స్టాక్ కంపెనీల రిజిస్ట్రేషన్ నేషనల్ హైవేస్ "ఇన్స్పెక్షన్ ... అంతర్జాలు, ఆర్కైవ్‌లు ... కేంద్రప్రభుత్వ ఉద్యోగాలలో చేర్చబడినవి.

ఆదాయం పన్ను విధించడం, వసూలు చేసే బాధ్యతఅంతా కేంద్రప్రభుత్వం స్వీకరించి అన్ని ప్రాంతాలలోను ఆదాయంపన్ను వచ్చే ఆర్థిక సంవత్సరంనుంచి వెంటనే విధించాలని, 1950, ఏప్రిల్ 1 వ తేదీనుంచి ఒక్కసారిగా రాజస్థాన్ మధ్యభారత్‌లలో తప్ప ఇతరత్రా అంతరంగికంగా కస్టమ్స్ సుంకాలను రద్దు చెయ్యాలని, అన్ని కేంద్రప్రభుత్వం ఆదాయాలు, ఫెడరల్ ప్రభుత్వ ఉద్యోగాలు, వాటికి సంబంధించిన ప్రభుత్వశాఖల నిర్వహణబాధ్యత అంతనీ కేంద్రప్రభుత్వం వహించాలని అకౌంటింగ్, ఆడిటింగ్ శాఖలు నిర్వహణకూడా కేంద్రప్రభుత్వమే ... ఫెడరల్ ఆదాయానికి, అప్పులకు సంబంధించిన ... కేంద్రప్రభుత్వమే తీసుకోవాలని ... (మిగతా 6 వ పేజీలో)

వెనకబడిన దేశాలలో పెట్టుబడులు పెట్టడానికి అమెరికా షరతులు

వాషింగ్టన్ ఆగస్టు 9—

విదేశాలలో కొత్తగా స్థాపించబోయే పరిశ్రమలకు అమెరికన్ పెట్టుబడులు కావలసినప్పుడు ఆ పరిశ్రమల నిర్వహణలో అమెరికాదే పై చెయ్యిగా వుండటం అవసరమని అమెరికా ఆర్థిక మంత్రి మిస్టర్ జాన్ స్నైడర్ నేడు స్పష్టపరిచాడు.

ప్రెసిడెంటు ట్రూమన్ ప్రతిపాదించిన ... సూత్రం ప్రకారం క్రింద వెనుకబడిన దేశాలలో అమెరికన్లు పెట్టే పెట్టుబడులకు ఆయా ప్రభుత్వాలనుంచి కోరే హామీల సందర్భంలో ప్రభుత్వ విధానాన్ని సెనెట్ బ్యాంకింగ్‌కమిటీ ఎదుట మిస్టర్ స్నైడర్ వివరిస్తూ క్రింద విధంగా చెప్పాడు

"వెనుకబడిన దేశాల అభివృద్ధికి కొత్తగా పెట్టుబడులు ... అమెరికన్లకే ఎక్కువ అధికారం వుండాలి. ఏ దేశమైనా అంగీకరించకపోతే అమెరికన్ పెట్టుబడిదారులకు తప్పకుండా నిరుత్సాహం కలుగుతుంది ఈ సందర్భంలో ఆకోచించవలసిన పరాక్రమమువ్య విషయ మేమంటే, తాము పెట్టుబడి పెట్టిన కంపెనీల లాభాలను డాలర్లకి మార్చుకుని ... అమెరికాకు పంపించుకునే ... (illegible) ... ఆసక్తిగా లేరు"

సింగపూర్, ఆగస్టు 10—

... పోలీసు ... కారణం ... (illegible)

మేజర్ జనరల్ చౌధురి

ఇండియా సాయుధ కవచ దళాధిపతిగా నియమింపబడడం సంభవం

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 9—

ప్రస్తుతం హైదరాబాద్ మిలిటరీ గవర్నర్‌గా వున్న మేజర్ జనరల్ చౌధురిని ఇండియన్ యూనియన్ సాయుధ కవచకదళాల అధిపతిగా నియమించే అవకాశం వున్నట్లు తెలుస్తున్నది

మేజర్ జనరల్ చౌధురి సాయుధ కవచదళాల నిర్వహణలో నిపుణుడు గనుక ఆయనను ఆపని నేను నిర్వహించవలసిందని ఇండియా ప్రభుత్వం చాలాకాలం నుంచి కోరుతున్నదట

లండన్ ప్లీడర్ల కరాచీప్రయాణం

సికిందరాబాద్ ఆగస్టు 10—

... నేటి ఉదయం ... లండన్ ప్లీడర్లు ... కరాచీ వెళ్ళగలరు.

ఆగస్టు 15 లోగా చంద్రనగర్ విలీనీకరణ

సంభవమని ముష్యూర్ చాంబన్ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 9—

చంద్రనగర్ విలీనీకరణ ఈ నెల 15 వ తేదీలోపుగా జరగవచ్చునని, అంతలోగా జరగని పక్షంలో సెప్టెంబరు నెలలో తప్పదని ఫ్రెంచి ఇండియా కమిషనర్ ముష్యూర్ చాంబన్ నేడిక్కడ ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా విలేకరితో అన్నాడు

ప్రభుత్వ కార్యంపై ఇండోచైనాకు వెళ్తున్న ఫ్రెంచి వలసరాజ్యాల మంత్రి ముష్యూర్ పాల్‌కోస్టె ఫ్లోరెట్‌తో సంభాషించిన మీదట ముష్యూర్ చాంబన్ కలకత్తానుంచి నేటి మధ్యాహ్నం ఇక్కడికి తిరిగి వచ్చారు. చంద్రనగర్ విలీనీకరణను గురించి, దక్షిణ భారతంలోని ఫ్రెంచి ఇండియా స్థావరాలకు సంబంధించిన ముఖ్యవిషయాలను గురించి చాంబన్ ముష్యూర్‌తో చర్చించాడు.

ముష్యూర్ చాంబన్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, పుదుచ్చేరి రెఫరెండం విషయమై ఫ్రెంచి వలసరాజ్యాల శాఖ మంత్రి తనకు ఎలాంటి ఉత్తరువులు ఇవ్వలేదని, ఆయన సైగాన్‌నుంచి ప్రాన్సుకు మరలి వెళ్తున్నప్పుడు మరొకసారి కలకత్తాలో తాను కలుసుకోవచ్చునని అన్నాడు.

ఫ్రెంచి యూనియన్‌లోవున్న స్థావరాలకు పరిపూర్ణ స్వతంత్రాధికారం ఇవ్వాలని ప్రాన్సు ... నిర్ణయం చేసినట్లు వచ్చిన ఫ్రెంచి ప్రభుత్వం అంగీకరించిందా అని ప్రశ్నించగా, ఈ విషయమై ఇంకా సంప్రతింపులు జరుగుతున్నవని అన్నాడు.

ముష్యూర్ చాంబన్ నేడు మధ్యాహ్నం కారులో పుదుచ్చేరికి బయలుదేరాడు

పశ్చిమ బెంగాల్ అధికారులు

చంద్రనగర్ పరిపాలక సంఘంలో చర్చలు

చంద్రనగరు, ఆగస్టు 9—

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఉన్నతాధికారులు పలువురు నేడు చంద్రనగరు వెళ్ళి చంద్రనగర్ పరిపాలకవర్గం అధ్యక్షుపాధ్యక్షులతోను, స్థానికాధికారులతోను చర్చలు జరిపారు.

చంద్రనగర్ పరిపాలకుడు ముష్యూర్ వైలర్ వీరికి తన ఇంటిలో స్వాగతమిచ్చాడు. ఆ తర్వాత చర్చలు జరిగాయి. పిమ్మట వారంతా నగరంలో పర్యటన జరిపి, కోర్టు, ట్రెజరీ మున్నగువాటిని చూచారు.

న్యాయాధికారులు నహాయ సహకారాలద్వారా చందనగర్ విలీనీకరణ జరగాలనే దృష్టితో ఈ చర్చలు జరిగాయని తెలుస్తున్నది

చంద్రనగర్ న్యాయ, కార్యనిర్వాహక శాఖల అధికారాలు

పరిపాలక సంఘానికి అప్పగిస్తూ కమిషనర్ ఉత్తరువు

చంద్రనగర్, ఆగస్టు 9—

చంద్రనగర్ న్యాయ, పరిపాలన శాఖల అధికారాలను చంద్రనగర్ పరిపాలక సంఘానికి బదిలీచేస్తూ ఫ్రెంచి ఇండియా కమిషనర్ నేడొక ఉత్తర్వు జారీచేశారు గాంధీబ్రదర్ల సంస్థాపనకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంనుంచి సహాయం పొందడానికికూడా ఈ ఉత్తర్వులో అవకాశం కలదు.

చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లీ, పరిపాలక సంఘాల అధ్యక్షుడు పంపిన తీర్మానం ఫలితంగా ఈ ఉత్తరువు జారీ చేయబడింది. ఈ నెల 14 వ తేదీనుంచి న్యాయ పరిపాలన శాఖల అధికారాలను స్వీకరించడానికి పరిపాలకవర్గం నిర్ణయించింది

గతవారం కలకత్తామీదుగా సైగాన్‌కు వెళ్ళిన ఫ్రెంచి వలసరాజ్యాల మంత్రితో సంప్రతించిన మీదట ఫ్రెంచి ఇండియా కమిషనర్ ఈ ఉత్తరువు జారీ చేసినట్టు తెలుస్తున్నది

(6 వ కాలం తరువాయి)

... గ్రాంట్లను మంజూరు చేసే అధికారం ప్రెసిడెంటుకు వుండాలని శ్రీ విశ్వనాధ్ ప్రతిపాదించిన సవరణను శ్రీ ప్రమథ నాథ్ బనర్జీ (బీహార్) ఉపసంహరించారు.

కేంద్ర, రాష్ట్రాల మధ్య రాబడి పంపకం: సమస్యా పరిశీలనకు ఆర్థికసంఘ నియామకం

న్యూఢిల్లీ ఆగస్టు 10—

నూతన రాజ్యాంగవిధానం అమలుజరిగిన రెండు సంవత్సరాలలోపల చతుర్విధ విషయాలను పరిశీలించి తగు సిఫారసులు చేసే నిమిత్తం ఇండియా ప్రెసిడెంట్ ఒక ఆర్థిక సంఘాన్ని నియమించాలని నిర్దేశిస్తున్న 260 వ సూత్రాన్ని భారత రాజ్యాంగ పరిషత్తు నేడు ఆమోదించింది

ఈ సూత్రంపై జరిగిన చర్చకు డాక్టర్ అంబేడ్కర్ విన్నదే సంగ్రహంగా సమాధానమిచ్చారు.

అయిదు గురు సభ్యులతో నియమించబడగల ఈ ఆర్థిక సంఘం కింది విషయాలను గురించి ప్రెసిడెంటుకు సిఫారసు చెయ్యవలసి వుంటుంది:

(1) పన్నులవల్ల మిగలగల నికరాదాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఎలా పంపకం చెయ్యాలి? ఆ మొత్తంలో ఆయా సంస్థానాలకు ఎంతెంతవాటా ఇవ్వాలి?

(2) కేంద్ర ప్రభుత్వాదాయంనుంచి ఏ సూత్రం ప్రకారం రాష్ట్ర సంస్థానాలకు గ్రాంట్లను మంజూరు చెయ్యాలి?

(3) కేంద్ర ప్రభుత్వం విధించగల పన్నుల విషయమై యూనియన్‌తో సంస్థానాలు చేసుకొన్న ఒడంబడికలలోని షరతులను ఎలా మార్చాలి?

(4) ప్రెసిడెంట్ పేర్కొనగల ఇతర విషయాలు.

ఆదాయపు పన్నువల్ల మిగలగల నికరాదాయాన్ని పంచే విధానంలో మార్పు చేసే కార్యక్రమాన్ని మొదటనే ఆర్థిక సంఘాన్ని అప్పగించరాదని పండిట్ కుంజ్రూ ప్రతిపాదించిన సవరణను పరిషత్తు త్రోసివేసింది.

రాష్ట్ర ప్రభుత్వాలు విధించే వృత్తి పన్ను: 250 రూపాయలకు మించరాదని నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 9—

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య ఆదాయాల విభజనకు సంబంధించిన నాలుగు సూత్రాలను నేడు రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది. అందులో ఒకటి రాష్ట్ర ప్రభుత్వాలకు వృత్తి—వ్యాపారాలపై పన్ను విధించే అధికారాన్ని ప్రసాదిస్తున్నది. ఈ సూత్రం ప్రకారం రాష్ట్రప్రభుత్వాలు ఏ వ్యక్తిపైనా ఏడాదికి రు. 250 లకు మించి వృత్తిపన్ను విధించరాదు.

ఈ రాజ్యాంగచట్టం అమలులోకి వచ్చేముందు సంవత్సరంలో ఏ వ్యక్తిపైనైనా రు 250 లు మించి వృత్తిపన్ను విధించబడి వుంటేమాత్రం దానిని పరిమితి పార్లమెంటు చట్టం చేసేవరకు ఆ రేటు అమలులోనే వుంటుంది.

ఈ పరిమితిని రు 1,000 లకుగాని, ఆదాయంలో పాతిక ఒకవంతుకుగాని పెంచాలని శ్రీ సిబ్బన్‌లాల్ సక్సేనా ప్రతిపాదించిన సవరణను పరిషత్తు నిరాకరించింది.

రాష్ట్రప్రభుత్వాలు, శేకస్థానిక సంస్థలు విధించగల ఈ వృత్తిపన్ను రు 250ల పరిమితికి మించి వున్నపుడు దానిని సవరిస్తూ పార్లమెంటు దేశం అంతటికిగాని, ప్రత్యేక రాష్ట్రానికిగాని, శేక ప్రత్యేక స్థానిక సంస్థకుగాని వర్తించచేస్తూ చట్టం చేయవచ్చు. పన్ను రేట్లను పెంచడానికి రాష్ట్ర శాసన సభలకు గల అధికారం ఈ సందర్భంలో పార్లమెంటుకుగల అధికారాన్ని ఎంతమాత్రం పరిమితం చేయదు.

శ్రీ సిబ్బన్‌లాల్ సక్సేనా తన సవరణను ప్రతిపాదిస్తూ తగినంత ఆదాయం లేకపోతే స్థానిక సంస్థల ప్రజాహిత కార్యాలను కొనసాగించలేవన్నారు శ్రీ బి. ఎమ్. గుప్తా, శ్రీ ఆర్. కె. సిధ్వా సవరణను బలపరచారు శ్రీ రణవీర్ సింగ్ చౌదరి ప్రసంగిస్తూ రు 250ల పరిమితి కొద్ది ఆదాయాలవారికి నష్టకరంగాను, ధనికులకు లాభప్రదంగాను వున్నదన్నాడు బాబూ రామనారాయణ్ సింగ్ కూడా సవరణను బలపరుస్తూ పన్నులు విధించే అధికారం యావత్తు స్థానిక సంస్థల చేతిలోనే వుండాలని, రాష్ట్రప్రభుత్వాల ఆదాయం స్థానిక సంస్థలిచ్చే విరాళాలమీద, అలాగే కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయంనుంచి ప్రత్యేకంగా పొమ్ములిమ్మని ఆధారపడి వుండాలని ఆయన వాదించారు స్థానిక సంస్థలకు తగినంత ఆదాయంలేక అవి తమ బాధ్యతలను నిర్వహించలేకపోతున్నవని శ్రీమతి పూర్ణిమా బనర్జీ పేర్కొన్నది

శ్రీ అనంతశయనం అయ్యంగార్ సవరణను వ్యతిరేకించారు. డాక్టర్ అంబేడ్కర్ సమాధానం అనంతరం చర్చలేకుండానే సవరణను త్రోసిపుచ్చి వృత్తిపన్నుకు సంబంధించిన 258 సూత్రాన్ని పరిషత్తు ఆమోదించింది ఏ పన్నుల ఆదాయం మిగులుకు నికరాదాయం లెక్కలకు సంబంధించిన మరి రెండు సూత్రాలకూడా ఆమోదించబడినాయి

ఆర్థిక పరిశీలనసంఘం

తక్షణ ఆర్థిక పరిశీలన సంఘ నియామకానికి సంబంధించిన 28 వ సూత్రానికి డాక్టర్ అంబేడ్కర్ ఒక సవరణ ప్రతిపాదించారు. ఈ సవరణ ప్రకారం రాజ్యాంగ చట్టం అమలులోకి వచ్చిన రెండేళ్ళలోగా అధ్యక్షుడు ఆర్థిక పరిశీలన సంఘాన్ని నియమించాలి తదుపరి అయిదేళ్ళు పూర్తికాగానే కాని, అంతకుముందుగాని ఈ సంఘాన్ని పునర్నిర్మించుతూ వుండాలి ఈ సంఘానికి సలుగురు సభ్యులను. ఒక చైర్మన్‌ను ఇండియా అధ్యక్షుడే నియమించాలి పన్నుల నికరాదాయాన్ని రాష్ట్రాలకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య విభజించవలసిన విధానంపై ఈ సంఘం ఇండియా అధ్యక్షునికి సలహా ఇస్తుంది

ఆర్థిక పరిశీలన సంఘం రాజ్యాంగచట్టం అమలులోకి వచ్చిన అయిదేళ్ళకోగా ఏర్పాటవ్వాలని మొదటి మూలాసనంలో పేర్కొనబడినదని, ఆకాల పరిమితిని రెండేళ్ళకు తగ్గించడమైనది ...

అధ్యక్షుని సవరణ పుష్టిపరచుతూ డాక్టర్ అంబేడ్కర్ వివరించారు

ఒకసారి ఆదాయపు పన్నులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు నిర్ణయించబడిన పిమ్మట దానిని పునర్విభజించే అధికారం ఆర్థిక పరిశీలన సంఘానికి వుండరాదని, రాష్ట్రాలకు ఎక్కువ సొమ్ము కావలసివస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే సంప్రదించి నిర్ణయించాలని కోరుతూ పండిట్ కుంజ్రూ ఒక సవరణ ప్రతిపాదించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఎక్సైజ్ పన్ను విభజనకు సంబంధించిన అధికారం ప్రెసిడెంటుకే వుండాలని, అందులో ఆర్థిక పరిశీలన సంఘం జోక్యం కూడదని పండిట్ కుంజ్రూ ప్రతిపాదనలో కలదు.

అత్యవసర సమయాలలో ఆదాయ విభజనకు సంబంధించిన సూత్రాలను తాత్కాలికంగా రద్దు చేసే అధికారాన్ని అధ్యక్షునికి ఇచ్చే 277 వ సూత్రాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డాక్టర్ అంబేడ్కర్‌ను కోరారు. శ్రీ బి. దాస్ (ఒరిస్సా) పండిట్ కుంజ్రూ సవరణను బలపరిచారు

ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా సవరణకు ప్రోత్సాహం తెలిపారు ఆదాయాల కేటాయింపు సందర్భంలో తుది నిర్ణయాధికారం పార్లమెంటుకే వుండాలని ఆయన వాదించారు

అంతట సభ మరునాటికి వాయిదాపడింది.

255 వ సూత్రంపై చర్చ వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9—

కేంద్రప్రభుత్వ రాష్ట్రప్రభుత్వాలకు గ్రాంట్లు ఇచ్చే విషయమై రాజ్యాంగవిధానంలో పొందుపరచబడిన 255 వ సూత్రంపై రాజ్యాంగపరిషత్తు నేడు తిరిగి చర్చను కొనసాగించింది

శ్రీ విశ్వనాథ్‌దాస్ 40 నిముషాలసేపు మాట్లాడుతూ, ఇలా అన్నాడు

"వెనుకబడివున్న రాష్ట్రాలకు సక్రమంగా గ్రాంట్లను మంజూరు చెయ్యాలి రాజ్యాంగ విధాన సారంశంలో ఆర్థిక సూత్రాలన్నీ, కేవలం ఆస్పందలేని వ్యర్థ సిద్ధాంతాలనే చెప్పవచ్చు. వాటివల్ల వెనుకబడిన ప్రాంతాలలో ఆశాపాదు పెంపొందించడం రాజ్యాంగవిధానం అమలు జరిగే లోపల రాష్ట్రాలకిచ్చే గ్రాంట్ల విషయమై ఇదమిత్థమైన నిర్ణయం జరగకపోతే తర్వాత పార్లమెంట్ సూత్రాలను నిర్వర్తించ వెయ్యగలదు"

రాష్ట్రప్రభుత్వ కోశాలగురించి ఇండియా ప్రభుత్వం గడచిన ఎనిమిదేళ్ళనుంచి అనుసరిస్తున్న విధానం అత్యంత విచారకరమైనది.

ఇంతలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ జోక్యం చేసుకొని, రాజ్యాంగ విధానంలోని నిబంధనలపై సమ్మతి చర్చ జరగాలి కాని, ఇండియా ప్రభుత్వాన్ని విమర్శించడం అనవసరమని అన్నారు

అంతట, శ్రీ విశ్వనాథ్‌దాస్ తిరిగి మాట్లాడుతూ, రాజ్యాంగరచనా సంఘానికిగల విముఖతను ప్రస్తావించారు. అందు రాజ్యాంగ రచన సంఘానికే గీతముఖ్యంగావున్నదని ఇంకా బ్రిటిష్ సంప్రదాయాలను అనుసరించిపరిగణమని అన్నారు

... అనుకరణమైన విధానాలను

(మిగతా 6 వ కాలంలో)

సినీమా సామగ్రి



ప్రొజెక్టర్స్
మాగ్నస్
ఇంపెరో
ఆర్కు ల్యాంపు
స్టూడియో లైట్స్
మోవియోలా
ప్రింటర్
కన్వర్టర్స్

మీ థియేటర్లకు కావలసిన సమస్త సామగ్రి
ఉత్తర ప్రత్యుత్తరాలు పూర్తిగా ఇంగ్లీషులోనే

XACA (INDIA) LTD.,
Lohar Chawl, Gopal Nivas,
Bombay-2.

టెలిగ్రాములు "XACA" బొంబాయి
ఆంధ్ర జిల్లాలకు సబ్ ఏజెంట్లు:
వైర్‌లెస్ సేల్స్ అండ్ సర్వీస్, గుంటూరు

ఈ దినములలో ఆశ్చర్యకరమైనది:

కాయకల్ప చికిత్స



మొదటి దినమునుండియే ఆశ్చర్యకరమైన పరిణామము:
రిజువినేషన్ స్పెషలిస్టు:
ముప్పై అయిదు సంవత్సరముల అనుభవజ్ఞుడు
డాక్టరు హకీం జి డి భోహాన్ (రిజిస్టర్డు)
గారిని సంప్రదించండి.

వీరు 100% గ్యారంటీతో నపుంసకత్వము వగైరా ఇతర జబ్బులు స్త్రీ పురుషులకు నయము చేయుదురు. వెంటనే వారితో సంప్రదించి మీ జబ్బుల నయము చేసుకొనుడు. ప్రతి మెంబరు విషయము రహస్యముగా ఉంచబడును ఎవరికీ చెయ్యబడదు.

ఉదయం 8 మొదలు మధ్యాహ్నం 1 వరకు
సాయంత్రం 4 మొదలు రాత్రి 8 వరకు.

"కులదీప్ మెడికల్ హాలు"
నాంపల్లి స్టేషన్
హైదరాబాదు బ్యాంకుగారి ఎదురుగా
హైదరాబాదు (దక్కన్)

అభిమానులకు
మా శుభసందేశం

తుపాకులు, పిస్టలు - తుపాకీ మందుతో గంధకం, కెప్పులు - పోలీసు దుస్తుల సామగ్రి, స్పోర్ట్సు సామానులు, డ్రాయింగు వగైరా మావద్ద దొరకును

మెస్సర్స్ "గుడ్‌విల్"
హారిసన్ - గాంధీనగరము - విజయవాడ
ప్రొప్రయిటర్: సూరిరెడ్డి మాధవరావు.
I. G. I of Police



కొక్కోకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము వెల రు 1-8-0. పోస్టు ఖర్చులు అ. 6. రు 1-14-0 మనియార్డరు చేయవలెను. వి. పి లేదు. హింద్ బుక్ డిపో, అడుగుల మొదలివీధి, 20 వీటు, మద్రాసు

తిరుపతి, ఆగస్టు 9—
మద్రాసు ప్రజారోగ్యశాఖ డైరెక్టరు రాష్ట్రములోని ఆరోగ్యశాఖాధికారులకు ప్రజారోగ్యజ్ఞానాన్ని ఆయా వరచవలసిన విధానాన్ని చట్టంలోను చెయ్యదగు పనులను సాధనలు చెయ్యవలసిందిగా సూచనలు జారీచేశారు.

1949 ఆగస్టు 11, గురువారం

మధ్యమ తరగతి అగచాట్లు

మధ్యమ తరగతివారు సర్వ విధ్వంసనమై పోగల ప్రమాదం లేకపోలేదని రిజర్వుబ్యాంకి గవర్నర్ సర్ బి రామారావు హెచ్చరిస్తున్నారు.

ఈ హెచ్చరిక ఎంత సత్యమైనదో, అంత సకాలంలో జరిగినట్టిదికూడా.

ఈనాడు పూర్తిగా కులుకుతున్నవారు కేపిటలిస్టులు; గుడ్డిలో మెల్లగా నున్నవారు కూలీలు, పొర్తిగా నీళ్లకారిపోతున్నవారు మధ్యమ తరగతులవారు.

కేపిటలిస్టులకు పోయిన ప్రపంచ యుద్ధం మహా వరప్రసాదమై పోయింది ఎవరి ఓపికనుబట్టి వారు రెండు చేతులతో దోచుకొనడమే సరిపోయింది. ఇప్పుడు ఇదివరకటి దోపిడి సాగకపోవచ్చుగాని, మరి పది, పదిహేను తరాల వరకైనా కాలిపై కాలువేసుకుని నిక్షేపంగా కూర్చొన్నా దోకాలేనంతగా మూటలు కట్టివేసుకొన్నారు.

కూలీలు గడించుకొన్న దేమీలేదు. యుద్ధకాలంలో వీరికి చేతినిండా పని దొరికింది; కడుపునిండా కూడు దొరికింది. ఇప్పుడు పనికీ, కూటికీకూడా కొంత కటకట లాడవలసివస్తున్నది. అయినా, వీరిస్థితి మధ్యమ తరగతుల వారింతటి అధ్వాన్నం కాదు.

ఇదివరకటి పనిపాటలనే ఇప్పుడు కూడా వీరు చేసుకుంటున్నారు; ఇదివరకటి సంపాదనే ఇప్పటి సంపాదనకూడా. అయితే, ఇదివరకటి వస్తువుల ధరలకు ఇప్పటివి నాలుగైదు రెట్లు హెచ్చు. అందువల్ల ఇదివరకటి సౌఖ్యంలో నాల్గవ వంతునే వీరు పొంద గలుగుతున్నారు; లేదా; ఇదివరకటి నకనక నాలుగురెట్లు హెచ్చిపోయింది.

సర్ రామారావు చెప్పినట్టు, ఈనాడు వీరిపైనే (అమ్మకం పన్ను కారణంగా) ఎక్కువ పన్నుల భారం పడుతున్నదికూడా.

ఈ పరిస్థితిలో మధ్యమ తరగతికి చెందినవారు కొత్త ఆదాయ మార్గాలను వేటనైనా మాచుకొనక తప్పదనడం నిజమే. కాని, సర్ రామారావు సూచించినట్టు, మధ్యమ తరగతికి చెందిన ఆడువారు కుటుంబాదాయం పెంపుదలకు ఏదైనా పనిపాటను చూపకోవడం అందరి విషయంలోను అంతగా ఆచరణ యోగ్యంకాదు.

పాచి ఊడ్చుకోవడం, కళ్లాపి జల్లుకోవడం, అంట్లు తోముకోవడం, వంట చెయ్యడం, వడ్డించడం, పిల్లల పోషణ చూసుకోవడం—ఈ విధంగా మధ్యమతరగతి గృహిణికి క్షణమైనా తీరనివ్వని పనులెన్నెన్నో వుంటాయి. ఆమె వీటిని చేసుకొనడంతోపాటు, కుటుంబాదాయం పెంపుదలకు పాట్లు కూడా పడగలదా?

ఆమెకు సాధ్యాసాధ్యాలమాట అటుండగా, ఆమె గృహకృత్యాల నుంచి మరొక వైపుకు దృష్టి మరల్చితే, కుటుంబం బ్రతుకే తీన్‌తేరా కావడం కద్దుకూడా.

ఇన్ని సాధక బాధకాలున్నా, ఇప్పటి పరిస్థితులు ఇప్పటివిధంగానే నిలిస్తే, మధ్యమ తరగతి మహిళలు సంసారం వెళ్లమారడానికి ఏదో ఒక పనిపాటను ఎన్నుకొనక తప్పదేమో.

"పెండ్లానికి బువ్వ పెట్టలేని బ్రతుకు బ్రతుకేనా?" అని అనుకున్న అభిమానాన్ని మధ్యమ తరగతివారు చంపుకొనక తప్పదేమో.

1 వ పేజి తరువాయి

ఆర్థికంగా అఖండ భారతం

సంస్థానాల నిర్వహణ ఖర్చు అంతా కేంద్రప్రభుత్వమే స్వీకరించాలి. సంస్థానాధీశుల స్వంత వ్యయం ఖర్చులు కేంద్ర సంస్థాన ప్రభుత్వాలలో ఏమి భరించాలో ఇంకా నిర్ణయించవలసివున్నదని ఈ కమిటీ సిఫారసు చేసింది.

తాను సిఫారసులను అమలు జరపడానికిగాను మైసూరు, కేరళ యూనియన్, సౌరాష్ట్ర, పెప్సు, వింధ్యప్రదేశ్, రాజస్థాన్ మధ్యభారత్, బరోడా సంస్థానాలకు సంబంధించినంతవరకు విడివిడిగా కొన్ని ప్రణాళికలను ఈ కమిటీ తయారు చేసింది. ఈ ప్రణాళికలు కేంద్ర సంస్థాన ప్రభుత్వాలకు ఆమోదయోగ్యము లేకాక ఆచరణ యోగ్యము లవికూడా ఈ కమిటీ సిఫారసు చేసింది.

ఈవిధంగా కేంద్ర ప్రభుత్వం ఆదాయాలన్నింటిని కలిపివేసి తాను సూచించిన నూతన కార్యక్రమాన్ని అమలుజరపడం దేశశ్రేయస్సుదృష్ట్యా ఎంతో అవసరమని ఈ కమిటీ నొక్కివక్కాణించింది.

కృష్ణమాచారి కమిటీ కొన్ని సంస్థానాలకు, సంస్థానాల సమ్మేళనాలకు సంబంధించి క్రింది సిఫారసులు చేసింది:

మైసూరు— మైసూరు సంస్థానంలో రెసిడెన్సీ భవనాల విషయం మింట్ మరి కేంద్ర ప్రభుత్వానికి చెల్లించిన మొత్తాన్ని ఈ నూతన కార్యక్రమం దృష్ట్యా పునరాలోచించాలని మైసూరు విన్నవించింది కాగా ఈ సమస్యను, ఈ భవనాలను ఎందు కోసం వాడుతున్నారో దానిని బట్టి పరిష్కరించాలని ఈ కమిటీ సిఫారసుచేసింది.

సౌరాష్ట్ర:— సౌరాష్ట్రలో బయటినుంచి వచ్చే వస్తువులపై విధించే సుంకాలను కేంద్ర ప్రభుత్వం ఇదివరకే స్వాధీనం చేసివున్నది, వీటికి ఎంత పరిహారం ఇవ్వాలి అన్న సంగతి గురించి చర్చ జరుగుతున్నదని సూచించబడింది. ఈ కమిటీ ఇప్పుడు ఈ సమస్య మంచి చెడ్డలను గురించి చర్చించ దలచుకోలేదు కాని, ఇప్పటి కార్యక్రమానికి సంబంధించినంతవరకు ఈ సంస్థానం నుంచి కస్టమ్సు ఆదాయం ఏమీలేదని స్పష్టంచేస్తూ ఒకవేళ పరిహారాలే ఇవ్వవలసివచ్చేటట్టయితే ఈ సంగతిని గమనించవలసిందని ఈ కమిటీ సిఫారసు చేసింది కేంద్రప్రభుత్వం బాధ్యతలను విధులను, ఆదాయాలను తీసుకొనేటప్పుడు ఏ సందర్భంలోనూ పరిహారం ఇవ్వనక్కరలేదనే అంశాన్ని గురించి ఈ కమిటీ తన నివేదికలో నొక్కి వక్కాణించింది.

పెప్సు— తన సంస్థానంలో అదనంగావున్న చిరాస్తులన్నింటిని తనకే కేంద్ర ప్రభుత్వం ఇచ్చివెయ్యాలని "పెప్సు" ప్రభుత్వం సూచించింది కొండప్రాంతమైన ఈ సంస్థానంలో రోడ్లను అభివృద్ధి చెయ్యవలసి వున్నందున అదనపు దరాస్తులలో సగానికి అయిదు వంతులు ఇవ్వాలని ఈ కమిటీ సిఫారసు చేస్తున్నది ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహించవలసిన ప్రణాళికలుగా పేర్కొనబడిన వాటికోసమే ఖర్చు పెట్టాలి అయితే ఏ ప్రణాళికలకు ముందుగా అమలు జరపాలన్న విషయమై పెప్సు ప్రభుత్వంపై సంప్రతించాలనికూడా ఈ నివేదికలో సూచించబడింది రోడ్ల అభివృద్ధికోసం అవసరమైతే మరొక అయిదుసంవత్సరాలు ప్రత్యేకించి వుంచాలి

వింధ్యప్రదేశ్ — ఈ సంస్థానికి సంబంధించిన ప్రణాళికను అమలు జరపడంలో కేంద్రప్రభుత్వం తప్పనిసరిగా ఎక్కువఖర్చు భరించవలసి వస్తుంది. అమ్మకాలపన్ను విధించడంద్వారా కస్టమ్సు మాన వేయడంవల్ల వచ్చే లోటును రెండేళ్లలో పూర్తి చేయడంమినహా ఇతరత్రా ఇక్కడి ఆర్థికవ్యవస్థను కదలించరాదు.

రాజస్థాన్:— ఇక్కడ ఏటేటికి దాదాపు మూడుకోట్ల రూపాయల ఆదాయం వస్తున్నందువల్ల ఇక్కడి కస్టమ్సును వెంటనే రద్దుచెయ్యడానికి వీలులేదు అందువల్ల అంచెలంచెలుగా అయిదేళ్లలో రద్దుచెయ్యాలని ఈ కమిటీ సిఫారసు చేసింది

మధ్యభారత్ — ఇక్కడి కస్టమ్సు సుంకాలన్నింటిని రెండు, మూడు సంవత్సరాలలో క్రమంగా రద్దుచెయ్యాలని. ఈ నూతన కార్యక్రమంవల్ల సంస్థానానికి చివరకు ఎక్కువ లాభం కలిగినా మొదట ఎక్కువ బరువు కేంద్ర ప్రభుత్వం మీద పడక తప్పదు ఈ సందర్భంలో తాను ఆర్థిక వ్యవస్థను సంస్కరించడానికి సంస్థాన ప్రభుత్వం చెప్పిన వాదాలు తనకు ఏమీ నచ్చలేదని ఈ కమిటీ నివేదికలో పేర్కొనబడింది.

తిరువాన్కూర్-కొచ్చిన్:— ఈ సంస్థానాలను గురించి ఈ కమిటీ ఒక వార్షిక పథకం తయారుచేసింది ఈ నూతన కార్యక్రమంవల్ల 330 లక్షల నష్టం వస్తుందని. ఇందులో కస్టమ్సు రద్దు చెయ్యడంవల్ల 100 లక్షలు నష్టం వస్తున్నదని ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం భరించడానికి అంగీకరించాలని ఈ నివేదికలో సూచించబడింది.

"కాంగ్రెసు అభ్యర్థికే మీ వోటు"

జిల్లాబోర్డు ఎన్నికల విషయమై ఆంధ్ర ప్రజానీకానికి ఆచార్య రంగా అభ్యర్థన

విజయవాడ, ఆగస్టు 9—

రానున్న జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులనే బలపరచాలని ఆంధ్రులను కోరుతూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ ఆచార్య రంగా నేడొక ప్రకటన చేశారు.

అప్పటమైన ప్రజాస్వామిక విధానాన్ని అనుసరించి, దేశభక్తి, చిత్తశుద్ధి సమర్థతగల అభ్యర్థులే జిల్లాబోర్డు ఎన్నికలలో పోటీ చేస్తున్నారని, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గము ఇచ్చిన హామీలను ఆంధ్ర ప్రజానీకం విశ్వసిస్తుందని తాను ఆశిస్తున్నానని కూడా ఆచార్య రంగా అన్నారు.

గుంటూరు జిల్లాబోర్డుకు కాంగ్రెసు అభ్యర్థుల నియామకం

ఆచార్య రంగాగారి అభిభాషణ

విజయవాడ, ఆగస్టు 9—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య రంగాగారు తనను గుంటూరు జిల్లా కాంగ్రెసు వర్కర్లు, జిల్లా కాంగ్రెసు సభ్యులు సమర్పించిన జిల్లాబోర్డు అభ్యర్థుల నియామకానికి సంబంధించిన మెమోరాండమును అందుకొన్న సందర్భంలో క్రిందివిధంగా తెలియజేశారు.

'పశ్చిమ బెంగాల్ పరిస్థితి మీకు తెలుసు అందుకు అనేకకారణాలు వున్నప్పటికీ కాంగ్రెసువారిలో ఐకమత్యం లేకపోవడం ముఖ్య కారణమని చెప్పక తప్పదు ఒకరినొకరు అగౌరవపరచుకోవడం కేంద్ర వరకు మామూలయింది ఈ పరిస్థితిని గురించి ఆలోచించడం కాంగ్రెసువారికి తెలియజెయ్యడం కూడా మంచిదని అనుకుంటున్నాను మనం అంటే యిష్టంలేని వారికి గూడా మనకు చేతనైనంత సహాయం చేయాలి అప్పుడు మాత్రమే విరోధాలు తొలగిపోను దానికి అవకాశంవుంది కాంగ్రెసు సంఘంలో, ప్రభుత్వంలో, విద్యాకార్యకలాపాలలో, విజ్ఞాన కార్యక్రమంలో తప్పక వైరుధ్యాలు లేకుండా నడుచుకోగలిగినప్పుడు మాత్రమే కాంగ్రెసు పున్నర్మించుకో గలుగుతాం.

రాష్ట్ర కాంగ్రెసు ఆదేశాన్ని నాలుగు జిల్లాల కాంగ్రెసు సంఘాలు విస్మరించి వేసినవి ముఖ్యంగా గుంటూరు, ఎక్కువ గోదావరిజిల్లా కాంగ్రెసు కమిటీలు తిరుగుబాటు చేశాయనే అనవచ్చు కాంగ్రెసును హానికలిగే ఎరిస్థితులలో కూడా క్రమశిక్షణతో వ్యవహరించకపోవడం పరిపాటి అవుతున్నది

మెజారిటీవారు, మైనారిటీవారిని తమతో సమానుగా చూడాలనే మా అభివాయం కూడా. మెజారిటీని మైనారిటీగాగాని, మైనారిటీని మెజారిటీగాగాని మార్చాలని మా అభిమతంకాదు. రాష్ట్ర కాంగ్రెస్ ఆదేశాలను పాలించకపోవడంలో కొన్ని జిల్లా కాంగ్రెసు సంఘాలవారి ఉద్దేశ్యాన్ని బలపరచే ప్రతిక ఉన్నవి క్రమ శిక్షణ చర్య తీసుకోవడం జరిగితే కొట్టి వేయించుకోగలమనే ఆశకూడా వారికి కలదు

"తెనాలిలో ఓటులరెడ్డిగారు గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడితో ఆయన సూచించిన ముగ్గురిని సెలెక్షన్ కమిటీకి నియామకం చేద్దామనడం రాష్ట్ర కాంగ్రెసు గౌరవానికి, హుందాకు తగివున్నది నిర్ణయించిన సమయం మించిపోయిన తర్వాత గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు మరికొంతమందితో డెప్యూటేషన్ తీసుకువచ్చారు అది చాలాపొరపాటు కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలు చేయవలసినవని వాదుచేశారు. గుంటూరు జిల్లా సెలెక్షన్ కమిటీ నామినేట్ చేయబడిందని, రాష్ట్ర కాంగ్రెస్ పక్షపాతంగా వ్యవహరించారని ఆయన ప్రకటించారు. గుంటూరుజిల్లాలోని 52 నియోజక వర్గాలకు 21 అప్పీళ్లు మాత్రమే నిశ్చిత కాలంలో వచ్చాయి. అన్ని జిల్లాలలోను గుంటూరు జిల్లా అప్పీళ్ళే చాలా తక్కువ. ఇలా అన్ని జిల్లాలో జరిగివుండే రాష్ట్ర కాంగ్రె వారికి మరికొంత పని తక్కువ అయ్యేది అయినప్పటికీ నిర్ణీత సమయం మించినా గుంటూరుజిల్లా కాంగ్రెసు వారికి అప్పీళ్లు చేసుకునేందుకు అవకాశం కల్పించాము అవకాశం యిచ్చినవలితంగా మరి 15 అప్పీళ్ళువచ్చినవి. ఈ మొత్తాన్ని కలిపినా మిగతా జిల్లాలకంటె చాలా తక్కువే ఇందుకు గుంటూరు జిల్లా సెలెక్షన్ కమిటీవారు చేసినకృషికి అభినందించవలసివున్నాను.

గుంటూరు జిల్లాకాంగ్రెస్‌వారు రాయబారంతో వచ్చి అడిగేవన్నిలకు శ్రీ ప్రకాశం పంతులుగారికికూడా కోవం కలిగించాయి అయినప్పటికీ ఏ యితరజిల్లాలకు కలిగించని సౌకర్యం గుంటూరు జిల్లావారికి కలిగించాము. కాంగ్రెసువారిలో పరస్పరం సాన్నిహిత్యం అధికం చేసేటందుకే జిల్లాబోర్డుల ఎన్నికలద్వారా మంచి అవకాశం కలిగింది

"నేను రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడిగా రాష్ట్రంలోని అందరు కాంగ్రెసువారి తరఫున ఉన్నానను కొంటున్నాను. కాని, మనదేశం ఎదుటి యిబ్బంది లేదు. ఏమిచెయుతున్నానో అది ఆచరించడం నా కర్తవ్యం అందువల్ల అందరినీ సమానంగా చూడటమే రాష్ట్రకాంగ్రెస్‌వారి అభిప్రాయం."

ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

అనంతపురం జిల్లాలో

(పుట్టూరు), మాదినేని నారాయణప్ప(ఎల్లనూరు), గుంటూరు దున్నా రాయుడు (హదేరు). టి. రామశేఖరరెడ్డి, టి మున్నీస్‌సాహెబ్ (సింగనమల). టి. అయ్యన్న (నర్పల) వప్పూడు రామా దాద్యులు, శ్రీమతి రత్నబాయి (అనంతపురం) శ్రీ ఏ. రామిరెడ్డి (బుక్కచెర్ల) కరణం కృష్ణమూర్తి. బి రామప్ప (బెళుగుప్ప) హెచ్ వెంకటేశ్వర్లు(కళ్యాణదుర్గం) ఏలూరు నరసింహప్ప (కంబదూరు) బెల్లంపల్లి కె రమణప్పశెట్టి (కందర్పి) టి హనుమంతరెడ్డి (కనగానపల్లి) రామగిరి (రిజర్వుడు) స్థానానికి ఎవ్వరు నియమించబడలేదు పెమల వెంకటరంగయ్య (పేనాకొండ) కె కాశీరావు, టి చెన్నప్ప (ధర్మవరం) జి వెంకట రెడ్డి (తాడిమర్రి) టి వెంకటశివరెడ్డి (ముంకేపల్లి) కె ఎ వేమారెడ్డి (కదిరి), కదిరికోని ముస్లిం రిజర్వుడ్ స్థానానికి ఎవరినీ నియమించలేదు, కాలు రామయ్య (ధాన్యం చెరువు). టి రామచంద్రారెడ్డి (తలకల్లు, దేశాయి రంగారెడ్డి (మహమ్మదాబాద్). కె సుబ్బిరెడ్డి (నల్లమాడ). బి రామిరెడ్డి (రొద్దం) పెనుగొండ జనరల్ స్థానానికి ఎవ్వరిని నియమించలేదు షేక్ అహమ్మద్ (పెనుగొండ రిజర్వుడ్ ముస్లిం స్థానం). ఎ చిదంబరరెడ్డి (కొత్తచెరువు), కె వి శ్రీనివాసులురెడ్డి (పాముదుర్తి) ఎస్ నాగిరెడ్డి (పరిగి). వి. సిద్దిరామప్ప (గోరంట్ల). ఎమ్ వి నరసింహారెడ్డి (చిలమత్తూరు) ఎస్ ఆదినారాయణరావు; ఎమ్ కదిరప్ప (హిందుపురం). బి రంగారెడ్డి ఆర్. నరసింహప్ప ఎ శంకరప్ప (హేమావతి), వసదిగడ్డ రామిరెడ్డి(రొళ్ల),శ్రీమతి వెంకటలక్ష్మమ్మ (మడకశిర)

శ్రీయుతులు మాగంటి సీతారామదాసు (ఏలూరు) ఉదికిరి సీతారామరాజు (భీమడోలు) మూల్పూరు రంగయ్య (పెదపాడు) కొమ్మారెడ్డి సూర్యనారాయణ (దెందులూరు) శ్రీమతి గారపాటి సావిత్రీదేవి (చింతలపూడి) శ్రీ గద్దెవెంకటేశ్వరరావు (ధర్మాజీగూడెం) గద్దెపట్టాభిరామమూర్తి (చింతలపూడి) రామచంద్రరాజు సూర్యనారాయణరాజు (రాఘవాపురం కోట) (రిజర్వుడు స్థానానికి ఎవరు నియమింపబడలేదు) బి. హెచ్. సుబ్బరాజు (తాడేపల్లిగూడెం) పి. మునసయ్య (రిజర్వుడు) చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాదమూర్తిరాజు (ఉంగుటూరు) కొత్తపల్లి రంగారావు (పెంటపాడు) నడింపల్లి వెంకటరాజు (విడియుడు) ముప్పవరపు వీరభద్రరావు (గణపవరం). ఉండి వల్లి సత్యనారాయణమూర్తి (ఆకివీడు) చిట్టూరు ఇదిదయ్య(రిజర్వుడు) జనాబ్ మహమ్మద్ హుస్సేన్ (రిజర్వుడు) అంగిరెడ్డి వీరన్న (అత్తిలి) అత్తమూరి సుబ్బిరెడ్డి (పెనుమంత్ర). ఎంగిన నారాయణస్వామి (పెనుగొండ) దిల్లారి బులి సుబ్బారావు దేవరెడ్డి తిమ్మయ్య (పేరవల్లి). అల్లూరి అమ్మిరాజు, అహమ్మదుల్లాఖాన్ (నిడదవోలు). కే వీరభద్రరావు, గుణుపూరి ఏసురత్నం (కొవ్వూరు). అల్లూరి బాపినీడు (దేవరపల్లి) యాళం అప్పారావు (గోపాలపురం). కొత్తపల్లి సర్వారాయ; బొగ్గె జోసెఫ్ (భీమవరం). కలిదిండి విజయనరసింహరాజు (వీరవాసరం) వేగేసిన కనకరాజు, శ్రీమతి ముదునూరు చుక్కమ్మ—లేదా శ్రీమతి నడింపల్లి వర్ధనమ్మ (ఉండి), శ్రీ దంతులూరి కృష్ణంరాజు (పాలకోడేరు). శ్రీ మల్లారెడ్డి శేషగిరిరావు(ఆకివీడు). శేఖ మీరాసాహెబ్, గంటా వీరాస్వామి (నరసాపురం). మేళం సోమయ్య (మొగల్తూరు). వేగేసిన అప్పలరాజు (పాలకొల్లు), వద్ది వెంకటస్వామి నాయుడు (దొడ్డిపట్ల), ఉద్దరాజు సూరపరాజు (ఆచంట). తమ్మిసెట్టి వెంకటనారాయణ (ఆచంట)

మద్రాసు రాష్ట్రంలో నిర్బంధ బేసిక్ విద్యాబోధన

44 కోట్ల ఖర్చుతో 15 ఏళ్లలో 35 లక్షల మంది బిడ్డలకు విద్యగరపే ప్రణాళికపై ప్రభుత్వ పరిశీలన

మద్రాసు ఆగస్టు 9—

15 ఏళ్ళలో 35 లక్షల మంది బిడ్డలకు విద్యగరప గల నిర్బంధ బేసిక్ విద్యా ప్రణాళికను, దానిని అమలు జరిపే విషయమై మద్రాసు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది ఈ దీర్ఘకాల ప్రణాళిక క్రింద 44 కోట్ల రూపాయలు ఖర్చు కాగలవని అంచనా వేయబడింది.

ఇండియా ప్రభుత్వం దేశంలో వయోజన విద్యావ్యాప్తికి కోటి రూపాయల ఖర్చుతో ఒక ప్రణాళికను సిద్ధపరిచింది ఈ ప్రణాళిక క్రింద మద్రాసు రాష్ట్రానికి 19 లక్షల రూపాయలు లభించగలవని తెలుస్తున్నది ఈ సొమ్ముతో ఏటేటిలోగా 10 లక్షల మంది నిరక్షరాస్యులైన వయోజనులకు ప్రస్తుతం వున్న పాఠ్యాయుల సాయంతోనే వ్రాయుట, చదువుట నేర్పుట సాధ్యంకాగలదని తెలుస్తున్నది

రంగూన్, ఆగస్టు 10—

రంగూన్‌కు పశ్చిమంగా బాపతి డెల్టాలో విపవకారుల క్రిందనుంచి సాగించిన కొల్లం పలితంగా పెద్ద ఎగురుతూ పోతున్న ఒకవిమాన ఎవరో విమానంలోని ఎవరికీ ప్రయాణీకులు గాయపడ్డారని తెలుస్తున్నది ఈ ప్రయాణీకులు దెబ్బలో తలిగినట్లు లేదు

విమానం తెనుమదోలు యార్లపోకరిగినవచ్చింది

పరస్పర ద్వేషం లేకుండా దేశ శ్రేయస్సుకు పాటుపడండి

బొంబాయి ప్రజలకు రాజాజీ హితవు

బొంబాయి, ఆగస్టు 9—

బొంబాయికి 38 మైళ్ళ దూరంలో శరణార్థుల కోసం నిర్మించబడుతున్న ఉల్హాస్ నగర్ నిర్మాణానికి ఇండియా గవర్నర్ - జనరల్ నేడు శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంలో ప్రసంగిస్తూ రాజాజీ ఇలా అన్నారు: "ప్రస్తుతంలో ప్రపంచం అంతా యాతనామయంగా వున్నది ఇండియా అనేక మహత్కార్యాలను సాధించింది అనేక వివత్సరంవరలను గడిచింది ఇప్పటికే అనేక కష్టాలను ఎదుర్కోవలసి వస్తోంది అయినా మన దేశం స్వతంత్రమైంది. మన జాతీయ గౌరవం పునరుద్ధరించబడింది అంటె చక్రవర్తీపోవచ పాతదాకే వచ్చారు చేసుకోవడమన్న మాట

అందువల్ల స్వాతంత్ర్య సంసిద్ధితోపాటు అనేక కష్టాలను ఎదుర్కొనవలసి రావడం ఎవరో సామాన్యులకున్న ఇకర్థులకు ఏమీ ఆశ్చర్యాన్ని కలిగించదు

కర్మసిద్ధాంతం ప్రకృతి సిద్ధమైన సిద్ధాంతమే కాని పురాణాలు అందవిశ్వాసం కాదు. కరాళంగా తరచుగా మనం తప్పులు చేసినా పనులు పాడైపోతున్నా మాట్లాడక దూపుడని అనేకతరాలు గడిచిన తరువాత వాటిని దక్కదిద్దదలచుకుంటే మనం దానికి ఎంతో శ్రమపడాలి ఎంతో మూల్యం చెల్లించవలసివస్తుంది ఇంతమాత్రాన నిస్పృహపడవలసిన అవకాశంలేదు అలాగే వ్యర్థమైన పరస్పర కలహాలతో, వ్యర్థ సంభాషణలతో కాలక్షేపం చెయ్యడానికి ఇది తరుణంకాదు.

పరస్పరము సానుభూతితో, సుహృద్భావంతో, సహకారంతో వ్యవహరించవలసి వున్నదని విజ్ఞప్తి చేస్తున్నాను ఈ సందర్భంలో భగవానుని దయవల్ల అవన్నీ చివరకు ఆశీస్సులుగా పరిణమించగలవనే నా విశ్వాసం. సహృదయంతో, మనోనైర్మల్యంతో మనం మన కృషిని ప్రారంభిద్దాం. అప్పుడు సర్వము చక్కబడగలదు"

తన ప్రసంగాన్ని ముగిస్తూ రాజాజీ ఇలా అన్నారు: "ఎప్పుడూ నిరుత్సాహానికి, నిరాశకు తావు ఇవ్వకండి. పరిశుద్ధ హృదయంతో మనం భగవానుని కృపకు పాత్రులం కాగలిగిననాడు మన ఇబ్బందులు, దురదృష్టాలు, చివరకు మన అవివేకపు దర్పణలు వైతం ఆశీర్వాదాలుగా పరిణమించగలవు"

విద్యార్థులకు హితబోధ

బొంబాయి ఆగస్టు 9—

ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ రాజగోపాలాచారిగారు, డాక్టర్ అంబేద్కర్ స్థాపించిన సిద్ధార్థ కళాశాల విద్యార్థుల సభలో నేడు ఉదయం ఉపన్యసించారు. ఈ సభలో రాజాజీ ఇలా ఉపన్యసించారు:

"ప్రపంచము, ఇండియా ముందు ముందు ఎన్నో కష్టాలను ఎదుర్కోవలసి వస్తున్నవి అనేకమంది ప్రజలు నా సహాయంకోసం ఎదురుచూస్తున్నారని మీరు అన్నారు నిజమే నేను వారికి చాలా సంతృప్తి కలిగించ గలనా అయితే నేను మానవమాత్రుడను దైవనిర్ణయమైనది మనం ఆశ్చర్యకరం. పరస్పర విద్వేషానికి స్వస్తి చెప్పి చిత్తశుద్ధితో మన కృషిలో తోడ్పడవలసిందని దైవాన్ని ప్రార్థించాలి అప్పుడు ఇండియాకు తిరిగి మహోజ్జ్వలం భవిష్యత్తు సమకూరగలదు"

ఈ కళాశాలను స్థాపించిన డాక్టర్ అంబేద్కర్‌ను గురించి ప్రస్తావించి రాజాజీ ఇలా అన్నారు:

"ఇప్పుడు ఇండియా ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న వారికి డాక్టర్ అంబేద్కర్ రాజకీయ ముగా బద్ధశత్రువు అనే సంగతి మీకు తెలిసే వుంటుంది అయినా ఇప్పుడు ఏం జరుగుతున్నది ఆ నాయకుడికి డాక్టర్ అంబేద్కర్ ఇప్పుడు ఆ న్యాయమంత్రి. నవభారత రాజ్యాంగం రచన కార్యం, ఆయన చేతులలో అప్పగించబడింది ఆ బాధ్యతను ఆయన సామర్థ్యంతో నిర్వహిస్తున్నారు తరుచు ఆయన అందరిమన్ననలను పొందగల్గారు. వైరుధ్యాలున్నంత మాత్రాన సమస్యా పరిష్కారానికి పూనుకున్న ఎటువంటి అవకాశమైనా సరే విద్వేషానికి తావుండదని చెప్పడంకోసమే ఈసంగతిని ప్రస్తావించాను అనంతరం రాజాజీ ఈ కళాశాల విద్యార్థుల విద్యార్జన దీక్షను ప్రశంసించారు.

భారతీయ విద్యాభవన్ నూతన భవనాలకు ప్రారంభోత్సవం

బొంబాయి, ఆగస్టు 9—

ఇండియా గవర్నర్ జనరల్ రాజాజీ నేటి సాయంత్రం 4.30 గంటలకు "భారతీయ విద్యాభవనం" నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ శీలంతోపాటు, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడానికి వీలుగా ఇండియాలో విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలలో వద్ధతులలో అభివృద్ధి చెందవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి వక్కాణించారు

ఆయన ఇంకా ఇలా అన్నారు

"దేశాభివృద్ధికి సౌష్ఠవమైన నాయకత్వం ఎంతో అవసరం ఈ నాయకులు మనకు విశ్వవిద్యాలయాలనుంచే రావాలి. ఒక వివ్లవ నాయకుడో, లేక ఒక మహర్షితుంగవుడో అప్పుడప్పుడు వచ్చి ఒక జాతికి మార్గదర్శక దిద్ది తనదోవను తాను పోతారు. కాని దైనందిన పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహిస్తూ అభివృద్ధిని నిరంతరమైన పద్ధతులలో సాధించడానికి, నాయకులైనవారు నిరంతరాయంగా లభించడం పైననే ఆధారపడివుంటుంది మన దేశపరిపాలన సక్రమంగా సాగాలంటే మనకు వేలకొలది కింది వరుసనున్నవైన నాయకులు కావాలి ఇప్పుడు మన దేశాలకాలాలు దగినంతమంది లభ్యం కావడంలేదంటే అది అతిశయోక్తికాదు ఎక్కువైన యువకుడైన యువకులంతా ప్రతిది చేస్తూ, ఎక్కడో ఒకచోట కొలువుకు చేరి తమ వ్యక్తిత్వాన్ని పెంపొందింపజేయాలి

ప్రముఖోద్యోగుల కార్యభారం కని విననంత హెచ్చుగ పెరిగిపోయినప్పుడు యువకులు తమ పనులను వదలి కళాల్ని వైతం కళాశాలలో వున్నప్పుడే విశేషంగా పెంపొందించుకోవాలని రాజాజీ ఉద్బోధించారు.

రాజకీయంగా దేశ పరిపాలనను సాగించడానికి, దేశాన్ని సాంస్కృతికంగా ఏకోగమింపచెయ్యడానికి అవసరమైన నాయకులను, పరిపాలకులను, ఉపాధ్యాయులను, ఉత్తమ పౌరులను విద్యాసంస్థలే సృష్టించవలసి వున్నదని రాజాజీ అన్నారు "ప్రస్తుత పద్ధతిలో నిర్వహించబడితే మన కళాశాలలు విశ్వవిద్యాలయాలూ తమ కర్తవ్యాన్ని నిర్వహించుకోలేవని, పాతకాలపు కళాశాలలకు అనుగుణంగా పాతకాలంవారిచే కట్టబడివున్నవిపూర్తిగా నేటిపరిస్థితులకు అనుగుణంగా సంస్కరింపబడాలని రాజాజీ అన్నారు.

వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చెయ్యడానికి ఉపకరించకపోతే ఎన్ని విశ్వవిద్యాలయాలలో బోధించబడే విద్యకు ప్రయోజనం ఏమీ లేదని రాజాజీ అన్నారు.

అనంతరం రాజాజీ ప్రాథమికవిద్యను గురించి ప్రస్తావించి, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వుండేటట్టు శిశువులకు విద్యనుబోధించాలని రాజాజీ సూచించారు. పిల్లలకు వారంలో మూడురోజులు మాత్రమే పాఠశాలలన్నే, మిగతా నాలుగురోజులు తల్లిదండ్రులతో పని చేయించడం మంచిదని గవర్నర్ జనరల్ సూచించారు.

ఇందువల్ల లెక్కింపుమంది విద్యార్థులను చేర్చుకొనడానికి అవకాశం కలుగుతుంది, ఒకరోజు విశ్రాంతి ఇవ్వడానికికూడా వీలవుతుందని రాజాజీ అన్నారు.



ది గ్రామోఫోను కంపెనీ లిమిటెడ్ — కలకత్తా బొంబాయి

మెడగాస్కర్‌లో ఫ్రెంచివారి కిరాతక పరిపాలన

గత సంవత్సరం 60,000 మంది దేశ సేవా నిరతుల చిత్రవధ

న్యూహెవెన్ (కనెక్టికట్), ఆగస్టు 9—

గత సంవత్సరం మెడగాస్కర్‌లో విప్లవాన్ని అణచడానికై ఫ్రెంచి కలోనియల్ సైనికులు 60,000 మంది ప్రజలను చిత్రవధ చేశారని మెడగాస్కర్‌లు చెబుతున్నారని నిన్నరాత్రి యేల్ యూనివర్సిటీ డివినిటీ స్కూల్‌లో డీన్ అయిన డాక్టర్ లిస్టన్‌పోప్ ప్రకటించారు.

ప్రపంచ జాతులమధ్య సంబంధాల్ని గురించిన కాన్ఫరెన్సులో ప్రపంచ ప్రముఖులైన డాక్టర్ పోప్‌ను ఆయన గెలం త్రిందట రెండు సంస్థలవారు ఆఫ్రికాకు పంపించారు.

డాక్టర్ పోప్ ఇంకా త్రిందివిధంగా ప్రకటించారు:

"నేను ఆఫ్రికాలో వుండగా మెడగాస్కర్ వాసులను, ఫ్రెంచివారివల్ల తమకు ప్రమాదం వాటిల్లవచ్చునని తెలిసికూడా వస్తువులను కలుసుకున్నాను. తమ అభాగ్యదీవిలో గత సంవత్సరంలో 60,000 మంది ఆదివాసులు చిత్రవధ చెయ్యబడిన ఘోర వార్తను ప్రపంచ పత్రికలు ప్రచురించలేదు, తద్విధంగా అనేక సంవత్సరాలలో మహాఘోరమైన వార్తను కోల్పోయినవని చెప్పారు.

"ఫ్రెంచి అధికారులపై విప్లవం జరిపినవారిలో అధిక సంఖ్యాకులను ఫ్రెంచి సైనికులు, మిగిలినవారిని మెడగాస్కర్ విద్రోహులు హత్యకావించారు.

"ఆఫ్రికా మేడిపండులాగ కనిపిస్తున్నదేగాని, ధావిలోపల అశాంతి కుతకుత లాడుతున్నది. జాతి వైరాలు తీవ్రంగా, బహుముఖంగా వున్నవి. ఇంగ్లీషు మాట్లాడుతున్న జాతులవారికి భద్రతలేదు. భావిలో ఏమి కాగలదోనని వీరందరు ఆందోళన చెందుతున్నారు.

"జాతి వైషమ్యాలను తమ ప్రణాళిక తొలగింతగలదని మలాన్ ప్రభుత్వం అంటున్నది కాని, అది జాతి వైషమ్యాలను మరింత తీవ్రతరం చేస్తున్నట్లు కానవస్తున్నది. మలాన్ ప్రభుత్వం గురించి మిక్కిలి సౌజన్యంగా మాట్లాడాలంటే అది మోసకారి ప్రభుత్వం అని చెప్పాలి."

బ్రిటిష్ ప్రాంతాలలో పరిపాలన గురించి డాక్టర్ పోప్ యిలా అన్నారు:

ఆఫ్రికాలో బ్రిటిష్ సివిల్ సర్వీసును గురించి నాకుఎట్టి అపోహలులేవు. బ్రిటిష్ సివిల్ సర్వీస్ ఉద్యోగులు ఉత్తమస్వభావం కలిగి వున్నారని చూచి చాలా సంతోషస్తాను. మొత్తం మీద, అది నాసులకు స్వపరిపాలనాధికారాన్ని యివ్వాలనే బ్రిటిష్ అధికారులు వాంఛిస్తున్నారు."

త్వరలో అమెరికాకు ఫ్రెంచి సమాధానం

పారిస్, ఆగస్టు 9—

గత సంవత్సరం మెడగాస్కర్‌లో 60,000 మంది ఆదివాసులు చిత్రవధ చెయ్యబడ్డారని తనపై జరిగిన ఆరోపణకు ఫ్రెంచి ప్రభుత్వం అమెరికాకు త్వరలో సమాధానాన్ని పంపగలదని నేడిక్కడ ప్రభుత్వవర్గాల ద్వారా తెలుస్తున్నది.

తనపై చెయ్యబడిన ఆరోపణకు ఆధారం లేదని ఫ్రెంచి ప్రభుత్వం పేర్కొన గలదు.

యాటంబాంబు యుద్ధనివారణ

జెనీవాలో రష్యా ప్రతిపాదన త్రోసివేత

జెనీవా, ఆగస్టు 9—

యుద్ధాలలో యాటంబాంబులను, విషవాయువుల మున్నగువాటిని ప్రయోగించడాన్ని నిషేధించాలని సోవియట్ రష్యాచేసిన ప్రయత్నాలు విఫలమైనవి.

ఇక్కడ 60 దేశాల ప్రతినిధులతో జరిగిన రెడ్‌క్రాస్ మహాసభ రష్యా ప్రతిపాదనను త్రోసివేసింది. రష్యా ప్రతిపాదనకు ప్రతికూలంగా 35 దేశాలు వోటుచేశాయి. తొమ్మిది దేశాలవారు అనుకూలంగా వోటు చేశారు. ఐదుమంది సభకు హాజరుకాలేదు.

పాలస్తీనా నుంచి తటస్థ పరిశీలకుల ఉపసంహారణ

రష్యా సూచనకు బంచ్ నిరాకృతి

లేక్ సక్సెస్, ఆగస్టు 8—

పాలస్తీనాలో గల మిత్రరాజ్యసమితి పరిశీలకులను తిరిగి పిలిపించివేయవలసిందని, అక్కడి యుద్ధవిరమణ పరిశీలకసంఘాన్ని రద్దు చెయ్యవలసిందని, ఇక అక్కడ పరిశీలకులు ఉనికి అనవసరమని భద్రతాసంఘ సమావేశంలో రష్యన్ ప్రతినిధి సెమ్యోన్ జారాకిన్ చేసిన ప్రతిపాదనను పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంచ్ నేడు వ్యతిరేకించారు.

ఈ దర్య ఇజ్రాయలీకు అరబ్ రాజ్యాలకు మధ్య జరిగిన ఒడంబడికల విషయంలో ప్రతికూల పరిణామాలకు దారితీయగలదని, ఇజ్రాయల్ ఈజిప్ట్ ఒడంబడికలోను జోర్డాన్, ఇజ్రాయల్ సంధిలోను నిస్సైన్యం చెయ్యబడిన తటస్థ ప్రాంతాల సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు పరిశీలకులు అక్కడ వుండవలసిందేనని అన్నాడు.

మధ్యవర్తి కార్యాలయాన్ని, యుద్ధ విరమణ ఉత్తరువును రద్దు చెయ్యవలసినదిగా ఫ్రాన్సు, కెనడాలు ప్రతిపాదించిన తీర్మానానికి రష్యా తన ప్రతిపాదనలను సవరణగా సూచించింది. వీటి పునః పరిశీలనకు భద్రతాసంఘం సమావేశాన్ని గురువారంనాటికి వాయిదా వేసింది.

వియత్‌నామ్ రక్షణకు ఫ్రాన్సు సంసిద్ధత

బావోడైకి ఆరియోల్ అభయం

పారిస్, ఆగస్టు 8—

వియత్‌నామ్ పైనగాని, పరిసరరాష్ట్రాల పైనగాని ఏ విదేశమైనా దండయాత్రజరిపితే వాటిరక్షణకు ఫ్రాన్సువచ్చి తీరగలదని ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడు విన్సెంట్ ఆరియోల్ క్రొత్త వియత్‌నామ్ ప్రభుత్వనాయకుడు బావోడైకి అభయమిచ్చాడు.

ప్రెసిడెంట్ ఆరియోల్ ఈ సందర్భంలో బావోడైకి ఫ్రెంచి విదేశభూభాగ శాఖామంత్రి ముష్యూర్ కోస్టె ఫ్లోరెట్ ద్వారా ఒక లేఖను పంపించాడు. ఈ లేఖపై ఫ్రెంచి ప్రధాని క్వీల్లి, రక్షణమంత్రి రమడీర్, విదేశాంగమంత్రి షూమన్ కూడా సంతకాలు చేశారు.

ఇండో చైనాలోని ఫ్రెంచి హైకమీషనర్ రాజకీయ సలహాదారు ముష్యూర్ చార్లెస్ లోన్ ఫిల్పచే పత్రికా ప్రతినిధుల సమావేశంలో చదువబడిన ఈ లేఖలో ప్రెసిడెంట్ ఆరియోల్ ఇలా అన్నాడు:

మీ ప్రభుత్వం బాధ్యతక్రింద పెట్టబడిన వియత్‌నామిస్ సైన్యపునర్నిర్మాణానికి, శిక్షణకు మా సైనికోద్యోగులు సర్వవిధాల తోడ్పడతారు. మన సమష్టి రక్షణకు మీ సైన్యాలకు ఫ్రెంచి బలాలు సహకరించగలవు.

వియత్‌నమీస్ ప్రభుత్వ సహాయంతోను, అవసరమైతే మిత్రరాజ్యసమితి సహాయంతోను వియత్‌నామ్ రక్షణకు ఫ్రాన్సు పూనుకోగలదు."

"తమకు ఇచ్చవచ్చిన ప్రభుత్వాన్ని వియత్‌నమీస్ ప్రజలు ఎన్నుకొనడానికి అవకాశ మిస్తా"డంటూ బావోడై చేసిన వాగ్దానాన్ని ప్రెసిడెంట్ ఆరియోల్ ఆమోదించాడు. మిత్రరాజ్య సమితిలో వియత్‌నామ్ సభ్యత్వాన్ని బలపరుస్తామని కూడా ఆయన అన్నాడు.

పారిస్‌లో వియత్‌మిన్ ప్రతినిధివర్గం రద్దు

పారిస్ ఆగస్టు 2—

పారిస్‌లోని వియత్‌మిన్ ప్రతినిధివర్గం కార్యాలయాలు డాక్టర్ హోచిమిన్ ఉత్తరువు ప్రకారం నేడు రద్దుచెయ్యబడ్డాయి.

తన వలసరాజ్యాన్ని తిరిగి గెలుచుకొనే విధానాన్ని ఫ్రాన్సు అవలంబిస్తూ వుండడమే దీనికి కారణమని వియత్‌మిన్ ప్రభుత్వం ప్రకటించింది.

స్టర్లింగు నిల్వల విడుదల ఏర్పాట్లు

ఇండియాకు అనుకూలంగానే జరిగినవని శ్రీ అనంతశయనంగారి వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 9—

స్టర్లింగునిల్వల విడుదలకు సంబంధించి బ్రిటనుతో చేసుకున్న ఒడంబడిక ఇండియాకు అనుకూలంగానే వుందని పార్లమెంటు వుపాధ్యక్షుడు శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడు పేర్కొన్నారు.

తన ఎగుమతి వ్యాపారాన్ని ప్రోత్సాహించడానికి బ్రిటన్ ఇంకా ఎక్కువ స్టర్లింగును విడుదల చేయడానికి కూడా సంకోచించక పోవచ్చునని, అందుకని మనం స్టర్లింగు నిల్వలను మితంలేకుండా ఖర్చు పెట్టరాదని, అలా చేస్తే రెండేళ్ళలో ఈ నిల్వలు తరిగి పోగలవని ఆయన హెచ్చరించారు.

ఇండియా ఆర్థిక వాణిజ్యశాఖలమధ్య ఇతోధిక [illegible] మని ఆయన వాక్రుచించారు.

[illegible]

జపాన్‌లోని అక్రమణ సైన్యాల వైఖరి —మెకార్థర్ వివరణ

టోకియో, ఆగస్టు 9—

జపాన్‌లోని బ్రిటిష్ అమెరికన్ ఆక్రమణ సైన్యాలకు సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ డగ్లస్ మెకార్థర్ అధికారరీత్యా క్రిందివిధంగా తెలియ చేశారు:

"తీవ్రమైన ఇబ్బందులతో జపాన్‌ను సైనికంగా ఆక్రమించుకొని వుండవలసిన పరిస్థితి మారు చెందింది. ఇప్పుడిక, జపాన్‌ను సంరక్షిస్తూ, దాని సహాయంగా మైత్రిపూర్వకమైన సైన్యాలుగా వ్యవహరించాలి.

"జపాన్ తన వ్యవహారాలను తానే చక్కబెట్టుకోడానికై జాపనీస్ ప్రభుత్వానికి అంతకంతకు ఎక్కువగా బాధ్యతలు అప్పగించబడగలవు. సాంఘిక, వైజ్ఞానిక, ఆర్థిక విషయాలలో అభివృద్ధిని పరిశీలిస్తూ వుండవలసిన అవసరం పోయింది."

జాపనీస్ యుద్ధపాటవం పూర్తిగా విచ్ఛిన్నం చెయ్యబడ్డదని, రాజకీయసంస్కరణ తగినంతగా జరిగిందని మెకార్థర్ చెప్పినట్లు ఒక విశ్వసనీయ వర్గంద్వారా తెలుస్తున్నది.

జపాన్ ప్రజలు ప్రజాస్వామిక సిద్ధాంతాలపై అభివృద్ధి చెందగల పద్ధతిగా జపాన్‌వారి ఎడ్ల ఆక్రమణ సైన్యాలు సహృదయ, సహకార భావంతో మెలగ గలవు. జాపనీస్ ప్రభుత్వంపై హాత్తిడి పెట్టడానికి సైనికాధికారులు ఎట్టి చర్యలను తీసుకోరు.

మిట్సుబిషి సంస్థ నుంచి 2,000మంది కార్మికుల బర్తరఫ్

తమ ఫ్యాక్టరీల నుంచి 2,000 మంది కార్మికులు బర్తరఫ్ చెయ్యబడగలరని భారీ పరిశ్రమల కంపెనీ మిట్సుబిషి యజమానులు నేడు ప్రకటించారు.

ఈ కంపెనీకి చెందిన ఆయుధ కర్మాగారాలను మూడు భాగాలుగా విభాగించడానికై ప్రైవేటుగా చెయ్యబడుతున్నారట.

పరిశ్రమలను వికేంద్రీకరించాలనే ఉత్తరువును బట్టి మిట్సుబిషి ఫ్యాక్టరీలు విభజించబడుతున్నవి.

జపాన్ పరిశీలకులు లేకుండా వాణిజ్య సంభాషణలు

స్టర్లింగ్ ప్రాంతాలకు, జపాన్‌కు మధ్య వాణిజ్యం సందర్భంగా జరుగుతున్న సంభాషణలకు ఇంతవరకు జాపనీసు పరిశీలకులు ఆహ్వానించ బడలేదని స్టర్లింగ్ ప్రాంతానికి చెందిన ఒక ప్రతినిధి అన్నారు.

వాణిజ్య సంభాషణలు ఒకవారం నుంచి జరుగుతున్నాయి. రెండవ వారంకూడా ప్రారంభమైంది.

జపానుకు, స్టర్లింగ్ ప్రాంతాలకు మధ్య 1949-50 లో జరగవలసిన వాణిజ్యం గురించి ఇవి ఉద్దేశించ బడ్డాయి. ఇంకా రెండు మూడు వారాలు ఈ చర్చలు జరగవచ్చు.

రష్యన్ శిబిరాలలో జపాన్ యుద్ధఖైదీల స్థితిగతులు

యుద్ధఖైదీల శిబిరాలలో జాపనీస్ ఉన్నత సైనికోద్యోగులను రష్యనులు బాగానే చూచారని మాజీ లెఫ్టినెంట్ కర్నల్ షిగెహారు అసేడా అన్నాడు. ఇతడు ఇదివరలో జాపనీస్‌యుద్ధ తంత్రకార్యాలయానికి చెందినవాడు. నాలుగు సంవత్సరాల నిర్బంధం పిమ్మట యుద్ధఖైదీల శిబిరంనుంచి నిన్ననే తిరిగివచ్చాడు.

ఖర్బరోవ్‌స్క్ శిబిరంలో ఇప్పటికీ 120 మంది జాపనీసు ఉన్నత సైనికాధికారులు కలరంటూనా అతడన్నాడు.

మరొక ప్రపంచ యుద్ధం వస్తే—

"అమెరికా తరపున తన తుది సైనికునివరకు ఫిలిప్పైన్స్ పోరగలదు"

ప్రెసిడెంట్ క్విరినో ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 9—

ప్రెసిడెంట్ క్విరినో నేటి రాత్రి అమెరికన్ ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ—మరొక ప్రపంచ సంగ్రామం సంభవించేపక్షంలో తన దేశం అమెరికా తరపున కట్టకడపటి సైనికుడు నేలకొరిగే వరకు పోరాడగలదని పేర్కొన్నాడు.

కమ్యూనిజానికి ఆసియా బలియైపోకుండా కాపాడడానికై తాము తలపెట్టిన పసిఫిక్ యూనియన్‌కు తోడ్పడవలసినదిగా ప్రెసిడెంట్ క్విరినో యునైటెడ్ స్టేట్సును కోరాడు.

పసిఫిక్‌రాజ్యాల సమష్టి భద్రత ఆవశ్యకత నానాటికి పెరిగిపోతున్నదని, యూరప్‌లో కమ్యూనిజం నిరోధానికి అట్లాంటిక్ ఒడంబడికవలె ఉపయోగించదగు ఒడంబడిక ఆసియారాజ్యాల రక్షణకు కూడా అవసరమనీ ఆయన అన్నాడు.

ఆసియా కమ్యూనిజానికి బలియైపోయి అమెరికాకు ఇబ్బందిలేదు. గ్రుడ్డివాడు మాత్రమే అనగలడనీ, పసిఫిక్ ఒడంబడిక అమలుకువచ్చిన పిమ్మట ఆయినా అమెరికా సహాయాన్ని సంతోషంతో స్వీకరించగలమనీ ప్రెసిడెంట్ క్విరినో అన్నాడు.

మనం సమష్టిగా ప్రమాదంగా భావించడంలేదు. సవాల్‌గా పరిగణించి ఎదుర్కొంటున్నాము. దీనిలో మనం ఉభయులం చేతులు కలిపినాము కూడా.

"మన భావిపట అచంచల ధైర్యంతో, మన సిద్ధాంతాలపట అచంచల విశ్వాసంతో స్వతంత్ర ప్రజల అభ్యుదయం కోసం పాటుపడగలం."

ప్రెసిడెంట్ క్విరినో ఇక్కడ వుండే నాలుగు రోజులలోను ఆసియాలో కమ్యూనిజం ప్రమాదం సంభవిస్తే - దానిని ఎదుర్కొనవలసిన చర్యలను గురించి ప్రెసిడెంట్ ట్రూమన్ విదేశాంగమంత్రి మిస్టర్ అచిసన్‌తోను ఇతర ఉన్నత ప్రభుత్వోద్యోగులతోను చర్చిస్తాడు.

ఫిలిప్పైన్స్ ఆర్థిక వ్యవస్థ చక్కబడడంకోసం ప్రెసిడెంట్ క్విరినో ఆర్థిక సహాయం కోరవచ్చునని, యుద్ధనష్ట పరిహారం మొత్తాన్ని హెచ్చించవలసినదిగాకూడా కోరవచ్చునని పరిశీలకులు అన్నారు. ప్రత్యేకంగా అమర్చబడిన వేదికనుంచి ప్రెసిడెంట్ క్విరినో ప్రసంగిస్తు తనకు స్వాగతమిచ్చిన ప్రెసిడెంట్ ట్రూమన్‌కు హస్తం చెలిమిచ్చి ఫిలిప్పైన్స్‌కు లభించిన స్వదేశ విదేశ సమస్యల పెక్కింటిని గురించి చర్చించదగు అవకాశమిచ్చినందుకు ఆయనను అభినందించాడు.

వాషింగ్టన్‌కు ఆగమనం

తొలివార్త

వాషింగ్టన్, ఆగస్టు 9—

ప్రెసిడెంట్ ఎల్పిడియో క్విరినో నేడు విమానంలో వాషింగ్టన్‌కు వచ్చాడు.

విమానాశ్రయంలోనే ప్రెసిడెంట్ ట్రూమన్, మంత్రులు ఫిలిప్పైన్స్ అధ్యక్షుని కలుసుకొన్నారు.

ప్రెసిడెంట్ క్విరినో గౌరవార్థం 21 ఫిరంగులు ప్రేల్చబడ్డాయి.

ఫిలిప్పైన్స్ రిపబ్లిక్ మొదటి అధ్యక్షుడు అమెరికాకు రావడానికి ఇదే మొదలు. ప్రెసిడెంట్ క్విరినోను, ఆయన పరివారంలోని 23 గురిని గొనివస్తున్న విమానం అనుకున్న వేళకు అరగంట ముందుగా వచ్చింది. అయితే విమానాశ్రయం దగ్గరకు అరగంట ముందుగా ప్రభుత్వాధికారులు రాకుండానే దిగడానికి బదులు వాషింగ్టన్ నగరంపై ఒక అరగంట పాటు ఎగురుతూ కాలక్షేపంచేసింది.

ప్రెసిడెంట్ క్విరినో విమానంనుంచి దిగగానే ప్రెసిడెంట్ ట్రూమన్, వాషింగ్టన్‌లోని ఫిలిప్పైన్స్ రాయబారి మిగ్వేల్ ఎలిజాల్డే స్వాగతమిచ్చారు.

ఈ సమావేశాన్ని ఫోటో తీశారు. ప్రెసిడెంట్ క్విరినోకు స్వాగతమిస్తూ ప్రెసిడెంట్ ట్రూమన్ ఇలా అన్నాడు:

నేడు ప్రపంచంలో క్రొత్త సంఘర్షణ జరుగుతున్నది. ఇది దేశదేశాల తమ సిద్ధాంతాల వ్యాపకంకోసం సాగిస్తున్నటిది. [illegible] అను, న్యాయసూత్రాలను కూడా ధిక్కరించి [illegible]

ఇండియా [illegible] ఆయన అన్నారు.

[illegible] ఒడంబడిక [illegible] అన్నారు.

గ్రామాభ్యుదయానికి సహకారోద్యమమే శరణ్యం

భారత సహకార సమ్మేళనంలో శ్రీ జయరాందాస్ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

ఇండియా ఆహార వ్యవసాయశాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం ఇండియా సహకార సమ్మేళనం కార్యవర్గం మొదటి సమావేశంలో ప్రసంగిస్తూ ఇండియాలో గ్రామసీమలలో సహకార నాదకు సహకార సంఘాల స్థాపనకు ఎంబరించి ఒక తీవ్ర ప్రణాళికను సూచించాడు. సహకార సిద్ధాంతం గ్రామసీమలలో ఎంతవరకు వ్యాపిస్తే అంతవరకు స్వరాజ్యం సార్థకం కాగలదని శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

(1) భారతదేశం ఆర్థిక వ్యవస్థ అంతటినీ సహకార సంస్థలు ప్రాతిపదికగా పునర్నిర్మించాలని గాంధీజీ ఆశించారు. రాజకీయంగానూ, ఆర్థికంగానూకూడా ఇప్పుడు ఉత్తమ లక్ష్యం మన ఆర్థిక సమస్య లన్నింటిని సహకార పద్ధతిని పరిష్కరించుకోవడమే మంచిదనే అభిప్రాయానికి ప్రజలందరూ వస్తున్నట్లు కనబడుతున్నది. కాగా దేశంలో సహకార ఉద్యమం సర్వవిధాల అభివృద్ధి చెందడానికి, మీరందరూ గట్టి కృషి చెయ్యవలసివున్నది.

మన దేశంలో ప్రజలందరూ విశేషంగా గ్రామసీమలలో నివసిస్తున్నారు. వారి జీవన ప్రమాణం చాలా తక్కువగా వుంది. బస్తీలలో ఎరిగితులకు, గ్రామాల పరిస్థితులకు మధ్య తేడా చాలా హెచ్చుగా వుండడం చేత క్రమంగా గ్రామాలు విచ్ఛిన్నమైపోతున్నవి. అందువల్ల అటు గ్రామాలకు, ఇటు క్రిక్కిరిసిపోతున్న బస్తీలకు క్రొత్త సమస్యలు కలిగాయి. వాటిన్నింటిని పరిష్కరించడానికి సాంఘికంగా, ఆర్థికంగా సాంస్కృతికంగా గ్రామాభ్యుదయానికి సహకార ఉద్యమమే శరణ్యం."

ఈ సందర్భంలో సహకార వాదులందరు గ్రామసీమలకు తరలివెళ్ళి అక్కడే తమ దృష్టిని కేంద్రీకరించి కనీసం రెండు మూడు సంవత్సరాల వరకైన పని చేయవలసింది శ్రీ జయరాందాస్ ఉద్బోధించారు.

శ్రీ అశోకమెహతా

అగస్టు 15 వ తేదీన హైదరాబాద్ ఆగమనం

సికిందరాబాద్, ఆగస్టు 10—

సోషలిస్టునాయకుడు శ్రీ అశోక మెహతా ఆగస్టు 15 వ తేదీన ఇక్కడికి వస్తున్నాడు. ఆ సాయంత్రం షామ్‌షాబాద్‌లో జరిగే సోషలిస్టు వర్కర్ల సభలో ఆయన ఉపన్యసిస్తారు. మరునాడు బయలుదేరి కలకత్తా వెళతారు.

ఫ్రెంచి ఇండియాలో భారత స్వాతంత్ర్యోత్సవం

కరైక్కాల్, ఆగస్టు 10—

ఆగస్టు 15 వ తేదీన భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని వైభవోపేతంగా జరుపవలసిందిగా ఫ్రెంచి ఇండియా ప్రజానీకాన్ని హెచ్చరిస్తూ ఫ్రెంచి ఇండియన్ సెనేటర్ శ్రీ ఎ. యస్. వక్కిరిస్వామి పిళ్లె నేడొక ప్రకటన చేశారు.

శ్రీ టంగుటూరి ప్రకాశంగారు

మద్రాసు ఆగస్టు 9—

శ్రీ టంగుటూరి ప్రకాశంగారు నేటి ఉదయం ఇక్కడినుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

ఉద్యోగాలకు స్త్రీలను ఇతోధికంగా పంపండి

మధ్యతరగతివారికి సర్ బి. రామారావు హితవు

కొలంబో ఆగస్టు 8—

ఇండియా రిజర్వుబ్యాంకు గవర్నర్ సర్ బి. రామారావు నిన్న ఇక్కడ సెనేట్ హాలువద్ద సంఘంలో ప్రసంగిస్తూ, దేశంలోని ప్రస్తుత ఆర్థిక పరిస్థితులవల్ల మధ్యతరగతి ప్రజలు ఎక్కువ దెబ్బతిన్నారు గనుక, వారు అర్థవిమిత్తం తమ స్త్రీలను ఉద్యోగాలకు పంపడం ఉచితమని సూచించారు.

దేశంలోని క్లిష్ట పరిస్థితివల్ల కలిగిన ఒత్తిడి అందరికంటే ఎక్కువగా మధ్యతరగతి వారిపై పడిందని దీనివల్ల వారి జీవన ప్రమాణం చాలా వరకు తగ్గిందని ఆయన అన్నారు. లోగడ గ్రామీణులనుంచి పయోజనచేస్తున్న పద్ధతులు, ఎక్కువ మంది నేడు మధ్యతరగతి ప్రజలనుంచి అమ్మకంపన్ను రూపంగా వసూలుచేయబడుతున్నవని, మధ్యతరగతివారు ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా తమ జీవనవిధానాన్ని చక్కదిద్దుకోనక పోతే నమింపవలేరో వారు రూపుమాసిపోయే ప్రమాదముందని కూడా ఆయన హెచ్చరించారు.

ఢిల్లీ బస్సుకార్మికుల సమ్మె

న్యూఢిల్లీ ఆగస్టు 10—

గతరాత్రి ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్ల యూనియన్ చేసిన ఏకగ్రీవ నిర్ణయం ఫలితంగా నేటి ఉదయంనుంచి బస్సుల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయినవి.

తమ కోర్కెలను ఆగస్టు 31 వ తేదీలోగా తీర్చకపోతే సెప్టెంబర్ ఒకటవతేదీనుంచి సమ్మె సాగించగలమని హెచ్చరిస్తూ, దానికి పూర్వం నేటినుంచి మూడు రోజులవరకు సమ్మె సాగించాలని రాత్రి సమావేశంలో తీర్మానించ బడింది. ఆ తీర్మానం ప్రకారమే నేటిఉదయంనుంచి సమ్మె ప్రారంభమైంది.

డాక్టర్ రాధాకృష్ణన్

మద్రాసు ఆగస్టు 9—

రష్యాలో భారత రాయబారిగా నియమించబడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేటి సాయంకాలం విమానంలో ఢిల్లీనుంచి చెన్నపురికి వచ్చారు.

కాలేజీ విద్యా పునర్వ పరిశీలన సంఘం రిపోర్టు ఈ నెల కడపట ఇండియా ప్రభుత్వానికి అందజేయ బడుతుందని, అటు పిమ్మట తను మాస్కో వెళ్ళతానని డాక్టర్ రాధాకృష్ణన్ 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో అన్నారు.

ఆయన రెండు రోజులపాటు చెన్నపురిలో వుంటారు.

ఆగాఖాన్ నగలు దొరికినవా?

పారిస్, ఆగస్టు 8—

ఫ్రెంచి రివేరాలో ఒక వారం రోజుల క్రితం అపహరించబడిన ఆగాఖాన్ బేగం నగలు దొరికినవని, ఈ సంగతి త్వరలోనే బయటపడగలదని ఫ్రెంచి న్యూస్ ఏజెన్సీ నేటి రాత్రి ప్రకటించింది.

మైసూర్ రేడియో స్టేషన్ "ఆకాశవాణి"ని ఇండియా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న పిమ్మట దానిని వృద్ధిపరచి 20 కి లోవాట్ల పెద్ద స్టేషన్‌గా మార్చగలదని మంగళవారంనాడు మైసూరు ప్రధాని శ్రీ కె. సి. రెడ్డి పత్రికా విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు.

వాడు సాదరస్వం! ఉత్తేజం, ఆరోగ్యముతో యే పనినైనా చేయుటకు సిద్ధము వాడు స్నేహితుల నెట్లు ఆకర్షించుచున్నాడో వాడు పగలు రాత్రులు యెలా శ్రమయనక పనిచేయుచున్నాడో చూడండి! వాడు పొటెన్‌సన్‌వలన శక్తి సంపాదించెను. ఇది అద్భుతమైనమందు జర్మన్ శాస్త్రవేత్తలచే ఇంగ్లాండులో తయారు చేయబడినది. బలముచేకూర్చి, సంతోషమునిచ్చును.

POTENSAN
FOR LASTING ENERGY
KAR & CO. 2 THAMBU CHETTY ST MADRAS.
PRICE Rs. 4-14-0 per box 20 Tablets PER V.P.P. Rs. 5-5-0
SISTA'S

ONE MIRAJ SHAPE WRIST WATCH OF RS. 25/- FREE.
The Watches illustrated here are specially made to suit the Indian Climate New Shipment New Designs All Swiss made Each guaranteed 3 years

960: Chrome Case 15/ With Second 17/- Golden Case 18/ Centre Second 20/ 7Jewels 28/ Rolled Gold 35/ 15Jewels 48/ Superior 55/

961: Shockproof, Waterproof, Non-Magnetic & Dustproof. 15Jewels Real lever 85/- Rolled Gold 95/ 17Jewels Real lever 90/ Rolled Gold 105/

962: 5Jewels Chrome 30/ Rolled Gold 36/ 7Jewels 35/ Rolled Gold 48/ 15Jewels 5[illegible] Rolled Gold 65/

963: 5Jewels Chrome 28/ Rolled Gold 35/ 7Jewels Chrome 32/ Rolled Gold 45/ 15Jewels Chrome 52/ Rolled Gold 62/

964: Chrome Case [illegible] With second 25 7J Centre second [illegible] Gold Gilt [illegible]

965: Ladies 7J Chrome 42/ Rolled Gold 52/ Ladies 15J Chrome 52/ Rolled Gold 65/

N B One Watch worth Rs 25/ FREE to purchaser of any 3 watches at a time

POCKET WATCH Rs 20/ 8 Jewels 30/ Rolled Gold Case 40/ ALARM TIME PIECE Rs 15/ Superior [illegible] Repeater 25/

PIONEER WATCH CO Packing & Postage extra Post Box No. 11428, Calcutta





పనిచేసే చేతులు మలినమగును...
మరియు మలినము ఎక్కడున్నదో అక్కడ క్రిములనుండి అపాయమున్నది!
రుచుడు లైఫ్‌బాయ్‌తో మీరు కడుగుకొనండి!
లైఫ్‌బాయ్ సబ్బు
మలినములోని క్రిములనుండి మిమ్ములను రక్షించును

మీ దగ్గరి వ్యాపారిని అడగండి

బ్రాంచి: సత్యనారాయణపురం, బెజవాడ

రు25 రిస్టువాచి ఉచితం



అంతమైనది దాలాకాలం ఎనుసు టైం సరిగా చూపేను స్విస్ తయారు 5 ఏళ్ల గ్యారంటీ.
రౌండ్ ఏకిరోకేసు రు 15 సెంటర్ సెకండ్ రు17
గోల్డన్ రు 18 సెంటర్ సెకండ్ క్రోం రు 20
మిహర్ పేప్ 4 రాళ్లు రు 20/8 గోల్డెన్ రు 25
7 రాళ్లు సెంటర్ సెకండ్ రు 27 గోల్డెన్ రు 30
15 రాళ్లు క్రోం రు 50 రోల్డుగోల్డు రు 60
వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్, రేడియం డయల్ సెంటర్ సెకండ్
13 రాళ్లు క్రోం రు 85/- రోల్డుగోల్డు రు 105/
రెక్టాంగులర్ తిన్ను లేదా టాన్నూ.
6 రాళ్ల క్రోంకేసు రు 32 రోల్డుగోల్డు రు 49
7 „ „ రు 35 „ „ రు 45
15 „ „ రు 60 „ „ రు 70
ఫ్రీంతు 15 రాళ్ల క్రోం రు 55 రోల్డుగోల్డు రు 65
అలారం టైంపీసు రు 15 మేవారకం రు 18
పోస్టేజి వేరు
ఒకసారి ఏ మూడు వాచీలు కొన్నా
రు.25/-ల ఒక చేతిగడియారం ఉచితము
H. DAVID & CO.,
Post Box No 11424, Calcutta

ది ఇండియన్ బ్యాంకి లిమిటెడ్.,

★

హెడ్ ఆఫీసు, మద్రాసు.
మదరాసు రాజధానిలోను, బొంబాయిలోని అన్ని ప్రధాన కేంద్రాలలోను బ్రాంచీలు, సబ్ ఆఫీసులు కలవు.
జారీచేసి, చందావేయబడిన

మూలధనం	రు	72,00,000
ఆర్జిగిన మూలధనం	రు	53,00,000
రిజర్వు ఫండ్	రు	62,00,000

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారములు చేయబడును.
ఎన్. గోపాల అయ్యర్, సెక్రటరి

కుప్పు ★ బొల్లి
మా నూతన కేటలాగు ఉచితము
రెడ్డి అండ్ కో (రిజిస్టర్)
గోపాలపురం, తూ గో జిల్లా తణుకు వయా

ఆయిల్ ఇంజన్లకు

ఈక్రిందివారిని కలుసుకోనుడు
ది నేషనల్ ఇంజనీరింగ్ కంపెని,
పోస్టుబాక్సు నెం 1616 - - - మద్రాసు 1
టెలిఫోన్ - 55188

స్వదేశీ గోల్డు కవరింగు నగలు
10 సం॥ గ్యారంటీ



కంసంలో మార్పుచెందిన వస్తువులు తీసుకొని క్రొత్తవస్తువులు ముకతా యివ్వబడును.
600 అనవనములు కేటలాగు వుచితము
ప్రతి పట్టణములో స్టాకిస్టులు కావలెను.
స్వదేశీ గోల్డు కవరింగు వర్క్సు,
పోస్టుబాక్సు నెం 1.
చిలకలూరిపేట కృష్ణాజిల్లా.

బెలూన్లు—మద్రాసు రబ్బరు ఫ్యాక్టరీవారి బెలూన్లకు సంబంధించిన వ్యాపార వివరము లకు వెంటనే యూంగ్ ఇండియా సేల్సు—334, తంబుచెట్టివీధి, జి టీ మద్రాసు వారికి వ్రాసి తెలిసికొనుడు.

పాకిస్థాన్‌లో భారతీయ వస్త్రబహిష్కరణోద్యమం

తనపై ఖరి స్పష్టపరచవలసిందిగా కరాచీకి ఢిల్లీ సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 9—
పాకిస్థాన్ వాణిజ్యమండలి ప్రారంభించిన భారతీయ వస్త్రాల బహిష్కరణోద్యమంపట్ల కరాచీ వైఖరిని స్పష్టపరచాలని ఇండియా ప్రభుత్వం కోరిందని తెలుస్తున్నది.

ఈ మధ్యను ఇండియా పాకిస్థాన్‌లమధ్య జరిగిన వర్తకపు ఒడంబడిక దృష్ట్యా ఇలాంటి ఉద్యమాన్ని ప్రభుత్వం అంగీకరించినా, అంగీకరించక పోయినా ఆ ఒడంబడికను ఉల్లంఘించినట్లు కాగలదనీ, కనక కొన్ని ఒక్కొటంటి ఎదుట లను పాకిస్థాన్‌కు వస్తువులు చేయుడం విషయంలో ఢిల్లీ ఏకపక్షీయంగా ఉన్నదని అనవసరం కావడ్నుననీ అధికారవర్గాలవారు ఈ సందర్భంలో నొక్కి వక్కాణిస్తున్నారు.

సర్దార్ పటేల్ ఎక్సు-రే ఫోటో

బొంబాయి, ఆగస్టు 9—
ఇండియా ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేడు ఇక్కడి వైద్యశాలలో ఎక్సురే ఫోటో తీయించుకున్నారు. వీరిని పైదులనంయం పరీక్షిస్తుంది.

అంతర్యుద్ధ సత్వర సమాప్తికి చైనీస్ కమ్యూనిస్టు సైన్యాల అష్ట దిగ్విజృంభణ

కాంటన్, ఆగస్టు 9—
చైనా కమ్యూనిస్టు సాయుధబలాల సర్వ సైన్యాధిపతి తనవద్దవున్న యావత్తు బలాలను రణరంగానికి పంపించాడని విశ్వసనీయమైన చైనీస్ వర్గాలద్వారా తెలియవచ్చింది.

సాధ్యమైనంత త్వరగా చైనాలో విముక్తి యుద్ధాన్ని సమాప్తంచేసి, మిశ్రమ ప్రభుత్వం స్థాపన చేయడానికిగాను ఆయన తన సైన్యాలను ఎనిమిది రంగాలలో ముందుకు నడిపిస్తున్నాడని వారు తెలియజేస్తున్నారు.

వాయువ్య చైనానుంచి ఫ్యూకిన్ కోస్తానుంచి క్వాంగ్సీ, క్వాంటుంగ్ ఎరిహద్దులకు దక్షిణాభిముఖంగా వ్యాప్తిచెందిన 1820 మైళ్ళ పొడవున గల రణరంగంలో ప్రస్తుతం కమ్యూనిస్టులు పోరాడుతున్నారని కూడా పై వర్గాల ద్వారా తెలుస్తున్నది.

కమ్యూనిస్టులు ముందుకు చొచ్చుకొనిపోతూ పోరాడుతున్న ఎనిమిది రంగాల వివరాలు:—

(1) యూన్నకాన్సులో జనరల్ లీయూడింగ్ 19వ గ్రూపు సైన్యాలు నియాన్ లాంగ్‌హై మార్గం గుండా కాన్సూను పట్టుకొనడానికి ప్రయత్నిస్తున్నది.

(2) జనరల్ సింగ్‌తే-హావాయ్ నాయకత్వం క్రింద మూడు సైన్యాలు లంగ్‌హయ్ రైల్వే వెంట ముందుకు పోతున్నవి. ఈ రైల్వే పశ్చిమ కోసను అధిరోహించి దానివాయువ్యపైపుగా లాంగ్ హేషైపు పోతున్నవి

(3) జనరల్‌ను నంగ్ సైన్యాలు హోనింగ్ వైపుగా పోతూ ఉత్తర సుయాన్ రాష్ట్రాన్ని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నది.

(4) జనరల్ లిన్‌టువీ సైన్యాలు పశ్చిమ హూనాన్‌లోకి చొచ్చుకొనిపోతున్నవి. క్వాంగ్సీలోకి ఉపసంహరించబడుతున్న జాతీయ ప్రభుత్వం సైన్యాలను ఎదుర్కొనడం వాటి ప్రథమలక్ష్యం

(5) హూనాన్ రంగంలో మరికొన్ని సైన్యాలు పశ్చిమ హూపేలో కేంద్రీకరింపబడుతూ చుంకింగ్ పోయేరోడ్డు వెంట ఎగ్రోగమించడానికి ప్రయత్నిస్తున్నవి

(6) మరికొన్ని సైన్యాలు కాంటన్ హాంకో రైల్వేకు దక్షిణాభిముఖంగా హెంగ్‌యాంగ్‌కు పోతూ అక్కడినుంచి కాంటన్‌కు దక్షిణంగా చేరడానికి ప్రయత్నిస్తున్నవి.

(7) జనరల్ లీపోవాంగ్ సైన్యాలు కాంటన్‌కు 230 మైళ్ళ దూరంలో వున్న కాంచా కివార్లర్ చేరుకొన్నది అక్కడ నుంచి కాంటన్‌కు పోవు దక్షిణపు రోడ్డువెంట ముందుకు సాగిపోగలవు.

(8) క్వాంగ్సీ-ఫ్యూకిన్ ప్రాంతంలో జనరల్ చిన్‌యీ సైన్యాలు పూచౌను పట్టుకొంనడానికిగాను దక్షిణాభిముఖంగా పోతున్నవి.

ఇవిగాక ఫ్యూకిన్ కోస్తాలో ఈ సైన్యాలు పీకంవేసి అక్కడకు 150 మైళ్ళ దూరంలోవున్న తైవాన్ (ఫార్మోజా) దీవిని ముట్టడించడానికి ప్రయత్నించడానికి ఎక్కువ అవకాశాలు వున్నవి

కమ్యూనిస్టులపై చైనా రైతుల తిరుగుబాటు

హాంగ్‌కాంగ్ విలేకరి కథనం

లండన్, ఆగస్టు 9—
లండన్ టైమ్సు హాంగ్‌కాంగ్ విలేకరి నేకాక వార్త పంపిస్తూ చైనాలో కమ్యూనిస్టు ఆక్రమిత ప్రాంతాలలో రైతుల తిరుగుబాటులను గురించి కమ్యూనిస్టు పత్రికలు ప్రచురిస్తున్న వార్తలను హాంగ్‌కాంగ్ వర్గాలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నవని తెలుస్తున్నది

'గత మూడు నెలలుగా ఆరి రాష్ట్రంలో విప్లవకారులుమీద తీసుకొన్న చర్యలను ఆ వార్తలు వివరించిన తమవాత, విప్లవకారులను అణచి వేస్తున్న సైన్యాలకు సహాయకారిగా రాటకు ప్రదారకులు, విద్యార్థులు అక్కడకు అవసరంగా కావలి కమ్యూనిస్టు అధికారులు విజ్ఞప్తిచేశారని' కూడా ఆ విలేకరి వివరించాడు.

నిర్బంధ వృత్తివిద్య

మద్రాస్ పభుత్వం పంచదశవర్ష ప్రణాళిక

44 కోట్ల రూపాయలతో 35 లక్షల మందికి బోధన

మద్రాస్, ఆగస్టు 9—
చెన్నరాష్ట్రంలోని 35 లక్షల మంది విద్యార్థులకు నిర్బంధవృత్తి విద్యాబోధనకుగాను 44 కోట్ల రూపాయలను వ్యయం-తో పంచదశవర్ష ప్రణాళికను అమలుపరచడానికి మద్రాసు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలుస్తున్నది

కోటి రూపాయలు వ్యయంచేసి నిర్బంధ వయోజన విద్యాప్రచారానికి ఇండియా ప్రభుత్వం ఒక ప్రణాళికను తయారుచేసిన సంగతి పాఠకులకు విదితమే ఇందుకో మద్రాసు ప్రభుత్వం వంతు 10 లక్షల రూపాయలు వస్తుందని తలంచబడుతున్నది ప్రస్తుతం వున్న ఉపాధ్యాయులతోనే పై మొత్తాన్ని వినియోగించి 10 లక్షల వయోజనులు ఒక్కొ ఏడాదిలో అక్షరజ్ఞానం కలగజేయడం సాధ్యంకాగలదని ప్రభుత్వవర్గాలు అంచనా వేస్తున్నవి.

నేపాల్‌లోనికి కమ్యూనిస్టుల ప్రవేశం

కలకత్తాలో శిక్షణపొంది వస్తున్నారని మిస్టర్ కోయిరాలా ఆరోపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 9—
ఇటీవల కమ్యూనిస్టులు నేపాల్ రాజకీయాలలోకి కొంతవరకు చాటుమాటున ప్రవేశించారనీ నేపాల్ కమ్యూనిస్టు పార్టీ సభ్యులకు కలకత్తాలో శిక్షణ యివ్వబడుతున్నదనీ నేపాల్ కాంగ్రెస్ నాయకుడు కోయిరాలా నేడిక్కడ ప్రకటించాడు

ఇంకా క్రిందివిధంగా అన్నాడు:
ఇండియాలో వలెనే నేపాల్‌లో కూడా కమ్యూనిస్టులు విధ్వంసక చర్యలు జరుపుతున్నారు నేపాల్ పర్వతాలలో ఉద్రిక్తతను సోలగించడానికి ఇవాళా వ్యక్తులో చర్య తీసుకోగలదని ఆ యనతో నేను జరిపిన సంభాషణను పురస్కరించుకొని నమ్మకంగా చెప్పగలను."

మార్షల్ చాంగ్-కై-షేక్

హాంకాంగ్, ఆగస్టు 1—
మార్షల్-చాంగ్-కై-షేక్ నేడు మద్యాహ్నం ఫార్మోజానుంచి పార్మోజా రాజధాని తైపెకు తిరిగి విమానంలో ప్రయాణించింది.

అధికాహారోత్పత్తికి చతుస్సూత్ర ప్రణాళిక

శ్రీ ఆర్. కె. పాటిల్ వివరణ

1951 సంవత్సరాంతానికి అదనంగా 44 లక్షల ధాన్యాదుల ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 9—
1951 సంవత్సరాంతానికి ఇండియాలో దాదాపు 44 లక్షల టన్నుల ఆహారధాన్యాల అధికోత్పత్తికి ఇండియా ప్రభుత్వం తయారుచేసిన చతుస్సూత్ర ప్రణాళిక వివరాలను కేంద్ర ప్రభుత్వం ఆహారకార్య కమిషనర్ శ్రీ ఆర్. కె. పాటిల్ నేడు పత్రికా విలేకరుల సమావేశంలో వివరించారు.

శ్రీ పాటిల్ తెలిపిన వివరాలివి:—
44 లక్షల అదనపుధాన్యాలు ఎట్లుల ప్రకారం ఉత్పత్తిచేయడానికి నిర్ణయించడం జరిగినది. ప్రస్తుతం సాగులో వున్న భూములను ఎక్కువ బలంచేసి అదనంగా 36 లక్షల 10 టన్నులు (2) ట్రాక్టర్ల ద్వారా బంజర్లు వగైరాలను సాగు చేసి మూడులక్షల టన్నులు (3) ట్యూబు బావుల ఇరిగేషన్ ద్వారా రెండులక్షల 60 వేల టన్నులు (4) ప్రస్తుతం చెరుకువంటవండిస్తున్న భూములలో ఆహారధాన్యాలు పండింపచేయడం ద్వారా 2 లక్షల 30 వేలటన్నులు.

"అధికాహారోత్పత్తి ప్రణాళికలు అమలుజరపడానికిగాను అన్నిరాష్ట్రాలలోను మంత్రివర్గం ఉపసంఘాలు నియమింపబడగలవని, వీటిలో ప్రధాన మంత్రి ఆర్థిక, వ్యవసాయ ఇరిగేషన్ శాఖ మంత్రులు సభ్యులుగా వుంటారు ఇంకా అధికాహారోత్పత్తి డైరెక్టర్ అనే ఒక ఉద్యోగి ప్రత్యేకంగా నియమింపబడగలడు."

రాష్ట్రాలకు అదనపు గ్రాంట్లు

ఈ విద్యను రాష్ట్రప్రధానులవద్ద జరిగినప్పటి చర్చల ఫలితంగానూ, ఇన్‌స్పెక్షన్ వివరాలచర్చల దృష్ట్యా, కేంద్రానికి వున్న ఆర్థిక బలాన్నిబట్టి అధికాహారోత్పత్తి ప్రణాళికల అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలకు ఇండియా ప్రభుత్వం ఇచ్చే గ్రాంటులు, ఋణాల విషయంలో కూడా ఈ క్రింది నిర్ణయాలు జరిగినవని ఆయన వివరించాడు

ఈ నిర్ణయాలప్రకారం మద్రాసు ప్రభుత్వానికి 1949-50 లో అధికోత్పత్తి ప్రణాళికల గ్రాంటుగా ఆయుకోట్ల రూపాయలు, అప్పుగా ఆరుకోట్ల రూపాయలను కేంద్రం యిస్తుంది

అధికాహారోత్పత్తి ప్రణాళికలను అమలుపరచడంలో కేంద్రప్రభుత్వం అన్నివిధాల సహాయం తీసుకుంటున్నదని కూడా శ్రీ పాటిల్ వివరించారు

అధికాహారోత్పత్తి

సహకారసంఘాలకు మద్రాసు ప్రభుత్వం ప్రోత్సాహం

మద్రాసు, ఆగస్టు 10—
1951 నాటికి ఆహారం విషయంలో ఇండియా స్వయంపోషకం చేయాలని కేంద్రంచేసిన నిర్ణయానుసారం మద్రాసుప్రభుత్వం, చెన్నరాష్ట్రంలో అధికాహారోత్పత్తి ప్రణాళిక అమలుకు సహకారసంఘాల సహాయాన్నికూడా తీసుకోవాలని నిర్ణయించింది

ఆహారశాఖామంత్రి మిస్టర్ రోషి విక్టోరియా త్వరలోనే సహకార సంఘాల లీడర్లాతితో సంప్రదింపులు జరపగలదని. వర్షాసం సహకార సంఘాలు అధికోత్పత్తికి కృషిచేయడాన్ని గురించి కొన్ని విషయాలను వారు నిర్ణయించేస్తారని తెలుస్తున్నది. ఈ సమావేశానంతరం సహకార సంఘాల లీడర్లారు తగు ఉత్తరువు జారీ చేస్తారట.

సహకారసంఘాలు, అధికాహారోత్పత్తి ప్రణాళికలను అమలు జరిపినప్పుడు ప్రభుత్వం వారికి తగు ఆర్థిక సహాయం చేస్తుందట

చిన్న సాయంకాలం ఆహార శాఖ మంత్రి మిస్టర్ రోషి విక్టోరియా పూర్వకాలం గ్రాంటు సహాకారసంఘాల సమావేశంలో మాట్లాడుతూ సహకార సంఘాలు, ఆహారోత్పత్తితో పాటుగా వాటి ఉత్పత్తికూడా హెచ్చుకోవడం అవసరమని చెప్పారు.

ప్రభుత్వం వశపరచుకొనే ఆస్తులకు నష్టపరిహారం

ప్రధానసూత్రాలపై పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 9—
రిపబ్లికన్ ఇండియాలో ప్రభుత్వం వశపరచుకొనే ఆస్తులకు నష్టపరిహారం చెల్లింపు సమస్యకు సంబంధించిన 24 వ క్లాజుపై కొన్ని వారాలుగా జరుగుతున్న వాదోపవాదాలు నేటి పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో కొద్ది మెజారిటీతో అంతిమ నిర్ణయాలు జరిగినవని తెలుస్తున్నది

నేటి రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెసుపార్టీ సమావేశానికి శ్రీ ఎన్. వి. గాడ్గిల్ అధ్యక్షత వహించారు.

నేటి సమావేశంలో శ్రీ మున్షీ, పండిట్ గోవిందవల్లభ్‌పంత్ రాయుమానుచేసిన క్లాజు ముసాయిదాపై చర్చజరిగింది డాక్టర్ అంబేద్కర్ కూడా చర్చలలో పాల్గొని, ప్రభుత్వం వశపరచుకొనే ఆస్తులకు నష్టపరిహారం చెల్లింపుకు కొన్ని ప్రధాన సూత్రాలపై శాసనాలు చేయడానికి ప్రభుత్వానికి అధికారం యివ్వాలనే సూచన చేశారట.

నిన్నటి శ్రీ మున్షీ ప్రభృతుల మూసాయిదాను గాకుండా, అంతు ప్రధానసూత్రాలపై నెరువేరుగా పోటుచేసుకొని. వీటిని ప్రాతిపదికగా తీసుకొని ఇండియా నూతనరాజ్యాంగంలోని 24 వ క్లాజును రూపొందించడానికి సర్. బి ఎన్. రావు, పండిట్ గోవిందవల్లభ్‌పంత్, శ్రీ కె ఎమ్ మున్షీ శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రభృతులతో ఒక ఉపసంఘం నియమింపబడింది.

ప్రభుత్వం వశపరచుకొనే ఆస్తులకు నష్టపరిహారం చెల్లింపుకు సంబంధించిన ఈ క్రింది ప్రధానసూత్రాలకు పార్టీసభ్యులు కొద్ది మెజారిటీతో ఆమోదించడం జరిగింది

ప్రభుత్వం వశపరచుకొనే ఆస్తులన్నింటికి, నష్టపరిహారం చెల్లించాలి (2) పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు, కంపెనీలు, జమీందారీలు మినహా మిగతా వ్యవసాయక భూముల విషయంలో నష్టపరిహారం చెల్లించడం చట్టబద్ధమైన హక్కుగా వుండాలి కాని ఇది జమీందారీలకు వర్తించదు

రైత్వారీ పద్ధతి నెమలులోవున్న బొంబాయి మద్రాసు మొదలగు రాష్ట్రాలలోని వ్యవసాయక భవ్యస్థలనుబట్టి ఆఖరు సూత్రం నిర్ణయింపబడిందని తెలుస్తున్నది

ప్రభుత్వవశం కానున్న జమీందారీలు

మద్రాసు, ఆగస్టు 9—
ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినం నాటికి ప్రధమంగా పిఠాపురం, వెంకటగిరి, విజయనగరం, చల్లపల్లి, రామ్నాడు శివగంగ జమీలను రద్దుచేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకొనగలదని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో ప్రభుత్వం త్వరలోనే ఒక ప్రకటన చేయగలదని తెలుస్తున్నది.

"తెలంగాణా రైతులపట్ల నిజాం ప్రభుత్వం వైఖరిలో మార్పు అత్యవసరం"

—శ్రీ పట్వర్ధన్ ప్రకటన

సికింద్రాబాదు, ఆగస్టు 9—
సోషలిస్టు నాయకుడు శ్రీ అచ్యుత పట్వర్ధన్ ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, హైదరాబాదు సంస్థానంనుంచి కమ్యూనిజాన్ని రూపుమాపటం లేకుండా తుడిచి పెట్టాలంటే తెలంగాణాలో రైతులకు బలవంతంగా భూములనుంచి వెళ్ళగొట్టే ఎట్టికి స్వస్తి చెప్పాలని వివరించాడు తీవ్రమైన మార్పులు చెయ్యనక్కర లేకుండా ఇండియా ప్రభుత్వం తీరా సాధించాలనుకుంటున్నది

నిజామును పదవించుకోవాలని వారు దూరాదు. అతనిని మ్యూజియంలో భద్రపరచాలని కూడా అన్నారు. ఈ పద్ధతి ఎవ్వరికి నచ్చలేదని విమర్శించాడు.

కాంగ్రెసు సంస్థ ప్రతిదానికి ప్రభుత్వంపై ఆధారపడి వుంటుదాన్ని ఆయన నిశితంగా విమర్శించాడు.

భారత సంస్థానాలన్నింటిని రద్దుచేసి ఏకభారత వ్యవస్థను సాధించినందుకు ఆయన సర్దార్ పటేల్ ప్రతిభా విశేషాలను ప్రశంసించాడు

'ఇమ్రోజ్' పత్రిక పునఃప్రచురణ

హైదరాబాదు, ఆగస్టు 9—
రజాకార్లచే హత్యగావింపబడ్డ షోయెబుల్లాఖాన్ సంపాదకత్వాన ఇదివరకు వెలువడే "ఇమ్రోజ్" పత్రిక ఇప్పుడు తిరిగి ప్రచురింపబడుతున్నది

దీనికి అలహాబాదులోని నయిజిందగీ పత్రికా సంపాదకుడు మిస్టర్ ఎహ్మద్ అలి యాక్రహమాన్ సంపాదకుడుగా వ్యవహరిస్తాడు

వరంగల్లులో కమ్యూనిస్టుల అత్యాచారాలు

సికింద్రాబాదు, ఆగస్టు 9—
వరంగల్లుజిల్లాలో గతవారం కమ్యూనిస్టుల అత్యాచారాలు ఎక్కువైనట్లు తెలుస్తున్నది.

తమకు వ్యతిరేకంగా పోలీసులకు సమాచారం అందచేసినాడనే కరీంనగర్ నరసింహారెడ్డి అనే ఒక రైతుకోసం కమ్యూనిస్టులు అయిదుగురిని హత్యచేసినట్టు ఒక ఇబ్బారీకల గంగ్రగొర్లకు ఎగురగొట్టినట్టు వార్తలు వచ్చినవి.

రజ్వీ తరఫు లండన్ బారిస్టర్లు

త్వరలో కరాచీకి తిరుగు ప్రయాణం

హైదరాబాదు, ఆగస్టు 9—
దీగం రజ్వీ ఆదేశానుసారం ఎయ్యాద్ కాశీం రజ్వీ తరఫున వాదించడానికి ఇక్కడకు వచ్చిన లండన్ బారిస్టరు ఇద్దరూ త్వరలో కరాచీకి తిరిగి వెళ్ళగలరని తెలుస్తున్నది.

కాశీం రజ్వీ తరఫున వాదించడానికి తమకు అనుజ్ఞ యివ్వవలసిందని ఏ దరఖాస్తు పెట్టిన స్పెషల్ ట్రిబ్యూనల్ నిరాకరించిన సంగతి పాఠకులకు విదితమే

కాశింరజ్వీ కేసు

తొలిరోజు విచారణ వివరాలు

సికింద్రాబాదు, ఆగస్టు 9—
షోయెబుల్లా హత్యకేసు విచారణ నేడు తిరుమల నగిరిలో నేటి పుదయం 10.45 గంటలకు స్పెషల్ విచారణను ప్రారంభించింది.

ఈ కేసులో మొదటి ముద్దాయి సయ్యద్ కాశీం రజ్వీని. ఇతర ముద్దాయిలను సాయుధ సిబ్బంది రక్షణగా పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. విచారణ ప్రారంభం కాగానే రజ్వీ న్యాయవాది నవాబ్ అస్కార్ యార్ జంగ్ ఫిర్యాదులో కొన్ని అంశాలను వదలివేసినందుకు ఆక్షేపణ తెలియజేశారు. ఫిర్యాదు ఏడవ అంశంలో సాక్షులను, వారివ్యగల సాక్ష్యాన్ని వివరించకుండా వదలివేశారని. ఈ సందర్భంలో ఆగడ పెట్టిన దరఖాస్తును ముందుగా పరిష్కరించాలని ఆయన కోరాడు.

ఫిర్యాదులో ఈ అంశాన్ని వివరించ నక్కరలేదని 15 ఏళ్ళక్రితం పోలీసు డైరెక్టర్ జనరల్‌కు నవాబు జారీచేసిన ఉత్తరువుగెజెట్‌లో ప్రకటింపబడనందున చెల్లనేరదని ఆయన వాదించాడు. గెజెట్ ప్రకటన లేకుండా హైకోర్టు ఒకవేళ ఈ ఉత్తరువును సర్క్యులర్ రూపంలో వెలువరించినప్పటికీ అది చెల్లనేరదన్నాడు.

దీనిపై రెండుగంటలకాలం తీవ్రమైన వాదోపవాదాలు జరిగిన పిమ్మట హైకోర్టు సర్క్యులర్ కొన్నిరోజులు పున్నప్పటికీ అది చెల్లతగినదేనని విచారణ సంఘాధ్యక్షుడు నిర్ణయించాడు.

తర్వాత కేసు రికార్డును సాక్ష్యంగా పరిశీలించడానికి అనుమతి కావాలని ముద్దాయి తరఫు వకీలు కోరాడు అభ్యాసపు సాక్ష్యం ఎంత వరకు చెల్లదగిందో నిర్ణయించడానికి రికార్డు చూడటం అవసరమన్నాడు.

కేసులోని రికార్డు యావత్తు జడ్జీలు ముందుగా పరిశీలించి ఏ సాక్ష్యాలు ముద్దాయిల న్యాయవాది చూడవచ్చునో నిర్ణయించారని విచారణ సంఘం తెలియజేసింది

పిమ్మట విచారణ రేపటికి వాయిదావేశారు

నిజాం మిలిటరీ గవర్నర్ శాసనాధికారాలు

నవాబుచే ఫర్మానా ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 9—
హైదరాబాదు సంస్థానంలో "రెగ్యులేషన్స్" చేయడానికి మిలిటరీ గవర్నరుకు అధికార

మిస్తూ నిజాం నవాబు నేడు ఒక ఫర్మానా జారీ చేశారు.

"1948 సెప్టెంబరు 19 వ తేదీన నేను జారీచేసిన ఫర్మానాలో పేర్కొనబడినట్లు సంస్థాన పరిపాలనాధికారాలన్నీ మిలిటరీ గవర్నరు నిర్వహిస్తారు" ఈ అధికారాలలో "రెగ్యులేషన్స్" చేయుగల అధికారంకూడా చేరివున్నదని' ఆ ఫర్మానాలో పేర్కొనబడింది

నిజాంలో తాటిబెల్లం పరిశ్రమకు ప్రోత్సాహం

10 వేల రూపాయలతో ప్రణాళిక

మద్రాసు, ఆగస్టు 10—
కడలూరులోని తాటిబెల్లం ట్రెయినింగ్ పాఠశాలలో తగు శిక్షణ పొందడానికిగాను హైదరాబాదు ప్రభుత్వం ఆరుగురిని పంపిస్తున్నది. ఇండియా ప్రభుత్వం సలహాదారు శ్రీ గంజాం నాయక్ తయారుచేసిన ప్రణాళిక ప్రకారం వీరిని పంపించడానికి నిజాం ప్రభుత్వం నిర్ణయించింది ఈ ప్రణాళికకు 40 వేల రూపాయల వ్యయం కాగలదని అంచనా వేశారు.

మద్రాసు ప్రభుత్వంకూడా ఇదే ప్రణాళికను అనుసరించడానికి నిర్ణయించింది.

శ్రీ గంజాం నాయక్ హైదరాబాదు నుంచి నిన్నను యిక్కడకు వచ్చారు "ఆంధ్రప్రభ"విలేకరితో మాట్లాడుతూ కేరళ యూనియన్, హైదరాబాదు ప్రభుత్వాలు ఎకేరంపు తాను ప్రణాళికలు తయారుచేసి అందజేశానని అన్నారు.

శ్రీ నాయక్ నేటిరాత్రి బయలుదేరి కడలూరు వెళ్లారు

అత్రాఫ్ బల్దా జిల్లా కమ్యూనిస్టులు

మిలిటరీ కాల్పులకు ముగ్గురి మరణం

సికింద్రాబాద్, ఆగస్టు 9—
అత్రాఫ్ బల్దాజిల్లాలోని షిర్కూ తాలూకాలోని ఒక గ్రామంలో నలుగురు ప్రముఖ కమ్యూనిస్టులను ఇండియా మిలిటరీకి చెందిన నలుగుస్తు పాయింట్ సిద్ధంగా చుట్టుముట్టినట్లుకున్నారని యిక్కడకు వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది

ఈ కమ్యూనిస్టులు తప్పించుకొని పారిపోవడానికి ప్రయత్నించగా సూల్జర్లు తుపాకులు కాల్చడంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు నాల్గవ వ్యక్తికి తీవ్రంగా గాయాలు తగిలినవి. ఆ సమీప గ్రామాలలో వున్న కమ్యూనిస్టులను పట్టుకొనడానికి మిలిటరీ ఇంకా ప్రయత్నిస్తున్నది.

వోటర్లపట్టికలు

మిలిటరీ గవర్నరు ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 9—
హైదరాబాదు రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలకు తయారు చేయబడిన వోటర్ల పట్టికల ప్రాథమిక ప్రచురణ, పరిశీలన ఏటసరిగ్లనకుగాను మిలిటరీ గవర్నరు నేడొక 'రెగ్యులేషన్' జారీచేశారు.

నేటినుంచి ఈ శాసనం సంస్థానం అంతటా అమలులోకి వస్తుంది.

ఈ వోటర్ల పట్టికలు ప్రజలకు అమ్మబడతవి నిర్ణీతకాలంలో ఈ పట్టికలలోని పేర్లపై అభ్యంతరాలు వుంటే చెప్పవచ్చు. వీటి వివరాలు పరిశీలించి తగు సవరణలతో అంతిమపట్టికలు ప్రచురింపబడుతవి ఇవి దాదాపు అయిదు సంవత్సరాలు అమలులో వుంటవి.

మిలిటరీ గవర్నరుతో మిస్టర్ రాబర్ట్సు సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 9—
లండన్ బారిస్టరు మిస్టర్ రాబర్ట్సు. ఆయన గుమాస్తా కలిసి. నేడు నిజాం మిలిటరీ గవర్నరు మేజర్-జనరల్ చౌదురీని నేటి సాయంకాలం బొలారం రెసిడెన్సీలో కలుసుకొని దాదాపు పది నిముషాలసేపు సంభాషణలు జరిపారు.

డాక్టర్ హాటా

కరాచీ ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 9—
ఇండొనీసియా ప్రధాని డాక్టర్ హాటా నేటి మధ్యాహ్నం యిక్కడనుంచి బయలుదేరి కరాచీ వెళ్ళారు ప్రధాని పండిట్ నెహ్రూ, డిల్లీలో ఇండొనీసియా ప్రధాని డాక్టర్ సోదర్సునో ప్రభృతులు విమానాశ్రయందగ్గరవచ్చి డాక్టర్ హాటాను సాగనంపారు

Latest V R P MODELS



మాడల్ 478 యు/బి.6 వాల్వు 8 బ్యాండు ఆల్‌వేవ్ ఏ సి/డి సి డ్రై బ్యాటరీలో కలిసిన సూపర్ హెట్—ధర రు 360/-



మాడల్ ఆర్ ఇండియా—4 వాల్వు 2 బ్యాండు షార్టు అండ్ మీడియం వేవ్ డ్రై బ్యాటరీ సూపర్ హెట్—ధర రు. 225/- బ్యాటరీ ప్రత్యేకం—ధర రు. 30/-



మార్షల్ 496 బి—6 వాల్వు 8 బ్యాండు ఆల్‌వేవ్ డ్రై బ్యాటరీ సూపర్ హెట్ ధర రు 360/- బ్యాటరీ ప్రత్యేకం—ధర రు. 30/-



మాడల్ 495 యు—5 వాల్వు 3 బ్యాండు ఆల్‌వేవ్ ఏ సి/డి సి సూపర్ హెట్ ధర రు 236/-

SOLE AGENTS
KAR & CO.
2 THAMBU CHETTY ST MADRAS

కడుపునొప్పి

భోజనానంతరం మీకు కడుపునొప్పి వస్తే, అదనంగా ఆమ్లద్రవ చేర్పడి అది జీర్ణకోశాన్ని తినివేస్తున్నదన్నమాట బిస్మాగ్ (BISMAG) ("బైసురేటెడ్" మెగ్నీషియా)ను సేవిస్తే అది అదనపు ఆమ్లద్రవాలను విరిచివేసి, బాధను నివారిస్తుంది ఈసారి అజీర్ణబాధ వచ్చినప్పుడు 'బిస్మాగ్' (BISMAG) ను నీటిలో కలిపి సేవిస్తే మూడు నిమిషాలలో బాధ మాయమౌతుంది: నేటినుంచే మీకు అరగదనే భయం లేకుండా, మీ కిష్టమైన పదార్థాలు భుజించవచ్చు.

మీకు కావలసింది BISMAG బిస్మాగ్
అందరు కెమిస్టులవద్ద, స్టోర్లలోను పౌడర్, టేబ్లెట్లుగా లభిస్తుంది.
సోల్ ఏజెంట్లు:
జియోఫ్రే మానర్స్ అండ్ కో: లిమిటెడ్
బొంబాయి - కలకత్తా - మద్రాసు - లాహోర్.

అద్భుత నిదర్శన జ్యోతిషం

మీ పుట్టిన తేది, టైము పంపిన మీ సంపూర్ణ జీవిత ఫలితం గ్రంథ ప్రమాణంతో వ్రాసి పంపెదము రాశి 5-0-0 వి పి ఛార్జీలేదు ట్రంగు జ్యోతిష నిలయం కోట వి. ఓ. కోటిపల్లి (తూ. గో. జిల్లా).

బహిష్టు

ఏ కారణం వలన ఎంత కాలంగా నిలిచిపోయినా, "చుంబక్ రేచని"ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహిష్టు అవవచ్చు. అమోఘంగా పనిచేస్తుంది. శాంత్రాస్త్రప్రామాణికమైనది. గవర్నమెంటు రిజిష్టర్డ్, గ్యారంటీడ్ రు. 5-0-0.

"దంపతీ-వశ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పనిచేస్తుంది. నిరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు 1-4-0. తాత్కాలిక గుణమిచ్చేది రు 2-0-0.

వి పి ఖర్చు 14 అణాలు ప్రత్యేకం.

శక్తి "మదన విలాస్ సాధుబ్" వీర్య రక్షణ, నరాల దౌర్బల్యం, శక్తిహీనత, మందగొట్టుతనం మున్నగువాటిని అత్యద్భుతంగా పోగొడుతుంది 7 రోజులు ఉపయోగిస్తే చాలు దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి వెల రు 2-8-0

KAVIRAJ M KABYATIRTHA.
70 Cornwalls Street, Calcutta 6

"ఆషాడ స్పర్శ బీజానాం"

సకలవిధమైన కూరగాయలు పండించుటకు ఇది శ్రేష్ఠమైన కాలము
దేశమంతట యు పొగడు మిక్కిలి కీర్తి గడించిన
రాజా కూరగాయ విత్తనములు
మిక్కిలి ఉపకరించిన యూరిచ్చునవి
దొరకు స్థలము:— రాజా ఫారం అండ్ నర్సరి
మాఅందరాజు చిన్నం పోస్టు—నాశీపేట మారం

ఉత్తరాలు

సర్వసిద్ధి తాలూకాలో అధికోత్పత్తి సాధనం

అయ్యా!

సర్వసిద్ధి తాలూకా వెరాయిపేట గ్రామంతాలూకు కుమారు 1,100 యకరాల పల్లంభూమికి నీటి వసతి లేక ప్రతి సంవత్సరం అపారమైనంత నష్టం కలుగుచున్నది. ఆహారధాన్యాలను అధికంగా పండించవలసిన దాదాపు 500 మంది రైతులకుండా సహితం నేరు రేషనుపై ఆధారపడి జీవించవలసి వస్తున్నది.

సర్వసిద్ధి తాలూకాలో వెరాయిపేట గ్రామం భూములనంతటిమంది సారవంతమైన భూములు మరి ఎంతో... ఈ భూములకు సరియైన నీటి వసతి లేదే వుండేటందుల ఎకరానికి 15 కాటాల ధాన్యం పైగా పండగలవు. ఈ క్రింద వున్న వెరాయిపేట గ్రామంతాలూకు 1,000 ఎకరములేగాక ఈ గ్రామాన్ని చేరి మాజీలే విటికి యిబ్బంది వస్తూ వున్న సర్వసిద్ధి, ఫుల్సరాధరి, వాకపాడు మొదలగు గ్రామాలతాలూకు ఉమారు 2,500 ఎకరముల పల్లంభూమికూడా వర్షంపై ఆధారపడి పంటలు పండక రేషనంపై ఆధారపడి జీవిస్తున్నారు.

వెరాయిపేటకు, దానికి దిగువ గ్రామాలైన సర్వసిద్ధి వగైరా గ్రామాలతాలూకు పల్లంభూములకు నీటి సక్రమంగా లభించగలందులకు దిగువ కార్యక్రమాన్ని తక్షణమే అమలు వరచవలసిందిగా కోరుచున్నాము.

యలమంచిలిమీదుగా సముద్రానికి పోవు మాల గెడ్డను వెంకమ్మ కృష్ణసాగరము కట్టువద్ద తెరువుపల్లి జంగులూరు సరిహద్దులలో 252/253 సర్వే నెంబర్లవద్ద ఒక ఆనకట్టు కట్టించి, అక్కడనుండి కొత్తకాలువ ఒకటి త్రవ్వించి, అక్కడనుంచి, మైదడూరం రైతువారీ భూముల మంది తీసుకువెళ్ళి మాకు మామూలుగా ప్రవహించే సారకాలువకు గాక క్రొత్తకాలువతో కలవవచ్చు.

పైవివరించిన 252/253 నెంబర్లవద్ద కండి ఆనకట్టు అధిపేట, ఎంజరవుగెడ్డ తపుడుపీరు, వెంకమ్మ కృష్ణసాగర తపుడుపీరు, తామరచేల కాలువ ఎపుడుపీరు కలియుచున్నది. ఇక్కడ సరియైన ఆనకట్టుకట్టి అక్కడనుంచి సముద్రములో కలియుచున్న ఆయపార జలరాశిని మాకు ప్రవహింప చేసినచో గ్రామతాలూకు 3,500 ఎకరముల వంటభూమి సస్యశ్యామలమై పిలపిల్లగలదు. ఈ విటిని పైవిధంగా మాకు ఉపయోగించే యెడల ఎవరికి ఎట్టి ఆక్షేపణగాని యిబ్బందిగాని వుండదు.

లోగడ శ్రీ భాగవతుల వెంకటసుబ్బయ్య (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు) గారు యిట్టి పరిస్థితి ననుసరించి ఇన్వెస్టిగేషను ఆరంభించి ప్రత్యేక సూపర్వైజరును నియమించి ఆ గెడ్డ అంతా కొలిపించి దానికి విద్యుత్తరాల ... కొంత ప్రాథమిక ఎమర్జెన్సీగాను. ఇంతలో ఆయన బదిలీ చెయ్యబడ్డం అంతటితో ఆ ప్రయత్నం విరమింపబడింది.

అధికోత్పత్తికై ప్రభుత్వం ఎంతో ఆందోళన చెందుతున్న ఈ ప్రాంతంలో నూతన ప్రణాళిక అమలుపరచవలె.

కాబట్టి ప్రభుత్వం తక్షణ దర్యాప్తు మాకు ఆనకట్ట, కాలువ ఏర్పాటుచేసినచో మా రింది మేము తినడమే గాకుండా ప్రభుత్వానికి అపారంగా ధాన్యం వస్తుల చెయ్యగలము. మా అర్జీని గమనించి మమ్ము రక్షింప ప్రార్థించుచున్నాము.

వెరాయిపేట 24-7-49 | ఇట్లు, వేసంకాసుల, అధ్యక్షుడు

వెరాయిపేట గ్రామ కిసాన్ కాంగ్రెసు

దారవరంలో దారుణహత్య

గ్రామ కరణం అరెస్టు

నిడదవోలు ఆగస్టు

నిడదవోలు సమీప గ్రామమైన దారవరంలో ఈ నెల 6 వ తేదీని శ్రీ బొడ్డు సుబ్బన్న (60) అనే ఆయనను ఎవరో కత్తితోపొడిచి చంపారు. ఈ సందర్భంలో గ్రామ కరణం శ్రీ రామచంద్రరావుగారిని పోలీసులు అరెస్టుచేసి కొవ్వూరు తీసుకొని వెళ్ళారు.

సుబ్బన్నగారి శవం పరీక్షనిమిత్తం కొవ్వూరు పంపబడింది.

కొవ్వూరు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. ఎస్. ఆర్. స్వామినాయుడుగారు స్థానిక పోలీసుల సహాయంతో కేసును దర్యాప్తు చేస్తున్నారు.

మద్యనిషేధ చట్టంకింద అరెస్టులు

సారాయిసంహారుచేసే పరికరాల జప్తు

(మన విలేకరి)

నిడుబ్రోలు, ఆగస్టు 8—

4 తేదీ అర్ధరాత్రి యిచ్చటికి 15 మైళ్ళదూరాన వున్న కుమ్మరిపాలెంమీద ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. శివనాగయ్యగారు సిబ్బందితో దాడిచేసి భూమిలో పాతిపెట్టబడ్డ మద్యం తయారుచేసే సామగ్రిని స్వాధీనంచేసుకున్నారు. ఎగిరిపోయినవి పోగా దొరికిన సామగ్రి, 118 గాలనుల పులిసిన కల్లు, 2 గాలనుల సారాయి, 1/2 గాలన్ పులిసిన కల్లు ఆస్తచెయ్యబడినవి.

ఈ సందర్భంలో యింతవరకు కోడాచెయ్యబడినవి ఎనిమిదిమంది అరెస్టు చెయ్యబడ్డారు.

గుణుపురంలో 144 వ సెక్షన్

... ఆగ. 8—

ఈ నెలలోని మొదట ... ... ఉత్తర్వు ... 144 వ సెక్షనును ... ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

కమ్యూనిస్టులతో హరిజనులకు పొత్తు

లేకుండా చెయ్యటం మంచిదని శ్రీ కూర్మయ్యగారికి సలహా

విజయవాడ, ఆగస్టు 8—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు క్రిందివిధంగా తెలియచేస్తున్నారు:

"కృష్ణాజిల్లాలో పోలీసులు హరిజనులమీదనే దాడి చేస్తున్నారని శ్రీ వేముల కూర్మయ్యగారి అభిప్రాయం కాబోలు. కమ్యూనిస్టులు హరిజన దాడులలోనే దాగకడానికి కారణమేమిటి? మూడేండ్లు మంత్రిపదవిలో వుండికూడా కూర్మయ్యగారు కృష్ణాజిల్లా హరిజనసమస్యను పరిష్కరించలేక పోయినారు. ఆయన హరిజన వాడలకోనే ఉపన్యాసాలు చేశారు. మంత్రిగా ఆయన చేసిన ఉపన్యాసాలు మరొకమారు జ్ఞప్తికి తెచ్చుకొంటే ప్రభుత్వం మీద, కాంగ్రెసుమీద కూర్మయ్యగారికున్న విశ్వాసం తేటతెల్లమవుతున్నది.

"కాంగ్రెసు సేవాదళం పోలీసులలో సహకరిస్తున్నమాట వాస్తవమే. అందుకు ప్రభుత్వం కృతజ్ఞత చూపాలి. రాష్ట్ర కాంగ్రెసును అభినందించాలి. అనేకమంది కమ్యూనిస్టులను పట్టుకోవడంలో, ఆచూకి తెలుసుకోడంలో సేవాదళం వారు అద్భుతంగా పనిచేస్తున్నారు. సేవాదళం పేరువింటే కమ్యూనిస్టులకు సింహస్వప్నంగా వున్నది. కమ్యూనిస్టుల పత్రికలన్నీ అందుకు నిదర్శనం.

"కమ్యూనిస్టుల హత్యాకాండ కూర్మయ్యగారు భావించినట్లు చిన్న విషయంకాదు. హరిజనులు కమ్యూనిస్టులకు ఎక్కువ బానిసలౌతున్నమాట వాస్తవం. హరిజనరక్షణకు దీక్షవహించిన శ్రీ కూర్మయ్యగారు హరిజనులకు, కమ్యూనిస్టులకు సంబంధంలేకుండా చెయ్యటం మంచిది."

నాటకకళోద్ధరణసంఘం ప్రశ్నావళికి సమాధానాలు

తమకు పంపవలసిందిగా కవులకు, కళాభిమానులకు నాటక కళాపరిషత్తు విజ్ఞప్తి

నూజివీడు, ఆగస్టు 6—

ఆంధ్రనాటక కళాపరిషత్తు కార్యనిర్గ సమావేశం 1 వ తేదీని తాడేపల్లిగూడెంలో శ్రీ వసల వార్వచంద్రరావుగారి భవనంలో శ్రీ ఉయ్యూరు కుమారరాజావారి అధ్యక్షతను జరిగినది

శ్రీ కాజ వేంకటరామయ్య, త్రిపురనేని శివప్రసాదరావు, ముప్పవరపు కొప్పరపు సుబ్బారావు, కోనూరు అప్పయ్య, గిడుగు సీతాపతి, బి. వి. నరసింహరావు, రాపూరు సత్యనారాయణ, దుక్కిపాటి మధుసూదనరావు, రామచంద్ర కాశ్యప, డి. వి. నరసరాజు, ... స్థానాపతి సత్యనారాయణ, కొరటాల సూర్యప్రకాశరావు, ... ఆంజనేయశర్మ, ... గార్లు సమావేశానికి హాజరైనారు.

ఇంతవరకును పరిషత్తు కార్యదర్శులుగా పనిచేసిన శ్రీ య్యరోజు మాధవాచార్యులు, శ్రీ రాపూరు సత్యనారాయణరావుగారు, ఇకముందు అధిక మున తాము వహించుటకు తగిన విరామం లేదని, క్రొత్త కార్యదర్శులను నియమించుకుని పరిషత్కార్యకలాపములను తీవ్రగతిలో సాగించవలసినదని అభ్యర్థిని కోరారు.

ఈ విషయమై కొంత చర్చ జరిగిన పిమ్మట, శ్రీ వసల వార్వచంద్రరావుగారు ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ వి. రామచంద్రకాశ్యప, డి. వి. నరసరాజు, వేమూరి ఆంజనేయశర్మగార్లు సహాయ కార్యదర్శులుగాను, అధ్యక్షులచే నియమింపబడ్డారు.

ఏలూరు పరిషత్సభాహ్వాన సంఘంవారి ఆమోదము సరిచేయించి ఆచటి రికార్డులో వావిని అప్పగించుకొనుటకు కార్యదర్శులకు అధికారమివ్వబడినది.

మద్రాసు ప్రభుత్వం పరిషత్తు జరిపిన రాయబారాన్ని ఆదరించి నియమించిన నాటక కళోద్ధరణ సంఘంవారి ప్రశ్నావళికి పరిషత్తు తరపున సమాధానాలు తయారుచేసి ఒక ప్రణాళిక రూపమున వానిని సంఘంవారికి నివేదించుటకు తీర్మానించారు. ఇందుకు అవసరమగు కార్యకలాపములు నిర్వర్తించుటకు కార్యదర్శులకు అధికారమివ్వబడింది. ఇందుకు కార్యవర్గ సభ్యులు సహా సంఘ సభ్యులవద్దనుంచి పలువురు కవులు, కళాభిలాషులవద్దనుంచి సూచనలు స్వీకరించడానికి, రాబోల్లరుకు తమతమ సూచనలు ఆంధ్రనాటక కళాపరిషత్కార్యాలయానికి (గాంధీనగరం, విజయవాడ) ఈ నెల 15 వ తేదీలోగా పంపవలెనని కోరడమైనది.

ఇంతవరకును పరిషత్తు కార్యదర్శులుగా అతిశ్లాఘనీయంగా ... పరిషత్కార్యములను నిర్వహించిన య్యరోజు మాధవాచార్యులు, రాపూరి సత్యనారాయణ ... మధుసూదనరావుగార్ల సేవను ఈ సభవారు ప్రశంసించారు. ఇకముందుకూడ వారు పరిషత్ కార్యములకు ఇతోధికముగా తోడ్పడ కోరారు.

వందనములతో కార్యక్రమము ముగిసినది. ... వార్వచంద్రరావుగారు విందు చేశారు.

కృష్ణాజిల్లాలో ప్రముఖ కమ్యూనిస్టు అరెస్టు

గుడివాడ, ఆగస్టు 6—

ఈ నెల 3 వ తేదీన బందరు గుడివాడ స్పెషల్ బ్రాంచి పోలీసువారు స్పెషల్ బ్రాంచి సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. ఉమామహేశ్వరరావుగారి సహాయంతో ... గ్రామాన్ని ముట్టడించారు. ... పోలీసులకు ... ... కమ్యూనిస్టు కరపత్రాలు దొరికినవట.

తెలుగునాడు

వణుదుర్రు

శీకలూరు తాలూకా వణుదుర్రు గ్రామం రూరల్ వెల్ఫేర్ కమిటి సమావేశం 3 వ తేదీని శ్రీ వాతపల్లి లక్ష్మణాపు వంతులుగారి అధ్యక్షతను జరిగింది. నిఖిలాంధ్ర మహోద్యమ నాయకత్రయ నివేదికను నిరాకరించి తక్షణ ఆంధ్రరాష్ట్ర స్థాపనావకాశాన్ని చాదవిడిచినందుకు అసమ్మతిని తెలియజేశారు. కృష్ణాజిల్లాలో కొన్ని గ్రామాలలో కమ్యూనిస్టుల వెదకడంసందర్భంలో జరిగిన దాడులలో అమాయకులైన ప్రజలపై పోలీసు అత్యాచారాలను గురించి బహిరంగ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ఈ తాలూకాలోని గ్రామాలలోని నియ్యపు డిపోలకు ఒకేసారి పది పనులకు మించి తాలూకా ... ఆఫీసర్ నియ్యపు పర్మిట్లు యివ్వరాదను ఉత్తరువును వెంటనే ఎపరించవలసిందిగా రెవిన్యూ బోర్డును కోరారు. గ్రామాలలో ఇప్పటి జనాభానుబట్టి పోట్లయులాల విస్తీరణ ప్రణాళిక అమలుపరచాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ చెరుకువాడ వెంకట నరసింహం పంతులుగారి సన్మాన నిధికి విరాళాలు ఇప్పించవలసినదిగా సోదర ప్రజానీకాన్ని అభ్యర్థిస్తూ తీర్మానించారు.

మదనపల్లి

ఇటీవల మదనపల్లి మహిళాసమాజం వారి ఏడవ వార్షికోత్సవం శ్రీమతి పద్మావనమ్మగారి అధ్యక్షతను హోప్ భవనంలో జరిగింది. శ్రీమతి కె. మందరాబాయి (ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘ ఉపాధ్యక్షురాలు)గారు పద్మావనమ్మగారిని సభికులకు పరిచయం చేశారు. సమాజం కార్యదర్శి శ్రీమతి వి. ఎ. గౌరిదేవిగారు, గత సాంవత్సరిక నివేదికను చదివారు. అధ్యక్షురాలు తన ఉపన్యాసంలో మదనపల్లిలో మార్గరేటు కజిన్స్ సతిచే ప్రారంభించబడిన సభయే నేను అఖిల భారత స్త్రీల మహాసభ అయినదని తెలియచేశారు. కజిన్స్ సతి ఆమె స్త్రీలకు చేసిన సేవను ప్రశంసించారు. మద్రాసు ప్రభుత్వ మంత్రి వర్గంలో స్త్రీలకు ప్రాతినిధ్యం లేనందుకు విచారాన్ని తెలియజేశారు. ప్రసంగానంతరం సభ ముగిసింది. మదనపల్లి మహిళాసమాజంవారు శ్రీమతి సౌభాగ్యమ్మగారి అధ్యక్షతను సభజరిపి నూతన సంవత్సరానికి ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

కళ్యాణదుర్గం

అనంతపురంజిల్లా కల్యాణదుర్గం తాలూకా వర్తకులతో మహాసభ కల్యాణదుర్గంలో జులై 31 వ తేదీని శ్రీ పప్పూరు రామాచార్లుగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ ఎ. నారాయణప్పగారు సభను ప్రారంభించారు. శ్రీయుతులు జె. ఓబయ్య, కె. సిహూనిప్ప, నేసే తయ్యప్ప, పంకప్ప, డి. సుబ్బరాజు, బళ్లి, టి. వెంకటస్వామిగార్లు వర్తకుల సమస్యలను గురించి ప్రసంగించారు. వర్తకులకు ... గురించి చేర్చవలెనని, ఉచితవిద్య నేర్పించవలెనని, కంట్రాక్టు ... పెద్యూల్లు రేట్లకు ... భూములు లేనివారికి ఉచితముగా పట్టాలివ్వవలెనని, కదిరిలో రాష్ట్ర మహాజనసభవారు చేసిన తీర్మానములను త్వరలో అమలు జరపవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. తరువాత తాలూకాకమిటీ కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

గుంటూరు

ఇటీవల అఖిలభారతీయ విద్యార్థి పరిషత్తు గుంటూరుశాఖ యాజమాన్యాన భారతీకరణ వారోత్సవాలు హిందూ హైస్కూలు ఆవరణలో జరిగినవి. ఈ సందర్భంలో 200 మంది సైకిళ్లపై విద్యార్థులు నగరవీధులలో ఊరేగింపు జరిపారు. శ్రీ తెలికిచర్ల సూర్యప్రకాశం ఎంపులుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ మిరియాల కృష్ణమూర్తిగారు సభను ప్రారంభించారు. తరువాత శ్రీ జమ్మలమడక మాధవరామశర్మగారు భారతీయీకరణావశ్యకతను గురించి ప్రసంగించారు. మరునాటి సభకు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగారు అధ్యక్షత వహించారు. శ్రీ వావిలాల రామమూర్తిగారు జాతీయభాష, జాతీయ లిపులను ప్రసంగిస్తూ సంస్కృత పద భూయిష్ఠమైన హిందీభాషయే జాతీయభాష కావలెన్నారు. శ్రీ పొన్నంగడ్డ సత్యనారాయణగారు మున్నగు ప్రముఖులనేకులు ఉత్సవంలో పాల్గొని ప్రసంగాలు చేశారు.

పెదపప్పూరు

ఇటీవల తాడిపత్రి సమీపంలో ఉన్న అశ్వర్థనారాయణస్వామి ఆలయంలో పెదపప్పూరు ఫిర్కా ప్రజాసంఘ సమావేశం శ్రీ సి. యస్. రంగారెడ్డి అధ్యక్షతను జరిగింది. ఫిర్కా గ్రామాలనుండి వ్యవసాయ ప్రముఖులు అనేకమంది సభకు హాజరైనారు. దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి, వ్యవసాయాన్ని గురించి, ఆహార పరిస్థితిని గురించి పలువురు ప్రముఖులు ఉపన్యసించారు. మద్రాసు ప్రభుత్వం వారు తలపెట్టిన వ్యవసాయ బిల్లువల్ల ఎట్టి ఉపయోగం కలుగజాలదని సూచిస్తూ తీర్మానం చేశారు. పంచాయతీ బోర్డు ప్రస్తుతం గ్రామాలలో కక్షలు ప్రబలుటకు దారితీయుగలవని, ప్రస్తుతానికి ఈ బోర్డు ఎన్నికలు ... ప్రభుత్వమువారు ... నిర్మాణానికి ఈ సంవత్సరం డిసెంబరు ఆఖరు వరకు పొడిగించవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు. ... పెదపప్పూరు గ్రామంలో ఒక డాక్టరు డిస్పెన్సరీ స్థాపించవలె అవసరమని సూచించారు.

బందరు

గత 30 వ తేదీని బందరు ... ... (ప్రొహిబిషన్) ... ... అధ్యక్షత వహించారు.

పుంగనూరు

మదనపల్లికి 15 మైళ్ళ దూరంలో వున్న పుంగనూరు గ్రామంలో పుంగనూరు జమీందారుచే యస్ ఆర్ క్లబ్బులో రేడియో ప్రారంభోత్సవం జరపబడింది. శ్రీ జి. నే. సుందర శాస్త్రి గారు (ప్రధానోపాధ్యాయులు) ఎండడు అధ్యక్షత వహించారు. కెప్టెన్ డి. వి. రమణయ్య మెడికల్ ఆఫీసర్ గారు (బ్రైట్ కార్యదర్శి) రేడియోను ప్రజలకు వినాళ మిచ్చిన శ్రీ ధర్మప్రకాశ వి. యం. శ్రీనివాసయ్య (బెంగుళూరు) గారిని అభినందించారు. కార్యదర్శి తన నివేదికలో జమీందారు దొరవార్లను ప్రశంసించారు.

టెక్కలి

ఆగస్టు 1 వ తేదీ సాయంత్రం యిచట స్థానిక పురమందిరం వర్వసభ్య సమావేశం మేజర్ టి. సోగాలావుగారి అధ్యక్షతను జరిగింది. నూతన సంవత్సరానికి కార్యదర్శిగా శ్రీ కే. ప్రకాశరావు గారు, కార్యవర్గ సభ్యత్వ స్థానానికి శ్రీ యం. అప్పారావు గారు ఎన్నుకోబడ్డారు. వర్షారం పురమందిరాన్ని రిజిష్టర్ చేయించడానికి తీర్మానం చేశారు. సుమారు 16 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

గోసవీడు

తిరుపూడు తాలూకా గోసవీడు గ్రామంలో వారంరోజుల నుంచి హరికథలు చెయుతూ శ్రీ గుమ్మడ కర్మ భాగవతార్ హరిజన వాడలో "నేరాజి" అనే హరికథ చెప్పారు. గ్రామంలోని సవర్ణులు పలువురు ఈ హరికథా కాలక్షేపంలో పాల్గొన్నారు. ఈ గూడెంలో ఈ మధ్యనే హరిజనులందరు కలసి చక్కటి రోడ్డు స్వయంగా నిర్మించు కొన్నారు. కథానంతరం శ్రీయుతులు ... నరసింహారావు, వేదుల అనంతరామ శర్మగార్లు హరిజనాభ్యుదయమును గురించి ఉపన్యసించారు.

ద్రాక్షారామ

ద్రాక్షారామ శ్రీ రామకృష్ణ సేవాసమితి కార్యవర్గ సమావేశం భాగవతి వెంకట రమణరావుగారి అధ్యక్షతను 26 వ తేదీని జరిగింది. చిరకాలం నుంచి ఆంధ్రదేశానికి అపారసేవచేస్తూ ఇటీవల బెంగాల్‌లోని బేలూరుమఠానికి పంపబడిన మద్రాసు రామకృష్ణ మఠవాసి శ్రీ చిరంతనానంద స్వామిని తిరిగి ఆంధ్రదేశానికి పిలిపించ వలసిందిగా శ్రీ రామకృష్ణమఠ సేవాసంఘ సర్వాధ్యక్షుడు శ్రీ విరజానందస్వామివారిని వినతిపత్రపూర్వకంగా కోరడానికి తీర్మానించారు. తీర్మానానంతరం సమితికార్యదర్శి కశ్వేపల్లి రామమూర్తిగారి అభివందనాలతో సభ ముగిసింది.

జిల్లాబోర్డులకు కాంగ్రెసునామినేషన్లకు కట్టుదిట్టాలు

విజయవాడ, ఆగస్టు 8—

ఆగస్టు 7వ తేదీని విజయవాడలో జరిగినరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో దిగువ తీర్మానం చెయ్యబడిందని కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు తెలియజేస్తున్నారు:

"నామినేషన్ పారాలు సక్రమంగా లేకపోయిన సందర్భంలో కాంగ్రెసు అభ్యర్థుల అభ్యర్థిత్వం రద్దుగాకుండా ముందు జాగ్రత్తకోసం ప్రత్యామ్నాయంగా కాంగ్రెసు నామినేషన్లు దాఖలు చేయించడానికి రాష్ట్ర కాంగ్రెసు వాడుల కార్యవర్గ సభ్యులకు అధికారమివ్వడమైనది.

"ఇందుకోసం వీరందరు జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యాలయాలను తమ ప్రధాన కార్యస్థానంగా చేసుకోవలసివున్నది. ఇట్లు చెయ్యడం సాధ్యంకాకపోతే ఈ కార్యవర్గ సభ్యుల తరపున వ్యవహరించడానికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులకు తగు అధికార మివ్వడమైనది.

"ఈవిధంగా ముందు జాగ్రత్తకోసం దాఖలు చెయ్యబడ్డ నామినేషన్ల వివరాలన్నింటిని రాష్ట్ర కాంగ్రెసు సంఘానికి వాడు వెంటనే తెలియవరచవలసి వున్నది."

జూపూడి సంఘటన

మరొకని అరెస్టు

(మన విలేకరి)

నిడుబ్రోలు, ఆగస్టు 8—

జూపూడి సంఘటనతో సంబంధంగల చేతపూడి హనుమంతరావును (గోళ్ళమూడిపాడు) జూపూడి సబ్ ఇన్‌స్పెక్టర్ మాణిక్యరావుగారు అరెస్టు చేశారు.

డిటెన్యూల విడుదల

మద్రాసు, ఆగస్టు 8—

ప్రజారాంరి రక్షణ దట్టంక్రింద డిటైన్ చేయబడిన కృష్ణాజిల్లా వాసి వరసుల నరసింహమును, విశాఖపట్టణంలో కాపురు లక్ష్మీపతి, రామనాథ జైలులో పేరదేవర కుమారుకు రామచంద్రన్, జోసఫ్ తంగరాజు, రంగస్వామి నాయుడు, ... జిల్లాలో కన్నబిరాన్, తంజావూరు జిల్లాలో అబూబకర్‌లను విడుదల చేస్తూ మద్రాసు ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

మద్రాసు, ఆగస్టు 9—

గత రెండు దినాలుగా మద్రాసులో కురిసిన వర్షంవల్ల రెడ్‌హిల్స్ చెరువు నీటిమట్టం కొంత పెరిగింది.

కాశ్యాప్ ... ఫ్యాక్టరీలో యంత్రసామగ్రి ... ... మద్రాసు ప్రభుత్వం పంపినట్లు తెలుస్తున్నది.

న్యాయ, కార్యనిర్వాహక శాఖల విభజన

ముందుగా రెండు జిల్లాలలో అక్టోబరు 2 వ తేదీని అమలు జరగగలదట

మద్రాసు, ఆగస్టు 9—

మద్రాసురాష్ట్రంలో న్యాయ, కార్యనిర్వాహక శాఖల విభజనకు సంబంధించి మరికొన్ని వివరాలు తెలుస్తున్నాయి. 1949 అక్టోబరు 2 నుంచి 12 జిల్లాలలో ఈ విభజన అమలుజరపాలని మొదట ప్రభుత్వం నిశ్చయించింది. కాని, అన్ని జిల్లాలలో ఒక్కసారిగా అమలుపరచడంలో యిబ్బందులు ప్రభుత్వానికి వివరించబడినందున ఆనాటికి కనీసం చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాటు రెండు జిల్లాలలోనైనా అమలుజరపాలని నిర్ణయించబడింది. న్యాయ నిర్వహణకు సంబంధించినంతవరకు ఈ రెండు జిల్లాలకు కలిపి ఒకే జిల్లా మేజిస్ట్రేటును నియమిస్తారు.

మిగతా పది జిల్లాలలో కూడా 1950 జనవరి 1 వ తేదీనాటికి ఈ పద్ధతి అమలులోకి రావచ్చు. ఈకాగా ఈ రెండు జిల్లాలలో అనుభవం ప్రభుత్వానికి ఉపకరిస్తుంది.

ఇనుము, ఉక్కు పర్మిట్లు

దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టాలు

మద్రాసు, ఆగస్టు 9—

వర్తకులచేత, సంస్థలచేత ఇవ్వబడిన ఇనుము, ఉక్కు పర్మిట్లు దుర్వినియోగం కాకుండా మద్రాసు ప్రభుత్వం తగు కట్టుదిట్టాలు చెయ్యగలదని తెలుస్తున్నది.

ఈ కార్యక్రమంలో ఒకభాగంగా ఈ పర్మిట్ల వల్ల లభ్యమయ్యే ఉక్కు, ఇనుము ఏ విధంగా ఉపయోగపడుతున్నదో జాగ్రత్తగా పరిశీలించవలసిందని యస్సుప్లై—బ్రాంచి, సి. ఐ. డి. శాఖవారికి ప్రభుత్వం ఉత్తరువుల జారీచేసింది. ఇందుకోసం ప్రతి పర్మిట్ ప్రతి ఒకటిని సి. ఐ. డి. శాఖకు కూడా ఇకమీద పంపబడుతుంది.

ఈ పర్మిట్లు మంజూరు చెయ్యబడినదాని ఉద్దేశ్యముంగురించి సందేహాలు ఉండడంచేత తాను స్వయంగా కొన్ని పర్మిట్లను రద్దుచేసినావని పరిశ్రమల శాఖామంత్రి శ్రీ సి. పెరుమాళ్ళస్వామిరెడ్డిగారు అన్నారు. ఇటీవల అనేకమంది పెట్టిన దరఖాస్తులు విచారించగా, వారికి ఫ్యాక్టరీలు ఏమీ లేనందున, అవి దొంగ దరఖాస్తులని రుజువైందని కూడా ఆయన అన్నారు.

నిడదవోలులో కలరా

నిడదవోలు, ఆగస్టు 8—

నిడదవోలులో సుమారు పదిరోజులనుంచి కలరా వ్యాపిస్తున్నది. ఇప్పటికి పదిమందికి సోకినట్లు, వారిలో పలుగురు మరణించినట్లు తెలుస్తున్నది.

"స్థానిక సంస్థలు ఖద్దరే కొనాలి"

మద్రాసు ప్రభుత్వం ఆదేశం

మద్రాసు, ఆగస్టు 9—

స్థానిక సంస్థలు తమ క్రింది ఉద్యోగులకు యూనిఫారాలు సప్లై చెయ్యడానికి ఖద్దరు తప్ప మరేదీ ఖరీదు చెయ్యరాదని మద్రాసు ప్రభుత్వం రాష్ట్రంలో జిల్లా బోర్డులు, మునిసిపాలిటీలు అన్నింటికి తెలియచేసింది.

రాష్ట్రంలో మూడు మునిసిపాలిటీలవారు తమ భృత్యులకోసం మిల్లుబట్ట కొనడానికి అనుమతించవలసిందని ప్రభుత్వాన్ని అర్థించగా ప్రభుత్వం పైవిధంగా సర్క్యులర్ పంపింది.

ఇండియాలో ఇండొనీసియా విద్యార్థిసంఘం స్థాపన

కలకత్తా, ఆగస్టు 9—

ఇండియాలో గల ఇండొనీసియా విద్యార్థులు "పెర్టి" అనే పేరుతో కలకత్తా కేంద్రంగ ఒక విద్యార్థి సంఘాన్ని స్థాపించారు. ఇండియాలో గల అన్ని విద్యార్థి సంఘాలతోను ఈ సంస్థ సన్నిహిత సంబంధాలు పెట్టుకుంటుంది. ఈసంస్థ భారత విద్యార్థులకు క్రింది విధంగా ఒక సందేశం పంపింది:

"డచ్చి సామ్రాజ్య వాదానికి ప్రతికూలంగా ప్రారంభించినదాది ఇండియా ప్రజలు చేసిన సహాయం, ప్రదర్శించిన సానుభూతికి మేము చాలా ఋణపడి వున్నాము. ప్రపంచంలో శాంతి, అభివృద్ధుల పురోగమనానికి సర్వ స్వతంత్రమైన ఇండొనీసియా తోడ్పడ గలదు. మీ సహాయ సంపత్తి ద్వారా మా లక్ష్యాన్ని చేరగలమని ఆశిస్తున్నాము"

(7 వ కాలం తరువాయి)

రికార్డులు. 2.45 రికార్డులు; 4.30 రికార్డులు; సాయంత్రం 5.30 నాదస్వరం; కె. దొరై స్వామి పిళ్లై; 6.10 స్థానిక వార్తలు, వాతావరణం; వాణిజ్యవార్తలు 7.20 పాట: ఎ. లక్ష్మి; 8 గంటలకు క్లారనెట్, ముఖవీణ; 7.30 రికార్డులు, 8.15 రాగం, తానం, పల్లవి చెంబై వైద్యనాథ భాగవతార్; 10 గంటలకు పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

41.32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 8.30 వయొలిన్: ఎం. జానకి.

31.28 మీటర్లలో మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1 గంటకు మహిళా మండలి కార్యక్రమం; 1.50 తెలుగులో వార్తలు; 2 గంటలకు దిల్రుబా; 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4 గంటలకు ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

60.98 మీటర్లలో సాయంత్రం 6.20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.45 కార్మిక సదుపాయాలు; 9.30 ఏ. సుందరీ కృష్ణన్; 10 గంటలకు రికార్డులు; 10.30 ప్రసార సమాప్తి.

రేడియో

(గురువారం, ఆగస్టు 11)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు, 7.30 వయొలిన్: అరిరాల సత్యనారాయణమూర్తి; 8.15 గిటార్: టి. నవ్యవతి; 8.30 పాట: జి. రామమూర్తి; 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1 గంటకు రికార్డులు; 1.40 రికార్డులు, 1.50 తెలుగులో వార్తలు, 2 గంటలకు రికార్డులు; 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

సాయంత్రం 4 గంటలకు ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 5.10 పాట: జి. రామమూర్తి; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6.20 గిటార్: టి. నవ్యవతి; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 వీణ వాసా కృష్ణమూర్తి; 8 గంటలకు "కులవతి" నాటిక: ప్రయాగ కోదండరామశాస్త్రి, 8.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 8.30 శ్రోతలు కోరిన రికార్డులు, 9.15 నారింగి: నిండు విశ్వాంసుడు, 9.30 వయొలిన్: అరిసిరాల సత్యనారాయణమూర్తి; 10 గంటలకు ప్రసారసమాప్తి.

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7.30 పాట: సర్దార్ ఖాన్ కరార్ధికర్; 7.55 స్థానిక వార్తలు; 8.15 స్థానిక వార్తలు, 8.20 పాట: రత్నమాధారి, 8.50 తెలుగులో వార్తలు; 9 గంటలకు హిందూస్థానీలో వార్తలు; 9.15 నుంచి 9.30 వరకు పాట: హబిబుద్దీన్.

మధ్యాహ్నం 12.30 రికార్డులు, 12.45 హిందూస్థానీలో ప్రసంగం; 1 గంటకు రికార్డులు; 1.25 తెలుగులో ప్రసంగం 1.40 రికార్డులు; 1.50 తెలుగులో వార్తలు.

సాయంత్రం 5.30 పాట: సత్యనారాయణన్; 5.15 పాట: సర్దార్ ఖాన్ కరార్ధికర్; 5.40 హబిబుద్దీన్; 5.50 స్థానిక వార్తలు; 6.30 తెలుగులో కార్యక్రమం. 7 గంటలకు తెలుగులో వార్తలు: 7.15 తెలుగు కార్యక్రమం: 7.45 హిందూస్థానీలో ప్రసంగం; 7.55 పాట: సత్యనారాయణన్; 8 గంటలకు హిందూస్థానీలో వార్తలు: 8.25 స్థానిక వార్తలు, 8.30 పాట: రత్నమాధారి; 1.15 పాట: సర్దార్ ఖాన్ కరార్ధికర్; 9.30 పాట: హబిబుద్దీన్; 9.40 స్థానిక వార్తలు 9.55 పాట: సర్దార్ ఖాన్ కరార్ధికర్; 10.30 నుంచి 11 గంటలవరకు రికార్డులు.

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7.38 పాట: టి. వి. వెంకటయ్యర్; 8.15 రికార్డులు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.45

(మిగతా 6వ కాలంలో)

తప్పించుకొనండి



ఆదుర్దా

అనవసర వ్యయం

తప్పించుకొనండి. రైలుమీద పంపే సామాన్లు దెబ్బతినటంవల్ల, పోవటంవల్ల, ప్రజలకూ, రైల్వేలకూ చాల అనవసర వ్యయప్రయాసలు కలుగుతున్నవి. సామాన్లను బందోబస్తుగా ప్యాక్ చేసి, వాటికి స్పష్టంగా లేబిల్ వేసి, మార్కుచేస్తే అవి రవాణాలో దెబ్బలు తినటం, పోవటం తప్పుతుంది. సామాన్లు పంపేవారికీ అవి చేరవలసినవారికీ ఆదుర్దా తప్పుతుంది. రైల్వేలకు, ఇలాంటి నష్టపరిహారపు క్లెయిములక్రింద ఏటేటా చెల్లిస్తున్న కోట్ల రూపాయిలు మిగిలిరావటానికి వీలవుతుంది.

మీ సామాన్లకు ప్యాకు లేబిలు మార్కు శ్రద్ధ ఇవ్వండి

భారత ప్రభుత్వ రైల్వేలచే ప్రకటించబడినది

స్వాతంత్ర్యవార్షికోత్సవాలలో కాంగ్రెస్‌వాదుల కర్తవ్యం

కాంగ్రెస్ సంస్థలో ప్రాథమికసభ్యులను విరివిగా చేర్పించడమేనని శ్రీ శంకరరావుదేవ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 9—

భారత స్వాతంత్ర్య సప్తాహోత్సవ సందర్భాన కాంగ్రెస్‌సంస్థలో ప్రాథమిక సభ్యులను చేర్పించడానికి ప్రజలు—ముఖ్యంగా కాంగ్రెస్ వాదులు తీవ్రంగా కృషి చెయ్యాలని విజ్ఞప్తిచేస్తూ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావ్ దేవ్ ఒక ప్రకటన చేశారు.

ఆయన ఆ ప్రకటనలో ఇంకా ఈ క్రింది విధంగా అన్నారు.

"కాంగ్రెస్ సంస్థలో ఎక్కువమంది సభ్యులు చేరివున్నట్లయితే, ప్రజాభిప్రాయం కాంగ్రెస్‌లో ప్రతిఫలించడానికి వీలవుతుంది గతంలో జరిగింది అంతే ఇందువల్ల, ప్రజా సామాన్యంలో మనకు సాన్నిహిత్యం కూడా అధికమౌతుంది

"ఆగస్టు 15 వ తేదీ తిరిగి వస్తున్నది భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవాన్ని మనం జరుపబోతున్నాము మనంపొందిన స్వాతంత్ర్యం కేవలం రాజకీయమే కాదని ఎరిగివుంటూనే ఆర్థిక, సాంఘిక ఇతర రంగములలోకూడా దాని విస్తరిల్లజేసుకొంటూ, స్వాతంత్ర్యం జన సామాన్యానికి అనుభవయోగ్యం చెయ్యవలసిన భారం మనపై వున్నది

"భారత స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపిన కాంగ్రెస్ సంస్థ తన పని తక్కువచేసిందనడానికి ఏ కారణం లేదు, అందువల్లనే, ఈ సంస్థను పటిష్టంచెయ్యడం మనందరికి కర్తవ్యం. కనుక, భారత స్వాతంత్ర్య సప్తాహోత్సవ సందర్భాన కాంగ్రెస్ సంస్థలో ప్రాథమిక సభ్యులనుచేర్పించడానికి ప్రజలందరు— ముఖ్యంగా కాంగ్రెస్ వాదులు పాటుపడాలని విజ్ఞప్తి చేస్తున్నాను కాంగ్రెస్ సంస్థను ప్రజాసంస్థగా నిలబెట్టాలని మనం అపేక్షించేటట్లయితే కాంగ్రెస్‌లో సాధ్యమైనంతమంది ప్రాథమికులను చేర్పించడం అవసరమని నా అభిప్రాయం."

కాంగ్రెస్‌కు విరాళం ఇవ్వవలసిందని విజ్ఞప్తి చేస్తూ, శ్రీ శంకరరావ్‌దేవ్ ఇలా అన్నారు

కాంగ్రెస్‌సంస్థ కేవలం ధనాఢ్యులపైనేఆధారపడి వుండకూడదు మనం ప్రజల వద్దకు వెళ్లి, కర్తకొంత విరాళా లివ్వవలసిందని వారికి విజ్ఞప్తి చెయ్యవలసి వున్నది ఎన్నేకాకం కాంగ్రెసులో సభ్యులను చేర్పించడంతో పాటు, ఈకార్యక్రమాన్ని కూడా నిర్వహించవచ్చు కాంగ్రెసు పట్ల సానుభూతి కలవారందరు కాంగ్రెసులో చేరి, కర్తకొంత విరాళా లిచ్చి, తద్వారా ప్రజాసేవ చెయ్యాలని కోరుతున్నాను

నిరాడంబరంగా స్వాతంత్ర్యోత్సవం

ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని నిరాడంబరంగా జరపాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది దేశమంతటా ముఖ్యమైన మిలిటరీ కేంద్రాలలో సైనిక విన్యాసాలు మాత్రం జరుగుతాయి

ఢిల్లీలో పతాక వందనోత్సవం ఎర్రకోటలో జరుగుతుంది. సాయంత్రం గవర్నర్-జనరల్ ప్రభుత్వ భవనంలో స్వాగత సభను యేర్పాటు చేశారు.

ఈ స్వాగతసభకు విదేశ రాయబారులందరు ఆహ్వానించ బడుతారు

బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ నేటివుదయమే ఢిల్లీలో స్వాతంత్ర్యోత్సవాలను ప్రారంభించారు

ఈ సందర్భంలో ఆ జిల్లానుంచి తొమ్మిది ఫిరంగులు మ్రోగినాయి ఢిల్లీలో, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, మంత్రులు, మున్సిపాలిటీ 20 చోట్ల పతాక ప్రతిష్ఠాపన జరిపారు

సోషలిస్టులు కూడా ఈ వుత్సవాలలో పాల్గొన్నారు

చెన్నరాష్ట్రంలో కార్యక్రమం

చెన్నరాష్ట్రంలో క్రింది కార్యక్రమం అమలు జరుగుతుంది

ఉదయం 5.30 నుంచి సాయంత్రం 7.0 వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలపైన విద్యాసంస్థలపైన యూనియన్ పతాకం ఎగురవెయ్యబడుతుంది

జిల్లాలలో అయితే, జిల్లా ప్రధానకార్యాలయాలలో కలెక్టర్లు పతాక ప్రతిష్ఠాపన జరుపుతారు

చెన్నపురిలో ఉదయం తొమ్మిదిగంటలకు మిలిటరీ పోలీసుల సైనిక విన్యాసాలు జరుగుతాయి గవర్నర్ యూనియన్ పతాకాన్ని ప్రతిష్ఠించి, తర్వాత సైనిక వందనం స్వీకరిస్తారు అధికారికంగా ఆరోజున ఎన్నివిధమైన సమావేశాలు ఏర్పాటు చెయ్యబడవు కాని, అనధికారికంగా జనం ఏర్పాటుచేసికోవడానికి ఏర్పాటుచేసుకోవచ్చు.

గిండిప్రభుత్వ భవనంలోగవర్నర్‌సాయంత్రం పూట అల్పాహారవిందు చేస్తారు మంత్రులు, చెన్నపురిలోని విదేశీ ప్రతినిధులు దీనికి ఆహ్వానించబడతారు.

మద్రాసు జిల్లాకాంగ్రెస్ సంఘంవారు పీపుల్స్ పార్కు నుంచి జింఖానా గ్రౌండ్సు కు ఒక వూరేగింపు ఏర్పాటు చేస్తారు అక్కడనే ఒక బహిరంగసభ జరుపుతారు రాయపేట కాంగ్రెస్ గ్రౌండ్సులో పతాక ప్రతిష్ఠాపన జరుగుతుంది మహిళా సంస్థలు కూడా ఆనాటికి ఒక కార్యక్రమాన్ని రూపొందించారు.

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ విజ్ఞప్తి ప్రకారం, [illegible] ఆగస్టు 15 వ తేదీనాడు జరుగుతుంది. గ్రౌండ్సులో ప్రచారం చెయ్యడానికి శ్రీ ఆర్. ఆర్. [illegible] చెన్నరాష్ట్రంలోని కాంగ్రెస్ [illegible] సంఘం కార్యదర్శి) ప్రభుత్వం అనుమతించింది.

ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య వార్షికోత్సవ సందర్భంలో [illegible] మద్రాసు సిటీ కౌన్సిల్ మంగళవారం [illegible] రూపాయలను మంజూరు చేసింది.

రాజ్యాంగపరిషత్తు సమావేశం వాయిదా

ఆగస్టు 13 నుంచి 17 వరకు

న్యూఢిల్లీ ఆగస్టు 10—

ఆగస్టు 12 శుక్రవారంతో రాజ్యాంగపరిషత్తు సమావేశం వాయిదాపడి ఆగస్టు 18 గురువారం తిరిగి సమావేశమౌతుంది

13-17 తేదీల మధ్యకాలంలో 16 వ తేదీనకూడా సమావేశం జరుగుతుంది కనుక, మొదటనుకొన్న పరిషత్తు సభ్యులకు వరసగా అయిదు రోజులు విశ్రాంతి లభించగలదని అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ వివరించారు. ఇందుకు సభ్యులందరు ఆమోదం తెలిపారు.

వియెత్‌నామ్ అసెంబ్లీ సభ్యులు

అందరినీ బావోడై చక్రవర్తి నామినేటు చేస్తాడట

పారిస్, ఆగస్టు 9—

అన్నాం మాజీ చక్రవర్తి బావోడై జూలై 1 వ తేదీన సంతకం చేసిన ఒక డిక్రీననుసరించి వియత్‌నామ్ అసెంబ్లీ స్థాపించబడిందని, ఈ డిక్రీ నేడు ప్రకటించబడ్డదనీ సైగాన్ నుంచి ఫ్రెంచి వార్తా సంస్థ ప్రకటించింది.

అసెంబ్లీలోని 70 మంది సభ్యులు బావోడై చే నియమించబడగలరు అయితే, రాజ్యాంగపరిస్థితులు ఎన్నికలు సాధ్యమైనంతత్వరలో జరగగలవని కూడా బావోడై తన డిక్రీలో పేర్కొన్నారు

బావోడై సంతకంచేసిన మరొక డిక్రీ ప్రకారం, వియత్‌నామ్ మూడు భాగాలుగా విభజించబడగలదు. ఈ భాగాలు—టోంకింగ్, అన్నాం, కొచ్చిన్. చైనా ప్రతిభాగానికి సొంత బడ్జెట్‌ను తయారు చేసుకోగలవు ఒక్కొక్కదానికి ఒక్కొక్క గవర్నరు వుండగలడు వీరిని బావోడై నియమిస్తాడు.

కాంటన్, ఆగస్టు 10—

దక్షిణ దిశలో 500 మైళ్ళ దూరాన కమ్యూనిస్టు సైన్యాలు పెక్కుస్థానాలలో విజృంభించి పురోగమిస్తున్నందున చైనీస్ నేషనలిస్ట్ ప్రభుత్వోద్యోగులు కాంటన్‌ను ఖాళీ చేసిపోవడానికి త్వరితగతిని సన్నాహాలు చేస్తున్నారని, అప్పుడే కొందరు ఉన్నతోద్యోగులు చుంగ్‌కింగ్‌కు, ఫార్మోజాకు వెళ్ళిపోయారని తెలుస్తున్నది.

పాకిస్థాన్ వర్తకులకు ప్రభుత్వపు మద్దతు

న్యూఢిల్లీ, ఆగస్టు 9—

కరెన్సీ ప్రతిష్టంభనను గురించి ఇండియా లోని కొన్ని రాష్ట్రాలు ప్రవేశపెట్టిన కొన్ని ఆర్డినెన్సులను ప్రతిఘటించే నిమిత్తమై ఇండియాపై వత్తిడి తేవడానికిగాను ఇండియా వస్తువులను బహిష్కరించాలని పాకిస్థాన్ వాణిజ్య మండలి తీర్మానించి వుంటుందని న్యూఢిల్లీ వర్గాలవారు అంటున్నారు ఇంతవరకు న్యూఢిల్లీకి అధికారపూర్వకంగా ఎలాంటి వర్తమానం చేరలేదని తెలుస్తున్నది.

అయితే, పాకిస్థాన్ వాణిజ్యమండలి ఎత్తులకు ఇండియా ప్రభుత్వం తల వొగ్గగలదనుకోవడం కేవలం భ్రమయే కాగలదు. బహుశా పాకిస్థాన్ ప్రభుత్వం ప్రోద్బలంపైనే వాణిజ్యమండలి ఇలాంటి తీర్మానం చేసివుండవచ్చు.

ఒకవేళ పాకిస్థాన్ వర్తకులు ఇండియాపై "వాణిజ్య సమరాన్ని" ప్రారంభించదలచుకుంటే, అందుకు తక్షణమే ఇండియా తగు ప్రతికార చర్య తీసుకోగలదని లాబీవర్గాలవారు అంటున్నారు.

కొన్నిరకాలవస్తువులకు, జనపనారకు పాకిస్థాన్‌పై ఇండియా ఆధారపడివుంది. ఉప్పు, బొగ్గు, ఇతర ముఖ్య వస్తువులకు ఇండియాపై పాకిస్థాన్ ఆధారపడి వున్నది.

అందుచేత "వాణిజ్య సమరం"లో పాకిస్థాన్ జయించడం అసంభవమనడం నిర్వివాదాంశం అవుతుంది. ఇది 'సమరమే ప్రారంభమైనట్లయితే పాకిస్థాన్ పొందగల నష్టమే అధికం.

పాకిస్థాన్‌తో స్నేహపూర్వకంగా వ్యవహరించడానికి ఆదినుంచి ఇండియా ప్రభుత్వం ప్రాకులాడుతూవుండడం, తనకు కొంతనష్టం వాటిల్లినప్పటికీ సరకుచేయకుండా పాకిస్థాన్‌తో సౌహార్ద్రపూర్వక సంబంధాలకోసం అది పెనుగులాడుతూ వుండడం, ఢిల్లీని అతిలోకంగా తరచి చూస్తే కారణ మని, అయితే ఇలా పాకిస్థాన్ దుష్ప్రవర్తనలో కూడా ఇండియాప్రభుత్వానికి విసుగు పుడితే ఇకను వ్యవహారం చెడిపడమే సంభవిస్తే అది పాకిస్థాన్‌కే తీరని నష్టం చేకూరగలదనికూడా లాబీవర్గాలవారు అంటున్నారు.

పాకిస్థాన్ పత్రికలన్నీ కావాలని ఇండియాపై సాగిస్తున్న దుష్ప్రచారం సంగతి గమనిస్తే ఏ విధంగానైనా ఇండియాతో "గిచ్చి కయ్యంపెట్టుకోవడమే" దాని విధానమని స్పష్టపడగలదు. ఈ విషయాన్ని గమనించినవారు ఇండియా ప్రభుత్వ సభ్యులు కొందరు, ప్రజలు కొందరు ఎలాగైనా పాకిస్థాన్‌తో స్నేహంగా వుండాలని చేస్తేప్రయత్నాలన్నీ నిరుపయోగాలుకాగలవని విశదం కాగలదు.

ఏమైనప్పటికి ఇండియా వస్తువులను బహిష్కరించగలవని పాకిస్థాన్ వర్తకులు చేస్తున్న బెదిరింపులు ఇండియా ప్రభుత్వానికి గాని, వర్తకులకు గాని అవలేశంగానైనా భయం కల్పించజాలవు.

గత జనవరిలో జరిగిన శరణార్థుల ఆస్తి పాస్తుల ఒడంబడికను పాకిస్థాన్ త్రోసిపుచ్చినట్లే ఇటీవల జరిగిన వాణిజ్యపు ఒడంబడికను కూడా అది త్రోసిపుచ్చ గలదేమో [illegible] చూస్తే మంచిదని రాజకీయ వర్గాలవారు అంటున్నారు.

ఇండోనేసియా వివాద పరిష్కారంలో ఇండియా ఆసక్తి

డాక్టర్ మెహతా ప్రకటన

హేగ్, ఆగస్టు 9—

ఇండోనేసియా భవిష్యత్ నిర్ణయానికై ఇక్కడ జరుగనున్న రౌండ్ టేబుల్ సమావేశంపట్ల ఇండియాకు అత్యధికశ్రద్ధాసక్తులు కలవనీ, అయితే ఆగ్నేయ ఆసియాలో శాంతి భద్రతల సంస్థాపన విషయమై ఇండియాకుఎంతవరకు సార్థకతకలదో, అంతవరకే ఈ ఆసక్తి పరిమితమై వున్నదనీ నెదర్లాండ్సులోని ఇండియా రాయబారి డాక్టర్ ఎం. ఎన్. మెహతా నేటిరాత్రి అన్నారు.

లండన్‌నుంచి విమానంలో నేడే హాలెండ్‌కు వచ్చిన డాక్టర్ మెహతా స్వతంత్ర ఇండోనేసియాకు నెదర్లాండ్సు ప్రభుత్వ సహాయం అత్యంతం ఉపయోగకరం కాగలదన్నారు.

ఇండోనేసియా సమావేశ పరిణామాలు తృప్తినిచ్చినవని, ఇండోనేసియాకు రాజ్యాధికార ప్రదానం విషయంలో నెదర్లాండ్సు చిత్తశుద్ధిని శంకించవలసిలేదనీ, ఉభయపక్షాలకుకూడా మేము మిత్రులమే అని ఆయన అన్నారు.

బ్లాకేడ్ విచ్ఛిత్తికి కమ్యూనిస్టుల యత్నం

శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 9—

వ్యవసాయంచేసుకొని జీవించడానికి 4,00,000 మంది చైనీస్ శరణార్థులను షాంగ్‌హై నగరంనుంచి గ్రామ ప్రాంతాలకు వెళ్లవలసిందని పీకింగ్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది నేషనలిస్టుల బ్లాకేడ్‌ను విచ్ఛిన్నంచెయ్యడానికి తాము తీసుకొంటున్న చర్యలలో ఇది ఒకటి అని దీని వల్ల సంగతులు హెచ్చి నగరంలోని ఇరకాటం దారులవల్ల తొలగగలదని ఈ ప్రకటన తెలుపుతున్నది

[illegible]

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 10—

అమ్మకం వస్తు	రు. అ. పై.
సవరం చిల్లరధర	74 12.0
పొట్లా బంగారం	115 4.0
మూపా బంగారం	112. 12.0
వెండి వందతులాలు	168 8.0
వెండి తులం	1-11-8

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెషిన్ వరకు		
బజారు ధర		180.0.0
వేరుశెనగనూనె బజారు ధర		
(గ్యారంటీ)	364.0.0	365.0.0

కొబ్బరినూనె

(87 పౌన్లు) గలదన్ను 1 8	32.8.0	32.12.0

ఆముదం

దవత్తా "తిరు"	
(500 వీశెలు) దాదక	208.0.2

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	స్టాకులేదు
హాస్పేట (2 అందరు)	స్టాకులేదు
చిల్లర ధర) వీశె 1.3	1. 3.0
బోరా (తెలుపు) (25 పౌనులు)	12. 0.0
షుగర్ (క్యాండీ) ..	15. 0.0
ఫ్లవర్ షుగర్ (క్యాండీ) ..	16. 0.0
కాన్‌పూర్ (2 అందరు)	110.0.0 112. 0.0

న్యూయార్కు ప్రత్తి [అక్టోబర్]

న్యూయార్కు, ఆగస్టు 9—

నేటి ఓపెనింగు	28 79
నేటి క్లోజింగు	28 74

1949 విరోధినామ సంవత్సర

శ్రావణ బహుళ తదియ

గురువారం ఆగస్టు 11-వ తేదీ

తదియ తె 5.47 గంటలవరకు

పూర్వాభాద్ర నక్షత్రం పూర్తి

వర్జ్యం: ప 12.55 మొ 2.41 గంటలవరకు

మిత్రరాజ్యసమితిలో నేపాల్ సభ్యత్వం

తన సర్వస్వాతంత్ర్యాన్ని బలపరుస్తూ నేపాల్ ప్రభుత్వం ప్రకటన

లేక్‌సక్సెస్, ఆగస్టు 9—

మిత్రరాజ్యసమితిలో తనకు సభ్యత్వం కావాలని కోరుతూ లోగడ పెట్టుకున్న దరఖాస్తును సమర్థిస్తూ, నేపాల్ ప్రభుత్వం తను శతాబ్దాల తరబడిగా సర్వస్వతంత్రరాజ్యంగా వర్ధిల్లినట్లు స్పష్టపరుస్తూ నేడొక ప్రకటన చేసింది. తన సర్వస్వతంత్రతను గురించి వివరాలు తెలుపవలసిందని మిత్రరాజ్యసమితి సభ్యత్వ నిర్ణయసంఘం చేసిన సూచనలకు జవాబుగా ఈప్రకటన చేయబడింది మిత్రరాజ్యసమితి సభ్యత్వం నిమిత్తం నేపాల్ ప్రభుత్వం కొన్ని నెలల క్రితం దరఖాస్తు పంపుకొనడం "ఆంధ్ర పత్రిక" పాఠకులకు విదితమే.

తన సర్వస్వాతంత్ర్యాన్ని వివరిస్తూ నేపాల్ ప్రభుత్వం చేసిన ప్రకటన వివరాలివి:—

'నేపాల్ ప్రభుత్వం తన విదేశాంగ వ్యవహారాల విషయంలో శతాబ్దాలుగా తనే సంపూర్ణంగా బాధ్యతవహిస్తున్నది ఇతర ప్రభుత్వాల నిర్బంధం కానీ నియంత్రణం కానీ నేపాల్ విదేశాంగ వ్యవహారాలలో లేదు. నేపాల్ ప్రభుత్వం 1816 లో బ్రిటన్‌తోను, 1792 లో చైనాతోనూ, 1550 లో టిబెట్‌తోను స్వతంత్రంగా యుద్ధం కొనసాగించింది, ఇతరుల జోక్యం లేకుండా స్వతంత్రంగా సంధి చేసుకున్నది. మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం కోసం కూడా నేపాల్ స్వతంత్రంగా ఇతర దేశాల తోడ్పాటు లేకుండానే దరఖాస్తు పంపుకున్నది.

"ఆర్థిక స్వయంపోషకత్వం విషయంలో నేపాల్ ఆర్థికంగా ఇండియా ప్రభావానికి లోనయి వున్నదనడం నిజంకాదు. ఇండియాతో సరిసమానంగా నేపాల్ వాణిజ్య వ్యాపారాలు కొనసాగిస్తున్నది. విదేశాలలో వ్యాపారాన్ని కూడా నేపాల్ అభివృద్ధి చేస్తున్నది

'నేపాల్ ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనడంలో పూర్తిగా సమర్థులు. నేపాల్ సేన శక్తివంతమైనది. దానికి ఆయుధ బలంకూడా పూర్తిగా కలదు నేపాల్ సైన్యంలో విదేశీయులెవరూ ఏహోదాలోనూ పనిచేయుటంలేదు. యుద్ధం ప్రకటించడానికి, శాంతి ఒడంబడికలు జరుపుకొనడానికి కూడా సమర్థమైనది."

"జలప్రకాశ్"కు జలప్రవేశ మహోత్సవం

విశాఖపట్నం, ఆగస్టు 9—

గాంధీగ్రాంలోని సింధియా నౌకా నిర్మాణ కేంద్రంలో నిర్మింపబడ్డ ఏడవ కొత్త నౌక 'జలప్రకాశ్' (8000 టన్నులు)ను ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు నేటి వుదయం జలప్రవేశ మహోత్సవం జరిపారు

[illegible]

'జలప్రకాశ్' [illegible] నిర్మించిన నౌక [illegible] 1948 మార్చి [illegible] 6000 [illegible] జలప్రవేశ మహోత్సవం [illegible]



★ ★ ★

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No M. 3938.

సంపుటి 11 సంచిక 35
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
12-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

"దౌర్జన్య సాధువులు"

గౌహతి, ఆగస్టు 10—

కమ్యూనిస్టులు సాధువుల వేషాలలో తిరుగుచున్నారు అస్సాములో వారి ప్రచారంలో ఇది కొత్త పోకడ. తేపలియా కమ్యూనిస్టు నాయకుడు రిషిముఖ సుకారీ గత సోమవారంనాడు వైష్ణవ సాధువేషంలో వుండగా పోలీసువారు అరెస్టు చేశారు. దౌర్జన్యాల్ని ప్రేరేపించే కరపత్రాలు ఇతనివద్ద పట్టుబడ్డాయి.

ఆఫ్ఘనిస్తాన్ పట్ల పాకిస్తాన్ ఔదార్యం!

కరాచీ, ఆగస్టు 10—

ఆఫ్ఘనిస్తాన్ పట్ల సుహృద్భావ సూచకంగా హజ్ యాత్రకు వెళ్ళుచున్న నౌకలో 8 మంది వస్త్రాల ప్రయాణీకులకు, 800 మంది మూడవ తరగతి ప్రయాణీకులకు స్థానాలు రిజర్వుచేసి, ఆ స్థానాలను ఆఫ్ఘనిస్తాన్ వాసులకు ఇవ్వడానికి పాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ స్థానాలను కరాచీలోని కాబూల్ రాయబారి తన ఇష్టం వచ్చినవారికి ఇస్తారు.

"ప్రజకు కూడు, గుడ్డల కొరత తీర్చాలి" — రాష్ట్రపతి స్వాతంత్ర్యదిన సందేశం

"ఇదే సమయంలో నైతిక పునరుజ్జీవన నిమిత్తం కూడా కృషి చెయ్యాలి"

భాషారాష్ట్రాల సమస్యపై ఆగస్టు 20 వ తేదీన కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ చర్చ

బెంగుళూరు, ఆగస్టు 10—

భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణ సమస్య, దేశంలోని ఆర్థిక పరిస్థితి, కాంగ్రెస్ సంస్థకు చెందిన కొన్ని లంశాలు—ఈ నెల 20 వ తేదీన న్యూ ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో చర్చించబడనున్న ముఖ్య విషయాలని ఇక్కడ తెలుస్తున్నది.

మైసూరు స్టేట్ కాంగ్రెస్‌ను ప్రత్యేక రాష్ట్ర కాంగ్రెస్ సంఘంగా పరిగణించాలనే ప్రతిపాదనను కూడా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పరిశీలించగలదని కర్నాటక కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరితో అన్నారు.

ఆంధ్ర రాయబారవర్గం

20 వ తేదీన అగ్రనాయకులతో సమాలోచనలు

(మన విలేకరి)

విజయవాడ, ఆగస్టు 10—

అఖిలాంధ్ర మహాసభ రాయబారివర్గ సభ్యులు ఆగస్టు 18 వ తేదీన న్యూఢిల్లీలో ఎన్.జి. ఆచార్య రంగాగారి ఇంట సమావేశమై ప్రధాని పండిట్ నెహ్రూ, రాజ్యాంగపరిషదధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాదు, కాంగ్రెస్ అగ్రనాయకులు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అందజేయుటకు సర్ ఎన్. వి. రామమూర్తిగారు సిద్ధపరచిన మెమోరాండంపై చర్చలు జరుపుతారు.

రాయబారవర్గానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు ఆచార్య రంగాగారు నాయకత్వం వహిస్తారు.

అఖిలాంధ్ర రాయబారవర్గంతో 20 వ తేదీన చర్చలు జరపడానికి తాను నిర్ణయించినట్టు పండిట్ నెహ్రూ ఆచార్య రంగాగారికి తంతి ద్వారా తెలియజేశారు.

రాయబారవర్గంలో ఆచార్య రంగా, సర్ ఎన్. వి. రామమూర్తి, ఇండియా పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగారు, శ్రీ సామి వెంకటాచలంశెట్టి, కర్నూలు కాశీ కర్నూల్ నాయుడు, శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారలు మున్నగువారు ఉంటారు.

కాంగ్రెసు వదికి ఉత్తరంగానున్న చెన్నపురి ప్రదేశంతోపాటు వెంటనే ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించాలని అఖిలాంధ్ర మహాసభచేసిన తీర్మానానికి అనుగుణంగా మెమోరాండం సిద్ధపరచబడిందని తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

కేంద్రప్రభుత్వం సంస్థానాలశాఖ రాజ్యాంగ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ నేడు రాజస్థాన్ సంస్థానాధిపతులను కలుసుకొని పరిపాలనా సంబంధమైన కొన్ని విషయాలనుగురించి సంప్రదించిన అనంతరం రాజస్థానానికి ముందు బొంబాయిలో సర్దార్ పటేల్‌ను ఆయన కలుసుకుంటారు.

ఏ కమ్యూనిస్టు వ్యతిరేక ఒడంబడికలోను సయాం చేరబోదు

ప్రధాని సోంగ్‌క్రాం ప్రకటన

సింగపూర్, ఆగస్టు 11—

సయాం ప్రధాని మార్షల్ పిబున్ సోంగ్‌క్రాం నేడు బాంగ్‌కాక్‌లోని ఫిలిప్పైన్స్ రాయబారితో ముచ్చటిస్తూ కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ఆసియా రాజ్యాలు చేసుకొనే ఏ ఒడంబడికలోను పాల్గొనడం విషయమై సయాం ఇంకా ఏ నిర్ణయాన్ని చేయలేదని "స్ట్రెయిట్స్ టైమ్స్" నేడు ప్రకటించింది.

బాంగ్‌కాక్‌లోని విలేకరి పంపిన ఈ వార్త ప్రకారం సయాం ప్రభుత్వంలో తన దేశానికి సంబంధించినంతవరకే కమ్యూనిజాన్ని ఎదుర్కొనడానికి తన ప్రభుత్వం పూనుకొన్నదని, ఇంతకుమించి ప్రస్తుతం ఏ స్థానం పెంచుకొనదలచుకొనలేదని ప్రధాని సోంగ్‌క్రాం ఫిలిప్పైన్స్ రాయబారికి స్పష్టీకరించినట్లు తెలుస్తున్నది.

ముగ్గురు మలయన్ విప్లవకారుల మరణం

సింగపూర్, ఆగస్టు 10—

నేడు మలక్కాలో 20 మంది బందిపోటు దొంగలు ఒక మోటారు కారుపై ముట్టడి జరిపిన ఫలితంగా ఒక యూరపియన్ రబ్బర్ ఎస్టేటు మేనేజరు, ఒక చైనీస్ కంట్రాక్టరు, మలయా ప్రయాణికుడు గాయపడ్డారు.

జొహోర్‌లోని సెగమట్ ప్రాంతంలో ఒక గూర్ఖా పెట్రోలు దళంవారు 15 మంది స్త్రీ పురుషులు బందిపోట్లను చెదరగొట్టారు. తిరుగుబాటు దళంపై కాల్పులు చేసిన ఫలితంగా ఒక స్త్రీ మరణించింది.

చిన్న ఇద్దరు బందిపోట్లు పోలీసుల కాల్పులవల్ల మరణించారు.

చెన్నపురికివచ్చిన 25 డీసెల్ కారులలోను ఎనిమిది మాత్రమే పనిచేస్తున్నవట. తక్కినవి కొన్ని విడిభాగాలు లేనందున పనిచేయకుండా వున్నవి. వీటి మరమ్మత్తు కోసం మద్రాసు ప్రభుత్వం కొందరు ఇంజనీర్లను పిలిపించింది. గతవారం బస్సులవల్ల ఆదాయంలో 12,000 రూపాయలు తగ్గినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసు భవిష్యత్తును రానున్న సంవత్సరంలో దాని కార్యక్రమమే నిర్ణయిస్తుందని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

వచ్చే 12 మాసాలలో ఆహార సమస్యతోపాటు కాంగ్రెస్ సంస్థ నైతికపునరుజ్జీవన ఆవశ్యకతపైకూడా తన దృష్టిని కేంద్రీకరించి కృషి చేయాలనీ, రానున్న సంవత్సరంలో ఈ రెండు సమస్యలకు సంబంధించి తలపెట్టబడిన కార్యక్రమాలను పూర్తిచేయాలనీ రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు వచ్చేవారం జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకొని ప్రజలకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి ఇంకా ఇలా అన్నారు:

"మనం ఎదిరించుకొనే ఈ పన్నెండుమాసాలు అగ్నిపరీక్ష సమయంలోను కాంగ్రెస్ తన శక్తిని వ్యాప్తి—రాజకీయరంగంలో సుస్థిరంగా నిలపడమే. లేక ఎప్పటివలె తన నిర్మాణ కార్యక్రమానికి మాత్రమే తన కార్యాలను పరిమితం గావించుకొనడమో—ఒకదానిగా నిర్ణయించుకుంటుంది.

'దేశ పరిపాలనా వ్యవహారాలపై కాను ఆధిపత్యం స్వీకరించిన ఈ రెండు సంవత్సరాలలోను కాంగ్రెస్ సాధించిన విషయాలు ప్రశంసాపాత్రమైనవని విమర్శకులు సయితం అంగీకరిస్తున్నారు.

"ఇంత స్వల్పకాలంలో, ఇంత శీఘ్రగతిని ఇన్ని మన విజయాలను సాధించినంతమాత్రాన దేశ సంస్కృతి పెంపొందింది. మన ముందు కార్యాచరణం పొందించవలసివున్న మహత్తర పునర్నిర్మాణ ప్రణాళికలను విస్మరించరాదు.

'ప్రజాసామాన్యానికి సుఖజీవనాన్ని అందజేయవలసిన బాధ్యత మనపై వున్నది. దేశంలో శాంతి నెలకొనిన తరువాత దేశం గాంధీ విలువల మార్గంలో నడవాలి. ప్రజలకు రోజుకు మూడుపూటలా కాకపోయినా కనీసం రెండుపూటలైనా కడుపునిండా అన్నం దొరికేదాకా తప్ప ఎప్పుడూ మాటలు కాదు.

"అందరికి కట్టుగుడ్డ లభించేటట్టు, ఆహార ధాన్యాలను వృద్ధిచేయడానికి కృషిచేయడం ప్రభుత్వానికి ప్రజలకు కర్తవ్యము అవుతున్నది.

"విదేశాలనుంచి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకొనకపోతే మనకు గడవకపోవడం మిక్కిలి శోచనీయం. ఈ పరిస్థితి వలన కలిగే ఆర్థికం మన ఆర్థిక విధానం తరిగిపోవడం ఒక్కటేకాదు ఇది మనజాతి ఆత్మగౌరవానికే భంగకరంకూడా

ఆహార వస్త్రాలు

"ఆహారం కొరతను నివారించడానికి చెప్పిన మాట ఏమంటే, ఏ గ్రామమునకు సంబంధించినంతవరకు స్వయంకృషిని సాగించడం. ప్రభుత్వమే అవసరమైన ఆహారపదార్థాలను సమకూర్చాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు కాని ఆహార వస్త్రాలు స్వయంగా ఉత్పత్తి చేయవలెనని విస్మరించరాదు

"ఆహారవస్త్రాల సంపాదన ప్రతి మానవుడికి ప్రథమ కర్తవ్యం కనుక అతడు, అతని కుటుంబంవారు తమకు అవసరమైన ఆహారధాన్యాలను పండించుకొని వస్త్రాలను ఉత్పత్తి చేసుకోవలసివున్నది.

"ఆహార కొరతను నివారించడానికి జపాన్ సాగించిన కృషి ఈ సందర్భంలో మనం ఆదర్శంగా పెట్టుకోవలసి వున్నది. ఆహారం నష్టం చేయడాన్ని ప్రభుత్వం నిషేధించడం కంటె పరిశుభ్ర ఆహారాలతో అధిక ఆహారోత్పత్తి కృషిచేయడమే లాభదాయకం.

అధికాహారోత్పత్తికి అమెరికాలో అవలంబిస్తున్న నూతన విధానాన్ని మనదేశంలో కూడా అమలు చేసినట్లయితే ఆహారపదార్థాల కొరత చాలవరకు తగ్గగలదు. ఈ విధానాన్ని ప్రస్తుతం ఇండియా ప్రభుత్వం వ్యవసాయశాఖ పరిశీలిస్తున్నది

"అమెరికాలో వ్యవసాయశాఖ, రాష్ట్రాలలోని కళాశాలలు, స్థానిక ప్రభుత్వాలు కలిసి ఎవాకాన పద్ధతిపై ఈ కొత్త విధానాన్ని అమలుజరుపుతున్నవి

"ఆహారోత్పత్తిని ఇతోధికం గావించే నిమిత్తం శ్రీ ఆర్. కె. పాటిల్‌ను కేంద్ర ప్రభుత్వం కమిషనర్‌గా నియమించింది. ఈ కొత్త ఏర్పాటువల్ల దేశంలో ఆహారోత్పత్తి మిక్కిలి అధికం కాగలదని ఆశించబడుతున్నది కనుక శ్రీ పాటిల్ ఆయన కార్యాలయంవారు ఈ సందర్భంలో అందజేసే కార్యక్రమాలతో కాంగ్రెసు పూర్తిగా సహకరించవలసివున్నది

ఇంక కాంగ్రెస్ పని తయారైయుండని ఆకస్మిక సమయం ఆటంకాలుండినను మనం వింటున్నాము కాంగ్రెసులోని లోపాలు మాత్రమే అయి

లను మనం బహిరంగ పరచవలసి ఉంటుంది. వాని నల్లక్షణాలను వాడుకుని చేయడమే దీనికి కారణం.

"ఈ మాట 'కాంగ్రెస్ వ్యవస్థ పరిస్థితివల్ల సంభవిస్తున్నదికాదు ఇటీవలం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదించిన తీర్మానం వాస్తవపరిస్థితులను వివరిస్తూనే వున్నది. ఏమైనా, కాంగ్రెస్ తన పూర్వప్రతిష్ఠను చెప్పుకుంటూ జీవించజాలదు. ప్రజా పాదాన్యం శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని నూతన ఎరోపివృద్ధి విధానాలను అవలంబించడంద్వారా కాంగ్రెసును పునరుజ్జీవింపజేయవలసిన అగత్యం నేడెంతైనా వున్నది."

"కాయకష్టం చేసుకొనకపోతే, మధ్యమ తరగతివారికి మనుగడ లేదు" — రాజాజీ హెచ్చరిక

బొంబాయి, ఆగస్టు 10—

ఇండియా గవర్నర్ - జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడు పత్రికా విలేఖరుల ఇష్టాగోష్ఠిలో ప్రసంగిస్తూ మన సమాజంలో మధ్య తరగతి ప్రజలు తమకు పరిమితంగా లభ్యమయ్యే ఉద్యోగాలకోసమే ప్రాకులాడకుండా ఇతర ఉద్యోగాలు చెయ్యడానికి సిద్ధపడిననాడే వారి ఇబ్బందులు తీరగలవని నొక్కి వక్కాణించారు.

నగరంలో స్థితిగతులను వివరించవలసిందని పత్రికా విలేఖరులు ప్రశ్నించగా, మధ్యతరగతి ప్రజలు ఈ రోజులలో కటకటలాడిపోతున్నారని వారు రాజాజీకి తెలియజేశారు. ఒక నూతన దృక్పథంతో ఈ సమస్యను పరిశీలిస్తున్నానని చెబుతూ రాజాజీ ఇలా అన్నారు:

మధ్యమతరగతి ప్రజలు ఎంతో బాధపడుతున్నారంటే అందులో ఆశ్చర్యం ఏమీలేదు. ఏ సమాజంలో అయినా, మధ్యతరగతి ప్రజలకు ఉద్యోగావకాశాలు అతి పరిమితం. నానాటికి వృద్ధిపొందుతున్న జనాభాతోపాటుగా ఈ ఉద్యోగాలుకూడా పెరగవు

అందువల్ల నిరుద్యోగం, పోషణ, వరకట్న ప్రాబల్యం వగైరా అన్నీ సంప్రాప్తమవుతాయి మామూలుగా మధ్యతరగతి కుటుంబాలు నిద్రలు, కార్మికులు చేసే పనులు చెయ్యడానికి సిద్ధంకాకపోయినా, జీవశాస్త్ర సిద్ధాంతంప్రకారం సంతానవిరోధంలేకుండా మధ్యతరగతి జనాభా పెరిగిపోయినప్పుడు. అదే విస్తృతిలో ఉద్యోగాల సైతం పెరగకపోతే నిరుద్యోగం తప్పదు."

మధ్యతరగతి ప్రజలంటే నిజంగా మధ్యతరగతి ప్రజలుగా వుండేటట్టుచూడాలి కాని, వారు కట్టడం తరగతిగా మాత్రం వుండకూడదు అందువల్ల మధ్య తరగతి ప్రజల విస్తృత కార్మిక పనులు చెయ్యడానికి సిద్ధంకావాలి. ఉద్యోగాలు సంపాదించడానికి వారికి వచ్చే అవకాశాలు అంతకంటే కార్మికుల ఉద్యోగాలు అపారమైనవని రాజాజీ అన్నారు.

కార్మికులు చేసే పనుల జనాభా పెరగడంతోపాటుగా పెరుగుతాయి. కార్మికులకు ఎప్పుడూ అవకాశాలు ఎక్కువే ఇదివరకటి కంటె కార్మికుల స్థితిగతులు ఇప్పుడే బాగా వున్నాయి. మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా బాధపడుతున్నారంటే కార్మికులు ఆర్థికంగా మంచిస్థితిలో వున్నారని చెప్పడానికి అతి విచారకరం. ఇప్పుడు దేశంలో రైతులవరినిదానివుంది వారికి అన్నవస్త్రం కలిగించడమే ఇతరులకు అది దురదృష్టం అన్నమాట

మధ్యతరగతి ప్రజలు కష్టాలను పూర్తిగాతొలగించవలసి వున్నది. వర్గాన్ని వదులుకొనినాడ స్వంతప్రాపకాలకులవల్ల కొన్ని ఇబ్బందులను అధవంగా ఎదుర్కోవలసి వస్తున్నది. పనిచెయ్యడం సిందని చేసి నామని ప్రోత్సహించవలసిన పనువున్నదంటే దీనికి కారణం కాయకష్టం చేసేవారికి ఆత్మగౌరవం ఏ భావమైనా సరే. అది వ్యాపిస్తునే

ఈ సంవత్సరంలో రాజాజీ బొంబాయి ప్రధాని ఖేర్ సంగతిని ప్రస్తావించి ఇలా అన్నారు. "బొంబాయి ప్రధాని ఖేర్ రాతగాడు ఒక పోస్టు ఇంట్లోను ఆయనకు ఉన్న ఆస్తి అంతా పోయింది దానితో పోస్టు ఆఫీసులో చేరడానికి ఆయన ఏమీ సంకోచించలేదు చూడండి గట్టిపట్టు చేతిలో వుంచుకొని ఆయన రోజుకు 30 మైళ్ళు నడిచారు తిరిగేవారు ఆయన కొడుకు ఇంటింటికి తిరిగి ఉత్తరాలు అందజేసేవాడు. ఈరాతి మేలైనవారి ఎవ్వరికైనా కుటుంబంలోనే ఇది"

అనంతరం రాజాజీ భారతీయ విద్యాభవన్‌లో జరుపబడిన సభలో ప్రసంగించారు

అందులో ఆయన రాష్ట్రభాషను గురించి విద్యాబోధన భాషను గురించి ఆస్పష్టతకి వచ్చిన ఇక్కట్లు అందరి అభిప్రాయాలను విన్నారు

ఇంగ్లీషుభాష పోయినతరువాత విద్యాప్రవర్తన భాషగా వుండాలని విద్యాబోధన ప్రాంతీయ భాషలో జరగాలా లేక రాష్ట్రభాషలో జరగాలా లేక రెండుభాషలలో జరగాలా బొంబాయి గవర్నర్ సర్ మహారాజసింగ్ ప్రశ్నించారు:

హిందీ రాష్ట్రభాషగా వుండాలని అక్కడ అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు.

ప్రాంతీయ భాషలోను రాష్ట్రభాషలోనూ విద్యాబోధన చెయ్యడం అవసరమని తాను భావిస్తున్నట్టుగా గవర్నర్ జనరల్ వివరించారు

గవర్నర్-జనరల్ రాజాజీ నేడు బొంబాయి ప్రభుత్వం 'వానకేంద్రాన్ని' సందర్శించారు బొంబాయి ప్రభుత్వం తలపెట్టిన పెట్టుబడులలో ఇది ఒకటనీ ఇది విజయవంతం కావడంపైనే ప్రభుత్వ ప్రతిష్ఠ ఆధారపడి వుంటుందనీ ఆయన అన్నారు

భారతీయ పౌరసత్వం

రాజ్యాంగ పరిషత్తులో చర్చ

శాశ్వత నిర్ణయాధికారం పార్లమెంటుకు సంక్రమింపజేస్తూ తాత్కాలిక ఏర్పాట్లకు డాక్టర్ అంబేడ్కర్‌చే నూతన సూత్రావళి ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

రిపబ్లికన్ ఇండియా పౌరసత్వానికి సంబంధించిన క్లాజులపై నేడు ఇండియా రాజ్యాంగ పరిషత్తు లో చర్చ ప్రారంభమైంది.

నూతన రాజ్యాంగం ముసాయిదాలో ఆయా ఆర్టికల్సు బదులు నూతనంగా ఆయా సూత్రాలను డాక్టర్, అంబేడ్కర్ నేడు దర్యాప్తు ప్రతిపాదిస్తూ ఈ క్లాజులను తయారుచేయడంలో, రాజ్యాంగ రచనా సంఘంవారు విసుగెత్తిపోయారని అన్నారు. తాను ప్రతిపాదించిన సూత్రాల ప్రధానోద్దేశ్యాలను గురించి 10 నిముషాలసేపు ఉపన్యసించారు.

ఈ క్లాజులకు సభ్యులు దాదాపు 140 సవరణలు ప్రతిపాదించారు నీ టి ల్ డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సవరణలు ఆయన చెప్పిన శ్రీ కృష్ణమాచారి ప్రతిపాదించిన మరి రెండు సవరణలుకూడా డాక్టర్ అంబేడ్కర్ ఆమోదించారు మిగిలిన సవరణలపై రేపటి సమావేశంలో చర్చజరుగుతుంది

ఈ క్లాజులను చర్చకు ప్రతిపాదిస్తూ డాక్టర్ అంబేడ్కర్ యిలా చెప్పారు:—

'ఇండియన్ పౌరసత్వపు అస్థిరతను గురించి, మౌలికమైన సిద్ధాంతీకరణ చేయకుండా నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చే తేదీనాటికి పౌరసత్వపు యోగ్యతలనుగురించి మాత్రమే ఈ క్లాజులు నిర్దేశిస్తున్నవి."

"ఈ దేశానికి సంబంధించినంతవరకు శాశ్వతమైన పౌరసత్వపు అర్హతలు యోగ్యతలను దళ నిర్ధారించడం ఈ క్లాజుల ఉద్దేశ్యంకాదు ఇండియా నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చే తేదీ నాటికి ఇండియన్ పౌరసత్వం నిర్ధింపచేసుకొనడానికి అవలంబించవలసిన విధానాలు దీనిలో సూచితమైనవి."

ఇండియన్ పౌరసత్వానికి సంబంధించిన శాశ్వతమైన నిర్ణయం చేయవలసిన బాధ్యత పార్లమెంటుకు అప్పగించబడింది ఈ క్లాజు ప్రకారం నూతన రాజ్యాంగం అమలులోకివచ్చిన తేదీన ఇండియన్ పౌరులుగా ప్రకటించబడిన వారి పౌరసత్వాన్ని తొలగించడానికి గానీ నూతన పద్ధతులు కొత్త కావడం చేయడానికి గాని పార్లమెంటుకు అధికారం వుంటుంది

కనక దానిపై ఇప్పుడు చర్చకు పూనుకొనవలసిన పరిస్థితి వుంది. ఈ అవాన్ని గురించి విమర్శలకు తాము సమాధానం చెప్తున్న ఈ క్లాజులు శాశ్వతమైనవి కావు. చేయడానికి అవకాశం లేకుండా ఉండాలని పౌరసత్వం విషయంలో ఎటువంటి బాధ్యతలు అప్పగించి వుంది

ఈ క్లాజు నిర్దేశించినట్టు ఇండియన్ పౌరులు కాదలచినవారు ప్రభుత్వం నియమించిన ఒక ఆఫీసరుకు అర్జీపెట్టుకోవాలి ఆ ప్రకారం పేరు రిజిస్టరు చేయించుకొన్న సందర్భంలో వారు ఇండియన్ పౌరులు కాగలరు"

"ఈ క్లాజులలో వివరింపబడిన నిబంధనలు, షరతులకు సమ్మతించిన సందర్భంలో ఆయా తరగతులకు చెందినవారు, ఇండియన్ పౌరసత్వం సిద్ధింపచేసుకొనడానికి అవకాశం వుంటుంది.

"వీరిలో (1) ఇండియాను వదలకపోయి, ఇండియాలోనే వుంటూవున్నవారు. ఇక్కడే జన్మించినవారు. (2) ఇండియాలోనే వుంటూ ఇండియాలో జన్మించక, ఎవాయి ప్రాంతాలలో పుట్టినవారు-ఉదాహరణకు ఫ్రెంచి-పోర్చుగీసు స్థావరాలలోని ఇండియనులుపరిశోధ పవ్వాసులనవచ్చు చిరకాలంగా యిక్కడవుండి. ఇండియన్ పౌరులు కాదలచిన జనసమూహం (3) ఇండియా వాసస్థులై వుండి, పాకిస్తాన్‌కు వలసవెళ్ళినవారు (4) పాకిస్తాన్ వాస్తవ్యులైవుండి, ఇండియాకు వలసవచ్చినవారు (5) తల్లిదండ్రులు ఇండియాలో జన్మించి పరదేశాలలో నివాసం ఏర్పరచుకున్నవారు (అంటే విదేశాలలోని భారతీయులు అన్నమాట)"

డాక్టర్ అంబేడ్కర్ తన ప్రసంగాన్ని ముగిస్తూ, పరిషత్తుక్లాజును తన సవరణలతోపాటు ఆమోదించగలదనే ఆశాభావమును వెల్లడించారు

శిరోహి సంస్థానం వారసత్వపు తగాయిదా

విచారణ సంఘం సమాలోచనలు

జయపూర్, ఆగస్టు 10—

శిరోహి సంస్థానం వారసత్వాన్ని గురించి బయలుదేరిన తగాయిదాను పరిష్కరించడానికై జస్టిస్ వర్మ, సర్దార్ ఖాతాకర్, కోటా మహారాజాలతో సంఘం నియమించింది ఈసంఘం నివేదిక తయారుచేయడానికి నేడు ఇక్కడ సమావేశమైంది

ఈ నెలలోనే ఈ సంఘం నివేదిక పూర్తి కాగలదు.

చైనా అంతర్యుద్ధం:

లాంచౌకు ప్రమాదం

కన్సు రాజధానిపై కమ్యూనిస్ట్ బలాల ద్విముఖ విజృంభణ

కాంటన్, ఆగస్టు 11—

వాయవ్య చైనాలో ఇటుమించుగా నిర్విఘ్నంగా పురోగమనం సాగిస్తున్న చైనీస్ కమ్యూనిస్ట్ సైన్యాలు నేడు కన్సు రాజధానీనగరం లాంచౌపై ద్విముఖంగా ముట్టడులు ప్రారంభించింది

నగరానికి తూర్పు, నైరుతి దిశలను 100 మైళ్ళు దూరంలోగల స్థానాలను చేరుకున్నవి.

మంగోలియా సరిహద్దుకు 100 మైళ్ళు దూరంలోని నైరుతియుద్ధరంగానికి ఈనగరం వుంది.

జనరల్ పీయుంగ్‌చావ్ నాయకత్వంలో పురోగమిస్తున్న 63, 64 వ కమ్యూనిస్ట్ సైనికదళాలు లాంచౌకు తూర్పున 110 మైళ్ళ దూరంలోని సింగ్లింగ్‌ను వశపరచుకొన్నవి.

ఒక సైన్యం టింగ్సీనుంచి పొరబడుతూ వుండగా మిగిలిన సైన్యాలు స్వెవాన్, వస్సు, షెన్సీ రాష్ట్ర సరిహద్దుల సమీపమున స్థానం వైవున నడుస్తూ, లాంచౌకు 200 మైళ్ళ దూరంలోని హావాఫ్సీన్‌ను వశపరచుకున్నాయి

కాంటన్ సమీపంలో గెరిల్లాల విజృంభణ

హాంకాంగ్, ఆగస్టు 10—

చైనీస్ జాతీయప్రభుత్వం రాజధాని కాంటన్‌కు ఉత్తరంగా 150 మైళ్ళదూరంలోని ప్రధాన రైల్వే మార్గంలో 15,00 మంది కమ్యూనిస్టు గెరిల్లాలు విజృంభించినారని యిక్కడకు వచ్చిన చైనీస్ వర్గాల వార్తలందుట్టి తెలుస్తున్నది.

ఈ రైల్వేమార్గం విచ్ఛిన్నమైన సందర్భంలో హెంగ్‌యాంగ్‌లోని జాతీయ సైన్యాలకు తీవ్ర ప్రమాదం సంభవిస్తుంది.

ఈ రైల్వేను గెరిల్లాలు చేరగలిగిన సందర్భంలో కాంటన్‌పైకి తిరోగమిస్తున్న జనరల్ పాయ్‌చుంగ్ సైన్యాలకు ప్రమాదం రాగలదని హ్యాంకాన్-క్వాంగ్సీ రైల్వేకుకూడా గెరిల్లాలు ప్రమాదం తేగలరని భావించబడుచున్నది.

కాంటన్ రక్షణకు చాంగ్ సైన్యమిస్తాం?

వాషింగ్‌టన్, ఆగస్టు 11—

కాంటన్ నగరరక్షణకు జనరలిస్సిమో చాంగ్ కై-షేక్ విముఖత్వం చెబుతున్నాడంటూ వెలువడిన వార్తలు నిజంకావని ఇప్పటికే ఫార్మోసా నుంచి ఫుకీన్, క్వాంగ్‌టుంగ్ రంగాలకు అదనపు ప్రభుత్వ సేనలు పంపబడుతూనే వున్నవనీ ఇక్కడి చైనా రాయబారి కార్యాలయం ప్రతినిధి అన్నారు.

ఢిల్లీకి తిరుగు ప్రయాణం

బొంబాయి, ఆగస్టు 10—

బొంబాయి నగరంలో నాలుగురోజులపాటు వున్నతరువాత గవర్నర్ జనరల్ రాజాజీ నేటి సాయంత్రం ప్రాంటియర్ మెయిల్‌లో పరివారంగా ఢిల్లీకి తిరిగి బయలుదేరారు.

బొంబాయి గవర్నరు, బొంబాయి ప్రధాని, మేయర్ యస్. కె. పాటిల్, షెరిఫ్ తోడుకొని ఆయ్రాప్రముఖులు ఆయనకు స్టేషన్‌లో వీడ్కోలు ఇచ్చారు

"ఆంధ్రప్రభ"

భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సంచిక

32 పేజీలతో-అనేక చిత్రాలతో

ప్రముఖుల వ్యాసాలతో

వెలువడనున్నది

వెల: పావలా

మీ ప్రతి విషయమై ముందుగానే జాగ్రత్తపడండి

అమ్మకము!

ఒక ఆధునిక ముద్రణాపు — ఆల్ రేమటు, ప్రిల్లింగు, షేపింగ్, వగైరా మిషన్లు గలది 440 వోల్టు ఎ. సి. కరెంటుతో — మౌంట్‌రోడ్డు ఆవరణములో వ్యవహరించుచున్నది అమ్మకమునకు తయారుగా నున్నది

ఆసక్తిగలవారు వివరములకు వ్రాయవలెను.

డబ్బా నెం. 393, C/o ఆంధ్రప్రభ

మౌంట్‌రోడ్డు - మద్రాసు

మేలురకము గడియారములు

స్విస్ మేడ్ - సరియైన గంటచూపునవి. గట్టి ఎనిమిమగలవి ప్రతి ఒక్కటి మూడు సం॥ గ్యారంటీ 4 జ్యూయల్సు, క్రోమియంతేను రౌండుషేపు రూ 10-8-0. పెంటదు పెకండు రూ 13-0-0. శేపీప వైజు రూ 17/-గోల్డుప్లేటెడ్ రూ 19 రెక్టాంగ్యులర్ షేప్ క్రోమియం తేను 5 జ్యూయల్సు రూ 21/- రోల్డుగోల్డు (పది సం॥ గ్యారంటీ) రూ. 33/- 15 జ్యూయల్సు రూ. 55/- క్రోమ్ ప్లేట్ షేపు రూ 28/- పాకెట్ గడియారం రూ. 9/- టైమ్‌పీస్ రూ 12/- పెన్ను రూ 14/- పోస్టేజి అదనం. ఉత్తరములు యింగ్లీషులో వ్రాయవలెను

ORIENTAL FANCY STORE (Se 20T)
15/1 Joymitra Street Calcutta-5

కుప్పు ★ బొల్లి

మా నూతన కేటలాగు ఉచితము

రెడ్డి అండ్ కో (రిజిస్టర్)

గోపాలపురం, కూ గో. జిల్లా తణుకు వయా

మదరాసు కార్పొరేషన్

నోటీసు

విక్రయించవలసిన వారములో యీ దిగువ సామానులు కొనుటకు సీల్డు కవరులో టెండర్లు పంపుకొనవలసినది

1 విడిగాగాని, మొత్తంగాగాని 8 పనికిరాని మోటారు లారీలు (పనిచేయుచున్నవి, చేయనివి) టూల్సుతో సహా.
2 ఉపయోగపడు విడిభాగములు.
3 ఉపయోగపడని విడిభాగములు—4 లాట్లు.
4 ఉపయోగపడని టైర్లు, ట్యూబులు.
5. ఉపయోగపడని బ్యాటరీలు.
6 తుక్కు, ఖాళీ పీపాలు, డబ్బాలు.

పై టెండర్లు 22—8—1949 తేదీన మధ్యాహ్నం 3 గంటలవరకు కమీషనరు తీసుకొందురు పనిదినములలో ఉదయం 8 గంటల మొదలు సాయంత్రం 4 గంటలలోగా ఆర్సాప్లైస్ వీరి వర్కుషాప్, మద్రాసులోని లాక్ నేపర్‌లో పై వస్తువులు, ఇతర సామగ్రి తనిఖీ చేసికొనవచ్చును

ప్రతి టెండరుతోటి అవసరమైన డిపాజిట్టు కార్పొరేషన్ ఖజానాలో కట్టి, కార్పొరేషన్ రెవెన్యూ ఆఫీసరు సంతకముతోవున్న రసీదు జతపర్చవలెను.

మెకానికల్ ఇంజనీరు ద్వారా ఫారము 1 కి రు. 1/- కట్టి, టెండరు, స్పెసిఫికేషన్ వగయిరాలు పొందవచ్చును.

ఇతర వివరములు మద్రాసు కార్పొరేషన్ మెకానికల్ ఇంజనీరుద్వారా తెలిసికొనవచ్చును

రిప్పన్ బిల్డింగ్సు, మద్రాసు 8-8-49 — సి. నరసింహం, కమీషనరు.

గాంధీ సిమెంటు కర్మాగారం బెజవాడ

సరస్వతీ సినిమా సమీపం, గాంధీజీ రు. 79/-లు ఇంకా అనేక విగ్రహాలు సరసమైన ధరలలో లభించును. 15-8-49 వ తేదీ వరకు బెజవాడలో మాత్రమే. బ్రాంచీలు: రాజమండ్రి, గుడివాడ, జగ్గయ్యపేట, నకరికల్లు ప్రొప్రయిటరు, జి. సి. కొండలరావు.

"కాంగ్రెసు అభ్యర్థులతో పోటీ విరమించండి"

గుంటూరు కాంగ్రెసు వాదులకు రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి హెచ్చరిక

విజయవాడ, ఆగస్టు 10—గుంటూరు మునిసిపల్ ఎన్నికలకు అధికార రీత్యా నిలబెట్టబడ్డ కాంగ్రెసు అభ్యర్థులతో పోటీ చెయ్యదలచుకున్న కాంగ్రెసు అభ్యర్థులందరికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు తమ పోటీని వెంటనే ఉపసంహరించుకోవలసిందిగా హెచ్చరిక చేశారు

కాంగ్రెసువాదులందరు ఉపద్రవకరమైన ప్రస్తుత పరిస్థితులను గమనించి కాంగ్రెసు ఆదేశాన్ని శిరసావహించి, విద్రోహ శక్తులను అరికట్టటంలో సమైక్యం కావలసిందిగా ఉద్బోధిస్తూ అధికార రీత్యా నిలబెట్టబడ్డ కాంగ్రెసు అభ్యర్థులతో పోటీని ఉపసంహరించుకోవలసిందిగా ఆయన కోరారు.

విజయవాడలో ఫ్లయింగ్ క్లబ్

త్వరలోనే స్థాపన కాగలదట

విజయవాడ, ఆగస్టు 10—విజయవాడలో త్వరలో ఫ్లయింగ్ క్లబ్ స్థాపింపబడుతుందని తెలుస్తున్నది.

క్లబ్ వ్యవస్థాపకుల సమావేశం నేటి ఉదయం జరిగింది. క్లబ్ రిజిష్ట్రేషన్, నియమావళి, క్లబ్‌లో జరగవలసిన కార్యక్రమాలు మున్నగు విషయాలు చర్చించబడినవి.

సెప్టెంబర్ నెలాఖరులోగా క్లబ్‌ను రిజిష్టర్ చెయ్యడానికి వర్షాకాలం దాటిపోగానే పని ప్రారంభించడానికి నిర్ణయం చేశారు.

ఢిల్లీకి బొంబాయి ప్రధాని పయనం

బొంబాయి, ఆగస్టు 11—బొంబాయి ప్రధాని శ్రీ బి. జి. ఖేర్ రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనే నిమిత్తం నేడు విమానంలో ఢిల్లీకి బయలుదేరివెళ్లారు.

ఆంధ్రపత్రిక

1949 ఆగస్టు 12, శుక్రవారం

లిపి సంస్కరణ

నాగరి జాతీయలిపి కాదగునన్న వాదాన్ని భారత రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో నిన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సమర్థించాడట

ఈ మధ్యనే మేము పేర్కొన్నట్టు, జాతీయభాషకు లిపి కావలసింది నాగరియే

నాగరితోపాటు ఉర్దూ లిపినికూడా వినియోగించడానికి అవకాశమివ్వడం ఎంతమాత్రం తగదుకూడా.

ఉర్దూలిపి కంటికి ఇంపుగా వుండదు "అందరికీ ఒక దారి, ఉలిపికట్టె దొక దారి" అన్నట్టు అది కుడినుంచి ఎడమకు నడుస్తుంది అన్నింటిలో తక్కిన లిపులకంటె హీనపక్షం రెట్టింపు స్థలాన్ని అది ఆక్రమిస్తుంది. వీటన్నింటిసీ మించి, జాతీయభాషకే నాగరిలిపితోపాటు మరొక లిపిని కూడా వినియోగించవిస్తే, ఏ ప్రాంతీయభాష తన లిపిని సంస్కరించడానికి సమ్మతించబోదు

లిపి సంస్కరణ మనకు తక్షణావశ్యకత. గంటం చేతబట్టి, తాటాకులపై తీరుబాటుగాను, తీరుగాను అక్షరాలను వ్రాసే రోజులలో లిపి ఏదైనా చెల్లిపోయింది; లిపులు ఎన్నైనా చెల్లిపోయింది.

కాని, ఇవి టైప్‌రైటర్ రోజులు; టెలిప్రింటర్ రోజులు; లైనోటైప్, మోనోటైప్ రోజులు. సులభంగానేమి, శీఘ్రంగానేమి వ్రాయదగు లిపి ఈకాలానికి కావాలి. దేశం మొత్తానికి ఒకే లిపి కావాలికూడా.

యూరపియన్ భాషల సంఖ్య బహుళం. కాని స్వల్ప విభేదాలతో అవి ఏకలిపిని—లాటిన్ లిపిని—వినియోగిస్తున్నాయి. ఇదేవిధంగా మనకుకూడా ఏకలిపి కావాలి. మన విషయంలో ప్రాంతీయ విభేదాలు రానవసరంలేదుకూడా. తెలుగు, తమిళం, కన్నడం, మళయాళ భాషలు నాగరిలిపికి సమ్మతిస్తే, తక్కినవి కొద్దిపాటి సంస్కరణకు ఆమోదిస్తే, దేశం మొత్తానికి ఏకలిపి ఏర్పడినట్టే.

అన్ని భాషలకు నాగరలిపిని వినియోగించుకొనడమే కాక, ఆ లిపిని సంస్కరించడం కూడా ముఖ్యావసరమే. అక్షరాల సంఖ్యను వీలైనంత మేరకు కుదించాలి. ద్విత్వాక్షరాలతో అవసరాన్ని తగ్గించుకోవాలి. లేకపోతే, టైప్‌రైటర్ల విషయంలోను, టెలిగ్రాముల విషయంలోను కొన్ని చిక్కులు తప్పవు.

కాలంతోపాటు భాషేకాక, లిపి కూడా అభివృద్ధిచెంది తీరాలి. ఈ కాలానికి కావలసింది లిపిని సంక్షిప్తపరచుకొనడం. ఈ సంస్కరణను ఎంత త్వరలో సాధిస్తే అంత మేలు.

రాజ్యాంగపరిషత్తు

పౌరస్వత్వాల క్లాజుపై గురువారంనాటి చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 11—పౌరస్వత్వానికి సంబంధించిన మూసా సూత్రాలపై భారతరాజ్యాంగ పరిషత్తు నేడు తిరిగి చర్చను కొనసాగించింది.

ఈ సూత్రానికి ప్రతిపాదించబడిన సవరణలను గురించి ప్రారంభంలో అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇలా అన్నాడు:

ఈ సూత్రానికి సంబంధించని ఇతర విషయాలను గురించి కొందరు సభ్యులు సవరణలను ప్రతిపాదించడం నాకు ఆశ్చర్యం కలిగించింది. మాటవరుసకు వివాహానంతరం స్త్రీలకు పుండగల ప్రతిపత్తిని గురించి ఒక సవరణ ప్రతిపాదించబడింది. నూతన రాజ్యాంగవిధానం అమలులోకి వచ్చే నాటికి భారతపౌరులుగా వుండగల యోగ్యతలను గురించి మాత్రమే సభ్యులు పరిశీలన జరపాలి. ఈదృష్టితో సాగిస్తే చర్చను చాలవరకు తగ్గించవచ్చు.

డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సూత్రానికి మారుగా డాక్టర్ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ కొన్ని సవరణలను ప్రతిపాదిస్తూ ఇలాఅన్నాడు:

డాక్టర్ అంబేడ్కర్ సూత్రాలవల్ల భారత పౌరస్వత్వం చాలా చౌక అయిపోతుంది.—విజ్ఞానికి ప్రపంచం మొత్తంమీద ఇంత చౌకగా మరే దేశంలోను పౌరస్వత్వం లభించదు ఈ సూత్రాలలోని ఒక పరిక్లాజుప్రకారం ఇండియాలో జన్మించిన వారందరికి భారత పౌరస్వత్వం లభిస్తుంది. వరాయి దేశస్థులైన దంపతులు ఎక్కడికో ప్రయాణమై పట్టా, మార్గమధ్యంలో రెండు గంటలపాటు ఏ బొంబాయి వద్దనో దిగినప్పుడు కనుక, ఆమె ప్రసవిస్తే—అపుట్టిన పిల్లవాడికి భారత పౌరస్వత్వం ఇట్టే వచ్చేస్తుందండి; ఆ బిడ్డ తలిదండ్రులు భారతీయులు కాకపోయినా సరే;

"అయిదు సంవత్సరాలపాటు ఇండియాలో నివసించినవారందరికి భారత పౌరస్వత్వం లభిస్తుందని మరొకక్లాజు నిర్దేశిస్తున్నది. అమెరికాలో పరిస్థితి చూడండి. 25 సంవత్సరాలనుంచీ అక్కడ నివసిస్తున్న భారతీయులకు ఇంతవరకు పౌరస్వత్వం లభించడంలేదు. దక్షిణాఫ్రికాలో, మలయాలో, బర్మాలో, ఇతర దేశాలలో మనకు జరిగిన మర్యాదను చూస్తూనే వున్నాము.

భారతీయులైన తలిదండ్రులకు జన్మించిన బిడ్డలందరికీ భారత పౌరస్వత్వం వుండేటట్టు చెయ్యాలి. ఇతరదేశాలలో ఎక్కడా పౌరస్వత్వం లేని హిందూ, శిక్కులందరికీ భారత పౌరస్వత్వం వుండేటట్టు చెయ్యాలి.

"పౌరస్వత్వ సూత్రాలపై పరిషత్తు చర్చ జరపడం ఇది మూడవసారి. ప్రథమ పర్యాయం ఈ సూత్రాలే మిక్కిలి అసంతృప్తికరంగా వున్నవని అధ్యక్షుడే వక్కాణించారు.

"అప్పుడు, దీనిని పరిశీలించవలసిందిగా కొంతమంది న్యాయవాదులను కోరారు. వారు చేసిన నిర్ణయాల ప్రకారం, ఇప్పుడు ఇండియాలో వున్నవారందరికీ భారత పౌరస్వత్వం లభించడానికి వీలుండదు. అందువల్ల, దీనిని మార్చవలసిందే.

'ఇది కేవలం రాజకీయమైన ఏర్పాటు మాత్రమేనని, తర్వాత పార్లమెంట్ దీనిని సవరించుకో వచ్చునని డాక్టర్ అంబేడ్కర్ చెబుతున్నాడు. కాని, రాజ్యాంగ పరిషత్తు తీసికొగల అవివేక చర్యలను తర్వాత సవరించడం కష్ట సాధ్యమైనపని."

పౌరస్వత్వ సూత్రానికి మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ 11 సవరణలను ప్రతిపాదించాడు.

శ్రీ టి టి కృష్ణమాచారి ప్రతిపాదించిన సవరణను శ్రీ కపూర్ ప్రతిఘటించాడు. శ్రీ జస్పత్ రాయ్ కపూర్ మూడు సవరణలను ప్రతిపాదించాడు: ఆసలు సూత్రాలలో కల లోపాలను సవరించడానికే ఇవి వుద్దిష్టమైనాయని ఆయన అన్నాడు

1948 వ సంవత్సరం జులై 19 వ తేదీ వెనుక పాకిస్థాన్ నుండి తిరిగి ఇండియాకు వచ్చిన శరణార్థులు, భారతదేశంలో వుండిపోదామన్న తమ ఆకాంక్షను రుజువు చేసుకొంటే తప్ప, వారికి భారత పౌరస్వత్వం యివ్వకూడదని ప్రొఫెసర్ షా ప్రతిపాదించాడు.

నూతన సూత్రావళిని రూపొందించినందుకు ప్రొఫెసర్ షా రాజ్యాంగ రచనా సంఘానికి ధన్యవాదాలర్పిస్తూ, అది గులాబి పువ్వుగుచ్చమైనా, దానిలో ముళ్ళు కూడావున్నవని అన్నాడు ఆయన ఇంకా కిందివిధంగా అన్నాడు:

"భారత పౌరస్వత్వం జన్మహక్కు వంటిదే అయినా, అది ఎవరికి వడితే వారికి చౌకగా లభించేది కాకూడదు భారత పౌరస్వత్వం పొందదలచుకుంటే, ఏదో మహద్భాగ్యంగా ఎరిగి ఉండదలచా అన్నమాట.

"ఇండియానుంచి వలసవెళ్ళిన ముస్లిములు, పాకిస్థాన్ నుంచి తిరిగి ఇండియాకు కొందరు వలసవస్తారు ఇండియాలో స్థిరపడి ఎట్టానే ఆకాంక్ష కలవున్నట్టు లిఖితపూర్వకమైన సాక్ష్యాధారం చూపించాలని వారినుంచి కోరడం అవసరం. పాకిస్థాను ఇండియాలో పౌరులకు అందా అప్పుడు తిగిన నిబంధనచేసినప్పుడుంది.

ఎండిట్ ఠాకూరుదాస్ భార్గవ, మిర్ సిద్దాఫ్ చటుటుజ్ నావాలు ప్రసంగించిన పిమ్మట సమావేశం వాయిదాపడింది.

ఇండియాలో అమెరికా రాయబారి

త్వరలో స్వదేశానికి పయనం

న్యూఢిల్లీ, ఆగస్టు 9—అమెరికా ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడంకోసం ఇండియాలో అమెరికా రాయబారి మిస్టర్ లాయ్ హెండర్సన్ త్వరలో వాషింగ్టన్‌కు తిరిగి వెళ్ళగలడని తెలుస్తున్నది పండిట్ నెహ్రూ కంటె ఈయన ముందుగానే అమెరికాకు వెళ్ళగలడని. గత కొలది మాసాలుగా ఇండియా, అమెరికాల మధ్య సంప్రదింపులు జరుగుతున్న ముఖ్య సమస్యలను గురించి సంప్రదించడంకోసమే ఈయన ఇప్పుడు అమెరికాకు వెడుతున్నట్టు తెలుస్తున్నది. ఇండియా, అమెరికా వాణిజ్య సంధితో సహా అనేక సమస్యలవిషయమై సంప్రదింపులలో పాల్గొనడం కోసం 20 మంది అమెరికన్ నిపుణులు ఇక్కడికి వచ్చారు.

సింగపూర్, ఆగస్టు 10—గాంధీజీ ప్రబోధించిన స్వాతంత్ర్యాన్ని, సౌజన్యాన్ని, ఆత్మగౌరవాన్ని పెంపొందించు కోడానికి మలయాలోని కార్మికవర్గానికి మహత్తరమైన అవకాశం కలదని ఇండియన్ ప్రతినిధి రవి అన్నాడు.

మలయాలోకంటె ఇండియన్లు మైనారిటీ వర్గంలో వున్నప్పటికీ, మలయా అభివృద్ధికి ఇండియనులు ప్రముఖ పాత్రవహించగలందని ఒక ఇంటర్వ్యూలో రవి అన్నాడు.

ఆర్థికసంఘం సూచనలు

వాటిపై చర్య తీసికోడానికి ప్రెసిడెంట్‌కు అధికారం

261 వ సూత్రానికి రాజ్యాంగపరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 10—ఆర్థిక సంఘ నియామకానికి సంబంధించిన 260 వ సూత్రాన్ని ఆమోదించిన పిమ్మట భారత రాజ్యాంగ పరిషత్తు నేడు 261 వ సూత్రంపై చర్చ ప్రారంభించింది.

ఆర్థిక సంఘం చేసిన సిఫారసు లన్నిటిపై వాటిపై తీసికో తగు చర్యలను గురించి, తన సవరణతోపాటు పార్లమెంట్‌లోని రెండు శాసనసభలకు ప్రతిపాదించాలని ఈ సూత్రం నిర్దేశిస్తున్నది.

ఈ సిఫారసులపై తీసికో తగు చర్యలను ప్రెసిడెంట్ కాని, ఆతని మంత్రివర్గం కాని కాకుండా పార్లమెంట్ నిర్ణయించాలని కోరుతూ శ్రీ హెచ్. వి. కామత్ ఒక సవరణ ప్రతిపాదించాడు.

ఆర్థిక సంఘం సిఫారసులపై చర్య తీసికొనే అధికారం ఒక్క కింది శాసనసభకు మాత్రమే వుండాలని కోరుతూ ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా ఒక సవరణ ప్రతిపాదించాడు, రాజ్యాంగ విధానంలో ని ఆసలు రాజా ప్రజాస్వామ్యములన్నీ పేరింపివెయ్యగలదని ఆయన అన్నాడు.

పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ సవరణ తాత్పర్యాన్ని బలపరిచాడు ప్రొఫెసర్ కె టి షా కూడా సవరణలను బలపరుస్తూ, ఆర్థిక సంఘ నియామకానికి, దానికిగల అధికారాలకు సంబంధించిన మా తానీ తనకేమాత్రం తృప్తికరంగా లేదని అన్నాడు.

ప్రొఫెసర్ షా అనవసరంగా భయాందోళనలకు గురవుతున్నాడని శ్రీ విశ్వనాథ్‌దాస్ అన్నాడు శ్రీ వి ఎస్. మునావల్లి సవరణలను బలపరిచాడు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ సవరణల తాత్పర్యాన్ని తాను ఆమోదించగలననీ, కాని, ఈ సవరణలను యథాతథంగా ఆమోదించినందువల్ల ప్రయోజనం నెరవేరిందని అన్నాడు

శ్రీ టి టి. కృష్ణమాచారి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంఘం కేవలం పరిమిత లక్ష్యంతో ఏర్పడనున్నది. దీనిని మించి జరిగే సిఫారసు పనులకు అవకాశం లేదు. ఈ సంఘం నియామకం రాష్ట్రాలకు జరగదని ఆయన అన్నాడు. ఆయన వ్యవధానికి మాత్రమే రాజ్యాంగ విధానంలో 260 వ సూత్రం పొందుపరచబడిందని, వివిధ రాష్ట్రాలకు ఎంతెంత మొత్తాన్ని కేటాయించాలనే విషయమై తీర్పుచెప్పే అధికారం పార్లమెంటుకే అప్పగించి నప్పుడు, ఇక ఆర్థిక సంఘాన్ని నియమించడమే అనవసరమని వక్కాణించాడు.

శ్రీ బ్రజేశ్వరప్రసాద్ కూడా సవరణలను ప్రతిఘటించాడు

డాక్టర్ అంబేద్కర్ సమాధానంచెబుతూ, ఇలా అన్నాడు:

"ఆసలు సూత్రాలు సభ్యులు ఆపార్థం చేసికొన్నందువలనే ఈ సవరణలు ప్రతిపాదించబడినాయి ఆదాయపుపన్ను విషయంలో, ఆర్థిక సంఘం సిఫారసులపై రాష్ట్రాలకు ఎంతెంత మొత్తాన్ని కేటాయించాలనే విషయం ఆపరకే నిర్ణయించబడింది.

అందువల్ల, ఆదాయపుపన్ను పంపకం విషయంలో అధికారాన్ని పార్లమెంటుకు అప్పగించే ఆవసక్తి ఇప్పుడు లేనేలేదు

ఇక, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీల వల్ల రాగల ఆదాయాన్ని పంపకంచేసే విషయమై పార్లమెంటు శాసన నిర్మాణం చేస్తుంది. ప్రెసిడెంటుకు ఈ విషయంలో ఎలాగూ అధికారంలేదు అందువల్ల ఈ సవరణలు అనవసరం.

పరిషత్తు సవరణలను ఓడించి, ఆసలు క్లాజును ఆమోదించింది

పూర్వం బ్రిటిష్ ప్రభుత్వం కింద పనిచేసిన వారి పింఛనులకు సంబంధించిన 261 వ సూత్రాన్ని పరిషత్తు ఆమోదించింది. ఈ సూత్రానికి ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా ప్రతిపాదించిన సవరణ నిరాకరించబడింది

అప్పు తీసికోడానికి అధికారాలు

పార్లమెంట్ నిర్ధారించగల మేరకు ఋణంచేసే అధికారం యూనియన్ కార్యవర్గానికి వుండగలదని నిర్ధారించే 268 వ క్లాజుపై అనంతరం పరిషత్తు చర్చ ప్రారంభించింది శ్రీ అనంతశయనం అయ్యంగార్, శ్రీ హెచ్. వి కామత్, ప్రొఫెసర్ కె టి షా ప్రసంగించారు. డాక్టర్ అంబేద్కర్ సమాధానమిచ్చినమీదట పరిషత్తు క్లాజును ఆమోదించింది

రాష్ట్ర సంస్థానాలకు ఋణం చేసే అధికారం వుండాలనే 269 వ క్లాజును కూడా పరిషత్తు ఆమోదించింది.

కుటీర పరిశ్రమలలో పనిచేసే కళావేత్తలకు ధన సహాయం

హైదరాబాద్, ఆగస్టు 10—నిజాం సంస్థానంలోని కుటీర పారిశ్రామిక కేంద్రాలలో పనిచేస్తున్న కళాప్రవీణులతో అవసరమైన వారికి, యోగ్యత కలిగివున్నవారికి ధన సహాయం చేసేందుకై 28 వేలరూపాయలను నిజాం ప్రభుత్వం కేటాయించింది

శాశ్వతపెట్టె అప్పు చేసుకోడానికి తగిన స్థిరదరాస్తులేని కళాస్రష్టలకే ఈ సహాయం చేయబడుతుందని, ఒక్కొక్కరికి 700 రూపాయలకు మించి యివ్వబడదని కూడా ఈ సందర్భంలో వెలువడిన ప్రకటనలో వివరించబడింది

తిరుపతి, ఆగస్టు 10—మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖామంత్రి శ్రీ టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్ మూలతప్పు (ఎం ఎస్ ఎ)తో కలిసి విన్నచాలు వచ్చారు

మంత్రి శ్రీ వెంకటేశ్వర ఆలయాన్ని చూచారు కళాశాల కనిపించారు ఆయన కొన్ని సూచనలు చేశారు

తిరుమలలో దంతులపై యాత్రికుల నుంచి పెదిపోయేటప్పుడు హిందూ పవిత్రత వాడిని తప్పించుకోనుంచిన క్రమంగా తెలియజేశారు మంచిదని శ్రీమతి కుట్టిమాలమ్మ సూచించారు

"మా సిఫార్సులు అమలు జరిగితే అయిదేళ్ల లోపల 20 కోట్లు అదనపు ఆదాయం"

—సర్ కృష్ణమాచారి వివరణ

(మన విలేకరి)

న్యూఢిల్లీ ఆగస్టు 10—శ్రీ వి టి కృష్ణమాచారిగారు నిన్న ఒక విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, పరిపాలనా సంబంధమైన చిక్కులుండడంవల్ల కొచ్చిన్ తిరువాన్కూర్ సంస్థానంలో, ఫెడరల్ ఆదాయాల సంఘటీకరణ తాము సూచించిన క్రొత్త కార్యక్రమం మొదట్లో అనుకున్నదానికంటె ఆలస్యంగా అమలు జరుగవచ్చునని సూచించారు.

తమ నివేదిక ఆమోదించబడి అందులో చేయబడ్డ సూచనలన్నీ పూర్తిగా అమలు జరిగిననాడు ఇండియాను ఆర్థికంగా సమైక్యపరిచే కార్యక్రమం ఏప్రిల్ 1 వ తేదీకి పూర్తి అవుతుందని ఆయన సగర్వంగా అన్నారు

కొన్ని కారణాలచేత ఈ క్రొత్త ఆర్థిక ప్రణాళికలో కాశ్మీర్‌ను చేర్చకుండా వదిలివేశామని, హైదరాబాదు సంస్థానానికి ప్రత్యేకంగా మరొక నివేదికను తయారు చేస్తున్నామని ఆయన అన్నారు

సంస్థానాలకు సంబంధించినంతవరకు ఫెడరల్ ఆదాయాలను గురించి పరిశీలన జరుగగా, ఈ క్రొత్త ప్రతిపాదనలవల్ల సంస్థానాల ఆదాయాలలో ఎట్టిమార్పులు రాగలవో సంస్థానాలు ఎదిరించగలవని తెలుస్తున్నది

ఈ సంగతిని గురించి కొంత స్థూలంగా చెప్పాలంటే ఈ కార్యక్రమం అమలు జరిగిన అయిదారు సంవత్సరాల తరువాత ఫెడరల్ యూనియన్ ఆదాయంనమ్ము రాబడిలో అరవవంతుకు పైగా సంస్థానాలనుంచే రాగలదని శ్రీ కృష్ణమాచారిగారు వివరించారు

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఈ కార్యక్రమం అమలు జరిగిన తరువాత అయిదారేళ్ళలో ఒక్క సంస్థానాలనుంచే కేంద్ర ప్రభుత్వానికి దాదాపు 20 కోట్ల రూపాయల రాగలదు అప్పటికి సంస్థానాలన్నింటిలో ఆదాయంపన్ను పూర్తి రేటుపై వసూలు చేయబడుతుంది

ఈ ప్రణాళికవల్ల ఫెడరల్ ఆదాయంలో ఎంత లాభం వస్తుందో ఇప్పుడే చెప్పడం కష్టం కాని, ఫెడరల్ ప్రభుత్వానికి క్రిందిలాభాలు వుండగలవని చెప్పవచ్చు.

(1) ఫెడరల్ ప్రభుత్వానికి 7000 మైళ్ళ రైల్వేలు కలిసివస్తాయి వీటివల్ల అయా సంస్థానాలకు మంచి ఆదాయమే వస్తున్నది

(2) ఇదివరలో సముద్రతీరానవున్న కొన్ని సంస్థానాలకు కస్టమ్సువల్ల కొంతఆదాయం వస్తూవుండేది ఇప్పుడు అది అంతా కేంద్రప్రభుత్వానికే వస్తుంది

(3) సెంట్రల్ ఎక్సైజు

ఇది ఇలావుండగా, ఇప్పుడు సంస్థానాల ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వం నిర్ధారించి చెల్లిస్తున్న ధీరాలకు ఇకనుంచి కేంద్రప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది.

మొదటి సంవత్సరం, బహుశా రెండు, మూడు, నాలుగు సంవత్సరాలవరకు, కేంద్ర ప్రభుత్వం ఆదాయం అంత హెచ్చుగా వుండకపోవచ్చు కాని, ఆ పైసంవత్సరం సంస్థానాల ఆదాయం పన్ను పూర్తిరేటుకొచ్చిన వసూలవుతుంది ఇందువల్ల కేంద్రప్రభుత్వానికి మంచి రాబడి వుండగలదనే నమ్మకం. ఇందువల్ల మొత్తం ఇండియాలో ఆదాయంపన్ను రాబడిలో అరవవంతు రాగలదని అంచనా వేయబడింది తమ కమిటీ నివేదిక ప్రధానాంశాలను వివరిస్తూ శ్రీ కృష్ణమాచారిగారు ఇలా అన్నా.

"దిగువ వివరించిన ప్రధాన సూత్రాలు ప్రాతిపదికగా మేము మా సిఫారసులు చేశాము(1)ఇండియా సంస్థానాలు ఇకనుండి రాష్ట్రాలతో సమానహోదాలో వుంటాయి (2) రాష్ట్రాలలో మాదిరిగా కేంద్ర ప్రభుత్వానికి ఈ సంస్థానాలలో కూడా సంపూర్ణమైన అధికారాలు వుంటాయి.

(3) కేంద్ర ప్రభుత్వ కార్యాలయంవారు రాష్ట్రాలలో పలెనే సంస్థానాలలో కూడా సమానమైన పథులను నిర్వర్తిస్తారు

(4) రాష్ట్రాలలో వివరిస్తున్న ప్రణాళికలనే సంస్థానాల ప్రజలుకూడా ఫెడరల్ ఆదాయాలకు తోడ్పడుతారు.

ఈ సిఫారసులన్నీ అమలు జరిగిననాడు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినంతవరకు రాష్ట్రాలకు సంస్థానాలకు మధ్య తేడా ఏమీవుండదు.

ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నమై పోకుండా వుండడం కోసం ఈ కమిటీ కొన్ని తాత్కాలిక చర్యలు సిఫారసు చేసింది"

త్రిపుర, మణిపూర్, కూచ్‌బిహార్ వంటి సంస్థానాలలో ఆదాయాన్నికూడా సమ్మేళనం చేసేటప్పుడు ఈ సిద్ధాంతాలే అనుసరించబడతాయి. ఈ కమిటీ సిఫారసుచేసిన సిద్ధాంతాలను ఒక్క సంస్థానం మినహా మిగతా అన్నిసంస్థానాలు, సంస్థానాల సమ్మేళనాలు అంగీకరించినవి. ఆ ఒక్కసంస్థానంపైనం త్వరలో నే తనవైఖరిని మార్చుకోగలదని తాము ఆశిస్తున్నామని శ్రీ కృష్ణమాచారిగారు అన్నారు.

ఈ నివేదికను గురించి ఇండియా ప్రభుత్వం ఇంకా ఎట్టినిర్ణయమూ చెయ్యలేదని, రాష్ట్రాలకు సంబంధించిన ఆర్థికవిషయాలను గురించి ఈ కమిటీ చర్చించలేదని, ఇందుకు చాలాకాలం పట్టగలదు కనుక ఇందుకు సంబంధించిన నివేదిక ఆలస్యంగాగలదని ఆయన సూచించారు.

కొన్ని సంస్థానాల యూనియన్‌కు ఈ క్రొత్త కార్యక్రమంవల్ల అధికనష్టం వాటిల్లగలదు కనుక వాటికి కేంద్రప్రభుత్వం సహాయం చెయ్యాలని ఈ కమిటీ సిఫారసు చేసింది

ఈ కృష్ణ రద్దుకాగానే స్వేచ్ఛావాణిజ్యం పెంపొందగలదని, ఇది దేశశ్రేయస్సుకు విశేషంగా ఉపకరించగలదని శ్రీ కృష్ణమాచారిగారు అన్నారు

కృష్ణమాచారి కమిటీ సిఫారసులవల్ల కలుగగల కొన్ని ప్రయోజనాలు

ఆర్థికంగా అఖండ భారతావని నిర్మాణానికి కృష్ణమాచారి కమిటీ నివేదిక వివరాలనుబట్టి అందినంతవరకు ఆంధ్రపత్రిక విన్నవిస్తూ ప్రకటించింది, మిగత వివరాలను ఇప్పుడు ప్రచురిస్తున్నాము —ఎడిటర్

"కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చి పెట్టడం లేదా కేంద్రప్రభుత్వం ఇచ్చే విరాళాలు వగైరా పొందడంలో సంస్థానాలకు రాష్ట్రాలకు మధ్య భేదం ఏమి వుండదు

కేంద్ర ప్రభుత్వం సహాయంవల్ల సంస్థానాలలో అభివృద్ధి ప్రణాళిక ఎక్కువగాను అమలు జరపడానికి అవకాశాలు వుంటాయి

కేంద్ర ప్రభుత్వం తోడ్పాటుతో సంస్థానాలలో పరిపాలనా సౌష్ఠవం వృద్ధిఅవుతుంది

రాష్ట్రాలలోను సంస్థానాలలోను సమసమానాధికారాలు కలిసి వుండడంవల్ల ఇండియా ప్రభుత్వం పైతం పటిష్ఠంగా తన అధికారాలను అమలు జరుపుకోగలుగుతుంది.

ఇందువల్ల ఆర్థికంగా అఖండ భారతావని నిర్మించడానికి ఆటంకం వుండబోకుండా ఇది దేశశ్రేయస్సుకు విశేషంగా తోడ్పడుతుంది. పైగా దేశమంతటా ఒకేవిధంగా శాసనాలను పద్ధతులను, అమలు జరపవచ్చు ఇందువల్ల వాణిజ్యాభివృద్ధియే కాకుండా పన్నులెగవెయ్యడం వగైరా పెద్ద పెద్ద నేరాలు పూర్తిగా అరికట్టబడుతాయి

అఖిలభారత శ్రేయస్సు దృష్ట్యా ప్రాంతీయమైన, జాతీయమైన, ఆర్థికాభివృద్ధి ప్రణాళికలను అమలు జరుపవచ్చు ఇందుకు సంస్థానాలు పైతం తమ పూర్తి పాత్రను నిర్వర్తించడానికి, అన్ని లాభాలను సమానంగా పొందడానికి అవకాశం వుంటుంది. ఇందువల్ల ఆర్థికంగా ఇండియా ఏకదేశంగా వర్ధిల్లుతుంది దాంతో రాజకీయంగా, రాజ్యాంగరీత్యా ఆర్థికంగా ఏకదేశంగా వరిఢవిల్లగలదు

ఆదాయం పన్నుకు సంబంధించినంత వరకు ఈ కమిటీ సిఫారసులన్ని ఒక ప్రత్యేకానుబంధంగా ప్రచురించబడ్డాయి అందులో అన్ని సంస్థానాలలోను ఆదాయంపన్ను రేట్లను క్రమంగా పెంచాలని సిఫారసు చేయబడింది

కేరళ యూనియన్‌లో ఇప్పటివరకుండి ఉన్న 'అంచెల్' తపాలాపద్ధతిని యథాతథంగా వుంచాలి అవసరమైతే ఇండియా ప్రభుత్వం ఏజన్సీపద్ధతులపై ఈ ఏర్పాటును కొనసాగించవచ్చునని కూడా కృష్ణమాచారి కమిటీ సిఫారసుచేసింది

సంస్థానాలలో ఫెడరల్ ఆదాయాల సమ్మేళనం

(అంతరంగికమైన కస్టమ్సు సుంకాలు ఇందులో చేరలేదు)

(అంకెల వివరాలు లక్షలలో—అంచనాలు)

(1) యూనియన్ పేరు	(2) మొత్తం నష్టం అంటే ఇదివరకు జరిగిన ఫెడరల్ పద్ధతులమీదలబ్ధ నంగా ఫెడరల్ రెవిన్యూ నష్ట వివరాలు.	(3) మొత్తం లాభం అంటే నష్టమైపోయిన ఫెడరల్ ఆదాయంపై అధారపడ్డ ఫెడరల్ ఖర్చులు అన వసరపు మొత్తం	(4) మొదటి అయిదు సంవత్సరాలకు క్రమంగా కేంద్ర ప్రభుత్వంనుండి వచ్చేటట్టు గ్యారంటీగా ముట్టగల వివరం.	(5) గ్యారంటీగా కేంద్ర ప్రభుత్వం 10 వ సంవత్సరంలో ఇవ్వగల వివరం.	(6) పట్టిక అనుగుణ్యంగల వివరణములు
మైసూరు	270	—	271	182	(1), (2)
పాటియాలా తూర్పు పంజాబు సంస్థానాలు	—	36	—	—	(1), (3)
మధ్యభారత్	—	45	—	—	(1), (3)
రాజస్థాన్	—	23	—	—	(1) (3)
వింధ్యప్రదేశ్	—	16	—	—	(1), (3)
సౌరాష్ట్ర	232	—	232	187	(1), (2), (4)
తిరువాన్కూర్ కొచ్చిన్	220	—	239	189	(1), (2)

(1) అన్ని సంస్థానాలలోను రాష్ట్రాల ఆర్థిక నాయకత్వం పూర్తిగా స్వీకరించేసుకోబడుతాయి
(2) "గ్యారంటీ" చేయవలసిన సందర్భాలలో ఎంత చెల్లించాలో ఆ మొత్తాలు లేదా (ఆదాయం పన్ను వగైరా) కేంద్రప్రభుత్వ ఆదాయంలో భాగం, ఏది ఎక్కువయితే అది రాష్ట్రం సమానంగా గ్యారంటీ పొందగలదు
(3) సంస్థానానికి ఎక్కువ లాభకరమైతే, పాటియాలా తూర్పు పంజాబు సంస్థానాల యూనియన్ మినహా ఇతర ప్రాంతాలలో కస్టమ్సు రద్దువేస్తుసందర్భాల వచ్చే నష్టాన్నిబట్టి, కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఏ ఏర్పాటు చెయ్యబడదు
(4) ఇదివరలో సూచించబడిన ఆర్థిక సహాయానికి తోడుగా ఈ అదనపు సహాయం గ్యారంటీగా చేయబడుతుంది.

సైగాన్‌పై వియత్‌మిన్ సైనికుల కాల్పులు

12 గురు పౌరుల మరణం

సైగాన్, ఆగస్టు 10—సైగాన్ శివార్లలో వియత్‌మిన్ బలాలు నిన్న రాత్రి సాగించిన మోర్టార్ కాల్పుల ఫలితంగా ఒక పోలీసు, 12 గురు ప్రజలు మరణించారని, వీరిలో అయిదుగురు పిల్లలుకూడా కలరని తెలుస్తున్నది

వియత్‌మిన్ బలాలు ఫులాన్ ఫారకసులు దగ్గరవున్న తైలపైపకూడా ముట్టడి జరిపిన

వియత్‌నామ్ నేషనల్ అసెంబ్లీ

బావోడై చే సభ్యుల ఎన్నిక

పారిస్, ఆగస్టు 9—కొత్త వియత్‌నామ్ ప్రభుత్వ నాయకుడు వియత్‌నామ్ నేషనల్ అసెంబ్లీని సంస్థాపిస్తున్నట్లు నేడు ప్రచురించబడిన ఒక ఉత్తరువునుబట్టి తెలుస్తున్నది.

ఈ ఉత్తరువు జారీ మొదటి తేదీనే వలాట్‌లో బావోడై చే చెప్పబడినట్టిదే. నేడు బహిరంగం మొదలుపెట్టబడింది.

ఈ అసెంబ్లీకి త్వరలోనే నిర్ణీతబంధ పూర్వకమైన ఎన్నికలద్వారా సభ్యులు ఎన్నుకోబడగలరని ఈ ఉత్తరువులో పేర్కొనబడినప్పటికీ బావోడై స్వయంగా ఇందులోని 45 మంది సభ్యులను, 25 గురు ప్రత్యామ్నాయ సభ్యులను ఎన్నుకొంటాడని తెలుస్తున్నది.

ఫ్రెంచి సేనానితో బ్రిటిష్ సేనాని సమావేశం

సైగాన్, ఆగస్టు 11—హాంగ్‌కాంగ్‌లో తమ సేనానిగా బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన లెఫ్టెనెంట్ జనరల్ సర్ జాన్ హార్డింగ్, నేడు హాంగ్‌కాంగ్‌కు బయలుదేరి వెళుతూ సింగపూరునుంచి ఇక్కడికు వచ్చాడు

దూరప్రాచ్యంలోని ఫ్రెంచి సేనాని జనరల్ బ్లెయిజోట్‌తో సంభాషణలు జరిపి, రేపు హాంగ్‌కాంగ్‌కు బయలుదేరి వెడతాడు.

ఉత్తర చైనాకోస్తాలో పనామా నౌక ముంపు

చైనీస్ నేషనలిస్ట్ యుద్ధనౌక చర్య

లండన్ ఆగస్టు 10—చైనా నేషనలిస్టు ప్రభుత్వానికి చెందిన ఒక యుద్ధనౌక ఉత్తర చైనాకోస్తాలో టిఎనిన్ ప్రాంతంలోని తకు బార్ దగ్గర 7,000 టన్నుల పనామా వాణిజ్య నౌకపై కాల్పులుజరిపి ముంచి వేసినవని ఆ నౌక కెప్టెన్ తెలియజేశాడు

సోమవారంనాటి ఉదయం చైనీస్ ప్రభుత్వ యుద్ధనౌకనుంచి 12 గురు నావికులైన ఆస్కో గులతో తన ఓడ నిలిచింది. ఉత్తర చైనా కోస్తాను వదిలిపోవలసినదిగా ఉత్తరువు చేశారని. అక్కడ మరి నాలుగు నౌకలున్నందున ఏమి జరుగుతుందో చూద్దామని వేచివుండగా ఆ యుద్ధనౌక కాల్పులు జరిపి ముంచివేసిందనీ ఆ తర్వాత అక్కడ మిగిలిన నౌకలు కూడా ఇదేగతి పట్టగలదని హెచ్చరించగా అవి వెళ్ళిపోయినవనీ కూడా ఆ కెప్టెన్ అన్నాడు.

13 విదేశ నౌకల నిర్బంధం

కమ్యూనిస్టు చైనాదేవంపై తమ దాడులు సాగుతున్న సందర్భంలో చైనీస్ నేషనలిస్టు యుద్ధనౌకలు 13 విదేశ వాణిజ్య నౌకలను నిన్న నిర్బంధించినవని చైనా సెంట్రల్ న్యూస్ ఏజన్సీ ప్రకటించింది.

అట్లాంటిక్ రాజ్యాల రక్షణసంధి

త్వరలో పని ప్రారంభానికై వాషింగ్టన్‌లో సమావేశం

వాషింగ్టన్, ఆగస్టు 10—అట్లాంటిక్ ఒడంబడికలోని 12 రాజ్యాల ప్రతినిధులు త్వరలో వాషింగ్టన్‌లో సమావేశం కాగలరని, 20 సంవత్సరాల రక్షణసంధిని అమలుపరచడం సందర్భంగా పని ప్రారంభింపగలరని విదేశాంగ కార్యాలయం వారు ప్రకటించారు.

చెన్నరాష్ట్రంలో పెట్రోలు పరిస్థితి

మద్రాసు, ఆగస్టు 11—1949 సెప్టెంబర్‌తో అంతమయే మూడు మాసాలపాటు ఇంక మిగిలిన రోజులకు అదనంగా వెంటనే పంపించగలని పెట్రోలును సప్లయిచేయవలసిన అగత్యాన్నిగురించి వివరిస్తూ ఇండియా ప్రభుత్వానికి మద్రాసు ప్రభుత్వం ఒక దీర్ఘమైన లేఖను వ్రాసిందని తెలుస్తున్నది

కాబట్టి మున్నగు రకటాలకు పెట్రోలును అదోధికంగా సప్లయి చేయవలసిందిగా కోరుతూ ప్రభుత్వానికి విశేషంగా దరఖాస్తులు వస్తున్నవట.

తూర్పు ఆఫ్రికాకు ప్రత్యేక నౌకాదళం

ఏర్పాటు చెయ్యాలని బ్రిటిష్ రక్షణ శాఖాధికారుల నిర్ణయం

నైరోబీ, ఆగస్టు 10—

తూర్పు ఆఫ్రికా నౌకాదళాన్ని ఏర్పాటుచెయ్యడానికి బ్రిటిష్‌రక్షణ శాఖాధికారులు నిశ్చయించారని నేడిక్కడ ప్రకటించబడింది.

తూర్పు ఆఫ్రికా హైకమిషన్ సభ్యులు గతవారంలో జరిపిన చర్చలఫలితంగా పై నిర్ణయం జరిగింది

తూర్పు ఆఫ్రికా నౌకాదళాన్ని ఏర్పాటు చెయ్యాలని ముందునెలలో నైరోబీ అసెంబ్లీలో ఒకబిల్లు ప్రతిపాదించబడగలదు.

తూర్పుఆఫ్రికా నౌకాదళానికి ఏమి నౌకలు కావాలో ఈసింటివిషయాలు వచ్చే సెప్టెంబరులో వైస్ అడ్మిరల్ సర్ చార్లెస్‌వుడ్‌హౌస్ స్థానిక నాయకులతో చర్చించగలరు

పసిఫిక్ కూటమి నిర్మాణం

వాషింగ్‌టన్‌లోని వివిధ దేశాల రాయబారులతో ఫిలిప్పీన్స్ అధ్యక్షుని సంప్రతింపులు

వాషింగ్టన్, ఆగస్టు 10—

కమ్యూనిజం విరోధానికి పసిఫిక్‌రాజ్యాల కూటమిని సంస్థాపించవలసిన అవకాశాల పరిశీలనకై వాషింగ్టన్‌లోని పసిఫిక్‌రాజ్యాల ప్రతినిధులను ఫిలిప్పీన్సు రాయబార కార్యాలయానికి నేటి మధ్యాహ్నం రావలసినదిగా తాను ఆహ్వానించానని ప్రెసిడెంట్ క్వీరినో నేడు అమెరికా యునైటెడ్ ప్రెస్ విలేకరికి వెల్లడించాడు.

పసిఫిక్ రాజ్యాలకు దేనినుంచి ప్రమాదం ఏర్పడ్డదో వివరించమని పత్రికా ప్రతినిధులు కోరగా తమ స్వాతంత్ర్యానికి భంగకరం కావగు నియంతృత్వ విధానాన్నే ప్రమాదంగా భావించవచ్చునన్నాడు.

చైనాపై యునైటెడ్ స్టేట్సు వైట్‌పేపర్ వెలువడిన పిమ్మట నేషనలిస్టు చైనాను యూనియన్‌లో చేర్చుకొనడం విషయంలో తాను అంత ఉత్సాహం చూపడం లేదని వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ నేషనలిస్టు చైనాను యూనియన్‌నుంచి తప్పించే ఉద్దేశం లేదని, కమ్యూనిజం ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ఏ పసిఫిక్ రాజ్యాన్నైనా యూనియన్‌లో చేర్చుకోడమే తన అభిమతమని ప్రెసిడెంట్ క్వీరినో అన్నాడు.

ముఖ్యంగా పసిఫిక్ రాజ్యాలమధ్య సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ సమస్యలపరంగా సామరస్య సహకారాలు పెంపొందించడమే యూనియన్ లక్ష్యమన్నాడు.

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూతో సంప్రతింపులకు జనరల్ కార్లోస్ రోములోను పంపనున్నారా అన్న ప్రశ్నకు లేదని జవాబుచెప్పాడు

రోములో మిత్రరాజ్యసమితి కార్యాలయంలోనే ఇతర రాజ్యాల ప్రతినిధులను కలుసుకుంటాడని, కొన్నిరాజ్యాలు ఇదివరకే యూనియన్‌లో సభ్యత్వంపట్ల ఉత్సాహాన్ని ప్రదర్శించినవనిచెప్పి, అలా సుముఖత్వం వెలిబుచ్చిన రాజ్యాలలో ఇండొనీసియా ముఖ్యమైనదని అన్నాడు

మలయానుకూడా చేర్చుకొననున్నారా అని ప్రశ్నించగా ఆయన బదులన్నాడు.

పసిఫిక్‌రాజ్యాలకు మార్షల్ ప్రణాళిక

మరొకప్రశ్నకు సమాధానం చెబుతూ అమెరికన్ ప్రజలు తమదృష్టిని ప్రాచ్యదేశాలపైకి మళ్ళించవలసిన సమయం ఆసన్నమయిందన్నాడు.

మార్షల్ ప్రణాళికను పసిఫిక్ దేశాలకు కూడా వర్తింపజేయాలని అన్నాడు.

పరస్పర సంరక్షణ, సహకారంకోసం పసిఫిక్ ప్రాంతీయదేశాలు ఒక యూనియన్‌గా ఏర్పడటం అత్యవసరమని, దీనికి నేషనలిస్టు చైనా, ఇండియా, బర్మా, ఇండోచైనా, ఆస్ట్రేలియా, ఇండొనీషియా, కొరియాలు సభ్యత్వం కలిగివుండాలని పేర్కొన్నాడు

ఈ విషయమై ఏ దేశానికి అధికారికంగా ఫిలిప్పీన్ ఆహ్వానం పంపలేదని, త్వరలో ఆహ్వానాలు పంపగలమని ప్రెసిడెంట్ క్వీరినో వివరించాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ తాను ఎప్పుడు సమష్టి ప్రకటన చేస్తారని ప్రశ్నించగా అది ప్రెసిడెంట్ ట్రూమన్ నిర్ణయంపై ఆధారపడివుండగలదని అన్నాడు.

"ముందు మన సమస్యలను చక్కదిద్దుకుంటేనే, పిమ్మట పసిఫిక్ కూటమి మాట"

—బర్మీస్ విదేశాంగమంత్రి

లండన్, ఆగస్టు 10—

కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ఆసియా రాజ్యాలు తక్షణమే ఒక రక్షణకూటమిని ఏర్పాటు చేసుకోవడం ఇంతలో సంభవంకాదనే తాను విశ్వసిస్తున్నానని బర్మీస్‌విదేశాంగమంత్రియు మాంగ్ నేటి రాత్రి లండన్‌లో ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో జరిపిన ఇంటర్వ్యూ సందర్భాన పేర్కొన్నాడు.

బర్మాలో శాంతి భద్రతల పునస్థాపనకు తోడ్పడవలెనని కామన్వెల్తు రాజ్యాలు ఋణసహాయం చెయ్యాలనే రంగూన్‌లోని ఆ రాజ్యాల ప్రతినిధుల సిఫారసు చేరకన్నాడు.

ఋణం మొత్తాన్ని ప్రస్తుతం వెల్లడించడానికి వీలులేదనీ, తన అవసరాలనుబట్టి బర్మా ప్రభుత్వం ఈ ఋణ సహాయాన్ని వినియోగించుకొంటూ వుండగలదని ఆయన అన్నాడు.

తాను ఆంగ్లో-బర్మా ఒడంబడిక వరంగా ఇంకా పరిష్కారం కావలసివున్న సమస్యలను గురించి బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చించడం కోసమే లండన్ వచ్చాననీ, ఏ ఒడంబడికపైన సంతకాలకు రాలేదనీ అన్నాడు

దూరప్రాచ్యంలో కమ్యూనిస్టులకు వ్యతిరేకముగా ప్రతిపాదించబడగల ఏ ఒడంబడికలో నైనా ఇండియా, పాకిస్తాన్, సింహళం, మలయా, బర్మాలు చేరే యోచన ఏదీలేదనీ, ఈ రాజ్యాలు కనీసం ఒక సంవత్సరం వరకు ఈ విషయాన్ని తీవ్రంగా ఆలోచించవనే తాను నమ్ముతున్నాననీ చెప్పి యు మాంగ్ ఇంకా ఈ విధంగా అన్నాడు

"ముందు స్వవిషయాలు, సమస్యలు తేలే వరకు కమ్యూనిస్టులను గురించి శాశ్వతయుత నిశ్చయంలేదనే నేను తలపోస్తున్నాను. మలయాలో పరిస్థితిని బ్రిటిష్ ప్రభుత్వం తన అదుపులోకి తెచ్చింది

"చైనాలో సంక్షోభం ఇంకా ఒక కొలిక్కి రానే లేదు.

"ఆగ్నేయ ఆసియా ఒడంబడికను ప్రతిపాదిస్తున్న ఫిలిప్పీన్సు ప్రభుత్వంగాని, కోమిన్‌టాంగ్ ప్రభుత్వంగాని ఇంతవరకు దానిలో చేరవలసినదిగా మమ్మల్ని కోరలేదు.

"ఆసియాలో కమ్యూనిజానికి ప్రాబల్యం లేదనే చెప్పవచ్చు. బర్మాలో కమ్యూనిజానికి గల స్వల్ప ప్రాబల్యం క్షీణిస్తున్నది

"ఇండియా,పాకిస్తాన్‌లు తమ తగవులు తీర్చుకొనడంలోనే నిమగ్నమైవున్నవి. పాకిస్తాన్ కమ్యూనిజంవైపు మొగ్గదు ఇండియాలో కమ్యూనిస్టువర్గాలు వున్నప్పటికీ, అవి ప్రబల శక్తిని పొందే మార్గగామిలేదు ఇక సింహళం ఈ భయమేలేదు"

బర్మా విదేశాంగ విధానాన్ని వివరిస్తూ "బర్మా ఈనాడు పూర్తిగా సర్వ స్వతంత్ర రాజ్యంగాని పూర్తిగా ప్రపంచంలోని ఏ రాజ్యంతోను సంబంధించేవిధంగాగాని వ్యవహరించడం లేదనీ సార్వభౌమరాజ్యాలతోను మైత్రి నెరపవలెనే తమ విధానమనీ మాంగ్ అన్నాడు.

దేశపరిపాలనలో ఇతరుల జోక్యం పెట్టుకొనజాలక, తాము పోరాడకతీరదనీ, బర్మాకు సైన్య యంత్రాలు ఓడలు, విమానాలు కావలెననీ కూడా మాంగ్ అన్నాడు.

విదేశాలకు అమెరికా సైనిక సహాయం

సాక్ష్యానికై మెకార్థర్‌ను రప్పించాలని సెనేటర్ల కోరిక

వాషింగ్టన్, ఆగస్టు 10—

విదేశాలకు అమెరికా సైనికసహాయం ప్రణాళిక సందర్భంగా సంప్రతింపులు జరపడానికై జపాన్‌నుంచి జనరల్ డగ్లస్ మెకార్థర్‌ను రప్పించ వలసిందని రక్షణ శాఖామంత్రి లూయీ జాన్సన్‌ను నేడు పదిమంది సెనేటర్లు "అత్యవసరంగా కోరారు"

విదేశసైనిక సహాయం ప్రణాళిక ప్రపంచానికంతకు చెందగల సమస్య అనీ, అందుచేత దీనిపై మెకార్థర్ అభిప్రాయాలను, జపాన్ రంగంలో అమెరికా నౌకాదళాధ్యక్షుడు అడ్మిరల్ బాడ్జర్ అభిప్రాయాలను తెలుసుకోవలసి వున్నదని వీరు చెప్పారు.

విదేశసైనిక సహాయం సందర్భంగా వ్యయం చెయ్యబడగల 1 45,00,00,000 డాలర్లలో 17,50,00,000 డాలర్లను కమ్యూనిస్టు చైనాకు ప్రత్యేకించ వలసిందని వద మువ్వురు సెనేటర్లు ఇదివరకే ఒక ప్రతిపాదనచేశారు.

మ్యూనిక్ పోలీసులతో యూదుల పోరాటం

ఉభయ వర్గాలవారికి బలంగా గాయాలు తగిలాయట

మ్యూనిక్, ఆగస్టు 10—

పోలీసులకు, యూదులకు మధ్య నేడిక్కడ బాహాబాహి పోరాటం జరిగిన ఫలితంగా ఉభయ పక్షాలవారికి కూడా గాయాలుతగిలాయి పోలీసుల మోటారు కారులు ధ్వంసం చెయ్యబడ్డాయి

నిన్న "స్యెద్యూచే జీటంగ్" పత్రికలో ప్రచురించబడిన ప్రకటన పట 1000 మంది యూదీయులు అసమ్మతి ప్రదర్శన జరపగా, పోలీసువారు ఆటంక పరచినప్పుడు పోరాటం జరిగింది

యూదీయులు అమెరికాకు వెళ్ళిపోవలసిందనీ జర్మనీలో వారు వుండరాదనీ "జీటంగ్"పత్రికలో పేర్కొనబడింది. 'రక్తాన్ని పీల్చి బ్రతికే ఈ యూదీయుల వల్ల కలిగినంత బాధ పడ్డాము' అని కూడా ప్రకటించింది.

నేడు యూదీయ సంఘం కార్యవర్గం వారు చేసిన ఒక ప్రకటనలో క్రింది విధంగా పేర్కొనబడింది:

'పోలీసువారు నిర్దాక్షిణ్యంగా, స్ట్రామ్ ట్రూపర్ల పద్ధతులను అనుసరించి యూదీయుల పట్ల ప్రవర్తించారు యూదీయులపై కాల్పులుజరిపి తీవ్రంగా గాయ పరిచారు"

టారిఫ్ నిరోధాల నివారణకై చర్చలు

అన్నేసీ సమావేశంనుంచి క్యూబన్ ప్రతినిధి నిర్గమనం

అన్నేసీ, ఆగస్టు 10—

ఇక్కడ జరుగుతున్న టారిఫ్, వాణిజ్యం సమస్యల సంఘం తృతీయ సమావేశంనుంచి నేడు క్యూబా ప్రతినిధి లేచి వెళ్ళిపోయాడని ప్రకటించబడింది

జీనీవాలో జరిగిన 1947 ఒడంబడికపై సంతకాలు పెట్టిన 23 రాజ్యాలు ఈసమావేశాన్ని జరుపుతున్నాయి

ప్రపంచ వాణిజ్యంలో టారిఫ్ ఆటంకాలను తొలగించడానికి ప్రముఖ వాణిజ్య వేత్తలు ఈ సమావేశాన్ని అతి రహస్యంగా జరుపుతున్నారు

హైటి ప్రభుత్వంతో అమెరికా వాణిజ్యసరళిపై సంప్రదింపులు జరుపుతున్నదని, ఇందువల్ల అమెరికాలో క్యూబా వాణిజ్యానికి ప్రమాదం రాగలదని క్యూబన్ ప్రతినిధి అన్నాడు

అయితే, అన్నేసి సమావేశంనుంచి క్యూబా పూర్తిగా తొలగిపోలేదు … ఇంకా చర్చలు జరగగలవని భావించబడుతున్నది.

అమెరికా బ్యాంకినుంచి స్పెయినుకు అప్పు

నిరాకరించ బడినదట

వాషింగ్టన్, ఆగస్టు 10—

స్పెయిన్‌కు ఎగుమతి దిగుమతి బ్యాంకివారు అప్పు ఇవ్వడానికి నిరాకరించారని నేడు సెనేటు బ్యాంకింగ్ కమిటీ సమావేశంలో బ్యాంకి అధ్యక్షుడు హెర్బర్ట్ గాస్టన్ అన్నాడు

స్పెయినుకు ఈ బ్యాంకి వారు అప్పు ఇవ్వగల అవకాశం వున్నదేమో తెలుసుకోడానికై స్పానిష్ బ్యాంకర్ ఆంద్రీన్ మొరినో కొంతకాలం క్రిమ్మట అమెరికాకు వచ్చి బ్యాంకి అధికారులతో చర్చించాడని కూడా ఇతడన్నాడు.

'ఈ బ్యాంకర్ ఏమేమంటే స్పెయినుకు అప్పు కావాలన్నాడో, వాటినిబట్టి చూస్తే, అప్పు తిరిగి రావడానికి అవకాశాలు చాలా తక్కువ' అని కూడా గాస్టన్ చెప్పాడు.

పసిఫిక్ సంధి ఫ్రాన్సుకు ప్రమాదకరం

కమ్యూనిస్టు పత్రిక "కెసోయిర్" హెచ్చరిక

పారిస్, ఆగస్టు 10—

"పసిఫిక్ ఒడంబడిక ఫ్రాన్సును మహావిపత్కర పరిస్థితులలోనికి ఈడ్వగలదు. ఇండో-చైనాలో ఇప్పుడు జరుగుతున్న యుద్ధం కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా అమెరికా చేస్తున్న యత్నాలకు లోబడి ఫ్రెంచి సేనలు ఎర్ర నదీతీరంలో వలెనే ఇండో-చైనాలోని మెకాంగ్ నదీతీరంలో అగ్రగామిదళాలుగా పోరి నష్టపడ్డం తథ్యం" అని ఫ్రెంచి కమ్యూనిస్టు పత్రిక "కెసోయిర్" వ్రాసింది

ఆసియా రక్షణకుకూడా ఒక పథకం తప్పదు

సెనేట్‌లో ఫిలిప్పీన్స్ అధ్యక్షుని హెచ్చరిక

వాషింగ్టన్, ఆగస్టు 9—

ఏటి పోరాటాలవల్లనైనాగాని ఆసియా కమ్యూనిజానికి బలికాజాలదు, బలి కారాదు అయితే యూరప్‌లో ప్రజాస్వామ్యరక్షణకు దూరదృష్టితోను, తెగువతోను అట్లాంటిక్ ఒడంబడిక ఏవిధంగా రూపొందించబడినదో, అదేవిధంగా ఆసియా రక్షణకు కూడా ఒక విధానాన్ని నిర్ణయించనిపక్షంలో ఆసియా కమ్యూనిజానికి బలి కాక మానదని ప్రెసిడెంట్ క్వీరినో నేడు అమెరికన్ సెనేట్‌లో ప్రసంగించిన సందర్భాన పేర్కొన్నాడు.

స్వతంత్ర ప్రపంచ నిర్మాణ కార్యకారంలో సగంమాత్రమే పూర్తి అయినదని సెనేటును హెచ్చరిస్తూ, ఆసియాలో కొరియా, వియట్‌నామ్ చైనాలకు కమ్యూనిజంనుంచి సంభవించిన ఘోర ప్రమాదాన్ని గుర్తించిన వా రెవరుకూడా విస్మరించగా వుండజాలరన్నాడు.

ప్రెసిడెంట్ క్వీరినో ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నాడు:

"పసిఫిక్ ఒడంబడికలో ప్రస్తావనవల్ల పైన … అమెరికా ఎందుకు … అను ప్రదర్శించడంలేదో నేను గుర్తించకపోలేదు కనకనే ఆదినుంచి అమెరికా దీనిలో పాల్గొనాలని పట్టుపట్టడంలేదు

"ప్రస్తుతంలో ఈ ఒడంబడిక ఎటువంటి సైనిక ప్రయత్నాలను తలపెట్టడం లేదు కాని సైనికేతర చర్యలద్వారా ఆసియాలోని స్వతంత్ర రాజ్యాలన్నీ కమ్యూనిజాన్ని నిరోధించగలవనే నేను విశ్వసిస్తున్నాను

"ఆసియా రాజ్యాలు నేడు ఎదుర్కొంటున్న … ఆసియా రాజ్యాలు …

ఈ సమస్యను స్వయంసహాయంవల్లనే పరిష్కరించుకొనగలవు

"మేము తలపెట్టిన పసిఫిక్ ఒడంబడికదృష్ట్యా ఈ స్వయం సహాయాన్ని పరస్పర సహాయంగా మార్చి … కలగ గలదు.

'ఫిలిప్పీన్సును అమెరికా చేసిన సహాయం … ప్రమాదం ఎన్నిహెచ్చిన … ఫిలిప్పీన్సు … ఉంటుంది"

హేగ్ రౌండ్‌టేబుల్ సభ ప్రారంభపు తేది

రిపబ్లికన్, ఫెడరలిస్టు వర్గాలతో చర్చించిన పిమ్మటనే నిర్ణయం

హేగ్, ఆగస్టు 11—

కరాచినుంచి నిన్నరాత్రి కె ఎల్ ఎమ్ డచ్ విమానంలో బయలుదేరిన ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ హట్టా నేడు హాలెండ్ చేరగలరని అనుకొంటున్నారు

పత్రికలు సూచించినట్లుగా డచ్ ప్రభుత్వం తనకుతానై ఈ రౌండ్‌టేబుల్ సభ ప్రారంభం తేదీని నిర్ణయించజాలదని, రిపబ్లికన్, ఫెడరలిస్ట్ ప్రతినిధులు త్రైరాజ్య మధ్యవర్తి సంఘం సభ్యులు వచ్చిన పిమ్మట వారితో సంప్రదించి నిర్ణయించవలసినదని ఒక నెదర్లాండ్సు ప్రభుత్వోద్యోగి అన్నాడు

సురకర్తాపై ముట్టడి

చైనీస్ పత్రిక ప్రకటన

బటేవియా, ఆగస్టు 10—

2 000 మంది ఇండొనీసియన్ గెరిల్లాలు మధ్య జావాలోని సురకర్తాపై గత ఆదివారంనాడు ముట్టడి జరిపారనీ, డచ్ సైనికులు భారీ ఆయుధాలను ప్రయోగించకమేగాక, గెరిల్లాలు చొరబడిన నగరం ఉత్తరభాగంపై డచ్ విమానాలు బాంబులు వేసినవనీ స్థానిక చైనీస్ పత్రిక 'కెంగ్‌పో' నేడు ప్రకటించింది.

డచ్ సైనిక వర్గాలకు ఈ వార్త ఇంకా చేరలేదు.

అంతర్జాతీయ పరిశోధనాలయాల స్థాపనావశ్యకత

ప్రపంచ శాస్త్రవేత్తల అభిప్రాయం

లేక్‌సక్సెస్, ఆగస్టు 10—

మిత్రరాజ్య సమితి ఆధ్వర్యాన అంతర్జాతీయ పరిశోధనాలయాలు చాలా అవసరమని శాస్త్రవేత్తలలో అత్యధిక సంఖ్యాకులు మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీకి తెలియపరిచారు.

ఆర్థిక, సాంఘిక సమస్యల సంఘానికి ట్రిగ్వీలీ పంపిన ఒక నివేదిక నేడు ప్రకటించబడింది. దానిలో ఆయన క్రింది విధంగా పేర్కొన్నాడు:

గత సంవత్సరంలో నేను అనేకమంది శాస్త్రవేత్తల అభిప్రాయాల్ని అడగగా, అన్ని రాజ్యాలకు తక్షణావసరమైన ప్రధాన రంగాలలో అంతర్జాతీయ పరిశోధనాలయాలను నెలకొల్పాలని వారు సూచించారు.

"ఇందువల్ల ప్రపంచంలో … కలగలదు మొత్తంమీద ప్రపంచానికి ఈ పరిశోధనాలయాలు ఉపయుక్తం కాగలవని ప్రపంచ శాస్త్రవేత్తలు చెప్పుతున్నారు.

"భౌతిక శాస్త్రం, థర్మోడైనమిక్స్, ఖగోళశాస్త్రం మున్నగువాటిలో పరిశోధనలు చెయ్యడానికి చాలావిలువైన యంత్రాదులు, నిపుణులు అవసరమని, ధనికదేశాలకు మాత్రమే వీటి అవకాశాలు కలవని శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు. అందుచేత, ప్రపంచానికంతకు సంబంధించిన శాస్త్రవిషయాలలో పరిశోధనలు జరపడమే ప్రధాన సమస్య.

"ఉదాహరణకు, ఉత్తరార్ధగోళంలో ఖగోళ శాస్త్రపరిశోధనలు మిక్కిలి అభివృద్ధికాలేదు ఇందుకు దక్షిణార్ధగోళంలో పరిశోధనాలయాలు లేక పోవడం కారణం"

అంతర్జాతీయ పరిశోధనాలయాల నిర్మాణానికి కొన్ని చిక్కులు కలవని అభ్యంతరాలు తెలిపిన శాస్త్రజ్ఞులు కూడా కొందరున్నారని ట్రిగ్వీలీ ప్రకటించాడు.

ప్రపంచ రాజ్యాల మధ్య సుహృద్భావాన్ని నెలకొల్పడానికై విశాలమైన అంతర్జాతీయ సంస్థను నెలకొల్పడం కంటె ముఖ్యమైనదేదీ లేదనీ, జాతీయ భావాలకు, 'గత సంఘటనలకు ప్రాధాన్య మివ్వకుండా చరిత్రను బోధించడం ద్వారా ఇది సాధించవచ్చుననీ, ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ తెలిపిన … ట్రిగ్వీలీ ఉదహరించాడు.

సర్దార్ పటేల్

బొంబాయిలో వైద్య పరీక్ష

బొంబాయి, ఆగస్టు 10—

సర్దార్ వల్లభాయ్ పటేల్ తీయించుకున్న ఫోటోను పరిశీలించిన డాక్టర్లు దానిలో దోషమేమీ లేదని చెప్పినట్లు నేడు బిర్లాభవనంలో తెలిసింది.

పూర్తిగా విశ్రాంతితో పాటు తగిన చికిత్స జరిగితే త్వరలోనే సర్దార్ పటేల్ ఆరోగ్యం కుదుటపడగలదని ఆయన పరివారంలోని వారొకరు అన్నారు

డాక్టర్ బి. విశ్వనాథంగారు

జయపూర్, ఆగస్టు 10—

ప్రస్తుతం రాజస్థాన్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ డైరెక్టర్ పదవిని స్వీకరిస్తున్న డాక్టర్ బి విశ్వనాథంగారు, ఆపోక శాఖా కమిషనర్‌గా నియమించబడినారని, ఈ రెండు పదవులను వారు నిర్వహించగలరని తెలుస్తున్నది

యూరపియన్ పార్లమెంటు ప్రథమ సమావేశ ప్రారంభం

దాని విధి నిర్వహణపై యూరప్ జీవన్మరణాలు ఆధారపడివున్నవని ప్రెసిడెంట్ హెచ్చరిక

స్ట్రాస్‌బర్గ్, ఆగస్టు 10—

నేటి మధ్యాహ్నం యూరపియన్ పార్లమెంటుకు చెందిన 12 రాజ్యాల వివిధ రాజకీయపక్షాల ప్రతినిధులు ప్రథమ పర్యాయం అసెంబ్లీ సమావేశం జరిపినప్పుడు, ప్రముఖ ఫ్రెంచి నాయకుడు ఎడ్వర్డ్ హీరియట్, ఈ పార్లమెంటు విధి నిర్వహణపై యూరప్ జీవన్మరణాలు ఆధారపడివున్నా యన్నాడు.

యూరపియన్ అసెంబ్లీ తాత్కాలిక ప్రెసిడెంట్ హీరియట్ క్రిందివిధంగా అన్నాడు:

"యూరపియన్ రాజ్యాల అసెంబ్లీవారు సైనిక ఒడంబడిక చేసుకొనడమనే ప్రశ్న లేదు మనం ఎవరిమీదను యుద్ధాన్ని ప్రకటించడం లేదు"

ఫ్రాంకో-జర్మన్ సరిహద్దులోని స్ట్రాస్‌బర్గ్‌లో హీరియట్ పైవిధంగా ఉపన్యసిస్తూవుండగా, కమ్యూనిస్టులు వీథులలో అసమ్మతి ప్రదర్శనలు చేశారు.

"యూరపియన్ యునైటెడ్ స్టేట్సు తొలగిపోవాలి; యూరపియన్ యూనియన్‌వారు యుద్ధానికిదారి తీస్తున్నారు' అంటూ కమ్యూనిస్టులు గోడలపై కాగితాలను అంటించారు.

హీరియట్ ఇంకా క్రిందివిధంగా ప్రకటించాడు:

'యూరపియన్ పార్లమెంటులో చేరడానికి నిరాకరిస్తున్న తూర్పు యూరపియన్ రాజ్యాలు దీనిలో చేరడానికి అవకాశాలు వుంచుతున్నాము యూరపియన్ రాజ్యాలకు సమాన వారసత్వంగల లక్ష్యాలను సాధించడమేమి, వాటిని పరిరక్షించడమేమి ఈ పార్లమెంటు ఆశయం."

విన్‌స్టన్ చర్చిల్ పార్లమెంటు హాలులోకి ప్రవేశించగానే సభ్యులు విశేషంగా హర్షధ్వానాలు చేశారు. చర్చిల్ ఊహనుంచే ఈ పార్లమెంటు ఉద్భవించినదని హీరియట్ ప్రశంస తెల్పాడు.

జర్మని సమస్య

హీరియట్ ఇంకా క్రిందివిధంగా అన్నాడు:

"జర్మనీ సమస్యపట్ల మాత్రమే మనకు భేదాభిప్రాయాలు కలవు దాని తత్వవేత్తలు, సంగీతవిద్వాంసుల ప్రబోధాలను జర్మనీ అనుసరించినట్లయితే, యూరప్ సముద్ధరణకు ఇతర యూరపియన్ రాజ్యాలు దానితో సహకరించడానికి కుతూహలపడగలవు. కాని, అనేకమంది ప్రజల భద్రతకు బాధ్యతవహించి, వారికి స్వాతంత్ర్యం ప్రసాదిస్తున్న మనం, జర్మనీలో తిరిగి దౌర్జన్య పూరితమైన ప్రాతిపదికపై నూతన ఆశయాలు తలయెత్తుతూ వుండడంచూసి భీతిలుతున్నాము. అందుచేత రాజకీయ సమస్యకంటె ముఖ్యమైన నైతిక ప్రశ్నకు సమాధానం యివ్వవలసిన భారం జర్మనీ మీద మాత్రమే కలదు"

పశ్చిమ జర్మనీని కూడా యూరప్ పార్లమెంటులో చేర్చుకోవాలని విన్‌స్టన్ చర్చిల్ ఎంతగా కోరుతున్నప్పటికీ, అది దుష్క్రమణ విధానాన్ని విడిచిపెట్టినట్లు ఋజువు చేసుకొంటే తప్ప, దానిని చేర్చుకొనజాలమని హీరియట్ అన్నాడు

బెల్జియం నూతన మంత్రివర్గ నిర్మాణం

సోషలిస్టుపార్టీని మినహాయించి మిశ్రమ ప్రభుత్వస్థాపన

బ్రస్సెల్స్, ఆగస్టు 10—

బెల్జియం ప్రధానమంత్రిగా నియమించబడిన గాస్టన్ ఐస్కెన్స్ నేటిరాత్రి, పాల్ హెన్రీస్పాక్ ఆధ్వర్య ప్రభుత్వం స్థానే కాథలిక్-లిబరల్ మిశ్రమ మంత్రివర్గాన్ని నియమించాడు

ఇప్పటికి 45 రోజులనుంచిగల మంత్రివర్గ ప్రతిష్టంభన నూతనమంత్రివర్గనిర్మాణంతో తొలగింది జూన్ నెలలో ఎన్నికలు జరిగినప్పటినుంచి, లియోపాల్డురాజుకు తిరిగి సింహాసనం యివ్వడంపై వివిధ రాజకీయపక్షాలమధ్య విభేదాలమూలంగా మంత్రివర్గ నిర్మాణంలో ప్రతిష్టంభన యేర్పడ్డది.

నూతన మంత్రివర్గసభ్యుల సంఖ్య 15 వుండగలదు. కాథలిక్ పార్టీవారికి ఎనిమిదిస్థానాలు, లిబరల్ పార్టీవారికి ఏడుస్థానాలు ఇవ్వబడగలవు

హెన్రీస్పాక్‌వలె విదేశాంగశాఖను ఆక్రమించుకోకుండా, ఐస్కెన్స్ ప్రధానమంత్రిగా మాత్రమే వుండగలడు.

విదేశాంగమంత్రిగా పాల్‌వాన్ జీలాండ్ నియమింపబడగలడు. ఇతడు ప్రముఖ కాథలిక్ సెనేటర్, యుద్ధానికి పూర్వం ప్రధానమంత్రి.

పైన పేర్కొన్న 15 మంది మంత్రులుకాక, పోర్టు ఫోలియోలేని ఒక కాథలిక్‌మంత్రి, ఒక లిబరల్‌మంత్రి కూడా వుండగలరు.

శ్రీ వి. పి. మీనన్

జయపూర్, ఆగస్టు 10—

ఇండియా ప్రభుత్వం స్టేట్సుశాఖ సలహాదారు శ్రీ వి పి మీనన్ నేడు విమానంలో యిక్కడికి వచ్చారు.

హాంగ్‌కాంగ్‌లో అల్లరికి కమ్యూనిస్టుల యత్నం

ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ న్యూ చైనా న్యూస్‌ఏజన్సీ ఆరోపణలు

హాంగ్‌కాంగ్, ఆగస్టు 11—

కమ్యూనిస్టు న్యూ చైనా న్యూస్‌ఏజన్సీ హాంగ్‌కాంగ్‌లోని అక్కడి బ్రిటిష్‌ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ప్రచురించిన రెండు వ్యాసాలను ప్రభుత్వోద్యోగులు నేడు పరిశీలిస్తున్నారు.

ఈ రెండువ్యాసాలు రాజద్రోహకరంగా, అరాచకత్వంగా వున్నవని హాంగ్‌కాంగ్ ప్రభుత్వం క్రిందటివారమే ఈ న్యూసుఏజన్సీని హెచ్చరించింది.

అమెథిస్ట్ నౌక సంఘటన, దానిపై బ్రిటిష్ విదేశాంగశాఖ చేసిన ప్రకటన … బ్రిటిష్ … లోని కొటిల్యాన్ని చైనీస్ ప్రజలకు వెల్లడించడానికి ఇంతకుమించిన సంఘటనలు అనవసరం అని ఈ ఏజన్సీ అన్నది

పీపింగ్‌రేడియో నిన్నరాత్రి బ్రాడ్‌కాస్ట్‌చేసిన విమర్శనే ఈ ఏజన్సీ సంక్షేపంగా ప్రకటించింది.

హాంగ్‌కాంగ్‌లోని చైనీస్ వారలను ప్రభుత్వం సర్వవిధాల అణచివేసి బాధపెడుతున్నదని ఆరోపించింది.

'ఇదివరలో జరిగిన హెచ్చరికను లక్ష్యం చేయక ఇప్పుడే ఏ వివరంగా విమర్శకు పూనుకోవడం వల్ల కమ్యూనిస్టు న్యూస్ ఏజన్సీ హాంగ్‌కాంగ్ ప్రభుత్వాన్ని రెచ్చగొట్టడానికే యత్నిస్తున్నదని పరిశీలకులు అన్నారు.

ఏజన్సీని అధికారులు మూసివేస్తే, రహస్యోద్యమంగా వ్యవహరించడం కమ్యూనిస్టులకు మరీ సంతోషకరం కావచ్చునని వీరు సూచించారు.

ఇటీవలనే కమ్యూనిస్టు చైనాలోని బ్రిటిష్‌ఆస్తులపై దర్యాప్తు తీసుకోవడానికి కమ్యూనిస్టులకు అత్యుత్తమమైన సాధనం కావచ్చునని కూడా వీరు అన్నారు.

ఫార్మోజాపై తిరిగి జపాన్ ఆధిపత్యం?

కన్సర్వేటివ్‌పత్రిక "యోమియురీ" సూచన

టోకియో, ఆగస్టు 10—

జపాన్, ఫిలిప్పీన్స్, ఆగ్నేయ ఆసియాల మధ్య యునైటెడ్ స్టేట్సు కమ్యూనిజం విరోధానికై నిర్మించదలచుకొన్న రక్షణ మార్గంలో జపాన్ ప్రధానమైన సంగమస్థానం కాగలదని కన్సర్వేటివ్ పత్రిక "యోమియురీ" నేడు ప్రకటించింది.

ఫార్మోజాపై కమ్యూనిస్టులు ముట్టడి జరిపే పక్షంలో అమెరికా ప్రత్యక్షంగా పాల్గొంటుందా, లేక ఫార్మోజాను జపాన్ అధికారంలో పెట్టడమా లేక మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వం క్రింద వుంచడమా అనే సమస్యపై చర్చలు జరుగుతున్నవని, ఫార్మోజా ఇదివరలో జపాన్ భూభాగం కనుక దాని రక్షణ క్రింద వుండడమే యుక్తమని కూడా ఈ పత్రిక వ్రాసింది.

ఫోర్డుసన్ మేజర్

సరసమైన ధరలకు, నిండుసైజు, అన్నిపనులకు ఉపయోగపడు ట్రాక్టర్



వెంటనే డిలివరి ఇవ్వబడును

విడిభాగములు ఇండియా అంతటా దొరకును

* వాలు దున్నుటకు • వ్యవసాయమునకు
గడ్డలు తీయుటకు • విత్తువేయుటకు

మాయర్సు, రోటరీ హోస్, హార్ వెస్టర్సు వగైరాలు పవరులేకుండా నడుపవచ్చును.



See Your Fordson Major Tractor Dealers

బెల్టు-డ్రివన్ మెషినుక్లచ్-పైపు పుల్లీ గలదు.

FORD MOTOR COMPANY OF INDIA LTD.
BOMBAY • MADRAS • CALCUTTA

డీలర్లు: మెసర్సు సిమ్సన్ అండ్ కో, లిమిటెడ్,
202/203, మౌంటురోడ్, మద్రాసు—2.
(బ్రాంచీలు: …)

రజ్వీ కేసు విచారణ

షోయెబుల్లా హత్య జరిగిన ప్రదేశ పరిశీలనకు ట్రిబ్యూనల్ నిర్ణయం

ఆగస్టు 17 వ తేదీన అప్రూవర్ సాక్ష్యం

సికిందరాబాద్, ఆగస్టు 10—
మిస్టర్ షోయబ్ ఉల్లాఖాన్ హత్యాభియోగం సందర్భంగా కాశిం రజ్వీ ప్రభృతుల విచారణ జరుపుతున్న స్పెషల్ ట్రిబ్యూనల్ నేడు దాదాపు అర్ధగంటసేపు మాత్రమే దర్బారు జరిపి ఈనెల 17 వ తేదీనాటికి మరల విచారణను వాయిదా వేసింది. ఆనాడు అప్రూవర్ విచారణ జరుగుతుంది.

అభియోగంలోని సాక్షుల వాఙ్మూలాలను సరిగా నిర్ణయించుకొనడానికి వీలుగా షోయబ్ ఉల్లా హత్యజరిగిన ప్రదేశాన్ని వాది ప్రతివాదుల న్యాయవాదులతో సహా రేపు ఉదయం 10-30 కి పరిశీలించడానికి ప్రత్యేక న్యాయస్థానం నిర్ణయించింది. వాఙ్మూలాలలో పేర్కొనబడిన వివిధ ప్రాంతాల దూరాన్నికూడా కొలవాలని నిర్ణయించడమైనది.

నేటి విచారణలో కాశింరజ్వీ తరపున్యాయవాది అభియోగానికి సంబంధించిన ఎగ్జిబిట్లను పరిశీలిస్తూ, షోయెబుల్లా హత్యకు సంబంధించిన ఎగ్జిబిట్లు 108 వున్నవని, వాటిని మూడు విధాలుగా, రహస్యంగా ఉంచదగినవి, బహిరంగ పరచదగినవి, సందిగ్ధమైనవి అని—విభజించవచ్చునని, తనకు సందేహాంశాల పత్రాల విషయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఇ. వి. యతిరాజగారు వివరించాలని అన్నారు. శ్రీ యతిరాజ్‌గారు దానికి అంగీకరించారు. ఈ పత్రాలు అప్రూవర్ తొలి వాఙ్మూలాన్నిబట్టి సిద్ధపరచినవి.

నారాయణరావు విడుదల

నవాబుకారుమీద బాంబువేసిన వ్యక్తి

హైదరాబాదు, ఆగస్టు 10—
1947 డిశంబరు నాల్గవ తేదీన, నిజాంనవాబు కారు మీద బాంబు విసిరినందుకు 20 సంవత్సరాల కఠినశిక్ష విధింపబడి, హైదరాబాదు సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న నారాయణరావు నేడు విడుదలచేయబడ్డాడు. ఈ కేసు సందర్భంలోనే 20 సంవత్సరాల శిక్ష విధింపబడిన గండయ్య విడుదలకూడా జరిగింది.

1947 డిశంబరు నాల్గవ తేదీ సాయంకాలం నిజాం నవాబు మామూలుగా తనకారులో వెడుతూ వుండగా దేరిబాంబు విసరబడింది. ఆ బాంబు కారుకుతగిలి, ఏమెంటు రోడ్డుమీద పడడంతో త్రోవనేపోతున్న ఇరువురు ప్రయాణీకులకు గాయాలు తగిలినవి.

ఆ విద్యార్థి నారాయణరావు వెంటనే అరెస్టు చేయబడ్డాడు. పావు గుమస్తా గండయ్యను తరువాత పోలీసులు అరెస్టు చేశారు.

మార్చి 27 వ తేదీన హైకోర్టువారు నారాయణరావుకు మరణ శిక్ష, గండయ్యకు యావజ్జీవ కారాగారవాస శిక్ష విధించారు. ప్రత్యేక న్యాయవిచారణ సంఘం శిక్షను ఖాయపరచింది, కాని నిజాం నవాబు నారాయణరావు మరణశిక్షను రద్దు చేశారు.

వారిద్దరిని వెంటనే విడుదల చేయాలని అప్పటినుండి స్టేట్ కాంగ్రెస్, సోషలిస్టుపార్టీ వారునూ ఆందోళన చేస్తున్నారు.

శ్రీ థానుపిళ్లే ప్రభృతులపై క్రమశిక్షణ చర్య

కేరళ యూనియన్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం

తిరువేంద్రం, ఆగస్టు 15—
కేరళ యూనియన్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక వర్గంరాత్రి ప్రధాని శ్రీ టి. కె. నారాయణపిళ్ళే భవనంలో సమావేశమై ఎనిమిది మంది కాంగ్రెస్ సభ్యులమీద క్రమశిక్షణ చర్య తీసుకోవాలని నిర్ణయించింది. ఈ ఎనిమిది మంది "డెమోక్రాటిక్ సోషలిస్టు బ్లాక్"గా ఏర్పడ్డారు. దీనిలో తిరువాన్కూరు మాజీప్రధాని శ్రీ థానుపిళ్లే, తిరువాన్కూరు మాజీమంత్రి శ్రీ అడ్వకేట్ శ్రీ పి. ఎస్ నటరాజపిళ్లే, శ్రీ కె. పి. నీలకంఠపిళ్లే, శ్రీ కుమారన్ గోపాలన్ నాయర్, శ్రీ గంగాధరన్ నాయర్ ప్రభృతులు సభ్యులుగా వున్నారు.

పంచాయితీల బిల్లు సెలక్టు కమిటి సమావేశం

మద్రాసు, ఆగస్టు 10—
మద్రాసు గ్రామపంచాయితీల బిల్లుపై జాయింటు సెలక్టు కమిటీ సమావేశం నేడు సెక్రెటేరియట్‌లో స్థానిక సంస్థల మంత్రి శ్రీ చంద్రమౌళిగారి అధ్యక్షతను "కౌన్సిల్ ఛాంబర్"లో ప్రారంభమైంది.

ఈ బిల్లులో అనేక అంశాలపై తిరువాన్కూరు దివాని శ్రీ సి. పి. నాయుడుగారి సాక్ష్యాన్ని విన్న తరువాత ఈ కమిటీ సమావేశం సెప్టెంబర్ 14 వ తేదీకి వాయిదావడింది.

మరునటి సమావేశం నుంచి ఇంక ఎవ్వరి సాక్ష్యం తీసుకోకుండా ఈ కమిటీ ఆబిల్లును క్లాజువారీగా చర్చించగలరని తెలుస్తున్నది.

పశ్చిమ తీరంలోను, ఆంధ్రదేశంలోను జరిగిన పంచాయితీల మహాసభ తీర్మానాలను ఈ కమిటీ పరిశీలించగలదు ఇదివరలో శ్రీ టి ఎ రామలింగ చెట్టియార్ ఈకమిటీ ముందు సాక్ష్యం ఇచ్చారు.

జాతీయభాషా సమస్యపై పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ చర్చ

దేవనాగరిలిపికి మౌలానా ఆజాద్ సమ్మతి

న్యూఢిల్లీ, ఆగస్టు 9—
నేటి మధ్యాహ్నం సమావేశమైన ఇండియా రాజ్యాంగపరిషత్తు కాంగ్రెసుపార్టీ సమావేశంలో జాతీయ భాషా సమస్యపై తిరిగి చర్చ జరిగింది.

నేటి సమావేశంలో విద్యాశాఖామంత్రి మౌలానా అబ్దుల్ కలాంఆజాద్ మాట్లాడుతూ ఇండియా రాజభాష నాగరలిపిలోనే వుండాలని వాదించారని తెలుస్తున్నది. మౌలానా ఆజాద్ చాలా సేపు మాట్లాడుతూ ఒకభాష, ఇతర భాషల సాహచర్యంతో ఏవిధంగా పరిణామంచెందే పార్టీ సభ్యులకు వివరిస్తూ జాతీయ భాషాసమస్యపై తనఅభిప్రాయాలను వివరించారట.

ఈ మధ్యనే జాతీయభాషా సమస్యపై ఒక విధమైన రాజకీయ, మతదృక్పథంలో వాదోపవాదాలు జరుగుతున్నవని, కాంగ్రెస్‌మాత్రం హిందూస్థానీ ప్రజాభాషగా వుండాలని యిదివరలోనే పేర్కొన్నదని, దీనికి ఇండియా విభజనకు పూర్వమే నవారంలా వ్యతిరేకిస్తూ ఉర్దూ జాతీయభాషగా వుండాలని వాదించడం జరుగుతున్నదని అన్నారు.

దేశవిభజన జరగడంతో ఉర్దూ జాతీయభాష కావాలనేవారి వాదంలో పసలేకుండా పోయిందని ఇంకలిపి విషయంలో నాగరలిపి, ఆ గౌరవస్థానం అలంకరించదగ్గదని తెలియచేశారట.

యు. పి. ప్రధాని పండిట్ గోవిందవల్లభపంత్ మాట్లాడుతూ పరిపాలనా వ్యవహారాలలో ఇంగ్లీషు భాషకు ఎంతకాలంలో స్వస్తి చెప్పాలనే కాలపరిమితిని నిర్ణయించవలసిన రేక సూచించవలసిన బాధ్యత హిందీభాషమూ గాదని ప్రాంతాలవారికి వదిలివేయాలనిసూచించారట. పరిపాలనలో తమకు సాటపుండదని ఆందోళన చెందేనాన్-హిందీప్రాంతాలవారికి, యిలాటి అవకాశం యివ్వడంవలనేది దక్కని పూరియిత్వరలంలో సమానమనికూడా ఆయన అన్నారట.

ఇంకా ఈ సమస్య పార్టీసభ్యులు చర్చించగలరని తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం వుద్యోగాలు, పబ్లిక్ సర్వీస్ కమిషన్, అందుకు సంబంధించిన ఇతర విషయాలను గురించి ముసాయిదా కమిటి సూచించిన సవరణలపై కూడా నేటి పార్టీ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తున్నది.

ఇండియాలో ప్రాంతీయ భాషల ప్రతిపత్తి

పండిట్ నెహ్రూ విశదీకరణ

కలకత్తా, ఆగస్టు 10—
అధికారపత్రాలలోను, కేంద్రపార్లమెంటులోను బెంగాలీ మున్నగు ప్రాంతీయ భాషల ఉపయోగాన్నిగురించి నిఖిల భారత వంగ భాషాప్రచార సమితి అందజేసిన మెమోరాండానికి సమాధానంగా సమితి కార్యదర్శి శ్రీ జోతిష్ చంద్ర ఘోష్‌కు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ తన అభిప్రాయాలను వివరిస్తూ ఒక లేఖ వ్రాశారు ఆ లేఖలో ఇలా వుంది:

"భాషా సమస్యను ప్రస్తుతం రాజ్యాంగ పరిషత్తు పరిశీలిస్తున్నది పరిషత్తు ఎలా నిర్ణయించేదీ ముందుగా నేను చెప్పలేను. కాని ఇండియాలోని ప్రాంతీయ భాషలను పూర్తిగా ప్రోత్సహించడమే మా విధానం. ప్రాంతీయ భాషలు రాష్ట్రాలలో అధికారభాషగా వుండటమే కాక కేంద్రప్రభుత్వ వ్యవహారాలలో కూడా కొన్ని పత్రాలు మున్నగు వాటిని సమర్పించేటప్పుడు ప్రాంతీయ భాషలు గుర్తింపబడగలవని నేను భావిస్తున్నాను. పార్లమెంటులో మాట్లాడేటప్పుడు బెంగాలీగాని, మరాఠీగాని ఎవరైనా వుపయోగిస్తే అభ్యంతరపెట్టవలసిన అవసరం నాకు కన్పించడంలేదు.

'పార్లమెంటు రికార్డులు ఏ భాషలో వుండాలో నిర్ణయించడమే అసలు సమస్య. వివిధ భాషలలో రికార్డులు వుంచాలంటే అమితంగా సొమ్ము వెచ్చించవలసివస్తుంది అందుచేత ఇండియా అధికారయుతంగా చాలా భాషలను గుర్తించి నప్పటికీ కేంద్రప్రభుత్వ వ్యవహారాలు చాలా భాగం ఒకే భాషలో నిర్వహించక తప్పదు."

హిందీరాజభాషకావాలని సన్యాసిని నిరశన దీక్ష

పండిట్ నెహ్రూ పరామర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 10—
హిందీని రాజభాషగా చేయాలని, ఇండియాకు "భారత్" అని నామకరణం చేయాలని కోరుతూ ఆగస్టు 1 వ తేదీనుంచి నిరాహార దీక్ష వహించిన "భారతమాత" అనే సన్యాసినిని నేడు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ సందర్శించారు. పండిట్ నెహ్రూ ఆమె నిరశనవ్రతం చేస్తున్న యింటి నుంచి బయటకురాగానే "పండిట్ నెహ్రూకు జై", "మహాత్మా గాంధీ జిందాబాద్" అని ప్రజలు నినాదాలు చేశారు.

పరిశ్రమలశాఖ మంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, శ్రీ కె యం మున్షీ, శ్రీమతి పూర్ణిమా బెనర్జీ మున్నగువారు కూడా భారతమాతను సందర్శించారు.

ఆచార్య రంగా

చెన్నపురి ఆగమనం

మద్రాసు, ఆగస్టు 10—
ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు ఆచార్య ఎన్. జి. రంగా నేటి మధ్యాహ్నం విజయవాడ నుంచి విమానంలో చెన్నపురి వచ్చారు.

జాతీయ పతాకానికి ఆర్. యస్. యస్. ప్రణామం

ఆగస్టు 15 వ తేదీన జరపాలని కార్యదర్శి ప్రకటన

నాగపూర్, ఆగస్టు 1—
ఇండియా అంతటా గల రాష్ట్రీయ స్వయం సేవక సంఘం శాఖలు అన్నీ ఆగస్టు 15 వ తేదీన జాతీయపతాక వందనోత్సవం జరుపవలెనని ఆదేశిస్తూ శాఖలన్నింటికి సంఘం కార్యదర్శి నేడు ఒక ప్రకటన చేశారు. (యు. పి. ఐ)

పాకిస్థాన్ ప్రధానికి ఇండియాలో గల ఆస్తిపాస్తులు

శరణార్థుల ఆస్తి సంరక్షకుని స్వాధీనం

లక్నో, ఆగస్టు 9—
పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్‌కు, ఆయన భార్యకు సంబంధించిన ముజఫర్ నగర్ జిల్లాలోని స్థిరాస్తులు యు. పి. శరణార్థుల ఆస్తి సంరక్షకుని స్వాధీనం చేయబడ్డవి.

పాకిస్థాన్ ప్రధానికి పట్టణంలో నెలకు దాదాపు 6,000 రూపాయలు అద్దెవచ్చే 50 ఇండ్లున్నవి. గ్రామంలో దాదాపు 10,000 ఎకరాల పొలాలున్నవి.

ఖటౌలీలోని కొన్ని మిల్లులలో బేగం లియాకత్ అలీఖాన్‌పేర వున్న షేర్స్ కూడా శరణార్థుల ఆస్తి సంరక్షకుని స్వాధీనం చేయబడ్డవి.

శరణార్థుల ఆస్తిపాస్తులను ఆక్రమించుకొన్నవారు రెండు నెలలవరకు అద్దెచెల్లించవలసిన అవసరంలేదని కాన్పూరులోని శరణార్థుల ఆస్తిపాస్తుల ఉపసంరక్షకుడు నేడు ఉత్తరువు జారీచేశారు.

శరణార్థుల ఆస్తులను కొందరు దుర్మార్గులు ఆక్రమించుకొని ఈవిధంగా అన్యాయంగా అద్దెను వసూలు చేస్తున్నందున ఈ ఉత్తరువు జారీచేయబడింది.

సంస్థానాధిపతుల సాలినా భత్యం

పార్లమెంటు వర్గాల విమర్శ

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 10—
సంస్థానాల యూనియన్ రాజప్రముఖులుగా నియమింపబడిన సంస్థానాధిపతుల సొంతఖర్చులకు సాలీనా యివ్వడానికి నిర్ణయించబడిన పెద్ద పెద్ద భత్యాలను గురించి పార్లమెంటులో తీవ్రమయిన చర్చజరుగుతుందని లాబీవర్గాల ద్వారాబట్టి తెలుస్తున్నది.

కేంద్రప్రభుత్వం సంస్థానాంశాలవారికి, సంస్థానాధిపతులకు ఈ విషయంలో జరిగిన ఒడంబడికల షరతులను బట్టబయలు చేయడానికి త్వరలోనే పార్లమెంటులో శాసనం ప్రతిపాదింపబడవలసివుంది.

సంస్థానాధిపతులు, తమకు సాలీనా ప్రభుత్వం యిచ్చే భరణంపై ఆదాయం పన్ను విధించరాదని కోరుతున్నట్లు కూడా తెలుస్తున్నది.

తూర్పు పాకిస్థాన్‌లో జమీందారీల రద్దు

10 ఏండ్లలో పూర్తి కాగలదట

కరాచీ, ఆగస్టు 10—
ప్రస్తుతం జరిగిన ఏర్పాట్లప్రకారం పదిసంవత్సరాలలో తూర్పుబెంగాల్‌లో జమీందారీలన్నింటిని ప్రభుత్వం వశపరుచుకొనే కార్యక్రమం పూర్తికాగలదని నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో తూర్పుబెంగాల్ ప్రధాని నూరుల్ అమీన్ వెల్లడించారు.

ఇందు నిమిత్తమై మంత్రివర్గం తయారుచేసిన బిల్లులోని ముఖ్యవిషయాలను గురించి ముద్రపెట్టి ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఇది తయారుచేయబడినందున ప్రతిఘటన లేకుండా తేలికగానే ఇది ఆమోదింపబడగలదని అన్నారు

సుమారుగా 20 నుండి 25 కోట్లరూపాయలవరకు జమిందారులకు నష్టపరిహారాన్ని చెల్లించవలసి వుంటుందని కూడా అన్నారు

తూర్పుబెంగాల్ మంత్రివర్గంలో హరిజనులకు ప్రాతినిధ్యం యిచ్చే సమస్యను గురించి ఇంకా పరిశీలన జరుగుతున్నదని కూడా మిస్టర్ నూరుల్ అమీన్ వెల్లడించారు.

పంజాబు యువకుని ఆత్మహత్య

బొంబాయి, ఆగస్టు 10—
పంజాబు వాస్తవ్యుడైన ముకుంద నారాయణ శర్మ (30 ఏండ్లు) నేడు తాను బసచేసిన హోటల్‌లో మెడకు విద్యుచ్ఛక్తితీగను తగిలించుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. నేవీనుంచి [illegible] ప్రభుత్వం నాటికల్ కార్యాలయంలో ఇతను ఉద్యోగం చేస్తూ సెలవుపెట్టి ఇక్కడికివచ్చాడు.

శరణార్థులు స్వయంకృషిపై ఆధారపడాలని పండిట్ నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ ఆగస్టు 10—
శరణార్థుల పునర్వసతి, ప్రభుత్వంతో పూర్తిగా శరణార్థులంతా సహకరించిననాడే, సంపూర్తికాగలదని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ నేడిక్కడ ప్రకటించారు. శరణార్థులు స్వయంకృషికి పూనుకొనని సందర్భంలో ప్రభుత్వం ఎంత సహాయం చేసినా ఫలితం వుండదని కూడా ఉద్ఘాటించారు. ఇక్కడికి 70 మైళ్ళ దూరంలో వున్న ఫరిదాబాద్ శిబిరంలోని శరణార్థుల సమావేశంలో పండిట్‌జీ ఉపన్యసిస్తూ గత రెండు రోజులుగా తన గృహంముందు రెండు వేలమంది శరణార్థులు బైఠాయింపు సమ్మె చేయడాన్ని గురించి ప్రస్తావిస్తూ "వీరంతా దుష్ప్రబోధకులవల్ల పట్టించబడ్డారు. స్వార్థపరులయిన కొందరు వీరిని ఆలా వదిలిస్తున్నారు. ఇలా చేయడంవలన వీరికి నష్టమే సంభవిస్తుంది. చేయువారికి ఎంత చెప్పినా వప్పుడంలేదు అయినప్పటికి నేను వారిని అక్కడనుంచి తరలించ చేయదలచలేదు కూడా వారి యిష్టం వచ్చినంతకాలం అక్కడే కూర్చుండవచ్చు ఇలాంటి పద్ధతులవలన వారికి లాభించేది ఏమీ వుండదు"

"శిబిరాలలోవున్న ఏర్పాట్లలో సంతృప్తి చెందని వారియిష్టంవచ్చిన మరొకచోటికి వెళ్ళవచ్చును. అయితే, న్యాయమైన ఏ ఫిర్యాదువుంటే తప్పక సర్దుబాటుచేయడం జరుగుతుంది అధికారులను అవలంతంచ పరచే విధానాలను అవలంబించకుండా వుండే ప్రతిశరణార్థిని నేను తప్పక కలుసుకొని మాట్లాడగలను."

పండిట్ నెహ్రూ అమెరికా సందర్శనం

మన రాయబారకార్యాలయం చేస్తున్న ఏర్పాట్లు

న్యూయార్క్, ఆగస్టు 10—
వాషింగ్టన్‌లోగల భారత రాయబార కార్యాలయం అధికారి శ్రీ బి. ఆర్. సేన్, సమాచారశాఖ కాన్సల్ జనరల్ నాయర్‌గార్లు ప్రస్తుతం న్యూయార్కులో వుండి అక్టోబరులో ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ అమెరికా పర్యటన కార్యక్రమాన్ని నిర్ణయిస్తున్నారు. పండిట్ నెహ్రూ ఆహ్వానాలన్నింటిని అంగీకరిస్తే కనీసం ఆయన అమెరికాలో ఆరుమాసాలకు తక్కువలేకుండా వుండవలసివస్తుంది.

కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, వార్తాపత్రికసంఘాలు, టెలివిజన్ సంస్థలు, వాణిజ్య సంఘాలు, ప్రజాసంస్థలు, మహిళాసంఘాలు, ప్రాచ్యదేశాల వ్యవహారాలలో శ్రద్ధగల విద్యార్థుల అంతర్జాతీయ సంఘాలు ఇండియా ప్రధాని సందర్శించకోరుతూ దరఖాస్తులు పంపాయి

తమ తమ పట్టణాలను పండిట్ నెహ్రూ సందర్శించే ఏర్పాట్లు చేయగోరుతూ చాలా పట్టణ సంస్థలు అమెరికా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాయి. కాని, ప్రధాని నెహ్రూ అమెరికాలో 20 రోజులు మాత్రం వుంటారు అందుచేత ఈ ఆహ్వానాలన్నిటిని అంగీకరించడం సాధ్యంకాదు

పండిట్ నెహ్రూ అక్టోబరు 15 వ తేదీన న్యూయార్కు చేరగలరని యిప్పుడు స్పష్టంగా తెలిసింది. అక్టోబరు 17 వ తేదీన జనరల్ ఐసన్‌హోవర్ అధ్యక్షుడుగా గల కొలంబియా యూనివర్సిటీవారు పండిట్ నెహ్రూకు "డాక్టరు" డిగ్రీని ప్రతిపాదిస్తారు. నెహ్రూ సందర్శించే యితర నగరాలలో బోస్టన్ ఒకటి. అచ్చట హార్వర్డు యూనివర్సిటీచే గౌరవ బిరుదు ప్రదానం చేయబడుతుంది.

అమెరికా పశ్చిమతీర ప్రాంతాలను, శాన్‌ఫ్రాన్సిస్కో నగరాన్ని పండిట్ నెహ్రూ సందర్శించగలరు. కాలిఫోర్నియా యూనివర్సిటీలో జరిగే సభలో ప్రసంగిస్తారు.

పండిట్ నెహ్రూ సందర్శనకోసం ఇంకా ఆహ్వానాలు వస్తూనే వున్నాయి ఆయనను గౌరవించ కోరేవారంతా ఆయా ప్రాంతాలలో నిర్ణయించబడిన సమావేశాలకు హాజరై తమ తమ పత్రాలను పండిట్ నెహ్రూకు సమర్పించడానికి వీలుగా ఏర్పాట్లు జరగగలవని తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ అమెరికాకు వస్తున్నందుకు ఇక్కడగల భారతీయులు సమధికమైన ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా అంతర్జాతీయ విద్యార్థి సంస్థ చాలా సంతోషాన్ని ప్రకటిస్తున్నది

పండిట్ నెహ్రూ గౌరవార్థం పౌరసన్మానం జరగగలదని మేయర్ ఓడ్వయర్ తెలియచేశారు ఆయన పండిట్ నెహ్రూ ఎడ్మిన సందర్భంలో అమితోత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు.

ఇండియన్ రిపబ్లికన్ నూతన రాజ్యాంగం

సెప్టెంబరునాటికి పరిషత్తు ఆమోదం?

న్యూఢిల్లీ, ఆగస్టు 10—
రిపబ్లిక్ ఇండియా నూతన రాజ్యాంగంపై పరిషత్తు చర్చ ఆగస్టు15 వ తేదీకి పూర్తి కాగలదని లోగడ భావించబడింది. కాని, ఇప్పుడు సెప్టెంబరు రెండవ వారంలోగాకూడా పూర్తి కాకపోవచ్చునని తెలుస్తున్నది.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డు ఎఫైర్స్ వారి సమావేశానికి అధ్యక్షతవహించిన పండిట్ హృదయనాథకుంజ్రూ నేడు పై విషయాన్ని వెల్లడిచేశారు.

పంటచేలను ధ్వంసం చేస్తున్న అటవీ మృగాలను వేటాడడంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని పరిశీలించడానికై [illegible] ఒక సంఘం ఏర్పాటుచేయబడింది.

"2 నెలలలో ఇండొనీసియాకు సర్వాధికారాలివ్వాలి"

—డాక్టర్ హాటా ఉద్ఘాటన

కరాచీ, ఆగస్టు 10—
ఇండొనీసియా ప్రధాని డాక్టర్ హాటా నేడు పత్రికావిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండునెలలో డచ్‌వారు ఇండొనీసియాకు సర్వాధికారాలను అప్పగించి తీరాలని, ఈ లోగా వారితో సంప్రతింపులు జరగగలవని ఉద్ఘాటించారు.

"ఈ రెండునెలలలోగా మేము ఒక ఒడంబడికకు రాలేనిపక్షంలో ఇంక సంప్రతింపులు కొనసాగించడంవలన ప్రయోజనం వుండదని నా అభిప్రాయం" అని కూడా చెప్పారు.

హేగ్‌నగర విపులమైన సందర్భంలో భద్రతాసంఘం ఈ సమస్యను పరిష్కరించగలదని అంటూ ఆయన ఇలా అన్నారు:-

'ఇలా జరిగితే ఇండొనీసియాలో ఎలాంటి పరిణామాలు సంభవించగలవో నేను చెప్పలేను.'

ఏలాంటి షరతులులేకుండా ఇండొనీసియాకు సర్వస్వతంత్ర్యం సిద్ధించవేయాలని తన పార్టీ కోరుతున్నదని అంటూ ఏనిరమైన వ్యగానాలతోనూ మాకు సంబంధంలేదని ప్రకటించారు.

ఇండొనీసియన్ కమ్యూనిస్టులను గురించి ప్రస్తావిస్తూ వారిలో రెండు వర్గాలు వున్నవని, ఒకటి తన ప్రభుత్వం యెడల భక్తిప్రపత్తులు కలిగివున్నదని తెలియజేశారు.

ఆర్థిక పరిస్థితులు చక్కబడినంతవరకు కమ్యూనిస్టులు అభివృద్ధి చెందుతూనే వుంటారు 'మా ఆర్థికవ్యవస్థ పునరుద్ధారణకుగాను స్వేచ్ఛగా ఆర్థిక ప్రణాళికలు అమలుపరచు కొనడానికి అవకాశంవుండాలి "అని కూడా వివరించారు.

నేటి మధ్యాహ్నం డాక్టర్ హాటా పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీని కలుసుకుని సంప్రతింపులు జరిపారు తేనీటివిందు సందర్భంలో తదితరమంత్రులను కరాచీలోని విదేశ రాయబారులనుకూడా కలుసుకున్నారు.

టొంగూలోని ఇండియన్ శరణార్థులు

మొదటిజట్టు రంగూన్‌కు ఆగమనం: ఇండియన్ వర్తకుని అపహరణ

రంగూన్, ఆగస్టు 9—
మధ్య బర్మాలో కరెన్ల స్వాధీనంలోని ప్రాంతంనుంచి ఇండియన్ శరణార్థుల మొదటి జట్టు నిన్న ఇక్కడకు విమానంలో వచ్చారు వీరిలో 19 మంది పురుషులు, ఏడుగురు స్త్రీలు, ముగ్గురుపిల్లలు వున్నారు.

ఇండియన్ రాయబారి కార్యాలయంవారు ఏర్పాటుచేసిన విమానంలో వీరు కరెన్ల దక్షిణ రాష్ట్ర రాజధాని నగరం టొంగూనుంచి తీసుకొని రాబడ్డారు.

వీరిని ఇండియాకు పంపివెయ్యగలరు అంతవరకు శరణార్థుల శిబిరాలలో వుంచుతున్నారు

విప్లవకారుల వశంలోగల టొంగూ కొండ ప్రాంతాలనుంచి శరణార్థులను 300 మైళ్ళు మోటారు ట్రక్కులలో టొంగూ విమానాశ్రయానికి తెచ్చారు.

టొంగూలో ఇండియనులు ఇంకా చాలామంది వున్నారని, రోజుకు 60 మంది చొప్పున రంగూన్‌కు తీసుకురాబడగలరని ఇండియన్ రాయబారి కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి అన్నారు.

టొంగూలోని ఇండియన్ వైస్‌కాన్సల్ మహబూబ్ అహమద్ విమానాశ్రయంవద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

మధ్య బర్మాలోని కరెన్ ప్రాంతాలలో నివసించగా షెమబాద కలదని ఇక్కడకువచ్చిన శరణార్థులంటున్నారు

ఇండియన్ వర్తకుని అపహరణ

ఒక ఇండియన్ ధనిక వర్తకుడు మహమ్మద్ హసీఫ్ ఇస్మాయల్‌ను శుక్రవారంనాడు ఇద్దరు సాయుధులైన దుండగీడులు అపహరించుకొని పోయారు

మహమ్మద్ ఇస్మాయల్ రోడ్డు ప్రక్కన ఒక మిత్రునితో మాట్లాడుతుండగా, దుండగీడులు మోటారుకారులోవచ్చి, రివాల్వర్లనుచూపి బెదిరించి, మోటారు కారులో ఇతనినెక్కించి తీసుకపోయారు.

పోలీసువారు వెంటనే దర్యాప్తులు చెయ్యగా, వీరు వెళ్ళినది ఒక అద్దె మోటారుకారు అని తెలిసింది

ఇంతవరకు ఆ ఇండియన్ వర్తకుని జాడ తెలియలేదు.

బర్మా అంతర్యుద్ధం

రంగూన్ సమీపంలో పోరాటం

రంగూన్, ఆగస్టు 10—
రంగూన్‌కు ఉత్తరంగా 200 మైళ్ళదూరంలో కెరన్ని సంస్థానాల ముఖ్యపట్టణం లోయికా సమీపంలో పోరాటం ప్రారంభమైనదని నేటి రాత్రి బర్మా ప్రభుత్వంచేసిన ప్రకటనవల్ల తెలుస్తున్నది

తీవ్రమైన పోరాటం జరిగినప్పటికి విప్లవకారులను ప్రభుత్వ సైనికులు చుట్టుముట్టగా, వారు అడవులలోకి పారిపోయారని ఆ ప్రకటనలో వుంది. ఐరావతి డెల్టాలో రంగూన్‌కు పశ్చిమంగా ప్రభుత్వ సైన్యాలు యీగిని వశపరచుకున్నవని కూడా ప్రకటింపబడింది

బొంబాయి ఆకాశవాణి కేంద్రంనుంచి ఆదివారం రాత్రి "లక్ష్యం—సాధన" అనే విషయాన్ని గురించి మిస్టర్ శ్రీ యస్ కె పాటిల్ ఉపన్యసిస్తూ లక్ష్యం ఎంతటి మహోత్తరమైనదో దాని సాధనకూడా అంతటి మహోత్తరంగా వుండాలని దేశప్రజలంత సమస్యల పరిష్కారానికి గాంధీజీ అహింసామార్గమొక్కటే మార్గమని అన్నారు

చంద్రనగర్ భావి పరిపాలన

ముసాయిదా సిద్ధపరచడానికి ప్రత్యేక సంఘ నియామకం

చంద్రనగర్, ఆగస్టు 10—
చంద్రనగర్ ఇండియన్ యూనియన్‌లో లీనమైన పిదప దాని భావిపరిపాలనా వ్యవస్థను గురించి చర్చించడం నిమిత్తం పురపాలకసంఘం ప్రస్తుత సభ్యులు, మాజీ సభ్యులు శ్రీ దేబెన్ దాస్ అధ్యక్షతను ఒక సంఘంగా ఏర్పడ్డారు. ఈ విషయమై ఒక ప్రణాళికను సిద్ధపరచడానికి ఒక ఉపసంఘం నియమింపబడింది. ప్రణాళిక నాలుగువారాలలో సిద్ధం కాగలదు.

శ్రీ దేబెన్‌దాస్ ప్రశంస

చంద్రనగర్ పురపాలక సంఘానికి పోలీసు శాఖను అప్పగించడానికి ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం నిర్ణయించడం క్రమవిధానంలో తొలి మెట్టని అధ్యక్షుడు శ్రీ దేబెన్‌దాస్ ప్రశంసించారు.

ఆగస్టు 15 వ తేదీకి చంద్రనగర్‌పై సర్వాధికారాలు అప్పగింతపెట్టినసందర్భంలో ఫ్రాన్సుతో తాము అన్ని సంబంధాలను వదలుకొనగలమని పారిస్‌కు అభినందనం పంపించిన సంగతి పాఠకులకు విదితమే.

ఫ్రెంచి విదేశాంగ ప్రతినిధి ప్రకటన

పారిస్, ఆగస్టు 10—
చంద్రనగరును ఆగస్టు 15 వ తేదీలోగా ఇండియాకు స్వాధీనం చేయడానికి ఫ్రాన్సు అంగీకరించిందని ఫ్రెంచి విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు యిక్కడ చెప్పారు. అయితే, ఏ తేదీన అధికారం అప్పగింతపెట్టేదీ నిర్ణయం కాలేదని, దానికి సంబంధించిన ఆలోచన ఇంకా జరుగుతున్నదనికూడా ఆ ప్రతినిధి ప్రకటించారు.

తెలుగు

సచిత్ర సినిమా మాసపత్రిక

స్వతంత్ర దినోత్సవ సంచిక ఆగస్టు 15 వ తేదీని వెలువడును. క్రొత్త క్రొత్త ఆకర్షణలతో, ఎక్కువ పుటలతో, ఆకర్షణీయమైన త్రివర్ణ ముఖచిత్రంతో వెలువడును వెల 8 అణాలు మాత్రమే సొమ్ము ముందు పంపినవారికి మాత్రమే కాపీలు పంపబడును ఏజెంట్లు త్వరపడాలి.

మీ కాపీ ముందుగానే మీ ఏజెంటువద్ద రిజర్వు చేసుకోండి!

మేనేజరు, "తెలుగు" మైలాపూరు - మద్రాసు

నా బట్టలు యిప్పుడు అధిక శుభ్రంగా ఉన్నవి!

అవి ఎక్కువ కాలంకూడా మన్నురాయి!

501 సబ్బు మంచిదని మా ఆవిడ చెబుతుంది. తక్కువ శ్రమతో ఎక్కువసార్లు బట్టలను శుభ్రం చేయవచ్చును; అందే బట్టలు చినిగిపోవుట తగ్గుతుంది దాని నురుగు బట్టలలోనికి పోయి అద్భుతంగా మురికిని తొలగిస్తుంది ఇది రెండు విధములుగా మితవ్యయమైనది. సబ్బు ఎక్కువ కాలం వస్తుంది, గుడ్డలు సురక్షితంగా ఉంటాయి!

ఇది కడ్డీలుగాను, ముక్కలుగాను, 501 స్పెషల్ కాగితములో చుట్టబడిన బిళ్ళలుగాను దొరకును.

501 సబ్బులు

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్



గర్వింపదగు వంశములోనిది! అందమైన జాతి!

GIRARD PERREGAUX

Fine Watches since 1791



మేము 150 సంవత్సరాలుగా మంచి గడియారాలు చేయుటలో గడించిన అనుభవమే మా గడియారాలు చాలా కాలము గ్యారంటీగా పనిచేయుటకు నిదర్శనం. అనేకులు "గిరార్డ్ పెరిగాక్స్" కొనుటలో ఆశ్చర్యంలేదు.

డిస్ట్రిబ్యూటర్లు:

హాప్కిన్స్ (మద్రాసు) లిమిటెడ్ - బ్రాడ్వే, మద్రాసు

అనుమతిపొందిన డీలర్లు:

రెస్‌పైర్ హౌస్, 161, మౌంటు రోడ్డు, మద్రాసు
ది వైట్ షాప్, 10, కమర్షియల్ వీధి, బెంగుళూరు (బెంగుళూరుకు)
మంగళగిరి శివరామయ్య, విశాఖపట్నం (విశాఖపట్నం జిల్లాకు)
వానకీ అండ్ కో, 10/71, పాత్రు రోడ్డు, విజయవాడ (కృష్ణా, తూర్పు గోదావరి జిల్లాలకు)
ఆంధ్ర మార్ట్ స్టోర్స్, పెంటపాడు, తాడేపల్లిగూడెం (పశ్చిమ గోదావరి జిల్లాకు)
హాప్కిన్స్ లిమిటెడ్, కొట్టాయం (తిరువాన్కూరు అండ్ కొచ్చిన్)

లేఖలు

ఫిర్కా డెవలప్‌మెంటు స్కీము

అయ్యా!

ఇటీవల జరిగిన అభివృద్ధికార్యక్రమాల వల్ల సేలం ప్రాంతంలోను మరికొన్ని ఫిర్కాలకు డెవలప్‌మెంటు కేంద్రాలను ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయించడం మిక్కిలి ముదావహం కాని ప్రస్తుతం స్కీము అమలులో వున్న ఫిర్కాలకు చేరివున్న గ్రామాలోనే ఈ స్కీముకు అమలు జరపాలని నిర్ణయించబడింది ఇలాంటి నిర్ణయం జరగడానికి కేవలం పరిపాలనా సౌలభ్యాన్ని ఉద్యోగుల దృష్టిలో పెట్టుకొనడమే ముఖ్య కారణం.

ఈ సందర్భంలో ప్రభుత్వం ఒక ముఖ్య విషయాన్ని గమనించ వలసి వున్నది కొన్ని ఫిర్కాలలో విద్య, ఆరోగ్యం మున్నగు సామాన్య సౌకర్యాల సాధనకు అనధికార సంస్థలు ఏర్పడి జయప్రదంగా కృషిచేస్తున్న విషయం పత్రికా పాఠకులందరికీ విదితమే

ఉదాహరణకు ఒక్కవిషయం పేర్కొంటాను. ఇప్పటికి రెండు సంవత్సరాల క్రితం బాప్ట గోదావరిజిల్లా అంతర్వేది పాలెం ఫిర్కాలో "ఫిర్కా డెవలప్ మెంటు ట్రస్ట్" పేరుతో ఒక అనధికార సంస్థ (రిజిష్టర్డు) ఏర్పడి ఫిర్కా ప్రజానీకాన్ని పురస్కరించి అందరికి సంబంధించిన ఎన్నో ప్రజాహిత కార్యాలను సాధించింది. మిగిలిన కొందరు దాతలు లక్ష రూపాయలు వరకు ఫిర్కా ప్రజలవద్ద నుంచి వసూలు చేసి ఒక హైస్కూలును స్థాపించారు. ఆ హైస్కూలుకు బిల్డింగును నిర్మించారు. రైతాంగానికి అవసరమైన సబ్ రిజిస్ట్రార్ ఆఫీసును తగు ఆందోళనద్వారా సాధించారు. ఎక్కువలో ఆసుపత్రి, తంతి, తపాలా సౌకర్యాల కోసం కూడా తగు కృషి సాగిస్తున్నారు.

ఇలాంటి ఫిర్కాలలో డెవలప్‌మెంట్ స్కీమును అమలు జరపడంద్వారా స్థానిక అనధికార సంస్థలకూడా ఎంతగానో కలిసివస్తాయనడం సత్యదూరంకాదు. ప్రజా సహకారం సంపూర్ణంగా లభించే ఇటువంటి ఫిర్కాలనే ఎన్నుకొనటంవల్ల డెవలప్‌మెంటు స్కీము మిక్కిలి జయప్రదంగా అమలు జరుగుతుంది ఈ సూచనను అభివృద్ధి శాఖాధికారులు యోచించాలని కోరుతున్నాను.

గుడిమెళ్లంక, 5-7-1949 } ఇట్లు దంతులూరి గోపీచంద్, కార్యదర్శి, తాలూకా రైతు కాంగ్రెస్.

తిరుమల తిరుపతి దేవస్థానం జమీలు

నవంబరులో స్వాధీనం చేసుకోబడగలవట

తిరుపతి, ఆగస్టు 9 —

ప్రస్తుతం జమీందారీ రద్దు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న రెవిన్యూబోర్డు సభ్యులు మిస్టర్ వి ఎస్. హెచ్ మాడీ చిత్తూరుజిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యంగారితో కలిసి నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు.

ఆయన తిరుమల తిరుపతి దేవస్థానంవారి జమీను గ్రామాలను స్వాధీనం చేసుకోవడాన్ని గురించి, ఎస్టేటు ఉద్యోగుల భవిష్యత్తును గురించి దేవస్థానం కమిషనర్ శ్రీ సి. సీతాస్వామి నాయుడుగారితోను, ఇతర ఉద్యోగులతోను చర్చించారు.

తిరుమల తిరుపతి దేవస్థానం జమీను గ్రామాలు, నవంబరులో స్వాధీనం చేసుకోబడవచ్చునని తెలుస్తున్నది.

మంచి నీటి సరఫరా

రాష్ట్రమంతటిలో ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం

తిరుపతి, ఆగస్టు 8 —

ఐదు సంవత్సరాలలో చెన్నరాష్ట్రంలోని అన్ని పట్టణాలలో నీటి సరఫరా, మురుగు కాల్వల వసతి ఏర్పాటు చెయ్యడానికి మద్రాసు ప్రభుత్వముచే తయారు చెయ్యబడ్డ పథకం శాసనసభలో తిరుపతి, తిరుమల కూడా చేర్చబడ్డట్లు తెలుస్తున్నది.

పంచవర్ష ప్రణాళికను అమలుపరచే సందర్భములో ప్రభుత్వం మొదటి సంవత్సరం 20 లక్షల రూపాయలు, రెండు, మూడు సంవత్సరాలలో 40 లక్షలు, నాలుగు, ఐదు సంవత్సరాలలో 80 లక్షల గ్రాంటు ఇవ్వడానికి వాగ్దానం చేసింది డబ్బు ఉన్నట్లయితేనే ఈ విరంగా గ్రాంటు లివ్వ బడుతవి.

మురుగు కాల్వల స్కీమును మొదటి సంవత్సరము అమలు పరచబడుతున్న పట్టణాలలో తిరుపతి చేర్పబడుతుంది. నీటి సరఫరా ప్రణాళికలను అమలు పరచడంలో మాత్రం తిరుపతి మూడవ సంవత్సరం లిస్టు జాబితాలో చేర్చబడింది.

తిరుపతికి మైసూరు విద్యామంత్రి ఆగమనం

తిరుపతి, ఆగస్టు 8 —

మైసూరు ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ హెచ్ సి దాసప్ప నిన్న యిక్కడికివచ్చి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్నారు.

తిరుమల అభివృద్ధికి శ్రీ దాసప్పగారు కొన్ని సూచనలు చేశారు యాత్రికులకు వసతిసౌకర్యాలు ఎక్కువగా కల్పించడం అవసరమని కూడా ఆయన చెప్పారు

తిరుమల అభివృద్ధి ప్రణాళికలనుగురించి చర్చించడానికి ఇంతక్రితం సమావేశం ఏర్పాటు చేసినందుకు ఆయన దేవస్థానం కమిటీవారిని అభినందించారు ఇంతవరకు చేసిన సూచనలు వెంటనే అమలుపరచవలెనని దేవస్థానం కమిటీ వారు పూనుకోవలసిందిగా కోరారు

మైసూరు మహారాజా ప్రత్యేకంగా అభివృద్ధి పెద్దపీట వేయటానికి మైసూరు ప్రభుత్వం ఆమోదించగలదని ఆయన చెప్పారు.

గుంటూరు జిల్లాబోర్డు సెలెక్షన్ కమిటీ తగాదా

రాష్ట్రకాంగ్రెసు విధానంపై గుంటూరు జిల్లాధ్యక్షుని విమర్శ

తెనాలి, ఆగస్టు 9 —

గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అంబటి వెంకట్రామయ్యగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:—

"నేను మా జిల్లాబోర్డు సెలెక్షన్ కమిటీ సభ్యత్వానికి రాజీనామా యిస్తూ చేసిన ప్రకటనకు సమాధానంగా రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు 6 వ తేదీ పత్రికలు వ్రాసిన విషయాలు కొన్ని నాకు ఆశ్చర్యం కలిగించినవి నేను జిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశాన్ని ఢిల్లీలో శ్రీ రంగాగారి అనుమతి తీసుకొనే ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయించాను. నాతో ఏవిధమైన సంప్రతింపులు లేకుండానే 2 వ తేదీని సమావేశం జరపాలంటూ ఉత్తరువు చేశారు

"శ్రీ రంగాగారి ఆహ్వానంపై జులై 26, 27 తేదీలలో విజయవాడకువెళ్ళి ఆయనతో సంప్రతించాను మా సంభాషణలో ఆయన దాంపౌరులుగా కోరవలసిన చిన్న కనబరచారు. మా పార్టీకి రెండు స్థానాలు, తన పార్టీకి రెండు స్థానాలు మధ్యవర్తులలో ఒకటీ మొత్తం ఐదుమంది గురించి వివాదం యుక్తమని సూచించారు ఆయన సూచించిన మధ్యవర్తి నచ్చకపోవడంవల్ల. మావి మెజారిటీపార్టీ అయినందువల్ల, ఐదుస్థానాలలో మూడుస్థానాలను మా పార్టీకి ఇవ్వాలని నేను కోరాను అందుకు భిన్నమైనచో నా సహచరులు కమిటీలో వుండ గలరనే నమ్మకంలేదనీ, నన్నే నియమించుచో నేను ఎంతమాత్రం వుండజాలననీ శ్రీ రంగాగారికి, కార్యవర్గ సభ్యులకు వివరించాను.

"అప్పుడు శ్రీమతి రామసుబ్బమ్మగారు జిల్లా అధ్యక్షుడు కమిటీలో వుండడం ముఖ్యమన్నారు. కాని, నా అసమ్మతిని గట్టిగా తెలియజేశాను రాష్ట్రకాంగ్రెసువారు నిర్ణయించు కమిటీ కార్యక్రమంలో ఎట్టిపోటు రానివ్వననీ పూర్తిసహకారం చూపగలనని మాట యిచ్చాను. నేను లిఖితపూర్వకంగా చేసిన వాగ్దానం కూడా అదే.

కాని, నాకోరికను శ్రీ రంగాగారి వాగ్దానానికి భిన్నంగా, వారి పార్టీవారికి ముగ్గురినీ—మాపార్టీవారిని ఇద్దరినీ నియమించారు నేను రంగాగారితో అన్నప్రకారం రాజీనామా యిచ్చాను మా వాగ్దానం ప్రకారం పూర్తిసహకరించాను— ఇకముందుకూడా సహకరించగలం. 29వ తేదీ సెలెక్షన్ కమిటీ అధ్యక్ష ఎన్నికసమయం లో శ్రీ ఓబులరెడ్డిగారు తెనాలికోనాతో, తాము నియమించిన కమిటీ ఇష్టంలేకున్నచో నాకు ఇష్టమైన ముగ్గురి పేర్లు సూచించవచ్చుననీ నేను సూచించిన వారినే నియమిస్తామని నాకు చెప్పినట్లు, అందుకు నేను నిరాకరించినట్లు చెప్పడం కేవలం సత్యదూరం.

"రాష్ట్రకాంగ్రెసువారు వారికి నచ్చని లక్షిత సంఘాలమెడ నవజీర్ణ ప్రేమపూరితం సంతానకరం పవిత్రమైన కాంగ్రెసు సంస్థ కలుషిత మవుతున్నదన్న బాధతో నేను, నా సహచరులూ ఎంతో కృషిచేస్తున్నా కూడా—మేము బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నామనడం అత్యంత శోచనీయం కాంగ్రెసును సమైక్యం చేసే ప్రయత్నంలో నేను, నా సహచరులూ ఎప్పుడూ వెనుకంజవేయమనీ — దేవుడెదనీ తెలుపుతున్నాను."

గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికలు

పోటీలేకుండా ముగ్గురు స్వతంత్ర అభ్యర్థుల ఎన్నిక

గుంటూరు, ఆగస్టు 10 —

గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికలకు నామినేషన్లు దాఖలుచేసిన 116 మంది అభ్యర్థులలో 21 మంది పోటీనుండి ఉపసంహరించుకున్నారు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు.

చిత్తూరుజిల్లా బోర్డు ఎన్నికలకు నామినేషన్‌లు

చిత్తూరు, ఆగస్టు 10 —

చిత్తూరుజిల్లా బోర్డులో చిత్తూరు తాలూకాకు చెందిన ఎనిమిది స్థానాలకు నేడు నామినేషన్‌లు చిత్తూరు తహసీల్దారుకు దాఖలు చెయ్యబడినవి ఇవిగాక మిగిలిన ఐదు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు నిలబడ్డారు. వాటికి పోటీ లేదు.

పోటీలేని స్థానాలకు నిలబడ్డ కాంగ్రెస్ అభ్యర్థులు:—శ్రీయుతులు ఎ. రాజారెడ్డి (తావనంపల్లి), పి. రామచంద్రారెడ్డి (ఇరాల), వెంకట్రామారెడ్డి (కొత్తపేట వాస్తవ్యుడు) (పెనుమూరు పుత్తంపేట), ఎన్. పి. వెంగళ్రాయనాయుడు (యడమూరి), అప్పయ్య (తావనంపల్లి రిజర్వుడు స్థానం) గార్లు

క్రింది స్థానాలకు పోటీ ఉన్నది.

వేపంజేరి—శ్రీ నారాయణస్వామి రెడ్డిగారు (కాంగ్రెసు), శ్రీ ఎం మునిస్వామినాయుడుగారు (స్వతంత్ర). చిత్తూరు మ్యూని:—రిజర్వుడు స్థానం. మిస్టర్ ఎస్. ఎం. పిలియప్ప (కాంగ్రెసు) మిస్టర్ ఆడిల్ జేమ్స్ (స్వతంత్ర). జనరల్ సీటు శ్రీ ఎ. అంజనేయులు నాయుడుగారు

జిల్లాలోని ఇతర ప్రాంతాలకు నామినేషన్లు రేపు దాఖలు చెయ్యబడుతవి

యువకుని ఆత్మహత్య

(మన విలేకరి)

విమ్మురోటు, ఆగస్టు 5 —

చింతలపూడి గేటువద్ద కొన్నలం గోపాలరావు అనే యువకుని శవం ఈనెల 1 వ తేదీ రాత్రి మద్రాసునుంచి వచ్చే ప్యాసింజరు క్రింద పడి వున్నట్లు కనుగొనబడింది

శవపంచాయితీలో అతను ఆత్మహత్య చేసుకొన్నట్లు నిర్ణయించబడింది

ఈ నెల 15 వ తేదీ సాయంత్రం 4 గంటలకు నెల్లూరు పురమందిరంలో నెల్లూరు జిల్లా రాజకీయ బాధితుల మహాసభ జరుగుతుంది.

తెలుగునాడు

నిడుబ్రోలు

7 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు నిడుబ్రోలుసందరి బోర్డు ఎలిమెంటరీ స్కూలు వరండాలో గుంటూరుమండల గ్రంథాలయ సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ అయినంపూడి శివరావుగారి అధ్యక్షతక్రింద జరిగింది జిల్లాలో గ్రంథాలయోద్యమ వ్యాప్తికి భవిష్యత్ కార్యక్రమము గూర్చి చర్చ జరిగినపిమ్మట మద్రాసు ప్రభుత్వం గ్రంథాలయాల కిచ్చే గ్రాంటును తగ్గించినందుకు అసంతృప్తి తెలియజేస్తూ, గ్రాంటు మొత్తాన్ని రెండు లక్షలకు పెంచి, గ్రంథాలయాంకిచ్చు విరాళముల గరిష్టపు మొత్తమును పూర్వంవలె 400 రూపాయలుగాను వుండునట్లు చేయవలెనని తీర్మానించారు జిల్లాయందలి తాలూకా గ్రంథాలయ సంఘాలను పునరుద్ధరించుటను ఆమోదించారు

ఒంగోలు

గుంటూరు దక్షిణ మండల, పోస్టల్ యూనియన్ మహాసభ 7 వ తేదీ మధ్యాహ్నం ఒంగోలు పి. వి. ఆర్. స్కూలులో శ్రీ శృంగారపు సీతారామయ్య నాయుడుగారి అధ్యక్షతను జరిగింది సుమారు 200 మంది ప్రతినిధులు గుంటూరు నెల్లూరు జిల్లాలనుంచి సభకు హాజరైనారు అధ్యక్షులు మాట్లాడుతూ, ప్రతిపోస్టల్ వర్కర్, యూనియన్‌ను బలపరుస్తూ, తనహక్కులను కాపాడుకోవాలన్నారు ఆయన యూనియన్‌కు 116 రూపాయల విరాళమిచ్చారు శ్రీ మన్నం సీతారామయ్యగారు కార్యదర్శి నివేదికను చదివారు.

బందరు

కృష్ణాజిల్లా గ్రామోద్యోగుల మహాసభ ఆగస్టు 7.వ తేదీని బందరు పురమందిరంలో విశాఖజిల్లా సంఘ అధ్యక్షులు, శ్రీ ఎన్. వి. పట్నాయకుగారి అధ్యక్షతను జరిగింది కృష్ణాజిల్లా కలెక్టర్ మిస్టర్ వి. క్రాంతి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సమానకర్తలుగా వ్యవహరించాలన్నారు గ్రామోద్యోగులు నిర్వహించవలసిన పాత్రను ఆయనవ్రకటించినారు. తరువాత వారివిధులను గురించి చెప్పారు. గ్రామోద్యోగులు తమకు వ్యతిరేకులైనవారిని కమ్యూనిస్టులుగా చిత్రించి పోలీసులకు అప్పగించవద్దని హెచ్చరించారు.

టెక్కలి

ఇటీవల టెక్కలి తాలూకా మద్యనిషేధ కాబోద్యోగుల సంఘ సమావేశం యిచ్చట జరిగింది తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బెండి హుమ్మన్నగారు సభకు అధ్యక్షత వహించారు మద్యనిషేధ కార్యక్రమ నిర్వహణ సందర్భంలో వివక్షణ ఎక్కువతులను ఎదుర్కొనుటకు యీ శాఖ సిబ్బందికి ఆయుధాలు సప్లయి చేయుండవలసెంది గాను, మద్యనిషేధ దళాన్ని అమలు పరచడం వల్ల వృత్తులను కోల్పోయిన వెనుకటి అబ్కారీ సిబ్బందిని ప్రభుత్వం జీవనోపాధి కల్పించవలసిందిగా కోరుతూ తీర్మానాలు చేశారు మద్యనిషేధ కార్యకలాపు నిర్వహణకు సత్వరమె ప్రచారకులను నియమించవలసిందిగా కోరారు.

కొవ్వూరు

శ్రీ గొన్నాబత్తుల సర్వేశ్వరరాయణాచార్యుల వారి అధ్యక్షాన కొవ్వూరు విశ్వబ్రాహ్మణ యువజనసంఘం స్థాపించబడింది శ్రీ వింజమూరి నాయుడు అప్పారావుగారు అధ్యక్షుడు శ్రీ పొన్నాడ వెంకటరమణారావుగారు ఉపాధ్యక్షుడు శ్రీ కదియం గంగాధరాచార్యులుగారు కార్యదర్శి శ్రీ కొంజ్యాల బాల అంజనేయశాస్త్రిగారు సహాయ కార్యదర్శి ఐనగుడు డైరెక్టర్లుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ కిల్లాడ వీరభద్రరావుగారు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు సమావేశంలో శ్రీ వెనుమూరి సూర్యనారాయణగారు మున్నగు ప్రముఖులు ఉపన్యసించారు.

నెల్లూరు

రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ యన్ వెంకటాచలంగారి అధ్యక్షతన జరిగిన నెల్లూరు తాలూకా ఆహారసంఘ సమావేశంలో బందివట్టాలు రైతులకు న్యాయంగా, సమానంగా పంపకం జరుగగలందులకు వాటి విషయంలో జరుగుతున్న బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టడానికి వ్యక్తులకు పర్మిటు యిచ్చేవిధానాన్ని తొలగిస్తూ ఆ పంపకంచేసే అధికారాన్ని, స్థానిక వ్యవసాయాధికారులకు అప్పగించవలసిందని కోరుతూ తీర్మానించారు. తీర్మానాన్ని, శ్రీ కాటుబూడి లింగారెడ్డిగారు ప్రతిపాదించగా మన్నేపల్లి హనుమంతరావుగారు బలపరిచినారు.

విజయవాడలో రేషనింగ్

ఆగస్టు 21 వ తేదీనుంచి అమలు

విజయవాడ, ఆగస్టు 10 —

"ఈ నెల 21 వ తేదీనుంచి ఈ పట్టణంలో దట్టబద్ధంగా రేషనింగ్‌ను అమలుపరచడానికి అవసరమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నాము వెనుకటి ఉత్తరువులను రద్దుచేస్తూ కొత్త ఉత్తరువులను ప్రభుత్వం మాకు జారీ చెయ్యకపోతే రేషన్ కార్యక్రమాన్ని అమలుపరచగలం" అని జిల్లా సప్లయి ఆఫీసర్ శ్రీ ప్రకాశరావు నాయుడుగారు "ఆంధ్రప్రభ" విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలియజేశారు

ఆయన యింకా క్రిందివిధంగా తెలియజేశారు: "ఈ నెల 14 వ తేదీనుంచే రేషనింగ్‌ను అమలుజరపడానికి మొదట ఉద్దేశించబడింది కాని ఢిల్లీలో జరిగే ఆహారమంత్రుల సమావేశంలో కొన్ని ముఖ్యనిర్ణయాలు చెయ్యబడగలవన్న అభిప్రాయంతో యిక్కడి రేషనింగ్ కార్యక్రమం ఒక వారానికి వాయిదా వెయ్యబడింది

"విజయవాడలో నెలకు ఆహార బియ్యం అర్హం 1,200 టన్నులు అని అంచనా వెయ్యబడింది ప్రస్తుతావసరాలకోసం నిల్వచేసిన 3,000 టన్నుల బియ్యాన్ని రేషనింగ్ కాలవారు వినియోగిస్తారు

"రేషనింగ్‌ను అమలుపరచడానికి సన్నాహాలు చురుకుగా జరుగుతునా, చివరినిమిషంలో మిగులు ప్రాంతాలలో రేషనింగ్‌ను అమలుపరచవలదని ప్రభుత్వం ఉత్తరువులు చేసినా చెయ్యవచ్చునని ప్రజలు ఆశిస్తున్నారు."

రాజమహేంద్రవరంలో తిరిగి రేషనింగ్

పట్టణ కాంగ్రెస్ అసమ్మతి

రాజమండ్రి, ఆగస్టు 8 —

"తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించిన గోదావరి డెల్టాకు రాజమండ్రి కూడలి స్థానం,డెల్టాలోని పంటంతా రాజమండ్రిద్వారానే ఇతరప్రాంతాలకు వెళ్లవలసివున్నది. రాజమండ్రి పరిసర ప్రాంతంలో వరిపంటభూములు ఉన్నవి. ఇన్నిప్రాధాన్యం వహించిన ఈపట్టణంలో నిర్బంధ రేషనింగ్‌ను అమలు జరుపుటకు పౌరులందరు తమ తీవ్ర అసమ్మతి, అసంతృప్తి తెలుపుతున్నారు. ఈ సంఘంవారు పట్టణ ప్రజల అభిప్రాయం సమంజసమైనదని అంగీకరిస్తూ ఈపట్టణంలో రేషనింగ్ విధానాన్ని విరమింపజేయ్యవలసినదిగా మద్రాసు, కేంద్రప్రభుత్వాలను కోరుతున్నారు" అనే తీర్మానాన్ని యిచ్చట విన్న కాంగ్రెస్ భవనంలో జరిగిన పట్టణ కాంగ్రెస్ సంఘ అసాధారణ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు.

మద్యనిషేధ చట్టంకింద అరెస్టులు

వెల్లటూరులో

వెల్లటూరు, ఆగస్టు 7 —

లరికలపూడిగ్రామంనుంచి వలలుపు చిందె లతో దానలో 180 గ్యాలన్‌ల సారాయి తీసుకు వెళుతుండగా వెల్లటూరు పోలీసువారు నారాయిని స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంలో ఒకరు పారిపోయినారు; మిగిలిన ముగ్గురు అరెస్టు చెయ్యబడ్డారు.

మంగళగిరి, ఆగస్టు 9 —

పాత మంగళగిరి హరిజనవాడలో 12 మందికలా పోలింది వారిలో అయిదుగురు చనిపోయినట్లు తెలుస్తున్నది ఆరోగ్యశాఖావారు వ్యాధి నివారణకు తగుచర్య తీసుకొంటున్నారు.

శ్రీ ఎ. రామమూర్తిగారి స్మారక చిహ్నం

పారిశ్రామిక, వాణిజ్య వస్తు ప్రదర్శనశాలను నెలకొల్పాలని

బందరు పౌరుల నిర్ణయం

బందరు, ఆగస్టు 9 —

స్వర్గీయ శ్రీ అయ్యగారి రామమూర్తిగారి స్మారక చిహ్నసంఘం వారి యాజమాన్యాన ఆగస్టు 7 వ తేదీని బందరు మునిసిపల్‌పార్కులో డాక్టరు రాళ్ళపల్లి అమ్మతరామయ్యగారు (మునిసిపల్ చైర్మన్) అధ్యక్షతను పౌరసభ జరిగింది

శ్రీ రామమూర్తిగారి స్మారక చిహ్నంగా పారిశ్రామిక, వాణిజ్య వస్తుప్రదర్శనశాలను అచిరకాలంలో బందరు స్థాపించడం అవసరమని ఒక తీర్మానము ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

తీర్మానాన్ని శ్రీ ఇవ్వాపురపు రామకృష్ణారావుగారు ప్రతిపాదించగా, శ్రీయుతులు కోండెపూడి రామకోటేశ్వరరావు, రాళ్ళబండి సీతారామశాస్త్రి, శ్రీ మత్తిరుమల గుదిమళ్ళ వరదాచారి, మహమద్ హుమయూన్, అల్లూరి, చిటా బాలకృష్ణశాస్త్రి, కోతిపల్లపు వరసింహమూర్తిగార్లు బలపరచారు.

అధ్యక్షుడు సభను ముగిస్తూ స్మారకచిహ్నము త్వరలో బందరులో స్థాపించడానికి వీలుగా పౌరుల్లెల్లరు విరివిగా విరాళములిచ్చి తోడ్పడాలని హెచ్చరించారు

నాటకకళోద్ధరణ సంఘం

విశాఖపట్టణానికి ఆగమనం

విశాఖపట్టణం, సెప్టెంబర్ 5 —

నాటకకళోద్ధరణ సంఘసభ్యులు శ్రీయుతులు ఉయ్యూరు కుమారరాజా, యస్. వి ఆచార్య, గిడుగు సీతాపతి, వి వరదాచారి, పవల సూర్యచంద్రరావుగార్లు విన్న మధ్యాహ్నం విశాఖపట్టణం వచ్చారు సాయంకాలం కలెక్టర్ ఆఫీసులో శ్రీయుతులు డి రామమూర్తి. డి వెంకటావధాని, పీసుపాటి రామారావు, కొల్లూరి వీరభద్రరావు (ఎం. ఎల్. సి) మున్నగువారిని విచారించి వారి అభిప్రాయాలు తీసుకున్నారు.

నేటి పుదయం ఆంధ్రా యూనివర్సిటీ స్పెషల్ కలెక్టర్‌లో విచారణ సాగింది, శ్రీ కె వి గోపాలస్వామి, అట్నూరి రామకృష్ణారావు, శ్రీమతి తెన్నేటి వెంకటరమణమ్మ (అఖిలభారత మహిళా సమావేశ జిల్లా కార్యదర్శిని), యస్. కామేశ్వరిగార్ల అభిప్రాయములను కూడా తెలుసుకున్నారు ఇంతవరకు ఆంధ్రదేశ పర్యటనమూలో కమిటీ ముందు అభిప్రాయములు వెల్లడించిన మహిళలు నిర్దిష్టరేతిని నాటకకళోద్ధరణ సంఘ కార్యదర్శి తెలియజేశారు.

సంఘసభ్యులు నేటి మధ్యాహ్నం విజయనగరం వెళ్లారు.

విమ్మురోటు, ఆగస్టు 5 —

ఇటీవల గానా వీరరాఘవయ్య, కట్టుపల్లి సావిత్రి అనే (వద్దిముక్కల)వారు బరిసెతో పొడువబడిన సందర్భంలో అను వారి అందరి ఒదర ముప్పయికోటు, మొవత్తి ఎద్దారావు, మొవత్తి చిన ఎల్లయ్య అనే ముగ్గురిని పోలీసువారు అరెస్టు చేశారు

డిప్యూటీ అసిస్టెంట్ ఫ్లైంగ్ పికెట్స్ కోర్టు ఇండియన్ పీనల్‌కోడ్ 324, 326 సెక్షన్ల క్రింద వయిస్తుమీద కేసు పెట్టబడినది రాగడ అరెస్టుచెయ్యబడిన చేవరపల్లి రామవ్వ అనే అతనికి కోర్టువారు జామీను యిచ్చారు.

వివిధవార్తలు

నవరసు రేటు

మద్రాసు, ఆగస్టు 11 —

అమ్మకం వస్తు	రూ	అ	పై
నవరం దిల్లరదర	78	0	0
పాట్లా బంగారం	115	12	0
మూపా బంగారం	1	3	0
వెండి వందతులాలు	164	0	0
వెండి తులం	1	11	6

వేరుశెనగ గింజలు

(681 వీసెలు) మెషిన్ సరకు	
బజారు ధర	180-0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	363-0-0

న్యూయార్కు ప్రత్తి [అక్టోబర్]

న్యూయార్కు, ఆగస్టు 9 —

నేటి ఓపెనింగు	29 79
నేటి క్లోజింగు	29 74

1949 విరోధినామ సంవత్సర
శ్రావణ బహుళ చవితి
శుక్రవారం ఆగస్టు 12-వ తేదీ
చవితి పూర్తి
పూర్వాభాద్ర నక్షత్రం ఉ॥ 8. 5 గంటలవరకు
వర్జ్యం రా॥ 7.9 మొ॥ 8.53 గంటలవరకు

రేడియో

(శుక్రవారం, ఆగస్టు 12)

విజయవాడ

857 1 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 7.30 వీణ: కవి రాయని జోగారావు. 8.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8.30, పాట: పురాణం పురుషోత్తంశాస్త్రి.

సాయంత్రం 12.30 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1 గంటకు రికార్డులు; 1.40 రికార్డులు, 1.50 తెలుగులో వార్తలు; 2 గంటలకు రికార్డులు; 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4 గంటలకు మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం

సాయంత్రం 6.30 వయొలిన్: ఎన్.సి హెచ్ కృష్ణమాచార్యులు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.20, రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రికార్డులు 7.45 "ఆహారం" గోగినేని ఉమామహేశ్వరరావు 8 గంటలకు వీణ: కవి రాయని జోగారావు. 8.30 పాట: పురాణం పురుషోత్తమశాస్త్రి 9.15 భక్త రామదాసు హరికథాకాలక్షేపం భమిడిపాటి వెంకటనారాయణ భాగవతార్, 10 గంటలకు ప్రసారసమాప్తి.

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7.30 కలామ్ముల్లా సూక్తులు; 7.45 వయాన్, 7.55 స్థానిక వార్తలు; 8.15 స్థానికవార్తలు; 8.20 కర్ణాటక సంగీతం; 8.50 తెలుగులో వార్తలు; 9 గంటలకు హిందూస్థానీలో వార్తలు; 9.15 పిల్లల కార్యక్రమం; 10.45—11.30 మహిళామండలి కార్యక్రమం.

మధ్యాహ్నం 12.30 పాట; మహమ్మద్ యాసేన్ బృందం; 12.45 హిందూస్థానీలో ప్రసంగం; 1 గంటకు రికార్డులు; 1.25 తెలుగులో ప్రసంగం; 1.40 రికార్డులు; 1050 తెలుగులో వార్తలు.

సాయంత్రం 5 గంటలకు పాట; కోవాదేవి; 5.15 పాట; విస్సత్తి బాగర్నాయక్; 5.30 పాట; మహమ్మద్ యాసేన్ బృందం; 5.50 స్థానిక వార్తలు; 6.30 తెలుగు కార్యక్రమం; 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.45 తెలుగులో ప్రసంగం; దుర్గయ్య; 7.55 పాట; కోవాదేవి; 8 గంటలకు హిందూస్థానీలో వార్తలు. 8.15 స్థానిక వార్తలు; 8.30 పాట; విస్సత్తి బాగర్నాయక్; 8.15 పాట; మహమ్మద్ యాసేన్ బృందం; 9.15 పాట; కోవాదేవి; 9.25 పాట; మహమ్మద్ యాసేన్ బృందం. 9.40 హిందూస్థానీలో స్థానిక వార్తలు; 9.55 పాట; విస్సత్తి బాగర్నాయక్; 10.15 కర్ణాటక సంగీతం 10.35 పాట; విస్సత్తి బాగర్నాయక్; 10.45 కర్ణాటక సంగీతం.

మద్రాసు

211 3, 31 23 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7.30 పాట: వి ఆర్ గజలక్ష్మి 8.15 రికార్డులు.

211 3, 41 32 మీటర్లలో 1.40 రికార్డులు. 4.30 రికార్డులు; సాయంత్రం 5 30 పాట: ఎ జి సుందరవల్లి 6.10 స్థానిక ప్రకటనలు వాతావరణం; వాణిజ్య వార్తలు 6.20 పాట: రాజగోపాలన్ 7.30 రికార్డులు; 7.45 ఆంధ్ర నమ్మేళనం 8.0 గంటలకు "గ్రామ వాసం" సీరియల్ రూపకం. రచన: ఉమాచంద్రన్ 8.15 వీణ: ఎస్ బాలచందర్.

413 2 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 8.30 క్లారొనెట్, ఏ ఆర్. లక్ష్మీపతినాయుడు.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.50 తెలుగులో వార్తలు, 2 గంటలకు ఎమెర్జెన్సీ విద్యా విధానం, 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం, 2.45 రికార్డులు; 4 గంటలకు ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

61 98 మీటర్లలో సాయంత్రం 6 29 రికార్డులు, 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7 గంటలకు తెలుగులో వార్తలు, 7 15 గ్రామస్థుల కార్యక్రమం; 9.30 [illegible] రికార్డులు, 10.0 గంటలకు ప్రాచీన గేయాలు; ప్రయాగ నరసింహశాస్త్రి.

మెత్తనై వర్ణపూరితమైనవి



ఇంటిలోగాని, క్లబ్బులో గాని, ఆఫీసులోని గదులలో గాని ఏనుగ మార్కు జనపనార తివాసీలు, మెట్ల వరుసలమీద పరుపటకు, అలంకారముకొఱకు వేయు తెరలకు వాడినయెడల చావడులకు, మెట్ల వరుసలకు వన్నె తెచ్చుటేగాక సుఖమును, ఆనందమును, గౌరవమును ఒసగును ఇవి రంగులలోగాని, మాదిరిలోగాని ఎన్నికకు అనేక రకములు గలవు. అవి ఆశ్చర్యముగా బహుకాలము మన్నును.

బిర్లా జ్యూట్ మాన్యుఫాక్చరింగ్ కో లిమిటెడ్

మ్యానేజింగు ఏజంట్లు: బిర్లా బ్రదర్సు లిమిటెడ్, 8 రాయల్ ఎక్స్ఛేంజి ప్లేస్, కలకత్తా.

డిస్ట్రిబ్యూటర్లు: మదరాసు నగరం: వి. ఎం. రత్నం, 98, నైనియప్ప నాయక్ స్ట్రీట్, మదరాసు 3.

విశాఖపట్నం, గోదావరి, గంజాం జిల్లాలకు: శ్రీపాద రామయ్య, కాకినాడ.

మిగిలిన మదరాసు రాష్ట్రానికి: మాడరన్ ట్రేడ్ ప్రొమోటర్స్, గాంధీనగర్, విజయవాడ.

సికిందరాబాద్ (దక్కన్): సెయిన్‌సులాల్ ప్రొడ్యూస్ కంపెనీ, ఆంధ్రా ఇన్స్యూరెన్సు బిల్డింగ్, కింగ్స్‌వే, సికిందరాబాదు.

రాసిన వెంటనే స్వస్థత నిచ్చును

జలుబు, దగ్గులు మరియు గుండె వ్యాధులుగూడా దీనితో కలిసిన ఆవిరియగు నూనెలవలన నయమగును.

లిటిల్స్ ఓరియంటల్ బామ్

LITTLE'S
ORIENTAL BALM

దీనిని లేతగా గొంతుమీదను, గుండెమీదను రాసినచో చర్మ రంధ్రముల ద్వారా చల్లగా లోపలికి వ్యాపించును.

ఏ గృహమందైనను యీ కుటుంబ వ్యాధి నివారిణి లేకుండా యుండరాదు ప్రఖ్యాతిగాంచిన ఎమసు దర్బా

లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ — మద్రాసు.

SAMSONS
DRESSES

మా ప్రతినిధులు లేనిచోట్ల యేజెంట్లు, డీలర్లు కావలెను

వివరములకు:—

ది బెంగుళూరు డ్రస్ మాన్యుఫాక్చరింగ్ కో.,

ఆర్గనైజర్లు — ఆంధ్ర, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు:

జి. వెంకటప్పయ్య అండ్ సన్స్

గాంధీనగరం. - - - విజయవాడ.

మా చందాదార్లకు

మనదేశ ద్వితీయ స్వాతంత్ర్యోత్సవ సందర్భమున 15-8-1949 వ తేదీన "ఆంధ్రప్రభ" ప్రత్యేకసంచిక ఆకర్షణీయ చిత్రములతో, ప్రత్యేక శీర్షికలతో వెలువడునని తెలియపర్చుటకు మేము యెంతయు సంతసించుచున్నాము

ఈ ప్రత్యేకసంచిక రోజువారి పత్రికవెంట మా చందాదార్లకు అందచేయబడును. ఒకటి సంచిక ఖరీదు 0-4-0, పోస్టుఖర్చులు వారి చందా సొమ్ములో మినహాయించి చందా కాలపరిమితి మార్చబడును.

మేనేజరు, "ఆంధ్రప్రభ."

చెన్నపురి

కుంభకోణం యోగవాశాల సంస్థాపకులు, యోగాచార్యులు శ్రీ వి వి వెంకాసామిరావుగారి జన్మదినోత్సవం చిదంబర్లేన్‌లో ఉక్బర్ సాహెబ్ వీథిలోవున్న శ్రీ కందంపాటి సత్యనారాయణ శ్రేష్ఠిగారి ఇంట మంగళవారం సాయంకాలం శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ, డాక్టర్ గాలి బాలసుందరరావు, మాజీ పుదుకోట దివాను శ్రీ వెంకయ్య, ప్రొఫెసర్ పోతరాజు నరసింహం వంటివారు మున్నగువారు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

శ్రీ ప్రభాకరశాస్త్రిగారు, ప్రొఫెసర్ వీరరాజు నరసింహంగారు శ్రీ వెంకాసామిరావుగారి యోగ వైశిష్ట్యాన్ని గురించి వివరించారు. ఉత్సవ సమాప్తిలో శ్రీ సత్యనారాయణశ్రేష్ఠిగారు అతిథులకు ఉల్పాహార విందు చేశారు.

ఇండ్ల అద్దెల కంట్రోలు చట్టం

అద్దె హెచ్చింపుపై యజమానికిగల హక్కుపై హైకోర్టు తీర్పు.

మద్రాస్, ఆగస్టు 10—

కొంత సొమ్ము ఖర్చుపెట్టి ఇంటికి మరమ్మతులు చేయించినపుడు యజమాని అలా మరమ్మతులు చేయించిన తేదీనుంచి హెచ్చు అద్దెకు కోరడానికి అద్దెల కంట్రోలు చట్టంక్రింద వీలు లేదని, తనకు మరమ్మతులకు ప్రతిఫలంగా హెచ్చు అద్దె కావాలని కంట్రోలర్‌కు దరఖాస్తు పెట్టిన తేదీనుంచి మాత్రమే అతనికి హెచ్చు అద్దెను వసూలు చేసుకునే అర్హత కలదని నేడు మద్రాసు హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి వి రాజమన్నార్, న్యాయమూర్తి కృష్ణస్వామి నాయుడుగార్లు తీర్పుచెప్పారు.

మద్రాసులోని అమింజికరైలో ఒక యింటి యజమాని 1946 అక్టోబరులో కొంత సొమ్ము ఖర్చుపెట్టి మరమ్మతులు చేయించాడు. అందుకు ప్రతిఫలంగా హెచ్చు అద్దె కావాలని 1947 సెప్టెంబరులో అద్దెల కంట్రోలర్‌కు దరఖాస్తు పెట్టాడు. దానిపై దరఖాస్తు తేదీనుంచి మాత్రం హెచ్చు అద్దె ఇవ్వాలని కంట్రోలర్ ఉత్తరువు చేశారు. తిరిగి యజమాని స్మాల్‌కాజ్ కోర్టు కీస్ జడ్జికి అప్పీలు చేయగా మరమ్మతులు చేసినది లగాయతు, అనగా 1946 అక్టోబరునుంచి ఇంటిలో నివసించేవారు హెచ్చు అద్దె ఇవ్వాలని తీర్పు చెప్పారు.

స్మాల్‌కాజ్ కోర్టు యిచ్చిన తీర్పు చెల్లదని, దరఖాస్తు చేసిన తేదీ అనగా 1947 సెప్టెంబరు నుండి మాత్రమే హెచ్చు అద్దె యజమానికి యిప్పించాలని కోరుతూ అద్దెకున్న ఆసామి హైకోర్టుకు అప్పీలు చేయగా న్యాయమూర్తులు అప్పీలును అంగీకరించి స్మాల్‌కాజ్ కోర్టు తీర్పును రద్దుచేశారు.

ఆటవీ సంపద పెంపుకు ప్రభుత్వం కృషి

మద్రాసు, ఆగస్టు 10—

చెన్నరాష్ట్రంలో ఆటవీ సంపదను పెంపొందించడానికి కొన్ని ప్రతిపాదనలనుగురించి మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

అడవులమీద వచ్చే ఆదాయం విరుదు కొంత తగ్గింది. అందువల్ల ఈ ఆదాయం పెంపొందించడానికి ప్రభుత్వోద్యోగులు తగు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంలో చెట్లను ఇబోడికంగా నాటి వాటిని రక్షించే కార్యక్రమాన్ని ప్రభుత్వం శీఘ్రతరంగా అమలు జరపగలదని తెలుస్తున్నది.

ఇదివరలో కొందరు పరిమితిని హెచ్చించి దరఖాస్తులను అతని ఉత్పాదనచేసి పంజాబుచేస్తూ వుండేవారు. కాని, ఇప్పుడు ఆ అధికారం అటవీ శాఖామంత్రికే వుంటుందని తెలుస్తున్నది.

గాంధీజి చిత్రపటం

శ్రీ కనుగాంధీచే ప్రచురణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

గాంధీజీ ఆదేశానుసారం వారతో నిర్మాణ కార్యక్రమాన్ని సాగిస్తున్న గాంధీజీ మనుమడు శ్రీ కనుగాంధీ, స్వాతంత్ర దినోత్సవ సందర్భంలో గాంధీజీ చిత్రపటాన్ని ఒక దానిని ప్రచురించాడు.

ఈ చిత్రపటంపై శ్రీమతి సరోజినీదేవి రెండు సంవత్సరాలక్రితం స్వహస్తాలతో వ్రాసిన ఒక సందేశంవాడా ముద్రింపబడివున్నది.

జీవకళ ఉట్టిపడేటట్లు తయారుచేయబడ్డ ఈ చిత్రపటంలో గాంధీజీ ఆరాధన విరుగున్నట్లు వున్నట్లు కూడా చిత్రింప బడివున్నది.

ఆ చిత్రపటంక్రింద ముద్రింపబడిన శ్రీమతి సరోజినీదేవి సందేశంలో ఇలా వున్నది:

'స్వాతంత్ర్య మహోద్యమకు మానవద్యుదయ సముద్గవ ప్రాణికోటి దుఃఖవిచారణకు ఆర్మార్పణచేసిన తపస్వి, ప్రపంచపు ఆకాష్కాపి అగాధమైన నీతిని పాలించేటటూ పవిత్రులాజ్ఞలు ఎన్ని అణగి మణగివున్నయో శక్తిసంతతము నిండ ర్భోట్లులము, వివేకసంపన్నులు అయిన సాక్షి సుధను వెదజల్లిన నిర్మలప్రేమ ద్వారా బలికాని సుగ్ర పీఠముల ఎట్టి ఆలోచనల బూమముల దాగివున్నవో చుట్టూవున్న లోకమంతా భయ భీకరాలతో దద్దరిల్లిపోతున్నప్పుడు శాంతి స్థయిర్యాలు ప్రదర్శించిన ధీరోదాత్తునకు అవఖయం కలిగినప్పుడల్లా అచంచలమైన విశ్వాసబలం ప్రదర్శించిన ప్రవక్తానిదిని నడుమ్మపై బడుతున్నా వాక్యకర్మలగని నిశ్చయమ్మనుడవు దుఃఖ సంతప్తులైన మానవకోటికిలక్షార్యాల్ని, అమృత సందేశాన్ని అందచేసిన పవిత్రస్వరూపుడవు, కరుణామూర్తివి.'

గాంధీజీ దివ్యసందేశం పట్ల యూరప్, అమెరికాల ఆసక్తి

—ఆచార్య అగర్వాలా ప్రకటన

బెర్లిన్, ఆగస్టు 10—

గాంధీమహాత్ముని అమరసందేశంపట్ల యూరప్‌లోని కోటానుకోట్ల ప్రజానీకానికి అత్యద్భుతమైన ఆసక్తి కలిగిందని గాంధీజీ శిష్యుడు, ప్రముఖ విద్యావేత్త ఆచార్య అగర్వాలా నేడిక్కడ వెల్లడించారు.

వివిధ దేశాలలోని విద్యావిధానాలను పరిశీలించే నిమిత్తమై ప్రస్తుతం ఆయన ప్రపంచమంతా పర్యటిస్తున్నారు.

దానెక్కడికి వెళ్ళినా, అక్కడి వారందరూ గాంధీజీ అహింసామార్గంపట్లఅత్యంత ఆసక్తిని ప్రదర్శిస్తూ, నేను ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ, ముఖ్యంగా ద్వితీయ ప్రపంచ సంగ్రామంతో ఛిన్నాభిన్నమైపోయిన యూరప్ బాధలకు గాంధీ జీవితవిధానమే పరిష్కారమార్గం కావగుననే అభిప్రాయానికి వస్తున్నారనికూడా ఆచార్య అగర్వాలా అన్నారు.

వైనా, జపాన్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియం, స్విట్జర్లెండ్‌లలో పర్యటనచేసి ఆయన ఇక్కడికి వచ్చారు.

సర్వోదయ సమాజం తరపున ఈ దేశాలన్నింటిలోను ఆయన ఉపన్యాసా లిచ్చారు.

సర్వోదయ సమాజంలో అన్ని దేశాలు చేర వచ్చునని, సత్యం అహింసల పట్ల విశ్వాసంకల వారందరు ఆ సమాజంలో చేరవచ్చునని పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ అగర్వాలా అన్నారు.

ప్రపంచానికి కొత్త దృక్పథం అత్యవసరమై నప్పుడు తన అమర సందేశాన్ని గాంధీజీ వినిపించడం చేతనే, ఆయన సిద్ధాంతాలపట్ల ఇంతగా ఆసక్తి జనించడానికి కారణమని వివరిస్తూ, కొందరు వేదాంతశాస్త్ర కోవిదులు సూచించినట్లు సమస్యల పరిష్కారానికి శాస్త్రీరిపోవకమన మార్గాలగాకుండా అసలు సమస్యనే మొత్తంగా పరిష్కరించడానికే మార్గాన్ని సూచించడమే గాంధీజీలోగల విశిష్టతయని అగర్వాలా అన్నారు.

లక్ష్యం ఎంతటి పవిత్రమైనదో, తత్ సాధన కూడా అంతటి పవిత్రమైనదిగా వుండాలన్నదే ఆయన అమర సందేశానికి జీవగర్రయని వివరిస్తూ ఆచార్య అగర్వాలా ఇంకా ఇలా పేర్కొన్నారు:—

"తమది స్వతంత్రదేశ మైనప్పటికీ, తమ నాయకులు తమదేశంలోనే బానిసలుగా పరిణమించడుతూ వుండడంచేత, పాశ్చాత్యాల్ని పాశ్చాత్యదేశోని మాతృదేశానికి స్వాతంత్ర్యం సమకూర్చిన గాంధీజీ సిద్ధాంతాలపట్ల జపాన్ లో అత్యంత ఆసక్తి కనబడుతున్నది

"జపాన్‌లో గాంధీజీ అమర సందేశంపట్ల కానవచ్చినంతటి ఆసక్తి జర్మనీయందలోకూడా కనిపిస్తున్నది ఒకతరంలోనే రెండు పర్యాయములు అప జయానికి పాల్పడడమే దీనికి కారణం. ఇట్టి ఆసక్తినే ఐర్మపీరోకూడా కాంచగలనని నేను అనుకొంటున్నాను."

ఈ అన్ని దేశాలవారు గాంధీజీ రచనలను తమ భాషలలోనికి అనువదించాలని కోరుతున్నారని సర్వోదయ సమాజంద్వారా అది సంభవమని తా నాశిస్తున్నానని ఆచార్య అగర్వాలా అన్నారు.

రేపు, ఎల్లుండికోగా బెర్లిన్ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులను కలుసుకొని, శుక్రవారంనాడు ఆయన ఇక్కడినుంచి బయలుదేరి ప్రాగ్ వెడతారు. అక్కడినుంచి వియన్నా, ఫ్లారెన్స్, రోమ్, గ్రీస్, టర్కీ, సిరియా, ఇజ్రాయెల్, ఇరాక్, పాకిస్తాన్‌లలో పర్యటించి ఢిల్లీ చేరగలరు.

కలకత్తాలో సంఘటనలు

ఎనిమిదిమంది విద్యార్థులకు గాయాలు

సభను ఏర్పాటుచేయడంలో వచ్చిన కలహం ఫలితం

కలకత్తా, ఆగస్టు 9—

"క్విట్ ఇండియా" దినోత్సవం జరపడానికి విశ్వవిద్యాలయ ఆవరణలో కూడిన విద్యార్థులలో రెండు తెగలవారిమధ్య జరిగిన సంఘర్షణ ఫలితంగా ఎనిమిదుగురు గాయపడ్డారు.

విద్యార్థుల కాంగ్రెస్ సభ్యులకు, కమ్యూనిస్టుల ఆధ్వర్యంక్రింద పనిచేస్తున్న విద్యార్థి సంస్థవారికిమధ్య ఈసంఘర్షణ జరిగింది

స్వల్పంగా గాయపడిన ఈ ఎనిమిది మందిని ఆస్పత్రిలో చేర్చుకోవడమే కాక చిన్న చిన్న దెబ్బలుతగిలిన ఇంకా అనేకమంది విద్యార్థులకు చికిత్స చేయబడిందికూడా

క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంలో సమష్టిగా సభ జరపాలనే ప్రతిపాదనపై ఈ సంఘర్షణ బయలుదేరింది. సంఘర్షణలో ఇటు కరార్లు, లాఠీలు విశేషంగా ఉపయోగించబడ్డాయి. సభకు ఏర్పాటుచేసిన మైక్రోఫోనులు చితుకగొట్టబడ్డాయి. కొన్ని బాటులుబయటకూడా ప్రేల్చబడ్డాయి.

ఇంక, పరిస్థితి ప్రతిమించి పోగల పరిస్థితి అవడం మొదలు వినబడివున్న పోలీసులు జోక్యం కలిగించుకొని విద్యార్థి గుంపులను చెదరగొట్టారు.

సాయంకాలంలో ఒక ప్రత్యేక మిలిటరీ అధికారులు సదుపాయం అందుకొని సంపించడానికి ప్రయత్నించగా నేను అవరోధం కలిగించిన కార్మికుల గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేయవలసివచ్చింది.

ఈ సంవత్సరంలో నలుగురు అరెస్టు చేయబడి, తరువాత విడుదల చేయబడ్డారు.

సింధు రాష్ట్రంలో ఆగస్టు 25 వ తేదీనుంచి సమ్మె సాగించడానికి సింధు రాష్ట్రీయ మోటారు రవాణా కార్మికుల యూనియన్ బుధవారం నాడు తీర్మానించింది.

శ్రీ అరవిందయోగికి నొబుల్ బహుమతి

మదాం గేబ్రీలా ప్రతిపాదన

బొంబాయి, ఆగస్టు 10—

1950 వ సంవత్సరంలో శ్రీ అరవిందయోగికి సాహిత్యంలో నోబుల్ బహుమాన మివ్వాలని మదాం గేబ్రీలా మిస్ట్రిల్ (ఈమెకు 1945 లో నోబుల్ బహుమానం యివ్వబడింది) ప్రతిపాదించగా ప్రఖ్యాత రచయిత్రి మిస్ పెరల్ బక్ ఆ ప్రతిపాదనను సమర్థించగలదని ఇక్కడ తెలియ వచ్చింది.

స్టాక్‌హోమ్‌లో జరుగనున్న అంతర్జాతీయ పార్లమెంటరీ యూనియన్ సమావేశానికి హాజరు కానున్న ఇండియన్ రాయబారవర్గం సెప్టెంబర్ 2 వ తేదీన ఢిల్లీనుంచి బయలుదేరివెళ్ళి అక్టోబర్ 18 వ తేదీకి తిరిగి వస్తుంది

టిబెట్టు—చైనా నామమాత్రాధికారాన్ని త్రోసిపుచ్చి ఇండియాతో మరింత పొత్తుకు ఆలోచన

వాషింగ్టన్, ఆగస్టు 10—

చైనీస్ నేషనలిస్టు ప్రభుత్వం ప్రస్తుత దురవస్థ కారణంగా టిబెట్ 18 వ శతాబ్దంనుంచి తనపై చైనాకుగల నామమాత్రపు అధికారాన్ని త్రోసివేసి, తన పొరుగునవున్న ఇండియాతో అధిక రాజకీయ సంబంధబాంధవ్యాలను కలిగించుకొనవచ్చునని ఇక్కడి రాజకీయ పరిశీలకులు నేడు తమ విశ్వాసాన్ని వెలిబుచ్చారు.

భారతప్రభుత్వం టిబెట్ రాజధాని లాసాకు ఒకరాయబారిని పంపడానికి ప్రయత్నిస్తున్న సమయంలో టిబెట్ ప్రభుత్వం లాసాలో వున్న చైనీస్ ప్రతినిధివర్గాన్ని దూరంగా, టిబెట్ చైనాతోకంటే ఇండియాతో నే సంబంధం పెట్టుకోవడం ఎక్కువ శ్రేయస్కరమని భావిస్తున్నారు. సహకరించడం అన్నట్లు తత్వం కలిగించుకొనడంకోసం ప్రయత్నించడం లేదాయని ఇక్కడివారు ఊహిస్తున్నారు. లాసాలో ఇండియా ప్రభుత్వం వాణిజ్య ప్రతినిధి ఇదివరకే వున్నాడు. ఇతను బ్రిటిష్ వారిచే లోగడ నియమించబడినవాడు. ఇండియాతో టిబెట్ జరుపుతున్న వాణిజ్యానికి ఈయన బాధ్యుడు. విజాతిని విదేశాలలో టిబెట్ వ్యాపారం చేస్తున్నది ఒక్క ఇండియాలోనే

1911 లో చైనా విప్లవం జరిగినప్పుడుకూడా లాసానుంచి చైనా ప్రతినిధివర్గాన్ని పంపించి వేయడం జరిగింది. ఆ సమయంలో టిబెట్‌వారు చైనీస్ సేనలనుకూడా తమదేశంనుంచి వెళ్ళగొట్టారు. దీనితో టిబెట్‌పై చైనీస్ అధికారం కొంతవరకు తగ్గింది కాని, చైనావారు మరల టిబెట్‌పై 1911 కు ముందున్న అధికారాన్ని కాకపోయినా నామమాత్రపు అధికారాన్ని సంపాదించారు

టిబెట్ ఇండియాల మధ్య వాణిజ్యం అతి ప్రధానమైనందువల్ల ఇండియా ఇటీవల టిబెట్‌కు తనకు మధ్యన కల స్వతంత్ర రాజ్యాలతో ఒడంబడికలు జరుపుకొనడంవల్ల చైనా టిబెట్ సంబంధం తొలగి చైనా-ఇండియా మైత్రి నెలకొనవచ్చునని ఇక్కడివారు ఊహిస్తున్నారు.

టిబెట్ దాలై లామకు ఎంతో ప్రమాదకరం ఏర్పడిపోయిందని ప్రభుత్వం సవరిగా తన సరుకులను ఎగుమతి చేయడానికి ఇష్టపడు తున్నట్లు విరుదు అమెరికాకు వచ్చిన టిబెట్ వాణిజ్య రాయబారవర్గ ప్రతినిధులు తెలియజెప్పారు. ఇండియా టిబెట్ అధికార ఒడంబడిక ఏర్పడడంతో దాదాపు తీర్పగలగవచ్చునని ఇక్కడివారు అనుకుంటున్నారు. టిబెట్ సరుకులకు ఇండియా రూపాయలను చెల్లించి, వాటిని అమెరికాకు ఎగుమతిచేసి డాలర్లు సంపాదిస్తున్నది

రాజ్యాంగ పరిషత్తులో సభ్యుల గుసగుసలు

రాజేంద్రబాబు మందలింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

రాజ్యాంగ పరిషత్తులో చర్చలు జరుగుతున్న సమయంలో అసలు చర్చతో నిమిత్తం లేకుండా తమలోతాము ఇతర విషయాలను గురించి ప్రసంగించుకొనే సభ్యులను అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు మందలించారు.

ఆయన ఇలా అన్నారు:

"ఇది చెప్పడం నా కిష్టంలేదు అయినాసరే సభలో జరుగుతున్న సమయంలో అనేకమంది గోష్ఠులు ప్రారంభించడం నేను గమనించాను. అందువల్ల అసలు చర్చలు వినాలని కూడా వచ్చిన వారికికూడా ఇబ్బందికలుగుతున్నది.

అంతేగాక, అసలు విషయాన్ని సభ్యులు వినడం మానేసి, ఈ గోష్ఠులవల్లనే సభ్యులు ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. (నవ్వు) కనుక సభ్యులకు నా దొక్కటే విజ్ఞప్తి—పరిషత్తు చర్చలకు సంబంధించని విషయాలపై ఇక్కడ కాక, మరెక్కడైనా మాట్లాడుకోండి"

కలకత్తాలో ట్రాం ప్రమాదంలో ఒక పసిబిడ్డ మరణం

ట్రాంబండ్లపై పౌరులచే రాళ్లవర్షం

కలకత్తా, ఆగస్టు 10—

నేటి మధ్యాహ్నం కలకత్తా నగర మధ్యంలో గల బౌబజారు వీధిలో జరిగిన ట్రాంబండి ప్రమాదంలో రెండేళ్ళ వయసుగల ఒక పిల్ల మరణించడంతో ఆ చుట్టు పట్లవున్న పౌరులు ఆగ్రహావేశపరవశులై అక్కడ గుంపుగాచేరి వచ్చిపోయే ట్రాంబండ్ల రాళ్ళ వర్షం ప్రారంభించారు

ఎనిమిది పరవానికి కారణభూతమైనవని ఆ రూపొందిన నాడు ఒక ట్రాంబండిని ఆపుచేసి దాని డ్రైవరును, కండక్టరును ఏమీవంటలోవున్న ఒకటి నిప్పంటించడానికి ప్రయత్నించారు అయితే ట్రాంబండి వారు కొంచెం సేపటికి ఎలాగో వారి చేతులనుంచి తప్పించుకుని బయట పడ్డారు

ఇంతలో పోలీసులు అక్కడకు వచ్చి గుంపును చెదరగొట్టారు. ఈ సంబంధంలో ఇద్దరినో అరెస్టుచేయబడ్డారు.

రాయవెల్లూరుజైలు సంఘటనలు

కమ్యూనిస్టు డిటెన్యూలు తుపాకులు తయారుచేశారన్నవార్త నిజంకాదని మద్రాసు ప్రభుత్వం ప్రకటన

మద్రాసు, ఆగస్టు 10—

రాయవెల్లూరు జైలులోగల కమ్యూనిస్టు డిటెన్యూలు తుపాకులు తయారుచేస్తున్నారని, జైలు అధికారులు సోదాచేయగా 150 తుపాకులు దొరికాయని పత్రికలలో ప్రకటింపబడిన వార్త నిజం కాదని మద్రాసు ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఈ సందర్భంలో వెలువడిన ఫోర్ట్ సెంట్ జార్జి గెజిట్ ప్రకటన క్రిందివిధంగా వున్నది:

"7.8.49 తేదీగల "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికలో "వెల్లూరు జైలులో కమ్యూనిస్టుల ఆయుధాగారం" అనే శీర్షిక క్రింద ఒక అందోళనకరమైన వార్త ప్రకటించబడింది.

వెల్లూరు జైలులో డిటెన్యూలనుంచి 150 నాటుతుపాకులు అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు ఈవార్తలో పేర్కొనబడింది. తుపాకులకు అవసరమైన లోహం దొంగతనంగా జైలులోకి తెప్పించి పుంచవచ్చునని, వార్డర్లచే డిటెన్యూలు గదులు పరిశీలన తగినంతగా లేదని ఈ వార్తలో వుంది.

"ఈ వార్తలు పొత్తిగా అతిశయోక్తులుగాను, అనవసరమైన ఆందోళన కలిగించేవిగాను వున్నాయి. 4.8.49 తేదీగల ప్రకటనలో డిటెన్యూల గదుల సోదాపగల కారణాలను, సోదావివరాలను ప్రభుత్వం సవివరంగా పేర్కొన్నది ఈ సోదాలో ఆయుధాలుగా వుపయోగించదగిన కొన్ని కొయ్యముక్కలు, కర్రలు దొరికాయి కాని తుపాకులు ఏమీ దొరకలేదు. వాటిలో సీసా రేకు ముక్కలు అంటించబడి తుపాకిలాగ కనబడేట్లు ఒకటిమాత్రం వుంది. అది తుపాకిగా వుపయోగించడానికి పనికివచ్చేదికాదు. అందుచేత 150 తుపాకులు దొరికాయనడం సరికాదు

"డిటెన్యూలు అవరణను జైలు అధికారులు దాగానే పరిశీలిస్తున్నారని, అందుకు తగినంతమంది వార్డర్లు ఉన్నట్లు కలదనికూడా ఈ సందర్భంలో ప్రభుత్వం స్పష్టపరచ గోరుతున్నది బయటనుండి జైలులోకి ఏవస్తువు రహస్యంగా చేరకుండా తగిన బందోబస్తు లోగడే చేయబడి వున్నందున డిటెన్యూలు వివిధ వస్తువులను దొంగతనంగా జైలులోకి చేరవేస్తున్నారనే అభిప్రాయంకూడా సరికాదనే చెప్పాలి."

అధికారులతో జైళ్ల శాఖామంత్రి శ్రీ మాధవమీనన్ సంప్రతింపులు

మద్రాసు ప్రభుత్వం ప్రధానకార్యదర్శి శ్రీ కె రామున్నిమీనన్, జైళ్ల ఇన్స్‌పెక్టర్ జనరల్, లెఫ్టినెంట్ కర్నల్ జి యస్. గిల్, నగరంలోని మరియిద్దరు పోలీసు అధికారులు ఒక రాయవెల్లూరు పోలీసు అధికారికోకలిసి నేడు ప్రభుత్వ కార్యాలయంలోని తనగదికో జైళ్లశాఖామంత్రి శ్రీ కె మాధవమీనన్ సంప్రదింపులు జరిపారు

కాశ్మీర్ యుద్ధవిరమణ సంధిపై చర్చ

ఇండో-పాకిస్తాన్ సమష్టి సమావేశానికి కమిషన్ ఆహ్వానం

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

గడచిన ఆగస్టు నెల విచ్ఛిన్నమైన కాశ్మీర్ యుద్ధవిరమణ సంధి ఏర్పాటును అమలు జరపడం విషయమై పాకిస్తాన్‌తో సమష్టి ప్రాథమిక చర్చలు జరపడానికి కాశ్మీర్ కమిషన్ ఇండియా ప్రభుత్వానికి పంపిన ఆహ్వానం నేడు శ్రీ గిరిజాశంకర్ బాజ్‌పాయికి అందచేయబడింది ఎవరిపై సమావేశం రావల్పిండిలో ఎపుడో జరిగేది ఆయనకు అందచేయబడింది.

ఎర్ దాక్‌పాయికి ఆహ్వానం అందచేయడానికి వచ్చిన కాశ్మీర్ కమిషన్ ఉపకార్యదర్శి పాకిస్తాన్ ప్రభుత్వానికి కూడా ఆహ్వానం అందచేయడం కోసం నేడే కరాచీ బయలు దేరారు పాకిస్తాన్ ప్రభుత్వం జవాబును తీసుకొని తిరుగు ఇండియా విదేశాంగ కార్యాలయం జవాబు కోసం రెండు రోజుల తర్వాత న్యూఢిల్లీకి వస్తారు.

11 వ తేది ఆంధ్రదేశములో విడుదల

జూపిటర్ వారి కన్నియొక్క కాదలి లేక... తప్పుల తమాషా

కథా సంగ్రహము

స్వర్ణపురి వీరశేఖరవర్మ మహారాజుకి ఆదిత్యుడు చంద్రిక అనే ఇద్దరు కవలపిల్లలు వున్నారు ఇద్దరూ చూడటానికి ఒకే ఆకారంతో ఉంటారు. ఒకరోజు రాజు విహారానికి వెళ్ళిన సమయంలో కనిపెట్టి దుర్జయుడనే ప్రధాన సేనాధిపతి ఆ రాజ్యాన్ని కబళించి చంద్రికను తనదాన్నిగా చేసుకోవాలని పన్నాగం పన్నుతాడు. కాని నమ్మకమైన రాజసేవకుడు సత్యసంధుడు దుర్జయుని బారినుంచి తప్పించాలనే ఆశతో ఆదిత్య, చంద్రికల్ని ఓడలో ఎక్కించుకుని సముద్ర ప్రయాణం సాగిస్తాడు. సముద్రంమీద వున్నట్లుండి ఒక పెద్ద తుపాను చెలరేగి ఓడను ఛిన్నాభిన్నం చేస్తుంది ఆదిత్యుడు ఒకవైపు, చంద్రిక ఇంకోవైపు సముద్రంలో కొట్టుకుపోతారు.

ఆదిత్యుని వెళ్లిపోయిన చంద్రిక ఓ సముద్రతీరాన మూర్ఛపోయి వుండగా అక్కడి దొంగలవాళ్ళు కనిపెట్టి ఆమెను తమ గూడెంలోకి తీసుకెళ్ళి కాపాడుతారు. ఆదిత్యుడు ఓడ తేపనువల్ల కాపాడబడతాడు.

దొంగవాళ్ళ చేతుల్లో చిక్కిన చంద్రికను దక్కించుకోడం ఎవరికైనా అన్యులకు యత్నిస్తారు ఈ సంగతి గ్రహించి చంద్రిక తనకుటుంబాన్ని తెలియకుండా మగవేషం ధరించి తిన్నగా దొంగవాళ్ళగూడెంనుండి బయటపడుతుంది.

చెల్లెలికోసం ఊరంతా గాలించి విసిగి వేసారిపోయిన ఆదిత్యుడు ఆఖరికి ప్రాణత్యాగం చేసుకోటానికి కొండకొనకి ఎక్కి క్రిందికి దూకబోయే సమయంలో ఒక సన్యాసివచ్చి అతన్ని కాపాడుతాడు "ఓయీ పిచ్చివాడా! నీ చెల్లెలు చచ్చిపోలేదు అనే విషయం మర్చిపోయి ఈ పని చేయబోతున్నావు ఒకవేళ మళ్ళీ కనబడలేదని నీ చెల్లెలు విలపిస్తూవుంటుందేమో, నీకు తెలుసా?" అని నీతులు బోధిస్తాడు. అంతటితో ఆదిత్యుడికి మనస్సు కుదుటపడుతుంది చెల్లెలి అన్వేషణకోసం బయలుదేరుతాడు.

దొంగవాళ్ళగూడెంనుంచి బయలుదేరిన చంద్రిక తిన్నగా వసంతపురి చేరుకుంటుంది. వసంతపురి రాజుకి వసంతోత్సవం మహావైభవంగా జరుగుతుంది. చాలామంది ఆ ఉత్సవంలో పాల్గొంటారు అందులో అక్కడ అలంకారభూపతి అనే నర్తకీమణి ప్రత్యేకంగా పాల్గొంటుంది. ఇంతకీ కారణం ఏమిటంటే వసంతోత్సవానికి ఆ పురికంతా గొప్ప అందకత్తె అయిన మేఘలాదేవి నాట్యానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేస్తారు. కలిమిత కాంత పెట్టుకొని జీవిస్తున్న మేఘలాదేవి ఆరోజు నాట్యం చాలా బాగాచేసి అందర్నీ తన్మయుల్ని చేస్తుంది ఆమె రూపలావణ్యాల్ని చూసి రాజు మోహిస్తాడు. అతనేకాదు. అలంకార భూపతికికూడా ఆమెమీద మోహం పుడుతుంది నాట్యం పూర్తికాగానే మేఘలాదేవి వెళ్ళిపోతుంది. కాని రాజుకి ఆమెమీద మోహం తగ్గలేదు పైగా తన అధికారాన్ని ఆమెమీద చెలాయించాలనే కోరిక పుడుతుంది.

ఆ సమయంలో మగవేషంలోవున్న చంద్రిక అంతఃపురం వసంతవనంలోకి వచ్చివుంటుంది ఆజ్ఞ పొందకుండా లోపలి ప్రవేశించి నందుకు కోపంతో ఆమెను రాజసన్నిధికి తీసుకెళ్తారు రాజు అతని పేరేమని అడుగుతాడు మగవేషంలోవున్న చంద్రిక తనపేరు "కర్ణమణి" అని చెప్పుకుంటుంది. కర్ణమణియొక్క పాండిత్యానికి మెచ్చుకుని రాజు ఆమెను తన ఆస్థాన గాయకుడిగా నియమించుకుంటాడు.

ఒకరోజు రాజు కర్ణమణితో "నేను ఈపురి గొప్ప అందకత్తె అయిన మేఘలాదేవిని ప్రేమించాను ఆమెను నా స్వాధీనం చేయటానికి నువ్వే పూనుకోవాలి" అని బతిమాలుకుంటాడు కర్ణమణి రాజుకోసం మేఘలాదేవివద్దకు రాయబారిగా వెళ్తుంది కాని ఇక్కడే ఒక చిక్కువచ్చి పడుతుంది; రాజుగారి ఆస్థాన గాయకుడిగా నియమించబడిన చంద్రిక మగవేషంలో వున్నా రాజుగార్ని మనసారా ప్రేమించింది. ఈ సంగతి రాజుగారికి తెలియదు

ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో రాజుగారు ఇంకో అమ్మాయిని ప్రేమిస్తున్నాడంటే చంద్రిక మనస్సు ఒప్పుతుందా? అదీగాక రాజుగారి ప్రేమకోసం తను మేఘలా వద్దకు రాయబారిగా వెళ్ళడమంటే ఎలా వీలవుతుంది? ఇంతకీ తను ఎవరి అనే విషయం బయటపడ కూడదు. 'కర్ణమణి' అనే పేరును నిలబెట్టుకోవాలి ఇలా యోచించి ఆఖరికి రాజుగారి ఆజ్ఞప్రకారం మేఘలాదేవిని చూడటానికి వెళ్తుంది.

మేఘలాదేవి భవనం వాకిట మాసంలో అలంకార భూపతి వుంటాడు. కర్ణమణి లోపలికి వెళ్ళేసమయం కనిపెట్టి వాళ్ళిద్దరూ ఆమెను కొట్టడానికి వెళ్ళబోతుండగా అడ్డుతాడు. ఆసమయంలో కర్ణమణి పాటపాడుతుంది లోపల భవనంలో వుంటున్న మేఘలాదేవి ఆ పాటను ఆలకించి కర్ణమణిని లోపలికి పంపించమని చెలికత్తెతో చెప్పి పంపుతుంది. కర్ణమణి లోపలికి వెళ్తుంది. మగవేషంలోవున్న చంద్రికను నిజంగా మగవాడనే నమ్మి ఆమె అందాన్నిచూసి మేఘల మురిసిపోతుంది కాని కర్ణమణి తానువచ్చిన విషయాన్నిగురించి మేఘలాదేవితో చెప్పి తనికి తన వున్న ఆశను వదులుకోమంటుంది. రాజు ప్రేమకునేను ఎంతమాత్రమూ బాధ్యురాలను కానని తెగేసి చెప్పి పంపుతుంది

కర్ణమణి నిరాశతో రాజువద్దకి వచ్చి ఆ వ్యవహారాన్ని పూసగుచ్చినట్లు చెబుతుంది. కానీ రాజు మేఘలాదేవిని ఎలాగైనా అనుకరించాలని సంకల్పిస్తాడు. మళ్ళీ మేఘలాదేవివద్దకువెళ్ళి తన కోరికను బయల్పరచమని కర్ణమణితో చెప్పి పంపుతాడు

కర్ణమణికి ఇదొక పెద్ద సమస్యగా తయారయింది రాజు మేఘలాదేవిని ప్రేమిస్తున్నాడు. మేఘలాదేవి కర్ణమణిని ప్రేమిస్తోంది. కాని కర్ణమణి రాజును ప్రేమిస్తోంది

కర్ణమణికి ఇప్పుడో యోచన కలిగింది. తను మగవేషంలో వుండటం వల్ల తన నిజస్వరూపాన్ని రాజు తెలుసుకోలేక పోతున్నాడు. అసలు మామూలు ఆడవేషంతో తయారైతే రాజు తన అందాన్ని చూసి మోహిస్తాడు. ఈనెపంలో కర్ణమణి అంతఃపురానికి కొంత దూరంగావుండే తోటలోకివెళ్ళి తన మగవేషం మార్చుకుని అందమైన స్త్రీగా తయారౌతుంది ఆతోటకి రాజుగారు అప్పుడప్పుడూ వచ్చిపోయే వాడుక; అందువల్లనే కర్ణమణి ఈ ఎత్తువేసి కూర్చుంది.

ఇట్టి సమయంలో చెల్లెలి చంద్రికకోసం వెదుక్కుంటూ వస్తున్న ఆదిత్యుడు వసంతపురికివచ్చి చేరుతాడు అతడు వర్తకుడని మేఘలాదేవి వుంటున్న వీధిగుండా వెళ్తుంటాడు. వాకిటవున్న మామ, అలంకార భూపతులిద్దరూ అతన్నిచూసి అతడే కర్ణమణి అని అనుకుంటూ ఆదిత్యుని బెదిరిస్తారు కాని ఆదిత్యుడు మగవాడు పౌరుషం కలిగిన రాజవంశంలో పుట్టిన ఆలంకారభూపతి ఆదిత్యుని అవమానకరంగా మాట్లాడుతుంటే చూసి ఆదిత్యుడు సహించలేక పోతాడు ఇద్దరూ కత్తులతో పోరాడుతారు ఆఖరికి అలంకారభూపతి అవమానితుడై వెనుదిరుగుతాడు. ఆదిత్యుని సాహసాన్ని భవనంనుండి కనిపెడుతున్న మేఘలాదేవికి ఎట్టలేని సంతోషం కలిగింది. ఆదిత్యుణ్ణి కర్ణమణి అనుకుని ఎక్కువ గౌరవ మర్యాదలతో లోపలి కాహ్వానించింది. ఆదిత్యుడు మేఘలాదేవి అంగీకారం మేరకు పాటపాడుతాడు మేఘలాదేవి మైమరచి నాట్యం చేస్తుంది. కాని ఆదిత్యుణ్ణి ప్రేమిస్తున్నటుగా సిగ్గువిడిచి చెబుతుంది. ఇదంతా చూస్తే ఆదిత్యుడికేమీ పాలుపోదు. అన్నీ అతనికి వింతగా తోస్తుంది. ఆదిత్యుడు మేఘలాదేవి ఇష్టానికి ఒప్పుకుని ఆమెతో ప్రణయ క్రీడలు సల్ప సమకట్టుతాడు.

కర్ణమణిమీద ఈర్ష్యతో కుమిలిపోతున్న మామ, అలంకార భూపతులిద్దరూ రాజువద్దకువెళ్ళి "ప్రభూ! కర్ణమణి మీకోసం రాయబారిగా వెళ్ళి ఆఖరికి ఆమెను తనవల్లో వేసుకున్నాడు" అని చాడీలు చెబుతారు. రాజు మొదట్లో నమ్మలేదు. కాని రాజు నిజం తెలుసుకున్న సమ్మతం కర్ణమణిని వెంటనే ఖైదీచేయమని ఆజ్ఞయిస్తాడు. పాపం! ఏమీఎరుగని ఆదిత్యుడు చెరసాల్లో బంధింపబడుతాడు. ఈ వ్యవహారం సహించలేక మేఘలాదేవి పిచ్చిదానిలాగ విలపిస్తుంది.

పూలతోటకి మనస్సాంతికోసం వెళ్ళిన కర్ణమణి నిజమైన చంద్రికవేషంతో విహరిస్తూ వుంటుంది అనుమానంతో రాజుగారు అటువైపు ఏదోపనిగా వస్తారు చంద్రిక ఒంటరిగా విహరిస్తుండటం కనిపెడుతారు. ఆమె అందం చూసి మోహిస్తారు

మరునటి రోజు మేఘలాదేవిని మోహించాడనే నేరంమీద శిక్ష వేయబడిన ఆదిత్యుణ్ణి న్యాయసభకు తీసుకువస్తారు. రాజు అతని నేరం చదివిస్తాడు.

"నాపేరు కర్ణమణికాదు—ఆదిత్యుడు. మేఘలాదేవిని నే నింతకు ముందు చూసియుండలేదు" అని వాదిస్తాడు.

ఆదిత్యుడు ఎంత చెప్పినా రాజు పెడచెవిని పెడుతాడు. "రాజద్రోహం చేసినవారికి మరణదండన విధించక తప్పదు" అని తీర్పు చెబుతాడు న్యాయసభలో పెద్దగందరగోళం బయలుదేరుతుంది.

ఆదేసమయంలో చంద్రికకోసం వెదకుతున్న సేనాధిపతి దుర్జయుడు తన సైన్యంతోసహా వసంతపురికి వస్తాడు. పూలతోటలో వనాన్ని చంద్రిక దుర్జయుడికి కళ్ళ బడుతుంది. వెంటనే దుర్జయుడు ఆమెను బలాత్కరించి గుర్రంమీద తీసుకుపోతాడు. ఈ సంగతి మేఘలా రాజుగారితో చెబుతుంది దుర్జయుని సైన్యాన్ని అందరూ అడ్డగిస్తారు దుర్జయుడి సైన్యం చెల్లాచెదరై పోతుంది. ఆఖరికి ఆదిత్యుడికీ దుర్జయుడికీ కత్తుల పోరాటం జరుగుతుంది. పోరాటంలో రాజద్రోహి దుర్జయుడు ఓడిపోతాడు.

విజయంపొందిన వీరులంతా దుర్జయుణ్ణి చంపిన కర్ణమణిని (ఆదిత్యుణ్ణి) పొగడుతూ అంతఃపురం చేరుకుంటారు చంద్రికను చూసింతే తడవుగా ఆదిత్యుడు ఆమెను ప్రేమతో కౌగలించుకుంటాడు. రాజుగారికి ఒక పెద్ద సందేహం కలుగుతుంది. "అందరూ కర్ణమణిని ఆదిత్యుడని పిలుస్తున్నారుకదా; అయితే కర్ణమణిని ఎక్కడకు మాయమయ్యాడు?" అని అడుగుతాడు. చంద్రిక ఒక్కచిరునవ్వునవ్వి "ప్రభూ! మీ కర్ణమణిని ఇప్పుడే తెస్తాను, కాస్త ఆగండి" అంటూ తెరవెనక్కువెళ్ళి మగవేషం మార్చుకుని బయటికివస్తుంది. రాజుకి ఇదంతా ఏమీ అర్థంగాక విస్తుపోయిచూస్తారు అప్పుడు చంద్రిక మగవేషంలోని తనే ఆయన ఆస్థాన గాయకుడినని అంతా రాజుకు వివరంగా విప్పిచెప్తుంది. రాజుగారికి ఆశ్చర్యం కలిగి కర్ణమణిని నువ్వేనా? అని అడుగుతాడు, చంద్రిక "అంతా నేనే" అంటూ నవ్వుతుంది.

ఆదిత్యుడు ప్రేమించిన మేఘలాదేవికీన్నీ, రాజు ప్రేమించిన చంద్రికకూ మహావైభవంగా వివాహం జరుగుతుంది.



Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the Indian Express Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No M 3938.

సంపుటి 12 సంచిక 127
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
13-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

గాంధీజీ ఆత్మకథ

—త్వరలో జర్మన్ భాషలో ప్రచురణ

స్టాక్‌హోం, ఆగస్టు 10— గాంధిమహాత్ముని స్వీయచరిత్రను జర్మన్ భాషలో త్వరలోనే ప్రచురించగలనని డాక్టర్ శ్రీధర్ నెహ్రూ నేడు ప్రకటించారు. డాక్టర్ నెహ్రూ హిందీ రచయిత. ప్రఖ్యాత జర్మన్ రచయిత గెటే వ్రాసిన "ఫాస్ట్" అనే నాటకాన్ని ఆయన హిందూస్థానీలోకి అనువదించారు.

జనరల్ ఓమర్ బ్రాడ్లీ

అమెరికా యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడుగా నియామకం

వాషింగ్టన్, ఆగస్టు 11— అమెరికా సైన్యాధికారి జనరల్ ఓమర్ బ్రాడ్లీని యుద్ధతంత్ర కార్యాలయ అధ్యక్షుడుగా ప్రెసిడెంట్ ట్రూమన్ నియమించినట్లు నేడు ప్రకటించబడింది.

"నాగరలిపితో హిందియే రాజభాష" - రాజ్యాంగపరిషత్తు కాంగ్రెస్‌పార్టీ నిర్ణయం

పదిహేనేళ్లవరకు జాతీయ వ్యవహారాల నిర్వహణకు యథాప్రకారం ఇంగ్లీషు వినియోగం

గడువులోగా హిందీని ఎంతవరకు ప్రవేశపెట్టవచ్చునో సూచించడానికి ఉపసంఘ నియామకం

న్యూ ఢిల్లీ ఆగస్టు 11— పదిహేను సంవత్సరాల అనంతరం నాగరలిపిలో హిందీ జాతీయభాష కావాలని రాజ్యాంగపరిషత్తు కాంగ్రెస్‌పార్టీ నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

అయితే, "ఏది హిందీ?" అనే విషయమై ఏకాభిప్రాయం కుదరలేదు.

హిందీ రాజభాష కాగలవరకు ఇంగ్లీషును వినియోగించాలని నిర్ణయం జరిగినప్పటికీ, ఈలోపుగ క్రమక్రమంగా ఇంగ్లీషు స్థానాన్ని హిందీ ఆక్రమించవలెనా అనే విషయమై కూడా ఏకాభిప్రాయం కుదరలేదు.

ఈ రెండు విషయాలను పరిశీలించి, పార్టీలో జరిగిన చర్చల సారాంశానికి అనుగుణంగా రాజ్యాంగ రచనా సంఘానికి సహకారంతో తగు తీర్మానాన్ని రూపొందించడానికి ఒక ఉపసంఘం నియమించబడింది.

ఇండియా రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్ పార్టీవారు నేడు మూడుగంటలసేపు చర్చ జరిపిన పిమ్మట కొంతకాలంగా వాదోపవాదాలు జరుగుతున్న జాతీయభాషా సమస్యను గురించి ఒక నిర్ణయానికి వచ్చారని తెలుస్తున్నది.

15 సంవత్సరాల అనంతరం ఇండియా జాతీయ భాషగా ఇంగ్లీషుకు బదులు దేవనాగరలిపిలో హిందీ ఉండాలని నిర్ణయం జరిగినా, ఈ 15 సంవత్సరాలలోను ఏ భాషకు ఎంత ప్రాముఖ్యం ఉండాలనే విషయాన్ని గురించి రాజ్యాంగ రచనా సంఘం [illegible] ఒక నిర్ణయం చేయడానికి ఒక ఉపసంఘాన్ని నియమించినట్లు తెలుస్తున్నది.

ఈ కమిటీలో శ్రీ కె. సంతానం, డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, శ్రీ పురుషోత్తమదాస్ టాండన్, శ్రీ బాలకృష్ణశర్మ, శ్రీ జి. ఎస్. గుప్త, శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ సభ్యులుగా వున్నారు. వీరు రాజ్యాంగ రచనా సంఘంవారితో సంప్రతించి, జాతీయభాషను సంబంధించి నూతన రాజ్యాంగంలోని క్లాజును రూపొందిస్తారు.

నేటి చర్చలలో ప్రధాని నాయకుడు పండిట్ నెహ్రూ, డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, డాక్టర్ అంబేడ్కర్, శ్రీ అనంతశయనం అయ్యంగార్ పాల్గొన్నారు.

భాషా సమస్యపై గాంధీజీ అభిప్రాయాలను పండిట్ నెహ్రూ వాక్రుచ్చారని తెలుస్తున్నది. హిందీని జాతీయభాషగా చేయడం సందర్భంలో ఏది హిందీయో తగు నిర్వచనం చేయాలి. ఇతరభాషాప్రాంతాలవారి దృష్టిలో వుంచుకొని, ఇతరభాషల పదజాలాన్ని తనలో ఇముడ్చుకొనగలిగేట్టుగా హిందీని చేయాలని పండిట్‌జీ నొక్కిచెప్పారట.

దక్షిణాది దేశంనుండి వచ్చిన సభ్యులు, బెంగాల్, అస్సాం ప్రతినిధులు ఎక్కువగా ఈ 15 సంవత్సరాలు ఇంగ్లీషునే పరిపాలనాభాషగా వాడాలని కోరారు. అయితే హిందీవారు ఈ మధ్యకాలంలో రాజభాషగా హిందీని క్రమక్రమంగా [illegible] చేయాలని తెలుస్తున్నది. క్రమక్రమంగా ఇంగ్లీషుకు బదులు హిందీని ఈ 15 సంవత్సరాల కాలంలో వాడాలనే వాదనను వారు పూర్తిగా వ్యతిరేకించారు.

15 సంవత్సరాల అనంతరం హిందీని జాతీయభాషగా చేయ్యాలనే ఈ మధ్యకాలంలో ఇంగ్లీషు స్థానే క్రమక్రమంగా హిందీని వాడుకొనుచుండాలని హిందీవాదులు వాదిస్తున్నారట.

దీనిపై తగు నిర్ణయం చేయడానికే నేడు ఉపసంఘ నియామకం జరిగింది.

రాబోవు వారం ఈ సమస్యపై ఇండియా రాజ్యాంగపరిషత్తు చర్చ జరుపును.

సన్యాసిని నిరాహారదీక్ష విరమణ

దేవనాగరిలిపిలో హిందీని జాతీయభాషగా నిర్ణయించాలని కోరుతూ వరకొన్ని రోజులనుండి నిరాహారవ్రతం సాగిస్తున్న సన్యాసిని శారదామాత నేడు తన వ్రతాన్ని విరమించింది.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు, కాంగ్రెస్ పార్టీలో తదితర అగ్రనాయకులతోను జరిగిన చర్చల అనంతరం తన కోర్కె ఫలించగలదని తనకు విశ్వాసం కలిగినందువల్ల వ్రతాన్ని విరమించినట్లు ఆమె అన్నది.

ఇండియన్ యూనియన్‌కు భరతవర్షమని పేరు పెట్టాలన్నదికూడా ఆమె కోర్కెలలో ఒకటి.

యాటంబాంబు శకంలో "యుద్ధ నియమావళి"

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘంలో ఆమోదం

జెనీవా, ఆగస్టు 12— యాటంబాంబు శకంలో నూతన "యుద్ధనియమావళి" ని 16 వారాల చర్చల అనంతరం ఆమోదించిన 61 రాజ్యాల అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘంవారు నేటితో సమావేశాన్ని ముగించారు.

గాయపడిన సైనికులక్షేమం, ఖైదుపడిన సైనికులక్షేమం (వార్ ప్రిజనర్సు), యుద్ధకైదీలకు పౌరహక్కులు, పౌరుల రక్షణ మున్నగు వాటిని పాదుకొనుటకు బ్రిటన్, అమెరికా, రష్యాలు అంగీకరించాయి.

ఏ రాజ్యంకూడా సైనికులను, పౌరులను అనవసరంగా హింసించరాదనే యుద్ధఖైదీల సంరక్షణ విషయంపై వోటింగులో ఇజ్రాయిల్ పాల్గొనలేదు. పై ఒడంబడికలను ప్రభుత్వాలు వోటింగులో అంగీకరించాయి. కాని, దానిని ఆయా ప్రభుత్వాలు తమ అంగీకారాన్ని ప్రత్యేకంగా తెలియజేయాల్సివుంది.

సమావేశం అధ్యక్షుడు మాక్స్ పెటిపీరీ (స్విస్ విదేశాంగమంత్రి) ప్రతినిధులతో యిలా అన్నారు:

నియమావళిపై సంతకాలు చెయ్యడానికి ఒడంబడికలను ప్రభుత్వాలకు పంపడం జరుగుతుంది.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ద్వారాలో కొన్ని తన [illegible] ప్రభుత్వాలు అంగీకరించాలి.

ద్వారకాని ఒడంబడికలపై సంతకాలు చెయ్యడానికి గడువు డిశంబరు దాక ఇవ్వబడింది. అన్ని రాజ్యాలూ నేడే సంతకాలు చెయ్యవచ్చు.

సిడ్నీ, ఆగస్టు 11— ఆస్ట్రేలియన్ గనుల కార్మికుల ఫెడరేషన్ కేంద్ర కార్యాలయం విధించిన గనుల సమ్మెను ఆగస్టు 13 వ తేదీలో ముగించవలసిందిగా గనుల కార్మికులను ఆదేశిస్తున్న ఫెడరేషన్ కార్యదర్శి మిస్టర్ ఆర్. హామిల్టన్ నేడు ప్రకటించారు.

ఫెడరేషన్ ఈ నిర్ణయాన్ని ఆమోదించడంకోసం గనుల కార్మికుల యూనియనులన్నీ రేపు సమావేశం కానున్నాయి.

బర్మా ప్రభుత్వం పక్షానికి తిరిగి పోవడానికి ఎర్రజెండా కమ్యూనిస్టుల నిర్ణయం

రంగూన్ ఆగస్టు 11— విప్లవ పక్షాలను విరమించి కరెన్ తిరుగుబాటును అణచడానికై ప్రభుత్వ సైన్యాలతో సహకరించవలసిందని తన అనుచరులందరికి ఎర్రజెండా కమ్యూనిస్టుల నాయకుడు థాకిన్ సో ఉత్తరువు పంపినట్లు ప్రకటించబడింది.

దిగువ బర్మాలోని అనేక రంగాలలో గత కొన్ని వారాలనుండి ఎర్రజెండా కమ్యూనిస్టులు కరెన్‌లపై దండయాత్ర జరుపుతున్నారు. కొందరు కరెన్ నాయకులను ఎర్రజెండా కమ్యూనిస్టులు అరెస్టు చేశారుకూడా.

బాసీన్, హెంజాడ, ఇన్‌సీన్, రంగూన్‌ల సమీపంలో [illegible] ముమ్మరంగా సాగుతున్నట్లు తెలియవస్తున్నది.

యూనియన్ రాజధానిలో (రైల్వే) కమ్యూనిస్టులతో [illegible] తెల్లజెండా కమ్యూనిస్టులు [illegible] పర్వాలు ఒకేసారి అనిపించినప్పుడు ఎర్రజెండా కమ్యూనిస్టుల [illegible] వారి యుద్ధానికి సహకరిస్తున్నట్లు వార్త తెల్పుతున్నది.

[illegible]

ఉన్నదని నేటిరాత్రి బర్మా సైనిక కార్యాలయానికి చెందిన రేడియో బ్రాడ్‌కాస్టు చెప్పింది.

మిక్త్రా, హ్యాదలు రెండు కూడా ముఖ్యమైన రైల్వే పట్టణాలు. మాండలేకు దక్షిణాన మొదటిది 80 మైళ్లలోను, రెండవది 45 మైళ్లలోను వున్నాయి.

బాసీన్ జిల్లాలోని మాసీన్ దీవిలో 70 మంది కమ్యూనిస్టు విప్లవకారులు లొంగిపోయారని కూడా సైనిక కార్యాలయం బ్రాడ్‌కాస్టులో పేర్కొనబడింది.

బర్మా విదేశాంగ మంత్రి అమెరికా ప్రయాణం

బర్మా విదేశాంగ మంత్రి యూ హ్లాంగ్ రీ లండన్ నుండి అమెరికాకు బయలుదేరగలరని బ్రిటిష్ ప్రభుత్వంతో ఇంకా సంభాషణలు జరప వలసివుంది. ఆగస్టు 20-28 తేదీల మధ్య తాను లండన్ రాగలనని లండన్‌లో ఒక విలేకరికి రాష్ట్రంలో ప్రతినిధి అన్నారు.

యూ హ్లాంగ్ [illegible] లండన్‌లో పలు పనుల [illegible] వారిని విదేశాంగ కార్యాలయ ప్రముఖులు కలిసికొన్నారు.

నీటిదప్పికాదు: నగలదప్పి

బొంబాయి, ఆగస్టు 10— కాలేజీ విద్యార్థుల వేషంలో వున్న ఇద్దరు యువకులు గుజ్జాంలోవున్న ఎలెక్ట్రిక్ ఇంజనీర్ శ్రీ వి. కె. జి. అయ్యంగార్ ఇంటిలో ప్రవేశించి ఆయనభార్య ఒంటిపైవున్న 12 వేల రూపాయల విలువగల నగలను అపహరించారు. వారు ఆమెను నోటిలో గుడ్డలు కుక్కి, కాళ్ళు కట్టి వంటఇంటిలో పడవేశారు.

దాహం దప్పితో వున్నామని, నీళ్లకావాలని పాలుకుపెట్టి వీరు శ్రీ అయ్యంగార్ ఇంటిలో ప్రవేశించారట.

జపాన్‌లో 11,500 మంది పోస్టు, టెలిగ్రాఫ్‌శాఖల పనివారి బర్తరఫ్

టోకియో, ఆగస్టు 11— ప్రభుత్వ శాఖలలో మితిమీరివున్న ఉద్యోగుల సంఖ్యను తగ్గించవలసిన యావత్తేర్పరుచుకొని ఆ కార్యక్రమం ప్రకారం జపాన్ ప్రభుత్వం పోస్ట్ టెలిగ్రాఫ్ శాఖలోని 11,500 మందికి బర్తరఫ్ నోటీసులు పంపినట్లు తెలుస్తున్నది.

జపాన్‌లోని రైల్వే కార్మికులు [illegible] [illegible] లక్షలాదిగా [illegible] ఉండని వాదించారని ప్రభుత్వం [illegible] ఉంటుంది.

ఇండియాలో పౌరసత్వానికి సూత్రాలు - రాజ్యాంగపరిషత్తు నిర్ణయం

ఎవరిది ఏ మతమైనప్పటికీ అందరిపట్ల సమదృష్టితో ప్రవర్తించాలని ప్రధాని పండిట్ నెహ్రూ ఉద్బోధ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 12— రెండురోజుల దీర్ఘచర్చానంతరం నేడు పౌరసత్వాలను సంబంధించిన సూత్రాలను రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది. సవరణలలో చాలాభాగం ఉపసంహరించుకోబడినవి. మరి కొన్నిటిని వోటింగులో త్రోసివేశారు.

పౌరసత్వ సమస్యపట్ల భారత ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని విమర్శించేటప్పుడు, "పాకిస్థాన్‌పట్లనేమి, ముస్లిములపట్ల నేమి ప్రభుత్వం స్వాంతన విధానాన్ని అవలంబిస్తున్నదని" సభ్యులు వక్కాణిస్తున్నందుకు నేటి చర్చలో పండిట్ జవహర్‌లాల్ నిరసన తెలిపారు.

నేటి రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో పౌరసత్వాల సూత్రంపై చర్చ తిరిగి కొనసాగించారు.

సర్దార్ భూపేంద్రసింగ్ మాన్ (తూర్పు పంజాబు) చెన్నటి ఉపన్యాసాన్ని ముగిస్తూ శ్రీ కృష్ణమాచారి సవరణను వ్యతిరేకించారు. మొదట పాకిస్తాన్‌కు వలసపోయిన వారు తిరిగి ఎప్పుడో మరి ఇండియాకు వస్తే వారికి పౌరసత్వం ప్రసాదించరాదని, అందువల్ల కాందిశీకుల ఆస్తుల విషయాలను సంబంధించిన ఆర్డినెన్సు [illegible] వారు ఆశించినట్లు [illegible] వారికి ఆస్తులు వాపసు చేయవలసివస్తుందని, ఇవ్వవలసిన కర్తవ్యం లేదని వాదించారు. పాకిస్తాన్‌నుండి తిరిగి వచ్చే వారికి పౌరసత్వాలను ప్రసాదించడం అనవసరం దానికి అని ప్రశ్నించారు. ఆ పరిస్థితులలో కొంత పాకిస్తాన్ [illegible] పొందగలరని ప్రతిపాదకులు హామీ ఇస్తే శ్రీ కృష్ణమాచారి సవరణకు అంగీకరించడానికి తన కిష్టంతరం లేదన్నారు.

మిర్జా మహబూబ్ అలీబేగ్ మూడు సవరణలను ప్రతిపాదించారు. పౌరసత్వాల సూత్రాన్ని ప్రతిపాదించి అందులో మరికొన్ని విషయాలు చేర్చవలసి వున్నదన్నారు. రాజ్యాంగం తయారైన అనంతరం జరిగే మధ్యకాలంలో ఉత్పన్నమయ్యే కేసుల పరిష్కారానికి తగిన అవకాశాలు కల్పించాలన్నారు. పాకిస్తాన్‌నుండి వచ్చినవారు వివరణకు పూర్వం వారు ఇండియా నివాసులే అన్న నిర్ధారణతో వారికి పౌరసత్వ విషయంలో గాంధీజీ ఆదర్శాలకు విరుద్ధంగా ఎట్టి నిరోధం చేయరాదని, విశద పరిస్థితులు ఇండియాకు కాని పాకిస్తానుకు కాని ఇండియానుండి వెళ్ళిపోయినవారికి కూడా పౌరసత్వం వాటించవలెనన్నారు.

పౌరసత్వాలను సంబంధించిన సామాన్య నియమాలనుగురించి పండిట్ నెహ్రూ ఉపన్యసించిన తరువాత ఈ సూత్రాలలో ఇమిడివున్న ప్రధాన విషయాలను గురించి శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ 40 నిముషాలపాటు ఉపన్యసించారు. ఈ సూత్రాల ఉద్దేశం ఒక వ్యక్తికి రెండు దేశాల పౌరసత్వం లభించకుండ నివారించడమేనని, ప్రపంచంలో ఏ దేశం రాజ్యాంగ విధానాలను చూచినా ఇది నియమంగా పేర్కొనబడుతుందని ఆయన వివరించారు. పౌరసత్వానికి అధికారం లభించడానికి వీలుగా శాసనాలు రచించబడినవని, దేశంలో ఏర్పడే పార్లమెంటు శాశ్వతంగా జాతినిర్ణయం చేయవచ్చునని కాలావధికంగా ఈ సూత్రాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు.

6 వ సూత్రంపై శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ వివరిస్తూ, ఈ సూత్రం అమెరికా రాజ్యాంగంలోని సూత్రంకంటె విశాలంగా వున్నదన్నారు. అమెరికాలో జన్మించిన ప్రతివారికి పౌరసత్వం లభిస్తుందని, ఈ సూత్రం ప్రకారం శాశ్వతంగా నివసించే వుండేవారికి ఇండియాలో పౌరసత్వం లభించగలదని అన్నారు. పాకిస్తాన్‌నుండి అధిక సంఖ్యలో వచ్చినవారి విషయంలో ప్రతిపాదించబడిన 5 (ఎ) సూత్రంలో మార్పులు చేయాల్సి రాలేదని, వారు ఇండియాలో శాశ్వతంగా నివసించదలచినవారై ఉన్నారని ఆ సూత్రం వుద్దేశమని వివరించారు.

ఇది పూర్వకంగా పాకిస్తాన్‌కు వలసపోయినవారికి తిరిగి పౌరసత్వం ప్రసాదించడం విషయంలో ఇండియాలో ఆస్తులున్నంతమాత్రాన వారికి పౌరసత్వం రాదని ఆయన అన్నారు. ఇండియా ప్రభుత్వం అనుమతిపత్రం కలిగి తిరిగి వచ్చినవారికి మాత్రమే పౌరసత్వం లభిస్తుందని ఆయన చెప్పారు.

కాపాడటానికే ఆ సూత్రం వుద్దేశించ బడినదన్నారు. నిర్వాసితుల ఆస్తుల నిర్వహణకు, పౌరసత్వాలకు సంబంధం లేదంటూ, యుద్ధ సమయంలో శత్రు జాతుల ఆస్తులను స్వాధీనం చేసుకున్నంతమాత్రాన వారి ఆస్తిహక్కులను రద్దుచేయరాదని అంతర్జాతీయ న్యాయసూత్రాలు అంగీకరించవన్నారు.

పౌరసత్వాల సమస్యను ఉభయపక్షాలు పరిశీలించిన ముసాయిదా కమిటీని శ్రీ ప్రతాప్‌సింగ్ అభినందించారు. పాకిస్తాన్‌కు వలసపోయి అక్కడనుండి తిరిగి ఇండియాకు రాదలచుకుంటే 5 (బి) సూత్రం ననుసరించి వారికి పౌరసత్వం ప్రసాదించడం సముచితంగా వున్నదని, హిందూ-ముస్లిం మైత్రికి ఈ సూత్రం తోడ్పడగలదని ఆయన పేర్కొన్నారు. ఇండియా, పాకిస్తాన్ పౌరులకు ద్వంద్వ పౌరసత్వ సూత్రాలను అమలుజరిపితే రెండు దేశాల అభివృద్ధికి దోహదం కాగలదని ఆయన సూచించారు.

తాత్కాలిక పరిస్థితులమీదగాని, శాశ్వత పరిస్థితులమీదగాని పాకిస్తాన్‌నుండి ఇండియాకు తిరిగివచ్చే ముస్లిం‌లు పౌరసత్వం పొందడానికి ఎట్టి అభ్యంతరాలు వుండరాదని మౌలానా హస్రత్ మొహానీ ఇస్లామియా నియమం ప్రకారం అంటే పాకిస్తాన్‌కు వెళ్లగొట్టబడిన ముస్లిములు మున్నగువారు భారతదేశానికి తిరిగివస్తే పౌరసత్వం లభించే అవకాశం లేదన్నారు.

పండిట్ కుంజ్రూ విపుల్మైన సమాధానం యిస్తూ రాజ్యాంగ చట్టం అమలులోకి వచ్చేనాటికి ఇండియా పౌరులు ఎవరో తాత్కాలికంగా నిర్దేశిస్తూ ఈ సూత్రాలు రచించబడినవే కాని శాశ్వత నిర్ణయాలేమీ చేయబడటం లేదని ఎంపిట్ కుంజ్రూ వివరించారు. ఈ విషయంలో అందరి న్యాయమైన హక్కులను గమనించి ముసాయిదా కమిటీ మధ్యేమార్గం అవలంబించబడినదని స్పష్టంగా చెప్తూ ఇంగ్లీషు మాత్రం దేశంలో భాగించే వారికే ఇండియా పౌరులుగా నిర్ణయించడం సముచితము కాదు అని ఆయన పేర్కొన్నారు.

పండిట్ నెహ్రూ ప్రసంగం

"సెక్యులర్ స్టేట్" అన్నపదాన్ని అపార్థంతో వినియోగిస్తున్న సభ్యులను పండిట్ నెహ్రూ విరసన తెల్పుతూ, ఆలోచించి ఆ పదానికి అర్థం తెలుసుకోవడానికి నిఘంటువు చూచుకొనడం మంచిదని సలహా యిచ్చారు.

పరిస్థితులను చూడటంలో నేను, ఒక వ్యక్తికిగాని, ఒక వర్గానికిగాని న్యాయం చెయ్యదలచి నేను చాలా స్వల్పమైనది భావిస్తూ అనుసరించే మార్గంనుంచి ఈ ప్రభుత్వం విముఖంగా తప్పు చరించదని పండిట్ నెహ్రూ సక్కాగా చెప్పారు.

పౌరసత్వం విషయమై రాజ్యాంగవిధానంలో సూచించబడిన మార్గాలను పండిట్ నెహ్రూ సమర్థిస్తూ ఇలా అన్నారు:

రాజ్యాంగ విధానంలోని ఇతర విషయాలకంటె పౌరసత్వ సూత్రాలను గురించే గతవారం నెలలలో ఎక్కువ ఆలోచించవలసి వచ్చింది. ఈ విషయమై చిక్కులు కలగడానికి రెండు కారణాలున్నవి. ఒకటి దేశ విభజన. రెండవది విశాలంగా కొందరు భావించుకుంటూ వుండడం.

"పాకిస్తాన్ ఆర్డినెన్సు రూపొందించిన సూత్రం ప్రకారం, విభజనానికి పూర్వమే భారతదేశ పౌరసత్వం పొందినవారు, ఆ తరువాత వెళ్ళిపోయినవారికి పౌరసత్వాన్ని ఇచ్చింది. విశాలంగా ఈ విషయంలో ఇండియా ప్రాయదాలు [illegible] ఉండాలని [illegible] [illegible]

(మిగతా 2 వ పేజీలో)

ప్రజాశాంతి రక్షణ చట్టం

లోపాలను సవరిస్తూ మద్రాసు గవర్నర్‌చే ఆర్డినెన్స్ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 12— మద్రాసు ప్రజాశాంతి రక్షణచట్టం (1947) అమలు న్యాయసమ్మతమైనది కాదా అనే విషయమై పొడసూపిన సందేహాలను తొలగించే నిమిత్తమై నిన్న మద్రాసు గవర్నర్ ఒక ఆర్డినెన్స్ జారీచేశారు.

ప్రజాశాంతి రక్షణ చట్టం అమలు గడువు హెచ్చింపు న్యాయశాస్త్ర రీత్యా సక్రమం కాదనే సందేహం నివారించడమే ఈ ఆర్డినెన్స్ ముఖ్యోద్దేశం.

ఈ చట్టం అమలులో లేదన్న కారణంపై ఈ చట్టం ప్రకారం గైకొనబడిన చర్యలపై కోర్టులలో అభియోగం చేసుకొనే అధికారం ఈ ఆర్డినెన్స్ ద్వారా రద్దుగావించబడింది.

ఆర్డినెన్స్ పాఠమిది —

"మద్రాసు ప్రజాశాంతి రక్షణచట్టం (1947) అమలుకాలాన్ని పొడిగిస్తూ 1948 మార్చి 12 వ తేదీన ఒకసారి, 1949 మార్చి 12 వ తేదీన ఒకసారి రాష్ట్రీయ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులు న్యాయశాస్త్రరీత్యా చెల్లగలవా లేదా అనే విషయమై సందేహాలు పొడసూపినవి.

"ఈ క్రింద పేర్కొనబడిన పరిస్థితులదృష్ట్యా

(మిగతా 2 వ పేజీలో)

"దేశ భద్రతకంటె వ్యక్తిస్వాతంత్ర్యం ముఖ్యమైనదికాదు"

లక్నో హైకోర్టుజడ్జీ తీర్పు

లక్నో, ఆగస్టు 12— శాసనసభ అవసరమని భావించి, వ్యవస్థ చేసినప్పుడు కూడా ఎంతమాత్రం ఉల్లంఘించడానికి వీలులేనంతటి పవిత్రమైనది వ్యక్తిస్వాతంత్ర్యంకాదని నేడు ఒక హెబియస్ కార్పస్ పిటిషన్‌ను త్రోసివేస్తూ జస్టిస్ కిద్వాయ్ పేర్కొన్నారు.

సివిల్‌కోడ్, ఏవిధంగా ప్రతిదేశంలోని సివిల్ న్యాయశాస్త్రము వ్యక్తిస్వాతంత్ర్యాన్ని కుంచించగలదని, కొన్ని పరిస్థితులలో వ్యక్తిస్వాతంత్ర్యాన్ని పరిమితం చేయవచ్చును, దేశ స్వాతంత్ర్యానికే కీడు మూడవచ్చును కనుకనే సివిల్ న్యాయశాస్త్రం తయారుచేయబడిందనికూడా ఈ తీర్పులో జడ్జీ వివరించారు.

ఆయుధ నిర్మాణానికి రష్యా వ్యయం

ఆదాయంలో నూరింట 15 వంతులట

జెనీవా, ఆగస్టు 10— తన జాతీయాదాయంలో రష్యా నూరింట 15 వంతులు ఆయుధాలకోసం ఖర్చుపెట్టుతుందని మిత్రరాజ్యసమితి సాంఘిక, ఆర్థిక సమస్యల సంఘ సమావేశంలో బ్రిటిష్ ప్రతినిధి కోర్లే స్మిత్ నేటి రాత్రి అన్నారు.

తన ఆదాయంలో బ్రిటన్ నూరింట ఏనిమిది వంతులు, ఫ్రాన్సు ఆరువంతులు ఖర్చుపెడుతుందని కూడా ఆతడు అన్నారు.

ఆయుధ నిర్మాణ వ్యయాన్ని తగ్గించడంవల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం కాగలదన్న వరల్డ్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ తీర్మానంపై చర్చ జరిగిన సందర్భంలోనే మిస్టర్ స్మిత్ పై విధంగా అన్నారు.

మధ్యప్రాచ్యానికి ఆయుధాల ఎగుమతి - భద్రతాసంఘం నిషేధం రద్దు

లేక్‌సక్సెస్, ఆగస్టు 11— పాలస్తీనా యుద్ధసమయంలో మధ్యప్రాచ్యానికి ఆయుధాలను ఎగుమతి చెయ్యడం మున్నగువాటిపై విధించబడిన నిషేధాన్ని నేడు మిత్రరాజ్యసమితి భద్రతాసంఘంవారు తొలగించారు.

ఇంతకుముందు భద్రతా సంఘంవారు ఆమోదించిన ఒక ప్రతిపాదన స్థానే నేడు ఫ్రెంచి-కెనెడియన్ జాయింటు ప్రతిపాదన ఆమోదించబడడంతో ఆయుధాలను ఎగుమతి చెయ్యడంపై గల నిషేధం రద్దు చెయ్యబడినట్లయింది.

ఫ్రెంచి-కెనెడియన్ జాయింటు ప్రతిపాదనకు తొమ్మండుగురు అనుకూలంగా వోటుచేశారు. ప్రతికూలంగా ఎవరు వోటుచెయ్యలేదు. అయితే, సోవియట్, యూక్రెయిన్ ప్రతినిధులు వోటింగుకు పాల్గొనలేదు.

ఇదివరలో భద్రతా సంఘంవారు ఆమోదించిన "పాలస్తీనా శాంతిసంధి". దీని ప్రకారం ఇజ్రాయల్, అరబ్ రాజ్యాలు ఇతర దేశాలనుండి ఆయుధాలను ఎగుమతి చెయ్యడం, సైనికులను పంపడం నిషేధించబడ్డాయి.

"పాలస్తీనా శాంతిసంధి" స్థానే నేడు ఆమోదించబడినటువంటి యుద్ధవిరమణ ఒడంబడిక "దీనివల్ల ఆయుధాలను ఎగుమతి చెయ్యడాన్ని నిషేధించినట్లు పేర్కొనబడలేదు. ఇది పునరుద్ఘాటించబడక పోవడంచేత, నిషేధం దానికదే రద్దు అయింది.

"పాలస్తీనా వివాదం గురించి ఇంకా మిగిలివున్న సమస్యలు, ముఖాముఖి సంభాషణల ద్వారాగాని మధ్యవర్తిత్వ సంఘంద్వారాగాని త్వరలో పరిష్కారం కాగలదని ఆశిస్తున్నాం" అని కూడా నేటితీర్మానంలో ఉదహరించబడింది.

ఇప్పటికే మిగిలిన సమస్యలను అరబ్బులు, యూదులు ముఖాముఖి సంభాషణలలో పరిష్కరించుకోవాలని, మిత్రరాజ్య సమితి ఉద్యోగులను వెనక్కి తీసుకురావాలని రష్యా చేసిన ఒక ప్రతిపాదన వీగిపోయింది. దీనికి అనుకూలంగా సోవియట్ యూనియన్, యూక్రెయిన్‌లు మాత్రమే వోటుచేశాయి.

మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘంవారి ఉద్యోగుల పాలస్తీనా సమస్యలపై యూదుల, అరబ్బుల జరపగల సమావేశాలలో అధ్యక్షత వహించ రాదంటూ రష్యా తెచ్చిన ప్రతిపాదనకూడా వీగిపోయింది.

ఇంతకుముందు భద్రతా సంఘంవారు ఏకగ్రీవంగా, అంతర్జాతీయ శాంతిస్థాపనకై కృషిచేసిన కౌంట్ బెర్నడోట్ చూపిన ఓర్పు, ఆదరణ, శక్తి సామర్థ్యాలను ప్రశంసిస్తూ తీర్మానం చేశారు.

మధ్యవర్తిత్వంనుంచి బంచ్ విరమణ

భద్రతాసంఘం అనుమతి

లేక్‌సక్సెస్, ఆగస్టు 11— పాలస్తీనా వివాదంలో మిత్రరాజ్య సమితి తాత్కాలిక మధ్యవర్తి రాల్ఫ్ బంచ్ తన పదవినుంచి విరమించడానికి నేడు భద్రతా సంఘంవారు అనుమతించారు.

అరబ్ రాజ్యాలకు, ఇజ్రాయిల్‌కు జరిగిన [illegible] ఒడంబడికలు [illegible] [illegible] అని పేర్కొని బాధ్యతల నుంచి విరమించగోరారని తెలుస్తున్నది.

ఢిల్లీలో విమాన ప్రమాదం

వైమానికుని మరణం

న్యూఢిల్లీ, ఆగస్టు 11— ఢిల్లీ ఫ్లయింగ్ క్లబ్‌కు చెందిన విమానం కరోల్‌బాగ్ ప్రాంతంలో నేటి సాయంత్రం కూలిపోవడంవల్ల దాని వైమానికుడు మరణించాడు. దీనిలో ఒక్కడే ఎక్కడానికి అవకాశం వున్నది. విమానం నడవడాన్ని అభ్యసిస్తూండగా ఈ ప్రమాదం వాటిల్లింది.

పాకిస్థాన్‌లో గోధుమ పంట

కరాచీ, ఆగస్టు 11— ఈ సంవత్సరం (1948-49) పాకిస్థాన్‌లో 1,03,12,000 ఎకరాలలో గోధుమ పండగలదని మొదటి అంచనా ప్రకారం తేలింది. ఇంతవరకు 97,15,100 ఎకరాలలో మాత్రమే గోధుమ పండించబడుతున్నది. అందుచేత, ఈ సంవత్సరం లోగడకంటె గోధుమ ఎకువగా పండవచ్చు.

కావలెను: సివిల్ యేవియేషన్, వ్యాపార నౌకలలోను, గవర్నమెంటు, రైల్వే పెంటెలెస్ స్టేషన్‌లలోను వైర్‌లెస్ ఆపరేటర్లుగా పనిచేయుటకై డి. జి పోస్టు అండ్ టెలిగ్రాఫ్స్ వారిచే మంజూరు చేయబడిన శిక్షణ నిచ్చే ఏకైక సంస్థలో ట్రైనింగ్ పొందుటకై (స్త్రీ, పురుష) విద్యార్థులు కావలెను ప్రాస్పెక్టస్ కొరకు 0-3-0 స్టాంపు పంపుచూ వ్రాయండి.

Principal, Royal Telegraph & W/T Training School, Madras-7

రు.79 ల్లో మహాత్మాజీ విగ్రహం

కళాత్మకంగా బాపూజీ స్మారక చిహ్నం నెలకొల్పుటకు 15-8-49 తేదీ వరకు ఆర్డర్లు. నగదు డబ్బు అడ్వాన్సు పంపుకొన్నచో పూర్తి డబ్బు ఇచ్చి తీసుకొన్నచో బెజవాడ గాంధీ పేట టు కర్మాగారంలో లభించును ఇంకా దేశ నాయకుల, దేవతా విగ్రహములు, మేడలకు, వాకిళ్లకు అన్ని విధములు శిల్పకళా నైపుణ్యంగల సామానులు వరుసంగా దొరుకును. బ్రాంచీలు: గుడివాడ, జగ్గయ్యపేట, రాజమండ్రిలోని దరలు తెలుసుకోగలరు.

సూర్య ప్రభ స్వాతంత్ర్య సంచిక

3 రంగుల ముద్రితమైన ముఖచిత్రముతో, ఆర్టు పద్లమెంట్‌తో వెలువడింది 70 పేజీలు 0-8-0

పాపాయి స్వాతంత్ర్య సంచిక

3 రంగుల ముద్రితమైన ముఖచిత్రంతో, రంగురంగుల బొమ్మలతో 14 వ తేదీన వెలువడును 100 పేజీలు 0-6-0. ఏజంట్లు వెంటనే త్వరపడాలి ఆలస్యం అగాధంగం.

సూర్య ప్రభ :: మద్రాసు-1

హిందీ నేర్చుకొండి:

మీరు చదవను, వ్రాయను, మాటాడను ట్యూటరు లేకుండానే 'Self Hindi Teacher' ను చదివి సులభముగా హిందీ నేర్చుకొనవచ్చును. ఖరీదు రూ 3/- పోస్టేజి అదనం 0-7-0

ఆర్డర్లు ఇంగ్లీషులో పంపవలెను.

DEEN BROTHERS, ALIGARH-17

కావలెను

తుంగభద్రా ఇన్‌డస్ట్రీస్‌వారి 'వనస్పతి రిఫైన్డ్ ఆయిల్" అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరము, పార్వతీపురం, పాలూరు, చికాకోలులలో అమ్ముటకు సబ్ డిస్ట్రిబ్యూటరు కావలెను. దరఖాస్తులు: పోస్టుబాక్సు నెం. 197 (కేరాఫ్) "ఆంధ్రపత్రిక"కు పంపుకొనవలెను.

కుష్ఠు * బొల్లి

మా నూతన కేటలాగు ఉచితము

రెడ్డి అండ్ కో (రిజిష్టర్)

గోపాలపురం, తూ. గో. జిల్లా లకుకు వ్రాయు

సవరణ

3-8-1949 తేదీన మూడవపేజి ఏడవకాలంలో కాదు అమ్మకం ప్రకటనలో యిచ్చిన అడ్రసు (వయా) పెదగొండ, వడపటి గోదావరి అనినది (వయా) పెనుగొండ అని దిద్దుకొనవలెను.

కావలెను

పలుకుబడిగల యేజంట్లు మా శ్రేష్ఠమైన పీంగిరి "టీ" రిప్రజంటు చేయుటకై కావలెను డిపాజిటు అవసరంలేదు. ఇంగ్లీషుకా దరఖాస్తు పంపవలెను

THE HINDUSTAN TEA COMPANY, DINDIGUL (SI)

గ్రామకరణము, మునసబ్, సర్వే

పరీక్ష పుస్తకముల తెప్పించుకొనువారు ఈ క్రింది చిరునామాకే ఆర్డర్లు పంపవలెను. నా పేరిట గుంటూరుప వ్రాయుచున్నాడు దాలేపర్తి నాగభూషణరావు. (S/o Late Lakshminarasimham) దాలేపర్రు పోస్టు, గుంటూరు జిల్లా.

కుష్ఠు * బొల్లి

వగైరా మేహవ్యాధులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితం. డి. వి రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

ఆహారోత్పత్తిలో విద్యార్థుల పాత్ర

వ్యవసాయ తరుణాలలో సెలవు లివ్వడానికి తూర్పుపంజాబు నిర్ణయం

సిమ్లా, ఆగస్టు 11—

విద్యార్థులు అధికాహారోత్పత్తి కార్యక్రమంలో పాల్గొనడానికి వీలుగా తూర్పు పంజాబులోని పాఠశాలలకు, కళాశాలలకు ఏప్రిల్, మే, అక్టోబరు నెలలలో సెలవులు యివ్వాలని తూర్పు పంజాబు మంత్రివర్గంలోని ఆహార ఉపసంఘంవారు సిఫార్సు చేశారు ప్రస్తుతం ఇప్పుడు ఆగస్టు, సెప్టెంబర్ నెలలలో వేసవి సెలవులు యివ్వబడుతున్నాయి

కాల్వల దరినిగల ప్రభుత్వ భూములను వాడుచేయాలని, ప్రభుత్వభవనాలు, విశ్రాంతి గృహాలు ఆవరణలలో ఆహారధాన్యాలు, కూరగాయలు ఉత్పత్తిచేయాలని కూడా ఆగస్టు 9వ తేదీన సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయపడింది.

ఆంధ్ర పత్రిక

1949 ఆగస్టు 13 శనివారం

ఎరవు సొమ్ము

అస్పృశ్యతను పాటించడం శిక్షార్హం కావడం నవభారత రాజ్యాంగంలో అతి విశిష్ట విషయమని భారత ప్రభుత్వపు రాజ్యాంగ సలహాదారుడు సర్ బెనెగల్ నరసింగరావు నిన్నను ఢిల్లీలో "ప్రపంచ వ్యవహారాల భారతీయ సంఘం"లో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

అస్పృశ్యతా మూఢాచారాన్ని శిక్షార్హం చేయడం నిజంగా అతి విశిష్ట విషయమే అయితే, నవభారత రాజ్యాంగంలో విశిష్ట విషయమని మేము మడిచి చెప్పదగింది ఇది తప్ప మరి లేదేమో!

రాజ్యాంగ పరిషత్తులోని చర్చలను పరిశీలిస్తుంటే, నవరాజ్యాంగ విధానంలోని ప్రతి అంశం—అది ఎంత చిన్నదైనా, లేక, ఎంత పెద్దదైనా—ఏదో ఒక విదేశపు రాజ్యాంగచట్టంనుంచి పరిగ్రహించబడినట్టిదిగానే స్పష్టపడుతున్నది.

ప్రాథమిక పౌరస్వత్వాల భాగం యునైటెడ్ స్టేట్స్ రాజ్యాంగానికి నమూనా; కేంద్రంతో రాష్ట్రాల సంబంధబాంధవ్యాలభాగం కెనడియన్ రాజ్యాంగానికి నమూనా; ఇండియన్ ప్రెసిడెంట్ ఎంతవరకు పార్లమెంట్‌కు లోబడి వర్తించాలనే భాగం బ్రిటిష్ రాజ్యాంగానికి నమూనా; ఇతర భాగాలు ఇతరదేశ రాజ్యాంగాలప నమూనా.

పోనీ, ఆయాభాగాలు సర్వోత్తమమైనవని వీటిని యథాతథంగా నవభారత రాజ్యాంగంలో పొందుపరస్తున్నారా అంటే, అదీ కనబడదు.

ప్రాథమిక పౌరస్వత్వాల భాగాన్ని యునైటెడ్ స్టేట్సు రాజ్యాంగం నుంచి పరిగ్రహిస్తూ, వ్యక్తిగత స్వాతంత్ర్యానికి సంబంధించిన సూత్రానికి జపాను రాజ్యాంగంలోని పదజాలాన్ని ఎరవు పుచ్చుకున్నారు ఈ ఎరవు పుచ్చుకొనడంలో జపాన్ సూత్రంలో గల కొన్ని హామీలను విడిచి పుచ్చారు కూడా.

"ఎరవు సొమ్ము బరువుచేటు" లనే సామెత ప్రకారం ఈ నవ రాజ్యాంగం దేశస్థుల ప్రాణానికి మొత్తంమీద భారమైనదిగానే పరిణమించేటట్లు తోస్తున్నది.

"ఎరవు సొమ్ము బరు"వైనా, ఒక క్రమంప్రకారం ఏరుకుంటే, అపాక అందం, చందం.

కాని, కాళ్లకు పెద్ద ముత్తయిదువు కడియాలతోపాటు చెవులకు సినిమా స్టార్ లోలాకులను ఎరవు పుచ్చుకొనడం జరుగుతున్నది; మెడలోకి అమ్మమ్మ నానుతాడుతోపాటు చేతికి కాలేజిగర్ల్స్ రిస్ట్‌వాచ్ కూడా ఎరవు పుచ్చుకొనడం జరుగుతున్నది. అయినప్పుడు ఫలితమేమి కాగలదో మేము వేరుగా పేర్కొనవలెనా?

రాజ్యాంగం కావ్యంవలె స్వతంత్ర సృష్టి కావాలి గాని, గుచ్ఛంవలె సంకలన కారాదు సంకలనపు ఉపక్రమించడమే నవభారత రాజ్యాంగ రచయితలు చేస్తున్న పెద్ద లోపం.

సర్ బెనెగల్ ఈ లోపాన్ని ఎంతగా కప్పిపేయడానికి ప్రయత్నించినా ఇది కప్పబడదు.

నిన్నటి సభలోనే పండిట్ హృదయనాథ్ కుంజ్రూ వివరించినట్టు, మనది ఫెడరేషన్‌కాని, దానిలో రాష్ట్రాల హక్కులు బహు పరిమితం; మనకు అమెరికన్ పద్ధతిపై ప్రాథమిక స్వత్వాలు ప్రసాదించబడనున్నవి కాని, ప్రతిహక్కుకు అమెరికాలో కానరాని మినహాయింపులు చేర్చబడ్డాయి.

ఈ అన్ని కారణాలవల్ల ముస్ముందు ఈ రాజ్యాంగ విధానాన్ని సవరించుకోడానికి అవకాశం మిగల్చడం ముఖ్యావసరం. అయితేన్ని తర్వాత పార్లమెంట్ రెండింట ఒకవంతు మెజారిటీతో లేక, కేవలం (సింపుల్) మెజారిటీతో ఇప్పటి రాజ్యాంగ విధానాన్ని సవరించవచ్చునన్నదే సూత్రానికి రాజ్యాంగపరిషత్తు బహుశా సమ్మతించవచ్చునని సర్ బెనెగల్ నిన్నటి సభలోనే సూచించారు. ఇందుకు "సమ్మతించవచ్చు" ననడం చాలదు; సమ్మతించితీరాలి.

1 వ పేజి తరువాయి

పౌరస్వత్వం

పౌరస్వత్వానికి అనర్హులని వారు భావించేటట్లయితే ఆ వ్యక్తి పేరును రిజిష్టర్‌లో ఎక్కించడానికి వారు నిరాకరించవచ్చు.

"ఏకోవిధంగా దేశ విభజనవల్ల అనేక కష్టనష్టాలకు గురైన శరణార్థులను గురించి,పద్మలు ఎక్కువగా ప్రసంగించారు ఎంత జాగరూకతతో ప్రయత్నించినప్పటికీ దేశవిభజనవల్ల కలిగిన అన్ని చిక్కులను పరిష్కరించేటట్లుగా తగిన సూత్రాలని రూపొందించడం కష్టం అయినా డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదనలు మాటికి 99 మంది అవసరాలకు అనుకూలంగా వున్నవనే నా విశ్వాసం.

"చాలామంది శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ప్రతిపాదించిన సవరణకు అభ్యంతరం తెలుపుతున్నారని తోస్తున్నది (దీనిని శ్రీ కృష్ణమాచారి ప్రతిపాదించారు. పాకిస్తాన్‌నుంచి ఇండియాకు తిరిగివచ్చినవారికి పౌరస్వత్వమివ్వాలని ఈ సవరణ ఉద్దేశ్యం) వారు రాకపోయినట్లయితే, ఇతర శరణార్థులకు దక్కవలసిన ఆస్తిని వారు చేజిక్కించుకోగలరనే వుద్దేశంతో సభ్యులు ఈవిధంగా వాదిస్తున్నారని నేను అనుకుంటున్నాను దీనిని గురించి వీరు దురభిప్రాయ పడుతున్నారని నా అభిప్రాయం

దేశవిభజన పర్యవసానంగా అనేకమంది పాకిస్తాన్‌నుంచి ఇండియాకు వలసవచ్చినమాట వాస్తవం వారందరు భారతపౌరులేనని మనం అంగీకరిస్తాము. 1948 జులై నెలలోపల అలా ఇండియాకువచ్చిన వారందరికీ భారతపౌరసత్వమివ్వవలసిందే. వీరితో ప్రతిఒకరి విషయమూ మనం పరిశీలిస్తే, వారందరికీ పౌరసత్వమివ్వక పోవచ్చు కాని, లక్షలమంది శరణార్థుల విషయంలో ప్రతిఒక్కరినిగురించి ఆలోచించడంకష్టం

"1948 జులై నిమ్మట వచ్చినవారి విషయంలో మాత్రం కొంత విచారణజరుగుతుంది.

ఈ సిద్ధాంతం సహజంగానే అన్నివర్గాలవారికి వర్తిస్తుందని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు: "హిందువులకు, ముస్లిములకు, క్రైస్తవులకు ప్రత్యేక నియమముండాలని మీరు కోరడానికి వీలులేదు. అది విపరీతమైన కోరిక అవుతుంది వీరందరూ పలస రావడానికి అంగీకరిస్తే ఒక ఏడాదిలో పాకిస్తాన్‌నుంచి, హిందువులు, సిక్కులు పెద్దయెత్తున వలస రాగలరు అప్పుడు ఇతరుల ప్రమేయమే వుండజాలదు.

ఇప్పుడు అవలంబించబడుతున్న సంయుక్త పద్ధతివల్ల కొందరు హిందువులు కానివారు, సిక్కులు కానివారుకూడా ఇండియాకు రాగలిగారు ఇది ఎలాగ సాధ్యమైంది అనడు మూడురకాల పర్మిట్లు మంజూరు చేయబడుతున్నాయి అందులో మొదటిది—తాత్కాలికమైనది. రెండవది తాత్కాలికంగా చాలాకాలం అమలులోవుండేది ఇది ఏదైనా వర్తక వాణిజ్యకార్యా ఇండియాకు తరచు వచ్చిపోవడానికి వీటివల్ల అవకాశం లభిస్తుంది.

ఇక రెండవది శాశ్వతమైన పర్మిట్లు దీనివల్ల ఏ వ్యక్తి అయినా ఇండియాకువచ్చి శాశ్వత నివాసం ఏర్పరచుకోవడానికి అవకాశం లభిస్తుంది. ఇది ఎవరో ఈ పర్మిట్లు ఇచ్చేసందర్భంలో ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరించేది, స్థానికాధికారులు స్థానిక ప్రభుత్వము విశేషంగా పరిశీలన జరిపిన తరువాతనే శాశ్వత పర్మిట్లు ఇచ్చేవారు అట్టివి ఈ సరికి దాదాపు రెండు మూడు వెల పర్మిట్లు మంజూరు చేయబడ్డాయి మామూలుగా ఈ శాశ్వత పర్మిట్లను రెండు రకాల వ్యక్తులకు ఇచ్చేవారు. కుటుంబం అంతా చీలిపోయినప్పుడు, కుటుంబంలో కొంత భాగం ఇక్కడ వుండి, మరి కొంతభాగం విదేశాలలో చిక్కుకు పోయినప్పుడు ఇవి జారీ చేస్తూ వుంటారు. భర్త ఇక్కడే వుండి తన కుటుంబాన్ని, బిడ్డలను అక్కడవల్ల కాని, భయంవల్ల కాని పంపివేసినప్పుడు, స్థానిక ప్రభుత్వము, స్థానికాధికారులు బాగా పరిశీలన చేసిన తరువాతనే వారికి పర్మిట్లు జారీచేయబడుతున్నవి

ఇక రెండవరకం పర్మిట్లు నేషనలిస్టు ముస్లిములకు మంజూరు చేయబడుతున్నవి. అంటే వెళ్ళిపోవాలని ఇష్టం లేకపోయినా, కేవలం పరిస్థితుల ప్రాబల్యం వల్లనే ఆవతలకు వెళ్ళిపోవలసి వచ్చినవారు వైగా, వారు తమకు అన్నివిధాలా శత్రువులని ఎవరినీ భావించడంచేత అక్కడి బ్రతుకు అన్నివిధాలా దుర్భరమైపోవడంచేత వారు మరలివచ్చేస్తున్నారు వీరికి ఈ పర్మిట్లు జారీచేయబడుతున్నవి

పరిస్థితులు అన్నింటిని బాగా ఆలోచించి చూస్తే ఇప్పటికి మంజూరు చేయబడ్డ పర్మిట్ల సంఖ్య చాలా స్వల్పమని చెప్పవచ్చు పైగా స్థానికాధికారులు ప్రతి అంశాన్ని నాలా పరిశీలించి నిర్ధారించి నమ్మకమైనవి ఈ పర్మిట్లు జారీచేయబడుతున్నవి పైగా ఇందులో ఎలాంటిరహస్య అర్థం చాలా స్పష్టం ఇందువల్ల ఎవ్వరికి ఏవిధమైన పక్షపాతం ఏమీ లేదు తూర్పుపంజాబు ప్రభుత్వం, లక్నోప్రభుత్వం తీర సన్నిహితంగా అనుమతితో ఏ వ్యక్తి తిరిగి వచ్చినా అందువల్ల కొన్ని వస్తువులు కలిగినవాడు శ్రీ అయ్యంగారి ప్రతిపాదనవల్ల ఎరిగిన తేడా తెల్పిన శ్రీ అయ్యంగారి సవరణను ఆమోదించడానికి వారు నిరాకరించడానికి కాని ఏ కారణము లేదు. అయితే ప్రభుత్వ నిర్ణయాలను తాకుమార్చేయడం వల్ల ఆ మీరు ఒక శాసనాన్ని ఆమోదించడం వల్ల మీరు వారిని అతికటినమైన ప్రభుత్వ విధానం వల్ల కొన్ని మినహాయింపులు చెయ్యవలసి వచ్చినప్పుడు, న్యాయమైన దానికి చెందిన రద్దుచేసే వక్కాణించేటందుకే మనం ఇందుకు అంగీకరించవచ్చునని మీరు కట్టడి చేస్తున్నారు.

మీకు తెలుసునంటే ఏ ఎంతటిదైనా సవాలు చేసి ప్రభుత్వ నిర్ణయం తప్పని. ఒక సిద్ధాంతం ప్రాతిపదికగా దానిని తాముమారు చెయ్యవచ్చు ఎవరొకాన్ని తప్పుత్రోవలు తొక్కని వెనుకబడ్డ దేశాలు మినహా ప్రతి దేశంలోనూ జరిగినదే మేము కూడా ఏదోకొన్ని దర్యాలు తీసుకున్నాము

మనం ఏదో గొప్పపని చేసినట్టు వాదించటానికి ప్రయత్నించవలదని నా మనవి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ సవరణకు వ్యతిరేకంగా వాదించడం ఎంతో అన్యాయం తరువున వాదింపదలిస్తే,నిపక్షపాతంగా చూడవలసిందని వాదించదలిస్తే

స్వార్థము, ఆస్తిపై మమకారం విపరీతంగా పెరిగిపోయి మొత్తం ఆస్తిలో లక్షలకు అయినా ముస్లిం శరణార్థులకు పోకూడదని వాదించడం సంభవనీయం కాదు ఇట్టి వాదించడమంటే న్యాయబుద్ధితో చేసిన కొన్ని నిర్ణయాలను త్రోసిరాజని దమ తప్ప అన్యంకాదు

భారత సైనికులకు గృహవసతి

స్వయం సహాయంపై లభికంగా ఆధారపడాలని జనరల్ కరియప్ప ఉపోద్ఘాతం

జలంధర్, ఆగస్టు 11—

జలంధర్ కంటోన్మెంటు ప్రాంతంలో సైనికులు స్వయంగా తమ కుటుంబాల నివాసంకోసం నిర్మించిన "జవానాబాద్" అనే గ్రామానికి ప్రారంభోత్సవం చేస్తూ, వ్యక్తంగా భారతంలో సైనికులు, నావికులు, వైమానికులు, ప్రజలు వేరువేరుగాలు కారని, మాతృదేశారాధనలో వారంతా కలిసి ఒక్కటిగా కృషిచేస్తున్నారని భారత సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ కె. యం. కరియప్ప పేర్కొన్నారు. ఈ గ్రామం నిర్మించడానికి రు. 30 000 లు ఖర్చు అయింది

ఈ గ్రామాన్ని నిర్మించిన సైనికుల పూనికను, చిత్తశుద్ధిని సర్వసైన్యాధ్యక్షుడు ప్రశంసించి,దీనిని ఆదర్శంగా గ్రహించి సైనికులే కాకుండా ప్రజలు కూడా కృషిచేయగలరని ఆయన ఆశించారు

సైనికుల వసతికోసం దారకాసుల నిర్మించవలసిన అవసరాన్ని పేర్కొని ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో ఇందుకోసం ప్రభుత్వాన్ని హత్తికి చేయడం సాధిగాదని, బ్రిగేడియర్ కాల్ వాయ కత్వాన నిర్మించబడిన ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని సైనికులు స్వయం సహాయానికి పూనుకోవాలని ఆయన చెప్పారు.

అన్ని ఆధునిక సౌకర్యాలు కలిగి 160 కుటుంబాలు నివసించడానికి వీలుగా ఈ గ్రామం నిర్మించబడినది. సర్వమతాలవారు ప్రార్థనలు చేసుకొనడానికి వీలుగా ఇక్కడ నిర్మించబడిన విశాలమైన హాలు నివాసితులకు నిరంతరోత్సాహాన్ని ప్రసాదించగలదు. ఈ హాలులో ఒక ఆలయం, మసీదు, గురుద్వారా, చర్చికలపు ఈ మతాల ఐక్యతకు చిహ్నంగా మధ్యభాగంలో ఆశోక స్తంభం నిర్మించబడినది.

ఇండియా ప్రభుత్వం జారీచేసిన కొత్త తపాలాబిళ్ళలు

బ్రిటన్‌కు విమానంలో పంపించారట

బొంబాయి, ఆగస్టు 9—

ఇండియా అధికారులచే జారీ ప్రచురించబడిన 450 పౌనుల బరువుగల కొత్త తపాలా బిళ్ళలు నేడు లండనుకు విమానంలో పంపబడినవట. మొత్తం 16 రకాలుగా వున్న ఈ తపాలా బిళ్ళలన్ని బ్రిటన్‌లో ఇండియా హైకమీషనర్ ఏరునా మాకు పంపబడ్డాయి వీటన్నింటిని స్వాతంత్ర్య దినోత్సవం నాడు బ్రిటన్‌లో తపాలా స్టాంపులు పోగుచేసే వారికి అమ్ముతారట

ఈ విధంగా తపాలా స్టాంపులు పోగుచేసే వారికి ఈ బిళ్ళలను అమ్మడంద్వారా 1941 లో అయినంత రూపాయలు వుండే ఆదాయం ఇప్పుడు 10 000 రూపాయలను మించిందని తంతితపాలాశాఖ డైరెక్టర్ జనరల్ ప్రకటించారు. గాంధీస్మారక బిళ్ళలను జారీచేసిన నాటి నుంచి తపాలా స్టాంపుల సేకరణ పట్ల ప్రజలలో ఆసక్తి విశేషంగా పెరుగుతున్నదని. ముఖ్యంగా అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలలో ఇండియా తపాలా బిళ్ళలకు గిరాకీ హెచ్చుగా వున్నదని ఆయన వివరించారు.

ఇప్పుడు మొదటగా తపాల్ల అమ్మకం నేను దేశమంతటా ప్రారంభమైంది బొంబాయికి 3 లక్షల కవర్లు ప్రత్యేకించినట్టు పోస్టు టెలిగ్రాఫ్ డైరెక్టర్ జనరల్ వల్ల తెలుస్తున్నది ఈ సందర్భంలో అన్నిరకాల అప్పుడు లభించే స్టాంపులు వుండే సెట్టు ఒకటి దీని ఖరీదు సెట్టుకి అయిదు రూపాయల తొమ్మిది అణాలు ఇతర రకాల స్టాంపులు అన్నీవుండే సెట్టు మరొకటి (దీని ఖరీదు రు.9-9-0) అమ్మకానికి ఏర్పాటు జరుగుతున్నవి

విదేశాలకు అమెరికా ఆయుధ సహాయం

వాషింగ్టన్, ఆగస్టు 11—

ఎట్లాంటిక్ యూనియన్ రాజ్యాలకు ఆయుధాల సహాయం ప్రణాళిక వ్యయాన్ని తగ్గించడానికి అమెరికన్ ప్రతినిధుల సభ విదేశీవ్యవహారాల సంఘంవారు నేడు నిరాకరించారు.

జాతియపతాక: కాంగ్రెసుపతాక

కాంగ్రెసువాదులకు యు. పి. కాంగ్రెసు హెచ్చరిక

లక్నో, ఆగస్టు 12—

జాతీయ పతాకను, కాంగ్రెసు పతాకను కలిసికలగాపులగంగా వినియోగించరాదని,దేనికి దానిని ప్రత్యేకంగా ఉపయోగించాలని కాంగ్రెసు వాదులను హెచ్చరిస్తూ యు పి కాంగ్రెసు సంఘం నేడొక సర్క్యులర్ జారీచేసింది.

మామూలుగా జరిగే కాంగ్రెసు సభలన్నింటిలోను కాంగ్రెసు పతాకాన్నే వాడవలెనని, ప్రత్యేక సందర్భం కలిగి జాతీయ పతాకాన్ని ఉపయోగించవలసి వస్తే, దానితోపాటు కాంగ్రెసు పతాకాన్ని కూడా వాడాలని ఈ సర్క్యులర్‌లో పేర్కొనబడింది.

అజ్ఞాతవాసంలో వున్న కమ్యూనిస్టుల అరెస్టు

భాగల్పూర్, ఆగస్టు 11—

భాగల్పూర్‌లో ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడైన ప్రభునారాయణరాయ్ చాలారోజులనుంచి పోలీసుల కనుగప్పి తిరుగుతూ వున్నాడు. ఆయన ఇదవారంతాడు స్వగ్రామమైనది గోరీపూర్‌లోని సొంతయింటిలో వుండగా పోలీసులు అరెస్టు చేశారు.

బొంబాయిలో

గత మే 8 వ తేదీన జరిగిన ప్రదర్శనం సందర్భంలో దోషిగా ఆరోపించబడిన యస్ డి. పకిల్ కార్ నేడు పోలీసులచే అరెస్టుగావించబడినాడు అనాటినుంచి పోలీసులకు దొరకకుండా ఆయన తిరుగుతున్నారు.

పతితల సముద్ధరణ

తాత్కాలికంగా భరణమివ్వడానికి పాకిస్తాన్ నిర్ణయం

కరాచీ, ఆగస్టు 11—

వడుపు వృత్తితో జీవిస్తున్న పతితల ముద్ధరించే నిమిత్తమై ప్రత్యేకంగా కొన్ని గృహాలను నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గృహాల నిర్మాణం పూర్తి అయి, వారందరు ఆ ఇండ్లలోనికి మారేవరకు నెలకు తలకొక 100 రూపాయల భత్యమివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించిందని నేడు ఒక ఉన్నత ప్రభుత్వోద్యోగి వెల్లడించారు

పశ్చిమ బెంగాల్ పరిస్థితి

శ్రీ శరత్ చంద్రబోసుతో ముస్లిం శాసనసభ్యుల చర్చ

కలకత్తా, ఆగస్టు 10—

పశ్చిమ బెంగాల్ శాసనసభలోని ప్రముఖ ముస్లిం సభ్యులు నేడు సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు శ్రీ శరత్ చంద్రబోసుతో భారతదేశ రాజకీయ పరిస్థితిని ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ పరిస్థితిని గురించి చర్చించారు

సోషలిస్టు సమైక్యాన్ని గురించి, సంయుక్త సోషలిస్టు కాంగ్రెస్ సంస్థాపనను గురించికూడా చర్చలు జరిగాయని తెలుస్తున్నది పశ్చిమ బెంగాల్ ఎన్నికలు జరగాలని ఇండియా ప్రభుత్వం ఉత్తరువు చేసేపక్షంలో తీసుకోవలసిన చర్యల విషయమైకూడా చర్చలు జరిగాయట.

శ్రీ శరత్ చంద్రబోసు వచ్చేనెల నాగపూర్‌లో జరిపే సోషలిస్టు మహాసభకు సోషలిస్టులలో విశ్వాసంకల ప్రముఖ ముస్లిం నాయకులు కూడా ఆహ్వానించబడుతారని తెలుస్తున్నది

బంగాళాదుంపల కంట్రోల్‌కు నిరసనగా సత్యాగ్రహం

సిమ్లా, ఆగస్టు 11—

బంగాళాదుంపలను కంట్రోల్ చేస్తూ హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులకు నిరసనగా కుసుంపటీలో ఆరుగురు రైతులు సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించారు.

ఈ ఉత్తరువు ప్రకారం తలకొక ఆయిదు శేర్లకుమించి రైతెన్నులు లేకుండా బంగాళాదుంపలను అన్య రాష్ట్రాలకు తీసికొని వెళ్ళడానికి వీలులేదు

సత్యాగ్రహులు ప్రభుత్వం నిర్ణయించిన్న పరిమాణానికిమించి బంగాళాదుంపలతో తూర్పుపంజాబు రాష్ట్ర సరిహద్దులలోనికి ప్రవేశించడానికి ప్రయత్నించారు. కాని, వీరిని కుసుంపటిపద పోలీసులు ప్రతిఘటించి వారివద్దగల బంగాళాదుంపలను పశపరచుకున్నారు

500 మంది ఆదివాసుల విడుదలకు ఒరిస్సా ప్రభుత్వ నిర్ణయం

కటక్, ఆగస్టు 11—

మయూర్‌భంజ్ సంస్థానంలో గత సంవత్సరం జరిగిన ఆదివాసుల ఉద్యమం సందర్భంలో అరెస్టు గావించబడి, ప్రస్తుతం జైళ్ళలో వున్న 700 మందిలోను 500 మందిని త్వరలో విడుదల చేయడానికి ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయించింది

ఆ సంస్థానం బీహార్‌లో లీనంకావాలని ఒరిస్సాలో దానిని లీనం చేయరాదు. గత సంవత్సరం ఆదివాసులు ఉద్యమం సాగించిన సంగతి పాఠకులకు విదితమే

"కమ్యూనిస్టులవి శుష్క వాగ్దానాలు"

ప్రజాస్వామ్యాన్ని బలపరచవలసిందని విద్యార్థులకు శ్రీ చెట్టూర్ హితవు

మద్రాసు, ఆగస్టు 12—

ఆగ్నేయాసియా కమ్యూనిస్టుల ప్రాబల్యం పెరుగుతుంది అంధ్ర వాదరకరంగా విస్తరిస్తున్న ఈ సమయంలో ప్రజాస్వామిక పద్ధతులను బలపరచాలా, లేక దౌర్జన్యపూరితమైన కమ్యూనిస్టు పద్ధతులను బలపరచాలా అన్న సమస్యను గురించి విద్యార్థులు ప్రశాంతంగా, సావధానంగా ఆలోచించవలసివున్నదని 'అంటూ శ్రీయస్ కె చెట్టూర్ విన్నపాయంత్రం ప్రెసిడెన్సీ కళాశాల యూనియన్‌ను ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ చెట్టూర్ ఇంకా ఇలా ప్రసంగించారు. పండిట్ నెహ్రూవంటి ప్రతిభాశాలియైన రాజకీయవేత్త నాయకత్వాన నిర్బరు ప్రజాప్రభుత్వం దేశ ఆర్థిక సమస్యలను శక్తివంతంగా పరిష్కరించగలదా లేక కమ్యూనిస్టు విప్లవాన్ని తీసుకురావడంకోసం తుపాకులు, కత్తులతో పోరాడదలచుకున్న కొంతమంది వ్యక్తులవల్ల పరిష్కరించబడుతాయా! అన్నసంగతిని విద్యార్థులు స్వయంగా నిర్ణయించుకోవాలి అంటేకాదు ఒక ప్రభుత్వాన్ని కూలద్రోయ్యడంలో తాము కృతకృత్యులైతే భూమి పన్ను పెదానం రద్దు చేస్తామని బాధ్యతలేకుండా ఇచ్చే వాగ్దానాలు చేసేవారివల్ల దేశం ఆర్థిక సమస్యలు పరిష్కరించబడగలవా? అన్నసంగతిని గురించికూడా విద్యార్థులు బాగా ఆలోచించాలి భూమి పన్ను రద్దు చెయ్యడంద్వారా ఏ ప్రభుత్వమూకూడా ప్రజలకు ఎట్టి సౌకర్యాలు చెయ్యజాలదనే సంగతిని విద్యార్థులు జ్ఞాపకం వుంచుకోవాలి

చైనాలో కమ్యూనిస్టుల పురోగమనం, మలయా వగైరా ఆగ్నేయ ఆసియా కమ్యూనిస్టుల గెరిల్లా దర్మాలు ఇక్కి ఆయా దేశ ప్రభుత్వాలను హింసాద్రోహ్యకారిని అమలు జరుగుతున్న ఒక పెద్ద ప్రణాళికలో భాగాలే ప్రాచ్య దేశాలలో కమ్యూనిజం వ్యాప్తిని నిరోధిస్తున్న ప్రజాస్వామిక రాజ్యాలలో అగ్రగణ్యమైనది ఇండియా ప్రభుత్వం మాత్రమే ఈ పరిస్థితుల మనస్సులో పెట్టుకొని విద్యార్థులు ఆలోచించిన నాడు కామన్‌వెల్తులో ఉండడానికి ఇండియా ఎందుకు నిర్ణయించిందో అర్థంకాగలదు అంతేకాదు విఖ్యాతులైన పండిట్ వంటి మన రాయబారికి స్టాలిన్ దర్శనంకాలేదన్న సంగతికూడా బోధించినట్టయితే పరిస్థితులు బాగా అర్థమవుతాయి"

ఆర్థికంగా అనుమానమున్న కార్యక్రమం పర్యవసానంలో సోషలిజాన్ని నెలకొల్పడం తనకు ఇష్టమేనని అయితే దౌర్జన్య పద్ధతులద్వారా సాంఘికన్యాయ సమస్యలు పరిష్కారం చెయ్యడం తన అభిమతంకాదని ఆయన అన్నారు.

ఇండియా భవిష్యత్తును నిర్ణయించగలవారు విద్యార్థులే కనుక వారు ఈ విషయాలన్నింటిని గురించి బాగా ఆలోచించాలని శ్రీ చెట్టూర్ విజ్ఞప్తి చేశారు

యూనియన్ కార్యదర్శి శ్రీ శ్రీనివాసులు వందన సమర్పణతో సభ ముగిసింది

"నాయకులలో విశ్వాసం వుంచండి"

మంత్రి మాధవమీనన్ హితవు

మద్రాసు క్రిస్టియన్ కాలేజీ యూనియన్ ను నిన్న సాయంత్రం విద్యాశాఖ మంత్రి మాధవమీనన్ ప్రారంభోత్సవం చేశారు ఆ సందర్భంలో ప్రసంగిస్తూ దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన నాయకుల శక్తి సామర్థ్యాలలో పూర్తిగా విశ్వాస ముంచవలసిందని ఆయన విద్యార్థులందరికి విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి ఈ సంస్థాధ్యక్షుడు మిస్టర్ జాన్ ఇసాక్ అధ్యక్షత వహించారు.

శ్రీ మాధవమీనన్ ఇంకా ఇలా ప్రసంగించారు:

"కేంద్రంలో ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న మంత్రులు విద్యార్థుల శక్తి సామర్థ్యాలు బాగా తెలుసు అందువల్ల వారి సంపూర్ణ తమ్ము పాటించగలరు, కాని మీ సూచనలన్నీ పాటించబడక పోయినంత మాత్రాన మంత్రులను అపార్థం చేసుకోవద్దని నా విజ్ఞప్తి

ఈ సూచనలలో ఆచరణ సాధ్యమైనవి ప్రభుత్వానికి ఆమోద యోగ్యమైనవి పూర్తిగా అమలు జరుగగలవు

పరిస్థితులను జాగ్రత్తగా అర్థం చేసుకొని వ్యవహరించవచ్చుంటే జీవితంలో విజయం చిక్కుతుంది కేవలం ఆవేశానికి కొట్టుకుపోయే యువకుండు హింసా విధానంగా ఆలోచించడంవల్ల విద్యార్థులు తమకూ తమ దేశానికి ఎంతో నేవచేసిన వారవుతారు

ప్రస్తుతం దేశంలో ఇంజనీర్లకు, డాక్టర్లకు, వైజ్ఞానికవేత్తలకు కొరత ఏర్పడుతున్నది ఇప్పుడే కళాశాలనుంచి బయటకువెళ్ళే విద్యార్థులు ఈ కొరత తీర్చడానికి ప్రయత్నించగలరని ఆశిస్తున్నాను"

కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం వందన సమర్పణతో సభ ముగిసింది

ప్రపంచ విజ్ఞాన సమితికి ఇండియా సహకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

డాక్టర్ శాంతాబాయ్ అధ్యక్షతను నియమించబడిన సంఘం ఈ మధ్య ప్రయత్నంగా నేటి దేశమై ప్రపంచ విజ్ఞానసమితి ఉవాకరించే నిమిత్తం భారతజాతీయ సంఘం నెలకొల్పడానికి ఆయా సూచనలు సిఫార్సు చేసినట్టు తెలిసింది

సంస్కృతి, విద్య, విజ్ఞాన అభివృద్ధికోసం కృషిచేసే సంస్థల ద్వారా అంతర్జాతీయ సహకారం పెంపొందించాలని సంయుక్తరాష్ట్రసమితి, ఇండియా ఎల్లవారికి సంపూర్ణ సహకారం వుంటుంది. ఇంతేకాక ప్రపంచ విజ్ఞానసమితి ఆదర్శాలను గురించి భారత ప్రజలలో ప్రచారం చేస్తుంది.

డాక్టర్ సి. ఆర్. రెడ్డి

మైసూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా నియామకం

(మన విలేకరి)

బెంగుళూరు, ఆగస్టు 11—

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారిని మైసూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా నెలకు రు 2,000 ల జీతంమీద నియమించినట్లు తెలుస్తున్నది

వైస్ చాన్సలర్ పదవికి ఎవరిని నియమించేదీ ఇంకా నిశ్చయించలేదు

తిరుపతిలోని బస్సులు

ప్రభుత్వ యాజమాన్యం విషయమై బస్సు యజమానులతో ఆర్థికమంత్రి చర్చలు

తిరుపతి, ఆగస్టు 10—

మద్రాసు ప్రభుత్వ ఆర్థిక శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఇక్కడికి వచ్చిన సందర్భంలో తిరుపతికోసి అన్ని యజమానులతో తిరుపతిలోని అన్ని రూట్లలోను బస్సులను నడిపించే వ్యాపారాన్ని పూర్తిగా ప్రభుత్వం తీసుకునే విషయాన్ని గురించి చర్చించారు.

బస్సు సర్వీసులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే కార్యక్రమాన్ని తిరుపతికొక మరొక పెద్ద పట్టణంలో ప్రారంభించడం మంచిదని మంత్రికి బస్సు యజమానులు వాదించారు చెన్నపురికి సమీపంలో ఉన్న పట్టణంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం మంచిదని వారు అని మంత్రి చెప్పారు ఈ విషయమై మంత్రివర్గం నిర్ణయం చెయ్యగలదట.

ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మిస్టర్ మాథ్యూస్ కూడా చర్చలో పాల్గొన్నారు.

ఇప్పుడు మద్రాసునుంచి తిరుపతికి నడుస్తున్న ప్రభుత్వం బస్సులపై మైలు ఒకటికి 14 అణాల చొప్పున లాభం వస్తున్నది. అది బాగానే జరుగుతున్నదని భావిస్తున్నారు.

కర్మాగారాన్ని స్థాపించడానికి మిస్టర్ మాథ్యూస్ స్థలాలను పరిశీలించి కొన్నిటిని నిర్ణయించారు.

ఆర్థికమంత్రి బస్సు యజమానులతో జరిపిన చర్చలలో తిరుపతి దేవస్థానం కమిషనర్ శ్రీ సి. అన్నాస్వామి నాయుడుగారు కూడా పాల్గొన్నారు. ప్రభుత్వం కావలసినంత స్వాధీనం చేసుకొని, దానిపై యింతవరకు బస్సు వెయ్యాలన్న సొమ్మును యిచ్చే పక్షంలో బస్సు సర్వీసులను ప్రభుత్వం అధీనం చెయ్యడానికి సమ్మతించారు.

మలాకాజిల్లాలో కూతా కర్ఫ్యూ

సింగపూర్, ఆగస్టు 11—

పహాంగ్ సంస్థానంలో 3,000 చదరపు మైళ్ళ ప్రాంతంలో ఇదివరకే సూర్యాస్తమయం నుంచి సూర్యోదయం వరకు అమలులోవున్న కర్ఫ్యూ రేపు రాత్రినుంచి నెగ్రి సెంబిలన్ పట్టణానికి, మలాకాలో మరొక జిల్లాకు కూడా వర్తింప చేయబడుతున్నదని నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడింది.

1 వ పేజి తరువాయి

మద్రాసు ఆర్డినెన్సు

ఆ చట్టానికి సవరణలు ప్రతిపాదించడానికి నిర్ణయించబడింది

"ప్రస్తుతం రాష్ట్రశాసనసభ సమావేశమవుతూ వుండనందున ఇటీవల సంభవించిన పరిస్థితుల దృష్ట్యా క్రింద పేర్కొన్న విధంగా సవరించడం అవసరమని మద్రాసు గవర్నర్‌కు సంతృప్తి కలిగింది.

1935 నాటి ఇండియా ప్రభుత్వచట్టంలోని 88 వ సెక్షన్ ప్రకారం ఈ ఆర్డినెన్సును జారీచేసే నిమిత్తమై గవర్నర్ జనరల్ సంప్రదింపులు ద్వారా సలహా తీసుకొనబడింది

అందుచేత, పైన పేర్కొనబడిన 88 వ సెక్షన్‌లోని 1 వ సబ్ సెక్షన్ ప్రకారం సిద్ధించిన అధికారాలను పురస్కరించుకొని ఇప్పుడు గవర్నర్ ఈ క్రింది ఆర్డినెన్సును జారీ చేస్తున్నారు —

1 ఈ ఆర్డినెన్సు 1949 వ సంవత్సరపు మద్రాసు ప్రజారక్షణ (సందేహ నివారణ) సవరణ ఆర్డినెన్సులని వ్యవహరించబడుతుంది.

2 "మద్రాసు ప్రజారక్షణ చట్టం (1947) 1948 మార్చి 12 వ తేదీనుండి అమలులోవున్నదని ఇందుమూలంగా ప్రకటించడమైంది ఈ ఆర్డినెన్సు అమలులోవున్నంతకాలం ఈ చట్టంనాటి అమలులో వుండగలదు సెక్షన్ 1, దానిలోని సబ్.సెక్షన్ (4) తొలగింపబడినట్టుగా భావించి, ఈ చట్టం ఇదివరకునుంచి అమలులోవున్నట్లే గ్రహించాలి

3 ఎందుచేతం విస్పష్టతకై క్రింది ప్రకటన చెయ్యడమైంది:

(a) ప్రజారక్షణ (సవరణ) ఆర్డినెన్సు 1949, ప్రజారక్షణ (సవరణ) చట్టం 1948 ఈ రెండింటిని శాసించినవారు ప్రజారక్షణ (సవరణ) చట్టం, ఆర్డినెన్సు చెయ్యబడ్డప్పుడు లేవనే కారణంపై అవి చెల్లనేరవనరాదు

(b) 1948 మార్చి 12 వ తేదీ తర్వాత ప్రజారక్షణ చట్టం (1947) చట్టం ప్రకారం ప్రభుత్వం తనుపున చేసుకొనిన చర్యలుగాని, ప్రకటనలుగాని, ఉత్తరువులుగాని ఆ చట్టం (1947) అమలులో లేదన్న సాకుతో కోర్టులలో సవాలు చేయడానికి వలనుపడదు.

(4) ప్రజారక్షణ చట్టం (1947) లోని 4 వ సెక్షన్ తరువాత ఈ క్రింది సెక్షన్ చేర్చబడగలదు

"4-ఎ 1948 మార్చి 12 వ తేదీకి ముందునాటి కథనానికి ఇంకా ఏ ఉద్దేశంతో సెక్షన్ ప్రకారం ఏ వ్యక్తి పై జారీ చేయబడిన ఉత్తరువు ప్రకారం లేదనిగాని, ఈ చట్టం 1947 ప్రకారం విధించిన జరిగించవలిగాని మున్నగు కారణాలపై అక్రమమైనది కాదని గాని, లేదా చెల్లనేరదనిగాని త్రోసిపుచ్చడానికి వీలులేదు"

దక్షిణాఫ్రికా మంత్రివర్గంలో మార్పులు

ప్రిటోరియా, ఆగస్టు 11—

కొందరు మంత్రులు ఎక్కువగా శ్రమపడవలసి రావడంచేత పనిభారం తగ్గించేందుకు దక్షిణాఫ్రికా మంత్రివర్గంలో కొన్ని మార్పులు చేస్తూ దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్ నేడొక ప్రకటన చేశారు.

ఇంతవరకు ఆర్థిక వ్యవహారాల శాఖతోపాటు గనుల శాఖను కూడా మిస్టర్ ఎరిక్ లో నిర్వహిస్తున్నారు. ఇప్పుడు గనులశాఖ వేరొకరికి, మంత్రి డాక్టర్ టి ఇ డాంగెస్‌కు ఇవ్వబడింది. ఇంతవరకు దేశీయశాఖా మంత్రి నిర్వహిస్తున్న ... శాఖ ఇప్పుడు వేరొకశాఖా మంత్రికి అప్పగించబడింది. ముఖ్యమైనమార్పు లివే. మిగతా శాఖలలో కూడా కొన్ని మార్పులు జరిగినవి.

అమెరికన్ వైద్యులలో జాతివిభేద నిర్మూలన

వైద్య సమావేశానికి నీగ్రో డాక్టర్లకు ఆహ్వానం

డిట్రాయిట్ (మిచిగన్), ఆగస్టు 9—

అమెరికన్ మెడికల్ అసోసియేషన్‌కు నేడు నీగ్రో వైద్యులు ఆహ్వానించబడడంతో అమెరికన్ వైద్యరంగంలో జాతివిభేదాలు తొలగించబడ్డాయి.

డిసెంబరు 6 నుండి 9 వరకు వాషింగ్టన్‌లో జరగగల వైద్యసమ్మేళనకు హాజరుకావలసిందని నీగ్రో డాక్టర్లు ఆహ్వానించబడ్డారు.

మతపీఠాలపై చెక్ ప్రభుత్వం దాడి

మతగురువుల నిర్ణయం

ప్రాగ్, ఆగస్టు 9—

చెకొస్లొవేక్ ప్రభుత్వం కాథలిక్కులపై దాడి చేస్తూ ... పెరుగుతూ వుండడంచేత ... పోవడానికి వీలుగా 8,000 మంది మతాధికారులు ఒక కార్యక్రమాన్ని పూర్తిచేసుకొన్నారని తెలుస్తున్నది.

చెక్ ప్రభుత్వం సెప్టెంబర్ నెలలో ఆమోదించనున్న బిల్లు ఫలితంగా దేశాలలోని మతగురువుల ... లోపంలేకుండా మతాధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

ఈ బిల్లు ప్రకారం మతపీఠాల ఆస్తులన్నీ ... ప్రభుత్వానికే లభిస్తుంది.

కాశ్మీర్ సమస్యపై ఢిల్లీలో సంయుక్త సంభాషణలు

ఇండియాకు శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

కాశ్మీర్ యుద్ధవిరమణ ఒడంబడికకు సంబంధించిన సమస్యలను గురించి ప్రాథమికచర్చలను జరిపే నిమిత్తం కాశ్మీర్ కమీషన్ ఆగస్టు 17వ తేదీన ఏర్పాటుచేసిన సంయుక్త సమావేశంలో ఇండియాకు శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ ప్రాతినిధ్యం వహిస్తారని తెలుస్తున్నది. ఈ సమావేశంలో ఉభయ ప్రభుత్వాల మంత్రులు పాల్గొంటున్నప్పటికీ ఈ సమావేశంలో మును ముందు జరుగబోయే సమావేశపు ఏజెండా ప్రధాన చర్చనీయాంశం కాగలదు. ... పరిష్కారం కాకుండా మిగిలిపోయిన సమస్యలపై నేటి సమావేశంలో చర్చలు జరగాలని కాశ్మీర్ కమిషన్‌కు ఇండియా ప్రభుత్వం సూచించినట్లు. కాశ్మీర్ కమీషనర్ సూచించిన చర్చనీయాంశాలలో ఆజాద్ కాశ్మీర్ సైన్యాన్ని నిరాయుధంచేసి, దానిని రద్దుగావించడానికి గడువు నిర్ణయం, ప్రస్తుతం విప్లవకారుల ఆక్రమణలోవున్న ఉత్తర పర్వత ప్రదేశాల రక్షణఏర్పాట్లు, ఇండియాసేనల ఉపసంహరణకార్యక్రమనిర్ణయం, పాకిస్తాన్ సేనల పూర్తి ఉపసంహరణ ముఖ్యమైనవి. ఈ ఎజెండాను ఇండియా ప్రభుత్వం ఆమోదించగలదని తెలుస్తున్నది.

కాగా, ఆజాద్ కాశ్మీర్ సైన్యాన్ని రద్దు గావించడం విషయంలో తీవ్ర భేదాభిప్రాయాన్ని ప్రకటిస్తున్న పాకిస్తాన్, కమిషన్ ప్రతిపాదించిన ఈ ఎజెండాను అంగీకరించడం కష్టంకావచ్చు.

పాకిస్థాన్ ప్రతినిధి వర్గానికి సర్ జఫ్రుల్లాఖాన్ నాయకత్వం

రావల్పిండి, ఆగస్టు 11—

కాశ్మీర్ సమస్యపై ఢిల్లీలో ఆగస్టు 17వ తేదీని జరగగల ఇండో-పాకిస్తాన్ సంయుక్త సమావేశంలో పాల్గొనే పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ నాయకత్వం వహించగలడని నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడింది. పాకిస్తాన్ ప్రతినిధివర్గంలో కాశ్మీర్ వ్యవహారాల శాఖామంత్రి, పాకిస్తాన్ ... జనరల్ మహమ్మద్ అలి, మేజర్ జనరల్ ... ఖాన్ ... వుంటారు.

వీరు ఆగస్టు 16వ తేదీని న్యూఢిల్లీకి బయలుదేరి ... తెలుస్తున్నది.

... ఆగస్టు 10—

"... ... ... 1,100 ... ఇవ్వబడుతుంది.

ఆసియా సంక్షేమం పట్ల యునైటెడ్ స్టేట్స్ ఆసక్తి

క్విరినోతో చర్చలపై ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటన

ఫిలిప్పీన్స్‌కు సర్వవిధాల తోడ్పడ్డానికి వాగ్దానం

వాషింగ్టన్, ఆగస్టు 11—

తమ స్వాతంత్ర్య పరిరక్షణకేమి, తమ ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను బలపరుచుకొనడంకోనేమి ఆసియావాసులు చేస్తున్న కృషిపట్ల ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు తన "సానుభూతి" ని వెలిబుచ్చాడు.

కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పసిఫిక్ ఒడంబడికను సాధించడంకోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు క్విరినోతో తాను జరిపిన చర్చలపై వ్యాఖ్యానించిన సందర్భంలోనే ప్రెసిడెంట్ ట్రూమన్ ఈ ప్రకటన చేశాడు.

"తమ ఆర్థిక సమస్యల పరిష్కారంలోనేమి తమ ఆర్థిక వ్యవస్థను బలపరుచుకొనడంలోనేమి ఇతరదేశ సహకారం నెరవుకొనడానికి, తమ స్వపరిపాలనాధికారాన్ని పెంపొందించుకొంటూ స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనడానికి ఆసియా ప్రజలు సాగించే ప్రయత్నాల పట్ల యునైటెడ్ స్టేట్స్ శ్రద్ధ వహిస్తుంది. ... సూత్రాలను యథాపూర్వంగా ప్రవర్తిస్తూనే వుండగలదు" అని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

ప్రెసిడెంట్ క్విరినో ఆమోదించిన ఈ ప్రకటనలో "ఫిలిప్పీన్స్ రిపబ్లిక్‌కు సాధ్యమైన సర్వ సహాయాన్ని చెయ్యాలనే యునైటెడ్ స్టేట్స్ సంకల్పమని ప్రెసిడెంట్ ట్రూమన్ పునరుద్ఘాటించాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ తన ప్రకటనలో ఇంకా ఈ విధంగా పేర్కొన్నాడు:

"ఫిలిప్పీన్స్ ఆర్థిక వ్యవస్థను బలపరిచి, అభివృద్ధి చెయ్యడానికి అవసరమైన చర్యలను అధ్యక్షుడు ఉభయులు చర్చించాము. ఫిలిప్పీన్స్ ఆర్థికాభివృద్ధి ఉభయదేశాల యోగక్షేమాలకు దోహదమివ్వడమే గాక, ... స్వతంత్ర ప్రజల సంకల్పం దృఢతరమవడానికి తోడ్పడుతుంది కూడా.

'ప్రపంచరాజ్యాలకూటమిలో స్వశక్తిపై ఆధారపడే స్వతంత్రరాజ్యంగా ఫిలిప్పీన్స్ తనకు ఉచితమైన స్థానాన్ని పొందాలనే యునైటెడ్ స్టేట్స్ కోరుతున్నది.

ప్రపంచరాజ్యాల కూటమిలో తన బాధ్యతను పూర్తిగా నెరవేర్చుకొనగలగడానికి వీలుగా తన స్థానాన్ని ఫిలిప్పీన్స్ రిపబ్లిక్ బలపరుచుకొనడానికే యునైటెడ్ స్టేట్స్ ఎదురుచూస్తున్నది."

తన ప్రజల సంక్షేమాభివృద్ధులకు, తనలక్ష్యం సంసిద్ధికి ఫిలిప్పీన్స్‌కు అవసరమైన సర్వసహాయాన్ని వాగ్దానంచేసిన సందర్భంలో ప్రెసిడెంట్ ట్రూమన్ పసిఫిక్ యూనియన్ సంగతి ప్రత్యేకంగా పేర్కొనలేదు. కాని పసిఫిక్ యూనియన్ ఫిలిప్పీన్స్ లక్ష్యంలో ఒకటి కనుక—దానికి కూడా అమెరికా సహాయం లభించగలదనే పరిశీలకులు అన్నారు.

న్యూయార్క్‌కు క్విరినో రాక

ఫోర్డ్‌హాం విశ్వవిద్యాలయంలో సన్మానం

న్యూయార్క్, ఆగస్టు 12—

ప్రెసిడెంట్ ట్రూమన్ అతిథిగా వాషింగ్టన్‌లో నాలుగు రోజులున్న అనంతరం ఫిలిప్పీన్స్ అధ్యక్షులు క్విరినో నిన్న ఇక్కడకు వచ్చారు.

ప్రెసిడెంట్ క్విరినోకు స్వాగత మివ్వడం కోసం న్యూయార్క్‌లో ప్రత్యేకంగా సైనిక ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనను చూడడానికి నగర వీధులలో ఇరుపార్శ్వాలలో సుమారు లక్ష మంది ప్రజలు బారులుతీరి నిలబడ్డారు.

న్యూయార్క్ మేయర్ విలియం ఓడ్వైర్ క్విరినో సన్మాన సమావేశంలో ఆయన ... ప్రకటిస్తూ దూరప్రాచ్య రాజ్యాలలోనే గాక ప్రపంచరాజ్యాలలో ప్రజాస్వామిక లక్ష్యాల పట్ల అభిమానమైన వారి ప్రోత్సాహకర్తగా పేర్కొన్నాడు.

నేడు ఫోర్డ్‌హాం విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ క్విరినోకు "డాక్టర్" బిరుదునిచ్చి సన్మానిస్తున్నది.

నేటిఉదయం ప్రెసిడెంట్ క్విరినో సెయింట్ ప్యాట్రిక్ కెథడ్రల్‌ను దర్శించారు. నేటిరాత్రి ఫిలిప్పీన్స్-అమెరికా వాణిజ్య సంఘంవారు ఈయన గౌరవార్థం విందుచేస్తున్నారు.

ఆసియాకుకూడా మార్షల్ ప్రణాళిక

క్విరినో ప్రతిపాదనకు శ్రీ రంగాగారి సమర్థన

మద్రాసు, ఆగస్టు 11—

మార్షల్ ప్రణాళికను ఆసియాకుకూడా అనువర్తింపజేయవలసినదిగా కోరుతూ అమెరికాకు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు క్విరినో చేసిన ప్రతిపాదనను ఆచార్య ఎన్. జి. రంగాగారు సమర్థిస్తూ నేడు ఒక ఇంటర్వ్యూ సందర్భాన ఈ విధంగా అన్నారు:

"మార్షల్ పథకం క్రింద ఆసియాకుకూడా సహాయ్యం జరగాలని నేను రెండు సంవత్సరాలుగా వాదిస్తున్నాను. కమ్యూనిజంతో సంబంధం లేని ఆసియాదేశాల కన్నింటికి వాటి అభివృద్ధి ప్రాతిపదిక—ముఖ్యంగా ..., ... కంట్రోల్ గ్రామాల విద్యుచ్ఛక్తి మొదలైన వాటి నిర్మాణానికై సంయుక్తదేశాలు నాయకత్వం ... చెయ్యాలి.

'... ... ... లభించడానికి కూడా ... ...

నవభారత రాజ్యాంగ స్వరూప విశిష్టత — శ్రీ బి. నరసింగరావు వివరణ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 11—

ఏ రూపంలోనైనా అస్పృశ్యతను పాటించడం శిక్షార్హమైన అపరాధమని భారత రాజ్యాంగవిధానంలో నిర్దేశింపబడిందనీ, ప్రాథమిక స్వత్వాలన్నిటిలోను ఇది అత్యంత ప్రధానమైనదనీ ఇండియా ప్రభుత్వానికి రాజ్యాంగ సలహాదారు అయిన శ్రీ బి. ఎన్. రావు నేడిక్కడ వ్యాఖ్యానించాడు.

ప్రపంచ వ్యవహారాల పరిశీలక సంఘ సమావేశంలో శ్రీ బి ఎన్. రావు ప్రసంగిస్తూ ఇలా అన్నాడు:

తన మాటల ద్వారా నేమి, చేతల ద్వారా నేమి అస్పృశ్యతా నివారణకై పాటుపడినవారిలో అగ్రగణ్యులు గాంధీమహాత్ముడు.

భారత రాజ్యాంగ విధానంలో అస్పృశ్యతను నిషేధించే నిబంధనను పొందుపరచడం కన్నా ఆయనకు మహోత్తరంగా శ్రద్ధాంజలి ఘటించజాలము.

"ప్రాథమిక స్వత్వాలకు సంబంధించిన సూత్రాలనేమి, రాజ్యాంగ విధాన స్వరూప నిర్ణయ సూత్రాలనేమి మనం విదేశీయులనుండి ఎరువు తెచ్చుకొన్నమాట వాస్తవం కాని, ధర్మాధికరణ స్వాధీనత్వం మనకు కొత్తకాదు. "ధర్మశాసనం ప్రభువులకు రారాజు అయినంత దానికి తిరుగులేదు" అని మన ఉపనిషత్తులు చెబుతున్నవి. అంతేకాదు మహాభారతంలో రాజు చేయవలసిన ప్రతిజ్ఞ ఈ విధంగా అంతమౌతుంది.

'ధర్మబద్ధుడనై నేను వ్యవహరిస్తాను నా అంతట నేను స్వతంత్రంగా వ్యవహరించను.'

సాంఘిక విధాన స్వరూప నిర్ణయ సూత్రాలు కూడా మనకు కొత్తకాదు. నాల్గవ శతాబ్దంలో రచించబడిన అర్థశాస్త్రం కింది విధంగా నిర్దేశిస్తున్నది.

"దిక్కులేని వారికి, ప్రమాదస్థితిలో వున్న వారికి, రోగపీడితులకు అనాథలకు, నిస్సహాయులకు రాజు భరణమివ్వాలి. నిస్సహాయురాలైన గర్భిణీ స్త్రీలకు, వారికి పుట్టగల బిడ్డలకు రాజు భృతి కల్పించాలి."

అమెరికన్ రాజ్యాంగవిధానంలో, చతుర్విధ స్వాతంత్ర్యాలు నిర్వచించబడినా, ఆచరణలో మాత్రం అవి చాలా పరిమితములైపోయినవి. ఎట్టి పరిస్థితులలో మాత్రమే పౌరులకు స్వాతంత్ర్యములు వుంటవో ఎప్పటికప్పుడు సుప్రీంకోర్టు వెలువరిచ్చిన తీర్పులలో నిర్వచనం చెయ్యవలసి వచ్చింది.

'ఈ విషయాన్ని కోర్టుకు విడిచిపెట్టకుండా, పౌరస్వాతంత్ర్యాలకుగల పరిమితులను రాజ్యాంగ విధానంలోనే నిర్వచించడం మంచిదని మేము నిర్ణయించాము.

కామన్‌వెల్త్ సభ్యత్వం

కామన్‌వెల్తులో ఇండియా సభ్యత్వం గురించి ప్రస్తావిస్తూ శ్రీ రావు ఇలా అన్నాడు:

"స్వాతంత్ర్య సాధన నిమిత్తం బ్రిటిష్ వారితో పోరుసల్పిన భారతదేశం కామన్‌వెల్త్‌లో ఎలా సభ్యత్వం వహించింది? ఇంకయూ తన మనస్సును ఎలా మార్చుకొన్నది? అని ఎవరైనా ప్రశ్నించవచ్చు. దీనికి ఒక్కటే సమాధానం. మారింది ఇండియాకాదు—కామన్‌వెల్త్.

"1947వ సంవత్సరంవరకు బ్రిటిష్ కామన్‌వెల్త్ అంటే బ్రిటిష్ పాలక వ్యవస్థతో సమాన మన్నమాట కాని. ఆటుతర్వాత—భారతదేశం స్వతంత్రం కావడంతో ఆస్థితి మారిపోయింది. ఇప్పుడు కామన్‌వెల్త్ అంటే, స్వతంత్రదేశాల సమూహ్య అన్నమాట. ఒకదేశం మరొకదానికి తలవొగ్గి వదివుండడం అనేదిలేదు. ఏదీ స్వాతంత్ర్యానికి భంగంకలగడమనేదిలేదు. ఇది కామన్‌వెల్త్ నూతన స్వరూపం."

భారత సంస్థానాలు

సంస్థానాలనుగురించి ప్రస్తావిస్తూ శ్రీ బి. ఎన్. రావు ఇలా అన్నాడు:

"1947 ఆగస్టు 15వ తేదీనాటికి దేశంలో 500 స్వతంత్ర సంస్థానాలు వున్నవి. దేశానికి ఇదొక పెద్దసమస్యగా పరిణమించింది. కేంద్ర ప్రభుత్వంతోను, కేంద్ర శాసనసభతోను వీటికిగల సంబంధం ఏమిటో తెలియదు. కాని, అనతికాలంలోనే ఈ సమస్య అత్యద్భుతంగా పరిష్కరించబడింది. ఈ 500 సంస్థానాలు 12 యూనిట్లుగా మార్చివెయ్యబడినాయి. ప్రవేశ విలీనపత్రాలద్వారా కేంద్రప్రభుత్వంలో వీటికి సంబంధం కల్పించబడింది. సంస్థానాలలో ప్రజాస్వామిక పరిపాలనకు యేర్పాట్లు కూడా జరిగినాయి.

"మన రాజ్యాంగవిధానానికి ఆస్ట్రేలియా అమెరికాల రాజ్యాంగాలతోకంటే, కెనడా రాజ్యాంగంతోనే ఎక్కువ పోలిక వున్నదని చెప్పవచ్చు. అసలు అమెరికన్ రాజ్యాంగ విధానంలో వలె ప్రెసిడెంట్ శాసనసభకు బాధ్యత వహించనక్కరలేకుండా చెయ్యాలని మన రాజ్యాంగ నిపుణులలో కొందరు వాదిస్తూ వచ్చారు. కాని ప్రభుత్వ కార్యవర్గం శాసనసభకు జవాబుదారీ వహించేటట్లుగానే తుదకు పరిషత్తు నిర్ణయం చేసింది.

ప్రెసిడెంట్ మాత్రం, రాజ్యాంగరీత్యా దేశానికి అధిపతిగా వుంటాడు. మంత్రులు పరిపాలన సాగిస్తూ వుంటారు. ప్రజాభీష్టాన్నిబట్టి మంత్రులు మారుతూ వుంటారు.

"రాజ్యాంగ విధానంలో ఇంకా మిగిలినదంతా పరిషత్తు పరిశీలించి ఆమోదించవలసి వున్నది. ఏమైనా 1950 జనవరి 26వ తేదీనాటికి ఈ క్రియాకలాపం ముగిసిపోతుంది. ఆ తేదీ నుంచి నూతన రాజ్యాంగం అమలులోకి వస్తుంది. ఓటర్ల జాబితాలను తయారు చెయ్యవలసి వున్నది. అప్పుడే ఎన్నికలు ... 1950వ సంవత్సరంలోనే ఎన్నికలు కూడా జరుగుతవి."

పండిట్ కుంజ్రూ విమర్శ

సమావేశానికి అధ్యక్షత వహించిన పండిట్ కుంజ్రూ ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

'బ్రిటన్ వంటి ... మన ... ...

'మంత్రుల సలహా ప్రకారమే ప్రెసిడెంట్ వ్యవహరించాలని ... ... రాజ్యాంగ విధానంలో—మూడవ ప్రతిపాదన జరిగినప్పుడు—పొందుపరచవచ్చునని డాక్టర్ అంబేద్కర్ లోగడ తెలియజేశారు. మామూలు పరిస్థితులలో ప్రెసిడెంట్ ఎలాగూ మంత్రుల సలహా ప్రకారమే వ్యవహరించక తప్పదు. విపరీత విపత్కర పరిస్థితుల విషయం గురించే మనం ఆలోచించుకోవాలి. అప్పుడు కూడా మంత్రుల సలహా ప్రకారమే ప్రెసిడెంట్ వ్యవహరించేటట్టు మనం చూసుకోవాలి.

"అమెరికాలోని అనుభవాన్ని పురస్కరించుకొని, మన రాజ్యాంగ విధానంలోకూడా పౌరస్వాతంత్ర్యాలను పరిమితం చేశామని శ్రీ బి ఎన్ రావు చెప్పాడు. కాని, అమెరికాలో పౌరులకు అధికారమున్నప్పటికీ అమెరికన్ పౌరులు ఎక్కువ పౌర స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నారనే నా విశ్వాసం. ప్రజా శాంతిరక్షణ చట్టాలు అమలుజరిగిన మన దేశంలో మాత్రం ప్రజలకు పౌరస్వాతంత్ర్యాలు ముఖ్యమని చెప్పక తప్పదు.'

యూరప్ పార్లమెంటుకు ప్రెసిడెంట్‌గా స్పాక్ ఎన్నిక

ఐరిష్ విభజన సమస్యపై వాదోపవాదాలు

స్ట్రాస్‌బర్గ్, ఆగస్టు 11—

నేటి మధ్యాహ్నం జరిగిన పార్లమెంటుకు చెందిన యూరపియన్ అసెంబ్లీ సమావేశంలో పాల్ హెన్రీ స్పాక్ (బెల్జియం) అధ్యక్ష పీఠాన్ని అలంకరించగానే సభ్యులు చాలాసేపు హర్షధ్వానాలు చేశారు.

నేటి ఉదయం జరిగిన సమావేశంలో హెన్రీ స్పాక్ ఏకగ్రీవంగా అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. ఎన్నిక జరిగిన సమయంలో స్పాక్ అసెంబ్లీలో లేరు. బెల్జియం ప్రధానమంత్రి పదవిని ఐస్కెన్స్‌కు అప్పగించడానికై నిన్న రాత్రి బ్రస్సెల్స్‌కు విమానంలో వెళ్ళి, నేడు తిరిగి వచ్చారు.

హెన్రీ స్పాక్ అసెంబ్లీ హాలులో ప్రవేశించగానే అనేకమంది ప్రతినిధులు అతడివద్దకువెళ్ళి అధ్యక్షుడుగా ఎన్నుకోబడినందుకు అతనికి కరచాలనం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

విన్‌స్టన్ చర్చిల్ తన స్థానంనుండి వెళ్ళి స్పాక్‌తో కరచాలనంచేసి తన అభినందన తెల్పాడు.

హెన్రీ స్పాక్ అధ్యక్ష స్థానానికి వెళ్ళగానే, ఇంతకుముందు రెండు సమావేశాలకు తాత్కాలికంగా అధ్యక్షత వహించిన హీరియట్ వేదిక నుంచి దిగి దానిని అతనికి అప్పగించాడు.

అధ్యక్షస్థానానికి, ఎవరూ పోటీ చెయ్యలేదు. హెన్రీస్పాక్‌ను అధ్యక్షుడుగా చర్చిల్ ప్రతిపాదించగా, ఫ్రెంచి ప్రతినిధులు ఆంద్రీ ఫిలిప్, పాల్ రేనో, ఇటాలియన్ ప్రతినిధి సినార్ ... బలపరిచారు.

ఉపాధ్యక్షులుగా ఫ్రెంచి ప్రతినిధి ఫ్రాంకోయిస్ డిమెంతాన్, ఇటాలియన్ ప్రతినిధి సీనార్ ..., బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ లేటన్, డెన్మార్క్ ప్రతినిధి ... ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ఉపాధ్యక్ష పదవులకు పోటీచేసిన బ్రిటిష్ ప్రతినిధి విలియం విట్లీ, ఐరిష్ ప్రతినిధి ఈమన్ డీ వెలరా ఎన్నుకోబడలేదు.

అధ్యక్షస్థానంనుంచి ఉపన్యసిస్తూ హెన్రీ స్పాక్ క్రిందివిధంగా అన్నాడు:

"నవ యూరప్ నిర్మాణానికై మనం ... సత్ఫలితాన్ని సాధించాలి. మన ప్రయత్నంవల్ల వాస్తవంగా నిర్మాణాత్మకమైన పని జరిగితీరాలి.

"మీరందరు వాస్తవిక వాదులుగా వ్యవహరించాలి. మనం అన్ని ఏమి ... ఒక్కసారిగా చుట్టబెట్టడానికి ప్రయత్నించరాదు. ఒక నెలలో యూరప్‌ను మనకు సంపూర్ణ సంతృప్తి కలిగేట్లు రూపొందించడం సాధ్యపడదు."

మంత్రివర్గం నిర్ణయంపై విన్‌స్టన్ చర్చిల్ విమర్శ

యూరపియన్ పార్లమెంటు "మంత్రివర్గం" వారు (పన్నెండు రాజ్యాల విదేశాంగ మంత్రులు గలది) చేసిన నిర్ణయాన్ని అసెంబ్లీలో చర్చిల్ తీవ్రంగా విమర్శించాడు.

అసెంబ్లీలో చర్చింపదలచిన ఎజెండాలోని కొన్ని అంశాలు మంత్రివర్గానికి ఇదివరకే తెల్పబడ్డాయి. మిగిలిన అంశాలనుకూడా మూడు రోజులలో తెల్పాలని మంత్రివర్గంవారు నిర్ణయించారు. ఈ కాలపరిమితి విధించడంపై చర్చిల్ అసమ్మతి తెల్పుతూ క్రిందివిధంగా అన్నాడు:

"మంత్రివర్గంవారు మనతో ప్రమేయం లేకుండా ఈ కాలపరిమితి మనపై ఎందుకు విధించాలి? మన విధి నిర్వహణకు ఇది అంతరాయం కలిగిస్తుంది. అసెంబ్లీ అని చెప్పుకో తగ్గదేదీ కూడా ఇటువంటి పరిమితులను ఎన్నడు అంగీకరించలేదు.

"యూరపియన్ అసెంబ్లీవారు తమ ప్రాథమిక హక్కులను కాపాడుకోడానికి పూనుకొనడంపై ఈ అసెంబ్లీ భావి మనుగడ ఆధారపడి వుండగలదు.'

మంత్రివర్గంవారు విధించిన కాలపరిమితి గురించి ఒక ప్రత్యేక సంఘంవారు పరిశీలించగలరనే అంగీకారంపై అసెంబ్లీ సమావేశం రేపటికి వాయిదా వెయ్యబడింది

మాస్కో విమర్శ

మాస్కో రేడియో నేడు యూరపియన్ రాజ్యాల పార్లమెంటును బహిరంగంగా విమర్శించింది. దానిలో క్రిందివిధంగా పేర్కొనబడింది:

"యూరప్ కౌన్సిల్ అనే పేరుతో ప్రస్తుతం స్ట్రాస్‌బర్గ్‌లో సమావేశం జరుపుతున్నవారే అమెరికావారి ... ప్రజాస్వామిక సిద్ధాంతాల నాశనానికి కృషి చెయ్యాలి. ఈ విషయంలో ... ... ప్రజల స్వాతంత్ర్యం దిగజారిపోయిందు ...

'యూరప్ పార్లమెంటు ప్రారంభం కావడం ... ... అమెరికా ... ...'

... అమెరికన్ సైన్యాధికారుల ఉత్తరువును శిరసావహించినవారు—తమ దేశం అభివృద్ధికి ఆటంకపడగల మార్షల్ ప్రణాళికనేమి, దురాక్రమణపూరితమైన అట్లాంటిక్ ఒడంబడికనేమి అమెరికా ఆదేశాన్ని అనుసరించి తమ దేశం ప్రజలపై రుద్దినవారు వారే.

"పశ్చిమ యూరప్‌లో అమెరికన్ సామ్రాజ్యవాదులకు స్థావరాలను ఇవ్వడంద్వారా ఇదివరకే దేశద్రోహులుగా ప్రవర్తించినవారు, తమ తమ దేశాల ఆర్థికవ్యవస్థలను అమెరికన్ పెట్టుబడిదారుల హస్తగతం చేసినవారు నేడు స్ట్రాస్‌బర్గ్‌లో సమావేశమైనవారే.'

ఐర్లెండ్ విభజనపై వాదోపవాదాలు

యూరపియన్ పార్లమెంటు (ప్రథమ అసెంబ్లీ) సమావేశంలోనే ఐరిష్ ప్రతినిధి రాజకీయమైన ... ప్రయోగించడంతో వాదోపవాదాలు జరిగాయని '...' విలేఖరి వ్రాస్తున్నాడు. ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"ఐర్లెండు విభజన సమస్యను లేవదీయడంతో ప్రథమ యూరపియన్ పార్లమెంటు స్థాపనకై జరుగుతున్న చరిత్రాత్మక ప్రయత్నంలో ప్రతికూల పరిస్థితి ఏర్పడ్డది" అని తెలుస్తున్నది

"ఐర్లెండ్ విభజన సమస్య గురించి అసెంబ్లీ వారు చర్చించి తీరాలని ఐరిష్ ప్రతినిధుల పక్షం వహించాడు డీవెలెరా. పత్రిక ప్రతినిధి సమావేశంలో ఐరిష్ విభజన ప్రసక్తితెచ్చి, ఇది అంతర్జాతీయ సమస్యగాని, ఐర్లెండుకు, బ్రిటన్‌కు మాత్రమే సంబంధించినది కాదని అన్నాడు.

"ఐరిష్ సమస్యపై అసెంబ్లీలో వాదోపవాదాల ప్రారంభంకాగా, ఐరిష్ విదేశాంగ మంత్రి మెక్ బ్రైడ్‌కు, బెవిన్‌కు స్వల్పంగా వాదం జరిగింది. తన ప్రక్కనే కూర్చున్న బెవిన్‌వైపు మెక్ బ్రైడ్ తిరిగి, 'అసెంబ్లీలో చర్చిల్ మిమ్మల్ని ఎదుర్కొంటే మీరు సమాధానం చెప్పగలరా?' అని ప్రశ్నించాడు.

"సమాధానం చెప్పక పోవడమే నేను ఇక్కడ చెయ్యదలచిన పని. అని బెవిన్ ప్రత్యుత్తరమిచ్చి, తమ తమ దేశాల అంతరంగిక సమస్యలపై ఇక్కడ పేచీలు పెడడంవల్ల యూరపియన్ పార్లమెంటు ఆశయం సాధించబడజాలదన్నాడు."

అసెంబ్లీలో ఐర్లెండు విభజన ప్రసక్తి తీసుకురారాదని ఉత్తరువు చెయ్యబడినట్లయితే, ఐరిష్ ప్రతినిధులు అసెంబ్లీనుంచి ... వైదొలగగలరని కూడా పరిశీలకులు తలపోస్తున్నారు

బ్రిటిష్ ఇంపీరియలిజానికి వ్యతిరేకంగా ఐరిష్ ప్రతినిధులు అసెంబ్లీలో ప్రచారం చెయ్యడానికి సంకల్పించుకున్నట్లు కానవస్తున్నది

"బ్రిటిష్ ఇంపీరియలిస్టుల ప్రాబల్యాన్ని ఐరెండ్ ... వుండవలసినంతకాలం, మానవ హక్కుల ప్రకటన గురించి మాటాడేవన్నీ అవహేళనంగా కానవస్తూ వుంటాయనిన్నీ పరిశీలకులు తలపోస్తున్నారు."

ప్రివీ కౌన్సిల్‌లో గాడ్సే అప్పీలు

లండన్ న్యాయవాదుల ఏర్పాట్లు

లండన్, ఆగస్టు 10—

గాంధీ హత్యకేసు ముద్దాయిలు నాథూరాం గోడ్సే ప్రభృతులు ... ప్రివీ కౌన్సిల్‌లో అప్పీలు చేయడానికి త్వరలో అనుమతి కోరబడుతుంది

ఇండియాలో వున్న ముద్దాయిల పక్షాన ... ఇక్కడి ఒక సొలిసిటర్ల కంపెనీ గోడ్సే కేసు విషయమై అప్పీలు చేసే సంగతిని ప్రివీ కౌన్సిల్ అధికారులకు తెలియచేసింది

ఈ కేసుకు సంబంధించిన పత్రాలు ఇక్కడికి అందగానే ప్లీడర్లకు ప్రివీ కౌన్సిల్ ... అందజేయబడుతుంది ... వాదులను మేము సంప్రదించాము ... వాటిని ... ... అని ఇక్కడి ... ప్రతినిధి అన్నాడు.

చెత్తచెదారాలను ఎత్తివేసే యంత్రం

మెక్సికో అధ్యక్షునిచే ఇండియా ప్రధానికి బహూకరణ

న్యూఢిల్లీ ఆగస్టు 11—

ఆగస్టు 14వ తేదీన ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు బహూకరించడానికిగాను మెక్సికన్ రిపబ్లిక్ అధ్యక్షుడు పంపిన యంత్రం ఒకటి ఇక్కడకు చేరింది.

ఈ యంత్రం దానంతట అదే చెత్తచెదారాలను పోగుచేసి దూరంగా తీసుకుపోయి విడిచి రాగలదు.

టోకియో, ఆగస్టు 11—

ఆస్ట్రేలియా, జపాన్‌ల మధ్య నవంబరు నుంచి బ్రిటిష్ చైనా నేవిగేషన్ కంపెనీ ఓడల సర్వీసు నడపగలదని తెలుస్తున్నది

ఉప మిత్రరాజ్యసమితి

శాశ్వతసంస్థగా చేయించడానికి కృషి

లేక్‌సక్సెస్, ఆగస్టు 11—

జనరల్ అసెంబ్లీసమావేశాంతం మధ్యకాలంలో దానిస్థానే అసెంబ్లీ కార్యకలాపాలను సాగించే ఉపమిత్రరాజ్యసమితి తాను అధికారంలో వుండే కాలం ప్రస్తుతం వున్న అధికారాలతో ఇంతవరకు అది పరిమితిలేకుండా సాగించవలసిందిగా జనరల్ అసెంబ్లీని కోరడానికి నేడు నిర్ణయించింది

ఈ నిర్ణయంచేస్తూ, కర్నల్ అబ్దుర్ రహీం ఖాన్ (పాకిస్తాన్) అధ్యక్షతక్రింద పనిచేస్తున్న ఉపసంఘం సమర్పించిన నివేదికను ఉపమిత్రరాజ్యసమితి ఆమోదించింది. వోటింగ్‌లో నివేదికను ఆమోదించాలని 32 వోట్లు, వ్యతిరేకంగా ఒక వోటు వచ్చాయి. తొమ్మండుగురు సభ్యులు తటస్థంగా వున్నారు

ఉపమిత్రరాజ్యసమితిని సోవియట్ రష్యా, మరొక ఆరుగురు తూర్పు యూరోపియన్ రాజ్యాలు గుర్తించడంలేదు.

మిత్రరాజ్యసమితి శాఖాసంస్థలలో ఉపమిత్రరాజ్యసమితి అతి ముఖ్యమైనదనీ, గత రెండు సంవత్సరాలలోను అది సాగించిన కృషి దాని ప్రాముఖ్యాన్ని స్పష్టంచేస్తున్నదనీ మిస్టర్ సి. పి. వోయిస్ (అమెరికా) పేర్కొన్నాడు. మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంగల ఆరురాజ్యాలు ఈ సంస్థను బహిష్కరించినప్పటికీ దీని ప్రయోజనానికేమీ భంగం వాటిల్లలేదని కూడా అతడు వివరించాడు.

ఇంతకుముందు రాజకీయరంగంలో అంతర్జాతీయ సహకారానికి సంబంధించి మరొక ఉపసంఘం తయారుచేసిన నివేదికను ఉపమిత్రరాజ్యసమితి ఆమోదించింది.

12-8-49 నుండి సాగర్ టాకీస్ - మద్రాసు

జానపద నృత్యములు - సొంపగు పాటలు -

పంజాబ్ సంగీతంతోనిండి వినోదం కలిగించు



బాంబే టాకీస్ వారి

గొప్ప హిందీ చిత్రం

"మజ్‌బూర్"

మునవర్ సుల్తానా - పయామ్ - ఇందు - సాహన్

నటించిరి

ప్రతిరోజు 3 ఆటలు



ఎల్లనిరింగుగల సూపర్ టైర్.

ఆంస్ట్రాంగ్ సిడ్లీ



క్రూడ్ ఆయిల్ ఇంజన్లు

8 హెచ్. పి.

డెలివరీ (ఎక్స్ - స్టాక్) యివ్వబడును.

వెంటనే రు 500/- అడ్వాన్సుగా పంపి రిజర్వు చేసికొనండి.

ఏజంట్లు:

కే. ఎస్. శివజీ అండ్ కో.,

178/179, బ్రాడ్వే - - - - మద్రాసు

N B మేము గ్రామములలోనూ ... ... సర్వీస్ యిప్పించెదము

పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ వ్యవహారాలు

తాత్కాలిక మంత్రివర్గ నిర్మాణంలో విలంబన

కలకత్తా, ఆగస్టు 11—

బెంగాలు పరిస్థితులను గురించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 16 రోజుల క్రిందట తన అంతిమ నిర్ణయాన్ని ప్రకటించినా, పశ్చిమ బెంగాలులో తాత్కాలిక మంత్రివర్గ నిర్మాణానికి కమిటీ చేసిన సూచన ప్రకారం, అన్ని వర్గాల ఆమోదం పొందిన పేర్లపట్టిక తయారు చేయడాన్ని గురించి ఇంతవరకు ఎవరూ ఏవిధమైన చర్యతీసుకుంటున్నట్లు తెలియటంలేదు.

పశ్చిమబెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ కలకత్తాకు తిరిగి వచ్చిన పిమ్మట ఈ విషయంలో అంతిమ ఏర్పాట్లు జరగగలవని కొన్ని రాజకీయవర్గాలు భావిస్తున్నవి.

ఇకపోతే రాష్ట్రకాంగ్రెస్ కమిటీ పునర్నిర్మాణాన్ని గురించి కాంగ్రెస్ హైకమాండ్ చేసిన రెండో సూచన అమలువరచడానికిగాను, అక్కడ త్వరలో ప్రస్తుతపు రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గం అంతకుపూర్వపు కార్యవర్గం సమష్టి సమావేశం ఏర్పాటు కానున్నది. ప్రస్తుతపు కార్యదర్శి శ్రీ శ్రీ బాబు చంద్రఘోష్, తను పూర్వపు కార్యదర్శి శ్రీ అతుల్య ఘోష్‌ను రాష్ట్రకాంగ్రెస్ కమిటీ పునర్నిర్మాణ విషయాన్ని గురించి, అన్ని వర్గాల ప్రతినిధులతో వర్కింగ్ కమిటీ ఏర్పాటును గురించి సంప్రదింపులకు రావలసిందని ఆహ్వానించారని తెలుస్తున్నది.

వర్కింగ్‌కమిటీ తీర్మానం ప్రకారం, రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి, తూర్పుబెంగాలు శరణార్థులను స్థాపించుటకు ఏర్పాటుచేయడంలో తాను సంపూర్ణ సహాయం చేయగలనని హామీయిస్తూ ఒకలేఖను పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి వ్రాశారు.

మద్రాసు, ఆగస్టు 11—

విశాఖపట్నంకు కావలసిన కొన్ని యంత్రాలతో "ఎస్. ఎస్. మగ్రా" అనేఓడ నేటి సాయంకాలం చెన్నపురి రేవు చేరింది.



అమ్మకము

విట్రానియా బాయిలర్ ఒరిజనల్

ప్రెషర్ 120, 66 ట్యూబులు 20, అం" చిమ్ని దయామీటర్, బైనెప్పునోసాని మంచి పనిచేయు స్థితిలోవున్నది.

3 క్లాస్ ఇంజను 16 హెచ్. పి. 11, బోర్22, స్ట్రోకు 100, ఆర్ పి. ఎం. మంచి పనిచేయు స్థితిలో వున్నది.

యస్. డేవిడ్

పోస్టు బా. - పాములపేట - నెల్లూరు

ఇండొనీసియాకు సంపూర్ణ స్వాతంత్ర్య ప్రదానం

1949 ఆఖరుకు తప్పదని డాక్టర్ రోయెన్ ప్రకటన

హేగ్, ఆగస్టు 10—

ఈ సంవత్సరాంతానికి ఇండొనీసియాలోని తన సర్వాధికారాలను దాని ప్రజలకు అప్పగించ పెట్టడమే డచ్ ప్రభుత్వం దృఢసంకల్పమని డాక్టర్ వాన్‌రోయెన్ నేడు పత్రికావిలేఖరుల సమావేశంలో చెప్పారు.

ఈ విషయాన్ని తాను ఇండొనీసియా ప్రధాని నెహ్రూతోను తదితర ప్రముఖులతోనూ సంప్రదింపులు జరిపినప్పుడు స్పష్టపరిచానని, ఇండొనీసియన్ ప్రతినిధివర్గానికి కూడా ఈ విషయం నచ్చ చెప్పానని పేర్కొన్నారు.

ఇండొనేసియాలో సర్వాధికారాలు పూర్తిగా, ఎట్టి షరతులులేకుండా అప్పగించ పెట్టాలని రిపబ్లికన్‌లు కోరుతున్నారని డాక్టర్ హాటా చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ డాక్టర్ రోయెన్ ఇలా అన్నారు:

"రెన్‌విల్ ఒడంబడిక షరతుల ప్రకారం అధికారం అప్పగింత జరగాలి. 1947 జనవరిలో డచ్-ఇండొనీసియన్ ప్రతినిధుల మధ్య కుదిరిన సంధి ఒడంబడికలోని 12 సూత్రాలకు అనుగుణంగానే ఇది జరుగుతుంది"

హేగ్ రౌండ్ టేబుల్ సభ రెండు నెలలకంటె హెచ్చుకాలం జరగరాదని డాక్టర్ హాటా చేసిన ప్రకటనపై వార్యవ్య అనుమానాలు ఇంకా వ్యక్తపరుస్తున్నవని వ్యాఖ్యానిస్తున్నది.

ఏమైనప్పటికీ ఈమధ్య జరిగిన పరిణామాల దృష్ట్యా హేగ్ సభ నూతన పరిస్థితులలో జరుగుతున్నది. నెదర్లాండ్సు రిపబ్లికన్ వర్గాల మధ్య ఇటీవల జరిగిన ఒడంబడిక ఫలితంగా, ఆ రెండు వర్గాల మధ్య ఇంక ఏ విభేదాలు వుండవని వ్యవహరిస్తున్నది. దీనివల్ల ఇండొనీసియాలోని శాంతివాదులు, విశ్వాదివాదులు ఎవరనే విషయాన్నికూడా మలధంగా గుర్తించవచ్చు.

"ఇండొనీసియాకు ఏ మైత్రికి వర్గాలను హేగ్ సభ సాధన ఎంపిక తయారుచేసే ప్రణాళికను బట్టి తగు ప్రాతినిధ్యం యివ్వబడుతుంది"

"రౌండ్‌టేబుల్ సభ సఫలం కావచ్చు"

డాక్టర్ హాటా విశ్వాసం

సింగపూర్, ఆగస్టు 11—

ఇండొనీసియన్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు, ప్రధాని, రిపబ్లికన్ ప్రతినిధివర్గనాయకుడు డాక్టర్ మహమ్మద్ హాటా ఉమానంపై నేడు ఇక్కడకు రాగానే హేగ్ రౌండ్ టేబుల్ సభ సఫలం కావచ్చుననే విశ్వాసాన్ని వెలిబుచ్చారు.

రిపబ్లికన్ సైన్యాలు విస్తృత రంగాలలో చెదిరివున్నందున ఇండొనీసియాలో యుద్ధవిరమణ ఉత్తరువు అమలు జరపటంలో పెక్కు చిక్కులు ఉత్పన్నమౌతున్న వన్నారు.

రిపబ్లిక్ సైన్యాలలో నిమిత్తంలేకుండా తమకు తామై ప్రతిఘటన సాగించిన దళాలుకూడా పెక్కు కలవని, ఏమైనప్పటికీ ఎర్రితి నదుపునించి గొరిలావరవారికి కాయకష్టలు యిర్పిస్తున్నామని డాక్టర్ హాటా అన్నారు.

"డచ్‌వారి చిత్తశుద్ధిపట్ల తమకు ఇదివరలో గల సందేహాలు పూర్తిగా తొలగిపోయినప్పటికీ, సభ జయప్రదం కాగలదనే విశ్వాసం తమకు పూర్తిగా కలదన్నారు.

సభ త్వరితగతిని సాగడం తమ విశ్వాసాన్ని ద్విగుణీకృతం చెయ్యగలదని డాక్టర్ హాటా నొక్కి చెప్పారు.

ఏడువారాలలో సభ పూర్తికావాలి

ఇంతకుపూర్వం కరాచీ, ఇస్లాంమధ్య "అవిరా" విలేకరితో విమానంలో జరిపిన ఇంటర్వ్యూలో—హేగ్ సభ ఏడు వారాలలో పూర్తికావాలని, అలా జరగనిచో పరస్పరం అనుమానాలు పెరిగిపోవచ్చునని డాక్టర్ హాటా అన్నారు.

ఇండొనీసియాకు దర్యాప్తిదార సమస్యలతో—మిగిలిన విషయాలన్నీ సులభంగా పరిష్కారం కాగలవన్నారు. బ్రిటన్, ఇండియాలమధ్య ఏర్పడి నట్టి సంబంధమే నెదర్లాండ్స్, ఇండొనీసియాలమధ్య కూడా ఏర్పడడం సముచితం కాగలదన్నారు.

ఇటీవల రిపబ్లికన్‌లకు నెదర్లాండ్సులకు మధ్య జరిగిన సమావేశం ఫలితంగా ఇండొనీసియనుల తమకు ఏదికావాలో దానిని దాలామట్టుకు తెలుసుకోగలిగారన్నారు.

ఇండియా ప్రధానితో తన సమావేశాన్ని గురించి చెప్తూ తనకు ఆయనతో అంతకు ముందుగల స్నేహాన్ని పునస్మరించుకొనే, ఆయనను కలుసుకొనడానికి ఇండియాలో ఆగన్నాడు.

డాక్టర్ హాటాతో రిపబ్లికన్ ప్రతినిధివర్గం సలహాదారుగా సుదర్శన్ తాయుమానం ఎం. ఎ. వగైరాలు ఉన్నారు.

విమానాశ్రయంవద్దకు ఆహ్వానించుటకుగాను మీడుకువచ్చిన డచ్ అధికారులలో విదేశవ్యవహారాలమంత్రి మిస్టర్ జె. హెచ్. వాన్ మార్సీవీన్‌కూడా వున్నారు.

ఇండొనేసియా ఆర్థిక పునరుద్ధరణ

బ్రిటన్‌తో డాక్టర్ హాటా సహాయోచనలు జరపగలరట

లండన్, ఆగస్టు 11—

హేగ్ రౌండ్ టేబుల్ సభలో పాల్గొనడానికి వస్తున్న ఇండొనీసియా ప్రధాని డాక్టర్ మహమ్మద్ హాటా ఆగస్టు 22 వ తేదీనాటికి లండన్ రాగలరని ఇండొనీసియా ప్రభుత్వం ప్రతినిధి నేడిక్కడ తెలియజేశారు. సంపూర్ణస్వాతంత్ర్యం

చంద్రనగర్

ఆగస్టు 15 వ తేదీని ఇండియాలో విలీనం

ఫ్రెంచి ప్రభుత్వ నిర్ణయం

పారిస్, ఆగస్టు 11—

చంద్రనగర్, పర్వేర్ణరం వాస్తు, ఇండియా స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఇండియన్ యూనియన్‌లో విలీనంకాగలవని ఫ్రెంచి విదేశాంగ కార్యాలయం ప్రతినిధి ఒకరు నేడు ప్రకటించారు.

చంద్రనగర్‌లోని ప్రతినిధిగురించి రెఫరెండం జరిగిన రెండునెలల తరువాత, దానిని ఆగస్టు 15 వ తేదీన ఇండియాలో తప్పక విలీనంచేయాలని ఫ్రెంచిప్రభుత్వం నిర్ణయించిందనికూడా ఆ ప్రతినిధి తెలియచేశారు.

ఢిల్లీకి ఫ్రెంచి-రాయబారి మిస్టర్ లేవియర్ రెవి ఇండియాప్రభుత్వంతో ఈవిషయాన్నిగురించి సంప్రదింపులు జరుపుతున్నారని, అదేవిధంగా చంద్రనగర్‌లో ఫ్రెంచి అధికారులు, పశ్చిమబెంగాలు అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారని కూడా ప్రకటింపబడింది.

ఢిల్లీకి ఇంకా వర్తమానం చేరలేదట

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

చంద్రనగర్ పరిపాలనాధికారాన్ని ఆగస్టు 15 వ తేదీనాటికి ఇండియన్ యూనియన్‌కు అప్పగించడం విషయమై ఫ్రెంచి ప్రభుత్వం నుంచి ఢిల్లీకి ఇంతవరకు ఎలాటి సమాచారమూ అందలేదని తెలుస్తున్నది.

చంద్రనగర్ మునిసిపల్ సంఘానికి పోలీసు కాంపు అప్పగించడంమాత్రం 14 వ తేదీన జరగగలదని విశ్వసనీయ వర్గాల వారంటున్నారు ఈ సందర్భంలో మునిసిపల్ సంఘం అవసరమైతే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంనుంచి సహాయం కూడా పొందుతుంది.

చంద్రనగర్ పరిపాలకుని ప్రకటన

చంద్రనగర్, ఆగస్టు 11—

చంద్రనగర్ పరిపాలకుడు మున్సూర్ సైరె నేడు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో మాట్లాడుతూ, చంద్రనగరిను ఇండియాకు అప్పగించే తేదీ విషయమై తనకు అధికారరీత్యా ఏమీ ఆజ్ఞ రాలేదని అన్నారు.

ఆగస్టు 15 వ తేదీకి చంద్రనగర్ అప్పగింత జరగగలదని ఫ్రెంచి విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఇటీవల పారిస్‌లో అన్నమాటను ప్రస్తావించగా ముస్యూ సైరె జవాబు చెబుతూ, చంద్రనగర్ విలీనీకరణ త్వరలోనే జరగనుండడం మాత్రం తథ్యమని, ఫ్రెంచి ప్రభుత్వం కూడా ఈ విషయంలో దాలా శ్రద్ధ తీసుకున్నదని అన్నారు.

శాంతి భద్రతల స్థాపన విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వంనుంచి సహాయం పొందే అవకాశాలు, పోలీసు అధికారాలు కూడా చంద్రనగర్ మునిసిపల్ సంఘానికి అప్పగించడం సత్వరవిధానమని ముస్యూ సైరె అన్నారు.

వామపక్షీయుల సమైక్య ప్రయత్నం

నిరర్థకమని శ్రీ జయప్రకాశ్ స్పష్టీకరణ

కలకత్తా, ఆగస్టు 10—

ఇండియాలో సోషలిజాన్ని నెలకొల్పడానికి సోషలిస్టులు ప్రజాసామాన్యంతో సన్నిహిత్యం అవసరమని మొన్నరాత్రి ఇండియా సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పశ్చిమ బెంగాల్ సోషలిస్టు పార్టీ కార్యకర్తలతో అన్నారు.

"సంఘటితవరధమే" సోషలిస్టుపార్టీ ప్రస్తుత విధానమనికూడా అన్నారు.

సమావేశం తర్వాత చేసిన ప్రకటనలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ క్రిందివిధంగా వివరించారు:—

"భారతదేశంలో సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించడానికి సాయుధవిప్లవం తీసుకురావలనే ప్రశ్నే లేదు. భారతదేశ పరిస్థితి రష్యా పరిస్థితికంటే భిన్నమైనది. రష్యా ప్రజలు జార్ ప్రభుత్వాన్ని ఎదిరించడంకంటె అన్యథా గత్యంతరం కనిపించలేదు. భారతదేశంలో త్వరలో వయోజన వియోజనాధికారంపై ఎన్నికలు జరుగగలవు కాగా, సోషలిస్టుపార్టీ ప్రజలతో పరిచయం సంపాదించగలిగితే విజయం తప్పదు.

"వామపక్షీయులను సంఘటితపరచడానికి ఒక సంఘాన్ని నెలకొల్పాలని కొందరు చేసిన వాదన నిరుపయోగం. లోగడ పొందిన అనుభవాలను బట్టి ఆప్రయత్నం ఎఫలంకాగలదుకూడా.

వామపక్షీయుల సమైక్యంకోసం నిరుడు పాట్నాలో 18 పక్షాలవారు చేసిన ప్రయత్నం విఫలం కాలేదా? కల్లోలంలోకూడిన ఐకమత్యం లక్ష్యాన్ని సాధించదు కాని ఎన్నికలు వంటి పరిస్థితి విషయాలలో ఇతర వామపక్షీయులతో సోషలిస్టుపార్టీ సహకరించడానికి సంసిద్ధంగా వున్నది.

పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుత కావలసింది కార్మికులు, కర్షకులు ఓర్పుతోను, పట్టుదలతోను కృషి చేయడంమాత్రమే. ప్రతి వీధిలోను సమావేశాలు జరిపి 'సోషలిస్టుపార్టీని బలపరచాలని ప్రజలను అభ్యర్థించాలి"

శ్రీ జయప్రకాశ్ కలకత్తానుంచి వెళ్ళిపోయేముందు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో సంభాషిస్తూ సోషలిస్టుపార్టీ నూతనమైనధీరమైన విధానంతో ఏవిధంగా నానాటికి అభివృద్ధి పొందుతున్నదీ వివరించారు. వ్యష్టులను పక్షంలోగా చేర్చుకొనడం మాత్రమేకాక, కార్మిక సంఘాలను, విద్యార్థి సంఘాలను, తక్కిన వృత్తుల వారి సంఘాలను సోషలిస్టు పార్టీ తన అనుబంధ సంస్థలుగా చేసుకుంటున్నదని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

ప్రస్తుతం కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న విధానాలను ప్రజలు బలపరచకపోవడం తనకు హర్షకారణమని ఆయన అన్నారు.

24 గంటలలోగా జమీందారీల రద్దు

సోషలిస్టుపార్టీ అధికారానికివస్తే జరుగగలదని లోహియా ప్రకటన

భటిండా, ఆగస్టు 9—

సోషలిస్టుపార్టీ అధికారానికి వచ్చే పక్షంలో అధికారానికివచ్చిన 24 గంటలలోగా జాగీర్దారీ విధానాన్ని రద్దుచేస్తుందని డాక్టర్ రామమనోహర లోహియా నేడిక్కడ జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించారు.

జమీందారీలను వెంటనే రద్దుచేసి, రైతులకు భూములను పంపిణీ చేయాలని ఆయన అన్నారు. భూమిని అందరికి సమానంగా పంచాలనే సిద్ధాంతాన్ని సోషలిస్టుపార్టీ బలపరుస్తున్నదని ఆయన అన్నారు.

ఇండియా ప్రభుత్వం క్రమబద్ధమైన ఆర్థిక విధానాన్ని అనుసరించాలి. పరిశ్రమ ప్రధానంగా ప్రజలను పోషించే పరిశ్రమలను జాతీయం చేయాలి. ఎవరికీ సంపాదించడానికి పనులు కల్పించడానికి వీలుకలిగే విధానం అవసరమని ఆయన అన్నారు.

భోపాల్ సంస్థానంలో ఎన్నికల ప్రతినిధ్య ప్రభుత్వాన్ని కలిగించడానికి ఒక ప్రత్యేక సంఘం నియమించబడింది. భోపాల్ సంస్థానం వారు ప్రధాని శ్రీ ఓబేదుల్లా ఈ సంఘానికి అధ్యక్షుడు.

పంజాబు కాలువ నీటివివాదం

చర్చలకు సెప్టెంబర్‌లో ఇండో-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం

సిమ్లా, ఆగస్టు 10—

సెప్టెంబర్‌లో జరుగబోయే ఇండో-పాకిస్థాన్ కామన్‌వెల్త్ ప్రతినిధుల సమావేశంలో తూర్పు పశ్చిమ పంజాబ్ ప్రభుత్వాల మధ్య లోగడ కాలువనీటిని గురించిన వివాదం కూడా చర్చకు రాగలదని తెలుస్తున్నది.

ఇటీవలి న్యూఢిల్లీలో కాలువ నీటిని గురించి ఇండో-పాకిస్థాన్ ప్రతినిధుల జరిపిన చర్చలు సమావేశం కాకపోవడం ఈ సంగతిని తమతమ ప్రభుత్వాలకు తెలపడానికి ఉభయ ప్రభుత్వ ప్రతినిధులు అంగీకరించడం అంగ్ర్రఉభ పాఠకులకు విదితమే.

తూర్పు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాల కార్యదర్శుల సమావేశం

కలకత్తా, ఆగస్టు 10—

నిన్న ప్రారంభమైన తూర్పు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కార్యదర్శుల సమావేశం నేటికూడా జరిగింది.

తూర్పు బెంగాల్-అస్సాం రాష్ట్రాల మధ్య, తూర్పు బెంగాల్-కూచ్ బీహార్‌ల మధ్య లోగడ వున్న సమస్యలు ఈ సమావేశంలో పరిష్కరించబడినట్లు తెలుస్తున్నది. తూర్పు - పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలమధ్యకల సమస్యల విషయమై చాలా చర్చలు జరిగాయి.

ఈ సమావేశం ముందు అనుకున్న ట్టు నేటితోనే సమాప్తం కాక, 12 వ తేదీ వరకు కొనసాగుతుంది.

హౌరాజిల్లాలో నలుగురి అరెస్టు

తూర్పుపాకిస్థానీసు ఆయుధాలు చేరవేస్తున్నారని ఆరోపణ

కలకత్తా, ఆగస్టు 10—

తూర్పుపాకిస్థాన్ యువకులు నలుగురు ఆయుధాలు తరలిస్తూ పట్టుబడినారని తెలుస్తున్నది. అరెస్టు చేశారు. హౌరా జిల్లాలో ఒక గ్రామంలో అరెస్టు చేయబడ్డారు. ఎనిమిది మైళ్లలో వున్న 12 మైళ్లలోవున్న సరిహద్దు నావలో వస్తున్నారని. వారిని పోలీసులు పోకచేయగా ఒక నాటు తుపాకి, కొన్ని తూటాలు, ఒక కత్తి పట్టుబడ్డాయని తెలుస్తున్నది.

అల్బేనియాపై గ్రీసు ముట్టడి?

సరిహద్దులలో 30 మైళ్ల పొడవు రంగంలో యుద్ధం జరుగుతున్నట్టు వార్త

లండన్, ఆగస్టు 10—

గ్రీసు తనపై ముట్టడి జరుపుతున్నదని అల్బేనియా ఆరోపించింది 30 మైళ్ళ పొడవు రంగంలో యుద్ధం జరుగుతున్నదని అల్బేనియా అధికార రేడియో సంస్థ తిరానా నేడు ప్రకటించింది.

గ్రీసు సైన్యాలకు విపరీతమైన నష్టం సంభవిస్తున్నదనికూడా ఆ ప్రకటనలో వుంది. కాని వివరాలు తెలుపలేదు.

అల్బేనియాకు దక్షిణంగావున్న మోన్ పర్వతాలవద్ద వున్న గ్రీక్ కమ్యూనిస్టు గెరిల్లాలపై ముట్టడి ప్రారంభంకాగానే ఈ ఆరోపణ జరిగింది.

అల్బేనియా సరిహద్దులలో గ్రీసో కారణంగా వుండే గ్రీసు వాయువ్య దిశ వైపుగావున్న ప్రాంతాన్ని గెరిల్లాలు ఆక్రమించివున్నవని గ్రీకు ప్రభుత్వం తెలియజేస్తున్నది అల్బేనియాద్వారా గెరిల్లాలకు తగు సహాయం జరుగుతున్నదని గ్రీక్ ప్రభుత్వం ఆరోపిస్తున్నది. గత ఏర్పాటు డెమాస్ పర్వతాలనుంచి గెరిల్లాల పరిశ్రమలు చేసినప్పుడు వారు అల్బేనియాలోకి తప్పించుకొని పారిపోయారని ఆరోపణ జరిగింది.

తిరానా రేడియో చేసిన ప్రకటన కేవలం ప్రచారం మాత్రమేనని, బహుశా కొన్ని సరిహద్దు సంఘటనలు జరిగి వుండవచ్చునని లండన్ గ్రీక్ వర్గాల వారు అంటున్నారు.

గ్రీసు ఉత్తరభాగంలోని అల్బేనియాసరిహద్దుల నుంచి తూర్పు వైపుగా విట్సీ పర్వత శ్రేణుల వరకు యుద్ధం జరుగుతున్నదని గ్రీకు సైనిక కార్యాలయంవారు నేడు ప్రకటించారు.

ఈ పోరులో కనీసం 48 మంది మరణించి వుంటారని, 297 మందికి గాయాలు తగిలివుండ వని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

ప్లొరినాకు నైరుతి దిశలో విప్లవకారులు ఆక్రమణలోవున్న గుట్టలు వశపరచుకొననవని, గ్రామోస్ శిఖరంవద్ద మాత్రం గెరిల్లా స్థావరాలపై ముట్టడి జరుగుతున్నదని కూడా వివరించబడింది.

గ్రీసు - యుగొస్లావ్ సరిహద్దులలో

గత బుధవారం ఉదయం గ్రీకు సైన్యాలు టాంకులు విమానాలు ఉపయోగించి గ్రీక్ గెరిల్లాలను యుగొస్లావ్, అల్బేనియా సరిహద్దుల వరకు తరిమివేసినవి. గ్రీక్-యుగొస్లావ్ సరిహద్దులను మార్షల్ టిటో మూసివేయడం ఎంత కష్టదాయకంలో జరిగిందో పరిశీలించడానికి గ్రీక్ అధికారులు ఇలా చేశారట.

చైనీస్ కమ్యూనిస్ట్ ప్రభుత్వంపై 2,40,000 రైతుల తిరుగుబాటు

—జాతీయ ప్రభుత్వం ప్రతినిధి కథనం

కాంటన్, ఆగస్టు 11—

మధ్య చైనాలోని హూపే, హూనాన్, అన్వీ రాష్ట్రాలలో 2,40,000 మంది చైనా రైతులు కమ్యూనిస్టు ప్రభుత్వానికి ఎదురు తిరిగారని చైనీస్ జాతీయ ప్రభుత్వం ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

జాతీయ ప్రభుత్వం ప్రతినిధి జనరల్ తెంగ్-లిన్-పీ మధ్య చైనాలో రైతుల తిరుగుబాటును గురించి తెలియజేస్తూ కమ్యూనిస్టు ప్రభుత్వ వ్యవస్థ విచ్ఛిత్తికాగల అవకాశాలు వున్నవని అన్నారు.

మధ్య చైనాలోని షైరాష్ట్రం రైతులు కమ్యూనిస్టు సైన్యాల నల్లులకు అవలంబిస్తున్న విధానాలు కమ్యూనిస్టు సైన్యాల రిక్రూటింగ్ పద్ధతులను ప్రతిఘటిస్తున్నారని కూడా ఆయన అన్నారు.

వాయవ్య చైనానుంచి ఆగ్నేయ చైనావరకు వ్యాపించిన 1,000 మైళ్ళ నిడివిగల కమ్యూనిస్ట్ శ్రేణులకు వెనుకనే ఈ తిరుగుబాటు రేగుతున్నదట.

లాంచౌపై 13 సైన్యాల విజృంభణ

వాయువ్యరంగంలో మంగోలియా సరిహద్దుకు 100 మైళ్ళ సమీపంలోని కాన్సూ రాష్ట్ర రాజధాని లాంచౌ ముట్టడికిగాను కమ్యూనిస్టులు 13 సైనికదళాలను ఉపయోగిస్తున్నారని, లాంచౌ తూర్పుదిశగా 35 మైళ్ళ, 110 మైళ్ళ సమీపానికి రెండు సైన్యాలు వచ్చినవని కూడా ఆ ప్రతినిధి తెలియజేస్తున్నారు. ఈ రంగంలో కమ్యూనిస్టుల 22,000 మందిని కోల్పోయారని చెప్పుకుంటున్నా ఇది తప్పు అందనా అని కాంటన్ వర్గాలు భావిస్తున్నవి.

దక్షిణరంగంలో హూనాన్‌లో ప్రభుత్వంమీద తిరుగుబాటు చేసిన సైన్యాలలో మూడు పటాలు తిరిగి ప్రభుత్వంపక్షం చేరినవట.

ఆగ్నేయచైనాలో ఫ్యూకీన్ రాజధాని ఫూచౌను చుట్టుముట్టడానికి కమ్యూనిస్టు సైన్యాధిపతి అయిదు సైనిక దళాలను ఉపయోగిస్తున్నాడట.

మధ్య చైనారంగంలోని చైనీస్ ప్రభుత్వ సేనాని జనరల్ పాయ్‌చుంగ్‌సీ తన ప్రధాన కార్యాలయాన్ని హెంగ్యాంగ్‌నుంచి అక్కడకు నైరుతిగా మరి 50 మైళ్ళ దూరంలోని హయాంగ్‌కు మార్చివేస్తున్నారని చైనీస్ పత్రిక తకుంగ్‌పావో నేడు ప్రకటించింది.

కాంటన్‌కు ఉత్తరంగా 265 మైళ్ళ దూరంలోని హెంగ్యాంగ్‌పై కమ్యూనిస్టుల ఆకస్మిక ముట్టడి ప్రమాదం వారించడంకోసమే జనరల్ పాయ్‌చుంగ్‌సీ తన కార్యాలయం మార్పును ఉత్తరువు చేశారని వివరిస్తున్నది.

కాంటన్‌కు మరింత ప్రమాదకర పరిస్థితి ఏర్పడితే అక్కడి నుంచి అమెరికన్ పౌరులను తరలించి వేయడానికి వాంగ్‌కాంగ్ దగ్గర ఒక అమెరికన్ యుద్ధనౌక, కొన్ని విమానాలు వుంచబడినవట.

విదేశాంగశాఖ కార్యాలయాధికారి డాక్టర్ జె. సి. జార్జి మే సమాధానం తమాడబోతున్నారని, చైనాలో అమెరికన్ విధాన విఫలత్వ కారణాలను ఆయన వివరించగలరని తెలుస్తున్నది.

చైనాకు తక్షణ సహాయం జరగబోదు

జనరల్ బ్రాడ్లీ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 10—

చైనాకు వెన్వెంటనే అమెరికా సహాయం అందే అవకాశాలు ఏవీ లేవని అమెరికన్ సైన్యాధ్యక్షుల జనరల్ ఓమర్ బ్రాడ్లీ నేడు అన్నారు.

చైనాకు సైనిక సహాయం చేసేమార్గం ఇంకా లేదనీ వివరింపవలసి కూడా జనరల్ బ్రాడ్లీ అన్నారు.

విదేశాలు సహాయానికి ప్రెసిడెంట్ ట్రూమన్ చెప్పిన కార్యక్రమం ఎరగా వచ్చి తిరగని నెల్లా చర్చ వున్నప్పుడు ఎన్నిటిని జరగగలదన్నారు.

అమెరికా వైట్ పేపర్‌కు చైనా సమాధానం

కాంటన్, ఆగస్టు 11—

చైనాను గురించి అమెరికా విదేశాంగశాఖవారు ప్రకటించిన వైట్ పేపరుకు సమాధానంగా చైనా

బర్మా ప్రభుత్వం విమానంపై కాల్పులు

ఒక భారతీయునికి గాయాలు

రంగూన్, ఆగస్టు 10—

బర్మా ప్రభుత్వానికి చెందిన ఒక విమానంపై విప్లవకారులు కాల్పులుచేసిన ఫలితంగా ఒక భారతీయ ప్రయాణీకుడు గాయపడ్డాడు. ఈ భారతీయుడెవరో తెలియలేదు.

బసావిన్ దిక్కులోని విప్లవకారుల ప్రాంతంపై విమానం ఎగురుతూవుండగా కాల్పులు చెయ్యబడ్డాయి. అయితే గుండ్ల దెబ్బలతో ఈ విమానం రంగూన్‌కు సురక్షితంగా తిరిగి వచ్చింది.

రాజస్థాన్‌లో విషమస్థితి

డాక్టర్ లోహియా హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

రాజస్థాన్ ప్రభుత్వానికి ప్రజలకుమధ్య ఏర్పడిన విషమస్థితులు మరికొంతకాలం కొనసాగితే పశ్చిమ బెంగాలులోకంటే విపరీతమైన పరిస్థితులు అక్కడ ఏర్పడగల ప్రమాదం వున్నదని ఇండియా సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర లోహియా నేడు పత్రికా విలేకరుల సమావేశంలో ఉద్ఘాటించారు.

జూన్ 22 వ తేదీన ఉదయపూర్ జిల్లాలోని వానా గ్రామంలో జరిగిన పోలీసుకాల్పులలో 16 మంది మరణించారు. సంఘటనకు సంబంధించిన వివరాలను కూడా ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు.

బొంబాయి రాష్ట్రంలో నేరస్థజాతుల చట్టంరద్దు

ఏడు లక్షల మంది ఆదివాసులకు విముక్తి

బొంబాయి, ఆగస్టు 11—

బొంబాయి రాష్ట్రంలోని నేరస్థజాతులపై గల నిర్బంధాలను తొలగిస్తూ ఆగస్టు 13 వ తేదీ నుంచి నేరస్థజాతుల చట్టాన్ని రద్దుచేయాలని బొంబాయి ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ నిర్ణయంవలన రాష్ట్రంలోని ఏడులక్షల మంది వివిధ తెగలకు చెందిన నేరస్థజాతుల చట్టంక్రింద 'ఆపాదాలు'గా పరిగణింపబడేవారు నుంచి విముక్తిపొందుతారు. వారి తాలూకు వివిధ కాలనీలు మూసివేయబడతాయి. షోలాపూర్ జిల్లాలో జరిగిన సభలో బొంబాయి మంత్రి మిస్టర్ తపసే ప్రకటించారు.

రాజస్థాన్ కాంగ్రెస్ కార్యవర్గం

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

రాజస్థాన్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు సమావేశమై జూలై 18 వ తేదీన కాంగ్రెస్ హైకమాండ్ చేసిన తీర్మానం తనపై చేసిన పరిణామాలపై నిరసనగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ కమిటీ ఒక తీర్మానంచేసింది.

షోయెబుల్లాఖాన్ హత్య జరిగిన ప్రాంతం

జడ్జీలచే పరిశీలన

సికిందరాబాదు, ఆగస్టు 11—

హైదరాబాదు స్పెషల్ ట్రిబ్యునల్ అధ్యక్షుడు శ్రీ జె. వి. సింహా, ఇతర సభ్యులు మిస్టర్ మహమ్మద్ అలీఖాన్, శ్రీ ఆగన్నాధరావుగారు నేడు ఉదయం గత సెప్టెంబర్‌లో ఇమ్రోజ్ పత్రికాధిపతి మిస్టర్ షోయెబుల్లాఖాన్ హత్య గావించబడిన ప్రాంతాన్ని సందర్శించారు వీరు ఆనాడు హతునికి పనిచేస్తున్న మిస్టర్ షోయెబుల్లా వసతిగృహాన్ని కూడా సందర్శించారు. ఇప్పుడు ఈభవనాన్ని ఇక్కడి కాంగ్రెసునాయకులలో ప్రముఖులైన శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు తమ కార్యాలయంగా వాడుకుంటున్నారు. ఆయన జడ్జీలకు స్వాగతమిచ్చి ఆ ప్రాంతమంతా చూపించారు. ఈ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వి. ఎల్. ఎనరాజ్ రత్ని న్యాయవాది నవాబ్ యార్‌జంగ్ బహదూర్ కూడా అనసముంగా హాజరయ్యారు. ఈప్రాంతం అంతకు నాయకులోరిక కావలా కాస్తుండగా ఈ పరిశీలన 15 నిముషాలసేపు జరిగింది.

ధాన్యసేకరణ కార్యక్రమ సాఫల్యం

మద్రాసులో అత్యధికంగా సేకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

ఇండియాలో ధాన్యసేకరణ, రేషనింగు ప్రణాళికలు జయప్రదంగా అమలు జరుగుతున్నాయి. ఇప్పటికి జరిగిన పని అంచనాలకు మించివుంది. ఈ ఏడాది 45 లక్షల 60 వేల టన్నుల ధాన్యం సేకరణకు నిర్ణయింపబడగా జూలై ఆఖరుకే 38 లక్షల టన్నుల ధాన్యం సేకరింపబడినది.

పునాసధాన్యాలలో 30 లక్షల 20 వేల టన్నులు సేకరింపబడవలసి వుండగా 28 లక్షల 90 వేల టన్నులు ఇప్పటికే సేకరింపబడినట్లు లెక్కలద్వారా తెలుస్తున్నది.

ఈ పునాసధాన్యాల సేకరణలో మద్రాసు ఇతర రాష్ట్రాలకంటె అధికంగా జయంపొందింది. 15 లక్ష 13 వేల టన్నుల బియ్యం, 84 వేల టన్నుల ఇతరధాన్యాలు మొత్తం సేకరించాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో 11 లక్ష 45 వేల టన్నుల బియ్యం 91,630 టన్నుల ఇతరధాన్యాలు ఇప్పటికే సేకరించింది.

ధాన్యసేకరణ అధికంగా జరిగిన రాష్ట్రాలలో యు. పి. రెండవది. ఇక్కడ నిర్ణయింపబడిన 6 లక్షల టన్నుల ఆహారధాన్యాలలో 4 61,300 టన్నులు సేకరించారు.

బరోడాతో కలిసి బొంబాయి రాష్ట్రం 4,20,000 టన్నులు సేకరించాలి ఎర్పడి. 421,500 టన్నులు ఇప్పటికి సేకరించారు. అస్సాంలో 1,91,000 టన్నులకు 1,13,300 టన్నులు, పశ్చిమ బెంగాలులో 1,91,000కు ఎన్నలకు 3,21,100 టన్నులు ధాన్యం సేకరించ బడినవి. బీహారులో మాత్రం 1,10,060 టన్నులకు 37,906 టన్నులు సేకరించారు. సి. పి. లో 2,72,000 టన్నులకు 2,34,500 టన్నులు, ఒరిస్సాలో 1,42,000 టన్నులకు 149,500 టన్నులు, తూర్పుపంజాబులో 2,60,200 టన్నులకు 2,97,900 టన్నులు సేకరింప బడింది.

రేషనింగు కూడా జయప్రదంగా అమలు జరుగుతున్నది 1947 లో కంట్రోల్సు రద్దుకాక పూర్వం 14 కోట్ల 80 లక్షల ప్రజలకు పూర్తిగా కాని, కొంతవరకుగాని రేషనింగు అమలులో వుండేది. గత జూన్ ఆఖరుకు 13 కోట్ల 30 లక్షల మందికి తిరిగి రేషనింగు అమలుజరిగింది. అక్టోబరునాటికి కంట్రోల్సు తొలగించకముందుగల సంఖ్యకు రేషనింగ్ అమలు జరగాలని నిర్ణయింపబడినది.

ఆహారానికి సంబంధించిన నేరాలలో కొరడాదెబ్బల శిక్ష

కాశ్మీర్‌లో ఆర్డినెన్సు ప్రకటన

శ్రీనగర్, ఆగస్టు 10—

ఆహార పదార్థాలకు సంబంధించి దొంగ వ్యాపారాలు చేసేవారికి, అధిక లాభాలు సంపాదించేవారికి, ఆహార నియమాలను ఉల్లంఘించేవారికి ప్రజలకు కొరడా దెబ్బల శిక్ష విధించడానికి వీలుగా కాశ్మీర్ సంస్థానంలో ఒక ఆర్డినెన్సు ప్రకటింపబడినది.



కాంగ్రెసువాదిపై కమ్యూనిస్టుల దౌర్జన్యం

13 మంది అరెస్టు

(మన విలేఖరి)

రాజమండ్రి ఆగస్టు 10— వరదగల అప్పలస్వామి అనే కాంగ్రెస్‌వాదిని జిల్లాడి ఆల్యూమినమ్ కోఆపరేటివ్ యూనియన్ కమ్యూనిస్టులు తమ యూనియన్‌లో చేరమని బలవంతపెట్టారట దాని కతను నిరాకరించగా ఈ నెల 8వ తేదీరాత్రి వారు అతని యింటికో పోరబడి దాడిగొట్టారు ఈ సందర్భంగా 13 మంది కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టు చేశారు.

ఉరవకొండ. ఆగస్టు 10— ఉరవకొండ వన్ తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి ఓబలేసప్పగారు 8వ తేదీన తన తాలూకా కాంగ్రెసు అధ్యక్షపదవికి, కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా యిచ్చి సోషలిస్టు పార్టీలో చేరారు అనంతపురం జిల్లా కాంగ్రెసు వారు జిల్లాబోర్డు ఎన్నికలలో కూడా ఫిర్కాకు నిలిచిన అభ్యర్థిత్వాన్ని కూడా ఉపసంహరించుకున్నారు

జిల్లా బోర్డులకు ఎన్నికలు

కృష్ణ, గుంటూరు, పశ్చిమగోదావరి, చిత్తూరు జిల్లాలలో నామినేషన్ల వివరాలు

బాపట్ల, ఆగస్టు 11— నిన్న గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చెయ్యడానికి ఆఖరు రోజు కావడంచేత బాపట్ల తహసీల్దార్ శ్రీ బ్రహ్మాండం రామకృష్ణమూర్తిగారి ఎదుట, బాపట్ల తాలూకాలోని వివిధ సర్కిల్స్‌కూ జనరల్ స్థానాలు ఆరింటికి ఒక ముస్లిం, ఒక స్త్రీ నియోజక స్థానం మొత్తం 8 స్థానాలకు 32 మంది నామినేషన్లు దాఖలు చేశారు వివరాలివి:—

బాపట్ల సర్కిల్ - కాంగ్రెసు. శ్రీయుతులు అంకిరెడ్డి వెంకటపతిరావు, ఘవ్వాల వెంకట సుబ్బారావు, స్వతంత్ర:— కాపుమంచి పావయ్య, కప్పగంతు శ్రీరామమూర్తి, గంటా రాములుగార్లు

చీరాల సర్కిల్ కాంగ్రెస్:— శ్రీ దగుపాటి రామయ్యచౌదరిగారు స్వతంత్ర:— శ్రీ బూనాటి వీరాస్వామిగారు

పరుచూరు సర్కిల్ కాంగ్రెస్:-శ్రీ దుద్దెంపూడి సాంబయ్యగారు.స్వతంత్ర:—శ్రీయుతులు గోంట్ల రామయ్య, బురిడి వెంకటేశ్వర్లుగార్లు

యాజలి సర్కిల్ కాంగ్రెస్ శ్రీ రాజా శ్రీరంగ నాయకులుగారు స్వతంత్ర:—శ్రీయుతులు శ్రీ మంతెన వెంకటపతిరాజు, శ్రీ మంతెన రంగరాజు, శ్రీ గోవాడ వరంధామయ్యగార్లు

వంతరావూరు సర్కిల్ వేటపాలెం కాంగ్రెసు - శ్రీ పజవం రామసుబ్బారావుగారు. స్వతంత్ర — శ్రీయుతులు కరణం వెంకటరాయుడు, శ్రీ చుండి రామమూర్తి, శ్రీ వజ్జా భాస్కరరావుగార్లు.

పొన్నూరు కాంగ్రెసు:—శ్రీ కల్లూరు వీరయ్యగారు, స్వతంత్ర:—శ్రీయుతులు వేజండ్ల వెంకట సుబ్బయ్య, శ్రీ యడ్లపల్లి చౌదరి, శ్రీ వాడుబోయిన సాంబయ్య, శ్రీ యింపర్ల నాగేశ్వరరావుగార్లు

రిజర్వు స్థానములు: పొన్నూరు స్త్రీ నియోజకవర్గం: కాంగ్రెసు:— శ్రీమతి కమవర్తి వరలక్ష్మమ్మగారు; స్వతంత్ర:— శ్రీమతులు పెదపల్లి జనవపన్నమ్మ, అవుల కాంతాదేవిగార్లు.

యాజలి ముస్లింస్థానము కాంగ్రెసు:— షేక్ అబ్దుల్ రజాక్, షేక్ మీరాసాహెబ్, స్వతంత్ర:- మహమ్మద్ ఖాదర్‌హుస్సేన్, మహమ్మద్ అబ్దుల్ సలాము, అబ్దుల్ రహమాన్ సయ్యద్.

రేపల్లెతాలూకాలో

జిల్లాబోర్డు ఎన్నికలకు ఈ తాలూకా నుండి దిగువ అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేశారు.

రేపల్లె, చోడాయపాలెం ఫిర్కాలకు:— శ్రీ పాతూరి అదెయ్యగారు (కాంగ్రెస్). శ్రీ వేజళ్ళ వెంకట కృష్ణయ్యగారు (సోషలిస్టు), శ్రీ ముత్తిరెడ్డి శ్రీరాములుగారు (కమ్యూనిస్టు) శ్రీ యార్లగడ్డ కోటేశ్వర రావుగారు (కమ్యూనిస్టు), శ్రీ మోటూరి సత్యనారాయణ చౌదరిగారు (స్వతంత్ర). శ్రీ ముమ్మలనేని సుబ్బయ్య గారు (స్వతంత్ర) శ్రీ దోవ దేవదానంగారు (స్వతంత్ర)

ముస్లిం రిజర్వుడు స్థానానికి:—జనాబ్ షేక్ హుస్సేన్ సాహెబ్‌గారు (కాంగ్రెస్), జనాబ్. అసదుల్లాబేగ్ (స్వతంత్ర) జనాబ్ సపురారు అలీబేగ్ (స్వతంత్ర).

చెరుకుపల్లి దూళిపూడి ఫిర్కాలకు:— శ్రీ కారంకి అప్పయ్యగారు.(కాంగ్రెస్), శ్రీ కన్నెగంటి మదనమోహనరావుగారు (సోషలిస్టు) శ్రీ కంఠంనేని వెంకటరత్నంగారు (కమ్యూనిస్టు) శ్రీ ఘంటా శివరామయ్యగారు (కమ్యూనిస్టు) శ్రీ మేకా గన్నయ్య చౌదరిగారు (స్వతంత్ర)

కూచినపూడి, పెదమట్లపూడి ఫిర్కాలకు శ్రీ నవకా వెంకట కృష్ణయ్యగారు (కాంగ్రెసు) శ్రీ వల్లపాటి రామయ్యగారు (స్వతంత్ర). శ్రీ రేణుక కుమారప్రసాద్ రావుగారు (స్వతంత్ర.

సత్తెనపల్లి తాలూకాలో

గుంటూరు జిల్లాబోర్డుఎన్నికలకు సత్తెనపల్లి తాలూకా తరఫున తహసీల్దార్ నామినేషన్లు స్వీకరించడం 10వ తేదీతో ముగిసింది ముస్లిమ్ త్రిసభ్య స్థానంలో కలుపుకొని ఈ తాలూకాలోని ఆరుస్థానాలకు ఫిర్కాలవారీగా ఈ క్రింది అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేశారు.

సత్తెనపల్లి ఫిర్కా శ్రీయుతులు వంచుమర్తి చంద్రయ్య, కాకుమూర్తి అప్పయ్య మొక్కపాటి మస్తాన్‌రావు, బత్తుల రామదాసు, చతుర్వేదుల శివరామకృష్ణగారు.

కూరపాడుఫిర్కా-శ్రీయుతులుదర్శిలక్ష్మయ్య, కింగం పుల్లారెడ్డి, నెంకుదిటి వెంకట్రామరావు, నాదెండ్ల అప్పయ్యగారు

అచ్చంపేటఫిర్కా. షేక్ హుసేన్ సాహెబ్ దగ్గుల పెదసత్యనారాయణ. పొందెండ్ల గిరిరావు మర్రి పాపిరెడ్డి. సయ్యద్ చినహుసేన్. పానెం హనిమిరెడ్డిగార్లు.

పిరంగిపురం ఫిర్కా-శ్రీయుతులు పొందుగు వీర రామచంద్రరావు

ఏరువ కోటిరెడ్డి పూదోట రాజయ్య యెండ్రెడ్డి రామిరెడ్డిగార్లు

వీరిలో కాంగ్రెస్ సెలక్షన్ చేసినవారు. సెలక్షన్ కమిటీచే నిరాకరించబడినవారు. కమ్యూనిస్టు పార్టీ ప్రోద్బలంతో స్వతంత్ర అభ్యర్థులుగా నిలబడినవారు కూడా ఉన్నారు

సెలక్షన్ కమిటీ అధ్యక్షులు శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్య శ్రీ గోగినేని లక్ష్మీనారాయణ, దిరుపూరి వీరయ్యగార్లు మరికొందరు ఇటీవల వచ్చి దరఖాస్తుదార్లతోను, మూకొంచరితోను మాట్లాడి ఇటనుంచి నర్సరావు పేటకు వెళ్ళారు.

ఒంగోలు తాలూకాలో

గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికలకు, ఒంగోలు తాలూకాలోని ఏడుస్థానాలకు 30 మంది నామినేషనలు దాఖలుచేశారు ఇందులో ఒంగోలు ఫిర్కాకు ఒక హరిజన స్థానంకలదు

అద్దంకిఫిర్కా: శ్రీ [illegible]రి వెంకట సుబ్బయ్యగారు (కాంగ్రెసు) ఒక్కరే నామినేషన్ దాఖల్ చేశారు. ఈ ఎన్నికలలో, కమ్యూనిస్టులు, [illegible] ఒంగోలు ఫిర్కాలకు తమ నామినేషన్లు దాఖలు చేశారు

కృష్ణాజిల్లా బందరు తాలూకాలో

కృష్ణా జిల్లాబోర్డు ఎన్నికలకు నామినేషనుల గడువు ముగిసింది బందరు తాలూకాలోని ఏడుస్థానాలకు బందరు తహసీల్దార్ వద్ద అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు

బందరు గ్రామీణ నియోజకవర్గం:—శ్రీ అనుమల్లి వెంకట కృష్ణారావుగారు (కాంగ్రెసు) శ్రీ శ్రవణం వెంకటసత్యనారాయణగారు, శ్రీ కాటురి పెదబసవయ్యగారు నందమూరు —శ్రీ మన్నెం పురుషోత్తంగారు (కాంగ్రెసు). శ్రీ వరుమూరి వీరవెంకటరావుగారు, శ్రీ వమ్మెల వాసుదేవరావుగారు.

మల్లేశ్వరం:—శ్రీ చిన్నింటి నమిదేశ్వరరావుగారు (కాంగ్రెసు). గూడూరు:—శ్రీ బూరగడ్డ నాగేశ్వరరావుగారు, (కాంగ్రెసు) శ్రీ జక్కా నాగేశ్వరావుగారు, గూడూరు హరిజన్‌రిజర్వుడు:—శ్రీ మంగళగిరి రామదాసు (కాంగ్రెసు). శ్రీ కనకపల్లి అంజయ్యగారు

నందిగామ తాలూకాలో

కృష్ణా జిల్లాబోర్డు ఎన్నికలకు నందిగామ తాలూకాలోగల ఏడుస్థానాలకు (1 స్త్రీ 1 ముస్లిం రిజర్వు) 23 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేశారు ముగ్గురు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన్నారు.

నందిగామ ఫిర్కా:—శ్రీ రేపాల బుచ్చి రామశేషయ్యశ్రేష్ఠిగారు (కాంగ్రెసు), శ్రీ వేజండ్ల వెంకటసుబ్బయ్యగారు (సోషలిస్టు), శ్రీ కూనసేని వెంకటేశ్వరులూను (స్వతంత్ర). శ్రీ కాకుమాను మాధవరావుగారు (స్వతంత్ర). శ్రీమతి సూర్యదేవర అన్నపూర్ణమ్మగారు (కాంగ్రెసు). శ్రీమతి అయ్యదేవర స్వరాజ్యలక్ష్మిగారు (స్వతంత్ర).

కంచికచర్ల:—శ్రీ దమ్మాలపాటి వెంకటయ్యగారు (కాంగ్రెసు) శ్రీ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుగారు (సోషలిస్టు) శ్రీ సూరంపాటి గణపతిరావుగారు (స్వతంత్ర) శ్రీ చుండూరు వెంకయ్యగారు (స్వతంత్ర).

పెనుగంచిప్రోలు:— శ్రీ కాకాని వెంకటసత్యయ్యగారు (కాంగ్రెసు)శ్రీ పొన్నం బ్రహ్మయ్యగారు (స్వతంత్ర) శ్రీ అగడపాటి పుల్లయ్యగారు (స్వతంత్ర).

మక్కపేట:—శ్రీ మద్దినేని సూర్యనారాయణగారు (కాంగ్రెసు) శ్రీ కనపర్తి వెంకటనారాయణగారు (స్వతంత్ర)

జగ్గయ్యపేట — శ్రీ దోరేపల్లి లక్ష్మీపతిగారు (కాంగ్రెసు) శ్రీ వెంబవరపు నాగేశ్వర రావుగారు (స్వతంత్ర) జనాబ్ సయ్యదు అహ్మద్ ఖాదర్ (కాంగ్రెస్‌ముస్లిం) జనాబ్ షఖుఖాన్ (స్వతంత్ర) జనాబ్ మహమ్మద్ యూనస్ (స్వతంత్ర)

పశ్చిమ గోదావరిజిల్లా

తణుకు తాలూకాలో

పశ్చిమ గోదావరిజిల్లాబోర్డు ఎన్నికలకు తణుకు తాలూకానుండి ఆయా ఫిర్కాలకు కాంగ్రెసువారు, సోషలిస్టులు, స్వతంత్ర అభ్యర్థులు పోటీ చెయ్యడానికి నామినేషన్లు దాఖలు చేశారు:—

పెనుగొండ ఫిర్కా:—శ్రీ మంగిన నారాయణస్వామిగారు (కాంగ్రెస్) శ్రీ దాగంటి సోమేశ్వరరావుగారు (సోషలిస్టు)

అత్తిలిఫిర్కా—శ్రీ రంగిశెట్టి వీరన్నగారు (కాంగ్రెస్) శ్రీ కాటూరి సత్యనారాయణగారు (స్వతంత్ర)

శ్రీ ఐతేపల్లి రామకోటి వెంకట్రావుగారు (స్వతంత్ర కాంగ్రెస్)

తణుకుఫిర్కా:—శ్రీ చిట్టూరి ఇంద్రయ్యగారు (కాంగ్రెస్) జనాబ్ మొల్లామహమ్మద్ హుస్సేన్ (రిజర్వు కాంగ్రెస్) జనాబ్ మహమ్మద్‌గౌస్ (స్వతంత్ర) జనాబ్ మహమ్మద్ గౌస్‌మొహిద్దీన్ (స్వతంత్ర.) శ్రీ చిట్టూరి భువనైక రామగారు (స్వతంత్ర) జనాబ్ షేక్‌ముష్తీ అబ్దుల్‌ఖాదర్ (స్వతంత్ర కాంగ్రెస్)

పెనుమంట్ర:—శ్రీ అర్తమూరి సుబ్బిరెడ్డిగారు (కాంగ్రెస్) పోటీలేదు

పెరవలి —శ్రీ చిట్టూరి సుబ్బారావుగారు (కాంగ్రెస్)

శ్రీ అనవర్తి సత్యనారాయణమూర్తి (స్వతంత్ర) శ్రీ ఎబ్బెళ్ళ రామిరెడ్డిగారు(స్వతంత్ర) శ్రీ యలమర్తి నారాయణరావుగారు (స్వతంత్ర) శ్రీ దేవిరెడ్డి భీమయ్యగారు (రిజర్వు హరిజన్ కాంగ్రెస్) శ్రీ నక్కా వెంకటరత్నంగారు (స్వతంత్ర) శ్రీ సోదగిరి వెంకట్రావుగారు (స్వతంత్ర) శ్రీ రంప వెంకన్నగారు(స్వతంత్ర).

నిడదవోలు ఫిర్కాలో

నిడదవోలు ఫిర్కాకు జిల్లాబోర్డు ఎన్నికలకు దిగువ అభ్యర్థులు కొవ్వూరులో ఎలక్షన్ ఆఫీసర్ ఎదుట నామినేషన్లు దాఖలు చేశారు:—

శ్రీ అయ్యూరి అమ్మిరాజుగారు (కాంగ్రెసు జనరల్‌సీట్) జనాబ్ అహమదుల్లాఖాన్ (కాంగ్రెసు-ముస్లిం రిజర్వుసీట్) శ్రీ కందికొండ రామమూర్తిగారు (సోషలిస్టుపార్టీ. జనరల్) షేక్ నాగూర్‌సాహెబ్ (సోషలిస్టుపార్టీ. ముస్లిం రిజర్వు) శ్రీ ఇమ్మని వెంకట్రావు. రావిగంగరాజుగారు (స్వతంత్ర అభ్యర్థులు-జనరల్) షేక్ ఇమామొహిద్దీన్ (ముస్లిం రిజర్వు-స్వతంత్ర) శ్రీ పోతుమాని గంగయ్యగారు (జనరల్‌సీట్ హరిజన అభ్యర్థి)

కొవ్వూరు తాలూకాలో

పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు ఎన్నికలకు కొవ్వూరు తాలూకాలో ఆయాఫిర్కాలకు దిగువ అభ్యర్థులు పోటీచేయుచున్నారని కొవ్వూరు తాలూకా రాజకీయదారు శ్రీ ఎ. గంగరాజుగారు తెలియచేస్తున్నారు—జనరల్ సీటు. కొవ్వూరు ఫిర్కా —శ్రీ [illegible] వీరభద్రరావు (కాంగ్రెసు) ఇండిపెండెంటు స్థానం— [illegible] (కాంగ్రెసు) [illegible] (స్వతంత్ర)

చిత్తూరుజిల్లా

పలమనేరు తాలూకాలో

చిత్తూరు జిల్లా బోర్డులోని 42 స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులు నిలబెట్టబడ్డారు వారిలో 17 మందికి పోటీలేదు

వివరాలివి:—

ఒక్కొక్క తాలూకా నామినేషన్లను గురించిన వార్త "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది పోటీ ఉన్నట్లు నిన్న ప్రకటించబడ్డ మిస్టర్ ఎం. ఎస్. వీరియప్ప శ్రీ డి అంజనేయులు నాయుడుగారికి పోటీ ఉపసంహరించుకొన్నట్లు వార్త వచ్చింది

పలమనేరు తాలూకాలో పోటీలేని స్థానాలు. బైరెడ్డిపల్లి:—శ్రీమతి విశాలాక్షమ్మగారు (రిజర్వుడు స్థానం). కుప్పం:—శ్రీ డి రామబ్రహ్మంగారు (కాంగ్రెస్)

పోటీ ఉన్న స్థానాలు బైరెడ్డిపల్లి (జనరల్ సీటు) శ్రీ కె శ్రీనివాసులుచెట్టిగారు (కాంగ్రెస్) శ్రీ వనబంగి రామయ్యగారు వి కోట - రామకుప్పం —శ్రీ ఎ ఆర్. లక్ష్మయ్య నాయుడుగారు శ్రీ ఆర్. రామిరెడ్డి గారు (కాంగ్రెస్) శ్రీ కె వన్యాలరావు గారు.

గుడిపల్లి:—శ్రీ వి నాగప్ప చెట్టిగారు. శ్రీ ఆర్ సోమిరెడ్డిగారు (కాంగ్రెస్) శ్రీ వెంకట్రామ గారు.

తిరుత్తణి తాలూకాలో

పోటీ గల స్థానాలు—నాపియంగడు:— శ్రీ కె. వి వెంకట్రాజుగారు (కాంగ్రెస్) శ్రీ లోకనాథరెడ్డిగారు.

అమ్మవారిపల్లెం—(ఒక జనరల్‌సీటు, ఒక రిజర్వుడుస్థానం) శ్రీ టి రామనాథరెడ్డిగారు (కాంగ్రెసు) శ్రీ ఎ. ముత్తువెంబ్ప మొదలిగారు. శ్రీ టి మునెయ్యగారు (కాంగ్రెసు). శ్రీ పొన్నయ్య రెడ్డిగారు

మద్దూరు:—శ్రీ ఎం నాగస్వామినాయుడుగారు (కాంగ్రెసు), శ్రీ ఎం. సుబ్బరాయశెట్టి, శ్రీ జి వెంకట సుబ్రహ్మణ్యం రెడ్డిగారు.

తిరుత్తణి —శ్రీ వి. దొరస్వామి చెట్టిగారు శ్రీ టి. వాసుదేవచెట్టిగారు (కాంగ్రెసు). శ్రీ టి మునిరత్నం నాయుడుగారు.

కనకమ్మసత్రం:—జనరల్‌సీటు 1. రిజర్వుడు సీటు 1—శ్రీ వి గోపాలరెడ్డిగారు (కాంగ్రెసు) శ్రీ ఎం. శ్రీనివాసులు నాయుడుగారు. శ్రీ వి వెంచు రామానాయుడుగారు. శ్రీ నటరాజన్. మిస్టర్ వి. ఆండ్రూస్, శ్రీస్తుదాసు నారాయణచెట్టిగారు (కాంగ్రెసు)

పుత్తూరు తాలూకాలో

పోటీ లేని స్థానాలు—పాతగుంట:—శ్రీ గారి కోదండస్వామినాయుడుగారు (కాంగ్రెసు) పోటీగల స్థానం:— వడమలపేట:— శ్రీ వై గోవిందప్ప నాయుడుగారు, శ్రీ కె. వీరరాఘవులునాయుడుగారు శ్రీ కె వెంకురెడ్డిగారు (కాంగ్రెసు)

కార్వేటినగరం:— శ్రీ యు నారాయణస్వామి నాయుడుగారు. శ్రీ ఎం. సుబ్రహ్మణ్యరాజుగారు (కాంగ్రెసు) నారాయణవరం:— శ్రీ ఎం. మునియప్పమొదలిగారు. శ్రీ కె. మునుస్వామినాయుడుగారు (కాంగ్రెసు) నగరి:— (1 జనరల్‌సీటు 1 రిజర్వుడ్‌సీటు) శ్రీ వి వరదరాజులురెడ్డిగారు, శ్రీ కె కుమారస్వామిచెట్టిగారు (కాంగ్రెసు) శ్రీమతి నాగరత్నమ్మగారు (కాంగ్రెసు) శ్రీమతి కె సీతమ్మగారు.

చంద్రగిరి తాలూకాలో

పోటీలేని స్థానాలు. పాకాల (1 స్థానం) శ్రీ వి. మునిస్వామి నాయుడుగారు (కాంగ్రెసు) తిరుపతి (1 రిజర్వుడుసీటు) జనాబ్ షేక్ఇమామ్ సాహెబ్ పోటీగల సానపాకం:—శ్రీ కె. కోదండరామయ్యనాయుడుగారు (కాంగ్రెసు) శ్రీ డి. పాపినాయుడుగారు, శ్రీ పి. వెంకట్రామయ్య నాయుడుగారు (చంద్రగిరి 1 స్థానం) —శ్రీయుతులు వి రామిరెడ్డి, వి రామచంద్రారెడ్డి, కె రామస్వామిరెడ్డి, ఎం. ఉమామహేశ్వరరెడ్డి (కాంగ్రెసు)గార్లు తిరుపతి (1 జనరల్ సీటు) శ్రీ ఎం సిద్దప్పగారు (1 రిజర్వుడుసీటు), శ్రీ ఎం. ముత్యాలురెడ్డిగారు (కాంగ్రెసు), జనాబ్ షేక్ ఇమామ్‌సాహెబ్.

మదనపల్లి తాలూకాలో

పోటీగల స్థానం పుట్టు:—శ్రీయుతులు కె కృష్ణారెడ్డి, ఎ. నరసింగరావు (కాంగ్రెసు)గార్లు. పెద తిప్ప సముద్రం:—(1 జనరల్ సీటు, 1 రిజర్వుడ్ సీట్):— శ్రీయుతులు వి శివరామిరెడ్డి, వి ఓబుల రెడ్డి, జనాబ్ మస్తాన్ ఖాన్ (కాంగ్రెసు), ఎ నంజుండప్ప, సుబ్రహ్మణ్యాచారి, జనాబ్ ఆర్. శిందర్ సాహెబ్, ఎం కృష్ణారెడ్డి, జనాబ్ ముష్కిన్ పాషా ఫకీర్ తంబళ్ళపల్లి (1 స్థానం) శ్రీయుతులు పి. రామిరెడ్డి (కాంగ్రెస్) వి. నరసింహారెడ్డిగార్లు, మదనపల్లి (1 రిజర్వుడు సీటు, 1 జనరల్ సీటు) శ్రీమతి ఎ. సరస్వతమ్మగారు (కాంగ్రెసు) శ్రీ ఎ. వెంకటప్పగారు, శ్రీమతి లక్ష్మమ్మగారు, శ్రీ కె సుబ్బరాయప్పగారు (కాంగ్రెసు) శ్రీ వి రామన్నగారు.

వాయల్పాడు తాలూకాలో

పోటీలేని స్థానం (1 జనరల్‌సీటు, 1 రిజర్వుడు సీటు) మెరుపురి-జనాబ్ అబ్దుల్ రహ్మాన్ (కాంగ్రెసు), శ్రీ ఎస్. వెంకట నారాయణరెడ్డిగారు (కాంగ్రెస్) పోటీగల స్థానాలు:— వాయల్పాడు:—శ్రీ జి. రామారెడ్డిగారు (కాంగ్రెసు). శ్రీ ఆర్. వహదేవరెడ్డిగారు. యర్రవారిపాలెం:— శ్రీ జి నల్లప్పరెడ్డిగారు. శ్రీ వి వెంకట మునిరెడ్డిగారు (కాంగ్రెసు) పీలేరు (1 జనరల్ సీటు, 1 రిజర్వుడు సీటు) పోటీగల జనరల్ సీటు:— శ్రీ ఆర్. రామచంద్రారెడ్డిగారు. (కాంగ్రెస్) శ్రీ ఎ. నారాయణగారు పోటీలేని రిజర్వుడు స్థానం:- శ్రీ చిన్నాదీయ్యగారు (కాంగ్రెస్)

కాళహస్తి సర్కిల్‌లో

పోటీలేని స్థానం—వల్లిపు (రిజర్వుడు సీటు) —శ్రీ వి సింగరయ్యగారు (కాంగ్రెస్) పోటీగల స్థానం—ఆపురి- 1 స్థానం), శ్రీయుతులు వి వెంకటనారాయణనాయుడు, కె గంగరామిరెడ్డి (కాంగ్రెసు), పొలంబి లక్ష్మీనారాయణ కర్తగార్లు కాళహస్తి (1 స్థానం) శ్రీయుతులు ఎస్ శ్రీనివాసులుశెట్టి (కాంగ్రెసు) వి వర్తి వాటిశెట్టి, సి రామస్వామిశెట్టి, వి. కాంగయ్యగారు చెంచే (1 స్థానం), శ్రీయుతులు ఎ జింకాలురెడ్డి (కాంగ్రెసు), కె ఎర్రా నాయుడు, వరావుల (1 జనరల్‌సీట్) — శ్రీయుతులు జి గోపాలనాయుడు (కాంగ్రెసు), పిఠాపుమయ్యగార్లు.

పలమనేరు తాలూకాలో

చిత్తూరు జిల్లా బోర్డులోని 42 స్థానాలకు

మార్కెట్ ధరలు

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 12—

అమ్మకం వస్తు	రూ అ పై
సవరం చిల్లరధర	75 8 0
పాల్లా బంగారం	118 4.0
మూపా బంగారం	1 4. 8.0
వెండి వందతులాలు	165. 8.0
వెండి తులం	1-11 6

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ వరటు	
బజారు ధర	180-8.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	366-0.0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గంటడబ్బా 1 కి	83. 8.0

ఆముదం

రువక్కు "శిరు" (500 పౌన్లు) ధారుగ	2'0.0.0

న్యూయార్కు ప్రత్తి [అక్టోబర్]

న్యూయార్కు, ఆగస్టు 11—

నేటి ఓపెనింగు	29 82
నేటి క్లోజింగు	29 96

1949 విరోధినామ సంవత్సర శ్రావణ బహుళ పంచమి శనివారం ఆగస్టు 13-వ తేదీ

పంచమి ఉదయం 8.3 గంటలవరకు
ఉత్తరాభాద్ర నక్షత్రం పగ 11-43 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 12.56 మొద 2.44 గంటలవరకు

రేడియో

(శనివారం, ఆగస్టు 13)

విజయవాడ

857.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 7.30 వేణువు: వెలిది సుబ్బారావు; 8.15 శ్రోతలు కోరిన రికార్డులు; 8.30 పాటలు: వాడిగడవ శేషయ్య.

మధ్యాహ్నం 1.0 గంటకు రికార్డులు; 1.40 1.50 తెలుగులో వార్తలు; 4.0 రికార్డులు; బొమ్మరిల్లు 5.30 వేణువు: వెలిది సుబ్బారావు; 6.10 స్థానిక ప్రకటనలు; వాతావరణం 6.20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 ఉభయ భారతోవరి 7.45 పాట: ముసిరి సుబ్రహ్మణ్యఅయ్యర్ (మద్రాసు నుండి రిలే); 9.15 ఆంధ్ర నాన పదగేయాలు; నిర్వహణ: బి. ఒకూరి నారాయణరావు; 9.30 రికార్డులు; 9.40 పాట: వి. కాంతకుమారి-మద్రాస్ రేడియో ఆర్కెస్ట్రా.-(మద్రాసునుంచి రిలే) 10.0 గంటలకు సమాప్తి.

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7.30 పాట: సర్దార్ బాయ్ కరాడ్గికర్ 7.55 స్థానిక వార్తలు; 8.15 స్థానిక వార్తలు; 8.20 పాట: సువర్ణ లక్ష్మి నరసింహశాస్త్రి 8.50 తెలుగులో వార్తలు; 9.0 గంటలకు హిందూస్థానీలో వార్తలు; 9.15 పాట అజీజూర్ రహ్మాన్.

మధ్యాహ్నం 12.30 రికార్డులు; 12.45 హిందూస్థానీలో ప్రసంగం; 12.50 హిందూస్థానీలో వార్తలు. 1.0 గంటకు రికార్డులు; 1.40 రికార్డులు; 1.50 తెలుగులో వార్తలు

సాయంత్రం 5.0 గంటలకు పాట: మంజూర్ అహ్మద్; 5.15 పాట: సర్దార్ బాయ్ కరాడ్గికర్; 5.35 పాట: అజీజూర్ రహ్మాన్ 5.50 స్థానిక వార్తలు; 6.30 తెలుగు కార్యక్రమం; 7.0 గంటలకు తెలుగులో వార్తలు. 7.15 తెలుగు కార్యక్రమం; 7.45 హిందూస్థానీలో ప్రసంగం; కె ఎస్. ఆస్థానా 7.55 పాట మంజూర్ అహ్మద్; 8.0 గంటలకు హిందూస్థానీలో వార్తలు; 8.25 స్థానిక వార్తలు; 8.30 ఉభయ కుశలోపరి. 8.45 పాట: ఎం వెంకటరాజు 9.15 పాట: సర్దార్ బాయ్ కరాడ్గికర్; 9.30 పాట: మంజూర్ అహ్మద్; 9.40 స్థానిక వార్తలు; 9.55 పాట అజీజూర్ రహ్మాన్ 10.1 పాట మంజూర్ అహ్మద్. 10.15 పాట సర్దార్ బాయ్ కరాడ్గికర్ 10.50 పాట అజీజూర్ రహ్మాన్

మద్రాసు

211.3, 31.23 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7.30 పాట డి సుశీలమ్మ పేదయిల్ 8.15 రికార్డులు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు; పిల్లల కార్యక్రమం (ఆంగ్లమున) 4.30 పాశ్చాత్య సంగీతం; (రికార్డులు). సాయంత్రం 5.30 వీణ: వి బి నీలానాయ్; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; వాడి జ్య వార్తలు 6.20 పాట: తిరువడి వి వి రామచంద్రన్ 7.0 గంటలకు పాట: కాంతా పొదువాళ్; 7.30 రికార్డులు; 7.45 పాట: ముసిరి సుబ్రహ్మణ్యఅయ్యర్ 10.0 గంటలకు పాశ్చాత్య సంగీతం (రికార్డులు)

413' మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 8.30 బాలానందం

31.28 మీటర్లలో మధ్యాహ్నం 1.0 గంటకు మహిళామండలి కార్యక్రమం. మధ్యాహ్నం 1.50 తెలుగులో వార్తలు; 2.0 గంటలకు వేణువు [illegible]

61.98 మీటర్లలో సాయంత్రం 6.29 [illegible] 6.30 గ్రామస్థుల కార్యక్రమం. 7.0 గంటలకు తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 9.30 రికార్డులు 9.45 [illegible] కంఠం [illegible] రేడియో ఆర్కెస్ట్రా 11.0 గంటలకు రికార్డులు; 10.30 ప్రసారసమాప్తి.



"స్వాన్ బ్రాండ్" నెయ్యి

తాజా వెన్నను రసాయన శాస్త్రరీత్యా పరీక్షించి, పరిశుభ్రమైన పద్ధతులలో కాచి తయారుచేసిన నెయ్యి అన్ని సైజుల టిన్నులలో దొరకును

తయారు చేయువారు

ది ఇండియా క్యానింగు యిండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ

రిటేల్ ఏజంటు యీ క్రిందివారిని కలుసుకొనుడు

సి. యమ్. ఆర్. రావు, 275, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.

"ఎనాసిన్"- ఆశ్చర్యమగు బాధోపశమనకారి



"ఎనాసిన్"—ఆశ్చర్యమగు బాధోపశమనకారి.

"ఎనాసిన్" ప్రపంచ విఖ్యాతిగాంచినది. అన్నిచోట్ల, డాక్టర్లు, దంతవైద్యులు, నర్సులు దానియొక్క గుణమును నిర్ధారణ చేసియున్నారు

"ఎనాసిన్" యొక్క ఆశ్చర్యకరమైన "సహకారగుణము" దానిని అన్ని బాధలకు అత్యావశ్యకమగు ఉపశమనకారిగా ఎంచబడుచున్నది

ఫెనాసిటిన్, కెఫీన్, క్వినైన్, ఎసిటిల్ సాలిసిలిక్ ఆసిడ్-యీ నాలుగుమందులు జాగ్రత్తగా కొలిచంబడిన పరిమాణములలో, శాస్త్రీయముగా, ఈ ఆశ్చర్యకరమగు రీతిగానుండు సమ్మేళనము చేయబడినది.

బాధోపశమనము తక్షణమే కల్గును. కొన్ని సెకండ్లలోనే నొప్పులు కడుపులో కరిగి, బాధనరికట్టు ద్రవ్యములను శరీరమంతటా వ్యాపింపచేయును

"ఎనాసిన్" ఉపశమనమును మీరు తప్పక ఇవ్వగలదు. అది త్వరితముగాను, నిరపాయకరముగాను, విశ్వసనీయముగాను పనిచేయును అపాయకరమగు లక్షణశేషము లుండవు అనవసరమగు అలవాటును కలుగచేయదు

బాధ, జ్వరము "ఎనాసిన్"తో పోటీచేయలేవు

తలనొప్పులు, రొంప, జ్వరము, పళ్ళనొప్పి, కండరములనొప్పి, కీళ్ళనొప్పి—యీ బాధలు వచ్చినపుడు 'ఎనాసిన్' 'తప్పనిసరి'.

మీ దుకాణదారువద్ద స్టాకు వున్న ది "ఎనాసిన్" కొరకు అడగండి మరియు అవసరమయితే నేడే ఒక ప్యాకెట్ కొనండి.

ఇండియాలో తయారుచేయువారు జియోఫ్రీ మేనర్స్ అండ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ.

మా చందాదార్లకు

మనదేశ ద్వితీయ స్వాతంత్ర్యోత్సవ సంవత్సరమున 15-8-1949 వ తేదీన "ఆంధ్రప్రభ" ప్రత్యేకసంచిక ఆకర్షణీయ చిత్రములతో, ప్రత్యేక శీర్షికలతో వెలువడునుంచని తెలియపరుచుటకు మేము యెంతయు సంతసించుచున్నాము.

ఈ ప్రత్యేకసంచిక రోజువారి పత్రికవెంట మా చందాదార్లకు అందచేయబడును మరియు సంచిక ఖరీదు 0-1-0, పోష్టేజీయున్నవారి చందా సొమ్ములో మినహాయించి చందా కాలపరిమితి మార్చబడును.

మేనేజరు. "ఆంధ్రప్రభ."

"పురుషునికి నిజమైన మార్గదర్శిని మహిళే"

శారదా విద్యాలయంలో

డాక్టర్ రాధాకృష్ణన్ వివరణ

మద్రాసు, ఆగస్టు 11—

"మనదేశంలోని విద్యావిధానం బాలికల విద్యా విషయంకంటె బాలురపట్లే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నదనే ఆక్షేపణకలదు. మహా శక్తిమంతులగు పురుషులకూడా ప్రేమ భక్తి స్వరూపిణి అయిన స్త్రీని మార్గదర్శకురాలుగా భావిస్తున్నారు. స్త్రీలు నిజమైన మార్గదర్శకులుగా వుండాలంటే పురుషులతో సరి సమానంగా విద్యావంతులై వారి స్థాయిని అందుకోవలసి వుంటుంది. కాగా, మన పాఠశాలలో బాలురు, బాలికలు దాదాపు సమానంగా వుండాలి" అని రష్యాలో భారత రాయబారిగా నియమించబడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడు ఉదయం త్యాగరాజనగర్ శారదా విద్యాలయంలో జరిగిన సమావేశంలో ఉపన్యసించారు.

ఈ సమావేశానికి దాదాపు 400 మంది బాలికలు హాజరయ్యారు. డాక్టర్ రాధాకృష్ణన్‌కు విద్యాలయ కార్యదర్శిని శ్రీమతి ఆం. ఎస్ సుబ్బలక్ష్మి, కరెస్పాండెంట్ శ్రీ ఎస్ రామకృష్ణ ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సి సుబ్బులక్ష్మి స్వాగతమిచ్చారు.

శారదా విద్యాలయాన్ని తొలిసారిగా చూసినందుకు సంతోషం ప్రకటిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ క్రిందివిధంగా వారికి హితవు చెప్పారు:

"మనదేశపు విద్యావిధానం బాలబాలికలపట్ల ఆసక్తి చూపుతున్నదని, బాలురపట్లే పక్షపాతం చూపుతున్నదని ఆక్షేపణలు వెలువడినా మన వారి కాలాన్ని బాలికలకంటె బాలురు ఎక్కువ సంఖ్యలో వున్నది. బాలబాలికల సంఖ్య దాదాపు సమానంగా వుండాలి. ఈ ఆశయం కోసం మనం త్వరలో పాటుపడగలమని ఆశిస్తున్నాను. డబ్బును బాలబాలికల విషయంలో సమానంగా వ్యయపరచాలి కాని, ఇప్పటిలాగా పక్షపాతంతో వ్యయపరచరాదని నేనెప్పుడూ తలపోస్తుంటాను. కారణం బాలురవిద్యకంటె బాలికల విద్య చాలా ముఖ్యమైనదని నా అభిప్రాయం. "మానవుడు" అంటే స్త్రీ పురుషులిరువురూ అని [illegible] విశ్వసించబడింది. [illegible] మానవుని స్త్రీయే పూర్తిచేస్తుంది. [illegible] చేయవలసి వున్నదని మా [illegible]

అశోకం కామసుబ్బులక్ష్మి, గాంధారి [illegible] ఆదర్శవనితలు [illegible] వున్న సమయంలో కృషునంతటి [illegible] భావించాను. [illegible] ఆయన స్త్రీని మహాపురుషులు [illegible] పరిగణించారు. ఈ సంప్రదాయం [illegible] కాను మన ప్రాచీనులలో కూడా [illegible]

'కాగా స్త్రీలను విద్యావంతులుగా చేసి పురుషులకు మార్గదర్శకులుగా అయేట్టు చేయాలి.

ఈ పాఠశాల ఎవరిపేరిట స్థాపించబడిందో ఆ కాంచావాదేవి శ్రీ రామకృష్ణుల పేరు మన దేశంలో భక్తపేరాలు కల్గిస్తాయి. అనాదిగా మన దేశం అనుసరిస్తున్న ఉత్తమ ధర్మాలను మనం చేయాలని భారత మహిళలకు నా మనవి. భారత నారీమణులు తమ కష్టసుఖాలతో మన దేశాన్ని తెచ్చారు. ఉదాహరణకు సీతపవిత్ర చరిత్ర పరిశీలించండి. కాళిదాసువర్ణించిన [illegible] రాముని సహిష్ణుతయందేమి, అవమానించినా, ఆమె ఆయననే భర్తగా కోరింది. తమ యిద్దరికీ ఎప్పటికీ ఎడబాటు కలుగరాదని ఆశించింది. ఈ ఆదర్శాన్ని దృష్టియందుంచుకొని మహోన్నత భారత జాతి సంతానానికి అనుగుణంగా నడుచుకోవాలని కోరుతున్నాను."

రైల్వే ఉద్యోగులకు సెలవులు

కొత్త నిబంధనలను అమలుపరుస్తూ ప్రభుత్వం ఉత్తరువు

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

రైల్వే ఉద్యోగుల సెలవులకు సంబంధించి "పేకమిషన్" సిఫార్సులను కొద్ది మార్పులతో ప్రభుత్వం ఆమోదించిందని, వీటిని అనుసరిస్తూ రైల్వే మంత్రివర్గం వివరంగా ఉత్తరువు జారీచేసిందని ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఈ క్రొత్త నిబంధనలవల్ల రైల్వే ఉద్యోగుల ఉద్యోగ షరతులలో అభివృద్ధికరమైన మార్పులు జరిగినవి. ఇందువల్ల 1, 2, 3 తరగతుల ఉద్యోగులకు పొగడకంటె సంవత్సరానికి 6 రోజుల సెలవు అధికంగా లభిస్తుంది. 4 వ తరగతి ఉద్యోగులకు 6 నుండి 10 రోజులవరకు అదనంగా సెలవు దొరుకుతుంది. కర్మాగారాలలో ప్రవీణులైన కార్మికులకు ప్రస్తుతం ఏడాదికి 10 నుండి 20 రోజులవరకు మాత్రం సెలవు లభ్యమవుతున్నది. ఇకనుండి నెలరోజుల సెలవు దొరుకుతుంది.

వ్యాధి కారణంగా సెలవులో వున్నవారికి యిచ్చే జీతాలకంటె లాభకరమని భావిస్తే గడచిన 12 నెలల జీతం నగటు మొత్తాన్ని అనుసరించి జీతంపై సెలవుపొందే అవకాశం కొత్తగా కల్పించబడినది.

క్రొత్త నిబంధనలను ఉపయోగించుకోడంగాని, ప్రస్తుతం గల నిబంధనలనే వుంచుకోవడంగాని కార్మికుల యిష్టానికి వదలివేయడానికికూడా ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటనలో పేర్కొనబడినది.

సర్దార్ పటేల్

బొంబాయి, ఆగస్టు 11—

నేడు సర్దార్ పటేల్ ప్రశాంతంగా గడిపారని, ఈ వారంరోజుల నుండి ఆయన ఆరోగ్యం క్రమంగా కోలుకొంటున్నదని ఉపప్రధాని పరివారంలో ఒకరు తెలియజేశారు.

సర్దార్‌పటేల్‌కు చికిత్సచేస్తున్న వైద్యబృందం నేడుకూడా ఆయనను పరీక్షించారు.

శ్రీ అరవిందుడు అజ్ఞాతవాసం విడిచి బయటకు వచ్చే అవకాశం కలదా?

పుదుచ్చేరి, ఆగస్టు 11—

సమారు ఆరు సంవత్సరాల క్రిందట 1943 ఫిబ్రవరి 4 వ తేదీని అరవిందాశ్రమ వాసిదిలీప్ కుమార్ రాయ్ శ్రీ అరవిందయోగి అజ్ఞాతవాసాన్ని విడిచి బయటికి రావడానికి అవకాశాలను గురించి ఆయనతో జరిపిన ఇంటర్వ్యూ "శ్రీ అరవిందునితో ఒక గంటసేపు గోష్ఠి" అనే శీర్షికతో "అరవింద పదమందిర్" అను వార్షిక సంచికలో తొలిసారిగా ప్రచురించబడింది.

శ్రీ అరవిందుని ముఖ్య శిష్యులలో ఒకరైన శ్రీ దిలీప్ కుమార్ రాయ్ మీరు అజ్ఞాత వాసం విడిచి యధ్యావకారం నలుగురిలోకి వచ్చి మన లక్షం ఎప్పుడు ప్రారంభిస్తారు?' అని ప్రశ్నించగా, శ్రీ అరవిందుడు చిరునవ్వుతో, "నాకు తెలియదు" అని సమాధాన మిచ్చాడు.

'అదేమిటి అలా అంటున్నారు? మీకు తెలియక పోవటం అంటూ వుంటుందా?' అన్నాడు శ్రీ రాయ్

శ్రీ అరవిందుడు నవ్వాడు. రాయ్‌కేసి తీక్షణంగా చూస్తూ, 'నాకు తెలిసిన విధం నీకు చెబితే బోధపడేదేమీ కాదు'.

ఒక్కక్షణం పూరుకుని ఆయన ఇలా అన్నాడు: 'నేను అమనస్క స్థితిలో వున్నాను. నా నిర్ణయాలను చేస్తున్నది నా మనస్సు కాదు.'

రాయ్: అయితే మీకంటే అమేయ శక్తిశాలి [illegible] నాకేమీ కారణం కనబడదు." మరుసటి మీరు భావించడం లేదనుకుంటాను."

శ్రీ అరవిందుడు గంభీర స్వరంతో ఇలా జవాబు చెప్పాడు: 'నాకు సంబంధించినంతవరకు నా కార్యకలాపాలు ముందుగానే నిర్ణీతమై వుండబోవని నే నివివరకే చెప్పివున్నాను. నేను వెలుపలికి వచ్చి కలిసి మెలిసి మసలడం ప్రారంభించినట్లయితే నా విముక్త ధర్మాలను నిర్వహించజాలనని స్పష్టపడితే ఇప్పటికీ చాలనుకుంటాను."

ఆధ్యాత్మిక శక్తిని గురించి అభిభాషిస్తూ శ్రీ అరవిందుడు ఇలా అన్నాడు:

'ఆధ్యాత్మిక శక్తికి దాని కనుగుణమైన ఒక స్పష్ట వ్యూహం వున్నది. ఉదాహరణకు అది మనకు తెలిసిన ఒక ప్రవాహ రూపాన్ని పొందగలదు, దానిని మనం మన యిష్టంవచ్చిన ఎవరిపైనా ప్రవహింప చేయవచ్చు. ఇది ఆధ్యాత్మిక చైతన్యాంతర్గతమైన శక్తి వాస్తవస్థితి. అయితే, జగత్తులో ఏదో ఒక చోట ఒక ప్రత్యేక ప్రయోజనాన్ని సాధించే నిమిత్తం ఏ సూక్ష్మ శక్తినైనా — అది ఆధ్యాత్మిక మానసిక, జీవ శక్తులు ఏవైనా కావచ్చు — బట్టి పూర్వంగా ప్రయోగించడం కూడా సాధ్యమే.

ఆ చిత్త గోచరములు కాని కాస్మిక్ కిరణాలు విద్యుత్ప్రవాహం వంటి భౌతిక శక్తులు వున్నట్లుగానే వానప్రవాహాలు దుర్వాగవాహం వంటి వారోద్వేగ తరంగాలు, మానసిక తరంగాలు కూడా మనం ఎందుకు నలుదెసల ప్రసరించి అవి ఎక్కడ నుండి వస్తున్నవో వారికి తెలియకుండా ఇతరులపై తమ ప్రభావాన్ని ప్రసరింపచేయగలవు కూడా. ఇట్టి ప్రసారం తమ మైపు వస్తున్నదంగతి వారికి తెలియక పోవచ్చు. ఇట్టి ప్రసారాలేవో వచ్చి తమను ముంచుతున్నట్లు మాత్రమే వారికి అనుభవమౌతుంది. ఒకవ్యక్తి నుండి బయలుదేరిన ప్రచార ప్రవాహాలు అవి ఉత్తమమైనవైనా, నీచమైనవైనా సరే. ఈ విధంగానే ప్రవహిస్తాయి. ఇట్టి ప్రసారం వానికి కారణభూతమైన వారికి తెలియకుండానే స్వభావసిద్ధంగా బయలుదేరవచ్చు. లేదా వీటిని బుద్ధిపూర్వకంగా ప్రయోగించడం కూడా సాధ్యమే. అది ఆధ్యాత్మిక శక్తిఅయినా, మరే విధమైన శక్తి అయినా ఒక ప్రయోజనం పెట్టుకొని దానిని మనం ఉత్పన్నం చేయవచ్చు. స్పష్ట స్వరూపం గల ఎట్టి వస్తు సహాయం అవసరం లేకుండానే అత్మభావశక్తులను పంపి ఈవిధంగా అన్యులపై ప్రత్యక్షంగా పనిచేయింపడానికి వీలున్నది. ఇప్పుడు నేను చెప్పినవన్నీ కూడా శ్రమజనితములుకావు, అపోహా కల్పితములు గాని, అర్థహీనములుగానికావు. ఇవి పూర్తిగా వాస్తవమైనవి.'

అధికాహారోత్పత్తి ప్రణాళికల నిర్వహణ

ఆరుగురు మంత్రులతో ఉపసంఘ నియామకం

మద్రాసు, ఆగస్టు 11—

అధికాహారోత్పత్తి ప్రణాళికల విషయమై సంప్రతింపులు జరపడానికి ఆరుగురు మంత్రులతో ప్రధాని అధ్యక్షతను ఒక ఉపసంఘం నియమించబడింది. ఆర్థిక వ్యవసాయ, ఆహార రెవెన్యూ పబ్లిక్‌వర్క్స్ శాఖల మంత్రులు ఈ ఉపసంఘంలో సభ్యులు. ఉపసంఘ సమావేశాలకు ఆహారశాఖ కమిషనర్ ఆహ్వానించబడతాడు.

ఉపసంఘం తొలిసమావేశం ఆగస్టు నెల 13 వ తేదీ జరుగగలదు.

ప్రస్తుతం ఉన్న ఆహారసంఘాలు అధికాహారోత్పత్తి ప్రణాళికలను కొనసాగించడానికి జిల్లా సంఘాలస్థాపన, అధికాహారోత్పత్తి ప్రణాళికల నిమిత్తం వినిధశాఖలచే అందరాలు విస్తరించడం మున్నగునవి చర్చించ బడగలవు.

అధికోత్పత్తి ప్రణాళికల పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వాలు మంత్రులతో ఉపసంఘాన్ని నెలకొల్పవచ్చునని కేంద్రప్రభుత్వం ఇటీవల సూచించడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

మద్రాసు మంత్రుల శ్రద్ధ

తమ ఇంటి ఆవరణలో కూరగాయలు పండిస్తున్నారట

మద్రాసు, ఆగస్టు 11—

చెన్నపురిలోని తమ భవనాల ఆవరణలో కూరగాయలు పండించడం ద్వారా మద్రాసు ప్రధాని, తదితర మంత్రులు, అధికాహారోత్పత్తికి దోహదం చేస్తున్నారు.

"ప్రజలకు కూడు, గుడ్డల కొరత తీరినప్పుడే స్వరాజ్యం"

—శ్రీ కుమరప్ప స్వాతంత్ర్యోత్సవ సందేశం

నాగపూర్, ఆగస్టు 11—

ప్రజావసరాలకు అనుగుణంగా జాతీయజీవనము తిర్చి దిద్దబడ్డప్పుడే స్వరాజ్యం సార్థకమైందని చెప్పవలసివున్నది" అంటూ, అఖిలభారత గ్రామ పరిశ్రమల సంఘాధ్యక్షుడు శ్రీ జె. సి. కుమరప్ప స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఒక సందేశం ఇచ్చారు.

ఆ సందేశంలో ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు:

"గత రెండు సంవత్సరాలలో ఇండియా విదేశ దాస్యంనుంచి విముక్తమైంది. అంతమాత్రంచేత బ్రిటిషువారు స్వరాజ్యం వచ్చిందని కాదు. ఎందుకంటే ఇప్పటికీ మనదేశంలో బ్రిటిషువారు వేసిన బాటలపైనే జీవిత యాత్ర సాగుతున్నది. విదేశ మారక సౌకర్యాలకోసం తహతహ, విదేశపెట్టుబడులకోసం ఆరాటంవారు విదేశనిపుణులను దేశంలోకి దిగుమతిచేసి, విదేశాలకు రాయితీలను ఎగుమతి చెయ్యకుండాలంటాయి. ఇట్టి వరిస్థితులు లేక అల్లాడిపోతున్న ప్రజల పరిస్థితిలో మార్పులు ఏమిరావు. ప్రజలే తమంతటవారుగా ఈ సమస్యలను పరిష్కరించుకోవడానికి సమయములు లభించకపోతే స్వరాజ్యాన్ని గురించి మాట్లాడడం వ్యర్థప్రయాస కాగలదు. వచ్చే ఏడాది ఎన్నికలు చక్కబడగలవని నేను ఆశిస్తున్నాను."

"త్వరగా ఎదిగే చెట్లనే నాటండి"

ఇండియా ఆహారమంత్రి వినతి

సిమ్లా, ఆగస్టు 10—

ఇండియా ఆహారశాఖామంత్రి శ్రీ జయరాం దాస్ దౌలత్‌రాం స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో నేను ఒకవినతిచేస్తూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంవల్ల ఆర్థికంగా, సాంఘికంగా తమ ప్రతిపత్తి విశేషమైన మార్పువచ్చిందని. మామూలువున్న గ్రామాలలో ఎట్టి ప్రజలు నైతం గుర్తించేట్టు విశేష కృషిచెయ్యవలసిందని విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయాభివృద్ధికి కొత్తప్రణాళికలు తయారుచేయబడుతున్నవని, ఇవన్నీ అమలు జరిగినాను కొత్త భూములు సాగుకు వీలు, కొత్త ప్రాంతాలఅభివృద్ధికి విద్యుచ్ఛక్తి విశేషంగా లభ్యం కాగలదని, ఇందువల్ల ఆ ప్రాంతాలలో ఆర్థికంగా ప్రకాశించిఉంటలో విశేషమైన మార్పులు రాగలవని, అయితే ఈ ప్రణాళికలు అమలు జరగడానికి కొంతకాలం పట్టగలదని, స్థానికంగా మాత్రమే వీటి ఫలితాలు ప్రజలకు లభ్యం కాగలవని శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం వివరించారు. అలాగే ఇతర పెద్ద ప్రణాళికలుకూడా తయారవుతున్నవి. కొన్ని అమలు జరుగుతున్నవి. అయితే వీటి ఫలితాలు ప్రజలకు అందుబాటులోకి రావడానికి కొంతకాలం పట్టుతుంది.

గ్రామాలలో వుండే ప్రజలు తమ ఆర్థిక, సాంఘిక పరిస్థితులలో మార్పు తీసుకురావడానికి తమంత తాముగా ఏదో ఒకటి చెయ్యాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇప్పుడున్న పరిస్థితిని తమ కృషి ఫలితంగా దక్కించుకోగల వస్తువులతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని వారు జరుపుకోవడానికి అనేక అవకాశాలు వున్నాయి.

వ్యవసాయదారులను ఉద్దేశించి చేసిన ఒక విజ్ఞప్తిలో శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం ఇంకా ఇలా అన్నాడు: ఆయా స్థానిక పరిస్థితులలో స్వాతంత్ర్యవారోత్సవాలలో త్వరగా ఎదిగే చెట్లను నాటడానికి తగు ఏర్పాట్లు చేయవలసిందని రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది ఆటహాసం ఏమీ అవసరంలేని కార్యక్రమం. ఇక్కడ జీవితంతో దీనికి ఏమీ సంబంధంలేదు. ఇక్కడి ప్రజలు ఈ కార్యక్రమం అంతగా దుర్లభము, కాని ఇది గ్రామసీమలకు తగివున్నది. గ్రామ్యప్రజల జీవితానికి, ఈ కార్యక్రమానికి సన్నిహిత సంబంధం వున్నది. వారి పొలాలలో పంట హెచ్చు పండడానికి ఇది ఉపకరిస్తుంది. కాని ఈ సమస్య బ్రహ్మాండమైనది. అనేక లక్షల గ్రామాలకు సంబంధించిన ఈ కార్యక్రమం నెరవేర్చడానికి గ్రామస్థులే పూనుకొని ముందుకువస్తే వారి సహకారంతోగాని ఈ కృషి పూర్తి కాజాలదు. గ్రామోద్యోగులు గ్రామంలో బడిపంతులు, కళాశాల విద్యార్థులు స్థానిక కార్యక్రమాలను ఏర్పాటు చెయ్యడంలో త్వరగా ఎదిగే చెట్లు గ్రామస్థులచే నాటించడంలో మన భూములకు సారవంతం చేసే ఎరువులను సేకరించడంలో ఆనిధంగా ఆహార స్వయంసమృద్ధి సాధించడంలో తమ పాత్రను నిర్వహించవలసి వున్నది."

స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం

ఆర్. ఎస్. ఎస్. సహకరించగలదట

నాగపూర్, ఆగస్టు 11—

స్వాతంత్ర్య దినోత్సవంనాడు దేశంలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘాలన్నీ ఆనాటి కార్యక్రమంలో పాల్గొని జాతీయ పతాకాన్ని గౌరవించవలసిందని ఆర్. యస్. యస్. ప్రధాన కార్యదర్శి శ్రీ పి బి దానే సంఘశాఖ లన్నింటికి ఒక సర్క్యులర్ పంపించాడు.

ఆగస్టు 15 వ తేదీని ఆర్. యస్ యస్. సంఘాలన్నీ తమ మామూలు కార్యక్రమాన్ని ఒక రోజుకు నిలిపివేసి, తమతమ ప్రాంతాలలో జరిగే స్వాతంత్ర్యోత్సవాలలో పాల్గొనాలని, కేంద్ర కార్యవర్గం తమ శాఖలన్నింటికీ ఒక సర్క్యులర్ పంపింది.

ఈ సర్క్యులర్‌ను అనుసరించి రాష్ట్రంలో ఆర్. యస్. యస్. సంఘాలన్నీ ఆగస్టు 15 వ

తేదీన తమ కార్యక్రమాన్ని నిలుపుచేసి స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనవలసిందని రాష్ట్రసంఘ ఆర్గనైజర్ శ్రీ పరమార్థ ఒక ప్రకటన చేశాడు.

నాగపూర్‌లో జరిగిన రాష్ట్ర సంఘాల ఆర్గనైజర్ల సమావేశంలో పాల్గొని శ్రీ పరమార్థ నేడే చెన్నపురికి తిరిగివచ్చారు. నాగపూర్ సమావేశంలో ఆర్. యస్ యస్, నూతన నియమావళిని గురించి చర్చించామని, కొత్త ఎన్నికలు జరిపి, భవిష్యత్కార్యక్రమాన్ని గురించి చర్చించాలని నిర్ణయించబడిందని ఆయన వివరించారు.

ఆర్ యస్ యస్ రాజకీయసంస్థగా పనిచెయ్యాలా" అన్న సమస్యనుగురించి చర్చ జరిగిందని, ఆర్. యస్. యస్. రాజకీయాల ప్రమేయంలేకుండా ముందు కూడా సంస్కృతీ రంగంలోనే కృషి చెయ్యాలని నిశ్చయించబడిందని ఆయన వివరించారు.

తాను డాక్టర్ రాధాకృష్ణన్‌గారిని శ్రీ టి ఆర్ వెంకట్రామశాస్త్రిగారిని కలుసుకొని ఆర్. యస్ కర్తవ్యాన్ని గురించి, కార్యక్రమాన్ని గురించి చర్చించానని వివరించారు. భవిష్యత్తులో ఆర్ యస్ యస్ కు ప్రభుత్వానికి మధ్య సత్సంబంధాలు నెలకొనగలవని ఆశిస్తున్నట్టు వ్యక్తం చేశారని శ్రీ పరమార్థ వివరించారు.

జైలునుంచి విడుదల అయినందుకు అభినందిస్తూ శ్రీ గోల్వాల్కర్‌కు డాక్టర్ రాధాకృష్ణన్ ఒక తంతివార్తను పంపించాడని, అందుకు తన కృతజ్ఞతను తెల్పుతూ మార్కెట్లో ఇండియా రాయబారిగా నియమించబడ్డందుకు డాక్టర్ రాధాకృష్ణన్‌గారిని అభినందిస్తూ గోల్వాల్కర్ తిరిగి తంతి వార్తను పంపినట్టు తెలుస్తున్నది.

మద్రాసు రాష్ట్రంలో ఆర్. యస్ యస్ సంఘాల కార్యక్రమాన్ని గురించి ప్రశ్నించగా శ్రీ పరమార్థ ఇలా అన్నారు:

"వచ్చే డిసెంబర్‌నాటికి నూతన నియమావళిని అనుసరించి ఎన్నికలు పూర్తి అయితాయని ప్రజలలో సంస్కృతీ సమైక్యతను పెంపొందించడమేకాకుండా హిందీభాషా ప్రచారానికి ప్రయోజనవిద్యావ్యాప్తికిగాను ఆర్ యస్ యస్ పాటుపడగలదు."

ఆహారసమస్యా పరిష్కారంలో ఆర్ యస్ యస్. ప్రభుత్వానికి తోడ్పడగలదని శ్రీ ఆర్ శ్రీ పాటిల్ చేసిన యాచనను మన్నించగలరా? అని ప్రశ్నించగా ఆగస్టు 28 వ తేదీని శ్రీ గోల్వాల్కర్ ఢిల్లీకి వెళ్ళినప్పుడు పాటిల్‌తో చర్చించి ఒక కార్యక్రమాన్ని తయారుచేయగలరని శ్రీ పరమార్థ అన్నాడు. శ్రీ గోల్వాల్కర్ పంజాబ్, యు. పి. బీహారు, పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాలలో పర్యటించి సెప్టెంబర్ 10 వ తేదీకి నాగపూర్ తిరిగిరాగలరని ఆయన వివరించారు. తాను పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాలలో పర్యటన చెయ్యడానికి ముందు తన తరపున అస్సాం, కలకత్తాకు వెళ్ళవలసిందని శ్రీ గోల్వాల్కర్ శ్రీ పరమార్థను కోరారు. అందువల్ల శ్రీ పరమార్థ ఆగస్టు 16 వ తేదీని కలకత్తాకు బయలుదేరుతున్నారు.

సెప్టెంబర్‌లో ఉత్తరదేశ పర్యటన పూర్తిచేసిన తరువాత అక్టోబర్‌లో శ్రీ గోల్వాల్కర్ తిరిగి ఇక్కడకు రాగలరని శ్రీ పరమార్థ సూచించారు.

మద్రాసు రాష్ట్రంలో చెట్లునాటే కార్యక్రమం

గవర్నర్ ప్రారంభించగలడట

మద్రాసు, ఆగస్టు 10—

మద్రాసు ప్రభుత్వం వ్యవసాయశాఖ డైరెక్టర్ క్రిందిప్రకటన చేశారు:

మద్రాసులో వ్యవసాయ-ఉద్యానకృషి సంఘం ఆవరణలో ఆగస్టు 15 వ తేదీని చెట్లునాటే కార్యక్రమాన్ని మద్రాసు గవర్నర్ ప్రారంభోత్సవం చేస్తారు. ఈ వారంలో అర్థికంగా లాభసాటియయిన చెట్లను పెంచడానికి అనువుగా కావలసినన్ని విత్తనాలు ప్రజలకు సరఫరాచెయ్యడానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ రాష్ట్రమంతటా విశేషమైన ఏర్పాట్లుచేసింది. ప్రతిజిల్లాలోను వ్యవసాయ శాఖోద్యోగులు ప్రజోపయోగకరమైన చెట్ల విత్తనాలను సేకరించి ఉంచారు. ఇవి ప్రతిగ్రామంలోను రైతులకు ఉచితంగా పంచిపెట్టబడతాయి. కొన్నిరకాల విత్తనాలను నామకః ధరకు ఇస్తారు.

మద్రాసు నగరంలో, హిగిన్‌బాతమ్స్ ప్రక్కన వున్న గవర్నమెంటు పెరటిలుస్ సీడ్ స్టోరులో ఈ విత్తనాలు దొరుకుతాయి. స్టోర్సు టెలిఫోన్ నెంబరు 84475

ఢిల్లీలో ఉత్సవాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఆగస్టు 15 వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు ఎర్ర కోట దగ్గర సైనిక ప్రదర్శన జరుగుతుంది. అక్కడ ప్రధాని జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. ఈ సందర్భంలో ఇండియా సాయుధ దళాలు, సేనా, నౌకాదళాలు, వైమానిక దళాలు, ధూపంతో పెద్ద వందనాన్ని సమర్పిస్తాయి. వాయుదళాలు ప్రయోగిస్తాయి.

ఇండియా ప్రధాని ఈ సైనిక వందనాన్ని స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. గతసంవత్సరంలో పనిచేసే ప్రధాని ఎర్రకోట మైదానంలో ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తారు.

కలకత్తాలో స్త్రీలపై జరిగిన పోలీస్ కాల్పులు

అనవసరమైనవని శవపంచాయితీ విచారణలో తీర్పు

కలకత్తా, ఆగస్టు 11—

గత ఏప్రిల్ 27 వ తేదీన కలకత్తా బౌబజారు వీధిలో స్త్రీల ఊరేగింపుపై జరిగిన పోలీసు కాల్పులు అనవసరమైనవని నేడు నగరపంచాయితీ అధికారి తీర్పుచెప్పారు.

అప్పుడు ప్రెసిడెన్సీ జైలులో నిరాహారదీక్ష సాగిస్తున్న కమ్యూనిస్టు ఖైదీలపట్ల సానుభూతి ప్రకటిస్తూ కమ్యూనిస్టు ఆధ్వర్యాన గల "మహిళా ఆత్మరక్ష సమితి" వారు ఊరేగింపు జరిపారు. ఈ సందర్భంలో జరిగిన పోలీసు కాల్పుల ఫలితంగాను, ఊరేగింపుపై ఎవరో విసిరిన బాంబుల ఫలితంగాను నలుగురు స్త్రీలతో సహా 7 మంది మరణించారు.

'గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు చర్య తీసుకోవలసిన అవసరం వున్నప్పటికీ తుపాకులు కాల్చవలసిన అవసరం కలిగిందని మేము భావించడం లేదు. ఇద్దరు కానిస్టేబిల్స్ ఈ కాల్పులు జరిపారు. తుపాకులు ఎప్పుడు ఉపయోగించాలనే విషయంపైగల పోలీసు నిబంధనలుగాని వీరికి ఎరిగా తెలియనట్టులేదు. కాల్పుల బాధ్యత వీరిద్దరికి వదలకుండా అధ్యక్షుల పోలీసు అధికారులు స్వయంగా అప్పటికి అవసరమైన ఉత్తరువు జారీచేసివుండవలసినది" అని శవపంచాయితీ తీర్పులో పేర్కొనబడినది.

విద్యాబోధక చిత్రాలు

ప్రత్యేక పరిశీలక సంఘం నియామకం

మద్రాసు, ఆగస్టు 11—

విద్యాప్రబోధక చిత్రాలను నిర్ణయించడానికి ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు కొందరితో ఒక ప్రత్యేక సంఘాన్ని మద్రాసు ప్రభుత్వం నియమించింది. ఈ చిత్రాలు కనీసం 2,000 అడుగులపై వుండాలట.

ఈ సంఘంలో ప్రాథమిక విద్యా డిప్యూటీ డైరెక్టర్, డాక్టర్ యు కృష్ణరావు, శ్రీ మునిరి సుబ్రహ్మణ్యం, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీమతి ఎస్ మంజునాసిణీ, శ్రీ ఎం ఆర్. విఠల్ ప్రొఫెసర్ కె స్వామినాథన్, శ్రీమతి పి ఎస్ కైలాసం, శ్రీమతి ఎ పి కృష్ణరావు, మిస్ ఇ గ్రాందిసిం గారలు సభ్యులు.

డిప్యూటీ డైరెక్టర్ ఈ సంఘానికి కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆహ్వానంమీద ఆఫ్ఘన్ స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొనడానికి ఇండియా విదేశాంగశాఖ ఉపమంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ ఆగస్టు 21 వ తేదీన కాబూలుకు బయలుదేరి వెళతారు.

కాంగ్రెసు వాదుల బ్యాంకి నిల్వలు

వివరాలను అన్వేషించాలని బీహారు కాంగ్రెసు అధ్యక్షుని ప్రతిపాదన

పాట్నా, ఆగస్టు 8—

బీహారు రాష్ట్ర కాంగ్రెసు నాగపూరు సమావేశంలో అంగీకరించబడిన ద్వారక యాత్ర ప్రణాళికను భూమి లేని వారికి తగినంత భూమి లభించే విధంగాను, ఈ మధ్య తమకు కావలసిన దానికంటె అధికంగా భూమిని సంపాదించిన కాంగ్రెసు వాదులు దానిని వదులుకునే విధంగాను సవరించాలని తాను ప్రతిపాదించినట్టు బీహారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ ప్రజాపతి మిశ్రా నేడు పేర్కొన్నారు. కాంగ్రెసు వాదులు తమ బ్యాంకి నిల్వలను ఎరిపైన లెక్కలు చెప్పలేకపోతే అని ఎలా సంపాదించిరీ అన్వేషించడానికికూడా తాను కోరినట్టు వెల్లడించారు.

కాంగ్రెసు కార్యనిర్వాహక పదవులలో వున్నవారు ప్రభుత్వ కంట్రాక్టులు తీసుకోరాదని, పర్మిట్లు పొందడం, కంట్రోలు సరుకుల వ్యాపారం సాగించడం కూడదని రాష్ట్రకాంగ్రెసు ద్వారక యాత్ర ప్రణాళికలో పేర్కొన్నది. వీటి కొరకు ఈ విషయాలనుకూడా ఆ ప్రణాళికలో చేర్చాలని పాట్నా జిల్లా కాంగ్రెసు సభ్యుల సమావేశంలో పై ప్రణాళికను వివరిస్తూ పండిట్ ప్రజాపతి మిశ్రా చెప్పారు.

రాష్ట్ర జిల్లా, ఫిర్కా కాంగ్రెసు సంఘాల కార్యనిర్వాహక సభ్యులు తమ యావత్కాలము కాంగ్రెసు సేవకే వినియోగించే విధంగాకూడా ఈ ప్రణాళికను సవరించడానికి తాను ప్రయత్నించగలనని ఆయన సూచించారు.

కాంగ్రెసువాదులు ఇతర కాంగ్రెసువాదులను బహిరంగంగా విమర్శిస్తే వాటి ఆధారంతో శత్రువులు ప్రజలను తప్పుదారుల పట్టించగలరని, ఏమైనా తప్పులుంటే కాంగ్రెసు సంస్థకే ఫిర్యాదు చెయ్యాలి కాని, బహిరంగంగా వెల్లడించరాదని ఆయన అన్నారు.

డాక్టర్ బి. వి. కేస్కర్

మధ్యప్రాచ్యంలో పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

ఇండియాప్రభుత్వం విదేశాంగ వ్యవహారాల శాఖ డిప్యూటీమంత్రి డాక్టర్ బి వి. కేస్కర్ కాబూల్‌ను సందర్శించిన తరువాత టెహరాన్, కైరో, నైరోబిలనుకూడా సందర్శించగలడని తెలుస్తున్నది.

ఇండియా కార్మిక శాఖామంత్రి జగ్‌జీవన్‌రాం ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో ఆగ్రాలోని రామలీలా మైదానంలో ఉపన్యసిస్తారు.

చెన్నపురి

ఇంతవరకు 'ముస్లిం కాలేజీ' అని వ్యవహరించబడుతున్న మౌంట్‌రోడ్‌లోని గవర్నమెంట్ కాలేజీ పేరును 'గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ' అని మార్చాలని మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది.

* * *

బుధవారం సాయంత్రం గవర్నమెంట్ కాలేజీలో విద్యార్థుల భాషాసమితికి ప్రారంభోత్సవం జరుపుతూ, రాజకీయ రంగంలో విద్యార్థులు ప్రవేశించరాదని, మతంసభ్యులలో ఎంతమాత్రం జోక్యం తగదని కూడా మిస్టర్ మోహన్ హెన్స్‌మన్ (యం. యల్. సి.) హెచ్చరించారు.

• • •

గత రెండురోజులుగా చెన్నపురిలో వర్షాలు కురుస్తూవుండడంచేత పూండీరిజర్వాయర్‌లో నీటిమట్టం ఎనిమిదడుగులవరకు పెరిగిందని గురువారం నాడు ప్రకటించబడింది.

• • •

హార్బర్‌లో వున్న ఒకనౌకనుంచి కూనలలో వాడుకునే పాడిదస్యాలు 15 అపహరించారనే నేరంపై బుధవారంనాడు నార్తుబీచ్ పోలీసు స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఇద్దరిని అరెస్టుచేశారు. సైనిక దళాలకోసం ఈడబ్బాలు చెన్నపురినుంచి ఎగుమతి చేయబడుతున్నవట.

• • •

కంభుదాస్‌వీధిలోని ఒక దుకాణంనుంచి అపహరించబడిన 500 రూపాయలు విలువగల పాత్రలు జార్జిటౌన్ నివాసులైన బాసుదాయర్, కులాన్‌లను లాకాలేజీ పోలీసు స్పెషల్ సబ్-ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేయగా దొరికినట్టు తెలుస్తున్నది.

• • •

మద్రాసు ప్రభుత్వం కౌన్సిల్ ఇంజనీర్ శ్రీ యస్ రాజగోపాలన్‌ను చెన్నపురి కార్పొరేషన్ స్పెషల్ కౌన్సిలర్‌గా ప్రభుత్వం నియమించింది. వీటి నరవణ, మురుగునీటి సౌకర్యాలు మున్నగు విషయాలు చర్చకు వచ్చినప్పుడు ఈయన కౌన్సిలర్‌గా వ్యవహరిస్తారు.

డిటెన్యూల విడుదల

మద్రాసు, ఆగస్టు 8—

ప్రజాశాంతి రక్షణచట్టంక్రింద డిటెయిన్‌చేయబడిన పశ్చిమగోదావరిజిల్లా నివాసి శ్రీ నూదుకుర్తి దుర్గయ్య, కృష్ణాజిల్లావాసి శ్రీదండ్ర పెదవెంకయ్య, విశాఖపట్నంజిల్లా నివాసి శ్రీ కోరాడ సముద్రలగారలను విడుదలచేస్తూ నేడు ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది.

మద్రాసు శాంతిరక్షణ చట్టానికి గవర్నర్-జనరల్ ఆమోదం

మద్రాసు, ఆగస్టు 11—

మద్రాసు శాంతిరక్షణ చట్టం అమలు జరపడంలోగల కొన్ని యిబ్బందులను తొలగిస్తూ ప్రభుత్వం ప్రకటించవలసిన ఆర్డినెన్సుకు గవర్నర్-జనరల్ తమ ఆమోదం తెలియజేశారు.

దిక్కులేని రైలు బిడ్డలు



ఏ దిక్కూ ఎవరి సహాయంలేని బిడ్డలకోసం అనాథ శరణాలయాలున్నాయి. కాని యీ దౌర్భాగ్యపు రైలుబిడ్డకు, అంటే గట్టిగా ప్యాక్ చెయ్యని, లేదా సరిగా లేబిల్ వెయ్యని, లేదా చిన్నగా మార్కు చెయ్యని పార్శెలుకు రైల్వేవారి వస్తుప్రయోగాల (లాస్టు ప్రాపర్టీ) ఆఫీసుకు చేరటంకన్న గతిలేదు. ఇందువల్ల అది చేరవలసినవారికి అనవసరంగా ఎంతో చిక్కు కలుగుతోంది. కాగా ఆనష్టం ఎవరో ఒకరు భరించాలి!

మీరు పంపే ప్యాకేజీ ఇలాంటి దిక్కులేని రైలుబిడ్డగా తయారవాలని మీరు కోరరు కదా! అయితే దాన్ని పంపేముందు అది కట్టుదిట్టంగా ప్యాక్ చేసి ఉందనీ, సరిగా లేబిల్ వేసి ఉందనీ, తప్పులేకుండా మార్కు చేసి ఉందనీ రూఢిచేసుకోండి

మీ సామాన్లకు ప్యాక్ లేబిల్ మార్కు శ్రద్ధ యివ్వండి

భారతప్రభుత్వపు రైల్వేలచే ప్రకటించబడినది.

RIOASP

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express Press, Old Madras Club Compound 'CLUB HOUSE', Mount Road, Madras.

ఆదివారం ☆ ☆ ☆
Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No M. 4475.

సంపుటి 11 సంచిక 32
12 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం 14-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు 80742-3

ప్రపంచ శాంతి ప్రణాళిక

—గాంధీజీ లక్ష్యాల ప్రకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 12—

గాంధీజీ ఆశయానుగుణంగా ప్రపంచ శాంతిని పెంపొందించడానికి వీలైన ఒక ప్రణాళికను ప్రపంచ విజ్ఞానసమితి భారతీయ సహకార సంఘం కార్యవర్గం మొన్నటి సమావేశంలో నియమించిన ఒక ఉపసంఘం తయారుచేయగలదని తెలుస్తున్నది.

డర్బన్ కల్లోలంలో మరణించినవారు

78 మందిలో అయిదుగురు భారతీయులని తేలిందట

డర్బన్, ఆగస్టు 12—

గత జనవరిలో డర్బన్‌లో ఇండియన్, ఆఫ్రికన్ వర్గాలమధ్య కల్లోలం ఫలితంగా మరణించిన 78 మంది నాన్-యూరపియనుల గురించి జరిగిన దర్యాప్తుల నివేదిక నేడు ప్రకటించబడింది. వీరు ఎట్టి పరిస్థితులలో మరణించారో, వీరి మరణానికి కారకులెవరో పావ్యాలు లభించలేదని దీనిలో పేర్కొనబడింది.

పై ప్రకటనను చేసిన డర్బన్ పోలీసు కమాండెంట్, "డర్బన్ కల్లోలంలో స్త్రీలు ఎక్కువ ముఖ్య పాత్ర వహించారు" అని ఉదహరించారు.

మరణించిన వారిలో అయిదుగురు ఆసియావాసులు మిగిలిన వారు ఆఫ్రికన్‌లు 60 మంది శవాలు ఎవరివో తెలపలేదు. వీటిలో రెండు ఆఫ్రికనుల శవాలని.

దొర్లిపోయిన రెండు శవాల విషయంలో తప్ప, గుర్తు తెలియని శవాల పోలీసులు తీసుకున్నారని: లోపల సమయంలో పోలీసులు చాలాసార్లు కాల్పులు చెయ్యవలసి వచ్చిందని కూడా ఇతడు తన నివేదికలో పేర్కొన్నాడు.

పోలీసుల కాల్పుల వల్ల ఎందరు మరణించారో తెలుసుకోవడం సాధ్యపడలేదని, అయితే తుపాకి దెబ్బలకు మరణించిన వారి సంఖ్య 20 అని తేలినట్లు కూడా నివేదికలో ఉదహరించ బడింది.

ఢిల్లీకి వెళ్లనున్న ఆంధ్ర రాయబారవర్గం లక్ష్యాలు

చెన్నపురిలో సగం భాగాన్ని, వెంటనే రాష్ట్ర నిర్మాణాన్ని కోరనున్నామని నాయకుడు శ్రీ ఆచార్య రంగ ప్రకటన

మద్రాసు ఆగస్టు 12—

కేవలమే ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మించాలని మాత్రమేకాక చెన్నపురిపై ఆంధ్రులకుగల హక్కులనుకూడా ఆగస్టు 20 వ తేదీన ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూను కలుసుకున్నపుడు ఆంధ్ర రాయబారవర్గం వివరించగలదని, ఆ రాయబారవర్గానికి నాయకత్వం వహించనున్న ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగగారు నేడు "ఆంధ్రప్రభ" విలేఖరితో అన్నారు.

ఈ రాయబారవర్గాన్ని ఇటీవల విజయవాడలో జరిగిన నిఖిలాంధ్రకాంగ్రెసు మహాసభ నియమించిన సంగతి ఆంధ్రప్రభ పాఠకులకు విదితమే.

ప్రధాని పండిట్ నెహ్రూను మాత్రమేగాక, ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని కూడా ఈ రాయబారవర్గం కలుసుకోగలదని అన్నారు.

రిపబ్లిక్ ఇండియా రాజ్యాంగం షెడ్యూల్‌లో ఆంధ్రరాష్ట్రాన్ని చేర్చాలని రాయబారవర్గం కోరగలదని విలేఖరితో ఆచార్య రంగాగారు ఈ క్రింది విధంగా అన్నారు:

"తక్షణమే ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించకపోతే, ఆంధ్ర ప్రజానీకంలో అసంతృప్తి ప్రబలి కాంగ్రెసు ప్రతిష్ఠ దెబ్బతినగలదు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించగానే తమకు ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రసాదించగలరని పెద్దనాయకులపై ఎంతో కాలంగా ఆంధ్రప్రజలు ఆశ పెట్టుకొని వుండడమే దీనికి కారణం. 1947 నవంబర్‌లో పార్లమెంటులో ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యను గురించి నేను అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రధాని పండిట్ నెహ్రూ చేసిన వాగ్దానంవల్ల ఈ విశ్వాసం మరింత బలపడింది.

"పెద్ద నాయకులపై ఇంతగా ఆశ పెట్టుకున్న వారికి పూర్తిగా విశ్వాసం సడలిపోయే అంతగా అఖిలభారత వర్కింగ్ కమిటీ నివేదిక పట్ల నిరుత్సాహం కలిగింది.

"అందుచేత, నూతన రాజ్యాంగం అమోదించబడేటప్పుడే ఆంధ్రరాష్ట్ర నిర్మాణసమస్యను అగ్రస్థానమివ్వవలసిందిగా ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులను ఢిల్లీ వెళ్లనున్న రాయబారవర్గం కోరగలదు."

ఆచార్య యన్. జి. రంగగారు నేటి సాయంత్రము ఇక్కడనుండి బయలుదేరి విజయవాడ వెళ్ళారు.

సమైక్య కర్నాటకరాష్ట్రం

యువజన రాయబారం

బెంగుళూరు, ఆగస్టు 12—

ఇటీవల జరిగిన కర్నాటక యువజన మహాసభ తీర్మానం ప్రకారం మైసూరు సంస్థానంతోసహా సమైక్య కర్నాటక రాష్ట్ర నిర్మాణావశ్యకతను గురించి మైసూరు రాజ్యాంగ నిర్ణాయకసభ సభ్యులకు వివరించేందుకై దేవనగరి నుండి నేడు ఒక యువజన రాయబారవర్గం మైసూరు వెళ్లింది.

ఆగస్టు 15 వ తేదీన భాషారాష్ట్ర దినోత్సవం

కర్నాటక కార్మిక నాయకుని ఉద్బోధ

బొంబాయి ఆగస్టు 12—

ఆగస్టు 15 వ తేదీన దేశం యావత్తులో భాషా (రాష్ట్రాల) దినోత్సవాన్ని జరుపవలసిందిగా ఏఐసిసి కర్నాటక కార్మిక నాయకుడు మిస్టర్ యస్. హెచ్. హి..ర్ నేడు ప్రకటన చేశారు.

భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణం జరగనిదే స్వాతంత్ర్యం సిద్ధించినట్లు కాదని వివరిస్తూ, నూతనరాజ్యాంగంలో భాషారాష్ట్రాల నిర్మాణానికి అవకాశం కల్పించకపోతే, దానిని ప్రజానీకం అమోదించదని కాంగ్రెసు నాయకులకు స్పష్టంగా తెలియపరచవలసిన అవసరం ముఖ్యంగా యువజనులపై ఉందనికూడా ఆయన పేర్కొన్నారు.

బర్మా ప్రభుత్వదళాలకు మరికొన్ని విజయాలు

రంగూన్, ఆగస్టు 12—

బర్మాలో సైనిక కేంద్ర స్థానం మైక్టిలా సమీపంలోని విప్లవకారుల కేంద్ర స్థానాన్ని ఆక్రమించి, తిరుగుబాటు కరెన్ సైనికులను తరిమినట్లు బర్మా సైనిక అధికారులు రేడియో ప్రకటన చేసింది.

మైయిక్ జిల్లాలోని మెర్గ్విలో జరిగిన పోరాటంలో 20 మంది విప్లవకారులు మరణించారు. ఎందరికో గాయాలు తగిలాయి.

రంగూన్ ఉత్తరాన బర్మా రైల్వే లైనుపై కరెన్ విప్లవకారులు విశేషంగా నష్టాలు కలుగజేస్తున్నారు.

మాంగ్ అమెరికా ప్రయాణం

లండన్, ఆగస్టు 12—

లండన్‌లోని ఆగ్నేయ ఆసియా రాజ్యాల రాయబారులను, ప్రముఖులను ఇక్కడ కలిసిన బర్మా మంత్రి ఊ మాంగ్ నేడు అమెరికా బయలుదేరారు. రంగూన్ ప్రభుత్వం బర్మా రాయబారిగా ఇవ్వబడిన విందులో కూడా పాల్గొన్నారు.

నేను అమెరికాకు బయలుదేరడానికి ముందు ఇక్కడి కార్యక్రమం ఇదే ముగింపు.

స్వతంత్ర భారతావనికి దీపావళి శుభాకాంక్ష

మహాత్మా జిల్లెండ్ ప్రధాని, ప్రస్తుతం ప్రతిపక్ష నాయకుడు జాన్ దీపావళి క్రింది విధంగా సందేశం పంపారు —

"భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో భారతీయులతోపాటు నేను కూడా సంతోషిస్తున్నాను. ఎప్పటిలాగే ఇప్పుడు కూడా వారి శ్రేయస్సునే నేను కాంక్షిస్తున్నాను. భారతీయులు వారి ఆదర్శాలను సాధించి, శాంతియుత సహకారంతో పురోగమిస్తారని ఆశిస్తున్నాను."

ఇండియా జాతీయాదాయం

నిర్ణయానికి ప్రభుత్వ సన్నాహాలు

(మన విలేఖరి) న్యూఢిల్లీ, ఆగస్టు 12—

ఇండియా జాతీయ ఆదాయం పరిశీలనకు ఇండియా ప్రభుత్వం ప్రొఫెసర్ మహలనోబిస్ అధ్యక్షతను నియమించిన విచారణ సంఘం ప్రాథమిక సమావేశం రేపు న్యూఢిల్లీలో జరుగుతుంది.

జాతీయాదాయాన్ని గురించి, అందుకు సంబంధించిన అంచనాలను గురించి ఈ కమిటీ తన నివేదికను అందజేయగలదు. ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖ మంత్రివర్గంలో డాక్టర్ బి. వి. దేశాయి అధ్యక్షతను జాతీయ ఆదాయాన్ని గురించిన అంచనాలను అధికారికంగా తయారుచేయడానికి నియమించబడ్డ జాతీయ ఆదాయ విభాగ యూనిట్ సంఘానికి ఈ కమిటీ మార్గదర్శిగా వ్యవహరించగలదు.

జాతీయ ఆదాయ విభాగానికి సంబంధించి, ఉత్పత్తి, ఖర్చు అన్న మూడు దృక్పథాలనుండి జాతీయ ఆదాయం అంచనాలను తయారు చేయడానికి కృషిచేస్తుంది.

మొదట 1938-39 సంవత్సరానికి, ఆ తరువాత 1948-49 కి మొదలు మూడు సంవత్సరాలకు ఈ అంచనాలు తయారుచేయబడుతాయి. అందు యుద్ధానికి పూర్వపు సంవత్సరంలో పరిస్థితులు ఎలా వుండేవో, యుద్ధానంతరం ఇప్పుడు ఎలా వున్నవో పోల్చుచూడడానికి ఇందువల్ల అవకాశం కలుగుతున్నది. ఈ సంవత్సరంలో మొదటి అంచనాలను ఈ సంఘం 18 మాసాలలో తయారుచేయగలదని తెలుస్తున్నది.

ఆ తరువాత ఏటేటా జాతీయ ఆదాయ వివరాలను గురించిన నివేదికలు ప్రకటించబడగలవు.

ఇప్పుడు యూరోపు రాజ్యాలలోను అమెరికాలో మాదిరిగా జాతీయ ఆదాయాన్ని నిర్ణయించడానికి సరైన ఏర్పాటు జరుగుతున్నది అని మాలాంటి ఇక్కడ మాటా మూర్తిమంచి

ఇండియాలో ఇప్పుడు ఈ కృషిని చేయడానికి అమెరికన్ జాతీయ ఆదాయాన్ని, వ్యయాన్ని అధికారపూర్వకంగా నిర్ణయించవలసిన అంచనాలు లేని లోటు అందరికీ బాగా తెలిసినదే.

ఇండియా ప్రభుత్వానికి ఆర్థిక విషయాల సలహాదారు శ్రీ కె. ఆర్. రావుగారు ఇండియాలో ప్రఖ్యాత ఆర్థికవేత్తల తోడ్పాటుతో ఈ విచారణ పాల్గొనగలరని తెలుస్తున్నది.

బ్రిటన్‌లో జాతీయ ఆదాయాన్ని గురించి ప్రముఖ ప్రకటనలు తయారుచేస్తూవుండే మిస్టర్ జె. ఆర్. యస్. స్టోన్, అమెరికాలో ఆర్థికవేత్తలతో కలసి జరిపే నేషనల్ బ్యూరో సభ్యుడు మైమన్ కుజ్‌నెట్స్, మిత్రరాజ్యాలనుండి జాతీయ ఆదాయాలకు అధిపతి డాక్టర్ జె ఆర్. డి. డెర్క్‌సన్ ఈ సంఘం విదేశనిపుణులు ఈ విచారణలో పాల్గొనగలరని, వీరు వచ్చే డిసెంబర్ నాటికి ఇక్కడికి రాగలరని తెలుస్తున్నది.

బొలివియాలో ఆదివాసుల విప్లవం

క్రూజ్ (అమెరికా), ఆగస్టు 12—

బొలివియా, గనులప్రాంతంలో ఆదివాసుల తిరుగుబాటు చేసారని, కిరుగుబాటును పోలీసులు అణచివేశారని అక్కడ వార్తలు వచ్చాయి. నేటి వార్త ఇప్పటి పరిస్థితి కార్యాలయం ప్రకటించింది.

న్యూఢిల్లీ ఆగస్టు 12—

ఇండియా ఉద్యమం ఎక్కువ కోసం సమ్మె చేసిన 11 రోజుల యజ్ఞం ప్రారంభించబడింది.

పరమాణుశక్తి వినియోగం

పరిశ్రమలకు వినియోగించగల కొన్ని వివరాలను త్వరలో బహిరంగపరచడానికి నిర్ణయం

వాషింగ్టన్, ఆగస్టు 12—

అమెరికన్ పరిశ్రమలలో వినియోగించబడే నిమిత్తం కోట్లాది డాలర్లవిలువగల సాంకేతిక శాస్త్రసంబంధమైన కొన్ని వివరాలను విడుదలచేసే వుద్దేశంతో ఒక "మధ్య కార్యక్రమాన్ని" విన్న పరమాణుశక్తి కమిషన్ ప్రకటించింది.

"పరమాణుశక్తిని ఉత్పత్తిచేసినంత మాత్రం చేత అందుకొరకు పెట్టిన పెట్టుబడిపై తగినంత ప్రతిఫలం రాకపోవచ్చు. అయినప్పటికీ, పరమాణుశక్తి వినియోగంద్వారా నిర్మించబడే ప్రాజెక్టులు, దాని ఉత్పత్తి సందర్భంలో లభించగల ఉపవస్తువులు ఆవేశంగా వుండగలవు. కనుక, వాటిద్వారా పెట్టుబడి సొమ్ము 350 కోట్ల డాలర్లు కంటెకూడా అధికంగానే లాభాలు రాగలవ"ని కమిషనర్ సమ్నర్ టి. పైక్ అంచనావేసి చెప్పారు.

యుద్ధకాలంపు ఒత్తిడివల్ల, అపార ధనవ్యయానికి సంశయం అనువర్తింపైనా వెనకాడకుండా యుటమికాంబు నిర్మాణం సందర్భంలో పరమాణుశక్తి ఉత్పత్తికై కనిపెట్టబడిన అంత్యాధి విధానాల ప్రయోగాలకు, యంత్రాలకు సంబంధించిన అతి రహస్య వివరాలు వెల్లడిచేయబడినప్పుడే దాని పెట్టుబడికి తగిన లాభాలు రావడానికి సాధ్యపడుతుంది.

అత్యంత రహస్యంగా వుంచబడుతున్న పరమాణుశక్తి ఉత్పత్తి విధానాలను తెలుసుకొని తమ పరిశ్రమలలో వినియోగించాలని ఇంతకాలంనుండి పారిశ్రామికవేత్తలు ఆతురతతో ఎదురుచూస్తున్నారు కనుక, రహస్య విధానాలలో వేటిని ఎరివ్యక్తం చేసినా పరిశ్రమలకు నిర్ణయించడానికి బహిరంగ పరచవచ్చునేసే విషయాన్ని పరిశీలించడానికే గుప్తవారంవారు ప్రకటించబడిన కార్యక్రమం ఉద్దేశించబడింది.

పరమాణుశక్తి ఉత్పత్తి ప్రాజెక్టు ప్రారంభించబడడానికి పూర్వం ఎరుగని, ఎన్నడూ కనివిని మెరుగని రకాల పంపులు, ఎట్టి పోర పోర్రెటులు రావడానికి, పాడైపోవడానికిగాని వీలులేని వాల్వులు, అత్యంత ఎక్కువమునైన శీతలీకరణ విధానాలు, మురిలోహాలను శుద్ధపరిచే విధానాలు, ఇంతవరకు ప్రయివేటు లోహపరిశ్రమలకు తెలియని అనేక అద్భుత మూతన శుద్ధ పద్ధతులు ఈ వివరాలలో ముఖ్యమైనవి.

పరమాణుశక్తి కమిషన్ ప్రకటనలో ఇంకా యిలా వున్నది:

"పైన పేర్కొనబడిన విధానాలను ఏర్పరించి వాటిని పరమాణుశక్తి ఉత్పత్తి వినియోగ ప్రత్యేక విధానాల రహస్యాలు బయటపడకుండా వుండే పద్ధతిని, బహిర్గతం చేయడానికి గల అవకాశాలు ఈ "మధ్య కార్యక్రమం"లో ఎరిరించబడగలవు."

వస్తువులను రవాణాచేసే 180 లారీల కార్మికులు తమ లారీలపై అదనంగా ఎక్కువ విధింపుకు నిరసనగా కరాచీలో గురువారంనాడు రైళ్ల సమ్మె ప్రారంభించారు.

(7 వ కాలం తరువాయి)

చేసిన మాటకిలే కారణమైతే, ప్రధాని నెహ్రూ సహచర్య భాగ్యానికి నేను గర్వపడుతున్నాను.

ఒడంబడికలో సైనిక ప్రాధాన్యం

"పసిఫిక్ ఒడంబడిక సైనికం గాకపోయిన వక్షంలో ప్రయోజనం వుండదంటూ దక్షిణ కొరియా అధ్యక్షుడు ప్రెసిడెంట్ సింగ్మన్ రీ అభిప్రాయాలను మేము సరిగా గ్రహించి వుండకపోవచ్చు.

"పసిఫిక్ యూనియన్ నిర్మాణంలో సైనిక సహాయానికి తావులేక పోతేను. ఈ విషయాలన్నీ ఆగ్నేయ ఆసియారాజ్యాల సమావేశమైనప్పుడు చర్చించుకోవలసి వస్తుంది.

"నేషనలిస్టు చైనాకు సహాయంచేసే సమస్య కూడా ఈ చర్చలో చర్చకు రావచ్చు."

ప్రెసిడెంట్ ట్రూమన్‌తో మీరు జరిపిన చర్చల ఫలితంగా ప్రస్తుతంగా 'మీ మాటలు రత్నాలంతో పంపకోను' అని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నమాటను పేర్కొన్నారు.

"నేను దేనికీ ఇక్కడ వ్యాపకంలో లేదని వెళ్ళగోవడంకదు' అని కూడా ఆయన అన్నారు.

మెకార్థర్ సేనానితో సంప్రదింపులు

వాషింగ్టన్, ఆగస్టు 12—

మార్షల్ చర్చల ఫలితంగా ఫలితం గురించి, ప్రత్యేకంగా తిరిగి సెనేట్ కాంగ్రెసుకు నివేదించడంలో తన మెకార్థర్ సేనాని జపానుతో తరిగి పరిశీలించి సెనెట్ వివేక వ్యవహారాల సంఘం నేడు నిర్ణయించింది.

ఈ నిర్ణయానికి ఆగస్టు 13 న ఉదయం 12 గంటలకు ముగిసింది.

ఫారిన్ సెక్రెటరీ జనరల్ అంగీకరించారు. మెకార్థర్ సేనానితో సంప్రదింపులు పూర్తయిన తరువాత వెళ్లాలని తెలియజేసిన విషయాలన్నీ పరిశీలిస్తూ పోతున్నారు.

పసిఫిక్ దేశాల యూనియన్

నిర్మాణావకాశాలపై చర్చకు త్వరలోనే ఆగ్నేయ ఆసియా రాజ్యాల సభ జరగగలదని ఫిలిప్పీన్సు అధ్యక్షుడు క్విరినో ప్రకటన

న్యూయార్క్, ఆగస్టు 12—

ఇటీవల చాను, జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ యోచించిన విధంగా పసిఫిక్ యూనియన్‌ను నిర్మించడంలో గల సాధ్యాసాధ్యాలను గురించి చర్చించడం కోసం ఆగ్నేయ ఆసియా రాజ్యాల సమావేశం ఏర్పాటు చెయ్యబడుతున్నదని ఫిలిప్పీన్సు అధ్యక్షుడు క్విరినో నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నట్లు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా న్యూయార్క్ విలేఖరి తెలుపుతున్నాడు.

శాన్‌ఫ్రాన్సిస్కో మీదుగా మనీలాకు రేపు తిరిగి వెళ్ళిపోతున్న ప్రెసిడెంట్ క్విరినో ఈ సందర్భంలో ఇలా అన్నారు:

"పసిఫిక్ యూనియన్‌ను వాస్తవం చేయడం కోసమే నేనిక్కడకు రాలేదు. అమెరికాతో ఏనాటినుండో నైతిక, ఆధ్యాత్మిక స్నేహపూర్వక సంబంధాలుగల ఫిలిప్పీన్సుకు అమెరికావల్లగల మహత్వాన్ని తెలుపడానికే వచ్చాను పసిఫిక్ యూనియన్ విషయమై అమెరికాతో చర్చించడం అనుచితం.

"పసిఫిక్ సమావేశం విషయమై ఆగ్నేయ రాజ్యాల సైనికులను తెలుసుకోవడానికి మిత్రరాజ్య సమితిలోని ఫిలిప్పీన్సు ప్రతినిధి జనరల్ కార్లోస్ రొములో యత్నిస్తున్నారు

"ఈ సమావేశంలో పాల్గొనవలసినదిగా ఇండియా, పాకిస్తాన్, బర్మాలు ఆహ్వానించబడ గలవు. దీనిలో పాల్గొనేదీ లేనిదీ ఆ రాజ్యాలే నిర్ణయించుకోగలవు.

పసిఫిక్ రాజ్యాల యూనియన్‌కే నాయకత్వం ఒడంబడికకోలంకాదు. ఒడంబడిక ప్రసక్తి రానేరదు.

యూనియన్ ప్రధానలక్ష్యం పసిఫిక్ ప్రాంతాలలోని ప్రజలమధ్య రాజకీయ ఆర్థిక, సాంస్కృతిక సంబంధ బాంధవ్యాలను నెలకొల్పి పారిశ్రామిక ప్రమాణాన్ని పెంపొందించడం.

ఈ సందర్భంలో ఏవరు ఎట్టిభేదం పొందరాదు.

ఈ ప్రకటన సందర్భంలో రెండు సంఘటనలు గుర్తుంచుకోవలసినవి. ఒకటి పసిఫిక్‌రాజ్యాల ఐక్యతా మార్షల్ ప్రణాళికను అనుసరించవలెనని కాంగ్రెస్‌లో తీర్మానించినవారు వీర్యాన్ని ప్రతిపాదించడం. రెండవది ఇంతవరకు పసిఫిక్ యూనియన్‌వల్ల నిర్లక్ష్యంగా వుంటున్న ఆస్ట్రేలియా సుముఖత్వాన్ని వెలిబుచ్చడం.

పండిట్ నెహ్రూకు జోహార్లు

"పసిఫిక్ ప్రాంతాలకు మార్షల్ ప్రణాళిక వర్తించాలనే తీర్మానాన్ని కాంగ్రెస్ ప్రతిపాదించడానికి ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, నేను

(మిగరా 5 వ కాలంలో)

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారిసన్సు
రాజమండ్రి (M.S.M.RY)
మా 250 రకముల శాస్త్రీయౌషధములను
మా అనుభూతమందులను మా గ్రంథములను మా వద్దను
మా ఏజంటులందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగనుండును
మాకు ఆంధ్రదేశమందు సుమారు 100 ఏజన్సీలు కలవు

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చిలకలూరు
(పోస్టు ... పశ్చిమగోదావరి జిల్లా)
ప్రశస్తమైన అయుర్వేదౌషధములు లభించును.
ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు కలవు



4 మొదలు 20 హె. పి. హారిజాంటల్, కోల్డుస్టార్టు, ఫోర్‌స్ట్రోక్, సింగిల్ సిలిండర్, స్లో స్పీడ్.
తయారు చేయునది
యోకహామా షిప్‌యార్డ్ అండ్ ఇంజన్ వర్క్సు
అండ్
మిట్సుబిషి హెవీ - ఇండస్ట్రీస్ లిమిటెడ్., జపాన్.
ఇండియాకు ఏకైక ఏజెంట్లు
HONESTY TRADING CORPORATION
Beaumon Chambers, Medows St., Fort, BOMBAY

స్వతంత్ర బ్లాక్‌మేకింగ్ కంపెనీ.
(స్వతంత్ర హైస్ హెడ్ ఆఫీసు ప్రక్కన)
20/130 ఏలూరురోడ్, గాంధీనగర్ (పి. ఓ.), విజయవాడ.
ఆధునిక పద్ధతులతో బ్లాకులు, డిజైన్లు, లైన్ బ్లాకులు, హాఫ్‌టోన్ బ్లాకులు, కలరు బ్లాక్కులు తయారుచేసి యివ్వగలము.
మా ప్రత్యేకత అతి తక్కువ కాలములో ఆర్డరులను పూర్తిచేయుట

గాంధిజీ విగ్రహం రు 79/-లకు

బెజవాడ గాంధీ సిమెంటు కర్మాగారంలో ప్రారంభం 15-8-49 వరకు, త్వరపడి ఆర్డరు యిచ్చిన వారికి లభించును. ఇంకా అనేక దేశనాయకుల, దేవతావిగ్రహాలు, స్తంభాలు, దిమ్మెలు మొ॥ అనేక సిమెంటు కాంక్రీటు ఎనుదు వేలంబులు గొప్పపనితనముతో సరసమైన ధరలకు ఆంధ్రులకు అందుబాటులో వున్నవి. ఇప్పటికి 20 సం॥ ములనుండి ఆంధ్ర, తమిళ, ఒరిస్సా రాష్ట్రములలోను, నైజాము మొదలగు సంస్థానములలోను అలంకరింపబడివున్నవి. రాజమండ్రి, జగ్గయ్యపేట, గుడివాడ, నరసరావుపేట మొ॥ ప్రాంతీయలో కూడ తెలుసుకోగలరు.

ప్రొ. జి సి కొండలరావు.

కావలెను

యస్ వి వి. హైస్కూలు, తాడికొండ పోస్టు, గుంటూరుజిల్లా 1. సెకండరీ యిడి, లేక బి.ఏ. హిస్టరీ యిడి లేక బి.ఏ. 2 హిందీ ప్రచారక్, 3. తెలుగు పండిట్. జిల్లాబోర్డు స్కేళ్ళు. 20 వ తేదీలోపల అప్లికేషన్లతో సెక్రటరీని చూడవలెను. విద్వాన్. గోగినేని కనకయ్యచౌదరి, సెక్రటరీ.

కావలెను

పిక్చర్ కంపెని పిక్చర్ షేరులను అమ్ముటకు నెల 150—200 జీతం. కమీషన్. లాభసాటి సర్దుబాటు ఏజెంట్లు కావలెను.

EXCHANGE TALKIES, Jogeshwari; BOMBAY.

ప్రాణ సంజీవిని ....

అన్ని రకములకు అద్భుతమైన మందు

ఈ రోజులలో చాలా మంది స్త్రీలు యీ జబ్బుచే బాధపడుతున్నారు. ఇందుకు తగిన చికిత్స— 21 రోజులు మాత్రమే పరీక్షించి చూడండి. వెంటనే ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి.

Manager Shri Mahatma YOGESHWAR NATH BABA P O CHITRAKOT (Banda)

నోటీసు

అందరకు తెలియజేయడమేమనగా విశాఖపట్నం కా॥ విన్నకోట రామమూర్తి శ్వేగిరి కొమారుడు యీ నాగరాజుగుప్త, 24 సం॥ల వయస్సుగల అతను సుమారు 1 సం॥ నుండి మతిస్థిమితములేక దేశదిమ్మరిగా తిరుగుచు, ధన వ్యయము చేయుచున్నాడు. తన తండ్రి గా॥ ఆస్తి ఎట్టుకువెళ్ళి జులాయి ఖర్చులు చేయుచున్నందున అందరకూ యిందుమూలంగా తెలియజేయడమేమనగా, ఎవరు నాగరాజు వ్రతకు మతిస్థిమితము లేనందున ఎవ్వరున్నూ అతనికి యెట్టి అప్పు ఉన్నూ యివ్వకూడదనిన్నీ, అట్లు ఇచ్చేఅప్పులు నాక్లయింటు అయిన విన్నకోట రామమూర్తిగార్ని గాని, వారి యితర కుటుంబసభ్యులనుగాని, ఆస్తులనుగాని బాధ్యులు చేయవలదనిన్నీ, కాబట్టి యెట్టి అప్పులను యివ్వవద్దనిన్నీ తెలియపర్చడమయినది.

విశాఖపట్నం, 30-7-49. వి. జగన్నాథం, వకీలు.

శబ్దార్థదీపిక రూ 4/-

(15,000 పదములు గల 660 పుటల తెలుగు పాకెట్ డిక్షనరీ)

ఎం. వెంకటాద్రి అండ్ సన్సు, రాజమండ్రి.

వెంటనే డెలివరీ ఇచ్చుటకు సిద్ధముగా నున్నవి

కూవరీ ఇంజన్లు 8/9. 10/11. 13/14 హెచ్ పి. 25/27. 28/31 హెచ్. పి. 10 హెచ్ పి ట్రాన్స్‌ఫర్. 18, 20 హెచ్ పి ట్రాన్స్‌ఫర్ ఇంజనులు గన్ను ఆఖరులో డెలివరికి ఇవ్వబడును.

వివరములకు:

సూర్యా ట్రేడింగ్ కంపెనీ

20, లింగిచెట్టి వీధి, మద్రాసు 1.

ఏజంట్లు కావలెను

మా 'లక్కీ ప్రైజ్ టిక్కెట్లు" అమ్ముటకు అన్నిచోట్ల ఏజంట్లు కావలెను. టిక్కెట్లు 1 కి 0 8-0 మాత్రం అన్ని ప్రైజులు సొమ్ముగా యివ్వబడును. మొత్తం ప్రైజులు 101. ఇది మా రెండవ లక్కీ ప్రైజ్ టిక్కెట్లు అమ్మువారికి మంచి కమీషన్, బోనస్ ఇవ్వబడును. వివరములకు వ్రాయండి

SAI BABA CONCERNS, Lucky Prize, Pudukkottai (S I)

మారుపడినది

7 సం॥ వయస్సు, నలుపు, బొద్దుగావున్న మాణిక్యమ్మ అను పిల్ల.

అడ్రసు:—ఆకుల సత్యనారాయణ, అనందతీర్థ అగ్రహారం. గుంటూరు.

మదరాసు కార్పొరేషన్
నోటీసు

80 స్త్రీల గొట్టం బోర్డు ఎర్పాటు చేయుటకుగాను టెండర్లు కార్పొరేషన్ కమీషనరు 29-8-1949 తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు తీసికొందురు

టెండరు ఫారము, నోటీసు, యితర వివరములు సెట్టు 1 కి రూ. 3/- చెల్లించి, ఎలక్ట్రికల్ ఇంజనీరువద్ద పొందవచ్చును. నిర్ణయించిన ఫారములో పంపిన టెండర్లు, అందులోని షరతుల ప్రకారము పంపుకొనబడినచో గమనించబడును.

రిప్పన్‌బిల్డింగ్స్ మద్రాసు.11-8-49 సి. నరసింహం, కమీషనరు.

ఆంధ్రప్రభ

1949 ఆగస్టు 14, ఆదివారం

ఆగస్టు 15

రేపు ఆగస్టు 15 వ తేదీ. రేపే భారత స్వాతంత్ర్యోత్సవం.

రేపటికి మనం పారతంత్ర్యంనుంచి విముక్తి పొంది రెండేళ్ళు. రేపటికి మనం స్వాతంత్ర్యావాప్తి నొంది రెండేళ్ళు

ఈ రెండేళ్ళలో ఆశాసంపూర్తి కంటె ఆశాభంగమే హెచ్చు. విజయాలకంటె విఘాతాలే హెచ్చు. కష్టవిషాదాలకంటె సౌఖ్యానందాలే లొచ్చు.

రెండేళ్ళనాటికంటె కూటికి సకసక తగ్గలేదు; గుడ్డకు గిజగిజ తగ్గలేదు, కొంపకు కటకట తగ్గలేదు. అప్పటివలె ఇప్పుడు కూడా గీసిగీసి సంసారాలే; అప్పటివలె ఇప్పుడు కూడా వెలితి వెలితి బ్రతుకులే.

కాగా, అప్పటికంటె ఇప్పుడు అవినీతి హెచ్చింది; అసంతృప్తి పెరిగింది, అశాంతి ప్రబలింది.

అయితే, ఈ రెండేళ్ళలో మనం సాధించగలిగిందే లేదా? లేకేమి? మత విద్వేషాల, మత కల్లోలాల ప్రమాదాన్ని బాపుకోగలిగాము. సంస్థానాల రూపంలో బ్రిటిష్‌వారు దేశమాత శరీరంపై మిగిల్చిపోయిన వందలాది వ్రణాలను మాన్పుకోగలిగాము. ఆర్. యస్. యస్. సత్యాగ్రహరూపంలో విప్పుకున్న పడగను అణచివేయగలిగాము కమ్యూనిస్టులు తలపెట్టిన జాతీయ జీవన విధ్వంసక చర్యలను భగ్నపరచగలిగాము. మొత్తంపై మన నూతనరాజ్యానికీ, మన శైశవ ప్రభుత్వానికీ సుస్థిరతను సాధించగలిగాము.

ఇవి సామాన్య విషయాలనడానికి వీలులేదు. అయినా, 1947 ఆగస్టు 15 వ తేదీని ప్రజ కంటిలోని వెలుగు ఈనాడు కానరాదు; ఆనాడు ప్రజ గొంతులోని కంచుమ్రోత ఈనాడు వినరాదు; ఆనాడు ప్రజ అడుగులోని ఊపు ఈనాడు తగ్గిపోయింది.

దీనికి కారణం ఒక్కటే అది.— మానవస్వభావంలో విశ్వాసం సర్వత్రా తగ్గిపోవడం.

★

మానవస్వభావంపై విశ్వాసం తగ్గడమే గాంధీజీ జీవితంలోని అంతిమభాగాన్ని విషణ్ణం చేసింది; అదే ఆయనకు జీవితంపై విరక్తి పుట్టించింది; అదే ఆయనచే మృత్యువును ఆహ్వానింపచేసింది.

గాంధీజీ మనలను వీడిన నాటి కంటె కూడా మానవస్వభావంపై విశ్వాసానికి నేడు తక్కువ అవకాశాలున్నాయి.

ఎవనిబాగు వానిది; ఎవని మేలు వానిది. ఎవని బాగు వాడు చూచుకొనడంలో అంత తప్పులేదు; ఎవని మేలు వాడు కోరడం పెద్ద దోషం కాదు కాని, ఆ బాగు పరులకు ఓగు ద్వారా కారాదు గదా? ఆ మేలు ఇతరులకు చెరుపుద్వారా కారాదు గదా? నేడు జరుగుతున్న దింతే.

మానవ స్వభావం అంతస్తు మూకుమ్మడిపై ఏనాడు అంత పెద్దది కాదు. మన ఉద్యోగస్థులు చాలా రోజులుగా లంచాలు తింటున్నవారే; మన కేపిటలిస్టులు చిరకాలంగా రక్తాన్ని పిండుతున్నవారే. అందువల్ల ఇట్టివారి చర్యలు ఈనాడు ఆశ్చర్యకరం కావు; విషాదజనకం కానక్కరలేదు. కాని, ఎవరి స్వభావం స్వార్థరాహిత్య ప్రపూరితమని భావించబడిందో ఆ కాంగ్రెసు వాదులలోనే పెక్కు మంది స్వార్థాన్ని తప్ప అన్యాన్ని తమ జన్మకే యెరగనట్టు వర్తిస్తున్నారు.

నేటి దేశ పరిస్థితిలో అత్యంత శోచనీయ పరిణామ మిదే.

★

కాంగ్రెస్ వాదులలో పెక్కుమంది ప్రస్తుత ప్రవర్తన ఎంత సంతాపకరమైన దైనప్పటికీ అది అనూహ్యమైనట్టిదిమాత్రం కాదు.

వీరిలో నూటికి తొంభై మంది మధ్యమ తరగతికి చెందినవారే వీరికి ఆస్తిపాస్తులు తక్కువ. ఏదో ఉద్యోగమో, సద్యోగమో చేసుకొనకపోతే గుట్టుగా సంసారం జరగనివారే.

గాంధీజీ నాయకత్వ సమ్మోహన శక్తి వీరికి దుర్జయనీయమైపోయింది. అందువల్ల ఉద్యోగాలకో, సద్యోగాలకో చదువుకుంటున్నవారు ఆ చదువును చాలించారు, ఉద్యోగాలనో, సద్యోగాలనో చేసుకొంటున్నవారు వాటికి నీళ్ళు వదులుకున్నారు. చేజేతుల దారిద్ర్యాన్ని వరించారు; స్వయంగా కష్టాలను ఆహ్వానించారు.

ఈ చర్య ఫలితంగా వీరిలో పెక్కుమంది తమ తల్లిదండ్రుల దృష్టిలో కడుపున చెడబుట్టినవారైనారు; తమ అన్నతమ్ముల దృష్టిలో కొరగాని వారైనారు; తమ భార్యాబిడ్డల దృష్టిలో కష్టాలను కొనితెచ్చే వారైనారు; ఇతర బంధుమిత్రుల దృష్టిలో అప్రయోజకులైనారు.

వీరిలో కొందరికి ఊరేగింపులు జరిగివుండవచ్చు. కాని, పురుషలక్షణమైన ఉద్యోగాన్నిచేసి, గుట్టుగాను, గౌరవంగాను బ్రతకడమే జీవిత పరమార్థమని భావించే తల్లిదండ్రుల దృష్టిలో ఎన్ని ఊరేగింపులైనా ఒక ఉద్యోగంపాటి కాగలవా? వీరిలో కొందరికి మెడలో పూలమాలలు పడివుండవచ్చు. కాని, ఇరుగు పొరుగు అమ్మలక్కలందరు మెడతిరగనన్ని నగలతో కులుకుతుండగా ఆ నట్టి భాగ్యానికి నోచుకోలేదని ప్రతి నిత్యం వగచే భార్య దృష్టిలో ఎన్ని పూలమాలలైనా ఒక నగపాటి కాగలవా?

పైగా, దేశసేవాయత్తులైన కాంగ్రెసువాదులు ఎన్నోకష్టాల కోర్వవలసి వచ్చింది, అనేక త్యాగాలకు సన్నద్ధపడవలసి వచ్చింది. ఒకయేడా? రెండేళ్లా? ఏళ్ల తరబడిగా, పూళ్ల తరబడిగా ఇవి వారికి తప్పలేదు. ఈ మధ్యకాలంలో తమకు కొద్దిపాటి ఆస్తులేమైనావుంటే, అవి కరిగిపోయాయి. సంసారం వెళ్ళమారడం కష్టమైపోయింది. ఆడపిల్లలు ఎదిగివస్తే, కట్నాలు, కన్యాశుల్కాలిచ్చేతాహతులేనందున మంచి సంబంధాలు తేలికగా దొరకలేదు తమతోటి విద్యార్థులు పెద్దపెద్ద ఉద్యోగస్థులైపోయారు. తమతోటి ప్లీడర్లు, డాక్టర్లు మొదలైనవారు మేడలు, మిద్దెలు కట్టివేశారు. ఏ కాంగ్రెసు సమావేశానికో వెళ్లాలంటే, ప్రయాణపు ఖర్చులకోసం వారివద్దకే తాము కబురు పెట్టాలి. వారు కొన్ని సందర్భాలలో మాట దక్కించారు, మరి కొన్నింటి లేదు; కొన్ని సందర్భాలలో సంతోషంగానే యిచ్చారు; మరి కొన్నింట విసుక్కున్నారు. రాగిడబ్బునైనా మరొకని వద్దనుంచి అడిగి పుచ్చుకొనడం బ్రతుకుకే మాయని యచ్చగా భావించేమధ్యమ తరగతివారు పైకి చెప్పుకొన్నా, చెప్పుకొనకపోయినా, ఇందుకు లోలోపల ఎంత క్రుంగిపోతారు!

మేము చిత్రించదానికి యత్నించిన ఈ సాంఘిక వాతావరణాన్ని— ఈ మనఃప్రవృత్తిని — దృష్టిలో పెట్టుకున్న పక్షంలో కాంగ్రెసు వాదులలో పెక్కుమంది ప్రస్తుత ప్రవర్తన ఎంతో శోచనీయమైనా, అనూహ్యమైనది కాబోదు?

★

బొబు! అనూహ్యమైన దేదీ లేదు. స్వదేశానికి దాస్యమె తెలిపోతే, ఏ ఉద్యోగాన్నో, సద్యోగాన్నో చేసుకొని వుండేటివారు ఈనాడు ఎదవీ వ్యామోహాన్ని ప్రదర్శించడం అనూహ్యమా?

స్వజాతి స్వాతంత్ర్యాన్నే ఆపేక్షిస్తుంటే, ఏ వృత్తి ద్వారానో, వ్యాపారంద్వారానో నాలుగు డబ్బులు గడించుకొని, పిమ్మపోని చల్ల కదలకుండా కాలక్షేపం చేసివుండేటివారు ఈనాడు సంపాదనకై వ్యామోహపడడం అనూహ్యమా?

ఒకనాడు తమకంటె తెలివిగల వారమనుకుని, తమతోపాటు జాతీయ సమరాంగణంలో దూకక, ఇన్నాళ్ళుగా సుఖసంపత్తులతో తులదూగిన తమ తోటివారికంటె తామే ఈనాటికైనా మెరుగనిపించుకోవాలని కోరడం అనూహ్యమా?

ఇన్నాళ్ళుగా బోసిమెడలతో నిలిచిన భార్యా పుత్రికల మెడలను ఇప్పుడైనా పచ్చబడజేయాలని ఉబలాటం కలగడం అనూహ్యమా?

ఇంతకాలంగా ఏ తిండిసుఖాన్ని, ఏ గుడ్డలషోకును, ఏ మోటారుకారు మోజును, ఏ బ్యాంకి బ్యాలెన్సు సంతృప్తిని రోయవలసివచ్చిందో, దాన్ని ఈనాడు లభించే అవకాశం ఇప్పుడు కానవస్తున్నందున దాన్ని వినియోగించుకొన గోరడం అనూహ్యమా?

కాంగ్రెసు విప్లవం ప్రధానంగా మధ్యమతరగతి విప్లవమని గుర్తించగలిగితే, నేటి పరిస్థితులలో అనూహ్యమైన దేదీలేదు

★

నేటి పరిస్థితులు అనూహ్యమైనవి కాకపోయినందువల్ల, అవి సమర్థనీయమైనవని అనలేము.

స్వరాజ్య సద్య. ఫలితం నైతికంగా జాతి పునరుజ్జీవనమని స్వరాజ్య సమరాన్ని నడిపిన గాంధీజీ విశ్వసించాడు. ఆ విశ్వాసం నేడు వమ్మైంది. స్వరాజ్యసాఫల్యం ప్రజకు సుభిక్షమని ఆయన ఆశించాడు. ఆ ఆశ ఇప్పటికి కాలేదు.

ఇందువల్లనే మనకు పరదాస్యం తప్పిందేకాని, స్వరాజ్యమింకను రాలేదని శ్రీ జె. పి. కుమరప్ప స్వాతంత్ర్య దినోత్సవ సందేశమివ్వడం సంభవించింది. ఇందువల్లనే కాంగ్రెస్ నైతికంగా పునరుద్దీపితం కాకపోతే దానికి భవిష్యత్తులేదని రేపటి ఉత్సవ సందర్భంలోనే రాష్ట్రపతి హెచ్చరించవలసి వచ్చింది.

ప్రజాసామాన్యానికి సుభిక్షం, నైతికంగా జాతి పునరుజ్జీవనం—ఈ రెండే నేటి ప్రధానసమస్యలు. వీటిని సాధించదానికే, రేపు ప్రతిదేశభక్తుడు కంకణం కట్టుకోవాలి లేకపోతే, రేపటివలె పై సంవత్సరంలో కూడా మనం జరుపుకొనగలిగింది వాస్తవానికి దాస్యవిముక్తి దినోత్సవమే కాగలదు గాని, స్వరాజ్యసంసిద్ధి దినోత్సవం కాదు.

సర్ రాధాకృష్ణన్ రష్యా ప్రయాణం

ఈ నెలాఖరులోగ బయలుదేరగలరని వివరణ

కలకత్తా, ఆగస్టు 12—

రష్యాలో ఇండియా రాయబారిగా నియమింపబడిన సర్వేపల్లి రాధాకృష్ణన్ మద్రాసునుండి ఢిల్లీకి వెడుతూ నేడిచ్చటికి వచ్చారు.

ఈ నెలాఖరులోగా తాను రష్యాకు బయలుదేరగలనని, అప్పటికి యూనివర్శిటీ కమిషన్ కార్యకలాపాలు పూర్తికాగలవని ఆయన పి. టి. ఐ. విలేకరికి తెలియజేశారు. ఆగస్టు 14 వ తేదీన ఆయన ఇచ్చటనుండి ఢిల్లీకి బయలుదేరుతారు.

ఈక్వడార్‌లో భూకంపం

6,000 మంది మరణం!

కోటి డాలర్ల ఆస్తి నష్టం

క్విటో (ఈక్వెడార్), ఆగస్టు 12—

మధ్య ఈక్వెడార్‌లో ఇటీవల సంభవించిన భూకంపం ఫలితంగా 6 000 మందికిపైగా ప్రాణాలు గోల్పోయారని ఈక్వెడార్ ప్రెసిడెంట్ గాలో ప్లాజాలాసో నేటిరాత్రి ప్రకటించారు.

గృహాలు, భవనాలు కూలిపోయిన ఫలితంగా ఒకకోటి డాలర్ల ఆస్తి నష్టం కలిగిందని కూడా ఆయన వివరించారు.

సమైక్య వాద ఎప్పుడు ఏర్పాటుచేయడంతో తనతో సంబాషించడానికి రావలసిందిగా ఆజాద్ హింద్ ఫౌజ్‌వాడు జనరల్ మోహన్‌సింగ్‌ను శ్రీ శరత్‌చంద్రబోస్ ఆహ్వానం పంపాడు.

"హాంగ్‌కాంగ్ ముట్టడికి యత్నించవలదు"

చైనీస్ కమ్యూనిస్టులకు అమెరికా విదేశ మంత్రి అచిసన్ హెచ్చరిక

వాషింగ్టన్, ఆగస్టు 12—

హాంగ్‌కాంగ్‌పై ముట్టడికి యత్నించవలదని యునైటెడ్ స్టేట్స్ విదేశాంగ మంత్రి మిస్టర్ డీన్ అచిసన్ చైనీస్ కమ్యూనిస్టులను నేడు హెచ్చరించారు.

హాంగ్‌కాంగ్ పరిస్థితిని గురించి బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలు సంప్రతించుకొన్నవని మిస్టర్ అచిసన్ ప్రతివారం మామూలుగా జరిపే పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

హాంగ్‌కాంగ్‌పై ముట్టడి జరిగేపక్షంలో బ్రిటిష్ వారికి యునైటెడ్ స్టేట్స్ ఎంతవరకు తోడ్పడగలదనే విషయాన్ని గురించి ఏ ప్రశ్నలకైనా సమాధానం చెప్పడం కష్టమన్నారు.

మిత్రరాజ్య ప్రణాళిక సూత్రాలకు భిన్నంగా చైనీస్ కమ్యూనిస్టులు ఎట్టి చర్యను జరిపినప్పటికీ అది భద్రతాసంఘ సభలో విచారణకు రాగలదని మిత్రరాజ్య ప్రణాళికపరంగా ఏర్పడ్డ బాధ్యతలను పురస్కరించుకొని యునైటెడ్ స్టేట్స్ తన తోడ్పాటు నివ్వగలదని మిస్టర్ అచిసన్ అన్నారు.

సెప్టెంబర్ మాసారంభంలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్‌తో సమావేశ మైనపుడు దూరప్రాచ్య పరిస్థితి, తన్నుకుంచా చర్చకు రాగలదని ఆయనఅన్నారు.

ఆర్థిక సమస్యలపై బ్రిటన్ కెనడా, అమెరికాల మధ్య జరగనున్న చర్చలలో పాల్గొనే నిమిత్తం బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్ సెప్టెంబర్ రెండవతేదీనాటికి అమెరికాకు రాగలనుకొంటున్నారు.

దూరప్రాచ్యరాజ్యాల విషయంలో అమెరికా ఇకముందు అవలంబించదగు విధానంపై ప్రస్తుతం జరుగుతున్న చర్చలు కొన్నిమాసాలపాటు కొనసాగవచ్చునని మిస్టర్ అచిసన్ అన్నారు.

కమ్యూనిస్టు చైనా గుర్తింపు

చైనాలోని అమెరికన్ రాయబారి డాక్టర్ లైటన్ స్టువార్ట్ ప్రెసిడెంట్ ట్రూమన్‌తో నేడు అరగంటసేపు సంభాషించారు. సమావేశాంతరం కమ్యూనిస్టు చైనాను గుర్తించేవిషయమై ఎట్టి నిర్ణయం చేయడానికి అమెరికా స్థిరంగాలేదని మిస్టర్ స్టువార్ట్ అన్నారు.

గ్రీస్ అంతర్యుద్ధం:

అల్బేనియా కాన్వాయ్ దళం విధ్వంసం

అమెరికన్ బాంబర్ విమానాలతో గ్రీక్ వైమానికుల ముట్టడి ఫలితం

ఏథెన్సు, ఆగస్టు 12—

అల్బేనియానుంచి గ్రీస్‌లో ప్రవేశించడానికి వస్తున్న 25 ట్రక్కుల మందుగుండు సామగ్రి సైనికుల కాన్వాయ్‌లను, అమెరికాలో తయారైన డైవ్ బాంబర్ విమానాలతో గ్రీక్ వైమానికులు నాశనంచేశారని నేడు ప్రకటించబడింది.

గ్రీక్ వైమానికులు రాకెట్‌లను ప్రయోగించి అల్బేనియన్ దళాన్ని విధ్వంసంచేశారు. 25 ట్రక్కులలో అధికభాగం కాలిపోయినవనీ, కాన్వాయ్‌దళం అల్బేనియాలోని కోరిట్సానుండి గ్రీక్‌గెరిల్లాల ప్రాంతానికి వెళుతున్నదనీ, గ్రీక్ సెన్సార్ అధికారులు విడుదలచేసిన వార్తలు తెల్పుతున్నాయి.

గ్రామ్మోస్‌కొండలలో 5 000 మంది గెరిల్లాలపై ప్రారంభించబడిన వేసంగి దండయాత్రలో ఒక భాగంగా పై ముట్టడి జరపబడింది గ్రామ్మోస్ కొండలు అల్బేనియన్ సరిహద్దులో వున్నవి.

అల్బేనియన్-గ్రీక్ సరిహద్దుల ఈశాన్య ఎమీపాన ఉత్తరదిశాభాగంలో 7,000 మంది గెరిల్లాలపైకూడ తీవ్రంగా ముట్టడులు జరుపబడుతున్నాయి

గ్రీస్ పశ్చిమోత్తరాన గల కాస్టోరియా వస్తున్న వార్తలనుబట్టి, అల్బేనియన్ సైన్యాలు గ్రీక్ సరిహద్దులవరకు వచ్చినవని తెలుస్తున్నది. ఈ రంగంలో దుమ్ముముట్టుగల ప్రవాదం సంభవించిన గెరిల్లాలకు దైర్యస్థైర్యాలు కూర్చడానికై అల్బేనియన్ సైన్యాలు రావడం జరిగిందట

కాస్టోరియా పట్టణం అల్బేనియా సరిహద్దుకు 12 మైళ్ళదూరంలోవుంది

గ్రీక్ సైనిక కార్యాలయం ప్రకటన క్రింది విధంగా తెల్పుతున్నది.

"ప్రభుత్వ సైనిక దళాలు గత 24 గంటలలో విట్సీ రంగంలో అయిదు మైళ్ళు బోసంకు పురోగమించాయి.

"గెరిల్లా దళాలపై తెరిపి లేకుండా 60 కొత్త బాంబర్ విమానాలతో ముట్టడులు జరుపబడుతున్నాయి ఈ విమానాలు ఇటీవలనే అమెరికాచే సప్లయి చెయ్యబడ్డాయి గెరిల్లాలకు ఓ మోతాదిగా నష్టాలు వాటిల్లినట్లు తెలుస్తున్నది.

"గ్రీక్ ప్రభుత్వ సైనికులలో 29 మంది మరణించడం 124 మంది గాయపడడం జరిగింది. గెరిల్లాలలో 104 మంది మరణించడం, ఏడుగురు పట్టుబడడం జరిగింది

లేక్‌సక్సెస్, ఆగస్టు 12—

ఇండోనేసియన్ పసిబిడ్డలకు, వారి తల్లులకు ఆత్యవసరమైన ఆహార పదార్థాలను, ఔషధాలను మిత్రరాజ్య సమితి ఆధ్వర్యంక్రింద పనిచేస్తున్న అంతర్జాతీయ శిశుసంక్షేమ సంఘం విమానాలలో పంపించిందని నేడిక్కడ ప్రకటించబడింది.

ఒక లక్షమంది పసిబిడ్డలకు సరిపడే పాలపొడి ఇదివరకే నౌకలలో రవాణా చేయబడింది.

హాంగ్‌కాంగ్ ద్వీపరక్షణకు పరంపరగా బ్రిటన్‌నుంచి సాయుధబలాల ఆగమనం

లండన్, ఆగస్టు 13—

ఒకప్రక్క దక్షిణచైనాలో చైనీస్ కమ్యూనిస్టులు ఎక్కుపెట్టిన పురోగమిస్తూ హాంగ్‌కాంగ్‌కు 300 మైళ్ళదూరంలో చేరుకోవడంతో మరొకప్రక్క అదనపు బ్రిటిష్ సైనిక విమానదళాలు విమానవాహక నౌకలు నేడు వచ్చిపడుతున్నవి.

హాంగ్‌కాంగ్‌పై ముట్టడికి యత్నించవలదని అమెరికన్ విదేశాంగమంత్రి చైనీస్ కమ్యూనిస్టులను హెచ్చరించి 24 గంటలైనా కాకుండనే "జియోటిక్" అన్న ఓడనుండి 2,000 మంది బ్రిటిష్ సైనికులు నేడు ఆ రేవులో దిగుతున్నారు

వీరిలో రాయల్ మెరైన్ దళాలకుచెందిన మూడవ కమాండో నివహంకూడా వుంది వీరితో హాంగ్‌కాంగ్‌లోని బ్రిటిష్ సైనికుల సంఖ్య 18,000 కు హెచ్చింది. నగరంలో చైనీయులు కాని ప్రజలసంఖ్యను (17,500) కూడా ఇది మించింది.

ఇటీవల జర్మనీలో వున్న 80 వ బ్రిటిష్ స్పిట్‌ఫైర్ విమానదళంతో "ఓషన్" అనే విమానవాహకనౌక నేడు హాంగ్‌కాంగ్‌కు వచ్చింది.

హాంగ్‌కాంగ్‌లో ఇప్పుడు రెండు స్పిట్‌ఫైర్ విమానదళాలు. ఒక సండర్లెండ్ విమానదళం వున్నవి మరి అవసరమని తోస్తే తప్ప ఇంతకు కొత్త విమానదళాలను రప్పించబోమని ఒక రాయల్ విమానదళ ప్రతినిధి అన్నారు

హాంగ్‌కాంగ్ రక్షణకుగాను అక్కడి బ్రిటిష్ సైనికుల సంఖ్యను 25 000 కు హెచ్చించాలనే బ్రిటన్ సంకల్పం.

చైనా అంతర్యుద్ధం:

చుసాన్ దీవులపై కమ్యూనిస్టు సేనల దండయాత్ర?

దీవులకు అభిముఖంగా 40,000 మంది సైనికుల కేంద్రీకరణ

లండన్, ఆగస్టు 13—

చెకియాంగ్ కోస్తా ప్రాంతంలోని చుసాన్ దీవులకు అభిముఖంగా చైనీస్ కమ్యూనిస్టులు సుమారు 40,000 మంది సైనికులను కేంద్రీకరించారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ దీవులపై ముట్టడి జరపడంచుకొంటే కమ్యూనిస్టులు పెద్దపెద్ద పడవలను ఉపయోగించవలసి వుంటుంది

చుసాన్ దీవులలో చైనీస్ నేషనలిస్టు సైనికులు సుమారు 18,000 మంది వున్నారు

చైనీస్ నేషనలిస్టు ప్రభుత్వ నౌకలు కమ్యూనిస్టు చైనాపై దిగ్బంధనను రోజురోజుకు తీవ్రతరం చేస్తున్నవి. షాంటుంగ్ ద్వీపకల్పంలోని పెక్కురేవులపై ప్రభుత్వ నౌకలు ఇటీవల పదింతదిగా కాల్పులు జరిపినవి.

కాంచౌకు ఉత్తరంగా భీషణ సమరం

కాంటన్‌తో రేడియో, టెలిఫోన్ వార్తా సౌకర్యాల విచ్ఛిత్తి

లండన్, ఆగస్టు 13—

దక్షిణ కియాంగ్సీలోని ప్రధాన పట్టణం ఉత్తర క్వాంటుంగ్ సింహద్వారం అయిన కాంచౌకాను కమ్యూనిస్టుసేనలు నేడు సమీపించినవని, నగరానికి ఉత్తరంగా 14 మైళ్ళ దూరంలో అతి భీషణమైన పోరాటం జరుగుతున్నదని తెలుస్తున్నది.

కాంచౌ కాంటన్‌కు ఈశాన్యంగా 220 మైళ్ళ దూరంలోను, హాంగ్‌కాంగ్‌కు 300 మైళ్ళ దూరంలోను వుంది.

కాంచౌను రాపాడుకొనడానికి నేషనలిస్టు ప్రభుత్వం దృఢంగా సంకల్పించుకొన్నదని చుంగ్‌కింగ్‌కు నేడు వచ్చిన ముఖ్య సేనాని జనరల్ హూపుహాంగ్ అన్నారు.

కమ్యూనిస్టు బలాలు దక్షిణ కియాంగ్సీలోని హింగ్‌కువో అనే రహదారీ కేంద్రాన్ని, హ్యూనాన్‌లో చాంగ్షాకు దక్షిణంగా 30 మైళ్ళ దూరంలోని సెయింటాన్‌ను పట్టుకుంటున్నవని పీపింగ్ కమ్యూనిస్టు రేడియో నిన్నరాత్రి ప్రకటించింది.

జనరల్ మెకార్థర్

జపాన్‌నుంచి వెళ్ళబోడట

టోకియో, ఆగస్టు 12—

"నేను జపాన్‌లో నా పదవి విడిచి పెట్టకుండా వుంటేనే అమెరికన్ ప్రయోజనాలు ఉత్తమంగా రక్షించబడగలవు" అని జనరల్ డగ్లస్ మెకార్థర్ నేడన్నారు.

"నేను అమెరికాకు తిరిగివెళ్ళడం నేనే నిర్ణయించుకోవలసిన విషయమని ట్రూమన్ విశదం చేశాడు" అనికూడా మెకార్థర్ అన్నారు.

గంగానదికి వరద రావడంచేత మీర్జాపూర్ సమీపంలో ఒక ప్రయాణీక నౌకలంగరు పెనిషన్ను స్టీమరుకు తగలడంవల్ల మునిగిపోగా గత మంగళవారంనాడు 10 మంది ప్రయాణీకులు మరణించినట్లు తెలుస్తున్నది.

డచ్ నాయకులతో చర్చలకు హట్టా ఆసక్తి

రౌండ్‌టేబుల్ సభ తొలి సమస్యలపై యోచన

47 వ జన్మదినోత్సవం సందర్భాన అభినందన సందేశాలు

హేగ్, ఆగస్టు 12—

ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ మహమ్మదు హట్టా హేగ్ చేరుకొన్న మొదటిరోజును తన 47 వ జన్మదినోత్సవపు వేడుకలాగడిపాడు.

తన దేశీయు నుండి అభినందన సందేశాలందుకొనడమేగాక రౌండ్ టేబుల్ సభకు ముందు పరిష్కరించవలసిన పెక్కు ప్రాథమిక సమస్యల పరిష్కారాన్ని గురించి యోచించడానికే, ఆయన ముఖ్యంగా ఈరోజును ఉపయోగించుకొన్నాడు.

ఎజెండా కార్యక్రమానుసరణ విధానం అధ్యక్షుని ఎన్నిక మొదలైన ఎన్నో ప్రధాన సమస్యల విషయంలోను డాక్టర్ హట్టాతోను, ఆయన ప్రతినిధివర్గంతోను సంప్రదించ గోరుచున్నామని డచ్ ప్రభుత్వం ప్రకటించింది.

రౌండ్‌టేబుల్ సమావేశం ప్రారంభానికి ముందు డచ్ రాజకీయ నాయకులను కలుసుకొనగోరుతున్నానని డాక్టర్ హట్టా చేసిన ప్రకటనకు డచ్ ప్రభుత్వం తన హర్షాన్ని తెలిపింది.

వచ్చే బుధవారం నాడు రిపబ్లిక్ పర్యంతిని జరిపే సందర్భంలో రిపబ్లికన్ ప్రతినిధులు ఒక కార్యక్రమాన్ని నిర్ణయిస్తున్నారు.

త్రైరాజ్య మధ్యవర్తి సంఘం నివేదిక

డచ్ వర్గాల హర్షం

హేగ్, ఆగస్టు 12—

ఇండొనేసియా పరిస్థితిపై త్రైరాజ్య మధ్యవర్తి సంఘం భద్రతా సంఘానికి పంపిన నివేదిక నేడు ప్రకటించబడింది

ఈ నివేదికపై ప్రస్తుతంలో వ్యాఖ్యానానికి అవసరంత కనిపించదని ఒక నెదర్లాండ్స్ ప్రభుత్వ ప్రతినిధి నేడు అన్నారు

ఈ నివేదికలో సూచించబడిన వివాదగ్రస్త విషయం ఒకటి రాజకీయ ఖైదీలకు సంబంధించినదనీ అయితే ఈ సమస్యను పరిష్కరించడానికి ఒక అవకాశం ఇప్పుడు యత్నిస్తున్నదనీ కూడా ఆ ప్రతినిధి అన్నారు.

ఇదివరలో డచ్ విధానాన్ని ఎప్పుడు తీవ్రంగా విమర్శించే మధ్యవర్తి సంఘసభ్యులు ఈ సారి ఎట్టి విమర్శలు చేయకపోవడంవల్ల వారి ధరణి మారినట్లు కనిపిస్తున్నదని, కొన్నాళ్లక్రితం డచ్ వారి చిత్తశుద్ధిని వారు గుర్తించడం మొదలైనదని అనధికార డచ్‌రాజకీయవర్గాలవారు అన్నారు

రిపబ్లికన్ ప్రతినిధి మిత్రరాజ్య సంఘ నివేదికను నిరాక్షేపణీయమైన సమీక్షగా పేర్కొంటూ రాజకీయ ఖైదీలవిషయంలో తమ వాదాన్ని సమర్థించిందని, న్యాయమైనా డచ్‌వారు తమ విధానాన్ని కొంత సడలించివుండే వారుండేదన్నారు.

రౌండ్‌టేబుల్ సభ

ఫలప్రదం కాగలదని త్రైరాజ్య సంఘసభ్యుని ఆశాభావం

ఆంస్టర్‌డాం, ఆగస్టు 12—

ఇండొనేసియాలోని మిత్రరాజ్యసమితి త్రైరాజ్యసంఘంలో బెల్జియన్ సభ్యుడు మిస్టర్ రెమాండ్ హెర్మన్స్ ఆగస్టు 22 వ తేదీన హేగ్‌లో ప్రారంభం కానున్న రౌండ్‌టేబుల్ సభలో పాల్గొనే నిమిత్తం ఇండొనేసియానుంచి నేడిక్కడకు విమానంలో వచ్చారు.

సభ అనంతరం త్రైరాజ్యసంఘ సభ్యులు ఇండొనేసియాకు తిరిగి వెళతారా అని ప్రశ్నించగా మిస్టర్ హెర్మన్స్, "కావాలి" అని జవాబు చెప్పారు.

డచ్‌వారికి, ఇండొనేసియనులకు మధ్య పరస్పర విశ్వాసం తిరిగి నెలకొన్నందున రౌండ్‌టేబుల్ సమావేశం ఫలప్రదం కాగలదని తాను నమ్ముతున్నానని ఆయన విశదంచేశారు కూడా

మద్రాసు కార్పొరేషన్
కావలెను

"పెరీనా స్విమింగ్ పూల్ ఆ తరనేప్పుటకు ఇన్‌స్ట్రక్టరుగా నెల 60-3-90 [illegible] జీతం ఆలవెన్సులతో ఎనిమిదేయుటకు దరఖాస్తులు కావలెను.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష [illegible] ఈతలో నిపుణులైనవారే దరఖాస్తు చేయవలెను. తే 1 9 49 దీ లోగా కార్పొరేషన్ కమీషనరు గారికి చేరునట్లుగా దరఖాస్తులు పంపుకొనవలెను. దరఖాస్తులతో, సర్టిఫికేట్లకు కాపీలు, ఇతర యోగ్యతా పత్రములు [illegible] వయస్సుల వివరములు జతపర్చవలెను.

రిప్పన్‌బిల్డింగ్స్, 11-8-1949 సి నరసింహం, కమీషనర్.

ఆంధ్ర ప్రభ

వివిధవ్యాసానుబంధం

స్వతంత్ర భారతదేశం — దేశదేశాల జోహార్లు

శ్రీ మెకాసులు సెనెటర్ టి. [illegible] స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో పంపించిన సందేశమిది:

"ఎంతకాలంగానో ఇండియా స్వాతంత్ర్యం పొందాలని [illegible] [illegible]

[illegible]

భారత ప్రజను పరదాస్యవిముక్తి [illegible] పెట్టిన [illegible]

పెథిక్ లారెన్సు

ఇండియా [illegible] [illegible] ఇలా పేర్కొన్నారు—

"భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా [illegible] అభినందనలు

'ఇండియా [illegible] [illegible]

సేనన్ ఎకిన్ ఫాల్సు

[illegible]

స్మట్స్ అభినందనాంజలి

[illegible]

"ఇండియా [illegible] స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో [illegible]

ప్రధాన మంత్రి అట్లీ మహా [illegible]

[illegible]

'ముందు మన యింటిని చక్కదిద్దుకోవాలి'

[illegible]

జాతీయ పునరుద్ధీపనకు తిరిగి దీక్షాకంకణం: ఆచార్య రంగా సందేశం

మద్రాసు ఆగస్టు 12—

"జాతీయ పునరుజ్జీవనానికి మనం తలపెట్టిన ఉద్యమాన్ని [illegible] కృషి చెయ్యడానికి స్వాతంత్ర్య [illegible] ప్రతిన [illegible] కాంగ్రెసు [illegible] స్వీకరించాలి." అని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్లమెంటరీ [illegible] ఆచార్య రంగాగారు నేడొక ప్రకటన చేశారు.

ఆయన ఇంకా కొనసాగిస్తూ అన్నారు:

1949 ఆగస్టు 15 వ తేదీన మనం ద్వితీయ వార్షికోత్సవాన్ని జరుపుకోబోతున్నాము. మనం ఇంతవరకు సాధించిన విజయాలను, పొందిన అపజయాలను కూడా ఒక్కసారి పరిశీలించుకోవాలి. 1947 నుంచీ మనం గడించిన అనుభవాల దృష్ట్యా మన భవిష్యత్కార్యక్రమాన్ని రూపొందించుకోవాలి. [illegible]

"కాంగ్రెస్ సాధించిన విజయాలలో ముఖ్యమైనది సంస్థానాలను రద్దుచెయ్యడం. [illegible]

[illegible]

విద్యా విషయంలో మనం చాలా అభివృద్ధి సాధించాము. [illegible]

"ఈ అభివృద్ధి [illegible]

"విదేశాంగ విధానంలో కూడా మనకు విజయమే సిద్ధించింది. [illegible]

"మన ప్రధాననాయకుడైన పటేల్, నెహ్రూలు [illegible]

[illegible]

యోగమైనది. కాంగ్రెస్ [illegible] కాంగ్రెస్‌వాదుల నైతిక వర్తనం విషయమై హెచ్చరించింది.

[illegible] కమ్యూనిస్టుల హింసాత్మకంగా సాగిస్తున్న దాడులను [illegible]

జాతీయ పునరుజ్జీవనానికి మనం తలపెట్టిన [illegible] మనం ప్రతిన [illegible] కోవాలి."

పారిస్ రేడియోలో ప్రత్యేక కార్యక్రమం

పారిస్ ఆగస్టు 12—

భారతదేశ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో ఆగస్టు 15 వ తేదీన పారిస్ రేడియో ప్రత్యేక కార్యక్రమం బ్రాడ్‌కాస్ట్ చెయ్యబడుతుంది.

గడచిన రెండు సంవత్సరాలలోను ఇండియా సాగించిన కృషిని పారిస్‌లోని ఇండియా ప్రతినిధి డాక్టర్ పి. ఏ. [illegible] ప్రసంగిస్తారు.

పారిస్ ఇండియాలమధ్య సద్భావం పెంపొందడానికి ఫ్రాన్సు చేసిన కృషిని గురించి ఒక [illegible] ప్రసంగిస్తాడు.

భారతీయ సంగీతంతో, భారత జాతీయ గీతగానంతో ఈ బ్రాడ్‌కాస్టు ముగుస్తుంది.

సింగపూర్‌లో

సింగపూర్, ఆగస్టు 12—

ఆగస్టు 15 వ తేదీన [illegible] ప్రత్యేక కార్యక్రమం జరుపబడుతుంది. [illegible]

నెహ్రూకు అభినందనలు

[illegible], ఆగస్టు 12—

[illegible] ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు, పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాఖత్ ఆలీఖాన్‌కు జోహార్లు అర్పించారు.

పండిట్ నెహ్రూ [illegible] భారత ప్రజలకు శాంతి, సౌభాగ్యాలను చేకూర్చగలరనే [illegible] ఇండియా ప్రధానికి పంపిన సందేశంలో తెలియజేశారు.

భార్య వండుటకు కూడ శక్తిలేనట్లు మిక్కిలి అలసినదై యుండెను



ఆమెకు క్రుషెన్ మళ్లీ ఆరోగ్యమును శక్తియును కలుగజేయును

[illegible]

క్రుషెన్ సేవనానుభవము పొందుడు

Ad. No. KSID

WANTED

ORGANISERS for Vizagapatam District.
Applicants may please contact the undersigned
at
"Andhra [illegible] House", Main Road, VIZAGAPATAM.
On 24th or 25th August, 1949

S. BALARAMAMURTHI, B.A., B.L.
Sub Office Secretary
Jupiter General Insurance Co. Ltd.
Kakinada

అడుగు ఒక మెట్టుపైకి - పారిశ్రామికరంగంలో

1948-49 ఆగస్టు 15 వ తేదీల మధ్య వస్తూత్పత్తిలో కొంత పెరుగుదల

భారత ప్రజల జీవనప్రమాణాభివృద్ధికేమి, ఇండియా స్వయం సమృద్ధిని సాధించడానికేమి పరిశ్రమలను బహుముఖంగా వృద్ధిపరచడం కేంద్ర ప్రభుత్వ కర్తవ్యం. స్వాతంత్ర్యం సిద్ధించిన 1947 ఆగస్టు 15 వ తేదీనే భారత ప్రభుత్వ సారథులు ఈ విషయాన్ని గుర్తించారు. కొత్త ఫ్యాక్టరీలను నిర్మించడానికి ప్రభుత్వం ఇంతవరకు చేసిన కృషి, భావి ప్రణాళికలు ఈ వ్యాసంలో వివరించబడ్డాయి. [ఎడిటర్]

1947 ఆగస్టు 15 వ తేదీని ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించడంతోనే పారిశ్రామిక రంగంలో ఉత్పత్తిని వృద్ధిపొందించడం, నిల్వలు తక్కువగావున్న అత్యవసర వస్తువుల సరఫరాను కంట్రోల్‌చేయడం, ప్రజల జీవన ప్రమాణాన్ని హెచ్చిస్తూ, స్వయం సమృద్ధత్వాన్ని సాధించే నిమిత్తం భారత పారిశ్రామికాభివృద్ధి ప్రణాళికలను రూపొందించడం ఇండియా ప్రభుత్వానికి ప్రధాన కర్తవ్యములైనవి.

వస్తూత్పత్తిలో అభివృద్ధి

పారిశ్రామికోత్పత్తికి సంబంధించినంతవరకు 1947 మిక్కిలి గడ్డు సంవత్సరమని చెప్పవలసి వున్నది 1948లో కార్మిక వివాదాలు, రవాణా సౌకర్యాల కొరత మున్నగు ప్రత్యేక కారణాల వల్ల ఉక్కు మొదలైనవాటి ఉత్పత్తి కొంతవరకు పడిపోయినప్పటికీ, ఈ సంవత్సరం మొత్తంమీద చూచినట్లయితే వస్తూత్పత్తి నూటికి 13 నుంచి 15 పాళ్ళవరకు పెరిగింది. 1949 లో మొదటి ఆరు మాసాలలోను పలు పరిశ్రమలలో ఉత్పత్తి 1948 సంవత్సరంలోకంటె నూటికి సుమారు 10 వంతులవరకు హెచ్చింది. ఈ విధంగానే తక్కిన ఆరుమాసాలలోనుకూడా అభివృద్ధి కొనసాగినట్లయితే ఈ యేడు ఉత్పత్తి 1947 లోకంటె నూటికి సుమారు 15 పాళ్ళవరకు పెరగగలదని అంచనా వేయబడింది.

ఇండియా ప్రభుత్వపు పారిశ్రామిక విధానం 1948 ఏప్రిల్ 6 వ తేదీని ప్రభుత్వం ఆమోదించిన తీర్మానంద్వారా నిర్వచించబడింది. ఈ విధానం ప్రకారం నిర్దిష్ట ప్రణాళికలద్వారా క్రమబద్ధంగా సకలవిధ పరిశ్రమలను అభివృద్ధిపరిచే బాధ్యతనేకాకుండా, తమ భావి అభివృద్ధి కేవలం ప్రభుత్వం చేతులలోనే వుండవలసిన పరిశ్రమల ప్రత్యేక బాధ్యతనుకూడా ప్రభుత్వం స్వీకరించింది.

ఈ పరిశ్రమల అభివృద్ధికై ఇదివరకు నుంచి కృషి సాగిస్తున్న ప్రయివేటు సంస్థలకే ఇప్పుడు కూడా అవకాశమివ్వబడింది. తక్కిన పరిశ్రమల విషయంలో వాటి అభివృద్ధిని అట్టి ప్రయివేటు సంస్థలు నిర్వహించలేకపోయినప్పుడు ప్రభుత్వం కలుగజేసుకొని అభివృద్ధిని ప్రోత్సహించడానికి సంకల్పించింది.

ఈ విధానాన్ని అనుసరించి తన ఆధ్వర్యం క్రిందగాని, వ్యయంగా కానీగాని కొన్ని ప్రధాన పరిశ్రమలను స్థాపించడానికి అవసరమైన సాంకేతిక కార్యవిషయాలను ప్రభుత్వం సుమారు ఒక సంవత్సరంగా పరిశీలిస్తున్నది.

ఈ ప్రాజెక్టులు అత్యంత ముఖ్యమైనవి కావడంచేతనేమి, వీటిని కార్యరూపం పొందించడం విశేష వ్యయ ప్రయాసంతో కూడుకొని వున్నందుననేమి ఈ విషయమై ప్రపంచమంతటా గల నిపుణుల సలహాలను సేకరించడం అత్యంత అవసరమని ప్రభుత్వం భావిస్తున్నది ఫ్యాక్టరీల స్థాపనకు అనువైన ప్రదేశాల నిర్ణయం, రవాణా అవసరమయే సౌకర్యాలు, యంత్రాల వివరాలు, ఉత్పత్తియే వ్యయం, ఇందుకు అవసరమయే ముడిపదార్థాలు లభించే అవకాశాలు మున్నగు విషయాలపై వారితో సలహా చేస్తున్నది. అనేక ప్రధాన పరిశ్రమల విషయంలో వీటి నిర్వహణలో విదేశాలలో అవలంబించబడుతున్న ఆధునిక విధానాలు మున్నగు వివరాలను పూర్తిగా తెలుసుకొనే నిమిత్తం ప్రభుత్వం అనేకమంది విదేశీయ నిపుణులను నియోగించవలసివచ్చింది కూడా.

కొత్త ఉక్కు ఉత్పత్తి ఫ్యాక్టరీలు

మన దేశానికి ఉక్కు అధికంగా ఉత్పత్తి కావలసిన ఆగత్యం వున్నది సాలీనా మన దేశానికి మొత్తం 28 లక్షల టన్నుల ఉక్కు అవసరమౌతున్నది కాని, మన దేశంలో సాలీనా 9 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్నది కనుక దేశంలో ఉక్కు ఉత్పత్తిని సాలీనా మరొక 10 లక్షల టన్నులవరకు అధికం గావించేనిమిత్తం ప్రభుత్వం కొత్త ఫ్యాక్టరీలను స్థాపించడానికి నిశ్చయించింది అంతర్జాతీయ ప్రఖ్యాతిగల మూడు ఇంజనీరింగ్ కంపెనీలు—కాపర్స్ కంపెనీ (అమెరికా), ఆర్థర్ జి. మెక్కీ అండ్ కంపెనీ (అమెరికా), ఇంటర్నేషనల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ (బ్రిటన్)—ఉక్కు ఉత్పత్తికి కొత్త ఫ్యాక్టరీల నిర్మాణ సమస్యపై తమ సలహాలతో ఒక సమగ్రమైన నివేదికను సమర్పించేనిమిత్తం ప్రభుత్వం నియోగించింది ఏటా ఉత్పత్తిని మునుముందు రెట్టింపు చేయగల సామర్థ్యంతో పది లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చెయ్యగల ఒక ఫ్యాక్టరీ స్థాపనను గాని, అయిదేసి లక్షల టన్నులను ఉత్పత్తి చేయగల రెండు ఫ్యాక్టరీల స్థాపనను గాని అవసరమైన వివరాల నన్నిటిని గురించి నివేదికలను సమర్పించవలసిందిగా ఈ కంపెనీలు కోరబడ్డాయి ఈ కంపెనీలు అప్పుడే తమ నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాయి కూడా, ఏది సంపూర్ణ లాభదాయకమైనదో నిర్ణయించే నిమిత్తం ప్రభుత్వమిప్పుడు వీటిని శ్రద్ధగా పరిశీలిస్తున్నది త్వరలోనే ఈ నిర్ణయం ప్రకటించబడగలదు

విద్యుచ్ఛక్తి ఉత్పత్తికై భారీ యంత్రాలు

విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల భారీ యంత్రాలు కూడా మనకు ప్రస్తుతం చాలినన్ని లేవు. కేంద్ర, రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలు తలపెట్టిన విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సరఫరా ప్రణాళికలను పూర్తిగా అమలుజరపాలంటే మనదేశానికి సాలుకు 3,00,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అవసరమౌతుంది అమెరికాలోను, యూరపులోను విదారంగా వచ్చే పది సంవత్సరాలవరకు మనకు అవసరమయే విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయడానికి చాలినన్ని యంత్రాలు ఆ కాలంలోనే లేవని తేలింది 1951 నుంచి 1955 వ సంవత్సరం వరకు 15 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయగల యంత్రాలు మన దేశానికి అవసరం కాగలవని అంచనా వేయబడింది. ఈ యంత్రాలను స్థాపించడానికి సుమారు 60 కోట్ల రూపాయలవరకు వ్యయపరచవలసి వుంటుంది. అందుచేతనే సాలుకు 3,00,000 కిలోవాట్లవరకు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయగల యంత్రాలను తయారు చేయడానికి ఒక పెద్ద ఫ్యాక్టరీని స్థాపించడానికిగల అవకాశాలను ఇండియా ప్రభుత్వం పరిశీలిస్తున్నది ఈ ఫ్యాక్టరీ స్థాపన విషయమై నివేదికలను సమర్పించే నిమిత్తం ప్రభుత్వం ఒక పెద్ద బ్రిటిష్ కంపెనీని, ఒక పెద్ద అమెరికన్ కంపెనీని మొత్తం రెండు విదేశీయ సంస్థలను నియోగించింది. మరొక అమెరికన్ కంపెనీ అట్టి ఫ్యాక్టరీ స్థాపనకు సంబంధించిన వివరాలను ఉచితంగా సప్లయిచేయడానికి ఒప్పుకొన్నది కూడా. ఈ ఫ్యాక్టరీని స్థాపించడానికి మూడు నాలుగు సంవత్సరాలు పడుతుందని, 24 కోట్ల రూపాయలు వ్యయం కాగలదని అంచనా వేయబడింది.

రేడియో పరికరాలు

ఇండియా సాలుకు దాదాపు రెండు కోట్ల రూపాయల విలువగల రేడియో సాధన సామగ్రిని (వీటిలో రేడార్ సాధనాలు చేర్చబడలేదు) దిగుమతి చేసుకొంటున్నది. ఇవి దేశరక్షణ కార్యకలాపాలకు అత్యంత ముఖ్యంకూడా. కనుక రేడియో, రేడార్ సాధన సామగ్రిని తయారు చేయగల ఒక ఫ్యాక్టరీని స్థాపించడానికి అవసరమైన వివరాలతో నివేదికను సమర్పించవలసిందిగా కోరుతూ ఇండియా ప్రభుత్వం ఒక బ్రిటిష్ కంపెనీతో ఒడంబడికను చేసుకొన్నది

నౌకా నిర్మాణం

అనతికాలంలోనే ప్రభుత్వ పరంగావించబడడానికి సిద్ధంగావున్న మరొక ప్రధాన పరిశ్రమ నౌకా నిర్మాణం విశాఖపట్టణంలో తమకు గల నౌకా నిర్మాణ కేంద్రాన్ని విస్తృతంగా కల్పించడానికి సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి ఆర్థిక స్తోమత చాలినంతగా లేనందున ఆ కేంద్రాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, దానిని పబ్లిక్ కార్పొరేషన్‌గా నడపడానికి నిశ్చయించింది. ఈ సంవత్సరంలో సింధియా కంపెనీకి చెల్లించవలసిన పరిహారాన్ని, కొత్త నౌకా నిర్మాణ కేంద్రస్థాపనకయే ఖర్చును అంచనావేసి చెప్పడానికి ప్రభుత్వం ఒక ఫ్రెంచి కంపెనీని నియమించింది.

ఈ కంపెనీ ఇంజనీర్లు ముగ్గురు మనదేశానికి వచ్చి, ఇక్కడ రెండుమాసాలు వుండి సమర్పించిన నివేదికను ప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తున్నది.

అధికాహారోత్పత్తి కృషి

అధికాహారోత్పత్తి ప్రణాళిక ననుసరించి సాధ్యమైనంత శీఘ్రంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటిలోను పంటలు పండించడమేకాదు కొత్తభూములను వ్యవసాయయోగ్యముగా చేయడానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నది. ఇందుకుగాను ట్రాక్టర్లు మిక్కిలి అవసరం కనుక, ఇండియాలో ట్రాక్టర్లను నిర్మించడానికి ఒక ఫ్యాక్టరీని స్థాపించడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికను తయారుచేయుచున్నది

సింద్రీ ఎరువుల ప్రాజెక్టు

ఇండియాలో ఆహారం అధికంగా ఉత్పత్తి కావడానికి సింద్రీ ఎరువుల ప్రాజెక్టు విశేషంగా తోడ్పాటు చేయగలదు ప్రస్తుతం ఇండియాలో కృత్రిమపు ఎరువుల తయారీ బహు స్వల్పంగా జరుగుతున్నది కనుక, ఈ పరిశ్రమను ప్రభుత్వం స్వయంగా నడిపించడానికి నిశ్చయించింది సింద్రీ ఫ్యాక్టరీ సాలుకు 3,50,000 టన్నుల అమ్మోనియం సల్ఫేటును తయారుచేయగలదని అంచనా వేయబడింది ఈ ఫ్యాక్టరీ 1950 చివర్లోనాటికి ఎరువుల ఉత్పత్తిని ప్రారంభించగలదని, ఆ సంవత్సరాంతంనాటికి పూర్తి ఉత్పత్తి కొనసాగించగలదని ఆశించబడుతున్నది దీని నిర్మాణానికి సుమారు 18 కోట్ల రూపాయల వ్యయం కాగలదని అంచనా వేయబడింది.

పనిముట్ల ఉత్పత్తి

మనదేశాన్ని పారిశ్రామికం చెయ్యాలనే కార్యక్రమంలో ముఖ్యమైనవాటిలో పనిముట్ల ఫ్యాక్టరీని నెలకొల్పడం ఒకటి ఈ ఫ్యాక్టరీని స్థాపించడానికి ఇండియాప్రభుత్వం ఒక స్విస్ కంపెనీకి కంట్రాక్టు యిచ్చింది

ఒకదేశం అభివృద్ధికేమి, భద్రతకేమి పనిముట్ల పరిశ్రమ అత్యవసరం. ఈ విషయంలో ఇండియా సాధ్యమైనంత త్వరలో స్వశక్తిపై ఆధారపడాలని ఇండియాప్రభుత్వం వాంఛిస్తున్నది

పైన పేర్కొన్న ఫ్యాక్టరీ నిర్మాణం నాలుగు సంవత్సరాలలో పూర్తి కాగలదు. దీనికై 12 కోట్ల రూపాయల వ్యయం కాగలదనీ, ఇది సాలీనా ఏడెనిమిది కోట్ల రూపాయల ఖరీదైన పనిముట్లను ఉత్పత్తి చెయ్యగలదనీ అంచనా వేయబడింది.

విమానాల నిర్మాణం

దేశరక్షణకు, వాయుమార్గాన రాకపోకలకు ముఖ్యమైన మరొక పరిశ్రమ విమానాల నిర్మాణం

ఈ విషయంలో ఇదివరకే కొంత అభివృద్ధి జరిగింది. ఇండియాలో నిర్మాణం ఆరంభించడం ద్వారా నిర్మించబడిన మొదటి విమానం ఈ మధ్యనే ప్రయాణాలు ప్రారంభించింది.

బెంగుళూరులోని హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ (లిమిటెడ్) కంపెనీలో ఇండియా ప్రభుత్వానికి, మైసూరు ప్రభుత్వానికి ఉమ్మడిగా వాటా వుంది విమానాలను మరమ్మత్తు చెయ్యడం, విడిభాగాలను అతికడం మున్నగు వాటికే ఇది ముఖ్యంగా వినియోగించబడుతున్నది.

బ్రిటన్‌లోని పెర్సివల్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీ వారి సహాయంతో ఇది రాయల్ ఇండియన్ విమానదళం వారికి ప్రెంటిస్ (ట్రెయినర్) విమానాలను తయారు చెయ్యడానికి తలపెట్టింది

అంతేకాదు కొన్ని డిజైనుల విమానాలను ప్రత్యేకంగా రైల్వే పెట్టెలనుకూడా తయారు చెయ్యడానికి ఈ ఫ్యాక్టరీ పూనుకున్నది పూర్తిగా లోహంతో బస్సుల బాడీలనుకూడా ఈ ఫ్యాక్టరీలో నిర్మించడానికి ఇటీవల నిశ్చయించబడింది

హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీలో ఉత్పత్తులు ఎక్కువగా జరగడానికై దానికి ఇండియా ప్రభుత్వం, బ్రిటన్‌లోని డీహావిలెండ్ ఎయిర్ క్రాఫ్ట్ కంపెనీతో ఒక ఒడంబడిక చేసుకొనడం గురించి యోచించబడుతున్నది.

టెలిఫోన్ తీగల నిర్మాణం

ఇండియాలో టెలిఫోన్ సంబంధాల అభివృద్ధికి తీగల నిర్మాణం ప్రధానమైనట్టిది.

ప్రస్తుతంలో మనం టెలిఫోన్ తీగలను విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాము రానున్న పదిసంవత్సరాలలో తంతి తపాలా శాఖవారికి 70 లక్షల రూపాయల తీగ అవసరమని అంచనా వెయ్యబడింది అప్పుడు 30 లక్షల రూపాయలకు తక్కువకాకుండా తీగ అవసరంవుంటుంది

ఈ అవసరాన్నిబట్టి, మనం స్వయం సమృద్ధంగా వుండాలనే కోరికనుబట్టి టెలిఫోన్ తీగలను తయారుచేసే ఫ్యాక్టరీని నిర్మించడం అవసరం

అందుచేత, ప్రభుత్వం యాజమాన్యాన ఒక ఫ్యాక్టరీని నిర్మించడం ముఖ్యం

ప్రభుత్వం యాజమాన్యాన ఒక ఫ్యాక్టరీని నిర్మించడానికి గల సాధ్యాసాధ్యాలను పరిశీలించవలసిందని గత సంవత్సరం ఒక ఇంజనీరు నియమించబడ్డారు

ఆయన పంపిన నివేదికను పురస్కరించుకొని ఫ్యాక్టరీని స్థాపించడానికి నిశ్చయించబడింది. దీని నిర్మాణానికై టెక్నికల్ సలహా యిచ్చేనిమిత్తం ఒక పెద్ద విదేశీయ ఫ్యాక్టరీతో సంప్రదింపులు జరుపబడుతున్నాయి త్వరలోనే అగ్రిమెంటు జరగగలదని భావించబడుతున్నది

ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి 11 నెలలలో ప్రారంభము కావచ్చు.

కుటీర పరిశ్రమలు

మధ్య తరగతి వారిలో హెచ్చుతున్న నిరుద్యోగ సమస్యా పరిష్కారానికై పైన పేర్కొన్న పరిశ్రమలతో సహకారంగా కుటీర పరిశ్రమలను నెలకొల్పడం కూడా అవసరమని ప్రభుత్వం గుర్తించింది

అందుచేత, కుటీర పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం ఒక బోర్డును నియమించింది

కుటీరపరిశ్రమలలో ఉత్పత్తి అయిన వస్తువులను అమ్మకం చెయ్యడానికి ఒక కేంద్రసంస్థను కూడా ప్రభుత్వం నియమించింది

కుటీర పరిశ్రమలను గురించి శిక్షణ యివ్వడానికి ఒక కేంద్ర ఆలయాన్ని నెలకొల్పాలని కూడా పరిశ్రమల బోర్డువారు ప్రతిపాదించారు

కుటీర పరిశ్రమలకై మార్కెట్టులను ఏర్పాటుచెయ్యవలసిందని రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలను కోరారు.

(ఢిల్లీ) లో ఒక కార్యాలయంలో ఇండియన్ కుటీర పరిశ్రమలకు చెందిన వస్తువులను ప్రదర్శించాలని నిశ్చయించబడింది.

కేంద్రకాల స్థాపనకు, కుటీర పరిశ్రమల పరిశోధన స్థాపనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి వాటికి సంబంధించిన మహిళాశాఖ … నిశ్చయించబడింది ఇది త్వరలోనే పనిచేయగలదని భావించబడుతున్నది.

జపానుతో పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలను పరిశీలించడానికై ఈ సమస్యనే ఇద్దరు ప్రవీణులు … కుటీర పరిశ్రమలలో ఉత్పత్తి వృద్ధి చెయ్యడానికి వీరు కొన్ని సిఫారసులు చేశారు

ఇండియా సురు చేసిన ప్రయత్నాల ఫలితంగా కొందరు నిపుణులు త్వరలో ఇండియాకు రాగలరు

ప్రభుత్వం ద్వారా పై కార్యక్రమం ఫలితంగా ప్రయివేటు పరిశ్రమలకు ఉత్సాహం చేకూరగలదని ప్రభుత్వం విశ్వసిస్తున్నది. పరిశ్రమల క్రమ ఆరోగ్యం ప్రభుత్వంపైగల బాధ్యత ఇండియా ప్రభుత్వం 1949 లో ప్రకటించబడ్డది. అలెండియా ప్రాథమిక పరిశ్రమలను ప్రభుత్వం … ఈ పవరణ జరిగింది

పరిశ్రమల నభివృద్ధిచేసే కార్యక్రమంతో పాటు, పరిశ్రమలతో సంబంధంగల వారితో సన్నిహితసంబంధం ఏర్పరుచుకొనకపోతే పరిశ్రమల అభివృద్ధి ఏమీ ఆర్థిక స్థితి చక్కబడదని ప్రభుత్వం గుర్తించింది. అందు ప్రభుత్వం కొన్ని సంఘాల సలహాను తీసుకుంటున్నది

పారిశ్రామికాభివృద్ధికై ప్రభుత్వం ఎంత ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ప్రయివేటు పరిశ్రమలు అభివృద్ధిపొందనిదే ప్రయోజనం లేదు. ఈ కారణంచేత ప్రయివేటు కంపెనీలను … మున్నగువాటి ద్వారా ప్రభుత్వం వాటిని ప్రోత్సహిస్తున్నది.

విదేశాలవారు … ఇండియన్ పరిశ్రమలలో … ఈ విషయంలో ఒక సంస్థ నెలకొల్పబడింది.

పరిశ్రమలు సంపూర్ణాభివృద్ధి అయినప్పుడు ప్రజల జీవన ప్రమాణం హెచ్చి సంతృప్తి లభించగలదు అప్పుడే ఇండియా సౌభాగ్యవతి కాగలదు

స్థానిక సంస్థల లక్ష్య, లక్షణాలు

రచన
రావుసాహెబ్
శ్రీ సి. నరసింహం
కమీషనరు, మద్రాసు కార్పొరేషన్

నేటి పట్నవాసపు జీవితం మన ఆరోగ్యానికి ఎంతటి హాని కలుగచేసేదీ కొద్దిమందికి తెలుసు ఈ విషయం విపులీకరించి ఎవరైనా వివరించేవరకు ఎవరూ గమనించరు అందుచేతనంటే నగరవాసపు నిత్యకృత్యాలకు మనం చాలా అలవాటుపడిపోయాము మ్యునిసిపాలిటీలు పట్టణ ప్రజలందరితో సన్నిహిత సంబంధం వుంచుకొని వారి శ్రేయస్సుకొరకు కృషిచేస్తున్నాయి.

ప్రజారోగ్యము-రక్షణ

ప్రజల ఆరోగ్య రక్షణ పురపాలక సంఘాల బాధ్యతలలో ముఖ్యమైనదని చెప్పాలి పట్నవాసం స్వతస్సిద్ధంగా పల్లెవాసంకంటె వ్యక్తిగత ఆరోగ్యానికి అపాయకరంగా వుంటుంది. ప్రతి వ్యక్తి యితరుల ప్రవర్తనవల్ల సంక్రమించే ప్రమాదాలకు గురియైన నిస్సహాయస్థితిలో వుంటాడు. వాస్తవానికి పల్లెవాసుల దురభ్యాసాలు, పల్లెలోగల లోపాలు ప్రజారోగ్యానికి ఇంతగా ప్రమాదించకపోవచ్చు ప్రకృతి సహకారం విస్తారంగా వుండటమే దీనికి కారణం. కాని, కృత్రిమ వాతావరణంగల పట్నాలలో వ్యక్తిగత దురభ్యాసాలు, దుష్ప్రవర్తనలు, ఆ వ్యక్తులకే గాకుండా ముఖ్యమైన రక్షణలేని ఇతర వ్యక్తులందరికి అత్యంత అపాయకరంగా పరిణమిస్తాయి. ప్రజారోగ్యానికి ఇంతటి ప్రమాదభరితమైన పట్నవాసపు జీవితంలో పురపాలక సంఘాలు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని ప్రమాదాలను ఎదుర్కొని, అపాయాలను తగ్గించవలసిన అవసరం ఎంతైనావుంది. కాగా పుర ప్రజల ఆరోగ్యరక్షణ పురపాలక సంఘంవారి విధులలో అతి ప్రధానమైనది.

అంటువ్యాధులు, వ్యాధులకు కారణాలు, వ్యాపించే విధానాలు, సిద్ధాంతీకరింపబడినప్పుడు నిరోధించే మార్గాలు కూడ నిస్సందేహంగా వుంటాయి. ఏకకాలంలో అనేకులకు వ్యాపించి దారుణంగా మారణం చేసే రోగాలను రూపుమాపడంలోనేగాక రోగనిరోధకమార్గాలు కూడా అన్వేషించటంలో నేటి నగరాల్లోగల ఆరోగ్యశాఖాధికారులు శ్రద్ధ వహించవలసివుంది. అందుకు ముఖ్యంగా క్రింది విషయాలపైవారు తమ దృష్టిని కేంద్రీకరించాలి.

ఆహారం: నీరు

ప్రథమంగా ఆరోగ్యశాఖవారు ప్రజలకు పరిశుభ్రమైన ఆహారం లభ్యమయ్యేటట్లు చూడాలి. కలుషితమైన నీరు, నీరు కలిపిన పాలు, నిల్వవుండిపోయిన ఆహారపదార్థాలే రోగకారణాలై మరణాలు సంభవిస్తున్నాయని మనం తెలుసుకున్నప్పుడు అట్టి పదార్థాలు నిర్మూలింపబడేటట్లు చూడాలి ఆనాడు రోగ నిరోధకశక్తులకు అత్యంత బలమైన అవకాశాలేర్పడుతాయి.

నిర్మలమైన నీరు ప్రాణావసరమైనది. ఈ నీటినే దురదృష్టవశాత్తు అతి తేలికగా మలినం చేస్తున్నారు. పాడైన నీరు ప్రాణాపాయకరం అందుచేత త్రాగే నీరు శుభ్రంగాను సరఫరా చెయ్యడం అవసరం జనాభా పెరిగిన కొద్దీ మంచి నీటి సరఫరాలో మరీ శ్రద్ధ వహించాలి. త్రాగే నీటిని ప్రతి నిత్యం అతి జాగ్రత్తగా పరీక్షించాలి వ్యాధిని వ్యాపింపచేసే క్రిమి కీటకాదులు ఉంటే, వెనువెంటనే నాశనం చేయాలి అయితే దీనికి పరిశోధనశాలా శాస్త్రజ్ఞుల పరిశోధకుల అవసరమనేమాట నిజమే. త్రాగేనీరుమాత్రం మంచి వద్దని తెలుసుకోవాలంటే మాత్రం … త్రాగ వలసినదిగా ప్రజలను హెచ్చరించాలి నగరంలో నివసించే ప్రజల ఆరోగ్యానికి నీటి సరఫరాకు సన్నిహిత సంబంధం వుంది ఈ విషయంలో ఏ మాత్రం అశ్రద్ధ చూపినా లెక్కలేని మరణాలుగా రోగాలు వ్యాపించవచ్చు. అందుచేత పరిశుభ్రమైన నీరు సరఫరా చెయ్యడం పురపాలక సంఘాల ప్రధాన కర్తవ్యం పట్టణాల్లో అతిజాగ్రత్తగా నిర్వహించవలసివున్నది.

పాల సప్లయి

నీటి తరువాత నిర్వివాదముగా 'పాలు' రోగ క్రిములను వ్యాపింపచేయటంలో ముఖ్యమయినవి … పసిపాపల ఆహారమైన పాల విషయంలో జాగ్రత్త ఎంతైనా అవసరం. పాలలో చెడుకలుపు చేతనే శిశు సంరక్షణ దుర్భరమవుతున్నది. వ్యాధులు వ్యాపించి శిశు మరణముల సంఖ్య ఎక్కువవుతోంది. జనాభా మూలస్తంభమైన ఈ పసిపాపల రక్షణకు కఠిన ధర్మంతో తీసుకొని పాలు, పాల పరిశోధనలు. అమ్మే పాలు శుభ్రంగా వుండేటట్లు చూడాలి … నగరవాసులకు పాల సప్లయి చేస్తే ఎంత బాగుంటుంది! ప్రతి మ్యునిసిపాలిటీ, నగర పరిధిలో ఒక పాల డిపోను స్థాపించి, ఆదర్శమైన … నిర్మించి, ఆరోగ్య వర్ధనంపై విలువైన పాలు అందచేస్తూ ప్రజలను, పాలవాళ్ళను ప్రబోధించాలి.

మాంసము :

మానవాహారమైన మాంసం … మరొక … పట్టణంలో జంతువుల ఆరోగ్యం పరిశీలించాలి. కబేళాలనుంచి కొట్టువరకు తెచ్చేటప్పుడు వ్యవహరించే క్రమం తెలియాలి. మాంసం విక్రయించే మార్కెట్లు మలినంగా లేకుండా చూడాలి. అలా కాకపోతే తినకూడని మాంసాన్ని ప్రజలు తినవలసి వస్తుంది. రోగపీడితమైన జంతువుల మాంసం తింటే ఆరోగాలే మనకి సంక్రమిస్తాయి అందుచేత వధించుటకు ముందే జంతువుల పరీక్షించడం అవసరం. మాంసమును శుభ్రమైన శీతల ప్రదేశంలో వుంచి అమ్మకోటం చాలా మంచిది. మద్రాసు నగరంలో రు. 2,50,000 ఖర్చుపెట్టి మంచులో మాంసము నిలవ చేయడానికి వీలైన భవనం నిర్మిస్తున్నారు.

పట్నాలలో విక్రయించే ఆహార దినుసులన్నీ కొద్దిగానో గొప్పగానో ఆరోగ్యానికి అపాయకరంగానే వుంటున్నాయి. వర్తకాలలో కల్తీవున్నా, పరిశుభ్రత లేకపోయినా, నిల్వవుంచినాను ఆరోగ్యానికి ప్రమాదం సంభవిస్తుంది. అందుచేత ఆహారపదార్థాలు వుత్పత్తిచేసే స్థలాలు, వాటితో వ్యవహరించే వ్యక్తులు, విక్రయించే అంగళ్లు, పరిశుభ్రంగా వుండాలి. ఇందుకు జాగ్రత్తగా పరిశీలనచేసే ఆరోగ్యశాఖ అవసరమవుతుంది.

వీధుల పరిశుభ్రత

మంచి ఆహారం వసతిగా లభ్యత నగర పారిశుద్ధ్యం ముఖ్యం. వీధులను శుభ్రం చేయడం రవాణా సౌకర్యాలకేకాదు. ప్రజారోగ్యానికి కూడ అవసరమే. మురికి, చెత్త చేరినచోట ఈగలు ముసురుతాయి. రోగ కారణాలైన క్రిములన్నిటిని వ్యాపింపచేయటంలో ఈగకు మించినది మరొకటిలేదు, కనుక నగరవీధుల్ని పరిశుభ్రపరచడంలో శ్రద్ధ చూపాలి మనం. వీధులలో వారేసిన తుక్కులోను, అవతలకు నెట్టివేసిన … నిర్జీవ పదార్థాలెన్నో వుంటున్నాయి బొగ్గు, బూడిద, తుక్కు, దూగర, చెత్త, చెదారం, ఎల్లిపాత్రలు, సీసాపెంకులు, పాతకాగితాలు, పనికిరాని వస్తువులు మొదలైనవన్నీ "రంప" అనే పేరుతో వీధులో పారేస్తాము … పురపాలక సంఘం ప్రతినిత్యం రెండు పూటలా వీధుల శుభ్రపరచాలి. ప్రతి యింటి ముందర పెట్టెంచి, డబ్బాలలో వేసేటట్లు గృహస్థులను హెచ్చరించాలి. ఈ విషయంలో ప్రజల సహకారం ఎంతైనా అవసరం. … రెండు పూటలా తుడిచే … కడిగే … ఎంతైన అనారోగ్యంగాను వుంటూ … సందేహంలేదు.

దోమల ప్రమాదం

దోమకాటువల్ల ఒక వ్యక్తినుంచి రోగములు మరొక వ్యక్తికి సంక్రమిస్తాయన్న సంగతి మనందరికి తెలుసు నీరు నిలవవుండే ప్రతి పల్లపు ప్రదేశంలోను ఈ దోమలు ఉత్పత్తవుతున్నాయి. … మందుగాజులద్వారా నశింపచెయ్యాలి. నగర మధ్యస్థలంలో … ప్రాంతంలోను ఉండే కాలువ ఒడ్డును ఎప్పటికప్పుడు శుభ్రం … మున్సిపల్ సంఘానికి … కావాలి.

వైద్య పరీక్ష

పాఠశాలల్లో చదువుకునే బాలబాలికలకు వైద్య పరీక్ష చేయించాలి. … గల అంటువ్యాధులను కనిపెట్టడానికే కాకుండా, వారి ఆరోగ్యమును ఎప్పటి కప్పుడు కనిపెట్టి కాపాడుటకు కూడ ఈ వైద్య పరీక్ష అవసరమవుతుంది. ఏదైనా వ్యాధి ఏ పిల్లలకైనా కనబడితే అప్పుడే చికిత్స చేయించి, వ్యాధిని నిర్మూలించటానికి అవకాశం వుంటుంది.

కంటిజబ్బులు, పంటిజబ్బులు, గొంతుక రోగాలు, కోరింత దగ్గు మొదలైనవి బాలబాలికలలో విశాలంగా ప్రబలివున్నాయి. వాటిని ఉపేక్షిస్తే కాలక్రమంలో వారి ఆరోగ్యం చెడి నిర్వీర్యులౌతారు ప్రజారోగ్యమే పరమలక్ష్యంగా ఎంచే పురపాలక సంఘాలు … ఈ బాలబాలికల ఆరోగ్య రక్షణలో అమిత శ్రద్ధ చూపాలి.

ప్రసూతి గృహాలు - శిశు సంరక్షణాలయాలు

పురపాలక సంఘాలు ప్రజారోగ్యం విషయమై చేసే కృషిలో … కనిపించే తల్లులు, కడుపుతో వున్న స్త్రీల విషయంలో శ్రద్ధవహిస్తే, బాలబాలికలు బాగుండటానికి అవకాశముంటుంది అపాయకత్వం అజ్ఞానం, మూఢత్వం మూఢ నమ్మకాలు … ప్రబలి వున్నాయి. పురపాలక సంఘాలు … ప్రచారం చేస్తూ, … గర్భిణీ స్త్రీలను, గర్భగత శిశువుల ఆరోగ్యంగా వుంచే విధానం నచ్చచెప్పాలి. వైద్య సహాయం విరివిగా చేసికోవాలి. తల్లి సహాయంతో కంటె కడుపులో వున్న పిల్ల విషయములో ఎక్కువ శ్రద్ధ తీసుకుంటే తల్లికి తల్లి, పిల్లకు పిల్ల రక్షింపబడతారు. ఇందుకోసం శిశు సంరక్షణాలయాలు, ప్రసూతి గృహాలు, ప్రతి మ్యునిసిపాలిటీ స్థాపించి ప్రకాశవేశ చేయాలి.

అంటువ్యాధులకు ఆసుపత్రి

అంటురోగాలకు కారణాలు, అవి వ్యాపించే విధానాలు మనకు బాగా తెలిసినప్పుడు వాటిని నిరోధించడమంత కష్టమైన పనికాదు రోగ కారణాలను నిరోధించి నిర్మూలించడంతోపాటు, రోగిని ప్రత్యేకించడముకూడా అవసరమవుతుంది రోగిని ప్రత్యేకించి వ్యాధిని వ్యాపించకుండా చెయ్యడం … పట్నవాసాలలో … అంటువ్యాధుల చికిత్సకు ప్రత్యేకంగా ఆసుపత్రులు నిర్మించాలి

అనేకంగా వున్న నేటి ఆరోగ్యశాఖయొక్క విద్యుక్తధర్మాలలో ప్రజారోగ్య సంరక్షణకు … శ్రద్ధ వహించవలసినవని కొన్నిమాత్రమే యిక్కడ ఉదహరించాను. అయితే ఈ కార్యకలాపాలు కంటకు అమితం ధనం కావలసివుంది. పురపాలక సంఘమునుండి … ఆరోగ్యశాఖకై వెచ్చించవలసిన … అన్నిటికన్న విలువైనది ప్రాణం కదా. ప్రాణావానమైనది ఆరోగ్యం. అట్టి ఆరోగ్య రక్షణకు ఎంత సొమ్మైనా వెచ్చించడం ధర్మమే.

సంఘశ్రేయస్సు

ప్రతి పట్నం మన … నివసించు ప్రాంతాలు ఎంత పరిశుభ్రంగా వుంటే మొత్తం మీద నగర స్వరూపం అంత బాగుంటుంది. పట్నవాసపు జీవనానికి, … పరిసర ప్రాంతాలు, ఆ ప్రాంతాల చెంత పూరి గుడిసెలు అవసరమవుతాయి ఈ గుడిసెలు … అనారోగ్యంగాను వుంటున్నారు. సాధ్యమైతే ఈ గుడిసెలు పూర్తిగా తీసివేయడం మంచిది. … ఆరోగ్యవంతమైన ఇళ్ళు కట్టించే … గృహనిర్మాణ చట్టం గుడిసెలకూడ వర్తింపచేస్తే బాగుంటుంది.

ఆస్పత్రులు

ఆయా ప్రాంతాలలో అన్ని సౌకర్యాలు కలిగి, ప్రజోపయోగకరమైన ఆస్పత్రులను ప్రతి నగరంలో నిర్మించడానికి అందరూ గుర్తించాలి. … రోగాలతో బాధపడుతున్నారు.

విశ్రాంతికి ఆరోగ్యానికికూడా స్నానం అవసరం. పట్నాలలో బీద ప్రజలకు పరిశుభ్రంగా స్నానం చేయుటానికి, శుభ్రతతో వుండటానికి, తగిన సదుపాయాలు లేవు. ప్రజారోగ్యం బాగుపడాలంటే మరుగు దొడ్లు, స్నానపుగదులు నిర్మించితీరాలి. పగలంతా శ్రమపడి పనిచేసి … ఈ స్నానపుగదులు మరుగుదొడ్లు ఎంతైనా అవసరమని వేరేచెప్పాలా?

భిక్షుక సంరక్షణ

వరమూర్తి దృష్టితో చూడవలసినది భిక్షుకుల సంరక్షణ. మానవునికి అత్యావశ్యకమైన కనీస సౌకర్యాలుకూడా లేక బాధపడే ఈ దురదృష్టవంతుల రక్షణకు తగిన ఏర్పాట్లు జరిగితీరాలి. ఇందుకు వ్యక్తిగత సహాయంకన్న సాముదాయక సహాయం అవసరంగా కనబడుతోంది. వ్యక్తిగత సహాయంవల్ల భిక్షుకమే వృత్తిగాగల వారి

(మిగతా 9 వ పేజీలో)

ప్రకటన

స్వాతంత్ర్య దినమునాడు మా నూతన 'కార్‌వాన్‌సిస్' విశ్రాంతి భవనమును ప్రారంభింపుమని మా ఖాతాదారులకు సంతోషపూర్వకముగా తెలియపరుచుచున్నాము.

బెజవాడలో
ఆధునిక విశ్రాంతి భవనము
"కార్‌వాన్‌సరాయ్" లిమిటెడ్.



నేషనల్ ఇండియన్
లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్
ప్రోస్పెక్టస్ లేక ఏజన్సీ కావలెను, యీ దిగువ అడ్రస్సుకు వ్రాయుడు
మేనేజరు,
9 లాల్‌బజారు, మర్కంటైల్ బిల్డింగ్స్, కలకత్తా

బెజవాడ ఆఫీసు: రిజెంట్ రోడ్, బెజవాడ మద్రాసు ఆఫీసు: 34, తంబుచెట్టి వీధి, జి. టి. మద్రాసు
టుటికొరిన్ ఆఫీసు: 233, గ్రేట్ కాటన్ రోడ్, టుటికొరిన్
హైదరాబాదు ఆఫీసు: 1101, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (దక్కన్)
మదుర ఆఫీసు వెస్ట్ టవర్ వీధి మదుర
మెసర్స్ కె. రామన్ అండ్ కో. (1916) 226 పూనమల్లి హైరోడ్డు, జి టి మద్రాసు.

మూర్తి మూర్ఛహిస్టీరియా(ఫిట్సు)కు అమోఘమగుమందు
నిరపాయమైనది గర్భిణులుసేవింపవచ్చును ఎంతకఠినవ్యాధినైననూ
1.2. మోతాదులకేగుణము.
సుప్రసిద్ధఆయుర్వేదౌషధములన్నియులభించును

గురుదేవుడు (విశ్వకవి రవీంద్రుని వర్ధంతి ఈ నెల 7వ తేదీని భారతావనిలో పెక్కుచోట్ల జరిగింది)

కార్మిక, కర్షకులకు 'దేశ సంపదలో' భాగస్వామ్యం

భారతదేశంలో కమ్యూనిజం నివారణకు ఏకమార్గం

సర్ సి. పి. రామస్వామి అయ్యర్

[కమ్యూనిజం నిర్మూలనకు ఏకమార్గం దారిద్ర్య నిర్మూలనమేననీ, పరిశ్రమలలో కార్మికులు, భూములలో కర్షకులు ఏదోవిధంగా భాగం లభించినప్పుడే కమ్యూనిష్టు ప్రమాదం సంభవించదనీ, ఒకే రాజకీయ పక్షానికి అత్యధిక ప్రాబల్యంవుంటే ప్రజాస్వామ్యం ఫలప్రదం కాజాలదనీ సర్ సి. పి. రామస్వామి అయ్యర్‌గారు ఈ వ్యాసంలో వివరించారు.

—ఎడిటర్]

రాకపోకలు పెరిగాక, పరస్పర సంబంధాలు అతి స్వల్పంగావున్న, హ్రస్వ రోజులమాట ఎలావున్నప్పటికీ, ఈనాడుమాత్రం ప్రపంచంలో దూరభారాలు తగ్గిపోయాయి.

విమానాలు, వైర్లెస్, బ్రాడ్‌కాస్టింగ్‌సౌకర్యాలు మూలంగానేమి, టెలివిజన్ మూలంగానేమి మానవ గురించిన కాలిక ప్రయాస, మానసిక ప్రయాస లేకుండా పోయాయి. తత్ఫలితంగా, ప్రపంచంలోని సమస్త సమస్యలు మానవులకు కూడా ఇట్టే తెలుస్తున్నాయి.

ఈ ప్రపంచంలో ఏ కుగ్రామంలోని కష్టసుఖాలుగాని, కల్లోలాన్నిగాని మనం విస్మరించడానికి ఇప్పుడెంతమాత్రం సాధ్యపడదు. ఎందుచేతనంటే, మనకు ఇష్టమున్నా లేకపోయినా వాటి పరిణామం మనకు సంబంధించక తప్పదు.

కాంతియుతమైనదైనప్పటికీ మనం రాజకీయ విప్లవం మంచి దాటుకు వచ్చాము. బ్రిటిష్ ప్రాబల్యంనుంచి రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించాము.

కాని, నూతనంగా సాధించిన స్వాతంత్ర్యానికి కొంతకాలం అనుభవించిన విమ్మటగల స్వాతంత్ర్యానికి పోనుపోను వ్యత్యాసం కనిపిస్తుంది. ఇది ఇండియా విషయంలోనేకాదు, చిరకాలం నుంచి స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్న బ్రిటన్, అమెరికాలవంటి దేశాలలోకూడా ఇంతే.

పూర్వపు ఆర్థికశాస్త్రవేత్తలేమి, రాజనీతిజ్ఞులేమి ప్రబోధించిన రాజకీయ లక్ష్యం స్వేచ్ఛ. ప్రజాప్రాతినిధ్యంగల, లేదా ప్రజాస్వామికమైన సంస్థల నిర్మాణంవల్ల ప్రపంచానికి భద్రత దానికదే రాగలదని పూర్వులు విశ్వసించారు.

ప్రతి వ్యక్తికీ అతడు చెయ్యదలచిన పనికేమి, అతడు కలిగివుండదలచిన సంబంధ బాంధవ్యాలకేమి స్వేచ్ఛవున్నట్టయితే స్వాతంత్ర్యం ధర్మబద్ధం కాగలదని భావించబడింది.

దీనిని ప్రాతిపదికగా తీసుకొని జరిగింది నట్టయితే, ఫ్రెంచి విప్లవంగాని, అమెరికన్ స్వాతంత్ర్య సమరంగాని వంశ వ్యవస్థను కల్లోల పరచడానికి ఉద్దేశింపబడినవి కావన్నమాట. కాని ఆ విధంగా జరగలేదని త్వరలోనే గ్రహించబడింది. ఆ విస్మృత అనతికాలంలోనే నిర్మాణాత్మకమైన పెట్టుబడిదారీ విధానం, బూర్జ్వావిధానం ప్రాబల్యం పొందినవనీ, వంచకులు వీటికి అండగా వున్నవనీ, స్వేచ్ఛ అనేది కేవలం భ్రమ అని తేలిపోయింది.

కమ్యూనిస్టు సిద్ధాంతాలు తలయెత్తడంతో పని లేకుండానే అనేక పాశ్చాత్యరాజ్యాలలో ఆస్తి పాస్తులకు, పరిశ్రమలకు, వాణిజ్యానికి సంబంధించిన ఒక విప్లవం బయలుదేరింది.

సాంఘిక న్యాయం

త్వరితగతిని దృఢతరమౌతున్న ప్రస్తుత లక్ష్యం సాంఘిక న్యాయంగాని, ఎమాదత్వం కాదు. ఆర్థికంగా వ్యత్యాసం వుండరాదనీ, కనీస జీవన సౌకర్యాలకేమి, సుఖానికేమి పరిమితం లేకుండా వుండాలనీ వక్కాణించబడుతున్నది. పని గంటలు తక్కువచేయాలనీ, విజ్ఞాన, వినోదాది కాంక్షలకు తీరిక వుండాలని కోరుతున్నారు. ఇవన్నీ కలిపినదే సాంఘికన్యాయం.

వీటిని అనుసరించి, సంఘంలోని ప్రతి తరగతికి చెందిన స్త్రీ పురుషులు అనారోగ్యంవల్లనేమి ముసలితనంవల్లనేమి, చివరకు యుద్ధంవల్లనేమి తమ జీవనసౌకర్యాలకు ఎట్టిలోపం రాకూడదని గ్రహించడం జరిగింది.

గత రెండు ప్రపంచయుద్ధాల గుణపాఠంబట్టి, యాటంబాంబువంటి మారణాయుధాలవల్ల మహోపద్రవం జరగగలదని గ్రహించడంబట్టి జన సామాన్యంలో శాంతికామిత్వం దృఢతరమైంది.

అందుచేత, ప్రతి ఆధునిక ప్రభుత్వం పైన పేర్కొన్న విషయాలనన్నింటినీ గమనించవలసి వచ్చింది. వస్తు సముదాయాన్ని పుష్కలంగా ఉత్పత్తి చెయ్యడం, జీవనప్రమాణం వృద్ధికావడం మున్నగునవి లభించగలవన్నంతమాత్రంచేత జన సామాన్యంలో ధైర్యోత్సాహాలు జనించలేదు. ఇందుకు కొన్ని కారణాలు కలవు. ఆహార పదార్థాల కొరత, అవి పంపిణీ చెయ్యబడడంలో వ్యత్యాసాలు, పరిశ్రమలను క్రమబద్ధం చెయ్యకపోవడం మున్నగునవి ఈ కారణాలు.

అంతేకాక, ఉత్పత్తులలో ఆధునికమైన కొన్ని పద్ధతులవలన క్రొత్త చిక్కులు ఏర్పడ్డాయి. యంత్రాలు చెయ్యలేని పనిలేదు. అందుచేత కార్మికుడు తన హస్తకౌశల్యంపట్ల గర్వపడవలసిందేమీ లేదనుకుంటున్నాడు. పూర్వపు శిల్పంవలెనే నేటి కార్మికుడు తన నైపుణ్యం చూపడానికి అవకాశం లేదని భావిస్తున్నాడు.

కార్మికుల విద్యుత్సాహాన్ని పోగొట్టి, వారికి భద్రత కల్పించడం రాజనీతిజ్ఞులు పరిష్కరించవలసిన సమస్య. కార్మికుని కాయకష్టంవల్ల ఎంతపని జరిగిందని మాత్రమేకాక, అతడు మనకార్యంసాధించినట్లుఉత్సాహందేటటుగాకూడా చెయ్యడం అవసరం. ఈ విషయంపట్ల బాధ్యత వహించడానికి వీలుకాదు.

ఒక విషయమైన కార్మికుడు చెయ్యవలసిన పనిని విభాగించి, ఒక్కొక్క భాగాన్ని ఒక్కొక్కనికి అప్పగించడంవలన సంఘానికి ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతున్నట్లు కానవస్తున్నది.

ఏ కార్మికుడు కూడా తన ఎదుట లక్ష్యంలేకుండా తను చేసేదానిలో పరితనం వున్నదని గుర్తుపడడు. పైగా తనవిధిని మందంగాచేస్తాడు. అందువల్ల వచ్చే అనర్థాలను గుర్తించడు కనుకనే అత దానివిధంగా చేస్తాడు.

దీని ఫలితంగా, కార్మికుల అవసరం లేకుండా యంత్రాలచేతనే అన్ని పనులు చెయ్యించాలని పారిశ్రామికంగా ఉన్నతిని పొందిన దేశాలవారు ఆలోచించవచ్చు.

యంత్రాలవల్ల ఉత్పత్తులు మితిమీరి జరిగినప్పుడు అర్థికంగా విషమస్థితి రాగలదు. పనులు మిగిలిపోతూ వుండడం, అమెరికాలో ప్రస్తుతం వున్నట్టుగా నిరుద్యోగ సమస్య ఏర్పడడం, ప్రతిదేశం సాధ్యమైనంత ఎక్కువగా ఎగుమతిచేసి, సాధ్యమైనంత తక్కువగా దిగుమతి చెయ్యాలని చూడడం మున్నగు అనర్థాలు రాగలవు.

ఇండియాకు ఇప్పటికింకా ఇటువంటి చిక్కు లేమీ కలగలేదు. పరిశ్రమలను మితిమీరి యాంత్రికయం చెయ్యడంవలన కలిగే ప్రమాదాలను గుర్తించడం మంచిది.

కమ్యూనిజం ప్రమాదం

యంత్రాలను విరివిగా నెలకొల్పడంలో కమ్యూనిజానికి ప్రాబల్యం కలిగే ప్రమాదం కూడా వున్నది. ఏ దేశంలో ప్రజలు మానసికంగా అశాంతితో వుంటారో అక్కడే ఇది ఎక్కువగా వృద్ధి అవుతూవుంటుంది.

కొందరు ధన ధాన్యాలతో తులతూగుతూ, కొందరు నిరుపేదలై అలమటిస్తూ వున్నప్పుడు కమ్యూనిజానికి తరుణం మంచిదవుతుంది.

జనరల్ జె.సి. హోవర్ ఈ మధ్య కమ్యూనిజం వివాదాలై చెప్పినక్రింది సూచన గమనించదగింది:

"ఆధునిక ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్నవారు, ఆకలిమంటలతో అలమటించే వారికి కమ్యూనిజం ఎట్టి అభిమానం కలగకుండా చెయ్యాలి సాంఘిక, ఆర్థికమైన అనర్థాలను నిర్మాణాత్మకమైన చర్యలద్వారా తొలగించాలి."

సర్వసమానత్వంగల ప్రపంచ వ్యవస్థనకు రష్యన్ విప్లవం విప్లవందేహంగా మిక్కిలి ఉపయుక్తమైనదే కాని, ఈ విప్లవాన్ని కొనసాగించిన వారి ఆపదలబట్టి ఇది కొనసాగలేదు. వ్యక్తిగతమైన ఎదవి వ్యూహం, వైషమ్యాలు, వివాదాలు పెరిగి రష్యాలో కమ్యూనిజం సంకుచితమైపోయింది. పార్టీ డిసిప్లిన్ దానికంటె ముఖ్యమైపోయింది. కమ్యూనిస్టుపార్టీ నియంతృత్వంవల్ల అనేక దేశాలలో కమ్యూనిస్టు సిద్ధాంతంఎడ్ల విశ్వాసం కలవారికిపూడా వ్యతిరేక భావం జనించింది.

ఇదివరలో అనేక దేశాలలో మత సిద్ధాంతాలు ముందు వ్యక్తిగతమైన అభిప్రాయాలకు వ్యక్తి చెప్పబడేది సిద్ధాంతం ముందు మానవుడు నామమాత్రుడయేవాడు. ఈనాడు కమ్యూనిస్టు సిద్ధాంతం దానికి మారు మించిపోయింది. వ్యక్తిత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని, వాక్ స్వాతంత్ర్యాన్ని, ఆచరణ స్వాతంత్ర్యాన్ని కమ్యూనిజం కించపరుస్తుంది.

భారతీయ సాంప్రదాయాలు కమ్యూనిజానికి వ్యతిరేకమైనవేసుమీ. హద్దుమీరి ఎరిశ్రమలతో యంత్రాలను నెలకొల్పడం, ప్రాచ్య దృష్టితో ప్రవర్తించడం మున్నగువి జరిగితే అవి బలపడగలదు.

అందుచేత, ఇండియాకు ఇట్టి ప్రమాదం రాకుండా చెయ్యడానికి ఒకటేమార్గం కలదు. అది, పారిశ్రామికులు కార్మికులతోను, భూములు కర్షకులతోను సమాధానపడడం. అవిధంగా చేస్తే పరిశ్రమలలో భాగస్వామ్యం కార్మికులు, భూములలో తమకు పాలువున్నదని కర్షకులు తలపోయగలరు. తత్ఫలితంగా వారంతట దేశాభ్యున్నతికి చేకూడు వాకోడు కాగలరు.

కార్మికులు, కర్షకులు దేశ సంపదలో ఏదో విధంగా భాగస్వాములై తప్పు. మరేవిధంగాను కమ్యూనిజంతో విజయవంతంగా పోరాడజాలము.

ప్రస్తుతం ఇండియాలో ముఖ్యంగా జరగవలసిన క్రింద సూక్ష్మంగా పొందుపరచబడ్డాయి:

ఒకటి—పరిశ్రమల యజమానులు తమ అవసరాల్ని గుర్తించాలి. తమ సంస్థల లాభాలను కార్మికులు కూడా పంచి, వాటిలో వారు భాగస్వాములనే అభిప్రాయన్ని కలిగించాలి.

రెండు—ఉత్పత్తును క్రమబద్ధం చేసి, పోటీలు పడడాన్ని ఎర్మూలించాలి.

మూడు—పరిశ్రమలు కేవలం ఒకేచోట కేంద్రీకరించబడరాదు. ఇవి ఒకేచోట వున్నట్లయితే ప్రజలు జీవించే ప్రదేశాలు అనారోగ్యవంతంగా వుండడం, అందువల్ల ఇతర సమస్యలు ఏర్పడడం సంభవిస్తుంది.

నాలుగు—ప్యాక్స్, రాయన్ మున్నగు కొత్త వస్తువుల విషయమై పరిశోధనాలయాలను స్థాపించాలి.

ఒకే పార్టీ అత్యధిక ప్రాబల్యంలో లేనప్పుడే ప్రజాస్వామ్యం అత్యుత్తమంగా పరిఢవిల్లగలదు.

మన నూతన ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న పెద్ద ఆటంకం జాతి, మత, లేదా రాజకీయమైన మైనారిటీ వర్గాల ఎడ్ల అసహనం. అయితే, ఎహించావమే మన సహజ స్వభావం కావడం అస్పష్టం అందుచేత, ఇతర దేశాలలో కంటె మనం అధిగమించగల మార్గం సులభతరం కావచ్చు.

(మిగతా 9 వ పేజీలో)

స్వతంత్ర భారతం: ప్రగతి పథంలో రెండేళ్ల పురోగమనం

రచన
శ్రీ బూర్గుల రామకృష్ణ రావు
[నిజాం స్టేట్ కాంగ్రెస్ నాయకుడు]

భారత స్వాతంత్ర్య సమరం ప్రపంచచరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖింపబడిన ఒక అవిస్మరణీయమైన, ఉదాత్తమైన ఘట్టం. అనేక శతాబ్దాలనుండి విధాముద్రితమై, సర్వతోముఖమైన అవనతిక్రింద క్రుంగిపోతున్న భారత సింహం, మేల్కొని, ఒక్కసారి అవులించి, కన్నులుతెరచి తన పరాధీనతను గుర్తెరిగి, తనను కట్టివేసియున్న శృంఖలాలను త్రెంచివేయుటకై కాళ్లు చేతులు కదలింపకపోదనే, విగూఢమై దాగివున్న అగాధశక్తి పైకిని. ఆ బంధాలను త్రెంచివేసింది. ఈ సమరం దేనాసుర సమరం కంటె అనేక సంవత్సరాలు జరిగి దాదాపు అలాంటి పరిణామంతోనే కూడుకొని సమాప్తి చెందింది. 40 కోట్ల భారత ప్రజలు స్వాతంత్ర్య పానముమును మధించారు. అందులోనుండి, అమృతము, కల్పతరువు, ఐరావతం, చంద్రుడు, మహాలక్ష్మితోపాటు హాలాహలంకూడా పుట్టింది. అమృతంతోపాటు విషాన్నికూడా స్వీకరించడం తప్పిందికాదు. భారత గరళకంఠుడు హాలాహలమును కుత్తుకలో దాచుకొని విజయము గాంచినాడు. 15-8-47 నాడు స్వాతంత్ర్య భానూదయమయింది.

అప్పుడే రెండు సంవత్సరాలకాలం దాటిపోయిందే! అది ఒకప్పుడు ఆశ్చర్యముగుల మవుతున్నాము. ఒకప్పుడు నిజంగా స్వాతంత్ర్యం వచ్చిందా? అని విస్మేరపోతున్నాము. ప్రశ్న వేసుకుంటున్నాము. వలువైపుంచూస్తూ స్వాతంత్ర్యోదయం తరువాత ఏర్పరచదలచుకొన్న స్వర్గభూమి కన్నుల కగపడనందున కలతపడుతున్నాము. ఆవేదనపడుతున్నాము. మనము కట్టిన ఆకాశ హర్మ్యాలు, కాంచిన సుఖస్వప్నాలు, కేవలం గగనకుసుమాలై, కలలై పోయినవని అప్పుడే ఉద్రేకిస్తున్నాము. కాని "కాలం" అను ఈ రహదారిపై యుగయుగాలనుండి అడుగులు వేయుచు నడుగులెత్తుచు, ఎగురుచు, అలసిపొంచి సొక్కుచూ, తిరిగి లేచి, నడచి ఉరుకుచున్న మానవజాతుల దీర్ఘ చరిత్రపై ఒక క్షణం దృష్టి ప్రసరించినచో మన ఉద్రేకం తగ్గి, నమ్రతాభావం ఏర్పడి, సుఖంగా ఆలోచింపకపోదు. కాని ప్రజాదీకంలో ఎటుదిక్కుచూచినా వ్యాకిపోవుచున్న నిరాశను ఉదాసీనతను మాత్రం మరచిపోలేము. సామాన్యమైన ప్రతిజావనుని హృదయంలో రగిలిన మంటలు, వానికలో పొంగి పొరలే ప్రశ్నాపరంపరలు అంటువ్యాధులవలె పసిపోకూడ తీవ్రిస్తున్నాయి. ఈ విధంగా బాధించబడినపుడు, స్వాతంత్ర్యం రాలేదు, వచ్చింది ఆధ్యమాత్రమేకాని, కలయో కల్లయో భాని విజంకాదనిపించా తోస్తుంది. ఈ బాధ కేవలం ప్రజాసామాన్యానికీ, బుద్ధిజీవులైనవారికీ, ప్రభుత్వంలో లేనందున విమర్శకామాత్ర దుకలత కల్గినవారికే కాక, ప్రభుత్వ కార్యభారమును నిర్వర్తిస్తున్న మన అధినేతలపుకూడా ఆవరిస్తున్నది. అత్యున్నతమైన కొంత బుద్ధైతే, తమ ప్రయత్న ఫలములను కొలుచుట కలవాటుపడిన మనజాతీయ నాయకాగ్రణులకు నిరుత్సాహం కలుగుట సహజమే.

అయితే ఈ రెండు సంవత్సరాలలో మనం గడిపిన స్వాతంత్ర్యం జీవనం కేవలమూ అధ్వాన్నమేనా? ఈ కాలంలో మనం గావించిన కృషి, దాని ఫలితమూ, రెంటూకూడా కేవలం శూన్యమేనా? దానికేమి విజయకట్టుటకు వీలులేనా అని ఒకమారు ఆలోచించుకొనుట మన విద్యుక్తధర్మం. ఆహారంలేమి, ధరలు పెరిగిపోతున్నాయి. లైటు, కార్మికులు మొదలగు శ్రమ జీవుల కష్టనిష్ఠూరాలు తగ్గలేదు. పరిపాలనావిధానంలోని లోపాలు అడుగడుగునా ఉన్నాయి...నాటిక పన్నెలు, ఎన్నెలహేతువులు యథాప్రకారంగా ఉన్నాయి. లంచగొండితనం హెచ్చింది. అవలక్షాలు గపుపంబ్లు కిరికృతమై, అనేకవిధములగు లవిటిలిని. కార్యములను తొలగునది. ఈ విధంగాఅనే

వగా పరంపరలు మూలమూలనుండి కొంతరలుగా తైలుదేరుతున్నవి. కాని ఈ రెండు సంవత్సరాల కాలంలో జరిగిన మార్పులు, చేసిన కృషిని, కలిగిన ఫలితాన్ని లెక్కకట్టి చూచుకొని ఆమూల్యం వేసుకొనేనంత ఓపిక లేనందువలన మనం అందరం కూడా నిరాశాపూరుల మవుచున్నాము. 1947 ఆగష్టు 15 నాడు స్వాతంత్ర్య పతాకాన్ని ఆనందంతో ఎగురవేయునపుడు మనమేవ్వరం కూడా తరువాత నాలుగైదు నెలలలో కలిగిన సంక్షోభాన్ని, దుర్భరమైన దృశ్యాలనీ, చూస్తానని అనుకోలేదు. జ్వాలాజాలంవలె వేంచి, దేశంలో రుధిరధారలు ప్రవహించాయి. లక్షలాది ప్రజలు ప్రాణమాన విత్తాలను గోల్పోయారు. దుష్టుని ప్రకయ తాండవన్యాయం కనులార చూశాము. ఈ మహాసంక్షోభంవల్ల దేశానికి తీరనినష్టం కలిగింది. ఇప్పటి కింకా తేరుకోలేము. తేరుకోవడానికి పది సంవత్సరాలు పట్టవచ్చును. అంగ్లేయులు పెట్టిపోయిన విషబీజంలో యిది ఒకటి. ఇంకా దీని కువసాయమైన కాశ్మీర్ యుద్ధం ముగియనేలేదు. కాని మధ్యన కలిగిన ఈ విపత్తులను ఎదుర్కొనుటలో మన ప్రభుత్వం ముఖ్యనిరవధిక ధైర్యసాహసాలు, ఉపజ్ఞ చూపక పోలేదు.

దేశ విభజన పరిణామంవల్ల కలిగిన ముఖ్య మొదటి విపత్తు శరణార్థుల సమస్య. ఒక్క పశ్చిమ పంజాబునుండే దాదాపు అరవై లక్షల ప్రజానీకం తమ యిళ్లవాకిళ్లు వదలిపెట్టి భారత యూనియన్ ప్రాంతంలోకి రావలసి వచ్చింది. విభజనవల్ల భారతదేశంయొక్క వైశాల్యం (12,20,099) చదరపుమైళ్ళవరకు తగ్గిపోయింది. జనాభా (31,90,00000) వరకు తగ్గింది. బొమ్మదేశాలు రయిపోయినాలు. ప్రత్తి గోధుమలు, జనుము పండించు విశాలమైన భూభాగాన్ని భారతదేశం కోల్పోయింది. బెంగాలు పంజాబు రాష్ట్రాలు తమ ఆర్థిక సంపత్తులను కోల్పోయినాయి. ఇంతగొప్ప సంఖ్యలో శరణార్థులను మొట్టమొదట రక్షించి తీసుకొనివచ్చి, పోషించి, వారికి పదు పాయములు కల్పించటం, క్రొత్తగా ఏర్పడిన భారత ప్రభుత్వానికి ముఖ్యమైన తలనొప్పిగా పరిణమించింది. వారందరికి తిరిగి సుఖజీవనాది కలిగించుట భారత ప్రభుత్వం కర్తవ్యం. అతి ధైర్యంతో, ఓపికతో ఈ సమస్య నెదుర్కొని ఎన్న సోదరీసోదరులను తల్లిబిడ్డల సురక్షితంగా దాచుకోగలిగింది.

ఆహార పదార్థాల పరిస్థితి స్వాతంత్ర్యంకంటె పూర్వంనుండే దేశాన్ని అత్యంతంగా కలవరపెట్టుచుండేది. గోధుమలకు పుట్టినిల్లయిన పంజాబు, సింధురాష్ట్రాలు, బియ్యం ఎగుమతియున్న బెంగాలు, పాకిస్తానులో చేరిన తరువాత ఈ సమస్య మరింత గట్టిగా పరిణమించింది. కంట్రోలు, ధాన్యసేకరణ, రేషను మున్నగు విధానాలలో ఎన్ని లోపాలున్నా, ప్రజానీకానికి ధర పెరిగినందువల్ల ఎన్ని ఇబ్బందులున్నా, ఈ రెండు సంవత్సరాలకాలంలో ప్రభుత్వం తన సర్వశక్తిని వినియోగించి దేశంయొక్క ఏమూలనూ క్షామంవంటిది రాకుండా కాపాడింది.

విభజన మూలాన ఏర్పడిన దుర్భర ఆఘాతాన్ని ఎదుర్కొనటం, మతం పేరిట జరిగిన ఘోర దురంతాల నరికట్టి, క్రియా ప్రతిక్రియా రూపకమైన దుష్పరిణామంనుండి దేశాన్ని తప్పించి... [illegible]

నాయకులంతరినీ విద్యుత్సాహ పడుతున్నది. కన్న భారతదేశం వైశాల్యం, దిద్దుబాటుకు, సరదాకు దారిచూపింది. దగ్గర ఇంటిలో అంతకంటె ఎక్కువ ప్రాముఖ్యతగల సంస్థానాల గొడ్డు సమస్య సులభంగా తేలిపోయింది.

బ్రిటిషువారు పెట్టిన రెండవ విషబీజం సంస్థానాల కుంపటి. ఈ సంస్థానాల సమస్యల భారతదేశంలోకి సమైక్యతను భంగపరచునట్టిది. ఈ సమస్య కేవలం కాశ్మీరు హైదరాబాద్ సంస్థానాలవరకు కొంతవరకు చేసింది. కాని మిగతా విశాలమైన సంస్థానాల ప్రపంచం యావత్తు ఏ ఆటంకమూ లేకుండా, దేశంతో సమైక్యత పొందింది. రాజులు మహారాజులు, రాజప్రముఖులు ఉదారత...

(మిగతా 9 వ పేజీలో)

మ్యూజియం - జాతీయ జీవనంలో దాని ప్రత్యేకస్థానం

[మానవులలో విషయ పరిశీలనా శక్తిని, కళాభిరుచిని పెంపొందింపచేసే సంస్కృతీ కేంద్రాలు మ్యూజియములు. వీటిని సందర్శించడం కేవలం విజ్ఞానప్రదమే కాకుండా వినోదదాయకంకూడా. అందుకనే ఇవి పండిత, పామరరంజకాలు. దేశసంస్కృతిని ప్రతిబింబింపచేసే ఈ మ్యూజియములను ఎలా నిర్వహించాలో, శ్రీ విజయరాఘవన్ ఈ వ్యాసంలో అనేక ఉత్తమ సూచనలు చేశారు.

—ఎడిటర్ "ఆంధ్రప్రభ"]

శ్రీ
కే. ఆర్. విజయరాఘవన్

ప్రస్తుత విద్యావిధానంలో ఏ వస్తువునైనా స్వయంగా చూచి పరిశీలించడానికి విద్యార్థికి అంతగా అవకాశం మనం ఇవ్వడం లేదు. వారు రణంగా మాటపుకు గ్రంథసరిసంవల్ల తాను నివసిస్తున్న ప్రపంచాన్ని గురించి కొన్ని అభిప్రాయాలు ఏర్పరచుకుంటారు. కాని వీటికిమాటికి సంతృప్తి కోసం గ్రంథాలపై ఆధారపడే ప్రవృత్తిని మాపింపడమే మ్యూజియం ప్రధాన లక్ష్యం. ఏనాటో కాలగర్భంలో కలిసిపోయిన పురావస్తు విశేషాలు ప్రపంచంలో ఏ మూల దొరికినా వాటిని ఒకచోట సమీకరించి భద్రపరచవలసిన అవసరం ఎంతైనా కలదు. చరిత్ర కళలు, విజ్ఞానం వీటికి సంబంధించిన విశేషాన్నిటిని భద్రపరచడానికి ఉత్తమ ప్రదేశం మ్యూజియమే. అనాదినుండి నేటివరకు మానవుడు ఏయే వస్తువులను ఉపయోగించి జీవితాన్ని అభివృద్ధి చేసుకున్నాడో ఆ వస్తువులన్నీ మానవజాతి చరిత్ర చదువుటకు ఉపయోగకరమైనవి. ఇక ఇందులో సౌందర్యానుభూతిని కలిగించే వస్తువులను కళలకు సంబంధించినవి ప్రకృతికి సంబంధించిన విశేషాలు అన్నీ ప్రకృతి విజ్ఞానానికి, ప్రకృతి చరిత్రకు సంబంధించినవి.

ప్రాచీన, ఆధునిక కాలంలోని నాటి దారితక సంస్కృతికి సంబంధించిన ప్రతి వస్తువు విశేష... [illegible]

నాడు అది దర్శన రమణీయంగా ఉంటుంది. ఇక వైజ్ఞానిక వస్తుప్రదర్శనశాలలంటే ఇందులో ప్రకృతి రహస్యాలకు సంబంధించిన సర్వమూ ప్రదర్శింపబడుతుంది. మనం నివసిస్తున్న ప్రపంచాన్ని గురించి తెలుసుకోవడానికి ఇవి ఉపకరిస్తాయి. ఇవేకాకుండా పరిమిత ప్రయోజనం గలవే అయినా దేశకాలాలకు సంబంధించిన వస్తుప్రదర్శనశాలలు అనేకం వుంటాయి.

సర్వసాధారణంగా ఈ మ్యూజియములు సర్వజనాకర్షణీయంగా వుండాలి. ఏదో అతి విచిత్రమైనవి అసాధారణమైనవిమాత్రమే మ్యూజియములో ప్రదర్శింపబడాలి అన్న వాదానికి అంత ఆధారం ఏమీలేదు. నిజానికి ఎక్కడో సర్వసాధారణమైన మ్యూజియములు ఇలా వుండవలసిన అవసరమేలేదు. మామూలుగా నిత్యజీవిత విధానానికి సంబంధించే విశేషాలు... [illegible]

కావచ్చు కాని శైవ జీవిత చరిత్ర ప్రాముఖ్యం కున్న వారికి ఇది అంత ప్రధాన వస్తువు కాకపోవచ్చు ఏదైనా ఇలాగే వుంటుంది.

సాధారణంగా మ్యూజియములు నిర్వహించడంలో ప్రధానోద్దేశ్యం కంటిచూపుద్వారా విజ్ఞానాభివృద్ధికి అవకాశం కలిగించడమే. మామూలుగా మ్యూజియంలో ప్రదర్శింపబడే వస్తువులన్నింటిని గురించి ప్రేక్షకులు జాగ్రత్తగా ఆలోచించవలసిందే. ఈ వస్తువులను జాగ్రత్తగా పరిశీలించి కొంత కొత్త వస్తువులనుగురించి పరిశోధనచేసి తెలుసుకోడానికి విద్యార్థికి అనేకవిధాల అవకాశం లభిస్తుంది. అర్థాంగా జ్ఞానప్రాప్తి కలుగుతుంది. వివిధ విషయాలకు సంబంధించిన వస్తువులు సేకరించబడ్డ మ్యూజియాలలో ఈ పరిశోధనలు జరగడానికి అవకాశం వుంటుంది. అయినా చిన్న చిన్న మ్యూజియములలో స్థలం పరిమితంగా అయినా ఈ పరిశోధన సాగించడానికి అవకాశం లేకపోలేదు. అయినా మ్యూజియములు ప్రజానీకంగా ఉండాలంటే ఒకవంక అవి మనస్సుకు వికాసం కలిగిస్తూ వుండాలి. వేరొకవంక సౌందర్యానికి దోహదంగా వుండాలి. అప్పుడే ఇవి వర్ధిల్లగలవు.

ఏ కాలంలో అయినా కళాప్రియులే సూక్ష్మగ్రాహులు. ఈ ప్రపంచంలో ఏ విషయాన్ని గురించి అయినా వారి మనస్సులలో శాశ్వతమైన అభిప్రాయాలను అతివేగంగా ప్రవేశపెట్టవచ్చు. అందువల్ల ప్రతి మ్యూజియము ఈ రంగంలో సత్ఫలితాలను సాధించడానికి విశేషంగా కృషి చెయ్యాలి. ఉపాధ్యాయులు తమ శిష్యులను మ్యూజియములకు తీసుకువెళ్లి అక్కడి ముఖ్యవిశేషాలను గురించి సవివరంగా వారికి బోధించాలి. ఇందువల్ల వారిలో వస్తు, విషయ పరిశీలనాశక్తి, కళతా, సహజ ధారణ పొందుతుంది. దేవిలో ఏమే పోలికలు ఎక్కువో, దేనిలో భేదాలు ఎక్కువో వారు చూచి గ్రహించగలుగుతారు. అందువల్ల ఇతరులపై ఆధారపడకుండా ప్రతిదానిని స్వయంగా చూచి నిర్ధారించుకోవాలనే పరిజ్ఞానం వారికి కలుగుతుంది. నల్లబల్లమీద వ్రాయడం, పోటోలు చూపడం, రంగుబొమ్మలు ప్రదర్శించడం ఇవన్నీ మంచివద్దతులే కాని అన్నింటికన్నా ఆ వస్తువును ముందుగా చూపించి దానిపై పాఠం చెప్పడం ఉత్తమోత్తమమైన పద్ధతి.

మ్యూజియం ఉద్యోగుల తోడ్పాటుతో పెద్దవారు ఎవరైనా మ్యూజియం అంతా పూర్తిగా చూస్తే అనేక విశ్వ తరగతి పరిశ్రమ చేస్తే కాని లక్ష్యం కాని విజ్ఞానం అవగాహనకాదు వారికి దక్కుతుంది. ఇండియాలో మ్యూజియంలన్నీ ఈ సత్యాన్ని ప్రధానంగా గుర్తించి తమనుగుణంగా కృషి చేస్తున్నవి ఇంకెల్ల త్వరలోనే సత్ఫలితాలు చేకూరగలవన్నవని చెప్పవచ్చు.

పత్రికలకు సంబంధించి సంతవరకు మ్యూజియముల ప్రాధాన్యం కొంత కలదని చెప్పవలసివున్నది. సర్వసాధారణంగా మ్యూజియములో ప్రదర్శింపబడే వస్తువిశేషాలను గురించి పత్రికలద్వారా ప్రజలకు తెలియజేయవచ్చు.

సమోజిక విద్యావిధానంలో ఉపన్యాసాలు కూడా ఒక ప్రధానాంశం అయినందున అనేక మ్యూజియములలో వివిధ విషయాలపై ప్రాజ్ఞులైన పండితుల చేత ఉపన్యాసాలిప్పించడం జరుగుతూ వుంటుంది.

ఇక చిత్రకళా ప్రదర్శన శాలలు పరిశ్రమలకు సంబంధించిన కళలో నమూనాలు తయారుచేసే వారికి ఎంతో ఉపకరిస్తాయి. అయితే ఈ రంగంలో మన దేశపు మ్యూజియములు అంతగా ఉపకరించ లేక పోవడం శోచనీయం. కాని ఈ దృష్టితో మ్యూజియముల నిర్వహణనట పారిశ్రామిక వేత్తలు ఎంతో ఆసక్తిని ఎనబ్చించడమే కాకుండా నాటి నిర్వహణకు సహకరించాలు కూడా వారు నమూనాల్ని అందజేయడం ద్వారా మ్యూజియములు ప్రజలకు ఎంతో సేవ చెయవచ్చు. మన పరమకు చరిత్రలో ఏదో ఒక కాలానికి సంబంధించినవన్నదరిలో గృహోపకరణాలు అలంకరించవలసినవన్నింటవలకొంది. అప్పుడు మ్యూజియములలోవున్న నమూనాలు ఎంతో ఉపకరిస్తాయి. అలాగే ఆనాటి జీవిత విధానాన్ని గురించి వ్యాసం వ్రాయదలచుకున్న రచయితలకు కూడా ఇవి ఎంతో ఉపకరిస్తాయి.

"మాన వులలో నాగరికతను పెంపొందింపజేసే మ్యూజియముల ప్రధానలక్ష్యం కాని ప్రేక్షకుల విద్యా సంస్కారాల ప్రమేయం లేకుండా ఇవి అందరికీ దర్శనయోగ్యములు కనుక, వ్యక్తులపై వీటి ప్రభావం చాలవరకు తగ్గిపోతుందని చెప్పవలసివున్నది కాని, దరహాసమీద ప్రజలపై దీని ప్రభావంమాత్రం అధికం కాగా మ్యూజియముల ప్రధానాశయం ప్రజాసేవే.

మ్యూజియముల కృషిఫలితంగా మన ప్రాచీన వైభవాన్నిగురించి ప్రజలకు తెలిసేగా వివరించవచ్చు. అలాగే ఇతరుల సంగతికూడా తెలియ చెప్పవచ్చు. అందువల్ల భవిష్యత్తునుగురించి వారిలో ఎంతో ఆసక్తిని రేకెత్తించవచ్చు. అలాగే వారి నిత్యజీవితంలో సౌందర్యోపాసనముకూడా పెంపొందించవచ్చు.

మ్యూజియములను సందర్శించడం విజ్ఞానదాయకమే, కాకుండా ఆనందహేతువు కూడా కాలక్షేపం కావలసిన వారికి ఆనందం కలిగిస్తూ వుండగా, విజ్ఞాన పిపాసులకు ఈ మ్యూజియములు విజ్ఞానాన్ని పైం ఇస్తున్నవి. వీటిని సందర్శించడంలో వినోదం లేకపోలేదు కూడా. అందువల్లనే ఈ మ్యూజియములను సందర్శించడానికి అటు పండితులు, ఇటు పామరులు కూడా ఎంతో ఉత్సాహపడుతూ వుంటారు.

అతి ప్రాచీనకాలంనుంచి మానవులలో వివిధ వర్గాలు, జాతులకు సంబంధించిన వస్తువిశేషాలను సేకరించేస్వభావం అనాదినుంచి మనకు కానవస్తున్నది. పూర్వకాలంలో అనేకమంది సామ్రాట్టులు, మహారాజులు తమ విజయచిహ్నాలుగా విజిత దేశాలనుండి అనేక వస్తువులను తీసుకువచ్చి భద్రపరచేవారు. ఆ తరువాత వీటి ఆధునిక... [illegible]

(మిగతా 9 వ పేజీలో)

తుదకు!
మీకు కావలసిన
ఓవల్‌టైన్
కష్టం లేకుండా దొరుకుతుంది

కొంతకాలంనుండి మావద్ద లభించినంత "ఓవల్‌టైన్" లేకపోవడంచేత కావలసినవారికి పూర్తిగా సరఫరా చేయలేకపోయాము. ఇప్పుడు సరిపడా వున్నది. మీ షాపు కొట్లలో ఇప్పుడు తేలికగా మీకు 'ఓవల్‌టైన్' దొరుకుతుంది.

రుచికరమైన "ఓవల్‌టైన్" ఆరోగ్యానికి చక్కని పానీయం. చక్కని నిద్రపట్టడానికి చక్కని సాధనం. పిల్లలకు శక్తి ఉడిగినవారికి బాలింతలకు పుష్టికరమయిన ఆహారం. దేహానికి బలం చేకూర్చగల బార్లీ, పిండి, పాలు, గుడ్లు మున్నగు పుష్టికరమైన పదార్థాలు తయారుచేయబడింది. 'ఓవల్‌టైన్'కోసం నేడే మీ వర్తకుని కొట్లలో దర్యాప్తు చేయండి. వదులు పదార్థము కొనవద్దు.

డిస్ట్రిబ్యూటర్లు: (గ్రోపు) ఇండియా (ఇండియా) లిమిటెడ్, పోస్టుబాక్స్ నెం 1205 మద్రాసు. బొంబాయి కరాచీ అండ్ కలకత్తా; మలబార్ కోసం గ్రంథ్లీవు అండ్ స్కాటిష్ జాయింట్ కో-ఆపరేటివ్ హోల్‌సేల్ సొసైటీ, లిమిటెడ్, కాలికట్.



"ఓవల్‌టైన్" త్రాగడ మెలా?

రుచికరమైన "ఓవల్‌టైన్"ను వేడి పానీయంగాగాని, లేదా చల్లని పానీయంగాగాని పుచ్చుకోవచ్చు ఎంతో పుష్టివున్న ఈ దల్లటి పానీయం మంచిది అందులోనూ వ్యాయామానంతరం చల్లటి పానీయం బడలిక పోయిని, ఉత్సాహాన్ని కలిగిస్తుంది.

0288

కామన్ వెల్తు
అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్ - పూనా సిటీ
జీవిత, అగ్ని, యాక్సిడెంటు సంబంధములపై
కృష్ణా - కర్నూలు
జిల్లాలలో ఏజెన్సీలకు సమర్థులగు ఆర్గనైజర్లు
కావలెను
మానేజర్, తెనాలి. బ్రాంచి మేనేజరు, ఆంధ్ర బ్రాంచి

రెండు ఇండియాలనుంచి ఒక్క ఇండియా

బ్రిటిషువారి ఇండియాతో పాటు మహారాజాల ఇండియా గతించిపోగా, సమగ్ర, పటిష్ఠ మహాభారతవర్ష అవతరణ

ఇండియా రాజకీయ చిత్రపటంపైనే కాదండా, స్వతంత్ర భారత చరిత్రకే మాయని మచ్చలుగా పరిణమించగలవని రెండు సంస్థానాలను గురించి సంవత్సరాలక్రితం ఆశించిన ఇండియా శత్రువులకు ఎనలేని ఆశాభంగం కలిగించి, అఖండమై, పటిష్ఠమై వర్ధిల్లగల స్వతంత్ర భారతాన్ని నిర్మిస్తున్న సర్దార్ వల్లభాయ్ పటేల్, ఆయన అజమాయిషీ కిందగల స్టేట్స్ శాఖల కృషి సమీక్షయే ఈ వ్యాసం. —ఎడిటర్

ఇండియా అఖండమై శక్తివంతమైన ప్రజాస్వామిక దేశంగా వెలుగొందడానికిగాను 566 సంస్థానాలను, మిగతా దేశంలో లీనం చేయడంలో ముఖ్య కార్యక్రమం మనకు స్వాతంత్ర్యం సిద్ధించినతరువాత గడుస్తున్న ఈ రెండవ సంవత్సరంలో చాలావరకు పూర్తి అయింది.

ఈ సంవత్సరంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యానగల ఇండియా ప్రభుత్వం సంస్థానాల శాఖ సాధించిన కృషిలో అతిముఖ్యమైన వివి:—

(1) అరాజకంనుంచి, మత విద్వేషాలనుంచి, ఫ్యూడల్ ఆకతాయీలనుంచి హైదరాబాద్‌కు విముక్తి కలిగించడం;

(2) మయూర్ భంజ్, కొల్హాపూర్, బరోడా, మున్నగు పెద్ద సంస్థానాలను పరిసర రాష్ట్రాలలో విలీనంచేసి, భోపాల్ పరిపాలనాధికారాన్ని స్వీకరించడం;

(3) పాటియాలా, తూర్పు సంస్థానాల యూనియన్, రాజస్థాన్ యూనియన్, తిరువాన్కూర్-కొచ్చిన్ యూనియన్ మున్నగు పెద్ద సంస్థానాల సమూహాలను ఏర్పరచడం;

సంస్థానాలను విలీనం చేయడంలోనేమి, సమూహాలుగా ఏర్పరచడంలో నేమి అతి త్వరితంగా కార్యక్రమం జరగడం శక్తివంతమైన ఇండియా అవతరణకు ముఖ్యమే అయినా, పరిపాలనా సౌష్ఠవం, ఆర్థిక సౌష్ఠవం, మున్నగు వాటితో పాటు మనపరిపాలనకు ప్రాతిపదికలు ఏర్పడేటట్టు చూడ్డంకూడా ముఖ్యమే.

సంస్థానాలలోని ఫ్యూడల్ వ్యవస్థను విచ్ఛిన్నం చేసి, వాటికి ప్రజాస్వామిక రాజ్యాంగాలను చేకూర్చి, ఆర్థిక పురోభివృద్ధికి అవకాశాలు కూడా కల్పించబడినవి

రాజకీయంగా ఇండియాను సంఘటితపరచడం పూర్తి అయినప్పటికి, సకల విషయాలను రాష్ట్రాలతో సంస్థానాలను సమానస్థాయికి తెచ్చడంలో స్టేట్స్ శాఖ ఇంకా కృషి సాగించవలసి వున్నది.

ఈ సంవత్సరంలో, అనగా 1948 ఆగస్టు 15 తేదీనుంచి 1949 ఆగస్టు 15 తేదిలోపున మొత్తంమీద 23,598 చదరపుమైళ్ళ వైశాల్యం గల ఆరు సంస్థానాలు పరిసర రాష్ట్రాలలో విలీనం చేయబడినవి వీటి జనాభా 5? లక్షలు. అవి యివి.-

(1) దరతా (2) కోహి (3) కొల్హాపూర్ (4) బరోడా (ఈ నాలుగు బొంబాయి రాష్ట్రంలో విలీనం చేయబడినవి.) (5) మయూర్ భంజ్ (ఒరిస్సాలో విలీనమైంది) (6) తేహ్రీ-గర్వాల్ (యు పి లో లీనమైంది.)

బిలాసపూర్, భోపాల్, రాంపూర్ సంస్థానాల మూడింటి పరిపాలనను కేంద్ర ప్రభుత్వం స్వీకరించి, వాటిని చీఫ్ కమిషనర్ రాష్ట్రాలుగా మార్చింది

ఈ మూడింటి జనాభా 14 లక్షలు

1,47,?73 చదరపు మైళ్ళ వైశాల్యం, 240 లక్షల జనాభా కలిగి వున్న 28 సంస్థానాలు మూడు సంస్థానాల సమూహాలుగా ఏర్పాటు చేయబడినవి అవే పాటియాలా తూర్పు పంజాబు సంస్థానాల యూనియన్, విశాల రాజస్థాన్ యూనియన్, తిరువాన్కూర్—కొచ్చిన్ యూనియన్‌లు.

పాటియాలా తూర్పుపంజాబు సంస్థానాల యూనియన్‌లో పాటియాలా, కపుర్తల, మలేర్ కోటా, ఫరీద్‌కోట, నాభ, జింద్, నలాఘడ్, కాల్సియా సంస్థానాలు ఎనిమిది చేర్చబడినవి.

విశాలరాజస్థాన్ యూనియన్‌లో జోధ్‌పూర్, బికనీర్, జయపూర్, జైసల్మీర్ సంస్థానాలు నాలుగు, 1948 మార్చి ఏప్రిల్ మాసాలలో ఏర్పాటు చేయబడిన మత్స్య రాజస్థాన్ యూనియన్‌లలోని 14 సంస్థానాలు చేర్చబడినవి.

తిరువాన్కూర్-కొచ్చిన్ యూనియన్ ఇటీవలనే ఏర్పాటు చేయబడింది

ఇండియాను అఖండంచేయడంలో స్టేట్స్ శాఖ ఇంతవరకు చేసినకృషి సూక్ష్మంగా యిది —

(1) 1,06,085 చదరపుమైళ్ళ వైశాల్యం, 175 లక్షల జనాభాకలిగిన 214 సంస్థానాలు రాష్ట్రాలలో విలీనం చేయబడినవి

(2) 27,329 చదరపుమైళ్ళ వైశాల్యం, 28 లక్షల జనాభాకలిగివున్న 25 సంస్థానాల పరిపాలనను ఇండియా ప్రభుత్వమే స్వీకరించింది.

(3) 2,3?,360 చదరపుమైళ్ళ వైశాల్యం, 376 లక్షల జనాభాకలిగివున్న 304 సంస్థానాలు ఆరు సంస్థానాల సమూహాలుగా ఏర్పాటు చేయబడినవి

చిత్రపటంలో మార్పు

563 సంస్థానాలను సూచిస్తున్న పసుపువర్ణపు మచ్చలు 566 అంతరించి, ఇండియా రాజకీయ

(మిగతా 9 వ పేజీలో)

మనదేశం

వ్యవసాయము



ఇతరరాష్ట్రాలలోని పరిస్థితికూడా ఇలాగే ఉంది.

రాష్ట్రాలు.	నాట్లు పడ్డ భూమి	నాగలుకు వచ్చిన భూమి (46-47) (వేల ఎకరములు)	బియ్యము, గోధుమలు వేల టన్నులలో ఉత్పత్తి (46-47)	రైతుల ఋణం (కోట్లరూపాయలు)
అస్సాం	5183 9	1123 8	1421	22
బీహారు	17690 7	5319 8	3114	155
బొంబాయి	28285 5	1218 2	957	81
సి పి, బరారు	24190 1	1653 5	1513	36 5
తూర్పుపంజాబ్	12,904 0	5218 0	1145	135
మద్రాసు	31,155 3	9737 0	4,919	150
ఒరిస్సా	6 515.2	1691 0	1403	
యు పి	37380 6	11574 3	4,123	124
ప బెంగాల్	11,223.7	1840 0	3734	100

ఇండియన్ యూనియన్ రాష్ట్రాలలో పారిశ్రామికసంపద



1945లో పరిశ్రమలలో నియమింపబడిన కార్మికుల వివరాలు (నూటికి)

	బెంగాల్	బొంబాయి	మద్రాసు	యు పి	బీహారు	పంజాబు	సి పి	అస్సాం	ఒరిస్సా
బట్టల మిల్లులు	6 9	60 6	4 2	8 5	0 5		4 3		
జనుపనార	93 6		2 3	2 5	. 6				
పట్టు	15 7	53 1	19 1	0.4	3 2	7 8			
ఉన్ని	1 7	34 6	0.4	24 4	4 9	29 1			
ఇనుము, ఉక్కు	21 0		0 5	4 3	14 1				
జనరల్ ఇంజనీరింగు	16 2	14.0	5 5	5 6	6 7	8 9	2 8	0 7	0.5
పంచదార	3 9	13 7	5 0	54 4	20 8	0 9			0.4
అగ్గిపెట్టెలు	21 6	12 6	39 6	8 9	3-5	2 5	1 6	8 9	
కాగితము	49 2	10.2	3 7	12 8	8 3	5 9	0.3		9 6
రసాయనికపదార్థములు	43 6	11 8	36 7	8 3	5 6	11 3			
గాజు	28 1	17 7	4 8	33 7	5 6	3 6	2 6		1 3
సబ్బు	37 1	46 3	8 0	2 2		4 4	2 9		1 2
సిమెంటు, సున్నం, పింగాణి	25 1	0 2	10 8	0 1	18 9	12 7	24 7	2 2	
విద్యుత్పరిశ్రమలు	28 1	12 9	5 5	8 7	18 2	10 1	5 5	1 4	0 3
సగటున నూటికి	28.2	21 8	10 5	10 6	6 4	5 7	4 2	2 2	0 5

ఆర్థికము

1949-50 లో రాష్ట్రాల రెవెన్యూ ఆదాయాల అంచనా.

నెం	రాష్ట్రాలు	(సంచి = 10 కోట్లు)	కోట్లసంఖ్య
1.	మద్రాసు		51.75
2.	తూర్పు పంజాబు.		14.73
3	ఒరిస్సా		8 90
4.	బొంబాయి		48.81
5	పశ్చిమ బెంగాలు		31 83
6	యు పి (సంయుక్తరాష్ట్రాలు)		55.73
7	సి పి (మధ్యరాష్ట్రాలు)		18 99
8	బీహారు		24 40
9	అస్సాం		8 91



విద్య.



అక్షరాస్యుల వివరాలు సంయుక్త పంజాబు బెంగాలులకూ, ఖర్చు వివరాలు తూర్పు పంజాబు, పశ్చిమ బెంగాలులకూ సమన్వయించుకోవాలి



రాష్ట్ర పరిపాలన.



రాష్ట్రాలకు సంబంధించిన అన్ని విషయాలలో యీ పద్ధతి, శాసనాధికారం అసెంబ్లీదే

ఆరోగ్యము



జనాభా	రాష్ట్రం	ఖర్చు (అణాలు)
8 729	అస్సాం	5 4
5 530	సంయుక్త బెంగాలు	7 1
6 031	బీహారు	3 2
2 613	బొంబాయి	10 9
6 140	సి పి	2 8
3 339	మద్రాసు	6 2
6 298	ఒరిస్సా	3 4
4 500	యు పి	3 9

"నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో

కోరింత దగ్గుకు
గుర్తును మరచిపోకండి
(అన్ని మందుల దుకాణాలలోను దొరుకును.)
మాన్యుఫ్యాక్చరర్స్:
జి. యస్. స్టీర్స్ అండ్ కంపెనీ
మద్రాసు-1.

శ్రేష్టమైన తాళాలు


అలీగఢ్ నగరం.

కావలెను: వైర్‌లెస్ ఆపరేటర్లు, వ్యాపార శాఖలలోను, గవర్నమెంటు, రైల్వే వైర్‌లెస్ స్టేషన్లలోను వైర్‌లెస్ ఆపరేటర్లుగా పనిచేయుటకై డి జి. పోస్ట్సు అండ్ టెలిగ్రాఫ్సు వారిచే జారీ చేయబడిన 2వ క్లాసు పి ఓ సి లకు ట్రెయినింగ్ పొందుటకై (స్త్రీ పురుష) విద్యార్థులు కావలెను ప్రాస్పెక్టస్ కొరకు 0.3.0 స్టాంపు పంపుతూ వ్రాయండి
Principal Royal Telegraph & W/T Training School, Madras—7





వివరములకు తెల్లాగు ఉచితము



శుక్రశక్తి
వీర్యదౌర్బల్యము, నపుంసకత్వము పోగొట్టును ఎంతో బలము, వీర్యము, ఉత్సాహమును అధికము చేయును పెద్దసైజు రు. 6/- చిన్నసైజు రు 4/- వి పి ఖర్చులు 0.14.0
అగ్నిరాజ్
అజీర్తి అగ్నిమాంద్యము, మొదలగు ఉదరమునకు సంబంధించిన సమస్త వ్యాధులు నిర్మూలించును వెల రు 3/- వి. పి ఖర్చులు 0-14-0 ఉత్తరములు హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయవలెను
DACCA OUSHADHALAY LTD (A P) 56-C, Beadon Street, CALCUTTA.
ఫ్రాంచీసులకు ధారాళమైన షరతులు

మీకు తక్కువ ఖర్చులో మితమైన స్పీడుతో ఎక్కువ కాలము నమ్మకముగా, క్రమవిచ్ఛిన్నములేకుండా పనిచేయగల కోల్డు స్టార్టింగ్ మిషన్ కావలెనంటే
"కాలిసెన్ క్రూడ్ ఆయిల్ ఇంజన్" నే మీరు కొనండి.
ఇంజన్‌లు, స్పేర్సు సిద్ధముగానున్నవి
అమ్మకమునకు, ఏజంటులు:
TRANS-OCEANIC LIMITED
1/163, Mount Road, Madras.

"స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు"
[1949 మే 1 నుంచి ధరల తగ్గింపు]
గ్యారంటీమైన మేలురకం ఎల్లప్పుడూ తళతళలాడుతూ వుంటవి
ఆకర్షణీయమైన అనేకరకములు. పాత్రకు తగ్గ తూకం, సరసమైన ధర.
I.M.M.C MADRAS
మాన్యుఫాక్చరర్స్ షో రూముకు ఒకసారి రండి:
ఇండియన్ మెటల్ & మెటలర్జికల్ కార్పొరేషన్
(1) 488, మింట్ స్ట్రీట్, మద్రాసు-1.
(2) 22/522, బిగ్‌బజార్ స్ట్రీట్, కోయంబత్తూరు.
(3) నెం. 169/1429.30, మెయిన్‌రోడ్ రథం వద్ద, శివపేట, సేలం
(4) (శ్రీ అగస్త్య ఏజెన్సీస్). 67, సౌత్ కార్ స్ట్రీట్, చిదంబరం.
(5) ఇండస్ట్రియల్ సర్వీసెస్, 12-ఎ, మీనాక్షి కోయిల్ స్ట్రీట్. (ఈస్ట్ చిత్ర స్ట్రీట్, నార్త్ ఎక్స్‌టెన్షన్) మధుర.
(6) ది కన్నడ కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్, 61, టాంక్ బండ్ రోడ్, రామకృష్ణపురం, బెంగుళూరు సిటీ.
మా సరకులు అమ్మేవా రందరివద్ద తగ్గింపు ధరలకు దొరకును.

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.
హెచ్చరిక:—అశాస్త్రీయమైన మందులను వాడవద్దు. పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజిష్టర్డు) "రజో-నియోహోని" తీసికొనుడు. నిరపాయమైనది. ఎటువంటి పరిస్థితులలోను, 4, 5 మాసములుగా నిలిచిపోయినను, 24 గంటలలో తిరిగి క్రమస్రావము ప్రారంభమగును. గ్యారంటీ ఇవ్వబడును ఖరీదు రు. 3—8—0. వి. పి. అ. 0—13—0 లు. రోధక: సంతాననిగ్రహమునకు శ్రేష్టమైన మందు. ఒక మారె కడుపుకొరకు తీసికొనవలెను. ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది గ్యారంటీ ఇవ్వబడును. ఖరీదు శాశ్వతమునకు రు 5/- తాత్కాలికమునకు రు. 2.8 వి. పి. అ 13 దాయి ఇంగ్లీషులో వ్రాయుము KAVIRAJ—M BHATTACHARYA (AM), KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA, 120/1,1 Upper Circular Road Calcutta, 9

నారసింహ లేహ్యము
(బంగారు చేరినది)


మేహములు, నిస్సారత, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, పాలుమారిక మొదలగువాని నివారించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది 2 డబ్బీలు దాటను 20 రూపాయలు డబ్బీ రు 3.4.0 వి పి ఖర్చు ప్రత్యేకం.
పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద వనౌషధం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

నెరిసిన వెంట్రుకల ఔషధము
రంగు వాడనక్కరలేదు ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలు నల్లపడును మెదడు చల్లబడి, తలనొప్పి మొదలగువాటిని పోగొట్టును తలనొప్పిని నివారించును. తెలుపు కొంచమై యుండిన రు 5.0.0 మధ్యరకమై యుండిన రు 4 0.0 పూర్తిగా యుండిన రు 3.0.0
గమనించు.— ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము
Kesh Kalyan Bhawan (1100) P O Ram Garh (Hazari Bagh)

భారత ప్రజా దారిద్ర్యంపై యుద్ధానికి మొదటి షరతు - పారిశ్రామిక రంగంలో శాంతి

శ్రీ మంత్రి సీతారామరెడ్డిగారు

కాంగ్రెసు ప్రభుత్వ నిర్వాహణ బాధ్యతను స్వీకరించగానే ఈ రాష్ట్రంలోను, ఇతర ప్రాంతాలలోను తీవ్రమైన పారిశ్రామిక అశాంతి ఎదుర్కోవలసి వచ్చింది ఇలా ఎదుర్కోవలసి రావడం కాంగ్రెసు మంత్రులకు ఆశ్చర్యం కలుగలేదు పైగా ఈ పరిస్థితి ఎందుగా ఊహించిందే. రణరంగరీత్యా ఉత్పత్తి నిరంతరాయంగా సాగవల... యుద్ధకాలంలో కార్మికులపై అ... నిర్బంధనలు అనుభవిస్తున్నాయి అప్పటినుండి బలవంతంగా అణచిపెట్టబడిన తమ వైరాగ్యాన్ని, ...గాన్ని ఒక్కసారిగా ప్రకటించడానికి కార్మికులు అవకాశం వేచియున్నారు స్వాతంత్ర్యసిద్ధితో పాటు జాతీయ ప్రభుత్వం ఏర్పడటంతో వారికి ఒక అవకాశం లభించింది పైగా ఈ కొత్త ప్రభుత్వం అనందర్భంగా వుండే తీవ్రమైన నిర్బంధాలన్నింటిని రద్దుచేసి. ఒక కర్తవ్యం అంకోకన ఫలితంగా కార్మికులు సాధించుకున్న వాక్స్వాతంత్ర్యాన్ని వారికి తిరిగి ప్రసాదించింది. ఇందువల్ల అనుకున్నదానికంటే ఎక్కువ దుష్ఫలితాలే కలిగాయి. అయినా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తమ పారిశ్రామిక కార్మిక విధానాలను తమ విధంగా సవరించుకోవడం ద్వారా పారిశ్రామికంగా వచ్చే యిబ్బందులను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నవి.

కార్మికవిధానం

1947 డిసెంబరులో ఇండియా ప్రభుత్వం త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి కేంద్ర, రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాల ప్రతినిధులు, ప్రముఖ వ్యాపారులు పారిశ్రామికవేత్తల ప్రతినిధులు, కార్మిక ప్రతినిధులు హాజరయ్యారు వీరందరూ చేరి పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని ఆమోదించారు. క్షణక్షణానికి విషమించి పోతున్న కార్మిక పరిస్థితి దృష్ట్యా, నానాటికి తీసికట్టుగావున్న ఉత్పత్తిని పెంపొందించ చెయ్యడానికి అనువైన స్థితిగతులను ప్రోత్సహించడమే ఈ తీర్మానం ప్రధాన లక్ష్యం. దేశ ఆర్థిక వ్యవస్థ పోషణకు అత్యవసరమైన ఉత్పత్తి, యజమానులు, కార్మికుల సహకారం లేనిదే హెచ్చుకావడం సాధ్యం కాదని ఈ తీర్మానంలో పేర్కొనబడింది విధిమోగా వాటిలో కైమసు (శేమస్సు) దృష్ట్యా కార్మికులకు, యజమానులకు న్యాయమైన రాబడి వుండాలి. ఎన్నుకోవడాన్నా, ఇతర పద్ధతులద్వారా అసమాన లాభాలు అరికట్టబడాలి. కార్మికులకు సరసమైన వేతనాలు, యజమానులకు సరసమైన లాభాలు, పరిశ్రమాభివృద్ధికి దారినంత రిజర్వు నిధిపోగా మిగిలిన మొత్తాన్ని ఇద్దరూ పంచుకోవాలని ఈ తీర్మానంలో పేర్కొనబడింది కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఈ తీర్మానాన్ని ఆమోదించాయి

కార్మికులకు సరసమైన జీతాలు, సరసమైన పని గంటలు కావాలి, మనదేశ పరిస్థితులకు అనుకూలించే పద్ధతిలో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలను కలిగించడమే ప్రభుత్వ కార్మికశాఖ ప్రధానలక్ష్యం. కార్మికులకు—యజమానులకు మధ్యగల వివాదాల పరిష్కారానికి అనువైన సంస్థలని నియమించడం, ఆరోగ్యం, నిరుద్యోగం ... వృద్ధాప్యంలో తప్పు పోషణ కలిగించడం, కార్మికులు ఇతర హక్కులతో బాటు తమ హక్కులను కాపాడుకోవడానికి వారిని సమ్మె చేసేహక్కును గుర్తించడం ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్మిక విధానంలో ముఖ్యాంశాలే

ప్రభుత్వ కార్మిక శాఖ నిర్మాణ వివరాలు

ప్రభుత్వ కార్మికశాఖకు అధిపతులు లేబర్ కమిషనర్ ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రస్తుతం వీరి ఈ రెండు పోస్టులను ఒక వ్యక్తే నిర్వహిస్తున్నారు లేబర్ కమిషను అజమాయిషీలో వేరుగా ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్ వుండడం అవసరమనే ప్రతిపాదనను గురించి ప్రభుత్వం ఇప్పుడు ఆలోచిస్తున్నది

1943 మార్చి నుంచి లేబర్ కమిషనర్‌కు సహాయకులుగా ఒక డిప్యూటీ కమీషనర్ నియమించబడ్డారు మహాల లేబర్ ఆఫీసర్ కమిషను దాని క్రింద 13 లేబర్ ఆఫీసర్లు, 22 ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్లు, 3 ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్లు, 200 ఎంపి లేబర్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్లు వున్నారు

రాష్ట్రంలో ప్రభుత్వం ఆయుధ పారిశ్రామిక న్యాయస్థానాలను ఏర్పాటు చేసింది. ఇందులో రెండు మద్రాసు నగరంలో వున్నాయి కోయంబత్తూరు, మదుర, విజయనగరాలలో మిగతా మూడు వున్నాయి 1947 పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద వీటి దగ్గరకు పంపిన వివాదాలన్నింటిని పరిష్కరించడంవీటి ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ జీతాలు ఇవ్వడంద్వారా ఏ రాష్ట్రపు పరిశ్రమ అయినా నష్టపడకుండా చూడడానికి, దేశమంతటా ఒకే విధానమైన పని చేసే వ్యక్తులు ఒకే విధంగా వుండేటట్టు చూడడానికి వీలుగా ఒక అఖిలభారత ట్రిబ్యునల్‌ను ఏర్పరచాలని సూచింపబడింది.

కార్మికవివాదాలను విచారించి పరిష్కరించడానికి అడహాక్ కన్సిలియేషన్ సంఘాలను నియమిస్తున్నది కొన్ని పరిశ్రమలలో కార్మికుల స్థితిగతులను విచారించడానికి "ఎంక్వైరీ కోర్టు"లను నియమిస్తున్నది నలుగురు ప్రభుత్వ ప్రతినిధులు, నలుగురు పారిశ్రామిక ప్రతినిధులు, నలుగురు కార్మిక ప్రతినిధులు, మరి పదిమంది ఇతర సభ్యులతో కార్మికులకు, యజమానులకు సంబంధించిన కిష్ట సమస్యలపై ప్రభుత్వానికి సలహా ఇవ్వడంకోసం ప్రభుత్వం ప్రతినిధులతో రాష్ట్ర కార్మిక సలహాసంఘాన్ని నియమించింది.

శాసనాలు

కార్మిక సమస్యలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంచుకొనినవి కనుక 1947 ఆగస్టు 15 తరువాత కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కమతము కార్మిక విధానాలను అనుసరించి అనేక శాసనాలు ఆమోదించాయి. వీటి వివరాలు ఇవి:

కేంద్రప్రభుత్వం ఆమోదించిన శాసనాలు.

(1) ట్రేడ్ యూనియన్స్ సవరణచట్టం 1947- కార్మిక సంఘాలను గుర్తించడం. కార్మికులు యజమానులు అన్యాయ పోకుండా నిరోధించడం, కార్మిక సంఘం గుర్తింపు వివరాలపై విచారణ కోసం లేబర్ కోర్టుల నిర్మాణం. (2) కనిష్ఠ వేతనాలచట్టం 1948. మనసంస్థలకంటే 12 పరిశ్రమలలో ఇతర వ్యవసాయ వృత్తులతో సరసమైన కనీస వేతనాలను నిర్ణయించడం ఈ చట్టాన్ని అనుసరించి ప్రభుత్వానికి తోడ్పడడంకోసం సలహా సంఘాలను, ఉపసంఘాలను నియమించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది

(3) కార్మికుల ప్రభుత్వ భీమాచట్టం 1948 ఈ చట్టంవల్ల కార్మికులకు అనేక సౌకర్యాలు కలుగుతున్నవి ప్రస్తుతంలో ఇది ఫ్యాక్టరీలో పనులు విస్తరింపబడిన కార్మికులకే వర్తింపచేస్తున్నది, ఆ తరువాత ఇతరులకు వర్తింపచేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది

(4) 1948 ఫ్యాక్టరీల చట్టం 1934 ఫ్యాక్టరీల చట్టాన్ని విస్తృతపరచే సమగ్రమైన శాసనం యిది ముఖ్యంగా కార్మికుల క్షేమస్సుకు సంబంధించినది

రాష్ట్ర ప్రభుత్వ శాసనాలు

(1) మద్రాసు షాపు అస్టాబ్లిష్‌మెంట్ల చట్టం 1947 —దుకాణాలలో వాణిజ్యసంస్థలలో, రెస్టారెంటులలో, థియేటర్లలో, ఉద్యోగ నియమాలను క్రమపరిచే చట్టం ఇది

(2) మద్రాసు పవర్ ఫ్యాక్టరీలచట్టం—1947. ఫ్యాక్టరీలచట్టంక్రిందకురాని చిన్న ఫ్యాక్టరీలలో కార్మికుల హక్కులను సంరక్షించడానికి ఇది ఉద్దేశించబడింది.

(3) మద్రాసు పారిశ్రామిక వివాదాల సవరణ చట్టం (1949)—1947 పారిశ్రామిక వివాదాల చట్టంలో పేర్కొనబడిన వివాదాల పరిష్కారం కోసం ఒక పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు పంపడానికి ఇందువల్ల అవకాశం లభిస్తున్నది.

1947 చట్టంకింద ట్రిబ్యునల్స్‌కు ముందు ముంచు అన్ని వివరాలను పంపడానికి లేదని మద్రాసు హైకోర్టు ఇటీవల తీర్పుచెప్పింది అందువల్ల ఇదివరకు తీసుకున్న చర్యలను చట్టబద్ధం చెయ్యడానికిగాను ఈ సవరణచట్టం ఆమోదించబడి అమలులోకి వచ్చింది ఇదివరకే ఒక వివాదాన్ని తీర్చడంకోసం ఒక ట్రిబ్యునల్ ఏర్పడి వున్నప్పుడు, మరొక క్రొత్తవివాదం వచ్చినప్పుడు ప్రభుత్వ ప్రమేయం లేకుండా ఉభయపక్షంవారు ఈ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చెయ్యడానికి ఇందువల్ల అవకాశం లభిస్తున్నది.

వ్యవసాయ కూలీలు

వ్యవసాయ కూలీల పరిస్థితులను చక్కబరచడానికి ఇటీవల ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నది. తంజావూరుజిల్లాలో ఇద్దరు వ్యవసాయ కూలివివాదాలను పరిష్కరించడానికి ప్రత్యేకోద్యోగులు నియమించబడ్డారు, రైతులకు, పాలేరులకు మధ్య వచ్చేకలహాలను పరిష్కరించడానికి కలెక్టరుకు, పోలీసు అధికారులకు అధికారం ఇవ్వబడింది రాష్ట్రంలో వ్యవసాయ కార్మికుల స్థితిగతులను తెలుసుకోవడానికి కృషి ప్రారంభమైంది వ్యవసాయ వృత్తులలో వున్నవారికి కనీసవేతనాల నిర్ణయించడానికి ఈ విచారణ తోడ్పడగలదు ఇందుకు సంబంధించిన శాసనాలు తయారు చెయ్యడానికి తగు వివరాలు లభిస్తాయి

దేశంలో కార్మిక సమస్యలను పరిశీలించి చర్చించడంకోసం 1948 మే నెలలోను, 1949 జనవరిలోను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల కార్మికమంత్రుల

(మిగతా 9 వ పేజీలో)

స్త్రీ ముఖం ఒక కావ్యం

సౌందర్య, కళా సంశోభితం

ప్రఖ్యాతిని పొందిన కాశ్మీర్ స్నో ను క్రమం తప్పకుండా వాడితే, మీకీ ఈ సంగతి తెలుస్తుంది

ఆంధ్ర, హైదరాబాదు జిల్లాలకు ఏజంట్లు

కె వి నారాయణరావు అండ్ బ్రదర్స్

బెజవాడ

Latest

IRP

MODELS



మాడల్ 476 యు/బి-6 వాల్వు 3 బ్యాండు ఆల్‌వేవ్ ఎ సి/డి సి త్రై బ్యాటరీతో కలిసిన సూపర్ హెట్—ధర రు 360/-



మాడల్ ఆల్ ఇండియా—4 వాల్వు 2 బ్యాండు. షార్టు అండ్ మీడియం వేవ్ త్రై బ్యాటరీ సూపర్‌హెట్—ధర రు 225/- బ్యాటరీ ప్రత్యేకం—ధర రు 30/.



మాడల్ 498 బి—6 వాల్వు 3 బ్యాండు ఆల్‌వేవ్ త్రై బ్యాటరీ సూపర్‌హెట్ ధర రు 380/- బ్యాటరీ ప్రత్యేకం—ధర రు 30/



మాడల్ 430 యు—4 వాల్వు 3 బ్యాండు ఆల్‌వేవ్ ఎ సి/డి సి సూపర్‌హెట్ ధర రు 230/-

SOLE AGENTS:
KAR & CO.
2, THAMBU CHETTY ST MADRAS

(1) తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలకు
వి. ఆర్. బి. అండ్ కో., గుడివాడ

(2) గుంటూరుజిల్లా
ఆంధ్రా ఎలెక్ట్రికల్ హౌసు తెనాలి

(3) చిత్తూరుజిల్లా
డి. గురుమూర్తి అండ్ కో., మదనపల్లి.

(4) రాయచోటితాలూకా సుబ్బారావు, రాయచోటి.

(5) కడప తాలూకా, సి. బి. బెరాయి, కడప.

(6) కాదిప్పరి తాలూకా
ఎ. ఎస్. వాహ్ ట్రేడింగ్ కో., కాదిప్పరి.

జండు

హాపో ఫెర్రమ్

జండు లివర్ ఎక్స్‌ట్రాక్ట్, ఐరన్, క్యాల్షియం గ్లిజరో ఫాస్ఫేట్సు. మాల్టు గంపు కలసిన మయినది దీనిని సేవించుటవలన పాండువ్యాధులు పోగొట్టి, నూతన రక్తమును, బలమును, శక్తిని కలుగజేయును.

ధర 2 ఔన్సుల బుడ్డి రూ. 2-0-0

ఆయుర్వేద చికిత్సాసార సంగ్రహం 1-8-0

జండు ఫార్మసీ ఏజంట్లవద్ద దొరుకును

దామోదర్ అండు కంపెని

113, నైనియప్ప నాయకన్ వీధి,
పి. టి. మద్రాసు - 3.

బ్రాంచి: ఆప్టికల్ షాప్ బిల్డింగ్సు, బెజవాడ

ZANDU

ఆండ్రూస్ లివర్ సాల్ట్ మీకు అంతః పరిశుభ్రత ద్వారా ఆరోగ్యాన్ని కలిగించి మీ నిత్యకృత్యాల నిర్వహణను సులభతరం చేస్తుంది ఆండ్రూస్ ఈ విధంగా పని చేస్తుంది మొదట . ఇది పోటను శుభ్రపరుస్తుంది పిదప జీర్ణకోశాన్ని శుభ్రపరిచిన తరవాత యకృత్తును బలపరుస్తుంది కడకు సుఖవిరేచనం కలిగిస్తుంది. ఆరోగ్యపానీయంగా వేగంగా ఎప్పుడైనా గ్లాసుడు నీటితో టీస్పూన్ పరిమాణం ఆండ్రూసుకలిపి సేవించండి

ఆండ్రూస్
ANDREWS LIVER SALT
ఆదర్శప్రాయమైన విరేచన సాధనం
K 132

గ్రహస్థితి:

మిథునంలో కుజుడు, శుక్రుడు కటకంలో రవి, సింహంలో బుధ కేతువులు, కన్యలో శని, మకరంలో గురుడు. మీనంలో రాహువు

ఈ వారంలో 19 20 తేదీలలో అంగారక క్రాంతి పెరుగుతుంది

శేషం వినకవచ్చు సూచన ... ఈ వారం కొంత ప్రోత్సాహకరంగా కనబడే సూచనలున్నవి

తారాబలం-చంద్రబలం

[ఆగస్టు 14 వ తేది ఆదివారంనుంచి ఆగస్టు 20 వ తేదీ శనివారంవరకు]

మేషం [అశ్విని, భరణి, కృత్తిక 1వ పా]

ఈ వారంనుంచి క్రొత్తరోజులవారికి మీకు ప్రతిపంధంలోను ఓర్పు వహించడం అనుసరించటం అవసరం ఇంటి, బయట అప్పు యిచ్చిన అప్పు వలన అందుపట్ల మూలంగా అనేక రకాల యిబ్బందులు ఏర్పడి మీకు యింతవరకు ఉన్న కీర్తి, సౌఖ్యాలకు భంగంవస్తుంది. దేహారోగ్యం నాశ అంతగా బాగుండదు తర్కం. వాహనం ... గనుక యీ కాలంలో బుద్ధి బలాన్ని ఉపయోగించి, వ్యవహారమూలకవు పనుకుంటే దొరికినంతవరకు తృప్తిపడి ఒక గట్టుకు చేర్చటం మంచిది. స్థిరాస్తి కొనటం, అమ్మటం, మొదలయిన వానిలో కొంతనష్టంవాటిల్లే సూచనలు తెలుస్తున్నవి. అయినా యింకా ఎక్కువ నష్టం రాకుండా కాలయాపన కాకుండా తీర్చివేసుకోవటం అవసరం ఇకపుడు వాగడినా తొడినా లక్ష్యపెట్టవద్దు వృత్తిలో జాగ్రత్త అవసరం. 17 18 లు శుభకార్య కాంక్షేవంటి కార్యాల అవసరం, విందులు.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి మృగశిర 1, 2 పాదాలు]

ప్రస్తుతం వున్న గ్రహపరిస్థితి అనుకూలమయిన దనే చెప్పాలి దానికి మీ ప్రయత్నబలం కూడా తోడు ఉంటే యింకా ఎక్కువగా లాభిస్తుంది. నాటివారిలో మర్యాద, పలుకుబడి యీ వారంలో పెరుగుతవి. వృత్తి, వ్యాపారాలలో నిదానంగా అభివృద్ధి కనబడుతుంది; ఆ సందర్భంలో మీరు ప్రత్యేకం చేసేఅలోచనలు సరిగా ఫలించకపోవచ్చు కాని 2, 3 వారాల తరువాత విశేషం క్రమపడకుండానే జయం పొందగలుగుతారు ఈ వారంలో కుటుంబ పరిస్థితులు అసంతృప్తికరంగా కనబడుతవి. పిల్లల ఆరోగ్యం బాగుండదు, డబ్బు చిక్కు కూడా ఎక్కువగా కనబడుతుంది. శుభకార్య నిమిత్తంగా దూర ప్రయాణాలు చేస్తారు స్వజనంతో విరోధాలు వస్తవి. 19 20 లలో ప్రయాణాలు, ధనవ్యయం, వాదాలలో, వ్యవహారాలలో జయం

మిథునం [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర]

మీ ధనాదాయం తృప్తికరంగా ఉంటుంది ఇతరుల చేతులలో చిక్కుకొని రాదేమోననుకొని ఆందోళనపడుతూ ఉన్న డబ్బు ... లభింగా చేతికి వస్తుంది దేహారోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండటం అవసరం, వృత్తి ఉద్యోగాలలో అనుకొనని ఎవరు, వినుచు పరిస్థితులు కొన్ని ఏర్పడుతవి; ఈ సంవత్సరంలో మీకు ఎప్పటివలె పరిస్థితులు చెడిపోకుండా ఎదురుకొనటం చాలా అవసరం. భార్య ఆరోగ్యం బాగుండదు అవకాశాలు ఉండిన్ని సౌఖ్యం అనుభవించలేరు అదాయంకన్నా అప్పులు యెక్కువగా వచ్చినవి తాకట్టుకోపోయే వ్యవహారంలో అనుకూలం తక్కువ 15, 16 లలో ధనవాదం, ఇబ్బంది, వంపులలో గౌరవం, దుబారా అప్పులు.

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి ఆశ్లేష.]

ఈ వారం మీకు చాలా శుభదాయకమయినది వసూలు కాకుండా పోయింది ధనలోపంవల్ల అనేక రోజులనుంచి నెరవేరకుండా ఉన్న కార్యాలు ఎనుచు యీ సమయంలో చాలా సులభంగా నెరవేరుతవి. వృత్తి, వ్యాపారాలలో పేరు ప్రతిష్ఠలు యెక్కువవుతవి అప్రయత్నంగా కొన్ని వ్యవహారాలు యిబ్బందులు యేర్పడే సూచనలున్నవి. గనుక జాగ్రత్తగా ఉండండి స్థిరాస్తి వ్యవహారాలు ఎదురౌతవి. దూరపు ప్రయాణాలు యెక్కువగా చేస్తారు కూడా, సంతోషకార్యాలు నెరవేరి వాటి ద్వారా ధనవ్యయం యెక్కువ. మీకు మీ కార్యకలాపాలలో సాయం చేయుగల క్రొత్తమనుష్యులతో పరిచయం యేర్పడుతుంది గుండెలు, వాత్తుకరుపు ప్రదేశాలలో బాధ యేర్పడుతుంది 19, 20 లలో మనస్థిమితం చేసినపనులు చేయటం జరుగుతుంది; వృత్తిలో జాగ్రత్తగా ఉండడం అవసరం

సింహం [మఖ పుబ్బ, ఉత్తర 1 పా.]

మాటలు నేర్పుతో కార్యసాధన చేసుకొనవలసిన సమయం. మీ గ్రహబలం చాలా అనుకూలంగా ఉంది. అధికారుల సహాయం బాగా లభిస్తుంది. వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధికివచ్చే సూచనలున్నవి ఇతరులచేతులలోనుంచి రావలసిన డబ్బు ఈవారంలో చేతికి రాదు అందు మూలంగా స్థిరాస్తి కొనే ప్రయత్నాలు కావు. విలువయిన నగలు కొనటం కాని జరగదు. కుటుంబంలో కలహాలు రేగే సూచనలున్నవి. మీరు యీ వారం దూరప్రయాణాలు చేయటంలో జాగ్రత్తగా ఉండాలి విలువయిన వస్తువులు కాని, ముఖ్యమయిన వ్యవహార పత్రాలుగాని పోగొట్టుకొనవచ్చు గనుక జాగ్రత్తగా ఉండండి ఇరుగుపొరుగువారితో కలహాలు వచ్చి దేహారోగ్యం జాగ్రత్తగా చూసుకొనండి 19 20 తేదీలలో డబ్బుకోసం కలహాలు, అనారోగ్యం, ఎదురు బంధు కావటం.

కన్య [ఉత్తర 2, 3, 4, పా. హస్త, చిత్త 1, 2 పా]

ఈ వారం వృత్తి ఉద్యోగ విషయాలలో కొంత అనుకూలంగా ఉన్నప్పటికి [illegible] మీ [illegible] అధికారుల [illegible] పెళ్లి [illegible] ప్రయత్నాలు కన్యల అనుకూలపుకని ప్రయాణాలలో అను... కాలం ... మీ మిత్రులుగా కనబడుతూ ఉండేవారు కొందరు మీ మాటను చెల్లనీయకుండా చేయటానికి యత్నిస్తారు; చేతికి అంది రావున్న అదృష్టాన్ని భంగం చేస్తారు ఈ పరిస్థితులలో మీ ధైర్యం, పట్టుదలయే రెండే మీకు సహాయంగా ఉంటవి. పిల్లల ఆరోగ్యం బాగుండదు 15, 16 లలో ప్రయాణాలు వృధా అవ్వుతాయి గాయాలు తగలటం

తుల [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా]

ఈ వారం అంత ప్రోత్సాహకరమయినది కాదు ఏ పని ప్రోత్సాహంగా నెరవేరదు పనులు, అవకాశాలు ఉండిన్నీ ఏ ప్రయత్నమూ నెరవేరకుండా యీ వారం వ్యర్థంగా గడిచిపోతుంది. అందుమిత్రులకో డబ్బు విషయంలో వివాదాలు యేర్పడుతవి. దేహారోగ్యం పరిశాటుందదు డబ్బు విలువయిన నగలు మొదలయినవి జాగ్రత్తగా కాపాడుకొనటం అవసరం. కొన్ని ముఖ్యమయిన ప్రయాణాలు నెరవేరి వారాంతంలో వృత్తి ఉద్యోగ సందర్భాలలో అభివృద్ధి అవకాశాలు వస్తవి. ధనార్జన ప్రయత్నాలలో క్రొత్తమనుష్యుల చేరుతారు. వారి మూలంగా కొంతలాభకరంగా కనబడుతుంది నగలు మొదలయినవి కొనటానికి యీ వారం అనుకూలమయినదికాదు అక్సిడెంట్లు ఇన్ఫెక్షన్ వంటి సాహసాలు పోవద్దు. 17, 18 లలో వృత్తిలో చిక్కులు, అనారోగ్యం, వృథావ్యయం.

వృశ్చికం [విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ]

ఈ వారం మీ పరిస్థితి చాలా బాగుంటుంది ధనాదాయం పెరిగే సూచనలున్నవి ధనవిషయమై యింతవరకు మిమ్ములను బాధిస్తూ ఉన్న చిక్కులు తొలగిపోతవి వృత్తి వ్యాపారములలో [illegible] ఆదాయాలు సులభంగా లభించి ధనాదాయంకూడా పెరుగుతుంది. మీ వృత్తిలో బాగుగా చేర్చుకొనటంవల్ల లాభదాయకంగా ఉంటుంది ఈ వారం దేహారోగ్యం అంతగా బాగుండదు ప్రయాణాలు [illegible] ముఖ్యంగా [illegible] తెలుస్తుంది. [illegible] ఒక విఘ్నం [illegible] 19, 20 లలో అనారోగ్యం, వ్యయం [illegible]

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా]

[illegible] వృత్తి ఉద్యోగ [illegible] గలిగే చిక్కులు తొలగిపోతవి; అవసరముత్యంగా పెద్దస్థితి యేర్పడుతుంది అధికారులు మొదలయిన పోషకుల అభిమానం పలుకుబడి లభిస్తుంది ఈ వారం శుభకార్యాలు నెరవేరుతవి. క్రొత్త దనాన్న ప్రయత్నాలు ఆరంభించటానికి కొద్దిరోజులు నిదానించడం మంచిది 15, 16 లలో త్రిప్పట, మనస్సు చలనం, పిల్లలకు అనారోగ్యం.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం ధనిష్ఠ 1, 2 పా.]

కొంత చిక్కుగా కనబడుతూ వచ్చింది ఇన్నాళ్ల మీకు అన్ని విధాలా సాయపడుతూ ఉంటున్న మిత్రులు యీ సమయంలో మీతో విరోధాలు కల్పించుకొంటారు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు యేర్పడుతవి కోర్టు కచేరీ వ్యవహారాలలో అనుకూలం కనబడదు ప్రయాణాలలో క్రమ మెక్కువ. స్త్రీ యిచ్చిన పనులలో ఆయుం కనబడదు పిల్లల శుభ కార్య ప్రయత్నాలలో ఆటంకాలు యేర్పడుతవి. ఇతరుల వ్యవహారాలలో పోమీలు ఉండటం, యితరులకు డబ్బు అప్పు యివ్వటం. యీ మొదలయినవి ఎదురుకొనుచువు. ఇరుగు పొరుగువారితో కలహాలు యేర్పడుతవి. 17, 18 లలో అధికారులవల్ల గౌరవం, విలాస సౌఖ్యాలు, స్త్రీలంకార ప్రాప్తి

కుంభం [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈవారం ధనవ్యయం యెక్కువ. పిల్లల శుభ సంతోషకార్యాలు నెరవేరుతవి దూరప్రదేశాలయందున్న ఆప్తులు యింటికివస్తారు. మీ ప్రయత్నము అంతగా లేకుండా పెద్దమొత్తంగా ధనం చేతికి వస్తుంది. వృత్తివ్యాపార అభివృద్ధి ప్రయత్నాలలో యితరుల సహాయం లభించి యిప్పటినుంచీ లాభదాయకంగా ఉంటుంది. కుటుంబంలో ఉండే ముఖ్యఆప్తులలో ఒకరికి అనారోగ్యకర పరిస్థితులు యేర్పడి, దాని మూలంగా మీ చేతిమంచి ధనవ్యయం జరుగుతుంది పరిస్థితులు ఆలోచించుకొనకుండా ధనభారంకల పెద్దపనులు పైన పెట్టుకోవద్దు 15, 16 లలో కలహంగింలో బాధ, కల్యాణయోగం, శ్రమకరమయిన త్రిప్పట

మీనం [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి]

ఈ వారం వృత్తి, వ్యాపారవిషయాలలో లాభదాయకంగానే కనబడుతుంది. ధనాదాయం [illegible] కన్నా పెరుగుతుంది ఆప్తులసహాయం, లభిస్తుంది స్థిరాస్తి కొనటంకాని, అమ్మటంకాని [illegible] 14, 15 [illegible] గౌరవం, ప్రయాణాలు

—సోమా సుబ్రహ్మణ్యశాస్త్రి.

పెర్కిన్సు మోటారు డీసల్ ఇంజన్లు

బస్సులకు, లారీలకు అమర్చుకొని మితవ్యయముతో

అధిక లాభమును పొందండి

అన్నిరకముల లారీలకు, బస్సులకు సులభముగా అమర్చవచ్చును

పెట్రోలు తగ్గింపుకు మంచి పరిష్కారము

వివరములకు దే వ్రాయుడి — అరుణా అండ్ కో

హెడ్ఆఫీసు —40, వైట్సు రోడ్, మద్రాసు 14

బ్రాంచీలు —సైదాపేట, గుంటూరు, గాంధీనగర్, బెజవాడ

యీ దిగువ జిల్లాలకు అథరైజ్‌డ్ డీలర్సు:

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు

మా చందాదార్లకు

మనదేశ ద్వితీయ స్వాతంత్ర్యోత్సవ సంవత్సరమున 15-8-1949 వ తేదీన "ఆంధ్రప్రభ" ప్రత్యేకసంచిక ఆకర్షణీయ విధంగా ప్రత్యేక శీర్షికలతో వెలువడునని తెలియజేయుటకు మేము సంతోషించుచున్నాము.

ఈ ప్రత్యేకసంచిక రోజువారి పత్రికతోబాటు మా చందాదార్లకు అందజేయబడును విడి ప్రతి వెల 0-1-0. ఏజెంట్లు తమ ఆర్డర్లను ముందుగా పంపవలసింది.

మేనేజరు, "ఆంధ్రప్రభ."

నేటికీ భారతీయ కుటీర పారిశ్రామికుల కనుసన్నల మెలగుతున్న కళాలక్ష్మి

-అంతర్జాతీయ వస్తు ప్రదర్శనాలలో ఇండియాకు జోహార్లు

భారతీయ పరిశ్రమలు ప్రాచీనోన్నతిని కోల్పోయినా, భారతీయ పారిశ్రామికుల అంగుళులు ప్రాచీన కళావాటురిని కోల్పోలేదు. అందువల్లనే భారతీయ కుటీరపరిశ్రమలు సృజిస్తున్న వస్తుతతిని ఎక్కడ, ఏ వస్తు ప్రదర్శనంలో పెట్టినా, విదేశీయులను అది సమ్మోహితం చేస్తున్నది. వస్తు ప్రదర్శనాలను భారతీయ వాణిజ్యాభివృద్ధికి స్వతంత్ర భారత ప్రభుత్వం ఏ విధంగా వినియోగించుకొంటున్నదో ఈ వ్యాసంలో వివరించబడింది.

—ఎడిటర్.

ద్వితీయ ప్రపంచ మహా సంగ్రామానంతరము అంతర్జాతీయ వస్తుప్రదర్శనలు పునరుద్ధరింపబడిన తర్వాత 1946 సంవత్సరాంతాన ఇండియా ప్రభుత్వపు వాణిజ్యశాఖా మంత్రివర్గంలో ఒక ప్రదర్శనల డైరెక్టొరేట్ ఏర్పాటు చెయ్యబడింది. ఇండియాలో ఉత్పత్తి అయ్యే వస్తుసామగ్రిని విదేశీ వర్తకులకు పరిచితంచెయ్యటమే ఈ డైరెక్టొరేట్ బాధ్యత. ఇండియా ఎగుమతుల వాణిజ్యం అభివృద్ధి చెయ్యటానికి ప్రభుత్వ వాణిజ్యశాఖా మంత్రివర్గం ఒకనిర్ణయం చేసుకుంది. ఏమనగా విదేశాలలో ప్రస్తుతం సాగుతున్న వాణిజ్యాన్ని పెంపొందించుకొంటూ కొత్త కేంద్రాలలో వాణిజ్య సంబంధాలు పెట్టుకోవాలని.

ఇండియాలో ఉత్పత్తి అయ్యే వస్తు సామగ్రులను గురించి విదేశాలకు తెలియ చెయ్యటానికి అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలు అమూల్య సాధనమని భావించబడింది. ఈ భావనయే, ఈ ప్రదర్శనల డైరెక్టొరేట్ క్రిందటిసంవత్సరం ఫిబ్రవరి మాసాన సింగపూర్‌లో ప్రత్యేకంగా ఒక వాణిజ్య వస్తుప్రదర్శనను ఏర్పాటు చెయ్యటానికి, ఈ యేడు మేనెలలో లండన్‌లో జరిగిన బ్రిటిష్ వస్తు ప్రదర్శనలోను, మే, జూన్ మాసాలలో పారిస్ నగరాన జరిగినప్రదర్శనలోను ఇండియా పాల్గొనడానికి దోహదమిచ్చింది.

లండన్, పారిస్ ప్రదర్శనలలో మన ప్రదర్శనశాలలు అక్కడి ట్రేడ్ కమీషనర్ల అధ్వర్యంలో ఏర్పాటైనవి.

వీటిలో సింగపూర్‌లో ఇండియా ప్రభుత్వం స్వయంగా ఏర్పాటుచేసిన వస్తుప్రదర్శనం పేరుకు వేలుగా ప్రజల నాకర్షించింది సుమారు 600 వాణిజ్యసంస్థలు దీనిలో పాల్గొన్నవి. ప్రదర్శనలో ఇండియాని ప్రఖ్యాత చిత్రకారులు రచించిన చిత్రపటాలుకూడా ప్రదర్శింపబడినవి ఆగ్నేయ ఆసియా ప్రజలపట్ల ఇండియాకుగల సహృదయానికి ఈ ప్రదర్శనమే తార్కాణమని అనేకులు ప్రశంసించారు.

ప్రదర్శనల డైరెక్టొరేట్‌వారి కృషి ఫలితంగా 1948 ఏప్రిల్ మే మాసాలలో జరిగిన మిలాన్ వస్తుప్రదర్శనలోను, 1948 ఆగస్టు సెప్టెంబర్ నెలలలో టోరాంటోలో జరిగిన కెనేడియన్ వస్తు ప్రదర్శనలోను కూడా ఇండియా పాల్గొన్నది.

డాలర్ రాజ్యాల ఆసక్తి

వచ్చేసంవత్సరం ఫ్రాన్సు, ఇటలీ, బెల్జియం, బ్రిటన్, చెకోస్లోవేకియాలలో జరుగనున్న అంతర్జాతీయ ప్రదర్శనలలో పాల్గొనవలసినదని ఇండియాకు ఆహ్వానాలు వచ్చినవి. ప్రతి రాజ్యంకూడ తన ఎగుమతుల వాణిజ్యాభివృద్ధికి ఈ ప్రదర్శనం ద్వారా తీవ్రమైన కృషి చేస్తున్నది వీటికి అపార ప్రాధాన్యమిస్తున్నది. నగరాన ఈ ప్రదర్శనలను రోజుకు ఒక లక్షమంది దర్శిస్తూవుంటారు ఈ ప్రదర్శనలు 150 నుంచి 200 యకరాల విస్తీర్ణంగల ప్రాంతంలో ఏర్పాటవుతవి. వీటిలో ఇండియా ప్రదర్శనశాల 1500 చదరపు అడుగుల మేరలో భారతీయ శిల్పకళా వైభవం ఉట్టిపడే విధంగా దర్శనీయంగా ఏర్పాటు చెయ్యబడుతూ వుంటుంది.

ఇండియా వస్తుప్రదర్శనశాల ప్లానులు సాధారణంగా ఇండియాలోనే తయారు చెయ్యబడినప్పటికీ వీటి నిర్మాణం మట్టుకు ఇండియా ప్రభుత్వ ప్రతినిధుల పర్యవేక్షణలో స్థానిక శిల్పకళా ప్రవీణులచేతనే కొనసాగించబడుతూ వుంటుంది.

విదేశీయులను ఆకర్షించే సామగ్రి

భారతీయ శిల్పవిన్యాణంతో చెలువొందే మన కళలు ప్రతిచోటాకూడా ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. శిల్ప సౌందర్య శోభావిలసితమైన ఈ కాలలలో రకరకాల వస్తుసామగ్రి అత్యంతాకర్షణీయంగా ప్రదర్శించబడుతుంది.

చిత్ర విచిత్రమునైన వెండి వస్తువులు, చందనపు బొమ్మలు, పుస్తకాలు, ఆటవస్తువులు, మిఠాయిలు, కూరపొడి, అప్పడాలు, టీ, కాఫీ, అభ్రకం, జనపనారతో తయారయ్యే వంచులు, బిల్లగుడ్డలు, తివాసీలు-మొదలైనవి వీటిలో ప్రదర్శింపబడుతూ వుంటాయి.

ఈ ప్రదర్శనల ఫలితంగా మనదేశపు వస్తుసామగ్రి విషయమై విదేశీ వర్తకుల చెక్కునుంచి తరచుదులకోసం.వివరాలకోసం వ్రాయడం.

వారివి తగు భారతీయ వాణిజ్య సంస్థలకు చేరవయ వరచడం జరిగింది.

కెనడా, బెల్జియంలలో జరిగిన ప్రదర్శనలలో దంతపు వస్తువులు, సాముకోలతో తయారైన చేతిసంచులు, తివాచీలు,కోలలతో తయారైన వస్తువులు, అభ్రకం, టీ, మొదలైనవి అక్కడి ప్రజలను విశేషంగా ఆకర్షించి వర్తకపు సంబంధాల విషయమై వివరీకంగా దర్యాప్తులు వచ్చినవి.

ఎగుమతి వాణిజ్యాభివృద్ధి కాంచే ఈ ప్రదర్శనలో ఇండియా పాల్గొన్నప్పటికీ, మనభారత వర్తాన్ని గురించి విదేశీయ ప్రజలకు తగు భోగటాను సమకూర్చడానికికూడా యత్నాలు జరుగుతున్నవి.

ఇండియాలో యాత్రసాగించ గోరేవారికి ఇక్కడి విద్యాసంస్థలకు, దర్శనీయములైన స్థలాలకు, నదీరోయం ప్రణాళికలకు సంబంధించిన వివరాలు తెలుపబడుతున్నవి. ఫిలిం ప్రదర్శనలు ఏర్పాటు చెయ్యబడుతున్నవి.

విదేశాలలో ముఖ్యమైనచోట్ల ట్రేడ్ కమిషనర్ కార్యాలయాలతో పాటు మన కుటీరపరిశ్రమలపట్ల విదేశ ప్రజలలో ఆసక్తిని రేకెత్తించడం కోసం శాశ్వతంగా వస్తుప్రదర్శన శాలలను ఏర్పాటు చెయ్యటానికి ప్రభుత్వం యోచిస్తున్నది.

ముందుగా న్యూయార్క్,లాను, ఉత్తర దక్షిణ అమెరికాలలోను, యూరప్‌లోనుగల కొన్ని ముఖ్య కేంద్రాలలో వీటిని ఏర్పాటు చేయగోరుతున్నది

ఈ సందర్భంలో ప్రభుత్వ వాణిజ్య శాఖా మంత్రివర్గం చేస్తున్న యత్నాలకు విదేశాంగ, పరిశ్రమల, రవాణా, వ్యవసాయశాఖా మంత్రివర్గాలుకూడా శ్రద్ధానక్తులు వహించి వహాయిస్తున్నవి.

దేశంలో కుటీరపరిశ్రమలను ఒక విశిష్ట ప్రమాణానికి గొనిరావడానికి, వేర్వేరు రాష్ట్రాలవి కుటీర పారిశ్రామిక వస్తుసామగ్రిని నేకరించే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. న్యూఢిల్లీలో ఇండియా ప్రభుత్వపు పరిశ్రమల శాఖా మంత్రివర్గం ఆధ్వర్యాన ఒక ప్రదర్శనశాలను కూడా ఏర్పాటు చెయ్యబడింది.

7 వ పేజీ తరువాయి

సంస్థానాల శాఖ అద్భుత కృషి

చిత్రపటంలో పెద్ద సంస్థానాలేమి, సంస్థానాల సహుల్యలేమి ఇప్పుడు ఈ క్రింద వివరించబడినవి మాత్రమే మిగిలినవి:—

(1) సంస్థానాల యూనియన్‌లు ఆరు (సౌరాష్ట్ర, మధ్య భారత సంస్థానాల యూనియన్, రాజస్థాన్, వింధ్యప్రదేశ్, పెప్సు, తిరువాన్‌కూర్, కొచ్చిన్ యూనియన్). కేంద్ర ప్రభుత్వ పరిపాలనక్రిందవున్న సంస్థానాలు అయిదు (హిమాచలప్రదేశ్, కచ్, బిలాస్‌పూర్, భోపాల్, రాంపూర్). పెద్ద సంస్థానాలు ఎనిమిది (కాశ్మీర్ హైదరాబాద్, మైసూర్, కాశి, మణిపూర్, త్రిపుర, కూచ్‌-బీహార్, కాశి పర్వత సంస్థానాలు వగైరాలు)

కాశి సంస్థానం త్వరలోనే యు పి లో లీనం కాగలదు

మూడు సంస్థానాలు (మణిపూర్, త్రిపుర, కూచ్-బీహార్, కాశి సంస్థానాలు) వాటిగింటిని తరుణం వచ్చినపుడు విలీనం చేయవలెనని స్టేట్‌లకు నిర్ణయించింది

ఇకపోతే, విలీనంకాకుండా, మరొక సంస్థానంతో సమైక్యంకాకుండా యథాతథంగా వుండేవి మైసూర్, హైదరాబాద్, కాశ్మీర్ సంస్థానాలు మూడే

సర్దార్ పటేల్ రాజకీయ ధురంధరత్వం

ఇండియా రాజకీయ చిత్రపటాన్ని అవిచ్ఛిన్నంగా మార్చివేయడానికి సంస్థానాలను ఇండియాలో కలిపివేయడమే కాకుండా, ఒక క్రొత్తపైగా బ్రిటిష్‌వారు మనకు పెట్టినిచ్చిన స్టేట్సు శాఖా మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ అర్పిచేయగలిగాడు.

1857 లో ప్రథమభారత స్వాతంత్ర్య సమరం జరిగేవరకు, ఒకదాని తరువాత మరొకటిగా, వరుసగా సంస్థానాలను కైవసం చేసుకుంటూ బ్రిటిష్‌వారు వచ్చారు. కాని, చారిత్రాత్మకమైన ఆ సంగ్రామం తరువాత తమకు రక్షగా సంస్థానాలను అట్టేపెట్టుకోవడం అవసరమని భావించి, అక్కడినుంచి సంస్థానాలకు పూర్తిగా మద్దతు ఇవ్వడం ప్రారంభించారు అవిధంగా సంస్థానాలనిలిచి, ఇండియా రాజకీయ చిత్రపటంపైనేశక, భారత చరిత్రనే మార్చుటని మచ్చగా పరిణమించినవి.

ఇండియా నుంచి వైదొలగడానికి బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించినపుడు సార్వభౌమాధికారం సమస్య ఉద్భవించింది.

ఇండియా ఏవిధంగానైనా కష్టాలపాలవుతుందా అని వివక్షిస్తూ కూర్చున్న కొందరు శత్రువులు, సంస్థానాలన్నీ స్వాతంత్ర్యంపొంది, అది చిన్నాభిన్నమై పోగలదని ఆశించారు. బ్రిటిష్‌వారు పెట్టిన చిచ్చు ప్రజ్వరిల్లగలదని వారు భావించారు.

ఇండియా చిన్నాభిన్నమైపోవడంవల్ల రాగల ప్రమాదాన్ని సంస్థానాధిపతులకు సర్దార్ పటేల్ వివరించి, వారి సమ్మతిపై సంస్థానాలన్నింటిని యూనియన్‌లుగాని, కేంద్ర ప్రభుత్వ పరిపాలిత ప్రాంతాలుగాను సర్దార్ పటేల్ మార్చినవుడు వారికి నిరసవేని ఆశాభంగం కలిగింది వారికన్నను వారే సమ్మతేపంతంగా రక్తపాత రహిత విప్లవం జరిగింది

తుదకు జునాగఢ్, హైదరాబాద్‌ల విషయంలో కూడా ఏదో ముంచుకొచ్చిపోయింది. ప్రపంచానికి పోరవివత్తు సంభవిస్తుందని వారు ఆక్రందనలు చేశారు.

ఇంతగా ఆందోళన, ఇంతగా భయం, ఇంతగా విద్వేషం ప్రదర్శించబడినప్పటికీ బ్రిటిష్‌వారు పెట్టిన చిచ్చు తప్పగా చల్లారిపోవడమేగాక సంస్థానాధిపతుల, సంస్థానప్రజల దేశభక్తి ప్రాతిపదికగా ఇండియా అఖండ శక్తివంతమైన దేశంగా పునరుజ్జీవనం పొందింది

ఒకే రాజ్యాంగం

సరిహద్దులను కుదిపివెయ్యటమే కాకుండా, సంస్థానాలలో ప్రజాస్వామికాన్ని ప్రవేశపెట్టడానికి కూడా కృషి జరుగుతున్నది.

రాష్ట్రాలలో విలీనమైన సంస్థానాలు ప్రజాస్వామిక సూత్రాలపై నిర్వహించబడుతున్న ప్రభుత్వాలు కలిగివున్న రాష్ట్రాలలో పూర్తిగా చేరిపోయినవి. కనుక వాటికి రాజ్యాంగ సంస్కరణలను తలపెట్టవలసిన అవసరంలేదు.

కేంద్ర ప్రభుత్వంచే పరిపాలనాధికారం స్వీకరించబడిన సంస్థానాలలో పరిపాలనా కార్యక్రమ నిర్వహణకు ఇండియా ప్రభుత్వం, ఇండియా పార్లమెంట్ బాధ్యత వహించవలసి వుంటుంది.

ఇకపోతే, సంస్థానాల యూనియన్‌లకు విడిగావున్న మైసూర్‌వంటి పెద్ద సంస్థానాలకు ఇండియా రాజ్యాంగపరిషత్తే రాజ్యాంగ చట్టాలను తయారుచేయనున్నది.

ఇండియా ప్రభుత్వం రాజ్యాంగ సలహాదారు మిస్టర్ బి యన్. రావు అధ్యక్షతన ఇండియా రాజ్యాంగపరిషత్తు సభ్యులు ఏడుగురితో నియమించబడిన సంఘం రాష్ట్రాలరాజ్యాంగం ప్రాతిపదికగా ఈ సంస్థానాలకు, సంస్థానాల యూనియన్‌లకు నమూనారాజ్యాంగాన్ని తయారుచేసింది.

ఈ రాజ్యాంగం ఆమోదించబడినపుడు రాష్ట్రాలతో సమాన ప్రతిపత్తి, హక్కులను,బాధ్యతను కూడా ఈ సంస్థానాలు, సంస్థానాలయూనియన్‌లు పొందగలవు.

ఆర్థిక ఏకీకరణ

సంస్థానాలను ఆర్థికంగా కేంద్రప్రభుత్వంతో సమైక్యం చేసేందుకు తగుసూచనలు చేయటానికి శ్రీ వి. టి. కృష్ణమాచారి అధ్యక్షతన గత అక్టోబర్‌లో ఒక ఉపసంఘం నియమించబడింది ఆర్థిక విషయాలలో కేంద్రానికి, రాష్ట్రాలకు గల సంబంధాన్ని పోలినదాన్నే సంస్థానాలు, సంస్థానాల యూనియన్‌లకు కేంద్రప్రభుత్వంతో చేకూర్చడానికిగల ఈ సంఘం కొన్ని సూచనలు చేసింది.

ఆర్థిక విషయాలలో కూడా రాష్ట్రాలతో సమాన స్థితికి సంస్థానాలను తేవడానికి 10 సంవత్సరాల వ్యవధి అవసరమని ఈ కమిటీ సూచించింది అయితే, సరిహద్దులకు, సంస్థానాల యూనియన్‌లకు సంబంధించినంతవరకు దేశరక్షణ, రైల్వేలు రవాణాలు, బ్రాడ్‌కాస్టింగ్ మున్నగు శాఖల నిర్వహణను స్వీకరించబోయినా, కనీసం వాటి బాధ్యతనైనా 1950 ఏప్రిల్ నాటికి కేంద్ర ప్రభుత్వం స్వీకరించాలనివారు ఈ కమిటీ సలహా యిచ్చింది

ఈ బాధ్యతనుకూడా కేంద్ర ప్రభుత్వం స్వీకరించగానే, కొన్ని సంస్థానాలలో అమలు [illegible] వున్న [illegible] తదితర [illegible] పూర్తిగా [illegible] సంస్థానాలు పూర్తిగా [illegible] భావించబడుతవి

ఇండియన్ అక్కౌంట్స్ [illegible] సెంట్రల్ [illegible] కేంద్ర ప్రభుత్వ [illegible] సంస్థానాల యూనియన్‌ల [illegible] కూడా [illegible] ముఖ్య [illegible]

విషయం. ఈ సంస్థానాలకు కేంద్రంనుంచి, రాష్ట్రాలనుంచి చాలాసంది ఉద్యోగులు పంపించబడినారు

మహారాజాలకు భరణాలు

సంస్థానాధిపతులకు భరణాలు నిర్ణయించడంలో స్టేట్స్‌శాఖ మహత్తర విజయాన్నిపొందింది చెప్పవచ్చు.

సంస్థానాధిపతులకు, వారి కుటుంబాలకు ప్రతి సంవత్సరం అయ్యే ఖర్చులో దాదాపు 3 కోట్ల రూపాయలు తగ్గిపోయి, అది ఆదా అయింది.

సంస్థానం సాలీనా ఆదాయంలో మొదటి లక్షపై నూటికి పదిహేను, తరువాత నాలుగు లక్షలపై నూటికి పది, 5 లక్షలు మించిన ఆదాయంపై 10 లక్షల వరకు నూటికి 7 1/2 వంతులు సంస్థానాధిపతులకు భరణాలను నిర్ణయించడంలో ప్రాతిపదికగా గైకొన బడినవి.

పెద్ద సంస్థానాధిపతుల విషయమై గరిష్ఠపరిమితి 10 లక్షల రూపాయలుగా నిర్ణయించినప్పటికీ, ఆ విధంగా నిర్ణయించబడిన భరణం సంస్థానాధిపతి జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు చెల్లింపబడవలసిందిగా మాత్రమే నిర్ణయించబడింది. ఈ భరణంతో పాటే సంస్థానాధిపతులు, వారి కుటుంబాలవాళ్ళు, పెన్షన్లు, పేరంటాలు,తదితర పద్ధతులను అయ్యే ఖర్చు అంతా చెల్లిపోవలసి వుంటుంది

సంస్థానాధిపతులకు భరణాలు నిర్ణయించడంతో పాటు వారి సొంత ఆస్తిని తెక్కపెట్టడంకూడా సంభవించింది.

రాజ భవనాలు, వారి ఎస్టేటులు, నగలు, మోటారుకార్లు, ఒంటెలు, ఏనుగులు, గుర్రాలు మొదలైన సంస్థానాధిపతుల సొంత ఆస్తికిందచేరే ఆస్తులు ఇంతవరకు తేలిన లెక్కల ప్రకారం సంస్థానాధిపతుల సొంత ఆస్తుల విలువ అనేక కోట్లదాకా వుంది

జాగిర్దారీ, వెట్టిచాకిరీ మున్నగు పూర్వపద్ధతులను అంతరింపచేయుటకు కూడా తగు ప్రయత్నాలు జరుగుతున్నవి. మధ్యభారత, రాజస్థాన్‌లలో జాగీర్దారులకు వుండే పోలీస్, రెవిన్యూ అధికారాలు రద్దుకావించబడినవి

సంస్థానాల యూనియన్‌లన్నింటిలోను జాగీర్దారులను రద్దుచేసే విషయమై ఇప్పుడు పరిశీలన జరుగుతున్నది సంస్థానాల సాయుధ బలాలను ఇండియా సైన్యంతో సమైక్యం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి

ఒక్క తిరువాన్‌కూర్-కొచ్చిన్ యూనియన్ విన మిగతా సంస్థానాల యూనియన్‌లలో పాయుధబలాలు పరాసరి రాజప్రముఖుల అధికారంలో వున్నవి. కేరళ యూనియన్‌లో మాత్రం ఈ శాఖకూడా మంత్రికే అప్పగించబడింది రాజప్రముఖులపై ఇండియా ప్రభుత్వానికి అజమాయిషీ వున్నది.

సంస్థానాల సాయుధబలాలను ఇండియా సైన్యంలో సమైక్యంచేయడం, వాటిని పునర్వ్యవస్థీకరించడం మున్నగు విషయాలను గురించి ఇటీవల రాజప్రముఖులతో సమాలోచనలు జరిగాయి

ఈ సంవత్సరం స్టేట్స్ శాఖ సాధించిన విజయాలలో మహత్తరమైనదిగా హైదరాబాద్ విముక్తిని పేర్కొనవచ్చు. పోలీసుచర్య ఫలితంగా నిజాం నవాబు కర దాగతుడై న విముక్త హైదరాబాద్ సంస్థానంలో మూడు నెలల్లోనే శాంతి నెలకొల్పి, మిలిటరీ గవర్నర్ ద్వారా ఆ సంస్థానం పరిపాలించబడుతున్నది

ఇది కేవలం రాజ్యాంగిక మైనది మాత్రమే [illegible] రాజ్యాంగపరంగా ఎన్నికలు జరిపించి, ఇండియాతో [illegible] సంబంధాన్ని గురించి [illegible] ఇండియా ప్రభుత్వం కృషి [illegible]

మిస్టర్ [illegible] హైదరాబాద్ [illegible] పరిశీలిస్తున్నది

స్థానిక సంస్థలు

(4 వ పేజీ తరువాయి)

ధోతులెక్కువవుట్ట ప్రమాదంవుంది పాటలోన్. పరంలోన్ వ్యక్తి హృదయాన్ని కరిగించి పహాయాన్ని పొంది సంసారమే గడిపివేస్తారు అనాథులకు సోమరిపోతులకు అనవసర సహాయం జరిగి వృథా అవుతుంది అందుచేత వ్యక్తిగత సహాయాన్ని. ఇంటింటా అడుక్కునే ముష్టివాళ్ళని అరికట్టాలి అంతటికో సరిపోదు చందాలపై ఆధారపడే సంస్థలు, ముష్టివాళ్ళకు వికలాంగులకు స్థాపించి నడిపించాలి. అనాథుగాని, భిక్షక సహాయం సక్రమంగా జరిగి వద్ది వినియోగింకాదు.

మద్రాసు నగరంలో పనిచేయగల ముష్టివాళ్ళకు పరిశ్రమాలయాలు, వికలాంగులకు బీదల వసతిగృహాన్ని, రోగులకు ప్రత్యేక విలయాన్ని స్థాపించి కార్పొరేషనువారు నడుపుతున్నారు.

విద్యాబోధన

ప్రాథమిక విద్యాబోధన బాధ్యత ఇప్పుడు మ్యునిసిపాలిటీలపైనే వుంది. ప్రభుత్వ ప్రతినిధులైన పురపాలక సంఘాలు ప్రాథమిక విద్యావిషయంలో బాధ్యులై వుండటం బాగానేవుంది కాని, చాలినన్ని పాఠశాలలు తెరచి స్వయంగా నడపటం చాలా కష్టమవుతోంది. ఈ ప్రాథమిక విద్యావ్యాప్తికయ్యే సమస్త వ్యయం ప్రభుత్వమే భరించేదేగాని పురపాలక సంఘాలు ఈ బాధ్యతను వహించలేవు. పాఠశాలలకు తగిన భవనాలులేవు. కోరిన సదుపాయాలులేవు. కావలసిన ఉపాధ్యాయులులేరు చదువుకునే పిల్లల సంఖ్య నానాటికి పెరుగుతూవుంది. ఉన్నపాఠశాలలు చాలినంటలేదు. క్రొత్త పాఠశాలలు తెరచుటకు సొమ్ము చర్దుబాటు కావటంలేదు. ఇతర ఖర్చులనుమాని, ఈ ప్రాథమిక విద్యకే వ్యయపరిస్తే అత్యవసర వ్యవహారాలు కుంటుపడుతున్నాయి. అందుచేత ప్రభుత్వ సహాయాన్ని పురపాలక సంఘాలు అపేక్షించవలసి వస్తోంది. ప్రజాప్రభుత్వం, వ్యవహారాల ప్రతుకే విజ్ఞాన విలసితులైన వయోజనులపై ఆధారపడివుంది. విజ్ఞానానికి విద్య అవసరం. విద్యను ప్రజలకు ప్రసాదించే బాధ్యత ప్రభుత్వానిది. అందుచే ప్రాథమిక పాఠశాలల్ని ప్రభుత్వం విరివిగా స్థాపించాలి. నిర్బంధ విద్యావిధానాన్ని అమలు జరిగించాలి. వాటికయ్యే ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలి.

ఆదాయ సౌకర్యాలు

ఇంతవరకు చర్చించినవి జీవితానికి పురపాలకసంఘాలు చేయవలసిన విధ్యుక్తధర్మాలను విపులీకరించి చెప్పాము. అయితే డబ్బు దక్కంలేకుండా ఈ పనులు కొనసాగవు ఇందుకోసం ప్రతి మ్యునిసిపాలిటీ పన్నులు వేస్తోంది. ఇవి అనేకరకాలుగా వుంటున్నాయి కాని నేటి పురాతన సంఘాల అవసరాలు పెరుగుతూవుంటే రాబడివచ్చే అవకాశాలు తరుగుతూ వున్నాయి ప్రభుత్వం ఇచ్చే గ్రాంటులుమీదనే పురపాలక సంఘాలు ఆధారపడవలసి వస్తోంది. తగినంత ఆదాయంలేనిచో చేయుతగిన పనులన్నీ చేయటం కష్టం. ప్రభుత్వ దాన ధర్మాలమీద ఎప్పుడూ ఆధారపడి వుండటం మంచిదికాదు వీటి ఆదాయం పెరగడానికి మార్గాలు అన్వేషించాలి. మ్యునిసిపల్ పరిహద్దులలో వసూలైన అమ్మకపుపన్ను మ్యునిసిపల్ సంఘాలకే కొంతవరకు వదలిపెట్టవలసి వుంటుంది వాటిని పోషించటం బాధ్యత మ్యునిసిపాలిటీదే గనుక, మోటార్లపై వేసే పన్నులను పూర్తిగా వాటికే ఇవ్వవచ్చు. ప్రస్తుతం 190 లక్షలకు పైగా వచ్చే మోటారుపన్నులో 70 లక్షలు మాత్రమే స్థానిక సంస్థలకిమ్మబడుతోంది. ఈ విషయం ప్రభుత్వం పునర్విచారణ చేసి యావత్తూ స్థానిక సంస్థలకు ఇవ్వాలి. వీటి ఆర్థిక పరిస్థితి అభివృద్ధి కావటానికి ఇంతకంటె మార్గంలేదు. ఇండియా ప్రభుత్వం ఈ సంస్థల ఆర్థిక విషయాలను పరిశీలించడానికి, అభివృద్ధికర మార్గాలు సూచించడానికి "స్థానికపరిపాలన సంఘము"ను ఏర్పరచటం ముదావహం. వీరి విచారణ ఫలితంగా మ్యునిసిపల్ సంఘాల ఆర్థిక పరిస్థితులు చక్కబడగలవని ఆశింపవచ్చును.

ప్రజల తోడ్పాటు

ప్రతి పట్నం ఆరోగ్యవంతంగా వుండాలంటే తప్పకుండా ప్రజలతోడ్పాటుకూడా అవసరం లేనిచో పురపాలక సంఘాల కృషి వ్యర్థం కాగలదు. ప్రజలు పేటావాతేంటా వీధుల్లో తుక్కును వేయనుండా వుండి పాటవాను వచ్చే సమయానికి ముందుగానే వారవెయ్యాలి. వీధులు మరుగుదొడ్లుగా ఉపయోగించకుండా వుండాలి పిల్లలచేత చేయనీయకుండా వుండాలి. రోడ్లమీద కట్టెలు కొట్టకుండా వుండాలి. ఎనిక్ కక్కోవటాలు, స్నానాగారాలు ఎటిబిల్లింగాపుంచి బయట ప్రదేశాలు పాడుచేయకుండా వుండాలి మనుగుదొడ్లలోను స్నానపుగదులలోను అమర్చి వుంచిన సామాను పంపహరించకూడదు మురికి కాలువలపై అమర్చి వుంచిన మూతలను ఎత్తుకొనిపోయి అనావసానంకు అపాయకరంగా తయారుచేయరాదు. కొళాయి వీధిన యింటి వాడకానికే ఉపయోగించుకొని, పదవృక్షాలకు ఉపయోగించకుండా వుండాలి. ఇల్లుకటలు, సున్నం మొదలైన ఇల్లుకట్టే సామాన్లు రోడ్లుకడ్డంగా పీనచేయకుండా వుంటే ఎటువంటి జీవితం ఇప్పుడున్నదానికన్న యింక కొంతెం మెరుగ్గా వుండుందనటానికి సందేహంలేదు.

ఆధునిక పద్ధతులలో నడిచే ప్రజలను పురపాలకసంఘాలు క్షీణింప అడిగినుయాకనియాని ప్రశ్నించినయి రద్దబుద్ధిలే నటుడుకోటానికి ప్రజలు అలవాటు పరాభోగాల శాసనాలు అమలు జరపడంలో సమస్యలు పరిష్కారాలతాయి. ప్రతి వారను తనకు తెలుసుకి జరిగినదుకల్లా ప్రజలుహో శాసనం చెయ్యాలిక, ప్రతిపాదించటానికి ఎంతైనా అవకాశంవుంది.

[illegible]

6 వ పేజీ తరువాయి

స్వతంత్ర భారతం

ప్రముఖులు అందరూ వచ్చే ప్రజాస్వామ్యంలో ఇమిడిపోవటం తప్ప గత్యంతరంలేదని గ్రహించారు. గాంధీవాదంతో కలిసిమెలసి ఏకీకృతమైన నర్దార్ పటేలు కావకత్వం ఈ సంస్థానాలవిలీనమునందు వలనం కమయింది కాళ్మీరు. హైదరాబాదు సమస్యలు దాదాపు సంపూర్ణ పరిష్కారాన్ని సమీపిస్తున్నవి.

ఇంకా అనేక సమస్యలు పరిష్కారయోగ్యముయ్యున్న మాట వాస్తవమే. ఎటుజూచినా అసంతృప్తులైన విద్యార్థులు, ప్రవర్తనావనగు రాజకీయ చైతన్యంవేసినా, నవీనంగా విస్తరించిన స్వాతంత్ర్యంవల్ల ఉత్తేజితులగు మహదాశా వేశం చేతనూ "సామాన్యమానవుడు" అనే అవిర్భవించిన వ్యక్తిచేసినో, నానికి ఈ వ్యాళం త్వరంవల్ల యోగ్యవులగు ఫలితం కలుగలేదని ఆల్లిగుడ్డి విమర్శించటం వరిపాని పోషణలు, కమ్యూనిస్టులు మున్నగు రాజకీయ పక్షాల ఒప్పులను విడిచి తప్పులనే లెక్కపెట్టి, దాని తక పారపత్యపురిణామాలను, నేటిలోపాలనూ, అన్నింటినీ ప్రభుత్వానికి అంటగట్టటం పహజమే. వారికి సబబూ, కారణం ఉన్నది, కాని ఇతరులు కూడా ఆలోచించకుండా విమర్శించటం. దేశాన్ని మరమ్మతు చేయటానికి ఏమాత్రం ఉపకరించదు. విశాలమైన ప్రజాస్వామ్యంలో అధిక సంఖ్యాకులైన పక్షంయొక్క విరంకుశత్వాన్ని, లేక లఘులను విమర్శించి, కట్టుబాటుకొనుంచి, దానిచేతనే తన తప్పులను దిద్దుబాటు చేయించే ప్రతిపక్షం ఉండడం అవిఖార్యం నేడు మనదేశంలో ఆట్టి పరిశిక్షితమైన రాజకీయ ప్రతిపక్షం కానవచ్చకపోవటం వల్ల ఈ విమర్శనలన్నీ ప్రజలు నాలుకలపైన తిరుగాడుటకు అవకాశం కలుగుచున్నది. నేడు మనంనాటుమండే సంక్రమణకాలాన్ని అతిక్రమించి,దేశాన్ని గట్టివరచి,సక్రమమైన ఎన్నికలు జరిపించిన తరువాత ఇట్టి విమర్శనలకు ఎక్కువ ప్రాముఖ్యత, అవసరమూకూడా ఉంటుంది

పారాంశం రెండు సంవత్సరాల మన స్వాతంత్ర్యం అనేక దుష్కర సమస్యలతోను, విషాదసంఘటనలతోను, నిరంతర కృషితోను, లోటుపాటులతోను ఎదురుతోను దయ క్రమంగా గడచి. ఇతోధికమగు నవవికాసాలకు దారి చూపి అంకుకార్పణం చేస్తున్నది. కనుక మనం అంతా 15 ఆగస్టునాడు వినమ్రహృదయాలతో పరమేశ్వరునికి అంజలు ఆర్పించుదాము.

పారిశ్రామిక రంగంలో శాంతి

(8 వ పేజీ తరువాయి)

సమావేశ మయ్యారు. ఇండియా ప్రభుత్వం ఆహ్వానం మీద 1949 మే నెలలో బ్రస్సెల్స్‌లో జరిగిన రోడ్డు ట్రాన్స్‌పోర్టుకమిటీ మూడవ సమావేశంలో ఇండియా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు. రాష్ట్ర కార్మిక సలహా సంఘం గత మార్చిలో కొలిసారి సమావేశమై అనేక సమస్యలనుగురించి చర్చించింది.

కార్మికులకు యజమానులకు మధ్య సామరస్య స్థాపనమే ప్రభుత్వ కార్మికవిధానం లక్ష్యం అయితే కార్మిక శ్రేయస్సుకు భంగం వాటిల్లకుండా ఉత్పత్తిని అధికం చెయ్యడంకూడా ప్రభుత్వ విధానం ప్రధానలక్ష్యం. కార్మికులకు యజమానులకు అవినాభావ సంబంధం కలదు దేశశ్రేయస్సు దృష్ట్యా వీరుభయుల మధ్య సామరస్యం నెలకొల్పబడడం ఎంతో అవసరం

జాతీయ సంపదను ఇతోధిక ఉత్పత్తి ద్వారా పెంపొందించడానికి ఇదొక్కటే శరణ్యం దీన్నే పండిట్ నెహ్రూ మాటలలో చెప్పాలంటే "మన పొలాలనుంచి, కర్మాగారాలనుంచి, పరిశ్రమల నుంచి అపారమైన సంపదను సృష్టించి లక్షలాది మన దేశ ప్రజలకు అవసరమూ అందవేయ్యాలి. దేశప్రజలందరికీ,ముఖ్యంగా సామాన్య ప్రజలందరికి అందచేయటానికి వీలుగా సంపదను సృష్టించాలి. అప్పుడే ప్రజల సౌభాగ్యం పెంపొందుతుంది, అనాడే దేశం వైతం సౌభాగ్య సంపన్నమవుతుంది. పీడలకు ఆటపట్టులవుతుంది.

ముఖ్యాంశములు

(6 వ పేజీ తరువాయి)

తింపాడు ఏకతమ దివ్యహదాలలో [illegible] ఏందేసుంచి [illegible] ప్రదర్శనకు కొంత కాలాన్ని ప్రత్యేకించేవారు అయితేవారు తాము తమ జీవితకాలంలో భద్రపరచినవి తరువాత ధ్వంసం చెయ్యకుండా ప్రజావసరాలకు తిర్చగల సంస్థలు భద్రపరచటం అవసరం.

వస్తుతః ఈ దేశకాలా తీతమైనది. నాగరికమైనది అందువల్ల అన్ని దేశాల ప్రజలకు అదిస్వేచ్ఛగా అందుబాటులో వుండాలి అది ఎక్కువ మ్యూజియమే కాక గ్రాహ్యములుగా కూడా ఏదేశంవారైనా మానవులలో పరస్పర సన్నిహితత్వాన్ని చేకూర్చ గలదన్నమాట నిర్వివాదం. అయితే ప్రజాస్వామ్యంలో సైతం తుడిగానిదిమి పెంపొందకపోతే ఇవి శాశ్వతంగానుండు అందు కనేఅతి విస్మృతనం నుంచి కాపులల్ల కాపాడి దుడిని పెంపొందించవియ్యాడానికి విద్యావిధానం ద్వారా, ఇకనత్రా ప్రచారం చెయ్యటంద్వారా ఎంతో కృషి జరుగవలసివున్నది.

రాజకీయ [illegible] అసలైన సాంఘిక [illegible] ఇండియా ప్రభుత్వం [illegible] ఒక అధికారి ఎక్కువ [illegible]

[illegible]

[illegible]

అమృతాంజనం

కుష్ఠు * బొల్లి

అన్నిరకముల కుష్ఠులకు, బొల్లి వ్యాధులకు, ఇతర చర్మవ్యాధులకు గ్యారంటీగా పనిచెయమన్నవి—

మా ఔషధరాజములే!

కేటలాగు, ఉచితము

రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డ్)

H. O. గోపాలపురం

(వయా) ఏలూరు మా గోదావరిజిల్లా

బ్రాంచ్ ఆఫీసులు

(1) నెల్లూరు - కాపుపేట. (2) విజయవాడ, గాంధీనగరం, (3) సికింద్రాబాద్ - 1580 కింగ్స్‌వే (4) వాల్తేరు R S. (5) ఇరంపురం - దేశిరహంపేట. (6) కటక్ - బక్సి బజార్. (7) సహరన్‌పూర్ - (U P)—

ఉచితము!!!

యు యస్ ఏ ఫౌంటెన్ పెన్.



స్విస్ మేక్ గడియారము జ్యూయల్సుగల లివరు రిస్టువాచీ రూ 13/- చాలా అందమైనది. గట్టి పనితనము గలది. సరియైన టైము చూపునది—ఏడు సంవత్సరముల గ్యారంటీ.

5 జ్యూయల్సు క్రోమ్‌కేసు రౌండు లేక స్క్వేరు ఆకారం రు. 13/-, బెస్టు రూ. 15/-. సెంటరు సెకండు రూ. 18/-. 5 జ్యూయల్సు ప్లాటిషేప్ క్రోమ్‌కేసు రూ. 18/-. బెస్టు రూ 20-8-0, 15 జ్యూయల్సు క్రోమ్‌కేసు రూ. 28/-, బెస్టు రూ. 32/-, 7 జ్యూవెల్స్ రెక్టాంగిలర్ టోనా, కర్వుషేప్ క్రోమ్‌కేసు రూ. 28/-. బెస్టు రూ 32/-. 7 జ్యూవెల్స్ రోల్డుగోల్డు (10 సంవత్సరాల గ్యారంటీ) రూ. 33/-. బెస్టు రూ. 36/-. 15 జ్యూయల్సు రోల్డుగోల్డు రూ. 60/-. బెస్టు రూ. 65/-. అలారం టైముపీసు రూ. 14/-. బెస్టు రూ. 16/-. పోస్టేజి 0-12-0. రెండు గడియారములపైన ఒకే దఫా తెప్పించిన ఒక యు. యస్. ఏ. ఫౌంటెన్ పెన్. పోస్టేజి ఉచితము

IMPERIAL WATCH CO (P)
Post Box No 12220, Calcutta-8.

సంజీవి బారు సబ్బు

SANJEEVI SOAP CO.,
(SANJEEVI HOUSE)
Telegrams "IMMORTAL" Post Box No 3.
KAKINADA (East Godavari District)

నరిసిన వెంట్రుకలకు స్వస్తి

రంగువేసి ఉపయోగించవద్దు. ఆయుర్వేద శాస్త్రరీత్యా సిద్ధపరచిన మా సుగంధ తైలాన్ని వాడండి. నరసిన వెంట్రుకలు నల్లబడతాయి ఇక నరిసిపోవు ఈ సుగంధ తైలం మెదడుకు శక్తి నిస్తుంది మైకాన్ని, తలనొప్పిని పోగొడుతుంది. చూపుకు బలాన్నిస్తుంది కొంచెం నెరసివుంటే రు 2-8-0 వెలగల సీసాను వాడండి అంతకంటె ఎక్కువగా నెరసివుంటె రు. 3-8-0 సీసా. తల పూర్తిగా నెరసివుంటే రు 5-0-0 ల సీసా గుణం ఇవ్వకపోతే డబ్బు వాపస్ వివరాలకు:

VISHWAKALYAN AUSHADHALOY (2)
Post Box No 7805, Calcutta-12

శ్రీ కన్నన్ ట్రేడింగ్ కో.,



ఇప్పటి ప్రింటింగు ప్రెస్సుకు కావలసిన కేసులు సామానులు, అన్నివిధ సామానులు విక్రయించబడును.

4/8, మాత్రై మైరోప్టు, మద్రాసు 7.

ఆయిల్ ఇంజన్లకు

ఈ క్రిందివారిని కలుసుకొనుడు

ది నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ.

పోస్టుబాక్సు నెం 1618 - - - మద్రాసు 1.

టెలిఫోన్ 85188

కొక్కొకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము వెల రు 1-8-0 పోస్టుఖర్చులు అ. 6. రు 1-14-0 ఎం.ఓ. చేయవలెను. వి. పి. [illegible] వాంట్ [illegible] అడవాయిల మొదలైనవి. 28 వీధి. మద్రాసు



సర్వతోముఖమైనదే స్వాతంత్ర్యం

రచన
శ్రీ పెద్దాడ రామస్వామి

భారతీయుల స్వాతంత్ర్య సముపార్జనకై విదేశ ప్రభుత్వంతో పోరాటం జరిపిన దినములలో నేమి, స్వరాజ్యం సిద్ధించిన తర్వాతనేమి మన నాయకులు ప్రకటించిన అభిప్రాయాలను పరిశీలించినచో, వారు స్వాతంత్ర్యాన్ని కేవలం రాజకీయ విషయముగానో, ఆర్థిక విషయముగానో మాత్రమే గ్రహించారని విస్పష్టం కాగలదు. ఇతర దేశము లలోగూడ రాజకీయ నాయకులకు అట్టి అభిప్రాయములే ఉన్నట్లు తెలియగలదు.

తాత్కాలికమైన అవసరమునుబట్టి ప్రజల స్వాతంత్ర్య కాంక్ష రాజకీయ రంగంలోనే వ్యక్తం చెయ్యబడివుండవచ్చు. కాని, యదార్థమును పరిశీలించగా స్వాతంత్ర్యాన్నిగురించి ఒక ముఖ్య మగు విషయం బోధపడగలదు. జీవితం అవిభాజ్యము గనుక మానవుడు కొన్ని విషయము లలో స్వతంత్రుడుగను, మరికొన్నింట పరతంత్రుడుగను ఉండజాలడు.

'స్వాతంత్ర్యము అవిభాజ్యం. అది జీవితము నందలి అన్ని రంగములకు విస్తరించినట్టిది. వ్యక్తి [illegible] రాజకీయరంగమున స్వతంత్రుడు కానేకాడు. ఒక రంగంలో ఎంత తంగఫుడుగా మరొకరంగంలో ఎరవు [illegible] వ్యవహరించలేడు." అని స్వాతంత్ర్య సమరమునందు సర్వస్వము అర్పించిన ఒక మహామేధావి గంభీరవచనము. తనకు సత్యమని తోచినదానిని ఆచరించుటకు అవశ్యమని తోచినదానిని [illegible] స్వాతంత్ర్యోద్యమమును ప్రవర్తింపజాలడు.

[illegible]

అసలు స్వాతంత్ర్యం మానవునిజన్మహక్కు. అయ్యది దైవదత్తము. దీని ఎంత ఎక్కువ ప్రసాదించుకొనిన దానిని [illegible] ఆత్మవిశ్వాసము [illegible] స్వాతంత్ర్యవిహీనుడు [illegible] ఆనాడే మహామేధావి అన్ని విషయముల యందు [illegible] స్వాతంత్ర్యము అత్మవికాసమునకు [illegible]

స్వాతంత్ర్యము [illegible] విషయము, [illegible] వ్యక్తిగత జీవిత వ్యాపారము [illegible] ప్రతి వారును ఈ విషయము స్వీకరించవలె గాక.

జాతీయ సమైక్య సిద్ధికి తరతరాల కృషి

రచన
శ్రీ కాశీపట్నం కొండయ్య

స్వాతంత్ర్యము మనదేశమునకు కొంచెం సుంచెం సుప్రసిద్ధ... సంక్రాంత్రి తరువాతనే [illegible] మహాత్ముడు గోరిలోగి ప్రాంచిన [illegible] సమైక్య [illegible] భారత [illegible]

అయితే సుదీర్ఘమైన ఈ కాలంలో మన భారత దేశంలో ప్రదర్శితమైన వీరచరిత్ర, త్యాగశీలత, కార్యదీక్ష మనకు ఎంత చిరస్మరణీయములు! ఎంత ఉత్తేజకములు! భారతీయచరిత్ర ప్రత్యేకించి [illegible]

[illegible]

ఈ విశాలం కేవలం రణరంగ పరాక్రమముచే [illegible]

[illegible]

భారత భూమిలో ఏకజాతీయత ఎన్నడూ లేనేలేదని చెప్పేవాదం విస్తారమైనదన్నమాట నిక్కము. భారత సంస్కృతిని ఏ మాత్రం గుర్తెరిగినవారికైనా, ఆసేతుశీతనగపర్యంతం [illegible]

[illegible]

ఇక నూతనంగా మనం ప్రారంభించిన ప్రజా పాలన సంవత్సరంలో మనం అనుష్ఠించవలసిన ధర్మ విధులను మరువరాదు. [illegible]

[illegible]

మన పాలక వర్గంలో కొంత మార్పు, గాంధీజీ విజ్ఞత, వివేకం, [illegible]

ఇక మన నాయకుల విషయంలో ఒకమాట. [illegible]

[illegible]

అయితే, ఈ విధంగా చేసిన అవస్థలు ప్రజల వల్లనే [illegible]

[illegible]

ఒక్కటైన ఈ [illegible] ఆమోదం [illegible] కాలంలో అగత్యం ఎంతయినా ఉంది. త్యాగశీలత, సువిశ్వాస వ్యవహారము [illegible] ధైర్యసాహసాలు [illegible] దాము.

అనుకూలతలో [illegible] జిలమిచ్చాము. [illegible] నిర్మలమైన [illegible]

[illegible]

జాతీయ నాయకుల చిత్రాలు

నేటి సంచికలో ప్రచురించబడిన రవీంద్రనాథ్ టాగూర్ చిత్రం, 'స్వతంత్ర సంచిక'లో ప్రచురించబడిన గాంధీజీ, నెహ్రూ, పటేల్ చిత్రాలు శ్రీ టి. వి. యస్. శర్మగారు (ఆర్ట్ డైరెక్టర్, శోభనాచల స్టూడియోస్) చిత్రించినట్టివి. "ఆంధ్రప్రభ"లో వీటి ప్రచురణ సమ్మతించినందుకు వారికి మా కృతజ్ఞత —ఎడిటర్

మద్య నిషేధం సుప్రయోజనం సుసంపూర్ణం

మద్యనిషేధంలో మన రాష్ట్రం ముందంజవేసింది. స్వలాభాపేక్ష గలవారు ఎంత ప్రతిఘటించినా, ఎన్ని విఘ్నాలు కలిగించినా కాంగ్రెస్ ప్రభుత్వం మరల మద్యాన్ని ప్రవేశ పెట్టనంతవల్ల

మద్యనిషేధ కార్యక్రమం సఫలం కావడానికి కావలసినంతకంటె ప్రజల సంపూర్ణ సహకారం ఎక్కువ అవసరం. మద్యనిషేధంవల్ల ప్రజలకు కలిగిన లాభాలనుగురించి, దానిని విజయవంతంగా కొనసాగించడంలో ప్రజల విద్యుక్త ధర్మాన్నిగురించి మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఈ వ్యాసంలో వివరించారు. —ఎడిటర్.

శ్రీ
నీలం సంజీవరెడ్డి
(మద్యపానశాఖమంత్రి)

మద్యపాన నిషేధము మన రాష్ట్రములో చాలా కాలంనుండి [illegible] మద్యపాన నిషేధము [illegible] గాంధీ మహాత్ముని నాయకత్వమున [illegible]

[illegible]

ఇట్టి పాపాల కార్యమును [illegible] మద్యపానానికి లోబడినవారు [illegible]

పండిట్ నెహ్రూ ప్రకటన అంతర్యం

కొంత రోజుల క్రితమే పండిట్ జవహర్‌లాల్ మద్యనిషేధముపై తెల్పిన అభిప్రాయము [illegible] మద్యపాన నిషేధము [illegible]

నపుంసకులు హెచ్చరికగని, ప్రస్తుతము [illegible] మన రాష్ట్రములకును వర్తించదు.

ప్రభుత్వానికి కలిగిన నష్టం

ఈ విధముగ 17 కోట్ల రూపాయల ఆదాయం [illegible] మద్యపాన నిషేధమువల్ల [illegible] 17 కోట్ల రూపాయల ఆదాయం [illegible] 14 కోట్ల రూపాయలున్నది. [illegible] 17 కోట్ల రూపాయల [illegible]

కాని ఇప్పటికిని [illegible]

లోటు ఎలా పూడింది?

ప్రభుత్వము వీడవలసి [illegible] 17 కోట్ల రూపాయలున్న [illegible]

(మిగతా 11 వ పేజీలో)

A 107 107 TL

ఈనాడు దేశభక్తికి తార్కాణం - బియ్యం వాడకం తగ్గింపు

చిలగడ, కర్రపెండలం వగైరాలను ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే, అంత త్వరగా ఆహార సమస్యాపరిష్కారం

ఇండియాలో ధాన్యాలకు కొరత వుంది అందువల్ల ప్రజలు ప్రభుత్వమూ కూడా "ఆహారం" అంటే తమ అభిప్రాయం ఏమిటో పూర్తిగా మార్చుకోవలసి వచ్చింది తీవ్రమైన ఈ కొరతవల్ల ఎప్పుడూ బియ్యం తప్ప మరేమీ మూడూచని ప్రజలు ఇప్పుడు తప్పని సరిగా గోధుమనంటి కొత్తవాటిని తిని తమకు తినేయకోవలసి వస్తున్నది మొదట్లో కొంచెం నలుగుతున్నవారికి చాలామంది ఇప్పుడు ఈ సిద్ధాంతాన్నే అతి ఆవ్యాయంగా ఋచిస్తున్నారు. అందువల్ల ప్రజలకు ఆహారాన్ని సప్లై చెయ్యడంలో వారి ఆహారపు అలవాట్లను ఎందుకు విర్లయించుకోవాలి

యుద్ధకాలంలోను ఆ తరువాత స్వాతంత్ర్యం వచ్చిన రెండు సంవత్సరాలలోను ప్రజలకు నిత్యజీవితంలో అవసరమైన ఆహారపదార్థాలను సప్లై చెయ్యడంలో తీవ్రమైన కృషి జరుగవలసి వచ్చింది. ఇప్పుడు ఇండియాప్రభుత్వం ఆహార శాఖ దేశ ఆర్థికపరిస్థితుల దృష్ట్యా ప్రజల ఆహారపు అలవాట్లను సమూలంగా మార్చివెయ్యగలం కొత్త ప్రణాళికను అమలుజరుపు బూనుతున్నది ఇండియాలో ప్రజలు ఇతరదేశాలవారికన్న తృణధాన్యాలు ఎక్కువగా వాడుతారు కనుక, ఏ కొంచెమైనా ఇతర ఉపాహారాలను వాడితే ఆహారధాన్యం వినియోగాన్ని చాలావరకు తగ్గించుకోవడానికి అవకాశం వుంటుందని అందరూ వేయబడింది. అందువల్ల చిలగడం, కర్రపెండలం, అరటి, బొప్పాయి వగైరా వాడకంవల్ల ప్రజలకు ఆహారపు విలువ పూర్తిగా దక్కగలదని భావించబడుతున్నది

మరీ విషయంగా వున్నప్పుడు ప్రభుత్వం సౌఖ్యం కలిగించుకొని దేశంలో ప్రతివారు అక్కడున్న ఉపాహారాలను విరిగా వాడేటట్లు చూడవలసివచ్చింది. ఇండియాలో అత్యుత్తమమయిన చిలగడం, కర్రపెండలం వగైరాలు ఎకరానికి ఎక్కువ పంట పండటమే కాకుండా అప్పాదనీయములుకూడా. అలాగే వేరుసెనగపిండి కూడా, ఆహార దృష్ట్యా ఎక్కువ విలువగలదే, ఇంతవరకు ఈ ఉపాహారం ఉత్పత్తిని గురించి అంత గట్టికృషి జరగలేదు. అందుకనే కేంద్ర ఆహారశాఖ ఉపాహారం సంఘాన్ని నియమించింది.

కాయధుంపలను పండించడంవల్ల పరిగోధుమ కంటె ఎక్కువ కేలరీలు వస్తాయని, దుంపలు తన్న ఆకులపైన్నల్లో కేలరీ విలువ ఎక్కువని మూలపదార్థాలకు సంబంధించి వంతవరకు తృణధాన్యాలకంటె దుంపలు తక్కువ విలువలయిన

వని నిర్ధారణ చేయబడింది అంటే వీటిని ఎక్కువగా పండించి ఎక్కువగా వాడటంవల్ల తృణధాన్యాలపై ఒత్తిడి తగ్గడమే కాకుండా ప్రజల ఆహారపు విలువను పెంచడంకూడా హెచ్చు కాగలదని స్పష్టమైంది

ఈ పరిస్థితిలో ఈ ఉపాహారాలను గురించి కొంత వివరంగా చర్చించడం మంచిది

చిలగడదుంప ఆహారవిలువ దృష్ట్యా ఉత్తమమైన ఆహారం. రెండవ ప్రపంచ మహాయుద్ధంలో ఇంగ్లాండులో ఎక్కువగానూ, రొట్టెకు బదులుగానూ తినాలని బ్రిటన్ ప్రచారంచేసింది మొదట్లో. కొంచెం మందంగా వున్నట్టు కనపడ్డా మొత్తంమీద ఇదివరకటికంటె పుష్టికరమైన ఆహారం ప్రజలకు లభ్యమైందనే చెప్పవచ్చు. ఇంగ్లాండువతో పోల్చి చూసినప్పుడు చిలగడదుంపలో కార్బోహైడ్రేటులు, కాల్షియం, ఎ విటమిన్ ఎక్కువ అయినా ప్రజలు దీనిని అంతగా గమనించినట్టు లేదు

చాలామంది ఇది కేవలం ఆహారం అనుకునే వారున్నారు కాని, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజాలు వగైరా విషయాలు సంబంధించినంతవరకు ఇది ఉత్తమోత్తమమైన ఆహారం అని చెప్పవచ్చు ఇందులో "ఎ" విటమిన్‌తోపాటు "సి"విటమిన్ కూడా వుంది అందువల్ల దీనినిగురించి ప్రజలకు మంచి ప్రచారం చేయవలసి వున్నది.

ఈ సందర్భంలో చిలగడదుంప పరుగులను కూడా, దానిని గోధుమపిండితో కలిపి రేషన్ షాపులలో అమ్మించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఇందువల్ల గోధుమలకోసం ఒత్తిడి తగ్గగలదని ప్రభుత్వం భావిస్తున్నది కాని. మాంసకృత్తులు ఎక్కువగా ఉండే పదార్థాలలో దీనిని కలిపి తినడం మంచిది

వేరుసెనగపిండి

ఇండియాలో వేరుసెనగపిండి విశేషంగా తయారవుతుంది. దీనిలో మాంసకృత్తులు, కొవ్వు, ఉప్పు, విటమినులు ఉన్నాయి. మన భోజనంలో కొంచెం వేరుసెనగపిండిని కలుపుకోవడంవల్ల ఆహారపు విలువ హెచ్చు అవుతుంది. నానిరకం ఆహార పదార్థాలకన్న వేరుసెనగపిండి ఉత్తమమైనదని పరిశోధనలద్వారా తేలింది బిడ్డలకు ఎనిమిది మైన పిండి పెట్టిచూడగా సత్ఫలితాలు చేకూరాయి. మొదట్లో ననిగినవారే ఇప్పుడు రోజూ వాడడానికి అలవాటుపడ్డారు. గోధుమ పిండిలో కొంచెం కలిపితే అసలు తెలియనే తెలియదు.

ప్రస్తుతంలో ఇది ఎరువుగాను, పశువులకు మేతగాను ఉపయోగపడుతున్నది కాని ఇందువల్ల మనకు లభించే ఫలితం తక్కువగా వుండని చెప్పవచ్చు.

కర్రపెండలం

ప్రస్తుతానికి ఈ కర్రపెండలం కేరళ యూనియన్‌లోను, మలబారులోను విశేషంగా పండించబడుతున్నది ఎకరానికి 6-7 టన్నులదాకా పండుతున్నది. బాగా ఎరువువేసి, పెంపకపెడితే 10 టన్నుల కూడా పండవచ్చు. దీనిని పైరు చెయ్యడం కూడా తేలికే చిలగడ దుంపలవలెనే దీని పిండికూడా కొంచెంగా గోధుమ పిండిలో కలపాలని నిర్ణయించబడింది. కాని వంటకాలలని వంత వండిచేసే కాని ఇది సాధ్యంకాదు.

అరటిపండ్లు బొప్పాయిలు

అరటిపండ్లు, బొప్పాయిలను పండించడం తేలికగాను, త్వరగాను సాధ్యం కనుక గతకొంది మాసాలుగా వీటి ప్రాధాన్యం ఎక్కువైంది ఒక ఏడాదిలో పంట అందుబాటులోకి వస్తుంది పుష్కలంగా పండుతుంది.

ప్రపంచంలో ప్రజలందరికి తిండి అలవాట్లను మార్చుకోవడానికి సాధారణంగా ఇష్టం వుండదు కాని గత యుద్ధంలో బ్రిటిష్ ప్రజలు తమ స్వాతంత్ర్య రక్షణకోసం తిండిలో, అలవాట్లలో వచ్చిన అన్ని మార్పులను అలవాటు చేసుకున్నారు. అందువల్ల వారు సత్ఫలితాలనే చేకూర్చుకోగలిగారు అలాగే మనదేశంలో కూడా. ఈ మార్పు ఇష్టం లేని వారు మొదట్లో దీనిని ప్రతిఘటించవచ్చు. వీరి వాదానికి కొంత విలువ ఇవ్వాలి కాని, ఆ సమయంలో మనం ఆర్థికస్వాతంత్ర్యంకోసం పోరాడుతున్నామనే సంగతిని మరచిపోకూడదు ప్రస్తుత పరిస్థితులలో ఏవస్తువని అవలంబించి అయినా ప్రతిచోప్పు తిండిగింజలను మనం విలవ చేసుకోవాలి. ఇండిపెండెన్సు ప్రదానికెప్రాహాలున్నట్టు దేశక్షేమంకోసం మనం మనఅలవాట్లను మార్చుకోవాలి.

నవరసు రేటు

మద్రాసు, అగస్టు 13—

అమ్మకం వస్తువు	రు. అ. పై
నవరం దిల్లకరర	75. 4.0
పాల్లా బంగారం	116- 4.0
మూపా బంగారం	113.12.0
వెండి పండకులాలు	166. 8.0
వెండి తులం	1.11.6

వేరుశెనగ గింజలు

(681 వాసులు) మెషిన్ నరకు		
బజారు ధర	179.0.0	180.8.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)		307.8.0

కొబ్బరినూనె

(37 వాస్లు) గండహ్ను 1 8	85. 4.0

ఆముదం

దువస్తూ"తిరు" (500 వాస్లు) బారున	290.0.0	295.0.0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	115.0.0	116.0.0
హాస్పెట (2 అందరు)		స్టాకులేదు
చిల్లర ధర) వీసె 1.3		1.10.0
బోరా (తెలుపు) (25 పౌనులు)		12. 0.0
మగర్ (క్యాండీ)	..	15. 0.0
ఫ్లవర్ మగర్ (క్యాడీ)	..	18. 0.0
కాన్‌పూర్ (2 అందరు)	115. 0.0	119.0.0
కిబానగర్ (2 అందరు)		20. 0.0

న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

న్యూయార్క్, అగస్టు 12—

నేటి ఓపెనింగు	29 89
నేటి క్లోజింగు	30.90

1949 విరోధినామ సంవత్సర

శ్రావణ బహుళ పంచమి

ఆదివారం అగస్టు 14-వ తేదీ

పంచమి ఉదయం 10.37 గంటలవరకు

రేవతి నక్షత్రం రా 2.33 గంటలవరకు

వర్జ్యం: లేదు.

Hindi In 30 Days

Learn Hindi the easiest & most natural Indian language without master Useful book for English minded people in Hindi Roman scripts Rs 2 12 Also, dictionary, English Hindi 1 050 pages, Rs. 5, postage extra.

FRIENDS HOUSE,

2 AJMAL KHAN ROAD DELHI

— రచన —

శ్రీ రంగయ్యా అప్పారావుగారు

(ఆంధ్రమహాసభాధ్యక్షుడు)

స్వతంత్ర భారతంలో స్వతంత్ర ఆంధ్రరాష్ట్రం

-ఇప్పటి అవకాశాన్ని పోనాడరాదు

ఆంధ్రరాష్ట్ర సమపార్జనా కృషిలో తీవ్ర సంఘటన ఇప్పుడు వచ్చింది. ఇదివరకు వచ్చిన సంఘటనలన్నీ స్వాతంత్ర్యం సిద్ధించకపూర్వం వచ్చినవే వాటి వల్ల మన ముంతగా దృష్టి ప్రవరించ నవసరంలేదు. ఆ రోజులలో ఆంధ్రులందరు స్వాతంత్ర్య సమర దీక్షపూని ఉండి అలక్ష్యమందే ప్రాణ, మాన, విత్తములన్నీ ధారపోసారు ఒక్రులవలె మనం రాష్ట్రం బ్రిటిష్‌వారి వద్ద సంపాదించలేక పోయినామే యని విచారపడ వలసిన అవసరంలేదు.

కాంగ్రెసు సంస్థ భాషాప్రయుక్తంగా విభజించబడింది గనుక స్వాతంత్ర్యంతోపాటు భాషా ప్రయుక్తరాష్ట్ర విభజన వ్యవస్థితమే గదాయని ఊహించాము కాని. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత అగాధంగమయింది స్వాతంత్ర్యంతో ఉద్భవించిన విషయసమస్యలకు భాషాప్రయుక్త రాష్ట్ర సమస్య బలియయింది. కాని. ఈ బలికొమంకి ఆంధ్రరాష్ట్ర సమస్య వికసించింది. ఆంధ్రుల 30 సంవత్సరముల కృషికి ఫలితంగానే ఇది జరిగింది.

ధార్ కమిటీ ఏర్పడి నప్పుడు ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన అన్ని సంస్థల వారివద్ద సాక్ష్యాన్ని సేకరించారు. ఇందులో ముఖ్యమైనవి ఆంధ్రమహాసభ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు, మన రాను పరిహృదయం ఈ సంస్థలన్ని వెంటనే ఆంధ్రరాష్ట్రం కావాలని చెప్పి ఆంధ్రరాష్ట్రంలో చేరవలసిన భాగాలను వివరించినవి అప్పుడు, తెలుగుజిల్లాలు వరకొండు, మదరాసు; బళ్ళారి జిల్లాలోనుండి ఆదోని, ఆలూరు; రాయదుర్గం, బళ్ళారి,హొస్పేట,సిరిగుప్పతాలూకాలు చెంగల్పట్ జిల్లానుండి పొన్నేరి, తిరువళ్ళూరు, సైదాపేట, శ్రీపెరుంబూదూరు, సేలంజిల్లానుండి హొసూరు; కృష్ణగిరి తాలూకాలు; ఉత్తరఆర్కాటుజిల్లానుంచి, ఆర్కాటు, గుడియాత్తం, వాలాజాపేట తాలూకాలోని తెలుగుభాగాలు; ఒరిస్సారాష్ట్రంలోని, జయపూరు సంస్థానం, కొత్తంగితాలూకా, ధర్మపురం, బరంపురం పర్లాకిమిడి; మధ్యపరగణాలనుంచి, చాందా, బస్తరులలో తెలుగుభాగాల కోరాము

మదరాసు పట్టణం విషయంలో పూర్తిగా మనకేరావలెనని, లేని ఎడల మద్రాసు వేరే రాష్ట్రంగా ఏర్పరచవలెనని కోరాము ఆకోరిక ముఖ్యమైన ఆంధ్రసంస్థలన్నీ కోరినదే. ధార్ కమిటీవారు ముందువెనుకలు పరిశీలించి మద్రాసును ప్రత్యేకరాష్ట్రంగా ఉంచాలని నిర్ణయించారు. ఈనిర్ణయం సమంజసమయిందని అందరు ఆమోదించారు. ఎందువల్లననగా ఏ ఆంధ్రసంస్థయు మదరాసులేని రాష్ట్రం అవసరంలేదని వివాదం వెయ్యలేదు. అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గం, అగ్రనాయకత్రయ నివేదికను ఆమోదించిన ఈనివేదికలో ఆంధ్రరాష్ట్రం, తగాయిదాలేని మదరాసురాష్ట్రంలోని 11 జిల్లాలతో విభజింపబడవచ్చు ననియు. ఆంధ్రులు మదరాసును ఆంధ్రరాష్ట్రంలో ఒకభాగంగా వదులుకోవలెననియు అటువంటి రాష్ట్రం వెంటనే విభజింపవలెననియు పేర్కొనబడింది.

ధార్‌కమిషన్ చెప్పినట్టుగా మదరాసు ప్రత్యేక రాష్ట్రం చేయాలని నిర్ధారణా చెప్పకపోవుట కాంగ్రెసు కార్యవర్గంచేసిన అన్యాయం. అయితే మదరాసు తమిళనాడులో చేరునాసునేది ఆ ఎప్పటికలోలేదు. కాబట్టి అగ్రనాయకత్రయ నివేదిక ననుసరించి దాన్ని ఇంపిపుకొనడమూ లేక మదరాసు ఆంధ్రరాష్ట్రానికిముఖ్యపట్టణంగా వుంచాలని. అది లేనిచో మాకు రాష్ట్రంవద్దని (తోసిపుచ్చుటమూ ఈ సమస్య ఆంధ్రులలో అతఃకలహాలు, అంతకలహాలు తీస్తున్నది. ఇది ఇనిమిత్తములని చెప్పుటం మనకు ఆంధ్రరాష్ట్రం ఏ ఆశయములపై పోరుతున్నామో జ్ఞాపకం చెసుకోవాలి

ఆంధ్రరాష్ట్రం భాషాప్రయుక్తరాష్ట్రం ప్రజల వాంఛ. ఎరివాలనే జరిగివావాని ప్రజలు అత్యవికాసం గలిగి ప్రజాప్రభుత్వం స్థాపించడానికే ముఖ్యోద్దేశం తో ఆంధ్రరాష్ట్రం కోరుతున్నాము. దీనిలో ఏ లాభం లేదు. [illegible] రాష్ట్రం ఎప్పటి సమయంలోనే కాని ముఖ్యపట్టణం ఏమి భాగాలు ఏ రాష్ట్రంలో చెందవలెను విషయం ముఖ్యమైనవా కాదా? ముఖ్యం ఎన్నటికీ కాదు. రాజకీయరంగంలో మనకు కావలసినవి కావలసినవి సేకరించవలెను. అప్పుడు ముఖ్యమైన దానిని సేకరించి, తెంచవలసినవాటిని తెంచి వాదించాలి. మనంకోరిన ఆంధ్రరాష్ట్రం

కోరిక ఒకటి విస్మరించలేదని మొత్తం జాతియుడు ఏ మాత్రం రాజకీయ తంత్రంగాదని చదువరులందరికీ తెలుసు. దీనికిఉదాహరణకూడ మనకు వుంది. దేశస్వాతంత్ర్య సంపాదనా ప్రయత్నంలో తీవ్ర విషమ సంఘటన మన నాయకులను ఎదుర్కొన్నది. పాకిస్తాన్ విభజనను ఆమోదించి, స్వాతంత్ర్యాన్ని వివాకరించడమా లేక అవిభక్త దేశమంతయు ఒకే పరిపాలన క్రిందకు వచ్చే వరకు స్వాతంత్ర్యాన్ని నిరాకరించడమా అనే విషమ సమస్య ఎదురైనపుడు దానిని వారు పరిష్కరించారు వారనుసరించిన విధానం లోకవిదితం ఈ పరిష్కారం గాంధీజీకి వ్యక్తిగతంగా ఎంత మాత్రమూ యిష్టంలేకపోయినా దేశక్షేమదృష్ట్యా ఆయన ఒప్పుకొన్నారు. ఇందువల్ల రక్తపాతం జరిగినా దానికి కాంగ్రెసు ఒడిబడి వుండకపోతే మరింత రక్తపాతము జరిగియుండెడిదిగాదని ఎవరూ అనలేరు. స్వాతంత్ర్యం మాత్రం లభించింది. తర్వాత పరిణామంబట్టి ఈ విధానంలోని సామరస్యం బయటపడింది. మదరాసు ఎటువంటి సమస్యకైనా చెప్పిన ఉదాహరణలో కలహించమయిన తీవ్రతమూ లేదని. ఎందుచేతనంటే, మదరాసు పట్టణం వేరే స్వతంత్ర రాజ్యంలో భాగం కానేరదు (ఒకవేళ తమిళనాడులో చేరినపూ) అదియూ భారతదేశంలోని అంతర్భాగమే. మదరాసు తమిళనాడులో చేరలేదు. దానివాని

నిర్ధారణ కావలసియున్నది. దీనికై ప్రభుత్వము ధార్ కమిటీ నివేదికను పరిగణించాం అంతే గాక మన ప్రభుత్వం ప్రజాస్వామిక సిద్ధాంతంపై నిర్మింపబడినది గాన మదరాసు భవిష్యత్తును సైనిపైట్ పెట్టక తప్పదు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంవంటి ప్రధాన సమస్యను మదరాసు పట్టణ భవిష్యత్తుం సందేహాస్పదమని బలి చెయ్యదగునా?

రాయలసీమవారు శ్రీబాగ్ ఒడంబడికలో మదరాసు పట్టణం రాష్ట్రంలో ఉండేదాని మాకు రాష్ట్రం వద్దనలేదు. గంజాం, కోరాపుట్టి ఆంధ్రులు ఆరో లక్షణ రాష్ట్రం కావాలి లేకపోతే మా కష్టాలు గట్టెక్కవని విలపిస్తున్నారు; అనేక తెలంగాణము ఇస్తున్నారు. మన నామపాదసాగర్ లాంటి పెద్ద ప్రాజెక్టులు ఆగిపోతున్నాయి. మహా తెలంగాణం ఏర్పడవానికి వీలుంటుందని వుంది. ఇంతయూ ఇప్పుడు రాష్ట్రం తీసుకుంటే మనకు రాష్ట్రం వస్తే మదరాసును స్వతంత్ర రాష్ట్రంగా ఉంచేందుకు పోరాడలేమూ అంతటి బలహీనులమా! ఆ మాత్రం ఆత్మవిశ్వాసం మనకులేదా?

దీని కింతటికి కారణం వివాదగ్రస్తమయిన రాజకీయ రంగంగని. అవివాదగ్రస్తమయిన రాష్ట్ర సముపార్జనా కాంక్ష కాదేమో!

ఆగస్టు 15 - రేడియో కార్యక్రమాలు

విజయవాడ

ఉదయం 6.45 పాట: టంగుటూరి సూర్యకుమారి (మద్రాసు నుంచి రిలే) 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 పాట: చిత్తూరు వి. నాగయ్య; ఆర్కెస్ట్రాతో; 7.30 "బొమ్మరిల్లు" 8.15 "స్వతంత్ర భారత" కవి సమ్మేళనం. సారస్వతం: విశ్వనాథ సత్యనారాయణ; కళలు: అడవి బాపిరాజు; విద్య: విస్సా అప్పారావు; ధార్మిక పరిశోధన: మల్లంపల్లి సోమశేఖరశర్మ.

మధ్యాహ్నం 1 గంటకు రికార్డులు—జాతీయగీతాలు; 1.40 రికార్డులు; 1.50 తెలుగు వార్తలు; 4 గంటలకు పేరంటము. స్వతంత్ర దినోత్సవ కార్యక్రమం; 5.30 నాగస్వరం: షేక్ చిన పీరు సాహేబ్, జి. సైదిస్వామి 6.10 స్థానిక ప్రకటనలు; వాతావరణం; 6.15 "అంజలి" వి బాలా త్రిపురసుందరి, వి. బాలా సీతారామమ్మ. 6.30 స్వతంత్రజీవులు—రూపకం. రచన: బుచ్చిబాబు 7 గంటలకు తెలుగులో వార్తలు, 7.15 "రెండేండ్ల స్వాతంత్ర్య సమీక్ష" మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు. ఆర్. బి. రామకృష్ణరాజు (మద్రాసు నుంచి రిలే); 7.30 పాట: అరవిందు. సీతాదేవి రేడియో ఆర్కెస్ట్రాతో; 8 గంటలకు "రెండేండ్ల స్వాతంత్ర్యం" మద్రాసు గవర్నర్ ప్రసంగం. (మద్రాసు నుంచి రిలే). 8.30 ఢిల్లీ కార్యక్రమం; 9.15 విజయవాడలో స్వాతంత్ర్యోత్సవ దృశ్యాలు; ప్రత్యక్ష పరిశీలన (రికార్డు); 10 గంటలకు పాట: ఎం. ఎస్. సుబ్బులక్ష్మి (మద్రాసు నుంచి రిలే); 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్

4-11 మీటర్లలో- ఉదయం 7.30 పాట బెంగాలీవాయ్. 7.55 స్థానిక వార్తలు; 8.20 పాట నయీం వజ్జుక్కూ; 8.50 వార్తలు 9.15 సితార్ వైగానం.

మధ్యాహ్నం 12.30 రికార్డులు; 12.45 హిందుస్థానీలో ప్రసంగం; 1 గంటకు జాతీయ సంగీతం(రికార్డులు) 1.25 తెలుగులో ప్రసంగం, 1.40 రికార్డులు, 1.50 తెలుగులో వార్తలు.

సాయంత్రం 5 గంటలకు పాట: బెంగాలీ బాయ్; 5.20 పాట. ఇకిర్ అలి, 5.35 సితార్ వైగానం; 5.50 స్థానిక వార్తలు; 6.20 మహిళా మండలి కార్యక్రమం; 6 30 పిల్లల కార్యక్రమం. 7 గంటలకు వార్తలు; 7.45 హిందుస్థానీలో ప్రసంగం; 7.55 పాట: ఇకిర్ అలి; 8.25 స్థానిక వార్త, 8.30 (ఆలిండియా రేడియోనుంచి రిలే) 9 గంటలకు హిందుస్థానీలో వార్తలు; 9.15 మలవారి రాగాలపన, 9.30 పాట బెంగాలీవాయ్ 9.40 స్థానిక వార్తలు, 9.45 వార్తలు; 9.55 నుంచి 11 గంటలవరకు శ్రోతలు కోరిన హిందుస్థానీ పాటలు (రికార్డులు)

మద్రాసు

211.3, 31.8 మీటర్లలో ఉదయం 6.45 పాట టంగుటూరి సూర్యకుమారి. 7 గంటలకు రికార్డులు. 7.30 పాట డి కె పట్టమ్మాళ్. 8.10 పాట తంజావూరు ఎమ్ త్యాగరాజన్ (తిరుచినాపల్లి నుంచి రిలే); 8 20 ఢిల్లీనుంచి లాల్‌కిల్లాలో పతాకోత్సవ కార్యక్రమం (ఢిల్లీ నుంచి రిలే).

211.3 41.32 మీటర్లలో మధ్యాహ్నం 12.30 పాట: డి. ఎస్ [illegible] సంగీతం ఆర్కెస్ట్రాతో; 4.30 [illegible] సంగీతం (రికార్డులు). 5.30 నాగస్వరం ఎస్ [illegible] [illegible] (తిరుచినాపల్లి నుంచి రిలే); 6.10 స్థానిక ప్రకటనలు వాతావరణం వార్తలు. 7 గంటలకు భారత భూష్, గోష్ఠిగానం, 7.30 పాట ఎస్. వి వెంకటరామం. 8 గంటలకు రెండేండ్ల స్వాతంత్ర్య సమీక్ష; మద్రాసు గవర్నర్ ప్రసంగం; 8.40 పాట ఎం కె. త్యాగరాజ భాగవతార్. 8.30 ఢిల్లీ కార్యక్రమం [illegible] 15 [illegible] స్వాతంత్ర్య దినోత్సవ [illegible] ప్రసారం. 9 30 పాట [illegible] 10 గంటలకు పాట: ఎం ఎస్ సుబ్బులక్ష్మి. 10.30 ముగింపు.

41 32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు. 7.10 పాట చిత్తూరు వి నాగయ్య—ఆర్కెస్ట్రాతో 10 గంటలకు పాట [illegible] (విజయవాడ నుంచి రిలే

31 28 మీటర్లలో మధ్యాహ్నం 1.40 [illegible] (రికార్డులు). 1.50 తెలుగులో వార్తలు. [illegible] కార్యక్రమం— స్వాతంత్ర్య దినోత్సవం; [illegible] స్వతంత్ర దినోత్సవ కార్యక్రమం—పిల్లల కార్యక్రమం.

60 68 మీటర్లలో గోష్ఠిగానం, బృందగానం—మంత్రి మాధవ మీనన్; ప్రసంగం (మలయాళంలో); 6.30 "స్వతంత్రజీవులు" రూపకం రచన: బుచ్చిబాబు (విజయవాడనుంచి రిలే); 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 రెండేండ్ల స్వాతంత్ర్య సమీక్ష: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆర్. బి. రామకృష్ణరాజు; 10.30 ప్రసారసమాప్తి.

"ట్రూ స్టోరీ" పత్రిక

మద్రాసు, అగస్టు 12—

"ఇండియన్ ఎక్స్‌ప్రెస్" మేనేజర్ శ్రీ ఎం. బంశిధరపాదంగారు నేడు ఎగ్మూరు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ శ్రీ జె. రామస్వామి గౌండర్ సమక్షంలో "ట్రూ స్టోరీ" అనే ఇంగ్లీషు మాసపత్రికకు ప్రచురణ కర్తగాను, ముద్రాపకుడుగాను డిక్లెరేషన్ తీసుకున్నారు.

ఈ మాసపత్రిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కార్యాలయంనుంచి ప్రచురింపబడుతుంది.

గురువారంనాడు సెంట్రల్ కలకత్తాలో ఒక గిడ్డంగి తగులబడ్డందువల్ల దాదాపు మూడులక్షల రూపాయల ఆస్తి నష్టమైనట్టు తెలుస్తున్నది.



రాజమండ్రి వాస్తవ్యులున్ను. గూటాల నగైరా ఎస్టేట్ల జమీందారున్ను అయిన శ్రీ రాజా మన్యం కనకయ్య బహదూరు జమీందారువారు ది 28—7—1949 తేదీని రాజమండ్రి గ్రామంలో వారి స్వగృహమందు స్వర్గస్థులైనారని వ్రాయుటకు చాలా చింతిల్లుచున్నాము. సనాతన ధర్మము నవలంబించి ప్రవర్తించుటలోను. దానధర్మములు చేయుటలోను వీరు ప్రసిద్ధికెక్కినవారు. వీరి ఆత్మకు శాంతి చేకూరుగాక.

---

10 వ పేజి తరువాయి

మద్యపాన నిషేధ కృషి

కోసమే ధనికులలో కాంగ్రెసుపై యభిమానలోప మున్ను అసంతృప్తి కలుగుచున్నది. కాలము మార్చుకొందవారే దీనిని అర్థముచేసుకొని తమం తటతామే సంఘాభివృద్ధికి తమ ఆదాయములోని కొంతభాగము నర్పించెదరు.

విపరీత వాదం

మద్యపాననిషేధ చట్టము అమలులోలేనప్పుడు కష్టపడి పనిచేయు వారందరును మద్యపానము చేసి తమ అలసట మరచి బాగా పనిచేసెడివారని ఇప్పుడు విశ్రాంతిలో పనిమాను కొనుచున్నారని కొందరియభిప్రాయము ఇది సమంజసము కాలేదు. మద్యమెప్పుడును నరములలోని శక్తిని మరింత పీల్చి, శక్తి లేకుండజేసి. మెదడును మత్తెక్కించి నరములపైనను స్వాధీనత పోగొట్టి శరీరారోగ్యమునే పాడుచేయును కాన మద్యమెప్పటికిని లాభకారి కాజాలదు. స్వలాభాపేక్షగలవారు మొన్ని వాదనలు మొదలుపెట్టినను, నవీనము కాంగ్రెసు పరిపాలించుచుండును యీ చట్టము నుండి వెనుకాడి. మరల మద్యమును ప్రవేశపెట్టుటకు కల్ల.

ఈ చట్టమును అమలు జరుపుటలో కొన్ని లోపము లుండవచ్చును. వీటన్నిటిని అనుభవముతో సరిదిద్ది దక్కుటట్టులకు ప్రయత్నములు జరుగుచున్నవి మొదట ఉద్యోగస్థుల కిందవారికి తగు శిక్షణనొసగి, నాయుడుగాను జేసి, యింకను పెంచుటకు హెచ్చించి, నేర్పుతో చేయుటను కలిపెట్టి, నేరము తగు శిక్షలు విధించి వున్నారు. ప్రభుత్వము తగు చర్య తీసుకొన్నది ఈ యుద్యోగస్థులలో కొందరు అవినీతిపరు లుండవచ్చును అట్టి కాలమునందు వారందరిని అందరొక లయట అనుచితము. [illegible] ప్రభుత్వమును విషయము లందును తెలుపువారలు ప్రకటింపబడును.

ప్రజల కర్తవ్యం

ఇది మొదట పంట పొలాలను దాని అలవాటు పడిన వారిని [illegible] దండించుటయేను చట్ట ప్రభుత్వమును [illegible] ప్రజలు పెరేయున్నది. [illegible] [illegible] [illegible] మానవము [illegible] [illegible]

మొన్నటి, తద్వారా వచ్చిన నీరసాలసుతో ఉన్న దానికి మరింత తేప్పు ధనికుల గ్రామములో నున్నారని వినుటకు నాకెంతయో హృదయవిదారకముగా నున్నది. స్వాతంత్ర్య సంపాదన తర్వాత గూడ యిది నీచవ్యాపారముని, దీనిని పోగొట్టుటకు సహాయపడిన పక్షమున దేశకార్య మునకు తోడ్పడినవా రగుదురు. ఈ నేరస్థులను పట్టించుటకుగాను వచ్చు న్యాయవాదులుగా కొంతము మనను మార్చుకొని, ఉన్నదున్నట్లు చెప్పిచేసి ప్రభుత్వమునకు సహాయ పడుటగా నుండవలెను.

మద్యనిషేధ ప్రచారకులు

ఈ చట్టమును సక్రమముగాబోధించి, ప్రజలలో మంచి భావము గల్పించి, దేశసేవ పక్షమున్ను, అందరిని నమ్మెక్యపరచుటకుగాను కాంగ్రెసు సంస్థయందు పేరు మోసిన నవారిని మద్యనిషేధ ప్రచార కులుగా నియమించుటకు ప్రభుత్వము నిర్ణయించినది. ప్రజల ఆదాయమును వృద్ధి పరచుటలో విద్య చేయుటకును, సత్రమ ప్రవృత్తులను అలగచేయుటకును, ప్రభుత్వము సహాకారం సంస్థలద్వారా తగిన సహాయము చేయుచున్నది.

సర్లముందు నిషేధానికి నిర్ణయం

గడచినవారములో ఢిల్లీలో జరిగిన మంత్రుల సమావేశములో, ఏప్రిల్ 1వ తేదీనుంచి [illegible] [illegible] [illegible] ఇది నిర్ణయమునకు [illegible] మన రాష్ట్ర ప్రభుత్వము [illegible] [illegible] [illegible] మద్యపాన నిషేధమునుంచి [illegible] [illegible] [illegible] మద్యపాన నిషేధము [illegible] [illegible] నా విశ్వాసము.

ఏటమ్మాల ప్రత్యేకం

ఐజేటమ్

అన్నినేత్రరోగములకు

అమోఘమైనకాటుక డబ్బి రూ 2.

"ఆ టో"

మోహిని

అనేక పుష్ప సౌరభముల సముదాయం

★

మల్లెల,నూతన, సువాసనల ఆఘ్రాణించండి

"నిరుప"

పేరుబడిన తలనూనెమీకు కొనుట మంచిది

★

"వెడికోల్"

సువాసనగల మహా భృంగరాజ ఆయిల్

పూర్తిగా ఆయుర్వేద పద్ధతులపై తయారైనది. [illegible]

★

[illegible]

వరాహ పాసస స్టోర్సు

[illegible]

మా ప్రతాప్‌మల్

అమోలక్ చంద్ కో.

[illegible]

2 వ వారం 13-8-49 శనివారం నుండి

బ్రాడ్వే, సన్ థియేటర్లలో

"రక్షరేఖ" (తెలుగు)

అంజలీదేవి - భానుమతి - నాగేశ్వరరావు - శివరావులతో

బ్రాడ్వే: ప్రతిదినము 3 ఆటలు.

సన్: ప్రతిదినము 2 ఆటలు. శని. ఆదివారములలో 3 ఆటలు

గవర్నమెంట్ రిజిస్టర్డ్ నం. 2097

వినాయక చతుర్ది కానుక

న్యాయమైన డీలింగ్సు: గ్యారంటీడ్ కాంపిటీషన్ నం. 15

రు. 10,000 బహుమతి

ప్రతి ఆల్ కరెక్ట్ ఎంట్రీకి అదనంగా రు 100 లు బహుమానం

మొదటి బహుమతి: ఆల్ కరెక్ట్ ఎంట్రీకి	రు 5,000
రెండవ బహుమతి: మొదటి మూడు నెంబర్లు కరెక్ట్‌కు	రు 3 000
మూడవ బహుమతి: అత్యధికసంఖ్య ఎంట్రీలు పంపువారికి	రు. 2,000

ముగింపుతేదీ **27-8-49** ఫలితం ప్రకటన **8-9-49**

ప్రవేశరుసుము: ఎంట్రీ ఒకటికి 8 అణాలు. పన్నెండు ఎంట్రీలకు రు. 5

20

ఈ చదురములో అయిదు గళ్ళ గలవు యీ గళ్ళలో 2 మొదలు 6 వరకుగల నెంబర్లు ఎటుకూడినా మొత్తం 20 వచ్చేటట్లువాసిరిగా వేయాలి కరెక్టు సొల్యూషన్ ప్రీమియర్ బ్యాంక్ లిమిటెడ్, మద్రాసులో డిపాజిట్ చెయబడివున్నది మామూలు కాగితంమీద వేసి మీ పేరు, చిరునామా స్పష్టంగా విడివిడి అక్షరాలతో వ్రాసి ఎన్ని ఎంట్రీలనైనా పంపించవచ్చును ఎం ఓ రశీదులుగాని, ఐ పి ఓ లనుగాని మీ ఎంట్రీలతో చేర్చిపంపాలి అన్ని విషయాలలోను మేనేజర్ నిర్ణయమే ఖాయమైనది. చట్టవిరుద్ధమైనది శాశ్వతమైన రహదారులు పంపితే కరెక్ట్ సొల్యూషన్ బహుమతుల పట్టిక పంపబడుతుంది మీ పేరు, విలాసం, ఎంట్రీ సంఖ్యలను ఇంగ్లీషులోనే వ్రాయాలి మీ ఎంట్రీలను పీజాను ఈ క్రింది విలాసానికి పంపండి

Competition No 15

SPORTS POOLS (A) 11, Mclean St, Madras-1



తగ్గింపు ధరలు

ఇనుప పెట్టెలు - బీరువాలు వగైరా

సుదర్శన్ కంపెనీ

హెడ్డాఫీసు:

హైదరాబాదు

బ్రాంచీలు:

ఏలూరు రోడ్డు,

విజయవాడ, గుంటూరు

గనోక్వెక్
తన్నిసెగంకు గంటంలోగుణము
ఈశ్వరఫార్మశీ రాజమండ్రి

కావలెను
అనుభవజ్ఞులగు ఇంజనీరింగు సూపర్వైజరులు డ్రాఫ్ట్స్‌మెన్, మేస్త్రీలు. అప్లికేషనులు పూర్తి వివరములతో రామప్రసాద్, లిమిటెడ్, కూర్మా బిల్డింగ్స్, దేవస్థానపేట, ఏలూరు.

కావలెను
చిన్న కాడలు, శేషులు అమ్మేవారు వివరములు, సుమారు ఖరీదు తెలుపవలెను. నావద్ద రాక్ కాస్టు అమ్మకమునకు ఉంది. ఎస్. ఎ. వర్క్స్, చిలుమూరు పోస్టు, వయా దుగ్గిరాల, గుంటూరుజిల్లా.

కావలెను
హిస్టరీ బి ఎ బి. ఇడి.-గవర్నమెంటు స్కేలు 85-5-125-10-175 తో లేక బి. ఎ., లేక బి ఎ (ఆనర్సు) నెలకు 60/- అలవెన్సు 24/-తో ఈ స్కూలులో పనిచేయుటకు ఆయన పిల్లలకు జీతం కట్ట నవసరంలేదు.
వెంటనే హెడ్‌మాస్టర్ ద్వారా దరఖాస్తుచేయండి
ప్రెసిడెంటు
యుస్. ఇ. ఆర్. యం. హైస్కూలు కమిటీ, గుడివాడ, కృష్ణాజిల్లా

ప్ర క ట న
హరిజనుల ఎగ్రైరా వెనుకబడినతరగతులవారి ఉపకారవేతనములగాను దరఖాస్తులు పంపుకొనుటకు లోగడ నిర్ణయించిన ఆఖరుతేదీ 15-8-49 నుండి 31-8 1949 కి మార్చబడినది.
డైరెక్టర్ ఆఫ్ హరిజన్, వెల్ఫేర్.

తప్పిపోయినది
నా తాలూకు సుమారు ఒకసారి కోయిలకి మెడ పైన చారిన కొమ్ములు గలిగి, నడివయస్సు, తోకమట్టమీద వల్లమునాయన్న. దున్నపోతు తప్పిపోయినది. ఆచూకీ తెలిపినవారికి 25 రు. బహుమతి ఇవ్వబడును.
వి. రాములుకు—దొడ్డులూరి శీతారామయ్య,
వేటపాలెం, తెనాలితాలూకా.
5—8—49

ఉచితము-అద్భుత ప్రశ్న మీ ఇష్టమువచ్చిన ఐదు ప్రశ్నలు వ్రాసి, జాతకముగాని, జనన కాలముగాని, నక్షత్రముగాని, ప్రశ్నలు వ్రాయు కాలముగాని వ్రాయుడు. పోస్టు వగైరా ఖర్చులకు 0-8-0 అణాలస్టాంపులు పంపిన ఉచితముగ సమాధానము లివ్వబడును. సుమారు వయస్సు వంపాలి.
శ్రీ సీతారామ జ్యోతిషాలయము,
తెనాలి, గుంటూరుజిల్లా.

కావలెను: ఏజంటులు కావలెను మంచి షరతులు కమిషన్ 18¾% 0-4-0 స్టాంపులు పంపిన కాంపిల్సు పంపబడును. ఛాక్స్ ఆం8 6 గII పిల్చుకు పిల్ రూ 16-8-0 పోస్టేజి ఉచితం. అశ్వాన్సు 1-8-0 పంపవలెను
ఇండియన్ ట్రేడర్సు, టాన్దా (హైదరాబాద్)

కోరిన గడియారాలు: నదవకాశం 111



స్విస్ మేడ్, రివర్, జ్యూయల్సు అమర్చబడినవి. సరియైన గంట చూపునది. గట్టిది, చాలా కాలము పనిచేయునది — ఏ సంవత్సరముల గ్యారంటీ యివ్వబడును పోస్టేజి 0-12-0
రౌండ్ ఫ్లాట్ పేప్ — సైజు 10½

4 జ్యూ॥ క్రోం 1!		సుపీరియర్	14
4		సెంటర్ సెకండ్‌తో	16
5	18	సుపీరియర్	20
7	22	సుపీరియర్	24
7 ..	రోల్డుగోల్డు మందిరకం		33
10 ..	క్రోమ్ 30	రోల్డుగోల్డు	40
	రెక్టాంగిల్ లేక టోన్నూ (చిత్రించినది)		
5 జ్యూ॥	క్రోమ్ 24	సుపీరియర్	27
5 ..	రోల్డుగోల్డు మందిరకం		30
7 ..	క్రోమ్ 30	రోల్డుగోల్డు	35
15	47	..	55
అలారం	టైంపీస్ 14	సుపీరియర్ 15. జెన్	17

PARAGON WATCH CO ,
Post Box No 11419,
CALCUTTA 6 (A P 1,

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, నిరపాయమైన ఋతు ప్రవర్తిని (గవర్నమెంటు రిజిస్టర్డు) సేవించినచో ఒక్కరోజులో తిరిగి యథాప్రకారము మొదలగును. రు 5-0-0 ఎంతాన నిరోధమునకు నవ్వరి తాళ్ళూరికము రూ 3 ఎర్రకాముల రూ 6-0-0 వి పి అణాలు 14

(ఒరుబీజము) పిచ్చుకాయవాపు, బుడ్డ కాలు ఒరుబీజము, వారరోగము, బి హెచ్ ఆయిల్‌తో వెంటనే నివారించబడును. మొద్దుగాడులు, నొప్పి, వాపు, క్రమేపీ పోవును రు 3 లోనికి మందు రూ 2 వి పి అణాలు 0-14-0

KAVIRAJ R N CHAKRAVARTY (A P)
Bhowanipore CALCUTTA 25
Stockists APPAH & CO 288 Netaji Subash Ch Bose Road or Esplanade MADRAS

కడలూరుజైలులో పోలీసు కాల్పులు

ఇద్దరు కమ్యూనిస్టుల మరణం

(మన విలేకరి)

కడలూరు, ఆగస్టు 12— కడలూరు సెంట్రల్ జెయిలులోని గదులన్నిటినీ అధికారులు గురువారంనాడు సోదా జరుప ప్రయత్నించగా, అక్కడి కమ్యూనిస్టు డిటెన్యూలు కొయ్యముక్కలను, కర్రలను పోలీసులపై విసరి దాడిచేసినందున కాల్పులు జరుపవలసి వచ్చింది. ఈ సందర్భంలో ఒక కమ్యూనిస్టు, శిక్షితుడైన ఒక ఖైదీ మరణించారు.

దాదాపు 400 మంది డిటెన్యూలు బుధవారం నాడు రాత్రి జైలు గదులలోకి వెళ్ళడానికి నిరాకరించి, పోలీసులపై కొయ్యముక్కలతోను, కర్రలతోను కొట్టులతోను. వియ్యకొని వద్దారట

పోలీసులపై రాళ్ళను విసరి, కారణ్ణజ్ఞారట జనితిమిత్తం అక్కడకువచ్చిన లెఫ్టినెంట్— కల్నల్ సి. ఎస్. గిల్‌పై (జైళ్ళ ఇన్‌స్పెక్టర్-జనరల్) కూడా వీరి విధంగా అత్యాచారం చేశారు

లోగట్టా చేరగానే జిల్లా మేజిస్ట్రేటు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు, రిజర్వు పోలీసు లతో అక్కడకు వచ్చారు

కమ్యూనిస్టులు అప్పటికీ అధికారులను ధిక్కరించినందున, పోలీసులు ముందుగా బాష్పవాయు ప్రయోగించేశారు; లాఠీచార్జిచేశారు; పరిస్థితి అదుపు తప్పిపోగా కాల్పులు జరపడం, ఇద్దరు మరణించడం జరిగింది.

ప్రభుత్వ ప్రకటన

మద్రాసు ఆగస్టు 12— కడలూరు జెయిల్‌లో నిన్న జరిగిన సంఘటనలపై ప్రభుత్వం క్రిందివిధంగా ఒక ప్రకటన చేసింది:

'జైళ్ళ ఇన్‌స్పెక్టర్-జనరల్ నిన్న కడలూరు వెళ్ళి, వియ్యాపు విచారణాలకు ప్రకారం కడలూరు సెంట్రల్ జెయిల్‌ను తనిఖీ చెయ్యబోయాను. ఈ జైలులోని కమ్యూనిస్టు డిటెన్యూలు ఖైదీలు సోదాజరుగకుండా, ప్రతిఘటించారు వారు వినాదాలు చేశారు; దుర్భాషలాడారు; రాళ్లు విసిరారు. ఏటన్నిటినీ వీరు ఇదివరకే సేకరించి ఆట్టేపెట్టి వుంచారు.

'ఏ డ దిక్కారణవైఖరిని అవలంబించారు ఇటుకరాళ్లు, ఇనుపముక్కలు, లాఠీలు, కషాయి కర్రలు (మాంసాన్ని తైమారుచెయ్యడానికి వుపయోగించేవి) కర్రలు, కారం వీరివద్దవున్నవి.

"అట్టి ధిక్కారవైఖరిని సహించడం అసంభవం కనుక, ప్రతిగదినీ సోదాచెయ్యడానికే ఇన్‌స్పెక్టర్-జనరల్ నిశ్చయించారు ఇందుకు ఆయన పోలీసుల సహాయాన్ని అర్థించారు. ఈ సోదా జరుగుతున్నంతసేపు డిటెన్యూలు రాళ్ళ వర్షం కురిపిస్తూనేవున్నారు ఎన్నిసార్లు హెచ్చరించినా ప్రయోజనం లేకపోయింది; అందువల్ల బాష్పవాయు ప్రయోగం చెయ్యవలసివచ్చింది ఇందువల్ల, డిటెన్యూలను, వారు వున్నటువంటి స్థావరాలనుంచి చెదరగొట్టడం జరిగింది

"కాని, కొంతసేపటికి వారు ముఠాలు, ముఠాలుగాచేరి, సమీపంనుంచే పోలీసులను ముట్టడించారు అందువల్ల వారిపై పోలీసులు లాఠీచార్జి చేశారు. డా. తో చాలామంది, జెయిల్‌లోని మహిళల గదు లవైపుకు పారిపోయారు. అనుసరించి వెళ్లేమార్గానికి బారు అడ్డంగా నిలుచున్నారు వీరిని చెదరగొట్టడానికి తిరిగి పోలీసులు పూనుకొన్నారు.

అంతట, డిటెన్యూలు పెద్దగోడవద్దగల గుమ్మంనుంచి పారిపోవడానికి ప్రయత్నించారు, ఈ గుమ్మాన్ని నలుగురు కాన్‌స్టేబుల్సు కాపలా కాస్తున్నారు. డిటెన్యూలువచ్చి, వీరిమీద వద్దారు ఎంఖ్యాబలం డిటెన్యూలకు ఎక్కువగా వున్నందున, ఆత్మరక్షణార్థం ఈ పోలీసులు తుపాకులు కాల్చారు ఇందువల్ల, ఒక డిటెన్యూ, శిక్షితుడైన ఒక ఖైదీ మరణించారు. ఇది జరిగిన పిమ్మట, డిటెన్యూలందరు నిర్బంధంగా లొంగిపోయారు. డిటెన్యూలు రాళ్ళువిసరినందువల్ల సోదాజరిపినవారిలో కొందరికి గాయాలు తగిలాయి కూడా.

సోదా ప్రారంభమైనపుడు 357 మంది డిటెన్యూలు వున్నారు. 40 మంది శిక్షితులైన ఆం గాయున్నారు సోదా జరిపినవారు- పోలీసులు కలిసి దాదాపు 150 మంది మాత్రమే.

1949 ఆగస్టు 10 వతేదీ రాత్రి డిటెన్యూలు ఎలెక్ట్రిక్ కనెక్షన్సు'ను ధ్వంసంచేశారు పైగా గదుల తలుపులను విరగ్గొట్టారు జెయిల్ అధికారులను ధిక్కరించారు. అందువల్లనే, జైళ్ళ ఇన్‌స్పెక్టర్—జనరల్ పరిస్థితుల పరిశీలనకు కడలూరు వెళ్ళారు.

"కమ్యూనిస్టు ఖైదీల అసంగత వాంఛలు"

మంత్రి శ్రీ మాధవమీనన్ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 12— ప్రస్తుతం కమ్యూనిస్టు డిటెన్యూలు నిర్బంధింపబడివున్న జైళ్ళలో జరుగుతున్న ఆగాంతిని గురించి జెయిళ్ళ శాఖామంత్రి శ్రీ కె. మాధవ మీనన్‌ను 'ఆంధ్రపత్రిక' విలేకరి ఇంటర్వ్యూ చేయగా కమ్యూనిస్టు డిటెన్యూలను ఒక జెయిలు నుంచి మరొక జెయిలుకు మార్చడానికి, ఒక జెయిలులోనే డిటెన్యూలను విడివిడిగా గదులలో నిర్బంధించడానికి అవకాశమే కూడదూ ఇటీవల గవర్నర్-జనరల్ జారీచేసిన ఆర్డినెన్సును కమ్యూనిస్టు డిటెన్యూలు సహించక పోవడమే దీనికి కారణమని తాను భావిస్తున్నానని అన్నారు

ప్రపంచమంతా కమ్యూనిస్టు ప్రాబల్యానికి లోనైవున్నదని, తాము జెయిలులో ఆందోళన ప్రారంభించడమే తరువాతగా దేశమంతటా విప్లవం ప్రారంభం కాగలదని వారు అపోహపడుతున్నట్టు తోస్తున్నదనికూడా శ్రీ మాధవమీనన్ అన్నారు.

ప్రస్తుతం చెన్నరాష్ట్రంలోని వివిధ జైళ్ళలో ఉ

నిజాంలో తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవం

మహావైభవంగా జరపాలని స్వామి రామానంద తీర్థ ప్రకటన

వాడవాడల పతాకోత్సవాలు జరపడానికి నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 11— స్వాతంత్ర్య దినోత్సవాన్ని మహావైభవంగా జరపాలని హైదరాబాద్ ప్రజలను కోరుతూ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ నేడొక ప్రకటన చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని హైదరాబాద్ ప్రజలు జరపడం ఇదే తొలిసారి.

హైదరాబాద్ రాష్ట్రంలోని వర్తిలిని సంస్థాన ప్రజలింకా నిర్ణయించవలసివున్నా. ఇండియన్ యూనియన్ ప్రజలంతా నిజాం సంస్థాన ప్రజలలో కలిసిపోవడం మాత్రం దాదాపు పూర్తిఅయినట్లే నని, స్వామీజీ అన్నారు.

ఆగస్టు 15 వ తేదీన స్టేట్‌కాంగ్రెస్ స్వాతంత్ర్యదినోత్సవం జరుపుతుంది.

హరిజనసేవక్ సంఘంకూడా ఈ వుత్సవంలో పాల్గొంటుంది.

ప్రభుత్వభవనాలమీద కాంగ్రెస్ కార్యాలయాల మీద జాతీయపతాకం ప్రతిష్ఠించబడుతుంది

స్వామీ రామానందతీర్థ పెక్కు బహిరంగ సభలలో ప్రసంగిస్తారు.

స్వాతంత్ర్య వాసరమైన ఆగస్టు 15 వ తేదీన నిజాం సంస్థానంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నీ మూసి వెయ్యబడగలవని హైదరాబాద్ ప్రభుత్వం ప్రకటించింది

స్వాతంత్ర్య దినోత్సవాన్ని కార్మికులు తగు రీతిని జరుపుకోడానికి కావలసిన సౌకర్యములను కలిగించవలసిందని ఫ్యాక్టరీ యజమానులను, మేనేజర్లను ప్రభుత్వం ఈ ప్రకటనలో కోరింది కూడా

'ప్రార్థనలతో స్వాతంత్ర్య దినోత్సవం జరపండి'

గవర్నర్ చౌధురీ హితవు

హైదరాబాద్, ఆగస్టు 12— కొనుగోలు వస్తువుల దుర్వ్యయంలేకుండా హైదరాబాద్ ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవం జరపాలని మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురీ నేడొక ప్రకటన చేశారు.

విజమైన ప్రతి భారతీయుడూ ఈ అపూర్వ సమయంలో సంతోషంతో పొంగిపోకుండా వుండలేడని, అయినా దాపొర్చడంకలవాటు మాని ప్రార్థనలతోనే మన ఆనందాతిరేకం ప్రకటించడం సముచితమని ఆయన అన్నారు.

ఈ స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో హైదరాబాద్ ప్రజలకు తన హృదయపూర్వకమైన శుభాకాంక్షలు అందజేస్తూ, ప్రతి వార్షికోత్సవానికి వారికో పరస్పర స్నేహసద్భావాలు స్థిరపడగలవని ఆశిస్తున్నానని గవర్నర్ చౌధురీ అన్నారు

740 మంది డిటెన్యూలు వున్నారని, వారిని చక్కగా చూస్తున్నారని ప్రస్తుతం డిటెన్యూలు కొందరు జైళ్ళలో అనుభవిస్తున్నంత సౌఖ్యంగా మామూలుగా ఇదివరకు వారు జీవించివుండరని తన విశ్వాసమనికూడా మంత్రి శ్రీ మాధవమీనన్ అన్నారు.

రోజుకు భోజనానికి మాత్రమే 2-8-0 రూపాయలు భత్యంగా ఇవ్వబడుతున్నదని, ఇందులో చాలామంది 1-8-0 లోనే ఎరిపెట్టుకొని మిగతా దానితో వ్రాత సామగ్రి ఇతర వస్తువులు కొనుక్కుంటున్నారని అన్నారు.

గుడ్డలకోసం సంవత్సరానికి 60 రూపాయలు కాక సిగిరెట్లకు నెలకు 8 8-0 రూపాయలు ఇవ్వబడుతున్నవి పడకలకు, పరుపులకు సంవత్సరానికి 30 రూపాయలు భత్యంమివ్వబడుతున్నది. స్థూలంగా చెప్పాలంటే మనుష్యులకు అవసరమైన అన్నిసౌఖ్యాలు చేకూర్చబడుతున్నవి.

మంత్రి శ్రీ మాధవమీనన్‌కు ఆకాశరామన్న లేఖలు

మంత్రి శ్రీ కె. మాధవమీనన్‌కు హత్యచేయగలమని బెదరిస్తూ కమ్యూనిస్టులు అనేకమంది ఆకాశరామన్న ఉత్తరాలు వ్రాస్తున్నారని చెన్నపురిలో వదంతిగావున్నది

ఈ సంగతి మంత్రి శ్రీ మాధవమీనన్‌ను 'ఆంధ్రపత్రిక' విలేకరి అడుగగా జైళ్ళని కమ్యూనిస్టు డిటెన్యూలు చేరి "విచారణ జరిపి" తనకు ఉరిశిక్ష విధించారని, అయితే ఆ సంగతి తాను అంతగా పట్టించుకోలేదని అన్నారు.

కృష్ణాజిల్లాలో పోలీసు అత్యాచారాల విచారణ

త్వరలోనే ప్రభుత్వానికి ఇన్‌స్పెక్టర్-జనరల్ నివేదిక

మద్రాసు, ఆగస్టు 12— కృష్ణా జిల్లాలో పోలీసుల అత్యాచారాలను గురించి ఇన్‌స్పెక్టర్ జనరల్ విచారణ పూర్తి అయిందని నివేదిక త్వరలోనే ప్రభుత్వానికి అందజేయబడగలదని తెలుస్తున్నది.

పోలీసులు ఈ సందర్భంలో కొంత మితిమీరి ప్రవర్తించినా మిగిలిన ఆరోపణలు చాలావరకు కేవలం అతిశయోక్తులని ఆయనవేదికలో పేర్కొనబడినట్టు తెలుస్తున్నది

ఆరోపణలను ఎదుర్కొని కాంగ్రెసుకు నేరాలైన ఎవరెవ్వరిని పోలీసులు, న్యాయబద్ధముగా వారిని పోలీసులు ఆపిరం ఇవ్వబడినట్టూ తెలుస్తున్నది.

మార్షల్ ప్రణాళికకు ధనం కేటాయింపు

రిపబ్లికన్ పార్టీవారు ఆటంకాలు కలిగిస్తున్నారని ట్రూమన్ ఆరోపణ

వాషింగ్టన్, ఆగస్టు 11— మార్షల్‌ప్రణాళికకు సంబంధించిన కేటాయింపు బిల్లులు కాంగ్రెస్‌లో సత్వరమే ఆమోదించబడకుండా రిపబ్లికన్ పార్టీకి చెందినవారు ఆటంకపరిచారని నేడు ప్రెసిడెంటు ట్రూమన్ ప్రకటించారు.

పత్రికా విలేకరుల సమావేశంలో ప్రెసిడెంటు ట్రూమన్ పై రీతిగా ప్రకటిస్తున్న సమయంలోనే సెనేటు సభ్యులు, ప్రతినిధుల సభాసభ్యులు జరిపిన, సంయుక్త సమావేశంలో కేటాయింపులపై ప్రతిష్టంభన యేర్పడ్డది.

ఏది తిరిగి రేపు సమావేశమై, కేటాయింపు బిల్లుల సంబంధంగా భేదాభిప్రాయాలను తొలగించుకొని దానికి యత్నించగలరు.

నిజాంలో మిలిటరీ ప్రభుత్వం

వచ్చే ఏడాదివరకు ఎలాటి మార్పూ జరగదా?

సికిందరాబాద్, ఆగస్టు 12— హైదరాబాద్ సంస్థానం పరిపాలన విధానంలో వచ్చేఏడాదివరకు ఎట్టి మార్పు వుండదని, స్టేట్ కాంగ్రెస్ కూడా ఈ విషయమై ఒత్తిడి చేయదని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

సంస్థాన పరిపాలనలో మార్పుకంటే స్టేట్ కాంగ్రెస్ నాయకత్వంలో మార్పు ముఖ్యమని లోగడ పోటీ కాంగ్రెస్ సంస్థను నెలకొల్పినవారి అభిప్రాయమైనట్టు తెలుస్తున్నది. స్టేట్‌కాంగ్రెస్ ఎన్నికలు వెంటనే జరగవలసి వున్నట్టుకూడా వారు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం స్టేట్‌కాంగ్రెస్ అధ్యక్షులుగావున్న స్వామీ రామానందతీర్థ మరల అధ్యక్షుడవడానికి ఎన్నుకోకుండా వుండడంకోసం వారు గట్టి ప్రయత్నాలు జరుపుతున్నట్టు తెలుస్తున్నది.

స్వామీ రామానందతీర్థకాని, తమ పక్షానికి చెందిన వలానా నాయకుడుకాని స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షపదవికి పోటీచేయరాదని మరొక మూడవ వ్యక్తి అధ్యక్షుడు కావాలని వారు కొత్తసూచన చేశారు.

తనకు అధ్యక్షపదవి వ్యామోహంలేదని స్వామీజీ స్పష్టపరిచారని, అయినా, ఎన్నికల్లో పోటీ చేయక పోవడంగురించి నిశ్చితంగా చెప్పలేదని అన్నారట. ఈక్లిష్టపరిస్థితిని ప్రజలు విడనాడిపోవడం తనకు న్యాయంకాదని, తాను అధ్యక్షుగా వుండడం ఇష్టంలేనివారుకోసం తనకు పోటీ వేయకుండా వుండవలసిందని స్వామీజీ అన్నాడట.

పరిస్థితి ఇలావుండగా, లోగడ పోటీసంస్థకు చెందినవారు వచ్చే కాంగ్రెస్ ఎన్నికలలో విజయం సంపాదించడానికి ఎన్నాహం చేస్తున్నారు.

కాంగ్రెస్ ఎన్నికలు సెప్టెంబర్ నెలాఖర్వున జరుగగలవు. తర్వాత సంస్థాన రాష్ట్రాంగసభ ఎన్నికలు జరుగగలవు కాగా, ఇప్పటి పరిపాలనా వ్యవస్థలో మార్పు వాంఛనీయంకాదని భావించబడుతున్నది.

ఇంతేకాక, సంస్థాన శాఖామంత్రి సర్దార్ పటేల్ ప్రస్తుతం అస్వస్థులుగావున్నారు కాబట్టి వచ్చేసంవత్సరం వరకూకూడా హైదరాబాద్ పరిపాలన వ్యవస్థలో ఎట్టిమార్పు చేయడానికి కూడా ఇష్టపడడం లేదని తెలుస్తున్నది.

దర్బారులో రెవిన్యూ శాఖామంత్రి శ్రీ శేషాద్రి మిలిటరీ గవర్నర్ న్యాయసలహాదారు నర్ ఆర్థిస్పెన్స్ పాల్గొన్నారు.

జాగీర్దార్ రద్దు విషయ విజంధనలను గురించి చర్చలు జరిగినట్టు తెలుస్తున్నది

జాగీర్లను, పాయిగాలను, సంస్థానాలను స్వాధీనపరుచుకొని స్వయంగా ప్రజాహితంకోసం పరిపాలించడం ఇప్పటి ప్రభుత్వం చేసిన అతి ముఖ్యమైన భూమి సంస్కరణ. జాగీర్లరద్దు విషయమై మిలటరీ ప్రభుత్వం నిర్ణయించిన మునాయిదాను ఇండియాప్రభుత్వం సంస్థానశాఖ పరిశీలిస్తున్నది.

ఔరంగాబాద్ రజాకార్ విచారణ సంఘం

ఔరంగాబాద్, ఆగస్టు 12— ఔరంగాబాద్ జిల్లాలోని 20 మంది రజాకార్లను విచారించడానికి ముగ్గురు సభ్యులతో ప్రత్యేకంగా స్థాపించబడిన విచారణసంఘం గడచిన 8 వ తేదీన తొలిసమావేశం జరిపినమీదట ఆగస్టు 17 వ తేదీని వాయిదాపడింది.

నిజాం వోటర్ల జాబితా

కొత్త వుత్తరువు

హైదరాబాద్, ఆగస్టు 12— హైదరాబాద్ రాష్ట్రాంగసభ వోటర్లజాబితా ప్రకటనకు సంబంధించిన ఉత్తర్వును మిలిటరీ ప్రభుత్వ 9 వ తేదీన జారీచేసింది.

ఈ ఉత్తరువు ప్రకారం, వోటర్లజాబితాను ప్రజలు తనిఖీచేయడానికి, కొనడానికి అవకాశంకలదు. నియమితమైన గడువులోపుగా ప్రజలు ఆ జాబితాలోని లోపాలనుకూడా తెలుపవచ్చును. ఈ వుత్తరువు అసాధారణ గెజెట్టులో ప్రకటించబడుతున్నది.

హరిజన దేవాలయ ప్రవేశం

హైదరాబాదు, ఆగస్టు 12— ఔరంగాబాదుకు 20 మైళ్ళ దూరంలో వున్న ప్రఖ్యాత గుష్ణేశ్వర దేవాలయంలో ఆగస్టు ఎనిమిదవ తేదీన హరిజన దేవాలయప్రవేశం జరిగింది. ఎల్లోరా గుహాలలోని ఎన్నెండు జ్యోతిర్లింగాలలో నూ ఒకటి. ఈ దేవాలయంలో విగ్రహాంగా వుంచబడింది. హరిజన సేవక్ పత్రిక సంపాదకులు మిస్టర్ బార్వే హరిజనులను ఈ దేవాలయంలో ప్రవేశపెట్టారు.

గవర్నర్ చౌధురీ వద్దకు జాగీర్దార్ల రాయబారం

జాగీర్ల రద్దు విషయమై చర్చలు

హైదరాబాద్, ఆగస్టు 2— పంచుకు వద్యుల కల జాగీర్దార్ల రాయబారం నేడు మధ్యాహ్నం గవర్నరు చౌధురీగారును ప్రవాన సౌపరిపాలకుడు ప్ర సి. ఎస్. బాక్సీను కలిసి ది.

ఈ రాయబారపరంలో నవాబ్ జుల్ఫికార్ జంగ్, నవాబ్ జాన్‌బక్‌జంగ్, రాజా ధన్‌రాజ్‌బహాదూర్ కలిసిగారిలాక్ ఉరుము ఈ రాయబారం

నిజాం ఎలెక్ట్రిక్‌సిటీ ఉద్యోగుల వివాదం విచారణ

ఆగస్టు 16 వ తేదీనుంచి ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 12— హైదరాబాద్ ప్రభుత్వం ఎలెక్ట్రిక్‌సిటీ శాఖకు దాని ఉద్యోగులకు మధ్య ఏర్పడిన వివాదాల విచారణ ఈ నెల 16 వ తేదీనుంచి హైదరాబాద్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వి. నారాయణరావుగారు ప్రారంభిస్తారు

సోషలిస్టు నాయకుడు శ్రీ అశోక్ మెహతాకూడా ఈ విచారణలో ఒకసాక్షి ఎలెక్ట్రిక్‌సిటీ శాఖలోని ఉద్యోగులకు నెలకు 8-8-0 అదనంగా కరువుభత్యం ఇవ్వాలని, జెలవు తీసుకొననందుకు మునుగా 100 రూపాయలకు ఉద్యోగులకు ఒకనెల జీతం చెల్లించాలని న్యాయమూర్తి నారాయణరావుగారు లోగడ వుత్తరువు జారీచేయడం పాఠకులకు విదితమే.

ఇత్తెహాద్ సంస్థను రద్దుచేస్తూ ముస్లిం నాయకుల ప్రకటన

సికింద్రాబాదు, ఆగస్టు 10— "రాజకీయాలలో మతానికి, కులమతవర్గాలకు తావులేదని మేము గ్రహించాము" అని ప్రస్తుతం జైలులోవున్న ఎనుగురు ఇత్తెహాద్ ముస్లిం మీన్ నాయకులు నేడు ప్రకటించారు.

మజ్లిస్ ఇత్తెహాద్ ఉల్ ముస్లిమీన్‌ను అధికార పూర్వకంగా రద్దుచేస్తూ వారు పై ప్రకటన చేశారు.

ఈ ప్రకటనచేసినవారిలో ఆ సంస్థ కార్యదర్శి మిస్టర్ సిద్దికీ, మిస్టర్ మీర్‌ఖ్వాదిర్ అలిఖాన్, మిస్టర్ హబీబ్ అహ్మద్, దిల్‌దార్ అలిఖాన్, హిసాముద్దీన్ ఖాన్‌గోరీ ప్రభృతులు వున్నారు.

ఇత్తెహాద్‌సంస్థ రద్దుచేయక పోవడంవలన కొన్ని వర్గాలు అనుమానపడడానికి, ప్రజలలో అపోహ కలగడానికి వీలుకలుగుతున్నదని అందువల్లనే దానిని తాము రద్దుచేస్తున్నట్టూ ఈ ప్రకటన చేశామని వారు స్పష్టపరచారు.

సంస్థానం ముస్లింలంతా గతాన్ని మర్చిపోయి, సహకారభావంతో ఇండియా పురోభివృద్ధికి కృషి చేయవలసిందని కూడా విజ్ఞప్తిచేశారు.

నిందితులుకాని డిటెన్యూల విడుదల

మిలిటరీ-గవర్నర్‌కు విజ్ఞప్తి

సికిందరాబాదు, ఆగస్టు 12— మిస్టర్ మహ్మద్ యూనస్ సలీం, నాన్-పార్టీ ముస్లిం నాయకుడు నేడొక ప్రకటనచేసి, నిందితులు కాని డిటెన్యూలందరిని, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో విడుదల చేయాలని మిలిటరీ-గవర్నరుకు విజ్ఞప్తి చేశారు.

"మహోదార్థవ పూర్వకమైన ఈ చర్యను ప్రభుత్వం చేయడంవలన, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో అనేక కుటుంబాలు ఎంతో సంతోషించ గలవుకూడా" అని ఆయన తన ప్రకటనలో వివరించారు.

పీటర్, ఆగస్టు 11— అమెరికాలో ఆస్ట్రియా రాయబారి మిస్టర్ కొనిన్ నేడు ఇక్కడ ఒకచోట ప్రసంగిస్తూ, రష్యా తామాలలోని ఇరుపొరుగు రాజ్యంగా వుండాలని అమెరికా, ఆస్ట్రియాలు తలపెట్టిన విధానంవలన యుద్ధానంతరం ఆ ప్రాంతాలలో పరిస్థితులను చక్కబెట్టడానికి బాటలో అవకాశం దని అన్నారు.

యూగోస్లావియా రష్యాకు శత్రురాజ్యమని మాస్కో ప్రకటన

మాస్కో, ఆగస్టు 12— మార్షల్ టిటో నాయకత్వానగల యూగోస్లావ్ ప్రభుత్వం 'తనకు శత్రురాజ్యమేగాక రష్యా ప్రత్యర్థి' అని సోవియెట్ యూనియన్ ప్రభుత్వం ప్రకటించింది.

యూగోస్లావియాకు సోవియెట్ పంపిన నోట్" నేడు ప్రకటించబడింది యూగోస్లావియా ప్రస్తుత ప్రభుత్వం శత్రురాజ్యం. స్నేహప్రభుత్వం కాక "విదేశీయ శేషిలిస్టులతో చేతులుకలిపిందని" దానిలో ఆరోపించ బడింది.

ఈమధ్యను అగ్రరాజ్య దరుపులు విదేశాంగ మంత్రుల సమావేశంలో ఆస్ట్రియాలోని కొన్ని ప్రాంతాలు తనవేనని యూగోస్లావ్ చేస్తున్న వాదన త్రోసివేయడం జరిగిననాటినుంచి, రష్యా యూగోస్లావియాలమధ్య గత రెండునెలలుగా జరుగుతున్న తీవ్ర ఆరోపణలు. అధికేవలలో నేడు రష్యా పంపిన సమాధానం ఒకటి.

సోవియెట్ యూనియన్‌కు వ్యతిరేకంగా యూగోస్లావియా ఇంపీరియలిస్టు వర్గాలతో చేరి, వారితో కలిసి "కూటమిం" నిర్మాణానికి పూనుకుంటున్నదనికూడా రష్యాపంపించిన సమాధానంలో ఆరోపించబడింది.

"సోవియెట్ యూనియన్‌కు వ్యతిరేకంగా యూగోస్లావియా ఇంపీరియలిస్టు వర్గాలతో చేరి వనుపిగా విదాదపడడానికి యిష్టపడితే ఆస్ట్రియా విషయంలో దాని వాదనను ఆ రాజ్యాలచేతనే బలపరచుకోవచ్చు" అని కూడా వుంది.

"సోవియెట్ యూనియన్‌పట్ల యూగోస్లావియా మిత్రభావసంబంధమైన విధులను విస్మరిస్తున్నది మిత్రరాజ్యంవలె గాక శత్రురాజ్యంగా వ్యవహరిస్తున్నది.ఇంక యూగోస్లావియాను సోవియెట్ యూనియన్ తన మిత్రరాజ్యంగా పరిగణించదని దాని ప్రజలు గ్రహించాలి. యూగోస్లావియా ఇదివరకే ఆస్ట్రియా విషయంలో తనవాదనను ఉపసంహరించుకొని, ఆ విషయం ప్రజలకు చెప్పకుండావుంది. కనుకనే దాని వాదనను ఇంక సోవియెట్ యూనియన్ బలపరచదు."

ఈ మధ్య రష్యాకు ఆస్ట్రియా గూర్చి ఒకరంజకీక సందర్భంగా పంపిన ప్రకటనలో యూగోస్లావియా అన్ని "కట్టు కథలు" పేర్కొన్నదని కూడా సోవియెట్ ప్రభుత్వం ఆరోపించింది.

యూగోస్లావియాకువిన్న పంపబడిన సోవియెట్ సమాధానం నేడు ప్రకటించబడింది.

గ్వాటిమాలా మంత్రివర్గం రాజీనామా

ప్రెసిడెంట్‌చే కొత్త ప్రభుత్వస్థాపన కృషి

గ్వాటిమాలాసిటీ ఆగస్టు 11— గ్వాటిమాలా మంత్రివర్గం నేడు రాజీనామా పెట్టింది ప్రెసిడెంట్ డాక్టర్ జువాన్‌తో అరెవాలో కొత్త మంత్రివర్గాన్ని స్థాపిస్తున్నారు

గత జులై 1 వ తేదీని సాయుధదళాల సేనాని కర్నల్ ఫ్రాన్సిస్కో అరానా హత్యచేయబడడంతోనే గార్డియా సోటలోని సైనికదళాలు తిరుగుబాటు జరిగినప్పుడు దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడిందని ప్రెసిడెంట్ అరెవాలో ప్రకటించారు

తిరుగుబాటు ఫలితంగా 40 మంది మరణించారని అర్ధాధికార వర్గాల వారు అన్నారు రెండురోజుల అనంతరం పరిస్థితి అదుపులోనికి తేబడిందని ప్రభుత్వం ప్రకటించింది

గతవారం పొడుగునా కుంభవృష్టిగా కురిసిన వర్షాల ఫలితంగా కాశీలో 12 ఇండ్లు కూలిపోయి ఒకరు మరణించారు.ఎనిమిదిమంది గాయపడ్డారు

రేడియో

(ఆదివారం, ఆగస్టు 14)

విజయవాడ

ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు; 7-30 పాట: మాణిక్యం కమలాదేవి 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8.30 విరమణ

మధ్యాహ్నం 1-0 గంటకు రికార్డులు; 1-40 రికార్డులు; 1-50 తెలుగులో వార్తలు; 4-0 గంటలకు పేరంటము; 5-30 పాట: ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ; 6-10 స్థానిక ప్రకటనలు; వారావలోకనం, 6-0 రికార్డులు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 పాట: మాణిక్యం కమలాదేవి; 7-45 రికార్డులు; 8-0 గంటలకు వయొలిన్: మారెళ్ళ కేశవరావు; 9-15 రికార్డులు; 9-30 పాట: ఎం ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ; 10-0 గంటలకు సమాప్తి.

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7-30 పాట: శీలాబాయ్; 7-50 విరాస్‌పై ఆసావేరి; 7-55 స్థానిక వార్తలు; 8-20 సంగీత శకలు; 8-30 కర్ణాటక సంగీతం; 8-50 వార్తలు; 9-15 మహమ్మద్ యాకూబ్.

మధ్యాహ్నం 12-30 రికార్డులు; 12-45 హిందూస్థానీలో ప్రసంగం; 1.0 గంటకు రికార్డులు; 1-25 తెలుగులో ప్రసంగం; 1-35 వార్తలు; 1-40 .రికార్డులు; 1-50 వార్తలు.

సాయంత్రం 5.0 గంటలకు పాట: కమర్ జహాన్; 5-15 పాట: శీలాబాయ్; 5-35 గంటకు మహమ్మద్ యాకూబ్; 5-50 స్థానిక వార్తలు; 6-30 గంటకు మహిళా మండలి కార్యక్రమం; 7-0 గంటలకు వార్తలు; 7-45 గంటకు జానపద వాఙ్మయము తెలుగులో ప్రసంగం: ఎస్. వి. ఎస్ వెంకటాచారి; 7-55 పాట: కమర్ జహాన్. 8.0 గంటలకు వార్తలు; 8-30 గంటకు హిందూస్థానీలో నాటకం; 8-50 గంటకు పాట: శీలాబాయ్ 9-0 గంటలకు వార్తలు; 9-15 పాట: కమర్ జహాన్; 9-25 గంటకు పాట: శీలాబాయ్; 9-40 స్థానిక వార్తలు; 9-55 గంటకు కర్ణాటక సంగీతం; 10-25 గంటకు రికార్డులు; 10-35 కర్ణాటక సంగీతం.

మద్రాసు

211.3, 31 23 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7-30 రికార్డులు, 8-15 రికార్డులు, 9 గంటలకు రికార్డులు.

211.3, 41 32 మీటర్లలో మధ్యాహ్నం 1 గంటకు పాట. గోమతి శంకర్, రేడియో ఆర్కెస్ట్రాతో, 1-40 రికార్డులు, 3 గంటలకు వేణువు; వి. దేశికాచార్, 4-30 పాశ్చాత్య సంగీతం; (రికార్డులు) సాయంత్రం 5-30 పాట; ఎస్. వి. గంగాధర్, 6-10 స్థానిక ప్రకటనలు, వ్యాఖ్యానం 6.15 పాట; పాపానాదాయణి, 6.45 ఎమ్. ఆర్. రాజగోపాలన్ 7-30 రికార్డులు 8 గంటలకు పాట: ఎ. సుంథి 9-15 పాట: జి. ఎన్. చందర్‌న్, 9.40 పాశ్చాత్య సంగీతం; (రికార్డులు); 10-30 సమాప్తి.

413' మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు;

31 28 మీటర్లలో మధ్యాహ్నం 1-50 తెలుగులో వార్తలు, 2 గంటల కరవీణా; వినయ విద్యాంబుడు 2-10 ఆటవినుకు 4 గంటలకు రికార్డులు.

సాయంత్రం 4 15 రికార్డులు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7 గంటలకు తెలుగులో వార్తలు; 7-10 గ్రామస్థుల కార్యక్రమం; 7-45 నవ్విహార సాహిత్యం; ప్రసంగం, 8.30 వయొలిన్; బి. శివరామయ్య. 9-35 శ్రోతలు కోరినపాటలు. 10-30 ప్రసారసమాప్తి.

జైహింద్! ఆహ్వానము జైహింద్!!

2 వ స్వాతంత్ర్య వార్షికదిన మహోత్సవము
1949 సం॥ ఆగస్టు నెల 15 వ తేదీ సోమవారం



టి. గోవిందరాజులు నాయుడుగారు
బంగారు, వెండి, సీమ కమలములు, నగల వ్యాపారస్థులు
28, నేతాజీ సుభాస్ చంద్రబోస్ రోడ్డు మద్రాసు-1

ఈ సుదినమున వారి కంపెనీలో ఉద్యోగముచేయు సమాస్తాంకు ఒకనెల జీతము బహుమానముగా ఇచ్చి—

ఉదయం 8 గంటలకు:- శ్రీ చెన్నకేశవ పెరుమాళ్లకు గరుడోత్సవమున్ను, శ్రీ చెన్నమల్లేశ్వరునకు అభిషేకారాధన ఉత్సవమున్ను ఏకకాలములో దీ ఊరేగింపున్ను.

ఉదయం 9 గంటలకు:- బీదలకు అన్నదానమున్ను.

రాత్రి 8 గంటలకు:— మ. రా. రా. శ్రీ ఆనరబుల్ జస్టిస్. దబ్ల్యు. ఎస్ కృష్ణస్వామి నాయుడుగారు, బి. ఏ, బి యల్. వారి అధ్యక్షతను

గాన చూడామణి, సుభకరిపాటి: ఎస్. సి వసంతకోకిల అండ్ పార్టీవారిచే సంగీత కచ్చేరియున్ను జరిపి కొనియాడబడును.

గమనిక:- సాయంత్రం 6 గం మొదలు 8 గం వరకు ఎంతాడపేట నాగస్వామి వీరే పార్టీవారిచే నాదస్వర కచ్చేరియున్ను. నారద ఎవి పార్టీవారిచే వాద్యం వాద్య కచ్చేరియున్ను జరుపబడును.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian pound "CLUB HOUSE, Mount Road, Express Press, Old Madras Club G Madras.

Andhra Prabha. Madras. ★ ★ ★ THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938.

సంపటి 12 సంచిక 129
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
17-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఇతర పుటలలో
భారత స్వాతంత్ర్యోద్యమం - 3 వ పేజీలో
కరాచీలో కల్లోలం - 6 వ పేజీలో
చంద్రనగర్ విలీనీకరణం - 6 వ పేజీలో

మో సేటుంగ్ మరణం?

అమెరికా రేడియో వార్త

న్యూయార్క్, ఆగస్టు 15—

చైనీస్ కమ్యూనిస్టు నాయకుడు మో సే టుంగ్ క్షయవ్యాధితో బాధపడి మరణించాడని అమెరికా రేడియో స్టేషన్ నేడు ప్రకటించింది. క్షయవ్యాధి మరణకారణంగా పేర్కొనబడింది.

దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి అస్తమయం

స్వాతంత్ర్య దినోత్సవ మహా పుణ్యసమయంలో ఆంధ్ర భీష్మాచార్యుని నిర్యాణం

అంతిమక్షణంలో కూడా మాతృదేశ సంస్మరణ

(మన విలేకరి)

గుంటూరు, ఆగస్టు 15—

భారత జాతీయ స్వాతంత్ర్యోద్యమానికి కురువృద్ధుడై, ఆంధ్ర రాష్ట్రోద్యమానికి పితామహుడై అనవరతం ప్రజాసేవలో మునిగితేలిన దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారు నేటి వుదయం 8-30 గంటలకు స్వర్గస్థులైనారు. ప్రియ శిష్యులుగా, అనుంగు మిత్రులుగా, గాంధిమహాత్ముని ప్రేమాభిమానాలను చూరగొన్న వీరివయస్సు 85 సంవత్సరాలు.

దేశభక్తుని నిర్యాణవార్త పట్టణమంతా దవానలంవలె వ్యాపించగానే, స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో తలపెట్టబడిన ఊరేగింపులు, కార్యక్రమాలు నిలిపివెయ్యబడినాయి. శోకపరితప్తులైన ప్రజలు అసంఖ్యాకంగా బయలుదేరి, దేశభక్తుని తుది దర్శనానికి వెళ్ళారు. రాత్రి 8 గంటలకు అంత్యక్రియలు జరిగినాయి.

మహాజనసభ మూసివెయ్యబడినాయి. శ్రీ వెంకటప్పయ్యగారి నివాసమైన బ్రాడీపేటకు ... [illegible]

ఆసలు, తన అవసానకాలం ... శ్రీ వెంకటప్పయ్యగారే గ్రహించినట్లు తెలుస్తుంది. ... 8-30 గంటలకు ... [illegible]

"కాంగ్రెస్ వాదులలో పెరిగిపోతున్న ఈ దురాచారాలను నిర్మూలించటానికి ఈశ్వరుడు నాకు తగిన శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను."

సాయంత్రం అయిదు గంటలకు శ్రీ వెంకటప్పయ్యగారి భౌతిక శరీరాన్ని ... "రఘుపతి రాఘవ రాజారామ్" అనే గేయం పాడబడింది. రాత్రి 8 గంటలకు అంత్యక్రియలు జరిగినాయి.

ఆంధ్రోద్యమ స్రష్ట

"ఆంధ్రప్రభ" విలేకరి ఇంటర్వ్యూ చేయగా శ్రీ బులుసు సాంబమూర్తి గారు ఇలా అన్నారు:—

"శ్రీ కొండ వెంకటప్పయ్యగారు మొదట బందరులో ప్రముఖ న్యాయవాదిగా వుండేవారు. వందేమాతరం ఉద్యమం వచ్చినప్పుడు ఆయన దేశసేవకు పూనుకొన్నారు. తరవాత బందరునుంచి గుంటూరువచ్చి కొన్నాళ్ళు న్యాయవాదిగా పనిచేశారు గాని తరవాత దేశసేవకై పాటుపడటానికి వీలుగా ఆయన న్యాయవాదవృత్తిని పూర్తిగా విడిచిపెట్టారు. 1911 లో భాషాప్రయుక్త రాష్ట్రోద్యమం అత్యవసరమని ఆయన కంకణంకట్టారు. ... 1913 లో ... ఆంధ్రమహాసభను ఏర్పాటు చేయడం ... ఆయన పితామహుడు. ... ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణంకొరకు అవిరళ కృషి కొనసాగించారు.

1918 లో ఆయన గాంధిమహాత్ముని కలుసుకొని ఆంధ్రులకు ఒక ప్రత్యేక రాష్ట్రం వుండాలని ... ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం ... [illegible]

"ఆ విధంగా 1918 లో కాంగ్రెస్ మహాసభ ... 1920 లో శ్రీ వెంకటప్పయ్యగారే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి అధ్యక్షులైనారు. ... [illegible]

"1923 లో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభకు శ్రీ కొండ వెంకటప్పయ్యగారు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా వున్నారు. 1934 లో ... [illegible]

... [illegible]

(మిగతా పక్క కాలంలో)

వేలాది ప్రజ అశ్రుతర్పణంతో దేశభక్తుని అంత్యక్రియలు

గుంటూరు, ఆగస్టు 16—

దేశభక్త వెంకటప్పయ్య పంతులుగారి భౌతికదేహం ఊరేగింపు నిన్న సాయంత్రం అయిదు గంటలకు పంతులుగారి స్వగృహం నుంచి ప్రారంభమైంది. అనేక వేలమంది ప్రజలు పాల్గొన్న ఈ ఊరేగింపు శ్మశానవాటికకు రాత్రి పదిగంటలకు చేరింది.

ప్రాంతీయ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యవను ... శ్రీ వెంకటప్పయ్య పంతులుగారి భౌతిక దేహాన్ని దహనం చెయ్యటంకోసం కొంత స్థలాన్ని ప్రత్యేకించారు. ఇక్కడే శ్రీ వెంకటప్పయ్య పంతులుగారి భౌతికదేహానికి అగ్నిసంస్కారం జరిగింది.

శ్రీ వెంకటప్పయ్య పంతులుగారిపేర ఒక ... [illegible]

శ్రీ వెంకటప్పయ్య పంతులుగారి నిర్యాణానికి సంతాపాన్ని తెలియజేస్తూ ... [illegible]

వెంకటప్పయ్యగారు తమ మరణానంతరం ... [illegible]

"నిన్నటి దినం ఆంధ్రజాతి మహాదశ ... [illegible]

(మిగతా 2 వ పేజీలో)

"ఆంధ్రప్రభ" విలేకరితో సంభాషిస్తూ శ్రీ సీతారామశాస్త్రిగారు ఇలా అన్నారు: "నన్ను ... [illegible]

అకలంకుడు, మహోజ్వల దేశభక్తుడు, గాంధీమహాత్మునికి ప్రియమిత్రుడు ... [illegible]

ఆంధ్ర వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ వి. ... [illegible]

శ్రీ అన్నాప్రగడ కామేశ్వరరావుగారు (ఎం. ఎల్. ఎ.) శ్రీ వెంకటప్పయ్య పంతులుగారి నిర్యాణంవల్ల దేశానికి తీరని లోటు కలిగిందని అన్నారు.

మిస్టర్ సలామ్ (యం. యల్. ఎ.) ఇలా అన్నారు: ... [illegible]

"... అంటూనివల్ల ... పొందనివారు ఆంధ్రదేశంలో లేరు."

దేశభక్తుని అసంపూర్ణ అంతిమ సందేశం

గుంటూరు, ఆగస్టు 16—

ఇక కొన్ని నిముషాలకు శరీరం చాలిస్తారనగా, దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారు అసంపూర్ణమైన ఒక సందేశమిచ్చారు. ఇదే తన తుది సందేశమని ఆయన తెలియజేశారు.

దేశభక్తుని సందేశ మిది:

"ఋషిపుంగవుడు, రాజనీతిజ్ఞుడు అయిన గాంధిమహాత్ముని నాయకత్వం కింద మనం స్వాతంత్ర్యం సంపాదించాము. ఈ స్వరాజ్యఫలం మనకు చాలా శీఘ్రంగా, సులువుగా లభ్యమయింది. అందువల్లనే దాని విలువను, ప్రశస్తిని మనం గుర్తించలేకపోతున్నాము. స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట, చాలా శోచనీయమైన సంఘటనలు జరిగినాయి. అందులో, అత్యంత విషాదకరమైనది గాంధిమహాత్ముని హత్య.

"మహాత్ముడు ఆశించినవిధంగా ప్రజలందరు ప్రవర్తించాలి. ఆయన మనకు బోధించిన సిద్ధాంతాల ప్రభావంవల్ల, భారతదేశం త్వరలోనే ప్రపంచానికి మార్గదర్శకం కాగలదని ఆశిస్తున్నాను."

"ఆయన ఆత్మకు శాంతి కోరితే...."

"రాష్ట్రం సాధించండి"

న్యూఢిల్లీ, ఆగస్టు 16—

ప్రఖ్యాత ఆంధ్రనాయకుడు శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి మృతికి సంతాపం వెలిబుచ్చుతూ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు క్రింది ప్రకటన చేశారు.

"ఆగస్టు 15 వ స్వాతంత్ర్య దినోత్సవంనాడు దేశభక్త శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారు పరమపదించడంవల్ల మనం ఒక స్వార్థత్యాగియైన మహా దేశభక్తుని కోల్పోయినాము.

ఆయన ఆంధ్రోద్యమానికి పితామహుడు. 84 సంవత్సరాల వయస్సువున్నా ఆయన మరణించేవరకు ప్రజాహిత కార్యాలలో పాల్గొంటూనే వున్నారు. ఆయన జీవితకాలంలో ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని సాధించలేనందుకు ప్రతి ఆంధ్రుడు విచారించక తప్పదు. ఆయన యావజ్జీవం కృషి చేసిన ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర లక్ష్యాన్ని త్వరలో సాధించడమే మనం ఆయనపట్ల చూపగల కృతజ్ఞత. ఆయన ఆత్మకు శాంతి లభించాలని నా ప్రార్థన."

దేశభక్తుని ధన్యజీవిత చరిత్ర

దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి జన్మస్థలం గుంటూరు. 1866 వ సంవత్సరం ఫిబ్రవరి 14 వ తేదీన బ్రాడీపేటలో జన్మించారు. హైస్కూలు చదువువరకు గుంటూరులోనే సాగింది. అనంతరం, కళాశాలా విద్యాభ్యాసంకొరకు చెన్నపురివచ్చి, క్రిస్టియన్ కాలేజీలో ప్రవేశించారు. తర్వాత, "లా" పరీక్షలో కూడా ఉత్తీర్ణులై, పిమ్మట బందరులో ప్లీడరు వృత్తి సాగించారు.

అప్పటికి కృష్ణా, గుంటూరు మండలాలు ఒకే జిల్లాగా వుండేవి. ప్రధాన కార్యాలయాలన్నీ బందరు పట్టణంలోనే. అందువల్లనే, ఆయన ... గుంటూరును విడిచి బందరులో కాపురం పెట్టడం.

వీరవ్యవహారాలవల్లనేమి, ప్రజాసేవవల్లనేమి అప్పుడే ఆయనకు ప్రజాసక్తులు కలగజొచ్చాయి. కాని, ఇప్పటి ప్రజాజీవితానికీ, అప్పటి ప్రజాజీవితానికి అసలు సామ్యమే కనబడదు. ఇంకా జాతీయోద్యమం దేశం నాలుగు చెరగులకు వ్యాపించనిరోజులవి. భారత జాతీయ కాంగ్రెస్ సంస్థ నెలకొల్పబడినప్పటికీ, సంస్కరణవాదుల—మితవాదుల ప్రభావంలో దేశం నిద్రపోతున్నది. బ్రిటిష్ వారిపట్ల భక్తి విశ్వాసాలు ప్రకటిస్తూ, స్వల్పమైన సంస్కరణలను మాత్రం వారు కోరుతూ వుండేవారు.

అప్పట్లో కొన్నికొన్ని విషయాలపై, ప్రజాభిప్రాయం ఎలా వున్నదో తెలిసికోవాలని ప్రభుత్వం కూడా వేగిరపడుతూ వుండేది. అందునిమిత్తం వివిధ మండలాలలో "జిల్లాసంఘాలు" నెలకొల్పబడుతూ వచ్చాయి. శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారు, అనితరంగానే మరికొందరు ప్రముఖులతో "కృష్ణా జిల్లా సంఘాన్ని" స్థాపించారు. ఆ "సంఘం" తరపున "కృష్ణాపత్రిక"ను స్థాపించారు. 40 సంవత్సరాల నుంచీ ఈ పత్రిక ప్రచారం చేస్తూ, రాజకీయ రంగంలో మాత్రమే కాక, సంస్కృతీ రంగంలో కూడా, జాతిని పునరుజ్జీవింపచేస్తూ వచ్చిన "కృష్ణాపత్రిక" సంస్థాపకులు వీరే. అనంతరం ఆయన గుంటూరు వెళ్ళిపోయిన పిమ్మట, కొన్ని రోజులకు శ్రీ ముట్నూరి కృష్ణారావు పంతులుగారు పత్రికను చేపట్టారు.

దేశసేవ చెయ్యాలనే పూర్వాహం లోపల శ్రేష్ఠ ... వకీలు వృత్తినె ... వెంకటప్పయ్య పంతులుగారికి అసాధ్యమైపోయింది. ఈ లోపల ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ వాంఛ ఆయనలో చెలరేగింది. ... 1913వ సంవత్సరంలో బాపట్లలో మొదటి సారిగా ఆంధ్రమహాసభను ఏర్పాటుచేశారు.

ఈ విధంగా ఆయన ఆంధ్రోద్యమానికి పితామహులైనారు. ... [illegible]

"... ఆంధ్ర జిల్లాలను ఏకరాష్ట్రంగా ... [illegible]

ఏర్పాటు చేసి. అంకోలలో రాజధాని నగరాన్ని స్థాపించి, రాజ్యాంగాన్ని అన్నింటినీ నడపాలి. ఆంధ్రులకు ఉన్నతోత్సాహాలను, విశాల దృష్టియు, ప్రజ్ఞా విశేషములును కలిగించాలి. ఆంధ్రదేశ మధ్యమున రాజధానిని స్థాపించుట చేత, ఆంధ్రులకు నూతనోత్సాహము కలుగుతుంది."

అయితే, 1913 లో బాపట్లలో జరిగిన మొదటి ఆంధ్రమహాసభలో ఆంధ్రరాష్ట్ర తీర్మానం చెయ్యలేదు.

1915 వ సంవత్సరంలో శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు వకీలు వృత్తిని విరమించి, పూర్తిగా రాజకీయ కార్యక్రమాలలో పాల్గొనడం మొదలు పెట్టారు.

1916 లో ఆంధ్రమహాసభ స్థాయీ సంఘం వారు లక్నో కాంగ్రెస్‌కు వెళ్ళి, భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణంగురించి, ఒక మెమోరాండం దాఖలుచేశారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం, ప్రత్యేకమైన ఆంధ్రరాష్ట్రాన్నికూడా ఏర్పాటు చెయ్యాలని ఈ మెమోరాండంలో కోరబడింది. ఈ మెమోరాండాన్ని వ్రాసింది డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు. ఆంధ్రమహాసభ స్థాయీసంఘం ఆ మెమోరాండంను ఆమోదించింది. ఈ స్థాయీసంఘానికి శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారు ప్రధాన కార్యదర్శి.

అప్పటికి, సర్కార్ జిల్లాల ప్రజలతో రాయలసీమవారికి సాన్నిహిత్యం లేదు. రాయలసీమ ప్రజలు ఆంధ్ర ప్రజలనుంచి వేరుపడినట్లుగా వుండేవారు. సమగ్రమైన ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి రాయలసీమ వాసులను చేర్చి మొత్తం 11 జిల్లాల ప్రజలు ఐక్యమై ఆందోళన జరిపితేనేకాని రాష్ట్రసిద్ధి జరగనేరదని శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు గ్రహించారు. అందు నిమిత్తం ఆ విషయమై రాయలసీమ ప్రతినిధులతో సంప్రదించటం జరిపేనిమిత్తమే, సర్కార్ జిల్లాల ప్రముఖులను కొందరిని వెంటబెట్టుకొని, దేశభక్తుడు రాయలసీమకు రాయబారం వెళ్ళారు. ఈ సందర్భంలో జరిగిన కథను—ముఖ్యంగా పంతులుగారి నిర్మొగమోటాన్ని నిరూపించే ముచ్చటని ఇప్పటికీ చాలా ముచ్చటగా చెప్పుకొంటూ వుంటారు.

ఆ కాలంలో రాయలసీమ ప్రజలపై ఒకవిధంగా తమిళుల ప్రభావం వుండేది అంతే. ఉద్యోగాలలో వద్యోగాలలో రాయలసీమవారు ... [illegible]

... [illegible] ఆ విందు భోజనం.

కాని, తక్కువగా ఆ విందును ఆరగించిన పిమ్మట, శ్రీ వెంకటప్పయ్యగారు తాంబూలం చర్వణ చేస్తూ, పెద్దగా చెప్పవేశారు—"ఆంధ్రులు, తమిళులు ఎంతమాత్రం పొత్తు కుదరదు. రాయలసీమ ప్రజలు, సర్కార్ జిల్లాల ప్రజలు కలిసి, ఏకరాష్ట్రాన్ని యేర్పాటుచేసుకోవలసిందే. ఇంక తమిళులతో ఏ మాత్రం వుండకూడదు" అని.

1916 వ సంవత్సరంలోనే శ్రీ వెంకటప్పయ్య గారు గాంధిమహాత్ముని కలిసికొని ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రం యేర్పడాలనీ చెన్నరాష్ట్ర కాంగ్రెస్ సంఘంనుంచి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాన్ని యేర్పాటుచెయ్యాలని కోరారు. మహాత్ముడు సమ్మతించారు. డాక్టర్ అనీబిసెంట్ అప్పుడు కాంగ్రెస్‌కు అధ్యక్షురాలు. ఆమెకూడా దీనికు సమ్మతించింది.

ఎట్టకేలకు 1918 వ సంవత్సరంలో, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం యేర్పాటుచెయ్యబడింది. అయితే ప్రధాన కార్యాలయం మాత్రం మద్రాసులోనే నెలకొల్పబడింది. శ్రీ వెంకటప్పయ్యగారే మొదట దానికి కార్యదర్శిగా పనిచేశారు. శ్రీ న్యాపతి సుబ్బారావు పంతులుగారు అధ్యక్షులుగా వున్నారు. అనంతరం 1920 లో చేరవచ్చిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి అధ్యక్షులయ్యారు.

అఖిలభారత కాంగ్రెస్ సంఘానికికూడా శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు కొంతకాలం అధ్యక్షులుగా పనిచేశారు. దేశబంధు చిత్తరంజన్ దాస్ కాంగ్రెస్ అధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చిన పిమ్మట ఇది.

1917 వ సంవత్సరంలో నెల్లూరులో ఆంధ్రమహాసభ జరిగింది. దీనికి అధ్యక్షులు శ్రీ వెంకటప్పయ్యగారే. 11 జిల్లాలతో ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పరచి, తన్మధ్యమున రాజధానిని స్థాపించాలనే అభిప్రాయాన్నే ఆయన ఈ సభలో వ్యక్తపరిచారు. మద్రాసుపై మాత్రం అప్పటికి దృష్టిలేదు.

1917 వ సంవత్సరంలోనే ఆయన కొందరు ఆంధ్ర ప్రముఖులను వెంటబెట్టుకొని, లార్డ్ మాంటేగ్‌ను కలిసి ముఖ్యంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం గురించి విజ్ఞప్తి చేసేనిమిత్తం మిస్టర్ మాంటేగ్, లార్డ్ చెమ్స్‌ఫర్డ్‌ల వద్దకు రాయబారం వెళ్ళారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి, ఆంధ్ర మహాసభ ద్వారా, ఇలా పనిచేస్తూనే ఆంధ్ర ... కాంగ్రెస్ కార్యకలాపాలలోకూడా పాల్గొంటూ, ఆంధ్రదేశ రాజకీయ ... 1919 వ సంవత్సరంలో మదరాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఆయన ఎన్నుకోబడ్డారు. కాని, కాంగ్రెస్ ఆదేశానుసారం తన సభ్యత్వానికి ఆయన రాజీనామా ఇచ్చారు.

ఇంతలో భారతజాతిని ... గాంధిమహాత్ముని ప్రథమ ... సహాయ నిరాకరణోద్యమం ప్రారంభమయింది. ఆంధ్రదేశంలో శ్రీ వెంకటప్పయ్యగారు ముందుగా ... [illegible]

(మిగతా 2 వ పేజీలో)

హిందీ నేర్చుకోండి:

మీరు చదవను, వ్రాయను, మాట్లాడను ట్యూటరు లేకుండానే "Self Hindi Teacher" ను చదివి సులభముగా హిందీ నేర్చుకొనవచ్చును. ఖరీదు రూ. 3/- పోస్టేజి అదనపు 0-7-0

ఆర్డర్లు ఇంగ్లీషులో పంపవలెను.

DEEN BROTHERS, ALIGARH-17.

WANTED candidates (both sex) to be trained as Signallers, Telegraphists, Wireless Operators, etc. with scholarship Appointment secured Apply with stamps to Superintendent, 'V' TELEGRAPH & WIRELESS SCHOOL (Regd) HO Quilon, or Branches Trichur, Calicut, Karaikudi and Tuticorin.

పోర్టులాండ్ సిమెంటు

ఐ.ఎస్.ఐ. 12/1947 రెకమెండ్సు-నుండి వచ్చినది. ప్రపంచమంతా పేరుగాంచినది. సరసమైన ధరలకు లభించును.

వివరములకు:—

Ananda Agencies. Sambava chambers 2nd Floor Sir P. M Road Bombay.
Cables: "Anandags"

మరియు ఇంగ్లాండు, యూరోపు ఖండములలో అన్నిరకముల వస్త్రములు, మాలు ఉత్పత్తికి ప్రఖ్యాతిగాంచిన వ్యాపారస్థులకు ఏజెంట్లు.

ప్రకటన

గాంధీ మునిసిపల్ హైస్కూలు విజయవాడలో "హెచ్ గ్రూపు శరీరశాస్త్రము తెలుగు, ఇంగ్లీషులో బోధించుటకు ఉపాధ్యాయుడు (మెయిన్)తో ట్రైనింగ్ అయిన, బి. ఎ., లేక బి. యస్. సి.లు మొదటి యీనెల 25 వ తేదీలోగా దరఖాస్తులు కావలెను.

జీతము స్కేలు: రూ. 75-5-145.
ఉద్యోగము ఖాయము కావచ్చును.
(సం.) యస్. కృష్ణమూర్తిశెట్టి, కమీషనర్.

ప్రకటన

16 వ ఆంధ్రదేశ కో-ఆపరేటివ్ కాన్ఫరెన్సు యీనెలలో జరుగనున్న జిల్లాబోర్డు ఎన్నికల మూలకముగా తే 17-9-49 అండ్ 18-9-49 నుండి అక్టోబరు 1949 కి మార్చబడినది.

కాన్ఫరెన్సు తేదీలు త్వరలోనే తెలియపరచబడును.

పి. రామాచార్లు, చేర్మెన్ రిసెప్షన్ కమిటీ.
16 వ ఆంధ్రదేశ కో-ఆపరేటివ్ కాన్ఫరెన్సు, అనంతపూరు.

మదరాసు కార్పొరేషన్

టెండరు నోటీసు

కాలిన్సవ్ పాడ్కు సమీపమునందున్న కోనీ శాలలోని "బరవింగు షెడ్" విప్పికట్టుటకు తే 28-8-1949 ది మధ్యాహ్నం 3 గంటలవరకు సీలువేసి వంపుకొను టెండర్లు కార్పొరేషన్ కమీషనరు గారు చేసికొందురు. పై పని సుమారు రు. 10,500/-మొత్తమేలు వేయబడినది.

టెండరు పారము కాపీలు, స్పెసిఫికేషన్లు వగైరా సెట్టు 1 టికి రు. 5/-వంతున కట్టి ఇంజినీరు ఆఫీసులో పొందవచ్చును.

ప్రతి టెండరు వెంట కార్పొరేషన్ ఖజానాలో డిపాజిటు క్రింద రు. 260/-జమకట్టిన రశీదు జతపర్చవలెను. చెక్కులు, ఇతర అడ్వాన్సుమెంట్లు అంగీకరించబడవు.

రిప్పన్ బిల్డింగ్సు, 13-8-1949. — పి. నరసింహం, కమీషనర్.

1వ పేజీ తరువాయి

ఆంధ్రోద్యమ స్రష్ట

నగరాన్ని స్థాపించినవారు గనక ఆంధ్రులకే అధికమైన హక్కు కలదని చెప్పవచ్చుననీ ఆయన స్పష్టంచేశారు.

"ఆంధ్ర ప్రజాపరిషత్తు ఒకటి అత్యంత అవసరమనే ఉద్దేశం మొట్టమొదట కలిగినది శ్రీ కొండ వెంకటప్పయ్యగారికే. చెన్నరాష్ట్రం లోను, ఇతరత్రా కూడా నివసిస్తున్న ఆంధ్ర ప్రజల ప్రతినిధులతో ఒక ఆంధ్ర ప్రజాపరిషత్తు సంస్థాపించబడాలని. దాని కృషి ఫలితంగా ఇండియా రాజ్యాంగంలో పొందుపరచబడే రాష్ట్రాల పట్టికలో ఆంధ్రరాష్ట్రాన్ని కూడా చేర్పించి, ఈ సంవత్సరాంతంలోగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగాలనీ ఆయన నాతో అన్నారు."

సంతాప సభ

మద్రాసు, ఆగస్టు 16—

దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్యగారి నిర్యాణానికి సంతాప సూచకంగా మైలాపూర్ (చెన్నపురి) లోని ఆంధ్ర మహిళా సభ భవనంలో నేటి సాయంకాలం సభ జరుపబడుతుంది. శ్రీ బులుసు సాంబమూర్తిగారు సభకు అధ్యక్షత వహిస్తారు.

సర్దార్ పటేల్

బొంబాయి, ఆగస్టు 16—

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయిపటేల్ నేడు యిక్కడ స్వాతంత్ర్యోత్సవాలలో పాల్గొనకుండా చాలా ప్రశాంతంగా గడిపారు. సర్దార్‌జీకి త్వరగా స్వస్థత చేకూరి తిరిగి ప్రభుత్వ కార్యకలాపాలు చూడాలని కోరుతూ దేశమంతటి నుంచి అభినందన సందేశాలు చేరినవి.

సర్దార్ పటేల్ నేడు ఉదయం మెండుగా స్థానిక పత్రికల ప్రత్యేక సంచికలను పరిశీలించారట.

కల్లులు, చలవలు, బొంగాలు, కుపాకీ కూటాలు కలిగిఉన్న ఏడుగురు వ్యక్తులను సీల్దా స్టేషనులో పోలీసులు అరెస్టు చేసినట్లు కలకత్తా వార్త.

ఆంధ్రపత్రిక

1949 ఆగస్టు 17, బుధవారం

"దేశభక్త"

నిర్యాణంలోకూడా "దేశభక్త" కొండ వెంకటప్పయ్య పంతులుగారు తమ "దేశభక్త" బిరుదాన్ని సార్థకం చేసుకోగలిగారు.

భగవద్భక్తుడు గనక, ఉత్తరాయణ పుణ్యకాల ప్రవేశానికి అంపశయ్యపై కొన్ని నెలలపాటు భగవన్నామ స్మరణతో వేచివుండి, ఆ శుభ ఘడియ వచ్చినంతనే భారత భీష్మాచార్యుడు తనువు చాలించాడు.

ఇదేవిధంగా దేశభక్తుడైనందుకు మన ఆంధ్ర భీష్మాచార్యుడు తీవ్ర రుగ్మతతో ఘోర సమరం చేస్తూ స్వర్గస్థుడు కావడానికి ఆగస్టు 15 వ తేదీకోసం—భారత స్వాతంత్ర్య దినోత్సవంకోసం—దేశహిత సంస్మరణతో వేచివున్నట్టు కనబడుతుంది:

ఆ కురు పితామహునివలె ఈ ఆంధ్ర భీష్మాచార్యుడు స్వచ్ఛంద మరణ వరప్రసాదుడైనా, కాకపోయినా, ఏ జాతీయ స్వాతంత్ర్య సాధనకోసం తన జీవితాన్ని అంకితం చేశాడో దాన్ని పొందగలిగినందుకు నిఖిలజాతి చేసుకొంటున్న ఆనందోత్సవ సుశ్రావ్య వినాదాలు కర్ణపుటాలకు సోకుతుండగా కన్ను మూయడం వెంకటప్పయ్య పంతులుగారు చేసుకొన్న పుణ్యఫల విశేష మనడంలో మాత్రం సంశయంలేదు.

ఏళ్లు నిండినవి; కార్యాలు తీరినవి; బ్రతుకు బంగారమైంది. సార్థక జీవితాన్ని గడిపి, సార్థక మరణాన్ని పొందగలిగారు. వెంకటప్ప పంతులుగారి హితబోధనల మహద్భాగ్యానికి ఇక మనం నోచుకొనలేకపోయినా, ఆయన నిర్యాణానికి దురపిల్లరాదు.

మనలను వీడిపోయినా మరపురానిది వెంకటప్పయ్య పంతులుగారి మహనీయ వ్యక్తిత్వం.

ఆయనిది ఐదుగు కాయం. కోణాకృతి ముఖం; చిన్ని కళ్లు; దొప్ప చెవులు; గొగ్గి పళ్లు. ముఖం మొత్తానికి ఎన్నదగింది విశాలమైన ఫాలభాగ మొక్కటే. ఆకర్షణీయమైనవి కావు ఆయన రూపురేఖలు. కాని, తొలి సందర్శనపై ముఖ్యాన్ని ఆ చిన్ని లోతు కళ్లనుంచి వెలువడుతుండే కాంతిపుంజాలు త్రుటిపాటులో తుడిచివేసేవి. తమ చిన్మయ నృత్యానికి వినా అన్యానికి అవి ఎదటివానిని అంధప్రాయుని చేసేవి.

ఆయన నేత్రయుగ్మం ఇంతగా జ్యోతిర్మయ గోళాలు కావడానికి ఆయన హృదయోద్వేగమే కారణం. మందంగా స్పందించడం దానికి చేతకాని పని. లీనాలీనావస్థతో దానికి పరిచయం పూజ్యం. ఏటువైపుకో ఒక వైపుకు అది పరుగులిడవలసిందే; దేనిలో ఒక దానిలో అది పరిపూర్ణంగా లగ్నమైపోవలసిందే.

జీవితంపై హృదయానికి ఇంతగా పీరధ్వత్రాధిపత్యం కలదు. గనకనే, వెంకటప్పయ్య పంతులుగారిలో ఆలోచనకంటె ఆవేశం అధికంగా కనబడేది; నిశ్చలత్వంకంటె ఉద్విగ్నతే ప్రబలంగా కానవచ్చేది.

ఉద్విగ్న హృదయుడేమి, ఆవేశ పూరితుడేమి ప్రతివాదాన్ని సహించ లేడు; ప్రాతికూల్యాన్ని క్షమించ లేడు. ఇందువల్లనే వెంకటప్పయ్యగారు పెక్కు సందర్భాలలో దూర్వాస మహామునిని మరపిస్తుండేవారు.

ఉద్విగ్న హృదయమే, ఆవేశ ప్రవృత్తే కోప ప్రజ్వలనకు కారణమైనప్పుడు, ఎంత త్వరగా, ఎంత ఎత్తుకు ఆ కోపాగ్ని శిఖలు లేస్తాయో, అంత త్వరగా, అంత కిందికి అవి దిగజారిపోతాయి. వెంకటప్పయ్య పంతులుగారి విషయంలో సరిగా ఇంతే జరిగేది. ఈ రెప్పపాటులో ఆయన కళ్లు చింతనిప్పులైతే, మరొక రెప్పపాటుకు కన్నీటి కుండలు.

హృదయోద్విగ్నత కలిగించే మరొక లోపంకూడా వెంకటప్పయ్య పంతులుగారిలో కానవచ్చేది. అది ఒక మహత్కార్యానికి ఉద్యమించినప్పటి తీవ్రత చివరివరకు నిలవక పోవడం. హిమాలయోత్తుంగ శిఖరాలపై ఒక రోజు నిలవవచ్చు; రెండు రోజులు నిలవవచ్చు. కాని, అక్కడే స్థిరనివాసం ఏర్పరుచుకొనడం సాధ్యమా: హృదయోత్తుంగ శిఖరాలపై స్థిరనివాసం నయితం ఎవరికైనా ఇంతటి అసాధ్య విషయమే.

ప్రారంభించినప్పటి పూనికను కడవరకు ప్రదర్శించలేకపోవడం ఆంధ్రజాతి లక్షణమే అయితే, వెంకటప్పయ్య పంతులుగారు జాతి స్వభావాన్ని మూర్తీభవించుకొన్న ఆంధ్రులనే చెప్పవచ్చు. ఏమైనా యావద్భారత రాజకీయ రంగంలో ఆంధ్ర జాతి తన ప్రతిభకు, తన త్యాగాలకు తగు స్థానాన్ని ఆక్రమించలేకపోయినట్లే, వెంకటప్పయ్య పంతులు గారు నిఖిలభారత రాజకీయ నాయకులలో తమ ప్రతిభకు, తమ త్యాగాలకు తగు స్థానం పొందలేదు.

గాంధీజీ ఉపసేనానులలో ఆయన తొలివర్గానికి చెందినవాడు. సహాయ నిరాకరణోద్యమం రోజులలో బీహారుకు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఎట్టివాడో, తమిళనాడుకు రాజాజీ ఎట్టివాడో, ఆంధ్రదేశానికి వెంకటప్పయ్య పంతులుగారు అట్టివారు. అయినా, తుదకు వారిద్దరు యావద్భారత దేశంలో వచ్చిన స్థానానికి ఈయన రాగలిగినా దనగలమా?

చిత్తశుద్ధిలో డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు వెంకటప్పయ్య పంతులు గారు తీసిపోరు; కాని, ఆయనలోగల పట్టుదల ఈయనలో లేదు. ఇక, రాజాజీకి, వెంకటప్పయ్య పంతులు గారికి పోలికే లేదు. ఆయనకు, ఆవేశానికి ఎన్నో యోజనాల దూరం; ఈయన బ్రతుకే ఆవేశం. ఆయన మేధ పదునైన కత్తి; ఈయనది చంచలమైన పాదరసం. ఆయనది కన్నీ రెరుగని కన్ను; ఈయనకంట కన్నీరు "ఓ" అని పిలిస్తే "ఓ" అని పలికేది. ఆయన రాజనీతిజ్ఞతతో లేని అపకారాలను కల్పించుకో గలడు; ఈయన హృదయోద్విగ్నత వల్ల వచ్చిన అపకారాలను సయితం దూరవిడుస్తుండేవాడు.

నిఖిలభారత రంగంలో అర్హమైన స్థానాన్ని పొందలేకపోయినా, ఆంధ్ర జాతి హృదయపీఠంపై వెంకటప్పయ్య పంతులుగారిది సుస్థిర స్థానం. ఆయన దివ్యస్మృతికి ఇదే మా భక్త్యంజలి.

పశ్చిమ జర్మనీలో ఎన్నికలు

డెమోక్రాటిక్ పార్టీ విజయం

ఫ్రాంక్‌ఫర్ట్, ఆగస్టు 15—

పశ్చిమ జర్మనీ ఫెడరల్ ఎన్నికలలో డెమోక్రాటిక్ పార్టీ అధిక సంఖ్యాక బలంతో జయం పొందింది. డెమోక్రాటిక్ పార్టీకి ఏడులక్షల 31 వేల వోట్లురాగా సోషల్ డెమోక్రాటిక్ పార్టీకి ఆరులక్షల 87 ఓట్లువచ్చినవి. కమ్యూనిస్టులకు గతసారి ఎన్నికలలో వచ్చిన ఓట్లకంటె ఎక్కువ ఓట్లువచ్చినవి.

వాసెజువాస్

సెగన్, ఆగస్టు 15—

కొచ్చిన్ చైనా [illegible] మిస్టర్ వాస్‌జువాస్‌ను ఇండోచైనా [illegible] ప్రధాని [illegible] నాయకుడుగా నియమించబడ్డట్టు ఉన్నత అధికారవర్గాల ద్వారా తెలిసింది.

క్వాంటుంగ్ రాష్ట్రం సరిహద్దుకు 30 మైళ్లలో కమ్యూనిస్టుల ముట్టడి

పూచౌ నగరంపై త్రిముఖంగా దండయాత్రలు

హాంగ్‌కాంగ్, ఆగస్టు 16—

దక్షిణ కియాంగ్సీ రాష్ట్రంలోని కీలక నగరం అన్‌యాను విధ్వంసించుకుని చైనీస్ కమ్యూనిస్ట్ సైన్యాలు నేడు క్వాంటుంగ్ రాష్ట్రం సరిహద్దుకు సుమారు 30 మైళ్ళదూరంలో గల నంకాంగ్‌ను చేరుకొన్నట్లు ఇక్కడకు నేడు వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

జనరల్ లిన్‌పియావో నాయకత్వంలోని 18 వ సైన్యానికి చెందిన ప్రధాన బలాలు, 14 వ సైన్యానికి చెందిన కొన్ని దళాలుకూడా ఈ పురోగమనంలో పాల్గొంటున్నవి.

ఈ సైన్యాలు కాంటన్‌కు ఉత్తరంగా 100 మైళ్ళ దూరంలో ఉత్తర క్వాంటుంగ్ రైలు మార్గంలోగల ప్రధాననగరం షకోంగ్‌పై విరుచుకపడుతున్నవి. ఈ పురోగమనం ఫలితంగా కాంటన్‌లోని నేషనలిస్ట్ ప్రభుత్వానికి దక్షిణ హ్యూనాన్‌లోని జనరల్ పాయ్‌చుంగ్‌సీ బలాలకు మధ్య వార్తా సౌకర్యాలకు తీవ్రప్రమాదం ఏర్పడుతూవుంది.

పూచౌపై త్రిముఖ పురోగమనం

ఇదేసమయంలో ఫుకీన్ రాజధాని నగరం పూచౌపై మూడు కమ్యూనిస్టు సైనికదళాలు ఒక దానితో ఒకటి పోటీపడుతున్నట్లు ముందుకు చొచ్చుకు వస్తున్నవి. దక్షిణ దిశనుంచి వస్తున్న దళం కోలింగ్‌కు ఎనిమిది మైళ్ళదూరంలో చేరుకొంది. తీవపోటాటానికి ఏమ్మట మరొక దళం పూచౌకు పశ్చిమంగా 28 మైళ్ళదూరాన మిన్‌నదీ తీరంలోని మింగింగ్‌ను వశపరుచుకొంది. మూడవ దళం ఇక్కడకు ఉత్తరంగా 30 మైళ్ళదూరంలోని వింకియాంగ్‌లో ప్రవేశించింది.

హెంగ్‌షాన్ వెలుపల తీవ్రపోరాటం

చాంగ్షా, హెంగ్‌యాంగ్‌లకుమధ్య రైలుమార్గంలోని ప్రధాన నగరం హెంగ్‌షాన్ ప్రాకారాల వెలుపల కమ్యూనిస్టు, ప్రభుత్వ సైన్యాలకుమధ్య పీకిపీకి పోరాటం జరుగుతూవుంది.

కమ్యూనిస్టు సేనాని లిన్‌పియావో సైన్యాలు దక్షిణ దిశగా పదేపదే ముట్టడులు జరిపి నగరాన్ని చేరుకున్నవి. ఏక్షణంలోనైనా హెంగ్‌షాన్ పతనం సంభవించవచ్చునని పరిశీలకులు తలపోస్తున్నారు. హెంగ్‌షాన్ పతనంతో పాయ్‌చుంగ్‌సీ సేనా ప్రధాన కార్యాలయం గల హెంగ్యాంగ్‌పై సరాసరిగా ముట్టడి జరపడానికి కమ్యూనిస్టులకు అవకాశం కలుగుతుంది.

మధ్య / వాయవ్య చైనాలలో కమ్యూనిస్టు సైన్యాలు కొత్త విజయాలను సాధించినట్లు పీపింగ్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

చాంగ్‌షాకు పైతుక్యంగా 55 మైళ్ళ దూరంలోని సియాంగ్‌ను, వాయవ్య చైనా రంగంలో కమ్యూనిస్టులు లాంచౌకు ఈశాన్యంగా 135 మైళ్ల దూరంలోని హైయువాన్‌నుకూడా కమ్యూనిస్టులు ఆక్రమించుకొన్నారని ఈ ప్రకటన సూచిస్తున్నది.

ఇదే సమయంలో నేషనలిస్టు సెంట్రల్ న్యూస్ ఏజన్సీ ఒక ప్రకటనచేస్తూ హ్యూనాన్ రాష్ట్రంగుండా పురోగమిస్తున్న కమ్యూనిస్టు బలాలపై ప్రభుత్వ విమానాలు విస్తృతంగా దాడులు జరుపుతున్నవన్నది.

బ్లాకేడ్‌కు భిన్నంగా మరి రెండు బ్రిటిష్ నౌకల ప్రయాణం

హాంగ్‌కాంగ్, ఆగస్టు 15—

షాంగ్‌హై-టీన్‌సిన్ రేవులచుట్టూ చైనీస్ నేషనలిస్టు ప్రభుత్వం విధించిన బ్లాకేడ్‌ను ధిక్కరించి ఎడిత్ ముల్లర్, లేడీ ఉల్మర్ అనే రెండు బ్రిటిష్ నౌకలు నేడు హాంగ్‌కాంగ్ చేరుకున్నవని తెలుస్తున్నది.

"ఎడిత్ ముల్లర్" నౌకపై దట్టనిమస్తంగా ఎవరిని గాలించి కమ్యూనిస్టు అధికారులు అవాక తెర్ సుంది హామీ తీసుకొన్నారట.

"ఎడిత్ ముల్లర్" నౌకలోని బ్రిటిష్ ఉద్యోగులు రేవుల దిగడానికి హాంగ్‌కాంగ్ ప్రభుత్వాధికారులు సమ్మతించలేదు. చైనీస్ నావికులు మాత్రమే నగరంలోకి వచ్చారు.

సర్దార్ పటేల్‌తో శ్రీ గోల్వాల్కర్ సంభాషణలు

బొంబాయి, ఆగస్టు 16—

ఆర్. ఎస్. ఎస్. నాయకుడు శ్రీ ఎమ్. ఎస్. గోల్వాల్కర్ నాగపూర్‌నుంచి నేటి ఉదయం బొంబాయి వచ్చారు. స్టేషన్లో ఆయనను పెక్కుమంది ఆర్. ఎస్. ఎస్. ప్రచారకులు స్వాగతం యిచ్చారు.

అనంతరం శ్రీ గోల్వాల్కర్ ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయి పటేలును కలుసుకొని ఆయనతో సంభాషించారు.

సమావేశానంతరం శ్రీ గోల్వాల్కర్ యునైటెడ్ ప్రెస్ విలేఖరితో మాటాడుతూ సర్దార్ పటేల్‌ఎట్ల తనకు అమితమైన గౌరవం కలదని ఆయనకు అస్వస్థతగా వున్నదని వినడంతోనే ఆయన ఆరోగ్యంగురించి తెలుసుకొనడానికి బొంబాయి వచ్చినానని తెలియజేశారు.

"మర్యాదకోసం సర్దార్ పటేల్‌తో సంభాషించాను. ఆ ముఖ్యమైన విషయం గురించి [illegible] చెప్పలేను. [illegible] సర్దార్జీకి [illegible] అవసరం. ఇప్పుడు [illegible] ముఖ్యమైన పర్యటన సాగించి ఉన్నాను [illegible] ఒక నెల కాలం [illegible] స్వస్థత చేకూరగలదని ఆశిస్తున్నాను' అని వారు అన్నారు.

(శ్రీ గోల్వాల్కర్ బుధవారం (ఆగస్టు 17 వ తేదీ) సాయంకాలం నాగపూర్‌కు తిరిగివెడతారు.)

1 వ పేజీ తరువాయి

దేశభక్తుని జీవిత చరిత్ర

[illegible] 1921 వ సంవత్సరంలోనే, "ఎన్నికలలో పాల్గొన కూడదనే" నిర్ణయాన్ని నిర్వహించారు. గుంటూరు జిల్లాలో "పన్నులిచ్చి రాకరణోద్యమం" ప్రారంభించారు. ఆ ఉద్యమంలో గుంటూరు జిల్లా అంతా ఊగిపోయింది.

1923 వ సంవత్సరంలో కాకినాడ కాంగ్రెసు మహాసభ జరిగింది. శ్రీ వెంకటప్పయ్యగారు దాని ఆహ్వాన సంఘానికి అధ్యక్షత వహించారు.

సిరియాలో మిశ్రమ ప్రభుత్వ స్థాపన - అటాస్సీపాషా ప్రధాన మంత్రిగా

డమాస్కస్, ఆగస్టు 16—

సిరియాఅధ్యక్షుడు కర్నల్ జయిమ్,ప్రధాని హుసేన్ బరాజీలను పదచ్యుతులను చేసి, దేశద్రోహులుగా నిర్ణయించి, ఉరితీయించిన ప్రతి విప్లవపక్ష నాయకుల ఆధ్వర్యంలో నిన్న రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత ఏర్పడ్డ కొత్త మంత్రివర్గం నేటి రాత్రి ఒక ప్రకటనచేస్తూ, సిరియా నూతన రాజ్యాంగ విధానాన్ని తయారుచేస్తామనీ, మిత్రరాజ్య ప్రణాళికను, అంతర్జాతీయ న్యాయసూత్రాలను కట్టుబడి రాజ్యపాలనను సాగించగలమనీ పేర్కొన్నది.

నిన్న అర్ధరాత్రికి ముందుగా రక్షణశాఖ మంత్రివర్గ కార్యాలయంలో పాల్గొంటు నాయకుల సమావేశమైనప్పుడే మాజీ అధ్యక్షుడు హషీం అటాస్సీ పాషాను ప్రధాన మంత్రిత్వం వహించి, మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యవలసినదిగా కోరడానికి నిర్ణయం జరిగింది.

ఈ సమావేశంలో కర్నల్ జయిమ్‌కు వ్యతిరేకంగా విప్లవం జరిపిన కర్నల్ సామీ హెన్నవీ, కర్నల్ జయిమ్ ప్రభుత్వంలోని రక్షణ మంత్రి జనరల్ ఉల్‌ఫే, పెక్కుమంది ప్రజానాయకులు పాల్గొన్నారు.

వీరిలో 1925 లో ఫ్రెంచివారిపై తిరుగుబాటు చేసిన ద్రూజీ నాయకుడు అమీర్ హసన్ అట్రాష్‌కూడా కలరు.

కర్నల్ జయిమ్ పదచ్యుతికి, ఉరిశిక్షకు, నూతన మిశ్రమ మంత్రివర్గ నిర్మాణానికి కారణభూతమైన విప్లవ పక్ష నాయకుడు కర్నల్ సామీ హెన్నవీ తన యుద్ధకౌన్సిల్ అధ్యక్షపదవిని అటాస్సీపాషా కొత్తమంత్రివర్గానికి నేటి ఉదయం ప్రభుత్వ భవనంలో అప్పగించివేశారు.

ఈ కార్య కలాపాన్ని దర్శించి, అటాస్సీపాషా ప్రమాణస్వీకారం తమ హర్షామోదాలను వెలిబుచ్చడానికి సిరియన్ ప్రజలు పలుపత్రవర్గాలవారు ప్రభుత్వ భవనానికి తండోపతండాలుగా వచ్చారు.

దేశంలో రాజ్యాంగబద్ధమైన పరిపాలన కార్యకలాపాలు కొనసాగడానికి దారిచూపిన కర్నల్ సామీ యుద్ధకౌన్సిల్‌ను అటాస్సీపాషా అభినందించారు.

ప్రధానికి అధికారం అప్పగించిన పిమ్మట కర్నల్ హెన్నవీ సైనిక ప్రధాన కార్యాలయానికి వెళ్ళి, సిరియాసైన్యం ఇక దేశపు రాజకీయ జీవితంలో జోక్యం పెట్టుకొనబోదని సైన్యానికి వాగ్దానంచేశారు.

సిరియాకు సేవచెయ్యటం వినా తనకు ఏ ఆశయాలేవని కర్నల్ హెన్నవీ పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

కర్నల్ జయిమ్ నిరంకుశ ప్రభుత్వంపై ప్రజల గుసగుసలు వినబడుతున్న నాటి నుంచి, తిరుగుబాటుకు యత్నించామని, విదేశాలతో దీనికి సంబంధంలేదని, ప్రజాస్వామిక ప్రభుత్వ స్థాపనమే తమ లక్ష్యమనీ కర్నల్ హెన్నవీ అన్నాడు.

ఈయన వయస్సు 55 సంవత్సరాలు.

"నా బాధ్యత ఇక తీరిపోయింది"

కర్నల్ హెన్నవీ నేటి ఉదయం జరిగిన కొత్త ప్రభుత్వ సమావేశంలో ఒక ప్రకటన చేస్తూ తన పవిత్ర జాతీయ బాధ్యతను నెరవేర్చానని, ఇటువంటి దేశసేవకోసం తాను, తన సైన్యంకూడా తనువు విడిచి తుది రక్త బిందువును కూడా ధారపోయగలమనీ అన్నారు.

కొత్తసిరియన్ మంత్రివర్గంలో విదేశాంగ మంత్రిగా నజీం కోద్సీ, విద్యామంత్రిగా మైకెల్ అఫాక్, పబ్లిక్‌వర్క్సు మంత్రిగా మెజిదీ ఎల్ ఇ.బి. ఆర్థిక మంత్రిగా ఖాలెద్ అజెం నియమించబడ్డారు.

కర్నల్ జయిమ్, ప్రధాని బరాజీల ఉరితీతను వెంటనేవిప్పుడే యుద్ధకౌన్సిల్ జయిమ్ అధికారంలో ఉన్నట్టి రాజకీయఖైదీలను నూతన ప్రభుత్వ స్థాపనను పురస్కరించుకొని విడుదల చేయవలసినదిగా కోరింది.

కొత్త ప్రభుత్వం ఉత్తరువులు

కర్నల్ జయిమ్ అధికారంలో ఉండగా జారీ అయిన పెక్కు ఉత్తరువులను రద్దుచేసి, దేశంలో యథాపూర్వ పరిస్థితులను నెలకొల్పడానికి నేటి ఉదయం కొత్త మంత్రివర్గం [illegible] సమావేశమై [illegible] రాజకీయ [illegible] పత్రికల పునరుద్ధరణ, [illegible] రాజకీయ నాయకుల విడుదలకు [illegible] నిర్ణయించింది.

ప్రభుత్వ విధానం

ప్రధాని అటాస్సీపాషా కర్నల్ హెన్నవీ నుంచి అధికారం స్వీకరించి, మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకొన్న పిమ్మట ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రభుత్వం [illegible] ప్రజాభిప్రాయాన్ని [illegible] రాజ్యాంగంతో అత్యంత [illegible] హిత [illegible] కృషిచేస్తామని ప్రధాని అటాస్సీపాషా అన్నారు.

గత మార్చి 30 వ తేదీని సైనిక విప్లవం జరిపి అధికారాన్ని కైవసం చేసుకొన్న కర్నల్ జయిమ్‌ను నేటి తెల్లవారు ఝామున మూడుగంటలకు కర్నల్ హెన్నవీ పక్షపు సాయుధ విప్లవకారులు ఆయన భవనంనుంచి ఎత్తుకపోయారు. అదే సమయంలో మరొక ప్రతి విప్లవదళంవారు ప్రధాని హుసేన్ బరాజీని ఎత్తుకపోయారు.

జయిమ్ అంగరక్షకులతో కాల్పులు జరిగిన పిదప ఒక ఉన్నత ప్రభుత్వోద్యోగి భవనంలోనికి పొరబడి తనతో కూడా రమ్మని ఆజ్ఞాపించారు.

డమాస్కస్‌దగ్గర మజ్జగోటకు గొనిపోతుండగా జయిమ్, తన్ను పారిపోనిస్తే 3,000 పౌనుల బహుమానం యిస్తానని వారికి ఆశపెట్టాడు.

"నీలాంటి దేశద్రోహికి ఇది చాలాతక్కువ మొత్తం" అని వారు సమాధాన మిచ్చారు.

ప్రధాని బరాజీ తన్ను వదలి పెట్టవలసిందని ఏడుస్తూ ప్రార్థించాడు."

(7 వ కాలం తరువాయి)

నిర్యాణం చెందుతారని నేను కలలోనైనా అనుకోలేదు

" ఆయన నిర్యాణం యావద్భారత దేశానికి, ముఖ్యంగా ఆంధ్రదేశానికి తీరని నష్టమని చెప్పవలసి వున్నది.

" ఆయన ఇప్పుడు మనలను విడిచి వెళ్ళిపోయినప్పటికీ దేశసేవకై ఆయనను ప్రేరేపించిన ఆదర్శాలు ఆయన అడుగు జాడలలో నడవడానికి మనకు మార్గదర్శకములు కాగలవనడాని కెట్టి సందేహంలేదు."

"దేశభక్తుని పేరు చిరస్థాయి కావాలి"

శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి ప్రకటన

మద్రాసు స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ఇలా అన్నారు.

"దేశం అనేక విధములైన విపత్తులను ఎదుర్కొనవలసివున్న ప్రస్తుత సమయంలో దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి ఆకస్మిక మరణానికి ఒక్క ఆంధ్రదేశమే కాకుండా యావద్భారతదేశంకూడా దుఃఖిల్లగలదనటంలో సందేహంలేదు. గాంధీమహాత్ముని బోధనలను కట్టుదిట్టంగా అనుసరించిన వారిలో శ్రీ వెంకటప్పయ్యగారు ఒకరు. గాంధీజీ నిర్మాణా [illegible] ఆయన తమ జీవితాన్ని ధారపోశారు.

"దేశభక్త కొండ వెంకటప్పయ్యగారు ఆంధ్రోద్యమానికి జనకులు. ఆయనవంటి ఉత్తమ దేశభక్తుడు, నాయకుడు అత్యవసరమైన ప్రస్తుత సమయంలో ఆయన నిర్యాణం పొందడం మిక్కిలి శోచనీయం.

" చిరస్మరణీయుడైన శ్రీ కొండ వెంకటప్పయ్యగారి పేరు చిరస్థాయిగా నిలిచిపోవడానికి తగు స్మారక చిహ్నాన్ని ఆంధ్రులు తప్పక నెలకొల్పగలరని ఆశిస్తున్నాను."

"చెన్నరాష్ట్రానికి పెద్దలోటు"

శ్రీ సీతారామరెడ్డిగారి ప్రకటన

శ్రీ కొండ వెంకటప్పయ్యగారు నిర్యాణం చెందినట్లు తెలియగానే "ఆంధ్రపత్రిక" ప్రతినిధి ఇంటర్వ్యూ చేయగా మద్రాసు రెవిన్యూ శాఖా మంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు ఇలా అన్నారు.

"శ్రీ కొండ వెంకటప్పయ్యగారి నిర్యాణంతో ఒక్క ఆంధ్రదేశమేగాక, మొత్తం చెన్నరాష్ట్రం యావత్తూకూడా ఒక అమూల్యమైన గౌరవనీయుడైన కాంగ్రెస్ నాయకుని కోల్పోయినది. ఈ ఆంధ్రనాయకాగ్రణి దేశంకొరకు చేసినత్యాగాలు, అనుభవించిన కష్టనష్టాలు, భారతదేశంలో కాంగ్రెస్‌తో సంబంధంగల వారందరికీ సువిదితమే. గాంధీజీ బోధించిన నిర్మాణాత్మక కార్యక్రమాన్ని శ్రీ వెంకటప్పయ్యగారు చిత్తశుద్ధితో అమలు జరిపించారు. ఈ ఉత్తమ ఆంధ్ర నాయకుని పేరు చిరస్థాయిగా వుండేలాగ [illegible] ఆయన నిర్వహించిన నిర్మాణాత్మక కార్యక్రమాన్ని అనుసరించే దీక్షతో కొనసాగించినప్పుడే ఈ ఆంధ్ర నాయకుని పేరు చిరస్థాయిగా నిలిచే లాగ చేయగలిగినవారమౌతాం."

1921 లోను 1930 లోను, 1932 లోను. ఆయన శ్రీ కృష్ణ జన్మస్థానానికి వెళ్ళివచ్చారు

కాంగ్రెసు కార్యకలాపాలలో పాల్గొంటూ, ప్రజాసేవ చేస్తున్న రోజులలో, [illegible] ఆయన ప్రభావం ఎలా [illegible] వర్ణించడానికి ఒక సంఘటనను పేర్కొనవచ్చు:

గుంటూరు సమీపానగల ఏదో ఒక గ్రామంలో ఉపన్యాసమిచ్చి, కాంగ్రెస్ [illegible] పొనుగునగల గ్రామానికి శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు వెళ్ళున్నారట. అది ఏదో అడవి ప్రాంతం రాత్రి వేళ ప్రొద్దుపోయింది. [illegible] నిర్భయం గానే వెళ్ళిపోతున్నారు. ఇంతలో కొందరు బందిపోటు దొంగలు ఆయనను ముట్టడించారు. [illegible] కాంగ్రెసు నిధికై [illegible] మొత్తం [illegible] ఆయనవద్ద కానైనా లేదు.

ఆ సంగతి ఆయన వారికి తెలియజేశారు కూడా. వారు దానిని [illegible] పట్టుబట్టారు. ఇంతలో ఆ బందిపోట్ల నాయకుడు అక్కడకు వచ్చి, వారందరిని ఒక్కమాటు గదమాయించారు. శ్రీ వెంకటప్పయ్యగారు దేశభక్తులనీ, మహానాయకులనీ, ఆయనవద్ద ఎట్టి అపచారం తలపెట్టరాదనీ వారికి చెప్పి, జరిగినదానికి శ్రీ వెంకటప్పయ్యగారిని క్షమాపణ వేడారు. [illegible] శ్రీ వెంకటప్పయ్యగారు [illegible] ఆ బందిపోటు నాయకుడు [illegible] వెళ్ళిపోయారు. [illegible] ఆయన [illegible] సంగతి జ్ఞాపకం చేశారట.

ఈ విధంగా కాంగ్రెసు ఆదేశాలను అక్షరాల్లా పాటిస్తూ, దేశసేవ చేస్తూ వచ్చిన శ్రీ వెంకటప్పయ్యగారు 1937 వ సంవత్సరంలో మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

1937 వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు యేర్పడగానే, తిరిగి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ప్రయత్నాలు ప్రారంభమైనాయి.

ఈ సంవత్సరంలోనే ఆంధ్ర మహాసభ రజతోత్సవాలు యేర్పాటు చెయ్యబడినవి. రాయలసీమవారికి, సర్కారుజిల్లాల వారికి మధ్య ఒడంబడిక కుదిర్చి, ఆంధ్ర సమైక్యాన్ని సాధించే నిమిత్తం ఈ సభలోనే ఒకకమిటీ నియమించబడింది. శ్రీ వెంకటప్పయ్యగారు కూడా ఈ కమిటీలో సభ్యులు. ఈ కమిటీ శ్రీ బాగ్‌లో సమావేశమై చేసినదే శ్రీ బాగ్ ఒడంబడిక. శ్రీ కొండ వెంకటప్పయ్య, డాక్టర్ పట్టాభి సీతారామయ్య, శ్రీ కడప కోటిరెడ్డి, శ్రీ పప్పూరు రామాచారి, శ్రీ కల్లూరు సుబ్బారావు, శ్రీ లేబాకు సుబ్రహ్మణ్యరెడ్డి, శ్రీ హెచ్. సీతారామరెడ్డి, శ్రీ టి. ఎన్. రామకృష్ణారెడ్డిగార్లు సంతకం చేశారు.

"భాషాప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతానుగుణంగా 1938 మార్చి 31 వ తేదీన, మద్రాసు రాజధానిని ఆంధ్ర, తమిళ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలుగా విభజించాలనే తీర్మానాన్ని మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో ప్రతిపాదించింది శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారే. మద్రాసు మంత్రివర్గంకూడా ఈ తీర్మానాన్ని బలపరచడం, శాసనసభ దాని ఆమోదించడం జరిగింది. అనంతరం దానిని లెజిస్లేటివ్ కౌన్సిల్‌కూడా ఆమోదించింది. శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు [illegible] శ్రీబాగ్ ఒడంబడికను గురించికూడా ప్రస్తావించారు అన్నారు:

ఒడంబడికను తయారుచేసి, సంతకాలుచేసిన వారమంతా [illegible] కట్టుబడి [illegible] ఆ మాటపై నిలబడగలమని వాగ్దానం చేస్తున్నాము"

ఇంతలో, తిరిగి రాజకీయరంగంలో తీవ్ర పరిణామాలు కలిగినాయి. కాంగ్రెసు పదవీ త్యాగం చెయ్యవలసివచ్చింది.

1941 లో మహాత్ముడు వ్యక్తిసత్యాగ్రహం ప్రారంభించారు. అయితే, శ్రీ వెంకటప్పయ్యగారి ఆరోగ్యం సరిగా లేనందున, ఆయనను ఆ సత్యాగ్రహంలో పాల్గొనవద్దని మహాత్ముడు ఆయనను స్వయంగా ఆదేశించారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా ఆయన అలాగే ఆదేశించారు.

ఆ యుగపురుషుని [illegible] ఉల్లంఘించలేక ఉన్నప్పటికీ [illegible] శ్రీ వెంకటప్పయ్యగారు [illegible] మహాత్ముని పై ఆయనకు ఎంత ప్రేమో, ఆయనపట్ల మహాత్మునకు ఎంతభక్తి విశ్వాసాలో తెలిసికోడానికి ఈ ఘటనలే చాలు.

ఈ విధంగా ఆంధ్ర జాతి సేవకొరకే ఆజన్మ వ్రతం పూనిన దేశభక్తుడు, చివరివరకు, [illegible] ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని తన కళ్లారా చూడకుండానే 85 ఏండ్ల వృద్ధాప్యంలో పండినపండుగా రాలిపోయారు. కాని, ఆంధ్రదేశాన్ని మాత్రమే విషాదంలో ముంచిపోయారు. భీష్మాచార్యుని కోల్పోయిన కురుసంతతివలె ఆంధ్రప్రజలు ఆరాటపడుతున్నారు.

ఆంధ్రదేశానికి తీరనినష్టం

మద్రాసు ప్రధాని సందేశం

దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి నిర్యాణాన్ని గురించి మాట్లాడుతూ మద్రాసు ప్రధాని శ్రీ ఓ. పి. కుమారస్వామిరాజాగారు ఇలా అన్నారు.

"దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులుగారు మరణించారనే వార్త నన్ను దిగ్భ్రాంతిగావించింది.

దేశస్వాతంత్ర్య సముపార్జనకై అనుసరించిన ధైర్యసాహసాలతో, దీక్షతో పోరాడిన కాంగ్రెస్ పెద్దలలో ఆయన ఒకరు. గాంధి మహాత్ముడు తలపెట్టిన సహాయ నిరాకరణోద్యమానికి ఆయన తమ గుంటూరుజిల్లాలో నాయకత్వంవహించి ఉద్ధృతంగా నడిపించారు. ఈ సంవత్సరంలో ఫిబ్రవరిలో సర్దార్ పటేల్ [illegible] శ్రీ వెంకటప్పయ్యగారికి సన్మానం జరిపించాము. ఆయన మాతృదేశం [illegible] చేసిన సేవ, ఆయన అనుభవించిన కష్టనష్టాలే ఆయన జీవితచరిత్ర. ఇటువంటి ఆయనను సందర్శించే భాగ్యం నాకు కలిగింది. ఇంతలో ఆయన

(మిగతా 6 వ కాలంలో)

“పోయిన రెండేళ్లు భారత చరిత్రలో అతి ముఖ్యమైనవి” —పండిట్ నెహ్రూ

కాశ్మీర్ నుంచి, కన్యాకుమారివరకు మహాసంరంభంతో స్వాతంత్ర్యోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 16—

భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో చరిత్రాత్మకమైన లాల్‌ఖిల్లాపై నేటి ఉదయం ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పతాక ప్రతిష్ఠాపనచేస్తూ, 3000 సంవత్సరాల భారతదేశ దీర్ఘచరిత్రతో పోల్చినప్పుడు అతి స్వల్పమైనదిగా కనిపించినప్పటికీ, గడచిన రెండు సంవత్సరాల చరిత్రకు అత్యంత ప్రాధాన్యం కలదని వక్కాణించారు.

భారతదేశం నేడు బలవత్తరదేశమయిందనీ, చిక్కుచిక్కులు అనేకం ఎదురౌతున్నప్పటికీ అది శక్తివంతమై శీఘ్రగతిని పురోగమిస్తున్నదనీ భారతదేశ భవిష్యత్తు సముజ్జ్వలంగా వుండగలదని చెప్పడానికి సందేహ మక్కరలేదని ఆయన తెలియజేశారుకూడా. అందువల్ల దారిద్ర్యాన్ని, దైన్యాన్ని, దుస్థితిని తొలగించి భారతదేశాన్ని సౌభాగ్యవంతం చెయ్యడానికి స్వార్థరహితంగా కృషిచేసేనిమిత్తం ప్రజలందరు దీక్షితులు కావాలి అని ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు కూడా.

పతాక ప్రతిష్ఠాపన సందర్భంలో 31 ఫిరంగులు పేల్చారు. ఉత్సవం ఎంత నిరాడంబరంగా జరిగినప్పటికీ, రెండు సంవత్సరాలకిందట— 1947 ఆగస్టు 15 వ తేదీనాడు, ప్రధాని నెహ్రూ లాల్‌ఖిల్లాపై జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించినప్పుడు ప్రజలలో వెల్లి విరిసిన ఆనందోత్సాహమే ఈనాడుకూడా ప్రదర్శితమైనవి. మిలిటరీ బ్యాండువారు “జనగణమన” జాతీయ గీతాన్ని వాయించారు.

కోట్ల కొలది భారతీయుల ప్రాథమికావసరములను తీర్చడానికి కృషి చేసేనిమిత్తం దీక్షా కంకణ ధారణతో నేటి వుత్సవం ప్రారంభమయింది. ఇండియా ప్రభుత్వం, కాంగ్రెసు హైకమాండ్ యిచ్చిన ఆదేశం ప్రకారం వుత్సవం చాలా నిరాడంబరంగా జరిగింది. చెట్లు నాటే కార్యక్రమానికి ప్రాముఖ్య మివ్వబడింది.

ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, తక్కిన మంత్రులు ఉదయమే రాజ్‌ఘాట్ వద్దకు వెళ్ళి, భారత జనకుని స్మరించి, ప్రార్థనలు సల్పినారు.

పండిట్ నెహ్రూ లాల్‌ఖిల్లా వద్దకు ఉదయమే 8.20 గంటలకు వచ్చారు. రాగానే, రాయల్ ఇండియన్ నౌకా దళాలు, రాయల్ ఇండియన్ వైమానిక దళాలు, ఇండియన్ సైనిక దళాలు జరిపిన విన్యాసాలను పండిట్ నెహ్రూ పరీక్షించారు. తర్వాత, దాదాపు 8.40 గంటలకు చరిత్రాత్మకమైన లాల్‌ఖిల్లాపై, పండిట్ నెహ్రూ పతాక ప్రతిష్ఠాపన జరిపారు. దాదాపు 10 లక్షల మంది ప్రజలు సమావేశమై వుత్సవంలో పాల్గొన్నారు.

ఇండియా ప్రభుత్వమంత్రులు, ఇండియా సర్వసేనాని జనరల్ కరియప్ప విదేశ రాయబారులు, కూడా ఈ వుత్సవానికి హాజరైనారు. ఎండవాడ దుడుకుగా వున్నప్పటికీ అక్కడ సమావేశమైన వారందరు నిశ్శబ్దంగా, శాంతంగా ప్రధాని ఉపన్యాసాన్ని విన్నారు.

పండిట్ నెహ్రూ 40 నిమిషాలసేపు మాట్లాడుతూ, భారత విదేశాంగ విధానం గురించి, శాంతి భద్రతల పరిరక్షణగురించీ, తన అమెరికా ప్రయాణం గురించీ, ముచ్చటించారు.

దేశాభ్యుదయ సాధనకు ముందు దేశంలో శాంతి భద్రతలు అవసరమనీ, అవి మృగ్యమైననాడు ఏ ప్రభుత్వ కార్యక్రమం కూడా అమలు జరగ జాలదనీ ఆయన అన్నారు.

హింసాత్మక విధానాలద్వారా కల్లోలం రేకెత్తించాలని కాంక్షించే వారి విషయమై ప్రసంగిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు.

“అటువంటి వ్యక్తులు - స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్యానికి శత్రువులు. దేశాన్ని బలహీనం చెయ్యడమే వారిలక్ష్యం. దౌర్జన్య వాదాన్ని సిద్ధాంత రీత్యా ప్రతిపాదించేవారు కొందరు ఏ ఎన్నికలలో విజయం సాధించేనిమిత్తమో, పెడదారులు త్రొక్కుతున్న యువకులను సమర్థించజాలనని వారు ఆశ్చర్యంగావున్నది. స్వార్థంకొరకు దేశ శ్రేయస్సును విస్మరించడం విస్మయకరమే.

ఇండియా విదేశాంగ విధానంగురించి ప్రసంగిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

“అధికార ప్రాబల్యంకొరకు ప్రాకులాడే రాజ్యకూటములలో చేరక, స్వతంత్ర విధానాన్ని అవలంబించడమే మా నిశ్చయం. భారత శ్రేయస్సు దృష్ట్యామాత్రమేకాక, ప్రపంచ శాంతి దృష్ట్యాకూడా ఇది అవసరమే.

“అన్ని దేశాలతోను స్నేహ సంబంధాలను నెలకొల్పుకోవడమే మా అభికాంక్ష. ఎవ్వరిపైన దురాక్రమణ చెయ్యాలనే తలంపు మాకు లేదు. ఏదేశపు అంతరంగిక వ్యవహారాలలోను జోక్యం చేసికొనడం మాకిష్టంలేదు. మన వ్యవహారాలలో ఇతరుల జోక్యాన్నికూడా సహించలేము. అయితే అధికార వ్యామోహవశములైన రాజ్యకూటముల మధ్య సామరస్యం కుదర్చడానికిమాత్రం తప్పక పనిచేస్తాము.

చైనాలోను, తక్కిన ఆసియా దేశాలలోను, సిరియాలోను జరుగుతున్న విప్లవాన్ని ప్రస్తావించి పండిట్ నెహ్రూ క్రిందివిధంగా అన్నారు:—

“ఈ దేశాలు పునరుత్థానం చెందుతున్నవి. ఈ దేశాల ప్రజలకు ఎలాటి ప్రభుత్వం వుండాలి, వారు ఏవిధంగా జీవించాలి అనేవి భారతదేశానికి సంబంధించిన సమస్యలుకావు. అవన్నీ ఆ దేశాల అంతరంగిక సమస్యలు. అయినా, అంతర్జాతీయంగాను, ముఖ్యంగా ఆసియాదేశాలకు సంబంధించినంతవరకు భారతదేశం ముఖ్యపాత్ర వహిస్తున్నది.”

తను త్వరలోనే యునైటెడ్‌స్టేట్స్ ఆఫ్ అమెరికాకు వెళ్ళడాన్ని ప్రస్తావించి, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ప్రపంచంలో గొప్పశక్తి వంతమైన అగ్రగామి దేశమనిఅన్నారు. భారతీయులు స్నేహ సహకారాలనే సందేశంతో అమెరికాకు వెడుతున్నారని ఇంతమాత్రాన ఇతర దేశాలతో ఇండియా విద్వేషంతో ప్రవర్తిస్తుందని కాదని అన్నారు.

ఇతరదేశాల సహకారాన్నిగురించి పండిట్ నెహ్రూ ప్రస్తావించి ప్రజలు స్వయంసహాయంపైనే ఆధారపడి వుండాలని, విదేశీయుల సహాయం పొందడానికి అభ్యంతర మేమీలేదని కాని, భారతీయులు తమ కాళ్ళపైనే నిలబడి దేశాన్ని అభ్యుదయవంతం చేసుకోవాలని అన్నారు. మన దేశ సమస్యలను పరిష్కరించుకొనడానికి విదేశాలవైపు ఆశాదృష్టి ప్రసరింపజేయడం సముచితంకాదని అన్నారు.

ఆహారోత్పత్తికోసం ప్రజలు పాటుపడాలని ఏవస్తువును వ్యర్థంచేయవద్దని దేశంలో వ్యాపించి వున్న ప్రస్తుత ఆహార క్లిష్టపరిస్థితిలో విందులలోను, వినోదాలలోను ఆహారాన్ని వ్యర్థంచేయడం మహాపాపమని నెహ్రూ అన్నారు.

భారతదేశం త్వరలో రిపబ్లిక్ కానున్నదనీ, రాజ్యాంగ పరిషత్తు నవభారత రాజ్యాంగాన్ని సిద్ధపరుస్తున్నదనీ. రాజ్యాంగం కాగితంపై వున్నంత మాత్రాన దేశం రిపబ్లికన్ పద్ధతులపై నడవదనీ. ప్రజల సంకల్పం అవసరమని ఆయన హెచ్చరించారు.

ప్రతి భారతీయుడు తన రంగంలో తాను కష్టపడి పనిచేయాలని నొక్కి చెబుతూ పండిట్ నెహ్రూ ఇంకా క్రింది విధంగా అన్నారు:—

“ఇప్పటి తరంవారికి కఠిన పరిశ్రమ చేయాలనే శిక్ష విధించబడింది. వారికి ఇష్టమున్నా, లేకపోయినా, వారు దానిని తప్పించుకోలేరు. కాగా, తమ దేశాన్ని ఒక్కొక్క ఇటుకనే పేరుస్తూ దుర్భేద్యమైన కోటగా నిర్మించడానికి వారు హృదయపూర్వకంగా పూనుకోవాలి. మన దేశ భవిష్యత్తు, అభివృద్ధి మనం రక్తం చెమట ఓడ్చి చేసే పరిశ్రమపై ఆధారపడివుంటుంది.

పండిట్ నెహ్రూ స్వాతంత్ర్య సమరదినాలను ప్రస్తావించి, ఆరోజులు కాంగ్రెసు వారందరూ స్వార్థరహితంగా, శక్తియుక్తులతో సమష్టిగా కృషి చేసిందీ వివరించారు. అప్పుడు తమకు సహాయపడడానికి సాయుధబలాలులేవని, దేశ ప్రభుత్వాలుకూడా లేవని అయినా తమ మార్గదర్శకుడుగా గాంధీజీ వుండినమాట వాస్తవమేనని, అన్నిటికిమించి స్వశక్తిపైన, భారత భవిష్యత్తుపైన సంపూర్ణ విశ్వాసంవుండేదని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం సంపాదించిన పిదప, మన దేశానికి మనమే అధిపతులమైనపిదప ఆ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవడం సముచితంకాదని అన్నారు. భారత ప్రధాని ఇంకా ఇలా అన్నారు:

భారతదేశం రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించినా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఇంకా సాధించవలసివుంది. దుఃఖం, దారిద్ర్యం, అజ్ఞానం, అనారోగ్యం దేశంనుంచి శాశ్వతంగా రూపుమాసి పోయేటట్లుగా, మన శక్తులన్నిటినీ ఆర్థిక స్వాతంత్ర్య సాధనకోసం మనం వినియోగించుకోవాలి.

“ఆర్థిక స్వాతంత్ర్య సాధనమార్గం అంత సులభమైనది. కాదనే సంగతి నాకు తెలుసు. నిర్వాసితులకు పునరావాస కల్పనవంటి వివిధ క్లిష్ట సమస్యలను ప్రస్తుతం ఎదుర్కొనవలసివచ్చింది. ఈ సమస్యలను పరిష్కరించడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాము. వీటిని ఇండియా ప్రభుత్వం పరిష్కరించగలదనివిశ్వాసం. భారతదేశం శాశ్వతమైనది. అది మహాభ్యుదయాన్ని పొంది సగర్వంగా ప్రపంచ జాతుల పాటమితో మహోన్నత స్థానాన్ని ఆక్రమించుకోగలదు.

భారత దేశాన్ని శక్తిమంతంగాను, మహోజ్జ్వలంగాను, అభ్యుదయ పథంగాను చేయడానికి ప్రతి భారతీయుడూ హృదయ పూర్వకంగా పాటు పడాలని కోరుతున్నాను.

వాడవాడనా స్వాతంత్ర్యోత్సవం

నేడు తెల్లవారేసరికి దేశంలోని వివిధ నగరాలలో వీధులన్నీ త్రివర్ణ జాతీయపతాకాలతో కళకళలాడుతూ వున్నాయి. కేంద్ర ప్రభుత్వాదేశం ననుసరించి ప్రభుత్వ భవనాలలో అలంకారాలేమీ చెయబడలేదు. కాని ఈ సందర్భంలో ప్రజలు మాత్రం ప్రభుత్వాన్ని అనుసరించాలని భావించినట్లు కన్పించదు. వీధులు, గృహద్వారాలు, వ్యాపారస్థలాలు జాతీయపతాకాలు తోరణాలతో కన్నులపండుగగా అలంకరింపబడినాయి.

భారతరాజధాని ఢిల్లీ నగరంలో ఉదయమే వేలకొలది స్త్రీ పురుషులు రాజఘాట్‌లోని మహాత్ముని సమాధివద్దకేగి భారతపితకు తమ శ్రద్ధాంజలు అర్పించారు. భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మహాత్ముని సమాధికి ప్రదక్షిణంచేసి పూలమాలలు సమర్పించిన దృశ్యాన్ని ప్రజలు భక్తిపూర్వకమైన నిశ్శబ్దంతో తిలకించారు. ప్రధాని తర్వాత భారత సర్వసైన్యాధ్యక్షుడు మేజర్ జనరల్ కరియప్ప స్వతంత్ర భారత సేనాని వ్యవహారం తరపున మహాత్ముని సమాధిపై పూలమాలలు సమర్పించారు.

ఉదయమే వివిధ నగరాలు, పట్టణాలలో వీధులన్నీ ప్రభాత భేరీలతో, బృందగానాలతో ప్రతిధ్వనించాయి. పుష్పమాలాలంకృతమైన మహాత్ముని చిత్రపటాన్ని ప్రజాబృందాలు జాతీయ గేయాలను గానంచేస్తూ నగర వీధులలో ఊరేగించారు.

గతరాత్రి 12 గంటలుకాగానే చాలా నగరాలలో దీపకాంతులతో ఊరేగింపులు జరిగాయి. దేవాలయాలలోను, దర్గాలలోను ఘంటానాదాలు చేయబడినాయి.

బొంబాయి నగరంలో రాష్ట్రకాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ యస్. కె. పాటిల్ పతాకోత్సవం చేశారు. పార్టీశ్రేయస్సుకంటె దేశహితాన్ని అధికంగా భావించి ప్రతివారు ఆత్మపరిశోధన చేసుకోవాలని ఆయన ఉద్బోధించారు.

ముస్లిం అధికంగా నివసించే బెండీ బజారులో బొంబాయి నగర ప్రధాన కాజీకార్యాలయంపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

మద్రాసు హార్బరులో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో 21 సార్లు ఫిరంగులు పేల్చారు. మద్రాసు హార్బరులోగల “ఢిల్లీ” యుద్ధనౌకను, ఇతర నౌకలను సముచితంగా అలంకరించారు.

విశాఖపట్టణంలో “జమున” కాకినాడలో “కావేరి” యుద్ధనౌకలనుంచి ఫిరంగులు కాల్చారు.

మద్రాసు ఐలెండ్ గ్రౌండ్సులో జరిగిన పెరేడ్‌లో విమాన, నౌకా, సైనిక దళాలవారు, పోలీసులు పాల్గొన్నారు. మద్రాసు గవర్నర్ శ్రీ భావనగర్ మహారాజా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తమిళనాడు కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన పతాకోత్సవంలో 500 మంది జాతీయ సేవాదళం, సేవికాదళాలకు చెందిన వాలంటీర్లు పాల్గొన్నారు. నగరంలో చాలా చోట్ల అధికారులు చెట్లునాటే కార్యక్రమానికి ప్రారంభోత్సవాలు చేశారు. మహిళా సంస్థలు సమూహంగా నూలు వడికే కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

కలకత్తాలో

కలకత్తా పెరేడ్ మైదానంలో సైనిక, పోలీసు దళాలు కవాతు చేశాయి. పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కైలాసనాథ్ కట్జూ సైనిక వందనాన్ని స్వీకరించారు. పశ్చిమ బెంగాల్ మంత్రులు, ఉన్నతాధికారులు, విదేశ రాయబార ప్రతినిధులతోపాటు లక్షమంది ప్రజలు ఈ వుత్సవాన్ని తిలకించారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ భవనంలో గవర్నర్ చెట్లునాటే కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేసినపుడు “శాంతినికేతనం” అధ్యక్షుడు పండిట్ క్షితిమోహన్‌సేన్ ఆధ్వర్యాన గురుదేవ్ ఠాగూర్ రచించిన గేయాలను గానంచేస్తూ బాలికలు నృత్య ప్రదర్శనాలు చేశారు.

తర్వాత ప్రభుత్వ భవనంలో ప్రత్యేకంగా నిర్మించబడిన హాలులో వెయ్యి రాట్నాలమీద నూలువడికారు. ఈ నూలువడుకు ప్రదర్శనానికి గవర్నర్ కట్జూ, డాక్టర్ ప్రఫుల్ల చంద్రఘోష్ నాయకత్వం వహించారు.

“పట్టణాలలో నివసించేవారు ఆహారాన్ని ఉత్పత్తి చేయలేకపోతే కనీసం నూలువడికి వస్త్రోత్పత్తికైనా తోడ్పడాలి” అని డాక్టర్ ఘోష్ ఉద్బోధించారు. సముచితమైన జాతీయ కర్తవ్యాన్ని విడనాడి దేశసేవకు కృషిచేయాలని అన్నారు.

పశ్చిమ బెంగాల్ రాష్ట్రకాంగ్రెసు కార్యాలయంలో కార్యనిర్వాహకుడు శ్రీ అరుణచంద్ర గుహ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. తర్వాత అచ్చట ఒక గంటసేపు నూలువడికారు.

లక్నోలో

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భాన దేవాలయాలలోను, మసీదులలోను చేయబడిన ప్రార్థనలలో వేలకొలది ప్రజలు పాల్గొన్నారు. యు. పి. గవర్నర్ సర్ హెచ్. పి. మోడీ, విక్టోరియా పార్కులో పెరేడ్‌లో పాల్గొని సైనికవందనం స్వీకరించారు. తర్వాత గోమతి నదీతీరంలోని శ్రీమతి సరోజినీదేవి సమాధిపై పూలమాలలు సమర్పించారు.

పాట్నాలో

వాతావరణం ప్రతికూలంగావున్నా అధికారులు అనధికారులు నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలలో వేలకొలది ప్రజలు పాల్గొన్నారు. 25,000 మంది ప్రజానీకం సమక్షంలో బీహార్ ప్రధాని శ్రీ కృష్ణసిన్హా భారత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ప్రభుత్వ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీహార్ ఆర్థిక మంత్రి శ్రీ అనుగ్రహ నారాయణ సిన్హా పతాకాన్ని ఎగురవేశారు. “సదకత్” ఆశ్రమంలో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ ప్రజాపతి మిశ్రా పతాకోత్సవం జరిపారు.

కాన్పూరులో

యు. పి. ప్రధాని అవశ్యకత వుండటంచేత నిర్ణయించబడిన ప్రకారం కాన్పూరు రాలేదు. స్వాతంత్ర్యోత్సవానికి చిహ్నంగా ఫిరంగులు కాల్చారు. విద్యార్థులు టార్చిలైటులతో ఊరేగింపు జరిపారు. పతాకోత్సవాలు, బహిరంగసభలు, ఆలయాలు, మసీదులలో ప్రార్థనలు మున్నగు కార్యక్రమంతో కాన్పూర్ నగరంలో ప్రజలు మహోత్సాహాన్ని ప్రదర్శించారు.

కాశిలో

14 వ తేదీ రాత్రి 12 గంటలుకాగానే కాశీ నగరంలో భారత స్వాతంత్ర్య చిహ్నంగా 9 సార్లు ఫిరంగులు కాల్చారు. వర్షంపడినప్పటికీ విద్యార్థులు టార్చిలైట్లతో ఊరేగింపు జరిపారు.

భోపాల్‌లో

భోపాల్ సంస్థానంపై కేంద్ర ప్రభుత్వం అధికారం స్వీకరించిన తరువాత ఈ యేడు ప్రథమపర్యాయంగా ప్రజలు మహోత్సాహంతో స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంలో జరిగిన పెరేడ్‌లో చీఫ్ కమిషనర్ శ్రీ యన్. బి. బెనర్జీ పతాకోత్సవం చేశారు. కొత్తగా ఏర్పడిన తాత్కాలిక కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు మిస్టర్ తర్జుమ మరొక సమావేశంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సంస్థానంలో వివిధ కాంగ్రెసు సభ్యులను చేర్చడం ప్రారంభించారు.

పాటియాలాలో

స్వాతంత్ర్యోత్సవాలలో ప్రజలు పాల్గొనడానికి వీలుగా పాటియాలాలో పరేడు, ఊరేగింపులపై గల నిషేధాజ్ఞలు తొలగింపబడినాయి. పెరేడ్‌లో పాటియాలా, తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్ రాజప్రముఖ్ అయిన పాటియాలా మహారాజా సైనికవందనం స్వీకరించారు. స్వాతంత్ర్య పోరాటంలో స్వర్గాన్ని అలంకరించిన యోధుల సంస్మరణార్థం ఒక నిముసం అంతా మౌన ముద్ర వహించారు.

ప్రపంచ రాజధాని నగరాలలో అత్యంత వైభవోపేతంగా భారత స్వాతంత్ర్య దినోత్సవం

భారత స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవం జాతి, మత, వర్గవిభేదాలు లేకుండా నేల నాలుగుచెరగుల మహావైభవోపేతంగా జరిగింది. ప్రపంచ దేశాల ముఖ్యనగరాలన్నింటిలోను భారత రాయబారుల ఆధ్వర్యాన జరిగిన ఈ స్వాతంత్ర్యోత్సవ సభలలో దేశదేశాల నాయకులుపాల్గొని స్వతంత్ర భారత అభ్యుదయంపట్ల తమ ఆమోదాన్ని, స్వాతంత్ర్యం సిద్ధించిన స్వల్పకాలంలో భారత ప్రభుత్వం, భారతీయ నాయకులు సాధించిన ఘన విజయాలపట్ల తమ హర్షాన్ని వేనోళ్ళ ప్రకటించారు. సింగపూర్, మాస్కో, రంగూన్, కొలంబో, లండన్, పారిస్, బెర్లిన్, సైగాన్ నగరాలలో ఈ ఉత్సవం జరిగింది. (వివరాలు రేపటి సంచికలో.)

చెన్నపురిలో స్వాతంత్ర్య దినోత్సవాలు

అధికాహారోత్పత్తి కృషిలో ప్రజాసహకారానికై మంత్రుల విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 16—

అధికాహారోత్పత్తికి అధిక కృషి జరపడానికి ఆహార సమస్యా పరిష్కారంలో ప్రభుత్వానికి చేయూతనివ్వడానికి ప్రతిన గైకొనవలసిందిగా మద్రాసు ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా నిన్నరాత్రి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గవర్నమెంట్ హౌస్ (మౌంట్ రోడ్డు) ఆవరణలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

ప్రధాని అధ్యక్షతను వహిస్తూ మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలు త్యాగశీలురై ప్రవర్తించవలసిన సమయమిదని మంత్రి ఉద్బోధించారు.

మద్రాసు జిల్లా కాంగ్రెస్ సంఘం, మద్రాసు మహాజనసభ ఆధ్వర్యాన ఈ సభ జరిగింది. ఇంతకు పూర్వం పీపుల్స్‌పార్కునుంచి గవర్నమెంట్‌హౌస్ మైదానంవరకు వలంటీర్లు ఊరేగింపు జరిపారు. గాంధీజీ చిత్రపటాన్ని ఏనుగు అంబారీపై ఊరేగించారు.

మద్రాసు జిల్లా కాంగ్రెస్ సంఘం కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రధానికి స్వాగత మిచ్చారు. శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా సభకు అధ్యక్షత వహించారు.

ఎన్నడు లేనంత పేద ప్రజలపైనే ఎక్కువగా పడినప్పటికి విధిగా ప్రస్తావించి కేవలం పత్రికలు ద్వారా ఆహారం అన్ని సమస్యల పరిష్కారానికి తోడ్పడుతున్న తీరును ప్రశంసిస్తూ మద్యనిషేధం అమలులో ప్రజలు అమితమైన ప్రమోదాన్ని పొందినట్లు పేర్కొన్నారు. పేద ప్రజానీకం ఆర్థిక స్థితిగతులను అభివృద్ధిపరచడమే ప్రభుత్వంవారి ఏకైకలక్ష్యమని ఉద్ఘాటించారు.

ఆహార సమస్యా పరిష్కారానికి ప్రజలు శాయశక్తులా పాటుపడాలని మద్రాస్ మేయర్ శ్రీ ఎస్. రామస్వామినాయుడుగారు ఉద్బోధించారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వై. ఎమ్. సి. ఎ (ఎస్ప్లనేడ్) భవనంలో జరిగిన సభలో మద్యనిషేధ శాఖా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ ఆహార కొరతను తీర్చడానికి ప్రభుత్వంతో ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మద్యనిషేధ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోబోదని వక్కాణించారు.

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి అమ్మన్నరాజా సభకు అధ్యక్షత వహించారు.

ఐలెండ్ గ్రౌండ్సులో సైనిక విన్యాసం

మద్రాసు, ఆగస్టు 16—

చెన్నపురిలోని ఐలెండ్ గ్రౌండ్సులో నిన్న ఉదయం అధికార పూర్వకంగా స్వాతంత్ర్యదినోత్సవం జరుపబడింది.

సైనిక విన్యాసంతో ఉత్సవం ప్రారంభమైంది. మైదానం మధ్యభాగమంతా చిత్రవిచిత్రంగా అలంకరించబడింది. అతిథులు దాపున కూర్చొనడానికి ప్రత్యేకంగా సదుపాయాలు చెయ్యబడినవి. పతాక స్తంభం సమీపాన మద్రాసు ప్రధాని, సైనిక, పోలీసు ఉన్నతాధికారులు శ్రద్ధాభక్తులతో నిలబడివుండగా గవర్నర్ శ్రీ కృష్ణకుమార సింహజీ (భావనగర్ మహారాజా) సైనిక వందనం స్వీకరించారు.

తిరువాన్కూర్ కాల్బలం, రాయల్ భారత నౌకాదళం, సిటీపోలీసులకు చెందిన బ్యాండ్‌జట్లు విన్యాసంలో పాల్గొన్నవి.

భావనగర్ మహారాజా జాతీయ పతాకను ప్రతిష్ఠించిన సమయంలో పోలీసు సైనికదళాలవారు లేచి నిలబడి జాతీయ పతాకపట్ల తమ గౌరవ ప్రపత్తులను వెల్లడించారు. సైనిక దళాలవారు పతాక వందనం సమర్పించారు.

ఈ వుత్సవమంతా నిరాడంబరంగా 30 నిమిషాలలో ముగించబడింది.

డిసెంబర్‌నాటికి ఆంధ్రరాష్ట్రం అవతరణ

మద్రాసుజిల్లా ఆంధ్రకాంగ్రెస్ సభలో శ్రీ సాంబమూర్తిగారి సూచన

మద్రాసు, ఆగస్టు 16—

మద్రాసు జిల్లా ఆంధ్ర కాంగ్రెస్ సంఘం పార్కటౌన్ [చెన్నపురి] లోని మెమోరియల్ హాల్‌లో స్వాతంత్ర్యోత్సవాల సందర్భంగా నిన్న సాయంకాలం బహిరంగసభ ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వాలను భారత ప్రజానీకం బలపరచాలని, పరిపాలనా నిర్వహణలో లోపాలు వున్నట్లయితే ప్రజలే జోక్యం కలిగించుకొని వాటిని సరిదిద్దాలని ఉద్బోధిస్తూ, ప్రముఖులు ప్రసంగించారు.

సభాధ్యక్షుడు శ్రీ సామి వెంకటాచలంచెట్టి ప్రసంగిస్తూ శరణార్థుల సమస్యపరిష్కారంలోనేమి, సంస్థానాల విలీనీకరణలోనేమి ఇండియా ప్రభుత్వం సాధించిన ఘనవిజయాలను శ్లాఘించారు. ప్రజలు తమ విధులను బాధ్యతలను గుర్తించేటట్లుగా వారికి విద్యగరపడానికి కాంగ్రెస్ సంఘాలు పూనుకోవాలని ఉద్బోధించారు.

చెన్నపురి రాజధానిగా ఆంధ్రరాష్ట్రం డిసెంబర్ నాటికి తప్పక అవతరించగలదనే ఆశాభావాన్ని శ్రీ బులుసు సాంబమూర్తిగారు వెల్లడించారు. ఒకవేళ అప్పటికి ప్రత్యేకరాష్ట్రం ఏర్పడకపోయినా నూతన రాజ్యాంగంలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తగిన నిబంధనలు పొందుపరచబడగలవని అన్నారు.

శ్రీ ఎమ్. కె. వి. రెడ్డి, టి. రామచారి, కె. కోటిరెడ్డి, పి. వి. రామారావుగుప్తా, వి. నాగభూషణం, ఎమ్. ఆనందం, వి. ఎస్. గుప్తా, బి. ఎస్. శర్మ, లెఫ్టినెంట్ కర్నల్ టి. ఎస్. శాస్త్రి, డాక్టర్ ఎ వస్తూరిగారలుకూడా సభలో ఉపన్యసించారు.

ఉదయం ఆంధ్రమహాసభ ఆవరణలో మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు జాతీయపతాక ప్రతిష్ఠాపనోత్సవం జరిపారు. డాక్టర్ కె. వి. స్వామిగారు అధ్యక్షత వహించారు.

స్వాతంత్ర్య సంస్థాపన విమ్మట వివిధ సమస్యా పరిష్కారానికి ఇండియా ప్రభుత్వం జరిపిన మహత్తర కృషిని మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు తమ ప్రసంగక్రమంలో వివరించారు. ప్రజల సంపూర్ణ సహాయ సహకారాలు లభించినట్లయితే ఆహారసమస్యనుకూడా కేంద్రప్రభుత్వం పరిష్కరించగలదని వక్కాణించారు.

నూతనజీవితము నాకెట్లు లభించినది

డాక్టరు హోల్డర్ గారిట్లు తెలుపుచున్నారు:

నరముల బలహీనతవలన శారీరకపటుత్వము తగ్గి బాధపడుచు పన్నెండు సంవత్సరములవరకు నేను అనేక ఔషధములు సేవించితిని కాని ఏ మందులవలనగూడ నాకు లాభము కలుగలేదు. యౌవనశక్తి సంపూర్ణముగ పోయి నిరాశ చెందితిని. తుట్టతుదకు ఒక మిత్రుని సలహా ప్రకారము సుప్రసిద్ధ నిపుణులగు డాక్టరు చోహన్ గవర్నమెంటు రిజిష్టర్డుగారి ప్రత్యేక చికిత్సను పొంద నిశ్చయించుకొంటిని. నాంపల్లి స్టేషన్ (హైద్రాబాదు) ఎయిరవేయాఫీసుకు ఎదురుగానున్న ఖలీల్ మెడికల్ హాలులోనికివెళ్లి డాక్టరుగారితో కలిసి నా అశక్తతను, నరముల బలహీనతనుగూర్చిచెప్పి నేను న్యాయముగ డాక్టరు వద్దనే తెలిపితిని. డాక్టరుగారు నా శరీరమును బాగుగా పరీక్షించి వెంటనే చికిత్స ప్రారంభించిరి. ఆశ్చర్యము! రెండువారములలోనే వారిమందు అద్భుతముగా పనిచేసినది. నా ఆరోగ్యములో గొప్పమార్పుకలిగినది. వారిమందులు నా శరీరమును దృఢపరచి నూతన తేజమును కలిగించి యుత్సాహపూరితమగు నూతనజీవితమును ప్రసాదించినది. డాక్టరు చోహన్‌గారికి నేను సర్వదా కృతజ్ఞుడను.

ఇట్లు
డాక్టర్ శేషువెంకటేష్ హోల్డర్
ఎం. బి. బి. యస్. హెచ్.
కాండూరుస్టేషన్
మార్వాడి లేన్
ఎస్. యస్. ఆర్.

వారు అతనిని “బలహీనుడు” అని అనేవారు



బలహీనమైనటువంటియు, చురుకుదనములేనటువంటియునైన పిల్లలు రెజేసన్ పిల్లలయొక్క టానిక్‌ను నియమముతో కొద్దికాలము వాడిన తర్వాత బలమును, సంపూర్ణ ఆరోగ్యమును తెచ్చుకొందురు. ఎముకలు, మాంసము మరియు రక్తమును ఏర్పఱచు పదార్థములు గలిగి అది బలమైనటువంటియు, సరియైనటువంటియునైన అంగములను నిర్మించును. వ్యాధి తర్వాతను, మరియు అతి త్వరితముగా పెరిగేటటువంటియు లేక స్వాభావికముగా సన్నముగాను, బలహీనముగాను నున్నటువంటియునైన మొగపిల్లలకు లేక ఆడపిల్లలకు కూడ అది ప్రకాశమానమైన ఆరోగ్యమును తెచ్చును. దాని రుచి ఇంపుగానుండుటచే పిల్లలు దానిని ఇష్టముతో తీసుకొందురు.

రెజేసన్
పిల్లలయొక్క టానిక్
శరీరమును ఆరోగ్యముగాను, బలముగాను నిర్మించును

దానిమీద పేరు అతికించబడినది — బూట్సువారిచే తయారు చేయబడినది

RCY 4 144 TL

30 ఏండ్లుగా శ్రేష్ఠమైన కంటియద్దములను విక్రయించుచుండిన కంపెనీ.
ఇండియా గవర్నరు-జనరలుగారగు గౌ॥ శ్రీ సి. రాజగోపాలచారిగారి మన్నన బడసినది.



సకాలములో సరియగు నొసంగుట, చక్కని నిర్మాణము, ఖాతాదారుల గౌరవము సంప్రాప్తి మా ముఖ్యాశయములు.
మా కంటియద్దముల నాణ్యము, మా సేవ ప్రశస్తములు.
రాధా బ్రదర్సు, 174, బ్రాడ్వే, మద్రాసు-1.



విల్స్ సిజర్సు
ఎంతో హాయిగొలిపే సిగరెట్లు
10 సిగరెట్ల ప్యాకెట్ 1-కి 5½ అణాలు
స్థానిక పన్నులనవరణలకు పాత్రమగును.
W D & H O WILLS, BRISTOL & LONDON

కాశ్మీర్ సమస్యా పరిష్కారం

ఇండియా-పాకిస్థాన్‌ల సద్భావానికి దోహదం కాగలదని గుర్మానీ ప్రకటన

కరాచీ, ఆగస్టు 14—

కాశ్మీర్ సమస్యా పరిష్కారం ఇండియా పాకిస్థాన్‌ల మధ్య పరస్పర సద్భావాన్ని కలిగించడానికి సహకరించగలదని పాకిస్థాన్ (కాశ్మీర్ వ్యవహారాల) మంత్రి నవాబ్ ముస్తాక్ అహమద్ గుర్మానీ నేడొక ప్రకటన చేశారు. కాశ్మీర్ సమస్యా పరిష్కారం ఉభయదేశాల సద్భావానికి దోహదమవు, అలాటి సద్భావసంబంధంవల్లనే ఇండియా పాకిస్థాన్‌ల దాని కాంతివంతరకు ఆధారపడివున్నవని ఆయన అన్నారు.

వచ్చే సోమవారం కాశ్మీర్ విషయమై ఢిల్లీలో జరిగే ఇండో-పాకిస్థాన్ ప్రధానుల సమావేశంలో కాశ్మీర్ యుద్ధ విరమణ ఒడంబడికను గురించి మాత్రమే చర్చించబడుతుందని అభిప్రాయపడిందే పతింలో ప్లెబిసైట్ నిర్వాహకుడు అడ్మిరల్ చెస్టర్ నిమిట్జ్ అమెరికానుంచి వస్తాడని గుర్మానీ అన్నారు.

ప్లెబిసైట్ సంబంధంలో ఇండియా సేనలు కాశ్మీరులో వుంటాయని తాను అనుకోవడం, మహారాజా ప్రభుత్వ ప్రధాని షేక్ అబ్దుల్లా దినకి ప్రజాసహకారం వుంటున్నారు గనుక ఇందుంనుంచి ఎలాటి సహాయం పొందవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

ఇటీవల కరాచీలో అంగీకరించిన యుద్ధవిరమణ రేఖకే తను ప్రాముఖ్యమిస్తున్నానని దాని ప్లెబిసైట్‌కు ఇదే ప్రాతిపదిక కాగలదని. ఈ యుద్ధ విరమణరేఖనే మార్పునకు ప్రయత్నించడం కాశ్మీర్ సమస్యను మరల మొదటికి తేవడం అవుతుందని అన్నారు.

కాశ్మీర్ ప్లెబిసైట్‌లో విలంబన

ఉత్తరవజీర్‌స్థాన్‌వాసులు సహించజాలరట

పెషావర్, ఆగస్టు 13—

ఉత్తర వజీర్‌స్థాన్‌లోని దావా జాతి నాయకుడని చెప్పబడుతున్న మాలిక్ నూర్ మహమ్మద్ ఖాన్ దార్ పఖేల్ గత రాత్రి పెషావర్‌లోని పాకిస్థాన్ రేడియోలో ఉపన్యసిస్తూ కాశ్మీర్ సమస్య తక్షణం పరిష్కరించకపోతే పరిస్థితి తీవ్ర విషమించవచ్చునని హెచ్చరిస్తూ వెల్లడించారు.

కాశ్మీర్ సంస్థానంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ప్లెబిసైట్‌ను జరపడంలో ఇండియా ఎందుకు విలంబన చేస్తున్నదో ఉత్తర వజీర్‌స్థాన్ ప్రజలకు అర్థం కావడంలేదని, అందువేతవారు చాలా ఉద్రేకపూరితులై వున్నారని కూడా అన్నారు.

తక్షణమే ప్లెబిసైట్ జరుగక, తిరిగి కాశ్మీర్‌లో యుద్ధ ప్రారంభానికి కృషి జరిగితే, సరిహద్దు పర్వతజాతులవారు తిరిగి ధర్మయుద్ధాన్ని ప్రారంభించగలరని, ఈ విషయాన్ని మిత్రరాజ్యసమితికి విదితంచేయవలసిందిగా తాను పాకిస్థాన్ ప్రధానిని కోరుతున్నానని కూడా అన్నారు.

కేంద్ర ప్రభుత్వంలో వ్యయకర్తనం

కనీసం నూటికి 10 వంతులైనా తగ్గించడం అనివార్యమట

('ఆంధ్రపత్రిక' ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

కేంద్రప్రభుత్వం వ్యయంలో రక్షణ శాఖ వ్యయంతోపాటు దాదాపు నూటికి 10 వంతులు తగ్గించడం అనివార్యమని విషయమై రాజ్యాంగ పరిష్కర్తలు సమాలోచిస్తున్నవని తెలుస్తున్నది.

కేంద్రప్రభుత్వం పొదుపుగా ప్రవర్తించాలని [illegible] నూటికి 33 వాళ్ళ [illegible] తగ్గించాలని [illegible] నూటికి 25 వంతులైనా తగ్గించాలని [illegible] కొత్త పన్నులు ఏర్పాటు చేసు [illegible] నూటికి 10 [illegible]

[illegible]

ఇండియా ప్రభుత్వం [illegible] తగ్గించాలని [illegible] ఏర్పాటు [illegible]

ఇండియా ప్రభుత్వోద్యోగిపై లంచం పుచ్చుకొన్నట్టు ఆరోపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 13—

ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖ తాలూకు ఎగుమతి దిగుమతుల కంట్రోలర్ ఆఫీసులోని అసిస్టెంటు ఆఫీసర్ లాక్‌సింగ్‌నాగి లంచం పుచ్చుకొన్నాడన్న అభియోగంపై ముద్దాయిని సెషన్స్ విచారణకొరకు ఎంక్వయిరీ జిల్లా మేజిస్ట్రేటు తీర్పు చెప్పారు.

ముద్దాయి నిర్దోషి నని వాదించారు. ఎగుమతి లైసెన్సును ఇప్పించినందుకు కె. యాస్. చౌహాన్ అనువారివద్ద ముద్దాయి 300 రూపాయలు లంచం పుచ్చుకున్నాడని ప్రాసిక్యూషన్

హైదరాబాద్‌లో జాగీర్ల రద్దు

వాటి పరిపాలన నిజాం ప్రభుత్వ స్వాధీనం

హైదరాబాద్, ఆగస్టు 15—

సంస్థానంలోని అన్ని జాగీర్ల పరిపాలనను హైదరాబాద్ ప్రభుత్వం వెంటనే స్వాధీనపరచుకోగలదు. ఈ జాగీర్ల మొత్తం విస్తీర్ణం 25,600 చదరపు మైళ్ళు.

ఇది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వెయ్యబడిన "హైదరాబాద్ జాగీర్లరద్దు ఉత్తరువు" ఫలితం. జాగీర్ దారులకు, హక్కుదార్లకు తాత్కాలికంగా కొంత అలవెన్సు యివ్వబడుతుంది. పిదప పరిహారం యిచ్చే విషయం గురించి త్వరలో నిర్ణయించబడగలదు

ఈ ఉత్తరువు ప్రకారం జాగీర్‌దార్లు, హక్కుదార్ల సొంత ఆస్తిపాస్తులు స్వాధీనం చేసుకోబడవు.

జాగీర్లలో ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్నవారు అర్హులైనట్లయితే ప్రభుత్వంలో ఉద్యోగాలు యివ్వబడగలవు. మిగిలినవారికి పెన్షనులిచ్చి అం పెన్సులు యివ్వబడగలవు.

స్వామీజీ హర్షం

హైదరాబాద్ (దక్కన్) ఆగస్టు 14—

జాగీర్ల పరిపాలనను స్వాధీనం చేసుకుంటూ హైదరాబాద్ ప్రభుత్వం ఉత్తరువును జారీచేసినందుకు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థ హర్షం ప్రకటించారు.

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ చేయగా, జాగీర్లను ప్రభుత్వం వశపరచుకోవడం తనకు ఆనందదాయకమేనని ఆయన అన్నారు.

హైదరాబాద్ ప్రజాపాలనం ముఖ్యంగా, సంస్థాన ప్రజలంగా జీవించాలని ఆశించేవారందరు ఈ ఉత్తరువును హర్షించగలరనిభావిస్తా, ఆయన అన్నారు.

160 మంది ఖైదీల విడుదల

హైదరాబాద్ ఆగస్టు 14—

దీర్ఘకాలం శిక్ష విధించబడి, తగినంత కాలం శిక్షననుభవించిన 160 మంది ఖైదీలు ఆగస్టు 15వ తేదీన విడుదల చెయ్యబడగలరని తెలుస్తున్నది. స్వాతంత్ర్య దినోత్సవానికి, వారి విడుదలకు ఏమీ సంబంధంలేదని, ఇది కాకతాళీయ న్యాయంగా ఒకేరోజున జరుగుతున్నదని అధికారులన్నారు.

భువనగిరిలో ముగ్గురు కమ్యూనిస్టుల మరణం

హైదరాబాద్, ఆగస్టు 13—

భువనగిరి తాలూకా వెంకిర్యాల గ్రామంలో ఈనెల 7వ తేదీన కమ్యూనిస్టులకు సైనికులకు జరిగిన సంఘర్షణలో ముగ్గురు కమ్యూనిస్టులు చంపబడ్డారని తెలంగాణా కాంగ్రెస్ కమిటీకి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది

సైనికులు వారినుండి ఒక స్టెన్ తుపాకీని వశపరచుకున్నారు.

నేతాజీ పుడమిపై లేనేలేడా?

లేడనే మహేంద్ర ప్రతాప్ విశ్వాసం

కాశీ, ఆగస్టు 12—

40 సంవత్సరాలపాటు ప్రవాసంలోవుండి ఇటీవల మాతృదేశానికి చేరిన విప్లవ నాయకుడు రాజా మహేంద్రప్రతాప్ నేటికిక్కడజరిగిన సభలో మాట్లాడుతూ నేతాజీ సుభాష్‌చంద్రబోస్ పరలోకగతుడయినాడనే తాను విశ్వసిస్తున్నట్లు వివరించారు.

ఈ సందర్భంలో ఆయన అన్న దిది:—

"నేతాజీ మరణించినపుడు నేను జపాన్‌లో వున్నాను. నేతాజీతోపాటుగా ఆ విమానంలో ప్రయాణంచేస్తూ, ఆ ప్రమాదంలో మరణించిన కొందరు జపానీయులను నేను ఎరుగుదును. వారు మరణించినట్లుగా వారి కుటుంబాలకు వర్తమానం చేరింది. నేతాజీ బ్రతికేవుంటే ఆ సంగతి నిర్ధారణగా మన కందరికి తెలిసివుండేది

"నేతాజీకంటె మహానాయకుడు ఇంతకాలం అజ్ఞాతంగా వుండడం అసంభవం. అందుచేతనే నేతాజీ ఇక పుడమిపై లేడని నేను విశ్వసిస్తున్నాను"

ఆగాఖాన్ నగలు

దోచినట్టు అనుమానింపబడే వ్యక్తి విహంగంగానే ఉడాయిస్తున్నాడట

పారిస్, ఆగస్టు 14—

ఈ మధ్య కాన్సులో ఆగాఖానుకు చెందిన 15,00,00,000 ఫ్రాంకుల నగలు అపహరింపబడిన బందిపోట్ల నాయకుడని అనుమానింపబడుతున్న రోగర్ పెకాండ్ అనే వ్యక్తి తనివాడు ఎముంఠాలో గల అజమాని అనే చిన్న పట్టణంలో ఒక హోటలులో నివసించినట్టు ప్రెంచి వార్తా సంస్థ ఒకటి ప్రకటించింది. తన స్నేహితురాలితో కలిసి నివసిస్తూ హోటల్ రిజిష్టరులో తన అసలు పేరుతోనే సంతకం పెట్టాడని, అతను స్వయంగా లొంగిపోవడానికి ప్రయత్నించలేదని, ఆ వూరినుంచి ఎక్కడికి వెళ్ళాడో తెలియడంలేదని వార్తా సంస్థ పేర్కొన్నది.

ఆగాఖాన్ ఆస్తిపోయినందుకు సంబంధంలో పెకాండ్‌ని అనుమానిస్తున్నామని కాన్సు పోలీసులు నిన్ననే ప్రకటించారు.

కాన్పూర్, ఆగస్టు 12—

15,000 మిల్లు పనివాళ్లు, 1,100 మంది నూలుమిల్లు ఆగస్టు 1వ తేదీనాటికి సమ్మెలో వున్నారని, నిన్న రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలుపబడింది

శ్వేతజాతీయుల చేతనున్న 'ఇరాక్ టైమ్స్' అనే వారపత్రికను ఇరాక్ ప్రభుత్వం నిషేధించింది

"ఇండియా సహాయం ఉన్నంతవరకు ఇతరుల సహాయం ఆశించం"

నేపాల్ రాయబారి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 13—

భారతదేశం తనకు తోడ్పడుతున్నంతవరకు అమెరికానుంచిగాని, ఇతర విదేశాలనుంచిగాని సహాయంకోసం నేపాల్ అర్థించబోదని ఇండియాలోని నేపాల్ రాయబారి నాతో అన్నారు.

విదేశీయులు మా దేశంపై పెత్తనం చెలాయించడానికి అంగీకరించేటంతటి అవివేకులం తాము కాదని, భారతదేశం విదేశ పరిపాలనను తొలగించుకొనడానికి ఎదిరిపోరాడిన సంగతి నేపాల్‌కు తెలుసని ఆయన అన్నారు. ప్రాచ్యదేశాలలోనికొన్ని విదేశీ మూలాల సాయంతో రాజకీయ కల్లోలాన్ని ఎగదోసినందున ఈ సందర్భంలో ఆయన పేర్కొన్నారు.

నేపాల్‌పై విదేశీయుల ఎటుబడి వున్నదనే అనుమానంతో రష్యా మిత్రరాజ్య సమితిలో నేపాల్ సభ్యత్వాన్ని ప్రతిఘటించిందని, రష్యా అనుమానం నిరాధారమని నేపాల్ రాయబారి అన్నారు.

నేపాల్ కాంగ్రెస్ కోరినట్లు త్వరలో నేపాల్‌లో బాధ్యతాయుత ప్రభుత్వం నెలకొనగలదని అన్నారు.

ప్రీవీ కౌన్సిల్‌లో ఇండియా అప్పీళ్లు

నవభారత రాజ్యాంగం దృష్ట్యా పరిష్కరించడానికి ఆలోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 12—

ప్రీవీకౌన్సిల్‌లో విచారణకు వున్న 150 అభియోగాల సత్వర పరిష్కారం విషయమై ఇండియా ప్రభుత్వం చాలా శ్రద్ధవహిస్తున్నది.

1950 జనవరి 26వ తేదీనాటికి ఇండియా రిపబ్లిక్ కావడంతో ఇండియా సుప్రీం కోర్టుకూడా అవతరించగలదు. కాగా ఆరోజు తర్వాత ప్రీవీ కౌన్సిల్‌కు ఏ అప్పీళ్లూ దాఖలుచేయరు. కాని ఇప్పుడు విచారణలో వున్న అభియోగాల విషయమై కర్తవ్యం ఏమిటా అని మాత్రం తేలకుండా వుంది.

అహోరాత్రులు కష్టపడినా కూడా ప్రీవీకౌన్సిల్ వచ్చే జనవరిలోగా 30 అప్పీళ్ళకంటె ఎక్కువ పరిష్కరించజాలదట. తక్కినవి పెండింగ్ జాబితాలో వుండవలసిందే.

మరొక స్వతంత్ర్యదేశం చేయవలసిన విధానాధికారాలు రాజ్యాంగరీత్యా ప్రీవీ కౌన్సిల్‌కు కలవా, లేదా అనే మరొక సందేహం కూడా కలిగింది. ఈ చిక్కును తొలగించడానికి రెండు మార్గాలు సూచించబడ్డాయి. మొదటిది: ఇండియా సుప్రీం కోర్టు నిర్ణయం చేసేటప్పుడు ప్రీవీ కౌన్సిల్ కూడా తీర్పు చెప్పడానికి వీలుగా ఇండియా బ్రిటిష్ పార్లమెంటులు తగు శాసనాన్ని చేయడం. రెండవది ప్రీవీ కౌన్సిల్ తీర్పు లేమీ చెప్పకుండా, సిఫార్సుమాత్రమే చేసేటట్లు గనుక ఆ విధంగా వచ్చిన సిఫార్సు ప్రీవీ కౌన్సిల్ విచారణ జరిపే నిర్ణయం విషయంలో న్యాయమూర్తులకు సిఫార్సు చేస్తుంది న్యాయమూర్తులు ఆమేరకు ఉత్తరువులు జారీ చేస్తారు.

కాని, భారత రాజ్యాంగంలో కలిగిన మార్పు దృష్ట్యా [illegible] ప్రీవీ కౌన్సిల్ [illegible] అప్పీళ్ళను భారతదేశానికి బదిలీ చేయడంవల్లకూడా చాలా ఇబ్బంది కలుగుతుంది. ఇంతవరకు డబ్బు ఖర్చుపెట్టిన కక్షిదార్లు చాలా ఇబ్బంది పాలవుతారు ఇవికాక ఇండియా సుప్రీంకోర్టు కానున్న ఫెడరల్‌కోర్టు న్యాయంగా ప్రీవీకౌన్సిల్‌కు పంపిన అప్పీళ్లుకూడా వున్నాయి. వాటిని మరల [illegible]

ఈ సమస్యల న్యాయశాస్త్ర విషయమై [illegible] దీని పరిష్కార మార్గం గోచరించ గలదని భావింపబడుతున్నది. భారత రాజ్యాంగ నాటకంలో దీనికి సంబంధించిన క్లాజులో ప్రీవీకౌన్సిల్‌లో విచారింపబడిన అభియోగాలు ఇండియా సుప్రీంకోర్టుకు బదిలీ చేయవలసిందని [illegible] ప్రారంభించబోయే [illegible] 'విద్యార్థి [illegible]' [illegible] ఇండియా అధ్యక్షుడు కొత్తప్రభుత్వ [illegible] ఫెడరల్‌కోర్టు [illegible] ఇండియా పార్లమెంటు ఇటీవలనే [illegible] ప్రీవీ కౌన్సిల్‌కు [illegible] అప్పీళ్ళు [illegible]

విద్యార్థి సభల నిషేధం

అలహాబాద్, ఆగస్టు 11—

అలహాబాద్ యూనివర్సిటీ ఆవరణలో [illegible] విద్యార్థుల [illegible]

ఈ నిషేధాన్ని [illegible] యూనివర్సిటీ [illegible] సన్నాహాలు సాగిస్తున్నారు.

ఇండియా ప్రధానికి బ్రిటిష్ ప్రధాన మంత్రి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 14—

బ్రిటిష్ ప్రధాన మంత్రి అట్లీ, ఇండియా ప్రధాన మంత్రి నెహ్రూకు క్రింది సందేశం పంపించారు

"ఇండియా స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా భారత ప్రభుత్వానికి, భారత ప్రజలకు బ్రిటిష్ ప్రభుత్వం తరపున, ప్రజల తరపున శుభాభినందనలను తెల్పుతున్నాను. భారత ప్రజలకు దానిలో ఇతోధిక సౌభాగ్య సంక్షేమాలు కలుగగలవని మా ప్రజలు హృదయపూర్వకంగా వాంఛిస్తున్నారు"

ప్రెసిడెంట్ లి సందేశం

న్యూఢిల్లీ ఆగస్టు 14—

ఇండియా ద్వితీయ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా, ఇండియా యొక్క అభివృద్ధిని ఆకాంక్షిస్తూ, నేషనలిస్టు చైనా ప్రెసిడెంటు లీసుంగ్ జెన్, గవర్నర్ జనరల్ రాజాజీకి, ప్రధాని నెహ్రూకు సందేశాలు పంపించారు.

పాకిస్థాన్ సైనికబలాలు

నూటికి నూరు పాళ్లు హెచ్చింపు

ప్రధాని లియాకత్ ప్రకటన

కరాచీ, ఆగస్టు 15—

కాశ్మీర్ సమస్య పరిష్కారం అయినంతనే ఇండియా-పాకిస్థాన్‌ల మధ్య చక్కని సుహృద్భావం నెలకొనగలదని పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్, నేడు స్వాతంత్ర్యోత్సవ సమావేశంలో ఉపన్యసిస్తూ చెప్పారు.

ఇండియాతో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని పాకిస్థాన్ కోరుతున్నదని, కాగా వీటిరెంటి మధ్య ఇంకా పరిష్కరించబడవలసిన వివాదాలు న్యాయంగానూ సత్వరంగాను పరిష్కరింపబడాలని కూడా ఉద్ఘాటించారు.

రష్యామినహా మిగిలిన అగ్రరాజ్యాలు అన్నింటితోను కరాచీకి రాజకీయ సంబంధాలున్నవని, త్వరలోనే రష్యాతోకూడా పూర్తి రాజకీయ సంబంధాలను పాకిస్థాన్ ఏర్పరచుకోనున్నదని కూడా మిస్టర్ లియాకత్ ప్రకటించారు.

పాకిస్థాన్ - ఆఫ్ఘనిస్థాన్ సంబంధాలను "అన్నదమ్ముల" సంబంధాలతో పోలుస్తూ "ఒకవేళ పెద్దన్న తనచిన్నతమ్ముడ్ని చివాట్లుపెట్టినా అది భ్రాతృభావంతోనే" అని కూడా అన్నారు. ఆఫ్ఘనిస్థాన్ సంబంధాలు సెంపొందగలవని తాను ఆశిస్తున్నానని ప్రకటించారు. ముస్లిందేశాలు అన్నింటితోను పాకిస్థాన్ స్నేహసంబంధాలను ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నదని కూడా అన్నారు.

కామన్‌వెల్తులో పాకిస్థాన్‌కు సభ్యత్వం వున్నప్పటికీ మిత్రరాజ్యసమితిలో స్వతంత్రవిధానాలను అనుసరిస్తున్నదని, దానికి ఇటీవలి కాలపు సమస్యపై కరాచీవైఖరి ఉదాహరణమనికూడా పేర్కొన్నారు.

పాకిస్థాన్ వాయుసైనిక బలాలు, గత ఏడాదికంటె నూటికి నూరుపాళ్ళు హెచ్చింపబడినవని. ఏ అగ్రరాజ్య దురాక్రమణైనా పాకిస్థాన్ ఎదుర్కొన గలదనే ధీమా కలిగే వరకు సైనిక బలాలు విస్తృతం చేయగలవని కూడా ప్రకటించారు.

యుద్ధానంతరం అవిభాజ్య భారతదేశం [illegible] కోట్ల రూపాయల సైనిక వ్యయం చేసేదని, కాగా పాకిస్థాన్ నేడు సాలీనా 750 కోట్ల రూపాయలను వ్యయం చేస్తున్నదని ప్రకటించారు. 1950వ సంవత్సరానికి బ్రిటిష్ ఆఫీసర్లందరూ వెళ్ళిపోగలరని, నాటికి పాకిస్థాన్ సైన్యం జాతీయం చేయడం జరుగుతుందని కూడా వివరించారు.

- ఒంటి క్షేత్ర ఏర్పడినా పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా వున్నదని కూడా అన్నారు.

గౌరీశంకర్ శిఖర ఆరోహణ యత్నం

కలకత్తా యూనివర్శిటీకి చెందినవారి సన్నాహం

కలకత్తా, ఆగస్టు 13—

నేపాల్‌గుండా దక్షిణదిశనుంచి గౌరీశంకర శిఖరారోహణకు కలకత్తా విశ్వవిద్యాలయం సన్నాహాలు చేయనున్నట్లు తెలుస్తున్నదని విశ్వవిద్యాలయ భూగోళశాఖ ఆధ్వర్యాన జరిగిన ఒక సమావేశంలో భూగోళ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. పి. చటర్జీ అన్నారు. ఈ విషయమై కలకత్తా విశ్వవిద్యాలయం నేపాల్ ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని ఆయన అన్నారు.

హిమాలయ శిఖరారోహణలో అనుభవంకల ముగ్గురు స్విస్ ప్రతినిధులు [illegible] ప్రాంతంలో తమకు కలిగిన అనుభవాలను ఈ సమావేశంలో వివరించారు. వీరు 11వ తేదీన ఇక్కడికి వచ్చారు

బొంబాయిలో సాగుబడి జోగ్ విద్యుచ్ఛక్తి

సరఫరా చేయడానికి మైసూరు అంగీకారం

బొంబాయి, ఆగస్టు 13—

[illegible] జోగ్ విద్యుచ్ఛక్తిని [illegible] మైసూర్ ప్రభుత్వం అంగీకరించింది.

జోగ్ విద్యుచ్ఛక్తి [illegible]

10,000 కిలోవాట్లు విద్యుచ్ఛక్తి [illegible] 1,500 కిలోవాట్లు [illegible] ప్రభుత్వం అంగీకరించింది.

యూరోపియన్ పార్లమెంట్ కార్యక్రమం

విదేశమంత్రుల ఆమోదం

స్ట్రాస్‌బర్గ్, ఆగస్టు 13—

యూరోపు రాజ్యాల విదేశమంత్రులతో ఏర్పడిన యూరోపు పార్లమెంటు మంత్రివర్గం, ఇదివరలో ప్రతినిధుల సభ ఆమోదించిన అసెంబ్లి ఎజెండాను నేడిక్కడ ఆమోదించారు.

ఈ పార్లమెంటులో చేరవలసిందని గతవారం విదేశాంగ మంత్రులు పంపిన ఆహ్వానాన్ని తాను ఆమోదించానని ఐర్లాండ్ ప్రభుత్వం తంతి వార్త ద్వారా తెలియపరచినట్లు ఈ సమావేశానంతరం ప్రకటించబడింది

విదేశాంగ మంత్రులు సూచించగల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక రంగాలకు సంబంధించిన అంశాలు, యూరోపియన్ పాస్‌పోర్టు, యూరోపియన్ పేటెంట్ ఆఫీస్, వైజ్ఞానిక, సాంకేతిక పరిశోధన ఫలితాల సేకరణ వగైరా అంశాలకు సంబంధించిన ఇతర సమస్యలు వీటన్నింటిపై చర్చలు జరుగగలవని ఈ ఎజెండాలో సూచించబడింది. ఈ విషయాలపై అసెంబ్లీ తన చర్చలను ప్రారంభించబోయే ముందు ఈ ఎజెండాను విదేశాంగ మంత్రులు ఆమోదించవలసివున్నది.

నిస్సటి విశేషాలు

యూరోపియన్ అసెంబ్లి తన ఎజెండాను మూడు రోజులలో ఆమోదించాలని, సభ్యులలో మూడింట రెండువంతులమంది కొత్త ప్రతిపాదనలు చేసినట్లు వాటిని మంత్రుల సంఘానికి పంపితే వారు తిరిగి ఆయా రోజులలోగా ఆమోదించాలని స్పెయిన్ చేసిన సవ్యవర్తి సూచనను యూరోపియన్ అసెంబ్లీ నేడు ఆమోదించింది.

బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ లేటన్ ఎజెండాపై చర్చను ప్రారంభిస్తూ యూరోపు రాజ్యాల ఆర్థిక సహకార సంస్థను చర్చించడానికి ఒక అవకాశం వుండాలని సూచించారు ఆ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు.

"పన్నెండుమాసాల క్రితం. మార్షల్ ప్రణాళిక వల్ల ప్రపంచానికి కొత్త ఆశలు కలిగాయి కాని నేడు యూరోపు రాజ్యాల ఆర్థిక సహకారసంస్థ అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది

బెల్జియం, నెదర్లాండ్స్ లక్సెంబర్గ్ దేశాలలో జరిగిన సంగతులు, ఫ్రాన్సు ఇటలీ, కస్టమ్స్ యూనియన్ ఏర్పాట్లలో దీని కార్యక్రమం క్రమంగా కొనసాగకుండా ఆటంకాలు కలుగుతున్నవి.

పశ్చిమ యూరోపులోని ప్రాక్టీసులు, ట్రేడ్ యూనియన్లు, యుద్ధానంతర సంవత్సరాలలో తగు సంబంధ బాంధవ్యాలు ఏర్పరచుకోగల సిబ్బంది లేకపోవడంచేతనే యూరోపు రాజ్యాల ఆర్థిక సహకారసంఘం, తనపై ప్రజలు పెట్టుకున్న ఆశలను తీర్చలేకపోతున్నది"

పశ్చిమ కార్యక్రమాలు నిశితంగా అమలులోకి రాబోయే ముందు రాజకీయ వాయిదాలు జరుగవలసి వున్నందున రాజకీయాంశాలనుకూడా ఈ ఎజెండాలో చేర్చడం మంచిది"

స్ట్రాస్‌బర్గ్ మైదానంలో జరిగిన గొప్ప బహిరంగసభలో ఉపన్యసిస్తూ మానవులు ఎదుర్కొంటున్న కష్టానష్టాలన్నింటినీ గడిచి గట్టెక్కగల శక్తి సామర్థ్యాలు మనకు కలవని పర్యవసానమైన ఏకముఖ విధానాలకు తాను వ్యతిరేకమని మిస్టర్ చర్చిల్ ప్రకటించారు.

ఇరవైవేలమంది ప్రజలు హాజరైన ఈ సమావేశంలో మిస్టర్ చర్చిల్ ఫ్రెంచి భాషలో ప్రసంగించారు.

అమెరికాలో చైనావారి ఆస్తులు

50 కోట్ల డాలర్లు

వాషింగ్టన్, ఆగస్టు 13—

అమెరికాలో చైనావారికి 50 కోట్ల డాలర్ల ఆస్తులు కలవని వీటన్నింటిని విదేశాంగ శాఖతో పాటు మూడు ఇతర ప్రభుత్వ సంస్థలు రక్షిస్తున్నవి.

చైనా కమ్యూనిస్టులుకాని చైనా జాతీయప్రభుత్వంకాని అనుమతులను స్వాధీనం చేసుకొని వినియోగించకుండా రక్షించడానికి ప్రభుత్వం కొన్ని ప్రణాళికలను తయారు చేస్తున్నదని అభిజ్ఞులైన ప్రభుత్వోద్యోగులవలన తెలుస్తున్నది.

ఈ సొమ్ము అంతా బ్యాంకులలోను ఇతరత్రాను పెట్టుబడి పెట్టబడిందని కూడా తెలుస్తున్నది.

మాస్కోలో లంక కమ్యూనిస్టు నాయకుడు

పీపింగ్ సభపట్ల ఆశాభావం

మాస్కో, ఆగస్టు 12—

లంక ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ యస్. విక్రమసింగ్ (కమ్యూనిస్టు) నేడు "ట్రడ్" పత్రికావిలేకరి ఇంటర్వ్యూ చేయగా, నవంబర్‌నెలలో పీపింగ్‌లో జరుగనున్న ప్రపంచ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ తాలూకు ఆసియా, ఆస్ట్రేలియా కార్మిక మహాసభ దిగ్విజయం కాగలదని బ్రిటిష్ కాలనీలలో గల కార్మికులంతా దానిపై ఆశపెట్టుకొనివున్నారని అన్నారు

మిలాన్‌లో జరిగిన ప్రపంచ కార్మిక ఫెడరేషన్ మహాసభలో పాల్గొని డాక్టర్ విక్రమసింగ్ ఇక్కడికి చేరారు.

ఆంగ్లో-అమెరికన్ ఆధిపత్యానికి విరసనగా జాతీయ స్వాతంత్ర్యోద్యమం బలాబలాలుగా విశేషంగా వ్యాపిస్తున్నదనికూడా ఆయనఅన్నారు.

ఇరాక్ రాయబారి

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

ఇరాక్ కొత్త రాయబారి [illegible] ఇండియా గవర్నర్ జనరల్ [illegible] విధ్యుక్త పత్రాలను సమర్పించారు.

గాంధీ స్మారకనిధి [illegible] 1,10,000 [illegible] న్యూఢిల్లీ వార్త.

ఎల్లప్పుడును మూతబడని కన్ను.

రాబోవు కాలమునందు ఏ రకముగా పరిస్థితులు వచ్చునో అను విమర్శను ఈ కంటి ద్వారా చూచుటకు మనము ప్రయత్నించుచున్నాము. భావి భారత భాగ్యోదయమునకై క్రొత్త అభివృద్ధి ప్రణాళికలను, మార్గమందు ముందంజ వేయుటకు చూపు ఆశా పూరిత ప్రయత్నములను, గురించి మనము ప్రతి దినమూ చదువుచున్నాము. జాతీయ పరిశ్రమల అభివృద్ధిని గుర్తించి విమర్శించగలకన్ను రంగు వస్తువుల

వాడుకచే అన్ని విధముల పనులకు శీఘ్రముగా కలయిక నొనగును. అన్ని వసులకు, అన్ని జాతులకు చాల కాలమునుండి మేము రంగులను తయారు చేయుచున్నాము. ఒక శతాబ్దపు అనుభవము నాలోచించి అది మా స్వతంత్రము అని చెప్పగలము, జాతి యొక్క అభివృద్ధికి, ఉన్నతికి వన్ను ఉపాయములను సఫలము చేయుట యందు మా ప్రధాన పాత్రను నిర్వహించుటకై మేమెదురు చూచుచున్నాము.

బ్రిటిష్ పెయింట్స్ (ఇండియా) లిమిటెడ్.

అన్ని విధాలా ప్రకాశించును.

కామన్ వెల్తు

అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్ - పూనా సిటీ

జీవము, అగ్నిప్రమాదము, కాశ్వత సంబంధములపై

కృష్ణా - కర్నూలు

జిల్లాలలో పనిచేయుటకు సమర్థులగు అర్హులైన ఏజంట్లు

కావలెను

మారీసుపేట, తెనాలి. — బ్రాంచి మేనేజరు, ఆంధ్ర బ్రాంచి.

హెర్క్యులిస్

ఈ దినములలో తయారగు మిక్కిలి సుందరమైన సైకిలు



శారీరశాస్త్రము



ఇది ఆంధ్ర హోమియో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ రి. చార్ నారాయణ రావుగారిచే వ్రాయబడినది. ఆంధ్ర హోమియో వైద్య విద్యార్థుల పాఠ్యగ్రంథము. తెలుగు తెలిసిన ప్రతి వైద్యుడును చదువవలసిన ముఖ్య గ్రంథము. శారీరశాస్త్రము తెలుసుకొని వైద్యము చేయండి. వెల రు. 3-0-0 [illegible] అనేక చిత్రపటములతో [illegible]

దేశవాడలో పై గ్రంథమును పొందను.

హోమియోపతి మెడికల్ హాల్

కింరాడి కోటవారి పొను

బొబ్బిలి 50 - - విశాఖపట్నం జిల్లా

షెడ్యూల్డు తరగతులు

అయ్యా!

షెడ్యూల్డు క్లాసులను విద్యయందే విషయంలో అధికారం పొందిన రాష్ట్రప్రభుత్వం మాంగళ్ళ కులస్థులనుకూడ షెడ్యూల్డు తరగతులలో చేర్చి వారికి ఉన్నతస్థితికి తీసుకొని రాగలరని ఆశించుచున్నాను.

ఇట్లు,
సామర్లకోట } పేపూరి సత్యమూర్తి

రాజకీయ బాధితులకు భూముల మంజూరు

గుంటూరుజిల్లా కాంగ్రెసు వర్కర్ల అభ్యర్థన

తెనాలి, ఆగస్టు 12— గుంటూరు జిల్లాకాంగ్రెసు వర్కర్ల సమావేశం 11 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ కొల్లపల్లి కోటయ్య చౌదరిగారి అధ్యక్షతను తెనాలి రామాటాకీసు హాలులో జరిగింది.

ఇపుడు ప్రముఖులు రాజకీయ బాధితులు భూములు పొందటంలోగల ఇబ్బందులనుగూర్చి, కాంగ్రెసు సంఘంవారి దక్షతనుగూర్చి మాట్లాడిన పిదప కొన్ని తీర్మానాలు చెయ్యబడినవి

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు ఆచార్య రంగాగారు గుంటూరుజిల్లా మంది తన పద్ధతి వెళ్ళిన తాలుకారక్షలు సర్వేలయిన జాబిత పై విరసిస్తూ తీర్మానించారు.

రాజకీయ బాధితులకు 1949 లోగా భూములు ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ, ముఖ్యంగా బాపట్ల ప్రాంతంలో కొంపెద్ద ప్రొసెస్సు తీసుకున్నట్లు ఆలస్యం చేయడంవల్ల వాటిని వెంటనే మంజూరు చేయవలెనని తీర్మానించారు.

సెప్టెంబరు 25 వ తేదీన తెనాలిలో జరుగనున్న ఆంధ్రరాష్ట్ర రాజకీయ బాధితుల మహాసభను రాష్ట్రంలోని రాజకీయ బాధితులందరు పార్టీలకు అతీతంగా జయప్రదం గావించవలసిందిగా కోరారు.

ఆంధ్రనాటక కళోద్ధరణ సంఘం

కోస్తా జిల్లాల పర్యటన సమాప్తి

విజయవాడ, ఆగస్టు 10— మద్రాసు ప్రభుత్వం నియమించిన నాటక కళోద్ధరణ సంఘంవారు కోస్తా జిల్లాలలో తమ పర్యటనను ముగించుకున్నారు. వారు రాయలసీమలో పర్యటన చెయ్యడానికి ముందు చెన్నపురిలో నాటక ముఖ్యుల అభిప్రాయాలను తెలుసుకుంటారు.

నాటక కళోద్ధరణ సంఘంవారు ఇప్పటికి తెనాలి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, బందరు, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం పట్టణాలలో పర్యటనచేసి 200 మంది కళాభిమానుల అభిప్రాయాలు సేకరించారు. విజయనగరంలో 40 మంది సంఘంవారికి తమ అభిప్రాయాలు తెలియజేశారు. వారిలో ముగ్గురు స్త్రీలు కూడా ఉన్నారు.

తూర్పు గోదావరి జిల్లాలో పోస్టు ఆఫీసులు

కొత్తవి నూటికిపైగా స్థాపింపబడగలవట

రాజమండ్రి, ఆగస్టు 15— తూర్పు గోదావరిజిల్లాలో కొత్తగా పోస్టాఫీసులను నూటికిపైగా స్థాపించడానికి పోస్టాఫీసుల సూపరింటెండెంటు మిస్టర్ హెచ్. ఎన్. మిశ్రా కొన్ని సూచనలు స్వీకరించారని తెలుస్తున్నది. రాజమండ్రిలో మూడు, కాకినాడలో మూడు టౌన్ సబ్ పోస్టాఫీసులు కూడా నెలకొల్పబడుతవట.

కమ్యూనిస్టు చర్యలతో సంబంధంగల ఇద్దరి అరెస్టు

విశాఖపట్టణం, ఆగస్టు 11— మైనేని నారాయణమూర్తి (అప్పలరాజు) సింధియా నౌకానిర్మాణ కేంద్రానికి చెందిన మెల్లేటి అప్పలనాయుడు 151 వ సెక్షన్ క్రింద అరెస్టు చెయ్యబడ్డారు. వారికి ప్రమాదకరమైన కమ్యూనిస్టు చర్యలతో సంబంధం ఉన్నట్లు ఆరోపించబడ్డది. వారివద్ద కమ్యూనిస్టు గ్రంథాలు దొరికినవట. వారిని రిమాండులో ఉంచారు.

తహసీల్దార్ ఆకస్మిక మరణం

శృంగవరపుకోట సమీపంలో

విశాఖపట్నం, ఆగస్టు 9— శృంగవరపుకోట డిప్యూటీ తహశీల్దార్ మిస్టర్ కె. ఎం. దత్తం అరకులోయనుంచి లారీలో తిరిగివస్తున్న సమయంలో మరణించారు.

మిస్టర్ దత్తం, మరొక ఆఫీసర్ లారీలో డ్రైవర్ ప్రక్కన కూర్చున్నారట లారీ శృంగవరపుకోటకు 12 మైళ్ళదూరంలోవుండగా [illegible] డ్రైవరు [illegible]. అంతట మిస్టర్ దత్తం, ఆ పక్కనకూర్చున్న ఆఫీసర్ లారీనుండి దిగుతూ [illegible] మిస్టర్ దత్తం మరణించారు.

శవపరీక్షలో ఆయన గాయాలవల్ల మరణించినట్లు ప్రకటించబడింది.

దివానసంస్థానం [illegible] దత్తం [illegible].

[illegible] 400 మంది [illegible].

ఆంధ్రరాష్ట్ర సమస్యపై ఢిల్లీకి రాయబారం

“కాంగ్రెసేతరులను ప్రతినిధి వర్గంలో చేర్చుకోవాలి”

శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారి సూచన

విజయవాడ, ఆగస్టు 11— ఇటీవలం ఢిల్లీకి వెళ్ళివచ్చిన శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారు ఆంధ్రరాష్ట్ర విషయమై క్రిందివిధంగా తెలియజేస్తున్నారు

“నేను ఢిల్లీకి వెళ్ళినపుడు అక్కడ ఉన్న వ్యక్తులలోనే ఆంధ్రరాష్ట్రాన్ని గురించి పలువురు మంత్రులతో సంభాషించాను. మొన్న ఇక్కడ జరిగిన ఆంధ్రపరిషత్సభనుంచి స్వరాజ్యపార్టీ, హిందూసభ, సోషలిస్టుపార్టీ మున్నగు కాంగ్రెసేతర వర్గాలు బహిష్కరించిన వార్త ఢిల్లీలో ఆంధ్రులకు ఆశ్చర్యము కలిగించింది. నేను గ్రహించినదానినిబట్టి అగ్రనాయకత్రయం సిఫారసులలో చెన్నపురిని గూర్చిన విషయమై పట్టం అన్యాయమని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో కొందరు సభ్యులైనా ఉన్నట్టు గ్రహించినట్లు స్పష్టమగుచున్నది.

“ఆంధ్రులకు సమయంలో సరియగు పక్షం చూపితే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు నాయకత్రయంవారు చేసిన సిఫార్సులకు లోగడ ఇచ్చిన ఆమోదాన్ని కొంతవరకు మార్చుకొనుటకు అభ్యంతరము ఉండదని ఒక ప్రముఖ ఆంధ్రేతర కార్యవర్గసభ్యుడే నాతో చెప్పారు. కాని ఇటీవలం విజయవాడలో జరిగిన సభవారి నిర్ణయాలు మూలకు పరిష్కారానికి సహాయకారి కావేమోనని సందేహంతోనూ ఆ సభ్యుడు తెలియజేశారు. ఆగస్టు 18 వ తేదీనాటికి తేలిపోవచ్చుననుకొన్న ఈ వ్యవహారానికి ఈ నెలాఖరువరకు గడువు ఉన్నది.

ఇప్పుడు విజయవాడలో నియమించబడ్డ రాయబారవర్గంవారు ఇతర ఆంధ్రవర్గీయులతో సంప్రదించి తగువిధంగా రాష్ట్రపతిత్వాన్ని నిర్ణయించి వర్కింగ్ కమిటీవద్దకు వెళ్ళడం ఉపయోగకరమని నా అభిప్రాయం. వర్కింగ్ కమిటీలోని డాక్టర్ పట్టాభి, కళావెంకట్రావుగార్లు ఉభయులు మళ్ళీ వచ్చినప్పుడు తోడ్పడగలరని నా దృఢవిశ్వాసం. వర్కింగ్ కమిటీ సభ్యులైన ఆచార్య రంగాగారు రాయబారానికి నాయకత్వం వహించడంకంటె ఆయన వర్కింగ్ కమిటీలోని తోటి సభ్యులను రాష్ట్రనిర్మాణానికి సుముఖంగా చెయ్యడానికి యత్నిస్తే బాగుండేది. ఆంధ్రులకు తిరిగి యిప్పుడాక అవకాశమేర్పడినది. దానిని ఉపయోగించుకొనలేకపోతే తప్పు మననాయకులదే అవుతుంది.

“సైనిక శిక్షణవల్ల స్వతంత్ర వ్యక్తిత్వం నశిస్తుంది”

మిస్ లిస్టర్ ప్రకటనకు శ్రీ కుమరప్ప జవాబు

వర్ధా, ఆగస్టు 13— “సైనికులుగా తరిఫీదు పొందడంవల్ల కలిగే క్రమశిక్షణ ఎదుగు బొదుగులేకుండా చేస్తుంది. స్వతంత్రమైన ఆలోచనాశక్తిని చంపివేస్తుంది. ధైర్యసాహసాలు సన్నగిల్లుతాయి. ఆత్మవిశ్వాసం క్షీణిస్తుంది. నిజ విశ్వాసం ప్రకారం వ్యవహరించే ప్రతిభ కుంటుపడుతుంది. ఇతరులు చెప్పినదానికి కిమ్మనకుండా తలఒగ్గడం అలవాటు అవుతుంది. మానవుని నిజమైన వికాసానికి అవసరమైన శిక్షణ బుద్ధిపూర్వకమైనది. స్వయంనిర్ణయమైనదిగా వుండితీరాలి. సత్యాగ్రహి తనపై తాను విధించుకునే శిక్షణ, వినయ విధేయతలు, పాటించే విధి విశేషాలు వయసుకి చెందినవి అదే ఉత్తమ శిక్షణ. సైనికశిక్షణ వల్ల మనకు ఇది లభ్యం కాజాలదు” అంటూ శ్రీ జె. సి. కుమరప్ప మొన్న ప్రచురించబడ్డ “గ్రామఉద్యోగి” పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ, ఇండియా ప్రజలలో క్రమశిక్షణను పెంపొందింపచెయ్యడానికి ఇండియా నాయకులు సైన్యాన్ని వృద్ధిచేస్తున్నదని మిస్ మురియల్ లిస్టర్ ఇంటర్వ్యూకు జవాబుగా వ్రాశారు.

ఆ వ్యాసంలో శ్రీ కుమరప్ప ఇంకా ఇలా వ్రాశారు.

“గాంధీజీ ఆశయాలను ఇండియా ఏవిధంగా అసలు అనుసరిస్తున్నదో వివరించవలసిందని, ఇండియా సైనిక, పోలీసు, వైమానిక దళాలను పెంపొందించుకోవడం అహింసతో ఎట్లా సమన్వయం కాగలదని వివరించవలసిందని ఒక విలేకరి మురియెల్ లిస్టర్‌ను కోరాడు. దానికి జవాబుచెబుతూ, సాయుధదళాలను పెంపొందింప చేసుకోవడంలో ఇండియాకు దురాక్రమణ వాంఛ లేదని, కేవలం భారతీయులలో క్రమశిక్షణ పెంపొందింప చేయడానికి సైనికశిక్షణ సౌకర్యాలు ఎక్కువ చేశామని భారతీయ నాయకులు తనకు స్పష్టం చేశారని ఆమె వివరించినట్లు పత్రికలో ప్రచురించబడింది. మిస్ మురియెల్ లిస్టర్ వంటి వ్యక్తి ఇలాంటి ప్రచారవాక్యాలను నమ్మి వాటిని పునరుద్ఘాటించడం ఎంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ఆమెతో అట్లా చెప్పిన నాయకులెవ్వరో ఆమె దృష్టిలో ‘అగ్ర’ నాయకులే అయినంత మాత్రాన [illegible] మాత్రమణకోసము ఆయుధాలు ఏ నాగరిక దేశమైనా తన సైన్యాలను పెంపొందింపుకున్నట్లు ఎప్పుడైనా విన్నామా?’

క్విట్ ఇండియా [illegible] '42' [illegible] ప్రకటన చేసింది.

పశ్చిమ బెంగాల్ [illegible].

తెలుగునాడు

ఏలూరు

ఏలూరు వెనుకబడిన జాతుల మహాసభ సమావేశం 3 వ తేదీ సాయంత్రం 3 గంటలకు శ్రీ పెనుగొండ వీరన్నగారి అధ్యక్షతను జరిగింది ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన జాతుల సంఘ కార్యదర్శి శ్రీ ఘంటి రామయ్యగారు ప్రసంగిస్తూ, వెనుకబడ్డ ఎలాంటి వారైనా తమను నేర్చుకోవలసిన అవసరాన్ని గురించి చెప్పారు. చేనేత, కాలవర్తుల ననుసరించి, పింగాణీ, గాజు, సిమెంటు, పింగాణి పాత్రలను వంటి వస్తువులతో [illegible] పరిశ్రమను వృద్ధి చేసుకొని తీసుకొని రావలసిందిగా హెచ్చరించారు శ్రీ పెనుగొండ వీరన్నగారు మాట్లాడుతూ, కులాల సంఘీయులలో ఐకమత్యం వృద్ధికావాలన్నారు. తరువాత కొన్ని ముఖ్యతీర్మానాలు చేశారు.

ఒంగోలు

పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్ యూనియన్ యాజమాన్యాన 7 వ తేదీ సాయంకాలం స్థానిక ఏ. వి. ఆర్ స్కూలులో బహిరంగసభ జరిగింది సభకు శ్రీ యస్. గురుస్వామి (అఖిలభారత రైల్వే ఫెడరేషన్ అధ్యక్షుడు)గారు అధ్యక్షత వహించారు. శ్రీ మన్నం సీతారామయ్యగారు సభను ప్రారంభించారు. అధ్యక్షుడు మాట్లాడుతూ, పోస్టల్ వర్కర్లలో సంఘీభావం వృద్ధికావాలని వారు తమ సంఘాన్ని ఏ రాజకీయ పక్షంవారి ప్రభావానికి లోను కానివ్వరాదని హెచ్చరించారు.

పళ్ళా

ఇటీవల ఏలూరు తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం శ్రీ వ్రాముస్వామి రావుగారి అధ్యక్షతను జరిగింది. ప్రత్యేకాహ్వానంపై శ్రీ రొక్కం రామమూర్తి (ఎం. ఎల్. ఏ.) గారు హాజరైనారు—తాలూకా మహాజనసభ త్వరలో జరుపుటకు 125 మంది సభ్యులతో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చెయ్యడానికి సహాయకర్త శ్రీ బెండి కూర్మన్నగారు ఎన్నుకోబడ్డారు. టెక్కలి హైస్కూలు ప్రయోజనార్థం భూరి విరాళమిచ్చిన శ్రీ వరద కామేశ్వరరావునాయుడుగారిని ప్రశంసిస్తూ, విరాళాలను ఇవ్వ చెయ్యడంలో దాతలకు సహాయపడుచున్న శ్రీయుతులు రొక్కం రామమూర్తి (ఎం ఎల్ ఏ) ప్రతాపరామకృష్ణారావు, బెండి కూర్మన్నగార్లతో ఉపసంఘం ఎన్నుకోబడింది తాలూకాలో ధాన్య సేకరణ విరుద్ధం చెయ్యవలసిందిగా కోరుతూ తీర్మానించారు

విజయనగరం

ఇటీవల ఈ పట్టణంలో రేషనింగ్ ఆఫీసులో శ్రీ కూరిళ్ళ సుందరరామయ్యగారి అధ్యక్షతను స్థానిక రేషనింగ్ సలహా సంఘ సమావేశం జరిగింది. సంఘ అధ్యక్షుని ఎన్నికకు శ్రీ వసుపు వెంకటసుబ్బారావుగారు, శ్రీ తె. ఎస్. ఎస్ పట్నాయక్‌గారు నిలబడ్డారు శ్రీ సుబ్బారావుగారికి 20 ఓట్లు శ్రీ పట్నాయక్ గారికి 11 ఓట్లు వచ్చినవి. శ్రీ సుబ్బారావుగారు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డట్లు నిర్ణయింపబడింది.

జిల్లాబోర్డులకు ఎన్నికలు

నామినేషనల వివరాలు మరికొన్ని

(మన విలేకరి)

బందరు, ఆగస్టు 13— కృష్ణా బోర్డుజిల్లా ఎన్నికలలో పాల్గొనడానికి తూర్పుకృష్ణా కాంగ్రెసు తరఫున దిగువ అభ్యర్థులను రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయించింది:—

నాగాయలంక:—శ్రీ ఉప్పల కుటుంబయ్యగారు, అవనిగడ్డ:—శ్రీ కోసూరు రత్తయ్యగారు, కోడూరు:—శ్రీ బాదర్ల నాగన్నగారు, మహమ్మదీయ రిజర్వుడు. జనాబ్ షేక్‌మస్తాన్ సాహెబు, చల్లపల్లి:—శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు, హరిజన్ రిజర్వుడు శ్రీ తాతూరి జిమ్మయదాస్ గారు, కాజ:—శ్రీ పునుకొల్లు వెంకట సీతారామాంజనేయులుగారు, బందరు:—శ్రీ అరుసుమిల్లి వెంకటకృష్ణారావుగారు, నందమూరు:—శ్రీ మన్నె పురుషోత్తంగారు, మల్లేశ్వరం:—శ్రీ పిన్నింటి నమిదేశ్వరరావుగారు, గూడూరు:—శ్రీ బూరగడ్డ నాగేశ్వరరావుగారు, హరిజన రిజర్వుడు. శ్రీ మంగళగిరి రాముడుగారు.

గుడివాడ:—శ్రీ కార్లి రాజా రామమోహనరావుగారు, ముదినేపల్లి —శ్రీ కోడూరు మధుసూదనరావుగారు, నందివాడ:—శ్రీ యీడ్పుగంటి లింగయ్యగారు, క్రిస్టియన్ రిజర్వుడు. శ్రీ కాలాది యిమ్మానియేలుగారు, పామర్రు:—శ్రీ కామినేని గోపాలకృష్ణయ్యగారు, స్త్రీ రిజర్వుడు. శ్రీమతి కొడాలి అన్నపూర్ణమ్మగారు, గుడ్లవల్లేరు:—శ్రీ పామిరెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డిగారు, కైకలూరు:—శ్రీ మాగంటి సత్యనారాయణ మూర్తిగారు, హరిజన్ రిజర్వుడు. శ్రీ ముత్యాల నరసింహంగారు, కలిదిండి:—శ్రీ తోట గంగారావుగారు, పడాలి:—శ్రీ కాజ ఉమామహేశ్వరరావుగారు, కానుకొల్లు —శ్రీ అట్లూరి వెంకటసుబ్బయ్యగారు, మండవల్లి —శ్రీ గుడివాడ రామచంద్రరావుగారు

కృష్ణాజిల్లా

కృష్ణా జిల్లాబోర్డు ఎన్నికలకు దిగువ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు

నాగాయలంక — ఉప్పల కుటుంబయ్యగారు (కాంగ్రెసు), మంగలి వెంకట కృష్ణారావుగారు (కాంగ్రెసు). లోగావి అప్పారాయుడుగారు (స్వతంత్ర)

అవనిగడ్డ:— కోసూరు రత్తయ్యగారు (కాంగ్రెసు), మైనేని రామారావుగారు(స్వతంత్ర) బంగల సుబ్బారావుగారు (స్వతంత్ర).

కోడూరు — బాదర్ల నాగన్నగారు(కాంగ్రెసు) [illegible] రావుగారు (స్వతంత్ర) (ముస్లిం రిజర్వుడు) షేక్‌మస్తాన్‌గారు (కాంగ్రెసు). రజాక్‌గారు (స్వతంత్ర).

చల్లపల్లి — గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారు (కాంగ్రెసు) ఎంటా వెంకట కృష్ణారావుగారు (సోషలిస్టు). హరిజన్ (రిజర్వుడు), తాతూరి జిమ్మయదాసుగారు పోటీలేదు (కాంగ్రెసు).

కాజ — పునుకొల్లు వెంకట సీతారామాంజనేయులుగారు (కాంగ్రెసు). సుత్తాంత వెంకటేశ్వరరావుగారు (స్వతంత్ర). నారపనేని పద్మనాభయ్యగారు (సోషలిస్టు).

బందరు — అరుసుమిల్లి వెంకట కృష్ణారావుగారు (కాంగ్రెసు), నాలుబుల పెదసత్యమూర్తిగారు (స్వతంత్ర). శ్రీ [illegible] సత్యనారాయణగారు (స్వతంత్ర).

నందమూరు — మన్నెం పురుషోత్తంగారు (కాంగ్రెసు) పదమూరి వీరవెంకటరావుగారు (స్వతంత్ర). సమ్మెట వాసుదేవరావుగారు (స్వతంత్ర).

గూడూరు — బూరగడ్డ నాగేశ్వరరావుగారు (కాంగ్రెసు). [illegible] నాగేశ్వరరావుగారు (స్వతంత్ర). (హరిజన రిజర్వుడు). మంగళగిరి రామారావుగారు (కాంగ్రెసు). ననకపల్లి అంతయ్యగారు (స్వతంత్ర).

మల్లేశ్వరం — పిన్నింటి నమిదేశ్వరరావుగారు పోటీలేదు (కాంగ్రెసు).

కైకలూరు:— మాగంటి సత్యనారాయణమూర్తిగారు (కాంగ్రెసు), ఎంటూరి తిరుపతిరాజుగారు (స్వతంత్ర). (హరిజన రిజర్వుడు). ముత్యాల నరసింహంగారు (కాంగ్రెసు). గరికముక్కల ఆశీర్వాదంగారు (స్వతంత్ర).

మండవల్లి:—గుడివాడ రామచంద్రరావుగారు (కాంగ్రెసు), అట్లూరి వీరరాఘవయ్యగారు (స్వతంత్ర).

కానుకొల్లు:—అట్లూరి వెంకటసుబ్బయ్యగారు (కాంగ్రెసు), కాకరాల పోసుసుందరరావుగారు (స్వతంత్ర).

పడాలి:— కాజ ఉమామహేశ్వరరావుగారు (కాంగ్రెసు). అడపాల వెంకటేశ్వరరావుగారు (స్వతంత్ర).

కలిదిండి:—తోట గంగారావుగారు (కాంగ్రెసు). చదిపాటి సూర్యనారాయణగారు (స్వతంత్ర).

గుడివాడ:—అడుసుమిల్లి వెంకటసుబ్రహ్మణ్యేశ్వరరావుగారు (కాంగ్రెసు). గంగాధరరావుగారు (సోషలిస్టు).

పామర్రు:—కామినేని గోపాలకృష్ణయ్యగారు (కాంగ్రెసు). వీరవనేని శివరామకృష్ణయ్యగారు (సోషలిస్టు) (స్త్రీ రిజర్వుడు) కొడాలి అన్నపూర్ణమ్మగారు (కాంగ్రెసు). వల్లభనేని కమలకుమారిగారు (సోషలిస్టు).

ముదినేపల్లి:— కోడూరు మధుసూదనరావుగారు పోటీలేదు (కాంగ్రెసు).

నందివాడ:— ఈడ్పుగంటి లింగయ్యగారు (కాంగ్రెసు). (క్రిస్టియన్ రిజర్వుడు) కాలాది యిమ్మానియేలుగారు (కాంగ్రెసు). ఒకరు (స్వతంత్ర).

గుడ్లవల్లేరు:— పామిరెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారు (కాంగ్రెసు). త్రిపురనేని నాగభూషణంగారు (సోషలిస్టు).

జనరల్ స్థానములో ఇద్దరు హరిజన రిజర్వుడు, ఒకరు పోటీలేకుండ ఎన్నుకోబడిరి నందివాడ ఫిర్కానుండి శ్రీ ఈడ్పుగంటి లింగయ్యగారు ఒక్కరే జనరల్ స్థానానికి నామినేషన్ వేసినప్పటికి కృషిలో స్థానానికి పోటీవుండుటచే ఈయన చివరివరకు పోటీచేసి నెగ్గవలసి యుండును.

పడాలి నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కాజ ఉమామహేశ్వర రావుగారి నామినేషన్ ఎన్నికోద్యోగిచే త్రోసివేయబడి రెండవ దరఖాస్తు దారు ఎన్నిక అయినట్లు తెలుస్తుంది.

పశ్చిమ గోదావరిజిల్లా

నర్సాపురం తాలూకాలో

పశ్చిమగోదావరి జిల్లాబోర్డు ఎన్నికలలో పోటీ చెయ్యడానికి దిగువ అభ్యర్థులు ఈ నెల నర్సాపురం తహసీల్దార్‌వద్ద తమ నామినేషన్లు దాఖలు చేశారు 13 వ తేదీని నామినేషన్ల పరిశీలన జరిగింది.

దొడ్డిపట్ల ఫిర్కాకు పోళ్ళ వీరరాఘవులుగారి దరఖాస్తు త్రోసివేయబడినది నర్సాపురం ఫిర్కా — (జనరల్ సీటు) రేవు మీరాసాహెబ్ (కాంగ్రెసు) మిరియాల సుబ్బారావు (సోషలిస్టు) అంబటి వెంకటస్వామి (స్వతంత్ర). హరిజన రిజర్వుడు. చిటటపల్లి ఆశీర్రావు (కాంగ్రెసు) పుత్తె నరసింహారావు (స్వతంత్ర). దేవాక మంగరాజు(స్వతంత్ర)

మొగల్తూరు.—మెరగ సోమయ్య (కాంగ్రెసు) గుబ్బల వీరాస్వామి (స్వతంత్ర) పాలకొల్లు — వేగేశ్న అప్పలరాజు (కాంగ్రెసు) పోలిశెట్టి వెంకటసుబ్బారావు (స్వతంత్ర) [illegible]:— భూపతిరాజు [illegible] (కాంగ్రెసు). రుద్రరాజు సూర్యనారాయణరాజు (సోషలిస్టు). దొడ్డిపట్ల — వడ్డి వెంకటస్వామినాయుడు (కాంగ్రెసు). ఇంటి వెంకట్రావు (స్వతంత్ర). ఆచంట —తమ్మిశెట్టి వెంకటనారాయణ (కాంగ్రెసు). చిటూరి నరసింహమూర్తి (సోషలిస్టు).

గుంటూరు జిల్లా

సత్తెనపల్లి తాలూకాలో

గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికలలో పోటీ చెయ్యడానికి సత్తెనపల్లి తాలూకానుండి నామినేషన్లు దాఖలు చేసిన 19 మంది అభ్యర్థులలో [illegible] వీరాస్వామిగారు, [illegible] నారాయణగార్లు తమపోటీని ఉపసంహరించుకున్నారు. తాలూకాలోని ఫిర్కాలకు క్రిందివాళ్ళు తమ నామినేషన్లు దాఖలు చేశారు

సత్తెనపల్లి ఫిర్కా — [illegible] రామదాసుగారు (కాంగ్రెస్) ఎరుముక్కి చంద్రయ్య. (స్వతంత్ర) కాణమూరి అప్పయ్య, (స్వతంత్ర) మొక్కపాటి సుబ్రహ్మణ్యం. (స్వతంత్ర).

కూరపాడు ఫిర్కా — సింగం ఎల్లారెడ్డి (కాంగ్రెస్). దర్శి అనసూయ్య (స్వతంత్ర), పెలకలూరి వెంకట్రామారావు (స్వతంత్ర), నాదెండ్ల అప్పయ్య (స్వతంత్ర)

అచ్చంపేట, బెల్లంకొండ ఫిర్కా:— పాటిబండ గిరిరావు (కాంగ్రెస్), పుల్లారి పాపిరెడ్డి (స్వతంత్ర) షేక్ నాసెర్ సాహెబ్ (రిజర్వుడు కాంగ్రెస్) ఎయ్యాల్ దివహసన్ (స్వతంత్ర). సానెం హనీమిరెడ్డి (స్వతంత్ర).

ఫిరంగిపురం ఫిర్కా — పాలడుగు వీరరాఘవేంద్రరావు (కాంగ్రెస్) ఏదువ పోతిరెడ్డి (రిజర్వుడు కాంగ్రెస్) భూపోట రాజయ్య (స్వతంత్ర). యంగ్రెడ్డి రామిరెడ్డి (స్వతంత్ర) గార్లు

చిత్తూరు జిల్లా

పుంగనూరు తాలూకాలో

చిత్తూరు, ఆగస్టు 11— పోటీలేని స్థానాలు:— రాయలపేట — శ్రీ దానుగారు(కాంగ్రెసు రిజర్వుడు) పోటీగలజనరల్ సీటు:— శ్రీ లక్ష్మీనారాయణ చెట్టిగారు. శ్రీ చెన్నారెడ్డిగారు (కాంగ్రెసు) శ్రీ వి పాపయ్యగారు. పుంగనూరు (ఒక జనరల్ సీటుకు) శ్రీయుతులు రామచంద్రరావుగారు కె. అమ్మయ్య (కాంగ్రెసు) ఎ. చెంగారెడ్డి, లక్ష్మీనారాయణ చెట్టి, ఎం. వరదయ్యచెట్టి, వై వెంకటరెడ్డి గార్లు, సోమల:— శ్రీయుతులు ఎ. కృష్ణారెడ్డి, ఆర్. కృష్ణారావు, కె. రామయ్య (కాంగ్రెసు), శ్రీనివాసులు నాయుడు, లక్ష్మీనారాయణ చెట్టిగార్లు

“జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు విజయం తప్పదు”

శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారి ప్రకటన

తెనాలి, ఆగస్టు 11— గుంటూరుజిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షుడు శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

“రాష్ట్రకాంగ్రెసువారి ఆదేశానుసారం నేను తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, నర్సారావుపేట తాలూకాల కాంగ్రెసు కార్యాలయాలకు వెళ్ళాను. జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు తరఫున నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల వల్ల ప్రజలకుగల అభిప్రాయాలను తెలుసుకున్నాను. రాష్ట్రకాంగ్రెసువారు అభ్యర్థులను నిర్ణయించడంలో నిష్పక్షపాతంగా వ్యవహరించిందని అందరు ఏకగ్రీవంగా సంతృప్తిని తెలియజేస్తున్నారు.

“కాని, అన్నిచోట్ల మంత్రివర్గ పక్షానికి చెందిన కొందరు కాంగ్రెసువాదులు పంతెన వెంకట్రామ, బ్రహ్మానందరెడ్డిగార్ల నాయకత్వాన కమ్యూనిస్టులతోను, సోషలిస్టులతోను చేతులు కలిపి అధికారబలం నిలబెట్టబడ్డ కాంగ్రెసు అభ్యర్థులతో పోటీచెయ్యడానికి పూనుకున్నారు. ఇది చాలా శోచనీయమైన విషయం.

“అధికారబలం నిలబెట్టబడ్డ కాంగ్రెసు అభ్యర్థులతో పోటీ చేస్తున్నవారు ఎటువంటివారో ప్రజలు సులభంగా తెలుసుకోగలుగుతున్నారు. రేషనింగ్, కంట్రోల్సు మున్నగు విషయాలలో ప్రభుత్వ వైఖరి ప్రజాసామాన్యానికి సంతృప్తికరముగా లేకపోయినా కాంగ్రెసు సంస్థకు ప్రజల అండ పుష్కలంగా కలదని కాంగ్రెసు వాదులతో నేను జరిపిన సంభాషణలవల్ల తేటతెల్లమైంది.

“ప్రజలు అందరు కాంగ్రెసు అభ్యర్థులకే తమ వోటు యిచ్చి కాంగ్రెసు పట్ల తమకుగల భక్తి విశ్వాసాలను ప్రదర్శించవలసిందిగా కోరుతున్నాను.’

గాంధి మ్యూజియం

మహాత్ముని జీవితానికి సంబంధించిన వస్తుసముదాయ సేకరణకు నిర్ణయం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 11— గాంధీ మ్యూజియం నిర్మాణానికి గాంధీ స్మారకనిధి సంఘం నిర్ణయించింది గాంధీజీ ఉపయోగిస్తున్న వస్తువులు, చారిత్రకంగాను ప్రజాదృష్టితోను అమూల్యమైన ఆయనకు సంబంధించిన ఇతర వస్తువులు, ఆయన వ్రాసిన, వ్రాయించిన ఉత్తరాలు, వ్యాసాలు, రికార్డు చేసిన ఆయన ప్రసంగాలు, ఆయన ఫొటోలు, చిత్రాలు, వ్యంగ్య చిత్రాలు, ఆయన రచనలు, వాటి అనువాదాలు, ఆయనను గురించి ఇతరులు రచించిన గ్రంథాలు సేకరించబడి ఈ మ్యూజియంలో భద్రపరచబడును ఆయన జీవితంలోని కొన్ని ఘట్టాలను తీసిన ఫిలిములుకూడా ఇక్కడ భద్రపరుస్తారు.

గాంధీస్మారక వస్తుసేకరణసంఘం వ్యవస్థాపకులు కాకా కలేల్కర్ నేడొక ప్రకటనలో ప్రజలు ఈ ఉద్యమానికి తోడ్పడాలని అర్థించారు. గాంధీజీ ఫోటోలు, ఆయన రచనలు, ఆయనపై పలువురు రచించిన గీతాలు, కావ్యాలు సేకరించడంలో తోడ్పడాలని కోరారు.

ఈ సందర్భంలో కాకా కలేల్కర్ భారతదేశమంతటా పర్యటనగావించ నుండడం ‘ఆంధ్రప్రభ’ పాఠకులకు విదితమే.

గాంధీజీ కొంతకాలం నివసించిన ప్రదేశాలను, ఆయన కార్యకలాపాలకు కేంద్రాలైన స్థలాలను స్మారక సేకరణ సంఘం స్వాధీనపరచుకొనబోతోంది. వాటిరక్షణకు మరొక ఏర్పాటు చేయబడుతుందని కాకాకలేల్కర్ యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి అన్నారు. కాని, గాంధీజీ కొంతకాలం వసించిన వ్యక్తులఇండ్లను స్వాధీన పరచుకొనడం తమ ఉద్దేశంకాదని గాంధీజీ [illegible] విశ్రమించిన ప్రదేశాలలో చలువరాతిపై ఆయనయొక్క వివరాలు చెక్కించి [illegible]. ఉదాహరణకు సబర్మతి. ఎరవాడ జయిళ్ళు గదులలో అలాటివంచవచ్చు నెం[illegible]హొల్ల్యూరావని ఆయన అన్నారు.

జర్మన్, పోర్చుగీస్, ఫ్రెంచి మున్నగు భాషలలో వివిధ రచయితలు గాంధీజీని గురించి వ్రాసిన పుస్తకాలు, గేయాలు సేకరించి పంపవలసిందిగా ఇండియా ప్రభుత్వ విదేశాలలోని ఇండియా రాయబారులకు ఉత్తరువులు పంపాదని తెలుస్తున్నది.

“జెయిల్‌లో నెహ్రూ పొందిన సౌకర్యాలే మాకు కావాలి”

కమ్యూనిస్టు డిటెన్యూల వాంఛితాలు

మద్రాసు, ఆగస్టు 13— బ్రిటిష్ పాలకులు పండిట్ నెహ్రూను డిటెయిన్ చేసినప్పుడు ఆయనకు ఎట్టి సౌకర్యాలు చెయ్యబడినవో తమకుకూడా అట్టి సౌకర్యాలనే చెయ్యాలని రాష్ట్రంలోని కమ్యూనిస్టు డిటెన్యూలు కోరారని మద్రాసు ప్రభుత్వం న్యాయశాఖ మంత్రి నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

కమ్యూనిస్టులు ఇంకా కింది సౌకర్యాలను కోరారట.

“పండిట్ నెహ్రూ జెయిల్‌లో వుండగా తన కొమార్తెకు లేఖలు వ్రాసేవారు. అలాగే మా బంధువులకు లేఖలు వ్రాసుకోడానికికూడా మాకు సౌకర్యం కావాలి.

(1) కమ్యూనిస్టును డిటెయిన్ చెయ్యగానే అతని కుటుంబానికి నెలానెలా 100 రూపాయలు అలవెన్సుయివ్వాలి. అధికారులు ఈ విషయమై దర్యాప్తు జరిపినప్పటికి ఈ అలవెన్సును తగినంతగా ఇచ్చింపాలి.

(2) సాధ్యమైనంత త్వరలో డిటెన్యూలను బహిరంగంగా విచారించాలి.

(3) రాత్రులయందు ఖైదుగదులలో బంధించకూడదు

(4) డిటెన్యూలను వారివారి జిల్లాల జైళ్ళకు పంపించే యేర్పాట్లుచెయ్యాలి.

(5) పుస్తకాలను సెన్సార్ చెయ్యకూడదు.

(6) ఆహారపదార్థాల అలవెన్సును రు 3-3-0 కు హెచ్చించాలి

(7) "సొంత అలవెన్సు"ను మూడు రూపాయలనుండి 15 రూపాయలకు హెచ్చించాలి.

(8) అర్ధసంవత్సరానికి బట్టల అలవెన్సును 60 రూపాయలకు హెచ్చించాలి.

(9) జెయిల్‌లో చనిపోయిన డిటెన్యూ కుటుంబానికి తగినంతగా పరిహార మివ్వాలి.

“ప్రభుత్వం ఈ కోర్కెలన్నిటినీ మన్నించిందా?” అని ప్రశ్నించగా మంత్రి మాధవమీనన్ ఇలా అన్నారు:

“ఈ కోర్కెలు అన్నిటికీ నేను సమ్మతిస్తానని నిజానికి పండిట్ నెహ్రూకు పూర్వం జెయిల్‌లో ఎట్టి సౌకర్యాలు కల్పించబడినవో, వీరికి అట్టి సౌకర్యాలే కల్పించబడుతున్నాయి.

పండిట్ నెహ్రూ తన కొమార్తెకు లేఖలు వ్రాసినమాట వాస్తవం. కాని, అవి ఆమెకు పంపబడలేదు.”

అవినీతికి లోనైన ఉద్యోగులకు శిక్షలు

మద్రాసు, ఆగస్టు 11— 1949 ఏప్రిల్‌నెలలో ఉద్యోగుల అవినీతికి సంబంధించిన కేసులు 261 ప్రభుత్వం విచారణలో వున్నాయి వీటిలో అంతకుముందునెలలో పరిష్కరింపబడకుండా మిగిలిపోయిన కేసులు కూడా వున్నాయి.

ఈ 261 కేసులలో పదిమందిపై ఆరోపణలు రుజువుకానందున వారిని వదలివేశారు. 11 మందిపై ఆరోపణలు రుజువైనందున తగిన విధంగా శిక్షలు విధింపబడినాయి. నెలాఖరుకు 240 కేసులు విచారణకు మిగిలివున్నాయి.

శిక్షించబడిన 11 మంది పేర్లు క్రింద వివరించబడినాయి

(1) కె. వెంకటరమణప్ప, అనంతపురం జిల్లా, ధర్మవరం సబ్-రిజిస్ట్రారు ఆఫీసు బంట్రోతు (జీతం తగ్గింపు). (2) వన్నియం, అసిస్టెంటు లాండ్ ఇన్‌స్పెక్టర్ తిరువెదపల్లి (బర్తరఫ్). (3) ఎ. అప్పలనాయుడు, విశాఖపట్నం ఉత్తరజిల్లా హెడ్ కాన్‌స్టేబిల్ (బర్తరఫ్) (4) పేరాయుదన్, మలబారుజిల్లా హెడ్ కానిస్టేబిల్ (బర్తరఫ్). 5. డబ్ల్యు. రామచంద్రరావు కర్నూల్ జిల్లా సబ్‌ఇన్‌స్పెక్టర్ (రెండేళ్ళపాటు జీతం తగ్గింపు). 6. తంగరాజ్, నార్త్ ఆర్కాట్ జిల్లాలో ఆక్టింగ్ హెడ్‌కాన్‌స్టేబిల్ (పదవి తగ్గింపుతో పాటు రెండేళ్ళవరకు జీతం తగ్గింపు) 7. నాదిముత్తు, 8. పరుదానం కోయంబత్తూరు జిల్లాలో కానిస్టేబిల్సు (రెండేళ్ళపాటు జీతం తగ్గింపు). 9. కె. ఉన్నికృష్ణనాయర్ నార్త్ మద్రాసు తాలూకా ఆఫీసులో టౌన్ సర్వేయర్ (బర్తరఫ్). 10. గోపాలకృష్ణ చెట్టి, కాంగోర్ రేషనింగు ఆఫీసు చెకింగ్ ఇన్‌స్పెక్టర్ (బర్తరఫ్). 11 యస్. యన్. శర్మ, హైవేస్ డిపార్టుమెంటు అసిస్టెంటు ఇంజనీర్ (నాలుగైదేళ్ల పదవికి తగ్గింపు)

ఉత్తమ చిత్రాలకు బహుమతులు

మద్రాసు ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 14— దక్షిణ ఇండియాలో ఉత్తమ చలనచిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించి, వాటి ప్రమాణాన్ని హెచ్చించే ఉద్దేశంతో 1949 లో తయారైన ఉత్తమ తమిళ చిత్రానికి ఉత్తమ తెలుగు చిత్రానికి 500 రూపాయలు బహుమతి ఒక బంగారు పతకం ఒక బంగారు కప్పు (ట్రోఫీ) బహుమతిని ఇవ్వడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది

ఈ సంవత్సరంలో 1950 సంవత్సరం ఆరంభంలో ఒక పోటీని జరపవలసివుంది ఒక జడ్జీలకమిటీ ఉత్తమ చిత్రాన్ని నిర్ణయిస్తుంది

ఈ పోటీలో పాల్గొనగోరే సంస్థలనుండి 50 రూపాయల ప్రవేశ రుసుముతో దరఖాస్తులు స్వీకరించడానికి మద్రాసు ప్రభుత్వం సెన్సార్ బోర్డు అధ్యక్షునకు అధికారమిస్తుంది

బ్రాంచి: సత్యనారాయణపురం, బెజవాడ

నెరసిన పురులులేకుండా చేసికొనండి

రంగులను వాడకండి! ఆయుర్వేదరీత్యా శాస్త్రీయంగా తయారుచేసిన మా సువాసన నూనెను ఉపయోగించండి మీ నెరసిన జుట్టును ఆరస్తే ఏళ్ళ పర్యంతం నల్లగా నిగనిగలాడుతూ వుండేట్లు చేసుకొనండి మీ దృష్టి చక్కబడుతుంది. మీ తలనొప్పి తగ్గుతుంది కొంచెంగా మాత్రమే నెరిస్తే రు 2-8-0 ల విలువచేసే సీసాను కొనండి. అంతకంటే ఎక్కువ నెరిస్తే రు. 3-8-0 సీసా కొనండి తల బాలాభాగం నెరిస్తే అయిదు రూపాయల సీసా కొనండి పండు పనిచెయ్యకపోతే రెట్టింపు ఖరీదు వాపసు

SHRI INDRA PHARMACY
(109) P O Begusarai (Monghyr)

శబ్దార్థదీపిక రూ 4/-
(15 000 పదములు గల 660 పుటల తెలుగు పాకెట్ డిక్షనరీ)
మ వెంకటరావు అండ్ సన్సు, రాజమండ్రి.

కుష్ఠు ★ బొల్లి

నర్గైరా మహామద్దులు. తెగ, సహాయ వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం. డి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

సహజ సౌందర్యం

పెంకొందిన స్త్రీల ప్రతిదినం [illegible] ఉపయోగించే వారి స్త్రీలో సౌందర్యాన్ని సంపాదించుకుంటున్నారు. అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది. మెదడుకు చలవనిస్తుంది దృష్టి నైర్మల్యం కలిగిస్తుంది

కామినియా ఆయిల్
రిజిస్టర్డు
ఉచిత సాంపిల్‌సీసాకు ఒక అణా స్టాంపు పంపండి

ఆటో దిల్ బహార్
రిజిస్టర్డు
మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్‌సీసాకు 4 అణాల స్టాంపు పంపండి. అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను లభ్యమగును.

సోల్ ఏజెంట్లు
ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

కాళ్ళపై కురుపులు 3 రోజులలో నివారణ

మీరు ఒక్కక్షణం నాటా తొడకుండా పైరెక్కించే దురద, కాళ్ళపై బొబ్బలు దురదపెట్టడం, మంటలు ఎప్పుడైనా వుంటుందా? మీ చర్మం పగిలిపోవడం, తెల్ల పొరలు ఊడిపోవడం, లేక, నెత్తురుకారడం ఎప్పుడైనా సంభవిస్తుందా? ఇటి బాధలకు కారణభూతమైన క్రిములు ప్రపంచం అంతటా వ్యాపించివున్నాయి వాటికి అత్లెట్ ఫుట్, సింగపూర్ ఇచ్, ధోబి ఇచ్, అని అనేక పేర్లు వున్నవి. ఇట్టి బాధలను, వాటికి మూలకారణమైన క్రిములను సంహరించినమీదట గాని, నివారించడానికి వీలుపడదు. నిక్సోడెర్మ్ (NIXODERM) అనే నూతన వస్తువిశేషం దురదను 7 నిమిషాలలో పోగొట్టుతుంది 24 గంటలలో క్రిములను సంహరిస్తుంది. మూడు రోజులలో చర్మాన్ని, మృదువుగా, పరిశుభ్రంగా అద్దంలాగ చేస్తుంది. ఈ నిక్సోడెర్మ్ (NIXODERM) కాళ్ళమీద కురుపులనే కాక, ముఖంమీదగాని, శరీరంమీదగాని తీట, మొటిమలు, కురుపులు, రణాలు, తామర మొదలగునవి ఎంత బాధిస్తున్నా, వాటిని కూడా జయప్రదంగా నివారించగలదని గ్యారంటీ చేయబడినది అలాగరానిచో, ఖాళీప్యాకేజిని తిప్పి పంపితే, సొమ్ము వాపసుచేయబడుతుంది. నేడే మీ కెమిస్టును కోరి నిక్సోడెర్మ్ (NIXODERM) సంపాదించండి. తనువరకు మీకు హామీ నొసగగలరు.

Nixoderm నిక్సోడెర్మ్ చర్మవ్యాధులకు

BD. 212

'భాషా విద్వేషం తగదు'

మహారాష్ట్ర సమావేశంలో పండిట్ నెహ్రూ అభిభాషణ

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

భారతదేశంలోని ప్రతిభాషా అది వ్యవహరింపబడే ప్రాంతంలో స్వేచ్ఛగా అభివృద్ధిచెందడానికి సంపూర్ణావకాశాలు కలిగించాలని, దానికి ప్రాథమిక విద్య-ప్రాంతీయభాషలోనే గరపాలని ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు ఢిల్లీ మహారాష్ట్రులు జరిపిన స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో ప్రసంగించారు.

భాషను గురించిన వాదోపవాదాలు విస్తరిస్తున్న భారతదేశం ఇంత విశాలంగావున్నా, వివిధ భాషలు ఆధారాలావున్నా ప్రజలుమాత్రం దాని అఖండత్వాన్ని కాపాడుకుంటమే దాని గొప్పతనమని ఆయన అన్నారు.

భారతదేశం స్వతంత్రంగాను, సంపన్నంగాను వుండటానికి ఈ తరుణాన అఖండత్వాన్ని మనం కాయకష్టంతో రక్షించుకోవాలని పండిట్ నెహ్రూ అభ్యర్థించారు.

మహారాష్ట్రులు తమకు అశోకుని ధర్మచక్ర(?) ప్రతిమను సమర్పించినందుకు ప్రశంసిస్తూ, ఈ ప్రతిమ బంగారుదో వెండిదో కానందుకు తను చాలా సంతోషిస్తున్నానని, బంగారు, వెండి వగైరా కానుకలు పేటికలు బహూకరించి దబ్బును దుర్వినియోగం చేసే ప్రవృత్తిని ప్రజలు తొలగించుకోవాలని పండిట్ నెహ్రూ అన్నారు.

అంతకుముందు పర్యాయశాఖ మంత్రి శ్రీ ఎన్. వి గాడ్గిల్ ప్రసంగిస్తూ, ప్రాంత ప్రధాని తమ సంఘంలో ప్రసంగించడం తమకు గౌరవ కారణమని అన్నారు.

తాతయ్యా దగ్గు పోయే మార్గము!

సిరోలిన్ 'రోష్'ని ఇయ్యండి
రుచికరము, ఉపశాంతికరము
SIROLIN REGISTERED 'ROCHE'
'రోష్' తయారు

బోనస్ బిల్ట్ ఫోర్డు
బస్సు చేస్సిస్



'49 కి
ఫోర్డు బస్సు చేస్సిస్‌లో మాత్రమే కన్పించగల అనేకమైన అదనపు ప్రత్యేక లక్షణాలను మమ్మును మీకు చూపనివ్వండి

జార్జి ఓక్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: మద్రాసు
బ్రాంచీలు: బెంగుళూరు - బెజవాడ - కోయంబత్తూరు - మధుర - ఉదకమండలం
సబ్ డీలర్లు: * కాలికట్, తలచ్చేరి: సి. సి. ఆటోమొబైల్స్ లిమిటెడ్ * గుంటూరు: బెజవాడ మోటార్ స్టోర్స్ * మంగుళూరు, మెర్కారా: పి. వి. సాయ్ అండ్ కో * నెల్లూరు: టి. ఎస్. ఆటోమొబైల్స్ * త్రివేండ్రం, కొట్టాయం, తిరుపూర్: ఆర్. ఎస్. ఎ రామకృష్ణ చెట్టియార్ * తిరునెల్వేలి: అరసన్ అండ్ కో. * తిరుచినాపల్లి, కుంభకోణం: సిడికోట్స్(?); హారి అండ్ దార్టి(?).

కరాచీలో ఇండియా హైకమిషన్ కార్యాలయ సమ్ముఖంలో ముస్లిముల వ్యతిరేక ప్రదర్శనం

భారత జాతీయ పతాక ప్రతిష్ఠాపన జరిగినందుకు నిరసన

పోలీసు కాల్పులవలన ఒకరి మరణం, పలువురికి గాయాలు

కరాచీ, ఆగస్టు 15—

పాకిస్థాన్‌లోని ఇండియా హైకమీషనర్ కార్యాలయోద్యోగుల బసకు ఎదురుగా వ్యతిరేకపు ప్రదర్శనాలు జరుపుతున్న వేలకొలది ముస్లింలమీద కరాచి పోలీసులు నేటి మధ్యాహ్నం తుపాకులు కాల్చగా ఒకరు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

స్వతంత్ర భారత ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో ఇండియా హైకమీషనర్ కార్యాలయం వెలుపల భారత జాతీయ పతాక ప్రతిష్ఠాపనకు నిరసనగా ముస్లిం గుంపులు వ్యతిరేక ప్రదర్శనాలు ప్రారంభించినవి.

కరాచీ ప్రధాన రాజవీధిలో వున్న ఇండియా హైకమీషనరు కార్యాలయ భవనంవద్దకు వెంటనే ఎందరో కొలది పోలీసులు వచ్చి గుంపులను చెల్లాచెదరు చేయడానికి గాను బాష్పవాయువు ప్రయోగం చేశారు. రైఫిల్సు కాల్చారు.

పాకిస్థాన్ ప్రభుత్వం వాణిజ్య(?) మంత్రి ఖ్వాజా షహాబుద్దీన్ తన కారులోవున్న వివరణ(?) గుంపులను శాంతపరచడానికి ఉపన్యసించడం ప్రారంభించారు. కాని అప్పటికే కొన్ని వేలమంది అక్కడ గుమిగూడి, విపరీతంగా గల్లంతు చేయడం వలన, ఆయన ఉపన్యాసం ఎవరికీ వినిపించ లేదు.

మరి కొన్ని వేలమంది ఇంకా అక్కడచేరి మిద్దెమీది ప్రవర్తించ డానికి ప్రయత్నించడంతో భారత జాతీయ పతాకం అక్కడనుంచి తీసివేయబడింది. పోలీసులు గుంపులను చెదరగొట్టడానికి గాను గాలిలోకి తుపాకులు కాల్చారు. అయినప్పటికి గుంపులు చెదరలేదు. భవనం గేట్లపైకి ఎక్కడం ప్రారంభించారు. వెంటనే పోలీసులు, సూటిగా వారిమీదికి కాల్చారు. చేయడంతో ఒకరు అక్కడే చనిపోయారు. అనేకమందికి గాయాలు తగిలినవి.

పోలీసులు విపరీతంగా బాష్పవాయువు ప్రయోగించి ఆ చుట్టుపట్ల వున్నవారినందరినీ లాఠీచార్జీ చేసి చెదరగొట్టారు.

తరువాత పాకిస్థాన్ ప్రధాని లియాకత్ ఆలీఖాన్ అక్కడికివచ్చి నష్టపడిన ప్రాంతాలను పరిశీలించారు.

పాకిస్థాన్ సైనిక కార్యాలయం డిప్యూటీ అధికారి మేజర్ జనరల్ [illegible] సాధారణ వాయు తర్ఫాంకింద(?) పాకిస్థాన్ సైన్యాలు ఇండియా హైకమీషనర్ కార్యాలయం భవనాలచుట్టూ కాపలావుంచబడినవి.

బందరురోడ్డులోని మెజిస్టిక్ సినిమా హాలు సమీపంలో మరొక సంఘటన జరిగింది. తిరిగి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి అక్కడ చేరిన 2000 మందిని చెదరగొట్టారు.

బందరురోడ్డులోని మేడలోని ఒక అంతస్తు నుంచి ఇండియా జాతీయపతాకం ఎగురవేస్తారని భావించి, ఈ గుంపులు అక్కడ చేరినవి.

ఆ సమీపంలోనేవున్న ఒక "హోటలు"లో కొందరు మద్యపానంచేయడానికి, గుంపులలో కొందరు అభ్యంతరంచెబుతూ, కోపంతో దానిలో ప్రవేశించాలని చూశారు. కాని హోటలులోనివారు ఖాళీసీసాలు, గ్లాసులు, వారిమీద విసిరారు. ఈ గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు ఎవరికీ ప్రమాదం కలగలేదు. గాయాలు తగిలినట్టుకూడా వార్తరాలేదు.

పోలీసులు నగరంలోని అన్ని ప్రాంతాలలో కావలా కాస్తున్నారు. సాయుధదళాలు, కాపలాలలో అనేకచోట సిద్ధంగా వుంచబడ్డారు. బందరురోడ్డులో తగుపోలీసు బందోబస్తు చేయబడింది.

గుంపు చెదరిపోయినప్పటికి, నేటి రాత్రి పదిగంటలనుంచి, రేపురాత్రి ఎనిమిదిగంటలవరకు కర్ఫ్యూ జారీచేయబడిందని ప్రకటిస్తూ, పోలీసులు బజార్లవెంట తిరిగారు. నగరంలోని కొన్ని ప్రాంతాలలో 144 వ సెక్షన్ జారీచేయబడింది కూడా. కరాచీ మునిసిపల్, కంటోన్మెంటు ప్రాంతాలలో అయిదుగురుకుమించి సమావేశం కారాదనికూడా నిషేధాజ్ఞలు జారీచేయబడినవి.

చంద్రనగర్ విలీనీకరణ కార్యకలాపంలో తొలిఘట్టం పరిసమాప్తి - ఆగస్టు 15 వ తేదీని

చంద్రనగర్, ఆగస్టు 15—

గత 250 సంవత్సరాలుగా ఫ్రెంచివారి పరిపాలన క్రిందగల చంద్రనగర్‌పై పోలీసుఅధికారం నేడు పురపాలకసంఘాధ్యక్షుడు శ్రీదేవేన్‌దాస్‌కు అప్పగింతపెట్టబడింది. దీనితో ఇండియన్ యూనియన్‌లో చంద్రనగర్ విలీనీకరణ కార్యక్రమంలో ప్రథమఘట్టం సమాప్తి చెందింది.

ఇంతవరకు నగర పరిపాలనను నిర్వహిస్తున్న మ్యూర్ దీకోర్ కొత్తగా నియమింపబడిన చంద్రనగర్ పోలీస్ కమిషనర్ శ్రీవిమలసేన్‌కు నగరపరిపాలనాధికారం అప్పగించారు. శ్రీసేన్ ఇంతకుముందు పశ్చిమబెంగాల్‌లో పోలీసుశాఖాధికారిగా పనిచేస్తున్నారు. చంద్రనగర్ పురపాలకసంఘం కోరికపై నగరంలోని శాంతిభద్రతల రక్షణలో తోడ్పడేనిమిత్తం శ్రీసేన్‌తోకూడా పశ్చిమబెంగాల్ ప్రభుత్వం 34 గురు సభ్యులుగల ఒక పోలీసుదళాన్నికూడా పంపించింది.

నగర పరిపాలనాధికార ప్రదానోత్సవం పూర్తి అయిన వెంటనే అధ్యక్షుడు శ్రీ దాస్ పురపాలకసంఘ భవనంపై ఇండియన్ యూనియన్ పతాకాన్ని ప్రతిష్ఠించారు. ఆటుపిమ్మట, శ్రీ దాస్, నిన్నటివరకు నగర పాలకులుగా పనిచేసిన మ్యూర్ కెయిలర్(?) కలిసి ఫ్రెంచి పోలీసుదళం, ఇండియా పోలీసు దళం కలిసి సమర్పించిన సంయుక్త పోలీసు వందనం స్వీకరించారు. ఈ సమయంలో ఫ్రెంచి బ్యాండ్, ఫ్రెంచి జాతీయ గీతాన్ని, ఇండియన్ బ్యాండ్, 'జనగణమన' గీతాన్ని వాయించారు.

రాష్ట్రపతి సందేశం

ఈ ఉత్సవ సమయానికి శ్రీ దాస్‌కు రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు పంపించిన సందేశంలో ఇలా తెలియజేశారు: "మందలో నుంచి తప్పిపోయినగొర్రె తిరిగి వచ్చినప్పుడు గొర్రెలవానికి ఎంత ఆనందం కలుగుతుందో నేడు చంద్రనగర్ ఇండియన్ యూనియన్‌లో విలీనం కావడంవల్ల అంత ఆనందం కలుగుతున్నది. ఈ విలీనీకరణం చంద్రనగర్, ఇండియన్ యూనియన్ ప్రజలు ఏక కుటుంబీకులవలె కలిసిమెలిసి అన్యోన్యంగా వర్తించడానికి నాందిఅగుగాక!"

ఫ్రెంచి పరిపాలకుడు ఉపన్యసిస్తూ ఈ పరిపాలనాధికార ప్రదానం ఇంతటినుంచి ఇండియా, ఫ్రాన్సులమధ్య ఇదివరకే సన్నిహిత స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలు నెలకొనడానికి ఉపకరించగలదని ఆశిస్తున్నానని తెలియజేశారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీదాస్ ఇలా అన్నారు:

"నగర పరిపాలనాధికారాన్ని ఫ్రెంచివారు నేడు పురపాలక సంఘానికి అప్పగించడం అత్యంతముదావహం. ఇప్పుడు మా సంఘానికి సంక్రమించిన నూతన బాధ్యతల నిర్వహణ విషయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంద్వారా సహకరించడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించింది."

స్వీయనిర్ణయాధికారంలో ఉత్సాహోత్సాహంగా(?) ప్రవర్తించి చంద్రనగర్ పోలీసులు ఇండియాకంతటికీకూడా ఆదర్శప్రాయులై విలసిల్లగలరని ఆశిస్తున్నానని పోలీసులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన పేర్కొన్నారు.

తనకు కార్యకలాపాలలో హృదయపూర్వకంగా సహకరించవలసిందిగా పౌరులందరకు విజ్ఞప్తిచేస్తూ కొత్తగా నియమించబడిన పోలీసు కమిషనరు నగరంలో శాంతిభద్రతలసంరక్షణకై తానుసంతతకృషిచేయగలనని ప్రకటిస్తూ, అవసరమైతే ఎంతటి కఠినచర్య అయినా తీసుకోడానికి అణుమాత్రం సంకోచించబోనని నగరంలోవుండగల అభివృద్ధి నిరోధకశక్తులకు సంఘవిద్రోహులకు తీవ్రమైన హెచ్చరిక చేశారు.

చంద్రనగర్ సంగ్రహచరిత్ర

17 వ శతాబ్దాంత ప్రాంతంలో మొగలాయీలు ప్రసాదించిన ఒక సనద్‌ద్వారా చంద్రనగర్‌పై ఫ్రెంచివారికి ఆధిపత్యం సిద్ధించింది. 1707 లో ఫ్రెంచివారు ఇక్కడ కోటను కట్టి దాన్ని వారి పోలీసు ప్రధానకార్యాలయంగా ఉపయోగించుకుంటున్నారు.

1757వ సంవత్సరం మార్చి 23వ తేదీన నవాబ్ సిరాజుద్దౌలా ప్రతిఘటించినప్పటికీ కూడా [illegible] రాబర్ట్ క్లైవ్ చంద్రనగర్‌ను ముట్టడించాడు.

యూరప్‌లో ఇంగ్లీషువారికి, ఫ్రెంచివారికిమధ్య ఏర్పడిన సంఘర్షణ ఫలితంగా బెంగాల్‌లో ప్రశాంతికి భంగం కలగడానికి నవాబ్ ఎంతమాత్రం ఇష్టపడలేదు. నిజానికి ఫ్రెంచివారి పక్షం తన సేనానులలో ఒకరిని చంద్రనగర్‌కు పంపించాడు కూడా. అయితే, కడకు క్లైవ్ నగరాన్ని ఆక్రమించుకోగలిగాడు.

"ఏడు సంవత్సరాల ఆంగ్లో-ఫ్రెంచియుద్ధం" ముగిసి పారిస్‌లో సంధిపత్రంపై సంతకాలు జరిగిన పిమ్మట ఇండియాలో ఇంగ్లీషువారు చంద్రనగర్‌ను తిరిగి ఫ్రెంచివారికి అప్పగింతపెట్టారు.

దీనితర్వాత మరొక మూడుసార్లు ఇంగ్లీషువారు చంద్రనగర్‌ను ఆక్రమించుకొన్నారు. కడకు 1815లో నెపోలియానిక్ యుద్ధాలు ముగిసిన పిమ్మట చంద్రనగర్ ఏకంగా ఫ్రెంచివారికి ఆధీనం చేయబడింది అప్పటినుంచి కూడా ఈ నగరం ఫ్రెంచి స్థావరంగానే వుంటున్నది.

చంద్రనగర్ కలకత్తాకు 21 మైళ్ళ దూరంలో హుగ్లీనది ఒడ్డున వున్నది. దానిపొడవు నాలుగు మైళ్లు, వెడల్పు ఒకమైలు.

గత జూన్ 19వ తేదీన ప్లెబిసైట్ జరగడానికి పూర్వం ఇండియాలో కలిసిపోవడానికి తన నిశ్చయాన్ని చంద్రనగర్ పురపాలక సంఘం నాలుగుసార్లు ప్రకటించింది.

మొన్న జరిగిన ప్లెబిసైట్‌లో ఈ నగరం ఇండియన్ యూనియన్‌లో కలిసిపోవడానికి అనుకూలంగా 7,473 వోట్లు, దానికి వ్యతిరేకంగా 114 వోట్లువచ్చాయి.

"ముందున్నది మంచికాలం"

ట్రిగ్వేలీ ఆశాభావం

కోపెన్‌హాగన్, ఆగస్టు 13—

మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వేలీ నేటిరాత్రి డేనిష్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, యుద్ధానంతర ప్రపంచంలో క్లిష్టాతిక్లిష్టమైన రాజకీయ సంక్షోభాన్ని మనం చూశాము. అయినా మంచికాలం ముందున్నదనే నా విశ్వాసం. నేను ఆగస్టు 13 వ తేదీ సర్వసాధారణంగా రాజకీయ సంక్షోభాలు మరీ విషమిస్తూ వుండేది. ఈ మాసంలోనే అయినా నేను సాయంత్రం ఉన్నంత భయరహితంగా నేను ఎప్పుడూ ఉండలేదు. ప్రపంచం అంతా ఇలాగే వుంది.

"1949 ఆగస్టులో ప్రపంచంలో రాజకీయంగా విషమ సమస్యలు ఏమీలేవు. గత సంవత్సరం పరిస్థితి వేరుగావుంది. అప్పుడు బెర్లిన్ సమస్య అతిక్లిష్టంగా వుంది.

"నన్ను అపార్థం చేసుకోకండి ప్రపంచంలో భిన్నములైన రాజకీయాదర్శములు వున్నంతకాలము సంక్షోభావాతావరణాన్ని మనం ఎదుర్కొనకతప్పదు

"అయితే బెర్లిన్ సమస్య సందర్భంలో వలె అగ్రరాజ్యాలమధ్య అంత బహిరంగంగా విభేదాలు తిరిగివస్తాయంటే నేను విశ్వసించడంలేదు అంతా సవ్యంగా జరిగినట్టయితే—అట్లు జరుగుతుందనే నా విశ్వాసం—యుద్ధప్రమేయంలేని కొత్త స్నేహ సంబంధాలు మానవకోటి ఎదుర్కొనగలదని నా విశ్వాసం."

పాలస్తీనాలోను ఇండొనేసియాలోను, కాశ్మీరులోను మిత్రరాజ్యసమితి [illegible] ఈ ప్రాంతాలలో మిత్రరాజ్యసమితి [illegible] 'శాంతిం భూషణం'(?) అన్నసత్యాన్ని మనం మరిచిపోరాదు.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 16—

అమ్మకం పన్ను	రు. అ. పై.	
సవరం రిల్లరధర	75 4.0	
పాత్రా బంగారం	11[illegible] 8.0	
మూసా బంగారం	1 3 0.0	
వెండి పందకులాలు	164 8.0	
వెండి తులం	1-11.0	
వేరుశెనగ గింజలు		
(581 వీసులు) మెసిన్ వరకు		
బజారు ధర	170.0.0	180.0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	370.0.0	372.0.0
కొబ్బరినూనె		
(37 పౌన్లు) గలడబ్బా 1కి		83. 4.0
ఆముదం		
కమర్షియల్ "తిరు" (600 పౌన్లు) బాడువ	2[illegible]0.0.0	285.0.0
పంచదార		
ఉయ్యూరు (2 అందరు)	115.0.0	116.0.0
హాస్పేట (2 అందరు)	స్టాకులేదు	
చిల్లర ధర) వీసె 1-3		1.11.0
బోరా (తెలుపు) (25 పౌనులు)		12- 0.0
షుగర్ (క్యాండీ) ..		15- 0.0
ఫ్లవర్ షుగర్ (క్యాడీ) ..		16. 0.0
కాన్‌పూర్ (2 అందరు)	114- 0.0	117.0.0
శివానగర్ (2 అందరు)		20- 0.0

1949 విరోధినామ సంవత్సర
శ్రావణ బహుళ అష్టమి
బుధవారం ఆగస్టు 17-వ తేదీ
అష్టమి సాయంత్రం 5.2 గంటలవరకు
కృత్తికా నక్షత్రం రాత్రి 10.37 గంటలవరకు
వర్జ్యం: పగ 9.26 మొదలు 11.12 వరకు

రేడియో

(బుధవారం, ఆగస్టు 17)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు; 7.30 పాట: టూటుపల్లి వరలక్ష్మి 8.15 [illegible] చిట్టూరి రామకృష్ణరావు.

మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1.0 గంటకు రికార్డులు; 1.40 రికార్డులు; 1.50 తెలుగులో వార్తలు, 2.0 గంటలకు రికార్డులు; 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, 4.0 గంటలకు ప్రాథమికపాఠశాలా విద్యార్థులకు, 5.30 వయొలిన్: కోట రామకృష్ణయ్య 6.10 స్థానిక ప్రకటనలు; వాతావరణం; 6 20 ఉపన్యాసం: [illegible] 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రికార్డులు; 7.45 కవిదర్శనం, 8.0 గంటలకు వీణ: ముంగు శివానందశాస్త్రి. 8.30 పాట: టూటుపల్లి వరలక్ష్మి. 9.15 రికార్డులు; 9.30 వీణ ముంగు శివానందశాస్త్రి 10.0 గంటలకు ప్రసార సమాప్తి.

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7-30 వీణ: [illegible] రామన్, 8.15 రికార్డులు;

211.3, 41 32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు; 4.30 రికార్డులు; 5-30 పాట: పి. కాళింగరావు, 6.10 స్థానిక ప్రకటనలు. వాతావరణం; 6.30 పాట: గంగాధర్ సుబ్రహ్మణ్యం. 7 గంటలకు పాట: టి. ఎస్. మహదేవయ్యర్ 7.30 వయొలిన్ ఇ. ఆర్. పద్మనాభ భాగవతార్, 8.30 పాట: పలయూర్ కె. వెంకట్రామన్, 10.0 గంటలకు రికార్డులు.

41.32 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 8.30 పాట; కె. సి. జయం.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1.50 తెలుగున వార్తలు, 2.0 గంటలకు గోష్ఠీవాద్యం, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 2.45 రికార్డులు, 4.0 గంటలకు ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

60.98 మీటర్లలో సాయంత్రం 6.20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 గంటలకు తెలుగున వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 8.0 గంటలకు "విశ్వరూప సందర్శనం"-రూపకం రచన: గోపీచంద్, 8.30 వేణువు: ఎన్. కె. 10.30 ప్రసార సమాప్తి.

గోరంట్ల గ్రామ కరణంపై కాల్పు

దుండగుల దుస్సాహసం

కర్నూలు, ఆగస్టు 14—

[illegible] దుండగీండ్లు కొంతమంది [illegible]కి 25 మైళ్ళ దూరంలోవున్న గోరంట్ల గ్రామకరణంపై తుపాకీపేల్చి తీవ్రంగా గాయపరచినట్లు వార్త వచ్చినది.

ఈ దుర్ఘటనకు [illegible] గ్రామస్థులు కేకలువేయగా దుండగీండ్లు పారిపోయారు.

గాయపడ్డ కరణం ప్రభుత్వాసుపత్రిలో చేర్పబడ్డాడు. ఆయనపరిస్థితి [illegible]

మీ ఇష్టమైన తేనీటి గుర్తు
రెండాకులు ఒక మొగ్గ



త్వరితముగా అందచేయ బడునుగాన సరి క్రొత్తగానుండును
బ్రూక్ బాండ్ టీ
BB-1

పూర్వము - ఇప్పుడు



పూర్వ స్త్రీలు, వేప, బబ్బాంశ్(?) మొదలగు చెట్ల పుల్లలలో దంతములను శుభ్రపరచి కలిరము ఆరోగ్యముగ నుంచుకొనిరి.
[illegible] సరిగా ఉపయోగించుటచే [illegible] నోటిని దంత [illegible] కోలినస్ టూత్ పేస్టును వాడవచ్చును.
KOLYNOS

సోల్ కన్సెషనెయర్స్ జియొఫ్రీ మానర్స్ అండ్ కో. లిమిటెడ్.
బొంబాయి - కలకత్తా - మదరాసు - ఢిల్లీ

హావు మీ అదృష్టము చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదియు, మీ వంటు అయిన ధర్మగురించియు మీరు తెలుసుకొనగోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని మీ కిష్టమగు ఒక పుష్పము పేరును, మీరు వ్రాయు తేదీ వేర వివరించుయు(?), మీ సరియైన చిరునామాయు వెంటనే వ్రాసి పంపుము.
జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, మీ వ్యవహారములో మీరు జయముకలుగును. మీ ఉద్యోగము విషయంలో మంచి చెడ్డలు, వ్యాపారం, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ అకస్మాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి వ్రాసి [illegible] రు 1-4-0 లకు మాత్రము వి. పి నా పంపగలము (వి పి ఖర్చు ప్రత్యేకం) దుష్టగ్రహము లవైన పుష్పమునకు శాంతిచేయు విధానంకూడా తెలుపుచు [illegible] వివరములు మా చీటీపైని పంపబడును [illegible]
Shree Swami Satyanarain Jyotish Ashram (A P M), Hoshiarpur

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express" Press, Old Madras Club Compound CLUB HOUSE, Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938.

సంపుటి 12 సంచిక 130
8 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం 18-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

బర్మా: కామన్‌వెల్త్‌లో తిరిగి ప్రవేశిస్తుందా?

లండన్, ఆగస్టు 16—

కమ్యూనిజం వ్యాప్తి నరికట్టగలగడంకోసమని బర్మా అధినివేశ రాజ్యం ప్రతిపత్తితో కామన్వెల్త్ రాజ్యాల కూటమిలో తిరిగి చేరగోరుతున్నట్లు "డెయిలీ గ్రాఫిక్" పత్రిక నేడు ప్రకటించింది.

విదేశాలనుంచి దిగుమతుల తగ్గింపు కార్యక్రమం

ప్రణాళికను తయారు చేయడానికై ఇండియా మంత్రులతో ఉపసంఘ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 17—

ఇటీవల జరిగిన ఇండో-బ్రిటిష్ ఆర్థిక ఒడంబడిక ప్రకారం విదేశాలలో మారకం విషయమై ఇండియాకు చేకూరినకొద్ది సౌకర్యంతో ఇతరదేశాలనుంచి దిగుమతి చేసుకొనవలసిన వస్తువులను గురించి ఒక ప్రణాళికను ఇండియా మంత్రులు కొందరితో నియమించబడిన ఉపసంఘం తయారుచేస్తున్నది.

ఈ నెలాఖరులోగా ఈ ప్రణాళిక తయారుకావచ్చు.

పైన వివరించిన సంగతిని ఇండియా ఆర్థిక మంత్రి డాక్టర్ జాన్‌మత్తయ్ నేడు వెల్లడిస్తూ విదేశాలనుంచి వస్తువులను ఖరీదు చేసేటప్పుడు అతి జాగ్రత్తగా ఆలోచించడం అత్యవసరమని, సాధ్యమైనంతవరకు ఖర్చును తగ్గించి పొదుపుగా వ్యవహరించవలసిన అవసరాన్ని ఇండియా మంత్రులందరికీ తాను స్పష్టపరచి, వారి ఒప్పందినానని కూడా అన్నారు.

విదేశాలనుంచి దిగుమతులను సర్వసాధారణంగా ఆర్థిక, వాణిజ్య, పారిశ్రామిక కాఖల ఉన్నతులతో ఉపసంఘం [illegible] ఉపసంఘం తయారుచేసిన ప్రణాళికను ఇండియా ప్రభుత్వంచే నియమింపబడిన అధికార సూచనల సంఘం ఆమోదించిన పిమ్మట ఆ ప్రణాళికను వాణిజ్యశాఖ అమలుజరుపగలదని డాక్టర్ జాన్ మత్తయ్ అన్నారు.

ఓపెన్ జనరల్ లైసెన్సు విధానాన్ని వదిలివేయడంవల్ల [illegible] డాక్టర్ జాన్ మత్తయ్ బ్రిటన్‌తో చేసుకొనివచ్చిన ఆర్థిక ఒడంబడికవల్ల దేశాన్ని రక్షించగలిగానని [illegible] డాక్టర్ మత్తయ్ అంగీకరించారు.

[illegible]

జాతీయ భాషా స్వరూపం

డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిర్వచనం

వివిధ భాషా సాంప్రదాయాలను విలీనం చేసుకోగల హిందీ సర్వజన సమ్మతం కాదగునని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 16—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, జాతీయ భాషా సమస్యపై నేడొక ప్రకటనచేస్తూ జాతీయభాష అనేది అధిక సంఖ్యాకులకు సుబోధకంగావుండి, ఇతర భాషా పదజాలాన్నే గాకుండా వాక్యరచనా విధానాన్నికూడా స్వీకరించగలిగి, ఉత్తరాదివారి దక్షిణాదివారి భాషలనుకూడా సులభంగా రచించడానికి వీలైన లిపిని కలిగివుండాలని పేర్కొన్నారు.

[illegible]

తేలిక—లిపి

[illegible]

సుబోధకమైన పదజాలం

[illegible]

సులభశైలి

[illegible]

ఇండియాపై రష్యా ఆరోపణ

బ్రిటన్, అమెరికాల పంథా అనుసరిస్తున్నదని

లండన్, ఆగస్టు 16—

ఇండియా పాకిస్థాన్‌లు బ్రిటిష్ అమెరికన్ సైనిక ఆర్థిక రాజకీయ విధానాలకు అనుగుణంగా [illegible] మాస్కో రేడియో నేడు వ్యాఖ్యానించింది.

[illegible]

బాంగ్‌కాక్‌లో కమ్యూనిజం బెడద

బాంగ్‌కాక్, ఆగస్టు 15—

[illegible]

సరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పు చెప్పేవరకు చెన్నపురి రాజధానిగా ఆంధ్రరాష్ట్రం

—అయిదు ఆంధ్ర సంస్థల తీర్మానం

(మన విలేకరి)

విజయవాడ, ఆగస్టు 16—

కమ్యూనిస్టు బెడద తొలగిందాలన్నా, హైదరాబాదు సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కావలన్నా, ముక్కోటి ఆంధ్రుల చిరకాల వాంఛ తీర్చాలన్నా సత్వరాంధ్రరాష్ట్ర నిర్మాణం జరగాలని అయిదు కాంగ్రెసేతర ప్రజాసంస్థలు రాష్ట్రపతికి, కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సభ్యులకు ఒక మెమోరాండం అందజేసినవి. ఆంధ్ర స్వరాజ్యపార్టీ, ఆంధ్రాపార్లమెంటరీ క్లబ్, ఆంధ్ర మెర్చెంట్లు తరగతుల ఫెడరేషన్, ఆంధ్ర డాక్టర్ల ఫ్రాటర్నిటీ, పశ్చిమ కృష్ణా రాజీ సమితివారు [illegible]

[illegible]

ఈజిప్టుమంత్రి రాజీనామా

విదేశాంగ విధానంపై విభేదాల ఫలితం

కైరో, ఆగస్టు 17—

[illegible]

ఇండో-చైనాలో ఫ్రెంచి ప్రభుత్వ సైన్యాల కొత్త ముట్టడి

సింగపూర్, ఆగస్టు 16—

చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు సమీపించకుండానే ఇండో-చైనా ఈశాన్యభాగంలోని కీలకప్రాంతం టోన్‌కింగ్‌పై తిరిగి తమ ఆధిపత్యం నెలకొల్పుకొనడానికి ఫ్రెంచి సైన్యాధికారులు ప్రబల ప్రయత్నాలు చేస్తున్నారు.

[illegible]

వెనకబడిన దేశాలకు ఆర్థిక సహాయ ప్రణాళికలు

—మిత్రరాజ్యసమితి ఆమోదం

జెనీవా, ఆగస్టు 16—

ప్రపంచంలో వెనుకబడిన దేశాల ఆర్థిక పురోభివృద్ధి ప్రణాళికలపై మిత్రరాజ్యసమితి ఆర్థిక, సాంఘిక వ్యవహారాల సంఘంలో వోటింగ్ జరిగినప్పుడు రష్యా, బైలో రష్యా పోలెండ్ గైర్‌హాజరైనవి. ప్రతిపాదనకు అనుకూలంగా వచ్చిన వోట్లు పదిహేను, ప్రతికూలంగా నాస్తే.

[illegible]

అట్లాంటిక్ రాజ్యాలకు ఆయుధ సహాయం

ట్రూమన్ కార్యక్రమానికి ప్రతినిధులసభ ఉపసంఘం ఆమోదం

చైనాకు సహాయం నాస్తి

వాషింగ్టన్, ఆగస్టు 16—

యూరోపియన్ దేశాలకు ఆయుధ సహాయం చేసే సందర్భంలో ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రతిపాదించిన కార్యక్రమాన్ని అమెరికన్ ప్రతినిధుల సభకు చెందిన విదేశ వ్యవహారాల సంఘం ఎట్టి కోతలు లేకుండానే ఆమోదించింది.

చైనా నేషనలిస్టు ప్రభుత్వాన్ని ఈ కార్యక్రమంలో చేర్చడానికి సంఘం నిరాకరించింది.

[illegible]

సెనేట్‌లో విచారణల పునఃప్రారంభం

వాషింగ్టన్, ఆగస్టు 16—

[illegible]

పశ్చిమ బెర్లిన్‌కు మార్షల్ పథకం

ఫ్రాంక్‌ఫర్ట్, ఆగస్టు 16—

[illegible]

"మార్పే జీవితానికి ప్రధాన ధర్మం" —డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 17—

"మార్పే జీవిత ప్రధానధర్మం. ఒక్కొక్క మార్పు దేశంలో మహత్తర పరిణామాలు కలిగిస్తుంటుంది. మార్పే లేనిపక్షంలో జీవితం స్తబ్దమై నిస్సారమై నిరర్థకమవుతుంది." [illegible]

[illegible]

పూచౌ పతనం

హాంగ్‌కాంగ్, ఆగస్టు 17—

[illegible] "హాంగ్‌కాంగ్" [illegible] ప్రకటించింది.

(తొలివార్తలు 4 వ పేజీలో)

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి సన్సు
రాజమండ్రి (M.S.M.RY)
మా 250 రకముల శాస్త్రీయ ఔషధములను
మా అనుభూత మందులను మాత్రలను మా వద్దను
మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగనుండును
మాకు ఆంధ్రదేశమందు సుమారు 100 ఏజన్సీలు కలవు

వేలం ప్రకటన

ఏలూరు జిల్లా కోర్టులో

O. S. 30/43 E P 32/48

వాది (D H B.) శ్రీ అల్లూరి సత్యనారాయణగారు

ప్రతివాదులు (J. Drs.- 1. శ్రీ రాజా యనుగంటి గోపాల వెంకట నరసింహ్వారాయణం బ. బ. బ. గారు

2. శ్రీ రాజా కందిమళ్ళ వెంకట్రామ నరసింహ్వా రావు బ. బ. బ. గారు. 3. శ్రీ రాజా కందిమళ్ళ శేషాచలరావు బ. బ. బ. గారు.

వేలం తేదీ 26—9—49

యీ దిగువ తెలియపర్చిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టువారి యెదుట 26.9.49 తేదీన ఉదయం 10 గం. లగాయతు వేలం వేయబడును. వేలపు షరతులు వాది వకీలుగారి ఆఫీసులో గాని, శ్రీ కోర్టు సెంట్రల్ నాజరు ఆఫీసులో గాని తెల్సు కొనవలెను.

— షెడ్యూలు —

ఐటం నెం. 1. పశ్చిమ గోదావరిజిల్లా పోలవరం తాలూకా నెం. 64 రు. అయ్యవారి పోలవరంయీనాం Village సుమారు యె 571.19 ట్లు గుడికట్టు మొత్తం గల గ్రామముకు హద్దులు:—

తూర్పు— నెం 44 రు. ఖండవాయిగ్రామము, పడమర— నెం 97 రు. తిరుమలదేవిపేటగ్రామమున్ను, నెం 99 రు. అప్పలరాజు గూడెం గ్రామమున్ను.

దక్షిణం— నెం 100 రు రామన్నపాలెం యీనాం గ్రామము.

ఉత్తరం— దర్భగూడెం.

యీ హద్దులమధ్య యె 571.19 ట్లు యిందులో వున్న గవర్నమెంటు యీనాంలు, పోరంబోకులు వగైరా ప్రతివాదులుకు గల ఆన్నిహక్కులు నానా విధ ఫలవృక్షములు సహా.

ఆదాయం రు. 600-0-0

upset price 10,000-0-0

గవర్నమెంటువార్కి చెల్లవలెనవి

అపెన్సుమెంటు రు. 240-0-0

జోడి. రు. 60-0-0

లోకల్ సెస్సులు. రు. 30-0-0

2. డిటో జిల్లా డిటో తాలూకా. నెం. 72 రు. కృష్ణాపురం అనే వేదాంతపురం యీనాం Village సుమారు యె 270.51 ట్లు గుడికట్టు మొత్తంగల గ్రామంకు హద్దులు:—

తూర్పు— నెం. 30 రాజమంద్రి గ్రామమున్ను, నెం 70 రు పరిపల్లి గ్రామమున్ను.

దక్షిణం— నెం. 71 రు రామానుజపురం యీనాం గ్రామం.

పడమర— నెం. 61 రు లక్ష్మీదు గూడెం.

ఉత్తరం— నెం. 73 రు. నాగవరం జమీందారీ గ్రామం.

యీ హద్దులమధ్య యె 70.51 ట్లు యిందులో వున్న గవర్నమెంటు యీనాంలు, పోరంబోకులు వగైరా ప్రతివాదులుకు గల యావత్తు హక్కులు, నానావిధ ఫలవృక్షములు సహా:—

ఆదాయం. రు. 800-0-0

upset price 5,000-0-0

గవర్నమెంటువార్కి చెల్లింపు

పలసిన అపెన్ మెంటు రు. 240-0-0

జోడి. రు. 160-0-0

లోకల్ సెస్సులు. రు. 30-0-0

3. డిటో జిల్లా, డిటో తాలూకా నెం. 65 రు షిల్లేపూడి యీనాం Village సుమారు యె. 250.09 ట్లు గల గుడికట్టు మొత్తంగల గ్రామమునకు హద్దులు:—

తూర్పు— నెం. 56 రు. అక్కంపేట గ్రామమున్ను, నెం. 66 రు. శ్రీనివాసపురం గ్రామమున్ను.

దక్షిణం— నెం. 105 రు. రామచర్లగూడెం గ్రామం.

పడమర— నెం. 104 రు. పేగవరం గ్రామమున్ను నెం 55 రు. మైసనగూడెం గ్రామమున్ను.

ఉత్తరం— నెం. 45 రు. గణపవరం గ్రామమున్ను, నెం. 118 రు. జాయన వారిగూడెం గ్రామమున్ను.

యీ హద్దులమధ్య యె 250.09 ట్లు యిందులో వున్న గవర్నమెంటు యీనాంలు, పోరంబోకులు వగైరా ప్రతివాదులకుగల యావత్తుహక్కులునానా విధ ఫలవృక్షములు సహా.

ఆదాయం. రు. 400-0-0

upset price 8,000-0-0

గవర్నమెంటువార్కి చెల్లవలసి

అపెన్సుమెంటు రు. 357-15-4

జోడి. రు. 287-0-0

లోకల్ సెస్సు రు. 44-10-8

ఏలూరు వల్లూరి బలరామ కృష్ణ,

25-7-49. వాది (D.H.R) తరఫు వకీలు.

సుమారు 200 టన్నుల పంతెన సామానులు— గర్డర్లు, చానల్స్, ఆంగిల్స్, ప్లేట్లు, బోల్టులు, వట్టాలు, రివెట్లు, కాయ్యదూలములు, ఉక్కుస్లిండర్లు, కాస్టు ఐరన్ సీపాయిలు, ఇనుప సామానులు, ఇతర ఇంజనీరింగు స్టోర్సు— తే 22-8-1949 దీ సోమవారం, ఉదయం 10 గంటలమొదలు, అవడిలో (పట్టాభిరాం రైల్వే స్టేషన్) డేన్ అర్డినెన్సడిపో (206 D.I.C.D.) పెద్ద యేలం వేయబడును.

మద్రాసు అర్. సి. డి. వారి ప్రత్యేకం (వకారత్న గారి అండ్ కో., మద్రాసు (గవర్నమెంటు ఆక్షనర్లు) వారు యేలం జరిగింపరు.

పూర్తి వివరములుగల లిస్టులు పంచబడుచున్నవి.

ఆంధ్రపత్రిక

ఆంధ్రుల ... దినపత్రిక

1949 ఆగస్టు 18, గురువారం

కరాచీ సంఘటన

అ్రధమ సాధనాలు ఉత్తమ ఫలితాల నివ్వలేవనడమే గాంధీజీ జీవిత సందేశం.

ఈ సందేశ సమర్థనే ఆల్డస్ హక్స్లీ వ్రాసిన మహద్గ్రంథం,— "ఎండ్స్ అండ్ మీన్స్."

ఈ సందేశ నిరూపణే ఆగస్టు 15 వ తేదీని కరాచీలో జరిగిన దుస్సంఘటన.

పాకిస్థాన్ సృష్టికి వినియోగించబడిన సాధనం—విద్వేషం.

విద్వేషంలోకూడా అతి నిందాస్పదమైన, అత్యంత క్రౌర్య పూరితమైన మతవిద్వేషం.

ఏమైతేనేమి, పాకిస్థాన్ ఉద్యమ నిర్వాహకుల లక్ష్యం నీడేరింది; పాకిస్థాన్ సంస్థాపన జరిగింది. ఇప్పుడిక ఇండియా, పాకిస్థాన్లు సామరస్య పూర్వకంగా ఒండొంటితో వ్యవహరించుకోవచ్చు గదా? ఇవి సరిహద్దు రాజ్యాలు గనక, సామరస్య పూర్వకంగా జీవించలేకపోతే, రెండింటికీ అనేక రూపాలలో, అశేషమైన కష్టనష్టాలు తప్పవు గదా?

అయినప్పటికీ మొన్న కరాచీలో ఏమి జరిగిందో చూడండి: అక్కడి ఇండియా హైకమిషనర్ కార్యాలయంపై భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో భారతీయ త్రివర్ణ పతాకాన్ని ప్రతిష్ఠించేసరికి, దాన్ని దించివేస్తారా, లేదా అనీ పేలాది పాకిస్థానీయులు మొండి పట్టుదల చూపించారు.

భారత పతాక సరసనే పాకిస్థాన్ పతాకను సయితం ఎగరవేయాలని కోరడం ముందు జరిగింది, అందుకు సమ్మతించగా "మీ పతాక ఎంత పెద్దదో, మాదీ అంత పెద్దదే కావా" అని మూర్ఖించడం జరిగింది.

ఇంతేకాదు. భారత పతాకను దింపివేసిన పిమ్మటకూడా ఇండియా హైకమిషనర్ కార్యాలయంపై ముట్టడి కొనసాగించడానికి పూనిక చూపబడింది.

ఏ దేశంలోనైనాసరే, అక్కడి ఏ విదేశ ప్రతినిధి కార్యాలయమైనా తన భవనంపై తన జాతీయ పతాకను ప్రతిష్ఠించుకోవచ్చు. సామాన్య సమయాలకే వర్తించే ఈ అంతర్జాతీయ నియమం జాతీయ పర్వదినాలకు విశేషించి వర్తిస్తుంది.

ఎంతో దూరం పోవడం దేనికి? మన రాజధానీ నగరంలోగల పాకిస్థాన్ హైకమిషనర్ కార్యాలయంపై కొన్ని నెలలుగా పాకిస్థాన్ పతాక ఎగురుతున్నది.

ఢిల్లీలో పాకిస్థాన్ హైకమిషనర్ కార్యాలయంపైగల పాకిస్థాన్ పతాకకు ఎంత మర్యాద చూపబడుతున్నదో, కరాచీలోని ఇండియా హైకమిషనర్ కార్యాలయంపైగల భారత పతాకకు అంతే మర్యాద చూపబడవద్దా? ఇదే అంతర్జాతీయ సంప్రదాయం కాదా? దీనికి భిన్నం జరగడం అంతర్జాతీయ న్యాయసూత్రాల తృణీకరణే కాదా?

అయినా, పాకిస్థాన్ ప్రధాని కరాచీ దుస్సంఘటన సందర్భంలో ఏ విధంగా వర్తించాడో గమనించండి: తన కార్యాలయంపై ముట్టడికి యత్నం జరుగుతున్నదని, తనకు, తన వారికి ప్రమాదం సంభవించవచ్చునని ఇండియా హైకమిషనర్ వర్తమానం చేయగా మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ స్వయంగా కదిలివచ్చారు. వచ్చినవారు "మీరు చేస్తున్నది తగనిపని సుమీ!" అని మందలించడానికి మారుగా, "పాకిస్థాన్ పతాక గౌరవాన్ని కాపాడ్డానికి మరణించిన మహావీరుని ఆత్మశాంతికి ప్రార్థనలు జరపడానికి మీ మీ గృహాలకు మరలిపొండి" అని విజ్ఞప్తి చేశారు.

పాకిస్థాన్ పతాక గౌరవప్రసక్తి ఎక్కడ వచ్చిందో—ఎందుకు వచ్చిందో—ఈ విజ్ఞప్తి చేసిన పాకిస్థాన్ ప్రధానికే తెలియాలి. ఇరుగు పొరుగు మిత్రరాజ్య ప్రతినిధి కార్యాలయంపైనుంచి ఆ మిత్రరాజ్య పతాకను పెరికి పారవెయ్యడానికి పోలీసులను ధిక్కరించి, కార్యాలయావరణలోకి జొరబడుతున్న వారిపై కాల్పులు జరిగితే, ఆ కాల్పులవల్ల ఒకడు మరణిస్తే, ఆ మరణించినవాడు మహావీరుడు ఏ విధంగా కాగలడో కూడా, పాకిస్థాన్ ప్రధానికే తెలియాలి.

ఈ విషయాలు లోకానికి దురూహ్యమైనవైనా, ఒక్కటిమాత్రం సుస్పష్టమే.

పాకిస్థాన్ సృష్టి విద్వేషంద్వారా జరిగింది. అందువల్ల విద్వేష ప్రోత్సాహంలేకుండా దానికి మనుగడే లేనట్టున్నది.

పాకిస్థాన్ ప్రధాని ఇండియా విషయమై అసంగతంగా ప్రవర్తించడం ఇది మొదటిసారికాదు. ఈ మధ్య ఈద్ పండుగ సందర్భంలోకూడా ఆయన ఇండియాను గురించి నిందాగర్భమైన ప్రసంగం చేశారు.

ఇట్టి విషయాలలో మన ఔదార్యాన్ని, మన సహనాన్ని పిరికితనంగా, చాతకానితనంగా పాకిస్థాన్ ప్రధాని భావిస్తున్నదేమో తెలియదు. అయితే, దీన్ని మించిన అపోహ మరి లేదని ఆయనకు ఇకనైనా మనం ఎన్నటికీ మరపురాని విధంగా నచ్చజెప్పాలి.

మిత్రరాజ్యసమితికి నేపాల్ సభ్యత్వ దరఖాస్తు

చర్చను వాయిదావేయాలని యూక్రెయిన్ ప్రతిపాదన

లేక్‌సక్సెస్, ఆగస్టు 16— మిత్రరాజ్య సమితిలో సభ్యత్వంకొరకు నేపాల్ పెట్టుకొన్న దరఖాస్తుపై చర్చను వాయిదా వేయవలెనని భద్రతాసంఘానికి చెందిన సభ్యత్వనిర్ణయ సంఘాన్ని నేడు యూక్రెయిన్ కోరింది.

నేపాల్ సర్వస్వాతంత్ర్య ప్రతిపత్తికి సంబంధించి సేకరించబడిన వివరాలు ఆగస్టు 10వ తేదీన తనకు అందజేయబడినందున వాటిని పరిశీలించడానికి తగినంత వ్యవధిలేనందునే కారణంతో దరఖాస్తుపై చర్చను వాయిదా వేయాలని యూక్రెయిన్ ప్రతినిధి కోరాడు.

గత మే 24వ తేదీన జరిగిన సమావేశంలో సభ్యత్వనిర్ణయ సంఘం పంపిన విజ్ఞప్తి సమాధానంగా నేపాల్ తన ప్రతిపత్తికి సంబంధించిన వాస్తవ వివరాలను అందజేసింది ఇతరదేశాలతో నేపాల్‌కు గల విదేశాంగ రాయబార సంబంధ బాంధవ్యాలు ఆ సమాధానంలో వివరించబడ్డాయి.

నేపాల్ దరఖాస్తుపై చర్చలను వాయిదా వేయడానికి తమకెట్టి అభ్యంతరం లేదని ఫ్రెంచి, చైనీస్ ప్రతినిధి వర్గాలు తెలియజేశాయి.

నేపాల్ ప్రతిపత్తిని గురించి తగు వివరాలను ప్రత్యక్షంగా తెలుసుకోగలిగే నిమిత్తం ఈ సమావేశ చర్చలకు నేపాల్ ప్రతినిధిని కూడా ఆహ్వానించాలని చైనా ప్రతినిధి ప్రతిపాదించారు. దీనిని అర్జెంటీనా, ఈజిప్టులు బలపరిచాయి.

నేపాల్ దరఖాస్తుపై చర్చను వాయిదా వేయాలని యూక్రేనియన్ ప్రతినిధి కోరడం కోరదగినదని బ్రిటిష్ ప్రతినిధి తెలియజేశారు.

సంఘాధ్యక్షుడు మిస్టర్ ఎ. ఎ. సోల్టావ్ చర్చ వాయిదావేయబడాలని యూక్రెయిన్ కోరినందున నేపాల్ ప్రతినిధిని ప్రస్తుతం ప్రశ్నలు వేయనక్కరలేదని చైనీస్ ప్రతినిధిని కోరాడు.

పిమ్మట చైనా, కెనడియన్ ప్రతినిధులు కలిసి నేపాల్ ప్రతినిధిని లిఖితపూర్వకంగా రాక, వాద్యాప్రశ్నలవేసి అవసరమైన వివరాలను రాబట్టడానికి అనుమతించవలసిందిగా కోరారు. అమెరికా ప్రతినిధి ఈ సూచనను బలపరిచాడు.

ఒక రాజీ విధానాన్ని రూపొందించే నిమిత్తం సమావేశం అయిదు నిమిషాలపాటు వాయిదా వేయబడింది పిమ్మట తిరిగి సమావేశమైనపిదప నేపాల్ దరఖాస్తుపై చర్చ వచ్చే మంగళవారం వరకు వాయిదా వేయబడాలని యూక్రెయిన్ ప్రతినిధి తెలియజేశాడు

అంతట చైనా ప్రతినిధి తాను నేపాల్ ప్రతినిధిని అడిగదల్చుకున్న ప్రశ్నలను వచ్చే సమావేశంవరకు అడిగకుండా వుంచడానికి సమ్మతించాడు.

ఆగస్టు 15

విదేశ రాయబారులకు గవర్నర్-జనరల్ విందు

న్యూఢిల్లీ, ఆగస్టు 15— భారత స్వాతంత్ర్య దినం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో నేడు గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచారి చేసిన విందులో విదేశరాయబారులు, ఇండియా ప్రభుత్వం మంత్రులు మున్నగు 3000 మంది అతిథులు పాల్గొన్నారు. సువిశాలమైన మొగల్‌గార్డెన్స్‌లో ఈ విందు జరిగింది. విందు సమయంలో గవర్నర్ జనరల్ స్వయంగా నలువైపుల తిరుగుతూ వచ్చిన అతిథులతో సంభాషించారు. విందు అనంతరం గవర్నర్ జనరల్ అతిథులను అభినందించారు.

నేటి వుదయం ఢిల్లీలోని విదేశరాయబారులందరి తరఫున చైనా రాయబారి గవర్నర్ జనరల్‌ను సందర్శించి భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో అభినందనలు తెలియజేశారు. గవర్నర్ జనరల్ విదేశరాయబారులకు, వారిదేశాలకు తమ కృతజ్ఞతను తెలియజేస్తూ ప్రపంచంలో శాంతి, సౌభాగ్యాలు చిరకాలం నిలవాలని, అందుకు అన్ని దేశాలు కృషి చెయ్యాలని ఆశించారు.

ఢిల్లీలోని భారత పత్రికావిలేకరులు, విదేశ పత్రికావిలేకరులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో ఇష్టాగోష్ఠి సమావేశం జరిపారు

సర్వసేనాధిపతి సందేశం

సర్వసేనాధిపతి మేజర్ జనరల్ కరియప్ప స్వతంత్ర దినోత్సవం సందర్భంలో భారత సైనికులకు సందేశంయిస్తూ గడచిన రెండేళ్ళనుంచి మాతృదేశానికై సైనికులు చేసిన కృషిని త్యాగాన్ని ప్రశంసించారు. ప్రపంచంలోని ఉత్తమ సైన్యాలలో ఒకటిగా భారత సైన్యాన్ని తయారుచెయ్యడానికి సైనికులంతా కృషి చేయగలరని ఆశించారు.

నాయకులకు మైసూరుప్రధాని జోహార్లు

స్వతంత్ర దినోత్సవం సందర్భంలో మైసూరు ప్రధాని శ్రీ కె. సి. రెడ్డి రేడియోలో ఉపన్యసిస్తూ భారతప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూను, ఉపప్రధాని సర్దార్ వల్లభాయిపటేలును అభినందించి, ప్రజల జీవితప్రమాణం అభివృద్ధిచెందడానికి అందరు కృషిచేయాలని కోరారు.

ఇండియాలో పాకిస్థాన్ హైకమిషనర్ మిస్టర్ మహ్మద్ ఇస్మాయిల్ సందేశం

"భారత స్వాతంత్ర్య దినం ద్వితీయ వార్షికోత్సవం ఈ సమయంలో మా హృదయపూర్వకమైన అభినందనలను స్వీకరించండి. మన రెండుదేశాలకు ఈ ద్వితీయ వార్షికోత్సవం సమాన ప్రాముఖ్యం కలదే. పరస్పర సహకారంతో మనం పరిష్కరించవలసిన సమస్యలు ఎన్నో వున్నాయి. ఇవన్నీ ఈ సంవత్సరం పరిష్కరింపబడగలవని, మన రెండుదేశాల ప్రజలు సౌభాగ్యాభ్యుదయాల వైపుకు పురోగమించగలరని ఆశించుదాము."

గవర్నర్ జనరల్ శ్రీమాన్ రాజగోపాలాచారి సమాధానం యిస్తూ యిలా అన్నారు.

"మీసందేశానికి కృతజ్ఞత. మీరు పేర్కొన్న విషయాలన్నిటితో ఏకీభవిస్తూ ఈ రెండు దేశాల ప్రజలు శాంతి సౌఖ్యాలతో వర్ధిల్లగలరని ఆశిస్తున్నాను.

ఇండియాలో బ్రిటిష్ హైకమిషనర్ సర్ ఆర్చిబాల్డ్ నై

"ఇండియా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవం నాడు తమ వ్యక్తిగత శుభాకాంక్షలు తెలియజేయుమని మిస్టర్ మాల్కం మేగ్డనాల్డ్ నన్ను కోరారు. మీరు ఇచ్చే సమాధానంనాకి పంపగలను."

గవర్నర్ జనరల్ సమాధానం. "మిస్టర్ మేగ్డనాల్డ్ వ్యక్తిగత సందేశానికి నాకు చాలా సంతోషం కలిగింది. ఇందుకు మా కృతజ్ఞతను మీ రాయనకు తెలియజెయ్యాలని కోరుతున్నాను"

గోవాలోని పోర్చుగీస్ ఇండియా గవర్నర్ జనరల్

"మీ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో మీకు, మీ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను."

ఇండియా గవర్నర్ జనరల్ సమాధానం: 'మీరు పంపిన శుభాకాంక్షలకు నా తరఫున, మా ప్రభుత్వం తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను.'

హాలెండ్ రాణి హర్ మెజస్టీ జూలియానా

"మీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో నా హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను."

గవర్నర్ జనరల్ సమాధానం:—"మీ సందేశానికి చాలా కృతజ్ఞతను."

ఇండియాలోని అమెరికా రాయబారి

ఇండియాలోని అమెరికా రాయబారి మిస్టర్ లాయ్ హెండర్సన్ పండిట్ నెహ్రూకు క్రింది సందేశం పంపారు.

"ఈ శుభసమయంలో మీకు, మీ ప్రజలకు నా అభినందనలు.మీ ప్రజల శక్తి, పట్టుదల కారణంగా, నాయకుల వివేక, సాహసాల కారణంగా స్వతంత్రం లభించిన పిమ్మట తటస్థించిన మహా ప్రమాదాలను అధిగమించి ప్రపంచ క్షేమంకోసం కూడా పాటుపడే దేశంగా ఇండియా అవతరించింది. నాభావాలతో అమెరికా ప్రజలు, ప్రభుత్వం ఏకీభవించగలరు."

కాశ్మీర్ కమిషన్ అధ్యక్షుడు

శ్రీనగర్‌లోగల మిత్రరాజ్య సమితి కాశ్మీర్ కమిషన్ అధ్యక్షుడు పండిట్ నెహ్రూకు క్రింది సందేశం పంపారు. "ఇండియా స్వాతంత్ర్య దినం ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో నా

"పాకిస్థాన్ కలలు నిజంకావడం కల్ల"

స్వాతంత్ర్యవార్షికోత్సవసందర్భంలో కాశ్మీర్ ఉపప్రధాని వివరణ

జమ్ము, ఆగస్టు 16— నిన్న ఇక్కడ జరిగిన స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో కాశ్మీర్ ఉపప్రధాని బక్షి గులాం మహమ్మద్ ప్రసంగిస్తూ, కాశ్మీర్ ఇండియా సంబంధబాంధవ్యాలు శాశ్వతమైనవని, విచ్ఛేదించరానివని అన్నారు. కాశ్మీర్ ప్రజలు ఒక్కరు కూడా మిగలకుండా హతమారిపోయినాసరే పాకిస్థాన్ కన్న కలలు సఫలంకావడానికి అవకాశం ఇవ్వరని అన్నారు.

కాశ్మీర్‌లోని ప్రతి అంగుళపు భూమి కాశ్మీరులదేనని, పాకిస్థాన్ దుష్టభావనలు కుట్రలను ధ్వంసంచేసే ఏమయం సమీపిస్తున్నదని ఆయన అన్నారు.

"పరజోక్యం ఏమాత్రం సహించబోము"

ఇండొనేసియన్ సేనాని ప్రకటన

బటేవియా, ఆగస్టు 15— ఇండొనేసియన్ రిపబ్లిక్ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భాన జోగ్జాకార్తాలో ఉపన్యసిస్తుండగా ఇండొనేసియన్ సర్వసేనాని జనరల్ సుదర్మన్ తన సైన్యాలను ఉద్దేశించి ఒకప్రకటనలో ఎంతకష్టపడి అయినా విదేశాలు జోక్యంపెట్టుకోకుండా ఇండొనేసియాను కాపాడుకొనవలసినదిగా పురిగొల్పాయి.

గత నాలుగేళ్ళ కష్టసుఖాలని భావికాలంలో అవసరమైతే తిరిగి పోరాడడానికి పిలిచ్చే తక్షణం ఉపక్రమించాలనికూడా ఆయన అన్నాడు.

అంతర్జాతీయ కార్మికసంస్థతాలూకు ఇండియా శాఖా డెరెక్టర్ మిస్టర్ కె. ఇ. మాథ్యూ జనరల్ లండన్‌లో అఖిల ఆసియా కార్మిక మహాసభను ఏర్పాటు చేసేందుకై మంగళవారంనాడు కొలంబో వచ్చారు.

అభినందనలు తెలియజేస్తున్నాను. గవర్నర్ జనరల్‌కు నాకూ నా శుభాకాంక్షలు తెలపండి"

పాకిస్థాన్ గవర్నర్ జనరల్‌కు రాజాజీ ప్రత్యుత్తరం

భారత స్వాతంత్ర్యదినం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో పాకిస్థాన్ గవర్నర్ జనరల్ పంపిన శుభసందేశానికి శ్రీమాన్ రాజగోపాలాచారి క్రింది సమాధానం పంపారు.

"మీరు పంపిన శుభసందేశానికి కృతజ్ఞతలు. మన రెండుదేశాల మధ్య స్నేహ సంబంధాలు ఇతోధికంగా వృద్ధి చెందగలవని మా ప్రభుత్వం, ప్రజలు ఆశిస్తున్నారు."

"తెలివితేటలకంటె నీతి ముఖ్యం"

డాక్టర్ జాన్‌మత్తయ్ ప్రసంగం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో న్యూఢిల్లీ వై. యం. సి. ఏ లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ, "ప్రస్తుతం దేశానికి ఎక్కువవుంది మేధావంతులతోగల అవసరంకంటె నైతికవర్తనులైన వారితో ఎక్కువ అవసరంకలదని ఇండియా ఆర్థికమంత్రి డాక్టర్ జాన్‌మత్తయ్ ఉపన్యసించారు. గడచిన రెండుసంవత్సరాలలో ప్రజలు, ప్రభుత్వం కలిసి అనేక కష్టాలను ఎదుర్కొన్నారని, ముందుకూడా ఐకమత్యం, క్రమశిక్షణ, ధైర్యం కలిగి మన సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.

ఆహారశాఖామంత్రి విజ్ఞప్తి

'ప్రస్తుతం జాతికి అత్యంత ప్రధానమైన ఆహార సమస్యను పరిష్కరించడంకోసం మనం కృషిచేస్తున్నామని గమనిస్తే ఈ కృషిలో జయం పొందడం తథ్యం' అని కేంద్రమదరాసీగన్న సంస్థ వుద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ ఇండియా ఆహారశాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం పేర్కొన్నారు.

రైతులతో ప్రత్యక్ష సంబంధం కలిగివుండి సర్వశక్తుల వారికి సహాయం చేసినప్పుడే మనం జయం పొందగలుగుతామని ఆహారశాఖా కమిషనర్ శ్రీ ఆర్. కె. పాటిల్ అన్నారు

"విమర్శ స్వతంత్రమంగావుండాలి"

ప్రజాస్వామిక ప్రభుత్వాలు సక్రమంగా వ్యవహరించడానికి విమర్శ అత్యవసరమని కాని ఆ విమర్శ సహేతుకంగాను, నిజమైనదిగాను వుండాలని ఇండియా సమాచారశాఖామంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ న్యూఢిల్లీ పత్రికాసంపాదకుల సమావేశంలో ఉపన్యసిస్తూ చెప్పారు.

"మతతత్వాన్ని నిర్మూలించాలి"

షేక్ అబ్దుల్లా ఉద్బోధన

కాశ్మీర్ ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా శ్రీనగర్ రేడియోలో భారత స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"ప్రజాస్వామిక సంస్థల అభివృద్ధికి, సాంఘిక అన్యాయాలను, ఆర్థికమైన దోపిడీని నిర్మూలించడానికి ప్రజలు నడుంకట్టాలి. గడచిన రెండేళ్ళలో మనం చాలా పురోగమించాము, ప్రస్తుతం మతతత్వం అంతప్రమాదకారిగా లేకపోయినా అది పూర్తిగా నిర్మూలంకాలేదు. మనం సావధానంగా లేకపోతే అది ఏక్షణంలోనైనా తిరిగి తలయెత్తే ప్రమాదంవుంది.

"భారత జాతీయ ఉద్యమం ఆరంభమైనది మొదటి నుంచి మనం స్వాతంత్ర్య పోరాటం సాగించాము. ఇండియా నలుమూలలా మనపై జరిగిన శత్రుదాడులను అరికట్టగలిగాము. ఇంకా మనం చేయవలసింది ఎంతో వుంది. గాంధీజీ మనకు బోధించిన ఆదర్శం యిది. ఈ ఆదర్శాన్ని సాధించడానికి ఈ శుభసమయాన సమమంతా ప్రతిజ్ఞచేద్దాం."

జిల్లాబోర్డులకుపోటీలేకుండా నేటికి 80 మంది ఎన్నిక

మద్రాసు ఆగస్టు 17— జిల్లాబోర్డు ఎన్నికలలో ఆంధ్రదేశంలో ప్రస్తుతానికి 80 మంది కాంగ్రెసువాదులు పోటీలేకుండా ఎన్నుకోబడ్డారని మద్రాసు ప్రభుత్వానికి వచ్చిన రిపోర్టులనుబట్టి తెలుస్తున్నది. ఆంధ్రదేశంలో మొత్తం 570 సీట్లకు ఎన్నికలు జరగవలసివున్నవి.

ప్రస్తుతం అజ్ఞాతవాసంలో వున్న ముగ్గురు కమ్యూనిస్టుల తరఫున నెల్లూరు జిల్లాలో మూడు నామినేషన్లు దాఖలు చేయబడినవని తెలుస్తున్నది. వీటిలో రెంటిని ఎలక్షన్ ఆఫీసర్లు త్రోసివేశారు, కమ్యూనిస్టు అభ్యర్థుల సంతకాలను, అధికారులు "ఎలక్షన్ ఆఫీసర్ల ముందు సవాలుచేశారు. అవి తమ సంతకాలేనని ధృవపరచడానికి కమ్యూనిస్టు అభ్యర్థులు హాజరుకాకపోవడంవలన వారి నామినేషన్లను అధికారులు త్రోసివేశారు. ఇంక మూడవఅర్జీని ఎలక్షన్ ఆఫీసర్ ఆమోదించారు.కాని దానిపై సంతకాన్ని కొందరు కాంగ్రెస్‌వాదులు సవాల్ చేయగా దానిపై అప్పీలు ప్రస్తుతం జిల్లాకలెక్టర్ ముందు విచారణలోవుంది.

మంత్రి శ్రీ చంద్రమౌళిగారి ప్రకటన

మద్రాసు ప్రభుత్వం స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జిల్లా బోర్డు ఎన్నికలలో రాష్ట్రం మొత్తంమీద ఎక్కడా సర్కారు యుక్తమైన పార్టీ కాంగ్రెసుకు పోటీ లేదని అన్నారు. అన్ని జిల్లా బోర్డులలోను కాంగ్రెసు అధిక సంఖ్యాకుల మెజారిటీని సంపాదించగలదని తాను అభిప్రాయ పడుతున్నానని సంయుక్త సోషలిస్టులు వారు అందరూ వేసుకున్నన్ని సీట్లను సంపాదించలేరని కూడా అన్నారు.

కొందరు మంత్రులపైగల ఆరోపణల పరిశీలన

శ్రీ ప్రకాశం పంతులుగారికి పూర్తిగా సహాయం చేస్తున్నట్టు ప్రధాని వివరణ

మద్రాసు, ఆగస్టు 17— కొందరు మద్రాసు మంత్రులపైగల ఆరోపణలనుగురించి ప్రభుత్వ కార్యాలయంలోని ప్రధాని గదిలో శ్రీ ప్రకాశంపంతులు, శ్రీ కుమారస్వామి రాజాగార్ల సంయుక్త పరిశీలన నేడు తిరిగి ప్రారంభమైనది. శ్రీ కె. ఆర్. కరంత్ వారి పరిశీలన సమయంలో దగ్గర వున్నారు.

ఈ సంయుక్త పరిశీలన విషయంలో తాంవరపాటు ఎంత మాత్రం కూడదని, శ్రీ ప్రకాశం పంతులుగారికి పరిశీలనలో తాము పూర్తిగా తోడ్పడుచున్నామని మద్రాసు ప్రధాని నేడు పత్రికావిలేకరులకు తెలియజేశారు. ప్రభుత్వ ఫైళ్ళలోని విషయాలను గురించి అవసరమైనప్పుడు, శ్రీ ప్రకాశంగారికి వివరంగా తెలియజెప్పాలని ఆ యా శాఖల అధికారులను తాము కోరామని చెప్పేరు. ఈ పరిశీలనకు నియమ నిర్బంధాలు ఏర్పరచడం ఆశ్చర్యంలేని పని కాగలదన్నారు.

ఆఫ్గనిస్తాన్ స్వాతంత్ర్యోత్సవాలు

డాక్టర్ కేస్కార్ హాజరౌతాడట

న్యూఢిల్లీ, ఆగస్టు 16— ఆగస్టు 24 వ తేదీనుంచి 29 వ తేదీ వరకు జరిగే ఆఫ్ఘన్ స్వాతంత్ర్యోత్సవాలకు హాజరయ్యే నిమిత్తం ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆహ్వానంపై డాక్టర్ బి. వి. కేస్కార్ (ఇండియా ప్రభుత్వం విదేశ వ్యవహారాల శాఖ ఉపమంత్రి) కాబూల్ సందర్శించనున్నాడని నేడు యిక్కడ ఒక ప్రకటన చెయ్యబడింది.

స్వాతంత్ర్య వారోత్సవాల సందర్భంగా జరిగే ఆటల పోటీలలో పుటబాల్, హాకీ ఆటగాళ్ళ జట్లను పంపవలసిందిగా ఆఫ్ఘన్ ప్రభుత్వం కోరినట్లు ఆ ప్రకటనలో పేర్కొనబడింది. పెషావరం విద్యార్థులే కల రెండు జట్లను ఇండియా ప్రభుత్వం పంపనున్నదట. కాబూల్‌లో ఆగస్టు 21 వ తేదీ నుంచి స్వాతంత్ర్య వారోత్సవాలు ప్రారంభం కానున్నవి. అప్పటికి యీ జట్లు కాబూల్ చేరుకోగలవట.

శరణార్థులకు నిర్బంధ సైనిక శిక్షణ

ఢిల్లీ యోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 18— షుమారుగా 15-40 ఏళ్ళ మధ్యవయస్సుగల, శిబిరాలలో నివసిస్తున్న శరణార్థులకు నిర్బంధంగా సైనికశిక్షణ గరపే విషయమై ఇండియాప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది

ఈ ప్రతిపాదన ఆమోదించబడితే, సమగ్రప్రణాళిక సిద్ధపరచబడతానే శరణార్థులకు సైనికశిక్షణ యివ్వబడుతుంది. ఆ పిమ్మట వారికి అనుగుణమైన పనులను ప్రభుత్వం చూపుతుంది.

ఈ విధమైన నిర్బంధ సైనిక శిక్షణగురించి తాను శ్రద్ధగా ఆలోచిస్తున్నట్లు పండిట్ నెహ్రూ తన వద్దకు యిటీవల రాయబారంవచ్చిన శరణార్థులకు వెల్లడించారట. ఇందుమూలంగా శరణార్థుల పునరావాస సమస్య చాలావరకు పరిష్కారం కాగలదని ఆ రాయబారులకు ఆయన నేడు పత్రికావిలేకరులకు తెలియజేశారు.

శరణార్థులకు సైనికశిక్షణ యివ్వడంవలనతో ప్రత్యేకం వారిని సాయుధ దళాలలో చేర్చుకొనడం కాదని, ఆర్థిక, ఆరోగ్య కార్యక్రమాలను పుష్టిపరచడానికి వీరిని వారికి క్రమశిక్షణ గరపవలెనని పండిట్ నెహ్రూ అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

కృష్ణాజిల్లాలో పోలీసు జులుం

పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ నివేదికను చీఫ్ సెక్రెటరీ పరిశీలిస్తున్నాడట

మద్రాసు, ఆగస్టు 17— కృష్ణాజిల్లాలో పోలీసులు దౌర్జన్యాలు సాగించారని చెయ్యబడిన ఆరోపణలపై పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ అందజేసిన నివేదికను మద్రాసు ప్రభుత్వం చీఫ్ సెక్రెటరీ శ్రద్ధగా పరిశీలిస్తున్నాడని తెలుస్తున్నది.

పరిశీలన పూర్తికాగానే ఆయన రిమార్కులతో సహా నివేదిక మంత్రుల పరిశీలనకు పంపబడుతుందట. నివేదికలో వెల్లడించిన అంశాలను ఆధారంగా తీసికొని బహిరంగ విచారణ జరపడం అవసరమా లేదా అనే విషయాన్ని మంత్రులే నిర్ణయిస్తారట.

మంగళవారం నాటి మంత్రివర్గ సమావేశంలో కొంతం ఉదయం భూకంపం సంభవించింది.

రేడియో

(గురువారం, ఆగస్టు 18)

విజయవాడ

ఉదయం 7-0 గంటలకు తెలుగులో వార్తలు. 7.15 రికార్డులు; 7.30 వయొలిన్: దల్లపల్లి కృష్ణమూర్తిగారు. 8.15 గీతావళి. వై. కామరాజు దేవి; 8.30 పాట: టి. జి. ఎస్. వీరరాఘవాచార్యులు.

మధ్యాహ్నం 1 0 గంటకు రికార్డులు; 1.40 రికార్డులు; 1.50 తెలుగున వార్తలు. 4.0 గంటలకు రికార్డులు, సాయంత్రం 6.00 పాట: టి. జి. ఎస్. వీరరాఘవాచార్యులు 6.10 స్థానిక ప్రకటనలు, వార్తా విశ్లేషణ 6-20 గీతావళి. వైశ్రవణదేవి 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 గంటలకు తెలుగున వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 పాట: ఉప్పలపాటి లక్ష్మీకాంతమ్మ 8.0 గంటలకు "గోపీ బృందావనం" రూపకం రచన: టి. కృష్ణన్ తీర్థులు 8.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 8.30 శ్రోతలు కోరిన (రికార్డులు); 9.30 వయొలిన్: దల్లపల్లి కృష్ణమూర్తిగారు10.0 గంటలకు ప్రసారసమాప్తి.

హైదరాబాదు

411 మీటర్లు ఉదయం 7-0 కలామల్లా అనువాదంలో 7.45 నమాజ్ 7.50 ఖ్వాజా మొహిద్దీన్ 7.55 స్థానిక వార్తలు, 8.0 గంటలకు వార్తలు, 8.20 పాట: జూలూరి అయిలవతి దేవి 8.40 పాట. ఎం వెంకటాజు 8.50 వార్తలు; 9.15 పిల్లల కార్యక్రమం; 10.45 మహిళా మండలి కార్యక్రమం.

మధ్యాహ్నం 12.30 పాట: అబ్దుర్ రహ్మాన్ అండ్ పార్టీ; 12.45 హిందూస్థానిలో ప్రసంగం 12,50 తెలుగున వార్తలు; 1.0 గంటకు రికార్డులు; 1.15 తెలుగులో ప్రసంగం 1.30 వార్తలు; 1.40 రికార్డులు; 1.50 తెలుగున వార్తలు.

సాయంత్రం 5.0 గంటలకు పాట: అహమ్మద్‌ఖాన్ 5.15 పాట. వి. బాలాదాయ్ 5.30 పాట: అకిక్ అలీ 5.40 పాట: అబ్దుర్ రహ్మాన్ అండ్ పార్టీ; 5.50 స్థానిక వార్తలు; 6.30 తెలుగు కార్యక్రమం; 7.45 భారత సంస్థానాలలో స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చెయ్యడం ప్రసంగం: డాక్టర్ ఎల్ వి. రావు 7.55 పాట: ఖ్వాజా మొహియుద్దీన్ 8.0 గంటలకు వార్తలు; 8.30 పాట: విమలాబాయ్ 8.48 పాట: అహమ్మద్‌ఖాన్; 9.15 పాట. అబ్దుర్ రహ్మాన్ అండ్ పార్టీ 9.25 పాట: విమలాబాయ్ 9.40 స్థానిక వార్తలు; 9.55 పాట. జూలూరి అయిలవతి దేవి 10.10 పాట ఎం వెంకటాజు 10.10 పాట: జూలూరి అయిలవతిదేవి

మద్రాసు

211.3, 31 21 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7.10 పాట. వి. పార్థసారథి; 8.15 రికార్డులు

211.3, 41 32 మీటర్లలో మధ్యాహ్నం 12.30 పాట ఎస్. సుబ్బులక్ష్మి; 1.40 రికార్డులు; 2.45 రికార్డులు; సాయంత్రం 4.30 వాద్య సంగీతం (రికార్డులు); 5.10 నాగస్వరం. 7. ఆ. కోలాంసంపత్; 6.10 స్థానిక ప్రకటనలు; వార్తావరణం; వాణిజ్య వార్తలు; 6-20 పాట: కమల. విమల; 7.0 రికార్డులు; 7.30 రికార్డులు. 8.15 గానం, భారతం, ప్రవచనం ద్వారం వెంకటస్వామినాయుడు, వయొలిన్.

41 32 మీటర్లలో మధ్యాహ్నం 1.0 గంటకు మహిళామండలి కార్యక్రమం. 1.50 తెలుగున వార్తలు; 2.0 గంటలు విరామం. 2 ఆ యి విద్యార్థులకు 2.15 ఎల. వి. వెంకట సుబ్బారావు 4.0 గంటలకు పాట, టి. ఎం. కృష్ణస్వామి.

60 98 మీటర్లలో సాయంత్రం 6.20 రికార్డులు, 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 గంటలకు తెలుగున వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.45 ... వేదంలోని గాన నాట్యం ప్రసంగం-వార్తలు వల్లి అనంతకృష్ణ శర్మ 10.40 ప్రసారసమాప్తి.

మద్రాసు ప్రభుత్వంపై జమిందార్ల దావా

జమీందారీల రద్దుచట్టం విషయమై

కోర్టు కెక్కడానికి ప్రభుత్వం వెనుదీయదని మంత్రి వివరణ

మద్రాసు, ఆగస్టు 18—

జమీందారీల రద్దుచట్టం, ముఖ్యంగా నష్ట పరిహారానికి సంబంధించిన నిబంధనలు రద్దు నష్టకరం కాజాలవని కొందరు జమీందారుల తరఫున ప్రభుత్వంపై ఎనిమిది దావాలు వెయ్యబడినట్లు జిల్లా కలెక్టర్లకు నోటీసులు చేరినవని మద్రాసు ప్రభుత్వం రెవెన్యూశాఖామంత్రి శ్రీ హాలహర్వి సీతారామరెడ్డిగారు నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించారు.

జమీందారీల రద్దుచట్టం పట్ల నమ్మకమేమని ప్రభుత్వంవారు న్యాయస్థానాల' వాదించదలచారని కూడా మంత్రి వెల్లడించారు.

"నోటీసులలో తెల్పబడిన విషయాలను పురస్కరించుకొని న్యాయశాస్త్రదృష్ట్యా చట్టాన్ని పునః పరిశీలించవలసిన అవసరంలేదు. "అవి ప్రభుత్వం దగా, చట్టం సక్రమమైనదని ప్రభుత్వం పూర్తిగా విశ్వసిస్తున్నదని, చట్టంలోని నిబంధనలు న్యాయబద్ధమైనవీ లేనివీ సమగ్రంగా పరిశీలించబడిందని [illegible] అన్నారు. శాసనసభలో ఈ బిల్లుపై చాలా వెలంపాటు చర్చ సాగించినీ, బిల్లు నిబంధనలను విమర్శించే సమస్త శాసన సభ్యులకు కల్పించబడినదని కూడా చెప్పారు.

శ్రీ పి. కపాడియా

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

కొత్తగా స్థాపించబడిన ఇండియా డాక్టర్ అక్కౌంట్సు సంఘానికి శ్రీ పి. కపాడియా అధ్యక్షులుగాను, శ్రీ జి.బసు ఉపాధ్యక్షులుగాను ఎన్నుకొబ్బారు.

ఈ సంఘం ప్రధాన కార్యాలయం 'ప్రస్తుతం న్యూఢిల్లీలోనే వుంటుంది, ఈ సంఘం మరుసటి సమావేశం అక్టోబర్ కలకత్తాలో జరుగుతుంది.

ఔట్-శివహాట్ రైలుమార్గంలో మంగళవారంనాడు బాన్‌పూర్, యాదవేంద్రనగర్ స్టేషనులమధ్య ఒక ప్యాసింజర్ రైలు పడిపోవడంచేత ఇంజన్‌డ్రైవర్, ఫైర్మేన్‌లతో సహా అయిదుగురికి గాయాలు తగిలినవి. అయితే, ప్రయాణీకు లెవ్వరికీ గాయాలు తగులలేదు.



(Yanmar & Daihatsu Engines)
యాన్మర్ అండ్ డైహట్సూ ఇంజనులు
సిద్ధముగా నున్నవి
వీ నేషనల్ ఇంజనీరింగు కో.,
మద్రాసు-1
పో. బా. నెం. 1818 • • టెలిఫోను 55188



మచిలీపట్టణం

మీ అదృష్టము

(డబ్బు పంప నవసరములేదు)

ఒక పువ్వుపేరు లేదా పుట్టిన తేదీ చెప్పితే చాలు. మీకు రాబోవు 12 నెలల ఫలితములు ఉచితముగా తెలియపరుస్తా. మీకష్టములకు, ఆయువులకు తగిన ప్రతిక్రియలు కూడా తెలుపబడును "నవగ్రహ కవచ్" మీరు పరీక్షించుటకు రెండు నెలలు మాత్రము ఈ పద్ధతి.

W. E. TRADERS (A.P.)
P.B 199, DELHI.

విజయనగరం మునిసిపాలిటీ

ఈ క్రింద వివరించిన పనులకు 1-9-49 తేదీ సాయంత్రం 4 గంటలవరకు సీలువేసిన టెండర్లు దాఖలు చేసికొనబడును. టెండరు, షరతుల వగైరా వివరములన్నియు, ఒక్కొక్క సెట్టుకు, ఆఫీసువేళల మునిసిపల్ ఖజానాలో రు. 5/- లు చెల్లించి పొందవచ్చును.

పనివివరం (సుమారు)

1. వరదపేట (రాంచి రోడ్డుకు 2½ అం. మందం. ఆస్‌ఫాల్టిక్ కాంక్రీట్ వేయుట. రూ. 50 500
2. చెరువుగట్టు రోడ్డు 2½ అం మందం ఆస్‌ఫాల్టిక్ కాంక్రీట్ వేయుట. రూ. 47 500
3. అయ్యకోనేరు ఉత్తరపు గట్టు రోడ్డు [illegible] రోడ్డు 2" మందం ఆస్‌ఫాల్టిక్ కాంక్రీట్ వేయుట. రూ 60,000

మునిసిపల్ ఆఫీసు విజయనగరం, 13—8—49. (సం.) తె. మోహనరావు, కమిషనరు.

ఆంధ్రోద్యమ పితామహునకు వివిధ ప్రముఖుల జోహార్లు

జాతికి శ్రీ కొండ వెంకటప్పయ్యగారు వివిధ రూపాలలో చేసిన సేవ ప్రశంస

గుంటూరు, ఆగస్టు 18— దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి నిర్యాణం పట్ల సానుభూతి తెల్పుతూ ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు గుంటూరు నగరకాంగ్రెసు సంఘాధ్యక్షునకు ఈ క్రింది సందేశం పంపించారు:

"ఉత్తమ శీలుడు, నిష్కళంక మాతృదేశ సేవకుడు గనక శ్రీ కొండ వెంకటప్పయ్యగారు భారత స్వాతంత్ర్య దినవార్షికోత్సవంనాడు ఈశ్వరసాయుజ్యం పొందారు. ఈ అపూర్వ విషయాన్ని తల్చుకొని ఆయన కుటుంబంవారు, ఆయన దేశప్రజలుకూడా కొంత దుఃఖోపశమనం పొందగలరని ఆశిస్తున్నాను."

భారతావనికి తీరనినష్టం

శ్రీ టంగుటూరి ప్రకాశంగారి వివరణ

మద్రాసు, ఆగస్టు 18— మద్రాసు మాజీప్రధాని శ్రీ టంగుటూరి ప్రకాశంగారు తన సందేశంలో ఇలా తెలియజేశారు:

"దేశభక్త కొండ వెంకటప్పయ్యగారు ఆంధ్ర నాయకులలో అగ్రగణ్యుడు. గాంధి మహాత్ముని వల్ల అనంతం విశ్వాసంతో, ఆయన బోధించిన నిర్మాణాత్మక కార్యక్రమాన్ని ఆచరణలోనికి గొనిరావడానికి శ్రీ వెంకటప్పయ్యగారు ఆమరణం అవిరళదీక్షతో కృషిసాగిస్తూనే వున్నారు. సుమారు 35 సంవత్సరాలకు పూర్వం ఆంధ్రులకు ఒక ప్రత్యేకరాష్ట్రం కావాలని తొలినాటిగా ఆందోళనం చేసినది ఆయనే. ఇటీవలనే విజయవాడలో జరిగిన నిఖిల ఆంధ్రజాతి మహాసభకు అధ్యక్షునిగా కూడా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం వెంటనే స్థాపించబడాలని ఆయన లిఖితపూర్వక సందేశంలో ఉద్ఘాటించారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర స్థాపనకై ఆంధ్ర దేశ ప్రజలు ఆత్రంతో ఆతురతతో ఎదురుచూస్తున్నారు. ఆ శుభముహూర్తం ఏతెంచేవరకు జీవించివున్నట్లయితే శ్రీ వెంకటప్పయ్యగారు బ్రహ్మానందం పొందివుండేవారు. ఆయన అసాధారణ వ్యక్తిత్వం గల ప్రజ్ఞావంతుడు, ప్రజాహితంకోరి దేశసేవకై ఆయన నిర్విరామంగా పాటుపడ్డారు. ఆయన జీవితకాలంలో ఎంతటి గౌరవ సత్కారాలను పొందారు. గాంధి మహాత్ముడు బోధించిన ఉత్తమ మార్గాన నడచి, స్వరాజ్య ప్రాప్తి గావించడానికి తన ప్రజలను ప్రబోధించి సంపూర్ణాయుర్దాయం గడిపినవ్యక్తి ఆయన తనువు చాలించారు. భారతస్వాతంత్ర్య సాధన కృషిలో విశేషంగా పాల్గొన్న యోధుడు దేశభక్త వెంకటప్పయ్యగారు స్వాతంత్ర్య దిన ద్వితీయ వార్షికోత్సవంనాడు నిర్యాణం చెందడం విచారంగా ఆయన అదృష్టమేనని చెప్పవలసివున్నది. ప్రస్తుత పరిస్థితులలో ఇట్టి దేశభక్తాగ్రగణ్యుడు మరణించడం యావద్భారత దేశానికి, ముఖ్యంగా ఆంధ్రావనికి తీరని నష్టమనడానికి సందేహం లేదు."

'ఆంధ్రోద్యమ జనకుడు'

ఆచార్య రంగాగారి ప్రశంస

న్యూఢిల్లీ ఆగస్టు 18— దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారు నిర్యాణం పొందిన సందర్భంలో ఒక సానుభూతి సందేశం పంపుతూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగాగారు ఇలా తెలియజేశారు:

"83 ఏళ్ళ పండువయసు వచ్చిన పిమ్మట మరణించినప్పటికీ దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి నిర్యాణంతో భారతమాత ప్రజాసేవా పరాయణుడు, అసమాన ప్రజ్ఞాధనుడు అయిన ఒక ఉత్తమ తనయుని గోల్పోయింది. ఉత్తర హిందుస్థాన కాంగ్రెస్ వర్గాలవారు ఈయనపేరును సాభిమానంగా కొండాజీ అని వ్యవహరించేవారు. ఈయన కొంతకాలం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌కు కార్యదర్శిగా పనిచేశారు. అనేకసంవత్సరాలపాటు వర్కింగ్ కమిటీలో సభ్యులుగావున్నారు. ఈయన ఆంధ్రోద్యమానికి జనకుడు. భాషాప్రయుక్తరాష్ట్ర విభజనోద్యమం ఆంధ్రమహాసభ దినదిన ప్రవర్ధమానముగా కావడానికి ఈయన సంతతం కల్పిస్తూవచ్చిన నిత్యనూతనోత్తేజోత్సాహాలే ప్రధాన కారణం.

"దేశభక్త కొండ వెంకటప్పయ్యగారు రాజకీయ రంగంనుండి విరమించి ఆరు సంవత్సరాలైనప్పటికీ ఆంధ్రదేశ ప్రజాహిత కార్యకలాపాలలో ఆయన అమితశ్రద్ధ శక్తులతో పాల్గొంటూనే వున్నారు. గత జూలై 26 వ తేదీని విజయవాడలో జరిగిన నిఖిల ఆంధ్రజాతి మహాసభకు ఆయన అస్వస్థత కారణంగా తాను స్వయంగా హాజరు కాజాలక పోయినప్పటికీ తన అధ్యక్షోపన్యాసం పంపించారు.

"ఆ మహాసభలోనే ఆంధ్రుల కోరికలు సమగ్రరూపంలో జాబితా మరొకసారి ప్రకటించబడ్డాయి. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాన్ని సక్రమపద్ధతులలో నడిపించడానికి మా అందరకు ఆయన సంతతం తేజం చేకూరుస్తూవుండేవారు."

శ్రీ ఎ. కాళేశ్వరరావుగారు

శ్రీ ఎ. కాళేశ్వరరావు (ఎమ్ ఎల్. ఏ) గారు ఇలా ఒక ప్రకటనచేస్తున్నారు: "శ్రీ వెంకటప్పయ్యగారు ఆంధ్రులలో ఉత్తమోత్తములు. ఆయన నిర్యాణంవల్ల ఆంధ్రజాతికి తరతరాలవరకు తీరరాని ఒక వెల్తిలోటు ఏర్పడింది. దేశభక్తిలోనేమి, స్వార్థత్యాగంలో నేమి, కర్తవ్యనిష్ఠలోనేమి ఎన్నటికీ నేను ఆయన ముందుతరాలవారికి ధ్రువతారగా ప్రకాశించగలరు"

డాక్టర్ డి. ఎస్. రామచంద్రరావుగారు

డాక్టర్ డి. ఎస్. రామచంద్రరావు (ఎమ్.ఎల్.ఏ.) గారు ఇలా వ్రాస్తున్నారు: "దేశభక్త కొండ వెంకటప్పయ్యగారిని నేను చాలకాలంనుంచి బాగా ఎరుగుదును. ఆయన ఉత్తమశీలం, కార్యదీక్ష, తాను నమ్మినదానికి ఆచరణలో నిలిచిపోవాలనే ప్రయత్నంచే ధైర్యసాహసాలు నాకు సంతతం అద్భుతాశ్చర్యాలను కలిగించేవి. తనకు గురువైన గాంధి మహాత్ముని వలెనే తన మాతృదేశం జాతీయ పవిత్రజీవన నిలయం కావాలన్నదే ఆయన ప్రగాఢవాంఛ. ఆయన తెలుగువారి ఆదర్శంగా ఉపన్యసించేవారు. ఆయన మరణం ఆంధ్రదేశానికి తీరని నష్టం."

ఆంధ్ర పితామహుడు

శ్రీ సామి వెంకటాచలం చెట్టిగారు చేసిన సంతాప ప్రకటన పాఠమిది:—

"ఇది విచారకర తీరనినష్టం. శ్రీ వెంకటప్పయ్యగారు ఉత్తమ దేశభక్తుడై దేశసేవకే తన జీవితాన్ని అంకితం గావించి, అందుకొరకు అశేషత్యాగాలను గావించి "ఆంధ్రపితామహుడు" అనే ఎనలేని బిరుదాన్ని ఆర్జించుకొన్నారు.

ఈ మహాపురుషుడు తన జీవితాన్ని కేవలం మాతృదేశ సేవకై వినియోగించారు.'

మద్రాసుమంత్రుల జోహార్లు

పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారు కిందివిధంగా తమ సంతాపం వెల్లడించారు:—

"శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్యగారు వయోవృద్ధులై మరణించినప్పటికీ ఆయన నిర్యాణవార్త అమితవిషాదాన్ని కలిగిస్తున్నది. స్వాతంత్ర్యం సిద్ధించిన తరవాత కూడా ఆయన రాష్ట్రీయ వ్యవహారాలపట్ల అమితశ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తూండేవారు. ఆయన ఉత్తమ కాంగ్రెస్ నాయకుల శ్రేణికి చెందినవారు."

న్యాయశాఖామంత్రి శ్రీ కె. మాధవమీనన్ ఇలా అన్నారు: 'దేశభక్తుని మరణం ఒక్క ఆంధ్రదేశానికేకాక, యావద్భారతదేశానికి కూడా తీరని నష్టమని చెప్పవలసివున్నది. ఆయన చిత్తశుద్ధి, నిరాడంబరత్వం ప్రశంసనీయములు. అన్యాయాన్ని ఆయన ఎన్నడూ సహించి వూరుకొనలేదు. కాకినాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభకు ఆయన ఆహ్వాన సంఘాధ్యక్షులుగా వున్నప్పుడు ఆయనను నేను తొలిసారిగా కలుసుకొన్నాను. ఆ పిమ్మట, అనేక సంవత్సరాలు రాష్ట్రంలో గల అనేక జైళ్ళలో నేను ఆయనతో కలిసి గడిపాను. ఆయన ఉత్తమ దేశభక్తుడు. యువజనులందరు ఆయనను గురువుగా భావించి గౌరవించేవారు. ఆయనకు కొంచెం [illegible] స్వభావం వున్నప్పటికీ ఆయన ఎన్నడూ [illegible]. ఆయన మరణంతో అసాధారణప్రజ్ఞాశాలి ఒక ఉత్తమ నాయకుని గోల్పోయాము. ఆయన చూపిన ఆదర్శాలను అనుసరించడమే ఆయనపట్ల మనం చూపగల కృతజ్ఞత, ఆయనకు ఆత్మశాంతి కలుగుగాక!"

మద్రాసు పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ సి. పెరుమాళ్‌స్వామి రెడ్డిగారు ఇలా అన్నారు: "వెంకటప్పయ్యగారి పేరు తల్చుకుంటే గాంధీజీ జ్ఞప్తికి వస్తారు. భారత స్వాతంత్ర్య సమరం ప్రారంభదశలోనేమి, గాంధీజీ ఉద్బోధించిన గ్రామపునర్నిర్మాణాది నిర్మాణాత్మక కార్యక్రమాలను అమలుజరిపించడం సందర్భంలోనేమి, స్వాతంత్ర్య యోధు [illegible] ఆయన ఒక మహాపురుషవరేణ్యుడు ఆశ్రమమిచ్చి అశేషోపకారాన్ని చేశారు. గాంధి మహాత్మునకు అత్యంత ప్రియశిష్యులలో శ్రీ వెంకటప్పయ్యగారు ముఖ్యులు. ఆయన నిర్యాణం భారతజాతికే తీరని నష్టమంటే అతిశయోక్తి కాజాలదు."

మద్రాసుజిల్లా ఆంధ్ర కాంగ్రెస్ సంతాప తీర్మానం

మద్రాసు, ఆగస్టు 15— మద్రాసుజిల్లా ఆంధ్ర కాంగ్రెస్ సంఘంవారు నేడు సాయంకాలం పార్కుటౌన్‌లోని [illegible] హాలులో సమావేశమై దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి నిర్యాణంపట్ల సంతాపం తెల్పుతూ ఒక తీర్మానం ఆమోదించారు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ డాక్టర్ కె వి స్వామిగారు శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్యగారు "ఆంధ్ర రాష్ట్రోద్యమ జనకుల"ని పేర్కొన్నారు.

సమావేశానికి శ్రీ సామి వెంకటాచలంచెట్టిగారు అధ్యక్షత వహించారు. శ్రీ బులుసు సాంబమూర్తి ప్రభృతులు దేశభక్తుని సేవాపరాయణతను గురించి ప్రశంసించారు.

శ్రీ యం. కె. వి రెడ్డిగారు ఇలా అన్నారు. "దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి నిర్యాణ వార్తవిని నేను మిక్కిలి విచారించాను. తన జీవితాన్నంతను దేశసేవలో గడిపి ఆయన [illegible] మరణించారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణంకొరకు ఆయన దీక్షతో పోరాడారు. ఆయన కొంతకాలంగా అస్వస్థులై వున్నప్పటికీ, అస్వస్థతలోకూడా రాష్ట్రంకొరకు పోరాటాన్ని మానలేదు. ఇటీవల విజయవాడలో జరిగిన నిఖిల ఆంధ్రజాతి మహాసభకు పంపించబడిన ఆయన అధ్యక్షోపన్యాసాన్ని [illegible] ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూగారికి [illegible] నిర్యాణానికి మిక్కిలి చింతిస్తున్నాను.

తాను సంతాపం తెలుపుతున్న [illegible] ఆంధ్రరాష్ట్ర నిర్మాణం కళ్ళారా చూడకుండానే ఆయన దివంగతులైనారు. ఆయన నిర్యాణం ఆంధ్రదేశానికి తీరని నష్టం."

"హరిజనుల మిత్రుడు"

హరిజన నాయకులు శ్రీ వి. యస్. మూర్తిగారు కింది ప్రకటన చేశారు:—

"దేశభక్తుని జీవితం సేవాత్యాగాలకు మార్గదర్శకం. కఠినమైన ప్రమాణాలను కావాలని కోరినా మానవ దౌర్బల్యాలపట్ల ఆయనకు సానుభూతి హెచ్చు. హరిజనోద్ధరణ పరాయణత్వం కలిగివున్నారు. ఆయన సలహా, సహాయమూ అందరికీ అందుబాటులో వుండేవి. [illegible], విద్యాసంస్థలు ఆయన ప్రశంస—ముఖ్యంగా ఆంధ్రదేశంలోని హరిజనులకు ఆయన గొప్ప మిత్రుడు. మహాత్ముని సిద్ధాంతాలపట్ల, నిర్మాణ కార్యక్రమంపట్ల ప్రజలలో విశ్వాసం వ్యాపింపజేయవలసిన ఈ తరుణంలో ఆయనను కోల్పోవడం మన దురదృష్టం."

శ్రీమతి అమ్మన్నరాజా సంతాప ప్రకటన

మద్రాసు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి అమ్మన్నరాజా క్రింది ప్రకటన చేసింది.

"స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఆలిండియా రేడియో ద్వారా దేశభక్తుని మరణవార్త అకస్మాత్తుగా వినడం దేశాన్ని విషాదభరితం చేసింది. కొంతకాలంనుంచి ఆయన అస్వస్థతగా వున్నప్పటికీ ఇంతలో ఈ వార్త వినవలసివుంటుందని ఎవరూ ఊహించలేదు. భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రముఖంగా నాయకత్వం వహించినవారిలో ఆయన ఒకరు. మహాత్ముని సిద్ధాంతాలపట్ల, నిర్మాణ కార్యక్రమంపట్ల ఆయనకుగల భక్తి శ్రద్ధలు అనంతమైనవి. దేశంకోసం ఆయన చేసిన త్యాగం అనన్యమైనది. ఆంధ్రోద్యమానికి జనకుడు. ఆంధ్రరాష్ట్రం సిద్ధించేవరకు ఆయన జీవించకపోవడం విచారంగా సంతాపకరం."

శ్రీ ఓబుల రెడ్డిగారు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఓబులరెడ్డిగారు ఒక ఇంటర్వ్యూలో ఇలా తెలియజేశారు:

'ఆంధ్రులు ఒక ఉత్తమ నాయకుని గోల్పోయారు. ఆంధ్రరాష్ట్ర సాధనను కళ్ళారా చూడక మునుపే ఆయన నిర్యాణం చెందడం మిక్కిలి శోచనీయం."

శ్రీ న్యాయపతి నారాయణమూర్తిగారు

మాజీ కేంద్ర శాసనసభ్యులు శ్రీ న్యాయపతి నారాయణమూర్తిగారు 'గాంధియన్ తారామండలం నుంచి మరొక దివ్యనక్షత్రం అదృశ్యమైపోయింది. గాంధీజీ నేడు జీవించి వున్నట్లయితే దేశభక్తుని నిర్యాణం చెందినందుకు అందరికంటె కూడా ఆయనే అధికంగా విచారించి వుండేవారనడంలో సందేహంలేదు"

ఆంధ్ర మహిళాసభ జోహారు

మద్రాసు, ఆగస్టు 17— దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి నిర్యాణం చెందినందుకు సంతాపాన్ని, ఆయన కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ నిన్న సాయంకాలం ఆంధ్రమహిళాసభ [illegible] సమావేశమై ఒక తీర్మానం ఆమోదించారు.

సమావేశానికి శ్రీ బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహించారు. తీర్మానంలో దేశభక్తుడు దేశంకొరకు చేసిన అశేషసేవ ప్రశంసించబడింది.

శ్రీ బులుసు సాంబమూర్తిగారు తన ఉపన్యాసంలో ఇలా తెలియజేశారు

"దేశభక్త కొండ వెంకటప్పయ్యగారు అగ్రశ్రేణికి చెందిన కాంగ్రెస్ నాయకుడు. ఆయన [illegible] జీవి, పేదలపై ఆయనకు అభిమానం మెండు. గాంధి మహాత్ముని [illegible] అన్నింటికంటె ముఖ్యం ఆయన [illegible] రాష్ట్ర నిర్మాణం [illegible] కారణమని ఆయన ప్రగాఢ విశ్వాసం. ఆంధ్రరాష్ట్ర స్థాపనను కనులారా చూడకముందే ఆయన అస్తమించడం మిక్కిలి దురదృష్టం. దేశభక్తుని ఆదర్శాలను అనుసరించడమే ఆయన యెడల మనం చూపదగ్గ కృతజ్ఞత."

పిమ్మట శ్రీమతి అమ్మన్నరాజా, శ్రీ ఆర్. [illegible], శ్రీమతి గొల్లపూడి రాజ్యలక్ష్మమ్మ ప్రభృతులుకూడా ఉపన్యసించారు.

ఖైదీల సంస్కరణ

జైలులో వుండగానే ప్రారంభం కావాలని గవర్నర్ ఉద్బోధ

మద్రాసు, ఆగస్టు 17— "విముక్తులైన ఖైదీల ప్రవర్తనను చక్కదిద్దే ఏర్పాటు జైలులో వున్న ఖైదీల ప్రవర్తనను బాగుచేయడానికి పూనుకోవాలని నా కోరిక" అని మద్రాసు గవర్నర్ నిన్న సాయంకాలం రాజాజీహాలులో జరిగిన విముక్తులైన ఖైదీల సహాయక సంఘం 28 వ వార్షికోత్సవంలో అధ్యక్షత వహిస్తూ ప్రసంగించారు. ఖైదీల జీవితాన్ని రసవంతంగాను, వినుకువలదిగాను [illegible] ఏవో బహుమానాలు అన్నిటి కన్నమించి జైలువెలపల సానుభూతిచూపేవారు రొకొందరైనా వున్నారనే జ్ఞానం కలిగించడం మున్నగువానివల్ల ఖైదీలు తాము రోగాలకొర్వి యొక ఆత్మగౌరవాన్ని మరల తెచ్చుకోగలరని గవర్నర్ అన్నారు.

సంఘకార్యదర్శి శ్రీ కె. రామున్ని మీనన్ గవర్నర్‌కు స్వాగతమిస్తూ, సంఘసంస్థాపకులు పర్ గోవిందరాజులు స్వామిసెట్టి, న్యాయమూర్తి శ్రీ గోవిందరాజాచారిగారల నిర్యాణంపట్ల సంతాపం [illegible] 2 22,200 రూపాయలు వెలుపలకు [illegible] వ్యాసించి వున్నదని అన్నారు.

కార్మిక శాఖామంత్రి శ్రీ కె. మాధవమీనన్ [illegible] ప్రసంగించారు. [illegible] మైదీల [illegible] అన్నారు.

జస్టిస్ కె. ఇ. నా. న్యాయ సి. వి. [illegible] మిషన్ మోహన్ హెన్స్యూన్ ప్రసంగించారు.

నెహ్రూ విశిష్ట నాయకత్వానికి జోహార్లు—వాడవాడ స్వాతంత్ర్యోత్సవం

మద్రాసు, ఆగస్టు 15— చెన్నపురిలోని క్రింది సంఘాలవారు స్వాతంత్ర్య దినోత్సవాలు జరిపారు.

భారత యువజన సంఘం, అభ్యుదయ యువజన మండలి మద్రాసు డివిజనల్ స్కౌట్స్, కాంగ్రెస్ సేవాదళం, నటరాజ కళానికేతనం, తిరువల్లిక్కేణి యువజన హిందూ సంఘం, తిరువల్లిక్కేణి గాంధి సంఘం, ఎజుంబూర్ సంఘం, తిరువల్లిక్కేణి బాలసంఘం, శివాజీ వ్యాయామ మండలి, చేపాక్ బాపూజీ సేవాసంఘం, స్వతంత్ర వాలిబర్ సంఘం, శ్రీనివాస సంఘం, భారత యువజన సమితి.

రిప్పన్ బిల్డింగ్సులో (మద్రాస్ కార్పొరేషన్ భవనం, దక్షిణ భారత హిందీ ప్రచార సభాభవనంలో నేటి ఉదయం స్వాతంత్ర్యోత్సవాలు జరుపబడినవి.

స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ చిహ్నంగా గిండీలోని గవర్నమెంట్ హౌస్ ఆవరణలో నేటి ఉదయం గవర్నర్ భావనగర్ మహారాజా కొన్ని చెట్లను నాటారు.

రాయల్ భారత నౌకాదళానికి చెందిన "హెచ్. ఎమ్. ఐ. ఎస్. ఢిల్లీ' నేటి మధ్యాహ్నం సరిగా 12 గంటలకు స్వాతంత్ర్య దినోత్సవ చిహ్నంగా 21 సార్లు శతఘ్నులను పేల్చింది.

సిటీ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన తేనాంపేట కాంగ్రెస్ మైదానంలో స్వాతంత్ర్యోత్సవం జరుపబడింది. సభాధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, సంఘ విద్రోహశక్తులను అణచివెయ్యడంలో ప్రభుత్వానికి ప్రజలు చేయూత నివ్వాలని విజ్ఞప్తిచేశారు. ఏ వర్గాలమూలంగా శాంతి భద్రతలకు భంగంకాగల ప్రమాదం కలదని హెచ్చరించారు. ఇట్టి శక్తులను నిర్మూలించకపోయినట్లయితే స్వాతంత్ర్యం ప్రమాదభరితమౌగలదని వక్కాణించారు. గడచిన రెండేళ్ళలో ఇండియా అపూర్వమైన విజయాలను సాధించినదని పేర్కొన్నారు. ఇండియా కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపచేసిన పండిట్ నెహ్రూకు, సర్దార్ పటేల్‌కు జోహార్లు అర్పించారు.

ఫ్రెంచివారు ఇండియాలో తమకు మిగిలివున్న భూభాగాలపై తమకెంతమాత్రం అధికారం లేదనే విషయాన్ని యిప్పటికైనా గుర్తించాలని వక్కాణించారు.

చెట్లునాటే కార్యక్రమానికి ప్రారంభోత్సవం

మద్రాసు, ఆగస్టు 16— భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ చిహ్నంగా మొక్కలు నాటే కార్యక్రమానికి మద్రాసు గవర్నర్ భావనగర్ మహారాజా నిన్న మధ్యాహ్నం చెన్నపురిలోని అగ్రి-హార్టికల్చరల్ సొసైటీ గార్డెన్సులో ప్రారంభోత్సవం జరిపారు. భావనగర్ మహారాజా స్వయంగా నాలుగు మొక్కలను నాటారు.

మద్రాసు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఏ వి. శెట్టి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ ఆర్.ఎమ్. సుందరం, మద్రాసు కలెక్టర్ శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం ఈ వుత్సవంలో పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరంలో ఆత్మబలిదానంచేసిన మహావీరుల సంస్మరణార్థం సభవారు నిమిషం సేపు నిశ్శబ్దత పాటించారు

యుద్ధనౌకలచే శతఘ్ని కాల్పులు

మద్రాసు, ఆగస్టు 18— భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా నిన్న మధ్యాహ్నం సరిగా 12గంటలకు రాయల్ భారత నౌకాదళానికి చెందిన "హెచ్. ఎమ్. ఐ. ఎస్ "ఢిల్లీ" 21 సార్లు శతఘ్నులను పేల్చింది. ఈ నౌక కొన్నాళ్ళనుంచి మద్రాస్ హార్బరులో వుంటున్నది. "ఢిల్లీ" నౌకను, మద్రాస్ హార్బరులోవున్న యితర నౌకలను స్వాతంత్ర్యోత్సవ సందర్భంగా చిత్ర విచిత్రంగా అలంకరించారు.

స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ చిహ్నంగా విశాఖపట్నం హార్బరులోని "హెచ్. ఎమ్. ఐ. ఎస్. యమునా", కాకినాడలోని "హెచ్ ఎమ్ ఐ. ఎస్. తీర్", నాగపట్నంలోని "హెచ్. ఎమ్. ఐ. ఎస్. కావేరి" కూడా శతఘ్నులను పేల్చినవి

బొంబాయిలో

బొంబాయి రాష్ట్రంలోని మిల్లు కార్మికులంతా నేటి సాయంకాలం సోషలిస్టుపార్టీ ఆధ్వర్యంకింద కాంగార్ మైదానంలో సమావేశమై స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నారు.

ప్రముఖ సోషలిస్టు నాయకులు శ్రీ అచ్యుత పట్వర్దన్, శ్రీ అశోకమెహతా ఈ సమావేశంలో ఉపన్యసించారు.

శ్రీనగర్‌లో

కాశ్మీర్‌ప్రధాని షేక్ అబ్దుల్లా నేడిక్కడ శ్రీనగర్ నుంచి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో ఉపన్యసిస్తూ సాంఘిక భద్రత నెలకొల్పి ఆర్థిక పురోభివృద్ధికి కృషిచేయడానికి ప్రతివారు దీక్షాకంకణులు కావాలని అన్నారు.

పాట్నాలో

ఇండియా సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటి సాయంకాలం యిక్కడ జరిగిన బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ అన్ని వర్గాలకు చెందినవారు సోషలిస్టు పార్టీలో చేరి, దానిని కాంగ్రెసుకు ప్రతిపక్షంగా తయారుచేసి, ప్రస్తుత ప్రభుత్వానికిమారు ప్రజలు తమ ప్రభుత్వాన్ని నెలకొల్పుకోవాలని విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెసు గాక మరొక పార్టీని ప్రజలు ఏర్పరచుకొనవలెనని సందర్భంలో ప్రస్తుత ప్రభుత్వాన్ని, తొలగించి, తమ కష్టాల నివారణకు మరొక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొనవలెనని కూడా హెచ్చరికచేశారు.

కారైక్కాల్‌లో

కారైక్కాల్, ఆగస్టు 15— కారైక్కాల్‌లో స్వతంత్ర భారత ద్వితీయ స్వాతంత్ర్య దినోత్సవం అతివైభవంగా జరిగింది. ప్రతిఇంట జాతీయపతాకం ప్రతిష్ఠింపబడింది. వివిధప్రాంతాలలో జరిగిన ఉత్సవాలలో అనేకవేలమంది పాల్గొన్నారు. కారైక్కాల్‌లోని ఇండియా ప్రతినిధి శ్రీ రామానుజులునాయుడు గారు జ్యోతి టాకీస్‌లో ఏర్పాటుచేసిన "ఇండియా స్వతంత్ర సంస్థ" చలనచిత్ర ప్రదర్శనానికి దాదాపు 50[illegible] మంది జనాలు అనేకమంది పురప్రముఖులు సంఘ సభ్యులు, ప్రముఖ ముస్లింలు పాల్గొన్నారు. కారైక్కాల్ నేషనల్ కాంగ్రెసువారు పెద్దఊరేగింపు జరిపారు. కారైక్కాల్ ఇండియాలో చేరాలనే నినాదాలుగల అట్టలు ఊరేగింపులో ప్రదర్శింపబడినవి. తరువాత జరిగిన బహిరంగ సభలో స్వాతంత్ర్య దీక్షకంకణధారణ జరిగింది.

సబర్మతీ ఆశ్రమంలో

చారిత్రాత్మకమైన దండి సత్యాగ్రహ ప్రారంభ సమయంవరకు మహాత్మాగాంధి నివసించిన సబర్మతి హరిజన ఆశ్రమంలో స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో 12 గంటలకాలం ఎడతెగకుండా నూలు వడికారు. మహాత్ముడు నివసించిన "హృదయకుంజ్" అనే కుటీరంలోనే ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు.

హైద్రాబాదులో

హైద్రాబాదు నగరంలో ప్రప్రథమంగా భారత స్వాతంత్ర్య దినోత్సవం మహోత్సాహంతో జరిగింది. మిలిటరీ గవర్నర్ మేజర్‌జనరల్ చౌదరి ఉస్మానియా యూనివర్సిటీ భవనంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ స్వామి రామానందతీర్థ కాంగ్రెసు కార్యాలయంలో పతాకోత్సవం చేశారు. ప్రభుత్వ భవనాలను దీపమాలికలతో అలంకరించారు. పౌరగృహాలపైన, దుకాణాలపైన అసంఖ్యాకంగా జాతీయపతాకాలు ఎగురవేశారు.

మైసూరులో

మైసూరులో స్వతంత్ర దినోత్సవం వివిధ సంఘాలచే వైభవంగా జరుపబడినది. మైసూర్ న్యాయశాఖ మంత్రి శ్రీ కె టి. భాష్యం జాతీయ పతాకాన్ని, మున్సిపల్ ఛైర్మన్ శ్రీ టి. వెంకటరమణయ్య సంస్థానపతాకాన్ని ఎగురవేశారు.

మైసూరు సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి సిద్దలింగయ్య బెంగుళూరులో జరిగిన ఒక సభలో ఉపన్యసిస్తూ ప్రతిపక్షాలను కాంగ్రెసు అంటగట్టరాదని, ప్రతివారు కాంగ్రెసు ఎన్నికను బలపరచాలని కోరారు.

త్రివేండ్రంలో

తిరువాన్కూరు సంస్థానం అంతటా స్వాతంత్ర్యదినోత్సవం మహోత్సాహంతో జరిపారు. త్రివేండ్రంలో తిరువాన్కూరు ప్రధాని సంస్థాన పతాకంతోపాటు భారత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంలో ఆయన వుపన్యసిస్తూ అనుదిన రాజకీయాలలో విద్యార్థులు పాల్గొనరాదని చెప్పారు.

ప్రివీ కౌన్సిల్‌లో ఇండియా కేసుల విచారణ

లండన్, ఆగస్టు 15— 1950 లో ఇండియా నూతన రాజ్యాంగం అమలులోకివచ్చి, ఫెడరల్‌కోర్టు ఏర్పడేనాటికి ప్రివీ కౌన్సిల్ ముందువున్న ఇండియన్ అపీళ్ళ విచారణనుగురించి అవలంబించవలసిన విధానమును గురించి తగు సూచనలు ఇండియా చేయగలదని బ్రిటన్ ఎదురుచూస్తున్నది.

ఈ విషయంలో అంతిమ నిర్ణయంచేసి తగు [illegible] చేయవలసిన బాధ్యత ఇండియా ప్రభుత్వం మీద వున్నదని బ్రిటిష్ కామన్‌వెల్తు శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

లండన్‌లోని ప్రివీ కౌన్సిల్ ముందు ఇండియాకు సంబంధించిన 100 అపీళ్ళు విచారింపబడవలసివున్నవి. ఇండియాలో సుప్రీంకోర్టు స్థాపన జరగడంతో ప్రివీ కౌన్సిల్‌కు అప్పీలు చేయవలసిన అవసరం వుండదు.



కాంటన్‌కు 150 మైళ్లలో కమ్యూనిస్టుల విజృంభణ

క్వాంటుంగ్ రాష్ట్రంలో కొన్ని సైనికదళాల ప్రవేశం

కాంటన్, ఆగస్టు 18—

పురోగమిస్తున్న చైనీస్ కమ్యూనిస్టు దళాలు ద్విముఖంగా ముట్టడులు జరిపి, దక్షిణ కొన రాష్ట్రం క్వాంటుంగ్‌లోకి నేడు ప్రవేశించాయి. ఒక కమ్యూనిస్టు సైన్యం నేషనలిస్టు రాజధానీ నగరం కాంటన్‌కు 150 మైళ్ళ దూరంలోను, మరొకటి హాంగ్‌కాంగ్‌కు అంతే దూరంలోను వున్నాయి.

కమ్యూనిస్టుదళాలు క్వాంటుంగ్ సరిహద్దుదాటి రాష్ట్రంలోకి ప్రవేశించడం ఇదే ప్రథమం. సావధానంగా విశ్వసనీయమైన విదేశ వరాలవారిద్వారా తెలుస్తున్న దానినిబట్టి ఒక కమ్యూనిస్టు సైన్యం సరిహద్దును ఉత్తరందిక్కునుంచి దాటివచ్చిందని తెలుస్తున్నది.

జనరల్ లియుపోచెంగ్ నాయకత్వానగల సైనికులు ఉత్తర దిక్కునుంచి వచ్చారట. కమ్యూనిస్టుల పురోగమనాన్ని ప్రతిఘటించడానికై కాంటన్‌లోని నేషనలిస్టు అధికారులు ఈ రంగానికి అదనపు సైన్యాల్ని త్వరితగతిని పంపుతున్నారు.

ఇక, కమ్యూనిస్టుల రెండవ ముట్టడి ఈరంగానికి తూర్పు దిక్కునుంచి జరిగినట్లు చైనా పత్రికల వార్తలవల్ల తెలుస్తున్నది. హాంగ్‌కాంగ్‌కు ఉత్తరాన, క్వాంటుంగ్ సరిహద్దు సమీపాన గల తింగ్సన్., లున్షాన్, చియెన్షన్ పట్టణాలవద్ద సంకుల సమరం సాగుతున్నట్లు తెలుస్తున్నది.

కమ్యూనిస్ట్ సైన్యాలు షెన్సీమైదానాన్ని దాటి కన్సు, నింగ్‌సియా, టిసింగై రాష్ట్రాలకు ప్రవేశానికి దారి ఏర్పాటు చేసుకొన్నవని పీపింగ్ కమ్యూనిస్టు రేడియో నేడు ప్రకటించింది.

హాంగ్‌కాంగ్‌లో తీవ్ర చర్యలు

హాంగ్‌కాంగ్, ఆగస్టు 18—

హాంగ్‌కాంగ్‌లో విపరీత విపత్కరపరిస్థితులు ఏర్పడి నట్టుగా ప్రభుత్వం కొత్త ఉత్తరువు ప్రకటించింది.

ఈ ఉత్తరువు ప్రకటించబడగానే ప్రభుత్వం కైతక్‌లోని చైనావారి విమానాశ్రయాన్ని రాయల్ వైమానికుల ఉపయోగార్థమై వశపరచుకున్నది.

కొత్త ఉత్తరువుప్రకారం ప్రభుత్వం ఎవరి ఆస్తిపాస్తులనైనా వారివే, భూములనైనాసరె ప్రభుత్వ స్వాధీనపరచుకోగలదు.

హాంగ్‌కాంగ్ అధికారులు భద్రత సందర్భంగా తీసుకుంటున్న చర్యలపట్ల చైనా పౌరులకు అంతకంతకు అసమ్మతి హెచ్చుతున్నట్లు తెలుస్తున్నది.

కమ్యూనిస్టుల హింస

పీపింగ్ రేడియో ఆరోపణ

చైనీస్ డెమొక్రాట్లను హింసించడంపట్ల హాంగ్‌కాంగ్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి పీపింగ్ రేడియో నేడు ఆక్షేపణలను బ్రాడ్‌కాస్టుచేసింది.

ఈ ఆక్షేపణలు షాంగ్‌హైలోని ప్రముఖులచే చెయ్యబడినవని చెప్పి పీపింగ్ రేడియో వాటి నిలా వివరించింది:

"హాంగ్‌కాంగ్‌లో ఒక కమ్యూనిస్ట్ ఇల్లు సోదాచెయ్యడం, ఒక కమ్యూనిస్టును నగరం నుంచి వెళ్ళగొట్టడం, న్యూ చైనా కమ్యూనిస్టు న్యూస్ ఏజన్సీ హాంగ్‌కాంగ్ శాఖను పలువిధాల బెదిరించడం—మొదలైన చర్యలు బ్రిటిష్ ఇంపీరియలిస్టులకు సహజమైన ధోరణిలోనే జరుగుతున్నవని ఒక ప్రముఖుడు విమర్శించాడు.

"చైనీయులు ఓర్చిన చెరులనుంచి, రక్తం నుంచి-ఇంత సౌభాగ్యంచిరమైన పరిస్థితికి వచ్చిన హాంగ్‌కాంగ్‌లో చైనీస్ ప్రజల హక్కులకు భంగం వాటిల్లనీయరాదని మరొక ప్రముఖుడన్నాడు."

నాలుగు వారాలలో కాంటన్ పతనం?

టోకియో, ఆగస్టు 18—

చైనా నేషనలిస్టు ప్రభుత్వంలో పోర్టుఫోలియో లేని మంత్రి జనరల్ పూ తేచెన్ నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, నేషనలిస్టు ప్రభుత్వము మూడు, నాలుగువారాలవరకు కాంటన్‌ను కాపాడుకో గలదన్నాడు.

కాంటన్‌ను సాధ్యమైనంత కాలం రక్షించగలరని, అది కమ్యూనిస్టుల వశంకాగా వశంలో నేషనలిస్టు ప్రభుత్వం చుంగ్‌కింగ్‌కు మారగలదని కూడా అతడన్నాడు.

అమెరికన్ కన్సులేట్ మూసివేతకు ఉత్తరువు

వాషింగ్టన్, ఆగస్టు 18—

కమ్యూనిస్టు జులాలనుంచి ప్రమాదం ఏర్పడే పక్షంలో కాంటన్‌లోని కన్సులేట్ కార్యాలయాన్ని మూసివేయవలసినదిగా అక్కడి కన్సులేట్ జనరల్‌కు ఉత్తరువు చేశామని యునైటెడ్ స్టేట్స్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

కాంటన్‌లోను, క్వాంగ్‌టుంగ్, క్వాంగ్సీ, ఫుకీన్, హ్యూనాన్, కియాంగ్సీ రాష్ట్రాలలోను నివసిస్తున్న అమెరికన్ పౌరులను దాటిపోని వెళ్ళిపోవలసినదిగా తిరిగి హెచ్చరించాలనికూడా హెచ్చరించింది.

కాంటన్‌లోని అమెరికన్ కన్సులేట్ జనరల్, ఆయన ఉద్యోగులుకూడా చైనీస్ నేషనలిస్టు ప్రభుత్వం ఎక్కడికిమారితే అక్కడకు వెడతారని ఒక విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పినాడు.

అంతర్జాతీయ సంప్రదాయాలకు అనుగుణంగా తమ దేశపు పౌరుల రక్షణ, తదితర కార్యకలాపాలను మామూలుగా నిర్వహించుకొనడానికి కమ్యూనిస్టు చైనాలో అధికారులు అనుమతించక పోవడమే ఈ నిర్ణయానికి కారణమని ఇతడు అన్నాడు.

ఒకవేళ చైనీస్ నేషనలిస్ట్ ప్రభుత్వంతోపాటు చుంగ్ కింగ్‌కో ఉద్యోగులుదేరివెళ్ళడానికి వీలులేని పక్షంలో కన్సలేట్ ఉద్యోగులు ముందు హాంగ్‌కాంగ్‌కు వెళ్ళవచ్చు నన్నాడు.

షాంగ్‌హైలోని అమెరికన్ పౌరులను ఖాళీ చేయించడానికి తాము ఉపయోగించే ఓడల సురక్షితప్రయాణానికిపూచీ వహవలసినదిగా నేషనలిస్టు, కమ్యూనిస్టు అధికారులను తాము కోరినామని, దీనికి ఇంతవరకు ఎవరినుంచీ సమాధానంలేదని కూడా ఇతడు అన్నాడు.

బ్రిటిష్ కన్సలేట్ మూసివేత--?

కాంటన్‌లోని బ్రిటిష్ కన్సలేట్ కార్యాలయాన్ని మూసివేసి అక్కడి ఉద్యోగులను తిరిగి పిలిపించి వేసుకొనడం విషయమై బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ యోచిస్తున్నాడని లండన్‌లోని విశ్వసనీయ వర్గాలు అన్నారు.

మార్షల్ చాంగ్ కై-షేక్ నాయకత్వ నిరసన

45 మంది కోమిన్‌టాంగ్ అధికారుల ప్రకటన

హాంగ్‌కాంగ్, ఆగస్టు 18—

చైనా రిపబ్లిక్ సంస్థాపకుడు సన్‌యెట్ సేన్ సిద్ధాంతాల విద్రోహానికి కోమిన్‌టాంగ్ పార్టీనుంచి విడిపోయిన 45 మందిఉద్యోగులునేడు జనరలిస్మో చాంగ్ కై-షేక్‌ను నిరసిస్తూ ఒకప్రకటనచేశారు. ప్రస్తుతం మౌసెటుంగ్ అవలంబిస్తున్న "విప్లవాత్మక విధానాన్నే" తాము సమర్థిస్తున్నామని వారు అన్నారు.

ఈ ఉద్యోగులలో పూర్వపు యూనాన్ యుద్ధ నాయకుడు జనరల్ లుంగ్‌యున్, పీపింగ్‌కు వెళ్ళిన చైనీస్ ప్రభుత్వ శాంతి రాయబారవర్గ సభ్యుడు జనరల్ యువాంగ్ షావోహిగునుంగ్, ఇదివరకుఫుకీన్‌రాష్ట్రం గవర్నర్‌గా పనిచేసిన జనరల్ లియూచెన్ షు, ఇంకా ఇతరపార్టీ ప్రముఖులు కలరట.

ఈ ప్రకటన దక్షిణ చైనాలోని నేషనలిస్ట్ ప్రభుత్వానికి, సైన్యానికి కూడా అత్యధికమైన విభ్రాంతి కలిగించవచ్చునని హాంగ్ కాంగ్‌లోని పరిశీలకులు తెలుపుతున్నారు.

ఆగ్నేయ ఆసియాలో రాజకీయ పరిస్థితి

మిస్టర్ అచిసన్‌తో బర్మా విదేశాంగమంత్రి చర్చ

వాషింగ్టన్, ఆగస్టు 18—

ఆగ్నేయ ఆసియాలోని ఆర్థిక, రాజకీయ పరిస్థితులను గురించి అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ అచిసన్‌తోను, ఇతర విదేశాంగశాఖ ఉద్యోగులతోను బర్మా విదేశాంగమంత్రి యు ఇమాంగ్ 90 నిమిషాలపాటు నిన్న చర్చించాడు.

తన ప్రభుత్వం ఇటీవల చేసిన విజ్ఞప్తికి అనుగుణంగా బర్మాలోని ప్రకృతి సంపదలను వినియోగించుకోడానికి, అభివృద్ధిచెయ్యడానికి గల అవకాశాలను గురించి కూడా చర్చించామని సమావేశానంతరం మాంగ్ అన్నాడు.

బర్మా తూర్పు, ఉత్తరదిక్కులలోని చైనా, ఇండో-చైనాలతో గల సంబంధాలను గురించి కూడా చర్చించామని, తమ దేశంలోని కల్లోలంకంటె తమ సరిహద్దుల వెలుపల సంఘటనల పరిణామమే తమకు మిక్కిలి ఆందోళనం కలిగిస్తున్నదని ఆయన అన్నాడు.

ఇండో-చైనాలో కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ఫ్రెంచి అధికారులు తీసుకొంటున్న చర్యలు ఫలప్రదంకాగల అవకాశాలు ఎక్కువగాలేవని మాంగ్ జోస్యం చెప్పాడు.

ఉప విదేశాంగమంత్రితో సమాలోచనలు

అమెరికన్ విదేశాంగ ఉపమంత్రి మిస్టర్ జేమ్స్ వెబ్‌తోను, ఇతర విదేశాంగశాఖ ఉద్యోగులతోను బర్మీస్ విదేశాంగమంత్రి యుమాంగ్ నేడుకూడా చర్చలు జరిపారు.

రేపుకూడా ఈయన విదేశాంగశాఖ ఉద్యోగులతో చర్చలు సాగిస్తాడు.

వాషింగ్టన్‌లోని కొన్ని అమెరికన్ సంస్థలను నేడు దర్శిస్తున్నాడు.

వాషింగ్టన్‌లోని బర్మీస్ రాయబార కార్యాలయం మాంగ్ గౌరవార్థం రేపు ఒకవిందు ఏర్పాటుచేసింది.

బర్మాలో కరెన్ విప్లవకారుల ఎదురు ముట్టడులు

రంగూన్, ఆగస్టు 15—

ఇటీవల విజృంభించి పురోగమిస్తున్న బర్మీస్ ప్రభుత్వసేనలకు వ్యతిరేకంగా ఎదురు ముట్టడులను ప్రారంభించిన కరెన్ విప్లవకారులు బాస్సీన్‌కు ఉత్తరంగా 90 మైళ్ళ దూరంలోని నగాదాయిన్ గాయిగాన్, అరి రెండు పట్టణాలను ఆక్రమించుకొన్నారని నేడు అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

ఇండియాకు ప్రపంచబ్యాంకి అప్పు

వాషింగ్టన్‌లో సంప్రతింపుల సమాప్తి

వాషింగ్టన్, ఆగస్టు 18—

ఇండియా రైల్వేల అభివృద్ధికి ప్రపంచబ్యాంకి నుంచి అప్పు తీసుకోవడం సందర్భంలో కొనసాగుతున్న సంభాషణలు ఈ వారాంతానికి పూర్తి కాగలవని తెలుస్తున్నది.

ఇండియాలో ముందుగా రైల్వేల అభివృద్ధి అత్యవసరమని ప్రపంచబ్యాంకి అధికారవర్గాలు భావిస్తున్నవట.

ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ కె. ఆర్. కె. మీనన్ గత కొన్నివారాలుగా సాగుతున్న పై సంభాషణలు పూర్తిచేయడానికిగాను వాషింగ్టన్ వచ్చాడు.

మూడు ప్రణాళికల అమలుకు తమకు అప్పు పెట్టమని ప్రపంచ బ్యాంకిని ఇండియా కోరింది. అందులో రైల్వేల అభివృద్ధి ప్రణాళిక మొదటిది. రెండవది బీహారురాష్ట్రంలో "దామోదార హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్" నిర్మాణానికి సంబంధించినది. మూడవది దేశం మొత్తంమీద బంజరు భూముల సాగుకు సంబంధించినది.

మాల్టాకు మార్షల్ సహాయం

లండన్ వ్యతిరేకవైఖరికి నిరసనగా డిప్యూటీ ప్రధాని రాజీనామా

లండన్, ఆగస్టు 15—

"మార్షల్ ప్రణాళిక సహాయంలేనిదే మాల్టా మనుగడ కష్టసాధ్యమని" ప్రకటిస్తూ మాల్టా ప్రభుత్వం బ్రిటన్‌కుఅందజేసిన "అల్టిమేటమ్"ను బలపరుస్తూ డిప్యూటీప్రధాని మిస్టర్ మింటాఫ్ నేడు తన పదవికి రాజీనామా చేశాడు.

మాల్టా అల్టిమేటమ్‌ను ప్రధాని మిస్టర్ బోఫా, డిప్యూటీ ప్రధాని మింటాఫ్ లండన్‌కు తీసుకొని వచ్చారు. ఆర్థికక్లిష్ట పరిస్థితినివారణకి మార్షల్ సహాయం పొందాలని మాల్టా కోరుతున్న కోర్కెలకు బ్రిటన్ సంతృప్తికరమైన సమాధానం యివ్వనిచో తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆ అల్టిమేటమ్‌లో పేర్కొనబడింది.

మాల్టా జనాభా హెచ్చుగావున్నదని, నిరుద్యోగం, కరవు నానాటికి హెచ్చుతున్నదని మిస్టర్ మింటాఫ్ తన రాజీనామాలేఖలో తెలియజేశాడు.

మాల్టాకు ఆహారం సప్లయికింద యిచ్చే మూడు లక్షల స్టెర్లింగుల గ్రాంటు బ్రిటన్ ఉపసంహరించుకుంది. మాల్టా రాయల్ నౌకాదళానికిచెందిన 1,200 రేవు కార్మికులను బర్తరఫ్‌చేయడానికి కూడా చూస్తున్నది. ఇది మాల్టా ప్రభుత్వానికి కోపకారణమైంది.

మాల్టా రాయబారవర్గంతోనే గాక, జిబ్రాల్టర్ రాయబారవర్గంతో బ్రిటిష్ ప్రభుత్వం కలోనియల్ శాఖ కార్యదర్శి మిస్టర్ జోన్సును నేడు కలుసుకున్నారు.

దక్షిణ కొరియా పురోగతి

మెకార్థర్ సేనాని ప్రశంస

సియోల్, ఆగస్టు 15—

దక్షిణ కొరియా ప్రజలు తమ నూతన రిపబ్లిక్ అభివృద్ధికి చేసిన కృషి అత్యంత ప్రశంసనీయమైనదని ప్రశంసిస్తూ మెకార్థర్ సేనాని కొరియన్ రిపబ్లిక్ ప్రథమ వార్షిక దినోత్సవం సందర్భాన సందేశం పంపాడు.

"అతిముఖ్యమైన ప్రపంచభాగంలో మానవ స్వాతంత్ర్యానికి కావలిగా ఒక అభేద్యదుర్గం నిర్మించబడడం శాంతిప్రియులైన ప్రజలకందరకు సంతోషదాయకంకాక తీరదు." అని మెకార్థర్ సేనాని తన సందేశంలో పేర్కొన్నాడు.

రాష్ట్రాల విద్యామంత్రుల సమావేశం

ఆగస్టు 19, 20 తేదీలలో న్యూఢిల్లీలో జరగగలదట

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులు ఆగస్టు 19,20 తేదీలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అధ్యక్షతను సెంట్రల్ కౌన్సిల్ ఛాంబర్‌లో సమావేశం కాగలరు.

న్యూఢిల్లీలో విద్యాబోధను గురించిన విధానం, దానినమలు జరపడం, వికలాంగులైన బాలురకు విద్యాబోధగురించి చర్చ జరపగలరు.

సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం

కలకత్తా, ఆగస్టు 18—

సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం సందర్భంగా జయప్రకాష్ నారాయణ్, ఇతర కార్యవర్గ సభ్యులు నేడిక్కడకు వచ్చారు. వీరి సమావేశం 17 వ తేదీనుంచి 20 వ తేదీవరకు జరగగలదు.

ఈసభ్య కొందరు వామపక్ష నాయకుల యాదించి ప్రకారం వామపక్షాల ఐక్యత సమస్య గురించి, పార్టీ సభ్యత్వ సమస్యగురించి వీరు ముఖ్యంగా చర్చించగలరు.

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీవారు ఆగస్టు 21 వ తేదీన సాయంత్రం మూడు గంటలకు న్యూఢిల్లీలోసమావేశం కాగలరని ఏ.ఐ.సి.సి. కార్యాలయం ప్రకటించింది.

కరాచీ కాల్పుల విషయమై విచారణ జరిపించడానికి పాకిస్తాన్ ప్రభుత్వ నిర్ణయం

—ఇప్పటికీ పరిస్థితి ఉద్రిక్తం

కరాచీ, ఆగస్టు 18—

నిన్న ఇండియా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇండియా హైకమిషనర్ కార్యాలయంపై ముస్లింలు ముట్టడి జరిపిన సంఘటన గురించి విచారణ జరపాలని పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

నేటిఉదయం విచారణ ప్రారంభమైంది. నిన్న సాయంకాలం జారీచేయబడిన కర్ఫ్యూ ఉత్తరువు నేటిఉదయం ఉపసంహరించబడినది. అయితే బందర్‌రోడ్డు వగైరా ప్రాంతాలలో ఇంకా 144 వ సెక్షన్ అమలుజరుగుతూవుంది. కరాచీ నగరం అంతా పరిస్థితులు శాంతంగానేవున్నవి. మరెక్కడా ఎటువంటి సంఘటనలు జరగలేదు.

శాంతి పరిస్థితులు

కరాచీవర్గాల కథనం

ఇండియా ద్వితీయ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో పాకిస్తాన్‌లో ఇండియా హైకమిషనర్ డాక్టర్ సీతారాం మొన్న ఏర్పాటు చేసిన విందుకు పాకిస్తాన్ గవర్నర్-జనరల్ ఖ్వాజా నజీముద్దీన్, హోంమంత్రి షహాబుద్దీన్, తదితర మంత్రులు పాల్గొన్నారు.

నిన్నను హైకమీషనర్ కార్యాలయంముందు జరిగిన సంఘటనలు తరువాత కరాచీలో పరిస్థితులు శాంతంగానే వున్నవని, బందర్‌రోడ్డులో 144 వ సెక్షన్ అమలులోవున్నా మామూలుగా రాకపోకలు సాగుతున్నవని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

"కాల్పులు చేసినవారిని శిక్షించాలి"

ఖలీకుజ్జమాన్ ప్రకటన

పాకిస్తాన్ ముస్లింలీగు అధ్యక్షుడు చౌదరి ఖలీకుజ్జమాన్ నేడొక ప్రకటనచేస్తూ ఈ కాల్పులకు బాధ్యులైనవారిని ఉద్యోగంనుంచి బర్తరఫ్‌చేయాలని ఉద్ఘాటించాడు. ఈ కాల్పులలో మరణించినవారికి గాయపడ్డవారికి సహాయం చేయడంలో పాకిస్తాన్ ప్రభుత్వం ముస్లింలీగుతో సహకరించగలదనికూడా వాగ్దానంచేశాడు.

కరాచీలో ఇంకా ఉద్రిక్త పరిస్థితి

స్వాతంత్ర్య దినోత్సవంనాటి సంఘటనపై ఢిల్లీకి హైకమీషనర్ నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

కరాచీలోని ఇండియా హైకమీషనర్ కార్యాలయోద్యోగుల భవనంమీద భారత జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించిన సందర్భంలో నిన్న జరిగిన సంఘటనపై పాకిస్తాన్‌లోని ఇండియా హైకమీషనర్ డాక్టర్ సీతారాం ఒక రిపోర్టును ఇండియా ప్రభుత్వానికి పంపించాడు.

ఈ సంఘటన సందర్భంలో పాకిస్తాన్ ప్రభుత్వం వెంటనే తీవ్రమైన చర్యలు తీసుకున్నదని, పూర్తి పోలీసు రక్షణ యిచ్చిందని, ఇండియా రాయబారి కార్యాలయోద్యోగుల భవనాన్ని పోలీసులు అప్రమత్తతతో కాపలాకాశారని ఆ రిపోర్టులో వివరణ జరిగింది.

ఇక్కడవున్న విదేశ రాయబారి కార్యాలయ వర్గాల అభిప్రాయాన్ని బట్టి అంతర్జాతీయ సాంప్రదాయాను సారం, ఏ దేశంలోని విదేశ రాయబారి కార్యాలయం వారైనా తమ జాతీయ పతాకాన్ని తమ భవనాల మీద ప్రతిష్ఠింపుకో వచ్చునని, అంతేగాకుండా, విదేశపతాక ప్రతిష్ఠాపనను నిషేధిస్తూ ఏవిధమైన శాసనంలేని సందర్భంలో ఆదేశంలో నివసిస్తున్నవిదేశస్తులకూడా తమ జాతీయ దినోత్సవాల సందర్భంలో వారి జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించు కొనవచ్చునని, కాగా రాజలాంఛనంగా, గౌరవ సూచకంగా విదేశ జాతీయ పతాకాన్ని కూడా తమదితో పాటు ప్రతిష్ఠించడం జరుగుతున్నదని తెలుస్తున్నది.

విదేశ పతాక ప్రతిష్ఠాపనను నిషేధిస్తూ పాకిస్తాన్‌లో ఏవిధమైన శాసనంలేదు కనుక భారత జాతీయ పతాకాన్ని దించివేయాలని పట్టుబట్టడం నిజంగా విచారకరమైన విషయం. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనర్ కార్యాలయోద్యోగులు నివసిస్తున్న "షేర్-షా" వనం మీద కొన్ని నెలలుగా పాకిస్తాన్ జాతీయ పతాకం ఎగురుతున్నదనే విషయం, ఈ సందర్భంలో పేర్కొనబడుతున్నది కూడా.

ఢిల్లీలోని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్న విషయాలను బట్టి, కరాచీలోని ఇండియా కార్యాలయోద్యోగులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో ఒక విందును ఏర్పాటు చేశారు. ఈ విందుకు ప్రధాన అతిథి డాక్టర్ సీతారాం. ఈ సందర్భంలో నే తాము వున్న భవన ప్రాంగణంలో జాతీయపతాకాన్ని ప్రతిష్ఠించారు కూడా.

ఇంతలో ఒకగుంపు, ఎవరో అధిక సంఖ్యలో అక్కడ చేరి, పాకిస్తాన్ పతాకాన్ని కూడా, ఇండియా పతాకంతో పాటు ప్రతిష్ఠించాలని కోరారు. పోలీసులుకూడా చెప్పగా, పాకిస్తాన్ పతాకం కూడా ప్రతిష్ఠించబడింది. ఇంతలో గుంపు మరింతగా పెరిగింది. అక్కడ చేరిన వారు రెండువేలమంది, అసలు భారత జాతీయ పతాకాన్నే తీసివెయ్యాలని, అది కాంగ్రెస్ పతాకం అని ఎలుగెత్తి నినాదాలు చేశారు. భవనం మీద రాళ్ళువిసరడంతో కిటికీలు పగిలిపోయినవి. బలవంతంగా కొందరు భవనంలోకి చొరబడాలని ప్రయత్నించారు. ఈ సందర్భంలో కొంతమందిని గాయపరచారు కూడా. ఆ పరిస్థితులలో గుంపును అదుపులో పెట్టడం కష్టసాధ్యమై పోలీసులు గ్రహించకని ముందు లాఠీఛార్జిచేసి, తరువాత కాల్పులు జరిపారు. భాష్పవాయువును కూడా ప్రయోగించారు. కాల్పులు ఫలితంగా, బలవంతంగా భవనంలో ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్న ఒక వ్యక్తి చనిపోవడం జరిగింది. మరి అయిదుగురికి తీవ్రంగా గాయాలు తగిలినవని చెప్పబడుతున్నది. కొంతమంది పోలీసులకూడా గాయపడ్డారు. ఇదంతా జరిగినప్పుడు అక్కడ భవనంలో అనేకమంది స్త్రీలు వున్నారు.

ఈ విధంగా పరిస్థితులు విషమించే సందర్భంలో పాకిస్తాన్ హోంశాఖామంత్రి ఖ్వాజా షహాబుద్దీన్ అక్కడకు వచ్చారు. ఇండియా హైకమీషనర్ కోరినమీదట పాకిస్తాన్ ప్రధాని కూడా అక్కడకువచ్చి, దాదాపు రెండుగంటలసేపు వున్నాడని ఢిల్లీకి చేరిన రిపోర్టునుబట్టి తెలుస్తున్నది.

"చిద్‌కాశీ" భవనంలోని (ఇండియా రాయబారి కార్యాలయోద్యోగులుండిన) అయిదుగురు పోలీసు బందోబస్తుతో వారి గృహాలకు పంపించబడ్డారు. ఆ భవన సమీప ప్రాంతాలలో పోలీసు రక్షణ ఏర్పాట్లు చేయబడినవి. వెంటనే 144 సెక్షన్ జారీచేసి, గస్తీ దళాల నియామకం జరిగింది. ఒక సైనికదళం కూడా అక్కడకు రప్పించబడింది.

చిద్‌కాశీ భవనం, దాని పరిసర ప్రాంతాలలో రాకపోకలు కంట్రోలు చేయబడినవి. చిద్‌కాశీ భవనంలో నివసిస్తున్న కొందరు ఉద్యోగులు నేడు బయటికి రావడానికి వీలులేకపోయింది. ఇప్పటికీ, పరిస్థితి కొంతవరకు ఉద్రిక్తంగానే వుంది.

పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ రిపోర్టు ప్రకారం ఇండియారాయబారి కార్యాలయోద్యోగు లందరు క్షేమంగానే వున్నారని తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూకు అమెరికా కార్మిక మహాసభ ఆహ్వానం

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

అమెరికాలో అనన్య ప్రాబల్యం కలిగిన కార్మికసంస్థ అయిన అమెరికా కార్మిక ఫెడరేషన్, అక్టోబర్‌లో జరుగనున్న తన వార్షిక మహాసభకు అతిథిగా హాజరుకావలసిందిగా ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు ఆహ్వానం పంపించింది.

ఈ సంగతి అమెరికా కార్మిక ఫెడరేషన్ కార్యదర్శి ఆచార్య యన్. జి. రంగాగారికి వ్రాసిన లేఖలో వెల్లడించాడు.

దూరప్రాచ్యంలో ప్రజాస్వామిక సూత్రాలు అమలుజరుగవలసిన ఆవశ్యకతను గురించి మాత్రమేగాక ఇండియాకు స్వాతంత్ర్యాన్ని అపేక్షిస్తున్న ప్రాచ్యఖండంలోని తదితర దేశాలకు తక్షణమే సకల సహాయం చేయవలసిన ఆవశ్యకతను గురించి కూడా ఈ మహాసభలో చర్చ జరుగగలదనికూడా ఫెడరేషన్ కార్యదర్శి పేర్కొన్నాడు.

చంద్రనగర్‌లో శాంతి భద్రతలు

అధికారాల నిర్వహణలో పారిస్, ఢిల్లీల అభిప్రాయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

చంద్రనగర్ పౌరులు ఫ్రెంచి-అడ్మినిస్ట్రేటర్‌నుంచి స్థానిక పురపాలకసంఘం ఆగస్టు 14 వ తేదిన స్వాధీనం చేసుకున్నంతమాత్రంతో, చంద్రనగర్, అధికారపూర్వకంగా ఇండియాకు అప్పగింత పెట్టినట్లు కాదని తెలుస్తున్నది. ఇది కేవలం స్థానికాధికారులు కొన్ని అధికారాలను పురపాలక సంఘానికి అప్పగింత పెట్టడానికి చేసుకున్న ఏర్పాటుమాత్రమేననికూడా చెప్పబడుతున్నది.

కలకత్తా సంఘటనలలో అల్లరిచేసి, కొందరు అరెస్టుకాకుండా చంద్రనగర్‌లో తల దాచుకున్నారని, కనుక చంద్రనగర్‌లో శాంతిభద్రతల సంరక్షణలో తమకు కొంత అధికారం వుండాలని ఇండియా ప్రభుత్వం కోరుతున్నదని, కాని చంద్రనగరులో అనేకమంది ఫ్రెంచి పౌరులు వున్నారు గనుక, వారి రక్షణ దృష్ట్యా కొందరు ఫ్రెంచి పోలీసులు వుండటం అత్యవసరమని పారిస్ ప్రతినిధులు పట్టుపడుతున్నారని కూడా తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ క్విరినో

శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 18—

ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ క్విరినో నేడిక్కడి నుంచి బయలుదేరి స్వదేశానికి వెళ్లాడు.

ఇక్కడినుంచి బయలుదేర బోయే ముందు కామన్‌వెల్త్ క్లబ్‌లో జరిగిన విందులో ఉపన్యసిస్తూ కేవలం యూరోప్‌పైనే శ్రద్ధ చూపుతూ ప్రాచ్యఖండాన్ని అమెరికా విస్మరించడం తగదని తనకు వెన్నెముక ఆసియా ఖండమేనని అమెరికా గ్రహించాలని ప్రెసిడెంట్ క్విరినో అన్నాడు.

సర్దార్ పటేల్‌కు స్వస్థత

బొంబాయి, ఆగస్టు 18—

సర్దార్ పటేల్‌కు స్వస్థత చేకూరుతున్నదని నేటి రాత్రి యునైటెడ్ ప్రెస్ విలేఖరికి తెల్పబడింది.

నేటిసాయంత్రం కేరళ యూనియన్ రాజప్రముఖ్ సర్దార్ పటేల్‌ను దర్శించాడు.



కాగితపు పరిశ్రమయందు ఒక పాత్రను నిర్వహించుట....

ఈ పెరుగుచున్న వెదురు బెంగాలు పేపరు మిల్లు ఉండు రాణిగంజికి పంపుటకు త్వరలో సిద్ధమగును. బీహారు, ఒరిస్సాలయందు వేలకొలది వెదురు పెరుగును. ఈ వెదుర్లన్నియు కాగితపు పరిశ్రమకు ఉపయుక్తమగు నార విచ్చు రకమునకు చెందినవి.

19 వ శతాబ్దాంతమున బెంగాలు పేపరు మిల్లువారు కాగితపు పరిశ్రమకు మిక్కిలి ఉపయుక్తమగు సామాన్య వస్తువులైన వెదుర్లు, సాబై వచ్చి గడ్డి, మీటిద్వారా తయారు చేయుటకు ప్రారంభించిరి. ఇట్లు తయారైన కాగితము చౌకయైనప్పటికిని మిక్కిలి నిత్యావశ్యకమైనది. బెంగాలు పేపరు మిల్లు చిన్నదిగా ప్రారంభించినప్పటికి వందలకొలది ప్రజలకు నౌకరీలనొసగగల్గి, అందరి అవసరములకు కాగితములు సందజేయగల్గి, అందరికి ఉపయోగకారి అయ్యెను. ప్రారంభించినపుడు పనిచేయుచున్న నౌకరులనే వారి విజ్ఞానమును, అనుభవము వారి పుత్రులకు అందజేసినారు. వీరు ఇప్పుడు వారి తండ్రుల కాలములోకంటె మిక్కిలి చిత్రమైన, విస్తారమైన యంత్ర సామగ్రిని వాడుచున్నారు. అభివృద్ధి యనగా ఈరీతిగా ఉండాలి. ఏమైనను వారి కష్టములు వారి నిర్ణీత కాలములో ఫలించినందులకు తండ్రుల మనస్సు తృప్తిని చెందినది.

ది బెంగాలు పేపరు మిల్లు కో., లిమిటెడ్

వారిచే ఒసగబడినది.

స్వాతంత్ర్యదిన ప్రత్యేక తగ్గింపు ధరలు

అన్ని స్విస్ తయారు, లీవర్ మెషిన్, అందమైన ఆకారం—5 సం॥ గ్యారంటీ



నెం. 1161, 1162, 1164— 5 జ్యూ. క్రోమ్ కేసు	రు 32/-	రోల్డుగోల్డు	రు. 40/-
నెం. 1161, 1162, 1164— 7 జ్యూ. క్రోమ్ కేసు	రు. 38/-	,,	రు. 48/-
నెం. 1161, 1162, 1164—15 జ్యూ. క్రోమ్ కేసు	రు 60/-	,,	రు. 70/-
నెం. 1163, 1165 — 5 జ్యూ. క్రోమ్ కేసు	రు. 24/-	,,	రు. 35/-
,, ,, 7 జ్యూ. ,,	రు. 32/-	,,	రు 38/-
,, ,, 15 ,, ,,	రు. 50/-	,,	రు 60/-

,, ,, నాన్ మ్యాగ్నెటిక్ క్రోమ్ 14.5 0 సెకండుతో 18/-. సెంటర్ సెకండు రు. 25/-

అలారం టైంపీస్ రు. 15/-. మేలురకం 18/-. టిపిటి అలారం రు. 25/-.

పోస్టేజి ప్యాకింగ్ ప్రత్యేకం. మూడు గడియారములు తెప్పించువారికి ఒక రిస్టువాచి ఉచితము.

H. DAVID & Co., Post Box No. 11424, CALCUTTA-6.

ఒక సీసా ఇంటిలో ఉంచుడు

చెన్నపురిలో స్వాతంత్ర్యోత్సవం



తేనాంపేటలోని వ్యవసాయ శాఖ తాలూకు పూలతోట లో మద్రాసు గవర్నర్ మొక్కను నాటుతున్నప్పటి చిత్రం.

ఐలెండ్‌గ్రౌండ్సులో సైనికవందనం స్వీకరిస్తున్న మద్రాసు గవర్నర్ శ్రీ భావనగర్ మహారాజా



ఐలెండ్ గ్రౌండ్సులో జాతీయ పతాకను ప్రతిష్ఠాపిస్తున్న మద్రాసు గవర్నర్.

మద్రాసు గవర్నర్ స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో చెన్నపురి పండ్లతోటలో చెట్లునాటి నీరుపోస్తున్న దృశ్యం



ఆదివారంనాడు రాజాజీ భవనంలో జరిగిన దర్బారులో ఆస్థానకవులు (ఎడమ నుండి కుడికి) మహాకవి వల్లతోల్ నారాయణ మీనన్ (మళయాళం) శ్రీ యం. గోవిందపాయ్ (కన్నడం) మహామహోపాధ్యాయ కె. యస్. కృష్ణమూర్తిశాస్త్రి (సంస్కృతం) నమ్మక్కాల్ కవింగర్ రామలింగం పిళ్లె (తమిళం) గారలకు పదవీచిహ్నాలు సమర్పించబడిన సందర్భంలో తీయబడిన ఫోటో

చెన్నపురి మేయర్ శ్రీ రామస్వామి నాయుడుగారు ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో పీపుల్స్ పార్కులో చెట్లునాటుతున్న దృశ్యం

బొంబాయిలో రాజాజీ

గతవారం బొంబాయిలోని ఏరీమిల్క్ కాలనీలో గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచారి మొక్కను నాటినప్పటి చిత్రం

ఇండియన్ ఈస్టరన్ న్యూస్‌పేపర్ అసోసియేషన్, దేశభాషా పత్రికల సంఘాల స్థాయీ సంఘాల సమష్టి సమావేశం గత శనివారంనాడు ఢిల్లీలో జరిగినప్పటి చిత్రం



ఈక్వెడార్‌లో ఇటీవల జరిగిన భూకంపానికి భవనాలు కూలిపోయిన దారుణ దృశ్యం



తమిళ ఆస్థాన కవి శ్రీ నమక్కాల్ రామలింగం పిళ్లెగారు గత ఆదివారంనాడు చెన్నపురి వచ్చినపుడు వారికి సెంట్రల్ స్టేషన్‌లో ఘనస్వాగతమిచ్చినప్పటి చిత్రం



నాలుగునెలలకే ఈతనేర్చిన నాగరన్య. పై చిత్రంలో ఈమెయొక్క వయస్సు ఎనిమిదినెలలు. ఈ నాగ సుప్రసిద్ధ ఆంగ్ల సినిమానటుడు మిస్టర్ జేమ్స్ మేసన్ కుమార్తె.

న్యూ

గుడ్ ఇయర్ జైన్ట్సు



5

కొత్త గుణములతో మునపటికంటె శ్రేష్ఠంగా చేయబడినది

1. లార్జర్ టయర్సు: ఎక్కువ గాలి ఒత్తిడి గుణము - ఎక్కువ మైళ్ళ పోవుటకు వీలుగా ఫ్లాటరు ట్రెడ్ - సుఖమయిన ప్రయాణము
2. టూ ట్రెడ్ డిజైన్సు: ఎ. దబ్ల్యు. టి - ఎక్కువ బరువుగల నోడులను, యస్. ఆర్ ని ఎక్కువ ప్రయాణము చేయుటకు
3. బాడీ ఆఫ్ హైయస్టు గ్రేడు మెటీరియల్: ఇందులోని ప్రతి దారము రబ్బరు కప్పు గలది - ఎంత గట్టి దెబ్బ తయినా పోట్లుకొనునట్లు తయారయినది
4. ప్రూఫ్ డై ప్రెస్: ఇతర టయర్లకన్న తక్కువ ధర గలది - ఇండియాలోని ఎట్టి అనుకూల పరిస్థితులకయినను తట్టుకొనగలదు.
5. కాస్ట్స్ నో మోర్: ఈ రెండు కొత్త డైన్ టయర్లు ఎక్కువ ధర పెట్టి కొనవచ్చును.

మీ సమీపమందున్న గుడ్ ఇయర్ డీలరువద్ద వీటిని చూడండి

GOODYEAR

NO.135

ఇండొనీసియా స్వాతంత్ర్య దినోత్సవం - డచ్‌వారి నిషేధాజ్ఞ

బటేవియా, ఆగస్టు 18—

ఇండొనేసియాలో ఆగస్టు 17 వ తేదీని రిపబ్లిక్ స్వాతంత్ర్యోత్సవ సందర్భాన రిపబ్లికనుల శ్వేతారుణ పతాక ప్రతిష్ఠాపనపై గల నిషేధాజ్ఞను తొలగించ దగు అవకాశాలు కనిపించడంలేదని ఇక్కడి డచ్ అధికారులు నేటిరాత్రి ప్రకటించారు.

ఈ నిషేధాజ్ఞను త్వరలో తొలగించ గలమనే తాము ఆశిస్తున్నామని వీరు సూచించారు.

ఈ ప్రకటన బటేవియాలోని రిపబ్లికన్ వర్గాలకు నిరుత్సాహం కలిగించింది.

ఈ పతాకాన్ని ఇండొనేసియా యునైటెడ్ స్టేట్స్ పతాకంగా గుర్తించడానికి ఇటీవలే ఏమాత్రమైనవారు రిపబ్లికన్‌లు. ఫెడరలిస్టులుకూడా సమ్మతించారు.

ఆగస్ట్ 17 న తమ స్వాతంత్ర్య పతాక ప్రతిష్ఠాపనకు అనుమతింపవలెనోగాక, డచ్ ప్రభుత్వాధికారులు తమ వద్దావాదికి సూచన ప్రెసిడెంట్ సోకర్నోను-ఆయన సొంత భవనాన్ని తిరిగి అప్పగించగలరని కూడా రిపబ్లికన్ వర్గాలవారు ఆశించారు.

ఏమైనప్పటికి వ్యక్తిగతంగా ప్రయివేటుగా ఆరోజున జరిగే వేడుకలలో విషేధించబడక పోవచ్చునని డచ్ వర్గాలవారు అన్నారు.

బటేవియాలోని రిపబ్లికన్ ప్రతినిధివర్గం ఏర్పాటు చేస్తున్న ఉత్సవాలలో డచ్ ప్రతినిధి డాక్టర్ లోవింక్ పాల్గొంటారను కొంటున్నారు.

ఆరోజున ప్రెసిడెంట్ సోకర్నోకు స్వయంగా తమ అభినందనలను తెలుపటంకోసం బటేవియాలోని త్రైరాజ్య మధ్యవర్తి సంఘం సభ్యులు, విదేశాంగ రాయబారులు రెండు విమానాలలో జోగ్జకార్తాకు వెళ్ళటానికి ఏర్పాటు చేసుకొన్నారు.

డచ్ అధికారులు ఈ సందర్భంలో చేసిన ప్రకటన ఇలా తెలుపుతున్నది.

"యుద్ధవిరమణ ఉత్తరువులు ఇప్పుడు అమలు జరుగుతున్నవి. ఇవి పూర్తికావడంతో నెదర్లేండ్స్ రిపబ్లికన్ ప్రభుత్వాలకు ఒడంబడికి సవంపాదుతుంది"

"యుద్ధవిరమణ ఉత్తరువులు అన్నిచోట్ల ఇంకా అమలుజరగనందున శాంతిభద్రతల పక్షంద్వారా బహిరంగంగా స్వాతంత్ర్యోత్సవాలు జరగక పోవడం శ్రేయస్కరం కాగలదని డచ్ అధికారులు భావిస్తున్నారు.

"హేగ్‌లో రౌండ్ టేబుల్ సభ ప్రారంభం కానున్న సమయంలో, అనుకూల వాతావరణం భంగపడదగు సంఘటనలేమీ జరగకుండా చూడటం అతిముఖ్యమని నెదర్లెండ్స్ ప్రభుత్వం భావిస్తున్నది."

హేగ్ రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రతినిధివర్గాల తొలి ఇష్టాగోష్ఠి సభ

హేగ్, ఆగస్టు 18—

డచ్, రిపబ్లికన్, ఫెడరలిస్ట్ ప్రతినిధివర్గాల తొలి ఇష్టాగోష్ఠి సభ నేటి ఉదయం జరిగింది.

వచ్చే వారాంతంలో ప్రారంభంకానున్న రౌండ్‌టేబుల్ సభ కార్యక్రమానుసరణ విధానం పైన ముఖ్యంగా చర్చలు జరిగినవి.

రౌండ్‌టేబుల్ సభలో మిత్రరాజ్యసమితికి చెందిన త్రైరాజ్య మధ్యవర్తి సంఘ సభ్యుల బాధ్యతను గురించే ముఖ్యంగా చర్చ జరిగింది. ఈ సందర్భంలో అంతిమ నిర్ణయం ఏదీ జరగక పోయినప్పటికీ, బటేవియాలో వలెనే రౌండ్ టేబుల్ సభలో మధ్యవర్తి సంఘం బాధ్యత ప్రశిక్షణకు ప్రమాదం ఏర్పడినప్పుడుగాని, రాజీ ప్రతిపాదనలు జరగవలసినప్పుడుగాని వలెనే నిర్వచింపబడే పరిమితమై వుండగలదనుకొంటున్నారు.

సమావేశానికి డచ్ ప్రధాని విల్లెంద్రీస్ అధ్యక్షుడుగా ఎన్నుకొనబడడం, సమావేశ సమయంలో ఇండోనేసియన్ ప్రతినిధివర్గంనుంచి ఉపాధ్యక్షుడు ఎన్నుకొనబడడం సంభవమని తెలుస్తున్నది.

కొక్రాన్-హటా సంభాషణలు

యుద్ధ విరమణ ఉల్లంఘనారోపణలపై?

హేగ్, ఆగస్టు 18—

ఇండొనేసియన్ రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ హటా నేటిరాత్రి త్రైరాజ్య మధ్యవర్తి సంఘంలోని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ మెర్లీకొక్రాన్‌తో దీర్ఘ సంభాషణ జరిపారు.

సమావేశానంతరం ఈ సంభాషణపై అధికార ప్రకటన ఏమీదు వెలువడలేదు. అప్పటికి ఒక విదేశ వ్యవహార శాఖామంత్రి వాన్ మార్సెవిన్ డచ్ పార్లమెంటుకు నేటి మధ్యాహ్నం సంపించిన లేఖలో ఆరోపించిన యుద్ధ విరమణోల్లంఘన విషయమే వీరు ఉభయులు సంభాషించి వుంటారని విదితమౌతున్నది.

మార్సెవీన్ ఆరోపణలు

జావాలో యుద్ధ విరమణకు ఉత్తరువు జరిగిన పిమ్మట రిపబ్లికన్ సైనికులు సందోయాగంలో ప్రవేశించి పేర్వేరు ప్రాంతాలలో దాడులు చేశారని ఆరోపిస్తూ డచ్ విదేశ వ్యవహార శాఖామంత్రి డచ్ పార్లమెంటుకు ఒక లేఖ వ్రాశారు. ఈలేఖ పార్లమెంటులో చదవబడింది.

ఇండియా రాయబారితో హటా సమావేశం

"ఇండోనేసియన్ ప్రధాని డాక్టర్ హటా నెదర్లెండ్స్‌లోని ఇండియా నూతన రాయబారి డాక్టర్ ఎం. ఎస్. మెహతాతో నేడు దాంపేపు సంభాషించారు.

రిపబ్లికన్, ఫెడరలిస్టు ప్రతినిధులు ఇండొనీసియా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భాన రేపు విందు ఏర్పాటుచేస్తున్నారు. ఎవరి మనసులు నొప్పించరాదనే కారణంతో వీరిక తీవారిని అధికార పూర్వకంగా ఆహ్వానించడం మాను కున్నారు.

"ఈ విందు వేడుకలలో పాల్గొనడానికి ఇష్టమున్నవారందరు రావచ్చు"నని ఒక రిపబ్లికన్ ప్రతినిధి అన్నారు.

డచ్ పార్లమెంటులో ఇప్పటికి పెడధోరణి

హేగ్, ఆగస్టు 18—

ఇండొనీసియాపై డచ్ పార్లమెంటులో (శాసనసభ) నేటి మధ్యాహ్నం చర్చ ప్రారంభమైనపుడు డచ్ విపక్ష ప్రతిఘటనపక్ష నాయకుడు శ్రీ వెల్టిన్ ప్రసంగిస్తూ శాంతి భద్రతల సంస్థాపనావశ్యకతను గుర్తించి, యుద్ధ విరమణ ఉత్తరువు నమలు జరపడంలో రిపబ్లికనులు తమ చిత్తశుద్ధిని ప్రదర్శించాలి అన్నారు.

ఇదివరలో రిపబ్లికనులు యుద్ధ విరమణ ఉత్తరువు నమలుజరపడంలో రెండుసార్లు విఫలులైనారని, డచ్ ప్రభుత్వమే తమరాజ్యాంగ విధానానికి అనుగుణంగా ఒకనిర్ణయం చేయాలని, సంప్రతింపు లవసరమని ఇండిపెండెంట్ కేథలిక్ పార్టీనాయకుడు మిస్టర్ మిల్లర్ అన్నారు.

యుద్ధవిరమణ ఉత్తరువు ఫలం కాగలదనే నమ్మకం తనకు లేదన్నారు.

యుద్ధవిరమణ ఉత్తరువు కృ స్తిమీరకు జరగ వీదే హేగ్‌సభ సాగించేవరకం పుంతరోదని ఇండిపెండెంట్ హిస్టారికల్ పార్టీనాయకుడు హెచ్. వాన్. డి. వెటరింగ్ అన్నారు.

నెదర్లెండ్స్‌రాణికి ఇండియా రాయబారిచే నియామకపత్రసమర్పణ

హేగ్, ఆగస్టు 15—

నెదర్లెండ్స్‌లోని ఇండియా రాయబారి డాక్టర్ ఎం. ఎస్. మెహతా నేటి ఉదయం జూలియానా రాణిని కలుసుకొని తన ఉద్యోగ నియామక పత్రాలను సమర్పించారు.

దీనివల్ల డాక్టర్ మెహతా భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భాన రాయబారి హోదాలో అధికార పూర్వకంగా విపుల కార్యక్రమం నిర్వహించుకొనడానికి వీలిచ్చింది.

జూలియానా రాణిని దర్శించడానికి ముందు డాక్టర్ మెహతా ఇలా అన్నారు:

"నాయొక్క ఉద్యోగ నియామక పత్రాల సమర్పణకు రెండువారాలు పట్టుతుంది. నేను ఇక్కడకువచ్చి ఆయిదురోజులే అయినప్పటికి భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షిక శుభదినాన్ని పురస్కరించుకొని నేడే జూలియానా రాణిని కలుసుకొనగోరినాను. నా కోరికను ముందుగానే ఆమెకు తెలిపినాను. ఆమె ఇందుకు సమ్మతించడం నాకు అత్యధికసంతోషం కలిగించింది."

నెదర్లెండ్స్ నడిగడ్డపై తొలిసారిగా భారత జాతీయ పతాకం ఎగురవేయబడింది.

ఇండియా రాయబార కార్యాలయంపై ఎగుర వేయబడడమేగాక, డచ్‌రాణి ప్రాసాదానికి డాక్టర్ మెహతా వెళ్ళినపుడు మధ్యన హ్యాంపు వాడు భారత జాతీయగీతాన్ని వాయించారు.

ఇండొనీసియా స్వతంత్ర దినోత్సవం

పండిట్ నెహ్రూ సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 17—

ఇండొనేసియా స్వతంత్ర దినోత్సవం సందర్భంలో ఇండొనేసియా అధ్యక్షుడు డాక్టర్ సోకర్నోకు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ క్రింది అభినందన సందేశం పంపించారు.

"ఇండొనేసియా స్వాతంత్ర్య ప్రకటన వార్షికోత్సవం సందర్భంలో మీకు, మీ ప్రజలకు ఇండియా తరఫున శుభాకాంక్షలు అందజేస్తున్నాను. వెయ్యిసంవత్సరాలకు పూర్వం మన రెండుదేశాలమధ్యగల సన్నిహిత సంబంధాలు ఈ మధ్య తిరిగి నెలకొనడం ముదావహం."

"మీ నాయకత్వాన ఇండొనేసియా ప్రజలు సంపూర్ణ స్వాతంత్ర్యం వైపు పురోగమించడం మా కెంతో సంతోషదాయకంగా వున్నది. మీరు త్వరలో మీ లక్ష్యాన్ని సాధించగలరని ప్రపంచంలోని స్వతంత్రదేశాలలో ఇండొనేసియాకు సముచితస్థానం లభించగలదని నేను విశ్వసిస్తున్నాను. భవిష్యత్తులో కూడా లోగడవలెనే మన రెండు దేశాలు సన్నిహిత సంబంధాలు కలిగి ఒకటిగా వ్యవహరించగలవని నా విశ్వాసం."

పండిట్ నెహ్రూకు డాక్టర్ సోకర్నో ఆహ్వానం

డాక్టర్ సోకర్నో పండిట్ నెహ్రూకు క్రింది సమాధానం పంపారు.

"మీ శుభాకాంక్షలకు కృతజ్ఞుడను. గడచిన నాలుగు సంవత్సరాలలో మేము ఎన్నో దుఃఖాలకు, దౌర్జన్యాలకు గురిఅయ్యాము. స్వాతంత్ర్యం కోసం ఎందరో యువకులు ప్రాణాలను బలి యిచ్చారు. ఇన్నిబాధలు, కష్టాలు సంభవించినా, 38 కోట్లమంది భారతప్రజలు మాకు అండగా వున్నారనేభావం మాకు ధైర్యాన్ని విశ్వాసాన్ని సమకూర్చింది.

"మీ ఏకోదార ద్వీపానికి, సముద్రాదీవిలోని ఆచ్‌జే రేవుకుమధ్య సముద్రం నూరుమైళ్ళ దూరంమాత్రం వుంది. మన రెండుదేశాలమధ్య ప్రాచీనకాలంనుంచి గల దృఢ సంబంధాలను మైత్రిని విచ్ఛిన్నంచేయగల శక్తి మరేదీలేదు. శతాబ్దాల తరబడి మన పూర్వులు మహోన్నతమైన నాగరికత కలిగి ప్రపంచంలో ఆధ్యాత్మిక మంచి వర్ధిల్లుచు వర్ధంతం నుము సందేశాన్ని వ్యాపింపచేశారు. ఇండొనేసియా స్వతంత్ర రక్షణ

ఇండియాకు మార్షల్ స్టాలిన్ శుభకాంక్షలు: స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో

అన్య దేశ పాలకులవద్దనుంచి కూడా శుభ సందేశాలు

న్యూఢిల్లీ ఆగస్టు 16—

ఇండియా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జనరలిజ్మో స్టాలిన్ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు క్రింది సందేశం పంపించారు:

"భారతజాతి పర్వదినం సందర్భంగా నాశుభాకాంక్షలను స్వీకరించవలసిందని కోరుతున్నాను. భారత ప్రజల క్షేమాన్ని ఆశిస్తున్నాను."

ప్రధాని పండిట్ నెహ్రూకు ఇంకా క్రింద పేర్కొనబడిన ప్రముఖులనుంచి సందేశాలు వచ్చాయి.

న్యూఢిల్లీలోని నార్వేజియన్ మంత్రినుండి:

"ఇండియా తన పౌరులకోన్ని నార్వే కోరుతున్నదని మా ప్రభుత్వం తరఫున తెల్పుతున్నాను.

"స్వతంత్ర భారతదేశం ఇంతస్వల్ప కాలంలో సాధించిన మహత్కార్యాలను నార్వే ప్రభుత్వం, ప్రజలు ఎంతో మెచ్చుకుంటున్నారు ఇండియా, నార్వేల మధ్యగల మైత్రీపూర్వక సంబంధబాంధవ్యాలను దృఢతరం చెయ్యడం మా ప్రభుత్వ వాంఛ."

ఇజ్రాయల్ విదేశాంగమంత్రి మోషె షెర్టోక్ నుండి:

"మానవ స్వాతంత్ర్య రక్షణ, ఆసియా ప్రజల విముక్తి జరగగల దనడానికి భారత స్వాతంత్ర్య దినోత్సవం నిదర్శనంకలిగించగలదు, ఈ ఉత్సవం సందర్భంగా ఇజ్రాయల్ ప్రభుత్వ శుభాభినందనలను పంపుతున్నాను.

"భారత స్వాతంత్ర్య సాధనకై జరిగిన సమరంలో మీరు వహించిన పాత్రకు నా జోహార్లు ఆసియా రాజ్యాలలో తన సముచిత స్థానాన్ని వహించ గోరుతున్న ఇజ్రాయల్ ప్రభుత్వం దాని ప్రాచీన జన్మభూమిలో స్థాపించబడ్డది. గనుక, భారతప్రజలకు ఇజ్రాయల్‌ప్రజల శుభాకాంక్షలను పంపడానికి ఎంతయో సంతసిస్తున్నాను."

లంక ప్రధాన మంత్రినుండి:

"ఇండియా ప్రజలకు, ప్రభుత్వానికి లంక శుభాభివందనాలను పంపడానికి మిక్కిలి సంతోషపడుతున్నాను. దానిలో మీకు శుభం కలుగుగాక."

థాయిలెండ్ విదేశాంగ మంత్రినుండి:

"ఇండియాప్రజలకు, ప్రభుత్వానికి మా హృదయపూర్వకమైన అభినందనాలు. మన ఉభయదేశాల మైత్రి మరింత బలపడగలదని ఆశిస్తున్నాను."

ప్రెసిడెంట్ ట్రూమన్ సందేశం

వాషింగ్టన్, ఆగస్టు 15—

భారత స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా ప్రెసిడెంట్ ట్రూమన్ ఇండియా గవర్నర్ జనరల్‌కు సి. రాజగోపాలాచారిగారికి ఒక అభినందన సందేశం ప్రంపించారు.

"మీకు, మీ ప్రజలకు, నాతరఫున, అమెరికా ప్రజలతరఫున ఈ శుభసమయంలో మా అభినందనాలను తెలియపరుస్తున్నాను." అని ప్రెసిడెంట్ ట్రూమన్ తన సందేశంలో తెలియపరిచారు.

ఈ సందర్భంలో కొరియా అధ్యక్షునకు, పాకిస్థాన్ గవర్నర్ జనరల్‌కు కూడా ఆయన ఇట్టి అభినందనసందేశాలను పంపించారు.

బర్మా ప్రధాని సందేశం

రంగూన్, ఆగస్టు 15—

బర్మాప్రధాని థాకిన్‌నూ, భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో రంగూన్ రేడియోలో ప్రసంగిస్తూ ప్రతిభావంతుడైన పండిట్ నెహ్రూ నాయకత్వంక్రింద ఇండియా ఎలాంటి క్లిష్ట సమస్యలనైనా పరిష్కరించుకోగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు,

బర్మాలో శాంతిభద్రతలను నెలకొల్పడానికి ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమంతో మనస్ఫూర్తిగా సహకరించవలసిందని బర్మాలో భారతీయులందరికి ప్రధాని థాకిన్‌నూ విజ్ఞప్తిచేశారు.

డాక్టర్ సోకర్నో సందేశం

బటేవియా, ఆగస్టు 14—

"అనాదినుంచీ మనం స్నేహితులం. మన దేశాల స్వాతంత్ర్య పోరాటాలలో సహచరులము. అలాగే ఇకనుంచీ శాంతికాలంలో కూడా అప్తమిత్రులవలె వుంటూ, ఆసియాలోను, సకల ప్రపంచంలోను శాంతిస్థాపనకు కృషి చేద్దాం." అంటూ, ఇండొనేసియా అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో భారత స్వాతంత్ర్య దినోత్సవ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో ఒక సందేశాన్ని పంపించారు.

శ్రీ రాజగోపాలాచారిగారికి పంపిన సందేశంలో డాక్టర్ సోకర్నో ఇలా అన్నారు: "ఇండియా స్వాతంత్ర్య పోరాటము, ఇండొనేసియా స్వాతంత్ర్య పోరాటమని కూడ మేము విశ్వసించాము.

"ఆసియా స్వాతంత్ర్యంకోసం జరుగుతున్న ఈ మహోద్యమవాహినికి ఈ ప్రపంచంలో ఎవ్వరు ఎదురొడ్డి నిలువగలరు? బర్మా, ఇండియా, ఇతర ఆసియాదేశాలు సత్వరమే తమ స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నవి.

"ఆసియా విముక్తికోసం జరుగుతున్న ఈ పోరాట ఫలితంగానే యావత్తు ఇండొనేసియా త్వరలోనే విముక్తం కాగలదని, అచిరకాలంలోనే ఆసియా దేశాల మహాసభను మీరు సమావేశ పరచడం మన ప్రాచీన సాహచర్యానికి అనుగుణంగానే వున్నది.

"ఇండియా దాని అభివృద్ధిని కోరుతూ మా శుభాకాంక్షలను, హృదయ పూర్వకము, స్నేహ ప్రేరితము అయిన మా అభినందనాలను ఇండియా ప్రజలకు, ప్రభుత్వానికి అందజేస్తుంటి. మిమ్ములను మా ప్రజలు నాయకులతో సమానంగా ప్రేమిస్తున్నారు. స్వాతంత్ర్యంకోసం మహోన్నతమైన కృషి చేస్తున్న మీ సంకల్పము త్వరలో లభించగలదని, స్నేహపూరితమైన మీ ప్రజలు అనువిరగలదని మా ప్రజలు ఎంతో ఆశిస్తున్నారు. ఆసియా క్షేమమే మన ఉభయుల లక్ష్యం. ఆసియా అంతరిస్తే ఇండియాని, ఇండొనేసియా సి మనగలవా? జైహింద్, మెర్డెకా."

రోనే ప్రపంచ రాజ్యాలలో ఇండొనేసియాకు అర్హస్థానం లభించగలదని విశ్వసిస్తున్నాము."

రాజాజీ జవాబు

డాక్టర్ సోకర్నో సందేశానికి ఇండియా గవర్నర్ జనరల్ రాజాజీ క్రింది జవాబు పంపించారు.

"భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో మీరు పంపించిన సందేశానికి ధన్యవాదాలు, అందువల్ల మన ఉభయ ప్రజలను సన్నిహితంగా వుంచే స్నేహ బంధనలు మరింత దృఢతరమైనవి. సమమైన అనుభూతుల ఫలితంగాక సహజమైన సానుభూతితో మేము ఇండొనేసియా స్వాతంత్ర్య పోరాటాన్ని జాగ్రత్తగా గమనించాము. గాంధీజీ అనుపమనాయకత్వాన మేము అనుసరించిన పథం మిమ్ములను ఉత్తేజపరచిందని విని మేము ఎంతో గర్వించాము. ప్రకృతంలో ఇండొనేసియా, హాలెండ్ నాయకుల మధ్య జరుగగల రాయబారాలు సఫలం కావాలని, ఇండొనేసియా త్వరలోనే ప్రపంచ రాజ్యాలలో తన అర్హస్థానాన్ని ఆక్రమించ గలదని ఆశిస్తున్నాము"

మాల్కం మాక్డొనాల్డ్ అభినందనలు

సంగపూర్, ఆగస్టు 15—

భారత స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో ఇండియా ప్రతినిధి మిస్టర్ జె. ఎ. థీవీ చేసిన విందులో ఆగ్నేయ ఆసియా బ్రిటిష్ కమిషనర్ మిస్టర్ మాల్కం మాక్డొనాల్ ప్రసంగిస్తూ గత సంవత్సరం ఇండియా సాధించిన మన విజయాలవల్ల ప్రపంచంలో ఇండియా ప్రతిష్ఠ ద్విగుణీకృతమైందని అన్నారు.

సింగపూర్ గవర్నర్ సర్ ఫ్రాంక్‌గిమ్‌సన్ ఈ సందర్భంలో ఇండియా ప్రతినిధికి ఒక అభినందన సందేశం పంపించారు.

మలయాలో ఆస్ట్రేలియా కమీషనర్ మిస్టర్ క్లాన్ మెసి ఒక సభలో ప్రసంగిస్తూ భారతీయ నాయకుల ప్రతిభా విశేషాల సుగ్గడించి, వారికి జోహార్లు అర్పించారు

ఇటలీ జోహర్లు

మధ్య, దూరప్రాచ్య వ్యవహారాల ఇటాలియన్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు ప్రొఫెసర్ గిస్సీటుసి ఆగస్టు 15 వ తేదీరాత్రి రోమ్ రేడియోలో ప్రసంగిస్తూ స్వతంత్ర భారతావనికి జోహారులర్పించారు.

ఇండియా స్వాతంత్ర్యం పొందడం అత్యంత ప్రధానమైన విషయమని వివరిస్తూ, ప్రొఫెసర్ గిస్సీ ఇలా అన్నారు:—

"ఇంతవరకు పాశ్చాత్యులు తర్కాతను మాపొందిస్తున్నది. కాని, తరగని శక్తిసంపదలు, లోకోత్తరమైన విజ్ఞానం, త్యాగశీలతలకు పేరెన్నికగన్న ఇండియా ఇక ప్రపంచ చరిత్రకు ప్రధాన కేంద్రం కాగలదు.

"ప్రాచ్య, పాశ్చాత్యఖండాలు ఇకోరిక సామరస్యంతో, సాన్నిహిత్యంతోకలసి మెలసి వ్యవహరించడమే అంతర్జాతీయ జీవనం సౌఖ్యవంతం కాదోదు. మానవశ్రేయస్సు దృష్ట్యా, మానవజాతి సౌఖ్యం దృష్ట్యా ఈ సహకారం అత్యవసరం.

"దినదిన ప్రవర్ధమాన మౌతున్న ఇండియాను ఇటలీలోని ప్రతిఒక్కరు ఎంతగానో హర్షిస్తున్నారని ఇండియాలోని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. కనుకనే ఇండియా స్వాతంత్ర్య వార్షికోత్సవంలో దానితోపాటు మేముకూడా ఉత్సాహంతో పాల్గొని, ఆనందిస్తున్నాము."

ఇండియాలోని విదేశరాయబారుల అభినందనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

ఇండియాలో చైనా రాయబారి డాక్టర్ లో, ఎస్. లో, మరి పన్నెండు మంది విదేశీయ రాయబారులు నేటి ఉదయం ఇండియా గవర్నర్ జనరల్‌ను సందర్శించి తమ అభినందనాలను తెలియపరచారు. ఈ అభినందనాలకు జవాబు ఇస్తూ శ్రీ రాజగోపాలాచారిగారు ఇలా ప్రసంగించారు:

"భారత స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో మా ఉత్సాహంలో ప్రపంచ రాజ్యాల తరఫున మీరుకూడా భాగస్వాములైనందుకు మీకు సంతోషంగావున్నది. ఇందుకు మా కృతజ్ఞత.

"ఈ సందర్భంలో మా ప్రజల, మా ప్రభుత్వం కృతజ్ఞతను ప్రపంచ దేశాలవారందరికి మీరు తెలియచేయండి. సుస్థిర ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమేనని ఇండియా మనసారా విశ్వసిస్తున్నది. ఇందుకోసమే మనందరంకలిసి కృషి చెయాలని వాంఛిస్తున్నది."

గవర్నర్ జనరల్ జవాబును తన సహచరులకు అందజేయగలనని డాక్టర్ లో జవాబు ఇచ్చారు.

డాక్టర్ మెహతా

హేగ్, ఆగస్టు 15—

హాలెండులో ఇండియా రాయబారి డాక్టర్ మెహతా, ఆగ్నేయ ఆసియా ప్రజలకోసం ఇక్కడ ప్రారంభించబడిన రేడియోలో తొలి ప్రసంగిస్తూ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంలో ఆయన భారత స్వాతంత్ర్య గాధనంతటి సింహావలోకనం చేశారు.

ఈ ప్రసంగంలో త్వరలో ఇండొనేసియా, హాలెండు ప్రతినిధులమధ్య జరుగనున్న సంభాషణలు జయప్రదం కావాలని ఇండియా ఆశిస్తున్నదని ఆయన వివరించారు.

యు. ఏ. లో కాశ్మీరం స్థానం ఏలిక వచ్చేవు సుదింవ ఠిలిగో సేవ్యాణశో ఎమూగోచరలు జరిపి ఉవిభాగంలాలు ఎంగోకా బాడికి బదిగ సవ్వారు.

హైదరాబాద్‌లో కమ్యూనిస్టు ప్రమాదం: చాలవరకు తగ్గిపోయిందని మిలిటరీ గవర్నర్ వివరణ

(మన విలేకరి) హైదరాబాద్, ఆగస్టు 18—

హైదరాబాదు సంస్థానంలోని నల్లగొండ, వరంగల్ జిల్లాలలో కమ్యూనిస్టు బెడద చాలావరకు అంతరించినట్టేనని నేడు "షామంజిల్"లో జరిగిన పత్రికా విలేకరుల సభలో మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధరి ప్రకటించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ముఖ్యంగా నల్లగొండ జిల్లాలో పరిస్థితులు చాలాభాగం చక్కబడినాయి. లోగడవలె ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకులు కాకుండా కమ్యూనిస్టు ప్రమాదాన్ని నివారించడానికి ప్రభుత్వంతో పూర్తిగా సహకరిస్తున్నారు. వరంగల్ జిల్లాలో కూడా పరిస్థితులు చక్కబడుతున్నాయి. కాని అది అడవులతో నిండిన పెద్దజిల్లా అవడంచేత కమ్యూనిస్టులు దాగివుండటానికి ఎక్కువ అవకాశాలు వున్నాయి. వర్షాలవల్ల కమ్యూనిస్టు వ్యతిరేక చర్యలు తాత్కాలికంగా నిలిచిపోవచ్చునని లోగడ భావించాము. కాని ఎట్టి అంతరాయం లేకుండా ఈ చర్యలు సాగిపోతున్నాయి.

"ఇండియా కమ్యూనిస్టుపార్టీ హైదరాబాదు కమ్యూనిస్టులను పార్టీనుంచి తొలగిస్తున్నది. ఆ విధంగా తొలగించబడినవారిలో మఖ్దూమ్ మొహియుద్దీన్ కూడా వున్నట్లు తెలుస్తున్నది.

"కమ్యూనిస్టులను రజాకారులు కూడా బలపరుస్తున్నారనేది నిజంకాదు. హైదరాబాదువంటి విశాలమైన ఇతర భూభాగంలో మామూలుగా జరిగే నేరాలు ఎన్ని వుంటాయో ఇక్కడకూడా అన్నే వుంటాయి. అయితే, ప్రతి నేరము కమ్యూనిస్టులకే ఆపాదించబడటంతో ఇక్కడ చిక్కువస్తున్నది. ఈమధ్య పోలీసులకు, కమ్యూనిస్టులకు మధ్య పెద్ద పోరాటం ఏమీ జరగనేలేదు. ఈ సందర్భంలో కొందరు రాజకీయ నాయకులు చేసిన ప్రకటనలు అతిశయోక్తులు మాత్రమే. వాటికి ఆధారం ఎంతమాత్రం లేదు."

నిజాం లెక్కల పరిశీలనకు జహీర్ అహ్మద్ తోడ్పాటు

లోగడ లండన్‌లోని హైదరాబాదు ఏజెంటు జనరల్ కార్యాలయంలో పనిచేసిన మిస్టర్ జహీర్ అహ్మద్ లండన్‌లోగల హైదరాబాదు భవనం లెక్కల పరిశీలనకు ఇండియా హైకమీషనర్ శ్రీ కృష్ణమీనన్‌కు తోడ్పడగలరని తెలియజేశారని, సెప్టెంబరు మధ్యలో ఆయన లండన్‌కు ప్రయాణం కాగలరని మేజర్ జనరల్ చౌధరి వివరించారు.

శ్యామసుందర్ దరఖాస్తు

మిత్రరాజ్యసమితి పారిస్ సమావేశంలో హైదరాబాదు తరఫున వాదించడానికి వెళ్ళదలచిన నిజాంప్రతినిధులలో ఒకరైన శ్రీ శ్యామ్‌సుందర్ ప్రస్తుతం లండనులో ఉన్నారిస్తూ పని చేస్తున్నారని, హైదరాబాదుకు తిరిగిరావడానికి అనుమతికోరుతూ ఆయన దరఖాస్తుచేశారని, ప్రభుత్వం ఈ విషయమై దర్యాప్తుచేస్తున్నదని జనరల్ చౌధరి పేర్కొన్నారు.

లాయక్ అలీ మంత్రివర్గం

లాయక్ అలీ మంత్రివర్గ సభ్యులపై గల ఆరోపణల దర్యాప్తు ఇంకా జరుగుతున్నదని, మాజీ జనమంత్రి శ్రీ వి. యస్. వెంకట్రావుపై రెండు నెలలక్రింద విచారణ జరగగలదని ఆయన వివరించారు,

పోలీస్, సైనికశాఖలలో ముస్లింలు కానివారిని చేర్చుకునే కార్యక్రమం జయప్రదంగా జరుగుతున్నదని, ఇప్పటికి సైన్యంలో 700 మంది ముస్లింలు కానివారు చేర్చుకోబడిరని ఆయన చెప్పారు.

సంస్థానంలో మత విద్వేషాలు లేవని, ఈద్ నాడు కాని, స్వాతంత్ర్య దినోత్సవంనాడు కాని అల్లరులు ఏమీ జరగకపోవడం ఇందుకు నిదర్శనమని అన్నారు.

ఈమధ్య ఇత్తెహాద్ డిటెన్యూలను గురించి కొందరు ముస్లింనాయకులు చేసిన ప్రకటనను గురించి ప్రస్తావించగా వగ సాధించే వుద్దేశం తమ కెంతమాత్రంలేదని, వారి కేసుల విచారణలో నిర్లక్ష్యంతో పనిలేదని తోస్తే, వారు వదిలివేయబడగలరని సమాధానం యిచ్చారు. నిర్బంధుల అస్తులకు సంబంధించిన ఆర్డినెన్సు సంస్థానంలో త్వరలోనే అమలుపరచబడ గలదని విదితం చేశారు.

మిస్టర్ షోయబుల్లాఖాన్ కుటుంబానికి సహాయం

రజాకార్లచే హత్యచేయబడిన "ఇమ్‌రోజ్" పత్రికా సంపాదకుడు మిస్టర్ షోయబుల్లాఖాన్ కృషిని కొనసాగించేందుకు ప్రభుత్వం ఆ పత్రికకు కొంతసొమ్ము అప్పుగా ఇచ్చినదని, ఆయన భార్య, బిడ్డలకు, దానపూరిదికి ఈ అప్పుపత్రగిన సహాయం లభించగలదని ఆయన పేర్కొన్నారు.

ఆసుపత్రుల సంస్థాపన

1,000 మంచాలతో ఒక పెద్ద ఆసుపత్రిని సంస్థానంలో నెలకొల్పడానికి నిశ్చయించామని, జిల్లాలలో కూడా ప్రజారామాన్యంకోసం 30 ఆసుపత్రులు అదనంగా నెలకొల్పబడగలవని వెల్లడించారు.

ఈ విలేకరుల సభలో సంస్థాన పౌరసంబంధాధికారి శ్రీ డి. యస్. బాళే కూడా పాల్గొన్నారు.

హైదరాబాద్ కార్మిక సమస్యల సంఘం

జిల్లాలలో పర్యటన ప్రారంభం

హైదరాబాద్ ఆగస్టు 18—

హైదరాబాదు ప్రభుత్వం నియమించిన కార్మిక సమస్యల సంఘంవారు హైదరాబాదు సికింద్రాబాదు నగరాలలోని ఫ్యాక్టరీలు పరిశీలించడం 1949 జూలై 25 వ తేదీన ప్రారంభించి, 1949 ఆగస్టు 11 వ తేదీన ముగించిన జల్లెపల్లీలోని బాక్‌బాండ్ అండ్ కంపెనీనికూడా పరిశీలించారు.

ఈసంఘంవారు ఇక ఒక నెలరోజులు గుల్బర్గా, వరంగల్, ఔరంగాబాద్ జిల్లాలలో 17 వ తేదీ నుంచి పర్యటన ప్రారంభించగలరు.

గుల్బర్గాలోని ఎం. ఎస్. కే. మిల్లులు, షాహాబాద్‌లోని సిమెంటు ఫ్యాక్టరీని, సిర్పూర్ పేపర్ మిల్లులను మున్నగువాటిని ఈ పర్యటనలో పరిశీలించగలరు.

రాష్ట్రపతి పట్టాభి సందేశం

సికింద్రాబాదు, ఆగస్టు 16—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థకు క్రింది సందేశం పంపించారు:

"హైదరాబాద్ చరిత్రలో స్వాతంత్ర్య దినోత్సవం జరపడానికి ఇదే ప్రథమ పర్యాయం, సంస్థాన ప్రజల స్వాతంత్ర్య సాధనకై కృషిచేసి, త్యాగం చూపిన వారందరికి ఈ ఉత్సవం సందర్భంలో నా అభినందనలు తెలుపుతున్నాను.

"అయితే, హైదరాబాద్ సంస్థానం ప్రజలకు ఇంకా సంపూర్ణ స్వాతంత్ర్యం లభించలేదు. రోజు రోజుకు, వారం వారానికి, ప్రజలమధ్య సుహృద్భావాన్ని నెలకొల్పేటందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా సంస్థానం సంపూర్ణ స్వాతంత్ర్యం పొందే శుభ సమయం ఆంతకంతకు త్వరితగతిని దగ్గరపడుతూ వుండగలదు.

"గత సెప్టెంబరు 17 వ తేదీ సాయంత్రం హైదరాబాదు ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి శరణాగతి కావడంతో, ఇండియా సర్వస్వాతంత్ర్యాన్ని పొందినదని, ఈప్రాచీన ఖండంలో బానిసప్రాంతంగా నామమాత్రంగానైనా లేకుండా పోయిందని సంతోషపడ్డాను.

"హైదరాబాద్ అభివృద్ధికి స్టేట్ కాంగ్రెస్ ప్రచారకులు, ప్రజలు పాటుపడగలరని ఆశిస్తున్నాను."

మేజర్ జనరల్ ఎడ్రూస్

సికింద్రాబాద్, ఆగస్టు 18—

నిజాం సర్వ సైన్యాధిపతి మేజర్ జనరల్ ఎడ్రూస్ ఈ నెలాఖరుకు పదవినుండి విరమించగలదని నేడిక్కడ షామంజిల్‌లో జరిగినపత్రికా విలేకరుల సభలో మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి వెల్లడించారు. ఆయన విరమించగానే హైదరాబాదులో సర్వ సైన్యాధ్యక్షపదవి రద్దు కాగలదని ఆయన పేర్కొన్నారు.

పంజగూడు పంచహార

1 0 1 4 1 ఔషధయుక్తమైనది దినసరి వాడుటకు ఉత్తమమైనది పండ్లనొప్పి, నెత్తురుకారుట, ఇంకను ఇతర పండ్ల వ్యాధులను పోగొట్టి, రాకుండ చేయును

కస్తూరి మాత్రలు.

గోరోజన మాత్రలు

విరేచన మాత్రలు.

బ్రాంచి: సత్యనారాయణపురం, బెజవాడ

దీ ఇండియన్ బ్యాంకి లిమిటెడ్.,

★

హెడ్ ఆఫీసు, మద్రాసు.

మదరాసు రాజధానిలోను, బొంబాయిలోని అన్ని ప్రధాన కేంద్రాలలోను బ్రాంచీలు, సబ్ ఆఫీసులు కలవు

జారీచేసి, చందావేయబడిన

మూలధనం	రు. 72,00,000
అడిగిన మూలధనం	రు. 63,00,000
రిజర్వు ఫండ్	రు. 62,00,000

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారములు చేయబడును.

ఎన్. గోపాల అయ్యర్, సెక్రటరీ.



ఈ పేర్గల ప్రకంప వ్యాధి గాంచికరు. సర్వోతమ్మై ఔషధ జనము. అసలు తత్వము చూచి కొనవలెను

సపత్ అండ్ కో

DEPT. MSMS—3. బొంబాయి - 2.

కామన్ వెల్తు

అష్యూరెన్సు కంపెని లిమిటెడ్ - పూనా సిటీ

జీవము, అగ్నిప్రమాద, కార్మికరంగం సంబంధములపై

కృష్ణా - కర్నూలు

జిల్లాలలో పనిచేయుటకు సమర్థులగు అర్హతగల ఏజంట్లు

కావలెను

మారీసుపేట, తెనాలి. బ్రాంచి మేనేజరు, ఆంధ్ర బ్రాంచి.

★ పజిల్ గెల్చుట సులభము ★

12,000 6,000 రు. 25,000 4,000 3,000

1	16	3	14
12	7	10	5
13	2	15	4
8	9	6	11

కాంపిటీషన్ A: రెండు మొదలు 17 వరకుగల నెంబర్లు యీ బాక్సులో రెండవపర్యాయము వాడకుండా, నిలువుగా, అడ్డంగా, వరుసగా మొత్తం కూడితే 38 వచ్చునట్లు చేయవలెను. ఒక సొల్యూషన్‌కు ఫీజు 1-0-0. ప్రతి 7 సొల్యూషన్లకు రు. 5/- మనియార్డరుద్వారా పంపవలెను. మా "A" సొల్యూషన్‌తో సరిపోవు ప్రతి సొల్యూషన్‌కు బహుమతి గలదు. కావున ఎన్ని సొల్యూషన్లైనా సాదా కాగితం మీద వ్రాసి, ప్రైజ్ లిస్టుకు మీ అడ్రసుగల ఒక కవరు పంపుతూ, సొల్యూషన్లు 28-8-49 తేదీలోపల చేరునట్లు పంపవలెను. A సొల్యూషన్ ప్రతి ఒక్కరికి 31-8-49 తేదీలోగాను, ప్రైజ్‌లిస్టు 2-9-49 తేదీలోగాను ప్రతి వివరములతో పంపబడును. మొదటి బహుమతి: మా ప్రతి నెంబరుతోను సరిపోవు సొల్యూషన్‌కు ఇవ్వబడును. A సొల్యూషన్ సీలువేసి, ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మద్రాసులో డిపాజిట్ చేయబడియున్నది. రెండవ బహుమానం మొదటి రెండు వరుసలు సరిపోయినచో. మూడవ బహుమానం: మొదటి వరుస సరిపోయినచో. నాల్గవ బహుమతి: మొదటి రెండు నెంబర్లు సరిపోయినచో. 15% మా ఎస్టాబ్లిష్‌మెంటు ఛార్జీలకు, ప్రకటన ఖర్చులకు పోను, మిగతా సొమ్ము 1, 2, 3, 4 బహుమతులమీద 12,000, 6,000 4,000, 3,000. కుల్లు 25,000 దామాషాగ పంచిపెట్టబడును. ఎనామతులుట్టి బహుమతుల మొత్తము హెచ్చు తక్కువలు ఆధారపడును. కాన, మీ స్నేహితులను కూడా ఈ కాంపిటీషన్‌లో చేర్పుమనండి.

ప్రతి విషయంలో మా తీర్మానం భాయం తప్పదత్తమైనది. ఇందుకు అంగీకరించే కాంపిటీషన్లో చేరవలెను

ఇంగ్లీషులో పంపిన ఉత్తరములకు వెంటనే జవాబు పంపబడును.

ప్రతి ఎంట్రీకు యీ కాంపిటీషన్లు జరుగును.

JAI & CO., Firm 1404 (Govt. Regd.)

157-9, Moore Street, MADRAS-1.

చెన్నరాష్ట్రం ఆస్థానకవులకు సత్కారం

రాజాజీహాలులో పదవీచిహ్నాల బహూకరణ

మద్రాసు, ఆగస్టు 16—
నిన్నసాయంకాలం రాజాజీహాల్లో (చెన్నపురి) ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన దర్బారులో చెన్నరాష్ట్రం తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ, సంస్కృత ఆస్థానకవులకు పదవీ చిహ్నాలు, గౌరవ వేతనాలు సమర్పించబడినవి.

పదవీ చిహ్నాలను మద్రాసు గవర్నరు శ్రీ కృష్ణకుమార్‌సింహ్‌జీ, గౌరవ వేతనం కింద వెయ్యేసి రూపాయల చెక్కులను ప్రధాని శ్రీ పి. యస్. కుమారస్వామిరాజా ఆస్థానకవులకు అందజేశారు.

తెలుగు ఆస్థాన కవీశ్వరులు కళాప్రపూర్ణ శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు అనారోగ్య కారణంగా సన్మానోత్సవానికి హాజరుకానందున వారి తరఫున పదవీచిహ్నాన్ని, చెక్కును మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు స్వీకరించారు. శ్రీ గోపాలరెడ్డిగారు శ్రీ వెంకటశాస్త్రిగారికి వీటిని విజయవాడలో ప్రత్యేకంగా బహూకరిస్తారు.

సభకు హాజరైన తమిళ ఆస్థానకవి శ్రీ నామక్కల్ రామలింగంపిళ్లె, సంస్కృత ఆస్థానకవి శ్రీ కె. ఎస్. కృష్ణమూర్తిశాస్త్రి, కన్నడ ఆస్థానకవి శ్రీ ఎమ్. గోవిందపాయ్, మలయాళ ఆస్థానకవి వల్లథోళ్ నారాయణమీనన్ బహూకరణలను సభలో స్వీకరించారు.

ఆస్థానకవి పదవీచిహ్నం రజితవర్ణకంగళ హారం, ఎర్రరంగు శాల్వదుశాలువ. రజితవర్ణకంపై మద్రాసు ప్రభుత్వచిహ్నం (గోపురం, జాతీయపతాక, సింహాలు) సువర్ణంలో చెక్కబడింది. దానిపై "ఆస్థానకవి" అనే అక్షరాలు ఆస్థానకవి ఏ భాషకు చెందితే ఆభాషలో చెక్కబడినవి. హారం రెండవవైపున ఇంగ్లీషులో ఆస్థానకవి నామధేయం విరచించబడింది.

ఈ ఆస్థానకవులు జన్మాంతంవరకు తమ పదవిలో వుంటారు. ఏడాదికి వెయ్యిరూపాయల కంటున వీరికి ప్రభుత్వం గౌరవవేతన మిస్తుంది.

మద్రాసు ప్రభుత్వం సమాచారశాఖ డైరెక్టర్ "మన ఆస్థానకవులు" అనే చిన్న పుస్తకాన్ని ఈ సందర్భంలో ప్రచురించారు.

"లోభి" నాటక ప్రదర్శనం

మద్రాసు, ఆగస్టు 15—
8 వ తేదీ సాయంకాలం, చెన్నపురి ఏ. పి. హాలులో, ఆంధ్రవిజ్ఞాన సమితివారు, సమితి పుస్తక భాండాగార సహాయార్థమై శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహరావుగారి "లోభి" సాంఘిక నాటకాన్ని ప్రదర్శించారు. శ్రీ ఓ. పుల్లారెడ్డి, ఐ. సి. యస్. గారు అధ్యక్షత వహించారు.

పాత్రధారులు అందరు పాత్రౌచిత్యాన్ని గ్రహించి చక్కగా నటించారు.

మద్రాసు రాష్ట్రంలో ఖైదీల శిక్షల తగ్గింపు

సుమారు వెయ్యిమంది విడుదల

మద్రాసు, ఆగస్టు 16—
స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో మద్రాసు రాష్ట్రంలోని ఖైదీలకు సంవత్సరం శిక్ష అనుభవించినవారికి 15 రోజులు, అంతకంటె తక్కువ అనుభవించినవారికి 7 రోజులు శిక్ష కాలంనుంచి తగ్గించాలని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు చేసిందని జైళ్ల శాఖామంత్రి శ్రీ కె. మాధవమీనన్ ప్రకటించారు.

ఈ ఉత్తరువు ఫలితంగా నిన్నటిరోజున వివిధ జైళ్లనుంచి చాలామంది ఖైదీలు విడుదలచేయబడినారు. వీరి సంఖ్య 700 నుంచి వెయ్యివరకు వుండగలదని భావించబడుచున్నది.

రాజకీయనేరాలలో శిక్షింపబడినవారికి, కమ్యూనిస్టులకు, జైళ్లనుంచి పారిపోయినవారికి, స్త్రీలను బలాత్కారించినవారికి ఈ తగ్గింపు వర్తించదు. ప్రస్తుతం మద్రాసురాష్ట్రంలో మొత్తం 20,208 మంది ఖైదీలు జైళ్లలో కలరని ప్రకటించబడినది.

పెరోల్‌పై కొందరు ఖైదీల విడుదల

మద్రాసు ప్రభుత్వం యోచన

మద్రాసు, ఆగస్టు 16—
కనీసం ఐదేళ్ళపాటు శిక్ష ననుభవించిన ఖైదీలను కొద్దిరోజులపాటు పెరోల్‌పై విడుదల చెయ్యడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఖైదీలు వివాహాది కార్యకలాపాలకు హాజరుకావడానికి వీలుగా ఈ చర్య తీసుకొనబడగలదట. జిల్లా మేజిస్ట్రేట్లు సిఫారసు చేసే పక్షంలోనే ఖైదీలకు ఈ సదుపాయం చూపబడగలదని తెలుస్తున్నది.

అన్ని తరగతుల ఖైదీలకు ఇట్టి సౌకర్యం కలుగజెయ్యడం అవసరమా, అనవసరమా అనే విషయాన్ని కూడా ప్రభుత్వం యిప్పుడు పరిశీలిస్తున్నదట.

గోవా కాంగ్రెస్ నాయకుని తంతి

బొంబాయి, ఆగస్టు 16—
బొంబాయిలోవున్న గోవా జాతీయ కాంగ్రెస్ నాయకుడు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు ఒక అభినందన తంతిని పంపిస్తూ "దాస్యంలోవున్న మేము స్వేచ్ఛను పొందిన మా సోదరులకు అభినందనను తెలియజేస్తున్నాం. మేముకూడా మీతోపాటు ఏనాడు స్వాతంత్ర్యోత్సవంలో పాల్గొనగలుగుతామో" అని అన్నాడు.

1950 సంవత్సరానికి నోబుల్ బహుమానాన్ని శ్రీ అరవిందయోగికి యివ్వాలనికోరుతూ స్వీడిష్ అకాడమీకి పంపబడుచున్న విజ్ఞాపనపై సి. పి. గవర్నర్ మంగళదాస్ పక్వాసా సంతకం పెట్టినట్టు నాగపూర్ వార్త.

కమ్యూనిస్టుపార్టీ విధ్వంసక కార్యక్రమం — సర్క్యులర్ ప్రతి జప్తు

తెలుగునాట పెక్కుచోట్ల కమ్యూనిస్టుల అరస్టులు

(మన విలేకరి)

విజయవాడ, ఆగస్టు 15—
"మీమీ రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలను అపఖ్యాతి పాలుచేసే కార్మికులలో అసంతృప్తిని రేకెత్తించి ప్రభుత్వయంత్రాన్ని కూల్‌ద్రోయడానికి ఉపయోగపడగల ఆర్థిక సమస్యలనుగురించి తగు సమాచారాన్ని సేకరించి పంపవలసింది" అని కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం రాష్ట్రసంఘాలకు పంపిన సర్క్యులర్ ప్రతులను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. ఎఫ్. రామారావుగారు ఇటీవల కొన్ని గ్రామాలపై జరిపిన దాడులలో స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తున్నది.

ఈ సర్క్యులర్ తెలుగు అనువాదాన్ని తన వద్ద వుంచుకున్నందుకు కొల్లూరు కమ్యూనిస్టు పెండ్యాల కుమారస్వామిని పోలీసులు అరెస్టు చేశారు.

నెహ్రూప్రభుత్వం కేపిటలిస్టు ప్రభుత్వమనీ, స్వాతంత్ర్యదినోత్సవంలో పాల్గొనవద్దని ప్రజలను ప్రేరేపిస్తూ ఉన్న పెద్ద కరపత్రాలనుకూడా పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

14 వ తేదీ రాత్రి ఈ కరపత్రాలను చేరవేస్తుండగా పోలీసులు ఏడుగురు విద్యార్థులను అరెస్టుచేశారు.

ఇటీవల నగరిలో ఉన్న కమ్యూనిస్టు నాయకుడు బెల్లపు గోవర్ధనాద్రి మరొక మహిళతో సహితంగా ముగ్గురు కమ్యూనిస్టులను అరెస్టుచేసినట్టు తెలుస్తూవుంది.

కమ్యూనిస్టుల అరెస్టులు

గాజులపాలెంలో

పొన్నూరు, ఆగస్టు 15—
స్వాతంత్ర్య దినవార్షికోత్సవ సందర్భంలో ఈ ఫిర్కాలో 144 వ సెక్షన్ అమలు జరపబడింది. ప్రత్యేక రిజర్వుదళాల బందోబస్తు ఏర్పాటు చెయ్యబడింది.

నిన్న వుదయం గాజులపాలెంలో కొందరు కమ్యూనిస్టులు నినాదాలు చేశారనీ వారు జమపతాకను ప్రతిష్ఠించయత్నించారనీ తెలిసి సాయుధ రిజర్వు పోలీసులు అక్కడికి వెళ్ళి జంగం కోటయ్య గుమ్మడి లక్ష్మయ్య అనే యిద్దరిని అరెస్టు చేశారు.

ఉప్పల రత్తయ్య అనే గోళ్ళ మూడిపాడు కమ్యూనిస్టు కమ్యూనిస్టులకు ఆశ్రయమిచ్చాడనే నేరంమీద అరెస్టు చేశారు.

వీరందరూ పొన్నూరు సబ్‌జైలులో వుంచబడినారు.

మాచవరంలో

వినుకొండ, ఆగస్టు 14—
బండికోటయ్య పురఫ్ కమ్యూర్, నక్కల, ప్రియానందం పురఫ్ బ్రహ్మయ్య అనే మాచవరం కాపురస్థులను — వారు కమ్యూనిస్టులనే ఆరోపణపై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వాళిరాజుతిరాజాముడు గారు ప్రజారక్షణచట్టం 7 వ సెక్షన్ (1) క్రింద అరెస్టు చేశారు. కమ్మనల్లి గాబ్రియేల్, వీరన్నపాటి ఆనందరావు, గుంటాజెట్టని చెన్ని అన్ యూవవరం వాస్తవ్యులను కమ్యూనిస్టులనే అనుమానంతో ఇన్‌స్పెక్టర్ రహూఫ్ షరీఫ్ అరెస్టు చేశారు. వీరందరూ సబ్‌జైలునందుంచబడినారు.

పచ్చలతాడిపర్రులో

కమ్యూనిస్టులని అనుమానింపబడిన పచ్చలతాడిపర్రు వాస్తవ్యులు మద్దినేని శివనాగలింగయ్య, యర్లపల్లి బొల్లయ్య, పచ్చరం దానియేలు, మేళం రత్తయ్య, గేరా వీరయ్య అనే అయిదుగురిని జూపూడి సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ మాణిక్యరావుగారు గతరాత్రి అరెస్టు చేశారు.

వీరు రిమాండు నందుంచబడినారు.

వేటపాలెంలో

నిన్న తెల్లవారుజామున 4 గంటలకు స్థానిక సబ్‌ఇన్స్‌పెక్టర్ శ్రీ ఆనందరావుగారు సిబ్బందితో 13 మంది కమ్యూనిస్టులను అరెస్టుచేసి చీరాలకు పంపించారు. వీరివద్ద నిషిద్ధ కరపత్రాలు పట్టుబడినట్లు రూఢిగా తెలుస్తున్నది.

గుంటూరులో

ఇండియా ప్రభుత్వాన్ని నిందిస్తూ వ్యంగ్య చిత్రాలు, పోస్టరు గోడలపై అంటిస్తున్న సందర్భంలో స్వాతంత్ర్య దినోత్సవంనాడు 13 మంది కమ్యూనిస్టులను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు.

రేపల్లెతాలూకాలో 144 వ సెక్షన్: 16 మంది అరెస్టు

రేపల్లెతాలూకాలోని గ్రామాలలో ఈ నెల 12 వ తేదీనుంచి 18 వ తేదీవరకు కమ్యూనిస్టులు పోస్టర్లు సభలు వూరేగింపులు జరపరాదని 144 సెక్షన్ కింద ఉత్తరువులు జారీచెయ్యబడినవి.

పిరాట్లంక, గంగడిపాలెం, వమిడిమర్రు గ్రామాలలో మొత్తం 16 మందిని 151 సెక్షన్ క్రింద అరెస్టు చెయ్యబడ్డారు వారిని స్థానిక సబ్‌జైలులో వుంచారు. ఇదివరకే కొంత రిజర్వు పోలీసుకూడా వచ్చివున్నది.

పొన్నూరు ఫిర్కాలో 144 వ సెక్షన్

కమ్యూనిస్టులు, కమ్యూనిస్టుపార్టీ అనుబంధ సంస్థలవారు పొన్నూరుఫిర్కాలో 12 వ తేదీ నుంచి 18 వ తేదీవరకు సభలు జరుపకూడదని సబ్‌మేజిస్ట్రేట్లు 144 వ సెక్షన్ క్రింద ఉత్తరువు...

ఏలూరులో

ఏలూరు, ఆగస్టు 14—
కృష్ణాజిల్లాలో ఒకరి హత్యకు సంబంధించిన కేసులలో అవసరమైన జిల్లేళ్ళమూడి వెంకయ్య, కె. సుబ్బారావు, జి. గోపాలరావు అనే కమ్యూనిస్టులను నేడు ఏలూరు పోలీసులు అరెస్టుచేశారు.

ఆంధ్రా మెడికల్‌కాలేజీ విద్యార్థి అరెస్టు

విశాఖపట్టణం, ఆగస్టు 15—
ఆంధ్రా మెడికల్ కాలేజీ విద్యార్థి రాధాకృష్ణమూర్తి అనే ఆతను కమ్యూనిస్టు నినాదాలుగల పోస్టర్లను గోడలపై అంటిస్తుండగా పోలీసు ఇన్‌స్పెక్టర్ మిస్టర్ షేక్‌మస్తాన్ అరెస్టు చేశారు.

బందరులో 144 వ సెక్షన్

బందరు, ఆగస్టు 14—
ఇండియన్ యూనియన్ పతాకానికి వందనం చెయ్యడం తప్ప స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో కమ్యూనిస్టులు ఉత్సవాలు, ఊరేగింపులు, సభలు, సమావేశాలు మున్నగు కార్యక్రమాలు జరపరాదని 144 వ సెక్షన్ కింద బందరు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు ఉత్తరువు జారీచేశారు.

ఉత్తరువులో క్రింది విధంగా వివరించబడింది:

"కృష్ణాజిల్లా కమ్యూనిస్టుపార్టీ బందరు, దివి తాలూకాలలోని గ్రామ కమ్యూనిస్టుపార్టీలకు ఆగస్టు 15 వ తేదీని నిర్బంధ వ్యతిరేక దినోత్సవం జరపవలసిందిగా ఉత్తరువులు జారీ చేశారు. విద్యార్థులచేత, కార్మికులచేత, వ్యవసాయ కూలీలచేత నిరశనవ్రతం ఏర్పాటు చేయించవలసిందిగాను, కాంగ్రెస్ ప్రభుత్వాలను అంతమొందించడానికి ప్రతిజ్ఞ తీసుకోవలసిందిగాను జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఉత్తరువులో వివరించబడింది."

144 వ సెక్షన్ నాలుగురోజులవరకు అమలులో ఉంటుంది.

మద్రాసుమంత్రి కారుపై నాటుటపాకాయ ప్రయోగం

కోయంబత్తూర్‌లో దుస్సంఘటన

కోయంబత్తూర్, ఆగస్టు 16—
నిన్నరాత్రి యిక్కడ మద్రాసు ఆహారశాఖ మంత్రి మిస్టర్ రోషవిక్రియా కారుపై నాటుటపాకాయ విసరివేయబడింది. ఆయన కార్పొరేషన్ పార్కులో ఒక బహిరంగసభలో ఉపన్యసించి కారులో తిరిగి వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. అయితే ఎవ్వరికీ ఎట్టి అపాయం కలుగలేదు. ఇంతవరకు ఎవ్వరూ అరెస్టు చెయ్యబడలేదుకూడా.

అంకాపసముద్రంలో బాంబు ప్రయోగాలు

అంకాపసముద్రం, ఆగస్టు 16—
గడచిన ఆదివారం రాత్రి అంకాపసముద్రంలో పెక్కు బాంబు ప్రయోగ సంఘటనలు జరిగినవి. ... కాంగ్రెస్ కార్యదర్శి, ... మేజిస్ట్రేటుల యిళ్లపై బాంబులు విసరివేయబడినవి. అయితే ... ప్రాణనష్టం సంభవించలేదు. ఆ దీర్ఘరాత్రి ... లో కూడా యిట్టి దుష్కృత్యాలు జరిగినవి.

కొందరు మద్రాసు మంత్రులపై ఆరోపణ

ఐదారు రోజులలో విచారణ సమాప్తి

మద్రాసు, ఆగస్టు 16—
కొందరు మద్రాసు మంత్రులపై చేసిన ఆరోపణలను గురించి తన సహకారంతో ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా ప్రారంభించిన విచారణ విస్తృతంగా జరిగి, ముందు అనుకున్నట్లు ఈ నెల 15 వ తేదీకి సమాప్తమై నివేదిక కూడా పంపించివుంటే బాగుండేదని జిల్లాలలో ఉన్నత వర్గాలవారు భావిస్తున్నారని శ్రీ టి. ప్రకాశంగారు నేడు 'సెంట్రల్ న్యూస్ ఆఫ్ ఇండియా' ప్రతినిధితో అన్నారు.

మద్రాసు ప్రధాని ఆగస్టు 18 వ తేదీవరకు ముందుగానే తన కార్యక్రమాన్ని నిర్ణయించుకొన్నందున విచారణలో ఆలస్యమని వార్తలని తాము ఉన్నతవర్గాలవారికి నచ్చజెప్పానని శ్రీ ప్రకాశంగారన్నారు.

రేపు విచారణ ప్రారంభం కాగలదని, నాలుగైదురోజులలో సమాప్తం కాగలదని ఆయన అన్నారు.

పాకిస్థాన్‌కు చేనేతవస్త్రాల ఎగుమతి

కలకత్తాలో సంభాషణలు

మద్రాసు, ఆగస్టు 16—
ఇండియానుంచి పాకిస్థాన్‌కు చేనేతవస్త్రాలను ఎగుమతిచెయ్యడం గురించి ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల ప్రతినిధులు ఆగస్టు 18 వ తేదీని కలకత్తాలో చర్చలు సాగించబోతున్నారు.

ఇండియా ప్రభుత్వ ప్రతినిధిగా మిస్టర్ ఎస్. ఎస్. అబ్దుల్ మజీద్ (ఎమ్. ఎల్. ఏ. చెన్నరాష్ట్ర చేనేత వస్త్ర వ్యాపారుల సంఘం అధ్యక్షుడు) ఈ చర్చలలో పాల్గొంటారు. ఆయన నిన్నరాత్రి కలకత్తాకు పయనమైవెళ్ళారు.

అధికాహారోత్పత్తి కృషి

జిల్లా సంఘాల నియామకానికి మద్రాస్ ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 16—
అధికాహారోత్పత్తి కృషిలో ప్రభుత్వానికి తగువిధంగా సహాయంచేసే నిమిత్తం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను కమిటీలను నియమించడానికి నేడు యిక్కడ సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

అధికాహారోత్పత్తికి కొత్త ప్రణాళికలను సూచించడం, లోగడ మంజూరైన ప్రణాళికల అమలును పరిశీలించడం, 1951 సంవత్సరానికి ఆహారం విషయంలో దేశం స్వయం సమృద్ధికావడానికై ప్రభుత్వం జరిపే కృషిలో తోడ్పడడం ఈ కమిటీలు నిర్వహించవలసిన విధులు. వీటికి జిల్లా కలెక్టర్లు అధికారరీత్యా అధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు, కొందరు అధికారులు, అనధికారులు సభ్యులు.

అధికాహారోత్పత్తి ఉద్యమం రెండేళ్లలో ముగించడానికై సిద్ధపరచబడిన ప్రణాళికలను మంత్రివర్గ ఉపసంఘం ఆమోదించింది. వీటిని అమలు పరచడానికి దాదాపు 20.21 కోట్ల రూపాయల వ్యయం కాగలదని అంచనా వెయ్యబడింది. అయితే ఈ వ్యయంలో కొంత రైతులు, మిగిలినది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చెరిసగం భరిస్తవి.

ఈ ప్రణాళికలు ఇండియా ప్రభుత్వం ఆమోదానికై పంపబడుతవి.

ఆనందాశ్రమానికి సహాయం

దాతలకు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 14—
నిర్మాణ కార్యక్రమ ప్రచారం నిమిత్తం కడప జిల్లా మైదుకూరు గ్రామంవద్ద 1942 వ సంవత్సరంలో స్థాపింపబడ్డ ఆనందాశ్రమానికి గత మే 7 వ తేదీని వచ్చిన తుపానువల్ల కలిగిన నష్టాన్ని గురించి శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"మే 7 వ తేదీని వీచిన పెనుగాలి వల్ల ఆశ్రమంలోని రేకు షెడ్డులు, పాకలు కూలిపోయినవి. ఇందువల్ల ఆశ్రమానికి విపరీతంగా నష్టం కలిగింది. ఆశ్రమం పరిపాలకుడు శ్రీ వీరబ్రహ్మంగారు కూలిపోయిన షెడ్డుల ఫోటోలు తీసి నాకు చూపారు. నాడు వీచిన గాలికి షెడ్డుల రేకులు బదుమైళ్ళ దూరం వరకు కొట్టుకు పోయినవట. షెడ్డులు కట్టించి, కన్నులు వేయించి ఆశ్రమాన్ని యథాస్థితికి తీసుకు రావడానికి కనీసం ఏడువేల రూపాయలు అవసరం.

"రాయలసీమలో ఆనందాశ్రమంవంటి సంస్థలు బహు తక్కువ. శ్రీ వీరబ్రహ్మంగారు మిత్రులతో విశేష వ్యయ ప్రయాసలకోర్చి ఆశ్రమ కార్యక్రమాన్ని ప్రశంసనీయంగా నిర్వహిస్తున్నారు.

"ఖద్దరు ఉత్పత్తి, సమీపగ్రామస్థులకు వైద్య సహాయం, విద్యావ్యాప్తి, గ్రంథాలయోద్యమ ప్రచారం, గ్రామోద్ధరణ కార్యక్రమం ఈ ఆశ్రమంలో జరుగుతున్న ముఖ్యమైనపనులు. ఇవిగాక యింకా అనేకపనులు నిర్వహించాలని ప్రధానకులు ఉత్సాహపడుతున్నారు. గ్రామాలలోని కర్మకారులను గూడా విద్యావంతులనుగా చెయ్యడానికి ప్రణాళికలు తయారుచేయ్యబడుతున్నవి.

'దేశ సౌభాగ్యంకోసం దాతలందరు శక్తివంచన లేకుండా ఆనందాశ్రమానికి సహాయంచెయ్యవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను. త్వరలోనే ఆశ్రమానికి కావలసినసహాయం లభించగలదని ఆశిస్తున్నాను."

న్యూయార్క్‌కు భారతీయ వైజ్ఞానికుల ఆగమనం

న్యూయార్క్, ఆగస్టు 16—
మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన ప్రపంచదేశాలలోని వైజ్ఞానిక సంపదల అభివృద్ధి కార్యక్రమాన్ని చర్చించడానికి ప్రపంచ వైజ్ఞానికుల మహాసభ లేక్‌సక్సెస్‌లో ఆగస్టు 17 వ తేదీని ప్రారంభం కానున్నది. ఈ మహాసభలో పాల్గొనడంకోసం డాక్టర్ యస్. యస్. భట్నాగర్‌తోపాటు మరి ముగ్గురు భారతీయ వైజ్ఞానికులు ఇక్కడకు వచ్చారు.

రేపు బుధవారంనాడు ప్రారంభంకాగల సర్వసభ్య సమావేశానికి డాక్టర్ భట్నాగర్ అధ్యక్షత వహిస్తారు. ఆగస్టు 23 వ తేదీని జరుగగల ఖనిజ సంపదలకు సంబంధించిన మహాసభకు డాక్టర్ ముఖర్జీ అధ్యక్షత వహిస్తున్నారు.

లాగార్డియా విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, సహజసంపదల వినియోగానికి సంబంధించిన సమస్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చలు జరుగగలవని డాక్టర్ భట్నాగర్ అన్నారు.

అక్టోబర్ 11 వ తేదీని పండిట్ నెహ్రూ వాషింగ్టన్‌కు రాగలరని అంతవరకు తాను అమెరికాలోనే వుండగలనని డాక్టర్ భట్నాగర్ అన్నారు.

లేక్‌సక్సెస్ సభలో పాల్గొన్న తరువాత అమెరికా ప్రయోగశాలలను, పారిశ్రామిక కేంద్రాలను, సంస్థలను పరిశీలించాలని డాక్టర్ భట్నాగర్ అనుకొంటున్నారు.

ఇండియాప్రభుత్వ అధికాహారోత్పత్తి ప్రణాళికను అమలుపరచడానికి అవసరమైన యంత్ర సామగ్రిని ఖరీదుచెయ్యగలనని కూడా డాక్టర్ భట్నాగర్ అన్నారు.

అంతేవాసులకు శ్రీ అరవిందుని దర్శనం

పుదుచ్చేరి, ఆగస్టు 15—
శ్రీ అరవిందయోగి 77వ జన్మదినమూ భారత స్వాతంత్ర్య ద్వితీయవార్షికోత్సవ దినమూను. ఈ శుభ సమయంలో శ్రీ అరవిందుడు మాతృశ్రీ 700 మంది ఆశ్రమవాసులతో సహా 3000 మందికి దర్శనమిచ్చారు.

ఈ కార్యక్రమం "దర్శన మందిరం"లో శక్తి ప్రపూరితమైన వాతావరణంలో జరిగింది. శ్రీ అరవిందుడు, మాతృశ్రీ అందరిని ఆశీర్వదించారు.

ఉదయం పట్టణంలోని పెక్కు భజనదళాలు ఊరేగింపు చేస్తుంటూ శ్రీ అరవిందుని ఆశ్రమంవద్దకు వచ్చినవి. మాతృశ్రీ మేడపై నుంచి భజనపరులకు దర్శనమిచ్చి, ఆశీర్వదించింది.

తన సందేశాలు, శ్రీ అరవిందుని సందేశాలు, ముద్రింపబడ్డ కరపత్రాలను నిన్న సాయంకాలం మాతృశ్రీ అందరికీ పంచిపెట్టి ఆశీర్వదించింది.

మాతృశ్రీ దర్శనమిచ్చిన ప్రార్థనమందిరం ఒక ప్రక్క శ్రీ అరవిందుని మహాప్రక్క అఖండ భారతావని చిత్రరూపంలో సాక్షాత్కరిస్తుండగా సహజసుందరమైన పద్మాలు, ఇతర అలంకారాలతో శోభాయమానమై దర్శనరమణీయంగా ఉన్నది.

అరవింద మునీంద్రుని దర్శనంకోసం వచ్చినవారిలో బరోడా మహారాణి, పిఠాపురం యువరాజా, కూచ్‌బీహార్ దబేజర మహారాణి, దామోదర్ లోయకార్పొరేషన్ ఆర్థిక సలహాదారు చక్రవర్తి, ప్రఖ్యాత సంగీత స్వరకోవిదుడు ప్రొఫెసర్ అల్లాఉద్దీన్‌ఖాన్ ప్రభృతులుకూడా ఉన్నారు. ఉత్సవ సందర్భంలో పెక్కుగ్రంథాలు ప్రచురించబడినవి.

అరవిందునికి జీవరాజ్ మెహతా జోహార్లు

బొంబాయి, ఆగస్టు 16—
శ్రీ అరవిందయోగి 77 వ జయంత్యుత్సవ సందర్భంలో బరోడామాజీప్రధాని, బొంబాయి ప్రభుత్వ పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా తన అభినందనలు తెలియజేస్తూ ఒక ప్రకటన చేశారు. దానిలో ఆయన క్రిందివిధంగా తెలియచేశారు:

"ఇంగ్లండునుండి తిరిగివచ్చిన వెంటనే అరవిందుడు బరోడాకళాశాలలో అధ్యాపకత్వాన్ని స్వీకరించి యోగిగా ప్రాశస్త్యానికి పూనుకున్నారు. ఇక్కడ ఆయనకన్నా 13 ఏళ్ళకో ఆయన ఇంగ్లీషు ప్రొఫెసర్ మొదలు బరోడా మహారాజా అంతరంగిక కార్యదర్శివరకు పెక్కు ఉద్యోగాలు చేశారు.

తూర్పు బెంగాల్‌కు ఆహారధాన్యాల సప్లయి

కలకత్తా రేవుద్వారా చేరడానికి పాకిస్థాన్ ప్రభుత్వం ఏర్పాట్లు

కరాచీ, ఆగస్టు 13—
పశ్చిమ పాకిస్థాన్ నుంచి తూర్పు బెంగాల్‌కు ఆహారధాన్యాలను త్వరితంగా సప్లయి చేయడానికి వీలుగా కొంతభాగం రవాణా కలకత్తా రేవుద్వారా జరపడానికి పాకిస్థాన్ ప్రభుత్వం ఏర్పాట్లుచేసింది. ఇందువల్ల చిట్టగాంగ్ రేవుపై ఒత్తిడి తగ్గగలదు.

ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు లలో ప్రతినెల 14,000 టన్నుల ఆహారధాన్యాలను కలకత్తారేవు ద్వారా తూర్పు పాకిస్థాన్‌కు పంపడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించింది.

కెనడాలో ఇండియా రాయబారి అట్టావాకు ఆగమనం

అటావా, ఆగస్టు 14—
కెనడాలో ఇండియా హైకమిషనర్ శ్రీ ఎస్. కె. కృపాలనీ ఎల్. ముఖ సమేతంగా నేడు అట్టావా వచ్చారు.

ఫ్రాన్సులో ఇండియా రాయబారిగా నియమించబడిన సర్దార్ హెచ్. ఎస్. మల్లిక్ స్థానే ఈయన కెనడాలో ఇండియా హైకమిషనర్‌గా నియమింపబడ్డారు.

వాణిజ్యవార్తలు

నవరసు రేటు

మద్రాసు, ఆగస్టు 17—

అమ్మకం వస్తు		రు. అ. పై
నవరసం చిల్లరధర		75- 4.0
తొల్లా బంగారం		115- 4.0
మూసా బంగారం		118- 0.0
వెండి పందలులా		164- 8.0
వెండి తులం		1-13.0

వేరుశెనగ గింజలు

(381 పౌనులు) మెసిన్ పరుకు		
బజారు ధర	180-0-0	180- 8.0
వేరుశెనగనూనె బజారు ధర		
(గ్యారంటి)	371-0-5	372- 8.0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గలడబ్బా 1కి	33-12-0	34- 0-

ఆముదం

రుపత్తా "తివ" (500 పౌన్లు) బాదున		285- 0.0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	33-12-0	34- 0.0
పళ్లొప్పలు (2 అందరు)	నాటురేపు	
చిల్లర ధర) వీసె 1-3	1-10-6	1-12.0
బోరా (తెలుపు) (20 పౌనులు)		12- 0.0
షుగర్ (క్యాండీకి) ..		15- 0.0
ప్లవర్ షుగర్ (క్యాడీ) ..		16- 0.0
కాన్‌పూర్ (2 అందరు)	114- 0.0	11(-0.0
శీనానగర్ (2 అందరు)		20- 0.0

1949 విరోధినామ సంవత్సర
శ్రావణ బహుళ నవమి
గురువారం ఆగస్టు 18-వ తేదీ

నవమి సాయంత్రం 5.54 గంటలవరకు. రోహిణి నక్షత్రం రాత్రి 12-16 గంటలవరకు. వర్జ్యం: పగలు 3.42 మొదలు 5-24 వరకు.

యు. పి. లో పంచాయతీ రాజ్యస్థాపన

15 లక్షలమంది పంచాయతీ సభ్యుల అధికార స్వీకరణ

లక్నో, ఆగస్టు 16—
ఇండియా ద్వితీయ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో యు. పి. లోని 1,14,000 గ్రామాలలోనూ పంచాయతీ రాజ్యస్థాపన జరిగింది. దాదాపు 15 లక్షలమంది పంచాయతీ సభ్యులు దేశ ప్రభుత్వ భక్తి ప్రమాణంచేసి, ప్రజాసేవాదీక్ష బూని, పంచాయతీ అధికారాలను స్వీకరించారు.

రామరాజ్య స్థాపన జరిగినట్లుగా ప్రశంసింపబడుతున్న ఈ 35,000 పంచాయతీలు కోటి 40 లక్షల గ్రామీణ ప్రజల నిత్యజీవిత వ్యవహారాలను చక్కదిద్దుతవి.

వయోజన వియోజకాధికారంతో గత వేసవిలో జరిగిన ఎన్నికలలో వయోజన వియోజకవర్గాలలోని రెండుకోట్ల 70 లక్షలమంది పాల్గొన్నారు. రెవిన్యూ సివిల్ క్రిమినల్ వ్యవహారాలు చూడటానికి కూడా కొన్ని పంచాయతీలకు అధికారాలు యివ్వబడినవి. పంచాయతీ వ్యవహారాల పరిశీలనకై ఉద్యోగుల కింద యు. పి. ప్రభుత్వం కోటి రూపాయలు ఖర్చుచేసింది.

యు. పి. లో పంచాయతీ రాజ్యస్థాపనకు ప్రధాని పండిట్ పంత్, డాక్టర్ కట్జూ, శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తీవ్రంగా కృషిచేశారు. న్యాయశాఖా మంత్రి డాక్టర్ కట్జూ పంచాయతీల బిల్లు తయారు చేశారు. స్థానిక స్వపరిపాలన శాఖామంత్రిగా శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఆ బిల్లును అసెంబ్లీలో ప్రతిపాదించింది.

కలకత్తాలో కమ్యూనిస్టుల అల్లరులు

జాతీయపతాకాన్ని లాగివేయడానికి ప్రయత్నం

కలకత్తా, ఆగస్టు 15—
కలకత్తాలో టీయాబాట్ క్లబ్‌గేటుపై ఎగిరే జాతీయపతాకాన్ని లాగివేసి అక్కడ ఒక ఎర్ర జెండాను ప్రతిష్ఠించడానికి కొందరు కమ్యూనిస్టులు ప్రయత్నించగా ప్రజలు కమ్యూనిస్టులను తరిమి ఒకరిని పట్టుకుని పోలీసులకు వప్పగించారు. ఈ సంఘటనలో కొందరికి స్వల్పంగా గాయాలైనవి.

ఇదేప్రాంతంలో జూట్‌మిల్లు కార్మికుల ఊరేగింపుపై కొందరు దుండగులు బాంబులు విసిరివేశారు. ఎవరికీ గాయాలు తగలలేదు. ఫోర్ట్‌మైదానంలో జరిగిన బహిరంగసభపై కొందరు రాళ్లు విసరగా ఒక బాలుడు గాయపడినాడు. పోలీసులు తరుముగా దుండగులు పారిపోయారు.

సంస్థానాల ఆర్థిక వ్యవస్థ

పరిశీలకసంఘం ద్వితీయ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 13—
సంస్థానాల ఆర్థిక విలీనీకరణ సమస్యల పరిశీలకసంఘం శ్రీ వి. టి. కృష్ణమాచారి అధ్యక్షతను ఆగస్టు 17 వ తేదీని న్యూఢిల్లీలో రెండవ మారు సమావేశమౌతుంది. ఈ సంఘం ఇంతవరకు జరిపిన కార్యకలాపాలను పరిశీలించే నిమిత్తం ఈ సమావేశం జరుపబడుతున్నట్లు తెలుస్తున్నది.

పరిశీలక సంఘానికి యిప్పుడు ఒక సెక్రటేరియట్ స్థాపించబడుతుందని తెలుస్తున్నది. ఈ సంఘం పరిశీలించిన సమస్యలపై త్వరలో నివేదిక వెల్లడి కాగలదట.

శిశుస్నానానికి ప్రశస్తమైన సబ్బు



కాంతి
టాయిలెట్ సబ్బు

● మిక్కిలి చల్లదనము
● మిక్కిలి ఆహ్లాదకరము
● మిక్కిలి పరిశుభ్రము.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

SOM 37 Telugu

సెల్సు డిపోలు.

[illegible] — ఆర్కాట్ శ్రీనివాసాచారి రోడు.
మద్రాసు. — 14, ప్రింగిల్సు వీధి, (జార్జ్‌టౌన్).
దేవాంగిరి. — మండిపేట.
మధుర. — నెం 14, నార్త్ చిత్తై స్ట్రీట్.
విశాఖపట్టణం. — 20/125, కాంప్బెల్ వీధి.
హైదరాబాద్ (దక్కన్) — బి 2. బ్లాక్ 4. ... సుల్తాన్‌బజార్.
మొంగుటూరు. — 20/181, వెంకటేశ్వరాలయ్యా రోడ్డు.
కొచ్చిన్. — కల్వెట్టు.

నేల నాలుగు చెరగులలో భారత స్వాతంత్ర్యోత్సవం

లండన్, ఆగస్టు 15—

భారత స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో లండన్‌లో ఇండియా హైకమీషనర్ శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటి మధ్యాహ్నం విందుచేశారు.

ఈ విందుకు లార్డ్ ప్రీసీల్ వైకౌంట్ ఏడిసన్, సతీసమేతంగా హాజరయ్యారు. బ్రిటిష్ ప్రభుత్వ మంత్రి మిస్టర్ గెయిట్‌స్కెల్, మిస్టర్ హెక్టర్ మెక్‌నీల్, సర్ విలియమ్‌స్లిమ్, న్యూజిలెండు, పాకిస్థాన్, లంక, ఐర్లెండు, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా ఇతర దేశాల రాయబారులుకూడా హాజరయ్యారు.

శ్రీ కృష్ణమీనన్ చిన్న పాకిస్థాన్ హైకమీషనర్‌ను సంప్రదించి తన అభినందనలు తెలియచేశారు.

లండన్‌లోను, లండన్ పరిసరాలలోను నివసిస్తున్న అనేక వేల మంది భారతీయులు నేటి ఉదయం ఇక్కడి ఇండియా రాయబారి కార్యాలయంలో జరిగిన భారతస్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవానికి హాజరయ్యారు.

గత మున్నెన్ని సంవత్సరాలుగా భారత ప్రజానీకానికి ఆశాజ్యోతిగా విలసిల్లిన త్రివర్ణపతాకానికి ప్రజలందరు వందనం చెయ్యటంతో లండన్‌లో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంలో ఎగురవేసిన పతాకానికి పూర్వం భారతజాతీయులంతా ఎంతో గౌరవించారు.

ఈ కార్యక్రమానికి బ్రిటిష్ ప్రభుత్వం తరఫున లార్డ్ సభానాయకుడు ఏడిసన్ హాజరయ్యారు. జాతీయపతాకాన్ని ఎగురవేసినతరువాత ఇండియా హౌస్‌లో స్వాతంత్ర్య దినోత్సవసభ జరిగింది. బ్రిటన్‌లో భారతీయులు నివసిస్తున్న తదితర ప్రాంతాలలో కూడా ఇలాంటి ఉత్సవాలే జరిగాయి. ఈ సందర్భంలో ఇండియా హౌస్ అధ్యక్షత వహించిన సభలో బ్రిటిష్ విదేశాంగశాఖ ఉపమంత్రి మిస్టర్ హెక్టర్ మెక్‌నీల్ ఉపన్యసించారు.

ఈ సభలో ప్రసంగిస్తూ, భారతదేశ స్వాతంత్ర్యాన్ని సాధించడంలో మహాత్మాగాంధి ప్రభృతుల అవిరళ కృషిని వివరించి, గాంధీజీ శరీరంతో ఈనాడు లేకపోయినా హెచ్చుగా కలిపిస్తున్నదని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

ఇండియాకు స్వాతంత్ర్య ప్రదానం జరగడంలో పండిట్ నెహ్రూ, బ్రిటిష్ ప్రధాని అట్లీల పాత్రలను వివరిస్తూ, మానవ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఈ ఇద్దరును మించినవారు మరొకరు లేరని ఆయన అన్నారు.

వచ్చే సంవత్సరం ప్రారంభంలో ఇండియా జాతి మత వర్గ విచక్షణలు లేని రిపబ్లిక్ కాగలదని శ్రీ కృష్ణమీనన్ వివరించారు.

గత 24 మాసాలలో ఎదుర్కొనవలసి వచ్చిన గండాలన్నింటికీ తట్టుకుని నిలబడగలగడమే ఇండియా ప్రభుత్వం సాధించిన మహావిజయాలలో అగ్రగణ్యమైనదని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

గత రెండు సంవత్సరాలలో ఇండియా ప్రభుత్వం సాధించిన ప్రతి విజయాన్ని పేర్కొని వచ్చే పదిసంవత్సరాలలో దేశంలో అందరిని అక్షరాస్యులుగా చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన అన్నారు. వైజ్ఞానికరంగంలో కూడా ఇండియా ఎంతో అభివృద్ధి సాధించిందని ఆయన అన్నారు.

మిత్రరాజ్యసమితివల్ల ఇండియాకుగల అధికారం ఏర్పడిన వెంటనే శ్రీ కృష్ణమీనన్ పునరుద్ఘాటిస్తూ పాకిస్థాన్‌తో స్నేహంగా వుండడమే ఇండియా అభిమతమని అన్నారు.

పారిస్‌లో

పారిస్, ఆగస్టు 15—

పారిస్‌లో ఇండియా ప్రభుత్వ ప్రతినిధి డాక్టర్ పి. పిళ్లై భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో 300 మంది భారతీయులకు స్వాగతమిచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు ఫ్రెంచి విదేశాంగశాఖ ప్రతినిధులు, ఇండియా ఎడ్ల సద్భావంగల అనేకమంది ఫ్రెంచి మిత్రులు హాజరయ్యారు. ఈసభలో డాక్టర్ పిళ్లై ప్రసంగిస్తూ ఇండియా తన స్వాతంత్ర్యాన్ని యుద్ధంచేసి కాని, కౌటిల్యకృత్యాలవల్ల కాని సంపాదించలేదని అన్నారు.

ఇండియా అహింస ప్రాతిపదికగా శాంతియుతంగా తన స్వాతంత్ర్య పరమార్థాన్ని కొనసాగించుకున్నదని వివరిస్తూ గాంధీజీ ప్రబోధించిన సర్వాహింసల దివ్యసందేశ ప్రభావం ప్రపంచం అంతటా వ్యాపించగలదని తాము ఆశిస్తున్నట్లుగా ఆయన అన్నారు.

ఆయన ప్రసంగం అనంతరం 1947 ఆగస్టు 15 వ తేదీని పండిట్ నెహ్రూ ఇచ్చిన ఉపన్యాసం రికార్డు వినిపించటం జరిగింది.

బెర్లిన్‌లో

బెర్లిన్, ఆగస్టు 15—

భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో జర్మనీలోని ఇండియా సైనిక ప్రతినిధివర్గం నాయకుడు మేజర్ జనరల్ థొరాట్ నేడు తన వసతిగృహం విందు చేశారు. నాలుగు బరులు (?) బ్రిటిష్ జనరల్ లేక్‌చెన్‌కో, ముగ్గురు పాశ్చాత్య సైనికాధికారులు, సైనిక ప్రతినిధివర్గాలకుతో సహా 500 మంది అతిథులు ఈ విందుకు హాజరయ్యారు.

సైగాన్‌లో

సైగాన్, ఆగస్టు 15—

ఇక్కడ నివసిస్తున్న 800 మంది భారతీయులు నేడు స్వాతంత్ర్యదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆ సందర్భంలో వీరు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ఉపన్యాసాన్ని విన్నారు.

ఈ సందర్భంలో ఇక్కడజరిగిన ఒక విందుకు సంస్థలకు ఫ్రెంచి వియత్నాం ప్రభుత్వోద్యోగులు హాజరయ్యారు.

సింగపూర్‌లో

సింగపూర్, ఆగస్టు 15—

ఇండియా రాయబారి కార్యాలయంలో నేటి ప్రదయం భారత జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ విదేశాలలో వుండే భారతీయులంతా మాతృదేశానికి అనధికార రాయబారులుగా దాని యొక్క దేశగౌరవాన్ని పెంపొందించడానికి కృషి చెయ్యాలని మలయాలో ఇండియా ప్రభుత్వ ప్రతినిధి మిస్టర్ తివి విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో సింగపూర్‌లోని భారతీయులందరూ చిన్న పామయంత్రం ఒక విందు చేశారు. ఈ విందులో భారతీయ సంఘాధ్యక్షుడు డాక్టర్ అబ్రహాం ప్రసంగిస్తూ, మలయాలోని భారతీయులందరు ఒకరి నొకరు అర్థంచేసుకొని సమైక్యంగా వుండాలని ఉద్బోధించారు. ఇండియా ప్రభుత్వ ప్రతినిధి మిస్టర్ తివి ప్రసంగిస్తూ ప్రస్తుత భారత ప్రభుత్వం కన్న మరే ప్రభుత్వమైనా ఇప్పుడు ఇండియా ఎదుర్కొంటున్న సమస్యలను అకౌకశక్తి సామర్థ్యాలతో పరిష్కరించగలదని అన్నారు.

మాస్కోలో

మాస్కో, ఆగస్టు 15—

మాస్కోలో ఇండియా రాయబారి కార్యాలయం వారు భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవాన్ని అతి ప్రశాంతంగా జరిపారు. కార్యాలయోద్యోగులు అందరు భారతజాతీయ దుస్తులను ధరించి ఈ సభకు హాజరయ్యారు.

ఇక్కడి కార్యాలయ ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాల్ ప్రధాని నెహ్రూ, శ్రీ గవర్నర్-జనరల్ రాజగోపాలాచార్యులుగారు పంపిన సందేశాలను చదివి వినిపించారు.

మాస్కోలో ఇండియా రాయబారి సర్ రాధాకృష్ణన్ ఇంకా రానందున పెద్దఎత్తున ఈ ఉత్సవాలు జరపకుండా వుండడానికే తాను నిర్ణయించాడని ఆయన అన్నారు.

రంగూన్‌లో

రంగూన్, ఆగస్టు 15—

భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో రంగూన్‌లో ఇండియా రాయబారి డాక్టర్ రవూఫ్ రంగూన్ రేడియో కేంద్రంనుంచి ప్రసంగిస్తూ స్వతంత్ర భారత గౌరవాన్ని పెంపొందించగల విధంగా వ్యవహరించవలసిందని బర్మా భారతీయ లందరికీ విజ్ఞప్తి చేశారు.

ఆశక్షిత సమయాలలో సైతం అపార ధైర్య సాహసాలను ప్రదర్శించి నందుకు బర్మా ప్రాంతాలలో నివసిస్తున్న భారతీయ లందరిని డాక్టర్ రవూఫ్ అభినందించారు.

వర్తమాన ఇండియా ప్రభుత్వం శాశ్వతంగా పరిష్కరింపబడగల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నదని డాక్టర్ రవూఫ్ బర్మా భారతీయులకు హామీ ఇచ్చారు. నేటి రాత్రి జరిగిన విందుకు బర్మా ప్రధాని, బర్మా మంత్రులు విదేశ రాయబార వర్గ సభ్యులతో సహా వేలమంది వచ్చులు హాజరయ్యారు.

కొలంబోలో

కొలంబో, ఆగస్టు 15—

లంకలో ఇండియా హైకమిషనరు శ్రీ వి. వి. గిరిగారు నేటిరాత్రి కొలంబో రేడియోలో ప్రసంగిస్తూ దూరప్రాచ్యదేశాలన్నీ ఆర్థికంగా, రాజకీయంగా స్వతంత్ర రాజ్యాలైనప్పుడే ప్రపంచ శాంతి సుస్థిరంగా వుండగలదని అన్నారు. యూరోపు దాజకంటె సర్వాహింసల ప్రయోజనమే అధిక మైనదని గుర్తించ గలిగినవాడే ఆసియాఖండానికి, ప్రపంచానికి రక్షణ ఉండగలదనికూడా శ్రీ గిరిగారు అన్నారు.

ఇండియా-లంకల స్నేహసంబంధాలు ఒక నాటికానటికి నీటిని ఎవ్వరూ భగ్నం చెయ్యలేరని శ్రీ గిరిగారు అన్నారు. మనం అందరం ఏక ఆసియాఖండపు పౌరులమే నన్న సంగతిని గుర్తించి పరస్పర సద్భావాన్ని పెంపొందించు కోవడం ఇండియా, లంకలు రెండింటికీ శ్రేయస్కరమని శ్రీ గిరిగారు అన్నారు.

రోమ్‌లో

రోమ్, ఆగస్టు 15—

రోమ్‌లో ఇండియా ప్రభుత్వ ప్రతినిధి శ్రీ రంగయ్య సుబ్రహ్మణి భారత స్వాతంత్ర్యద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో ఇటలీరేడియోలో ప్రసంగిస్తూ అంతర్జాతీయ వ్యవహారాలలో ఇండియా పొందగోరుతున్న వ్యక్తిప్రయోజనాలు ఏమీ లేవని అన్నారు. ఇండియాకు దురాక్రమణ వాంఛలేదని, తన ఆదర్శాలను ఇతరులపై బలవంతాన రుద్దాలనే దురాలోచనలు కాని ఏమీ లేవని కూడా ఆయన స్పష్టంచేశారు.

యుద్ధం, దానివల్ల కలిగే నైతిక పతనం అంటే అధికంగావున్న అసహ్యంచేతమాత్రమే కాకుండా ప్రపంచశాంతిని కాంక్షిస్తున్నందువల్లనే ఇండియా శాంతిస్థాపన కృషిపట్ల అత్యంత ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నదని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రపంచంలో రెండు కూటాలలోను చేరకపోను చేరడానికి ఇండియా నిరాకరించిందని నిజంగా శ్రేయోమార్గమైనదాన్ని ప్రపంచ శాంతికి కృషి చెయ్యడమే ఉత్తమమని ఇండియా భావించిందని ఆయన వివరించారు.

"నైతికంగా ఇండియా గౌరవం చాలా హెచ్చు. సహజ సంపద అపారం. తనసైనికశక్తి వల్ల, జనదార్ల పరిశీలనగా, ప్రస్తుత ప్రపంచాన్ని రెండు విభజించివేసిన రెండుగాలుల మధ్య ఇండియా సేతువుగా ఉపకరించగలదని భావించేవారు అనేకమందికలరని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత వివిధ వర్గాల, మతాల ప్రజలు సామరస్యంతో నివసించడానికి వీలుగా వీరు ఈనాటివప్రయత్నాలు ప్రజాస్వామిక రాజ్యాన్ని నిర్మించుకోవడానికి ప్రయత్నిస్తున్నారనికూడా అన్నారు.

అహమ్మదాబాదుకు సామాజికమైన్య సాంకేతిక చిన్న పైన్‌బాక్, పేసన్‌పట్టి బకనాంతా, అంటిపోటునుంచుపై పోనియున్ కొట్టుబ సాగించగా, పావ అతనుండాం వని రోంచుకున్న తప్పించుకొని పారిపోయాడు.

ఆగస్టు 15 వ తేదీన విశేషంగా పోస్టు బిళ్లల అమ్మకం

న్యూఢిల్లీ, ఆగస్టు 16—

ప్రాచీన భారత చరిత్రను వివరిస్తున్న పురాతత్వ విగ్రహాలు, దేవాలయాలు మున్నగు చిత్రాలుగల పోస్టు బిళ్ళలు భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవంనాడు విశేషంగా అమ్ముడు పోయినవని, ఆ ఒక్కరోజున కిరీంనాలుగు అణల రూపాయల విలువగల బిళ్ళలు అమ్ముడు పోయి వుంటవని తెలుస్తున్నది.

అన్నిప్రాంతాలకోను గల పోస్టాఫీసులు ఈ సమూహాల యుద్ధముష్టి ఈ బిళ్ళలను, అలోజను ప్రత్యేకంగా తయారుచేయబడిన కవర్లను ఎక్కువగా కొన్నారు. విదేశీయులు, విదేశరాయబారులు కార్యాలయోద్యోగులుకూడా ఢిల్లీలో ఈ బిళ్ళల కోసం చరవగా బ్యాంకులో కొంతసేపు నిలిచి వాటిని కొనుక్కున్నారు.

బొంబాయి, కలకత్తా, చెన్నపురి, ఢిల్లీ నగరాలలోగల జనరల్ పోస్టాఫీసులలో మొత్తంమీద 2,08,000 రూపాయల విలువగల బిళ్ళలు అమ్ముడుపోయినవి. వీటిలో అన్నింటికంటె ఎక్కువగా బొంబాయిలో అమ్మకం జరిగింది. అక్కడ 1,28,000 రూపాయల బిళ్ళలు అమ్ముడుపోయినవి. అనగా, గాంధీజీ సంస్మరణ సందర్భంగా ప్రచురించబడిన బిళ్ళల కంటె కూడా ఎక్కువగా చిన్న ఈ బిళ్ళల అమ్మకం జరిగింది. అనాడు 1,08,000 రూపాయల విలువగల బిళ్ళలు మాత్రమే అమ్ముడుపోయినవి. బొంబాయిలోనే పదినెలలలో ఒక్కసారిగా కొంతమంది టాయాలిమంది ఒక్కసారిగా ఈ బిళ్ళలను కొన్నాను కూడా.

జిన్నా సంస్మరణకై పాకిస్థాన్ పోస్టు బిళ్ళలు

కరాచీ, ఆగస్టు 16—

సెప్టెంబర్ 11 వ తేదీన కాయిదే ఆజాం జిన్నా సంస్మరణ చిహ్నంగా పాకిస్థాన్‌లో కొత్త పోస్టు బిళ్ళలు అమ్మబడగలవు. వీటిపై ఏకాగ్రమ్మా వుండదు ఆయన సందేశం "సమైక్యత ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ" అనేదిమాత్రం ఈ బిళ్ళలపై ముద్రించబడుతుంది.

బావోడై ఆలోచన

ఇండియాకు వియెత్‌నామ్ సహృద్భావ రాయబారవర్గం

సైగాన్, ఆగస్టు 15—

కొత్త వియెత్‌నామ్ తరఫున ఇండియాకు బావోడై పంపించదలచిన సుహృద్భావ రాయబార వర్గానికి మిస్టర్ ట్రాన్‌వాన్ ఆన్ నాయకత్వం వహించగలడని తెలుస్తున్నది.

ఈయన కొచ్చిన్-చైనా జాతీయపక్షం నాయకుడు.

ఫ్రెంచి సాయుధబలాల ఆక్రమణక్రిందనున్న ప్రాంతంలో బావోడైని సమర్థిస్తున్న చిన్న సైనిక వర్గమైన వియెత్‌నామ్ పక్ష నాయకులలో ట్రాన్‌వాన్ ఆన్ ఒకరు. ఈ పక్షం లోగడ డాక్టర్ హోచిమిన్ నాయకత్వాన్ని వియెత్‌మిన్‌ను సమర్థిస్తూ వుండేది.

ఒకప్పుడు జానపీడనలు సాను టా తి తో కొచ్చిన్ చైనా జాతీయ పక్షం వ్యవహరించింది. 1947 లో ఏర్పడిన కొచ్చిన్-చైనా స్వతంత్ర ప్రభుత్వంలో మిస్టర్ ట్రాన్‌వాన్ ఆన్ మంత్రిగా పనిచేశారు.

వియెత్‌నామ్ సైనికవర్గంలోని సభ్యులందరు వియెత్‌నామ్ పౌరులు కావడంచేత ఈ పదవికి బావోడై ప్రభుత్వంలో చాలా పలుకుబడిగలదని ప్రతీతి.

రాష్ట్రశాసన సభలలో నిమ్నజాతులకు ప్రాతినిధ్యం

నిమ్నజాతి సమితి అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

సంస్థానాల విలీనీకరణ పర్యవసానంగా రాష్ట్ర శాసనసభలకు అభ్యర్థులను నామినేట్ చేసేటప్పుడు నిమ్నజాతులకు జనాభా ప్రాతిపదికపై ప్రాతినిధ్యంచూపాలని ఇండియా గవర్నర్-జనరల్‌ను అభ్యర్థిస్తూ గడచిన శనివారంనాడు యిక్కడ సమావేశమైన అఖిలభారత నిమ్నజాతి సమితి కార్యవర్గం తీర్మానించింది.

సింధు— జోధ్‌పూర్ రైల్వే మీటర్‌గేజ్ సెక్షన్‌లో సెప్టెంబరు 1 వ తేదీనుండి పరానరి ప్రయాణాలకు టిక్కెట్లు యివ్వబడగలవని కరాచీలో ప్రకటించారు.

ఇండో-పాక్ సమిష్టి సమావేశ కార్యక్రమం

కాశ్మీర్ కమిషన్ చర్చ

శ్రీనగర్ ఆగస్టు 15—

కాశ్మీర్ యుద్ధవిరమణనందిని గురించి ఢిల్లీలో ఆగస్టు 22 వ తేదీన జరుగనున్న ఇండో-పాకిస్థాన్ ప్రతినిధుల సమిష్టి సమావేశం కార్యక్రమానికి సంబంధించిన విషయాలను గురించి నేడు కాశ్మీర్ కమిషన్ చర్చించింది.

ఈ సమావేశానికి పూర్వం కాశ్మీర్ కమిషన్ అధ్యక్షుడుగా చెకోస్లోవేకియా ప్రతినిధి అర్థర్ గైర్ ఎన్నుకోబడినారు.

ఢిల్లీలో జరుగనున్న సమష్టి సమావేశంలో పాల్గొనడానికిగాను నాలుగురోజులలో కమిషన్ సభ్యులందరు ఢిల్లీ చేరగలరు.

అడ్మిరల్ నిమిట్జ్

సెప్టెంబర్‌లో కాశ్మీర్ చేరగలరా?

న్యూయార్క్, ఆగస్టు 14—

కాశ్మీర్ యుద్ధవిరమణ సంధి గురించి సమష్టి సమాలోచనలు జరపడానికై ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలకు కాశ్మీర్ కమిషన్ పంపిన ఆహ్వానాలను అవి ఆమోదించడంవల్ల మిత్రరాజ్య సమితివర్గాల చాల హర్షిస్తున్నవి.

యుద్ధ విరమణ సంధి జరగవచ్చు కనుక, గత మార్చిలో ప్లెబిసైట్ నిర్వాహకుడుగా నియమించబడి నప్పటినుండి కాశ్మీర్ ప్రయాణానికి ఎదురుచూస్తున్న అడ్మిరల్ త్వరలో న్యూఢిల్లీ వెళ్ళవచ్చునని, సమిష్టి సమాలోచనల వల్ల ఫలితమైతే ఆయన వెంటనే బయలుదేర గలడని యిక్కడి వర్గాలవారు సూచిస్తున్నారు.

బహుశా సెప్టెంబర్‌లో ఆయన కాశ్మీర్ వెళ్ళవచ్చునని కూడా వీరు సూచిస్తున్నారు.

లూజాన్, ఆగస్టు 15—

"పేదుసెలల క్రిందట మిత్రరాజ్య సమితి పాలస్తీనా కమిషన్ సంప్రదింపుల ప్రారంభమైన తరువాత ప్రథమంగా నేడు యూదు అరబ్ ప్రతినిధులు నేడు సమష్టిగా ఇక్కడ సమావేశం కాగలరని భావింప బడుతున్నది. అరబ్ ఇస్రాయెల్ ప్రతినిధులు సాధారణ పరస్పరం మాధ్యమ సంభందించిన సమావేశం నేడు జరుగుతున్నది.

తూర్పు సంఘాలు, పశ్చిమసంఘాలు చిన్న శరణార్థులు లాహోర్ ఆగస్టు 12 వ తేదీన సమావేశమై అవసాన్యత పరిరక్షణ సమస్యలను గురించి చర్చించారు.

స్వాతంత్ర్యోత్సవంనాడు ఇండియా రాజధానిలో జేబుదొంగల పంట

న్యూఢిల్లీ, ఆగస్టు 16—

స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఢిల్లీలో జేబుదొంగల ఉత్సవం జరిపినట్లున్నదని ఒక పోలీసు అధికారి చెప్పారు.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పతాకోత్సవం జరిగినప్పుడు ఉపన్యాసాలు చేసిన వేల కొంది ప్రజాసమూహంలో ఒకరైన శ్రీ విషేర్ నాథ్ తల్వం పూర్తిగా పోగొట్టుకొని రు. 2000 ల నగదు, ఒక గడియారం పోగొట్టుకున్నారు.

మరొక ఢిల్లీవాసి నగర దర్శనంచేసి రిసింగ్ ఏరియాలో ఇంటికిచేరేసరికి ఎవరో ఇంట్లో దూరి నగలలోసహా రు. 5000 ల కిమ్మతుచేసే సామాను దొంగిలించారు.

మరొక యింటివారంతా పతాకోత్సవంలో ప్రమాణస్వీకారం చేస్తుండగా మ్యూటిపికోర్టులోని వారింటి తాళాలు పగలగొట్టారు.

పోలీసులకు రిపోర్టుచేయబడిన కేసులలో ఒకే ఒకదానిలో దొంగదొరికాడు. జయచిహ్నం చేస్తున్న ఒక ప్రేక్షకుని జేబులో కలుముపుతకాగా అతడు పట్టుబడ్డాడు.

డాక్టర్ ఎన్. బి. ఖరే

హిందూమహాసభలో ప్రవేశం

నాగపూర్, ఆగస్టు 16—

ఒకప్పుడు సి. పి. కాంగ్రెస్ ప్రముఖ నాయకుడుగా వుండిన డాక్టర్ ఎన్. బి. ఖరే హిందూ మహాసభలో చేరారు. మహాసభ సిద్ధాంతాలు తనకు నచ్చినందుననే ఈ విధంగా చేశానని ఆయన అన్నారు.

1937లో కొలిసారిగా కాంగ్రెస్ మంత్రులు నెలకొన్నప్పుడు డాక్టర్ ఖరే సి. పి. ప్రధానిగా వుంటున్నారు. దారిద్ర్యంగానూ, సాంస్కృతికంగాను అనాదిగా వస్తున్న భారతవర్ష సమైక్యం ప్రస్తుతం కూడా అక్షత భవంతము, ఇదే హిందూ మహాసభ ఆశయము.

ఈ కార్యక్రమాన్ని హిందూమహాసభ అదితర పోషరిస్తు సిద్ధాంతాల ప్రాతిపదికపై అనుసరించిందని, ఆయన అన్నారు. హిందూమహాసభ ప్రస్తుతం అంతగా పలుకుబడి సంపాదించలేక పోయినా, దాని సిద్ధాంతంమాత్రం తనకు నచ్చింది గనుక, తాను దానిలో సభ్యుడుగా చేరుతున్నానని ఆయన అన్నారు.

1935 ఇండియా చట్టం సవరణ

రాజ్యాంగపరిషత్తు సమావేశంలో ప్రతిపాదించడానికి నిర్ణయం

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 16—

గురువారంనాడు రాజ్యాంగపరిషత్తు తిరిగి సమావేశమైనప్పుడు రైల్వేశాఖ మంత్రి శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్ 1935 ఇండియా చట్టానికి ఒక సవరణ ప్రతిపాదిస్తారు. ఈ సవరణ ప్రతిపాదించడంలో రెండు ప్రత్యేక ఉద్దేశాలు కలవు. అందులో ఒకటి విశ్వాసుల ఆస్తిపాస్తుల కరణార్థుల పునరావాసానికి సంబంధించి పార్లమెంటుకు ప్రత్యేకమైన అధికారాలను ప్రసాదించడం; రెండవది, పశ్చిమ బెంగాల్‌లో కాని, మరెచ్చటైనా కాని ఎన్నికలు జరపవలసివస్తే పాకిస్థాన్‌నుంచి వచ్చిన శరణార్థులకు ఓటు హక్కు ప్రసాదించడానికి గవర్నర్ జనరల్‌కు అధికారం యివ్వడం.

నిర్వాసుల ఆస్తుల యాజమాన్యం, నిర్వహణ, పరిష్కారం మున్నగు విషయాలపై చట్టాలు చేయడానికి ఈ సవరణవల్ల పార్లమెంటుకు అధికారం లభిస్తుంది. ఈ విషయాలలో అవసరమైనప్పుడు కేంద్ర ప్రభుత్వం చట్టాలు చేసుకొనగలిగే అవకాశం లభిస్తుంది. దేశమంతటా ఒకేవిధమైన చర్య తీసుకోవడానికి వీలుగా ఈ విషయం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ఉమ్మడిజాబితాలో చేర్చబడాలని విశ్వసింపబడింది. ఆతేదీనుంచి శరణార్థుల పునరావాస విషయమై పార్లమెంటు అవసరమైన చట్టాలు చేయడానికి, కేంద్రప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడానికి వీలు కలిగింపబడినది.

ఎన్నికలకు సంబంధించినంతవరకు 1935 ఇండియా చట్టాన్ని సవరించడానికి గవర్నర్ జనరల్‌కు అధికారం లభిస్తుంది. తూర్పుబెంగాల్ నుంచి పశ్చిమ బెంగాల్‌కు వలస వచ్చినవారికి ఓటుహక్కు అధికారం యివ్వడానికి, నియోజక వర్గాలను నిర్ణయించడానికి, శాసన సభ్యుల సంఖ్యను పెంచి, సంయుక్త నియోజకవర్గాలద్వారా ఎన్నికలు జరపడానికి ఈ సవరణవల్ల గవర్నర్ జనరల్‌కు అధికారం లభిస్తుంది.

శాసనసభల విభజన, నియోజకవర్గాల విభజనలు, ఓటర్ల జాబితా తయారు, ఓటర్ల అర్హతలు మొదలైన విషయాలు, ఓటింగు విధానం, ఎన్నికలలో ఆవిర్భవించే తాత్కాలికంగా ఏర్పడే పరిస్థితులు, ఎన్నికల తగాదాల పరిష్కారం మున్నగు అంశాలకు సంబంధించి ఈ సవరణ చేయబడుతుంది.

నిర్వాసుల ఆస్తి పాస్తులపై సత్వరచర్య తీసుకోవడానికి, పశ్చిమ బెంగాలులో ఎన్నికలు ఆలస్యం కాకుండా ఉండడానికి వీలుగా ఈ సవరణలు ఆగస్టు 25 వ తేదీనుండి అమలులోకి రావాలని నిర్ణయించటం జరిగినది.

సిరియా అధ్యక్షుడు జయిమ్ మృతి

ఈజిప్టు సంతాపం

కైరో ఆగస్టు 15—

కర్నల్ జయిమ్ మరణించిన సందర్భంలో మూడురోజులు 'సంతాప దినాలుగా' గమనించాలని ఫరూక్‌రాజు నేడు ఒక ఉత్తర్వు చేశారు.

అలెగ్జాండ్రియాకు ఆగస్టు 20 వ తేదీన ప్రారంభంకానున్న అరబ్‌లీగ్ సమావేశాన్ని వాయిదావేయవలసినదిగా ఈజిప్టు కోరగలదని ఈజిప్టియన్ దేశీయమంత్రి మహమ్మద్ హషీంబే అన్నారు.

'సమావేశం వాయిదా వేయరాదనే తాము ప్రతిపాదిస్తామని కర్నల్ జయిమ్‌కు పూర్వం మాదిరిగా సిరియా లెబనాన్‌లో సమష్టి విధానాన్ని అవలంబించడానికి ఈ కొత్త మార్పు దారితీయగలదని తాము నమ్ముతున్నామని లెబనాన్ ప్రధాని రియాద్ ఎల్‌సోల్ అన్నారు.

ఇజ్రాయెల్, సిరియా శాంతి చర్చలు

ఇజ్రాయెల్ సిరియా సరిహద్దు, ఆగస్టు 14—

జనరల్ రైలీ అధ్యక్షతను మంగళవారం నాడు ఇక్కడ జరుగవలసిన ఇజ్రాయెల్, సిరియాల శాంతిచర్చలు కొత్త విప్లవం పరిణామం వాయిదా పడగలదని అనుకొంటున్నారు.

ఉభయ రాజ్యాల సరిహద్దులను నేడు శాంతంగా వున్నవి.

కోవటీ తిరిగి వస్తాడా?

కర్నల్ జయిమ్‌ని ఎదుర్కొనుకుని కాల్చిందటికి, ఇప్పుడు స్విట్జర్లండులో వుంటున్న మాజీ అధ్యక్షుడు షుక్రిబే కోవటీ రాడు తమసన్నాస్‌కు వెంటనే తిరిగివచ్చి అధికారాన్ని పునః స్వీకరించవలసినదిగా కోరుతూ, అనేకమంది సిరియన్ నాయకులు, ఇతర అరబ్ రాజ్యాల ప్రభుత్వాలు కంటి వార్తల సంపాదిని ఆయన కార్యదర్శి నేడు అన్నారు.

"దేశం జయిమ్ నియంతృత్వంనుంచి విముక్తి పొందింది. ఇక సేను రావచ్చు' నని ఆయనకు తెలియజేయ బడిందటకూడా.

కమ్యూనిస్టులపై చర్య

కొత్తసిరియన్ ప్రభుత్వం అధికారానికివచ్చిన 36 గంటలలోనే కొలిదశ్యగా దేశంలోని కమ్యూనిస్ట్ సంఘాలు నిర్మూలించడానికి, పూనుకున్నట్లు వరిశీలకులు సూచిస్తున్నారు.

అరబ్-ఇజ్రాయెల్ సమష్టి సమావేశం వాయిదా

లూసాన్, ఆగస్టు 15—

నేడు జరుగవలసియున్న అరబ్, ఇజ్రాయెల్ ప్రతినిధుల సమావేశం ఒక తేదీ అంటూ పేదులా వాయిదా వేయబడిందని మిత్రరాజ్యసమితి లాజాల కమిషన్ ప్రతినిధి అన్నారు.

జీర్ణించిన వ్యాధులతో కృంగిపోనక్కరలేదు

భిషగ్వర పండిత గండికోట దూర్వాసశాస్త్రి

ఎ. ఎమ్. ఎ. సి. గారి 35 సం॥ల అఖండ అద్వితీయ వైద్యానుభవము మిమ్ములను పూర్ణారోగ్యవంతులుగాజేసి ఆనందము చేకూర్చును

రోగలక్షణములను వివరముగా వ్రాసిన స్వయముగా పరిశీలించి, తగినమందు నిర్ణయించి వాడువిధానముతో సహా పంపుదుము. అనేకమందికి పోస్టుద్వారా మందుపంపి ఆరోగ్యవంతుల నొనర్చియున్నారు. ఎట్టి దీర్ఘవ్యాధియైననునరే పూర్తిగా నిర్మూలింపబడును. వారి అనుభవము, వారిమందులు లోకప్రశస్తములు.

సమస్త ఆయుర్వేద మందులు సరసమైన ధరలకు దొరకును.

అనుపాన వివరములుగల క్యాటలాగు ఉచితము.

ముఖ్యసూచన:—మా శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు రు. 10/- మించి ఆర్డరుచేయుచు సొమ్ము ముందుగా మాకు పంపిననే పోస్టేజి, ప్యాకింగు, పన్ను మేమే భరింతుము. మరియు ఆర్డరు రు. 25 తక్కువ లేకుండా యిచ్చిన 20% చొప్పుననూ, రు. 70 ఆర్డరుమీద 25% చొప్పుననూ, రు. 150 ఆర్డరుమీద 33 1/3% చొప్పుననూ కమీషన్ ఈయబడును.

మార్తాండ ఆయుర్వేదిక్ ఫార్మసి, రాజమండ్రి - శంతి విరానేము "సుకుమార్" స్థాపితము: 1920.

గ్లాక్సో పాలు తాగడానికి చిన్నపులు సిద్ధమే....
అతి పరిశుభ్రమైన పాల ఆహారము....ఇందులో
విటమిన్ డి చేరబడటంచేత బిడ్డ తిండివల్ల వచ్చే పాండురోగం
కాళ్ళ వ్యాధుల రావు..........గ్లాక్సో లేకో రాకబడవి,

గ్లాక్సో

పిల్లలకు మంచి ఆహారము

..ఫారెక్స్ తినిపించడంతో తిండి ప్రారంభించండి
3 లేక 6 మాసాల వయస్సులో పాలు మాపించి గలరించి పెట్టించినప్పుడు అనుక్రమంగాజరగాలి పెట్టేతిండి హెచ్చుగాను అతిగేటబ్బుగాను ఉండాలి. కనుక 'ఫారెక్స్' కన్న ఉత్తమమైన ఆహారం ఇంకోటి లేదు. "ఫారెక్స్"కు వంట అవసరంలేదు — కొంచెం వేడి పాలు, పంచదార చేర్చండి అంతే ఇండియాలో ఆహారము.
హెచ్. & ప్యాక్ అండ్ కంపెనీ లిమిటెడ్ - బొంబాయి-కలకత్తా-మద్రాసు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the 'Indian Express' Press, Old Madras Club Grounds 'CLUB HOUSE', Mount Road, Madras.

Andhra Prabha. Madras. ★ ★ ★ THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938.

సంపుటి 12 సంచిక 131
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
19-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

ఇండో_అమెరికన్ సంధి

రెండు మాసాలలో పూర్తికాగలదట

వాషింగ్‌టన్, ఆగస్టు 17—

ఇండియా, పాకిస్థానులతో మిత్రత్వసంధులకై అమెరికా సాగిస్తున్న రాయబారాలు ఇంకా ప్రాథమికదశలోనే వున్నవని, రెండు మాసాలలో ఈ ఒడంబడికలు పూర్తికాగలవని తెలుస్తున్నది. (పి. టి. ఐ., రాయిటర్)

ప్రస్తుతపు ఆదాయం పన్ను చట్టంలో 192 లోపాలు

పన్నుచెల్లించే తాహతుకు, చెల్లించవలసియున్న పన్నుకు సంబంధం లేకపోవడం అన్నిటికీమించిన లోపం

ఇటీవల అమెరికానుంచి వచ్చిన టౌన్ మీటింగ్, పరల్డ్ టౌన్‌హాల్ ప్రతినిధులకు ప్రధాని పండిట్ నెహ్రూ విందుచేసినప్పటి చిత్రం

కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిశీలక సంఘంవారి నివేదిక

వ్యవసాయాదాయాన్ని తక్కిన ఆదాయాలతో కలపదగునని, అవిభక్త కుటుంబాలపై పన్ను తగ్గించాలనికూడా సూచనలు

న్యూ ఢిల్లీ ఆగస్టు 17—

ఇండియాలో ఆదాయంపన్ను విధింపు పన్నుచెల్లించేవారి శక్తిసామర్థ్యాల పరిగణనతో నిమిత్తంలేకుండా జరుగుతున్నదన్న విశ్వాసాభిప్రాయాన్ని ఆదాయంపన్ను పరిశీలకసంఘంవారు తమ నివేదికలో ప్రకటించారు.

ఆదాయపుపన్ను చట్టానికి సంబంధించిన ముఖ్య నిబంధనలపై దాదాపు 192 సూచనలుకూడా ఈ కమిటీవారు తమ నివేదికలో చేశారు.

ఇండియాలో ఆదాయంపై పన్నువిధింపుకు సంబంధించిన సమస్యలన్నీ ఆమూలాగ్రం ప్రత్యేకంగా ఆదాయంపన్నుల ఎగవేత జరగకుండా చూడడానికి ప్రస్తుతపు ఆదాయపుపన్ను విధింపు పద్ధతులు, పన్నుల విధానం, పరిపాలనా రీత్యా ఆనే విధానం ముఖ్యంగా పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ కమిటీని 1947లో నియమించారు. [illegible]

[illegible]

అవిభక్త కుటుంబాలు

[illegible]

సూచనల వివరాలు

[illegible]

(మిగతా 7 వ కాలంలో)

"కమ్యూనిజానికి విరుగుడు ప్రజాస్వామ్యమే" — నెహ్రూ సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 17—

ప్రజాస్వామిక విధానం రాజకీయ రంగంలోనే కాకుండా ఇతర రంగాలకుకూడా విస్తరించి ప్రజాసామాన్యపు జీవిత ప్రమాణాన్ని వృద్ధిచేయడానికి కృషి చేయాలని నేడిక్కడ ఒక అమెరికన్ సంస్థకు చెందిన సభ్యులు ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ పేర్కొన్నారు.

ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసిన సంస్థ [illegible] అమెరికన్ ప్రజలకు రేడియో ప్రసారం చేస్తుంది.

నేటి సమావేశంలో "కమ్యూనిజానికి ప్రజాస్వామ్యం సమాధానాలు ఏమిటి" అనే సమస్యపై [illegible]

పండిట్ నెహ్రూ ప్రసంగంతో [illegible] సెప్టెంబరు 17 వ తేదీన అమెరికా రేడియో ద్వారా ప్రసారం చేస్తారు.

ఆర్థిక ప్రజాస్వామ్యం

పండిట్ నెహ్రూ ఇలా ప్రసంగించారు.

[illegible]

ప్రజాస్వామిక సోషలిజం

[illegible]

(మిగతా 2 వ పేజీలో)



రాజఘాట్‌లో అతి విశాలమైన తోటలో 5 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించబడనున్న గాంధీజీ స్మృతిచిహ్నం నమూనా

అధికాహారోత్పత్తి సాధనకు ప్రత్యేకశాఖ ఏర్పాటు

—ఫుడ్ కమిషనర్‌కు విశేషాధికారాలు

మద్రాసు, ఆగస్టు 17—

అధికాహారోత్పత్తిని సాధించడం నిమిత్తం ఇండియా ప్రభుత్వం ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటుచేయబోతున్నది. ఫుడ్ కమిషనర్ ఈ శాఖకు ఆధిపత్యం వహిస్తారు. వ్యవసాయ మంత్రివర్గంలో అధికోత్పత్తికి సంబంధించిన విభాగాలను ఈ కొత్తశాఖ కంట్రోల్ చేస్తుంది. ఈ విభాగాలకుచెందిన నిపుణులపై, ఇతర ఉద్యోగులపై పెత్తనం గీనిదే కాగలదు.

[illegible]

పండిట్ నెహ్రూ లండన్ మకాం

అమెరికా వెడుతూ ఆరురోజులు ఆగగలడట

లండన్, ఆగస్టు 18—

అమెరికా వెడుతూ అక్టోబర్ మొదటివారంలో ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇక్కడ ఆగగలరని తెలుస్తున్నది.

[illegible]

తూర్పు పంజాబ్‌లో పండిట్ నెహ్రూ పర్యటన

సిమ్లా, ఆగస్టు 17—

[illegible]

మార్షల్ టిటోకు అమెరికా సహాయం

యుద్ధతంత్రరీత్యా అతిముఖ్య సామాగ్రి ఎగుమతి

వాషింగ్‌టన్, ఆగస్టు 17—

[illegible]

మలాన్‌పార్టీ అపూర్వ విజయం

జోహాన్స్‌బర్గ్, ఆగస్టు 18—

[illegible]

చక్కెర ధర

తగ్గించడానికి త్వరలో ఢిల్లీ తీవ్ర చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 17—

చక్కెర ధరను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం త్వరలో తీవ్రమైన చర్యలు తీసుకొంటుందని తెలుస్తున్నది.

[illegible]

మద్రాసు ప్రభుత్వం దర్యాప్తు

మద్రాసు, ఆగస్టు 17—

మద్రాసు రాష్ట్రంలో చక్కెర ధర మితిమీరి పెరిగిపోవడానికి గల కారణాలను గురించి రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు జరుపుతున్నది.

[illegible]

2000 బస్తాల దిగుమతి

10 వాగనుల చక్కెర (దాదాపు 2000 బస్తాలు) ఉత్తర భాగంనుండి నిన్న చెన్నపట్నానికి దిగుమతి అయింది.

మహెంజోదారోలో పురాతత్వ విద్యాలయం

పాకిస్థాన్ నిర్ణయం

కరాచి, ఆగస్టు 18—

చారిత్రక ప్రసిద్ధి గాంచిన మహెంజోదారోలో పాకిస్థాన్ పురాతత్వశాఖ అధ్వర్యాన శిక్షాకాలంలో పురాతత్వ విద్యాలయం ఒకటి ప్రారంభించబడగలదని తెలుస్తున్నది. [illegible] (యు పి ఐ)

(4 వ కాలం తరువాయి)

[illegible]

వాటర్‌ప్రూఫ్ గడియారములు

మేలురకం స్విస్ మేకావిటం యెయిన్‌లెస్ స్టీలుకేసు, రేడియం డైయల్ 10½" సైజు.
ఇప్పుడు 30% తగ్గింపు ధరలో లభించును.



	అసలుధర.	ఇప్పటిధర.
7 జ్యూయలు	రూ 55/-	రూ. 38.8.0
15 ..	రూ. 85/-	రూ. 58.0.0
17 ..	రూ. 110/-	రూ. 77.0.0

వెంటరు సెకండు 5/- అదనం
పోస్టేజీ ప్యాకింగ్ అదనం.

YOUNG INDIA WATCH CO.,
Post Box 6744, Calcutta.

మూర్ఛ అపస్మారకం (ఫిట్)

నివారణకు చిత్రకోట మూలిక యోగి వరప్రసాదం

ఫిట్ వచ్చినప్పుడు ఈ మందును రోగి నాసికా పుటాలు రెండింటిలోను పోయాలి రోగి తుమ్మినప్పుడు ముక్కులోనుంచి ఒక నల్లటి క్రిమి వచ్చి బైటపడుతుంది. అంతటితో వ్యాధి శాశ్వత నివారణ అవుతుంది.

SHIREE MAHATMA TIYAGI BABA
Ansuiya Ashram
Chitrakot (Banda), U P.

పసుపులేటి కోటయ్యా

టింబరు మర్చెంటు

(బందరులాకువద్ద) బెజవాడ—చీరాల.

నా లాలూకు బెజవాడ డిపో బిల్లు పుస్తకాలు మూడున్నూ, బిల్స్ లెక్కవేసే పుస్తకమున్నూ మ్యాపేపరు కాగితంలో పొట్లంకట్టి 15.8.49 తేదీన బెజవాడ స్టేషనులో 28 నెంబరు గూడూరు ప్యాసెంజరులో పోగొట్టుకొన్నాను. సదరు రికార్డు దొరికినవారు దయచేసి పై ఎడ్రసుకు అందజేసినయెడల వారికి తగు బహుమాన మివ్వబడును.

చిత్రకోటి "ఉబ్బసము - బూటి"

మిక్కిలి శక్తివంతమైన జగద్విఖ్యాతమైన ఔషధం. ఒక్కమోతాదు 7.9.49 పూర్ణిమ నాడు సేవిస్తే ఉబ్బసం సంపూర్ణంగా నివారణ కాగలదు.

ఇంగ్లీషులోనే వ్రాయాలి.

MAHATMA MAUNIBABA ALURVEDIC ASHRAM,
Chitrakot, Dist BANDA, U P.

రిజిష్టర్డు ఉబ్బసం మందు

సిద్ధమహాత్ముని ప్రఖ్యాతిగల ఉబ్బసం మూలిక, తేదీని 7.9.49 పౌర్ణమినాడు ఒక మోతాదు సేవిస్తే ఉబ్బసం పూర్తిగాపోవును.

ఇంగ్లీషులోనే వ్రాయండి.

MAHATMA SWAS (DAMMA) WALE
P. O. Chitrakot, U. P.
(Dist BANDA).

రిజిష్టర్డు

100 సం॥ ల ప్రఖ్యాతిగన్న హిమాలయ మూలిక, ఒక్క మోతాదుతోనే ఉబ్బసం నివారించును. 7.9.49 పూర్ణిమనాడు సేవించవలెను.

ఇంగ్లీషులోనే వ్రాయండి.

SHRI 108 MAHATAMA SIDHBABA,
P. O. Chitrakot, U. P.

మదరాసు కార్పొరేషన్
టెండరు నోటీసు

రాయపురం, రాబిన్‌సన్‌పార్కులోని కార్పొరేషన్ దొబీఖానాను బాగుపరచుటకు వృద్ధిచేయుటకు కావలసిన టెండరు కంట్రాక్టరులనుండి సీల్డు టెండర్లు, కార్పొరేషన్ కమీషనరు 30.8.49 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు తీసికొందురు. పని యొక్క సుమారు యస్టిమేటు రూ. 3,000/-.

సెట్టు 1 టికి రూ. 5/- లు చెల్లించి, టెండరు ఫారములు వగైరా వివరములు ఇంజనీరుద్వారా పొందవచ్చును. ప్రతి టెండరు వెంట కార్పొరేషన్ ఖజానాలో డిపాజిట్టుక్రింద రూ. 100/- జమకట్టినరశీదు జతపర్చవలెను.

రిప్పన్‌బిల్డింగ్స్ 14 అగస్టు 1949 — సి. నరసింహం, కమీషనరు.

చైనీస్ కమ్యూనిస్టులకు నాజీ సేనాని సహాయం?

రష్యా పూనికపై జరుగుతున్నదట

ఫ్రాంక్‌ఫర్ట్, అగస్టు 17—

1942 లో స్టాలిన్‌గ్రాడ్‌పై ముట్టడి నిర్వహించిన మాజీ నాజీసేనాని ఫీల్డుమార్షల్ ఫ్రెడరిక్ వాన్ పౌలస్‌ను గత వేసంగిలో రష్యనులు చైనాకు పంపినారని ఫ్రాంక్‌ఫర్టులోని అమెరికన్ పోస్ట్ పత్రిక బెర్లిన్ విలేకరి వ్రాస్తున్నాడు.

జర్మనీలోని సోవియెట్ మిలిటరీ ప్రభుత్వానికి అతిసన్నిహిత వర్గాల ద్వారా తన కీ వార్త తెలిసిందని పేర్కొంటూ మెనాన్‌లోని చైనీస్ కమ్యూనిస్టు నాయకుడు మౌ సెటుంగ్ ప్రధాన కార్యాలయానికి మాజీనాజీ సేనాని వెళ్ళినట్టుగూడా ఈవిలేకరి వ్రాశారు.

ఈ నాజీ సేనాని వెంట రష్యన్ సైనికాధికారులుకూడా వున్నారని, ఈయనవద్ద హమేషా రష్యన్ సేనానులుంటూ, వేయికళ్ళతో ఆయన చర్యలను కనిపెట్టుతున్నారనికూడా వ్రాశారు.

ఆంధ్ర పత్రిక
ఆంధ్రుల ప్రచారంగల ఆంధ్ర దినపత్రిక
1949 అగస్టు 19, శుక్రవారం

ఆదాయం పన్ను

ఇండియాను పాలిన ఒక మహా దేశాన్ని జానెరు, బెత్తెరు బ్రిటిష్ దీవులేమి, కోట్లకొలది భారతీయులను కొన్ని వేలమంది బ్రిటిష్ ఉద్యోగస్థులేమి ఇంచుమించు రెండువందల సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా పరిపాలించగలగడం దేశంలోని కొన్ని వర్గాలను కూడగట్టుకొనగలగడం వల్లనే.

సంస్థానాధీశులు, జమీందారులు మొదలైన ఫ్యూడలిస్టిక్ వర్గాలవారినే కాకుండా, పదవులనో, బిరుదులనో కాంక్షించేవారినే కాకుండా, ధనికవర్గాలను కూడా బ్రిటిష్‌వారు దగ్గరికి తియ్యడం జరిగింది.

ఏయే వర్గాన్ని తమ చెంతకు చేర్చుకోగలిగారో ఆయా వర్గానికి బ్రిటిష్‌వారు ఏదో ఒక లాభం చేశారు; లేదా, ఏదో ఒక రాయితీ చూపించారు.

ధనిక వర్గాలవారు బ్రిటిష్ వారినుంచి పొందగలిగిన రాయితీ,—ఆదాయం పన్ను విషయంలో ఔదార్యం.

పేద సాదలపై ఎంత ఎక్కువగా పన్ను వేశారో, కలవారినుంచి బ్రిటిష్‌వారు అంత తక్కువపన్ను రాబట్టారు. ఇంతేకాదు. ఆ పన్నును వీలైనంత ఎగబెట్టడానికి ఎన్నెన్నో దోవలను వదిలిపెట్టారు కూడా.

ఏ పల్లెటూరి పార్టీ లీడరను అడిగినా, మంచి జరిగినా, చెడ్డ జరిగినా నీ వెన్నును మరొకరు కాయాలంటే, నీవు చేసే అప్రాచ్యపు పనిలో నీకంటె ఎక్కువగా అతనినికూడా ఇరికించాలని, నీవు చేస్తున్న దోపిడిలో అతనికికూడా వాటా యివ్వాలని చెప్పగలడు.

తమ చెంతకు తీసిన వర్గాల విషయంలో బ్రిటిష్‌వారు చేసిన దింతే.

బ్రిటిష్‌వారి ఈ చాణక్య నీతి ఫలితంగా మన ఆదాయం పన్ను చట్టంలో అన్నీ లోపాలే. స్వతంత్ర భారత ప్రభుత్వం నియమించిన ఆదాయం పన్ను పరిశీలకసంఘం 192 సవరణలను సూచించవలసి వచ్చిందంటే, ప్రస్తుతపు చట్టం ఎంత లోపభూయిష్ఠమో స్పష్టం కావడం లేదా?

ఇప్పటి చట్టంలో వారు చూపించిన పెద్దలోపం,—ఆదాయం పన్ను చెల్లించేవారి శాహతుకు, వారు చెల్లిస్తున్న పన్నుకు సంబంధం లేకపోవడమే.

ఈ కమిషన్ వారు చూపించిన రెండవ పెద్దలోపం,—చెల్లించవలసిన పన్నును చెల్లించకుండా ఎగబెట్టడానికి ఎన్నెన్నో దొడ్డిదార్లూ, మెలిక దొంకయూ.

మేము ఇంతకుముందే పేర్కొన్నట్లు, ఇవి అనాలోచితంగా వచ్చిన లోపాలు కావు; బ్రిటిష్‌వారు కావాలనే వీటికి చోటివ్వారు.

హిందూసమష్టి కుటుంబం విచ్ఛిత్తికి వీలుగా ఆదాయపు పన్ను చట్టంలో నిబంధనలుచేయడం కూడా జాతీయ సమైక్య విచ్ఛిత్తికి సమష్టి కుటుంబ విచ్ఛిత్తి దోహదమివ్వగలదనే దురుద్దేశంతోనే అయి వుండవచ్చు.

ఏమైనా, ఇప్పటి చట్టాన్ని ఆద్యంతం సవరించుకొనవలెననడం నిర్వివాదం.

ప్రస్తుత చట్టసవరణకు పరిశీలక సంఘం చేసిన సూచనలు మొత్తంపై సమర్థనీయమైనవనే చెప్పవచ్చు.

అయితే, వ్యవసాయదారులను గురించి వారు చేసిన సూచనకు ఒక సవరణను తెలపక తప్పదు.

పన్ను విధింపుకు తక్కిన ఆదాయాలతో వ్యవసాయాదాయాన్ని జత చేర్చడం, ఈ సందర్భంలో చేయవలసిన మదింపును కేంద్ర ప్రభుత్వం వారే చేయడం, మదింపుప్రకారం వసూలు చేసే బాధ్యతనుకూడా వారే స్వీకరించడం, అటుపిమ్మట రాష్ట్రాలకు పోవలసినవంతును వారే వాటికి ముట్టజెప్పడం—ఈ విధానం ఎంత హర్షణీయమైనదైనా, వ్యవసాయాదాయంపై పన్ను విధిస్తూ, భూమిశిస్తునుకూడా వసూలు చేయగోరితే మాత్రం అది భావ్యం కానేరదు.

మన రైతులలో నూటికి కనీసం అరవైమంది అయిదెకరాలలోపు కొంగ్రను సాగు చేసుకొంటున్నవారే. ఈ కొద్దిపాటి వ్యవసాయంపై వచ్చే ఫలసాయం వారి భుక్తికైనా సరిగా చాలదు. ఇట్టివారినుంచి భూమిశిస్తు వసూలుచేయడం న్యాయం కాదు. అందువల్ల భూమిశిస్తు పద్ధతికే స్వస్తి చెప్పి, వ్యవసాయాదాయాలపై పన్నును ప్రవేశపెట్టాలి. ఒక కనీసపు ప్రమాణాన్ని పేర్కొని, ఆ మేరకు పైన వ్యవసాయంపై ఆదాయం తీసేవారిపైనే పన్ను వెయ్యాలి. ఆదాయం పెరుగుదలను బట్టి పన్ను రేటు పెరగాలి కూడా.

ఈ పద్ధతివల్ల బక్క రైతులకు న్యాయం చేయడమే కాకుండా, ప్రభుత్వ వ్యయం విశేషంగా తగ్గగలదు. భూమి శిస్తుగా వసూలు చేయబడుతున్న మొత్తంలో ప్రస్తుతం దాదాపు సగం వసూలు ఖర్చులకిందనే చెల్లిపోతున్నది. వ్యవసాయాదాయంపై పన్ను విధింపు పద్ధతిని ప్రవేశపెట్టి, ఆ పన్ను వసూలును ఆదాయపుపన్ను శాఖవారికి అప్పగిస్తే, దేశం మొత్తంపై దాదాపు నూరుకోట్ల రూపాయలను మ్రింగివేస్తున్న రివెన్యూ డిపార్ట్‌మెంట్‌నే ఎత్తివేయవచ్చు!

భూమిశిస్తును రద్దు చేస్తే, ప్రభుత్వ బొక్కసమే నిండదని భయపడవలసిన పనిలేదు కూడా. సంస్థానాలలో ఇటీవల జరిగిన మార్పులవల్ల, జమీందారీల రద్దువల్ల వేల ఎకరాల రైతులు ఏర్పడనున్నారు. తగు రీతిని వ్యవసాయాదాయాలపై పన్ను విధించిననాడు ఇప్పుడు భూమిశిస్తువల్ల ప్రభుత్వాలు పొందుతున్న ప్రయోజనానికి మించినదాన్నే ఇకమీదటకూడా పొందవచ్చు.

ఆదాయం పన్ను చట్టసవరణతో పాటు భూమిశిస్తు పద్ధతి రద్దుకూడా జరగకపోతే, ప్రభుత్వం సాధించగల సంస్కరణ అసమగ్రమైనదే కాగలదు.

బొంబాయి కాంగ్రెసు కార్యకర్తల రాజీనామా

బొంబాయి, అగస్టు 18—

బొంబాయిలో కాంగ్రెసు పునరుద్ధీపనకుగాను రాష్ట్ర, జిల్లా, తాలూకాసంఘాల కార్యకర్తలందరు రాజీనామా చేయాలని లోగడ రాష్ట్రసంఘం చేసిన నిర్ణయంప్రకారం అందరు రాజీనామాలు చేశారు.

బొంబాయి రాష్ట్రకాంగ్రెసు సంఘం కార్యదర్శులు, మరి ఒకరిద్దరు కార్యకర్తలు మినహా అధ్యక్షునితోసహా అందరు తిరిగి ఎన్నికలలో పోటీ చేయగలరని తెలుస్తున్నది.

1వ పేజీ తరువాయి

మరొక మార్షల్ ప్రణాళికను రూపొందించాలనే వాదాన్ని తానెంతమాత్రం అంగీకరించజాలనని, ఏసహాయం జరిగినా మిత్రరాజ్యసమితి ద్వారానే చేయడం అవసరమని డాక్టర్ రావు ఒక ప్రశ్నకు సమాధానంగా, వివరించారు.

"జర్మనీలో నివలమైన ప్రజాస్వామిక సోషలిజం ఇండియాకొ సవలంకాగలదా" అన్న ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, జర్మనీలో నియంతృత్వానికి మారుపేరుగా ప్రజాస్వామిక సోషలిజాన్ని వ్యవహరించారని శ్రీమతి రేణుకారే చెప్పింది.

ఒక సమస్యపైగల భిన్నాభిప్రాయాలను క్రమంగా వివరించడం ద్వారా ఆ సమస్యను అమెరికనులు సరిగా అర్థం చేసుకునేటట్టుచెయ్యడమే తమ ఆశయమని ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ జార్జి వి. డెన్నీ వివరించాడు.

భారత ప్రపంచ వ్యవహారాల సంస్థ తరఫున పండిట్ హృదయనాథ కుంజ్రూ అమెరికన్ ప్రతినిధులను అభినందించాడు. చర్చల సమయంలో వివిధ రాయబారవర్గాల సభ్యులు, ఇండియాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ లాయ్ హెండర్సన్ మున్నగువారు హాజరైనారు.

అమెరికన్ ప్రతినిధులు తమ ప్రపంచ పర్యటన సందర్భంలో రేపు ఇక్కడనుంచి కలకత్తాకు బయలుదేరి అక్కడినుంచి "మనీలా" వెళతారు.

"ఢిల్లీకి మేము జరపనున్న రాయబారం"—సర్ రామమూర్తి వివరణ

మద్రాసు అగస్టు 18—

ప్రత్యేకాంధ్రరాష్ట్రం, ఉత్తర మద్రాసు రాజధానిగా నిర్మాణం కావాలని ఇండియా ప్రభుత్వానికి, ప్రధాని పండిట్ నెహ్రూకు నచ్చచెప్పడమే నిఖిలాంధ్ర జాతి రాయబారవర్గం ఢిల్లీ ప్రయాణ ఆంతర్యమని సర్ ఎస్. వి. రామమూర్తిగారు నేడు "ఆంధ్రప్రభ" విలేకరి ఇంటర్వ్యూ చేయగా చెప్పారు.

నిఖిలాంధ్ర జాతి మహాసభచే నియమింపబడిన ఆంధ్ర రాయబారవర్గం సభ్యులు సర్ ఎస్. వి. రామమూర్తిగారు నేడే యిక్కడనుంచి విమానంమీద బయలుదేరి న్యూఢిల్లీ వెడుతున్నారు.

"కోస్తా జిల్లాల ఆంధ్రులు ప్రత్యేకాంధ్ర రాష్ట్ర నిర్మాణాన్ని కోరుతున్నారు. ఇంత రాయలసీమ ఆంధ్రులు చెన్నపురి రాజధానిగాలేని ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్నిగురించి ఆలోచించనే ఆలోచించరు," అని కూడా శ్రీ రామమూర్తిగారు ఉద్ఘాటించారు.

చెన్నపురిపై సంపూర్ణహక్కులు వదులుకోవాలనే అభిప్రాయాన్ని ఆంధ్రజాతి తీవ్రంగా నిరసిస్తున్నదనికూడా చెప్పారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతను అందరూ ఆమోదించారు గనక ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణం జరగాలా? అన్నసమస్య నేడు పరిశీలించవలసిన అవసరంలేదని, అయితే తమ రాష్ట్రానికి చెన్నపురి రాజధానిగా వుండాలనే ఆంధ్రజాతి కోర్కెను గురించి ఆలోచించవలసి వున్నదని అన్నారు.

కనకనే ఈ సమస్యపై ఆంధ్రులవేగాక తమిళులుకూడా సంతృప్తిపడగలిగే పరిష్కార మార్గాన్ని గురించి ఆలోచించాలని ఇండియా ప్రభుత్వానికి ప్రధాని పండిట్ నెహ్రూకు నచ్చచెప్పడమే తమ రాయబారవర్గం ఢిల్లీ ప్రయాణ ఆంతర్యమనికూడా వివరించారు.

ఇలాంటి పరిస్థితులలో ఆంధ్రరాష్ట్రానికి ఉత్తర మద్రాసు, తమిళరాష్ట్రానికి దక్షిణ మద్రాసు రాజధానిగాచేసిన సందర్భంలో ఆంధ్రులు - తమిళులుకూడా సంతృప్తిచెందగలరని అంటూ చెన్నపురి అంతటిమీద ఆంధ్రులకుగల హక్కును పరిశీలన పరిష్కారం ముందుముందు జరపవచ్చుననికూడా తెలియజేశారు.

ఇండియన్ యూనియన్ పాటుగా ఆంధ్రులు తమిళులు ఒకే చోట కలిసి మెలిసి వుండగలరని ఉభయ రాజధానులు చెన్నపురిలోనే వుండాలనే వారిచిరకాల వాంఛితాలు నెరవేరడంతో ఇంక ఎలాంటి చిక్కులు సంభవించడానికి అవకాశం లేదనికూడా పేర్కొన్నాడు.

ఒకవేళ చెన్నపురిని ప్రత్యేకంగా కమీషనర్ రాష్ట్రం చేసే సందర్భంలో ఆంధ్రులకు తమిళులకు కూడా దానిలో సమబలైన ప్రాతినిధ్యం నుండి పేరుగా ఏర్పాటు చేయడానికి కాళం వుండదనికూడా అన్నారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు.

"ఆంధ్రులకు-తమిళులకు చెన్నపురి రాజధానిగా వుండాలని అస్పష్టంగా చెప్పడం జరుగుతున్నది. ఉమ్మడి రాజధాని అనేవాటంలోనే, రాజధాని నగరం రెండు ప్రభుత్వాల సమిష్టి అధికారంగాని, లేక రెంటింటికి సంబంధంలేని అధికారంగాని వుండాలనే అర్థం ఇమిడివుంది. ఈ రెండు విధానాలవల్ల కూడా అనేక చిక్కులు ఏర్పడతవి. అసలు పనిజరగదు. కనక అన్నిపార్టీలకు ఆమోదకరమైన ప్రస్తుత పరిష్కార మార్గం ఏమంటే చెన్నపురిని ఉత్తర-దక్షిణ భాగాలుగా విభజించి, ఆంధ్రులకు, తమిళులకు వారి ప్రాంతాలపై పూర్తి అధికారం ఇవ్వడమే."

"అగ్రనాయకులు పునఃపరిశీలనచేయాలి"

చెన్నపురి భవితవ్యంపై స్థానికప్రముఖుల ప్రకటన

మద్రాసు, అగస్టు 14—

విజయవాడ నిఖిలాంధ్రజాతి మహాసభచేసిన తీర్మానాన్ని బలపరుస్తూ నిన్న సాయంకాలం విక్టోరియా పబ్లిక్‌హాలులో ఆంధ్రపరిషత్తుసంఘం వారి ఆధ్వర్యంకింద ఒకసభజరిగింది. శ్రీ బులుసు సాంబమూర్తిగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఢిల్లీలో భారత నాయకులను కలుసుకొనడానికి నియమింపబడిన ఆంధ్ర రాయబారవర్గంవారు దిగ్విజయం పొందాలని కోరుతూ చెన్నపురిపై ఆంధ్రుల హక్కులు వదులుకోవాలని వాదించిన నాయకత్రయం తమ నిర్ణయాన్ని మార్చుచేసుకోవాలని అన్నారు.

శ్రీ ఆర్. సుబ్బయ్య నాయుడుగారు మాట్లాడుతూ చెన్నపురిపై పూర్తి హక్కులు వున్నవని ప్రకటించాలని అన్నారు. స్వామి వెంకటాచలం చెట్టిగారు మాట్లాడుతూ చెన్నపురి భవితవ్యాన్ని గురించి అనేక అభిప్రాయాలు వుండటానికి తావులేదన్నారు కర్నల్ కె. ఎన్. నాయుడుగారు మాట్లాడుతూ చెన్నపురిని ఉత్తర దక్షిణభాగాలుగా విభజించాలి అన్నారు. శ్రీ. కె. సుబ్రహ్మణ్యం నాయుడు, శ్రీ వి. ఎస్. శర్మ, లెఫ్టినెంట్ కర్నల్ టి. ఎస్. శాస్త్రి, డాక్టర్ కె. వి. స్వామి తదితర ప్రముఖులు కూడా ఉపన్యసించారు.

"మందగతిని పురోగమనం శుభం": యూరప్ పార్లమెంట్‌కు మిస్టర్ చర్చిల్ సలహా

స్ట్రాస్‌బర్గ్, ఆగస్టు 17—

యూరోపు పార్లమెంటులో కొంచెం మితవాదధోరణి అవలంబించాలని వాదించే వర్గంవారితో మిస్టర్ చర్చిల్ నేడు చేతులు కలిపాడు.

యూరోపు సమైక్యతను పెంపొందించడానికి వీలుగా జాతీయ సర్వస్వతంత్రాధికారాలను వదలుకోవాలని వెంటనే చర్య తీసుకోవడానికి ఇది "అదను" కాదని మిస్టర్ చర్చిల్ అభిప్రాయపడ్డాడు.

ఇందువల్ల బ్రిటిష్ ఉపప్రధాని మిస్టర్ హెర్బర్ట్ మారిసన్, మిస్టర్ చర్చిల్‌ల మధ్య జరగగలదని అనేకమంది ప్రతినిధులు భావించిన సంఘర్షణకు అవకాశం లేకుండాపోయింది. మిస్టర్ హెర్బర్ట్ మారిసన్ ఇంకకు కొంచెంముందుగా ప్రసంగిస్తూ యుద్ధకాలంలో బ్రిటిష్ ప్రధాని చర్చిల్ నాయకత్వాన కొనసాగుతున్న యూరోపియన్ సమైక్యత ఉద్యమాన్ని ఉద్దేశించి నిందాగర్భంగా విమర్శించారు. ఈ ఉద్యమ సందర్భంలో జరుగుతున్న కొన్ని చర్యలు "కేవలం ఉద్రేకపూరితములైన, బాధ్యతారహితములయిన కుప్పిగంతులని" మిస్టర్ మారిసన్ ఈసడించాడు.

బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీని పరోక్షంగానవాలే చేస్తూ మిస్టర్ మారిసన్ ఇలా ప్రసంగించాడు.

"మనం కట్టబడి ఉండదలచుకోని మాటలను వేటినీ స్ట్రాస్‌బర్గ్‌లో చెప్పకూడదు. ఏ దేశంలో అయినా ప్రభుత్వ పక్షంవారు తప్పుచేస్తున్నారని ప్రతిపక్షం విశ్వసించేటట్టయితే, పరిస్థితిని చక్కదిద్దడానికి తమ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఏమిటో వారు ప్రజలకు తెలియపరచాలి. అలా చేయకుండా ఇష్టంవచ్చినట్టు, ఇష్టంవచ్చిన ప్రాంతాలలో ప్రభుత్వ విధానాలను విమర్శించడం ప్రజాస్వామికాన్ని పేలవం చెయ్యడంకన్న అన్యంకాదు."

దానికి, ప్రత్యక్షంగా కాకపోయినా, జవాబు చెబుతూ ప్రస్తుత పరిస్థితులలో ఫెడరల్ విధానానికి కాని, మరే పద్ధతికిగాని తాను అంగీకరించలేదని మిస్టర్ చర్చిల్ అన్నాడు.

యూరోపు సమైక్యసాధనకు రాజకీయ వ్యవస్థలో ఎట్టి మార్పులు తీసుకురావాలో ఆలోచించవలసిందని యూరోపు అసెంబ్లీని అధ్యక్షుడైన మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ ప్రతిపాదించిన తీర్మానాన్ని 24 మంది సభ్యులు బలపరిచారు.

ఈ తీర్మానంపై ప్రసంగిస్తూ మిస్టర్ చర్చిల్ సైతం కొంచెం జాగ్రత్తగా ముందు అడుగు వెయ్యాలని హెచ్చరించారు.

ప్రస్తుత పరిస్థితులలో ఆయా నేరాలలో నత్రమంగా ఎన్నుకోబడ్డ పార్లమెంటుల అధికారాలను సవాలు చెయ్యడానికి అదనుకాదని, ఇందుమూలంగా ముందు కార్యక్రమానికి అపాయం కలుగవచ్చునని హెచ్చరించాడు.

ప్రపంచ శాంతి రక్షణకు ఉపకరించగల పనుడైక సంస్థకు ఈ కౌన్సిల్ స్తంభప్రాయం కాగలదని మిస్టర్ చర్చిల్ ఆశించాడు.

ఈ యూరోపురాజ్యాల కౌన్సిలు, మిత్రరాజ్య సమితికి ఏవిధంగాను పోటీసంస్థకాదని మిస్టర్ చర్చిల్ పేర్కొన్నాడు. ఇందువల్ల మిత్రరాజ్య సమితిదాకా రాకుండా యూరోపు సమస్యలు ఈ సంస్థద్వారా ఇక్కడే పరిష్కరించబడగలవనే ఆశాభావాన్ని ఆయన వెల్లడించాడు. ఈ పార్లమెంటులో జర్మనీనికూడా చేర్చుకోవాలని ఆయన సూచించాడు.

ఆర్థిక సమైక్యానికి విజ్ఞప్తి

స్ట్రాస్‌బర్గ్, అగస్టు 18—

యూరోపు పార్లమెంటులో చర్చిల్ ప్రతిపాదించిన తీర్మానంపై ప్రసంగిస్తూ వచ్చే రెండుమూడు సంవత్సరాలలో ఆర్థికంగా సమైక్యపరచడానికి ముమ్మరంగా కృషి జరగాలని ఫ్రెంచి సోషలిస్టు ఆర్థిక నిపుణుడు మున్యూర్ ఆంద్రీ ఫిలిప్ హెచ్చరించాడు.

బ్రిటిష్ పార్లమెంటులో ఐరిష్ సభ్యుడు సర్ రొనాల్డ్‌రాస్ నేడు యూరోపియన్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ ఉత్తర ఐర్లెండును రిపబ్లిక్‌లో కలిపి వెయ్యాలన్న వాదానికి జవాబు చెప్పాడు.

ఉత్తర ఐర్లెండు ప్రజలలో అనేకమంది ఇంగ్లీషు, స్కాటిష్ పుట్టుక కలవారని, ఇంగ్లండు స్కాట్లండులలోని తమ సోదరులతో తమకు గల అవినాభావ సంబంధాన్ని రక్షించుకోవడానికే వారు కృతనిశ్చయులైవున్నారని ఈయన అన్నాడు.

రాజ్యాల సరిహద్దులను మార్చడానికి యూరోపు పార్లమెంటు ప్రయత్నించేటట్లయితే ఆ సంస్థ విఫలమై పోగలదని ఈయన అన్నాడు.

బొంబాయి, అగస్టు 18—

ఏరకం వస్త్రాలైనా, ఎంత పరిమాణాన్ని అయినా ఇండియాలోని ఏ ప్రాంతానికైనా ప్రతివ్యక్తి స్వేచ్ఛగా తీసుకొని వెళ్ళవచ్చునని. అయితే అవి ప్రయాణీకులు తీసుకొని వెళ్ళడానికి వీలైన పరిమాణంలోనే వుండాలని, ఇండియా ప్రభుత్వం టెక్స్‌టైల్ కమీషనర్ వెద్దా ప్రకటనచేశారు.

దేశభక్తునికి శ్రద్ధాంజలి

ఆంధ్రరాష్ట్రానికి తీరనినష్టం ఏర్పడినందుకు సంతాపం

(మన విలేకరి)

గుంటూరు, అగస్టు 17—

దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి మరణానికి గుంటూరు పౌరులు తమ సంతాపాన్ని తెలియజేస్తూ నిన్న సాయంత్రం గాంధీపార్కులో బహిరంగసభ జరిపారు. సభ పట్టణ కాంగ్రెసు యాజమాన్యాన జరిగింది. సర్దార్ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ నేతి వెంకటాచలపతిరావుగారు ప్రసంగిస్తూ యిలా అన్నారు:

"భీష్ముడు ఏకాదశి పుడియంకొరకు వేచివుండి ప్రాణాలను విడిచినట్లుగా, దేశభక్తుడు స్వాతంత్ర్యదిన వార్షికోత్సవంకొరకు వేచివుండి జాతీయ పతాకారోహణ జరిగిన తరువాత దేహాన్ని త్యజించారు. భీష్మునివలెనే దేశభక్తుడు కూడా దీక్షాపరుడు.

"ఆయనకు రెండే కోర్కెలు. స్వరాజ్య సంపాదన ఆంధ్రరాష్ట్ర నిర్మాణం. ఆయన మొదటిది చూడగలిగారు. రెండవది చూసే భాగ్యము కలుగలేదు. కాబట్టి మనమందరం ఆయన ఆదర్శాల కొరకై కృషిచేసిననాడే ఆయన ఆత్మకు శాంతి కలుగుతుంది. శిలావిగ్రహాలను స్థాపించడంవల్ల ఆయనకు ఆత్మశాంతి కలుగనేరదు."

తరువాత ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు తమ ఉపన్యాసంలో క్రిందివిధంగా చెప్పారు:

"ఆంధ్రదేశంలోని నాయకులందరిలో దేశభక్తుడు వృద్ధుడు, కర్మయోగి, నిష్కల్మషజీవి. గాంధీజీ ప్రియశిష్యుడు. దేశానికి స్వాతంత్ర్యం లభించినందుకెంతో పొంగిపోయినాడు. కాని, మరునాటినుంచి కాంగ్రెసులో బయలుదేరిన కక్షలు, కుళ్ళు, అక్రమాలుచూచి చాలా బాధపడ్డాడు. అనేకసార్లు ఖేదించాడు. చివరకు గాంధీ మహాత్మునికి ఈ విషయం వ్రాసుకున్నాడు.

'రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలలో దేశభక్తునితో సంప్రతించకుండా, అవ్యాప్తాగంగాగారుగాని, నేను గాని ఏ పని చేసివుండలేదు. చివరకు మునిసిపల్ ఎన్నికలలో కూడా ఆయనతో చర్చించాము. ఇటీవల లంచగొండితనాన్ని నిర్మూలించడానికి ఏర్పాటుచేసిన కమిటీకి ఆయనను గౌరవ సభ్యులుగా నియమించాము.

"ఇట్టి ఉత్తమ పురుషుని మన మధ్యనుంచి పోయినందుకు ఆంధ్రదేశమేకాదు, భారతమాతకూడ దురదృష్టవంతురాలు. ఇట్టి మహాపురుషులు తరచు జన్మించరు. ఇట్టి యుగపురుషులను కన్న ఆంధ్రమాత ధన్యురాలు.

"ఆయన అనేక గ్రంథాలు రచించారు. ద్రవ్యలోపంచే అచ్చు వేయించలేకపోయినారు ఆంధ్రులందరు ఆపని పూర్తిచేస్తే బాగుంటుంది.

తరువాత శ్రీ ఉన్నవ రాజగోపాలంగారు తమ పవనంగంలో ఈవిధంగా తెలియజేశారు.

"ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసభకు శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు అధ్యక్షులు. సర్వోదయ సమాజ మహాసభ 1948 సంవత్సరంలో వర్ధాలో జరిగినప్పుడు నేను చూచాను. మహానాయకులు అప్పటికి వచ్చారు. అందరు చాపమీద కూర్చున్నారు. దేశభక్తునికిమాత్రం గాంధీజీ ఒక కుర్చీ వేశారు.

"పండిట్ నెహ్రూ కొంత ఆలస్యంగావచ్చారు. ఆయన దేశభక్తుని చూడడంతోనే పరుగెత్తుకొనిపోయి కౌగలించుకున్నారు. పుత్రవాత్సల్యంతో దేశభక్తుడు పండిట్ నెహ్రూను వీపునతట్టి ఆనందబాష్పాలు విడిచాడు. ఇద్దరు కొంతసేపు ముచ్చటించుకొనిన తర్వాత దేశభక్తుని పాదములవద్ద, ఆయన కుర్చీని ఆనుకొని పండిట్ నెహ్రూ కూర్చున్నారు. ఈ దృశ్యం నేను కన్నులారగాంచే భాగ్యం కలిగింది. ఇలాంటి గౌరవమే అగ్ర నాయకులందరికి మన దేశభక్తునియందు కలదు"

శ్రీ అన్నాప్రగడ కామేశ్వరరావుగారు మాట్లాడుతూ దేశభక్తుడు, ధన్యజీవి అని, ఆయన తెన్నడూ ముసలితనం లేదని ఆయనకున్న ఉత్సాహంలో సగోవంతుకూడా ఈనాటి యువకులకు లేదని, ఆయన మరణంవల్ల ఆంధ్రదేశానికే గాదు, భారతదేశానికి కూడా తీరనిలోటు సంభవించిందని చెప్పారు.

తరువాత బి. రంగశాయిగారు, చింతమనేని భావయ్య చౌదరిగారు, కడివ రంగారెడ్డిగారు తమ సంతాపం తెలుపుతూ ప్రసంగించారు.

సర్దార్ గొల్లపూడి సీతారామశాస్త్రి తమ ఉపన్యాసంలో క్రింది విధంగా తెలియజేశారు:

"ఆయనను నేను తండ్రిగా భావించాను ఆయన కర్మ చెయ్య లనుకున్నాను ఈ కోరిక దేశభక్తుని మనస్సులోకూడా ఉన్నదని గ్రహించాను. అవసానదశలో ఆయనకొరకే కాబోలు నాకొరకు కబురంపమని రెండువర్యాయాలు దగ్గరవున్న వారితో చెప్పారట. కాని, నేను అంపునాటికా ఆనాడు లేకపోవటచే నాకు కబురంపలేదు నేను ఆరోజు తణుకులో ఉన్నాను. రేడియోవార్త విన్నవారు చెప్పడంతోటే మరునాడు గుంటూరు వచ్చాను. అప్పటికే అన్ని పూర్తి అయినాయి. నాకాభాగ్యం కలుగలేదు.

"ఆయనకు, నాకు 1910 నుంచి స్నేహం. అనేక ఉద్యమాలు నడిపించాము.

ఆయనసాధ్యానని ప్రత్యేకాంధ్రం చేదు ఆయన నాయకత్వం వహించని ఉద్యమం ఆంధ్రదేశంలో లేదు. ఆయనది నిర్దిష్టమైన జీవితం. కల్మషరహితమైన జీవితం. స్వార్థరహితమైన జీవితం. ఆంధ్రదేశమంతటా దశాహంనాడు మనం సభలు జరపాలి ఆయన ఆత్మశాంతికి ప్రార్థనలు చెయ్యాలి. ధర్మోద్దరణాలు పదలాలి. స్మారక చిహ్నాలను ఏర్పాటు చెయ్యడానికి కార్యక్రమాలు ఆలోచించాలి."

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సంతాపం

శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి నిర్యాణ కారణంగా 16 వ తేదీ సాయంత్రం స్వాతంత్ర్యోత్సవ కార్యక్రమాలు రద్దుచేయబడి నవి విద్యార్థి పరిషత్ కార్యాలయావరణలో సంతాపసభ జరిగినది.

ప్రథమంలో సంతాప సూచకముగా త్రివర్ణ పతాకము సగమువరకు అవరోహించబడినది. అధ్యక్షుడు స్వర్గీయ వెంకటప్పయ్య పంతులుగారి దివ్యస్మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ కొంచెంగా ఉపన్యసించాడు. పిదపవారు తమ సానుభూతిని ప్రకటించిన తరువాత కొంది నిమిషముల మౌన ప్రార్థనతో సభ ముగిసినది.

శ్రీ వెంకటప్పయ్యగారి ఉత్తమ ఆదర్శాలు

రాజెన్‌బాబు జోహార్లు

గుంటూరు, అగస్టు 18—

భారత రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి నిర్యాణానికి సంతాపం తెలియజేస్తూ క్రింది ప్రకటన చేశాడు.

"దేశభక్త" శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి నిర్యాణంతో ఒక జాతీ జీవనం, జాతీయోద్యమ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం పరిసమాప్తి చెందింది. ఆయన పవిత్రాత్మకు నా జోహార్లు. ఉత్తమ ఆదర్శాలతో కూడుకొన్న ఆయన పవిత్ర, నిరాడంబర జీవితం మనలను, వచ్చే తరాలవారిని ఉత్తేజపరచగలదని నా ఆశ. దేశభక్తుని కుటుంబీకులకు నా హృదయపూర్వకమైన సానుభూతి తెలియజేస్తున్నాను."

ఎ. ఐ. సి. సి. కార్యాలయోద్యోగుల సంతాపం

ఢిల్లీ, అగస్టు 18—

అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సిబ్బంది నేడు యిక్కడ సమావేశమై తమ కార్యాలయానికి ఒకప్పుడు అధ్యక్షుడుగా పనిచేసిన "దేశభక్త" శ్రీ కొండ వెంకటప్పయ్యగారి అస్తమయానికి తమ తీరని సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

పంతులు గారి గౌరవార్థం నేడు ఎ. ఐ. సి. సి. కార్యాలయం మూసివెయ్యబడింది.

"ఆంధ్రావనికి తీరని లోటు"

చెన్నపురి ఆంధ్ర మహాసభ సంతాపం

మద్రాసు, అగస్టు 17—

చెన్నపురి ఆంధ్ర మహాసభ ఆధ్వర్యాన నేటి సాయంకాలం యిక్కడ జరిగిన బహిరంగసభలో శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి గుణగణాల నుగ్గడిస్తూ ప్రముఖ ఆంధ్ర నాయకులు ప్రసంగించారు. శ్రీ బులుసు సాంబమూర్తిగారు సభకు అధ్యక్షత వహించారు.

గాంధీజీ సిద్ధాంతాలలో సంపూర్ణ విశ్వాసంగల 'దేశభక్తు'ని నిర్యాణం ఆంధ్రావనికి తీరని లోటు కలిగించిందని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఉద్ఘాటించారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రావతరణ కళ్ళారా చూచేభాగ్యం ఆయనకు లేకపోవడం శోచనీయమని పేర్కొన్నారు.

శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు గాంధీజీ అనుచరులలో అగ్రగాములని చెందినవారని శ్రీ టంగుటూరి ప్రకాశంగారు సుచించారు. కాంగ్రెస్‌లో కల కొన్ని లోపాలు ఆయనను అమితంగా బాధకు పరచినవని, కాంగ్రెస్ సంస్థను క్రమబద్ధం చెయ్యడానికి ఆయన చాలా ఆతురత పడినారని పేర్కొన్నారు. కాంగ్రెసు సభ్యులు నైతికంగా పతనం చెందరాదని ఆయన హెచ్చరించేవారన్నారు కాంగ్రెస్‌లోని లోపాలను ప్రత్యక్షంగా వెల్లడిచేస్తూ గాంధీజీకి లేఖ వ్రాసినారని సుదివారు.

శ్రీ కొండ వెంకటప్పయ్యగారు ఎన్నడూ తమ సిద్ధాంతాలకు తు. చ. తప్పలేదని శ్రీ బులుసు సాంబమూర్తిగారు నొక్కి వక్కాణించారు. అగ్రనాయకత్రయ సంఘం నివేదికను ఆమూలాగ్రంగా విమర్శించినారని, చెన్నపురిని ఆంధ్రులు వదులుకోరాదని నొక్కి చెప్పారని అన్నారు. విజయవాడలో జరిగిన అఖిలాంధ్రమహాసభయే కాక, ఈ సంవత్సరాంతంలోగా రాష్ట్రేతరాంధ్రులతో మరొక మహాసభ ఏర్పాటు చెయ్యవలదాదని సూచించారు.

"ఆంధ్రోద్యమ పితామహుడు, కాంగ్రెసు మహానాయకుడు, దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్యపంతులు"గారి నిర్యాణానికి తమ సంతాపం తెలియజేస్తూ సభవారు ఒక తీర్మానం చెయ్యడమైంది.

"దేశభక్తుని ఆత్మశాంతికి దశాహంనాడు ప్రార్థనలు చెయ్యండి"

సర్దార్ గొల్లపూడి సీతారామశాస్త్రిగారి విజ్ఞప్తి

గుంటూరు, అగస్టు 18—

దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారు నిర్యాణం చెందిన సందర్భంలో గుంటూరులోని శ్రీ హిందూ కళాశాలం, హిందూ కాలేజీ, ఎల్లాటలోని యితర విద్యాసంస్థలలో ఆయన గుణగణ ప్రశంస జరిగినతర్వాత వాటికి సెలవు యివ్వబడినది

ఈనెల 26 వ తేదీని (వెంకటప్పయ్య పంతులుగారు నిర్యాణం చెందిన పదవరోజు) దేశభక్తుని ఆత్మశాంతికి ఆంధ్రదేశమంతటా ప్రార్థనలు చెయ్యవలసిందిగా సర్దార్ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇండొనీసియా సమస్యపై రౌండ్‌టేబుల్ సభ — 23 వ తేదీని

సమస్యా పరిష్కారం జరగగలదనే ప్రెసిడెంట్ సోకర్నో ఆశాభావం

హేగ్, ఆగస్టు 17—

ఇండొనీసియా సమస్యపై ఆగస్టు 23 వ తేదీన ఇక్కడ రౌండ్‌టేబుల్ సమావేశం ప్రారంభంకాగలదని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇక్కడ ఇష్టాగోష్ఠి సమాలోచనలు జరుపుతున్న డచ్ రిపబ్లికన్, ఫెడరలిస్టు ప్రతినిధులు మంగళవారంనాడు రౌండ్‌టేబుల్ సమావేశం ప్రారంభంకావచ్చునని నమ్మిఉంచారు.

లోగడ ఇండొనీసియాలో కొంతకాలం అధికారాన్ని నిర్వహించిన ఫెడరల్ ప్రభుత్వ సభ్యులతో నేడు డచ్ ప్రతినిధులు చర్చ జరిపారు.

ఈ ప్రతినిధివర్గం నాయకులు, డిప్యూటీ నాయకులు, మిత్రరాజ్యసమితిచే నియమించబడిన త్రిరాజ్య కమిషన్ సభ్యులు రేపు సమావేశమై రౌండ్‌టేబుల్ సభకు సంబంధించిన కార్యక్రమాన్ని గురించి, సార్వభౌమసంఘ నియామకం గురించి చర్చించగలరని తెలుస్తున్నది. సార్వభౌమ సంఘానికి మిత్రరాజ్యసమితి కమిషన్ సభ్యుడు అధ్యక్షత వహించాలని రిపబ్లికన్లు సూచించగా, ప్రతినిధివర్గం నాయకులు వారిని కొందరు చెప్పిన ప్రకారం ఆ సంఘానికి అధ్యక్షత వహించవలెనని ఫెడరలిస్టులు సూచించారు.

కమిషన్ సభ్యులలో ఒక్కరైనా సార్వభౌమ సంఘానికి అధ్యక్షత వహించడం తన కిష్టంలేదని కమిషన్ సభ్యులలో ఒకరు అన్నారట. అంతే, ఈ విషయమై తుది నిర్ణయం జరుగలేదు.

రౌండ్‌టేబుల్ సభలో పాల్గొనే డచ్ ప్రతినిధివర్గానికి డచ్ విదేశ స్థావరాల శాఖా మంత్రి మిస్టర్ వాన్‌మీర్ విపెన్ నాయకత్వం వహిస్తారు. డచ్ విదేశాంగ శాఖా మంత్రి స్టిక్కర్, డాక్టర్ వానరోయెన్ మున్నగు వారు ప్రతినిధి వర్గంలో వుంటారు.

ఇండొనీసియా స్వాతంత్ర్య దినోత్సవం

ప్రెసిడెంట్ సోకర్నో సందేశం

జోగ్జకార్తా, ఆగస్టు 17—

త్వరలో హేగ్‌లో జరగనున్న రౌండ్‌టేబుల్ సమావేశం సకల సమస్యల పరిష్కారానికి దోహదంగా ఇండొనీసియా ప్రజానీకానికి సంపూర్ణ స్వతంత్ర్యాధికార ప్రదానానికి గల మార్గాలను గురించి చర్చింప గలదని ఇండొనీసియా రిపబ్లిక్ చతుర్థ వార్షికోత్సవ సందర్భంగా జోగ్జకార్తా రేడియోలో ప్రసంగిస్తూ ప్రెసిడెంట్ సోకర్నో అన్నారు.

వివాదగ్రస్తమైన సకల సమస్యల పరిష్కారం, శాంతికి వ్యాప్తి జరగడం—ఇదే సంతృప్తికరమైన మార్గం కాగలదని కూడా డాక్టర్ సోకర్నో అన్నారు.

రిపబ్లిక్ ప్రధాన స్థానమైన జోగ్జకార్తాలో గొప్ప సమరోత్సాహ సంరంభాలమధ్య ఇండొనీసియా రిపబ్లిక్ చతుర్థ స్వాతంత్ర్య వార్షికోత్సవం జరిగింది. ఈ ఉత్సవ కార్యక్రమాలలో కనీసం 60 వేలమంది ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. ఇండొనీసియా రిపబ్లిక్ అవతరించినప్పటినుంచి ఇంతటి మహోత్సవం ఎన్నడూ జరగలేదని రిపబ్లికన్ పరిశీలకులు అన్నారు.

జనసమ్మర్దంలో అనుకున్న వేళకు మంత్రులు, మిత్రరాజ్యసమితి పరిశీలకులు రిపబ్లిక్ ప్రధాన కార్యాలయానికి చేరజాలకపోవడంచేత లోగడ నిర్ణయించబడిన కార్యక్రమం రద్దుగావించబడింది.

హేగ్‌లో

హేగ్, ఆగస్టు 17—

హేగ్‌కు సమీపంలోవున్న షీవెనింగెన్‌లోని హోటల్‌లో నేడు జరిగిన ఇండొనీసియా రిపబ్లిక్ స్వాతంత్ర్యోత్సవానికి రౌండ్‌టేబుల్ సభలో డచ్ ప్రతినిధివర్గానికి డిప్యూటీ నాయకులైన డాక్టర్ వాన్‌రోయెన్‌తోసహా అనేకమంది హాజరైనారు. ఈ హోటల్‌లో రిపబ్లికన్ ప్రతినిధివర్గనాయకుడు డాక్టర్ మహమ్మద్ హట్టా, ఫెడరలిస్టు ప్రతినిధివర్గనాయకుడు సుల్తాన్ హమీద్ హోటల్‌లో బస చేస్తున్నారు. వీరిద్దరూ నేడు రిపబ్లిక్ స్వాతంత్ర్యోత్సవ సందర్భంగా విందు చేశారు. డచ్ మాజీ మంత్రులు, ప్రభుత్వోద్యోగులు, త్రిరాజ్య సంఘ సభ్యులు, డచ్ పార్లమెంట్ సోషలిస్టు సభ్యులు చాలమంది ఈ విందుకు హాజరైనారు. నెదర్లాండ్స్‌లోని ఇండియా రాయబారి డాక్టర్ జి. యస్. మెహతాకూడా విందుకు హాజరైనవారిలో ఉన్నారు.

నెదర్లాండ్స్-ఇండొనీసియన్ యూనియన్

హేగ్, ఆగస్టు 17—

త్వరలో సంస్థాపించబడగలదని భావించబడుతున్న నెదర్లాండ్స్-ఇండొనీసియన్ యూనియన్ ఒక మహాకూటమిగా పరిగణించబడగలదని నెదర్లాండ్సు ప్రభుత్వంవారినుండి నేటిరాత్రి నెదర్లాండ్స్ ఎగువ శాసనసభలో సభ్యుల విమర్శలకు సమాధానమిస్తూ డచ్ విదేశ స్థావరాల మంత్రి మిస్టర్ వాన్స్‌వాన్ మారసెవాన్ అన్నాడు.

ప్రాచ్య, పాశ్చాత్య జండాలమధ్య ఇతోధిక సహకారం సిద్ధించడానికి, హాలెండ్, ఇండొనీసియాల సమైక్యత సుస్థిరం కావడానికి తన శక్తికొలది డచ్ ప్రభుత్వం కృషి చేయగలదని కూడా అన్నాడు.

ఇండొనీసియాకు సంపూర్ణ స్వాతంత్ర్యాధికారాన్ని ప్రదానం చేయడానికై రిపబ్లిక్ ఒడంబడిక ప్రాతిపదికగా డచ్ ప్రభుత్వం వ్యవహరించగలదని యుద్ధవిరమణను గురించి ఎప్పటికప్పుడు వివరాలను పార్లమెంటుకు తెలియజేయగలదని కూడా అన్నాడు.

నిన్నటి పార్లమెంట్ సమావేశంలో ఇండొనీసియా యుద్ధవిరమణ సంధిని రిపబ్లికన్ సేనలు ధిక్కరిస్తున్నవని కొందరు సభ్యులు ఆరోపణలు చేశారు.

ఢిల్లీలో విందు

న్యూఢిల్లీ, ఆగస్టు 17—

ఇండొనీసియన్ రిపబ్లిక్ చతుర్థ వార్షికోత్సవ సందర్భంగా నేడు ఢిల్లీలోని ఇండొనీసియా రాయబారి డాక్టర్ సోదర్సనో చేసిన విందుకు ఇండియా గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి, ప్రధాని పండిట్ నెహ్రూ ఇంకా అనేకమంది అతిథులు హాజరైనారు.

ప్రపంచ సంపదల సమీకరణ సమావేశం

వెనుకబడిన దేశాల పురోభివృద్ధికి కృషి

లేక్‌సక్సెస్, ఆగస్టు 17—

మిత్రరాజ్యసమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వేలీ ప్రపంచ సంపదల సమీకరణ సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ ప్రపంచంలో సుస్థిరశాంతిని నెలకొల్పడానికి మిత్రరాజ్యసమితి విజ్ఞానరంగంలో మరొక నూతన అధ్యాయానికి పునాదులు వేస్తున్నదని అన్నారు. వివిధ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు, విజ్ఞానవేత్తలు, నిపుణులు 600 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రపంచ సంపదలను సమీకరించి, వెనుకబడిన దేశాల ఆర్థికసంపదాభివృద్ధి మార్గాలను గురించి ఈ సమావేశం పరిశీలిస్తుంది.

ప్రపంచ శాస్త్రజ్ఞుల సమావేశం

డాక్టర్ భట్నగర్ అధ్యక్షతన

లేక్‌సక్సెస్, ఆగస్టు 17—

మిత్రరాజ్యసమితి ఆధ్వర్యంకింద సమావేశమైన ప్రపంచ శాస్త్రజ్ఞుల ప్రాథమిక సమావేశానికి ఇండియా ప్రభుత్వం శాస్త్రీయ పరిశోధనశాఖ కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎస్. భట్నగర్ అధ్యక్షత వహిస్తూ శాస్త్రీయ పరిశోధనల విషయంలో ఇండియా ప్రభుత్వం చేసిన కృషి, దీనికి ప్రధాని పండిట్ నెహ్రూ చూపుతున్న ఆసక్తిని గురించి వివరించారు. శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధి ద్వారా నైసర్గిక సంపద సక్రమ వినియోగంతో ప్రపంచ శాంతికి సుస్థిరత్వం చేకూర్చవచ్చునని కూడా అన్నారు.

పమేలా మౌంట్‌బాటెన్

కృష్ణమీనన్ కార్యదర్శిని?

లండన్, ఆగస్టు 18—

లార్డ్ మౌంట్‌బాటెన్ (ఇండియా పూర్వ వైస్రాయి) కుమార్తె లేడీ పమేలా మౌంట్‌బాటెన్ త్వరలో లండన్‌లోని ఇండియా హైకమీషనర్ శ్రీ వి. కె. కృష్ణమీనన్ (వ్యక్తిగత) కార్యదర్శి పదవిలో చేరగలదని తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై నిషేధాన్ని రద్దుచేస్తూ గురువారంనాడు రాజస్థాన్ ప్రభుత్వం ఒక ఉత్తరువు జారీచేసింది.

గ్రీక్ గెరిల్లాలపై యూగోస్లావ్ సైనికుల ముట్టడి

గెరిల్లా రేడియో ఆరోపణ

లండన్, ఆగస్టు 16—

ఉత్తర గ్రీస్‌లోని విట్సీదగ్గర గ్రీక్ గెరిల్లాలపై యూగోస్లావులు ముట్టడి జరిపారని స్వతంత్ర గ్రీక్ (గెరిల్లా) రేడియో నేటిరాత్రి ఒక ఆరోపణ చేసింది.

యూగోస్లావులు గెరిల్లాలపై వెనుక నుండి, పార్శ్వంనుండి కాల్పులు జరిపారన్నది.

కోరోనాదగ్గర పోరాటానికి పిమ్మట యూగోస్లావియాలోనికి పారిపోయిన యూగోస్లావ్ సైనికులు గెరిల్లాలను నిరాయుధులనుచేసి నిర్బంధించారని ఏజెన్సీ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

టీటోనిబట్టి సమదేశంలో తలదాచుకొంటున్న బందిపోటులు గ్రీస్‌కు తిరిగి రాకుండా వారించడానికి సరిహద్దును మూసివేస్తామన్న వాగ్దానాన్ని యూగోస్లావియా పాలించేటట్లు కనిపిస్తున్నదని కూడా ఏజెన్సీ రేడియో అన్నది.

మిత్రరాజ్యసమితికి అల్బేనియా ఫిర్యాదు

టిరానా, ఆగస్టు 16—

గ్రీస్ అల్బేనియా సరిహద్దులో శాంతిభద్రతలను సంస్థాపించవలసినదిగా కోరుతూ అల్బేనియా ప్రభుత్వం మిత్రరాజ్య సమితికి విజ్ఞాపనచేసిందని తిరానా రేడియో నేడు ప్రకటించింది.

గ్రీక్ ప్రభుత్వ సేనలు సరిహద్దుదాటి అల్బేనియాలోకి చొరబడ్డవని, గ్రీక్ ఫాసిస్టు రాజరిక వాదులను ఏవిధంగా తరిమివేశామో అది అల్బేనియన్ సైనికులకు తెలుసునని కూడా తిరానా రేడియో అన్నది.

ఆంగ్లో-పాకిస్థాన్ ఆర్థికపు ఒడంబడిక

వచ్చే జూన్‌లోగా 480 లక్షల డాలర్లను రాబట్టుకోడానికి ఏర్పాట్లు

లండన్, ఆగస్టు 16—

క్రొత్త ఆంగ్లో-పాకిస్థాన్ ఆర్థికపు ఒడంబడిక ప్రకారం కామన్ మారకం గల ప్రాంతాలలో ఇండియాకువలె పాకిస్థాన్‌కుకూడా సభ్యత్వం వున్నట్లు పరిగణించబడుతుందని, ఈ ఒడంబడిక వివరాలు నేడు అధికారికంగా ప్రకటించబడ్డాయని లాయిడ్ ఆర్థిక విలేకరి తెలుపుతున్నాడు.

పాకిస్థాన్ ప్రభుత్వం 1950 జూన్ 30 వ తేదీతో అంతమయ్యే 12 నెలలలోగా తన స్టెర్లింగ్ నిలవలనుండి తనకుగల హక్కుకంటె రెండున్నర రెట్లు ఎక్కువగా తీసుకోవడానికి - అంటే 120 లక్షల పౌనులు (480 లక్షల డాలర్లు) తీసుకొనడానికి అవకాశంకలదు.

విరుద్ధ పాకిస్థాన్ శరణార్థుల పునరావాసం కావలసిన సామగ్రి నిమిత్తం 50 లక్షల పౌనులను మాత్రమే తీసుకుంది.

తక్కిన మొత్తం మరువటి 13 నెలలలో పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితులను పునఃపరిశీలించినమీదట చెల్లించబడుతుందని విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది. విభజనవల్ల కలిగిన నష్టంనుండి కోలుకోవడంకోసం పాకిస్థాన్ వ్యవసాయాన్ని, పరిశ్రమలను ఎంతో అభివృద్ధిపరచవలసివుందని కూడా అవగాహపరుస్తున్నారు.

పాకిస్థాన్‌లో పంటలు త్వరలో మునుపటి స్థితికి రావడం కష్టమని ఇక్కడికి వచ్చిన పాకిస్థాన్ ప్రతినిధివర్గం వివరించింది. సరకుల దిగుమతి విషయంలో జరిగే వ్యయం దృష్ట్యా పాకిస్థానుకు చెల్లించవలసిన అవసరపు మొత్తాన్ని గురించి బ్రిటిష్ ప్రభుత్వం పర్యాలోచిస్తుందని తెలుస్తున్నది.

రానున్న సంవత్సరాలలో చెల్లించవలసిన స్టెర్లింగ్ నిల్వలవిషయమై 1950 జూన్ 30 వ తేదీలోగా చర్చించుకొనడానికి కూడా ఈ ఒడంబడికలో అవకాశం కలదు.

1950 జూన్ 30 లోగా పశ్చిమార్ధగోళంలో పాకిస్థాన్ 40 లక్షల పౌనులను ఖర్చు చేయగలదని కరాచీనుంచి వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

పాకిస్థాన్ స్టెర్లింగ్ ఆదాయం చాలావరకు ఇండియాతో వ్యాపారంవల్ల కలిగిందని తెలుస్తున్నది.

కాశ్మీర్ కమిషన్ సమాలోచనలు

సమష్టి సమావేశం కార్యక్రమంపై చర్చ

శ్రీనగర్, ఆగస్టు 17—

ఢిల్లీలో కాశ్మీర్ యుద్ధవిరమణ సంధినిగురించి జరగనున్న ఇండో-పాక్ సమష్టి సమావేశ కార్యక్రమాన్నిగురించి నేడు తిరిగి కాశ్మీర్ కమిషన్ సభ్యులు సమావేశమై రెండు గంటలసేపు చర్చించారు.

సమష్టి సమావేశంలో ఉత్పన్నం కాదగు అనేక సమస్యలను గురించి వారు చర్చించారని సమష్టి సమావేశంలో ఏ విషయాన్నిగురించి అయినా వెంటనే జవాబుచెప్పడానికి సిద్ధంగా అన్నీ ఆలోచించుకొన్నారని తెలుస్తున్నది.

కమిషన్ సభ్యులలో మొదటిబృందం రేపు ఇక్కడినుంచి బయలుదేరి ఢిల్లీ వెడుతుంది. శనివారంనాటికి అందరూ అక్కడికి చేరగలరు.

పాకిస్థాన్‌లో చేరిన పంజాబు సంస్థానాలు రెండింటిలోను ఒకటియైన బహవల్‌పూర్ సంస్థానంలో త్వరలోనే రాజ్యాంగసంస్కరణలు అమలులోనికి రాగలవని తెలుస్తున్నది.

స్వాతంత్ర్య దినోత్సవంనాడు విపరీతంగా వర్షాలు కురవడంచేత హరిద్వార్‌నుంచి ముస్సోరీకి వెళ్ళే ... బుధవారంనుండి నిలిపివేయబడినవి.

డీ వెలరా త్వరలో ఆసియాలో పర్యటన ప్రారంభించ గలడట

కరాచీ, ఆగస్టు 18—

ఐర్లెండ్ మాజీ ప్రధాని మిస్టర్ డీవెలరా త్వరలోనే ఇండియా, పాకిస్థాన్, దూర ప్రాచ్య దేశాలలో పర్యటనను ప్రారంభించ గలడని తెలుస్తున్నది.

ఆసియా దేశాల సమస్యలను పూర్తిగా అర్థంచేసుకొనే నిమిత్తమై చాలాకాలం ఈ దేశాలలో పర్యటన చేయాలని ఆయన ఆశిస్తున్నాడట. (యు. పి. ఐ.)

విదేశీయుల పెట్టుబడులకు బర్మా ఆహ్వానం — యు మాంగ్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 17—

బర్మాలో గల ప్రకృతి సంపదను అభివృద్ధిచేయడానికిగాను విదేశీయులు పెట్టుబడులు పెట్టడానికి బర్మా ప్రభుత్వం తయారుచేసిన ప్రణాళికను నేడిక్కడ జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో బర్మా విదేశాంగమంత్రి యు మాంగ్ వెల్లడించాడు.

తన దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఒక్క అమెరికాకుమాత్రమే కాకుండా ఇతరులకుకూడా అవకాశం వుండగలదని, విదేశీయ పెట్టుబడులతో ప్రారంభించబడిన పరిశ్రమలను త్వరలో జాతీయం చెయబోవడం లేదని ప్రభుత్వం హామీ నివ్వగలదని, కనీసం 25 సంవత్సరాలవరకు ఈ విధానం మారబోదని కూడా బర్మా విదేశాంగ మంత్రి స్పష్టపరిచాడు. మూడురోజులనుండి ఈయన అమెరికా ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నాడు.

ఈ సందర్భంలో యు మాంగ్ అన్నదిది:

"బర్మా జాతీయ సంపదకు తగు రక్షణతో విదేశీ పెట్టుబడులకు హామీ, పరస్పరహితకరమైన లాభాలు మున్నగు షరతులతో విదేశీ పెట్టుబడులను స్వీకరించడానికి ఇప్పుడు బర్మా సిద్ధంగావుంది.

"యురేనియమ్, మందుగుండు సామగ్రికి సంబంధించిన పరిశ్రమలను బర్మా ప్రభుత్వమే నిర్వహించుకొంటుంది.

రైల్వేలు, జలమార్గాలు, ఎలెక్ట్రిసిటీ, రేడియో, బొగ్గుగనులు, పంచదార, ఇనుము, ఉక్కు, గంధకద్రావకం మున్నగు పరిశ్రమలను వ్యక్తులు నిర్వహించుకోడానికి వీలుంటుంది. వీటికి విదేశీయులు పెట్టుబడులు పెట్టవచ్చు. ఈ పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టినవారికి ఒక్కొక్క పరిశ్రమను కొంతకాలంవరకు జాతీయం చెయబోమని విడివిడిగా ప్రభుత్వం హామీనిస్తుంది."

కనీసం పాతిక సంవత్సరాలకైనా ఈ విధానంలో ఎలాంటిమార్పు వుండబోదని తాను విశ్వసిస్తున్నట్లు కూడా ఈ సందర్భంలో యుమాంగ్ అన్నాడు.

యుద్ధ సామగ్రి ఖరీదుచేయడానికి, దీని డివిడెండ్లు పంపడానికి పెట్టుబడిపెట్టిన ధనాన్ని ఇతర దేశాలకు పంపవచ్చునని, ఇందుకు అవసరమైన పెట్టుబడి పెట్టడానికి తగిన స్టర్లింగ్ నిల్వలు బర్మాకు కలవని కూడా అన్నాడు.

బర్మా అంతర్యుద్ధం:

కరెన్ స్థావరాల పునరాక్రమణ

విప్లవకారులకు విపరీత నష్టం

రంగూన్, ఆగస్టు 17—

రంగూన్‌కు ఈశాన్యంగా 250 మైళ్ళ దూరములో వున్న కరెన్నీ సంస్థానపు రాజధాని అయిన లోయిక్వా సమీపంలోనున్న తున్ నగరంపై కరెన్ విప్లవకారులు సాగించిన ముట్టడిని ప్రభుత్వ సేనలు నేడు ప్రతిఘటించినవని, ఈ సంఘర్షణలో 41 మంది విప్లవకారులు మరణించారని బర్మా సైనిక రేడియో వెల్లడించింది.

భీకరంగా పోరాటం జరిగిన పిమ్మట, ముట్టడికి వచ్చిన దాదాపు 600 మంది విప్లవకారులు చెల్లాచెదరై పారిపోయారు.

ఎగువ బర్మాలో మాండలేకు ఉత్తరంగా స్వెబూ జిల్లాలో విప్లవకారుల స్థావరాలను కొన్నింటిని ప్రభుత్వసేనలు పునరాక్రమించుకున్నట్లుకూడా రేడియో వెల్లడించింది.

రంగూన్-ప్రోమ్ రైలుమార్గంలో ప్రధాన కూడలిస్థానమైన లెట్‌పాడన్‌ను ప్రభుత్వ సేనలు పునరాక్రమించుకొన్న వార్తనుకూడా రేడియో ధ్రువపరచింది.

సిరియాలో మిలిటరీ సెన్సార్ నిర్బంధాల తొలగింపు

బారకాసులకు తిరిగి సైన్యాలపోకడ

డమాస్కస్, ఆగస్టు 17—

సిరియన్ సైన్యాలన్నీ రాజధాని నగరం డమాస్కస్ దగ్గర 48 గంటలపాటు పికెటింగ్ చేసినపిమ్మట తమ బారకాసులకు తిరిగి వచ్చాయి.

మిలిటరీ సెన్సారు నిర్బంధాలుకూడా రద్దు చేయబడ్డాయి.

కర్నల్ జయిం ప్రభుత్వం నిర్బంధించిన రాజకీయ ఖైదీలు అనేకులు విడుదలచెయ్యబడ్డారు.

మంత్రివర్గం కర్నల్ సామీ హెన్నవికి ఆయన చేసిన సేవకు కానుకగా ఒక సువర్ణ పతాకాన్ని సమర్పించింది.

ఇండియా-పాకిస్థానల అభ్యుదయ దృక్పథం

బాల్టిమోర్ పత్రిక ప్రశంస

బాల్టిమోర్, ఆగస్టు 17—

ఇండియా, పాకిస్థానలు స్వాతంత్ర్యం పొందిన తరువాత రెండు సంవత్సరాలలో సాధించిన ఘనవిజయాలను ఉగ్గడిస్తూ "బాల్టిమోర్ సన్" పత్రిక నేడు సంపాదకీయం వ్రాసింది.

ప్రథమంలో ఎన్ని చిక్కులను ఎదుర్కొన్నా ఇండియాలో అత్యుత్కృష్ట విధానం, స్వాతంత్ర్య వ్యవస్థను సుస్థిరపరచడం, అధికారపోట్లు తక్కువచేసుకొనడం, అనేక అభ్యుదయ ప్రణాళికలను తయారుచేసి అమలుపరచడం గమనార్హమైన విషయమని ఆ సంపాదకీయంలో పేర్కొనబడింది. అన్నిటికంటె ముఖ్యమైన సంగతి ఇండియా-పాకిస్థానల లోలోపల ఎంత విద్వేషంవున్నా కామన్‌వెల్తులో సభ్యత్వం కలిగి వుండటమేనని కూడా వివరించింది.

ఫూచౌ ఓడరేవు కమ్యూనిస్టుల వశమైనమాట నిజమేనట

—కాంటన్‌లో కర్ఫ్యూ ప్రకటన

హాంగ్‌కాంగ్, ఆగస్టు 16—

దక్షిణచైనాలో పెద్ద రేవుపట్టణం, ఫూకిన్‌రాష్ట్ర రాజధాని ఫూచౌనగరం కమ్యూనిస్టుల కైవసమైందని చైనా జాతీయ ప్రభుత్వం అంగీకరించినట్లు అఫిషియల్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ నేటిరాత్రి ప్రకటించింది.

కమ్యూనిస్టులు ఫూచౌనగరాన్ని స్వాధీనం చేసుకున్నారన్న వార్త వచ్చినవెంటనే కాంటన్ నగరంలో గతరాత్రి కర్ఫ్యూ అమలుపరచబడింది.

అనవసరంగా ప్రాణ, వస్తు నష్టం కలగకుండా చేయడానికే కోమింగ్‌టాంగ్ సైన్యాలు వెనుకకు ఉపసంహరించబడినవని ఈ వార్తలో పేర్కొనబడింది.

కమ్యూనిస్టు ప్రధాన బలగాలను ఎదుర్కొని, "అమీ, తుమీ" తేల్చివేయగల తీరులో ఒకటి రెండు ఘోర సంగ్రామాలు సాగించి వారిని చిత్తుగా ఓడించివెయ్యడానికి కోమింగ్‌టాంగ్ సేనాపతులు క్రొత్త ఎత్తులు వేస్తున్నారని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

నిషిద్ధ ప్రాంతాలుగా కాంటన్ ప్రభుత్వం ప్రకటించినపోర్టులకు చైనా ఓడరేవులకు ... వెళ్ళరాదని సైనిక (ఫార్మోజా)లోని సైనిక కార్యాలయం నుంచి నేటి రాత్రి ప్రకటించబడింది. ఈ నిషేధాజ్ఞలను ధిక్కరించే నౌకాధిపతులకు, నావికులకు తగు శిక్షలు విధించబడడమే కాకుండా, వారినౌకలు సైతం స్వాధీనం చేసుకోబడగలవని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

కమ్యూనిస్టు సేనావాహినులు కాంటన్, హాంగ్‌కాంగ్ నగరాలద్వారా దక్షిణాభిముఖంగా ముందుకు వస్తున్నందున కాంటన్‌కు 120 మైళ్ళదూరంలో వున్న ఒకనగరాన్ని పౌరులందరు ఖాళీచేసి వెయ్యవలసిందని ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది.

కమ్యూనిస్టు సేనలు క్వాంటంగ్‌రాష్ట్ర సరిహద్దులను దాటారన్న వార్తలు వాస్తవదూరములని కాంటన్‌లో ప్రభుత్వ ప్రతినిధి నేడు ప్రకటించాడు. కాని ఖాళీచేసివేయవలసిందని ప్రభుత్వం ఆదేశించిన కోకాంగ్ నగరంమాత్రం క్వాంటంగ్ రాష్ట్రం సరిహద్దులలోనే వున్నది.

క్వాంటంగ్ రాష్ట్రంలో కమ్యూనిస్టు గొరిల్లాలు పనిచేస్తున్నారని ఈ ప్రభుత్వ ప్రతినిధి అంగీకరించాడు, కాని వీరందరిని అతిత్వరలోనే ఏరివేయగలమనికూడా ఈయన అన్నాడు.

ఫూచౌ నగరాన్ని కమ్యూనిస్టులు స్వాధీనం చేసుకొన్నారన్న వార్తరాగానే కాంటన్ నగరంలో గతరాత్రి కర్ఫ్యూ ఉత్తరువు అమలుజరుపబడింది.

హ్యూనాన్ రాష్ట్రంలో, చాంగ్షాకు నైరుతిదిశగా 45 మైళ్ళ దూరంలోవున్న కమ్యూనిస్టు నాయకుడు మావో జన్మస్థానం హిసియాంగ్-టాన్‌ను ఆక్రమించుకొన్నారని కోమింటాంగ్ ప్రతినిధి అన్నాడు.

హెంగ్‌యాంగ్ రైల్వే కేంద్రానికి 65 మైళ్ళ దూరమునవున్న షాలింగ్‌ను కూడా కమ్యూనిస్టులు స్వాధీనం చేసుకొన్నారని ఇతడు అన్నాడు. వాయువ్యచైనాలో కమ్యూనిస్టుసేనాని జనరల్ సింగ్-చౌ-హావా సేనలు కాన్సురాజధాని లాంచౌకు దగ్గరలోవున్న సింగియా, పింగ్యూన్ నగరాలకు చేరినట్టు ఈయన అంగీకరించాడు.

చైనా జాతీయ విమాన సంస్థ కర్మాగారాలను స్వాధీనత చేసుకున్నట్లు హాంగ్‌కాంగ్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

కాంటన్ ప్రభుత్వం అమలుజరుపుతున్న ఆర్థిక దిగ్బంధనంవల్ల షాంగ్‌హైలోని వర్తకమంతా గత రెండుమాసాలుగా స్తంభించిపోయింది. అందువల్ల ఈ ఆర్థిక దిగ్బంధాన్ని తొలగించడానికి తగుచర్యలు తీసుకోవలసిందిగా అక్కడి బ్రిటిష్ వర్తకులు బ్రిటిష్ ప్రభుత్వాన్ని అభ్యర్థించగలరని తెలుస్తున్నది.

మావో బ్రతికే ఉన్నాడా?

హాంగ్‌కాంగ్, ఆగస్టు 17—

చైనా కమ్యూనిస్టు నాయకుడు మావో సీటుంగ్ చాంగ్షాదగ్గర ఇటీవల తమకు లొంగిపోయిన కుమింగ్‌టాంగ్ సేనలో ఉద్యోగులకు, సైనికులకు ఒక తంతివార్త పంపించాడని కమ్యూనిస్టుల స్వాధీనంలోవున్న పీపింగ్ రేడియో ప్రకటించింది.

కమ్యూనిస్టు నాయకుడు మావో క్షయవ్యాధి కారణంగా జూలైలో పీపింగ్‌లో మరణించాడని విదేశ రేడియోలు ప్రచారం చేసిన వార్తను గురించి పీపింగ్ రేడియో అసలు ఏమీ ప్రస్తావించలేదు.

యాంగ్ట్సీనదీ ముఖద్వారంలో బ్రిటిష్ నౌకలు ఇటీవల తీసుకొన్న "శత్రుచర్యల"వల్ల చైనా ప్రభుత్వం బ్రిటన్‌కు తన అధికారాన్ని తెలియచేసిందని అఫిషియల్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

కాంటన్‌లోని బ్రిటిష్ కాన్సలేట్ జనరల్ కార్యాలయాన్ని మూసివేయకుండా ఉండడానికే బ్రిటిష్ ప్రభుత్వం నిశ్చయించుకొందని బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి నేడు ప్రకటించాడు. ఈ సమస్య బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్ నిర్ణయానికి వదలిపెట్టబడిందని తెలుస్తున్నది.

ఈ సాన్య చైనాలో బ్రిటన్, అమెరికాలు ఎటువంటి విధానాన్ని అవలంబిస్తున్నవని చెప్పడానికి ఇటీవల బ్రిటన్ చేసిన విన్నపమే మంచి నిదర్శనమని అధికారులు సూచిస్తున్నారు.

ఇజ్రాయల్ - అరబ్ ముఖాముఖీ చర్చలు

స్తంభించిన ఆస్తుల విడుదల విషయంలో

లూజాన్, ఆగస్టు 16—

పాలస్తీనా వివాద పరిష్కారం నిమిత్తం రెండునెలలనుంచీ మిత్రరాజ్యసమితి మధ్యవర్తుల ఆధ్వర్యంలో చర్చలు సాగిస్తున్న అరబ్-ఇజ్రాయల్ ప్రతినిధివర్గాలు గత జూలైలో యుద్ధం ప్రారంభమైనప్పటినుంచి పరస్పరం స్తంభింపచేసుకొన్న ఆస్తుల విడుదలను గురించి చర్చించడంకోసం తొలిసారిగా ఒకే టేబుల్‌దగ్గర నిన్న ముఖాముఖీ చర్చలు జరిపారు.

ఇంతవరకు వీరు ప్రతిసమస్యపైన తమతమ అభిప్రాయాలను మధ్యవర్తులద్వారానే తెలియజేసుకొంటూ వచ్చారు.

ఉభయ ప్రతినిధివర్గాలు తమ ఆస్తులను పౌండ్ స్టర్లింగ్‌కు పౌండ్‌స్టర్లింగ్ వినిమయంలో విడుదల చేసుకోడానికి సమ్మతించారు.

ఇజ్రాయల్ పౌరులకు నిర్బంధ సైనికశిక్షణ

ప్రధానిచే క్రొత్త బిల్లు ప్రతిపాదన

టెల్‌అవీవ్, ఆగస్టు 16—

18 నుండి 26 సంవత్సరాలలోపు వయస్సు కలిగివున్న ఇజ్రాయల్ వివాహిత అవివాహిత ప్రతివారూ రెండేండ్లు నిర్బంధ సైనికశిక్షణను పొందితీరాలని ఇజ్రాయల్ పార్లమెంటులో నిన్నరాత్రి ప్రధాని డేవిడ్ బెన్‌గూరియన్ వెల్లడించాడు.

ఈ సైనికశిక్షణ కేంద్రాలలో శిక్షణ పొందడానికి ఇజ్రాయల్ సైనికాధికారులకు అవకాశమివ్వవలసిందని ప్రాచ్య, పాశ్చాత్య రాజ్యాలను ఇజ్రాయల్ ప్రభుత్వం అర్థించినట్లుకూడా ఈ సందర్భంలో ఇజ్రాయల్ ప్రధాని వెల్లడించాడు.

సెక్యూరిటీ సర్వీసు బిల్లును ప్రతిపాదిస్తూ పై సంగతి వెల్లడించాడు. నిర్బంధ సైనికశిక్షణ పొందవలసిన రెండు సంవత్సరాలలోను ఒక సంవత్సరం వ్యవసాయపు పని, రెండవ సంవత్సరం కేవలం సైనిక శిక్షణ పొందవలసి వుంటుంది.

సైనిక శిక్షణతోపాటు వ్యవసాయపు పనికూడా నేర్పించే దేశం ఇజ్రాయల్ ఒక్కటేనని కూడా ప్రధాని అన్నాడు.

అమెరికా, కామన్‌వెల్త్‌ల మధ్య టెలిగ్రాముల బట్వాడా

లండన్ సమావేశంలో క్రొత్త గరిష్ఠధరల నిర్ణయం

లండన్, ఆగస్టు 15—

అమెరికా, కెనడాతప్ప తక్కిన కామన్‌వెల్త్ దేశాల మధ్యపోయే టెలిగ్రాములకు క్రొత్తగ నిష్కర్షించబడిన గరిష్ఠధరలు త్వరలోనే ఆయా దేశాల ప్రభుత్వాలకు సిఫార్సుచేయబడగలవు.

ఈ విషయం టెలిగ్రామ్ మున్నగు వార్తల రవాణా సౌకర్యాలకు సంబంధించి లండన్‌లో మొన్న శుక్రవారంతో ముగిసిన అమెరికా, కామన్‌వెల్త్ దేశాల ప్రభుత్వ ప్రతినిధుల సమావేశంలో నిశ్చయించబడింది.

సమావేశంలో అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్, దక్షిణాఫ్రికా, ఇండియా, పాకిస్థాన్, లంక, దక్షిణ రొడీషియా ప్రభుత్వాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇండియా రవాణాశాఖ ఉపమంత్రి మిస్టర్ ఖుర్షేద్‌లాల్, తంతి తపాలాశాఖకు చెందిన మిస్టర్ యం. ఏ. జె. వాస్‌నాయక్ ఇండియాకు ప్రాతినిధ్యం వహించారు.

హంగరి క్రొత్తరాజ్యాంగం

బుడాపెస్ట్, ఆగస్టు 17—

హంగేరి ఉపప్రధాని మత్యాస్ రకోసీ హంగరీ క్రొత్తరాజ్యాంగాన్ని నేడు అసెంబ్లీలో ప్రతిపాదించాడు.

కాల్గేట్ టూత్ పౌడరు

ఈ దంతములు ఎంతో సులభముగా సహజమగు కాంతిని కలిగియుండుట గమనించుడు! అని దంతవైద్యులు చెప్పుచున్నారు.



కాల్గేట్ టూత్ పౌడరును 2 విధముల ప్రతిదినము వాడుచున్నచో దంతములు మెరియుచు మిక్కిలి పరిశుభ్రముగా యుండును దంతములమీద పేర్పడు పాచిని ఇట్టే సులభముగా పోగొట్టి దంతములు ప్రకాశించునట్లు చేయుడు-

1 ఉదయము, రాత్రి 2 నిముషములు దంతములను కాల్గేట్ టూత్ పౌడరుతో రుద్దుడు

2 అన్ని వైపులను అనగా దంతముల ముందు, లోపల, నములు భాగములు కుంచెతో రుద్దుడు.

3 బ్రష్‌తో పైనుండి క్రిందికి దిగువకు రుద్దుడు.

పెద్ద సైజును తీసుకొన్నచో చెం తక్కువ.

దంత వైద్యుని సలహా ప్రకారము నేడే మీరు వాడుడు

పెద్దసైజును తీసుకొన్నచో చెంతక్కువ

ఇది కాల్గేట్‌వారి సుప్రసిద్ధమగు పౌడరు

చిత్రకోట కొండల మూలికలు

ఆస్తమా నివారణకు

ప్రపంచ ప్రసిద్ధిపొందిన శక్తి వంతమైన ఔషధము బొనవరం. ఒక్క మోతాదుతో ఆస్తమా నివారించును 7.9.49 తేదీ పూర్ణిమనాడు తీసుకోవలసివున్నది. ఇంగ్లీషులోకాని, హిందీలోకాని వెంటనే వ్రాయండి.

MAHATMA SRI SEWA MANDAL,
P O, Chitrakot (Banda), U P

★ ★ ★ ★ ★

షూస్ కొనుటకు సులభమైన మార్గము!

మంచి షూస్ పొందుటకు ఒకే ఒక మార్గముగలదు. అదేదన పేరుగాంచిన మార్కుగల షూస్ కొనుడు: ఫ్లెక్స్ షూస్ చాలా మంచివి. అడుగు భాగమునందు పేరు వుండును. ఫ్లెక్స్ షూస్ అందమైనవి. మెత్తనైనవి. చాలా కాలము వచ్చును. సమీపములో ఫ్లెక్స్ షాపులుకుపోయి, మీకు సరిపోవు క్రొత్త రకములు చూడండి. ఫ్లెక్స్ డీలర్లవద్ద ప్రతిచోట దొరకును.

మంచిరకము తీసికొండి ఫ్లెక్స్ కొనండి

PRICES TO SUIT ALL

బోర్గాన్	రు. 19-8
మి-బోర్గాన్	,, 19-8
స్కీ షూస్	,, 19-8
డెర్బీ షూస్	,, 15-8
ఆక్స్‌ఫర్డ్	,, 15-4
ఫుల్ స్లిప్పర్స్	,, 16-4
(గిప్సీ)	,, 15-4
ఎలీమ్ షూస్	,, 12-4
ఫుట్‌బాల్ షూస్	,, 15-12
సమ్మర్ సాండల్స్	,, 14-8
బాయిస్ షూస్	,, 13-8
పిల్లల షూస్	,, 5-10

(ప్రతిజత మెళ్లకొంది పనిచేయును)

P110

FLEX Reliable Shoes

పురుషులు, బాలురు, బిడ్డలకు

తయారు చేసేవారు: నార్త్ వెస్ట్ టానరీ కంపెనీ, కాన్పూరు.

సావిక ఫ్లెక్స్ వ్యాపారులు: కరీమ్ షూ మార్టు (రాజ్వే ... ఎదురుగా) మద్రాసు

"కృష్ణా అండ్ కో.,"

ఇండియా కానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

ఇజారాదార్లు

(విజయవాడ)

మెస్సర్స్: రాకా కార్పొరేషన్ లిమిటెడ్

39 - సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు

వారిని మద్రాసు రాజధానికి సేల్సుతోసహా సోల్ డిస్ట్రిబ్యూటర్లుగా నియమించినామని తెలియపరుచుటకు సంతోషించుచున్నాము.

రేడియో వార్తల పట్ల శ్రోతల అభిప్రాయం

తెలుసుకోడానికి ఆలిండియారేడియో కృషి

బొంబాయి, ఆగస్టు 18—
ఆలిండియా రేడియో సాగిస్తున్న వార్తాప్రసారం పట్ల శ్రోతల వైఖరిని తెలుసుకొనే నిమిత్తం శ్రోతల అభిప్రాయాలు సేకరణకై ఒక ప్రశ్నావళిని తయారుచేసి తగు సమాధానాలను ... కొద్దికాలం ... సుమారు 30,000 మంది శ్రోతలకు పంపుతున్నది.

ఆంగ్లంలో వార్తల ప్రసారానికి సంబంధించి ప్రసారం జరిగేవేళలు, వార్తలు చెప్పబడవలసిన కాలపరిమితి, ఉపయోగించబడుతున్న భాష, బాంబులలో ... అంశాలను మనస్సులో వుంచుకొని ఈ ప్రశ్నావళి రూపొందించబడింది.

హిందూస్థానీలో వార్తల ప్రసారానికి సంబంధించి కూడా ఇటువంటి మరొక ప్రశ్నావళి కూడా అనేక మంది శ్రోతలకు పంపబడుతున్నది.

శ్రోతలు దీనికి ఉత్సాహంతో తగు సమాధానాలను పంపినట్లయితే వార్తల ప్రసారం పట్ల శ్రోతల వైఖరిని తెలుసుకోడానికి ఈ విధానం చక్కగా ఉపయోగపడగలదని ఆశించబడుతున్నది.

కలకత్తాలో స్పెషల్ పోలీసు దళం

కలకత్తా, ఆగస్టు 17—
సంఘవిద్రోహశక్తులను అరికట్టడంలో పురజనుల సహకారాలను పొందే నిమిత్తమై, స్పెషల్ పోలీసుదళంలో పౌరులను చేర్చుకోడానికి కలకత్తా పోలీస్ కమిషనర్ తయారు చేసిన ప్రణాళిక పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అనుమతి పొందవలసి వున్నది.

ఈ ప్రణాళిక ఆమోదించబడినట్లయితే నగరంలోని వివిధ ప్రాంతాలలోను పౌరులు ఈ దళాలలో చేర్చుకోబడగలరని కూడా పోలీస్ కమిషనర్ చెప్పారు.

రేపల్లెతాలూకా కమ్యూనిస్టుల అరెస్టు

రేపల్లె, ఆగస్టు 17—
రేపల్లె తాలూకాలో కమ్యూనిస్టులకోసం సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వరదరాజ సాగించిన వేటలో మొత్తంమీద 11 మందిని అరెస్టు చేసినారని, వారిలో ప్రముఖులు కొందమంది కలరని తెలుస్తున్నది.

ఒక వారంలోగా అరెస్టయిన కమ్యూనిస్టులను బాపట్ల తరలించి, స్పెషల్ మేజిస్ట్రేటు 144 వ సెక్షన్ క్రింద చేశారు.

మద్రాసు ఆహార మంత్రి కారుపై బాంబులు ప్రయోగం

కాయలోవున్న మంత్రిగారు గమనించనే లేదట

మద్రాసు, ఆగస్టు 17—
స్వాతంత్ర్య దినోత్సవం నాడు మద్రాసు ఆహార శాఖ మంత్రి మిస్టర్ రోష్ విక్టోరియా ప్రయాణం చేస్తున్న కారుమీద బాంబులు విసరబడినట్లు మద్రాసు ప్రభుత్వానికి కోయంబత్తూరు కలెక్టర్ తంతిద్వారా తెలియ జేశారు.

ఇందువల్ల కారుకొద్దిగా పాడైపోవడం మినహా ఎవరూ గాయపడలేదు.

బాంబు ప్రయోగం విషయం ఇంతవరకు చేరేవరకు మిస్టర్ రోష్ విక్టోరియా గమనించనే లేదని, మోటారు ఎక్కడో టైరు అట్టిదై వుంటుందని అనుకున్నారని మద్రాసు ప్రభుత్వ నేడు విలేకరులకు తెలియజేశారు.

పూర్తి వివరాలు తెలియజేయాలని ప్రభుత్వం కలెక్టరును ఆదేశించింది

మధుర ప్రేలుడులో మరణించిన వారి సంఖ్య 23

మధుర, ఆగస్టు 17—
గత శనివారం ... సంభవించిన ప్రేలుడు ... ఆస్పత్రిలో ... 11 మంది ... చనిపోయారు.

ఇంతవరకు మరణించినవారి సంఖ్య 21.

ప్రేలుడు ... కారణం ... తెలియలేదు.

అమెరికా రాయబారి

మద్రాసు, ఆగస్టు 17—
ఢిల్లీలోని అమెరికా రాయబారి మిస్టర్ లాయ్ హెండర్సన్ రేపు చెన్నపురి వస్తున్నారు

మద్రాసు గవర్నరుకు అతిథిగా గిండీలో మిస్టర్ హెండర్సన్ ఇక్కడ వుంటారు.

రాజస్థాన్ యూనియన్ ... సంయుక్తరాష్ట్రంగా ... ప్రాంతాలను ఒకే మారిన ... ప్రయత్నిస్తున్నట్టు రెవిన్యూమంత్రి శ్రీ గోకులభాయి ... తెలిపారు.

షోయెబుల్లా హత్యకై జరిగిన కుట్ర

కత్తి పదునా? కలం పదునా?

గుల్బర్గా, ఆగస్టు 17—
"కత్తి పదునా? కలం పదునా?" అనే విషయం నేడు రజ్వీ విచారణ సందర్భంలో చర్చకు వచ్చింది.

రజ్వీ కొన్ని అంశాలను గుర్తుపెట్టుకుని, తనకు తగు సూచనలు ఇవ్వవలసివుంటుంది గనుక, కలం, కాయితం ఉపయోగించడానికి ఆయనకు అనుమతి ఇవ్వాలని ఆయన తరఫు వకీలు నవాబ్ అన్వర్ యార్ జంగ్ స్పెషల్ ట్రిబ్యునల్‌ను కోరారు.

"కత్తికంటే కలం పదునైనది" అని వ్యాఖ్యానించారు స్పెషల్ ట్రిబ్యునల్ అధ్యక్షుడు మిస్టర్ జె. ఏ. పింటో. "జెయిలు నిబంధనలను అనుసరించి కలం, కాయితం సరఫరా చెయ్యడానికి అవకాశం వుందేమో చూస్తాను" అనికూడా ఆయన అన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ యతిరాజ్ కేసును ప్రారంభిస్తూ, సహజంగా కత్తికంటే కలమే పదునైనదని, కాని, ఈ కేసులో కలంకంటే కత్తే పదునైనదని నిరూపించడానికి తను ప్రయత్నిస్తున్నానని అన్నారు.

రజ్వీ కేసులో అఫ్సర్ కథనం

సికింద్రాబాద్, ఆగస్టు 17—
"ఇమ్రోజ్" పత్రిక సంపాదకుడు షోయెబుల్లాఖాన్ హత్య విచారణ గవర్నమెంటు ప్రాసిక్యూటరు శ్రీ వి.ఎల్. యతిరాజ్ గారు, కాశింరజ్వీ, మునిమ్‌ఖాన్, మోషిన్ రజాలను విచారణచేస్తున్న స్పెషల్ ట్రిబ్యునల్ వారికి తెలియచేశారు.

కుట్ర, హత్య, హత్యా ప్రోత్సాహం చేసిన నేరాలక్రింద పైన పేర్కొనబడిన ముద్దాయిలు విచారణ చెయ్యబడుతున్నారు.

పిమ్మట, యతిరాజ్ గారు అఫ్సరు అలీని సాక్షి పరీక్ష చేశారు

కోర్టువారికి యతిరాజ్ గారు క్రింది విధంగా తెలియజేశారు.

"రజాకార్, సంస్థకు కాశింరజ్వీ లీడరు ... రాజకీయ కారణాలకై షోయెబుల్లాఖానును హత్య చెయ్యడానికి రజ్వీ కుట్ర పన్నాగం ప్లాన్ వేసి, ... హంతకులను ప్రోత్సాహ పరిచారు.

"షోయెబుల్లాఖాన్, కాశిం రజ్వీ విధానాన్ని తన పత్రికలో ఎదేవలే విమర్శించేవారు.

"అందువల్ల షోయెబుల్లాపై రజ్వీకి ఆగ్రహం కలిగింది ఆకారణంచేత, 1948 ఆగస్టు 2వ తేదీ అర్ధరాత్రి 1-30 నిముషాలకు రజ్వీ షోయెబుల్లాను ఘోరంగా హత్యచేయించారు. తన ఆఫీసునుంచి షోయెబుల్లా వస్తుండగా అతని ఇంటిసమీపంలో హత్యచెయ్యబడ్డారు.

'షోయెబుల్లాను మొదట తుపాకితో కాల్చి, ఆ పిమ్మట అతని చేతులను తెగగొట్టారు. షోయెబుల్లాకు బలమైన గాయాలు తగలడంచేత, తెల్లవారుజాము 5-30 నిముషాలకు మరణించారు. ఆ సమయంలో ఆయన బావ ఇస్మాయిల్‌ఖాన్‌కు కూడా గాయాలు తగిలాయి."

గవర్నమెంటు ప్రాసిక్యూటర్ యతిరాజ్ గారు ఇంకా క్రిందివిధంగా వాదించారు.

"షోయెబుల్లాఖాన్‌ను హత్య చెయ్యడానికై మునిమ్‌ఖాన్‌ను, మోషిన్ రజాను అఫ్సర్ అలీ ఏర్పాటు చేయడానికి సాధ్యంపుంది. మునిమ్‌ఖాన్, మోషిన్ రజాలు రెండవ, మూడవ ముద్దాయిలు. 1948 అక్టోబరు 5వ తేదీవరకు షోయెబుల్లాఖాన్ హంతకుల జాడ తెలుసుకోడానికి ఎట్టి ఆధారం లభించలేదు. ఆ తేదీన షోయెబుల్లాఖాన్ బావ ఇస్మాయిల్‌ఖాన్ రెండవ ముద్దాయి చవ్వల్ బజారులో ఒకదారిలో పోతుండగా చూశారు. అప్పుడు, షోయెబుల్లాను హత్య చేసినవాడు ఇతడేనని ఇస్మాయిల్‌ఖాన్ గుర్తుపట్టారు. 1948 అక్టోబరు 5వ తేదీన మునిమ్‌ఖాన్ అరెస్టు చెయ్యబడ్డారు. ఒక మాజిస్ట్రేటువద్ద తన నేరాన్ని అంగీకరించారు.

"ఇదేవిధంగా, 1948 అక్టోబరు 15వ తేదీన అరెస్టుచెయ్యబడిన మోషిన్‌రజాకూడా ఒక మాజిస్ట్రేటు ముందు తన నేరాన్ని అంగీకరించారు.

"తనను వ్యతిరేకంగా పత్రికలో వ్రాయవద్దని షోయెబుల్లాను హెచ్చరించడానికి కాశిం రజ్వీ కబురు పంపించడానికి కోరెడు సాక్ష్యాలు వున్నాయి. తనకు వ్యతిరేకంగా వ్రాయడంవలన అనర్ధాలు రాగలవని రజ్వీ హెచ్చరించినట్టుగా కూడా అనేక నిదర్శనాలు కలవు.

"ఈ కిరాతక కృత్యాన్ని జరపడానికై అఫ్సర్ అలీకి రజ్వీ ఒక రివాల్వరు ఇచ్చినట్లు సాక్ష్యం కలదు

"1948 ఆగస్టు 19వ తేదీన ఒక బహిరంగ సభలో రజ్వీ ఉపన్యసిస్తూ, తనపై పత్రికలలో విమర్శలుచేసే వారిచేతులు నరకబడతాయని హెచ్చరించారు. ఈ హెచ్చరిక ప్రకారం, షోయెబుల్లా చేతులు నరకబడ్డాయికూడా."

చట్టంలో అనుమతించబడిన అన్నిటికన్నా కఠిన శిక్షను ముద్దాయిలకు విధించాలని యతిరాజ్ గారు వాదించారు.

క్రాసుపరీక్షలో అఫ్సర్ చెప్పిన వివరాలు

గవర్నమెంటు ప్రాసిక్యూటర్ క్రాస్ పరీక్ష చెయ్యగా అఫ్సర్ అలీ క్రిందివిధంగా చెప్పారు:

"నాకు ... సంవత్సరాల వయస్సు. ... ఎ. ఆర్. పి. ... పనిచేసాను. ఇండియా ప్రభుత్వం పోలీసు చర్య తర్వాతనుండి నాకు ఉద్యోగంలేదు

'నేను స్కూలులో చదువుతుంటున్న రోజుల నుంచి నా రాజకీయ జీవితం ప్రారంభమయింది. వార్డు ...కు చెందిన మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంఘానికి మూడు సంవత్సరాలపాటు ప్రెసిడెంటుగా వున్నాను. షోయెబుల్లా ఖాన్ వున్నపేట ... పోలీస్ స్టేషన్‌లో వుంది. ... కాశింరజ్వీ ... ప్రెసిడెంటు గనుక. ... అధ్యక్షునిగా నేనే షోయెబుల్లాఖాన్‌ను తరుచు కలుసుకొనడం జరిగేది

"హత్యజరగడానికి ముందునెలలపూర్వం కాశిం రజ్వీ ఆఫీసు దారుస్సలాంలో వున్నాను.

అక్కడ ప్రజాసంబంధాల ... కాశిం రజ్వీ, ... నొక కార్యక్రమాన్ని అప్పగించడానికై తగిన మనిషి దొరకకపోవడం విచారించ వలసిన విషయం అని అన్నారు.

"మజ్లిస్ అధ్యక్షుడైన రజ్వీకి తగిన మనిషి దొరకక పోవడమేమిటా అని ఆశ్చర్యపడ్డాను. రజ్వీ ఏమి చెయ్యడానికి కోరదలచేట్టుగా పెద్ద నిట్టూర్పు విడిచారు.

"షోయెబుల్లా హత్య జరగడానికి మూడు, నాలుగు నెలలపూర్వం నేను తిరిగి దారుస్సలాంకు వెళ్ళాను. కాశిం రజ్వీ ఇంతకుపూర్వం నాతో జరిపిన సంభాషణ ప్రసక్తితెచ్చి, "ఇమ్రోజ్ పత్రిక ఎడిటర్ షోయెబుల్లాఖాన్‌ను ఎరుగుదువా?" అని నన్ను ప్రశ్నించారు.

"నాకు తెలుసునని, నేను వుంటున్న వార్డులోనే వున్నాడని చెప్పాను. పిమ్మట, ఇమ్రోజ్ పత్రిక విధానం హైదరాబాద్‌లోని ముస్లిముల ప్రయోజనాలకు వ్యతిరేకమైనదనీ, అది అలావుండగా తనను వ్యక్తిగతంగా ఆ పత్రిక తీవ్రంగా విమర్శిస్తున్నదనీ, సంస్థానంలో పరిస్థితి విషమంగా వున్నందున షోయెబుల్లాను హత్యచెయ్యడం అవసరమనీ రజ్వీ అన్నారు.

"పిమ్మట నేను సంకోచిస్తూ రజ్వీతో, నాది మెత్తని మనస్సు అనీ, పెద్ద కుటుంబాన్ని పోషించవలసిన భారం నామీదవున్నదనీ చెప్పాను.

"వెంటనే రజ్వీ నన్ను స్వయంగా ఆహత్యను చెయ్యనవసరంలేదనీ, ఒక రజాకార్ చేత చేయించమనీ చెప్పారు. కాని, నాకు గూండాలతో పరిచయం లేదని చెప్పాను.

"అందుమీద రజ్వీ, ఇది ప్రెసిడెంటు ఆజ్ఞ దానిని శిరసావహించి తీరాలి అని హెచ్చరించారు. అయితే యోచిస్తాను అని బదులు చెప్పాను.

'నేను ప్రెసిడెంటునయిన ప్రముఖ ... కార్యదర్శి అబ్దుల్ ఖాదర్‌కు, నాతో రజ్వీ సంభాషణ గురించి చెప్పాను. ఈ పనిని నేను చెయ్యరాదనీ, ఇంకొకరు చెయ్యవలసివస్తుందనీ ఆయన నన్ను హెచ్చరించారు

"హత్య జరగడానికి ఏ రెండుమూడు రోజుల పూర్వం రాత్రి ఇది గంటలవేళ రజ్వీ నన్ను టెలిఫోన్‌లో పిలిచారు. మరిక పేటకాని తన యింటికి రమ్మని టెలిఫోన్‌లో చెప్పారు.

"హడావిడిగా బట్టలు మార్చుకొని, రజ్వీ యింటికి వెళ్ళాను. అప్పుడతను లీప్ అంజిరీను క్వాజా పజీముద్దీన్‌తో మాట్లాడుతున్నారు. పజీముద్దీన్ వద్ద నైన్ తుపాకి వుంది. వారి సంభాషణ ముగిసేవరకు నేను రజ్వీ అంగరక్షకుడు సజిద్ హుస్సేన్‌తో మాట్లాడుతూ వున్నాను.

"కొందిసేపటికి, లీప్ ఇంజిరీను సాగనంపడానికి రజ్వీ బయటకువచ్చి, నన్నుగదిలోకి తీసుకు వెళ్ళారు. నాతో తిరిగి షోయెబుల్లాఖాన్ హత్య ప్రసక్తితెచ్చి, పరిస్థితులు క్షీణంగా మారిపోతున్నవంటూ ఎన్నో రెచ్చగొట్టారు.

"హైదరాబాద్ స్వాతంత్ర్యసమరం సాగుతున్నదనీ, జీవన్మరణాల మధ్య వున్నామనీ. ఇటువంటి విషమ సమయంలో షోయెబుల్లాఖాన్ వంటి విద్రోహులను పీకకూడా నులిమించాలనీ రజ్వీ నాకు బోధించారు.

"అందుమీదట, రజ్వీ చెప్పినట్టు చెయ్యడానికి సమ్మతించాను. అయితే, ... మున్నగువాటిని గురించి తిరిగి అతనికి జ్ఞాపకంచేశాను. నాకు ఎన్ని ... కావలసినా ఇవ్వడానికి రజ్వీ హామీ ఇచ్చారు.

'ఇది జరిగిన తరువాత రజ్వీ తన అంగరక్షకుడు నాకు రివాల్వరు ఇచ్చి, తనవద్ద ఇంకే ఆయుధం లేదన్నారు. అంగరక్షకుడు రివాల్వరు ... చూపించి, వాటిని ప్రేల్చడం చెప్పారు.

"రివాల్వరు తీసుకుని 'జేబు'లో పెట్టుకున్నాను: రజ్వీ తన కార్యదర్శి వజీర్ అహమ్మద్‌ను పిలిచి ఆతడివద్దగల రివాల్వరును అంగరక్షకుడు సజిద్ హుస్సేన్‌కు యిమ్మన్నారు. 'ఖుదాహాఫీజ్' అని రెండు సార్లు అతడికి సలాంచేసి వెళ్ళిపోయాను నన్ను యింటిదగ్గర దిగబెట్టవలసినదని అంగరక్షకుని కోరగా, అతను నా వెంట వచ్చాడు.

"రివాల్వరును నా పడకగదిలో దాచాను. పిమ్మట, అంగరక్షకునికి మంచినీళ్ళు తెచ్చిఇచ్చాను. నా ఆందోళనను అతను చూసి, భయపడవలసిన అవసరంలేదంటూ నాకు ధైర్యం చెప్పారు.

"మరునాడు ప్రధాన సాలార్ ... కార్యదర్శి అబ్దుల్ ఖాదర్‌ను కలిసి, క్రిందటిరాత్రి జరిగిన వృత్తాంతాన్ని షోయెబుల్లాను హత్యచేసేనిమిత్తం రజ్వీ ఆజ్ఞాపించిన సంగతి అతడికి వివరించాను.

"అబ్దుల్ ఖాదర్ చాలా ఆందోళన చెందాడు. ... రజాకార్లను ... పంపించడానికి ... చెప్పగా, ఆలోచించి చెబుతానన్నాడు.

"... [illegible]

షోయెబుల్లాను హత్యచెయ్యాలని రజ్వీ ఆజ్ఞాపించిన సంగతి ఎంతవరకు నిజమోనని అతడు తెలుసుకోవాలన్నాడు. ఇది నిజమని అతడికి తెలిసిన తరువాత, రజాకార్లు హత్యచేస్తే తెలిసిపోతాదని అందుచేత ఇది 'రజాకార్లు చెయ్యరాదని' అతడన్నాడు. కాని, రజ్వీఆజ్ఞ పాలించవలసి వున్నది గనుక, హత్య చెయ్యగల ఒక గుంపు ... ఏర్పాటుచేసి తీరాలని నేను గట్టిగా చెప్పాను.

"రెండవ ... మునిమ్‌ఖాన్‌ను యూసఫ్ సూచించాడు. ఆతడు మరునాడు మా యింటికి వచ్చాడు. అతడు ఖాదర్‌తో ప్రమాణం స్వీకరించిన పిమ్మట, షోయెబుల్లాను హత్య చెయ్యాలనే ప్లానును అతడికి బహిరంగ పరిచాను.

"ఈ సంగతి విని మునిమ్‌ఖాన్ సంతోషపడ్డాడు. ఇటువంటి ఉత్తరువుకోసమే ఎదురు చూస్తున్నానన్నాడు. హత్యకోసం మునిమ్‌ఖాన్ ఒకరివాల్వరు యిమ్మని అడిగాడు. ఒకటి, రెండు రోజులలో ఇస్తా నన్నాను. మరునా డతడు తిరిగి వచ్చి, రివాల్వరు యిమ్మన్నాడు. ఇంకా ఒకటి, రెండు రోజులు ఆగవలసిందని చెప్పాను.

"మరునటి రోజున నాదిర్ నగర్ ...కు మజ్లిస్ ప్రెసిడెంటు అమానుల్లా హుస్సేనీ, కార్యదర్శి అబ్దుల్ అలీక్ నాన్నీలు నన్ను కలుసుకున్నారు. వారు పెద్దవారు గనుక, ... రివాల్వరంగా పంపుతామనే ... కాశిం రజ్వీ ప్లానును తెలియచేశాను. ముందు మోషిన్ రజాను వెంటపెట్టుకొని వారు మరునటి రోజున నన్ను కలుసుకున్నారు.

"షోయెబుల్లాను హత్యచెయ్యడానికై ... తోడ్పడడానికి మోషిన్ రజా సిద్ధపడ్డారు. అతడు మెడలో తకతక మెరుస్తున్న తావీజు కట్టుకున్నాడు.

"అరగంటసేపు తరువాత మునిమ్ కూడా వచ్చారు. రజాక్‌ను, అతడికి పరిచయం చేశాను. ఆ పిమ్మట, హత్య కావించే నిమిత్తం మునిమ్‌కు రివాల్వరును యిచ్చాను. దానిని ప్రేల్చడం ఎలాగో అతడు తనకు తెలుసునన్నాడు.

"తరువాత రెండు రోజులవరకు వీరిద్దరు హత్యచెయ్యలేక పోయారు. ఎందుకంటే, అర్ధరాత్రి దాటిన తరువాత షోయెబుల్లా తన ఆఫీసునుండి కానరాలేదు. మూడవనాటిరాత్రి వీరు ఇస్మాయిల్ అనే మరొకనితో (ఇతడు ఎవ్వరబడలేదు) షోయెబుల్లాను చూశారు. మునిమ్ పిస్టల్ ప్రేల్చాడు. షోయెబుల్లా క్రిందపడ్డాడు. వెంటనే మూడవ ముద్దాయి కత్తితో అతడిపైకి ఉరికాడు. ఆ సమయంలో అక్కడవున్న షోయెబుల్లాబావ గాయపడ్డాడు.

"షోయెబుల్లాను హత్యచేసిన తరువాత ముగ్గురు కలిసి సరాసరి మా యింటికి వచ్చారు. ఆ రాత్రంతా మా యింటనే వుంటామన్నారు. అందుకు నేను సమ్మతించలేదు.

"తెల్లవారుజామున మూడుగంటలవేళ నేను కాశిం రజ్వీకి ఈ సంగతి చెప్పడానికి వెళ్ళాను రజ్వీ నిద్రపోతున్నారు. అతడిని లేపడానికి వీలుకాలేదు. అందువేత రజ్వీ ప్రయివేటు కార్యదర్శి ఎతీర్ మహమ్మద్‌ను కలుసుకోడానికి ప్రయత్నించాను. అతడిని కలుసుకొని, షోయెబుల్లా హత్యకై వినియోగించబడిన పిస్టల్‌యిచ్చి రజ్వీకి అందజెయ్యమన్నాను. ఉదయాన్నే ఈ సంగతి రజ్వీకి చెప్పవలసిందంటూ కూడా కోరాను.

"తెల్లవారుజామున 4.30 నిముషాలప్రాంతంలో ఇంటికి తిరిగివచ్చాను. హత్యజరిగిన రెండు రోజుల తరువాత చవ్వల్ బజారుకు చెందిన రజాకార్ల గుంపు నావద్దకు వచ్చి, హత్య సందర్భంలో గుంపు యూజానిని అతడి ఇద్దరు సోదరులు అరెస్టు చెయ్యడంవల్ల అసమ్మతి తెల్పారు.

"వెంటనే నేను కాశిం రజ్వీవద్దకు వెళ్ళి చెప్పాను. అరెస్టు చెయ్యబడినవారు విముక్తులు చెయ్యబడగలరని రజాకార్లకు చెప్పవలసినదని రజ్వీ నన్ను కోరారు. ఈవిధంగా వాగ్దానం చెయ్యగా రజాకార్లు వెళ్ళిపోయారు.

"మరునాడు రాత్రికూడా రజ్వీని కలుసుకున్నాను. ఆ సమయంలో అతడు ... ఎన్నోసార్లు గోష్ఠి జరుపు తున్నారు. ... షోయెబుల్లాహత్య ఎందుకు జరిగింది ఇంకా ఎవరైనా అరెస్టు చెయ్యబడ్డారా అని అడిగారు. లేదనిచెప్పాను.

"హత్యజరిగిన నాలుగవరోజున యూసఫ్ ... చెప్పాను. ...

"విచారణ వెంటనే యూసఫ్ నావద్దకు వచ్చారు. కొంత సేపు ... రజ్వీ ... చెప్పాను. ... దాక్కోడానికి ఏర్పాట్లు చెస్తున్నానన్నాను. ఆతడు విరతా అలంపుర్ వారిపోయాడు"

కాశిం రజ్వీతో తన తుది సమావేశం గురించి చెబుతూ అఫ్సరు క్రింది విధంగా అన్నారు:

"ఆరు రూపాయలిచ్చి రజ్వీ ఫోటో ఒకదానిని ఆతడి ప్రయివేటు కార్యదర్శివద్ద కొన్నాను. దాని మీద రజ్వీ సంతకంచేసి క్రిందివిధంగా వ్రాశారు

"మన వీరకుమారులలో ఒక రైన అసీర్ కు"

"ఇండియా ప్రభుత్వం పోలీసుచర్య పిమ్మట ఆ ఫోటోను చింపివేశాను. షోయెబుల్లాను హత్య చేయించినందుకు బహుమానంగా నేను ఎ. ఆర్. పి. ఆఫీసరుగా నియమింపబడ్డాను. కాశిం రజ్వీ అధికారులకు టెలిఫోన్ చేయించి ఈ ఉద్యోగం వేయించారు. దానిలో నాకు నెలకు 700 రూపాయల జీతం యిచ్చారు."

కాశిం రజ్వీతో తన తొలి పరిచయం గురించి చెబుతూ అఫ్సర్ క్రింది విధంగా అన్నారు:

'1947 డిసెంబరులో నేను కాశిం రజ్వీకి ఒక సన్మానం ఏర్పాటుచేసి, సంస్థానానికి ఆయన చేసిన సేవను ఒక పత్రంలో ప్రశంసించి ... ఈ సందర్భంలో రజ్వీకి కొరాన్ గ్రంథాన్ని, ఒక కత్తిని బహూకరించాను.

పిమ్మట, అఫ్సర్ ... మజ్లిస్ చరిత్రను, రజాకార్ సంస్థ చరిత్రను చెప్పారు.

షోయెబుల్లా హత్య చెయ్యబడినప్పటికి హైదరాబాద్ సంస్థానంలో ... రజాకార్లు వున్నారని చెప్పారు.

అఫ్సరు తన సాక్ష్యాన్ని ఉర్దూలో చెప్పారు. అది కోర్టువారికి అనువదించబడింది. పిమ్మట, అఫ్సరు అనుమతితో అది చదివి వినిపించబడింది.

నేటి కోర్టు విచారణ ఉదయం 10.30 నుండి 5.15 వరకు జరిగింది

... ప్రాసిక్యూషన్ విచారణ జరుగుతూ ... [illegible]

హైదరాబాదులో ధాన్యసేకరణ

జిల్లా సివిల్ పరిపాలకులతో ఆహారశాఖా సభ్యుని చర్చలు

హైదరాబాద్, ఆగస్టు 17—
హైదరాబాద్ ప్రభుత్వం ఆహారశాఖ సభ్యుడు శ్రీ ... కృష్ణారావు జిల్లా సివిల్ పరిపాలకుల సమావేశంలో ప్రసంగిస్తూ, తమ ప్రాంతాలలోని ప్రజలెవరూ ఆకలికి గురికాకుండా చూడడం సివిల్ పరిపాలనాధికారుల కర్తవ్యమని అన్నారు. ధాన్యసేకరణ ప్రణాళికను విస్తృతం చెయ్యడానికి, ... పరిశీలించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

సంస్థానానికి ఈ సంవత్సరం నాలుగు లక్షల టన్నుల ధాన్యాలు అవసరమని, ఇంతవరకు ధాన్యసేకరణ ఎంతో సక్రమంగా జరగలేదని ఆయన అన్నారు. ఆహారధాన్యాల నిల్వ, దొంగ వర్తకం, అవినీతి మున్నగు అక్రమ చర్యలు జరగకుండా సివిల్ పరిపాలనాధికారులు శ్రద్ధవహించాలని ఆయన హెచ్చరించారు. పెద్ద పెద్ద భూస్వాములు, వ్యాపారులు తమ వద్దనున్న అదనపు నిల్వలను ప్రభుత్వానికి అప్పగించడానికి అంగీకరించడంలేదని తాను విశ్వసిస్తున్నానని, సంస్థానంలో ఆహారోత్పత్తి మాటికి 33 వంతులు పండించే పెద్ద భూస్వాములు ఈ విషయాన్ని ఆలోచించవలసివుంటుందని అన్నారు.

హైదరాబాద్ ప్రధాన సివిల్ పరిపాలకుడు డి. ఎస్. బాక్లే ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రతి సంస్థాన వాసునికి, న్యాయమైన ధాన్యం న్యాయమైన ధరలకు లభించాలని, ధాన్యాన్ని సరిసమానంగా పంచడానికి గల ఏకైక మార్గం రేషనింగేనని, 10,000 జనాభా కల పట్టణాలలో రేషనింగ్ అమలుపరచడంవల్ల ఆహార పదార్ధాల వృధాకావడం తగ్గిపోగలదని, 24 మంది కంటే ఎక్కువమంది విందులో పాల్గొనరాదనే ఉత్తరువు కఠినంగా అమలుజరగాలని ఆయన అన్నారు.

ఢిల్లీ-కరాచీల మధ్య మరొక ఆర్థిక ఒడంబడిక

ప్రావిడెంట్ ఫండ్ మొత్తాలకు సంబంధించినది

న్యూఢిల్లీ, ఆగస్టు 17—
ప్రావిడెంటు ఫండ్ నిల్వలను పరస్పరం ట్రాన్స్‌ఫర్ చేసుకోవడానికి ఇదివరలో నిర్ణయించబడిన కాలపరిమితిని సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించడానికి ఇండియా-పాకిస్తాన్ ప్రభుత్వాలు సమ్మతించినవని కేంద్ర ప్రభుత్వం ఆర్ధిక శాఖ నేడు చేసిన ఒక ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ఢిల్లీ జెయిలులోని కమ్యూనిస్టులచే నిరశనదీక్ష విరమణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17—
గడచిన ఆరురోజులుగా ఢిల్లీ జెయిలులో నిరశనవ్రతం కొనసాగిస్తున్న ముగ్గురు కమ్యూనిస్టు డిటెన్యూలు రాజ్యాంగపరిషత్సభ్యుడు లాలా దేశబంధుగుప్తా సలహాపై నిరశనదీక్షమాని విరమించారు.

తూర్పు పంజాబు జెయిళ్ళలో డిటెన్యూలకువున్న సౌకర్యాలు తమకు కావాలని, జెయిలు అధికారులు తమపట్ల మర్యాదగా ప్రవర్తించాలని వీరు కోరారు.

క్వీన్ మేరీస్ కాలేజిలో ఏర్పాటు చేయబడిన "కార్నివాల్"లో సోమవారం సాయంకాలం విద్యార్థినులపై కొందరు విద్యార్థులు అవమానకరంగా ప్రవర్తించిన కారణంగా పోలీసులు కొద్దిపాటి లాఠీచార్జి చెయ్యవలసి వచ్చింది. పోలీసులకు విద్యార్థులకు జరిగిన సంఘర్షణలో ఒక విద్యార్థి, ఒక అధ్యాపకుడు, మరి కొందరు కొద్దిగా గాయపడ్డారు. లాఠీచార్జి అనంతరం పరిస్థితి అదుపులోకి వచ్చింది.

"దేశం మొత్తంలో ఎన్నికలు జరగాలి"

యు. పి. హిందూమహాసభ తీర్మానం

కాశీ, ఆగస్టు 17—
ఎంతమాత్రం విలంబించకుండా దేశమంతటా కేంద్ర, రాష్ట్ర శాసనసభల ఎన్నికలు జరపాలని గత సోమవారం ఇక్కడ సమావేశమైన యు. పి. హిందూమహాసభ కార్యవర్గ సభ్యులు తీర్మానించారు.

ప్రజాప్రతినిధులు వెంటనే ప్రభుత్వాధికారాన్ని స్వీకరించి ఎడతెగని పరిశ్రమచేసి కష్టపడి సంపాదించుకున్న స్వాతంత్ర్యం తిరిగి పోగొట్టుకొనవలసివచ్చే ప్రమాదపరిస్థితులు దేశంలో ... తీర్మానంలో పేర్కొన్నారు.

కలకత్తాలో జరిగే అఖిలభారత హిందూమహాసభ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహించాలని శ్రీ వి. డి. సావర్కార్‌ను కోరారు. మునిసిపల్ ఎన్నికలలో ప్రాతాల ప్రత్యేకింపు రద్దు చేయాలని కూడా తీర్మానించారు.

రాజపుతానా రైఫిల్స్

శ్రీనగర్‌లో సన్మానం

శ్రీనగర్, ఆగస్టు 16—
కాశ్మీర్ పోరులో గడచిన 20 నెలలుగా మహోత్కృష్టంగా సేవచేసినందుకు "రాజపుతానా రైఫిల్స్" దళం నేడు సన్మానించబడింది. ఈ సందర్భంలో వినోదాన్ని కలిగించే ప్రదర్శనాలు జరిగాయి.

వెండితో చెక్కిన షీల్డ్ ఒక ప్రశంసాపత్రం, పతాకం (పెన్నెంట్) కాశ్మీర్ ప్రధానమంత్రి షేక్ మహమ్మద్ అబ్దుల్లా ఆ దళ సైనికులకు బహూకరించారు. మతసామరస్యంతో హిందువులు, సిక్కులు, ముస్లిములు ముఖ్యంగా వుండవచ్చునన్న పక్షాన్ని ఈ సైనికదళం ... చేసిందని, వారు పోరాడింది అన్నదాత్యం కోసమని, సంస్థాన ప్రజలు వారికి శాశ్వతంగా కృతజ్ఞులైవుంటారని అన్నారు.

కాశ్మీరులోని ఇండియా సేనల సర్వసేనాని మేజర్ జనరల్ కె. ఎస్. తిమ్మయ్య నేడు చేసిన ప్రధాన ప్రకటనలో క్రింది విధంగా తెలిపారు.

"కాశ్మీర్ పోరులో వున్నంతకాలం మన సేనకు చెందిన ప్రతి ఉద్యోగి, ప్రతి సైనికుడు భారతసేన సంప్రదాయాలకు అనుగుణంగా మహా ధైర్యసాహసాలను ప్రదర్శించారు. వీరు ఎముకలను కొరికే చలిలో ... ఎంతో ఉత్సాహ సంతోషంతో గడిపివేశారు.'

మాజీ సైనిక సంఘ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 16—
రాజస్థాన్ రాజప్రముఖుని అధ్యక్షతన ఈ నెల 21వ తేదీన జయపూరులో మాజీ సైనిక సంఘ సమావేశం జరుగుతుంది.

భారత సేనాని జనరల్ కరియప్ప, మున్నగు ప్రముఖ సైనికాధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

రేడియో

(శుక్రవారం, ఆగస్టు 19)

విజయవాడ

367.1 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు తెలుగులో వార్తలు. 7.15 రికార్డులు; 7.30 వీణ: టి. యస్. వి. వెంకటనారాయణాచార్యులు. 8.15 విజయవాడరేడియో ఆర్కెస్ట్రా. 8.30 పాట: మహేంద్రవాడ రాజన్నశాస్త్రి.

మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; 1.0 గంటకు రికార్డులు; 1.40 రికార్డులు; 1.50 తెలుగున వార్తలు; 2.0 గంటలకు రికార్డులు; 4.0 గంటలకు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు.

సాయంత్రం 5.30 పిల్లలు: కె. కన్నన్. 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6.27 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రికార్డులు; 7.45 కాలక్షేపం—సమీక్ష: మాదవపెద్ది రామకృష్ణ; 8 గంటలకు వీణ టి. ఎస్. వి. వెంకటనారాయణాచార్యులు; 8.30 పాట: మహేంద్రవాడ రాజన్న శాస్త్రి; 9.15 "చిన్న ప్రపంచ" ...; 10 గంటలకు ప్రసార సమాప్తి.

మద్రాసు

211.3, 31.23 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7.30 పాట: ...; 8.15 రికార్డులు

211.3; 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.0 గంటలకు మహిళా ... కార్యక్రమం; 1.40 గంటలకు రికార్డులు; 4.30 రికార్డులు; సాయంత్రం 5.30 పాట: కె. శారదాంబాళ్; 6.10 గంటలకు స్థానిక ప్రకటనలు; వాతావరణం; వాణిజ్య వార్తలు; 6.20 పాట: ... రామచంద్రన్; 6.30 రికార్డులు, 7.45 ...; 8 గంటలకు పాట: ఎ. ఆర్. ...; 8.30 గంటలకు వీణ: ...; 10.0 గంటలకు శ్రోతలు కోరిన పాటలు.

41.32 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు తెలుగున వార్తలు; 7.15 రికార్డులు, 8.30 గంటలకు క్లోసింగ్.

31.28 మీటర్లలో మధ్యాహ్నం: 12.30 గంటలకు మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; 1.50 ... తెలుగున వార్తలు, 2.0 గంటలకు ...; 2.15 గంటలకు ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2.45 గంటలకు రికార్డులు; 4.0 గంటలకు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు.

60.38 మీటర్లలో సాయంత్రం 6.20 గంటలకు రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 గంటలకు తెలుగున వార్తలు; 7.15 గంటలకు గ్రామస్థుల కార్యక్రమం; 10.31 ప్రసార సమాప్తి.

ఐ జె ట మ్



... నేత్రరోగములకు గొప్ప కాటుక. ... రూ 2. ... ఆఫీసర్ కో, 2. సాలూరు (...)

మేలురకము గడియారములు

స్విస్ మేడ్ - సరియైన గంటలు చూపును. గట్టి పనితనముగలవి. ప్రతి ఒక్కటి మూడు సంవత్సరాల గ్యారంటీ. 4 జ్యూయల్సు, క్రోమియం కేసు రౌండుషేపు రూ.11-8-0. రెక్టాంగులర్ రూ. 13-0-0. రేడియం డైల రూ. 17/- గోల్డు ప్లేటెడ్ రూ. 19. రెక్టాంగ్యులర్ ... క్రోమియం కేసు 5 జ్యూయల్సు రూ. 21/- రోల్డుగోల్డు (పది సం. గ్యారంటీ) రూ. 33/- 15 జ్యూయల్సు రూ. 65/- క్రోమ్ ప్లేట్ కేసు రూ. 28/-. పాకెట్ గడియారం రూ. 9/-. టైమ్‌పీస్ రూ 12/- అలారం రూ. 14/-. పోస్టేజి అదనం. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.

ORIENTAL FANCY STORE (Ex 59)
15/1 Joymitra Street Calcutta-5

గ్రామకరణము, మునసబ్, సర్వే

పరీక్ష పుస్తకములు తెప్పించుకొనువారు ఈ క్రింది చిరునామాకే ఆర్డర్లు పంపవలెను. నా పేరిట గుంటూరుకు వ్రాయకూడదు. వారేపల్లి నాగభూషణరావు. (S/o late Lakshminarasimham) వారేపల్లి పోస్టు, గుంటూరు జిల్లా.

30 దినములలో హిందీ

హిందీ తెలియని, సర్వసాధారణ జనం, గురువు లేకుండా నేర్చుకొనుటకు. రోమన్ లిపిలో గల హిందీ పుస్తకము ఇంగ్లీషు అభిమానులకు చాలా ఉపయోగము. ఇంగ్లీష్-హిందీ 1050 పేజీలు. రు. 5/- పోస్టేజి ప్రత్యేకం. ఇంగ్లీషులో వ్రాయాలి.

IMPERIAL TRADING CO.,
95, Gandhi Market Sadder Bazar, Delhi

ఉబ్బసమువ్యాధి నివారణకు ప్రపంచ

ప్రసిద్ధికన్న శక్తివంతమైన ఉత్తమ ఔషధం, "ఉబ్బస నివారణకు చిత్రకోట కామధేను మూలిక" 7.9.49 పూర్ణిమనాడు ఒక్కమోతాదు వాడిన వెంటనే ఉబ్బస పూర్తిగా నివారణ అయిపోతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపాలి.

MAHATMA TAPSIBABA,
Ramghata, P.O. Chitrakut (Banda) U. P.

"చిత్రకోట గిరిమూలిక"

... శక్తివంతమైన, జగద్విఖ్యాతమైన ఔషధం ఒక్కమోతాదును సేవిస్తే ఉబ్బసం సంపూర్ణంగా నివారణ కాగలదు. దీనిని పౌర్ణమినాడు 7.9.49 న సేవించాలి

ఇంగ్లీషులోనే వ్రాయాలి

SWAMI DARSHANA NANDA
AYURVEDA ASHRAM, ...
P O Chitrakot (Banda) U P

త్రివేణి బూటి

మూర్ఛ, అపస్మారకం నివారణకు ఆశ్చర్యమైన ఔషధం. అద్భుతమైన ఈమూలికను ... ఒక్కసారి వాసనచూస్తే వ్యాధి శాశ్వత నివారణ కాగలదు. అప్పుడు 1½" పొడుగుగల ఒక నల్లని క్రిమి వచ్చి, రోగి తుమ్మినప్పుడు బైటపడుతుంది. అంతట ఆ వ్యాధి సంపూర్ణంగా నివారణ కాగలదు. ఇంగ్లీషులో లేక హిందీలో ఈ క్రింది విలాసానికి వ్రాయాలి.—

BRAHAMACHARI G DAS,
SRI SIDH BRAHMACHARYA SEVA ASHRAM
P O KARWI (BANDA) U P.

మూర్ఛ. అపస్మారకం శాశ్వత నివారణ

అద్భుతమైన ఈ మూలికను ... వాసనచూస్తే. రోగి తుమ్మినప్పుడు 1¼ అంగుళం పొడుగుగల నల్లని క్రిమి, ముక్కులో నుండి బైటికి వస్తుంది. అంతటితో రోగం శాశ్వత నివారణ కాగలదు ఇంగ్లీషులో వ్రాయండి—

SHRI 108, MAHATMA SIDH BABA,
P O Nagod (Jubbulpore)

శైలూనిగిరి మూలిక (రిజిస్టర్డ్) ను 7.9.49 (పౌర్ణమి) నాడు ఒక్క మోతాదు సేవిస్తే, దానితో ఉబ్బసరోగం సంపూర్ణంగా నివారణ కాగలదు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో, లేక హిందీలో.—

Brahmachari G Das
Sri Sidh Brahmacharya Seva Ashram,
P O Chitrakot (U P)

ఆస్తమా (దావా)

ఆస్తమా నివారణకు ప్రఖ్యాతమైన ... 'అద్భుత బూటి' ఒక్క మోతాదుతో ఆస్తమాను పూర్తిగా నివారిస్తుంది. 7.9.49 పూర్ణిమనాటి రాత్రి ఉపయోగించాలి.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపాలి.

Mahatma, Shri Janki ... Asram
P O Chitrakot U P

భోజన పదార్థములకు ... శాస్త్రోక్త పద్ధతులపై పరిశుభ్రపరచబడిన

ది సౌత్ యిండియా సాల్టు రిఫైనరీసు లిమిటెడ్ వారి

"లైను" బ్రాండు రిఫైండు సాల్టునే

పిల్లప్పుడు వాడుడు. ... పరిశుభ్రమైనది, ...

అన్ని షాపులలోను దొరకును.

ఏజెంట్లు కావలెను

ది ఇండస్ట్రియల్ ప్రాడక్ట్సు మార్కెటింగ్ కో., చీరాల (సౌత్ ఇండియా)

రెండవ మైలురాయి - స్వతంత్రభారతి పురోగతికి ఆంధ్రజాతి హర్షాతిరేకం

బందరు, ఆగస్టు 15—

15 వ తేది తెల్లవారుసరికి బందరు పురవీధులు జాతీయ పతాకాలతో, తోరణములతో అలంకరింపబడినవి. పట్టణ కాంగ్రెసు సంఘమువారు రోజంతయు కార్యక్రమము ఏర్పాటుచేసిరి. తెల్లవారుజామున యువకులు వైతాళికులై ప్రభాత్‌ఫేరీ జరిపారు. ఉదయం మునిసిపల్ ఆఫీసువద్ద పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాళిదాసు [illegible] గారు జెండా ప్రతిష్ఠాపన జరిపిరి. అదే సమయాన మునిసిపల్ స్కూళ్లు అన్నిటిని జెండా వందనము జరిగినది విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు. మునిసిపల్ హైస్కూలులో శ్రీ దాసురాజు పట్టాభిరామారావుగారు పతాకారోహణము చేశారు. ఉదయం 10 నుంచి 4½ గంటలకాలము చరకా సంఘ ఆవరణలో శ్రీ మల్లిఖార్జునం కోదండరామస్వామిగారి పర్యవేక్షణక్రింద సూత్రయజ్ఞము జరిగింది.

మధ్యాహ్నం రాష్ట్రపతి పట్టాభిగారి యింటివద్ద నుంచి ఊరేగింపు బయలుదేరి వైశ్య వ్యాయామ సంఘమువారి బ్యాండు, శ్రీ పిచ్చిహరిగారి శిష్యుల నాగస్వర వాయిద్యములతో పురవీధులవెంట ఊరేగి మునిసిపల్ పార్కువద్దకు చేరెను. పార్కులో శ్రీ మల్లికార్జునుడుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. పోలీసు పెరేడు గ్రౌండ్సులో జిల్లా కలెక్టర్ శ్రీ సి. క్రోంబీగారు పతాకారోహణ చేశారు. రిజర్వుదళాల "మార్చి పాస్టు"ను పర్యవేక్షించారు. కాస్మో పాలిటన్ క్లబ్బులో జిల్లా జడ్జి సయ్యద్ ఇమాముద్దీన్ గారు పతాకమునెత్తిరి.

ఈ కార్యక్రమము నోబుల్‌రోడ్డుమీద ప్రారంభింపబడెను. రాత్రికి పార్కులో [illegible] గారిచే హరిజనోద్ధరణ బుర్రకథ కాలక్షేపము, జట్లాయపేట హాలులో (ప్రత్యేకాహ్వానితులకు) నవకళావనివారిచే "మార్పు" నాటక ప్రదర్శనము జరిగినవి.

ఏలూరులో

భారత స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవం ఏలూరులో అతివైభవంగా జరిగింది. పట్టణమంతా పచ్చటి తోరణాలతో, జాతీయ పతాకాలతో అలంకరింపబడింది. జాతిమత విభేదాలు లేక యథాశక్తిని వివిధసంస్థలు, వ్యక్తులు జాతీయపతాకాన్ని ప్రతిష్ఠాపనచేసి, వందన చేసుకొన్నారు. ప్రభుత్వ భవనాలపై జాతీయజెండాలను ఎగురవేశారు. ఉదయం 8 గంటలకు పోలీసుపెరేడు మైదానంలో జిల్లాకలెక్టర్ జనాబ్ షేక్‌అహమ్మద్ సాహెబ్ జాతీయపతాకాన్ని ఎగురవేసి, పోలీసు దళంవారి వందనాన్ని అందుకొన్నారు.

జిల్లాకలెక్టర్ ఆఫీసు ఆవరణలో [illegible]. స్వాతంత్ర్యోత్సవమును చేసిన సంస్థలు, ఏలూరు లాయర్ల సంఘము, గవర్నమెంటు నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘము, జిల్లా కాంగ్రెసు సంఘము, పట్టణకాంగ్రెసు, జాతీయ యువజన కాంగ్రెసు, జాతీయ మోటారు వర్కర్లసంఘము, మునిసిపల్ హైస్కూలు, సర్ సి. ఆర్. ఆర్. కళాశాల, పురపాలకసంఘ ప్రాథమిక విద్యాసంస్థలు, దివ్యజ్ఞానపాఠశాల, సెంట్ థెరిస్సాబాలికల హైస్కూలు, అంజుమన్ సంఘము, ఏలూరు సాహిత్య మండలి, ఏలూరు మర్చెంట్సు ఛేంబర్.

సాయంకాలం గాంధీజీ చిత్రపటాన్ని ఊరేగించారు. పట్టణపు వీధులవెంట బహిరంగసభలు జరిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు యాజమాన్యమున పేరయ్యా కోనేరులో శ్రీ వల్లభనేని(?) గంగరాజుగారి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, మూలింటి బాపినీడు యం. ఎల్. ఏ., గార్లు ఉపన్యసించారు.

మునిసిపల్ ఆఫీసు ఆవరణలో పట్టణ కాంగ్రెసు యాజమాన్యమున శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు బుద్ధిరాజు రాజభూషణరావు, మంగళపల్లి చంద్రశేఖర్, రామిసు గంగయ్య, శేలం అప్పలస్వామిగారలు మాట్లాడారు.

సర్ సి. రామలింగారెడ్డి కళాశాల ఆవరణలో మరియొక సభ జరిగింది. శ్రీయుతులు కందుల ఓబులరెడ్డి, చెరుకూరి వీరయ్యగార్లు విద్యార్థులకు హితబోధచేశారు.

ఏలూరు అంజుమాన్ పజిల్ ఇస్లాంవారి ఆధిపత్యాన వారి సంఘభవనంలో ముస్లిముల సభ జరిగింది. ఖాజీఖాన్ సాహెబ్ మీర్ మహమ్మదు ఆలీ లేక ఆలీ సాహెబ్ అధ్యక్షత వహించారు. శ్రీ మాగంటి బాపినీడుగారు జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించారు.

జిల్లా కలెక్టర్ జనాబ్ షేక్ అహమ్మద్ సాహెబ్ బాపూజీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. జనాబ్ యం. యం. ఆదిసాహెబ్, మరికొందరు ఉపన్యసించారు. శ్రీ రాజనాల గోపాలరావు నాయుడుగారు సంఘానికి వచ్చి జాతీయజెండాను బహూకరించారు. ఏలూరు సాహిత్యమండలివారి యాజమాన్యమున స్వాతంత్ర్య దినోత్సవ గోష్ఠి దివ్యజ్ఞాన సమాజ మందిరంలో జరిగింది. సభకు శ్రీ గుంటూరి వీరరాఘవులుగారు అధ్యక్షత వహించారు. శ్రీమతి వారణాసి కామాక్షిగారి జాతీయగీతాపఠనంతో సభ ప్రారంభమైనది. కవి పుంగవులు శ్రీయుతులు వి. రాజభూషణరావు, దొడ్డు బాపిరాజు, జానకిరామశర్మ, కొనకొళ్ళ వెంకటరత్నం, గుండిమెడ శ్రీరాములు, బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు, సింగరాజు నాగభూషణంగార్లు తమ తమ గీతమాలికలను వినిపించారు.

శ్రీ కొంపెల్ల(?) గోపాలరావు శర్మగారిచే రచింపబడి, 'ఆంధ్రసభ' సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారి తొలిపలుకుతో సాహిత్యమండలివారు స్వాతంత్ర్యదినోత్సవ సమ్మానముగ ప్రకటించిన "గీత బద్ధ" నాటకమును శ్రీ నోముల(?) లింగయ్యగారు ప్రకాశనము గావించి అప్పుడప్పుడు కొన్ని రంగములను చదివి వినిపించారు.

శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తిగారు తమచే రచింపబడిన "హంసదుత్త(?)" అను కావ్యమును చదివి ప్రకాశనము గావించారు.

అధ్యక్షులు శ్రీ వీరరాఘవులుగారి ముగింపు వాక్యాలతో, కార్యదర్శి శ్రీ మంగళంపల్లి చంద్రశేఖరగారి వందనసమర్పణతో సమావేశము పూర్తియయినది.

పెద్దాపురంలో

భారత స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో విజయధ్వానాలతో పెద్దాపురమంతా ప్రతిధ్వనించింది.

ఉదయం పురపాలకసంఘ కార్యాలయ భవనం ముందు జాతీయపతాక మ్యునిసిపల్ చైర్మన్ శ్రీ ముప్పన పెదవీరభద్రరావుగారిచే ఎగురవెయ్యబడింది. తరువాత గాంధీ చౌకువద్ద పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ చింతమణి(?) తిరువెంగళాచార్యులుగారిచే గాంధీ విగ్రహం యెదుట జాతీయపతాక ప్రతిష్ఠాపన జరిగింది. ఇంకా పట్టణంలో పెక్కుస్థలాలలో అదే సమయంలో జాతీయపతాకారోహణ జరిగింది. స్థానిక పురపాలకసంఘ ప్రాథమిక పాఠశాలా విద్యార్థులు, యు. యల్. సి. యమ్. హైస్కూలు విద్యార్థులు, శ్రీ వీరాజు మిడిల్‌స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులతో సహా ఊరేగింపులు జరిపారు.

పురపాలకసంఘ బాలికాపాఠశాలా భవనంలో శ్రీ దల్లా అప్పారావుగారి (ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు) అధ్యక్షతను పెద్దాపురం పురపాలకసంఘంవారు స్వాతంత్ర్యోత్సవ సభ జరిపారు.

మధ్యాహ్నం సాహితీసభాసభ్యవర్గ సమావేశం సభా కార్యాలయంలో శ్రీ గొల్లకోట రామారావుగారి అధ్యక్షతను జరిగింది. సభలో స్వాతంత్ర్యోత్సవ గీతాలు, నాయక ప్రశంసాపద్యాలు, ప్రజాప్రభుత్వ కర్తవ్య బోధకవ్యాసాలు అనేకంగా సాహితీ సభ్య రచయితలు పఠించారు. సాయంకాలం 5 గంటలకు స్థానిక శ్రీ ఆర్యవైశ్య సేవాసంఘ భవనంలో పట్టణ కాంగ్రెసుసంఘ యాజమాన్యాన [illegible] జరిగింది. స్థానిక సుప్రసిద్ధ న్యాయవాది శ్రీ కేశవరపు కామరాజుగారు సభాధ్యక్షత వహించారు. శ్రీ "సేవానంద సంయమి"—గారు "బాపూజీ స్మృతి" పద్యాలు చదివారు. పలువురు ప్రముఖులు విపులంగా మాట్లాడారు.

సాయంత్రం 6 గంటలకు "సినీమా సెంటరు"లో పట్టణ యువజనకాంగ్రెసు సంఘాధ్వర్యాన బహిరంగసభ జరిగింది. పట్టణ రైతు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గోకిన చంద్రరావుగారు సభాధ్యక్షత వహించారు. శ్రీ మల్యాం జయరామయ్యగారు, శ్రీ కోటి రామలింగస్వామిగారు, శ్రీ గోళ్ళ నాగేశ్వరరావుగారు మున్నగు పలువురు యువక రాజకీయసేవకులు ప్రజాస్వామికాలు, ప్రభుత్వ కర్తవ్యాలు, పౌర బాధ్యతలు, వివిధ రాజకీయపక్ష సమైక్యము—గూర్చి ప్రజలకు చక్కగా ప్రబోధించారు.

రాత్రి శ్రీ భద్రదంపకంవారిచే(?) "సినిమా సెంటరు"లో "భారత స్వాతంత్ర్యగాథ"ను గూర్చి బుర్రకథ చక్కగా చెప్పబడింది.

శ్రీ కస్తూరిబా స్థానిక బాలికా పాఠశాలా మహిళామండలివారు తమ కార్యాలయభవనంలో [illegible] జాతీయ నాటక ప్రదర్శనలు రమణీయంగా జరిపారు.

నిడుబ్రోలులో

స్వాతంత్ర్యదిన ద్వితీయవార్షికోత్సవము నిడుబ్రోలు, పొన్నూరులలో వివిధ విధంగా జరిగినది. ఉదయం యు. వి. హెచ్. హైస్కూలు విద్యార్థులు విద్యార్థినులు, ఉపాధ్యాయులు పూరేగింపు జరిపారు. స్థానికవైశ్యులు మరొక పూరేగింపు జరిపారు. ఈ పుత్సవములలో స్థానిక రెవిన్యూ పోలీసు అధికారులు పాల్గొన్నారు. రిజర్వుదళములు ఈ సిక్కాలో 144 అమలులోనున్నందున సహాయమిచ్చుచున్నవి. హయ్యర్ ఎలిమెంటరీ స్కూళ్ళ ఉపాధ్యాయ బృందమువారు తమ విద్యార్థుల బాలబాలికలకు మిఠాయిలు పంచిపెట్టారు.

15 వ తేదీని యిప్పటనుండి గుంటూరు, రేపల్లె, చీరాలకు ప్రయాణించేసే సుమారు 30 బస్సులు నిలుపుదలచేసి పుత్సవం చేశారు.

ఇన్‌స్పాండింగులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దశరథరామయ్యగారు, ఆజాద్‌చౌకులో ముస్లిం కాంగ్రెస్ కార్యదర్శి షేక్ మహబూబ్‌సాహెబ్, గాంధీచౌకులో జనాబ్ హైదర్‌సాహెబ్, హైస్కూలులో ఆంధ్రరాష్ట్ర పార్లమెంటరీ బోర్డు కమిటీ కార్యదర్శి జి. యల్. నారాయణగారు పతాకోత్సవాలు జరిపారు. హైస్కూలులో జరిగిన బహిరంగసభలో జి. యల్. నారాయణ, హెడ్‌మాస్టర్ యస్. యస్. ప్రసాదుగారు, యింకా పలువురు పుపన్యసించారు. దేశస్వాతంత్ర్యంకోసం పోరు సలిపి త్యాగాలుచేసిన వారందరికి జోహారులర్పిస్తూ శ్రీ కె. యల్. కాంతారావుగారు గాంధీపార్కులో జరిగిన సభలో పుపన్యసించారు. దుకాణములన్నీ మూసివేయబడినవి.

స్వాతంత్ర్య పుత్సవాలు చింతలపూడి, కనుమర్రు, పల్లెభాగపాలెం, దొప్పలపూడి, మునిపల్లె, అన్నికట్ల, మునుపదురు, మన్నవ, కొండముది, గాయంవారిపాలెం, పద్దియుర్కుల అగ్రహారం వగైరా గ్రామాలలో జరిగినట్లు వార్తలు చేరినవి.

రాజమండ్రిలో

"పాటి మానవుడు ఆకలిచంపుకొన ఎంగిలాకులకొరకు దేవులాడే హీనస్థితిని మన దేశంలో రూపుమాపడానికి ప్రతి మానవుడు పూనుకొనవలయును. ఇదే ఈ రోజు మనం చేయవలసిన శపథం." అంటూ 15 వ తేదీని సాయంకాలం స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో సుబ్రహ్మణ్య మైదానంలో పట్టణ కాంగ్రెసు సంఘ అధ్వర్యాన డాక్టరు కె. యల్. నరసింహారావుగారి అధ్యక్షత క్రింద జరిగిన సభలో [illegible] శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు ఉద్ఘాటించారు. శ్రీ క్రొవ్విడి లింగరాజుగారు మొదలగు ప్రముఖులు పుపన్యసించారు.

పట్టణ కాంగ్రెసు సంఘ అధ్వర్యాన జాతీయ నాయకుల ఫోటోలతో సాయంకాలం గొప్ప ఊరేగింపు జరిగింది. ఉదయం, జాతీయ పతాక వందనోత్సవము [illegible] జరిగింది. జాతీయ పతాకాన్ని శ్రీ [illegible] గారు ఎగురవేశారు. యువజన కాంగ్రెసు [illegible] సెంట్రల్ జైలు వద్ద పతాక వందనం చేశారు. [illegible] పాల్గొన్నారు—జిల్లా జడ్జిగారు జాతీయ పతాక ప్రాముఖ్యాన్ని గురించి ముచ్చటించారు. సదరు పురపాలక సంఘం ఆవరణలో పతాకోత్సవము జరిపారు.

మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ ఏ. వి. నాగేశ్వరరావు జెండా ఎగురవేశారు. పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు డాక్టర్ కె. యల్. నరసింహారావు జాతీయ జెండా గొప్పతనాన్ని గూర్చి పుపన్యసించారు. పురమందిరంలో జాతీయ పతాకోత్సవం ఏ. వి. నాగేశ్వరరావుగారు జరిపారు. ముట్నూరి సోమసుందరంగారు పుపన్యసించారు.

తర్వాత పట్టణ యువజన కాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో కార్యదర్శి రాయసూరి రామకృష్ణారావుగారు కాంగ్రెసుజెండా ప్రతిష్ఠాపన చేశారు. ఇక్కడ వీరభద్రపురంలో యువజన కాంగ్రెసు అధ్వర్యాన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠింపచేశారు. డాక్టర్ ఏ. వి. నాగేశ్వరరావుగారు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ క్రొవ్విడి లింగరాజుగారు జెండా యెగురవేశారు. యువజన కాంగ్రెసు 16 డ్రాందీలలో ఉదయం పతాకోత్సవం జరిగింది. సాయంకాలం యువజన కాంగ్రెసు అధ్వర్యాన జాతీయ నాయకుల వేషాలతో కూడిన రథాన్ని పది జతల ఎడ్లతో ఊరేగింపు జరిగింది. పేపరు మిల్లు ఉద్యోగస్థులు, కార్మికులు, ఆ మిల్లు ఆవరణలో ఉత్సవం జరిపారు. శ్రీ టి. ఆర్. కృష్ణస్వామి వందన పతాకోత్సవం జరిపారు.

పోలీసు లైను స్కూల్ ఆవరణలో శ్రీ జాలా లక్ష్మీనరసింగారిచే పతాక వందనం జరుపబడింది. నేమనూరి వెంకటరామానుజం చేత మొక్కలు నాటబడినవి. గంగాధరంగారిచే పోలీసులైను లైబ్రరీ తెరువబడింది. శ్రీ దేవత శ్రీరామమూర్తి స్మారక యువతీ పఠనాలయ అధ్వర్యాన స్వాతంత్ర్యదినోత్సవం జరిగింది. ఉదయం పూరేగింపు జరిగిన తర్వాత కె. వెంకటరమణమ్మగారు జాతీయ పతాక ప్రతిష్ఠాపన చేశారు. సాయంకాలం శ్రీమతి విజయకుమారిగారి అధ్యక్షతను సభ జరిగింది. భాస్కరమ్మగారు, కోడూరు లీలావతిగారు ఉపన్యసించారు. హైమవతిగారు తమ మధురమైన గానంచేత శ్రోతలను ఆనందింపచేశారు.

శ్రీ జనార్దనస్వామి కాళవారు గౌతమీ గ్రంథాలయ ఆవరణలోని దామెర్ల మెమోరియల్ హాలులో స్వతంత్రోత్సవం జరిపారు. విద్యాశాలలోని బాలబాలికలు అత్యంత ఉత్సాహంతో ఉత్సవంలో పాల్గొని ఉదయం ప్రతి పాఠశాలలోని బాలబాలికలు జాతీయ జెండాలతో ఊరేగింపులు జరిపారు. ప్రతి పాఠశాలలో పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

కొవ్వూరులో

భారత స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవ సందర్భములో ఈ పట్టణములో ప్రభుత్వ భవనములమీద జాతీయ పతాకములు ఎగురవేయబడినవి. గాంధీచౌకులో శ్రీ దొడ్డిపల్లి లక్ష్మీనారాయణ నరసింహం (పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు), బాపూజీనగర్ పార్కులో శ్రీ వేమురి సత్యనారాయణ (జిల్లా మునసబు) గార్లచే జాతీయ పతాకములు ఎగురవేయబడెను. చెల్లినాటి ఉత్సవము జనాబ్ మహబుల్లా సాహెబ్ (డిప్యూటీ కలెక్టరు)గారిచే జరుపబడింది. దేశనాయకుల చిత్రపటములతో గొప్ప ఊరేగింపు జరిగెను. శ్రీమతి వేదుల కామేశ్వరమ్మగారి అధ్యక్షతను, ప్రాథమిక సంస్కృత బాలికా పాఠశాలలో కొవ్వూరు మహిళా సమాజంవారు సమావేశమైరి. ఆ సభలో శ్రీమతి మాణిక్యం వేదపల్లి [illegible] గారు ప్రస్తుత పరిస్థితులలో స్త్రీ విద్యుక్త ధర్మము గురించి ఉపన్యసించిరి. శ్రీయుతులు కోటూరి అప్పారావు, కోటూరి సాంబశివరావుగార్లు బాపూజీ నగరులో పుర ప్రముఖులకు గొప్ప తేనేటివిందు గావించిరి. శ్రీ ఎడుల సత్యనారాయణగారి అధ్యక్షతను గొప్ప బహిరంగసభ జరిగెను.

బాపట్లలో

భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవము ఇక్కడ అత్యుత్సాహముతో జరుపబడెను. ప్రభుత్వ కార్యాలయములపైన, విద్యాసంస్థలపైన జాతీయపతాకములు ఎగురవేయబడెను. బాపట్ల పంచాయితీబోర్డు ఆఫీసువద్దనుంచి ఒక పెద్ద ఊరేగింపు బయలుదేరదీయబడెను. 20 [illegible] ఎద్దుల లాగగా, జాతీయ నాయకుల చిత్రపటాలు చక్కగా అలంకరింపబడి పై పురవీధులలో బ్యాండు వాద్యములతో ఊరేగింపబడినవి. గాంధీ హరిజన్ హాస్టల్ విద్యార్థులు, ఆదిఆంధ్ర ఆంధ్రా స్కూల్ విద్యార్థులు, గాయకులు, బాలికలు [illegible] ఊరేగింపులో నడచిరి. ఈ ఊరేగింపు పురవీధుల వెంట పోవుచుండ విద్యాధివర్ధని బాలికా పాఠశాల వద్ద పతాకవందనము చేయబడెను. శ్రీ మాదవపెద్ది కాళిదాసుగారు విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవమునుగూర్చి ముచ్చటించిరి. పంచాయతీబోర్డు ఆఫీసువద్ద శ్రీ వేదాంతం వాసుదేవరావుగారు జాతీయపతాకము ఎగురవేసిరి. బాపట్ల తాలూకా ఆఫీసువద్ద తాలూకా తహసిల్‌దార్ శ్రీ బ్రహ్మాండం బాలకృష్ణమూర్తిగారు జాతీయ జెండాను ఎగురవేసిరి. ఉద్యోగస్థుల క్లబ్‌వద్ద శ్రీ టి. యం. రాఘవకృష్ణశెట్టిగారు (సబ్‌జడ్జి) జాతీయపతాకము నెగురవేసిరి. ఏ. బి. యం. [illegible] స్కూలువద్ద, పట్టణకాంగ్రెస్ ఆఫీసువద్ద, గడియారస్తంభమువద్ద, గాంధీ చౌకులో జెండా ఎగురవేయబడి వందనము చేయబడెను. శ్రీ సరస్వతీ మెమోరియల్ గరల్సు హైస్కూలువద్ద శ్రీ వెలగపూడి సుబ్బారావుగారు జెండా నెగురవేసిరి. శ్రీ వేదాంతం వాసుదేవరావుగారు స్వాతంత్ర్య దినము [illegible] ముచ్చటించిరి. వ్యవసాయ కళాశాలలో శ్రీ మంతెన వెంకటరాజు (యం ఎల్ ఎ) పతాకోత్సవం చేశారు. [illegible] పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టబడెను. సాయంకాలము [illegible] బహిరంగసభ జరుపబడెను. శ్రీ [illegible] (జిల్లా మునసబు) గారు సభకు అధ్యక్షత వహించిరి. శ్రీ వేదాంతం వాసుదేవరావు, మంతెన వెంకటరాజు, కనుమల దేవదానం, ఇతరులు మాట్లాడిరి. ఉద్యోగస్థుల క్లబ్‌వద్ద బహిరంగసభ చేయబడెను.

తాడిపత్రిలో

ఈ గ్రామములో ఉదయం 6½ గంటలకు శ్రీ యోగానంద సంస్కృత పాఠశాల యాజమాన్యమున విద్యార్థులు జాతీయ పతాకములు ధరించి జాతీయ గీతములతో పాడుచూ గ్రామమంతయు ప్రభాత్ ఫేరీ గావించి పాఠశాల ఆవరణలో ప్రవేశించిరి. తరువాత సంస్కృతములో భగవద్గీత పారాయణము గావించిరి. శ్రీ కే. వి. రమణాచార్లు జాతీయ పతాకమును ఎగురవేసిరి. తదుపరి పిల్లలకు మిఠాయి దినుసులు పంచిపెట్టిరి. ఉదయం 7 గంటలకు పురపాలక సంఘంవారి యాజమాన్యమున హైస్కూల్ భవనము ఆవరణలో శ్రీ కాప్పి నాగప్పగారు జాతీయ పతాకమును ఎగురవేసిరి. శ్రీ బె సి. నాగిరెడ్డిగారు రేకిమోరు(?) ప్రారంభోత్సవము గావించిరి. అక్కడనుంచి మెరవణితో "గాంధీమహాల్"లో ప్రవేశించిరి. శ్రీ పోన్నయ్య జనార్దనశాస్త్రిగారు రచించిన పద్యములు చదివిరి. తరువాత శ్రీ కందవీడు వెంకటరమణాచార్లుగారు జాతీయపతాకమును ఎగురవేసిరి. గాంధీ విహార్ నుండి నేరుగా ఉత్సవముతో ఆయులు భవనము దగ్గరకు వెళ్ళిరి. అక్కడ మునిసిపల్ వైస్ ఛైర్‌మెన్ శ్రీ అంబర్కర్ పుల్లన్నరావుగారు జాతీయ పతాకమును ఎగురవేసిరి. తదుపరి బాలికా పాఠశాలలో శ్రీ వి. నరసింహాచార్లు జాతీయ పతాకమును ప్రతిష్ఠాపించిరి. సెంట్రల్ బాలుర పాఠశాలలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ కె. శ్రీనివాసాచార్లుగారు పతాకమును ఎగురవేసిరి. ఈ సందర్భమున బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టిరి. ఈ ఉత్సవాల సందర్భమున స్థానిక అధికారులు, తహశిల్‌దారు, సబ్-మేజిస్ట్రేటు, పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు, పోలీసువారు పాల్గొనిరి.

కర్నూలులో

కర్నూలు పట్టణంలో స్వాతంత్ర్య వార్షికోత్సవం మహావైభవంగా జరుపబడింది. పోలీసు మైదానంలో పెరేడ్‌జరిగిన పిమ్మట కర్నూలు జిల్లాకలెక్టర్ శ్రీ యస్. జోసఫ్ రెడ్డిగారు పతాకవందనంచేశారు. కర్నూలు పురపాలక సంఘకార్యాలయంలో రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి చిత్రపటము మునిసిపల్ ఛైర్మెన్ జనాబ్ మహబూబ్ ఆలీఖాన్‌చే ఆవిష్కరింపబడింది. స్థానిక ఉస్మానియా కళాశాలలో స్వాతంత్ర్యోత్సవం మహావైభవంగా జరుపబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ అబ్దుల్ లతీఫ్ పతాకోత్సవంచేశారు. చరిత్రాత్మకమైన కొండారెడ్డి బురుజు శిఖరంపైన కర్నూలు పట్టణ కాంగ్రెసు సంఘమువారిచే 14 వ పదీ రాత్రి 12 గంటలకు పతాక ప్రతిష్ఠాపనము జరుపబడింది. కర్నూలు షరాఫ్ వర్తక సంఘంవారు శ్రీ తిరిరెడ్డి వెంకటరెడ్డిగారు పతాకారోహణచేశారు. శ్రీ జూటూరు శేషఫణి అంధరిచే దీక్షితుప్రమాణాన్ని చేయించారు. లలిత కళావరిషత్తువారు స్వాతంత్ర్యోత్సవాలు జరిపారు. పట్టణ కాంగ్రెసు అధ్వర్యాన ఊరేగింపు జరిగింది. [illegible] జనంతో సమావేశమైన బహిరంగ సభకు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ బాసుల చిన్నతిమ్మయ్యగారు అధ్యక్షత వహించారు. ప్రారంభమునకు స్వాతంత్ర్యోత్సవానికిగాను ఏర్పాటుచేయబడిన వ్యాసరచన పోటీలో గెలిచిన విద్యార్థులకు ఉస్మానియా కళాశాలా ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ అబ్దుల్ లతీఫ్ బహుమతులు పంచిపెట్టారు. తర్వాత జిల్లా కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ యస్. శంకరరెడ్డి (ఎం ఎల్. ఎ.) మునిసిపల్ ఛైర్మెన్ జనాబ్ మహబూబ్ అలీఖాన్ శ్రీయుతులు వి. నారాయణమూర్తి, కర్నూలు పట్టణ పత్రికా రచయితల సంఘ ప్రధాన కార్యదర్శి డి. వి. సుబ్బాశాస్త్రి, జనాబ్ నియాజాలి సాహెబ్, గనీఖాన్, దేవిప్రసాద్ మున్నగువారు, బుచ్చిరెడ్డి మున్నగువారు ప్రసంగించారు. పట్టణ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వి. వెంకటప్పగారి వందన సమర్పణమైనపిమ్మట శ్రీమతి వాణీ లక్ష్మణన్, తిలకం లక్ష్మణన్‌గార్లచే 'జనగణమన' జాతీయగీతం పాడిన పిమ్మట సమావేశం ముగిసింది.

తెనాలి మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలు

తేదీల ప్రకటన

మద్రాస్, ఆగస్టు 17—

తెనాలి మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలకు ప్రభుత్వం క్రింది తేదీలను నిర్ణయించింది.

నామినేషన్లు దాఖలు—1949, ఆగస్టు 24. నామినేషన్ల పరిశీలన—ఆగస్టు 29; ఆమోదించబడిన నామినేషన్ల జాబితా ప్రకటన—సెప్టెంబరు 2; [illegible] రెండవ సారి ప్రకటన—సెప్టెంబరు 8; పోలింగ్—సెప్టెంబరు 15, ఓట్ల లెక్కింపు—సెప్టెంబరు 16.

ఆంధ్ర విశ్వవిద్యాలయం "హూమాటిక్స్ కోర్సు"

మద్రాసు, ఆగస్టు 17—

[illegible] హైస్కూల్సులో ప్రవేశపెట్టబడిన [illegible] విధానం అభ్యసించి, [illegible] 1951 లో ఇంటర్మీడియట్ తరగతులో [illegible] ప్రవేశం యివ్వాలని ఆంధ్రా యూనివర్సిటీ సిండికేట్ [illegible].

ఇంకా ఎస్. ఎస్. ఎల్. సి. కోర్సుల విద్యార్థులు [illegible] యూనివర్సిటీ [illegible].

తెలుగునాడు

పెద్దాపురం

ఈ పూరిలోని శ్రీ ఆర్యవైశ్య సత్రభవనంలో బహిరంగసభ జరిగింది. సభకు పెద్దాపురం పాడులు జిల్లాలోని ఇతర ప్రాంతాల ప్రముఖులు వచ్చారు. మొదట [illegible] ఓంకార స్వాములవారు [illegible] యోగి పుంగవులను [illegible]. శ్రీ పైండా శ్రీరామకృష్ణయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ దర్భా శివరామదాసుగారు స్వామి జీవిత విశేషాలను గురించి, ఆయన జీవిత కార్యక్రమం గురించి ప్రసంగించారు. పిమ్మట ఓంకారస్వాములవారు రచించిన "కొన్నురికాయ నాకు ఇవ్వబడలేదా?" అనువ్యాసాన్ని రాజమండ్రి [illegible] శ్రీ గరిమెళ్ళ కృష్ణమూర్తిగారు చదివి వినిపించారు. "లక్ష్మీదేవి వంచునా?"—అనే శ్రీ ఓంకారస్వామిగారి వ్యాసాన్ని చదివి వినిపించారు. అనంతరం స్థానిక వర్తక ప్రముఖులు, న్యాయవాదులు, జిల్లాలోని ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన పలువురు పెద్దలు మాట్లాడారు. సభలో పెయ్యి రూపాయల విరాళం ఆశ్రమం నిమిత్తం వసూలైనవి.

తలవరం

పాలకొండ తాలూకా ఆయుర్వేదీయ [illegible] సభ తలవరం గ్రామంలో 7 వ తేదీన మధ్యాహ్నము 3 గంటలకు ఆయుర్వేదాచార్య మండా కృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగింది. వైద్యవిద్వాన్ శ్రీ అల్లెన కోదండరావుగారు సభనుప్రారంభించారు. ఆయుర్వేదాన్ని గురించి శ్రీయుతులు వంజాన బుచ్చన్నాయుడు, దార్లపూడి రామబ్రహ్మశర్మ, అల్లెన దామోదరరావుగార్లు ఉపన్యసించారు. పిమ్మట రిజిష్టర్డుకాని దేశీయవైద్యులకు రిజిష్టరు చేయడానికి అవకాశాలు కల్పించాలనీ, ఆంధ్ర ఆయుర్వేద పరిషత్ వైద్య విద్వాన్ పరీక్షలకు గుర్తింపు [illegible] కమిటీ సిఫార్సులను త్వరలోనే అమలుజరగాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలుచేశారు. ఈ సంఘానికి శ్రీ వంజాన బుచ్చన్నాయుడుగారిని అధ్యక్షులుగా శ్రీ వైద్యవిద్వాన్ చింతమణి కృష్ణమాచార్యులగారిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు, శ్రీ గేదెల సూర్యనారాయణగారి ధన్యవాదాలతో సభ ముగిసింది.

వచ్చేవారం వస్త్రాల ఎగుమతి, దిగుమతి వ్యాపారం గురించి ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధులమధ్య రెండురోజులపాటు జరుగనున్న సమావేశాలు శుక్రవారంనాడు కలకత్తాలో ప్రారంభం కాగలవు.

ఉరవకొండ

ఉరవకొండ పట్టణ సోషలిస్టుపార్టీ అధ్వర్యాన ఈ నెల 9 వ తేదీన "క్విట్ కామన్వెల్తు డే" (కామన్వెల్తు బహిష్కరణ దినోత్సవం) జరుపబడింది. [illegible] పూరేగింపు జరిగినతర్వాత సాయంకాలం 6 గంటలకు బస్సుస్టాండువద్ద బహిరంగసభ జరిగింది. సభకు జిల్లా పార్టీ ఆర్గనైజర్ శ్రీ బుక్కిట్ల బసప్పగారు అధ్యక్షత వహించారు. కామన్వెల్తుతో సఖ్యత్వం వుండడంవల్ల మనకు కలిగే కష్టనష్టాలను గూర్చి, కమ్యూనిష్టుల అరాచక చర్యలనుగూర్చి పట్టణ సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బంకా చిన్నరామన్నగారు ప్రసంగించారు. జిల్లాబోర్డు ఎన్నికలు, వదితర సమస్యలనుగూర్చి జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ గుర్రం చిన్న వెంకన్నగారు శ్రీ ఎ. నాగప్పగారు మాట్లాడారు. కామన్వెల్తు నుంచి వెంటనే రాజీనామా ఇవ్వవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరుతూ, తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

పటమటలంక

15 వ తేదీ సాయంత్రం 4 గంటలకు పటమటలంకలోని శ్రీ సర్వోత్తమ భవనమునందు ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమువారు పఠనాలయమును నెలకొల్పారు. "తెలుగుదేశం" సంపాదకులారా, ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ సహాయకార్యదర్శిని శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవిగారు పఠనాలయానికి ప్రారంభోత్సవంచేశారు. శ్రీ గాదిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను సభ జరిగింది. సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ మైనేని శ్రీరాములుగారు, ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘోపాధ్యక్షురాలు శ్రీమతి అయ్యదేవర కాళా త్రిపురసుందరమ్మ, కోశాధికారి శ్రీ కొమ్మా సీతారామయ్య, పాలకవర్గ సభ్యులు శ్రీ గోపరాజు రామచంద్రరావుగార్లు ప్రసంగించారు.

మద్రాసు, ఆగస్టు 17—

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష విధానంలో పెక్కు మార్పులు చెయ్యబడిన కారణంగా ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల ప్రవేశానికి సంబంధించి ప్రస్తుతంవున్న ఆర్డినెన్సును సవరించాలని మద్రాసు యూనివర్సిటీ తలపోస్తున్నది. 1951 మార్చిలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ద్వితీయభాష విషయంలో ఎటి మినహాయింపులు వుండబోవని కూడా యూనివర్సిటీ అధికారులు భావిస్తున్నారు.

కొత్త జిల్లాబోర్డు సభ్యుల పదవీ స్వీకారం

ప్రభుత్వ ప్రకటన

మద్రాసు అగస్టు 17—

క్రింద తెల్పబడిన జిల్లా బోర్డులకు వచ్చే ఎన్నికలలో విజయంపొందే అభ్యర్థులు లోగడ ప్రకటించినట్లుగా సెప్టెంబర్ ఒకటవతేదీని కాక సెప్టెంబర్ 16 వ తేదీని పదవీ స్వీకారం చెయ్యగలరని ప్రభుత్వం ప్రకటించింది:

తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, నెల్లూరు, కడప, అనంతపురం, కర్నూలు.

గుంటూరు, విశాఖ, మలబార్, దక్షిణ కనరా జిల్లాబోర్డు సభ్యులు అక్టోబర్ మూడవతేదీని పదవీస్వీకారం చెయ్యగలరని కూడా ప్రభుత్వం ప్రకటించింది.

పై జిల్లాబోర్డుల ఎన్నికలకు ఏర్పాట్లు యింకా చెయ్యబడనందున ఈ మార్పు అవసరమైనది.

చిత్తూరు జిల్లాబోర్డు పునర్నిర్మాణం తిరిగి సెప్టెంబర్ ఒకటవ తేదీనుంచి సెప్టెంబర్ 16 వ తేదీకి వాయిదా వెయ్యబడింది.

కృష్ణాజిల్లాలో కొందరు అభ్యర్థుల ఉపసంహరణ

నందిగామ, ఆగస్టు 16—

కృష్ణా జిల్లాబోర్డు ఎన్నికల నిమిత్తం నామినేషన్లు దాఖలు చేసినవారిలో లోగడ ఉపసంహరించుకున్న ముగ్గురుగాక అగడపాటి పుల్లయ్యగారు (పెనుగంచిప్రోలు ఫిర్కా), నూతలపాటి గణపతిరావుగారు (కంచికచర్ల ఫిర్కా), కాకుమాను మాధవరావుగారు (నందిగామ ఫిర్కా), మహమ్మద్ యాసీన్ (జగ్గయ్యపేట ఫిర్కా, ముస్లిం రిజర్వు) తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకున్నారు.

చిత్తూరుజిల్లాలో పోటీలేకుండా కొందరు కాంగ్రెసు అభ్యర్థుల విజయం

చిత్తూరు, ఆగస్టు 14—

చిత్తూరు జిల్లాబోర్డు ఎన్నికలలో [illegible] నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కె. సి. వెంకట్రాజు (చిత్తూరు జిల్లా కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శి) గారు పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు. ఆయనతో మొదట పోటీచెయ్యదలచిన శ్రీ లోకనాథరెడ్డిగారు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు.

చిత్తూరు జిల్లాబోర్డుకు పోటీలేకుండా దిగువ కాంగ్రెసు అభ్యర్థులు కూడా ఎన్నుకోబడ్డట్టు తెలుస్తున్నది: ఏ. బలరాంరెడ్డి—చెందేరు ఫిర్కా, కె. గంగారాంరెడ్డి—అక్కుర్తి ఫిర్కా, ఏ. వి. గోపాలనాయుడు—వల్లూరు ఫిర్కా, పట్ల సింగరయ్య—(హరిజన్ రిజర్వు).

కొత్త
"ఆంగ్లియా" 10 హెచ్. పి. అండ్ "పర్‌ఫెక్ట్" 10 హెచ్. పి.

- ★ చూపుకు అందమైనది.
- ★ "ఆంగ్లియా"లో కొత్త 10 హెచ్. పి. ఇంజన్
- ★ "పర్‌ఫెక్ట్"లో వెడల్పుగల "బెంచిమైపు" ముందుసీటు
- ★ "పెద్దకారు" లోపల తగినంత విశాలం.
- ★ నమ్మకమైనది.
- ★ పెట్రోల్, ఆయిల్ మిక్కిలి తక్కువ ఖర్చు.
- ★ చాలా వెల తక్కువ.
- ★ ఇండియా అంతటికి "ఫోర్డు" మోటారు సర్వీసు.

ఫోర్డు మోటారు కో., ఆఫ్ ఇండియా లిమిటెడ్.

బొంబాయి - కలకత్తా - మద్రాసు

దేశ, విదేశాలలో భారత స్వాతంత్ర్యోత్సవ సంరంభం

కేర్‌నక్రెన్, ఆగస్టు 16—

భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో మిత్రరాజ్యసమితి ఆశయాలపట్ల తనకుగల అచంచల విశ్వాసాన్ని ఇండియా ప్రకటించింది.

ఈ సందర్భంలో మిత్రరాజ్యసమితి ఒక్కటే ప్రపంచానికి ఆశాజ్యోతి అని ఇండియా పేర్కొన్నది.

ఈ సందర్భంలో మిత్రరాజ్యసమితిలో ఇండియా ప్రతినిధివర్గం వేరు ఒక ప్రకటన చేస్తూ పేర్కొనబడింది. మిత్రరాజ్యసమితి ఆశయసిద్ధికి ఇండియా ఎల్లప్పుడూ తోడ్పడగలదని ఒక ప్రకటన చేసింది. ఇండియా ప్రజలందరూ ఆసియాతో కల్లా గొప్పదైన మతప్రమేయంలేని నవీన ప్రజాస్వామిక రాజ్యాన్ని సాధించుకోవడానికి కృషి చేస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

కొలంబియాహాలులో ఇండియా సర్వస్వతంత్ర రిపబ్లిక్‌రాజ్యం కాగోతున్నదని నవభారత రాజ్యాంగంలో పొందుపర్చాలు. పూర్తిగా రక్షించబడ్డాయని ఆ ప్రకటనలో వివరించబడింది.

మిత్రరాజ్యసమితి ప్రణాళికను కొంతతో ఆమోదించిన 11 రాజ్యాలలో ఇండియా ఒకటన్న సంగతి వాళకులకు విదితమే.

వాషింగ్టన్‌లో

వాషింగ్టన్, ఆగస్టు 15—

వాషింగ్టన్‌లో వారతీయులందరూ ఇండియా రాయబారి కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్యోత్సవాలకు హాజరయ్యారు. ఈ సందర్భంలో ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మీపండిట్ హిందూస్థాన్, ఇంగ్లీషుల్లో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం సిద్ధించినతరువాత ఎదుర్కొనవలసి వచ్చిన అనేక క్లిష్టసమస్యలను ఇండియా జయప్రదంగా పరిష్కరించిందని, అయినా ఇంకా అనేకసమస్యలను పరిష్కరించుకోవలసి వున్నాయని ఆమె అన్నది.

ఈ శుభసమయంలో మనందరం మహాత్మాగాంధీ ప్రబోధించిన ఉత్తమాదర్శాలకోసం మన జీవితాలను పునరంకితం చేసుకోవలసి వున్నదని ఆమె అన్నది.

ఇండియా జాతీయ పతాకాన్ని శ్రీమతి విజయలక్ష్మీపండిట్ ఎగురవేసింది.

బాంగ్‌కాక్‌లో

బ్యాంగ్‌కాక్‌లో భారత స్వాతంత్ర్య దినోత్సవాలు వైభవంగా జరిగాయి. అక్కడి భారతీయు పాఠశాలలో ... పతాకాలంకృతములైన మోటార్లలో ఊరేగింపుగా తిరిగారు. ఈ సందర్భంలో అక్కడి పత్రికలన్నీ ప్రత్యేక సంచికలు ప్రకటించినవి. నయాంగాజు సోదరులచే నిర్వహింపబడుతున్న "స్టాండర్డ్" పత్రిక ఇండియాతో మిత్రత్వ సంచికను ప్రకటించింది.

థాయిలాండ్‌లో ఇండియా ప్రతినిధి శ్రీ భగవత్‌దయాళ్ థాయిరేడియోలో ప్రసంగిస్తూ ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే కొద్దిరోజుల్లోనే రాజకీయ సంబంధాలు ఏర్పరచుకొన్న దేశాలలో థాయిలాండ్ ఒకటని అన్నారు.

హాంగ్‌కాంగ్‌లో

భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో అక్కడ జరిగిన విందులో హాంగ్‌కాంగ్ గవర్నర్ సర్ అలెగ్జాండర్ గ్రంథం ప్రసంగిస్తూ ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించి రెండు సంవత్సరాలే అయినా అంతర్జాతీయ వ్యవహారాలలో ఇండియా అగ్రస్థానాన్ని సంపాదించుకున్నదని, ఇది భారతీయ నాయకుల శక్తి సామర్థ్యాలకు నిదర్శనమని అన్నారు.

హాంగ్‌కాంగ్ భారతీయ సంఘాధ్యక్షుడు మిస్టర్ వాన్వాని ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత కూడా ఇండియా కామన్‌వెల్తులో సభ్యురాలుగా ఉండటం సముచితమేనని అన్నారు.

ఇండియా బ్రిటన్‌లు రెండు పరస్పర సహకారంతో ప్రపంచ శాంతికి పెట్టనికోటలు కాగలవని ఆయన అన్నారు.

బటేవియాలో

ఇండోనేషియా విదేశాంగ మంత్రిత్వ శాఖ ... సమక్షం ఇండియా కాన్సల్ జనరల్ డాక్టర్ అలగప్పన్ భవనంపై త్రివర్ణపతాకం ఎగురవేయబడింది.

విదేశాలలోని భారతీయులకు పండిత్ నెహ్రూ పంపిన సందేశాన్ని ప్రసంగించి డాక్టర్ అలగప్పన్ ఇలా అన్నారు: ఇండోనేషియాలో వారతీయులందరూ పండిత్ నెహ్రూ సలహా ప్రకారమే వ్యవహరించగలరని నేను ఆశిస్తున్నాను.

న్యూయార్క్‌లో

న్యూయార్క్, ఆగస్టు 15—

న్యూయార్క్‌లో కొలంబియా విశ్వవిద్యాలయం ఆడిటోరియం భవనంలో జరిపిన భారత స్వాతంత్ర్య దినోత్సవానికి 2000 మందికిపైగా హాజరయ్యారు. అక్కడి ఇండియా కాన్సల్ జనరల్ శ్రీ ... సభకు అధ్యక్షత వహించారు. ... భారతనాట్యాన్ని ప్రదర్శించారు.

అంబాలాలో

తూర్పుపంజాబులోని అంబాలాలో జరిగిన సైనిక ప్రదర్శనం దేశం అంతటిలో బ్రహ్మాండమైనది. ఈ ప్రదర్శనలో తూర్పుపంజాబు గవర్నర్ శ్రీ చందూలాల్ త్రివేది సైనికవందనం స్వీకరించారు. కంటోన్మెంటులోను, నగరంలోను అనేక ప్రదేశాలలో పతాకోత్సవాలు జరిగాయి.

తూర్పుపంజాబులోని లూధియానా, అమృతసర్, కర్నాల్, హాసీన్, ఫిరోజ్‌పూర్ మున్నగు పట్టణాలలో అమితోత్సాహంతో ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవం జరిపినట్లు వార్తలు వచ్చాయి.

పూనాలో

ఆగస్టు 15 వ తేదీ తెల్లవారేముందు కాంగ్రెసు సేవాదళంవారు టార్చిలైట్లతో ఊరేగింపు జరిపారు. పోలీసు సాక్షివారు వేరేపతాకాలపై ఊరేగింపు జరిపారు. మహారాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ దేశపాండే కాంగ్రెసుభవనంపై జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఈ ఉత్సవంలో జాయింట్ ఆర్. ఎస్. ఎస్. నాయకులుకూడా పాల్గొన్నారు.

కమిషనర్ ఆఫీసులో జరిగిన అధికారుల ఉత్సవంలో కమిషనర్ శ్రీ సి. వి. వ్యాస్ పతాకాన్ని ఎగురవేశారు. నాగరిక రక్షణ సమితి ప్రదేశంలో పోలీసులు, హోంగార్డులు కవాతు ప్రదర్శించారు. శ్రీమతి నగరంలో విద్యుద్దీప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక కుటీర పరిశ్రమల కేంద్రం, వైద్యశాల ప్రారంభింపబడినాయి.

ముజఫ్ఫర్‌పూర్‌లో

ముజఫ్ఫర్‌పూర్ నవర్ ఎక్‌డివిజన్‌తో నేడు 15,000 లకు పైగా ప్రజలు నటూరు తిలక్ మైదానంలో జాతీయపతాకాన్ని ఎగురవేసినప్పుడు శిలా సాయుధ పోలీసులు, మిలిటరీ పోలీసులు, హోంగార్డులు కవాతు చేశారు.

నాగపూర్‌లో

సైనికులు, పోలీసు దళాలు, హోంగార్డులు నాగపూర్‌లోని కలిసి చేసిన ప్రదర్శనంలో సి. పి. గవర్నర్ శ్రీ మంగళదాస్ పక్వాసా వందన స్వీకారం చేశారు. కస్తూరి చంద్ పార్కులో వేలకొలది ప్రజల ఎదుటనే ఈ ప్రదర్శనం జరిగింది "ప్రస్తుత సమస్యలను పరిష్కరించాలంటే దేశంలో శాంతి, ఐకమత్యం అవసరం" అని గవర్నర్ శ్రీ పక్వాసా ఉపన్యసించారు.

అకోలా

అకోలా నగరంలో ... పోలీసులు, హోంగార్డులు కలిసి కవాతు చేశారు. సి. పి. ఆర్థికమంత్రి శ్రీ యస్. బి. గోఖలే వందనం స్వీకరించారు. 14000 మంది విద్యార్థులు "డ్రిల్లు" ప్రదర్శనం చేశారు.

రివాలో

రివాలో జరిగిన పోలీసు పెరేడ్‌లో వింధ్యప్రదేశ్ సంస్థానాల యూనియన్ ప్రధాని శ్రీ డి. యస్. మెహతా వందనం స్వీకరించి అక్కడచేరిన ప్రజాసమూహానికి ఉపన్యసించారు.

అహమ్మదాబాద్‌లో.

ఆగస్టు 14 వ తేదీ రాత్రి పన్నెండు గంటలు కాగానే అహమ్మదాబాద్ నగరంలో టార్చిలైట్ ఊరేగింపులు జరిగాయి. నగర కాంగ్రెసు అధ్యక్షుడు మిస్టర్ గులాం రసూల్ ఖురేషీ పతాకోత్సవం జరిపారు.

రాజ్‌కోటలో

స్వాతంత్ర్యదినం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో రాజ్‌కోటలో 81 పాఠ్య తిరంగాలు కాల్చారు. సౌరాష్ట్రం వ్యవసాయశాఖామంత్రి శ్రీ ... వేలకొలది ప్రజల సమావేశంలో పతాకోత్సవం చేశారు.

బరోడాలో

బరోడా ప్రభుత్వ కార్యాలయాలలోను, పోలీసు పెరేడ్ సమయంలోను పతాక వందనోత్సవాలు జరిగాయి. కలెక్టరు బంగ్లావద్ద కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు.

కొల్హాపూర్‌లో

కొంకాణా రాష్ట్రంలో విలీనమైన తర్వాత జరిగిన ప్రథమ స్వాతంత్ర్యోత్సవాలలో కొల్హాపూర్ లోని వివిధ ప్రదేశాలలో పతాకోత్సవాలు జరిగాయి. కలెక్టర్ సమక్షంలో సైనికులు, పోలీసులు కవాతుచేసి వందనం జరిపారు.

బెంగుళూరులో

భారత జాతీయ పతాకాలచే అలంకృతమైన బెంగుళూరు వీధులలో ఎన్నో ఊరేగింపులు ఒకదాని వెనుక ఒకటిగా జరిగాయి. ... నగర కాంగ్రెసు అధ్యక్షుడు పతాకోత్సవం చేశారు. మొదట జాతీయ పతాకమూ తరువాత సంస్థాన పతాకాన్ని కూడా ఎగురవేసే ఆచారానికి స్వస్తి చెప్పారు.

తిరుచిరపల్లిలో

తిరుచిరపల్లి కొండపై 300 అడుగుల ఎత్తుమీద కొండపైగల దేవాలయంపై ఉదయమే పెద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దాని తోపాటు నగరంలో చాలా ప్రదేశాలలో పతాకోత్సవాలు, ఊరేగింపులు జరిగాయి. వేలకొలది చెట్లను నాటారు.

మధురలో

300 అడుగుల ఎత్తుగల మీనాక్షి దేవాలయ గోపురంపై జాతీయపతాకం ఎగురవేశారు. గుడి గంటలు గణగణ ధ్వనులతో భారత స్వాతంత్ర్య మహోత్సవాన్ని నగరమంతటా చాటాయి. ... నగరకాంగ్రెసు అధ్యక్షుడు ... పతాకోత్సవం చేశారు.

ఇంకా కోయంబత్తూరు, ఎర్నాకులం, కాలికట్, త్రివేంద్రం, కుమార్, ... మొదలగు వివిధ ప్రాంతాలనుండి పతాకోత్సవాల వార్తలు వచ్చాయి.

అన్నామలై విశ్వవిద్యాలయంలోను, మద్రాసు ఆయుర్వేద సంస్థానంలో పతాకోత్సవాలు జరిగాయి

మద్రాసు మంత్రులపై ఫిర్యాదుల పరిశీలన

మద్రాసు, ఆగస్టు 18—

కొందరు మద్రాసు మంత్రులపై జరిగిన ఫిర్యాదుల పరిశీలన సందర్భంలో అధికార వ్యక్తుల పరిశీలన నేడు కూడా జరిగింది. ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా, శ్రీ టి. ప్రకాశంపంతులు గారు, శ్రీ కే. ఆర్. కరంత్, శ్రీ వెంకట విశ్వనాథంగారు నేటి మధ్యాహ్నం ట్రిబ్యునల్ ముందుకు వచ్చి, సాయంకాలంవరకూ ప్రశ్నలను ఎదుర్కొన్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలలో ప్రవీణులైన వారు పదిసంవత్సరాలలో 50 వేలమంది దాకా కావలసివస్తారని, ఇండియా ప్రభుత్వంచే నియమించబడిన సంఘం తయారుచేసిన నివేదికలో సూచించినట్లు తెలుస్తున్నది. ఆ నివేదిక త్వరలో ప్రకటించబడగలదు.

దేశభక్తుని అంతిమ యాత్ర

ఆంధ్రోద్యమ పితామహునికి అశ్రుతర్పణం



ఇహలోకాన్ని వీడిన దేశభక్తుడు

కంప్రీని కోల్పోయిన పుత్రికలు



తుది దర్శనార్థమై తండోపతండాలుగా గుమిగూడిన ప్రజలు



దేశభక్తుని అంతిమయాత్ర

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం

ఆగస్టు 23 కు వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

ఆగస్టు 21 వ తేదీన సమావేశం కాగలదని ప్రకటించబడిన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం ఆగస్టు 23 వ తేదీన డాక్టర్ రాజేంద్రప్రసాద్ భవనంలో జరుగుతుందని నేడు ప్రకటించబడింది.

మైసూరు మంత్రివర్గ పునర్నిర్మాణం

మైసూరు ప్రభుత్వం శాఖలకు మంత్రుల పునర్నిర్మాణాన్ని ప్రస్తావానికి విడిచిపెట్టాలని కాంగ్రెస్ హైకమాండ్ ప్రాంతీయ నాయకులకు సలహా చెప్పినట్లుగా, ప్రధాని శ్రీ కే. సి. రెడ్డి తన మంత్రివర్గాన్ని ప్రస్తుతానికి పునర్నిర్మాణం చేయుటలేదని తెలుస్తున్నదని బెంగుళూరు 'ఆంధ్రప్రభ' విలేకరి తెలియజేశారు

కొన్ని ప్రభుత్వ శాసనాల కాలపరిమితి పొడిగింపు

సందేహాలను తొలగిస్తూ మద్రాస్ గవర్నరుచే ఆర్డినెన్సు ప్రకటన

మద్రాస్, ఆగస్టు 17—

1946 తో చేయబడిన మద్రాసు అత్యవసర వస్తువుల కంట్రోలు చట్టం, ఇండస్ట్రియల్ కంట్రోలు చట్టం, అవసుల రక్షణ చట్టం, రైతు రక్షణ చట్టాల కాలపరిమితిని గురించి కల సందేహాలను తొలగిస్తూ గవర్నర్ జనరల్ అనుమతిపొంది మద్రాసు గవర్నర్ ఒక ఆర్డినెన్సు ప్రకటించారు.

శాసనంలో నదిచేసేవానికి ముఖ్యవిశేషవన్లుండి మినహాయింపు ఇవ్వగల 1948 మధ్య విశేషవదరణ... కిన సెక్షన్ కూడా ఈ ఆర్డినెన్సు కల్పిస్తుంది.

ఈ చట్టాల కాలపరిమితి పొడిగిస్తూ చేయబడిన ప్రభుత్వ ప్రకటనలు చెల్లనేరవని సందేహం కలిగినందున వాటిని తొలగించడానికి ప్రస్తుతం శాసనసభ సమావేశం జరుగుతున్నందున ఈ ఆర్డినెన్సు ప్రకటించవలసి వచ్చినది. ఈ ఆర్డినెన్సు అనుసరించి ఆ చట్టాలు చెల్లుబాటవుతాయని గవర్నర్ ప్రకటనలో పేర్కొన్నారు.

మైసూరు సంస్థాన పత్రిక సంపాదకుల ... "స్వతంత్ర" పత్రిక సంపాదకుడు శ్రీ కాశా సుబ్బారావుగారు అరెస్టు చేయబడినారని బెంగుళూరు వార్త.

మార్కెట్ ధరలు

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 18—

	రూ. అ. పై.	
అస్సాంల వస్తు		
పవరం పెద్దవరం	79 4.0	
పాత్ర బంగారం	110 9.0	
మూడా బంగారం	1.3 9.0	
వెండి వలకదులాలు	188 0.0	
వెండి తులం	1.10 0	

వేరుశెనగ గింజలు

881 పౌనుల, మెషిన్ వరకు		
బజారు ధర	190- 0.0	
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	171.0.0	172- 0.0

కొబ్బరినూనె

(87 పౌనులు) గలజర్లు 16 83 12.3	14- 0.0	

ఆముదం

కలకత్తా "బిల్లు" (500 పౌనుల) నాడక	235- 0.0	

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	117- 0.0	
హాస్పేట (2 అందరు)	స్టాకులేదు	
చిల్లర ధర) వీశె 1.3	1.13.0	
రోలా (తెలుపు) (81 పౌనులు)	12- 0.0	
మగర్ (క్యూబ్స్) ..	18- 0.0	
ఫ్లవర్ మగర్ (క్యూబ్) ..	19- 0.0	
కాన్‌పూర్ (2 అందరు)	116. 0.0	117.0.0
బీహారగర్ (2 అందరు)	30- 0.0	

న్యూయార్క్ పత్తి [అక్టోబర్]

న్యూయార్క్, ఆగస్టు 17—

నేటి ఓపెనింగు	29.91
నేటి క్లోజింగు	29 87

1949 విరోధినామ సంవత్సర

శ్రావణ బహుళ దశమి

శుక్రవారం ఆగస్టు 19-వ తేదీ

దశమి రాత్రి 9.48 గంటలవరకు

మృగశిర నక్షత్రం రాత్రి 1.13 గంటలవరకు

వర్జ్యం ఉ 9.0 మొదలు 7.48 వరకు

శరీరం, తలపై చర్మ రోగాలు

జగత్ప్రసిద్ధమైన జామ్-బక్ నివారిస్తుంది

మూలికలతో తయారైన ఈ అద్భుతమైన జామ్-బక్ చర్మంలోనికి ఇంకుతుంది. అందుకే అది అతిత్వరలోనే బాధను నివారించి, వ్యాధికారకమైన క్రిములను సంహరించి, చర్మాన్ని కాపాడుతుంది. దీనిలో అందరికందుబాటైన గొప్ప వేరకేవలం బాకీ.

Zam-Buk

చర్మవ్యాధులు, గాయాలు, క్రిములు, అడుగు పొక్కులు, కందిరీగల కాట్లు సందర్భంలో కూడా ఇది సర్వోత్తమమైనది.

ఈ జామూ నే ఇల్లు వ్వరు సా కం డి

మెసర్సు దాదా అండ్ కంపెనీ, నైనియప్ప నాయక్ వీధి, జి. టి. మద్రాసు

స్వతంత్ర టైప్ ఫౌండ్రి, విజయవాడ

మేము కావలసిన టైప్పు, ప్రింటింగ్ ఇంకులు, బ్రాస్ రూల్సు, స్టీలు రేకులు తక్కువ ధరకు సప్లయి చేయగలము. ధరలకు నేడే వ్రాయండి.

వివరములకు: స్వతంత్ర టైప్ ఫౌండ్రి,

20/399, ఏలూరురోడ్, బకింగ్‌హాంపేట,

పోస్టుబాక్సు నెం. 42. — విజయవాడ.

మెసర్సు మహమ్మద్ రిమిడీస్ లిమిటెడ్

ప్రాస్‌పెక్ట్ చేంబర్సు, హార్న్‌బీ రోడ్డు, బొంబాయి.

1948 సం॥ డ్రగ్స్ ఆక్టు నిబంధనల ననుసరించి యీ దిగువ వివరింపబడిన మందుల పేరు మేము విధిగా మార్చవలసివచ్చినదని యెల్లరకు తెలియపర్చుచున్నాము

"మహామెన్స్ వైట్ పిల్సు"ను "మహామ్మద్ టానిక్ పిల్సు"

"గిరీవన్సు కైలా పిల్ బ్యాస్కు" "మహామ్మద్ డైయూరెటిక్ పిల్సు"

ఈ రెండుమందులు యిది మొదలు పై క్రొత్తపేర్లతో అమ్మబడును. ... పేర్లు మాత్రమే మార్చబడినవి ...

ఈ కంపెనీవారి యితరమందులు 'డెక్కెల్లక్, గిరిజ్వస్ప్రైవేట్' ... అమ్మబడును.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938.

సంపటి 12 సంచిక 132
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
20-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

నాజీలపై మలాన్ ప్రేమ

కేప్‌టౌన్, ఆగస్టు 18—

నైరుతి ఆఫ్రికాలో ఒకప్పుడు నాజీ నాయకుడుగా పేరుగాంచిన జర్మనీ పౌరుడు హిస్స్‌బ్రనో కార్ల్ హిర్చ్‌కోరాన్‌కు దక్షిణాఫ్రికా పౌరసత్వాన్ని చేకూర్చుతూ మలాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఒకప్పుడు నాజీ పార్టీలో వున్న అనేకమంది జర్మనులకు ఈ విధంగా పౌరసత్వం ప్రదానం చేయబడుతున్నది.

మోటారుబండ్లపై పన్నుల విధింపు

విచారణసంఘ నియామకం జరగనున్నదట

బొంబాయి, ఆగస్టు 18—

వివిధ రాష్ట్రాలలో మోటారుబండ్లపై ప్రస్తుతం అమలులోవున్న పన్నులను గురించి విచారించడానికి ఒక సంఘాన్ని త్వరలో ఇండియా ప్రభుత్వం నియమించగలదని తెలుస్తున్నది.

ఇండియాకు ప్రపంచ బ్యాంకి నుంచి 340 లక్షల డాలర్ల ఋణం

ఋణం మొత్తం రైల్వేల అభివృద్ధికి వినియోగించబడగలదట

మరొక 410 లక్షల డాలర్లు త్వరలో మంజూరు కాగలవట

వాషింగ్టన్, 18—

ఇండియా రైల్వేల పునర్నిర్మాణానికి, పరివృద్ధికి ప్రపంచ బ్యాంకి నేడు 340 లక్షల డాలర్ల ఋణం మంజూరు చేసింది.

ప్రపంచ బ్యాంకి ప్రెసిడెంట్ యూజీన్ బ్లాక్ నేడు పత్రికా విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు.

అమెరికానుంచి ఇండియా కొంటున్న రైలుఇంజన్లకు, బాయిలర్లకు, విడిభాగాలకు ఈ ధనంలో కొంతభాగం వినియోగించబడగలదు.

ఇండియా దీనిని 15 సంవత్సరాలలో నూటికి సంవత్సరానికి మూడు డాలర్ల వడ్డీతో సహా తీర్చుకోవాలి. నూటికి ఒకవంతు చొప్పున కమిషన్ కూడా చెల్లించాలి.

ఇండియాకు మంజూరు చెయ్యబడిన ధనం 1950 ఆగస్టు 15 వ తేదీ నుంచి యివ్వబడుతుంది.

ఈ ఋణపత్రంపై ఇండియా తరపున దాని రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు సంతకం పెట్టింది.

ఆసియాలోని పర్యశాఖ్యానికి ప్రపంచ బ్యాంకి అప్పు మంజూరుచేయడానికి ఇదే ప్రథమం.

ఇండియాకు ఋణం మంజూరుచేయబడినట్లు ప్రకటిస్తూ బ్యాంకి ప్రెసిడెంటు మిస్టర్ యూజీన్ బ్లాక్ ఇలా అన్నారు:

"ఈ మొత్తం కాక ఆతిత్వరలోనే ఇండియాకు అదనంగా మరొక 410 లక్షల డాలర్లవరకు అప్పు మంజూరు చేయగలమని ఆశిస్తున్నాము.

"ప్రపంచ బ్యాంకి ఇండియాకు తొలిసారిగా మంజూరుచేసిన ఈ ఋణం ఇండియన్ రైల్వేల పునర్నిర్మాణానికి విశేషంగా తోడ్పడమే కాక, దీనితో ఇండియా ఆర్థిక వ్యవస్థ మరింతగా పరిపుష్టం కాగలదని విశ్వసిస్తున్నాను.

"ప్రపంచ బ్యాంకికి ఆసియాలో గల సభ్య రాజ్యాలన్నింటిలోనికి ఇండియాకే తొలిసారిగా నేడు ఋణం మంజూరు చేయబడింది. అంతేకాదు, దీనికి ఇండియా తరపున ఋణపత్రంపై ఒక మహిళామణి సంతకంపెట్టే అదృష్టం లభించిందికూడా. కనుక, ప్రపంచ బ్యాంకి చరిత్రలో ఈ అప్పు మంజూరు ఒక ప్రముఖఘట్టమని చెప్పవచ్చు.

"ఇండియాలో గల వైవర్ధిక వస్తుసంపదను వృక్షసంపదలలో అభివృద్ధి పరచి, అచ్చటి కోట్లాదిప్రజల జీవనవ్యయ ప్రమాణాన్ని హెచ్చించవలసిన గురుతర బాధ్యతను ఇండియా ప్రభుత్వం ఇంకా నిర్వహించవలసి వున్నది."

ఋణపత్రంపై ఇండియా తరపున శ్రీమతి విజయలక్ష్మి పండిట్, ప్రపంచబ్యాంకి తరపున మిస్టర్ బ్లాక్ సంతకాలు పెట్టారు.

అమెరికాలోని ఇండియా ప్రభుత్వ ప్రతినిధి మిస్టర్ బి. ఆర్. సేన్, ఇండియా ఫైనాన్సు శాఖ కార్యదర్శి శ్రీ కె. ఆర్. కె. మీనన్, ఫైనాన్సు శాఖ డిప్యూటీ సెక్రటరీ మిస్టర్ కె. పి. రావు, ఇతర ఇండియా రాయబారి కార్యాలయోద్యోగులు ఈ సమయంలో శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌తో కూడా వున్నారు. ప్రపంచబ్యాంకి అప్పుల మంజూరు శాఖ డైరెక్టర్, ఇతర బ్యాంకి ఉద్యోగులు కూడా హాజరైనారు.

ఇండియా ఆర్థిక వ్యవస్థాభివృద్ధికి అత్యంత ముఖ్యమైన రవాణా శాఖ పునర్నిర్మాణాభివృద్ధి కార్యక్రమాలకు, దిగుమతులకై ఇండియా విశేషంగా చెల్లించవలసివస్తున్న మొత్తాలు తగ్గడానికి ఈ అప్పు అధికంగా వినియోగపడగలదని ఈ సందర్భంలో ప్రపంచబ్యాంకి చేసిన ప్రకటనలో విశదంచేయబడింది.

ఆ ప్రకటన ఇంకాలో యిలా వున్నది:

"యుద్ధకాలంలో ఇండియా విదేశాలకు చెల్లించవలసి వచ్చిన మొత్తం 35 కోట్ల పౌనుల అప్పును దాదాపు పూర్తిగా తీర్చి వేయడమే కాక, బ్రిటన్‌కు ఋణదాత దేశమై విలసించింది కూడా.

అందుచేతనే, ఇండియాకు ఇంతవేగంగా అప్పును మంజూరుచేయడానికి సాధ్యపడింది. ఇండియా ఇంతవరకు అమెరికానుంచి విన్నడూ ఋణం పరిగ్రహించి వుండలేదు.

కొత్త రైల్వే. ఇంజన్ల అవసరం

"తన దేశీయులవద్ద నుంచిగాని, విదేశాలనుంచిగాని స్వీకరించిన ఋణాలను ఇండియా ఎన్నటి కప్పుడు తీర్చివేయడమేగాని బకాయి పెట్టి యెరుగదు. ఇండియాలోని అతి ముఖ్యమైన రవాణా సాధనాలైన రైలుమార్గాల అభివృద్ధి పరచడానికి కొత్త రైల్వే ఇంజన్లు అత్యంత అవసరం.

"ఇండియాలో రైల్వే అభివృద్ధి కార్యక్రమాలకు మొత్తం 840 లక్షల డాలర్లు అవసరమౌగలవు. ఈ మొత్తంలో సుమారు 50 కోట్ల డాలర్లు ఇండియా తన ఆదాయంనుంచి భరిస్తుంది. ఈ అభివృద్ధి కార్యక్రమాలలో ఇండియా 660

కొత్త రైల్వే ఇంజన్లు, స్పేర్‌బాయిలర్లు, ఇతర విడిభాగాలు 460 టాంకులు తీసుకుపోయే వేగన్లు దిగుమతి చేసుకోవలసి-వున్నది.

"ప్రస్తుతం మంజూరుచేయబడిన ఋణం మొత్తంలో రైల్వేసామగ్రిని పంపవలసిందిగా కోరుతూ ఇండియా ఇదివరకే ఆర్డర్లు ఇచ్చిన అమెరికన్ కంపెనీలకు చెల్లించే నిమిత్తం దాదాపు ఒక కోటి డాలర్లు, ఈవిధంగానే ఆర్డర్లు యివ్వబడిన కెనేడియన్ కంపెనీలకు చెల్లించే నిమిత్తం సుమారు 170 లక్షల డాలర్లు ప్రత్యేకించబడగలవు.

త్వరలోనే అదనంగా ఋణాలు

"దామోదరనదీలోయలోని బొకారోవద్దఅమలు జరపడానికి తలపెట్టబడిన విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రణాళికకు, దుప్పులతో, ముళ్ళకంపలతో నిండిన భూములను వ్యవసాయ యోగ్యంచేసే నిమిత్తం అవసరమయే వ్యవసాయిక యంత్రసామగ్రి కొనడానికి సంబంధించిన వివరాల పరిశీలనను ప్రపంచబ్యాంకి ప్రతినిధివర్గం త్వరలోనే పూర్తిగావించడానికి పూనుకొన్నది. ఇంతకుముందు జరిగిన ప్రాథమిక పరిశీలనవల్ల తేలిన ఫలితాలను, ప్రస్తుతం జరుగుతున్న కడపటి పరిశీలన ఫలితాలు బలపరచినట్లయితే ఈ ప్రణాళికలకు అవసరమైన ఋణాలుకూడా త్వరలోనే మంజూరుచేయబడగలవు."

బ్యాంకి ప్రెసిడెంట్ లండన్ ప్రయాణం

ఇండియా అప్పుపత్రంపై ఇవ్వుడు సంతకాలు జరిగాయి. గనక ప్రపంచబ్యాంకి ప్రెసిడెంట్ మిస్టర్ యూజీన్ బ్లాక్ రేపు ఇక్కడనుంచి విమానంలో పారిస్‌గుండా లండన్‌కు బయలుదేరి వెడుతున్నారు.

బ్రిటిష్ కామన్‌వెల్తు అభివృద్ధికై స్థాపించబడిన కార్పొరేషన్ కోరిన కోటి డాలర్ల ఋణం విషయమై బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చించడానికి లండన్ వెడుతున్నానని మిస్టర్ బ్లాక్ తెలియజేశారు.

తక్కిన బ్రిటిష్ కామన్‌వెల్తు దేశాలేవీకూడా ప్రపంచ బ్యాంకికి ఋణంకోసం ఇంతవరకు దరఖాస్తు చేసివుండలేదని, గత వార్షిక సమావేశంలో దక్షిణాఫ్రికా ప్రతినిధులతో చర్చలు జరిగాయిగాని, స్పష్టమైన సూచనలేమీ చేయబడలేదనీ కూడా మిస్టర్ బ్లాక్ వివరించారు.

టెలివిజన్ ద్వారా చంద్రావలోకనం

లండన్, ఆగస్టు 18—

వచ్చేమాసంలో బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ చంద్రుణ్ణి టెలివిజన్‌లో ప్రదర్శించనున్నది. ఈ సందర్భంలో చంద్రలోకాన్ని గురించి వ్యాఖ్యానం కూడా చెప్పబడుతుంది. ఆనాడు మబ్బులు లేకుండా, ఆకాశం నిర్మలంగావుంటే చంద్రుడు, చంద్రలోకం లండన్ టెలివిజన్ తెరలపై బాగా కనుపించగలవు.

అలెగ్జాండ్రా భవనంలో ఖగోళశాస్త్రాన్ని గురించి ఇటీవల జరిగిన పరిశోధన ఫలితంగా ఇది సాధ్యమైంది.

భద్రతా సంఘంలో ఇండియా సభ్యత్వం

ఈ ఏడు ఎక్కువ అవకాశాలు కలవట

లేక్‌సక్సెస్, ఆగస్టు 18—

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబరులో సమావేశమైన సందర్భాన భద్రతా సంఘంలో సభ్యులుగా ఎన్నుకొనబడడానికి ఇండియాకు ఇతరాదశాలు కలవని అధికారవర్గాలవారు నేడు పేర్కొన్నారు.

సెప్టెంబర్‌లో సభ్యత్వం విరమించుకొనవలసిన మూడు రాజ్యాలు కెనడా, అర్జెంటినా, యూక్రెయిన్‌లు.

కెనడా స్థానే ఇండియాను ఎన్నుకోవాలని పెక్కు రాజ్యాలు భావిస్తున్నవి.

ఈ విషయంలో బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు అప్పుడే ఒక సమాధానానికి వచ్చినవి. దీనినిబట్టి లాటిన్ అమెరికా రాజ్యాలకూటమికూడా ఇండియా సభ్యత్వాన్ని బలపరచగలదని తెలుస్తున్నది.

అరబ్‌రాజ్యాలు ఏడుకూడా ఇండియాను బలపరచవచ్చు. కాగా పోగా ఇక సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ రాజ్యాలు వున్నవి. వీటి వైఖరి తెలియడంలేదుకాని ఇవి ఇండియాసభ్యత్వ ప్రతిపాదనను వ్యతిరేకించవలసిన కారణం కనిపించదు.

ఇండియాపట్ల అమెరికన్ల ఆసక్తి

శ్రీ చున్నిలాల్ మెహతా ప్రకటన

న్యూయార్క్, ఆగస్టు 17—

భారతీయ ఆర్థికశాస్త్రవేత్త, వణిక్ప్రముఖుడు శ్రీ చున్నిలాల్ మెహతా అమెరికాలో నెలరోజులపాటు వాణిజ్య పరిస్థితులను పరిశీలించిన తరువాత నేడు లండన్‌కు విమానంలో బయలుదేరారు.

లండన్‌లో ఉన్నప్పుడు ఈయన బ్రిటిష్ అర్థశాస్త్రవేత్తలను, వణిక్ప్రముఖులను కలుసుకోగలరని తెలుస్తున్నది. ఈయనకు ప్రత్తి, బంగారం వ్యాపారం అంటే ఎక్కువ ఆసక్తి. ఈయన న్యూయార్క్ ప్రత్తి మార్కెట్‌లోను, "ఏప్స్, ఎక్స్ఛేంజ్" లోను రెండు కార్యాలయాలు నెలకొల్పారు. తాను అమెరికాలో వున్నప్పుడు ఇండియావల్ల అమెరికనుల ముఖ్యంగా వాణిజ్యవేత్తల ఆసక్తి దినదినాభివృద్ధి చెందడం తాను గమనించానని ఆయన అన్నారు.

త్వరలో సెప్టెంబర్‌లో జరుగనున్న డాలర్ సంభాషణలకు ఇండియా తరపున ఒక ప్రేక్షకుణ్ణి పంపి మన ప్రభుత్వం ఎప్పటి వివరాలను అప్పుడు తెలుసుకోవడం మంచిదని ఆయన సూచించారు.

న్యూయార్క్ వాణిజ్యసంఘంలో అంతర్జాతీయ శాఖ ఆర్థిక వివాద నిర్ణాయకసంఘ సభ్యత్వాన్ని తాను అంగీకరించినట్లు ఆయన అన్నారు.

"దూడ మేతకు కొబ్బరిచెట్టు ఎక్కిన ఘనుడు"

టోకియో, ఆగస్టు 18—

మొన్న ఓసాకాలో పోలీసులు ఒక జేబుదొంగను పట్టుకోగా, అతడు దడుపుకోకుండా లిను వ్రాస్తున్న నవలకు మానసిక తర్ఫీదు గురించి కావలసిన విషయాలను తెలుసుకోడానికి తాను ఈ పని చేశానని అన్నాడు. (పి. టి. ఐ. రాయిటర్)

యూరప్‌కు ఆయుధ సహాయం

సగానికి సగం తగ్గింపుకు అమెరికన్ ప్రతినిధుల సభ ఆమోదం

వాషింగ్టన్, ఆగస్టు 18—

యూరోపియన్ రాజ్యాలకు ఆయుధ సహాయం చేసే సందర్భంలో అమెరికన్ ప్రతినిధుల సభ ప్రభుత్వం తలపెట్టిన 11,603 కోట్ల డాలర్ల మొత్తంలో సగం తగ్గించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయానికి అనుకూలంగా 182 మంది, వ్యతిరేకంగా 142 మంది వోటుచేశారు.

మరొకసారి వోట్లు తీసుకోవాలని కొందరు కోరగా స్పీకర్ సమ్మతించారు. మూడవసారి ఓటుతీసుకొన్నప్పుడే ఈ కోత విషయంలో తుది నిర్ణయం జరగగలదు.

కొంతమంది డెమోక్రాట్లు, రిపబ్లికనులు కలిసే ఈ సవరణను ప్రతిపాదించారు.

సర్దార్ పటేల్

బొంబాయి, ఆగస్టు 18—

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆరోగ్యం క్రమేపీ చక్కబడుతున్నదని, ఆయన బాగా వున్నారని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా తెలుపుతున్నది.

పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాలలో కమ్యూనిస్టుల దౌర్జన్యాలు: జెయిలుపై, మిల్లుపై అనేకమంది దాడులు

విష్ణుపూర్, ఆగస్టు 19—

బంకూరాజిల్లా విష్ణుపూర్‌లో నేడు ఉదయం దాదాపు 10,000 మంది కమ్యూనిస్టులు ఒక బియ్యం మరను దోపిడీ చేయడానికి బయలుదేరుతున్న సందర్భంలో జరిగిన సంఘర్షణలో పోలీసులు కాల్పులు సాగించగా 10 మందికి గాయాలు తగిలాయని తెలుస్తున్నది.

ఈ పదివేలమంది కమ్యూనిస్టులలో సంతాలు, లాయిక్‌లు మున్నగు ఆదివాసులు కూడా వున్నారని తెలుస్తున్నది. పేదు విష్ణుపూర్ సమీపంలోవున్న బియ్యంమరను దోపిడీచేసే ఉద్దేశంతో బయలుదేరుతున్నారని, వీరికి అగ్రభాగాన కమ్యూనిస్టులు నాయకత్వం వహిస్తున్నారని తెలిసి వెంటనే పోలీసులు అక్కడకు వచ్చారు. వారిని వెనుదిరిగి పోవలసిందని పోలీసులు శాంతంగా కోరారు. కాని పరిస్థితి విషమించి భయంకర రూపం దాల్చింది. పోలీసులకు, కమ్యూనిస్టు దుండగులకు సంఘర్షణ జరిగింది. కాగా, గత్యంతరంలేక పోలీసులు కాల్పులు సాగించవలసి వచ్చింది. దీనివల్ల 10 మంది గాయపడ్డారు.

భాగల్పూర్ జెయిలుపై హఠాత్తుగా దాడి

భాగల్పూర్, ఆగస్టు 19—

కమ్యూనిస్టు గుంపులు విన్నరాత్రి తొమ్మిది గంటలకు భాగల్పూరు సెంట్రల్ జెయిలుపై అకస్మాత్తుగా దాడి చేశాయి.

వెంటనే అలారం ఇవ్వగానే స్థానిక పోలీసులు, వైనికాధికారులు హుటాహుటిగా జెయిలు ప్రాంతానికి వచ్చారు. ఇరు పక్షాలకి జరిగిన కాల్పులలో ఎలుపురు తిరుగుబాటుదారులు గాయపడ్డారు. వీరి సంఖ్య విస్తారంగా ఇంకా తెలియలేదు.

ఈ సంఘటన జరిగిన వెంటనే ప్రభుత్వపు ఖజానా, తపాలాఫీసు, టెలిఫోన్, ఎక్స్చేంజి, మందుగుండుసామాగ్రి మున్నగువాట్లు నాయుధ పోలీసుల కాపలా వుంచబడింది. పోలీసులు విద్యుచ్ఛక్తితో నగర వీధులలో గస్తీ తిరుగుతున్నారు.

దాడి జరగడానికి ముందు కొత్వాలీ పోలీస్ స్టేషన్‌కు, ఇతర పోలీసుస్టేషన్లకుగల టెలిఫోన్ తీగలు తెంపివేయబడ్డవి. ఇది ఎలా జరిగిందో పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

కాన్‌ప్రాన్సిస్కో, ఆగస్టు 15—

దేశద్రోహనేరం ఆరోపించబడిన టోకియో రోజ్ విచారణ సందర్భంలో ఆమె కేవలం ప్రాపగాండానే చేసిమోకా ప్రసంగించేది విమానంకోసం నిర్ణయించిన మిత్రరాజ్యాల సైనికులపై ఆవాస్ వార్తలను నేను కేసునా పేర్కొనబడినవి. 13 సంవత్సరాల వయస్సునుంచి మెదిన అనాదిపురాణికి రుచ్చార్లలో టోకియో రేడియోద్వారా మిత్రరాజ్యాల యిరుబులను జపానుకు ఇష్టా వుండేవని ఆ ఆమెపైన నేరారోపణ చేయబడింది.

చైనాలో కమ్యూనిస్టు విజయాల కారణం

హాంగ్‌కాంగ్, ఆగస్టు 18—

చైనీస్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘ కార్యదర్శి కావోకాంగ్ నేడు ఒక ప్రకటనచేస్తూ సోవియట్ యూనియన్ నాయకత్వంలో ఎల్లప్పుడూ ఇచ్చిన తోడ్పాటే చైనాలో కమ్యూనిస్టుల విజయానికి విశేషంగా దోహదమిచ్చిందని అన్నారు.

చైనా రష్యాలమైత్రిని ఇక అవరోధించేవారెవరూలేవనికూడా ఇతడు ముక్డెన్‌లో చైనా రష్యా మైత్రి సంఘవార్షిక సమావేశంలో పేర్కొన్నారు.

కాన్సులేట్ల మూసివేత

బ్రిటన్ అమెరికాల విధానంలో భేదం

హాంగ్‌కాంగ్, ఆగస్టు 18—

కన్సులేట విషయంలో బ్రిటన్, అమెరికాల విధానం భేదిస్తున్నట్లు కనిపిస్తున్నదని పరిశీలకులు అన్నారు.

కాంటన్, విహాంకాలోని కన్సలేట్లను అమెరికా మూసివేయగా బ్రిటన్ అట్టి పెట్టకానికే నిర్ణయించింది. దీనినిబట్టి చైనాలో సార్వభౌమ ప్రభుత్వంతో స్నేహపూర్వక సంబంధాలను, వాణిజ్య సంబంధాలను పెంపొందించుకోడమే బ్రిటన్ అభిప్రాయంగా కనిపిస్తున్నదనికూడా ఈ పరిశీలకులు సూచించారు.

నవనగర్ జాంసాహెబ్

బొంబాయి, ఆగస్టు 18—

అస్వస్థతగావున్న ఇండియా తివ్వపదాని వర్గాని ఎద్దరాణా ఎలెరీను చూడడం నిమిత్తం సౌరాష్ట్ర యూనియన్ రాజ్‌ప్రముఖ్ నవనగర్ జాంసాహెబ్ నేడు ఇక్కడికి ప్రత్యేక విమానంలో వచ్చారు.

సౌరాష్ట్రయూనియన్‌ను బొంబాయి రాష్ట్రంలో విలీనం చేయడం తనకు సంబంధించిన విషయం కాదని సౌరాష్ట్ర యూనియన్‌తోను, బొంబాయి ప్రభుత్వంతోను సంప్రతించుట జరిపిన మీదట కేంద్ర ప్రభుత్వమే ఈ విషయమై నిర్ణయించవలసి వుంటుందని జాంసాహెబ్ అన్నారు.

గృహనిర్మాణానికి, గృహోపయోగ పరికరాల తయారీకి అప్పు లిచ్చే కార్యక్రమాన్ని అమలుచేసే నిమిత్తం ఆర్థోగులకు అప్పులు ఇవ్వగలదని మలేసియా ప్రభుత్వం నిర్ణయించింది.

త్వరలో కాశ్మీర్ ప్రతిష్టంభన తొలగగల ఆశల విలుప్తి

22 వ తేదీని జరగవలసిన ఇండో-పాకిస్థాన్ సమావేశం విరమించబడిందని ప్రకటన

శ్రీనగర్, ఆగస్టు 18—

కాశ్మీర్ యుద్ధవిరమణ సంధిని అమలు జరపడం సందర్భంగా ఆగస్టు 22 వ తేదీన ఢిల్లీలో ఇండియా, పాకిస్థాన్, కమిషన్ సభ్యులు జరపవలసివున్న సంయుక్త సమావేశం ప్రస్తుతం విరమింపబడినదని కాశ్మీర్ కమిషన్‌వారు ప్రకటించారు. ఈ విషయం ఉభయ ప్రభుత్వాలకు టెలిగ్రాములద్వారా తెలుపబడింది.

కాశ్మీర్ కమిషన్ ప్రతిపాదనలకు ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు పంపిన ప్రత్యుత్తరాల దృష్ట్యా ఈ నిర్ణయం జరిగిందనికూడా పైప్రకటనలో పేర్కొనబడింది.

నేటి మధ్యాహ్నం కాశ్మీర్ కమిషన్‌వారి ప్రత్యేక విమానంలో ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు కమిషన్ ప్రతిపాదనలకు పంపిన రెండు సమాధానాలు రావడంతో తుదిక్షణంలో పై నిర్ణయం జరిగింది.

ఈ వారంలోనే కమిషన్‌వారు ఢిల్లీ, కరాచీలకు, సంయుక్త సమావేశం ఆగస్టు 22 వ తేదీన జరగాలంటూ లేఖలు పంపించారు. వీటితో పాటు తమ ప్రతిపాదనలు ఇంతకుముందు పంపిన సమాధానాలను ఉంపోడుటకు పంపించారు.

ఉభయ ప్రభుత్వాలకూ, యుద్ధ విరమణ సంధిని అమలు జరపడంపై తమ పూర్వపు వాదనను పునరుద్ఘాటించారని తెలుస్తున్నది.

ప్రస్తుత పరిస్థితి పరిశీలించుకోడానికై కమిషన్ ఎప్పుడు రేపు సమావేశం కాగలదని, సవివరంగా ఒక ప్రకటన చెయ్యగలదని భావించబడుతున్నది.

కమిషన్ సభ్యులు తమ కార్యక్రమాన్ని మార్చుకొని, ఢిల్లీ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు.

భారతీయ పరిశ్రమల అభివృద్ధిలో క్రమరాహిత్యం

—పరిశ్రమల ఆర్థిక సహాయ సంఘ నివేదిక

(మన ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, ఆగస్టు 18—

ఇండియాలో పారిశ్రామిక సంస్థలేమి, ఫ్యాక్టరీలేమి ఒక ప్రణాళికరీత్యా కాకుండా క్రమరహితంగా పెరిగిపోయినవని పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ ప్రథమ వార్షిక నివేదికలో విశదం చేయబడింది. కొన్ని సందర్భాలలో స్థలం అనుకూలమైనది అవునా, కాదా అని చూడకుండానే ఫ్యాక్టరీలు నెలకొల్పబడ్డాయనికూడా పేర్కొనబడింది.

నివేదికలో ఇంకా ఈ క్రింది విషయాలు గలవు:

"అనేక పరిశ్రమల విషయంలో సాంకేతిక శాస్త్రనిపుణుల సహాయం దొరికినంత లభించలేదు. లభించిన కొద్దిపాటి సహాయం పైనా ఉత్తమ తరగతికి చెందినది కాదుకూడా. ఉత్పత్తిని సమర్థంగా పెంపొందించడానికి అవసరమైన సాంకేతిక శాస్త్ర జ్ఞానం సర్వసామాన్యంగా కొరవడింది.

"అనేక పారిశ్రామిక సంస్థలు సరిగా లెక్కలుంటనే తయారు చేయించలేదు.

"ఈ పారిశ్రామిక సంస్థలు ముఖ్యంగా ఖర్చుల లెక్కలను తయారు చేయించడంలో అంత శ్రద్ధ కనబరచలేదు.

"మన దేశంలోను, విదేశాలలోను కూడా స్వదేశీయులకు కొనుబడి అధికతర మౌతున్నందున మన దేశంలోని పారిశ్రామిక సంస్థలు తాము ఉత్పత్తి చేసేవాటి నాణ్యాన్ని అభివృద్ధి పరచడానికి విశేషంగా కృషి చేయవలసివున్నది. ఇందు నిమిత్తం తమ సరుకుల ఎన్నటికప్పుడు పరీక్షిస్తూ వాటి నాణ్యాన్ని హెచ్చించ చేయడానికి అవసరమైన పరిశోధనలిచ్చే నిమిత్తం పారిశ్రామిక సంస్థలు సాంకేతిక శాస్త్రవిపుణుల సహాయం పొందడం, నేను అత్యంతం అవసరమైవున్నది"

పారిశ్రామిక సంస్థల నమూనాలు పెంపొందిపడే వృద్ధి ప్రణాళికలకు పరిశీలించి. ఋణం కోరే సంస్థలకు సాంకేతిక శాస్త్రవిషయాలలో తగు సలహా విప్పించే నిమిత్తం పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ సమీపంలో కొంత ఏది ఇంటి వీల్లను నియమించగలదని తెలుస్తున్నది.

21 పారిశ్రామిక సంస్థలు పెట్టుకొన్న అప్పు దరఖాస్తులను పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ మంజూరు చేసింది. మంజూరు చేయబడిన ఈ ఋణాల మొత్తం రు 3 42,25,000 రూపాయలు.

తొలిసంవత్సరానికి మూడులక్షలు లాభం

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

ఇండియా పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ 1949, జూన్ 30 వ తేదీతో అంతమైన తొలి సంవత్సరంలో దాదాపు మూడు లక్షల రూపాయల లాభం సంపాదించింది గత సంవత్సరం కొంత కాలం ఈ సంస్థ దాదాపు మూడున్నర లక్షల రూపాయల వరకు పెట్టుబడులను మంజూరు చేసింది.

నేడు జరిగిన ఇండియా పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ షేర్‌హోల్డర్ల తొలి వార్షిక సమావేశంలో డైరెక్టర్ల బోర్డు సమర్పించిన తొలి సంవత్సరపు అకౌంట్లలో ఈ క్రింది వివరాలు గలవు:

గత సంవత్సరంలో ఈ సంస్థకు వచ్చిన ఆదాయం: రు. 5 72 517-14-1; వ్యయం: రు. 2,87,010-8-5, నికరలాభం: రు. 2,85,507-14-8, మంజూరు చేయబడిన పెట్టుబడుల మొత్తం: 3,12 25,000 రూపాయలు. ఈ మొత్తంలో రు. 1,32,99,215-6-3 వివిధ పరిశ్రమలకు అందజేయబడింది.

ఇండియాలోని పారిశ్రామిక సంస్థలకు దీర్ఘకాలంలో తీర్చుకోవడానికి దీర్ఘకాలంలో తీర్చు కోడానికి వీలుగా కోరిన పెంటనే అప్పులు లభింపజేసే ఉద్దేశంతో ఇండియా ప్రభుత్వం గత సంవత్సరం ఈ పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థను నెలకొల్పింది.

ఈ సంస్థకు ప్రభుత్వంచే ఆమోదించబడిన షేరు ధనం మొత్తం పదికోట్ల రూపాయలు. ఈ మొత్తం ఒక్కొక్క షేరుకు 5,000 రూపాయల చొప్పున 20,000 షేరులుగా విభజించబడింది.

టర్కీలో భూకంపం

సుమారు 20 మంది మరణం

అంకారా, ఆగస్టు 18—

అనటోలియాలోని ఎర్జరం ప్రాంతాన్నంతను ప్రకంపింపజేస్తూ నేడు సంభవించిన భూకంపం ఫలితంగా 20 మంది మరణించారని, 52 మంది గాయపడ్డారని టర్కిష్ అధికార వార్తా సంస్థ ప్రకటించింది.

ఈ సంఘటనలో గృహాలు కూలిపోవడంవల్ల 1,200 మంది నిరాశ్రయులై అలమటిస్తున్నారని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. మరణించినవారి సంఖ్య ఇంకా హెచ్చుగా వుండవచ్చునని కూడా వారు చెప్పుతున్నారు.

భూకంపం ఫలితంగా ఉత్తరాది గ్రామాలు పూర్తిగా నేలమట్టమైపోయినవి ఎర్జరం ప్రాంతంలో మరొక ఆయిదు గ్రామాలు కూడా విశేషంగా నష్టపోయాయి.

ధనాకర్షణ లేకుండా కొత్త ఇంజనీర్ సూరజ్ కుండలను గ్వాలియర్ సంస్థానం పోస్టాఫీసులో అమ్మించడానికి మధ్యభారత ప్రభుత్వం ఆమోదించింది.

నోటీసు

విద్యాశాఖం తెలుగు హైయ్యర్ ఎలిమెంటరీస్కూలు సహాయార్థం
మద్రాసు సెక్రెటేరియట్
ఆంధ్రా అసోసియేషన్ వారు
"చంద్రగుప్త" (తెలుగు)
వి. పి. హాలులో, 1949 ఆగస్టు 20 వ తేదీ శనివారం సాయంత్రం 6.30 గంటలకు, గౌరవనీయులు శ్రీ బి. గోపాలరెడ్డిగారు, ఆర్థికశాఖా మంత్రిగారి యాజమాన్యమున ప్రదర్శింపబడు.
రేట్లు:—10, 5, 3, 1.

వేదపాఠశాల శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థాన వేదపాఠశాల [illegible] వడుగుకొన దలంచినవారు 5 గురు శిష్యార్థులకు భోజనవసతి, సౌకర్యముతో, కృష్ణ యజుర్వేదము, ఘనాంతము వరకు చెప్పించుటకు ఏర్పాటు చేయడమైనది. గాన అభ్యర్థులు దరఖాస్తులు అంపుకొనవచ్చు. వివరములకు:— జి. సుబ్బారావు, బి. ఏ., మేనేజరు, అన్నవరము, తునిపోస్టు, తూర్పుగోదావరిజిల్లా.

సుమారు 200 టన్నుల పంచెన సామానులు. గర్డర్లు, చానల్సు, ఏంగిల్సు, ప్లేట్లు, బోల్టులు, నట్లులు, రివెట్లు, కొయ్యదూలములు, ఉక్కుస్ప్రింగులు, కాస్టు ఐరన్ పీపాత్రములు, ఇనుప సామానులు, ఇతర ఇంజనీరింగు స్టోర్సు— తే 22.8.1949 దీ సోమవారం, ఉదయం 10 గంటలనుండి. ఆవడిలో (నస్లాపేటాం రైల్వే స్టేషన్) డెప్ ఆర్డినెన్సుడిపో (206 వి ఓ.డి.) వద్ద వేలం వేయబడును.
మద్రాసు ఆర్. సి. డి. వారి ఉత్తర్వుల ప్రకారం గారి అండ్ కో., మద్రాసు (గవర్నమెంటు ఆక్షనర్లు) వారు వేలం జరిగింతురు.
పూర్తి వివరములుగల లిస్టులు పంపిబెట్టబడుచున్నవి.

టెండరు

చిక్కవోలు శ్రీ గోలింగేశ్వరస్వామివారి దేవాలయములో మండపము రు. 4500-0-0 లకు తయారుచేయుటకు సీల్డు టెండర్లు పదరు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తే 28.8.49 ది మధ్యాహ్నం గం 12 ల వరకు తీసుకోబడును. ఆరోజుననే సాయంకాలం గం 3 లకు ట్రస్టీలచే టెండర్లు తెరువబడును. టెండరు దారులు ఎస్టిమేట్లు, ప్లానులు వగైరా వివరములు దేవస్థానం ఆఫీసులో చూచుకోవచ్చును. ప్రతి టెండరుకు రు. 225-0-0 లు డిపాజిట్టు టెండరుతో దేవస్థానం ఆఫీసులో చెల్లించవలెను.

అక్కిన వెంకట సుబ్బారావు.
12.8.49. మేనేజింగు ధర్మకర్త.
శ్రీ గోలింగేశ్వరస్వామివారి దేవస్థానం, చిక్కవోలు.

ప్రకటన

వరంగల్ జిల్లాకోర్టులో
కేసు నెం. 88/1 1358 ఫస్లీ
శీలాల సోమశేఖరరావు — వాది.
ఎదిరి
1. పెద్ది సత్యనారాయణ, 2. పెద్ది వెంకటనారాయణ, 3. పెద్ది లక్ష్మీనారాయణ, 4. పెద్ది రామయ్య, 5. పెద్ది అనిశారాయణ, తండ్రిపేరు పెద్ది అబ్బయ్య, వృత్తి వ్యాపారము. నివాసము సీతారాముల పట్నం, పాలవంచ తాలూకా, జిల్లా వరంగల్ — ప్రతివాదులు.
పై నెంబరుగల కేసులో ఎన్ని సర్వీసులు నమ్మెల్లు కోర్టుద్వారా పంపినను సర్వీసు కానందున యిందుమూలముగా మీకు తెలియజేయునదేమనగా మీరు పదరు కోర్టులో ది 5 సెప్టెంబరు 1949 శనివారం ఉదయం 10 గంటలకు స్వయంగాగాని, లేక వకీలు ద్వారాగాని హాజరుకావలెను. ఒకవేళ మీరు హాజరుకానిచో ఎక్స్ - పార్టీ (Ex-parte) విచారణ జరుగగలదు
కోర్టు సిరస్తాదార్.

ప్రకటన

నా భర్త, నల్లా కూనయ్య కుమారుడు కోటేశ్వరరావుగారు (కాదుమూడు, శేవర్లైతాలూకా) దుర అలవాట్లకు లోనై చెడుసహవాసములవల్ల ఆస్తిని అన్యాక్రాంతముచేయ ప్రయత్నించుచున్నటుల తెలియుచున్నది. నాకు మైనరు కుమారులు ఇద్దరు గలరు. నా భర్తచేయు విక్రయములు, తాకట్లు చెల్లనేరవనియు వారుచేయు అప్పులు ఆస్తిమీద బయిండుకావనియు యిందుమూలముగా అందరికి తెలియజేయడమైనది.

కాదుమూడు, శేవర్లైతాలూకా. — నల్లా రుక్మిణమ్మ. 15.8.49.

గోరంట్ల గ్రామ మునసబుపై అత్యాచారం

ప్రభుత్వానికి నివేదిక

మద్రాసు, ఆగస్టు 17— కర్నూలుజిల్లా గోరంట్లగ్రామం మునసబుపై యిటీవల కొందరు కాల్పులు సాగించిన సంఘటన గురించి ప్రభుత్వానికి తంతిద్వారా ఒక రిపోర్టు చేరింది.

జిల్లాబోర్డు ఎన్నికల సందర్భంలో పార్టీకలతం ఫలితంగా ఆ సంఘటన జరిగినట్లు ప్రభుత్వానికి తెల్పబడింది.

ఆంధ్రపత్రిక
[illegible]
1949 ఆగస్టు 20, శనివారం

ప్రపంచ సంపత్తి

"శాంతి మార్గమే సుభిక్షమార్గం; సుభిక్షమార్గమే శాంతిమార్గం" —ఇదే మిత్రరాజ్యసమితి యాజమాన్యాన జరుగుతున్న "ప్రపంచ సంపత్తి" మహాసభలో మిస్టర్ ఫెయిర్‌ఫీల్డ్ ఆస్బర్న్ ప్రవచనం.

నిజమే: ప్రపంచానికి శాంతి లేనంతవరకు సుభిక్షం ఎండమావులు కాకతప్పదు; సుభిక్షం లేనంతవరకు శాంతి పగటి కల కాకతప్పదు.

క్షుదార్తి, దారిద్ర్యబాధ, భాగ్యాకాంక్ష, సుఖాపేక్ష—ఇట్టివే విప్లవాలకేమి, యుద్ధాలకేమి సర్వసామాన్యంగా కానవచ్చే కారణాలు.

పెక్కురు లేమితో క్రుంగనిదే కొందరు కలిమితో కులకడానికి వీలు లేనివి గడచిపోయిన రోజులు. అప్పటిలో ప్రపంచసంపత్తి పరిమితం; దాన్ని పంచుకొనవలసినవారి సంఖ్య బహుళం. అందువల్ల అప్పటిలో ఎందరో చెడితేనే కాని, కొందరికి బాగు లేదు.

వైజ్ఞానిక శాస్త్రాల వికాస కారణంగా, అంతకంతకు క్రొత్త—అంతకంతకు పెద్ద—పరిశ్రమల అవతరణ కారణంగా, ప్రకృతిపై ఆధునిక మానవుడు సాధించిన ఘనవిజయాల కారణంగా ఈనాడు ప్రపంచ ప్రజలు పంచుకొనగల సంపత్తి అపారం. ఇప్పుడిక కొందరి సౌఖ్యం కోసం అశేష ప్రజ నొస్తను దారిద్ర్యాన్ని ప్రాయ నక్కరలేదు.

మానవాళికి సుభిక్షాన్ని కూర్చగల అపారసంపత్తి ప్రపంచంలో నేడున్నా, ప్రపంచయుద్ధాలు తప్పకపోవడం ఆ సంపత్తి వివిధ దేశాలమధ్య, విభిన్న జాతులమధ్య, వేర్వేరు వర్గాలమధ్య, న్యాయంగా విభాజితం కానందువల్లనే.

ఈ విభజన సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించి, అందరికీ సుభిక్షాన్ని కూర్చకపోతే, ఎవ్వరికీ శాంతి లేదు.

ప్రపంచ సంపత్తి అపారంగా పెరగడానికి విశేషంగా తోడ్పడినవారు వైజ్ఞానిక శాస్త్రవేత్తలే. అందువల్ల వారే ఈ క్లిష్టసమస్య పరిష్కారానికి తగు సూచనలను చేయడం సముచితం.

మానవాళి సౌఖ్య సాధనకు వినియోగం కావలసిన ప్రపంచ సంపత్తి ప్రస్తుతం కొన్నిదేశాల, కొన్నిజాతుల, కొన్నివర్గాల స్వార్థ సాధనకోసమేమి, స్పర్ధల సాధనకోసమేమి దుర్వినియోగమై పోతున్నది కూడా.

ఈ దుర్వినియోగం ఇదేరీతిగా మరొక అర్ధశతాబ్దంపాటు కొనసాగితే, ఈ లోపున వైజ్ఞానిక శాస్త్రాలు మరెంతగా పురోభివృద్ధి చెందినా, సభ్య మానవుడు తిరిగి ఆటవిక స్థితిలో పడిపోవలసిన దుర్గతి తప్పకపోవచ్చు.

ప్రస్తుత పద్ధతులపై వ్యవసాయం కొనసాగితే, మరొక యాభై సంవత్సరాలకు పంటభూములు పదును తప్పగలవని, ప్రపంచవ్యాప్త ఘోరక్షామం రాగలదని అప్పుడే కొందరు పాశ్చాత్య వైజ్ఞానిక శాస్త్రవేత్తలు జ్యోతిషం చెబుతున్నారు.

ఇప్పటి లెక్కను ఇనుం, రాగి, తగరం మొదలైన లోహాల వాడకం జరిగితే మరొక యాభై సంవత్సరాలకు ఇవి అపురూపమై పోగలవని కూడా కొందరు హెచ్చరిస్తున్నారు.

మరొక యాభై సంవత్సరాలకు పెట్రోల్ నూతులన్నీ వట్టిపోగలవని హెచ్చరిక చేస్తున్నవారుకూడా లేకపోలేదు.

ఈ హెచ్చరికలలో కొంత అతిశయోక్తులున్నా, వీటిని అసలే త్రోసిపుచ్చడానికి వీల్లేదు. ప్రపంచ సంపత్తి ఈనాడు త్వరితంగాను, విశేషంగాను దుర్వినియోగమై పోతున్నది. ఈ దుర్వినియోగ నివారణకు సాధనోపాయాలను నిర్ణయించవలసిన బాధ్యత నయితం ప్రపంచ వైజ్ఞానిక శాస్త్రవేత్తలదే.

ఈ క్లిష్ట సమస్యలపై చర్చకు వీరు మిత్రరాజ్యసమితి యాజమాన్యాన లేక్‌సక్సెస్‌లో సమావేశం కావడం ముదావహం. వీరి ప్రథమ బహిరంగ సమావేశం భారతీయ ప్రతినిధి డాక్టర్ భట్నాగర్ అధ్యక్షతను జరగడం విశేషించి మనకు సంతృప్తి కారణం.

హైఫాలోని బ్రిటిష్ పెట్రోల్ కర్మాగారం

తిరిగి పని ప్రారంభానికి ఇజ్రాయల్ ఉత్తరువు

టెల్‌అవీవ్, ఆగస్ట్ 17— హైఫాలో పెట్రోల్ పరిశుద్ధంచేసే బ్రిటిష్ సంస్థ "కన్సాలిడేటెడ్ రిఫైనరీస్"ను తిరిగి ప్రారంభించవలసినదిగా ఉత్తరువు చెయ్యడానికి ఇజ్రాయల్ ప్రభుత్వం నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

బ్రిటిష్ కంపెనీకి ప్రస్తుతంవున్న సౌకర్యాలను పునరుద్ధరించక, మెడిటరేనియన్ రాజ్యాలనుంచి తాను సేకరించే ముడిపెట్రోల్‌ను పరిశుద్ధంచేసి ఇవ్వమని, ఇందుకు కంపెనీ అంగీకరించని పక్షంలో యూదు పనివారితోనే ఫ్యాక్టరీ నడుపుతామని ఇజ్రాయల్ ప్రభుత్వం తెలియజేస్తుందట.

పరిశుద్ధం చేసినందుకు ప్రభుత్వమే తగుచార్జీని చెల్లిస్తుందటకూడా.

ఆరబ్ లీగ్‌సభకు వాయిదా

అలెగ్జాండ్రియా, ఆగస్టు 18— ఈజిప్టు కోరికపై శనివారంనాడు జరగవలసి వున్న అరబ్‌లీగ్ రాజకీయ సంఘసమావేశం వాయిదా వేయబడిందని లీగ్ విదేశాంగశాఖ ఉపకార్యదర్శి అబ్దుల్ ఖాలేక్ హాసూ అన్నాడు.

పఠానిస్థాన్ ఉద్యమం ప్రజాస్వామికం కాదట

అబ్దుల్ కయూంఖాన్ ప్రసంగం

పెషావర్, ఆగస్టు 17— సరిహద్దు రాష్ట్ర ప్రధాని ఖాన్ అబ్దుల్ కయూంఖాన్ మర్దాన్ జిల్లాలో జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, ఏకాముందలి వర్గభేదాలను తొలగించడానికి, పీడకులు, ధనవంతులను సమాన స్థాయికి తీసుకొనిరావడానికి తన ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు.

పఠానిస్థాన్ ఉద్యమం జాతి ప్రతికూలమైనది, ప్రజాస్వామిక విరుద్ధమైనది గనుక సరిహద్దు రాష్ట్రంలో దానిని రూపుమాపడానికి తన ప్రభుత్వం సిద్ధంగావున్నదని ఆయన అన్నాడు.

లేబర్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ఆలోచనలు

అమెరికన్ వాణిజ్య వేత్తలతో బ్రిటిష్ టోరీల పన్నాగం

లండన్, ఆగస్టు 18— శేనరపార్టీలో చీలికలు తీసుకువచ్చి బ్రిటన్‌లో మిశ్రమ మంత్రివర్గాన్ని స్థాపించడంకోసం కొంతమంది బ్రిటిష్ కన్సర్వేటివ్‌లు అమెరికన్ వాణిజ్యవేత్తలు బుజాలు కలిపి కృషి చేస్తున్నారని ఇక్కడి అభిజ్ఞవర్గాలనుంచి తెలుస్తున్నది. పౌనువిలువ తగ్గించేటట్టుచేసి, పరిశ్రమలను జాతీయంచేసినప్పుడు ఎక్కువ పరిహారం పొందడమే వీరి ఉద్దేశ్యం అయినట్టు తెలుస్తున్నది.

చేజ్ నేషనల్ బ్యాంకికి చెందిన మిస్టర్ ఆల్‌డ్రిచ్ ఈ ప్రణాళికను బలపరుస్తున్నాడని ఆయన ఇటీవల లండన్‌కువచ్చి క్రొత్త రాష్ట్ర ముఖ్యానాస్థి కోసం వెతుకుతున్నాడని తెలుస్తున్నది.

వైమానిక మార్గాలలో చిన్న విమానాల వినియోగం

బొంబాయి, ఆగస్టు 18— ఇండియాలో ఒక నగరంనుంచి మరొక నగరానికి ప్రస్తుతం నడుపబడుతున్న వైమానిక మార్గాలలో వినియోగింపబడుతున్న విమానాలు చాలా పెద్దవని, అంతకంటె చిన్నవాటిని వినియోగించితే అవి శీఘ్రంగా పోవడమేగాక, ఖర్చు తక్కువై వైమానికమార్గాలు లాభించగలవని ఇండియాలోని పౌరవిమానశాఖ డైరెక్టర్-జనరల్ మిస్టర్ టి. పి. భల్లా నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి ఇంటర్వ్యూచేసిన సందర్భంలో అన్నారు. (యు. పి. ఐ.)

బొంబాయి, ఆగస్టు 18— ఇండియాలో విమానాల ఎక్కిపుడు చిన్న విమానాలు నడవడం లాభసాటికాదని కేంద్ర ప్రభుత్వం వైమానికశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ టి. పి. భల్లా నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఆహార సమస్యా పరిష్కారానికి ఉత్తమ మార్గం

ధరలు పెంచడమే నని

మిత్రరాజ్యసమితి ఉపసంఘంలో ఆస్ట్రేలియా ప్రతినిధి సూచన

లేక్‌సక్సెస్, ఆగస్టు 17— ఆస్ట్రేలియా పారిశ్రామిక నిపుణుడు డాక్టర్ కాలిన్ క్లార్కు మిత్రరాజ్యసమితి వైజ్ఞానిక సభలో ప్రసంగిస్తూ పంటభూమికి కొరత ఎన్నడూ లేదని, ఈ భూమిని సాగుచేయగల కర్షకుల అభావమే ఆహార క్షామం ఏర్పడడానికి ప్రధాన హేతువని అన్నాడు. ఈ సమస్యను సవ్యంగా పరిష్కరించడానికి పూనుకోవడంవల్లనే ప్రపంచానికి చాలినంత ఆహారం సరఫరా చెయ్యడం సాధ్యమని వివరిస్తూ ఆయన ఇలా అన్నాడు.

"ఒక్క ఏడాది మాటికి 1½ సంతుల పంటను హెచ్చుచేయడానికి తగు వైజ్ఞానిక సాధనాలను ఆధునిక మానవుడు చేకూర్చుకోగలిగాడు. ప్రపంచం అంతా ఒక్క ఏడాదికి నూటికి ఒక్క వంతుకంటె పెరగడంలేదు. అలాంటప్పుడు ఇది పరిష్కార సాధ్యంకాని క్లిష్ట సమస్య కాదు.

ఇందులో ప్రధానమైన అంశం ఏమిటంటే వ్యవసాయ కూలీలకు సౌష్టవమైన పద్ధతుల్ని ఏర్పాటు చెయ్యడం. ఇంచుమించు ప్రతి దేశంలోను వ్యవసాయవృత్తికి దిగేవారి ఇనున్న వారి సంఖ్య విపరీతమైపోయింది. ఇది దీటికి నూటికి హెచ్చిపోతున్నది కూడా.

ఇంతవరకు మనం అందరం దారిదాని కూరి [illegible] కొంటున్న రైతులు, వ్యవసాయ కూలీలు పండించినదానితో పొట్టపోసుకుంటున్నాము. ప్రపంచం అంతటా ఇదే పరిస్థితి ఇస్తులో ప్రజలకు గిట్టుబాటు అయ్యేటట్టుగా వ్యవసాయంకూడా గిట్టుబాటు లేకపోతే దానిని వదలిపెయ్యాలన్న కృతనిశ్చయం ఈ తరం ప్రజలలో విశేషంగా కానవస్తున్నది.

ఇంతవరకు సరిగా సేద్యం జరగని గ్రామప్రాంతాలకు ప్రజలను సరఫరా చేయకూడా, ఇందుకు మరొక మార్గంకూడా కద్దు. తరతరాలవరకు సేద్యంపట్ల అభిమానం రైతులకు పుట్టడానికి వీలుగా, పారిశ్రామిక వస్తువుల ధరలతో బాటు వ్యావసాయిక ఉత్పత్తి వైనం ధరలు పెరుగనివ్వడమే. వ్యవసాయ ఉత్పత్తి వైనం ధరలు విశేషంగా పెరుగవలసిన ఆవశ్యకత ఎంతైనా వున్నది. ఈ సందర్భంలో 1960 నాటికి—1925—34 సగటు ధరలకంటె నూటికి రెట్టై పంటలు ఎక్కువ కాగలవని నా విశ్వాసం.

ఇప్పటి పరిస్థితులలో అన్నిటికంటె ఎక్కువ బాధపడేది ఆహారదాన్యాలు. మనిషన్నుల దిగుమతికోసం విదేశాలపై విశేషంగా ఆధారపడే దేశాలే, అందు బ్రిటన్, జపానులన్నమాట. కాని, వీటిసందర్భంలోకూడ ప్రజల జీవితప్రమాణం ఏవిధంగాను సంకుచితంకాదు. మహా అయితే, ఇతరవర్గాలను అవలంబించినవృత్తికంటె అభివృద్ధి కొంచెం మందగతిలో వుండవచ్చును అంతే."

ప్రపంచ ఆహారబ్యాంకి స్థాపనకై వినతి

కోపెన్‌హాగన్, ఆగస్టు 17— ప్రపంచ ఆహారసంస్థ మాజీ డైరెక్టరు జనరల్ లార్డ్ జాన్ బాయిడ్ ఆర్ అంతర్జాతీయ మహాసమావేశంలో ప్రసంగిస్తూ, ప్రపంచ ఆహారబ్యాంకి స్థాపనావశ్యకతను గురించి ప్రసంగించాడు.

రాజకీయాలకంటె ఆధునిక విజ్ఞానం ఇరవై సంవత్సరాలుగా పురోగమించిందని, ఈ సంవత్సరంలో ప్రపంచంలో దాద్యతగం పెద్దరాజ్యాలన్నీ పరస్పర సహకారంతో ఈ "ఆహార బ్యాంకి"ని స్థాపించవలసినదని లార్డ్ బాయిడ్ ఆర్ అన్నారు.

ఈ ప్రపంచ ఆహార బ్యాంకి స్థాపించబడినచో ఏ దేశంలోనూ ఎంబటు ఎండలేదని, క్షామ బాధతో అలమటించ నవసరంలేదని, తిండికోసం ఈ బ్యాంకిని అర్థిస్తే సరిపోయిందని లార్డ్ బాయిడ్ ఆర్ అన్నారు.

"అమెరికాలో అవసరాన్నిమించి కొల్లలుగా పండుతున్నది. ఆ అదనపు పంటను అంతా ఏవిధంగా తప్పుపెట్టాలన్నది వారికి క్లిష్టమైపోతున్నది. అసలు ప్రపంచ మార్కెట్టులలో ధరలను ముందుగా ఒక ప్రమాణం స్థిరపరచవలసివున్నది. రాజకీయాల ప్రమేయంలేకుండా ప్రపంచంలో అన్ని దేశాలవారు పరస్పరం సహకరించవచ్చు.

సర్ చున్నీలాల్ మెహతా

న్యూయార్కు, ఆగస్టు 18— ఇండియా వర్తకప్రముఖుడు, ఆర్థికశాస్త్రవేత్త సర్ చున్నీలాల్ మెహతా అమెరికా వర్తక వాణిజ్య వ్యవహారాలను గురించి గత నెలరోజులుగా పరిశీలనలు జరిపి, నేడు ఇక్కడనుంచి విమానంమీద బయలుదేరి లండన్ వెళ్లారు.

వర్తక, వెండి-బంగారం వ్యాపారంలో ప్రత్యేక అనుభవం చూపుతున్న శ్రీ చున్నీలాల్ లండన్‌లో ఒక నెలరోజులు వుండి బ్రిటిష్ వాణిజ్యవేత్తలను, వర్తక ప్రముఖులను, ఆర్థిక నిపుణులను కలుసుకుంటారు.

ఇండియా ఆర్థికదృక్పథం, ఆర్థికావసరాలను గురించి అమెరికన్ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేసేందుకుగాను, ఢిల్లీ అర్థి ప్రతినిధి ఒకరు వాషింగ్టన్‌లో వుండటం అత్యవసరమని ఆయన పత్రికా విలేకరులతో చెప్పారు.

శాంటియాగోలో ఉద్రిక్తస్థితి

ప్రెసిడెంట్ గోంజాలెజ్‌కు అత్యవసరాధికారాలు

శాంటియాగో, (చిలీ) ఆగస్టు 18— శాంటియాగోలో చిన్న ఎత్తున ఉద్రిక్తస్థితి నెలకొన్నందున దానికి కారణమైన [illegible] చిలీ పార్లమెంటు ప్రెసిడెంట్ గోంజాలెజ్‌కు అత్యవసరాధికారాలు కావాలనే [illegible] ఆమోదించింది.

స్టర్లింగ్ ప్రాంతాల డాలర్ నిలవలు

వచ్చే జూన్‌నాటికి అంతరించి పోగలవా?

లండన్, ఆగస్టు 18— స్టర్లింగ్ ప్రాంతాల డాలర్ - బంగారు నిలవలు ఈ మూడు మాసాలలోను మరి పదికోట్ల పౌనులు తగ్గిపోవచ్చునని న్యూయార్కునుండి వచ్చిన అంచనాలు సరియైనవే కావచ్చునని లండన్‌లోని అనధికార ఆర్థికవర్గాలవారు భావిస్తున్నట్లు రాయిటర్ (ఆర్థిక విషయాల) విలేకరి వ్రాస్తున్నారు.

జూన్ 30 వ తేదీ నాటికి స్టర్లింగ్ ప్రాంతాల నిలవలు 4,060 లక్షల పౌనులవరకు వున్నవి.

ఇప్పటి పద్ధతిలో ఖర్చు అయిపోయేటట్లయితే వచ్చే ఏడాది జూన్ 30 వ తేదీకి ఇవి పూర్తిగా అంతరించిపోగలవని అభిజ్ఞులు భావిస్తున్నారు.

డాలర్ దిగుమతులలో నూటికి ఇరవై అయిదు వంతులు బ్రిటన్ తగ్గించుకోలేకపోవడంచేతనే ఇట్టి విషాదకర పరిస్థితి ఏర్పడిందని వీరు భావిస్తున్నారు.

అయినా వచ్చేనెలలో వాషింగ్టన్‌లో జరుగనున్న ఆర్థిక సంభాషణల ఫలితంగా స్టర్లింగ్ ప్రాంతాలవారికి క్రొత్త ఆశలు కలుగవచ్చునని ఇక్కడి అభిజ్ఞులు సూచిస్తున్నారు.

ప్రపంచ సంపదల వినియోగం

మిత్రరాజ్యసమితి ఉపసంఘంలో చర్చలు

లే. సక్సెస్, ఆగస్టు 17— మానవ చరిత్రలో ప్రస్తుతం అతిక్లిష్టమైన పరిస్థితి ఏర్పడిందని, ప్రకృతి సంపదల వినియోగం ఎంతమాత్రం కూడదని నేడు సమావేశమైన మిత్రరాజ్యసమితి ఉపసంఘం ప్రపంచ రాజ్యాలను హెచ్చరించింది.

ఈ సమావేశం మానవసంఘం ఉన్నత పరిణతికి నిదర్శనమని, 50 ఏండ్లక్రితం ఇట్టి సమావేశం జరగడం సాధ్యమైయుండేది కాదని, సమావేశ అధ్యక్షుడు మిస్టర్ ఆస్బార్న్ పేర్కొన్నాడు. స్వార్థపూరితమైన జాతీయ వాదాలను క్రమంగా వ్యాప్తి చెన్నబడుతున్నదని ఆయన అన్నాడు. ఈ క్లిష్ట పరిస్థితులలో నాగరికతలన్నీ కలిసి పనిచేయాలని, దాని నాగరికతాభివృద్ధికి ఈ సమావేశం చరిత్రాత్మకమైన కృషి జరుగగలదని ఆయన ఆశించాడు. శాంతిని, అభివృద్ధిని పొందడానికి ఒకే మార్గాన పురోగమించడమేనని వున్నదన్నాడు.

ఇండియా ప్రభుత్వ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ భట్నాగర్ ప్రథమ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి ఇలా ప్రసంగించాడు.

"వైజ్ఞానిక దృక్పథంతో మిత్రరాజ్యసమితి చేసిన ఎన్నింటిలోకి మకుటాయమానమైనది ఈ సభను సమకూర్చడమే.

ఇండియాకు స్వాతంత్ర్యం రావడంతో ఆదేశంలో వైజ్ఞానికాభివృద్ధి విశేషంగా జరిగింది. వైజ్ఞానిక పరిశోధక శాఖను ఇండియా ప్రధాని స్వయంగా నిర్వహిస్తున్నారు. మా దేశప్రజలు వైజ్ఞానికాభివృద్ధిని విశేషంగా వాంఛిస్తున్నారనడానికి ఇది మంచి నిదర్శనం. విజ్ఞానం అభివృద్ధిచెంది దాని వికాసం ప్రజాసామాన్యానికి అందుబాటులోకివచ్చినప్పుడే ప్రపంచానికి అభ్యుదయం.

ముడిపదార్థాలు దొరకకపోవడం లేమి ఇవి రెండే ప్రపంచయుద్ధాలకు ప్రధాన కారణాలు. ఈ రెండింటిని పరిష్కరించగలిగితే ప్రపంచశాంతి సుస్థిరం అయిందన్నమాటే. విజ్ఞాన వికాసంకన్న ముడిపదార్థాలు, ఉత్పత్తియైన సామగ్రి విశేష ప్రాధాన్యం కలవని వైజ్ఞానిక దృక్పథంకలవారు ఎవ్వరూ భావించరు. ఈ మూడింటి సమన్వయమే ప్రపంచానికి అభ్యుదయమిస్తుంది."

50 దేశాల నుంచి 400 మంది వైజ్ఞానికులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

అయితే రష్యా, స్లావ్‌రాజ్యాలు ఈ సమావేశాన్ని బహిష్కరించినవి.

ప్రపంచ వైజ్ఞానికుల నేటి సమావేశంలో కెనడామంత్రి మిస్టర్ విన్‌శేపిల్ ప్రసంగిస్తూ అంతర్జాతీయ రంగంలో బాధ్యతారహితంగా వ్యవహరించడం మానుకోకపోతే అతిక్లిష్టపరిస్థితి ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించాడు.

ఇటావాలో కుంభవృష్టి

11 మంది మరణం:
వేయి గృహాల నష్టం

లక్నో, ఆగస్టు 19— నిన్న ఇటావాలో కుంభవృష్టి పడిన ఫలితంగా ఒక వేయి గృహాలు కూలిపోయాయి. 11 మంది మరణించారు.

మునిసిపల్ పాఠశాలలో నిరాశ్రయులకు తలదాచుకోడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి.

వర్షబాధితులకు ఆహారాది సౌకర్యాలను నగర కాంగ్రెసు సంఘం ఏర్పాటు చేస్తున్నది. ఒక పంచెన వీదులు వారినందున స్టేషన్‌కు పోయే రోడ్లపై రాకపోకలు నిలిపివేయబడ్డాయి.

నిన్న ఒకటిపూట 22 దుమ్ముల వర్షం పడింది. (యు. పి. ఐ.)

చెక్ రాయబారికి యుగోస్లావియా 'క్విట్ నోటీస్'

బెల్‌గ్రేడ్, ఆగస్టు 18— తన రాయబారి కార్యాలయ బాధ్యతలను విస్మరించి యుగోస్లావియా, చెకోస్లోవేకియాల మైత్రిని చెడగొట్టడానికి ప్రయత్నిస్తున్నందున యుగోస్లావ్ ప్రభుత్వం బెల్‌గ్రేడ్‌లోని చెకోస్లోవేకియా కన్సలేట్ జనరల్ ముహూర్ స్టీఫెన్ హోస్పాట్‌కు ఉత్తరువు చేసింది.

"స్వార్థంకోసం దేశాన్ని బలిపెట్టకండి"

జిల్లాబోర్డు ఎన్నికల సందర్భంలో శ్రీ ఓబులరెడ్డిగారి హెచ్చరిక

విజయవాడ, ఆగస్టు 17— ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్సు ప్రధాన కార్యదర్శి శ్రీ కడప ఓబులరెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

"జిల్లాబోర్డు ఎన్నికలలో పోటీచెయ్యడానికి రాష్ట్రకాంగ్రెసు అన్ని స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టింది. ఎన్నికలపోటీ ముమ్మరంగా జరుగుతున్నది.

"కర్నూలు, చిత్తూరు జిల్లాలలో పరిస్థితి కాంగ్రెసుకు బాగా అనుకూలంగా వున్నది. దేశంలోని అన్ని ప్రాంతాలలోకి ఆ రెండు జిల్లాలలో పరిస్థితి బాగా మెరుగుగా వున్నది. రెండు జిల్లాలలో కలిసి యిప్పటికి సుమారు 59 మంది కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు. వారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. తక్కిన స్థానాలలో కాంగ్రెసుతో పోటీచేస్తున్నవారు స్వతంత్రులు. సోషలిస్టులు. కాంగ్రెసు విజయం విషయమై సందేహ మక్కరలేదు.

"మిగిలిన జిల్లాలలో కొందిమంది కాంగ్రెసు అభ్యర్థులు మాత్రమే పోటీ లేకుండా ఎన్నుకోబడ్డారు.

"ఒక్కొక్క కాంగ్రెసు అభ్యర్థికో ప్రతిస్థానానికి అనేక రాజకీయ పక్షాలకు పార్టీలకు చెందినవారు పెక్కుమంది పోటీచేస్తున్నారు. కాని, ఫలితం విషయమై నాకెట్టి సందేహం లేదు. వెనుకటి ఎన్నికలలో వలె ఇప్పుడుకూడా కాంగ్రెసుకే అఖండవిజయం చేకూరగలదు. ప్రజల అంతా కాంగ్రెసుకే అధికంగా వున్నమాట సుస్పష్టం. కాంగ్రెస్‌ను ప్రతిఘటించినవారు తమకు ప్రజలలో ఏపాటి పలుకుబడివున్నదో మరొకసారి తెలుసుకుంటారు.

"ఈ సంవత్సరంలో అధికారపూర్వకంగా నిలబెట్టబడిన కాంగ్రెసు అభ్యర్థులపై పోటీచేస్తున్న కాంగ్రెసువాదులకు నేనొక హెచ్చరిక చేయదలచుకున్నాను. ప్రతికూల రాజకీయ పక్షంవారికంటె కాంగ్రెసు అభ్యర్థులతో పోటీ చేస్తున్న కాంగ్రెసువాదులే కాంగ్రెసుకు, దేశానికి ఎక్కువ ద్రోహం చేస్తున్నారని చెప్పకతప్పదు. కాంగ్రెసు నిర్ణయంతో కాంగ్రెసువారే పోటీ చెయ్యడంకంటె అనిచేయక యింకేమి కలదు? తాము చేసే పనిలోని అర్థం, దానివల్ల కలిగే ప్రయోజనం వారు అన్నగా ఆలోచించలేదేమోనని నా సందేహం.

"కాంగ్రెసు విధానంతో అసంతృప్తి చెందిన కాంగ్రెసువారు తమ చర్యలవల్ల కాంగ్రెసు వ్యతిరేకశక్తులను బలపరుస్తున్నారన్న సంగతి గమనించవలసిందిగా కోరుతున్నారు. కాంగ్రెసును ప్రతిఘటించినవారిని ఓడించడంతో మాత్రమే ప్రజలు సంతృప్తిచెందరాదు. వారు తమ డిపాజిట్లను కోల్పోయేటట్లు చూడాలి.

"జిల్లాబోర్డు ఎన్నికల ఫలితాలను తెలుసుకొనడానికి ప్రజలందరు ఆసక్తితో నిరీక్షిస్తున్నారు."

పశ్చిమ బెంగాల్ లెజిస్లేచర్ ఎన్నికలు

రాష్ట్ర కాంగ్రెస్ సన్నాహాలు

కలకత్తా, ఆగస్టు 18— పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికలకు, కరపత్రాలను పోస్టర్లు చేసుకోడానికి తొలి ఏర్పాట్లు చేసే నిమిత్తం రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులకు అధికారమిస్తూ నేటి సాయంకాలం యిక్కడ సమావేశమైన రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించింది.

రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ పునర్నిర్మాణం విషయమై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ యిటీవల చేసిన నిర్ణయాలను అమలుపరచే ఉద్దేశంతో ఒక సంఘాన్నికూడా నియమించింది.

ఇంతకుపూర్వం రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేసిన శ్రీ అతుల్య ఘోష్ వర్కింగ్ కమిటీ నిర్ణయాలపై తర్జనభర్జన నిమిత్తం కాంగ్రెస్ ప్రచారకులతో వేరొక సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే ఆదివారంనాడు టౌన్ హాలులో ఈ సమావేశం జరుగుతుంది.

బ్యూనోస్ ఎయిర్స్ రేవు కార్మికుల సమ్మె

బ్యూనోస్‌ఎయిర్స్, ఆగస్టు 15— బ్యూనోస్‌ఎయిర్స్ రేవు కార్మికులు నేడు మూడురోజుల సమ్మె ప్రారంభించారు.

తమ రోజువారి వేతనం రోజుకు 30 పెసోలకు (రమారమి 30 రూపాయలు) హెచ్చించవలసినదిగా కోరుతూ వీరు ఇటీవల పెక్కుసార్లు ఒకరోజు సమ్మెలు చేశారు.

బ్రిటన్‌కు అబ్దుల్లారాజు రాక

లండన్, ఆగస్టు 18— బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రదింపులకోసం ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా నేడు సౌథాంప్టన్ రేవుకు ఓడలో వచ్చారు.

"సర్వోదయ" మాసపత్రికకు ప్రధాని సందేశం

నాగపూర్, ఆగస్టు 19— శ్రీ వినోబాభావే సంపాదకత్వాన ఇక్కడనుంచి ప్రకటించబడుతున్న "సర్వోదయ" మాసపత్రికకు ప్రధాని జవాహర్లాల్ నెహ్రూ పంపిన సందేశంలో ఇప్పటి క్లిష్ట పరిస్థితిలో ప్రజాదృష్టిని గాంధీజీ సిద్ధాంతాలవైపు, నిర్మాణ కార్యక్రమంవైపు మళ్లించడం అవసరమని, ఈ కార్యక్రమంలో "సర్వోదయ" పత్రం తోడ్పడగలదని ఆశిస్తున్నానని అన్నారు.

పశ్చిమ బెంగాల్ లెజిస్లేచర్ ఎన్నికలలో పోటీ చెయ్యడానికి సోషలిస్టుపార్టీ కార్యవర్గం గురువారంనాడు కలకత్తాలో జరిపిన సమావేశంలో నిర్ణయించింది.

గాంధీ ఆశయసాధనకు పదిలక్షల రూపాయలతో 'దేశభక్త' స్మారక నిధి

ఏర్పాటు చెయ్యవలసినదిగా రాజేంద్రబాబు విజ్ఞప్తి

గుంటూరు, ఆగస్టు 18— దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి [illegible] నేటి ఉదయం పూర్తి అయింది. కృష్ణా, గోదావరి, తుంగభద్ర, పెన్నా నదుల శ్రీ వెంకటప్పయ్యగారి అస్థికలను కలపడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

యావదాంధ్రదేశంలోను [illegible] జరపడానికి నిర్ణయింపబడింది.

దేశభక్తుని స్వీయచరిత్రను, ఆయన రచించిన యితర గ్రంథాలను ప్రచురించడానికి, కొండ వెంకటప్పయ్యగారికి గాంధీ సిద్ధాంతాలను దేశంలో ప్రచారం చెయ్యడానికి, నిర్మాణ కార్యక్రమం జరపడానికి వెంకటప్పయ్య స్మారకనిధికి విరాళాలివ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చెయ్యవలసిందిగా కోరుతూ స్థానికనాయకులు పట్టాభి సీతారామయ్యగారు మున్నగువారు రాజేంద్రబాబుకు టెలిగ్రాములు పంపారు. ఈ నిధి పదిలక్షల రూపాయలకు తక్కువ లేకుండా ఉండాలని వారు సూచించారు.

శ్రీ వెంకటప్పయ్య పంతులుగారి కుమార్తె పార్వతీదేవిగారికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు, డాక్టర్ లంక సుందరంగారు మున్నగు ప్రముఖులు పెక్కుమంది తమ సంతాపాన్ని తెలియజేస్తూ లేఖలు, టెలిగ్రాములు పంపారు.

రాజకీయ బాధితులకు భూముల మంజూరు

తూర్పు గోదావరి జిల్లా మహాసభ సూచనలు

రాజమండ్రి, ఆగస్టు 18— స్థానిక పురమందిరంలో నిన్న మధ్యాహ్నం తూర్పుగోదావరిజిల్లా రాజకీయబాధితుల సభ, తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ చిక్కాల వెంకటరత్నంగారి అధ్యక్షతక్రింద జరిగింది. శ్రీ బెజవాడ నరసింహం పంతులుగారు సభకు ప్రారంభోత్సవం చేశారు.

డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ దేశంకొరకు ఎంతో త్యాగంచేసిన వీరులకు భూములిస్తామని చెప్పి, ఆ భూముల వెంబడి కొంత కలెక్టర్ ఆఫీసులందు ప్రభుత్వం వారిని [illegible] అన్నారు. రాజకీయంగా సేవచేయనివారికికూడా పార్టీ అభిమానంవల్ల యిబ్బడిముబ్బడిగా భూములిచ్చిన విషయాలు కలవని, అవసరమైతే తాము ఆ విషయం రుజువు చెయ్యగలనని ఆయన గట్టిగా చెప్పారు.

శ్రీ కాశీ రంగరాజుగారు మాట్లాడుతూ, రాజకీయబాధితులకు భూమి లివ్వడంలో పార్టీ ద్వేషం ఏర్పడదని చెప్పారు. ఈ సందర్భంలో ఒక మంత్రి మునిసిపల్ ఏరియాలోని 15 ఎకరాల భూమి పుచ్చుకొన్నారని తెలియజేశారు.

శ్రీ బెజవాడ వెంకటనరసింహంగారు ఉపన్యసిస్తూ, రాజకీయబాధితులకు భూములివ్వడం ఒక రాజకీయ దారిగా పరిగణింపబడదని, ఆ విధంగా భూములివ్వడమనే సిద్ధాంతమే తప్పని వివరించారు. ఒక గ్రామంలో ఒకటే నెంబరుగల భూమిని యిద్దరికిచ్చిన విధానాలు కలవని కూడా ఆయన అన్నారు. ప్రభుత్వంవారికి నిజంగా రాజకీయబాధితులందరికీ భూములివ్వాలనే ఉద్దేశమైతే ఎన్నో మంచిమార్గాలున్నవని, అట్టి మంచి ప్రయత్నమే యింతవరకు సక్రమంగా జరగలేదని ఆయన స్పష్టం చెప్పారు.

రాజకీయ బాధితులకు భూమిలివ్వడంలో ఏ విధమైన రాజకీయాలు లేకుండా, వారికి ప్రాధాన్యమివ్వాలనీ సమిష్టి వ్యవసాయానికి అనుకూలమగు భూమి కొన్నింటిని ఏకవాటుగా ఒకచోట లభ్యమయ్యేచోట వ్యవసాయ కేంద్రమును నిర్మించి, వారికి దీర్ఘవాయిదాలమీద ఋణాలు యివ్వవలెననీ, రాజకీయబాధితులకు లంక భూములుకూడా మంజూరుచెయ్యాలనీ, వ్యవసాయం చెయ్యడానికి శక్తిలేనివారికి, దిక్కులేని రాజకీయబాధితుల కుటుంబాలకు ధన, గృహ, ఉచితవిద్యా సహాయం చేయాలనీ, ఇంతవరకు భూములను మంజూరుచేసిన రాజకీయబాధితులకు దురాక్రమణలోవున్న భూములను ఎత్తి అర్హులకు అప్పగించి వెంటనే స్వాధీనము చెయ్యాలనీ, భూములివ్వటానికి వీలులేని చోట ఇంటిస్థలాలైనా ఇవ్వాలనీ, ఇతరవృత్తి కల్పించాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు [illegible] వివిధ సమస్యలను చర్చించి విస్తృతంగా [illegible].

సెంట్రల్ ఎక్సైజ్ ఎన్. జి. ఓ. లు

మద్రాసు, ఆగస్టు 18— మద్రాసు సెంట్రల్ ఎక్సైజ్ నాన్-గెజెటెడ్ ఆఫీసర్ల యూనియన్‌ను ప్రభుత్వం గుర్తించవలెనని నేడు జరిగిన యూనియన్ వార్షిక సమావేశంలో తీర్మానం జరిగింది. శ్రీ టి. ఎస్. రామానుజం ఈ సభకు అధ్యక్షత వహించారు.

వేతనాల నిర్ణయం, అదనపు కరువుభత్యం, దుస్తులకు అలవెన్సులవంటి ఎన్నో సమస్యలను గురించి అనేక తీర్మానాలుకూడా చేయబడినవి.

వచ్చే ఏడాదికి ఈ క్రిందివారు యూనియన్ కార్యనిర్వాహకులుగా ఎన్నుకొనబడ్డారు.

శ్రీ టి. ఎస్. రామానుజం అధ్యక్షుడు, శ్రీ ఎస్. సుందరం, కార్యదర్శి, శ్రీ సి. టి. నారాయణస్వామి, కోశాధికారి మొదలైనవారు [illegible].

ఎర్నాకులం, ఆగస్టు 18— కొచ్చిన్ రాజ పరిపాలన [illegible] ఇంతవరకు ప్రత్యేకించబడిన [illegible] గేట దినాలయంలో, వారికి ప్రవేశానికి అనుమతి ఇవ్వబడింది.

హాంగ్‌కాంగ్, కాంటన్ నగరాల వైపుగా కమ్యూనిస్టు సేనల అప్రతిహత విజృంభణ

హూనాన్ రాష్ట్రంలో కోమిన్‌టాంగ్ రక్షణ శ్రేణులకు ప్రమాదం

హాంగ్‌కాంగ్, ఆగస్టు 18—

ఫూచౌ దగ్గర విజయం సాధించిన జనరల్ చెన్‌యీ కమ్యూనిస్ట్ సైన్యాలు నేడు నైరుతిదిశగా కాంటన్, హాంగ్‌కాంగ్‌లవైపు తమ పురోగమనం సాగిస్తూ ఆమోయ్‌ని చేరుకొన్నవని తెలుస్తున్నవి.

ఆమోయ్, హాంగ్‌కాంగ్‌కు రమారమి 300 మైళ్ళలో వున్నది.

హూనాన్ రాష్ట్రం తాత్కాలిక రాజధాని షోయాంగ్‌లోని చైనీస్ ప్రభుత్వ సేనల రక్షణలకు కూడా కమ్యూనిస్టుబలాల నుంచి ప్రమాదం ఏర్పడుతున్నది.

హాంగ్‌కాంగ్ కాంటన్ రైలుమార్గంలోని హెంగ్యాంగ్, శేయాంగ్‌లోని పౌరులను తాకి వెయ్యవలసినదిగా త్వరుపుచెయ్యబడినట్లు కమ్యూనిస్ట్ అభిమానవర్గాలవారు చెబుతున్నారు గాని, ఈ వార్తలు కాంటన్‌లో ధ్రువపడలేదు. వాయవ్యచైనా రంగంలో కమ్యూనిస్టులవాని లాంచౌకు దగ్గరగా కమ్యూనిస్ట్ అగ్రగాములు చొచ్చుకపోయినవి.

సోవియెట్ యూనియన్‌తో టాకల విమాన మార్గాలద్వారా ప్రయాణం చెయ్యడానికి ఇది కేంద్రం.

మధ్యచైనారంగంలో 20 కమ్యూనిస్టుసైన్యాలు ప్రవేశపెట్టబడినవని ఒక చైనీస్ నేషనలిస్ట్ మిలిటరీ ప్రతినిధి అన్నాడు.

20 సైన్యాలకంటె 6,00,000 మంది సైనికులుంటారని, అయితే సైన్యంనుంచి పారిపోయినవారు, వ్యాధిగ్రస్తులైనవారుగాక యుద్ధరంగానికి వెళ్ళగలవారు 3,00,000 మంది వుండవచ్చునని ఇతడు అన్నాడు.

కియాంగ్సీ రాష్ట్రంనుంచి కమ్యూనిస్ట్ సేనలు క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలో ప్రవేశించినట్లు వెలువడినవార్త నిజం కావన్న నిన్నటి నేషనలిస్ట్ ప్రభుత్వ ప్రకటనను ఇతడు పునరుద్ఘాటించాడు.

హూనాన్ రాజధాని చాంగ్షాకు నైరుతిదిశనున్న యుంగ్ ఫెన్ దగ్గర ఒక చైనీస్ కమ్యూనిస్టుదళాన్ని ప్రభుత్వసేనలు తుడిచివేసినవని నేషనలిస్ట్ వర్గాలవారు అన్నారు.

టిహూవాలోని అమెరికన్ కన్సలేట్ మూసివేత

కాంటన్‌లోని తమ కన్సలేట్ కార్యాలయాన్ని మూసివేసి, ఉద్యోగులను మరొకచోటికి పంపివేసినట్లు అమెరికన్ విదేశాంగశాఖ మంగళవారంనాడు చేసిన ప్రకటనకు వెంబడినే టిహూవాలోని కన్సలేట్ కూడా మూసివేయబడుతున్నదని ఇక్కడి చైనీస్ పత్రికలో నేడు ప్రకటించినవి.

యుద్ధతంత్రరీత్యా అతి ప్రధానమైన సింకియాంగ్ రాష్ట్ర రాజధాని నగరం టిహూవా (ఉరుంచి)లోని అమెరికన్ కన్సల్ మిస్టర్ వార్డ్ టన్‌హార్, మరి 15 గురు ఉద్యోగులు టిహూవాను వదిలి, హిమాలయపర్వతాల మీదుగా ఇండియాకు కొన్నివారాల ప్రయాణం మీద బయలుదేరి వెళ్ళారని కూడా ఈ పత్రికలు తెలుపుతున్నాయి.

టిహూవాలోని బ్రిటిష్ కన్సలేట్‌ను మూసివేసే యోచన ఏదీ తనకు తెలిసినంతవరకు బ్రిటన్ చెయ్యడంలేదని ఒక హాంగ్‌కాంగ్ ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

హాంగ్‌కాంగ్‌కు వాయవ్యంగా 2,000 మైళ్ళ దూరంలోవున్న టిహూవా సోవియట్ తుర్కిస్తాన్‌కు సమాచార సేకరణ కేంద్రం అని చెబుతూవుంటారు.

హాంగ్‌కాంగ్‌లోని చైనీస్ నేషనల్ ఏవియేషన్ కార్పొరేషన్ నేడు ఒక ప్రకటనచేస్తూ బ్రిటిష్ అధికారులు తమ వర్క్‌షాపులను రాయల్ విమానాల ఉపయోగార్థం [illegible] కొనడం ఫలితంగా మంగళవారం నాటినుంచి నిలిపివేసిన ప్రయాణాలు తిరిగి రేపటినుంచి పునఃప్రారంభం కావలసివున్నవి.

బ్రిటన్‌పై కాంటన్ నిందారోపణ

కాంటన్, ఆగస్టు 18—

కమ్యూనిస్టుల ఆధీనంలోనుంచి ఏమెథిస్ట్ నౌక పలాయనాన్ని సమర్థించి, బ్రిటిష్ వ్యాపారం చైనా స్వతంత్రాధికారాన్ని భంగపరుస్తున్నదని చైనా నేషనలిస్ట్ ప్రభుత్వం ప్రకటించింది.

హాంగ్‌కాంగ్ రక్షణ

వెల్లింగ్‌టన్, న్యూజిలాండ్, ఆగస్టు 18—

హాంగ్‌కాంగ్‌కు అదనపు బలాలను పంపడం కోసం న్యూజిలాండ్ విమానాలు తోడ్పడగలవని ప్రధాని పీటర్ ఫ్రేజర్ నేడు ప్రతినిధుల సభలో ప్రకటించాడు.

బ్రిటిష్ ప్రభుత్వం అభ్యర్థనను మన్నించి 67 మంది ఉద్యోగులు ఇతర సిబ్బందిని న్యూజిలాండ్ ప్రభుత్వం పంపించిందని, ఈ వైమానికదళం సింగపూర్ ప్రధాన స్థావరంగా, సింగపూర్ హాంగ్‌కాంగ్‌లమధ్య సరుకులు సైన్యాలు చేరవేతకు వీరు నియమించబడగలరని తెలుస్తున్నది. వారందరూ వచ్చే వారం ప్రారంభంలో సింగపూర్‌కు వెళ్ళగలరు. ఇతర విధాల చేయవలసిన సహాయాన్ని గురించి కూడా బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చించామని మిస్టర్ ఫ్రేజర్ ప్రకటించాడు.

ఇటుపైన చైనాలో భీషణ సమరం

చైనా రాయబారి ప్రకటన

లండన్, ఆగస్టు 18—

కాంటన్‌వైపుగా కమ్యూనిస్ట్ సేనలు మహోధృతితో చొచ్చుకుపోతున్నప్పటికి, ఇకనుండి చైనాలో అత్యంత భీషణసమరం ప్రజ్వరిల్లగలదనడానికి అనేక సూచనలు కనిపిస్తున్నవని లండన్‌లోని చైనా రాయబారి డాక్టర్ చెంగ్ టిన్ సీ నేడు ఇండియా యునైటెడ్ ప్రెస్ విలేకరితో అన్నాడు.

కమ్యూనిజాన్ని అగ్నితో పోలుస్తూ [illegible] ఇలా అన్నాడు.

స్వతంత్ర భారతికి మధ్య ప్రాచ్యం జేజేలు

గవర్నర్-జనరల్ రాజాజీకి అభినందన పరంపర

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో ఆఫ్ఘనిస్థాన్ రాజు మహమ్మద్ జహీర్ గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి గారికి క్రిందివిధంగా సందేశం పంపారు:

భారత స్వాతంత్ర్య దినోత్సవ సమయంలో నేను మీకూ, మిత్రులకూ నా శుభాకాంక్షలు, హార్దిక అభినందనలు అందజేస్తున్నాను. శాంతి స్వాతంత్ర్యవాంఛ ప్రాతిపదికగా గల మన మైత్రి ఉభయదేశాల శ్రేయోదృష్టితో అభివృద్ధి కావాలని ఆశిస్తున్నాను.

అబిసీనియా చక్రవర్తి

భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో నా ప్రజలయొక్క శుభాకాంక్షలను మీ ద్వారా మీ ప్రజలకు అందజేస్తున్నానని అబిసీనియా చక్రవర్తి హెయిల్ సెలాసీ తన సందేశంలో ఇండియా గవర్నర్-జనరల్‌కు తెలిపారు.

లెబనాన్ అధ్యక్షుడు

"మీ స్వాతంత్ర్య దినోత్సవం మా దేశానికి కూడా పండుగలాగావుంది. ఈ సందర్భంలో భారతదేశాభివృద్ధిని కోరుతూ నేను మావారి పక్షాన సందేశాలు మీకు అందజేస్తున్నాను" అని లెబనాన్ రిపబ్లిక్ అధ్యక్షుడు బీరట్‌నుంచి తంతి పంపారు.

టర్కీ అధ్యక్షుడు

"భారతజాతి స్వాతంత్ర్య ద్వితీయ వార్షిక సందర్భంలో నేను నా హృదయపూర్వకమైన సంతోషాన్ని ప్రకటించడానికి చాలా పొంగిపోతున్నాను. భారతదేశం ఇతోధికంగా అభివృద్ధి చెంది సుఖ సంతోషాలతో అలరారాలని వాంఛిస్తున్నాను." అని టర్కీ అధ్యక్షుడు ఇస్మెట్ ఇనెన్యూ సందేశం పంపారు.

ఇరాన్ రాజు శుభకాంక్షలు

"సోదర భారతజాతి పర్వంలో సుఖాభివృద్ధిని, మీ ఆరోగ్య సౌభాగ్యాన్ని ఈ సందర్భంలో ఆకాంక్షిస్తున్నాను." అని ఇరాన్ రాజు హెచ్ మెజెస్టీ మహమ్మద్ రేజా పహ్లావీ గవర్నర్-జనరల్ రాజాజీకి పంపిన సందేశంలో తెలిపారు.

భారతదేశ ప్రజల పర్వంలో మహోదయాన్ని కోరుతూ ఈజిప్టు రాజు ఫరూక్, సిరియా రాజు, ఫ్రాన్స్ రిపబ్లిక్ అధ్యక్షుడు కూడా సందేశం పంపారు.

మధ్యప్రాచ్య దేశాలతో ఇండియా సన్నిహితత్వం

ఢిల్లీలో కొత్త సంస్థకు పండిట్ నెహ్రూచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

మధ్యప్రాచ్యంలోని సాంస్కృతిక సంస్థలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకొని, మధ్య ప్రాచ్య దేశాలలో ఇండియా ప్రాశస్త్యాన్ని విస్తృతం చేస్తూ, [illegible] ఒక దేశంనుంచి మరొక దేశానికి [illegible] మార్చుకోడమే లక్ష్యంగా ఏర్పడిన ఇండో-మిడిల్ ఈస్ట్ అసోసియేషన్‌కు ఆదివారంనాడు ప్రధాని పండిట్ నెహ్రూ ప్రారంభోత్సవం జరపగలరు.

చాలాకాలంనుంచి ఇండో-ఇరాన్ సాంస్కృతిక సంస్థ వున్నది. దానినే వృద్ధిచేసి, మధ్య ప్రాచ్య దేశాలన్నింటికీ ప్రాతినిధ్యం చేకూర్చగా ఈ కొత్త సంస్థ అవతరించింది.

ఇండియా ప్రభుత్వం విద్యాశాఖ ఆజమాయిషీ క్రింద ఈ సంస్థ నిర్వహించబడుతూవుంటుంది దీనికి ఈ సంవత్సరం 70 వేల రూపాయలు ప్రభుత్వం విరాళ మివ్వవచ్చు.

ఈ సంస్థకు సంబంధించి ఈ సంవత్సరంలో చాలా పెద్దసభ కూడా ఒకటి జరగవచ్చు.

ఇండొనేసియా సమస్యపై రౌండ్‌టేబుల్ సభ

సార్వభౌమ సంఘ నిర్మాణంపై ఇష్టాగోష్ఠి చర్చలు

హేగ్, ఆగస్టు 18—

హేగ్ రౌండ్‌టేబుల్ సభలో పాల్గొంటున్న ఇండొనేసియన్ డచ్ ప్రతినిధులు రేపటి ఇష్టాగోష్ఠి సమావేశంలో సార్వభౌమ సంఘ నిర్మాణాన్ని గురించి, అధ్యక్షుని గురించి, కార్యాచరణ విధానానికి సంబంధించిన ముఖ్య నిబంధనలను గురించి చర్చిస్తారని తెలుస్తున్నది.

రౌండ్‌టేబుల్ సభకు సంబంధించిన పెక్కు విషయాలపై నేడు కూడా ఇష్టాగోష్ఠి జరిగింది. కాని—నిర్ణయాలేమీ చెయ్యబడక—తమతమ అభిప్రాయాలను తెలుసుకొనడంవరకే పరిమితమయింది.

వచ్చే మంగళవారం సభ ప్రారంభంకాగానే ప్రతినిధులకు, సభకు వచ్చే లేఖలన్నిటిపైన ప్రత్యేకపు పోస్టుముద్ర వెయ్యబడుతుంది.

రైల్వే కాన్వాయిపై వియత్‌మీన్ ముట్టడి

సైగన్, ఆగస్టు 18—

సైగన్‌కు ఉత్తరాన్నంగా 28 మైళ్ళ దూరంలో నిన్న ఉదయం వియత్‌మిన్ దళాలు మందుగుండు పేల్చి, ఒక రైల్వే కాన్వాయిపై ముట్టడి జరిపిన సందర్భంలో ఇద్దరు మరణించారని, 12 గురు గాయపడ్డారని తెలుస్తున్నది.

[illegible]

[illegible]

వెనుకబడ్డదేశాల అభివృద్ధి

30,000 కోట్ల డాలర్ల పెట్టుబడికి అమెరికన్ వర్తకవర్గాల సంసిద్ధత

న్యూయార్క్, ఆగస్టు 18—

మార్షల్ ప్రణాళిక ద్వారా పశ్చిమ యూరప్‌కు అందజేయబడగల ఆర్థిక సహాయానికి పది, పదిహేను రెట్ల మొత్తాన్ని విదేశాలలో పెట్టుబడి పెట్టడానికి అమెరికన్ వణిక్ప్రముఖులు సిద్ధంగావున్నారని అమెరికా దేశీయ శాఖామంత్రి మిస్టర్ జూలియస్ క్రగ్ వివరం చేశాడని నేడు "న్యూయార్క్ టైమ్స్" పత్రిక ప్రకటించింది.

ప్రెసిడెంట్ ట్రూమన్ తలపెట్టిన వెనకబడ్డ ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికను అమలులోనికి గొనిరావడానికి 30,000 కోట్ల డాలర్లవరకు పెట్టుబడి పెట్టడానికి అమెరికన్ వర్తకప్రముఖులు సిద్ధంగావున్నట్లు విషయాలు తనకు తెలియజేశారని మిస్టర్ క్రగ్ "టైమ్స్" విలేకరికి వ్యక్తంచేశాడు.

ఆయన ఇంకా యిలాఅన్నాడు: "ఆర్థిక సహాయం అపేక్షించే దేశాలలో రాజకీయ వాతావరణం ఎట్టి ఒడుదుడుకులు లేకుండావుంటే, తమ పెట్టుబడులకు ఏవిధంగాను నష్టం రాకుండావుండేటట్లు మాత్రం వర్తకవర్గాలవారు కోరుతున్నారు. ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రణాళికకు సంబంధించినంతవరకు అమెరికా ప్రభుత్వం ఆయాదేశాలలోని పరిస్థితులనుగురించి ప్రాథమిక పరిశీలనమాత్రమే జరుపుతుంది."

(మార్షల్ ప్రణాళికరీత్యా వచ్చే నాలుగు సంవత్సరాలలోను అమెరికా 2,170 కోట్ల డాలర్లను వెచ్చించవలసి వుంటుందని పశ్చిమ యూరోపియన్ రాజ్యాల అంచనాలనుబట్టి తేలింది.)

ఇండియా ముస్లిములకు తూర్పు పాకిస్థాన్ బెదరింపు

ఇండోర్, ఆగస్టు 15—

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్‌కు వ్యతిరేకంగా నోరుజారవద్దని బెదిరిస్తూ, మాజీ మధ్యభారత్ మంత్రి సైయద్ హమీద్ అలీని హెచ్చరిస్తూ తూర్పు పాకిస్థాన్‌నుంచి ఒక లేఖ వచ్చింది హమీదాలీ హిందువుల ఏజంటని ఈ బెదరింపులో పేర్కొనబడింది.

వియత్‌నామ్‌లో ఫ్రెంచి సైన్యాలచే వరిపొలాల ధ్వంసన

లండన్, ఆగస్టు 17—

ఫ్రెంచి సైన్యాలు ఒక క్రమపద్ధతి ననుసరిస్తూ వియట్‌నమీస్ వరి పొలాలను ధ్వంసం చేస్తున్నవని వియట్‌నామ్ రేడియో నేడు ప్రకటించింది.

పెక్కువారాలుగా ఫ్రెంచి కవచశకటాలు సస్యసమృద్ధములైన వేలాదివేల యకరాల మేరలోని వరిపొలాలను నాశనం చేస్తున్నవనీ, ఫ్రెంచి సైనికులు పశువులను చంపడమేగాక ధాన్యపుగాదులను తగులబెడుతూ, వియట్‌నామ్ కర్షకులపైన, స్త్రీలపైన, పిల్లలపైన కూడా కాల్పులు జరుపుతున్నారని కూడా వియట్‌మీన్ రేడియో అన్నది.

వియట్‌మీన్ సేనలు హనాయ్‌నుంచి ఫ్రెంచి బలాలను తరిమివేసినవని సైనిక వర్గాలవారు అన్నారు.

ఫ్రాన్సు రక్షణలో వియత్‌నామ్ స్థాపన

ఆసియా రాజ్యాలకు అధికారరీత్యా సూచన

సైగన్, ఆగస్టు 18—

ఫ్రెంచి యూనియన్‌లో సంబంధంగల స్వతంత్ర వియట్‌నామ్ రాజ్యం అధికారరీత్యా అవతరించింది. ప్రభుత్వం ఏర్పడ్డట్లు నూతన వియట్‌నామ్ ప్రభుత్వనాయకుడు బావోడై ఆసియా రాజ్యాలకు, ఇతర రాజ్యాలకు రేపు లేఖలను పంపిస్తున్నాడని నేడు ఇక్కడ తెలియవచ్చింది.

ఈ లేఖలు వరుసగా ఇండియా, పాకిస్థాన్, లంక, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బర్మా, సయాం, ఫిలిప్పైన్స్ ప్రభుత్వాధినేతలకు పంపబడుతున్నవి. బ్రిటిష్ అధినివేశ రాజ్యాలకు వ్రాయబడ్డ లేఖలు లండన్ ద్వారా పంపబడుతున్నవి.

ఇతర రాజ్యాలకు వ్రాయబడిన లేఖలు ఆయా రాజ్యాలలోని ఫ్రెంచి ప్రతినిధులద్వారా అందజేయబడుతవి.

బ్రిటన్, అమెరికా, మిత్రరాజ్యసమితి, సమితి సభ్యత్వ రాజ్యాలకు ఆతర్వాత అధికారపూర్వకంగా తెలియజేయబడుతుంది.

యు. ఎ. లోని రోడ్లన్నింటిని కలిపి ఏ రోడ్డు మీదనుంచియైన ఒక కేంద్రానికి చేరే అవకాశం ఏర్పాటుకు తయారు చేయబడిన ప్రణాళికను అమలు జరపడంలో తొలి ఘట్టంలో 150 పెద్ద వంతెనలు నిర్మించబడునని ఒక్క వార్త.

వలసరాజ్యాల సమస్యా పరిశీలనకు ప్రత్యేకసంఘం అనవసరం-యూరప్ అసెంబ్లీ నిర్ణయం

స్ట్రాస్‌బర్గ్, ఆగస్టు 18—

విదేశ భూభాగాల సమస్యల పరిశీలనకుగాను ప్రత్యేకంగా ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చెయ్యాలన్న ప్రతిపాదనను యూరోప్ అసెంబ్లీ నేడు తిరస్కరించింది. ఈ ప్రతిపాదనకు వ్యతిరేకంగా 45 వోట్లు, అనుకూలంగా 41 వోట్లు వచ్చాయి. ఆరుగురు వోటు చెయ్యలేదు.

బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ హెర్బర్ట్ మారిసన్ మాట్లాడుతూ, విదేశాంగమంత్రులు ఆమోదించిన ఎజెండాలో విదేశ భూభాగాల విషయంగాని, కాలనీల వ్యవహారాలనుగాని లేనందున, వాటి విషయంలో ప్రత్యేకంగా ఒక ఉపసంఘాన్ని నియమించడం అవసరం కాదన్నాడు.

అసెంబ్లీలో అప్పుడే ఒక్కొక్కదానిలో 18 మంది సభ్యులుగల అయిదు ఉపసంఘాలు కలవని, ఇంకొక ఉపసంఘంకూడా ఏర్పాటుచేస్తే సభ్యుల ఎన్నిక విషయంలో ఒత్తిడి ఏర్పడగలదని మిస్టర్ మారిసన్ అన్నాడు.

అసెంబ్లీలో ఇప్పుడున్న ప్రతినిధుల సంఖ్య 101.

వలసరాజ్యాల (కాలనీల) విషయంలో ప్రత్యేకంగా ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చెయ్యని కాలనీల సమస్యలు ఏవైనా ఉన్నప్పుడు వాటిని సాధారణ వ్యవహారాల సంఘం పరిశీలనకే పంపవచ్చునని మిస్టర్ మారిసన్ సూచించాడు

కాలనీల సమస్యల పరిశీలనకు ప్రత్యేక ఉప సంఘం వుండాలని ప్రతిపాదించినది ఫ్రెంచి నీగ్రో సోషలిస్టు సెనేటర్ మిస్టర్ ఉస్మనీ సోసే

యూరోప్, ఆఫ్రికాలు పరస్పరం ఒకదానిపై ఒకటి ఆధారపడివున్న విషయాన్ని నొక్కిచెబుతూ మిస్టర్ సోసే ఈ విధంగా అన్నాడు.

"విదేశ భూభాగ సమస్యల పరిశీలనకుగాను ఒక కమిటీని ఏర్పాటు చెయ్యవలసినదిగా అసెంబ్లీని ఆఫ్రికా కోరుతున్నది. ఆర్థికంగా యూరోప్ సౌష్ఠవమైవుంటే, ఆఫ్రికా కూడా సౌష్ఠవంతో వెలయగలదు. యూరోప్‌లో క్లిష్ట పరిస్థితి ఏర్పడితే, దాని ప్రభావం ఆఫ్రికాపై కూడా ప్రసరించగలదు. ఆఫ్రికా తన నాగరికతను, సాంస్కృతిక సంపదను స్వయంగా పెంపొందించుకొన్నప్పటికి, దానికి మూలం ఎక్కువ యూరోప్ విజ్ఞానసంస్కృతులే అని చెప్పకతీరదు.

"ఏదోవిధంగా ఏ దేశపు వలస విధానం [illegible] ఏ శక్తి ఏదీ రానేరదు. సాంఘికంగానేమి వాస్తవిక [illegible] అస్తిత్వాన్ని మేము నిర్ణయించుకొనగోరుతున్నాము."

ఫ్రెంచి సోషలిస్టు సభ్యుడు [illegible] ప్రత్యేక ఉపసంఘ నిర్మాణ [illegible] సమర్థిస్తూ [illegible] దృక్పథం దృష్ట్యా అట్టి ఉపసంఘ నిర్మాణం అవసరమనీ, సభ్యులు దానిలోనే భయంపుంచే డిప్యూటీద్వారా వ్యవహరించవచ్చుననీ ఇతడు అన్నాడు.

మానవస్వత్వాల నిర్ణయానికి న్యాయస్థానం

మానవస్వత్వాల నిర్ణయానికి యూరోప్‌లో ఒక న్యాయస్థానాన్ని ఏర్పాటు చెయ్యవలసినదిగా 47 మంది సభ్యులు యూరోప్ అసెంబ్లీ సభకు నేడు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు

యూరోప్‌లోని 12 రాజ్యాల కౌన్సిల్ సభ్యులు తమతమ దేశాలలోని న్యాయస్థానాలు మాదిరి దిన విధంగా ప్రజల ప్రధాన స్వాతంత్ర్యాలనుగాని, హక్కులనుగాని భంగం వాటిల్లకుండా చూడగలమంటూ ఒక ఒడంబడిక చేసుకోవాలని ఈ తీర్మానం కోరుతూవుంది.

కార్యానుసరణవిధానంపై పేచీ

కార్యానుసరణ విధానంపై ఏర్పడిన పచ్చలం, వాదోపవాదాల ఫలితంగా ప్రధాన సమస్యలను అనుకొన్న ప్రకారం పరిష్కరించడంలో యూరోప్ అసెంబ్లీ నేడు వెనకబడ్డది.

ప్రధానసమస్య మానవస్వత్వాలను గురించి చర్చను ప్రారంభించవలసివున్న అసెంబ్లీ, కార్యానుసరణ నిబంధనల విషయమై ఇంకా మిగిలివున్న భేదాలను పరిష్కరించుకోవలసివచ్చింది.

ఇదివరకటి రెండు సమావేశాలలోను కూడా ప్రతినిధులు కమిటీలలో తమ తరపున డిప్యూటీలను నియమించవచ్చునా అనే సమస్యపైనే చర్చ కేంద్రీకృతమైంది.

యూరప్ సమైక్యసాధనకు సంస్థ

లండన్, ఆగస్టు 18—

యూరోపియన్ ప్రజలకు ఇతర ప్రజాస్వామిక రాజ్యాల ప్రజలకు మధ్య ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో సామరస్య సాధనకు యూరోప్ కౌన్సిల్‌లోని అన్ని పార్టీల ఆధీనంలోను వ్యవహరించడానికి ఒక సంస్థ "యునైటెడ్ యూరోప్ మూవ్‌మెంట్ లిమిటెడ్" అనే పేరుతో నేడు లండన్‌లో రిజిస్టర్ చెయ్యబడింది

ఈ సంస్థలో మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ కూడా వున్నాడు.

"ఇస్లామిస్థాన్" స్థాపన ప్రయత్నం

ఇప్పటిలో అసాధ్యమని ఈజిప్టు నాయకుల విమర్శ

కెయిరో, ఆగస్టు 17—

సమానాశయాలు, ఆశయాలు కలిగి భౌగోళికంగా వేర్వేరుగా వున్న ముస్లిం ప్రజలలో పరస్పర జ్ఞానం కలిగించడం నిమిత్తం "ఇస్లామిస్థాన్" నిర్మాణానికి కృషి చేయాలని పాకిస్థాన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు చౌదరీ ఖలీ కుజ్జమాన్ చేసిన ప్రతిపాదనపట్ల ఈజిప్ట్ రాజకీయ నాయకులు, మేధావులు హర్షం ప్రకటించారు.

ఈ ప్రతిపాదనకు మొత్తంపై వీరందరూ అంగీకరించినా మధ్య ప్రాచ్యంలోని ప్రస్తుత అస్థిర పరిస్థితులనుబట్టి, "ఇస్లామిస్థాన్" నిర్మాణం విషయమై ఆలోచించడానికి మహాసభను ఏర్పాటు చేయడం సాధ్యంకాదని వారన్నారు.

బ్రిటన్‌లో మాజీ ఈజిప్టు రాయబారి డాక్టర్ హఫీజ్ పాషా [illegible] "ఇలాంటి ప్రతిపాదన ముస్లిం జాతులమధ్య సన్నిహితత్వం కలిగించేదిగనుక ప్రశంసనీయమేనని, అత్యవసరమయిన విదేశాంగసమస్యలను పరిష్కరించవలసివుండడం ముఖ్యమైన ఈ సందర్భం అలాంటి ప్రతిపాదనకు అనుకూలమైనది కాదని అన్నాడు.

చౌదరీ ఖలీ కుజ్జమాన్ ప్రతిపాదన సఫలం కావడం ఈజిప్టులోని పార్టీలగల వర్గాలలో సంప్రతించడంపైన, సమావేశపరచనున్న సభ కార్యక్రమంపైన, అలాటి సభకు తగు సమయాన్ని నిర్ణయించడాన్నిబట్టే ఆధారపడి వుంటుందని అన్నాడు. తనకు తెలిసినంతవరకు ఇస్లామిస్థాన్ ప్రతిపాదనను గురించి ఈజిప్టు ప్రముఖులతో ఇంతవరకు సంప్రతింపులు జరిగినట్లు లేదని ఆయన అన్నాడు.

ముస్లిం యువజన సంఘాధ్యక్షుడు మిస్టర్ మొహమ్మద్ సాలే హర్బ్‌పాషా ఖలీ కుజ్జమాన్ అభిప్రాయాన్ని సమర్థించాడు.

ముస్లిముల సమైక్యానికి దోహదం చేసే ఇలాటి సమావేశంలో పాల్గొనడానికి తాను సిద్ధంగా వున్నానని హర్బ్‌పాషా అన్నాడు.

ఇరాన్ అసమ్మతి

టెహరాన్, ఆగస్టు 18—

ఇస్లామిస్థాన్ నిర్మాణ ప్రతిపాదన తన కేమీ తెలియదని ఇరాన్ విదేశాంగ మంత్రి మిస్టర్ అలీ అస్గర్ హిక్మత్ అన్నాడు.

ఈ ప్రతిపాదనను ధ్రువపరచడానికి ఇరాన్ అధికారులు నిరాకరించారు. ఇస్లాం జాతుల నాయకత్వం మరొక దేశానికి లభించడం ఇరాన్ అంగీకరించదని అనధికారవర్గాలు తెలిపాయి.

ముస్లిం యూనియన్‌కు ఏదేశం నాయకత్వం వహించాలో రానున్న అంతర్జాతీయ సమావేశం నామినేట్ చెయ్యగలదని అర్థాధికారవర్గాలు తెలుపుతున్నవి.

కరాచీలో జరిగిన కల్లోలం

9 మంది అరెస్టు

కరాచీ, ఆగస్టు 18—

ఆగస్టు 15 వ తేదీన కరాచీలోని ఇండియా హైకమిషనర్ కార్యాలయోద్యోగుల భవనం ఎదుట జరిగిన కల్లోలం సందర్భంలో ప్రదర్శకులను రెచ్చగొట్టినారనే అనుమానంపై గతరాత్రి తొమ్మిదిమందిని పోలీసులు అరెస్టుచేశారు.

ఈ కల్లోలం ఫలితంగా కాల్పులు జరగడం, ఒక వ్యక్తి మరణించడంకూడా సంభవించిందన్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

గోల్డ్, హైదరాబాద్ ఆశ్రయకేంద్రాలలో ఘర్షణలు జరిగి, కరాచీ కాందిశీకుల ఆర్డినెన్సు ప్రకారం ఈ తొమ్మిదిమందిని పోలీసులు అరెస్టు చేశారు.

విచారణ సంఘం అధికారుల వివరణ

కరాచీ, ఆగస్టు 17—

ఆగస్టు 15 వ తేదీన కరాచీలో జరిగిన అల్లరులను గురించి మిస్టర్ జస్టిస్ పెలాసీ అధ్యక్షతను నియమించబడిన విచారణ గురించి విచారించి నివేదికను పంపాలని నేడు పాకిస్థాన్ ప్రభుత్వం అసాధారణ గెజెట్ ద్వారా ప్రకటించింది.

కరాచీలోని బందర్‌రోడ్డులో 'ఓం మందిర్' ఎదుట ఆగస్టు 15 న జరిగిన అల్లరులు, అందుకు హేతువులు; అప్పుడు పోలీసులు కాల్చవలసిన అవసరం కలదా; పోలీసులు శాంతిని కాపాడటానికి అవసరమైన కనీస బలాన్ని మాత్రమే ఉపయోగించారా; ముఖ్యంగా విషయాలపై విచారణ జరిపి నివేదిక అందచేయాలని గెజెట్‌లో పేర్కొనబడింది.

పాకిస్థాన్ ప్రధాని ఉపన్యాసం వివరణ

కరాచీ, ఆగస్టు 18—

ఆగస్టు 15 వ తేదీన కరాచీలో ఇండియా జాతీయ పతాకాన్ని ఎగుర వేసినపుడు జరిగిన అల్లరుల సందర్భంలో గుంపులను చెదరిపొమ్మని కోరుతూ పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ చేసిన ప్రసంగం వివరాలను పాకిస్థాన్ అసోసియేటెడ్ ప్రెస్ అధికారయుతంగా ప్రకటించింది.

ఈ సందర్భంలో తమతమగల అభ్యంతరాలను ప్రధానికి తెలియజేసుకొనడానికి మారుగా ప్రజలు అల్లరులకు పూనుకొన్నందుకు ఆయన విరసించాడని, పోలీసులు కాల్పులు చేయవలసి వచ్చినందుకు, అందువల్ల ఒకరు మరణించి, పలువురు గాయపడినందుకు ఆయన విచారం ప్రకటించాడని వార్తా సంస్థ వివరించింది.

అంతట "పాకిస్థాన్ పతాక ప్రతిష్ఠను కాపాడడము కోసం ఆ వ్యక్తి మరణించాడ"ని గుంపులోనుంచి కొందరు కేకలు వేశారు. ఇందుకు సమాధానంగా ప్రధాని ఇలా అన్నారు: "అలా అయితే మీరు యిళ్ళకుపోయి అతని ఆత్మశాంతికి ప్రార్థనలుచేయండి. అవసరమైతే పాకిస్థాన్ పతాక ప్రతిష్ఠకోసం ప్రాణాలు అర్పించడానికి అందరికంటె ముందు నేను సిద్ధంకాగలను

ఈ విషయంలో న్యాయవిచారణ జరగగలదని పూచీయిచ్చి గుంపులను చెదరి యిళ్ళకు పొమ్మని మిస్టర్ లియాకత్ అలీఖాన్ సలహా యిచ్చారు. విచారణలో దోషులుగా నిర్ణయించబడిన వారిని తప్పక శిక్షిస్తామని ఆయన చెప్పారు.

"డాన్" పత్రిక ఖండన

కరాచీ, ఆగస్టు 17—

ఇండియాకు వ్యతిరేకంగా పోయేవారంనాడు కరాచీలో జరిగిన అల్లరులను కరాచీ పత్రిక "డాన్" నేడు ఖండించింది. ఈ సందర్భంలో గుంపుల దాడినుంచి ఇండియా హైకమిషనర్ ఉద్యోగులను కాపాడ్డానికి పోలీసులు తుపాకులు కాల్చగా ఒకరు మరణించి పలువురుకు గాయమయ్యాను.

దేశభక్తి ఎంతగావున్నా శాంతి భద్రతలకు బాధ్యులైన అధికారుల ఆజ్ఞలను ఉల్లంఘించి ప్రజలు దౌర్జన్యచర్యలకు పూనుకోవడం సబబుకాదని 'డాన్' వ్రాసింది. 'ఇండియాతో మనకు గల సంబంధం ఎలావున్నా, మనకు వ్యతిరేకంగా ఇండియా ప్రభుత్వం తీసుకునేచర్యలు మన ప్రజలకెంత కోపకారణమైనా మనమధ్య నివసించే ఇండియా ప్రజలరక్షణ ప్రభుత్వం, ప్రజలుకూడా తమ పవిత్ర కర్తవ్యంగా భావించాలి' అని 'డాన్' పేర్కొన్నది.

భారతీయులు తమ భవనంపై తమ పతాకాన్ని ఎగురవేయడంకూడా తప్పేనని 'డాన్' విమర్శించింది.

పాకిస్థాన్‌లో కాందిశీకుల ఆస్తి రక్షణకు కొత్త ఆర్డినెన్సు

ఆస్తుల మార్పిడికి ఆగస్టు 31 లోగా అర్జీ పెట్టుకోవాలని ఆదేశం

కరాచీ, ఆగస్టు 18—

సింధ్‌లో కాందిశీకులకు గల స్థిరాస్తులను మార్చుకోవడానికి ఇష్టపడేవారి దరఖాస్తులను రిజిస్టర్ చెయ్యడానికి వీలుగా కాందిశీకుల ఆస్తుల అమ్మకాలను నిషేధిస్తూ ఇటీవల జారీచేసిన ఆర్డినెన్సును [illegible] వచ్చే అభ్యంతరాలను ఆలోచించడానికి పాకిస్థాన్ ప్రభుత్వం నిశ్చయించిందని నేడు అధికారరీత్యా ప్రకటించబడింది.

మొదట ఇండియా ప్రభుత్వం అంగీకరించిన ప్రాంతాలలో మాత్రమే ఇట్టి ఆస్తులను మార్చుకోవడం పరిమితమై వుండాలని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

కాని, ఇటీవల ఇండియా ప్రభుత్వం [illegible] ప్రాంతాలలోని [illegible].

ఇందుకు సంబంధించిన వారందరూ తమ దరఖాస్తులను పశ్చిమ పాకిస్థాన్‌లోని కాందిశీకుల ఆస్తుల సంరక్షణాధికారులకు ఆగస్టు 31 వ తేదీలోగా అందజెయ్యాలని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ఇండియా ముస్లింలీగ్ అధ్యక్షుని నిరసన

మద్రాసు, ఆగస్టు 17—

కరాచీ సంఘటనపై ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్ క్రింది ప్రకటనచేశారు.

"ఆగస్టు 15 న కరాచీలోని ఇండియా హైకమిషనర్ ఉద్యోగుల భవనంపై మన జాతీయపతాకను ఎగురవేసినపుడు అల్లరులు జరగడం చాలా విచారకరం. ఈ సందర్భంలో పాకిస్థాన్ అధికారులు వెంటనే దర్యాప్తు చేసికొనడం సంతోషకరమైన విషయం. ఏ విషయంపైనగాని అభ్యంతరాలువుంటే తమ ప్రభుత్వానికి తెలియజెయ్యాలి ఇందుకు బదులుగా కరాచీలో కొందరు [illegible] అల్లరులకు పూనుకొనడం చింతించదగిన విషయం. మా జాతీయ పతాకాన్ని తగినవిధంగా పాకిస్థాన్ ప్రజలందరు గౌరవించగల ఏక విధానాన్ని పాకిస్థాన్ ప్రభుత్వం, నాయకులు అవలంబించడం అత్యవసరం. ప్రతివారికీను, ఆతడు ఏ మతానికి చెందినవాడైనా, తన మాతృదేశపతాకంపట్ల అచంచలమైన అనంతమైన భక్తిప్రపత్తులు కలిగివుంటాడు. తమ జాతీయపతాకం ప్రతివారిచేత తగిన విధంగా గౌరవింపబడాలని తప్ప భారతీయముస్లిము ఏ మతస్థుడు అన్యథా భావించడు."

THE CANARA INDUSTRIAL AND BANKING SYNDICATE, LTD.

ది కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్

స్థాపితం: 1925

మద్రాసు ఆఫీసు: 13/14, సెకండ్‌లైన్ బీచి, మద్రాసు.

"ఇన్‌ఫ్లేషన్"-మనమంతా ఏకమై దీనిని నిర్మూలిద్దాం

ఇన్‌ఫ్లేషన్ నిర్మూలన ఒకరి వల్లకాదు అందరి వల్లనే దీనిని నిర్మూలించవలెనంటే మనం అందరం ఎంతో కొంత కృషి చెయ్యవలసివున్నాం. బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్న మేము ప్రజావసరాలను ఇతోధికంగా తీర్చే ఉత్పత్తి వ్యాపారాలకు సాధ్యమైనంత ఎక్కువగా ద్రవ్యం సమకూర్చడానికి యత్నిస్తున్నాము. ఈ సందర్భంలో మీరు చెయ్యవలసినదిది: మీకు నిజంగా ఎంత అవసరమో - అది న్యాయమైన ధరలకు కొనుక్కోండి. మీ అంత మీరు సేవింగ్స్ బ్యాంకి అకౌంట్లు ఏర్పాటుచేసుకొనడమే గాక - మీకుటుంబంలోని సభ్యులు అందరి పేర్లమీద కూడా అకౌంట్లు పెట్టి - క్రమంగా డబ్బు నిలవ చేసుకోండి.

టి. ఎ. పాయ్, జనరల్ మేనేజర్.

తాడేపల్లిగూడెం

శ్రీ కృష్ణా బాలాజీ టాకీస్‌లో

సాంఘిక నాటకం

21-8-49

ఆదివారం



ఎల్లాది యజ్ఞనారాయణ
జూరా సీతారామయ్య
యన్. ఆర్. ద్రోణంరాజు
యమ్. వి. సూరి
యమ్. వి. శాస్త్రి
ఆర్. వి. మల్లేశ్వర్
పాపారావు
జనూరి సోమ
వి. హెచ్. సుందరమణి
బేబీ శోభ

★ మల్లాదివారి చెల్లాయి ★

ప్రొప్రయిటర్ అండ్ ఆర్గనైజరు [illegible] — నిర్మాణము ఎస్. బి. ఎస్. వారికొల్లు — [illegible]

నవాజ్ జంగ్ వెంట ప్యారిస్‌కు వెళ్లిన శ్యామ్ సుందర్

తిరిగి హైదరాబాద్ చేరుకున్నాడా?

(మన విలేకరి)

సికింద్రాబాద్, ఆగస్టు 18—

వెనుక పారిస్‌లో జరిగిన మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో హైదరాబాద్ వివాదు విషయమై వాదించడానికి వెళ్ళిన లాయిక్‌అలీ ప్రతినిధి నవాబ్ మొయిన్ నవాజ్‌జంగ్ బహదూర్‌వెంట వెళ్ళిన శ్రీ బి. ఎస్. శ్యాంసుందర్ ప్రస్తుతం హైదరాబాద్‌కు తిరిగివచ్చాడని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది. శ్యామసుందర్ ఆగస్టు 15 వ తేదీన బేగంపేట రైలుస్టేషన్‌లో దిగుతుండగా తను చూచినట్లు బొంబాయి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణం చేసిన ఒక పుర ప్రముఖుడు తెలిపాడు. బొంబాయినుంచి హైదరాబాదుకు వచ్చే రైలు బేగంపేట జంక్షన్‌నుంచి రావడం గంట ఆలస్యం అవుతున్నందువ, ప్రయాణీకులు బేగంపేటలో దిగి బస్సులోనో, మరొక విధంగానో హైదరాబాద్ చేరడం మామూలు.

శ్రీ శ్యామసుందర్ హైదరాబాద్ అసెంబ్లీ సభ్యుడు, బి. ఎస్. వెంకటరావు లాయిక్ అలీ మంత్రివర్గంలో విద్యాశాఖామంత్రి అయినపిదప విశాం విష్ణుజాతిసంఘం అధ్యక్షుడు.

హైదరాబాద్‌లో పోలీసు చర్యలు జరిగిన సందర్భంలో మొయిన్‌నవాజ్, శ్యామసుందర్‌లు సిడ్నీ కాటన్ విమానంలో కరాచీమీదుగా పారిస్ వెళ్ళారు.

మిలిటరీ గవర్నర్ గత మంగళవారంనాడు జరిపిన పత్రికా ప్రతినిధులగోష్ఠిలో ముచ్చటిస్తూ, శ్యామ్‌సుందర్ విషయమై ప్రశ్నించగా, ఆ కు అందినీ పోలీసు పొందనీ సమాచారాలు చెప్పారు.

హైదరాబాద్‌లో సుస్థిర శాంతి

ప్రజాసామాన్యం దోపిడికి గురి కానప్పుడేనని శ్రీ రాజ్‌భోజ్ ఉద్ఘాటన

సికింద్రాబాద్, ఆగస్టు 18—

హైదరాబాద్ సంస్థానంలో ప్రస్తుతంవున్న ప్రభుత్వం ఇండియా ప్రభుత్వంచే నామినేట్ చేయబడినదై నప్పటికి ఇటీవల పండిట్ నెహ్రూ చెప్పినట్లు అది ప్రజాతంత్రపాలక ప్రభుత్వ ప్రతినిధికావటంమాత్రం నిజమని అఖిలభారత విష్ణు జాతి సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎన్. రాజ్ భోజ్ పత్రికారచయితల గోష్ఠిలో అన్నాడు.

మేజర్ జనరల్ చౌధరీవంటి సైనికుడు, రాజనీతిజ్ఞుడు, పరిపాలనదక్షుడు గవర్నరుగా లభించడం హైదరాబాద్ ప్రజల భాగ్య విశేషమని, ఆయన లేకపోతే సంస్థాన పరిస్థితి ఇంత త్వరగా కుదుటపడి వుండదని, ఈ కారణంగా కూడా సంస్థాన ప్రజలు మిలిటరీ ప్రభుత్వాన్ని ఎడతెగకుండా బలపరచాలని ఆయన అన్నారు.

అయినా, ప్రభుత్వంలో ప్రజలకు ప్రాతినిధ్యం వుండడంవల్లనే సంస్థానంలో ప్రజాస్వామ్యం క్రమంగా నెలకొనడం మాత్రమే కాక, సంస్థాన ప్రధాన సమస్యలను సమర్థతలో పరిష్కరించడానికి దోహదం కలుగగలదని ఆయన అన్నారు. విష్ణుజాతుల సమస్యను ప్రస్తావించి శ్రీ రాజ్‌భోజ్ క్రిందివిధంగా అన్నారు:—

"అస్పృశ్యుల స్వాతంత్ర్యమే నా ధ్యేయమని పత్రికి పూర్వం నేను విష్ణుజాతుల వారందరూ విష్ణుజాతి సమాఖ్య అధ్యక్షుని సంపూర్ణ విశ్వాసం. అధికారంకోసం ప్రాకులాడే రాజకీయ కీలుబొమ్మలుగా వారు ఇకమీదట వ్యవహరించబోరు. హైదరాబాదులో మత పక్షపాత రాజ్యం వున్నప్పుడు, స్వాతంత్ర్యోద్యమ సందర్భంలో ను విష్ణుజాతులవారు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసుతో సహకరించారు. వారి సహాకారం అవసరమై వచ్చినప్పుడల్లా అడిగంగానే వారు ప్రవర్తిస్తారు.

"అస్పృశ్యత, దోపిడి లట విడుదలని ప్రకటించిన స్వతంత్ర సంఘ నిర్మాణం విష్ణుజాతుల వారి లక్ష్యం. ప్రభుత్వోద్యోగాలలో వారికి విద్య, త్రి ప్ర కారం ప్రాతి నిధ్యం కావలె నవన్న హిందువుల ఇంకా కూడా హరిజనులపై దౌర్జన్యాలు జరుపుతున్నారు. అ దౌర్జన్యాలను పెరుగ పారిపోయినవారి పునరావాసం జరగాలి వారు కోల్పోయిన ఆస్తిపాస్తులు వెంటనే వారికి లభించేటట్లు చేయాలి.

మత ప్రసక్తిలేని ప్రభుత్వం ఇవాలనమావ్వాన అభిమానం చేస్తున్న ప్రస్తుత ప్రభుత్వం ఏ వాలని విషయంలోను. పిడ్యా విషయంలో ను ప్రస్తుత పిధానాన్ని మార్చడానికి పూను కుంటుందని ఆశిస్తున్నాను. ప్రజాసామాన్యం దోపిడికి గురిఅవుతున్నంతవరకు సంస్థానంలో శాంతి నెలకొనడం కల్ల."

శ్రీ రాజ్‌భోజ్ రెండురోజులుగా ఇక్కడే వుంటున్నారు. రేపు బొంబాయికి వెళ్ళుతున్నారు.

ఆహారం పొదుపు

ఢిల్లీలో మరికొన్ని నిబంధనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

ఆహారపదార్థాలను పొదుపుగా వాడడానికి అవసరమైన చర్యలు నేడు మరికొన్ని అమలులోకి వచ్చినవి.

హోటల్సు, కాఫీహోటల్సులలో మరికొన్ని నిబంధనలు అమలులోకి వచ్చినవి. యూరోపియన్ హోటల్సులో విభ్యూం వాడకం నిషేధించబడింది. టీవి పదార్థాలలో ఎన్నుల కలిగినవాటిని నిషేధించబడింది 20 మందికిమించి భోజనం పెట్టదలచుకున్న హోటల్సువారుగాని, మామూలు పౌరులుగాని ప్రత్యేకోద్యోగి అనుమతి పొందవలసి వుంటుంది.

పిరో నిబంధించా దోపిళ్ళు జరుగుతున్న జిల్లాలలో పరకలాని గ్రామ రక్షక సంఘాలను పోలీసు శాఖ నెలకొల్పుతున్నది.

షోయెబుల్లాను ఖూనీ చేసిన కత్తి—కాశింరజ్వీ కేసులో కోర్టులో దాఖలు

అపూర్వర్ తెలిపిన మరికొన్ని విషయాల వివరాలు

సికింద్రాబాదు, ఆగస్టు 18—

రజ్వీకేసువిచారణ నేడు స్పెషల్ ట్రిబ్యునల్ కోర్టులో తిరిగి ప్రారంభమైనప్పుడు, స్పెషల్ ప్రాసిక్యూటర్ శ్రీ వి. ఎల్. యతిరాజ్ అపూర్వదు అఫీర్‌ను క్రాస్‌పరీక్ష చెయ్యడం పూర్తి చేశారు.

రెండవ మూడవ ముద్దాయిలు (మునిమ్‌ఖాన్, మోషిన్ రజా) తమకూనా రజాకార్లేనని అపూర్వర్ అఫీర్ అంగీకరించాడు.

షోయెబుల్లాఖాన్ హత్య జరిగినవాడు అఫీర్‌ను కలుసుకొని, హత్య జరగగలదని అఫీర్‌ద్వారా రహస్యంగా తెలుసుకున్న ఇమాముల్లా హాన్సేని కుమారుడు మోషిన్‌రజా.

అఫీర్‌కు కోర్టువారు ఒక కత్తిచూపగా, షోయెబుల్లాను హత్య చెయ్యడానికి ఉపయోగించబడ్డది అదేనని గుర్తించాడు. పోలీసువారికి వస్తుండ పుండా వహరీ అయిన జమీరుద్దీన్ దానిని అఫీర్ యింట విడిచిపోయాడు.

అఫీర్ ఇంకా క్రిందివిధంగా చెప్పారు:

"నన్ను పోలీసువారు 1948 అక్టోబరు 15 వ తేదీన అరెస్టుచేశారు. సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరు అమీనుద్దీన్‌ఖాన్ నన్ను ప్రశ్నించలేదు. ఒక వారంరోజుల తరువాత పోలీసు వారు, నేను జరిగినదంతా యదార్థం చెప్పినట్లయితే నన్ను అపూర్వదుగాతీసుకొని క్షమిస్తామన్నారు. అందుకు సమ్మతించాను.

"తెలియదో నేను జబ్బుబడి వుండడమేకాక, మా తల్లి దండ్రులు ఆరోగ్యంగా లేదనికూడా నాకు తెలవడంచేత, జామీనుమీద నన్ను విడుదలచేయు వలసిందని పోలీసు అధికారులనుకోరాను. 1948 అక్టోబరు 30 వ తేదీన 5000 రూపాయలజామీను యిచ్చినమీదట, అంతసొమ్ముకు వేరే సెక్యూరిటీ బాండు యిచ్చిన మీదట నన్ను విడుదల చేశారు.

"ఇంటికి వెళ్ళి మా తల్లిదండ్రులనుచూచి, తిరిగి రావలసిందని పోలీసువారు చెప్పారు. అదే ప్రకారం ఇంటికి వెళ్ళివచ్చాను. పోలీసు ప్రధాన కార్యాలయంనుంచి ఒక సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరు నన్ను కోర్టుకు తీసుకువచ్చారు. నేను అప్రూవరుగా తిరగడానికి సమ్మతించి నిజం చెప్పినట్లయితే, నన్ను క్షమించగలరని, లేదంటే మిగిలిన వారితోటే తెలుసుకు పంపగలరని మాజిస్ట్రేటు చెప్పారు.

"నేను అందుకు సమ్మతించగా, నా వాఙ్మూలాన్ని మాజిస్ట్రేటు వ్రాసుకున్నారు."

సిమ్మట ఆ వాఙ్మూలాన్ని కోర్టువారు చూపగా, అతడు దానిని గుర్తుపట్టి, దానిమీదగలది తన సంతకమేనని ఒప్పుకున్నాడు. ఉర్దూలోవున్న వాఙ్మూలాన్ని అతడు కోర్టువారికి చదివి వినిపించాడు.

ఇంతటితో అపూర్వదును క్రాస్ పరీక్ష చెయ్యడం ముగిసింది.

మధ్యాహ్నం పలహారాల వేళ అయేవరకు మొదటి ముద్దాయి కాశిం రజ్వీ ప్లీడరు డాకర్ హాస్సేన్ అపూర్వర్‌ను క్రాస్ పరీక్షచేశారు.

డిఫెన్సు ప్లీడరు డాకర్ హాస్సేన్ చేసిన క్రాస్ పరీక్షలో అఫీర్ క్రిందివిధంగా చెప్పాడు.

"నన్ను పోలీసువారు అరెస్టు చెయ్యడానికి కొంతకాలం పూర్వం పోలీసువారు నాయింటిని చుట్టపేశారు. పోలీసువారు మాయింటికి వచ్చేవస్తూవుండడంచేత, కుటుంబ గౌరవాన్ని కాపాడే నిమిత్తం నేను పోలీసువారికి దొరికిపోవలసిందని మానాన్న సలహాయిచ్చారు. అందుమీదట నేను దాగుకున్న ప్రదేశంనుంచి వచ్చి పోలీసువారికి వశమయాను. పిమ్మట నన్ను నిర్బంధంలోపెట్టి హోర్టుకు తీసుకువెళ్ళారు.

"నేను దాక్కున్న రోజులలోనే వార్తాపత్రికల ద్వారా రెండవ, మూడవ ముద్దాయిలు యునీస్, రజా అరెస్టు చెయ్యబడ్డారనే సంగతి తెలుసుకున్నాను.

"నన్ను నిర్బంధంలోవుంచిన గదిలోకి పోలీసువారు యునీస్‌ను తీసుకువచ్చారు. పోలీసువారికి జరిగినదంతా చెప్పానని అందుచేత భగవంతుని సాక్షిగా నిజం చెప్పివెయ్యవలసిందనీ యునీస్ నన్ను కోరాడు.

"యునీస్‌ను వాగదినుంచి తీసుకుపోయిన పిమ్మట పోలీసువారు రజాను తీసుకువచ్చారు. పోలీసువారికి నిజంచెప్పానని అతడు కూడా అన్నాడు.

"ఆ పిమ్మట, ఉన్నదున్నట్లు పోలీసువారికి తెలియచెప్పడానికి సమ్మతించాను.

"షోయెబుల్లా హత్యకై కుట్ర జరిపిన వారి నందరినీ ఎరిగా గుర్తుంటె చూపిస్తానని పోలీసు వారికి వాగ్దానం చేశాను."

డిఫెన్సు ప్లీడరు ఇంకా క్రాస్‌పరీక్ష చెయ్యగా అఫీర్ క్రింది వివరాలు తెల్పాడు.

"కోర్టువారు చూపినకత్తి షోయెబుల్లాను హత్య చెయ్యడానికి ఉపయోగించబడ్డదే. దీనిని రజా తన మనాకి ప్రేన్నాడనేసుకున్నాడు. ఇతడు తన తల్లిరి హాస్సేనీతో కలిసి, హత్య జరిగిన నాటికి కొంతదిరోజులపిమ్మట మా యింటికి వచ్చినప్పుడు కత్తిని చూడాను.

"హత్య జరిగిన పిమ్మట మాయింటికి చేరిన ఈ కత్తిని నేను కాశిం రజ్వీ ప్రయివేటు కార్యదర్శికి పంపించి, ఏర్పాటుగా దాచుమని చెప్పాను. రజా ఈ కత్తిని తనవద్దనే వుంచుకోడానికి భయపడినందున ఈ విధంగా జరిగింది.

"షోయెబుల్లాను చంపడానికై హంతకులు వెళ్ళినప్పుడు దోపిడీనుగాని, కాలిఘోర్నుగానిదరించ లేదు.

నేటి ఉదయం విచారణ సమయంలో కొంతిసేపు ప్రశ్నోత్తరాల తర్జుమా చేసేవారి మూలంగా మధ్యలో కొంత ఆటంకం వచ్చింది. ప్రశ్నోత్తరాలను ఉర్దూ, ఇంగ్లీషులలోకి అనువదించడంలో కొంతెంకూడా చేసి వుండడానికి ప్రెసిడెంట్ చేబుర్మన్ పిండలో వ్యాఖ్యానించాడు. కాని, కోర్టు అనువాదకుల అయినకు ఎంపిక్తి ...

నా కాలేజీ రోజులలో

గిందలేదు. అందుచేత, ఆయన పత్రికావిలేఖరులుగాని, ప్రేక్షకులలో ఎవరైనాగాని వచ్చి సహాయపడవలసిందని కోరాడు.

చివరకు ఒక పోలీసు అధికారివచ్చి తర్జుమా చేశాడు. డిఫెన్సు ప్లీడరు డాకర్ హాస్సేన్ అపూర్వర్‌ను క్రాస్ పరీక్ష చేస్తూండగా ఇది జరిగింది.

పలహారాల పిమ్మట తిరిగి విచారణ ప్రారంభమైనప్పుడు, డిఫెన్సు ప్లీడరు అపూర్వర్‌ను ఇంకా ప్రశ్నించలేదు. అఫీర్ క్రింది విషయాలు చెప్పాడు.

"నేను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిగా వున్న రోజులలో కాదిగూనా, ఉస్మానియా యూనివర్సిటీ రైల్వే స్టేషన్‌లలో గొడవలు వచ్చాయి. విద్యార్థులు నవ అక్బర్ హైదరీ భవనముందు అసమ్మతి ప్రదర్శన చేశారు.

"విద్యార్థుల అసమ్మతి ప్రదర్శన సందర్భంలో ఒక పోలీసు అధికారి గాయపడ్డాడు. ఈ సంఘటనతో నన్ను అరెస్టు చెయ్యలేదు. నన్ను యూనివర్సిటీ నుంచి వెళ్ళగొట్టడం జరగలేదు."

"నిన్ను యూనివర్సిటీ నుంచి వెళ్ళగొట్టారు గదా" అని డిఫెన్సు ప్లీడరు చెప్పగా అఫీర్ అసమ్మతి తెల్పాడు.

ఇంకా క్రిందివిధంగా అన్నాడు:

"నన్ను లీడర్‌రైఫ్‌గా నియమించడానికి, అప్పటిలో ప్రధానమంత్రి లాయిక్ అలీ కాక, డిప్యూటీ ప్రధానమంత్రి కాంక్షన్ చేశాడు.

"లాయిక్ అలీ ప్రభుత్వంలో స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి యామిన్ జుబేరీ నాకు గత సదిహేను సంవత్సరాలుగా తెలుసు. నన్ను ఉద్యోగంలో వెయిందడానికి ఇతడు కారకుడు. నికం ద్రాబాద్ మునిసిపాలిటీలో మా సోదరునికూడా ఉద్యోగంవేయించాడు.

"షోయెబుల్లాఖాన్‌ను హత్య చెయ్యాలని మొట్టమొదట కాశిం రజ్వీ నాతో చెప్పినప్పుడు, ఈ రహస్యాన్ని దాచగలనంటూ ఖురాన్‌తో నాచేత ప్రమాణం చేయించలేదు.

"రజ్వీ ఉస్మానాబాద్ జిల్లాలోని లాతూర్ నివాసి అని నాకు తెలుసు. ఇత్తిహాదుల్ ముస్లిమీన్‌కు రజ్వీ అధ్యక్షుడు కావడానికి పూర్వమే నేను వార్డ్ "ఏ" బ్రాంచికి అధ్యక్షుణ్ణి. నా ఎరిగినే బ్రాంచి సంఘాల అధ్యక్షులైన కొందరికి వర్కింగ్ కమిటీ సభ్యత్వాలు లభ్యమైనప్పటికీ, రజ్వీ హయాములో నాకు ఎట్టి ఉన్నత పదవికూడా లభించలేదు.

"ముస్లిమీన్ సంస్థ అధ్యక్ష పదవికి రెండవసారి ఎన్నికలు జరిగినప్పుడు, రజ్వీ ప్రత్యర్థి మౌల్వీ అబ్దుల్ రహమాన్ రయీస్‌ను బలపరిచాను.

"రజ్వీకి అమీర్-ఉల్-అసకిర్ (సేనా మార్షల్) అనే బిరుదును దక్కన్ ముస్లిములు ఒక పెద్ద బహిరంగసభలో యిచ్చారు. ఆసభలో నేను కూడా పాల్గొన్నాను.

"నేను నాదిన చర్యలను పేడయిరీ రోమూ వ్రాసుకోలేదు. రజ్వీతోను తదితర ముద్దాయిలతోను నేను జరిపిన సమావేశాలను జ్ఞాపకం చేసుకొని చెప్పాను."

ముద్దాయిలను క్రాస్‌పరీక్షచెయ్యడం శనివారం 20 వ తేదీ ఉదయం 10.30 నిమిషాలకు జరుగగలదు.

రజ్వీ తరఫు వాదం

లండన్ న్యాయవాదులకు అనుమతి నిరాకరించినందుకు పాకిస్థాన్ ఆగ్రహం

కరాచీ, ఆగస్టు 18—

రజాకార్ నాయకుడు సైయ్యద్ కాశిం రజ్వీకి స్పెషల్ ట్రిబ్యూనల్ ఆయనకు తగు వకీళ్ళ వియమించకపోవడం ఆశ్చర్యం కలిగించినవిషయమై మిత్రరాజ్యసమితి జోక్యం కలిగించుకోవాలని ప్రపంచ ముస్లిం మహాసభ నేడు తీర్మానించింది.

స్పెషల్ ట్రిబ్యూనల్ అధ్యక్షునికి, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఉపయోగాపడ్డప్పుడు లండన్ న్యాయవాదులకు ఉపయోగ నెరిగిన వేనానుహా రజ్వీ పక్షాన వాదించడానికి వారికి అనుమతి నిరాకరించడం శోచనీయమని ప్రపంచ ముస్లిం మహాసభ కార్యాలయం, మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శికి తంతి పంపింది. ఈ తంతి నకలు మిత్రరాజ్య సమితి పాకిస్థాన్ ప్రతినిధి కర్నల్ రహీంకు పంపబడింది.

నిజాం సంస్థానం సేకరించవలసిన ధాన్యం

సరఫరా శాఖ సభ్యుని వివరణ

హైదరాబాద్, ఆగస్టు 18—

హైదరాబాద్ ప్రభుత్వం సరఫరా శాఖ సభ్యుడు శ్రీ సి. హెచ్. కృష్ణారావ్ నేడు కేంద్ర ఆహార సలహాసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ధాన్యసేకరణలో మొనాపలీ విధానం, సంస్థానంనుంచి ధాన్యాల రవాణాపై తీవ్రమైన కంట్రోలు ధాన్యసేకరణను, రేషన్ అమలుజరగడానికి ముఖ్యంగాలని అన్నాడు.

సంస్థానమంతటా రేషనింగ్, ధాన్యసేకరణ అమలుపరచడం అవశ్యంగా పెట్టుకోవాలని, ప్రస్తుతం హైదరాబాద్, సికిందరాబాద్ జంట్ల పట్ల వరంగల్, ఔరంగాబాదు బొంబాయిలలో మాత్రమే రేషనింగ్ అమలులో వున్నదని, 10,000 జనాభాకుం పట్టణంలోను రేషనింగ్ అమలుకానుండాలి, గ్రామీణ ప్రాంతంలోకూడా రేషనింగ్ అమలు చేయ ప్రజ... కోరుతున్నారని. నిని ఏరిరంగా ప్రస్తుతం రేషన్ అమలులోవున్న 17,00,000

స్వాతంత్ర్యోత్సవ సంరంభం

జయపూర్ వానరం హర్షాతిరేకం

జయపూర్, ఆగస్టు 17—

ఆగస్టు 15వతేదీన జయపూర్‌లో ప్రజలు హైమోగ్గుతుండగా ఒక వానరంకూడా స్వాతంత్ర్యోత్సవానందంలో మునిగితేలింది. ఒక ఇంటిపై కట్టబడిన జాతీయ పతాకాన్ని ఊడలాక్కుని, అక్కడికి కొంచెందూరంలో జరుగుతున్న వరాక పండవోత్సవాన్ని తిలకించడానికి వానరం వచ్చింది. అత్యంత పవిత్రమైన జాతీయ పతాకాన్ని వానరం వట్టుకోవడం యిష్టంలేక అక్కడి చేరినవారు కొందరు దానిని అదలించి, చప్పట్లుకొట్టగా, పతాకాన్ని వదలిపెట్టకుండా వరానకి అక్కడికి సమీపంలోవున్న ఒకయింటిపై ఎక్కి కూర్చున్నది. ఎవరెన్ని విధాలుగా బెదిరించినా వానిని పాటించక మధ్యాహ్నం వరకు పతాకంతో తిరుగుతూ, అప్పుడు విసుగువేసి దానిని వదలివేసి తనదారిన పోయింది.

కొందరు మద్రాసు మంత్రులపై ఆరోపణలు

రికార్డుల పరిశీలన మూడు రోజులలో ముగియవచ్చునట

మద్రాసు, ఆగస్టు 18—

కొందరు మద్రాసు మంత్రులపై చెయ్యబడిన ఆరోపణల సందర్భంగా ఆపీసు రికార్డులను ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా, శ్రీ టంగుటూరి ప్రకాశం, శ్రీ కె. ఆర్. కరంత్, శ్రీ వెన్నేటి విశ్వనాథం గారలు నేడుకూడా పరిశీలించారు. పరిశీలన మధ్యాహ్నం ప్రారంభమై సాయంకాలం ఐదు గంటలకు పూర్తిఅయినది.

మూడు, నాలుగు రోజులలో పరిశీలన పూర్తికావచ్చునని శ్రీ ప్రకాశంగారు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

శుక్రవారంనాడు (ఆగస్టు 19వ తేదీ) కూడా రికార్డుల పరిశీలన కొనసాగుతుందని శ్రీ కుమారస్వామిరాజాగారు వెల్లడించారు.

మిస్టర్ హెండర్సన్ చెన్నపురి ఆగమనం

ఇండియాలో అమెరికా రాయబారి

మద్రాసు, ఆగస్టు 19—

"భారతదేశంలో సంస్కృతి అభ్యుదయానికి పేరెన్నికగన్న ముఖ్య ప్రాంతాలలో ఒకటైన చెన్నపురి నగరం సందర్శించడం నాకు అమితానందం కలిగిస్తున్న"దని ఇండియాలో అమెరికా రాయబారి మిస్టర్ ఎల్. డబ్ల్యు. హెండర్సన్ నిన్న సాయంకాలం యిక్కడ ఒక ఇంటర్వ్యూలో అన్నారు.

మిస్టర్ హెండర్సన్ నిన్న ఉదయం ఢిల్లీలో ప్రత్యేక విమానంలో బయలుదేరి బెంగుళూరు మీదుగా చెన్నపురి వచ్చారు. ఆయన వెంట అంతరంగిక కార్యదర్శిని మిస్ ఎడెలె హేనర్, మరియిద్దరు ఉద్యోగులు వచ్చారు. బెంగుళూరులో ఏరి విమానం గంటసేపు ఆగింది.

మిస్టర్ హెండర్సన్ ప్రభృతులకు మీనంబాకం (చెన్నపురి) విమానాశ్రయంలో మద్రాస్ గవర్నర్ అంగరక్షకుడు కెప్టెన్ కె. పుణి, చెన్నపురిలో అమెరికన్ కన్సల్ జనరల్ మిస్టర్ రాబర్ట్ బి. స్ట్రీవర్, వైస్ కాన్సల్ మిస్టర్ జె. ఏ. స్పాల్డింగ్ స్వాగతమిచ్చారు. తనను సందర్శించిన పత్రికా ప్రతినిధులతో మిస్టర్ హెండర్సన్ మాట్లాడుతూ "దక్కనివిశ్రాంతికోసం వచ్చాను. చెన్నపురి సందర్శించడం యిదే మొదటి మాటు" అని అన్నాడు. ఢిల్లీలో గ్రత తీవ్రంగా వుండడంచేత శీతల ప్రదేశంలో విశ్రాంతి తీసుకోమని డాక్టర్లు సలహాయివ్వగా తన పరివి బెంగుళూరుకు వదలి వచ్చానని వెల్లడించాడు.

శుక్రవారంనాడు తిరిగి కలుసుకొంటానని పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. అనంతరం ఆయన సరాసరిగా కాచులో గవర్నమెంట్ హౌసు (గిండీ) వెళ్లారు. గవర్నర్ అతిథులుగా వారక్కడ నాలుగురోజులు బస చేస్తారు.

వారి గౌరవార్థం మిస్టర్ స్ట్రీవర్ విందు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంలో మిస్టర్ హెండర్సన్ మద్రాసు మంత్రులను కలుసుకొనగలదని తెలుస్తున్నది.

నెల్లూరులోని ముద్రణాలయాల సోదా

కరపత్రాల స్వాధీనం

(మన విలేకరి)

నెల్లూరు, ఆగస్టు 12—

నేటి ఉదయం నెల్లూరు పోలీసువారు పట్టణంలోని "అరుణ", "ప్రభాత" ముద్రణాలయాలను సోదాచేసి కొన్ని కరపత్రాలను స్వాధీనం చేసుకొన్నట్లు తెలుస్తున్నది.

"కంచుకాగడా" అనే వారపత్రిక అరుణ ప్రెస్సులో ముద్రింపబడుతున్నది.

ఇండియా రాజ్యాంగ పరిషత్తు సమావేశానికి హాజరయ్యే నిమిత్తమై బీహారు ఆర్థికమంత్రి డాక్టర్ అనుగ్రహనారాయణసింగ్ పాట్నా నుంచి గురువారంనాడు బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

... జనాడా 25,00,000 లకు పెరగగలదని అయన అన్నారు.

రేషన్ అమలుపరచడానికి ... నాలుగుకొనటం ... ధాన్యం అవసరమని అన్నారు.

... 19 వ తేదీన ... చేసిన ప్రతిపాదనలు తప్పుల్లుంది.

మలయాలో కమ్యూనిస్టు ఉద్ధృతం

అరికట్ట బడిందట

కౌలాలంపూర్, ఆగస్టు 18—

"మలయా ఫెడరల్ ప్రభుత్వం సాయుధులైన కమ్యూనిస్టులను ఎదుర్కొని పోరాడుతున్న"దని మలయా ప్రభుత్వం 1948 నివేదికలో పేర్కొన్నది.

ఆ నివేదికలో ఇంకా ఇలా వున్నది.

"కమ్యూనిస్టు దౌర్జన్యాలను అరికట్టి, సత్వర శాంతిస్థాపనకు పూనుకోవడం ప్రధాన సమస్య అయింది. ఈ పోరాటంలో విజయాన్ని చూరగొనకపోతే, మలయా ప్రభుత్వాన్ని మలయా ప్రజలను ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడం కష్టసాధ్యం."

1948 ఏప్రిలులో కలకత్తాలో జరిగిన ప్రపంచ యువజనసభలో ఈ దౌర్జన్యం ఎత్తాలకు ప్రణాళిక తయారు చేయబడిందని, ఈ ప్రణాళికను 1948 మార్చిలో మలయా కమ్యూనిస్టుపార్టీ సింగపూర్ సమావేశంలో ధ్రువపరచిందని మలయా ప్రభుత్వాల ఆ నివేదికలో పేర్కొన్నది.

మలయాపరిశ్రమలను, మలయా ప్రభుత్వాన్ని ధ్వంసంచేసి దేశానికి "విముక్తి" కలిగించడమే ప్రణాళిక ఉద్దేశ్యమని, 1948 ఆగస్టు 3 వ తేదీ నాటికి ఈలక్ష్యాన్ని సాధించవలసి వుందని మొదట్లో ఎప్పటికప్పుడు కమ్యూనిస్టు కరపత్రాలవల్ల పూర్తిగా తెలుస్తున్నట్లు ఆ నివేదికలో పేర్కొనబడింది.

కాని 1948 సంవత్సరం ముగియ వచ్చేసరికి పీరి ఈ ప్రణాళిక పూర్తిగా భగ్నమైనా శాంతిభద్రతలకు ప్రమాదం తొలగించని గట్టిగా చెప్పడానికి లేదని, కమ్యూనిస్టుల పేరిటమైన వైఖరి ద్వేషం ఇప్పుడు నానాటికి బలపంపన్నము అవుతున్న ప్రభుత్వ సేనల దాడిడినుంచి ఆత్మరక్షణం చేసుకోవడంలో గొరిల్లా చర్యల క్రిందకు దిగజారిపోయిందని ఈ నివేదికలో పేర్కొనబడింది.

1948 ఫిబ్రవరిలో స్థాపించబడిన మలయా ఫెడరేషన్ పాశ్చాత్య ప్రజాస్వామిక రాజ్యాల ఏలుబడిలో వున్న ప్రతి ప్రాంతంలోను కమ్యూనిస్టు ఉద్యమాన్ని జయప్రదంగా ఎదుర్కొన్నదని చెప్పవచ్చునవికూడా ఆ నివేదికలో పేర్కొనబడింది.

మలయా ఫెడరల్ కౌన్సిల్‌సభ్యుడు, ప్రముఖ భారతీయ న్యాయవాది శ్రీ ఆర్. రమణి మలయా ఎస్టేటు తోటల కార్మికుల బోనస్ తగాదాలను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన మధ్యవర్తి సంఘంలో ఒక సభ్యునిగా నియమింపబడ్డాడు. ఈ సంఘానికి సింగపూర్ రాఫిల్స్ కళాశాలలో అర్థశాస్త్రాచార్యుడు, మిస్టర్ సిల్కాక్ అధ్యక్షుడు యజమానుల ప్రతినిధిగా మిస్టర్ కె. జె. కమ్మింగ్స్ పాల్గొంటున్నారు.

బందిపోటు దొంగల శిబిరం విధ్వంసం

గూర్ఖా దళాల ఘనవిజయం

కౌలాలంపూర్, ఆగస్టు 17—

మలయాలోకల్లా పెద్దదైన బందిపోటు దొంగల శిబిరాన్ని "గూర్ఖా రైఫిల్స్" గస్తీదళం ఒకటి ఆదివారంనాడు, జోహార్ సంస్థానంలోని లాబిస్ ప్రాంతంలో ధ్వంసం చేసినట్లు ప్రకటించబడింది.

ఈ శిబిరంలో 80 పాకలు ఇటీవలనే కట్టుదిట్టంగా నిర్మించబడినవి. ఇందులో ఫ్రింటు, వుడు షులకు, ఈ పేర్లెరు వసతులు ఏర్పరచడమే కాకుండా, ఒక అస్పత్రి, అనేక వంటశాలలు కూడా నిర్మించబడినవి.

సాంబశివం అప్పీలు

ప్రివీకౌన్సిల్ మరుసటి సమావేశంలో విచారణ

లండన్, ఆగస్టు 17—

మలయాలో ఉరిశిక్ష విధించబడిన భారతీయ కార్మిక నాయకుడు సాంబశివన్ అప్పీలు ప్రివీకౌన్సిలు వచ్చే సమావేశంలో విచారణ జరిపించడానికి అన్ని ప్రయత్నాలు చేయబడగలవని ప్రివీకౌన్సిలు ప్రతినిధి ఒకడు నేడు ప్రకటించాడు.

ప్రివీకౌన్సిలు న్యాయవిచారణ సంఘం తిరిగి అక్టోబర్ 12 వ తేదీన ప్రారంభమై డిసెంబర్ 25 తేదీవరకు విచారణలు జరుపుతూ వుంటుంది. మరణశిక్ష విధించబడని ఇతర అప్పీళ్ళకంటె సాంబశివన్ అప్పీలు విచారణకు ప్రాధాన్యంఇవ్వబడగలదని తెలుస్తున్నది.

అయుధాలను అక్రమంగా కలిగివున్న నేరానికి గత ఏప్రిల్‌లో మలయా ప్రభుత్వం ఆయనకు మరణశిక్ష విధించిన సంగతి పాఠకులకువిదితమే.

ఇతర దేశాలతో జపాన్ సంబంధాలు

జనరల్ మెకార్థర్‌కు అమెరికా ఆదేశం

వాషింగ్టన్, ఆగస్టు 18—

ఇతర దేశాలతో జపాన్ సరాసరి సంబంధాలు నెలకొల్పుకొనడంలో దానికి సహాయం చేయవలసిందని జపాన్‌లోని మిత్రరాజ్య సర్వసేనాని జనరల్ మెకార్థర్‌ను అమెరికా ఆదేశించిందని నేడు యునైటెడ్ స్టేట్సు విదేశాంగశాఖ ప్రకటించింది.

లండన్‌లో ఇండియా ట్రేడ్ కమిషనర్

శ్రీ కె. యస్. కౌల్ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 8—

ఇండియా ప్రభుత్వం అర్థికశాఖ జాయింట్ కార్యదర్శి మిస్టర్ కె. యస్. కౌల్ లండన్‌లో ఇండియా ట్రేడ్ కమీషనర్‌గా నియమింపబడ్డారు. ... ఇండియా హైకమీషనర్‌కు ఆర్థిక ... సలహాదారుగా వ్యవహరిస్తూ వుంటారు.

బర్మీస్-కరెన్ వివాదం

పరిష్కారం కావచ్చునట

కరెన్ నాయకులతో ప్రభుత్వం "శాంతి సమావేశం" జరుపుతున్నదట

రంగూన్, ఆగస్టు 18—

"శాంతి సమావేశానికి" అధ్యక్షత వహిస్తున్న కరెన్ వ్యవహారాలశాఖ మంత్రి మాన్‌విన్ మాంగ్ బర్మీస్—కరెన్ వివాదం పరిష్కారం కాగల మార్గాన్ని నిర్ణయించగలదని రాజకీయ పరిశీలకులు తలపోస్తున్నారు.

"శాంతి సమావేశం" బసాపతి జిల్లా పట్టణం మాబిన్‌లో జరుగుతున్నదనీ, ఉన్నత బర్మీస్ ఉద్యోగులు, ప్రధాని థాకిన్‌నూ ప్రభుత్వంపై తిరుగుబాటు జరిపిన వివిధ కరెన్‌వర్గాల నాయకులు హాజరవుతున్నారనీ అధికారరీత్యా ప్రకటించబడింది.

బసాపతి డెల్టాలోని కరెన్ విప్లవకారులు ప్రభుత్వానికి లొంగిపోవడానికి సమ్మతించారని ఇక్కడకు అనధికార వర్గాలద్వారా చేరుతున్న వార్తలు తెల్పుతున్నాయి.

గత సెప్టెంబరులో 25,00,000 మంది కరెన్‌లు ప్రభుత్వంపై తిరుగుబాటు జరిపి, రంగూన్‌కు ఆగ్నేయ దిశనుగల మౌల్మీన్‌ను వశపరచుకున్నారు. కరెన్ మంత్రివర్గ స్థాపన జరిగినట్లు కరెన్‌లు జూన్‌లో ప్రకటించారు.

కుంభవృష్టివల్ల 80 మంది మరణం

టోకియో, ఆగస్టు 18—

దక్షిణ జపాన్ క్యుషులో సోమ, మంగళ వారాలలో కుంభవర్షం కురిసిన ఫలితంగా 80 మంది మరణించారు, 103 మంది కానరావడంలేదు. వరదల మూలంగా 545 యిళ్ళు కూలిపోయాయి.

పశ్చిమబెంగాల్‌లో మరొక ఆర్డినెన్స్

కలకత్తా, ఆగస్టు 18—

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనైనా క్రిమినల్ కేసుల విచారణకు స్పెషల్ కోర్టులను స్థాపించే అధికారం రాష్ట్రప్రభుత్వానికి చేకూరుస్తూ నేడు గవర్నర్ ఆర్డినెన్సును జారీ చేశారు.

హిందూదేశము! పేటెంటు మందులు!!

(ద్వితీయ భాగము)

421 రకముల పేటెంటు మందుల రహస్యమును తెలియజేయగల అమూల్యమగు పుస్తకము. తగ్గింపు ధర 2-0-0 మాత్రమే:

పాతులూరు పోస్టు, గుంటూరు జిల్లా. మేనేజర్, సాహిత్య సదనము.

బహిష్టు: "ఋతూదయానిని"

వాడిచూడండి. ఋతుస్రావం యధారత వర్తి స్థితిలో జరుగుతుంది. 4/5 మాసాలపాటు బహిష్టు నిలిచిపోయిన కేసులైనా, ఇంకా ఏ ఇతర చికిత్సలైనా 24 గంటలలోగా అద్భుతంగా విశ్రాంతి పొందగలరు. గ్యారంటీ రు. 4/- వి. పి. ఛార్జి 0-14-0, (స్ట్రాంగ్) రు. 15/- వి. పి. ఛార్జీ రు. 1-6-0.

వరిబీజము శ్రీపాదము, గింజ, అర్బుత్ "విషాకర తైలాన్ని" పైపూతకు ఉపయోగించడం వల్లను, రోమలకు పేరెబోషణాన్ని సేవించడంవల్లను శాశ్వతంగా ఉపశమనం పొందగలరు. గ్యారంటీ వెల రు. 5/- వి. పి. ఛార్జీ 0-14-0.

Kaviraj S K Chakravorty (A P)
124/2, Hazra Road, Calcutta—26
Stockist — Milton and Miller, 187, Broadway, Madras

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహవ్యాధులు, వెగ, నవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజి స్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

హింది నేర్చుకోండి:

మీరు చదవను, వ్రాయను, మాట్లాడను ట్యూటరు లేకుండానే "Self Hindi Teacher" ను చదివి సులభముగా హిందీ నేర్చుకొనవచ్చును. ఖరీదు రూ. 3/- పోస్టేజి అదనం 0-7-0.

ఆర్డర్లు ఇంగ్లీషులో పంపవలెను.

DEFN BROTHERS, ALIGARH-17.



కావలెను

మంచి షో రూము, సర్వీసు ఆర్గనైజేషన్‌గలిగి మంచి పలుకుబడివున్న స్థానిక రేడియో డీలర్లు, మా సైర్రా మోటార్ రేడియోలకు ఏజెంట్లుగా పనిచేయుటకు కావలెను.

వివరములకు:

SUPREME ELECTRICAL ENGINEERING CO., LTD.
Lady Jamshedji Road, Mahim, Bombay-16.

మైలాపూర్ సంస్కృత కళాశాల ఆవరణలోని శ్రీ ఒంపశేఖరేంద్ర సరస్వతి మందిరంలో శ్రీ కస్తూరి సీతారామశాస్త్రిగారు ప్రతి శనివారం రాత్రి ఎనిమిది గంటలకు భాగవతపురాణ కాలక్షేపం చేస్తారు.

• • •

మద్రాస్ గవర్నర్ ఆదేశంపై భావనగర్ నుంచి ప్రత్యేకంగా కొని రాబడిన నాలుగు దుప్పులలో ఒకదానిని సైదాపేట సమీపంలో ఎవరో చంపివేశారు. దుండగులను పట్టుకోడానికి పోలీసులు తీవ్ర ప్రయత్నాలు జరుపుతున్నారు. ఈ దుప్పులు చాలా వెల్లగా అతి సుందరంగా వున్నవట. గిండీ గవర్నమెంట్ హౌస్ ఆవరణలో వుంచడానికై యివి తెప్పించ బడిన

జమీందారీల రద్దు చట్టం

కొన్ని నిబంధనల ప్రకటన

మద్రాసు, ఆగస్టు 17—

జమీందారీల రద్దుచట్టం కింద చెయ్యబడిన కొన్ని నిబంధనలు నేడు గెజెట్‌లో ప్రకటించ బడినవి.

ఎస్టేట్లను తమ తరఫున స్వాధీనం చేసుకోడానికి ప్రభుత్వం నియోగించే ఆఫీసర్ ఆ ఎస్టేటుకు సంబంధించిన అక్కౌంట్లు, రిజిస్టర్లు, పట్టాలు, ముచ్చిరికాలు, మ్యాపులు, ప్లానులు, ఎస్టేట్ల పరిపాలనకు అవసరమనితోచే యితర డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకొంటాడని, అలా స్వాధీనంచేసుకొన్న నాటి జాబితాను (పూర్తి వివరాలతో సహా) భూఖామందుని లేక ఆయన నియోగించే మరొకని సమక్షంలో తయారుచేసి వారి కొకకాపీ యివ్వగలడని నేడు ప్రకటించ బడిన ఒక నిబంధనలో పేర్కొనబడింది. డాక్యుమెంట్ల సర్టిఫైడ్‌కాపీలు భూఖామందునికి ఉచితంగా ఇవ్వబడుతవట.

జమీందార్లు కొన్ని డాక్యుమెంట్లను దాచి పెట్టిరేదని ఆఫీసర్ అనుమానించి, ఎస్టేట్ల పాలనకు అవి అత్యవసరమని భావించే సమయంలో వాటి దక్కించని దాఖలుచేసే కీలాని భూఖామందుని ఆయన ఆదేశించవచ్చు. అప్పుడు భూస్వామి తప్పని సరిగా వాటిని యిచ్చితీరాలి.

జమీందారీల రద్దు చట్టంలోని కొన్ని సెక్షన్ల ప్రకారం తమ కివ్వబడిన అధికారాలను యితరులకు సంక్రమింపజేస్తూ ప్రభుత్వం కొన్ని నిబంధనలను పొందు పరచింది.

ఎస్టేటు స్వాధీనంచేసుకొనే అధికారం జిల్లా కలెక్టర్‌కు లేదా ఆయన నియోగించే క్రింది ఉద్యోగులకు సంక్రమింప జెయ్యబడింది.-రెవిన్యూ డివిజినల్ ఆఫీసర్, మేనేజర్, తహశీల్దార్, ఇండిపెండెంట్ డిప్యూటీ తహశీల్దార్.

మంచు రైత్వారీ పట్టాలెవరికి వెండాలా, భూఖామందుకు వెంచాలా, అనే-సమస్యను- పరిష్కరించే అధికారం ఎస్టేట్ మేనేజర్‌కు యివ్వబడింది. ఆ మేనేజర్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ హోదా కలిగి వున్నట్లయితే ఆ ఎస్టేటు జూరిస్‌డిక్షన్ తహశీల్దార్ లేక డిప్యూటీ తహశీల్దార్ పైనపున్నను పరిష్కరిస్తాడు. వీరి నిర్ణయంపై క్రింద తెల్పబడినవారికి అప్పీలు చేసుకోవచ్చు:

(1) తహశీల్దార్ లేక డిప్యూటీ తహశీల్దార్, లేక వారి హోదాకల మేనేజర్ చేసే నిర్ణయంపై ఆ డివిజన్‌కు సంబంధించిన రెవిన్యూ డివిజినల్ ఆఫీసరుకు.

(2) డిప్యూటీ కలక్టర్ హోదాకల మేనేజర్ ఇచ్చే తీర్పుపై జిల్లా కలక్టరుకు.

(3) జిల్లా కలక్టర్ హోదాకల మేనేజర్ చేసే నిర్ణయంపై రెవిన్యూబోర్డుకు.

వెయ్యి రూపాయలకన్నా తక్కువ శిస్తుకల మేనేజర్లను కలక్టర్లు, 250రూపాయలకు లోపు శిస్తుకలవారిని రెవిన్యూబోర్డువారు నియమిస్తారు.

రైత్వారీ పట్టాలు

1945, జూలై ఒకటవ తేదీని, లేక ఆపిమ్మట తీసికొబడినా ఎట్టిభూమియైనా స్వాధీనంచెయ్య బడినట్లయితే దానికొరకు రైత్వారీపట్టా అతనికే ఇవ్వాలని ఆదేశించడానికి, ఒకటిమొదలు ఐదవ నల్ సెక్షనులకు భూమి లేక భవనం వర్తించ గలదా లేదా నిర్ణయించడానికి, కిస్తురీలు నిర్ణయించడానికి రెవిన్యూబోర్డు అధికారంకలిగి వుంటుంది. ఇందు నిమిత్తం కొన్ని నిబంధనలు చెయ్యబడినవి.

జమీందారులకు నష్టపరిహారం యిచ్చే సందర్భంలో వారి సంవత్సరాదాయం గురించి లెక్కలు అంచనాలు వెయ్యడానికి, ఆ తర్వాత లభించిన భోగట్టానుబట్టి వారి కివ్వదగు పరిహారం మొత్తం పునర్నిర్ణయించడానికి, ఇరిగేషన్ పనులకు ప్రభుత్వంతో పాటు ఖర్చు భరిస్తున్న భూఖామందులకు తగ్గించవలసిన మొత్తం నిర్ణయించడానికి, ఏ యే భూములు శాశ్వతంగా లంక భూములో తేల్చి చెప్పడానికి డైరెక్టర్ ఆఫ్ సెటిల్‌మెంట్స్‌కు అధికారం యివ్వబడింది.

ప్రభుత్వంపై దావాలు

మద్రాసు జమీందారీల రద్దు చట్టం, చట్టసమ్మతము కాదని కొందరు జమీందార్లు ప్రభుత్వంపై దావాలు వేసినారని ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామి రాజా నేడు పత్రికా ప్రతినిధుల గోష్టిలో వెల్లడించారు.

నోటీసు కాలపరిమితి రెండు నెలలు పూర్తి కాగానే, తమ ఎస్టేటును ప్రభుత్వం స్వాధీన పరచుకోకుండా ఆపుచేయాలని జమీందారు కోర్టులో ఇంజంక్షన్ అర్జీలు పెట్టవచ్చునట.

యు. పి. లో అధికారోత్సవ ప్రదర్శనలను [illegible] 517 [illegible] రాష్ట్ర [illegible] ఇండియా [illegible] యు. పి. ప్రభుత్వ [illegible] పిల్ల వార్త.

"ఆంధ్రజాతికి పెద్ద అండ కూలిపోయింది": దేశభక్తుని మృతికి సంతాపం

బందరు, ఆగస్టు 16—

గతరాత్రి స్వాతంత్ర్యదిన ద్వితీయవార్షికోత్సవ సందర్భంలో మునిసిపల్ పార్కులో జరిగిన బహిరంగసభలో మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ కోళ్ళ వర్తి నరసింహారావుగారు దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులుగారు స్వర్గస్థులైనారన్న వార్త తెలియజెయ్యగానే అక్కడ సమావేశమైన వేలాది పౌరులు దుఃఖించారు.

శ్రీ నరసింహారావుగారు వెంకటప్పయ్య పంతులుగారిని గురించి ప్రసంగిస్తూ ఆయనను మొదట బందరువాస్తవ్యులని, గుంటూరుజిల్లా ఏర్పడిన్నప్పుడు అక్కడికి వెళ్లారని చెప్పారు. కృష్ణాపత్రిక స్థాపకులలో శ్రీ వెంకటప్పయ్య పంతులుగా రొకరన్నారు.

సభాధ్యక్షులు శ్రీ కాకాని పూర్ణమల్లికార్జునుడుగారు ప్రతిపాదించిన క్రిందితీర్మానమును సభ్యులెల్లరు ఒకనిముషము నిశ్శబ్దంగా నిలచుండి ఆమోదించారు.

"ఆంధ్రదేశ పితామహుడు, గాంధీజీ ప్రియశిష్యుడు, ఆంధ్రోద్యమ మహానాయకుడు, విద్వత్సంపన్నుడు అగు దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారు పరమపదించినందుకు ఈ సభవారు చింతిల్లుచూ, వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నారు."

చెన్నపురి విద్యార్థులసంతాపం

మద్రాసు, ఆగస్టు 18—

మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీ తెలుగు సంఘంవారు నిన్న సాయంకాలం కాలేజీ భవనంలో సమావేశమై "దేశభక్త బిరుదాన్ని సార్థకం చేసుకొన్న శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులు" గారి నిర్యాణానికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

ఎల్. జి. ఎమ్. కాలేజీ విద్యార్థులు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు నిన్న సమావేశమై దేశభక్తుని సేవాత్యాగాలను కొనియాడుతూ, ఆయన ఆత్మశాంతికి తమ తీరని సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

గాంధీగ్రాం సింధియా కార్మికుల సంతాపం

విశాఖపట్టణం, ఆగస్టు 18—

స్థానిక కాంగ్రెసు సంఘంవారు, సింధియా షిప్ యార్డు ఎంప్లాయీస్ యూనియన్‌వారు, సింధియా స్టాఫ్ అసోసియేషన్‌వారు గాంధీగ్రాం కాంగ్రెసు ఆఫీసులో సమావేశమై దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి మరణానికి సానుభూతిని ప్రకటిస్తూ, ఆయన ఆత్మశాంతికై ప్రార్థనలుచేశారు.

నిడదవోలు పౌరుల సంతాపం

నిడదవోలు, ఆగస్టు 17—

దేశభక్త శ్రీ కొండవెంకటప్పయ్య పంతులుగారు దివంగతులైరని విని నంతనే, నిడదవోలు పౌరులు మిక్కిలి విచారించారు. నేడు పట్టణకాంగ్రెసుసంఘంవారి యాజమాన్యాన, నిడదవోలులోని అన్ని దుకాణాలు మూసివెయ్యబడినవి. కెమికల్స్ లిమిటెడ్ కంపెనీ, నిడదవోలు బోర్డుహైస్కూలుకూడా దేశభక్తుని గౌరవార్థము నేడు మూయబడినవి. కెమికల్స్ లిమిటెడ్ సంస్కృతి సమితి పక్షాన 18 వ తేదీ సాయంకాలం సమావేశమై, దేశభక్తుని నిర్యాణానికి సంతాపం తెలుపుతూ ఆయనఆత్మకు శాంతి కలుగవలెనని కోరుతూ ప్రార్థనలుచేశారు

పరివెలలో

పరివెల, ఆగస్టు 18—

18 వ తేదీని ఆంధ్ర సేవరి గ్రంథాలయంవద్ద "శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్యగారి మరణానికి సానుభూతి సంతాపసభ ఏర్పాటు చెయ్యబడింది. సభకు స్థానిక కాంగ్రెసు సేవకుడు శ్రీ దేవులపల్లి అప్పారావుగారు అధ్యక్షత వహించారు. సుమారు 200 మంది పౌరులు సభకు హాజరై శ్రీ వెంకటప్పయ్యగారి మరణమునకు సానుభూతి చూపించిరి. వారి సానుభూతి సూచకముగా నేడు గ్రంథాలయము మూయడమైనది గ్రంథాలయమువద్ద జాతీయపతాక సగముదించబడినది.

"ఆంధ్రోద్యమ పితామహ"

దేశభక్తునికి సర్ కొండి వెంకట రామమూర్తిగారి జోహార్లు

మద్రాసు, ఆగస్టు 18—

"దేశభక్త" శ్రీ కొండ వెంకటప్పయ్యపంతులు గారి నిర్యాణంపై సర్ కొండి వెంకటరామమూర్తి గారు క్రిందిప్రకటన చేశారు:

"ఆంధ్ర పితామహునిగా ఖ్యాతి గాంచిన శ్రీ కొండ వెంకటప్పయ్యగారి నిర్యాణం పక్షాంధ్రులకు తీరని లోటు. భారతజాతీయతను ఉల్లంఘించకుండా రాజకీయంగా, సాంస్కృతికంగా తమ వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవడానికి ఆంధ్రులు సాగిస్తున్న ఉద్యమం ఆయనలో మూర్తీభవించింది. చిరకాలవాంఛితం నెరవేరకముందే ఆయన కన్ను మూయడం శోచనీయం. అయినా ఆయన జీవితాశయం త్వరలోనే పరిణమించి ఆంధ్రరాష్ట్రం అవతరించ గలదని ఆశిస్తున్నాను."

శ్రీ కాశీపట్నపు కొండయ్యగారి జోహార్లు

(మన విలేఖరి)

నిడదవోలు, ఆగస్టు 17—

దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్యగారి నిర్యాణ వార్తను విని [illegible] శ్రీ కాశీపట్నపు కొండయ్యగారు ఈ క్రిందివిధంగా చెప్పారు:

ఎంబదియేండ్ల వృద్ధజీవి. జీవితమంతా ఆంధ్రప్రాముఖ్యంగా గడిపి పయోవృద్ధుడై పరమ

వదించడంకంటె భాగ్యం మరేమి ఉంటుంది? ఈ సందర్భంలో మనకు ఒక విషయం స్ఫురణకువస్తుంది. మనకు ప్రస్తుతంలో పౌరధ్యం వహిస్తున్న మన అగ్రనాయకులు ఇందుమించు అందరూ వయసు ఎక్కినవారే. ఈవిషయంగుర్తిస్తే ప్రస్తుత పరిస్థితిలో పౌరులుగా మనకుగల గురుతరమైన బాధ్యత, అవగాహనమవుతుంది. వచ్చే ఆయిదారు ఏళ్ళలోగా భారత జాతియ ఐక్యత సుస్థిరంగా చేయవలసిన విధిని ప్రతివారూ గుర్తించి, తదనుగుణంగా వ్యవహరించడం పరమ ధర్మం."

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి జోహార్లు

గుంటూరు, ఆగస్టు 15—

దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి అస్తమయవార్తవిని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు దిగువ సంతాప ప్రకటన చేస్తున్నారు:

"పండు రాలిపోయింది. ఆంధ్రోద్యమంతో 1908 ప్రాంతంలో ప్రజాజీవితంలో అడుగుపెట్టి దేశసేవలో తలనెరసిన శ్రీ దేశభక్త, కొండ వెంకటప్పయ్యగారు 84 వ యేట మన మధ్యనుండి పోయినారు. ప్రజాసేవలో పవిత్రత, పీడిత జనోద్ధరణ, ఆంధ్రరాష్ట్రనిర్మాణం వారి ఆశయాలు. పదిరోజులక్రితం నేను వారిని కలుసుకున్నప్పుడు ప్రజాజీవితంలోని నేటి అన్యాయాలను ప్రజలే పరిదిద్దాలన్నారు. కాంగ్రెసులో ఇప్పుడు కొంగించుటకు పనిచేయవలెనని వున్నది కాని జీవిస్తాననే ఆశ లేదన్నారు. దేశభక్తుడు, పవిత్రజీవనుడు పోయినాడు. వారి ఆశయాలైన ప్రజాజీవితంలోని పవిత్రతరక్షణ, విశాలాంధ్ర ప్రాతిపదికగా ఆంధ్రరాష్ట్ర సాధనకు, పీడిత ప్రజాసేవకంకై కృషిచేస్తామని నేడు వీరిపేర దీక్ష తీసుకుందాం. దేశభక్తునకు జోహార్."

కళ్యాణి - స్వర్ణముఖి ప్రాజెక్టు నిర్మాణం

అప్పు యివ్వవలసిందని ప్రభుత్వానికి తిరుపతి మునిసిపల్ కౌన్సిల్ విజ్ఞప్తి

(మన విలేఖరి)

తిరుపతి, ఆగస్టు 16—

మద్రాసు ప్రభుత్వ ఆర్థికశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి బుధవారం సాయంత్రము తిరుపతి పురపాలకసంఘంవారు సన్మానపత్రం సమర్పించారు. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సి. యస్. రామయ్యగారు సన్మాన పత్రాన్ని చదివారు. సన్మాన పత్రంలో దిగువ విషయాలు పేర్కొన్నారు.

"నిరంతరం తిరుపతికి వచ్చే యాత్రికజన ప్రవాహానికి పట్టణంలో ఇప్పుడున్న మంచి నీటి వసతులుచాలక పౌరులు, యాత్రికులు చాల కష్టపడుతున్నారు. 20 సంవత్సరాలకుముందు ప్రారంభించి మహారు పదునెనిమిదివేల రూపాయలు వ్యయపరచి చేసిన స్థలపరిశోధనలో కళ్యాణి స్వర్ణముఖి సంగమస్థానము అనువైన ప్రాంతంగా నిర్ణయించబడింది. ఇంతకుపూర్వమే పబ్లిక్ వర్క్సుశాఖామంత్రి శ్రీ భక్తవత్సలం, ఆరోగ్యమంత్రి డాక్టర్ రాజన్ ఇక్కడికివచ్చినప్పుడు ఆమోదించి సత్వరమే దీనిని పూర్తి చేయించెదమని వాగ్దానంచేశారు. మీరు కూడా దీనిని అత్యంత అవసర విషయంగా పరిగణించి గ్రీష్మఋతువు రాకుండగనే పూర్తి చెయ్యడానికి అవకాశం కలిగించవలసిందని, ఇందుకు కావలసిన ద్రవ్యాన్ని ప్రభుత్వకోశమునుండి ఋణంగా మంజూరు చెయ్యాలని.

'ఇక్కడికి వచ్చే యాత్రికులు అసంఖ్యాకముగా వస్తుండడంచేత పురపాలక సంఘంవారు తగు సౌకర్యాలు చెయ్యడానికి వసూలు చేసే యాత్రిక-పన్నువల్ల వచ్చే రాబడి చాలడంలేదు. అందువల్ల జిల్లా మునిసిపాలిటీ చట్టం 116 వ సెక్షన్‌కింద బస్సు ప్రయాణీకులపై కూడా పన్ను విధించడానికి వీలుగా చట్టాన్ని మార్పు చెయ్యవలసిందిగా కోరుతున్నాము.

"అమ్మకం పన్నులో కొంతభాగం పురపాలక సంఘానికి యివ్వవలసిందిగా కోరుతున్నాము"

మంత్రి సమాధానం

మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సన్మానపత్రానికి యిచ్చిన సమాధానంలో క్రింది విధంగా తెలియజేశారు:

"ఈ రోజులలో అవసరాలకు సరిపడే రాబడి ఎవరికీ లేదు. ఆదాయంకంటె ఖర్చు ఎక్కువ. ఇది అందరు యిబ్బంది పడుతున్నవారే. పురపాలక సంఘానికి అనేక బాధ్యతలున్నట్లే రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్రప్రభుత్వానికి కూడా అనేక బాధ్యతలు ఉన్నవి. ప్రభుత్వానికి కూడా ఖర్చు ఎక్కువగా ఉన్నది. రాష్ట్రప్రభుత్వంవారు అనేక విధాల పన్నులు అధికం చేశారు. పోలీసుశాఖకు, విద్యకు, మరి యితర శాఖలకు ఖర్చులు అధికంగా చేయాలి. ఇన్నిటికి ప్రభుత్వానికి ధనం కావాలి. అందువల్లనే కొత్త పన్నులు వెయ్యవలసివచ్చినది. ఈ పన్నులు చాలవరకు ధనవంతులపైనే వేయబడినవి.

"ఎన్ని పంచికాన్యాలు చేసినా ప్రజలుగాని, పత్రికలవారుగాని సంతోషించరు. పన్నులను విమర్శించడమేవారిపని. ప్రస్తుతం ప్రభుత్వానికి అమ్మకం పన్నువల్ల వచ్చేరాబడి ముఖ్యమైన ఆదాయం. అందువల్ల పురపాలకసంఘాలు దానిలోనుంచి భాగం కోరడం న్యాయంకాదు.

"బస్సు ప్రయాణీకులపై యాత్రికపన్ను విషయమై [illegible] ఆలోచిస్తాను. [illegible] రాజ్యాంగ ప్రణాళికలో ఈ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యివ్వవచ్చును. అందువల్ల పురపాలకసంఘాలు తమకు కావలసిన పన్నును [illegible]."

చెన్నరాష్ట్రంలో పెక్కుచోట్ల కమ్యూనిస్టుల అరెస్టులు

మంగళగిరి, ఆగస్టు 15—

మంగళగిరి పోలీసువారు కాజ కమ్యూనిస్టులను ఆరుగురిని, ఆత్మకూరు కమ్యూనిస్టులను ఇద్దరిని, మంగళగిరి కమ్యూనిస్టును పూరే మస్తానరావు, గొట్టిపాడు మురహరి, రామనవు కోటేశ్వరావు లను అరెస్టుచేసి ఎట్ సైటులో వుంచారు. నేలపాటి కమ్యూనిస్టులను ఇద్దరిని అరెస్టుచేశారు వీరందరి మీద 107 సెక్షనుక్రింద కేసు పెడుతారని తెలుస్తున్నది.

గండేపల్లి గ్రామంలో నల్గురు కమ్యూనిస్టుల అరెస్టు

నందిగామ, ఆగస్టు 17—

17 వ తేదీ తెల్లవారుజామున నందిగామ తాలూకా గండేపల్లి గ్రామ తోటలలో విజయవాడ సుబ్బారెడ్డి (గండేపల్లి), పాటిబండ్ల కోదండరామయ్య (ఏరుపాలెం), వాసిరెడ్డి వెంకట కృష్ణయ్య (నైజాం, మహాదేవపురం), చింతా పుల్లారెడ్డి (నైజాం, గుండిమెడ) అను కమ్యూనిస్టులను పోలీసువారు 151 వ సెక్షన్‌క్రింద అరెస్టు చేశారు. వీరు చిరకాలంనుంచి పరారీలో వున్నారట.

తాడేపల్లిగూడెంలో 144 వ సెక్షన్

తాడేపల్లిగూడెం, ఆగస్టు 16—

ఈ పట్టణంలో కమ్యూనిస్టుల అల్లరులకు ఎట్టి అవకాశంలేకుండా చెయ్యడం నిమిత్తం స్థానిక సబ్‌మేజిస్ట్రేటు శ్రీ యు. యల్. నరసింహాగారు సభలను, ఊరేగింపులను నిషేధిస్తూ 144 వ సెక్షన్‌కింద ఉత్తరువు జారీచేశారు. ఈ ఉత్తరువు ఒకనెలరోజులవరకు అమలులో వుంటుంది.

రెంటపాళ్లలో నలుగురు కమ్యూనిస్టుల అరెస్టు

కరపత్రాల స్వాధీనం

సత్తెనపల్లి, ఆగస్టు 16—

సత్తెనపల్లి తాలూకా రెంటపాళ్ళ గ్రామవాస్తవ్యులు, పన్నమట్ల పెదవేద్రాద్రి, గుడిపూడి కోటేశ్వరావు, పైయర్ల ప్రసాదరావు, కోట రామచంద్రయ్యగార్లను పోలీసులు ఈనెల 14 వ తేదీని అరెస్టుచేసి ఇప్పటికి తీసికొని వచ్చారు. వారిలో గుడిపూడి కోటేశ్వరావు అనే అతనివద్ద ఒక వందరూపాయల నోటు, కొన్ని కమ్యూనిస్టు కరపత్రాలు దొరకినవి.

ఈ నెల 13 వ తేదీ రాత్రి రెంటపాళ్ళ గ్రామ దేవాలయంమీదను గ్రామంలోని ముఖ్యవీధులలోను కమ్యూనిస్టు జెండాలు కట్టినవారితో వీరికి సంబంధమున్నదని అనుమానంపై అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది. ఈ తాలూకాలో కమ్యూనిస్టు పార్టీకి పేరుజెందిన రెంటపాళ్ళగ్రామంలో ఇటీవలనే ఒక పోలీసుస్టేషన్‌నుగూడ స్థాపించారు. జిల్లాబోర్డుకు తాలూకాలో ఉన్న అధ్యక్షస్థానంలో ఒక స్థానమునకు కాంగ్రెస్ అభ్యర్థిపై పోటీ చేస్తున్న అజ్ఞాతవాసంలో వున్న కమ్యూనిస్టు మొక్కపాటి మస్తాన్‌రావు ఈ గ్రామవాస్తవ్యుడే.

భద్రాచలం టపా బస్సుపై నిజాం కమ్యూనిస్టుల దాడి

కాల్పులు సాగించగా పలువురికి గాయాలు

(మన విలేఖరి)

భద్రాచలం, ఆగస్టు 16—

భద్రాచలం ఏజెన్సీ టపాను తీసుకొనిపోతున్న బస్సుపై హైదరాబాద్ కమ్యూనిస్టులు పాల్వంచ సమీపంలో నేటి ఉదయం 7.30 కు దాడిచేసి కాల్పులు సాగించారని తెలుస్తున్నది.

ఒక ప్రయాణీకునికి తూటా దెబ్బతగిలింది. మరికొందరికి కొంచెంగా గాయాలు తగిలాయి. డ్రైవర్, టపా ఓవర్‌సీర్ మిస్టర్ మహమ్మద్ అన్వార్ కొంచెంలో తప్పించుకున్నారు.

బస్సుకూడా స్వల్పంగా దెబ్బతిన్నది భద్రాచలం—పాల్వంచ రాకపోకలు ఆగిపోయాయి. టూపుం పాడునుంచి మిలిటరీ రప్పించబడింది. పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ మిత్రాకు తంతిమూలకంగా ఈ సమాచారం తెలియజేయుబడింది.

వైకాం పోలీసు స్టేషన్‌పై దాడికి ప్రయత్నించిన కమ్యూనిస్టుల అరెస్టు

సంఘర్షణలో పలువురికి గాయాలు

ఎర్నాకులం, ఆగస్టు 17—

స్వతంత్రదినోత్సవం నాడు కేరళ సంస్థాన యూనియన్‌లోని వైకాం పోలీసు స్టేషనుపై దాడిచేసి వశపరచుకోవాలని కమ్యూనిస్టులు పన్నిన కుట్రను సకాలంలో పోలీసులు భగ్నం చేశారు. ఈ సందర్భంలో 14 వ తేదీ రాత్రి అరెస్టుచేయబడిన అయిదుగురు కమ్యూనిస్టుల వద్ద కత్తులు, కటారులు, ప్రేలుడు వస్తువులు దొరికాయి.

వైకాం పోలీసుస్టేషన్‌పై ఎలా దాడిచేయాలనే విషయంపై ఈ అయిదుగురు కమ్యూనిస్టులు ఏకాంత ప్రదేశంలో ఆలోచించుకొంటుండగా పోలీసులు హఠాత్తుగా చుట్టుముట్టారు. వెంటనే వారు తమవద్దగల లాంతరు ఆర్పివేసి కత్తులతో పోలీసులపైకి ఉరికారు. పోలీసులు వారిని [illegible] గాయపడ్డారు.

అరెస్టు కాబడినవారిలో [illegible] దురంతాలలో పాల్గొని పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న వకీలు శ్రీ కె వి. [illegible] నాడన్, సి. కె. వాసు, అరవిందాక్షన్ వున్నారు.

ఆగస్టు 15 వ తేదీన పోలీసు స్టేషన్లపైన ప్రభుత్వ భవనాలపైన దాడిచేయడానికి జరిగిన ఒక ప్రయత్నము సకాలంలో పోలీసులు భగ్నంచేసినట్లు తెలుస్తున్నది. కేరళ సంస్థానం యూనియన్‌లో చాలాచోట్ల కమ్యూనిస్టులను అరెస్టు చేస్తున్నారు

రాయలసీమకు మరొక విద్యుచ్ఛక్తి ప్రసార కేంద్రం

కర్నూలులో నెలకొల్పడానికి ప్రణాళిక మంజూరు

మద్రాసు, ఆగస్టు 17—

కర్నూలులో సెంట్రల్ థర్మల్‌స్టీమ్ ఎలెక్ట్రిక్ స్టేషన్‌ను నెలకొల్పడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికను మంజూరుచేసింది. అక్కడ ప్రస్తుతం వున్న ఆయిల్ ఇంజన్ సెట్ల స్థానే 5,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చెయ్యగల రెండు సెట్లు స్థాపించబడుతవి. డోన్, గుత్తి, పామిడి, అనంతపురంలలో సబ్‌స్టేషన్‌లు నెలకొల్పబడుతవి. ఈ ప్రణాళిక 1,45,27,000 వ్యయంపై అమలుపరచబడుతుంది. కర్నూలు, దాని పరిసర ప్రాంతాలలో పారిశ్రామిక, వ్యవసాయాభివృద్ధికి ఈ ప్రణాళిక విశేషంగా తోడ్పడుతుంది. వ్యవసాయ తరుణంకాని రోజులలో యిక్కడ ఉత్పత్తియయ్యే విద్యుచ్ఛక్తి వేరొకవిధంగా వినియోగించబడుతుంది. తుంగభద్ర హైడ్రో స్టేషన్‌కు ఈ థర్మల్ స్టేషన్ కలపబడుతుంది.

వి. ఎస్. హెజ్మాడి

తిరుత్తణి, పుత్తూరు తాలూకాలకు ఆగమనం

దేవస్థానం భూములను స్వాధీనం చేసుకునే సందర్భంలో

తిరుపతి, ఆగస్టు 16—

జమీందారీ రద్దు చట్టంప్రకారం తిరుమల తిరుపతి దేవస్థానం ఎస్టేటు భూములను స్వాధీనం చేసుకొనే విషయమై పరిశీలన చెయ్యడానికి రెవిన్యూబోర్డు సభ్యుడు మిస్టర్ వి. ఎస్. హెజ్మాడి తిరుత్తణి, పుత్తూరు తాలూకాలకు వచ్చారు.

ప్రభుత్వం దేవస్థానం ఎస్టేటు భూములను స్వాధీనం చేసుకునే సందర్భంలో భూముల స్వాధీన కార్యక్రమం నిర్వహించే ప్రధాన కార్యాలయం తిరుత్తణిలోనే ఉంటుందని తెలుస్తున్నది.

ఎస్టేటులలో యిప్పుడు పనిచేస్తున్న సిబ్బందిని సాధ్యమైనంతవరకు ఉంచడానికే ప్రభుత్వం ఆలోచిస్తుందట.

దేవస్థానం ఉద్యోగులు కమిషనర్ శ్రీ వి. వీరాస్వామినాయుడుగారి అధ్యక్షతన సమావేశమై ప్రభుత్వం ఎస్టేటు భూములను స్వాధీనంచేసుకునే పక్షంలో సిబ్బందిని తగ్గించడం సంభవిస్తే అట్టివారిని దేవస్థానం అధికారులు తమ కొలువులోకి తీసుకోవలసిందిగా కోరారు.

అమ్మకంపన్ను ఎగవేత

కొందరు ఏలూరు వర్తకులకు జరిమానాలు

ఏలూరు, ఆగస్టు 14—

ఏలూరు తహశీల్దార్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ యస్. టి. ప్రసాదరావుగారు నిన్న యం. జి. యస్. టి. చట్టం సెక్షన్ 15 (డి) క్రింద, ఇండియన్ పీనల్‌కోడ్ 424, 417, 511 సెక్షన్ల క్రింద ప్రభుత్వాని కివ్వవలసిన అమ్మకపు పన్ను, ఎగవేయుడానికి యత్నించిన నాలుగు ఏలూరు వర్తకులు, మిరియాల సూరకబ్రహ్మయ్య, సి. సుబ్బారావు, పోలిశెట్టి గోవిందరావు, పి. చిరతాతయ్యలకు ఒక్కొక్కరికి 250 రూపాయలు, బలభద్ర రామయ్య, గమిడి సీరమాణిక్యం, యస్. సత్యనారాయణలకు ఒక్కొక్కరికి 167 రూపాయలు వి. కోటయ్య, వి. అంజనేయులు, కే. రామయ్య, కే వెంకటేశ్వరరావులకు ఒక్కొక్కరికి 125/-రూపాయలు జరిమానాలు విధించారు.

జరిమానాలు చెల్లించని పక్షంలో రెండు మాసాలకారాగార శిక్ష అనుభవించాలని తీర్పులో చెప్పినట్లు తెలియవచ్చినది.

ప్రాసిక్యూషన్ తరఫున శ్రీ వి. వెంకటరత్నం గారు, ముద్దాయిల తరఫున శ్రీ యస్. కే. వి. కృష్ణావతారం, బుడుము నరసింహంగార్లు వాదించారు.

నాటకకళోద్ధరణ సంఘం

సర్కార్ జిల్లాలలో జరిగిన ప్రధాన సూచనలు

మద్రాసు, ఆగస్టు 17—

మద్రాసు ప్రభుత్వం నియమించిన నాటకకళోద్ధరణ సంఘంవారు సర్కారుజిల్లాలలోని ముఖ్య ప్రాంతాలలో యిటీవలనే పర్యటన ముగించారు. విజయవాడ, గుంటూరు, తెనాలి, బందరు, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్టణం, విజయనగరంలలో సమావేశాలు జరిపి నాటకకళోద్ధరణ గురించి పెక్కు నాటకసంస్థలు, నటులు, నాటకకర్తల అభిప్రాయాలను సేకరించారు.

చిక్కాడి రంగస్థలం, కళాకేంద్రం స్థాపించవలెనని కళావాదులు, కళాప్రియులు వాంఛిస్తున్నటుగా ఈ పర్యటనలో విదితమైనదట.

ఈ సంఘంవారు సెప్టెంబర్‌లో రాయలసీమ జిల్లాలలో పర్యటించాలని తలపోస్తున్నారు.

విపణివీథి

నవరసు రేటు

మద్రాసు, ఆగస్టు 18—

అమ్మకం పన్ను	రూ. అ. పై.
నవరసు చిల్లరధర	75. 4.0
పాల్గా బంగారం	116 10.0
మూపా బంగారం	112 6.0
వెండి వందతులాలు	164. 0.0
వెండి తులం	1.11 0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెసిన్ వరకు		
బజారు ధర	181.0.0	180. 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	371.0.0	372. 0.0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గలడబ్బా 18	34.4.0	34. 8.0

ఆముదం

దువబూ "బిడ" (500 పౌన్లు) ధరవ	290. 0.0

న్యూయార్క్ పత్తి [అక్టోబర్]

న్యూయార్క్, ఆగస్టు 18—

నేటి ఓపెనింగు	29.39
నేటి క్లోజింగు	29.96

1949 విరోధినామ సంవత్సర

శ్రావణ బహుళ ఏకాదశి

శనివారం ఆగస్టు 20-వ తేదీ

ఏకాదశి రాత్రి 6.41 గంటలవరకు

ఆర్ద్రా నక్షత్రం రాత్రి 1.22 గంటలవరకు

వర్జ్యం: పగ 9.19 మొదలు 11-26 గంటలవరకు

రేడియో

(శనివారం, ఆగస్టు 20)

విజయవాడ

337.1 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు తెలుగులో వార్తలు. 7.15 రికార్డులు; 7.30 క్లారానెట్: చిప్పాడ చిత్తయ్య; 8.15 శ్రోతలుకోరిన రికార్డులు; 8.30 పాట: ఎస్. జనార్దనరావు.

మధ్యాహ్నం 1.0 గంటకు రికార్డులు; 1.40 రికార్డులు; 1.50 తెలుగున వార్తలు; 4 గంటలకు "బొమ్మరిల్లు"; 5.30 క్లారానెట్: చిప్పాడ చిత్తయ్య; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6.20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7 గంటలకు తెలుగున వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 ఉదయశంకరోవరి; 7.45 వీణ: వి. దొరైస్వామి అయ్యంగార్ (మద్రాసునుంచి రిలే); 9.15 ఆంధ్రదేశ జానపదగేయాలు కూర్పు, దర్శన: అడవి బాపిరాజు. 9.30 రికార్డులు; 9.45 కమలా చంద్రబాబు రేడియో ఆర్కెస్ట్రాతో (మద్రాసునుంచి రిలే); 10 గంటలకు ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు అహ్మద్ జాన్ ఖాన్ తిరాక్వా; 7.45 పాట: కన్నయ్యలాల్; 7.55 స్థానిక వార్తలు; 8.20 వేణుగానం: చెరుకుపల్లి సత్యనారాయణ. 9.15 పాట: శ్యామలాదేవి.

మధ్యాహ్నం 12.30 రికార్డులు; 12.45 హిందూస్థానీ ప్రసంగం; 12.50 వార్తలు; 1.0 గంటకు వేణుగానం, చెరుకుపల్లి సత్యనారాయణ; 1.25 ప్రసంగం; 1.30 వార్తలు, 1.40 రికార్డులు; 1.50 వార్తలు

సాయంత్రం 5.0 గంటలకు పాట: శ్యామలాదేవి; 5.15 పాట: మహ్మద్ యాకూబ్; 5.25 పాట. మాధవలాల్ సింధి. 5.35 పాట: అహ్మద్ జాన్ ఖాన్ తిరాక్వా. 5.50 స్థానిక ప్రకటనలు 6.30 తెలుగు కార్యక్రమం; 7.45 "షేర్ [illegible]" ప్రసంగం. [illegible]; 7.55 పాట: మహ్మద్ యాకూబ్; 8 గంటలకు వార్తలు; 8-30 [illegible]; 8.45 వేణుగానం. చెరుకుపల్లి సత్యనారాయణ; 9 గంటలకు వార్తలు; 9.15 పాట: శ్యామలాదేవి; 9.30 పాట: కన్నయ్యలాల్, 9.40 స్థానిక వార్తలు; 9.55 పాట: [illegible] 10.10 పాట: శ్యామలాదేవి; 10.25 పాట: అహ్మద్‌జాన్‌ఖాన్ తిరాక్వా; 10.40 నుంచి 11 గంటలకు పాట. శ్యామలాదేవి.

మద్రాసు

211.3, 31.23 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7.30 పాట: ఆర్. శంకరం, 8.15 రికార్డులు.

211.3; 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు; 4.30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు); 5.30 పాట: పలయూర్ కనకసభాపతి అయ్యర్; 6.10 స్థానిక ప్రకటనలు; వాతావరణం; వాణిజ్య వార్తలు; 6.20 శ్యామశాస్త్రి కీర్తనలు. అనంతలక్ష్మి నాగరాజన్; 7.0 గంటలకు పాట: ఎస్. కళ్యాణరామన్; 7.30 రికార్డులు; 7.45 వీణ: వి. దొరైస్వామి అయ్యంగార్ 10.0 గంటలకు పాశ్చాత్య సంగీతం.

41.31 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు తెలుగున వార్తలు; 7.15 రికార్డులు; 8.30 చాలానందం.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 1.0 గంటకు [illegible] కార్యక్రమం; 1.50 తెలుగున వార్తలు, 2.0 గంటలకు వేణువు: [illegible] విన్యాసము.

60.98 మీటర్లలో సాయంకాలం 6.20 రికార్డులు, 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 గంటలకు తెలుగున వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 9.30 రికార్డులు; 9.45 కమలా చంద్రబాబు. రేడియో ఆర్కెస్ట్రా; 10.0 గంటలకు రికార్డులు, 10.30 ప్రసారసమాప్తి.

మీకు నచ్చిన



సాతీస్ మిల్క్ చాకొలెట్

సాత్రీ

బిస్కట్ & చాకొలెట్ కంపెనీ, లిమిటెడ్

పూనా-2

AT HALF PRICE! Special Independence Sacrifice

3 YEARS GUARANTEE For each Time-piece and Wrist Watch for Accuracy and Durability

ALARM TIME-PIECE—
4" dial ...... Rs 3?/- Rs.13/8
5" dial (Repeater Alarm) Rs 3?/- Rs 18/-
WRIST WATCH (Even sq)
Nickel case Rs 2?/- Rs 12/8
Rolled gold Rs 3?/- Rs 16/-
Centre Second Rs 3?/- Rs 18/8
-Do-R/gold Rs 4?/- Rs 22/-
Postage Extra.
YOUNG INDIA WATCH CO.
Post Box 6744 Calcutta 7

నవరాజ్యాంగానికి పూర్వమే రాష్ట్రాలలో క్రొత్తఎన్నికలు

అవసరమైతే, జరపడానికి గవర్నర్-జనరల్‌కు విశేషాధికారాలు

ఇండియా ప్రభుత్వ చట్టం సవరణ బిల్లుకు రాజ్యాంగ పరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

ఇండియా ప్రభుత్వచట్టంలోని రెండు సూత్రాలను సవరించడానికి రవాణా శాఖా మంత్రి శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్ ప్రతిపాదించిన బిల్లును నేడు పూర్తిగా చర్చించిన తరువాత రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది.

నిర్వాసితుల ఆస్తిపాస్తులను తన అధీనంలో వుంచుకోవడానికేమి, వాటిపై యాజమాన్యం వహించడానికేమి ఈ బిల్లులో మొదటి భాగంద్వారా డొమినియన్ పార్లమెంటుకు క్రొత్త అధికారాలు సంక్రమిస్తున్నవి.

ఇండియా ప్రభుత్వచట్టంలో 291 వ సెక్షన్ సవరించే ఈ బిల్లు రెండవ భాగంవల్ల, 1935 వ చట్టం రద్దుకాక పూర్వం రాష్ట్రాలలో జరుగగల ఎన్నికల సందర్భంగా రాష్ట్ర శాసనసభలకుగల అధికారాలను మార్పు చెయ్యడానికేమి, శాసనసభల నిర్మాణాన్ని, ప్రాంతీయ నియోజకవర్గాలను, ఓటర్ల అర్హతలను మార్పు చెయ్యడానికేమి గవర్నర్-జనరల్‌కు అధికారం లభిస్తున్నది.

అయిదురోజుల అనంతరం తిరిగి నేడు ఇండియా రాజ్యాంగపరిషత్తు సమావేశమైంది.

అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సలహా చెప్పడంచేత, ఆయన నేడిక్కడ లేరు. అందుచేత ఉపాధ్యక్షుడు డాక్టర్ వి. టి. కృష్ణమాచారి అధ్యక్షత వహించారు.

డాక్టర్ దేశ్‌ముఖ్, ప్రొఫెసర్ కె. టి. షా, కామత్ మున్నగువారు బిల్లును అతి తీవ్రంగా విమర్శించారు.

"రాజ్యాంగ రాహిత్యం", "నిరంకుశత్వం", "నైతిక విద్రోహం" మున్నగు పదప్రయోగాలతో వీరు విమర్శించారు.

ఇప్పుడు అధికారంలో వున్న వ్యక్తులు అసెంబ్లీ పట్ల విశేష గౌరవాన్ని ప్రదర్శించడం లేదని వారు ఫిర్యాదుచేశారు.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఈ బిల్లును బలపరుస్తూ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఈ శాసనాలు అవసరమైనవని, ఇవి రాజ్యాంగికమైనవని, ఇంతకీ రాజ్యాంగపు రాహిత్యానికి ఇవి నిదర్శనాలని చెప్పడానికి తగిన హేతువు ఏమీలేదని అన్నారు.

రాష్ట్ర శాసనసభలను రద్దు చెయ్యవలసిన అవసరం వచ్చినప్పుడు వాటిని రద్దు చెయ్యడానికి ఈ మాత్రమే ఈ బిల్లు అవకాశం కల్పిస్తున్నదని శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ వివరించారు.

డాక్టర్ భీమారావు రాంజీ అంబేద్కర్ ప్రసంగిస్తూ ఈ బిల్లు తేవడంలో రాజకీయ ప్రయోజనం ఆశించడానికి, ప్రభుత్వం అంతర్యంలో ఏదో వున్నదన్న మాటను తీవ్రంగా నిరసించారు. అసలు చట్టంలో చేర్చబడ్డట్టు అధికారాలకు గవర్నర్ జనరల్‌కే ఈ సవరణవల్ల ఆ అధికారాలు సంక్రమిస్తున్నవి. ఇండియా ప్రభుత్వచట్టాన్ని మనకు అనుగుణంగా సవరించుకొనడంలో ప్రమాదకరమైన దాని కుండా వదలిపెట్టిన అంశాన్ని సవరించడంతప్ప ఇది అన్యం కాదు. ఇది అన్ని రాష్ట్రాలకు సంబంధించినది కాని ఒక్క ఏ ఒక్క రాష్ట్రానికి సంబంధించినదికాదు.

దేశవిభజన జరిగినవెంటనే అనాథ మూర్ఛిక వల్ల ఏర్పడిన పరిస్థితులనుబట్టి శాసనసభలలో వ్యవహారాలు పూర్వపడానికి గవర్నర్ జనరల్‌కు అధికారం ఇవ్వబడింది. అదికూడా ఆయన ఎప్పటికి చేయలేదు.

ఈ బిల్లును సెలక్టుకమిటీ పరిశీలనకు పంపాలన్న పోకర్ సాహెబ్ ప్రతిపాదనను సభవారు నిరాకరించారు. ఇదేవిధంగా మరొక సవరణను సూచించిన డాక్టర్ దేశ్‌ముఖ్ తన ప్రతిపాదనను ఉపసంహరించుకున్నారు. కాని ఈ చట్టాన్ని అనుసరించి గవర్నర్ జనరల్ జారీచేసిన ఉత్తరువులను సాధ్యమైనంత త్వరలో పార్లమెంటు చర్చకు ప్రతిపాదించవలెనని డాక్టర్ దేశ్‌ముఖ్ ప్రతిపాదించిన సవరణను సభవారు ఆమోదించారు.

ఈబిల్లు రాజ్యాంగ పరిషత్తు ముగ్ధాటికివాయిదా వేయబడడానికి పూర్వమే మూడుసార్లు ప్రతిపాదింపబడి సభవారిచే ఆమోదింపబడింది.

సభా కార్యక్రమ వివరాలు

ఇండియా రాజ్యాంగ పరిషత్తు నేటి సమావేశంలో నిర్వాసితుల ఆస్తుల నిర్వహణకు, నూతన రాజ్యాంగం అమలులో రాకపూర్వం రాష్ట్రాలలో జనరల్ ఎన్నికలు జరపడానికి గవర్నర్-జనరల్‌కు అధికారమిస్తూ, శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్ ప్రతిపాదించిన బిల్లులోని అంశాలపై చర్చ జరిగింది. ఈబిల్లును పూర్తిగా చర్చించిన తరువాత రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది.

నిర్వాసితుల ఆస్తిపాస్తుల నిర్వహణనుగురించి ప్రస్తావించి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఇలా అన్నారు: ఈ సందర్భంలో పాకిస్తాన్‌లో ఇందుకు సంబంధించిన శాసనాలన్నింటిని కేంద్ర ప్రభుత్వమే అమలుజరిపింది. ఇవికాక గత కొలది వారాలలో పాకిస్తాన్ ప్రభుత్వం అనేక ఆర్డినెన్సులు జారీచేస్తున్నసంగతిని సభ్యులందరు గమనించే వుంటారు. అందువల్ల పాకిస్తాన్ ప్రభుత్వం ఆమోదించిన శాసనాలు అమలు జరగడం వల్ల ఏర్పడగల పరిస్థితిని ఎదుర్కొని తగు చర్యలు తీసుకోవడానికి మన కేంద్రప్రభుత్వానికి సైతం అధికారంవుండాలి. ఈ శాసనాలు యావద్భారత దేశానికి వర్తించవలసివున్న నిర్వాసితుల ఆస్తుల నిర్వాహణకు సంబంధించినంతవరకు కొన్ని విషయాలపై శాసనాలు ఆమోదించడానికి, ఆర్డినెన్సులు జారీచెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అవకాశం వుండాలని ఇండియా ప్రభుత్వం భావించింది. అందువల్ల ఇది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించగల విషయాల పట్టికలో చేర్చాలని నిర్ణయించబడింది. వివిధ రాష్ట్రాలలో, శరణార్థులకు ప్రత్యుకుతెరువు చూపించడానికి ఉద్దేశించబడ్డ ప్రణాళికలను ఆర్థిక సహాయం చేసినప్పుడు అమలుజరపడానికి ఈ బిల్లువల్ల కేంద్ర ప్రభుత్వానికి అధికారం లభిస్తున్నది.

జనరల్ ఎన్నికలకు సంబంధించిన అంశాన్ని గురించి ప్రస్తావించి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఇలా అన్నారు. "ఈ బిల్లును ప్రతిపాదించడం వల్ల, ఏ రాష్ట్రంలో అయినా వెంటనే జనరల్ ఎన్నికలు జరుగగలవని ప్రకటించడం ప్రభుత్వం అభిమతం కాదని నేను స్పష్టం చేయదలచుకున్నాను. కాని 1950 జనవరి 26 వ తేదీలోగా అట్టి పరిస్థితి తప్పనిసరి అయితే ప్రభుత్వం జనరల్ ఎన్నికలు జరుపవచ్చు.

ఒకవేళ అలాంటి పరిస్థితి ఏర్పడితే ప్రస్తుత నియమావళిలో తగుమార్పులు చెయ్యడానికి మనకు అధికారం వుంటుంది.

మాటవరుసకి ఒక్క సంగతి చూడండి. తూర్పు పంజాబులోకాని, పశ్చిమ బెంగాలులో కాని ఎన్నికలు జరపా మనుకోండి. అప్పుడు పాకిస్తాన్ నుంచి ఈ ఉభయ రాష్ట్రాలకు తరలివచ్చినవారందరికీ ఓటింగ్ హక్కులను అలక్ష్యం చెయ్యడానికి లేదు.

అలాగే నియోజక వర్గాలను మార్చవలసి వస్తుంది శాసనసభల సభ్యత్వ సంఖ్యలను మార్చవలసి వస్తుంది. ఇంకా ఎన్నోమార్పులు అవసరం కావచ్చు. ఇంతకీ అవసరమైతే 1935 చట్టంక్రింద ప్రత్యేక నియోజకవర్గాల ప్రాతిపదికగా అయిన జనరల్ ఎన్నికలు జరపడం, నవభారత రాజ్యాంగాన్నిగురించి ఇట్టి ఏర్పాటులకు వచ్చినప్పుడు, సమంజసం కాబోదు." ఈ బిల్లు ప్రతిపాదించడానికి అనుమతి నిరాకరించవలసిందని మౌలానా హజరత్ మొహానీ ఒక్కరు మాత్రమే సభవారికి విజ్ఞప్తిచేశారు.

ఈ బిల్లును ఆగస్టు 22 వ తేదీకి తన నివేదికను అందచేసేటట్లు ఆదేశంతో ఒక సెలక్టు కమిటీ పరిశీలనకు పంపవలెనని డాక్టర్ పి. ఎస్. దేశ్‌ముఖ్ ఒక సవరణను ప్రతిపాదిస్తూ ఈ బిల్లులోని అంశాలను తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం దేశంలో విపత్కర పరిస్థితి ఏమీ ఏర్పడలేదని, గవర్నర్ జనరల్‌కు ఇన్ని అపారాధికారాలను కట్టబెట్టడం వాంఛనీయం కాదని ఆయన విమర్శించారు.

ఈ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపవలెనని మిస్టర్ పోకర్ సాహెబ్ ఒక ప్రతిపాదన చేశారు, కాని సెలక్టు కమిటీ పరిశీలనకు పంపాలనే సవరణను ప్రతిపాదించడానికి అధ్యక్షుడు అనుమతించారు. శ్రీ పోకర్ సాహెబ్ తన సవరణను ప్రతిపాదిస్తూ ఇది ఇప్పటి పరిస్థితులలో పూర్తిగా అనవసరమని వాదించారు.

291 వ సెక్షన్ సవరణకు సంబంధించినంతవరకు శ్రీ హెచ్. వి. కామత్ ఈ బిల్లును ప్రతిఘటిస్తూ "రాజ్యాంగపు రాహిత్యాని"కి ఇదిమంచి నిదర్శనమని నిశితంగా విమర్శించారు. ఇదివరలో అందరూ అతితీవ్రంగా విమర్శించిన 1935 చట్టం కన్న ఇది అనేకవిధాల అభివృద్ధి నిరోధంగా వున్నదని ఈ బిల్లును శాసనంగా ఆమోదించడం పార్లమెంటుకు అగౌరవమని, ఇందువల్ల రాష్ట్ర శాసనసభల అధికారాలు అతి సంకుచితమై పోతాయని అతి తీవ్రంగా విమర్శించారు.

కాజీసయ్యద్ కరీముద్దీన్ ప్రసంగిస్తూ ఈ బిల్లు ఉద్దేశాలు స్పష్టంగా లేవని, ప్రభుత్వ విధానాలను గురించి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలంటే సమాజక నియోజకాధికారం ప్రాతిపదికగా జరపాలని పేర్కొన్నారు.

శ్రీ విశ్వనాథదాస్ ప్రసంగిస్తూ, ఈ బిల్లును బలపరచారు. దీనిపై సభ్యులందరు అవివేకంగా విమర్శించడం సమంజసంకాదని, అంత తీవ్ర విమర్శకు తావులేదని అన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రతినిధి మిస్టర్ నజీముద్దీన్ అహమ్మద్ ప్రసంగిస్తూ, రాష్ట్రాలలో ఎన్నికలకు సంబంధించిన భాగంలోని అంశాలను అతినిశితంగా విమర్శించారు.

శ్రీ యం. గోపాలస్వామి అయ్యంగార్ చర్చకు జవాబిస్తూ, రాష్ట్ర శాసనసభలను రద్దుచేసి క్రొత్త ఎన్నికలు జరపవలసిన పరిస్థితి ఎదుర్కోవడం కోసమే ఈబిల్లు ప్రతిపాదించబడిందని వివరించారు.

1935 వ చట్టం పనను అముమలులో వచ్చిందగ్గరనుంచి వచ్చినదానిలోనుంచి ఓటర్ల పట్టీలలో అనేకమార్పులు జరిగాయని; క్రొత్తగా ఎన్నికలు జరిపేటట్లయితే అందుకు సంబంధించి ఎన్నోముఖ్యమైన మార్పులు చెయ్యవలసివున్నదని ఆయన వివరించారు.

గవర్నర్ జనరల్‌కు అపారమైన అధికారాలు సంక్రమింపచేయడ మవుతున్నదన్నవారి విమర్శకు జవాబిస్తూ, ఇండియా ప్రభుత్వ చట్టం క్రింద ఇదేమీ క్రొత్తకాదని, త్వరలోనే రద్దు కావలసివున్న రాష్ట్ర శాసనసభలు, మంత్రివర్గాల సలహాంపైకన్న కేంద్రప్రభుత్వ సలహాలపై గవర్నర్ జనరల్ తన అధికారాలను చెలాయించడం మంచిదని భావించామని శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ వివరించారు.

ఒకవేళ క్రొత్తగా ఎన్నికలు జరగవలసివస్తే పేరాస్తుగా రాజ్యాంగపరిషత్తును సమావేశపరచి నవరణలు ఆమోదించడ మెయ్యడం జరగదని, అంతా అయి ఎన్నికలు జరిగితేవచ్చేఎన్నికలు రెండువారాలలో రాజ్యాంగపరిషత్తు తృప్తి సమాప్తం కాగలదని ఆయన వివరించారు

ఈ బిల్లును "రాజ్యాంగ రాహిత్యం" అని విమర్శించడానికి తగినహేతువు లేదనికూడా ఆయన అన్నారు.

ఈ బిల్లుపై కాలావారి చర్చజరిగినప్పుడు ప్రొఫెసర్ శిబ్బన్‌లాల్ సక్సేనా ప్రసంగిస్తూ ఇప్పుడు మనం ఎదుర్కొనవలసిన అన్ని సమస్యలలోకీ శరణార్థుల సమస్యయే అతి క్లిష్టమైనదని అన్నారు.

శ్రీ మహావీర త్యాగి ప్రసంగిస్తూ పాకిస్తాన్‌లో సర్వస్వం వదులుకువచ్చిన శరణార్థులకు న్యాయం చేకూర్చడం ప్రజాభిమతం అని అన్నారు.

రాష్ట్ర శాసనసభల స్థానాల ఎన్నికలకు సంబంధించిన రెండవ ప్రతిపాదనపై జరిగిన తీవ్రమైన చర్చ జరిగింది. సయ్యద్ కరీముద్దీన్ ఒక సవరణను ప్రతిపాదిస్తూ, ఈ సందర్భంలో గవర్నర్ జనరల్ జారీచేసే ఉత్తరువులను రెండు మాసాలలోగా పార్లమెంటు ఆమోదించవలెనని అన్నారు.

డాక్టర్ దేశ్‌ముఖ్ మరొక సవరణను ప్రతిపాదిస్తూ ఈ సెక్షన్ క్రింద గవర్నర్ జనరల్ జారీచేసే ఉత్తరువులను సాధ్యమైనంత త్వరలో పార్లమెంటు చర్చకు పెట్టవలెనని సూచించారు.

ప్రొఫెసర్ శిబ్బన్‌లాల్ సక్సేనా ప్రసంగిస్తూ ఇలాంటి నిరంకుశాధికారాలను ఎంతటి మహాత్ముడైనా వ్యక్తికి కట్టబెట్టడం సముచితం కాదని అన్నారు.

ప్రొఫెసర్ కె. టి. షా ఈ క్లాజును తీవ్రంగా విమర్శిస్తూ ఇందువల్ల యావత్తు శాసనసభ అధికారాలు ఒక్క గవర్నర్ జనరల్‌కే సంక్రమిస్తున్నాయని అన్నారు.

ఈ సందర్భంలో శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ జోక్యం కలిగించుకొని ఇది కేవలం తాత్కాలికమేనని, 1935 ఇండియా ప్రభుత్వచట్టం క్రొత్త రాజ్యాంగం అమలులోకి రాగానే రద్దయిపోతుందని వివరించారు.

డాక్టర్ అంబేద్కర్ ఈ బిల్లులోని అంశాలను వివరిస్తూ ప్రభుత్వాన్ని గట్టిగా సమర్థించారు.

ఇండియా ప్రభుత్వ చట్టం 291 సెక్షను అనుసరించి ఇందుకు సంబంధించిన యావత్తు అధికారం డొమినియన్ పార్లమెంటుకే ఉండేదని, ఇండియా ప్రభుత్వ చట్టాన్ని మనకు అనుకూలంగా సవరించుకునే టప్పుడు ఈ అంశాన్ని సవరించడం ప్రమాదవశాత్తు మరచిపోవడం చేత ఆ లోపాన్ని సవరించడం కోసమే ఈ బిల్లు ప్రవేశపెట్టబడిందని ఇందువల్ల ఈ అధికారాన్ని పార్లమెంటు గవర్నర్ జనరల్‌కు సంక్రమింప చెయ్యవలసి వచ్చిందని వివరించారు. పైగా ప్రస్తుత రాజ్యాంగాన్ని తాము మార్చ దలుచుకొన్నామే ఈ సవరణ విధానం ప్రతిపాదిస్తున్నామని ఎవరైనా ఎవరు భావించేటట్టయితే అది పొరపాటు అని కూడా డాక్టర్ అంబేద్కర్ అన్నారు.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ చర్చకు తిరిగి జవాబు చెబుతూ, ఈ సందర్భంలో ఎవ్వరికి ఏమీ సందేహాలు నిరాధారమైనవని అన్నారు

అంతట కాజీ కరీముద్దీన్ సవరణను సభవారు నిరాకరించారు. డాక్టర్ దేశ్‌ముఖ్ సవరణను శ్రీ గోపాలస్వామి అయ్యంగారి ఆమోదించారు.

శ్రీ హెచ్. వి. కామత్ ప్రసంగిస్తూ, శ్రీ గోపాలస్వామి అయ్యంగారి ప్రసంగంవల్ల తనకు ఏమీ సంతృప్తి కలగలేదని అన్నారు

ఆయన ప్రసంగం అనంతరం రాజ్యాంగ పరిషత్తు ఈ బిల్లును ఆమోదించింది అంతట పరిషత్సమావేశం రేపు ఉదయం తొమ్మిది గంటలకు వాయిదా వేయబడింది.

లెజిస్లేటివ్‌కౌన్సిల్ స్వరూపం

డాక్టర్ అంబేడ్కర్ రాజీ ప్రతిపాదనకు రాజ్యాంగ పరిషత్తు ఆమోదం

స్థానాల కేటాయింపుకై జరిగిన సూచనల త్రోసివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 19—

ఇండియన్ రిపబ్లిక్‌లోని రాష్ట్రాలలో లెజిస్లేటివ్ కౌన్సిల్స్ నిర్మాణానికి సంబంధించిన క్లాజును నేడు రాజ్యాంగపరిషత్సమావేశం కాగానే డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించగా, ఒక్క సవరణతో ఆమోదించబడింది.

రాజ్యాంగచట్టంలోని 150 వ సూత్రంపై జరుగుతోవున్న వివాదాల అనంతరం, అందరికి ఆమోదకరంగా తయారుచేయబడిన సూత్రమే యిది.

రాష్ట్రంలోని లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుల సంఖ్య, ఆ రాష్ట్ర అసెంబ్లీ సభ్యులలో నాలుగింట ఒకవంతుకు మించివుండరాదని ఎలాంటి సందర్భంలోనూ మొత్తం సభ్యులసంఖ్య 40 కి తగ్గరాదని ఈ సూత్రంలో పేర్కొనబడింది.

లెజిస్లేటివ్ కౌన్సిల్ స్వరూపాన్ని వివరిస్తూ, సభ్యుల మొత్తంలో మూడోవంతుమందిని పార్లమెంట్ చే నిర్ణయించబడిన స్థానిక సంస్థలు ఎన్నుకోవాలని, యూనివర్సిటీ డిగ్రీగాని, దానికి సమానమైన మరొక డిగ్రీగాని పొంది మూడేండ్లు గడచినవారు కౌన్సిల్‌లో 12 వ వంతు మందిని ఎన్నుకోవాలని, సెకండరీ విద్యాలయాలలో మూడేండ్లకు తక్కువలేకుండా ఉద్యోగంచేస్తున్న ఉపాధ్యాయులు మరొక 12 వ వంతు మందిని ఎన్నుకోవాలని, అసెంబ్లీ సభ్యులు కానివారినుంచి మూడింట ఒక వంతుమందిని అసెంబ్లీ సభ్యులు ఎన్నుకోవాలని, వీరందరు పోగా మిగిలినవారిని సాహిత్య, కళ, విజ్ఞాన, సహకారోద్యమం, సాంఘికసేవ మున్నగు రంగాలలో కృషిచేస్తున్న వారినుంచి గవర్నర్ నామినేట్ చేయాలని ఈ సూత్రంలో పేర్కొనబడింది.

సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటింగ్ ప్రకారం ఎన్నుత్పత్తి ప్రాతినిధ్య విధానంపై లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యుల ఎన్నిక జరగాలని సూచింపబడింది.

స్థానిక సంస్థల సభ్యులు, గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయులు మున్నగు వారిచే ఎన్నుకొనబడే వారు ఏవిధంగా ఎన్నుకొనబడాలో పార్లమెంట్ సూచించాలని స్పష్టపరచబడింది.

ఈ సూత్రంలో వివరించబడిన లెజిస్లేటివ్ కౌన్సిల్స్ స్వరూపాన్ని శాసనంద్వారా మార్పుచేసే అధికారం పార్లమెంట్‌కు కలదనికూడా ఇందులో వివరించబడింది.

ఈ క్లాజును ప్రతిపాదిస్తూ క్రిందటిసారి ఈ క్లాజును ప్రతిపాదించబడినపుడు అది మరొక రూపంలో వున్నదని, అప్పుడు కౌన్సిల్స్ స్వరూపాన్ని నిర్ణయించే అధికారం పార్లమెంట్‌కు వదలివేయడంచేత అది సమంజసమైన విధానం కాదన్నభావం వెలిబుచ్చబడిందని డాక్టర్ అంబేడ్కర్ అన్నారు.

కౌన్సిల్ స్వరూపాన్నిగురించి నిర్దిష్టమైన సూచనలు చెయ్యడం అవసరమని అప్పుడు భావించబడిందనీ, అందుచేతనే అందరికి నమ్మకరకరం కాగలదనిపించగా ఆ క్లాజు సవరించబడిందని కూడా అన్నారు.

ఈ క్లాజును రాజ్యాంగ పరిషత్తు యుక్తాయుక్తంగా ఆమోదించగలదని తాను విశ్వసిస్తున్నాననికూడా అన్నారు.

గ్రాడ్యుయేట్లకు ఓటింగ్ అధికారం ఎంత్రమించడానికి తగిన వున్నుటున్న పిన్నల ముఖ్య సంబంధాలజారా వ్యతిరేకించే హుసరాలన్న భాగాన్ని డాక్టర్ అంబేద్కర్ సూచించలేదని పేర్కొన్నారు.

కౌన్సిల్స్‌లో విద్యాశాఖకు తగు ప్రాతినిధ్యం చేకూరేవిధంగా శాసనం పొందుపరచవలెనని కోరుతూ శ్రీ మునుస్వామిపిళ్లై మరొక సవరణ ప్రతిపాదించారు.

గవర్నర్ నామినేట్ చేయగలవారిలో వైద్యులు, ఇంజనీరులు, వ్యాపారులను కూడా చేర్చాలని వజీరుద్దీన్ అహమ్మద్ ఇంకొక సవరణ ప్రతిపాదించారు.

కౌన్సిల్ కనీససభ్యత్వాన్ని 40 నుండి 45 కు పెంచాలని, పీఠ్ల విభజన మరొకవిధంగా వుండాలని మార్పిస్తున్న నాలుగు సవరణలను శ్రీ యస్. నాగప్ప ప్రతిపాదించారు. వ్యవసాయ కూలీలకు కూడా ప్రాతినిధ్యంవుండాలని ఒక సవరణలో సూచించబడింది.

కౌన్సిల్ సభ్యుల కనిష్ఠసంఖ్యను నిర్ణయిస్తున్న భాగాన్ని కౌన్సిల్ స్వరూపాన్ని మార్చడానికి పార్లమెంటుకు అధికారమిచ్చే భాగాన్ని క్లాజునుంచి తొలగించడానికి శ్రీ హెచ్. వి. కామత్ అనేక సవరణలు ప్రతిపాదించారు.

చాలా రాష్ట్రాలకు 70 లక్షల లోపు సూత్రమే జనాభా వుండగలదనీ, అట్టి రాష్ట్రాలలో అసెంబ్లీ సభ్యుల సంఖ్య 70 కి మించదు కనుక ఆ రాష్ట్రాల లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో 40 మంది సభ్యులు వుండం తగదని అందుచేత ఆభాగాన్ని తొలగించాలని శ్రీ కామత్ అన్నారు.

కౌన్సిల్ సభ్యుల సంఖ్య అసెంబ్లీ సభ్యుల సంఖ్యలో నాలుగవ వంతుకు మించి ఉండరాదన్న భాగాన్ని, కౌన్సిల్ స్వరూపాన్నిమార్చే అధికారం పార్లమెంటుకు వుండాలన్న భాగాన్ని రద్దుచేయాలని శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ అన్నారు.

వయోజనులకు ఓటింగ్ అధికారంపై జరిగే ఎన్నికలవల్ల ఏర్పడగల "దుష్పరిణామాలు" నివారణకై ఎగువసభలు అత్యవసరమని, కౌన్సిల్ సభ్యులందరిని గవర్నర్ నామినేట్ చేయడమే చాలా మంచిదనీ, కనీసం గ్రాడ్యుయేట్లుగా మాత్రమే కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకొనబడవలెనని షరతుపెట్టాలని విశాలమైన కొన్ని విద్యార్హతలు ఎన్నుకొనదల విప్రభుయోజన మే కాగలదని కూడా శ్రీ ప్రసాద్ అన్నారు.

శ్రీమతి పూర్ణిమా బెనర్జీ కౌన్సిల్ సభ్యులకు వుండవలసిన అర్హతలను వివరించదలచుకోవడం కోసమేయని చెబుతూ, వాణిజ్య ఉపాధ్యాయులు, వాణిజ్యరీసాంఘిక సేవకులు కూడా ఓటర్లుగావుండాలని సూచించింది.

కౌన్సిల్స్ సభ్యులను ఎన్నుకొనే గ్రాడ్యుయేట్స్ షరతులను తొలగించుమా, మున్సి ఎర్వాతె ఒక సవరణ ప్రతిపాదించారు. ఇండియాలోని ఏ యూనివర్సిటీకి చెందిన గ్రాడ్యుయేట్ అయినా తాను నివసిస్తున్న రాష్ట్రంలో శాసనసభ్యుల ఎన్నికలలో ఓటుచేసే అధికారం వుండాలని ఈ సవరణలో పేర్కొనబడింది.

డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ సూచించిన క్లాజులో వివరించబడిన కౌన్సిల్ స్వరూపం ప్రకారం ఆ సంస్థ ఎన్నుకోవడం, కౌన్సిల్ ఎన్నికలు కులలోకాక అనేకమార్పులుంటేనేగాని ఎలాంటిదేనా ఫుంచరాదనేది స్పష్టమని, కౌన్సిల్స్ స్వరూపాన్ని పూర్తిగామార్చాలిగాని, లేదా అసలు కౌన్సిల్సే విషేధించడంగాని అవసరమని అన్నారు. ప్రొఫెసర్ కె. టి. షా మాట్లాడుతూ అందరికీ నమ్మకకరంగా వుండాలన్న ఆశయంతో రూపొందించబడిన సూత్రం చాలామందివిమర్శలకు గురిఅయినదనీ, అందుచేత దానేమీ చెప్పదలుచుకోలేదని అన్నారు.

అసెంబ్లీ నిర్ణయంతో కౌన్సిల్స్ ఆమోదించనప్పుడు అది కేవలం నిరర్థకమైనదే కాగలదని, దానితో వ్యతిరేకించినపుడు అది ప్రమాదానికి దారితీయగలదని ఒక ప్రెంచి రచయిత వ్రాసిన వాక్యాలను ఉదహరించి కౌన్సిల్స్ నిష్ప్రయోజనకరం గారు. ప్రమాదకరంగాను వుండవచ్చుననీ, వాటి స్వరూపాన్ని డాక్టర్ అంబేద్కర్ తయారుచేసినదని కూడా ప్రొఫెసర్ షా అన్నారు.

చర్చను డాక్టర్ అంబేద్కర్ సమాధానమిస్తూ మిస్టర్ ఎర్వాతే సవరణను ఆమోదించారు.

మిగిలిన విమర్శలకు సమాధానమిస్తూ కౌన్సిల్స్ అవసరమని నిర్ణయం జరిగిన నిమ్మట వాటి స్వరూపం నిర్ణయించవలసిఉందని. ఇది ఎన్నికలు ఇచ్చిన సలహాలో ఒకటి కూడా నిర్మాణాత్మకంగా లేదని అన్నారు.

అసెంబ్లీలో ఏ యే వర్గాలకు ప్రాతినిధ్యం వుండవలెనో నిర్ణయించబడినప్పుడు తిరిగి కౌన్సిల్స్ ప్రాతినిధ్యాన్ని పరిగా నిర్ణయించవలసిన అవసరం లేదని చెబుతూ, విద్యాశాఖలకు వారి మరొక ప్రాతినిధ్యం గురించి అసెంబ్లీలోనూ కౌన్సిల్స్‌లో ప్రత్యేక ప్రాతినిధ్యం ఇవ్వలేనివి విసాపింపుపారంగా వచ్చేది. దానిని కేవలం రాజ్యాంగపరిషత్తు ఆమోదించడంచేత, కౌన్సిల్స్‌లో పట్టకీలుండుందు ప్రత్యేక రాహాల్యదలిరా దాని అంబేద్కర్ అన్నారు. శ్రీ కామత్, నజీరుద్దీన్ అహమ్మద్‌లు సవరణలను ఉపసంహరించుకోగా, పరిషత్తు ఉపసంహరించిన అంశాలను అంగీకరించింది. మిస్టర్ ఎర్వాతే సవరణతోసహా సూత్రాన్ని రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది.

ఆర్థిక వ్యవహారాల పరిశీలక సంఘం

మరికొన్ని అంశాల పరిశీలనకు నిర్ణయం

నాసిక్, ఆగస్టు 18—

ఇండియా ప్రభుత్వం చే నియమించబడిన సంస్థాన ఆర్థికపరిశీలకరణ సమస్యల పరిశీలక సంఘం ద్వితీయ సమావేశం శ్రీ వి. టి. కృష్ణమాచారి అధ్యక్షతక్రింద నిన్న యిక్కడ జరిగినప్పుడు ఈ సంఘకార్యాలయంవారు నేటికి నిర్వహించిన కార్యకలాపాలకు సంబంధించిన ఒక మెమొరాండాన్ని పరిశీలించి వాణిజ్య, వస్తు సమస్యలను గురించికూడా తగు పరిశీలన జరపమని ఆదేశించారు.

సంఘ కార్యాలయం పరిశీలనకు సూచింపబడిన విషయాలు..

1. ఇండియా పారిశ్రామిక విధానానుగుణంగా సదరసంస్థలలో ప్రస్తుతస్థితి. అప్పుడువారివలో నాటిపృద్ధికి అవకాశాలు (2) దేశాలంలోని పరిశ్రమలకు ప్రభుత్వం చేస్తున్న ఆర్థికేతర సహాయం వల్ల ఇండియాలో పరిశ్రమల అభివృద్ధికి కేంద్రం చేయవలసిన సహాయం (3) రక్షణ పొందుతున్న పారిశ్రామిక వస్తువుల నాణ్యం, విలువ, ప్రాతిపదికగా విదేశాలనుంచి పోల్చినప్పుడు స్పష్టమగు విషయాలు.

ఇంకా స్థానిక ఆర్థిక సమస్యల పరిశీలనకు విచారణ ప్రశ్నావళి తయారు చేయడం. కార్యాలయంవారు తయారు చేస్తున్న వివేచన పూర్తి అయినప్పుడు తగు కార్యక్రమం నిర్ణయించడం జరుగుతుంది. ఈ సంఘంవారు వివిధప్రాంతాలలో పర్యటనకు బయలుదేరడానికి ముందు వివేదికను పరిశీలించి, తాము చేయవలసిన యాచనలకు సంబంధించిన ప్రాతిపదికంపై అంతిమనిర్ణయం చేయాలని కూడా నిర్ణయించబడింది.

పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన సంస్థానాలకు, వస్తు వాణిజ్యాల రీత్యా ప్రాముఖ్యత వహించిన కేంద్రాలకు ఈ కమిటీవారు పర్యటన చేయగలరని తెలుస్తున్నది.

సంఘ కార్యాలయం 15 అంశాలపై మెమొరాండంలు తయారు చేస్తున్నట్లు సంఘ కార్యదర్శి శ్రీ వి. ఎల్. ముజుందార్ ద్వారా తెలుస్తున్నది.

వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు సంబంధించిన పెక్కువిషయాలు, 1922 నుంచి పారిశ్రామికాభివృద్ధి, ఎక్సైజ్, ఎగుమతి దిగుమతి సుంకాలు, దేశవిభజనానంతరం విదేశ వాణిజ్యమున్నగు ముఖ్యాంశాలపై సమీక్షలు, మెమొరాండంలు తయారుచేయబడుతున్నవట. వీటిలో చాలాభాగం సెప్టెంబర్ మాసాంతానికి సిద్ధం కాగలవని తెలుస్తున్నది.

సంఘంవారు పంపిన ప్రశ్నావళికి కొన్ని ప్రాంతాలనుంచి అందినంత సమాధానాలు రాలేదని, అయినప్పటికి వివిధ విషయాల పరిశీలనా కార్యక్రమాన్ని సంఘకార్యాలయ వారు సిద్ధపరచగలిగినారని శ్రీ ముజుందార్ ఒక మెమొరాండంద్వారా వెల్లడించారు. ఈమెమొరాండంను పరిశీలకసంఘంవారు పరిశీలించారు; ప్రశ్నావళికి ఆలస్యంగా సమాధానాలు చేరినందుకు విచారం ప్రకటించి, యిప్పటికి సమాధానాలు పంపని సంస్థలవిషయమై న్యాయంగా తెలుసుకో వలసిందని శ్రీ ముజుందార్‌ను అభ్యర్థించారు.

రిజర్వు బ్యాంకు, కొన్ని పెద్ద పారిశ్రామిక సంస్థలతోటి సంప్రదించి కొన్ని ముఖ్య విషయాలపై ప్రాథమిక విచారణ జరిపే నిమిత్తం శ్రీ ముజుందార్ త్వరలో బొంబాయి వెళ్ళగలడని తెలుస్తున్నది. అక్కడ ఆయన ప్రముఖ వాణిజ్య మండలులతోకూడా చర్చలు సాగిస్తారు.

నిన్నటి సమావేశానికి క్రింద తెల్పబడినవారు హాజరైనారు:

శ్రీ అనంతశయనం అయ్యంగార్, శ్రీ అంబాలాల్ సారాభాయ్, శ్రీ వి. ఎమ్ బిర్లా, శ్రీ వికండూరాయ్ దెశాయ్, చౌధురి ముఖ్తార్ సింగ్, డాక్టర్ ఎ. ఎన్. గంగూలి, శ్రీ డి. ఎల్. ముజుందార్.

ప్రస్తుతం తిరువాన్‌కూర్-కొచ్చిన్ యూనియన్‌లో 29 మంది దివెన్యూలు వున్నారట. నెలకు ఒక్కొక్కరికి 100 రూపాయల ఖర్చు అవుతున్నదని శుక్రవారంనాడు ప్రధాని శ్రీ నారాయణపిళ్ళై అసెంబ్లీలో వెల్లడించారు.



"ఎనాసిన్"

ట్రేడ్‌మార్కు రిజిస్టరు కాబడినది

"ఎనాసిన్" నిశ్చయముగు ఉపశాంతికి

ప్రపంచమంతటా అన్నిరుతువులలోను, కష్టకాలంలోను, దంతవైద్యులవద్దను బాధోపశమనము నకు కీర్తిగాంచిన "ఎనాసిన్" నిక్క మీకు దానియందుగల బాధనరికట్టు ద్రవ్యముంచిచ్చును. శాస్త్రీయముగు పరిమాణములో కలుపబడిన ఫెనాసిటిన్, కెఫిన్, క్వినైన్, అసిటిల్ సాలిసిలిక్ ఆసిడ్ "సహకార" గుణముతో పనిచేసి, తలనొప్పి, జలుబు, జ్వరము, పళ్ళనొప్పులు, నరముల ఉద్రేకమువలన, ఎక్కువ పని చేయుటవలన, నిద్ర లేకపోవుటవలన కలుగు నొప్పులచే బాధపడువారికి తక్షణమే ఉపశమన మిచ్చును.

ఇది "ఎనాసిన్" బాధకు శత్రువు మీకు, బాధపడువారందరికీ త్వరితముగాను, బాగను క్షేమముగాను, నిశ్చయముగాను తగ్గించి, వికారము, మలబద్ధకము, మాంద్యము మొదలగు లక్షణములను తరువాత కలుగజేయదు. రెండు బిళ్ళలు, అరగ్లాసెడు నీళ్ళతో ఆమోదు మయిన ఉపశమనము కొద్ది సెకండ్లలోనే— "ఎనాసిన్"వలన మీరు మోసపోరు.

ప్రతి పొట్లము 2 బిళ్ళం పొట్లములుగాని 12 గల ట్యూబులుగాని, లేక 50 బిళ్ళలుగల సీసాలలో గాని దొరకును.

ఇండియాకు తయారు చేయువారు:

జియోఫ్రే మేనర్స్ ఆండ్‌కంపెనీ లిమిటెడ్, బొంబాయి, కలకత్తా, మదరాసు, ఢిల్లీ. వైట్‌హాల్ ఫార్మకల్ కంపెనీ, న్యూయార్కు, యు. ఎస్. ఏ. వారినుంచి లైసెన్సు పొందబడినది

తయారుచేయువారు: ది ఈస్ట్ ఏషియాటిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, మద్రాసు.

EAZ 6-70

15 వ

నేషనల్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ (రిజిస్టర్డు)

సెప్టెంబరు మధ్యలో ప్రారంభము

కార్బలమైదానం సికిందరాబాదు

కొలది స్టాల్సు మాత్రమే వున్నవి. వెంటనే దరఖాస్తు చేయండి.

మూర్తులు, సర్కసు ఆటలు నటకులు, మెర్రీగోరౌండ్ జెయింటు వీలు, మోటారు సైకిల్ ఫీట్సు, వెల్-ఓ-డెత్, ప్లైయింగ్, నాయక్ లైట్, పామ్ గార్డెన్ వగయిరాలు కావలెను. దరఖాస్తులు:

MANAGER, NO. 3. James Street, Secunderabad.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

ఆదివారం

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.

సంపటి 11 సంచిక 33
12 పేజీలు వెల :: :: రెండణాలు
మద్రాసు ఆదివారం
21-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

★ ★ ★

పాలస్తీనాకు పాకిస్థాన్ సేనలు?

కరాచి, ఆగస్టు 19—

బ్రిటిష్ సైనికాధికారుల అజమాయిషీకింద 1,00,000 మంది సైనికులను పాలస్తీనాకు పంపడానికి ఇజ్రాయల్‌తో పాకిస్థాన్ రాయబారాలు జరుపుతున్నదని ఇటీవల ఒక ఆఫ్ఘన్ పత్రిక ప్రచురించినవార్త నిరాధారమైనదని వివరిస్తూ నేడొక ప్రకటన వెలువడింది.

రూసో-పాకిస్థానీ వాణిజ్య సంధి

రాయబారాలు ఫలప్రదంగా నడుస్తున్నవట

కరాచి, ఆగస్టు 19—

వాణిజ్య సంధి విషయమై పాకిస్థాన్, రష్యా ప్రతినిధి వర్గాలమధ్య జరుగుతున్న రాయబారాలు ఫలప్రదంగా నున్నవని ప్రతినిధి వర్గాల అంతరంగికులు అన్నారని పాకిస్థాన్ అసోసియేటెడ్ ప్రెస్ తెలుపుతున్నది.

కాశ్మీర్ సమస్య - పాత చిక్కుల కారణంగా పాత స్థానంలోనే

స్టర్లింగ్ విలువ తగ్గింపు జరగవచ్చు - న్యూయార్క్ పత్రికలో వార్త

ఆంగ్లో-అమెరికన్ ఆర్థిక సంభాషణలు

అమెరికా కోశాంగమంత్రి అధ్యక్షత వహించగలరట

వాషింగ్టన్, ఆగస్టు 19—

సెప్టెంబర్ 6 వ తేదీని ఇక్కడ ప్రారంభం కాగల ఆంగ్లో-అమెరికన్-కెనేడియన్ ఆర్థిక సంభాషణలకు అమెరికా కోశాంగ మంత్రి మిస్టర్ జాన్ స్నైడర్ అధ్యక్షత వహిస్తారని నేడు ప్రకటించింది.

అమెరికన్ విదేశాంగ, కోశాంగ శాఖలు రెండూ కలిసి నేడు లాంఛనంగా చేసిన సంయుక్త ప్రకటనలో అమెరికా అంతర్జాతీయ ఆర్థిక సమస్యలపై సలహా సంఘాధ్యక్షుడు గనక మిస్టర్ స్నైడర్‌నే ఈ సమావేశానికి అధ్యక్షత వహించవలసిందని ప్రెసిడెంట్ ట్రూమన్ విదేశాంగ మంత్రి మిస్టర్ డీన్ అచిసన్ కూడా ఆహ్వానం దానిని వివరం చేయబడింది.

డాలర్ ప్రాంతాలకు, స్టర్లింగ్ ప్రాంతాలకు మధ్య ఎగుమతి దిగుమతుల మొత్తాలలో వ్యత్యాసం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను గురించి, ఈ వ్యత్యాసాన్ని తొలగించడానికి తీసుకోవలసిన చర్యలనుగురించి చర్చించడమే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం ప్రధానోద్దేశ మని పై అధికార ప్రకటనలో తెల్పబడింది.

బ్రిటన్ తరపున సర్ స్టాఫర్డ్ క్రిప్స్, కెనడా తరపున ఎబ్బాట్ ఈ సంభాషణలలో పాల్గొంటారు.

జూరిక్‌లోని (స్విట్జర్లెండ్) ఒక ఆస్పత్రిలో నాలుగు వారాలపాటు చికిత్సను పొందినపిమ్మట బ్రిటిష్ కోశాంగ మంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ నేడు విమానంలో లండన్‌కు తిరిగివచ్చారు. ఆయన ఆరోగ్యం బాగా కుదుటపడినట్లు కనబడ్డారు.

న్యూయార్క్, ఆగస్టు 19—

సెప్టెంబర్ మాసంలో వాషింగ్టన్‌లో అంతర్జాతీయ ఆర్థిక సంభాషణలు ప్రారంభం కావడానికి ముందుగానే స్టర్లింగ్ విలువ బలవంతంగా తగ్గించబడవలసి రావచ్చునని వాషింగ్టన్ అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవచ్చినట్లు న్యూయార్క్ "వ్యాపార పత్రిక" నేడొక వార్తను ప్రకటించింది.

బ్రిటన్‌లో నానాటికీ విషమిస్తున్న డాలర్ పరిస్థితి శ్రద్ధగా పరిశీలిస్తున్న ప్రభుత్వ వాణిజ్య, ఆర్థికశాస్త్ర నిపుణులే పై అభిప్రాయాన్ని ప్రకటిస్తున్నారనికూడా ఈ పత్రిక పేర్కొన్నది.

స్టర్లింగ్ విలువ తగ్గింపుకై బ్రిటిష్‌వారిపై ఒత్తిడి తీసుకురాబడడానికి విముఖులుగావున్న న్యూయార్క్ బ్యాంకర్లు ప్రస్తుతం విపరీతంగా సాగుతున్న దొంగ వ్యాపారమే ఈ తగ్గింపును తప్పనిసరి చేస్తున్నదని విశ్వసిస్తున్నారని కూడా ఈ పత్రిక మరొక వ్యాసంలో వివరించింది.

వార్తలు నిరాధారములని బ్రిటన్ ఖండన

వాషింగ్టన్, ఆగస్టు 19—

డాలర్ల కొరతపై వచ్చే నెలలో ఆంగ్లో-కెనేడియన్, అమెరికన్ సంభాషణలు ప్రారంభం కాక పూర్వమే స్టర్లింగ్ విలువను బ్రిటన్ బలవంతంగా తగ్గించుకోవలసి రావచ్చునని న్యూయార్క్ "వ్యాపార పత్రిక"లో ప్రచురించబడిన వార్త కేవలం నిరాధారమైనదని ఇక్కడి బ్రిటిష్ ఉద్యోగులు నేడు పూర్తిగా ఖండించారు.

ఏమైనా సెప్టెంబర్ లోపుగా స్టర్లింగ్ విలువను తగ్గించడం జరగబోదని, దీనిని బట్టి సెప్టెంబర్ తరవాత అది తగ్గించ బడవచ్చునని అర్థం చేసుకోరాదని వారు నొక్కి వక్కాణించారు.

యూరప్ ఖండానికి ఆయుధ సహాయం: అనర్థదాయకమని మిస్టర్ వాలెస్ హెచ్చరిక

వాషింగ్టన్, ఆగస్టు 19—

1948 లో అమెరికా అధ్యక్షపదవికి ప్రోగ్రెసివ్ పార్టీ అభ్యర్థిగా నిలిచి గెలుపొందలేకపోయిన మిస్టర్ హెన్రీ వాలెస్ నేడు అమెరికన్ సెనేట్ విదేశ వ్యవహారాల, సాయుధబల సంఘాల సంయుక్త సమావేశంలో యూరోపియన్ రాజ్యాలకు ఆయుధ సహాయం చెయ్యడం విషయమై ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాన్ని గురించి సాక్ష్యమిస్తూ ఇది యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్‌ల ఆర్థిక సైనిక భద్రతకు భంగం కలిగించగలదని అన్నారు. మిస్టర్ వాలెస్ ఇంకా ఇలా అన్నారు:

"ఈ కార్యక్రమాన్ని సమర్థిస్తున్న ప్రెసిడెంట్ ట్రూమన్, విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ అచిసన్ తదితరసైనికనాయకులు కూడా మరొక యుద్ధానికి కాలుదువ్వుతున్నారని గాని, తమ వాదంలోని దౌర్బల్యాన్ని బట్టి దానివల్ల వచ్చే మంది సమర్థన పొందడానికి భయోత్పాతం కలిగించ చూస్తున్నారని గాని భావించవచ్చు. రష్యా యుద్ధం చెయ్యగోరడం లేదనే నానమ్మకం. అమెరికా తన మిత్రరాజ్యాలకు ఆయుధ సహాయం చెయ్యాలని తన విధానంలో నిర్ణయించింది. అయితే ఈ విధానం గ్రీస్, టర్కీ, చైనాలలో విఫలమైంది.

ఈ కార్యక్రమం చైనాలో సమగ్రంగా అమలు జరపడానికి అవకాశం ఏర్పడింది. చివరకు ఈ విధానం పూర్తిగా విఫలమైనట్లు ప్రభుత్వమే ఒప్పుకుంది. ఈ విధానం విఫలం కాక తీవ్రపరిస్థితులు అక్కడ ఏర్పడ్డాయి.

"అభివృద్ధి నిరోధకవర్గాలను ప్రోత్సహించి, సంపద సంస్కరణలను అణగద్రొక్కడానికే దారి తీసే ఈ కార్యక్రమంలోని అనర్థాన్ని, అవివేకాన్ని ప్రపంచమంతా నేడు తేరిపార జూస్తున్నదికూడా."

విదేశాలకు అమెరికా ఆయుధ సహాయం

పూర్తి ఆమోదానికి సెనేట్‌లో ప్రభుత్వపక్షం ప్రయత్నం

వాషింగ్టన్, ఆగస్టు 19—

యూరోపియన్ రాజ్యాలకు తాను తలపెట్టిన 145 కోట్ల డాలర్ల ఆయుధసహాయాన్ని ఏలాటి కోతలేకుండా యథాతథంగా ఆమోదింపజేయడానికై అమెరికన్ ప్రభుత్వం నేడు సెనేట్‌లో తన వాదాన్ని ప్రారంభించింది.

డెమోక్రాట్ పక్షపు, విదేశ వ్యవహారాల సంఘాధ్యక్షుడు సెనేటర్ టామ్ కానలీ ఒక ప్రకటనచేస్తూ ప్రతిపాదించబడిన మొత్తమంతా ఆమోదించవలసిందని కోరారు.

ఒకవేళ రష్యా కనక యుద్ధానికి దిగేపక్షంలో కమ్యూనిజంతో సంబంధం లేని రాజ్యాలు ప్రతిఘటించడానికి ఈ సహాయం అంతా అవసరమని రాజకీయ వేత్తలు, సైనిక నాయకులు కూడా అన్నారన్నారు.

ఈ కార్యక్రమం మొత్తాన్ని తగ్గించాలనే ప్రతిపాదన నర విన్న విచ్చిన్నమయింది.

సికిందరాబాద్, ఆగస్టు 20—

హైదరాబాద్ జాగీర్ రద్దుప్రకారం జాగీర్ల నిర్వహణాధికారిగా నిజాంప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శి యల్. యన్. గుప్త నియమించబడినాడు.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి సన్సు
రాజమండ్రి (M.S.M.R.Y.)
[illegible]
[illegible]
[illegible]
మాకు ఆంధ్రదేశమందు సుమారు 100 ఏజన్సీలు కలవు

అజాద్ కాశ్మీర్ సైన్యం ఉపసంహరణ సమస్యను ఎజెండాలో చేర్చడానికి కూడా పాకిస్థాన్ వైముఖ్యం

ఢిల్లీసభ విరమణ కారణాలను వివరిస్తూ కమిషన్ ప్రకటన

శ్రీనగర్, ఆగస్టు 19—

ఆగస్టు 22 వ తేదీన న్యూఢిల్లీలో జరగవలసిన ఇండో-పాకిస్థాన్ జాయింటు సమావేశాన్ని విరమించవలసివచ్చిన కారణాలను పేర్కొంటూ "ఢిల్లీ సమావేశం జరిగితే, ఎజెండాలోచేర్చదగు విషయాలపైనైనా, ఇండియా, పాకిస్థాన్‌లకు సమాధానం పొసగివుండేదికా"దని స్పష్టంచేస్తూ నేడు కాశ్మీర్ కమిషన్ ప్రకటన చేసింది.

"ఎజెండాలోగల అంశాలలో ముఖ్యంగా ఆజాద్ కాశ్మీర్ దళాలను నిరాయుధంచేసి, వాటిని విడగొట్టడం గురించిన సమస్యమీదను, కాశ్మీర్ ఉత్తరప్రాంతాల రక్షణ, పాలన గురించినసమస్యమీదను చిక్కులు ఏర్పడ్డాయని ఆ ప్రకటనలో చెప్పబడింది.

"కాశ్మీర్ సమస్యపై అంతిమ ఒడంబడికను కుదుర్చుకోవడానికి అంగీకరించిన షరతులను ఉభయప్రభుత్వాలు అనుసరించగలగడానికై మేము ఈసారి తీసుకోనవలసిన చర్యలను గురించి ఇండియా, పాకిస్థాన్‌లకు త్వరలో తెల్పగలమని కూడా వివరించబడింది."

కాశ్మీర్ కమిషన్ చేసిన ప్రకటన పూర్తి పాఠం:—

"కరాచీలో ఇండియా-పాకిస్థాన్ మిలిటరీ ప్రతినిధుల జాయింటు సమావేశం ఫలితంగా కాశ్మీర్‌లో యుద్ధవిరమణ శ్రేణుల నిర్ధారణ జరిగిన పిమ్మట 1948 ఆగస్టు 13 నాటి కమిషన్ తీర్మానంలో రెండవభాగం అమలు జరపడానికి ఇండియా-పాకిస్థాన్‌ల ఉన్నత ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేయడం సముచితమని తలచబడింది.

"ఈ సమావేశం ఏర్పాటు చేయడంలో ఇండియా-పాకిస్థాన్ అభిప్రాయాలను తెలుసుకొనడానికిగాను కమిషన్‌వారు తమ అధ్యక్ష కార్యదర్శులను ఢిల్లీకి పంపించారు. ఈ సమావేశ కార్యక్రమానికి సిద్ధాంతరీత్యా ఆమోదించగలమని ఢిల్లీ-కరాచీలు కమిషన్ కార్యాలయానికి తెలియజేసినవి. తదుపరి న్యూఢిల్లీలో సమావేశం జరపవలసిందని ఇండియా-పాకిస్థాన్‌లకు ఆగస్టు తొమ్మిదవ తేదీన ఆహ్వానాలు పంపిస్తూ, వీటి సూచన ప్రకారం ఆసమావేశపు తాత్కాలిక ఎజెండాను కూడా దానికి జతపరచాము.

"సమావేశానికి తమ సమ్మతిని తెలియజేస్తూ 'ఎజెండా' విషయంలో రెండు ప్రభుత్వాలు కొన్ని విషయాలు సూచించినవి. వీనిని తిరిగి రెండు ప్రభుత్వాలకు అందజేశాము. ఇండియా సూచనపై సమావేశం ఆగస్టు 22 వ తేదీకి వాయిదా వేయబడింది కూడా."

"తమ పూర్వపుధోరణిని తిరిగి పునరుద్ఘాటిస్తూ ఇండియా పాకిస్థాన్ పంపిన సమాధానాలు మరి కొన్ని ఆగస్టు 18 వ తేదీన కమిషన్ కార్యాలయానికి చేరినవి.

"సమావేశపు ఎజెండాలో అత్యంతకరంగా పరిణమించిన విషయాలు ఒకటి ఆజాద్ కాశ్మీర్ దళాలను నిరాయుధంచేసి రద్దు చేయడం; రెండు కాశ్మీర్ ఉత్తర ప్రాంతాలరక్షణ, పరిపాలనకు సంబంధించి వున్నవి."

"ప్రస్తుత పరిస్థితులలో సంధిబద్ధఒడంబడికదృష్ట్యా కాశ్మీర్‌లో ఇండియా-పాకిస్థాన్‌ల స్థావరాలు ప్రముఖంగానేవున్నవి. అయితే, దానిని ప్రాతిపదిగా తీసుకొని, అత్యంతకరంగకుండా ఇతర ముఖ్యవిషయాలను గురించికూడా సంప్రదింపు జరిపింది ఒడంబడిక కుదర్చాలని కమిషన్‌వారు తలంచారు. కాని ఇరుప్రభుత్వాలు నేడుపంపిన సమాధానాలను దృష్టిలోపుంచుకొని గత రెండునెలలుగా కమిషన్ జరిపిన సంప్రదింపులను పర్యాలోకన జరపగా, ఒడంబడిక కుదిరే అవకాశాలు చాలాతక్కువ అనే నిర్ణయానికి రాక తప్పలేదు.

"సమష్టి సమావేశ కార్యకర్తలుగా, కమిషన్‌వారు ఈ సమావేశంవలన దాని లక్ష్యం సిద్ధించక పోగా, అలాంటి సమావేశానికి ఇది అదను కాదనే భావించడం జరిగింది. తమ అభిప్రాయాలలో ఏ విధమైన మార్పులులేవని, ఇండియా పాకిస్థాన్‌లు మాకు అందజేసిన సమాధానాలలో స్పష్టపరచినవి కూడా. కనక ఒకవేళ ఈ సమావేశం జరిగివున్నా, చివరకు ఎజెండాను గురించి కూడా ఏకాభిప్రాయం కుదరడానికి అవకాశంలేదని కమిషన్ వారు నిర్ధారణ చేసుకున్నారు."

"కాశ్మీర్ సమస్యపై అంతిమ పరిష్కారానికి సహకరించ గలమని ఇండియా పాకిస్థాన్‌లు చేసిన ఒప్పందాన్ని అమలు పరచడంలో ఇకముందు కమిషన్ తీసుకోనవలసిన చర్యలను త్వరలో రెండు ప్రభుత్వాలకు తెలియజేయడం జరుగుతుంది." (పి. టి. ఐ)

కరాచీకి ఈ సమాచారం అందలేదట:

కరాచి, ఆగస్టు 18—

నేటి ఉదయం పదిగంటలవరకుకూడా పాకిస్థాన్ ప్రభుత్వానికి అధికారరీత్యా ఢిల్లీలో జరగవలసిన ఇండో-పాకిస్థాన్ సమావేశాన్ని కాశ్మీర్ కమిషన్ వాయిదావేసినట్లు వర్తమానం చేరలేదని కరాచీ అధికారవర్గాలలో అభాషియగా తెలియవచ్చింది.

లెక్‌సక్సెస్ వర్గాల విస్మయం

లెక్‌సక్సెస్, ఆగస్టు 19—

ఇండో-పాకిస్థాన్ జాయింట్ సమావేశ విరమణను గురించి వినగానే, కాశ్మీర్ సమస్యతో అతి సన్నిహిత సంబంధాన్ని కలిగివున్న మిత్రరాజ్య సమితి ఉన్నతాధికారవర్గాలు, విదేశ ప్రతినిధులు నేడు తమ ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు.

ఈ సమావేశ విరమణ కారణాలు తెలుసుకొని, చాలా విస్మయం చెందారు కూడా. కాశ్మీర్ కమిషన్ స్వంత పూచీ మీదనే ఈ సమావేశాన్ని రద్దు చేసిందని వారు అంటున్నారు.

కాశ్మీర్ వివాదంపై ఒకంగీకరించిన అంశాలను గురించి ఇండియా పాకిస్థాన్ అభిప్రాయాలను వివరంగా ఎరిగిఉండిన పిమ్మట రెండు ప్రభుత్వాలు ఒడంబడిక కుదరడానికి వీలైనంత సన్నిహితాభిప్రాయాన్ని కలిగి లేవనే దృఢవిశ్వాసానికి వచ్చిన పిమ్మటనే, కాశ్మీర్ వివాదంపై సమాధానం కుదరగలదని ఆశించినవారికి ఆశాభంగం కలిగించే ఈ సమావేశ విరమణ ప్రకటన జరిగివుంటుందనే కారణం చెప్పబడుతున్నది.

దీనికి సంబంధించిన వివరాలేవీ ఇంకా ఇక్కడకు చేరలేదు.

మిత్రరాజ్యసమితి భద్రతా సంఘకార్యాలయంవారు, కాశ్మీర్ ప్లెబిసైట్ నిర్వహణాధికారి అడ్మిరల్ నిమిట్జ్ ఆఫీసు ఉద్యోగులు, శ్రీనగర్ నుండి కమిషన్ నివేదికకోసం ఎదురుచూస్తున్నారు.

ఏప్రిల్ 28 నాటి కాశ్మీర్ యుద్ధవిరమణసంధి నిబంధనలకు ఢిల్లీ కరాచీల సమాధానాలు మే నెలలో కమిషన్ కార్యాలయానికి అందినవి. ఈ సమాధానాలను పర్యాలోకన చేసిన పిమ్మట, రెండు ప్రభుత్వాల మధ్య సమాధానం కుదిరే విషయాలను వేరుచేసి, మిగతా సమస్యలలో ఇండో-పాకిస్థాన్ జాయింట్ సమావేశం ఎజెండా తయారుచేశారని, దానిపై ప్రస్తుతం అభిప్రాయభేదం వచ్చిందనికూడా చెప్పబడుతున్నది.

రెండు ప్రభుత్వాలు సూచించిన పిమ్మటనే సంధిఒడంబడికపట్ల రెండు ప్రభుత్వాల పరస్పరాభిప్రాయాలను కాశ్మీర్ కమిషన్ ఢిల్లీ, కరాచీలకు తెలియజేసిందట.

గత వారంలో కమిషన్ కృషినిగురించి తనకు చాలా సంతోషం కలిగించని ప్రకటించిన కాశ్మీర్ ప్లెబిసైట్ నిర్వాహకుడు అడ్మిరల్ నిమిట్జ్ నేడు తన ఆశాభంగాన్ని ప్రకటించారు. శ్రీనగరునుండి వచ్చిన వార్త మినహా తనకే వివరాలు తెలియవనికూడా చెప్పారు.

ఇక జరగవలసిందేమి?

భద్రతా సంఘానికి తెలియజేస్తారని ఢిల్లీ కథనం

మరికొన్ని ప్రతిపాదనలు తథ్యమని శ్రీనగర్ వార్త

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 19—

కాశ్మీర్ సమస్యపై ఇండో పాకిస్థాన్ జాయింటు సమావేశానికి తయారు చేయబడిన "ఎజెండాను" పాకిస్థాన్ ఆమోదించలేదని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

న్యూఢిల్లీ సమావేశంలో చర్చనీయాంశాలుగా కాశ్మీర్ కమిషన్ ఈ క్రింది విషయాలను పేర్కొన్నది.

(1) ఎజెండాసమస్య (2) పాకిస్థాన్ సాయుధ బలాల ఉపసంహరణ (3) కాశ్మీర్ వాస్తవ్యులు గాక యుద్ధ నిర్వహణార్థమై వచ్చిన పాకిస్థానీయులు, కొండజాతుల ఉపసంహరణ (4) ఇండియా సాయుధబలాలలో అధికభాగం ఉపసంహరణ (5) పై విషయాలకు సంబంధించిన ఇతర సమస్యలు.

దీనిలో అతిముఖ్య విషయం, "పై విషయాలకు సంబంధించిన ఇతర సమస్యలతో" ఈ కింది వానిని చేర్చాలని ఇండియా ప్రభుత్వం సూచించిందని తెలుస్తున్నది.

(1) ఉత్తర కాశ్మీర్ కొండ ప్రాంతాలలో సైనిక బలాలకావలా (2) ఆజాద్ కాశ్మీర్ దళాలను నిరాయుధం చేసి రద్దు చేయడం.

ఆజాద్ కాశ్మీర్ దళాలకు సంబంధించిన విషయాలపైని ఇండియా మిత్రరాజ్యసమితి కాశ్మీర్ దర్బంలోనూ, కాశ్మీర్ కమిషన్‌తో జరిపిన సంప్రదింపుల సందర్భంలోనూ స్పష్ట పరిచింది. అంతేకాదు ఈ ఏడాది జరిపిన చర్చల సందర్భంలోనే గాక, గత ఏడాది కమిషన్ చైర్మన్‌తో ప్రధాని పండిట్ నెహ్రూ జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలలోకూడా విశదం చేయడం జరిగింది.

పాకిస్థాన్ వైఖరి

ఇండో-పాకిస్థాన్ జాయింటు సమావేశంలో గత ఏడాది ఆగస్టు 13 వ తేదీ కమిషన్ తీర్మానంలోని రెండవ భాగాన్ని అమలు పరచడాన్ని గురించి ఈ ఏడాది జనవరి ఐదవ తేదీన కమిషన్ చేసిన తీర్మానాన్నిగురించి మాత్రమే చర్చ జరపాలని పాకిస్థాన్ స్పష్టపరచిందని తెలుస్తున్నది. కనక ఎజెండాలోని సమస్యలపై ఒకదఫా ఒడంబడికకుదిరిన తదుపరి సిద్ధించగల సమావేశ అస్మెంబ్లిగురించి ముందుగా చర్చించాలని పాకిస్థాన్ కోరుతున్నది.

కనక ఎజెండాను గురించి ఢిల్లీ-కరాచీలకు ఏకాభిప్రాయం కుదరలేదు గనక, కమిషన్ సూచించిన ఎజెండాను పాకిస్థాన్ ఆమోదించలేదు గనక ఇండో-పాకిస్థాన్ సమావేశం జరపాలనే ఆలోచన విరమించబడింది.

కాశ్మీర్ యుద్ధవిరమణ సంధిపట్ల ఉభయ ప్రభుత్వాల దృక్పథం ఆదిలోనే భేదించడం వలన ఇండో-పాకిస్థాన్ జాయింటు సమావేశ యోచన విఫలమైనదని ఢిల్లీ రాజకీయవర్గాలు భావిస్తున్నట్లు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి తెలియజేస్తున్నారు.

ఆజాద్ కాశ్మీర్ సైన్యాలను నిరాయుధంచేసి రద్దు చేయడానికి సంబంధించిన సమస్యను ఎజెండాలో చేర్చడానికే పాకిస్థాన్ అంగీకరించ లేదని తెలుస్తున్నది.

ఈ సమస్యపై గత డిసెంబరు నెలలో కాశ్మీర్ కమిషన్ అధ్యక్షుడు, డాక్టర్ లొజానో ప్రధాని పండిట్ నెహ్రూకు వ్రాసిన లేఖలోని ఈ క్రింది వాక్యాలను గుర్తుకు తీసుకొని రావడం అత్యవసరం.

"కమిషన్ అభిప్రాయ ప్రకారం ఈ దళాలను సాధ్యమైనంత ఎక్కువగా నిరాయుధం చేయాలని ఉద్దేశిస్తున్నాం. ఈ ప్రాంతాలలో నివసిస్తున్న వారి ఉపసంహరణకూడా చాలావరకు అసాధ్యమైనా, జరగవలసి వుంటుంది."

ఇంక ఎజెండాలో చేర్చాలని ఇండియా సూచించిన, పాకిస్థాన్ వ్యతిరేకించిన విషయం ఉత్తర కాశ్మీర్ ప్రాంతాలరక్షణ పరిపాలన వ్యవహారాలు. వీనిలో చిల్టిస్థాన్, లడక్, గిల్గిట్‌లోని కొన్ని ప్రాంతాలు పాకిస్థాన్‌పై లేక ఆజాద్ కాశ్మీర్‌సైన్యం ఆక్రమణలో వున్నవి. ఈ ప్రాంతాలపై అవి అప్పుడప్పుడు కొంపెరిచేత దాడులు చేయిస్తున్నవి. పాకిస్థాన్ కంట్రోలు కిందవున్న మీర్‌పూర్, ముజఫర్ బాద్, మొదలగు ప్రాంతాలకు వీనికి ఏమాత్రం పొత్తులేదు.

ఈ ప్రాంతాల భవితవ్యాన్ని గురించి కమిషన్‌తో పండిట్ నెహ్రూ ఇదివరకే సంప్రదింపులు జరిపారు. ఈ ప్రాంతాలనుండి పాకిస్థాన్ సైన్యాలు, దాని తాలూకు ఇతర బలాల ఉపసంహరణ జరిగిన పిమ్మట ఈ కొండ ప్రాంతాల పరిపాలనా బాధ్యత కాశ్మీర్ ప్రభుత్వానికి, రక్షణ బాధ్యత ఇండియా ప్రభుత్వానికి అప్పగించ పెట్టాలని ఢిల్లీ సూచిస్తున్నది; ఈ ప్రాంతాల నుంచి సెంట్రల్ ఆసియాకు పోవు రవాణామార్గాలను కావలా కాయడానికి, దుండగుల గుంపులు మాటిమాటికి దాడి చేయకుండా కాపాడడానికి ఇండియాసైన్యాలు కీలక ప్రాంతాలలో స్థావరాలు ఏర్పరచవలసి వుంటుందని కూడా స్పష్ట పరచబడింది.

కాశ్మీర్ ప్లెబిసైట్ నిర్వహణ, సంధి ఒడంబడికలకు సంబంధించివున్న ఆగస్టు 13 వ తేదీ నాటి తన తీర్మానం అమలు పరచడం సందర్భంలో ఈ విషయాన్ని గురించి ఎరిలించవచ్చునని కమిషన్ వారు అభిప్రాయ పడుచున్నారు.

ఇంక జరగవలసింది ఏమిటి? అని పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు. అంతిమ నిర్ణయ భారం కమిషన్ మీద వుందని ఈ సమస్యను భద్రతా సంఘానికి తప్పి పంపడం లేదా, రాజీమార్గం కుదర్చడానికి నూతన ప్రతిపాదనలు చెయడం జరగ వచ్చునని కూడా భావిస్తున్నారు.

(మిగతా 11 వ పేజీలో)

మునుగుతున్న ఓడ

కాంటన్ నగరంనుంచి శ్రీమంతుల విదేశీయుల ప్రస్థాన ప్రారంభం

అమెరికన్ ప్రతినిధి కార్యాలయం మూసివేత

హాంగ్‌కాంగ్, ఆగస్టు 19—

కమ్యూనిస్టు సైన్యాల పురోగమనం ఫలితంగా ప్రమాదం ఏర్పడనున్న నేషనలిస్టు రాజధానీ నగరం కాంటన్‌నుంచి ప్రభుత్వోద్యోగులలో సగానికిపైగా ఇదివరకే పలాయనం చిత్తగించారనీ, మిగిలినవారుకూడా అట్టి సన్నాహంలోనే వున్నారనీ విశ్వసనీయవర్గాలవారు నేడన్నారు.

చెకియాంగ్ తీర సమీపానగల తైషాన్ దీవిని చాంగ్షాన్ ద్వీప సముదాయాన్ని కమ్యూనిస్టులు వశపరచుకున్నారని నేడిక్కడకు వస్తున్న వార్తలు తెల్పుతున్నవి.

కాంటన్, హాంగ్‌కాంగ్‌లవైపు దక్షిణదిశగా పురోగమిస్తున్న కమ్యూనిస్టు సైనికులు ఇంకా అనేకమంది క్వాంటుంగ్‌రాష్ట్రం సరిహద్దును దాటి ముద్యుక్తులవుతూవుండగా, వీలైన ప్రతిదైవీస్, బ్రిటిష్ విమానం విదేశీయులతో, ధనిక చైనీస్‌లతో హాంగ్‌కాంగ్‌కు, పోర్చుగీస్ స్థావరం మకావోకు వెళుతున్నాయి.

కాంటన్‌కు సుమారు 150 మైళ్లలోను, హాంగ్‌కాంగ్‌కు కొంచెం తక్కువ దూరంలోను గలతాయూ, కమ్యూనిస్టుల వశమైందని నేషనలిస్టు అధికారులు నేడు అంగీకరించారు.

తైషాన్‌దీవిని కమ్యూనిస్టులు వశపరచుకొనడంవలన, నేషనలిస్టుల వశంలోగల చుసాన్ దీవికి మరింత ప్రమాదం ఏర్పడింది. మధ్య చైనాను బ్లాకేడ్‌చెయ్యడానికి చుసాన్‌దీవి నేషనలిస్టులకు ప్రధాన స్థావరంగా ఉపయోగపడుతున్నది.

జనరల్ చెన్-యి నాయకత్వానగల కమ్యూనిస్టుదళాలు చుసాన్ దీవిపైకి ఉరకడానికి తైషాన్ దీవి ఉపయోగపడగలదు.

జనరల్ చెన్-యి సైన్యాలు చిన్‌హై రంగంలోని చెకియాంగ్ తీరంలో కేంద్రీకరించబడుతున్నట్లు ఇంతకుముందు ప్రకటించ బడింది.

టిన్‌పిన్ సమీపానగల చాంగ్షాన్‌ద్వీపసముదాయాన్ని కమ్యూనిస్టులు వశపరచుకున్నారనే వార్తలకు పిమ్మట తైషాన్‌ను కూడా పట్టుకున్నారని తెలియవచ్చింది. నేషనలిస్టులు ఉత్తర చైనారేవులను చాంగ్షాన్ ద్వీపసముదాయం నుంచే బ్లాకేడ్ చేస్తున్నారు.

వాయవ్యచైనా రంగంలో కన్సు రాజధాని లాంచౌకు కమ్యూనిస్టు సేనలు ఇప్పుడు 20 మైళ్లదూరంలో చేరుకొన్నారని తెలుస్తున్నది.

దక్షిణ చైనాలోని పశ్చిమ ఫుకిన్ రాష్ట్రంవైపుగా అయిదు కమ్యూనిస్టుదళాలు పురోగమిస్తున్నాయి.

కాంటన్‌లో అమెరికన్ కన్సల్ కార్యాలయం మూసివేత నేడే

వాషింగ్టన్, ఆగస్టు 19—

కాంటన్‌లోని అమెరికన్ కన్సలేట్ జనరల్ కార్యాలయం రేపు మూసివెయ్యబడగలదని నేడు విదేశాంగ కార్యాలయం ప్రకటించింది.

అయితే అమెరికన్ రాయబారి కార్యాలయంలోని కొన్నిశాఖలను మూసివెయ్యడం ఇదివరకే ప్రారంభమైంది. కాంటన్‌నుంచి నేషనలిస్టు ప్రభుత్వం ఎప్పుడు వైదొలగగలదో అప్పుడే అమెరికన్ రాయబారి కార్యాలయంకూడా పంపివెయ్యబడుతుందని విదేశాంగ కార్యాలయంలోని ఒక ప్రతినిధి అన్నారు.

అమెరికన్ కన్సలేట్ కార్యాలయంలోనివారు హాంగ్‌కాంగ్‌కు వెళ్ళగలరని భావించబడుతున్నది.

చైనాలో కమ్యూనిస్టు విజయాల కారణం

హాంగ్‌కాంగ్, ఆగస్టు 19—

చైనీస్ కమ్యూనిస్ట్‌పార్టీ కేంద్రసంఘ కార్యదర్శి కావోకాంగ్ నేడు ఒక ప్రకటనచేస్తూ సోవియెట్ యూనియన్ నాయకత్వంలో ప్రపంచవర్గాలు ఇచ్చిన తోడ్పాటే చైనాలో కమ్యూనిస్టుల విజయానికి విశేషంగా దోహదమిచ్చిందని అన్నారు.

చైనా రష్యాలమైత్రిని ఇక అవరోధించేవారెవరూలేరనికూడా ఆయన ముక్డెన్‌లో చైనా రష్యా మైత్రి సందర్భక సమావేశంలో పేర్కొన్నారు.

చైనాకు ఆయుధ సహాయం తిరస్కృతి

వాషింగ్టన్, ఆగస్టు 19—

యూరోపియన్ రాజ్యాలకు ఆయుధ సహాయం చేస్తున్న సందర్భంలోనే దూరప్రాచ్యానికి సహితం కోట్ల డాలర్లు—చైనాకు 7,50,00,000; ఆగ్నేయ ఆసియాలోని కమ్యూనిస్టు వ్యతిరేక ప్రాంతాలకు 2,60,00,000 డాలర్లు కేటాయించడానికి అవకాశమిచ్చే ఒక సవరణను అమెరికన్ ప్రతినిధుల సభ నిన్న నిరాకరించింది. ఈ నిరాకృతి నిర్ణయానికి అనుకూలంగా 164 వోట్లు, వ్యతిరేకంగా 82 వోట్లు వచ్చాయి.

ఇప్పట్లో చైనాకు సహాయం తలపెట్టడం ప్రత్యక్షంగా యుద్ధంలో దిగడంతో సమానం కాగలదని డెమోక్రాట్ ప్రతినిధులు ఆక్షేపణ చెప్పారు.

యూరప్ అసెంబ్లీలో పశ్చిమ జర్మనీకి స్థానం

త్వరలోనే లభించగలదని ఫ్రెంచి హైకమీషనర్ ప్రకటన

మెయిన్జ్, ఆగస్టు 19—

జర్మనీకి ఫ్రెంచి హై కమీషనర్ మున్షూర్ ఆండ్రి ఫ్రాంకోయిస్ పోన్సెట్ నేడు ఒక ప్రకటన చేస్తూ స్ట్రాస్‌బర్గ్‌లో జరుగుతున్న యూరప్ అసెంబ్లీ ఎదలో సమైక్య జర్మనీ గాకపోతే పశ్చిమ జర్మనీ అయినా తన స్థానాన్ని త్వరలోనే పొందగలదనే నేను ఆశిస్తున్నానని నేడు ఇక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నారు.

ఇది ఎప్పుడు ఏ విధంగా సంభవమవుతుందీ తాను చెప్పలేననీ, పశ్చిమ జర్మనీ విదేశాంగ విధానాన్ని ఆక్రమణ కాలవంక్రింద అగ్రరాజ్యాలు తమ అధీనంలో పెట్టుకొన్నవన్నమాటను స్మరించరాదని కూడా ఆయన అన్నారు.

బుడాపెస్ట్, ఆగస్టు 19—

హంగేరియన్ పార్లమెంటు తన కొత్తరాజ్యాంగాన్ని నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. దీనిలో హంగేరీ 'కర్షక కార్మిక ప్రజల రిపబ్లిక్' అని పేర్కొనబడింది.

స్థూలంగా ఈ నూతన రాజ్యాంగం 1936 లో సోవియెట్ యూనియన్‌లో ఆమోదించబడిన రాజ్యాంగాన్ని పోలివుంటుంది.

పార్లమెంటు సమావేశాల మధ్యకాలంలో పరిపాలన కొనసాగించడానికి 21 మంది సభ్యులుగల ప్రెసిడియం వుండాలని దీనిలో విధించబడింది.

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము
[illegible]
ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములు లభించును.
ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 33 బ్రాంచీలు కలవు.

వాణిజ్య - పరిశ్రమల సంచిక

వచ్చింది! ఇందులో ప్రకటన వేయండి!

ఈ సంచిక ఆంగ్లము, తమిళము, తెలుగులోను మద్రాసు వాణిజ్య-పరిశ్రమల శాఖవారిచే ప్రచురింపబడుచున్నది.

పరిశ్రమలు, వాణిజ్య విషయములు, వస్తు ఉత్పత్తి, మత్స్యకృషిని గురించియు, ప్రభుత్వపు పరిశ్రమల శాఖవారి చర్యలను గురించియు అధికార పూర్వకమైన సమాచారములను తెల్పును.

సంవత్సరమునకు చందా పోస్టేజితోసహా రు. 2-8-0.

విడిగాని 0-6-0 ల మాత్రము

వేలంపాట అమ్మకం

బాగా పోసుపేదు ఉక్క సుమారు 200 పోర్టు, 8 టన్నులు 4×2½ వెకల్ రెల్ 15 [illegible] 4×2, చెవరలెట్ 15 [illegible] ఒడ్ పోర్టు వీటి వీపా కారియరు; ఇంకా ఇతర కెక్‌విక్‌కర్ బండ్లు బి.ఎస్.ఎ. యరియర్, వార్‌టన్ సోహో మోటారు సైకిళ్ళు వగైరాలు. ఈ నెల వేస్తవారం 25 శుక్రవారం 26 తేదీలలో ఉదయం 10 గంటలకు వెహికల్ అన్‌పిట్ పార్కు అలమూరి. అవడి (రెడ్‌హిల్సు మార్గం)లో రీజనల్ కమీషనర్ మద్రాసువారి ఉత్తర్వుల ప్రకారం గారి అండ్ కో., గవర్నమెంటు (ఆక్షనీర్లు) మౌంటురోడ్డు, మద్రాసు వారిచే వేలం వేయబడును.

ఇంజనులు 15/18½ హెచ్. పి. రస్టన్ హారిజాంటల్ 5 హెచ్.పి., 6. హెచ్.పి. 12 హెచ్.పి. లిస్టర్ వర్టికల్, వరికొత్త యంత్రము [illegible] సిద్ధముగానున్నవి. వివరములకు: ఏపియాటిక్ ఏజెన్సీ 196 గోవిందప్ప నాయక్ వీధి మద్రాసు 1. ఫోను. 55002.

"బ్రిటిష్" కోల్డ్ స్టార్టింగ్, క్రూడ్ ఆయిల్ ఇంజను, జపాను ఇంజనుకన్న తక్కువ ధరకు లభించును. పూర్తి గ్యారంటీయిస్తాము. డబుల్ ఫ్లైవీలు. 450/550 ఆర్.పి.యం.. 4, 6, 10 అండ్ 18 హెచ్.పి.లు. ఇదివరకు ఇంజనుల కంటె శ్రేష్ఠమైనది. వివరములకు:—
ENGINEERING SUPPLIES & PROJECTS, 16, Broadway Madras Phone. 4626.

అమ్మకమునకు

"నాటకపు పాటలకు పనికివచ్చు వస్త్రము—(ప్రేమ్, జ్యూలు), కర్టెన్లు, వరిక్రొత్తవి అమ్మకమునకు సిద్ధముగానున్నవి. వలయువారు, ఈ క్రింది అడ్రసుకు వ్రాయగలరు.

జై హింద్ ఫ్యాన్సీ స్టోర్సు,
మెయిన్ రోడ్డు, విజయవాడ.

మూర్ఛ అపస్మారకం (ఫిట్)

నివారణకు చిత్రకోట మూరిక యోగి వరప్రసాదం

ఫిట్ వచ్చినప్పుడు ఈ మందును రోగి నాసికా ద్వారాలు రెండింటిలోను పోయాలి. రోగి తుమ్మినప్పుడు ముక్కులోనుంచి ఒక వల్లటి క్రిమి వచ్చి వెలువడుతుంది. అంతటితో వ్యాధి శాశ్వత నివారణ అవుతుంది.

SHREE MAHATMA TIYAGI BABA
Anusuya Ashram
Chitrakot (Banda), U.P.

నోటీసు

ప్రస్తుతం తణుకు గ్రామ కాపురస్థులు ఉండ్రాళ్ళ మహదేవశాస్త్రిగారి కుమారుడు వెంకటేశ్వర్లుగారు దుర్వ్యసనములకులోనై కుటుంబాస్తులు పాడుచేయుచు ఋణములు చేయుచున్నందున ఆడువ రాక్షసైన నేనున్నూ, మా మైనరు కుమారుడయిన పర్వాతావు, మైనరు కుమార్తె అయిన చిక్కినమ్మ వరకు మైనర్లకు గార్డియను నయిన నేనున్నూ మధ్యవర్తుల కృతంగా వెంకటేశ్వర్లుగారిని తగాయిదా చేయగా వారికి అప్పటి కుందుకున్న యావత్తు ఋణములు మేము తీర్చివేసి వారిని తల్లిగారిని యావజ్జీవం పోసించే వద్ధతి మా పేర 19-4-49 వ తేదీని సెటిల్‌మెంటు దస్తావేజు వ్రాసి 20-4-49 వ తేదీని నీరవాసరం ఎల్ రిజిష్ట్రీడువారి ఆఫీసులో రిజిష్టరు చేయించియున్నారు. సెటిల్‌మెంటు దస్తావేజులో నున్న ఋణములు తప్ప ఆయనకు ఇతర ఋణములు ఏమిన్నీ లేవని మమ్ములను, తణుకువారిని ఋణ ఏమిన్నీ నమ్మించినందున మేము సెటిల్‌మెంటు దస్తావేజు దాఖలా ఆస్తిని ఆ రోజునే తణుకు పెట్టి రు. 3000లు ఖర్చుతీసుకుని సెటిల్‌మెంటు దస్తావేజులో వుదహరించిన ఋణములు యావత్తు తీర్చివేసాము. తదిమిలాను వరకు వెంకటేశ్వర్లుగారు స్నేహితుల దుర్బోధలకు లోనై సెటిల్‌మెంటు దస్తావేజుకు భంగము కలగకేయు దురుద్దేశ్యముతో ఏ విధమైన ప్రతిఫలము లేకుండ కొన్ని నోట్లు ఉత్పత్తి చేయుచున్నట్లు మాకు తెలియ వచ్చినది. అట్టి నోట్లు చెల్లనేరవనియు మమ్ములను ఏ విధముగాను బాధ్యులు చేయవనియు ఇందు మూలముగా తెలియజేయుచున్నది. వెంకటేశ్వర్లు గారి క్రెడిటర్లు ఎవరైనా యున్నయెడల 25-8-49 లోపల వారి బాకీయొక్క తేదీలు బాకీ మొత్తములు వగయిరా వివరములు యావత్తు యీ క్రింద ఉదహరించిన అడ్రసుకు రిజిస్టరు పోస్టుద్వారా తెలియజేయవలెనని యిందుమూలముగా కోరడమైనది. ఆపునరము వెంబడిని యుక్తమైన చర్యలు జరుపబడును.

ఉండ్రాళ్ళ సీతమ్మ వ్రాలు.

అడ్రసు: కేరాఫ్ గంపూరి వెంకట లక్ష్మీనరసింహంగారు, అసిస్టెంటు ఇంజనీరు (హైవేస్) అమలాపురం, తూ. గో. జిల్లా

ఆంధ్రపత్రిక
1949 ఆగస్టు 21, ఆదివారం

కాశ్మీర్ కమిషన్ వైఫల్యం

కాశ్మీర్ సమస్యపై న్యూఢిల్లీలో జరగవలసిన ఇండియా, పాకిస్థాన్‌ల సమావేశం ఒకసారి వాయిదావడింది; ఆటుపిమ్మట అది అసలే జరగబోవడం లేదని ప్రకటించబడింది.

ఈ విధంగా జరిగినందుకు కాశ్మీర్ కమిషన్ ఆశ్చర్యపడితే పడవచ్చు; అన్యులెవరికీ మాత్రం ఇది ఆశ్చర్యకరం కాదు.

కాశ్మీర్‌లో తాత్కాలిక యుద్ధ విరమణ. "తాత్కాలిక" అనే విశేషణం లోపించి, "యుద్ధ విరమణ"గా పరిణమించడమేమి, కాశ్మీర్ భవిష్యత్ నిర్ణయానికి ప్లెబిసైట్ కొనసాగడమేమి ఒక్క ముఖ్యమైన షరతుపైనే.

ఆ షరతు,—కాశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రోత్సాహ ప్రోద్బలాలపై "ఆజాద్ కాశ్మీర్ సైన్యం" పేరులో దండెత్తి వచ్చిన కొండజాతి దుండగులను నిరాయుధులనుచేసి వారిని కాశ్మీర్ గడ్డపైనుంచి స్వస్థానాలకు పంపించి వెయ్యడం.

ఇది జరగకపోతే, కాశ్మీర్‌కు శాంతిలేదు, భద్రత లేదు. దానికి శాంతి, భద్రతలు లేనంతవరకు అక్కడి ఇండియా సైన్యాల తగ్గింపు జరగదు. ఈ తగ్గింపు కొనసాగనంతవరకు ప్లెబిసైట్ ప్రసక్తి రానేరదు కూడా.

ఇది కాశ్మీర్ కమిషన్‌కు తెలియని విషయం కాదు. ఆదినుంచీ కూడా ఆజాద్ కాశ్మీర్ సైన్యాన్ని నిరాయుధం చేసితీరాలనీ, దాని ఉపసంహరణ కొనసాగితీరాలనీ ఇండియా పట్టుదల చూపుతున్నది.

ఈ పట్టుదల న్యాయమైనదేనని కాశ్మీర్ కమిషన్ స్వయంగా అంగీకరించింది కూడా.

పోయిన డిసెంబర్‌లో అప్పుడు కాశ్మీర్ కమిషన్‌కు అధ్యక్షుడుగానున్న డాక్టర్ లొజానో ఇండియా ప్రధానితో ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపుతూ, "ఆజాద్ కాశ్మీర్ దళాలలో నిజంగా స్థానికవాసులైన వారిని వెళ్ళిపొమ్మనడం సాధ్యం కాక పోయినా, మొత్తంపై ఈ దళాలను నిరాయుధం చేయవలెననడమే కమిషన్ ఉద్దేశ"మని స్పష్టంగా పేర్కొన్నాడు.

డాక్టర్ లొజానో వ్రాసినదాన్ని బట్టి, ఆజాద్ కాశ్మీర్ దళాలను మొత్తంపై నిరాయుధం చేయడమేమి, నిజానికి స్థానికవాసులైన ఏ కొద్దిమందినో తప్ప మిగిలిన ఆజాద్ కాశ్మీర్ సైనికులనందరినీ కాశ్మీర్ సరిహద్దులనుంచి వెడలనడపడమేమి పరిష్కారానికి ప్రథమావశ్యకమని సువిదితమే కాదా?

అయినా, ఈ ప్రథమావశ్యక సాధనకు ఇన్ని నెలలుగా కాశ్మీర్ కమిషన్ చేసిన గట్టి ప్రయత్నం కలదా? లేదనే చెప్పాలి.

"పరిష్కారానికి కిది ప్రథమావశ్యకం. ఇందుకు మీరు విస్పష్టంగా సమ్మతించాలి. లేకపోతే మాకృషి విఫలమై పోయినట్టు మిత్రరాజ్యసమితికి నివేదించి, వచ్చినదారినే మేము చక్కా పోవలసివస్తుంది" అని కాశ్మీర్ కమిషన్ పాకిస్థాన్ ప్రభుత్వానికి ఏనాడో ఖచ్చితంగా చెప్పివేయవలసింది. ఈ నాటికీ తాను చెప్పవలసిన ఈ మాటను అది చెప్పినట్టు తోచదు.

మధ్యవర్తిత్వం చేయడానికి ఉద్యుక్తమైనప్పుడు లాలింపు ఎంత అవసరమో, బెదిరింపు అంత అవసరమే; ఎవరిమాట వారికి చెప్పడం ఎంత అవసరమో, తమమాట నెగ్గించుకొనడం అంత అవసరమే; నొప్పును ఎంత అవసరమో, చకాపికీ అంత అవసరమే.

కాని, పాకిస్థాన్ ప్రభుత్వంతో వ్యవహరించడంలో కాశ్మీర్ కమిషన్ లాలనే చేస్తున్నది, బెదిరింపు లేనే లేదు; దానికి చెప్పదగు మాటనే దానికి చెబుతున్నది. తనమాట నెగ్గించుకొనడం లేదు; అంతా నొప్పుదే, చకాపికీ ఋద్ధుకైనా కిన బడదు.

కాశ్మీర్ కమిషన్ ఈ వైఖరిని వీడనంతవరకు అది ఏమి సూచనలు చేసినా, కాలహరణమే కాని, ఫలితం శూన్యం; అది ఎన్ని సమావేశాలు జరిపినా, వ్యయప్రయాసలే కాని, ప్రయోజనం పూజ్యం.

పాకిస్థాన్ ప్రభుత్వం ఇప్పుడు ఆజాద్ కాశ్మీర్ సేనను నిరాయుధం చేయడానికి, దాన్ని ఉపసంహరించడానికి సమ్మతించడంలేదు సరిగదా, ఈ విషయాన్ని చర్చించడానికి సయితం నిరాకరిస్తున్నది. కాశ్మీర్ కమిషన్ కృషి నిష్ఫలమై పోయిందనే దీని తాత్పర్యం. ఇప్పుడిక కొత్త సూచనలను, కొత్త ప్రయత్నాలను చేయడం వృథాశ్రమ. సమస్యా పరిష్కారం తన తలకుమించిన పనిగా పరిణమించిందని మిత్రరాజ్యసమితికి నివేదించడమే కాశ్మీర్ కమిషన్‌కు మిగిలిన విధి.

'ప్రపంచ ఆహార నిధి' స్థాపనావశ్యకత

ప్రపంచ వైజ్ఞానిక మహాసభలో సర్ హెర్బర్ట్ సూచన

లేక్‌సక్సెస్, ఆగస్టు 18—ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సర్ హెర్బర్ట్ బ్రాడ్లే ప్రపంచ సంపదల వినియోగ మహాసభలో ప్రసంగిస్తూ, అన్ని దేశాలు తమ ఆహార నిలవలను పెంపొందచేసుకోడానికి వీలుగా ప్రపంచ ఆహార నిధిని ప్రారంభించవలసిందని సూచించారు.

1960 నాటికైనా యావత్తు ప్రపంచానికి చాలినంత ఆహారాన్ని సరఫరా చెయ్యాలంటే యుద్ధాత్పూర్వంకన్న కనీసం నూటికి 60 వంతు అధికంగా ఎక్కువ పంట పండించవలసివస్తుందని అన్నారు. ఒక్క పంట్లు కాయగూరలలోనె ఈ మొత్తం నూటికి 163 వంతులు హెచ్చుగా పండించవలసివస్తుందని ఆయన మాంసం నూటికి నాలుగు వంతులు హెచ్చాలనీ, పాల వాడకం కనీసము రెట్టింపుకావాలని ఆయన సూచించారు.

నానాటికి పెరుగుతున్న ప్రపంచ జనాభాకు అంతకీ తిండిపెట్టాలంటే ఆరుకోట్ల టన్నుల ధాన్యాలను, 3 కోట్ల టన్నుల మాంసం, 25 కోట్ల టన్నుల పండ్లు, కాయగూరలు పండించవలసివస్తుందని 3500 కోట్ల గాలన్ల పాలను ఉత్పత్తిచేయ్యాలని ఆయన హెచ్చరించారు.

యుద్ధానికి పూర్వం పంటలకంటె ఈ ఏడాది నూటికి అయిదువంతులు మాత్రమే హెచ్చు పండించినీ, కాని, జనాభా హెచ్చుకావడంవల్ల పగటివాడకం చాలా తగ్గిపోయిందని ఆయన అన్నాడు.

బంజరుభూములను సాగుచెయ్యకంవల్ల ఎవారులను పస్యశ్యామలముచుగా మార్చడానికి ప్రయత్నించడంవల్ల ఈ సమస్యను జయప్రదంగా పరిష్కరించవచ్చునని ఆశకలుగుతున్నదని ఆయన పేర్కొన్నాడు.

వామపక్షాల సమైక్యత

అలిండియా ఫార్వర్డ్‌బ్లాక్ తీర్మానం

కలకత్తా, ఆగస్టు 19—సోషలిస్టుపార్టీతోసహా, ఇండియాలోని అతివాద పక్షాలన్నీ గత విభేదాలను మరచి కలిసిపనిచేయవలసిన అవసరం ప్రస్తుతం చాలాకలదని, వెస్టిం బెంగాలులో నాగపూరులో జరుగనున్న సంయుక్త సోషలిస్టు మహాసభకు అన్ని ప్రతివాదపక్షాలు, సోషలిస్టు పార్టీ కూడా హాజరు కావాలని విజ్ఞప్తిచేస్తూ యిప్పుడు జరుగుతున్న అలిండియా ఫార్వర్డ్‌బ్లాక్ కేంద్ర కమిటీ సమావేశంలో తీర్మానించారు. వామపక్షాల సమైక్యతకోసం శ్రీ శరత్‌చంద్రబోస్, ఆర్. యస్. రూయికర్ చేస్తున్న కృషిని అభినందించారు. ఫార్వర్డ్‌బ్లాక్‌లోని వివిధ గ్రూపులమధ్య ఐకమత్యాన్ని పునఃస్థాపించడానికి జరుగుతున్న ప్రయత్నాలపట్ల సంతృప్తి వెలిబుచ్చుతూ మరొక తీర్మానం చేశారు.

కరీమ్‌గంజ్, ఆగస్టు 19—కరీమ్‌గంజ్ సబ్‌డివిజన్ (అస్సాం) లోని మహిళార్ పోలీసుస్టేషన్ అధికారపరిధికింద గల నసీపేర్ గ్రామంలో చిన్న పిల్లలు పాకిస్థాన్ భూభాగంకింద చేరిన ఒక గుంపును వెనకగొట్టడానికి పోలీసులు తుపాకులు కాల్చవలసి వచ్చిందని, ఇందువల్ల ముస్లిమ్ సంఘీయులలో, పలుగురికి గాయాలు తగిలినవని తెలుస్తున్నది.

కొండజాతులు నివసించే ప్రాంతాల పరిపాలన

పరిషత్తులో కొత్తనిబంధనల ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 18—కొవిధాన నిర్మాణానికి సంబంధించిన 19 వ సూత్రం ఆమోదింపబడినపిమ్మట నేటి రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో మూడాయిదావడం, వి 138—130 నిబంధనలను తొలగించాలని డాక్టర్ అంబేద్కర్ చేసిన ప్రతిపాదన ఆమోదింపబడినది. అందుకుబదులుగా 215 (ఎ), 215 (బి) అనే రెండు కొత్తసూత్రాలను సభలో ఆమోదించారు.

215 (ఎ) లో షెడ్యూల్డు ప్రాంతాలు, కొండజాతులు నివసించే ప్రాంతాలు అంటే ఏవో వివరించబడినది.

215 (బి) సూత్రంలో మొదటి షెడ్యూలు 1, 3 భాగాలలో పేర్కొనబడిన రాష్ట్రాలకు లోబడి అస్సాం మినహా ఇతరరాష్ట్రాలలోని షెడ్యూల్డు ప్రాంతాల, లేక కొండజాతులునివసించే ప్రాంతాల పరిపాలన, 5 వ షెడ్యూలననుసరించి జరగాలని, అస్సాంలోని కొండజాతుల ప్రాంతానికి ఆరవ షెడ్యూలు విధులు వర్తింపచేయాలని పేర్కొనబడినది.

శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదనను బలపరుస్తూ 215-ఎ, 215-బి సెక్షన్లలో పేర్కొనబడిన ప్రాంతాల పరిపాలనకు సంబంధించి చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు వుండాలని సూచించారు.

శ్రీ యుధిష్ఠిర మిశ్రాహూడా ప్రతిపాదనను బలపరిచారు. ఏ రాష్ట్రంలో, ఏయే ప్రాంతాలు కొండజాతుల ప్రాంతాలకు స్పష్టంగా పేర్కొనబడాలని, అలా వీలుకాకపోతే కొండజాతి ప్రజల పరిస్థితులను విచారించి నివేదించడానికి ఒక కమిషన్‌ను నియమించేందుకు అధ్యక్షుడికి అధికారం యివ్వాలని సూచించారు.

శ్రీ హెచ్. వి. కామత్ శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ సూచనను బలపరిచారు. ఈ ప్రాంతాలు ఎల్లకాలం ప్రత్యేక ప్రాంతాలుగానే వుండబోవు కనుక అంవసరమైనప్పుడు వీటి పరిపాలనా విధానం మార్చడానికి తిరిగి రాజ్యాంగచట్టం సవరించవలసిన అవసరంలేకుండా పార్లమెంటుకు అధికారం యివ్వాలన్నారు.

తర్వాత సవరణలు లేకుండానే 215-ఎ, 215-బి సూత్రాలను పరిషత్తు ఆమోదించింది.

రాష్ట్రాలకు చెందవలసిన పన్నులు, సుంకాలు

కిమ్మట కేంద్రప్రభుత్వమే వసూలు చేసినప్పటికీ రాష్ట్రాలకు చెందవలసిన పన్నులకు సంబంధించిన 250 వ సూత్రంపై చర్చ ప్రారంభించారు.

ఈ సూత్రంపై చర్చ కొంత జరిగి నిలిచిపోయింది. శ్రీ ఆర్. కె. సిధ్వా తమ ఉపన్యాసాన్ని తిరిగి కొనసాగిస్తూ స్థానిక సంస్థల ఆదాయం పెరగడానికి కేంద్రప్రభుత్వం తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. సముద్రంద్వారా వచ్చే సరకులపైన కూడా టెర్మినల్ టాక్సు విధించడానికి అవకాశం వుండాలని తాను లోగడ చేసిన సూచనను డాక్టర్ అంబేద్కర్ ఆమోదించినందుకు సంతోషం తెలియజేశారు.

రైళ్ళు, విమానాలద్వారా మాత్రమేకాక నౌకలద్వారా వచ్చే ప్రయాణీకులు, వస్తువులపైన కూడా టెర్మినల్‌టాక్సు విధించడానికి వీలుగా డాక్టర్ అంబేద్కర్ సవరణ ప్రతిపాదించారు.

శ్రీ వర్మాదే, శ్రీ బ్రజేశ్వర్ ప్రసాద్‌లు శ్రీ సిధ్వా సవరణను వ్యతిరేకించగా ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా బలపరిచారు. టెర్మినల్ పన్నులో కొంతభాగం స్థానిక సంస్థలకు చెందడం న్యాయమని ఆయన వాదించారు.

రాష్ట్రీయ స్వపరిపాలన సిద్ధాంతానికి శ్రీ సిధ్వా సవరణ విరుద్ధమని శ్రీమాన్ అనంతశయనం అయ్యంగార్ అన్నారు. కేంద్రప్రభుత్వంనుంచి లభించిన మొత్తం వివిధశాఖలకు పంచే అధికారం రాష్ట్రప్రభుత్వంకే వుండాలన్నారు.

శ్రీ సిధ్వా ప్రతిపాదించిన సవరణను రాజ్యాంగ పరిషత్తు తోసివేసింది. డాక్టర్ అంబేద్కర్ సవరణతో 250 సూత్రాన్ని ఆమోదించారు. సూత్రం ప్రకారం వ్యవసాయ భూములుకాని యితరఆస్తులపైన విధించబడే వారసత్వం పన్ను, మరణ సుంకాలు, రైళ్ళు, నౌకలు, విమానాలద్వారా వచ్చే ప్రయాణీకులు, వస్తువులమీద విధించబడే టెర్మినల్ పన్ను, రైల్వేఛార్జీలపైన విధించబడే పన్ను కేంద్రప్రభుత్వ ఆదాయంలో జమకట్టుకొనకుండా పార్లమెంటు చెసేచట్టాల ననుసరించి రాష్ట్ర ప్రభుత్వాలకు విభజించి యిస్తారు.

అత్యవసర పరిస్థితులలో ఆదాయం విభజన

అత్యవసర పరిస్థితులు ఏర్పడినట్లు ప్రకటించబడిన కాలంలో ఆదాయం విభజనపై ప్రెసిడెంటుకు అధికారం యిచ్చే 271 వ సూత్రంపై తర్వాత చర్చ ప్రారంభమైనది. అత్యవసర పరిస్థితులు ఏర్పడినట్లు ప్రకటింపబడిన కాలంలో 249 నుంచి 259 వరకుగల సూత్రాల ప్రకటన అంతమయ్యే ఆర్థిక సంవత్సరానికి మించకుండా అమలుజరగకుండా చేయగల అధికారం అధ్యక్షుడికి లభిస్తుంది ఇలా అమలుజరగకుండా చేసేటప్పుడు అవసరమను కొన్ని మినహాయింపులు కూడా చేయవచ్చు.

ఈ సూత్రంక్రింద అధ్యక్షుడు చేసే ప్రతిపుత్తమును పార్లమెంటుకు [illegible] పార్లమెంటు విపరీంచాలని డాక్టర్ అంబేద్కర్ ఒక సవరణ ప్రతిపాదించారు.

అత్యవసర పరిస్థితులలో రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్యగల ఆర్థిక వ్యవహారాలను అవసరం వచ్చినపుడు మార్పుచేయడానికి ఈ సూత్రంక్రింద అధ్యక్షుడికి అధికారం కలదని, [illegible] అధ్యక్షుడికి యివ్వడం [illegible] భావించినందున ఈ విషయంలో పార్లమెంటు [illegible] విధంగా సవరణ ప్రతిపాదిస్తున్నామని [illegible] వివరించారు.

దీనిని అత్యవసర పరిస్థితులు ఏర్పడినట్లు జరిగిన ప్రకటన [illegible] కాలంలో [illegible]

బాలబాలికలలో నేరప్రవృత్తి

నివారణ—విద్యామంత్రుల సభలో చర్చ

రాష్ట్రీయ సలహా సంఘాలను స్థాపించదగునని మౌలానా అబుల్‌కలాం ఆజాద్ సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 18—ఇండియా ప్రభుత్వం విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ నేడు ఇక్కడ జరిగిన విద్యామంత్రుల సమావేశంలో ఉపన్యసిస్తూ బాలబాలికలలో నేరప్రవృత్తికి సంబంధించిన సమస్యల పరిష్కారంకోసం రాష్ట్రీయ సలహా సంఘాలను నియమించవలసిందని సూచించారు.

ఈ సమస్యల పరిష్కారానికి సంబంధించినంతవరకు రాష్ట్రాలకు సవరణాధికారంతో కేంద్రప్రభుత్వం కొన్ని శాసనాలు చెయ్యడంవల్లనే యావద్భారతదేశంలోను ఒకేపద్ధతిని అవలంబించడానికి వీలవుతుందని మౌలానా ఆజాద్ అభిప్రాయపడ్డారు. బాలబాలికలలో నేరప్రవృత్తికి సంబంధించిన సమస్యలను గురించి ఏ రోజు దశలో విద్యాబోధన ఏయే భాషలో జరగాలన్న సమస్యను గురించి చర్చించడంకోసం ఈ సమావేశం ఏర్పాటుచేయబడింది.

పాఠశాలలలో విద్యాబోధన ఏభాషలో జరగాలన్న సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించడానికి ఇటీవల కేంద్ర విద్యాసంఘం చేసుకున్న నిర్ణయం విశేషంగా తోడ్పడగలదనే తన విశ్వాసమని మౌలానా ఆజాద్ అన్నారు. ప్రాథమిక విద్యను ప్రాంతీయంగా వున్న మాతృభాషలోను, అనేకమంది కోరేవిషయంలో సెకండరీ విద్యను సైతం మాతృభాషలో బోధించవచ్చునని ఈ సంఘం సిఫారసు చేసింది.

బాలబాలికలలో నేరప్రవృత్తికి సంబంధించిన సమస్యా పరిష్కారంలో బొంబాయి రాష్ట్రం మిగతా దేశం అంతటికన్నా ముందంజవేసిందని మౌలానా ఆజాద్ ప్రశంసించారు.

ఇంతవరకు ఈ సమస్యా పరిష్కారానికి జరిగిన కృషి చాలా స్వల్పమని, అదైనా చాలా అసంతృప్తికరంగా వున్నదని మౌలానా ఆజాద్ అన్నారు.

పాఠశాలలలో విద్యాబోధన భాషా సమస్యను గురించి ప్రస్తావించి మౌలానా ఆజాద్ ఇలా అన్నారు. ఇండియా బహుభాషలకు స్థానమైన చోటు. ఈభాషలన్నీ భారతీయ భాషలే. ఏటన్నింటిని సమానంగా ఆదరించవలసివున్నది. అందువల్ల కొందరు అల్పసంఖ్యాకులు అధికసంఖ్యాకుల భాషకాక ఇతర భాషను నేర్చుకోవడానికి, అభ్యంతరం ఎందుకు? సమైక్యాన్ని సాధించడమే మన లక్ష్యం. అయినా, కేవలం నిర్బంధంవల్ల దీనిని మనం సాధించలేము. ప్రస్తుతం అమలులోవున్న భేదాలను గుర్తించడంవల్లనే సాంస్కృతికంగా ఈ సమైక్యతను సాధించడానికి వీలవుతుంది.

ఈ భేదభావాన్ని సమన్వయం చెయ్యడానికి ప్రయత్నిస్తే ఈ కలహం ఇలోకితం కాగలదు. అందువలనే ప్రాథమిక విద్యాబోధన మాతృభాషలోనే జరగాలని. పదిమంది కోరేటట్లయితే సెకండరీ విద్యాబోధన కూడా ఇందులోనే జరగాలని కేంద్ర విద్యా సలహాసంఘం సిఫారసుచేసింది."

ఈ సందర్భంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అవలంబించిన వైఖరి సరియైనదని తాను విశ్వసిస్తున్నట్టు మౌలానా ఆజాద్ పేర్కొన్నాడు.

ఇండియా ఆరోగ్యశాఖామంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ రాష్ట్రవిద్యా మంత్రుల సభలో చర్చను ప్రారంభిస్తూ 14 ఏళ్ళలోపు నేరస్థులను విచారించేటప్పుడు జడ్జీలుగా స్త్రీలను నియమించాలని సూచించింది.

ఇక విద్యాబోధన భాషా సమస్యను గురించి ప్రస్తావించి, ప్రభుత్వమే మాతృభాషలో విద్యాసౌకర్యాలు కలిగించాలని, ప్రాంతీయ భాషలో [illegible]

అప్పటికే రాష్ట్రాలకు కేటాయించబడిన ఆదాయాలలో అవకతవకలు మార్పులు చేయరాదని ఒక కొత్త సూత్రాన్ని పొందుపరచాలని కోరుతూ పండిట్ కుంజ్రూ ఒక సవరణ ప్రతిపాదించారు. ఆదాయం పన్నులో కొంతభాగం రాష్ట్రాలకు కేటాయించబడి చెల్లించడం జరగవంత మాత్రాన దానిని నిలిపివేయడానికి అధ్యక్షునికి అధికారం వుండాలని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన సూత్రం తీవ్రంగా వున్నదని దేశంలోని ఆర్థిక వ్యవహారాలపై సర్వాధికారం కేంద్రప్రభుత్వమే వహించాలని కోరుతున్నదనడానికి ఈ సూత్రం నిదర్శనమని ఆయన విమర్శించారు. అధ్యక్షుని ఉత్తరువుల కారణంగా రాష్ట్రాల ఆర్థికస్తోమతు భగ్నం గాకుండా ఈ ఆక్రమ నిబంధనను సవరించడానికి సభ్యులంతా ప్రయత్నించాలని కోరారు.

ఆర్థిక విషయాలలో అధ్యక్షునికి నియంతృత్వాధికారాలను ప్రసాదించరాదని తాను మొదటినుంచి చెబుతున్నానని శ్రీ సిబ్బన్‌లాల్ సక్సేనా అన్నారు. ఈ సందర్భంలో ఎక్కువ పన్నునాడు అసమ్మతి తెల్పినా నిష్పలమైనందుకు విచారించారు. పండిట్ కుంజ్రూ వాదనల దృష్ట్యా 277 వ సూత్రాన్ని సవరించాలని కోరారు.

శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు పార్లమెంటు అధికారానికి లోబడి అత్యవసరమైన మార్పులు చేయడానికి కేంద్ర మంత్రివర్గానికి ప్రతినిధి అయిన అధ్యక్షునికి అధికారంవుండటం సముచితమే నన్నారు. అధ్యక్షుడు తప్పుచేస్తే సవరించడానికి పార్లమెంటుకు అధికారంవుంటుందని పేర్కొన్నారు. [illegible] వ్యవహారాలలో [illegible] బ్రిటిష్ రాజ్యాంగ [illegible] ఇండియా పార్లమెంటు [illegible]

శ్రీమతి రేణుకారే [illegible] పండిట్ కుంజ్రూ సవరణను బలపరిచింది. అత్యవసర పరిస్థితులలో [illegible] రాష్ట్రాలు [illegible] తాత్కాలికంగా [illegible] ఆదాయాన్ని [illegible] తావని ఆమె పేర్కొన్నది.

గన్ని [illegible] ఒటికి వాయిదా పడింది.

మానవ స్వత్వాల ప్రణాళిక

యూరోపు అసెంబ్లీలో చర్చ

స్ట్రాస్‌బర్గ్, ఆగస్టు 19—యూరోపులోని లక్షమంది కాందిశీకులకు తోడ్పడవలసిందని బెల్జియం ప్రతినిధి ముస్యూర్ ఇటాలియన్ పేవిర్ యూరోపు పార్లమెంటులో ప్రసంగిస్తూ నేడు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతంలో వీరందరినీ అమెరికా ఆర్థిక సహాయంతో తాత్కాలికంగా పోషిస్తున్నారు. వీరందరి పోషణ బాధ్యతను మనం స్వీకరించడం యూరోపు గౌరవానికి అర్హంగా వుంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు.

మానవస్వత్వాల ప్రణాళికపై నేటి ఉదయం అంతా చర్చ జరిగింది. కాని ఈ చర్చవల్ల ఎవ్వరికి అంత ఉత్సాహాన్ని ప్రదర్శించలేదు. అందువల్ల విస్తేటంగా వున్న సభా కార్యక్రమాలకు ముస్యూర్ పేవిర్ చేసిన ప్రసంగంవల్ల కొత్త జీవం పోసినట్టయింది.

మానవస్వత్వాల ప్రణాళిక దృష్ట్యా, కౌన్సిల్ ఆఫ్ యూరోపు తీసుకోవలసిన చర్యను గురించి ఒక తీర్మాన కౌన్సిలులో చర్చకు ప్రతిపాదించబడింది.

మానవస్వత్వాల ప్రణాళికను, దానిని అమలు జరపడానికి అంతర్జాతీయ కోర్టు స్థాపనను గురించి ఆలోచించడానికి యూరోపియన్ ఉద్యమకారులు తయారుచేసిన ఒక ప్రణాళికను కూడా అనేకమంది వ్యక్తులు ప్రతిపాదించారు.

ఈ ప్రణాళికను బ్రెంచి ప్రోగ్రెసివ్ రిపబ్లిక్ పార్టీ నాయకుడు ముస్యూర్ పియర్ హెన్రీ టిట్జెన్, ప్రఖ్యాత బ్రిటిష్ న్యాయవాది సర్ డేవిడ్ మాక్స్‌వెల్ ఫైఫ్, టర్కిష్ ప్రతినిధులు ప్రతినిధి బ్రిగేడియర్ జాన్ ఫ్రాన్ ప్రస్తుటలు బలపరిచారు.

బ్రిటిష్ ప్రతినిధి మిసెస్ మెకాంటీ అప్రస్తుతంగా బ్రిటిష్ చరిత్రను గురించి ప్రస్తావించబోతుండగా అధ్యక్షుడు స్పాక్ ఆమెను మందలించవలసి వచ్చింది.

మిస్టర్ జేమ్సు ఎవరెట్ ప్రసంగిస్తూ మూడవ నాటి అసెంబ్లీలో బ్రిటిష్ విధానమును గురించి ప్రశ్నించడానికి ప్రయత్నించారు.

ఢిల్లీకి మహాసభ రాయబారపత్రం

ఆంధ్రమహాసభ కార్యవర్గ తీర్మానం

ఇకరాక ఆంధ్రరాష్ట్రం మహాసభను జరుపుటకు నిర్ణయం

(మన విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 18—ఆంధ్రమహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ గాదిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతన నిన్న కార్యవర్గం సమావేశమై ఆగ్రనాయకత్రయ నివేదికనుగురించి ప్రధాని ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడానికి ఆంధ్రకార్యవర్గ మహాసభను జరపాలని, దీనికి ఒక ప్రణాళికాసంఘం ఆహ్వానించాలని తీర్మానించింది.

చెన్నపురిలో ఆంధ్రమహాసభ కార్యవర్గం, ఇటీవల కాంగ్రెసు ప్రాయోపవేశం ఆగ్రనాయకత్రయ నివేదికపైపెడిన తీర్మానాలు ప్రచురించింది. సూతనరాజ్యాంగం షెడ్యూలులో ఆంధ్రరాష్ట్రాన్ని చేర్చాలని కోరుతూ కాంగ్రెసు హైకమాండుకు, ఇండియా ప్రధానికి శ్రీ హరిసర్వోత్తమరావుగారు పంపదలచిన రాయబారపత్రం కార్యవర్గం ఆమోదించింది.

చెన్నపురి భవిష్యత్తును గురించి పొడసూపుతున్న కొన్ని అనుమానాలను నివారించుకొనేందుకై శ్రీయుతులు పట్టాభి సీతారామయ్య, హరిసర్వోత్తమరావు, పున్నయ్యశాస్త్రి, బావిశాల గోపాలకృష్ణయ్యగారలతో ఒకరాయబారపత్రాన్ని ఇండియా ప్రధానివద్దకు పంపడానికి వర్కింగ్ ప్రెసిడెంట్‌కు అధికార మివ్వబడింది.

కడవలోని ఆనందాశ్రమంలో ఆంధ్ర మహాసభ పేరుతో ఒక భవనం నిర్మించేందుకు గాను నాయుడుపేట కొమ్మిరెడ్డి నరసింహారావు నివేసంది 2 వేల రూపాయలు విరాళ మివ్వడానికి తీర్మానించబడింది.

మిస్టర్ అబ్దుల్ సత్తార్ రాజీనామాను ఆమోదించి ఆయన స్థానంలో మిస్టర్ ఎం. ఎ. సత్తారును సభ్యుడుగా కో-ఆప్ట్ చేసుకోడానికి మరొక తీర్మానం చేయబడింది.

ఆంధ్రజాతి మహాసభను జరపాలని నిర్ణయించడం చేత ప్రస్తుతానికి ఆంధ్ర మహాసభ సర్వసభ్య సమావేశాన్ని జరుప వలసిన అవసరం లేదని కూడా తీర్మానించబడింది.

ఆంధ్రోద్యమ పితామహుడు "దేశభక్త" శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి స్మృతి సామూహికి తెలుపుతూ ఆంధ్ర కాంగ్రెసు సంఘంతో సంప్రదించి, దేశభక్తుని స్మృతికరగిన విహ్నాన్ని నెలకొల్పేందుకై కృషిచేయడానికిగాను వర్కింగ్ ప్రెసిడెంట్‌కు అధికారమివ్వబడింది.

చెన్నపురి సమస్యను పరిష్కరించడానికి సరిహద్దు సంఘం

వెంటనే నియమించదగునని శ్రీ గుమ్మిడిదల వెంకట సుబ్బారావుగారి సూచన

రాజమండ్రి, ఆగస్టు 14—శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారు 'ఆంధ్రప్రభ విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆంధ్రరాష్ట్ర సమస్యను గురించి క్రిందివిధంగా తెలియజేశారు:

"అగ్రనాయక త్రయనివేదికలో రెండురకాల నున్నవి అందులోటి తాత్కాలిక సరిహద్దులలో వెంటనే ఆంధ్రరాష్ట్రి ఏర్పాటవలె ననటం. రెండవది చెన్నపురిపై ఆంధ్రులు తమ హక్కులను వదలుకొనవలె ననటం ఈ రెంటిలో మొదటి అంశాన్ని దాదాపు ఆంధ్రులెల్లరూ అంగీకరించారు. రెండవ అంశాన్ని గురించే ఆంధ్రులలో భేదాభిప్రాయాలు కలుగుతున్నవి.

"ఈ రెంటిలో మొదటిదానికి అంగీకరిస్తూ చెన్నపురిపై ఆంధ్రులు తమ హక్కులను వదలుకొనవలెనన్న షరతు న్యాయంకాదని సహేతుకంగా నిరూపించ గలిగినచో ఈ షరతును అనవసరమైనంతవరకు వదలించి, వెంటనే ఆంధ్రరాష్ట్రం నిర్మాణం కావడానికి అవకాశ మున్నదని యిటీవల నేను ఢిల్లీలో జరిపిన సంభాషణవల్ల భావించితిని అగ్రనాయకత్రయం సిఫార్సులను లోగడ వర్కింగ్ కమిటీ ఆమోదించినా, తిరిగి ఈ విషయమై పునరాలోచన చేయుటకు వీలు లేకపోవునని ఒక వర్కింగ్‌కమిటీ సభ్యుడు నాతో చెప్పారు."

ప్రశ్న:—ఈ తీర్మానాన్ని సవరించడానికి ఇదివరకు [illegible] ఎంతవరకు [illegible] సహాయకారి కాగలదు?

జవాబు:—విజయవాడసభ చేసిన నిర్ణయంలో చెన్నపురిని తెలుగువారికి ఇవ్వవలెనని ముఖ్యంగా [illegible] చరిత్ర ఎట్టిదైనా 1947 వ సంవత్సరం ఆగస్టు 15 వ తేదిని జరిగిన [illegible] రాష్ట్ర విభజనలో కాంగ్రెసు పెద్దలకే [illegible] కలిగించినట్లు [illegible] చెన్నపురిని విభజించనిచో [illegible] విభజించవలెనే [illegible] విడుదల [illegible] తర్వాత 'ఆంధ్రప్రభ' వ్రాసిన సంపాదకీయము [illegible]

ప్రశ్న:—ఇందుకు [illegible] మార్గం [illegible]

జవాబు:—నాకు తోచిన మార్గము [illegible] (1) చెన్నపురిని [illegible] (2) [illegible] తాత్కాలికంగా [illegible] (4)

(మిగతా 8 వ పేజీలో)

(7 వ కాలం తరువాయి)

కనీసం చెన్నపురి విషయమై మ్యాకమే వెంటనే సరిహద్దు సంఘాన్ని ఏర్పాటుచేసి దాని నిర్ణయాన్ని మేమందరం శిరసావహిస్తామని నమ్మ చెప్పడం. ఈ మూడిట్లో మొదటిదే ప్రస్తుత పరిస్థితిలో పుత్తమోత్తమమని నాయభిప్రాయం.

ప్రశ్న:—[illegible] ఆంధ్ర మహాసభ [illegible]

జవాబు:—[illegible]

ప్రశ్న:—[illegible]

జవాబు:—[illegible]

ఆంధ్ర ప్రభ
వివిధ వ్యాసానుబంధం

కాంచీపురం—ఒకనాడు దక్షిణ భారతంలో బౌద్ధ, జైనమతాల కేంద్రం

రచన
డాక్టర్ మీనాక్షి
ఎం. ఏ., పి. హెచ్. డి.

పురాతత్వ వస్తువేదిలకు కాంచీపురంలో బౌద్ధ విహారమనేదానిని ఇంతవరకు కనుగొనలేకపోయినా అక్కడ బౌద్ధ సంస్కృతికి చెందిన చిహ్నాలుమాత్రం అందందు చెదురుగా కనబడుతున్నవి. బౌద్ధమతం దక్షిణ భారతంలో వ్యాపించిన తొలికాలంలో కాంచీపురంలో బౌద్ధవిహారాలు అనేకం వెలసినమాట నిజం, అందుచేత విహారాలు అన్నీకాకపోతే కొన్నిఅయినా పూర్తిగాకాకపోతే వాటి పునాదులయినా నేలలో 15 అడుగుల లోతున కనబడవచ్చునని చరిత్రకారులు ఊహిస్తున్నారు. విహారాలు ఉండవచ్చునని సూచనలు కనుపించినచోట నేలను త్రవ్వితే అవి తప్పక కనబడగలవు.

కాంచీపురంలో బౌద్ధవిహారాలు ఉన్నవని ఊహించి వాటి విషయమై మొట్టమొదట తీవ్రంగా కృషిచేసినవారు వ్యక్తియ శ్రీ గోపీనాథరావుగారు. ఈ విషయమై ఆయన జరిపిన పరిశోధనా వివరాలను ఇండియన్ "అంటిక్విటీ"లో ప్రకటించారు.



బహుబలి
కయోత్సర్గ భంగిమలో పద్మాసనంపై నిలుచున్నట్టు చెక్కబడిన విగ్రహం

ఇటీవల కాంచీపురంలో కనుగొనబడిన బుద్ధ విగ్రహాల వివరాలు క్రింది విధంగా పేర్కొనబడినవి:

(1) ఏకాంబరేశ్వరాలయ తూర్పు ప్రాకారానికి వెలుపల కట్టబడివున్న బుద్ధుని విగ్రహాన్ని కాంచవచ్చు. దీనిని "పరినిర్వాణ బుద్ధుడు" అని అంటారు. విగ్రహముఖం శిథిలమైపోయింది. విగ్రహానికి వెనుకఉన్న ప్రభ, ఉష్ణీషం, విగ్రహం తలక్రింద, పాదాలక్రింద ఉన్నమెత్తలు, పాద పీఠిక, విగ్రహంలో గమనించదగ్గవి. విగ్రహం సుమారు రెండడుగుల ఎత్తువుంటుంది.

(2) ఆలయంలోని నందనవనంచుట్టూ ఉన్న ఉత్తర ప్రాకారం లోపలివైపున దాంట్లో క్రింద ఆసీనుడైవున్న బుద్ధుని విగ్రహాన్ని గాంచ ముగ్గురు కావచ్చు.

(3) ఏకాంబరేశ్వరుని దక్షిణ ప్రాకారపు గోడ మీద దక్షిణ ద్వారానికి కుడిప్రక్క ఆసీనుడైనట్లు చెక్కబడ్డ ఏడు బుద్ధవిగ్రహాలు ఉన్నవి. ఈ విగ్రహాలు అన్నీ ఒకే రాతిపై చెక్కబడినవి.

దీనిని చూడగా ఇక్కడ ఒకప్పుడు బౌద్ధ విహారాలు ఉన్నట్లు, వాటి శిథిలాలను ప్రాకార నిర్మాణానికి వినియోగించినట్లు తెలుస్తున్నది.

శివాలయంలో అక్కడక్కడ కనబడుతున్న బౌద్ధ శిల్పాల శిథిలాలు ఒకప్పు డిక్కడికి సమీపంలో వెలసిన బౌద్ధాలయానికి చెందినవని ఊహింపవచ్చు.

(4) శివకంచి పోలీసు స్టేషన్ ఆవరణలో వృక్షచ్ఛాయన పద్మాసనాసీనుడైన బుద్ధుని విగ్రహం మెరుగు పెట్టిన నల్లరాతిపై చెక్కబడి వున్నది. ధ్యానావస్థలో ఉన్నట్లు చిత్రించబడ్డ ఈ బుద్ధవిగ్రహం గంభీరంగా ఉన్నది

(5) కామాక్షి దేవాలయంలోని లోపలి ప్రాకారంలో నిలుచున్నట్టుగా చెక్కబడిన బుద్ధుని విగ్రహం ఉన్నది. ఈవిగ్రహం యెత్తు ఎనిమిది అడుగులు. ఎడమ భుజంపైనుంచి క్రిందివరకు వ్రేలాడుతున్న ఉత్తరీయాన్ని ధరించి బుద్ధుడు ఉపదేశం చేస్తున్నట్లుగా ఈవిగ్రహం చిత్రించబడింది. కాని, ఈవిగ్రహం చేతులు విరిగిపోయినవి. ఇది సింహళంలో కనబడే బుద్ధ విగ్రహం వంటిది ఈ విగ్రహం తరువాత చెన్నపురిలోని మ్యూజియమ్‌కు చేర్చబడింది.

(6) కామాక్షి ఆలయం బహిఃప్రాకారంలో రెండు బుద్ధ విగ్రహాలు ఉన్నవి. అవి బాగా శిథిలమై పోయినవి. వాటి తలలు యెక్కడా కనుపించడంలేదు రెండు విగ్రహాలు బుద్ధుడు ఆసీనుడైనట్లు చెక్కబడినవి. అవి చెరువుదగ్గర పడివున్నవి

(7) కామాక్షి ఆలయం సమీపంలో ఒక తోటలో బుద్ధుడు ధ్యానముద్రలో వున్నట్టు చెక్కబడ్డ పెద్ద విగ్రహం ఉన్నది.

(8) వచ్చుచున్న హైస్కూలువద్ద "కరుకైమల్ అపర్ణ అమ్మన్" గుడి వున్నది. ఈ ఆలయ ప్రాకారంలో రెండు బుద్ధ విగ్రహాలు ఉన్నవి. ఒకటి బుద్ధుడు యోగారూఢుడై వున్నట్లు చెక్కబడింది. రెండవది బుద్ధుడు పద్మాసనాసీనుడై భూస్పర్శ ముద్రాహస్తుడుగా ఉన్నట్లు చిత్రింపబడింది. ఈ రెండు విగ్రహాలు మంచిస్థితిలోనే వున్నవి.

ఇంతవరకు వివరించిన విగ్రహాలు అన్నీ నల్లరాతిలో చెక్కబడినవే. గుంటూరుజిల్లాలోని అమరావతిలో, నాగార్జునకొండలో ఉన్న విగ్రహాలు నల్లరాతితో చెక్కబడ్డవికావు. ఒకటిరెండు తప్ప కక్కిన విగ్రహాలన్నిటిలోను ఇటీవలి శిల్ప లక్షణాలు కనబడుతున్నవి. అక్కడక్కడ చెదురుగా కనబడే కొన్ని విగ్రహాలతప్ప అమరావతిలో విగ్రహాలవలె జాతకకథలను వర్ణించే విగ్రహాలు కాంచీపురంలో కనబడవు. బౌద్ధ సంస్కృతికి చెందిన చిహ్నాల పరిశోధన విషయమై కాంచీపురంలో విశేషంగా కృషి చెయ్యవలసివున్నది.

ధ్యాన బుద్ధ
శివకంచి పోలీసుస్టేషన్‌లో వున్న విగ్రహం

జైన దేవళాలు

జైనులు 24 మంది తీర్థంకరులను (మహాపురుషులు) ఆరాధిస్తారు. విశ్వార్పణులై వీరి విగ్రహాలు దేవళాలలో ప్రతిష్ఠింపబడ్డాయి. తరచుగా ఒక్కొక్క తీర్థంకరునకు ప్రత్యేకంగా ఒక ఆలయం నిర్మింపబడుతూవచ్చింది కూడా. అట్టి దేవళం గర్భాలయంలో ఆ ఒక్క తీర్థంకరుని విగ్రహం మాత్రమే వుంటుంది.

తిరుపరుత్తికుండ్రంలో గల రెండు జైన దేవళాలు మిక్కిలి చిన్నదిగా వున్నది. పల్లవరాజుల కాలంనాటిది: పెద్దది చోళరాజుల పరిపాలనారంభ దశలో నిర్మింపబడినది అయితే, దీని మంటపం మాత్రం విజయనగర రాజులకాలంలో కట్టబడినట్లు చరిత్రకారులు నిర్ణయించారు.

చంద్ర ప్రభాలయం

పెద్ద దేవళానికి ఉత్తర దిశగా చిన్నతోట మధ్యగల చిన్నదేవళంలో ఎనిమిదవ తీర్థంకరుడైన చంద్రప్రభుని విగ్రహంవున్నది.

ఈ దేవళం కంచిలోగల శివ, విష్ణ్వాలయాల నమూనాపై నిర్మింపబడినదనటానికి సందేహం లేదు. కైలాసనాథాలయం వలెనే ఇదికూడా ఇసుక రాతితో కట్టబడింది. కుడ్యకోణములలోగల దళరప స్తంభాల మూలాగ్రభాగాలపై ముంగాళ్ళనెత్తి బొబ్బపు వున్నట్లు చెక్కబడివున్న సింహాలు పల్లవరాజుల కాలంనాటి శిల్పసంప్రదాయాన్ని స్పష్టంగా చాటుతున్నవి.

వైకుంఠ పెరుమాళ్ ఆలయానికివలెనే ఈ దేవళపు ఉపరిభాగంపై కూడా ఇటుక సున్నములతో నిర్మింపబడిన విమానం వున్నది. నేలమీదనుండి పై అంతస్తుకు మెట్లున్నవి ఈ పై అంతస్తుమీదగల మందిరంలోనే చంద్రప్రభుని విగ్రహం వున్నది. ఇటీవల ఈ విగ్రహానికి దళసరిగా సున్నం పూయబడింది. మరొక రెండు జైన విగ్రహాలు—పఱపరాతితో చెక్కబడిన పుంకనాదుని విగ్రహం, నల్లరాతితో చెక్కబడిన వర్ధమానుని విగ్రహం—ఆ మంటపంలోనే చంద్రప్రభుని విగ్రహానికి ఇరుప్రక్కల ప్రతిష్ఠింపబడి వున్నవి. ఇవి ఇటీవల ఎప్పుడో ప్రాసించబడినవి

ఎన్నవురి కాలంనాటి దక్షిణ దేవాలయాలన్నింటివలెనే చంద్రప్రభాలయంకూడా అప్పుడప్పుడు కొద్దిగా మరమ్మతు చేయబడుతూ వచ్చింది. ఏమైనా దీని నిర్మాణంలో ప్రదర్శిత జైన శిల్ప సంప్రదాయాలను శ్రద్ధగా పరిశీలించినట్లయితే ఈ దేవాలయం క్రీస్తుశకం 700 73[illegible] సంవత్సరాల మధ్య నిర్మింపబడినట్లు స్పష్టం కాగలదు.

వర్ధమానాలయం

24 వ తీర్థంకరుడైన వర్ధమానుని విగ్రహం ఒక ప్రత్యేకాలయంలో ప్రతిష్ఠింపబడింది. దీని ఎదిరిగా గల కట్టడాలన్నింటిలోపలికి ఇది ప్రాచీనతమమైనది.

ఈ వర్ధమానాలయానికి రెండు వైపుల మరి రెండు దేవళాలున్నవి. వీటి ఒకటి పుష్పదంతునిది, రెండవది ధర్మదేవునిది.

వర్ధమాన తీర్థంకరుని విగ్రహం [illegible] చెక్కబడినది. దీని నిర్మాణం శిల్ప చాతుర్యం లబ్దే కానరాదు.

ఈ ఆలయానికి అనివున్న అర్ధ మంటపం చోళరాజైన మొదటి కులోత్తుంగుని కాలంలో (క్రీస్తు శకం 1070 — 1120) నిర్మింపబడి వుంటుంది

వర్ధమానాలయంలోగల శిల్ప విశేషాలలో సంగీత మండపం ముఖ్యమైనది. సంగీత సభలకై నిర్మింపబడిన ఈ మంటపం చుట్టూ స్తంభాలు వున్నవి. దీని పైకప్పు లోపలి భాగం విజయనగర రాజుల కాలంలో రూపొందించబడిన వర్ణ చిత్రాలతో అలంకరింపబడి వున్నది. మంటప స్తంభాలుకూడా ఏ విధమైన అలంకారాలు లేక విజయనగర రాజుల కాలంనాటి శిల్ప సంప్రదాయాన్నే చాటుతున్నవి.

సంగీత మంటపం పైకప్పు లోపలిభాగంపై చెక్కబడివున్న ఒక శాసనంలో ఆ మంటపాన్ని రెండవ బుక్కరాయలవద్ద మంత్రిగావుండిన నెరసిన ఇరుగప్ప సేనాని, తన గురుదేవుడైన పుష్పసేనుని కోరికపై క్రీస్తుశకం 1387-1388 వ సంవత్సరంలో నిర్మింపజేసినట్లు, సంగీతాని సభలను జరిపించడానికి అనువుగా దీని నిర్మింపబడినట్లు అందుచేతనే దానికి సంగీత మండపమని పేరు పెట్టబడినట్లు లిఖి వ్రాయబడి వున్నది.

ఈ మంటప స్తంభాలలో ఒకదానిపై దానిని నిర్మింపజేసిన ఇరుగప్పసేనాని విగ్రహం చెక్కబడి వున్నదికూడా. తన గురుదేవుడైన పుష్పసేనునకు శిష్యత్వం చేసిన ఫలితంగా ఆయనకు అబ్బిన వినమ్రత, భక్తిసారవశ్యం, యోగనిష్ఠ ఈ విగ్రహంలో ఉట్టిపడుతున్నట్లు చిత్రించబడ్డాయి.

వర్ణచిత్రాలు

వర్ధమానుని దేవళంలోవున్న వర్ణ చిత్రాలు కావ్య దృష్టిలోను, కళాదృష్టిలోను అజంతా వర్ణ చిత్రాలకు సాటి రాకపోయినా, జైనసిద్ధాంతాలకు పురాణాలకు సంబంధించినంతవరకు ఇవి చాలా అమూల్యమైన వనడంలో సందేహంలేదు.

సంగీత మండపం లోకప్పుపైనవున్న వర్ణ చిత్రాలు ఉత్తరం నుండి దక్షిణానికి ఒకటి, తూర్పునుంచి పశ్చిమానికి మరొకటి — రెండు వరుసలగా చిత్రించబడివున్నవి ముఖమంటపం లోకప్పుపైకూడా వర్ణచిత్రాలు కలవు ఈ చిత్రాలు వరుసలువరుసలుగా అమర్చబడి వున్నవి. ప్రతి రెండు వరుసలకూ మధ్య గట్లు పెట్టబడివున్నవి. ఈ గట్లపైన ఏ సంఘటనలో ఈ చిత్రాలు రచింపబడినవో వివరింపబడివున్నది.

ఈ చిత్రాలలో వర్ధమాన, వృషభదేవ, నేమినాథుల అవతార విశేషాలు ప్రధానంగాను, సమవసరణం మున్నగు జైనతత్వాలు ఉల్లేఖింపబడ్డవి.



పరినిర్వాణ బుద్ధ
ఏకాంబరేశ్వర దేవాలయం ప్రహరీగోడపై చెక్కబడివున్న విగ్రహం

కంచువిగ్రహాలు

తిరుపరుత్తికుండ్రంలోని కంచువిగ్రహాలను గురించి ఒక్కమాట చెప్పవలసివుంది. వీటిలో జైనయక్షుల, యక్షిణుల తీర్థంకరుల విగ్రహాలు ఎక్కువగా వున్నవి. వీటిలో ఒక్క విగ్రహంకూడా 12 వ శతాబ్దానికి ముందుదని కనిపించదు. వీటిలో బాహుబలి విగ్రహం అనంతనాథ విగ్రహం చాలా అపూర్వమైనవి. బాహుబలి విగ్రహం చాలావరకు మైసూరు సంస్థానం శ్రవణ బెళగొళలోవున్న గోమటేశ్వరుని మూర్తిని పోలివున్నది.

ఈ జైనవిగ్రహాలన్నీ హిందూ విగ్రహాలలాగే పూజార్హతకి కలిపిస్తున్నవి. వీటిని తేటపరిచినా ఏకి సూక్ష్మ పరిశీలన అవసరం.

మసీదులు

కాంచీపురంలో హిందూ దేవాలయాల ప్రక్కనేవున్న మసీదులు అక్కడి మహమ్మదీయుల స్వల్పకాల పరిపాలనను మనకు స్ఫురింపజేస్తాయి.

కంచిలో దాదాపు 12 మసీదులున్నవి. వాటిలో ఏకాంబరేశ్వరాలయం ఎదుట వున్నది ప్రాచీనతమం. దర్శనీయం కూడా. ఈ మసీదు లోపలి భాగాలను పరిశీలించగా, ఇది మొదట హిందూ దేవాలయమో, మండపమో అయి వుంటుందని, అటుతర్వాత మసీదుగా మార్చివేయబడి వుంటుందని గ్రహించవచ్చు. దీనికి కారణం, దాని స్తంభాలూ, వాస్తు పథకమూ నిస్సందేహంగా హైందవపద్ధతిని పోలివుండడమే.

పెరియ పెరుమాళ్ కోయిలకు అనుకొని మరొక ప్రాచీనమైన మసీదు వున్నది. శివకంచి పోలీసుస్టేషనుకు సమీపంలో వేరొక మసీదు కలదు.

కంచిలోని ఈ మసీదుల నిర్మాణానికి సంబంధించిన శాసనాలు, ఇతిహాసాలు సేకరించి, క్రమబద్ధమైన పరిశోధన జరిగే ఎంతవరకూ అక్కడి మహమ్మదీయుల పరిపాలనచరిత్ర విదితం కాగలదు



అనంతనాథ
పద్మాసనంపై నిలబడివున్న 14 వ తీర్థంకరుడు

తిరుపతి వెంకటేశ్వరస్వామి

ఆభరణాలు - విలువ కోటికిపైగా

(మన విలేకరి)

తిరుపతి, ఆగస్టు 14—

తిరుపతికి గత శుక్రవారంనాడు మద్రాసు ఆరోగ్యశాఖా మంత్రి డాక్టర్ టి. యస్. యస్. రాజన్ వచ్చారు. తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించారు. పిమ్మట ఆయన స్వామి ఆభరణాలను పరిశీలించారు. మద్రాసు ఉమ్మిడి కంపెనీ వరాలు స్వామివారి ఆభరణాలకు విలువ వేశారు. స్వామినగల విలువ ఒకకోటి రూపాయలకు పైబడి వుండవచ్చునని వారు అంచనా కట్టారు.

డాక్టర్ రాజన్ తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర అనాథ శరణాలయాన్ని, అనాథ బాలబాలికల శరణాలయాన్ని చూశారు.

తిరుమల తిరుపతి దేవస్థానకమిటీ అధ్యక్షులు శ్రీ కె. వెంకటస్వామి నాయుడు, కమిషనర్ శ్రీ సి. వీరాస్వామి నాయుడు, పేష్కార్ శ్రీ వి అన్నారావు గార్లతో కలిసి దేవస్థాన ఖజానాను చూశారు.

దేవస్థానంవారు ఆర్ట్సు కళాశాలకంటె మన వైద్య కళాశాలను స్థాపించడం ఎక్కువ అవసరమని మంత్రి చెప్పారు.

చలన చిత్ర పరిశ్రమ భావి

("ఆంధ్రప్రభ" లండన్ కార్యాలయం నుండి)

ఇండియన్ మోషన్ పిక్చర్ సొసైటీ అధ్యక్షుడు, బొంబాయి పిక్చర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు అయిన రాయ్‌బహదూర్ చునిలాల్ లండన్‌లోని వార్తాపత్రికా రచయితలు సావోయ్ హోటలులో సన్మానంచేసిన సందర్భాన ప్రసంగిస్తూ భారతీయ చలనచిత్ర పరిశ్రమ నేడు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

ఈ విందు సన్మానంలో బ్రిటిష్ ఫిలిం పరిశ్రమలోని ప్రముఖులు, విదేశ రాయబారులు కూడా పాల్గొన్నారు లండన్‌లోని బర్మా రాయబారి కూడా వచ్చారు.

రాయ్ బహదూర్ చునిలాల్ ఈ సందర్భంలో అన్నదిది:

"ఇండియాలో మునుపున్న బ్రిటిష్ ప్రభుత్వం, ఇప్పుడు అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారతీయ చలనచిత్ర పరిశ్రమాభివృద్ధిని సరిగా గుర్తించడం కాని, బ్రిటిష్ ఫిలిం నిర్మాతలకు తరహా అవసరమైనపుడు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ ఎటువంటి యున్ని అర్థించగలరు.

అమెరికాలో చిత్రాలు అమ్ముకునే నిర్మాతలకు ఏవైతే ఉన్నవో ఇండియాలో ఒక్క కాని ఆయా సహాయంగా గాని, అప్పుగా గాని సంపాదించడానికి అవకాశంలేదు.

"బ్రిటన్‌లో 6 000 సినిమా హాలున్నాయి అమెరికాలో 22 000 సినీమాహాళ్ళున్నాయి. కాని 40 కోట్ల జనాభాగల ఇండియాలో 1 800 సినిమాహాళ్ళు మాత్రం వున్నాయి

'ఇండియాలో చలనచిత్ర నిర్మాతలు ఎదుర్కొంటున్న ముఖ్య ఇబ్బంది సెన్సార్ నిబంధనలు. కేంద్ర పరిధి, సెన్సార్ బోర్డు లేకపోగా, ఒక రాష్ట్రంలో సెన్సారు ఆమోదించిన చిత్రం మరొక రాష్ట్రంలో నిర్బంధ విశేషాలు పొందుతున్నది.

పెక్కుమంది భారతీయ నిర్మాతలు విదేశాలలో ప్రదర్శింపదగు చిత్రాలు నిర్మించాలని అభిలషిస్తున్నారు. ఇందుకోసం పెద్ద బడ్జెట్లున్నవి. బ్రిటిష్ ప్రజలకోసం ప్రత్యేకంగా ఇండియా చిత్రాలు చేసినగాని వెంటనే [illegible] పెట్టాలని నిర్ణయించారు. ఆయన నా మాదనను లోనిపెట్టారు."

సత్యం పేరంగా యూరప్‌లో వర్తించపడిన శ్రీ చునిలాల్ ఈ వేసవిలో ఇండియాకు తిరిగి వస్తారు.

పాకిస్థాన్ ముస్లింలీగ్ అధ్యక్షుని ఆస్తి

రక్షణోద్యోగి స్వాధీనం

లక్నో, ఆగస్టు 20—

శరణార్థుల ఆస్తిపాస్తులను సంబంధించిన అసిస్టెంట్ రిజిస్ట్రారు లక్నోలో 250 గృహాలను, 23 దుకాణాలను, దాదాపు 2 లక్షల రూపాయల విలువగల దస్తీని శరణార్థుల ఆస్తిరక్షణోద్యోగి శుక్రవారంనాడు స్వాధీనం చేసుకున్నారు.

పాకిస్థాన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు చౌదరి ఖలీకుజ్జమాన్, పాకిస్థాన్ ఆస్తిరక్షక అధికారి మున్నగువారి ఆస్తులు కూడా ఇందులో వున్నవి.

స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవంనాడు హిందూస్థాన్‌ప్రదేశ ప్రభుత్వం 50 మంది ఖైదీలను విడుదల చేసింది.

బాటా పాదరక్షలలో మేటి
బాటా పాదరక్షల కవియేసాటి!
బాటా షూస్ కంపెనీ
వలూరు ఆంధ్ర

HVM. 104-193 TL

పరిత్యక్త—"ఆంధ్రప్రభ" కొత్త సీరియల్

మానవ ప్రకృతి అతి విచిత్రం. మహాజటిలం. కొన్ని సందర్భాలలో ఇది స్థాణువువలె జడస్వభావం ధరిస్తుంది. కొన్ని పరిస్థితులలో నవ చైతన్యప్రదీప్తమై అగ్నిజ్వాలవలె వెలుగొందుతుంది. ఇట్టి విపరీత సందర్భాలలో విజ్ఞత, సంస్కృతి సంపాదించి అది మహోన్నత కీర్తిశిఖరాలకు ఎగబ్రాకుతుంది. అవివేకం, దుర్బలత్వం అవకాశాన్ని సంఘటిస్తుంది ఈ పరమసత్యాన్ని నిరూపించేదే 'పరిత్యక్త' నవలలోని ఇతివృత్తానికి ప్రాతిపదిక. —ఎడిటర్

ఆ రోజున మూడింటికి శ్రీనివాసులునాయుడుగారి అమ్మాయి పెళ్ళిసందర్భంలో పెద్ద విందు జరిగింది. ఆ విందుకు వచ్చినవారిలో ఆంధ్రు లెందరో, తమిళులంత వున్నారు. నాయుడుగారు అసలు ఆంధ్రుడు. కాని మద్రాసుకు ఆయన తాతగారు ఏనాడో వలసవచ్చి స్థిరపడ్డారు. తాతగారు ప్రారంభించిన సన్నకారు వ్యాపారాన్నే తండ్రి కొడుకు ఆపై తాను సాగించాడు. పైగా ఇంకా నాయుడు రకాల వ్యాపారాలు ఏర్పాటుకొన్నారు. అంతకంటె ఎక్కువగా [illegible] సంపాదించారు. ఆయన తెలుగు మాట్లాడినా అరవం యాస పూర్తిగా కనిపిస్తుంది. అరవం మాట చెప్పనే అక్కర్లేదు. అచ్చంగ గంగాప్రవాహం.

ఆయనకు తెలుగువారు అరవ సోదరులూ, ఆంధ్ర సోదరులూ మాత్రమే కాదు ఇతర రాష్ట్రాలవారు, ఇతర జాతులవారూ వున్నారు.

కనకనే అది "సినిమా ప్రీవ్ షో విందు" లాగ—అన్ని వ్యాపారాల ప్రతినిధులతోను దర్శన రమణీయంగా కళకళలాడింది. ఈ కోసం కిరాణికొట్లిల్లా ముస్తాబైవచ్చిన కొందరు. సినీ తారలు మరింత వన్నె తెచ్చారు.

విందు సందర్భంలో నాయుడుగారు పొద్దుపోయేంత వారిని స్వయంగా పలకరించి [illegible] చేస్తూ వచ్చారు. కేటరింగ్ [illegible] హోటల్ వారిది అయినా, అతిథులకు అది ఆనందం హెచ్చు దగ్గరు లేకుండా ఒకసారి హోటల్ ఏజంటును హెచ్చరిస్తూ—విందుకు వెంటనే జరగనున్న నాట్యప్రదర్శన కంతాయింపు చేస్తూ, "కళాదానం" అంటే ఇలాగే వుంటుందేమో నవిపించాడు.

విందుకు వచ్చినవారిలో కృష్ణస్వామి ఒకడు. కృష్ణస్వామి ఒక మోటర్ కార్ల కంపెనీలో పని చేస్తున్నాడు. మంచి ఉత్సాహవంతుడైన యువకుడు.

శ్రీనివాసుల నాయుడుగారికి ఈ ఎర్రనే అమెరికానుంచి కొత్తగా తెప్పించిన కాడిల్లాక్ కారు ఒకటి అమ్మాడు.

శ్రీనివాసులనాయుడుగారు కృష్ణస్వామిరాగానే కరచాలనంచేసి ప్రక్కనున్న స్నేహితుడితో "ఇలే బాహాటైన చిన్నవాడండి, కొత్తకారు కొనేందుకి బోధచేసింది తక్కువగా ద్దు సుబ్బిన ఏటాన్లను తరిమివేసి 19,500 రూపాయలకి కాడిల్లాక్ కారు అంటించాడు" అన్నారు.

"మీరదు మహానుభావా" అన్నాడు కృష్ణస్వామి.

రోవంతవెళ్ళి— ఒక టేబుల్‌దగ్గర కూర్చున్నారొకరు. "హల్లో" అంటూ ఇండియన్ నేషనల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ బ్రాంచి మేనేజరు కాంతారావువచ్చి పలకరించాడు.

ఉభయుల పిండువయంలో రోకరి రామాయణం చెప్పుకొన్నారు. కాంతారావు శ్రీనివాసుల నాయుడుగారికి కొంచెం దూరపుబంధువే. అయినా ఈ పెళ్ళి పేదపెళ్ళి మరింత సన్నిహితుడైనాడు. అతడే కేటరింగ్‌కు హోటల్‌ను కుదిర్చాడు. నాట్య ప్రదర్శనకు ఏర్పాటు చేశాడు. రంగురంగుల విద్యుద్దీపాల అలంకారాలు కంతాయింపు చేశాడు.

కృష్ణస్వామి, కాంతారావు కూడా బి. ఏ. తరగతిలో సహాధ్యాయులు. కనకనే వారికి గాఢ మైత్రి.

విందు ముగిసిన తరువాత నాట్యప్రదర్శన జరిగినపుడు కూడా ఇద్దరు ఒక చోటనే కూర్చున్నారు.

వేదిక కాన్పున్న చోటుకు ప్రక్కనే ఒక అమ్మాయి కూర్చొని ప్రక్కనున్న యువతితో మాట్లాడుతూ వుంది.

నవయౌవనపు పొంగులలో [illegible] తేజోవిశాల ఫాలభాగం. నొక్కునొక్కుల కోకులు. [illegible] అందాన్ని అవహసించే కళకళ్ళాడు. [illegible] మెరిసే [illegible]—అట్టిన చిన్న నకి అందంగా వంగి [illegible] మైసూర్ సిల్కు జాకెట్—ఆ అందానికి మరింత శోభ తెచ్చు [illegible] దృష్టిని ఆకర్షించింది. అమ్మాయి పాటు కరిగించిన ఆమె చేసి చూసి కృష్ణస్వామి విస్మయ విస్ఫారిత నేత్రాలతో "హాయీ! ఎవరా దేవత?" అని అడిగాడు.

'ఏకంటికి దేవతలా కనిపిస్తోందేమో—!' అన్నాడు.

"నిజంగా" అన్నాడు కృష్ణస్వామి.

"ఆమె నటరాజన్‌గారి అమ్మాయి రాజ్యలక్ష్మి. ఏకాదశి చిత్రం వాళ్ళ నాయనతో దేశమంతా తిరిగి వచ్చింది. బెంగాలీ, హిందీ, మరాటీ, గుజరాతీ— కొంకిణి ఇంకా ఏమేమో తీయపోవున్న భాషలన్నీ తెలుసునట.'

'నటరాజన్‌గారి అమ్మాయీ! ఎప్పుడో. ఎక్కడో చూసిన జ్ఞాపకం వుంది. ఎరిగా గుర్తు లేదుకాని—"

'ఏదో ఒక వికసిత ప్రాక్పరిచయాన్ని స్ఫురింపచేసుకొని మాట్లాడాలని చూస్తున్నావేమో?"

'అది కాదోయ్ — అసలు సంగతి చెబుతున్నా. కాని నిజం చెప్పనా? నన్ను పూర్తిగా వివశమైంది ఆ పిల్లను చూడగానే."

ఇంతలో ప్రదర్శన ఇంకా ప్రారంభం కాలేదు

ఆ అమ్మాయి ఇటు చూసింది. కాంతారావు వెంటనే "నమస్తే" అన్నాడు.

"నమస్తే. జ్ఞాపకం ఉన్నానా కాంతారావుకీ" అంది.

"ఉన్నావు తల్లీ. నిన్ను మరిచిపోగలనా! క్రిందటి సారి మీ అక్కయ్య పెళ్ళిలో మనం కలుసుకొన్నాము కదా! ఈయన నా మిత్రుడు కృష్ణస్వామిగారు. ఇండియా ఆటోమొబైల్స్ కంపెనీలో పని చేస్తున్నారు.

హాయీ! ఈమె శ్రీమతి రాజ్యలక్ష్మి. రెనోల్డ్స్ సోప్స్ (సెనిటరీ) డిస్ట్రిబ్యూటర్ నటరాజన్‌గారి అమ్మాయి" అంటూ ఉభయులను ఒకరికొకరిని పరిచయంచేశాడు.

అవిడ నమస్తే అంటే ఇతను నమస్తే అన్నాడు.

"ఆయన కాలేజీలో చదువుకొంటున్నపుడు క్రికెట్ ఆడేవాడు. ఆ ఆట స్కోరు చూడ్డానికి మా నాయనను తెలియకుండా పత్రిక తీసుకు పారిపోయిన చిన్ననాటి రోజులు నాకింకా జ్ఞాపకం వున్నాయి' అంది రాజ్యలక్ష్మి.

'క్రికెట్ ఆట ఎనాటి మాటో - మీకింకా జ్ఞాపకం వుండడం ఆశ్చర్యమే. నేను మరిచే పోయాను' అన్నాడు కృష్ణస్వామి.

ఇంతలో ప్రదర్శన ప్రారంభమయింది సంభాషణకు అంతరాయం ఏర్పడింది. ప్రదర్శన జరుగుతున్నంతసేపూ కూడా కృష్ణస్వామి మనస్సు మనస్సులో లేదు. రాజ్యలక్ష్మి పైనే వుంది. జీవితచక్రంలో 28 ఏళ్ళు గిర్రున తిరిగిపోయాయి. జీవితం లక్ష్యం ఇంతవరకు స్థిరపరచాలని డబ్బు సంపాదించాలని మాత్రమే. అయితే అది యిప్పుడు మారిపోయింది. మనస్సులో ఏదో చెప్పరాని ఆందోళన ప్రారంభమయింది తనకు ఇంతవరకు అనుభవానికి రాని శక్తులేవో హృదయంలో విప్లవం రేపుతున్నాయి.

ఒకసారి అటు చూశాడు. అబ్బా! ఆ చేతులు ఎంత కోమలంగా వున్నాయి! ఆ కపోలాలు ఎంత స్నిగ్ధంగా వున్నాయి. వాటిని తాకితేనే కందిపోతాయేమో. కెందామరలవంటి ఆ చేతులతో—ఆమె వంట చెయ్యగలదా అర్ధమైలుదూరం నడవగలదా! ఈమె భార్య కావడానికి ఏ అదృష్టవంతుడు పెట్టి పుట్టాడో. ఎవరి గృహాన్ని తన సౌందర్య ప్రభలచే ఈమె శోభాయమానం చెయ్యనుందో. ఇలాగే ఎన్నో యోచనలు ఆకాశంలో మేఘాల్లా మనస్సులో చెలరేగి సాగినై.

ఇంటర్వెల్‌లో మళ్ళీ మాట్లాడడానికి అవకాశం చిక్కింది.

"ఇప్పుడు ఇంకా చదువుకొంటున్నారా?"

"చదువు పూర్తి అయింది. ఉద్యోగంకోసం వెదుకుతున్నాను"

"మీకుకూడా ఉద్యోగం అవసరమా? నాన్నగారు తోలెను సంపాదిస్తుంటే—"

"స్వతంత్రంగా ఒక జీవనోపాధి ఆడదానికి వుండడం అవసరం. మా నాయన సంపాదనకు భాగస్వాములు చాలామంది వున్నారు.'

ఇంకా ఏదో అడగదలచుకొని మాట్లాడాలని వుంది కృష్ణస్వామికి. కాని, కాంతారావు ఏమనుకుంటాడో - ఆమెకూడా పక్షపాతమే విరుద్ధ మనుకొంటుందేమో అని తటపటాయించాడు.

ప్రదర్శన ముగిసింది. సదస్యులంతా లేచి వెడుతున్నారు. కాంతారావు నాట్యంచేసిన నారీమణుల తాంబూల సత్కారంవిషయం చూడడానికి. ఇద్దరికి నమస్కరించి, సెలవు తీసుకొని లోపలకు వెళ్ళాడు.

అప్పుడు రాజ్యలక్ష్మి - కృష్ణస్వామి - ఇద్దరే మిగిలిపోయారు. అమెకూడా అతనితో గేటు దాకా వచ్చింది.

"నాయన కారుపంపిస్తానన్నారు. వచ్చిందో లేదో కాని" అంది.

"పోనీ బస్సులోపోదాం రండి" అన్నాడు కృష్ణస్వామి.

"వద్దు మనంపెళ్ళిందాకా వుంది. కారువస్తే డ్రైవరు ఏంకావాలి" అంది.

'కాకి సందిటి మూసివచ్చినదాకనే తిరిగి వెళ్ళడంకంటె ఏమిచెయ్యగలము" అన్నాడు కృష్ణస్వామి. ఇద్దరూ గేటుకు కొంచెం ప్రక్కగా నిలబడ్డారు.

తమతమ ఇక్కటుపోసే ప్రేక్షకజనం సందడి ఇంకా తగ్గలేదు.

ఇంతలో ఏమూలనుంచి వచ్చాడో. వాళ్ళ కారు డ్రైవరు. అమ్మా అన్నాడు.

కృష్ణస్వామి గతుక్కు మన్నాడు.

"రేపో ఎల్లుండో మీరు ఒకసారి మాయింటికి వస్తే నేను ఆదివారంనాడు మీఇంటికి వస్తాను. లేకపోతే ఎక్కడికైనా షికారు వెళ్ళవచ్చు" నంటూ రాజ్యలక్ష్మి తన కారులో కూర్చుని.

"మీ ఇల్లెక్కడ?" అని అడిగింది.

"నేను ఎగ్మూరులో వుంటున్నాను."

"పోనీ కారులో మీ ఇంటిదగ్గర దిగబెట్టి ..."

"వద్దు. "నేను బస్ మీద పోతాను"—

ఆమె "గుడ్‌నైట్" అంది. కారు బయలుదేరింది. ఇతడు "గుడ్‌నైట్" అని—బస్సుమీద బయలుదేరాడు.

ఈ సమాగమానికి పిమ్మట మూడవనాడు కృష్ణస్వామి రాజ్యలక్ష్మి ఇంటికి వెళ్ళాడు. అమె ఇచ్చిన టీ త్రాగాడు.

ఆదివారంనాడు రాజ్యలక్ష్మి అతని ఇంటికి వచ్చింది ఉభయులూ బీచ్‌కివెళ్ళి— మెరీనా రెస్టారెంటులో టిఫిన్ చేసింది. ఆదియాదవరకు వెళ్ళి-అక్కడ ప్రశాంతంగా, చల్లగాలి సేవిస్తూ. తమ మనఃకవాటాలను తెరచుకొన్నారు.

"కంపెనీలో ముందు గుమాస్తాగా చేరాను తర్వాత సేల్స్‌మెన్‌గా మారాను. ఇప్పుడు సేల్స్‌మన్‌గా వుంటున్నాను. ఇప్పుడు నూటఅరవై మాపింప లిస్తున్నారు. ఇంకా జీతం హెచ్చు కానికి, పైకిరావడానికి అవకాశాలున్నాయి అని కృష్ణస్వామి తన భావిని గురించిన ఆశలను వెల్లడించాడు.

అమె "నాకు ఓ పిచ్చికోరిక. ఎక్కడో ఒక చోట [illegible] దేశాలు తిరగాలని. అక్కడి ప్రజల ఆచారవ్యవహారాలు తెలుసుకోవాలని—వారితో కలిసిమెలిసి [illegible] నాటిపత్రిక ప్రాధాన్యంలోవలె [illegible] ఆక్కడి ప్రజల జీవనసరళి ఎరిగిరించాలి వారి అభిరుచులను గమనించాలి. ఈ కోరిక ఇక తీరదేమో," అంది ఉద్వేగంతో.

ఈ సమాగమానికి పిదప రాజ్యలక్ష్మి, కృష్ణస్వామి ఎన్నోసార్లు కలుసుకున్నారు. సాయంత్రంవేళల్లో బీచ్‌పని పూర్తికాగానే కృష్ణస్వామి ఒక్కొక్కనాడు ఎవాసరిగా రాజ్యలక్ష్మి ఇంటికే వెళ్లేవాడు. రాజ్యలక్ష్మి తలిదండ్రులు కూడా ఈ సహవాసాలు ఇష్టాగోష్ఠి అక్షేపణ లేమి చెప్పలేదు.

ఓ సారి ఇద్దరూ మహాబలిపురం వెళ్ళారు. ఒకనాడు తిరుచ్చానూరు వెళ్ళారు. మరోనాడు తిరువత్తూరులై వెళ్ళారు. వేరొకనాడు తిరువతి వెళ్ళారు.

ఆదివారాల్లోనే - ఈ ప్రయాణాలు. ఆ నాడు కృష్ణస్వామి కాలక్షేపం పూర్తిగా ఆమెతోనే.

ఇద్దరిమధ్య చనువునంతో హెచ్చింది. అది క్రమేణా స్నేహాలనుంచి వారి హృదయాలలో - వారికి తెలిసో, తెలియకో అనురాగంగా రూపొందసాగింది.

ఒకనాడు బీచ్‌లో ఇద్దరూ కూడుని కబుర్లు చెప్పుకొంటూవుండగానే కృష్ణస్వామి "రాముపేటలో కొత్త బంగళాలో వాటా ఖాళీ అయింది. అక్కడకు మారాలనుకుంటున్నాను" అన్నాడు.

"అయితే నూతన గృహప్రవేశం ఎప్పుడూ?" అంది రాజ్యలక్ష్మి.

"ఒంటిగాడికి గృహప్రవేశం ఏమిటి? వాటా దానుంది. 85 రూపాయలు అద్దె. అన్ని సౌకర్యాలువున్నాయి. కనక వెళ్ళాలనుకొంటున్నాను.'

"ఒక్కరే వుండడానికి అంత అద్దె ఎందుకూ? ఏదో ఒక గదిలో తలగుడు స్నేహితులతో గడిపితే సరిపోదా?"

"ఎల్లకాలం ఒక్కర్నే వుండవలసిందేనా? ఈ జీవితం ఏకాంతవాసంలోనే సమాప్తి పొందాలా? ఇక దీనికి ఎన్నటికీ ముక్తిలేదా? ఎంగారం—"

"అయితే, జీవితవరయాత్ర సంసారమేనా?"

"కాక మరేమిటి రాజ్యలక్ష్మీ?"

"సంసారం సాగరం గుఱుం అగు. వేదాంతుల వాక్యాన్ని విస్మరించి, అందులో ఎక్కువకో దూకుతున్నారా?"

"ఈ అంపటంలో కొంతకాలం మునిగితేలాకే ఆ ముసలిపెదాంతం. ఇప్పట్లో మన వినోదం జీవితం తీసించుటకొరకే—"

"బాగానే వుంది. అయితే మురెవరినో వెంటనే పెళ్ళి చేసుకోండి. కొత్తవాటాలో ప్రవేశం అద్దిపోవుంది.'

"అంటే కొత్తవాటా ఎప్పుడొస్తుందంటున్నా పెళ్ళి?'

"మీరంటున్నది ఆ దేవా? ఇంతకీ ఎవరు చేస్తూ నూతన గృహప్రవేశ శుభాన్ని చూసి అనుభవించి ఆనందించే అదృష్టవతి—"

"మనస్సు—"

"అమ్మో! అప్పుడే నా మనసు ఈ సంసారపు గుదిబండ నంటకట్టుకొంటి. నేను భరించలేను. నా స్వేచ్ఛను చంపుకోలేను. నా అక్క జీవితసత్యం సంబరించడలేదు. అదిగో ఆ పక్షులు ఎలా ఎగురుతున్నాయో.. అలాగే నిశ్చింతగా హాయిగా ఎక్కడెక్కడికో పోగోరుతున్నాను. ప్రపంచం చూడవలసివుస్తున్నాను."

"అయితే మనం ఇన్నాళ్ళనుంచి ఒకరినొకరం ...అన్నాడు కృష్ణస్వామి. అతని కంఠం దుస్సమై పోయిన సంగతి అమె కనిపెట్టలేదు. ఆమె విశ్వాన్ని కలవరపరచక పోలేదు కూడా.

"ప్రేమించి వుండవచ్చు. కాని పెళ్ళికి అంతలో ఏం తొందర?"

ఇద్దరు అంతవరకు మునిగిపోయారు. వారి మౌనం అక్కడి నిశ్శబ్దతను మరింత గంభీరం చేసింది.

మిణుకుమిణుకుమని మునిగినదాకా సముద్రపు విన్యస్తాడూరు పెరుగుతున్నాయి. దూరాన హార్బరులో నుంచి ఒక ఓడ అప్పుడే బయలుదేరి వెళుతూవుంది.

ఇద్దరు భారమైన మనస్సులతో లేచారు. దారిలో కూడా వారు మౌనంగా రెండు మూడుసార్లు మాత్రమే మాట్లాడుకున్నారు. ఇంటిదగ్గర ఆమె "వెళ్తా" అంటూ అతని కేసి చూసింది. ఆ ముఖంలో కనిపించిన దిగులు ఆమెను కలతను చేసింది.

"నాయనతో మాట్లాడతాను. ఎందుకు అంత దిగులు ఇంతలోనే' అంది.

అతను వెడుతూ "రాజ్యా! నాకు ఉన్నంతలో నీకు ఏ లోటూ చెయ్యను. మనస్పూర్తిగా ప్రమాణచేసి చెబుతున్నాను" అన్నాడు.

ఇది జరిగిన తరువాత ఆరుమాసాలకుగాని వారికి పెళ్ళి కాలేదు.

కొంచెంగా అన్నింపుధ్యతరగతి కుటుంబంలో పున్నవానికి పిల్లనివ్వడమా అని నటరాజన్‌గారు ముందు సందేహించారు. కాని ఇంకా వెనక పెళ్ళి కావలసిన పిల్లలు పెరుగుతుండడం—ఇతగాడు బి. ఏ.. ప్యాసయి ఏదో ఉద్యోగంలో వుండడం చూసి "ఇంతకంటె ఏం[illegible] సంబంధాలు తెస్తానా! ఎందరోవచ్చాని మునిపెళ్ళవి" అని భార్య అనడంతో అయనకూడా సరే అన్నారు.

పెళ్ళియైన మూడేళ్ళకు ఆడపిల్ల—మరి రెండేళ్ళకు ఒక మగపిల్లవాడు కలిగాడు.

ఇండియా ఆటోమొబైల్స్ కంపెనీ కూడా అసాధారణంగా వృద్ధిఅయింది.

కృష్ణస్వామి సేల్స్‌మన్ పనిచేసిన ఏజన్సీ మూడింతలు పెరిగింది క్రమోన్నతి పొందాడు.

ఇప్పుడు అతని జీతం మూడు వందలు. కాలచక్రంలో పదిహేను సంవత్సరాలు గిర్రున తిరిగాయి. అయితే కంపెనీ పనులమీద దక్షిణాది తిరుగుతున్నాడు. కోయంబత్తూరు. ఉత్తరాదిని నరంపురం దాటి. అతను ఎక్కడకు వెళ్ళనే లేక పోయాడు.

విదేశాల మాట ఎలావున్నా స్వదేశంలోనైనా తిరగడానికి తీరిక కృష్ణస్వామి సంపాదించలేకపోయాడు. రాజ్యలక్ష్మికి తీరిక కొరతలోనే రోజులుగడిచి పోసాగినై. అయితే అతని మాత్రం నాటికి నేటికీ ఒక్కటే విశ్వాసం—దీని వల్ల రాజ్యలక్ష్మికి తనమీద ప్రేమ తగ్గలేదని

(సశేషం)

సినిమా సామగ్రి



ప్రొవోస్ట్
మాగ్నస్
ఇంపెరో
ఆల్ఫా
ఫ్లూరిస్ లైట్స్
మోవిమోలా
ప్రింటర్
కన్వర్టర్స్

మీ థియేటర్‌కు కావలసిన సమస్త సామగ్రి
ఉత్తర ప్రత్యుత్తరాలు హిందీ ఇంగ్లీ మరోవే
XACA (INDIA) LTD.,
Lohar Chawl, Gopal Nivas,
Bombay-2.
టెలిగ్రాములు "XACA" కోరాలు
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్ ఏజెంట్లు
సైకిలస్ సేల్స్ అండ్ సర్వీస్, గుంటూరు

భారత ఆర్థిక వ్యవస్థలో కుటీర పరిశ్రమల ప్రాధాన్యం—శ్రీ శంకరరావ్‌దేవ్

గ్రామసీమలే నిజమైన భారతదేశం, అందువల్ల నవభారత ఆర్థికవ్యవస్థ సౌష్ఠవంగా, పటిష్ఠంగా వుండాలంటే గ్రామాలలో పారిశ్రామికాభివృద్ధి విశేషంగా జరగాలి. ఇందుకు కుటీర పరిశ్రమలే ఆలంబనం. వీటిని అభివృద్ధిచేసి ప్రజల జీవనప్రమాణాన్ని పెంపొందించడమే కాంగ్రెస్,ప్రభుత్వాల కర్తవ్యమని ఈ వ్యాసంలో శ్రీ శంకరరావుదేవ్ వివరించారు.— ఎడిటర్

కుటీర పరిశ్రమల అభివృద్ధికి పరిశ్రమలంగాల ప్రయత్నాలను ఆయన అభినందించారు. చిరకాలంనుండి కుటీర పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తున్న అఖిలభారత చరఖా సంఘం, గ్రామ పరిశ్రమల సంఘం రెండూ ప్రభుత్వం నెలకొల్పిన కుటీర పరిశ్రమల బోర్డుకు సహాయం చేయగలవని ప్రకటించారు. ఈ సందర్భంలో ఒక సంపూర్ణ ప్రణాళిక ననుసరించి కుటీర పరిశ్రమలను స్థాపించడానికి వీలుగా దేశంలోగల మానవ సంపత్తిని, వస్తు సాధనాలను అమూలాగ్రంగా పరిశీలించవలసి వున్నదని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తమంత సాగించే చిన్న చిన్న ప్రయత్నాలవలన ఆశించిన ఫలితం చేకూరదని శ్రీ శంకరరావు దేవ్ సూచించారు.

ఇంకా యిలా చెప్పారు:

"జీవనవ్యయం తగ్గాలంటే ఆహారోత్పత్తి ఎక్కువ కావాలి. 1951 నాటికి ఆహార స్వయం సమృద్ధిని సాధించడం, దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి పెద్ద యంత్రాలను తెప్పించుకోవడానికి మనకుగల విదేశ మారక ద్రవ్యాలను వినియోగించుకోవడం ప్రస్తుతం అవసరమైనదే. కాని, పెక్కు ఆహార స్వయంసమృద్ధిని సాధించి సంతృప్తిగా ప్రస్తుత విషమస్థితి తొలగిపోదు. దేశంలో ఉత్పత్తి మొత్తం 10 వంతులకు పైగా పెరిగితేనే జీవనవ్యయప్రమాణం తగ్గించడం సాధ్యమవుతుంది.

"యుద్ధకాలం ప్రాతిపదికపై అనేక సమస్యలను పరిష్కరించడానికి ఇండియాప్రభుత్వం విఫలయిండింది. ఈ కృషిలో ప్రజలందరు ప్రభుత్వానికి అండగా నిలబడగలరనడంలో సందేహంలేదు. కాని, ఇండియాలో వ్యవసాయం చిన్నచిన్నకమతాల ద్వారా సాగించబడుతున్నది. ఈ విషయం ప్రభుత్వం గమనించి అఖిలాది చిన్నరైతులకు లాభకరంగా సహాయప్రణాళికలను తయారు చేయవలసి వుంటుంది. నీటి పారుదలకు చిన్నచిన్న కాల్వల నిర్మాణం, కంపోస్టు ఎరువుల తయారు మున్నగు కార్యాలను ముమ్మరంగా సాగించాలి. అందుకని పెద్దప్రాజెక్టుల నిర్మాణం అపివేయవలసి వుంటుందని భావించకూడదు.

"ఇన్‌ఫ్లేషన్ నివారణకు కొన్ని దీర్ఘకాల ప్రణాళికలను విధిని పెట్టవలసి వచ్చింది. మన ఎలనుటి వీటిలో ఏవిముందుగా ప్రారంభించాలో నిర్ణయించడానికి నేషనల్ ప్లానింగ్ కమిషన్‌ను నెలకొల్పాలి. ఒక్కు తప్పుతోనే ఈ ప్రణాళికలను అమలుజరపడం సాధ్యం కాదు. ఒక పని సాధించడానికి మనకు అందుబాటులో వుండే [illegible] విషయాలపై అని పూర్తి కాలమో కాకపోవడమో ఆధారపడి వుంటుంది.

"విస్తృతమైన ఆర్థిక విధానాన్ని అమలు జరిపే చిన్న పరిశ్రమల అభివృద్ధికి రెండు ప్రత్యేక పద్ధతులను అవలంబించాలి ముందుగా గ్రామపరిశ్రమల ద్వారా ప్రాంతీయ వ్యవసాయ సమృద్ధిని సాధించాలి. స్థానికంగా లభించగల [illegible] ద్వారా ఈ ప్రాంతాలలో నిల్వయించాలి [illegible] అట్టి పరిశ్రమలను [illegible] కావలసిన అవసరాలను తీర్చగలగాలి. ఈ చిన్న పరిశ్రమలను [illegible] పెద్ద పరిశ్రమలను నెలకొల్పి రెంటిమధ్య పరస్పర సహకారం పెంపొందించాలి [illegible]

దేశంలో ఆర్థికంగా జరిగే క్రమాభివృద్ధితో వాటికి సన్నిహిత సంబంధం ఏర్పడుతుంది. ఇందువల్ల ప్రభుత్వానికి పరిశ్రమలను కంట్రోలుచేయవలసిన భారం తప్పుతుంది. పరిశ్రమల నిర్వాహకులు పెరుగుదలకోసం యుక్తులను యోచించవలసిన పనివుండదు. నిర్వహణలో జరిగే అక్రమవ్యవహారాలు చాలావరకు తగ్గిపోగలవు. సరుకుల అమ్మకాలకు నిర్బంధంతకుండా చూసేందుకు ఉత్పత్తి ఖర్చులు తగ్గాలి [illegible] అయితే పరిశ్రమలలో ఉత్పత్తి విధానాన్ని క్రమపరచడంద్వారా ఖర్చులు తగ్గించాలికాని, కార్మికుల వేతనాలను తగ్గించరాదు

కేంద్ర పరిశోధనా సంస్థ

చిన్న పరిశ్రమలలో సాంకేతికంగా అభివృద్ధికరమైనవిధానాలను ప్రవేశపెట్టడానికి ఒక కేంద్ర పరిశోధనా సంస్థను త్వరలో నెలకొల్పాలి. వ్యవసాయకులను, గ్రామ పరిశ్రమల ద్వారాను సాధించిన అధికోత్పత్తి ప్రజలకు వెంటనే అందించడానికి వీలుగా మన రవాణా పద్ధతులను. విధానాన్ని సవరించాలి. గ్రామాలలో గల రోడ్ల వల్ల స్థానిక సంస్థలు, ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహించాలి. మానవసంపదను, వస్తుసముదాయాన్నే కాక దేశంలో గల పశుసంపదను కూడా పూర్తిగా వినియోగించుకోవాలి.

"గ్రామాలలో గల రైతులు, నేతగాళ్ళు, చర్మకారులు మున్నగు వివిధ వృత్తులవారికి తోడ్పడగల బహుళార్థ ప్రయోజక సహకార సంఘాలు దేశం అంతటా నెలకొల్పడం అవసరం. వీరందరు తమ వృత్తికర్మాలను నిర్వహించుకొనడానికి వీలుగా నియమబద్ధమైన అప్పులు యివ్వాలి ఈ సహకార సంస్థలు ధనసహాయం చేయడానికి ఒక గ్రామీణ ఆర్థిక సహాయసంస్థ వుండాలి.

"ఆకలి, అనారోగ్యాలకు ప్రతికూలంగా మనం సాగించే పోరాటం యింకా అనేక రంగాలలో సాగించవలసివుంటుంది. ఆ పోరాటం ఎందేది పొలాలలోనేకాని ప్రభుత్వ కార్యాలయాలలో కాదు. అందుచేత ప్రభుత్వోద్యోగులు [illegible] ఉద్యోగ నిర్వహణ కార్యాలయాలలోనూ యువకుల్ని రైతులకు తమ పూర్తి సహకారం నివ్వాలి. మన నాయకులు సంఘసేవకులు [illegible] ప్రజాసేవకు పూనుకోవాలి. గ్రామపంచాయితీలు, సహకారసంఘాల ద్వారానే దీనిని సాధించాలి [illegible] అధికోత్పత్తి గ్రామ [illegible] కేంద్రాలకు. సహకార సంఘాల [illegible] ఇందువల్ల ప్రజల అభివృద్ధి [illegible] కృషిచేయగలిగి చిన్న [illegible] అవసరం. కాంగ్రెసు వాదులైన స్త్రీలు, పురుషులు గ్రామాలలో [illegible] కాంగ్రెసు [illegible] విస్తృతమైన [illegible] అంతర్జాతీయమైన గ్రామ [illegible] యువకులు స్వచ్ఛందంగా నిర్వహించగల [illegible] చిన్న వ్యక్తులపైనే దేశ సౌభాగ్యం ఆధారపడివుంది

"ఆర్థిక, రాజకీయ విధానాల వికేంద్రీకరణ కోసమే [illegible] వికేంద్రీకరణ కూడా అవసరమని మనం [illegible] మరచిపోయేవుంటాము కాంగ్రెసువాదులైన స్త్రీపురుషులు కాంగ్రెసు వర్కర్లకు [illegible] కలిగివుండాలంటే గ్రామ పంచాయితీల, సహకార సంఘాల నిర్వహణలో శిక్షణ పొందడమే లక్ష్యంగా వుండాలి. అప్పుడు వారు ప్రస్తుత విషమస్థితులలో కాంగ్రెసుకు దేశానికి సేవచేయగలుగుతారు. [illegible] మానవశక్తి కే ప్రాముఖ్యంగల నూతన సంఘాన్ని నిర్మించగలుగుతారు. కొద్దిమంది అగ్రనాయకుల పైన ఆధారపడినందున ప్రయోజనం ఏమీ లేదు స్వయం సహాయంతో తమ అభివృద్ధిని సాధించడానికి ప్రజలు సుశిక్షితులు కావాలి. ప్రజలు తమంతతాము ప్రయోగములు చేయడానికి వీలుగా కాంగ్రెసు మార్గం చూపాలి.'

వృద్ధ విలాసిని

న్యూయార్కు, ఆగస్టు 18—

బ్రాడ్వే ప్రణాళికలను విశేషంగా మారగొన్న విలాసిని 70 సంవత్సరాల ఆంగ్లవనిత. ఆమె ఇటు అంతా [illegible] గులాబిలా విండి పోయింది. ఆమె జీవిత చిత్రాలను ఒక వార్తాపత్రిక ప్రముఖంగా ప్రకటించింది.

ఆమె పేరు [illegible]. ఈమె షేక్‌స్పియర్ నాటకాలలో నటిస్తూవుండేది. [illegible] నిర్మించబడిన సంగీత చిత్రం "మిస్ [illegible]"లో ఈమె [illegible] ఆ చిత్రానికి [illegible] ఈమె నటనా చాతుర్యమేనని ఆమె ప్రేక్షకులు ప్రశంసించారు.

1947లో [illegible] ఇంగ్లండువెళ్ళి ప్రశాంతంగా బ్రతుకు [illegible] కాని [illegible] చిత్రంలో నటించమని [illegible] ఆమె వాటిని అంగీకరించింది.

హఠాత్ప్రమాదం!

నైరోబి

కొంగో ప్రాంతంలో [illegible] క్రిందికి కూలంగా [illegible] కమిటీ మెంబరు ప్రముఖ [illegible] హఠాత్తుగా [illegible] పోయారు.

[illegible] ప్రమాదం ఏమీ లేకుండున [illegible]

ప్రపంచప్రసిద్ధమైన [illegible] కాంగ్రెస్ [illegible] శ్రీ కె. వి. రెడ్డి నాయుడు మంత్రివర్గం [illegible]

విూ అదృష్టము

(డబ్బు పంప నవసరములేదు)

ఒక పుస్తకము లేదా పుట్టిన తేదీ చెప్పితే దాని మీకు రాబోవు 12 నెలల వరకముల ఉచితముగా తెలియపరుస్తాము. [illegible] "నవగ్రహ కవచ్" మీరు ధరించుటకు రెండు నెలల [illegible]

W. E. TRADERS (A.P.)
P B 199, DELHI.

ఉపాహార్ [illegible] వాడండి! సర్వ చర్మ వ్యాధులు [illegible] హెడ్డాఫీసు - [illegible] పోస్టు.

బహిష్టు

ఏ కారణం వలన ఎంత కాలంగా నిలిచిపోయినా, "[illegible] రేఖని" ఉపయోగిస్తే, 24 గంటలలో [illegible] బహిష్టు అవుతుంది. అమోఘంగా పని చేస్తుంది. [illegible] గ్యారంటీడ్ రు 5.0.0.

"[illegible]" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది [illegible] మిశ్రది రు 1.4.0. [illegible] మిశ్రది రు. 2.0.0.

వి. పి. ఖర్చు 14 అణాలు ప్రత్యేకం.

శక్తి "మదన విలాస్ [illegible]" వీర్య నష్టము, నరాల బలహీనత, శక్తి హీనం, [illegible] 7 రోజులు ఉపయోగిస్తే [illegible] వెల రు 2.8.0

KAVIRAJ M. KABYATIRTHA,
79, Cornwallis Street, Calcutta 6

శుక్రశక్తి

వీర్యదౌర్బల్యము, నపుంసకత్వము పోగొట్టి సంసార సుఖము, బలము, ఉత్సాహమును అధికము చేయును. స్పెషల్ రు. 6/- చిన్న సైజు రు 4/- వి పి ఖర్చు 0-14-0

అగ్నిరాజ్

అజీర్తి, అగ్నిమాంద్యము, మొదలగు ఉదర రోగములను [illegible] రు 3/- వి. పి. ఖర్చు 0.14.0 ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.

DACCA OUSHADHALAY
LTD (A P)
56-C, Beadon Street,
CALCUTTA.
స్టాకిస్టులకు [illegible]

పెర్కిన్సు మోటారు డీసల్ ఇంజన్లు

బస్సులకు, లారీలకు అమర్చుకొని మితవ్యయముతో
అధిక లాభమును పొందండి
అన్నిరకముల లారీలకు, బస్సులకు సులభముగా అమర్చవచ్చును
పెట్రోలు తగ్గింపుకు మంచి పరిష్కారము



వివరములకు తే వ్రాయండి:— అరుణా అండ్ కో
హెడ్ఆఫీసు:—40, వైట్సు రోడ్, మద్రాసు 14
బ్రాంచీలు:—రైలుపేట, గుంటూరు, గాంధీనగర్, బెజవాడ
యీ దిగువ జిల్లాలకు ఆథరైజ్‌డ్ డీలర్సు:
తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్
హెడ్డాఫీసు:—విజయవాడ
బ్రాంచీలు:—గవర్నరుపేట [విజయవాడ]. నూజివీడు, మంగళగిరి. కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి.
మూడు మాసముల సీజన్ డిపాజిట్లు
వందరూపాయలకుపైన అంగీకరించబడును.
సం॥ నూటికి రు. 4-0-0 చొప్పున వడ్డీ యివ్వబడును
వరకు డిపాజిట్లు 31-10-1949 తారీఖు దాటకుండా యుండవలెను
రు 10,000 లు అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేటు యివ్వబడును.
యం. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్

మొసలి: "నీటిలోన నిగిడి మేటి ఏనుగు లాగు, బయట కుక్కచేత భంగపడును"

శ్రీ వి. పాల్ ప్రసాదరావు, యం. యస్ సి.
శ్రీమతి వి. హేమలత జాన్, యం. యస్ సి. (ఆనర్స్)

మొసళ్ళు వస్తుతః అతి పురాతనమైన వరీసృపాలు. డాక్టర్లు కోట్లాది సంవత్సరముల నాటి అస్తిపంజరాలు, శిలాజిత దేహాలూ త్రవ్వి బయటకు తీశారు. వీరి పరిశోధన ఫలితంగా ఆకాలపు మొసళ్ళకు ఎముక శిల దాలు, పెద్దవోడు, జలజీవనానికి తగిన మార్పులు వున్నట్లు నిరూపితమైంది. తరతరాల పరిణామం ఫలితంగా ఇప్పటి మొసలిలో ఊపిరి పీల్చే అవయవాలు ఎంతో కట్టుదిట్టంగా తయారయ్యాయి. అది నీటిలోవేవుండి, నాలుకతో గాలిగొట్టం మార్గాన్ని మూసేసుంది. ముక్కులోకి పారవచ్చే శాశికారంధ్రానికి అడ్డువడుతుంది. అందుకనే అది ఎంతటి బలశాలి అయిన, ఏనుగనేను అయినా, నీటి లోనికి లాగి, ముంచి ఊపిరాడకుండా స్పృహ తప్పి పోయేటట్లు చేస్తుంది. ఇక తానుమాత్రం ముక్కు మూసికొని, నాలుకతో గాలిగొట్టానికి అడ్డుపెట్టి గట్టి దమ్ముపట్టి, లోపలికి నీరుపోకుండా అంటుకుంటుంది. ఇది ఒక్కనాటితో వచ్చింది కాదు. అనేకవేల ఏళ్ళనాటి పరిణామం ఫలితం ఇది. అపూర్వకాలంలో మొసళ్ళకు వెనుక కాళ్ళు పొడుగుగా వుండేవి. తోక పొట్టి రానురాను తోక ఉపయోగం హెచ్చి కాళ్ళ మామూలుగా కురుచలైపోయాయి. పైగా తోక లావు, పొడవైందట. ఈ తోకనే తెడ్డువలె చుక్కానివలె ఉపయోగించి ఈదుతుంది. మునక్కన్నింటికి పైదాగాన చిప్పలుంటాయి. తలభాగపు పెంకులు దేహముమీద చిప్ప. తోకమీద పొల్లు కలిసి దానికి కవచం అవుతుంది. ఉరవడిగా ప్రవహించే నదులలో రాతిరప్పలకు కొట్టుకున్నా దెబ్బతగలకుండా. ఆత్మరక్షణ సాధనంగా ఈ కవచం ఏర్పడ్డదని కొందరి వాదం. దౌడక్రింద, కంఠందగ్గర, పొట్టభాగంలో అతి సున్నితంగా



కెయ్‌మాస్ అనె గబ్బు మొసలి

అమెరికా మొసలి

వుండే పెద్దని ప్రాంతాలు కొన్ని వుంటాయి. [illegible] ... వీటి కండ్లకు మనవలెనే రెండు రెప్పలున్నాయి ... [illegible]

గ్రంథిని వారున్నారు. మొసలి తన నాలుకను మన నాలుకవలె బయటికి లాగలేదు. దాని పొట చాలా చిన్నది. అయితే తిన్న మాంసం జీర్ణం చేసుకొన డానికి కోడికిలాగ కండరకాయ వుంటుంది దీని గుండె పెద్దది. పక్షుల వలె, స్తన్య జీవులవలె దాని గుండె నాలుగు భాగాలుగాయుంటుంది. కాని, వాటివలె మురికి రక్తాన్ని, మంచి రక్తాన్ని ఇది పూర్తిగా వేరుచేయదు. దీని ఊపిరి తిత్తులు ప్రత్యేకంగా ఏ భాగానికి అతుకక విడిగా వుంటవి. పూర్వ కాలములో మొసళ్ళు దక్షిణ ప్రదేశాలలో వుండేవి. ఇప్పుడు వేడి దేశాలలో కనుగా కనుపిస్తున్నాయి ఏ ప్రకృతి ప్రపాతంవల్ల వీటికి ఈ మార్పువచ్చిందో తెలియదు.



మిసిసిపీ అలిగేటరు



గంగా మొసలి

మన దేశంలో మూడు రకాల మొసళ్ళున్నాయి గంగా మొసలి లేక పరియాల్ మొదటిది. దీనికి మూతి పొడుగు. నోరు మూస్తే పైవండ్ల పందులలో క్రిందిపండ్లు కాకంవేసినట్లు పడుతాయి. వీటిలో చేపలను గురించి తినడానికే ఈ ఏర్పాటు అని అంటారు ఇది మత్స్యభుక్కు. మనుష్యులను తినటం అతి అరుదు. దీనిని కొందరు పూజిస్తారు.

రెండవ రకము మొసలి బురద ప్రాంతాలలో నివసించే మగరం. నీరు ఎండిపోతే నేలలో తవ్వుకొని నిద్రపోతుంది. లేక వలస వెళ్తుంది. ఈ విధంగానే ఒకసారి మొసళ్ళు దండుగా ఒక ఊరిమీదికి దండెత్తినవి. ఈ మొసళ్ళను కొంతమంది భక్తులు పెంచుతారు. కరాచీవద్ద ఒక మూడు వందల గజాల వెడల్పు గుంట వుంది. అందులో ఎన్నో మొసళ్ళున్నాయి. ఎవరైనా చూడటానికి వెళితే వాటికి మేకను కోసివేయాలి. గట్టిగా గురక పెడుతూ ఈ కండలను విసరివేస్తే మొసళ్ళు ముందుగా పైకి వచ్చి కనుపడుతాయి. ఒక పెద్ద మొసలి రెండు వందల ఎండ్లవయస్సుకుంటుందని ప్రతీతి. దీనికి గుర్తుగా ముఖంలో ఎర్రరంగు పూశారు. ఇది కనపడితే దండము పెడతారు. ఈ మగం మొసళ్ళు వట్టి పిరికివి. వీటిబయట తరిమితే, ఎదుగట్టి పారిపోలేక వీలులేకపోతే తలను రెండుకాళ్ళమధ్య పెట్టుకొని చప్పుడు చేయకుండా వుంటుంది.

పండ్ల మధ్యప్రాంతాన్ని ప్లోవర్ పిట్ట పరిశుభ్రం చెయ్యడం

అమెరికాలో ఉండే మొసళ్ళను ఆలిగేటర్లు అంటారు. వీటి దవడలు మొద్దుగా వుంటాయి ... పెద్ద అలిగేటర్లు నాలుగు గజాలపొడుగుంటాయట. ఒకప్పుడు వీటిని వేటాడి నాశనం చేశారు. ఇప్పుడు మరల వ్యవసాయ కేంద్రాలలో పెంచుతున్నారు. నాలుగు సంవత్సరాలకొకసారి అవిరిలో మరిగితేనే పై చిప్ప లాగేస్తారు. అలిగేటర్ల ప్రతిదానికీ మరొకచిప్ప తయారు చేసుకుంటుంది.

ఈ విధంగా తీసిన చిప్పలను చెప్పుల మడమలకు, పంచులమూతలకు, గొడుగు పిడులకు ఉపయోగిస్తారు. చిలుకపులులు అన్నింటిని ఎత్తుకుపోయినట్లు, అలిగేటర్లు పందులను ఎత్తుకువెళ్తాయి. కెయ్‌మాస్ అనే గబ్బుకంపు అలిగేటర్లకు వుండి దీని రెండుగ్రంధులనుంచి వాసనవస్తుంది ... ఇది తనబందువులను గుర్తిస్తుంది వేరే శత్రువులను రాకుండా చూచుకుంటుంది. ఇది హుషారుగా వున్నవారిని ఏమీ చెయ్యదు. ప్రమత్తులను మాత్రం అమాంతంగా లాగేస్తుంది. కొన్ని అలిగేటర్లు అడుగు పొడుగును మించి లేవు.

గుడ్డులో సిండి



పిల్ల బయటికివస్తే



ఇంత పెద్దది అంత చిన్నగుడ్డులో ఎలాగుండా అని అనుపిస్తుంది

ఆక్రియ అజ్ఞానము మాదింపక, మెరిసే కండ్లను శత్రువుకు పట్టించకుండుటకు అని పిరూపిస్తుంది అని కొందరిఅభిప్రాయం. మూడవరకం పెద్దది, భయంకరమైనది. ఆస్ట్రేలియానుంచి, చైనా, మలయా, ఇండియా, మడగాస్కర్ ఆఫ్రికా, అమెరికాలలోనికి వ్యాపించింది. ఇది ముప్పై అడుగులదాక పెరుగుతుంది. ఇది కనుపిస్తే వరి. పసు పక్ష్యాదు లంపటానికి ప్రయత్నము చేస్తారు. ఒకసారి దక్కా ప్రాంతములో ఒక పిల్లవాడు నీటిలోకి దిగాడు. మొసలి వెంటనే కాలులంకించుకుంది. భయపడి అరచాడు. పది మంది వడిగెత్తుకొచ్చారు. రక్తపుధార సుట్టుకు నీటిలో కలిసిపోయింది. ఎంతవెదకినా మొసలి కనుపించలేదు. ఒక కుర్రవాడు ఈ మొసలి అలవాటు అను గ్రహించి, వదిపుండిని ప్రోగుచేసి అ ప్రాంతానికి వెళ్ళాడు అంత పిటలోకిడూకి తన తన కర్షము చేశాడు. అదివిని మొసలి ఈదురా వచ్చింది. ఇది కదిపెట్టి ఆ కుర్రవాడు పడవ ఎక్కాడు. అంతట మాడావచ్చినవాళ్ళ పైకిపెట్టిన ముష్టి పగిలేదాకా బాదారు.

మొసళ్ళు నీటి ఒడ్డుకువచ్చి గంటలకొలది సూర్యరశ్మిని అనుభవిస్తూ విప్పారిన నేత్రాలతో పడుకుంటాయి. ఆ ప్రక్కనే గుంటత్రవ్వి సమయం వచ్చినప్పుడు 20-30 వరకు గ్రుడ్లు పెడుతాయి. సూర్యరశ్మికి ఈ గుడ్లు పక్వమై పిల్లలు "ఎక్కుర్క"



నైలు మొసలి అరుస్తుంది
పెద్ద గొంతు కప్పవలె బెకబెకలాడి ప్రేయసిని ఆహ్వానిస్తుంది

కర్షము చేస్తూయుండే తల్లి ఆకర్షము వినగానే వడిగెత్తుకెళ్ళి వాటికి సహాయం చేస్తుంది గుడ్డులోని మొసలిపిల్లకు ఒక చిన్న గుప్పున్నుంటుంది. దానితో గుడ్డు పగులకొట్టుకొని బయటకు వస్తుంది. గుడ్డుకు అరంతల పొడవుంటుంది. పిల్ల అంత పిల్లల్నీ బయటికొస్తే తల్లి ఈ గుంపును వెంటపెట్టుకొని గర్వంగా నీటలోనికి నడిపిస్తుంది అలిగేటరు పొదిగే విధానం వేరు. ఏదో చెట్ల ఆకులు అన్నిటిని చేరవేసి, దానిపువ్వ గుడ్లు పెడుతుంది. ఆ దిబ్బపేడకి అంటగిలి పిల్లలౌతాయి, వాటిని వెంట బెట్టకొని పెద్దవి. తిరుగుతాయి. మొసళ్ళను ఎక్కువగా చంపివేసిన ప్రాంతాలలో ఎలుకలు, నాలుగు హెచ్చిపోయాయట. దాలమంది. మొసళ్ళను పెటాదిదేహాన్ని తియాటుచేసి, ఎలి తిలంటలె, నీటి తిలలను గోడలను అగిలిస్తాయి. చూచినవారు ఎంత చమత్కారి, ఎంత గ్రహ్యవంతుడు అని విస్తుపోతారు. మన దేశంలో గజేంద్రమోక్షము తెలియనివారు లేరు. మొసలి ఒక దుష్టసంహారి. ఏనుగ బలహీనమైన ... రక్షించేది మూడవ సంస్కృతి అని అనటానికి వీలుందేమో! విజ్ఞులు ఆలోచించాలి ... [illegible]

కోరిన గడియారాలు! సదవకాశం!!!



స్విస్ మేడ్. లీవర్, జ్యూయల్సు అమర్చబడినవి. సరియైన గంట చూపునది, గట్టిది, చాలా కాలము పనిచేయునది — 5 సంవత్సరములు గ్యారంటీ యివ్వబడును పోస్టేజి 0.12.0.

రౌండ్ ప్లాట్ షేప్ — సైజు 10½

4 జ్యూ.	క్రోం 12.	సుపీరియర్	14
4	,, ,,	సెంటర్ సెకండ్‌తో	16
5	,, ,, 18	సుపీరియర్	20
7	,, ,, 22.	సుపీరియర్	24
7	,,	రోల్డుగోల్డు మంచిరకం	33
15	,, క్రోమ్ 30	రోల్డుగోల్డు	40

రెక్టాంగిల్ లేక టోన్యూ (ధ్రితించినది)

5 జ్యూ.	క్రోమ్ 24.	సుపీరియర్	27
5 ,,	రోల్డుగోల్డు మంచిరకం		30
7 ,,	క్రోమ్ 30.	రోల్డుగోల్డు	35
15 ,,	,, 47.	,,	55

అలారం టైంపీస్ 14. సుపీరియర్ 16. బెస్ట్ 17

PARAGON WATCH CO.,
Post Box No. 11419,
CALCUTTA-6 (A.P.1)

"ఆరో"
మోహిని
అనేక పుష్ప సౌరభముల సముదాయం.
★
సుల్లెల, సూరన, సువాసనల ఆనందించండి
"నిరుప"
పేరుబడిన తలచమురు కొనుట మంచిది.
★
"వెడికోల్"
సువాసనగల మహా భృంగరాజ ఆయిల్. పూర్తిగా ఆయుర్వేద పద్ధతులలో తయారైనది. వెంట్రుకలను, మెదడుకు మంచి ఉపయోగకారి.
★
డిస్ట్రిబ్యూటర్లు:
మహా ఫాన్సీ స్టోర్సు
కాకినాడ, రాజమండ్రి. ఉభయ గోదావరి జిల్లాలకు
సా ప్రతాప్‌మల్
అసోలక్ చంద్ కో.
బెజవాడ - కృష్ణా గుంటూరు జిల్లాలకు.



మిత్రరాజ్యసమితి ఆద్వర్యాన ఆమెరికన్ విశ్వవిద్యాలయాలలో చదువుతూ, మిత్రరాజ్యసమితి కార్యాలయంలో తాత్కాలిక ఉద్యోగాలు చేస్తున్న వివిధ దేశాలకు చెందిన యువతీయువకులు 54 మందిలోను 16 మంది వాషింగ్‌టన్‌లోని అత్యున్నతమైన ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ పై అంతస్తుపై ఎక్కి అమెరికా రాజధానిని పరిశీలిస్తున్న దృశ్యం. వీరు నిలబడివున్నది 110 వ అంతస్తు

కృష్ణా జిల్లా మాండలికపదాలు

కృష్ణా, చెంగల్పట్టు, విశాఖ జిల్లాలవి

సేకరణ
శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య

అ

అక్కరి—గర్భాదానము
అగంపము—(రూపాంతరం) అఖండము, అకండము, ఖండము లేకుండా మానెతో పెరిగే
కర్ర
అగాపు—వాయిదా, మా-వేయు
అంట—అట
అటిక—(దివి, జా.) తిన్నికుండలాంటిది
అటా—అస్త, అవిరముగా, అవైపుగా—
అదాపుడి—త్వరగా, బంగారుగా—
అదము—(రూ) అతము. మదము. పొగరు-అదిరిపాటు-దుడుకు
అదివు—ధనము తర్వాత ఉస్తావని వస్తువులు పట్టుకు వెళ్ళడం
అసింట—(రూ) అసింట. దూరముగా తిప్పుకొనడం
అసంట—పైనూ.
అహ్మా—(రూ) అహా: ఇదిచేర్చి ప్రక్క మొద్దుకి పేరు

ఆ

ఆత్రా—అధికముగా
ఆదరబిదర—బంగారు, త్వరగా
ఆనమురుపు—అన్యదృష్టి, విరక్తము
ఆరి—ఇది సంబోధనలో (తిట్టగా నె) వచ్చేది (ప్రతియము. ఓ. అరి దచ్చినారు! (ఒరే అనదానికి అపభ్రంశం)
అసి—పైని చెప్పబడిన అర్థములో ప్రయత్నములో చేరుము. దీనికి "అసి" అనికూడా వాడుకలు. అసి ముండ-అసి వి న్ను తగలబెట్ట-ఈ "అసి" ఎడలు తొలగనప్పుడుకూడ ఉపయోగించెదరు-ఓ-అసి విన్ను కొనెయ్య. అసి విన్ను మాదిగాదు దిన-మొ (ఒసే అనదానికి అపభ్రంశం)

ఇ

ఇప్పంది—పని జరుగక పోవుట, అడ్డు
ఇవతల—ఈప్రక్క-ఈవైపు, అట్ల ప్రక్క-అవతల
ఇహ—ఇక

ఈ

ఈను—వరిధాన్యపు కంకులను వెలువడుచడం
ఈల—నోటినుండి వచ్చేది గాలిపాటు ధ్వని

ఉ ఊ

ఉడుకుబోతు—వేరొకరిమనుగూడ సహించలేని వాడు.
ఉండు—తప్పుకొను-ఓ-ఉండువాయనా! అనగా తప్పుకో నాయనా!
ఊసు—మాట
ఊసుబోక—కాలము గడకక

ఎ

ఎట్టి—మునసబు కరణాలవద్ద పనిచేసేవారిని ఈ పేరుతో పిలుస్తారు. ఆ పనులు చేసేవారు "ఎట్టి వాడు". తమ కొడుకుల ఎవరికైనా పనిచేసి పెడితే "ఎట్టివని" చేసిరా! అని తిడ్తెదరు-ఈ యొట్టి "ఊరక" యని అర్థము-ఈ "యెట్టి కి మూలరూపము "వెట్టి" యనునది.
ఎడ్డి—మూరికి. పెద్ద. ఎడ్డివని
ఎహే—ఐత్తిల నదలించు శబ్దం

క

కట్టుగొయ్య—కట్టు + కొయ్య-పశువులను కట్టెడి కొయ్య.
కత్తవ—పాలమూలందు కొడెలలో తప్పుటకు ఉపయోగించెడి కట్టసాధనము.
కార్యము—గర్భాదానము
కాలిగంట—ఇండ్లకు ఒక ప్రక్కగా (వసారాకు) ఆధారభూతమైన స్తంభము
కుంట—అరయకరము
కోడె—యవ్వనమందున్న యెద్దు. మగ - కోడె దూడ - మగదూడయని యర్థము
కొలు—పాలు (కిప్పుట) కట్టబడికొప్పుట

గ

గబగబా—త్వరగా
గబుక్కున—పైనూ
గరుసు—పదరు
గడ్డిపట్టు—విస్తారియుటలై ముందుగా అంటిం చెడి గడ్డి (చుట్టగా చుట్టినది)
గారాము—అత్యంతముప్రియమైన
గిత్త—బలిష్టమైన యవ్వనపుయెద్దు
గుంజ—గూటం.
గుమకు-చిన్నివరుగు
గురుగుముంత-పెళ్ళికాలమున చిత్రవర్ణము గలిగి యుపయోగించెడి మట్టిపాత్ర
గూడ-అటునిట్టు తదుపుట కుపయోగించెడి అల్లిక (వెదురు) సాధనము-దీనితో నీరుతోడుదురు
గోలం-అల్లరి

చ

చట్టి-కూర లోనగునవి వండుకొనుటకై యుపయోగించు మట్టిపాత్ర
చట్టము-బండిచక్రమునకు మధ్యగాను, ఇరుసు విలబడుట కాధారముగాను నుండెడిది.
చిక్కము-పశువులమూతికి పెట్టెడిది చిడతలు.
ఎద్దు అటు ఇటు తప్పుకొనకుండ కాడికొక్కు తగిలించుట కాధారమైనది
చిలగించుకోను-ఎదుటివానిషసి రెక్క నేయుట
అసహ్యముగా మాటలాడు
చీకు-బాధ-చీకుచింత
చీదర-అసహ్యము-ఏవ
చుడి-రొంప
చొప్ప—ఒక విరమైన పశువులమేత
చో—ఎదమచేతిప్రక్క యెద్దునకుపేరు
చొక—తేలికరం

జ

జంగిడి—ధాన్యపుసంచులలో పోయుట కుపయోగించెడిది
జిహ్వ—(మూ) జిహ్వ - దీనికి "వీలమ్మలాగా" మొదలగు తిట్టులలోతప్ప విడిగా వాడుకలేదు
జాలు—ఊగుటయందలి విశేషము-కాపిది జాలు జాలుకన సాగుతున్నది

త ద న

తందరబిందర—తొట్టుపాటు
తిక్కిరిబిక్కిరి—ఉక్కిరిబిక్కిరి-ఊపిరి సిరుగకపోవుట
తూటాపాత—పొలపుగోట్టుట
దాపం—కుడితేట్టుకోడు
దేలి—తెల్లని "దేలి మొహం" నిస్తేజము"అని వాడుక
దొబ్బు—పడద్రోయు-(కాని ఈ సూచార్థములో దీనిని మించిన బూతుమాట లేదు)
నిటారు—నిటారు "నిలాటి" పోగ
నీలుగు—వ్యంగార్థము చెయ్యటంతో "మంచి పెలుగుతున్నావే!

ప బ మ

పటి—కొరకు—నికౌంగా "ఏటి వేటు ఊటి

కోరా' (క్షౌరము చేయించుకోరా) అని వాడుదురు
పలుపు—పశువులకు కట్టెడి త్రాడు
పిడత—చిన్న కుండ లాంటిది. పాలు, పులుసు మొదలగునవి కాచునది
పృష్ఠ—పేది జన్మతు
పోసుకోరు—వమ్మరాని (మాటలు)
బంతి—వరుస
బంతిదావ—మూరెడు వెడల్పున పొడుగుగ నుండెడి దావ.
బంకాడు—పల్నుమూర్పిదిలేక యెద్దుల కలనగా విలపెట్టి కట్టెడి కాడు
బల్లకట్టు—కాలవదాటు సాధనము
బాకి—అప్పు
బుద్దాయి—అప్పుడూత
బుడుక్కున—మునుగుట యందలి శబ్దము
బెల్లించు—లాలించు
బొక్కెన—బొక్కి, చాద, బక్కెట
బొల్లి—చిన్న కొల్వలంటిది
బైలు—మల విసర్జనస్థానము—(రూ)బయలు—బైలికి
మాటకారి—మాటలు బాగుగా చెప్పునది (వాడు)
మూసుగాయి—ధాన్యమునకుమూలకవచ్చి నప్పుడు పచ్చెడి రంగు విశేషము
ముడుగు—పీట వలవైపుకు బోకుండ గూడవేయు తిరగినైపిడి దావస ముడుగుగట్టుట యందురు

ర ల వ శ స

రాటు—జవిపాపు. రాలినాదు (తిట్టతోమాత్రము)
లమిక్కె—తిట్టువదం
వెటవల—ఎదమచేతిప్రక్క-ఈ పట్టికలో విచ్చిన దావల, వెలుపల పదాలు ఎల్లవిషయంగా నుపయోగిస్తారు
శవిగారు—తిట్టుపదం
శికమారు—శిఖమారు శిగమారు ఎద్దులోనగువానికి పలుపు తగిలించుటకు కట్టెడి మొక త్రాడు
సాదాదనికొడక—ఇది "సావిదానికొడక" అనవదమై యుండవచ్చు-తిట్టు పదము
సిగదరగ—తిట్టుపదము వెంటుకలపోను అని యర్థము. ఇది విరవిరముగా నుపయోగించెడివాడు తర్వాత సర్వసామాన్యముగా మారినది.

చెంగల్పట్టు

సేకరణ
విద్వాన్ రు. సుబ్బరామరాజు

అ

అటు - వంటపాత్రలో అడుగునపుడిన అన్నము, బహుసు
అటగిలాడ్సు - దీనత్వముతో వేస్పు.
అంతిపాంపాలు - జ్వరరోగికివచ్చు శరీరమలి వివాదలు.
అండా - పిక్కపంపు పెద్దపాత్ర, గోప.
అంటటు - దూరముగా పాదముల నుంచి నిలచుట
అదిపు - ముంగిరితత్తి మొదలగునవి కలయంచి.
అస్తాలబిద్ది - పాలుత్రాగు కిన్న
ఆ గు - చిక్కడి పెరిపినం శక్కను ఆటుకుట

(మిగతా 10 వ పేజిలో)

స్వదేశీగోల్డు కవరింగు నగలు
10 సం" గ్యారంటీ



రంగుపో మాద్పుచెందిన వస్తువులు తీసుకొని క్రొత్తవస్తువులు మురల యివ్వబడును.
600 ఆభరణముల కేటలాగు వుచితము
ప్రతి పట్టణమందు స్టాకిస్టులు కావలెను.
స్వదేశీ గోల్డు కవరింగు వర్కుస్,
పో బాక్సు నెం 1.
చిలకలపూడి పోస్టు కృష్ణాజిల్లా.

కోరింత దగ్గుకు
గుర్తును మరవిపోకండి.
(అన్ని మందుల దుకాణాలలోను దొరుకుతుంది.)
మాన్యుఫ్యాక్చరర్సు:
జి. యస్. స్టీర్సు అండ్ కంపెని
మద్రాసు - 1.

ఉచితము!!
యు. యస్. ఏ. ఫౌంటెన్ పెన్!



స్విస్ మేడ్ గడియారము జ్యూయల్సుగల లీవరు రిస్టువాచీ రూ 13/- చాలా అందమైనది. గట్టి పనితనము గలది. సరియైన టైము చూపునది—ఏడు సంవత్సరములు గ్యారంటీ.

8 జ్యూయల్సు క్రోమ్‌కేసు రౌండు లేక స్క్వేరు ఆకారం రు. 13/-, బెస్ట్ రూ. 15/-, సెంటరు సెకండు రూ. 16/-, 5 జ్యూయల్సు ఫ్లాట్‌షేప్ క్రోమ్‌కేసు రూ. 18/-, బెస్టు రూ. 20-8-0. 15 జ్యూయల్సు క్రోమ్‌కేసు రూ. 28/-, బెస్ట్ రూ 32/-, 7 జ్యూవెల్సు రెక్టాంగిలర్ టోనూ, కర్వుషేప్ క్రోమ్‌కేసు రూ. 29/-, బెస్టు రూ. 32/-, 7 జ్యూవెల్సు రోల్డ్‌గోల్డ్ (10 సంగ గ్యారంటీ) రూ. 33/-, బెస్టు రూ 36/-. 15 జ్యూయల్సు రోల్డుగోల్డు రూ 60/-. బెస్టు రూ. 65/-. అలారం టైమ్‌పీసు రూ. 14/-. బెస్టు రూ. 16/-. పోస్టేజి 0.12.0. రెండు గడియారములైన ఒకే దఫా తెప్పించిన ఒక యు. యస్. ఏ. ఫౌంటెన్ పేనా. పోస్టేజి ఉచితము.

IMPERIAL WATCH CO (P)
Post Box No 12220, Calcutta-5.

Latest
IRP
MODELS



మాడల్ 476 యు/బి-6 వాల్వు 3 బ్యాండు ఆల్‌వేవ్ ఎ సి/డి సి డ్రై బ్యాటరీలో కలిపిన పూవర్ హౌట్—ధర రు. 360/-.



మాడల్ ఆల్ ఇండియా—4 వాల్వు 2 బ్యాండు. షార్టు అండ్ మీడియం వేవ్ డ్రై బ్యాటరీ పూవర్ హౌట్—ధర రు. 225/-. బ్యాటరీ ప్రత్యేకం—ధర రు. 30/-.



మాడల్ 496 బి—6 వాల్వు 3 బ్యాండు ఆల్‌వేవ్ డ్రై బ్యాటరీ పూవర్ హౌట్ ధర రు. 360/- బ్యాటరీ ప్రత్యేకం—ధర రు. 30/-.



మాడల్ 495 యు—6 వాల్వు 3 బ్యాండు ఆల్‌వేవ్ ఎ సి/డి సి పావర్ హౌట్ ధర రు 336/-.

SOLE AGENTS
KAR & CO.
2, THAMBU CHETTY ST MADRAS

(1) మా ఏజెంట్లు ఉభయగోదావరి, కృష్ణాజిల్లాలకు వి. ఆర్. బి. అండ్ కో., గుడివాడ.
(2) గుంటూరుజిల్లా ఆంధ్రా ఎలెక్ట్రికల్ వర్క్సు, తెనాలి.
(3) విశాఖజిల్లా డి. గురుమూర్తి అండ్ కో, పార్వతీపురం.
(4) రామచంద్రాపురం గుప్తా స్టోర్సు, రామచంద్రాపురం.
(5) కడప తాలూకా వి. బి. దేశాయి, కడప.
(6) రాజమండ్రి తాలూకా ... అండ్ కో. రాజమండ్రి.



"అన్నయ్యా!"

"ఏరా!"

"అసలు నేలలో, సొరంగాలు త్రవ్వి రైళ్ళు వేస్తే, వాటి బరువుకి అదిరిపోతున్న ఇళ్లు కూలి పోవా? లేక సొరంగాలు పూడిపోవా?"

"అలాంటి ఈ ప్రమాద భయం లేకుండానే ఇంజనీర్లు అన్నీ కట్టుదిట్టాలతోను నిర్మించారు."

"అయితే ఇవి ఎలా వేశారు?"

"ఎలా వేశారా!"

"70 సంవత్సరాల క్రితం లండన్‌లో ఇంకా కొన్ని రైళ్లు ఎక్కువగా వెయ్యడం అవసరమని కొందరు తలపోశారు. ముఖ్యంగా శివార్లనుంచి పెద్దపెద్ద స్టేషన్ల నుంచి అంటు లండన్‌కు ప్రజలను తీసుకువచ్చే రైళ్ళు అవసరమని వారు భావించారు. కాని డబ్బు వాదువు అవుతుందనే ఆశతో ఈ రైళ్ళన్నింటిని పొలాలలో వేశారు.

లండన్ నుంచి బర్మింగ్‌హామ్‌కు సరాసరిగా ఒక రైలు వేస్తే ఈ పారిశ్రామిక కేంద్రానికి లండన్‌లో విలాస కేంద్రానికి సరాసరి సంబంధం ఏర్పడుతుందని స్టీవెన్‌సన్ అనుకున్నాడు. కాని ఇప్పటి

— రచన —

"భాస్కరాచార్య"

లాగే అప్పుడుకూడా లండన్‌లో టూము టకీలు చాలా తక్కువ. అయినా అలాగే ఎంతో ఎబ్బెరిసిస ఆటీలు, ఈ ఏలరా పెద్దపెద్ద ప్లేసుల్లు కట్టారు.

ఆ రోజులలో ఈ స్టేషన్లు చుట్టుప్రక్కల వెళ్లా చేయటా తవ్వ నది పురుగు కనిపించేదికాదు. కాని కాలంగడచినకొద్దీ ఒకొక్కరే ఇళ్ళు కట్టుకోవడం ప్రారంభించారు.

కొన్ని రోజులు పోయేసరికి ఈ రెండు స్టేషన్ల చుట్టు ప్రక్కలా రెండు చిన్న నగరాలు తయారు చేరి క్రమంగా అసలు పెద్ద పట్టణం లండన్‌తో కలిసిపోయాయి. అందువల్ల శివార్లలో వుండే ఈ ప్రజలందరూ సినిమాహాలన్నా ఉద్యోగం చేయ డానికి వెళ్ళాలన్నా మెరిగా కాళ్ళీడ్చుకుంటూ పోయి మిస్సు గుర్రపు బళ్ళు ఎక్కి వెళ్ళవలసి వచ్చేది.

అంతలో ఇక్కడికి కూడా రైళ్ళువేస్తే పాపం ఈ ప్రజలకూడా కొంత సుఖంపుంటుందని ఒకరికి తట్టింది. అయితే చోటేది? అందుకని నేలలో సొరంగం త్రవ్వి కొత్త రైళ్ళు వెయ్యవలసి వస్తుందనుకున్నారు. ఎందుకంటే మామూలు వీధుల్లో వెయ్యడానికి వీలు లేదు. వీధులపైగా వంతెనలు కట్టి వెయ్యాలంటే అనవసరంగా వుండడమే కాకుండా చాలాఎంతో డబ్బు వ్యయం చెయ్యవలసి వస్తుంది. అందుచేత మొదటిసారిగా సొరంగపు రైలు వెయ్యడానికి పార్లమెంటులో బిల్లు ప్రతిపాదింప బడింది. లండన్‌లో ఆ చివర ఈ చివర ఆ రైలు ద్వారా కలపాలని ప్రణాళిక తయారుచేశారు.

"మీ రైలు ఇంజన్లనుంచి పొగ, మంటలు దాని వత్తిడిలో ఈ సొరంగపు రైలు వెయ్యడానికి ఒప్పుకుంటాము" అని పార్లమెంటు మెంబర్లు అన్నారు. ఒక గట్టిచిక్కు వచ్చింది. ఈ చిక్కు ఒప్పుకోవడంకోసం నిప్పు అవసరంలేని రైలు ఇంజను కనిపెట్టారు. కాని ఇది ఎక్కువ కాలం పని చెయ్యలేదు. ఈ కొత్త ఇంజను గంటకి నాలుగుమైళ్ళకన్నా తక్కువ వేగంతో నడవ వలసివచ్చింది.

పైగా ఇది తయారుచేసిన ఇంజనీరు, రైలుకు ఈచివరా, ఆచివరా పెద్దపెద్ద కొలిమిలు పెట్టి మండిపోతూండే ఇటుకలు సిద్ధంగా వుంచితే, పైగా బాయిలర్‌నిండా నీరుపోసి, ఇంజన్‌లో కప్పేసి ఏర్పాటువుంటే. ఇంజన్‌ను నడపగలవని అన్నాడు. అయితే ప్రతిస్టేషన్‌లోను ఈ సరంజామా అంతా చెయ్యడం అసహ్యమనిపించింది.

ఇంజన్ బయలుదేరకముందే ఆవిరి చాలా పోయేది. ఆఖరుకు వరుసగా త్రవలసిన సమయంలో అది మెల్లిగా ప్రాకిపోవలసివచ్చేది.

ఇది పనికాదని మహాకరకం ఇంజన్‌ను తీసుకు వచ్చారు. ఈ కొత్త ఇంజనులో టాంక్‌పెట్టి ఇందులో కొత్త ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాటు ప్రకారం ఇంజను తిరుగుతూవుంటే వచ్చే పొగ అంతా ఈ నీరులోనుంచి వెళ్లకుండి. అందువల్ల సందులు చల్లారిపోవడమే కాకుండా పొగ దుమ్ము అంతా నీళ్ళలో వుండిపోతుందని అనుకున్నారు.



భూగర్భంలో నిర్మించబడ్డ రైలుమార్గం

కాని, ఈ ఇంజన్లు అనుకున్నట్టుగా పని చెయ్యలేదు. ఎవరైతే నీళ్ళలో వుండిపోతాయనుకున్నారో అవి అన్నింటితో ఈ సొరంగాలు నిండిపోయేవి. అయినా, ఈ ఇంజన్లు నలభైఏళ్ళవరకు జీవాన్ని తీసుకువెళుతూనే వున్నాయి.

మొదటి రోజులలో ఈ సొరంగపు రైళ్ళను నేలకు సాధ్యమైనంత దగ్గరగా కట్టేవారు. ముందుగా పెద్దకాలవ త్రవ్వడం, దానిపైన మూత, కప్పుకట్టడం ఈ కప్పుమీద ఇళ్ళుకట్టటం ఇలా జరుగుతూ వుండేది. ఆ తరువాత ముప్పైఏళ్ళకి "గ్రేట్ హెడ్ షీల్డు" కనిపెట్టబడేవరకు ఇదే పద్ధతి అవలంబిస్తూవుండేవారు.

దీనికితోడుగా ఎలెక్ట్రిక్ రైళ్ళుకూడా వాడడం ప్రారంభించేసరికి ప్రస్తుతంలో అమలులోవున్న పద్ధతి ప్రారంభించబడింది. ఈ పద్ధతిని కనిపెట్టిన గ్రేట్‌హెడ్ తన యంత్రానికి "షీల్డు" (కవచం) అని పేరుపెట్టాడు. దీనికికారణం ఏమంటే ఈ యంత్రంతో నేల త్రవ్వుతూవుండే మనుష్యులు సుఖంగా రమనని రాను చేసుకుపోవచ్చు. నేలతో మొదట ఒక పార వేసిన తరువాత ఈ షీల్డును దింపుతారు. ఇంక అది నేలను త్రవ్వకుంటూ ముందుకు సాగిపోతుంది.

"రామ్సు" అనబడే యంత్రాలను ఉపయోగించి వాటిని ముందుకు త్రోసే వారు. ఇంక మట్టిత్రవ్వే యంత్రాలను విద్యుచ్ఛక్తివల్ల, వాయువు ఒత్తిడివల్ల ఉపయోగించి నడిపేవారు. మొదటి షీల్డు అడుగు చూడగానే మనుకొకడానికి అందులో ప్రవేశపెట్టేవారు. ఈ రెండవది రెండవదైపు నుంచి త్రవ్వుకుంటూ వచ్చేది ఒకవేళ ఈ రైలు చాలా పెద్దది అయితే అనేక షీల్డులను ఉపయోగించారు.

ఈ విధంగా షీల్డు ముందుకు కోసుకుపోతూ వుంటే అది త్రవ్విన సొరంగంలో ఉక్కురేకు గొట్టాలు అమర్చేవారు. ఈ గొట్టం గట్టిగా ఉండడంకోసం, సిమ్మెంటుతో ఈ రేకుని, నేలకు అతికేవారు. ఈ రేకుగొట్టం లోపలగొట్టానికి పైకిల్ వైపువలె ఒకమాదిరి రక్షణఇచ్చేది. అప్పుడు పట్టాలువేసేవారు. ఆతరువాత ఈ గొట్టాలనిండి ఎలెక్ట్రిక్‌రైళ్ళు నడుస్తూవుండేవి.

మొదట్లో ఎలెక్ట్రిక్ ఇంజన్లే వాడేవారుకాని



రకరకాల రైలు ఇంజన్లు

"అన్నయ్యా!"—రైలు ఇంజన్ల రకాలను గురించి చెబుతావా?"

"ఆ" విను."

నిజానికి రైలుఇంజన్లలో అనేకరకాలు వున్నాయి. పిల్లలందరికి ఏవో దగ్గిరనుంచిచూసి వున్నా మాడడానికి పనిచేయడానికి ఎంతో తేడాగా వుంటాయి.

మామూలుగా ఈ ఇంజన్లనన్నింటిని రెండు రకాలుగా విభజించవచ్చు. రెండింటికీ నీళ్ళ తొట్టెలు వుంటాయి. ఇందులో ఒకరకం ఇంజనుకి ఇవి మూడుపైపులా వుంటాయి. రెండో ఇంజనుకి ఇవి బాయిలర్‌కు అటూ ఇటూ వుంటాయి. మరో సారి ఇంజన్ వెనక దొంతరగొట్టి (కింపెన్). లేకపోతే ఎక్కడగానో వుంటాయి ఇప్పుడు మనం

చూసే ఇంజన్లలో చాలాభాగంలో వాటికి పక్కగానే వుంటాయి.

ఈ ఇంజన్లలో మళ్ళీ రెండురకాలు. ఒకటి పాసింజర్ ఇంజను, రెండోది ఆటు గుడ్సుకి ఇటు పాసింజర్లకు పనికివచ్చేది ఇవి ఆటు ఒక్కను తీసుకుపోవడానికి లేకపోతే పేషముల్లానే గుడ్సు పెట్టెలను ఒకచోటికినుంచి మరొకచోటికి తీసుకు వెళ్ళి దిగబెట్టడానికి ఉపకరిస్తూ వుంటాయి. ఈ పద్ధతిని ఇంగ్లీషులో "షంటింగ్" అంటారు.

ఈ ఇంజన్లలో చక్రాలు అమర్చిన తీరునుబట్టి మళ్ళీ రకరకాలుగా విడదీశారు. పూర్వకాలంలో ఎక్స్‌ప్రెస్, మెయిలుబళ్ళను అమితవేగంతో తీసుకు పోవడానికి "సింగిల్ డ్రైవర్లు" అనే రకం ఇంజన్లను ఉపయోగించేవారు. ఇది ఎంత వేగంగా పరుగెత్తుతాయో చెప్పడంకష్టం. అయితే ఇవి పెద్దబరువును లాగడానికి అంతగా పనికి వచ్చేవికావు వీటిని పేరుబట్టిమాస్తేనే ఒక్కసంగతి తెలుస్తుంది. వీటికి డ్రయివింగ్ చక్రాలు ఒకజతకంటే ఎక్కువగావుండవు. అందుకనే ఇలాంటి ఇంజన్లు ఇప్పుడు సాధారణంగా కనపడడం లేదు ఇవిఅన్నీ త్వరత్వరగా మూలపడి పోతున్నాయి.

కొన్ని సంవత్సరాలక్రితం కథ ఇది ఒకనాడు ఒక చిన్న "సింగిల్ డ్రైవర్" ఇంజను ఒకటి మద్రాసు సెంట్రల్ వంటి ఒక పెద్ద స్టేషన్‌లో పెట్టెలను దిగబెడుతున్నది. దీనిమీద ఇదివరకే ఒక సున్నచుట్టి దానిమీద తెల్ల క్రాసువేశారు. అంటే ఇది త్వరలో ప్రదర్శనలోకి పోతుంది కనుక దుక్కు ఇనుముగా పారవేయవలసిందని అర్థం. ఇంక కొన్ని వారాలకు దీనిని వగలగొట్టి వేస్తారనగా దీన్ని కదపకుండా ఒకచోట వారేశారు. ఎప్పుడైనా కష్టానికోసం తోసిపెట్టెలను తగిలించి అక్కడికి ఇక్కడికి స్టేషన్‌లోనే పంపుతూ వుండేవారు.

ఒకనాడు ప్లాట్‌ఫారమ్ హఠాత్తుగా ఈ ముసలి ఇంజన్ డ్రైవరు దగ్గరకు పరుగెత్తుకు వచ్చాడు.

"అన్నాయి" మా ఇంజన్ హఠాత్తుగా విరిగిపోయింది. మరో ఇంజన్ ఏదీ రెడీగాలేదు. అవసరంకోసం ఈ ముసలి ఇంజన్ కట్టితే మన వనిగడిచిపోతుందని నీకేమైనా నమ్మకంవుందా? అయితే ఈ రైలు దాని వంతు మించి బరువుంది. అందువల్ల పెళకు వెళ్లలేక పోయినా రైలుమార్గం కదిలి తీరవలసిందే."

పీక్కుతొక్కిం వీంచా పీక్లైనా పొయ్యేకుండానే ఈ "సింగిల్" ఇంజనును తీసుకువచ్చి లండన్‌పొయ్యే ఈ రైలుకు తగిలించాడు. వచ్చుకుండా తొందరగావే వారు బయలుదేరాడు. ఈ చిన్న ఇంజను మొదట్లో బయలుదేరడానికి ఎంతో ఇబ్బంది అయిపోయింది. ఒకసారి చక్రాలు మొదట్లో ఇలపట్టే జారిపోయేవి. ఒకసారి ఎలాగో చప్పుచెడి బయలుదేరే టప్పటికి అది గబగబా పరుగెత్తుకుంటూ పోయింది. అంతట డ్రైవరు తన గడియారంకేసి చూచాడు.

ఈ ఇంజను ఇదివరలో లండన్ బర్మింగ్ హామ్ మధ్య రెండుగంటలసేపు నడిచేది.

ఇది బయలుదేరింది 10 నిముషాలు ఆలస్యం అయింది ఈ ఆలస్యాన్ని మనం భరించాలా? ఏం చూడాలి అనుకొన్నాము. ఆటుగు దూరంలో ఏమైనా పనికిరానిదా? అని మాట్లాడుకొన్నారు పెట్టెలు. అ పైన ఏమీ ఆ తరువాత

అన్నాడు అలా అని ఇంక పారతీసుకుని తన నేర్పు అంతా ఉపయోగించి మంట మధ్యలో బొగ్గులు వేశాడు. ఆ తరువాత మరోమూరు మరో సారి మరోమూరు. ఆ వెన్వెంటనే పెద్ద బొగ్గు రాళ్ళు పగలగొట్టడానికి పూనుకున్నాడు. మరు క్షణంలో మరికొన్ని బొగ్గు పొయ్యిలోకి విసిరేశాడు. ఇంతలో డ్రైవరు పైకు గడిచిన కొద్దీ స్పీడ్ ఎక్కించడం ప్రారంభించాడు. తిమ్మిముకొని కన్ను తెరిచే అంతలో స్టేషన్‌లు దాటిపోయేవి. గబగబా వెళ్ళిపోతూవుండేది. అసలే ఆలస్యం అయిన ఎక్స్‌ప్రెస్‌ను చూడడంకోసం స్టేషన్‌మాస్టర్లు గబగబా బయటికి వచ్చేసరికి ఇక్కడ కనుపించినబండి అక్కడవుండేది. అంతే కాదు గత ముప్పై ఏండ్లకాలంనుంచి ఎక్స్‌ప్రెస్‌బళ్ళను నడిపినవారిని త్రోసివేయబడిన తుక్కు ఇంజను ఇంత గబగబా పరుగెత్తుతూ వుండడం చూచిన వారు తమ కళ్ళనే నమ్మలేక పోయారు. ఈ ముసలి ఇంజన్ని మహా ఉపయోగిస్తే పెద్ద ఇంజన్‌కు తోడుగా పంపుతూవుండేవారు అంతే.

సరిగ్గా అందువల్లో వుండగా ఏడు నిముషాలు ఆలస్యాన్ని కూడదీశారు. ఇంకా ఎనిమిది నిముషాలు ఆలస్యం వుంది. ముందు త్రోవమూస్తే ఆదుర్దాపడనవసరం'. లండన్‌కు దగ్గిరగా వచ్చిన కొలదీ వచ్చే పోయేవాళ్ళు ఎక్కువ. అందుచేత దానికి పంపినే సిగ్నల్ అభించడమే కష్టం, అయినా కాలం అలా కలిసివచ్చింది. ఈ ముసలి ఇంజను పొగలు కక్కుకుంటూ కదిలిపోతోంది. ఇంతలో నీళ్ళు త్రాగవలసి వచ్చింది కన్నుమూసి తెరచేంతలో ఆ పని అయిపోయింది దాంతో ఇంజను మళ్ళీ వేగం అందుకొని పరుగెత్తుతూవుంటే, నీళ్ళు కదిలి ముందు బళ్ళలోకూర్చున్నవారిని తడిపివేశాయి. ముందుకు పోయినకొద్దీ కొంచెం పెద్ద స్టేషన్ల కిచూమని పింపి ఒక క్షణం ఆపడం. మరీ చిన్నస్టేషన్ అయితే ఒక కూతవెయడం. ఈ విధంగా 113 మైళ్లు ఈ బండిని ఈడ్చుకు వస్తూ, లండన్ చేరేసరికి ఒక్క నిముషంకూడా ఆలస్యం మిగలలేదు.

ఇంతకీ చెప్పవచ్చింది ఏమంటే ఒక్కసెకను అయినా ఆలస్యం లేకుండా సరిగ్గా వేళకి లండన్ చేరుకుంది. స్టేషన్‌లోకి రాగానే డ్రైవరు మళ్లీ బ్రేకులు వేశాడు. రెండు గంటల ప్రయాణంలో పదిహేను నిముషాల ఆలస్యం కూడదీశాడు. ఈ విధంగా ఒక కొత్త రికార్డు ఏర్పడింది. అయితే ఆతరువాత ఈ ఇంజన్‌ను పగలగొట్టి తుక్కు ఇనుముక్రింద అమ్మేశారను కొంది అపదుబరిగిన కథేఇది. ఒక్కొక్కప్పుడు ఎందుకూ పనికిరాదనుకున్నది ఎంతో బాగా ఉపకరిస్తూ వుంటాయి.

ఆ తరువాత తరువాత, "టెరియర్స్" అని ఒకే చిన్నరకం ఇంజను వాడుకలోకి వచ్చాయి. వాటికి ఈ పేరు ఎవరు పెట్టారో మనకు తెలియదు.

రైలు ఇంజన్ ఇంజనీయర్లలో గొప్పవాడైన విలియం స్ట్రౌడ్‌లే వి లండన్ బ్రాంచి లైను నడపడానికి ఒక చిన్న ఇంజనును నిర్మించమన్నారు.

ఈ ఇంజను బరువు ఇంతకుమించి ఉండకూడదని అధికారులు ముందే నిర్ణయించారు. అయితే మంచి శక్తివంతంగా వుండాలనికూడా షరతుపెట్టారు. ఆపైన చక్రాలను ఎంత తమాషాగా అమర్చాలంటే చిన్నచిన్న వంకరటింకర తిరుగుతూవున్నా పట్టాలు తప్పి బండి పడిపోకుండకూడదన్నమాట.

ఒహూ ఈ షరతులన్నింటిని పనుకూర్చడానికే స్ట్రౌడ్‌లే ఈ "టెరియర్స్"ను నిర్మించి వుండవచ్చు. ఇవి బలేవేగంగా పరుగెత్తేవని తరువాత బుజువైంది.

ఆ తరువాత ఇటువంటి ఒక పెద్ద ఇంజన్‌ను నిర్మించి పొగగొట్టానికి రాగిలోడుగు వేసి, అక్కడక్కడ మెరుగు ఇత్తడి రేకుల తగిలించి పారిస్‌లో జరిగిన రైల్వే ప్రదర్శనకు పంపితే దానికి అందులో బంగారు పతకం బహూకరించబడింది.

ఈ ఇంజను పనిచేసే పద్ధతిని వివరించడానికి కొందరు ఇంజనీర్లు పారిస్ వెళ్ళారు. వారు తమ రైలుపెట్లు ఎంత గొప్పవో నోరూరిపోయేటట్టు అక్కడి వాళ్ళకి వర్ణించడం ప్రారంభించి మీరు కూడా ఇలాగ గబగబా నడిచే రైళ్ళు ఎందుకు వేసుకోకూడదు అని ఆ ఫ్రెంచి యజమానులను అడిగారు. "బలే బాగావుంది" అంటూ ఫ్రెంచివారు తలలూపారు.

"అయితే గంటకు నలభైమైళ్ళు నడిచే ఇంజను మాకు లేవే," అని వారు విచారించారు. ఒకవేళ వున్నా, మా రైలు అంతటి వేగానికి తట్టుకోలేదే అని బెంగపడ్డారు.

"ఈ ఇంజను మీకు పనికివస్తుందేమో చూడండి ఇది ఇంగ్లీషువాళ్ళ ఈ "టెరియర్"ను మాపిండారు.

ఈ సంభాషణ ఫలితంగా ఈ "టెరియర్" ఇంజనును ఫ్రెంచి స్టేరన్ రైల్వేమీద సరదాగా నడిపించిచూశారు. పొగరేగినకొద్దీ వేగం బాగా ఎక్కువైంది మొదట్లో ఇరవై, తరువాత ముప్పై, ఆ తరువాత నలభై. చివరికి గంటకి 60 మైళ్ళు కూడా పరుగెత్తింది. అయితే అలా పరుగెత్తినప్పుడు అటూఇటూ ఊగిపోయిందనుకోండి.

"అదే ఎంత బలేబాగావుంది!" అని ఫ్రెంచి డ్రైవరు పైకెత్తి అరిచేశాడు.

"మీ ఇంజను బాగా పరుగెత్తడానికి చెయ్యి పోయినా పరుగెత్తుడే మా ఇంజను కూడా అలాగే చేద్దామని చెప్పి, వాటిని అలాగే నడిపించారు.



'షీల్డు'లతో సొరంగం త్రవ్వి రేకుతో కప్పు కట్టడం



లండన్ నగరమధ్యంలో సొరంగపు రైల్వే జంక్షన్

వాటివల్ల అంత సంతృప్తికరంగా వుండే ఫలితాలు కనపడలేదు. ఒకసారి ప్రయాణం ముగిసిందంటే ఇంజను రైలునుంచి విప్పి మళ్ళా రెండోపక్కకి తీసుకువచ్చి తగిలించవలసి వస్తూవుండేది. రైళ్లు గబగబా నడవాలనుకున్నప్పుడు ఈ విప్పడం కట్టడంవల్ల ఎంతో కాలహరణ మయ్యేది.

ఆతరువాత ఇప్పుడు లండన్‌లో ఈ సొరంగాలలో ఇప్పుడు, మన మద్రాసులో బయట ఉపయోగిస్తున్న ఎలెక్ట్రిక్ రైళ్ళ పద్ధతి అమలులోకి వచ్చింది. ఈ పద్ధతిలో రైలుపెట్టెలనిండే ఎలెక్ట్రిక్ మోటార్లు బిగిస్తారు. బండి మొదట్లోను చివర డ్రైవరుకోసం ప్రత్యేకంగా ఒక చిన్నగది కట్టుతారు. అందువల్ల ఒకవారి ప్రయాణం అయిందంటే, తిరుగుప్రయాణంలో డ్రైవరు చేయవలసినపని అలా ఏమిటంటే రెండోప్రక్కకి నడిచివెళ్ళి తన గదిలో నిలబడి వుండడమే. ఎలెక్ట్రిక్ కంట్రోల్సుతో చిన్నమార్పు చేస్తేసరి బండి పరుగెత్తడానికి సిద్ధంగా వుంటుంది. సాధారణంగా ముందు బండి బరువు ఎక్కువకాకుండా ఎలెక్ట్రిక్ మోటార్లు సాధారణంగా దూరదూరంగా బండి అంతా సర్దుతారు. అంటే ఒక ఎలెక్ట్రిక్‌రైలులో మూడునాలుగు మోటారుకారు పెట్టెలుంటాయి. ఇవి సాధారణంగా ఒకటివిడిచి మరొకటి వుంటున ఎలెక్ట్రిక్ రైలులో అమర్చి వుంటాయి. జనం రద్దీ ఎక్కువగావుంటే అప్పుడు రెండు, మూడు రైళ్ళు కలిపి కట్టుతూవుంటారు. ఇందులోవున్న సుఖం ఏమంటే, కొంచెం చిన్న ఏర్పాటుతో అన్ని రైళ్ళలోనువున్న మోటార్లను, తనకిష్టంవచ్చినప్పుడు కలుపుకోవచ్చును. ఇన్ని మోటార్లు కలవడంవల్ల ఈ రైలు ఎంత బరువునైనా లాగడానికి తగుశక్తి కలిగివుంటుంది.

మామూలుగా ఆవిరి యంత్రంతో నడిచే రైలుకంటే ఎలెక్ట్రిక్ ట్రెయిన్‌కు సౌకర్యాలు చాలా ఎక్కువ. మొట్టమొదటిసారిగా ప్రతిసారి ఇంజను మారుస్తూ వుండనక్కరలేదు. ఆవిరి యంత్రంతో నడిచే రైలుకంటె ఎక్కువ వేగంగా నడుస్తుంది. మరి అప్పుమాట అంటే దాలా పొదుపుగా వుంటుంది. దానికి కారణం లేకపోలేదు. బండికదులు తున్నప్పుడు స్విచ్చి వేసు కోవచ్చు. లేనప్పుడు ఆపివేయవచ్చు. అందుచేత కరెంటు ఆదా అవుతుంది. ఇక ఆవిరియంత్రంతో అంటే ఒకసారి ఇంజనులో పొయ్యి అంటిస్తే పనిచేస్తున్నా మానినా అలాగ అహోరాత్రాలు మండుతూవుండవలసిందే. మొట్ట మొదట సొరంగాలలో నడపడంకోసం ఎలెక్ట్రిక్ రైళ్లు ఉపయోగించారు ఆతరువాత మద్రాసు నుకలకత్తా ను ఇతర పెద్దనగరాలన్నింటిలో, శివారు నుంచి రావడంకోసం ఈ ఎలెక్ట్రిక్ రైలు వేశారు బహుశా కొన్నిరోజులు పోతే ఇంక అని చోట్లా కూడా మామూలు రైలుకు బదులుగా ఇవి ఉపయోగించబడితే అందులో ఆశ్చర్యం ఏమీలేదు"

"అయితే అన్నయ్యా! రైలు ఇంజన్లన్నీ ఇప్పుడు మనం చూచే ఒక్క రకమేనా? లేక వాటిలోనూ అనేక రకాలు ఉన్నాయా?"

"లేకేమిటి, వాటిల్లో కూడా అనేక రకాలు వున్నాయి."

అప్పుడు ప్రదర్శింపబడిన ఈ చిన్న టెరియర్ ఇంజను ఇప్పటికి వైట్ ద్వీపంలో రైళ్ళను ఈడుస్తూ నేస్తుంది"

మరి మన దేశవాళలో రోజూ, ఎక్స్‌ప్రెస్, మెయిలు బళ్లు పొద్దున్న సాయంత్రం వస్తు వుంటాయి కదా మరి ఇంకా ఇతర దేశాలలోకూడా ఇవి ఉన్నాయా అన్నయ్యా?'

"లేకేమిటి అన్నిదేశాలలోనూ ఉన్నాయిరా. అందులో బ్రిటన్‌లో మరీ ఎక్కువ."

చేపలు ఎందుకు మాయమైనవి?

బ్రిటన్ తూర్పుతీరంలోనికి సముద్రపు తెల్లటి చేపనికొ వలసవచ్చే కరద్రుతువులో ఎక్కడికో అంతర్ధానమై పోతాయి. ఇవి ఎక్కడికి పోతాయి అన్నది ఏభై ఏళ్ళనుంచి ఎంత ప్రయత్నించినా ఎవ్వరికి అర్థం కాలేదు.

అందువల్ల వ్యవసాయ, మత్స్య శాఖామంత్రి వర్గం ఈ రహస్యం కనుగొనడానికి కొన్ని ప్రయత్నాలు చేసింది.

ఈ ఏడాది వైజ్ఞానికులు అనేక వందల చేపలను పట్టుకుని ఒక రసాయన ద్రవంలో ముంచి వాటి రెక్కలకి ప్లాస్టిక్ గొట్టాలు కట్టారు.

ప్రతి గొట్టంలోను ఈ చేపదొరికితే ఆ దొరికిన చోటువగైరా సమాచారాన్ని బ్రిటిష్‌మంత్రివర్గానికి తెలియపరిస్తే మంచి బహుమానం ఇస్తామని చీటీలు పెట్టారు. కాని ఇంతవరకు ఇలాంటి సమాచారం ఏమీ చేరలేదు ప్రభుత్వానికి.

స్వాతంత్ర్యదినోత్సవ సంచికలు

బాల: మిఠాయి సంచిక పిల్లల పత్రిక మాసపత్రిక శ్రీ న్యాయపతి రాఘవరావు, శ్రీమతి కామేశ్వరమ్మగార్ల సంయుక్త సంపాదకత్వాన వెలువడుతున్నది. బాల అయిదవ జన్మదినోత్సవం సందర్భంగా ప్రకటించబడ్డ మిఠాయిసంచిక మా కార్యాలయానికి చేరింది. తెలుగు బాలలకోసం "బాల" పత్రికను స్థాపించిన ప్రథమ గౌరవం వీరిద్దరికీ దక్కింది తెలుగు పత్రికా ప్రపంచంలో పిల్లలకోసం అందరికంటె ముందుగా అవతరించిన "బాల" బాలారిష్టాలను దాటి ఆ దాలవృద్ధులకు ఆదరణ పాత్రం కావడం ముదావహమైన సంగతి ఎన్నో కథలు బొమ్మలు. వీటన్నింటితో పత్రికంతా సహజంగానే ముద్దులొలుకుతూ వచ్చింది ఇందులో దొరగారి షలివేట, దూబుకా దూబుకా, వేదిమూర్తులు, తల్లిచంద్రుడు, అపాయంలో ఉపాయం, రామాయణం తమాషా వగైరా కథలు, తమాషాలు ఎన్నో సరదా అయినవి ఉన్నాయి మొత్తంమీద మిఠాయి సంచిక, వేడి మిఠాయి వలె చవులూరిస్తున్నది బాలలకు, వృద్ధులకు కూడా. వెల రూపాయి, 120 పేజీలు. ప్రతులకు: "బాల" కార్యాలయం, రాయపేట, మద్రాసు-14 అని వ్రాయాలి.

రాష్ట్రసమాచారము: మద్రాసు ప్రభుత్వం తరఫున ప్రచురణలా డైరెక్టర్ ప్రకటించిన పత్రిక. వెలనాలుగు అణాలు ప్రభుత్వ అన్నిచోట్ల లభిస్తాయి లేకపోతే మద్రాసు ప్రభుత్వ సమాచారశాఖ డైరెక్టరుకు వ్రాసి తెప్పించుకోవచ్చు.

స్వాతంత్ర్యం అనే శీర్షను దుశాన వేసుకొని ప్రగతియాత్ర సాగిస్తున్న భారత పౌరుడు రెండోమైలురాయిని సమీపించినట్టు భావస్ఫోరకమైన ముఖచిత్రం ఈ పత్రికకు వన్నెతెస్తోంది.

మన ప్రథమ ఆస్థానకవి శ్రీ వెళ్ళ వెంకటశాస్త్రిగారికి నమోవాకాలు అర్పిస్తూ శ్రీ గోపాలరెడ్డిగారి రేడియో ప్రసంగం పఠనీయంగావుంది.

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో ప్రధానితో బాటు ఇతర మంత్రుల సందేశాలతో జాతీయవిద్య, రేడియో, గృహనిర్మాణం, గవర్నమెంటు రవాణా, వైద్య, దాన నిర్వహణ, సహకార ప్రణాళికలు, వారసంపదలు, మద్యనిషేధం వగైరా నేటి ప్రజాప్రభుత్వ సమస్యలను గురించి ఆయా ప్రముఖులు, ప్రభుత్వ ఉన్నతోద్యోగులు రచించిన వ్యాసాలతో ఈ సంచిక ఆకర్షణీయంగానే వుంది.

బాబు: పిల్లల వారపత్రిక. సంపాదకుడు వి. విశ్వేశ్వరరావు. స్వాతంత్ర్య సంచిక వెల అణా. ప్రతులకు "బాబు" కార్యాలయం. 4 ల్యాండ్ గేట్‌కాలనీ, మద్రాసు—6 అనే చిరునామాకు వ్రాయాలి. మామూలుగా వీరి ప్రతి అణా. సంవత్సర చందా మూడు రూపాయలు. అందాలు చిందే "బాబు" ముఖచిత్రంతో సినిమా ప్రియుడు రాప్రభాకరగని యుక్తి వగైరా హాస్యకథలు, ఆయా కథలకు తగిన చిత్రాలతో పిల్లలకే కాక, పెద్దలకు కూడా "బాబు"కాలక్షేపానికి బాగా పనికివస్తుంది.

గత 24 గంటలలోను గంగానది మహా మూడింగురాల వరకు పొంగిడం చెం గుసంవత్సరం పెద్దవంద వచ్చిన నాడు చరిత పట్టానికి తిరిగి ఇప్పుడు చేరిందని ఇతరవారం నాడు కాన్పూరులో ప్రకటించబడింది



STANDARD Vanguard

స్టాండర్డు వాన్‌గార్డు

సరసమైన ధరకు ఆరు సీట్లుగల మోటారు. నవీన ఆకారము. గరిష్ఠంగా కష్టములేదు. సరికొత్త మాడల్ - నడుపుట సుకరము. నిండు పవర్. ఉపయోగమూలాను, ఖరీదులోను ప్రత్యేకత గలిగినది.

యూనియన్ కో (మోటార్సు) లిమిటెడ్

మద్రాసు - బెంగుళూరు - ఉదకమండలము

డీలర్లు:

మెస్సర్సు టి. యస్. చక్రపాణిశెట్టి అండ్ సన్సు లిమిటెడ్., తిరుచునాపల్లి, మదుర, రామ్‌నాడ్, తిరునల్వేలి.

,, అసోసియేటెడ్ ఆటోమొబైల్సు లిమిటెడ్ కోయంబత్తూరు, కొచ్చిన్.

,, ది మోటారు సేల్సు అండ్ సర్వీసు తిరువేంద్రం.

,, ది సెంట్రల్ ఇంజనీరింగ్ వర్క్సు మంగుళూరు, సౌత్ కనరా, కూర్గు, మలబారు

10 సం|| గ్యారంటీగలబంగారు కవరింగ్ PALI ఆభరణములు Rs. 1-12-0 BUTTONS 0-9-0 EACH No. 265 No. 266 పోస్టేజి అదనం. కటకన్ బెజవాడ - మచిలీపట్టణం.

శబ్దార్థదీపిక రూ 4/- (15,100 పదములు గల 880 పుటల తెలుగు పాకెట్ డిక్షనరీ) మ. వెంకటశాస్త్రి అండ్ సన్సు, రాజమండ్రి.

పరిణామశూలలకు
GASTRIC AND DUODENAL ULCERS
దివ్యౌషధము

యే వ్యాధి ఆహారము జీర్ణము అగునప్పుడు ఏర్పడును కడుపునొప్పులు ఎన్ని సంవత్సరములనుంచి యుండినను, ఎంత సోడా వుప్పు సేవించి యుండినను, ఏ వయస్సువారు యుండినను గ్యారంటీగా 100 కి నూరు కేసులు బాగుచేయబడును. 15 రోజులకు సరిపడు ఔషధము రు 20.0.0 లు రు. 5 లు అడ్వాన్సుగా పంపవలెను. అనేక వేల మందికి బాగుచేసియున్నాము. డాక్టరు పి. సుబ్రహ్మణ్యం, లక్ష్మీపురం, వెల్లూరు (పరిణామశూలలకు స్పెషలిస్టు).

5 రోజులలో పరిమళమైన వలచును మధ్యహాన్ పెండాల

H.T.C. DIESEL ENGINE

4 మొదలు 20 హెచ్. పి. హారిజాంటల్, కోల్డుస్టార్టు, ఫోర్‌స్ట్రోక్, సింగిల్ సిలెండరు, స్లోస్పీడు.

నిర్మాతలు: మిట్సుబిషి, జపాన్

ఇండియాకు సోల్ ఏజెంట్లు:— HONESTY TRADING CORPORATION, Beaumon Chambers, Medows St., Fort, BOMBAY.

GROWS LOVELY HAIR! PRESIDENT VEGETABLE HAIR OIL RATHOD TRADING CO.

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు. హెచ్చరిక:- అశాస్త్రీయమైన మందులను వాడవద్దు. పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజిష్టర్డు) "రజో-విమోహిని" తీసికొనుడు. నిరపాయమైనది. ఎటువంటి పరిస్థితులలోను, 4, 5 మాసములుగా నిలిచిపోయినను, 24 గంటలలో తిరిగి క్రమస్రావము ప్రారంభమగును. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు రు. 3—8—0. వి. పి. ఖ. 0—13—0 లు. రోధకి: సంతాననిగ్రహమునకు శ్రేష్ఠమైన మందు. ఒక మారే కడుపులోనికి తీసికొనవలెను. ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు శాశ్వతమునకు రు. 5/- తాత్కాలికము రు. 2-8. వి. పి. ఖ. 13. వ్రాయు యింగ్లీషులో వ్రాయుడు. KAVIRAJ—M BHATTACHARYA (AM) KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA, 120/1|1, Upper Circular Road, Calcutta 9

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపుచేయును మెదడు చల్లదనము, మందము మొదలగువాటిని పోగొట్టును తలనొప్పిని నివారించును తెలుపు కొంచెమై యుండిన రు. 5-0-0 మధ్యరకమై యుండిన రు. 4 0-0 పూర్తిగా యుండిన రు 9-0-0 గమనించు.— ఇది మొదటి తెంటికే మంచి దోషణ పిచ్చు దొషదము.

Kesh Kalyan Bhawan (1100) P. O. Rani Gaih (Hazari Bagh).

స్వతంత్ర భారత రాజధానీనగరంలో భారతస్వాతంత్ర్య దినోత్సవం



ఫరీదాబాద్ ఆర్తరక్షణ కేంద్రంలో శరణార్థుల నుద్దేశించి పండిట్ నెహ్రూ ఉపన్యసించినప్పటి చిత్రం

లాల్‌ఖిల్లావద్ద భారత పదాతిదళం సైనిక వందనాన్ని స్వీకరిస్తున్న పండిట్ నెహ్రూ



లాల్‌ఖిల్లాపై పతాకారోహణోత్సవ సందర్భంలో జరిగిన బహిరంగసభకు హాజరైన లక్షలాది ప్రేక్షకులలో ఒక భాగం



లాల్‌ఖిల్లాపై ప్రతిష్ఠాపించబడిన జాతీయ పతాకచ్ఛాయన పండిట్ నెహ్రూ

ఇండియా స్వాతంత్ర్య దినోత్సవంనాడు తనను అభినందించడానికి వచ్చిన చైనా రాయబారి డాక్టర్ లోఛియా లూమెన్‌కు వెండి తమలపాకుల పళ్లెమును గవర్నర్-జనరల్ రాజాజీ బహూకరించినప్పటి చిత్రం



మెక్సికో ప్రెసిడెంట్ తరపున మెక్సికో రాయబారి ఇండియా ప్రభుత్వానికి బహూకరించిన వీధులలో చెత్తను ఎత్తే యంత్రాన్ని పరిశీలిస్తున్న ప్రధాని నెహ్రూ

"ఇండియాకు కమ్యూనిస్టు ప్రమాదం లేదు"

అమెరికా రాయబారి హెండర్సన్ విశ్వాసం

మద్రాసు, ఆగస్టు 19న
కమ్యూనిజంమూలంగా ఇండియాకు ప్రమాదం కలదంటే నేను నమ్మను. ఇండియాకు మహో జ్వల భవిష్యత్తు కలదనే నా దృఢ విశ్వాసం" అని ఇండియాలో అమెరికా రాయబారి మిస్టర్ ఎల్. డబ్ల్యు. హెండర్సన్ నేడు యిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించారు.

ఇంకా క్రింది విధంగా అన్నారు:—

"కమ్యూనిస్టు ప్రమాదాన్ని ఇండియా విజయ వంతంగా ఎదుర్కొనగలదని వదినెలల అను భవంపై చెబుతున్నాము. ఇందులో సందేహమేమీ లేదు. భారతీయులు స్వతవసిద్ధంగా నిరంకుశలు కారు. నిరంకుశభావాలవారిలో కానరావు. అంచేత కమ్యూనిజం మూలంగా ఇండియాకు ప్రమాదం సంభవించదు."

ప్రాచ్యదేశాల పరిస్థితిని ఏవిధంగా అభివృద్ధి పరచగలమని అమెరికా తలపోస్తున్నాదని ప్రశ్నించగా బహూశా ఈ ప్రశ్న చైనాకు సంబం ధించి వుంటుందని, అయినా అది తనకు సంబం ధించినది కాదని, పదినెలలుగా వాషింగ్టన్‌కు వెళ్ళని కారణంగా అమెరికన్ ప్రభుత్వం కార్య క్రమాలను వివరించడం కష్టమని పేర్కొన్నారు.

మార్షల్ ప్రణాళికను ఆసియాకుకూడా వర్తింప చెయ్యడంగురించి ప్రశ్నించగా యూరప్‌లో ఒక ప్రత్యేక పరిస్థితి ఎదుర్కొనడానికి ఆ ప్రణాళిక సిద్ధం చెయ్యబడిందని, యూరప్ పరిస్థితి ఇప్పుడు ఆసియాలో ఉన్నప్పటికీనా అని ప్రశ్నించుకుంటే ఆ ప్రణాళికను వర్తింపచెయ్యడం అవసరమో కాదో తెలియగలదని అన్నారు. ఆసియాలోని మార్షల్ సహాయం అవసరంలేదని తాను భావిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రపంచరాజ్యాలలో ఇండియా ప్రముఖస్థానం వహించబోతున్నదని అమెరికా ప్రభుత్వం విశ్వ సిస్తున్నదని పునరుద్ఘాటిస్తూ "చిన్న, పెద్ద తార తమ్యం లేకుండా అన్ని రాజ్యాలతోను సాధ్య మైనంతగా స్నేహ సంబంధాలు నెరపుకొనడమే మా ఆశయం. ఈ రాజ్యాలు ప్రజాస్వామిక విధా నంపై అభ్యున్నతి చెందాలని మేము కాంక్షి స్తున్నాము. ప్రస్తుతం వున్న పరిమితుల మేరకు ఇండియాకు సహాయం చెయ్యాలనే అమెరికా తలపోస్తున్నది" అని అన్నారు.

ఇండియా, అమెరికాలమధ్య కొన్ని వారాలుగా జరుగుతున్న వాణిజ్య సంప్రదింపులు గురించి ప్రస్తావించి అవి సంతృప్తికరంగా సాగుచున్న వని, ఉభయ దేశాలమధ్య వాణిజ్యం అభివృద్ధి జరగాలని తాను చాలా ఆతురపడుతున్నానని అన్నారు. భారతీయ పారిశ్రామికాభివృద్ధి అనే ముసపై అమెరికా ఇండియాపై ఎన్నడూ ... ఒహించబోదని వ్యాఖ్యానించారు.

ఇండియాలో విదేశీయుల పెట్టుబడి నమ్మ తిగా పండిట్ నెహ్రూ చేసిన ప్రకటనపై అమెరి కన్ పెట్టుబడిదారుల వైఖరి ఏమిటని ప్రశ్నించగా ... గమనిస్తున్నారని ... కాలం ... ఉందని అన్నారు. అమెరికనులు ఇండి యాలో పెట్టుబడి పెట్టడానికి కొంతకాలం పట్టు తుందని అన్నారు.

పండిట్ నెహ్రూ అమెరికా సందర్శనకు

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, అమెరికా సందర్శన గురించి యిప్పుడు వాషింగ్టన్‌లో కార్య క్రమం తయారు చెయ్యబడుతున్నదని, మిస్టర్ హెండర్సన్ ఈగోష్ఠిలోనే వెల్లడించాడు. మర్యాద సూచకంగా ప్రెసిడెంట్ ట్రూమన్ ఇండియాను సందర్శించే లేనిదీ తాను చెప్పలేనని అన్నాడు. ఇంతవరకు ఏ అమెరికన్ ప్రెసిడెంటు ఆసియాను సందర్శించలేదని తనకు జ్ఞాపకమున్నని కూడా పేర్కొన్నాడు.

గంగాధర్ దండ్వాతే

మరొక నెలరోజుల రిమాండు ఉత్తరువు

ఇండోర్, ఆగస్టు 18—

గాంధీజీ హత్యాభియోగంలోని ముద్దాయిలలో ఒకడై, ఇంతవరకు పరారీలోవుండి, ఇటీవలనే అరెస్టు గావించబడిన గంగాధర్ దండ్వాతే విష యమై పోలీసులు ఇంకా దర్యాప్తుజరపడానికిగాను ముద్దాయిని మరొక నెలరోజుల రిమాండులో వుంచడానికి నేడు స్థానిక మేజిస్ట్రేటు ఉత్తరువు జారీచేశారు.

బొంబాయి, ఢిల్లీలనుండి అపరాధ పరిశోధక శాఖకు చెందిన ఉన్నతోద్యోగులు ఇటీవలనే ఇక్కడికి వచ్చి దండ్వాతేను పరిశీలించినట్లు కూడా తెలుస్తున్నది.

నేను మధ్యభారత ప్రధాని పత్రికా విలేఖరు లతో మాట్లాడుతూ దండ్వాతే అతిసారంవల్ల బాధ పడుతున్నానని వెల్లడించారు.

అనుమాన పిశాచానికి ఆహుతి

(మన విలేకరి)

నెల్లూరు, ఆగస్టు 18—

కవిగిరిలో ఒక హెడ్‌కానిస్టేబిల్ తన భార్య ప్రవర్తనను శంకించి ఆమెను తుపాకితో కాల్చి వెంటనే తనుకూడా కాల్చుకొన్నట్లు వార్త వచ్చింది. అతను వెంటనే మృతిచెందెను. ఆమె పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్లు తెలుస్తున్నది.

53 బస్తాల సెనగపిండి జప్తు

ఒంగోలు, ఆగస్టు 15—

మునిసిపల్ హెల్తు ఆఫీసర్ డాక్టర్ టి. లక్ష్మీనా రాయణ ... అండ్ సన్సు ... 53 బస్తాల ... సెనగపిండి ... జప్తు చేశారు ... పిండి ... తెలుస్తున్నది. ... ప్రజల ఉపయోగమునకు పనికిరానిదని ప్రకటించబడెను.



గొప్పకాలంపనిచేసేందుకు బలిష్టతరంగానిర్మింపబడినవి!

జార్జి ఓక్స్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: మద్రాసు

బ్రాంచీలు: బెంగుళూరు • బెజవాడ • కోయంబత్తూరు • మధుర • ఉదకమండలం

సబ్ డీలర్లు: • కాలికట్, తలచ్చేరి: సి. సి. ఆటోమోబైల్స్ లిమిటెడ్ • గుంటూరు: బెజవాడ మోటార్ స్టోర్సు • మంగుళూరు, మెర్కారా: పి. వి. పాయ్ అండ్ కో • నెల్లూరు: డి. ఎస్. ఆటోమోబైల్స్ • త్రివేండ్రం, కొట్టాయం, తిరుచూర్: ఆర్. ఎస్. ఎ. రామకృష్ణ చెట్టియార్ • తిరునెల్వేలి: అరసన్ అండ్ కో. • తిరుచినాపల్లి, కుంభకోణం, పుదుక్కోట: చారి అండ్ చారీ.

ప్రకటన

ఓవర్—స్టాండర్డు—5.
ఓసిహా ప్రాజెక్టు, పరిజనర్ సామానుగల క్యాపిటల్ ఎక్విప్‌మెంటు
నుండి తక్కింగు అద్దెకు యివ్వబడును వివరములకు:
C/o ప్రీమియర్ ఎలెక్ట్రిక్ కంపెనీ,
రామచంద్రపురం, తూర్పుగోదావరి జిల్లా.

FIRE BRICKS & CLAY
(DALMIA BRAND)
కొలిమి ఇటుకలు ఇందు కుపయోగించు బంకమన్ను
(డాల్మియా బ్రాండ్)
స్టేషనరీ అండ్ రోటరీ పర్నేసులకు
రకము, సైజు మీరు కోరిన మేరకు పంపబడును
స్టాండర్డు ఫైర్ బ్రిక్సు అండ్ క్లే స్టాకునుండి డెలివరీ యివ్వబడును
VYAPARI LTD. 10-11 ARMENIAN STREET MADRAS-1 PHONE: 2480

NOW Available
CENTRE SECOND
5, JEWELS • NICKLED
Rs.35/- only
15, JEWELS
Rs.55/- only
5 YEARS GUARANTEE
STORES SUPPLY AGENCY
(IMPORTERS)
POST BOX NO 6760 • CALCUTTA 7

మూర్ఛారి
మూర్ఛహిస్టీరియా(ఫిట్సు)కు అమోఘమగుమందు
నిరపాయమైనది గర్భిణులుసేవింపవచ్చును ఎంతకఠినవ్యాధినైననూ
1.2. మోతాదులకేగుణము.
సుప్రసిద్ధఆయుర్వేదౌషధములన్నియులభించును
... ఆయుర్వేద ... నిలయము



క్లేస్ - బెల్జియం
కొట్టుస్టార్టు క్రూడాయిల్ ఇంజనులు
12—14 హార్సు పవరు
750 రివల్యూషనులవి
మా బెజవాడ బ్రాంచిలో రెడీగావున్నవి
వివరములకు:—
ఫోనిక్సు సిండికేటు,
కాన్వెంటువీధి, బెజవాడ.

అమృతాంజనం

కొక్కోకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పుస్తకము ధర రు 1.8.1. పోస్టేజి రు. 6 రు. 1.14.0 పంపినచో పంపబడును. వి. పి. లేదు. హింద్ బుక్ డిపో. ఆరుణాచలం మొదలియార్. 29 వీధి, మద్రాసు

ఐజెటమ్ (అన్నినేత్రరోగములకు అమోఘమైనకాటుక)

నరిసిన వెంట్రుకలకు స్వస్తి

రంగువేసి ఉపయోగించవద్దు. ఆయుర్వేద శాస్త్రరీత్యా చేయబడిన మా సుగంధ తైలాన్ని వాడండి. నరసిన వెంట్రుకలు నల్లబడిపోయి ఇక నెరసిపోవు. ఈ సుగంధ తైలం మెదడుకు శక్తి నిస్తుంది. మైకాన్ని, తలనొప్పిని పోగొడుతుంది. చూపుకు బలాన్నిస్తుంది. కొంచెం నెరసివుంటే రు. 2.8.0 వెలగల సీసాను వాడండి. అంతకంటె ఎక్కువగా నెరసివుంటే రు. 3.8.0 సీసా. తల పూర్తిగా నెరసివుంటే రు. 5.0.0 ల సీసా గుణం ఇవ్వకపోతే డబ్బు వాపస్. వివరాలకు.

VISHWAKALYAN AUSHADHALOY (2)
Post Box No 7835, Calcutta-12

గనోక్వీన్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మశీ రాజమండ్రి

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, విరపాయమైన ఋతు ప్రవర్తిని (గవర్నమెంటు రిజిష్టర్డు) సేవించినచో ఒక్క రోజులో తిరిగి యథాప్రకారము మొదలు పెట్టును. రు. 5.0.0 వంతన విరోధమును వర్పుతి తాత్కాలికము రూ. 3. ఎల్లకాలము రూ. 6.0.0. వి. పి. అణాలు 14.

(పిరుబీజము) నీర్పుబాయవాపు, బూరకాయ బుడ్డి బీజము, వాతరోగము, వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. నొప్పులు, వాపు, శీఘ్రమే పోవును. రు. 3. లోపలికి మందు రూ. 2. వి. పి. అణాలు 0.14.0.

KAVIRAJ R. N. CHAKRAVARTY (A P),
Bhowanipore : : CALCUTTA 25
Stockists: APPAH & CO, 286 Netaji Subash Ch. Bose Road or Esplanade, MADRAS.

కుష్టుచాంతి

ఒడలుగు వచ్చిన మహా చర్మవ్యాధులకు చికిత్స గ్యారంటి

రు. 1,000 ల బహుమానం

మా ఆరోగ్య కుష్టురోగసంహారిణి గుణము లేదని రుజువు చేయువారికి

జయరామ్ మెడికల్ హాల్

వివరములకు కేటలాగు ఉచితము

సంజీవి బారు సబ్బు

SANJEEVI SOAP CO.,
(SANJEEVI HOUSE)
Telegrams 'IMMORTAL' Post Box No 37
KAKINADA (East Godavari District)

(Yanmar & Daihatsu Engines)
యాన్మర్ అండ్ డైహట్సు ఇంజనులు
సిద్ధముగా నున్నవి
దినేషనల్ ఇంజనీరింగు కో.,
మద్రాసు-1
పి. బి. నెం 1616 - - టెలిఫోను 55188

మహలక్ష్మి మెటల్ వర్క్సు
విజయవాడ
"లక్ష్మి బ్రాండ్"
అల్యూమినియం పాత్రలు మొదలు అన్ని రకముల పాత్రలు దొరికే చోటు.
వివరాలకు వ్రాయుడు

"విలేజి రిపబ్లిక్ లు"

న్యాయ విచారణాధికారాన్ని అప్పగిస్తేనే వాటికి సార్థక్యం

భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవం సందర్భమైన ఆగస్టు 15 న చేసిన నేను ఎంతో అనేక విషయాలను విశదీకరించాను. ఈ సందర్భంలో అప్పుడు చెప్పిన కొన్ని సంగతి. దేశాన్ని ఎక్కువ ప్రపంచాన్ని నేను యెదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను గురించి చర్చలు జరిగింది. అయితే, స్వాతంత్ర్య మూల్యం కొలిచి చెప్పేదికాదని దాని విలువ కొలతలకు, కొలతలకు అతీతమైనదని మీరులు గ్రహించినారని నా విశ్వాసం.

శ్రీ
కైలాసనాథ్ కట్జూ

మన దేశంలో స్వాతంత్ర్యం గురించి ఏమని చెప్పబడింది?

"పరపాలకుల ప్రాబల్యానికి తలవొగ్గడం అన్నివిధాలా విధిర్దేశం. మహాత్మునికి" అని కృతి ఒక అంచనాగా చెబుతున్నది.

ఈగస్టు రోజులలో ప్రతివారికి జీవితం దుర్భరంగా వున్నది. బాధపడుతున్న రోగి బాధా నివారణకు శరీర ముఖ్యావయవములను శస్త్రచికిత్స చెయ్యడానికి కూడా సిద్ధపడి వెళ్లుతున్నది. నేటి ప్రజల పరిస్థితి శీఘ్రమే ఆర్థిక పునరుద్ధరణ జరగకుండా అడ్డువచ్చే సిద్ధాంతాలపట్ల ప్రజలు నేడు పెదదారుల ప్రోత్సాహం ప్రమాదమున్నది. అట్టి వైఖరివల్ల, మన రాజకీయ స్వాతంత్ర్యానికే ప్రమాదం కలుగవచ్చు.

రాజకీయ స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే జాతీయ రంగంలో సకల కార్యకలాపాలను గురించి పరిశీలన జరుగుతుంది. చర్చ జరుగుతుంది. ఏ విధానాన్ని అనుసరించినప్పటికీ, మెజారిటి ప్రజల అభీష్టమే చెల్లుతుంది.

అయితే యు. పి. లో, స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భాన, మన గ్రామాలలో కూడా వాస్తవమైన స్వాతంత్ర్యం అవతరించనున్నది.

భారతీయ జీవనం గ్రామాలలోనే వికసిస్తున్నదన్న మహాత్ముని ప్రవచనాన్ని మనందరం చిలకపలుకులవలె వల్లిస్తూవుంటాము కాని, గ్రామస్థుల విషయంలో మనం కార్యేచ్ఛ మొదలి కప్పిందు మాత్రమే. అదైనా, అతడు పాటలు కనుక.

గ్రామస్థులందరు అజ్ఞానులనీ, చిన్నకారువారనీ, మూఢవిశ్వాసులనీ. గ్రోసివేయడం మనకు ఒక ఫ్యాషన్ అయిపోయింది. కాని, నేనెన్నడు ఆ అభిప్రాయంతో ఏకీభవించలేను. రైతులు కానీ, భూమిలేని కూలీలు కానీ, కర్షకులు కానీ—నా దృష్టిలో వున్నప్పటికి గ్రామస్థులంటే, నాకు చాలా గౌరవం. వారందరు విజ్ఞులని, ఎమలని, విశాలహృదయులని, విశిష్టశక్తి కలవారని నా విశ్వాసం.

గ్రామ కక్షలతో సతమతమౌతూవుంటారంటే అది వారి తప్పుకాదు. అనేక సంవత్సరాలుగా వారు పీడింపబడుతూ వచ్చారు. మహాత్ముని దివ్య సందేశం వినిపించేవరకు వారు ఆత్మ దృష్టికిని వున్నారు. వారిని చోటుకొని తనవాడిని తప్పితే, ఏమీ గ్రామాలవైపున వెళ్లేవారు కారు.

తరతరాలనుంచి వస్తున్న గ్రామ రిపబ్లి అను బ్రిటిష్ పరిపాలకులు ధ్వంసం చేశారు. కేంద్రీకరణ విధానాలపై ప్రభుత్వ వ్యవస్థలను నెలకొల్పారు. వాటినే న్యాయస్థానాలన్నారు.

పేదవారైన గ్రామస్థుడు కుంభనేయవిషయంగాను తగాదావస్తే, తన మామూలు గ్రామం నుంచి రాజధాని నగరాలకు వచ్చి, కోర్టులచుట్టూ తిరగడం ఎంతకష్టసాధ్యమో వారు వూహించలేదు—ఇదివరకు మనమూ వూహించలేదు. న్యాయం పేరుతో గ్రామస్థులందరు ఈ విధంగా దవ్వనాశనమయ్యేవారు.

ఇక, గ్రామ కక్షల విషయం. వీటిని రెచ్చగొట్టేది పై తరగతులవారేగాని, అమాయకులైన రైతులు మాత్రం కాదు. తనకంట్లో దూలం పెట్టుకొని, ఎదిరి కంట్లోని నలుసును వెతకరాదు. నాకు గ్రామస్థుల శాంతిప్రియులని, రెచ్చగొడితే కాని, వారు పోట్లాడరని. పూర్వకాలంలో మనదేశానికి వచ్చిన విదేశీయులందరు ఈ గ్రామస్థుల ఈ శాంతిప్రియత్వం చూచి, ముగ్ధులైపోయారు.

వివాదాలు యేర్పడినప్పుడు, కక్షిదారులు ఆవేశాలు చల్లారి సంప్రదించుకునే సావకాశం కలుగుతుండేది. అది మానవ స్వభావం. కాని, కక్షిదారులు తమవాదాలను సమర్థింపకోడానికి తప్పుడు సాక్షులను తీసుకొని రావడానికి వుండేటట్టు చెయ్యగల వ్యవస్థలో చాలా పొరగువున్నది. గ్రామవివాదాల సంపూర్ణ వివాదాలన్నిటినీ గ్రామస్థులందరి సమక్షంలోనే విచారించేవారు. దురదృష్టవశాత్తు, బ్రిటిష్ పాలకుల

తమకు తక్షణమే తగు సౌకర్యాలు చేయాలని కోరుతూ పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నివాసంముందు శరణార్థులు ప్రదర్శనం జరిపినప్పటి చిత్రం

ఈ వ్యవస్థను కూల్చారు. కేంద్రీకరణ పరిపాలనా విధానాన్ని నెలకొల్పారు.

"మన గ్రామాలలో—ముందుగా యు పి లో—పంచాయతీ రాజ్యం అవతరించగానే, సాంఘిక విప్లవం బయలుదేరుతుంది. ఇప్పటి మన అభిప్రాయాలతో, అట్టి విప్లవ ప్రాధాన్యాన్ని మనం ఎంతవరకు గ్రహించగలమో చెప్పలేను కాని వ్యవధిలోనే దాని ఫలితాలు మనకు కనబడగలవు.

అత్యంత ప్రధాన రాజ్యాంగవిధానాల వ్యవహార విషయంలో కూడా మనం గ్రామస్థుని సాయం తీసుకొంటున్నప్పుడు, ఆ గ్రామ వ్యవహారాలను చక్కబెట్టుకొనేటందుకు గ్రామంలోని వివాదాలను పరిష్కరించుకోటానికి అతనికి మనం అధికారమివ్వ నిరాకరించడం నాకు వింతగావుంటుంది. కేవలం గ్రామ పంచాయితీలనే కార్యవర్గాలను ఏర్పరచడమే కాక, యు. పి. పంచాయతీ బిల్లులో విశిష్టమైనది, ప్రతిగ్రామంలోను గ్రామ సభలను ఏర్పాటు చెయ్యాలి. గ్రామ పరిపాలనాధి కారాలన్నీ గ్రామ సభలవే. అయితే కార్య నిర్వహణను మాత్రం పంచాయతీలకు అప్పగించవచ్చు గ్రామస్థులు ముందుగా కొన్ని పొరబాట్లు చేసినప్పటికీ త్వరలో వాటిని దిద్దుకోవచ్చు.

ఇటువంటి పరిపాలనా సంబంధమైన ఏర్పాటువల్ల నాకు చాలా గౌరవం. న్యాయపరిపాలనాధికారం తమకే కలదని గ్రామస్థులు గ్రహించినప్పుడు వారిలో న్యాయబుద్ధి కలుగుతుంది.

మన గ్రామాలు ఇంతకాలం విశ్లేషణం చెయ్యబడినవి. గ్రామ పునర్నిర్మాణ కార్యకలాపాలకు ధనం కొరతగా వున్నదంటారు. కాని గ్రామస్థులకే ఆధారం పెడితే వారే ధనాదికాన్ని సమకూర్చుకొంటారు. స్వరాజ్య ఫలితమిదే.

అతని అదృష్టం

ఇటీ రాష్ట్ర మైల్స్ ఖాన్ వయస్సు 37 సంవత్సరాలు విశాల వక్షస్థలం కలవాడు స్కూలు దుకుణాలకు ఈయన ఉద్యోగం చిత్రమైనది. యూరపులో పర్యటనచేసే అమెరికన్ ధనికుల కాళ్లను కడగడం. ఈ ఉద్యోగంవల్ల ఏడాది 500 పౌనులు ఆదాయం వస్తుంది దానితో అప్పులన్నీ వాళ్లే పెట్టుకుంటారు. ఆగ నవిసారి వెళ్ళిపోయేటప్పుడు అంటో ఇంటో—బాగానే—ముట్టచెబుతారు కూడా.

వాడు యింత మొరటుగా ఉండుటకు ఖర్చు పెట్టుచునే యున్నాడు.

యీ మనిషి వారములో నాలుగు రోజులు పెరిగిన గడ్డముతో ఉంటున్నాడు అయినప్పటికి వారములో మూడునాళ్లు క్షౌరము చేయించుకొను పెంగిలికి 6 అణాలవంతు యున్నాడు.

అతని నున్నని ముఖము అతనికి లాభదాయకము

యీ మనిషి ఎప్పుడు ఆకర్షణీయమైన ముఖ కళలను కలిగి ఉంటున్నాడు. ప్రతిరోజును "సెవెనోక్లాక్" బ్లేడ్లతో క్షౌరము చేయుచుంటూ డబ్బు ఖర్చుగూడా తగ్గించగలుగుచున్నాడు— ఒక ప్యాకెటు వారములన్నింటికను వాడవచ్చును.

"సెవెనోక్లాక్" బ్లేడ్లు ప్రశస్తమైన ఉక్కుతో మూడుసార్లు పదును పెట్టబడి తయారైనవి మీ డబ్బుకు యిపే మిక్కిలి పదునైనవి— మార్కెటులో మిక్కిలి లాభకరమైనవి

మీరు ప్రతిదినమూ "సెవెనోక్లాక్" బ్లేడ్లతో క్షౌరము చేసుకొనుడు.



ఈ బ్లేడ్లతో ఎక్కువసార్లు క్షౌరము చేసుకొనవచ్చును. మరియు ఖరీదు తక్కువ.

5 బ్లేడ్ల ప్యాకెటు 7 అణాలు.

కామన్ వెల్తు

ప్యారెన్సు కంపెని లిమిటెడ్-పూనా సిటి

జీవము, అగ్నిప్రమాదము, శాశ్వత సంబంధములపై

కృష్ణా-కర్నూలు

జిల్లాలలో పనిచేయుటకు సమర్థులగు అర్హులైన జిల్లా

కావలెను

మారీసుపేట, తెనాలి. బ్రాంచి మేనేజరు, ఆంధ్ర బ్రాంచి.

గ్రహస్థితి:

మిథునంలో కుజుడు. సింహంలో సూర్య శనులు. కన్యలో శుక్ర కేతువులు. సింహ కన్యల్లో బుధుడు. మకరంలో గురువు. మీనంలో రాహువు. మిథున, కర్కాటక, సింహ, కన్యలలో చంద్రుడు.

• • •

ఈ వారం బంగారుధర అంత హెచ్చుగా వుండదు. 24,25 లలో కొద్దిగా తేజీ అవుతుంది.

• • •

వేరుసెనగ పప్పు, నూనెధరలలో 24,25ల తరువాత కొంతచురుకుదనం రాగల సూచనలున్నవి. వసుపుధర వారాంతంలో కొద్దిగా పెరుగుతుంది.

• • •

తారాబలం-చంద్రబలం

[ఆగస్టు 21 వ తేదీ ఆదివారంనుంచి ఆగస్టు 27 వ తేదీ శనివారంవరకు]

మేషం [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

పరిస్థితులు క్రమక్రమంగా తప్పుకోవడం పోవటానికి ఆరంభించే కాలం దగ్గరలో వస్తున్నది. అందువల్ల కుటుంబ వ్యవహారాలను డబ్బురాబడలను యీ వారంలోనే ఒక స్థిరమయిన పద్ధతి తేవటం అవసరం. లేకపోతే, చాలాచిక్కులు యేర్పడుతవి. ఆరోగ్యం విషయంలో కూడా జాగ్రత్తగా ఉండటం అవసరం. ఇంతవరకు మీకు ఎవరిసహాయం అవసరంలేదని భీమాగ కదివారో వారి సహాయం కావలసిన చిక్కు పరిస్థితులు వాటంతట అవేరా యేర్పడే సూచనలున్నవి. ఆ సందర్భంలో మెలకువతో గౌరవంగా మెలగటం అవసరం. ఉద్యోగ వ్యాపారాలలో యీ వారం రెండవ సగంలో మంచి క్రమ మెక్కువగా కనబడుతూ, చేసిన క్రమ రాణించకుండా పోవటం వల్ల అసంతృప్తి కలుగుతుంది 24 25 లలో మిత్రులతో విరోధసూచనలు, డబ్బు చిక్కులు.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి మృగశిర 1, 2 పాదాలు]

క్రమ కలిగించే ప్రయాణాలు యెక్కువగా చేయటం జరుగుతుంది. అయితే, ఏ ప్రయోజనం ఉద్దేశంలో పెట్టుకొని ప్రయాణించేరో ఆ ప్రయోజనం లభించదు. వృత్తి, వ్యాపారాలకు అభివృద్ధికరమయిన మార్పులు వస్తవి. ఈ మార్పులు ముందు ముందు యెక్కువలాభించగలవు. ఉత్తర దిక్కునుంచి హఠాత్తుగా ఒక, లాభవార్త వింటారు. ఆ వృత్తంతో వుండడు గురించి మీ మనస్సులో ఉన్న ఆధ్యాత్మికం తొలగిపోతుంది. కుటుంబంలో ధనవ్యయం మొక్కువ, యీ ఖర్చుల విషయంలో మీరు తగినంత జాగ్రత్తగా ఉండకపోతే, క్రమ, ఆగాధకము పొందవలసివస్తుంది. కోర్టు పనేం వ్యవహారాలు యీ వారం అనుకూలంగానే ఉంటుంది. 26 27 లలో సన్నిహితులు అనారోగ్యం, మొండి వ్యవహారాలు నగలు వస్త్రాలు పోవటం.

మిథునం [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర]

ఆందరానికి తగినట్టు కొత్త మైత్రీలు యేర్పడతవి. లోకం లక్ష్యపెట్టదు, అప్పగించి, సలహాలు గుర్తించమని ప్రతిదిందుకు మీ మనోభావం కొంచెం మీ యువంతలు, ఆ హరింపచేయాలి. ధనవ్యయం ను, వ్యవహార విషయంలోను జెప్పుకోడానికి యత్నించుతారు. మీకు న్యాయాన్ని నమ్మి, ఎవరు చెప్పు కొద్దటానికి యత్నంచటం అవసరం. గొంతుకొంత బాధలు వస్తున్న కుటుంబంలో చిక్కులు యీ వారం చివర

సుంచి కొంత వరకు తగ్గుతవి. వృత్తి, వ్యాపారాలలో కొంతమంది వాతావరణం యేర్పడుతుంది. వినోద, అలంకార ఆనందం అనుభవించగలరు. స్నేహితుల సహాయంవల్ల డబ్బు యిబ్బంది తొలగుతుంది. స్థిరాస్తి వృద్ధిచేయటానికి ఇది సమయం. 21,22 లలో లాభకరమయిన ప్రయాణాలు, శుభకార్య సంతోషం.

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి ఆశ్లేష.]

గౌరవం, ధనం అభివృద్ధి అవుతవి. తక్కువ క్రమకు యెక్కువలాభం పొందే అవకాశాలు యెక్కువగా యీ వారం లభిస్తవి. వృత్తి, వ్యాపారాల రోగడకన్నా అభివృద్ధివస్తుంది. హోదా పెరుగుతుంది. కుటుంబంలో సంతోష అవకాశాలు కనబడుతవి. ఉద్యోగ్య ప్రయత్నాలు తృప్తికరంగా జాడితవస్తవి. అప్ప పక్షంలోని ఒక స్త్రీ గురించి విదార కరమయిన వార్త తెలుస్తుంది. ఈ వారంలో రెండు, మూడు దూరప్రయాణాలు చేస్తారు. కోర్టు కచేరీ వ్యవహారాలలో మీరు కొన్ని దావికన్నా యెక్కువ అను కూలంగా పరిష్కారం జరుగుతుంది. డబ్బు విషయంలో జాగ్రత్తగా ఉండండి. సాంఘిక, పుణ్యకార్యాలలో కలహాలు యేర్పడే సూచనలున్నవి. 23,24 లలో అనారోగ్యం, మిత్రుల సహాయంతో వ్యవహారంలో జయం, ధనలాభం.

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.] పునర్వసు 1, 2, 3 పా.]

అన్ని గ్రహాలూ అనుకూల స్థితి కలిగి ఉన్నవి. ఎన్నో రోజులనుంచి మీరు ప్రయత్నిస్తూ ఉన్న గౌరవ పోదాస్థానం లభిస్తుంది. మీ ధనాదాయం కూడా పెరుగుతుంది. కుటుంబం ఆనందం మరుపు కొంటుంది. స్థిరాస్తి వృద్ధి చేయటానికి యిది అనుకూలమయిన కాలం పెండ్లి మొదలయిన శుభకార్యాల ప్రయత్నాలు సులభంగా అనుకూలమవుతవి. చిక్కులలో యిరుకున్న ఒక ఆప్తునికోసం మీరు శ్రమపడి ధనవ్యయం చేయవలసిన అవసరం వచ్చే సూచనలున్నవి. ఉద్యోగ, వ్యాపారాలలో ఎవరూబడి పెరుగుతుంది. వారం చివరలో ఆరోగ్యవిషయంలో జాగ్రత్తగా కావాలి కొంతండి భార్యకు కూడా అనారోగ్యంవచ్చే సూచనలుంది. 22 23 లలో ఒక ముఖ్యమైన వ్యవహారం లభం, ధనవ్యయం, అందువల్ల మనసు చింతించటం.

కన్య [ఉత్తర 2, 3, 4, పా. హస్త, చిత్త 1, 2 పా.]

మీ స్వభావం మంచుకు దూరమని అన్యులు వచ్చి చెప్పవచ్చును. కానీ ప్రయత్నంతో మనుష్యులలోనుంచి అన్నిటికీ కొనటం యీ వారంలో మీరు ముఖ్యమయినది. ఈ వారంలో మున్ముందే ఉన్న గ్రహగతుల వల్ల వరించి. అప్తులవలెనే ఎందరోవారిలో మూలంగా

ధనహాని, గౌరవభంగం, ఆత్మీయులతో కలహాలు యేర్పడే సూచనలున్నవి. అయితే మీకు హాని కూడా ఉండే యీ చిక్కులనుంచి తప్పించుకోవటం అసాధ్యం కాదు. ప్రయాణాలలో జాగ్రత్తగా ఉండండి. మీ ఆరోగ్యం విషయంలో కూడా యెక్కువ జాగ్రత్త అవసరం. వృత్తి, వ్యాపారాలలో యీ వారం చివరికాలంలో అభివృద్ధి కనబడుతుంది 24,25 లలో చోరభయం, అనారోగ్యం, డబ్బుఖర్చు యెక్కువ.

తుల (చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

ఈవారం మీ ఆరోగ్యంగురించి యెక్కువ జాగ్రత్త చూపటం అవసరం ధనాదాయం సాధారణంగా ఉంటుంది. ఇవి, పుణ్య కార్యాలు నెరవేరే సూచనలున్నవి. అయితే, డబ్బు ఖర్చు ఒకటికి రెండు రెట్లుగా అవుతుంది. వృత్తి, వ్యాపారాలలో క్రొత్త మార్పులు వస్తవి. యీ మార్పులవల్ల ప్రస్తుతం యేమంత ప్రయోజనం కనబడదు కాని, కొంతకాలం తరువాత లాభదాయకంగా ఉంటుంది. కోర్టు కచేరీ వ్యవహారాలలో అనుకూలత కలిగే సూచనలు కనబడుతవి కాని, కొంచెంగా పరిష్కారంకావు. స్థిరాస్తి, ఇంటి మొదలయినవి కొనటానికి యీ కాలం మంచిది. స్త్రీలతో కలహాలు వచ్చే సూచనలున్నవి. చిన్నచిన్న వివాదాలు రేగే అవకాశాలున్నవి. అప్పుతో మెలగటం మంచిది. దన్నావిషయంలో పేకాటపోయి సాహసాలు దిగవద్దు 26,27 లలో సంతోష వార్తలతో ధనవ్యయం, క్రమ ప్రాప్తం.

వృశ్చికం [విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ]

మీ స్వభావం అందరికీ అవసరమయిందే. అయినా, కొన్ని వ్యవహారాలలో కఠినతనం చూపకపోవటం దోషమవుతుంది. కొన్ని రోజులుగా దిగులవి మాటలకు సామ్యంగానుండు ఉన్న ఒక వ్యవహారం యీ వారంలో మీ ప్రతిష్ఠ వాహనాలవల్ల సులభంగా నెరవేరుతుంది. వివిధ మీ జీవితంలో నే ఒక మంచి మార్పు ఆరంభమవుతుంది. వృత్తి, వ్యాపారాలలో యిదివరకటికంటె యెక్కువ లాభం వస్తుంది. కొంత డబ్బు ఖర్చు చేయ వలసివుంటుంది. వారం చివర ఆరోగ్యం చెడిపోవటం, కొన్ని ప్రయాణాలు తలపెడతారు. అనుకూలత. 21,22 23 లలో అనారోగ్య, కుటుంబంలో కలతలు ప్రప్తులు.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

అయితే వ్యవహారాలు అనుకూలించినంతగా మరుదంతే ప్రయాణాలు అనుకూలించవు. మీ ఆత్మబలం అపయశం జరిగే వారికి హాని కలిగించే సదస్సు వస్తున్నా ఆపదల్లొ తరుణసాధ్యం కోసం తరుగుతూ ఉంటారు... వారంలో కొనటం నుంచి వివాదం

మీకు ధనంవేసి తప్పుకు తిరగడం మంచిది. బంధు మిత్రుల మూలంగా యీ వారంలో ధనవ్యయం చాలా యెక్కువగా అవుతుంది. వృత్తి, ఉద్యోగాలలో చిక్కులు తొలగి క్రొత్త దారులు యేర్పడి ధనాదాయం పెరిగే సూచనలు తెలుస్తవి. పెద్దగా ధనం సంపాదించాలనే తాపత్రయంతో స్పెక్యులేషన్ వంటి పనులలో దిగవద్దు. కోర్టు వ్యవహారాలలో జయం కలుగుతుంది. ఇతరుల బాధ్యతలు మైన వేసుకోవద్దు. 22,23 లలో మనస్సుకు శాంతి ఉండదు, అనారోగ్యం, డబ్బు చిక్కు.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం ధనిష్ఠ 1, 2 పా.]

కాలంలో రకరకాల మార్పులు వస్తవి. చిన్నటిదాకా విరోధులుగా బాధించినవారు అంతరంగ మిత్రులయి మీకు సాహాయ్యం చేస్తారు. ఈ విపరీత లక్షణం మిత్రుల విషయంలోకూడా జరుగుతుంది. ఈ మార్పులను యీ వారం అనుభవం తీరిగా తెలుసుకొవ గలుగుతారు. వృత్తి, వ్యాపారాలలో క్రొత్త మనుష్యులు సాయం యేర్పడుతుంది. ఒక బిడ్డకు బంధువులతో విరోధం వస్తుంది. మంచి చెప్పినా చెడుగుగా మారుతుంది. డబ్బు ఖర్చు యెక్కువయి చిక్కులు యేర్పడుతవి. శుభ సంతోష కార్యాలు యీ సమయంలో నెరవేర్చటానికి ప్రయత్నించకపోతే, మరి కొంతకాలం దాకా మీకు వాయిదావేసి తలపెట్టటానికే అవకాశం కలుగదు పాంఘిక కార్యాల గౌరవ వృద్ధి 25,26 లలో అనారోగ్యం, ఆకస్మాత్తుగా ధనలాభం.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

పరిస్థితులు అనుకూలమయినప్పుడు వాటిని అనుసరించి నడుచుకొంటూ, తిరిగి అనుకూల పరిస్థితులేర్పడినప్పుడు విజృంభించటం మంచిది వృత్తి, వ్యాపారాలలో తగాదాలు రాగల సూచనలు కనబడుతున్నవి. వాటివల్ల మీ క్షేమానికి భంగం రాదుగాని, మనస్సుకు ఆశాంతి యేర్పడుతుంది. ముఖ్య ఆప్తుల విషయంలో మనస్సుకు ఆందోళన కలిగించే వార్తలు తెలుస్తవి. ప్రయాణాలు జరుగుతవి. కాని, ఎనువేసే నెరవేరవు. కోర్టు కచేరీ వ్యవహారాలలో వారాంతంలో క్రొత్త సమస్యలు బయలుదేరి కానున్న పరిష్కారాలు కాలయాపన అవుతవి. 25,26 27 లలో కుటుంబంలో కలతలు, అనారోగ్యంవంటి చికాకులు.

మీనం [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి]

మైన ఎవరున్నా వినుగు ప్రశ్నలు తప్పు పోతుంది. మీ ధన విషయంలో యిబ్బంది ఉండబోతున్నా యిక్కు పరిస్థితులు తొలగిపోయి మనశ్శాంతి యేర్పడుతుంది వృత్తిలో వాల్తుగా ఉండే వారికి యింతవరకూ యెదురైన చిక్కులు తీరిపోయి మీ ఆరోగ్యం ప్రకారం నడుచుకొనే మిత్రులతో పాటుతో మీ ఏర్పడిన ప్రయత్నాలు మనుష్యులు కొంచెం నాణ్యత మీకు మీ ఆరోగ్యం విషయంలో కొంత శ్రద్ధ చూపండి. కొంచెం వ్యవహారాలలో అనుకూలత కలుగు తుంది. స్నేహితులతో ఉండని సుఖంచి మీకు ఆనందం ఉండేటట్టు సుకాలవసరమయ్యే. 26 27 లలో శుభ, పుణ్యకార్యాలు ప్రయాణాలు, స్త్రీలతో వివాదం.

—వాయిది సుబ్బరాయుశాస్త్రి.

15 సంవత్సరములకు పైబడి

ఐ. టి. ఎల్. తయారీలు

వైద్యులచే వరుస తప్పక వంపాలు యివ్వబడుతున్నవి. నమ్మకానికి, గరిష్ఠ గుణాలకు ఖ్యాతిగడించినవి.

1. మాల్ట్ ఎక్ట్రాక్ట్— కాడ్ లివర్ ఆయిల్ చేరిత
2. గ్రైప్ సిరప్
3. ఇటియాల్
4. జెకోరాల్
5. రెటికులిన్
6. సెడటివ్
7. విటాపెప్రిన్
8. గ్లుకోనేట్ డి
9. విటామాల్ట్
10. హైపర్-డి కాడ్ లివర్ ఆయిల్

తయారీందుదారు:
ది మైసూరు ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్, మల్లేశ్వరం, బెంగుళూరు.

విక్రయ ప్రతినిధులు: బెస్ట్ & కంపెనీ, లిమిటెడ్, పోస్ట్ బాక్స్ నెం. 68, మద్రాసు.

ఆంస్ట్రాంగ్ సిడ్లీ



క్రూడ్ ఆయిల్ ఇంజన్లు
8 హెచ్. పి.
డెలివరీ (ఎక్స్ - స్టాక్) యివ్వబడును.
వెంటనే రు 500/- అడ్వాన్సుగా పంపి రిజర్వు చేసికొండి.

వివరాలు:
కే. ఎస్. శివజీ అండ్ కో.,
178/179, బ్రాడ్వే . . . . మద్రాసు

N B. మేము గ్రామములలోకూడ ఈ ఇంజనుల స్థాపించుటకు ఏర్పాటును అమ్మకపు తరువాత విభాగములతో సహా సర్వీస్ యివ్వగలము

★ ఏది ప్రజాస్వామ్యం? ★

ప్రస్తుత పరిస్థితులలో ఇండియా దాన్ని అనుసరించగలదా?

"ఏది ప్రజాస్వామ్యం? దాని ముఖ్యలక్షణాలేవి? ప్రస్తుత పరిస్థితులలో భారతావనిలో అది వర్ధిల్లగలదా?" అనే ముఖ్యాంశాలను పరిశీలిస్తూ, ప్రజాస్వామిక విధానంపై జరుగుతున్న ఖండన మండనలను రచయిత ఈ వ్యాసంలో వివరించారు.

శ్రీ
ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య

ప్రజాస్వామ్యమే ఆదర్శప్రాయమైన పరిపాలన విధానమనియు, అట్టి విధానమునే స్వాతంత్ర్య భారత ఖండమున స్థాపించవలెననియు, దాని ననుసరించి పరిపాలన జరిగినప్పుడే సర్వతోముఖముగ ప్రజలు పొందదగ్గ ఉపకారములు, ప్రయోజనములు సంప్రాప్తించగలవనియు విద్యాధికులలో అనేకులు, రాజకీయ రంగములో పని చేయుచుండువారిలో చాలా సంఖ్యాకులు ఈ కాలమున భావించుచున్నారు. ఈ భావము ననుసరించియే మన రాజ్యాంగ పరిషత్తువారు ప్రజాస్వామ్య సిద్ధాంతములు ఆధారముగాగల రాజ్యాంగమును నిర్మాణము చేయుచున్నారు. ఇది బహుశః ఈ సంవత్సరాంతమునకు పూర్తి కావచ్చును. అటు తరువాత ఒక సంవత్సరములో అది రాజ్యాంగముగ అమలులోనికి రావచ్చునని ఎన్నో నాయకులు ఆశించుచున్నారు. ఇది జరిగిన యెడల 1951 నుండి ప్రజాస్వామ్యము దేశములో నెలకొల్పబడుటయు, దాని మూలమున కలుగు లాభనష్టములను ప్రజ అనుభవించుటయు సంభవించును.

ఈ వ్యాసములో నేను విమర్శింపనెంచిన విషయము ప్రజాస్వామ్యముయొక్క గుణదుష్టత్వములు కాదు. అది ఒక్కటే ఉత్తమోత్తమమైన పరిపాలన విధానమని దానిని వేనోళ్ళ ప్రశంసించువారు నేడున్నారు. కాని, అదికూడ లోపయుక్తమైనదనియు ప్రమాదకరమైనదనియు దానిని ఖండించువారు కూడా ఎందరో ఉన్నారు. ఈ ఖండన మండనములను గురించి నేనిప్పుడు వ్రాయబోవుట లేదు. ప్రజాస్వామ్యము ఉత్తమమైన పరిపాలన విధానము కావచ్చును. కాని, ప్రస్తుతపరిస్థితులలో ఆ విధానము మన దేశములో సాధ్యమగునా? దాని ప్రకారము పరిపాలనమును జరిపించుటకు వీలు కలదా? అన్న విషయమును గురించి నే నీ వ్యాసములో ప్రస్తావించదలచియున్నాను. ఉత్తమమైన విధానముకూడా కొన్ని పరిస్థితులలో ఆచరణ సాధ్యము కాక పోవచ్చును. అట్టి పరిస్థితి లేదైన మనదేశమున్నదా? మన దేశముయొక్కయు, ప్రపంచము యొక్కయు వాతావరణము ప్రజాస్వామ్యమున కిప్పుడు అనుకూలముగానున్నదా? ప్రతికూలముగనున్నదా? అన్నదే ప్రస్తుతాంశము.

ప్రజాస్వామ్యమంటే ఏమిటి?

పై ప్రశ్నలకు జవాబు చెప్పుటకు పూర్వము ప్రజాస్వామ్య మన్నమాటను ఏ అర్థములో మనము ఉపయోగించుచున్నామో స్పష్టము చేసికొనవలెను. ఏలనగా ఈ కాలమున ఈ మాటకు అనేకులు అనేక విధములైన అర్థములను కల్పించుచున్నారు. ముఖ్యముగ బ్రిటిషువారు, అమెరికా వారు దీని కొక అర్థమును, రష్యావారు ఇంకొక అర్థమును కల్పించి, వారివారి వ్యాఖ్యానములే శాస్త్రసమ్మతములనియు, రష్యాలో ఉండు విధానమే ప్రజాస్వామ్య విధానమని రష్యా వారును, తమ దేశములలో ఉండునదియే యథార్థమైన ప్రజాస్వామ్యమని బ్రిటిషువారును, అమెరికన్లును వాదోపవాదములు చేయుచున్నారు. వీనిలోని సుగుణ దుర్గుణములను వివరించుటకిది సమయముకాదు.

ప్రజాస్వామ్య మనుమాటకు సాంప్రదాయసిద్ధముగ నేర్పడిన అర్థమును నే నీ వ్యాసములో గ్రహించుచున్నాను. ప్రజాస్వామ్యమనునది ఒక పరిపాలనావిధానము మాత్రమే. ఇది ఒకసాంఘిక విధానముకాదు, ఆర్థికవిధానముకాదు. ఈ పరిపాలనా విధానమునకు రెండు ప్రధానలక్షణములు. ప్రజలందరిచే ఎన్నుకొనబడినవారు దేశమును పాలించుట మొదటిలక్షణము. ఈ ఎన్నికలు అప్పుడప్పుడు జరుగుటయు, స్వేచ్ఛతో జరుగుటయు రెండవలక్షణము. ఎన్నికలలో గెలుపొందినవారు యావజ్జీవము పరిపాలకులగుట ప్రజాస్వామ్యముకాదు. వారు ఏ మూడునాలుగు సంవత్సరములో అధికారములో నుండుటయు, నిర్ణీతకాలము పూర్తికాగానే వెంటనే అధికారమును వదలుకొనుటయు, తిరిగి ఎన్నికలు జరుగుటయు, వారినిమళ్ళి మరొకసారి పాలకులుగ ఎన్నుకొనుటకు ప్రజలకు అవకాశము కలుగుటయు అవసరము. రెండవది ఎన్నికలు స్వేచ్ఛతో జరుగవలెను. అధికారములో నుండువారిని విమర్శించుటకును, వారి దోషములను ఖండించుటకును ప్రజలకు సంపూర్ణ స్వాతంత్ర్య ముండవలెను. అట్టి స్వాతంత్ర్యము లేనియెడల అధికారములో నున్నవారిని తొలగించి వారి స్థానమున మరొకరిని ఎన్నుకొనుటయా మానుటయా లేక వారినే తిరిగి ఎన్నుకొనుటయా అన్న విషయమును గురించి ప్రజలకు ఎట్టి అభిప్రాయము పొందుటకు వీలుండదు. అట్టి అభిప్రాయము ఏర్పడినగాని తగినవారిని ఎన్నుకొనుటకు ప్రజలు సమర్థులు కాలేరు. కనుక వాక్స్వాతంత్ర్యము, ప్రచార స్వాతంత్ర్యము దేశములో నుండవలెను. అందరి అభిప్రాయములను విని అవగాహన చేసికొనుటకు ప్రజలకు అవకాశముండవలెను. స్వాతంత్ర్యముతో కూడుకొన్న ఎన్నికలు ఇది ప్రధాన లక్షణము.

దీనితో ఇంకొక లక్షణముకూడ ఆవశ్యకమైయున్నది. ప్రచారస్వాతంత్ర్యము దేశమందు వివిధములగు రాజకీయపక్షములున్నప్పుడే వీలగును. అధికారములో నుండు రాజకీయపక్షము తప్ప వేరే రాజకీయపక్షములు దేశములో నుండుట నిషిద్ధమైన యెడల ప్రచార స్వాతంత్ర్యమునకు తావు లేదు. ఇంతేగాక ఎన్నికలలో నిలబడదగిన అభ్యర్థులను నిర్ణయించుటకు అన్ని రాజకీయపక్షములవారికి హక్కు ఉండవలెను. అధికారములోనుండు రాజకీయపక్షమునకు మాత్రమే ఆ హక్కు ఉండి, అట్టి హక్కు ఉండుటయు వారు నిలబెట్టినవారికి మాత్రమే ప్రజలు ఓట్లను ఇవ్వవలసి వచ్చుటయు జరిగిన యెడల ఎన్నికలు స్వాతంత్ర్య రహితములగును. ఇష్టమువచ్చినవారిని ఎన్నుకొనుటయే స్వాతంత్ర్యము. ప్రచార స్వాతంత్ర్యమును వివిధ రాజకీయ పక్షములు నేర్పరచు స్వాతంత్ర్యమును, ఎన్నికలను ప్రస్తుతము నిరాకరణమునను, కమ్యూనిస్టు విధానముకూడ ఇట్టి ఎన్నికలను నిరాకరించుట ... అట్లుగ ఎన్నికలు జరిగినను, ఆ ఎన్నికలు ప్రజాస్వామ్య సిద్ధాంతమును ... యున్నది. ఎన్నికలద్వారా ప్రజల అభిప్రాయము తెలియును. ప్రజల అభిప్రాయము ... ఆ అభిప్రాయమును ... నేరవేర్చుటకు ప్రజలు మొదలగువారు అధికార ... ఇది ప్రజాస్వామ్యమునకు ఎన్నికలు పరీక్ష.

కాలములో జరుగుచుండుటయు, ప్రజాస్వామ్యమునకు లక్షణములు. వీనిలో ఏ లక్షణము లోపించినను ఆ పరిపాలనావిధానము ప్రజాస్వామ్యము కాజాలదు.

ఒక ఉపమానం

ప్రజాస్వామ్యము సాధ్యమా కాదా అన్న విషయమును విమర్శించుటలో మనము గమనించవలసిన అంశములు స్పష్టమగుటకు ఒక ఉపమానమును మన ముపయోగించవచ్చును. ఒకప్రదేశమునుంచి ఇంకొక ప్రదేశమును చేరుటకు ఈ కాలమున మన మనేక విధములైన ప్రయాణ సాధనము లుపయోగించవచ్చును. ఎద్దుబండి, గుఱ్ఱపుబగ్గీ, మోటారుకారు, రైలు, ఆకాశ విమానము — ఇవి అట్టి సాధనములు. వీటిలో కొన్ని సాధనములు తక్కినవానికంటె ఎక్కువ ఉపయోగకరములు. కాని, ఒక్కొక సాధన ముపయోగించుటకు కొన్ని అనుకూల పరిస్థితు లుండవలెను. అవి లేనప్పుడు ఆ సాధనము నుపయోగించుట సాధ్యము కాజాలదు. మోటారుకారు ఉత్తమమైన ప్రయాణ సాధనమే. కాని, దానిని తోలుటకు కావలసిన నేర్పుగల డ్రైవరు ఉన్నప్పుడే దాని నుపయోగించుట సాధ్యమగును. ఎద్దుబండిని తోలుటయందు నేర్పుగలవారు మోటారును తోలలేరు. ఇదిగాక మోటారు నడుచుటకు మంచిరోడ్లు ఉండవలెను. ఒడుదుడుకుల రోడ్లు, రాళ్లరప్పలతో కూడుకొన్న రోడ్లు, ఏరులపైన వంతెనలు లేని రోడ్లు దేశమందున్నప్పుడు మోటారుకారు ఎంతమంచిదైనను దాని నుపయోగించుట సాధ్యముకాదు. దీనితోపాటు ప్రయాణికులు సమృద్ధిగ నుండవలెను. కారులో ఎప్పుడైన లోపము కనిపించి నప్పుడు దానిని తక్షణమే మరామత్తు చేయగల విధము లుండవలెను. ఇవన్నియు ఉన్నప్పుడే మోటారు కారు ఉపయోగం సాధ్యమగును.

ప్రజాస్వామ్యముకూడ ఇట్టిదే. ఇదికూడ ఒక యంత్రము. ఎన్నికలు, రాజకీయపక్షములు, ప్రచార స్వాతంత్ర్యము మొదలైనవన్నియు ఈ యంత్రములోని భాగములు. కాని ఈ యంత్రము నడుపుటకుకూడా కొన్ని అనుకూల పరిస్థితులుండవలెను. అవి లేనియెడల ఈ యంత్రము నడవదు. నడిచినట్లు పైకి కనుపించినను గమ్యస్థానము చేరుట కష్టము. తగినరోడ్లు లేనప్పుడుకూడా మోటార్లలో కూర్చుండి కొందరు ప్రయాణము చేయుచుందురు. కాని కారు ఆగిపోవుటయు, దానివెంటబోవువారు దానిని త్రోయుటయు, సకాలమునకు గమ్యస్థానము చేరకపోవుటయు, ఒక్కొకప్పుడు మార్గమధ్యమున అది ఆగిపోయి, కారు యజమానుడు నడచి గమ్యస్థానముచేరవలసివచ్చుటయు జరుగుచున్నది. ఇట్లు రెండుమూడు ప్రయాణములు జరిగినమీదట కారును మూల పడవేయుటయు, మామూలు ఎద్దుబండిలో ప్రయాణము చేయుటయు జరుగును. ప్రజాస్వామ్యముకూడ ఇట్టిదే.

ప్రజాస్వామ్యం మనకు కొత్త

ప్రజాస్వామ్యము మన దేశమునకు ప్రస్తుతము వచ్చిపడిన యంత్రము కాదని చెప్పవచ్చు. ఇది మన దేశమునకు క్రొత్త అనియు, దీనిని నడుపుటకు కావలసిన జ్ఞానము, సామర్థ్యము, నేర్పు, ఉత్సాహము మనకు లేవనియు చూపించుచుందురు. ఇది నిజమే. గ్రామములను పాలించుటకు పెద్దలను ఎన్నుకొను ఆచారముండెనేమోగాని, జిల్లాలను, రాష్ట్రములను, రాజ్యములను పాలించు అధికారులను ఎన్నుకొను అలవాటు మనకు లేదు. వంశపారంపర్యముగ రాజులు వారి రాజ్యములను సంక్రమించుచుండెను. తక్కిన అధికారులను వారు నియమించుచుండువారు. రాజులు చక్కగా రాజ్యము చేయనియెడల వారిపై ప్రజలు ఒక్కొకప్పుడు తిరుగుబాటు చేయుచుండిరేమో కాని, ఎన్నికలమూలమున అధికారులను ఎన్నుకొను పద్ధతి రెండువేల సంవత్సరములుగ దేశమందు లేదు. ఇటీవల కాలములో బ్రిటిషువారు కొంతవరకు ఎన్నికల పద్ధతి దేశమందు ప్రవేశపెట్టినమాట వాస్తవమే. స్థానిక సంస్థలు, రాష్ట్ర పరిపాలకసభలు, సహకార సంస్థలు మొదలగు వానిలోని అధికారులను ప్రజలెన్నుకొనుట జరుగుచున్నది. కాని, ఫలితములంత తృప్తికరముగ లేవనియే అనేకుల అభిప్రాయము. ఇట్టి పరిస్థితులలో వయోజనులందరికి వోటింగ్ హక్కు సంప్రాప్తమగుటయు, వారెన్నుకొనిన వారు అధికారులగుటయు జరగవలెనని మన మేర్పరచుకొనిన యెడల ఇది ఆచరణ యోగ్యమగు విధానమగునా? ఎద్దుబండ్లను తోలుటయందు ప్రజ్ఞగలవారిచే మోటారు బండ్లను తోలించునట్లది కాజాలదా? తగినవారిని ఎన్నుకొనుటకు కావలసిన సామర్థ్యము గాని, ఎన్నికలలో ఉత్సాహముగాని దేశమందు చాల తక్కువగ నున్నది. వారి వారి స్వార్థములను వదలుకొని మైకముద్ది ప్రయోజనములను ... ఎన్నికలలో పాల్గొనుటకు అనేకులు ఇష్టపడరేమో అన్న అనుమానము కలదు. 'ఏ పక్షమువారు గెలిచినను ఒకటే; మన కేమి ఒరుగును? ఎందుకు ఈ వ్యర్థ శ్రమ?' అన్న భావము కలవారు దేశమందు ఎక్కువగ నున్నట్లు కనుపించుచున్నది.

సంకుచిత దృష్టి

ప్రజాస్వామ్యము సాధ్యముకాదేమో యని చెప్పువారు మరొక కారణమునుకూడ సూచించుచున్నారు. ఎన్నికలలో పాల్గొను ఓటర్లు దేశముయొక్క సమష్టి లాభమును శ్రేయస్సును కోరునట్టివారుగా నుండవలెనేగాని వ్యక్త్యభిమానము మాత్రమే కలవారుగానో, లేక కులాభిమానము కలవారుగానో ఉండరాదు. కాని, మనదేశములో కులాభిమానమింకను తగ్గలేదు. ఎన్నికలలో మనము చూచుచున్నాము. బహిరంగముగ ఎంత ప్రచారము జరుగుచుండినను కులాభిమానమునుబట్టియే అధికసంఖ్యాకులు ప్రవర్తించుచున్నారు. అగ్రజాతులకు అగ్రజాతులయందును, హరిజనులకు హరిజనులయందును, రెడ్లకు రెడ్లయందును, కమ్మవారికి కమ్మవారియందును ఎక్కువ అభిమానము. ఈ అభిమానమును బట్టియే ఎన్నికలు జరుగునుగాని దేశసౌభాగ్యము నుద్దేశించి అవి జరుగవు. అందుచేత ఎన్నికలలో గెలుపొంది, అధికారమునకు వచ్చువారు వారివారి కులములను రక్షించుకొనుటకు ఒకరితో మరియొకరు పోటీపడుదురు గాని ప్రజలందరి సౌభాగ్యము పెంపొందుటకు ప్రయత్నము చేయజాలరు. ఎన్నికల మూలమున ఏర్పడు ప్రభుత్వము ఇట్టి పరిస్థితులలో ప్రజాప్రభుత్వం కాజాలదు. ప్రజలకు దానియందు ఎట్టి ఉత్సాహమూ ఉండబోదు. కొంతకాలమైన తర్వాత వారికి దానియందు విసుగుకూడ పుట్టవచ్చును. ప్రజలు విద్యాగంధము లేనివారగుట చేతను, అనాదిగ వర్ణవ్యవస్థకు అలవడిన వారగుటచేతను ఇట్టి ప్రమాదము సంభవించుట కెక్కువ అవకాశము కలదు.

ప్రజాస్వామ్యానికి ప్రతికూలం

మరొక విషయముకూడ ప్రజాస్వామ్యమునకు ప్రస్తుతము ప్రతికూలముగ నున్నది. పదిపదిహేను సంవత్సరముల క్రిందటివరకు ప్రజాస్వామ్యమే ఉత్తమ విధానమని విద్యాధికులు, ప్రజలపై నాయకత్వము వహించదగిన వారు నమ్ముచుండిరి. అట్టి ప్రభుత్వమును సాధించుటయే వారి ఆదర్శముగ నుండెను. కాని, ఇప్పుడు అది మారినది. పైన వివరించబడిన ప్రజాస్వామ్యమును గర్హించు రాజకీయ పక్షము ప్రస్తుతము ఇతర దేశములలో వలెనే మన దేశములో కూడ ఏర్పడినది. ఇదియే కమ్యూనిస్టు పక్షము.

కమ్యూనిస్టులు మామూలు ప్రజాస్వామ్య విధానమునకు ప్రతికూలురు. ధనికులు, దరిద్రులు, ఆస్తిపరులు ఆస్తిలేనివారు అన్న భేదము దేశములో ఉన్నంతవరకు నిజమైన ప్రజాస్వామ్యము సాధ్యము కాదనియు, ఇట్టి దేశములలో ప్రజాస్వామ్యమును స్థాపించినయెడల అధికారమంతయు ధనికులయొక్కయు ఆస్తిపరుల యొక్కయు స్వాధీనమగునేగాని ప్రజలందరి స్వాధీనములో ఉండదనియు, ఈ భేదము మాయమైనగాని ... అది దౌర్జన్యముతో కూడిన విప్లవమార్గమునే తప్ప మరొక మార్గమున సాధించుటకు వీలులేదనియు, గనుక ప్రజలకు కావలసినది అట్టి విప్లవమనియు కమ్యూనిస్టులు ప్రచారము చేయుచున్నారు. భూములు లేనివారు, కూలిపని చేసికొని జీవించుచుండువారు అనేకులు, స్వల్ప విస్తీర్ణముగల భూములను వ్యవసాయము చేయు రైతులనేకులు, విద్యార్థులలో అనేకులు కమ్యూనిస్టుపక్షమునందు అభిమానము కలవారగుచున్నారు. కొన్ని ప్రాంతములలో కమ్యూనిస్టుల పలుకుబడి, అధికారము ఎక్కువగ వ్యాపించియున్నవి. రాజకీయ చైతన్యము కలవారందరు ప్రజాస్వామ్యముయొక్క ఉత్తమ పరిపాలనా విధానమని విశ్వసించినపుడు ఆ విధానము సాధ్యమగుటకు అవకాశముకలదు. అట్లుగాక అనేకులు దానిని ఖండించి దానికి భిన్నమైన విధానమును తీవ్రముగ ప్రశంసించుట జరుగుచున్నప్పుడు ప్రజాస్వామ్యము దేశములో తప్పక సాధించునని చెప్పుట గొప్ప సాహసమగును. కమ్యూనిస్టుపక్షము, ప్రచారము, ఎటువంటిదని ఎవరో ... రాజకీయ పక్షములు దేశమందు బలవత్తరములైనగాని ప్రజాస్వామ్యము నిలబడ జాలదు.

అనుకూలం

ప్రజాస్వామ్యమును ప్రశంసించు రాజకీయ పక్షములు మన దేశములో ప్రస్తుతము రెండున్నవి. ఒకటి కాంగ్రెసు పక్షము. రెండవది సోషలిస్టు పక్షము. కాంగ్రెసు పక్షమువారు ఆర్థిక సాంఘిక విధానము లెట్టివైనను ప్రజాస్వామ్యమును సాధించవచ్చునని విశ్వసించుచుండువారు. బ్రిటిషు అమెరికన్ విధానములు ... సోషలిస్టులు ... వోటింగ్ పద్ధతి ... విధానములు దేశమునకు ... కాని, దేశములో ఈ రెండు పక్షములవారికి ఎంతటి పలుకుబడియున్నది అన్నది ప్రధానము. ఇదిగాక కాంగ్రెసు పక్షమునకు ఉన్నంతపలుకుబడి ఇప్పుడు దానికి లేదని చెప్పుట అతిశయోక్తి కాజాలదు. ఆ పక్షములో చీలిక లనేకములేర్పడుటయు, వానిలో నాయకత్వమునకై రాష్ట్రములలో జరుగుచుండిన అంతఃకలహములకు దారితీయుటయు, కాంగ్రెసులోని ప్రముఖులకు సామాన్య ప్రజలతోగల సంబంధము తగ్గుటయు, రెండు సంవత్సరముల కాలము కాంగ్రెసువారు అధికారమునందుండినను సామాన్య ప్రజలను ఆకర్షించగల కార్యక్రమమును వారు ఆచరణలో పెట్టక పోవుటయు, ఆహారము, వస్త్రము మొదలైన ప్రధాన వసరముల సంపాదనమందు ప్రజల ఇబ్బందులు తగ్గకుండుటయు, కాంగ్రెసుపక్షమువారి ఎడల ... కాంగ్రెసు పక్షములోచేరి శాసన సభ్యులుగ ఏర్పడినవారిలో అనేకుల ... విపరీత యనుమానమునకు ... ప్రజలలో అభిప్రాయము వ్యాపించియున్నది. ఆ అభిప్రాయమునకు ఆధారము లేక పోవచ్చును. కాని, అది వ్యాపించిన కారణమున కాంగ్రెసు పక్షమునకు దేశమందుగల పేరు ప్రతిష్టలు చాలవరకు తగ్గినవి. ఇట్టి స్థితిలో ప్రజాస్వామ్యమును గర్హించు కమ్యూనిస్టు పక్షమును ఎదిరించి ... ప్రజలను వశపరచుకొను సామర్థ్యము కాంగ్రెసు పక్షమునకు ఎంతవరకు కలదన్న విషయమై సందేహము పుట్టుచున్నది.

సోషలిస్టు పక్షము విషయమై చెప్పవలసిన విషయము ఇంతకంటె కొంత భిన్నమైనది. సోషలిస్టు పక్షము మంచిదే కావచ్చును. దాని ఆశయములు ప్రజాస్వామ్యమున కనుకూలించి యుండవచ్చును. కాని, దేశములో దానికింకను విస్తారమైన పలుకుబడి లేదు. ప్రజలను ఆకర్షించగల ప్రజానాయకులు ఆ పక్షమువారిలో కొందరు లేకపోలేదు. కాని ముఖ్యముగ గ్రామములలోని రైతుల యొక్కయు, వ్యవసాయ కూలీల యొక్కయు దృష్టిని ఆకర్షించగల ప్రజానాయకులు వారిలో లేరు. పారిశ్రామిక పట్టణములలో పనిచేయు ఫ్యాక్టరీ కూలీల సముదాయమును సంపాదించు ఉద్దేశములో నుండువారు. కాని మన దేశములో వ్యవసాయమునకు సంబంధించినవారి సంఖ్యయే ఎక్కువ. భూముల పంపకము, సహకార వ్యవసాయము, సమష్టి వ్యవసాయము మొదలగు విషయములను గురించి సోషలిస్టుపార్టీవారు వారి అభిప్రాయములను స్పష్టపరచుచు రైతుల ... తయారుచేసి, అట్టి వానిని గురించి తీవ్రముగ ప్రచారము గావించినగాని ప్రజలలో వారికి పలుకుబడి లభించదు.

గనుక గమనించవలసిన విషయమేమనగా ప్రస్తుతము మన దేశములో ప్రజాస్వామ్యమును గర్హించు పక్షములకును దానిని ప్రశంసించు పక్షములకును పెద్ద పోరాటము జరుగుచున్నది. ఇట్టి పోరాటములో దానిని ప్రశంసించు పక్షమువారికే తప్పక జయము లభించునని చెప్పుటకు ఆధారము లేదు. కాంగ్రెసు ప్రతిష్ఠ తగ్గుచుండుటయు, సోషలిస్టు పక్షమునకు బలము మందముగనుండుటయు ఈ సందర్భమున గమనించదగ్గ విషయములు. ఈ కారణముచేత ప్రజాస్వామ్యము తప్పక సాధ్యమగునని చెప్పుట సాహసమగుచున్నది. (సశేషం)

ఆయురారోగ్యాలు

22. ఏది ఉత్తమ ఆహారం?

"డాక్టర్"

క్రొవ్వుయం తరవాత ప్రధానమైన లవణము ఫాస్ఫరము. శరీరంలో ఇది చేసేపనులు మూడు. (1) ఎముకలకు గట్టితనమిచ్చేది. కాల్షియా ఫాస్ఫేటు, ఇదికూడా లవణమే. ఇందులో ఫాస్ఫరము అక్కడము కాల్షియము చేరియున్నవి. ఇంకా కొన్ని శరీర ధాతువులలో ఫాస్ఫరము వున్నది. (2) కొన్ని విటమిన్లలాగే ఇది స్వయంగా మార్పుపొందకుండా కొన్ని కొన్ని శరీర పరిశ్రమముల గతిని నిరూపిస్తుంది. రక్తంలో ఆమ్లగుణము అధికంకాకుండా ఫాస్ఫర లవణములు చూస్తాయి. సాధారణంగా ... అధికంగా వున్న వస్తువుల్లో ఫాస్ఫరం వున్నది. అందుచేతనే, ఆహారంలో ఫాస్ఫరం లోపం సాధారణంగా ఏర్పడదు. ఫాస్ఫరం లోపం, ఎముకలలోనూ నరములలోనూ వికృతులను కలిగించి నరముల బలహీనత, జ్ఞానక్షీణత తెచ్చిపెట్టుతుంది. మన భోజన పదార్థములలో అత్యధికంగా వున్న వస్తువు ... మొదటిది ... తరవాత, మాంసము, చేపలు, తరువాత ధాన్యములున్నవి. గోధుమలు, బీట్లు, వీటిలో ఎక్కువ. దాల్చి, బియ్యం వీటిలో కొంచెం తక్కువ.

ఇనుము (ఐరను) జీవకారుప్రన్నింటి లోకి ముఖ్యమయింది రక్తం. రక్తంలో ఎర్రనిరక్తకణములలో హిమోగ్లోబిన్ అని ఒక పదార్థం వున్నది. అందులో హామిడ్ అనే ఇనుముగల రసాయనిక పదార్థమున్నది. అంతే ఇనుము లేకపోతే రక్తాణువులకంటె ఇనుము శరీరంలోకెల్ల ముఖ్యమయిన పదార్థమో అర్థమవుతుంది. ఎముకలలో వుండే గుజ్జులో ప్రత్యేక జీవకణాల్లో యిది నిలవవుంచి అవసరమయినప్పుడు వినియోగించబడుతుంది. వయసువచ్చినవారికి రోజుకు 15 మిల్లిగ్రాముల ఇనుముగల కాంతం అవసరం వుంటుంది. ఇనుము అవసరమును అయినవైద వైద్యులు కూడా గుర్తించారు. ప్రమాణంగా 15 మిల్లిగ్రాములు సరిపోయినా, స్త్రీలలో యీ బహిష్టుకాలంలో యిది చాలదు. ఎందుకంటే ప్రతిబహిష్టుకాలంలోను సుమారు 40 మిల్లిగ్రాముల ఇనుము పోతుంది. గర్భకాలంలో సుమారు 400 మిల్లిగ్రాముల ... తల్లియుంది. మరొక 500 మిల్లిగ్రాములు ... ప్రసవకాలంలో పోయేరక్తంలో కొంత పోతుంది. అందుకనే సగటున రోజుకు 20 మిల్లిగ్రాముల పరిమాణంలోనయినా గర్భవతులు ... తినకపోతే, విధిగా పాండురోగం వస్తుంది.

ఇక తల్లిపాలలో వుండే ఇనుము నవజాతశిశు దేహానికి కొంత పరిమాణం వుంటుంది. క్రమేపీ అది తగ్గిపోయి ఘనాహారం తీసుకోడం ప్రారంభించినప్పటినుంచి శరీరంలో కొంత పరిమాణం అభివృద్ధి అవుతుంది. ఇందుకనే, ఏడాది పిల్లల్లో రక్తహీనత పోతపాలల్లో ఏమీ చూపుతుంది. అందువల్లగా ఇనుము వున్న ఆహారం తినుమనుండే యీ పెద్ద తప్పుతుంది.

ఇనుమున్న ఆహార పదార్థాలు

(1) గింజలు	ప్రతి 100 గ్రాములు	మిల్లిగ్రాములు
బాదం	..	4.23
కొబ్బరి	..	2.06
వేరుశనగ	..	2.04
(2) రాగి	..	3.6
గోధుమ	..	3.0
బియ్యం	..	2.0
(3) ఎఱ్ఱ మాంసం	..	1.25 నుండి 3 మిల్లిగ్రాములవరకు
(4) లివరు	..	2 నుండి 7
మాంసం	..	2 నుండి 4.
గ్రుడ్డు	ప్రతి గ్రుడ్డులో	1.63

అయోడిన్

మనశరీరానికి ఇది చాలా కొంచెమే కావాలి కాని ఈ కొంచెంబాగా లేకపోయినట్లయితే కొన్ని ప్రమాదకర వ్యాధులు వస్తాయి. కంఠం ప్రాంతాన వున్న థైరాయిడ్ అనే అనాళగ్రంథికి అయోడిన్ అవసరం ఎక్కువ. సమృద్ధిగా అయోడిన్ లేకపోతే, కనుగుడ్లు భయంకరంగా ముందుకువొచ్చి ... "గాయిటర్" అనేవ్యాధి వస్తుంది. ఈ వ్యాధిలో, నేరుగా వణకడం, ఎంత ఆహారం తీసుకున్నా ... పోవడం, శరీరం కృశించడం ఏర్పడుతవి. సాధారణంగా యౌవ్వనదశలో అయోడిన్ అవసరం అధికముగా వుంటుంది. గర్భకాలంలో పాలిచ్చే కాలంలో, పారిశ్రామిక వ్యాపారంలో విపరీతంగా ... తీసుకున్నప్పుడు యీ వ్యాధి యేర్పడుతుంది. ప్రాంతంగా ... అయోడిన్ ఇట్టే అక్కడనుండే కూరగాయలు వగైరాల్లో అయోడిన్ వుంటుంది. తెల్లచర్మంలో కంటె నల్లదుమ్ములో అయోడిన్ అధికంగా వుంటుంది. సముద్రపు చేపలు, ఉల్లిపాయలు వీటిలో అయోడిన్ అధికంగావుంది.

'విసురుబంతి' తెచ్చిన ముప్పు

క్రాయిడన్ — మా. టిపిటిర్ మాకి పోరీను. మంచి వస్తాదు. ఒకనాటి సాయంత్రం ఇక్కడ మైదానంలో "విసురుబంతి" ఆట ఆడుతున్నాడు. ఈ మనిషి ఆరడుగుల ఏడు అంగుళాల పొడుగు, 280 పౌనుల బరువు. ఎవరో విసిరినబంతిని తప్పించుకోడానికి ఒక్కసారిగా పైకి ఎగిరాడు.

గాని పొరపాటున ఇంకొక బంతిమీద వస్తాదు కాలు జారింది. పక్కకుమీద పడిపోయాడు. ఇతని కాలు ... విరిగింది. వెన్నుకు దెబ్బ తగిలింది. దాంతో ఇంత ప్రమాదకరమైన ఆట ఎవ్వరు ఆడకేకని, ఫుట్‌బాల్ ఆడినా ఇంత దెబ్బతిన లేదని ఆ వస్తాదు వాపోయాడు.

వస్తాదుకు దయ్యాల పీడ!

లాస్‌గోవా, ఆగస్టు 19 — ... అమెరికా వస్తాదు ... బ్రిటిష్ హెవీవెయిట్ వస్తాదు ... ప్రారంభించినప్పుడు, పోరాటానికి ముందుగానే అతడు అనేక రాత్రులు నిద్రలేకుండా వేగవలసి వచ్చింది. దయ్యాలమీద నమ్మకం వుండే ఆతనికి ఈ పీడ తప్పదు.

గ్రిక్ భవనంలో ఇక్కడ అతడు బస చేసి వున్నాడు. వెన్నెల రాత్రులలో ఒక సాయుధ సైనికుడు పేటకక్కడ గోడమీద వ్యాపిస్తూ వుంటాడని ఇక్కడి ప్రజల నమ్మకం. ఒకప్పుడు విక్టోరియా రాణీ నివసించిన గదిలో ఇప్పుడు ఖుడ్ కాక్ నిద్రపోతాడట."

పృష్ఠతాడనాద్దంత భంగః

లండన్, ఆగస్టు 18 — బ్రిటన్‌లో సైన్యపు హోసుగడులను జాతీయం చెయ్యడంవల్ల ఎక్స్‌టర్ బిషప్‌కు ఏటాదికి 300 పౌనుల జీతంలో కోత పడింది.

19 వ శతాబ్దం ప్రారంభంలో స్థాపించబడిన ఎక్సెటర్ బిషప్‌కు ... జీతం ఇస్తున్నారు. ఈ పదవి చాలాభాగం సైన్యంలో. గతం ... చెయ్యవలెనే.



"నా మచ్చులు లేక సరకులు స్పీడ్‌బర్డ్ ద్వారా అప్పటికి పరవేగంతో చేరుతాయి."

... స్పీడ్‌బర్డ్ ... బి. ఓ. ఏ. సి. ... ప్రయాణికుల ... 1,50,000 మైళ్ళ ... బి. ఓ. ఏ. సి. విమాన మార్గాలలో ... [illegible]



గ్రేట్ బ్రిటన్ - యు. ఎస్. ఏ. - బర్ముడా - కెనడా - పశ్చిమాఫ్రికా - తూర్పు ఆఫ్రికా - దక్షిణ ఆఫ్రికా - పాకిస్థాన్ - ఇండియా - సింహళం - ఆస్ట్రేలియా - న్యూజీలాండ్ - దూర ప్రాచ్యం - జపాను

బి. ఓ. ఏ. సి. మీ విషయం శ్రద్ధగా గమనిస్తుంది.

30 FLY BY B·O·A·C
బిఓఏసి విమానాలద్వారా సంచరించాడి

టికెట్లకు, ఇతర వివరాలకు: న్యూఢిల్లీ—బి.ఓ.ఏ.సి. ఏర్ బుకింగ్ సెంటర్, ఇంపీరియల్ హోటల్, ... నెం. 21, ... టెలిఫోన్: 7836. కలకత్తా—బి.ఓ.ఏ.సి. ఏర్ బుకింగ్ సెంటర్, 41, చౌరంగీ ... టెలిఫోన్: సి. 3670/1. బొంబాయి—బి.ఓ.ఏ.సి. ఏర్ బుకింగ్ సెంటర్, ... హోటల్, టెలిఫోన్: 35815. ... ఏజెంట్లనుండి.

... ఎయిర్‌వేస్ ... క్వాంటాస్ ఎంపైర్ ఏర్వేస్, ... టాస్మన్ ఎంపైర్ ఏర్వేస్ లిమిటెడ్.

AS/IDC 7.8

ఎం. ఎస్. ఎం. అండ్ ఎస్. ఐ. రైల్వేలు

కాంపెన్‌సేషన్ కోరుచూ వంపు ఉత్తరాల విషయమై

రైల్వే రశీదు నెంబర్లు, ఇన్‌వాయిస్, రైలు రశీదు నెంబర్లు వగైరా వివరములు పంపకుండుటవలన ప్రజలనుండి వచ్చే ఉత్తరములు ఆ యా ఫైళ్ళకు జత పరచుటకు చాలా ఆలస్యమగుచున్నది. కాంపెన్‌సేషన్ కోరువారు యీ దిగువ వివరములు పంపినచో ఆలస్యము తగ్గించవచ్చును.

(1) రైల్వే రశీదు నెంబర్లకు బదులుగా గూడ్సు అయినచో ఇన్‌వాయిస్ నెంబర్లు పార్సిలు అయినచో వే బిల్లు నెంబర్లు—

(2) బుకింగ్ తేదీ, పంపిన, చేరవలసిన స్టేషన్ల పేర్లు పంపిన సామానుల పూర్తి వివరము

(3) రైల్వే ఆఫీసునుండి తర్పిన ఉత్తరాలమీద యేదైనా రైల్వే ఫైలు నెంబర్లు వున్నచో వరుస వివరములు.

(4) కావలసివచ్చినప్పుడు ఒరిజినల్ రైల్వే రశీదు, అసలు బిల్లు (వగై) ఇతర అవసరమైన కాగితములు పంపవలెను.

(5) క్లెయింట్‌కుగాను నిర్ణయించిన ఫారమునే వాడవలెను. ఇది ప్రతి స్టేషన్‌లోను దొరుకును.

వినాయక చతుర్థి కానుక

రు. 20,000 తప్పక గెలవండి!

గవర్నమెంటు రిజిష్టర్డు నెం. 642 పోటీ నెం. 37

దీనిమొక్క పీజు అన్నది మద్రాసు ప్రిమియరు బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారివద్ద మూసివేసి వుంచబడినది. పీజు అన్నదితో అంతా సరిసమాన్నా రైటుగా పంపినవారికి రు 12,000 లు మొదటి బహుమతి. మొదటి రెండు వరుసలు రైటుగా పంపినవారికి రు 4,500 లు రెండవ బహుమతి. మొదటి ఒక వరుస రైటుగా పంపినవారికి రు 2,000 లు మూడవ బహుమతి. మొదటి రెండు సంఖ్యలు రైటుగా పంపినవారికి రు. 1,000 నాలుగవ బహుమతి. హెచ్చు తరుకులు పంపినవారికి రు. 500 లు ఐదవ బహుమతులిన్నీ యివ్వబడును.

పోస్టుచేయుటకు ఆఖరు దినము 3-9-49

ఫలితములు 13-9-49

ప్రవేశరుసుము 1 చతురముకు రు. 1-0-0

6 చతురములకు రు. 5-0-0

74



ఈ చతురములో 11 మొదలు 26 వరకుగల సంఖ్యలు వాడి అడ్డము, నిలువు, మూలలగాగాని వేసి కూడినచో 74 మొత్తం రావలెను. చతురములోను ఒక సంఖ్య ఒకసారి మాత్రమే వాడవలెను. ప్రవేశరుసుము మనియార్డరుద్వారా గాని, పోస్టల్ ఆర్డరుద్వారాగాని పంపి, తెల్లకాగితంపైన చిన్నచతురము లైనా వేసి 6 చతురములకు రు. 5/- లు చొప్పున పంపవలెను. ప్రవేశరుసుము మనియార్డరుద్వారా లేక క్రాస్‌డు పోస్టల్ ఆర్డరుద్వారా పంపవలెను. పొమ్ము కట్టని ఎంట్రీలు అంగీకరించబడవు. మనియార్డరు కట్టిన రశీదు చతురముతోపాటు పంపవలెను. ప్రవేశరుసుము 20,000 కన్న తక్కువ వచ్చినచో, ఆదామాషా ప్రకారం పంచిపెట్టబడును. పై బహుమతుల పొమ్ము మార్చబడును. ఈ పోటీ ప్రతి విషయములో మేనేజరుగారి తీర్పు బాధ్యముగా నుండును. పై బహుమతులు అంగీకరించినవారు యీ పోటీలో పాల్గొనవలెను. ఈ విషయములు ... మీ పేర్లు, అడ్రసు, ... వ్రాయవలెను.

మనియార్డర్లు, చతురములు ఈ క్రింది అడ్రసుకు పంపవలెను

నెం. 35 పీజు అన్నదు మొత్తం 66

19	18	9	22
10	21	20	1
24	11	14	17
13	19	28	12

THE PRABHAT TRADING CO., (A.P.)
16, Sunkurama Chetty St., Madras.

రూపవాణి

అర్ధశతాబ్దిలో అమెరికన్ ఫిలిం పరిశ్రమాభివృద్ధి

అమెరికాలో ఓం ప్రథమంగా థామస్ ఎడిసన్ కినిటోస్కోప్‌ను కనిపెట్టినప్పుడు దాని ప్రభావం అతర్వాత ప్రపంచంపైన ఎంత విస్తృతంగా, ప్రబలంగా వ్యాపించేది ఊహించలేకపోయి వుండవచ్చు ఎడిసన్ నిర్మించిన తొలి ప్రొజెక్టర్ అంది లేబరేటరీలో అలా రెండుమూడు సంవత్సరాలు వున్నప్పటికీ, దానిద్వారా చలనచిత్రాల ప్రదర్శన జరగలేదు. ఒక మిత్రుని ప్రోత్సాహ ఫలితంగా 1894 ఏప్రిల్‌లో కాలేజీ ఎడిసన్ కనిపెట్టిన ప్రొజెక్టర్ నుంచి న్యూయార్క్ ప్రజలు చలనచిత్రాలను చూశారు. అవి కుస్తీ, బాక్సింగ్ వగైరా ఆటలకు సంబంధించిన చిన్నచిన్న ముక్కలను మాత్రమే ఆ కినిటోస్కోప్‌లో ప్రదర్శించడానికి వీలయింది. ఒక్కొక్కసారి ఒక ప్రేక్షకుడు కంటె ఎక్కువగా ఆ చిత్రాలను చూడడానికి అవకాశం లేకపోయేది అయినప్పటికీ తగుమాత్రంగా వినోదాన్ని పొందింది.

1895-1896 లలో ఈ కినిటోస్కోప్ మాజిక్ లాంతర్ సహాయాన తెరపైన ప్రదర్శించడానికి అవకాశం ఏర్పడింది. దీనితో ఒక్కొక్కరుగాగాక తెరమీద చిత్రాలను చూసి ప్రజలు ఆనందించడానికి వీలయింది.

1896 నెపనినాటికి అమెరికాలోను, యూరప్‌లోను కూడా పరిశ్రమ ప్రారంభమయింది. మొట్ట మొదట ఈ చిత్రాలు గిడ్డంగులలోను, కాళీగా వున్న ధాన్యపు కొట్లలోను చూపబడేవి. ఇవి అంతగాఅర్థంగా లేకపోయినప్పటికీ ప్రజల దృష్టి నాకర్షించి, ఉత్సాహోత్సుకులను చేసినవి.

తరువాత నాటకప్రదర్శన ముగిసినట్లు ప్రేక్షకులకు సూచించడంకోసం ఆ ప్రదర్శనలకు కొద్దికాలం ప్రదర్శింపబడేవి.

అటుపైన చలనచిత్రంలో ఒక కథను చెప్పడానికి ప్రయత్నం జరిగింది. ఎడిసన్ దగ్గర కెమెరామెన్‌గా పనిచేసే ఎడ్విన్ ఎస్ పోర్టర్ "ద లైఫ్ ఆఫ్ ఏన్ అమెరికన్ ఫైర్‌మన్" అనే చిన్న చిత్రాన్ని తయారుచేశారు. ఈ చిత్రం విజయం పొందడంతో కొత్తకొత్త కథలు చిత్రాలుగా నిర్మాణం కాసాగాయి.

ఈ సమయంలోనే పెన్సిల్వేనియాలోని పిట్స్‌బర్గ్‌లో ఒకతను ఈ చిత్రాల ప్రదర్శనకోసం ఒక థియేటర్‌ను నిర్మించాడు. అప్పట్లో టిక్కెట్టు ధర ఐదుసెంట్లు—అంటే రెండున్నర అణా అన్నమాట.

ఒక ఏడాదిలోపుగా ఇలాంటి చిన్న థియేటర్లు 5,000 వెలిశాయి. టిక్కెట్టుధర అయిదణాలకు పెరిగింది.

1912 నాటికి డి. డబ్ల్యు. గ్రిఫిత్-తనకేమీరా మాన్ బిలియం బిట్జర్‌తో 10, 15 నిమిషాల పాటు నడిచే చిన్న చిత్రాలనుంచి గంటవరకు ప్రదర్శించడానికి యోగ్యమైన చిత్రాలను తయారుచేశారు.

ఆ ఏళ్లలో తయారైన క్వోవడీస్, "క్వీన్ ఎలిజబెత్" అన్న రెండు చిత్రాలు ఎంతో ప్రజాదరణ పొందినవి.

"క్వీన్ ఎలిజబెత్" చిత్రంలో ప్రసిద్ధనటి సారా బెర్న్‌హార్ట్ నటించింది.

తరువాత పది సంవత్సరాలలోను పరిశ్రమ వివరీతంగా అభివృద్ధిపొందింది.

డగ్లస్ ఫేర్‌బాంక్స్ నటించిన "ఫోర్ హార్స్‌మెన్ ఆఫ్ ది ఎపోకాలిప్స్" లాంటివి, "హంచ్‌బాక్ ఆఫ్ నోటర్‌డేమ్" వంటి చిత్రం "ది కిడ్" అమెరికన్ ప్రజల హృదయాలలోనికి గాఢంగా నాటుకు పోయినవి.

టాకీ యుగం

1927లో టెలిఫోన్, రేడియోల నిర్మాణ పరిణామంగా శబ్దగ్రహణం సంభవమయింది. తొలినాళ్ళగా వార్నర్ బ్రదర్స్ తమ స్టుడియోలో టాకీల నిర్మాణం ప్రారంభించారు. కొత్తకొత్త వసతులకు, రచయితలకు గిరాకీ ఏర్పడ్డది. అభినయం "టెక్నిక్"గా పరిణమించింది. ఇది తెలియగొండున—మూకీలకు పనికివచ్చిన నటులు రంగంనుంచి తప్పుకోవలసి వచ్చింది.

ధ్వనిగ్రహణంతో చలనచిత్రం విశేషంగా అభివృద్ధికి వచ్చింది. ఈనాడు అమెరికాలోని ప్రజలలో సామాన్యులు వారానికి రెండు రెండు సార్లయినా సినిమాలు చూస్తున్నారు.

థియేటర్లు

ఆనాటి థియేటర్లు-ఈనాటి థియేటర్లకు ఎంత వ్యత్యాసం! అప్పట్లో సీట్లు కొయ్యబల్లలు. ఇప్పుడు కుషన్ కుర్చీలు. అప్పట్లో వాడిన గాలికి, వెలుతురుకు కరువు. ఇప్పుడు వెంటిలేటర్లు, ఎయిర్ కండిషన్-థియేటర్లు అప్పట్లో ప్రతి రీలుకు స్లైడ్లు వేయడం అవసరమైన సంగతి. ప్రొజెక్టర్లు-ఇప్పుడు ఇంటర్వెల్ మినహా ప్రదర్శన పూర్తి అయ్యేవరకు ఎడతెగకుండా డబుల్ ప్రొజెక్టర్లతో ప్రదర్శన.

పైన థియేటర్లలో-ఇంటర్వెల్‌లో కాఫీ, సోడా వైన పానీయాలు త్రాగడానికి వీలుంది.

అమెరికన్ ప్రజలకు మామూలు ఫీచర్ చిత్రాలకంటె వాటికిముందు చూపబడే వార్తా చిత్రాలు...

భాస్కర పిక్చర్స్‌వారి "నాట్యరాణి"లో శ్రీమతి సరోజ

అంటే మిక్కిలిప్రీతి టెక్నికలర్‌లో దూరదేశాలను చూపే షార్ట్ చిత్రాలను అక్కడివాళ్లు విరగబడి చూస్తారు.

చిత్రాల క్వాలిటీ అభివృద్ధికాదేడు ఉన్నత ప్రమాణాలను అందుకొన్నది.

ప్రసిద్ధిపొందిన నవలలు, నాటకాలు యువజనానికి ఒక నూతన ప్రపంచాన్ని సృజించిపెట్టినవి. కింగ్ హెన్రీ చిత్రం విడుదల అయిన తర్వాత ఆ పుస్తకంకోసం ఏర్పడ్డ గిరాకీ ఇంతింతకాదట.

అమెరికాలో సాలుకు 400 హాలీవుడ్ చిత్రాలు, 100 విదేశ చిత్రాలు ప్రదర్శింపబడతాయి.

ఈ చిత్రాలు అమెరికన్ ప్రజల వైఖరులను ఎంతవరకు మార్చినది విధానించి చెప్పడం కష్టమైనప్పటికీ, అవి వేర్వేరు రాష్ట్రాల ప్రజలమధ్య గల హద్దులను తొలగించాయి. టెక్సాస్ రైతుగాని, ఇదాహో రైతుగాని అమెరికాలోని పెద్ద నగరాలకువస్తే అతణ్ణి "పల్లెటూరివాడ"ని విరవించక ఆదరించడానికి ఇవి దోహదమిచ్చాయి.

కళ వరంగా అంగలువేసుకుంటూ అమెరికన్ ఫిలిం పరిశ్రమ పరుగిడుతునేగాక, సామరస్య వ్యాపకతకూడా సాధనంగా పరిణమించి ప్రపంచంలోని ఇతర దేశాలకు మార్గదర్శకమయింది.

చిత్రజగతి

కృష్ణవేణి, టుస్సేంద్రమణి, డాక్టర్ సుబ్బారావు, లింగమూర్తి, మొదలైనవారు నటించిన స్వస్తిక్‌వారి "ధర్మాంగద" చిత్రంలో కొన్ని పాటలు తిరిగి రికార్డు చెయ్యబడుతున్నవి. దీనికి పిమ్మట ఈ చిత్రం విడుదల చెయ్యబడుతుంది.

శ్రీ ఎం. ఆర్. ఏ. ప్రొడక్షన్స్‌వారి "ధర్మాంగద" చిత్రం ఈ నెలాఖరుకు పెన్సారీ కాగలదని తెలుస్తున్నది.

శ్రీమతి భానుమతి, నాగేశ్వరరావు, ముక్కామల కృష్ణమూర్తి మొదలయినవారు నటించిన భరణీవారి "లైలామజ్ను" చిత్రం సెప్టెంబరు మాసంలో విడుదల కాగలదని అనుకొంటున్నారు.

ప్రపంచ డాక్యుమెంటరీ ఫిలిం ప్రదర్శనకు భారతీయ చిత్రాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

ఆగస్టు 21 వ తేదీనుంచి ఎడింబరోలో జరుగనున్న తృతీయ ప్రపంచ డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శనలో ఇండియా పాల్గొంటున్నది. ఇండియా ప్రభుత్వ సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖలకు చెందిన ఫిలింస్‌డివిజన్ ఈ ప్రదర్శనకు భారతదేశపు కుటీరపరిశ్రమల సౌభాగ్యాన్ని, పరిశ్రమలను, శిల్పకళాకోశలను నిరూపించే అయిదు డాక్యుమెంటరీ చిత్రాలను పంపిస్తున్నది.

"తిరువాన్కూరు, దక్షిణ ఇండియాలోని దేవాలయాలు" - "టి ఆఫ్ వెల్డు", "సౌత్ ఇన్‌స్టోన్" "స్టోరీ ఆఫ్ సింద్రీ", "కంట్రీ క్రాఫ్ట్స్" అన్నవి ఈ అయిదు చిత్రాలును.

చిత్రా టాకీస్‌లో "యాక్ట్రెస్" విడుదల

మద్రాసు, ఆగస్టు 15—

పది సంవత్సరాలక్రితం నిర్మించబడినప్పటికీ, ఇంతవరకు లైసెన్సు సౌకర్యాలు లేక ఆలానే మూతపడివున్న కొత్త సినిమా థియేటర్ "చిత్రా టాకీస్" ఆగస్టు 15 వ తేదీని ప్రారంభింపబడింది.

ఉదయం 10 గంటలకు జరిగిన ఈ ప్రారంభోత్సవానికి ఎందరో ప్రముఖులు వచ్చారు. సీతాకల్యాణం వినిరొన్ని పాటలు పిమ్మట స్టాన్ వారి "యాక్ట్రెస్" చిత్రం సదస్యులకు చూపబడ్డాయి.

ఫిలింలో సముద్రంచూస్తే అస్వస్థత?

లూటన్, బెడ్‌ఫర్డ్‌షైర్, ఆగస్టు 19—

విశ్రాంతికోసం ఇక్కడకు వచ్చిన ఒక బ్రిటిష్ మహిళ "హౌ టు సీ ఇన్ షిప్స్" అనే ఫిలిం చూడగానే అస్వస్థతకులోనై ఆమెకు వైద్యపైన గానివెళ్లవలసివచ్చింది.

సముద్రంలో కెరటాలు చూసినాకూడా తనకు ఇలాగే వికారంకలిగి అదోలా వుంటుందని ఆమె చెప్పింది.

మానసికమైన ఇటువంటి వ్యాధికలవారిని చూడడానికి ఇదే నాకు ప్రథమం అని డాక్టరు అన్నారు.

మోటారుకార్లలో కూర్చునే సినిమాల సందర్శన

న్యూయార్క్, ఆగస్టు 8—

అమెరికాలో కేప్‌కాడ్ దగ్గర ఒక కొత్తరకం సినిమాథియేటర్ నిర్మించబడింది. దీనిపేరు డెన్నిస్. ఈ థియేటరుకు మోటారుకారులలో వచ్చేవారు తమ కార్లలో కూర్చునే సినిమాలను చూడవచ్చు. సొంతంగా తేలిక విమానాలు కలవారు వచ్చి చూడడానికి ఈ థియేటర్‌కు ఆనుకొనే ఒక విమానాశ్రయంకూడా వుంది.

3 వ వారం

20-8-49 శనివారం నుండి

బ్రాడ్వేలో

రక్షరేక (తెలుగు)

అంజలీదేవి - భానుమతి - నాగేశ్వరరావు - శివరావు నటించిన చిత్రం

ప్రతిదినం 3 ఆటలు 3; 6-15; 9-30

ఇండోనేసియాపై ఆసియా రాజ్యాల సభ ఫిలిం

ప్రెసిడెంట్ సోకర్నోకు బహూకృతిగా ఒక ప్రతి

జకార్తా, ఆగస్టు 18—

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ అధ్యక్షతన గత జనవరిలో ఇండోనేసియా సమస్యపై జరిగిన 18 ఆసియారాజ్యాల సమావేశం ఫిలిం కాపీని ఇండోనేసియాలోని ఇండియా కాన్సల్ జనరల్ శ్రీ ఎస్. వి. ఆలగప్పన్ ప్రెసిడెంట్ సోకర్నోకు నిన్న సమర్పించారు.

ఇండోనేసియన్ స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రెసిడెంట్ సోకర్నోకు తమ శుభాకాంక్షలను అందజేయడంకోసం పతీ సుత సమేతంగా డోగ్గకార్తాకు వెళ్ళిన సందర్భంలో ఇండియా ప్రధాని తరపున ఈ చిత్రాన్ని సమర్పించారు.

ప్రధాని నెహ్రూ సుహృద్భావానికి డాక్టర్ సోకర్నో తన హర్షాన్ని తెలియజేశారు.

శ్రీ ఆలగప్పన్ వచ్చే వారం బోర్నియో, సెలిబీస్, మొలక్కస్ దీవులలో పర్యటన సాగిస్తారట.

5 వ పేజీ తరువాయి

మాండలిక పదాలు

అక్కోరు - అన్యాయం, బాలుడు.
అనేటు - తేలికగా తగులు కర్రవేటు.
అడు - నేతకు పూర్వము నూలును చిక్కు విడదీయుట.
అచ్చు - నూలు పోగుల నేకత్తె అతుకుట.
అలమారు - సామగ్రులుంచుటకై గోడలో యేర్పరచిన బీరువా.
అద్ద - కొంతసాత్ర.
అల్లరాయి - హద్దురాయి (ఎల్లరాయి).
అవాక - తర్వాత, పిమ్మట.

ఆ

ఆడుమున్నూరుగాలము - ఎల్లకాలము.
ఆను - మొడను ఎడుగుచేసెడి సాధనము వేసలవబడినది
ఆటు - నూలును వడుగుచేసెడి సాధనము, పెండ్లాము.
ఆర్కు - అరికెలు. (ధాన్యవిశేషము).
ఆరుక్కు - ఉడకపెట్టి యెండిన వడ్లు
ఆసాది - గంగజాతరలో అమ్మవారిని వర్ణించువాడు.

ఇ

ఇరవ - పదరాను వడపు పప్పు.

ఈ

ఈరిదాన - ఓల యాపిని దంపుట కుపయోగించు కొయ్య ఎనిముట్టు.

ఉ

ఉలవాయి - ఇంటి చక్రములో యిమిడ్చిన గుండ్రటి యుంగరమువంటి యినుపముంత.
ఉచ్చి - మెదడునకు పైభాగము

ఊ

ఊక - మోడు చుట్టూను చిన్న కొయ్య సాధనము.

ఎ

ఎంటు - వరిగడ్డి పురికొస (వెంట).
ఎలుగు - ముండ్లకంచె.
ఎలపటు - కుడిపైపు.
ఎనిపేటి - ఐత్తె.

ఏ

ఏటిపచ్చ - చేదుపచ్చ, ఇంద్రవారుణి.
ఏలికపాము - బిడ్డలకు మంముతో ఎగు వానపాముపంటి పాము.

ఒ

ఒక్కొకిపోసకొను - కంఠస్నానము చేయు.

క

కంచరు - కుతించు గిన్నె.
కంబు - మనుదాను ముడి రెండువక్కు.
కపిల - ఎద్దులనుకట్టి నీళ్ళుతోడుట.
కల్ల - ఎలుగు, కంచె.
కడుగు - ధాన్యము కడిగిన నీళ్ళు.
కశ్శేన - నాకిటన్ జిల్లు పేడనీళ్ళు.
కదిర - ఒకసారి అవని తంపుపు. మెడపైపేడ గుండ్రని మాంసపు ముద్ద.
కట్టు - ఐరిసిదక్రపు వక్తాలు.
కపుమాలము - అసహ్యము.
కక్కు - వసునము ఎనిరొను, నన్నికల్లునకు వేయుగాళ్ళు.
కమతము - వ్యవసాయము.
కప్పులు - ఏకముకు రెండుపైపుల అడప్పు ఎంకలవంటి కొయ్యలు.
కొసుదు - తోటకూర కాడలు.
కొరాలు - ముసుకులు (ధాన్యవిశేషము).
కీసు - అల్లిన కొళ్ళరిముట్టు.
కుక్కుదోసు - ఓర్వలేనివాడు.
కుక్కుట - పేలను చంపుట.
కుప్పెలు - ఎద్దుల కొమ్ములకు వేయు యిత్తడి పొన్నులు.
(హా) కుండెర - రోటి పైభాగము.
కూనము - ఇంటికి ఉపయోగించు కొయ్య పందిము.
కుల్లేపు - సిమెంటు పూయునని పనిముట్టు.
కొడుపులు - తిరిగించుటకు వంచిన యినుప కమ్ములు, కంటెకొలుసులు.
కొనెల్లి - ముక్కోడి
కొట్టు - ఇంద్రధనుస్సు, ముంగొలుకుసన్నాని గుర్తు చినుకులు
కొడవు - చేపలను పట్టుటకు వెదురుబద్దలతో కట్టిన సాధనము

గ

గంటు - ఒద్దె
గడెము - సారముగా వాడేబల్ల
గంద - తెంప, చెంప
గనుముగడ్డ - విల్లగడ్డము.
గాదె - ధాన్యముంచు మట్టిబొడుము
గానబాడు - బొక్కెన తొండపుత్రాడు
గిరిగ - పాదములకు పైభాగము
గుడిపేటి - (గుడిసేటి) వేశ్య
గూడ - వర్షమున ఉపయోగించు ఆడియాకుల గొడుగు, పీటిని ముంచిపోయు సాధనము
గొట్టు - విత్తనములు చల్లుసాధనము
గోరచెక్క - మిట్ట వల్లములను చదునుచేయు వంక
గోటు - మాంసముతోకూడిన వనభోజనము

చ

చాలాకోలి - ఎద్దులను తోలుటకై చిన్నకొయ్యకు దారముకట్టినది, ఖాటి
చిట్టి - తవ్వ, ఆరాకు
చిప్ప—అన్నముతిను మట్టిపాత్ర
చొ—ఎడమవైపు ఎద్దు నడవుట
చొడుముక్కు—నేతగుడ్డకు బిగించుటకై కట్టు ముల్లు
చొకట్ట—కపిలంబిక్కను తగిలించు కొయ్యలు

జ

జనలు—కిటికి
జాస్తి—అధికము
జోకు—కొంతపాత్ర (మనరాను నాలుగువక్కు వట్టునది)
జెట్టిపోతు—బారపాము

త

తలాకిలి—వీధిగుమ్మము
తలంటుపోసికొను—శిరస్నానముచేయు
తడిక—తాళ్ళుడుగతై, మునుగుకట్టు తెరచాప
తల్లు—తాడు, దరించు
తిట్టె—వీటిపల్లి చేపం వట్టుట కుపయోగించు సాధనము
తీసు—కొయ్యలోని ముడి
తుట్టు—ఒకవిధమైన చేప, మిడిసినవాడు
తూలివాడు—చేపలు ఎటువాడు
తొంకు—బరిమాలు, వరిగడ్డిని లావుగ పురిపెట్టిన మోపు

ద

దండి ముగ్గములో నొక పసిముట్టు
దాడుబండ్రము—ద్వారబంధము
దింపూరుడు—చిల్లులేక మట్టితో చేయబడిన మూత
దిండు—తలగడ, గుండక అడ్డుకొయ్య
దుత్త—నీళ్ళుతెచ్చు మట్టిపాత్ర, చేపలు పట్టుటకు వెనుకకట్టుటకు వెదురు పుల్లలతో తయారుచేయబడు సాధనము
దుగ్గాణి—రెండుపైసలు
దేవరప—తాళ్వారము, ఏమరుపాటు

న

నక్కు—దాగు, నాకు
నాను—పడియుండు, విలువయుండు, దాన్యాదుల మొలకలు
నానాగుంత—కంకమునకు క్రిందగల పల్లము
నిప్పటి—ఆతిరసము, (భక్ష్యవిశేషము)
నిజాడు—లాగు
నెమిలేరు—నిన్వరి దాన్యమువంట, నూడుంపలి ఉంప్లగల పరిపైను

ప

పలుపులు—పశువుల బంధించే త్రాళ్ళు మగ్గములో నొకవిధమైన త్రాళ్ళు
పంబరేపు—ధ్వంసముచేయు
పడ్డము—దడి (వల్లెకాటము)
పాపిలాక—పప్పాకు, (అనుహార)
పంటి—కడవ
పాపుకోళ్ళు—పాదుకలు
పాపణము—వరిసెలో కలుపుతీయు నాగలి
పుటి—పదిమూటలు, మూడువీసెలు
పుల్లినుసు—కపిలలో నొకభాగము
పెనము—దానివంటి మట్టిపాత్ర
పెద్దమూక—రెండున్నరణా
పెంకుతీయు—అవమానపరచు, దృష్టిదోషము పరు చేయుగాంటి
పేక - నేతలో పడునూలు పోగులు, ఆట కాగితములు
పొరికి - అల్లిల్లు తిరుగువాడు
పొరక - చీపురుకట్ట
పొలుపు - ఎదిమినంములు మెండపేడిమి

బ

బట - వెంట్రుక లూపింపు, (ఒకవిధసుసుగిట్టు)
బాదిగోలి - వేశ్య, జారపు
బొకి - పెద్ద గిన్నె
బొటికి - అన్నము నానపెట్టు పాత్ర
బజాయి - అలయుట, విశ్వాసఘాత
బొట్టు - మంగళసూత్రము, తిలకము

మ

ముంగు - ముఖముపెటు మన్ను

మాను - పొలములో మట్టిగడ్డల నలియజేయు పనిముట్టు
మొటికాయ - గోరుచిక్కు నుకాయ
ముంత - నీటిబిందెగు మట్టిపాత్ర. పదరాను రెండువక్కు
ముక్కుచు - ఐదరాను ఇపువరిరాళ్ళుపక్కు
మోట - కపిల
మొల - నాగలిపట్టు పిముడ్చుపీల. పడుము
మోది - బిడ్డల కుపయోగించు ఊయల. సంగీత స్వరము

ర

రక్కొను - అభివృద్ధిపొందు
రాగి - తమిద (ధాన్యవిశేషము)
రాగిచెట్టు - రావిచెట్టు
రిక్క - ఎద్దుల వదల్చుకట్టుటకు పేడు
రూక - ఒకటింకాలణా

ల

లంకె-జత, కుడు.
లెక్క-దబ్బు.
లోలాయి-(తిట్టు) తాళ్ళుదుకాడు.

వ

వల్లెవంత, గుడ్డ.
వాముప్పు-ఓమము.
వాంతి-వమనము, కక్కుట.

శ

శాన-అధికము.

స

సంవరెకట-వాహసంతరము
సదుష-తల్లిగారింటికి పోవుట.
సరుడు-మెడలో ధరించు బంగారునగ
సట్టి-కూరవండు మట్టిపాత్ర (శట్టి)
సొదు-సంశ్రకమము
సుళిసు-(భక్ష్య విశేషము.) లోన తీపు పదార్థము నుంచి కాల్చెడి యుంత (పూర్ణపు బూరె).
సోలుపు-వదుర
సీతాకుండ-దృష్టిదోషము తొలగించుటకై సున్నము పూసి, నల్లని చుక్కలుంచెడు కుండ

విశాఖజిల్లా

శ్రీమతి

నాయని కృష్ణకుమారి

అం

అంకాపాకా—కోతపాలు
అండీ—లోహపాత్ర విశేషము

అ

అకారణగా—విస్తారముగా
అగడాం—గ్రహచారం
అచ్చికబుచ్చికలు—ఆప్యాకపు మాటలు
అచ్చుకొను—జాలీపడు
అద్దరావ—ముక్కునగ
అనుమాయితీ—సంప్రదాయం
అటక—దొప్పగరితె
అరొంద—పేరడి
అన్నమానం—ఎల్లవేళలా

ఇ

ఇరకాటం—కటకట

ఈ

ఈరకత్తె—ఊపచారు

ఉ

ఉప్పన పరిగె—ఉప్పుచేప

ఊ

ఊర్ధ్వం—జ్వరము

ఎ

ఎట్టు—సెట్టు

ఒ

ఒత్తిగిలు—వద్దివాలు
ఒల్లకుండు—ఊరకుండు
ఒలే—ఓసే
ఓటిలింత—వాసనము
ఓగాయిత్తం—విద్దూరం

క

కంగాళీ—రోత
కాంబట్టు—అవసరపడు
కిరికిర్దం—ఇకృష్టము
కొప్పు—తల
కొంప—జడదివరవెయు పేరిక

గ

గుంట—పిల్ల
గుండ—పొడి
గుండాట—చీర
గుదాళింపు—తిక్కపెట్టుట
గొట్టికాయలు—గోలీలు
గొప్పు—పాదు
గోటు—గర్వం
గౌరత—గౌరవము

చ

చక్కలాలు—బంతికలు
చద్దీ—పులిహోర
చప్పడం—చప్పుట
చీద్రం—రోత
చీపీ—వంచదార
చెక్కలు—వత్తిలు
చెద్ద—ఎనుకుప
చాక—సాపులా

జ

జల్ల—వంకాయ
జాతర—పండుగ
జొబ్బ—జాకెటు
జోడీ—దండపులు
జోళ్ళు—చెప్పులు

ట

టెక్కు—గర్వము

డ

డబ్బున్నర—అర్ధణా

త

తట్ట—పళ్ళెము
తలగడ—దిండు
తెంపులం—చిలగడదుంప
తొంగోను—పడుకొను

ద

దగా—మోసము
దాపి—విముసష
ద్వారబంధము—వాకిలి
దిగబడడం—వచ్చుట
దూలం—దురద

న

నంబ—బంబ
నప్పుట—సరిపోవుట
నాపసాని—గడుసరి
నాంతరు—లాంతరు
నేదు—లేదు
నేవళము—నవనవ
నేస్తము—స్నేహితుడు, శేక స్నేహితురాలు

ప

పట్టే—కాలిగొలుసు
పయ్యాట—పమ్మట
పరక—అర్ధణా
పల్లకుండు—ఊరకుండు
పిక్క—రాయి
పుంజి—నాలుగు
పుల్ల—పులుపు
పైసా—కాసి
పోషి—తాళి

ఫ

ఫిరాయించు—మార్చు

బ

బగ్గిండ—బుక్కాపొడి
బల్ల—పలక
బాబు—తండ్రి
బాల్చీ—బొక్కెన
బుట్ట—తల
బేజారు—విరుగ్బుహ
బొట్టె—పిల్ల

మ

మప్పు—నేర్పు
మారకము తాకట్టు
మిర్చీ—మిరపకాయలు
ముంత—చెంబు
ముడుచు—పెట్టుకొను
మునక్కి—పేపీ

య

యజమాని—మగడు
యాట్లు—సవతి

ర

రద్దీ—గడబిడ
రొంప—జలుబు
రొంత—రవ్వంత

ల

లావు—జాస్తి
లెంపకాయ—చెంపకాయ
లోగడ—ఇదివరకు
లోగిలి—మండువా

వ

వంటు—లావు
వ్యర—కారము
వణ్ణం—అన్నము

స

సెలక్కాయ—వేరుసెనగ

అంతర్వేదిపాలెం ఫిర్కాలో 1,216 బస్తాల ధాన్య సేకరణ

మోరి, ఆగస్టు 14—

ఈనెల 12 వ తేదీని తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్ శ్రీ వి. జి. బాలసుబ్రహ్మణ్యంగారు అంతర్వేది బంజరు భూములు పరిశీలించడానికి వచ్చిన సందర్భంలో ఆయన పట్ల గౌరవ చిహ్నంగా ఈ ఫిర్కాలోని భూస్వాములు కొందరు సమిష్టిగా 1,216 బస్తాల ధాన్యం యివ్వడానికి అంగీకారపత్రం వ్రాసియిచ్చారు. శ్రీ రుద్రరాజు పద్మనాభరాజుగారు 500 బస్తాలు, శ్రీ దానశంకరయ్యగారు 200 బస్తాలు, శ్రీ కుడెం మహాలక్ష్మిగారు 200 బస్తాలు, శ్రీ మున్సూరి వెంకటరత్నంగారు 200 బస్తాలు, కనుమూరి సత్యనారాయణరాజుగారు 116 బస్తాలు యివ్వడానికి సమ్మతించారు. కలెక్టర్ వంశీనికి తెలియజేస్తూ సమర్పించబడిన అంగీకారపత్రాన్ని రాటూకా వసయి ఆఫీసరు అందచేశారు.

ఒంగోలు, ఆగస్టు 17—

పటణ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యన్. అ ర్యాదంగారు శ్రీ బోడెపూడి వెంకటేశ్వర్లు, పరికల్లు ఆదిశేషయ్య అనే ట్రెయినింగ్ స్కూల్ విద్యార్థులను (కమ్యూనిస్టులు) అరెస్టుచేశారు.

నాట్యరాణి

26-8-49 నుండి

ఈ క్రింది కేంద్రములలో విడుదల

శ్రీ జైహింద్ - విజయవాడ
బృందావన్ - బందరు
మినర్వా - విశాఖపట్నం
శ్రీరామాటాకీస్ - రాజమండ్రి
పూర్ణా - కాకినాడ
శ్రీవెంకటేశ్వర - తెనాలి
న్యూ టాకీస్ - నెల్లూరు
శారదా - అనంతపూర్
స్టార్ - బళ్ళారి
కేసరి - ఏలూరు

ఫొటోగ్రాఫర్లు: డి. కె. మూర్తి

డిస్ట్రిబ్యూటర్లు: శ్రీ సీతారామ పిక్చర్సు - - - విజయవాడ

కె. రంగస్వామిగారి ప్రపంచ ప్రసిద్ధమైన - మూడు అగరువత్తి రత్నములు

ఉత్సవాలకు, పూజలకు బాగా ఉపయోగించదగిన అత్యుత్తమరకానికి చెందినవి.



ఈనాటి ప్రకటన శీర్షికలలో నున్నట్లుగానే అంత సమయోచితము - అంత ఆనందకరము....

రాజకమల్ కళామందిర్‌వారి

"నమ్ నాడు" (తమిళం)

పాటలు: యం. యల్. వసంతకుమారి

"అప్నాదేశ్" (హిందీ)

డైరెక్షన్ వి. శాంతారాం

ఇప్పుడు 7 వ వారం ప్రదర్శింపబడుచున్నది

ప్రభాత్ - మద్రాసు - బెంగుళూరు

ఇంకా అనేక చోట్లకూడా ప్రదర్శింపబడుచున్నది

డిస్ట్రిబ్యూటర్లు

ది అలంకార్ చిత్రా లిమిటెడ్

బెంగుళూరు - 2

టెలిగ్రామ్: 'ALANKAR' ఫోన్ 2668.

పట్నవృత్తి

శనివారం ఉదయం నార్త్‌బీచ్‌రోడ్‌లోని పారీ అండ్ కంపెనీ గిడ్డంగిలోను, బ్రిటిష్ హైరోడ్‌లోని వెస్టరన్ ఇండియా ట్రేడింగ్ కంపెనీలోను అగ్నిప్రమాదం సంభవించింది. రెండుచోట్ల అగ్నిమాపక దళాలు వెంటనే వచ్చి ఆర్పివేసినవి. కాని మొదటిదాంట్లో 3 వేలవరకు, రెండవచోట 35 వేలవరకు నష్టం సంభవించినట్లు తెలుస్తున్నది.

మద్రాసు మంత్రులపై ఫిర్యాదులు

రికార్డుల పరిశీలన సమాప్తి

నేటి సాయంకాలానికి రిపోర్టుకూడా పూర్తికాగలదట

మద్రాసు, ఆగస్టు 20 — మద్రాసు మంత్రులపై జరిగిన ఫిర్యాదుల విచారణకు శ్రీ ప్రకాశం ప్రభృతులు ప్రధాని శ్రీ రాజాతో కలిసి పరిశీలించిన రికార్డులనుబట్టి, తయారు చేయబడిన రిపోర్టు ముసాయిదాపై నేడు సెక్రటేరియట్‌లో శ్రీ ప్రకాశం, శ్రీ కుమారస్వామి రాజా సంప్రతింపులు జరుపుతున్నారని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో శ్రీ కరంత్, శ్రీ వెన్నేటి విశ్వనాథంగారు కూడా వున్నారు.

నేటితో దీనికి సంబంధించిన తమపని పూర్తి కాగలదని శ్రీ ప్రకాశంపంతులుగారు పత్రికా విలేఖరులకు చెప్పారు.

కొంతమంది మద్రాసు మంత్రులపై జరిగిన ఫిర్యాదుల సందర్భంలో మద్రాసు ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా, శ్రీ ప్రకాశం ప్రభృతులు గత రెండు వారాలుగా చేస్తున్న రికార్డుల పరిశీలన పూర్తి అయింది.

ప్రభుత్వం వైపు, రికార్డులలో తాము చూసిన విషయాలనుబట్టి తయారుచేసి కాంగ్రెస్ హైకమాండుకు పంపించవలసిన రిపోర్టుపైనే నేడు చర్చ జరుగుతుందని ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా నిన్నను పత్రికా విలేఖరులకు చెప్పారు.

కర్నూలుజిల్లాలో శాంతి రక్షణ

జిల్లా కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శులకు నోటీసులు

(మన విలేకరి)

కర్నూలు, ఆగస్టు 20— కోడుమూరులో పార్టీలు, వోరంట్లలో తుపాకి కాల్పులు సంభవించిన ఫలితంగా, త్వరలో జరగనున్న జిల్లాబోర్డుల ఎన్నికలలో శాంతిరక్షణను గూర్చి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 107 వ సెక్షన్ ప్రకారం ఆరు నెలలవరకు జిల్లాలో శాంతిరక్షణకు బాండుల నివ్వవలసిందిగా మాటవరుసనైనా పైగా సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు నోటీసులు జారీచేశారు. వారిలో ముఖ్యులు.

(1) అక్కవల్లూరి వెంకట రామిరెడ్డి (2) యస్. శంకరరెడ్డి (యం. యల్. ఏ; జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు) (3) బి. జి. నాగిరెడ్డి (జిల్లాకాంగ్రెసు కార్యదర్శి) (4) కొత్తలపల్లి రెడ్డి, (5) ఏదిగకుంటలపాటి మాదన్న (6) కొత్తం పెదనాగిరెడ్డిగారలు. వీరుగాక ఇంకా 106 మందికి కూడా నోటీసులు జారీ చేయబడినవి.

ఈ నోటీసుల విషయమై ఈ నెల 24 వ తేదీన తన ఎదుట హాజరై సంజాయిషీ చెప్పుకోవలసిందిగా కూడా ఆ నోటీసులో హెచ్చరించబడింది.

యు. పి. రైతుల సత్యాగ్రహం విరమణ

సోషలిస్టుపార్టీ ప్రకటన

ఇటావా, ఆగస్టు 17— ఇటావా జిల్లా అధికారుల ధాన్యసేకరణ విధానంపట్ల నిరసన తెలుపుతూ జూలై 19 నుంచి సత్యాగ్రహం చేసినవ్యక్తులు అరెస్టు చేయబడిన సత్యాగ్రహులందరూ నేడు అరెస్టు చేయబడ్డారు సత్యాగ్రహోద్యమం విరమించబడింది కూడా.

తమ ఉద్యమంవల్లనే ఆమోదింపబడినవి గనక సత్యాగ్రహం విరమింపబడిందని యు. పి. సోషలిస్టుపార్టీ నేడు ప్రకటించింది.

హబీబుల్లా హత్యకేసు ముద్దాయిల ఉరితీత

మద్రాసు, ఆగస్టు 20— డాక్టర్ హబీబుల్లా (ఆర్. యం. ఓ.)ను హత్యచేసినారన్న ఆరోపణపై ఉరిశిక్ష విధించబడిన ముద్దాయిలు కాశీ, దానులను సెంట్రల్ పెనిటెన్షియరీలో ఉరితీసి, వారి శవాలను వారి బంధువులకు అప్పగించారు.

ఈ కేసులో నలుగురికి ఉరిశిక్ష విధించబడగా, అందులో వీ రిద్దరికీ శిక్ష ఖాయంచేసి తక్కిన ఇద్దరిని హైకోర్టు వదలివేసిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

అద్భుత నిదర్శన జ్యోతిషం

మీ పుట్టిన తేదీ, టైము, వంపిన మీ సంపూర్ణ జీవిత చరితం గ్రంథ ప్రమాణంతో వ్రాసి పంపెదము. ధర్మ రు. 5-0-0 వి. పి. ఛార్జీలు ప్రత్యేకం. జ్యోతిష నిలయం కోట పి. ఓ. పాలివర్లి (తూ. గో. జిల్లా).

అత్యవసర సమయాలలో ఆదాయాల విభజన సమస్య

ప్రెసిడెంట్‌కు ప్రత్యేకాధికారాలను ప్రసాదించే 277 వ సూత్రానికి రాజ్యాంగపరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 20 —

దేశంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు కేంద్రప్రభుత్వంనుంచి రాష్ట్రాలకు చెందవలసిన ఆదాయాల విషయంలో అధ్యక్షుడు అవసరమైన చర్యలు తీసుకొనడానికి వీలయ్యే 277 వ సూత్రాన్ని నేడు రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది.

ఈ సూత్రంపై నిన్నటి సమావేశంలో ప్రారంభమైన చర్చ నేడు తిరిగి కొనసాగింది. శ్రీ విశ్వనాథదాసు మాట్లాడుతూ యుద్ధసమయాలలో, కేంద్రప్రభుత్వానికి ఎట్టి అధికారమైనా యివ్వడానికి తనకు అభ్యంతరం లేదన్నారు. కాని అంతరంగిక కల్లోలం సంభవించినపుడు ఈ అధికారాలు దుర్వినియోగం కాగల అవకాశం కలదని, రాష్ట్రాలలో ప్రతిరేకపక్షాలు అధికారంలో వస్తే వారికి వ్యతిరేకంగా ఈ అధికారాలను ఉపయోగించడానికి వీలవుతుందన్నారు. ఉదాహరణకు మద్రాసు రాష్ట్రంలో వ్యతిరేకపక్షం స్వాధీనంలోగల స్థానికసంస్థలను ఏదో సాకుతో మద్రాసు ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. కేంద్రప్రభుత్వంలో నియంతృత్వాన్నికోరే పార్టీలు అధికారం వహించే అవకాశం కలదని, అట్టి పరిస్థితులలో అధ్యక్షునిచేతిలో ఇలాంటి అసాధారణాధికారాలు వుండటం వుచితంకాదని ఆయన అన్నారు.

అత్యవసర పరిస్థితులలో కేంద్రప్రభుత్వం చేతిలో సర్వాధికారాలు వుండటం అవసరమేనని శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ అన్నారు.

శ్రీ కులధర చలిహా (అస్సాం) ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఈ రూపంలో ఈ సూత్రం అంగీకరిస్తే ముందుగా నష్టపడేది అస్సాం కాగలదన్నారు. ఎట్టి తరుణంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడినట్టు ప్రకటించాలో స్పష్టంగా పేర్కొనబడలేదన్నారు. ఏదైనా రాష్ట్రం కేంద్రప్రభుత్వం మీద తిరుగుబాటుచేసేటప్పు ఆ రాష్ట్రంలోగల అంతరంగిక కల్లోలాలదృష్ట్యా అత్యవసర పరిస్థితులు ఏర్పడినట్టు ప్రకటించ రాదన్నారు.

శ్రీమతి దుర్గాబాయి ప్రతిపాదనను సమర్థించింది. అధ్యక్షుడు అధికార దుర్వినియోగం చేస్తే పార్లమెంటు జోక్యం చేసుకొనడానికి సవరణల ద్వారా అవకాశం కల్పించబడింది. కాబట్టి ఈ సూత్రాన్ని అందరు ఆమోదించాలని ఆమె కోరింది.

శ్రీ కృష్ణమూర్తిరావు ప్రతిపాదనను బలపరిచారు. ఎట్టి పరిస్థితులలో అత్యవసర పరిస్థితులు ఏర్పడినట్టు ప్రకటించాలో 275 వ సూత్రంలో స్పష్టంగానే పేర్కొనబడిన దన్నారు.

శ్రీ నవ్యాస (మధ్యరాష్ట్ర) ప్రతిపాదనను సమర్థిస్తూ 276-277-227 సూత్రాలను కలిపి చదివితే ఆర్థిక వ్యవహారాలలో అధ్యక్షునికి ప్రత్యేకాధికారాలు వుండవలసిన అవసరం బోధపడగలదన్నారు.

డాక్టర్ అంబేద్కర్ చర్చకు సమాధానం యిస్తూ పండిట్ కుంజ్రూ సవరణను తాము సానుభూతితో పరిశీలించామని, కాని అది అంగీకార యోగ్యంగా వున్నట్లు తాము భావించడం లేదని చెప్పారు. ఆదాయాల పునర్విభజన విషయమై పలానా విధంగానే చర్యతీసుకోవాలని ప్రెసిడెంటును ఆదేశించడం వుచితంగాలేదని, ఆయన పొరపాటుచేస్తే రాష్ట్రం ప్రతినిధులు పార్లమెంటులో ఆ విషయం విమర్శించి చక్కజేసుకునే అవకాశం కలదని పేర్కొన్నారు. ఆదాయంపన్ను విషయంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడినపుడు మాత్రమే అధ్యక్షుడు చర్య తీసుకొనగలడని, అప్పుడుకూడా అధ్యక్షుని చర్యను సవరించే అధికారం పార్లమెంటుకు కలదని ఆయన అన్నారు.

తర్వాత పండిట్ కుంజ్రూ సవరణను రాజ్యాంగ పరిషత్తు త్రోసివేసింది. డాక్టర్ అంబేద్కర్ సవరణతో 277 వ సూత్రం ఆమోదించబడినది.

ఆర్థికంగా హైదరాబాదు విలీనీకరణ

కృష్ణమాచారి కమిటీ సూచనల వివరాలు

(మన విలేకరి)

సికిందరాబాదు, ఆగస్టు 19— హైదరాబాదును ఆర్థికంగా ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయడానికి సంబంధించిన, శ్రీ కృష్ణమాచారి కమిటీసూచనలు ప్రస్తుతం అచ్చులో వున్నవని తెలుస్తున్నది.

సంస్థానం ఆర్థిక వ్యవహారాల పరిశీలనకు నియమించబడిన శ్రీ కృష్ణమాచారి కమిటీసూచనలు కొందటివారంలో ప్రచురింపబడిన సంగతి పాఠకులకు విదితమే.

నిజాం సంస్థానంలోని తపాలా, కరెన్సీ ఏర్పాట్లను గురించి ప్రత్యేకమైన సూచనలు జరిగినవని ఇలాంటి పరిస్థితులు కొచ్చిన్ - తిరువాన్కూర్‌లో వున్నవి గనక, దానికిచేసిన సూచనలే హైదరాబాదు సంస్థానానికి కూడా వర్తింపచేయడం జరుగుతుందని తెలుస్తున్నది.

ఇంక కరెన్సీ విషయంలో, క్రమ క్రమంగా దాని రద్దు జరుగగలదని ఢిల్లీనుంచి వస్తున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

తపాలా సౌకర్యాల విషయంలో సంస్థానంలోని తపాలా ఏర్పాట్ల నిర్వహణ బాధ్యత పూర్తిగా ఇండియా ప్రభుత్వం తపాలాశాఖవారికి అప్పగించడం పెదరాదని లేదా ప్రస్తుతపు ఏర్పాట్లప్రకారం స్థానిక ఏజన్సీల పద్ధతిలో అమలు జరుపుతారని తెలుస్తున్నది.

ఈ ఏర్పాట్లు ఎలా జరిగినప్పటికీ తపాలా సౌకర్యాల నిర్వహణ బాధ్యత పూర్తిగా ఇండియా ప్రభుత్వం తీసుకుంటుందని, వచ్చే ఏప్రిల్ నెల బడ్జెట్‌లో ఇది పొందుపరుస్తారని కూడా తెలుస్తున్నది.

ఫ్రెంచి-ఇండియా ప్రతినిధివర్గ సభ్యులు

కలకత్తా ప్రయాణం

పుదుచ్చేరి, ఆగస్టు 20— ఫ్రెంచి - ఇండియా శాసనసభ హైకమీషనర్ మిస్టర్ బాంటెట్, పారిస్‌-ప్రెంచిలో సంప్రతింపులు జరిపివచ్చిన రాయబారవర్గ సభ్యులతో కలిసి నేడు కలకత్తా వెళ్ళడానికిగాను మద్రాసుకు బయలుదేరి వెళ్ళారు.

ఫ్రెంచిప్రభుత్వం కలోనియల్ శాఖామంత్రి మిస్టర్ ప్లాంటెట్ ఈ వారంలో ఇండోచైనానుంచి వస్తూ కలకత్తాలో ఆగగలరని, అప్పుడు ఆయనను వీరు కలుసుకుంటారని వార్తవచ్చింది.

ఫ్రెంచి-ఇండియా శాసనసభ్యులు, పురపాలక సంఘసభ్యులు ఈ సంప్రతింపులలో పాల్గొనగలరట.

డిసెంబరునెలలో ఫ్రెంచి- ఇండియాలో జరగనున్న రెఫరెండం సందర్భంలో ఫ్రెంచి ఇండియా సోషలిస్టుపార్టీ తన విభాగాన్ని స్పష్టపరచదని తెలుస్తున్నది. పుదుచ్చేరి ప్రభుత్వాన్ని నడుపుతున్న ఈ పార్టీవారు ఇండియన్ యూనియన్‌తో విలీనీకరణ సమస్యపై స్పష్టమైన అభిప్రాయాలను తెలియజేయడం లేదని కూడా తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూపై నేపాల్ ప్రజల ఆశలు

నేపాల్ కాంగ్రెస్ అధ్యక్షుని వివరణ

లక్నో, ఆగస్టు 19— నేపాల్ జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు మిస్టర్ డి. ఆర్. రెగ్మీ ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ నేపాల్ ప్రజల స్వాతంత్ర్యోద్యమానికి నైతిక, భౌతిక సహాయం చెయ్యవలసిందని ఇండియా ప్రభుత్వానికి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాదులోవలె నేపాల్‌లోనికి ఇండియా ప్రభుత్వం తన సేనలను పంపడం తమ వాంఛితం కాదని, పండిట్ నెహ్రూ తన పలుకుబడిని నేపాల్ ప్రజలకు అనుకూలంగా ఉపయోగించాలనే తమకోరిక అని తమకు విముక్తిని సాధించి పెట్టగల నాయకుడు పండిట్ నెహ్రూను ప్రజలందరు ఆరాధిస్తున్నారని ఆయన వివరించారు. రాజకీయంగా, ఆర్థికంగా, భౌగోళికంగా నేపాల్ ఇండియాలో భాగమేనని, నేపాల్ రాణా సమస్యను పరిష్కరించుకోలేకపోతే ప్రజలలో ఒక వైరాగ్యం ప్రబలి నవదైనా తమకు విముక్తి చేకూర్చగలదాత అని అన్నిదిశలా దానిపై పెట్టుకోగలరని ఇలాంటి ప్రమాదం జరగకుండా ఇండియాలో కాంగ్రెసు నాయకులు శ్రద్ధ వహించాలని ఆయన హెచ్చరించారు.

శ్రీమతి విజయలక్ష్మి

అమెరికా విదేశాంగ ఉపమంత్రితో చర్చ

వాషింగ్టన్, ఆగస్టు 19— అమెరికా విదేశాంగ శాఖ రాయబారి దూరప్రాచ్య వ్యవహారాల శాఖ అసిస్టెంట్ ఉపమంత్రి మిస్టర్ బట్టర్‌వర్త్‌తో నేడు ఇండియారాయబారిని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ 70 నిమిషాలసేపు వివిధ సమస్యలను గురించి చర్చించింది.

ఈ సమావేశానంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చైనా, కాశ్మీర్ సమస్యలను గురించి తాము చర్చించలేదని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అన్నది.

నిజాం మిలిటరీ గవర్నర్

సర్దార్ పటేల్‌తో చర్చ

బొంబాయి, ఆగస్టు 20— సర్దార్ వల్లభాయిపటేల్‌తో సంభాషించే నిమిత్తమై నిన్న యిక్కడికివచ్చిన హైదరాబాద్ మిలిటరీ గవర్నరు చౌదురీ, చీఫ్ సివిల్ అడ్మినిస్ట్రేటర్ బాకే నిన్న ఆయనతో సంభాషించి నేటిఉదయం విమానంలో తిరిగి హైదరాబాద్ వెళ్ళారు.

సవరణ

గుడివాడతాలూకా గుడ్లవల్లేరు నియోజకవర్గంలో జిల్లాబోర్డు ఎన్నికలలో పోటీచేస్తున్న శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు సోషలిస్టుపార్టీ అభ్యర్థియని 17 వ తేదీనాటి "ఆంధ్రప్రభ"లో ప్రచురించాము. ఆయన సోషలిస్టుపార్టీ అభ్యర్థి కాదని గుడివాడతాలూకా సోషలిస్టుపార్టీ కార్యదర్శి తెలుపుతున్నారు. —ఎడిటరు

హేగ్ రౌండ్‌టేబుల్ సమావేశం

డచ్ ప్రధాని డ్రీస్‌చే మంగళవారం ప్రారంభం

హేగ్, ఆగస్టు 19— ఇండొనేసియా సమస్యపై రౌండ్‌టేబుల్ సభను డచ్ ప్రధాని డాక్టర్ విల్లెం డ్రీస్ వచ్చే మంగళవారం సాయంకాలం 6.30 గంటలకు ప్రారంభిస్తారని తెలుస్తున్నది.

కార్యావసరాలకు సంబంధించి నిబంధనల ముసాయిదా ఆమోదం నిమిత్తం సభ ప్రారంభం కాగానే ప్రవేశపెట్టబడగలదట.

అప్పుడే కేంద్ర సార్వభౌమ సంఘం రాజకీయ, ఆర్థిక, సైనిక, సాంస్కృతిక, సాంఘిక సమస్యల పరిష్కారానికై అయిదు కమిటీలను నియమించగలదనికూడా తెలుస్తున్నది.

పసిఫిక్ సంధి సూచనకు థాయ్‌లెండ్ నిరాకృతి

బాంగ్‌కాక్, ఆగస్టు 18— కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పసిఫిక్ రక్షణ సంధిగాని ఆసియా రక్షణసంధిగాని మిత్రరాజ్యసమితి పూనుకొని సాధించడానికి యత్నించనప్పుడే థాయ్‌లెండ్ అందులో చేరగలదని థాయ్‌లెండ్ ప్రధాని మార్షల్ పిబుల్ సోంగ్‌గ్రాం నేడు అన్నారు.

"మిత్రరాజ్యసమితి మినహా మరేదైనా పసిఫిక్ యూనియన్ నిర్మాణానికిగాని, పసిఫిక్ ఒడంబడికకుగాని ప్రయత్నించినప్పటికీ థాయ్‌లెండ్ ఆ ఒడంబడికపరంగా సైనికంగాగాని, ఆర్థికంగాగాని ఎట్టి బాధ్యతను వహించజాలదు" అని మార్షల్ పిబుల్ సోంగ్‌గ్రాం పార్లమెంటరీ పత్రికా రచయితల సమావేశంలో వెల్లడించారు.

ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు ఇటీవల ప్రతిపాదించిన పసిఫిక్ యూనియన్‌లో థాయ్‌లెండ్‌ను చేర్చుకొనడానికి బాంగ్‌కాక్‌లోని ఫిలిప్పైన్స్ రాయబారిచేసిన సూచనను ప్రధాని సోంగ్‌గ్రాం తిరస్కరించినట్లుగానే భావించవచ్చునని పరిశీలకులు అంటున్నారు.

విమానంలో వ్యాపార కార్యాలయం

లండన్, ఆగస్టు 19— ప్రఖ్యాత అమెరికన్ పారిశ్రామికవేత్త మిస్టర్ కామ్ కీనన్ "విమానంలో తన కార్యాలయాన్ని" ఏర్పాటు చేసుకొని యూరోప్, అమెరికా, ఇండియా, పాకిస్తాన్‌లోని ముఖ్య నగరాలలో పర్యటన చేయడానికి నేడు లండన్‌నుంచి బయలుదేరారు.

ఇండియా, పాకిస్తాన్ దేశాలలో ముఖ్య నగరాలను సందర్శించి, తమ యంత్ర సామగ్రికి ఆర్డర్లు సంపాదించగలనని ఆయన విశ్వసిస్తున్నారు.

ఈయన అక్టోబర్ 22 వ తేదీన కరాచీకి, అక్టోబర్ 28వ తేదీన బొంబాయికి, అక్టోబర్ 31వ తేదీన ఢిల్లీకి, నవంబర్ 4 వ తేదీన కలకత్తాకు వెళ్ళగలడని తెలుస్తున్నది.

హాంకాంగ్, ఆగస్టు 19— 1949 జూలై మొదటి తేదీనుంచి 1950 జూన్ 30 వ తేదీవరకు 50 కోట్ల డాలర్ల విలువగల వస్తు సామగ్రి సప్లయికి అవకాశమిచ్చే ఒక వినిమయ ఒడంబడికను ఎర్రచైనా ప్రభుత్వం బ్రిటిష్ ప్రాంతాలతో చేసుకొన్నట్లు నేడు ప్రకటించబడింది.

వాషింగ్టన్‌లో గాంధీజీ స్మారక చిహ్నం

బిల్లు సెనేట్‌లో త్వరలో ప్రతిపాదింపబడగలదట

వాషింగ్టన్, ఆగస్టు 19— వాషింగ్టన్‌లో గాంధీజీ స్మృతి చిహ్నం నిర్మాణానికి ప్రజాప్రతినిధి సభ ఆమోదించిన బిల్లు వచ్చే పది రోజులలో సెనేట్ ఆమోదానికి ప్రతిపాదింపబడగలదని తెలుస్తున్నది.

ఈ బిల్లును సెనేట్ ఆమోదించి ట్రూమన్ సంతకంచేస్తేగాని ఈ స్మృతిచిహ్నాన్ని నిర్మించడానికి వీలులేదన్న సంగతి పాఠకులకు విదితమే.

దక్షిణ కొరియాకు పది కొత్త యుద్ధవిమానాలు

సియోల్, ఆగస్టు 20— దక్షిణ కొరియా ప్రభుత్వం అమెరికాలో పది యుద్ధ విమానాలను ఖరీదు చేసింది.

బంకురాజిల్లాలో జరిగిన కాల్పుల వివరాలు

కలకత్తా, ఆగస్టు 19— బంకురాజిల్లా బండీనాగ్రామంలో నిన్న జరిగిన పోలీసు కాల్పులలో మొత్తం అయిదుగురు మరణించారు. ఈ సందర్భంలో అధికారవర్గాల ద్వారా క్రిందివివరాలు తెలిసినవి:

పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న కొందరు కమ్యూనిస్టులు ఆ గ్రామంలో దాక్కొని ప్రజలను ద్రోహచర్యలకు ప్రేరేపిస్తున్నట్లు పోలీసులకు తెలిసింది. నిన్న ఉదయం ఒక పోలీసు దళం అక్కడకువెళ్ళి గ్రామంలోను, చుట్టుప్రక్కలను ఒకేసారి సోదా చేశారు. ఆయుధాలు ధరించిన 2000 మంది గుంపు గ్రామస్థులను రక్షించే సాకుతో పోలీసులపై దాడిచేసింది. దానితో వారు ప్రయోగించారు. పోలీసులు వారిపై బాష్పవాయువు ప్రయోగించగా గుంపు లోపలికి వచ్చి పరిస్థితి తీవ్రమైనందువలన పోలీసులు ఆత్మరక్షణకొరకు కాల్పులు జరుపవలసి వచ్చింది. ఒక స్త్రీ వెంటనే మరణించింది. ఆసుపత్రిలో మరి నలుగురు మరణించారు. తక్కిన అందరూ చెల్లాచెదరైపోయినారు. ఈ సందర్భంలో కొందరు పోలీసులకు గాయాలు తగిలాయి. అనేకులను పోలీసులు అరెస్టు చేశారు.

దేశభక్తునికి రాష్ట్రపతి జోహార్లు-"ఆయనది ధన్య జీవితం"

న్యూఢిల్లీ, ఆగస్టు 20— "దేశభక్త" శ్రీకొండ వెంకటప్పయ్య పంతులుగారి అస్తమయంగురించి రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఇలా ఒక ప్రకటన చేశారు.

"ఒక వ్యక్తి మరణించినప్పుడు ఆ వ్యక్తి నిర్వహించవలసిన కార్యక్రమ మంతా పూర్తి అయిననే భావంకలగడం చాలా అరుదు. ఏకొద్దిమందికోగాని ఆ అదృష్టం పట్టదు. అట్టి వారిలో దేశభక్త వెంకటప్పయ్యగారు ఒకరు. ఎన్నో మహత్తర కార్యాలు సాధించి, వయస్సుపండి, పండిన పండువలె ఆయన రాలిపోయారు. స్వాతంత్ర్య భానూదయాన్ని కనులారా తిలకించారు. ఆంధ్రరాష్ట్ర విభజనను ఆయన చూడలేక పోయారంటే, అది సమగ్రంగా పూర్తి కాలేదని ఆయన యే ఎట్టువంటి మే కారణం, అంతేకాదు, స్వాతంత్ర్యానికి సంపూర్ణత్వం సిద్ధించడానికై జరుగవలసిన అనేక కార్యాలలో అది ఒక్కటి మాత్రమే. ఆయనను స్మరించి చిరస్మరణీయుని సమస్కరించడం ఒక్కటే మనం చేయగలిగింది. గాంధిమహాత్మునికంటె పెద్దవాడు గాంధీజీ బ్రతికి వున్నంతకాలం దేశభక్తుని తన అన్నవలె చూసేవారనే విషయం అందరికి తెలిసిందే. లేదన్న మాటనే సాని. నేడో రేపో రాష్ట్రము రానై యున్నది. పంతులుగారి తపఃఫలమే అది. వారు ధన్యులు. చరితార్థులు. ఆంధ్రవిస్తృతు; పంతులుగారి పవిత్రాత్మకు పునరావృత్తి రహితమగు పరమ శాంతిని ప్రసాదించుగాక! పంతులుగారు చూపిన సేవామార్గములు మనకెల్లరకు అనుసరణీయము లగుగాక!"

శ్రీ మాగంటి బాపినీడుగారి సంతాపం

ఏలూరు, ఆగస్టు 18— ఆంధ్రరాష్ట్ర హరిజన సేవక సంఘాధ్యక్షులు, మద్రాసు ప్రభుత్వపు చీఫ్ విప్, శ్రీ మాగంటి బాపినీడుగారు క్రిందిప్రకటన చేస్తున్నారు:

"వీరే వెంకటప్పయ్య పంతులుగారు న్యాయవాదవృత్తి మానివేసి ఆంధ్రరాష్ట్రం కొరకు పాటు పడుతున్న మహానుభావులు" అని 1913 వ సంవత్సరంలో నేను విద్యార్థిదశలో ఉన్నప్పుడే పంతులుగారిని గూర్చి చెప్పుకునే వారు.

1933 లో గాంధీజీ హరిజన యాత్రానంతరంలో, అందరు జాతీయనాయకులలో గాంధీజీ విశ్రాంతి తీసుకుంటూ ఉండగా గుంటూరుజిల్లా కార్యక్రమం నిర్ణయించడంకోసం పంతులుగారు అక్కడికి వచ్చారు గాంధీజీ కార్యదర్శి మల్కానిగారికి పంతులుగారికి అభిప్రాయభేదం వచ్చింది. అప్పుడు గాంధీజీ నవ్వు, మల్కానీతోటి వీరిని 'మల్కానీసాహెబ్! ఆంధ్రదేశంలో ప్రజలందరి గౌరవాభిమానాలకు పాత్రులైన పెద్దలిద్దరున్నారు. ఒకరు "దేశభక్త" రెండు "దేశోద్ధారక" కనుక వీరు దేశభక్తుని సలహా నిరాకరించరాదు' అని మందలించారు.

"బాపూజీ హృదయంలో దేశభక్తునికి గల స్థానం అట్టిది. అంతేకాదు. ఆంధ్రదేశాన్ని గురించిన ఏ విషయంపైన అయినా గాంధీజీ శ్రీ పంతులుగారి అభిప్రాయము తుదినిర్ణయంగా తీసుకునేవారు. సహాయ నిరాకరణోద్యమనే ప్రారంభించడానికి ఎన్నో సంవత్సరాలకు పూర్వమే ఆయన న్యాయవాదవృత్తి త్యజించి సహాయ నిరాకరణోద్యమానికి త్యాగానికి మార్గదర్శకు లయ్యారు.

కొంతదిరోజులక్రిందటనే నేను హరిజనసేవా సంఘకార్యక్రమ సందర్భంలో గుంటూరు వెళ్ళినప్పుడు పంతులుగారిని సందర్శించి మాటలాడే భాగ్యం లభించింది. నాటి వారి మనోదార్ఢ్యము, ఉత్సాహము చూడగా వారింకలానే, ఆంధ్రరాష్ట్రము సిద్ధించక పూర్వమే పోతారని అనుకొనలేదు. సత్వర ఆంధ్రరాష్ట్ర సాధనమే వారి ఆత్మశాంతికి ఆంధ్రులు చేయవలసిన ప్రయత్నము."

ఆంధ్రమహాసభాధ్యక్షుని ప్రకటన

నూజివీడు, ఆగస్టు 17— ఆంధ్రమహాసభాధ్యక్షులు శ్రీ రంగయ్యప్పారావుగారు దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి అస్తమయానికి క్రింది సంతాపప్రకటన చేస్తున్నారు:

"అఖిలభారత జాతీయ నాయకప్రముఖులు, ఆంధ్రోద్యమ పితామహులు దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారు స్వాతంత్ర్య దిన ద్వితీయ వార్షికోత్సవం రోజున దివంగతులగుట అఖిలభారతమునకును, ప్రత్యేకముగా ఆంధ్రలోకమునకు మిక్కిలి సంతాపకరం. ఈ వార్త ఎల్లరకును అశనిపాతమైనది. పంతులుగారు కాంగ్రెసు నాయకుల అందరిలోను వృద్ధులు పూజ్యులు నిష్కళంకమగు స్వీయచరిత్రముతో జాతీయసమరాంగణమున అసమాన త్యాగముతో వీరు చేసినసేవ మరువరానిది.

"మహాత్ముని అనుచరులలో దేశభక్తులు అగ్రగణ్యులు. నిర్మాణ సమయమునందును నిష్కళంక వర్తనముగలిగి స్వాతంత్ర్యము, అభ్యుదయం, శాంతి అను మంత్రములయందే ప్రీతి రణములను అగ్ని మొనరించి పూజ్యబాపూజీ ధర్మపథమే మనకు శరణ్యమని ప్రబోధించుచున్న ధర్మకర్మ వీరు దీయన. కాంగ్రెసు వాదులలో నేను గోచరించుచున్న ధర్మపతనము, అవినీతి, పదవీవ్యామోహము, అంతఃకలహము, బ్లాక్ మార్కెట్టుచున్నను దుర్వ్యసనములు దేశభక్తుని హృదయమును ఎంతో కలచివేసెను. మహాత్మునికి పంతులుగారు వ్రాసినలేఖ ఈ సుమాళ్ళ హృదయవేదనను ప్రబలంగా నాడే స్పష్టపరచినది.

"పంతులుగారు ఆంధ్రమహాసభ స్థాపకులు ఆంధ్రోద్యమమునకు దీక్షాపరులుగా చేసిన మహనీయులు. నాటినుండి నేటివరకు వారిహృదయము ఆంధ్రరాష్ట్రము ఆంధ్రరాష్ట్రము అని కొంతకాలము తపించినది. నిన్న మొన్న విజయవాడలో జరిగిన ఆంధ్ర ప్రజా పరిషత్తున వారు పంపిన అధ్యక్షోపన్యాసమునందలి వారి భావములు ఆంధ్రజనులకు విదితములే.

దేశభక్తుని తపస్సువల్లనే భారతదేశమునకు స్వరాజ్యము సిద్ధించినది. ఆంధ్రులకు ఆంధ్రరాష్ట్రసంసిద్ధిని చూపుమేరకొనిక ఎవ్వినది. పంతులుగారు 'స్వరాజ్యమునుపోనిమ్ము, స్వరాష్ట్రం మాకుచూపించుము, లేదా' అని వేదనపెందుతుండిరివారు. రాష్ట్రసిద్ధిని వారు చూడ

కర్ణాటకాంధ్రుల విలాపం

బెంగుళూరు, ఆగస్టు 18— కర్ణాటక ఆంధ్రప్రముఖులు శ్రీ కందుకూరు విజయరామనాయుడుగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి నిర్యాణవార్త విని దూరదేశంలో వసిస్తున్న 14 లక్షల మంది కర్ణాటక ఆంధ్రులమైన మేము దుఃఖసాగరంలో మునిగిపోయినాము. ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణం కొరకు ఆయన ఎంతో కృషిచేశారు. ఇటీవల విజయవాడలో జరిగిన నిఖిలాంధ్ర జాతీయ మహాసభలో పఠించబడిన ఆయన అధ్యక్షోపన్యాసాన్ని కర్ణాటక ఆంధ్రులమైన మేము ఎన్నటికీ మరువజాలము. ఆయన పదే పదే ఉద్బోధిస్తూ వచ్చిన రాష్ట్రాభిలాష మాకు ఎంతో నూతనోత్సాహాన్ని చేకూరుస్తుండేది. ఆంధ్ర పితామహుని కోల్పోయిన మేము దురదృష్టవంతులము.

"ఇకనైనా ఆంధ్ర అగ్రనాయకులు తమలో తమకుగల విభేదాలను విడనాడి దేశభక్తుడు కన్న కలలను నిజంచేసి ఆయన ఋణాన్ని తీర్చుకోగలరని నమ్ముతున్నాము. పంతులుగారి మరణం ఆంధ్రదేశమునకేగాక రాష్ట్రేతరాంధ్రులందరికీ దుఃఖం కలిగించక మానదు. దేశభక్తుని కుటుంబానికి మా సంతాపాన్ని తెలియజేస్తున్నాము"

రేపల్లె న్యాయవాదుల సంతాపం

రేపల్లె, ఆగస్టు 18— స్థానిక న్యాయవాద సంఘంవారు సంఘాధ్యక్షులు శ్రీ నోరి నరసింహశాస్త్రిగారి అధ్యక్షతను సమావేశమై ప్రస్తుత దేశపరిస్థితులలో దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి నిర్యాణం తీరని లోటు కలిగించినదని వివరిస్తూ శ్రీవారి ఆత్మకు శాంతి కలిగించుటకు పరమేశ్వరుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానం చేశారు.

నిన్న స్థానిక హైస్కూలు విద్యార్థులు దేశభక్తుని నిర్యాణానికి సంతాపసభ జరిపారు. శ్రీ తె. వి. కృష్ణయ్య చౌదరి గారు వెంకటప్పయ్య పంతులుగారి జీవిత విశేషాలను గూర్చి, వారి జీవిత చరిత్రను గూర్చి ప్రసంగించారు. విద్యార్థులు దేశభక్తునికి జోహార్లు అర్పించారు.

బాపట్లలో

16 వ తేదీని సాయంకాలం బాపట్ల పంచాయతీ బోర్డు ఆవరణలో దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులుగారి మరణానికి సానుభూతి తెలుపుటకు బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది. శ్రీ కోన వెంకటరావుగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు వేదాంతం వాసుదేవరావు, పిల్లుట్ల హనుమంతరావు, గొర్తిముక్కల రమాకాంతరావు, దావా నరసింహశాస్త్రులు మున్నగువారు దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి అపారసేవను గూర్చి మాటాడారు. వారి కుటుంబమునకు సానుభూతిని తెలుపుతూ తీర్మానం చేశారు.

బాపట్ల పురమందిరంలో శ్రీ మాదవపెద్ది కాళిదాసుగారి అధ్యక్షతక్రింద బహిరంగ సభ జరిగింది. శ్రీ వెలగపూడి సుబ్బారావుగారు దేశభక్తుని జీవిత విశేషాలను వివరించారు. అమరజీవి దేశభక్తునకు గల దైవభక్తి, దేశభక్తి, రాష్ట్ర సేవా పరాయణత్వమును గూర్చి ముచ్చటించిరి. సభవారి సంతాపమును తెలుపుతూ తీర్మానం చేశారు.

ఉదయం సివిల్ కోర్టుల దినచర్య ప్రారంభించుటకు పూర్వము న్యాయవాదులు, న్యాయాధికారులు సభ చేసి, శ్రీ మాదవపెద్ది కాళిదాసు పంతులుగారు దేశభక్తుని గుణగణాలను గూర్చి ముచ్చటించిరి.

పట్టణములోని విద్యాసంస్థలు దేశభక్తుని మరణమునకు సంతాప సూచకముగ మూసివేయబడినవి.

చీరాలలో

ఆగస్టు 16 వ తేదీ సాయంకాలం రేడియో ద్వారా దేశభక్తుని మరణవార్త యిక్కడికి తెలిసినది. ఈ వార్త కారుచిచ్చువలె వెంటనే గ్రామములోని అన్ని వీధులకు ప్రాకింది. 16 వ తేదీ స్థానిక ఎస్. ఆర్. వి. బోర్డు హైస్కూలు దేశభక్తుని నిర్యాణమునకు విచార సూచకముగా మూయబడినది. 17 వ తేదీ దుకాణాలు మూయబడినవి. మున్సిపల్ స్కూలు భవనంపై గల జాతీయ పతాకం సగంవరకు దింపబడినది. చీరాల పత్రికా రచయితల సంఘ ప్రత్యేక సమావేశం 17 వ తేదీ ఉదయం శ్రీ ఆర్. డి. నారంగారి అధ్యక్షతన జరిగింది. దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి మరణానికి విచారము, సానుభూతి ప్రకటించుచూ తీర్మానములు చేశారు. పంతులుగారి త్యాగము, సేవను ప్రశంసించుచూ అధ్యక్షుడు ప్రసంగించారు.

శ్రీ పిల్లారిశెట్టి సుబ్బారావు నాయుడుగారి మృతి

బందరు, ఆగస్టు 18— వంశవర్గగృహస్థు, వితరణశీలురు, మహాదయాళువు, విద్యా, కో-ఆపరేటివ్, పెద్ద బ్యాంకింగ్ సంస్థలకు డైరెక్టర్, బందరు వి. పి. సొసైటీ, కృష్ణా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు అధ్యక్షులు, "చిన్నా" అనే వాడుకపేరుగల శ్రీ పిల్లారిశెట్టి వెంకట సుబ్బారావుగారు నిన్న మధ్యాహ్నం స్వగృహంలో గుండె జబ్బువల్ల ఆకస్మికంగా మృతిచెందారు.

ఈయన వయస్సు 51 సంవత్సరాలు. నిన్న ఉదయమే కుమారుని వివాహం చేసుకుని తిరిగి వచ్చారు.

ఈయన బాడ్‌మింటన్‌లోను, టెన్నిస్‌లోను ప్రఖ్యాత ఆటగాడు. బందరు వై. యం. యు. సమాజానికి అనేక బహుమానాలను గడించి పెట్టారు. కొంతకాలం మద్రాసు లాన్ టెన్నిస్ అసోసియేషన్ పాలకసంఘ సభ్యునిగా పని చేశారు. కాస్మోపాలిటన్ క్లబ్బు గౌరవ కార్యదర్శిగా పనిచేశారు.

ఈయన కుమారుడు శ్రీ పి. లక్ష్మీనారాయణ టెన్నిస్‌లో ఆరితేరి ఖ్యాతిగడించాడు. అన్నగారు శ్రీ పి. పార్థసారథిరావు (ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు). బాల్యమిత్రులు, అసంఖ్యాకులగు బంధుమిత్రులును దుఃఖసాగరంలో మున్నారు.

నిన్న సాయంకాలం స్వాతంత్ర్యోత్సవ సందర్భమున సమావేశమైన బహిరంగసభలో శ్రీ సుబ్బారావుగారి మృతినిగురించిన ప్రస్తావన వచ్చినప్పుడు, అధ్యక్షులు శ్రీ కోటదాదుని ఘాష్టపల్లి కాళ్లనురు గారిచే ప్రతిపాదింపబడిన సంతాప తీర్మానాన్ని సభ్యులందరు నిశ్శబ్దంగా ఉండి ఆమోదించారు.

★ మోహిని ★

సెప్టెంబరునెల సంచిక

ఈ నెల 24 తేదిని వెలువడుతుంది. వెల 0-8-0 రు.

ఈ సంచికలో:— వల్లెపూరి వసుధ, కాలేజీ గరల్, గాన మోహిని, కుటుంబ ప్రబోధ, బాంధవ్యము మొదలగు రసవంతములయిన కథలతో, ఆకర్షణీయమైన బొమ్మలతో వెలువడుతుంది. మీ ప్రతి ఏజంటువద్ద, హిగిన్‌బాథమ్సు బుక్ స్టాల్సులోను దొరుకును.

మేనేజరు మోహిని - 16, సుంకురామశెట్టి వీధి - మద్రాసు

మహాలయ అమావాస్య స్పెషల్ కానుక

రు. 50,000 గెలుచుకోండి

గెలుచుకోడం సులభం — పోటీ నం. 1

ఆల్ కరెక్ట్ ఆన్సర్లకు మొదటి బహుమతి రు. 30,000.

మొదటి మూడు అంకెలు కరెక్టుగా పంపినవారికి రెండవ బహుమతి రు. 15,000

ఎక్కువ కూపన్లు పంపినవారికి రూ 5,000

ముగింపు తేదీ 3-9-49 — ఫలితం ప్రకటన 14-9-49

ప్రవేశరుసుము — ఒక కూపన్‌కు రు. 0-8-0. పన్నెండు కూపన్లకు రు. 5-0-0

దీనిలో ఖాళీ చదరపు గళ్లు కలవు వాటిలో 3 మొదలు 7 వరకుగల సంఖ్యలను ఉపయోగించి కూడితే మొత్తం 25 వచ్చేలాగ చూడండి ప్రతి అంకె ఒకటపే మాత్రమే వాడాలి.

25

కరెక్టు సొల్యూషన్ ఎమ్కోచ్ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారివద్ద డిపాజిట్ చేయబడివున్నది. పోటీ నిబంధనల ననుసరించి మామూలు కాగితంమీద వ్రాసి ఎన్ని కూపన్లనైనా పంపవచ్చును. ప్రవేశ రుసుము మనియార్డర్ ద్వారా, లేక పోస్టల్ ఆర్డర్ ద్వారా పంపాలి. మనియార్డర్ పంపితే మనియార్డర్ రసీదు కూడా జతపరచి పంపాలి. మనియార్డర్ రసీదు లేకుండా పంపే కూపన్లు స్వీకరించబడవు. నిబంధనల ప్రకారం మేనేజర్ నిర్ణయమే ఖాయం. పోటీ విషయమై ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. ఫలితాలు కావలసినవారు కూపన్‌తోబాటు 0-2-0 తపాలా బిళ్ళ పంపాలి.

SAIBABA CONCERNS (A.M.)

SANTHANAPURAM, PUDUKKOTTAI, S. I.

తూర్పు పంజాబ్ బై-ఎలెక్షన్: కాంగ్రెస్ ప్రచార సన్నాహాలు

వివిధ కేంద్రాలలో పండిట్ నెహ్రూ ఉపన్యాసాలకు ఏర్పాటు

అమృతసర్, ఆగస్టు 19—

తూర్పు పంజాబ్ అసెంబ్లీకి కార్మిక నియోజకవర్గంనుంచి జరగనున్న బై-ఎలెక్షన్ సందర్భంలో ఎన్నికల ప్రచారానికై ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ శంకరరావుదేవ్ ఆగస్టు 21 వ తేదీకి ఇక్కడకు వస్తున్నారు.

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ కూడా సెప్టెంబర్ 3 వ తేదీ నాటికి అమృతసర్ రాగలరు. ఆయన అమృతసర్, బటాలా, గురుదాస్‌పూర్, ధారీవాల్‌లలో జరగగల బహిరంగ సభలలో ఉపన్యసిస్తారు. ఈ కేంద్రాలలోనే కార్మిక నియోజకవర్గం వోటర్లు అధిక సంఖ్యాకులుగా వున్నారు.

ఈ ఎన్నికలో కాంగ్రెస్, దేశసేవక్ పార్టీల బలాబలాలు పరీక్షింపబడగలవు.

వోటింగు సెప్టెంబర్ 6 వ తేదీని జరుగుతుంది. (యు. పి. ఐ)

తూర్పు పంజాబులో నెహ్రూ పర్యటనవాయిదా

సిమ్లా, ఆగస్టు 19—

తూర్పు పంజాబులో సెప్టెంబరు 3 వ తేదీన నెహ్రూ మూడురోజులు పర్యటన చెయ్యటం వాయిదా వెయ్యబడినదని అధికారరీత్యా ప్రకటించబడింది. ఆయన 17 వ తేదీన తూర్పు పంజాబును దర్శించగలడని ప్రస్తుతం భావింపబడుతున్నది.

కాన్పూర్ ఆర్డినెన్స్ డిపో పనివారి సమ్మె విరమణ

లక్నో, ఆగస్టు 19—

ప్రస్తుతం సమ్మెసాగిస్తున్న కాన్పూర్ సెంట్రల్ ఆర్డినెన్స్ డిపోకు చెందిన 6,000 మంది పనివారు నిన్న ఒక సమావేశం జరిపి సమ్మెను విరమించి నేటినుంచి తిరిగి తమ పనులలో ప్రవేశించడానికి నిర్ణయించారు.

ఈ సందర్భంలో కాన్పూర్ జిల్లా మేజిస్ట్రేటు కలుగజేసుకొని సంప్రదింపులు జరిపిన ఫలితంగానే పై నిర్ణయం జరిగిందని తెలుస్తున్నది. (యు. పి. ఐ)

పాకిస్తాన్‌కు దొంగతనంగా రవాణా చేయబడుతున్న 10 బేళ్ళ మిల్లువస్త్రాలు శుక్రవారంనాడు బాగల్పూర్ సమీపంలో ఒక పోట ఆపుచేయబడినవి.

పాకిస్తాన్‌లో భారతీయ వస్త్రబహిష్కరణోద్యమం

కరాచీ విముఖత్వం

న్యూఢిల్లీ, ఆగస్టు 15—

ఇండియా వస్త్రాల దిగుమతికి అంగీకరిస్తూ ఇదివరలో జరిగిన ఇండో-పాకిస్తాన్ వాణిజ్య ఒడంబడికకు కట్టుబడివుండటానికి పాకిస్తాన్ తన దృఢనిశ్చయాన్ని తిరిగి తెలియజేసిందట. పాకిస్తాన్ ఎత్తుబడి కొత్తగా ప్రారంభించిన భారతీయ వస్త్ర బహిష్కరణోద్యమం సంబంధంలో కరాచీ వైఖరినిబట్టి ఇదివరలో కొన్ని అనుమానాలు ప్రకటించబడటం జరిగింది. అసలు ఇండియా సరుకులను బహిష్కరించాలనే తీర్మానాన్నే పాకిస్తాన్ వాణిజ్య మండలివారు చేసి లేదట. కాగా పాకిస్తాన్ బట్టల వర్తకుల ఫెడరేషన్ కార్యదర్శి ఒక సమావేశంలో చేసిన విజ్ఞప్తిని అనేకమంది అపార్థం చేసుకోవడం జరిగిందట.

తూర్పు—పశ్చిమ పాకిస్తాన్‌లలోని టెక్స్‌టైల్ వర్తకులు, ఎత్తి వర్తకులు, ప్రతినిధులు సెప్టెంబరు రెండవ వారంలో కరాచీలో సమావేశమై ఇండియన్ టెక్స్‌టైల్స్ బహిష్కరణోద్యమాన్ని దేశం అంతటా అమలుజరపడాన్ని గురించి ఆలోచిస్తారట.

భారత నౌకా దళాధికారి పదవీ విరమణ

బొంబాయి, ఆగస్టు 19—

భారత నౌకాదళాధిపతి రియర్ అడ్మిరల్ జె. టి. యస్. హాల్ పదవిని విరమించేముందు సెలవుతీసుకొని నేటి సాయంత్రం "కార్తేజ్" స్టీమర్‌లో ఇంగ్లండుకు బయలుదేరి పోతున్నారు. ఈయన ఇండియాలో మొత్తం 28 సంవత్సరాలు ఉద్యోగం చేశారు. స్వతంత్ర భారత నౌకాదళానికి ప్రథమ సర్వ సైన్యాధ్యక్ష పదవిని నిర్వహించారు.

ఇండియా స్వతంత్రం పొందిన రెండేళ్ళలోను నౌకాదళంలో జరిగిన అభివృద్ధి సంతృప్తికరంగానే వున్నదని, కాని అనుభవంగల పెద్ద అధికారులను తయారుచేయటానికి కొంతకాలం పట్టుతుందని అన్నారు. అనుభవజ్ఞులైన అధికారులు అనిపించుకొనడానికి ముందు ఎన్నో సంవత్సరాలు పనిచేయవలసి వుంటుందని, ఈ లోగా ఇండియా బ్రిటిష్ నౌకాదళంనుండి అనుభవజ్ఞులైన ఆఫీసర్ల సహాయం తీసుకొనవలసి వుంటుందని ఆయన అన్నారు.

అధికాహారోత్పత్తికి కృషిచేస్తూ అధిక ఫల సహాయాన్ని తీయగలిగిన రైతులకు బహుమానాలివ్వడానికి తూర్పు పంజాబు ప్రభుత్వం నిర్ణయించింది.

కాంపిటీషన్ నెం. 10 గవర్నమెంట్ రిజిస్టర్డ్ నం. 375

రు. 7,000 బహుమతి

(పూర్తి గ్యారంటీ)

ప్రతి ఆల్ కరెక్ట్ ఎంట్రీకి అదనంగా రు. 200 లు బహుమానం

మొదటి బహుమతి: ఆల్ కరెక్ట్ ఎంట్రీకి	రు. 3,000
రెండవ బహుమతి: మొదటి నాలుగు నెంబర్లు కరెక్ట్‌కు	రు. 2 000
మూడవ బహుమతి: అత్యధికసంఖ్య ఎంట్రీలు పంపువారికి	రు. 2,000

ముగింపుతేదీ **3-9-49** ఫలితం ప్రకటన **15-9-49**

ప్రవేశరుసుము: ఎంట్రీ ఒకటికి 4 అణాలు. అయిదు ఎంట్రీలకు రు. 1

21

ఈ చతురములో ఆరు గళ్ళు గలవు. యీ గళ్ళలో 1 మొదలు 6 వరకుగల నెంబర్లు ఎటుకూడినా మొత్తం 21 వచ్చేటూవిరిగా వేయాలి కరెక్టు సొల్యూషన్ ప్రీమియర్ బ్యాంక్ లిమిటెడ్, మద్రాసులో డిపాజిట్ చేయబడివున్నది. మామూలు కాగితంమీద వేసి మీ పేరు, చిరునామా స్పష్టంగా విడివిడి అక్షరాలతో వ్రాసి ఎన్ని ఎంట్రీలనైనా పంపించవచ్చును. ఎం. ఓ. లేదులనుగాని, ఐ. పి. ఓ. లను గాని మీ ఎంట్రీలతో చేర్చిపంపాలి. అన్ని విషయాలలోను మేనేజర్ నిర్ణయమే ఖాయమైనది. చట్టబద్ధమైనది. నాల్గణాల తపాలాబిళ్ళలు పంపితే కరెక్ట్ సొల్యూషన్ బహుమతుల పట్టిక పంపబడుతుంది. మీ పేరు, విలాసం, ఎంట్రీ సంఖ్యలను ఇంగ్లీషులోనే వ్రాయాలి. మీ ఎంట్రీలను పీజును ఈ క్రిందివిలాసానికి పంపండి.

Competition No. 10. GOLD DIGGER (A.),
9, Sembudoss Street, MADRAS-1.

మితమైన స్టాకువున్నవి: త్వరలో బుక్కు చేసికోండి:

తగ్గింపు ధరలు

ప్రత్యేక కానుక 15 రోజులు మాత్రమే

రాజామాడల్ పెడోరీస్, ఆల్‌ప్రూఫ్ గడియారాలు ఇప్పుడే వచ్చినవి.



క్యామి

వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్, ఆంటీ మాగ్నెటిక్, ముందు క్రోమియం వెనుక స్టెయిన్‌లెస్ స్టీలు, సెంటరు సెకండు, తెల్ల రేడియం డయల్, సైజు నికరం 10½" మేలురకం 17 ఎర్ర జ్యూయల్సు 5 సం॥ గ్యారంటీ

తగ్గింపు ధరలు 15 రోజులు మాత్రమే మేలురకం స్ట్రాప్, పెట్టెతో } రూ 85-14-0

15 రోజుల తర్వాత ధర రూ. 98-0-0

(సేల్సుటాక్సు, ప్యాకింగు, పోస్టేజి ప్రత్యేకము)

షేకు మీరా అండ్ సన్స్

పేటెంటు, ఫేవరులూబా గడియారములకు హోల్‌సేల్ డీలర్లు

పోస్టుబాక్సు నెం. 47 :: బెజవాడ

అమెరికాపై బ్రిటిష్ ఆరోపణ

జపాన్ విదేశ సంబంధాల సమస్యపై ముందుగా తనకు తెల్పకుండా నిర్ణయాన్ని చేసిందట

లండన్, ఆగస్టు 19—

విదేశాలతో జపాన్ సూటిగా సంబంధ బాంధవ్యాలను కలిగివుండడానికి అనుమతించిన అమెరికా, బ్రిటన్‌కు ముందుగా తెల్పడంగాని, సలహా చెయ్యడంగాని జరగలేదని నేడొక విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

అమెరికా నిర్ణయాన్ని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం పూర్తిగా యోచించవలసి వున్నదని కూడా అతడన్నాడు.

వాషింగ్టన్ ప్రకటన వెలువడగానే బ్రిటిష్ ప్రభుత్వం ఆశ్చర్య ధ్వనితో సాధారణంగా విశ్వసనీయమైన వర్గాలవారు తలపోస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితులలో జపాన్ విదేశాలతో సూటిగా సంబంధబాంధవ్యాలను కలిగివుండడం వల్ల బ్రిటిష్ అధికారవర్గాలు సుముఖంగా ఒకవిధంగా అభిజ్ఞ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

దూరప్రాచ్య శాంతి ఒడంబడిక సంబంధ సమస్యపై అమెరికా పైవిధంగా నిర్ణయించెయ్యడానికి దానికి అధికారం కలదా అని అడిగిన ప్రశ్నకు క్రింది విధంగా అన్నాడు:

"జపానును అమెరికా పరిపాలిస్తున్న రాజ్యం గనుక అత్యవసర పరిస్థితులలో అది జపాను తాత్కాలిక నిర్ణయాలను చెయ్యడానికి ఒక విలంబన అనుమతిస్తున్నది"

రజ్వీ — న్యాయంగా విచారణ జరగడంలేదని

భద్రతాసంఘానికి నవాజ్‌జంగ్ ఫిర్యాదు

లేక్‌సక్సెస్, ఆగస్టు 19—

హైదరాబాద్‌పై ఇండియా ప్రభుత్వం తీసుకొన్న చర్యపై హైదరాబాద్ మాజీ విదేశాంగమంత్రి మొయిన్ నవాజ్‌జంగ్ భద్రతా సంఘానికి నేడొక ఫిర్యాదును దాఖలు చేశాడు.

తన తరపున న్యాయవాదులను నియమించుకోడానికి రజాకార్ నాయకుడు కాశిం రజ్వీకి ఇండియా ప్రభుత్వాధికారులు అనుమతిని పదేపదే నిరాకరించారని ఆ ఫిర్యాదులో అతడు ఆరోపించాడు కూడా.

భద్రతా సంఘాధ్యక్షునకు వ్రాసిన లేఖలో మొయిన్‌నవాజ్ జంగ్ ఇలా వివరించాడు:

"కాశిం రజ్వీకి, ఇతర హైదరాబాద్ మంత్రులకు తమ తరఫున వాదించుకోడానికి సకల విధములైన సౌకర్యాలు సమకూర్చబడగలవని వారు చెప్పావచ్చిన ప్రకటనలకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లోని ప్రస్తుత మిలిటరీ ప్రభుత్వం వారి తరఫున లాయర్లను ఏర్పాటు చేయడానికి ఇంతవరకు అనుమతి పూర్తిగా నిరాకరిస్తూనే వున్నది. హైదరాబాద్‌లో సుమారు సంవత్సరం క్రిందట ఇండియన్ సేనలు ప్రవేశించినప్పటి నుంచికూడా వీరు నిర్బంధంలో వుంటున్నారు.

"సెలవు మద్రాసు, లాహోర్ హైకోర్టులలో జడ్జి పదవిని నిర్వహించిన సర్ అబ్దుల్ రహమాన్‌ను కాశింరజ్వీ తరఫున న్యాయవాదిగా నియమించుకోడానికి ఓం ప్రథమంగా అనుమతి నిరాకరించబడింది. ఇందుకు, ఆయన పాకిస్తానీ కావడమే కారణమని తెల్పబడింది అప్పుడు మద్రాసు లాయర్ శ్రీ వెంకటాచారి ముద్దాయి తరఫు న్యాయవాదిగా నియమించబడ్డాడు.

"అంతట, పై దేశపు లాయర్లనెవరినీ నియమించుకొనే వుద్దేశం తనకులేదని ముద్దాయి తెలియజేయడనే కారణంతో రజ్వీ తరఫున వాదించడానికి అనుమతి వీయకాలనని హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ శ్రీ వెంకటాచారికి తెలియజేశాడు. అందుచేత, ఈ విషయమై ముద్దాయితో సంప్రదించడానికి కూడా శ్రీ వెంకటాచారిగారికి అనుమతి నిరాకరించబడింది.

"పిమ్మట రజ్వీ తరఫున వాదించడానికి తనకు అనుమతి వీయవలసిందిగా మాలిక్ అబ్దుల్ హాలీం అనే న్యాయవాది దరఖాస్తు చేయగా మిలిటరీ గవర్నర్ అతనికికూడా అనుమతి నిరాకరించాడని తెలుస్తున్నది. ఇంగ్లీషు లాయర్ మిస్టర్ జి. డి. రాబర్ట్సుకూడా, అతనికి ఉద్యోగాలు రాదనే కారణంతో రజ్వీ తరఫున హైదరాబాద్ కోర్టులో వాదించడానికి అనుమతి నిరాకరించబడింది. పూర్వం అనేక సందర్భాలలో దేశవిదేశాల లాయర్లకు ముద్దాయిల తరఫున వాదించడానికి అనుమతి యివ్వబడింది. హైదరాబాద్ న్యాయస్థానాలలో ఇదివరకు అనేకమంది గొప్ప గొప్ప లాయర్లు ఇంగ్లీషువా ఎన్నిసార్లో వాదించారుకూడా.

హైదరాబాద్ మాజీ ప్రభుత్వం తన ప్రతినిధి వర్గాన్ని నియమించిందనీ, మిత్రరాజ్య సమితిలో హైదరాబాద్ తరఫున వాదించడానికి తమకు సంపూర్ణమైన హక్కు, అధికారం గలవని కూడా అతడు తన లేఖలో పేర్కొన్నాడు.

లేఖపై 'హైదరాబాద్ ప్రతినిధి' అని సంతకం పెట్టాడు.

గత నాలుగు నెలలలో 21 కేసులవిషయంలో తీర్పులు చెప్పబడ్డాయి.

ఈ 29 కేసులలో 188 మందికి రెండు సంవత్సరాలనుంచి 10 సంవత్సరాలవరకు శిక్షలు విధించబడ్డాయి.

ఈ నెలాఖరున స్పెషల్ ట్రిబ్యునల్ జడ్జీలు సందేహకువెళ్ళి, అక్కడి కేసులను విచారణ చెయ్యగలరు.

చౌదురీ, బాఖ్లేలు బొంబాయి ఆగమనం

బొంబాయి ఆగస్టు 19—

హైదరాబాద్ మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌదురీ, సివిల్ పరిపాలకుడు డి. ఎస్. బాఖ్లే నేటిఉదయం బొంబాయివచ్చి మధ్యాహ్నం ఇండియా డిప్యూటీ ప్రధాని సర్దార్ పటేల్ దర్శనం చేశారు.

పిమ్మట, వారిరువురు హోంశాఖామంత్రి మొరార్జీ దేశాయ్‌ను, ఇండియా అడ్వొకేట్ జనరల్ ఎం. సి. సెతల్వాడ్‌ను కలుసుకున్నారు.

తను బొంబాయి రావడానికి ప్రత్యేక కారణమేమీలేదని జనరల్ చౌదురీ విలేఖరులతో అన్నాడు.

గోవా భవితవ్యం

పోర్చుగల్ కుత్సితయత్నాన్ని గురించి బొంబాయి షెరీఫ్ హెచ్చరిక

బొంబాయి, ఆగస్టు 18—

గోవాను ఒక అనుకూలావరణంగా చేసుకొని ఇండియాలో పాదుకోవాలని పోర్చుగల్ ఎదిరిస్తున్నదని బొంబాయి షెరీఫ్ మిస్టర్ జోకిమ్ ఆల్వా నేడొక ప్రకటనలో అన్నాడు. గోవా ఇండియాలో ఒక అంతర్భాగమే గనక పోర్చుగీసువారు దానిని ఇంక ఎక్కువ కాలం ప్రయోగరంగంగా వాడుకొనడం కల్ల అని ఆయన ఉద్ఘాటించాడు.

ఆయన ఇంకా యిలా అన్నాడు:

"గోవాలో ప్రత్యక్ష పోరాటానికి తలపడవలసిన సమయం వస్తుంది. పేరుముక్కలు మేధావు ఆఫ్ మనివూది ఎదగొట్టినట్లు హైదరాబాద్ దురహంకారాన్ని అణచిన ఇండియా ప్రభుత్వమే ఇండియా పొలిమేరల నుంచి పోర్చుగీసు వారిని సునాయాసంగా ఎగరగొట్టి వేయగలదనడానికెట్టి సందేహంలేదు."

విద్యాశాఖామంత్రి తిరుపతి ఆగమనం

తిరుపతి, ఆగస్టు 8—

మద్రాసు ప్రభుత్వం విద్యాశాఖామంత్రి శ్రీ కె. మాధవమీనన్, తన సతీమణి శ్రీమతి కుట్టిమాలు అమ్మ (ఎం. ఎల్. ఏ.) తో తిరుమలకు ఇటీవల వచ్చిన సందర్భంలో శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్నారు. తిరుపతిలో వెంకటేశ్వర ప్రాచ్యపరిశోధనాలయాన్ని చూచారు. తరువాత శ్రీ వెంకటేశ్వర ఆర్ట్సు కళాశాల గణిత విజ్ఞాన సంఘానికి ప్రారంభోత్సవం చేశారు.

(1 వ పేజీ తరువాయి)

కాశ్మీర్ వివాద పరిష్కారానికి వీలైన అన్ని సమాధానమార్గాలను గురించి ఇండియా, పాకిస్తాన్‌లతో కమిషన్ సభ్యులు ఇదివరకే పూర్తిగా చర్చించి వుండటంచేత బహుశా భద్రతా సంఘానికే వప్పగించడం తథ్యమని కూడా భావింపబడు తున్నది.

త్వరలోనే ప్రకటన

శ్రీనగర్, ఆగస్టు 19—

ఇండో-పాకిస్తాన్ సమిష్టి సమావేశాన్ని విరమించబడిందనే విషయం అధికారరీత్యా ప్రకటించబడడానికి, కాశ్మీర్ కమిషన్‌వారి లేఖలను మిత్రరాజ్యసమితి ప్రత్యేక విమానంలో లేక్‌సక్సెస్‌కు పంపించడం జరుగుతుంది. ఇండియా, పాకిస్తాన్‌లు ఈ మధ్యవర్తిత్వ కమిషన్ కార్యాలయానికి అందజేసిన సమాధానాల కాపీలను కూడా పంపించగలరట.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి కమిషన్ మరికొన్ని ప్రయత్నాలు చెయ్యునని, దానిప్రతిపాదనలతో కొన్నిరోజులలోనే వెలువడుననీ తెలుస్తున్నది.

శ్యామసుందర్ అరెస్టు

పారిస్‌వెళ్లిన లాయక్ ఆలీ మంత్రివర్గం సభ్యుడు

(మన విలేఖరి)

సికింద్రాబాదు, ఆగస్టు 18—

ఆగస్టు 15 వ తేదీన రహస్యంగా హైదరాబాదుచేరిన బి. ఎస్. శ్యామసుందర్, నాంపల్లిలోని తన స్నేహితుల ఇంటివద్దవుండగా స్పెషల్ పోలీసులు అరెస్టుచేశారు. ఆయన ఏ ఆరోపణతో అరెస్టు చేయబడింది తెలియలేదు.

నిజాంపై పోలీసు చర్యజరిగేముందు, నిజాం నవాబు తరఫున ఇండియాపై మిత్రరాజ్యసమితికి ఫిర్యాదుచేయడానికి బయలుదేరిన నవాబ్ మొయిన్ జంగ్ బహదూర్‌తో కలిసి శ్యామసుందర్ పారిస్ వెళ్ళినసంగతి పాఠకులకు విదితమే.

అజీజుద్దీన్ విడుదల

ఔరంగాబాద్ రజాకార్ నాయకుడు

ఔరంగాబాద్, ఆగస్టు 19—

హైదరాబాద్ మిలిటరీ గవర్నరు నియమించిన స్పెషల్ ట్రిబ్యునల్ జడ్జీలు నిన్న అజీజుద్దీన్‌ను విడుదల చేశారు. ఇతడు రజాకార్ నాయకుడని ప్రతీతి.

హింసాకాండను పురికొల్పారని ఇతనిపై మోపబడిన ఆరోపణలు రుజువుకాలేదని జడ్జీలు తీర్పు చెప్పారు.

వచ్చేవారంలో పెట్టబడిన 200 కేసులలో

బర్మా అంతర్యుద్ధం: ప్రభుత్వసేనలచే కినూ పునరాక్రమణ

మాండలేకు సమీపంగావున్న రైలు జంక్షన్

రంగూన్, ఆగస్టు 19—

బర్మీస్ ప్రభుత్వసేనలు మాండలేకు వాయవ్యంగా 70 మైళ్ళ దూరంలోని రోడ్, రైలు జంక్షన్ కినూను పునరాక్రమించుకొన్నవని నేటి రాత్రి వెలువడిన అధికారప్రకటన తెలుపుతున్నది.

శతఘ్ని నావల సహాయంతో రంగూన్‌కు పశ్చిమంగావున్న డెల్టా ప్రాంతంలోను, ఐరావతీ నది పశ్చిమ తీరంలోనుగల విప్లవకారుల స్థావరాలను కూడా ప్రభుత్వ సైనికదళాలు పునరాక్రమించుకొన్నవి.

దక్షిణ షాన్ రాష్ట్రం రాజధాని టాంగ్యీకి వద్దలో విప్లవకారులకు, ప్రభుత్వ సేనలకు మధ్య భీషణ సమరం రేగుతున్నది.

కరెన్‌లతో యుద్ధానికి షాన్‌ల సంసిద్ధత

రంగూన్, ఆగస్టు 18—

షాన్ రాష్ట్రం ఆక్రమణకై కరెన్ విప్లవకారులు ఇప్పుడు పూనుకున్నందున వారిలో ఆఖరివాడు తేలిపోయే వరకు 20 లక్షలమంది షాన్ ప్రజలు కూడా యుద్ధం చెయ్యగలరని బర్మీస్ రిపబ్లిక్ అధ్యక్షుడు సావో షువే థాయిక్ నేడు అన్నాడు.

బర్మాకు అమెరికా సాహాయ్యం

ట్రూమన్ వాగ్దానంపై మాంగ్ సంతృప్తి

వాషింగ్టన్, ఆగస్టు 19—

బర్మా విదేశాంగమంత్రి యు మాంగ్ నేడు లండన్‌కు బయలుదేరాడు. ఇతడు లండన్‌లో ఒకవారంరోజులు వుంటాడు. ఆ తర్వాత బర్మాకు వెళ్లి, మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీసమావేశంనాటికి అమెరికాకు తిరిగి వెడతాడు.

ప్రయాణానికిముందు వాషింగ్టన్‌లో తన ఏడు రోజుల మకాం మిక్కిలి తృప్తికరమైన ఫలితాన్ని ఇచ్చిందన్నాడు.

వెనకబడ్డదేశాల అభివృద్ధికై అమెరికా తలపెట్టిన చతుర్సూత్ర ప్రణాళికకు అనుగుణంగా వీలైన సహాయాన్ని బర్మాకు చేస్తామని ప్రెసిడెంట్ ట్రూమన్ తనకు మాట యిచ్చాడని మాంగ్ అన్నాడు.

బర్మా వాణిజ్య విధానంలో మార్పు

"న్యూయార్క్ టైమ్స్" వ్యాఖ్య

న్యూయార్క్, ఆగస్టు 19—

"కొన్ని కొన్ని రంగాలలో విదేశ పెట్టుబడులకు అవకాశమిస్తూ బర్మా తన వాణిజ్య విధానాన్ని మార్చుకోవడం గమనార్హం—ఇది ప్రెసిడెంట్ ట్రూమన్ తలపెట్టిన చతుర్సూత్ర ప్రణాళికక్రింద ఏదో ఒక రూపంలో కొంత సహాయాన్ని అందజేయడమేగాక ఇటీవల తనకు ప్రపంచంతో నిమిత్తం లేనట్లుగా వేరైపోయిన పరిస్థితి తొలగి మిత్రరాజ్యాలు అవసరమైన సహాయం చెయ్యడానికికూడా వీలు ఏర్పడుతుంది" అని "న్యూయార్క్ టైమ్స్" పత్రిక నేడు సంపాదకీయంలో వ్రాసింది.

ఇదివరలో బర్మాకు ప్రధానాధారమైన వరి పంటను, నదులలో రవాణాను విదేశీయులు తమ హస్తగతం చేసుకొనడం ఫలితంగా ఏర్పడినటువంటి పరిస్థితి పునశ్చరణకు రాదనే బర్మీస్ ప్రభుత్వం తాపత్రయమనికూడా ఈ పత్రిక అన్నది.

కరాచీలో బర్మా ఉపప్రధాని

కరాచీ, ఆగస్టు 20—

బర్మా ఉపప్రధాని జనరల్ నెవిన్, థాయ్‌లాండులోని బర్మీస్ రాయబారి హలామాంగ్ లండన్ నుంచి ఇక్కడకు నిన్నరాత్రి వచ్చారు. వీరు ఇక్కడ కొన్ని రోజులుంటారు.

బడుగు దేశాలకు మిత్రరాజ్యసమితి ఆర్థిక సహాయం

మలేరియా నివారణకు ప్రాధాన్యం యివ్వాలని నిపుణుల సిఫారసు

జెనీవా, ఆగస్టు 18—

బడుగుదేశాల అభివృద్ధికి మిత్రరాజ్యసమితి కార్యక్రమంలో మలేరియా నివారణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఇక్కడ సమావేశమైన ఏడుదేశాల ఆరోగ్య నిపుణులు సిఫారసు చేశారు.

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, పాకిస్తాన్, ఇండియా, వెనిజులా, హాలెండ్ దేశాల ప్రతినిధులు కలిసి ప్రపంచ ఆరోగ్యసంస్థకు సమర్పించడానికి ఈ నివేదికను పూర్తి చేశారు.

మధ్యప్రాచ్యం, ఆగ్నేయాసియా, పశ్చిమ పసిఫిక్, లాటిన్ అమెరికా ప్రాంతాలలో మలేరియా నివారణ కృషికి ప్రాధాన్యం ఇవ్వాలని ఈ నిపుణులందరు సిఫారసు చేశారు.

ఇండియా, పాకిస్తాన్, సయాం, ఆఫ్గనిస్తాన్ దేశాలలో ప్రపంచ ఆరోగ్యసంస్థతరఫున ఏడు దళాలు కృషిచేస్తున్నవి.

ఈ నిపుణుల సంఘంలో ఇండియాతరఫున ఢిల్లీ మలేరియా ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కర్నల్ జస్వంత్‌సింగ్, కసౌలి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కర్నల్ అఫ్రిడీ సభ్యులుగావున్నారు.

అక్టోబరులో 21 వ తేదీన జరుగనున్న హిందీ సాహిత్య సమ్మేళనానికి అన్ని ప్రాంతాలనుండి దాదాపు 400 మంది ప్రతినిధులు హాజరుకాగలరు.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు- ఆగస్టు 20

	రు. అ.
అమ్మకం పన్ను	
సవరం చిల్లరధర	75 6-0
పాటా బంగారం	115 4-0
మూపా బంగారం	1 2 12-0
వెండి పందమలాలు	164. 0-0
వెండి తులం	1-11 0

వేరుశెనగ గింజలు

(531 పౌండ్లు) పుట్టి వరకు

బజారు ధర	180-0-0	181-0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)		378-0-0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గండళ్ళు 18	34-0-0

ఆముదం

దువస్సు "బిదు" (600 పౌన్లు) బాడవ	390-0-0

న్యూయార్క్ పత్తి [అక్టోబర్]

న్యూయార్క్, ఆగస్టు 19—

నేటి ఓపెనింగు	29.88
నేటి క్లోజింగు	29.85

1949 విరోధినామ సంవత్సర

శ్రావణ బహుళ ద్వాదశి

ఆదివారం ఆగస్టు 21-వ తేదీ

ద్వాదశి సాయంత్రం 5-16 గంటలవరకు

పునర్వసు నక్షత్రం రాత్రి 12-44 గంటలవరకు

వర్జ్యం: పగలు 1-3 మొదలు 2-37 గంటలవరకు

రేడియో

(ఆదివారం, ఆగస్టు 21)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7-0 గంటకు తెలుగులో వార్తలు. 7.15 రికార్డులు; 7-30 రాచపూడి సీతాపతిరావు (గాత్రపాట): 8.15 రేడియో ఆర్కెస్ట్రా; 8.30 "నా కాలంలో" (రూపకం); అడవిపల్లె (కథానిక) 9.0 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 1 0 రికార్డులు; 1.5 తెలుగులో వార్తలు; సాయంత్రం 4-0 పేరంటము; 5-30 పరిదేవు సుబ్బారావు (వయొలిన్); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రాచపూడి సీతాపతిరావు (గాత్రపాట); 7.45 రికార్డులు. 8.0 దాలిపర్తి పిచ్చహరి (నాగస్వరం); 9.15 రికార్డులు. 9.30 పరిదేవు సుబ్బారావు (వయొలిన్); 10.0 ప్రసార సమాప్తి.

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం: 7.30 రికార్డులు; 8.15 రికార్డులు.

211.3; 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 సినిమా సంగీతం, 3.0 వి. పద్మిని. వి. హేమమాలిని (గాత్రపాట) సాయంత్రం 5-30 టి. కె. రంగనాధం (గాత్రపాట); 6.15 ఎస్. రాజం (గాత్రపాట); 6.45 ఆర్. కన్నన్ (గాత్రపాట). 7.30 గానమంజరి; 8.0 కె. యస్. విశ్వనాథ శాస్త్రి; 9.30 హరీంద్రనాథ్ చటోపాధ్యాయ (గాత్రపాట). 10.0 ప్రాశ్చాత్య సంగీతం. 10.30 ప్రసార సమాప్తి.

41 32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7.15 మూడామణి రికార్డులు.

31 28 మీటర్లలో మధ్యాహ్నం: 1.15 తెలుగులో వార్తలు; 2.15 ఆట విడుపు; 4.0 రికార్డులు; 6.15 రికార్డులు; 6 30 గ్రామస్థుల కార్యక్రమం (తమిళం); 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.45 పుస్తక పరిచయం; 8.30 ఈరోడ్ విశ్వనాథయ్యర్ (గాత్రపాట); 10.0 శ్రోతలు కోరిన పాటలు, 10.30 ప్రసార సమాప్తి.

యూనివర్సిటీలలో విద్యాబోధ

ఇంగ్లీషులో జరపాలని యూనివర్సిటీ కమిషన్ సిఫారసు

న్యూఢిల్లీ, ఆగస్టు 19—

ఇండియా యూనివర్సిటీలలో విద్యాబోధను ఇంగ్లీషులో జరుపుతూ వుండాలని యూనివర్సిటీ కమిషన్‌వారు తమ అభిప్రాయం వెల్లడించారని, నేడు విద్యా విషయక సమావేశంలో విద్యాశాఖామంత్రి మౌలానా ఆజాద్ బహిరంగ పరిచారు.

కొన్నిప్రాంతాల యూనివర్సిటీలలో విద్యార్థుల దళాలు సేవలు చేయవలెనని వున్నదంటూ బొంబాయి ప్రధాని బి. జి. ఖేర్ ఉపన్యసిస్తుండగా ఆజాద్ అడ్డువచ్చి, పై ప్రకటన చేశారు.

సింధులో ఖైదీల విడుదల

కరాచీ, ఆగస్టు 18—

పాకిస్తాన్ స్వాతంత్ర్యదినోత్సవంనాడు సింధు రాష్ట్రంలో అనేకమంది ఖైదీలు విడుదల చేయబడినారు.

న్యూఢిల్లీ ఆగస్టు 19—

తమ విశ్వవిద్యాలయాలను గురించి ఇండియా, ఉపన్యాసాలివ్వడానికి ఎన్నుకున్న విదేశ విశ్వవిద్యాలయాలకు చెందిన అధ్యాపకులచేత ఉపన్యాసాలిప్పించుమని అడిగిన విశ్వవిద్యాలయాలకు తమకు ఆసంగతి తెలియజేయాలని ఇండియా ప్రభుత్వం విద్యాశాఖ ఒక సర్క్యులర్ పంపింది.

శ్రేష్ఠమైన తాళాలు



అలీగఢ్ తాళం.

జండు

హెపో ఫెర్రమ్

ఇందు లివర్ యక్స్‌ట్రాక్టు, ఆయం, క్యాల్షియం, గ్లిజరో ఫాస్ఫేట్సు, మాల్టు గలవు. దురిశ మయినది. దీనిని సేవించుటవలన పాండువ్యాధిని దోగొట్టి, నూతన రక్తమును, బలమును, శక్తిని కలుగజేయును.

ధర 2 ఔన్సుల బుడ్డి రూ. 2-0-0

ఆయుర్వేద చికిత్సాసార సంగ్రహం 1-8-0

జండు ఫార్మసీ ఏజంట్లవద్ద దొరుకును

దామోదర్ అండు కంపెని

113, నైనియప్ప నాయకన్ వీధి, పి. టి. మద్రాసు - 3.

బ్రాంచి: ఆఫ్రికన్ షాప్ బిల్డింగ్సు, బెజవాడ.

ZANDU

ఏలంపాటు అమ్మకం

సరికొత్త మ్యూరే, బ్లెగర్ ఇంజనులు (మెన్‌కాలెస్టుకు సరిపోవునవి) గ్రేవరెసెలర్ (క్రౌన్ అండ్ రాయల్) మెరైన్ ఇంజనులు స్టాండర్డు ఎక్విప్‌మెంటు, విడిభాగములు ఒరిజనల్ ప్యాకింగ్‌తో పూర్తిగానున్నవి. యూనిక్రాఫ్టు (విడదీయబడినది) కొన్నిటన్నుల టూకంలోగల మైల్డు తుక్కుషీట్లు, ప్లేట్లు, ఆంగిల్సు, చానల్సు బోల్టులు, వట్టలు రివెట్లు, గన్ మెటల్ ప్రొపెలర్లు, గంధకద్రావకం వగైరాలు; 20 టన్నుల శక్తిగలిగిన డీజెల్ ఇంజనుతో పనిచేయు ఒక "ఓరియన్" మోబైల్‌క్రేన్: 1949 సం॥ ఆగస్టు 24 వ బుధవారం ఉదయం 10 గంటలకు యస్. ఓ. ఆర్. ట్రాన్స్‌పోర్టు డిపో (ఆవడి) బట్టాలివాంచేషన్) మద్రాసువద్ద రీజినల్ కమీషనరుగారి ఉత్తర్వుల ప్రకారం గలీ అంట్ కో., గవర్నమెంటు ఆక్షనర్లు, మౌంటురోడ్డు, మద్రాసువారిచే యాలం వేయబడును.

నారసింహ లేహ్యము

(బంగారు చేరినది)



మేహములు, నిస్సారత, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, సాయమూలిక మొదలగువాని నివారించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది. 2 డబ్బీలు వాడుము. 20 దినములు డబ్బీ రు. 3-4-0. వి. పి. ఖర్చు ప్రత్యేకం.

పి. సి. ఏ. అండ్ కంపెనీ,

ఆయుర్వేద వైద్యశాల, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

రోమ నిర్మూలనకు వాడండి

రిజిస్టర్డ్ నం.790



వెసబ్బులుగల పెట్టె వెల ఒక రూపాయి

క్రమముగా, దోషనా మాపు మానె గింజలు, పప్పులు, ధాన్యం సప్లయిచేయగలవారు ఎస్. ఓ. ఆర్. రేట్లు వివరిస్తూ ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి.

VINCENT TRADING CO.,
Naganathar Tlacha St.,
NAGAPATTINAM (S.I.).

ప్రకటన

నేటి భారత రాజభాషయైన హిందీ పాఠ్యాంశం, సెప్టెంబరు నెలనుండి తరగతులు ఏర్పాటు విజయవాడలో ప్రారంభించ బోవుచున్నాను. వివరములకు యీ క్రింది చిరునామాకు వ్రాయుము.

ఏ. కృష్ణమూర్తి,
కేసరి గొంతుకృష్ణా విద్యానికేతన్,
గవర్నరుపేట,
విజయవాడ.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the 'Indian Express' Press, Old Madras Club Compound 'CLUB HOUSE', Mount Road, Madras.

Andhra Prabha. Madras. ★ ★ ★ THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938.

సంపటి 12 సంచిక 133
4 పేజీలు వెల :: ఒక అణా.
మద్రాసు సోమవారం
22-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఇంగ్లీషుకు స్వస్తి

నాగపూర్, ఆగస్టు 20—

సి. పి. అసెంబ్లీ సభ్యులు ఇకముందు అసెంబ్లీ సమావేశాలలో ఇంగ్లీషులో ప్రశ్నలు అడగకుండా మరాఠీ, హిందీ భాషలలోనే అడగాలని ఇంగ్లీషులో అడిగితే వాటికి అనుమతి లభించదని అసెంబ్లీ డిపార్టుమెంటు సభ్యులందరికి తెలియపరచింది.

పర్మిట్లు పొందివున్న కాంగ్రెసువాదులు

జాబితాలు పంపవలసిందిగా రాష్ట్రసంఘాలకు తాఖీదు

ఢిల్లీ, ఆగస్టు 20—

కాంగ్రెసు సంస్థలలో ఎన్నుకోబడిన కాంగ్రెసువాదులలో ఎవరెవరు రేషన్ వస్తువులలో వ్యాపారం చేయడానికి లైసెన్సులు, తదితర పర్మిట్లు కలిగివున్నారో జాబితాలు తయారుచేసి పంపించవలసిందిగా కోరుతూ రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలకు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు నేడొక సర్క్యులర్ పంపించారు.

ఈ విధంగా లైసెన్సులు, పర్మిట్లు పొందివున్నవారు వంశ పారంపర్యంగా వస్తున్న వ్యాపారాన్ని సాగిస్తూ ఇలా పర్మిట్లు పొందివున్నారో లేక ఇంకా ఏ విధంగా వాటిని పొందివున్నారో వివరించవలసిందిగా కూడా ఈ సర్క్యులర్‌లో కోరడం జరిగింది.

"వెళ్ళినదారినే తిరుగు ముఖం" - ఢిల్లీకి వెళ్ళిన ఆంధ్ర రాయబారవర్గం

ఏకాభిప్రాయం వుంటేనే, వివాదాలకు ఆస్కారం లేకపోతేనే భాషారాష్ట్రాల నిర్మాణం

సాధ్యపడగలదని ఇండియా ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

ఏకాభిప్రాయముండేనే, వివాదాలకు ఆస్కారం లేకపోతేనే భాషారాష్ట్రాల నిర్మాణం సుసాధ్యం కాగలదని, లేనిచో ప్రస్తుతం తాను ఎదుర్కొనవలసి వున్న అనేక ఇతర క్లిష్టసమస్యల దృష్ట్యా, భాషారాష్ట్రాల నిర్మాణ బాధ్యతను భారత ప్రభుత్వం వహించజాలదని ఆంధ్ర నాయకుల రాయబారవర్గానికి ప్రధాని పండిట్ నెహ్రూ స్పష్టపరిచినట్లు తెలుస్తున్నది.

ఈ రాయబారవర్గంలో ఆచార్య యన్. జి. రంగా, గొంతి రామమూర్తి, అనంతశయనం అయ్యంగారులు, ఇరొక ఐదుగురు సభ్యులు వున్నారు.

తూపమనదికి సరిహద్దుగా ఉత్తర చెన్నపురి సమేతంగా తక్షణమే ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని ఈ రాయబారవర్గం తమ మెమొరాండంలో కోరినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ విషయమై ఆంధ్రప్రజాభిప్రాయాన్ని కూడా పండిట్ నెహ్రూకు వీరు నివేదించారట.

భాషా ప్రయుక్తరాష్ట్రాల నిర్మాణం గురించి కాంగ్రెసు విధానాన్ని, ప్రభుత్వ విధానాన్ని ప్రధాని పండిట్ నెహ్రూ ఈ రాయబార వర్గానికి వివరించినట్లుగా తెలుస్తున్నది.

ఇందులో వివాదాస్పదమైవున్న సకల సమస్యలను పూర్తిగా పరిశీలించవలసివుంటుందని తానేమీ సమాధానమివ్వజాలనని ఇండియా ప్రధాని చెప్పినట్లుగా కూడా తెలుస్తున్నది. మొత్తంమీద 70 నిమిషాలసేపు రాయబార వర్గంతో పండిట్ నెహ్రూ సంభాషించారు.

వచ్చే వారంలో ఇక్కడ సమావేశం కానున్న కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి ఈ మెమొరాండం ఆంధ్రనాయకుల రాయబారవర్గం సమర్పించగలదని తెలుస్తున్నది.

నిన్న ఆంధ్ర రాయబారవర్గ సభ్యులు కాన్‌స్టిట్యూషన్ హౌస్‌లో ఇష్టాగోష్ఠిగా సమావేశమైనారు.

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య, కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారలు, రాజ్యాంగపరిషత్తులోని ఆంధ్రసభ్యులు ప్రత్యేక ఆహ్వానంపై ఈ సమావేశానికి హాజరైనారు.

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య యన్. జి. రంగాగారు ఈ సభకు అధ్యక్షత వహించారు.

దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్యగారి స్మృతికి సంతాప సూచకంగా ఒక నిమిషంసేపు సభవారు మౌనందాల్చారు.

ఆకలికి ఆగలేక ఆత్మహత్య

(మన విలేకరి)

హుబ్లి, ఆగస్టు 19—

హుబ్లికి సమీపంలోవున్న గోజనల్ గ్రామంలో ఆకటిబాధకు తాళలేని ఒక తల్లి తన ఇద్దరు బిడ్డలను ముందుగా నూతిలో పారవేసి తానుకూడా అదేబావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఇక్కడికి తెలవచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఈ కుటుంబాన్ని పోషించే పెద్ద వ్యాధిగ్రస్తుడై మూలబడ్డాడు. మొన్ననే పురుడు పోసుకున్న భార్య సర్వ బాలింత. అందుచేత ఇంకా పనికి పోలేక పోయింది. కాగ వల ఇంట్లో అందరూ ఆకలికి మూడురోజులుగా ఎలమల మాడిపోయారు. అవలే వీర సంగాన్వున్న ఈ పూ దానికి తట్టుకోలేక ఆత్మహత్యకు పూనుకుందట. ఈ కుటుంబంలో తల్లి, పెద్దకొడుకు మాత్రం బ్రతికివున్నారు.

ఇండియా వస్త్రాల బహిష్కరణోద్యమం

పాకిస్థాన్ వర్తకుల పట్టుదల

కరాచీ, ఆగస్టు 20—

ఇండియా వస్త్రాలను బహిష్కరించడానికి అనుసరించే తగ్గ మార్గాలను గురించి కరాచీ గోల్‌పేట వర్తకసంఘం కార్యాచరణ సంఘం సమావేశమై నేడు రెండుగంటలసేపు చర్చించింది.

భారతీయ వస్త్రాలను బహిష్కరించాలనే తీర్మానానికి రాకపూర్వం ఒక సంవత్సరంలోపల ఏదైనా చేసేటయితే బావాయిదా ఇండియా మాలును ఖరీదు చేసింది. అందుచేత ఈ మాలును తామే వ్యాపారం చెయకోవడానికి ఈ సంఘం తీర్మానించింది. ఈ సంస్థ సంఘం తీర్మానానికి కట్టుబడి వుండడానికి అంగీకరించింది.

ఇండియానుంచి అప్పుడే ఓడలో ఎగుమతి చేయబడ్డ ఈ మాలును ఏమి చెయ్యాలో ఈ కార్యాచరణసంఘం నిర్ణయించగలదు.

పంచదార ధర తగ్గింపు

రాష్ట్రాలకు ఢిల్లీ ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

చెరకుపంట త్వరలోనే అమ్మకానికి రానున్నందున చెరకు, పంచదార ధరలను తగ్గిస్తూ త్వరలోనే ఒక ప్రకటన చెయ్యవలసిందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక ఆదేశాన్ని పంపింది.

వచ్చేసంవత్సరం దేశంలో పంచదార పంటను హెచ్చించడానికి కొంచెం ముందుగనే వానకం తీర్మానించవలసిందని దేశంలో పంచదార ధరలన్నింటికి ప్రభుత్వం ఆదేశించగలదని తెలుస్తున్నది.

సాధ్యమైనంత ఎక్కువగా చెరకును గనుగ ఆడడానికి అన్ని ఫ్యాక్టరీలకు సర్వ విధాలా ప్రోత్సాహం చేయవలసిందని రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలను కేంద్రప్రభుత్వం ఆదేశించింది.

ఇరాక్ ప్రభుత్వం పాకిస్తాన్ వైమానికదళాల శిక్షణ కేంద్రంలో తమ అధికారులకు శిక్షణయివ్వవలసిందిగా అభ్యర్థనను తెలియజేయవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ఇరాక్‌ప్రభుత్వం అర్థించిందని కరాచీవార్త.

ప్రాథమిక విద్యాబోధన మాతృభాషలోనే జరగాలని విద్యాశాఖామంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 20—

ప్రాథమిక విద్యాబోధన, పరీక్షలు విద్యార్థి మాతృభాషలోనే జరగాలని నేడిక్కడ విద్యాశాఖల మంత్రుల సమావేశంలో తీర్మానించారు. మాతృభాష, ప్రాంతీయభాష వేరైన చోట్ల ఒక పాఠశాలలో 40 మందికి, ఒక తరగతిలో 10 మందికి తక్కువకాకుండా విద్యార్థులు వున్నపుడు మాతృభాషలో విద్యను బోధించడానికి కనీసం ఒక ఉపాధ్యాయుడైనా నియమింపబడాలని తీర్మానంలో స్పష్టంచేశారు.

విద్యా విషయక కేంద్ర "సలహా సంఘం" అలహాబాదు సమావేశంలో చేసిన తీర్మానాన్ని అంగీకరిస్తూ అవసరమైన వివరాలను ఈ తీర్మానంలో స్పష్టీకరించారు. తీర్మాన పాఠం కింది విధంగా వున్నది.

"ప్రాథమిక పాఠశాలలలో విద్యాబోధన, పరీక్షలు మాతృభాషలోనే జరగాలి. ప్రాంతీయభాష, మాతృభాష వేరైనప్పుడు ఒక పాఠశాలలో మొత్తం 40 మందికి, లేక ఒక తరగతిలో 10 మందికి తక్కువకాకుండా విద్యార్థులున్నప్పుడు వారికి మాతృభాషలో విద్యాబోధన చేయడానికి కనీసం ఒక ఉపాధ్యాయుడైనా నియమింపబడాలి. తల్లిదండ్రులు లేక గార్డియన్ అంగీకరించిన భాషే మాతృభాష. మాతృభాషం కంటె ప్రాంతీయ భాష భిన్నంగా వున్నప్పుడు మూడవ తరగతిలోపుగా ప్రాంతీయభాషను బోధించరాదు. ప్రాథమిక విద్య పూర్తి అయ్యేవరకు ప్రాంతీయభాషను కూడా బోధించడం ప్రారంభించాలి. ఉన్నత పాఠశాలలలో ప్రాంతీయ భాషద్వారా విద్యాబోధన జరిగేముందు ప్రాథమిక విద్యానంతరం రెండేళ్ళపాటు ప్రశ్నలకు మాతృభాషలోనే జవాబులు వ్రాసే అవకాశం విద్యార్థులకు యివ్వాలి.

"ఉన్నత పాఠశాలల్లో ప్రాంతీయ భాష కాని మాతృభాషలో విద్యనేర్చుకునే విద్యార్థులు తగినంతమంది వున్నపుడు వారికోసం వేరే పాఠశాలలు స్థాపించి, మాతృభాషలోనే విద్యను బోధించవచ్చు. వ్యక్తులుకాని, ప్రైవేటు సంస్థలుగాని అట్టి పాఠశాలలను నిర్వహిస్తున్నపుడు ప్రభుత్వం నుంచి నిబంధనల ననుసరించి గ్రాంటులు పొందే అర్హత వుంటుంది. ప్రభుత్వం, మునిసిపాలిటీలు జిల్లాబోర్డులు నిర్వహించే పాఠశాలలలో 1/3 వంతు విద్యార్థులు కోరితే వారికి మాతృభాషద్వారా విద్యార్జన చేయడానికి సౌకర్యాలు ప్రభుత్వం కలిగిస్తుంది. ప్రభుత్వ సహాయంతో నిర్వహింపబడే పాఠశాలలలో కూడా 1/3 వంతు విద్యార్థులు కోరినపుడు వారికి మాతృభాషద్వారా విద్యాబోధన జరగాలని ప్రభుత్వం ఆదేశిస్తుంది. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులందరు ప్రాంతీయ భాషను విధిగా అభ్యసించవలసి వుంటుంది.

"పైన పేర్కొన్న ఏర్పాటులు వివిధ భాషలు మాట్లాడే ప్రజలు అధికంగా నివసించే నగరాలలో ముఖ్యంగా అవసరమవుతాయి."

బాలబాలికలలో నేరప్రవృత్తి నివారణకు కమిటీ నియామకం

బాలబాలికలలో నేరప్రవృత్తిని నివారించడానికి వివిధ రాష్ట్రాలలో అమలులో గల చట్టాలను పరిశీలించి చూచి సవరణలు చేయడానికి విద్యాశాఖామంత్రుల సమావేశంలో ఒక కమిటీని నియమిస్తూ తీర్మానించారు. అనాథ బాల, బాలికల సంక్షేమంకోసం రాజ్యాంగచట్టం ననుసరించి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మరొక తీర్మానం చేశారు. నేటితో ఈ సమావేశం పూర్తి అయింది.

సికింద్రాబాద్, ఆగస్టు 20—

హైదరాబాద్ జాగీరు చట్టంప్రకారం జాగీర్ల నిర్వహణాధికారిగా నిజాంప్రభుత్వ అర్థశాఖ కార్యదర్శి యస్. యన్. గుప్త నియమింపబడినాడు.

నిర్బంధ వ్యవసాయచట్టాల అమలు: రాష్ట్రాలకు కేంద్ర ఆహార ఉత్పత్తి సంఘం సలహా

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

బొత్తిగా సాగులాయకు కాని భూములు మినహా మిగతా భూములన్నీ విధిగా సాగుచేయాలని భూస్వాములను ఆదేశిస్తూ చట్టాలు చేయాలని కేంద్ర ఆహారఉత్పత్తిసంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

ఆహార స్వయం సమృద్ధిని సాధించగల ప్రణాళికలను అమలు జరపడంలో ఇండియా ఆహార శాఖ కమిషనరుకు సహాయంచేయడానికి నియమింపబడిన కేంద్ర ఆహార ఉత్పత్తిసంఘం ఈ మధ్య ఢిల్లీలో సమావేశమై రాష్ట్రాలకు, సంస్థానాలకు కొన్ని సిఫార్సులుచేసింది.

రాష్ట్రాలలో ఆహారశాఖ డైరెక్టర్లను నియమించాలి. అధికాహారోత్పత్తి ప్రణాళికల అమలును సాధించడానికి వారిని బాధ్యులుగా చెయ్యాలని కేంద్ర సలహా సంఘం సిఫార్సు చేసింది. జిల్లాలలో ఆహారోత్పత్తి ప్రణాళికల బాధ్యతలను వహించడానికి డిప్యూటీ కమిషనర్లను నియమించాలి. ఆహారోత్పత్తి సాధనలో వివిధ శాఖల కార్యకలాపాలను సమన్వయం చేయవలసిన బాధ్యత ఈయనకు అప్పగించాలని సూచించారు.

అధికోత్పత్తిని సాధించడానికి అనధికార సంస్థల సహాయం తీసుకోవడం చాలా అవసరమని, జిల్లా అధికారులకు సలహా యిచ్చేందుకు సంఘాలను నియమించి వాటిలో అనధికార సభ్యులను నియమించాలని కేంద్ర ఉత్పత్తి సంఘం సూచించింది.

విపత్కర పరిస్థితులలో ప్రాథమికస్వత్వాల రద్దు

ప్రెసిడెంట్‌కు విశేషాధికారాల ప్రదానానికి రాజ్యాంగపరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు ఇండియా పౌరుల ప్రాథమిక స్వత్వాల పరిరక్షణకై పౌరులు కోర్టుల సహాయం అపేక్షించకుండా నిషేధించడానికి అధ్యక్షునికి అధికారమిచ్చే 280 వ సూత్రాన్ని నేడు రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది. అధ్యక్షునికి గల ఈ అధికారాన్ని పరిమితంచేసే వుద్దేశంతో ప్రతిపాదింపబడిన సవరణలన్నిటిని పరిషత్తు నిరాకరించింది.

ఈ సందర్భంలో అధ్యక్షుడు ఇండియా మొత్తానికిగాని, కొంతభాగానికిగాని నిషేధాలను వర్తింపచేస్తూ ఉత్తరువు జారీచేయవచ్చు. ఈ ఉత్తరువులను సాధ్యమైనంత త్వరలో పార్లమెంటుకు నివేదించవలసి వుంటుంది.

ఈ సూత్రాన్ని శ్రీ హెచ్. వి. కామత్ అతితీవ్రంగా విమర్శించారు. ఈ రాజ్యాంగవిధానం తయారవుతున్న తీరుచూస్తే యిది ఎక్కువకాలం నిలుస్తుందన్న నమ్మకం కలగడంలేదని ఆయన అన్నారు.

డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదన ఆమోదింపబడినట్లు అధ్యక్ష స్థానంలోగల సర్ వి. టి. కృష్ణమాచారి ప్రకటించగనే శ్రీ కామత్ సంప్రదాయవిరుద్ధంగా లేచినిలబడి ఇలాఅన్నారు. "ఇది చాలా సిగ్గుపడవలసినరోజు. విచారించవలసినరోజు. భగవంతుడు భారతప్రజలను రక్షించుగాక."

చర్చ వివరాలు

ముసాయిదా చట్టంలోని 280 వ సూత్రానికి ప్రత్యామ్నాయంగా డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన సూత్రంలో క్రిందివిషయాలు కలవు.

(1) దేశంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడినట్టు ప్రకటించబడిన కాలంలో రాజ్యాంగచట్టం మూడవభాగంలో పేర్కొనబడిన ప్రాథమిక స్వత్వాలను అమలుజరపాలని కోర్టులో విజ్ఞప్తి దావా వేయకుండా అధ్యక్షుడు నిషేధించవచ్చు. అప్పటికి విచారణలోగల దావాలను నిలిపివేస్తూ ఉత్తరువు జారీచేయవచ్చు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినట్టు జరిగిన ప్రకటన అమలులోవున్నంతకాలంగాని, అంతకంటె తక్కువ కాలంగాని ఈ నిషేధం అమలుపరచవచ్చు.

(2) ఈ సందర్భంలో అధ్యక్షుని ఉత్తరువు దేశం అంతటికిగాని, కొంతభాగానికిగాని వర్తింపచేయవచ్చు.

(3) మొదటి క్లాజు ప్రకారం జారీచేయబడిన ఉత్తరువును సాధ్యమైనంత త్వరలో పార్లమెంటు ఉభయ సభలకు నివేదించాలి.

డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదనపై ప్రసంగిస్తూ 2, 3 క్లాజులు కొత్తగా చేర్చబడినవని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పటికీ దేశమంతటా ఒకేసారి ప్రాథమిక స్వత్వాలకు భంగంకలగకుండాను, అవసరమైతే పార్లమెంటు జోక్యం కలిగించుకొనడానికి వీలుగాను సూత్రం సవరించబడినదని వివరించారు.

పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ (తూర్పుపంజాబ్) ఈ సూత్రానికి చాలా సవరణలు ప్రతిపాదించారు. 279 వ సూత్రం ఆమోదించబడిన పిమ్మట 280 వ సూత్రం ప్రతిపాదించవలసిన అవసరమే లేదన్నారు. ఈ సూత్రం ప్రకారం కోర్టులో దావా వేసుకునే హక్కు పోతుందిగాని 279 వ సూత్రం ప్రకారం అసలు ప్రాథమిక స్వత్వాలనే రద్దు చేయవచ్చునన్నారు. 130 వ సూత్రం ప్రకారం హామీయివ్వబడిన హక్కులను రద్దుచేస్తూ 279 వ సూత్రంక్రింద చర్య తీసుకున్నప్పుడు, దేశంలో అత్యవసర పరిస్థితులు వున్నంతకాలం మాత్రమే అట్టి చర్య అమలు జరపబడాలని కోరుతూ, 279 (5) అనే కొత్త సూత్రాన్ని ఆమోదించాలని ఆయన వాదించారు. 280 వ సూత్రంక్రింద చేయబడిన ఉత్తరువునైనా పార్లమెంటు ఆమోదం లేకుండా ఒక నెలకంటె ఎక్కువ కాలం అమలు జరగరాదని మరొక సవరణ ప్రతిపాదించారు. ఎల్లకాలం యిప్పటి మంత్రివర్గమే పదవిలో వుంటుందని భావించరాదని, మంత్రులు పౌరహక్కులకు భంగం కలిగించకుండా చూడాలని అన్నారు.

అట్టి ఉత్తరువులను పార్లమెంటు మొదటి సమావేశంలోనే ప్రతిపాదించాలని శ్రీ కె. యమ్. ... (బొంబాయి ...) సవరణ ప్రతిపాదించారు. ప్రపంచంలో మరే రాజ్యాంగ చట్టంలోనూ లేని అధికారాలు ఇండియా అధ్యక్షునికి యివ్వబడుతున్నాయన్నారు.

రాజ్యాంగచట్టం 13, 16 సూత్రాల ప్రకారం పౌరులకు గల హక్కులను మాత్రం అత్యవసర పరిస్థితులలో అధ్యక్షుడు తన అధికారాలను వినియోగించాలని మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ (పశ్చిమబెంగాల్) సూచించారు.

శ్రీ కామత్ విమర్శ

డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదనను తీవ్రంగా విమర్శిస్తూ శ్రీ హెచ్. వి. కామత్ 45 నిమిషాల కాలం ప్రసంగించారు. కొన్ని దశాబ్దాలనుంచి మనం కృషిచేసిన ఆదర్శాలకు విరుద్ధమైన పోలీసు రాజ్యం, నియంతృత్వరాజ్యం దేశంలో నెలకొనడానికి రాజ్యాంగ చట్టంలోని 11 వ అధ్యాయం, ముఖ్యంగా ప్రస్తుతం చర్చించబడుతున్న సూత్రం ఉపకరించగలవని ఆయన పేర్కొన్నారు. కోట్లకొలది అమాయక ప్రజల స్వేచ్ఛను నిరోధించడానికి, హక్కులను భంగంచేయడానికి ఈ సూత్రం తోడ్పడగలదన్నారు. దీని సహాయంతో సాధించగల శాంతి శ్మశానశాంతిమాత్రం కాగలదన్నారు.

ఇంతకంటె మంచిసూత్రాన్ని తయారుచేసే వుద్దేశంతో లోగడ చర్చ నిలిపివేయబడినదని, కాని ముసాయిదా కమిటీ అయ్యవార్లను తయారు చెయ్యబోతే కోతిగా తయారైనదని ఆయన అన్నారు. ప్రాథమికస్వత్వాల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా వుండవలసిన రాజ్యాంగం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమైన నిరంకుశ నియంతృత్వానికి దారితీస్తున్నదని, సభ్యులు ఈ విషయాన్ని తేలికగా త్రోసివేయరాదని విజ్ఞప్తి చేశారు.

అత్యవసర పరిస్థితులలో కేంద్రం బలంగా వుండాలనే వాదం తనకూ యిష్టమేనని, కాని కేంద్ర ప్రభుత్వం అంటే కార్యనిర్వాహకాధికారులు మాత్రమే కాదని, పార్లమెంటు, కార్యనిర్వాహకాధికారులు, న్యాయ నిర్వాహణాధికారులు ఈ మూడు విభాగాలు బలంగా వుండాలని ఆయన సూచించారు. ఈ సూత్రాన్ని ఆమోదిస్తే స్త్రీ, పురుషులు అక్రమ నిర్బంధాలకు గురికారని హామీ ఏమున్నదని శ్రీ కామత్ ప్రశ్నించారు.

అమెరికా, బ్రిటిష్, జర్మన్ రాజ్యాంగ విధానాలను ఉదహరించి ఎందులోను ఇంతటి దారుణమైన నిబంధనలు లేవన్నారు. కార్యనిర్వాహకాధికారులను విశ్వసించాలని అంటున్నారు. కాని కార్యనిర్వాహకాధికారులు న్యాయ నిర్వాహణాధికారులను, పార్లమెంటును ఎందుకు విశ్వసించరాదో తమకు బోధపడటంలేదని శ్రీ కామత్ పేర్కొన్నారు. ఇటి అవకతవక పనులమూలంగా ప్రజాస్వామిక రాజ్యాన్ని నిర్మించడం సాధ్యం కాదన్నారు. బ్రిటిష్ ప్రభుత్వంకూడా కోర్టులలో దావాలుచేసుకునే హక్కును రద్దుచేయలేదని, గాంధీ మహాత్ముడుకూడా అధికార వికేంద్రీకరణ అవసరమన్నారని చెప్పారు.

ప్రాథమిక స్వత్వాలను రద్దుచేసే అధికారం పార్లమెంటుకే వుండాలని, లేనిచో ప్రెసిడెంటు జారీచేసిన ఉత్తరువులు 15 రోజులలోగా పార్లమెంటుకు నివేదించాలని, తర్వాత వారంరోజులలో వాటిని పార్లమెంటు ఆమోదించకపోతే అవి రద్దు కాగలవని శ్రీ కామత్ రెండు సవరణలను ప్రతిపాదించారు.

ప్రొఫెసర్ కె. టి. షా ప్రసంగిస్తూ అత్యవసర పరిస్థితులలోనూ ప్రాథమిక స్వత్వాలను పరిరక్షించవలసినదిగా సుప్రీంకోర్టును అర్థించగల హక్కు ప్రతివారికి వుండాలని, ఈ హక్కుకు భంగం కలిగించరాదని పార్లమెంటు నిర్ణయించాలని ఒక సవరణ ప్రతిపాదించారు.

(ప్రెసిడెంటు ... అధి

(మిగతా 2 వ పేజీలో)

పాకిస్థాన్ కొత్తపేచీ

ఆజాద్ కాశ్మీర్ దళాలు తన సైన్యమేనని వివరణ

కాశ్మీర్ కమిషన్ అగమ్యస్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

"ఆజాద్ కాశ్మీర్" దళాలు పాకిస్థాన్ సైన్యంలో అంతర్భాగం కనుక వాటిని రద్దు చేసే విషయమై చర్చ జరుపవలసిన ప్రసక్తేలేదని పాకిస్థాన్ ప్రభుత్వం మిత్రరాజ్యసమితి కాశ్మీర్ కమిషన్‌కు స్పష్టపరచినట్టు ఇక్కడి అభిజ్ఞులవల్ల తెలుస్తున్నది.

పాకిస్థాన్ ప్రభుత్వం అవలంబించిన ఈ వైఖరివల్ల ఉభయపక్షాలకు సమాధానం కుదిరే అవకాశాలు సన్నగిల్లినవని భావించి, ఆగస్టు 22 వ తేదీని ఏర్పాటు చేయబడ్డ సంయుక్త సమావేశాన్ని రద్దుచెయ్యడానికే కాశ్మీర్ కమిషన్ ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

కాశ్మీర్ కమిషన్ ఉద్యోగి నేడు శ్రీనగర్ నుంచి ఇండియా ప్రభుత్వ విదేశాంగకార్యాలయానికి ఒక లేఖ తీసుకు వచ్చాడు. కాశ్మీర్ కమిషన్‌కు ఇటీవల పాకిస్థాన్ వ్రాసిన లేఖ ప్రతినే ఈఉద్యోగి ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖవారి దగ్గరకు తీసుకువచ్చి వుండవచ్చునని అభిజ్ఞులు సూచిస్తున్నారు. ఈ లేఖలో పాకిస్థాన్ ప్రభుత్వం స్పష్టంచేసిన వైఖరివల్ల ఇరుపక్షాల మధ్య సమాధానం కుదరగల అవకాశాలు సన్నగిల్లినట్లు కమిషన్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది. గత ఆగస్టు 13 వ తేదీని కాశ్మీర్ కమిషన్ ఆమోదించిన తీర్మానాన్ని మొత్తంమీద పూర్తిగా నిరాకరించడమే ఈ లేఖ సారాంశమని అభిజ్ఞులు భావిస్తున్నారు. గత సంవత్సరం తీర్మానాన్ని వైతం నిరాకరించేటప్పుడు పాకిస్థాన్ మొదటి నుంచీ ఇదే వైఖరిని అవలంబించింది. ఆ తరువాత అనేకవారాలు తర్జనభర్జనలు, వివరణలు కొనసాగినవి. ఆ తరువాత పాకిస్థాన్ ఈ తీర్మానాన్ని ఆమోదించింది.

అప్పుడు ఇండియాకు కొన్ని హామీలు ఇవ్వబడ్డాయి. ఈ హామీలు ప్రాతిపదికగా, తక్కువ జనాభాగల ఉత్తరప్రాంతాల పరిపాలన, రక్షణ బాధ్యత పాకిస్థాన్ తోడ్పాటుతో ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ పాలనలోవున్న ప్రాంతాలలో న్యాయాధికారుల విధులు, కర్తవ్యాలు, ఆజాద్ కాశ్మీర్ సేనల రద్దు, అనే ఈ మూడు విషయాలు ఎజెండాలో చేర్చవలసిందని ఇండియా ప్రభుత్వం కోరింది.

తన తీర్మానాన్ని వివరిస్తూ కాశ్మీర్ కమిషన్ పంపిన నోట్సులో పేర్కొనబడిన అంశాలకు తాము బద్ధులం కాము అని పాకిస్థాన్ ప్రభుత్వం ఇప్పుడు వాదిస్తున్నట్టు అభిజ్ఞులవల్ల తెలుస్తున్నది.

తాము తీర్మాన పాఠానికి మాత్రమే కట్టుబడి వుంటామని, ఈ తీర్మానాన్ని ఉభయులు ఆమోదించడానికి పూర్వమే కాశ్మీర్ కమిషన్ ఇచ్చిన హామీలు, చేసిన వివరణలు ఇవన్నీ రద్దయిపోయినట్టుగానే భావించాలని ఇప్పుడు పాకిస్థాన్ ప్రభుత్వం వాదిస్తున్నది.

ఇందువల్ల కాశ్మీర్ కమిషన్ ఎటూ తోచని అయోమయ స్థితిలో పడిందని చెప్పవలసివున్నది

కాశ్మీర్ కమిషన్ తీర్మానం ఆమోదానికి ఇండియాప్రభుత్వం ఆజాద్ కాశ్మీర్ దళాల రద్దును ఒక షరతుగా పెట్టింది. కాని ఇప్పుడు ఆజాద్ కాశ్మీర్ దళాలు పాకిస్థాన్ సైన్యంలో ఒక అంతర్భాగం కనుక వాటిని రద్దుచేసే ప్రసక్తేలేదని పాకిస్థాన్ ప్రభుత్వం వాదిస్తున్నది. ఆగస్టు తీర్మానంలో సూచించబడిన పద్ధతిని అనుసరించి, యుద్ధవిరమణ సందర్భంలో జమ్ము కాశ్మీర్ సంస్థానం నుంచి ఇండియా, పాకిస్థాన్ సేనలను ఉపసంహరించవలసి వున్నది.

అయినా దేశంలో శాంతిభద్రతల సంరక్షణకు అవసరమైనంత సైన్యాన్ని ఇండియా ప్రభుత్వం ఇక్కడ వుంచడానికి అందరూ అంగీకరించారు. ఈ ఏర్పాటు దృష్ట్యా ఆజాద్ కాశ్మీర్ సేనలను పాకిస్థాన్ సైన్యంలో కలిపివేసినట్లయితే దృష్ట్యా, మొత్తం యావత్తు జమ్ము కాశ్మీర్ సంస్థానం నుంచి ఇండియా, పాకిస్థాన్ సైన్యాలను పూర్తిగా ఉపసంహరించుకునే విషయాన్ని గురించి చర్చించాలని పాకిస్థాన్ ప్రభుత్వం పట్టుబడుతున్నది.

పాకిస్థాన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ వైఖరివల్ల కాశ్మీర్ కమిషన్ ఏమి కిం కర్తవ్యతామూఢ స్థితిలో పడింది. విదేశాంగమంత్రిగా కాశ్మీర్ వివాదం తరిచినప్పుడు

చర్చకు వచ్చినప్పుడు పాకిస్థాన్ విదేశాంగ మంత్రి మిస్టర్ జఫ్రుల్లాఖాన్ ప్రసంగిస్తూ ఆజాద్ కాశ్మీర్ సేనలతో పాకిస్థాన్ ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదని అతి నిస్పష్టంగా ప్రకటించారు. కాని కాశ్మీర్ కమిషన్ రణరంగంలో పర్యటించి పరిశీలన జరపగా ఆజాద్ కాశ్మీర్ సేనలు పాకిస్థాన్ కమాండ్‌క్రింద ప్రత్యక్షచర్యలో పాల్గొంటున్నవని స్పష్టమైంది. ఆ తరువాత పాకిస్థాన్ సైన్యాలే స్వయంగా జమ్ము, కాశ్మీర్ సంస్థానంలో ప్రవేశించి పోరాడుతున్నవని అంగీకరించారు. కాశ్మీర్ కమిషన్ ఈ తీర్మానాన్ని ఆమోదించినప్పుడు దండుదళాల సంఖ్య ఎంతో స్పష్టంగా ఎవ్వరికీ తెలియదు. ఇంచుమించు అయిదు పటాలాలు వుండవచ్చునని అనుకున్నారు. ఆ తరువాత కాశ్మీర్ కమిషన్ జరిపిన విచారణ ఫలితంగా "ఆజాద్ కాశ్మీర్" సేనలు దాదాపు 32 పటాలాలవరకు వున్నవని తేలింది.

ఈ విషయాలన్నింటిని మొదటి ఎజెండాలో చేర్చడానికి కాశ్మీర్ కమిషన్ అంగీకరించింది. కాని వీటిలో ఏ ఒక్కదానిని గురించి చర్చించడానికి పాకిస్థాన్ ఒప్పుకోవడంలేదు.

కాశ్మీర్ యుద్ధ విరమణనుగురించి చర్చించడానికి ఏర్పాటు చేయబడ్డ సమావేశం రద్దు చేయబడిందని, కాశ్మీర్ కమిషన్ తెలియపరచగల లేఖను తీసుకువస్తున్న ప్రత్యేక విమానం నేడు కరాచీకి వచ్చినట్టు తెలుస్తున్నది.

కాలహరణంకోసం పాకిస్థాన్ ప్రధాని ఎత్తు?

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

మిత్రరాజ్యసమితి కాశ్మీర్ కమిషన్ తీర్మానానికి ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు పంపిన జవాబులు ప్రచురింపబడిపోయినా, ప్రస్తుతంలో రద్దు చేయబడిన సంయుక్త ప్రతినిధుల సమావేశం తాత్కాలిక ఎజెండాలోని అంశాలపట్ల పాకిస్థాన్ ప్రభుత్వం చాలా మొండి వైఖరిని అవలంబించిందని తెలుస్తున్నది. ఆజాద్ కాశ్మీర్ దళాల రద్దునుగురించి చర్చించడానికి వైముఖ్యం ప్రదర్శించడమేకాకుండా బల్టిస్తాన్‌కు పశ్చిమంగా, గిల్గిట్ ప్రక్కనున్న పర్వత ప్రాంతాలను సైతం ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వమే ఏలుబడిలో వుంచాలని పాకిస్థాన్ ప్రభుత్వం పట్టుబడుతున్నది.

కాశ్మీర్ వైమానికస్థావరాలపట్ల పాకిస్థాన్ ఎంతో ఆసక్తి ప్రదర్శిస్తున్నదని ప్రతీతి. ఇప్పుడు పాకిస్థాన్ అవలంబిస్తున్న ఈ వైఖరివల్ల సైనికచర్యలు అమలు జరగడంలో విలంబన తప్పదు. పాకిస్థాన్ ఇట్టి వైఖరిని అవలంబించడం ఇక్కడి రాజకీయవర్గాలవారికి ఎంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది

పాకిస్థాన్ ప్రధాని మాస్కోపర్యటన ముగించుకొని సోవియట్ ప్రభుత్వంతో ఎంతో మనస్పూర్తిగా సంబంధించి తిరిగి వచ్చేవరకు ఏలాగో ఆలా విలంబన చెయ్యడమే పాకిస్థాన్ అభిమతం కావచ్చునని ఇక్కడి విజ్ఞులు భావిస్తున్నారు. పాకిస్థాన్ సరిహద్దులను అతిక్రమించబడవని, రష్యా నుంచి హామీని పొందడానికే పాకిస్థాన్ ప్రధాని మాస్కో వెళ్ళనున్నారని ఇటీవల కొన్ని బ్రిటిష్ పత్రికలలో ప్రకటించబడిన సంగతిని ఈ సమ

(మిగతా 2 వ పేజీలో)

ప్రకటన

మహారాజశ్రీ విజయనగరం తహస్సీల్దారు గారు తే 31-5-49 దీని చేసిన ప్రకటన ప్రకారం విజయనగరం కాపురస్తులు శ్రీ గ్రంధి సర్వారాయుడుగారు శ్రీ గవర్నమెంటువారికి బాకీయున్న ఇన్‌కంటాక్సు రాబట్టే నిమిత్తం శ్రీ సర్వారాయుడు గారి తాలూకా ఆస్తులు రెవిన్యూ వేలం వేయుంచుటకు తే 23-8-49 దీ నిర్ణయించినట్లు తెలియవచ్చినది. విజయనగరం ఆంధ్రా బ్యాంకువారికి శ్రీ సర్వారాయుడుగారు ఇవ్వవలసిన రు 39,630-0-0 లకు బ్యాంకువారిపేర తే 20-10-48 దీ గల రిజిస్ట్రీ తనఖాపత్రం శ్రీ సర్వారాయుడుగారు మరి కొంతమంది కలిసి వ్రాసియున్నారు. కాగా సదరు రెవిన్యూ వేలంలో సదరు ఆస్తులు యెవరుకొన్నప్పటికి సదరు బ్యాంకు తనఖా బాకీకిలోబడి పాడు కొనవలసి యుండునని యిందుమూలముగా తెలియ చేయడమైనది.

(Sd) C. BALAKRISHNAMURTY,
Agent,
The Andhra Bank Ltd.,
Vizianagram

Vizianagram,
16—8—49

ప్రకటన

మహారాజశ్రీ విజయనగరం తహస్సీల్దారు వారు తే 31-5-49 దీని చేసిన వేలం ప్రకటన ప్రకారం ఇన్‌కంటాక్సువారికి రూ. 83,751-5-0 లు విజయనగరం కాపురస్తులు శ్రీ బత్తుల వజ్రము గారు యివ్వవలెనువ. సదరు ప్రకటనలో పుదహరించిన శ్రీ బత్తుల వజ్రంగారి బాబుకు ఆస్తులు తే 18-8-1949 దీని రెవిన్యూ వేలం వేయబడునని తెలియవచ్చింది. సదరు ఆస్తులపైని విజయనగరం ఆంధ్రా బ్యాంకువారికి తనఖాలుగలవు. బ్యాంకు వారికి తే 30-6-49 దీ నరికి రూ. 30,831-5-0 లు శ్రీ వజ్ర గారివల్ల రావలసియున్నది. సదరు సొమ్ము తీర్మానమునకు సదరు వేలమునకు ప్రకటన చేసిన ఆస్తులు హామీ యివ్వబడియుండుటచేత, సదరు వేలంలో కొనదలచినవారు బ్యాంకు బాకీలోబడి పాడుకొనవలసి యుండునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

(Sd) C. BALAKRISHNAMURTY,
Agent,
The Andhra Bank Ltd.,
Vizianagram

Vizianagram,
16—8—49

ప్రకటన

మాకో సూర్యారావు కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుగావుంటూ ఆపార్టీ రాజకీయవ్యక్తులతో భేదం కలిగి 30-9-48 తేదీన ఆపార్టీ సభ్యత్వానికి రాజీనామాయిచ్చి రాజమండ్రి పట్టణకాంగ్రెస్ అధ్యక్షులకు, జిల్లాకలెక్టరు, సూపరింటెండెంటుగార్లకు తెలియపరిచినాము. మిగిలినవారము యెప్పుడు ఆపార్టీ సభ్యులుగాలేము మాకో వీరాస్వామిగారు టింబరువర్కర్సు యూనియన్‌తోగల సంబంధాన్ని వదులుకొన్నారు. ఐనను, మాకు సదరు పార్టీతో సంబంధమున్నదనే ప్రచారం కొందరు చేయుచున్నట్లు తెలియుచున్నది. కాన అట్టి ప్రచారాన్ని నమ్మవద్దని మనవిచేస్తూ పండిట్ నెహరూ నాయకత్వాన నడుచుచున్న జాతీయ ప్రభుత్వం మీద మా సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించుచున్నాము. ఇట్లు

పుమ్మలావ 1. యాళ్ళ సూర్యారావు. 2 యాళ్ళ
రాజమండ్రి మల్లయ్య. 3 యాళ్ళ తిలుపులు
19-8-49. (లోవరాజు). 4 యాళ్ళ వీరాస్వామి

మదరాసు కార్పొరేషన్
టెండరు నోటీసు

తే 31-3-1950 వరకు కావలసిన 5,000 యూనిట్ల పిటియనుక, 1,000 గాలన్ల టర్పెంటైన్ సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కార్పొరేషన్ కమీషనరుగారికి తే 30-8-1949 మధ్యాహ్నం 3 గంటలవరకు దాఖలు చేసికొనబడును.

టెండరు ఫారములు ఆఫీసర్ - ఇన్-ఛార్జి, స్టోర్సు, రిపెరియన్ బేసిన్ వీధి, జార్జిటౌను, మద్రాసు, వారి ద్వారా ఫారము 1 టికి రు. 3/- చెల్లించి పొందవచ్చును.

ప్రతి టెండరుదారు పైకెంటి విలువమీద 1½% గాని, లేక రూ. 500/-లుగాని యే మొత్తం తక్కువగావుంటే దానిని కె.డిపాజిటుగా కార్పొరేషన్ ఖజానాలో జమకట్టి సదరు స్టాంప్ రశీదును టెండరుతోకూడా జతపర్చవలెను. టెండర్లు దాఖలు చేయునప్పుడు సొమ్ముగాని, చెక్కులుగాని అంగీకరింపబడవు

రిప్పన్‌బిల్డింగ్సు, } పి. నరసింహం,
19-8-1949. } కమీషనర్.

1 వ పేజీ తరువాయి

యంలో ప్రావకం చేసుకోవడం మంచిది. అయితే ఇక్కడ పాకిస్తాన్ పరిహద్దులంటే కాశ్మీర్ సంస్థానంతో సహా పాకిస్తాన్ పరిహద్దులన్న మాటను మనం మరచిపోరాదు.

పాకిస్తాన్ ప్రధాని మాహ్కోమ్యూత అంతర్యం ఏమైనా యావత్తు విషయాన్ని లేక్‌సక్సెస్‌లు కాశ్మీర్ కమిషన్ ఏర్పాటు చెయ్యవలసిన తరుణం వచ్చిందని ఇక్కడి అభిజ్ఞులు భావిస్తున్నారు.

న్యూస్టేట్స్‌మన్ సూచనలు

లండన్, ఆగస్టు 20—

ఇండియా, పాకిస్తాన్‌లలో సాంఘిక పరిస్థితులు పూర్తిగా మార్పుచెయ్యడంకోసం ఇండియా, పాకిస్తానులు సంయుక్త విధానాలను అవలంబించాలని న్యూస్టేట్స్ మన్ నేషన్ పత్రిక సూచించింది.

కాశ్మీర్ సమస్య ఇంకా అపరిష్కృతంగా అలాగే విడిచిఉన్న సమయంలో ఉభయరాజ్యాల శక్తియుక్తులు, ధనం వృధాగా ఖర్చు అయిపోతున్నవని, అంతు లేకుండా జరిగే ఈ కాశ్మీర్‌సమస్యా పరిష్కారానికి సమ్మతమైనమార్గం సంస్థానవిలీనమును ఉభయ పక్షాలవారు ఆమోదించవలెనని ఈ పత్రిక సూచించింది.

స్టర్లింగ్ విలువ తగ్గింపు సూచనకు బ్రిటిష్ అసమ్మతి

డాలర్లను సంపాదించి పెట్టగల వస్తువుల ఖరీదుకు అంతర్జాతీయ ఒడంబడిక కుదుర్చుకోమని సూచన

లండన్, ఆగస్టు 19—

డాలర్ - స్టర్లింగ్ సమస్యా పరిష్కారానికి త్వరలో వాషింగ్టన్‌లో జరుగనున్న సంప్రతింపులలో ఉభయదేశాల ఆర్థిక వ్యవస్థలను సమన్వయపరచడానికి బ్రిటన్ కొన్ని ప్రతిపాదనలు చెయ్యగలదని, అయినా స్టర్లింగ్ విలువను తగ్గించ వలసిందన్న ప్రతిపాదనలను తీవ్రంగా విరోధించగలదని ఇక్కడి రాజకీయ వర్గాలవారు సూచిస్తున్నారు.

కామన్‌వెల్తు ఆర్థికమంత్రుల సమావేశ నిర్ణయాల ప్రాతిపదికగా సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఈ సమస్యా పరిష్కారానికి కొన్ని సూచనలు చేయగలడని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో బ్రిటన్ చేయగల ప్రతిపాదనలు అతి రహస్యంగావున్నా బ్రిటన్ క్రింది సూచనలను చెయ్యగలదని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

(1) రబ్బరు, తగరం, కోకో వగైరా స్టర్లింగ్ ప్రాంతాలకు విశేషంగా డాలర్లను సంపాదించి పెట్టగల వస్తువులను గురించి అంతర్జాతీయంగా ఒక ఒడంబడికను కుదుర్చుకోవడం.

(2) రబ్బరు, తగరం- స్టర్లింగ్ ప్రాంతాల వగైరావస్తువులను అమెరికా విశేషంగా ఖరీదు చేసి నిలువచెయ్యడం.

(3) స్టర్లింగ్ ప్రాంతాలతో సహా ఇతర దేశాలలో అమెరికా అధికంగా పెట్టుబడి పెట్టడం (ఆదేశ ప్రజల జీవనప్రమాణం హెచ్చి డాలర్ వస్తువులను ఎక్కువగా ఖరీదు చెయ్యగల శక్తిరావడానికి వీలుగా ఈ పెట్టుబడి ఎక్కువ కావాలని బ్రిటన్ వాదం.)

(4) బ్రిటిష్ వస్తువులపై అమెరికన్ సుంకాల తగ్గింపు.

స్టర్లింగ్ నిలవల వినియోగాన్ని గురించి బ్రిటిషు నిపుణుల వాదోపవాదాలు

లండన్, ఆగస్టు 18—

ఇండియా స్టర్లింగ్ నిలవల విడుదల సమస్యపై ఇటీవల కుదిరిన ఒడంబడికవల్ల మొత్తం స్టర్లింగ్ నిలవలను గురించి బ్రిటిష్ పత్రికలలో వాదోపవాదాలు జరిగాయి.

టైమ్సు పత్రికలో ఒక లేఖను వ్రాసి ప్రకటించడంద్వారా ప్రఖ్యాత అర్థశాస్త్రవేత్త మిస్టర్ రాయ్ హెరోడ్ ఈ వాదోపవాదాలను ప్రారంభించాడు. దార్ఢ్యతను గుర్తెరుగకుండా ప్రతివారు స్టర్లింగ్‌ను విశేషంగా ఖర్చు చేసుకోవడమే స్టర్లింగ్ విలువలు తగ్గిపోవడానికి ప్రధాన కారణమని ఈయన విశ్వాసం.

ఏదో సమగ్రమైన పరిష్కారమార్గాన్ని అవలంబించి తగు ఏర్పాటు చేయకపోతే వచ్చే ఐదు సంవత్సరాలలో స్టర్లింగ్ ప్రాంతం పూర్తిగా విచ్ఛిన్నమై పోగలదని ఈయన సూచించారు.

"టైమ్సు"పత్రిక ఒక సంపాదకీయంలో మిస్టర్ హెరోడ్‌ను పూర్తిగా బలపరుస్తూ, బ్రిటిష్ ఎగుమతులు సరసమైన ధరలకు చౌకగా జరగక పోవడమే ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నది. అయినా స్టర్లింగ్ ప్రాంతాలలో కొనుగోలు శక్తి తగ్గిపోతున్నది. అందువల్ల ధరలు సరసంగా తగ్గకతప్పదు.

స్టర్లింగ్ ప్రాంతంలోని ఇతర దేశాలవారు అదనంగా ఖర్చుపెట్టుకోవడంకోసం ఈ దేశ ప్రజలు ఎక్కువగా ఎందుకు త్యాగం చెయ్యాలో బోధపడదు.

ఈ సందర్భంలో "టైమ్సు" పత్రిక మిస్టర్ హెరోడ్ వ్రాసిన సంగతులను పేర్కొన్నది. ఈ స్టర్లింగ్‌లను ఆయా దేశాలవారు శిక్షపడి సంపాదించుకో లేదని కాని, వాటిని తగ్గించాలని కాని మిస్టర్ హెరోడ్ వాదించడం లేదు. అయిన కొరేదల్లా యుద్ధానంతర అవసరాలన్నింటికి, చిటికిమాటికి స్టర్లింగ్‌లను చెల్లించకూడదనే, స్టర్లింగ్ నిలువలను ఎలా వాడాలో ఇండియా ఒక ప్రణాళికను ఏర్పరచుకొని ఆప్రకారం వ్యవహరించినట్లయితే ఇండియా పారిశ్రామికాభివృద్ధికి అది దోహదం కాగలదనే ఈయన సూచించాడు.

అయితే మిస్టర్ హెరోడ్ అభిప్రాయాలను బలపరుస్తూ ప్రొఫెసర్ ఇమాన్‌బేసన్ ఇలా వ్రాశాడు:

"ఇతర్రా ఎగుమతి సౌకర్యాలు లేనప్పుడు మనకు అక్కరలేని వాటన్నింటిని ఎగుమతిచేసి మనదేశంలో అంతరికి పనిపించడానికి అవకాశం కల్పించాలి అందుకు మనం ఇండియాను అభినందించాలి"

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"బ్రిటన్‌లో సరుకులు కొనడానికే ఇండియా స్టర్లింగులు విశేషంగా వినియోగం చెయ్యదల్చాయని చాలామంది అభిప్రాయం. అయితే ఇండియా—బ్రిటన్ ఆర్థిక ఒడంబడికపై అధికార ప్రకటన చూస్తే, ఇతర దేశాలలో ఇండియాకు గల అప్పులను తీర్చుకోవడానికే ఈ ఏర్పాటు చేయబడిందని పేర్కొనబడ్డ విషయాన్ని ఎవ్వరూ మరిచి పోరాదు.

మిస్టర్ హెరోడ్ భావాలను ప్రతిఫలిస్తూ ఇండియా మాజీ మంత్రి మిస్టర్ అమెరీ "టైమ్సు" పత్రికలో మరొక లేఖను ప్రకటించారు. యుద్ధకాలంలో ఇండియా కొరకు స్టర్లింగ్‌లు ఎందుకు పెరిగాయో, న్యాయంగా ఇండియా వాటిని ఎలాగా సంపాదించుకున్నదో ఆ లేఖలో మిస్టర్ అమెరీ వివరించాడు.

డాలర్ దేశాలకు బదులుగా స్టర్లింగ్ ప్రాంతాలకే మన సరుకులు అమ్మాలనే ఆసక్తి ఇప్పటి పరిస్థితులలో ఆర్థికంగా తనవవ్పా, ఇండియాకు పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన బాటి యంత్ర సామగ్రిని ఇవ్వడంవల్ల ముందుముందు మనకే లాభదాయకమని మిస్టర్ అమెరీ తెలి వివరించాడు.

ఈ సమస్యను గురించి లండన్, కేంబ్రిడ్జి ఎకనామిక్ సర్వీసెస్ పత్రికలో ఆగస్టు సంచికలో కూడా దీనిని గురించి ఒక వ్యాసం ప్రచురించబడింది.

బ్రిటన్‌ను ఒత్తిడిపెట్టడం అమెరికా అభిమతం కాదట

వాషింగ్టన్, ఆగస్టు 20—

తాను ఒత్తిడిపెడుతున్నట్లు అపోహపడడానికి ఎవరికి అవకాశమీయకూడదనే వుద్దేశంతో వచ్చే సెప్టెంబర్‌లో ఇక్కడ జరగగల ఆంగ్లో-అమెరికన్-కెనేడియన్ ఆర్థికసంభాషణల సందర్భంలో బ్రిటన్ డాలర్ విషమ పరిస్థితిని తొలగించవలసే నిమిత్తం అమెరికా ఎట్టి సూచనలను చేయబోదని ఇక్కడి పరిశీలకవర్గాలలో విశ్వసించబడుతున్నది

ఈ సందర్భంలో, సూచనలు చేసే భారం బ్రిటిష్ ప్రతినిధి వర్గానికే విడిచిపెట్టబడుతుంది.

ఆర్థిక సమావేశంలో బ్రిటన్ ఈ క్రింది సూచనలను చేయగలదని అనధికార వర్గాలద్వారా తెలుస్తున్నది:—

(1) నిల్వచేసుకొనే నిమిత్తం అమెరికా రబ్బరు, తగరం మున్నగు వస్తువులను స్టర్లింగ్ ప్రాంతంనుంచి అధికంగా కొనవలసిన అగత్యం. (2) బ్రిటిష్ సరుకులపై అమెరికా విధించే సుంకాల తగ్గింపు; బ్రిటిష్ నౌకలతో పోటీ చేసే అమెరికన్ నౌకల సబ్సిడీల తగ్గింపు (3) స్టర్లింగ్ ప్రాంతాలనుంచి వచ్చే సరుకు ధరల విషయమై పూచీపడేనిమిత్తం అంతర్జాతీయ ఒడంబడికలు (4) బంగారంధర హెచ్చించబడాలని కోరుతూ దక్షిణాఫ్రికా చేసిన సూచన.

ఇటీవలం కొద్దివారాలుగా స్టర్లింగ్ విలువ తగ్గింపు బ్రిటన్ ప్రాతికూల్యం ప్రబలతరమైనదని పరిశీలక వర్గాలవారు స్పష్టం చేస్తున్నారు. అదే విధంగా, బంగారంధర హెచ్చించబడాలని బ్రిటన్, దక్షిణాఫ్రికాలు చేస్తున్న సూచనవల్ల అమెరికా ప్రాతికూల్యం హెచ్చుతున్నదనికూడా వీరు చెబుతున్నారు.

విదేశాలలో పెట్టుబడి పెట్టడానికి అమెరికన్‌ల కుతూహలం

అమెరికా ఉపవిదేశాంగమంత్రి వివరణ

వాషింగ్టన్, ఆగస్టు 19—

అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి మిస్టర్ జేమ్సు వెబ్, ప్రజాప్రతినిధి బ్యాంకింగ్, కరెన్సీ కమిటీ ముందు, బడుగుదేశాలకు ఆర్థిక సహాయానికి ప్రెసిడెంట్ ట్రూమన్ చతుస్సూత్ర ప్రణాళికను అమలు జరపడానికి తయారు చేయబడ్డ బిల్లుపై సాక్ష్యమిస్తూ అమెరికా పౌరులు విదేశాలలో ప్రయివేటుగా 250 కోట్ల డాలర్లను పెట్టుబడి పెట్టడానికి సంసిద్ధంగా వున్నారని అన్నాడు

కమ్యూనిస్టుల ఉద్ధృతం హెచ్చుగావున్న దేశాలలో అమెరికా సహాయంవల్ల ప్రజాస్వామ్యం పెంపొంద గలదని ఆయన అన్నాడు.

ఇండియా పారిశ్రామిక వేత్తల ప్రణాళికలు

విదేశీయ వర్తకుల నిరాశ

లండన్, ఆగస్టు 17—

"ఇండియా ఆర్థిక స్థితిని గురించి ఆశాజనకంగా చెప్పడానికి లేదు. అయితే అనేక రంగాలలో జరుగుతున్న అభివృద్ధి సూచనలను గుర్తించక తప్పదు" అని ఇండియా ప్రభుత్వం మాజీ - వాణిజ్యశాఖా మంత్రి శ్రీ సి హెచ్. భాభా నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరితో మాట్లాడుతూ అన్నారు.

అనేకమంది ఇండియన్ పారిశ్రామిక వేత్తలు ఎంతో గొప్పగా తలపెట్ట చెబుతూ, చివరకు ఒక్క ప్రణాళికను కూడా అమలులో పెట్టడంలేదనే విషయాన్ని అనేకమంది విదేశీయ వ్యాపారులు తనతో చెప్పారని కూడా ఆయన అన్నాడు. అనేకమంది సంస్థానాధిపతులు పరిశ్రమలలో పెట్టుబడులు పెడుతుండడంవల్ల శ్రీ భాభా తన సంతోషాన్ని తెలియచేశాడు.

కరాచీ కల్లోలం సందర్భంగా 40 మంది అరెస్టు

కరాచీ, ఆగస్టు 20—

ఆగస్టు 15 వ తేదీన కరాచీలోని ఇండియా హైకమిషన్ కార్యాలయం ముందు జరిగిన సంఘటన సందర్భంగా ఇంతవరకు 40 మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

గత రాత్రి 16 మందిని ప్రజారక్షణ శాసనం క్రింద పోలీసులు అరెస్టు చేశారు.

కాశీ సంస్థానం

లక్నో, ఆగస్టు 20—

దసరా పండుగల అనంతరం కాశీ సంస్థానం యు. పి. లో విలీనం చేయబడగలదని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

కొందరు మంత్రులపై ఆరోపణలు

సంయుక్త పరిశీలన సమాప్తి

మద్రాసు, ఆగస్టు 20—

కొందరు మంత్రులపై చేయబడిన ఆరోపణల సందర్భంలో ప్రధాని కుమారస్వామిరాజా, మాజీ ప్రధాని శ్రీ ప్రకాశంపంతులుగారు జరుపుతున్న ప్రభుత్వ దస్త్రాల సంయుక్త పరిశీలన నేటి సాయంత్రం పొద్దుపోయిన తరువాత పూర్తియింది.

ఆ తరువాత ప్రధాని పత్రికా విలేకరులతో సంభాషిస్తూ నేడింకా తాను పదిహేనురోజులు వర్యటనకు వెళుతున్నానని, తిరిగి వచ్చిన వెంటనే కాంగ్రెస్ హైకమాండ్‌కు తన పరిశీలనా ఫలితాలను గురించి ఒక నివేదికను అందచేయగలనని అన్నారు. ఈ సందర్భంలో అనేక ఫైల్లును పరిశీలించవలసి వున్నందున హడావిడిగా వివిధరపడడంవల్ల కలుగగల ప్రయోజనం ఏమీవుండదనే సంగతిని మనం మనస్సులో వుంచుకోవాలని కూడా ఆయన అన్నారు.

ప్రకాశం పంతులుగారు, మీరుకలిసి సంయుక్తంగా దర్శించగలరా అని ప్రశ్నించగా ప్రధాని ఇలా అన్నారు: "ప్రభుత్వదస్త్రాల సంయుక్త పరిశీలన పూర్తియింది. అయినా ఒకటి రెండు విషయాలపై వివరాలను తెలుసుకోవడానికి ప్రకాశంగారు సోమవారంనాడు తన ప్రతినిధిని ఒకరిని సెక్రటేరియట్‌కు పంపగలరని చెప్పారు."

శ్రీ ప్రకాశం పంతులుగారు విలేకరులతో ప్రసంగిస్తూ ప్రభుత్వ దస్త్రాల సంయుక్త పరిశీలన దాదాపుగా ముగిసిందని, ఇందుకోసమని ఇకతాను ప్రధాని కుమారస్వామిరాజాతో సమావేశం కాబోవడంలేదని అన్నారు.

రేపు 23 వ తేదీ సమావేశానికి మీ నివేదికను అందచేస్తారా అని ఒక విలేకరి ప్రశ్నించగా వ్యవధి చాలనందున అది సాధ్యంకాదని శ్రీ ప్రకాశంగారు అన్నారు. పైగా తమ నివేదికను యావత్తు వర్కింగ్ కమిటీకి కాక ముగ్గురు సభ్యులుకల అగ్రనాయక సంఘానికే సమర్పించగలమని కూడా ఆయన వివరించాడు.

ఇంకా కొన్ని విషయాలకు సంబంధించిన వివరాలను సేకరించడంకోసం తన ప్రతినిధిని ఒకరిని సోమవారంనాడు సెక్రటేరియట్‌కు పంపగలనని శ్రీ ప్రకాశంగారు అన్నారు.

ప్రభుత్వ పత్రాల సంయుక్త పరిశీలన నేటి ఉదయం 11.30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6.40 వరకు కొనసాగింది. సాయంత్రం అయిదు గంటలకు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రధాని గదిలోకి వెళ్ళారు.

కొన్ని ఆరోపణల సందర్భంలో ప్రభుత్వ పత్రాల పరిశీలన జరిగేటప్పుడు కొంచెం దగ్గర వుండవలసిందని తనకు పిలుపువచ్చిందని శ్రీ కాళేశ్వరరావుగారు విలేకరులతో అన్నారు.

ప్రధాని కుమారస్వామిరాజా — ప్రకాశం పంతులుగార్ల సంయుక్త పరిశీలన ఆగస్టు 3వ తేదీని ప్రారంభమైంది. మొత్తం మీద వీరు యిరువది రోజులకలిసి పరిశీలించారు.

శ్రీ కె ఆర్. కరంత్, శ్రీ టి. విశ్వనాథం గార్లు ఈ పరిశీలనలో మొదటినుంచి పాల్గొన్నారు

1వ పేజీ తరువాయి

రాజ్యాంగపరిషత్తు

కారం పార్లమెంటు దిగువ సభకే వుండాలని శ్రీ సిబ్బన్‌లాల్ సక్సేనా ప్రతిపాదించారు.

శ్రీ ఆర్. కె. సిధ్వా డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదనను బలపరిచారు.

శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ ప్రతిపాదనను బలపరుస్తూ అధ్యక్షుతంతే "పార్లమెంటుకు బాధ్యత వహించిన మంత్రివర్గం" అనే విషయం మరచరాదన్నారు. అందుచేత ఒక వ్యక్తిచేతిలో సర్వాధికారాలు పెట్టబోవడం లేదని, ఈ విషయం గమనిస్తే విమర్శలకు తావుండదని చెప్పారు దేశభద్రతపైనే వ్యక్తిస్వాతంత్ర్యం ఆధారపడి వుంటుందని, ప్రజాస్వామ్యం నశించకుండా కాపాడాలంటే ఈ సూత్రం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

ఈ సూత్రాన్ని విమర్శించినవారి అభిప్రాయాలకు తాను వ్యతిరేకిని కానని చర్చకు సమాధానం చెబుతూ డాక్టర్ అంబేద్కర్ అన్నారు. ఇంత ముఖ్యమైన సూత్రాన్ని చర్చించేటప్పుడు సావధానంగా వుండటం, కొంతఆవేశాన్ని ప్రదర్శించడం అనుచితం కాదన్నారు. కాని సభ్యుల సవరణలను అంగీకరించవలసిన అవసరం కలదని తాము భావించడంలేదని చెప్పారు

అత్యవసర పరిస్థితులలో ప్రాథమిక హక్కులను రద్దుచేయకతప్పదని సభ్యులతో అధికారంలో అంగీకరించారని, పోతే ఈ రద్దు ఎంతకాలం అమలులో వుండాలనే విషయంపైన, రద్దుచేసే అధికారం అధ్యక్షునిదా, లేక పార్లమెంటుదా? అనే విషయంలోనే భేదాభిప్రాయాలు కలవని ఆయన చెప్పారు.

అమెరికాలో కాంగ్రెసుతోపాటు ప్రెసిడెంటుకు కూడా హెబియస్ కార్పస్ హక్కును రద్దుచేసే అధికారం కలదని, అమెరికన్ రాజ్యాంగ విధానాన్ని అనుసరించే ఇక్కడకూడా అత్యవసర సమయాలలో విశేషాధికారాలు ప్రసాదించబడుతున్నాయని చెప్పారు అమెరికన్ ప్రెసిడెంటువలె కాక మన అధ్యక్షుడు పార్లమెంటుకు బాధ్యతవహించిన మంత్రివర్గం సలహామైన మాత్రం వ్యవహరించగలరని వివరించారు.

తర్వాత డాక్టర్ అంబేద్కర్ వివిధ సవరణలను సమీక్షచేసి సవరణల వుద్దేశాలకు అనుగుణంగానే సూత్రం రచించబడినదని చెప్పారు. ప్రెసిడెంటు ఉత్తరువులనుమార్చే అధికారం పార్లమెంటుకు కలదని, పార్లమెంటులో ప్రతిపాదించబడిన కాలపరిమితి రెండు నెలలు ఒక నెలా అని తర్కించేవానికంటె "సాధ్యమైనంత త్వరలో" అని సూత్రంలో పేర్కొనడమే ఉచితంగా వున్నదని ఆయన వివరించారు.

పిమ్మట కొన్ని సవరణలను ఉద్యమిం ఉపసంహరించుకున్నారు. మిగిలినవాటిని ఓడిపోయాయి. 280 వ సూత్రం ఆమోదించబడినదని ప్రకటించగానే శ్రీ హెచ్. వి. కామత్ లేచి 'ఇది సిగ్గుతో తలలువంచుకోవలసిన రోజు దుఃఖించతగినదినం భగవంతుడు భారత ప్రజలను రక్షించుగాక" అని అన్నారు.

రజ్వీ కేసు: అప్రూవర్ యింట దొరికిన కత్తిని గురించి ప్రశ్నోత్తరాలు

ఇదివరలో అసీర్ ఒక కూలీని హత్య చేశాడని డిఫెన్సు ప్లీడరు బకర్ హుస్సేన్ ఆరోపణ

సికింద్రాబాదు, ఆగస్టు 20—

షోయెబుల్లాఖాన్ హత్యాభియోగం సందర్భంలో కాశింరజ్వీని తదితరులను విచారణ జేస్తున్న స్పెషల్ ట్రిబ్యునల్ సమక్షంలో అప్రూవర్ అసీర్‌ను ముద్దాయిల తరఫు వకీల్లు నేడుకూడా క్రాస్‌పరీక్ష చేశారు.

హైదరాబాదు నగరంలోని ఎర్రెస్టు రజాకార్ దళానికి తాను అధ్యక్షుడనని, తన క్రింద రెండు వేలమంది రజాకార్ వాలంటీర్లు వుండేవారని, తన సిఫారసుపై దారుస్సలాంలోని రజాకార్ కేంద్ర కార్యాలయం వీరందరికీ ఆయుధాలను యిచ్చేదనీ అసీర్ అన్నాడు.

క్రాస్‌ పరీక్షలో అసీర్ ఇంకా క్రింది విధంగా చెప్పాడు:

"కొద్దిమంది రజాకార్లకుగల ఆయుధాలలో రివాల్వర్లుకూడా వున్నప్పటికీ, ఎవరికి రివాల్వర్లుగాని, కత్తులుగాని, బల్లెములుగాని, తుపాకులు మున్నగునవిగాని నేను సిఫారసు చేసినట్లు నాకు జ్ఞాపకంలేదు.

"నేను సమిష్టి కుటుంబంలో వాడను." నాకు తలితండ్రి, ముగ్గురు సోదరులు, ముగ్గురు సోదరీమణులు. మేమంతా ఒకయింటనే వుంటున్నాము.

"మా దాయలుకూడా మా యింటిలోనే వుంటున్నారు. మా తండ్రితప్ప మిగిలిన వారందరు కూడా రజాకార్ సంస్థ సభ్యులే.

"కొన్ని వార్డుల ప్రెసిడెంటుల దగ్గర ఆయుధాలు వున్నప్పటికీ, వార్డు ప్రెసిడెంటులందరి దగ్గర ఆయుధాలు వుండవలసిన అవసరం లేదు.

"షోయెబుల్లాఖాన్‌ను హత్య చెయ్యాలని కాశింరజ్వీ యిచ్చిన ఉత్తరువు గురించి నేను మా తండ్రితో సలహా చెయ్యలేదు. ఎందుకంటే, మా తండ్రితో సలహా చేసివుంటే, నాకు మాన్యుడైన నాయకుని ఆదేశాన్ని నెరవేర్చి వుండేవాడను కాను.

"మా నాయకుని అభిమతాన్ని జయప్రదంగా నెరవేర్చుకున్న రజాకార్లతో మాత్రమే సలహా చేశాను.

"షోయెబుల్లాఖాన్ హత్యకు పూర్వం మక్కా పేటలో రజాకార్లు రెండు మూడు సార్లు ప్రదర్శనలు జరిపారు నేను వాటిలో పాల్గొన్నాను. హైకమాండ్ ఉత్తరువు ననుసరించి, ఈ ప్రదర్శనలకు రజాకార్లు ఆయుధాలను తేవడం నిషేధించబడింది.

"కాశింరజ్వీకి 1948 డిసెంబరులో నేను బహూకరించిన కొరాన్, ఖడ్గం, రజిత పేటికలను మూసార్టులో పోగు చేసిన చందాలతో కొన్నాము. ఈచందాలు మొత్తం 7000 రూపాయలయ్యాయి. ఖడ్గం ఖరీదు 700 రూపాయలు రజిత పేటిక ఖరీదు 300 రూపాయలు. కొరాన్ ఖరీదు 100 రూపాయలు. మిగిలిన ధనంతో సభ యేర్పాటు చెయ్యబడింది.

"మా చెల్లెల్ని హైదరాబాద్ సైన్యంలో కాప్టెన్ అయిన నజీర్ అలీకి యిచ్చి చేసిన వివాహం, కాశిం రజ్వీకి సన్మానం యివ్వబడిన ఏడు నెలల పిమ్మట జరిగింది. చందాలోని ధనం అపహరించి మా సోదరి వివాహం చేశాననడం పూర్తిగా అసత్యం.

"నాకు అప్పులు వున్నాయనీ, ఈ సన్మానసభ పిమ్మటనే వాటిని తీర్చాననీ అనడం కూడా సర్వ అబద్ధం."

తన తండ్రిని గురించి డిఫెన్సు ప్లీడరు చెబుతున్నది నిజంకాదని అతడు ఇదివరకు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు అనీ తన ఉద్యోగానికి రాజీనామా యిచ్చాడుగాని విశ్వాస ద్రోహానికి డిస్మిస్ చెయ్యబడలేదనీ అన్నాడు.

డిఫెన్సు ప్లీడరు ఇంకా అడిగిన ప్రశ్నలకు అప్రూవర్ అసీర్ క్రిందివిధంగా చెప్పాడు:

"మా నాయకుడు కాశింరజ్వీ నాపైన ఎన్నడు ఎట్టి ఆరోపణ చెయ్యలేదు. ఎట్టి పంచాయిషీ అడగలేదు.

"షోయెబుల్లాను ఖూనీ చేసిన వెంటనే రెండవ ముద్దాయి మునీమ్‌నుంచి పిస్తలును తీసుకొన్నాను. దాన్ని రజ్వీ ప్రయివేటు కార్యదర్శి వజీర్ అహమ్మద్ ఖాన్‌కు పంపివేశాను.

"కాని, ఒకటవ ముద్దాయి మాయింట దిగవిడిచిన కత్తిని, నాకు వచ్చుకున్న జంకులో రజ్వీకి పంపివెయ్యడం మరచిపోయాను.

"నేను రజ్వీ యింటికి వెళుతున్న సమయంలో ఆ కత్తి గదిలో వుండిపోయింది. దానిని అవతల పారవెయ్యాలని నాకు తోచలేదు.

"కత్తిని రజ్వీకి పగటిపూట పంపడం ప్రమాదకరమని నేను అనుకోలేదు.

"మా నాయకుడు నన్ను రక్షించగలడని అభయం యివ్వడంచేత నేను భయపడలేదు.

"వజీర్ అహమ్మద్‌ఖాన్ సోదరుడు అలీ మహమ్మద్‌ఖాన్‌ను నేను ఎరుగుదును. ఖూనీ జరిగిన పిమ్మట నేను ఇకడినే లేశాను. అతను తన సోదరుడు వజీరు (రజ్వీ కార్యదర్శి) "ఖానాఖాన్"నుంచి పిలిచాడు.

"నేను వజీర్‌ను కాంపౌండ్‌లో ప్రక్కకు పిలిచి, పిస్తలును యిచ్చి, ఖూనీ వివరాలను తెలియచేశాను"

ఖూనీ జరిగిన నాటికి రజాకార్ సంస్థకు ఆయుధు లక్షలమంది సభ్యులు వున్నట్లు తను చెప్పి పెట్టలేదని, రజాకార్ కార్యాచరణ సంఘం ప్రెసిడెంటు ప్రకటనను పురస్కరించుకొని చెప్పవచ్చునని, ఒప్పుకున్నాడు. కార్యాచరణ సంఘం వారివద్ద రజాకార్ల పేరుకావితాలు వుండేవన్నాడు

ఇంకా క్రింది విషయాలు తెల్పాడు:

"ఇండియా ప్రభుత్వం పోలీసుచర్యలు షోయెబుల్లాఖాన్ హత్యజరిగిన సుమారు నెలరోజుల తరువాత ప్రారంభమయినది. పోలీసు చర్యలు ప్రారంభంకాగా నేను రహస్యంగా దాక్కున్నాను.

"ఎక్కడెక్కడ వున్న రజాకార్లు అరెస్టు చెయ్యబడుతున్నారు.

"కాశిం రజ్వీని మజ్లిస్-ఇత్తిహాదుల్-ముస్లిమీన్ అధ్యక్షుడుగా ఎన్నుకోగానే, ఆ సంస్థ కార్యదర్శి యామిన్ జబేరీ తన పదవినుంచి విరమించాడు. ప్రెసిడెంటు తన యిష్టం వచ్చినవారిని కార్యదర్శి వర్గులుగాను, కార్యదర్శిగాను నియమించడానికి అధికారం కలదు. గనుక అతడు పదవి విరమణ చేశాడు.

"ఖూనీ జరిగిన సందర్భంగా మొదట అరెస్టు చెయ్యబడిన యూసఫ్, మునీం, రజాలకు హత్యా దారాలన్ని అప్పగించరాదన్నారు. నాకు తెలిసి పోగలదు గనుక వారిని వినియోగించరాదన్నాడు.

"నేను కాలేజీనుంచి వచ్చిన తరువాత మొదట సిర్పూర్ పేపర్ మిల్లులో పనిచేశాను. పిమ్మట, స్థానిక స్వపరిపాలన శాఖలో పనిచేశాను. అక్కడినుంచి నన్ను ఏ. ఆర్. పి. కి బదిలీచేశారు.

"అభ్యుదయ రచయితల రజ్వీతో టీ తాగుతున్న సమయంలో రజ్వీ సోదరుడు తమ్ముడు మోర్వీ మహమ్మదుఖాన్ కూడా అక్కడేవున్నాడు.

రజ్వీ ప్లీడర్లలో ఒకడైన బకర్‌హుస్సేన్, అసీర్‌ను క్రాస్ పరీక్ష చెయ్యడం ముగిసింది.

ప్రశ్నలకు సరియైన సమాధానాలు యివ్వడాన్ని తప్పించుకోవాలని అసీర్ ప్రయత్నిస్తున్నట్లు ఒక సందర్భంలో కోర్టువారికి ఫిర్యాదుచేశాడు.

బకర్‌హుస్సేన్ క్రాస్‌పరీక్ష పిమ్మట, రెండవ ముద్దాయి పీటరు దావూద్‌ఖాన్. అప్రూవర్‌ను సుమారు 20 నిముషాలసేపు పరీక్షచేశాడు అతడడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ అసీర్ యిలా అన్నాడు:

"షోయెబుల్లాఖాన్ హత్య జరిగిననాటికి మునీంఖాన్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ పరీక్షకు చదువుతున్నాడు. అతడు పరీక్షలకు చదువుతున్నాడని నాకు తెలుసు. అయినప్పటికీ, షోయెబుల్లాను హత్యచెయ్యడానికి అతడే ముందుకువచ్చాడు.

"ఆ తరువాత, పోలీసు చర్యలు ప్రారంభమైనప్పుడు అంబంపూరు రంగానికి వెళ్ళడానికి అంగీకరించాను. తన పుస్తకాలను కూడా తీసుకు వెళ్ళాడు.

"ఇమ్రోజ్ పత్రికలో తనను విమర్శించిన వ్యాసాలలో దేనినీ రజ్వీ నాకు చూపలేదు. నేను అడగనూలేదు.

"నేను ఏ ఆయుధాలను అప్పచెప్పుకోలేదు పోలీసు చర్యల పిమ్మట మాయింటి సోదా చెయ్యబడినప్పుడు ఏ ఆయుధం దొరకలేదు.

"మునీమ్‌ఖాన్ దగ్గర ఏ ఆయుధమైనా వున్నదేమో నాకు తెలియదు.

"షోయెబుల్లాను ఖూనీ చెయ్యడం గురించిన ప్లానుల సందర్భంలో నేను రజ్వీని మూడుసార్లు మాత్రమే కలుసుకున్నాను.

"ముషీరాబాద్ ప్రాంతంలో నేను ఒక కూలీని హత్యచేశాననడం అసత్యం. ఇటువంటి నేరారోపణనాపై ఎన్నడూ జరగలేదు."

కోర్టుకు పోలీసువారితో కలిసి వస్తున్నావా అని ప్రశ్నించగా, తనకు వాహన మేదీలేదనీ, అందుచేత పోలీసువారి కారులో రావడమే తనకు ఇష్టంగా వున్నదనీ అన్నాడు.

స్పెషల్ ట్రిబ్యునల్ జడ్జీలు తిరిగి సోమవారం నాడు విచారణ సాగించగలరు.

నేను విచారణ ముగియడానికి పూర్వం ట్రిబ్యునల్ ప్రెసిడెంటు జె. ఎ. పింటో అప్రూవర్‌ను కొన్ని ప్రశ్నలడిగారు. ఆయన తనసందేహాలను నివర్తి చేసుకోడానికే ఈ ప్రశ్నలు వేశారు. పింటో ప్రశ్నలకు అసీర్ క్రిందివిధంగా చెప్పాడు.

"నాకు వివాహం అయింది. ముగ్గురు పిల్లలు కూడా.

"కాశిం రజ్వీ సన్మానం యివ్వబడిన సభలో సన్మానపత్రాన్ని నేనే చదివాను. రజత పేటిక మీద, షోయెబుల్లాను ఖూనీ చేసిన కత్తిమీద ప్రత్యేకమైన గుర్తులు వున్నవేమో నేను పరిశీలించలేదు.

ఒకకత్తి అసీర్‌కు చూపబడగా, షోయెబుల్లాను హత్యచేసిన ఆయుధం అదే అవునోకాదో తనకు సరిగా గుర్తులేదనికూడా అన్నాడు. అయితే, షోయెబుల్లాను హత్యచేసిన కత్తి అదేలాగు వుండగలదని తనమ్మకమన్నాడు.

కాశిం రజ్వీకి సన్మానం చెయ్యడానికిపూర్వం 7000 రూపాయలు ఖర్చు కాగలవని అందరూ వేశామని. డబ్బు బాధ్యత ప్రెసిడెంటుది కనుక, సరిగా ఎంత వసూలయినదో తనకు తెలియదనీ, సరిగా ఎంత ఖర్చు అయినదో కూడా తనకు తెలియదనీ అసీర్ అన్నాడు.

ఇంకా క్రింది విధంగా చెప్పాడు:

"ఖూనీ జరిగిననాడు రాత్రి రెండవ, మూడవ ముద్దాయిలు మునీంఖాన్, మోషిన్ రజాలు మాయింటికి కారుకోసంకో వచ్చారు. దోపీలు పరించలేను. వాటిని ఎక్కడ పెట్టారని నేను వారిని అడగలేను.

"నాస్టేటుమెంటును నేను పోలీసు వారికి యిచ్చిన 1948 అక్టోబరు 15వ తేదీన కాక మరునాడు రికార్డు చేసుకోబడింది.

"హత్యకు ఉపయోగించబడిన కత్తి మాయింటిలో తొమ్ముగులో వున్నదిగాని తొమ్ముగు రేయింతా కాదు.

"మాకు ఆస్తిలేదు కనుక, నన్ను విడిపించడానికై 5,000 రూపాయలను జామీను యిచ్చే నిమిత్తం మామయ్య ఇల్లు తనఖా పెట్టబడింది.

తనక్రిందగల 200 మంది రజాకార్లు ముఖ్యంగా బలెముఖ వదిలలో పరంపు తుపాకులను కలిగి వున్నారని అసీర్ చెప్పాడు.

కాశిం రజ్వీ తరఫున వాదించవచ్చిన ప్లీడర్

అవసరంలేదని ముద్దాయి ప్రకటన

(మన విలేకరి)

సికింద్రాబాదు, ఆగస్టు 20—

షోయెబుల్లాఖాన్ హత్యాభియోగంలో కాశిం రజ్వీని, తదితరులను విచారిస్తున్న స్పెషల్ ట్రిబ్యునల్ కోర్టులో నేడు అందరికి విస్మయం కలిగించే సంఘటన జరిగింది

చెన్నపట్నంలో లాయర్ శ్రీకోట సుబ్బారావుగారు కోర్టుకువచ్చి రజ్వీతరఫున వాదించడానికి తనకు అనుమతి విస్తుందవలసిందిగా కోర్టువారిని కోరారు.

ఇటీవల లండన్‌నుంచి హైదరాబాద్‌కువచ్చి, తిరిగి వెళ్ళిన మిస్టర్ జి డి. రాబర్ట్సు తన కొరకు లేఖ వ్రాసినాడనీ, తనకు (రాబర్ట్సుకు) ఉద్దార్ రాక పోవడంచేత రజ్వీతరఫున వాదించే అవకాశం చేకూరలేదని, అందుచేత తనను (సుబ్బారావుగారు) వాదించవలసిందిగా ఆ లేఖలో రాబర్ట్సు వ్రాసినాడని అన్నాడు.

హైదరాబాద్‌లోని కాలేజీలో తాను చిన్నప్పుడు చదువుకున్నాననీ, ఉర్దూవచ్చుననికూడా శ్రీ సుబ్బారావుగారు ఈ సందర్భంలో కోర్టువారికి తెలియజేశారు.

అంతట అనివంగా ఒక దరఖాస్తు పెట్టుకోవలసిందని, సోమవారమో లేక మంగళవారమో దానిని విచారించ గలనని ట్రిబ్యునల్ అధ్యక్షుడు మిస్టర్ జె. ఎ పింటో చెబుతూ వుండగా ముద్దాయి కాశిం రజ్వీ లేచి నిలబడి, ఆ వచ్చిన ప్లీడర్‌ను తాను ఎరుగనని, తన తరఫున వాదించడానికి వచ్చినందుకు ధన్యవాదాలుమాత్రం చెప్పగలను గాని, ఆయనసహాయం తన కవసరంలేదని అన్నాడు.

కాశిం రజ్వీ ప్లీడరన్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

జిన్నా సేకరించిన ముస్లింలీగ్ నిధి

సింధుకోర్టులో దావా

కరాచీ ఆగస్టు 20—

ఆల్ ఇండియా ముస్లింలీగ్ మాజీ ధర్మకర్తయైన ఎం. ఎ. జిన్నా సేకరించిన నిధి పూర్తిగా తమకు రావాలని పాకిస్తాన్ ముస్లింలీగ్ కార్యదర్శి నిన్న సింధు చీఫ్‌కోర్టులో దావా వేశాడు.

ఈ నిధి 24 లక్షల రూపాయలవరకు జిన్నా పేరుతో వున్నది. ఆయన మరణానంతరం ఈ నిధి ధర్మకర్తలుగా పాకిస్తాన్ ప్రధాని లియాకత్ ఆలీఖాన్, జిన్నా చెల్లెలు ఫాతిమాజిన్నా నియమింపబడినారు.

ఈ నిధి అనేకరపాలుగా అనేక సమయాలలో సేకరించబడినందువల్ల మొత్తం నిధినంతా పాకిస్తాన్ ముస్లింలీగుకు జమకట్టవలెనా లేక కొంతభాగాన్ని మాత్రమే జమకట్టవలెనా కోర్టువారు నిర్ణయించవలసి వుంటుంది.

బొంబాయి జెయిలులో కమ్యూనిస్టుల ప్రదర్శనం

అదనపు పోలీసుదళాల కాపలా

బొంబాయి, ఆగస్టు 20—

జెయిళ్ళ ఇన్‌స్పెక్టర్-జనరల్ అర్ధంతు పిలుపుపై సెంట్రల్ బొంబాయికి ఆర్థర్ రోడ్ జెయిలుకు సాయుధ పోలీసుదళం పంపించబడింది.

ఈ విషయాన్ని గురించి అధికారపూర్వకంగా వివరాలేమీ తెలియరాలేదు.

కాని, జెయిల్ ఇన్‌స్పెక్టర్-జనరల్ మామూలుగా వెళ్ళగా అక్కడవున్న కమ్యూనిస్టు డిటెన్యూలు వివాదాలుచేస్తూ వ్యతిరేక ప్రదర్శనం జరిపారని, అందువల్ల జైలులో పోలీసు సిబ్బందిని ఇనుమడించి, జెయిలు గేట్లవద్ద సాయుధదళాలు కూడా వుంచబడినవని వదంతులు వున్నది.

బదరీనాథ్‌లో వరదలు

23 మంది మంది మరణం

బదరీనాథ్, ఆగస్టు 20—

బదరీనాథ్ మార్గంలో మొన్న వచ్చిన వరదల ఫలితంగా మరణించిన 23 మంది శవాలను అన్వేషక దళాలవారు వెలికితీశారు. ఈ మరణించిన వారిలో ఇద్దరు దుకాణదారులు, ఇద్దరు పాకీవారు. మరికొందరు యాత్రికులు సంబైమంది మునిగిపోయారు. అందులో 17 మంది వరదలో కొట్టుకుపోయారు. నాలుగు దుకాణాలు వరద పాలయ్యాయి. ఈ సందర్భంలో 7,0,0 రూపాయల నష్టంవచ్చినట్లు అంచనా వేయబడింది.

హిందూ మహాసభనుంచి రాజీనామా

జబల్పూర్, ఆగస్టు 19—

ఇటీవల జరిగిన మునిసిపల్ ఎలక్షన్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిని ఓడించిన హిందూ మహాసభ నాయకుడు ద్వారకాప్రసాద్ శ్రీవాస్తవ మహాసభనుంచి రాజీనామాచేసి కాంగ్రెసులో ప్రవేశించారు.

సర్దార్ మోహన్‌సింగ్

కలకత్తా, ఆగస్టు 20—

లోగడ పీడదుగా ఖ్యాతిగాంచి, ఇటీవల యూనైటెడ్ పంజాబులో దేశసేవక్ పార్టీని స్థాపించిన సర్దార్ మోహన్‌సింగ్ నేడు కలకత్తా వచ్చారు.

వామపక్షీయులసమైక్యతకై కలకత్తాలో జరుగుతున్న సమాలోచనలలో ఈయన పాల్గొంటాడు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ "భారత ప్రజానీకానికే సర్వాధికారం, సమైక్యభారత ప్రజానీకానికి సర్వాధికారం" అని వెనుకొకసారి చెప్పిన మాటలనే తాను తిరిగి చెప్పగలనని ఆయన అన్నాడు.

షోయెబుల్లా వర్ధంతి

హైదరాబాద్‌లో ఆగస్టు 22 వ తేదీన షోయెబుల్లా వర్ధంతి జరపడానికి నిర్ణయించబడింది. ఆయనసమాధిపై పూలు వుంచడం, ప్రార్థనలు జరపడం ఈ కార్యక్రమం.

షోయెబుల్లాఖాన్ యింటివద్ద అన్నదానంకూడా జరుగుతుంది.

1949 విరోధినామ సంవత్సర

శ్రావణ బహుళ త్రయోదశి

సోమవారం ఆగస్టు 22-వ తేదీ

త్రయోదశి పగలు 3.20 గంటలవరకు పుష్యమి నక్షత్రం రాత్రి 11.22 గంటలవరకు వర్జ్యం. ఉ॥ 8.17 మొదలు 9.17 గంటలవరకు

AT HALF PRICE !

Special Independence Sacrifice

615

3 YEARS GUARANTEE
For each Time-piece and Wrist Watch for Accuracy and Durability

ALARM TIME-PIECE–
4" dial -.... Rs. 27/- Rs. 13/8
5" dial (Repeater Alarm) Rs. 36/- Rs 18/-
WRIST WATCH (Even sq)
Nickel case Rs 25/- Rs 12/8
Rolled gold Rs 32/- Rs 16/-
Centre Second Rs. 37/- Rs 18/8
-Do-R/gold Rs 44/- Rs 22/-
Postage Extra
YOUNG INDIA WATCH CO.
Post Box 6744 Calcutta 7

దగ్గు : ఆయాసం
ధాత్రీ ప్రభ



కఫం, దగ్గు, ఆయాసము, దమ్ము, ఎగశ్వాస, ఊపిరితిత్తుల బిగపట్టుట, గుండె దడ పోగొట్టును 20 దినముల సీసా రు. 6/- అప్పు 0-12-0 వేరు.
చరకాశ్రమం - పోస్టుబాక్సు 93
42, టౌను పోలీసుస్టేషను వద్ద - బెజవాడ 1
బ్రాంచీలు:—గుంటూరు, ఒంగోలు, నరసరావుపేట

లితో ప్రింటింగ్

అగ్గిపెట్టెల, సబ్బుల, తేయాకు, కాఫీ సోడా కేర్ పూమకీ సామగ్రి మున్నగువాటికి అన్ని రకాల లేబిల్సు.
సినిమాలకు ఇతర పరిశ్రమలకు అవసరమైన రకాలకు కావలసిన
వాల్ పోస్టర్లు
మా కాస్తుల. ముద్రణ విధుల మేము నిర్వహిస్తాము.
ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే క్రింది విలాసానికి వ్రాయుడు
ది కార్నేషన్ లితో వర్క్సు
పోస్టుబాక్సు నం. 2 శివకాశి, ఎస్. ఐ. ఆర్.

హిందీ నేర్చుకోండి:

మీరు చదవను, వ్రాయను, మాట్లాడను ట్యూటరు లేకుండానే "Self Hindi Teacher" ను చదివి సులభముగా హింది నేర్చుకొనవచ్చును. ఖరీదు రూ. 3/- పోస్టేజి అదనం 0-7-0
ఆర్డర్లు ఇంగ్లీషులో పంపవలెను.
DEEN BROTHERS, ALIGARH-17

పద్మా సిల్కు స్పెషల్

36" × 2½ గ.	కోటుకు ఒకటి	రు	3.8.0
40" × 3 గ.	..	.. రు	4.8.0
45" × 5 గ.	దోవతి చీర	.. రు.	10.0.0
45" × 6 గ.	..	.. రు	12 0.0
54" × 4 గ.	దోవతి	.. రు	12.0.0

ఉత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయవలెను పోస్టేజి, ప్యాకింగు అదనము
అవసరములేనివారు ఆర్డరు ఇవ్వవద్దు
చీరలు అన్ని రంగులలో గలవు. దావులకి ఫోటో గల 12 × 12" తేలు డమాసు 1 టికి 0-12-0 పంపిన స్టాంపులు పంపవలెను పైరేట్లు తే 1-8-49 నుండి 30-8-49 వరకు మాత్రం అమలులోవుండును.
PADMA WEAVING FACTORY
KOTTAR (S TRAVANCORE)

కొన్నికలు

ఈ కరాగాసము పోస్టు బిళ్ళలతోపాటు రూ 1-8-0 గనుక ముందుగా రూ 1-8-0 మనియార్డరు పంపినవారికే గ్రంథము పంపబడును వి.పి. లేదు వాణిజ్య డిపో. 280 ఎస్ప్లనేడ్, మద్రాసు.

కావలెను

పేపరు పంపాలు వసూలు చేయుటకు, ఆఫీసు పనిచేయుటకు సొంత సైకిలున్న గుమాస్తా కావలెను. జీతం నెలకు రు. 40/-. డిపాజిట్టు రు. 200/- చెల్లించాలి. పేపర్లు పంపిపెట్టుటకు, అమ్ముటకు పిల్లవాళ్లు కావలెను. నెలకు జీతం రు. 20/- డిపాజిటు రు. 50/-.
అడ్రసు:—
ఆంధ్రప్రభ ఏజెన్సీ ఆఫీసు,
2 వ లైను, బ్రాడీపేట, గుంటూరు.

టిటోకు మాస్కో హెచ్చరిక
"యుగోస్లావియాలో రష్యనులపై దౌర్జన్యాలను సహించబోము"
మరొక ప్రభుత్వ స్థాపన యుక్తమని సూచన

మాస్కో, ఆగస్టు 20—

యుగోస్లావియాలో "అమానుషంగా" హింసించబడుతున్న సోవియట్ పౌరుల హక్కులను పరిరక్షించే సందర్భంలో తాము మరింత తీవ్రచర్యలను తీసుకొనవలసివస్తుందని రష్యా నేడు మార్షల్ టిటోను హెచ్చరించింది.

బాంగ్‌కాక్‌లో కమ్యూనిస్టుల వైర్లెస్ యంత్రాలు
పోలీసుల స్వాధీనం

బాంగ్‌కాక్, ఆగస్టు 20—

ఆగ్నేయ ఆసియా కమ్యూనిస్టు చైనాలమధ్య వైర్లెస్‌ద్వారా సమాచారాలు పంపుతున్న రహస్య కమ్యూనిస్టువర్గానికి చెందినవారని అనుమానించబడిన చైనీయులనుంచి సయామీస్ పోలీసులు నేడు మరొక వైర్లెస్ ట్రాన్స్‌మిటర్‌ను, రిసీవర్‌ను వశపరచుకొన్నారు.

వారంరోజుల క్రితమే ఒక తొమ్మిదంతస్తుల మేడలో పోలీసులు ఇదే విధంగా ఒక వైర్లెస్ యంత్రాన్ని వశపరచుకొన్న వార్తను "ఆంధ్రప్రభ" ఈ వరకే ప్రకటించింది.

ఒక మిలిటరీ రేడియో ఇచ్చిన ఆదేశాన్ని అనుసరించి పోలీసులు బాంగ్‌కాక్ నగరం శివార్లలోని ఒక ఇంటిపై దాడి జరిపి వైర్లెస్ ట్రాన్స్‌మిటర్ ద్వారా వార్తలు పంపుతున్న ఒక చైనీస్ మహిళను అరెస్టుచేశారు.

ఈ దాడిలో వట్టుపడ్డ వస్తువులను పరిశీలించగా ఇందులో కమ్యూనిస్టులకు సంబంధం ఉన్నట్లు పోలీసుల అనుమానం దృఢపడింది.

యూగోస్లావ్ ప్రభుత్వానికి ఆగస్టు 18 వ తేదీని సోవియట్ ప్రభుత్వం పంపిన లేఖ పాఠాన్ని "టాస్" వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

యూగోస్లావ్ విదేశాంగమంత్రి అంతకుముందు అంటే జూలై 30 వ తేదీని తమకు పంపిన సందేశం "అసత్యమని", రాజకీయంగా నిరాధారమైనదని రష్యన్ ప్రభుత్వం తెగడింది.

యూగోస్లావియాలోని రష్యన్ పౌరులు ఖైదు చెయ్యబడుతున్నారని, హింసించబడుతున్నారని రష్యాచేసిన ఆరోపణలు సత్యదూరమని, తాము దర్యాప్తు చేసి కొన్న రష్యనులు ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు శిక్షను తప్పించుకొని పారిపోయివచ్చిన వైట్ రష్యన్ లండర్లని యూగోస్లావ్ విదేశాంగ మంత్రి తన సందేశంలో వివరించారు.

ఆస్ట్రియా, యూగోస్లావియాల ఆర్థిక, ప్రాదేశిక వివాదాలను గురించి పొగించిన ఉత్తర ప్రత్యుత్తరాల సందర్భంలోనే రష్యన్ పౌరులను హింసించడం విషయంలో కూడా ఉభయ ప్రభుత్వాల మధ్య సందేశాలు నడిచినవి.

ఈ సందేశాలు ఆగస్టు 12 వ తేదీని మార్షల్ టిటో, ఆతని ప్రభుత్వం కూడా సోవియట్ యూనియన్‌కు శత్రువులు అని మాస్కోనుంచి ఒక ప్రకటన జరగడంతో ముగిసినవి.

రష్యన్ ప్రభుత్వం నేడు చేసిన ప్రకటన ఈ విధంగా తెలుపుతున్నది:

(మిగతా 6 వ కాలంలో)

ఇస్లామిస్థాన్: మధ్య, సమీప ప్రాచ్య దేశాల వైముఖ్యం
ఇండియాతో చేర్చి ప్రాచ్యకూటమి నిర్మాణం సముచితమని సూచన

లండన్, ఆగస్టు 19—

సమీప, మధ్య ప్రాచ్యరాజ్యాలను కలిపి, ఒక ప్రాచ్యదేశాల కూటమిని స్థాపించాలనే సూచనపట్ల ఆ దేశాలవారు అనుకూలంగా వున్నట్లు తెలుస్తున్నది. కాని, ఇండియాను మినహాయించి కేవలం మతంప్రాతిపదికపై ఈ కూటమిని స్థాపించడానికి చాలా దేశాలు ప్రతికూలంగా వున్నాయి.

ఈ మధ్యనే పాకిస్థాన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు ఒక ప్రకటన చేస్తూ, పాకిస్థాన్‌తో సహా మధ్య ప్రాచ్య రాజ్యాలన్నీ కలిసి ఇస్లామిస్థాన్ స్థాపించడానికి కృషిచేయాలని, అందుకోసం త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకోసం ఇరాన్, ఇరాక్, సిరియా, లెబనాన్, టర్కీ, ఈజిప్టు, సౌదీ అరేబియా, ఎమెన్ దేశాలలో త్వరలో పర్యటన చేయబోతున్నాననికూడా ఆయన చెప్పాడు.

ఈ సందర్భంలో ఇరాక్‌లో అత్యధికమైన ప్రాబల్యంగల జాతీయ వ్యతిరేక పక్షం నాయకుడు సయ్యద్ మహమ్మద్ మహదీకూబాన్ రాయిటర్ విలేకరితో ఇలా అన్నాడు. "ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులలో చిన్న రాజ్యాలు ఒంటరిగా మిగిలిపోవడం సాధ్యంకాదని తేలిపోయింది. అందు చేత అరబ్ రాజ్యాలు, టర్కీ, పర్షియా, ఇండియా, పాకిస్థాన్‌లు కలిసి ఒక ప్రాచ్యదేశాల కూటమిగా ఏర్పడటం మంచిదని నా అభిప్రాయం. ఇస్లాం రాజ్యాలకూటమిని మాత్రమే స్థాపించడానికి కొందరు అంగీకరించరు. సైనికంగాను, రాజకీయంగాను, ఆర్థికంగాను సాంస్కృతికంగాను కూడా ఇండియాకు గల సంపద అపారమైనది. ఇండియాను మా కూటమిలో చేర్చడం మాకు క్షేమం" అని అన్నారు.

సిరియాకు చెందిన ఉపప్రధాని పనిచేసిన మీర్ ఆదిల్ అర్ సలాం ఇస్లాం రాజ్యాల కూటమిని పెంపొందించడం అవసరమన్నాడు.

ముస్లిం రాజ్యాలతోపాటు ఇండియా కూడా ఆర్థిక, సాంస్కృతికరంగాలలో కలిసి పనిచేయడం అవసరమని, గతం సమయంలో ఇండియా అరబ్ రాజ్యాలకు అండగా నిలిచి పనిచేసిందని, 'ఇస్లామిస్థాన్' అనే పేరువల్ల ఇండియాతోను, కొన్ని సమీప ప్రాచ్యదేశాలతోనుగల మిత్రత్వానికి నష్టం కలుగుతుందని లెబనాన్ ప్రధాని అన్నాడు.

"ఇస్లామిస్థాన్" స్థాపన ప్రముఖ్యం హర్షించదగినదే కాని ప్రస్తుతం సమయం అనుకూలంగా లేదని ఈజిప్టు నాయకులు భావిస్తున్నారు.

ఇస్లామిస్థాన్‌పట్ల తమ కేదీ ఆసక్తి లేదని పర్షియన్ రాజకీయవర్గాలవారు అంటున్నారు ఈ ప్రతిపాదన అధికారపూర్వకంగాలేదు కాబట్టి తన అభిప్రాయం తెలపడానికి ఇరాన్ విదేశాంగ మంత్రి నిరాకరించారు.

మధ్యప్రాచ్యంపై పెత్తనంకోసం అమెరికాకు పోటీగా బ్రిటన్ ఎత్తులు
రష్యాపత్రిక "రెడ్‌స్టార్" ఆరోపణలు

మాస్కో, ఆగస్టు 19—

మధ్యప్రాచ్యంలో పెత్తనంకోసం అమెరికా చేస్తున్న ప్రయత్నాలను విరోధించడానికి ఈజిప్టునుంచి పాకిస్థాన్‌వరకుగల దేశాలన్నిటిని కలిపి ఒకముస్లింసామ్రాజ్యం సమాఖ్యను ఏర్పరిచేందుకు బ్రిటన్ ప్రయత్నిస్తున్నదని సోవియట్ సైనికపత్రిక "రెడ్‌స్టార్" నేడు ప్రకటించింది. బ్రిటన్ అమెరికాల మధ్య ఈ స్పర్థ తీవ్రతరమైన కారణంగా బ్రిటన్ అమెరికాల కీలుబొమ్మలయిన సైన్యాధికారులు ఒకరితర్వాత మరొకరు సిరియాల ప్రభుత్వాధికారాన్ని కైవసం చేసుకొన్నారని "రెడ్‌స్టార్" పేర్కొన్నది.

ఇండొనీసియా సమస్యపై రౌండుటేబుల్ సభ
ఎజెండా నిర్ణయంపై చర్చల సంపూర్తి

హేగ్, ఆగస్టు 20—

ఇండొనీసియాపై మంగళవారంనాడు ప్రారంభం కానున్న రౌండుటేబుల్ సభ కార్యక్రమం విషయంలో అనుసరించవలసిన నిబంధనల మీద చర్చలు ముగిసి ఎజెండా పూర్తి అయినవి.

యుద్ధవిరమణ ఉత్తరువు విషయంలో ముందు దిక్కులు వుండగలవని తాము అనుకుంటూనే పుర్నామున్న మాటమీదనే ఎక్కువగా వ్యాఖ్యానిందడానికి సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధి వర్గాలవారు నిరాకరించారు.

యుద్ధవిరమణ ఉత్తరువును రిపబ్లికనులు తిరస్కరించారని చెప్పి ఆరోపణలుచేస్తూ డచ్ విదేశ వ్యవహారాలమంత్రి మిస్టర్ హెచ్. వాన్ మార్సెవీన్ వ్రాసిన లేఖ డచ్ పార్లమెంటులో చదవబడినపుడు రిపబ్లికనులు ఓంప్రతిపత్తిగా "ఇది నమమోదితం కానిపని" అని వ్యాఖ్యానించారు.

అయితే ఈ వర్తమానాన్ని డచ్ వార్లమెంటుకు తెలియజెయ్యడానికి మార్గాంతరాలు వున్నప్పటికీ ఇండొనీసియా పరిస్థితిపై పార్లమెంటులో ఒక ప్రకటన చేస్తామంటూ డచ్ ప్రభుత్వం చేసిన వాగ్దానం నెరవేర్చడానికి ఈ లేఖ అవసరమై వుండవచ్చు అనేదాని తర్వాత రిపబ్లికనులకు కలిగింది. ఇండొనీసియాలోని ఉభయ ప్రతినిధివర్గాల సంయుక్త సంఘానికి లాంఛనంగా ఒక లక్షణంచేస్తూ, హేగ్‌లో ఏర్పడ్డ సామరస్య పూరిత వాతావరణంలో విద్వేషధ్యాయలు పడకుండా చెయ్యవలెననే వాదించారు.

ఇంతవరకు ఈ వరకు డచ్ వెన్‌స్టర్‌నుంచి వరిశీలకులు రాలేదు. ముందు మా చట్టాంగ విషయంలో సంస్కరణలు జరగవిదే మేము ఈ వరకు పాల్గొనవల్లమని సునాం ఇటీవల ప్రకటించింది.

మధ్యవర్తుల బాధ్యత

మిత్రరాజ్యసమితిచే నియోగింపబడిన త్రైరాజ్య పర్యవేక్షక సంఘం కార్యక్రమ రౌండ్‌టేబుల్ వరకు పరిమితంగా వుండగలదని తెలుస్తున్నది.

భద్రతాసంఘం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగానే మధ్యవర్తులు ఈ వరకు కార్యక్రమ నిబంధనలలో సూచింపబడింది.

దీనివల్ల మధ్యవర్తులు రౌండ్‌టేబుల్ సభ బహిరంగ సమావేశాలకూ, వారికి సంబంధించిన సమావేశాలకు అవసరమైనంతవరకు ఇతర ఉపసంఘ సమావేశాలకూ హాజరుకావచ్చు. ఏ పరిస్థితిలో, ఏ ఉపసంఘానికి అర్హతను మినహాయిస్తారని తెలుస్తున్నది.

భద్రతాసంఘం మధ్యవర్తులకు కొత్త ఆదేశాలను పంపింది.

మంగళవారంనాటి బహిరంగ సమావేశంలో సభాధ్యక్షుడు, పొరకట్టు సంఘం అధ్యక్షుడు ఎన్ను కోబడుతారు.

పారదర్శకంపాదానికి డచ్ రిపబ్లికన్, ఫెడరలిస్టు ప్రతినిధివర్గ నాయకులు, వారి డిప్యూటీలు వారాకి ఒకరు అధ్యక్షత వహిస్తావుంటారు.

ఉపసంఘ నిర్ణయాల ఏకగ్రీవంగా వుండాలని. ఎన్. ఇండొనీసియన్ ప్రతినిధి వర్గాలమధ్య అభిప్రాయభేదం ఏర్పడితే మధ్యవర్తులు పరిష్కారించడాని అంగీకరించబడింది.

ఇండొనీసియాలోని ఆంబోయినా, మినహాసా వంటి ప్రాంతాల ప్రజలు తమవాదం వినిపించుకోవడానికి పొరకట్టు సంఘం సిఫారసుపై సభ అంగీకరించవచ్చు.

ఇదే విధంగా మైనారిటీవర్గాలు తమవాదం వినిపించదలిస్తే, ఏ ప్రతినిధివర్గం ఆధ్వర్యంలో వైనా సభలో వాదించవచ్చు.

ఢిల్లీకి రిపబ్లికన్ సేనా నాయకుల రాక

హేగ్‌ను చేరిన కొందరు ఇండొనీసియన్ రిపబ్లికన్ సైనికోద్యోగులు ఆగస్టు 22 వ తేదీని ఢిల్లీకి వచ్చి కొన్ని రోజులు వుండి తదుపరి తమ ప్రయాణం కొనసాగిస్తారని అనుకొంటున్నారు.

"పోకర్లో, హోటలుతో చప్పు జరపరాదు"
మాజీప్రధాని ప్రకటన

హేగ్, ఆగస్టు 20—

ఇండొనీసియావద్ద డచ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపట్ల అసమ్మతి సూచించగా నేడు ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన ప్రదర్శనలో 6,000 మంది పౌరులు పాల్గొన్నారు.

యుద్ధకాలంలో లండన్‌లో వ్యవహరించిన డచ్ ప్రవాస ప్రభుత్వ ప్రధాని ప్రొఫెసర్ పి. ఎస్. గెర్‌బ్రాండీ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో ప్రసంగించిన వ్యక్తుల ఏడుగురిలోను ఈయనే ప్రథముడు.

ఈయన ఇలా అన్నాడు.

"ఇండొనీసియన్ ప్రజలకు విధిగా స్వాతంత్ర్యం మీనువనిందే అయితే, వారికి హోటా, సోకర్లోల వంటి వ్యక్తులు నాయకులు కారాదు. ఇండొనీసియా సమస్యాపరిష్కారానికి మార్గం ఏర్పడ్డదంటే నాకు నమ్మకం లేదు ఇండొనీసియాలో కమ్యూనిస్టు ప్రమాదం విశేషంగా ఏర్పడ్డదనే నేను భయపడుతున్నాను. రిపబ్లికన్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ హోటా జపాన్ ఆక్రమణకాలంలో డచ్ వారికి వ్యతిరేకంగా చేసిన కృషికి పొందిన పతకాలను అలంకరించుకొంటున్నారు."

హాలెండ్ జాతీయ సంప్రదాయాలకు అనుగుణంగా తమ విధానాన్ని పవరించుకోవలసినదిగా నెదర్లెండ్సు ప్రభుత్వానికి, తమ విధేయతను, విశ్వాసాన్ని వెలిబుచ్చుతూ నెదర్లెండ్సు రాణికి సమావేశం రెండు తీర్మానాలను పంపింది.

సిరియా కొత్తప్రభుత్వానికి జోర్డాన్ ఆమోదం

డమాస్కస్, ఆగస్టు 19—

ట్రాన్సుజోర్డాన్ ప్రభుత్వం నూతన సిరియా ప్రభుత్వాన్ని తాను గుర్తించినట్లు నేడు ప్రకటించింది.

గ్రీక్ గెరిల్లాల ఘోర పరాజయం
ఐదు రోజులలో 1,115 మంది నష్టం

ఏథెన్సు, ఆగస్టు 20—

ఆగస్టు 10 వ తేదీ నుండి 15 వ తేదీ లోపుగా ఉత్తర గ్రీస్‌లోని విట్సీ పర్వతాలవద్దగల గెరిల్లాలు ఘోరపరాజయం పొందినారని, 1,115 మంది నష్టపోయారని గ్రీక్ ప్రభుత్వ సైనిక ప్రధాన కార్యాలయప్రతినిధి నేడు ఇక్కడ ప్రకటించారు.

ఈ అయిదు రోజులలోను 706 గురు విప్లవకారులు ఖైదీలుగా పట్టుపడ్డారనీ, 110 మంది లొంగిపోయారనీ ఇతడు అన్నాడు.

ప్రభుత్వ సైనికులు 206 గురు లొంగిపోయారనీ, 926 మంది గాయపడ్డారనీ, మిగ్గురి ఆచూకీ కూడా తెలియకుండా పోయిందని ఇతడు అంగీకరించాడు.

మిగిలిన విప్లవకారులు చెల్లాచెదరై ఆల్బేనియాలోకి పారిపోయారట.

బ్రస్సెల్సు, ఆగస్టు 15—

కొత్త బెల్జియం ప్రధాని గాస్టన్ ఐస్కెన్సుపట్ల విశ్వాసం సెనేటు నేడు వోటువ్వారా విశ్వాసం ప్రకటించింది.

ప్రధానికి అనుకూలంగా 91 మంది, వ్యతిరేకంగా 61 మంది వోటు చేశారు.

ఇదేవిధంగా దిగువ చట్టసభకూడా కొత్త ప్రభుత్వంపట్ల తన విశ్వాసం ప్రకటించింది.

"స్వాన్ బ్రాండ్" నెయ్యి

రాజా వెన్నను రసాయన శాస్త్రరీత్యా పరీక్షించి, పరిశుభ్రమైన పద్ధతులలో కాచి తయారుచేసిన నెయ్యి అన్ని సైజుల డబ్బులలో దొరకును
తయారు చేయువారు
ది ఇండియా క్యానింగు యిండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ
రెడీమేడుకు యీ క్రిందివారిని కలిసికొనుడు
సి. యస్. ఆర్. రావు, 275, రింగిచెట్టి వీధి, మద్రాసు—1.

బర్మా సరిహద్దు యూనాన్‌లో కమ్యూనిస్టుల తిరుగుబాటు
చైనీస్ నేషనలిస్టు ఉద్యోగుల నిర్బంధం; ప్రభుత్వాధికార స్వీకరణ

హాంగ్‌కాంగ్, ఆగస్టు 20—

బర్మా సరిహద్దులోని చైనా రాష్ట్రం యూనాన్‌లో కమ్యూనిస్టు గెరిల్లాలు అధికారాన్ని కైవసం చేసుకొన్నట్లు ఇటీవల ఆ ప్రాంతంలో పర్యటనచేసి తిరిగివచ్చిన అమెరికన్ మానవశాస్త్ర విద్యార్థి మిస్టర్ థామస్ ఇ. లైమన్ తెలుపుతున్నాడు.

బర్మీస్ షాన్ రాష్ట్రాలను, ఇండో-చైనాలోని లావోస్ రాష్ట్రాన్ని ఆనుకొనివున్న చైనా సరిహద్దు ప్రాంతంలో ప్రయాణాలుచేస్తూ ఇతడు నాలుగుమాసాలు గడిపాడు.

యూనాన్ రాజధాని నగరం కున్మింగ్‌లో కమ్యూనిస్టు అభిమానులైన ఒక రాజకీయ మిలిటరీవర్గంవారు మూడువారాల క్రితం స్వల్ప సంరక్షణకూడా అవసరం లేకుండానే కోమింటాంగ్ అభిమానులైన ప్రభుత్వోద్యోగులను ఖైదుచేశారని మిస్టర్ లైమన్ నేడు ఒక ఇంటర్వ్యూ సందర్భాన పేర్కొన్నాడు.

ఈవర్గం "పీపుల్సు ప్రొగ్రెసివ్ పార్టీ" పేరుతో ఇదివరకే కమ్యూనిస్టునాయకుడు మౌసెటుంగ్ ప్రభుత్వంపట్ల తన విశ్వాసాన్ని ప్రకటించిందని మిస్టర్ లైమన్ అన్నాడు.

ఒక వారం క్రితం తాను ఇంకా షాన్ రాష్ట్రం కెంటుంగ్‌కు, యూనాన్ రాష్ట్రానికి మధ్యగల సరిహద్దు ప్రాంతంలో వుండగానే కున్మింగ్‌నుంచి పారిన ముఠాలు కెంటుంగ్‌లోకి పారిపోయారు. కమ్యూనిస్టు చైనాపాలకులు ఇప్పుడు బర్మా, ఇండో-చైనా సరిహద్దు ప్రాంతాలనే చేపట్టనున్నట్లు ప్రకటించిందనికూడా మిస్టర్ లైమన్ అన్నాడు.

కాంటన్‌దిశగా కమ్యూనిస్టు పురోగమన విలంబనకు నేషనలిస్టు సేనల సన్నాహం

కాంటన్, ఆగస్టు 20—

కాంటన్‌పై కమ్యూనిస్టు సైన్యాల విజృంభణను విలంబన చెయ్యడానికిగాను చైనీస్ నేషనలిస్టులు నేడు ఉత్తర క్వాంటుంగ్ రాష్ట్రానికి బలిష్ఠమైన అదనపు సైనిక దళాలను పంపిస్తున్నారు.

క్వాంటుంగ్ రాష్ట్రంలో కాంటన్ - హాంకాంగ్ మార్గంలోని హాస్పియాంగ్‌కు ఉత్తర దిశనున్న మీక్స్వాన్ కనుమకు కొన్ని ప్రభుత్వసైనికదళాలు హుటాహుటిగా పంపించబడినవి.

నేషనలిస్టు సైన్యాలు అధికంగా తప్పించడం వల్ల క్వాంటుంగ్ సరిహద్దుదగ్గర కమ్యూనిస్టు బలాలను ప్రతిఘటించడం, హ్యూథాన్: కియాంగ్సీ రాష్ట్రాలలో వాటి విజృంభణ ముందగించి విలంబన ఏర్పడడం సంభవమని అనుకొంటున్నారు.

దక్షిణదిశగా కాంటన్ వైపు మహోద్ధతితో సాగుతున్న కమ్యూనిస్టుసేనల విజృంభిత పురోగమనం ముందునాయక్యం. ఆగ్నేయ చైనాలోని కమ్యూనిస్టుల పుద్ధులు అతి అప్రమాణంగా కనిపిస్తున్నాయి.

అంచౌకుదగ్గరగా కమ్యూనిస్టులచేరిక

వాయవ్య చైనాలోని కన్సూరాష్ట్రంలో కమ్యూనిస్టులు క్రమేపీ రాజధాని నగరం అంచౌను సమీపిస్తున్నారు. దీనిని వీరు ఆక్రమించుకొనడంతో నేషనలిస్టులకు, చైనీస్ టర్కిస్తాన్‌కు మధ్య రవాణా మార్గాలు విచ్ఛిన్నం కాగలవు.

ఆగ్నేయ చైనాలో పూచౌను వశపరచుకొన్న జనరల్ చెన్ యీ బలాలు ఆమోయ్ వైపుగా పురోగమిస్తూ పూషింగ్‌ను ఆక్రమించుకొన్నాయి.

కాంటన్‌నుంచి అమెరికన్ కన్సలేట్ ఉద్యోగుల నిర్గమనం

కాంటన్‌లోని షామీన్ దీవిలోగల అమెరికన్ రాయబార కార్యాలయోద్యోగులు నేడు తమ మూటాముల్లె సర్దుకొని వెళ్ళిపోతున్నారు. అమెరికన్ రాయబార కార్యాలయంలోని సైనిక, నౌకాబలాల ఉద్యోగులు త్వరలోనే వెళ్ళిపోతారు.

జనరల్ క్లెయిర్ చెనాల్టు నడుపుతున్న విమానాల సర్వీసుకూడా ఇక్కడనుంచి ఉపసంహరించబడుతూవుంది.

పెక్కుమంది వ్యాపారులు, సంస్థలు కూడా నగరంనుంచి నిర్గమించడానికి సిద్ధపడుతున్నారు.

బ్లాకేడ్ ధిక్కరిస్తూ అమెరికన్ నౌక పయనం

అమెరికన్ వర్తకం ఓడ "ఫ్లయింగ్ క్లిప్పర్" నేడు చైనీస్ నేషనలిస్టులు విధించిన బ్లాకేడ్‌ను వ్యతిరేకంగా ఉత్తరచైనాలోని టీన్‌సిన్‌కు 1,000 టన్నుల సరుకులతో బయలుదేరింది. దారిలో ఇది మనిలా, హాంగ్‌కాంగ్‌లలో ఆగుతుంది.

దూరప్రాచ్య పరిస్థితి
బెవిన్‌తో ఆచిసన్ సమాలోచనలు

వాషింగ్టన్, ఆగస్టు 19—

బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ వచ్చేనెలలో అమెరికాకు వచ్చినపుడు దూరప్రాచ్య పరిస్థితిని గురించి ఆయనతో చర్చించడానికి యునైటెడ్ స్టేట్సు విదేశాంగమంత్రి మిస్టర్ ఆచిసన్ ఉత్సాహపడుతున్నాడని తెలుస్తున్నది.

ప్రాచ్యదేశాల విషయంలో అమెరికా అనుసరించవలసిన విధానం సాధ్యమైనంతవరకు ఎక్కువ యూరోపియన్ రాజ్యాల విధానానికి అనుగుణంగా వుండాలని మిస్టర్ ఆచిసన్ ఈ వరకే ప్రకటించారు.

ఈ సందర్భంలోనే వాషింగ్టన్‌లోని పాశ్చాత్య రాజ్యాల రాయబార కార్యాలయాలు, అమెరికా విదేశాంగ శాఖలమధ్య కొన్ని మాసాలుగా చర్చలు కొనసాగుతున్నాయి

మా-ప్రాచ్య వ్యవహారాలలో అభిజ్ఞులైన అమెరికా

చైనాలో బ్లాకేడ్ నిర్మూలనకు తీవ్రకృషి చెయ్యండి
బ్రిటిష్ ప్రభుత్వానికి "నార్త్ చైనా డెయిలీ న్యూస్" సూచన

షాంగ్‌హై, ఆగస్టు 19—

చైనీస్ నేషనలిస్టు ప్రభుత్వం అమలుజరిపిన బ్లాకేడ్ నిర్మూలనకు సాధ్యమైన సమస్త చర్యలను తీసుకోవలసినదిగా బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరుతూ చైనాలోని ఏకైక స్వతంత్ర విదేశపత్రిక "నార్త్ చైనా డెయిలీన్యూస్" పత్రిక నేడు వ్రాసింది.

అవహాస్యాస్పదమైన ఈ బ్లాకేడ్‌ను గుర్తించ నిరాకరించిన రాజ్యాలు దానిని ఆపికొనే బ్రతింది నేనే వుండవలసిందని, చైనాలోని తమ ప్రజల రక్షణకు బ్రిటిష్ ప్రభుత్వం తగుచర్య తీసుకోవలెనని కూడా ఈ పత్రిక అన్నది.

మలయాలో జూలై నెలలో గెరిల్లాల నష్టాలు

సింగపూర్, ఆగస్టు 19—

మలయాలోని బ్రిటిష్ సెక్యూరిటీ దళాలు జూలై నెలలో 98 గెరిల్లాలను హతమార్చినవని, 87 గురు ఖైదుగావింపబడిరని, 47 మంది గాయపడిరని వారిని పట్టుకొన్నవని నేడు ఇక్కడ ప్రకటించబడింది

(3 వ కాలం తరువాయి)

"విరంకుశ పరిపాలన సాగిస్తున్నదని, సోవియట్ పౌరులపట్ల దౌర్జన్యపూరిత విధానాన్ని అనుసరిస్తున్నదని మేము చేసిన ఆరోపణలకు సమాధానమీయకుండా తప్పించుకొనవానికే యూగోస్లావ్ ప్రభుత్వం యత్నిస్తున్నట్లు కనిపిస్తుంది."

"యూగోస్లావియాలోని రష్యన్ పౌరులు హింసించబడుతున్నారు, కొట్టబడుతున్నారు. వీటికి కారకులైన వారెవరో వివరించి శిక్షించాలనే తలంపు యూగోస్లావ్ ప్రభుత్వానికి లేనట్లు కనిపిస్తుంది."

"ఈ పరిస్థితికి సోవియట్ ప్రభుత్వం అంగీకరించజాలదు యూగోస్లావియాలోని తన పౌరుల ఆస్తిపాస్తుల రక్షిస్తాము. హక్కులు రక్షిస్తాము మరింత తీవ్రమైన ఇతర చర్యలను తీసుకోవడం విధిహితమౌతుంది.

"యూగోస్లావ్ కమ్యూనిస్టు పార్టీకా కొందరు "వర్షీయులు" వుండు. ప్రస్తుతం స్థానాధికారాలు వహిస్తున్నవారు తమతత్వంనుగ్రహించి, వారిదృక్పథాన్ని పెంపొందించుకొనడంద్వారా ఇపీరియలిజానికి వ్యతిరేకంగా సమైక్య సోషలిసు రంగాన్ని బలపరచేట్లు చెయ్యడానికే వీరుకృషి సాగిస్తున్నారు.

"ఈ లక్ష్యాన్ని సాధించడానికి నెరవేర్చడానికి ఆశక్తులు రుజువైన పక్షంలో అంతర్జాతీయ దృక్పథం వహించగల మరొక కొత్త ప్రభుత్వ సంస్థానాన్ని యుక్తించడం ఈ వర్గాలకర్తవ్యం కాగలదు."

NOTIFICATION

FORM No. 16

Notice of Publication notification under Section 12 of the Madras Town Planning Act, 1920

(Under rule 49 of the Madras Town Planning rules) The following notification was published by the Government on page 329 in the Fort St George Gazette dated 9,8,49

In exercise of the power conferred by Section of the Madras Town Planning Act 1920 (Madras Act VII of 1920) His Excellency the Governor of Madras hereby requires the Rajahmundry Municipal Council to prepare, publish and submit for the sanction of the Government before the 31st December, 1949 a detailed Town Planning Scheme (Main Bazaar Road, Improvement Scheme) in respect of the area specified hereunder

Boundaries North: Northern boundary from the junction North-East corner of T S No 112 of Block No 3 of Ward 3 towards east along the southern boundary of T S No 10 of Block No 4 of Ward 3 and along the southern boundary of T S No 1631 of Block No 40 of Ward 4 to meet the north-east corner of T S No 1638 of Block No 40 of Ward 4

East From the above said north-east corner of T S No 1638 of Block No 40 of Ward 4 running southwards along the eastern boundary of T S Nos 1638, 1639 1649, 1662 1633 1126 1160 1188 1195 1197 1198 1234 1275 1276 1281 1280 1319 1364 1363 1393 1476 1477 1478 1479 1469 1470 1471 1473 1536 1542 1543 1544 1545 1546 1569 1570 to 1578 of Ward No 5 and T S Nos 4 5 6 42 50 51 and to meet the south-east corner of T S No 60 of Ward No 6

South Southern boundary from the jurisdiction of south east corner of T S No 60 of Ward 6 running along the northern boundary of T S No 116 of Ward 6 to meet the southwest corner of T S No 37 of Ward 6 and running southwards along the eastern boundary of TS No 113 of Ward 2 and thence towards southwest to meet the northeast corner of T S No 555 of Ward 2 and then running along the southern boundary of T S No 189 of Ward 2 till it meets the northeast corner of T S No 542 of Ward 2

West Western boundary from the above said northeast corner of T S No 542 of Ward 2 running towards north along the western boundary of T S Nos 183, 184, 139 till it meets the north-east corner of T S No 140 and along the northern boundary of T S No 140 to meet the southwest corner of T S No 63 and thence along the western boundary of T S. No 63 and 62 of Ward 2 and along the western boundary of T S No 633, 617 to meet the northeast corner of T S No 643 570 520 517 516 504 473 474 457 458 437 437A 437B 439 440 441 380 381 144 160 186 188 189 193 131 130 116 113 of Ward 3 and to meet the above.

All the T S Nos with Blocks which comprise this scheme are given below Ward No 3 Block No 5 T S Nos 113 to 115 part of 116, 129 to 160, 186 to 189 and part of 193

Ward No 3 Block No 9 T S Nos. 380 to 441, 457 to 472 and part of 473

Ward No 3 Block No. 10 T S Nos 504 to 569, part of 570, 571 to 617 and 620 to 633

Ward No 2 Block No 2 62 to 112 (complete block)

Ward No 2 Block No 3 T S Nos 113 to 139 183 to 188 and part of T S No 189

Ward No 6 Block No 1 T S No 1 to 60.

Ward No 5 Block No 19 T S Nos 1469 to 1471 1473 to 1474 part of 1475 1576 to 1535 part of 1536 1542 to 1577

Ward No 5 Block No 17 T S Nos 1255 to 1281 part of 1319, 1320 to 1364

Ward No 5 Block No. 16 T S. No. 1126 to 1188, 1195 to 1198 part of 1254

(2) Under Section 17 of the Madras Town Planning Act 1920, no person may erect or proceed with any building or work on or enter into or carry out a contract in respect for and obtaining permission from the Municipal Council or the responsible authority

(3) Under Section 23 of the Madras Town Planning Act 1920 whereby the making of a Town Planning Scheme, the value of any property has increased or is likely to increase the Municipal Council shall be entitled to recover from the owner of such property an annual betterment contribution for such term of years after the publication of a notification of the Government, sanctioning the scheme Under Section 14 and at such uniform rate as may be fixed in the scheme Under Sub-Section (1) of Section 25 such betterment contribution shall be a first charge on the property on which it is due subject to the prior payment of land revenue if any due to the Government thereon and shall be paid in half-yearly instalments of one half the amount fixed for the year

(4) Under rule 66 of the Madras Town Planning rules·

1 Whenever the title of any person primarily liable to the payment of the betterment contribution in respect of any premises to or ever such premises to transferred the person whose title is transferred and the person to whom the sum shall be transferred shall within three months after the execution of the instruments of transfer or after its registration if it be registered or after the transfer is affected, if no instrument be executed give notice of such transfer to the executive authority of the Municipality

(5) A copy of the land area included in the scheme (Map No 1 will be kept for inspection during office hours at the Municipal Office

Municipal Office,
Rajahmundry,
D/16/8/1949

COMMISSIONER
Rajahmundry Municipality

"స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు"

[1949 మే 1 నుంచి ధరల తగ్గింపు]

గ్యారంటీమైన మేలురకం ఎల్లప్పుడూ లభించే లాడురూ వుంటవి

ఆకర్షణీయమైన అనేకరకములు. పాత్రకుతగ్గ మాకం, సరసమైన ధర.

I.M.M.C. MADRAS

మాస్యుఫాక్చరర్సు షో రూముకు ఒకసారి రండి. ఇండియన్ మెటల్ & మెటలర్జికల్ కార్పొరేషన్

(1) 498, మింట్ స్ట్రీట్, మద్రాసు-1.
(2) 22/522, బిగ్‌బజార్ స్ట్రీట్, కోయంబత్తూరు.
(3) నెం. 169/1429-30, మెయిన్‌రోడ్ రథం వద్ద, శివపేట, సేలం.
(4) (శ్రీ అగస్త్య ఏజెన్సీస్), 87, పాత కార్ స్ట్రీట్, చిదంబరం.
(5) ఇండస్ట్రియల్ సర్వీసెస్, 12-ఎ, మీనాక్షి కోయిల్ స్ట్రీట్, (ఈస్ట్ చిత్రా స్ట్రీట్, వాక్ ఎక్స్టెన్షన్) మదుర.
(6) ది కన్నడ కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్, 81, టాంక్ బండ్ రోడ్, రామకృష్ణపురం, బెంగుళూరు సిటీ.

మా వరకులు అప్పీచా రందరిచద్ద తగ్గింపు ధరలు దొరకును.

గ్రామ కరణము, మునసబు, సర్వే పరీక్ష పుస్తకములు తెప్పించుకొనువారు ఈ క్రింది చిరునామాకే ఆర్డర్లు పంపవలెను. నా పేరిట గుంటూరుకు వ్రాయకూడదు. దాలేపల్లి నాగభూషణరావు. (S/o. Late Lakshminarasimham) దాలేపల్లి పోస్టు, గుంటూరు జిల్లా.

మరొక అడుగు ముందుకు - ఆంధ్రదేశంలో ద్వితీయ స్వాతంత్ర్యోత్సవ సంరంభం

గూడూరు, ఆగస్టు 18—

15వ తేదీ ఉదయం 7.30 గంటలకు - బోర్డు ఉన్నత పాఠశాల భవనమునందు స్వాతంత్ర్య దినోత్సవం జరుపబడింది. శ్రీ యేనుగ నరసారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడెను. అధ్యక్షులు శ్రీ నరసారెడ్డిగారు పతాకావిష్కరణ మొనర్చిరి. శ్రీయుతులు శ్రీ కంఠం కృష్ణారావు పంతులు, శ్రీ కానుబోలు రామస్వామి రావుగారు, జనాబ్ మహమ్మద్ రుక్నుద్దీన్ ఉపన్యసించారు.

గాంధీమెమోరియల్ హరిజనహాస్టల్ పాఠశాల వారి ఆధ్వర్యాన జాతీయజెండాతోటి గాంధీజీ పటమును విజయోత్సవంతో పట్టణమందు ఊరేగింపు జరిగెను. పంచాయితీ బోర్డువారి ఆధ్వర్యాన మరియొక ఉత్సవముకూడ జరిగింది. గాంధీచిత్రమును ఎద్దు బండిపై నసుర్చి ఊరేగించారు.

ఉదయం 10 గంటలకు జాతీయ విద్యాకుటీరం ఆవరణలో గూడూరు సబ్ కలెక్టర్ శ్రీ రాజారాంగారి సతీమణి శ్రీమతి రాజ్యలక్ష్మి రాజారాంగారు పతాక వందనోత్సవము జరిపించారు. 10.30 గంటలకు శ్రీ రాజారాంగారు జాతీయ విద్యాకుటీరమునకు బాపూజీ స్మారక భవనమనే పేరుతో స్థాపించే భవనమునకు శంకుస్థాపన చేశారు. కమిటీ సభ్యులు శ్రీ వల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు (కోట) మాగంటి రామలింగారావు (సూళ్ళూరుపేట) నెలబల్లి సుబ్బారెడ్డిగారు, పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ యెమ్మారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డిగారు, పంచాయితీ కోర్టు ప్రెసిడెంట్, శ్రీ వి. వి. రాఘవయ్యనాయుడుగారు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీ గుడ్డేటి వీరస్వామి వ్యాఖ్యానం (విద్యాకుటీరం వందాంకుల) శ్రీ రాజారాం దంపతులకు పుష్పమాలలుచేసి జాతీయ విద్యాకుటీర దర్శిరిని సింహావలోకనం చేశారు. ఎల్లరి సహకారం కోరినారు. శ్రీ రాజారాంగారు మాట్లాడుతూ యీ మహత్కార్యపు భారం ప్రతి పౌరునిపై నున్నదనియు, ప్రతి వొక్కరు సహకారం చేస్తారనియు, త్వరలోనే యీ భవన నిర్మాణం యే అవాంతరములు లేకుండా పూర్తి కాగలదని నే నాశిస్తున్నానని చెప్పారు. తాలూకా కాంగ్రెసు భవనముపైన, గవర్నమెంటు ఆఫీసులపై, స్థానిక బ్యాంకు భవనాలపై జాతీయ పతాకములు ఎగురవేయ బడినవి. మైకా కంపెనీలు, పట్టణంలో దుకాణాలన్నియు మూసివేశారు.

సాయంత్రం 5.30 గంటలకు అధికారోత్సవానికి పదవీధరములగు సంవత్సరములు, భయవృత్తముల శ్రీమతి రాజ్యలక్ష్మి రాజారాంగారు వైశ్యే విదారు రోడ్డుకు యుద్ధప్రక్షాళన నాటిరి.

సాయంత్రం 6 గంటలకు గాంధీ మెమోరియల్ హరిజన హాస్టల్ పాఠశాల యాజమాన్యమున గూడూరు మిలిటరీ మైదానములో బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ యేనుగ నరసారెడ్డిగారు అధ్యక్షత వహించిరి. శ్రీమతి వక్కా రంగనాయకమ్మ (తాలూకా కాంగ్రెసుకమిటీ అధ్యక్షురాలు) శ్రీయుతులు శ్రీ కంఠం కృష్ణారావు పంతులు అమారలక్ష్మి శివయ్య, జనాబ్ శిలార్ సాహెబ్, టి. పి. బాషర్ ఉపన్యసించారు.

బహిరంగసభ జరుగుచుండగా కొందరు యువకులు కమ్యూనిస్టు పతాకంతో జాతీయ ప్రతిపాదవిధానములతో మూర్ఖాంపేటమంచి నాక పుర్ప వమను ప్రారంభించారు. బహిరంగసభను ఆటంకపరచు నిమిత్తం ఈ పుత్సవం ప్రారంభమైనదని గుర్తెరిగి పోలీసు పుద్యోగులు వారిని తరిమివేసిరి. ఈ సందర్భంలో శ్రీయుతులు అంబోటి రమణయ్య, వానిన శేషయ్య, కె. కృష్ణారెడ్డిగారలను పోలీసు సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీ వి. వెంకయ్య నాయుడుగారు, సబ్ఇన్ స్పెక్టర్ శ్రీ వి. వరదరామయ్యగారు అరెస్టుచేసి గూడూరు సబ్ జెయిలుకు పం పించారు.

నంద్యాలలో

స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవం పట్టణ కాంగ్రెసు సంఘ యాజమాన్యమున పీపుల్స్ అసోసియేషన్‌లో సోమవారంనాడు జరుపబడింది.

సాయంత్రం పీపుల్స్ అసోసియేషన్‌లో శ్రీ జి. వెంకటరెడ్డి (శ్రీ యం. యల్. ఎ)గారు మొక్కలనునాటారు. శ్రీ జి. వెంకటరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో శ్రీ వివర్తి వెంకటసుబ్బయ్య (యం. యల్. ఎ). శ్రీ అల్. కె. రామలింగారెడ్డి, శ్రీ డి. పక్కీరన్న, పట్టణ కాంగ్రెసు గర్జం, సుబ్రహ్మణ్యం గుప్తగారు ప్రభుత్వమువారు సాధించిన కార్యములను గురించి మాట్లాడిరి.

వంద్యాల బరిజ సంఘమువారు. సోమవారం నాడు శ్రీ వర్ధంరెడ్డి బంబులన్నగారి అధ్యక్షతను స్వాతంత్ర్యదినమును జరిపిరి. నాయకుల పటములను ఊరేగించారు. సంఘావశ్యకతను గురించి శ్రీ బందారు నాగన్నగారు మాట్లాడిరి. బరిజ కులములో బీదవారలకుగాను ఒక వసతిగృహమును ఏర్పాటుచేయవలసినదిగా వెలిబుచ్చారు.

* * *

వంద్యాల పేరెం వంఘమువారు, పురపాలక సంఘసభ్యులు శ్రీ జి నరసింహులుగారి అధ్యక్షతను, స్వాతంత్ర్యదినోత్సవం జరిపారు. శ్రీ జి వెంకటరెడ్డి (యం. యల్. ఎ.) గారు జాతీయ పతాకమును ఎగురవేస్తూ, స్వాతంత్ర్యదిన సందర్భమున ప్రజలు ఉత్సాహమును చూపాలన్నారు. శ్రీ బందారు నాగన్నగారు మాట్లాడుతూ, కాంగ్రెసు నాయకులు ప్రజలకు పరిమితమైనవిధంగా ఉత్సాహం కల్గించవలెనన్నారు.

కంభంలో

భారతదేశ స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవం కంభంలో అతి వైభవంగా జరుపబడింది. హైస్కూలు విద్యార్థులు, పురజనులు, జాతీయ నాయకుల చిత్రపటాలతో వీధులవెంబ పెద్ద ఊరేగింపు జరిపినపిదప, హైస్కూలు ఆవరణములో శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగింది. పలువురు ప్రముఖులు దేశ రాజకీయ పరిస్థితులను గురించి మాట్లాడారు. ఉదయం 8 గంటలకు పంచాయితీబోర్డు ఆఫీసుపై, హైస్కూలు ఆవరణలోను శ్రీ బాలిరెడ్డిగారు త్రివర్ణ పతాకను ప్రతిష్ఠించారు.

విలారులో

స్వాతంత్ర్య వార్షికోత్సవ కార్యక్రమంలో నిమగ్నులైన విలారు పౌరులకు దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులుగారి నిర్యాణవార్త 15వ తేదీ సాయంకాలం తెలిసింది. ఈవార్త వెంటనే పట్టణమంతట త్వరలోనే వ్యాపించింది. ఆనంద ముగ్గులోవున్న విలారు ప్రజలు ఆకస్మికంగా విచారగ్రస్తులైనారు. శ్రీ వెంకటప్పయ్యగారి ఆత్మకు శాంతిని చేకూర్చగలందులకు భగవంతుని ప్రార్థిస్తూ అన్ని సభలలో తీర్మానాలు చేశారు.

భద్రాచలంలో

స్థానిక విద్యాసంఘం ప్రభాత భేరితో స్వాతంత్ర్యదిన వార్షికోత్సవ కార్యక్రమం ప్రారంభమయింది. విద్యార్థులు, కాంగ్రెసు ప్రముఖులు తెల్లవారుజామున పవిత్ర గోదావరియందు స్నానముచేసి, పట్టణ వీధులయందు మహాత్ముని చిత్రపటంతో పూరేగింపు జరిపారు. ముఖ్యప్రదేశములందు శ్రీ వ్యాకరణంవారి వెంకటరమణయ్యగారి చే జండా ఎగురవేయబడింది. స్థానిక ప్రభుత్వ ఆఫీసులందు వివిధశాఖలవారే తెల్లవారే కార్యక్రమము జరుపబడింది. పోలీసులు, అధికారులు వెందనం వందనం చేశారు.

శ్రీ రామాలయంలో జరుపబడిన సహస్ర నామార్చనలు, పూజలు జరుపబడి వి పుదయం 10 గంటలకు శ్రీ కురిచేటి జనార్దనంచే స్థాపింపబడిన గాంధీ విగ్రహాన్ని శ్రీ పై. వి. కృష్ణారావు (శహశీలదారు) ఆవిష్కరించినపిమ్మట బాలురకు మిఠాయిలు పంచిపెట్టబడింది. బోర్డు హైస్కూలునందు విద్యార్థులచే శ్రీ ఉపమర్క సత్యనారాయణ హెడ్ మాష్టరు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. పలువురు ఉపన్యసించారు. స్వాతంత్ర్యదినోత్సవ సందర్భమున స్థానికవిద్యార్థులకు యువకులకు ఆటలందు పోటీలందెయబడు జరుపబడినవి.

15వ తేదీ రాత్రి సుమారు 10 గంటలవేళ స్థానికకోర్టు స్కూలునందు భద్రాచలం ఆమెచ్యూర్ డ్రమాటిక్ అసోసియేషన్‌వారిచే "ఎవరు ఇండియా స్వాతంత్ర్యం సంపాదించిరి?" అనే ఇంగ్లీషు నాటకాన్ని ప్రదర్శించారు.

తరువాత విద్యార్థులచే తెలుగు నాటక ప్రదర్శనం 'కల్యాణి' లేక "తెరచాటు" అనునది ప్రదర్శించారు.

మదనపల్లిలో

మదనపల్లికోర్టు ఉన్నతపాఠశాలవారు, బి. టి. కళాశాల పాఠశాలవారు, హోప్ పాఠశాలవారు స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవం జరిపారు. మదనపల్లి కాంగ్రెస్‌కమిటీవారు శ్రీ యం. పి. పాపన్నగుప్తాగారి అధ్యక్షతను యూనియన్ ఆఫీసులో పతాకజరిపారు. శ్రీ సూరా నారాయణశాస్త్రియ్యగారు పతాకోత్సవం జరిపారు. శ్రీ టి. జి గుప్తాగారు స్వాతంత్ర్యదిన ప్రాశస్త్యాన్ని వదివారు. పతాక అభివందనముతో సభ ముగిసింది.

మదనపల్లి కల్చరల్ క్లబ్ యాజమాన్యాన శ్రీ ప్రొ. ఇ. యస్. సుబ్రహ్మణ్యముగారి అధ్యక్షతను సభ జరిగింది. అధ్యక్షులు ఆగస్టు 15వ తేదీ నాటి ప్రాముఖ్యమునుగురించి ప్రసంగించారు. పిమ్మట భగవద్గీత, కొరాన్, బైబిలునుండి ప్రార్థనలు జరుపబడినాయి. బి. టి. కాలేజ ఆంగ్లభాషా ప్రధానోపాధ్యాయుడు శ్రీ రామచంద్రన్‌గారు శ్రీ అరవిందునిగూర్చి ఉపన్యసించారు. జనగణమన గీతాలాపనంతో సభ ముగిసింది.

తెనాలిలో

తెనాలిలో విద్యార్థి పరిషత్, సోషలిస్టుపార్టీ, కాంగ్రెసు సంఘంవారిచే స్వాతంత్ర్య దినోత్సవము వైభవోపేతంగా జరుపబడింది. తెనాలి తాలూకాలో చాలా గ్రామాలనుండి పూరేగింపులు, సభలు జరిపినట్లు రిపోర్టులు వచ్చినవి. తెనాలి పట్టణములో ఉత్సవం జరుపుటకై దుకాణములన్నియు మూసివేసి కాంగ్రెసు సంఘం యాజమాన్యాన, సోషలిస్టుపార్టీ యాజమాన్యాన జరిపిన పూరేగింపులలో ప్రజలు తండోపతండాలుగా పాల్గొన్నారు. సాయంకాలం విద్యార్థి పరిషత్‌వారు మునిసిపల్ లైబ్రరీవద్ద, కాంగ్రెసు సంఘంవారు పార్కులోను, సోషలిస్టుపార్టీవారు రణరంగ చౌకులోను బహిరంగ సభలు జరిపారు. శ్రీ అంబాటి వెంకట్రామయ్య (గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) గారి అధ్యక్షతన పార్కులో జరిగిన బహిరంగ సభలో పలువురు ప్రముఖులు ఉపన్యసించినపిమ్మట దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి మరణంవల్ల సానుభూతి తెలుపుతూ తీర్మానం చేశారు. రాత్రి "ప్రజారాజ్యం" నాటకమును హైస్కూలు విద్యార్థులు తాలూకా హైస్కూలులో ప్రదర్శించిరి.

తాడేపల్లిగూడెంలో

15వ తేదీ బోర్డు హైస్కూలు స్థలమునందు నిర్మింపబడిన తాత్కాలిక నూతన భవనమునందు శ్రీ వి. దలపతిరావు (తహసీల్దారు) గారి అధ్యక్షతను తరగతులకు ప్రారంభోత్సవం చేయబడినది. శ్రీ భూపతిరాజు సుబ్బరాజుగారు పతాకోత్సవం జరిపిన పిమ్మట, భవననిర్మాణ సంఘ విపేదిక శ్రీ శేషగిరి సత్యనారాయణమూర్తిగారు చదివిరి. బాల బాలికలకు తీపి పదార్థములు పంచిపెట్టబడినవి. పతితహితసమితి మహిళా సంఘమువారు ఉదయావిభూతియజ్ఞము సడిపి, పతాకోత్సవం చేశారు. సాయంకాలం శ్రీమతి దామెర్లపురపు లక్ష్మీ నరసమ్మగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిపారు. ప్రజలు ఎల్లవిషయములలో యితరులపైగాని, ప్రభుత్వముపైగాని ఆధారపడకుండా, ఎవరిజీవితము వారు బాధ్యతలేకుండా గడుపుకొనుట నేర్చుకోవలెనని అధ్యక్షురాలు మహిళలకు ఉపదేశించారు. తాలూకా, పట్టణ కాంగ్రెసు సంఘములవారు, యింకను పెక్కు సంఘములవారు పతాకోత్సవం జరిపారు.

విజయనగరంలో

స్వాతంత్ర్య దిన ద్వితీయ వార్షికోత్సవం స్థానిక కస్తూరిబా స్మారక పఠన మందిరములో అతి వైభవంగా జరుపబడింది. సభకు డాక్టర్ ఎ. ఎల్. నారాయణగారు అధ్యక్షత వహించారు. పఠన మందిరంలో వ్యాసరచన పోటీలు ఏర్పాటు చెయ్యబడినవి. గెలుపొందిన వారికి పఠనమందిరాధ్యక్షులు శ్రీ వెన్నా శ్రీరామమూర్తిగారు బహుమానాలు యిచ్చారు. శ్రీయుతులు, కొత్తపల్లి వీరభద్రరావుగారు "వ్యక్తి - స్వాతంత్ర్యము" అవసరసింహా శర్మగారు "స్వాతంత్ర్య ము - సంస్కృతి," ఆర్. అప్పలస్వామిగారు "రాష్ట్రభాష - ఇంగ్లీషు" అనే విషయాలపై ఉపన్యసించారు. శ్రీ పువ్వాడ శేషగిరిరావుగారు జాతీయ గీతాలు చదివారు. శ్రీ పై. నారాయణమూర్తిగారు నేటి ప్రజా సమస్యలపై ఉపన్యసించారు.

యలమంచిలిలో

స్వాతంత్ర్య దినద్వితీయవార్షికోత్సవ కార్యక్రమ సందర్భంలో పట్టణకాంగ్రెసువారి యాజమాన్యాన ప్రభాతభేరీ, నగర సంకీర్తన జరుపబడినవి. 8 గంటలకు ఆధికార, అనధికారసంస్థలోను, విద్యాలయములోను జండా ప్రతిష్ఠ, పతాక వందనోత్సవము జరిగినవి. ప్రతిసంస్థ ఆవరణలోను మొక్కలు నాటబడినవి. సాయంత్రం 4 గంటలకు నాయకుల ఛాయాపటములు రిక్షాలపై అమర్చబడి బ్యాండువాద్యాలతో పూరేగింపు జరుపబడింది. రేడియో పార్కులో శ్రీ దిబ్బిడి సీతారామమూర్తి (వకీలు) గారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది పలువురు ఉపన్యసించారు. అధ్యక్షుని ఋదివాక్యంతో సభ ముగిసింది.

తిరుపతిలో

స్వాతంత్ర్య దినవార్షికోత్సవ సందర్భంలో 15వ తేదీని తిరుపతి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సి. యస్. రామయ్యగారు జాతీయపతాకమును ఎగురవేసిరి. శ్రీ వెంకటేశ్వర కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీ కె. రామిరెడ్డిగారు కళాశాల ఆవరణములో జాతీయపతాకమును ఎగురవేసిరి. కళాశాలలో జరిగిన బహిరంగసభలో కళాశాలపేదార్థ వ్యాపకులు డాక్టర్ కె. సి. వరదాచారిగారు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌గారి చిత్రపటాన్ని శ్రీ వి శివశంకరరావుగారు డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. పలువురు ప్రముఖులు ప్రసంగించారు. దేవస్థాన హైందవ

స్మృతి పాఠశాల, పురపాలకసంఘ పాఠశాలలవారు స్వాతంత్ర్యదినోత్సవం జరిపినారు. దేవాలయములలో విశేష పూజలు జరిగినవి.

ప్రొద్దుటూరులో

15వ తేదీని భారత స్వాతంత్ర్యదిన ద్వితీయ స్వాతంత్ర్యోత్సవం మిక్కిలి వైభవముగా జరుపబడెను. జాతీయ పతాకము అనేకసంస్థలమీదను, గృహములపైనను ఎగురవేయబడెను. ఉదయం స్థానిక హైస్కూలువద్ద శ్రీ పుష్పమూర్తి నారాయణాచార్యులుగారు జాతీయ పతాకోత్సవం జరిపారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలవారు బాలికలు, స్థానికనాయకుల నాయకుల చిత్రపటములతోటి మునిసిపల్ ఆఫీసునుండి పుత్సవము బయలుదేరి పట్టణకాంగ్రెసు ఆఫీసువరకు వెళ్ళారు. పట్టణకాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ మందాలకృష్ణయ్యగారు పతాకోత్సవము జరిపారు. జాతీయపతాకములకు వందనములు చేసిన పిమ్మట పుత్సవము హైస్కూలు మైదానము చేరెను. బాలురకు, బాలికలకు మిఠాయి పంచిపెట్టబడెను. స్థానికస్టేషనరీ సబ్‌మేజిస్ట్రేటు మిస్టర్ టి. జె. సామన్ తమ ఆఫీసు ప్రహరిలో 150 మొక్కలు నాటించారు. తహసీల్దారు శ్రీ వి. సుబ్బారావుగారు యీ తాలూకాలో 1500 చెట్లు నాటించుటకు ఏర్పాటుచేశారు. సాయంత్రం స్థానికహైస్కూలు భవనమునందు బహిరంగసభ యొకటి జరుపబడెను. శ్రీయుతులు మందాలకృష్ణయ్య, డాక్టర్ నాగరాజశర్మ, నారు నాగిరెడ్డి మున్నగు ప్రముఖులు ప్రసంగించారు. రెవరెండు ఫాదర్ ఆలెక్సు బాలురకు పోటీపందెములు ఏర్పాటుచేసి, గెలుపొందినవారికి బహుమతులు యిచ్చారు. స్థానిక అగ్నిమాపక దళమువారు సహా స్వాతంత్ర్య దినోత్సవమును అతి వైభవముగా జరిపారు. స్థానిక ఫిష్యా డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ వి. రామకృష్ణగారు శాఖోద్యోగులందు బాలురకు మిఠాయిని పంచిపెట్టారు.

కాళహస్తిలో

15వ తేదీ వుదయం బడిపిల్లలు, యువజన కాంగ్రెసు సంఘంవారు నాయకుల చిత్రపటాలతో జాతీయ పతాకములు ధరించి, పాటలు పాడుతూ వీధులవెంట ఉత్సవముగా జరిపిరి. ప్రభుత్వ భవనములపైన, పాఠశాలా భవనాలపైన, గృహములపైన జాతీయ పతాకములు ఎగురవేయబడినవి. సాయంకాల సమయమున పట్టణకాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ యన్. శివయ్యగారు (పంచాయితీబోర్డు యెగ్జిక్యూటివ్ ఆఫీసర్) అధ్యక్షతను బహిరంగసభ జరుపబడెను. సాయంత్రము 4 గంటలకు స్వాతంత్ర్య దినోత్సవము బోర్డు హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలో జరుపబడెను. ఉదయము 7 గంటలకు శ్రీ పి. సి. నారాయణశెట్టిగారు పతాకోత్సవము జరిపారు. బాలికలచే సంగీతము, నాట్యము, కోలాటము మున్నగు వినోద ప్రదర్శనము చేయబడెను. శ్రీ పి. సుబ్బారావు ప్రదర్శనములో పాల్గొని గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టెను. డాక్టర్ సుబ్బారావుగారు బ్రిటిష్ ఇండియా, పూర్వాపరాలు గురించియు, శ్రీ పి. సి. నారాయణశెట్టిగారు ప్రస్తుత భారతదేశ పరిస్థితులు గురించియు మాట్లాడిరి. జాతీయ గీతముతో సభ ముగిసింది.

వెంకటగిరిలో

భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భమున 15వ తేదీ తెల్లవారేసరికి పట్టణ తాలూకా కాంగ్రెసువారి ప్రభాత భేరీలతో బృందగానంతో నగరవీధులన్ని ప్రతిధ్వనించినాయి. పట్టణమునోని వివిధ వీధులన్ని త్రివర్ణ జాతీయ పతాకములతో అలంకరింపబడినవి. ప్రభుత్వ భవనాలమీద, అన్ని పాఠశాలలమీద అన్ని దుకాణాలమీద జాతీయ పతాకములను ఎగురవేశారు. పాఠశాలలలో బడిపిల్లలకు మిఠాయిలు పంచారు. వెంకటగిరి పంచాయితీబోర్డువారిచే హరిజనులకు బొక్కాయిలు పంపిణీ చేసారు. ఉదయము 10 గంటలకు బజారు మధ్యయున్న జండాచౌక్ వద్ద శ్రీ కే. యస్. నారాయణరావుగారు పతాక ప్రతిష్టాపన చేశారు. సాయంకాలము పుష్పమాలాలంకృతమైన మహాత్ముని చిత్రపటాన్ని నగర వీధులలో ఊరేగించారు. ఉత్సవానంతరం జండాచౌక్‌వద్ద శ్రీ కమతం ఎఱ్ఱుగం (ఎం యల్.ఎ) గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. సభకు ప్రముఖోద్యోగులు హాజరైనారు. తరువాత కె. పున్నగంగారు కాంగ్రెసు ఆయాంసు ప్రభుత్వము గురించి ప్రజలకు బోధించినారు. తరువాత పి. పి. సుబ్రహ్మణ్యనాయుడుగారు ప్రసంగించారు.

నిడదవోలులో

15వ తేదీని గ్రామమందంతట త్రివర్ణ పతాకాలు నెలకొల్పబడ్డాయి అనేకచోట్ల ప్రత్యేకంగా జండా ప్రతిష్టాపన ఉత్సవాలు జరిగాయి. స్థానిక కెమికల్స్ లిమిటెడ్ కంపెనీలో జనాబ్ మహబూబ్‌ఖాన్ అధ్యక్షతను, సంస్కృతిసమితి అధ్వర్యమున సభ జరిగెను. మహబూబ్‌ఖాన్‌గారు పతాకోత్సవము జరిగిన పిమ్మట స్వాతంత్ర్యజ్ఞాపకార్థం గావింపబడెను. సంస్కృతి సమితి కార్యదర్శి శ్రీ వాసుమూర్తి యజ్ఞేశ్వరుడు, కాశీపట్ల కొండయ్య, బండివల్లి శ్యామసుందరంగార్లు ఉపన్యసించిరి. శ్రీ దేవులపల్లి సత్యనారాయణగారు జండాగీతాన్ని పాడారు. పిమ్మట అల్పాహారపంపుతో సభ ముగిసెను. పట్టణకాంగ్రెసుకమిటీ అధ్యక్షుల వివరణలో మొగలానున్న గాంధీ విగ్రహమువద్ద జాన్ అబ్రుస్ ఎలాంసా హెబుగారిచే పతాకోత్సవం జరుపబడెను. నిడదవోలు పి. సి. పి ప్రోర్టుసభ్యులు శ్రీ గండి సూరన్నగారిచే పతాక ప్రతిష్టాపన జరిగెను. విజ్ఞానకేంద్రం, నిడదవోలు రైల్వేస్టేషన్ మొదలగు చోట్లనుకూడా పతాక ప్రతిష్టాపనలు జరుపబడెను.

కొర్లగుంటపాలెంలో

కైకలూరుతాలూకా కొర్లగుంటపాలెం గ్రామంలో స్వాతంత్ర్య దినవార్షికోత్సవ సందర్భంలో 15వ తేదీ సాయంకాలము శ్రీ రామయ్యపట్టి సభ జరిగింది. శ్రీ అపి. శివరామయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ అపిసూర్యప్రకాశరావు, స్థానిక సమాచార పుత్రుల అద్భుతనాయుడు, గోపాలు వెంకన్నగారలు ప్రస్తుత దేశ పరిస్థితులనుగురించి మాట్లాడారు.

"మహావ్యక్తి": దేశ భక్తునికి అస్సాం గవర్నర్ జోహార్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

"దేశభక్త" శ్రీ కొండ వెంకటప్పయ్యగారి మృతికి సంతాపం తెలుపుతూ, ఈ క్రింది సందేశాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారికి అస్సాం గవర్నర్ శ్రీ ప్రకాశ్ నేడు పంపించారు.

"దేశభక్త" శ్రీ కొండ వెంకటప్పయ్యగారి మృతికి చాలా విచారిస్తున్నాను. ఒక మహావ్యక్తి రంగస్థలినుంచి నిష్క్రమించారు. నా యీ సంతాప సందేశాన్ని ఆయన కుటుంబానికి అందజేయగలరని ఆశిస్తున్నాను."

శ్రీ లచ్చన్నగారి సంతాపం

చాపుడు, ఆగస్టు 19—

దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్యగారి మృతికి సానుభూతిం తెలుపుతూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ గౌతు లచ్చన్నగారు ఇలా ఒక ప్రకటనచేశారు:

"వ్యక్తి విద్వేషాలకు అతీతంగా కాంగ్రెసు సంస్థను నడిపించడానికి అనవరతం కృషి చేసే మహానాయకుని ఆంధ్ర ప్రజానీకం కోల్పోయింది. ఆంధ్రరాష్ట్రం త్వరలో నిర్మాణం కానున్న ఈ సమయంలో ఆయన మనలను వీడిపోవడం ఆంధ్రప్రజానీకానికి అత్యంత సంకావకరం కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయడానికిగాను సేవాదళాలను విరివిగా స్థాపించాలని దేశభక్తులు సర్వదా చెబుతూ వుండేవారు. కాంగ్రెసు సంస్థకు, సేవాదళాలకు ఆయన చేసిన మహోపకారానికి ధన్యవాదాలు."

"జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసుకే మీ వోటు"

శ్రీ కళా వెంకటరావుగారి వినతి

న్యూఢిల్లీ, ఆగస్టు 19—

త్వరలో జరుగనున్న జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు పార్టీసభ్యులకే వోట్లు యివ్యవలసిందిగా ప్రజానీకానికి వినతిచేస్తూ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు నిన్న ఇలా ఒక ప్రకటన చేశారు.—

"మన రాష్ట్రంలోని జిల్లాబోర్డు ఎన్నికలు సమీపిస్తున్నవి. కాంగ్రెసు తరఫున ఈ ఎన్నికలకు అభ్యర్థులను రాష్ట్రీయ కాంగ్రెసుసంఘాలు నిలబెట్టినవి. దాదాపు ప్రతిజిల్లాలోను అనేకమంది కాంగ్రెసు అభ్యర్థులకు పోటీలేదు. పోటీ జరుగుతున్న ప్రాంతాలలో ముఖ్యంగాపోటీచేస్తున్న అభ్యర్థులు స్వతంత్రులే కొద్దిమంది సోషలిస్టులు, వారికంటె తక్కువమంది కమ్యూనిస్టులు పోటీ చేస్తున్నారు

కాంగ్రెసు రాజకీయ కార్యక్రమానికి మించి సముచితమైన కార్యక్రమం పోటీ చేస్తున్నవారికి లేనేలేదు. ప్రజానీకంలో కాంగ్రెసుకు పలుకుబడి తగ్గిపోయిందని ఏకరాటిగా న్యాయవాదులు ప్రచారం సాగిస్తున్న ఈ రోజులలో జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసువాదులు విజయం పొందడమంటే ప్రజలలో కాంగ్రెసుకుగల ప్రాబల్యం విశదం కాగలదు. అందుచేత వీటిని కొంతవరకు సాధారణ ఎన్నికలుగానే పరిగణించవచ్చు.

స్వార్థపరుల విమర్శలకు తగు సమాధానమివ్వతగిందే ప్రజానీకమే. కనుక మన రాష్ట్రం ఈవిషయంలో తదితర రాష్ట్రాలకు మార్గదర్శకం కాగలదని ఆశిస్తున్నాను.

కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక

"జిల్లా బోర్డు ఎన్నికలలో పోటీకి నిలబెట్టబడిన కాంగ్రెసు వారుల విషయంలో జిల్లా సంఘాలేమి, రాష్ట్ర సంఘాలేమి చేసిన నిర్ణయాలు సముచితమైనవని కావలంటూ ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ కార్యాలయానికి అనేక ఫిర్యాదులు వస్తున్నవి. కొన్ని సందర్భాలలో కాంగ్రెసు టిక్కెట్టుకోసం దరఖాస్తులు పెట్టినవారు, అవి రానిపోగా కాంగ్రెసునుంచి రాజీనామా చేసి కాంగ్రెసు అభ్యర్థులకు పోటీగా నిలబడుతున్నారని, వారికి ప్రముఖ కాంగ్రెసు వాదుల అండగలదనీకూడా ఫిర్యాదులు వస్తున్నవి కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించబడిన వ్యక్తి కాంగ్రెసులోని ఒక వర్గానికి చెందినవాడు కావడంచేతనే ప్రముఖవ్యక్తులే ఇలా చేస్తున్నారని ఆరోపించబడుతున్నది. ఇది కాంగ్రెసు క్రమశిక్షణకు పూర్తిగా విరుద్ధం. ఇలా వ్యవహరించినవారు ఎంతటి ప్రముఖులైనా, కాంగ్రెసులో వుండతగినవారు కారని రాజీనామాలివ్వడమో తప్పితే విశ్వసించరాదు. ఈ విధంగా వ్యవహరిస్తున్న వారందరికీ కాంగ్రెసు ప్రెసిడెంట్లు ఎన్నుకోవలెనని వినతి చేస్తున్నాను.

"ఇండియాలో కోఆపరేటివ్ కాన్ఫరెన్స్ నిర్మాణమే లక్ష్యంగా కృషి చేయకపోతే, దేశవిభాగాలనా విర్వహణలో కూడా కాంగ్రెసు మహత్తర విజయాలను సాధించినది యు. పి. లో 35 వేల గ్రామ పంచాయితీలు స్థాపించబడినవి. గ్రామాలలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడానికి గాను మద్రాసు ప్రభుత్వం గ్రామపంచాయతీల బిల్లును తయారు చేసింది. ఇదేవిధంగా తదితర రాష్ట్ర ప్రభుత్వాలుకూడా కృషి చేస్తున్నది.

"మానవ పురోగమనానికై జరుగుతున్న ఈ కృషిలో మహత్తర బాధ్యతను నిర్వహించవలసినవి. స్థానిక సంస్థలే.

"కాంగ్రెస్ అభ్యర్థులను కింద గల స్థానిక సంస్థలు పూర్తిగా రాష్ట్రాల వికేంద్రీకరణ ప్రభుత్వంతో సహకరిస్తూ ఈ మహత్తర కార్యాన్ని సాధించగలవు.

"కాంగ్రెసు అభ్యర్థికే ప్రతివోటరూ ఓటు వేయాలని వినతిచేస్తున్నాను. ప్రతివోటరు ఈ విధంగానే చేయగలరని విశ్వసిస్తున్నాను."

జిల్లాబోర్డు ఎన్నికలకు మరికొందరి నామినేషన్స్

అనంతపురంజిల్లా తాడిపత్రితాలూకాలో

తాడిపత్రి, ఆగస్టు 17—

అనంతపురం జిల్లాబోర్డు ఎన్నికలకు శ్రీ జి. మాధవరావు (ఎలెక్షన్ ఆఫీసర్) గారివద్ద దిగువ అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖల్‌చేశారు:

తాడిపత్రిఫిర్కా—(జనరల్) చింతా గోవిందరెడ్డి (కాంగ్రెసు) పోటీలేదు. రిజర్వు క్రిస్టియన్ సుబ్బమ్మకి రాజు రెడ్డి (కాంగ్రెస్) పోటీలేదు.

పుట్లూరుఫిర్కా—(జనరల్)నాగాల నారప్ప

శ్రీ ప్రకాశంగారి జన్మదినోత్సవం

ఆగస్టు 23 తేదీన జరపాలని కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

విజయవాడ, ఆగస్టు 18—

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంగారి 78వ జన్మదినోత్సవం ఆగస్టు 23వ తేదీన ఆంధ్రదేశమంతటా అతి వైభవంగా జరిపి ఆంధ్రులకు ఆయనపట్ల గల గౌరవ, ప్రేమాభిమానములను మరియొకమారు ప్రకటించవలెనని కోరుతూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు నేడొక ప్రకటన చేశారు.

పూనాలో ఒకగృహాన్ని శరీవారంతాడు సోదాచేయగా 9 చేతిబాంబులు దొరకగా ఇద్దరు అరెస్టు గావించబడినారు.

రెడ్డి (కాంగ్రెస్) పోటీలేదు.

యాడికిఫిర్కా—(జనరల్) మాదినేని పర్వతయ్య (కాంగ్రెస్) దుద్దెకుంట నాగిరెడ్డి (స్వతంత్ర).

పెద్దవడ్లూరుఫిర్కా—(జనరల్) జే. వి. చిన్నరంగారెడ్డి(కాంగ్రెస్) వి. ఆదినారాయణరెడ్డి (కమ్యూనిస్టు)

యల్లనూరుఫిర్కా—(జనరల్)మాదినేని నారాయణప్ప (కాంగ్రెస్). కమతం యంగప్ప (స్వతంత్ర).

పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తాలూకాలో

తాడేపల్లిగూడెం, ఆగస్టు 18—

తాడేపల్లిగూడెం ఫిర్కా—మాదిరాజు వెంకటసుబ్బరాజు (కాంగ్రెసు), బుద్దాల వెంకటస్వామి (స్వతంత్ర), వరదా బ్రహ్మానందం(సోషలిస్టు). అంబాటి లక్ష్మయ్య (స్వతంత్ర). రిజర్వు సీటు:—తాడేపల్లి ముసలయ్య (కాంగ్రెసు). ఇనుకవాటి మాణిక్యం (స్వతంత్ర). అరిగెల కిష్టమ్మ (స్వతంత్ర).

అలంపురం ఫిర్కా:—ఉంతపల్లి సత్యనారాయణమూర్తి (కాంగ్రెసు), వీర్ల కిన్నయ్య (స్వతంత్ర)

పెంటపాడు ఫిర్కా:—శ్రీ కొత్తపల్లి రంగారావు (కాంగ్రెసు). ఎపల సోమయ్య (స్వతంత్ర), మాదాల చంద్రయ్య(స్వతంత్ర).

ఉంగుటూరు ఫిర్కా:—శ్రీ చింతలపాటి శ్రీరామవరప్రసాదమూర్తిరాజు (కాంగ్రెసు). వల్లభనేని రాఘవరావు (స్వతంత్ర).

నిడమర్రు ఫిర్కా:—నరిసింపల్లి వెంకటరాజు (కాంగ్రెసు) పోకల వెంకటరామమూర్తి(స్వతంత్ర).

గణపవరం ఫిర్కా—శ్రీ ముప్పాల వీరభద్రరావు (కాంగ్రెసు). నాగిరాజు చిరరాజు (స్వతంత్ర).

రేడియో

(సోమవారం, ఆగస్టు 22)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు తెలుగులో వార్తలు. 7.15 రికార్డులు. 7.30 అహిరభైరవి (త్రిపురసుందరమ్మ (వీణ). 8.15 ప్రతాపగిరి లక్ష్మీనరసింహామూర్తి (గాత్రపాట); 8.30 డి. పార్వతి (గాత్రపాట); మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం. 1.0 రికార్డులు; 1.40 వాద్యసంగీతం; 1.50 తెలుగులో వార్తలు, 2.0 రికార్డులు; 2.15 ఉన్నత పాఠశాలా 'విద్యార్థుల' కార్యక్రమం; సాయంత్రం 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం. సాయంత్రం 5.30 అహిరభైరవి త్రిపురసుందరమ్మ (గాత్రపాట); 6.20 ప్రతాపగిరి లక్ష్మీనరసింహామూర్తి (అభంగములు). 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం. (పల్లెంపల్లి సోమశేఖరశర్మ ప్రసంగం); 7.30 చిత్రపటి. 7.45 వేదంబావా (ప్రసంగం) 8.0 ప్రొద్దుటూరు యస్. పి. జమాలప్ప (వయోలిన్). 8.30 డి. పార్వతి (గాత్రపాట); 9.30 ప్రొద్దుటూరు యస్. వి. జమాలప్ప (గాత్రపాట). 10.0 ప్రసారం సమాప్తి.

మద్రాసు

211.3, 31.23 మీటర్లలో ఉదయం 7.0 ప్రార్థన; 7.30 జి. ఎస్. బాల, ఎల్. ఎన్. కమల (గాత్రపాట); 8.15 రికార్డులు; 9.0 ప్రసారం సమాప్తి.

211.3; 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 సినిమా రికార్డులు; సాయంత్రం 5.30 టి. కె. యశోదాదేవి (గాత్రపాట); 6.20 ఎస్. వి. శక్తి (వీణ); 7.20 సినిమా రికార్డులు; 8.0 ఎమ్. ఎస్. రంగనాథన్ (గాత్రపాట); 10.0 సినిమా సంగీతం.

41.32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు. 8.30 ఎస్. ఆర్. జానకీరామన్ (గాత్రపాట).

31.28 మీటర్లలో మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.50 తెలుగులో వార్తలు, సాయంత్రం 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

60.98 మీటర్లలో సాయంత్రం 6.20 గానమంజరి; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 8.0 శాస్త్రమాధురి కీర్తనలు (రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ ప్రసంగం) 9.15 దేవుని పిలుపు (నాటకం), 9.30 పి. పొరైస్వామి నాగస్వరం (గోటువాద్యం).

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7.30 భావగీత (గాత్రపాట); 7.45 ఆకాశవాణి (గాత్రపాట). 7.55 స్థానిక వార్తలు; 8.20 యం. సీతారామనుజాచారి (గాత్రపాట), 8.40 తెలుగులో వార్తలు, 9.15 జీవన్ వీణ (గాత్రపాట), మధ్యాహ్నం 12.30 రికార్డులు; 1.0 జాతీయ గీతాలు; 1.25 తెలుగులో ప్రసంగం; 1.30 వార్తలు; 1.40 టాకీగీతాలు 1.50; వార్తలు; సాయంత్రం 4.30 దాదాసాహెబ్ (గాత్రపాట); 5.15 రికార్డులు; 5.30 జీవన్‌సంగం (గాత్రపాట) 6.0 మహిళా కార్యక్రమం, 6.30 పిల్లల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు, 7.15 తెలుగు కార్యక్రమం; 7.35 ఆకాశవాణి (గాత్రపాట) 8.0 వార్తలు; 8.30 శ్రోతలందరకు; 9.15 నాదస్వరం (గాత్రపాట), 9.25 జీవన్‌వీణ (గాత్రపాట); 9.55 శ్రోతలుకోరిన రికార్డులు; 10.0 సమాప్తి.

'పశ్చిమ పంజాబు ఎలక్షన్ విచారణ సంఘం విచారణ పూర్తియైనదని త్వరలో దాని నివేదిక గవర్నరుకు చేర్చగలదని తెలుస్తున్నది.



మీ సౌందర్యానికి కేశములే ముఖ్యాధారం. శాస్త్రీయ ఆముదాన్ని వండి విటమిన్ "ఎఫ్"తో చేర్చి తయారుచేసినదే కాస్టారాల్. ఇది చక్కని పరిమళంతో పాటు కుదురు అభివృద్ధి నిస్తుంది.



ఆభరణాలు - రిస్టువాచీలు

రు. 10,000/- లు విలువగలవి.

ఉచితంగాఇచ్చివేయబడుతున్నవి.

ప్రఖ్యాతిచెందిన మా బాలకలా తైలం నెలరోజులు తెల్లవెంట్రుకలు నల్లబడటమే కాకుండా తెల్లవెంట్రుకలు పెరగకుండా శాశ్వతంగా నిరోధించగలదు. తలవెంట్రుకలు ఉంగరాలు చుట్టుకొని నల్లగా నిగనిగలాడుతూ ఉండటమే కాకుండా రాలిపోకుండా చేస్తుంది. కొత్తకేశాలను పెంచడమే కాకుండా, కంటిచూపుకూడా మంచిది. అవసరమువల్ల ఎక్కువ పనిచేయవలసివచ్చే వారికి మంచిదని సిఫారసు చేయబడింది. శిరస్సును చల్లదనం, హాయిని చేకూర్చుతుంది. పరిమళముగలది. అముదుకు రంగువేసేవిధాక అమూల్యమైన వనమూలికలతో తయారు చేయబడింది. ఒక సీసా వెల రు. 2-8-0 లు మూడు సీసాలతో పూర్తిచెట్టు ధర రు. 6-8-0 లు. ఈ తైలాన్ని ప్రజలలో బాగా ప్రచారం చెయ్యడానికిగాను, ఒకసీసా తైలం కొన్నవారికి ఒక హ్యాండ్ మూగ చేతిగడియారం. ఒక చేతి ఉంగరం, ఒక మినర్వా స్మాగోల్డు తోచేసిన గడియారాలు ఉచితంగా ఇవ్వడానికి కంపెనీ నిర్ణయించింది. ఆలస్యం కాకముందే నేడే వ్రాయండి

THE HILSON WATCH IMPORT CO. BARA. KOTHI MEM (A P M) DELHI

పండు వి నా జీవితం ఆఖరివరకు ఫలితం చెప్పను



విద్యార్జనం, స్వార్జితం, యువక ప్రావర్తి సంప్రాప్తియోగం. కాయిలా గండములు, యొన్ని వివాహాల వివరం, సంతాన సంప్రాప్తం. బంధుమిత్రు శత్రు కారణములు, బాకులు, గృహ మార్గ లక్షణములు, విద్య పుద్యోగ వివరం, బిజినెస్ లేక యితర వృత్తుల ధనకారకములు జాతకము, భక్తి పాతకములు, దేశాంతరప్రఖ్యాతి. స్థానం మార్పు వివరములతో సంపూర్ణ జాతకం చెప్పబడును. మీరు మీ పేరు, మీ యింటిపేరు, తండ్రిపేరు, మీ వయస్సు, కావలసిన వివరములు వ్రాసి పంపితే ... వి. పి. పోస్టువల్ల రు. 1-8-0 లు మేము పంపిన ఫలితాలు సరిలేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించి చూడుడు.

మరియు నవగ్రహశాంతిగల సబికట్టు వశీకరం

కొంపరికి దుష్టనవగ్రహములవల్ల నికమవ్వంవల్ల ఎప్పుడు యుద్ధప్రకారం జాతక. విద్య దివ్యం. ఉద్యోగ చిక్కులు. బిజినెస్ నష్టములు. శాయింపే అంకారం. లాభాలేమి పుణ కారణం. ఎర్రాగా వ్యవహార చిక్కులు. ఆటంకములు వృత్తుల చెదిపోవడం. బంధువులలో యితరులలో చేసే పనులలో శత్రువులు. స్త్రీ వశీకరణ కుదిరింపుటకు వ్యాధిరోగములు. అనవసర ఖర్చులు. ప్రియులు. తనయుల్ను యింట్లోవారికి శరీరపోషణములు. సుఖం గోచరించక. వివాహములు. ఇటువంటి అనవసర ఆలోచనలు. గృహవృద్ధికిని అన్ని విధములా కలిగింపజేయు యంత్రములు గల వారికి యీ సఫలయోగ్యమై 41 రోజులు నావద్దనే పూజచేయబడిన బీజాక్షరములు నవగ్రహశాంతి సబికట్టు వశీకరణ దోషములుగాను సంపూర్ణముగా స్వయంగా శాంతిపరిచి మంత్రములు చేసిన ప్రయోగం సాగక పైదోషములు పరిచేయును. యిందుకు పట్టు తాయిత్తు వి. పి. పోస్టువల్ల రు. 7-10-0 లు. ఆడువారికి గ్రహాలకు పనిచేయును. ఎన్నో మొగపిల్లవారికి, ఆడపిల్లలకు మోహిని కోసము, వంటింటివారికి వశీకరణ పుస్తకం. కోరేవారికి వివరములు తెల్పుతాను.

20 సం॥ నుండి గుంటూరులో ప్రఖ్యాతిగాంచిన— ఇట్లు,

M. IBRAHIM KHAN

Astrologer Pothurivari Thota, Guntur (M & S M Ry)

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938.

సంపుటి 12 సంచిక 134
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం 23-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

రాజకీయవేత్తల మనస్తత్వం

జెనీవా, ఆగస్టు 21—
రేపు ఇక్కడ ప్రారంభమయే మానసిక ఆరోగ్యశాస్త్ర ప్రపంచ సమాఖ్య ద్వితీయ వార్షిక సమావేశంలో "రాజకీయవేత్తల మనస్తత్వాన్ని" గురించి రహస్య చర్చలు జరపడానికి నిశ్చయించబడింది. 22 దేశాలనుంచి వచ్చిన సుమారు 200 మంది నిపుణులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. గత సంవత్సరం 46 దేశాల ప్రతినిధులు కలిసి లండన్‌లో ఈ సమాఖ్యను స్థాపించారు.

నిర్వాసితుల ఆస్తులు

పదిరోజులలోగా ఆర్డినెన్స్ ప్రకటన

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 20—
ఇండియానుంచి పాకిస్తాన్‌కు తరలిపోయిన నిర్వాసితుల ఆస్తుల స్వాధీనం, నిర్వహణకు సంబంధించి ఇండియా అంతటికీ వర్తించే ఆర్డినెన్సు 10 రోజులలోగా ప్రకటింపబడగలదని తెలుస్తున్నది.

కాశ్మీర్ వివాద పరిష్కారానికి మధ్యవర్తి నియామకం?

మిత్రరాజ్యసమితి అడ్మిరల్ నిమిట్జ్‌ను పంపించవచ్చునట

రష్యా "కపట నాటకం"

ఆస్ట్రియాపై తమకుగల హక్కుల విషయంలో తమను ఘోరంగా వంచించినదని టిటో ఆరోపణ

లండన్, ఆగస్టు 21—
ఆస్ట్రియా విషయంలో యూగోస్లావియా అనుసరిస్తున్న విధానాన్ని విశదంగా విమర్శిస్తూ, మాస్కో చేసిన ఆరోపణలను ఖండిస్తూ, నేడు బెల్‌గ్రేడ్‌నుంచి పంపబడిన సమాధానంతో రష్యాకు, మార్షల్ టిటో ప్రభుత్వానికి మధ్య నడుస్తున్న పరస్పర నిందారోపణలతో కూడిన వాగ్వాద యుద్ధం మరింత తీవ్ర రూపం ధరించిందని తెలుస్తున్నది.

టిటో ప్రభుత్వం సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకమని, ఐరోపా [illegible] ఆగస్టు 11 వ తేదీని సోవియట్ ప్రభుత్వం పంపిన లేఖకు యూగోస్లావియా నేడు సమాధానం పంపించింది. ఆస్ట్రియాపై తమకుగల హక్కులకు సంబంధించి యూగోస్లావియా, సోవియట్ యూనియన్‌కు తెలియనీయకుండా బ్రిటన్‌తో రహస్య సంప్రదింపులు సాగిస్తున్నదని రష్యా ఆరోపించింది.

ఈ విషయమై పశ్చిమరాజ్యాలతో సంప్రదింపులు జరిపిన మాట నిజమేనని అంగీకరిస్తూ, అప్పుడు సోవియట్ విదేశాంగ, ఉప విదేశాంగ మంత్రులుగా పనిచేసిన మొలటావ్, విషిన్‌స్కీలు మాదిరిగానే ఆ సంప్రదింపులు జరపగల్గామని నేడు బెల్‌గ్రేడ్ సమాధానంలో స్పష్టం చేసింది.

యూగోస్లావ్ సమాధానంలో ఇంకా యిలా వున్నది:

"స్లావిన్ కరింథియా విషయంలో [illegible] దానికి ఎటువంటి అవకాశం లేకుండా పశ్చిమరాజ్యాలతో సంప్రదించి వారి [illegible] ఆస్ట్రియన్ సరిహద్దులు మార్పుకు అంగీకరించేయాలని ప్రతిపాదించవలసిందిగా సోవియట్ విదేశాంగ ఉపమంత్రి [illegible] సూచించారు.

"ఈ సూచనను చేయుటలో రష్యా [illegible] వ్యవహరించి యూగోస్లావియాను వంచించింది.

"ఆస్ట్రియన్ సరిహద్దుల విషయమై [illegible] ఆస్ట్రియా ప్రభుత్వానికి వాగ్దానం చేసిన సోవియట్ ప్రభుత్వమే ఆ సరిహద్దుల మార్పుకు అంగీకరించవలసిందిగా పశ్చిమరాజ్యాలను కోరడానికి యూగోస్లావియాను వినియోగించింది. ఆస్ట్రియాకు రష్యా వాగ్దానం చేసిన సంగతి పశ్చిమరాజ్యాలకు తెలియకుండా వుండడానికి వీలులేదు.

"[illegible] ప్రేరేపణమైనే యూగోస్లావియా ఈ సమస్యపై పశ్చిమరాజ్యాలతో ఒక రాజీ సూత్రానికి రావడానికి పదేపదే ప్రయత్నించింది.

రష్యా కనుసన్నల్లో పశ్చిమరాజ్యాలతో సంప్రదింపులను సాగించి, కరింథియాను పాశ్చాత్య సామ్రాజ్యవాదులకు యూగోస్లావియా రహస్యంగా అమ్మివేసిందని సోవియట్ యూనియన్ చేసిన ఆరోపణలకు పూర్వం జరిగిన వాస్తవగాథ ఇది.

"ఆస్ట్రియన్ సరిహద్దులకు సంబంధించి [illegible] 1945 మే లో ఆస్ట్రియన్ ప్రెసిడెంటు హెర్‌కార్ల్ రెన్నర్‌కు మార్షల్ స్టాలిన్ వ్రాసిన ఈ క్రిందిలేఖ స్పష్టంగా నిరూపించగలదు. మార్షల్ స్టాలిన్ తన లేఖలో ఇలా అన్నారు:

"ఆస్ట్రియా స్వాతంత్ర్య రక్షణ, ఫూర్తి వినియోగం విషయమై మీ కెంత ఆందోళనవున్నదో నేనుకూడా అంత ఆందోళన చెందుతున్నానని నమ్మండి. నాకు సాధ్యమైనంతవరకు, అవకాశాన్నిబట్టి ఆస్ట్రియాకు అవసరమైన సహాయం అందజేయడానికి నేను సిద్ధంగా వున్నాను." ఈ లేఖలోని వివరాలు ఇటీవల మాస్కోలోని యూగోస్లేవియా రాయబారి కోరేవరకు తెల్పబడలేదు.

"స్లావిన్ కరింథియాపై యూగోస్లావియాకు గల హక్కులను [illegible] సోవియట్ రష్యా [illegible] కరింథియాపై తన హక్కులను యూగోస్లావియా [illegible] ఈ సూచనను యూగోస్లావియా పూర్తిగా ఖండిస్తున్నది.

"ఆగస్టు 11 వ తేదిని మాస్కో ఎందుకు లేఖ [illegible] రష్యా [illegible] [illegible] యూగోస్లావియా [illegible] [illegible] వ్యతిరేక రాజ్యాల [illegible]

"సోవియట్ యూనియన్‌కు, [illegible] రాజ్యాలకు మధ్య [illegible] రష్యా [illegible]

"యూగోస్లావియా ప్రభుత్వం తాను ఇంత [illegible] అనుసరిస్తున్న విధానాలనే [illegible] [illegible] అంతర్జాతీయ [illegible] వివిధ విధానాల [illegible]

యుంచే భారం ప్రజాస్వామికరాజ్యాల ప్రజలకు విడిచి పెడుతున్నది.

ఆస్ట్రియాలోని భూభాగాలపై, అది చెల్లించే వరిహారం విషయంలో యూగోస్లావియాకుగల హక్కులకు సంబంధించి ఈ పేజీలకి, రష్యాకు మధ్య నడుస్తున్న ఉత్తర ప్రత్యుత్తరాల వరంపరలో నేటి యూగోస్లావ్ లేఖ రాతాగా పంపబడినది.

యూగోస్లావియాకుగల హక్కులను గత జూన్‌లో పారిస్‌లో జరిగిన అగ్రరాజ్య విదేశాంగమంత్రుల సభ త్రోసిపుచ్చినసంగతి పాఠకులకు విదితమే.

"గ్రీసుకు యూగోస్లావియా సహాయం చేయుటం లేదు"

బెల్‌గ్రేడ్ రేడియో ప్రకటన

లండన్, ఆగస్టు 20—
గ్రీక్ గెరిల్లాలతో పోరాటానికి గ్రీక్ "రాజకీయ వాదనల" ప్రభుత్వ [illegible] యూగోస్లావియా [illegible] [illegible] సోవియట్ వ్యాఖ్యానం [illegible] బెల్‌గ్రేడ్ రేడియో విశదంగా విమర్శించింది.

రేడియో ప్రకటనలో ఇంకా యిలా వున్నది: "గ్రీక్ ప్రజల స్వాతంత్ర్యోద్యమం విషయంలో యూగోస్లావియా తన అంతర్జాతీయ ధర్మవిధులను అక్షరాల పాటిస్తున్నది."

కాబూల్‌కు పాకిస్తాన్ ఆక్షేపణ

తనపై వ్యతిరేక ప్రచారం జరుగుతున్నదని

కరాచీ, ఆగస్టు 21—
పాక్-ఆఫ్ఘన్ సమస్యావ్యాప్త నంది. [illegible] ఆఫ్ఘన్ రేడియో పత్రికలు, పాకిస్తాన్ మీద తీవ్రంగా వ్యతిరేక ప్రచారం చేయడానికి తన ఆక్షేపణను కరాచీ నేడు కాబూల్‌కు తెలియ చేసింది.

ఈ మధ్య జరిగిన "బాంబింగ్ సంఘటనను" పరికించి నప్పుడు ప్రచారం విషయంలో ఒక వంది కుదుర్చుకోవడం జరిగింది కూడా.

ఆఫ్ఘన్ ప్రాంతాలపై బాంబులు వేసినందుకు చెల్లించ వలసిన నష్ట పరిహారాన్ని గురించి కరాచీ కాబూల్‌మధ్య రాయబారాల సాగింపు జరుగుతున్నదని తెలుస్తున్నది.

చిలీలో కమ్యూనిస్టు బెడద

దేశంలో తిరిగి శాంత పరిస్థితి

శాంటియాగో (చిలీ), ఆగస్టు 21—
దేశం ఉత్తర భాగంలోను, దక్షిణ భాగంలోను రేగిన కమ్యూనిస్టు విప్లవోద్యమాన్ని అణచివేయడానికి చిన్న వ్యతిరేక గనులు, బొగ్గు గనులుగల ప్రాంతాలకు యుద్ధ నౌకలను పంపి, కమ్యూనిస్టు నాయకులను నిర్బంధించిన పిమ్మట దేశం మొత్తంమీద నేడు ప్రశాంతి ఏర్పడ్డట్లు చిలియన్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే దేశంలోని వేర్వేరు ప్రాంతాలలో ఇంకా సమ్మెలు జరుగుతున్నవి.

వాల్పరైసోకు 800 మైళ్ళ దూరంలోని బోటా దగ్గరగల చిక్కి బొగ్గు గనులను చిన్న ఆక్రమించుకున్న 1500 మంది కార్మికులలోను అనేక సంఖ్యాకులు నేడు గనులను వదలి వెళ్ళిపోయారు.

శాంటియాగోలో కమ్యూనిస్టు విప్లవం విఫలమయిందన్న కమ్యూనిస్టుల తమ్ము పెద్ద మార్గంలో పెట్టారని నేను అన్నారు.

ప్రజల నిత్యజీవితానికి అవసరమైన వస్తువులతో [illegible] వ్యాపారం [illegible] 100 టన్ను [illegible] మూసివేసింది.

కమిషన్ కృషి విఫలమైనందున భావి కర్తవ్య నిర్ణయ యత్నం

లేక్‌సక్సెస్, ఆగస్టు 22—
కాశ్మీర్ వివాద పరిష్కారానికి మధ్యవర్తిగా అడ్మిరల్ నిమిట్జ్‌ను నియమించి, ప్లెబిసైట్ నిర్వహణాధికారంతోపాటు మధ్యవర్తిత్వ బాధ్యతనుకూడా ఆయన స్వీకరించేందుకు అంగీకరించవలసిందిగా ఇండియా, పాకిస్తాన్‌లను మిత్రరాజ్య సమితి కోరవచ్చునని అభిజ్ఞవర్గాలద్వారా నేను తెలిసినట్టు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు.

యుద్ధ విరమణ సంధిని గురించి చర్చించేనిమిత్తమై ఇండో-పాక్ ప్రతినిధులతో సంయుక్త సమావేశాన్ని కాశ్మీర్ కమిషన్ ఏర్పాటు చేయలేకపోయిందికనుక, ఇక ఇండియా-పాకిస్తాన్ల మధ్య మధ్యవర్తిత్వం జరపడానికి తటస్థమే అడ్మిరల్ నిమిట్జ్‌ను ఎంపవలసిందిగా మిత్రరాజ్య సమితిని కమిషన్ కోరగలదని ఇక్కడ భావించబడుతున్నది.

ఇట్టి విజ్ఞప్తి ఎప్పుడో ఒకప్పుడు రాగలదని చాలకాలంనుంచి మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో భావించబడుతున్నది.

అడ్మిరల్ నిమిట్జ్ అధికారాలను విస్తృతం చేయవలసిందని గాని లేదా ఆయనను మధ్యవర్తిగా నియమించవలసిందని గాని ఇండియా, పాకిస్తాన్‌లలో ఏది కోరక పోయినప్పటికీ, ముఖ్యంగా తీసుకొనవలసి రాగల వివిధ పద్ధతులను గురించి రహస్యంగా చర్చలు జరిగిన ఒక మిత్రరాజ్యసమితి అధికారవర్గాలకు చెందిన ఒక ఉన్నతాధికారి అన్నారు.

ఇట్టి చర్చలు జరుగుతున్నవని అడ్మిరల్ నిమిట్జ్‌కూడా అన్నారు.

ఇక్కడ చేయదగినది [illegible] ఆయన [illegible] యిదంతా [illegible]. అందుచేత కాశ్మీర్ వివాదపరిష్కారానికి మధ్యవర్తిత్వాన్ని నిర్వహించవలసిన బాధ్యతకుకూడా తనకు వ్రదానం [illegible] అప్పగిస్తే ఆయన తప్పక ఆమోదించగలడు.

కాశ్మీర్ వ్యవహారాన్ని గురించి కొత్తగా నిర్ణయమేదీ జరగలేదు. అయితే కమిషన్‌కృషి విఫలంకావడంచేత, పాలస్తీనా విషయంలోవలెకాశ్మీర్ విషయంలోకూడా ఒకమధ్యవర్తిని నియమించడానికి అవకాశం లేకపోలేదని. అట్టి నిర్ణయమే జరిగినప్పుడు మధ్యవర్తిగా నియమించడానికి అడ్మిరల్ నిమిట్జ్‌కే ఎక్కువ అవకాశం కలదని మిత్రరాజ్య సమితి ఉన్నతోద్యోగి మరొకరు అన్నారు.

మధ్యవర్తిగా నియమించడానికి ప్లెబిసైట్ నిర్వహణాధికారి పదవికి ఎలాంటి సంబంధంలేదని రెండూ వేరువేరు పదవులేనని కూడా ఆయన అన్నారు.

పరిష్కారంలో విలంబనకూడదని కమిషన్‌కు ముస్లిం మహాసభ హెచ్చరిక

నెయిర్‌కోట, ఆగస్టు 22—
నదర్దిన కాలపరిమితిని [illegible] ఆరోగ్య కాశ్మీర్ సమస్యను మిత్రరాజ్యసమితి పరిష్కరించలేకపోతే ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించే ప్రయత్నాలు వ్యర్థమై, ప్రజలు దాడులు హెచ్చుగలవని పాకిస్తాన్‌కు అనుకూలంగా వ్యవహరించే కాశ్మీర్ ముస్లిం మహాసభ కార్యవర్గం నేటికన్నా సమావేశమై తీర్మానించింది.

కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి కాలపరిమితి అత్యవసరమని, కాశ్మీర్ నంది [illegible] సంస్థానంలో మామూలు పరిస్థితులను నెలకొల్పడానికి ఇక ఎంతమాత్రం ఆలస్యం జరిగినా ఇదివరకు ఊహించని అంతర్జాతీయ క్లిష్టసమస్యలు ఉత్పన్నం కాగలవని, ఈ విలంబనం ప్రమాదకరమేగాక దుష్పరిణామ [illegible] తీర్మానంలో పేర్కొనబడినది.

కొంత కాలపరిమితిని నిర్ణయించి ఆరోగ్య అనుసరించవలసిన కార్యక్రమాన్ని ఈ. ఈ. కమిషన్ అనుసరించి కాశ్మీర్ కమిషన్ ఈ సమస్యను పరిష్కరించాలని తీర్మానంలో సూచించారు.

ఎలెర్నా, ఆగస్టు 20—
[illegible] పాశ్చాత్య [illegible] చెందిన కొన్ని నౌకలను [illegible] కొన్నాళ్ళు పోలీసులు చెపుతున్నారు: [illegible] వెంట [illegible] [illegible] ఒక రెండు [illegible] చిన్న పడవ [illegible] కూడా తెలుస్తున్నది.

[illegible] ఏ. పి. [illegible] నాగపూర్ నుంచి బొంబాయి వెళ్లారు.

గంగానది వరదలు

75 ఊళ్ళు ఖాళీ

కాన్పూర్, ఆగస్టు 22—
యు. పి. లోని యునావ్ జిల్లాలోని మూడు తాలూకాలకుచెందిన 75 గ్రామాలు గంగానది వరదలవల్ల చాలా నష్టపడ్డందేత. అక్కడనుండి గ్రామీణులను నిర్బంధంగా సురక్షిత ప్రాంతాలకు ప్రభుత్వమే చేరుస్తున్నది.

గత 24 గంటలలోను గంగానది మరొక అడుగు పొంగింది.

పంటచేలకు చేరవేస్తున్న ఒకపడవ వరదమధ్యభాగంలోని ఒక స్తంభానికి కొట్టుకోవడంవల్ల బోల్తాపడ్డందేత 4 వేల రూపాయల ఖరీదుగల పంటచేలకు కొట్టుకొనిపోయింది. అయితే పడవ మీదనున్నవారు ఎలాగో తప్పించుకొని బయటికి చేరగలిగారు.

బీహార్‌నదుల వరదలు

బీహార్ షరీఫ్, ఆగస్టు 21—
ఎడతెగకుండా ఏకధాటిగా వర్షాలు కురుస్తూ వుండడంచేత పరస్వతి, పైమూర్ నదులకు వరదలువచ్చి పాట్నా జిల్లా బీహార్ సబ్ డివిజన్‌లోని చాలా గ్రామాలకు నష్టం వాటిల్లింది. దాదాపు 10 వేల మందికైనా ఈ నష్టం సంభవించి వుంటుంది. పంటలు పూర్తిగా తుడిచి పెట్టుకొనిపోయినవి.

ఇటీవల ఢిల్లీవచ్చిన అమెరికాలోని వరల్డ్ టౌన్‌మీటింగ్ రాయబారవర్గనాయకుడు మిస్టర్ జార్జి వి. డెమ్మీ రాజాఘాట్‌కు గాంధీజీ సమాధిపై భక్తిప్రపత్తులతో పూలుజల్లినప్పటి దృశ్యం

పబ్లిక్ సర్వీస్ కమిషన్

కొన్ని రాష్ట్రాలకు సమష్టిగా ఒకే సంస్థ ఏర్పాటుకు రాజ్యాంగపరిషత్తు సభ్యుల ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 22—
ఇండియా నూతన రాజ్యాంగంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లకు సంబంధించిన క్లాజులపై రాజ్యాంగపరిషత్తులో నేడు చర్చజరిగి, ఆమోదింపబడినవి.

ఈసభకు అధ్యక్షుడుగా వున్నందున విశ్రాంతి తీసుకున్న డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేటి సమావేశానికి అధ్యక్షత వహించడానికి రాగానే సభ్యులు హర్షధ్వానాలతో స్వాగతం చెప్పారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లకు సంబంధించి 284వ మూత్రంలోని ఎనిమిది క్లాజులకు బదులుగా నూతన క్లాజులను డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించారు.

ఈ క్లాజుల సారాంశాన్ని డాక్టర్ అంబేద్కర్ వివరిస్తూ, యూనియన్‌కు, రాష్ట్రాలకు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు ప్రత్యేకంగా వుండవలెనని, ఒకటి లేక రెండు రాష్ట్రాలకు సమష్టిగా ఒక కమిషన్ పార్లమెంట్ ఆమోదం పొంది ఏర్పాటు జరగాలని సూచించబడినదనీ, అనేక సంస్థానాలకు కూడా ఇది వర్తిస్తుందని చెప్పారు. సమష్టిగా పబ్లిక్‌సర్వీస్ కమిషన్ నియమించాలని ఆయా రాష్ట్రాల శాసనసభలు తీర్మానించవలసి వుంటుందికూడా.

దీనికి కుస్రత్ వజీరుద్దీన్ అహ్మద్ మూడు సవరణలు ప్రతిపాదించారు. జాయింట్ పబ్లిక్ సర్వీసు కమిషన్ నియామకానికి పార్లమెంటు కావలసినంత [illegible] చేయాలనే నూతన నిబంధనకు వ్యతిరేకిస్తూ ఒకటి రాష్ట్ర వ్యవహారాలలో కేంద్రం జోక్యం కలిగించుకొనడానికి ఇది మరొక అవకాశం అని పేర్కొన్నారు. ఈ క్లాజులు సంస్థానాలకు వర్తించడంచేయాలని తెలిపిన సంస్థానాలకు ప్రత్యేక రాజ్యాంగం వున్నప్పుడు ప్రత్యేకించి ఈ క్లాజు అనవసరమని ఆయన వాదించారు. జాయింట్ పబ్లిక్ సర్వీసు కమిషన్ నియామకానికి అమోదం [illegible] పాసు వటిపోగలదని మూడవ సవరణ.

పిమ్మట శ్రీ ప్రభుదయాళ్ [illegible] పబ్లిక్‌సర్వీస్ కమిషన్ ఇండియా అంతటికీ వుండ హరించేదిగా వుండాలని ప్రభుత్వోద్యోగులందరూ ఇండియా ప్రభుత్వోద్యోగులుగానే పరిగణించబడాలని అంటూ రాష్ట్రాలకొక కమిషన్ వుండరాదని అన్నారు.

డాక్టర్ పంజాబురావు దేశ్‌ముఖ్ మాట్లాడుతూ ఉద్యోగుల నిర్ణయంలో పక్షపాత వైఖరి విమర్శనీయమైనదని అన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలు సూచించిన వారినే కమిషన్ ఎన్నిక చేస్తున్నదని చెప్పారు.

శ్రీ లక్ష్మీనారాయణ సాహు మాట్లాడుతూ కమిషన్ సభ్యుల ప్రతిపత్తికి తగు రక్షణ వుండాలని అన్నారు. సబార్డినేట్ ఉద్యోగులనుకూడా పబ్లిక్ సర్వీసు కమిషనవారే రిక్రూట్ చేయాలని పేర్కొన్నారు.

సర్దార్ హుకుంసింగ్ మాట్లాడుతూ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం పేకపోవడంవలన అనుమానాలు హెచ్చుకాగలవని అన్నారు. ప్రాంతీయ ప్రాతిపదికపై ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ జరగాలనిఅంటూ సెంట్రల్ సెక్రటేరియట్‌లో మీనన్‌లు, స్వాములు, అయ్యంగార్లు హెచ్చుఅవుతున్నారని విమర్శించారు.

చౌదరి రణబీర్‌సింగ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ఉద్యోగులకు హెచ్చుఅవకాశాలు ఇవ్వాలని హెచ్చరిక చేశారు.

అంతలో అధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ కలుగజేసుకొని క్లాజు, దానికి సంబంధించిన విషయాలనుగురించి మాత్రమే సభ్యులు ఉపన్యసించాలని విజ్ఞప్తిచేశారు.

శ్రీ బి. మునావల్లి మాట్లాడుతూ సివిల్ సర్వీసుల విషయంలో విద్యార్హతలను, మధ్యతరగతివారిని, వెనుకబడిన వర్గాలను ప్రత్యేక పరీక్షద్వారా రిక్రూట్ చేయడం ఉచితమని సూచించారు.

శ్రీ సుందర్ లలిమా మాట్లాడుతూ రాష్ట్రీయ స్వాతంత్ర్యాన్ని కుంటించే తీరుగాదికి ప్రజాస్వామ్య [illegible] మిస్టర్ అహ్మద్ సవరణలను సభ్యులు స్వీకరించవలసి వుంటుందని అన్నారు.

శ్రీ రాజా బహదూర్ శ్రీ మునిస్వామిపిళ్లైకూడా క్లాజులను బలపరుస్తూ ఉపన్యసించారు.

పిమ్మట జరిగిన వోటింగ్‌లో సవరణలన్నీ త్రోసివేయబడి, డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన క్లాజులు ఆమోదించబడినవి.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించవలసిన విధులు, దాని సభ్యుల అర్హతలు, సభ్యులను తొలగించడానికి, బర్తరఫ్ చేయడానికి తగు అధికారాలతో కూడిన మరి నాలుగు నూతన సూత్రాలను డాక్టర్ అంబేద్కర్ చర్చకు ప్రతిపాదించారు.

మిస్టర్ నజీరుద్దీన్ దానికి తన అభ్యంతరం తెలియజేస్తూ, అసలు క్లాజులను మినహాయించి, సంస్థానాలను ప్రతిపాదించవచ్చునన్న తన ఆశ్చర్యం సూచించారు. దానిపై అధ్యక్షులు సమాధానం చెబుతూ రాజ్యాంగ రచనా సంఘంవారికి తాను ఆ అవకాశం యిస్తున్నానని వివరించారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ

ఆంధ్ర రాయబారవర్గంతో చర్చ ప్రధాన కార్యక్రమం

న్యూఢిల్లీ, ఆగస్టు 22—
రేపు కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సమావేశం కాగానే సర్ కొండ రామమూర్తిగారి నాయకత్వాన ఇక్కడికి వచ్చిన ఆంధ్ర రాయబారవర్గం కమిటీ సభ్యులను కలుసుకో గలదని తెలుస్తున్నది.

తెలుగు ప్రాంతాలతో రత్వరమే ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని ఈ రాయబారవర్గం కోరగలదని తెలుస్తున్నది.

15 రోజుల తరువాత కాంగ్రెసు వర్కింగ్ కమిటీ రేపు సమావేశం కానున్నది.

కాంగ్రెసు సంస్థ నిర్వహణకు సంబంధించిన సమస్యంపైనే ముఖ్యంగా ఈ సమావేశంలో వర్కింగ్ కమిటీ చర్చించ గలదు.

ఇటలీ వలసల భవితవ్యం

లేక్‌సక్సెస్, ఆగస్టు 19—
పూర్వపు ఇటలీ వలసలను మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వం క్రిందనే పెట్టవలెననిగాని తాను లాంఛనంగా తిరిగి ప్రతిపాదించలేదని మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వేలీ నేడు అన్నారు.

ఈ వలస ప్రాంతాలపై మిత్రరాజ్యసమితి స్వయంగా ధర్మకర్తృత్వం వహించాలని తాను జనరల్ అసెంబ్లీకి సమర్పించిన వార్షిక నివేదికలో చేసిన సూచనే చాలునని భావిస్తున్నానని, ఏమైనప్పటికీ జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ సమావేశపు ఎజెండాలో ఈ విషయం కలదనికూడా మిస్టర్ ట్రిగ్వేలీ అన్నారు.

పశ్చిమ బెంగాల్ వ్యవహారాలు

కాంగ్రెసు కార్యవర్గాన్ని రద్దుచెయ్యాలని ఒకవర్గం తీర్మానం

వర్కింగ్ కమిటీ నిర్ణయానికి అసమ్మతి ప్రకటన

కలకత్తా, ఆగస్టు 22—
ప్రధాని బి. సి. రాయ్ దేశంలో లేనప్పుడు పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు జరపాలని, ఈలోగా తాత్కాలిక మంత్రివర్గాన్ని నెలకొల్పాలని తీర్మానించడంద్వారా పశ్చిమ బెంగాల్‌కు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చాలా అన్యాయం చేసిందని నిన్న సాయంత్రం హౌరా టవున్‌హాలులో జరిగిన పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు వర్కర్ల సమావేశంలో తీర్మానించబడింది.

ఈ సమావేశాన్ని పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కిందటి కార్యదర్శి శ్రీ అతుల్యఘోష్ ఏర్పాటు చేశారు. దాదాపుగా వెయ్యిమంది కాంగ్రెసు వర్కర్లు, ప్రతినిధులు, కొందరు మంత్రులు ఈ సమావేశానికి హాజరైనారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీర్మానం ప్రకారం పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు ప్రస్తుతపు కార్యవర్గాన్ని రద్దు చేయాలనికూడా ఈ తీర్మానంలో పేర్కొనబడింది. కాంగ్రెసు కార్యవర్గం పునర్నిర్మాణం విషయమై రాజీ కుదరనప్పుడు వర్కింగ్ కమిటీ తీర్మానం ప్రకారం ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీలోని పశ్చిమ బెంగాల్ ప్రతినిధులతో పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కార్యవర్గాన్ని స్థాపించవలెననికూడా ఈ తీర్మానంలో సూచించబడింది.

ఈ సమావేశంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర హోం శాఖామంత్రి శ్రీ కాళీపాద ముఖర్జీ ఉపన్యసిస్తూ ప్రస్తుతం కాంగ్రెసు వాదులలో పరస్పర ఐక్యత అత్యవసరమని అన్నారు.

వామపక్షాల సమైక్యతకై ఇటీవల జరుగుతున్న ప్రయత్నాలసంగతి ప్రస్తావించి, ఇవి కేవలం కాంగ్రెసుపై పగతో జరుగుతున్న ప్రయత్నాలేనని, ఇంతవరకూ ఎలా పాటుపడి చేయాలేదని, రానున్న ఎన్నికలలోకూడా వారు విజయం పొందడం అసంభవమని అన్నారు.

తూర్పు ఆఫ్రికాకు ఇండియా సహాయం

విద్యా సౌకర్యాలు చేయాలని పీటర్ కోయినాన్జ్ విజ్ఞప్తి

నాగపూర్, ఆగస్టు 21—
తూర్పు ఆఫ్రికానాయకుడు పీటర్ కోయినాన్జ్ గత రాత్రి నాగపూర్ యూనివర్శిటీలో ఉపన్యసిస్తూ అమాయకులైన ఆఫ్రికన్‌లు స్వపరిపాలనాధికారం సిద్ధించ చేసుకొనడానికి ఆర్థిక, వైజ్ఞానిక రంగాలలో ఇండియాను అనుసరించాలని ఆశిస్తున్నారని చెప్పారు.

ఆఫ్రికాలో విద్యాప్రచారానికి ఇండియా తగు సహాయం చేయగలదని తాను ఆశిస్తున్నానని కూడా ఆయనచెప్పారు. ఆఫ్రికన్ జాతులలో విద్యాప్రచారం హెచ్చుగాజరిగినప్పుడే వారికి స్వపరిపాలన సిద్ధించగలదని ఉద్ఘాటించారు. కెన్యా రాష్ట్రంలోని 50 లక్షల జనాభాలోని అడుగున ఆఫ్రికన్ పట్టభద్రులు వున్నారని కూడాఅన్నారు.

వైద్యం, వ్యవసాయం, న్యాయశాస్త్ర విషయాలలో ఆఫ్రికన్ విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇండియాలోగల అవకాశాల పరిశీలనకే తాను ఇండియాకు వచ్చాననికూడా ఉద్ఘాటించారు. తూర్పు ఆఫ్రికాలోని భారతీయులు, ఆఫ్రికన్‌జాతులవల్ల ఇదివరకు చూపిన ఆదరణం ప్రస్తుతం చూపడం లేదనికూడా పేర్కొన్నారు.

దేశం మొత్తంలో దేశభక్తుని దశాహం

రాష్ట్రపతి వినతి

న్యూఢిల్లీ, ఆగస్టు 22—
ఆగస్టు 24 వ తేదీన దేశం మొత్తంలో "దేశభక్త" దశాహం జరపాలని వినతిచేస్తూ రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు నేడు ఒక ప్రకటనచేశారు.

ఆ ప్రకటన పాఠమిది:—
"ఈనెల 24 వ తేదీనాటికి దేశభక్తుడు శ్రీ కొండ వెంకటప్పయ్యగారు చనిపోయి 10 రోజులవుతుంది. ఆయన 1923 సంవత్సరంలో కాంగ్రెసు అధ్యక్ష పదవిని నిర్వహించారు. స్వాతంత్ర్య వినోత్సవంనాడు దేశానికి, ప్రజలకు పూర్తిగా సేవచేసి మననుండి దివిన దేశభక్తుని సంస్మరణార్థం దశాహం జరపాలని వినతి చేస్తున్నాను."

సిమ్లా, ఆగస్టు 21—
తూర్పుపంజాబు గవర్నరు సర్ చందూలాల్ త్రివేది నేడు మద్యపాన నిషేధోత్సవం [illegible] దాని కమిటీకి ఒక సందేశం పంపిస్తూ మద్యపాన నిషేధాన్ని ప్రజలనుండి దూరంచేయడానికి హెచ్చుగా ప్రచారం జరగాలని చెప్పారు.

నాయకుల పోటోలు

మహాత్మాగాంధి, నెహ్రూ, సుభాస్, పటేల్, రాజాజీ, పట్టాభి, ప్రకాశం, రంగా, జిన్నాను, కస్తూరిబాయి, సరోజినీదేవి, రామకృష్ణ పరమహంస, వివేకానంద, టాగూరు, లక్ష్మి, సరస్వతి, శివ, ఏసుక్రీస్తు మొదలైన లైఫు సైజు బస్తులు 20"×14 సైజు అద్దుపేపరుపైని గోల్డు శేక్స్రగ్రౌండులో, ఏదైనా 8 కాపీలు రు. 6/-లు 25 కాపీలు రు 10. ఇండియాలో నాయకుల కేవలైజు బస్తులు ప్రచురణకు యిదే ప్రథమం. గోల్డెన్ పిక్చర్ కంపెనీ, చింతాద్రిపేట, మద్రాసు.

ఈ దినములలో ఆశ్చర్యకరమైనది:

కాయకల్ప చికిత్స



మొదటి దినమునుండియే ఆశ్చర్యకరమైన ఫలితము:

రిజూవినేషన్ స్పెషలిస్టు:

ముప్పై ఐదు సంవత్సరముల అనుభవశాలురు డాక్టరు హకీం జి. డి. చోహాన్ (రిజిస్టర్డు) గారిని సంప్రదించండి.

వీరు 100% గ్యారంటీతో నరముల బలహీనము వగైరా యితర జబ్బులు స్త్రీ పురుషులకు నయము చేయుదురు. వెంటనే వారితో సంప్రదించి మీ జబ్బులు నయము చేసుకొనుడు. ట్రీటుమెంటు విషయములు రహస్యముగా ఉంచబడును. పనిచేయు కాలము:

ఉదయం 8 మొదలు మధ్యాహ్నం 1 వరకు, సాయంత్రం 4 మొదలు రాత్రి 8 వరకు.

"కులదీప్ మెడికల్ హాలు"
నాంపల్లి బెపన్
సైదై క్వాటరుంగాకు ఎదురుగా
హైదరాబాదు (దక్కన్)

ఉచితము



ప్రసిద్ధి చెందిన బ్లాక్ ఆయిల్ నెం. 555 ను దీలర్సు వాడడంవల్ల నెరసిన జుట్టు శాశ్వతంగా నల్లపడేరాయి. జుట్టు రాలిపోవడం ఆపడమే కాకుండా అందమైన విరుపాటి ఉంగరాల జుట్టు పెరగడానికి తోడ్పడుతుంది. జట్టు రాలను నివారించును. మెదడుకు చల్లదనాన్ని చేకూర్చుతుంది. సువాసన కలది. ఒక సీసాపెల రు. 2-12-0 లు పూర్తి కోర్సు మూడు సీసాలు రు. 6-8-0 లు. ఈ నూనెను గురించి ప్రజలలో ప్రచారం చెయ్యడంకోసం ప్రతి సీసాతోపాటు ఒక ష్యాప్రీ రిస్టువాచ్ (10 సంవత్సరాల గ్యారంటీ చెయ్యబడింది.) ఒక లండన్ న్యూగోల్డు ఉంగరం ఉచితంగా ఇవ్వడానికి నిశ్చయించాము.

షరా: నరకు నచ్చకపోతే ధర పూర్తిగా వాపసు చేస్తాము. మూడు సీసాలు ఒక్కసారి కొనేవారికి పోస్టేజీ ఉచితం. పైగా నాలుగు ఉంగరాలు, 4 గడియారాలుకూడా ఉచితంగా వస్తాయి. వెంటనే త్వరపడండి: ఈ అవకాశం మించితే మళ్లీరాదు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రం జరపండి.

INDO BRITISH COMMERCIAL Co.,
HALKA 22—AMRITSAR

సుమారు 200 బండ్లు, పోర్డులు, చెవర్ లెట్లు, 3 టన్నులు 15 cwt బెడ్ఫోర్డు, వాటర్టాంక్ కారియర్లు ఇంకా యితర టెక్నికల్ బండ్లు; బి. ఎస్. ఎ. యేరియల్, నార్టన్ మోటారు సైకిళ్లు వగైరా; ఈ నెల తే 25 తేదీ గురువారం; 26 శుక్రవారంనాడు పెడిపోయిన బండ్లపార్కు: ఆలమాడి, ఆవడి (రెడ్హిల్స్ మార్గం) వద్ద ఉదయం 10 గంటలకు గాలి అండ్ కో. గవర్నమెంటు ఆక్షనర్లు, ఆర్. సి. డి. మద్రాసువారి ఉత్తర్వుల ప్రకారం వేలం వెట్టుదురు.

ప్రకటన

ఈ క్రింద వివరించిన స్థలములలో మా దిన పత్రికలు అమ్ముటకు యేజెంట్లు కావలెను.

కణుకు (ప. గో. జిల్లా)
వేంపల్లి (కడప జిల్లా)
జడ్చర్ల (నైజాం రైల్వే)
షాద్నగర్ (నైజాం రైల్వే)
మహబూబ్ నగర్ (నైజాం రైల్వే)
జగిత్యాల్ (నైజాం రైల్వే)

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

ఆర్యసమాజ నాయకుల అరెస్టు

సికిందరాబాద్, ఆగస్టు 22—

స్థానిక ఆర్యసమాజ నాయకులు శ్రీ రాధాకృష్ణన్, మనక్మా కర్మ గారలు ప్రజారాంతి రక్షణ చట్టంక్రింద నిన్న జాల్నాలో అరెస్టుగావించబడినారు.

ఆహారపదార్థాలను నిల్వచేసేందుకు రి.పి.జి రేషన్కు నాగంపూర్లో గల వసతులను పరిశీలించేందుకై ఇండియా ప్రభుత్వోద్యోగి ఖాన సోమవారంనాడు నాగపూర్ చేరారు.

ఆంధ్రప్రభ

[illegible]

1949 ఆగస్టు 23 మంగళవారం

ఫలితం?

ఆంధ్రరాష్ట్రం విషయమై ఆంధ్ర నాయకులు ఇండియా ప్రధాని వద్దకు నడిపిన రాయబారంలో మాకు కానవస్తున్న విశేష మొక్కటే. అది,—గంటకుపైగా రాయబారం నడవడం.

అత్యంత శ్రద్ధాసక్తులతోను, అశేష సానుభూతి సుహృద్భావాలతోను పండిట్ నెహ్రూ 70 నిమిషాలపాటు రాయబారులు చెప్పిన విషయాలను విన్నారట.

సంతోషమే. కాని, చివరికి ఫలిత మేమిటి? సున్నకి సున్న; హళ్ళికి హళ్ళి.

"ఏకాభిప్రాయం వ్యక్తమైతే, వివాదాలకు ఆస్కారం లేకపోతే, భాషారాష్ట్రాల నిర్మాణం సులభమే. ఇందుకు భిన్నపరిస్థితులుంటే మాత్రం తనకుగల అనేక ఇతర క్లిష్టసమస్యల దృష్ట్యా భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణ బాధ్యతను ఇప్పటిలో ఇండియా ప్రభుత్వం వహించలేదు" అని పండిట్ నెహ్రూ చెప్పినాడట. అగ్రనాయకత్రయం నివేదిక సారాంశం సరిగా ఇంతే కాదా?

అయితే, "సాధక బాధకా లన్నింటిని సాంగోపాంగంగా సమాలోచించుకొననిదే సముచిత సమాధాన మివ్వలేను" అనికూడా ఆయన అనక పోలేదు.

మొన్న చెప్పినదే తుది సమాధానం కాదని ఆశపెట్టుకోడానికి ఇది కొంత ఆస్కార మివ్వక పోవడంలేదు గాని, "చావు కబురు చల్లగా చెప్పడం" రాజనీతిజ్ఞుడు నేర్వవలసిన విద్యలో ఒక ముఖ్యపాఠమని మనం ఈ సందర్భంలో విస్మరించరాదు గదా?

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంబంధించినంతవరకు "ఏకాభిప్రాయ" మన్నప్పటికీ, "వివాదాలకు ఆస్కారం కూడ" దన్నప్పటికీ, "చెన్నపురిపై మీ హక్కులను వదులుకోవా"లనే తాత్పర్యం.

ఈ షరతు పెట్టడం న్యాయంకాని మాట నిజమే. ఇది ఆంధ్రజాతిని అవమానించడ మన్నప్పటికీ మాకు సమ్మతమే.

కాని, మేము ఇదివరలో వేసిన ప్రశ్న—ఇప్పుడు వేస్తున్న ప్రశ్న—ఒక్కటే.

చెన్నపురిపై మన హక్కులను నిలుపుకొనడానికి అవసరమైతే భారత ప్రభుత్వాన్ని, ఆ ప్రభుత్వ నాయకులను వ్యతిరేకించడానికి సన్నద్ధులమా?

ఈ ప్రశ్నకు "ఔను"అని ప్రత్యుత్తర్వం రాగల పక్షంలో మమ్ము మించి సంతోషించగల వారుండరు.

కాని, ఆంధ్ర రాజకీయ రంగ ప్రస్తుత పరిస్థితులను మేము లక్షింపు చేసుకొనగలిగినదాన్నిబట్టి, "ఔను" అనే ప్రత్యుత్తరానికి బదులు "లేదు" అనదే రానున్నది.

అయినప్పుడు ఏ అసమగ్ర రాష్ట్రమో, ఒక అసమగ్రరాష్ట్రం, వచ్చినదాన్నే వెంటనే పుచ్చుకుని విశాలాంధ్ర నిర్మాణానికి దాన్ని ఒక ఆయుధంగా ఎందుకు వినియోగించు కొనరాదనే మా తాత్పర్యం.

గడచిన 25 సంవత్సరాల కాంగ్రెస్ చరిత్రను చూస్తే, రాజకీయంగా అది పెక్కుసార్లు చేసిన పెద్ద పొరపాటు సమయజ్ఞతను ప్రదర్శించక పోవడమని ఒప్పుకొనక తప్పదు.

1935 నాటి భారత రాజ్యాంగ చట్టంలోని ఫెడ్రల్ విభాగాన్ని తిరస్కరించి వుండకపోతే, 1937 లో దేశ విభజన జరిగివుండేది కాదేమో!

1937 లో అన్ని రాష్ట్రాలలో మిశ్రమ మంత్రివర్గాల స్థాపనకు సమ్మతిస్తే, ముస్లింలీగ్ బలపడి వుండేది కాదేమో!

1939 లో తక్కిన కాంగ్రెసు మంత్రివర్గాలతోపాటు అస్సాంలో శ్రీ గోపీనాథ్ బార్డోలాయ్ ప్రభుత్వం రాజీనామా చేసివుండకపోతే, ఆ రాష్ట్రంలో కొంతభాగాన్ని తూర్పు పాకిస్థాన్ కు కట్టబెట్టవలసివచ్చేది కాదేమో!

న్యాయాన్యాయ సిద్ధాంతాల విషయమై, ఉచితానుచిత సూత్రాల విషయమై పట్టుదలను ఖండించరాదు గాని, ఈ పట్టుదలతో సమయజ్ఞత సమ్మిళితం కాకపోవడం రాజనీతిజ్ఞత అనిపించు కొనగలదా?

పట్టు విడుపులు కాకపోతే రాజనీతిజ్ఞత మరేమిటి?

"ఎప్పటి కెయ్యది ప్రస్తుత" మప్పటికి ఆ విధంగా వర్తించడం కాకపోతే, రాజనీతిజ్ఞత మరేమిటి? కీలెరిగి వాత పెట్టడం కాకపోతే రాజనీతిజ్ఞత మరేమిటి?

"రాజనీతిజ్ఞత ప్రదర్శించి, వెంటనే రాష్ట్రాన్ని సాధించండి"— ఇదే ఆంధ్ర నాయకులకు మా విజ్ఞప్తి.

"లేదంటారా? నడుంకట్టి, ఆంధ్ర జాతికి విశాలాంధ్రను సాధించండి"— ఇదే వారికి మా ప్రార్థన.

డాక్టర్ కేస్కర్ పర్యటన

కాబూల్ ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 21—

ఆఫ్ఘనిస్థాన్ స్వాతంత్ర్యోత్సవాలలో ఇండియా ప్రతినిధిగా పాల్గొనే నిమిత్తమై డిప్యూటీ విదేశాంగమంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ రేపు ఉదయాన ప్రత్యేక విమానంలో కాబూల్ వెళుతున్నారు.

ఇండియన్ హాకీజట్టులో, సభ్యులు కొందరుకూడా ఈ విమానంలోనే వెళుతున్నారు. ఈ జట్టులో కొందరు ఇదివరకే బయలుదేరివెళ్లారు.

ఈ ప్రత్యేక విమానం తిరిగివచ్చేటప్పుడు గత సంవత్సరం సరిహద్దురాష్ట్రం నుంచి ఆఫ్ఘనిస్థాన్కువలసవెళ్ళి, అక్కడ తలదాచుకొంటున్న భారతీయ శరణార్థులను కొందరిని తీసుకొని వస్తుంది.

డాక్టర్ కేస్కర్ 5 రోజులు కాబూల్లో వుండి, ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వానికి, ప్రజానీకానికి ఇండియా ప్రభుత్వం, ఇండియా ప్రజానీకం తరఫున శుభసందేశాన్ని స్వయంగా ఆఫ్ఘన్రాజుకు అందజేస్తారు.

ఆఫ్ఘన్-ఇరాన్ సరిహద్దుకొని మెపీకొను డాక్టర్ కేస్కర్ను, ఆయన పరివారాన్ని తీసుకొని వెళ్లేనిమిత్తమై, ప్రత్యేకంగా ఒక విమానాన్ని ఆఫ్ఘన్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అక్కడి నుంచి వైమానిక మార్గాన వెంటనే ఒక విమానంలో టెహరాన్చేరి, అక్కడ అయిదారు రోజులు వుండి, సెప్టెంబర్ 4 వ తేదీనాటికి కైరోలో చేరుతారు. అక్కడ ఒకరాత్రివుండి మర్నాడు నైరోబీకి బయలుదేరివెళ్ళి అక్కడ ఒక వారంరోజులు వుండి, తిరిగి సెప్టెంబర్ 18 వ తేదీకి బొంబాయి చేరుతారు. వెళ్ళిన ప్రతిచోటా అక్కడి ప్రభుత్వంతోను అక్కడి ఇండియారాయబారులతోను సంప్రదించి వస్తారు.

పిల్లలకు రేషన్

ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 22—

రెండు సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు రోజుకు ఒక యూనిట్ రేషన్ తీసుకొనవచ్చునని ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు వెంటనే అమలులోకి వస్తుందని అధికారరీత్యా నేడు ప్రకటించబడింది.

రేషన్ కార్డులలో తగు మార్పులు చేయమని తాలూకా, ఫిర్కా సప్లయి ఆఫీసర్లకు ఉత్తరువులు జారీ చేయమని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఉత్తరువులు పంపింది కూడా.

సర్దార్ పటేల్వద్దకు జాగిర్దార్ల రాయబారం

సికిందరాబాద్, ఆగస్టు 22—

నవాబ్ జహీర్యార్జంగ్ బహదూర్ నాయకత్వాన ముగ్గురు సభ్యులుగల జాగీర్దార్ల రాయబారవర్గం హైదరాబాద్ ప్రభుత్వం జారీచేసిన జాగిర్దారీ ఆర్డినెన్సు గురించి సర్దార్ వల్లభాయ్ పటేల్తో చర్చించే నిమిత్తమై నేడు యిక్కడి నుంచి బయలుదేరి బొంబాయి వెళ్ళింది.

ప్రస్తుత పరిస్థితులలో ఇట్టి ఆర్డినెన్సును ప్రకటించడానికి హైదరాబాదు ప్రభుత్వానికి అధికారం లేదని వీరివాదం.

ఔరంగాబాద్లో ఆగస్టు 25 వ తేదీన రాష్ట్రీయ స్వయంసేవక సంఘం శాఖ నెలకొల్పు జరుగుతుందని సికిందరాబాద్ వార్త.

1950 లో మిత్రరాజ్య సమితి వ్యయం

ట్రిగ్వేలీ బడ్జెట్ అంచనాలు

భద్రతాసంఘానికి పదిలక్షల డాలర్లకు పైగా ఖర్చు

లేక్సక్సెస్, ఆగస్టు 21—

ప్రపంచ శాంతిస్థాపనకై కృషిచేసే మిత్రరాజ్యసమితికి చెందిన భద్రతా సంఘానికి వచ్చే సంవత్సరంలో లక్షాలమి పదిలక్షల డాలర్లు ఖర్చు కాగలదని తెలుస్తున్నది.

1950 వ సంవత్సరపు బడ్జెట్ అంచనాలో భద్రతాసంఘం కార్యనిర్వహణ కాలకు $ 24,700 డాలర్లు, సైనికోద్యోగుల సంఘానికి 1,98,000 డాలర్లు ఖర్చుకాగలదని సమితి సెక్రెటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వేలీ అన్నారు.

1948 లో భద్రతా సంఘం విచారణచేసిన వివాదాల విషయంలో 6,96,600 డాలర్లు ఖర్చయిందనీ, అప్పటిని ఆ రాజకీయంగా క్లిష్టమైన పెక్కు ప్రాంతాలను గురించి వ్యవహరించవలసివచ్చిందనీ మిస్టర్ ట్రిగ్వేలీ అన్నారు.

బడ్జెట్ కమిటీవారు సెక్రటేరియట్ ఉద్యోగుల సంఖ్య తగ్గించవలసినదిగా సిఫారసు చేసినప్పటికీ వారి సంఖ్య వచ్చే ఏడాదిలో 4,000 కు హెచ్చింపదలచడం దన్నారు.

ఈ సంవత్సరంలో ఆ యిన వ్యయానికి 8,27,270 డాలర్లు అదనంగా-అంటే 4,43,14,308 డాలర్లు సెక్రటేరియట్ ఖర్చునిమిత్తం కావలసివుంటుందని మిస్టర్ లీ తనబడ్జెట్ అంచనాల సందర్భంలో కోరాడు.

ఏనాడో రద్దయిపోయిన నానాజాతి సమితి బాకీలను ఇప్పటికి పరిష్కరించవలసి వుండడంవల్లను, సమితి సెక్రటేరియట్లో సాంకేతిక శాస్త్రపరిజ్ఞానంకలవారిని చేర్చుకొనవలసి వుండడంవల్లను ఖర్చు పెరిగిందని ఆయన అన్నారు.

ఇదివరకటి సంవత్సరాలలోవలెనే ఈ సంవత్సరంకూడా బడ్జెట్ మొత్తంలో విశేషభాగం సెక్రటేరియట్ ప్రధాన కార్యాలయంలోని సర్వీసులను నిర్వహించడానికే వినియోగ పడుతుంది.

జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ఇతర ఉపసంఘాల సమావేశాలకు 23, 73, 130 డాలర్లు వ్యయమవుతుంది.

ఇండొనేసియాలో మధ్యవర్తి సంఘాన్ని, బాల్కన్రాజ్యాల పరిస్థితిని పరిశీలించడానికి ఒక సంఘాన్ని-ఇటువంటివే ఇతర సంఘాలను నియమించడానికి సాలీనా 50 లక్షల డాలర్లు ఖర్చవుతుంది.

అంతర్జాతీయ న్యాయస్థానానికి 6, 27, 35, డాలర్లు వ్యయమౌతుంది.

బోర్డోలో దవానలం

బోర్డో, ఆగస్టు 21—

ఇక్కడికి సమీపంలోని పెద్ద అడవులలో మొన్నటినుండి కార్చిచ్చు వలన 80 మంది చనిపోయారని, అనేకవేల ఎకరాల అడవి కాలిపోయిందని, నేటిరాత్రితో మంటలన్నీ ఆర్పివేయడం జరిగిందని తెలుస్తున్నది. కొన్నివేలమంది అగ్నిమాపక దళాలవారు, సైనికులు, వాలంటీర్లు మూడురోజులుగా మంటలను ఆర్పివేయడానికి కృషిచేశారు.

నగరానికి ఆరుమైళ్ళ సమీపంవరకు మంటలు వ్యాపించినవి. 1,12,000 ఎకరాల అడవి కాలిపోయింది. అనేక రైతుల ఇండ్లు కాలిపోయినవి.

ఈ మంటలను ఆర్పివేయడానికి ప్రభుత్వం పూర్తి ఏర్పాట్లు చేయక పోవడం కుట్ర చేసిందని కమ్యూనిస్టు వారపత్రిక నేడు ఆరోపించింది.

ఒక పొరెస్టరు ఇంటికి నిప్పు అంటు కొనడంతో ఈ కార్చిచ్చు ప్రారంభమైనదని అధికారవర్గాల పరిశీలనద్వారా తెలుస్తున్నది.

ఇక్కడికి సమీపంలోవున్న పెద్ద అడవులలో వదిమైళ్ళ పొడవున కార్చిచ్చు వ్యాపించడంచేత బోర్డోనగరమంతా పొగతో నిండిపోయింది. వీధులన్నీ వెల్లకాలిన వాసనతో నిండిపోయాయి.

24 చదరపు మైళ్ళ పర్యంతం వ్యాపించిన ఈ దవానలాన్ని ఎందరో ఇంజనీర్లు సైనికులు, అగ్నిమాపకదళసభ్యులు పనిచేసినా ఇంకా ఆర్పలేకపోయారు. ఇందువల్ల ఇక్కడి నుంచి రైళ్ళ రాకపోకలు ఆగిపోయాయి.

నైరుతి ఫ్రాన్సులో ఈ విధంగా దవానలాలు గత నలభై దినాలుగా వ్యాపిస్తున్నాయి. గత మూడుదినాలలో తూర్పు పింపీసలలో 5010 ఎకరాల అడవులు అగులబడిపోయాయి.

ఆంధ్ర జిల్లాలలో ఆచార్య రంగాగారి పర్యటన

విజయవాడ, ఆగస్టు 18—

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగాగారు జిల్లాబోర్డు ఎన్నికల సందర్భంలో దిగువ కార్యక్రమం ప్రకారం ఆంధ్రదేశంలో పర్యటన చేస్తారు.

ఆగస్టు 28 వ తేదీ — పశ్చిమ కృష్ణా జిల్లా.
ఆగస్టు 29 వ తేదీ — తూర్పు కృష్ణా జిల్లా
ఆగస్టు 30, 31 తేదీలలో — గుంటూరు జిల్లా.
సెప్టెంబర్ 1 వ తేదీ పశ్చిమ గోదావరి జిల్లా.
సెప్టెంబర్ 3 వ తేదీ అనంతపురం జిల్లా.

పర్యటన కార్యక్రమ వివరాలు జిల్లా, తాలూకా ఫిర్కా కాంగ్రెసు సంఘాలకు, తదితర సంస్థలకు తెలియజేయబడుతవని రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయం కార్యదర్శి తెలియజేస్తున్నారు. ఆచార్య రంగాగారి పర్యటన సందర్భంలో కాంగ్రెసు ఎన్నికలవారు తగు ఏర్పాట్లు చెయ్యవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

యు. పి. లోను, బీహారులోను రైతు యాత్రలు సాగగలవా?

జమీందారీల రద్దులో విలంబనపట్ల అసంతృప్తి పెరిగిందని డాక్టర్ లోహియా ప్రకటన

కలకత్తా, ఆగస్టు 21—

యు. పి. బీహార్ రాష్ట్రాలలో మూడు మాసాలలోగా దాదాపు ఒక కోటి మంది గ్రామీణులు ఆ రాష్ట్రాల రాజధానీ నగరాలకువెళ్ళి "జమీందారీలను రద్దుచేయడంలో జాగుచేయడమేగాక, ఆ విషయమై మనసారా వ్యవహరించనందుకు" రాష్ట్ర ప్రభుత్వాలపట్ల నిరసన ప్రదర్శించగలరని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహరలోహియా నేడిక్కడ వెల్లడించారు.

ఆహారం, భూస్వామ్య సంస్కరణలు, గ్రామ పునర్నిర్మాణం మున్నగు సమస్యలపట్ల అవలంబించదగు ఒక కార్యక్రమాన్ని సూచిస్తూ ఇండియా ప్రభుత్వానికి కిసాన్ పంచాయతీ ఒక లేఖ వ్రాస్తున్నదని ప్రెస్ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరికి డాక్టర్ లోహియా తెలియజేశారు.

దున్నేవున్నవానికే భూమిపై అధికారం చేకూరేవిధంగా ఆర్డినెన్సులను, శాసనాలను తయారుచేయాలని, మూడు సంవత్సరాలలోగా భూమిని పునర్విభజించేందుకై ఒక ప్రణాళికను తయారుచేయాలనికూడా ఈ లేఖలో కిసాన్ పంచాయతీకోరగలదని వెల్లడిస్తూ మైనర్ ఇరిగేషన్లు, చెట్లు నాటడం, ఎరువు ఉత్పత్తి చేయడం మున్నగు కార్యక్రమాల నిర్వహణకు అనేక వలంటీర్ దళాలను ఆదివించగలదనికూడా డాక్టర్ లోహియా అన్నారు.

కిసాన్ పంచాయితీపేరు, సోషలిస్టుపార్టీపేరు ఇంతవరకు కేవలం కోరడంతోనే సంతృప్తిపడుతూ వున్న విధానానికి స్వస్తిచెప్పి కార్యసాధనకు పూనగలదని వివరిస్తూ "ఇవి మాకు కావాలి. ఇది మేముచేస్తాము"అని చిక్కచ్చిగా ప్రభుత్వానికి చెప్పగలవనికూడా అన్నారు.

నవంబరు 8 వ తేదీ ప్రాంతంలో యు. పి. లోని మారుమూల స్థలాలనుండి రైతుల ప్రస్థానం ప్రారంభించి రాజధానియైన లక్నోవైపు పురోగమించగలదని, అదేవిధంగా బీహార్ రైతులుకూడా పాట్నా చేరగలరని నవంబరు 20 వ తేదీ ప్రాంతంలో ఈ ఉద్యమం విజృంభించగలదని కూడా లోహియా అన్నారు.

ఈ ఉద్యమంలో ప్రభుత్వంతో ఘర్షణ జరిగే అవకాశం తనకేమీ కనిపించడంలేదని కూడా ఆయన అన్నారు.

డాక్టర్ లోహియా స్వీడన్ ప్రయాణం

లక్నో, ఆగస్టు 21—

స్కాండినేవియన్ దేశాలలో పర్యటించవలసిందిగా సోషలిస్టు స్నేహితులుకొందరు ఆహ్వానించడంచేత రేపు డాక్టర్ రామమనోహర లోహియా స్వీడన్కు బయలుదేరుతున్నారు. కొద్దిరోజులుండి, అక్కడినుంచి లండన్కువెళ్ళి, అక్టోబర్లో జరుగనున్న ఇంపీరియలిస్టు వ్యతిరేకమహాసభ ద్వితీయ సమావేశానికి హాజరయ్యేందుకు వీలుగా తిరిగివస్తారు.

మధ్యభారత్, రాజస్థానులలో భూస్వామ్య సంస్కరణలు

ప్రత్యేక పరిశీలక సంఘ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

రాజస్థాన్, మధ్యభారత్ యూనియన్లలోని భూస్వామ్య విధానాలను పరిశీలించి, రైతులకు ప్రభుత్వానికి మధ్య సరాసరి సంబంధాలు నెలకొనడానికి వీలైన సూచనలు చేయవలసిందిగా ఆ ప్రభుత్వాల కోరికపై ఇండియా ప్రభుత్వంవారు ఒక కమిటీని నియమించారు.

ఈ కమిటీలో రాజస్థాన్ రాజప్రముఖ్ అడ్వయిజరు శ్రీ సి. వి. వెంకటాచారి (ఛైర్మన్) శ్రీ గోకుల భాయ్ భట్ (రాజ్యాంగపరిషత్తు సభ్యుడు) శ్రీ బి. పి. శర్మ (బికనీర్ మాజీ-దివాను) శ్రీ వి. విశ్వనాథన్ (మధ్యభారత్ ప్రభుత్వం అడ్వయిజరు) శ్రీ పార్వతే (రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు) సభ్యులుగా నియమింపబడ్డారు.

ఈ కమిటీ తన పరిశీలనలను అక్టోబరు ఆఖరుకు ముగింపుచేసి తన నివేదికను ఇండియా ప్రభుత్వానికి అందజేయగలదట.

ఈ కమిటీ పరిశీలించవలసిన విషయాలు:— మధ్యభారత్, రాజస్థాన్లలోని ప్రస్తుత జాగీర్దారీ పద్ధతి. ఈ జాగిర్దారీలలో సర్వే సెటిల్మెంటులు, గ్రామాల రికార్డులు వగైరాల పరిస్థితి. ప్రస్తుతం అమలులోవున్న భూస్వామ్య శాసనాలు రైతులకు-భూకామందులకు మధ్యవున్న సంబంధాలు కౌలు వసూలు చేస్తున్న విధానాలు రైతు ప్రతినిధ్య భూస్వామ్యరక్షణ పద్ధతి.

ప్రస్తుత పరిస్థితులనుబట్టి, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా వ్యవసాయ పునరుద్ధరణకు పై పద్ధతులలో చేయవలసిన మార్పులు ఖలాసా (నాన్-జాగీర్ ప్రాంతాలు) జాగీర్ ప్రాంతాల భేదాన్ని తొలగించి యూనియన్ అంతటా ఒకేవిధమైన రెవిన్యూ భూస్వామ్య పద్ధతులను నెలకొల్పడం, దీనిని సాధించవలసిన విధానాలు దానికి తగిన ఏర్పాట్లు.

బొంబాయి రాష్ట్రంలో మాలిక్ భూస్వామ్యం రద్దు

బొంబాయి ఆగస్టు 18—

బొంబాయి రాష్ట్రంలో 600 సంవత్సరాలుగా అమలులోవున్న మాలిక్ భూస్వామ్యవిధానాన్ని రద్దు చేయడానికి బొంబాయి ప్రభుత్వం నిర్ణయించింది. దానికిగాను ప్రభుత్వం తయారుచేసినబిల్లు నేడు ప్రచురింపబడింది. రాబోయే అసెంబ్లీ సమావేశంలో దీని ప్రతిపాదన జరుగుతుంది.

1183 లో అహ్మదాబాద్ సుల్తాను మహమ్మద్ బెగ్డా, మాలిక్ అవాన్ అనే కొన్ని ముస్లిం మిలిటరీ కుటుంబాలకు 3 జిల్లాలోని త్వాల తాలూకాలోని 137 గ్రామాలను శిస్తులేకుండా అనుభవించమని అన్నారు. దాదాపు 250 సంవత్సరాలకాలకు ఆ కుటుంబాలవారు వీటి ఆదాయాన్ని అనుభవించారు. 1885 లో వాటి రెవిన్యూలో వీటికి కొంతవాటా నిర్ణయిస్తూ సన్నదులు ఇవ్వబడినవి.

నేటి పరిస్థితులలో గ్రామీణ ఆర్థికవ్యవస్థకు పీడకలవ సమాజానికి విద్రంచేలాగా ఏడిచేడవి, దానిరద్దుకు ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ భూస్వాముల ధర్మబద్ధమైన హక్కుల రక్షణకు బిల్లులో తగుసౌకర్యాలు కలిగించబడినవి.

వ్యవసాయ కూలీల స్థితిగతులు

సి. పి. లోని 100 గ్రామాలలో పరిశీలనకు ఏర్పాట్లు

నాగపూర్, ఆగస్టు 19—

1951 మార్చినాటికి ఇండియాలో వ్యవసాయ కూలీల కనీసవేతన నిర్ణయానికిగాను, కేంద్రప్రభుత్వం కార్మికశాఖవారు కొనసాగించదలచిన పరిశోధనలకు సి. పి. బేరార్లలోని నూరు గ్రామాలు నిర్ణయింపబడినవి.

వివిధరాష్ట్రాలలో ప్రాథమిక పరిశీలనలు ముగింపగానే, గత వారంలో న్యూఢిల్లీలో సమావేశమైన పరిశోధకులు, ఈ సందర్భంలో ఒక ప్రశ్నావళిని తయారు చేశారు.

ప్రతిరాష్ట్రాన్ని, పంటలను బట్టి కొన్ని భాగాలుగా ప్రత్యేకించి అందులో కొన్ని గ్రామాలను ప్రత్యేక పరిశీలనకు నిర్ణయించాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయం జరిగింది.

వచ్చేనెల మొదటివారం నుంచి సి. పి. లోని గ్రామాలలో పరిశీలన ప్రారంభమౌతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పడ దానికి నలుగురు నిపుణులను, ఎనిమిదిమంది డిప్యూటీలను నియమించాలని నిర్ణయం జరిగింది.

ఈకమిటీ తయారుచేసిన ప్రశ్నావళి మూడు భాగాలుగావుంది (1) గ్రామాలకు సంబంధించిన సమాచారం (అంకెలలో) (2) కుటుంబాలు, దాని సభ్యులు, ఆదాయం వగైరా (3) వ్యవసాయపు పనులమీద ఆధారపడి జీవించే కుటుంబాల పూర్తి సమాచారం.

ఈ విధమైన పరిశీలనకుగాను మద్రాసు, పశ్చిమ బెంగాల్, తూర్పు పంజాబు ప్రభుత్వాలు తగు ఏర్పాట్లుచేసినవి. మరికొన్ని రాష్ట్రాలు సంస్థానాలుకూడా తగు ఏర్పాట్లు చేయగలవని భావింపబడుతున్నది.

వ్యవసాయకూలీల స్థితిగతుల పరిశీలన ఇండియాలో జరగడం ఇదే ప్రథమం. దాదాపు 2,000 గ్రామాలలో ఈ పరిశీలన జరుగుతుంది.

యు. పి., సి. పి.లలో గల నిర్వాసితుల ఆస్తుల స్వాధీనం

యు. పి. లోని నిర్వాసితుల ఆస్తుల నిర్వహణ సందర్భంలో ప్రభుత్వం ప్రకటించిన ఆర్డినెన్సును అధికారులు అమలుజరపడం ప్రారంభించారు. యు. పి. బ్యాంకుల స్వాధీనంలోగల నిర్వాసితుల షేర్లు, బాండులు, ఇతర విలువగల వస్తువులను నిర్వాహకాధికారి ఉత్తరువు పొందకుండా స్వంతదార్లకు యివ్వరాదని ఆర్డరు అందజేశారు. ఏ ఆస్తినిగురించి అయినా సందేహం వచ్చినప్పుడు ఆయాజిల్లాలలో గల "డిప్యూటీ కస్టోడియన్"కు వ్రాసి సందేహం నివారించుకోవాలని బ్యాంకులకు తెలియజేయబడినది.

సి. పి. లో డిప్యూటీ కమిషనర్ నుండి లిఖితపూర్వకమైన అనుమతి లేకుండా 3 నెలలపాటు నిర్వాసితుల స్థిరాస్తుల మారకం జరగరాదని ప్రభుత్వం ప్రకటించిన ఆర్డినెన్సుకింద ఉత్తరువులు జారీచేయబడినవి.

బొంబాయి రాష్ట్రంలో అధికోత్పత్తి

బొంబాయి, ఆగస్టు 22—

బొంబాయిరాష్ట్రం అధికాహారోత్పత్తికి సాగుతున్న కృషి ఫలితంగా 1951 ఆఖరుకు సాలీనా అదనంగా మూడు లక్షల టన్నులు ధాన్యాలు ఉత్పత్తికి వీలు కలుగుతుందని బొంబాయి ప్రభుత్వం వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎమ్. వి. పాటిల్ నేడు ఆలిండియా రేడియో బొంబాయి కేంద్రంనుంచి ఉపన్యసిస్తూ చెప్పారు.

చెన్నపురిలో ఆంధ్రకేసరి జన్మదినోత్సవం

మద్రాసు, ఆగస్టు 22—

"ఆంధ్రవిజ్ఞాన సమితివారు ఆగస్టు 23 వ తేదీ మంగళవారం సాయంకాలం 6గంటలకు సమితి భవనంలో ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి 78వ జన్మదినమహోత్సవం జరుపదానికి నిర్ణయించారు.

శ్రీ బులుసు సాంబమూర్తి గారు సభకు అధ్యక్షత వహిస్తారు. శ్రీ గిడుగు సీతాపతిగారు, అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఆర్. సుబ్బమ్మ నాయుడుగారు, ప్రొఫెసర్ కె. ఆంజనేయులు, పురాల వెంకటసుబ్బారావు మున్నగువారు ప్రసంగిస్తారు.

మధురవద్ద పోలీసు కాల్పులు

ఇరువురి మరణం

మధుర, ఆగస్టు 20—

రామనాథపురం జిల్లాలోని శ్రీవిల్లిపుత్తూరుకు పశ్చిమంగా ఆరుమైళ్ళ దూరంలోవున్న వత్రాప్ గ్రామములో ఒక గుంపుమీద శుక్రవారంనాడు పోలీసులు కాల్పులు జరపడంవలన ఇద్దరు మరణించారు, మరి కొందరికి గాయాలు తగిలినవి. కమ్యూనిస్టు నాయకత్వంకింద ఈ గుంపు వత్రాప్ పోలీసు స్టేషన్ను చుట్టుముట్టి, పోలీసులమీద రాళ్ళురువ్వి, ఆయుధాలు విసిరారట. కొంతమంది పోలీసులు గాయపడ్డారని, పరిస్థితులు విషమించగా, గుంపును చెదరగొట్టడానికిగాను ఏడుసార్లు తుపాకులు కాల్చారని తెలుస్తున్నది.

వత్రాప్ దాని పరిసర ప్రాంతాలలో జిల్లా బోర్డు ఎలక్షన్ల సందర్భంగా కాంగ్రెస్ మీటింగులను కమ్యూనిస్టులు చెదరగొడుతున్నారటకూడా.

సేలం సమీపంలో కాల్పులు

ముగ్గురికి గాయాలు

సేలం, ఆగస్టు 21—

తిరుచంగోడు తాలూకాలోని పల్లిపాళ్యం గ్రామంలో నిన్న సాయంకాలం పోలీసులు కాల్పులు చేయడంవలన ముగ్గురికి గాయాలు తగిలినవి. వీరిలో ఒకరికి తీవ్రంగా తగిలినవని తెలుస్తున్నది.

పోలీసు ఉత్తరువులను ధిక్కరించి మీటింగ్ జరుపుతున్న నలుగురు కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని తప్పించడానికి కొందరు గుంపుగాచేరి దురుసుగా వ్యవహరించారని, చివరకు పోలీసులు కాల్పులు చేయవలసి వచ్చిందని తెలుస్తున్నది.

శ్రీ చెళ్ళపిళ్ళవారి సన్మాన సభలు

సెప్టెంబరు 17, 18, 19 తేదీలలో

మద్రాసు, ఆగస్టు 22—

మద్రాసు ప్రభుత్వం ఆస్థానకవి శ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారి సన్మానసభలు సెప్టెంబరు 17, 18, 19 తేదీలలో విజయవాడలో జరుగుతవి. సన్మానసభకు ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు. మద్రాసు ప్రధాని శ్రీ కుమారస్వామి రాజా, ఆంధ్రభాషాసమితి అధ్యక్షులు, విద్యాశాఖ మంత్రి శ్రీ గోపాలరెడ్డి, లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు ప్రభృతులు ఈ సభలో పాల్గొంటారు.

17 వ తేదీ ఉదయం సర్ ఎస్. వి. రామమూర్తి సంతుకారాము కళాప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ ప్రకాశం పంతులుగారు అధ్యక్షత వహిస్తారు.

18 వ తేదీన దక్షిణభారత కవి సమ్మేళనం జరుగుతుంది. దానికి అధ్యక్షత వహించవలసిందని హైదరాబాదువాసి శ్రీ వెంకటేశ్వరరాయరెడ్డిగారికి ఆహ్వానం పంపించారు.

కాశిం రజ్వీ కేసు

సాక్షుల విచారణ

సికిందరాబాదు, ఆగస్టు 22—

షోయబుల్లాఖాన్ హత్యకేసు విచారణకోసం నియమించబడిన స్పెషల్ ట్రిబ్యునల్ ఎదుట నేడు అబ్దుల్ ఖాదర్ను సాక్షిగా విచారించారు. అబ్దుల్ ఖాదర్ దర్బార్ బజార్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్కు అధ్యక్షుడనని, అప్పావడు ఆసిఫ్ అధ్యక్షతనుగల "ఎ" వార్డు మజ్లిస్ కార్యదర్శినని చెప్పాడు. గవర్నమెంటు వకీలు శ్రీ ఫి. యస్. ఎరిరాజా ప్రశ్నలకు ఈ సాక్షి క్రిందివిధంగా సమాధానంచెప్పాడు:

షోయబుల్లాఖాన్తో నాకు పరిచయంలేదు. ఆయన హత్యచేయబడినట్లు నాకు తెలుసు. మూడు, నాలుగు నెలలక్రితం దర్బార్ బజార్ మజ్లిస్ ఆఫీసులో నన్ను ఆసిఫ్ కలుసుకున్నాడు. అతనిచేతిలో ఖురాన్ వుంది. అదినాచేతికిచ్చి, నేను చెప్పబోయే రహస్యాన్ని యితరులకు చెప్పనని నాతో ప్రమాణం చేయించుకున్నాడు. తర్వాత షోయబుల్లా ముస్లింలకు, మజ్లిస్కు, మజ్లిస్ అధ్యక్షునికి వ్యతిరేకమైన వ్రాతలు వ్రాస్తున్నందున అతనిని చంపవలసినదిగా మజ్లిస్ అధ్యక్షుడు తనకు ఆదేశించాడని ఆసిఫ్ చెప్పాడు. నాకు భయం వేసింది. ఈ మాదిరి పని చేయడం తమచేత కాదని, ఇంత ప్రమాదకరమైన పని ఎందుకు నెత్తిమీద పెట్టుకున్నావని నేను ఆసిఫ్ను ప్రశ్నించాను. ఇంకా రజ్వీకి స్వయంగా సమాధానం యివ్వలేదని ఆసిఫ్ చెప్పాడు. నాదగ్గర రజ్వీ ఈ విషయంతెస్తే తలాయిస్తానని చెప్పాడు.

తర్వాత మూడు నాలుగు నెలలకు తిరిగి ఆసిఫ్ తనను కలుసుకోవలసినదిగా తన సోదరుని ద్వారా కబురంపగా అతని యింటికి వెళ్ళాను. షోయబుల్లాను హత్యచేయవలసినదిగా రజ్వీ ఖండితంగా ఆజ్ఞాపించి, అందుకోసం తన చేతికి ఒక పిస్తోలుకూడా ఇచ్చాడని ఆసిఫ్ నాతో చెప్పాడు. నాకు ఆశ్చర్యంవేసి లోగడ చెప్పిన సంగతిను గుర్తుకు తెచ్చాను.

రజ్వీ ఆజ్ఞను పాలించగలన్న చేసుదగినది లేదంటూ ఆయన నానపాయంగారా ఆ హామిం లోని రజాకార్లతో నాకు సంబంధంలేదనిచెప్పాను. అతను నన్ను ఒత్తిడిచేయగా దర్బార్ బజార్ రజాకార్ క్యాంపు అధ్యక్షుడు గులాం యజ్దానీతో సంబంధంకలుగజేయడమునుగూర్చి ఆలోచించమని చెప్పాను. ముస్తాను తనవద్దకు పంపమని నన్ను అతను కోరాడు. నేను నిరాకరించాను. కాని ఆ సాయంత్రమే గులాం యజ్దానీ దర్బార్ బజార్ ఆఫీసుకురాగా ఆసిఫ్ తనను అడిగినట్లు చెప్పి ముస్తాను ఆసిఫ్ వద్దకు పంపమని చెప్పాను.

కలకత్తా సమీపంలో సంఘర్షణలు

జిల్లా మేజిస్ట్రేటుకు, మరి 21 మందికి గాయాలు

అసత్య వదంతుల ఫలితం

కలకత్తా, ఆగస్టు 21—

కలకత్తాకు 18 మైళ్ళ దూరంలోనున్న హూగ్లీ జిల్లాలోని భద్రేశ్వర్ పోలీసు స్టేషన్ అజమాయిషీ క్రిందగల వివిధ ప్రాంతాలలో నేడు సంఘర్షణలు జరుగగా 21 మందికి గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది.

సంఘర్షణ జరుపుతున్న గుంపును చెదరగొట్టటానికై పోలీసులు బాష్పవాయువును ప్రయోగించి, మూడు బారులు కాల్చారు. అయితే ఇందువల్ల ఎవరికీ గాయాలు తగులలేదు.

కల్లోలిత ప్రాంతాలలో నేటి సాయంత్రం 5-30 గంటలనుంచి మంగళవారం ఉదయం తెల్లవారు జామున 4-30 గంటలవరకు మొత్తం 35 గంటలసేపు కర్ఫ్యూ విధించబడింది.

ఈ సంఘటనను గురించి పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఇలా ఒక ప్రకటన చేసింది:—

"అధికారం ఉద్యమాన కొన్ని వర్గాలకు చెందిన ప్రజలు సంఘర్షణపడ్డారు. ఇద్దరు నాలుగు తీవ్రంగా గాయపడినారని, ఒకవ్యక్తి హత్యగావించబడి నాడని తెల్లవారుజామున అసత్యవదంతులు వ్యాపించగా, కొ పో ద్రి క్త మైన ప్రజల గుంపులుగాచేరి ఒకరిపై మరొకరు రాళ్లరువ్వు కున్నారు. ఇందుమూలంగా 21 మందికి గాయాలు తగిలినవి. అందులో ముగ్గురు ప్రమాదస్థితిలో వున్నారు."

ఈసంగతి తెలిసి అడిషనల్ పోలీసు సూపరిం టెండెంటుదాయక్యనఒకపోలీసుదళంఅక్కడికి వెళ్ళి, అదనపు పోలీసుదళాలు వచ్చేవరకు పరిస్థితి అదుపులోనికి తెచ్చింది. అదనపుపోలీసులు వచ్చినపిమ్మట కల్లోలిత ప్రాంతాలలో పోలీసులు పహారా వుంచబడినాది.

"స్థానికమిల్లు సమీపంలో మరొక పెద్దగుంపును చెదరగొట్టి కొందరిని అక్కడే పోలీసులు అరెస్టు చేశారు"

"తెల్లవారుజామునజరిగినసంఘటనలసంగతి తెలిసి కార్మిక నివాసప్రాంతంలో చేరిన మరొక గుంపుకూడా ఈ విధంగానే చెదరగొట్టబడింది. ఈ గుంపులను చెదరగొట్టడానికి మొదట బాష్ప వాయువు ప్రయోగించి, తదనంతరం పోలీసులు మూడుబారులు కాల్చారు. తుపాకి కాల్పులవల్ల ఒక్కరికికూడా ప్రమాదం వాటిల్లలేదు."

"భద్రేశ్వర్ బజార్ సమీపంలోని పేటలో దుండగీడులు ఇండ్లకు నిప్పంటించడంవల్ల 30 గుడిసెలు తగులబడినవి. అగ్నిమాపకదళం ఎంతగా ప్రయత్నించినా ఈ ప్రమాదాన్ని నివారించడానికి కాలేదు. పోయింది."

పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలిక హోంశాఖమంత్రి శ్రీ ప్రఫుల్లచంద్రసేన్, ఇరిగేషన్ శాఖామంత్రి భూపతి మజుందార్ కలిసి డివిజనల్ కమీషనర్, జిల్లా మేజిస్ట్రేటులు వెంటరాగా కల్లోలిత ప్రాంతాలకువెళ్ళి ఇండ్లు కాలిపోయినవారికి, గాయాలు తగిలినవారికి తగుసహాయానికి ఏర్పాట్లుచేశారు.

"నష్టపడినవారికి భోజనం నిమిత్తమై 1080 రూపాయలు పంచిపెట్టబడినవి వారందరికి స్థానిక జమీందారు గృహంలో వసతి చూపించబడింది."

"మధ్యాహ్నం హూగ్లీ జిల్లా మేజిస్ట్రేటు జీప్ కారులో గ్రాండ్‌ట్రంక్ రోడ్డుమీద వెడుతూ వుండగా ఒకగుంపు వారిపై రాళ్ళు రువ్వడం వల్ల జిల్లా మేజిస్ట్రేటుకు, డ్రైవరుకు గాయాలుతగిలినవి. తదనంతరం శ్రీ భద్రేశ్వర్‌మునిసిపల్‌ప్రాంతంలో కర్ఫ్యూ విధించబడింది. ఇక్కడికి విశేషంగా పోలీసులు వచ్చిన పిమ్మట పరిస్థితి అదుపులోనికి వచ్చింది."

ఫార్మోజాపై ముట్టడి నిమిత్తం దాని కోస్తా ఆక్రమించుకోడానికి చైనా కమ్యూనిస్టుల యత్నం

కాంటన్, ఆగస్టు 21—

ఆగ్నేయ ఆసియాలో పూచౌ, ఆమోయ్‌లను సంధించే రహదారీమీదుగా దిగువకు విజృంభించి చొరబడుతున్న కమ్యూనిస్టు బలాలు తైవాన్‌కు (ఫార్మోజా) అభిముఖంగాగల 130 మైళ్ళ కోస్తా మార్గాన్ని తమ అదుపులోకి తెచ్చుకోడానికి నేడు ప్రబల ప్రయత్నం చేస్తున్నవి.

ఫార్మోజా దీవిలోనే జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ సైన్యాలు, నేషనలిస్టు విమానదళాలు వున్నవి.

కమ్యూనిస్టు సైన్యాలు పూచౌ, ఆమోయ్‌లకు మధ్యగల పుటిన్‌ను సమీపిస్తున్నవని ఒక వార్త, ఆక్రమించుకొన్నవని ఒక వార్త తెలుపుతున్నవి.

ఈ ఆక్రమణ వర్తమానాన్ని నేషనలిస్టు సైన్యాధికారులు ధ్రువపరచలేదు.

ఆగ్నేయ చైనా కోస్తాలోను, హాంకౌ అఖాతం లోని చుసాన్ దీవిదగ్గర ప్రభుత్వ కమ్యూనిస్టు బలాలమధ్య పోరాటం జరిగినట్లు నేషనలిస్టు సెంట్రల్ న్యూస్ ఏజన్సీ ప్రకటించింది.

ఈ యుద్ధాలలో చైనీస్‌ప్రభుత్వ విమానాలు కూడా పాల్గొని కమ్యూనిస్టులను అధికంగా నష్టపరిచినవనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

అధికారరీత్యా ధ్రువపడిన ఒక చైనీస్‌పత్రిక ప్రచురించిన వార్తనుబట్టి హ్యునాన్ రాష్ట్రంలో, కాంటన్ పోంకా రైలుమార్గంమీది శయాంగ్ దగ్గర నేషనలిస్టు సైనికదళాలు ఒక కమ్యూనిస్టు నివహాన్ని విశ్లేషంచేసినవని తెలుస్తున్నది.

కమ్యూనిస్టులు శయాంగ్ శివార్లలో ప్రవహించే శినదని యొర్పు తీరంనుంచి వచ్చిను తీరానికి దాటడానికి ప్రయత్నిస్తున్నారు.

వచ్చేవారంలో జనరలిస్సిమో చాంగ్‌కై - షేక్ మరొకసారి కాంటన్‌కువెళ్ళి నేషనలిస్టు ప్రభుత్వోద్యోగులతో సైనిక పరిస్థితినిగురించి చర్చించవచ్చునని "శక్వాంగ్ పావో" పత్రిక ప్రకటించింది. అయితే ఈ వార్త అధికార పూర్వకంగా ధృవపడలేదు.

కాంటన్‌కు 180 మైళ్లదూరంలో కమ్యూనిస్టు సైన్యం

హాంగ్‌కాంగ్, ఆగస్టు 22—

చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు కాంటన్‌కు ఉత్తరంగా 180 మైళ్ళ దూరంలో నేడు విజృంభిస్తున్నవని తెలుస్తున్నది.

జనరల్ లిమూపో-చెంగ్ నాయకత్వంలోని కమ్యూనిస్టుబలాలు సిన్‌ఫెంగ్‌ను వశపరచుకొన్నాయి.

ఆమోయ్‌కి ఈశాన్యంగా 40 మైళ్ళదూరంలోని చువాన్‌చౌలో విప్లవాలు రేగుతున్నవట.

వాయువ్య చైనారంగంలో పురోగమిస్తున్న కమ్యూనిస్టు బలాలు కమ్యూ రాజధాని లాంచౌ శివారును చేరుకొన్నవని ఇక్కడకు నేడు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

ఎరకు ఎర!

మదునవి (బీహారు), ఆగస్టు 20—

ఇక్కడి నదిలో చిన్న చేపలను పట్టుకోడానికి వెళ్ళి ఒక కుర్రవాడు వేసిన గాలానికి పెద్దచేప తగులుకొని గుంజుకోవడంతో అడుగు తడబడి, ఆ పిల్లవాడు నీళ్ళలోపడి గాలంతో సహా మునిగిపోయాడు.

ప్రపంచ బ్యాంకిలో ఇండియా గవర్నర్

శ్రీ బి. రామారావుగారి నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

ఇండియా రిజర్వు బ్యాంకి గవర్నర్ శ్రీ బి. రామారావుగారు ప్రపంచ బ్యాంకిలో ఇండియా గవర్నర్‌గా నియమించబడ్డారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధిలో శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ ఇండియా గవర్నర్‌గా వుండగలరని తెలుస్తున్నది.

త్వరలో వాషింగ్టన్‌లో జరుగనున్న ఈ సంస్థల గవర్నర్ల సంయుక్తసమావేశానికి హాజరు కాగల ఇండియా ప్రతినిధివర్గంలో శ్రీ బి రామారావు, శ్రీ చింతామణి దేశ్‌ముఖ్, శ్రీ ఆర్. కె. నెహ్రూ, శ్రీ వి. వో. పోషిగర్లు సభ్యులుగా వుండగలరని తెలుస్తున్నది.

రష్యా ఎత్తులు కట్టిపడలేనంటే మార్షల్ చాంగ్‌కు తోడ్పడాలట

—అమెరికాకు దాని సెనేటర్ల విజ్ఞప్తి

వాషింగ్టన్, ఆగస్టు 21—

ఆసియాను కబళించడానికిగాను సోవియెట్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించడంకోసం చైనీస్ నేషనలిస్టు ప్రభుత్వానికి తక్షణమే అమెరికా సహాయం చెయ్యవలెనని పలుకుబడిగల నలుగురు సెనేటర్లు నేడు ఒక ప్రతిపాదన చేశారు.

యునైటెడ్‌స్టేట్సు విదేశాంగ శాఖ ఇటీవల ప్రకటించిన వైట్ పేపర్—చైనా విషయంలో ఇక ఎవరు ఏమీ చెయ్యలేరనే నంతాపోవ కమన వాక్యాలను వంకరం తప్పితే—అందులో మరే విశేషం లేదనికూడా వీరు విమర్శించారు.

పై ప్రతిపాదనచేసిన నలుగురు కాంగ్రెస్ సభ్యులలోను ఒకరు సెనేటర్ స్టైల్స్ బ్రిడ్జెస్. పూర్వకరు విలియం నోలెండ్. ఉభయులు రిపబ్లికన్ పార్టీ సభ్యులు.

"సోమవారంనాడు సమావేశములు విదేశాంగ ఆయుధ సహాయం చెయ్యదగు బిల్లు మూసాయిదా సిద్ధంచేసే సెనేట్ సాయుధబలాల సంఘసభ్యులు. మూతనవారు కాంగ్రెస్ విదేశవ్యవహార పరిశీలక సంఘాధ్యక్షుడు సెనేటర్‌పాట్ మెక్‌కారాన్, నాల్గవ సభ్యుడు సెనేటర్ కెనెక్‌వీలీ. (రిపబ్లికన్ పక్ష నాయకుడు).

"ఇండియా ఋణం పెట్టదగు దేశం"-"న్యూయార్క్‌టైమ్సు" సంపాదకీయం

న్యూయార్కు, ఆగస్టు 21—

అప్పుపెట్టడానికి ఇండియా అన్నివిధాల తగిన దేశమని యునైటెడ్ స్టేట్సులో అనేకులు భావిస్తున్నట్లు న్యూయార్కు "టైమ్సు" పత్రిక నేడు సంపాదకీయ వ్యాసంలో వ్రాసింది.

సెనకబడివున్న దేశాలతోడ్పాటు నిమిత్తం ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రతిపాదించిన చతుస్సూత్ర ప్రణాళికపై వ్యాఖ్యానిస్తూ ఈ సందర్భంలో కొన్ని పనులు ఇంకా జరగవలసివున్నవి. కొన్ని పనులు అప్పుడే జరుగుతున్నదికూడా" అని ఈ పత్రిక అన్నది.

తన రైల్వేల అభివృద్ధి నిమిత్తం ఇండియా ఈ వారంలో యునైటెడ్ స్టేట్సునుంచి పొందుతున్న ఋణసహాయాన్ని గురించి ప్రస్తావిస్తూ ఈ పత్రిక ఇలా వ్రాసింది:

"ఈ ఋణ సహాయంలో అప్రస్తుతమైనది, అనవసరమైనది, ఏమీలేదు. ఇండియాలో రైళ్ళ ప్రయోజనం అమితం. అది అక్కడి ప్రజల సమస్యా పరిష్కారానికై ప్రభుత్వంచేసే ప్రయత్నాలలో ఒకభాగం.

"వాటి ముఖ్యప్రాధాన్యత ప్రజల సౌభాగ్య వివరణ. మిగుదురాష్ట్రాలనుంచి తరుగు రాష్ట్రాలకు సరుకులను-ముఖ్యంగా ఆహారధాన్యాలను పంపవలసిన అవశ్యకతనుంచే రవాణా సౌకర్యం మార్గాలనిర్మాణం జరుగుతుంది.

"ఇండియాలో కాటకాన్ని నివారించడానికి ఉపకరించే సాధనాలలో రైలుమార్గాలు మొదటివి. యుద్ధకాలంలో చితికి, శిథిలావస్థలోవున్న రైలుమార్గాల పునర్నిర్మాణాభివృద్ధులకే ఈ ఋణం వినియోగించబడుతుంది.

"కాగా ఈ సహాయం ఇండియాలోని ఒక ఇబ్బందిని తొలగించడానికేగాక, ఇప్పటికీ వెనకబడివున్న ప్రాంతాల అభివృద్ధికికూడా ప్రత్యక్షంగా ఉపకరించగలదు. ఇది ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రణాళికలోని నాలుగవసూత్రానికి చెందినట్టిది.

"చతుస్సూత్ర ప్రణాళిక ప్రకారం చక్కని కట్టుబాట్లపై ఇటువంటి ఎనులకే సహాయం జరగాలి."

టర్కీలో భూకంపం

256 మంది మృతి

అంకారా, ఆగస్టు 20—

తూర్పు అనటోలియాలోని ఎర్జిరుం ప్రాంతంలో గత గురువారంనాడు సంభవించిన భూకంపం ఫలితంగా ధ్వంసమైన భవన శిథిలాలలో ఇప్పటికి 256 మృతకళేబరాలు కనిపించాయి.

ఈ శిథిలాలలో చిక్కుకొన్నవారిని బయటకు తీయడానికి ఇంకా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

"ప్రపంచ శ్రేయస్సుకోసం సమైక్యంగా కృషిచెయ్యండి"

ట్రూమన్, అట్లీ, స్టాలిన్‌లకు శాంతికాముల అభ్యర్థన

లండన్, ఆగస్టు 20—

సర్వప్రపంచ శ్రేయస్సు దృష్ట్యా, ప్రెసిడెంట్ ట్రూమన్, ప్రధాని అట్లీ, మార్షల్ స్టాలిన్ ఒక చోట సమావేశమై ప్రపంచ ఆర్థిక, రాజకీయ సమస్య లన్నింటిని సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని వేదాంతోద్యమ సంఘం ఆధ్వర్యాన జరిగిన శాంతికాముల మహాసభవారు నేటి రాత్రి తీర్మానించారు.

ఈ తీర్మానాన్ని మహాసభలో స్వామి అవ్యక్తానంద ప్రతిపాదించారు.

ఈ సమావేశానికి 20 దేశాలకు పైగా ప్రతినిధులు హాజరయ్యారు. నేటి నుంచి సరిగా ఒక ఏడాదిలోగా లండన్‌లో ప్రపంచ మత మహాసభ జరపడానికి ముందుగా ఈ సమావేశం జరిగింది

రేషనింగ్ ఫలితం

లండన్, ఆగస్టు 18—

బరువు తూచుకునే యంత్రాలను తయారు చేసే కంపెనీ ఈ ఏడాది తమకు చాలా ఎక్కువ అర్డరు వచ్చాయని ప్రకటించింది. ఈ వార్తమీద ఒక విలేకరి ఇలా వ్యాఖ్యానించారు: "రేషనింగ్" వల్ల తమ బరువును రోజు రోజుకి ఎంత తగ్గిపోతుందో తెలుసుకోవాలని ప్రజలలో ఆదుర్దా ప్రబల మవుతున్నదా లేక ఆకాసేపి ఆటోమేటిక్ మిషనుతో బరువు తెలుసుకోవడం ఆనంద దాయక మని ప్రజలు భావిస్తున్నారో తెలియకుండా వున్నది.

శ్రీ సాంబశివం ఆదర్శ ఖైదీ

మలయా జైలు అధికారి ప్రశంస

సింగపూర్, ఆగస్టు 21—

మలయా అత్యవసరాధికారాల చట్టంక్రింద చట్టవిరుద్ధంగా ఆయుధాలను దగ్గర ఉంచుకొన్నందుకు మరణదండన విధించబడిన భారతీయుడు శ్రీ సాంబశివం జోహోర్‌బారూ జైలులో ఆరోగ్యంగా వున్నాడని జైలు సూపరింటెండెంటును పేర్కొంటూ "మలయా ట్రిబ్యూన్" పత్రిక నేడు వ్రాసింది.

జోహోర్‌బారూ సింగపూర్‌కు 15 మైళ్ళ దూరంలో వుంది.

శ్రీ సాంబశివం తనపై విధించబడిన మరణశిక్ష విషయమై ప్రివీకౌన్సిల్‌కు అప్పీల్ చేశాడు. అది విచారణకానుంది.

"సాంబశివం బహుసహృదయుడు. ఆయనను ఆదర్శఖైదీ అనవచ్చు. ఎప్పుడు అధికారులను చిక్కుపెట్టడు. ఆయన ఉత్సాహం కూడా తగ్గలేదు. తన కాలాన్ని గ్రంథపఠనంతో గడుపుతాడు. ఆయన పట్టుబడినప్పుడు జరిగిన సంఘర్షణలో తగిలిన గాయాలతో చాలకాలం బాధపడి తేరుకొన్నాడు. ఆయనను జైలులో వుండగా చూడడానికి వచ్చినవారు ఇద్దరు, ఒకరు మలయాలోని ఇండియా ప్రభుత్వ ప్రతినిధి మిస్టర్ జె. ఎ థివీ. మరొకరు ఆయన మామ" అని జైలు సూపరింటెండెంటు అన్నాడు.

శ్రీ సాంబశివాన్ని ఇతరులకు ఉత్తరాలు వ్రాయడానికిగాని, ఇతరులనుంచి ఉత్తరాలు అందుకొనడానికిగాని, వార్తా పత్రికలు చదవడానికిగాని జైలు అధికారులు అనుమతించలేదు.

మలయాలో భారతీయ పత్రికా సంపాదకునకు జరిమానా

మద్రాసు 'దినమణి' పత్రికలోని వ్యాసాన్ని పునర్ముద్రించినందుకు

కౌలాలంపూర్, ఆగస్టు 20—

"సాంబశివంను రక్షించండి" అనే శీర్షికక్రింద మద్రాసులోని "దినమణి" పత్రిక ప్రచురించిన వ్యాసాన్ని జూన్ నెలలో పునర్ముద్రించడం ద్వారా కోర్టును ధిక్కరించిన నేరానికి తమిళ "నేసన్" పత్రికా సంపాదకుడు అబ్దుల్ నాహప్పన్‌కు 1,000 స్ట్రెయిట్సు డాలరు (సుమారు 115 స్టర్లింగ్) పత్రిక కాయింటు యజమాని మలయాండి చెట్టియార్‌కు 750 స్ట్రెయిట్సు డాలర్లు (90 స్టర్లింగ్) జరిమానా విధిస్తూ న్యాయమూర్తి స్పెన్సర్ విల్కిన్సన్ ఇలా అన్నారు:

"ఈ వ్యాసాన్ని మొత్తంమీద తీసుకొంటే ఇక్కడి న్యాయస్థానాలలో అనుసరించబడే విధానం దురుద్దేశ పూర్వకంగా విమర్శించబడిందని చెప్పక తప్పదు. ప్రివీకౌన్సిల్‌కు చెయ్యబడిన అప్పీల్ పర్యవసానం తేలకముందే సాంబశివం ఉరిశిక్షను తప్పించడానికి ఇండియా ప్రభుత్వం లండన్‌లో తగు ఏర్పాట్లు చెయ్యాలని ఈ వ్యాసం ఉద్బోధించింది."

ఈ కేసువరకుగా ప్రభుత్వానికి ఆయన ఖర్చుల నగరం 250 డాలర్లు వీరిద్దరు చెల్లించవలెనని, జరిమానా మొత్తం 14 రోజులలో చెల్లింపబడాలని న్యాయమూర్తి అన్నాడు.

ఈ వ్యాసంలో సాంబశివమును మరణదండన విధించిన న్యాయమూర్తిపై తీవ్ర విమర్శ చెయ్యబడ్డమే కోర్టు ధిక్కారమని ఆయన అన్నాడు.

తాము దురుద్దేశంతో ఈ వ్యాసాన్ని ప్రచురించలేదని, అందుకు కోర్టు ధిక్కారమే కనకవున్న పక్షంలో తాము మనఃపూర్వకంగా క్షమాపణ కోరుతున్నామని నాహప్పన్, చెట్టియార్లు తమ తరఫు న్యాయవాది ద్వారా తెలియజేశారు.

1930 లో ఆగ్రాలో గాంధీజీ బసచేసిన గాంధీ ఆశ్రమంలో ఒక ప్రకృతి చికిత్సాలయం నెలకొల్పబడగలదు. దానిలో పేదవారికి ఉచితంగా చికిత్స జరుగుతుంది.

యూరపియన్ పార్లమెంట్‌కు ప్రధాన సమస్య-ఆర్థిక దుస్థితి

స్ట్రాస్‌బోర్గ్, ఆగస్టు 21—

పన్నెండు రాజ్యాల యూరోపియన్ అసెంబ్లీ ఈ వారం ఎజెండాలోని అతి ముఖ్య సమస్యలలో ఒకటైన "యూరప్ ఆర్థిక దుస్థితి"ని గురించి తీవ్రమైన చర్చ జరుపగలదని తెలుస్తున్నది.

1952 లో మార్షల్ ప్రణాళిక్రింద అందే సహాయం పరిసమాప్తి నొందేసరికి యూరోపియన్ రాజ్యాలనుచాటి కాళ్ళపై నిలబడేటట్లు చెయ్యడానికి సిద్ధపడడంలేదని కొందరు ప్రతినిధులు-ముఖ్యంగా ఫ్రెంచ్ ప్రతినిధి మిస్టర్ ఆండ్రి ఫిలిప్ అసెంబ్లీని హెచ్చరించారు.

ఈ మాసం పొడుగున జరిగిన చర్చలలో మంగళవారంనాడు "యూరోప్ దుస్థితి"పై ప్రారంభం కాగలచర్చే అతిముఖ్యమైనదని కాగలదని పరిశీలకులు భావిస్తున్నారు. అయితే మార్షల్ ప్రణాళిక పరంగా యూరోపియన్ రాజ్యాలకు సహాయం అందజేస్తు వచ్చిన యూరోపియన్ ఆర్థిక సహకార సంఘాన్నిగురించి చర్చింపరాదని విదేశాంగమంత్రితో ఈ కమిటీ పూర్వం నిర్ణయించి వుండడంవల్ల ఈ సందర్భంలో మరీ తీవ్రవిమర్శలుచేసే అవకాశాలు పార్లమెంటరీ యనులకు కొంత తక్కువవావచ్చు.

అసెంబ్లీ అవకాశాలకు అధికారాలకు లోబడదగు విధంగా మాజీ ఫ్రెంచి ప్రధాని, ప్రస్తుత ఆర్థికశాస్త్రవేత్త మిస్టర్ పాల్‌రెనో యూరోపియన్ రాజ్యాల వ్యయాధిక్యాన్ని తగ్గించుకొనడానికి వీలుగా ఒకనూతన విధానాన్ని ప్రతిపాదించవచ్చు ననుకొంటున్నారు.

యూరోపియన్ రాజ్యాల మధ్య వాణిజ్యవ్యాపారాన్ని ఎక్కువచేసే నిర్బంధాలను పూర్తిగా తొలగించివేయడానికి సిద్ధంచబడిన ఒకవిధానాన్ని ఇటలీ ఈ సభకే సూచించావుకూడా.

అది చేయలో ఉద్యోగం లేక 4,00,000 మంది అవస్థపడుతూ, జనాభా విపరీతంగా పెరిగిపోతున్న ఇటలీ ఈ నిరుద్యోగులకు భుక్తి లభించే ఏ పథకాన్నైనా సమర్థించగలదను కొంటున్నారు.

యూరోప్ కౌన్సిల్‌లో సభ్యత్వంగల రాజ్యాల మధ్య ఆర్థిక సహకారం ఇతోధికంగా పొసగదగు చర్యలను సైకొనవలసినదిగాకోరే ప్రతిపాదనను బ్రిటిష్ కన్సర్వేటివు ప్రతినిధులుకూడా సమర్థించవచ్చునని వ్యక్తమౌతున్నది.

బెల్జియం, హాలెండ్, లగ్జెంబర్గ్ దేశాలు బెనిలక్సు యూనియన్ నిర్మాణం విషయమై చేసుకొన్న ఒడంబడికను అమలుజరపడంలోని మందగతిని, అవి ఎదుర్కొంటున్న చిక్కులనుగురించి బ్రిటిష్ లేబర్ ప్రతినిధులు ఒకసూచన చెయ్యవచ్చునట.

తమ కస్టమ్సు యూనియన్‌ను సంపూర్ణమైన ఆర్థిక యూనియన్‌గా రూపొందించు కొనడానికి ఫ్రాన్సు ఇటలీలు కృషి చేస్తున్నవి.

యూరప్ కౌన్సిల్‌లో ఇంకా చేరని రాజ్యాల పట్ల తమకుగల సద్భావానికి సూచనగా కొన్ని స్థానాలను ప్రత్యేకించి వుంచవలసినదిగా అసెంబ్లీని కోరుతూ 38 మంది సభ్యులు సంతకం చేసిన ఒక తీర్మానం అసెంబ్లీకి అందజేయబడింది.

ఈ తీర్మానంపై మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్, 12 రాజ్యాల ప్రతినిధులు కూడా సంతకాలు చేశారు. తూర్పు యూరప్ రాజ్యాలు ఎప్పుడు చేరగోరినా వాటికి అవకాశాన్ని ఇవ్వాలంటూ పెక్కుమంది సభ్యులుచేసిన సూచనకు అనుగుణంగానే ఈ తీర్మానం ప్రతిపాదించ బడింది.

ఇండొనీసియా భవిష్యత్తును నిర్ణయించగల అయిదు ముఖ్యాంశాలు — హేగ్‌సభ ఎజెండా

హేగ్, ఆగస్టు 22—

ఇండొనీసియా సమస్యపై రేపు ఇక్కడ ప్రారంభం కానున్న రౌండ్‌టేబుల్ సమావేశంలో ఈ క్రింది అయిదు ప్రధాన సమస్యలను గురించి ప్రతినిధులు చర్చించవలసి వున్నది. అవి:

(1) యునైటెడ్‌స్టేట్సు ఆఫ్ ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు నెదర్లెండ్సుచే రాజ్యాధికార ప్రదానం

(2) నెదర్లెండ్సు-ఇండొనీసియన్ యూనియన్ స్థాపన.

(3) యూనియన్‌లోని సభ్యరాజ్యాలమధ్య జరుగవలసిన ఆర్థికపు ఒడంబడిక.

(4) ఇండొనీసియా నుంచి డచ్ సేనల ఉపసంహరణ, యునైటెడ్ రిపబ్లిక్ సైన్యస్థాపన.

(5) న్యూగినీ భావిప్రతిపత్తి.

నాలుగు సంవత్సరాలుగా వివాదం తెగకుండా పోరాటాలు, సంప్రతింపులు సాగించిన పిమ్మట కడకు డచ్ ప్రభుత్వం, "డచ్, ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రతినిధులు కలిసి 1948, జనవరి 17వ తేదీన చేసుకొన్న రెన్‌విల్లీ ఒడంబడికకు అనుగుణంగా యునైటెడ్ - ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు నిర్నిబంధంగా, వాస్తవమైన సంపూర్ణ రాజ్యాధికార ప్రదానం, గావించడానికి అనుసరించవలసిన విధానాలను గురించి ఒక ఒడంబడికకు వచ్చేనిమిత్తం" ఈ రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. దీనిని డచ్ ప్రధాని డాక్టర్ విల్లెమ్ డ్రీస్ ప్రారంభిస్తారు.

రెండు మాసాలపాటు జరగనున్న ఈ సమావేశం ముగిసిన అనంతరాలలోగా సమావేశం చేసిన నిర్ణయాలను ధ్రువపరచడానికి, యునైటెడ్ ఇండొనీసియన్ రిపబ్లిక్‌ను స్థాపించి దానికి సంపూర్ణ రాజ్యాధికార ప్రదానం గావించడానికి అవసరమైన యావత్తు చర్యలను తీసుకోడానికి ఉభయ పక్షలవారు అంగీకరించారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో ఈ క్రింది ప్రతినిధివర్గాలు పాల్గొంటాయి: 24 గురు సభ్యులుగల డచ్ ప్రతినిధివర్గం. దీనికి డచ్ సముద్రాంతర భూభాగాల శాఖామంత్రి జె. హెచ్. వాన్ మార్సెవీన్ నాయకత్వం వహిస్తారు. 45 గురు సభ్యులు గల రిపబ్లికన్ ప్రతినిధివర్గం. దీనికి నాయకుడు ప్రధాని డాక్టర్ మహమ్మద్‌హాటా. 65 మంది సభ్యులతో కూడిన ఫెడరలిస్టు ప్రతినిధి వర్గం. దీనికి నాయకుడు సుల్తాన్‌హమీద్, వీరు కొక, పాంటియానక్ ప్రతినిధులిద్దరు. మిత్ర రాజ్యసమితి నియమించిన త్రైరాజ్య సంఘ సభ్యులు మిస్టర్ మెర్లె కోక్రాన్ (అమెరికా), మిస్టర్ టి. కె. ఆర్చ్‌లే (ఆస్ట్రేలియా), మున్యూర్ రేమాండ్ (బెల్జియం) కూడా సమావేశంలో పాల్గొంటారు. త్రైరాజ్యసంఘ సభ్యులవెంట అనేకమంది నిపుణులైన సలహాదార్లుకూడా వుంటారు.

ఇండొనీసియానుంచి డచ్ సేనల ఉపసంహరణను, అక్కడ శాంతిభద్రతల రక్షణకై యునైటెడ్ రిపబ్లికన్ సైన్యస్థాపనను గురించి మునుముందుగా చర్చ జరగాలని అన్ని ప్రతినిధివర్గాలవారు కూడా ఆమోదించారు.

ఇండొనీసియన్ ద్వీపావళిలో నేటికీ డచ్‌వారి సంపూర్ణాధిపత్యం క్రింద మిగిలివున్న న్యూగినీ భవితవ్య సమస్య సంప్రతింపుల మార్గంలో కంటకప్రాయంగా పరిణమించవచ్చు.

ఈ సందర్భంలో రిపబ్లికన్ ప్రతినిధివర్గనాయకుడు డాక్టర్ మహమ్మద్ హాటా నేటిరాత్రి ఇలా అన్నారు: "ఈ సమస్యపై డచ్‌వారికి, మాకూ ఏకాభిప్రాయం కుదరలేదు. నెదర్లెండ్సు న్యూగినీ యునైటెడ్ స్టేట్సు ఆఫ్ ఇండొనీసియాలో ఒక అంతర్భాగమేనని మేము భావిస్తున్నాము. కాని, డచ్‌వారు దీనిని రిపబ్లికన్ ప్రాంతంలో చేర్చడానికి సమ్మతించడంలేదు. దానిని శాశ్వతంగా తమ అధీనంక్రిందే నిలబెట్టుకోవాలని కోరుతున్నారు."

సంప్రతింపులు జరగవలసిన పద్ధతినిగురించి త్రైరాజ్యసంఘ సభ్యులు సమావేశంవారికి తగు సలహాలనిస్తూవుంటారు.

సమావేశంలో ఉభయపక్షాలమధ్య సంపూర్ణాంగీకారం ఎంత శీఘ్రంగా కుదిరితే అంతగా నెదర్లెండ్సు, ఇండొనీసియాలమధ్య ప్రస్తుతం ఏర్పడినవున్న పరస్పర సద్భావం శాశ్వతమైనదిగా రూపొందడానికి, ఆగ్నేయ ఆసియాని వివాదింపదానికి అవకాశాలు వుండగలవని త్రైరాజ్య సంఘంవారు విశ్వసిస్తున్నారు.

ఇండొనీసియా వివాదం ప్రారంభమైనప్పటి నుంచి వుంటున్న విధంగానే డచ్ పత్రికలు నేడు కూడా ఈ సమస్యపై పరస్పర విరుద్ధాభిప్రాయాలను, వ్యాఖ్యానాలను ప్రకటిస్తున్నవి

ఇండియాలో ఇండొనీసియన్ సైనికాధికారులు

నెహ్రూ సందర్శనానికి ఏర్పాటు

కలకత్తా, ఆగస్టు 21—

ఇండొనీసియాపై హేగ్‌లో జరుగనున్న రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనే నిమిత్తం బయలుదేరిన రేపు ఢిల్లీ వెడుతున్నారు. అక్కడ ప్రధాని పండిట్ నెహ్రూను సందర్శించి, తమకు సంప్రాప్తమైన విపరీత పరిస్థితులలో ఇండియా ప్రభుత్వం, ప్రజలు తమకు నైతిక ప్రోత్సాహాన్ని చేకూర్చినందుకు ఇండొనీసియన్ ప్రజల తరఫున ఆయనకు కృతజ్ఞతను తెల్పుతారు.

వీరు ఇక్కడనుంచి బయలుదేరి రేపు ఢిల్లీ వెడుతున్నారు. అక్కడ ప్రధాని పండిట్ నెహ్రూను సందర్శించి...

హేగ్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనే ఇండొనీసియన్ ప్రతినిధులు ఇంతవరకు 89 మంది కలకత్తా మీదుగా వెళ్ళినట్టు తెలుస్తున్నది.

శ్రీ ఆర్. యస్. మాయికర్ అధ్యక్షతను కలకత్తాలో శనివారంనాడు జరిగిన ఆలిండియా ఫార్వర్డ్‌బ్లాక్ సెంట్రల్ కమిటీ సమావేశంలో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేయడానికి నిర్ణయం జరిగింది.

కాల్గేట్ టూత్ పౌడరు



దీనితో దంతములు మెరియును మిక్కిలి పరిశుభ్రముగా యుండును.
పెద్దసైజును తీసుకొన్నచో మెండుగా కలసివచ్చును

అన్నిరకాల కుట్టుపు మిషన్‌లకు తగినసామాను లున్ను, సైజరు కత్తెరలున్ను మావద్ద దొరుకును.



ఎస్. జాఫర్ ఆలీ అండ్ కంపెనీ,
(ప్రభాత్ టాకీసు ప్రక్కన)
98, బ్రాడ్వే .. మద్రాసు.

అందమైన నెక్‌లేసులు

1. బేబీనెక్‌లేసు	డజన్	రూ. 5-0-0
2. కాశపుసని నెక్‌లేసు	..	రూ. 8-0-0
3. నవరత్నహారం	..	రూ. 14-8-0
4. ఆకారియా నెక్‌లేసువెల్లది	..	రూ. 16-0-0
5. ఆకారియా ఎస్తు	..	రూ. 18-0-0
6. కన్నియర్ కాదలి	..	రూ. 18-0-8
7. మామిడిదండ	..	రూ. 20-0-0
8. వజ్రముల మాల	..	రూ. 19-0-0
వి. పి. పి. ద్వారా సాంపిల్‌సెట్టు		రూ. 11-8-0

బేబీ జ్యూయలర్సు, 50, చైనాబజారు, మద్రాసు.

కర్నూకబ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు పోస్టుబాక్సు 239 మద్రాసు.
(స్థాపితము 1930)

అనుమతించిన మూలధనం	రూ. 20,00,000
చందావేసినది, వసూలైనధనం	రూ. 4 50,000
రిజర్వు, ఇతరఫండులు	రూ. 2,05,500

అన్నిరకముల బ్యాంకింగ్ వ్యాపారములు చేయబడును. మా బ్రాంచిలన్నిటిలో ఈ క్రింది వడ్డీకి ఫిక్సెడ్ డిపాజిట్లు తీసికొనబడును.

6 నెలలకు	3¼%
9 ..	4%
1 సం॥ నకు	4¼%
2 సం॥ లకు	4½%

రూ 10,000/- లంతకుమించిన ధనమునకు ప్రత్యేకరేట్లు యివ్వబడును.

కె. వి. యుపుక్ష్ణచెట్టియార్,
మేనేజింగ్ డైరెక్టరు,
ఎం. ఎస్. కామన్న, బి కాం (బొంబాయి).
అసిస్టెంట్ సెక్రటరీ.

A Cell-ebrated TRIO



'సన్‌ఫ్లాష్ బ్యాటరీ సెల్సు'
నేటివరకు తీసిపోవు. ఏలన ఇవి మిక్కిలి, శాస్త్రవరిశోధన, అనుభవము, నేర్పులతో తయారుచేయబడినది.
"సన్‌ఫ్లాష్" మీకు వెలుతురు బాగానిచ్చును.
ఏలన అవి బాగామండును. చాలాకాలము పనిచేయును

Makers SUNBEAM ELECTRICAL INDUSTRIES LTD.

డిస్ట్రిబ్యూటర్లు
KAM BROS LTD., PASUMARTHY MANSION,
Govindappa Naick Street, G.T. Madras.

ఎల్లప్పుడు నీరు వచ్చుటకు

మేయర్సు పంపు మీ నీటియిద్దిని తగ్గించును.
స్టార్టింగ్, స్టాపింగ్ ఆయిలింగ్ అంతా స్వయం.
తగిన గాలి ఒత్తిడిలో ఎప్పుడు నీరు యిచ్చును.
అమ్మకం తర్వాత కూడా మా సర్వీసు లభించును.

ఆటోమాటిక్ ఎలెక్ట్రిక్ పంపు డీప్‌వెల్

MYERS

వాటర్ సప్లయ్ స్పెషలిస్టు లిమిటెడ్, 23-24, సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు
టెలిఫోన్, 4336 టెలిగ్రామ్: పంప్‌సెన్

లివర్‌జన్



షాక్ డిస్ట్రిబ్యూటర్లు:
స్టాండర్డు డ్రాగ్సు లిమిటెడ్,
9, కందప్ప వీధి - - - మద్రాసు

ఆసియా రాజ్యాల సంస్కృతీ సంబంధాలవృద్ధికి ఇండియా కృషి

ఢిల్లీలో మధ్యప్రాచ్యం, ఆసియాదేశాల ప్రతినిధుల మహాసభ

"దుష్టబుద్ధి" నవాజ్ జంగ్

అన్యుల ప్రోత్సాహంపై ఇండియాపై విషప్రచారం సాగిస్తున్నాడని నిజాం ముస్లిం నాయకుల ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 21—

రజాకార్ నియంత సయ్యద్ కాశిం రజ్వీ తరపున వాదించే నిమిత్తం న్యాయవాదులను నియమించడానికై జరిగిన ప్రయత్నాలనన్నింటిని మిలిటరీ ప్రభుత్వం భగ్నంచేసిందని హైదరాబాద్ మాజీ విదేశాంగమంత్రి నవాబ్ మొయిన్‌నవాజ్‌జంగ్ భద్రతాసంఘానికి చేసిన ఫిర్యాదు కేవలం సత్యదూరమని ఖండిస్తూ మిస్టర్ బకర్‌అలీమిర్జా, మరి ముగ్గురు ముస్లిం నాయకులు నేడు ప్రకటనలు చేశారు.

తను కోరిన న్యాయవాదులను నియమించుకొనే సమయాయం రజ్వీకి ఇవ్వబడిందని వక్కాణిస్తూ, నవాజ్ జంగ్ ఇతరుల మద్దతుతో అశాంతిని రెచ్చగొట్టి ఇండియాకు ప్రతికూలంగా ప్రచారం సాగిస్తున్నాడని వారందరు వ్యాఖ్యానించారు.

మిస్టర్ బకర్ అలిమిర్జా క్రింది విధంగా విమర్శించారు.

"తన తరపున వాదించే నిమిత్తం న్యాయవాదులను నియమించుకోడానికి కాశిం రజ్వీకి అన్ని వసతులూ చెయ్యబడినవి. విదేశాలకు చెందిన లాయర్లను నియమించుకోడం శాస్త్రబద్ధం కాదని ప్రకటించడం ఇట్టి వసతులను భగ్నం చెయ్యడం కాజాలదు.

"గాంధీ హత్యానియోగంలో కూడా విదేశాల లాయర్లను నియమించుకోవలసిన అగత్యం రాలేదు. రజ్వీ తరపున వాదించడానికి, ఆయనకు ఇష్టమై, న్యాయవాదవృత్తిలో అగ్రగాములైన వారే ప్రభుత్వం వ్యయంపై నియమించబడినారు. అత్యున్నత న్యాయస్థానమైన జుడిషియల్ కమిటీ మాజీ అధ్యక్షుడు, గొప్ప క్రిమినల్ లాయర్ ఆయన తరపున ఇప్పుడు వాదిస్తున్నారు. ఈ వసుపాయం చాలదనటం న్యాయదూరం.

"కేవలం న్యాయశాస్త్ర విషయంవల్ల నవాబ్ జంగ్‌కు అభిమానమూ లేక ఆయన పాకిస్తాన్ ప్రభుత్వంకోసం ఇండియాకు ప్రతికూలంగా జరుపుతున్న ప్రచారంలో ఇది ఒక భాగమా?

"నవాబ్ జంగ్ దర్శకత్వాన హైదరాబాద్ ముస్లింలు ఏవిధంగానైనా ఉపయోగించినచేమో నేనిక చరిత్రించాలి. ప్రయోజనం లేకపోగా ఇక్కడ ఆదుమూలాల, విదేశాలలో దురభిప్రాయాలు కలిగిస్తున్నాడని భావిస్తున్నాను."

"అసత్య ప్రచారం"

నవాబ్ మెయిన్ నవాజ్‌జంగ్ "అసత్య ప్రకటన"ను ఖండిస్తూ మిస్టర్ మంజూర్ మహమ్మద్‌ఖాన్ (ఇదివరకు ఈయన మంజూర్ జంగ్‌గా పిలవబడేవారు) క్రిందివిధంగా అన్నారు.

"ప్రశాంతంగా పాలన సాగిస్తున్న ఇండియా ప్రభుత్వానికి ఏదో విధమైన చిక్కులు కల్పించే నిమిత్తం నిజాం సొమ్మును వ్యయం చేస్తూ ఇతరుల మద్దతుతో నవాబ్ జంగ్ ఈ పని చేస్తున్నాడని నా భావం."

మిస్టర్ అక్బర్ అలీఖాన్ క్రింది ప్రకటన చేశారు.

"కాశిం రజ్వీ తరపున వాదించడానికి ఆయన సూచనపైనే పేరెన్నిక గన్న ఇద్దరు న్యాయవాదులు నియమించబడ్డారు. ఇట్టి వసుపాయం చూపబడలేదనడం సత్యదూరం.

"మిత్రరాజ్యసమితికి ఫిర్యాదుచెయ్యడం హైదరాబాద్ శ్రేయస్సుకే భంగకరం. ఇండియా, నిజాంలమధ్య సద్భావసంబంధాలు వృద్ధి కావడానికి హెచ్చుగా చేస్తున్న కృషికి ఇది విఘాతం తెచ్చిపెట్టగలదు.

మిస్టర్ రాబర్ట్స్ నిజాం హైకోర్టు న్యాయవాది రజాకార్ల కేసు పెట్టుకొన్న పిటిషన్‌ను కొట్టివెయ్యడం హైదరాబాద్ న్యాయవాదులచేతనే అనుగుణంగానే వున్నదని వక్కాణిస్తూ మిస్టర్ ఎమ్. వై. సలీం నేడు ఒక ప్రకటన చేశారు. ఈ విషయమై మిత్రరాజ్య సమితికి నవాజ్ జంగ్ ఫిర్యాదు చేయడం ఎన్నటికీ సమర్థనీయం కాదని, దానిని ఈ విషయంలో జోక్యం కల్పించుకోడానికి మిత్రరాజ్య సమితికి ఎట్టి అధికారం లేదని కూడా ఆయన అన్నారు.

హైద్రాబాదులో నిర్వాసితుల ఆస్తులు

నిర్వహణకై ఆర్డినెన్స్ ప్రకటన

హైద్రాబాదు, ఆగస్టు 21—

హైద్రాబాదు సంస్థానంలో నిర్వాసితుల ఆస్తుల నిర్వహణ సందర్భంలో మిలిటరీ గవర్నర్ జనరల్ చౌదరి ఒక ఆర్డినెన్సు ప్రకటించారు.

1948 ఆగస్టు 1 వ తేదీ నిమ్మట హైద్రాబాదు సంస్థానాన్నిగాని, ఇండియన్ యూనియన్‌నుగాని వదలిపెట్టినవారు, పాకిస్తాన్‌లో స్థిరనివాసం ఏర్పరచుకొన్నవారు, ఆతేదీనిమ్మట పాకిస్తాన్‌లో అప్పటి నిర్వాసుల ఆస్తులనుండి లాభంపొందిన వారి ఆస్తులను ఈ ఆర్డినెన్సుక్రింద నిర్వాసుల ఆస్తుల నిర్వహణాధికారి స్వాధీనం చేసుకుంటాడు.

1948 ఆగస్టు 1 వ తేదీ తర్వాత నిర్వాసిత వుననిగాని, ఎరోక విధంగాగాని వారి ఆస్తులను ఆక్రమించుకున్నవారు, ఆజమాయిషీ చేస్తున్న వారు, అధికారులకీ దఖ్ఖాస్తుగా తెలియజేయవలసివుంటుంది.

నిర్వాసుల ఆస్తుల వివరాలను నిర్వహణాధికారి ప్రకటనద్వారా తెలియజేసిన పిమ్మట ఆ ఆస్తులను స్వాధీనంలో వుంచుకున్నవారు నిర్వహణాధికారి ఆజ్ఞలకు లోబడవలసి వుంటుంది. నిర్వహణాధికారి కోరిన వెంటనే ఆయనకుగాని, ఆయన నియమించినవారికిగాని ఆస్తులను స్వాధీనం చేయవలసి వుంటుంది. అవసరమైతే బల ప్రయోగంద్వారా నిర్వాసుల ఆస్తులను అధికారి స్వాధీనం చేసుకొనవచ్చు. ఒక ఆస్తిని గురించి తప్పుగా ప్రకటించబడినట్లు 30 రోజులలోగా నిర్వహణాధికారికి పిటిషన్ పెట్టుకుంటే ఆయన విచారించి అవసరమైన ఉత్తరువులు జారీ చేస్తాడు.

ప్రభుత్వం అనుమతిలేకుండా నిర్వాసుల ఆస్తులనుగాని, వ్యాపారాన్నిగాని, ఇతర బాధ్యతలనుగాని నిర్వహణాధికారి ఎవరికీ విక్రయించరాదు. ఈ ప్రకటన జరుగకముందే నిర్వాసుల ఆస్తులను వాటిపై అధికారంగలవారికి నిర్వహణాధికారి స్వాధీనంచేయవచ్చును. కోర్టు డిక్రీ ద్వారాగాని, ఫుత్తరువుల ద్వారాగాని నిర్వాసుల ఆస్తులను జప్తుచేయడానికి, వేలంవేయడానికి వీలు లేదు.

నిర్వాసుల ఆస్తులపై యితరులకుగల ఆక్రమాధికారాలు, నాగుహక్కులు ఈ ఆర్డినెన్సువల్ల అంతరించవు. వివాదాంశసమయాలలో నిర్వహణాధికారికి సివిల్‌కోర్టులకు గల అధికారాలన్నీ వుంటాయి. ఆతని తీర్పుపైన హైకోర్టుకు అప్పీలు చేసుకొనవచ్చు.

బొగ్గు కార్మికులకు ఇతోధిక సౌకర్యాలు

హైద్రాబాదు ఆగస్టు 21—

హైద్రాబాదు సంస్థానంలోగల 55,000 మంది బొగ్గు కార్మికుల సౌకర్యాలకోసం ఈ వసరి (1949-50)లో 7 లక్షల రూపాయలను ఆదనంగా ఖర్చుపెట్టాలని బొగ్గు కార్మికుల సంక్షేమనిధి సలహాసంఘం నిర్ణయించింది. ఈ సొమ్ముతో ఎక్కువ పాఠశాలలు, ఆసుపత్రులు, విశ్రాంతిమందిరాలు, క్రీడాస్థలాలు నెలకొల్పుతారు.

గనులనుంచి ఎగుమతి అయ్యే ప్రతిటన్ను బొగ్గుపైన విధించబడుతున్న 8 అణాల పన్నుతో ఈ సంక్షేమనిధిని బాలుగేళ్ళక్రితం ఏర్పరిచారు. ప్రస్తుతం ఈ నిధిలో 10 లక్షల రూపాయల సొమ్ము వుంది. ఈ ఏడు మరొక 8 లక్షలు కలుస్తుంది. ఈ నిధి కార్యకలాపాలను నిర్వహించే సలహా సంఘానికి కార్మికశాఖాసభ్యుడు శ్రీ పి. హెచ్. కృష్ణారావుగారు అధ్యక్షుడు.

ధనబాద్ బొగ్గుగనులు, కోలారు బంగారు గనులలో కార్మికులకివ్వబడుతున్న సౌకర్యాలను పరిశీలించడానికి ఇద్దరు ప్రతినిధులను పంపాలని నేటి సలహాసంఘ సమావేశంలో తీర్మానించారు.

ఇండియా గనుల చట్టం నిబంధనలు బొగ్గుగనులలో ఎనిదేవే దాదురకు వర్తింపజేయాలని కూడా నిర్ణయించారు.

అరటితోటలకు ఖామందులకు హెచ్చరిక

అరటితోటల ఖామందులు తిరువాన్కూరు సంస్థానంనుంచి వారు మొక్కలను తెప్పించరాదని హైద్రాబాదు ప్రభుత్వం హెచ్చరించింది. తిరువాన్కూరు సంస్థానంలో అరటి చెట్లకు ఒకరకమైన తెగులు వ్యాపించిందని ఆనష్టం కలుగుతున్నందున ఈ తెగులు హైద్రాబాదు సంస్థానానికి వ్యాపించకుండా హెచ్చరిక చేయబడినదని వ్యవసాయశాఖ అధికారులు తెలియచేశారు.

గుల్బర్గా బాధితులకు ధనసహాయం

పోయిన వర్షంలో వరదల మూలంను, తర్వాత సంభవించిన వుప్రదోవాలవల్ల నష్టపడినవారి సహాయార్థం గుల్బర్గా జిల్లాలో 10 లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చుపెట్టింది.

ఆర్థిక పరిస్థితుల విచారణ

గ్రామ ప్రాంతాలలో ప్రజల ఆర్థిక స్థితిగతుల పరిశీలనకోసం ముందుగా మూడు గ్రామాల్లో ఈ పరిశీలన కొనసాగించాలని హైదరాబాద్ ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసింది. 8 మంది సుప్రసిద్ధ ఆర్థికశాస్త్రవేత్తలు ఈ పరిశీలనకోసం నియమింపబడినారు. ప్రాతినిధ్యంగా ఒక అధికారిని, మరొక లెక్కల నిపుణుని ఈ పరిశీలనలో పాల్గొనే నిమిత్తం ఎగ్రికల్చరల్ సర్వీస్ కమిషన్ నియమిస్తుంది.

కాంగ్రెసువాదుల అరెస్టులను నిరసిస్తూ సత్యాగ్రహం

శిఖ్యనిస్టులనే అనుమానంతో కాంగ్రెసువాదినికూడా అరెస్టు చేస్తున్నందుకు నిరసనగా 100 మంది కాంగ్రెసు కార్యకర్తలతో కలిసి ఆగస్టు 25 వ తేదీనుంచి ఉద్యమంపైగా సత్యాగ్రహం చేయవలెనిన్నట్టు ఆగస్టు పెంగళరావు

(మిగతా 8 వ కాలంలో)

కార్యవిధాన నిర్ణయానికి ప్రత్యేక సంఘం నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 21—

ఆసియా రాజ్యాలమధ్య సంస్కృతీ సంబంధాలు పెంపొందింపజేసే లక్ష్యంతో, ఇండియా ప్రభుత్వం విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ పూనికపై, నేడిక్కడ జరిగిన మధ్యప్రాచ్యం, ఆసియారాజ్యాల ప్రతినిధుల తాత్కాలికంగా ఒక సంఘాన్ని నియమించారు.

ఈ లక్ష్య సాధనకు కృషి సల్పగల జనరల్ కౌన్సిల్ చిత్తు నియమావళిని ఈ సంఘం అక్టోబర్ 30 వ తేదీ లోగా సిద్ధంచేస్తుంది. ఒక గ్రంథాలయం, పఠనాలయం నెలకొల్పడానికి కూడా ఈ సంఘం కృషిచేస్తుంది. అవసరమైతే యితర ప్రాథమిక చర్యలు కూడా తీసుకుంటుంది.

ఇండియాలోని చైనా ఈజిప్టు, ఆఫ్ఘనిస్థాన్ రాయబారులు, శ్రీ కె. ఎమ్. మున్షీ, శంకర్‌రావ్ దేవ్ పండిట్ హృదయనాథ్ కుంజ్రూ సభ్యులుగాకల మరొక ఉపసంఘం కూడా నియమించబడింది. కౌన్సిల్ నియమావళిని సిద్ధపరచడంలో తాత్కాలికంగా నియమించబడిన సంఘానికి వీరు తోడ్పడుతారు.

చైనా, ఈజిప్టు, బర్మా రాయబారులు సింహళం ఇండొనీషియా, ఇరాక్ దేశాల ప్రతినిధులు, రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య ప్రభృతులు ఎందరో. ఇండియా పారిశ్రామిక శాఖ మంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ప్రభృతులు ఈ సభలో పాల్గొన్నారు. ఆసియా రాజ్యాలమధ్య సంస్కృతీ సంబంధాల పెంపుదలకు ఒక సంస్థను ఏర్పాటు చేయాలని మౌలానా అబుల్‌కలాం ఆజాద్ చేసిన సూచనను వీరందరు బలపరిచారు.

90 నిమిషాలసేపు ఈ సమావేశం జరిగింది.

విజ్ఞాన, సంస్కృతీ రంగాలలో ఆసియా రాజ్యాలమధ్య మరింత సహకారం నెలకొనాలని ఇండియాలోని ఈజిప్టు రాయబారి ఇస్మాయిల్ కమాల్ బేగ్, గతంలో వలె ప్రస్తుతంలోను, భవిష్యత్తులోకూడా ఇండియా చైనాలమధ్య సన్నిహిత సంబంధాలు వృద్ధి కావాలని ఉద్ఘోషిస్తూ వివిధ భాషలలో వివిధ మహాగ్రంథాలను యితర భాషలలో వివరించడానికి ఒక ఉపకాశాను నెలకొల్పాలని సూచిస్తూ చైనా రాయబారి డాక్టర్ లో చియాలున్, భారత విశ్వవిద్యాలయాలలో ఆసియా భాషల బోధనకు ఏర్పాటు చెయ్యాలని డాక్టర్ శ్యామప్రసాద్‌ముఖర్జీ ఉపన్యసించారు.

ఆసియా రాజ్యాల సంస్కృతీ సంప్రదాయాల పునరుద్దీపనకు దాంతియనాయకులు తోడ్పడగలరనే ఆశాభావాన్ని రాష్ట్రపతి, డాక్టర్ పట్టాభిగారు ప్రకటించారు.

ఇండియాలోని లంక హైకమిషనర్ సర్ అరుణాచలమహాదేవన్, బర్మా రాయబారి సర్ మాంగ్గ్యీ, ఇండొనీషియా ప్రతినిధి డాక్టర్ సుదర్సనో తమ తమ దేశాలకు ఇండియాకు గతంలోగల సంస్కృతీ సంబంధాలను వివరించి ఇప్పుడు ప్రత్యేక సంస్థను నిర్మించడంలో తోడ్పడగలమని హామీ యిచ్చారు.

ఆసియా రాజ్యాల సంస్కృతీ సంబంధాల పెంపుదలకు కృషి సల్పేనిమిత్తం ప్రత్యేక సంస్థను నిర్మించడానికిగల ఆవశ్యకతను వివరిస్తూ మౌలానా ఆబుల్ కలాం ఆజాద్ ప్రసంగించారు.

ఈ సంస్థను నిర్మించాలనే ప్రధానమైన తీర్మానాన్ని ప్రొఫెసర్ అబ్దుల్ మజీద్, సంస్థ నియమావళిని సిద్ధపరచడంలో తోడ్పడానికి ఉపసంఘాన్ని నియమించాలనే తీర్మానాన్ని ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ప్రతిపాదించగా అవి ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

జనరల్ కౌన్సిల్ సమావేశం నవంబర్‌లో జరగగలదట.

మౌలానా అబుల్‌కలాంఆజాద్ ఉపన్యాసం

సభా ప్రారంభంలో సంఘాన్ని నెలకొల్పాలనే సూచనచేస్తూ, ఈ సంఘం రెండు వర్గాలుగా వుండాలని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చెప్పారు. ఒకవర్గం ఆఫ్ఘనిస్థాన్, టర్కీ, ఈజిప్టు మున్నగు ఎశ్చిమరాజ్యాలతోను, మరొకవర్గం కొరియా, జపాన్, చీనా మున్నగు ప్రాచ్య రాజ్యాలతోను, సంస్కృతీ సంబంధాలను పెంపొందించడానికి కృషిచేయాలని మౌలానా ఆజాద్ పేర్కొన్నారు. ఆయన యింకా ఇలా అన్నారు.

"చరిత్రను ప్రాయడం ప్రారంభించినది మొదలుకొని మొగల్‌సామ్రాజ్యం అంతమయ్యే వరకు తన పొరుగునగల ప్రాక్పశ్చిమ దేశాలతో ఇండియా సద్భావపూరితమైన సన్నిహిత సంబంధాలు కలిగివుండేది. సుదూర దేశాలైన చైనా, జపానులకు, ఈజిప్టు, ఆసియా మైనరు ప్రాంతాలకు ఇండియానుంచి మతైక, సాంస్కృతిక రాయబారవర్గాలు వెళ్ళడం మనకుతెలుసు ఆగ్నేయ ఆసియా ప్రాంతాలలో భారత వర్తకులు వ్యాపారం సాగించడమేకాక, అచ్చట స్థిరనివాసాలు ఏర్పరచుకొని భారతీయ సంస్కృతిని వ్యాపింపచేశారు. ప్రయాణ సౌకర్యాలు చాలా తక్కువగావున్న రోజులలో విదేశాలతో ఇంత సన్నిహిత సంబంధాలు కలిగివుండటం ఆశ్చర్యంగాకూడా కనబడుతుంది. రాజకీయ స్వాతంత్ర్యాన్ని కోల్పోవడంతో ఈ సంబంధాలు చెడిపోయినాయి. మనకు స్వతంత్రం లభించగానే ఈ సంబంధాలు పునఃస్థాపించవలెనని నిశ్చయించాను.

"నాలుగేడు సంవత్సరాలక్రితం ఇరాన్‌నుంచి ఇండియాకు ఒక సద్భావరాయబారవర్గం వచ్చింది ఎనిమిదేళ్ళ ఇండో-ఇరానియా సద్భావసంఘం ఒకటి

భాషా రాష్ట్రాలకు ఆర్. యస్. యస్. వైముఖ్యం

ఢిల్లీలో గోల్వాల్కర్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21—

రాష్ట్రీయ స్వయంసేవకసంఘం సర్ సంఘచాలక్ శ్రీ యం. యస్. గోల్వాల్కర్ నేటి సాయంత్రం యిక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ గతాన్ని విస్మరించి, దేశాన్ని నష్టం చేయడానికి కృషిచేయవలసిందిగా సంఘసభ్యులకు హితబోధచేశారు.

ఈ సభకు చాలామంది ప్రేక్షకులు వచ్చారు. శ్రీ గోల్వాల్కర్ జైలునుంచి విడుదల అయిన పిమ్మట ఆయన ఉపన్యసించిన సభ లన్నింటిలోనికి ఇదే పెద్దది.

జాతీయభాషాసమస్యను గురించి ప్రస్తావించి, ప్రపంచంలోని అనేక భాషలకు మాతృకమైన సంస్కృతానికి అత్యంత సన్నిహితంగావుండడం చేత, దేశంలోని బహుళ సంఖ్యాక ప్రజానీకానికి తెలిసింది కావడంచేత హిందీ ఒక్కటే జాతీయ భాష కాదగునని అన్నాడు.

1925 లో ఉద్భవించింది ఆగాయితు ప్రజానీకంలో ప్రేమాభిమానాలను, త్యాగ నిరతిని, క్షమాబుద్ధిని ప్రచారం చేయడంద్వారా నైతికంగా దేశాభ్యున్నతికి రాష్ట్రీయ స్వయంసేవక సంఘం కృషిచేస్తున్నదని, ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొన్న అనేక సమస్యలకు ప్రాచీన భారతీయ సంస్కృతిలోనే పరిష్కార మార్గాలు కలవని కూడా గోల్వాల్కర్ అన్నారు.

ఏకత్వ ఆశ్య సాధనావశ్యకతను వివరిస్తూ ప్రతి విషయంలోను భారతీయ దృక్పథంతోనే వ్యవహరించడం అత్యవసరమని ఏకాత్మ, ఏకదేశం, ఏక సంస్కృతి అన్న దృక్పథంతో వర్తించాలని వివరించాడని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా తెలుపుతున్నది.

భాషా ప్రయుక్తరాష్ట్ర విభజన సిద్ధాంతాన్ని ఖండిస్తూ, ఇట్టిప్రయత్నము దేశాన్ని ఛిన్నాభిన్నం చేయగలదని అన్నాడు.

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం కేవలం మరాఠీవారి సంస్థ అనే విమర్శలను ఖండిస్తూ అది అఖిలభారత హిందూసంస్థయని, సంఘానికి మందుగుండు సామగ్రితోగాని, ధనంతోగాని నిమిత్తం లేదని అది కేవలం విష్పక్షంకంటెపైన వారి అండపైనే నిలబడివున్నదనికూడా అన్నారు.

ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, ఆగస్టు 21—

రాష్ట్రీయ స్వయం సేవకసంఘం సార్‌సంఘ్ చాలక్ గోల్వాల్కర్ నేటి ఉదయం నాగపూర్ నుండి ఇక్కడికి వచ్చారు.

జైలునుంచి విడుదల అయినపిమ్మట ఆయన ఢిల్లీ రావడం ఇదే మొదటిసారి. ఢిల్లీ రైల్వే జంక్షన్‌వద్ద దాదాపు ఒకలక్ష మంది స్వాగతమిచ్చారు. 57 సంస్థల తరఫున వీరందరు స్వాగతమిచ్చారు.

ఆగస్టులోనే ప్రత్యేక రాష్ట్రం

కాంగ్రెసు హైకమాండ్‌వద్దకు కన్నడుల రాయబారం

హుబ్లీ, ఆగస్టు 21—

కర్నాటక రాష్ట్రాన్ని తక్షణమే నిర్మించవలసినదిగా కోరడానికి కర్నాటక రాష్ట్ర కాంగ్రెసు సంఘం తరపున ఒక రాయబారవర్గం ఆగస్టు 28 వ తేదీన ఢిల్లీవెళ్ళి కాంగ్రెసు వర్కింగ్ కమిటీని కలుసుకోగలదని తెలుస్తున్నది.

ఆగస్టుమాసం పూర్తికాకపూర్వమే కర్నాటక రాష్ట్రానికి ముఖ్యంగా కాంగ్రెసు హైకమాండ్ నిర్ణయించగలదనే ఆశాభావంకూడా ఈ తీర్మానంలో వెల్లడించబడింది.

గత మేమాసంలో కర్నాటక కాంగ్రెసు తరపున ఒక రాయబారం జరిగినప్పటికీ, కర్నాటక రాష్ట్రనిర్మాణంలో కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ చేస్తున్న జాగును ఖండిస్తూ ఆగస్టు 16, 17 తేదీలలో బీజాపూర్‌లో జరిగిన కర్నాటక కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో ఒకతీర్మానం ఆమోదించబడింది.

బొంబాయి రాష్ట్రంలోని కర్నాటక ప్రాంత సమస్యలను పరిష్కరించడంలో బొంబాయి ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని నిరసిస్తూ మరొక తీర్మానంకూడా ఈ సభలో ఆమోదించబడింది.

ఆగస్టు 28 వ తేదీన ప్రస్తుతం ఢిల్లీలోవున్న ఆంధ్ర రాయబారవర్గంకూడా ఆంధ్రరాష్ట్రం విషయమై కాంగ్రెసువర్కింగ్ కమిటీకి ఒక విన్నపం సమర్పించ గలదన్న విషయం "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

ప్రజల ఉత్తరాలకు ప్రభుత్వం సమాధానాలు

మద్రాసు ప్రధానికి శ్రీ శంకరరావుదేవ్ సూచన

తిరుపతి, ఆగస్టు 20—

ప్రజల ఉత్తరాలకు సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వాధికారులు వెంటనే సమాధానమివ్వవలసిన ఆగత్యాన్ని గురించి తను కాంగ్రెసు కార్యదర్శికి వ్రాశానని నేడిచ్చట జరిగిన ఒక బహిరంగ సభలో వున్నప్పుడు కాకినాడ కాంగ్రెసువాది శ్రీ యూసంపూడి శ్రీ హరిరావుగారు తెలియజేశారు.

దీనిపై ప్రజల ఉత్తరాలకు సమాధానాలుగాని, కనీసం వారి ఉత్తరాలు అందినటు తెలిపే జేయుటకైనా ఏర్పాట్లు చేయాలని శ్రీ శంకరరావుదేవ్ మద్రాసు ప్రధానిని కోరానని, ఇందుకు తను అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లుగా ఆ ప్రధాని తనకు, కాంగ్రెసు కార్యదర్శికి తెలియజేశారని ఆయన చెప్పారు.

నారాయణ ఆప్టే

అంబాలా, ఆగస్టు 21—

గాంధీ హత్యానియోగంలో ఉరిశిక్ష విధించబడిన రెండవ ముద్దాయి నారాయణఆప్టే, ప్రీవీకౌన్సిల్‌లో అప్పీలు దాఖలుచేసుకోడానికి అవకాశం చేకూర్చవలసిందిగా దరఖాస్తు పెట్టమని తన ప్లీడర్‌కు వ్రాసినట్లు తెలుస్తున్నది.

మొదటి ముద్దాయి నాథూరాం గోడ్సే ఈ విధంగా కోర్టుకుపోను క్రితం తన ప్లీడర్‌కు వ్రాసినట్లు "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

"దున్నేవానికే భూమి"

జమీందారీలను రద్దుచేస్తూ, తూర్పుపంజాబ్ సంస్థానాల యూనియన్ ప్రభుత్వం ఉత్తరువు

జమీలో నాల్గవవంతు మాత్రమే భూఖామందుకు

రైతుకోరితే దానికికూడా స్వస్తిజరగగలదని వివరణ

పాటియాలా, ఆగస్టు 21—

పాటియాలా, తూర్పుపంజాబ్ సంస్థానాల యూనియన్ వార్షికోత్సవం సందర్భంగా యూనియన్‌లో జమీందారీ విధానాన్ని రద్దుచేస్తూ, జమీన్ రైతులే భూస్వాములయ్యే అవకాశం కల్పిస్తూ యూనియన్ ప్రభుత్వం నిన్న ఒక ఆర్డినెన్స్ జారీ చేసింది.

ఈ ఆర్డినెన్స్ ప్రకారం జమీలలో నాలుగింట మూడుపాళ్ళు రైతులు, మిగిలినది భూఖామందులు పొందగలరు. ఈ నాలుగవభాగంకూడా తనకే కావాలని, అందుకయ్యే మొత్తాన్ని యివ్వగలనని రైతు ప్రకటించే పక్షంలో భూఖామందు ఆభాగాన్ని కూడా వదులుకోవాలి. భూఖామందు మాత్రం రైతుభాగాన్ని కోరరాదు.

జమీల ఖరీదును భూఖామందు నిర్ణయించరు. ఇందుకు ప్రత్యేకంగా ఉన్నరాధికారుల సంఘాలు నియమించబడుతవి.

ఈ సంఘాలు భూఖామందుకు, రైతుకు చెందవలసిన భాగాలను నిర్ణయించడమే కాక ఉభయులకూ ఏర్పడే వివాదాలను కూడా పరిష్కరిస్తుంది. జమీందారులకు చెల్లించదగు పరిహారం మొత్తాన్ని కూడా నిర్ణయిస్తుంది.

గత తొమ్మిదేళ్ళలో శిస్తు చెల్లించని కారణంచేత జమీందారు స్వాధీనం చేసుకొన్న భూముల రైతులకు తిరుగు లేదా వారి వారసులు యివ్వబడు ఏన్యాయం చేసుకొని వారి వారి భాగాలను సమర్పించుకోడానికి కూడా అవకాశం యివ్వబడింది.

కాన్పూర్ సెంట్రల్‌స్టేషన్‌లోవున్న బరోడా ప్యాసెంజర్‌తో గూడ్సుమెయిల్ శనివారం ఉదయం ఢీకొనడంచేత 12 మందికి గాయాలు తగిలినవి.

(మిగతా 10 వ పేజీలో)

అనే కాంగ్రెసువాది చేసిన ప్రకటనను గురించి చర్చించడానికి వరంగల్ జిల్లాకాంగ్రెసు సమావేశం జరుగనున్నది. ఈలోగా శ్రీ వెంగళరావుతోను, ఇతర కార్యకర్తలతోను కాంగ్రెసు నాయకులు చర్చలు జరుపుతున్నారు.

రిక్షా కార్మికుల వివాద పరిష్కారం

రిక్షా కార్మికుల సంఘానికి, రిక్షా యజమానులకు మధ్య చాలాకాలంనుంచి వివాదం వుంది. ఆగస్టు 19 వ తేదీన లేబర్ కమీషనర్ ఆఫీసులో ఉభయపార్టీల సమావేశమై ఈ వివాదాన్ని పరిష్కరించుకున్నారు.

షోయెబుల్లాకు స్వామిజీ జోహార్లు

సికింద్రాబాద్, ఆగస్టు 21—

షోయెబుల్లా వర్ధంతి సందర్భంగా నిజాం స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థ క్రిందివిజ్ఞప్తిచేశారు:

"గత సంవత్సరం సరిగా ఈరోజున మత విద్వేషపూరితమైన ఫాసిస్టు పాలనను షోయెబుల్లా ఖాన్ ఆత్మబలిదానం చేశారు. ఆయన వీరమరణం మనలను ఉత్తేజపరచుతున్నది. హైదరాబాద్ ప్రజల స్వాతంత్ర్యం సముపార్జనకు ఆయన ఆత్మబలిదానం చాలావరకు తోడ్పడింది. ఇట్టి తరుణంలో ఆయనవల్లగల గౌరవాభిమానాలతో మనం ఉప్పొంగుతున్నాము. ఆయనపేరు చిరస్థాయి కావడానికి ఒక్కటే మార్గం. అదే షోయెబుల్లా చూపిన వెలుగుబాటను తు. చ. తప్పకుండా అనుసరించడం, ఆయన సమాధికి పుష్పాంజలి సమర్పించి నిరాడంబరంగా వర్ధంత్యుత్సవం జరుపుదాము."

హైదరాబాద్‌నుంచి స్వేచ్ఛగా చేనేతవస్త్రం ఎగుమతి

హైద్రాబాద్, ఆగస్టు 21—

చేనేత పారిశ్రామికుల సౌకర్యార్థం, హైదరాబాద్ నుంచి స్వేచ్ఛగా చేనేత వస్త్రాలు ఎగుమతి చెయ్యడానికి అనుమతించబడిందని ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

సంస్థానంగా నిజాం విచ్ఛిత్తి

స్టేట్‌కాంగ్రెస్ లక్ష్యమని స్వామీజీ ప్రకటన

లక్నో, ఆగస్టు 21—

హైదరాబాదు సంస్థానం భవిష్యత్తును గురించి ఇదివరకే ఎన్నుకోబడే సంస్థాన రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించగలదని సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

"హైదరాబాదు సంస్థానం పరిసర ప్రాంతాలలో కలిసి పోవడమే ఉత్తమమని నా వ్యక్తిగతాభిప్రాయం. భాషా ప్రయుక్తరాష్ట్రాల నిర్మాణం జరిగితేగాని ఇది సాధ్యంకాదు. ఈలోగా పరిసర రాష్ట్రాలైన బొంబాయి మద్రాసు లతో దీనిని కలిపివేయవచ్చు. ఏమిజరిగినా అసఫ్‌జాహీవంశ పరిపాలన ఇంకా కొనసాగవలసిన పనిలేదు. లేతశ్యకీర సంఖ్యాకులైన ప్రజానీకం ఇందుకు ప్రతికూలంగా వున్నారనే నా విశ్వాసం. రాజవంశాన్ని రద్దు చేయాలనే ప్రజానీకం కోరుతున్నది. నవంబరులో జరిగే స్టేట్ కాంగ్రెస్ మహాసభ నైజాం భవిష్యత్తును గురించి ఒక సూచనలు చేయగలదు." అని స్వామీజీ చెప్పారు.

జాగీర్లరద్దు నిజంకాదు

సంస్థానంలోని జాగీర్లను రద్దు చేస్తున్న విషయాన్ని గురించి ప్రశ్నించగా ఆయన ఇలా వివరం చేశారు.

"ప్రస్తుతం సంస్థానంలో జాగీర్లను రద్దు చేయలేదు. జాగీర్లను రద్దు చేయడానికి ప్రభుత్వం ఎంకోచిస్తున్నదనే చెప్పాలి. ప్రస్తుతానికి జాగీర్ల పరిపాలనను మాత్రం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నది. జాగీర్లమీద వచ్చే ఆదాయం జాగీర్‌దార్లకు ప్రభుత్వానికి మధ్యవిభజించబడుతుంది.

స్టేట్ కాంగ్రెసులో విభేదాలు

"కమ్యూనిస్టు ప్రభావం వరంగల్, నల్గొండ జిల్లాలలోని 400 గ్రామాలకు మాత్రమే వ్యాపించివుంది. వివిధ సమస్యల పరిష్కార విధానాలను గురించి సంస్థాన కాంగ్రెసులో విభేదాలు ఏర్పడినాయి. ఈ విభేదాలలో "పోలీసు చర్య" అనంతరం కమ్యూనిస్టుల నాయకత్వాన భూమిలేని పేదలు దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్న భూముల సంపకం విషయమై కూడా ఉన్న కాంగ్రెసులో విభేదాలు కలవు.

"ప్రస్తుతం దేశానికి నాయకత్వం వహిస్తున్నవారు ఈ సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరించగలరనే నా నమ్మకం. అందుకనే కాంగ్రెసే ప్రజలను ఒడ్డెక్కించగలదని నేను విశ్వసిస్తున్నాను. కాని కాంగ్రెసును పునరుజ్జీవింపజేయడానికి తీవ్రమైన మార్పులు చేయడం చాలా అవసరం. పాతనాయకత్వంమీద ఆశాభంగ కాంగ్రెసు నిరసనం మనగలగడం కష్టం. కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనకోసం ముమ్మరంగా కృషి చేయవలసివుంది."

కరీంగంజ్, ఆగస్టు 23—

అస్సాం రాష్ట్రంలోని కరీంగంజ్ డివిజన్ దేవీనగర్ పోలీసుస్టేషన్ యాజమాన్యం కింద గల వడేశ్వర్ గ్రామంలో గురువారంనాడు జరిగిన కమ్యూనిస్టుల ప్రదర్శన సందర్భంగా ఆరుగురు మహిళలను పోలీసులు అరెస్టు చేశారు.



ప్రింటర్సు. కెమరాసన్ అండ్ కో., (1918) 228, వానమల్లి హైరోడ్, సి. టి. మద్రాసు.

"దేశభక్త" దశాహం

24 వ తేదీని ఊరూర జరగాలని
ఆంధ్రజాతికి ఆచార్య రంగా విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 19—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య యన్. జి. రంగాగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఈ నెల 24వ తేదీని దేశమంతటా దేశభక్తుని దశాహం జరపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. 40 సంవత్సరాలుగా శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారు ప్రజాసేవ చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం మొదటినుండి కృషి చేసిన ప్రముఖ నాయకులలో ఆయన ఒకరు. దేశాన్ని భాషా ప్రయుక్తంగా పునర్విభజన చెయ్యడంద్వారా ప్రజాస్వామ్యం సార్థకం కాగలదని, ప్రజలకు అధిక ప్రయోజనాలు చేకూరగలవని ఆయన ఎంతో వాదించారు. ప్రజా సేవకులు, ప్రజానాయకులు కఠినమైన నీతి నియమాలను, ఉన్నతాశయాలను అలవరచుకోవాలని ఆయన హెచ్చరించారు. 24 వ తేదీని మనమందరం శ్రీ వెంకటప్పయ్య పంతులుగారి సందేశాలను పునస్మరణ చేసుకొని వాటిని సాధించడానికి దీక్ష వహించాలి.

"ఉత్తర భారతంలో శ్రీ వెంకటప్పయ్య పంతులుగారిని "గాంధీజీ" అని కూడా అనడం కద్దు. ఆయన బాపూజీ మొట్టమొదటి శిష్యులలో ఒకరు. ఆయన 1920 సంవత్సరంనుండి 1935 వ సంవత్సరం వరకు యావదాంధ్ర దేశానికి నాయకత్వం వహించారు. భాషారాష్ట్ర నిర్మాణం కోసం ఆందోళన జరిపిన ప్రముఖులలో ఆయన అగ్రగణ్యులు. కాంగ్రెసు వారిలోని అవినీతిని నిర్మూలించడానికి ఆయన తీవ్రంగా పోరాడారు. కొంత కాలం ఆయన కాంగ్రెసు అధ్యక్ష పదవిని కూడా నిర్వహించారు. పదేండ్లకుపైగా ఆయన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులుగా పనిచేశారు. ఆయన ప్రబోధించిన ఆశయాలను 24 వ తేదీని స్మరించుకోడం పూర్వదేశాభిమానంగల భారతీయుల ధర్మం."

స్మారకచిహ్న నిర్మాణానికి
విజయవాడ మునిసిపల్ కౌన్సిల్
తీర్మానం

విజయవాడ, ఆగస్టు 20—

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్‌వారు 17 వ తేదీని సమావేశమై కౌన్సిల్‌హాలులో దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి స్మారక చిహ్నం నిర్మించడానికి తీర్మానిస్తూ అందుకుగాను 250 రూపాయలు మంజూరు చేశారు.

దేశభక్తునిపట్ల గౌరవ సూచకంగా ఇతర కార్యక్రమం జరపకుండా సభను వాయిదావేశారు.

శ్రీ గుమ్మిడిదల
వెంకట సుబ్బారావుగారి సందేశం

"దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారికి ఆంధ్రులు ఎంతో ఋణపడివున్నారు. వారి జీవితాంతమున వారికి కలిగిన కోరిక ఒక్కటే, ఆంధ్రరాష్ట్ర సిద్ధియే. ఇదే వారికి అర్హమగు స్మారక చిహ్నం. ఈ ధ్యేయమును ఆంధ్ర మహాజనులు మరువకుందురుగాక." అని శ్రీ గుమ్మిడిదల వెంకట సుబ్బారావుగారు తెలియజేస్తున్నారు.

ఆంధ్ర కాంగ్రెసు కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 19—

ఆగస్టు 24 వ తేదీన ఆంధ్రదేశమంతటా దేశభక్తుని స్మారక దినోత్సవం జరుపవలసిందిగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ కంభం ఓబుల్ రెడ్డిగారు ఇలా ఒక విజ్ఞప్తి చేస్తున్నారు:

"ఆగస్టు 24 వ తేదీన అన్ని మతములవారు తమతమ దేవాలయములలో, చర్చిలలో, మసీదులలో దేశభక్తుని ఆత్మకు శాంతిచేకూరునటులగాను ప్రార్థనలు, భజనలుజరిపి సాయంత్రం బహిరంగ సభజరిపి దేశభక్తుని సేవ సంస్మరించాలి."

శ్రీ విశ్వనాధ సత్యనారాయణగారి
ప్రకటన

"స్వర్గీయ శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారు ఆంధ్రరాష్ట్రోద్యమ పితామహులు. త్యాగంలో ఆయన నేటి నాయకుల కెవ్వరికీ తీసిపోరు. ఆయన పాల్గొనని వుద్యమంలేదు. ఆంధ్రదేశానికి ఆయన మరణంతో తీరని లోటు గలిగింది" అంటూ విశ్వనాథ సత్యనారాయణగారు 17 వ తేదీ సాయంత్రం యస్.ఆర్.ఆర్. అండ్ సి. వి. ఆర్. కాలేజీ ఆవరణలో కళాశాల విద్యార్థి యూనియన్ ఆధ్వర్యాన జరిగిన స్మారక సభకు అధ్యక్షత వహించిన సందర్భంలో దేశభక్తునికి జోహార్లు అర్పించారు.

ఆయన యింకా క్రిందివిధంగా చెప్పారు:

"ఆయన గాంధీజీ పిలుపుకు ముందే న్యాయవాదవృత్తిని త్యజించి స్వాతంత్ర్యోద్యమంలో దుమికిన నిస్వార్థ ప్రజాసేవకులు. వయోవృద్ధులయ్యు దేశ సమస్యలజూచి ఆవేదన పొందేవారు. ఆయన లేనిలోటు ఆంధ్రావనికి ఎల్లప్పుడూ కనిపిస్తుంది. విద్యార్థులకూ ఆయన మార్గ దర్శకుడు" అంటూ అధ్యక్షులు తమ ఉపన్యాసము ముగించిరి. తర్వాత దేశభక్తుని ఆత్మశాంతికై రెండు నిముషములు సభవారు నిశ్శబ్దత పాటించిరి.

"భారతస్వాతంత్ర్యోద్యమ పితామహులు ఆంధ్రభీష్ములు, పూజ్యులయిన దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి మృతికి ఈ సభవారు మిక్కిలి విచారించుచూ విశ్వాసపాత్రులయిన ఆయన దేశభక్తికి, సత్యాహింసలకై పోరాడుచూనే తనువు చాలించిన పంతులుగారి త్యాగనిరతికి ఈ సభవారు జోహార్లర్పించుచూ దుఃఖభారముతో వింటిన ఆయన కుటుంబమునకు సానుభూతి నర్పించుచున్నారు

మునిసిపాలిటీపై నుండి మునిసిపల్ ఆఫీసులంతటా దేశ మును పాటింప ఆంధ్ర ప్రజానీకము యీ సభ వారు కోరుతున్నారు" అని తీర్మానం చేశారు.

గుంటూరుజిల్లా భాషా రాష్ట్రసమితి
కార్యదర్శి విజ్ఞప్తి

గుంటూరుజిల్లా భాషా రాష్ట్రసమితి కార్యదర్శి శ్రీ సిరిపురపు వేణు మాధవరావుగారు క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు:—

"దేశభక్తుడు తన జీవితమంతయూ దేశసేవకే అంకితమొనర్చారు. ఆంధ్రుల భావి భాగ్యోదయమునకై అహర్నిశము కృషిచేశారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణము జరుగనందుకు విచారం చెందారు. ఆంధ్రులు పరస్పర వ్యక్తిద్వేషములను విడనాడి అందరు సమైక్యంగా కృషిచేసి ఆంధ్రరాష్ట్రాన్ని సాధించి దేశభక్తుని ఆత్మకు శాంతి చేకూర్పవలెనని కోరుచున్నాను. ఈ నెల 24 వ తేదీన దేశభక్తుని దశాహం జరిపి, ధర్మోత్సవాలు విడిచి ఆంధ్రరాష్ట్ర సముపార్జనమునకొరకు దీక్ష గైకొనవలసినదని నా మనవి. దేశభక్తుని ఆత్మకుశాంతి చేకూర్చ వలెనని ప్రార్థించుచూ ఆయన కుటుంబమునకు గుంటూరుజిల్లా భాషా రాష్ట్రసమితి పక్షమునను, నా పక్షమునను సంతాప సానుభూతిని తెలియజేయుచున్నాను."

లక్నో యూనివర్సిటీ విద్యార్థుల
సంతాపం

"దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి ఆకస్మిక మరణవార్త మమ్ములను దుఃఖపూరితులను చేసినది. ఆంధ్రదేశమునకేగాక, యావద్భారత దేశమునకు వారు సల్పిన కృషికి, ఆనాడు వారుపడిన బాధలకు, దుఃఖమునకు, భారతావని ఎల్ల ఋణపడినదని చెప్పగలము. వారి ఆత్మకు శాంతి కలుగుగాకయని మేమందరము ప్రార్థించుచున్నాము" అని లక్నో యూనివర్సిటీ ఆంధ్ర విద్యార్థులు తెలియజేస్తున్నారు.

వినయాశ్రమం విద్యార్థుల సంతాపం

వినయాశ్రమం నవీన విద్యానికేతనాలయ విద్యార్థుల తరఫున పారస్వత మంత్రి శ్రీ లింగం వెంకట రత్నంగారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి మరణంతో ఒక పరమ స్వార్థత్యాగియైన ఒక మహా దేశభక్తుని భారతదేశము కోల్పోయింది. ఆయన యావజ్జీవం కృషిచేసిన ప్రత్యేకాంధ్ర రాష్ట్రసిద్ధిని త్వరలో భగవంతుడు ప్రసాదించుగాకయని ప్రార్థించుచున్నాము. ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి పితామహులై ప్రజాసేవలో మునిగి తేలిన అట్టివంటి శ్రీ పంతులుగారి నిర్యాణవార్త మిక్కిలి విదారకరమైనది. ఆయన ఆత్మకు శాంతినిదయచేయుగాకయని భగవంతుని ప్రార్థించుచున్నాము."

రాజమండ్రి పౌరుల సంతాపం
మంత్రి శ్రీ మాధవ మీనన్
కైమోడ్పులు

రాజమహేంద్రవరం, ఆగస్టు 18—

దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్యపంతులుగారి మరణానికి రాజమండ్రి పౌరులు తమ సంతాపాన్ని తెలియజేస్తూ యిన్నీసుబ్రహ్మణ్య మైదానంలో బహిరంగసభ జరిపారు. శ్రీ పెన్మెత్స సత్యనారాయణగారు సభకు అధ్యక్షత వహించారు. విద్యాశాఖ మంత్రి శ్రీ మాధవమీనన్ వేరేకార్యక్రమంలో యిక్కడికి వచ్చివున్నందున ఈ సభలో పాల్గొన్నారు.

దేశభక్తుని సంస్మరిస్తూ ఆయన ఇలా అన్నారు:

"శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు ఆంధ్ర నాయకుడు మాత్రమేకాదు. యావద్భారత దేశానికి పంతులుగారే. నాయకుడు కాంగ్రెసులో ప్రబలిపోయినఅవినీతియే ఆయన వృద్ధాప్యానికి దోహదమిచ్చిఆయన మరణాన్ని దాపునకుతెచ్చింది. కాంగ్రెసులోని వ్యక్తుల కలహాలవల్ల తల్లి సంస్థ యైనకాంగ్రెసు బలహీనత చెందుచున్నదని సర్వదా పరితపిస్తూ వుండేవారు. పంతులుగారివంటి సేవాతత్పరుల మహా త్యాగఫలితమే ఈ నాడు మనమనుభవించుచున్న స్వాతంత్ర్యమన్నసంగతి విస్మరించరాదు. ఆయన ఆకాశంలో నక్షత్రంలాగ ప్రకాశించుచూ, మనం ఐకమత్యంతో కాంగ్రెసు సంస్థకు సేవచేస్తూ, స్వాతంత్ర్య ఫలితాన్ని అనుభవిస్తుంటే చూచి ఆనందించగలరు. మన దుఃఖం స్మశాన వైరాగ్యంగా పరిణమించక, మనలోని కలహాలు మానివేసి ఆయన ఆత్మకు శాంతి చేకూర్చగలమని నమ్ముచున్నాను."

శ్రీయుతులు మద్దూరి శివరామ కృష్ణయ్య, వంకెడ్డు పార్వతీశం, పాంకోడేటి ప్రకాశరావు, దామెర వెంకట్రావు పైడిసుబ్రిసత్యనారాయణగార్లుమున్నగుప్రముఖులు పంతులుగారి దేశసేవను ప్రసంగిస్తూ ఆంధ్ర రాష్ట్రంకొరకు ఆయనచేసిన అఖండకృషిని వివరించి ఆంధ్రులంతా ఐక్యకంఠంతో కృషి సలిపి రాష్ట్రం అర్జించిననాడే ఆయన ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు.

బజారులోని దుకాణాలన్నీ సంతాపసూచకంగా మూసివేశారు.

దుగ్గిరాలలో 18 వ తేదీ సాయంత్రం దుగ్గిరాల బోర్డు హైస్కూలు హాలులో దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి మరణమునకు సంతాపమును, ఆయన కుటుంబమునకు సానుభూతిని తెలుపుటకై ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీ గోపరాజు ఆల్లైవెంకట్రామయ్యగారి అధ్యక్షతను సమావేశమైనారు. కొందరు ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీ వెంకటప్పయ్యగారిని గురించి ప్రసంగించిన తర్వాత క్రింది తీర్మానం చేసి ఆయన ఆత్మశాంతికి ప్రార్థించారు: "భారత రాజకీయ రంగములో కీర్తిప్రతిష్ఠలు సంపాదించి, ఆంధ్రోద్యమ మూలపురుషులలో ఒకరుగా ఎన్నదగిన దేశభక్తుడు శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారు నిన్న దివంగతులైన కారణమున ఆయన కుటుంబమునకు దుగ్గిరాల బోర్డు హైస్కూలు విద్యార్థిసంఘమువారు, ఉపాధ్యాయవర్గమువారు తమ సానుభూతిని ప్రకటించుచు వారి ఆత్మశాంతికి భగవానుని ప్రార్థించుచున్నారు."

"వీరాగ్రేసరుడు"

దేశభక్తునికి పండిట్ నెహ్రూ కైమోడ్పు

న్యూఢిల్లీ, ఆగస్టు 22—

"శ్రీ కొండ వెంకటప్పయ్యగారి మృతికి నా సంతాపాన్ని, వారి కుటుంబానికి నా సానుభూతిని మీరు అందజేస్తే కృతజ్ఞుడను. శ్రీ కొండ వెంకటప్పయ్యగారు ఆంధ్ర భీష్మాచార్యులేగాదు, మాతృభూమి నారాధించిన వీరాగ్రేసరులలో ఒకరు. అనేక సంవత్సరాలుగా ఆయనతో కలసి దేశానికి సేవచేసేభాగ్యం అబ్బడం నా అదృష్టం. ఈ వీరశిఖామణి, కురువృద్ధుడు, ఇక పుడమిపై లేడనేసరికి కలిగే సంతాపం అనంతం" అని ఆచార్య రంగాకు పండిట్ నెహ్రూ సందేశాన్ని అందజేశారు.

హిందూపురంలో దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి మృతికి సేవామందిరమున 17 వ తేదీ బుధవారము సాయంకాలము శ్రీ కే. వి. నారాయణరావుగారి అధ్యక్షతను సంతాప సభ జరుపబడెను. మందిరవాసులు పంతులుగారి జీవిత చరిత్రను, వారి సేవాత్యాగములను గూర్చి ఉపన్యసించిరి. తన సర్వస్వమును దేశానికి అర్పించి జీవితాంతమువరకు దేశసేవచేసి దేశభక్తుడను పేరుగాంచిన కొండ వెంకటప్పయ్య పంతులుగారి నిర్యాణము ఆంధ్రదేశమునకేగాక యావద్భారత దేశమునకే ఖేదము కలిగించు చున్నది. అట్టివారి ఆత్మకు శాంతి కోరుచు, వారి కుటుంబీకులకు, బంధువులకు, వారి వియోగదుఃఖమును భరించు ధైర్యము నొసంగుగాకయని దేవుని ప్రార్థించుచున్నాము అని సభవారు తీర్మానించేశారు.

మదనపల్లిలో స్థానిక తాలూకా పట్టణ కాంగ్రెసు సంఘమువారు ఆర్యవైశ్య బిల్డింగ్సు ఆవరణమునందు 20 వ తేదీని సభజరిపి దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి మరణానికి సంతాపం ప్రకటిస్తూ, ఆయన ఆత్మకు శాంతిని ప్రసాదించవలసిందిగా భగవంతుని ప్రార్థించారు. శ్రీ యం. వి. పావన్నగుప్తా (పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు)గారు పంతులుగారి దేశసేవను కొనియాడుచు, పంతులుగారు ఇంకా కొన్నిరోజులు జీవించియుంటే కాంగ్రెస్ సంస్థలోని జబ్బునంతటిని బయటపెట్టి సరిదిద్దేవారని చెప్పారు.

అనకాపల్లిలో దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి నిర్యాణమునకు సంతాపము తెలియజేయుటకు 17 వ తేదీని గాంధి ఆశ్రమంలో బహిరంగ సభ జరిగినది. స్థానిక కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గ్రంధి కన్నయ్య పంతులుగారు సభకు అధ్యక్షత వహించారు. పలువురు శ్రీ వెంకటప్పయ్య పంతులుగారి జీవిత విశేషాలను గురించి ఉపన్యసించిరి. వర్తకులు తమ దుకాణములు మూసివైచి శ్రీ పంతులుగారికి శ్రద్ధాంజలి ఘటించారు. పట్టణమంతటా పూర్తి హర్తాల్ జరపబడినది.

పెదకొత్తపల్లిలో 18 వ తేదీ సాయంత్రము శ్రీ శారదా గ్రంథాలయ భవనమందు దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి స్మారకసభ జరిగింది. "రేడియో"ద్వారా అయ్యదేవర కాళేశ్వరరావుగారు చేసినప్రకటనను భక్తిశ్రద్ధలతోవిన్నారు. ప్రముఖులు శ్రీ వెంకటప్పయ్యగారి జీవిత విశేషాలను వివరిస్తూ ప్రసంగించారు. సభ్యులు సంతాపసూచకముగా లేచినిలబడి రెండు నిమిషములు మౌనం వహించారు. శ్రీవారి ఆత్మకు శాంతి నొసంగుమని భగవంతుని ప్రార్థించుచూ, వారి కుటుంబమునకు సానుభూతిని తెలుపుచూ తీర్మానం చేశారు.

విశాఖపట్టణంలో 18 వ తేదీని స్థానిక పుర మందిరంలో శ్రీ వి. జె. గుప్తాగారి అధ్యక్షతను జరిగిన పౌరసభయందు దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్యగారి అస్తమయానికి సంతాపం తెల్పుతూ తీర్మానం చేశారు. శ్రీ చెరుకునాడ వెంకటనరసింహం పంతులుగారు దేశభక్త వెంకటప్పయ్యగారు దేశానికి, ఆంధ్రరాష్ట్రానికి చేసిన సేవను గురించి ఉపన్యసించారు. పోర్టు పనివారు 1,500 మంది చేరి దేశభక్త వెంకటప్పయ్యగారికి తమ జోహార్లు అర్పిస్తూ, తమ సంతాపమును వెలిబుచ్చి తీర్మానం చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాలలు ఒక్కనాడు దేశభక్తుని స్మరించుటకు మూసివేశారు.

రాజోలులో దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారు తన భౌతికదేహమునువీడి దివికేగిరన్న పిడుగువంటివార్త రాజోలు ప్రజలను దుఃఖసాగరమున ముంచినది. స్థానికోన్నత పాఠశాలావరణలో, ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. వి. వి. సత్యనారాయణగారి అధ్యక్షతను, పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సమావేశమై పంతులుగారి పవిత్రాత్మకు భగవానుడు నిత్యశాంతి నొసంగుగాకయని కోరుతూ ప్రార్థనచేశారు.

కాళహస్తిలో 15 వ తేదీని పెండ్లిమంటపం వద్ద శ్రీ యస్. శివయ్య (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో స్మరణీయ దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి అకాలమరణమునకు సానుభూతి తెలుపుచూ, వారి ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించుగాక, అని సానుభూతి తీర్మానము చేశారు. తీర్మానపాఠము వారి కుటుంబమునకు తంతిమూలముగా తెలియజేశారు.

విజయవాడలో 17 వ తేదీ సాయంత్రం 6 గంటలకు విజయవాడ హిందీ మహా విద్యాలయంలో దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి స్మారకసభ జరిగింది. శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వేమూరి ఆంజనేయ శర్మగారు, శ్రీ కంచర్ల వెంకట కృష్ణయ్యగారు పంతులుగారి గుణగణములను, ఆయన హిందీభాషకు చేసిన సేవను తెలియజేస్తూ మాట్లాడారు. "24 వ తేదీ నాటికి శ్రీ పంతులుగారు దివికేగి పదిరోజులగును. ఆ దినమున ప్రతి పట్టణములోను, పల్లెలోను సభలుజరిపి వారి గుణగణములను సంస్మరించి వారికి తగు స్మారక చిహ్నములను నెలకొల్పు విషయమై ఆలోచించ ప్రార్థన. ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యవర్గ సమావేశము 24 వ తేదీన గుంటూరులో జరుగును. అందు శ్రీ పంతులుగారికి స్మారకచిహ్నము నెలకొల్పు విషయమైకూడ ఆలోచింపబడును. ఆంధ్రమహాజనులు ఈ విషయమై తమ అభిప్రాయములు తెలియజేయ ప్రార్థన." అని ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు విజ్ఞప్తిచేస్తున్నారు.

ఏలూరులో: స్థానిక హిందీ ప్రేమీ మండలివారు 17 వ తేదీ సాయంత్రం మండలి కార్యాలయంలో శ్రీ శిర్ల బ్రహ్మయ్య (మునిసిపల్ చైర్మన్) గారి అధ్వర్యాన సమావేశమై దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్యపంతులుగారి నిర్యాణానికి సంతాపం తెలియజేశారు. శ్రీ వెంకటప్పయ్య పంతులుగారి దేశసేవను, కార్యదీక్షను ప్రశంసిస్తూ శ్రీ నల్లిగోళ్ల ఆదినారాయణరావుగారు, శ్రీ బి. వి. దంతతిరావుగారు మొదలగు పలువురు ప్రముఖులు ఉపన్యసించారు. ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ అధ్యక్షులు, ఆంధ్రోద్యమ పితామహులు, కాంగ్రెసు కురువృద్ధులు, మహాత్మాజీ అనుంగు అనుగామి దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి నిర్యాణానికి సంతాపం తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతికలుగుగాకయని ప్రార్థనలు చేస్తూ తీర్మానించారు.

పేరాలలో దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి మరణమునకు సానుభూతి తెల్పుటకై 17 వ తేదీ పేరాలలో వరుణవాసాశ్రమంలో బాపట్ల తాలూకా బ్రాహ్మణ సంఘంవారి ప్రత్యేక సమావేశము శ్రీ రావుల లోకనాధం పంతులుగారి అధ్యక్షతను జరిగినది. దేశభక్తుని జీవితమును గురించి సంఘ కార్యదర్శి బ్రహ్మశ్రీ పూనసాటి రంగనాయకమూర్తిగారు ఉపన్యసించారు. దేశభక్తుని మరణమునకు వగచుచూ, వారి కుటుంబమునకు సానుభూతి తెల్పుచూ సభలో తీర్మానము చేశారు. లోకనాధం పంతులుగారు దేశభక్తుని మరణము వల్ల ఆంధ్రదేశము ఒక సుప్రసిద్ధ నాయకుని పోగొట్టుకొనినదని చెప్పారు. వారి స్మారక నిర్మాణమునకు ఆంధ్రులందరు నడుము కట్టవలెనని ఉద్బోధించారు.

ఒంగోలులో, దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి మరణానికి సంతాపం తెలుపుటకు పట్టణ కాంగ్రెసువారు 17 వ తేదీ సాయంత్రము బహిరంగసభ జరిపారు. పంతులుగారి జీవితచరిత్రను గురించి శ్రీయుతులు కోట విశ్వనాథం, పి. రామచంద్రరావుగార్లు ఉపన్యసించారు. సభకు శ్రీ జి. ఆదినారాయణగారధ్యక్షత వహించారు. శ్రీ వెంకటప్పయ్యపంతులుగారి ఆత్మకు శాంతిని ప్రసాదించవలసిందని కోరుతూ భగవంతుని ప్రార్థించారు. ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ తీర్మానంచేశారు. జిల్లా మునసబుకోర్టువారు, పంతులుగారి ఆత్మకు శాంతికలుగుటకు, భగవంతుని ప్రార్థించారు.

నూజండ్లలో, 17 వ తేదీని వినుకొండతాలూకా నూజండ్ల గ్రామకాంగ్రెసు కమిటీవారు సమావేశమై దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి ఆకస్మిక మరణానికి సంతాపము తెలుపుచూ తీర్మానించారు. దేశభక్తుని త్యాగనిరతిని గురించి ఆయన జీవిత విశేషాలనుగురించి తాలూకా కాంగ్రెసు ఆర్గనైజర్ శ్రీ గుట్లపల్లి వెంకటసుబ్బారావు, గ్రామకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యెండ్లూరి వెంకయ్యగార్లు ఉపన్యసించారు. సభకులందరూ లేచి దేశభక్తుని ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థించారు.

సత్తెనపల్లిలో, సత్తెనపల్లితాలూకా రచయితల సంఘంవారు, తాలూకా కాంగ్రెసు సంఘంవారు, పట్టణ కాంగ్రెసు సంఘంవారు 17 వ తేదీని సమావేశమై, ఆంధ్రోద్యమ పితామహులు, దేశభక్తులు శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి మరణానికి సంతాపం ప్రకటిస్తూ ఆయన ఆత్మకు శాంతినిప్రసాదించవలసిందని భగవంతుని ప్రార్థించారు. త్వరలోస్మారకసభ ఏర్పాటుచేసి ప్రతిపట్టణములోను ప్రతి పల్లెలోను వారి స్మారక చిహ్నములు స్థాపించవలెనని ప్రముఖ నాయకులకు విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

రానికమతంలో, 18 వ తేదీ సాయంకాలం శ్రీ రావకొండ దశరథ రామయ్యగారి అధ్యక్షతను గాంధారస్వత సమితి సభ్యులు సమావేశమై దివంగతులైన దేశభక్త ఆంధ్రభీష్మాచార్య కొండ వెంకటప్పయ్యగారి అస్తమయానికి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంలో శ్రీ నారాయణమూర్తిగారు ఉపన్యసించారు. విశాలాంధ్ర రాష్ట్ర నిర్మాణమునకు ప్రతి ఆంధ్రుడు కృషిసల్పి దేశభక్తుని ఆత్మకు శాంతిని చేకూర్చుమని అధ్యక్షుడు చెప్పారు.

బాపటలో దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి మృతికి 17 వ తేదీ సాయంత్రం పట్టణకాంగ్రెసు యూనియన్ ఆవరణ సర్దార్ గౌతు (ఎం.ఎల్.ఏ.)గారి అధ్యక్షతను సంతాపసభ జరిగింది. శ్రీ వెంకటప్పయ్య పంతులుగారి జీవిత విశేషాలను గురించి, ఆయన చేసిన ప్రజా సేవను గురించి అధ్యక్షుడు, శ్రీ కె. హరికృష్ణ చౌదరి, శ్రీ వి. రంగనాథం, జి. సూర్యనారాయణగార్లు ప్రసంగించారు. సభలో దేశభక్తుని నిర్యాణానికి సంతాప తీర్మానం చెయ్యబడింది. ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ మరొక తీర్మానం చేశారు.

విస్సాకోడేరులో, 18 వ తేదీ రాత్రి తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి నిర్యాణానికి సంతాప సభ శ్రీ చిన్నమరాజు సుబ్బరాజుగారి అధ్యక్షతను జరుపబడింది. పంతులుగారు ఆంధ్ర దేశమునకు చేసినసేవగురించి పలువురు ప్రసంగించారు. అనంతరము సభికులందరు నిలచి దేశభక్తుని ఆత్మకు శాంతి కలుగుగాక అని నిశ్శబ్దంగా భగవంతుని ప్రార్థించారు.

రాజకీయ బాధితులకు
భూములివ్వడంలో తాత్సారం
—నెల్లూరుజిల్లా మహాసభ నిరసన

నెల్లూరు, ఆగస్టు 17—

15 వ తేదీని నెల్లూరు పురమందిరంలో శ్రీ బొమ్మా శేషురెడ్డిగారి అధ్యక్షతను నెల్లూరు జిల్లా రాజకీయ బాధితుల మహాసభ జరిగింది. ఆయన తన అధ్యక్షోపన్యాసంలో క్రింది విధంగా తెలియజేశారు:

"రాజకీయ బాధితులలో ఒక్కరుకూడా తమ జీవితంలోనే స్వరాజ్యం వస్తుందని ఆశించిగాని, దాని ప్రతిఫలాన్ని పొందగోరిగాని స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనలేదు. తమకుగల దేశభక్తి కొలదీ యథాశక్తి త్యాగం చేశారు. అట్టి సత్యాగ్రహులపట్ల కాంగ్రెసు ప్రభుత్వం ఉదాసీనంగా వుండడం శోచనీయం. నాయకులమని అనుకొన్నవారు రాజకీయబాధితులను బహిరంగ సభలలోను, ప్రభుత్వోద్యోగులు మోములు చులకనగా చూడడం మరింత విషాదకరం.

"భూముల మంజూరు విషయంలో స్థానిక నాయకులు చూపుతున్న పక్షపాతం క్షంతవ్యం కాదు. పార్టీ రాజకీయాలను పురస్కరించుకొని వీరు చేస్తున్న అక్రమాలకు మేర లేదు. వీరు ఒక్కొక్క కాలంలో ఎంతటి దేశభక్తుని అయినాసరే, కమ్యూనిస్టుగానో, క్షమాపణ యిచ్చినవాడుగానో, అప్పీలు చేసినవాడుగానో, కాంగ్రెసు వ్యతిరేకిగానో, దేశద్రోహిగానో నిర్ణయం చేస్తారు.

"సత్యాగ్రహులకు మంజూరు చెయ్యబడిన భూములను గ్రామాలలో ధనికులు, గ్రామాధికారుల ప్రోత్సాహంచేత హరిజనులు ఆక్రమించుకొనడం పరిపాటయిపోయింది. ఎవరు ఆక్రమించుకున్నది వారిదేఅయిపోతున్నదనే భావం ప్రజలలో ప్రబలిపోయింది. ఈ పరిస్థితులలో ప్రభుత్వం బలహీనపడక ఏమవుతుంది? ప్రభుత్వం అంతే చరితిరిపోయింది. అధికారాహంకృతి నెపంతో జరుగుతున్న ఆక్రమాలను త్వరలో అరికట్టకుంటే దేశంలో విప్లవ వాతావరణం తప్పదు. ప్రభుత్వం ముందుగా మేల్కొంటే అంత మంచిది. దేశంలో ప్రబలివుండే అపోహలను ఆధారం చేసుకొని కమ్యూనిస్టులు రోజురోజూ బలపడిపోతున్నారు. పేదప్రజలలో, ముఖ్యంగా హరిజనులలో కమ్యూనిస్టుల బలముబడి ఎక్కువగా వున్నది. మనం వాస్తవాలను గ్రహించకపోతే లాభంలేదు. అక్షర వానంలోవుండే ఈ దినం జిల్లాబోర్డు సభ్యత్వానికి నామినేషన్ దాఖలు చేశారంటే దీని అర్థమేమిటి?

"ఏది ఎట్లున్నా, కాంగ్రెసువారు తమలో వున్న అభిప్రాయభేదాలను వెంటనే సమన్వయం చేసుకొని, తాత్కాలిక స్వభావాలను త్యజించి, ప్రభుత్వాన్ని హృదయపూర్వకంగా బలపరచాలి. లేనియెడల తాము కష్టించి సముపార్జించిన స్వాతంత్ర్యాన్ని తామే చేతులారా పోగొట్టిన వారౌతారు."

సభకు జిల్లాలోని పలు తాలూకాలనుండి 300 పైగా బాధితులు హాజరైనారు.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు పతాకోత్సవం చేశారు.

"ఈ పతాకం క్రింద సంపాదించబడిన దేశ స్వాతంత్ర్యం చిరస్థాయిగా వుంటుందని ఆశిస్తున్నాము. ఇది మన స్వాతంత్ర్య చిహ్నం. ఇది మన జీవిత పరమావధిని సమకూర్చిన చిహ్నం, ఇదిమనదాస్యత్వాన్ని నిర్మూలించిన బ్రహ్మాస్త్రం." అని ఆయన ఈ సందర్భంలో ఉద్ఘాటించారు.

నెల్లూరు మండలంలో కాంగ్రెసు పితామహుడని కీర్తిపడసిన శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు మహాసభకు ప్రారంభోత్సవం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదరికాన్ని పోగొట్టటకు మానగా, ధనికులు మరింత ధనికులయ్యే కార్యక్రమాన్నే అనుసరిస్తున్నదని, నాయకులు కేవలం ఉపన్యాసాలు చెప్పడంవల్లగాని పర్మిట్లు యివ్వడం ద్వారాగాని పరిస్థితులు చక్కబడవని, ప్రజలంటే, ప్రజాభిప్రాయమంటే మాట లెక్కలేనంత మందివుండే పేదవారుగాని పదిమంది ధనికులుగారని, ఆకొంతమందిఅభ్యుదయంకొరకు వెంటనే ఒక కార్యక్రమం నిర్ణయించి అమలు జరుగనిదే, కాంగ్రెసు కీర్తిప్రతిష్ఠలు పునరుద్ధరింపబడి ప్రభుత్వం నిలిచే అవకాశాలుండవని, కాంగ్రెసులోని మాలిన్యమే ప్రభుత్వ వ్యతిరేకశక్తులకు ప్రోత్సాహం, ప్రాబల్యం కలుగజేస్తున్నదని ఆయన హెచ్చరించారు.

శ్రీ మన్నేపల్లి హనుమంతరావుగారు రాజకీయ బాధితుల సంఘ సభ్యులుగా మాట్లాడుతూ, బాధితులకు మంజూరుచేయు విషయంలో సలహా సంఘ సభ్యులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారనడం అన్యాయమని, ప్రతి ఒక్కరి విషయం లోను వీలైనంత సహాయం చేసే అభిప్రాయంతోనే వ్యవహరిస్తున్నారని, కలిగే ఆటంకాలకు కారకులు హరిజనులు, ఉద్యోగులు, ముఖ్యంగా గ్రామకరణాలుఅని, భూస్వాములు, కరణాలు, కమ్యూనిస్టులు, పైగా కాంగ్రెసులోని ముఠారాజకీయులను పురస్కరించుకొని, స్థానిక కాంగ్రెసు నాయకులు, వీరందరు హరిజనులను ప్రోత్సహించి బాధితులకు మంజూరైన భూములను ఆక్రమించుకొనడం పరిపాటయిపోయిందని, ఈ అక్రమాన్ని ప్రభుత్వానికి తెలిపిన వారు ఔదాసీన్యం వహిస్తున్నారనీ చెప్పారు. రోజు కొకవిధంగా ఉత్తరువు జారీ చెయ్యబడుతున్నవన్నారు.

జిల్లాకలెక్టర్ కోరితేనే వారికి సలహాలిచ్చే అవకాశం సలహాసంఘానికి కలదన్నారు. మంజూరైనభూమి నేటివరకు స్వాధీనంకాలేదని, నిజంచెప్పాలంటే, ఈ భూములు బాధితులకు మంజూరైనా వారు అనుభవించుకొనే రోజులు వస్తాయనే ఆశ తనకులేదని వివరించారు.

పెక్కుమంది బాధితులు తమకుండే యిబ్బందులను గురించి వివరించారు.

ఇంతలో, దేశభక్త వెంకటప్పయ్య పంతులుగారి అస్తమయవార్త వచ్చినందున సభవారి గౌరవార్థం ఒక అరగంటకాలం ఆపివేయబడింది.

సభ భోజనానంతరం తిరిగి జరిగింది. కాంగ్రెసు నియమావళిలో అవసరమైన మార్పులనుగురించి విపులంగా చర్చించారు.

కాంగ్రెసు సంస్థ స్వాతంత్ర్యాన్ని సంపాదించి, ప్రభుత్వాన్ని చేపట్టినప్పటికీ కాంగ్రెసు సంఘం రోజురోజూ అవినీతిపాలై, బలహీనపడు తున్నందుకు ఈ సభవారు విచారిస్తూ, అట్టి విపరీత పరిస్థితినుంచి, కాంగ్రెసును కాపాడి ప్రజాసామాన్యానికి ఉపకరించడానికి ప్రభుత్వం స్థిరపడడానికి క్రింది సూచనలు చేశారు:

కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు గాంధీ అంత్యసందేశాలను, తు. చ. తప్పకుండా అమలు జరపాలి.

కాంగ్రెసు నియమావళికి శాంతంగా లోబడి అందులో ప్రవేశము కలిగించుకొనిన దుష్టశక్తులను తొలగించుటకు అనువైన మార్పులను చెయ్యాలి.

సంపదనద్యుడుగా నూతనంగా చేర తలచిన

(మిగతా 6 వ పేజీలో)

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, ఆగస్టు 22—

	అమ్మకం ధర	రూ. అ. పై.
సవరం బిల్లకతర		176. 8.3
పాట్లా బంగారం		115. 8.3
మూసా బంగారం		112. 8.0
వెండి పందకులాలు		148. 8.9
వెండి తులం		1,11.0

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెషిన్ వరకు		
బజారు ధర	180.0.0	181.0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)		180. 0.0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గలదబ్బా 16	34. 8.0

ఆముదం

దునక్తా "దిద" (600 పౌన్లు) బారువ	285.0.0	290. 0.0

పంచదార

చిల్లర ధర) వీశె 1.3		1. 3.0
కాన్‌పూర్ (2 అందరు)	110. 0.0	112. 8.0

1949 విరోధినామ సంవత్సర
శ్రావణ బహుళ చతుర్దశి
మంగళవారం ఆగస్టు 23-వ తేదీ

చతుర్దశి పగలు 12-43 గంటలవరకు
ఆశ్లేష నక్షత్రం రాత్రి 9.15 గంటలవరకు
వర్జ్యం: పగలు 11-2 మొదలు 12-30 గంటలవరకు



ఫోన్: 2020 గ్రామ్సు: లకి

బీహైవ్ ఫౌండరీ ఇంజనీరింగు వర్క్సు
(ప్రొప్రైటర్లు:)
ఇండియన్ కామర్సు అండ్ ఇండస్ట్రీస్ కో., లిమిటెడ్
మెషినరీ అండ్ జనరల్ మర్చంట్సు
"బీహైవ్ బిల్డింగ్సు" - 95 బ్రాడ్వే - మద్రాసు.

స్టీలు స్ట్రక్చర్సు, ఫెరస్ అండ్ నాన్ ఫెరస్ కాస్టింగ్సు



షెఫ్టింగ్, సూపర్సు డికెన్లు, ఐరన్ గేట్సు అండ్ గ్రిల్సు, టాంక్సు, ఆయిల్, పంచదార, బియ్యపు మిల్లుల అవసరములు వగైరాలు

వర్క్సు ఎక్స్టెన్షన్: "కొత్తా స్టీలు ప్రాడక్ట్సు" రాయనపాడు, (వయా) విజయవాడ
బ్రాంచి: "కొత్తా బిల్డింగ్సు" బకింగ్హాంపేట విజయవాడ
ఆయిల్ మిల్సు: "ఎక్సెల్సియర్ ఆయిల్ మిల్లులు" హనుమాన్ పేట, విజయవాడ

కొత్త "దీపావళి"

ఆంధ్రదేశంలో స్వాతంత్ర్యోత్సవం

సత్తెనపల్లిలో

15 వ తేదీ ఉదయం 8 గంటలనుండి సత్తెనపల్లి పట్టణ కాంగ్రెసు యాజమాన్యాన స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పురవీధుల గుండా జాతీయ పతాక తోరణములతోను జాతీయ నాయకుల చిత్రపటములతోను అందంగా అలంకరించబడిన మోటారు లారీలో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. కాంగ్రెసు సేవాదళ వలంటీర్లు, స్థానిక కాంగ్రెసు నాయకులు, పంచలాది పట్టణ ప్రజలు ఊరేగింపులో పాల్గొన్నారు. మీను లలో ఇంటింటా హారతులు, పండ్లు, పూలు, కానుకలుగా సమర్పించారు. ఊరేగింపులో మధ్య మధ్య క్రింది కార్యక్రమము ననుసరించి ఆయా చోట్ల జాతీయపతాకావరోహణలు జరిగాయి. పట్టణ మర్కెటులో శ్రీ వావిలాల రామశర్మ గారు, క్రిష్టియన్ హాస్టలులో శ్రీ శివరావు లక్ష్మీ నరసింహారావుగారు, పంచాయితీ బోర్డు కార్యాలయంలో డాక్టర్ కృష్ణమూర్తిగారు బి. యల్. టి. రి కంపెనీ ఆవరణయందు సైపనరీ ఎల్ మెజిస్ట్రేటు, హరిజన హాస్టలుపై శ్రీ దాసరి వెంకటేశ్వర్లు, గాంధీచౌకులో తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బచ్చల రామదాసుగార్లు జాతీయ పతాకముల ప్రతిష్ఠించారు. బి. యల్. టి. రి కంపెనీ బ్రాంచి మేనేజర్ శ్రీ పి వి. కృష్ణమూర్తిగారు కంపెనీ ఆవరణలో స్థానిక అధికారులు, కాంగ్రెసు నాయకులు, కంపెనీ ఉద్యోగులు అనేక రకములైన చెట్లను నాటి అధికారోత్సవ కార్యక్రమమును కొనసాగించారు. సాయంత్రం 5 గంటలకు గాంధీచౌకులో బహిరంగసభ జరిగింది.

గాంధీగ్రామంలో

15 వ తేదీ ఉదయం కాంగ్రెసు సేవాదళ్, బాల సేవాదళంవారి ప్రభాత భేరీతో స్వాతంత్ర్య దినవార్షికోత్సవ కార్యక్రమం ప్రారంభమైంది. స్థానిక పటాభిపాఠశాలలోనూ, హరిజనవాడలోనూ, కాంగ్రెసు ఆఫీసు మైదానంలోనూ జాతీయ పతాకాలను ప్రతిష్ఠించారు. ప్రకాశం, పట్టాభి పార్కులలో స్వాతంత్ర్య చిహ్నంగా మామిడి మొక్కలను నాటారు. పిల్లలకు పెప్పరమెంట్లు పంచిన తర్వాత ఆటల పోటీలు, సంగీతం పోటీలు జరిపించారు. మధ్యాహ్నం హరిజనవాడలో శ్రీ ధరణి శీపయ్యగారు మొదలైన హరిజన సోదరులంతా గాంధీగ్రామంలో ముఖ్యులకు భోజనాలు ఏర్పాటుచేసిరి. సాయంత్రం పట్టాభిపాఠశాలలో బహిరంగ సభ జరిగింది. ఆటపోటీలలో గెలిచిన పిల్లలకు బహుమతులివ్వ బడినవి. స్వాతంత్ర్యదిన ప్రాముఖ్యాన్నిగురించి బీజాబాలూకా కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ ఊటి సీతయ్య నాయుడుగారు ఉపన్యసించారు. గాంధీగ్రామం దగ్గరగావున్న మల్కాపురంలో జరిగిన కమ్యూనిస్టు అల్లరి కారణంగా మిగతా కార్యక్రమాలన్నీ విరమ చేయబడినవి.

రేపల్లెలో

ఇచ్చట స్వాతంత్ర్య దినవార్షికోత్సవం 15 వ తేదీన విరాడంబరంగా జరిగింది. ఉదయం పట్టణ కాంగ్రెసువారు ఆఫీసుపై జాతీయజెండా ఎగుర వేశారు. బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టబడింది. మేళ తాళాలతో మహాత్ముని చిత్రపటం పూరేగించారు. తాలూకా కాంగ్రెస్ ఆఫీసు, రైతు కాంగ్రెస్ ఆఫీసు మరికొన్ని ముఖ్యకేంద్రాల మీదను జాతీయ జెండాలు ఎగురవేశారు. పంచాయితీబోర్డు, తాలూకా కచ్చేరీ, హైస్కూలు మొదలగు ప్రధానసంస్థలమీద ఆయా అధికారులు జాతీయ పతాకాలను ప్రతిష్ఠాపించి ఉత్సవములు జరిపారు. సాయంత్రము జరుగవలసిన బహిరంగ సభ దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి పిడుగుపంటి మరణవార్త తెలిసినందున ఎంతావ మూదకంగా ఆగిపోయింది. మూరేపల్లిలోకూడ స్వాతంత్ర్యోత్సవం జరుపబడింది.

వణుదుర్రులో

తైకలూరుతాలూకా వణుదుర్రుగ్రామంలో ఈ నెల 15 వ తేదీన స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవం ఎంతో ఉత్సాహవరంగా జరుపబడింది. ఉదయమున బాలబాలికలు, గ్రామీణులు నాయకుల పతకములతో ఊరేగింపుజరిపారు. సాయంకాలం స్థానికబోర్డు పాఠశాలయందు జరిగిన బహిరంగ సభకు శ్రీ వాడపల్లి లక్ష్మణప్రసంనులుగారు అధ్యక్షత వహించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అగస్త్యరాజు అప్పారావు పంతులుగారు, బంటుపల్లిఫిర్కా సహకారసంఘాల కటిప ఉద్యోగులు శ్రీ ఒంటపాల సర్వనారాయణరావుగారు మున్నగు వక్తలు ప్రసంగించారు. గ్రామీణులు రాబోవు సంవత్సరము అధికాహారోత్పత్తిద్వారా పిరుబడికాలంలో కుటీర పరిశ్రమలద్వారాను ఆహారపుసప్లైకి, కొంతవరకు చెట్లనాటుటద్వారా పంటలకు ఇబ్బంది నివారణకు కృషిచేయుటకై తీర్మానించి వాగ్దానం ఒప్పేదించారు.

అత్తిలిలో

స్వాతంత్ర్యదిన వార్షికోత్సవ సందర్భంలో హైస్కూలు విద్యార్థి కాంగ్రెస్‌వారు ఏడుగంట ల్రివర్ణపతాకములను ధరించి జయ జయ నినాదములు చేస్తూ ఊరేగింపు చేశారు. బాల, బాలికలు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు, సబ్‌రిజిస్ట్రార్, పోలీసు శాఖ, ఎక్సయిజు, అగ్రికల్చరల్ డిపార్టుమెంటువారు ఉత్సవములో పాల్గొన్నారు. అనంతరము రహదారి బంగాళాలో విద్యార్థియాచకుల సమక్షమున ఆధికాహారోత్పత్తిని పెంపొందింప చేయుటకు తగిన ఎరువులకు పీలగు వచ్చి—తొలి మొక్కలు నగరికేసిరి. అలాగే, బాసిరా, మొలగు మొక్కలను, వరదు డిపార్టుమెంటువారిచె నాటుమన్న పెంచిన మొక్కలను తీలంచి హైస్కూల్ హెడ్మాస్టర్, పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్, సబ్‌రిజిస్ట్రార్‌చే వచ్చి రొట్టమొక్కలను నాటి అక్కడ జెండా ఎగురవేసిరి. గాంధీ విగ్రహముపద్ద ప్రార్థనలు జరిపిరి. హైస్కూలులో సభ జరిగింది. సబ్‌రిజిస్ట్రార్ దళము అధ్యక్షత వహించారు.

నెల్లూరులో

స్వాతంత్ర్య దినవార్షికోత్సవం నెల్లూరులో కోలాహలంగా జరుపబడింది. ఉదయం 8 గంటలకు కాంగ్రెసు ఆఫీసులో శ్రీ వేమూరు లక్ష్మయ్యగారు, ప్రభుత్వోదయ కార్యాలయంలో జిల్లాకలెక్టర్ శ్రీ ఆర్. యస్. మలయప్పన్ జాతీయపతాకోత్సవం జరిపారు. 8 గంటలకు దర్గామిట్టలో పోలీసు పెరేడు జరిగింది. శ్రీ మలయప్పన్ సైనిక వందన మందుకున్నారు. సాయంత్రం శ్రీ బొమ్మారెడ్డిగారి అధ్యక్షతన పుర మందిరంలో పెద్దసభ జరిగింది. శ్రీమతి పొనకా కనకమ్మగారు ఉపన్యసిస్తూ, కాంగ్రెసువారు దేశంకొరకు యింకా కొన్నాళ్ళు సేవచేయవలసిన అవసరముందన్నారు. ఉదయం రెండుగంటలకాలం, కలెక్టర్ బంగాళా, కోఆపరేటివ్ బ్యాంకి, కాలేజీ మున్నగు ప్రదేశాలలో అనేక జాతుల వలవృక్షాలు నాటబడినాయి.

తణుకులో

స్వాతంత్ర్యదిన వార్షికోత్సవం ఈ పట్టణంలో నిరాడంబరంగా జరుపబడింది. ఉదయం తణుకు తాలూకా తహశీల్దార్ యమ్. రంగారావు నాయుడుగారు, డిప్యూటీ తహసీల్దార్ గోపాలంగారు, అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్ వద్దాది నరసింహస్వామిగారు, రెవిన్యూ ఇనస్పెక్టర్ మొదలగువారు ఆఫీసు ఆవరణలో చెట్లునాటిరి. బోర్డు హైస్కూలులో శ్రీ పోలాప్రగడ శ్రీరామారావుగారి అధ్యక్షతను సభజరిగెను. శ్రీ చల్లా సూర్యనారాయణ శర్మగారు జాతీయజెండాను ప్రతిష్ఠించిరి. శ్రీ తెన్నేటి కోదండరామయ్యగారు, కర్రి పుల్లయ్యనాయుడుగారు దేశపరిస్థితులు వింపొరిప నము చేసిరి. సాయంత్రము శ్రీ జానకరన్యతి ఫ్రీ సమాజంలో బహిరంగసభ జరిగెను. ఉదయం మొదటకొని సూత్రయజ్ఞం జరిపిరి. సభకు పోలాప్రగడ శ్రీ రామారావుగారు అధ్యక్షత వహించిరి. చిర్రావూరి సుబ్రహ్మణ్యం, దీక్షితుల వర్ల జన్నార్దనంగార్లు, ఉపన్యసించిరి. పిల్లలు విచిత్రవేషములు, నాట్యములు మొదలగునవి చేసిరి. తణుకు పోస్టాఫీసులో పోస్టుమాస్టర్ దన్నార్ల సత్యనారాయణగారి అధిపత్యమున పుర్రప్రముఖులకు తేనేటివిందు చేసిరి. తణుకు పంచాయితీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ తల్లాప్రగడ సుబ్బరామయ్యగారు జెండా ప్రతిష్ఠాపనచేసిరి.

గుంతకల్లులో

జాతర స్వాతంత్ర్య దిన ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో ఉదయం 6 గంటలనుండి స్థానిక కాంగ్రెసు సంఘంవారు హరిజన హాస్టల్ విద్యార్థులతోచేరి పురవీధులందు ప్రభాతఫేరీ చేయబడెను. తరువాత గాంధీచౌకునందు జాతీయపతాక ప్రతిష్ఠ చేయబడెను. 8 గంటలనుండి స్థానిక మునిసిపాలిటీవారు ఏర్పాటుచేసిన గొప్ప ఊరేగింపు గాంధీజీపటము మోటారు లారీయందు అలంకరించి చేయబడెను. సుమారు రెండువేల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్త్రీ, పురుషు లేల్లరు పాల్గొనిరి. ఊరేగింపు తరువాత శ్రీ పి. రాయన్న (ఎం ఎల్. ఏ.) గారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడెను. విద్యార్థులకు బహుమతులు శ్రీమతి రుద్రమ్మగారిచే పంచిపెట్టబడెను. మిఠాయిలు కూడా పంచబడిన తర్వాత సభ ముగిసింది. సాయంత్రం 6 గంటలకు మరల కాంగ్రెస్ సంఘంవారిచే రాతిభద్రము పాఠశాలనందు బహిరంగ సభ జరుపబడెను. రాత్రి 8 గంటలనుండి 10 గంటలవరకు స్థానిక సైస్ ఆర్టు అసోసియేషన్ వారిచే వినోద ప్రదర్శనములు చాలా అద్భుతముగా ప్రదర్శించబడెను. గుత్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కష్టరావు నాయుడుగారు అధ్యక్షత వహించారు.

భీమవరంలో

ఉదయం పట్టణంయావత్తూ జాతీయపతాకాలతోను, మామిడితోరణములతోను అలంకరింపబడింది. త్రితై విరాదాలు, నగర సంకీర్తనలు ఊరేగింపులతో పట్టణంయావత్తూ, ఆనందోత్సాహములతో ఉయ్యాలలూగింది. ఉదయం మునిసిపల్ ఆఫీసువద్ద శ్రీమతి పెంచ్యాల అనసూయగారు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. శ్రీమతి దూసరి రాజా బంగారమ్మగారి అధ్యక్షతను జరిగిన సభలో మునిసిపల్ అధ్యక్షులు శ్రీ గండం వెంకయ్యనాయుడుగారు మరికొందరు ప్రముఖులు ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రముఖులు చాలా మంది పాల్గొన్నారు. తరువాత స్కూలు పిల్లలకు మిఠాయిలు విరివిగా పంచిపెట్టారు. ఆనంతరం, రెడ్‌హౌ‌రోడ్డున, భీమవరం, ఉండి రోడ్డున, కొన్ని పలవృక్షాలు నాటారు. కార్యక్రమం జయప్రదంగా జరిగింది. భీమవరంలో మహిళలంతా విన్న సాయంకాలం వర్తక సంఘ భవనంలో సమావేశమైనారు. శ్రీమతి గండం నాగరత్నంగారి అధ్యక్షతను సభ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్నిగూర్చి, మహిళల బాధ్యతలు, హక్కులనుగూర్చి శ్రీమతి పెంచ్యాల అనసూయ మున్నగువారు ప్రసంగించారు.

బరంపురంలో

ఉదయంకాంగ్రెస్ కమిటీల యాజమాన్యమున స్వాతంత్ర్య ద్వితీయవార్షికోత్సవము అత్యంత వైభవముగా జరిగింది, జిల్లా కలెక్టరు, సబ్‌కలెక్టర్ కార్యక్రమము ఏ అల్లరిలేకుండా నడ్మిగా జరిగేటట్లు ఏర్పాట్లు గావించిరి. ఉదయం బారెక్సు మైదానములో పోలీసు, మిలిటరీ విద్యార్థుల జరిగినవి. పోలీసు, మిలిటరీ విన్యాసములను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఉపన్యసించారు. కాంగ్రెసు నెలకొల్పే విషయంలో వారు గావించిన సేవను ప్రశంసించారు.

మధ్యాహ్నం 4 గంటలకు ఊరేగింపు జరిగింది. అనంతరం బారెక్సుకోనేరు, ఆంధ్ర బాలికొవచ్చినె సమావేశములో బహిరంగసభలు జరిగినవి. సమావేశములో జరిగిన సభకు శ్రీ కృపానందబెంగాలీ అధ్యక్షత వహించిరి. అప్పుడు గంధీకోచవ్యాసాసుజాత శ్రీయుతులు సి. వామనమూర్తి, రమునాథ పండాగార్లు ఉపన్యసించారు.

ఈ సమావేశములో జిల్లా కలెక్టర్, సబ్‌కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్లు కూడా హాజరైనారు. ఆంధ్రులు, ఉత్కళులు ఈ సమావేశములో చేసిన ప్రసంగాలు, చూపిన సోదరభావం గమనించి జిల్లాకలెక్టర్ తమకుగల పంతోషమును వ్యక్తపరుస్తూ, గత జూన్ 24 వ తేదీ నుండి ఈ నెల 15వరకు అమలులోనున్న 144వ సెక్షను తొలగిస్తున్నామని తెలియజేశారు.

"విశాలాంధ్రవాణి" సంపాదకులు శ్రీ ఎమ్. వి. రమణారావుగారి అభివందన సమర్పణముతో సమావేశం ముగిసింది.

చీరాలలో

స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవం చీరాలలో వైభవంగా జరుపబడింది. మునిసిపల్ ఆఫీసులో శ్రీ మంతెన వెంకట్రాజు (యం. ఎల్. ఎ.) గారు బాలికా పాఠశాలలో, పూఆకూరి ఉపేంద్రగుప్తగారు హైస్కూలులో, వావుల స్కౌట్ సంఘంవారి అధ్యక్షాన శ్రీ రావుల దేవేంద్రనాథం పంతులు, మహాలక్ష్మమ్మ చెట్టువద్ద శ్రీ ఊటుకూరి రామయ్యశ్రేష్ఠిగారు, మంగళాపురపు వారింటి సమీపములో చల్లా వీరరాఘవయ్య, షావ్ ఏంప్లాయీస్ సంఘము భవనము మీద పద్మనాభుని వరహాలస్వామి, జాతీయ వ్యాయామ సంఘములో రాజాపాలెం రాధాకృష్ణమూర్తిగార్లు జాతీయ పతాకములను ఎగురవేశారు. మునిసిపల్ ఆఫీసులో బడిపిల్లలకు మిఠాయి పంచిపెట్టారు, అన్ని ఆఫీసులమీద జాతీయపతాకము ఎగురవేశారు, అనుపత్రిలోను, మునిసిపల్ ఆఫీసులోను, హైస్కూలులోను చెట్లు నాటారు.

కొటపురటల్లో

15 వ తేదీన ఇక్కడి పాఠశాలలలోని బాలబాలికలు, ఉద్యోగస్థులు, ప్రముఖులు జైజై నినాదాలుచేస్తూ, జాతీయ గీతాలు వినిపిస్తూ, మంగళవాద్యాలతో పూరేగింపు జరిపారు. బాపూజీ శిలావిగ్రహంవద్ద శ్రీ రోగరాజు సత్యనారాయణగారు జెండా ప్రతిష్ఠ గావించారు. శ్రీ డి. యల్. యన్. రాజు, శ్రీ భాగవతుల అన్నాజీరావు, శ్రీ పి. బాలకృష్ణ ఉపన్యసించారు. సాయంత్రం 6 గంటలకు బహిరంగసభ జరిగింది. సభకు మద్రాసు కానన సభ్యులు శ్రీ సైందా వెంకట నారాయణ జమీందారువారు అధ్యక్షత వహించారు. తరువాత శ్రీ రావుగారు వ్యాయామ ప్రదర్శనం చేశారు. అనంతరం శ్రీ డి. యల్. యన్. రాజు, శ్రీ వాదపల్లి సూర్యనారాయణరాజు ఉపన్యసించారు, శ్రీ పి. బాలకృష్ణగారు పిర్కా దేవలపెంటుగారు తరపున ప్రసంగించారు, వధానంతరం శ్రీ సైందా జమీందారుగారు, పిర్కా దేవలపెంట ఆఫీసర్ శ్రీ దామెర శేషానకారంగారు, శ్రీ బాలకృష్ణగారు హరిజన వాడకు వచ్చారు. హరిజనులు శ్రీ సైందా వారికి వినతిపత్రం సమర్పించుకున్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో కొటపురట్ల సెంట్రల్ ఖాదీ ఆఫీసు ఆవరణలో జాతీయ పతాకాన్ని సర్ఫీసట్టణం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎగురవేశారు. మొక్కలునాటే కార్యక్రమానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

తెనాలిలో

15 వ తారీఖున తెనాలిలో "అఖిలభారతీయ విద్యార్థి పరిషత్తు" వారిచే స్వాతంత్ర్యదిన వార్షికోత్సవము జరుపబడినది. వెయ్యిమంది విద్యార్థులు ఊరేగింపులో పాల్గొన్నారు. తరువాత మునిసిపల్ లైబ్రరీవద్ద శ్రీ వి. వి. కృష్ణమాచార్యులుగారి అధ్యక్షతను పెద్దబహిరంగసభ జరిగినది. శ్రీ ఉన్నద్రష్ట వెంకట్రామయ్యగారు, శ్రీ మదనమోహన విద్యాసాగర్ మొదలగు ప్రముఖులు ఉపన్యసించారు, దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులుగారి మరణానికి సంతాపసూచకముగ సభ్యులందరు ఒకనిమిషాలు నిశ్శబ్దముగ నిలబడిరి. సంతాప తీర్మానము చేశారు. చివరకు సభలో విద్యార్థి పరిషత్ కార్యదర్శి శ్రీ వ. కృష్ణమాచార్య అభివందనముతో సభ జయప్రదముగ ముగిసినది. వేలకొలదిగ ప్రజలు పాల్గొన్నారు.

నందిగామలో

15 వ తేదీన స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో తాలూకా కాంగ్రెసు కమిటీ యాజమాన్యమున ఉదయం హైస్కూలు విద్యార్థులతో ప్రభాతఫేరీ జరిగింది. తాలూకా కాంగ్రెసు కార్యాలయంపై శ్రీమతి సూర్యదేవర అన్నపూర్ణమ్మగారు జాతీయ పతాక నెగురవేశారు. బోర్డు బాలుర పాఠశాలపై శ్రీ రేపాల అప్పిరామశేషయ్య శ్రేష్ఠిగారు జాతీయ పతాకను ఎగురవేశారు. జుజ్జూరు, కమ్మవారిపాలెం మొగల్లు, శొన్నలగడ్డ, కనగపాడు వగైరా గ్రామాలలో ఉత్సాహంతో స్వాతంత్ర్య వార్షికోత్సవములు జరుపబడినవి. చెట్లమొక్కలు విరివిగా నాటబడినవి.

రాయచోటిలో

15 వ తేదీన రాయచోటిలో స్వాతంత్ర్యదిన వార్షికోత్సవం వైభవంగా జరుపబడింది. ఉదయం ప్రభాతఫేరీ జరుపబడెను. ట్రెయినింగ్ స్కూల్ ఆవరణములో శ్రీ ఆర్.పిచ్చిరెడ్డిగారిచే పతాకోత్సవం జరుపబడింది. ప్రభాతఫేరీ తరువాత హైస్కూల్ మైదానమందు శ్రీ టి. చంద్రశేఖరరెడ్డిగారు పతాకోత్సవం చేశారు. సాయంత్రము మహాత్ముని పటము ఊరేగింపు ఆజాద్ మైదానమునుండి బయలుదేరెను. హైస్కూలు మైదానమందు గొప్ప బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డిగారు అధ్యక్షత వహించిరి. హైస్కూలు బాలికలు ప్రార్థనచేసిరి. సభలో శ్రీ వి. గోవిందురెడ్డి, శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి, శ్రీ వాసుదేవశాస్త్రిగార్లు ఉపన్యసించారు.

విజయనగరంలో

స్వాతంత్ర్య దినవార్షికోత్సవం ఈ పట్టణంలో వైభవముగా జరుపబడెను. ఉదయమున స్వరాజ్య మైదానములో శ్రీ పి. యల్. యస్. రాజు (ఎం. ఎల్. ఎ.) గారు పతాకోత్సవం చేశారు. పిమ్మట పూరులో పలుచోట్ల చెట్లునాటుట, సాయంకాలం విశాహం జరిగినవి. పిమ్మట సభలో శ్రీ వసుమూర్తి వీరభద్రస్వామి (ఎం. ఎల్. సి.) గారు "అధికాహారోత్పత్తి", "ప్రభుత్వానికి ప్రజల సహకారం" అనే విషయాలను గురించి ఉపన్యసించారు.

మరికొన్ని గ్రామాలలో

నవాబుపాలెం, ఉండి, అత్మకూరు, పురిపుడ్డి, పెదసప్పూరు, కొండకోదూరు, కాశీపట్నం, పేసుంద, మాదికొండ, విజయనగరం, గణపవరం, పొన్నమంద, మైదుకూరు, రావుపూడి కాలని, దావేపల్లి, దువి, కేకంకోట, కోడుకొల్లు, గంగ్రాము, పిఠాపురం, కారకంపాడు, దీర్ఘాసి, దవళేశ్వరం, వేమగిరి, తేళవరం, రాబిశమతం, చినముత్తెవి, చిన్నమంగాం, సంతబొమ్మాళి, యూపెనగూంట, ఒంగోలు, టూనాడు, టూసులూరు, జవార్దనపురం, లింగవరం, పెదలింగాల, పసుపుర్రు, జదువరం, చవుటపల్లి, యలమర్రు, ముదినేపల్లి, గుడ్లవల్లేరు, కవుతరం, బొమ్ము లూరు, నాగవరప్పాడు, జమీగొల్వేపల్లి, గండెపూడి, శాదినాకవారిపాలెం, శ్రీకాకుళం, భోగపురం, చెక్కపల్లి, కొమ్ముపరియావల్లి, తెంటూరు, గుజ్జావడ, వాంగ్రాము, పెదమల్లిపురం, పెద గంగినాడ, కాశీపురం, అన్నవరం, ఖాదేపల్లి, కజులూరు, లక్ష్మీపురం, తుమ్మపూడి, గోనపీడు, పెద కొమిర, పేర వేల్పూరు, వేటపాలెం, శ్రీ రంగపురం, మానంద్ల, సామరకోట, హుసేన్‌నగరం, రామరాజ అగ్రహారం, సోంపేట, బోంవరం, హస్తవరం, అమనాం, ఫూనూరు, గ్రంథశిరి, అత్తిలి, నగరి, అంబాజీపేట, యూకమూరు, కొమరవోలు, కురుమద్దాలి, జయ్యవరం, అలపాడు, పెనుమర్రు, సూరపనేనివారిపాలెం, ముండ్లమూరు, దూపాడు, తేకూరు, రాయవరం, ముదిగల్లు, పలికొండ, చింతలూరిపేట, గుత్తావిల్లి, కల్లపగుంట, పౌరవర, ఏటుకూరు, గద్వాల, వేదేపల్లి, అలంపూరు, వేంపల్లె, బూరుగంపాడు, సంది కొట్టూరు, నగరూరు, ఉయ్యూరువారిపాలెం, చంకలపీడు, రావిపాడు, రాయవరం, రాజోలు, మంగళగిరి, అనంతపురం, విజయవాడ, తిమ్మసముద్రం, నూజవీడు, తిమ్మరాజుపాలెం, పెంద్యాల, కాజ, టంగుటూరు, గుడివాడ, గిద్దలూరు, యలకుర్రు, కిష్కింధపాలెం, ముపునూరు, పెదకామనపూడి, హనుకుంట్ల, మాపవరం, తైకరం, వేరివెన్ను, సకిందపురి, పొన్నె కల్లు, పెరంబూరు, గోవాడ, ఉరవకొండ, కందరగుంట్ల, మిటుకూరు, హిందూపురం, గుత్తి, అనవర్తి, పుంగనూరు, మారేరు, విస్సాకోడేరు, కలపాడు, ముదునూరు, ముంగలపల్లి, పాతమినగల్లు, చేబ్రోలు, ద్రాక్షారామ, రామచంద్రపురం, రాజసద్మాపురం, రావపల్లి, పార్వతీపురం, రామవరం, అపురవరం, అంజవిపురం, నందూరు, అనకాపల్లి, పెద్దూరు, పెదకొత్తపల్లి, మునగపాక, నేలటూరు, నైరి, యాదికి, ఏకెన్సీ కూనవరం, తలవరం, మకవరం, రామకృష్ణాపురం, దుమ్ముగూడెం, కుడుపాం, పోలవరం, బకడ, మునగపాక మున్నగు గ్రామాలలో స్వాతంత్ర్యదిన ద్వితీయ వార్షికోత్సవాలు వైభవోపేతంగా జరపబడినవి.

మాహేలో భారత స్వాతంత్ర్య దినోత్సవం

ఇండియా వైస్‌కాన్సల్ ఆహ్వానానికి పరిపాలకుని నిరాకరణ

కాలికట్, ఆగస్టు 17—

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో మాహేలోని ఇండియన్ వైస్‌కాన్సల్ మిస్టర్ పి. ఎ. ఆంథోనీచేసిన ఉపాహారవిందుకు తమకు అధికారికొ వైస్‌కాన్సల్ నియామకాన్నిగురించి ఏమీ సమాచారం చేరలేదనిచెప్పి ఫ్రెంచి మాహే పరిపాలకుడు, తదితర ఉద్యోగులు తమకువచ్చిన ఆహ్వానాలను తిరస్కరించారని తెలుస్తున్నది.

పుదుచ్చేరిలోని ఇండియా కాన్సల్ జనరల్ నియామకాన్నిగురించి ఫ్రెంచి గవర్నరుకు సకాలంలోనే తెలియజేశారని, ఈ వైస్‌కాన్సల్‌నైతం మాహేకురాగానే "పరిపాలకుని" దర్శించి అధికారికొ తనహోదా ఏమిటో తెలియజేశారని వైస్‌కాన్సల్ కార్యాలయవర్గాలద్వారా తెలుస్తున్నది.

దేశంలో బట్టకొరత

రాట్నంద్వారానే తీరగలదని సర్దార్ పటేల్ సందేశం

అహ్మదాబాద్, ఆగస్టు 20—

ఇండియాకు ప్రస్తుతం గల బట్టకొరత రాట్నంద్వారానే తీరగలదని అఖిలభారత చరకా సంఘానికి పంపిన ఒకసందేశంలో ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్ పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి సాధ్యమైనంత ఎక్కువ వస్త్రాలను ఉత్పత్తిచేయడం రాట్నంద్వారా మాత్రమే సాధ్యం కాగలదన్నారు. ఈ విషయంలో చరఖాసంఘం ప్రజలకు మార్గదర్శకంగా వుండగలదని ఆయన ఆశించారు.

పారిస్, ఆగస్టు 21—

పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ నేడు పారిస్ వచ్చారు. ఆయన ఇక్కడ పంద్రోజులు వుండి, భూగర్భ మార్గాలను పరిశీలిస్తారు. కలకత్తాలో ఇట్టి రైలుమార్గాలను నిర్మించాలని ఆలోచనలోవున్నట్లు "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.



ఇండియా స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవంనాడు తానుచేసిన విందులో వరల్డ్ టౌన్‌మీటింగ్ రాయబారవర్గ సభ్యులతో గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి ముచ్చటిస్తున్న దృశ్యం

భారతదేశంలోని వామపక్షాల సమైక్యత

శ్రీ శరత్‌చంద్రబోసు వినతి

కలకత్తా, ఆగస్టు 20—

సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ నాయకుడు శ్రీ శరత్‌చంద్రబోస్ నేడు తన గౌరవార్థం జరిగిన ఒకసభలో ప్రసంగిస్తూ పెట్టుబడిదారుల పక్షమువికొపుంది, బంమ్మీతికి, శ్రామిక పక్షానికి, అవిసీతికి అంతరాలమైన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఆందోళన సాగించవలసిందని ప్రజలను హెచ్చరించాడు.

ఇండియాను భాషాప్రయుక్తంగా పునర్విభజించవలసిందని నైతం ఆందోళన సాగించవలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య సిద్ధిలో ప్రజలకు సర్వసౌకర్యాలు కూర్చగలమని చెప్పిన కాంగ్రెసు ఏమీ చెయ్యలేకపోయిందని శ్రీ శరత్‌చంద్రబోస్ తీవ్రంగా విమర్శించాడు.

మనకు వచ్చింది అధినివేశ ప్రతిపత్తేకాని సంపూర్ణ స్వాతంత్ర్యంకాదని నేను మన ప్రభుత్వ రథాన్ని నడుపుతున్నది. నెహ్రూ, పటేల్‌గారలు కాదని దేశ, విదేశాలలోవున్న పెట్టుబడిదారులు మాత్రమేనని ఆయన అన్నాడు.

ప్రస్తుత పరిస్థితులలో పశ్చిమ బెంగాలురాష్ట్రం ఒక్కటే సమస్యగా తయారుకాలేదని, రెండేండ్ల కాంగ్రెసు పాలనలో అన్ని రాష్ట్రాలూ ఇలాగే తయారైనవని ఆయన విమర్శించాడు.

బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరాలను ఢిల్లీనరె చెయ్యటానికి ఢిల్లీలో ఒక కుట్ర జరిగిందని, ఆంధ్రులకు, మహారాష్ట్రులకు ఈ నగరాలపై హక్కులు లేకుండా చెయ్యడంకోసమే ఈ పన్నాగం పన్నినారని ఆయన అన్నారు.

అంతట దేశ శ్రేయస్సు దృష్ట్యా వామ పక్షాలవారందరూ ఒక నిర్దిష్టకార్యక్రమం ప్రాతిపదికగా సమైక్యం కావాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

చంద్రనగర్‌లో సంఘర్షణ

పశ్చిమ బెంగాల్ పోలీసుదళాల రాక

చంద్రనగర్, ఆగస్టు 21—

నేడు ఇక్కడ వివాద పడుతున్న ఇరువర్గాల మధ్య కొట్లాటజరిగింది. స్థానిక అధికారుల కోరికపై ఇక్కడికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అదనపు పోలీసుదళాలను పంపించింది.

(యు. పి. ఐ.)

ఇల్లుకూలి విడుగురి మృతి

కలకత్తా, ఆగస్టు 21—

ఇక్కడికి 40 మైళ్ళదూరంలో వున్న నాదియా జిల్లా దేవగ్రామ్ వద్దలో గత గురువారంనాడు ఒక ఇల్లు కూలిపోయినందువ అందులోనివున్న ఏడుగురు శరణార్థులు మరణించారని, ఏడి 12 మందికి గాయాలు తగిలినవని ఇక్కడికి, మాదారం వచ్చింది.

5వ పేజీ తరువాయి

వారు, జిల్లాసంఘంచే ఒక సంవత్సర కాలమైనను విహాయించ పుండరాని జిల్లాసంఘంలో నూటికి 75 సంఘాలకు పైగా అంగీకారం పొందాలి.

జిల్లా సంఘంలో 100 మందికి పైగా సభ్యులుండరాదు.

జిల్లాసంఘం 15 మందితో కూడిన కార్యవర్గాన్ని కలిగివుండవలెను. రాష్ట్ర సభ్యులు 12 కు పైగా వుండరాదు.

ప్రతజిల్లా సంఘం ఈ క్రిందివిధంగా యేర్పడాలి.

1920 నుండి 1942 వరకు ఆయా జిల్లాలలో ఉద్యమాలలో పాల్గొని జైలుకు పోయినవారు మాత్రమేకలిసి తమలో 100 మందిని ఎన్నుకొనవలెను. వీరే జిల్లాసంఘంగా ఏర్పడతారు.

ఈ నియమమే తాలూకా, ఫిర్కా, గ్రామ సంఘముల ఏర్పాటుకు వర్తిస్తుంది.

కాంగ్రెసు వోటరుగాని, సభ్యులుగాని, మరియే యితర రాజకీయ పార్టీలలోను సభ్యులుగా వుండరాదు.

రాజకీయ బాధితులెల్లరు నాయకులయందు సంపూర్ణ విశ్వాసంకలిగి కాంగ్రెసు ప్రభుత్వానను మద్దతుచేయాలి.

సభ శ్రీ ఇంటి కృష్ణరావుగారి వందన సమర్పణతో పరిసమాప్తమైంది.

నిన్న ఉదయం శ్రీ బొమ్మారెడ్డి వేమూరు లక్ష్మయ్యగారి నాయకత్వాన జిల్లాకలెక్టర్ శ్రీ మలయప్పన్‌నుఆయనను బంగళావద్ద సందర్శించి బాధితుల కష్టాలను విన్నవించారు.

రేడియో

(మంగళవారం, ఆగస్టు 23)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు. 7-30 నాగస్వరం కంఠంపాటి చిన అబ్బయ్య; 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 8-30 పాట; నేదునూరి కృష్ణమూర్తి.

మధ్యాహ్నం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; 1-0 గంటకు రికార్డులు; 1-40 రికార్డులు; 1-50 తెలుగులో వార్తలు; 2-0 గంటలకు రికార్డులు; 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు; 4-0 గంటలకు ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సాయంత్రం 5-30 నాగస్వరం: కంఠంపాటి చిన అబ్బయ్య 6-10 స్థానిక ప్రకటనలు; వాతావరణం 6-20 రికార్డులు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 పమొరిన్; వె. నర్స; 7-45 రికార్డులు; 8-0 గంటలకు "వేనరాజు" రూపకం రచన: పింజమూరి శివరామారావు; 8-30 పాట: నేదునూరి కృష్ణమూర్తి 9-30 రికార్డులు; 10-0 గంటలకు ప్రసార సమాప్తి.

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7-30 శ్రీమద్భగవద్గీత (తర్జుమాతో); 7-45 పాట: మల్లారావు; 7-55 స్థానిక వార్తలు; 8-20 శ్రీమద్భగవద్గీత (తర్జుమాతో); 8-35 పాట: ఎస్. సి. రామానుజాచారి; 8-50 తెలుగులో వార్తలు; 9-15 పాట: సరస్వతిబాయి.

మధ్యాహ్నం 12-30 రికార్డులు; 12-45 హిందూస్థానీలో ప్రసంగం; 1 గంటకు (రికార్డులు); 1-15 తెలుగులో ప్రసంగం; 1-30 వార్తలు; 1-40 జంత్ర సమ్మేళనం (రికార్డులు); 1-50 వార్తలు.

సాయంత్రం 5 గంటలకు మహిళామండలి కార్యక్రమం; 5-30 పాట: జి. వి. రావే; 5-50 స్థానికవార్తలు; 6 గంటలకు పిల్లల కార్యక్రమం; 6-30 తెలుగున కార్యక్రమం; 7-45 గ్రామీయ దృశ్యకం-తెలుగులో ప్రసంగం; 7-55 పాట; మల్లారావు; 8-0 గంటలకు వార్తలు; 8-30 "ఆత్మాభిమానము" తెలుగులో నాటిక; 8-50 పాట: ఎస్. సి. రామానుజాచారి; 9-0 గంటలకు వార్తలు; 9-15 పాట) సరస్వతిబాయి; 9-39 పాట; మల్లారావు; 9-40 స్థానికవార్తలు; 9-45 వార్తలు; 9-55 పాట; జి. వి. రావే; 10-15 లింక్‌కామెన్; 10-25 పాట: సరస్వతిబాయి; 10-40 నుండి 11 గంటలవరకు పాట; జి. వి. రావే.

మద్రాసు

211.3, 31.23 మీటర్లలో ఉదయం 7-0 గంటలకు స్వాగతం; 7-30 పాట: ఎస్. నారాయణన్; 8-15 రికార్డులు.

211.3; 41.32 మీటర్లలో మధ్యాహ్నం 12-30 రికార్డులు; 2-45 రికార్డులు; 4-30 పాశ్చాత్య సంగీతం; 5-30 పమొరిన్; మరోదనా రామనుజం; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 పాట; మన్నార్‌గుడి ఎస్. నాగరాజయ్యర్; 7-30 రికార్డులు; 7-45 వీణ; కె. ఎస్ నారాయణస్వామి అయ్యర్ (రిచుమూరపల్లి నుండి రిలే); 10-0 గంటలకు రికార్డులు.

41.32 మీటర్లలో ఉదయం 7-0 గంటలకు తెలుగున వార్తలు; 7-15 రికార్డులు; 8-30 పాట; ఎం. రాజేశ్వరి.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 గంటకు మహిళామండలి కార్యక్రమం; 1-50 తెలుగున వార్తలు; 2-0 గంటలకు పారంగి విలంబవిద్యాలయము; 2-15 ఉన్నత ప్రాథమిక విద్యార్థుల కార్యక్రమం; 4-0 గంటలకు ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

60.98 మీటర్లలో సాయంత్రం 6-20 రికార్డులు 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 గంటలకు తెలుగున వార్తలు; 7-15 రాష్ట్ర పరిపాలనా విషయాలు ప్రసంగం: 8-30 పాట: టి. ఎస్. వాసుదేవన్ 10-30 ప్రసార సమాప్తి.

నిజాం మిలిటరీ గవర్నర్

ఔరంగాబాద్, ఆగస్టు 22

నిజాం మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె. యన్. చౌదరి నిన్న ఇక్కడికి వచ్చారు. రేపు ఉదయం ఇక్కడినుండి తిరిగి ఆ హైదరాబాద్ చేరతారు.

జీర్ణించిన వ్యాధులతో కృంగిపోనక్కరలేదు

భిషగ్వర పండిత గండికోట దూర్వాసశాస్త్రి

ఎ. ఎమ్. ఎ. సి. గారి 35 సం॥ల అఖండ అద్వితీయ వైద్యానుభవము మిమ్ములను పూర్ణారోగ్యవంతులుగాజేసి ఆనందము చేకూర్చును

రోగలక్షణములను వివరముగా వ్రాసిన స్వయముగా పరిశీలించి, తగినమందు నిర్ణయించి వాడువిధానముతో సహా పంపుదురు, అనేకమందికి పోస్టుద్వారా మందుపంపి ఆరోగ్యవంతుల నొనర్చియున్నారు. ఎట్టి దీర్ఘవ్యాధియైనను సరే పూర్తిగా నిర్మూలించబడును. వారి అనుభవము, వారిమందులు లోకప్రఖ్యాతములు.

మార్తాండ ఆయుర్వేదిక్ ఫార్మసి, రాజమండ్రి —

లింతి విలాసము "సుకుమార్" స్థాపితము: 1920.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the 'Indian Express' Press, Old Madras Club G[r]ound 'CLUB HOUSE', Mount Road, Madras.

Andhra Prabha, Madras　THE LARGEST CIRCULATED TELUGU DAILY　Regd No M 3938

సంపుటి 12　సంచిక 135
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు బుధవారం
24-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్. నార్ల వెంకటేశ్వర రావు　86743/

ఆడవేషంలో దొంగ

ధర్మపురి ఆగస్టు 21—

ఇక్కడికి సమీపంలో గల తన్నుపట్టి గ్రామంలో ఒక ఇల్లాలు తమ ఇంటిలోనుంచి బయటికి వస్తున్న ఒక ఆడమనిషిని దొంగగా అనుమానించి, గట్టిగా పట్టుకుని కేకలువేసింది ఇరుగుపొరుగువారు ప్రోగై విగ్గదియ్యగా దొంగ ఆడవేషంలోనున్న మగవాడని తేలింది అతని పేరు.— పెరియస్వామి చోరీలలో బహు గట్టివాడట

జమ్మూ అల్లరుల కారకులు

ఆర్ ఎస్ ఎస్ సభ్యులేనట

జమ్మూ ఆగస్టు 23—

ప్రజాపరిషత్తు ఉద్యమంలో అరెస్టు చెయ్యబడిన వారిలో దాదాపు అందరూ ఆర్ ఎస్ ఎస్ సభ్యులేనని జమ్మూ జిల్లా మేజిస్ట్రేట్ నేడు ఇక్కడ వెల్లడించారు

ఉద్యమం ప్రారంభమైనప్పటినుంచి ఇప్పటివరకు 21° మంది అరెస్టు చెయ్యబడినారని వీరిలో 108 మంది క్షమాపణ వేడుకోగా వదిలి వేయబడినారని కూడా తెలియజేశారు

కలకత్తాలోని డల్‌హౌసీ స్క్వేర్‌లో సోమవారంనాడు ఫైర్ బ్రిగేడ్ ఇంజన్ స్టేట్ బస్సుతో ఢీకొనడంచేత ఒకవ్యక్తి మరణించారు

మరి పదిహేను సంవత్సరాలవరకు ఇంగ్లీషే రాజభాష



తూర్పు ఆఫ్రికా గాంధి'' మిస్టర్ పీటర్ కోయినాన్జ్ ఆగస్టు 15 వ తేదీన రాజఘాట్‌కు వెళ్ళి, గాంధిమహాత్ముని సమాధిపై భక్తి ప్రపత్తులతో పూలమాల నుంచినప్పటి చిత్రం

సుస్థిర ప్రపంచ శాంతి సాధన

గాంధి మహాత్ముని సిద్ధాంతాలే శరణ్యమని మిస్టర్ పోలక్ ఉద్ఘాటన

లండన్ ఆగస్టు 22—

ప్రపంచంలో సుస్థిర శాంతిని నెలకొనజేయడానికి గాంధిమహాత్ముడు బోధించిన సత్య ప్రేమ సౌభ్రాత్ర సిద్ధాంతాల అవలంబనమే ఏకైకమార్గమని గాంధీజీకి ప్రాణస్నేహితుడు మిస్టర్ హెచ్ ఎస్ ఎల్ పోలక్ నేటి రాత్రి ఇక్కడ విశదం చేశారు

లండన్‌లోని శాంతి సాధన సంఘంవారు ఏర్పాటుచేసిన సమావేశంలో ఉపన్యసిస్తూ మిస్టర్ పోలక్ పూర్వం దక్షిణాఫ్రికాలో గాంధీజీ నడిపిన సత్యాగ్రహోద్యమం సందర్భంలో అక్కడ పది సంవత్సరాలపాటు తాను ఆయనతో నెరపిన సాహచర్యం విషయం గుర్తుకుతెచ్చి ఇలాఅన్నారు:

"అరోజులలో నేను ఎరిగున్న ఇక్కట్లన్నిగా విరాడంబరంగానుంటే గాంధీజీని మీరు చూసి వున్నట్లయితే ఆయన ఎంతటి శాంతవ్రతుడో ఎంతటి ప్రేమస్వరూపుడో మీకు బోధపడివుండేది

"ఆయన నైతిక ఆధ్యాత్మికబలం కడు ప్రబలమైనది ఒక సిద్ధాంతం సరియైనదని ఆయనకు విశ్వాసం కుదిరినప్పుడు దానిని అదరణలోనికి గొనిరావడానికి అయన నిర్విరామకృషి సాగిస్తాడు ప్రపంచంలో మరేశక్తి ఆయన ఆ సిద్ధాంతాన్ని విడనాడేటట్లు చేయజాలదు

తనకు శత్రువులెవరూ లేరని గాంధీజీ నాతో అన్నారు కొంతమంది గాంధీజీకి తాము శత్రువులమని భావించేవారు కాని, ఆయన మాత్రం వారిని ఆ విధంగా ఎన్నడూ పరిగణించి వుండలేదు అట్టివారిలో సుహృద్భావం అంతర్గతమై వున్నదనీ, వారిని తన మిత్రులుగా చేసుకోడానికి కృషిచేస్తాననీ ఆయన అనేవాడు

"ప్రపంచంలో స్మార శాంతిస్థాపనే తన జీవితకాలంలో జరగగలదని గాంధీజీ ఎన్నడూ ఎక్కువ నిరీక్షించలేదు ఆయినా శాంతిస్థాపనాగత్యాన్ని గురించి ఆయన సంతతప్రబోధం గావించాడు ఆ ఆదర్శాన్ని ఆదరణలోనికి గొనిరావడానికి తన జీవితాన్ని అంకితంచేశాడు అందునిమిత్తం కృషి కొనసాగించవలసిందిగా ఇతరులను ప్రోత్సహించాడు.

గాంధీజీ నిర్యాణంవల్ల పొందినంతటి దారుణ పరాజయాన్ని ఇండియా మున్నెన్నడూ పొందివుండదు అయితేఅంతకుముందెన్నడూ ఏరగనంతగా ఆసియాన సులహృద్య పరస్పరసౌహార్ద్రం ఏర్పడడానికి ఆయన నిర్యాణమే కారణమైంది కూడా

"గాంధిమహాత్ముడు బోధించిన ఉత్కృష్ట సిద్ధాంతాల కనుగుణంగా తన అంతరంగిక ఎమర్జెన్సీ పరిష్కరించుకొనడం ద్వారానే ఇండియా సర్వప్రపంచానికి ఆదర్శప్రాయమై శాంతిదూతయై విలసిల్లగలుగుతుంది

ఆ విధంగా తన సమస్యలను పరిష్కరించుకోజాలనినాడు ఇండియా ఆసియాకేమి సర్వప్రపంచానికేమి ఎన్నడూ మార్గదర్శకం కాజాలదు

సర్దార్ పటేల్

బొంబాయి ఆగస్టు 22—

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయి పటేలుకు స్వస్థత చేకూరుతున్నదని నేటిరాత్రి విదారంతంగా తెలియవచ్చింది

సి పి గవర్నర్ శ్రీ మంగల్‌దాస్ పక్వాసా హోం మంత్రి శ్రీ డి. సి. మ్యూ, ఇండియా ప్రభుత్వం రక్షణశాఖ కార్యదర్శి శ్రీ హెచ్ ఎమ్ పటేల్ సర్దారీజీని నేడు దర్శించారు

హాంగ్‌కాంగ్ ఆగస్టు 22—

హాంగ్‌కాంగ్ ప్రభుత్వం కోమిన్‌టాంగ్ పార్టీకి చెందిన ఒక ప్రముఖ ఉద్యోగి ఆ జన్‌చన్‌ను నేడు నిర్బంధించింది

ఈ నిర్బంధానికి కారణాన్ని వివరించలేదు ఇటీవల అన్ని సంఘాలు రిజిష్టరు చేసుకోవాలంటూ చేసిన ఆర్డినెన్స్ ప్రకారం హాంగ్‌కాంగ్‌లోని కోమిన్‌టాంగ్ పార్టీ కార్యాలయం ఇటీవలనే మూసివేయబడింది

అటుపిమ్మట నాగరలిపితో హిందీ వినియోగం

విభిన్న దృక్పథాలను సమన్వయపరచడానికి ఉపసంఘ సభ్యులు సిద్ధపరచిన తీర్మానం

తీర్మానానికి రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెసుపార్టీ ఆమోదం అత్యంత సంభవం

న్యూ ఢిల్లీ ఆగస్టు 22—

దేవనాగరిలిపితో హిందీ రాజభాషగా కావాలని కాని కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చిన 15 ఏండ్లవరకు యూనియన్ అధికార వ్యవహారాలన్నీ ఇంగ్లీషులోనే జరగాలని సూచిస్తూ రాజ్యాంగ విధాన రచనా సంఘం నేటిరాత్రి పరిషత్తు కాంగ్రెసుపార్టీ సభ్యుల సమావేశంలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది విభిన్నాభిప్రాయాలను సమన్వయం చేయగల విధంగా ఈ తీర్మానం రూపొందించబడినందున కాంగ్రెసుపార్టీ సభ్యులు దీనిని ఆమోదించ గలరనే భావింపబడుతున్నది

సుప్రీంకోర్టు, హైకోర్టుల కార్యకలాపాలు, పార్లమెంటులోను రాష్ట్ర శాసనసభలలోను ప్రభుత్వం ప్రతిపాదించే బిల్లులు సవరణలు తీర్మానాలు, అంగీకరింపబడిన చట్టాలు ఆర్డినెన్సులు ఉత్తరువులు నిబంధనలు బైలాలు అన్నీ ఇంగ్లీషుభాషలోనే వుండాలని తీర్మానంలో పేర్కొనబడినది అంకెలు ఏవి ఉపయోగించాలనే విషయం ఇంక తేలలేదు రేపటిసమావేశంలో ఈ విషయం నిర్ణయించబడగలదని తెలుస్తున్నది

ఈ మధ్యకాలంలో ఇంగ్లీషుతోపాటు హిందీ కూడా ఉపయోగించడానికి వీలుగా అధ్యక్షుడు ఉత్తరువులు జారీచేయవచ్చునని ఈరాత్రి తీర్మానంలో సూచించబడినది 15 ఏళ్ళ తర్వాత కొన్ని ప్రత్యేక సందర్భాలలో ఇంగ్లీషును ఉపయోగించవచ్చునని పార్లమెంటు నిర్ణయించడానికి మాత్రంలో అవకాశం కల్పించబడినది

అన్ని వ్యవహారాలను క్రమంగా ఇంగ్లీషు నుంచి హిందీలోకి మార్చే విషయమై సలహా లివ్వడానికి రాజ్యాంగం అమలులోకివచ్చిన అయిదేళ్ళ పిమ్మట వివిధప్రాంతీయ భాషల ప్రతినిధులతో కూడిన ఒక కమిటీ నియమించాలని ఆ కమిటీ దేశంలోగల పారిశ్రామిక వైజ్ఞానిక అభివృద్ధులను యూనియన్ అధికారంలో చేసు ఉద్యోగాలను గమనించి ఏమే వ్యవహారాలలో ఇంగ్లీషుకు బదులుగా హిందీని ప్రవేశపెట్టడానికి వీలవుతుందో ఏ సంఖ్యలను వాడాలో సలహాలు ఇస్తూ వుండాలని ప్రతిపాదనలో సూచించారు

ఈ కమిటీ సిఫారసులను పరిశీలించి అధ్యక్షునికి నివేదించడానికి 30 మంది సభ్యులతో ఒక్క ఎరిశీలన సంఘం నెలకొల్పాలని పార్లమెంటు రెండు సభలనుంచి 15 మంది చొప్పున ఈ సభ్యులు నియమించబడాలని పేర్కొనబడినది

రాష్ట్రాలలో ప్రభుత్వభాష

రాష్ట్రాలలో ప్రభుత్వ వ్యవహారాలు అన్నిటికిగాని కొన్నిటికిగాని ఏప్రాంతీయ భాషనైనా భాషలనైనా లేక హిందీని ఉపయోగించవచ్చునని చట్టం ద్వారా రాష్ట్రప్రభుత్వం గావించిన ఎప్పు రాష్ట్ర శాసనసభలు ఇతరవిధంగా తీర్మానించే వరకు ఇంగ్లీషే ప్రభుత్వభాషగా వుంటుంది యూనియన్ ప్రభుత్వంతో రాష్ట్రాలుగాని ఒక రాష్ట్రంతో మరొకరాష్ట్రంగాని జరిపే వ్యవహారాలన్నీ యూనియన్ రాజభాషలోనే జరగాలని రాజ్యాంగరచనాసంఘం సూచించింది

హిందీభాషాభివృద్ధికి ప్రభుత్వంవిధిగా కృషి చేయాలని కోరుతూ అందుకు అనుసరించదగిన విధానాలను సూచిస్తూ ఒకకొత్తసూత్రం చేర్చబడాలని కూడా కమిటీ సూచించింది, భారత సంస్కృతిని సమగ్రంగా ప్రతిబింబింపగలిగిందిగా హిందీభాషే కాబట్టి దానివిశిష్టతకు భంగంరాని విధంగా ఇండియాలోని వేర్వేరు ప్రాంతీయభాషల రీతులను విధానాలను హిందీభాషలో లీనంచేసి దానిని పుష్టంచేయాలి కొత్తశబ్దాల అవసరంకలిగినపుడు ప్రధానంగా సంస్కృతభాషనుంచి కొంతవరకు ఇతరభాషలనుంచి గ్రహించాలి ఇండియా అంతటా దేవనాగరిలిపిని ప్రోత్సహించడాన్ని యూనియన్ ప్రభుత్వం తన విధిగా భావించాలి

శ్రీ కె యం మున్షీ అధ్యక్షతను జరిగిన నేటి కాంగ్రెసు పార్టీ సభ్యుల సమావేశంలో డాక్టర్ అంబేడ్కర్ కొత్త ప్రతిపాదనలను వివరించి చెప్పినట్లు తెలుస్తున్నది పార్టీ సమావేశంలో రేపు ఈ ప్రతిపాదనలను చర్చిస్తారు

జలంధర్ హిందీమహాసభ తీర్మానాలు

జలంధర్ ఆగస్టు 21—

తూర్పు పంజాబులో హిందీనే కోర్టు భాషగా చెయ్యాలని విద్యాబోధన హిందీ ద్వారానే జరగాలని విద్యార్థులు ప్రాథమిక విద్యమాత్రం తమ కిష్టమైన భాష ద్వారా నేర్చుకునే అవకాశం యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ యిప్పుడు శ్రీ గోస్వామి గణేశదత్తా అధ్యక్షతను జరిగిన అఖిలపక్ష హిందీ మహాసభలో తీర్మానించారు.

మధ్యబర్మా పట్టణం ప్రభుత్వదళాలవశం

రంగూన్ ఆగస్టు 22—

మధ్య బర్మాజిల్లా తింగ్యాన్‌లోని న్యాన్‌గ్యు పట్టణాన్ని కమ్యూనిస్టుల నుంచి ప్రభుత్వ దళాలు పునరాక్రమించాయని నేటిరాత్రి బర్మా సైనిక కార్యాలయం రేడియో ప్రకటించింది

జనాపతి డెల్టా జిల్లాలోవీన్‌లో ప్రభుత్వదళాలతో పోరు సాగిస్తున్న గెరిల్లా దళాలు కరెన్‌ల స్వాడిసంలోని మథాయింగ్ హాంగ్ యోగ్గేని వశపరుచుకున్నాయి

పాటియాలా తూర్పుపంజాబు సంస్థానాల యూనియన్‌లో "గురుముఖి వి ప్రభుత్వభాషగా నిర్ణయించినందుకు నిరసన తెలుపుతూ మరొక తీర్మానంచేశారు మహాసభ తీర్మానాలను అమలు జరపడానికి సభలో ఒక ఉపసంఘాన్ని నియమించారు



ఇటీవల ఎరియాలో ఆకస్మికంగా తిరుగుబాటు జరిపి, ప్రెసిడెంట్ కర్నల్ జయస్‌ను, ప్రధానమంత్రి బారాజీని ఉరితీయించిన కర్నల్ శామి హిన్నావాయ్ ఈ చిత్రంలో మధ్యన కలదు తిరుగుబాటు అనంతరం ప్రెసిడెంట్, ప్రధాన మంత్రులను విచారిస్తున్న సుప్రీం కోర్టుకు కర్నల్ శామి అధ్యక్షత వహించినప్పటి రేడియో చిత్రం

పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించవలసిన విధులు

నాలుగు క్లాజులకు రాజ్యాంగపరిషత్తు సమ్మతి

న్యూ ఢిల్లీ ఆగస్టు 21—

పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యకలాపాలు వాటికగు వ్యయానికి సంబంధించిన నాలుగు క్లాజులపై నేడు రాజ్యాంగపరిషత్తు చర్చ జరిపి ఆమోదించింది

పబ్లిక్ సర్వీస్ కమిషన్ విధులు అధికారాలు తదితర మున్నగు అంశాలపై నేడు రాజ్యాంగ పరిషత్తులో డాక్టర్ అంబేడ్కర్ నాలుగు సూత్రాలను ప్రతిపాదించారు

286 వ సూత్రం ప్రకారం రాష్ట్రాలలోను యూనియన్‌లోను సివిల్ ఉద్యోగుల నియామకం సందర్భంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు పరీక్షలు నడపాలి కొన్ని రాష్ట్రాలకలిసి కోరినప్పుడు ఆ రాష్ట్రాలన్నీ జాయింటుగా ఉద్యోగులను ఎంపికొనడానికి వీలుగా ప్రణాళికలను తయారుచేయడంలో యూనియన్ కమిషన్ తోడ్పడాలి

సివిల్ ఉద్యోగులను ఎంపికొనే పద్ధతులను గురించి ఉద్యోగాలు ప్రమోషన్లు ట్రాన్స్ఫరు లు సందర్భంలో అనుసరించవలసినపద్ధతులు క్రమశిక్షణకు సంబంధించిన వ్యవహారాలలోను ఆయాసందర్భాలనుబట్టి రాష్ట్రపబ్లిక్ సర్వీస్ కమిషన్‌నుగాని, యూనియన్ సర్వీస్ కమిషన్‌నుగాని సంప్రదించాలి ఉద్యోగుల తమ అధికార నిర్వహణ సందర్భంలో కొన్ని చర్యలపై కోర్టులలో దావాలు వేయబడినప్పుడు అతడు వాదించుకొనడానికయ్యే ఖర్చులు ఉద్యోగ నిర్వహణలో ప్రమాదం సంభవించినప్పుడు అతనికి ఇచ్చే పెన్షను లేక పరిహారం ఆయా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం నుంచిగాని యూనియన్ ఆదాయం నుంచిగాని యివ్వబడాలి

ప్రత్యేక సందర్భాలలో కొన్ని ఉద్యోగాలకు సంబంధించి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో సంప్రదించకుండానే అధ్యక్షునిగాని గవర్నర్‌గాని సలహా తడిపాలకుడుగాని నిబంధనలను ఏర్పరచేఅధికారం వుంటుంది కాని ఈ నిబంధనలకు సాధ్యమైనంత త్వరలో అధ్యక్షుడైతే పార్లమెంటుకు గవర్నర్ అయితే శాసనసభలకు వినేదించవలసి వుంటుంది పార్లమెంటు లేక శాసనసభలు చేయగల సవరణలకు లోబడి ఈ నిబంధనలు అమలు జరుగుతాయి

యూనియన్‌లోగాని రాష్ట్రాలలోగాని వెనుకబడిన తరగతులవారికి ఉద్యోగాలను ప్రత్యేకించే విధానాన్నిగురించి పబ్లిక్ సర్వీస్ కమిషన్లతో సంప్రదించవలసిన పనిలేదని ప్రతిపాదనలో సూచింపబడినది

287 వ సూత్రంప్రకారం పార్లమెంటుగాని, శాసనసభలుగాని చట్టంద్వారా కోరినపుడు యూనియన్ సర్వీస్ కమిషన్ రాష్ట్రాలకమిషన్లు అదనపు విధులనుకూడా నిర్వహించవలసి వుంటుంది ఈ విధంగా చట్టాలద్వారా ఆదేశించబడినపుడు స్థానిక సంస్థలు ఇతర ప్రజాసంస్థలకు సంబంధించి కూడా తన విధులను నిర్వహించవలసి వుంటుంది

288 వ సూత్రంకింద యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు ఉద్యోగుల జీతాలు అలవెన్సులు మున్నగునవి కేంద్ర ప్రభుత్వాదాయం నుంచి రాష్ట్ర సర్వీస్ కమిషన్ల జీతాలు అలవెన్సులు మున్నగునవి రాష్ట్ర ప్రభుత్వాదాయం నుంచి యివ్వాలని పేర్కొనబడింది

ఆయా సర్వీస్ కమిషన్లు అధ్యక్షునికి గవర్నర్‌కు లేక పరిపాలకునకు తాము చేసిన పనివివరాలను వివరిస్తూ సాంవత్సరిక నివేదికలను

(మిగతా 2 వ పేజీలో)

కాశ్మీర్ కమిషన్ సభ్యులు స్వయంగానే పరిష్కార యత్నాన్ని సాగించగలరట

శ్రీనగర్ ఆగస్టు 22—

కాశ్మీర్ కమిషన్ సభ్యులందరు నేటి సాయంకాలం ఇక్కడ రెండు గంటలసేపు సమావేశమై తమ భావి కర్తవ్యం గురించి చర్చించారు శాంతియుత పరిష్కార సాధనకు ఇప్పటికీ కమిషన్ ప్రయత్నించవచ్చునని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది ఈ వారాంతంలో కమిషన్ భావి కార్యక్రమం వెల్లడి కాగలదని తెలియవచ్చింది

పరిష్కార సాధనకు మరికొన్ని ప్రయత్నాలు చెయ్యవచ్చునన్న కారణంగా కాశ్మీర్ మధ్యవర్తిత్వ భద్రతా సంఘానికి అప్పగించివెయ్యాలని కమిషన్ ఇప్పుడు భావించడం లేదని కమిషన్ ప్రధాన కార్యాలయంలో నేడు ధ్రువపరచబడింది ఉభయ ప్రభుత్వాలను సమాధాన పరచడానికి కమిషన్ యింకా కృషి సల్పగలదని దాని అధ్యక్షుడు డ్రెన్‌డ్రన్ అఫ్ ఇండియాకు తెలియజేశారు

నమష్టి సమావేశం నేడు ఢిల్లీలో జరగవలసి వున్నప్పటికీ ఎజెండా విషయమై ఉభయ ప్రభుత్వాలకు ఏకాభిప్రాయం కుదరనందున ఆ విధంగా నిర్ణయించబడిన సంగతి పాఠకులకు విదితమే

ఇండియా ప్రభుత్వం అభ్యర్థనను ప్రత్యుత్తరంగా అందజేసే నిమిత్తం శ్రీ విష్ణుసహాయ్ నేడు శ్రీనగర్‌కు బయలుదేరి వెళ్ళారు నమష్టి సమావేశ ప్రయత్న విరమణ కారణాలను తెలియజేస్తూ కాశ్మీర్ కమిషన్ వ్రాసిన లేఖకు ఇండియా ప్రభుత్వం సమాధానాన్నికూడా ఆయన తీసుకు వెడుతున్నారు

ఇండియా, పాకిస్థాన్‌లు పంపిన సమాధానాలు

ప్రకటించమని కాశ్మీర్ కమిషన్‌కు ఢిల్లీ సూచన

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ ఆగస్టు 22—

ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల నమష్టి సమావేశానికి కాశ్మీర్ కమిషన్ పంపిన ఆహ్వానానికి ఉభయ ప్రభుత్వాలు ఇచ్చిన సమాధానాలు ప్రకటించవలసిందిగా ఇండియా ప్రభుత్వం మిత్రరాజ్య సమితిని అభ్యర్థించినట్లు తెలుస్తున్నది

ఉత్తర, ప్రత్యుత్తరాలను కమిషన్ బైటపెడుతుంది

శ్రీనగర్ ఆగస్టు 22—

నమష్టి సమావేశానికి కాశ్మీర్ కమిషన్ పంపిన ఆహ్వానానికి ఇండియా పాకిస్థాన్‌లు యిచ్చిన సమాధానాలు బహిర్గతంగా వెల్లడించబడవని తెలుస్తున్నది

వీటిని ప్రకటించినయెడల ముందు జరగనున్న రాయబారాలకు విఘాతం ఏర్పడగలదని కాశ్మీర్ కమిషన్ భావిస్తున్నదట (పి టి ఐ)

నిమిట్జ్ వస్తే, మధ్యవర్తిగా కాదు, పరిష్కర్తగా

లేక్‌సక్సెస్ ఆగస్టు 22—

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి కమిషన్ చేస్తున్న కృషిలో ప్రతిష్టంభనయేర్పడ్డందువల్ల యుద్ధ విరమణ సంధినిగురించి ఇండియా పాకిస్థాన్‌ల మధ్య మధ్యవర్తిత్వం నెరపడానికి అడ్మిరల్ నిమిట్జ్‌ను భద్రతాసంఘం నియమించడంవల్ల ఏర్పడగల స్థితిగతులనుగురించి మిత్రరాజ్యసమితి వర్గాలలో నేడు విశేషంగా చర్చలు జరుగుతున్నవి

మధ్యవర్తిగా అడ్మిరల్ నిమిట్జ్ నియామకం తథ్యమనే దోరణి ఇక్కడ ఊహాగానం జరుగుతున్నప్పటికి నిమిట్జ్ నియామకానికి గల అవకాశాలను గురించి న్యూయార్క్ టైమ్స్ పత్రిక నేడు ప్రకటించిన వార్తను కాశ్మీర్ స్వతంత్రవాదులు శ్రద్ధగా పరికిస్తున్నారు

ఈ వార్తలోనే మధ్యవర్తిగా అడ్మిరల్ నిమిట్జ్ నియామకం అత్యంత సంభవమని మిత్రరాజ్యసమితి శాఖకు ఉన్నతోద్యోగి చెప్పినట్లుగా టైమ్స్ ప్రకటించింది

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి కమిషన్ చేసిన కృషి గత సంవత్సరంలో మిత్రరాజ్యసమితి నిర్వహించిన కార్యక్రమం మొత్తంలోనికి అతి ముఖ్యమైనదని మిత్రరాజ్యసమితి కార్యాలయోద్యోగులు భావిస్తున్నారు

ప్రపంచశాంతి సంస్థాపనకై మిత్రరాజ్యసమితి చేస్తున్న కృషినివివరిస్తూ మిత్రరాజ్యసమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వేలీ అనేకసార్లు కాశ్మీర్‌సంగతి ప్రస్తావించాడు

కమిషన్ కృషి సఫలప్రదమయ్యేటట్లు చేయడానికి సకలవిధాలా ప్రయత్నాలు జరగగలవని మిత్రరాజ్యసమితి కార్యాలయంలో తెలిసిన వర్గాలవారు అంటున్నారు

పాలస్తీనాలో మధ్యవర్తి సాధించినంతటి మహత్తర విజయాన్ని కాశ్మీర్‌లో ఒక మధ్యవర్తి సాధించడం అసంభవమనికూడా వీరు అంటున్నారు

పాలస్తీనా వివాదానికి కాశ్మీర్ వివాదానికి కొంత పోలిక వున్నప్పటికీ ఈ రెంటికి చాలా వ్యత్యాసాలు కలవని పాలస్తీనాలో వివాదపడిన ఎవరెంకంటె కాశ్మీర్‌లో వివాదపడుతున్న పక్షాలు చాలా శక్తివంతమైనవని, ఇతరదేశాలు ఎంతమాత్రం ఒత్తిడి ఎట్టడానికి వీలులేనంతటి స్వాతంత్ర్యమైనవని వారు సూచిస్తున్నారు

కాశ్మీర్ కమిషన్‌లో అయిదు దేశాల ప్రతినిధులు వున్నారని వారు ప్రతి సమస్యపైన మెజారిటీ అభిప్రాయాన్ని తెలుసుకొని దాని ప్రకారమే వ్యవహరిస్తు వున్నారని ఇంతవరకు ఒక్కసారికూడా కమిషన్ అవలంబించిన వైఖరి మూలంగా దాని కృషికి అవరోధం సంభవించలేదని అందుచేత అయిదుగురు సభ్యులు కలిసి జరుపుతున్న రాయబారాలే ఫలించని పక్షంలో ఒక్కడు మధ్యవర్తిత్వం నెరిపి సాధించగలిగిందేమీ వుండదనికూడా వీరు అంటున్నారు

యుద్ధ విరమణసంధిని అమలుజరిపే విషయమై రూపొందిన ఏకీభావాలు చాలావరకు తొలగిపోయినవని, ఇప్పటి కింకా మూడు సమస్యలు మిగిలినవని వాటిని పరిష్కరించడానికి మధ్యవర్తిని నియమించడంకంటె తీర్పుచెప్పగలిగిన పరిష్కర్తను నియమించడం సముచితమని మిత్రరాజ్యసమితి కార్యాలయం నిర్ణయించవచ్చునని కూడా వీరు అంటున్నారు

అయితే ఇంతవరకు ఈ విషయమై కాశ్మీర్ కమిషన్ ఎట్టిసిఫారసు చేయలేదట

పరిష్కర్తనే నియమించడానికి నిర్ణయం జరిగినట్లు అడ్మిరల్ నిమిట్జ్ ఆ పదవికి నియ

(మిగతా 2 వ కాలంలో)

మింపబడగల అవకాశం కలదట

కాశ్మీర సమస్యనుగురించి తమ అభిప్రాయాన్ని వివరించడానికి మిత్రరాజ్యసమితి ప్రతినిధులెవ్వరూ అంగీకరించలేదు

తనకు పదేపదే ఆహ్వానాలు వస్తున్నాయట్లుండగా విరామ చెందుతున్న అడ్మిరల్ నిమిట్జ్‌ను పరిష్కర్తగా నియమించబడితే వెళ్ళుతున్నారా అని ప్రశ్నించగా "కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఏదోఒక విధంగా నేను ఉపయోగపడితే చాలా సంతోషించగలను అన్నారు

కావలెను　కావలెను

పలుకుబడి అనుభవంగల డిస్ట్రిబ్యూటర్లు మద్రాసు రాష్ట్రంలోను ప్రేట్బ్రూర్ సుగల ప్రతిష్ట ఆమనకు మాత్రేషమైన ఫినైల్స్ (PHENYLES) కావలెను పేయ రూపాయల వరకు సెక్యూరిటీ యివ్వగలవారే దరఖాస్తు చేయవలెను

మా "ఫినైల్స్ (PHENYLES) అమ్మకమును విరుచకపరచుటకు అనుభవంగల ట్రావెలింగు ప్రతినిధులు జీతం కమీషన్ పద్ధతులపై కావలెను

ప్రసన్న లెబొరేటరీస్, విజయ వాడ 2.

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారిసన్స్
రాజమండ్రి (M.S.M.R.)
మా 200 రకముల శాస్త్రయుక్తమైన ఔషధములను మా ఆయుర్వేదమందులను మాగ్రంథములను మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగనుండును
మాకు ఆంధ్రదేశమందు సుమారు 100 ఏజన్సీలు కలవు

సీతారామగానసభ తెనాలి ద్వితీయ వార్షికోత్సవము 26 వ సభ. 28 8 49 తాలూకా హైస్కూలులో మహారాజపురం విశ్వనాథ అయ్యరు గాత్రం లాల్ గు వెంకట్రామశాస్త్రి ఫిడేలు, టి రామస్వామి మృదంగం
ఈ 3; 2; 1 8 0.

శబ్దార్థదీపిక రూ 4/-
(15 000 పదములు గల 560 పుటల తెలుగు పాకెట్ డిక్షనరీ)
ఈ వెంకటశాస్త్రి అండ్ సన్సు రాజమండ్రి

ఐ జె ట మ్



గ్రామ్యాల్సు మొ॥ నేత్రరోగములకు గొప్ప కాటుక ట్యూబు రూ 2 ఏటమార్ లేబోరేటరీస్ క్యాటలాగు ఉచితము
అప్టిమర్ లో 2 పాలూరు (వైజాగ్)

సర్వమూలికా యోగమంజరి
ఈ గ్రంథరాజమునందు వ్యాధిని ముందుచెప్పి ఆ వ్యాధి జనించుటకు కారణములున్నూ వ్యాధి లక్షణములున్నూ చికిత్సలున్నూ చెప్పబడి యున్నవి ఈ గ్రంథమునందు 850 వ్యాధుల వరకు పేర్కొనబడినవి ఇందు 200 ఔషధ యోగములు వ్రాయబడియున్నవి. వెల రు 6 0 0
శ్రీ వెంకట అడ్వాన్సు ముందుగా పంపేది
కందుల వెంకట్రామయ్య రాజమండ్రి

కావలెను
క్రొత్తగా దిగుమతి అయిన మా ఫౌన్ టెన్ పెనుల అమ్మకము ద్వారా నెలకు రు 300/ మొదలు 1000/ వరకు సంపాదించ తలంచుకొన్నవారు వెంటనే నమూనాలకు ఉచిత వివరములకు వ్రాయండి
న్యూ పంజాబ్ ట్రేడర్సు పి బి 84 (డి 205) అమృతసర్.

అద్దెకు ఇవ్వబడును
మంచి ఆఫీసు అనువు, స్టెషనరీ బ్రాంచి ఆఫీసుల వగైరాలు పెట్టుకొనుటకు మదరాసు జనరల్ హాస్పిటల్ రోడ్డులో లభించును వివరములకు: బాక్సు నెం 308
కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు

అమ్మకమునకు
విజయ్ ప్రెస్, గవర్నరుపేట విజయవాడ బాలా ఉత్సవంచి వివరములకొరకు పుత్తరములు వ్రాయుచున్నారు పుత్తరములవల్ల ప్రెస్ వివిధ తెలుసుకొనుట కష్టము, గనుక వ్యయముగాదన్ని వివరములు తెలుసుకొన గోరెద
12-8 49 చిరంజాను పిల్పయ్య

టెండరు నోటీసు

ఈ దిగువ ఉదహరించిన కృష్ణా జిల్లాబోర్డు పనులకు, కృష్ణా డివిజనల్ ఇంజనీయరుగారి వల్లను ది 12 9 49 వ తేదీ సాయంకాలము 4 గంటలవరకు డివిజనల్ ఇంజనీయరుగారి ఆఫీసులో సీలు వేయబడిన టెండర్లు తీసికొనబడును

టెండరు డాక్యుమెంట్లు అనగా టెండరు ఫారము షరతులు ప్లానులు ప్రతి ఒక సకలుకు రూ 10/ లు పది రూపాయలు వంతున చెల్లించి ది 20 8 49 తేదీ తదుపరిని కృష్ణా డివిజనల్ ఇంజనీయరుగారి ఆఫీసులో పొందవచ్చును.

నెం	పని పేరు	పని సుమారు ఖరీదు	డిపాజిట్టు
(1)	బాగ ఎర ప్పాడు తమిరిశ గొర్వె వల్లి రోడ్డుమీద తమిరిశ వద్ద చంద్రాయ డ్రైను కు గుడివాడ కాల్వమీదవంతెన కట్టుటకు	రు 63 000	1 600
(2)	ఇందుపల్లి, కొల్లేరు రోడ్డుమీద 2/1 మైలులో బుడమేరుమీద వంతెన కట్టుటకు	రు 70 000	1 700

హైవేసు డివిజనల్ ఇంజనీరు ఆఫీసు, బెజవాడ 12 8.49 (సం) హెచ్ ఆర్ శాయీశ్వరావు (బై ఆర్డర్)

లండన్‌కు బర్మా విదేశాంగ మంత్రి పునరాగమనం

లండన్ అగస్టు 22—

బర్మా విదేశాంగ మంత్రి యు ఇ మౌంగ్ పదిరోజులు అమెరికాలో గడిపిన పిమ్మట నేడు విమానంలో ఇక్కడకువచ్చారు రాగానే ఈయన బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్‌ను కలుసుకున్నారు

ఈ మాసారంభంలో బ్రిటిష్ ప్రభుత్వాధికారులతో తాను ప్రారంభించిన చర్చలను ఇప్పుడు యుమౌంగ్ కతకంత కొన సాగిస్తున్నారు

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 అగస్టు 24 బుధవారం

వృథా విలంబన

కాశ్మీర్ వివాదపరిష్కార యత్నాన్ని మిత్రరాజ్యసమితి కమిషన్ విరమించబోదట తన కృషి విఫలమై పోయినట్టు అది భద్రతాసంఘానికి ఇంతలో నివేదించబోదటకూడా

ఒక కార్యానికి పూనుకున్న పిదప దాన్ని మధ్యలో విడిచిపెట్టరాదన్న పట్టుదల హర్షించదగిందే కాని, ఆ కార్యం తమద్వారా సానుకూల పడబోదని నిరూపితమైన తర్వాత కూడా దాన్ని పట్టుకుని ప్రాకులాడ్డం భావ్యం కానేరదు

వివాద పరిష్కారం ఇక కాశ్మీర్ కమిషన్‌ద్వారా అసంభవమనే పరిస్థితి ఉదయించడానికి ఆ కమిషన్ ఆదినుంచి చేస్తున్న ఒక పెద్ద పొరపాటే కారణం

నేడు చెప్పిన మాటపైనే రేపు కూడా పాకిస్థాన్ నిలబడగలదని భ్రమించడమే ఆ పొరపాటు

కాశ్మీర్‌పై దండయాత్రతో తనకు సంబంధమేలేదని ఆదిలో పాకిస్థాన్ వాదించింది ఇది సత్యదూరమని నిరూపించబడినంతనే, కాశ్మీర్‌ను ముట్టడించిన ఆజాద్ కాశ్మీర్ దళాలు మొత్తంపై తన సైనికశాఖ ఆధిపత్యం కింద లేకపోలేదని పాకిస్థాన్ బయటపెట్టింది అటుపిమ్మట మరింత విగ్గడిచేసరికి ఆజాద్ కాశ్మీర్ దళాలతోపాటు ముట్టడిలో తన సైన్యంకూడా పాల్గొన్నదని అది ఒప్పుకున్నది

ఈ ఒప్పుదల కారణంగా "వ్యవహార స్వరూపమే చాలావరకు మారి పోయింది" అని కాశ్మీర్ కమిషన్ స్వయంగా పేర్కొనవలసివచ్చింది

దీని తర్వాతనైనా పాకిస్థాన్‌తో కాశ్మీర్ కమిషన్ "మెలకువ"గా వ్యవహరించలేదు

పోయిన సంవత్సరం అగస్టు 13 వ తేదీని వివాదపరిష్కార మార్గాలను సూచిస్తూ తాను చేసిన తీర్మానంలో తాను చెప్పదలచుకున్న దాన్ని కాశ్మీర్ కమిషన్ ఖచ్చితంగా చెప్పవలసింది ఇందుకు మారుగా, పాకిస్థాన్‌ను మెప్పించగోరి కాబోలు, అది అస్పష్ట పదజాలంతో కూడిన తీర్మానాన్ని చేసింది.

ఈ దర్శ్యే పాకిస్థాన్ ఇప్పుడు తిరిగి పేచీపెట్టడానికి వీలు కలిగిస్తున్నది

ఆజాద్ కాశ్మీర్ దళాలను నిరాయుధం చేయడం విషయమై, వాటిని ఉపసంహరించడం విషయమై, ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం ఆధీనంలో గల ప్రాంతాల పరిపాలనను ఎవరికి అప్పగించాలన్న విషయమై కాశ్మీర్ కమిషన్ తీర్మానం స్పష్టంగాలేదని విమర్శించగా, అస్పష్ట విషయాలను కమిషన్ అధ్యక్షుడు ఇండియా ప్రధానికి వివరించవలసి వచ్చింది ఈ వివరణతో తనకు నిమిత్తం లేదని తీర్మాన పాఠాన్నే తాను పరిగణిస్తానని పాకిస్థాన్ ఇప్పుడు పేచీ పెడుతున్నది

ఇంతేకాదు ఆజాద్ కాశ్మీర్ దళాల విషయమై నాలుకను మరొక మడత తిప్పి, అవి తనసేనలలో ఒక భాగమే కనుక వాటిని నిరాయుధం చేసే ప్రశ్నేలేదని పాకిస్థాన్ తెగవేసి చెబుతున్నది

ఆజాద్ కాశ్మీర్ దళాలు పాకిస్తాన్ సైన్యంలో భాగమైనప్పటికీ, పోయిన అగస్టు 13 వ తేదీ తీర్మానం ప్రకారం కాశ్మీర్ గడ్డపైనుంచి వాటిని తొలగించితీరవలసిందే ఆజాద్ కాశ్మీర్ దళాలేమి, పాకిస్థాన్ సైనిక దళాలేమి కాశ్మీర్‌నుంచి ముందు వెళ్లిపోవాలనీ, సంస్థానంలో శాంతి భద్రతల రక్షణకు తగుమాత్రంగా దళాలను మిగిల్చి, మిగిలిన భారతీయ సైన్యాన్ని అటుతర్వాత ఉపసంహరించాలనీ అగస్టు 13 తీర్మానంలో—అస్పష్టంగా కాదు—విస్పష్టంగానే పేర్కొనబడింది

అయినప్పటికీ భారతీయ సైన్యం తొలగనిదే తమ సైన్యం తొలగవలసిన పనిలేదన్న విపరీత వాదాన్ని పాకిస్థాన్ ఈనాడు చెప్తున్నది

ఆదినుంచీ అసందిగ్ధంగా వ్యవహరించక, పాకిస్థాన్ ఎప్పటికప్పుడు ఏదో ఒక కొత్త పేచీపెట్టడానికి వీలు మిగల్చిన వెనక కాశ్మీర్ కమిషన్ ఇక ఏమి చేసి వివాదపరిష్కారాన్ని సాధించలేదు

ఈ విషయాన్ని మిత్రరాజ్యసమితి వర్గాలవారుకూడా గుర్తించినట్టు తోస్తున్నది లేకపోతే అడ్మిరల్ నిమిట్జ్‌ను—ముస్ముందు ప్లెబిసైట్ వ్యవహర్తగా వ్యవహరించడానికి అత్యంతరం రానీయకుండానే—ప్రస్తుత వివాద పరిష్కర్తగా పంపించడం విషయమై ఆలోచన జరుగుతున్నదని లేక్‌సక్సెస్‌నుంచి నిన్న, ఈనాడు వార్తలు వచ్చివుండేవికావు

ఇక కాశ్మీర్ కమిషన్ తన వైఫల్యాన్ని అంగీకరించడంలో విలంబన చేయడం తగదు ఈ విలంబనవల్ల కాశ్మీర్‌లో తన స్థావరాలను బలపరచుకోవడానికి పాకిస్థాన్ కోరుతున్న వ్యవధి ఇవ్వడమే కాగలదు

పండిట్ నెహ్రూ సభపై బాంబు సంఘటన

అరెస్టు చేయబడిన అయిదుగురిలోను నలుగురి విడుదల

కలకత్తా అగస్టు 23—

జులై 14 వ తేదీన బ్రిగేడ్ పెరేడ్ మైదానంలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఉపన్యసిస్తున్న సభలో బాంబు పేలిన సంఘటన సందర్భంగా పోలీసులు అరెస్టుచేసిన అయిదుగురిలోను నలుగురిని తగినంత సాక్ష్యంలేదనే కారణంపై నేడు కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు విడిచి పుచ్చారు.

అయిదవ ముద్దాయి విమల్‌కుమార చక్రవర్తి బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ అతనిపైగల ఆరోపణలనుగురించి దర్యాప్తు పూర్తిఅయ్యేవరకు రిమాండులో వుంచడానికి మేజిస్ట్రేటు ఉత్తరువు చేశారు.

జులై 14 వ తేదీన అరెస్టులో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌పై రివాల్వరు కాల్పులు జరిగిన సంఘర్షణగా అరెస్టు చేయబడిన ముగ్గురు వ్యక్తులను ఇంకా మేజిస్ట్రేటు విచారించవలసి వున్నది వీరిలో ఒకరిపేరు మృణాళకాంత చటర్జీ ఈయనవద్ద రివాల్వరు అనేక తూటాలు వుండగా పోలీసులు అరెస్టు చేశారని చెప్పబడుతున్నది ఆయన తన నేరాన్ని అమోదిస్తూ మేజిస్ట్రేటుకు ఒక స్టేటుమెంట్ యిచ్చాడు

"టాంగా టాక్సీ"

చెన్నపురిలో నడిపించడానికి శ్రీ గోపాలరెడ్డిగారి ఆలోచన

మద్రాసు అగస్టు 23—

చెన్నపురిలో "టాంగా టాక్సీ" లను నడిపే విషయమై తాను ఆలోచిస్తున్నట్టు నేడు ట్రాన్స్‌పోర్టు శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు పత్రికా విలేఖరులతో అన్నారు

ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శ్రీ వెదిగళ్ళ హనుమంతరావునాయుడు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మిస్టర్ పి సి మాథ్యూస్ ఇటీవల ఢిల్లీ వెళ్ళినపుడు టాంగాటాక్సీలు నడిపే విధానాన్ని వారు పరిశీలించినారని కూడా శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు

ఈ టాంగాలో డ్రైవర్ గాక నలుగురు కూర్చోడానికి వీలవుతుంది. ఇద్దరు ముందు ఇద్దరు వెనకల కూర్చోవలసి వుంటుంది దీనిని మోటారుసైకిల్ లాగుతుంది

సెంట్రల్ స్టేషన్ కేంద్రంగా సర్వీసు నడపాలని నాలా ట్రాన్స్‌పోర్టుశాఖ ఆలోచిస్తున్నట్టు మంత్రి వెల్లడించారు

బస్సు ఎక్కినతరువాత అయిదు నిమిషాల లోగా టిక్కెట్టు కొనుక్కోవాలనే నిబంధన ప్రయాణీకులకుగలదనే నియమం పెట్టాలన్న ఉద్దేశ్యం విరమించబడిందట దీన్ని అమలు జరపడం అసంభవంకావడమే దీనికి కారణంట

మద్రాసు అగస్టు 23—

అమెరికా రాయబారి లాయ్ హెండర్సన్ విమానంమీద బెంగుళూరు వెళ్లారు.

• • •

బర్మాలో ఇండియా ప్రతినిధి మిస్టర్ [illegible] రంజన్ నేడు విమానంమీద కలకత్తా వెళ్లారు.

1 వ పేజీ తరువాయి

పబ్లిక్ సర్వీసులు

సమర్పించాలని ఏయే సందర్భాలలో కమిషన్ సలహాలను ప్రభుత్వం పాటించేదో లేదో అందుకుగల కారణాలను పేర్కొంటూ అధ్యక్షుడైతే పార్లమెంటుకు గవర్నరు రాష్ట్రశాసనసభకు ఆ నివేదికను సమర్పించవలసి వుంటుందని సూచిస్తూ 288—ఎ అనే కొత్త సూత్రం ప్రతిపాదించబడినది

288 వ సూత్రం రెండవక్లాజును తొలగించాలని శ్రీ జస్పత్‌రాయ్ కపూర్ సవరణ ప్రతిపాదించారు అదే సెక్షన్ మూడవక్లాజును తొలగించాలని సర్దార్ హుకుం సింగ్ కోరారు

నెలకు రూ 250 లు జీతానికి పైబడిన ఉద్యోగులను రాష్ట్రప్రభుత్వాలు రూ 500 లు జీతాలకు పైబడిన ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వం నియమించేటప్పుడు విధిగా పబ్లిక్ కమీషన్లను సంప్రదించాలని శ్రీ లక్ష్మీనారాయణ సాహు ఒక సవరణ పెట్టారు

డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్ మూడు సవరణలను ప్రతిపాదించారు సివిల్ సర్వీసులకు ఉద్యోగులను నియమించేటప్పుడు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను సంప్రదించవచ్చునని సూత్రంలో పేర్కొనబడితే చాలునని ఆయన సూచించారు విధిగా సంప్రదించవలసిన ఏర్పాటు వుండరాదని లేనిచో తక్కువ విద్యగల జాతులకు ఉద్యోగాలే దొరకవని ఆయన అన్నారు సాధారణంగా విశ్వవిద్యాలయ పట్టభద్రులనే పుద్యోగాలకు నియమించడానికి సర్వీస్ కమిషన్ కృషి చేయగలదన్ని అప్పై సందర్భంలో వెనకబడిన కులాలకు తగినన్ని పుద్యోగాలు లభించవని ఆయన అన్నారు మద్రాసు రాష్ట్రంలో అనాథానిష్పత్తిని అన్నికులాలకు పుద్యోగాలు యివ్వబడుతున్నాయని కేంద్ర ప్రభుత్వం యితరరాష్ట్రాలు ఈ విధానాన్నే అవలంబిస్తే వుచితంగా వుంటుందని ఆయన సూచించారు ఉద్యోగులను ఎంచుకునేటప్పుడు ఏ కులానికి ఎన్ని పుద్యోగాలివ్వాలో నిర్ణయించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్రశాసనసభలకు మాత్రం వుండాలన్నారు

సి పి విద్యాశాఖలో అన్ని పుద్యోగాలు ఒకే కులంచేతిలో వున్నాయని అనేక కాలంలా 90 శాతం వుద్యోగాలు ఒకే కులంవారికి లభించినాయని డాక్టర్ దేశముఖ్ పేర్కొని ఇది కులతత్వంకాక మరేమిటని ప్రశ్నించారు

మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ మూడు సవరణలు సూచించారు వుద్యోగుల నియామకం విషయంలో ప్రభుత్వాలు సర్వీస్ కమిషనను విధిగా సంప్రదించడం అవసరమని ఆయన చెప్పారు కాని వెనుకబడిన జాతులకు తగినన్ని వుద్యోగాలు లభించే విధంగా నిబంధనలను సవరించడం కూడా అవసరమన్నారు

287 వ సూత్రాన్ని గురించి ప్రస్తావించి ఈ సూత్రం క్రింద లిమిటెడ్ కంపెనీలలో వుద్యోగులను నియమించే అధికారం పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు వుండరాదని మిస్టర్ నజీరుద్దీన్ పేర్కొన్నారు ప్రభుత్వం సెంట్రల్ మిక్ సహాయ సంస్థలు దామోదర వాలీ కార్పొరేషన్ మున్నగు సంస్థలకు సూత్రం వర్తించాలని 1949 బ్యాంకింగ్ కంపెనీస్ ఆక్టు 1913 ఇండియన్ కంపెనీల యాక్టుల క్రింద నెలకొల్పబడిన లిమిటెడ్ కంపెనీలకు బ్యాంకింగు సంస్థలకు ఈ సూత్రం వర్తింప చేయడం ఎంతమాత్రం న్యాయంకాదని ఆయన వాదించారు

ప్రభుత్వాలే కాకుండా సర్వీస్ కమిషన్లుకూడా పార్లమెంటుకు, శాసన సభలకు సాంవత్సరిక నివేదికలను వివరాలతో సమర్పించాలని శ్రీ ఆర్ కె సిద్వా సూచించారు లేకపోతే కమిషను అభిప్రాయం స్పష్టంగా తెలుసుకోవడానికి వీలుండదని అన్నారు

వెనుకబడిన జాతులంటే ఏవో నిర్వచించబడాలని సర్దార్ హుకుంసింగ్ వాదించారు ఆర్థికంగాను విద్యా విషయకంగాను వెనుకబడివున్న కులాలన్నీ ఈ తెగలో చేర్చబడాలని ఆయన కోరారు.

ఉద్యోగనియామకాలు (ట్రాన్స్ఫర్) తదితర చర్యలు మున్నగు సందర్భాలలో ప్రభుత్వాలు విధిగా సర్వీస్ కమిషనను సంప్రదించాలని శ్రీ లక్ష్మీనారాయణ సాహూ సూచించారు లేకపోతే పక్షపాత బుద్ధితో మంత్రులు తీసుకునే చర్యలను నివారించడం సాధ్యంకాదన్నారు

సవరణల ప్రతిపాదన పిమ్మట శ్రీ హెచ్ వి కామత్ చర్చను ప్రారంభించారు. ప్రస్తుతం ప్రతిపాదించబడిన సూత్రాలు లోగడ వాటికంటె బాగున్నాయని ఆయన సంతృప్తి వెలిబుచ్చారు ఉద్యోగాల విషయంలో కులమతవివక్షత లేకుండా ప్రజలందరికి సమానావకాశాలు వుండగలవని లోగడ ఆమోదించబడిన 10 వ సూత్రంలో పేర్కొనబడినదని ఇప్పుడు డాక్టర్ దేశముఖ్ ప్రతిపాదించిన సవరణ అందుకు భిన్నంగా వున్నదని ఆయన పేర్కొన్నారు అనవసరమైన కులాలంతో రాజ్యాంగచట్టం పెరిగిపోతున్నందుకు ఆయన విచారించారు రాజ్యాంగ చట్టం అమలులోకి రాకముందు నుంచి సర్వీస్ కమిషన్ మాటకు ప్రభుత్వం విలువ యివ్వాలని కోరారు

పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల అర్హతలు

285 వ సూత్రానికి రాజ్యాంగపరిషత్తు సమ్మతి

న్యూఢిల్లీ అగస్టు 22—

యూనియన్‌కు రాష్ట్రాలకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకానికి సంబంధించిన 284 వ సూత్రాన్ని రాజ్యాంగ పరిషత్తు చర్చించి అమోదించిన సంగతి ఆంధ్రప్రభ పాఠకులకు విదితమే

ఇంక పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల అర్హతలు, యోగ్యతలు విధులు వారు తప్పుచేసినప్పుడు ప్రభుత్వం తీసుకొనదగు చర్యలను గురించిన వివరాలతో వున్న 285 వ క్లాజుకో నాలుగు నూతన సూత్రాలను డాక్టర్ అంబెడ్కర్ తదుపరి చర్చకు ప్రతిపాదించారు

ఈ నాలుగు నూతన సూత్రాలను గురించి వివరిస్తూ డాక్టర్ అంబేడ్కర్ ఈ కింది విషయాలను స్పష్టపరిచారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యత్వపు కాలపరిమితి ఆరు సంవత్సరాలని నిర్ణయం జరిగింది యూనియన్ కమిషన్‌సభ్యుడు కావడానికి 65 సంవత్సరాల వయస్సు రాష్ట్ర కమిషన్ సభ్యుడు కావడానికి 60 సంవత్సరాలు వుండాలి

తప్పుగా వ్యవహరించారని ఋజువైనప్పుడు ఒక సభ్యుని తొలగించడానికే గాక దివాలా తీసినా మతి చాంచల్యంవచ్చినా ఇతర ఉద్యోగాలలో వున్నట్టు తెలిసినా సభ్యత్వపు యోగ్యత రద్దుచేయడానికి ప్రెసిడెంట్‌కు అధికారంవుంది

ఒక సభ్యుని తొలగించడానికి ముందు జడ్జీలు ఫెడరల్ కోర్టు జడ్జీల విషయంలో వలె ప్రత్యేకంగా ఎంక్వయిరీ జరగవలసి వుంటుంది కూడా సుప్రీంకోర్టు చేసే ఈ ఎంక్వయిరీ సందర్భంలో కూడా సభ్యత్వపు యోగ్యత రద్దుచేయవచ్చు

ఒకసారి సభ్యుడై ఆ కాలపరిమితి దాటిన తరువాత తిరిగి సభ్యుడుగా నియమించబడటానికి అవకాశం వుంటుంది మరొకరాష్ట్రం కమిషన్ లేదా యూనియన్ సర్వీస్ కమిషన్ సభ్యుడుగా నియమించబడటానికి అవకాశం వుంటుందికూడా

ప్రతి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లోని సభ్యులలో సగంమంది రాష్ట్రప్రభుత్వం లేక కేంద్రప్రభుత్వంలో 10 సంవత్సరాలు ఉద్యోగం చేసినవారిని నియమించితీరాలి

దీనికి శ్రీ జస్పత్‌రాయ్ కపూర్ అనేక సవరణలు ప్రతిపాదించారు అందులో ఒకటి పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులలో సగంమందిగాకుండా మూడవవంతుమందిని మాత్రమే ప్రభుత్వోద్యోగం చేసినవారిని నియమించాలనేది ఫెడరల్ కమిషన్ రాష్ట్రాలకమిషన్ చైర్మన్‌ల సమావేశ నిర్ణయం ప్రకారం తానీ సవరణ ప్రతిపాదించానని మిస్టర్ కపూర్ చెప్పారు

హోంశాఖలో ఉద్యోగుల నియామకంలో హెచ్చు సలుపుపడి లేకుండా వుండాలని తెలియజేశారు

ప్రభుత్వోద్యోగంలో హెచ్చు జీతాలు తీసుకొని పెన్షన్లు పొందినవారికి తిరిగి ఏవిధంగానో సొమ్ము ముట్టచెప్పకుండా వుండటం అవసరమని మరొక సవరణ ప్రతిపాదించారు

పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కావలసిన ఉద్యోగులను దాని చైర్మన్ నియమించడానికి అవకాశం వుండాలని పండిట్ కుంజ్రూ ఒక సవరణ ప్రతిపాదించారు

శ్రీ హెచ్ వి కామత్ నాలుగు సవరణలను ప్రతిపాదించారు ప్రభుత్వోద్యోగుల ప్రాతినిధ్యం తగ్గించేయడం రాజకీయ సంబంధమైన సానుభూతి కమిషన్ సభ్యులకు లేకుండాచేయడం తన సవరణల లక్ష్యమని చెప్పారు

డాక్టర్ పంజాబ్ రావ్ దేశముఖ్ మహాసభా శ్రీ కపూర్ సవరణలను బలపరిచారు

ప్రభుత్వోద్యోగుల ప్రాతినిధ్యం తగ్గించాలని శ్రీ బి దాస్ చెప్పారు

పిమ్మట డాక్టర్ అంబేడ్కర్ చర్చకు సమాధానంచెబుతూ కమిషన్ సభ్యులలో మాజీ ఉద్యోగులు హెచ్చుగా వుండరాదని కమిషన్ సభ్యులు గౌరవనీయమైన పదవులలో కూడా వుండరాదని కమిషన్ కార్యాలయోద్యోగుల నియామకం స్వయంగా జరగాలని సభ్యులు సూచించారని అన్నారు

ప్రభుత్వానికి కావలసిన ఉద్యోగులను ఎన్నిక చేయడంలో అనుభవమేయున్న మాజీ ఉద్యోగులు కమిషన్‌లో హెచ్చుగా వుండవలసిందేనని అన్నారు అలాగే కమిషన్ సభ్యులకు అధికారవరాల వల్లికి బాధ లేకుండా చేయాలని తాము తగు సూచనలు చేశామని అన్నారు

పిమ్మట శ్రీ కపూర్ పండిట్ కుంజ్రూ తమ సవరణలను ఉపసంహరించుకున్నారు మిగిలిన వారి సవరణలు త్రోసివేయబడినవి డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదనలు అమోదించబడినతో సభ రేపటికి వాయిదా వేయబడింది.

సాంకేతిక విషయాలలో ఇండియాకు అమెరికా సాయం

—లభించగలదని హెండర్సన్ విశ్వాసం

మద్రాసు అగస్టు 23—

"బలహీనదేశాలకు ప్రెసిడెంట్ ట్రూమన్ చతుస్సూత్ర ప్రణాళిక ప్రకారం ఇండియాకు టెక్నికల్ సహాయంఅవసరమవునన్న నిర్ణయంజరిగేపక్షంలోను ఇండియా కోరుకున్న సహాయం సమయానుకూలమైనదని అమెరికా ప్రభుత్వం గుర్తించిన పక్షంలోను ఇండియాకు ఏ విధమైన వ్యయంలేకుండానే ఆ సహాయం జరగగలదని నాకు నమ్మకం వుంది" అని అమెరికా రాయబారి లాయ్ హెండర్సన్ గత రాత్రి రోటరీ క్లబ్బు విందులో మాట్లాడుతూ చెప్పారు

ప్రధాని పండిట్ నెహ్రూ అమెరికా పర్యటనను గురించి మిస్టర్ హెండర్సన్ కింది విధంగా ప్రస్తావించారు:—

మీ ప్రధాని మాదేశం ఎప్పుడు రాగలరా అని ఆతురతతో ఎదురుచూస్తున్నాం ఇండియా అమెరికాలమధ్య మరింత సన్నిహిత సంబంధం నెలకొనడంలో పండిట్ నెహ్రూ అమెరికా పర్యటన ఇతోధికంగా తోడ్పడగలదని మేము భావిస్తున్నాం అమెరికనుల అభిమానాన్ని ఆయన చూరగొన్నంతగా మరెవ్వరూ చూరగొనలేదని నా అభిప్రాయం ఆయనను ఎన్నడు చూడగలమా అని అమెరికన్ ప్రజానీకం ఉత్సాహంతో వేచివున్నది పండిట్ నెహ్రూ అమెరికా పర్యటన అనేక ప్రాంతాలలో ఆయన సందర్శనం ఉపన్యాసాలు ఇండియా సమస్యలపట్ల అమెరికన్ ప్రజానీకంలో మరింత ఆసక్తిని రేకెత్తించగలవని భావిస్తున్నాను ఈ ఆసక్తి నేడే హెచ్చుగా వున్నదికూడా

ఈ సమస్యనుంచి ఇండియా సమస్యలపట్ల అమెరికా విదేశాంగ కార్యాలయంవారు ఏవిధంగా శ్రద్ధ వహిస్తున్నదీ మిస్టర్ హెండర్సన్ వివరించారు. అమెరికా విదేశాంగ కార్యాలయంలో ఇండియా వ్యవహారాల పరిశీలనకు ఒకేవ్యక్తి వుండేవారని ప్రస్తుతం ఎనిమిదిమంది ప్రత్యేకంగా ఇండియా సమస్యలను ప్రతినిత్యం పరిశీలిస్తున్నారని ఇతర ప్రభుత్వ శాఖలలో కూడా ఇండియా సమస్యలను గురించి ప్రత్యేకశ్రద్ధ తీసుకొనేవారు కొందరు వున్నారని తెలియజేశారు

ఇండియా శక్తిసామర్థ్యాలు ప్రపంచశాంతికి మేలుచేయడంలో తోడ్పడగలవని మేము విశ్వసించి దానికి సహాయకారిగా వుండాలని ఆశిస్తున్నాం అయితే మా సహాయం లేనిదే ఇండియా పురోభివృద్ధి చెందదని దీని భావంకాదు స్వతంత్రదేశం నూతన జీవితాన్ని ప్రారంభించిన సందర్భంలో సహకరించడం మంచిది చేకూర్పగలదని మేము అనుకుంటున్నాం"

తాను దక్షిణాదికి రావడం ఇదే ప్రథమమైనా ఈ ప్రాంతీయ అనేకులతో తనకు పరిచయం వున్నదని అమెరికాలో వుండగాకూడా ఇండియా నుంచి వచ్చే ప్రతి ప్రతినిధివర్గంలోనూ కనీసం ఒక్కరైనా తెలిసినవారు వుంటున్నారని అన్నారు

ఈ విందులో తనకు చూపబడిన గౌరవానికి అభినందనలు తెలియజేశారు తరువాత సభ్యులు అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు

రోటరీక్లబ్ అధ్యక్షుడు మిస్టర్ ఎ సింక్లేర్ రోడ్ అమెరికన్ రాయబారికి ఆహ్వానం చెప్పారు మిస్టర్ ఎ జె బాయిడ్ అభినందనలతో సమావేశం ముగిసింది

నేటి ఉదయం గవర్నమెంటు హౌస్‌లో మద్రాసు [illegible] జనరల్ ఎస్ బి ఎస్ నాయర్‌ను మిస్టర్ హెండర్సన్ కలుసుకున్నారు ఈయనవెంట మద్రాసులో అమెరికన్ ప్రతినిధి మిస్టర్ రాబర్టు బి స్టీవర్ కూడా వున్నారు

మిస్టర్ హెండర్సన్ రెండు మూడు వారాలలో తన ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడానికి అమెరికా వెళుతున్నారు

ఆసియాకు మార్షల్ ప్రణాళిక అమలు జరగబోదట

వాషింగ్టన్ అగస్టు 22—

ఆసియా మార్షల్ ప్రణాళికనుగురించి ఏవిధమైన ఆలోచన జరగడంలేదని అమెరికన్ విదేశాంగ శాఖ ఉద్యోగి ఒకరు నేడు ప్రకటించారు

వెనకబడిన దేశాలకు ప్రెసిడెంట్ ట్రూమన్ చతుస్సూత్ర ప్రణాళిక ప్రకారం ఆసియా దేశాలకు టెక్నికల్ సహాయం చేయడంలో పరిశీలించబడవని కూడా ఆయన అన్నారు

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ విజ్ఞప్తి

ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడిక్కడ మాట్లాడుతూ ప్రెసిడెంట్ ట్రూమన్ చతుస్సూత్ర ప్రణాళికవలన వెనకబడిన దేశాల ప్రజల జీవనప్రమాణాలు హెచ్చు కాగలవని దానివలన ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తి నిరోధం జరగగలదని ప్రకటించింది

ప్రత్యేకవ్యక్తులతో కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ సిస్టమువారు జరుపుతున్న అనధికార ఇంటర్వ్యూలో శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ ఇలాచెప్పినట్లు అమెరికన్ ప్రభుత్వం సమాచారశాఖవారు తెలియజేస్తున్నారు

ఇండియాలో నేడు ప్రజాప్రభుత్వంవున్నా స్వాతంత్ర్యపోరాటం సందర్భంలో ప్రజలు వోటుకోసం పోరాడారు కాదు ఆత్యజీవితావసర వస్తువులను అదనంగా ఆహారం, వస్త్రం వగైరాలను ప్రభుత్వం చేకూర్చలేనప్పుడు పురోభివృద్ధి సుసాధ్యంకాదు ఆర్థిక క్లిష్టత, అందోళనకర పరిస్థితులు వున్నచోట కమ్యూనిజం వ్యాప్తి సత్వరం జరగగలదు గనక, ఈ ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొనడానికి మేము సత్వరం సహాయం చేయవలసి వుంటుంది."

మలయాలో భారతీయులకు విద్యా సౌకర్యాలు

ప్రభుత్వ వార్షిక నివేదిక వివరాలు

కౌలాలంపూర్ అగస్టు 21—

మలయాలోని భారతీయ ప్రాథమిక పాఠశాలలో బడిపిల్లల సంఖ్య గత రెండు సంవత్సరాలనుంచి ఎదుగుబొదుగు లేకుండా వుండటానికి గత మహాయుద్ధంలో జపాన్‌వారు వేసిన సియాం బర్మా రైల్వేపై అనేకమంది భారతీయులు మరణించడమే ప్రధాన కారణమని నేడు మలయా ప్రభుత్వం ప్రకటించింది

1948 వ సంవత్సరపు ప్రభుత్వ వార్షిక నివేదికలో ఇంకా యీ కింది వివరాలు తెల్పబడ్డాయి

"చెన్నరాష్ట్రంనుంచి మలయాకు భారతీయ కార్మికులు వారి కుటుంబాలు వలసరావడం నిలిచిపోయినందునకూడా ఈ పరిస్థితికి మరొక ముఖ్య కారణం

"1948 లో మలయాలోని భారతీయ ప్రాథమిక పాఠశాలలోగల విద్యార్థులసంఖ్య 50 000 మలయాలోని మొత్తం 5,31 000 మంది భారతీయులున్నారు, ఈ సంఖ్యలో సింగపూర్ లోని జనాభా చేర్చబడలేదు

"రబ్బరు తోటలలో పిల్లలకుకూడా మంచి కూలి లభిస్తున్నందున భారతీయ కార్మికులు తమ పిల్లలను పాఠశాలలకు పంపడానికి సుముఖంగా లేరు పాఠశాలల అభివృద్ధిపరచడానికి ఇది ఒక అంతరాయంగా వుంటున్నది అంతేగాని కమ్యూనిస్టుల [illegible] భయం దీనికి అంతగా అంతరాయం కల్పించలేదు అయితే ప్రస్తుత పరిస్థితులలో కొత్తగా పాఠశాలలలో పిల్లలను చేర్పించడానికి వారి తల్లిదండ్రులు కొంచెం వెనుదీస్తున్నారనే చెప్పవలసివున్నది

"1948 లో మలయాలో భారతీయ బాలకుల ప్రాథమిక పాఠశాలలు మొత్తం 890 పనిచేస్తున్నవి. వీటిలో 35 648 మంది విద్యార్థులున్నారు బాలికా పాఠశాలలలో మొత్తం 13 766 మంది విద్యార్థినులున్నారు"

కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టు ప్రమాదం పూర్తినివారణ

నెలరోజులలో సాధ్యమని పోలీసు ఉద్యోగి వివరణ

(మన విలేకరి)

విజయవాడ అగస్టు 23—

"మేము నిర్ణయించుకున్న కార్యక్రమం సక్రమంగా నెరవేరుతున్నది ఒక నెలరోజులలో కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టు దౌర్జన్యం పూర్తిగా అరికట్టబడగలదు గ్రామస్థులకు ఆత్మవిశ్వాసం కొంత ధైర్యం తిరిగి కలుగగలవు" అని కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంటు మిస్టర్ సి జె [illegible] "ఆంధ్రప్రభ" విలేకరితో జరిపిన ఇంటర్వ్యూలో తెలియజేశారు

కృష్ణా జిల్లాలోని కమ్యూనిస్టుల అలజడిని గురించి ఆయన యింకా క్రిందివిధంగా తెలియజేశారు:

"ఈ జిల్లాలో గత నాలుగు మాసాలుగా పోలీసు వారు తీసుకుంటున్న చర్యలఫలితంగా కమ్యూనిస్టులు [illegible] చెందుతున్నారు సకాలంలో వున్న 60 మంది కమ్యూనిస్టులు పట్టుబడ్డారు చిరిగా మరి 60 మంది ఎముల కమ్యూనిస్టులు అరెస్టు చెయ్యబడ్డారు వారివద్ద నిషిద్ధగ్రంథాలు కరపత్రాలు అచ్చొత్తించి పంపిణీచేయడంకోసం వినియోగించుకొన్న లెక్కలేనంత ప్యాక్ ప్రింట్ స్వాధీనం చేసుకోబడ్డవి

కమ్యూనిస్టులవద్దవున్న సైక్లోస్టయిల్ యంత్రాలను వారు కరపత్రాలను అచ్చువేయించే ముద్రణాలయాలను స్వాధీనం చేసుకోవడానికి పోలీసులు తీవ్రంగా కృషి చేస్తున్నారు

ప్రభుత్వాన్ని పోలీసులను కాంగ్రెసువారిని దూషిస్తూ కమ్యూనిస్టులు ప్రచురించే కరపత్రాలు దొరికినా అవి విలేఖరి అనుగా కమ్యూనిస్టులు ఒకచోట నిలకడగా ఉండలేకపోతున్నారనీ అరడునెల కరపత్రాలను అచ్చువేయించడం వారికి సాధ్యపడ్డంలేదనీ ఆయన తెలియజేశారు సకల కొంత కమ్యూనిస్టులు కమ్యూనిస్టు పార్టీకి [illegible] ఆ విషయం పోలీసులకు కాంగ్రెస్ వారికి తెలియజేస్తున్నారని కూడా ఆయన చెప్పారు.

అబ్దుల్లా రాజుతో బెవిన్ సమావేశం

అరబ్ పాలస్తీన విలీనీకరణ విషయమై చర్చ

లండన్ అగస్టు 22—

బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ నేటి సాయంకాలం జోర్డాన్ రాజు అబ్దుల్లాను ఆయన బసచేస్తున్న హోటల్‌కువెళ్లి కలుసుకుని గంటన్నరసేపు సంభాషించారు ఉభయ సంభాషణలు అత్యంత సౌమ్యంగా సుహృద్భావపూర్వకంగా కొనసాగినవని సమావేశానంతరం ఆయన తెలియజేశారు

చర్చలలో అబ్దుల్లారాజు ప్రధానమంత్రి రక్షణమంత్రి కూడా పాల్గొన్నారు అరబ్ పాలస్తీనాను జోర్డాన్‌లో విలీనం చేయడం విషయమై జోర్డాన్ పైని గురించి మిస్టర్ బెవిన్ ప్రధానంగా చర్చించి వుంటారని ఇద్దరి పరిశీలక వర్గాలవారు విశ్వసిస్తున్నారు

జాపనీస్ నగరంలో కొరియన్ల కొట్లాట

టోకియో అగస్టు 22—

కొరియనులు పశ్చిమ జపాన్ రేవునగరం షిమోనోసెకి లో [illegible] రావడం, బయటకు వెళ్ళడం నిషేధించబడ్డాయి కనిపించడంతో జరిగిన కల్లోలంలో నుగురు కొరియనులు మరణించడంతో పైవిధంగా ఉత్తరువు చెయ్యబడింది.

నగరంలో పోలీసువారు తీవ్రంగా బందోబస్తు చేస్తున్నారు.

నగరం ఉత్తర దక్షిణ భాగాలలోగల కొరియనుల మధ్య పేచీ కారణంగా గతవారం కొట్లాటలలో పాల్గొన్నవారిని అరెస్టుచెయ్యడానికి పోలీసువారు తీవ్రకృషి చేస్తున్నారు నేటి ఉదయంవరకు 94 మంది అరెస్టు చెయ్యబడ్డారు

గతవారంలో జరిగిన కొట్లాటలు పిమ్మట తిరిగి అల్లరులు జరగలేదని తెలుస్తున్నది

చిత్రకారులకు ఢిల్లీ ప్రోత్సాహం

కలకత్తా అగస్టు 23—

గ్రామీణ జీవితాన్ని ప్రస్ఫుటింపజేసే చిత్రాలకు ఇండియా ప్రభుత్వం యిచ్చే స్కాలర్షిప్పుల కొరకు నూరుమంది యువక చిత్రకారులు పోటీచేస్తున్నారు

గ్రామీణ జీవితాన్ని చిత్రించగలిగిన 35 సంవత్సరాలలోపు వయస్సు గలిగిన ఎనిమిది మంది చిత్రకారులకు ఒక్కొక్కరికి రు 2 500 స్కాలర్షిప్పు ఇవ్వాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ సహాయం పొందిన చిత్రకారులు మూడు నెలలపాటు గ్రామాలలో వుండవలసిన అవసరం వుంది కూడా బహూకరించబడిన చిత్రాలను అఖిల భారత చిత్రకళా ప్రదర్శనంలో ప్రదర్శిస్తారు కూడా.

లక్నో అగస్టు 23—

యు పి కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ మోహన్‌లాల్ గౌతమ వచ్చేనెల రెండవ తేదీన ఇంగ్లండ్‌నుంచి బయలుదేరి స్టాక్‌హోం వెడతారు అక్కడ జరుగు ఇంటర్ పార్లమెంటరీ సమావేశంలో ఇండియా పార్లమెంటుకు ఆయన ప్రాతినిధ్యం వహిస్తారు తరువాత ఆయన ఐరోపా మొదలగు దేశాల పర్యటనచేసి నవంబరు మొదటివారంలో ఇండియాకు తిరిగి రాగలరు.



హాలెండ్‌లో ఇండియా రాయబారిగా నియమించబడిన శ్రీ మోహన్ సిన్హా మెహతా గత అగస్టు 16 వ తేదీన తన నియామకపత్రాలను హాలెండ్ రాణి జూలియానాకు సమర్పించడానికి రాజభవనానికి వెళుతూ సైనిక వందనాన్ని స్వీకరించినప్పటి చిత్రం



పశ్చిమ యూనియన్ రక్షణదళ నాయకుల వినోదంకోసం ఏర్పాటు చేయబడిన వైమానిక ప్రదర్శనంలో "పడిపోయిన వైమానికుడు" తనను రక్షించడానికి వచ్చిన విమానంలో ఎక్కుతున్న దృశ్యం

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ

చతుర్థ సమావేశానికి ఇండియా ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ అగస్టు 22—

సెప్టెంబర్ 20 వ తేదీనుంచి లేక్‌సక్సెస్‌లో ప్రారంభంకానున్న మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నాలుగవ సమావేశానికి మిత్రరాజ్యసమితిలోని ఇండియా ఎన్నిక్షెంట్ రాయబారి సర్ బి యన్ రావు ఇండియా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించగలరని నేడు ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ ప్రకటించింది

నవనగర్ జాం సాహెబ్ బి శివరావు, లెఫ్టినెంట్ జెరోమ్ డి సౌజా శ్రీమతి సుచేతా కృపలాని గారలు నాయకా వర్గంలో సభ్యులు

డి పి కర్మార్కర్ సాలన్ చౌధురి ప్రొఫెసర్ జామియామిలియా ఇస్లామియా ఆర్ ఆ ఎస్ ధి కె నెహ్రూ ప్రత్యామ్నాయ ప్రతినిధు

ప్రముఖులు యన్ జేన్ అహ్మద్ లారు సలహాదారులు, మిత్రరాజ్యసమితి ఇండియా ప్రతినిధివర్గం ఎన్ సెక్రటరీ శ్రీ యం గోపాలమీనన్ అధ్యక్షులు— సెక్రటరీ ఎపిచెప్పారు

వాషింగ్‌టనలోని ఇండియా రాయబారి కార్యాలయం ఎన్లిక్ రిలేషన్స్ ఆఫీసు మిస్టర్ టిన్ని నాయర్ యం సుకిన్ ఎన్లిక్ రిలేషన్స్ ఆఫీసరు

ఇండియా ప్రభుత్వం విదేశాంగ శాఖలోన్నత శ్రీ టి జె నటరాజన్ ఇండియా ప్రతినిధివర్గానికి కార్యదర్శిగా వ్యవహరిస్తారు

డాక్టర్ బి. సి. రాయ్

పారిస్ అగస్టు 22—

పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి సి రాయ్ సెప్టెంబర్ ప్రారంభంలో ఇండియాకు తిరిగి వస్తారు అయన యూరప్ పర్యటనచేసిన సందర్భంలో చాలా లోతైన అంగారాయాతంలో చేపబడుతున్న మొదలుకొని కలకత్తాలో పెన్సిలిన్ ఉత్పత్తిచేసేవరకు గల అనేక ప్రాముఖ్యమైన వివరాలు గురించి అయన తెలుసుకున్నారు

పసిఫిక్ యూనియను స్థాపన సమస్య

త్వరలోనే లేక్‌సక్సెస్‌లో కొత్త సంభాషణలు జరగగలవట

మనిలా అగస్టు 22—

కమ్యూనిజం వ్యాప్తిని నిరోధించే నిమిత్తం ఆగ్నేయ ఆసియా యూనియన్ స్థాపన విషయమై ఈసారి మిత్రరాజ్యసమితి మద్దతుతో క్రొత్తగా సంభాషణలు ప్రారంభంకాగలవని తెలుస్తున్నది మిత్రరాజ్యసమితిలో ఫిలిప్పీన్స్ శాశ్వత ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ కార్లాస్ రోములో త్వరలోనే లేక్‌సక్సెస్‌కు రావడంతో ఈ సంభాషణలు ప్రారంభమౌతాయి

సెప్టెంబరులో జరగగల మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లి సమావేశాలకు జనరల్ రోములో అధ్యక్షత వహించగలరని ఇప్పటి అభిజ్ఞవర్గాలలో విశ్వసించబడుతున్నది బహుశా ఈ వారాంతంలోగా ఆయన ఇక్కడినుంచి లేక్‌సక్సెస్‌కు బయలుదేరి వెడతారు

పసిఫిక్ యూనియన్ స్థాపన సందర్భంగా జరిగిన చర్చలలో అత్యంత ప్రముఖ పాత్రను వహించిన దేశానికి ప్రతినిధి గనుక అటి యూనియన్ స్థాపనకు సుముఖంగా వున్న దేశాల నాయకులతో ఈనాడు ఆయన ఒక విధంగా అధికారాన్యాయ్యకంగానే సంభాషణలు జరపగలడని భావించబడుతున్నది

పసిఫిక్ యూనియన్ స్థాపనను కోరే దేశాలలో ఆస్ట్రేలియా కూడా వున్నది ఒకవేళ పసిఫిక్ యూనియన్ స్థాపించబడే మాట వుంటే అట్టి యూనియన్ మిత్రరాజ్యసమితి ఆధ్వర్యం క్రిందే స్థాపించబడాలని ఈ దేశం వాదిస్తున్నది

ఈ సందర్భంలో గత మార్చిలో ఫిలిప్పైన్ ప్రెసిడెంట్ ఎల్పిడో క్విరినో జనరలిస్సిమో చాంగ్‌కై షేక్ (చైనా) ఫిలిప్పీన్ దేశపు రాజధానిలో సమావేశమై జరిపిన సంప్రతింపులను గురించి చాలా చర్చ జరగగలదు ఆ సమావేశానంతరం ఈ ఇద్దరు నాయకులు కలిసి కమ్యూనిజం వ్యాప్తి నిరోధానికై దూరప్రాచ్యదేశాల ఒక యూనియన్‌గా ఏర్పడాలని ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే

అటువంటి పసిఫిక్ యూనియన్ స్థాపన విషయమై చర్చించడానికి జనరల్ రోములో బాగ్వియోలో దూరప్రాచ్యరాజ్యాల సమావేశాన్ని ఏర్పాటుచేయగలవని అనుకుంటున్నారని దక్షిణ కొరియా ప్రెసిడెంట్ సింగ్మన్ రీ అగస్టు 12 న ఒక ప్రకటన చేశారుకూడా

అయితే వచ్చే జనవరివరకు బాగ్వియోలో అట్టి సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి సాధ్యపడకపోవచ్చునని గతవారం జనరల్ రోములో ప్రకటించారు.

హేగ్ రౌండ్‌టేబుల్ సమావేశ ప్రారంభం

ఇండొనేసియాకు స్వాతంత్ర్య ప్రదానం ఆవశ్యకతను డచ్‌వారు గుర్తించనందున పరిష్కారం సంభవమట

హేగ్ అగస్టు 22—

డచ్, ఇండొనేసియా రిపబ్లికన్, ఇండొనేసియా ఫెడరలిస్టు ప్రతినిధివర్గాల రౌండ్ టేబుల్ సమావేశం ఎట్టకేలకు ఈనాడు ప్రారంభమైంది ఈ సమావేశంలో హాలెండ్ ఇండొనేసియాల సహకారం సాధ్యమో అసాధ్యమో నిర్ణయం కాగలదని భావించబడుతున్నది

డచ్ ఇండొనేసియన్ సహకారం గురించిన ప్లాను 1 47 మార్చిలో జరిగిన లింగడ్జటి ఒడంబడికలో వివరించబడింది

దీని ప్రకారం డచ్‌వారి కింద హాలెండ్ యూనియన్‌లో సర్వాధికారం గల యునైటెడ్ ఇండొనేసియా స్థాపన జరగాలి ఈ ప్లానులో పేర్కొనబడింది

ఇపాను శరణాగతి పిమ్మట రిపబ్లికన్‌లు సర్వస్వాతంత్ర్యాన్ని ప్రకటించిన ఎరిదిగా నాలుగు సంవత్సరాలపాటు ఎడతెరిపిలేకుండా జరిగిన రక్తపాతం సంఘర్షణలలో ప్రతిష్టంభన మున్నగునవి ఈ సమావేశం విజయంతో సమసిపోగలవు

డచ్ ఇండొనేసియన్ సమాధానం కోసగ జరిగే 1945 తరువాత అన్ని సందర్భాలలో కంటె ఇప్పుడే ఎక్కువ అంశాలు కలవని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు

డచ్ ఇండొనేసియన్ రిపబ్లికన్, ఇండొనేసియన్ ఫెడరలిస్ట్ వర్గాల ప్రతినిధులు విన్న వేర్వేరుగా సమావేశాలుజరిపి తమతమ ప్లానులను పూర్తిచేసుకున్నారు

సమావేశంలో అందచెయ్యడానికి రిపబ్లికన్ ప్రతినిధులు కొన్ని పత్రాలు తయారుచేశారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో పైన పేర్కొన్న మూడు వర్గాలకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు త్రైరాజ్య సంఘసభ్యులు పాల్గొనగలరు వారి సలహాదారులు నిపుణులు వర్గాలకే వుండగలరు

ఇక, కొంతై లక్షలమంది నెదర్లెండ్స్ ప్రజల సమావేశ విషయాలకై ఆతృత ఎదురుచూస్తూ వుండగలరు ఏడుకోట్లమంది ఇండొనేసియనులు ప్రపంచంలో అనేకాది ప్రజలు ఆశాజనకంగా సమావేశవిషయాలకై ఎదురుచూస్తూ వుండగలరు

ఎనిమిది వారాలపాటు జరగగల చర్చలలో యునైటెడ్ ఇండొనేసియాకు సర్వాధికారాన్ని ప్రదానంచేసే తేదీని వ్యవధి డచ్ ఇండొనేసియన్ యూనియన్ స్వభావంవిషయాలు ముఖ్యంగా తేలగలవు

తమ దేశంలో ఎన్నో విమర్శలకు గురిఅవుతున్న డచ్ మిశ్రమ మంత్రివర్గం నెదర్లెండ్స్ ఇండొనేసియన్ సహకారం సాధ్యపడగలదని నమ్ముతున్నట్లు కానవస్తున్నది.

ఇండొనేసియాకు స్వాతంత్ర్యాన్ని సత్వరమే ఇవ్వకపోతే ప్రపంచరాజ్యాలు ముఖ్యంగా ఆగ్నేయ ఆసియా రాజ్యాలు డచ్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నందువల్లనేమి ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ గత జనవరిలో ఆసియా రాజ్యాల సమావేశం జరపడంవల్లనేమి ఇండొనేసియాకు సత్వర మే స్వాతంత్ర్యాన్ని ఇవ్వవలసివున్నదని డచ్‌వారు నమ్మడానికి తప్పనిసరిఅయింది

ఇండొనేసియా కోరికలను సాధ్యమైనంత ఎక్కువగా ఆమోదించాలనే తలంపుతో రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటున్నామని డచ్‌వారు పేర్కొంటున్నారు

పాశ్చాత్య రాజ్యాలసహకారంతో యుద్ధానంతరం నూతనశకం హేగ్ సమావేశంలో ప్రారంభం కాగలదని ఆసియా యూనియన్ రాజకీయ నేతలు అమెరికన్ ప్రముఖులు ప్రపంచరాజకీయ నాయకులు ఆశిస్తున్నారు

డచ్ ఇండొనేసియన్ వివాదం పరిష్కారం కాగలదనే లండన్‌చేయుచున్న సమాచారాలన్నీ తెల్పుతున్నాయి

మూడు సంవత్సరాల ఇండొనేసియన్ స్వాతంత్ర్యం ప్రకటించబడిన అనంతరం ప్రభుత్వ మత్తు ఏర్పడినది

ఐనా దాని తను ప్రభుత్వం ఏర్పడి ఎప్పుడూ గల సంకల్పాన్ని నియమించబడినంత ఏర్పడుతుంది

ఇండొనేసియన్ రిపబ్లికన్ ప్రతినిధులు రౌండ్‌టేబుల్ సమావేశంలో కోరగలరంటూ వరిశేకలు తెలిపోతున్నారు

డచ్ ఇండొనేసియన్ యూనియన్ రూపొందడం గురించిన సమస్యమాత్రమే హేగ్ సమావేశంలో అతి విషమమైనదని వారంటున్నారు

ఇండొనేసియానుంచి డచ్ సైన్యాల ఉపసంహరణ గురించిన ప్లాను ఇండొనేసియన్ సర్వసైన్యాధ్యక్షుల కింద సైన్యాన్ని స్థాపించడం గురించిన ప్లాను సమావేశంలో తయారు చెయ్యబడవచ్చునట

న్యూగినీ భావిపై చిక్కులు రావచ్చునట

డచ్ న్యూగినీ భావి గురించికొన్ని చిక్కులు రావచ్చునని కూడా పరిశీలకులు భావిస్తున్నారు

న్యూగినీ కీకారణ్య ప్రాంతం దానిలో చాలాభాగం ఇం[redacted]శోధించబడలేదు అందుచేత ఈ భాగమంతా పరిశోధించబడడం న్యూగినీ అభివృద్ధి చెయ్యబడడం అక్కడి ప్రజల అభిప్రాయాన్ని గ్రహించడం మున్నగునవి జరిగేవరకు అది డచ్ సర్వాధికారంలో వుండాలని 1946 డిసెంబరులో వారి జరిగిన సమావేశం చర్చలలో డచ్ వారు తెల్పారు

హేగ్ చర్చలలో త్రైరాజ్య సంఘ సభ్యులు ప్రధాన పాత్ర వహించగలరట త్రైరాజ్య సంఘ నాయకుడు కోక్రాన్ గతవారంలో జూలియానారాణి సందర్శనం చెయ్యడం ఈ సందర్భంలో ముఖ్యంగా పరిగణించదగినదంటున్నారు

డచ్ ప్రతినిధివర్గానికి జోహాన్స్ మాస్సెన్ నాయకుడు విదేశాంగమంత్రి డి వి స్టికర్ మిత్రరాజ్యసమితిలో డచ్ ప్రతినిధి డాక్టర్ వాన్ రోయెన్‌లు వైస్ చెయిర్మన్‌లుగా వుండగలరు

రిపబ్లికన్‌ వైస్ ప్రెసిడెంట్ ప్రధాని అయిన డాక్టర్ మహమ్మద్ హాటా రిపబ్లికన్ ప్రతినిధివర్గానికి నాయకుడు డాక్టర్ మహమ్మద్ రోయెమ్ రిపబ్లికన్ ప్రతినిధివర్గానికి వైస్ చెయిర్మన్

ఇండొనేసియన్ ఫెడరలిస్టుల ఎక్సిక్యూటివ్ జోగ్యకర్తా సుల్తాన్ హమీద్ నాయకుడు తూర్పు ఇండొనేసియా ప్రధాని ఫెడరలిస్టు ప్రతినిధివర్గానికి వైస్ చెయిర్మన్

రిపబ్లికన్ ప్రతినిధివర్గానికి సలహా యివ్వడానికి మాజీ రిపబ్లికన్ ప్రధాని సుతాన్ షారియర్ ఈ నెలలోనే హేగ్‌కు రాగలరు

హేగ్ సమావేశానికి హాజరవుతున్న ఇంకో నలుగురు రిపబ్లికన్ ప్రతినిధులు నేడు విమానంలో హేగ్‌కు వచ్చారు

పోస్టు టెలిగ్రాఫుశాఖ రిపబ్లికన్ మంత్రి డాక్టర్ లైమెనా ఇంకా రావలసివుంది

రిపబ్లికన్ యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు కర్నల్ సిమతుపాంగ్ నాయకత్వాన ఐదుగురు రిపబ్లికన్ సైనికాధికారులు అగస్టు 27వ తేదీకి ఇక్కడకు రాగలరని భావించబడుతున్నది

ఒక వైపున చర్చలు మరొక వైపున పోరు

ఇండొనేసియాలో ఇప్పటికీ డచ్ సైనికుల ముట్టడులు

బటేవియా అగస్టు 23—

జావా సుమత్రాలలో అగస్టు 10 19 వ తేదీల మధ్య జరుగుతూ జరిగిన సంఘర్షణలలో డచ్ సైనికులు 14 మంది మరణించారని ఎవరుసు గుచ్చబడగా వారని నేడు డచ్ వర్గాల రారన్నారు

(మిగతా 7 వ కాలంలో)

టిటోపై కోమిన్‌ఫారం రాజ్యాల పగ: పదవీ భ్రష్టతకు త్వరలోనే యత్నం

లండన్ అగస్టు 22—

"యూగోస్లావియాకు క్రొత్తగా మాస్కో తెలిపిన ఆక్షేపణ మార్షల్ టిటోను పదవీభ్రష్టుణ్ణి చెయ్యడానికై కోమిన్‌ఫారం రాజ్యాలు నూతన యత్నం చెయ్యగలవనడానికి సూచన" అని నేడు పరిశీలకులు విశ్వసిస్తున్నారు

"విశ్వాస పాతకులైన యూగోస్లావ్ కమ్యూనిస్టుల తమ నాయకుని క్రోసి రాజ చెయ్యాలని నందని కోమిన్‌ఫారం రాజ్యాలు సంయుక్తంగా విజ్ఞాపన చెయ్యగలవట

టిటో అధికారానికి రాగాల ప్రమాదాలు ఇవి. టిటోను హత్య చెయ్యడం; కమ్యూనిస్టు పార్టీలో అంతర్గత దర్బారు లేవదీయడం; ప్రజలు అసంతృప్తి చెంది వున్న మాసిడోనియా మొత్తం ప్రాంతంలో గ్రీకు హెర్జెగోవినాలో గెరిల్లా యుద్ధాన్ని రెచ్చగొట్టడం

తను కోమిన్‌ఫారం రాజ్యాలతో పూర్తిగా సేకీభవిస్తున్నట్లు బాకా "సోవియట్ లేఖలో పేర్కొనబడిన్ని వరిశీలకులు ముఖ్యంగా గమనించారు ఈ లేఖనున్న కోమిన్‌ఫారం ఎనిమిదిరాజ్యాలు గల స్వతంత్ర కమ్యూనిస్టు సంస్థ అన్నమాట

కోమిన్‌ఫారం ప్రధాన కార్యాలయం గల బుకారెస్టునుండి రుమేనియన్ విదేశాంగ మంత్రి అనాపాకర్ క్రింది విధంగా ప్రకటించినదట:

యూగోస్లావియా ప్రజలకు టిటో దుండగుల సంకెళ్ళ నుంచి వెయ్యని నివసినవలసిన దగరలోనే వున్నది వారు తమ అనుభవించకుండా ఇక ఎంతోకాలం ఆలస్య కాదు"

ఈ గేడ్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ చార్లెస్ పీక్ విన్న బెల్‌గేడ్‌లో యూగోస్లావియా తన విదేశాంగ మంత్రిని సోవియట్ లేఖ సందర్భంగా కలుసుకున్నారని నేడు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి అన్నారు

యూగోస్లావియాలో సోవియట్ పౌరుల హింసించబడుతున్నారని సోవియట్ లేఖా ఆరోపించబడింది

బ్రిటిష్ రాయబారి ఈ విధంగా కలుసుకోవడం అనుమానకరమా అని ప్రశ్నించగా అదేమీ కాదని బ్రిటిష్ ప్రతినిధి చెప్పి ఇంకా క్రింది విధంగా అన్నారు:

"బ్రిటిష్ రాయబారి సర్ చార్లెస్ నుండి ఒక నివేదిక రావలసివుంది"

యూగోస్లావియాకు సోవియట్ రష్యాకు మధ్య రగిలిన అసమ్మతిలేఖలపై వ్యాఖ్యానిస్తూ ఆతడు క్రిందివిధంగా అన్నారు:

"పాశ్చాత్యరాజ్యాలు మధ్యలేఖలలో కావలసిన దొరికి ఏటికొ కానరాగలదు యూగోస్లావియా రష్యా పరస్పరారోపణలతో కొంతకాలంనుండి అసమ్మతి లేఖలను పంపుకొనడం విశేషం

లంకకు స్టర్లింగ్ సౌకర్యం

—నిరుటికంటె రెట్టింపు

లండన్ అగస్టు 22—

బ్రిటన్‌లోని తన స్టర్లింగ్ నిల్వలనుంచి గత ఏడాదికంటె రెట్టింపు హెచ్చుగా లంక ప్రభుత్వం వాడుకొనడానికి లండన్ అంగీకరించింది

బ్రిటన్—లంక స్టర్లింగ్ ఒడంబడిక వివరాలు నేడు ప్రకటించబడినవి

1950 జూన్ 30 నాటికి అంతరించే 12 నెలలు ఈ ఒడంబడిక అమలు జరుగుతుంది గత ఏడాది ఒడంబడిక ప్రకారం 500 100 స్టర్లింగులను లంకకు విడుదలచేయబడినవి కాని ఈ ఏడాది 7 00 050 స్టర్లింగులు విడుదలచేయబడినవి

లంకనుండి మూల్యంగా ఎగుమతి చేయబడు సరుకులు రబ్బరు టీ ల ధర తగ్గడమేగాక వాటిని కొనాలని చాలా తక్కువ దేశాలు కోరుతున్నందున హెచ్చు స్టర్లింగులు సేటాయించవలసి వచ్చిందని అధికారవర్గాలు తెలియచేస్తున్నవి

ఈ మొత్తంగాక లంక ప్రభుత్వానికి కావలసిన ఆహారధాన్యాల ధరలు అనుకోనంతగా పెరిగిన సందర్భంలో, ఈ పెరిగిన మొత్తం ధరకుగాను తగు సంప్రతింపులు జరిగిన పిమ్మట మరి 10 లక్షల పౌనులు వ్యయంచేయడానికి అవకాశం వుంటుందని బ్రిటిష్ కోశాంగశాఖ ప్రకటనను బట్టి తెలుస్తున్నది

నిల్వలో ఇంకా 450 లక్షల పౌనులు

లంకబ్యాంకు ఒకటవసంఖ్య ఖాతాలో (ఈ ఖాతా ద్వారానే స్టర్లింగ్ వ్యయం జరుగుతుంది) ఇంకా దాదాపు 9080 050 పౌనులు నిల్వవుంది దైనం దినవ్యవహారాలకు ఏర్పాటు జరిగిన బ్యాంకు ఖాతాలో 400 000 పౌనులు వుంచడానికి లంక అనుమతించింది వచ్చే జూన్‌నాటికి అంతరించే పన్నెండు నెలలలోనూ లంక ప్రభుత్వం అంతర్జాతీయ వాణిజ్యంలో సేకరించే మొత్తంగాక మరి అదనంగా 120లక్షల పౌనులు వ్యయం చేయడానికి వీలుంటుందికూడా

స్టర్లింగ్ ప్రాంతపు డాలర్ బంగారం నిల్వలకు కొంత మొత్తం ఇచ్చే తనకు తాను అంతర్జాతీయ వాణిజ్యంలో వ్యయంపోషకం కాగలిగిన దేశం స్టర్లింగ్ ప్రాంతంలో లంక మాత్రమే లంక అదనంగా సంపాదించే డాలర్లను స్టర్లింగ్ ప్రాంతపు విదేశమారక పొదుపు నిధికి ఇవ్వ యోగించగలదని నేటి ప్రకటనలో వుంది అయితే వచ్చే ఏడాదిలో లంక వ్యయంగా 1 00 000 డాలర్లకు హెచ్చుగా కుంటా నిల్వ చేయగలదని దానిని తన రిజర్వు బ్యాంకుకు స్థాపన జరిగినప్పుడు దాని డాలర్ బంగారం రిజర్వుగా వాడుకుంటుందనికూడా తెలుస్తున్నది

1948 లో స్టర్లింగ్ ప్రాంతపు డాలర్ల నిల్వకు లంక 60 లక్షల పౌనులు చేర్చగలిగింది దాని డాలర్ సంపాదన తగ్గడంవలన ఈ ఏడాదికూడా అంత మొత్తాన్ని చేర్చలేదని తెలుస్తున్నది. ఈ ఏడాది 30 లక్షల పౌనులనుమించి స్టర్లింగ్ ప్రాంతపు డాలర్ రిజర్వుకు చేర్చలేదని కూడా అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది

దిగుమతుల తగ్గింపుకు మంత్రివర్గ సమాలోచనలు

కొలంబో అగస్టు 22—

సాధ్యమైనంత త్వరలో దేశీయ పరిశ్రమల అభివృద్ధికై విదేశాలనుంచి దిగుమతుల తగ్గింపుకు తగు ప్రణాళిక తయారుచేయవలెనందని లంక ప్రభుత్వం ఒక మంత్రి ఉపసంఘాన్ని నియమించిందని ఆర్థికశాఖ మంత్రి జయవర్ధనే నేడు ప్రకటించారు

ఒక నెల రోజులలోగా ఈ కమిటీ కార్యక్రమం పూర్తికాగలదు లండన్ ఆర్థికసభ నిర్ణయాలు అనుసరించి ఈ కమిటీ తగు సూచనలు చేస్తుంది

గత నెల అక్టోబరు 140 లక్షల పౌనుల లోటుకాగలదని అంచనా వేయబడిందని దానిని ప్రస్తుతం 97 లక్షల పౌనులకు తగ్గించడానికి ప్రభుత్వం అనుకుంటున్నదని ఈ లోటును కూడా నిలువ నిధులనుంచి స్టర్లింగ్ ల ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని చెప్పారు

హిమాలయ పర్వత ప్రదేశంలో పెద్దభూకంపం

క్రైస్ట్ చర్చ్ (న్యూజిలాండ్) అగస్టు 22—

అతి తీవ్రమైన" భూకంపం సంభవించినట్లు తన పరిశోధనోపకరణాలు రికార్డు చేసినవని ప్రఖ్యాత సీస్మాలజిస్ట్ మిస్టర్ హెచ్ వి. షా నేడు ప్రకటించారు ఆ భూకంపం అత్యంత ఉద్ధృతంగా వున్న సమయంలో తన యంత్రాలు పనిచేయలేక కొంతవరకు పాడై పోయినవనికూడా ఆయన వివరించారు

ఈ పెద్ద భూకంపం వస్తున్న ప్రదేశానికి దాదాపు 6 000 మైళ్ళదూరంలో సంభవించిందని అది బహుశా హిమాలయ పర్వతాల తూర్పుగా వర్త తటస్థించి వుండవచ్చునని ఆయన వివరించారుకూడా

రోం రేడియో ప్రకటన

లండన్ అగస్టు 22—

నేటిరాత్రి 7 48 గంటలకు (ఇండియా కాలమానం) హిమాలయపర్వత ప్రాంతంలో టిబెట్‌కు దక్షిణంగా ఒక పెద్ద భూకంపం సంభవించినట్లు వారంలో పరిశోధనాలయంలో రికార్డు చేయబడిందని రోం రేడియో ప్రకటించింది

ఈ భూకంపం అత్యంత విధ్వంసకరంగా పరిణమించగలదని వర్ణించబడింది కూడా

మద్రాసు అసెంబ్లీ

మద్రాసు అగస్టు 23—

దీపావళి (అక్టోబర్ 24 తేదీ) వెళ్ళిన తరువాత గాని ఈసారి మద్రాసు అసెంబ్లీ సమావేశం జరిగేటం కాబోదని తెలుస్తున్నది.

టిబెట్ సరిహద్దు దగ్గరిగా చైనీస్ కమ్యూనిస్టుల ముట్టడి

కన్సు రాష్ట్రం రాజధానిపై ఫిరంగుల బారు

హాంగ్‌కాంగ్, అగస్టు 22—

చైనా వాయవ్యరాష్ట్రం కన్సులో నేషనలిస్టు సైనిక శ్రేణులను విచ్ఛేదించడానికి కమ్యూనిస్టు సేనాని జనరల్ మావో కమ్యూనలు 30 రోజుల నుంచి అగ్నివర్షం కురిపిస్తూ నేడు రాజధాని నగరం లాంచౌ మీదకు దారు పెట్టాయి

లాంచౌనగరం టిబెట్ సరిహద్దుకు కొంది మైళ్ళదూరంలో వుంది

కమ్యూనిస్టు దళాలు నగరానికి కాపుదలగా వున్న ఒక పర్వతశిఖరంనుంచి నేషనలిస్టుదళాలను పారద్రోలాయి కన్సురాష్ట్రంలో కమ్యూనిస్టు వ్యతిరేకులైన ముస్లిములకు లాంచౌనగరం దుర్గమ స్థానంవంటిది,

నేషనలిస్టు సైన్యాలకు లాంచౌనగరంతో వాయుమార్గాన రాకపోకలుకూడా తెగిపోయినట్లు ఇక్కడకు వచ్చిన వార్తలు తెల్పుతున్నవి

లాంచౌ పతనం జరిగిన సంకుల సమరంలో రెండు కమ్యూనిస్టుదళాలు తీవ్రంగా నష్టపడ్డాయని నేషనలిస్టు వర్గాలవారు అంటున్నారు

కాంటన్ దిశగా పురోగమనం

కాంటన్ దిశగా పురోగమిస్తున్న కమ్యూనిస్టు దళాలు నేడు నగరానికి 180 మైళ్ళ దూరంలో వున్నవట

జనరల్ లియు పో చెంగ్ నాయకత్వాన గల కమ్యూనిస్టు దళాలు దక్షిణ కియాంగ్సీ రాష్ట్రంలోని సిన్ ఫెంగ్‌ను పట్టుకున్నాయని తెలుస్తున్నది.

ఆగ్నేయ తీరరంగంలో కమ్యూనిస్టులు ఫుచౌకు 80 మైళ్ళ దూరాన గల అమోయ్ పైకి ముందుకు జరుపుతున్నారు

అమోయ్‌కి 40 మైళ్ళ దూరంలో గల చాన్ చౌ తిరుగుబాటు జరుగుతున్నట్లు తెలుస్తున్నది

హాంకౌ—కాంటన్ రైలుమార్గం హాంగ్యాంగ్‌కు వాయవ్యంగా 25 మైళ్ళ దూరంలోగల వాయిన్‌హో పట్టణాన్ని నేషనలిస్టు సైనికులు తిరిగి వశంచేసుకున్నారని ఒక నేషనలిస్టు ప్రభుత్వ ప్రతినిధి అన్నారు:

ఇక ఇంకా క్రిందివిధంగా అన్నారు:

"కమ్యూనిస్టు జనరల్ లియుపో చెంగ్ నాయకత్వాన గల సైన్యాలు దక్షిణ కియాంగ్సు రాష్ట్రంలోని టామింగ్‌ను బంద్ చెయ్యటానికై ఇకి క్వాంటుంగ్ రాష్ట్రం సరిహద్దుకేసిగా అక్కడినుంచి పురోగమనం జరపలేదు

సింగపూర్‌లో ఇండియా స్వాతంత్ర్య వార్షికోత్సవం

సింగపూర్ అగస్టు 21—

భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో సింగపూర్‌లోని 40 పాఠశాలలకు చెందిన సుమారు 1 800 మంది బాలబాలికలు మలయాలోని ఇండియా ప్రభుత్వ ప్రతినిధి మిశ్రా యిచ్చిన విందులో పాల్గొన్నారు ప్రస్తుతం పాఠశాలలు సెలవులైనప్పటికీ స్వాతంత్ర్య వార్షికోత్సవం నాడు పిల్లలు తమ ప్రత్యేకంగా సమావేశమైవచ్చారు వారకాలలో తెలుగుతోను తోరణములతో పుష్పమాలికలతోను అలంకరించబడ్డాయి.

పశ్చిమ జర్మనీ ఫెడరల్ ప్రభుత్వానికి ఛాన్సలర్

క్రిస్టియన్ డెమొక్రాట్‌పార్టీ నాయకులచే కోనార్డ్ ఎడినార్ ఎన్నిక

రూయెన్‌డార్ఫ్ అగస్టు 21—

క్రిందటి ఆదివారం జరిగిన పశ్చిమ జర్మనీ ఫెడరల్ ఎన్నికలలో విజయంపొందిన క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీ నాయకులు డాక్టర్ కోనార్డ్ ఎడినార్ నేడు పార్టీనాయకుల సమావేశంలో పశ్చిమ జర్మనీ ఫెడరల్ ప్రభుత్వపు మొదటి ఛాన్సలర్‌గా ఎన్నుకోబడినారు

ఈ సభలోనే బ్రిటిష్ అమెరికన్ మండలాల ఆర్థికశాస్త్రవేత్త ప్రొఫెసర్ లడ్విగ్ ఎర్‌హార్డ్ ఎక్సిమ జర్మన్ ప్రభుత్వ ఆర్థికమంత్రిగా ఎన్నుకోబడినారు

ఈనాటి నాయకులకు తాము మిశ్రమ ప్రభుత్వం స్థాపించగోరుతున్న క్రిస్టియన్ డెమొక్రాటిక్‌పార్టీ నాయకులు ప్రొఫెసర్ థియోడర్ హోయిస్ నూతన పశ్చిమ జర్మన్ ఫెడరల్ ప్రభుత్వం అధ్యక్షులుగా ఎన్నుకొనడానికి నిర్ణయించారు

క్రిస్టియన్ డెమొక్రాట్‌పార్టీ నాయకులు నేటి ఉదయం ఒక ప్రకటనచేస్తూ తాము ఏ పరిస్థితిలోనుకూడా సోషలిస్టుల మిశ్రమ ప్రభుత్వానికి సమ్మతించరని అన్నారు

న్యూఢిల్లీ అగస్టు 22—

అగస్టు 23 నుంచి రెండు నెలలపాటు ఢిల్లీలో జరగగల సమావేశాలకు విశేషంగా పిక్ కమిషనర్ నేడు ప్రకటించారు

(5 వ కాలం తరువాయి)

తమ సైనిక దళాలను కలుసుకోవడానికి ఇవ్వ తక్కువ వీలుంటుందనే రిపబ్లికన్ వాదిగాని త్రైరాజ్యసంఘం వాదగాని ఎటుపక్షంగాను తమకు ఈ సందర్భంలో సంతృప్తికరంగాలేదని రిపబ్లికన్ వర్గాలవారంటున్నారు

డచ్ సైన్యాలను ఇండొనేసియా నుండి తరలించడం సమస్యనుగురించి డచ్ రిపబ్లికన్ ప్రతినిధులు త్రైరాజ్యసంఘ ప్రతినిధులు ఈ సంవత్సరాంతంలోగా చర్చించగలరని కొత్తగా నియమించబడిన సుమాత్రా వ్యవహారాల శాఖ మంత్రి ప్రకటించాగా అన్నారు ఇకముందింతలో రిపబ్లికన్ అధ్యక్ష ప్రభుత్వ నాయకుడు.

డచ్ సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ డి హూత్ డ్జోక్జకర్తా ప్రకెట ప్రస్తుతం బోర్నియోలో వున్నారని ఇక్కడి యుద్ధవిరామంతో తమకు సంతృప్తిగా అమలు జరపబడుతుందని తెలుస్తున్నది

తూర్పు ఇండొనేసియా ప్రధాని నెదర్లెండ్స్ రాణిని సందర్శించాడట

హేగ్ అగస్టు 22—

రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనేనిమిత్తం ఇక్కడకువచ్చిన ఇండొనేసియన్ ఫెడరల్ ప్రతినిధివర్గ ఉపాధ్యక్షుడు నేడు జూలియానా రాణిని సందర్శించారు ఈయన తూర్పు ఇండొనేసియా ప్రధాని

పంచదార ధర

తగ్గింపు విషయమై ఇంకను ఒక నిర్ణయం జరగలేదట

(మన విలేకరి)

న్యూఢిల్లీ అగస్టు 22—

దేశంమొత్తంలో పంచదార ధరలు విశేషంగా పెరగడంచేత ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కోవడానికి అనుసరించదగు అనేక మార్గాలనుగురించి అగ్ర వర్గాలు చర్చిస్తున్నట్లు తెలుస్తున్నది

పంచదార ధర తగ్గి వరసంగావుండే అన్ని ప్రాంతాలకు తగినంత సరఫరా కాగలదని హామీ ఇచ్చేందుకుగాను విదేశాలనుంచి ఒక టన్ను పంచదార దిగుమతిచేయడం సముచితమని ఒక సూచన జరిగింది

తిరిగి పంచదారపై కంట్రోల్ విధించాలని మరొక సూచన జరిగింది గాని దానిని ఎవ్వరూ హర్షించినట్లు లేదు

ధర పెరగడానికి పంచదార విక్రయ యజమానుల సంఘమే (షుగర్ సిండికేట్) కారణం కనుక దానిని రద్దుచేయాలని వేరొక సూచన జరిగింది

యు పి బీహార్‌లలోని పంచదార ఫ్యాక్టరీలకు తగినంత పంచదార చెరుకు కేటాయించబడాలని కూడా సలహా ఇవ్వబడింది

ఈ సూచనలు కేవలం ప్రాథమిక దశలోనే వున్నవి ఇంతవరకు అంతిమ నిర్ణయమేదీ జరుగలేదని కూడా తెలుస్తున్నది

చెన్నరాష్ట్రంలో పంచదార రేషన్

తిరిగి అమలుజరగదని ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

మద్రాసు, అగస్టు 22—

పంచదార ధర పెరగడంతో ఏర్పడిన పరిస్థితుల పరిష్కారాన్ని గురించి ఇండియా ప్రభుత్వంతో మద్రాసు ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నది

ఇండియాప్రభుత్వం చేయగల సూచనలనుబట్టి రాష్ట్రప్రభుత్వం తగుచర్యలు తీసుకోనగలదని ఈ విషయంలో కేంద్రంనుంచి తమకు ఏవి సూచన రాలేదని ఒక ప్రభుత్వ ప్రతినిధి పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ప్రస్తుత పరిస్థితులనుబట్టి రాష్ట్రంలో పంచదార రేషన్ అమలుజరిపే సూచనలు లేవు

చెన్నరాష్ట్రంలో చెరుకుపంట పనలు అక్టోబరులో చేతికివస్తుంది దానికి ముందుగానే ప్రభుత్వం ఒక కమిషనర్‌ను నియమించి చెరుకు ధర నిర్ణయింపగా చేయవలసివుంది ఈ కమిషనర్ కింద అనేకమంది ఇన్స్‌పెక్టర్లుకూడా వుంటారు.

యూరపుకు ఆయుధాల సరఫరా

త్వరితం చేయాలని ట్రూమన్ ప్రకటన

ఫ్లోరిడా అగస్టు 22—

యూరప్‌కు ఆయుధాల సప్లయిని త్వరితం చేయవలసిందని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు అమెరికన్ కాంగ్రెసుకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ జరిగిన అమెరికన్ వర్కీస్‌మెన్ జార్జి ఉత్సవంలో మాటాడుతూ యూరప్‌కు మార్షల్ ప్రణాళిక మిలిటరీ సహాయం అనేవి ఒకే విధానానికి సంబంధించినవని అంటూ ఇలా చెప్పారు.

"మిలిటరీ దురాక్రమణ జరగగలదనే భయం వున్నప్పుడు ఆర్థిక పునరుద్ధరణ కుంటుపడుతుంది అలాంటి భయంవున్నప్పుడు సహజంగా పెట్టుబడులు పెట్టడానికి వెనకంజ వేస్తారు నూతన పరిశ్రమల స్థాపనకు జంకుతారు.

"నేటి ప్రపంచ పరిస్థితులలో ఏకాకితనం నిష్ప్రయోజనమని మనం గ్రహించాం

యునైటెడ్ స్టేట్సుకు తదితర ప్రజాస్వామిక రాజ్యాల రక్షణ అత్యవసరమని మనం గుర్తించాం

"ఉత్తర అట్లాంటిక్ ప్రణాళిక లక్ష్యం—దురాక్రమణను అరికట్టడమే దీనికి అవసరమైనదే యూరపుకు మిలిటరీ సహాయం ప్రణాళికకూడా.

ఇతరులతో సంప్రదింపులు జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో మనం మన మిత్రుల సర్వసైన్యాలను సమీకరించుకోవడంలేదు అసలు సంయుక్తంగా పనిచేసే అవసరం లేకుండా చేయడానికే మనం ఇలా చేస్తున్నాం ప్రజాస్వామిక రాజ్యాలకు దురాక్రమణ వాంఛ లేనేలేదు

ఈజిప్, ఇరాక్ ప్రధానుల సమావేశం

అలెగ్జాండ్రియా అగస్టు 22—

లండన్‌లో ఒక పక్షంరోజులు విశ్రాంతిగా గడిపి స్వదేశానికి తిరిగి వెళుతున్న ఇరాక్ ప్రధాని మార్‌లోస్ సయ్యద్ పాషా ఈజిప్టు ప్రధాని హుసేన్ సిర్రీ పాషాతో సంభాషించడంకోసం మార్గమధ్యంలో ఈజిప్టులో ఆగారు కొత్త సిరియన్ ప్రభుత్వాన్ని గుర్తించడాన్ని గురించి అరబ్ లీగ్ ప్రణాళిక వనరులను గురించి వీరు ఉభయులు చర్చిస్తారని తెలుస్తున్నది.

మద్రాసు అగస్టు 22—

అగస్టు 13 వ తేదీతో అంతరించిన వారంరోజులలోను గత వారంకంటె 4,679 టన్నులు తక్కువగా మద్రాసులో ధాన్యం సేకరించబడింది

గతవారంలో 16,266 టన్నులు సేకరించబడగా ఈ వారంలో 11,587 టన్నులు సేకరించబడినవి

రాష్ట్ర ప్రభుత్వం దగ్గర గత వారంలో 8,00,701 టన్నుల ఆహారధాన్యాలు నిల్వలో వుండగా ఈ వారాంతానికి 82,601 టన్నులు మాత్రమే నిల్వలో వున్నవి.

హైదరాబాద్ సంస్థాన విచ్ఛిత్తి సమస్యపైనే రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు: స్వామీ రామానంద

అకోలా అగస్టు 22—

హైదరాబాద్ సంస్థానాన్ని భాషాప్రయుక్తంగా విభజించి తెలంగాణాను ఆంధ్ర ప్రాంతంలోను, కర్నాటకాన్ని కన్నడరాష్ట్రంలోను, మరాఠ్వాడాను మహారాష్ట్రంలోను విలీనం చేయడమా, లేదా అనే ప్రధాన సమస్యపైనే సంస్థానంలో ఎన్నికలు జరగగలవని నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ నిజాం స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ అన్నారు

ఈ సమస్యపై ఇంతవరకు స్టేట్ కాంగ్రెసు నిర్ణయాన్ని చేయకపోయినప్పటికీ సంస్థానంలోని రాజకీయ పక్షాలన్నీ భాషాప్రయుక్తంగా సంస్థానాన్ని విచ్ఛిన్నం చేయడానికే సుముఖంగా వున్నవని వెల్లడిస్తూ స్టేట్‌కాంగ్రెసు తాలూకు రాష్ట్రీయ సంఘాలుకూడా భాషా సిద్ధాంతంపై రాష్ట్రసంఘాలను పునర్విభజించాలని సూచించినవనికూడా అన్నారు

నవంబరులో స్టేట్ కాంగ్రెస్ సమావేశం జరగగలదని అప్పుడు ఈ విషయమై రాజ్యాంగ నిర్మాణ పథకం ఆది సూచనలివ్వగలదని వివరిస్తూ భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణ సమస్యనుగురించి అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ విధానాన్నికూడా స్టేట్ కాంగ్రెస్ పరిగణించవలసి వుంటుందని అన్నారు

అయితే కొద్దిమంది వ్యక్తులు మాత్రం సంస్థానం యథాతథంగా వుండాలని ఆశిస్తున్నారని కూడా ఆయన వివరం చేశారు

కమ్యూనిస్టు దౌర్జన్యాల తగ్గుదల

సంస్థానంలో కమ్యూనిస్టు దౌర్జన్యాలు చాల వరకు నిరోధించబడినవని వివరిస్తూ మిలిటరీ ప్రభుత్వం కమ్యూనిస్టు దళాలను అరికట్టడంలో శక్తియుక్తంగా వ్యవహరించడం భూస్వామ్య సంస్కరణలను గావించి తన విధానాన్ని స్టేట్ కాంగ్రెసు ప్రకటించడం కమ్యూనిస్టుపార్టీలోనే అంతః కలహాలు బయలుదేరడం—ముఖ్యంగా ఈ మూడు కారణాలే కమ్యూనిస్టుల దౌర్జన్యాలు తగ్గిపోవడానికి కారణమని స్వామీజీ అన్నారు త్వరలోనే పూర్తిగా కమ్యూనిజం అణచు ప్రభుత్వం శక్తంగలదని తాను ఆశిస్తున్నట్లు వివరిస్తూ అయితే ఇది అతిభారతర సమస్యయని ఆమోదించారు

సంస్థానంలో శాంతిభద్రతలు నెలకొల్పడంలో మిలిటరీ ప్రభుత్వం చేసిన కృషిని హర్షిస్తూ ఈ ప్రభుత్వం అంతరించి ప్రజాస్వామిక ప్రభుత్వం అవతరించడం అత్యవసరమని కూడా స్వామీజీ అన్నారు

(యు పి ఐ పి టి ఐ)

షోయెబుల్లా వర్ధంతి

హైదరాబాద్ అగస్టు 22—

సరిగా నేటికి సంవత్సరంక్రితం హత్య గావించబడిన "ఇమ్రోజ్" పత్రికా సంపాదకుడు షోయెబుల్లాఖాన్ వర్ధంతి ఆయన సమాధివద్ద నేడు నిరాడంబరంగా జరిగింది.

షోయెబుల్లా కుటుంబీకులు మాత్రమేగాక సంస్థానంలోని హిందూ ముస్లిం నాయకులు అనేకమంది ఈ సందర్భంలో హాజరైనారు

ఇత్తెహాద్ ఉల్ ఉలేమా కార్యదర్శి మిస్టర్ అబుల్ హసన్ అధ్యక్షత్వంకింద ప్రార్థనలు జరిగినవి హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సమక్షంగా అనేక ప్రజా సంఘాల తరఫున సమాధిపై పూలమాలలు వుంచబడినవి

దబ్బుర్ బజార్‌లోని మసీదులో అగస్టు 26 వ తేదీ శుక్రవారంనాడు కొరాన్ పఠనానికి "ఏ" వార్డ్ కాంగ్రెసు కమిటీ ఏర్పాటులు చేసినట్లు ప్రకటించబడింది

వరంగల్‌జిల్లాలో శిస్తు వసూళ్ళు

హైదరాబాద్ అగస్టు 22—

వరంగల్ జిల్లా పరిస్థితులు చాలా కల్లోలితంగా వున్నప్పటికీ శిస్తు వసూలు సంతృప్తికరంగానే వున్నవని మొత్తంమీద 29,50,000 రూపాయలు వసూలు కావలసి వుండగా అప్పుడే 27,00,000 రూపాయలవరకు వసూలైందని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది

కృష్ణాజిల్లాలో నాటక ప్రదర్శనాలపై నిర్బంధాలు

మద్రాసు అగస్టు 22—

కృష్ణాజిల్లాలో వినోద ప్రదర్శనాలు జరిగే ఏ స్థలంలోనైనా సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ అనుమతి లేనిదే నాటకాలు ప్రదర్శించరాదని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది

కరపత్రంపై నిషేధం

ఇండియా కమ్యూనిస్టు పార్టీకి చెందిన కృష్ణాజిల్లా సంఘంవారు క్రిందట జూలై నెలలో "పోలీసులకు విజ్ఞప్తి" అనే శీర్షికతో తెలుగులో ప్రచురించిన కరపత్రాన్ని ప్రభుత్వం నిషేధించింది

ఢిల్లీకి చంద్రనగర్ స్వాధీనం

త్వరలోనే సంభవం

చంద్రనగర్ అగస్టు 22—

చంద్రనగర్‌పై ఇండియాకు పూర్తి అధికారం అప్పగించడానికి ఢిల్లీ పారిస్‌ల మధ్య జరిగే ఒడంబడిక వెంటనే అమలుజరపబడగలదని తెలుస్తున్నది గత శనివారంనాడు ఫ్రెంచి వలసల శాఖామంత్రి మిస్టర్ కాస్టే ఫ్లోకర్‌తో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం జరిగినదట

ఇండియాకు అమెరికా సైనిక, ఆర్థిక సహాయం

త్వరలో ప్రణాళిక సిద్ధం కాగలదని "డెయిలీ టెలిగ్రాఫ్" సూచన

లండన్ అగస్టు 22—

ఇండియాకు చెయ్యదగు ఆర్థిక సైనిక సహాయం విషయమై అమెరికా ఒక ప్రణాళికను తయారుచెయ్యుచున్నదని డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక నేడు ప్రకటించింది ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అక్టోబరులో అమెరికా సందర్శించడానికి పూర్వమే ఈ ప్రణాళిక సిద్ధంకాగలదనికూడా పేర్కొన్నది

ఆసియాలో కమ్యూనిజం విరోధానికి ఇండియా పటిష్ఠ కేంద్రంగా వుండాలని ప్రెసిడెంట్ ట్రూమన్ వాంఛిస్తున్నట్లు ఆ పత్రిక వెల్లడించింది

నల్లగొండ, వరంగల్లు జిల్లాలలో రక్షణ దళాల కాల్పులకు కొందరు కమ్యూనిస్టు ముఖ్యుల మరణం

హైదరాబాద్ అగస్టు 22—

కమ్యూనిస్టుల దౌర్జన్య దుశ్చర్యలకు స్థావరమైన నల్లగొండ వరంగల్లు జిల్లాలలో యిప్పుడు పరిస్థితులు చాలావరకు కుదుటపడినవని నిజాం మిలిటరీ గవర్నర్‌కు చేరిన తాజావార్తలవల్ల తెలుస్తున్నది

వరంగల్లు జిల్లాలో పరిస్థితి చాలా అభివృద్ధి గాంచిందని పల్లెవాసులు మిలిటరీ పోలీసు దళాలకు విశేషంగా తోడ్పడుతున్నారనికూడా వార్తలు వచ్చినవి

ఈ వార్తలు యింకా క్రిందివిషయాలు తెల్పుతున్నవి.

"గతవారంలో నల్లగొండలో ప్రశాంతంగా వున్నది. రక్షణదళాల చర్యల ఫలితంగా ప్రభుత్వ వ్యతిరేకులైన ప్రముఖ నాయకులు అదుపుచేయబడినారు వారి సానుభూతిపరులు పెక్కుమంది కూడా అరెస్టు చెయ్యబడినారు పరిస్థితి చాలా త్వరగా చక్కబడుతున్నది

"ఈ రెండు జిల్లాలలో రక్షణదళాలు జరిపిన దాడుల ఫలితంగా రాములు జగ్గయ్య అనగంటి అద్రయ్య అనే కమ్యూనిస్టు ముఖ్యులు అసువులు బాశారు ఒక కాకర్యాలో జరిగిన సంఘర్షణలో తుపాకి కాల్పులకు గురియై జనగం భద్రయ్య అనే కమ్యూనిస్టు నాయకుడు మరణించాడు

పోలీసు సైనికదళాలకు పట్టుబడిన కమ్యూనిస్టు ముఖ్యులలో క్రిందివారు కలరు

"శ్రీ ఎల్ల లక్ష్మీనరసు చారి వరదయ్య తడిగోయ వెంకటు బంకులు నరసింహయ్య చిలుకూరు నరసింహారెడ్డిగారు (పి టి ఐ)

వరంగల్లు జిల్లాలో కమ్యూనిస్టులచే నలుగురి హత్య

సికిందరాబాద్ అగస్టు 22—

గత వారంలో వరంగల్లు జిల్లాలో కమ్యూనిస్టులు నలుగురిని హత్యచేసినట్లు తెలుస్తున్నది వీరు నలుగురు ఆటపాకకు చెందిన చౌకీదార్లట

(యు పి ఐ)

బేరార్ రాకుమారునిపై హైకోర్టులో దావా

సికిందరాబాద్ అగస్టు 22—

బేరార్ రాకుమారుడు ప్రిన్స్ నవాబ్ మౌజాం జాహబహదూర్ తమవద్ద 18 లక్షల రూపాయలు బకాయిగల నగలు కొనిడబ్బు యివ్వలేదని వారిపై స్థానిక నగలవర్తకులు కొందరు హైదరాబాద్ హైకోర్టులో దావావేశారు లోగడ ఆ పైకం చెల్లించడానికి హైదరాబాద్ ప్రభుత్వం ఆమోదించిందిగాని ఇప్పుడు అది నిరాకరించింది అందువల్ల దావా వేయబడింది

కోరని కొత్త లాయర్ సూచనకు కాశిం కినుక

సికిందరాబాద్ అగస్టు 22—

షోయెబుల్లా హత్య సందర్భంగా రజాకార్ నియంత కాశింరజ్వీ మున్నగువారిని విచారిస్తున్న స్పెషల్ ట్రిబ్యునల్ కోర్టులో నేడు తలవని తలంపుగా మద్రాస్ బారిస్టర్ శ్రీ కోట సుబ్బారావుగారు రిజ్వీ తరఫున వాదించవచ్చానని ప్రకటించటంతో కొంత అలజడి జరిగింది

కోర్టువారి అనుమతికోసం శ్రీ సుబ్బారావుగారు ట్రిబ్యునల్ అధ్యక్షుడు మిస్టర్ జె ఎల్ సింహా సూచనపై అక్కడే దరఖాస్తు పెట్టుకొన్నారు

పిమ్మట శ్రీ సుబ్బారావుగారు వాదన ప్రారంభిస్తూ కాశింరజ్వీ ఒక హత్య కేసులో చిక్కుకొని వున్న కారణంచేత తన తరఫున వాదించే నిమిత్తం ఎవరిని నియమించుకోవాలో నిర్ణయించుకొనే స్థితిలో ఆయన (రజ్వీ) లేరని పేర్కొన్నారు ఆయన ఉన్మాద స్థితిలో వున్నట్లుగా ధ్వనించారు

ఈ వాదన చెయ్యగానే కాశింరజ్వీ "నేను లోనుంచోని" అనవసరమైన వ్యాఖ్య చెయ్యబడినందుకు కోర్టువారికి నిరసన ప్రకటించారు నవాబ్ అయ్యంగార్ యార్ జంగ్ ప్రభృతులు తన తరఫున చేస్తున్న వాదనలు చాలు మరొకరి సహాయం తన కవసరంలేదని వక్కాణించారు అంతట శ్రీ సుబ్బారావుగారి దరఖాస్తును ట్రిబ్యునల్ అధ్యక్షుడు కొట్టివేశారు

పశ్చిమ బెంగాలు ఎన్నికల నిమిత్తమై తయారు చేయబడుతున్న ఓటర్ల జాబితాలలో నిర్వాసితుల పేర్లు ప్రత్యేకముగా నమోదు చేస్తున్నారని ఆరోపిస్తూ బెంగాలు నిర్వాసిత సమాఖ్య కార్యదర్శి సోమవారంనాడు ఒక ప్రకటన చేశారు.

జునాఘడ్‌లో మతకలహం

గూండాల దుశ్చర్య

జునాఘడ్ అగస్టు 22—

గడచిన శుక్రవారం రాత్రి జునాఘడ్ నగరంలో మత కలహాలు ప్రజ్వరిల్లినవి అన్నింటిని ధ్వంసం చేస్తున్న జంతువులను అణచివేయవలసిందిగా సౌరాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సుకు నిరసన సూచకంగా హర్తాళ్ జరుపవలెనని వర్తకులను కొందరు రౌడీలు బలవంతం చేసినకారణంగా ఈ కలహాలు బయలుదేరినవి

సాయంకాలంపూట చెదరువాడుగా జరిగిన సంఘటనలలో ముగ్గురికి స్వల్పంగా గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది

వెంటనే మిలిటరీ సివిక్‌గార్డ్సు రప్పించబడినవి వారి తోడ్పాటుతో పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు

నగరంలో పెక్కు ప్రాంతాలలో సాయుధ రక్షకులుకూడా వుంచబడినారు

కడియాలి గ్రామంలో ఘోర దురంతం

జునాఘడ్ అగస్టు 22—

నిన్నటి రోజున కడియాలి గ్రామంలో దుండగులు కొందరిపై కాల్పులు సాగించిన ఫలితంగా కోయజాతికి చెందిన 11 మంది మరణించారు ఈ దుండగులు తిరుగుబాటుదారులైనారు ప్రభుత్వానికి సమాచారం చేరవేసేవారనే అనుమానంపై గూండాలు ఈ కాల్పులు సాగించారట.

పశ్చిమ గోదావరి జిల్లా ఎస్టేట్లు, రికార్డులు

సెప్టెంబర్ 7 వ తేదీకి కలెక్టర్‌కు అప్పగించవలసిందని జమీందార్లకు ప్రభుత్వం నోటీసు

ఏలూరు అగస్టు 22—

పశ్చిమ గోదావరిజిల్లాలోగల కొవ్వాక, పెదవేగి తంగెళ్ళమూడి ఉల్పూపురం, పోలవరం ఏ వి పటసీమ ఎస్టేటుల జమీందారులకు తమ ఎస్టేటులను వాటికి సంబంధించిన రికార్డులను మద్రాసు జమీందారీ 1948 రద్దు చట్టం సెక్షన్ 8 (హెచ్) లో ఉదహరించిన ప్రకారం రాగల సెప్టెంబర్ 7 వ తేదీని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరుగారికి లేక వారిచే నియమించబడిన ఆఫీసరుగారికి అప్పగించవలెనని తగిన సన్నాహాలను చేయవలసిందిగా మద్రాసు ప్రభుత్వం నోటీసులను జారీచేసినట్లు రూఢిగా తెలియవచ్చినది

తెలుపుచేసిన బియ్యం దగ్గర వుంచుకున్న వర్తకులకు జరిమానా

సుమారు 23 బస్తాల బియ్యం జప్తు

ఏలూరు అగస్టు 22—

ఏలూరు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ యం కరియప్పగారు ఏలూరు కాపురస్థులు వర్తకులు శ్రీ మానేపల్లి నాగేశ్వరరావు మద్ది పేరయ్యగార్లు చట్టవిరుద్ధంగా తెలుపు చెయ్యబడిన బియ్యం తమ వద్ద వుంచుకొన్నందుకు చెరి 75 రూపాయలు జరిమానా విధిస్తూ నేడు తీర్పు చెప్పారు వారివద్దనుండి 12 2/3 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకోబడ్డాయి వాటిని అమ్మగా వచ్చిన డబ్బును ప్రభుత్వం ఖజానాకు జమకట్టవలసినదని కూడా తీర్పు ఇవ్వబడినట్లు తెలియవచ్చినది

నెల్లూరు జిల్లాబోర్డుకు పోటీలేకుండా 17 మంది కాంగ్రెసు సభ్యుల ఎన్నిక

నెల్లూరు అగస్టు 22—

నెల్లూరు జిల్లాబోర్డు 52 స్థానాలకు 17 మంది కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు.

'పేదల స్థితిగతులను చక్కదిద్దడమే సోషలిస్టుపార్టీ ఆశయం'

శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారి వివరణ

(మన విలేకరి)

నిడదవోలు అగస్టు 20—

"స్వరాజ్యం వచ్చాక కాంగ్రెసు ధనవంతుల సంస్థగా మారిపోయింది పేద ప్రజల సహకారంతో అధికారానికి వచ్చిన పేదప్రజలను మరచిపోయింది పేదప్రజల తరఫున పనిచేయగలిగే సోషలిస్టుపార్టీ పనిచెయ్యదలచుకొన్నది" అంటూ 17 వ తేదీ సాయంత్రం నిడదవోలు గాంధీచౌక్‌లో జరిగిన బహిరంగసభలో ఆంధ్ర సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు ఉద్ఘాటించారు

సభకు జిల్లా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఈరంకి నారాయణమూర్తిగారు అధ్యక్షత వహించారు సభకు ముందు సోషలిస్టుపార్టీ తరఫున ఊరేగింపు జరిగింది

సభ ప్రారంభంలో ఆంధ్రోద్యమ నాయకుడు దేశభక్తకొండ వెంకటప్పయ్యగారి మృతికి సంతాపమును వెలిబుచ్చుతూ తీర్మానం చేశారు

శ్రీ ఎరమిల్లి నరసింహారావుగారు శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారిని సభికులకు పరిచయంచేస్తూ "18 ఏండ్లు కారాగారాలలో మగ్గిన కాంగ్రెసు భక్తుడు అన్నపూర్ణయ్యగారు ఆయన నేడు కాంగ్రెసుకు వ్యతిరేకంగా సోషలిస్టుపార్టీలో చేరి ఎందుకు పనిచేస్తున్నారో ఆలోచించండి" అని హెచ్చరించారు

పిమ్మట శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు తమ ఉపన్యాసంలో క్రింది విధంగా తెలియజేశారు

ఈ సోషలిస్టుపార్టీ 1934 వ సంవత్సరంలో స్థాపించబడింది ఇదివరలో కాంగ్రెసు పేదజనుల స్వాతంత్ర్యం సంపాదించాలని ఈ దేశం నుంచి బ్రిటిష్‌వారిని పారద్రోలాలని పనిచేయుటచే సోషలిస్టువారు కూడా అప్పుడు వారితో కలిసి బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఈ దేశంనుంచి వెడలగొట్టడానికి సహాయపడ్డారు. 1947 అగస్టు 15 వ తేదీని కాంగ్రెసు ఉద్దేశం ఎప్పుడైతే నెరవేరిందో ఇంక కాంగ్రెసు అన్నివర్గాల కూడిన సంస్థగా వుండవలసిన అవసరంలేదు భిన్నదృక్పథాలుగల వర్గాలవారు ఎప్పుడు ఒకే సంస్థలో వుండ నవసరంలేదు అందుచేతనే గాంధిమహాత్ముడు కాంగ్రెసును రద్దుచేసి లోకసేవాసంఘంగా మార్చాలని నొక్కిచెప్పారు

"ఇదివరలో స్వరాజ్యం వస్తే అందరికీ కూడు గుడ్డ ఉంటాయని ఉపన్యాసాలిచ్చారు కాని స్వరాజ్యం వచ్చాక అవి కరువైపోయాయి సామాన్య మానవునికి కావలసిన వసతులన్నిటిపైన అధికంగా పన్నులు వేశారు. బ్రిటిష్ ప్రభుత్వం పేద ప్రజల పొట్ట కొట్టుతున్న దర్జాము ఇప్పుడో మరి

భాషాప్రయుక్త నిర్మాణం అభ్యుదయ మార్గం కాని కాంగ్రెస్ దీనిని విస్మరించినది. ప్రభుత్వ వ్యవహారాలను పేదవారికి తెలియకుండా మాతృభాషలో చేయకుండా చేసింది సమగ్రమైన ఆంధ్రరాష్ట్రం రావాలంటే హైద్రాబాద్‌ను బద్దలుగొట్టాలి

రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినా స్వేచ్ఛా స్వాతంత్ర్యం మనకు లేదు ఇవన్నీ సాధించి పేద ప్రజలకు అండగావుండడమే సోషలిస్టుపార్టీ నిర్ణయం

అధ్యక్షులు శ్రీ ఈరంకి నారాయణమూర్తిగారు మాట్లాడినపిమ్మట నిడదవోలు పిర్కా జిల్లాబోర్డు ఎన్నికలలో సోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ కందికొండ భానుమూర్తిగారి వందనాలతో సభ ముగిసింది.

కడలూరు జైలు డిటెన్యూలు

నిరశన వ్రతం విరమించారట

మద్రాసు అగస్టు 22—

కడలూర్ జైలులో ఈమధ్య జరిగిన పోలీసు కాల్పుల వగైరాలను గురించి అధికారరీత్యా విచారణ జరగాలని కోరుతూ కొందరు కమ్యూనిస్టు ఖైదీలు ప్రారంభించిన నిరశనవ్రతం విరమింపబడింది

జైళ్ళలో కమ్యూనిస్టులు మరింత ఆందోళనకరంగా వ్యవహరిస్తే కొంపాయిలోవలి డిటెన్యూలకు జైలులో కల్పించే సౌకర్యాలను రద్దుచేస్తారా అని పత్రికా విలేకరులు నేడు మంత్రి శ్రీ మాధవమీనన్‌ను ప్రశ్నించగా అవసరమైతే తగు చర్యలు తీసుకోవడం అనేది జైళ్ళ ఇన్స్‌పెక్టర్ అభీష్టంమీదఆధారపడివుందని అయితే ఇంతవరకు సౌకర్యాలు రద్దు జరిగినట్టు తనకు సమాచారం రాలేదనికూడా చెప్పారు

నిడుబ్రోలు పంచాయితీ బోర్డు రద్దుకు ఉత్తరువు

(మన విలేకరి)

నిడుబ్రోలు అగస్టు 21—

స్థానిక సంస్థల ఇన్స్‌పెక్టర్ శ్రీ కె యస్ ఉన్నితన్ అగస్టు 8 వ తేదీనుంచి నిడుబ్రోలు పంచాయితీబోర్డు సరిగా తన పనులను నెరవేర్చుటంలేదనే కారణంవల్ల ఒక సంవత్సర కాలంవరకు సూపర్‌సీడ్ చేస్తూ ఉత్తరువులు జారీ చేశారు

సూపర్‌సీడ్ కాలానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వానిరెడ్డి రామయ్యగారిని స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు.

సుమారు సంవత్సరం కాలమునుండి 18 మంది సభ్యులకుగాను ఆయుమగురు సభ్యులే అధికారంలో వున్నారని ఈ బోర్డు సంగతి అసెంబ్లీ సభ్యులలో చర్చించబడినదని "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

గిల్టువస్తువులను తాకట్టు పెట్టి బ్యాంకి సొమ్ము హరింపజూచిన నేరం

ముద్దాయికి 150 రూపాయల జరిమానా

ఏలూరు అగస్టు 22—

ఏలూరు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ యం కరియప్పగారు ఏలూరు కాపురస్థుడు దారపు జగన్నాథం అనే అతను ఆంధ్రా బ్యాంకిలో గిల్టు కట్టుకాయలపేరు పర్యాయం బంగారునగలని చెప్పి తాకట్టుపెట్టి డబ్బు తీసుకోడానికి ప్రయత్నించినందుకు ఇండియన్ పీనల్‌కోడ్ 420 సెక్షన్ ప్రకారం 150 రూపాయల జరిమానా విధిస్తూ నేడు తీర్పుచెప్పారు జరిమానా చెల్లించనిపక్షంలో 3 మాసముల కఠినశిక్ష అనుభవించాలన్నారు.

ప్రాసిక్యూషన్‌వారి కేసు వివరాలు ఇవి:

దారపు జగన్నాథం (ముద్దాయి) అక్టోబర్ 18వ తేదీని ఒక స్త్రీని తెరగటిన బండిలో కూర్చోపెట్టి ఏలూరు ఆంధ్రాబ్యాంకికి తీసుకువెళ్ళి బండిని బయటనిలిపి అతను గిల్టుకట్టు కాయల పేరు పర్యాయములను బ్యాంకిలోకి తీసుకొనిపోయి అవనగలు బంగారపు నగలని, తనకు అర్జెంటుగా డబ్బు కావాలని అందుచేత వాటిని తనఖా ఉంచుకొని డబ్బు ఇవ్వవలసినదని బ్యాంకి ఉద్యోగులను అడిగాడట

బ్యాంకివారు నగలను తూకంవేసి ఒక ఫారం మీద సంతకం చెయ్యమని ఇవ్వగా ఆ ఫారమును ముద్దాయి బయటికి తీసుకొనివెళ్ళి బండిలోవున్న స్త్రీచేత సంతకం చేయించి తీసుకొనివచ్చి ఇచ్చాడట బ్యాంకివారు అంత ఆ నగలను ఫారమును తమ బ్యాంకి తనఖాదారువద్దకు పంపగా తనఖాదారు నగలను పరిశీలించి అవి బంగారు నగలు కావని తెలియజేసి తిరిగి నగలను బ్యాంకి పంపివేశాడట

ఇది తెలుసుకొని ముద్దాయి బ్యాంకినుండి పారిపోయినాడట గిల్టునగలను బంగారునగలని మోసం చేయుటకు ప్రయత్నించాడని అతనిపై పోలీసువారు కేసు దాఖలు చేశారు

ముద్దాయి తాను నేరం చెయ్యలేదన్నాడు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు అతనికి 150 రూపాయలు జరిమానా విధించారు

శ్రీ బడేటి వెంకటరత్నంగారు ప్రాసిక్యూషన్ తరఫున శ్రీ గుంటూరి వీరరాఘవులుగారు ముద్దాయి తరఫున వాదించారు

ధాన్యసేకరణకు గడువు పొడిగింపు

నిడుబ్రోలు అగస్టు 19—

రైతులు తమ ధాన్యాన్ని అధికారులకు అప్పగించ పెట్టే గడువు అగస్టు 15 వ తేదీనుంచి మరొక నెలరోజులకు పొడిగించారు పుట్టికి మునుపు ఒకటికి 17 అణాల చొప్పున యిస్తున్న బోనసు గడువు పొడిగించిన కాలానికి కూడా యివ్వబడుతుందట

చెన్నపురి

బర్మాలోని లంక రాయబారి మిస్టర్ సుకాంత రిపాస్‌వెకా సోమవారం ఉదయం రాత్రి వసే తంగా కొలంబో నుంచి కలకత్తా వెడుతూ చెన్నపురిలో దిగారు ఆయన మద్రాసు ప్రభుత్వానికి సోమవారంనాడు అతిధిగావుండి మంగళవారం ఉదయాన కలకత్తా వెడతారు

• • •

సోమవారం ఉదయాన ఒకవంద మంది బిచ్చగాళ్ళు జట్లు జట్లుగా బయలుదేరి ప్రధాని శ్రీ కుమారస్వామిరాజాగారింటికి వచ్చారు ప్రధాని ఊరిలో లేదని అక్కడ తెలియగా తిరిగి వెళ్ళిపోయినారు తరచు తమపై పోలీసులు పెట్టుతున్న కేసులను గురించి ప్రధానికి వినతి చేసుకోడానికి వీరు వచ్చినట్టుగా తెలుస్తున్నది

• • •

టీస్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ తె. రామస్వామి గౌండర్ ఒక నెలరోజుల సెలవు పెట్టడంచేత ఆ కోర్టుకొని కేసులను సోమవారంనాడు రెండవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ శ్రీ ఓ. ఓ. వెంకట్రామన్ విచారించారు

చెన్నరాష్ట్రానికి పెట్రోలు కోటా హెచ్చింపు

వెనకటి కంట్రోల్ ఉత్తరువులు కొన్ని రద్దు

మద్రాసు అగస్టు 22—

మద్రాసు ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి ఫలితంగా చెన్నరాష్ట్రానికి అగస్టు, సెప్టెంబరు నెలలలో అదనంగా ఎనిమిది లక్షల గాలనుల పెట్రోలు కోటా యివ్వబడింది

రాష్ట్ర ప్రభుత్వం తనకు అదనంగా 10 లక్షల గాలన్లు కావాలని కోరిందట

రాష్ట్రప్రభుత్వం దగ్గర అగస్టు నెల ప్రారంభంలో 17 లక్షల గాలన్లు నిల్వవుండగా ఆగస్టులో ఇవ్వబడిన ఎనిమిది గాలనులను మినహాయించడానికి కేంద్రం ఆమోదించింది గనక యిప్పుడు నిల్వలో 25 లక్షల గాలనులు వున్నవి.

దీని ఫలితంగా ప్రభుత్వం పెట్రోలు రేషన్ విషయంలో చేసిన మినహాయింపులు మార్పులు ఈ కింద విధంగా జరిగింది

సెప్టెంబరు ఒకటి నుంచి బస్సులకు ఇదివరకు యిచ్చే పూర్తికోటా యిస్తారు నూటికి 40 వంతుల మినహాయింపు ఉత్తరువు రద్దు జరుగుతుంది.

టాక్సీలకు నెలకు పదిగాలనుల సప్లిమెంటరీ రేషన్ యిస్తారు ఇది ఈ నెలనుంచి అమలుకు వస్తుంది

లారీలు బాడుగబండ్ల విషయంలో మార్పులు ఏమీ లేదు.

నీవు బి.ఎస్.ఎ.ను వాడిన నీవు సొమ్ముకూడ బెట్టెదవు



కొత్త బి ఎస్ ఎ "బెన్‌టమ్" 125 సిసి మోటారు సైకిలు ప్రత్యేకముగా నిర్మింపబడినది. ఒక గేలన్ పెట్రోలుతో 100 మైళ్ల ప్రయాణము చేయగలదు.

అన్ని బి. ఎస్. ఎ. మోటారు సైకిళ్ళ మాదిరిగా బెన్‌టమ్ చాల బలిష్ఠమై నమ్మకమైనది ఇది అనేక సంవత్సరములు చాల బాగుగా పనిచేయును.

బిఎస్ఏ మోటారు సైకిల్ కొనుటకు ఇది సమయము

స్టాకిస్టులు:
ది యూనియన్ కంపెనీ (మోటార్సు) లిమిటెడ్
పోస్టుబాక్సు నెం 331, మౌంటురోడ్, మద్రాసు
బ్రాంచిలు బెంగుళూరు అండ్ ఉదకమండలము.

పూవు మీ అదృష్టము చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదియు మీ సంతతిన వర్తకముగురించియు మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపై మీ కిష్టమగు ఒక పుష్పము పేరును మీ పూర్తి చిరునామాయున్నూ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుడు. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి మీకు రాబోవు 12 మాసములకు మీ అదృష్టము లాభనష్టములు జీవితమార్గము, ఏ వ్యాపారములో ... ఉద్యోగము విషయము ఆరోగ్య విషయము దేశ గమనము తీర్థయాత్రలు వివాహము స్త్రీ సుఖము సంతానము ... మొదలగువానిని గురించి ... రు 1-4-0 లకు మాత్రము వి పి గా పంపగలము (వి పి ఛార్జీలు ప్రత్యేకం) ... ఒకసారి పరీక్షించి చూడుడు

Shree Swami Satyanarain Jyotish Ashram (A P M), Hoshiarpur

యు. పి. లో వరదలు

500 గ్రామాలకు విశేష నష్టం

లక్నో అగస్టు 22—

గంగా రామ్‌గంగా ఘాగ్రా గోమతీనదులు పొంగిపొర్లి ఎడతెగని రాపడంచేత యు. పి. లోని 500 గ్రామాలకు నష్టం సంభవించింది

కాన్పూర్ వద్ద యునావో జిల్లాలోను గంగానది వరద ప్రమాదం అతి తీవ్రంగా వున్నది. పరిస్థితిని చూచేందుకై యు. పి. రెవెన్యూమంత్రి ఆ ప్రాంతాలలో పర్యటన చేస్తున్నారు. యునావో జిల్లా నుంచి వరద ప్రమాదానికి గురియైన 200 మంది ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేర్చబడినారు

ఆగ్రా దేవేరియా నైనిటాల్ జిల్లాలలో కూడా అతివృష్టివల్ల పంటలకు చాలా నష్టం సంభవించినట్లు ఇక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది

వరద బాధితులకు సహాయం చేసే నిమిత్తమై ఇప్పటికి ఒక లక్ష రూపాయలను ప్రభుత్వం శాంక్షన్ చేసింది

భద్రేశ్వర సంఘటనలు

ఒకని మరణం: 50 మంది అరెస్టు

కలకత్తా అగస్టు 22—

హుగ్లీ జిల్లా భద్రేశ్వర్‌లో విధింపబడిన కర్ఫ్యూ ఉత్తరువును తిరస్కరించినందుకుగాను నేడు 50 మంది అరెస్టు గావింపబడినారు

నిన్న అక్కడ జరిగిన సంఘర్షణలో మొత్తం 21 మందికి గాయాలు తగిలినవి. గాయాలు తగిలినవారిలో ఒకడు ఆసుపత్రిలో నేడు మరణించాడు

ప్రస్తుతం అక్కడి పరిస్థితి ప్రశాంతంగానే వున్నది. నిన్నటి సంఘటనలలో ఎంతటి నష్టం వాటిల్లినదో అంచనా వేయడానికి భద్రేశ్వర్‌కు ఒక రిలీఫ్ ఆఫీసరును పశ్చిమబెంగాల్ ప్రభుత్వం పంపించింది

రేపు ఉదయంతో కర్ఫ్యూ ఉత్తరువు గడువు పూర్తికాగలదు. కనుక ఒకవారం రోజులవరకు సాయంత్రం 6.30 గంటలనుంచి తెల్లవారుఝాము 6 గంటలవరకు కర్ఫ్యూ ఉత్తరువు విధించబడింది. రేపటినుంచి సెప్టెంబరువరకు 144 వ సెక్షన్ కూడా అమలులో వుండగలదు

వాన—విశ్వామిత్ర సృష్టి సంభవమా?

బొంబాయి అగస్టు 22—

వానలు లేక బొంబాయి తరచుగా నీటియెద్దడికి లోనుగావలసి వస్తున్నందున, మంచుగడ్డలు పొడిగా కొట్టి మబ్బులపై చల్లడంవల్ల వాన కురిపించడం ఎంతవరకు సాధ్యమనే ప్రశ్నను మునిసిపల్ కౌన్సిల్ నేడు చర్చించింది

తమ దేశంనుంచి ముస్లిందు కదలిపోగలవారి ఆస్తులపై అప్పుడే పాకిస్థాన్ కన్ను

(మన విలేకరి)

న్యూఢిల్లీ అగస్టు 22—

ఆస్తుల క్రయ విక్రయాలను నిషేధిస్తూ పాకిస్థాన్ అమలుపరచిన ఆర్డినెన్సునుంచి మినహాయింపులు కోరేవారు దరఖాస్తులు పెట్టుకోవచ్చునని పాకిస్థాన్ ప్రభుత్వం చేసిన ప్రకటన వాదం దురూహ్యమని ఇక్కడి అధికారవర్గాలలో భావిస్తున్నారు. ఈ సందర్భంలో పాకిస్థాన్ తన ఉద్దేశాలను స్పష్టంగా తెలియజెయ్యాలని ఇండియా ప్రభుత్వం కోరినట్లు తెలుస్తున్నది. పాకిస్థాన్ ప్రభుత్వం జనవరిలో చేసుకున్న ఒడంబడికకు విరుద్ధంగా తరతరాలుగా నిర్వాసితుల ఆస్తుల క్రయవిక్రయాలను నిషేధించడంవల్ల ఆ ఒడంబడిక ఆచరణలో వ్యర్థమైపోయినట్లు ఇక్కడ భావిస్తున్నారు

ఇండియాలో తమ ఆస్తులను విడిచిపెట్టిన పాకిస్థాన్ ఉన్నతోద్యోగులకు లాభం కలిగించడానికిగాని లేక ఆర్డినెన్సునుంచి మినహాయింపులు కోరుతూ దరఖాస్తులు పెట్టవలసినదిగా హిందువులను ప్రోత్సహించడానికిగాని ఈ ప్రకటన చేయబడి వుండవచ్చునని ఇక్కడ భావిస్తున్నారు. ఇలా దరఖాస్తులు పెట్టిన వారిని దేశం విడిచి పోగోరుతున్నవారి క్రింద జమకట్టి వారి ఆస్తులను కస్టోడియన్ స్వాధీనం చేసుకొనడానికి పాకిస్థాన్ ఆర్డినెన్సులో అవకాశం వుంది

ఈ విషయమై మరొక కొత్త ఒడంబడిక జరిగితేతప్ప పాకిస్థాన్ ప్రభుత్వం అంగీకరించిన అనుమానాస్పదమని ఇండియా గుర్తించబోదని తెలుస్తున్నది

సింధులో హిందువుల ఆస్తుల దోపిడి

నిర్వాసితుల ఆస్తుల ఆక్రమణ సందర్భంలో సక్కూర్‌లో ముస్లింలీగువారు హిందువులపై దాడిజరిగినట్టు అగస్టు 6 వ తేదీన షికార్‌పూర్‌లో కూడా హిందువులపై దాడి జరిగినట్లు ఢిల్లీకి వార్తలువచ్చాయి. ఈ దాడిలో అరుగురు హిందువులు మరణించారు. దాదాపు ఆస్తులు దోచుకోబడినాయి

ఆదేరోజున కరాచీలోకూడా ముస్లిం శరణార్థులు హిందువుల ఇళ్ళపైన, సత్రాలపైన దాడిచేసి వీటిలో నివసించే వారిని దౌర్జన్యంగా బయటకు నెట్టివేశారు. దాదాపు హిందువుల వస్తువులు యితర ఆస్తులను దోచుకున్నారు

ఈ విషయమై కరాచీలోని ఇండియన్ హైకమిషనర్ పాకిస్థాన్ ప్రభుత్వానికి తెలియజేసి, ఇకముందు ఇట్టి అత్యాచారాలు జరగకుండా పాకిస్థాన్ ఏమి చర్యలు తీసుకోనగలదో తెలియజేయాలని కోరినట్లు తెలుస్తున్నది.

కరాచీలో ముస్లింలకు చెందని ఆస్తులు ప్రభుత్వ స్వాధీనం

13 కంపెనీలు, 6 కారులు ప్రభుత్వం వశంచేసుకొన్నట్లు వార్త

కరాచీ, అగస్టు 22—

నేడు కరాచీలోని నిర్వాసితుల ఆస్తుల డిప్యూటీ కస్టోడియన్ "మెరీనాహోటల్"ను స్వాధీనపరచుకున్నారు. నిర్వాసితుల ఆస్తుల విషయంలో ఇండియా ప్రభుత్వం విరంతుకంగా ప్రకటిస్తున్నదని అందువలన ప్రతీకారంగా పాకిస్థాన్ ప్రభుత్వం త్వరలోనే ఒక ఆర్డినెన్సును ప్రకటించగలదని ఇక్కడ అంటున్నారు

గతవారం కరాచీలో నిర్వాసితుల కంపెనీలు 13 వ్యాపారసంస్థలను 6 మోటారు కారులను "కస్టోడియన్" స్వాధీనం చేసుకున్నారు. మరొక ఆరు ముస్లింలకు చెందని వ్యాపార సంస్థలను వాటి ఆస్తులను ఎందుకు స్వాధీనం చేసుకోరాదో తెల్పవలసిందిగా నోటీసులు జారీచేయబడినవి. మరొక 500 కంపెనీల విషయంలో చర్య తీసుకొనడానికి యోచించడం జరుగుతున్నది. వీటిలో కరాచీలో పెద్దదైన "హోటల్ పాలెస్" సేఠ్ రామకృష్ణ దాల్మియా విమానాల ఫ్యాక్టరీకూడా కలవు

రాష్ట్రంలోని యితర ప్రాంతాలలోకూడా త్వరలోనే ఈ విధానం అమలు కాగలదని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది

ఇండియాలో జరుగుతున్నదానికి ప్రతీకారంగా ఈ చర్యలు తీసుకొనడంలేదని ప్రస్తుతం అమలులోగల చట్టాలననుసరించి పూర్తి విచారణ జరిపిన పిమ్మటే నిర్వాసితుల ఆస్తులను స్వాధీనంచేసుకుంటున్నామని డిప్యూటీ కస్టోడియన్ పాకిస్థాన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేకరికి తెలియజేశారు

నిర్వాసితుల ఆస్తులను గురించి ఇండియాలో ఈ మధ్య ప్రకటించబడిన ఆర్డినెన్సువంటిదే పాకిస్థానులోకూడా ప్రకటించబడగలదని పాకిస్థాన్. రాష్ట్రప్రభుత్వాలుకూడా అదేమాదిరి ఆర్డినెన్సులు ప్రకటించడానికి వీలు కల్పించబడుతుందని తెలుస్తున్నది

కొత్త ఆర్డినెన్సులో చేర్చబడవలసిన నిబంధనలను గురించి ఈ మధ్యనే రాష్ట్ర కేంద్రప్రభుత్వం ప్రతినిధులు కరాచీలో సమావేశమై చర్చలు జరిపారు

కొండజాతి నాయకుని పెండ్లాడిన ఆంగ్లవనిత

అత్తవారింటికి ఆగమనం

జోహాన్స్‌బర్గ్ అగస్టు 22—

బెచువానాల్యాండులోని బామంగ్వాటో కొండజాతి నాయకుడు సెరెట్సిఖామా భార్య మిసెస్ రూత్ ఖామా నేడు ఆ కొండజాతివారి రాజధాని నగరమైన సెరోవే చేరింది. ఈ ఆఫ్రికన్ కొండజాతి నాయకుని వివాహం చేసుకోడానికి పూర్వం మిస్ రూత్ విలియమ్స్ లండన్‌లో టైపిస్టుగావుండేది. సెరెట్సిఖామా ఆక్స్‌ఫర్డులో విద్యార్థిగా వున్నప్పుడు వీరికి వివాహమైంది. దీనికి మొదట ఆతని జాతివారు సమ్మతించలేదు

రాజధాని నగరానికి వచ్చినప్పుడు ఈమె రాకకై ఏవి స్వాగత సన్నాహాలు చేయబడలేదు. అయితే ఈమె వచ్చిన సంగతే చాలామంది కొండజాతివారికి తెలియదుకూడా

ఇతరదేశాలలో ఇండియా వ్యయం—తగ్గింపు విషయమై నిర్ణయాలు

(మన విలేకరి)

న్యూఢిల్లీ అగస్టు 22—

విదేశాలలో ఇండియా ప్రభుత్వం వ్యయానికి సంబంధించిన బడ్జెట్ పూర్తిగా తయారైనదని తెలుస్తున్నది. వివిధశాఖల ప్రాతికం అయిదుకు కావలసిన విదేశ నాణ్యం మొత్తాల కేటాయింపుకు ఎంత ఏమాత్రం ఆలస్యం జరగదని భావించబడుతున్నది

లండన్ ఆర్థికపరమైన నిర్ణయం ప్రకారం నూటికి 25 వంతులు దిగుమతులు తగ్గించబడగలవు. పైగాకుండా విదేశ వాణిజ్యాలలో ముదరా చెల్లించవలసిన అవసరంలేకుండా చూడాలనేగాక అసలు ఇండియా ప్రభుత్వం ఆయవ్యయాలనే సరిపెట్టాలని ప్రయత్నాలు జరుగుతున్నవని బాలింగ్టాల ద్వారా తెలుస్తున్నది

ఇండియా ప్రభుత్వం బడ్జెట్లో 80 మొదలు 90 కోట్ల రూపాయలవరకు లోటు రాగలదట.

ప్రపంచ బ్యాంకి లేక అంతర్జాతీయ ద్రవ్యనిధినుండి అప్పు పొందడానికి షరతుగా ఇండియా ప్రభుత్వం తనబడ్జెట్‌ను సరిపెట్టుకొనవలెనని అంటుందనే వార్త ఒకటి ప్రచారంలో వుంది

బడ్జెట్లో ఆయవ్యయాలను సరిపెట్టవలసిన అవసరం న్యూఢిల్లీ గుర్తించిందని ప్రభుత్వంలోని వివిధ శాఖలవారు తమవ్యయంలో పురోభివృద్ధి ప్రణాళికల వ్యయంలో కూడా కొంతతగ్గింపుచేయడానికి ఆలోచనలు చేస్తున్నారని తెలుస్తున్నది

ఈ లోగా కేంద్ర ప్రభుత్వం వ్యయకర్తవ్యం మూడనెల పరిశీలన వాయిదా వేయడం జరిగింది, దీనికి కారణం ప్రతి శాఖవారు వ్యయంగా కొంత వ్యయాన్ని తగ్గింపుకొని గలరని నిర్ణయించడమేనట

బ్రిటన్ డాలర్ ఎగుమతులలో పెరుగుదల

లండన్ అగస్టు 22—

జూలై నెలలో బ్రిటన్‌నుంచి అమెరికా కెనడాలకు ఎగుమతులు హెచ్చు జరిగినవని బ్రిటిష్ వాణిజ్యశాఖ నేడు ప్రకటించింది

అంతర్జాతీయ వాణిజ్యంలో విదేశాలకు జూన్ నెలలో 540 లక్షల పౌనులు చెల్లించవలసివచ్చిందని కాని జూలైలో 130 లక్షల పౌనులమాత్రమే చెల్లించాలని తేలిందన్న వార్తకూడా నేడు అధికారవర్గాలచే ధృవపరచబడింది

క్రిప్సు అమెరికా ప్రయాణం

వాషింగ్టన్‌లో డాలర్ సంభాషణలలో పాల్గొనడానికి బ్రిటిష్ కోశాంగశాఖమంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్సు అగస్టు 31 వ తేదీన బయలుదేరి వెడతారు. అంతకు ముందు ఈ వారం అంతా స్విట్జర్లాండులోని ఒక భవనంలో విశ్రాంతి తీసుకున్నారు

సెప్టెంబరు 6 వ తేదీన ప్రారంభంకాగల ఈ సంభాషణలు ఎడవ తేదీకే ముగింపుగలదన్నవార్త కొన్నివర్గాలలో ఆశ్చర్యాన్ని కలగజేసింది. మంత్రులు ప్రధాన విషయాలను గురించి చర్చించిన తరువాత అధికారవర్గాలు వివరంగా సంప్రతింపులు జరపగలవని భావించబడుతున్నది

బ్రిటిష్ తరఫున సర్ స్టాఫర్డ్ చేయదలచిన సూచనలను ముందుగా ఆస్ట్రేలియా సమావేశమై ఆమోదించినట్లు

ఆస్ట్రేలియా [illegible] ఉగుమతిని తగ్గించుకోన్నా లేక [illegible] కొత్తవం ఇంకెట్టుకోవడానికి జరుగా డాలర్ల అప్పును చివరకు కోరుతుందని కాన్బెర్రాలోని అభిజ్ఞవర్గాలద్వారా నేడు తెలియవచ్చింది

డాలర్ల దిగుమతి తగ్గించడం వల్ల విదేశ వాణిజ్యంపైన ఎలా వుంటుందో ముందుగా పరిశీలించడం జరుగుతుందని తెలుస్తున్నది

యుద్ధ నేరస్థుడుగా మాన్‌స్టైన్ విచారణ

హిట్లర్ యుద్ధతంత్ర కార్యాలయం ప్రధాని

హాంబర్గ్ అగస్టు 23—

యుద్ధనేరస్థులను విచారణ చేస్తున్న బ్రిటిష్ కోర్టులో 17 నేరారోపణలు చెయ్యబడిన ఫీల్డ్ మార్షల్ ఎరిక్‌వాన్ మాన్‌స్టయిన్ విచారణ నేడు ప్రారంభమైంది

ఇతడు హిట్లర్ యుద్ధతంత్ర కార్యాలయ ప్రధాని. నాజీ యుద్ధనేరస్థులలో కడపటివాడు. ఇతడికి ముందు 377 మంది విచారణ చెయ్యబడినారు

ఇతడు నిన్నరాత్రి జైలులు అన్నతి గదిలో బ్రిటిష్ సైనికోద్యోగి కావలాక్రింద వున్నాడు. ఇతడు ఆత్మహత్యాయత్నం చెయ్యకుండా జాగ్రత్తవహించ బడింది

మాన్‌స్టయిన్ వయస్సు 61 సంవత్సరాలు. సోవియట్ యుద్ధఖైదీలను చాంపడం, హత్య చెయ్యడం సైనికులను పౌరులను తిండిపెట్టక మాడ్చడం యూదద్వేషవిధానంలో జనసమూహాన్ని నాశనం చెయ్యడం మున్నగు నేరారోపణలు చెయ్యబడ్డాయి

మాన్‌స్టన్ చేసిన దారుణకృత్యాలకు ఎక్కువగా గురి అయిన రష్యా పోలెండ్లు యుద్ధనేరస్థుల విచారణకు తమ ప్రతినిధులను పంపవలసిందని బ్రిటిష్‌వారు ఆహ్వానించగా వాటివద్దనుంచి ఇంతవరకు ఎట్టిసమాధానం రాలేదు

కోర్టుహాలుకు బయట రోడ్లపైనకూడా చాలామంది మిలిటరీ పోలీసులు సాధారణ దుస్తులలో గల డిటెక్టివులు కావలాకాస్తున్నారు. లోపలకు రాదలచిన వారందరినీ చాలా పరిశీలించినమీదటగాని వెళ్ళనివ్వడంలేదు.

హేగ్ అగస్టు 22—

హేగ్‌లోని బ్రిటిష్ రాయబారి కార్యాలయ ఎంబాసాడు మిస్టర్ వర్జ్లీ, నెదర్లెండ్స్‌లో ఇండియా కొత్త రాయబారి డాక్టర్ యం. ఎస్. మెహతాను రాయబారి కార్యాలయ ఉన్నతోద్యోగులకు నిన్నరాత్రి విందుచేశారు. బ్రిటిష్ రాయబారి సర్ ఫిలిప్ నికోల్స్ ప్రస్తుతం హేగ్‌లో లేదు

విందుకు హెనరా చైనా రాయబారులు ఆస్ట్రేలియన్ ఛార్జి ఎఫెయిర్స్ ఇండొనేషియన్ రిపబ్లిక్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ మహమ్మద్ హట్టా ఉపనాయకుడు డాక్టర్ రమ్ ఫ్రెండిన్స్ ప్రతినిధి యూసఫ్ హమీద్ ఇంకా కెర్రరాయ్ సంయుక్తరాష్ట్రాల మిలిటరీ కాన్సిల్ మిస్టర్ టిక్క్లిస్ ప్రభృతులు హాజరైనారు.

ప్రపంచ వైజ్ఞానిక సమితి మహాసభ

ఇండియా ప్రతినిధివర్గానికి డాక్టర్ రాధాకృష్ణన్ నాయకత్వం

న్యూఢిల్లీ అగస్టు 2—

రష్యాలో ఇండియా రాయబారిగా నియమించబడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 19 వ తేదీన పారిస్‌లో ప్రారంభం కానున్న మిత్రరాజ్యసమితి తాలూకు ప్రపంచ వైజ్ఞానిక సమితి చతుర్థమహాసభకు ఇండియా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించగలరని నేడు ఇండియా ప్రభుత్వం విద్యాశాఖ ప్రకటించింది

అక్టోబర్ 6 వ తేదీవరకు ఈ మహాసభ జరుగవచ్చు

ప్రజలు మరింత విజ్ఞానంపొంది, తమ విద్యుక్త ధర్మాలను నెరవేర్చడానికి వీలుగా విద్య శాస్త్రవిజ్ఞానం సంస్కృతి ప్రచారం మున్నగు విషయాలలో ప్రభుత్వం అనుసరించ తగ్గ విధానాలను గురించి ఈ సమావేశంలో చర్చ జరగగలదు

వెనుకబడివున్న దేశాలకు మిత్రరాజ్యసమితి సాంకేతిక సహాయం చేయడం వైజ్ఞానికసమితి ఎంతవరకు సహకరించగలదో కూడా ఈ సమావేశంలో చర్చించబడుతుంది

1948 సంవత్సరానికి తొగల తయారుచేయబడిన కార్యక్రమం ఎంతవరకు అమలు జరిగిందోకూడా సమీక్ష చేస్తుంది.

మలయాలో 61 మంది భారతీయుల మరణం

గత జులై వరకు ఒక ఏడాదిలో జరిగిన సంఘటనల ఫలితం

కౌలాలంపూర్, అగస్టు 21—

1948 జూన్ నుంచి 1949 జులై నెలాఖరు వరకు మలయాలో కమ్యూనిస్టు బందిపోటుల చేతులలో మొత్తం 61 మంది భారతీయులు మరణించినట్లు నేడు మలయా ప్రభుత్వం ప్రకటించిన లెక్కలు తెల్పుతున్నవి

ఈ సంవత్సరం కాలంలో బందిపోటుల వల్ల మరణించినవారి (వివిధ జాతులకు చెందినవారు) మొత్తం సంఖ్య 1432. మరణించిన సైనికులు ఈ అంకెలో చేర్చబడలేదు

వీరిలో 50 మంది భారతీయులు గాయపడ్డారు. భారతీయ పోలీసులు 10 మంది మరణించారు. మరొక 28 మంది గాయపడ్డారు

మొత్తం మరణించిన బందిపోట్లు (వివిధ జాతులకు చెందినవారు) సంఖ్య 730. వీరిలో ఎవరుండగురు భారతీయులు కూడా వున్నారు. మరొక 318 బందిపోట్లు గాయపడ్డారు

యూరప్ ఆర్థిక సహకారంలో లోపాలు

యూరప్ రాజ్యాల అసెంబ్లీలో ఫ్రెంచి ప్రతినిధులు విమర్శిస్తారట

స్ట్రాస్‌బర్గ్ అగస్టు 22—

యూరపియన్ అసెంబ్లీలో నేడు యూరప్ ఆర్థికసహకారం సమస్య చర్చకు వచ్చినప్పుడు ఫ్రెంచి ప్రతినిధులు తీవ్రంగా విమర్శించగలరని భావించబడుతున్నది

యూరప్‌కు మార్షల్ ప్రణాళిక మంజూరైనది తెలుపుటంతో తనాన్ని దంపతిచేస్తున్న ఆర్థిక సహకార సంఘంవారు యూరప్ వాణిజ్యాన్ని అభివృద్ధిపరచలేక పోయారని ప్రముఖ ఫ్రెంచి ఆర్థిక రాజకీయవేత్త విమర్శను ప్రారంభించగలరట

ఆర్థిక సహకార సంఘంలోని లోపాలను సూచించడానికి సోషలిస్టు ఆర్థికవేత్త ఆండ్రీ ఫిలిప్ కూడా అన్నారు

యూరపియన్ అసెంబ్లీవారు కార్యకలాపాలను శకతో సాగించడంలేదని నిన్నటి చర్చలలో బ్రిటిష్ ప్రతినిధి హ్యూడాల్టన్ అసమ్మతి తెల్పారు

కొంతసేపు చర్చలపిమ్మట, ఇతితమముందు నియమించబడిన ఉపసంఘం కూడా నేటినుంచే ప్రారంభించాలని ప్రెసిడెంట్ స్పాక్ ఆదేశించారు

యార్క్‌షైర్, లాంకషైర్ గనుల పనివారికి నిరుద్యోగ సమస్య

లిఫ్టు ఆపరేటర్ల సమ్మె కారణంగా

లాంకాస్టర్ (యార్క్‌షైర్) అగస్టు 22—

నేలబొగ్గు గనులలో పనిచేసే లిఫ్టు ఆపరేటర్లు అధిక వేతనాలను కోరుతూ సమ్మె ప్రారంభించినందున నేటి నుంచి యార్క్‌షైర్ లాంకషైర్‌లోని వేలాది గనుల కార్మికులకు పని లేకుండా పోతుందని తెలుస్తున్నది

యార్క్‌షైరు గనులిఫ్టు ఆపరేటర్లు సమ్మె గత శనివారంనాడే ప్రారంభించారు. లాంకషైర్ ఆపరేటర్లు నేటి ఉదయంనుంచి సమ్మె చేస్తున్నారు

తమవేతనాల సమస్యను జాతీయ వేతన నిర్ణాయక విచారణ సంఘానికి ప్రతిపాదించవలసిందిగా కోరిన తమ జాతీయ కార్మిక యూనియన్ నిర్ణయాన్ని త్రోసిపుచ్చుతున్నామనీ, ప్రభుత్వం అవలంబిస్తున్న వేతనాల తగ్గింపు విధానంలో తమకు నమ్మకం లేదనీ నిన్నరాత్రి లాంక్‌షైర్ లిఫ్టు ఆపరేటర్ల యూనియన్ ప్రకటించింది

లాయ్ హెండర్సన్ బెంగుళూరు ఆగమనం

బెంగుళూరు అగస్టు 23—

ఇండియాలో అమెరికా రాయబారి లాయ్ హెండర్సన్ నేడు చెన్నపురినుంచి విమానంమీద ఇక్కడకు వచ్చారు. ఇక్కడ మూడు రోజులు ప్రభుత్వం అతిథిగా వుంటారు

ఇక్కడకు వచ్చిన వెంటనే హిందూస్థాన్ విమానాల ఫ్యాక్టరీని సందర్శించారు.

టెక్స్‌టైల్ కంట్రోల్ విఫలానికి కుట్ర

బొంబాయి ప్రభుత్వోద్యోగి ఆరోపణ

బొంబాయి అగస్టు 22—

బొంబాయినగరంలోని టెక్స్‌టైల్ మిల్లులలో నిల్వవున్న బట్టలను కొనడానికి బొంబాయినగరంలోని వర్తకులు 600 మంది లైసెన్సులకోసం అర్జీలు పెట్టుకున్నారు. నిల్వవున్న సరుకు విడుదలకు ప్రభుత్వం కంట్రోలు ఉపసంహరించిన 48 గంటలలో ఈ అర్జీలు వచ్చినవి. ఇంకా అనేక అర్జీలుకూడా వస్తున్నవని ఒక ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు

అహమ్మదాబాదు వర్తకులనుంచి ఏ సమాచారం లేదు. నిల్వలోని సరుకును విడుదల చేయకుండా లొక్కిపట్టి వుంచి, టెక్స్‌టైల్సుమీద కంట్రోల్ పూర్తిగా తొలగించవేయడానికి ప్రభుత్వాన్ని వత్తిడిచేయాలని అక్కడి వర్తకులు మిల్లుయజమానులు కుట్రపన్నినట్లు అనుమానంగా వుందని అని కూడా ఆయన అన్నారు

ఈ మధ్య ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు వలన కూడా నిల్వలోని సరుకు విడుదల కానప్పుడు ఆసరుకును ఏమిచేయాలనే విషయంపై అంతిమ నిర్ణయం చేయవలసిన బాధ్యత ఇండియా ప్రభుత్వం మీద వుందని ఇంక బొంబాయి ప్రభుత్వం చేయగలిగిందేదీ లేదని కూడా ఆయన చెప్పారు

మలయాకు జనపనార గోతాముల ఎగుమతి

ఇండియా ప్రభుత్వం షరతు

సింగపూర్ అగస్టు 23—

మలయా సింగపూర్‌లలోని వర్తకుల ఆర్డర్లపై అక్కడికి జనపనార గోతాముల ఎగుమతికి లైసెన్సు ఇవ్వడానికి ఇండియా ప్రభుత్వం సమ్మతించింది. అయితే, వాను దిగుమతిచేసుకొన్న వాటిని తిరిగి దక్షిణాఫ్రికాకు ఎగుమతిచేయబోమని అక్కడి వర్తకులు హామీయిస్తేనే లైసెన్సులివ్వబడగలవని ఇక్కడి ఇండియా ట్రేడ్ కమిషనర్ నేడు ప్రకటించారు

6 వ పేజీ తరువాయి

స్వామిగారు సంప్రదాయంలో మంత్రికి స్వాగతం చెప్పారు

అప్పటినుండి మంత్రి గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీని దర్శించారు. కాలేజీ పోస్టరుగాలోని గదులను మంత్రి పరిశీలించారు

తరువాత కాలేజీ ఆవరణలో అధికసంఖ్యతో మంత్రి గారికి ఒక విందు సంస్థానంలు ప్రారంభోత్సవం చేశారు. సరకు త్రిపాఠ పున్నయ్యగారు అధ్యక్షత వహించారు. మంత్రి తన ఉపన్యాసంలో క్రిందివిధంగా చెప్పారు

"మనం అర్జించిన స్వాతంత్ర్యాన్ని సుస్థిరంగా చేసుకొనుటకు మీ సహకారం అత్యంతవసరం. విద్యార్థులైన మీకు నా అమూల్య సలహాయేమనగా, [illegible] శిక్షణ పొందకుండా [illegible] మాటాడగల మని మాత్రం ఊహించవద్దు. మాట్లాడడానికి పూర్వము ఆ విషయాన్ని గ్రహించుకోవటం ఉత్తమోత్తమమైన పద్ధతి

స్వాతంత్ర్య సిద్ధి తేకపరిస్థితులు, విద్యార్థుల కర్తవ్యం మున్నగు విషయాలను గూర్చి ప్రసంగిస్తూ మంత్రి ఈ విధంగా చెప్పారు

"బ్రిటిషువారు వెడలిపోగానే దేశం ఒక స్వర్గధామం కాగలదని చాలామంది అభిప్రాయపడ్డారు. అదంతా నిజంకాకపోవచ్చు. కాని బ్రిటిష్‌వారు 200 సంవత్సరాలు తమ ఉపయోగానికే పరిపాలించారు. అంత దీర్ఘకాలం నాటుకొనిపోయిన పద్ధతులలోనుంచి బయటపడడం అసాధ్యమైన విషయం. దానికి తోడు దైవంకూడా మనకు విరుద్ధమే యన్నట్లు మూడేండ్లనుండి సరియైన వర్షాలు లేవు. [illegible] చెరువులు తమ జీవితంలో ఎన్నడు ఎండిపోలేదని అట్టి దుర్గతి యిప్పటికి కలిగిందని, గతసంవత్సరం 90 సంవత్సరాల వృద్ధులు చెప్పగా విన్నాను. ఇటి ప్రతికూల పరిస్థితులలోగూడా మహా మేధావులైన పండిట్ నెహ్రూ సర్దార్ పటేల్ నాయకత్వం క్రింద యింతవరకైన స్వాతంత్ర్య సుఖ మనుభవించగలగడమే గొప్ప విషయం

మరి మరి మీకునేను యిచ్చేసలహా ఒకటే. మీ చదువుతప్ప మీరు మరొక విషయాన్ని గురించి ఆలోచించవద్దు. శ్రద్ధగా చదవండి. బాగుగా చదవండి. మీ కుండే అవకాశాలను సక్రమంగా వినియోగించుకోండి

అప్పటినుండి మంత్రి సెంట్రల్ జైలుకు వెళ్ళి తిరిగివస్తూ కాలేజీ కొత్తకట్టడముల ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సంవత్సరం నియమితమైన పని పూర్తియైనదని ఒకవేళ సొమ్ము నిష్ఫలంలో తక్కువపడినచో ప్రభుత్వం మంజూరు చేయుటకు సిద్ధంగా వున్నదని త్వరగా కాలేజీ నిర్మాణం జరగాలనే సంకల్పం పూర్తిగా ప్రభుత్వానికి కలదని మంత్రి తెలియజేశారు

మధ్యాహ్నం శ్రీ కాండ్రేగుల జమీందారుగారి స్వగృహమైన సరస్వతీ భవనంలో మంత్రికి శ్రీ కాండ్రేగుల జగన్నాథరావు గోపాలరావుగారు విందుచేశారు

అప్పటినుండి విక్రమహాలులో జరుగుతున్న సూత్రయజ్ఞం దర్శించడానికి వెళ్లారు. అప్పట గాంధీజయంతి ఉత్సవ కార్యక్రమ కార్యదర్శియైన శ్రీ దంటు కృష్ణమూర్తిగారు మంత్రిని యజ్ఞశాలలోనికి ఆహ్వానించి అక్కడ జరుగుతున్న కార్యక్రమాన్ని వివరపరచారు. అధికారులేక్యా చేతనైన సహాయంకూడా చేస్తానని మంత్రి వాగ్దానం చేశారు. కమ్యూనిటీ యొక్క విద్యాశాఖ మంత్రిని గౌరవాధ్యక్షులుగా ఎన్నుకొన్నారు

అప్పటినుంచి కంభంపాటి వారి స్కూల్ ఆవరణలో కాండ్రేగుల జగన్నాథరావు గోపాలరావుగార్లు ఏర్పాటుచేసిన అల్పాహార విందులో మంత్రి పాల్గొని సాయంకాలం కీర్తిశేషులైన కొండ వెంకటప్పయ్య పంతులుగారి స్మారకసభకు హాజరైనారు

విపణి వీధి

పవరసు రేటు

మద్రాసు అగస్టు 23—

అమ్మకం వస్తు	రూ. అ. పై.	
పవరం బిల్లలధర	76 8 0	
ఫౌన్ బంగారం	115 0 0	
టూలా బంగారం	114 8 0	
వెండి పంకలు	108 0 0	
వెండి తులం	1 11 0	

వేరుశెనగ గింజలు

(501 పౌనులు) మెషిన్ వరకు		
బజారు ధర	181 8 0	
వేరుశెనగనూనె బజారు ధర		
(గ్యారంటీ)	387 0 0	388 0 0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గంటమ్మ 18	34.0.0	

ఆముదం

రుపత్తూ "బెట్"		
(500 పౌన్లు) దారుక	290 0 0	295 0.0

పంచదార

ఉయ్యూరు (2 అందలు)	స్టాకులేదు	
హాస్పేట (2 అందరు)	స్టాకులేదు	
చిల్లర ధర) వీసె 1-8	1. 8 0	
బోరా (తెలుపు) (25 పౌనులు)	12 0 0	
సుగర్ (క్యాండీ) ..	14 0.0	
ఫ్లవర్ సుగర్ (క్యాడీ) ..	15.0 8	
కాన్పూర్ (2 అందరు)	108.0.0	110.8.0
శిజానగర్ (2 అందరు)	10 0 0	

న్యూయార్క్ పత్తి [అక్టోబర్]

న్యూయార్క్, అగస్టు 22—

నేటి ఓపెనింగు	29 88
నేటి క్లోజింగు	29 94

1949 విరోధినామ సంవత్సర
శ్రావణ బహుళ అమావాస్య
బుధవారం అగస్టు 24-వ తేదీ

అమావాస్య పగలు 9 39 గంటలవరకు
పుబ్బ నక్షత్రం రాత్రి 6 55 గంటలవరకు
వర్జ్యం: ఉ॥ 8 7 మొదలు 9 34 గంటలవరకు
రాత్రి 2 6 మొదలు 3 32 గంటలవరకు

జిల్లాబోర్డు ఎన్నికలు

ఓటర్లను తీసికొనివెళ్ళడానికి లారీలకు అనుమతి

మద్రాసు అగస్టు 22—

జిల్లాబోర్డు ఎన్నికలలో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను చేరవేయడానికిగాను లారీలను ఉపయోగించడానికి అనుమతించవలసిందిగా మద్రాసు ప్రభుత్వానికి కొన్ని అభ్యర్థనలు చేరినట్లు తెలుస్తున్నది

మోటారువండ్ల నిబంధనావళి ప్రకారం ఈ విషయమై ప్రాంతీయ రవాణా శాఖోద్యోగులకు మద్రాసు ప్రభుత్వం ఎలాంటి సూచనలు చేయడానికి వీలులేదట

అయితే మోటారువండ్ల చట్టంలోని 388 వ సెక్షన్ ప్రకారం అక్కడి పరిస్థితులనుబట్టి తమ కిష్టమైన పక్షంలో నియమావళిలో సూచింపబడిన సంఖ్యనుమించి లారీలలో మనుష్యులను తీసుకొని వెళ్ళడానికి ప్రాంతీయ రవాణాశాఖోద్యోగులు సమ్మతించవచ్చునట. మామూలుగా డ్రైవర్‌తో ఎవరు అరుగురికిమించి లారీ తీసుకొని వెళ్ళడానికి వీలు లేదు.

ప్రభుత్వం వశపరచుకొనే జమీందారీల మేనేజర్లు

మద్రాసు అగస్టు 23—

సెప్టెంబర్ 7 వ తేదీన మద్రాసు ప్రభుత్వం వశపరచుకొననున్న ఈ కింది జమీందారీలకు వాటిని నిర్వహించే నిమిత్తమై మేనేజర్లుగా ఈ కిందివారు నియమింపబడినట్లు నేడు ప్రకటించబడింది

(1) వెంకటగిరి—శ్రీ వి పొన్నుస్వామి పిళ్లె (రిటైర్డ్ యాక్టింగ్ కలెక్టర్)

(2) విజయనగరం—శ్రీ యం రాయప్పరెడ్డి (రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్)

(3) బొబ్బిలి—శ్రీ వి నాగోజీరావు (రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ విజయనగరం)

(4) పిఠాపురం—శ్రీ యు వెంకటేశ్వర్లు (రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, కావలి)

ఇదిగాక తమిళనాడులోని శివగంగ రామనాడ్ జమీందారీలకు కూడా మేనేజర్లు నియమించబడినారు

మద్రాసు అగస్టు 23—

మద్రాసు ప్రభుత్వం హరిజనోద్ధరణ శాఖమంత్రి శ్రీ వి పరమేశ్వరన్ నేటి ఉదయం గాంధీగ్రామంనుంచి తిరిగివచ్చారు

బ్రాంచి: సత్యనారాయణపురం బెజవాడ

అ నటి మోసగమ్మ ఈ నటుడు నపుంసకుడు 'టీ' తరవంది

నటన

పక్షపత్రిక

ప్రతినెల 10 25 తేదీలలో వస్తుంది

వెల 1 అణా   సంవత్సర చందా రూ 1 8 0

ఏజెంట్లు కావలెను

నటన — రాయపేట — మద్రాసు

వీరాకు నచ్చిన

సాతీస్ మిల్క్ చాకొలెట్

సాతీ

బిస్కట్ & చాకొలెట్ కంపెని, లిమిటెడ్

పూనా-2

ఈయన దగ్గును మాన్పే మార్గము ఆమెకు తెలుసు!

ఫలప్రదము హితకరము అగు

సిరోలిన్ 'రోచ్'

SIROLIN 'ROCHE'

'రోచ్' తయారు.

విక్రయము

హనుమాన్ పేటలో గవర్నమెంటు అనుమతి ప్రక్కనవున్న 448 గజముల స్థలములో 2 గదులు గల పెంకుటిల్లు సిమెంటు సీట్లతోవేసిన పావడాయున్నూ దొడ్లో బావియున్నూ గల (మునిసిపలు డోరు నెం. 18/7 యింటిని విక్రయించబడును. వివరములకు:—పి. కృష్ణమూర్తి డోరు నెం. 18/7 హనుమాన్‌పేట విజయవాడ

ఆర్సినో టైఫాయిడ్

బోదకాలు (ఫైలేరియా)కు మందు

బోదకాలు ఏ తీవ్ర దశలో వున్నప్పటికీ గుణమిస్తుందని స్పష్టపడింది

కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్ 6 గాడంగి రోడు — — కలకత్తా

సహకార సంఘాల ద్వారా గృహవసతి

పొందవలసిందని మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి హితవు

తాడేపల్లిగూడెం ఆగస్టు 21—

నిన్న ఉదయం కలకత్తా మెయిలులో ఇక్కడికి విచ్చేసిన మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి స్టేషన్‌లో ఘనమైన స్వాగత మివ్వబడినది ఆయన గౌరవార్థం పట్టణ కాంగ్రెసు సంఘంవారిచే గాంధీ సేవామందిరం ప్రాంగణంలో సభ ఏర్పాటు చెయ్యబడినది సభకు శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజుగారు అధ్యక్షత వహించారు

మంత్రితో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ డిప్యూటీ కలెక్టర్ తహసీల్దార్ శ్రీ మాగంటి బాపినీడు (ఎం ఎల్ ఏ) గారు భూపతిరాజు సుబ్బరాజుగారు పసల సూర్యచంద్రరావుగారు దామోదరపురపు మాధవరావుగారు వున్నారు

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు కూడా సభా కార్యక్రమంలో పాల్గొన్నారు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు మంత్రి కృషిని ప్రశంసిస్తూ ప్రజలందరు తగు ప్రోత్సాహమిచ్చి ఆయన కార్యక్రమము దిగ్విజయంగా కొనసాగించవలసినదని విజ్ఞప్తి చేశారు

శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు ప్రసంగిస్తూ మద్యనిషేధ కార్యక్రమం రేషనింగ్ పోలీసు పంచాయితీలు సక్రమంగా జరగడంలేదని విమర్శించారు

మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు పై విమర్శలకు సమాధానమిస్తూ బీదవారికి కూడా బియ్యం సులభంగా లభ్యమవడంకోసమే రేషనింగ్ అమలు పరచబడిందన్నారు రేషనింగ్ లేకపోయినా పేదలకు బియ్యం లభించగలదని కానసత్యులు ప్రజలు హామీయిస్తే రేషనింగ్ తొలగింపబడగలదన్నారు మద్యనిషేధంవల్ల ప్రభుత్వం రాబడిలో 17 కోట్లలోటు కలిగిందని ఇదిగాక ఈ కార్యక్రమాన్ని అమలుపరచడానికి మరి 2 కోట్లు నీళ్ళంది ఖర్చు కింద అదనంగా అవుతున్నదని అన్నారు మద్యనిషేధ కార్యక్రమం అమలు జరగాలంటే ప్రజలు సంపూర్ణంగా సహకరించాలన్నారు

మంత్రి గృహనిర్మాణ సమస్యను గురించి ప్రస్తావిస్తూ ప్రతి చోట సహకార గృహనిర్మాణ సంఘాలు స్థాపించబడవలెనని ఈ సంఘాలద్వారా ప్రజలకు నూతన గృహనిర్మాణమునకు కావలసిన ధనం ప్రభుత్వ మివ్వగలదని చెప్పారు నూతన సంవత్సరం బడ్జెటులో దీనికి సహాయానికిగాను ప్రభుత్వము కోటి రూపాయలు ఖర్చుపెట్టుటకు నిర్ణయించిందని తెలియజేశారు

శ్రీ దామోదరపురపు మాధవరావు (పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు) గారు ప్రజల తరపున పట్టణ కాంగ్రెసు తరపున జిల్లా ఉద్యోగుల తరపున ధన్యవాదము అర్పించారు

ఇక్కడినుండి మంత్రి పెంటపాడులో క్రొత్తగా ... ఏర్పాటుచేసిన సభలో పాల్గొనడానికి వెళ్లారు

"కాంగ్రెస్ అభ్యర్థులకు విజయం"

శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారి ప్రకటనకు సమాధానాలు

నర్సరావుపేట ఆగస్టు 18—

ఈ నెల 17 వ తేదీ "ఆంధ్రపత్రిక"లో జిల్లా బోర్డు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు విజయం తప్పదు" అనే శీర్షిక క్రింద శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారు చేసిన ప్రకటనను ఖండిస్తూ శ్రీ మంతెన వెంకట్రాజు (ఎం ఎల్ ఏ) గారు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి (ఎం ఎల్ ఏ) గారు మాకు పంపిన సమాధానాలలోని కొన్ని ముఖ్య వాక్యాలను క్రింద ప్రకటిస్తున్నాము — ఎడిటర్

శ్రీ వెంకట్రాజుగారు క్రింది విధంగా వ్రాస్తున్నారు:

"నేను బ్రహ్మానందరెడ్డి కమ్యూనిస్టులతోను సోషలిస్టులతోను చేతులుకలిపి కాంగ్రెసువారితో పోటీ చేస్తున్నామని గోగినేని వెంకటసుబ్బయ్యగారు ప్రకటించారు సోషలిస్టులతో, కమ్యూనిస్టులతో సహకరించవలసిన గతి మాకు పట్టలేదు ఏదో విధంగా నామీద బ్రహ్మానందం మీద పగ సాధించడమే ఆయన ఉద్దేశం తాను నియమించిన అభ్యర్థులు మంచివారని కాంగ్రెసు వారందరు అంగీకరించారని ప్రకటించుట సాహసమే ఇకముందు కూడా ఆయన ఇదే ధోరణి అవలంబిస్తే మున్ముందు సాధించడం మాట ఎలా వున్నా కాంగ్రెసుకు పున ప్రతిష్ఠ నాశనం చేసినవారు కాగలరు"

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు క్రింది విధంగా వ్రాస్తున్నారు:

"గుంటూరు జిల్లా నామినేషన్ సెలెక్షన్ కమిటీ నామినేటెడ్ అధ్యక్షుడు శ్రీ వెంకటసుబ్బయ్యగారు తాను చేసిన కాంగ్రెసు అభ్యర్థుల నియామకం ప్రజారంజకంగా ఉన్నదని తానే చెప్పుకోవడం ఆశ్చర్యం ఆయన ప్రకటనలోని కొన్ని ఆయన పెద్దలు చేసిన కొందరు అభ్యర్థుల రాజకీయ జీవితం గమనిస్తే కమ్యూనిస్టులతో ఎవరు చేతులు కలిపారో అలక్ష్యం ఎవరికి కలదో ప్రజానీకం తెలుసుకోగలరు కాంగ్రెసువల్ల ప్రజలు తమ ఆదరాభిమానాలను తిరిగి ప్రదర్శించవలసిందని నా ప్రార్థన"

[శ్రీ వెంకటసుబ్బయ్యగారి ప్రకటనలో వివాదాస్పదమైన భాగాలను మేము ప్రకటించవలసింది కాదు వాటిని ప్రకటించినమీదట సమాధానాలను ప్రచురించడం సముచితం అయితే ఇక ఈ వివాదానికి మా పుటలలో తావివ్వలేము —ఎడిటర్]

ఇటలీలో పాకిస్థాన్ హై కమిషనర్ పదవిని నవాబ్ ఇస్లామ్ ఖాన్ త్వరలో స్వీకరించగలడు



ఆగస్టు 15 వ తేదీని బారువ పంచాయితీబోర్డు కార్యాలయంలో శ్రీ గౌతు లచ్చన్నగారి చిత్రపటాన్ని ఆచార్య రంగాగారు ఆవిష్కరించినప్పటి చిత్రం



ఆగస్టు 15 వ తేదీని బారువలో కీర్తిశేషులు పుల్లెల శ్యామసుందరరావుగారి శిలా విగ్రహాన్ని ఆచార్య రంగాగారు ఆవిష్కరించినప్పటి చిత్రం

కరెన్సీ పేరుతో తెల్లకాగితాలిచ్చి మోసగించినాడట

ఒకని అరెస్టు

(మన విలేఖరి)

విజయవాడ ఆగస్టు 22—

18 వ తేదీని గోరిపట్నం కాపురస్తుడు చిక్కాల సత్యనారాయణకు దేవరపల్లి కాపురస్తుడు రావి వెంకట్రావు ఏలూరు టౌన్ పోలీసు కానిస్టేబిల్ సి వెంకట్రావు మునపల్లి బ్రహ్మం అనే ముగ్గురు కలిసి పదిహేను వందల రూపాయలకు మూడువేల రూపాయల కరెన్సీ నోట్లు యిస్తామని ఆశ పెట్టారట సత్యనారాయణను రాజమండ్రి మీదుగా విజయవాడ తీసుకొనివచ్చి విజయవాడ బ్రాహ్మణగూడెంరోడ్డు మధ్యగల వీధులచింతవద్ద 1 500 రూపాయలు చిక్కాల సత్యనారాయణవద్ద తీసుకొని యిరు ప్రక్కల అయిదు రూపాయల నోటు పెట్టిన తెల్లకాగితాల కట్టను 3 000 రూపాయలక్రింద ఆతనికి యిచ్చారట అంతట కానిస్టేబిల్ సి వెంకట్రావు చిక్కాల సత్యనారాయణను దబాయించి నోటుగల సంచితీసుకొని విజయవాడ వైపుకు వచ్చాడట

ఈ వార్త తెలిసి విజయవాడ పోలీసులు రావి వెంకట్రావు కానిస్టేబిల్ సి వెంకట్రావు ప్రభృతి సత్యనారాయణను పట్టుకొని విజయవాడ పోలీసు స్టేషనుకు తీసుకొనివచ్చారు రావి వెంకట్రావును అరెస్టుచేశారు మునపల్లి బ్రహ్మం పరారీలో వున్నారు

కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా

(మన విలేఖరి)

విజయవాడ ఆగస్టు 20—

కాంగ్రెసు వాదులలో అవినీతి అక్రమాలు పదవీ వ్యామోహం బ్లాక్ మార్కెటింగ్ నానాటికి పెరిగిపోతున్నవని అందువల్ల కాంగ్రెసు మహాసంస్థకు కళంకము కలుగుతున్నదని ఇట్టి దుష్కార్యాలను అరికట్టడానికి ఎవ్వరు పూనుకొనలేక పోతున్నారని తెలియజేస్తూ కొవ్వూరు తాలూకా కాంగ్రెసు సంఘసభ్యుడు శ్రీ ఉప్పల వెంకన్నగారు తాలూకా కాంగ్రెసు కార్యదర్శికి ఒక దీర్ఘమైన లేఖనువ్రాస్తూ తమ తాలూకా కాంగ్రెసు సంఘ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు

రాజమహేంద్రవరానికి విద్యుచ్ఛక్తి సరఫరా

రాజమండ్రి ఆగస్టు 21—

ప్రభుత్వం ఎలెక్ట్రిక్ డిపార్టుమెంటువారు రాజమండ్రి ఎలెక్ట్రిక్ కార్పొరేషన్‌వారివద్దనుంచి విద్యుచ్ఛక్తి సరఫరాను నిన్న తమ అధికారంలోకి తీసుకొన్నారు ఈరోజునుంచి ఆంధ్రా పేపర్ మిల్లునుంచి విద్యుచ్ఛక్తి సరఫరాచెయ్యడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి ఈ ఏర్పాట్లు రెండు సంవత్సరాలవరకు వుంటుదని అంతవరకు ప్రభుత్వమే కార్పొరేషన్ నుండి స్వాధీనంచేసుకుంటుందట

కొవ్వూరు తాలూకాలో 144 వ సెక్షన్

కొవ్వూరు ఆగస్టు 19—

జిల్లాబోర్డు ఎన్నికల ప్రచారం జరిగే సమయంలో కొవ్వూరు తాలూకాలో ఏవిధమైన అల్లరులు జరగకుండా చెయ్యడం నిమిత్తం కొవ్వూరు సెకండ్ క్లాసు మేజిస్ట్రేటు శ్రీ పి సుందరరామయ్యగారు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ కమ్యూనిస్టు కార్యకర్తలు 35 మందికిని జిల్లా సోషలిస్టు లీడరైన శ్రీ కత్తుల రమణయ్యగారికి కొవ్వూరు తాలూకాలో రెండు మాసాలకాలం సభలు ఉపన్యాసాలు నాటకాలు మున్నగునవి జరుపరాదని 144 వ సెక్షన్ క్రింద ఉత్తరువు జారీచేశారు

రాజమండ్రిలో కమ్యూనిస్టు అరెస్టు

రాజమండ్రి ఆగస్టు 19—

2 వ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావుగారి సహాయంతో స్పెషల్ బ్రాంచి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ కె వెంకటేశ్వరరావుగారు సర్వారావు సింహాచలం అనే కమ్యూనిస్టును మొన్న అరెస్టు చేశారు అతనివద్ద కొన్ని కమ్యూనిస్టు కరపత్రాలు దొరికినవట

కొవ్వూరు, ఆగస్టు 19—

కొవ్వూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకి గుమాస్తా శ్రీ వనగవరపు జగన్నాథరావుగారు నిన్న అకస్మాత్తుగా స్వర్గస్థులైనారు ఈయన పైబ్యాంకికి సుమారు పంతొమ్మిది సంవత్సరాలు సేవచేశారు ఈయనవల్ల గౌరవ చిహ్నంగా పట్టణమంతా నిన్న హర్తాళ్ జరిపారు

సంస్కృత భాషా ప్రాశస్త్యం

గౌతమీ విద్యాపీఠం వార్షికోత్సవ సందర్భంలో మంత్రి శ్రీ కె. మాధవమీనన్ వివరణ

(మన విలేఖరి)

రాజమండ్రి ఆగస్టు 18—

శ్రీ గౌతమీ విద్యాపీఠం పంచమవార్షికోత్సవం హిందూ సమాజ భవనంలో జరిగింది సభకు శ్రీమాన్ యన్ టి వరదాచార్యులుగారు అధ్యక్షత వహించారు మద్రాసు విద్యాశాఖామంత్రి శ్రీ కె మాధవమీనన్ సభకు ప్రారంభోత్సవం జరిపారు వేదపఠనంతో సభ ప్రారంభమైంది సుమారు రెండువందలమంది సంస్కృత పండితులు విద్యార్థులు చేసిన వేదఘోష ప్రాచీన హిందూ విజ్ఞానవైభవాన్ని ప్రత్యక్షంచేసింది

ప్రార్థనానంతరం శ్రీ కాంచ్రేగుల జగన్నాథరావు గోపాలరావుగారు మంత్రికి సన్మానపత్రం సమర్పించారు ఈ విద్యాపీఠం 1944 లో కాంచ్రేగుల కుటుంబీకులు చేసిన ఏబదివేల రూపాయల విలువగల భూదానంతో ప్రారంభింపబడినదని మన విజ్ఞానసంపద అభివృద్ధికై ఈ సంస్థ పాటుబడుచున్నదని విమర్శ నూతనగ్రంథరచన మొదలైన ప్రయత్నాలతో విజ్ఞానాభివృద్ధికి అవకాశమున్న ఈ సమయంలో ఒక విమర్శకాలను ఏర్పరచి వివిధభాషలరచయితల పరిషత్తుఏర్పాటు చెయ్యడం ప్రాతప్రతులను ప్రచురించడం వంటివి కన ప్రకటించడం ఈ పీఠం ముఖ్యాశయాలని సన్మానపత్రంలో సూచించారు సంస్కృత భాషను పునరుద్ధరించుటకై ఒక కళాశాల నెలకొల్పడంకూడా పీఠము ఉద్దేశమేనని తెలిపారు

తరువాత మంత్రి తన ప్రారంభోపన్యాసంలో క్రిందివిధంగా తెలియజేశారు:

"సంస్కృతం అనగా విజ్ఞానం మనదేశంలో సామాన్యంగా అందరికీ, సంస్కృతం నేర్చుకొను ఉంతకుముందు పండితోత్తములు సంస్కృతంలో ప్రార్థన గీతములను పఠించునపుడు నంబూద్రి బ్రాహ్మణ కుటుంబాలు గోదావరి ప్రాంతం నుంచి మలబారుకు వలసపోయినా అని అనిపించింది ప్రఖ్యాతి వడసిన తిరుమారు మొదలైన దక్షిణదేశంలోని వేదపాఠశాలలన్నీ యిప్పటి వారి ప్రోత్సాహంతోనే నెలకొల్పబడ్డవని అనుకొంటున్నాను నంబూద్రిబ్రాహ్మణులు వేదాధ్యయనం విధిగా చేస్తారు కాని అద్భుత పాఠశాలల ధనసహాయం లేకపోవడంవల్ల మరికొన్ని కారణాలవల్ల రూపులేకుండా పోయినవి ప్రాచీనవిజ్ఞానం తిరిగి వికసించడానికి ఆంధ్రదేశంలో అవకాశమున్నదని తెలుసుకొని సంతోషిస్తున్నాను.

"ఈ విద్యాపీఠస్థాపకులు ఈ సందర్భంలో చేస్తున్న కృషి ప్రశంసింప తగినది నాయుగ రోజుల క్రిందట మద్రాసులో జరిగినసభలో ఆస్థాన పండితుల సత్కారం జరిగినపుడు ప్రార్థనగీతాలు సంస్కృతంలోనే పఠించాలని చెప్పాను దక్షిణాదిలో అరవదేశంలో సంస్కృతం చాలా మట్టుకు రూపులేకుండా పోయింది సంస్కృతం ఆర్యభాష అని ఆ భాషను పోషించడంవల్ల ద్రవిడభాష అయిన తమిళానికి హాని కలుగుతుందని కొందరి భావం ఈవిధంగా ప్రచారం ఎంత తీవ్రంగా జరుగుతున్నదంటే 'తాం సుందరం' అనే పదములలో సంస్కృతం శబ్దమున్నదని 'ఎళ అంగవార్' అనే అరవ పదమును వాడుతున్నారు అంతేకాదు వారి ద్వేషం యింకా పైకిపోయింది కృష్ణ అనే సంస్కృత శబ్దమని కిట్టినన్ "అనితమిళంలో వ్యవహరిస్తున్నారు ఈ సందర్భంలో బ్రాహ్మణ బ్రాహ్మణేతర ఎజిటేషను కూడా చెప్పగొట్టి సంస్కృతం బ్రాహ్మణుల భాష అని ప్రచారం చేస్తున్నారు

మనం సంపాదించిన స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చెయ్యడానికి సంస్కృతభాషను పునరుద్ధరించడం అవసరమని నా మతం

మన మతానికి సంస్కృతభాషకు గల సంబంధాన్నిగూర్చి వివరిస్తూ మంత్రి క్రిందివిధంగా చెప్పారు:

"మన సౌఖ్యంవల మన మతంతో విశ్వాసాన్ని వదలుకొనుచున్నాము ముస్లింలుగాని క్రైస్తవులుగాని అరేబియా నుండిగాని జెరూసలెంనుంచిగాని ఈ దేశానికి రాలేదని మనం గ్రహించాలి వారితో నా కెట్టి తగవులు లేకపోవడమేగాక వారి మతాలను గౌరవించాలనే జ్ఞానం నాకు కలదని చెప్పగలను మన మతాన్ని సరిగా అర్థం చేసుకోలేక అనేకమంది యితర మతాలలో కలిసిపోతున్నారు. ఇది శోచనీయమైన విషయం ఈ సందర్భంలో ఒకవిషయం యిక్కడ చెప్పవలసివున్నది ఇటీవల నేను మద్రాసు వెళ్ళినప్పుడు అక్కడ జిల్లా ముఖ్య అధికారులు 18 మంది అనాథ శిశువులను క్రైస్తవ మిషనరీలకు అప్పచెప్పినట్లు విన్నాను అన్ని జిల్లాలను పర్యటించినట్లు చేస్తే మనం మన మతాన్ని గురించి ఎన్నోప్రశ్నలు తలెత్తుతాయి. మన మతానికి చెందిన దిక్కులేని పిల్లలను పోషించుకొనుటకైనా చేతగాని స్థితిలో వున్నాము

పాటివారి దుఃఖ నివారణకు కృషి చెయ్యకుండా కేవలం మనమతం గొప్పదని చెప్పుకుని గర్వపడ్డంవల్ల ప్రయోజనం లేదు తిరునెల్వేలిలోని అంధుల పాఠశాలను చూస్తే అక్కడివారి సేవాతత్పరత ఎవరైన మెచ్చుకు కావలసిందే సంస్కృత పాఠశాలలు పెట్టినంతమాత్రాన మనం సంస్కృతి చెందినవారము కాము ఐక్యరాజ్యంలో తులతూగుతున్న మన మతాదివతుల సహకారంతో ఆ మతాలను పునరుద్ధరించే విధానం చేసిన నాడు మనదేశం వర్ధిల్లగలదు

"సంస్కృత భాషాపోషణ 1947 ఆగస్టు పూర్వంకన్న నేడు హీనంగా వున్నది ఆ సందర్భంలో సంస్కృతభాష తప్పనిసరిగా ఏలనియమునే నిబంధన లేకపోవడమే అందుకు కారణం ఒకవేళ సంస్కృతం నిర్బంధభాషగా చేస్తే హిందీభాషకు అన్యాయం వుండదు ఒకవేళ సాధారణంగా సంస్కృతం నిర్బంధభాషగా చేస్తే పాఠశాలలలో కాలపరిమితి అందనే అంటారు కనుక వెంటనే చేరగలదు పాఠశాలలలో రోజుకు రెండున్నర గంటలకాలమే విద్యగరపిన మొదలు ప్రస్తుతంకంటె రెండింతలమంది విద్యార్థులకు విద్యనేర్పే అవకాశమున్నదని సహాయంచేసే బుద్ధిమంతులు లేకపోలేదు—ఇట్టి పద్ధతులలో సంస్కృతభాషను ఏవిధంగా పోషించాలో తెలియడంలేదు"

ఈ సందర్భంలో అనుభవజ్ఞుల సలహాలను కూడా తీసుకొని చేయుదగినంతవరకు భాషాపోషణ చేస్తామని మంత్రి చెప్పారు.

అధ్యక్షుడు తన అంత్యోపన్యాసంలో సంస్కృత పాఠశాలలు కేరళదేశంలో ఎక్కువగా వున్నవని అక్కడ సంస్కృతభాష నర్చిన వారు అరవలో ధారాళంగా సంభాషణ జరపగలరని భాషావిషయంలో బ్రాహ్మణ, బ్రాహ్మణేతర విభేదాలు అక్కడ లేవని చెప్పారు జ్యోతిశ్శాస్త్రము ఆయుర్వేద వైద్యశాస్త్రము నేర్చుకొనుటకు సంస్కృతభాష చాలా ఉపయోగకరమని అక్కడి ప్రజలకు గొప్ప నమ్మకమన్నారు తమిళులకు ఈ భాషయందు గల అనాదరణకు కారణం, సంస్కృత భాషలోని తత్వమును అరవభాషకు ఏవిధంగాను ఉపయోగం లేదను వారి అభిప్రాయంవల్లనే అని ఆయన తెలియజేశారు

పాశ్చాత్య దేశాలలో గీర్వాణ భాషాపోషణ విరివిగా జరుగుతున్నదని యిప్పట గూడా మన ప్రభుత్వంవారు కలుగజేసుకొంటే ఈ భాష అభివృద్ధి చెందుటకు చెందిన అవకాశం కలదని ఆయన అభిప్రాయమిచ్చారు

అర్క సోమయాజులుగారు మొదలగు విజ్ఞానవేత్తలు ప్రసంగించారు

శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్యగారి వందన సమర్పణతో సభ ముగిసింది

వివిధ కార్యక్రమాల పరిశీలన

విద్యాశాఖామంత్రి శ్రీ మాధవ మీనన్ నిన్న ఉదయం కలకత్తా మెయిలులో యిచ్చట దిగగానే గౌతమీ విద్యాపీఠం కార్యదర్శి శ్రీ కాంచ్రేగుల జగన్నాథరావు గోపాలరావుగారు స్వాగతమిచ్చారు

పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు డాక్టర్ కె మెల్ వరసి హారావుగారు కార్యదర్శి ఏకాస్వామి రెడ్డిగారు జిల్లా కలెక్టర్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు జిల్లా విద్యాశాఖాధికారి రంగారావు నాయుడుగారు స్కూళ్ళ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామయ్యనాయుడుగారు మున్నగు ఉద్యోగులు కూడా మంత్రికి స్వాగత మిచ్చారు

కోలంక మంత్రి కార్యక్రమంలో విను గున్నదైనారు.

కొలంక మంత్రి కాంచ్రేగుల జమీందారు వారి సరస్వతీ భవనానికి వెళ్ళారు అక్కడ స్థాపించబడిన ఉచిత పఠనాలయాన్ని సుమారు ఎనిమిది వేల రూపాయల విలువగల గొప్ప గ్రంథాలు గల పుస్తక భాండాగారాన్ని శ్రీ జగన్నాథరావుగారు మంత్రికి చూపించారు ప్రభుత్వ సహాయం కూడా లభించినచో యివి సంస్థలు ఎంతో వృద్ధి పొందుటకు అవకాశమున్నదని మంత్రికి విన్నవించ బడింది మంత్రి జరిగిన పండిత వరణ్యం శ్రీ ఉమామహేశ్వర శాస్త్రిగారు శ్రీ పాద సోమయాజులుగారు

(మిగతా 8 వ పేజీలో)

శ్రీ కోరుకొండ బుచ్చిరాజుగారి షష్టిపూర్త్యుత్సవం

వివిధ ప్రజాసంస్థలకు విరాళాలు

అనకాపల్లి ఆగస్టు 20—

స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీ కోరుకొండ బుచ్చిరాజుగారి షష్టిపూర్తి మహోత్సవం సర్దార్ గొల్లపూడి సీతారామశాస్త్రిగారి అధ్యక్షతను 14 వ తేదీని జరిగింది సభను ఆచార్య రంగాగారు ప్రారంభించారు

ఉదయం శ్రీ గాంధీ ఆశ్రమంలో సూర్యనమస్కార కార్యక్రమం భగవద్గీత పారాయణం జరిగినవి మధ్యాహ్నం శ్రీ కన్యకాపరమేశ్వరి ఆవరణలో శ్రీ బుచ్చిరాజుగారికి పుర ప్రముఖులంతా సన్మానం చేశారు, అనేక సంస్థల తరపున సన్మానపత్రాలు సమర్పించబడినవి బంధుమిత్రులు తగు కానుకలిచ్చి ఆయనను సత్కరించారు

ఈ శుభసమయమున శ్రీ బుచ్చిరాజుగారు వివిధ సంస్థలకు సుమారు 11 000 రూపాయలు నగదు 30 000 రూపాయల ఖరీదుచేసే భూములు విరాళమిచ్చారు రాత్రి శ్రీ నోముల అప్పారావుగారు తులసీరామాయణ వ్యాఖ్యా కాలక్షేపం చేశారు ఈ సందర్భంలో శ్రీ బుచ్చిరాజుగారికి వచ్చిన సన్మానపత్రికలనకూ వివిధ సంస్థలకు విరాళమిచ్చారు

విరాళాలు

శ్రీ బుచ్చిరాజుగారు తన షష్టిపూర్త్యుత్సవ సందర్భంలో వివిధ సంస్థలకు క్రింది విధంగా విరాళా లిచ్చారు:

శ్రీ గాంధీ ఆశ్రమంపైని కట్టబోవు "లింగమూర్తి హాలు" నిమిత్తం యిదివరలో యిచ్చిన ఇరువేల రూపాయలుగాక అదనంగా యిచ్చినది 2 000 రూపాయలు ఆర్యవైశ్య మహిళా మండలికి 1 000 రూపాయలు, లింగమూర్తి ఖాదీ నిర్మాణ సంఘానికి 1 000 రూపాయలు వినయాశ్రమానికి 1 000 రూపాయలు ఆర్యవైశ్య సేవాసదనం (రాజమండ్రి) 1 000 రూపాయలు "ఆంధ్రభాషాభివర్ధని" భవన నిర్మాణం నిమిత్తం (అరంపురం) 1 000 రూపాయలు విశాఖపట్నం వైశ్య విద్యార్థుల వసతిగృహము" నకు 1 000 రూపాయలు గాంధీ ఆశ్రమమూలనిధికి 500 రూపాయలు శారదాగ్రంథాలయం 500 రూపాయలు లక్ష్మీ గ్రంథాలయానికి 300 రూపాయలు గౌరీ గ్రంథాలయానికి 100 రూపాయలు శ్రీ కన్యకాపరమేశ్వరికి 116 రూపాయలు, పట్టణ కాంగ్రెస్ సంఘం 100 రూపాయలు గౌతమి గ్రంథాలయం (రాజమండ్రి) 100 రూపాయలు వీరేశలింగ వితంతు శరణాలయం (రాజమండ్రి) 100 రూపాయలు అనకాపల్లి హరిజనవాడలో నిమిత్తం 200 రూపాయలు అనకాపల్లి తాలూకా పల్లెగ్రామాలలో గల ఎనిమిది గ్రంథాలయాలకు 80 రూపాయలు, శ్రీ నోముల అప్పారావుగారికి 100 రూపాయలు ప్రేమ సమాజం గో సేవాసమితికి మూడు ఎకరముల భూమి యిచ్చారు

మద్యనిషేధ చట్టంకింద అరెస్టులు, జరిమానాలు

(మన విలేఖరి)

నిడుబ్రోలు ఆగస్టు 20—

తుమ్మలపాలెంలో కాపు సారాయి తయారు చేస్తున్నందుకు సారా దగ్గర వుంచుకున్నందుకు పొన్నూరు ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎ శివనాగయ్యగారిచే అరెస్టు చెయ్యబడినవారిలో కగా సంగయ్యకు రెండు మాసాల వీరయ్యకు ఆరువారాల పూనుకూరి మస్తాన్‌కు 6 వారాల కఠినశిక్ష విధిస్తూ తెనాలి సబ్ మజిస్ట్రేటు తీర్పు చెప్పారు

మే 14 వ తేదీన సారా దగ్గర వుంచుకున్నదనే ఆరోపణపై అరెస్టు చెయ్యబడిన స్థానిక కాపుస్త్రీ రాజు యేమినేని రామునమ్మమీద దాఖలు చేయబడిన కేసును నమ్మలేదంటూ కొట్టివేసి ముద్దాయిని సబ్ మెజిస్ట్రేటు బి వి సుబ్బారావుగారు విడిచి పెటారు

తుమ్మలపాలెం వాస్తవ్యుడు నాగా వెంకటప్పయ్య మధుపానం చేసిన నేరానికి తెనాలి సబ్-మెజిస్ట్రేటు 50 రూపాయలు జరిమానా విధించారు

లేబర్‌స్కూళ్ళ స్కాలర్‌షిప్పులకు ఆగస్టు 31 వ తేదీ వరకు గడువు పొడిగింపు

నిడుబ్రోలు ఆగస్టు 18—

లేబర్‌స్కూళ్ళ స్కాలర్‌షిప్పులను షెడ్యూలు తరగతి విద్యార్థులు కోరుతూ దరఖాస్తులను దాఖలు చెయ్యడానికి ఆగస్టు 31 వ తేదీ వరకు ప్రభుత్వం గడువు పొడిగించినట్లు తెలుస్తున్నది.

రేడియో

(బుధవారం, ఆగస్టు 24)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 7 0 గంటలకు తెలుగులో వార్తలు; 7 15 రికార్డులు; 7 30 పాట మారేమండ కృష్ణవేణి 8 15 అష్టపదులు: బందా కనకలింగేశ్వరరావు; 8 30 వయొలిన్ ద్విభాష్యం నారాయణశర్మ

మధ్యాహ్నం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; 1 0 గంటకు రికార్డులు; 1 40 రికార్డులు; 1 50 తెలుగున వార్తలు; 2 0 గంటలకు రికార్డులు; 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు; 4 0 గంటలకు ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సాయంత్రం 5 30 వయొలిన్: ద్విభాష్యం నారాయణశర్మ; 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణం; 6 20 జనపదాల అప్పారావు గేయాలు: బందా కనకలింగేశ్వరరావు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7 0 గంటలకు తెలుగున వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రికార్డులు; 7.45 కవి, కావ్యము స్వీయకావ్యపఠనము: కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు; 8 0 గంటలకు వీణ: పర్లాకిమిడి పి రామశర్మ; 8 30 పాట: మారేమండ కృష్ణవేణి 9 15 రికార్డులు; 9 30 వీణ: పర్లాకిమిడి పి రామశర్మ 10 0 గంటలకు ప్రసార సమాప్తి

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7 30 పాట: ఎల్ బాపూరావు; 7 45 పాట: అబ్దుల్ కరీమ్; 7 55 స్థానిక వార్తలు; 8 20 పాట: రత్నమాల; 8.50 వార్తలు; 9 15 జయపూర్ జోహరాబాయ్

మధ్యాహ్నం 12 30 రికార్డులు; 12 45 హిందూస్థానీలో ప్రసంగం; 12 50 వార్తలు; 1 గంటలకు (రికార్డులు); 1 25 తెలుగులో ప్రసంగం; 1.30 వార్తలు; 1 40 రికార్డులు; 1 50 తెలుగున వార్తలు

సాయంత్రం 5 గంటలకు పాట: ఎల్ బాపూరావు; 5 20 పాట: అబ్దుల్‌కరీమ్; 5 30 పాట: జోహరాబాయ్; 5 50 స్థానిక వార్తలు; 6 30 తెలుగున కార్యక్రమం; 7 55 పాట: అబ్దుల్ కరీమ్ 8 0 గంటలకు వార్తలు; 8 30 పాట: ఎల్ బాపూరావు; 8 45 పాట: జోహరాబాయ్; 9 0 గంటలకు తెలుగున వార్తలు; 9 15 పాట: ఎల్. బాపూరావు; 9 25 పాట: జోహరాబాయ్; 9 40 స్థానిక వార్తలు; 9.55 నుండి 11 గంటలకు శ్రోతలుకోరిన రికార్డులు

మద్రాసు

211 3 31 28 మీటర్లలో ఉదయం 7 0 గంటలకు స్వాగతం; 7 30 వీణ: శారదాహరిహర్; 8 15 రికార్డులు

211 3, 41 32 మీటర్లలో మధ్యాహ్నం 1 40 రికార్డులు; 4 30 రికార్డులు; 5.30 పాట ప్రమీలారావు 6 10 స్థానికప్రకటనలు వాతావరణం వాణిజ్యవార్తలు; 6 20 పాట రామలక్ష్మీ సంతానం 7 0 గంటలకు పాట: డి ఎం సుబ్బరామయ్య; 7 0 ద్వయాల: వి. కే రాజు; 7 45 మాగాన అభివృద్ధి ప్రసంగం: 8 30 పాట: డి కె జయరామన్; 10 0 గంటలకు రికార్డులు

41 3' మీటర్లలో ఉదయం 7 0 గంటలకు తెలుగున వార్తలు; 7 15 రికార్డులు; 8 30 పాట: సి. ఎస్ సరోజిని

31 28 మీటర్లలో మధ్యాహ్నం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; 1 50 తెలుగున వార్తలు; 2 0 గంటలకు గోటువాద్యము 2 15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2 45 రికార్డులు; 4.0 గంటలకు ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

60 98 మీటర్లలో సాయంత్రం 6.20 రికార్డులు 6 30 గ్రామస్థుల కార్యక్రమం; 7 0 గంటలకు తెలుగున వార్తలు; 8 0 గంటలకు ఇంద్రధనస్సు 9 30 వేణువు: కె ఆర్. గణపతి 10 30 ప్రసార సమాప్తి

పొన్నూరు పంచాయితీ బోర్డు ఎలెక్షన్

శ్రీ అలపర్తి వెంకయ్య చౌదరిగారి ఎన్నిక రద్దు

(మన విలేఖరి)

పొన్నూరు, ఆగస్టు 20—

ఇటీవల పొన్నూరు పంచాయితీబోర్డు 3 వ వార్డులో జరిగిన బై ఎలక్షన్‌లో ఎన్నుకోబడ్డ శ్రీ అలపర్తి వెంకయ్యచౌదరిగారి ఎన్నిక క్రమ విరుద్ధమనీ లోపభూయిష్ఠంగా నామినేషన్ దాఖలు చేయబడినదనీ నామినేషన్ సెకండు చేసినవారు వోటర్ కాదనీ శ్రీ వెంకయ్యచౌదరిగారు ఇన్‌సాల్వెంటు అయి సరిగా డిశ్చార్జి కానందున స్థానిక సంస్థలచట్టం 55 సెక్షన్ (2) (బి) ప్రకారం ఎన్నికలో పాల్గొనడం క్రమవిరుద్ధమనీ వెనుకటి ఎన్నికను రద్దుపరచి తాను ఎన్నుకోబడ్డట్లు ప్రకటించవలసిందనీ కోరుతూ ఓడిపోయిన అభ్యర్థి శ్రీ అంబాటి సాంబశివరావుగారు ("వాణిజ్య" పత్రికా సంపాదకులు) దాఖలు చేసిన పిటీషన్‌మీద ఎలక్షన్ కమిషనర్ తెనాలి డిస్ట్రిక్టు మునసబ్ శ్రీ ఎ. నారాయణరావుగారు 16 వ తేదీన తీర్పు చెప్పారు

ప్రతివాది శ్రీ అలపర్తి వెంకయ్య చౌదరిగారు పిటీషన్‌లోని అంశాలకు వ్యతిరేకంగా తమ కేసును దాఖలు చేశారు

పిటీషనర్ తరపు సాక్ష్యం విచారించిన అనంతరం శ్రీ వెంకయ్యచౌదరిగారి ఎన్నిక చెల్లదని చెప్పి ఆయన ఎన్నికను రద్దుపరుస్తూ పిటీషనర్ను సక్రమమైన అభ్యర్థిగా నిర్ణయించి పిటీషనర్‌కు ఆయన ఖర్చులు చెల్లించవలెనని తీర్పు చెప్పారు

పిటీషను తరపున అడ్వకేటు శ్రీ పడమూరి వెంకయ్య చౌదరి రెస్పాండెంటు తరపున అడ్వకేటు శ్రీ కావులూరు శివనాగయ్యగార్లు వాదించారు.

సహజ సౌందర్యం

పెంకొలది ప్రేమ ప్రతిదినం కామినియా ఆయిల్ ఉపయోగించి వారి శిరోజాలు సౌందర్యాన్ని పెంపొందింప చేసుకుంటున్నారు అది శిరోజాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది మెదడుకు చలవనిస్తుంది బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది

కామినియా ఆయిల్ (రిజిస్టర్డ్)

ఉచిత సాంపిల్ సీసాకు ఒక అణా స్టాంపు పంపండి

ఆటో దిల్ బహార్ (రిజిస్టర్డ్)

మనోహరమైన పరిమళ ద్రవ్యం

సౌందర్య దేశీయులకు ఉల్లాసం కలిగించేది ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్ సీసాకు 4 అణాలస్టాంపు పంపండి. అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను కెమిస్టులవద్దను అమ్మబడుచుండి.

సోల్ ఏజెంట్లు:

ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

హిందీ నేర్చుకోండి:

మీరు చదవను వ్రాయను మాట్లాడను ట్యూటరు లేకుండానే "Self Hindi Teacher" ను చదివి సులభముగా హిందీ నేర్చుకొనవచ్చును ఖరీదు రూ 3/- పోస్టేజి అణాలు 0 7-0

అర్డర్లు ఇంగ్లీషులో పంపవలెను

DEEN BROTHERS ALIGARH 17

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహవ్యాధులు పెగ, పరాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం జీ వి. రెడ్డి, ప్రొప్రయిటరు వి రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డ్) గోపాలపురం తూర్పుగోదావరి జిల్లా

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

బహిష్టు: "ఋతూదయాని" వాడిచూడండి ఋతుస్రావం యథాతథ స్థితిలో జరుగుతుంది 4/5 మాసాలపాటు బహిష్టు నిలిచిపోయిన కేసులైనా ఇంకా ఏ ఇతర చిక్కులైనా 24 గంటలలోగా అద్భుతంగా నివృత్తి పొందగలవు గ్యారంటీ రు 4/- వి పి. ఛార్జీ 0-14-0 (స్ట్రాంగ్) రు 15/- వి. పి. ఛార్జీ రు 1 8-0

వరిబీజము శీఘ్రపాతము గిలీ అర్బెటిస్ విషాకర తైలాన్ని" పైపూతకు ఉపయోగించడంవల్లను లోపలకు సేవించడంవల్లను శాశ్వతంగా ఉపశమనం పొందగలరు గ్యారంటీ సెల రు 5/- వి పి ఛార్జీ 0-14-0

Kaviraj S K Chakravorty (A.F)
126|2 Hazra Road Calcutta—26.
Stockist.— Milton and Miller 157, Broadway Madras.

జీర్ణకోశం, లివర్ సంబంధమైన వ్యాధుల నివారణకు

బైల్ బీన్స్ను సేవించండి

జగత్ప్రసిద్ధమైన టానిక్ విరేచన సాధనం

వైద్యులచే పరీక్షించి ఆమోదించబడినది

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express Press Old Madras Club Compound CLUB HOUSE Mount Road, Madras.

Andhra Prabha Madras — THE LARGEST CIRCULATED TELUGU DAILY — Regd No M 3938

సంపుటి 12 సంచిక 136
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
25-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్. నార్ల వెంకటేశ్వర రావు 807432

ఇండో-చైనాపై యుద్ధం
—ఫ్రెంచి కార్మికుల నిరసన

పారిస్ ఆగస్టు 23—
ఇండో-చైనాకు ఫ్రెంచి ప్రభుత్వం ఆయుధాలు రవాణా చేస్తున్నందుకు నిరసనగా రోజుకు ఒక గంటసేపు పని మానివేసే సమ్మె చెయ్యాలని డన్‌కర్క్‌లోని నౌకా కార్మికులు నిర్ణయించారు. ఉదయం సాయంత్రం రెండుసార్లూ రెండు అరగంటలసేపు వీరు సమ్మె చేస్తారు. ఇండో చైనాలో సామ్రాజ్య రక్షణకు జరుగుతున్న యుద్ధానికిగాను వస్తువులను ఎగుమతి చేయరాదని ఫ్రాన్స్‌లోని అన్ని రేవుల కార్మికులకు వీరు విజ్ఞప్తి చేశారు (యు పి ఐ)

కాబూల్‌లో డాక్టర్ కేస్కర్

న్యూఢిల్లీ ఆగస్టు 24—
ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి డా॥ బి వి కేస్కర్ ఆగస్టు 22 వ తేదీన కాబూల్ చేరినటులు విదేశాంగశాఖకు నేడు వచ్చిన సమాచారంవల్ల తెలుస్తున్నది
ఇండియాలోని ఆఫ్ఘన్ రాయబారి సర్దార్, కాబూల్‌లోని ఇండియా రాయబారి మొకాండరు ఆయనకు స్వాగతమిచ్చినారని ఆఫ్ఘనిస్థాన్ రాజుకు డాక్టర్ కేస్కర్ అతిథిగా వుంటున్నారని కూడా సమాచారం వచ్చింది

ముస్లిమేతరులను బైరాగులను చేయడానికి పాకిస్థాన్ పూనిక

ఫిబ్రవరిలో జరిగిన ఒడంబడికకు విరుద్ధంగా సంచరిస్తున్నందుకు ఇండియా అధిక్షేపణ

అల్బేనియన్—యూగోస్లావ్ సరిహద్దులో అమెరికాలో తయారు చేయబడిన ఆయుధాలతో గెరిల్లా దళాలపై ముట్టడి జరుపుతున్న గ్రీక్ పదాతి దళాన్ని ఈ చిత్రంలో చూడవచ్చు

అవసరమైతే తగు ప్రతీకార చర్యలకు సంకోచించబోమని హెచ్చరిక

న్యూఢిల్లీ ఆగస్టు 23—
నిర్వాసుల ఆస్తుల విషయంలో చేసుకొనబడిన కరాచీ ఒడంబడికకు విరుద్ధమైన చర్యలు తీసుకొంటున్నందుకు అసమ్మతి తెలియజేస్తూ ఇండియా ప్రభుత్వం పాకిస్థాన్ ప్రభుత్వానికి వెయ్యిమాటలతోకూడిన దీర్ఘనిరసన పత్రాన్ని అందజేసినట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో న్యాయం జరగకపోతే ఇండియాలో గల నిర్వాసుల ఆస్తులపై తగిన చర్యలు తీసుకునే అధికారం తనకు కలదని ఇండియా ప్రభుత్వం తనలేఖలో స్పష్టంచేసినట్లు విశ్వసింపబడుతున్నది

కరాచీ ఒడంబడిక జరిగిన నెలరోజుల తర్వాత—అనగా 1949 ఫిబ్రవరినుంచి ఒడంబడికకు భిన్నంగా పాకిస్థాన్ తీసుకొన్న చర్యలు ఇండియా ప్రభుత్వం లేఖలో వివరింపబడినట్లు తెలుస్తున్నది. నిర్వాసుల ఆస్తుల అమ్మకం మార్పిడికి సంబంధించి ఒడంబడికలో ఉదాహరించబడిన షరతులకు భిన్నంగా పాకిస్థాన్ తీసుకున్న చర్యలు ముఖ్యంగా పేర్కొనబడినాయి. నిర్వాసుల ఆస్తుల అమ్మకాన్ని మార్పిడిని నిషేధిస్తూ పాకిస్థాన్ ఈ మధ్య ప్రకటించిన ఆర్డినెన్సు ఫలితంగా కరాచీ ఒడంబడికలోని షరతులు నిరుపయోగమై పోయినాయి

ఆదాయంపన్ను బకాయిలు రాబట్టుకొనడం కోసం ముస్లిమేతరుల నిర్వాసుల ఆస్తులను పాకిస్థాన్ ప్రభుత్వం అమ్మివేసిన సందర్భాలను, పశ్చిమ పాకిస్థాన్ పట్టణాలలోగల నిర్వాసుల ఆస్తుల అద్దె విలువలను బుద్ధిపూర్వకంగా తగ్గించివేసిన సందర్భాలను ముఖ్యంగా ఇండియా ప్రభుత్వం తన లేఖలో వివరించింది. నిర్వాసుల ఆస్తుల విషయంలో రెండు డొమినియనుల మధ్య తుది ఒడంబడికను గురించి సంప్రదింపులు ప్రారంభించినపుడు ఆదాయం పన్ను బాకీలు రాబట్టుకొనడానికి పాకిస్థాన్ ప్రభుత్వం అమ్మిన ఆస్తులను తాను ఎంతమాత్రం గుర్తించడానికి వీలు పడదని ఇండియా ప్రభుత్వం స్పష్టపరిచింది

ఆదాయం పన్ను బాకీకోసం నిర్వాసుల ఆస్తిని జప్తు మాత్రం చేయవచ్చునని, రెండు డొమినియనులు ఆస్తుల అమ్మకాన్ని మార్పిడిని అనుమతించిన పిమ్మట స్వంతదారు అంగీకరిస్తే తప్ప ఒక సంవత్సరంలోగా జప్తుచేసిన ఆస్తులను అమ్మరాదని 1948 డిసెంబరులో ఢిల్లీలో జరిగిన ఉభయ డొమినియనుల సభలో అంగీకరించబడినది. దర్మిలా పాకిస్థాన్ ప్రభుత్వం నిర్వాసుల ఆస్తుల అమ్మకాన్ని మార్పిడిని నిషేధించినందున నిర్వాసులు ఆదాయం పన్ను చెల్లించడం సాధ్యంకాదని ఇండియా ప్రభుత్వం సూచించింది

అసలు ఆదాయంపన్ను బాకీలను పాకిస్థాన్‌కు ఎవరు వ్యక్తిగతంగా చెల్లింపవలసిన పనిలేదని, నిర్వాసుల ఆస్తుల విషయమై రెండు డొమినియనులు తుది పరిష్కారం చేసుకునే వరకు ఈ పన్ను బకాయి సమస్యకూడా రెండు ప్రభుత్వాల మధ్యనే పరిష్కరింపబడవలసిన విషయమని సూచింపబడినది

నిర్వాసులకు చెందిన వ్యవసాయ భూములపైన పట్టణాలలోని గ్రాసులపైన శిస్తులు అద్దెలు పాకిస్థాన్ ప్రభుత్వం విపరీతంగా తగ్గించివేసిందని, ఈ తగ్గింపులను తాను గుర్తించబోనని ఇండియా ప్రభుత్వం విశదీకరించినట్లు తెలుస్తున్నది

ఉభయడొమినియనుల మధ్య శిస్తుల పరిష్కార విషయం చర్చించబడేటప్పుడు పూర్తిపరచవలసిన ఆధారపడే లెక్కలు తయారుచేయబడతాయని, ఆ యా ప్రభుత్వాలు యిచ్చిన విలువలు లెక్కలోకి తీసుకోబడవని ఇండియా తెలియజేసింది

పాకిస్థాన్‌ను విడిచిపోదలుచుకున్నారనే మిషతో కరాచీలోని ముస్లిమేతరులకు చెందిన దుకాణాలు పెద్ద కంపెనీల వాటాలు వర్తకసంస్థలు పాకిస్థాన్ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నందుకుకూడా ఇండియా తీవ్రమైన అసమ్మతి తెలియజేసినట్లు తెలుస్తున్నది. ఈ చర్యవల్ల పాకిస్థాన్ తన స్వంత చట్టాలనుకూడా ధిక్కరించినట్లు అయింది. పశ్చిమ పాకిస్థాన్‌లో ముస్లిమేతరుల వారి ఆస్తులన్నీ స్వాధీనం చేసుకొనదలచినటుల కనబడుతున్నదని, ఇందువల్ల ఇండియా కూడా నిర్వాసుల ఆస్తుల విషయంలో తీవ్రతరం చేయవలసిన అవసరం కలుగుతున్నదని వివరించబడినది

నిర్వాసుల ఆస్తులకు సంబంధించిన క్లిష్టసమస్య సక్రమంగా పరిష్కరించబడకపోతే రెండు డొమినియనుల మధ్య విరోధభావాలు పెరుగుతూనే పోతవని ఇండియా తన లేఖలో పేర్కొన్నది. ఈ సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించాలంటే రెండు డొమినియనులలో గల నిర్వాసుల ఆస్తుల దావాలను ప్రభుత్వాలు పరిశీలించి వాటికి ఉభయప్రభుత్వాల ప్రతినిధులు కలిసి నిశ్చయమైన విలువలను నిర్ణయించాలని, ఆ నిర్ణయించబడిన విలువల మొత్తాన్ని రెండు ప్రభుత్వాలు పరస్పరం పరిష్కరించుకోవాలని ఇండియా ప్రభుత్వం పాకిస్థాన్‌కు సూచించింది.

పాకిస్థాన్‌లో ఇండియా వస్త్రాలపై హెచ్చుసుంకం విధింపు

త్వరలో ఢిల్లీలో చర్చ

న్యూఢిల్లీ ఆగస్టు 23—
ఇండియా వస్త్రాలపై నూతనమైన పాకిస్థాన్ ప్రభుత్వం హెచ్చుసుంకం విధించడాన్ని గురించి ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వోద్యోగులు త్వరలో సమావేశమై సంప్రతింపులు జరపగలరట
ఇండో పాకిస్థాన్ వాణిజ్య ఒడంబడికకు విరుద్ధంగా బ్రిటన్ తదితర దేశాలవస్త్రముల ద్వారా కరంగా పాకిస్థాన్ ఈ సుంకాన్ని హెచ్చించిందని ఈ సందర్భంలో చెప్పబడుతున్నది.
ఇండియా-పాకిస్థానులమధ్య ఎగుమతుల రవాణా హెచ్చుగా జరగవలసి వుందని, దీనికిగాను వర్తక కంట్రోల్సు కొంతవరకు సడలింపవలసి వుంటుందని కూడా ఈ సందర్భంలో తెలియజేస్తున్నారు
ఇండో పాక్ వాణిజ్య ఒడంబడిక అమలును గురించి నెలసరిగా జరిపే సంప్రతింపులకుగాను కొద్దిరోజులలోనే పాకిస్థాన్ ప్రభుత్వ ఉన్నతోద్యోగి ఒకరు ఢిల్లీ రాగలరని, అప్పుడు ఇండియా వస్త్రాలపై కరాచీ విధించిన హెచ్చు సుంకాలను గురించి చర్చ జరగగలదని అనుకుంటున్నారు

మద్రాసు, యు. పి. లలో నిర్వాసుల ఆస్తులు

గవర్నర్-జనరల్ చే కొత్త ఆర్డినెన్సు ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 23—
మద్రాసు యు పి లకు కూడా నిర్వాసుల ఆర్డినెన్సు (1949)ను వర్తింపజేస్తూ గవర్నర్ జనరల్ నేడొక కొత్త ఆర్డినెన్సు ప్రకటించారు. యు పి లో అమలునందుగల ఆర్డినెన్సు కాలపరిమితి సోమవారంతో ముగిసింది. అందుచేత నిర్వాసుల ఆస్తుల నిర్వహణకు సంబంధించిన నిబంధనలు ఆ రాష్ట్రానికికూడా ఈ ఆర్డినెన్సువల్ల వర్తింపజేయబడినాయి
నిర్వాసుల ఆస్తుల విషయమై కేంద్రప్రభుత్వం చట్టాలు చేయవలెనని కోరుతూ యు పి మద్రాసు రాష్ట్రాల శాసనసభలు లోగడే తీర్మానించాయి. ఇదివరకు నిర్వాసుల ఆస్తులనిర్వహణ శరణార్థుల పునరావాసానికి సంబంధించి కేంద్రప్రభుత్వం చట్టాలు చేయడానికి వీలుగా 1935 ఇండియా చట్టాన్ని ఈమధ్యనే రాజ్యాంగపరిషత్తు సవరించింది

అలహాబాదుకు కస్టోడియన్ జనరల్ రాక

ఇండియాలో నిర్వాసుల ఆస్తుల నిర్వహణ ప్రధానాధికారి శ్రీ అచ్చూరాం నేడు అలహాబాదు వచ్చారు. ఇండియా ప్రభుత్వం ప్రకటించిన నిర్వాసుల ఆస్తుల నిర్వహణ ఆర్డినెన్సు అక్కడ ఎలా అమలుజరుగుతున్నదీ ఆయన పరిశీలించగలరు. ఇప్పటినుంచి 28 వ తేదీన ఆయన ఢిల్లీకి విమానంలో బయలుదేరి వెళతారు
యు పి నిర్వాసుల ఆర్డినెన్సుకింద పాకిస్థాన్‌కు తరలిపోయిన ఆయా వ్యక్తుల ఆస్తులను స్వాధీనం చేసుకుంటూ బెనారెస్ సిటీ మజిస్ట్రేట్ ఉత్తరువులు జారీచేసినట్లు కాశీనుంచి యిక్కడకు వార్త చేరింది

జర్మన్ పేటెంటు

ఫ్రాంక్ ఫర్ట్ ఆగస్టు 23—
కొత్త జర్మన్ పేటెంటు [illegible] కాపీరైట్లు యున్నవనుకొనటానికి కావాల్సిన [illegible] 33 దేశాలలో ఇండియా [illegible] ఎగుమతి [illegible] నేడిక్కడ బహిరంగ పరిచారు.

పశ్చిమ జర్మనీ ఎన్నికలలో గెలుపొందిన క్రిష్టియన్ డెమొక్రాట్సుపార్టీ నాయకుడు డాక్టర్ కోన్‌రాడ్ ఎడినావర్. ఈయన వయస్సు 73 సంవత్సరాలు. బ్రిటిష్ వ్యతిరేకభావాలు గలవాడన్న ప్రతీతి. 1945 లో రాజకీయ వ్యవహారాలలో పాల్గొనరాదని ఈయనను బ్రిటిష్ అధికారులు శాసించారు

పఠానిస్థాన్ ఉద్యమం

అవిచ్ఛిన్నంగా, సమైక్యంగా కొనసాగించడానికి కొండజాతుల నిర్ణయం

(మన విలేకరి)

న్యూఢిల్లీ ఆగస్టు 23—
సరిహద్దు పర్వతప్రాంతాలలో బయలుదేరిన పఠానిస్థాన్ ఉద్యమం ఆగిపోవడంగాని లేదా బలహీనపడడంగాని సంభవించరాదని, ఆఫ్రిడీ ఓరక్‌జాయి జాతులవారు సమష్టిగా తమ లక్ష్యసాధనకై సమైక్యంగా కృషిచేయాలని నిర్ణయించుకొన్నారని రాజధాని వర్గాలవల్ల తెలుస్తున్నది
ఓరక్‌జాయి జాతులకు చెందిన సర్దార్ ఖాన్ ఫెరోజ్‌ఖాన్ ఓక్మాంజి దెజాటీ ఆలీఖాన్ నవాబ్ ఖాన్ దౌలత్‌ఖాన్ షేర్‌ఖాన్ మరికొన్ని జాతుల వారు ఇటీవల ఖాజార్‌బాగ్ లో సమావేశమై తమ లక్ష్యసిద్ధికై సమైక్యంగా అవిచ్ఛిన్న పోరాటాన్ని సాగించాలని తీర్మానించారట
దీర్ఘచర్చ జరిగినపిమ్మట మత జాతీయ సంబంధ బాంధవ్యాలద్వారా తమమధ్య ఎన్నిఆత్మ సంబంధం కలదని, తమ సమైక్యతను విచ్ఛిన్నం చేయగల శక్తి భూతమిలేదని, ఒక జాతికి మరొకజాతి సహాయంచేస్తూ పాకిస్థాన్ దుర్మార్గములను ప్రతిఘటించాలని ఆఫ్రిడీ ఓరక్‌జాయి జాతులవారు తీర్మానించారు
ఆఫ్ఘనుల స్వాతంత్ర్య హక్కును గుర్తించి సరిహద్దు ప్రాంతాలనుండి వైదొలగవలసిందిగా పాకిస్థాన్ ప్రభుత్వానికి ఈతీర్మానంలో హెచ్చరిక చేయబడినట్లు తెలుస్తున్నది
పఠానిస్థాన్ పతాకాన్ని ప్రతిష్ఠాపించి సరిహద్దుకాపుల స్వాతంత్ర్య సముపార్జనకై తమ సర్వస్వాన్ని ధారపోయగలమని ప్రమాణంచేయుచు వారు దీక్షాకంకణం ధరించారని, చాలా దూరప్రాంతాలనుంచి సయితం అనేకమంది ప్రజలు వచ్చి పతాకానికి ప్రణమిల్లినారని కూడా తెలుస్తున్నది

సైగాన్ విప్లవకారులకు ఒక స్త్రీ నాయకత్వం

సైగాన్ ఆగస్టు 23—
సైగాన్‌కువారు [illegible] లోని స్వగృహంలో గత ఆదివారంనాడు వియత్‌నామ్ సివిల్ ఉద్యోగులు ఇద్దరు హత్యగావింపబడినారు
కత్తులు బాంబులు రివాల్వర్లు మున్నగు ఆయుధాలతో ఒకదళంవచ్చి వీరిని హత్యచేసిందని, ఈ దళానికి నల్లటి ఉడుపులు ధరించిన ఒక స్త్రీ నాయకురాలని నేడు పోలీసులు వెల్లడించారు
హత్యగావించబడినవారిలో ఒకరు వియత్‌నామ్ సమాచార శాఖ [illegible] ఉద్యోగులు చెప్తున్నారు. హత్యలను గురించి సివిల్ ఉద్యోగుల ఇండ్లవెదకు [illegible] వియత్‌నామ్ [illegible] దొరికినవి. ఈ కవాటు ఎవరివో ఇంకా బయటపెట్టలేదు.

ఆర్. యస్. యస్. పై కాంగ్రెసు సేవాదళాల అజమాయిషీ

స్థానిక దళాలకు కేంద్రసంఘం ఆదేశం

అకోలా ఆగస్టు 22—
ఆర్ యస్ యస్ పై నిషేధం తొలగించబడిన పిమ్మట ఆ సంస్థ కార్యకలాపాలను గురించి వివరంగా సమాచారం పంపవలసినదిగా కోరుతూ అఖిలభారత కాంగ్రెసు సేవాదళ కేంద్రం రాష్ట్రదళాలకు ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఆర్ యస్ యస్ సంస్థ కార్యకలాపాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ వుండాలనికూడా కోరినట్లు తెలుస్తున్నది

భారత రాజ్యాంగ పరిషత్తు వ్యయం

నిమిషానికి రు 60 లు

న్యూఢిల్లీ ఆగస్టు 24—
రాజ్యాంగపరిషత్తు నేడు ఆయిదు నిమిషాలు ఆలస్యంగా సమావేశమైనది. వుదయం 9 గంటలకు సమావేశం ప్రారంభం కావలసి వుండగా అప్పటికి హాజరైన సభ్యులసంఖ్య చాలా స్వల్పంగా వుంది. వెంటనే కోరం సూచన గంట మోగించారు. దాదాపు 60 మంది సభ్యులు మాత్రం హాలులోకి వచ్చారు. ఇంకా 41 మంది వుంటేనేగాని సభ ప్రారంభించడానికి కోరం చాలదు. తిరిగి గంట మోగించి మిగతా "కోరం" పూర్తి అయ్యేటప్పటికి మొత్తం 5 నిమిషాలు ఆలస్యమయింది
పత్రికా విలేకరుల అంచనా ప్రకారం రాజ్యాంగపరిషత్తు సమావేశానికి ప్రతి నిమిషానికి 60 రూపాయలు ఖర్చు అవుతున్నది

రాజభాష సమస్యపై ఇంకను నిర్ణయం జరగలేదట

—పటేల్, నెహ్రూల సలహాలు

న్యూఢిల్లీ ఆగస్టు 23—
స్వతంత్ర భారతదేశ రాజభాషను గురించి, వచ్చే 15 సంవత్సరాలవరకు యూనియన్ ప్రభుత్వం అనుసరింపవలసిన భాషను గురించి రాజ్యాంగ విధాన రచనాసంఘం ప్రతిపాదించిన తీర్మానాన్ని పరిషత్తు కాంగ్రెసుపార్టీ సభ్యులు నేడు కూడ చర్చించారు కాని ఏట్టి నిర్ణయము జరుగనేలేదు. ఈ తీర్మానాన్నిగురించి బుధవారంనాడు కూడా వీరు క్షుణ్ణంగా చర్చించగలరని తెలుస్తున్నది
నేటి సమావేశంలో ప్రధాని పండిట్ నెహ్రూ పాల్గొన్నారు. ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ తన అభిప్రాయాలను తెల్పుతూ ఒక లేఖ పంపారు
విభిన్నాభిప్రాయాలను సమన్వయం చేయగలవిధంగా ఈ తీర్మానం రూపొందించబడినందున కాంగ్రెసు పార్టీ సభ్యులు దీనిని ఆమోదించగలరనే భావింపబడుతున్నది
ప్రపంచమంతటా ఉపయోగింపబడే అరబిక్ అంకెలను సంస్కృతపు అంకెలను వినియోగించడంవల్ల కలిగే ప్రయోజనాన్ని పండిట్ నెహ్రూ తన ప్రసంగంలో వివరించినట్లు తెలుస్తున్నది
హిందీ రాజభాషగా వ్యవహరించబడేవరకు అంతేకాక పరిస్థితిని ముఖ్యమైన ఈ మధ్యకాలంలో పరిపాలనలో ఎటి చిక్కులు రాకుండా జాగ్రత్త వహించాలని సర్దార్ వల్లభాయ్ పటేల్ తాను పంపిన లేఖద్వారా సూచించినట్లు తెలుస్తున్నది
నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చిన పదేళ్ళ పిమ్మట దేవనాగరి లిపిలో హిందీ రాజభాషగా యెంచబడాలని సర్దార్జీ సూచించినట్లు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు. రాజభాషతోపాటు సంస్కృతపు అంకెలను వినియోగించాలనికూడా సూచింపబడుట. ఈ లేఖను శ్రీ కె ఎమ్ మున్షీ చదివి వినిపించారు
ఇంకా సూచనలు చెయ్యదలచుకుంటే వాటిని పరిశీలించడానికి కూడా తనసిద్ధమేనని రాజ్యాంగ విధాన రచనాసంఘం అధ్యక్షుడు డాక్టర్ అంబేద్కర్ పేర్కొన్నారు
ఏ అంకెలను వినియోగించాలా అనేవిషయంపైనే నేటిసమావేశంలో తర్జనభర్జనలు జరిగినవని తెలుస్తున్నది
ఈ చర్చలలో పాల్గొన్న సభ్యులలో చాలా మంది ఈ ప్రతిపాదనలను చాలావరకు బలపరిచారు కాని హిందీ భాషా ప్రాంతాలనుంచి వచ్చిన ప్రతినిధులు మాత్రం అంతర్జాతీయంగా ఉపయోగపడే అంకెల వాడకానికి మాత్రం తమ అభ్యంతరాన్ని సూచించినటు తెలుస్తున్నది
ఈ ప్రతిపాదనను బలపరిచిన [illegible] నెహ్రూ ప్రసంగిస్తూ హిందూస్థానీ పట్ల ప్రదర్శించబడిన వైఖరి తనకు అంతసంతోషాన్ని కలిగించలేదని, సహకాలంలో కాకుండా అనవసర సూత్రంగా హిందూస్థానీని గురించి ప్రస్తావించి ఉండవలసిందని అన్నారు. హిందూస్థానీపట్ల కొందరు సభ్యులు ప్రదర్శించిన వైఖరి [illegible] వైఖరిని పోలివుండడం కోరదగినది కాదని పండిట్ నెహ్రూ విమర్శించినట్లు తెలుస్తున్నది. ఉర్దూను వైకల్పికంగా ప్రాంతీయ భాషలలో చేర్చడం మంచిదని ఆయన సలహా యిచ్చారట
అంతర్జాతీయంగా వాడుకలో వున్న అంకెలను వాడడమే మంచిదని, ఈ అంకెలను మొదట భారతీయులు కనిపెట్టగా అరబ్ దేశాలవారు స్వీకరించారని పండిట్ నెహ్రూ వివరించినట్టు తెలుస్తున్నది

పోలీసు అధికారుల "ఆత్మపరీక్ష అద్దాలు."

కొలంబోలో కొత్తవిధానం

కొలంబో ఆగస్టు 22—
నిలువెత్తు అద్దాలు, వాటిపక్కనే ఆదేశాలతో ఎరిక్కుత్తతను గురించిన ప్రశ్నావళి గల బోర్డులు నేడు నగరంలోని పోలీసుస్టేషనుల సింహద్వారాలయందు పెట్టబడినవి
యూనిఫారం వేసుకొనే అధికారులకు ఆ అద్దం. దాని ప్రక్కనే చిన్న బోర్డు నిలుస్తుంది
పోలీసుల అధికారుల దుస్తులకు వారు ధరించవలసిన తదితర చిహ్నాలకు సంబంధించిన ప్రశ్నలు ఈ బోర్డుపై గలవు

కూరగాయలు పండించే రైతులకు సహాయం

మద్రాసు ఆగస్టు 24—
నూతన ప్రణాళికకి ప్రభుత్వం విరాళాలిచ్చే విధానంద్వారా కూరగాయలు పండించే రైతులకు కూడా లాభం చేకూర్చడానికి మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

స్వతంత్ర టైప్ ఫౌండ్రి, విజయవాడ

మీకు కావల్సిన టైప్పు ప్రింటింగ్ యింకు బ్రాస్ రూల్సు టైపు కేసులు వగైరా సప్లయి చేయగలము ధరలకు నేడే వ్రాయండి

వివరములకు. స్వతంత్ర టైప్ ఫౌండ్రి.
20/399 ఏలూరురోడ్ బకింగ్‌హాంపేట
పోస్టుబాక్సు నెం 42 — విజయవాడ.

ప్రజాశ్రేయస్సే పరమలక్ష్యంగా భావి కార్యక్రమ నిర్ణయం

ఆంధ్రనాయకులు స్వల్పవివాదాలతో ప్రొద్దుపుచ్చక, రాజనీతిజ్ఞతతో మహాంధ్ర నిర్మాణానికి ఐక్య కృషి జరపాలని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ హితవు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి) సిమ్లా ఆగస్టు 21—
ఆంధ్రులు స్వల్ప విషయాలపై తగవులాడక, మహోజ్జ్వల మహాంధ్ర నిర్మాణానికి సమైక్యకృషి జరపాలని రష్యాలో ఇండియా రాయబారిగా నియమించబడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడు 'ఆంధ్రప్రభ'కు ప్రత్యేక సందేశమిచ్చిన సందర్భంలో ఉద్బోధించారు
తక్షణ రాజకీయ ప్రయోజనాలను కాంక్షించక, ప్రజాశ్రేయస్సే పరమ లక్ష్యంగా కార్యవిధానం నిర్ణయించుకొనడం రాజనీతిజ్ఞత కాగలదని కూడా ఈ సందర్భంలో పేర్కొన్నారు.
ఇంకా క్రిందివిధంగా అన్నారు:
"భారత స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రులు అతి ప్రధానమైన పాత్ర వహించారు. అయితే స్వాతంత్ర్య సంసిద్ధి పిమ్మట విభేదాలు విభిన్నాభిప్రాయాలు పొడసూపినవి
"రాష్ట్రపతి పీఠాన్ని ఇప్పుడు అధిష్ఠించింది ఆదర్శప్రాయుడైన ఆంధ్రప్రముఖుడే. అయినా ఉజ్జ్వల భవిష్యత్తులో మహోజ్జ్వల మహాంధ్రను నిర్మించడంలో మనకుగల చిన్న వివాదం కారణంగా మనం కార్యసాధన కానున్నది
"మన వివాదం చాలా స్వల్పమైనది. తక్షణ రాజకీయ ప్రయోజనాలను కాంక్షించక, ప్రజాశ్రేయస్సు పరమ లక్ష్యంగా కార్యవిధానాన్ని నిర్ణయించుకొనడమే వాస్తవమైన రాజనీతిజ్ఞత
"కొందరు ప్రముఖ ఆంధ్రనాయకులపై కూడా ఫిర్యాదులు చెయ్యబడుతున్నవి. ఇది చాలా బాధాకరం
"మన నాయకులు చిన్న చిన్న తగవులతో కీచులాడక కళా సాంస్కృతిక వాణిజ్య పారిశ్రామిక రంగాలలో ఉజ్జ్వల చరిత్రగల ఆంధ్రజాతికి మహోజ్జ్వల రాష్ట్రాన్ని నిర్మించడానికి ఐక్యకృషి జరపగలరని ఆశిస్తున్నాను

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి ఆంధ్రనాయకుల రాయబారం

ఉత్తర చెన్నపురి సమేతంగా ఆంధ్రరాష్ట్ర తక్షణ నిర్మాణావశ్యకత వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 23—
ఉత్తర చెన్నపురి సమేతంగా ఆంధ్రరాష్ట్ర తక్షణ నిర్మాణావశ్యకతను ఆంధ్ర రాయబారవర్గంవారు నేడిక్కడ సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి నివేదించారు
15 రోజుల విరామం అనంతరం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్ రాజేంద్రప్రసాద్ గృహంలో సమావేశమైంది. రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు
సర్దార్ వల్లభాయిపటేల్ పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ శ్రీమతి సుచేత కృపలానీ శ్రీ కామరాజ్ నాడార్ సర్దార్ ప్రతాప్‌సింగ్ శ్రీ దేవేశ్వర సర్మగారలు సభకు హాజరుకాలేదు
నవభారత రాజ్యాంగం తుది సారిగా ఆమోదించబడేలోపల ఉత్తర చెన్నపురి సమేతంగా ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించాలని ఇటీవల విజయవాడలో జరిగిన నిఖిలాంధ్రజాతి సమావేశం తీర్మానాన్ని ఆంధ్ర రాయబారవర్గం నాయకుడు సర్ గొంతి వెంకటరామమూర్తిగారు వర్కింగ్ కమిటీకి వివరించారు. ఆంధ్రులు చెన్నపురిపై తమ హక్కులను వదులుకోవాలనే నూతన ఆంధ్ర జాతిని ఉద్రిక్తపరచిందని, అట్టి పరిస్థితులేమీ లేకుండా నిఖిలాంధ్రజాతి ఏకాగ్రీవ తీర్మానానుసారం ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించాలని నివేదించినట్లు తెలుస్తున్నది
ఆంధ్ర రాయబారవర్గంలో ఇండియా పార్లమెంటు డిప్యూటీ స్పీకర్ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్, మద్రాసు మాజీ మంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు కర్నల్ టి ఎస్ రాజు శ్రీ కన్నర్ నాయుడు శ్రీ యం కె వి రెడ్డి నాయుడు కె వి స్వామి శ్రీ ఎమ్ వి రమణారావు ప్రభృతులు వున్నారు

కన్నడుల రాయబారం

నేటి సమావేశంలో నే కన్నడ రాయబారవర్గం నాడు తక్షణమే కర్ణాటక రాష్ట్ర నిర్మాణావశ్యకతను వర్కింగ్ కమిటీకి నివేదించారు కన్నడ ప్రాంత

(మిగతా 4 వ పేజీలో)

60 పుస్తకాలు

అమ్మదలంచిన న్యూస్ యేజెంట్లకు బుక్కుసెల్లర్సు స్టేషనరీ షాపులకు కిళ్ళీకొట్లకు మాత్రమే 60 పుస్తకములు 6 8 8 కు వి పి గా పంపబడును పోస్టుఖర్చు ఉచితం మీ షాపు అడ్రసుతో ఈ క్రింది విలాసానికి వ్రాయండి

ప్రకాష్ మైలాపూరు మద్రాసు

హిందీ మహావిద్యాలయము - బళ్లారి

(గవర్నమెంటు ద క్షి హి ప్రచారిణి సభవారిచే మాన్యత పొందినది)

శాస్త్రిశాలలోను 5 వ వారములోను కృతార్థులైనవారు "విశారద" తరగతిలో ప్రవేశింపవచ్చును తెలుగులో చేరవచ్చును నెలనెలకు ఒక సంవత్సరము చదువవలెను హాస్టలు లేదు గాని బళ్లారి పాఠశాలలో ముఖ్యపట్టణము మరియు శిక్షణ స్థితి వివిధ సౌకర్యములు విద్యార్థుల నాకర్షించును. వివరములకు స్టాంపుపెట్టి వ్రాయుడు

టి బి శేషగిరిరావు ప్రిన్సిపాల్

1 అక్షరములకు రంగువేయుటకు, 2 బండి తొక్కుటకు సూపరింటెండెంటు గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, మద్రాసు వారిచే 29 8 49 తేదీ వుదయం 11 గంటలకు టెండర్లు దాఖలు చేసికొందురు వివరములకు 16 8 1949 తేదీ ఫోర్టుసెంటు జార్జి గజెట్, పార్టు 2 పేజి 771 చూడండి

సూపరింటెండెంటు గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, మద్రాసు

ఎస్ ఎస్ మేరియా ఎల్

ఇప్పుడు హార్బరులో వున్నది.

కలకత్తాకు కాకినాడ విశాఖపట్టణం మార్గంగా సరకులు తీసికొని పోవును స్థలమునకు యీ క్రింది అడ్రసుకు వ్రాయండి

డి ఎస్. నారాయణ అండ్ కో

కాకినాడ — మద్రాసు — విశాఖపట్టణం

కావలెను

సంబంధించిన యువకులు (స్త్రీలు పురుషులు) తూర్పు పశ్చిమ గోదావరి విశాఖపట్నం కృష్ణా జిల్లాలలో యేజంట్లు స్పెషల్ యేజంట్లు, అర్హతైనవారు ఇన్‌స్పెక్టర్లుగా కమిషన్ లేక జీతం పద్ధతులపై పనిచేయుటకు దరఖాస్తులు కావలెను నమ్మకముతో దరఖాస్తు చేయండి ని మాణిక్యం బ్రాంచి మేనేజరు ఉత్తర సర్కార్ల బ్రాంచి ఆఫీసు, పెద్దాపురం యస్ ఐ

టెండరు నోటీసు

ఈ దిగువ ఉదహరించిన కృష్ణా జిల్లాబోర్డు పనులకు, కృష్ణా డివిజనల్ ఇంజనీయరుగారి వద్దకు 12 9 49 వ తేదీ సాయంకాలము 4 గంటలవరకు డివిజనల్ ఇంజనీయరుగారి ఆఫీసులో సీలు వేయబడిన టెండరు తీసికొనబడును

టెండరు దాఖలుచేయుటకు అనగా టెండరు ఫారము ప్లానులు ప్రతి ఒక పనికిను రూ 10/- ల వంతున రూపాయలు చెల్లించి 28 8.49 తేదీ తరువాత కృష్ణా డివిజనల్ ఇంజనీయరుగారి ఆఫీసులో పొందవచ్చును

నెం	పని పేరు	పని సుమారు ఖరీదు	డిపాజిట్టు
(1)	నాగవరప్పాడు, తమిరిశ గొల్లపల్లి రోడ్డుమీద తమిరిశ వద్ద చంద్రాయ డ్రైను కు గుడివాడ కాల్వమీదవంతెన కట్టుటకు	రు 63,000	1 600
(2)	ఇందుపల్లి తేలప్రోలు రోడ్డుమీద 2/1 మైలులో బుడమేరుమీద వంతెన కట్టుటకు	రు 70 000	1 700

హైవేసు డివిజనల్ ఇంజనీరు ఆఫీసు చిలకలపూడి 12 8 49 — (సం) హెచ్ ఆర్ రామోజీరావు (బై ఆర్డర్)

ప్రకటన

ఈ క్రింద వివరించిన స్థలములలో మా దినపత్రికలు అమ్ముటకు యేజెంట్లు కావలెను

- తణుకు (ప గో జిల్లా)
- పెంపల్లి (కడప జిల్లా)
- జడ్చర్ల (నైజాం రైల్వే)
- షాద్‌నగర్ (నైజాం రైల్వే)
- మహబూబ్ నగర్ (నైజాం రైల్వే)
- జగతియాల్ (నైజాం రైల్వే)

మేనేజర్, "ఆంధ్ర ప్రభ"

గూడూరులో కళాశాల స్థాపన

కమిటీ నియామకం

నెల్లూరు అగస్టు 22—

గూడూరులో సెకండ్‌గ్రేడ్ కాలేజి త్వరలో నెలకొల్పడం సందర్భంలో 20 వ తేదీని జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్ యస్ మలయప్పన్ అధ్యక్షతన కలెక్టర్ ఆఫీసులో జరిగిన సభలో ఒకకమిటీ ఎన్నుకొనబడింది ఈ కమిటీకి శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు శ్రీ పొన్నలూరు రామనరెడ్డిగారు, అధ్యక్షకార్యదర్శులుగా ఎన్నుకోబడ్డారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 అగస్టు 25 గురువారం

హేగ్ సమావేశం

హేగ్ రౌండ్‌టేబుల్ సమావేశం శుభోదర్కంగానే ప్రారంభమైందని చెప్పాలి

ఈ సమావేశాన్ని ప్రారంభించిన డచ్ ప్రధాని డాక్టర్ డ్రీస్ చేసిన ప్రసంగ ధోరణినిబట్టి ఇండొనీసియాను స్వాతంత్ర్యవంచితం చేయడం ఇక తమకు దుర్ఘటమని డచ్‌వారు గుర్తించినట్టు విస్పష్టమౌతున్నది

"ప్రేమౌదార్యాలు ఒక్కసారిగా పెల్లుబికినందున మీ స్వాతంత్ర్యాన్ని గుర్తిండానికి మేము నిర్ణయించలేదు'' అని ఆయన చెప్పినమాట హర్షించ దగింది

అయితే, "పరిస్థితులు మా చేయి జారిపోగా, వాటికి తలవొగ్గి మీ స్వాతంత్ర్యాన్ని గుర్తించడానికి మేము నిర్ణయించలేదుకూడా'' అని నయితం ఆయన అనకపోలేదు దీన్ని పరువుకోసం ప్రాకులాటగా ఒక చిరునవ్వుతో మనం త్రోసివెయ్యవచ్చు

పరిస్థితుల ప్రాబల్యానికి తలవొగ్గి, ఇండొనీసియా స్వాతంత్ర్యాన్ని గుర్తించడానికి తాము నిర్ణయించలేదని పేర్కొంటూనే, "ప్రపంచ పరిస్థితుల పరిణామాలదృష్ట్యా, ఇండొనీసియా స్వాతంత్ర్యాన్ని హాలెండ్ గుర్తించడమే ఉభయ దేశాలకు శ్రేయోదాయకం కాగలదని క్రమక్రమంగా మాకు పరమ విశ్వాసం ఏర్పడిన''దని డాక్టర్ డ్రీస్ వాక్రువ్వాడు ఇండొనీసియన్ స్వాతంత్ర్య సమరతీవ్రతవల్ల కాక ప్రపంచ పరిణామాల ప్రాబల్యంవల్ల తమ వైఖరి మార్పు చెందినదని చెప్పడమే దీని తాత్పర్యమా?

ఏమైనా, "ఇండొనీసియాపై పరిపాలనాధికారాన్ని ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్‌కు అప్పగించివేయాలని మేము చేసుకొన్న నిర్ణయం తిరుగులేని"దని డచ్ ప్రధాని స్పష్టపరిచారు ఇండొనీసియనులకేమి వారి స్వాతంత్ర్య లక్ష్యంపట్ల సానుభూతిగల వారికేమి కావలసిన దింతే

అయితే, హేగ్ రౌండ్‌టేబుల్ సమావేశం లక్ష్యాన్ని గురించి దానిలో పాల్గొంటున్న విభిన్న పక్షాలమధ్య విభిన్నాభిప్రాయం లేకపోవచ్చు; ఆ లక్ష్యం ఏ విధంగా ఎంత త్వరగా పరిపూర్ణం కావాలనే విషయమైకూడా ఏకాభిప్రాయం కలగాలి

ఇండొనీసియా స్వాతంత్ర్యాన్ని గుర్తించడంలో ఇప్పటికే డచ్‌వారు చాలా విలంబన చేశారు వాస్తవానికి "ఇండిపెండెంట్ ఇండొనీసియా" 1945 అగస్టు 17 వ తేదీనాడే—డాక్టర్ సోకర్నో ప్రెసిడెంట్‌గా ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రకటించబడిననాడే—అవతరించింది వివేకం గలవారైతే, అప్పుడే దాన్ని డచ్‌వారు గుర్తించివుండవలసింది అది జరిగివుంటే, గడచిన నాలుగు సంవత్సరాల యుద్ధం, రక్తపాతం విద్వేషం, విధ్వంసం ఆర్తి, సంక్షోభం మొదలైనవన్నీ తప్పివుండేవి ఇండొనీసియా స్వాతంత్ర్యాన్ని గుర్తించడంలో ఇప్పటికే జరిగిన ఈ అనవసర విలంబన చాలదన్నట్టు, ఇక మీదటకూడా తాత్సారం జరగరాదు ఈ హెచ్చరికనే నిన్న హేగ్‌సభలో డాక్టర్ హాటా చేశాడుకూడా 1949 పూర్తికాగలలోగా ఇండొనీసియాకు సర్వస్వాతంత్ర్య మిచ్చితీరాలని ఆయన తెగవేసి చెప్పాడు

ఈ లోపునే ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్ తాత్కాలిక ప్రభుత్వం సర్వస్వతంత్ర ప్రతిపత్తిని కాకపోయినా దాని సర్వస్వాతంత్ర్యాధికారాన్ని గుర్తించాలని నయితం డాక్టర్ హాటా కోరాడు. ఈ కోర్కె అత్యంత సమంజసమైంది దీనికి డచ్‌వారు సమ్మతిస్తే ఇదివరలోవలె వారు తిరిగి ఆడి తప్పటోవడంలేదని, ఈసారి చిత్తశుద్ధితోనే ప్రవర్తించ గోరుతున్నారని నిరూపితమౌతుంది లేకపోతే ఎంతో శుభోదర్కంగా ప్రారంభమైనప్పటికీ హేగ్ రౌండ్‌టేబుల్ సమావేశాన్ని అనుమాన పిశాచం ఆవహించక తప్పదేమో!

చెన్నరాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి

రాష్ట్రీయసంఘం పర్యాలోచన

మద్రాసు అగస్టు 23—

మద్రాసు ప్రభుత్వం వ్యవసాయక ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డు సమావేశం నేపాల్‌లోని రెవిన్యూబోర్డు కార్యాలయంలో రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ డబ్ల్యు ఆర్ ఎస్. సత్యనాథన్ అధ్యక్షతకింద నేడు జరిగింది

శ్రీ సి కె విజయరాఘవన్ (మద్రాసు ప్రభుత్వం అధికాహారోత్పత్తి కమిషనర్) శ్రీ వి ఆర్ వెంకటాచార్య (ఛీఫ్ ఇంజనీర్) శ్రీ ఎన్ ఎస్ మణి (ఆహారశాఖ కార్యదర్శి) శ్రీ శివిరామ అయ్యంగార్ (వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్) మిస్టర్ ఎస్ సి ఖాన్ (రెవిన్యూబోర్డు జాయింటు సెక్రటరీ) ఈ సమావేశంలో పాల్గొన్నారు

ఇరిగేషన్ సౌకర్యాలు మెరుగుపరిచి పంటలు హెచ్చుచేయడం ఇదివరకు ఆమోదింపబడిన ప్రణాళికలకు "ఆయుకట్" అనబడే ఆరవడంలో గల చిక్కులు వగైరాలనుగురించి వీరు చర్చించుటలు జరిపారని తెలుస్తున్నది

ప్రస్తుతం వున్న నీటి సప్లయిని సక్రమంగా వినియోగించి హెచ్చు పంట పండించడానికిగల అవకాశాలను పరిశీలించడం కూడా జరిగిందట

ఒక ఎకరాకు ఎంత నీటిని సప్లయిచేసి హెచ్చు పంట పండించడానికి వీలుకలుగుతుందనే విషయాన్ని గురించి ప్రభుత్వం వ్యవసాయ కేంద్రాలలో ఇంజనీర్లు తగు పరిశోధనలు ఇదివరకే జరిపారట ఈ పరిశోధన ఫలితాలను గురించికూడా ఈ సమావేశంలో ప్రస్తావించడం జరిగింది.

ప్రభుత్వం ఆమోదించిన ఇరిగేషన్ ప్రణాళికల కింద ఇంకా సాగుకు తీసుకొనిరావలసిన భూములను గురించికూడా ఆలోచన చేశారట

వీరి నిర్ణయాలు ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని తెలుస్తున్నది.

విశాఖజిల్లాలో 22 ఇరిగేషన్ ప్రణాళికలు

95 లక్షల రూపాయలతో అమలుకు నిర్ణయం

మద్రాసు అగస్టు 23—

అధికాహారోత్పత్తి ప్రణాళిక కింద విశాఖపట్టణంజిల్లాలో 22 ఇరిగేషన్ ప్రణాళికల అమలుకు వెంటనే మద్రాసు ప్రభుత్వం పరిశీలన ప్రారంభించ మన్నట్లు తెలుస్తున్నది

పూర్తి పరిశీలనలు జరిపిన పిమ్మట 1951 నాటికి పూర్తి ఫలితాలు ఎత్తించేట్టుగా ప్రణాళికలను అమలుజరపాలని నిర్ణయం జరిగిందట వీటిని అమలుజరపడానికి జిల్లా పి డబ్ల్యు డి కార్యాలయంలో ప్రత్యేకశాఖ నెలకొల్పుతారు

ఈ ప్రణాళికలకు దాదాపు 95 లక్షల రూపాయలు వ్యయం కాగలదని అంచనా వేయబడింది అదనంగా 76 000 ఎకరాలను సాగుచేయవచ్చునని దీనివలన 38 000 టన్నుల ఆహార ధాన్యాలను అదనంగా పండించడానికి వీలుకలుగుతుందని కూడా అంచనా వేయబడింది

ఇతర జిల్లాలలో సాగుచేయవలసివున్న ఇరిగేషన్ చెరువుల పేర్ల పట్టికకూడా రాష్ట్రప్రభుత్వం ఆహారశాఖ కమిషనర్‌దగ్గర వుందట వీటి పనికూడా త్వరలోనే ప్రారంభిస్తారని తలంచబడుతున్నది

పాక్ - సోవియెట్ వాణిజ్య ఒడంబడిక

కరాచీలో సంప్రతింపులు

కరాచీ అగస్టు 23—

పాక్ సోవియెట్‌వర్తకపు ఒడంబడిక సంప్రతింపులు చాలా సంతృప్తికరంగా కొనసాగుతున్నవని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది రెండుపక్షాల ప్రతినిధులు మున్నగు చాలాసేపు సమావేశమై ముఖ్యమైన విషయాలను గురించి సంప్రతింపులు జరుపుతున్నారు

ఇండొనీసియా పతాకపై నిషేధం తొలగింపు

బటేవియా అగస్టు 21—

ఇండొనీసియన్ రిపబ్లిక పతాకంపై గల నిషేధాన్ని డచ్ అధికారులు నేటిరాత్రి తొలగించడం ద్వారా రౌండ్‌టేబుల్ సమావేశం ప్రారంభించినట్లు తమ సంతసాన్ని వెలిబుచ్చారు

జకర్టాలోని ప్రెసిడెంట్ సోకర్నో భవనాన్ని ఇండొనీసియన్ ప్రతినిధివర్గానికి కూడా వారు ప్రకటించారు

పెనాంగ్

మలయానుంచి విడిపోవడానికి యత్నం

సింగపూర్ అగస్టు 22—

మలయా ఫెడరేషన్‌నుంచి పెనాంగ్‌ను విడదీసి బ్రిటిష్ కాలనీ క్రిందనే అట్టిపెట్టాలన్న ప్రతిపాదనను అక్కడి బ్రిటిష్ చైనీస్ ఇండియన్ యూరేషియన్ సింహళ ప్రజానాయకులు పారిశ్రామికవేత్తలుకూడా సమర్థిస్తున్నారని తెలుస్తున్నది

పెనాంగ్ దీవిలోని ప్రముఖుల సంతకాలతోచేసిన బ్రిటిష్ కలోనియల్ శాఖామంత్రి మిస్టర్ క్రీచ్ జోన్స్‌కు పంపిన విజ్ఞాపన ఈ విధంగా తెలుపుతున్నది:

సామ్రాజ్యంతో మాకుగల సంబంధాలు దుర్బలమై పోకుండా బలపరుచుకొనడానికి వీలుగా అవకాశమివ్వండి

పెనాంగ్ వాణిజ్య సంఘాధ్యక్షుడు డోనాల్డు మెక్‌కా ఈ సందర్భంలో ఇలా అన్నాడు:

"కౌలాలంపూర్ లోని మలయా ఫెడరల్ ప్రభుత్వంనుంచి పెనాంగ్‌లోని వాణిజ్యపారిశ్రామిక సంస్థలకు లభించే సహాయ సహకారాలు అతిస్వల్పం

భారతీయనాయకుడు డాక్టర్ ఎన్ కె మీనన్ ఇలా అన్నాడు:

సుఖంగా జీవిస్తున్న పిల్లను నియంతృత్వాధికార ప్రియుడైన ఆమెసంరక్షకుడు తొందరపడి ఇష్టంకాని పెళ్లిచేసే, ఆ అసమర్థపు భర్త మితిమీరిన దనపుతో ఆమెదగ్గరవున్న డబ్బూ నగలు అన్నీ లాక్కుంటే ఎలాగుంటుందో అలావుంది పెనాంగ్ పరిస్థితి"

ఈ ప్రభుత్వంవల్ల 25 ఏళ్లలో మలయాకు స్వపరిపాలనాధికారం లభించే అవకాశాలు తగ్గుటమేగాక ఫెడరేషన్ దుర్బలమై పోగలదని ఈ ప్రతిపాదనకు విముఖులైన వారు అన్నారు

మిత్రరాజ్యసమితిలో నేపాల్ సభ్యత్వానికి రష్యా ఆక్షేపణ

లేక్ సక్సెస్ అగస్టు 23—

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంకోరుతూ నేపాల్ పెట్టుకున్న దరఖాస్తు ఆమోదింపబడకుండా రష్యా నేడు అడ్డపడింది

మిత్రరాజ్యసమితి సభ్యత్వపు దరఖాస్తుల పరిశీలకసంఘ సమావేశంలో సోవియట్ ప్రతినిధి మిస్టర్ అలెగ్జాండర్ పోర్టపోవ్ ఈ సందర్భంలో ఇలా అన్నాడు:

నేపాల్‌కు సభ్యత్వం ఇవ్వడానికి మాకు అభ్యంతరము లేదు కాని అల్బేనియా బల్గేరియా, రుమేనియా హంగరీ, మంగోలియాలు సమితి సభ్యత్వానికై ఎప్పుడు ప్రయత్నించినా నిరాకరించబడుతున్న పరిస్థితిలో నేపాల్ సభ్యత్వాన్ని సమర్థించడం అనుచితం

ఈ ప్రకటన మొట్టమొదట నేపాల్ దరఖాస్తు విచారణకు వచ్చినప్పుడు రష్యా ఉపయోగించడం తటస్థించింది

ఇంతకు ముందు ఈ తడవ నార్వే, చైనాల ప్రతినిధులు నేపాల్‌ను సభ్యురాలిగా చేరుకోడంలో అభ్యంతరమేమీ లేదన్నారు

బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ డెక్సన్ నేపాల్ సభ్యత్వాన్ని బలపరుస్తూ నేపాల్ ఏకాభ్యంపైన ఆధారపడి వుండలేదని బ్రిటన్‌తో జరిగిన ఒడంబడికలు ముగిసిన దని అన్నాడు

మిత్రరాజ్యసమితి ప్రణాళికకు సంబంధంలేని కారణాలను ఉపయోగించి నేపాల్ సభ్యత్వానికి అడ్డపడడం దురదృష్టమని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ ఎడ్వర్డ్ హాటిట్ అన్నాడు

నేపాల్ దరఖాస్తుకు అనుకూలంగా తొమ్మిది రాజ్యాలు వ్యతిరేకంగా రష్యా యూక్రేనియన్‌లు వోటు చేశాయి భద్రతాసంఘంలో రష్యా వోటు వీటో తో సమానమౌతుంది

ఇండియాలో మహమ్మదీయులకు న్యాయం జరగడంలేదట

మిత్రరాజ్యసమితికి అల్లామామష్రికీ ఫిర్యాదు

కరాచీ అగస్టు 23—

ఇండియన్ ముస్లింలకు మానవ స్వత్వాలుకూడా నిరాకరించబడుతున్నవనే ఆరోపణను ఖాక్సార్ పార్టీ నాయకుడు అల్లామామష్రికీ లేక్‌సక్సెస్‌లోని మిత్రరాజ్య సమితి మానవ స్వత్వాల కమిషన్‌కుపంపాడు చేసే సందర్భంలో బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మిస్టర్ హెచ్ ఎస్ సుహ్రవర్ది ఆయన అడ్వకేట్ గా వుండటానికి అంగీకరించాడని తెలుస్తున్నది లాహోర్‌లోని ప్రముఖులాయరు డాకర్ ఖానుద్దిన్ హసన్‌ను కూడా ఇరోక సహాయదారుగా అల్లామానియమించ గలడట

పై విషయాన్ని గురించి జూన్ 23 వ తేదీన అల్లామా మష్రికీ మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ట్రిగ్వేలీకి తెలియజేశాడట మానవ స్వత్వాల కమిషన్ ఈ దఫా సమావేశంలో ఈ విషయంలో తగు పరిశీలన జరగగలదని ట్రిగ్వేలీ ఈ మధ్యనే అల్లామామష్రికీ సమాధానం పంపాడట

మిత్రరాజ్యసమితి సెక్రటేరియట్ పంపిన ఒక ప్రకటనపత్రికకూడా అల్లామా మష్రికీ సమాధానం పంపించాడని తెలుస్తున్నది

ఢిల్లీ అగస్టు 23—

వివిధ దేశాలలో ప్రయాణ సౌకర్యాల అభివృద్ధికి ఎలాటి చర్యలు తీసుకోవాలో చర్చించడానికి జరిగే సమావేశంలో అంతర్జాతీయ ఎటువంటి 40 దేశాల ప్రతినిధులు పాల్గొంటారు ఇండియా ప్రతినిధిగా మిస్టర్ సుబ్బానకర్, శ్రీ వి ఎన్. బెనర్జి హాజరౌతారు.

తిరిగి ప్రపంచయుద్ధం వస్తే...

చైనా తాటస్థ్యాన్ని సోవియెట్ రష్యా కోరిందట

అమెరికా వైట్‌పేపర్‌లోని ఆరోపణలకు జవాబు

వాషింగ్టన్ అగస్టు 23—

మరొక ప్రపంచయుద్ధం వస్తే, అందులో రష్యా చిక్కుకొంటే చైనా తటస్థంగా వుండగలదని హామీపడవలసినదిగా 1949 జనవరినెలలో రష్యన్ ప్రభుత్వం చైనీస్ ప్రభుత్వాన్ని కోరినట్లు ప్రెసిడెంట్ లీసుంగ్‌జెన్ అంతరంగిక ప్రతినిధి డాక్టర్ ఉహాన్‌చీ-హూ నేటిరాత్రి వెల్లడించాడు.

ఇదే సమయాన చైనాలో అమెరికా ప్రాబల్యం తగ్గేటట్లు చూడవలసినదిగా సోవియెట్ యూనియన్ ప్రతిపాదించిందని కూడా డాక్టర్ ఉహాన్ అన్నాడు

చైనా అమెరికాల సంబంధాలను గురించి అమెరికన్ విదేశాంగశాఖ ఇటీవల ప్రకటించిన వైట్‌పేపర్‌లోని కొన్ని సంగతుల ప్రెసిడెంట్ లీసుంగ్‌జెన్ విదేశాంగవిధానంపట్ల యునైటెడ్ స్టేట్స్‌లో వ్యాపించిన అపోహలను తొలగించడానికే తాను ఈ సమాచారం వెల్లడించానని ఆయన అన్నాడు

అమెరికా ప్రకటించిన వైట్‌పేపర్‌లో ఒక చోట ఈ క్రింద పేర్కొన్న షరతులకు సమ్మతిస్తూ రష్యాతో ఒక ఒడంబడిక చేసుకొనడానికి జనరల్ లీ సూత్రప్రాయంగా అంగీకరించాడని వున్నది

ఆ మూడు షరతులలోను మొదటిది: భావికాలంలో సంభవించదగు ప్రపంచ యుద్ధాలలో చైనా సంపూర్ణ తాటస్థ్యం పాటించాలి

రెండవది: సాధ్యమైనంత ఎక్కువగా చైనాలో అమెరికా ప్రాబల్యం తగ్గించాలి.

మూడవది: చైనా రష్యాల మధ్య వాస్తవిక సహకారం సాధించడానికిగాను ఒక్క పటిష్ఠ ప్రాతిపదికను నిర్మించాలి

ఈ షరతులకు జనరల్ లీ సమ్మతించలేదని చైనా రష్యాల మధ్య ఏ ఒడంబడిక జరగలేదని ఈ ప్రతినిధి అన్నాడు

చైనాలో శాంతిస్థాపన ఒడంబడికను సాధించడానికి తాను చేసిన యత్నం విఫలమైన పిమ్మట సోవియెట్ రష్యా చైనీస్ కమ్యూనిస్టులకు "ముందుకు చొచ్చుకపోవలసినదిగా" సంజ్ఞచేసినట్లు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నదని ఇతడు అన్నాడు

1949 జనవరిలో చైనా - రష్యాల తాటస్థ్యపు ఒడంబడికపై ప్రస్తావన జరిగినప్పుడు నాన్‌కింగ్‌లోని అమెరికన్ రాయబారి డాక్టర్ లైటన్ స్టువార్ట్‌తో తాను చర్చించగా కమ్యూనిస్టు ప్రోగమనాన్ని అరికట్టడంకోసం ఈ విధానాన్ని అనుసరించడంలో తప్పేమీ లేదన్నాడని ప్రెసిడెంట్ లీ ప్రతినిధి అన్నాడు

అయితే చైనాలో కమ్యూనిస్టులు వరుసవరుసగా విజయాలు సాధించిన కొలదీ రష్యా షరతులుకూడా హెచ్చువనసి చైనాలో అమెరికా పలుకుబడి సాధ్యమైనంత ఎక్కువగా తగ్గించడం అవసరమనే నాన్‌కింగ్‌లోని సోవియెట్ రాయబారి పట్టుపట్టాడని దీనికి ప్రెసిడెంట్ లీ సమ్మతించలేదనికూడా ఈ ప్రతినిధి అన్నాడు

మార్షల్ టిటోపై రేడియో యుద్ధం- కొమిన్‌ఫారం చర్య

లండన్ అగస్టు 23—

బెల్‌గ్రేడ్ రేడియోలో వార్తాప్రసారానికి ముందు ఒక దయ్యపుగొంతు అడ్డపడి మార్షల్ టిటోను నిందించ నారంభించడంతో యూగోస్లావ్ నాయకులపై "రేడియో యుద్ధం" నిన్న ప్రారంభమైంది

"టిటో మిమ్ములను కొరమాలినవారుగా చేసి అవకాశాలు పెడుతున్నాడు టిటో మిమ్ములను మహాశక్తివంతమైన సోవియెట్ యూనియన్ ఆగ్రహానికి మీ సోదరరాజ్యాల కినుకకు బలిచేశాడు" అని ఈ దయ్యపుగొంతు వినిపిస్తూ వుంది

బెల్‌గ్రేడ్ రేడియో కార్యక్రమం వినేవారికందరికీ ఈ విధంగా ఒక దయ్యపుగొంతు అడ్డుపడడానికిపూర్వం బుడాపెస్ట్ రేడియో యూగోస్లావ్ భాషలో వరుసగా మార్షల్ టిటోను ప్రతికూలంగా విమర్శలు ప్రారంభించింది ఈ దయ్యపుగొంతు బొక్కం నాశనం చేయడానికని బెల్‌గ్రేడ్ రేడియో నిన్నరాత్రి 15 నిమిషాలపాటు వార్తాప్రసారం నిలిపివేసింది

ఈ బొక్కం మూలంగా బెల్‌గ్రేడ్ రేడియో మీడియంవేవ్ బ్రాడ్‌కాస్టింగు పూర్తిగా ఆపి పెట్టకపోయింది

సోవియట్ పౌరులపట్ల యూగోస్లావ్‌ప్రభుత్వం అనుసరిస్తున్న శత్రుపూర్వక విధానాన్ని గురించి మార్షల్ టిటోకు సోవియెట్ ప్రభుత్వం పంపిన ఆక్షేపణ సందేశాన్ని గురించి బుడాపెస్ట్ రేడియోయే యూగోస్లావ్ ప్రజలకు తెలియజేసింది

బెల్‌గ్రేడ్‌లోని యూగోస్లావ్ కమ్యూనిస్ట్‌పార్టీ పత్రిక "బోర్బా" నేడు ఒకప్రకటనచేస్తూ కామిన్‌ఫారమ్ రేడియో కేంద్రం బెల్‌గ్రేడ్ రేడియో వార్తా ప్రసారానికి అన్నివిధాల ప్రతిబంధకాలు కలిగిస్తున్నదని వ్రాసింది

అగస్టు 18 వ తేదీని రష్యా అందజేసిన సందేశానికి యూగోస్లావ్ ప్రభుత్వం నేడు సమాధానమిస్తూ యూగోస్లావియానుంచి సోవియెట్ పౌరులు వైదొలగకోరేసమయంలో వారికవసరమైన కావలసిన సదుపాయాలన్నీ తాము చెయ్యగలమని యూగోస్లావ్ ప్రభుత్వం సోవియెట్ యూనియన్‌కు నేడు తెలియజేసింది

ఇండొనీసియా ఆర్థికాభివృద్ధి

జాయింటు కంపెనీ స్థాపన

జరగగలదని ప్రకటన

బటేవియా అగస్టు 23—

ఇండొనీసియా పునరుద్ధరణార్థం "నెదర్లెండ్సు ఇండొనీసియన్ కంపెనీ" స్థాపింపబడినట్లు ప్రకటించడానికి డచ్ ప్రభుత్వ ప్రతినిధి అంబోయినస్‌లో పింక్‌కు అధికారం యివ్వబడిందని ఈ కంపెనీ మూలధనం 30 01 00 000 ఇండొనీసియన్ గిల్డర్ నాణెమని నేడు విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది

మూలధనం 80 000 ప్రిఫరెన్సుషేర్లుగా విభజించబడగలదు ఒక్కొక్క షేరు విలువ 1 000 గిల్డర్లు ఒక్కొక్కషేరు విలువలో సగభాగాన్ని ఇండొనీసియా మిగతా సగభాగాన్ని నెదర్లెండ్సు చెల్లించగలవు ఒక్కొకటి 1 000 గిల్డర్ల విలువగల 2 80 000 సాధారణషేర్లుగాను 1 000 గిల్డర్ల విలువగల 80 000 ప్రిఫరెన్స్ షేర్లుగాను కూడా మూలధనం విభాగించబడింది

మేనేజిమెంటులో ఇద్దరు డైరెక్టర్లు వుండగలరు డచ్ ప్రభుత్వం నియమించినట్లయితే ఒక ప్రెసిడెంట్ డైరెక్టర్‌గా వుండగలరు వీరిని షేర్ హోల్డర్ల సమావేశంలో నియమించగలరు

ఒక మేనేజరును డచ్ ఆర్థికశాఖామంత్రి మరొకరిని ఇండొనీసియాలోని డచ్ ప్రతినిధి నియమించగలరు

ఈ కంపెనీకి ఒక సూపర్‌వైజరీబోర్డు, సలహా సంఘంకూడా వుండగలవు

ఇండొనీసియా పునర్నిర్మాణానికి అభివృద్ధికి తోడ్పడగలవని ఈ కంపెనీ డైరెక్టర్లు భావించిన కార్యకలాపాలకన్నింటికి ఇది ధనాన్ని పెట్టుబడి పెట్టగలదు

కంపెనీ ఆశయాలనుగురించి ఇండొనీసియా ఆర్థిక పరిస్థితిపై నిపుణుడైన డచ్‌మంత్రి డాక్టర్ ఎల్ గోట్జిన్ నేటిరాత్రి హేగ్‌లో ఒక ప్రకటనద్వారా వివరించాడు ఇతడు డచ్ ప్రభుత్వంలో పోర్టుఫోలియోలేని మంత్రి

ప్రయివేటు కంపెనీలకు అప్పులు గ్రాంటులు మున్నగునవి యివ్వడం మున్నగు పనులను డచ్—ఇండొనీసియన్ కంపెనీ చెయ్యగలదన్నాడు

షెడ్యూల్డు తరగతులకు ప్రత్యేక ప్రాతినిధ్యం

రాజ్యాంగపరిషత్తులో నాలుగు సూత్రాల ఆమోదం

న్యూఢిల్లీ అగస్టు 24—

పార్లమెంటులోను అసెంబ్లీలలోను షెడ్యూల్డు తరగతులవారికి ప్రత్యేకప్రాతినిధ్యం ప్రసాదించే 292—294 సూత్రాలను నేడు రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది

పార్లమెంటు దిగువసభలో ఆంగ్లో-యిండియనులకు తగిన ప్రాతినిధ్యం లేదని తోచినపుడు యిద్దరికి మించకుండగా ఆంగ్లోయిండియనులను సభ్యులుగా అధ్యక్షుడు నియమించవచ్చుననే 293 వ సూత్రం రాష్ట్ర అసెంబ్లీలలో ఆంగ్లో ఇండియన్ సభ్యులను నియమించడానికి గవర్నరుకు అధికారమిచ్చే 294 వ సూత్రంకూడా పరిషత్తుచే అంగీకరింపబడినాయి

పార్లమెంటు ప్రజాప్రతినిధి సభలో షెడ్యూల్డు తరగతులకు జనాభా నిష్పత్తిపై ప్రత్యేక ప్రాతినిధ్యం ప్రసాదించే 292 వ సూత్రంపై నిన్న ప్రారంభమైన చర్చ రాజ్యాంగపరిషత్తు నేడు తిరిగి కొనసాగించారు

నిన్నటి ఉపన్యాసాన్ని పూర్తిచేస్తూ ఎన్నికలు జరుగుటకుముందే అస్సాంలో సరియైన జనాభా లెక్కలు తయారు చేయాలని ప్రొఫెసర్ యన్ సి లస్కర్ (అస్సాం) కోరారు గడచిన జనాభా లెక్కలు తప్పులతడకని తేలిన అస్సాంలో 11 లక్షలమంది షెడ్యూల్డు తరగతులవారుండగా 4 లక్షల మాత్రమే వున్నట్లు లెక్కలలో పేర్కొనబడినదని ఆయన అన్నారు షెడ్యూల్డు తరగతులవారిలో కమ్యూనిస్టుల పలుకుబడి హెచ్చుకున్నదని ముస్లిం లీగుకూడా వీరిని ఉపయోగించుకోవాలని చూస్తున్నారని వారికి ప్రత్యేక సదుపాయాలు కలిగించకపోతే విప్లవ కష్టాలు ప్రాబల్యం వహించే ప్రమాదంకలదని ఆయన సూచించారు త్వరలో జనాభా లెక్కలు తయారు చేయడం సాధ్యంకాకపోతే అస్సాంకు ప్రత్యేకంగా కొన్ని అదనపు సదుపాయాలు యివ్వవలసి వుంటుందని కోరారు

ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పరిచేటప్పుడు షెడ్యూల్డు తరగతుల ప్రజల అధిక సంఖ్య ఉండేటట్టు చూడాలని ఈ నియోజకవర్గాలు సాధ్యమైనంతవరకు ఒకే భూభాగంగా వుండాలని కోరుతూ శ్రీ జనకరాయ్ కపూర్ (యు పి) ఒక సవరణ ప్రతిపాదించారు ప్రత్యేక ప్రాతినిధ్యాన్ని తమంతటతాము వదులుకున్నందుకు ముస్లింలను, క్రిస్టియన్లను సిక్కులను ఆయన అభినందించారు

షెడ్యూల్డు తరగతులకు చెందినవారికి సాధారణ నియోజకవర్గాలలోకూడా పోటీచేసే అధికారం వుండాలని సర్దార్ హుకుంసింగ్ సూచించారు ఇందువల్ల అధిక సభ్యత్వాలు లభించే నష్టం లేకపోగా షెడ్యూల్డు తరగతుల వారిపట్ల విశ్వాసం హెచ్చగలదని పేర్కొన్నారు

స్థానాలను ప్రత్యేకించేటప్పుడు 1941 జనాభా లెక్కలపై ఆధారపడరాదని కొత్త లెక్కలను తయారుచేయడమో లేక 1931 లో తయారైన లెక్కలపైన ఆధారపడటమో జరగాలని శ్రీ వి ఐ మునుస్వామిపిళ్ళె (మద్రాసు) సూచించారు 1931 లెక్కల ప్రకారం 5 కోట్లమంది షెడ్యూల్డు తరగతుల ప్రజలున్నట్లు పేర్కొనబడగా 1941 లో 4 కోట్ల 40 లక్షలమంది మాత్రమే లెక్కకు వచ్చారని ఆయన అన్నారు 1931 తర్వాత కొన్ని కొత్త కులాలకూడా షెడ్యూల్డు తరగతులక్రింద చేర్చబడినందున కొత్త జనాభా లెక్కలు తయారుచేయకపోతే ఫలితం శూన్యమని పేర్కొన్నారు

పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ మూడు సవరణలు ప్రతిపాదించారు సాధ్యమైనంతవరకు ఏకసభ్య నియోజకవర్గాలేవుండాలని అస్సాంలో షెడ్యూల్డు తరగతులవారికి సాధారణ నియోజకవర్గాలలో పోటీచేసే అవకాశం వుండరాదని ఒక నియోజకవర్గాన్ని నిర్ణయించడానికి కావలసిన జనసంఖ్యలో సగం ఏక షెడ్యూల్డు వున్నపుడు ఒకస్థానం ప్రత్యేకించి పాలించాలనేగాని రోటేషను పద్ధతిపై స్థానం యివ్వ నక్కరలేదని ఆయన సూచించారు

శ్రీ ఖుర్షిదలాల్ ప్రొఫెసర్ లస్కర్ సవరణను వ్యతిరేకించి ఎండిక్ ఖాన్వాను బలపరిచారు

ఇండియాలో తీనాదినుంచి నివసిస్తున్న ఆదివాసులవల్ల యింతవరకు అశ్రద్ధ వహించబడినందుకు విచారం తెలియజేస్తూ శ్రీ జయపాల్‌సింగ్ సూత్రాన్ని బలపరిచారు బీహారులో 50 లక్షలకుపైగా ఆదివాసులు కలరని కాని అసెంబ్లీలో ఏడుగురు మాత్రం ఆదివాసుల సభ్యులు వున్నారని అలాగే సి పి అసెంబ్లీలో కూడా 30 లక్షల జనసంఖ్యకు ఒక్క సభ్యుడు మాత్రంలేరని చివరకు బొంబాయిలో కూడా 20 లక్షల పైగాకల ఆదివాసుల జనసంఖ్యకు ఒకే ఒక సభ్యుడు కలడని ఆయన వివరించారు

ఈ పరిస్థితులలో ఆదివాసులకు ప్రత్యేక ప్రాతినిధ్యం పునశ్చేసే తప్ప యితర ప్రజలతోపాటు అభివృద్ధిచెంది దేశాభ్యుదయ కార్యకలాపాలలో వారుకూడా పాల్గొనడం సాధ్యం కాదన్నారు

ఈ మధ్య జరిగే ఎన్నికల ఫలితాల దృష్ట్యా సర్వే తప్పాకానా వారికి ప్రత్యేకప్రాతినిధ్యం అవసరమని తోస్తే రద్దుచేయ రాదన్నారు

శ్రీ జయపాల్‌సింగ్ ఉపన్యాసం తర్వాత చర్చను ముగించాలని అధ్యక్షుడు ప్రతిపాదించగా చాలామంది సభ్యులు అంగీకారం తెలియజేశారు.

ప్రొఫెసర్ షిబ్బన్‌లాల్ సక్సేనా సవరణలను వ్యతిరేకించారు అస్సాం మైదానాలలో నివసించే 8 లక్షలమంది కొండజాతి ప్రజలు సాధారణ నియోజకవర్గాలలోకూడా పోటీచేయడానికి అవకాశమివ్వాల్సిన అవసరం లేదన్నారు

డాక్టర్ అంబేడ్కర్ చర్చకు సమాధానం యిస్తూ సవరణలు చాలాభాగం ఈ సూత్రాలకు సంబంధించినవికావని నియోజకవర్గాల విభజనపై ఏర్పాటుచేయబడే చట్టాలపై చర్చ జరిగేటప్పుడు ఈ సవరణలు ప్రతిపాదించవచ్చునని

(మిగతా 5 వ కాలంలో)

(7 వ కాలం తరువాయి)

సముచితంగా వుండగలదన్నారు సాధారణ నియోజకవర్గాలలో కూడా పోటీచేసే అవకాశం ఎన్నికలకు సంబంధించిన చట్టంలో చేయబడగలదని అన్నారు

జనాభా లెక్కలు తిరిగి తయారుచేయడానికి వీలులేకపోయినప్పటికి షెడ్యూల్డు తరగతుల జనాభాను సరిగా అంచనావేసి తగిన ప్రాతినిధ్యం యివ్వడానికి ప్రయత్నించగలమని డాక్టర్ అంబేడ్కర్ హామీయిచ్చారు ఓటర్లసంఖ్య దామాషానుపట్టి జనాభాసంఖ్య నిర్ణయించడానికి ప్రయత్నం జరగగలదని ఇందువల్ల సుమారు అంచనా సాధ్యంకాగలదని ఆయన వివరించారు

తర్వాత ప్రొఫెసర్ లస్కర్ హుకుంసింగ్ తమ సవరణలను ఉపసంహరించుకున్నారు మిగతా సవరణలు వీగిపోయిన పిమ్మట 292 వ సూత్రాన్ని రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది

తర్వాత 293 వ సూత్రంపై చర్చ ప్రారంభమైనది ఈసూత్రం ప్రకారం పార్లమెంటు దిగువసభలో ఆంగ్లోఇండియనులకు తగిన ప్రాతినిధ్యం లేదని భావించినపుడు అధ్యక్షుడు ఇద్దరికి మించకుండా ఆంగ్లోఇండియను సభ్యులను నియమించవచ్చు

ఏ మైనారిటీ సంఘానికి తగిన ప్రాతినిధ్యం లేదని భావించినా తగినంతమంది సభ్యులను నియమించే అధికారం అధ్యక్షునికి వుండాలని సర్దార్ హుకుంసింగ్ 293 వ సూత్రానికి సవరణ ప్రతిపాదించారు ఈ సవరణను శ్రీ ఆర్ కె సిధ్వా తీవ్రంగా ప్రతిఘటించారు శ్రీ అనంతశయనం అయ్యంగారుకూడా సవరణను ప్రతిఘటించిన పిమ్మట రాజ్యాంగపరిషత్తు సవరణను త్రోసివేసి 293 వ సూత్రాన్ని ఆమోదించింది.

ఎదురు ముట్టడి ఏర్పాటుకు కాంటన్‌లో తన సేనానులతో చాంగ్ కై-షేక్ చర్చలు

కాంటన్ ఆగస్టు 23—

తలవనితలంపుగా నేడు ఇక్కడకు వచ్చిన జనరలిస్సిమో చాంగ్ కై-షేక్ మధ్య చైనాలో కమ్యూనిస్టులపై ఎదురు ముట్టడులు ప్రారంభించే సందర్భంలో తగు వ్యూహాలను నిర్ణయించడంకోసం నేటిరాత్రి అత్యవసరంగా కోమిన్‌టాంగ్ సైనికోద్యోగులతో సమావేశం జరుపుతున్నారు

ఈ సమావేశంలో పాల్గొనడంకోసం మధ్య చైనాలోని చైనీస్ నేషనలిస్ట్ సేనాని జనరల్ పాయ్‌చుంగ్‌సికూడా ఇక్కడకు వచ్చి వున్నారు

జనరలిస్సిమో చాంగ్‌కై షేక్‌తోకూడా ఆయన పెద్ద కొడుకు మేజర్ జనరల్ చియాంగ్ చిన్ కువో కూడా కాంటన్‌కు వచ్చారు

మధ్యచైనాలో ఎదురుముట్టడులు ప్రారంభించాలని ప్రెసిడెంట్ లి సుంగ్ జెన్ అధ్యక్షతను నిన్నరాత్రి జరిగిన సైనిక సమావేశంలోనే నిర్ణయించబడినట్లు "అల్లాంగ్‌పావ్" పత్రిక ప్రకటించింది

క్వాంటుంగ్-కియాంగ్సి రాష్ట్రాల సరిహద్దు రక్షణకోసం జనరల్ లియూ అన్-చి 80 000 మంది నేషనలిస్టు సైనికులను కొత్తగా గాని వచ్చారు

క్యాంటన్ రాష్ట్రంలో నేషనలిస్ట్ సైనికులు మూడురోజుల క్రితం పునరాక్రమించుకొన్న అంతెన్‌కు ఉత్తరంగా నేషనలిస్ట్ కమ్యూనిస్టు బలాలమధ్య పోరాటం జరగగలదనుకొంటున్నారు

ఈ రంగంలోని రమబలాల సహాయం నిమిత్తం 46 వ కమ్యూనిస్టు సైన్యం దక్షిణ దిశగా పురోగమించగలదనుకొంటున్నారు

ఆగ్నేయ చైనాలో పూచౌ - అమోయ్ రహదారిలోని పుటీన్‌ను ఆక్రమించుకొన్న కమ్యూనిస్టుబలాలు అమోయ్‌వైపుగా ఇంకా దక్షిణానికి చొచ్చు పోతున్నవి

అమోయ్ కాంటన్‌కు ఈశాన్యంగా 320 మైళ్ళ దూరంలో వున్నది

అమోయ్‌కి పశ్చిమంగా 35 మైళ్ళదూరంలోని చాంగ్‌చౌ దగ్గర నేషనలిస్ట్ సైన్యాలు కేంద్రీకరించబడినవని చైనీస్ పత్రికలు తెలుపుతున్నవి

లాంచౌ దగ్గర తీవ్రప్రతిఘటన

వాయువ్య చైనాలో కమ్యూ రాజధాని లాంచౌ దగ్గర నేషనలిస్టు సైన్యాలు తీవ్రంగా ప్రతిఘటిస్తూ కమ్యూనిస్టులకు అత్యధిక నష్టం కలిగించినా నేషనలిస్టుల ప్రతిఘటనమూలంగా కమ్యూనిస్టుల ముట్టడి ఉధృతం తగ్గింది

నేషనలిస్టు సైన్యాలతో కలిసి పోరాడడంకోసం కోమింటాంగ్ సైన్యాధికారులు ఒక అంతర్జాతీయ బలాన్ని ఏర్పాటుచెయ్యబోతున్నారనే వార్తలు నిజంకాదని కూడా జనరలిస్సిమో చాంగ్‌కై షేక్‌కు సన్నిహితులైన ఈ వర్గంవారు అన్నారు

జనరల్ లియూ పో చెంగ్ నాయకత్వంలోని కమ్యూనిస్టు బలాలు దక్షిణ కియాంగ్సి నుంచి క్వాంటుంగ్ రాష్ట్రంలోనికి తమ పురోగమనాన్ని పునఃప్రారంభించినవని వామపక్ష పత్రిక హువాషింగ్ పో నేడు ప్రకటించింది

ఉత్తర క్వాంటుంగ్‌లో గెరిల్లా చర్యలు జరుపుతున్న కమ్యూనిస్టులు కాంటన్‌కు ఈశాన్యంగా 180 మైళ్ళదూరంలోని లూపింగ్‌ను పట్టుకొన్నారు

చుంగ్‌కింగ్‌కు చాంగ్ పయనం

కాంటన్ ఆగస్టు 24—

నైరుతి నాయకత్వ చైనాలోని రాష్ట్రీయ నాయకులతో సంప్రదింపుల నిమిత్తం జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ నేటి ఉదయం ఇక్కడనుంచి చుంగ్‌కింగ్‌కు బయలుదేరివెళ్ళారు

స్టీమరుల ముంపు

హాంగ్‌కాంగ్ ఆగస్టు 23—

కాంటన్ హాంగ్‌కాంగులమధ్య యాంగ్సీ నదిలో టీన్' మిన్‌షాంగ్' అనే రెండు పెద్ద స్టీమరులను చైనీస్ నేషనలిస్ట్ విమానాలు ముంచివేసినవని మరి మూడు ఓడలు బాంబుల మూలంగా గట్టి దెబ్బతిన్నవని నేషనలిస్ట్ సెంట్రల్ న్యూస్ ఏజన్సీ నేడు ప్రకటించింది

ఓడ బందిపోటుల బెదరింపు

పెరల్‌నది డెల్టాలో ముట్టడి చర్యలు జరుపుతున్న బందిపోటుదొంగలు తమకు డబ్బు తిండి మందుగుండు సామగ్రి ఆయుధాలు సమకూర్చనిపక్షంలో పెరల్‌నదిలో ఉండుగనులు నాటి స్టీమర్లను ముంచివేస్తామని ఇక్కడి బ్రిటిష్ చైనీస్ ఓడల కంపెనీలను బెదరించారు

తాము కోరిన విధంగా ఇవ్వనిపక్షంలో మార్చి 21 వ తేదీని బ్రిటిష్ స్టీమర్ మిం ఓరియంట్‌ను పట్టినగతే ఎట్లగలదని కూడా వీరు బెదరిస్తూ ఉత్తరాలు వ్రాశారు

ఇటీవల కొన్నివారాలలో కాంటన్ - హాంగ్‌కాంగ్‌ల మధ్య పెక్కు స్టీమర్లపై కాల్పులు జరుగుతూవచ్చినవి అలా కాల్పులకు గురియైన వాటిలో బ్రిటిష్ స్టీమర్ ఈ సికూడా కలదు

సావరిన్ సూక్తులు



త్రిశ్శూలశ్శూల' శిగానమలాన్చు
ట్రాముల్లో మరి తినొద్దు వీ యిష్టం
గుమ్పంలో ఇక బరి వాగు.
ఒకటనసేం అన్నివేళల, అన్నిచోట్ల.
బ్రావిలిక్‌నో యిక ఒక మాట

బడిలో మాత్రం తినొద్దు నీవు

సావరిన్ స్వీట్స్

కె సి పి కన్‌ఫెక్షనరీ (మద్రాసు) లిమిటెడ్ మద్రాసు 24

కామన్ వెల్తు
అష్యూరెన్సు కంపెని లిమిటెడ్-పూనా సిటి
జీవము, అలటెన్సు, శాశ్వత సంబంధములపై
కృష్ణా - కర్నూలు
జిల్లాలలో పనిచేయుటకు సమర్థులగు ఆర్గనైజర్లు
కావలెను
మారీసుపేట. బ్రాంచి మేనేజరు
తెనాలి ఆంధ్ర బ్రాంచి



ఢిల్లీలో ఇటీవల జరిగిన రాష్ట్రీయ విద్యాశాఖా మంత్రుల సమావేశంలో ఇండియా విద్యామంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఉపన్యసించినప్పటి చిత్రం

ఇండొనీసియా తాత్కాలిక ప్రభుత్వానికి సర్వస్వాతంత్ర్యాధికారాలు: హేగ్ సమావేశంలో హాటా పట్టుదల

హేగ్ ఆగస్టు 23—

ఇండొనీసియా భావిని నిర్ణయించగల రౌండ్ టేబుల్ సమావేశానికి డచ్ ప్రధాని విల్లెం డ్రీస్ ప్రారంభోత్సవం చేస్తూ యునైటెడ్ ఇండొనీసియాకు సర్వ స్వాతంత్ర్య ప్రదానం చెయ్యాలన్న నెదర్‌లెండ్స్ ప్రభుత్వ నిశ్చయం తిరుగులేని దన్నారు

యునైటెడ్ ఇండొనీసియా ఫెడ్రల్ రిపబ్లిక్‌కు, నెదర్లెండ్స్‌కు మధ్య యూనియన్‌ను స్థాపించాలనే షరతును ఇండొనీసియన్ రిపబ్లిక్ ఆమోదిస్తున్నదని డాక్టర్ హాటా వక్కాణించి యునైటెడ్ ఇండొనీసియా తాత్కాలిక ప్రభుత్వానికి సంపూర్ణ స్వాతంత్ర్య ప్రతిపత్తి కాకపోయినా, సంపూర్ణ స్వాతంత్ర్యాధికారాలను నిచ్చి తీరాలని ఉద్ఘాటించాడు

సర్వస్వాతంత్ర్య ప్రదానం 1949 లో జరిగితీరాలని కూడా డాక్టర్ హాటా పేర్కొన్నాడు

డాక్టర్ హాటా ప్రతిపాదనను సుల్తాన్ హమీద్ బలపరచగా డాక్టర్ డ్రీస్ సమావేశం అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు

డాక్టర్ వాన్ మార్సెవీన్ ప్రతిపాదనపై మూడు ప్రతినిధివర్గాల నాయకులు సమావేశం ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు

డాక్టర్ ఎం జే క్రిస్పెన్‌ను ప్రధానకార్యదర్శిగా నియమించారు

డాక్టర్ డ్రీస్ ప్రారంభోపన్యాసం చేస్తూ ఇంకా క్రింది విధంగా అన్నారు:

"ఇండొనీసియాకు సర్వస్వాతంత్ర్యాన్ని ప్రదానం చెయ్యాలని ఇంతకుముందు జరిగిన ఒడంబడికలద్వారా నెదర్లెండ్స్ సంసిద్ధమైనదంటే దాని నిర్ణయానికి తిరుగులేదన్న సంగతి ఇండొనీసియన్ ప్రతినిధులకు తెల్పవలసిన అవసరం వున్నదని తలపోస్తున్నాను

"ఈ నిర్ణయం ఉద్రేకంతో జరిగినదికాదు లేదా మాకు తలకుమించిన పరిస్థితు లేర్పడ్డాయని ఇష్టంలేక పోయినా వాటికి లొంగిపోవడం కూడా కాదు

"ప్రస్తుత ప్రపంచ పరిస్థితి దృష్ట్యానేమి నెదర్లెండ్స్ ఇండొనీసియాల ప్రయోజనాల దృష్ట్యానేమి ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతులమీదనైతే మన ఉభయ దేశాల మధ్య ఉపయుక్తమైన సహకారం సాగగ గలదనే భావంచేతనేమి ఇండొనీసియాకు స్వాతంత్ర్యం యివ్వాలని మేము క్రమశః గుర్తించడం జరిగింది

"ఈ సమావేశంలో విస్పష్టమైన ఒడంబడికలు ఏర్పాట్లు జరగాలి మనకు మార్గసౌలభ్యం చెయ్యగల నిశ్చిత సూత్రాలు కలవు

భావి సూపర్ యూనియన్

ఫెడరల్ ప్రాతిపదికపై సర్వస్వాతంత్ర్యంగల ప్రజాస్వామిక రాజ్యంగా యునైటెడ్ ఇండొనీసియాను సత్వరమే స్థాపించడం డచ్‌రాణికింద నెదర్లెండ్స్ కింగ్డంతో సహకరించ గల ప్రజలకు స్వపరిపాలనాధికారం యివ్వడం మున్నగునవి పైన పేర్కొన్న ఆశయాలలో కొన్ని మాత్రమే నెదరెండ్స్ ఇండొనీసియన్ యూనియన్‌లో నెదర్లెండ్స్, సురినమ్, అంటిల్లిస్ వుండగలవు

"యూనియన్‌లో నెదరెండ్స్ మాత్రమే పాల్గొనగలదో నెదర్లెండ్స్ యునైటెడ్ కింగ్డమ్ పాల్గొనగలదో సురినమ్ అంటిలిస్‌లతో సంప్రదించిన మీదటనే నిశ్చయించగలము

ఈ సమావేశం ఫలితంగా సంతృప్తికరమైన ఒడంబడిక జరిగి మన ఆశయాలు వాస్తవరూపాన్ని పొందినటయితే, అప్పుడు స్వతంత్ర జాతీయ ఇండొనీసియా అవతరణ సాధ్యపడగలదు మైత్రి స్వాతంత్ర్యాల ప్రాతిపదికపై ఉభయదేశాలమధ్య సహకారం ఏర్పడగలదు

గతాన్ని విస్మరించండి

"నేను గతాన్నిగురించి ఇంతకంటె ఏమీ చెప్పదలచుకోలేదు మనం ఉభయులం కూడా గతాన్ని విస్మరించవలసివుంది

ఈ సమావేశంలో మనస్సులను నొప్పించగల విషయాలు ప్రసక్తి తీసుకురాకుండా జాగ్రత్తపడడం చాలా అవసరం

ఆయుధాలతో పోరాటం వ్యతిరేక ప్రచారం సమాప్తం కావడం తప్పనిసరి అని నేను వక్కాణించి తీరాలి ఇంకనూ జరపవలసిన పోరాటం వున్నదన్నట్లయితే మనందరు ఎదుర్కొనవలసిన శక్తులపై మన ప్రజల గౌరవప్రతిష్ఠలకేమి సౌభాగ్యానికేమి ముప్పుతేగల శక్తులపై మాత్రమే ఆ పోరాటం జరగాలి

రౌండ్ టేబుల్ సమావేశం జయప్రదమవడానికి ఎటి అవరోధాలు కలగనివ్వకుండా ఈ సమావేశం సఫలం కావడానికి అత్యుత్తమావకాశాలు కలవని నెదర్లెండ్స్ ప్రధానమంత్రిగా నేను ప్రకటిస్తున్నాను

తన ఉపన్యాసాన్ని ముగిస్తూ డాక్టర్ డ్రీస్ త్రైరాజ్య సంఘం ప్రతినిధులను స్వాగతించారు

ఇండొనీసియన్ వాదం ఉపన్యసిస్తూ డాక్టర్ హాటా క్రిందివిధంగా అన్నారు:

"నిర్నిబంధంగా సర్వస్వాతంత్ర్యాన్ని ఇండొనీసియాకు ప్రదానం చెయ్యడం ఈ సమావేశం జరపడంలో లక్ష్యం మనల్ని యిక్కడ సమావేశపరచినది ఈ విషయమే మనచర్చలు సఫలీకృతం కాగలవనడానికి నిదర్శనం

ఇండొనీసియాకు సత్వరం సర్వస్వాతంత్ర్యాన్ని యివ్వడం ఒకటే ఇండొనీసియా సమస్యకు పరిష్కారమార్గమని గత సంవత్సరాలలో కలిగిన అనుభవాన్నిబట్టి మనకు విస్పష్టమౌతున్నది

మన ఉభయులమధ్య జరిగిన సంభాషణల చరిత్రనుబట్టి సర్వస్వాతంత్ర్య ప్రదానసమస్య మాత్రమే అన్ని చిక్కులకు మూలకారణమని మనకు సుబోధకమైంది

ఇండొనీసియన్ ప్రజలు 1945 ఆగస్టు 17 వ తేదీన సంపూర్ణస్వాతంత్ర్యాన్ని ప్రకటించినప్పటి నుంచి తమకు సర్వస్వాతంత్ర్యం కలదని వారు తలపోస్తున్నారు

"ప్రపంచంలో అత్యంత సాధు స్వభావంగల ప్రజలు అగ్రహోదగ్రులై విప్లవకారులుగా పరిణమించారనే విషయాన్ని డచ్‌వారు గ్రహించలేదు

రామరాను డచ్ ఇండొనీసియన్ సంబంధ బాంధవ్యాలు విషాదపూరితం" అయినవి ఎందుకంటే ఇండొనీసియాకు సర్వస్వాతంత్ర్య ప్రదానం ఉభయులకు సమానలక్ష్యం అయింది ఈ లక్ష్యసాధన విధానంలో మాత్రమే ఉభయులకు భేదాభిప్రాయాలు కలవు.

"ఇకముందు గుర్తించినా సరే గుర్తించక పోయినా సరే ఇండొనీసియన్ ప్రజలు మాత్రం తమ స్వాతంత్ర్యాన్ని తామే గుర్తించుకున్నారు

ఇండొనీసియాకు స్వాతంత్ర్య ప్రదానం జరగవలసిన కాలం దానిపై సంపూర్ణ స్వాతంత్ర్యాధికారం తమకే కలదని నెదర్లెండ్స్ అభిప్రాయం ఇక సంపూర్ణ స్వాతంత్ర్యప్రదానం జరిగేవరకు గల మధ్య కాలంలో ఇండొనీసియాకు కాలనీ ప్రతిపత్తి తొలగించి దానిని స్వతంత్రరాజ్యంగా చెయ్యాలని ఇండొనీసియా అభిప్రాయం

తాత్కాలిక ప్రభుత్వానికి అధికారాలు

"స్వాతంత్ర్య సాధనకై ఇండొనీసియన్ రిపబ్లిక్ కొంతవరకు త్యాగం చెయ్యడానికి ఇష్టపడుతున్నది ఈ మధ్యకాలంలో సర్వస్వాతంత్ర్య ప్రతిపత్తి కాకపోయినా సర్వస్వాతంత్ర్యంగల ఒక భాగంగా దానిని చేస్తే ప్రజలు నమ్మించ గలరు

"ఏమైనా సర్వస్వాతంత్ర్యంగల రాజ్యానికి వున్నట్టుగా సైన్యం విదేశాలతో సంబంధ బాంధవ్యాలు తాత్కాలిక ప్రభుత్వానికి వుండాలి మిగిలిన అధికారాలను అటుపిమ్మట యివ్వవచ్చు

"ఈ మధ్యకాలంలో ఇండొనీసియా సర్వస్వాతంత్ర్యం సూత్రప్రాయంగా మాత్రమే నెదర్లెండ్స్ చేతిలో వుండగలదు ఆదరణలోమాత్రం కొన్ని సర్వస్వాతంత్ర్యాధికారాలు తాత్కాలిక ఇండొనీసియా ప్రభుత్వానికి అప్పగించాలి

ఈ విషయాలు రెన్‌విల్లీ ఒడంబడికకు అదనంగా చేర్చబడిన మొదటి ఆరు సూత్రాలకు అనుగుణంగా వున్నవని ఇండొనీసియనులు అభిప్రాయపడుతున్నారు (రెన్‌విల్లీ ఒడంబడికపై 1948 జనవరి 17వ తేదీన రెన్‌విల్ నౌకమీద సంతకాలు జరిగాయి)

"ప్రస్తుత సమస్యపట్ల పైన పేర్కొన్న ఇండొనీసియన్ అభిప్రాయాన్ని ఆమోదిస్తే ఇండొనీసియాలో నెదరెండ్స్ ప్రతినిధికి తాత్కాలిక ప్రభుత్వానికి మధ్య బాధ్యతా విభజనం సమస్య ఉత్పన్నమవుతున్నది ఇది నెదర్లెండ్స్ ప్రభుత్వానికి అంగీకారం కావడంలేదు

బాధ్యతా విభజన

"పైన పేర్కొన్న బాధ్యతా విభజన సమస్య మూలానే సంభాషణలన్నీ విఫలం కావడం తిరుగుబాటు యుద్ధం ప్రజ్వరిల్లడం జరిగింది.

"మహాత్మా షా"

కలకత్తా ఆగస్టు 23—

"మహాత్ములను తుపాకితో ప్రేల్చివేస్తారు; లేదా, వారు జరాభారంతో నేను కృంగిపోతున్నట్టు క్రమంగా కృంగిపోతారు అయితే, ఎవరున్నా, ఎవరు పోయినా జీవనవాహిని నిరంతరాయంగా ప్రవహిస్తూనే పోతుంది' అని తన ఫోటోగల పోస్టుకార్డుపై బెర్నార్డ్ షా ఒక కలకత్తా చిత్రకారునికి వ్రాశాడు ఆ చిత్రకారుడు తాను గీసిన గాంధీ టాగూర్ నెహ్రూ చిత్రాలను షా జన్మదినోత్సవానికి కానుకగా పంపించగా ఈ జవాబు వచ్చింది

"నాకు తెలిసిన సమాచారం నిజమే అయితే ఇండొనీసియాకు వెంటనే సర్వస్వాతంత్ర్యం యివ్వడం విధివిహితమని నెదర్లెండ్స్‌లోని రాజకీయపక్షాలవారు ఇదివరకే అంగీకరించారు

"ఏవిధంగానైనా సర్వస్వాతంత్ర్య ప్రదానం జరగవలసి వున్నప్పుడు సాధ్యమయినంత త్వరలో ఈ రౌండ్ టేబుల్ సమావేశం సంభాషణలను ముగించడం అత్యుత్తమం కాగలదు

ఇండొనీసియాకు సర్వస్వాతంత్ర్య ప్రదానం అనవసరమనుకొని కాలనీ పరిపాలనను ఇంకా సాగించడానికి డచ్‌వారి రాజకీయ తంత్రమంటూ మా ప్రజలు తలపోస్తారు తత్ఫలితంగా నెదర్లెండ్స్ అభిమతాల్ని ఇండొనీసియన్ ప్రజలు శంకించగలరు

సర్వస్వాతంత్ర్యాన్ని నిర్నిబంధంగా ఇవ్వనవసరంలేదు కూడా రెన్‌విల్లీ ఒడంబడిక సూత్రాలమూలంగా ఫెడరల్ ప్రభుత్వ స్వరూపంగల ఇండొనీసియాకు నెదర్లెండ్స్ ప్రభుత్వం స్వాతంత్ర్యం యివ్వవలసినదనీ నెదర్లెండ్స్ కింగ్డమ్‌కు యునైటెడ్ ఇండొనీసియాకు మధ్య యూనియన్ ఏర్పడాలనే షరతును పెట్టారని మా ప్రజలు గ్రహించారు

"ఈ నిబంధనలు సర్వస్వాతంత్ర్యానికి అవరోధాలని రిపబ్లికన్లుగాని, ఫెడరలిస్టులుగాని భావించడంలేదు

"సర్వస్వాతంత్ర్య ప్రదానంవలన ఇండొనీసియాలో డచ్ పెట్టుబడులకు అధిక ప్రయోజనాలకు భంగం వాటిల్లగలదనే డచ్‌వారి భయాలు పూర్తిగా నిర్హేతుకమైనవి

డచ్ పెట్టుబడులకు హామీ

1945 నవంబర్‌లో తాము జారీచేసిన ఇండొనీసియన్ రిపబ్లిక్ రాజకీయ ఆర్థిక లక్ష్యాల ప్రణాళికను గురించి వివరిస్తూ డాక్టర్ హాటా ఇలా అన్నాడు

"సర్వ స్వతంత్ర ఇండొనీసియా తన శ్రేయస్సుకు ఏవిధంగాను భంగకరం కాబోదని నెదర్లెండ్స్ ప్రజలు దూరదృష్టిని వినియోగించి తప్పక గ్రహించవలసివున్నది

అంతేకాదు ఇండొనీసియా సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పొందడంవల్ల హాలెండ్‌కు కూడా లాభం ఒనగూడగలదు నెదరెండ్స్ ఇండొనీసియాల మధ్య పరస్పర ఆర్థిక సహకార విధానం ఇండొనీసియా పునర్నిర్మాణం సందర్భంలో నెదర్లెండ్స్ అధికంగా కొత్తగా పెట్టుబడులను పెట్టడానికివీలుగా రూపొందించబడుతుంది

స్వతంత్ర ఇండొనీసియా ఇంతకుముందువలె తక్కువ వేతనాలకు కూలీలను సప్లయిచేసే కాలనీగా వుండబోదు సర్వస్వతంత్ర ఇండొనీసియా నేడు తక్కిన అన్ని నాగరిక దేశాలవలెనే తన కార్మికులకు విశ్వజీవన వ్యయానికి సరిపోయే వేతనాలను వారికి ప్రాంతిక రక్షణను కాంక్షిస్తున్నది

"రాజ్యాధికార ప్రదానం జరగడంతో ఇండొనీసియా తీర్చవలసిన అప్పులు చెల్లింపు భారాన్ని స్వాతంత్ర్యంతోపాటు తనకు సంక్రమించే నూతన విధులను బాధ్యతలనుకూడా యునైటెడ్ ఇండొనీసియన్ రిపబ్లిక్ స్వీకరించి వాటిని యథావిధిగా పాలిస్తుంది ఈ అంశాలన్నికూడా సమావేశపు ఎజెండాలో చేర్చబడగలవు అయితే వీటిపై చర్చలను జరపడంలో సమావేశం కాలవిలంబన చేయరాదు

మనం ఈ సమావేశంలో ప్రాథమిక సిద్ధాంతాలను ప్రధానసూత్రాలను గురించి మాత్రమే చర్చ జరపవలసివున్నది అలాగ అయితేనే ఈరౌండ్ టేబుల్‌సభ శీఘ్రగతిని ఫలితమాత్రాలను కాలము వీటి సంబంధించిన వివరాలు రాజ్యాధికార ప్రదానం జరిగినపిమ్మట తర్వాత కొనసాగించవచ్చు

ఏమైనా 1949 వ సంవత్సరంలోనే ఇండొనీసియా ప్రజలకు రాజ్యాధికార ప్రదానం జరిగి తీరాలనిమాత్రం నేను స్పష్టం చేయుచున్నాను.

"1950 వ సంవత్సరం ప్రవేశించేలోపల యునైటెడ్ ఇండొనీసియన్ రిపబ్లిక్ స్థాపించబడి దానికి సంపూర్ణ రాజ్యాధికార ప్రదానం జరిగితీరాలి"

ఫెడరలిస్టు నాయకుని ప్రసంగం

పిమ్మట ఇండొనీసియన్ ఫెడరలిస్ట్ ప్రతినిధివర్గనాయకుడు సుల్తాన్ హమీద్‌కూడా ఇండొనీసియన్ భాషలోనే ఉపన్యసిస్తూ ఇలా అన్నారు

"సంవత్సరాలతరబడి ఎడతెగకుండా కొనసాగుతున్న వాదోపవాదాలు ఇటీవల ఇండొనీసియాలో జరిగిన చర్చలలో ఒక కొలిక్కివచ్చాయి

యునైటెడ్ ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు సంపూర్ణ రాజ్యాధికార ప్రదానం గావించడానికి సర్వస్వతంత్రములైన నెదర్లెండ్స్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనీసియాలు సమానభాగస్వాములుగా ఒక్క ప్రాతిపదికపై నడిచేటట్లు చేయడానికి తగు ఉత్తమమార్గాలను నిర్ణయించడమే ఈ సమావేశం ప్రధాన లక్ష్యం

ఈ సందర్భంలో మిత్రరాజ్యసమితి త్రైరాజ్య సంఘంచేసిన సామరస్య కృషి ప్రశంసనీయమైనది

"ఇండొనీసియా భావి రాజ్యాంగ స్వరూపానికి అది అనుసరించవలసిన రకరకాల ఆర్థిక సాంఘిక సాంస్కృతికాభివృద్ధి విధానాలకు సంబంధించిన అన్ని ప్రధానాంశాలపైన రిపబ్లికన్లు ఫెడరలిస్టులు కూడా ఏకాభిప్రాయులై వున్నారు

కొత్త స్వతంత్ర ఇండొనీసియాకు విదేశాలనుంచి ఋణాలను పరిగ్రహించవలసిన ఆగత్యం వున్నది విదేశాలు సుహృద్భావంతో అందజేయగల ఆకరవిధాల సహాయ సహకారాల అవసరము కూడా ఇండొనీసియాకు లేకపోలేదు

డచ్ విదేశస్థావరాల మంత్రి హామీ

అంతట డచ్ ప్రతినిధివర్గ నాయకుడు విదేశస్థావరాల మంత్రి హెచ్ వాన్ మార్సెవీన్ ఈ రౌండ్ టేబుల్ సభ జయప్రదం కావాలని నెదర్లెండ్స్ ప్రభుత్వం మనస్ఫూర్తిగా వాంఛిస్తున్నదని తెల్పుతూ ఇంకా యిలా అన్నాడు:

మనలో మనకు ఏర్పడిన ప్రబలతరమైన అభిప్రాయభేదాలను పూర్తిగా తొలగించుకోవాలనే దీక్షకొనే మనం మూడు ప్రతినిధివర్గాలు ఇక్కడ సమావేశమైనాయి

ఈ దీక్ష ఎప్పటికన్నాముందు ఉభయపక్షాలు కూడా అనేక విషయాలైన విశేష కష్టనష్టాలను

(మిగతా 4 వ పేజీలో)

బర్మా, ఆసియాల పరిరక్షణ

పాశ్చాత్య రాజ్యాల శ్రేయస్సుకే ముఖ్యం

బర్మీస్ ఉపప్రధాని నెవిన్ ప్రకటన

కరాచీ ఆగస్టు 23—

"బర్మాను ఆగ్నేయ ఆసియాను మొత్తం ఆసియా అంతటినీకూడా కమ్యూనిజానికి బలికాకుండా కాపాడవలెనంటే బర్మాకు సైనికంగా తోడ్పడటం పశ్చిమ యూరోపియన్ రాజ్యాల కర్తవ్యం అది వాటి శ్రేయస్సుకే సాధనంకూడా' అని బర్మా ఉపప్రధాని నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు

ఒకవేళ పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు సైనికంగా తోడ్పడడానికి సమ్మతించనట్లయితే, దీనికి ప్రతిఫలంగా బర్మా తన సైన్యాలను వాటికి ఇచ్చివేయనవసరంలేదని జనరల్ నెవిన్ వస్తు సామాగ్రికి బదులుగానే ఈ సహాయం జరిగే పక్షం తరిక ఎంతో స్వీకరిస్తామని, జనరల్ నెవిన్ అన్నారు

జనరల్ నెవిన్ ఇంకా ఇలా అన్నారు:

"బర్మీస్ కమ్యూనిస్టులకు ఇండియాలోని కమ్యూనిస్టులకు మధ్య సన్నిహిత సంబంధాలు కలవు కాని బర్మీస్ కమ్యూనిస్టులకు సోవియట్ యూనియన్‌కు సంబంధంలేదు బర్మీస్ కమ్యూనిస్టులు ఇండియాలోని కమ్యూనిస్టులకు రహస్యంగా ఆయుధాలను అందించడంలేదు

"కరెన్ పవకారులకు బాధ్యతగల ఏ విదేశ ప్రభుత్వం సాయపడడం లేదని నా నమ్మకం ఎవరో కొందరినుంచి విదేశీయులు సాయం చేస్తున్నప్పటికీ దీనివల్ల విశేష ప్రమాదం సంభవించలేదు

"కామన్వెల్తు రాజ్యాలన్నింటితోను బర్మాకు మైత్రికలదు అయితే కామన్వెల్తులో చేరిపోవడంవల్ల బర్మా ప్రత్యేకలాభాలను పొందబోదు"

క్వేటాలోని పాకిస్తాన్ సైనిక కేంద్రంలో శిక్షణనిమిత్తం బర్మా ప్రభుత్వం కొంతమంది ఉద్యోగులను పంపగలదనికూడా జనరల్ నెవిన్ అన్నారు.

ఫార్మోజా హార్బరులో మందుగుండు నౌక ప్రేలుడు

500 మంది మరణం

విపరీతమైన నష్టం

హాంకాంగ్ ఆగస్టు 23—

చైనీస్ నేషనలిస్టుల మందుగుండు ఓడ ఒకటి కోయెలుంగ్ (ఫార్మోజా) వద్ద పేలిపోవడంవలన రమారమి 500 మంది చనిపోయారు పుట్టుపట్ల మైలుదూరంవరకు విపరీతమైన నష్టసంభవించినదని నేషనలిస్టు సెంట్రల్ న్యూస్ ఏజన్సీవార్త ద్వారా తెలుస్తున్నది

ఈ నౌకపేరు చింగ్లీఅని దీనిలోనుంచి రేవులకు చేర్చవలసిన 4000 టన్నుల మందుగుండు వున్నదనికూడా ప్రకటించబడింది ఇది ప్రేలినప్పుడు, సమీపంలోవున్న మరి రెండు ఓడలుకూడా మునిగిపోయినవి ఊపిరిపోయినవారుగాక, అందచాలేయడానికి వీలులేనంతమందికి మందుగుండ్లవలన గాయాలు తగిలినవనికూడా ఓడనుంచి పెద్ద మంటలులేచినవి నగరం అంతటా మందుగుండ్ల ప్రమోతకు దద్దరిల్లిపోయింది టెలిఫోన్ సంబంధాలు పునాదులతోసహా కదిలిపోయినవి.

భావికార్యక్రమంపై కాశ్మీర్ కమిషన్ చర్చ

పరిష్కర్తగా నిమిట్జ్ నియామకం జరగబోవడం లేదా?

శ్రీనగర్ ఆగస్టు 23—

కాశ్మీర్ కమిషన్ నేడిక్కడ సమావేశమై 90 నిముషాలసేపు భావికార్యక్రమం గురించి చర్చించింది

కాశ్మీర్ వివాదపరిష్కర్తగా అడ్మిరల్ నిమిట్జ్ నియామకం సంబంధమైన వదంతులను ఇక్కడి అధికారవర్గాలవారు ధ్రువపరచడం లేదు (యు పి ఐ)

మైసూరు ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,
ఏ ఓ 58 హెడ్ ఆఫీసు బెంగుళూరు
కావలెను కడప, కర్నూలు బళ్ళారి జిల్లాలకు మంచి కమిషన్ ఏర్పాటులపై ఆర్గనైజర్లు సబ్-ఆర్గనైజర్లు యేజెంట్లు కావలెను
వివరములకు
డి. కె. పిల్లన్న, ఆక్టింగ్ జనరల్ మేనేజరు.

మచిలీపట్నం కో-ఆపరేటివు బిల్డింగు సొసైటి (లిమిటెడ్)
జిల్లా కలెక్టరుగారి బంగాళామెయిటు స్థలములో ప్లాటుకు ధర 1-0-0 చ గ ప్లాటు విస్తీర్ణము 1000 చ గ మించదు 30 ప్లాట్లు మాత్రమే యిప్పుడు వున్నవి దరఖాస్తులు పంపుటకు త్వరపడుడు వివరములకు కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకివారితో సంప్రతింపుడు

పమేలా మౌంట్‌బాటెన్

కృష్ణమీనన్ కార్యదర్శిగా నియామకం తథ్యమట

(మన విలేకరి)

న్యూఢిల్లీ ఆగస్టు 23—

లండన్‌లోని ఇండియా హైకమీషనర్ శ్రీ కృష్ణమీనన్ అంతరంగిక కార్యదర్శిగా లేడీ పమేలా మౌంట్‌బాటెన్ (లార్డ్ మౌంట్‌బాటెన్ కుమార్తె) నియామకానికి సంబంధించిన వార్త లాహిరాలలో ధృవపడింది

ఈ నియామకాన్ని ప్రధాని పండిట్ నెహ్రూ ఆమోదించినట్టుకూడా వీకు సూచిస్తున్నారు

విదేశాలలోని ఇండియా రాయబారి కార్యాలయాలలో విదేశీయుల నియామకాలను చాలా కాలంనుంచి అనేకమంది విమర్శిస్తున్నారు

లండన్‌లోని ఇండియా హౌస్‌లో అనేకమంది బ్రిటిష్‌వారిని ఇంకా ఉద్యోగాలలోవుంచి అందుకు వెనుక పార్లమెంట్‌లో అనేక ప్రశ్నలకు ప్రధాని పండిట్ నెహ్రూ సమాధానాలివ్వవలసి వచ్చిన సంగతి ఆంధ్రప్రభ పాఠకులకు విదితమే

హైకమీషనర్ అంతరంగిక కార్యదర్శి పదవి చాలా ముఖ్యమైనది అత్యంత రహస్యవిషయాలు అనేకం ఈ కార్యదర్శికి తెలియడానికి అవకాశం వుంటుంది అట్టి పదవికి విదేశీయులు నియమించడం ఆశ్చర్యకరమైన విషయమే ఈనియామకమే జరిగితే ఈసారి జరుగనున్న పార్లమెంట్ సమావేశంలో పండిట్ నెహ్రూ పందలాది ప్రశ్నలకు సమాధానాలివ్వవలసి రావచ్చు

డాక్టర్ దాదా

త్వరలో పటేల్, నెహ్రూలతో సంభాషణలు

మారిష్ ఆగస్టు 23—

విశ్రాంతికోసం తన స్వగ్రామమైన ఖల్యార్‌కు కొద్దికాలంక్రితం వచ్చిన దక్షిణాఫ్రికా భారతీయ నాయకుడు డాక్టర్ వి ఎమ్ దాదా ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను కలుసుకొనే నిమిత్తం నేటిరాత్రి బొంబాయికి బయలుదేరి వెళుతున్నారు

ప్రధాని పండిట్ నెహ్రూతో సంభాషించే నిమిత్తం డాక్టర్ దాదా బొంబాయినుండి ఢిల్లీకి వెళతారు

త్వరలోనే ఆయన తిరిగి దక్షిణాఫ్రికా వెళ్ళగలరని తెలుస్తున్నది.

భారతీయ చిత్రకారుల సభ

కలకత్తాలో ఏర్పాటు

కలకత్తా ఆగస్టు 23—

ఆగస్టు 29 30 తేదీలలో కలకత్తాలో జరుగనున్న అఖిలభారత చిత్రకళా సేత్తలనలో దాదాపు 300 మంది ప్రతినిధులు పాల్గొనగలరని తెలుస్తున్నది

ఈ సమావేశానికి ఇండియా విద్యాశాఖామంత్రి మౌలానా ఆజాద్ అధ్యక్షత వహిస్తారు పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కట్జూ సమావేశాన్ని ప్రారంభిస్తారు

దేశ, విదేశాలలో యువక చిత్రకారులు తమ్ము కనపరిచే తగు కళాప్రోత్సాహాన్ని చేకూర్చుకోడానికి గాను ఆర్టిస్ట్స్ ట్రావెలింగ్ ఫండ్‌ను నెలకొల్పడానికి, ఇతర సన్నాహాలు జరపడానికి అవసరమైన చర్యలను గురించి ఈ సమావేశం చర్చిస్తుంది

మద్రాసు ఆగస్టు 23—

హార్బర్‌లోని గోడవున్ బజారులో కాఫీ హోటలు వున్న రెండంతస్తుల మేడలో నేటి ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది మంటలను చూడగానే పై అంతస్తునుంచి కిందకు పరుగెత్తుకుంటూ వచ్చిన ఒకరికి మాత్రం గాయాలు తగిలినవి. అగ్నిమాపక దళంవారు వెంటనేవచ్చి ప్రమాదంలేకుండా మంటలను ఆర్పివేశారు నిప్పు అంటుకున్న ఒకగది మాత్రమే కాలిపోయిందట

ఉచితము



ప్రసిద్ధి చెందిన బ్లాక్ ఆయిల్ నెం 555 ను రీలక్సు వాడడంవల్ల నెరసిన జుట్టు శాశ్వతంగా నల్లబడతాయి జుట్టు రాలిపోవడం ఆపడమే కాకుండా అందమైన నిడుపాటి ఉంగరాల జుట్టు పెరగడానికి తోడ్పడుతుంది జుట్టు తలను చిరాకులను మెదడుకు చల్లదనాన్ని చేకూర్చుతుంది ఒకసీసా వెల 2 12 0 లు పూర్తి కోర్సు మూడు సీసాలు రు 6 8 0 లు ఈ నూనెను గురించి ప్రజలం ప్రచారం చెయ్యడంకోసం ప్రతి సీసాతోపాటు ఒక ఫ్యాన్సీ రిస్టువాచ్ (10 సంవత్సరాలు గ్యారంటీ చెయ్యబడింది) ఒక లండన్ న్యూగోల్డు ఉంగరం ఉచితంగా ఇవ్వడానికి నిశ్చయించాము

సరా: రెండు వస్తువులతో తర పూర్తిగా వాపసు చేస్తాము మూడు సీసాలు ఒక్కసారి కొనేవారికి పోస్టేజీ ఉచితం పైగా నాలుగు ఉంగరాలు 4 గడియారాలుకూడా ఉచితంగా వస్తాయి వెంటనే త్వరపడండి: ఈ అవకాశం మించితే మళ్లీరాదు ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రం జరపండి

INDO BRITISH COMMERCIAL CO
HALKA 22 -AMRITSAR

గ్రామకరణము, మునసబ్, సర్వే

పరీక్ష పుస్తకములు తెప్పించుకొనువారు ఈ క్రింది చిరునామాకే ఆర్డర్లు పంపవలెను నా పేరిట గుంటూరుకు వ్రాయకూడదు నాలెమర్తి నాగభూషణరావు (S/o. Late Lakshminarasimham) నాలెమర్తి పోస్టు, గుంటూరు జిల్లా

నిజాం స్టేట్‌కాంగ్రెస్‌కు బావి అధ్యక్షునిఎన్నిక - విభిన్నాభిప్రాయాలు

(మన విలేకరి)

సికిందరాబాదు ఆగస్టు 22—

స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడతాడనే ఆశ క్రమ క్రమంగా ఇక్కడి కాంగ్రెస్ వర్గాలలో తగిపోతున్నది సర్దార్ జమలాపురం కేశవరావుగారితో సహా 16 మంది ఆంధ్ర కాంగ్రెస్‌వాదులు చేసిన ప్రకటనను బట్టి మొదట ఆంధ్ర నాయకత్వంకోసం శ్రీ కేశవరావుగారు కొంత పట్టుదలచూపినా ఇప్పుడు మునిగినా తేలినా స్వామీజీ తోపాటే ఉండదలచి విశ్వయించుకున్నారని ఇక్కడివభిజ్ఞులుభావిస్తున్నారు వచ్చే ఎన్నికలలో స్వామీజీ శ్రీరామకృష్ణరావుగార్లు ఉభయులూ కూడా స్టేట్ కాంగ్రెస్ అధ్యక్ష పోటీనుంచి విరమించి ఆంధ్ర కాంగ్రెస్ నాయకులలో ఒకరికి—బహుశా కేశవరావుగారికే కావచ్చు—అధ్యక్ష పదవిని ఏకగ్రీవంగా ఇవ్వవలసిందని కొంతకాలంక్రిందట కేశవరావు వర్గంవారు ఒక రాజీ సూచన చేశారు

స్వామి రామానందతీర్థ నాయకత్వాన్ని బలపరుస్తూ మరి 14 మంది ఆంధ్ర నాయకులతో సహా శ్రీ కేశవరావుగారు చేసిన ప్రకటనపట్ల తెలంగాణా పక్షంవారు పైకం అంత ఆసక్తిని చూపించడంలేదు ఈ ప్రకటన ఫలితంగా ఆంధ్ర వర్గాలనుంచి స్వామీజీకి కొన్ని ఓట్లు అదనంగా వచ్చినా దీనివల్ల ఎన్నికల ఫలితాలను నిర్ణయించడానికి లేదని ఒక ప్రముఖ నాయకుడు వ్యాఖ్యానించాడు

పోలీసు చర్యకుపూర్వం అధికారంలోవున్న ప్రభుత్వంతో స్వామీజీవర్గంవారు నిరంతరం పోరు సలుపుతూ వుండేవారన్నమాట నిజం దేశం ఇప్పుడు ఈసవరానికి అనుకూలంగావున్న అంశం ఇదొక్కటే అన్న సంగతిని మనం మరచిపోకూడదు కాని సంస్థాన ప్రభుత్వ సారథ్యం వహించడానికి స్వామీజీ ఆయన అనుచరులు మాత్రమే సర్వసమర్థులని, వీరు స్టేట్ కాంగ్రెస్‌లో సర్వజనామోదాన్ని పొందగలరనీ ఎవరూ భావించకపోయినా రనికూడా కొందరు సూచిస్తున్నారు స్టేట్ కాంగ్రెస్‌కు స్వామీజీ నాయకత్వంపట్ల సంస్థాన ప్రజలకు అంత ఉత్సాహాన్ని ప్రదర్శించడంలేదని కొందరు భావిస్తున్నారు

స్టేట్ కాంగ్రెస్‌లో ప్రతిపక్షాన్ని ఏర్పాటుచేసిన వారిందరి తోడ్పాటుతో శ్రీ రామకృష్ణరావుగారు వచ్చే అధ్యక్ష ఎన్నికలలో స్వామీజీతో తీవ్రంగా పోటీ చెయ్యడానికి సంసిద్ధు లవుతున్నారు ప్రతిదాయకారిసు కార్యకర్తల సమావేశాలు జరుగుతున్నవి అఖిల హైదరాబాదు కాంగ్రెసు కమిటీ ప్రతినిధుల తోడ్పాటుకోసం ప్రచారం విరివిగా సాగుతున్నది.

కాంగ్రెసువాదుల అరెస్టులు యథాప్రకారం ఇంకా సాగేటట్లయితే సత్యాగ్రహం ప్రారంభింపగలమని మరికొంత కాంగ్రెస్‌వాదులు ఒక నోటీసు అందజేశారు ప్రాణంగా చూస్తే పోలీసులవల్ల నిరసన చూపడమే అనిపిస్తుంది కాని ఈ విషయాన్ని ప్రభుత్వానికి నొక్కిచెప్పలేకపోయిన స్వామీజీకి వ్యతిరేకంగా కూడా ఇది నిరసన కాగలదని అభిజ్ఞులు వ్యాఖ్యానిస్తున్నారు

మూడు సంవత్సరాలక్రితం స్వామీజీతో పోటీ చేసి కొద్దిఓట్ల వ్యత్యాసంతో ఓడిపోయిన శ్రీరామకృష్ణరావుగారు తిరిగి విజయం కావాలి అన్నది ఇంకా దర్శనీయాంశమే కాని ఆయన పోటీ చేయడం సంభవమేనని ఇప్పుడు జరుగుతున్న పరిస్థితులనుబట్టి తెలుస్తున్నది స్వామీజీ అధ్యక్షులుగా వున్నప్పుడు మహారాష్ట్రీయుల ప్రాబల్యం ఎక్కువైపోయిందని వీరందరూ కలిసి కొత్త వారిని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో [illegible] దక్కించుకున్నారని ఇక్కడి అభిజ్ఞులు విమర్శించారు ఏది ఎలా జరిగినా ప్రస్తుత పరిస్థితులలో కేశవరావుగారి అనుచరు లందరి బలాన్ని కూడగట్టుకో గలిగినా స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షపదవి స్వామీజీకి అంత తేలికగా దక్కదని చెప్పవచ్చు

వర్తనకు పూచీ ఇవ్వడంవల్ల ఒకరు విడుదల చెయ్యబడాడు

ఈ ట్రిబ్యునల్ ఇప్పుడు దొంగలాబాదులో విచారణ సాగిస్తున్నది అఫ్జాబాద్ ప్రాంతంలో ఆస్తులను దోచుకొన్నందుకు 100 మంది రజాకార్లపై కేసు ఇంకా విచారణ జరుగుతున్నది

కాంగ్రెస్ నాయకులపై ప్రభుత్వం చర్య

సెప్టెంబర్ 2 వ తేదీని స్టేట్‌కాంగ్రెసుకార్యవర్గం చర్చ

హైదరాబాద్ ఆగస్టు 23—

హైదరాబాద్ సంస్థానంలో ముఖ్యంగా తెలంగాణాలో కాంగ్రెస్ నాయకులను ప్రభుత్వం అరెస్టు చెయ్యడంగురించి చర్చించే నిమిత్తం నిజాం స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గం సెప్టెంబర్ రెండవ తేదీని స్వామి రామానంద తీర్థ గృహంలో సమావేశమౌతున్నది

ఈ అరెస్టుల గురించి అతి తీవ్రంగా ఆలోచించి తగు చర్యను తీసుకోవాలని స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గానికి తెలంగాణా కాంగ్రెస్ సంఘంవారు ఒక మెమొరాండం సమర్పించారట

ప్రభుత్వం చర్యకు నిరసనగా ఆగస్టు 26 వ తేదీనుంచి సత్యాగ్రహం ప్రారంభించదలచినామని దాదాపు 100 మంది కాంగ్రెస్ ప్రచారకులు కార్యవర్గానికి లోగడ తెలియజేసిన విషయం పాఠకులకు విదితమే ఈ విషయమై చర్చ సాగించేవరకు సత్యాగ్రహానికి పూనుకోవలదని కార్యవర్గం ఆ ప్రచారకులను అభ్యర్థించినదట

రజాకార్లపై కేసులు

సికిందరాబాదు ఆగస్టు 24—

హైదరాబాదు మిలిటరీ గవర్నర్ వర్సిషీలో నియమించిన స్పెషల్ ట్రిబ్యునల్ ఈ రజాకార్లపై ఎన్ని కేసులను విచారించిందో ఆ వివరాలు ఇప్పుడు తెలియవస్తున్నవి

మొత్తం 183 కేసులతో ఈ ట్రిబ్యునల్ తన కృషిని ప్రారంభించింది 29 కేసులు ఇంతవరకు విచారించి తీర్పు చెప్పబడినవి రెండు ఉద్ధరణ చెయ్యబడినవి మిగిలిన 27 కేసులలోను 120 మంది రజాకార్లు నేరంచేసినట్టు రుజువుకాగా వారికి వివిధ శిక్షలు విధించబడినవి ఇద్దరికి ఉరిశిక్ష విధించబడింది. ఐదృష్తి

డాక్టర్ రాధాకృష్ణన్

రాజ్యాంగపరిషత్తు సభ్యత్వానికి రాజీనామా

న్యూఢిల్లీ ఆగస్టు 24—

రష్యాలో ఇండియా రాయబారిగా నియమింపబడిన డాక్టర్ రాధాకృష్ణన్ తన రాజ్యాంగపరిషత్తు సభ్యత్వానికి రాజీనామాచేస్తూ లేఖ పంపించాడని పరిషత్తుఅధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు ప్రకటించారు

కాశిం రజ్వీ కేసు:

షోయెబుల్లాపై ప్రయోగించిన రివాల్వర్: హంతకుని చేతికిచ్చిన వైనం వివరణ

హైదరాబాద్ ఆగస్టు 23—

షోయెబుల్లా హత్య సందర్భంగా స్పెషల్ ట్రిబ్యూనల్ జరుపుతున్న విచారణలో మిస్టర్ సజ్జగ్‌అలీ నేడు సాక్ష్యమిస్తూ అప్రూవర్ అసీర్ తన పడకగదికి ముసింఖాన్‌ను పిలచి రివాల్వర్‌ను అతని చేతికిచ్చిన సంఘటనను వివరించాడు

ఒకనాడు అప్రూవర్ అసీర్ ఇమాముల్లా హుస్సేని అబ్దుల్ అజీజ్ హష్మీ మొహసిన్‌రాజా ముసింఖాన్ తనయింటిలో డ్రాయింగ్ రూమ్‌లో సమాలోచించుకొంటున్న సమయంలో తానక్కడికి వెళ్ళడం సంభవించిందని, తన రాకగమనించి తర్వనీయాంశాన్ని వెంటనే వారు మార్చివేశారని మిస్టర్ సజ్జగ్ అలీ (ప్రాసిక్యూషన్ తరపున ఐదవసాక్షి) వివరించాడు

తరువాత కొంతసేపటికి అసీర్ తన గదిలోకి వెళ్ళి ముసింఖాన్‌ను పిలచినాడని అతనికి (ఖాన్‌కు) అసీర్ స్వయంగా పిస్తోల్‌ను చేతికందించడం తాను చూశానని వెల్లడించాడు పిస్టల్ పేల్చేవిధానాన్ని అసీర్ చెప్పబోతుండగా తనకంతా తెలుసునని ముసింఖాన్ అన్నాడని కూడా తెలియజేశాడు.

కాశింరజ్వీ అంతరంగిక కార్యదర్శి వజీర్ మహమ్మద్‌కు కత్తి యివ్వవలసిందిగా తనను అసీర్ ఆదేశించినాడని సైకిలుమీదవెళ్ళి అతనికి కత్తియిచ్చినానని పేర్కొన్నాడు

కోర్టువారు కత్తిని చూపగా నేనిచ్చిన కత్తి సరిగ్గా అలాగే వుంది అని అన్నాడు

డిఫెన్సు తరపు న్యాయవాది మిస్టర్ దావూద్ ఖాన్ ప్రశ్నకు సమాధానం చెబుతూ అసీర్ ఆయుధాలు తన యింటిలో లేవని అన్నాడు

"మిస్టర్ ఒకరికిచ్చినప్పుడు కత్తి మరొకరికివ్వమన్నప్పుడు నీకేమీ అనుమానం కలుగలేదా? నీవు ఎదురు ప్రశ్నలు వెయ్యలేదా? అని అడుగగా ఆ రోజులలో ఆయుధాలు మార్చుకోవడం విశేషం కానేకాదని అందువల్ల ప్రశ్నలు వెయ్యాలనే తట్టలేదని సమాధానం చెప్పాడు

మరికొన్ని ప్రశ్నలకు జవాబు చెబుతూ అసీర్ సోదరిని షోయెబుల్లా హత్యకు మూడు నాలుగు నెలల పూర్వం, వివాహమాడినాడని పెండ్లి అనంతరం అసీర్ గృహంలోనే వుంటూ వచ్చాడని అన్నాడు.

ఇంతకు పూర్వం పోలీసు కానిస్టేబిల్ ముస్తాన్ పరీక్షచేయబడినాడు

సజ్జద్ అలీ సాక్ష్యం పూర్తికాగానే అరవ సాక్షిగా మహమ్మద్ సిద్దికి అనే 12 ఏండ్ల బాలుడు విచారించబడినాడు

క్రిందటి సంవత్సరం రంజాన్‌పండుగ చివర శుక్రవారంనాడు ధవ్వల్‌బజార్ ప్రాంతంలోని ఒక మసీదులో ప్రార్థనలు జరుగుతుండగా ముసింఖాన్ పైగా దూకినందుకు అతడు (ఖాన్) తనను రెండవ వాయించాలని పత్రికలు అమ్ముకొని జీవించే ఆ బాలుడు కోర్టువారికి తెలియజేశాడు బోనులో వున్న ముసింఖాన్‌ను చూపించి అతడే తన నంతదారుణంగా బాదినాడని మనివాడు

ఖాన్ తను ఒకే ప్రాంతంలో నివసించేవారమని ఖాన్ పరీక్షకు సమాధానం చెప్పాడు

క్రిందటి సంవత్సరం ఆగస్టు 22 వ తేదీని షోయెబుల్లాతోపాటు గాయపడిన మిస్టర్ ఇస్మాయిల్‌ఖాన్ (షోయెబుల్లా బావమరది) హంతకులలో ఒకరు రంజాన్ పండుగనాడు చెప్పల్ బజార్ మసీదులో ఒక బాలుని చెంపపై కొట్టి వాంతిస్తుండగా చూచానని పోలీసులకు తెలియజేశాడు ఈ ఆధారంపైన ముసింఖాన్ పట్టుకోబడ్డాడు ఆ బాలుడు మహమ్మద్ సిద్దికి నేడు కోర్టులో ముసింఖాన్‌ను గుర్తుపెట్టి రంజాన నంబ అన ఏమ్మటు యిస్పదే అతడని చూస్తున్నానని పేర్కొన్నాడు

అనంతరం ఏడవసాక్షి గత సెప్టెంబర్‌లో వాంగోలి (పర్భణీజిల్లా) సబ్ ఇన్‌స్పెక్టర్ అయిన హామీద్ అలీఖాన్ విచారించబడినాడు

క్రిందటి సంవత్సరం జులై ఆగస్టు మధ్య రజ్వీ వాంగోలిలో పర్యటిస్తూ అక్కడ బహిరంగసభ జరిపిన విషయాలను హమీద్‌అలీ వివరించాడు

ఇతని సాక్ష్యం పూర్తికాకముందే విచారణ రేపటికి (బుధవారం) వాయిదా వెయ్యబడింది

పోలీసులు సాక్షులను కోర్టులోకి ముందుగానే తీసుకు వస్తున్నారని అందుచేత సాక్షులు తమను గుర్తుపట్టడాని చెప్పడానికి వీలౌతున్నదని రెండవ మూడవ ముద్దాయిలు ముసింఖాన్ మొహసిన్ రాజాలు నేడు ట్రిబ్యునల్‌కు ఫిర్యాదుచేశారు

ఇట్టి ఫిర్యాదులను గురించి తమ న్యాయవాదుల ద్వారా పిటీషన్ పెట్టుకొంటే ఆలోచిస్తానని ట్రిబ్యునల్ అధ్యక్షుడు అన్నాడు

తమకు కప్పుకొనేందుకు మరి ఒక్కొక్కదుప్పటి యివ్వాలని ఫిర్యాదు చెయ్యగా ఇళ్లనుంచి పంపితే తెప్పించుకొంటే అభ్యంతరం వుండదని అధ్యక్షుడు వెల్లడించాడు

న్యూఢిల్లీ ఆగస్టు 24—

ఇండియా ప్రభుత్వం కార్మికశాఖామంత్రి శ్రీ జగజీవన్‌రాం రేపు యూరప్‌నుంచి తిరిగివస్తారు [illegible] అధ్యక్షతవహించి, 27 వ తేదీని తిరిగి న్యూఢిల్లీ చేరుకుంటారు

సికింద్రాబాదు ధాన్యం బజారులో అలజడి

బ్లాక్‌మార్కెట్ వర్తకుని అరెస్టు

(మన విలేకరి)

సికిందరాబాదు ఆగస్టు 24—

సికిందరాబాదులో సెంట్రల్ రేషనింగ్ ఆఫీసునుంచి జారీచేయబడినట్టు చెబుతూ దొంగ పర్మిట్లు మీదనిమ్యాప్ని బ్లాక్‌మార్కెట్‌లో అమ్మినందుకు దండా మాణిక్యం అనే వర్తకుని గతరాత్రి చాలా పొద్దుపోయిన తరువాత పోలీసులు అరెస్టు చేశారు ఈ ధాన్యం మార్కెట్‌లో చాలా అలజడి ఉద్రేకం బయలుదేరింది జనగామనుంచి వస్తున్న ఒక కాన్వాయిని రేషనింగ్ ఆఫీసువద్ద ఆపివేశారు ఇందులోవున్న 11 బస్తాల ధాన్యాన్ని అధికారులు జప్తుచేశారు స్థానిక పోలీసులు అనేక ధాన్యందుకాణాలపై దాడులుచేశారు నేటి ఉదయం అన్ని ఎనిమిదిబస్తాలను వారు స్వాధీనంచేసుకున్నారు పోలీసులు రేషనింగ్ సబ్ ఇన్‌స్పెక్టరు ఇంటిని, దండా మాణిక్యం ఇంటిని సోదాచేశారు దండా మాణిక్యం మరి ఒక ఉద్యోగి శ్రీ వెంకట్రామయ్య ఇంకొక లారీ డ్రైవరును గతరాత్రి పోలీసులు అరెస్టుచేశారు పోలీసులో దండా మాణిక్యం కొన్ని పర్మిట్లు చూపించి వాటిని రేషనింగ్ ఉద్యోగులే జారీచేశారని చెప్పాడట కాని తాము అట్టి పర్మిట్లు వేటినీ ఇవ్వలేదని రేషనింగ్ అధికారులు తెలియజేశారు కాని పోలీసుల విచారణలో శ్రీ దండా మాణిక్యం కొందరు రేషన్ ఉద్యోగులపై తీవ్రమైన నేరారోపణలు చేసినట్టు తెలుస్తున్నది.

సికిందరాబాదు ఆగస్టు 23—

ఇండియా ప్రభుత్వం ఎంపాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజి డైరెక్టర్ జనరల్ డాక్టర్ దాస్ ఇక్కడ ఆంధ్రప్రభ విలేకరితో సంభాషిస్తూ ఇతర సంస్థలతో పోల్చిచూచినప్పుడు హైదరాబాదు సంస్థ కృషి ప్రశంసనీయమని అన్నాడు హైదరాబాదు సంస్థానం విస్తృతం విశేషమైనది కనుక మూడు ఎక్స్ఛేంజిలు చాలవనికూడా ఆయన వివరించాడు

రాష్ట్రీయ స్వయం పరిపాలనాధికారం

దేశానికి ఉపద్రవకరమని శ్రీ మనూ సుబేదార్ సూచన

బొంబాయి ఆగస్టు 23—

ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త శ్రీ మనూ సుబేదార్ నేడిక్కడ రోటరీ క్లబ్‌లో ఉపన్యసిస్తూ ఇండియా ఫెడరల్ రాజ్యాంగాన్ని పూర్తిచేసేలోగా రాజ్యాంగ నిర్మాతలు కొంచెంసేపు విదారించి చూడ్డం అత్యవసరమని అన్నాడు

ఈ సందర్భంలో ఆయన అన్న దిది:

ఢిల్లీలో అధికారాన్ని నిర్వహించే కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేక విధానాన్ని ఒక రాష్ట్రీయ ప్రభుత్వం అవలంబించినపుడు ఏమి సంభవిస్తుంది?"

రాష్ట్రీయ స్వపరిపాలనాధికారాన్ని పూర్తిగా రద్దుచేయాలని పన్నులను కేంద్రప్రభుత్వమే వసూలు చేయాలని వివరిస్తూ పునాది దగ్గరనుంచి సుస్థిరంగా వుండేటట్లు తననం నిర్మించగలదని కలెక్టరు కమీషనర్లు గవర్నరు మున్నగువారి నందరిని కేంద్ర ప్రభుత్వమే నియమించాలని అన్నాడు

1938 సంవత్సరం లెక్కలప్రకారం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వాలకు కలిపి 165 కోట్ల 87 లక్షలు ఖర్చుఅయితే 1948 49 సంవత్సరం 612 కోట్ల 18 లక్షలు ఖర్చుఅయిందని మిలిటరీ ఖర్చు సాలీనా 46 కోట్లనుంచి 155 కోట్లవరకు పెరిగిందని రాష్ట్రప్రభుత్వ సాలీనాఖర్చు 81 కోట్లనుంచి 272 కోట్లవరకు ఎరిగిందని శ్రీసుబేదార్ అన్నారు తమపై అదనంగాపడుతున్న భారానికి తగినంతగా ప్రభుత్వాలు తమకు లభించినవో లేదో నిర్ణయించుకోవలసిన వారు ప్రజలేనికూడా అన్నాడు

ప్రస్తుత పరిపాలనావిధానం చాలా ఖర్చుకు వీలు మాత్రమేకాక ప్రతివిషయం ఎంతో జరగడానికి అది అనుస్థితిమూలంగా పూర్తిగా అపకారంతో కలదని అన్నాడు

లండన్ ఆగస్టు 23—

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఇండియా ప్రతినిధివర్గం నాయకుడుగా [illegible] నేడు న్యూయార్క్‌కు బయలుదేరి వెళ్లారు.

ఆహారసమస్యా పరిష్కారానికి సైనికుల కృషి

జనరల్ కరియప్ప ఉద్ఘాటన

జైపూర్ ఆగస్టు 22—

దేశంలోని యితర ప్రజలవలెనే భారత సైనికులుకూడా ఆహార సమస్యను పరిష్కరించడానికి సహకరించగలరని ఇక్కడ ప్రసంగిస్తూ భారత సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ కరియప్ప ఉద్ఘాటించారు అధికాహారం ఉత్పత్తిచేయడానికి ఆహారం వృథాకాకుండా పొదుపుచేయడానికి సైనికులు నిర్విరామంగా కృషిచేయగలరని ఆయన విశదీకరించారు

సాయుధ బలాల ప్రదర్శన సందర్భంలో అధ్యక్షత వహించిన సర్వసేనాధిపతి జనరల్ కరియప్ప పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ గడచిన ఆరు మాసాలనుండి దేశంలో గల అన్ని ప్రాంతాలలోను సైనికులు తమతమ కేంద్రాలలో వ్యవసాయ కార్యక్రమాన్ని అనుసరిస్తున్నారని ఇప్పటికి సైనికులు నాటినచెట్లు దాదాపు 25 000 వరకు వుండగలవని ఆయన విశదం చేశారు

ప్రతి సైనికాధికారి తన పేరులో రెండు పళ్ళచెట్లను నాటాలని ఆదేశించబడిందని జవాన్ల దినసరి కార్యక్రమాలలోకూడా చెట్లు నాటబడగలవని ఆయన వివరించారు అనేక సైనికదళాలు కూరగాయలను పండిస్తున్నాయని పేర్కొన్నారు

మానసికంగాను శారీరకంగాను బలం సంపాదించడానికి క్రమశిక్షణ అలవరచుకొనడానికి పౌరులు సైనిక శిక్షణ పొందాలని దేశంలోని కొన్ని ప్రత్యేక కేంద్రాలలో స్వచ్ఛందంగా సైనిక శిక్షణ కోరే పౌరులకు శిక్షణ ఇవ్వడం ప్రారంభమైనదని ఆయన చెప్పారు

సైనికులు విపరీతమైన తాగుబోతులనే భావం ప్రజలలో కలదని ప్రజలు ఊహించే దానిలో పదవవంతుకూడా వారు తాగరని చెప్పి సైనికులు చేసే పని యితరులు చేసే పనివంటిదికాదని ఆయన అన్నారు రోజంతా కష్టించి అలసిపోయిన మీదట వారికి ఏకసారో మద్యం సేవించినప్పటికీ వారి ఆరోగ్యానికిగాని, క్రమశిక్షణకుగాని భంగంకలగకుండా జాగ్రత్త వహించబడుతున్నదని ఆయన స్పష్టం చేశారు

వివిధ సంస్థానాల సమ్మేళనం ఫలితంగా రాజస్థాన్ సైన్యం ఏర్పడినదని ఈ సైన్య నిర్మాణం సందర్భంలో అవలంబించవలసిన విధానాలు ఆలోచించబడుతున్నవని ఆయన వివరించారు

పాకిస్థాన్ ప్రధాని

లాహోర్ ఆగస్టు 22—

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ భార్యా సమేతంగా నేడు కరాచీనుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు పశ్చిమ పంజాబ్ గవర్నర్ వీరికి స్వాగతమిచ్చారు

లాహోరుకు రావడమంటే నా కెంతో సంతోషంగా వుంటుంది పాకిస్థాన్ అవతరించినప్పుడు మొదట కొన్ని నెలలవాటు నేను ఇక్కడే గడిపాను కూడా అని మిస్టర్ లియాకత్ అలీఖాన్ విమానాశ్రయంలో విలేకరులతో అన్నాడు

(యు. పి ఐ)

3 వ పేజీ తరువాయి

హేగ్ సమావేశం

పొందవలసినవాటి మిక్కిలి కొదవయిను ఇండొనీసియా పోరాట కారణంగా ఉభయ పక్షాలవారు హద్దుమీరకుండా వెచ్చించిన ధనరాసులను ప్రపంచ యుద్ధ ఫలితంగా అసలే అపారంగా నష్టపడిన సుస్థ దేశం పునర్నిర్మాణానికి వినియోగించ ఇకి వున్నట్లయితే ఎంతో బాగుండును

ఏమైతేనేమి ఇండొనేసియాకు రాజ్యాధికార ప్రదానం జరిగిన పిమ్మట ఇంక దానికెటి విఘాతం కలుగబోదని మాత్రం నేనిప్పుడు మంటావరంగా చెప్పగలను"

నేటి సమావేశానంతరం ఉపన్యసిస్తూ మిత్రరాజ్యసమితి త్రైరాజ్య సంఘాధ్యక్షుడు మిస్టర్ థామస్ క్రిచ్లే ఇలా అన్నారు:

"భద్రతాసంఘ దత్తములైన అధికారాలతో మా సంఘం నిర్వర్తించవలసిన కార్యకలాపం ఇంకా ఎన్నవున్నప్పటికీ తమ సమష్టి భవితవ్యం నిర్ణయం విషయమై ఉభయపక్షాలవారు తమంతట తాము ఈ విధంగా సమావేశమై ముఖాముఖి చర్చలద్వారా ఏకాభిప్రాయానికి రావడానికై జరుపుతున్న కృషి ప్రదర్శిస్తున్న దీక్ష మిక్కిలి ప్రశంసాపాత్రమైనదని చెప్పక తప్పదు"

ప్రారంభోపన్యాసాలు పూర్తిఅయిన పిమ్మట ఎజెండాను గురించి కార్యక్రమ నిర్వహణలో అనుసరించవలసిన నిబంధనలను గురించి అతిత్వరితంగా చర్చ సాగింది

డచ్ ప్రతినిధివర్గ సభ్యులు వారి ముఖ్య సలహాదారు సభకాలమున్నగరం పెద్ద అంతా కారణంగావున్న బల్లయూ ఆసీనులైనారు ప్రేక్షకులకై ప్రత్యేకించబడిన భాగంలో వివిధ దేశాల రాయబారులు రాయబారి కార్యాలయ ఉన్నతాధికారులు, డచ్ పౌరప్రముఖులు కూర్చున్నారు డాక్టర్ డ్రీస్ టేబుల్‌కు ఒకవైపున మధ్యగల స్థానంలో కూర్చున్నారు ఆయన కుడిచేతివైపున డాక్టర్ హాటా ఆయన రిపబ్లికన్ ప్రతినిధివర్గసభ్యులు వారి పరసను సుల్తాన్ హమీద్ (పశ్చిమ బోర్నియో) ఆయన నాయకత్వం క్రిందవచ్చిన ఫెడరల్ ప్రతినిధులు కూర్చున్నారు డాక్టర్ డ్రీస్‌కు వామపార్శ్వంలో డచ్ ప్రతినిధులు కూర్చున్నారు డచ్ ప్రతినిధివర్గానికి అగ్రస్థానంలో విదేశ వ్యవహారాల శాఖామంత్రి హెచ్ వాన్ మార్సెవీన్ అవలికవను విదేశాంగమంత్రి స్టిక్కర్ డాక్టర్ హెచ్ వాన్ రోయెన్ వున్నారు

ఫెడరల్ డచ్ ప్రతినిధివర్గాలకు మధ్య డాక్టర్ డ్రీస్‌కు అభిముఖంగా త్రైరాజ్య సంఘసభ్యులు కూర్చున్నారు పత్రికా ప్రతినిధుల గ్యాలరీ 200 మంది విలేకరులతో క్రిక్కిరిసిపోయి వున్నది వీరిలో 50 మంది ఇండొనేసియన్ విలేకరులున్నారు ప్రతినిధివర్గాల ఆగమనం మొదలు సమావేశకార్యకలాపాలు జరుగుతూ ఉండగా మూగురు రేడియో వ్యాఖ్యాతలు వాటిని వ్యాఖ్యానిస్తూ వారు సభాకార్యకలాపాలు ఎప్పటికప్పుడు తెలియజేశారు.

రేడియో

(గురువారం, ఆగస్టు 25)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 7 0 గంటలకు తెలుగులో వార్తలు; 7 15 రికార్డులు; 7 30 వయొలిన్: తిరుపతి పొన్నారావు; 8 15 గీతావళి కె. రామరత్నం కె మనోరమ

మధ్యాహ్నం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; 1 0 గంటలకు రికార్డులు; 1-40 రికార్డులు; 1 50 తెలుగున వార్తలు; 2 0 గంటలకు రికార్డులు; 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు; 4 0 గంటలకు ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సాయంత్రం 5 30 భద్రాచల రామదాసుకీర్తనలు: దాడేపల్లి వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి; 6 10 స్థానిక ప్రకటనలు; వాతావరణం; 6 20 గీతావళి కె రామరత్నం కె మనోరమ; 6 30 గ్రామస్థుల కార్యక్రమం; 7 0 గంటలకు తెలుగున వార్తలు; 7 15 గ్రామస్థుల కార్యక్రమం; 7 30 పాటలు: శ్యామలాదేవి; 7 45 చరిత్ర నేర్పిన పాఠము మాట సహానము—ప్రసంగం: ఉన్నవ లక్ష్మీనారాయణ; 8-0 గంటలకు "మేనాదు మహారాణి" రచన ఒ వి రంగారావు; 8 15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8 40 కోరిన కోరినపాటలు; 9 15 సారంగి: నిలయ విద్వాంసుడు; 9 30 వయొలిన్: తిరుపతి పొన్నారావు; 10 0 గంటలకు ప్రసార సమాప్తి

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7 30 పాట: లక్ష్మీబాయ్ కాళే; 7 55 స్థానిక వార్తలు; 8 20 పాట: డి పిచ్చిహరి; 8-50 వార్తలు; 9 15 పాట: కపిల్ పతీమా

మధ్యాహ్నం 12 30 రికార్డులు; 12 45 హిందూస్తానీ ప్రసంగం; 12 50 వార్తలు; 1 గంటలకు పాట: డి పిచ్చిహరి 1 25 తెలుగులో ప్రసంగం; 1 30 (రికార్డులు); 1 50 వార్తలు

సాయంత్రం 5 గంటలకు పాట: సయ్యీద్ అహ్మద్; 5 15 పాట: లక్ష్మీబాయ్ కాళే; 5 40 కపిల్ పతీమా; 6 05 స్థానిక వార్తలు; 6 40 తెలుగున కార్యక్రమం; 7 గంటలకు వార్తలు; 7 45 హిందూస్తానీ ప్రసంగం; 7.55 పాట: సయ్యీద్ అహ్మద్; 8 0 గంటలకు వార్తలు; 8 30 పాట: డి పిచ్చిహరి; 9 0 గంటలకు వార్తలు; 9 40 స్థానిక వార్తలు; 9.45 కవి సమ్మేళన్.

మద్రాసు

211 3 31 23 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7 30 పాట: ఎం షణ్ముఖసుందరం; 8 15 రికార్డులు

211 3 41 32 మీటర్లలో మధ్యాహ్నం 1 40 రికార్డులు; 2 45 రికార్డులు; 4 30 పాశ్చాత్య సంగీత (రికార్డులు); 5 30 నాగస్వరం: పి నారాయణస్వామి; 6 10 స్థానికప్రకటనలు వాతావరణం వాణిజ్యవార్తలు; 6 20 పాట: తిరువళ్లూర్ భాగ్యలక్ష్మి; 7 గంటలకు వీణ: గోటు వాద్యం నిలయ విద్వాంసులు 7 30 రికార్డులు; 8 15 తిరుక్కురళ్ గానం జి ఎన్: బాలసుబ్రహ్మణ్యం రేడియో ఆర్కెస్ట్రాతో 10 గంటలకు పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

41 32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగున వార్తలు; 7 15 రికార్డులు; 8 30 వయొలిన్ వి సుబ్రహ్మణ్యపిళ్లె

31 76 మీటర్లలో మధ్యాహ్నం 12 30 మాధ్యమికపాఠశాలా విద్యార్థులకు; 1 గంటలకు మహిళా మండలి కార్యక్రమం 1 50 తెలుగున వార్తలు; 2 గంటలకు దిల్‌రుబా: నిలయ విద్వాంసుడు; 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు; సాయంత్రం 4 గంటలకు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు

60 98 మీటర్లలో సాయంత్రం 6 20 రికార్డులు; 6 30 గ్రామస్థుల కార్యక్రమం; 7 గంటలకు తెలుగున వార్తలు; 7 15 గ్రామస్థుల కార్యక్రమం; 7 45 చరిత్ర నేర్పిన పాఠం: మాట సహానం ప్రసంగం: ఉన్నవ లక్ష్మీనారాయణ (విజయవాడనుంచి రిలే); 8 గంటలకు ఆంధ్ర దేశ జానపద గేయాలు; 9 30 పాట: ఎన్ రాజలక్ష్మి; 10 గంటలకు రికార్డులు; 10 30 ప్రసార సమాప్తి

బలూచి సంస్థానాధిపతుల మధ్య తగాయిదా

క్వెటా ఆగస్టు 23—

బలూచిస్థాన్‌లోని నాలుగు సంస్థానాలలోను మూడింటి—మక్రాన్, ఖారన్ లాస్‌బేలా—పరిపాలకులు నేడిక్కడ సమావేశమై పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తుకు పాకిస్థాన్ సంస్థానాల తరఫు సలహా సంఘానికి బలూచిస్థాన్ సంస్థానాల తరఫున ప్రతినిధులను ఎన్నుకున్నారు.

అయితే ఈ ప్రతినిధులను కలాత్ నవాబు ఆమోదించలేదని తెలుస్తున్నది

ఆ మూడు సంస్థానాలు కలిసినప్పటికీ తన సంస్థాన జనాభాయే ఎక్కువని అందుచేత కమిటీకి తన యిష్టంవచ్చినవారిని నామినేట్ చేయవచ్చునని ఆ ముగ్గురు ఒప్పుకోకపోయినా తన పంతమే నెగ్గగలదని కలాత్ నవాబు అనుకుంటున్నట్లు తెలుస్తున్నది.

1 వ పేజీ తరువాయి

లతో ప్రత్యేకరాష్ట్రాన్ని వెంటనే నిర్మించవలెనని మైసూరు సంస్థానంలోని కన్నడప్రాంతాల విషయమై ప్రస్తుతానికి వదలవలెనని కోరామని వారు విస్పష్టం చేశారట

ఆంధ్ర కన్నడ రాయబారవర్గాల అభ్యర్థనలను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు శ్రద్ధగా ఆలకించారు వీటి విషయమై తప్పక సకాలంలో జరుపగలమని హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది

గురువారంనాటికి వాయిదా

రెండు గంటల సమావేశానంతరం ఆగస్టు 20 వ తేదీ మధ్యాహ్నం మూడుగంటలకు తిరిగి సమావేశం కావడానికి వర్కింగ్ కమిటీ నిర్ణయించింది ఆనాడు పశ్చిమ బెంగాలులో ఎన్నికలు జరగడం గురించి కాంగ్రెస్ వ్యవహారం ఎంత దించిన యిరుపదుమూడు వ్యవహారాలు గురించి పరిశీలన జరుగగలదని తెలుస్తున్నది.



కంటోన్‌మెంటురోడ్ మచిలీపట్టణం.

కొక్కోకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు 1 8 0 పోస్టేజిలు అ 6. రు 1 14 0 మనియార్డరు చేయవలెను వి. పి. లేదు లైట్ హౌస్ బుక్ డిపో అరుణాచల మొదలివీధి, 29 నెం మద్రాసు

మీ అదృష్టము

(డబ్బు పంప నవసరములేదు)

ఒక పుష్పపేరు తేదా పుట్టిన తేదీ చెప్పితే దానిబట్టి మీకు రాబోవు 12 నెలల ఫలితములు ఉచితముగా తెలియపరుస్తాము మీకష్టములకు, మూలకు తగిన ప్రతిక్రియలకూడా తెలుపబడును "నవగ్రహ కవచ్" మీరు పరీక్షించుటకు రెండు నెలలు మాత్రమే ఈ పద్ధతి

W E TRADERS (A P)
P B 199, DELHI

స్వర్ణోత్సవ వికాసము నర్తనశోభ

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతము

"జీవామృతము"

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్ స్థాపితము 1898 మద్రాసు 17

దిఇండియన్ బ్యాంకి లిమిటెడ్.,

★

హెడ్ ఆఫీసు, మద్రాసు

మదరాసు రాజధానిలోను, బొంబాయిలోను అన్ని ప్రధాన కేంద్రాలలోను బ్రాంచీలు, సబ్ ఆఫీసులు కలవు

జారీచేసి, చందాచేయబడిన

మూలధనం	రు	72,00,000
అడిగిన మూలధనం	రు	59,00 000
రిజర్వు ఫండ్	రు	62,00,000

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారములు చేయబడును.

ఎన్ గోపాల అయ్యర్, సెక్రటరీ



త్రివేణి బూటీ

మూర్ఛ ఉన్మాదములను శాశ్వతముగా పోగొట్టుటకు పేరుగాంచినది మూర్ఛవచ్చినప్పుడు యీ ఓషధిని వాసనచూచినంతనే ఒక నల్లని దట్టమైన పొగ వెడలి రోగి తెలివిలోనికి వచ్చును. రోగికి శాశ్వతముగా ఉపశమనము కలుగును ఉచితముగా వ్రాయవలెను

SRI MAHATMA AVADHUT BABA,
Dandak Ban P O Chitrakot (U.P)

జాతి పునరుజ్జీవన కృషిలో ఉపాధ్యాయుని కర్తవ్యం

ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ పరిషత్సభలో మంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఇతర ప్రముఖుల సూచనలు

భీమవరం ఆగస్టు 21— నిన్న మధ్యాహ్నం 3 గంటలకు మద్రాసు ప్రభుత్వ మద్యనిషేధశాఖ మంత్రి నీలం సంజీవరెడ్డిగారు స్వామిజీ హాలులో జరిగిన ప్రథమ ఆంధ్రరాష్ట్రీయ ప్రాథమికోపాధ్యాయ పరిషత్తు మహాసభకు ప్రారంభోత్సవం చేశారు మహాసభకు ఆంధ్రదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యావేత్తలు హాజరైనారు సభ ప్రతినిధులతోను ప్రేక్షకులతోను క్రిక్కిరిసి పోయింది

మహాసభకు పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు మద్రాస్ శాసనసభ్యులు శ్రీ మాగంటి బాపినీడు శ్రీ దండులూరి నారాయణరాజు శ్రీ నడింపల్లి తిరపతిరాజు శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజుగార్లు పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్ తదితర ప్రముఖులు శ్రీ సంజీవరెడ్డిగారితో వచ్చారు

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు మద్రాస్ స్వపరిపాలనశాఖ మాత్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు శాసన సభ్యులు శ్రీ వేముల కూర్మయ్యగారు సభ జయప్రదంగా జరగాలని కోరుతూ సందేశాలు పంపారు

ఆంధ్ర రాష్ట్రీయ ప్రాథమికోపాధ్యాయ పరిషత్తు తరఫున శ్రీ కె కృష్ణమూర్తి శ్రీ ఎ రామమూర్తిగార్లు మంత్రికి స్వాగత పత్రాలు సమర్పించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ దండులూరి నారాయణరాజుగారు తమ స్వాగతోపన్యాసంలో క్రింది విధంగా తెలియజేశారు:

"నేను తాలూకా బోర్డు అధ్యక్షుడుగా ఉన్న నాటి నుంచి ఉపాధ్యాయులతో నాకు పరిచయమున్నది ఉపాధ్యాయసంఘాలు అవసరమే అయితే క్రమశిక్షణ సత్ప్రవర్తన కట్టుబాట్లులేనప్పుడు ఫెడరేషన్ అయినా ఒకటే పరిషత్తు అయినా ఒకటే ఫెడరేషన్ విచ్ఛిత్తుకు ఉపాధ్యాయులే కారకులు హెచ్చుజీతాలకై పనే ఆందోళనలో కదీనం నగసాధ్యమా మీ విధులను సక్రమంగా నిర్వర్తించడానికి కృషిసల్పమని కోరుతున్నాను"

ఆంధ్ర హరిజనసేవక సంఘం అధ్యక్షులు శ్రీ బాపినీడు (ఎం ఎల్ ఎ) గారు పతాకోత్సవం చేస్తూ క్రిందివిధంగా హెచ్చరించారు:

"ఈ మూడు రంగులజెండాను ఢిల్లీ కోటపై ఎగరవేయడానికి ఎంతోకాలంగా ఎందరమో ఎన్నెన్నో త్యాగాలు చేశాము దానిని ఈనాటికి సాధించగలిగాం కాని నేడు ఈ జెండాను కొందరికి వరాలు జెండాను ఎగరవేయడానికి దౌర్జన్య పద్ధతులతో కొందరు ప్రయత్నాలు సాగిస్తున్నారు వారి ప్రయత్నాలను పూర్తిగా కుదుముట్టించడానికి మనమంతా కలిసి పనిచేయాలి"

"పేదలకు కాంగ్రెసు ఏమీ చేయటంలేదని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు హరిజనవిద్యార్థులకు ఆశనాహ్వానం మొదలుకుని ఇంజనీరింగ్ కోర్సులవరకు ఏగాణీకూడా లేకుండా విద్యాభ్యాసానికి అవకాశాలు కలుగచేయడమేగాక అంటరానితనం నిర్మూలనకు హరిజనునికి ఏ హోటలుకుగాని మరే బహిరంగ ప్రదేశాలకుగాని ప్రవేశం నిషేధించరాదన్న చట్టం చెయ్యబడింది ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే శిక్షించడానికి అవకాశం కలుగచేయబడింది"

"ఇటువంటి అవకాశాలు ఎంతో నాగరికతా ప్రజాస్వామిక దేశాలైన అమెరికాలాటి ప్రదేశాలలో గూడా ఈ రోజునలేవు మనం విజయగర్వించాలి ఈ జెండాక్రిందే మనం వాస్తవికమైన స్వరాజ్యస్థాపనకు కృషి సల్పుదాం"

మద్రాసు మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ క్రింది విధంగా చెప్పారు:

"మీవిధులు మీకుతెలుసు కొన్ని పరిస్థితుల దృష్ట్యా వాటిని గురించి ఉంటారు తిరిగి మీరేనాటిని జ్ఞాపకంచేసుకోండి దేశాన్ని మేము ప్రేమిస్తున్నట్లుగానే మీరూ ప్రేమిస్తున్నారు అయితే మీ విధులను సక్రమంగా నిర్వర్తించడానికి పూనుకోవాలి"

"మీకు జీతాలు చాలవనుమాట వాస్తవమే కాని మీరు ప్రభుత్వ దృక్పథంతో పరిస్థితులను పరిశీలించాలి నిరుపేదల దారిద్ర్యాన్ని తగించడానికి కోట్లాది రూపాయలు నష్టంవచ్చే మద్యనిషేధ శాసనాన్ని అమలు పరచడం అవసరమైంది అలాగే ఎన్నికల ప్రణాళిక ప్రకారం జమీందారీలకు నష్టపరిహారం ఇచ్చి స్వస్తి చెప్పవలసి వచ్చింది అనేక కారణాల మూలంగా బడ్జెటులో ఇరవైకోట్ల రూపాయలు లోటు ఏర్పడింది మీరే కాకుండా మరెందరో అర్థికంగా బాధపడుతున్నారు ప్రభుత్వ ఆదాయం పెరిగినకొద్దీ మీకు హెచ్చుసౌకర్యాలు కలుగజేయాలనే మా తలంపు"

ప్రస్తుతంలో రాష్ట్ర ఆదాయం పెరగటాన్ని హెచ్చుపన్నులు వేయవలసి వస్తోంది దానిమీద ఎంతో దుమారం రేగింది అమ్మకంపన్ను ఒక వ్యక్తి కొనుగోలు శక్తి మీద ఆధారపడివుంటుంది నెలకు వాటికి రూపాయలు సరుకు కొనే వ్యక్తి అందుకు తగిన పన్ను చెల్లిస్తాడు వెలాసిగా కొనే వ్యక్తి హెచ్చు పన్ను చెల్లించవలసివుంటుంది పేదగడించే సినిమా ప్రొప్రయిటర్లవద్దనుండి రెండో మూడో రాబట్టడానికి ప్రయత్నించడం పేదల నెత్తిమీద పన్ను వెయడం ఎలా అవుతుందో నాకు బోధపడటం లేదు ఎన్ని దుష్ప్రచారం చేయాలనే తలంపుతో వున్నవారి మాటలను మీరంతా మోసపోకండి

[illegible] కమ్యూనిస్టుల [illegible] ఈ విధంగా అన్నారు

"[illegible] కమ్యూనిస్టు [illegible] ఎంతగానో [illegible] విధానంలో వారే అధికారానికి వచ్చే ఎడల స్వేచ్ఛ వుండదు ఓటింగు వుండదు కనుక మన జాతి పరువు ప్రతిష్ఠలు కాపాడుకునేందుకు గాంధీజీ చూపించిన మార్గాన మనం స్వరాజ్యాన్ని స్థాపించుకోడానికి కృషిసల్పమని కోరుతున్నాం"

సభాధ్యక్షులు శ్రీ సత్యనారాయణరాజుగారు తమ ఉపన్యాసంలో క్రిందివిధంగా తెలియజేశారు

"ఒకానొకప్పుడు నేనూ ఉపాధ్యాయుడనే అయితే ఇంగ్లీషు ఉపాధ్యాయుడను మట్టుకుకాదు ఆ రోజులలో పల్లెలలో వాండిపాతకాలు చెప్పే వాండిని బోధిస్తూ ప్రచారం చేసేవాడిని నేను జైలుకోఉన్న రోజులలో ఆంధ్రకేసరి కళా వెంకట్రావు బాపినీడు మనమంత్రి సంజీవరెడ్డి కామరాజ్ నాడార్, భక్తవత్సలంగార్లకు నేను హిందీ నేర్పేవాడిని అంతేకారంతా నా శిష్యులన్నమాట"

"ఇదివరలో గ్రామములలో ఈ బడి పంతుళ్ళకుమధ్య పరస్పర ఆదరాభిమానాలు ఉండేవి కూకులకాలకు బడిపంతుళ్ళకు గ్రామస్థుల గౌరవం ఎంతగానో వుండేది పెక్కుచోట్ల నేడు పరిస్థితులు మారినవి తమ బిడ్డలకు విద్యగరిపి జీవిత భవిష్యత్తుకు పునర్యోగపడేటట్లుచేసే పంతుళ్ళకు నిరంతరం దేశసేవ చేసేవారికి చేసే సహాయం అందచేయ భావించడం తప్పు గ్రామస్థులు అనేక విధాల బడిపంతుళ్ళకు తోడ్పడి "బ్రతకలేక బడిపంతులు" అనే విష్ప్రియాఖ్యకు విరర్థకం చేయమని కోరుతున్నాను"

"ఇక బడిపంతుళ్ళు గ్రామకక్షలలో, పార్టీలలో పాల్గొనడాన్ని పూర్తిగా నిరసిస్తున్నాను ఉపాధ్యాయులు జాతి పురోభివృద్ధికిముందు తరాలవారి బిడ్డలకు సక్రమవిద్యగరిపి వారిని సరైనమార్గాలో పెట్టడానికి కృషిచేయాలిగాని, కక్షలలో పాల్గొని తమ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా వుండరాదని హెచ్చరిస్తున్నాను"

శ్రీయుతులు పోడూరి సోగయ్య (ఆంధ్రరాష్ట్ర సెకండరీటీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శి) శ్రీ కవల సూర్యచంద్రరావుగారు మాట్లాడారు

మహాసభ కార్యక్రమం [illegible] సమర్పణతో ముగిసింది

మహాసభవారు ఆంధ్ర శిష్యాచార్య దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి మృతికి చింతిస్తూ ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు

ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ పరిషత్తు మహాసభను ప్రారంభించుటకు ముందు మంత్రి శ్రీనీలం సంజీవరెడ్డిగారు శ్రీ జాస్తాడి గంగయ్య మెమోరియల్ హైస్కూలుకై కొత్తగా శ్రీ రాజా జాస్తాడి కేశవ నాయుగారిచే నిర్మించబడిన కేశవ భవనానికి ప్రారంభోత్సవం చేశారు

మంత్రికి హైస్కూలు తరఫున శ్రీ పంగర వెంకటప్పయ్యగారు స్వాగత పత్రం సమర్పించారు

శ్రీసంజీవరెడ్డిగారు సాయంకాలం 7 గంటలకు విస్సాకోడేరు విరవాసరం మీదుగా పాలకొల్లు వెళ్ళారు

‘చెన్నపురిపై ఆంధ్రులు హక్కులను వదులుకోవడం కల్ల’

తిరుపతిసభలో శ్రీ బులుసు సాంబమూర్తిగారి గర్జన

తిరుపతి ఆగస్టు 22— నిన్న సాయంత్రం తిరుపతి పట్టణ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో శ్రీ బులుసు సాంబమూర్తిగారు ఆంధ్రరాష్ట్ర సమస్యను గూర్చి ఉపన్యసించారు

పట్టణ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ ఇర్ల పుల్లయ్యశెట్టిగారు శ్రీ సాంబమూర్తిగారిని ప్రజలకు పరిచయం చేశారు

శ్రీ సాంబమూర్తిగారు తమ ఉపన్యాసంలో దేశపరిస్థితులను ఆంధ్రరాష్ట్ర ఉద్యమాన్ని సింహావలోకనం చేశారు చెన్నపురిపై ఆంధ్రులు తమ హక్కులను ఎందుకు వదులుకోరో తెలియజేశారు

చెన్నపురిని తెలుగువారే నిర్మించి వృద్ధిచేశారని శత్రువుల అధీనం కాకుండా తెలుగువారే ఈ నగరాన్ని రక్షించారని బహుకాలం తెలుగువారే యిక్కడ అత్యధిక సంఖ్యాకులుగా ఉన్నారని ఆయన చెప్పారు

దక్షిణ ఇండియా రైల్వేనైను మొదటగా తెలుగుదేశంలో వెయ్యబడడంచే అధికంగా అరవలు ఈ నగరానికివచ్చి చేరారన్నారు ఇప్పుడు కూడా తెలుగువారు సర్కారు జిల్లాలనుండి రాయలసీమనుంచేదిగ్గూరునుంచివచ్చి చెన్నపురిలో వ్యాపారం చేస్తున్నారన్నారు తమిళనాడులో అనేక లక్షల మంది ఆంధ్రులు వుండి చెంగల్పట్టు జిల్లాలో సగం మంది తెలుగువారేనని తెలియజేశారు

చెన్నపురిని సంయుక్త కేంద్రంగా ఉంచదగునన్నారు లేదా నగరాన్ని రెండుగా విభజించి నానంపడికి ఉత్తరప్రాంతాన్ని ఆంధ్రరాష్ట్రంలోను దక్షిణ ప్రాంతాన్ని తమిళనాడులోను చేర్చ దగునని సూచించారు ఆంధ్రులు చెన్నపురిపై తమ హక్కులను పూర్తిగా వదులుకోడానికి సమ్మతించజాలరన్నారు

అరవలు తిరుపతిని కోరడాన్ని విమర్శించారు శ్రీ కృష్ణదేవరాయలు ఒక్కొక్క విజయాన్ని సాధించినప్పుడల్లా తాను బంగారంతో తులాభారం తూగి దానిని సగం తిరుపతి దేవునికి సగం ప్రజలకు యిచ్చేవాడని చెబుతారని వివరించారు ఆయన శ్రీ కృష్ణదేవరాయలు 11 సార్లు చేశాడని చెప్పారు

ఆంధ్రమహాసభ పరిషత్తును తిరుపతిలో [illegible] ఏర్పాటు చెయ్యడానికి ఆలోచిస్తున్నామని ఆయన తెలియజేశారు

శ్రీ పుల్లయ్యగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

తెలుగునాడు

రాజమండ్రి

రాజమండ్రి మునిసిపల్ కౌన్సిలు మేస్త్రీల సంఘ కార్యాలయ ప్రారంభోత్సవ సందర్భంలో 15వ తేదీని రాయపూడి రామకృష్ణరావుగారు జెండాను ఎగురవేస్తూ ప్రతిపౌరుడు తన రక్తం కంటె జాతీయ పతాకరక్షణే ముఖ్యంగా భావించాలని చెప్పారు ఆరోజు మధ్యాహ్నం జాతీయ ట్రేడ్‌యూనియన్ సేవకుల కౌన్సిలు మేస్త్రీల సంయుక్త సమావేశం శ్రీ అంకరాము అధ్యక్షతను జరిగింది కౌన్సిలు ఇన్‌స్పెక్టర్ కూడా ప్రత్యేక ఆహ్వానంపై వచ్చారు కౌన్సిలు ఇన్‌స్పెక్టర్ పి త్యాగారు కూడా ఉపన్యసించారు తరువాత అధ్యక్షుడు మాట్లాడుతూ కౌన్సిలు మేస్త్రీలను ముఖ్యంగా వేధిస్తున్న నైట్ డ్యూటీలు తొలగించుటకు నేవరకు నిద్రపోకూడదని అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నామని తప్పక విజయం పొందగలమని చెప్పారు

నిడదవోలు

నిడదవోలు రైల్వే స్టేషన్ మాస్టర్ శ్రీ ఎ జగన్నాథంగారు ఉద్యోగ విరమణచేసిన సందర్భంలో స్థానిక పౌర సంఘం వారు శ్రీ జగన్నాథంగారి గౌరవార్థం సభజరిపి అల్పాహార విందుచేశారు ఈ సందర్భంలో జరిగిన సభకు నిడదవోలు ఇంపీరియల్ బ్యాంకి మేనేజర్ శ్రీ వి, సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు శ్రీ పరువల్లి సూర్యనారాయణగారు మరి కొంతమంది మాట్లాడినపిదప సభ ముగిసింది పిమ్మట ఛాయాచిత్రం తీయబడింది

భీమవరం

భీమవరం తాలూకా రజకమహాసభ భీమవరం వర్తకసంఘ భవనంలో శ్రీ తటవర్తి కృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగింది సంఘం కష్టసుఖాలు వాక్కులు కార్యకలాపాలు వగైరా విషయములను గూర్చి వక్తలు ప్రసంగించారు ప్రతి గ్రామంలోను వృత్తి చెరువులు ప్రత్యేకించాలని బట్టలు ఆరవేసుకొనుటకు తగిన కాళీ ప్రదేశము ఏర్పాటు చెయ్యాలని వృత్తిచేయు సమయములో విశ్రాంతి నిమిత్తము ప్రతి చెరువువద్దనూ షెడ్డులు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు భీమవరంలోకూడా రజకులకు తగు వసతులు కల్పించాలని కోరుతూ తీర్మానంచేశారు

ఆదోని

ఆదోని రైల్వే స్టేషన్‌లో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో 19వ తేదీ సాయంత్రం ఆదోని స్టేషన్‌లో జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ అధ్యక్షతను సభ జరిగింది అధ్యక్షులు 6 45 గంటలకు ఎలెక్ట్రిక్ దీపాలను వెలిగించారు మూడవ తరగతి ప్రయాణీకులకు విశ్రాంతిగదులు నిర్మించవలసిందిగా అధ్యక్షుడు సూచించారు తరువాత శ్రీ పి సూర్యనారాయణరావు (ఎలెక్ట్రిక్ ఇంజనీర్) గారు ప్రసంగించారు మిస్టర్ ఇ పి మహాయస్ మాట్లాడుతూ రైల్వేవారు ప్రయాణీకులకు కావలసినసౌకర్యాలు చెయ్యడానికి ఆలోచిస్తున్నారన్నారు మిస్టర్ ఎఫ్ మాన్కరిదాస్ (ఆదోని స్టేషన్ మాస్టర్) అతిథులను సత్కరించారు స్టేషన్‌మాస్టర్ వందన సమర్పణతో సభ ముగిసింది

“ఫిర్యాదులు చేస్తే చాలదు: సుపరిపాలనకు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించండి”

—మంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధ

విస్సాకోడేరు ఆగస్టు 23— మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు పశ్చిమ గోదావరిజిల్లా పర్యటనచేస్తూ 20వ తేదీ సాయంత్రం 7 గంటలకు యిక్కడికి వచ్చారు స్థానిక కాంగ్రెసు సంఘంవారిచే ఏర్పాటు చెయ్యబడిన బహిరంగసభలో ఆయన ఉపన్యసిస్తూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెసు సాధించిన విజయాలు తక్కువైనవి కావంటూ అన్యవిధాల బహువిధాల ఎదుర్కొన్న తీవ్ర పరిస్థితులను పైతం గడచి ఇంత చేయగలిగడం పూనమని భావిస్తున్నానన్నారు

జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు సభకు అధ్యక్షత వహించారు కాంగ్రెసు సంఘంవారు మంత్రికి ఒక మెమొరాండం సమర్పించారు, ఈ గ్రామంలో సంఘం చేసిన యావత్తుకృషిని ఎరుకపరచగా మంత్రి తన సంతోషాన్ని ప్రకటించారు.

శ్రీ మాగంటి బాపినీడుగారు ఈ విధంగా చెప్పారు:

"నే నిక్కడికి ఎన్నిసార్లో వచ్చాను వచ్చినప్పుడెల్ల ఏదో ఒక మనోరంజకమైన వినూత్న విధానం నాకు గోచరిస్తూనేవున్నది ఇక్కడి సంఘం ఉన్నత శిఖరాలనందుకున్నదంటాను ఇట్టివాట వయోజన విద్యాకేంద్రాలు స్థాపించి జరపడం ఎంతైనా అవసరం అందుకు ప్రభుత్వం చేత సహాయం చేయించగలను"

"ముఠా రాజకీయాలవల్ల ఒక్క పక్షంవారు లాభాలుపొందుతూ మైనారిటీలకు ఏమీచేయక పోవుట ధర్మమా:" అని సభలో ఒకరు వేసిన ప్రశ్నకు మంత్రి సమాధాన మిది:

ముఠా లెప్పుడూ ఉంటాయి అభిప్రాయ భేదాలతో ఏర్పడ్డ ముఠా ఎంతో అవసరంకూడా, అయితే మెజారిటీ నిర్ణయాన్ని మైనారిటీ మన్నించాలి అధిక సంఖ్యాకులను అల్పసంఖ్యాకులు శాసించవలసిందే అదే నిజమైన ప్రజాస్వామ్యం

ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకంటె మన ప్రభుత్వమే అభ్యుదయమార్గాల ఎన్నో శాసనాలు చేసిందన్నారు

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు తమ అధ్యక్షోపన్యాసంలో గ్రామ కాంగ్రెసువారు సర్వతో ముఖంగా చేస్తున్న సేవను ప్రశంసిస్తూ జిల్లాబోర్డులలో కాంగ్రెసు విజయానికి అభ్యర్థించారు

శ్రీ దండులూరి నారాయణరాజు పవణ సూర్యచంద్రరావు, కొత్తపల్లి పర్వరాజు జగేశ్వరసావ్ కొన్నుల అవ్వాతరామయ్యగార్లు సభలో పాల్గొన్నారు తాలూకా కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ చెరుకువాడ వేంకట సుబ్బారావుగారి వందన సమర్పణతో జెండావందనం అనంతరం సభ ముగిసింది

నిడదవోలులో

మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తమ పశ్చిమ గోదావరిజిల్లా పర్యటన సందర్భంలో 2వ తేదీపుదయం ఇక్కడికి వచ్చారు ఉదయం 8 గంటలకు గాంధీచౌక్‌లో శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది

ఈ సందర్భంలో మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఉపన్యాసంలో క్రిందివిధంగా తెలియజేశారు:

భారతదేశాన్ని బ్రిటిషు శాసనవేత్తలు చేర్చారని ఆహారసమస్యను సరిగా పరిష్కరించలేకపోతున్నదనీ కాంగ్రెసు వ్యతిరేకులు కొందరు ప్రభుత్వాన్ని ఆడిపోసుకొంటున్నారని తెలిసింది పరస్పరం సహనప్రతిపత్తి సహకారం చేసుకోడంకొనసే మనం శాసనవేత్తలు చేరాము ఇంపియావాతంచేత మిగిలినదేశాలకు విరోధంగా వుండాలికాదు బ్రిటిషు ప్రభుత్వంతో [illegible] తన జీవితంలో సాకిన [illegible] శాసనవేత్తలు చేరడంతే అది ఆయన స్వార్థం కొరకుగాదు.

"1943 లో బెంగాలులో కరువువచ్చి పుడుగుల పతి బలిపోయారు అప్పుడు కమ్యూనిస్టులు ప్రభుత్వాన్ని ఇదేమిటని అడగలేకపోయారు స్వతంత్ర భారతంలో ఆహారంలేక ఎవరైనా బలిపోయారంటే ఏ నాయకుడు ఏ మంత్రి సహించరు ఇతరదేశాలలో ఎంతో ఎక్కువ ధరకు కొని కొన్నికోట్లు ప్రభుత్వానికి నష్టంవచ్చినా ప్రజలకు చౌకగా అహారధాన్యాల నిస్తున్నాము ఆహార సమస్య మంత్రాంగంతో పరిష్కారం కాదు పాడుపడ్డ భూములు చెరువులు ఏర్పించి ఉత్పత్తి అధికం చేయించాలి గత సంవత్సరం చిన్న చెరువుల మరమ్మతుకు 16 లక్షలు మన మద్రాసు ప్రభుత్వం మంజూరుచేసింది తగిన ఇంజనీరు ఓవర్సీరు లేక ఆ డబ్బును ఖర్చుపెటలేకపోయాము రాళ్ళ దేశమైన రాయలసీమకూడా ప్రాజెక్టులను కట్టి అధికాహారోత్పత్తి చేయడానికి పూనుకున్నాము"

"బ్లాక్‌మార్కెట్ దేశంలో ప్రబలిపోయిందని కొందరు ప్రచారంచేస్తున్నారు వీరు ఈ విధంగా ప్రచారం చెయ్యడంకంటె బ్లాక్‌మార్కెట్ వ్యాపారం చేసేవారిని పట్టుకొని ప్రభుత్వానికి అప్పగిస్తే మంచిది బ్లాక్‌మార్కెట్‌ను అణచుమార్గాలంటే ప్రజాసహకారం కావాలి"

"గాంధీజీ ఆహార ధాన్యాలపై కంట్రోలు తీసివేయమంటే ఈ మంత్రులు కంట్రోలు తీయరం లేదంటున్నారు విజయమే గాంధీగారు మరొకటికూడా చెప్పారు తన కుటుంబానికి సరిపడ ధాన్యం వుంచుకొని మిగిలిన దానిని ప్రభుత్వానికి అప్పగించమన్నారు కాని దానిని ఎవరు చేస్తున్నారు: నిజానికి గాంధీగారు చెప్పినట్లు మిగులు పంటను ధాన్యాన్ని ప్రభుత్వపరంచేస్తే రేషన్, కంట్రోల్స్ వుండవు"

"మద్రాసు ప్రభుత్వం జమీందారీరద్దు మద్య నిషేధం, షాప్ ఎంపాయీస్ చట్టం మొదలైన ప్రజాభ్యుదయ కార్యాలెన్నో చేసింది వేయి సంవత్సరాలనుంచి దాస్యంలోవున్న మనదేశానికి లేని సమస్యలు ఏమిటి: దీనికి భారత ప్రభుత్వం అయిదేండ్ల ప్రణాళికను అమలుపరుస్తున్నది"

పిమ్మట శ్రీ మాగంటి బాపినీడుగారు మాట్లాడుతూ జిల్లాబోర్డు ఎన్నికలపై సాగుతున్న ఎన్నికల ప్రచారాన్ని ఖండించారు ఏ సంస్థ ప్రజాకోటికి సేవచేసి స్వాతంత్ర్యాన్ని అర్జించినదో అట్టి కాంగ్రెసు పక్షానే బలపరచ వలసిందిగా హెచ్చరించారు

అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి అంత్యోపన్యాసంతో సభ ముగిసింది పట్టణ కాంగ్రెసు సంఘం తరఫున జనాబ్ అహమదుల్లా షావ్ మంత్రికి స్వాగతం చెప్పారు

కొవ్వూరులో

మద్రాసు ప్రభుత్వ గృహనిర్మాణ మద్యనిషేధ శాఖల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు (ఎం ఎల్ ఎ) మాగంటి బాపినీడు (ఎం ఎల్ ఎ) మూల్పూరి రంగయ్య నడింపల్లి తిరపతిరాజుగార్లు మున్నగు కాంగ్రెసు ప్రచారకులతోను జిల్లా అధికారులతో పశ్చిమ గోదావరిజిల్లాలో పర్యటనచేస్తూ నిడదవోలునుంచి ఇచ్చటికి నేడు వచ్చారు

ఈ సందర్భంలో శ్రీ తల్లాప్రగడ వెంకటరమణరావు (కొవ్వూరు కోపరేటివ్ గృహనిర్మాణ సంఘాధ్యక్షులు)గారు బహిరంగసభ ఏర్పాటుచేశారు

జనాబ్ అబ్దుల్‌వహాబ్ నరసాపురపెట్టి లక్ష్మీపతిరావు (తాలూకా కాంగ్రెసు సంఘ అధ్యక్షులు) విశ్వబ్రాహ్మణ యువజన సంఘంవారు మంత్రిని పుష్పమాలాలంకృతుని చేశారు

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు మంత్రిని ప్రజలకు పరిచయంచేశారు శ్రీ మాగంటి బాపినీడుగారు మాట్లాడుతూ కమ్యూనిస్టుల ఉపద్రవం చాలా ఎక్కువగా ఉన్నదని, వారిని అణచడానికి ప్రజలందరు సాహాయ్యకరపడాలని చెప్పారు ఆయన ఇంకా క్రిందివిధంగా తెలియజేశారు:

"మీచేత మేము శాసనసభలకు ఎన్నుకొనబడ్డాం కాబట్టి మా తప్పులు ఏమైనాఉంటే మీరు చూపవచ్చు తప్పకుండా వాటిని సరిచేసుకొంటాము రేపు జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు మీ ఓట్లు యిచ్చి వారిని గెలిపించవలసిందిగా కోరుతున్నాను"

పశ్చిమ గోదావరిజిల్లా పెరవాడు ఫిర్కా తరఫున జిల్లాబోర్డుకు పోటీలేకుండా ఎన్నుకొనబడ్డ శ్రీ ముల్పూరి రంగయ్యగారు ప్రసంగించారు

అనంతరం మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు తమ ఉపన్యాసంలో క్రింది విధంగా తెలియజేశారు:

"కాంగ్రెసు దత్త స్వరాజ్యమును సంపాదించినది కాని ప్రజారాజ్యమును యింకా స్థాపించలేదు ప్రజారాజ్యం స్థాపించవలెనంటే ప్రజల సహకారం కావాలి భారత ప్రభుత్వం ప్రస్తుతం అతిక్లిష్టపరిస్థితులలో ఉన్నది అటు కాందిశీకుల సమస్య యిటు ఆహార సమస్య మరి తదితర సమస్యలు తీవ్రరూపం దాల్చి వున్నవి"

ఈ సమస్యలన్నీ ఒక్కరోజులో పరిష్కరించడానికి వీలైనవికావు కాబట్టి ప్రజలు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించవలసిందిగా కోరుతున్నాను

పెక్కుచోట్ల దొంగసారాయి తయారు చేస్తున్నారనీ బ్లాక్‌మార్కెటులో అమ్ముతున్నారనీ లంచగొండితనం ఎక్కువైనదనీ అంటున్నారు ఇవి అన్నీ వాస్తవమే కాని ప్రజాసహకారం లేకుండా వీనిని పరిష్కరించడం భగవంతుడివల్ల కూడా సాధ్యంకాదు ప్రజలు ముందుకు వచ్చి ప్రభుత్వానికి సహాయంచేస్తే తప్పక అన్ని అవినీతి పనులను అరికట్టగలమని విన్నవిస్తున్నాను రేషనింగుపెట్టటవల్ల బ్లాక్‌మార్కెటుగా బియ్యం అమ్ముతున్నారని అంటున్నారు కాని రేషనింగ్ తీసివేస్తే తమకు సరిపోయేది ఉంచుకొని మిగులు ధాన్యం కంట్రోలు రేటుకు యిచ్చే మహానుభావు లొక్కరైనా వున్నారా?

"కంట్రోలు వున్నందువల్ల ప్రభుత్వం తరుగు ప్రాంతాలకు మిగులు ప్రదేశాలనుంచి ఆహారధాన్యాలను సరఫరాచేసి అక్కడి వారినికాపాడుతున్నది"

ఒకరు అడిగిన ప్రశ్నకు జవాబుచెబుతూ రామపాదసాగర ప్రాజెక్టు నిర్మాణం ఇండియా ప్రభుత్వం చేతిలో ఉన్నదనీ ఒక్క మద్రాసు ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని అన్నారు

తరువాత ఆయన కొవ్వూరు జిల్లా మునసబు కోర్టును చూశారు అక్కడ మునసబు శ్రీ వేదాంతం సత్యనారాయణగారు మంత్రికి స్వాగత మిచ్చారు న్యాయవాది సంఘం కార్యదర్శి శ్రీ మార్కొండగడ్డ శ్రీరాములుగారు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతాలలోని 87 గ్రామాలు ఈ తాలూకాలో చేర్చారనీ వాటి న్యాయాధికారం ఈ కోర్టునకు యివ్వబడిందనీ ఇచ్చట మరొక అదనపు మునసబుకోర్టు స్థాపించ వలసిందనీ కోరారు

మంత్రి సమాధానం చెబుతూ ఈ విషయం న్యాయశాఖామంత్రికి తెలియజేస్తానన్నారు

తరువాతమంత్రి ప్రాథమిక సంస్కృత పాఠశాలను చూశారు శ్రీమతి మాణిక్యంవేసవల్లి తాయారమ్మగారు మంత్రికి స్వాగతం చెప్పారు

ఈ పాఠశాలకు యివ్వదలచిన్న గ్రాంటు ఎలిమెంటరీ స్కూలునకు యిచ్చేదానికంటె తక్కువగా వున్నదనిచెప్పి ఎక్కువ గ్రాంటు యిప్పించవలసిందిగా కోరారు బాలికలచే సంగీతం రాట్నమునడుకుట అమరకోశంలోని శ్లోకాల పఠనం మున్నగు అంశాలను మంత్రి పరిశీలించి తప్పక సహాయం జరిగేటట్లు చూస్తానన్నారు

శ్రీ కోదూరి కృష్ణారావుగారి యింట్లో మంత్రి భోజనంచేసి చిన్నాయిపాలెం వెళ్ళారు రేపు ఏలూరు వెళతారు

మంత్రి కొవ్వూరు కోపరేటివ్ గృహనిర్మాణ సంఘంవారు నిర్మిస్తున్న బాపూజీ నగర్‌ను సందర్శించారు: ప్రస్తుతం 25 గృహాలు నిర్మాణంలో ఉన్నవి మిగతా రెండునెలలో వాటి నిర్మాణం పూర్తికావచ్చు మొత్తం 160 గృహాలను నిర్మిస్తారట పని చాలా చురుకుగా జరుగుతున్నందుకు మంత్రి సంతోషాన్ని ప్రకటించారు సంఘాధ్యక్షులు శ్రీ తల్లాప్రగడ వెంకటరమణరావుగారిని ఆయన కొనియాడారు.

నూజివీడు - తిరువూరు బస్సుకు ప్రమాదం

ఒక స్త్రీ మరణం పెక్కుమందికి గాయాలు

నూజివీడు ఆగస్టు 22— నూజివీడునుంచి తిరువూరు వెళ్లే శ్రీ వేంకటేశ్వర మోటార్ సర్వీసు బస్సువారి 18వ తేదీసాయంకాలం 7 గంటలకు తిరువూరు ప్రయాణం చేస్తూ 32/7వ మైలు రాయివద్ద తలక్రిందుగా పడిపోయింది బస్సులో ఎదిహేనుమందికి తీవ్రమయిన గాయాలు తగిలినవి ఒక గర్భిణీ స్త్రీ మరణించింది కొందరు ప్రమాద స్థితిలో నున్నారు.

ఈ బస్సు గత మే 17వ తేదీన నూజివీడుకు 2 మైళ్ళ దూరంలో తలక్రిందుగా పడిపోయింది ఆ సందర్భంలో కుందరపు నరసింహాచార్యులు అనే కండక్టర్ వెంటనే మరణించాడు ఆ ప్రమాదమునుగూర్చి పోలీసువారు పెట్టినకేసు 11వ తేదీన కోర్టులో కొట్టివేయబడింది

తేలప్రోలు, ఎలమర్రు ఎస్టేటులలో దొంగతనాలు

నూజివీడు ఆగస్టు 22— వారం రోజులనుంచి ఈ పట్టణంలోను చుట్టుపట గ్రామాలలోను దొంగలు పడుతున్నారు తేలప్రోలు ఎస్టేటులో దాదాపు 25 000 రూపాయల వెండి, బంగారు జవాహరీ చోరీ జరిగింది ఎలమర్రు ఎస్టేటు సహావద్ద మూడువందల రూపాయల చోరీ జరిగింది

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ఈ సందర్భంలో ఒక వరాటును అరెస్టు చేశారు

కాగితపు పరిశ్రమయందు ఒక పాత్రను నిర్వహించుట ...

ఈ పెరుగుచున్న వెదురు బెంగాలు పేపరు మిల్లు ఉందు రాణీగంజికి పంపుటకు త్వరలో సిద్ధమగును బీహారు, ఒరిస్సాల యందు వేలకొలది వెదురు పెరుగును ఈ వెదుళ్ళన్నియు కాగితపు పరిశ్రమకు ఉపయుక్తమగు జాతి విధ్య రకమునకు చెందినవి 19వ శతాబ్దాంతమున బెంగాలు పేపరు మిల్లువారు కాగితపు పరిశ్రమకు మిక్కిలి ఉపయుక్తమగు సామాన్య పదార్థమైన వెదురు సాపై పద్ధి గడ్డి నీళ్ళద్వారా తయారు చేయుటకు ప్రారంభించిరి ఇట్లు తయారైన కాగితము చౌకయైనప్పటికిని మిక్కిలి త్యాగవర్ణకమైనది బెంగాలు పేపరు మిల్లు చిన్నదిగా ప్రారంభించినప్పటికిని వందలకొలది ప్రజలకు జీవనోపాధి నొసంగగరి, అందరి అవసరములకు కాగితము సందజేయగల్గి అందరికి ఉపయోగకారి అమ్మెను ప్రారంభించినప్పుడు పనిచేయుచున్న కొకరులనే కులు వారి విజ్ఞానమును అతురతను వారి పుత్రులకు అందజేసినారు వీరు ఇప్పుడు వారి తండ్రుల కాలముతోనేని మిక్కిలి చిత్రమైన విస్తారమైన యంత్ర సామగ్రిని వాడుచున్నారు అభివృద్ధి యనగా ఉరితిగా ఉండాలి ఏదైనను వారి కష్టములు వారి బిడ్డల కాలములో ఫలించినందులకు తండ్రుల మనస్సు తృప్తిని చెందినది

ది బెంగాలు పేపరు మిల్లు కో., లిమిటెడ్

వారిచే ఒసగబడినది

నేడే వినండి!

కొలంబియా రికార్డు

రసికుల కొరకు రసవంతమైన విడుదల!

పి. మంగపతిగారి

మృదు మనోహర గాత్రంతో

రెండు మధురమైన ప్రేమ గీతాలు

నెం GE 6636

సుందరి: — రచన ఎన్ వి ఆచార్య

మీటిపోయె — రచన టి కోదండరామయ్య

సరస్వతీ స్టోర్సు - మద్రాసు 2

మరియు

మహమ్మద్ ఇబ్రహీమ్ అండ్ కంపెనీ, లిమిటెడ్

గ్లోబ్ హౌస్ 2/15 మౌంట్ రోడ్ అండ్ గ్రామఫోన్ హౌస్ 26 27 రటన్ బజారు.

మదరాసు



ఒక్క మోతాదు అజీర్ణమువలని హృదయపు మంటను మాన్పును

మెక్లీన్ బ్రాండ్ స్టామక్ పౌడరు ఒక్కొకసారి కాదు బాధాకరమగు అంత్రవాయువు, అల్ల పిత్తము, హృదయపుమంట, వికారము, కడుపు నొప్పి పైత్యము, మొదలగు యితర అజీర్ణ బాధా లక్షణములను నివారించి త్వరలో స్పష్టమగు ఉపశాంతిని కల్గించుట కారణమేమంటే దీనియొగము పరిపూర్ణముగు సమరూపములోనున్నది “అలెక్స్ సి మెక్లీన్” అను సంతకము కలదానికే కొనండి అదే అసలైనది

స్వాతంత్ర్యదిన ప్రత్యేక తగ్గింపుధరలు

అన్ని స్విస్ తయారు లివర్ మెషిన్ అందమైన ఆకారం—5 సం॥ గ్యారంటీ



నెం 1161 1162 1164—5 జ్యూ క్రోమ్ కేసు	రు 32/	రోల్డుగోల్డు	రు 40/-
నెం 1161 1162 1164—7 జ్యూ క్రోమ్ కేసు	రు 38/-	"	రు 48/-
నెం 1161 1162 1164—15 జ్యూ క్రోమ్ కేసు	రు 60/-	"	రు 70/-
నెం 1163 1165—5 జ్యూ క్రోమ్ కేసు	రు 25/-	"	రు 35/-
7 జ్యూ "	రు 30/-	"	రు 38/-
" " 15	రు 50/	"	రు 60/-
" నాన్ మ్యాగ్నె[illegible] 14 8 0 సెకండుతో 18/	సెంటర్ సెకండు		రు 20/-

అలారం టైంపీస్ రు 15/ మేలురకం 18/ ఆఫీస్ అలారం రు 25/

రిజిస్టరు ప్యాకింగ్ ప్రత్యేకం మూడు గడియారములు తెప్పించువారికి ఒక ఉచితము

H DAVID & Co · Post Box No 11424 CALCUTTA-6.

చెన్నపురి

మంగళవారం ఉదయాన గోడవున్ స్ట్రీట్ (జార్జిటవున్)లోని ఒక కాఫీహోటలు విస్తృంబు ఉన్నది విస్తృంబుకోసం చూచిన ఒక వ్యక్తిపై అంతస్థునుంచి కింది గబగబాలావటంలో పడిపోయినందున తెల్సింబు తగులుగా జనరల్ ఆసుపత్రిలో చేర్చబడినాడు ఈ ప్రమాదంవల్ల కింటటి అంతస్థులోని ఒక గది కూలిపోయింది

* * *

మౌంట్‌రోడ్ ప్రాంతంలో మోటారుకారుల వేగం గరిష్టప్రమాణం గంటకు పదిహేను 20 మైళ్లవరకు సోమవారంనాడు పెంచబడింది నెల రోజుల కిందట అమలులోనికివచ్చిన ఉత్తరువు ప్రకారం స్పీడ్ పదిమైళ్లుగా నిర్ణయించబడిన సంగతి "ఆంధ్ర ప్రభ" పాఠకులకు విదితమే

స్వాతంత్ర్య వార్షికోత్సవాల సందర్భంగా కార్పొరేషన్ వారు పాఠశాలలోను విద్యాలయాల కార్యాలయాల ఆవరణలలోను మొత్తం మీద 1500 చెట్లు నాటబడినట్లు మంగళవారం నాడు ప్రకటించబడింది

చిత్తూరులోని ఒక వర్తకుడు మద్రాసులోని ఒక వర్తకునికి అందచేయవలసిందిగా తనకిచ్చిన 3500 రూపాయలు ఖరీదుగల పాము చర్మాలను 300 రూపాయలకు అమ్మి అదృశ్యుడై దేశం చూడ్డానికి వెళ్ళాడనే ఆరోపణపై అప్పు అనే రిక్షావాడు శ్రీరంగంలో అరెస్టుగావించబడినాడు ఇతనిని సోమవారంనాడు చెన్నపురి తీసుకొనివచ్చి పోలీసులు క్రిమినల్ కేసుపెట్టారు

దేశభక్తునికి చెన్నపురి కార్పొరేషన్ శ్రద్ధాంజలి

మద్రాసు, ఆగస్టు 24—

శ్రీ "దేశభక్త" కొండ వెంకటప్పయ్యపంతులు గారి మృతికి విచారిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలపడానికి తీర్మానించి ఇంకే విధమైన కార్యక్రమాన్ని ఎరిలించకుండా నేడు చెన్నపురి కార్పొరేషన్ సమావేశం విరమించబడింది

ప్రాగ్రెస్ మునిసిపల్ పార్టీ నాయకుడు శ్రీ యం. రాధాకృష్ణపిళ్లెగారు సానుభూతి తీర్మానం ప్రతిపాదిస్తూ ఇలా అన్నారు:

శ్రీ వెంకటప్పయ్యగారు అగ్రనాయకులలో ఒకరు జీవితపర్యంతం గాంధీజీ అడుగుజాడలలో తు.చ. తప్పకుండా నడిచారు ప్రజలకు సేవ చేయుటలోనే వంశ్య ప్రతిఫలమైన త్యాగమూర్తి ప్రతి కాంగ్రెస్ వాదికి ఆయన ఆదర్శమూర్తి"

తీర్మానాన్ని బలపరుస్తూ జస్టిస్ మునిసిపల్ పార్టీ నాయకుడు శ్రీ కే వెంకటస్వామి నాయుడుగారు ఇలా అన్నారు

వెంకటప్పయ్యగారు విఖ్యాతమైన వ్యక్తి ఆయనది ఉదాత్త జీవితం గాంధీజీ హృదయమువలెనే ప్రత్యేకత్వాన్ని చేకూర్చుకో గలిగిన ప్రజాసేవకుడు

గుంటూరు తీర్మానాధ్యక్షులైన శ్రీ వెంకటప్పయ్యగారు దేశమంతటా అశేషగౌరవాభిమానాలను పొంది జీవితం చరితార్థం కాగా త్యాగపూరితమైనదని శ్రీ పి. శాంబులింగ ముదలియార్ అన్నారు

తదనంతరం మరికొంత మంది సభ్యులు కూడా ప్రసంగించిన పిమ్మట ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించి ఒక నిమిషంసేపు సభ్యులందరు మౌనంగా నిలబడినపిమ్మట కౌన్సిల్ సమావేశం విరమించబడింది

కార్మికుల సంతాపం

మద్రాసు ఆగస్టు 23—

వ్యవసాయకార్మిక [illegible] కార్మిక యూనియన్ ఆఫీసు 20 తేదీన శ్రీ టి. డి. కన్నయ్య నాయుడు అధ్యక్షతన సమావేశమై దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్యగారి మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించింది

మరికొన్ని సంస్థల జోహార్లు

మద్రాసు ఆగస్టు 22—

ఆంధ్రరాష్ట్ర వార్తాపత్రికల సంపాదకుల మహాసభ కార్యవర్గం ఆగస్టు 17వ తేదీన "ఆంధ్రశిల్పి" సంపాదకుడు శ్రీ డి. నాంచారి రావుగారి అధ్యక్షతన సమావేశమై దేశభక్తుని మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించింది

"మాతృదేశ భక్తులందరిలోకి అగ్రగణ్యులైన "దేశభక్తుని" మృతికి సంతాపం తెలుపుతూ చిన్న త్యాగరాయనగర్‌లోని ఠక్కర్ బాపా విద్యాలయం ఒక తీర్మానంచేసింది హరిజన పురోభివృద్ధిపట్ల దేశభక్తుని శ్రద్ధను స్మరించి ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపబడింది

పెరంబూర్‌లోని ఆంధ్రయువజన సంఘం అధ్వర్యాన నిన్నసాయంత్రంజరిగిన సభలో "దేశభక్త" శ్రీ కొండ వెంకటప్పయ్యగారికి జోహారు అర్పించబడినవి

స్వార్థరహిత ప్రజాసేవద్వారా శ్రీ వెంకటప్పయ్యగారు యువకులకు మార్గదర్శకులైనారని ఆయనను అనుసరించటం అవసరమని ఉపన్యసిస్తూ శ్రీ సి. వి. శేట్ గారు అన్నారు

శ్రీ వెంకటప్పయ్యగారి గుణగణాలను వర్ణిస్తూ శ్రీయుతులు యస్. వి. రంగాచారి గోవింద స్వామి, శ్రీమతి సుందరమ్మగారలు ఉపన్యసించిన పిమ్మట సానుభూతి తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది

కొంటాయి, ఆగస్టు 23—

[illegible] ఇరిగేషన్ ప్రాజెక్టుకు [illegible] అగస్టు 21వ తేదీన శంకుస్థాపన చేశారు ఉత్తర వకాలాలోని [illegible] తాలూకాలో [illegible] గ్రామం వుంది.

ఈ ప్రాజెక్టు 8,560 ఎకరాల ఆయకట్టు [illegible] రు 21 60 25 వ్యయం కాగలదని అంచనా వేయబడింది 2,700 ఎకరాలను అదనంగా సాగుచేయటానికి వీలుకలుగుతుంది [illegible] ఎకరాలు [illegible] 1952 [illegible] పూర్తి [illegible]

ఇండో-రష్యన్ వాణిజ్య సంధి దాదాపుగా నిర్ణయమైనట్టే

—మాస్కో సమ్మతి రాగానే సంతకాలు

న్యూఢిల్లీ అగస్టు 23—

ఇండో-రష్యన్ వాణిజ్య ఒడంబడిక షరతులు రూపొందించబడినవని ఒడంబడికమీద సంతకంచేయడానికి మాస్కోనుంచి తగు ఉత్తరువులకోసం సోవియెట్ ప్రతినిధి ఎదురుచూస్తున్నాడని నేడిక్కడ తెలియవచ్చింది

ఇండియా సోవియట్ యూనియన్‌ల మధ్య జరిగిన మొదటి వర్తకపు ఒడంబడిక ఇదే గత ఏడాది తాత్కాలికంగా జరిగిన సరుకుల మార్పిడి ఒడంబడిక ప్రకారం నేటివరకు ఈ రెండు దేశాలమధ్య వర్తక వాణిజ్యాలు జరుగుతున్నవి ప్రస్తుతం జరుగుతున్న ఒడంబడిక అనేక సరుకులకు వర్తించగలదని తెలుస్తున్నది

ఇరాక్‌తో సంభాషణలు

ఇండియా ఇరాక్‌ల మధ్య ఈ వారంలోనే వర్తక సంబంధమైన సంభాషణలు ప్రారంభం కాగలవనికూడా తెలుస్తున్నది

ఇరాక్ ప్రభుత్వం ప్రతినిధితో ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖవారు జరిపిన ప్రాథమిక సంభాషణలనుబట్టి బార్లీ మొక్కజొన్న మొదలగు ధాన్యాలు తోళ్ళు ఎర్రజొన్నలు వగైరాలను ఇరాక్ ఇండియాకు సప్లయిచేస్తుందట ఇంక ఇండియా నూలు ఉత్తి టెక్స్‌టైల్స్ జనపనార సరుకులు టీ అనేక ఇతర సరుకులను ఇరాక్ ఎగుమతిచేయగలదట

పబ్లిక్ సర్వీసెస్ కమిషన్‌ల విధులు

రాజ్యాంగ పరిషత్తులో జరిగిన చర్చ వివరాలు

న్యూఢిల్లీ ఆగస్టు 23—

(పబ్లిక్ సర్వీసెస్ కమిషన్‌లకు సంబంధించిన సూత్రాలపై నిన్న ప్రచురించగా మిగిలిన చర్చా వివరాలను నేడు ప్రకటిస్తున్నాము —ఎడిటర్)

ఠాకూర్ భూల్‌సింగ్ (యు పి) డాక్టర్ దేశముఖ్ ప్రతిపాదించిన సవరణలను బలపరచగా, కాకా భగవంతరాయ్ (పాటియాలా తూర్పు పంజాబు సంస్థానాలు) శ్రీ లక్ష్మీనారాయణ సాహు సవరణలను ఎదిరించారు

సర్వీసెస్ కమిషన్ల సిఫార్సులు విధిగా అమలు జరపబడాలని ఇదివరకు ప్రమోషన్లకు సంబంధించిన అధికారాలు సర్వీసెస్ కమిషన్లకే ఇవ్వాలని శ్రీ [illegible] (బీహార్) కోరారు ఏ రాజకీయపక్షానికి చెందినవ్యక్తికైనా పబ్లిక్ సర్వీసెస్‌లో సభ్యులుగా నియమించబడటానికి అర్హత వుండరాదన్నారు

ప్రొఫెసర్ ఆన్యంతరాయ్ (తూర్పు పంజాబ్) డాక్టర్ దేశముఖ్ సవరణలను బలపరిచి వెనుకబడిన తరగతులవారికి రాజ్యాంగ శాసనంలో ప్రత్యేక సౌకర్యాలు కల్పించబడాలన్నారు

అభ్యర్థులను పబ్లిక్ సర్వీసెస్‌కమిషన్ సభ్యులు అడిగే ప్రశ్నలపైనే గోలవుతుంగా వుందని శ్రీ నాగప్ప చెప్పారు "నాకు తెల్లవారుండటానికి కారణం ఏమిటి? సూర్యచంద్రుల మధ్యగలభేదం ఏమిటి?" ఈ మాదిరి ప్రశ్నలువేయకుండా మాపోయిందని వీటికి సమాధానాలు ప్రశ్నలువేసే వారు చెప్పగలరా? అని శ్రీ నాగప్ప అడిగారు సాధారణంగా నెక్ టై లు మాటలు ధరించగల నైపుణ్యాన్నిబట్టి అభ్యర్థులను ఎంచుకోవడం జరుగుతున్నదన్నారు ప్రస్తుతపు సర్వీసెస్ కమిషన్ కోర్టులవలె అనుమానరహితంగా వుండటానికి వీలులేదని వారు దిట్టకంత మార్గాలను అవలంబించకపోవడం లేదని ఆయన అన్నారు

అధ్యక్షుని మందలింపు

ఈ సందర్భంలో రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ కల్పించుకొని యిలా అన్నారు:

"మంత్రులకు సర్వీసెస్ కమిషన్ సభ్యులకు ఇతర అధికారులకు ప్రతికూలంగా చాలామంది సభ్యులు నేరారోపణలు చేస్తున్నారు ఆరోపణలకు గురిఅవుతున్నవారు ఈ సభలో తమను సమర్థించుకునే అవకాశం లేదు ప్రభుత్వ విధులను నిర్వహిస్తున్నవారిపై తీవ్రమైన ఆరోపణలు చేయడం తగదని నేను చెప్పగోరుతున్నాను సభ్యులు చేసే ఆరోపణలు ఒక వైపువాదమేనని ప్రజలు గ్రహించగలరని ఆశిస్తున్నాను

తర్వాత ప్రభుత్వాధికారులు ఉద్యోగుల నియామకం విషయంలో అవలంబిస్తున్న తప్పుడు విధానాన్ని తిరిగి శ్రీ నాగప్ప విమర్శించ సాగారు అధ్యక్షులు తిరిగి జోక్యం చేసుకొని యిలా అన్నారు "ఈ మాదిరి ఆరోపణలు కూడదని నేను యిప్పుడే చెప్పాను సభ్యుడు తీర్మానాలు చేయదలచుకుంటే తగినచోట చెయ్యాలి ఇప్పుడు రాజ్యాంగ ఘట్టంలోని సూత్రాలపైన మాత్రం చర్చ జరగాలి"

పబ్లిక్ సర్వీస్ కమిషను సమర్థంగా పని చేయాలని తాను కోరుతున్నానని శ్రీ నాగప్ప పేర్కొన్నారు

వర్ణప్రజలకు వెనుకబడిన తరగతులవారికి ఉద్యోగ నియామకాలలో ప్రత్యేక సౌకర్యాలు వుండాలని డాక్టర్ దేశముఖ్ సర్దార్ హుకుంసింగ్ ప్రతిపాదించిన సవరణలను శ్రీ రాజా బహదూర్ (మద్రాసు) ప్రతికూలిస్తూ తెలిపారు కులవిభేదాలు పూర్తిగా రద్దుకావాలంటే ఏ వ్యక్తి తన కులంలోవారిని వివాహమాడరాదని నిషేధించాలన్నారు కొన్ని కులాలకు ప్రత్యేక సౌకర్యాలు కలిగిస్తే వారిలో దేశభక్తి ఐకమత్యం భక్తి వృద్ధిచెందదే ప్రమాదం కలదన్నారు

శ్రీ అనంతశయనం అయ్యంగార్ సూత్రాలను బలపరిచారు చిత్తశుద్ధి సామర్థ్యం గల సర్వీస్ కమిషన్లు నెలకొనడానికి సూత్రాలు అనువుగా వున్నాయన్నారు సభ్యులు సూచించిన అన్ని లోపాలను నివారించటానికి ఈ సూత్రాలు తగివున్నాయని చెప్పారు సర్వీసెస్ కమిషన్ సభ్యులు ప్రభుత్వాధికారుల ఒత్తిడి ఎంతమాత్రం లేకుండా స్వేచ్ఛగా తమ విధులను నిర్వహించడానికి ఈ సూత్రాలలో హామీ కలదని అధ్యక్షుడుగాని, గవర్నరుగాని కొన్ని ఉద్యోగాల విషయమై పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ల అధికారాలను రద్దుచేస్తే ఆ విషయం పార్లమెంటుకు రాష్ట్రశాసన సభలకు వారు నివేదించాలని సూత్రాలలో నిబంధన ఉండటం విదితం చేశారు

సాంకేతిక నైపుణ్యం కావలసిన ఉద్యోగాలలో అభ్యర్థి నైపుణ్యాన్ని సూత్రమే గుర్తించవలెనని [illegible]

కరాచీలో చెప్పుల దొంగకు శిక్ష

గాడిదపై ఊరేగింపు

కరాచీ ఆగస్టు 23—

ముఖానికి మసిపూసి సున్నంబొట్లుపెట్టి గాడిదమీద వెనక్కు తిప్పి కూర్చోబెట్టి వీపు మీద ఛాతీమీదకూడా "చెప్పులదొంగ జాగ్రత్త" అనే మాటలు వ్రాసివున్న అట్టలను వ్రేలాడగట్టివున్న ఒక వ్యక్తిని నేటి సాయంత్రం కరాచీలోని ప్రధాన వ్యాపార కేంద్రమైన సద్దర్ బండార్‌లో కొందరు ఊరేగించారు

ఆ ప్రాంతంలోని మసీదులో ప్రార్థనలు జరుగుతూ వుండగా బయట విడిచివున్న చెప్పులను ఈ వ్యక్తి ఎత్తుకొని వెడుతూ వుండగా ఆతని పట్టుకొని ఇట్టి నేరం చేసినవారికి ప్రాచీనకాలంలో ముస్లిం రాజులు విధించిన శిక్ష ప్రకారం ఇలా ఊరేగించటం జరిగినది

వుండటంవల్ల ప్రత్యేక సామర్థ్యం సాంకేతిక నైపుణ్యం అవసరంలేని ఉద్యోగాలలో వెనకబడిన జాతులకు తగిన ప్రాతినిధ్యం యివ్వవచ్చునని ఆయన సూచించారు

పండిట్ కుంజ్రూ ప్రసంగిస్తూ ఈ సూత్రాలలో రెండు మంచి విషయాలు కలవన్నారు సర్వీసెస్ కమిషన్‌తో సంప్రదించకుండా ఉద్యోగులను నియమించవచ్చునని అధ్యక్షుడు గవర్నర్లు ఉత్తరువులు చేసినప్పుడు వాటిని పార్లమెంటు శాసనసభలకు నివేదించాలని విధించడం ఉచితమేనన్నారు ఈ ఉత్తరువులను చర్చించి అవసరమైతే సవరించడానికి ఎన్నుకోబడినసభ్యులకు అధికారం వున్నందున అధ్యక్షుడు గవర్నరు తప్పుదారిని పడకుండా నిరోధించడానికి వీలు కలిగినదని పండిట్ కుంజ్రూ పేర్కొన్నారు

తమ వాదానికి తోడ్పడేటట్లు సందర్భాలను ఉదహరిస్తూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ల అధ్యక్షులకు గవర్నర్లకు సాంవత్సరిక నివేదికలను పంపాలని విధించడంవల్ల [illegible] వారులు ఇష్టంవచ్చినట్టు వ్యవహరించకుండా జాగ్రత్త వహించగలరన్నారు

డాక్టర్ అంబేడ్కర్ చర్చకు సమాధానం యిస్తూ యిలా చెప్పారు: వెనుకబడిన తరగతులు షెడ్యూల్డు తరగతులు షెడ్యూల్డు జాతులు వగైరా ఆమోదించిన 10వ సూత్రంలో తగిన రక్షణలు ప్రసాదించబడినాయి ముందు చర్చకు రాగల 198వ సూత్రంలో కూడా వారికి తగిన రక్షణలు ఇవ్వబడినాయి అందుచేత ఆ తరగతులకు చెందేవారికి అధ్యక్షుడు విధిగా ఉద్యోగాలు యివ్వాలని యిక్కడ పేర్కొనవలసిన పని లేదు అభ్యర్థుల యోగ్యతలను పరిశీలించటమే పబ్లిక్ సర్వీస్‌కమిషన్ల విధి అయినందున కొన్ని తరగతుల విషయమై అవి ప్రత్యేక విధులను అనుసరించడానికి వెనుకబడిన తరగతులకు వినయమైన రక్షణ కలగాలంటే వారికి కొన్ని వంతుల ఉద్యోగాలను ప్రత్యేకిస్తూ చట్టాలుచేసే అధికారం పార్లమెంటుకు వుంటుంది చాలా కష్టపడి తయారుచేసిన ఈ సూత్రాలు సభ్యులందరకు ఆమోదకరంగా వుండగలవనే నేను ఆశిస్తున్నాను

తర్వాత డాక్టర్ పంజాబ్‌రావ్ దేశముఖ్ తన సవరణలను ఉపసంహరించుకున్నారు మిగతా సవరణలు సభ్యులచే త్రోసివేయబడినాయి డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన విధంగా నాలుగు సూత్రాలను పరిషత్తు ఆమోదించింది

అస్సాంలో ప్రాంతీయ సైనికదళాల నిర్మాణం

ప్రభుత్వాన్ని కోరడానికి రాష్ట్ర కాంగ్రెస్ తీర్మానం

జోర్హాట్, ఆగస్టు 22—

అస్సాం కాంగ్రెస్ కార్యవర్గం నిన్న ఒక అత్యవసర సమావేశం జరిపి రాష్ట్రంలో శాంతి భద్రతలరక్షణ విషయమై ప్రధానంగా చర్చించి దిగువ తీర్మానం చేసింది

అస్సాం కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ దేవేశ్వర శర్మ అధ్యక్షత వహించారు సంఘం సభ్యులు మొత్తం 17 మందిలోను అస్సాం ప్రధాని శ్రీ గోపీనాథ్ బార్దోలాయ్‌తో సహా 11 మంది హాజరైనారు

రాష్ట్రంలో ఇటీవల దొంగతనాలు, దోపిడులు అధికమై పోతున్నందున సాధ్యమైనంత శీఘ్రంగా ప్రాంతీయ సైనికదళాల నిర్మాణానికి పూనుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడానికి తీర్మానించబడింది

కాశి సంస్థానాలు అస్సాంలో విలీనంగావించబడటానికి తమ సుముఖత్వాన్ని ఈ సమావేశంలో ప్రకటించారు. (యు. పి. ఐ)

నిజాం సంస్థానానికి ఇండియా రాజ్యాంగ పరిషత్తులో ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ ఆగస్టు 23—

హైదరాబాదు సంస్థానానికి రాజ్యాంగపరిషత్తులో ప్రాతినిధ్యానికి సంబంధించి శ్రీ హెచ్. వి. కామత్ ప్రతిపాదించిన తీర్మానాన్ని గురించి చర్చించడంకోసం రాజ్యాంగపరిషత్తు సావరిన్ సంఘం అత్యవసర సమావేశం రేపు జరగగలదని తెలుస్తున్నది కాశ్మీర్‌కు ప్రాతినిధ్యం ఇచ్చినప్పటినుంచి ఈ సమస్య నలుగుతూనే వున్నది సర్దార్ వల్లభాయ్‌పటేల్ పార్లమెంట్ గత సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ హైదరాబాదుసంస్థానం భావినిగురించి తుదినిర్ణయం చేయవలసింది ఆ సంస్థాన రాజ్యాంగ పరిషత్తే అయినా నిజానికి హైదరాబాదు సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరినట్టేనని స్పష్టంచేశారు అందువల్ల కాశ్మీర్‌తో సమానహోదా హైదరాబాదుకు లభించింది కాగా ఇప్పుడు శ్రీ కామత్ ఈ ప్రతిపాదన చేశారు హైదరాబాదు సంస్థానంతోపాటు వింధ్యప్రదేశ్‌కు కూడా ఇండియా రాజ్యాంగపరిషత్తులో సభ్యత్వం ఇవ్వవలెనని ప్రతిపాదించబడింది

గ్వాలియర్ జాగిర్‌దార్ ఆమరణ నిరాహారదీక్ష

గ్వాలియర్ ఆగస్టు 22—

గ్వాలియర్‌కు చెందిన ఒక జాగిర్దారు గంగాధర్‌రావ్ రామారావ్ నిన్నటినుంచి ఆమరణ నిరశన దీక్ష వహించాడు

నిన్నటిదినం ఆతడి తండ్రి పదవ ఆబ్దికం తన తండ్రిపై ఇదివరలో జాగీరుశాఖవారు మోపిన కొన్ని నేరారోపణలు నిరాధారమైనవని అందుచేత వాటిని ఉపసంహరించాలని ఇతడు కోరుతూ నిరశన దీక్ష వహించడం జరిగింది

జాగీర్ శాఖవారు ఆరోపణలు చేసిన ఫలితంగా 1944లో కోర్టు ఆఫ్‌వార్డ్సువారు వీరి జాగీర్‌ను స్వాధీనం చేసుకున్నారు

ఒక ప్రయివేటు కంపెనీకి రామారావుతండ్రి 12068 రూపాయలు బాకీవుండి దానిని తీర్చలేదనేది ఆరోపణలలో ఒకటని అతడన్నాడు

జాగీర్ కమిషనర్‌కు రామారావ్ ఒక ఫిర్యాదు పంపిస్తూ దానిలో క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"నా తండ్రిపైగల ఆరోపణలను ఉపసంహరించవలసింది లేదా ఆయన తన బాకీ తీర్చలేదని ఋజువుచెయ్యగల కాగితాలకాపీలను పంపుట చెయ్యవలసింది"

కరాచీ, ఆగస్టు 23—

ఇండో పాకిస్తాన్ కాలువల సమావేశాన్ని గురించి తనకు కమిషన్‌కు మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలను సాధ్యమైనంత త్వరలో విడుదల చేయవలెనని తన పాకిస్తాన్ ప్రభుత్వం కాశ్మీర్ కమిషన్‌ను కోరిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

వామపక్షాల సమైక్యతా సాధన యత్న వైఫల్యం

—నాగపూర్ సభలో సోషలిస్టులు పాల్గొనరట

కలకత్తా ఆగస్టు 23—

వామపక్షాలమధ్య సమైక్య సాధన లక్ష్యంగా శ్రీ శరత్‌చంద్రబోస్ నాగపూర్‌లో ఏర్పాటు చేసిన నిఖిల వామపక్ష మహాసభకు హాజరుకారాదనే సోషలిస్టు పార్టీ నిశ్చయించినట్టు తెలుస్తున్నది

వామపక్షాల మధ్య సమైక్య సిద్ధికోసం మూడు వారాలుగా ఇతర వామపక్షాల ప్రతినిధులతో సోషలిస్టుపార్టీ జరుపుతున్న సంప్రతింపులు విఫలమైపోయినట్టుకూడా తెలుస్తున్నది

ముఖ్యమైన మూడు ప్రతిపాదనలు ప్రాతిపదికగా ఈ సంభాషణలు జరిగాయని సోషలిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు వివరించారు (1) వామపక్షాలన్నింటిని కలిపివేసి ఒకేఒక అతివాదపక్ష సమ్మేళనాన్ని ఏర్పరచడం (2) కమ్యూనిస్టులు మినహా ఇతర అతివాదపక్షాలను కలిపి ఒకే వర్గాన్ని ఏర్పరచడం (3) ఎన్నికలకు సంబంధించినంతవరకు వివిధ పక్షాలమధ్య ఒక ఏర్పాటు చేసుకోవడం

ఈ మూడు ప్రతిపాదనలలోను సోషలిస్టుపార్టీ సూచించిన మొదటిదానికి ఇతరపక్షాలవారు ఎవ్వరూ అంగీకరించలేదు కాని వామపక్షాల ప్రతినిధులందరితో కలిసి ఒక సమైక్య సంఘాన్ని స్థాపించవలెననే రెండవ ప్రతిపాదనకు ఎక్కువమంది సుముఖులుగా వున్నారు కాని ఇందువల్ల ఒనగూడే ప్రయోజనం ఏమీ లేదని భావించడంచేత సోషలిస్టుపార్టీ ఈ ప్రతిపాదనను తిరస్కరించింది

పైగా తమ తమ సంస్థలను వ్యక్తిత్వాన్ని యథావిధిగా వుంచడంవల్ల ఎన్నికలను చేర్చుకోవడంలోను ఇతర కార్యక్రమాల సందర్భంలోను వివిధ పార్టీలమధ్య సంఘర్షణలు కలుగవచ్చునని సోషలిస్టుపార్టీ భావించింది

ఇక ఎన్నికలకు సంబంధించినంతవరకు వామపక్షాలు పరస్పరం ఏర్పాటు చేసుకోవడానికి సంబంధించినంతవరకు సోషలిస్టుపార్టీ ఏడుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించింది వచ్చే ఎన్నికలలో నెగ్గడానికి అవసరమైన చర్యలన్నింటిని తీసుకోవడానికి ఈ కమిటీకి అన్ని అధికారాలు ఇవ్వబడినవి అవసరమైతే ఈ ఒక్క సమస్యకు సంబంధించి నంతవరకు ఇతర పార్టీలతో రాయబారాలు జరుపడానికికూడా ఈ కమిటీకి అధికారం ఇవ్వబడింది ఎన్నికలకు సంబంధించినంతవరకు అయినా సోషలిస్టుపార్టీ తన వ్యక్తిత్వాన్ని వదలుకోదలదని సోషలిస్టుపార్టీ తన ప్రత్యేక కార్యక్రమంతో ఓటర్లలో కృషిచేయగలదని ఈ ప్రతినిధి వివరించాడు

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ నేడు బొంబాయికి బయలుదేరి వెళ్లారు

సర్దార్ పటేల్

సెప్టెంబర్ రెండవ వారంలో తిరిగి ఢిల్లీ రావచ్చునట

బొంబాయి ఆగస్టు 23—

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆరోగ్యం ప్రస్తుతానికి కొంతవరకు కుదుటపడింది ఇదేవిధంగా ఇక ముందుకూడా తేరుకుంటే సెప్టెంబర్ రెండవ వారం ఆయన తిరిగి ఢిల్లీ వెళ్ళవచ్చు

సర్దార్ పటేల్‌కు వైద్యంచేస్తున్న డాక్టర్లు యం. డి. డి. గిల్డర్ నథూభాయ్‌పటేల్ జీవరాజ్ మెహతాలు కలిసి నేడిలా ఒక ప్రకటనచేశారు:

సర్దార్ పటేల్ బొంబాయివచ్చి 17 రోజులైంది ఆయన ఇక్కడికి వచ్చినప్పటినుంచి జరిపిన వైద్యపరీక్షలవల్ల ఆయన పేగులలో దోషంకలదని తేలింది గుండెపరిస్థితి సంతృప్తికరంగానేవుంది కాని ఇప్పుడు అది వేగంగా తగ్గిపోతున్నది తిరిగి ఇప్పుడిప్పుడే ఆయనకు మామూలుగా నిద్ర పట్టుతున్నది

సి. పి. గవర్నర్ మంగళదాస్ పక్వాసా బొంబాయి హోంశాఖామంత్రి మొరార్జీ దేశాయ్ పోస్టర్స్ టెలిగ్రాఫ్‌శాఖ డైరెక్టర్ జనరల్ కృష్ణప్రసాద యస్. యస్. మెహతాగారలు నేడు సర్దార్ వల్లభాయ్‌పటేల్‌తో సంభాషించారు

ఇండియాప్రభుత్వం పార్లమెంటరీ వ్యవహారాలశాఖ డిప్యూటి మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడిక్కడికివచ్చారు శ్రీ సిన్హా రేపు సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను కలుసుకొని రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించవలసివున్న అనేక వివాదగ్రస్త సమస్యలను గురించి ఆయనసలహా తీసుకుంటారు

కటక్ ఆగస్టు 22—

కలిసిపోయిన సంస్థానాలలో నివసిస్తున్న పరిస్థితులు ఏర్పడినవని తక్షణమే ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని ఒరిస్సా అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు యస్. యస్. దంతదేవ్ (కలహండి సంస్థానాధిపతి) నేడొక ప్రకటన చేశారు.

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు ఆగస్టు 24—

	అమ్మకం పన్ను	రు అ పై
నవరసు చిల్లరధర		15 8.0
హొల్లా బంగారం		114 12 0
మూపా బంగారం		1 2 12 0
వెండి పందతులాలు		164 0 0
వెండి తులం		1.11 0

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెషిన్ వరకు		
బజారు ధర	185 0 0	186 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	391 0 0	392 0.0

కొబ్బరినూనె

(87 పౌన్లు) గలడబ్బా 18	34. 4.0

ఆముదం

రవత్తు "ఆడు" (500 పౌన్లు) ధాదిన	300 0 0	285 0.0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)		పావుశేరు
హాస్పేట (2 అందరు)		పావుశేరు
విల్లర ధర) పీసె 1.1		1 9.0
బోరా (తెలుపు) (20 పౌనులు)		12 0 0
సుగర్ (క్యాండీ) ..		15 0.0
స్లవర్ సుగర్ (క్యాడీ) ..		15 8 0
కాన్‌పూర్ (2 అందరు)	186 0.0	110.0.8
ఖినానగర్ (2 అందరు)		18 0.0

న్యూయార్క్ పత్తి [అక్టోబర్]

న్యూయార్క్, ఆగస్టు 23—

నేటి ప్రారంభింగు	29 86
నేటి క్లోజింగు	29 85

1949 విరోధినామ సంవత్సర
భాద్రపద శుద్ధ పాడ్యమి
గురువారం ఆగస్టు 25-వ తేదీ

పాడ్యమి ఉదయం 6 12 గంటలవరకు
విదియ తెల్లవారి 2.45 గంటలవరకు
పుబ్బ నక్షత్రం సాయంత్రం 4 21 గంటలవరకు
వర్జ్యం రా 10 44 మొదలు 12 0 గంటలవరకు

తెనాలి ఆగస్టు 23—

కమ్యూనిస్టు నినాదాలుగల పోస్టర్లు గోడల మీద అంటించినందుకుగాను తెనాలిలో పోతురెడ్డి నాగేశ్వరరావు పుల్లెం నారాయణ తక్కా సంగీతరావులకు ఒకనెల శిక్షవిధించబడింది



Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express Press Old Madras Club Com pound CLUB HOUSE Mount Road, Madras.

Andhra Prabha, Madras — THE LARGEST CIRCULATED TELUGU DAILY — Regd No M 3938

సంపటి 12 సంచిక 137
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం 26-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్. నార్ల వెంకటేశ్వర రావు

807433

కాంటన్‌లో సైనిక విప్లవం?

హాంగ్‌కాంగ్ ఆగస్టు 25—

మార్షల్ చాంగ్‌కై-షేక్ కుడిభుజ మనదగిన దక్షిణ చైనా సేనాని జనరల్ యు హాన్ మౌ నేడు కాంటన్‌నుంచి హాంగ్‌కాంగ్‌కు పారిపోయినట్లు తెలుస్తున్నది ఇందువల్ల కాంటన్‌లో సైనిక విప్లవ ప్రమాదం ఏర్పడినట్లు పరిశీలకులు భావిస్తున్నారు

పశ్చిమ పంజాబులో అధ్యాయిజర్ల పాలన

గవర్నర్‌కు జాబితా దాఖలు

లాహోర్ ఆగస్టు 24—

పశ్చిమ పంజాబు అడ్వయిజర్ల నియామకానికి గాను 21 మందికార్లు గల పట్టికను నేటిఉదయం గవర్నర్‌కు రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షుడు సమర్పించారు ఈ జాబితా నుంచి తనకు నచ్చినవారిని గవర్నర్ ఎన్నుకుంటారు.

"మాస్కోలో శ్రీ రాధాకృష్ణన్ కార్యభారం అతి సున్నితం"-పండిట్ నెహ్రూ

"సోవియెట్ ఒక మహారాజ్యమే కాక, మన పొరుగు దేశమైనందున దానితో మైత్రి మనకు ముఖ్యం"

నాన్‌ముస్లింల చరాస్తిపైకూడా పాకిస్థాన్ ప్రభుత్వం భస్మాసుర హస్తం-తిరిగి ఇండియా అధిక్షేపణ

(మన విలేకరి) న్యూ ఢిల్లీ ఆగస్టు 24—

పశ్చిమ పాకిస్థాన్‌లోని ముస్లిమేతరులు పాకిస్థాన్ వదలి వెళ్ళనున్నారనే మిషపై వారికి చెందిన వాణిజ్య కేంద్రాలలో, దుకాణాలలోకల నగదు, బ్యాంకి ఖాతాలు "నిర్వాసుల ఆస్తిపాస్తులకింద లెక్కకట్టి వాటిని స్తంభింప చేస్తున్నట్లుగా తమకు చేరిన వర్తమానం సత్యాసత్యాలను తెల్పవలసిందని ఇండియా ప్రభుత్వం పాకిస్థాన్ ప్రభుత్వానికి చిన్న తంతి పంపినట్లు తెలుస్తున్నది

ఇట్టి చర్య నిర్వాసుల ఆస్తిపాస్తుల విషయంలో ఉభయ ప్రభుత్వాలు చేసుకొన్న ఒడంబడికకు పూర్తి విరుద్ధమని బ్యాంకినిల్వలు నిర్వాసుల ఆస్తులు"గా పరిగణించబడవని ఉభయులు చేసుకొన్న నిర్ణయాన్ని జ్ఞప్తిలో నుంచుకొనవలసిందని ఇండియా ప్రభుత్వం హెచ్చరించిందటకూడా

నిర్వాసుల ధరాస్తులను గురించి రెండు ప్రభుత్వాలు చేసుకొన్న ఒడంబడికను పాకిస్థాన్ మన్నించగలరో లేదో స్పష్టంగా తెలియజేయా లని ఇండియా కోరింది ఈ ఒడంబడికను అమలు జరపడానికి ఇంతవరకు పాకిస్థాన్ ఏమీ ప్రయత్నం చేయలేదు ఈ సందర్భంలో ఇండియాకు చాలా ఫిర్యాదులు వచ్చాయి పిండి రావల్పిండిలో విలువగల వస్తువులను దాచిపెట్టే కాశ్మీర్ ఎక్స్‌ప్రెస్ కంపెనీ ఒకటి ఈ కంపెనీలో హిందువులు సిక్కులు యూరోపియన్లకు చెందిన అతి కొంచి విలువగల ధరాస్తులున్నాయి స్వంతదారులు ఎ వ్వడ వచ్చినంతే అక్కడకు తమ ధరాస్తులను స్వేచ్ఛగా మార్చు కోవచ్చునని గడచిన జూలైలో రెండు డొమిని యన్లు ఒక ఒడంబడిక చేసుకొన్నాయి ఈ ఒడంబడికపై సంతకం జరిగిన 10 రోజులలోగా యూరోపియన్ మేనేజి మెంటు క్రింద గల కాశ్మీర్ ఎక్స్‌ప్రెస్ కంపెనీకి పాకిస్థాన్ అధికారులు సీలు వేశారు ఇందుకు ఇండియా అభ్యంతరం తెలియజేసింది అయినా ప్రయోజనం ఏమీ కలిగలేదు యూరోపియనకు చెందిన ఆస్తులను మాత్రం తీసుకు పోనిచ్చారు తర్వాత కొన్నాళ్ళకు ఆ కంపెనీని దొంగలు వచ్చారన్న మిషతో అధ్యులగల లక్షల ఖరీదు చేసే చరాస్తుల నన్నిటిని స్వంతదారులు ఎవరో తెలియని ఆస్తులలో కలిపి వేసి వేలం వేశారు వేలంలో వచ్చిన సొమ్మును పాకిస్థాన్ ప్రభుత్వం జమ కట్టుకొన్నది ఈ సందర్భంలో ఇండియా ఎన్నిసార్లు అనమ్మతి తెల్పినా ప్రయోజనం లేకపోయింది తర్వాత వరిహారం కోసం పెట్టిన ఫిర్యాదులు అన్నిటిని పాకిస్థాన్ తోసివేసింది ఈ కంపెనీలో దాచిపెట్టిన ఆస్తులన్నిటిపైన యజమానుల పేర్లు వుండటంవారిగా స్పష్టంగా వ్రాయబడి వున్నప్పటికీ ఏ వస్తువు ఎవరిదో తెలుసుకునే అవకాశం లేదని పాకిస్థాన్ స్వంతదారుల ఫిర్యాదులను తోసివేసింది ఇటువంటి కేసులు యింకా చాలా కలవు

ఈ ఒడంబడికలో పేర్కొనబడిన స్థలాలు జీలంలకాయిలు హామీ డీ జిల్లా సైసను (వాని తెంజుమల్లు కం ట్రా ఖర్ల) రిక్తు మెర్లలోన్ కావలసిన సొమ్ము "కోట్ల అరవాత్య స్వాధీనంలోగల ఆస్తులు వైశ్వర్యాలు గల వస్తువులు తపాలా ద్వారా అందచేయవలసిన వస్తువులు మున్నగువాటి కింద పేరుకొంది మున్నందుకు ఇండియా సొమ్ము చెల్లించినప్పటికీ పాకిస్థాన్ ఇంతవరకు ఎట్టిచర్య తీసుకొనలేదు

కాన్పూరులో ఏటానరీల స్వాధీనం

కాన్పూర్ ఆగస్టు 24—

కాన్పూరులో నిర్వాసులకు చెందిన మూడు పెద్ద తోళ్ళు పదును చేసే కార్ఖానాలు చాలా ఇంగ్లా వ్యాపారకేంద్రాలను డిప్యూటీ కస్టోడియన్ స్వాధీనం చేసుకున్నారు పీటివిలువ కోటి రూపాయలకు పైగా వుంటుంది బ్యాంకులలోగల నిర్వాసుల లాయాకులాల్లు వెండి బంగారాలు వగైరా మున్నగు విలువగల వస్తువులను స్వంతదారులవశం చేయరాదని ఆజ్ఞాపించబడినది

భారతీయ సంస్కృతి ప్రతినిధిగా ఆయన వెడుతున్నాడని ఉద్ఘాటన

డాక్టర్ సర్వేపల్లికి గొప్ప వీడ్కోలు

న్యూ ఢిల్లీ ఆగస్టు 24—

"వైశాల్యం ప్రతిష్ఠ సామర్థ్యాలదృష్ట్యా సోవియెట్ యూనియన్ ప్రపంచ వ్యవహారాలలో అత్యంత ప్రముఖపాత్రను నిర్వహిస్తున్న అగ్ర రాజ్యమనే కాకుండా అది మనకు పొరుగురాజ్యంకూడా కావడంవల్ల దానితో మన సంబంధబాంధవ్యాలకు మహత్తర ప్రాముఖ్యం కలదు కనక మాస్కోలో తన రాయబారి నిర్వహించవలసిన కార్యభారం అతి సున్నితమైనదని ఇండియా విశ్వసిస్తున్నద ని మాస్కోకు ఇండియా రాయబారిగా వెళుతున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి గౌరవార్థం నేటి సాయంకాలం ఇక్కడ జరిపిన సన్మాన సభలో ఉపన్యసిస్తూ ప్రధాని పండిట్ నెహ్రూ విశదం చేశారు

పండిట్ నెహ్రూ ఇంకా యిలాఅన్నారు

ఇరుగుపొరుగువారు ఒకరినొకరు ఒకరు పట్టించుకోకుండా ఏకాకిజీవితం నెరపజాలరు

మాస్కోలో ఇండియా రాయబారి నిర్వహించవలసిన కార్యభారం అతి సున్నితమైనది

"ప్రపంచంలో అనేక రాజ్యాలలో మన రాయబారులు అతిముఖ్యమైన కార్యభారాన్ని నిర్వహిస్తున్నారు అయితే రష్యాలో మనరాయబారి నిర్వహించవలసిన కార్యభారం ప్రాముఖ్యం తక్కిన రాయబారుల నిర్వహిస్తున్నదానికంటె మహత్తరమైనది. మిక్కిలి సున్నితమైనది కనుక ఇంత ముఖ్యమైన సున్నితమైన కార్యభారాన్ని నిర్వహించగల సమర్థుడైన వ్యక్తి లభించడం అంత సులువుకాదు

భారత సంస్కృతికి ప్రతినిధి

"ప్రముఖ విద్యావేత్త తత్వశాస్త్ర పండితుడు అయిన డాక్టర్ రాధాకృష్ణన్ వంటి మేధావంతుని విద్యారంగంలో సేవచేయ నీయకుండా దేశాంతరం పంపించడం భావ్యంకాదని కొందరు విమర్శిస్తున్నారు. ఈ విమర్శ కొంతవరకు సమంజసమైనదే. తమకు సహజంగా వ్యాసంగం గల రంగాలలో విద్యాత్మక కృషి కొనసాగిస్తున్నవారు దీనికి వచ్చి ప్రభుత్వ కార్యకలాపాలలో పాల్గొనడం కూడా మంచిది కాదనే నాఅభిప్రాయం ఇందువల్లవారు సామాన్య మానవులలో జమ కావలసి వస్తుంది

"అయినప్పటికీ నేను నాసహచరుడు దక్కగా అలోచించిన మీదట ఈ పదవికి డాక్టర్ రాధాకృష్ణన్ గారిని నియమించడమే ఉత్తమోత్తమమని నిర్ణయించి ఆపదవి నిర్వహించడానికి ఆయనచేత ఒప్పించాము

"ఏ ఉత్తమలక్షణాలు ఇతర రంగాలలో ఆయన విశేషంగా పేరు ప్రఖ్యాతుల నార్జించ దానికి తోడ్పడినవో అలక్షణాలను చూసే ఈ ఉన్నత పదవికి ఆయనే పరమయోగ్యుడని మేము నిర్ణయించాము భారత సంస్కృతికి సర్వవిధాల ప్రాతినిధ్యం వహించగల ఉత్తమ ధారితియునుగా ఆయన రష్యాకు వెడుతున్నారనడంలో ఎంతమాత్రం అతిశయోక్తిలేదు ఇన్ని ప్రత్యేక ఉత్తమ లక్షణాలు గల వ్యక్తిగనకనే పైన పేర్కొన్న విమర్శలను పరిగణించనవసరంలేదని నిశ్చయించుకొన్నాను ఈ పదవి స్వీకరించడానికి ఆయన ఆమోదించినందుకు నేను అమందానందం పొందుతున్నాను అత్యంత ప్రముఖమైన కార్యభారంతో కూడిన ఈ పదవీ నిర్వహణానికి ఇతరుల దావాలను దక్కగా అతిశయించుకొని తన భావాలను వారికి నచ్చచెప్పగల ఇంతటి సమర్థుడైన వ్యక్తి లభించడం మన అదృష్టమని చెప్పవలసివున్నది ఈయన తన గురుతర కార్యభారాన్ని జయప్రదంగా నిర్వహించగలరని కోరుతున్నాను.

తాటస్థ్య విధానం

పిమ్మట డాక్టర్ రాధాకృష్ణన్‌గారు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"మాస్కోకు వెళ్ళవలసిందిగా ఇదివరకు రెండుసార్లు నన్ను ఆహ్వానించారుగాని అప్పుడు ఆ ఆహ్వానాలను అంగీకరించడానికి నాకు వీలు లేకపోయింది ప్రస్తుతపు ఆహ్వానాన్నైనా నేను చాలా తటపటాయించిన పిమ్మట ఆమోదించడం తప్పిందికాదు అధ్యాపకుడు తానురాకుమీద పీఠం విడిచి విద్యార్థులనే విద్యారులనే విషయంలో నమ్మకం కలిగి పొందుతుంటే సాహసించి ఏ విర్ణయాన్ని చేయజాలరని ప్రతీతి

పరస్పర విరుద్ధ అభిప్రాయాలతో కృషిచేస్తున్న రెండు రాజ్య కూటముల తాటస్థ్య విధానాన్ని అనుసరించడమే ఇండియా విదేశాంగ విధానానికి కీలకమని నా విశ్వాసం

"కనుక అట్టి తాటస్థ్య విధానాన్ని అనుసరించ

"ఆర్థిక అసమత్వాల నిర్మూలనం జరగనిదే రాజకీయ స్వతంత్రత చేకూరదనే సోవియెట్ రష్యా సిద్ధాంతం కొంతవరకు సమంజసమైనదని ఎవరూ అంగీకరించారు ఈ సిద్ధాంతాన్ని కార్యరూపం పొందించడానికి అనుసరించబడుతున్న పద్ధతులను గురించి నేనిప్పుడు చెప్పబోవడం లేదు

"స్వతంత్రమైన ఆర్థిక వ్యవస్థగల దేశం రాజకీయ స్వాతంత్ర్యం ఉన్నట్లు తరంగా వుదగలదని దానికై పండితులు ఆర్థికరంగ సాధనం సంగరి విస్మరించిననాడు అనాయాసం తప్పదు

ఆర్థిక సౌష్ఠవానికి రాజకీయ స్వతంత్రత తొలి ప్రాథమిక సూత్రాన్ని మన దేశంకూడా ఆచరణలో గొని ఆవలం వున్నది

మన దేశంలో ప్రజాస్వామ్యం సర్వతో ముఖంగా వర్ధిల్లాలంటే రాజకీయ స్వాతంత్ర్యంతో పాటు ఆర్థిక పురోభివృద్ధికి సమస్త విధముపైన అవకాశాలు కూడా ఏర్పడవలసిన ఆగ్రామాన్ని ప్రజాసామాన్యం గ్రహించవలసి వుంటుంది

ఈ రెండు ముఖ్యవిషయాలను విస్మరించిన నాడు ఏకోశక విధమైన రాజకీయ సంక్షోభాన్ని కొని తెచ్చి పెట్టుకొన్న వార సౌశాము మన ప్రభుత్వాధికారులు ప్రధాని ఆయన సహచరులు కూడా ఈ విషయాలను ఎన్నడూ విస్మరించి వుండలేదని నేను ఖంటా పథంగా చెప్పగలను

ప్రపంచంలో జరిగే దైనందినవ్యాపారాలతో అధ్యాపకులు తత్వశాస్త్రవేత్తలు ఎట్టి సంపర్కం పెట్టుకొనరని వాటివల్ల వారు ఎటువంటి ప్రభావం పొందరని తరచు విమర్శిస్తూ వుంటారు కాని ఇది నిజంకాదు తత్వశాస్త్రాన్ని ఆధారంగా పెట్టుకొని చూసినప్పుడే భారతదేశ పరిష్కారాన్ని ఈ విశ్వానికి ప్రపంచానికి చాటినవారిలో వివేకానందస్వామి గాంధిమహాత్ముడు రవీంద్రనాథ టాగూర్ కవిచంద్రుడు ముఖ్యులు సంప్రదాయసిద్ధమైన భారతీయ తత్వశాస్త్రం ప్రపంచంతులను తెలియజెప్పడమే కాక వాటిని సంస్కరించడానికి కూడా ప్రయత్నిస్తుంది ఈ కారణంచేసనే ఈ పదవి స్వీకరించవలసిందని మన ప్రధాని పంపిన ఆహ్వానాన్ని నేను అంగీకరించాను

(మిగతా 2 వ పేజీలో)

కొందరు మద్రాసు మంత్రులపై ఆరోపణలు: నివేదిక సిద్ధం చెయ్యబడిందట

ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా సూచనలతో హైకమాండుకు త్వరలో సమర్పణ

మద్రాస్ ఆగస్టు 4—

కొందరు మద్రాసు మంత్రులపై చెయ్యబడిన ఆరోపణల సందర్భంగా ప్రభుత్వపు రికార్డులను పరిశీలించి సిద్ధపరచిన నివేదిక ప్రధాని కార్యాలయంలో సమర్పించబడిందని శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు నేటి సాయంకాలం పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు

కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశానుసారం మద్రాసు ప్రధాని శ్రీ పి ఎస్ కుమారస్వామి రాజా శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు కొందరు మంత్రులపై చెయ్యబడిన ఆరోపణల సందర్భంగా ప్రభుత్వపు రికార్డులను పరిశీలించా లని ఈ కార్యకలాపంలో వారుభయులకు శ్రీ కె ఆర్ కరంత్ తెన్నేటి విశ్వనాధంగారు తోడ్పడ్డారని ఆ ప్రచురణ వాకబుచేసి వినికిడి

శ్రీ కుమారస్వామి రాజా ఆగస్టు 29 తేదీనాటికి చెన్నపురి తిరిగి రాగానే హైకమాండ్ నివేదించవలసి ప్రత్యేక ఉపసంఘానికి ఈ నివేదికను అంద చెయ్యటంతో సంబంధించి తెలుస్తున్నది

ప్రభుత్వపు రికార్డుల పరిశీలన సక్రమంగా జరిపి వారి నిశ్చయాలను మాత్రమే ఈ నివేదికలో కూడా తెలుస్తున్నది

శ్రీ ప్రకాశం పంతులుగారు రాజ్యాంగ పరిషత్తు సమావేశానికి హాజరు అయి ఆగస్టు 30 ఏమాత్రం రాగలరు తేదీకి సిద్ధం

ప్రభుత్వ రికార్డుల పరిశీలన వ్యవహారం గురించి శ్రీ ప్రకాశంగారు ఏమీ చెప్పలేదు

హైకమాండు తాము తీసుకోవలసిన తదుపరి చర్యను నిర్ణయించుకొనడానికి వీలుగా శ్రీ కుమారస్వామి రాజా ఎట్టి విలంబనలేకుండా నివేదికను వర్కింగ్ కమిటీకి పంపివెయ్యగలరనే విశ్వాసాన్ని వెలిబుచ్చారు

కూచ్‌బీహార్, త్రిపుర సంస్థానాల సమ్మేళనం

షిల్లాంగ్ ఆగస్టు 24—

కూచ్ బీహార్ త్రిపుర రాష్ట్ర సంస్థానాల సమ్మేళనకు సంబంధించిన సమస్యల గురించి ఇండియా ప్రభుత్వం రాష్ట్రాంగ సలహాదారు శ్రీ వి పి మీనన్ పేర్కొనకుండా మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో నేటి సాయంకాలం యిక్కడ చర్చలు జరిపినట్లు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు

కూచ్‌ బీహార్ త్రిపుర సంస్థానాల సమ్మేళన వివరాలను గురించి ఆ సంస్థానాల ప్రతినిధులతో ఆగస్టు 28 వ తేదీలోగా ఢిల్లీలో జరుగనున్న సమావేశం జరిగిన తరువాత పటేల్‌తో వ్యక్తిగతంగా సమావేశమై విషయం శ్రీ వి పి మీనన్ ఢిల్లీనుంచి యిక్కడకు వచ్చినట్లు తెలుస్తున్నది.

మిలిటరీ ఉడుపులు

పౌరులు ధరించరాదని బీహార్ ఉత్తరువు

పాట్నా ఆగస్టు 24—

మిలిటరీ పోలీసు యూనిఫారాలనుగాని వాటిని పోలినదుస్తులనుగాని పౌరులు ధరించడాన్ని నిషేధిస్తూ బీహార్ ప్రభుత్వం ఒక ఉత్తరువు ప్రకటించింది

ఇట్టి ఉడుపులు ధరించడం శాంతిభగ్నం కావడానికి అవకాశం కలదన్న కారణంపై ఈ నిషేధపు ఉత్తరువు జారీ చేయబడింది

మలయా కమ్యూనిస్టుల విజృంభణ-ఒక పట్టణంపై ముట్టడి

సింగపూర్ ఆగస్టు 24—

మలయాలో కమ్యూనిస్టు సైనికులు గతరాత్రి పెద్ద ఎత్తున దాడిసాగించి పహాంగ్‌లోని మెంటకాబ్ నగరాన్ని స్వాధీనం చేసుకున్నారు

నూరుమంది సాయుధ కమ్యూనిస్టులు నగరంపైపడి పోలీసుస్టేషన్‌ను ముట్టడించి దుకాణాలను ఇండ్లను కొల్లగొట్టి రైల్వేస్టేషన్‌కు నిప్పు అంటించడానికి ప్రయత్నించారు

మరొక కమ్యూనిస్టుదళం సెలంగర్ నగరానికి మంచినీటి సరఫరాచేసే గొట్టాలను ధ్వంసం చేసింది పెద్దపెద్ద సమ్మెటలను ఉపయోగించి వారు 50 చోట్ల ఈ గొట్టాలను ధ్వంసం చేశారు

యు పి కాంగ్రెసు ఎలక్షన్ ట్రిబ్యునల్‌పై ఆచార్య నరేంద్రదేవ్ కాన్ఫరెన్సు ప్రతిపాదించడానికి కాంగ్రెసుకమిటీ సభ్యులు కొందరు నిర్ణయించడం వల్ల ట్రిబ్యునల్ సభ్యులు అయిదుగురు తమ పదవులకు ఋజువారంనాడు రాజీనామాచేశారు

షెడ్యూల్డు తరగతులకు పదేళ్ల తర్వాత ప్రత్యేక ప్రాతినిధ్యం రద్దు: పరిషత్తు నిర్ణయం

న్యూ ఢిల్లీ ఆగస్టు 25—

పార్లమెంటు ప్రజాప్రతినిధుల సభలోను అసెంబ్లీలలోను షెడ్యూల్డు తరగతులకు షెడ్యూల్డు జాతులకు, ఆంగ్లో ఇండియనులకుగల స్థానాల కేటాయింపును రాజ్యాంగచట్టం అమలులోకి వచ్చిన పదేళ్ళపిమ్మట రద్దుచేయుటకు 295 (ఎ) సూత్రాన్ని నేడు రెండుగంటలసేపు చర్చ జరిగినతర్వాత రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది

క్రొత్తరాజ్యాంగం అమలులోకివచ్చిన పదేళ్ళ పిమ్మట షెడ్యూల్డు తరగతులకు జాతులకు స్థానాల ప్రత్యేకింపు రద్దుకావాలనే 295 (ఎ) సూత్రంపై నిన్న ప్రారంభమైన చర్చ రాజ్యాంగ పరిషత్తు నేడు కొనసాగించారు

ప్రత్యేక స్థానాలుగల తరగతులకు చెందిన ప్రజలు పదేళ్ళపిమ్మట ఆర్థిక సాంఘిక విద్యా విషయాలలో అగ్రకులాలతో సమానస్థాయి వచ్చేనే స్థానాల కేటాయింపు రద్దుకావాలని శ్రీ నాగప్ప ఒక సవరణ ప్రతిపాదించారు కేటాయింపు కాలపరిమితిని పొడిగించాలని తనసవరణ వుద్దేశంకాదని, పదేళ్ళలో షెడ్యూల్డు తరగతుల వారు అగ్రకులాల స్థాయిని అందుకునేటందుకు ప్రభుత్వం శ్రద్ధవహించాలని మాత్రమే తాను కోరుతున్నానని శ్రీ నాగప్ప పేర్కొన్నారు

హరిజనుల అభివృద్ధికోసం ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలనుసూచిస్తూ కేంద్రప్రభుత్వంలో హరిజనాభివృద్ధికోసం ప్రత్యేక మంత్రివర్గాన్ని నెలకొల్పి ఈ సందర్భంలో రాష్ట్రాలకు వివాదాల యిచ్చేందుకోసం కేంద్ర ప్రభుత్వాదాయంలో నూటికి 5 వంతులు ప్రత్యేకించాలని పొగకు లాయకైన బంజరుభూములు వారికి ఉచితంగా పొగుకివ్వాలని ఆయనకోరారు వారికి నిర్బంధంగా విద్యగరపాలని సాంకేతిక విద్యల శిక్షణ కోసం వారిని విదేశాలకు పంపించాలని అన్నారు ఈ విధంగా స్పష్టమైన ప్రణాళికలను అనుసరిస్తే తప్ప పదేళ్ళలో వెనుకబడిన జాతుల ప్రజలు అగ్రకులాల స్థాయిని అందుకోజాలరని అన్నారు

షెడ్యూల్డు జాతులవారు ఒకపరిశ్రమను స్థాపించినప్పుడు ఆ పరిశ్రమల పనిచేసే కార్మికుల మంది కొన్ని సంవత్సరాలమీద పెట్టుబడిలో యూనాయికి అదా రెండవాల వంతున పమాలుచేసి పెట్టుబడి తీర్చి వేసిన పిమ్మట పరిశ్రమను కార్మికుల వశంచేయాలని ఆయన సూచించారు

అధ్యక్షుడు: మీసలహా మందిరేకాని ఈ సూత్రానికి సంబంధించనంతవరకు ఉపసభాపతితో పనిలేదు

హరిజనాభివృద్ధికోసం కొన్ని స్పష్టమైన సూచనలుచేయడమే తమ వుద్దేశమని శ్రీ నాగప్ప చెప్పారు షెడ్యూల్డు తరగతులవారిని గవర్నరుగాను విదేశరాయబారులుగాను నియమించాలని కోరారు అయిదేళ్ల తర్వాత ఒక కమిటీని నియమించి అప్పటికి జరిగిన అభివృద్ధిని పరిశీలించాలని తరువాత తీసుకోదగిన చర్యలను ఆ కమిటీ సూచించాలని కోరారు.

పదేళ్ళపిమ్మటకూడా పార్లమెంటు మరికొంత కాలం స్థానాల ప్రత్యేకింపును అనుమతించ వచ్చునని శ్రీ వి ఐ మునుస్వామిపిళ్ళె (మద్రాసు) సూచించారు షెడ్యూల్డు తరగతులకు ప్రసాదించిన రక్షణలు ఎలా పని చేస్తున్నది పరిశీలించి ఆ విషయం నివేదించడానికి కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేకాధికారిని నియమించాలని ఆ నివేదికను అప్పుడప్పుడు పార్లమెంటుకు అందచేయాలని 81 వ సూత్రంలో పేర్కొనబడినదని నివేదికను పరిశీలించిన పిమ్మట అవసరమైతే ఈ కటమును మరికొంతకాలం పొడిగించడానికి పార్లమెంటుకు అధికారం వుండాలని ఆయన వాదించారు

అల్పసంఖ్యాకుల సలహాసంఘం నివేదిక 1947 లోనే చర్చించి ఆమోదించబడినప్పటికి దానిని అమలుజరపడానికి రాష్ట్రప్రభుత్వాలు ఇంతవరకు చర్య తీసుకోలేదని బొంబాయి మద్రాసు రాష్ట్రాలలో మాత్రం కొన్ని చర్యలు తీసుకొనబడినవని ఈ పదేళ్ళలోగా ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహిస్తే తప్ప హరిజనులు ఇతర కులాలతోపాటు అన్నిస్థాయిల రాజాలరని ఆయన పేర్కొన్నారు

పదేళ్ళ తర్వాత స్థానాల ప్రత్యేకింపు రద్దు కాగానే దేశమంతటా తిరిగి ఎన్నికలు జరపాలని మిస్టర్ నజీరుద్దీన్ (పశ్చిమ బెంగాల్) సవరణ ప్రతిపాదించారు

అధ్యక్షుడు: ఈ విషయం డాక్టర్ అంబేద్కర్ శ్రీ టి కృష్ణమాచారిగారు ప్రతిపాదించిన సవరణలో పేర్కొనబడినది"

మిస్టర్ నజీరుద్దీన్: "అయితే నా సవరణలోగల భావాన్ని వారు తస్కరించి వుంటారు నా గొప్పతనానికి ఇదొక నిదర్శనమే;

పదేళ్ళ తర్వాత అసెంబ్లీలు రద్దు కాగలవో లేక తర్వాత వచ్చే ఎన్నికలవరకు అలాగేవుండగలవో సూత్రంలో స్పష్టంగా లేదని మిస్టర్ అహమ్మద్ అన్నారు

పదేళ్ళ తర్వాత ఆంగ్లో ఇండియనుల ప్రాతినిధ్యంకోసం చేసే ప్రత్యేక నియామకాలుకూడా రద్దు కావాలని పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ సూచించారు

పదేళ్ళపిమ్మట అసెంబ్లీలను రద్దు చేసేవరకు ప్రత్యేక నియోజకవర్గాల ద్వారా ఎన్నుకో బడిన వారి సభ్యత్వం రద్దుకారాదని శ్రీ టి టి కృష్ణమాచారి ప్రతిపాదించారు పదేళ్ళు పూర్తి అయ్యేసరికి శాసనసభలు రద్దుకాక పోవడంగాని లేక అప్పుడే ఎన్నికొన ఖర్చులుగాని జరిగితే షెడ్యూల్డ్ తరగతులసభ్యత్వం రద్దుకారాదని ఆయన సూచించారు

ఈ సవరణను అంగీకరిస్తే పదేళ్ల గడిచినప్పటికి అప్పటిశాసన సభ శేషకాలంవరకు షెడ్యూల్డ్ తరగతులకు ప్రత్యేక ప్రాతినిధ్యం రద్దుకాకుండా వుండగలదని విదితంచేశారు

ఆంగ్లో ఇండియన్లకు విడిగా ప్రాతినిధ్యం యివ్వాలని ఎక్కడాలేదని అది అధికారు గవర్నర్ల ఇష్టాయిష్టాలమీద ఆధారపడివున్నందున వారి విషయం ప్రత్యేకంగా పేర్కొనవలసిన పనిలేదన్నారు

పార్లమెంటుద్వారా మరొక విధంగా నిర్ణయిస్తేతప్ప పదేళ్ళపిమ్మట స్థానాల ప్రత్యేకింపు రద్దుకావాలని డాక్టర్ మహ్మోహన్‌దాస్ సూచించారు

వేలకొలది సంవత్సరాలనుంచి సాంఘికంగా వెనకబడివున్నవారు పదేళ్ళలో ఉద్ధరింపబడడం సాధ్యంకాదని అప్పటి పరిస్థితులనుబట్టి అవసరమైతే ప్రత్యేక స్థానాలను మరికొంతకాలం నిలిపి వుంచడానికి పార్లమెంటుకు అధికారం వుండాలని ఆయన వాదించారు

ప్రత్యేక స్థానాలకోసం అడ్డురావడేదానికంటె వెనకబడిన జాతుల ఆర్థిక సాంఘిక, విద్యా

(మిగతా 2 వ పేజీలో)

డాక్టర్ హోచిమిన్‌పై ఫ్రెంచి ఆరోపణ

చైనీస్ కమ్యూనిసుల క్షేమ చేరటానికి తలపోస్తున్నాడట

సైగన్ ఆగస్టు 24—

చైనీస్ కమ్యూనిస్టుదళాలు ఇండో చైనా రాష్ట్రం టోంకింగ్‌ను సమీపించిన కొలది డాక్టర్ హోచిమిన్ నాయకత్వానగల నేషనలిస్టు పోలీసు దళాలను బలపోటు చెయ్యబడడం వారి కం బాటు తీవ్రతరం చెయ్యబడడం జరగగలదని సైగన్‌లోని ఫ్రెంచి అధికారులు నేడు హోచ్చరించు చెబుతున్నారు

నేషనలిస్టుల నూతన తంత్రం పరిశీలంగా వియత్‌నాం కమ్యూనిస్టు స్థాపించబడవచ్చునని వీరంటున్నారు ఇంతేమి ధుగల కమ్యూనిస్టు పార్టీని డాక్టర్ హోచిమిన్ 1945 లో రద్దుచేశారు

మొదటి గ నాయకత్వానగల విశేత కమ్యూనిను సైన్యం సత్వరం చేరడానికి డాక్టర్ హోచిమిన్ ఆతురత పడగలడనడానికి ఆధారంలో వియత్‌నాం వాణి బ్రాడ్‌కాస్టులలో సూచనలు గానవస్తున్నవని పరిశీలకులు అంటున్నారు

"వియత్‌నాం వాణి బ్రాడ్‌కాస్టులలో ఒకసారి ఈ సంవత్సరం మార్చినెల ఫ్రెంచిప్రెసిడెంట్ ఆరియోల్‌కు కింగ్ దర్బావత్తి బావోడై కి జరిగిన ఒడంబడిక తీవ్రంగా విమర్శించబడింది ఈ ఒడంబడిక ఎంతమాత్రం చెల్లనేరదనికూడా ప్రకటించబడింది

డాక్టర్ హో ప్రతినిధి "వియత్‌నామ్‌వాణి" ద్వారా ఒక సంవత్సరం క్రిందివిషయాన్ని దాచకుండానే బాహాటంగా పరిధాను

"డాక్టర్ హోచిమిన్ ఫ్రెంచివారితో 1946 లో చేసుకున్న ఒడంబడిక కేవలం తంత్రం మాత్రమే అనవసరం డిసెంబర్‌లో వియత్‌మిన్ ప్రిన్స్ కాబట్టి దళాన్ని ఏర్పాటుచేసుకోడానికి వ్యవధి సంపాదించాలనే తలంపుతో మాత్రమే అది జరిగింది"

నేషనలిస్టు తంత్రానుసరితంగా ఫ్రెంచివారి వ్యూహాలు విచ్ఛిన్నం చెయ్యబడ్డాయంటూ నేషనలిస్టు ప్రతినిధి ప్రకటిస్తూ ఇంకా క్రిందివిధంగా అన్నారట

నేషనలిస్టు నాయకుడు డాక్టర్ హోచిమిన్ ఫ్రెంచివారితో జరిగిన ఒడంబడికపై ఒకవైపున సంతకంచేస్తూనే రెండవవైపున దురాక్రమణదారులను నాశనం చెయ్యవలసిందని ప్రజలను పోరాటానికి సిద్ధపరచవలసిందని తన అనుచరులకు ఉత్తరువు చేశారు.

"ఆటపిమ్మట నాలుగు సంవత్సరాలపాటు జరిగిన యుద్ధంలో ఫ్రెంచివారికింద అధికారానికి వచ్చిన ఉద్యోగులలో నూటికి, 95 మంది ప్రముఖులను రుజుముట్టించాము

"ఫ్రెంచివారి కీలుబొమ్మలుగా నియమింపబడ్డ వారిని నేషనలిస్టు సైనికులు గెరిల్లాలు అరికట్టి విప్లవాత్మక రాజకీయాలను గురించి వారికి మంచి గుణపాఠం గరిపారు"

మరొక బ్రాడ్‌కాస్టులో "వియత్‌నాం వాణి" క్రింది విధంగా ప్రకటించింది:

"డాక్టర్ హోచిమిన్ తన దూరదృష్టి ఫలితంగా తీసుకున్న చర్యనుబట్టి, రాజకీయ వ్యవహారాల్లో ఫ్రెంచివారిని బుట్టలో పెట్టారు రక్తపాతం లేకుండా ఇంకో దైవాను తూ ప్తగతం చేసుకొని, క్రమక్రమంగా దాని శంసపలను కరిగించాలని ఫ్రెంచివారు ఆశించి చేసిన కుట్ర

వియత్‌నామ్ రక్షణసంఘం

పారిస్ ఆగస్టు 24—

వియత్‌నామ్ నేషనలిస్టు ప్రభుత్వంలో ఉప ప్రధానిపాన్ వాన్ డోంగ్ వియత్‌నామ్ ప్రజారక్షణ సంఘం నాయకుడుగా నియమింపబడ్డారని వియత్‌మిన్ రేడియో ప్రకటించినట్లు ఫ్రెంచి వార్తా సంస్థ తెల్పుతున్నది

మనగుణమువలనే అత్యంత జనప్రియమైనవి
ఎం. ఆర్. జెట్టప్పావారి
ప్రేమలీలా ఊదువత్తులు.
కొంచెల్ పెట్టె కైరు కం ఎంప్రుడు
ది యునైటెడ్ కన్సర్న్, 34, ... మద్రాసు 1.
బ్రాంచి: సత్యనారాయణపురం బెజవాడ

మేలురకము గడియారములు

స్విస్‌మేడ్ - సరియైన గంటచూపు వవ గటి ఎవితనముగలవి ప్రతి ఒక్కటి మూడు సంగల గ్యారంటీ 4 జ్యూయల్సు క్రోమియం కేసు రౌండుషేపు రూ 19 8 0 సెంటరు సెకండు రూ 13 0 0 లేడీసు సైజు రూ 17/-గోల్డుప్లేటెడ్ రూ 1) రెక్టాంగ్యులర్ బ్రైట్ క్రోమియం కేసు 15 జ్యూయల్సు రూ. 21/ రోల్డుగోల్డు (పది సం।। గ్యారంటీ) రూ 33/ 15 జ్యూయల్సు రూ 50/ క్రోమ్ ప్లేట్ సేవు రూ 28/ పాకెట్ గడియారం రూ 9/ టైమ్‌పీస్ రూ 17/ బెల్టు రూ 14/ పోస్టేజి అదనం ఉత్తరములు ఇంగ్లీషుకో వ్రాయవలెను

ORIENTAL FANCY STORE (So 30T)
151 Joy ... Street Calcutta 5

అద్దెకు ఇవ్వబడును

మంచి ఆఫీసు అవసరము పెద్దవరసులకు బ్రాంచి ఆఫీసులు వగైరాలు పెట్టుకొనుటకు మద రాసు జనరల్ పాటర్సు రోడ్డులో లభించును వివరములకు: బాక్సు నెం 338

కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు

RAINBOW COMPETITIONS

KEY S NO A-9*20-35=110

26	21	33	30
28	35	23	24
31	32	20	27
25	22	34	29

We h ely ce t y that the bove I the solution in original ... Ra nbow Competit ons ... in a sealed cover whi ... was ope ied in ... presence to-day and that a c py of the above solution has been lodged wi h the Bank. A9 25749

For The Premier Bank of India Ltd.

[signature] Managing Director

కావలెను

6 గ చీరలు రూ 9-8-0

ఈ శకరమైన రంగు ... వస్త్రములకు ఊళ్లు స్టాకిస్టులు కావలెను వివరములకు

MOHAN TFXTILE HOUSE,
Kottar (S Travancore)

టెండరు నోటీసు

1949—50 సంవత్సరముకు కడప జిల్లా బోర్డు ఎలిమెంటరి పాఠశాలలకు సప్లయికొరకు కావలసిన క్రింద కనపరచిన మూడు సామానుల సప్లయికిగాను సీల్డుటెండర్లు తేది 20—9—49 సాయంకాలము 5 గంటల వరకు స్వీకరింప బడును

(1) 1949—50 సంగము బోర్డు ఎలిమెంటరి పాఠశాలల సప్లయికిగాను కాపీపుస్తకాలు సప్లయిచేయుట

(2) 1949—50 సంగము కంపల్‌సరి బోర్డు ఎలిమెంటరి పాఠశాలలకు సప్లయి చేయుటకు 4 రకముల స్లేటుపలకలు సప్లయిచేయుట

(3) 1949—50 సంగము బోర్డు ఎలిమెంటరి పాఠశాలలకుగాను గడియారములు సప్లయిచేయుట (అనగా "యువ్" ప్రేమునూర్కు క్రోమియంకేసు—కేసుయొక్క బైటభాగం 4½ అంగుళములు 30 గంటలు పనిచేయునవి—పరసగా అలారము కొట్టునవి)

షరా:— టెండరుఫారము షరతులతో సహా (1) వ అయిటముకు రూ 1 0 0 పీజు చెల్లించియు (2) (3) అయిటములకు పుచితముగాను ఈ ఆఫీసునకు వాసి తెప్పించుకొనవచ్చును

కడప జిల్లాబోర్డు ఆఫీసు

23—8—1949 ప్రెసిడెంటు ఆఫీసరు

అతివాదవర్గాల సమైక్యత

సోషలిస్టుల వైఖరిపై
శ్రీ శరత్‌బోసు విమర్శ

కలకత్తా ఆగస్టు 24—

సోషలిస్టు రిపబ్లికన్‌పార్టీ ప్రెసిడెంట్ శ్రీ శరత్ చంద్రబోస్ నేడు ఈ క్రింది ప్రకటన చేశారు:

"అతివాదపక్షాల సమైక్యతకు జరుగుతున్న ప్రయత్నాలు జయంపొందుతవా? లేక విఫలం కాగలవా అనేది శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సోషలిస్టుపార్టీ ఈ సంధాయలో పాల్గొంటుందా లేదా అనే విషయంమీద ఆధారపడిలేదు అలా ఆధారపడివుండదు కూడా

"మార్చి, ఏప్రిల్ జూన్ నెలలో బొంబాయిలో జరిగిన అతివాద పక్షాల సమైక్యతా సంప్రతింపులకు శ్రీ జయప్రకాశ్‌నారాయణ పార్టీని ఆహ్వానించలేదు అందరికీ తెలిసినదాని దృష్ట్యా దానికి కారణం దాని రాజకీయాలు అదరణ సాధ్యమైనవి కావని ఇతర అతివాదపార్టీలు భావిస్తున్నవి.

కనుక నాగపూర్ సమావేశానికి ఇండియన్ సోషలిస్టుపార్టీ హాజరుకాదనడంలో ఆశ్చర్యంలేదని శారాయా ఆ ప్రకటనలో శ్రీ శరత్‌బోస్ పేర్కొన్నారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక

1949 ఆగస్టు 26 శుక్రవారం

సంకుచిత దృష్టి

ఒకప్పుడు మన దేశం చాలా గొప్పది అంటే మనం గొప్పచెప్పుకోవడం కాదు; నిజంగా గొప్పదే

తిరిగి అది గొప్పది కావాలని మనం కోరుతున్నాము కాని, ఉత్త కోర్కెవల్ల ఏ దేశం గొప్పది కాలేదు; కాబోదు

దేశం గొప్పది కావాలంటే, గొప్ప ఆలోచనలు చెయ్యాలి, గొప్ప కార్యాలు సాధించాలి; గొప్ప నడత నడవాలి

ఒకప్పుడిది మన దేశంలో కనబడేది, ఇప్పుడు కనబడ్డంలేదు

పెద్ద పెద్ద విషయాలలో గొప్ప బుద్ధి, గొప్ప నడత లేవు సరిగదా, చిన్న చిన్న విషయాలలో కూడా అవి పూజ్యమే

ఒక నాటికీ, ఈనాటికీ ఎంత భేదం కలదో అంకెల విషయమై ప్రస్తుతం జరుగుతున్న వివాదాన్ని పరికిస్తే తెలుస్తుంది

క్రీస్తుకు పూర్వం నాల్గవ శతాబ్దం వరకు యవనులు (గ్రీక్సు) పదివేల సంఖ్యను మించినదాన్ని ఉపయోగించి యెరగరు రోమనులు ఈ విషయంలో మరింత మన్నుతిన్న పెంజేరులు వెయ్యికి మించిన సంఖ్య వారికి తెలియనేతెలియదు కాని, అప్పటికే మన దేశానికి 1 000 00,000 00 00,000 సంఖ్య తెలుసు

వెయ్యికి మించి ఒక జాతికి పది వేలకు మించి మరొక జాతికి సంఖ్య నయితం లేనప్పుడు లక్ష, కోటి, శతకోటి, అర్బుదం న్యర్బుదం, ఖర్వము, మహాఖర్వము, పద్మం, మహాపద్మం, శంఖం, మహాశంఖం, క్షితి, మహాక్షితి, క్షోభము, మహాక్షోభము నిధి, మహానిధి—ఇంతతో నైనా ఆగక—పర్వతం, అత్యంతం, పరార్థము, అనంతం, సాగరం, అవ్యయం, అచింత్యం, అమేయం, భూరి, మహాభూరి వరకు—ఇంత పెద్ద సంఖ్యలను ఊహించడం ఎంత గొప్ప సంగతి!

కేవలం ఇంత పెద్ద సంఖ్యలను ఊహించడమే కాదు, వీటిలో పెక్కింటిని వినియోగించేవారు కూడా వీటిని ఉపయోగించే, నమకాలిక ప్రపంచంలో ఖగోళ జ్యోతిషాది శాస్త్రాలలో అగ్రతాంబూలానికి మన పూర్వీకులు అర్హులైనారు

అన్యుల ఊహల కందని పెద్ద సంఖ్యలను మనవారు ఊహించి, ఉపయోగించడమే కాక, అసలు సంఖ్యా శాస్త్రంలోనే ఒక మహా విప్లవాన్ని సాధించారు బిందువును (సున్నాను) కనిపెట్టడం ద్వారా ఈ మహావిప్లవం సాధ్యమైంది

పది అంకె వెయ్యాలంటే, ఒకటి పక్క సున్నా చుట్టడం నూరు వెయ్యాలంటే, రెండు సున్నాలు చుట్టడం, వెయ్యికి మూడు, పది వేలకు నాలుగు—ఇది ఈ నాడు మనం సులువుగా చేసే పని

కాని, సున్నా లేనప్పుడు, ఈ పని ఇంత తేలికగా జరిగేది కాదు 'సున్నా లేనప్పుడు' అంటే, గుండ్రంగా గీత గియ్యడం తెలియనప్పుడని కాదు సున్నా గియ్యడం అన్ని దేశాలకు తెలిసిన విద్యే అతి ప్రాచీనకాలంలో చైనావారు ముద్దసున్నాను ( ) బేసి సంఖ్యలకు, పొట్టలో చుక్క సున్నాను (○) సరి సంఖ్యలకు వినియోగించెవారు

సున్నా అందరికీ తెలిసిన దైనప్పటికీ, ఒకటి పక్కన దాన్ని చేర్చినప్పుడు ఒకటి పది కావడమన్న పద్ధతిని—దీన్ని మరొక విధంగా చెప్పాలంటే స్థానాన్ని బట్టి అంకెలకు విలువనిచ్చే పద్ధతిని—ప్రారంభించిన వారు మనవారే. ఈ పద్ధతి కనిపెట్టింది క్రీస్తుశకం ఆరవ శతాబ్దంలో భాస్కరాచార్యుడో, ఆయనకు కొంత పూర్వం బ్రహ్మగుప్తుడో, బీజగణితం (ఆల్జీబ్రా) కూడా వీరిద్దరిలో ఎవరో ఒకరు కనిపెట్టినట్టిదే

బిందువు కనిపెట్టబడక పూర్వం ఏ చిన్న సంఖ్యను వెయ్యాలన్నా, పెద్ద తికమక తప్పేది కాదు ఉదాహరణకు రోమన్ అంకెలలో 1949 వెయ్యాలంటే, వేల అంకెలు రెండింటిని వేసి వంద తగ్గింపుకోసం వాటి మధ్య నూరు అంకెను ఇరికించాలి ఇక్కడికి జరిగింది 1900 సంఖ్యను వెయ్యడమే ఆ పైన యాభై అంకె వెయ్యాలి 40 వెయ్యడానికి దీని ఎడమపక్క పది అంకె తగిలించాలి ఇప్పటికి 1940 అవుతుంది ఆ పిమ్మట పది వెయ్యాలి తొమ్మిది వెయ్యడానికి దీని ఎడమ పక్క ఒకటి అంకెను దూర్చాలి (MCMXLIX) ఇది గొడవగా వుంటే వివరణలోని గొడవ కాదు, అసలు రోమన్ అంకెల పద్ధతిలోని గొడవే

ఓం ప్రథమవు అంకెలను విడిచిపుచ్చి ఆ పిమ్మట చైనావారు ఏర్పరచుకొన్నవి కూడా ఆకారంలో రోమన్ అంకెలకు భిన్నమైనవైనా, ఉపయోగపద్ధతిలో వాటిని పోలినవే—ఇది ఒకటి, = ఇది రెండు; ≡ ఇది మూడు, + ఇది పది; +—ఇది పదకొండు; ++= ఇది ఇరవై రెండు; +++≡ ఇది ముప్పైమూడు

ఈ తికమకలు, ఈ అవకతవకలు తొలగిపోయింది మన పూర్వీకులు బిందువును కనిపెట్టి స్థానాలను బట్టి, (ఒకట్లస్థానం, పదులస్థానం, నూర్లస్థానం వగైరా) అంకెలకు విలువనిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టిన పిదపే

మనవారు కనిపెట్టిన ఈ గొప్ప విషయాన్ని వారినుంచి అరబ్బులు నేర్చుకొన్నారు; అరబ్బులనుంచి యూరోపియనులు నేర్చుకొన్నారు. క్రీస్తుశకం పన్నెండవ శతాబ్దంలోనే ఇప్పటి 1-2-3-4-5-6-7-8-9-0 అంకెలు యూరప్‌లో సర్వత్రా వ్యాప్తిలోకి వచ్చాయి

అసలు ఇండియాలో బయల్దేరినవైనా, అరబ్బులనుంచి తాము నేర్చుకొన్నందున ఈ అంకెలను యూరోపియనులు "అరబ్ అంకెలన్నారు ఇంగ్లీషువారి పరిపాలన కాలంలో మనదేశంలో వాడకంలోకి వచ్చినందున మనలో కొందరు వీటిని "ఇంగ్లీషు' అంకె లంటున్నారు

అరబ్బు అంకెలన్నా, ఇంగ్లీషు అంకెలన్నా, ఇవి ఆదిలో మనదేశంలోనే పుట్టినవి ఇవే ఈ నాడు దాదాపు ప్రతిదేశంలో వాడుకలో వున్నాయి

మన అంకెల పద్ధతిని—అది మంచిదని—తక్కిన ప్రపంచం అనుసరించింది అయినప్పుడు ఆ అంకెలకు తక్కిన ప్రపంచమిచ్చిన రూపాన్ని మన మెందుకు అనుసరించరాదు? ప్రపంచం ఒకదారిన నడిస్తే మనం మరొకదారిని నడవడంవల్లనే గొప్పవారమైపోతామా? అయిపోతామనే రాజ్యాంగపరిషత్తు సభ్యులు కొందరు భావిస్తున్నట్టున్నారు అరబ్ అంకెలను త్రోసిపుచ్చి నాగరి అంకెలనే ఉపయోగించాలని వీరు పట్టుపట్టు చూపుతున్నారు

ఈ పట్టుపట్టు కారణమొక్కటే అది —సంకుచితవుబుద్ధి సంకుచితపు బుద్ధివల్లే హిందుస్థానీ వలదని హిందీ కావాలంటున్నారు. సంకుచితపు బుద్ధివల్లే అరబ్ అంకెలు పనికిరావని నాగరి అంకెలు కావాలంటున్నారు. సంకుచితపు బుద్ధితో రేపు మన బ్రతుకు మన కూపానికి పరిమితం కావాలనగలరు కూడా

మన దేశం ఒకప్పుడు గొప్పదైంది ఇట్టి మనస్తత్వంవల్ల కాదు బిందువును కనిపెట్టడంలో మన పూర్వీకులు లక్షించిన దేమిటి? గణిత శాస్త్రంలో సౌలభ్యాన్ని కాదా? ప్రపంచం ఈనాడు వాడుతున్న 'అరబ్' అంకెలనే మనం వాడుకొనడంలో కొంత సౌలభ్యం లేదా? దీన్ని విడనాడగోరడం కొంచెపు బుద్ధి కాగలదా? గొప్ప బుద్ధి కాగలదా?

తక్కిన ప్రపంచంలో నాగరి అంకెలు వాడుకలో లేవు సరిగదా; మన దేశంలోనే అన్ని ప్రాంతాలలో లేవు తెలుగు అంకెలు వేరు, తమిళం అంకెలు వేరు, ఉర్దూ అంకెలు వేరు; బెంగాలీ కన్నడం, మళయాళం అంకెలు వేరు, ఇవి కాక ఇతర ప్రాంతాలలో ఇతర అంకెలున్నవేమో కూడా దేశం మొత్తంలో వాడుకలో నున్నవి—దేశం మొత్తానికి తెలిసేవి—ఒక్క అరబ్ అంకెలే అయినా, వీటిని త్రోసిపుచ్చవలెననడం దేనికి? పేరు 'అరబ్' కావడం ఇవి చేసుకున్న మహా పాపమా? లేక ఎవరికి ఇష్టమున్నా, ఎవరికి ఇష్టం లేకపోయినా, హిందీభాషను నెత్తిని రుద్దినట్టే హిందీవారు వాడే అంకెలనుకూడా రుద్దడానికేనా? దీన్ని హిందీ ఇంపీరియలిజం అని అన్యులు నిరసిస్తే అది తప్పు కాగలదా?

చిన్న విషయాలలోనే గొప్ప బుద్ధిని ప్రదర్శించలేకున్న మనం దేశానికి ఏమి గొప్ప కూర్చగలం?

కాశ్మీర్ కమిషన్ కొత్త ప్రయత్నం

శ్రీనగర్ ఆగస్టు 24—

కాశ్మీర్ వివాద పరిష్కారానికి సంబంధించి నంతవరకు కాశ్మీర్ కమిషన్ ముందు ఉర్వ ఏమంత్ రేఖా పూర్తిగా అయిపోవడగలదని తెలుస్తున్నది.

ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలు రెండూ ఆమోదించిన ఆగస్టు 13 వ తేదీ తీర్మానం ప్రాతిపదికగా కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి కాశ్మీర్ కమిషన్ ఇంకా కృషిచెయ్యగలదని ఇక్కడి అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది

కాశ్మీర్ వివాదంలో ఆర్బిట్రేటర్ నిమిష్ట్ మధ్యవర్తిగా యమిందబడ్డాడని లేక్ సక్సెస్ నుంచి వచ్చిన వార్తలను ప్రస్తావించి కాశ్మీర్ కమిషన్ భద్రతాసంఘం ఉపసంఘమని కాశ్మీర్ కమిషన్ సిఫారసును లేకుండా భద్రతాసంఘం తనంతతాను ఎట్టి నిర్ణయాలు చెయ్యదని వీరు వ్యాఖ్యానించేవారు కాని కాశ్మీర్ కమిషన్ ఇంతవరకు భద్రతాసంఘానికి ఎట్టి సిఫారసు చేయలేదని తెలుస్తున్నది

ఇటీవల ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రకటించే విషయమై ఈసంఘం ఇంతవరకు ఎట్టి నిర్ణయం చెయ్యలేదని తెలుస్తున్నది

ఈ సందర్భంలో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను విడుదల చెయ్యడానికి అనుమతించవలసిందిగా పాకిస్థాన్ ప్రభుత్వం ఎంపిన అభ్యర్థన ఇంకా కాశ్మీర్ కమిషన్‌కు చేరలేదని తెలుస్తున్నది.

డాలర్ సమస్య

లండన్‌లోని ఆంగ్లో-అమెరికన్ అధికారవర్గాల సంప్రతింపులు

లండన్ ఆగస్టు 24—

ఈ వారంలో లండన్‌లోని ఆంగ్లో అమెరికన్ అధికార వర్గాలమధ్య జరిగిన సంభాషణలకు సెప్టెంబర్ ఏడవ తేదీన వాషింగ్టన్‌లో జరుగనున్న డాలర్ సంప్రతింపులకు సంబంధం వున్నదని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నవి

అమెరికా రాయబారి లూయిస్ డగ్లాస్ నేడు బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్‌ను కలుసుకున్నారు

యూరపు ఆర్థిక సంస్థ వ్యవస్థ పాల్ హాఫ్‌మన్ ప్రత్యేకంగా నేటిరాత్రి ఇక్కడకు వస్తున్నారు. మార్షల్ సహాయం పొందుతున్న దేశాలన్నింటిని ఈయన పర్యటన కాదు. ఈయన రేపు మిస్టర్ బెవిన్‌ను కలుసుకొనగలరని తెలుస్తున్నది

మార్షల్ సహాయం పొందుతున్న దేశాలకు అమెరికన్ రాయబారి హారిమన్‌తో కలిసి ఉన్నత మప్ సతోచిసి గురువారం నాడు బ్రిటిష్ ప్రధాని అట్లీని కలుసుకుంటాడట

గ్యాలియర్ పోలీసు ... మూసరిం ... డిస్మిస్ అయినవే ఎప్పెండ్ చేయబడిన 12 మంది పోలీసు సంపారలను తిరిగి ఉద్యోగాలలో చేర్చుకొంటవి కోరుతూ ... ఇప్పటి వివరణపత్రం ... భారత రహదారుల శాఖామంత్రి బుధవారంనాడు పట్టలించారు.

కమ్యూనిజంపట్ల ఆర్. ఎస్. ఎస్. వైఖరి

శ్రీ గోల్వాల్కర్ వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 24—

"కమ్యూనిజం అనేది ఒక జీవిత విధానం అనేక యుగాల పరిణామాలకు తట్టుకొనగలిగి ఏర్పాటుగా నిర్వహించగలిగిన జీవితవిధానం మన కొంటవుంది దానికన్నా ఎన్నిపుట్లు దానివిశిష్ట తను కాదనడానికి వీలులేదు కనక కమ్యూనిస్టు జీవితవిధానం మన ప్రాచీనభారతీయ జీవిత విధానంలో ఏదో ఒకదానిని నూతన ప్రయోగాత్మకమైనదానిని మనం ఎన్నుకోవాలి నూతన ప్రయోగాలు చేయడానికి నేను ఎన్నడూ భయపడను అని ఆర్ ఎస్ ఎస్ నాయకుడు శ్రీ గోల్వాల్కర్ నేడు పత్రికా విలేకరులతో చెప్పారు

కమ్యూనిజాన్ని ఎదుర్కొనడానికి తాను ఆరోచిస్తున్నాననే విషయాన్నిగురించి కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలనుగురించి ప్రస్తావిస్తూ ఎదుర్కొనడం అనే మాటను తరచు అపార్థం చేసుకోవడం జరుగుతున్నది

దౌర్జన్య పద్ధతుల అవలంబించడంవల్ల ప్రయోజనం వుంటుందనే నమ్మకం తనకు లేదని అంటూ ఇలా అన్నారు:—

"కమ్యూనిస్ట్ భావాలను మేము ఎదుర్కొనదలచింది కేవలం ప్రచారంతోనే వర్గకలహ సిద్ధాంతం కృత్రిమమైనదని భావిస్తున్నాను కనక నేను కమ్యూనిస్టు భావాలకు వ్యతిరేకిని"

"భారతీయ సంస్కృతిలో శరీర వ్యాయామానికి ప్రముఖస్థానం వుంది ప్రభుత్వం అత్యంతరం చెప్పనిచో శరీర వ్యాయామ కేంద్రాలు నెలకొల్పాలని మేము అనుకుంటున్నాము శరీర వ్యాయామంవలన ఉత్తమ పౌరులు తయారు కాగలరు కూడా"

దేశ ఆహార సమస్యా పరిష్కారానికి ప్రభుత్వానికి సహాయం చేయగలరా? అనే ప్రశ్నకు సమాధానం నేను చేస్తున్న సహాయం ఏమంటే నా కోసం ఒంటిపూట అన్నమైనా అందరూ చేస్తే మామూలుకోసంలో నాల్గవవంతు మాత్రమే"

"హిందువుల పునరుజ్జీవనానికి కృషి చేసే సాంస్కృతిక సంస్థ ఆర్ ఎస్ ఎస్, దానికి రాజకీయాలతో ఎట్టిసంబంధం లేదు; రాజకీయ అభిమానాలు అంటూ ఏవీలేవు గనక ఎన్నికలలో అది పోటీచేయదు అనికూడా ఆయన అన్నారు

ఇండియా భారతీయ భాషగా హిందీ వుండాలని తన అభిప్రాయమని మనం దేశాన్ని 'భారత్' అనికూడా పిలవాలని తాను ఉద్దేశిస్తున్నట్టు చెప్పారు

హిందూమతాన్ని క్రోడీకరణానుగుణంగా అభిప్రాయాలు వినిపించవలెనని ఒక విలేకరి కోరగా తాను జైలులో వుండటం వల్ల ఈ బిల్లు ప్రతి తనకు లభ్యం కాలేదని అంటూ ఇలా చెప్పారు:—

"కాలానుగుణ్యంగా వర్ణాశ్రమ ధర్మాన్ని ఇట్టి, హిందూ సమాజ కులవ్యవస్థ మార్పు చెందినమాట నిజమే వివాహాలు ఇప్పటికంటే గతంలో మైనారిటీగావున్న బ్రాహ్మణులు మినహాయించి మిగిలిన హిందువులంతా వివాహాల హక్కులు అనుభవించారు అల్పసంఖ్యాక మైనారిటీ హక్కులకోసం ప్రస్తుతం వివాదంవల్లే నా అభిప్రాయం ఇలాఅనడం ఎంతవరకు సబబు అనే సంగతి నాకు తెలియదు"

అలాగే ఆస్తి హక్కు విషయం కూడా ఇండియాలో కొన్ని ప్రాంతాలలో మహిళలు ఆస్తిపై సర్వ హక్కులను అనుభవిస్తున్నారు హిందూశాస్త్ర క్రోడీకరణ బిల్లువల్ల హిందూ సమాజ విచ్ఛిత్తి జరుగుతుందా లేదా అనే విషయం దానిని పూర్తిగా చదివేవరకు నేను నిర్ధారణగా ఏమీ చెప్పలేను స్త్రీ పురుషుల శీలానికి భద్రత చేకూర్చి ఆనందాన్ని కలిగించే ప్రతి మార్పుకు నేను వ్యక్తిగతంగా స్వాగతం చెబుతాను

విభిన్న సాంప్రదాయాల సమన్వయంతో సమగ్రమైన సంస్కృతి వ్యాపింప చేయడానికి రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఆశయాలు వైరుధ్యంలేదా? అన్న ప్రశ్నకు సమాధానంగా ఇలా చెప్పారు:—

విభిన్న సాంప్రదాయాల సమన్వయం చేయడానికి ముందు ప్రతి సాంప్రదాయం స్వతంత్రంగా విస్తృతంగా వృద్ధి పొందడం అవసరం కాదా? కనుక మనకు సంబంధించిన హిందూ సంస్కృతిని స్వతంత్రంగా చేయాలని భావిస్తున్నాం అంతిమంగా సమగ్ర సంస్కృతి ... ఎన్నడూ చెప్పలేను ఇతర సంస్కృతీ సాంప్రదాయలకూడా వాటిని ప్రతిఘటించి యుద్ధానికి ప్రభుత్వం జరగనంతవరకు ఈ దేశంలో వాటి అభివృద్ధికి మా అభ్యంతరంలేదు కూడా; ప్రపంచమంతా ఏకసమాజం అని మా భావం ఈ ఆశయ సంసిద్ధి అద్వైత భావంలో జరిగే ఆశలేదు గనుక హిందువులంతా ఒకటే అనే భావవ్యాప్తి విస్తృతం చేసుకున్నాం

అయితే కమ్యూనిజం సంస్కృతి ... సంస్కృతి వ్యాప్తి జరగదని మేము గుర్తించాం కనక ఆర్థికరంగంలో ప్రభుత్వం ఆయా ... లాభాల సక్రమమైనభాగం కష్టించేవారికి నిర్దిష్టం చేసే సహకార ఆర్థిక వ్యవస్థ వుండాలని నా అభిప్రాయం

మహిళాసభ సమావేశంనుంచి కమ్యూనిస్టుల "వాకౌట్"

బొంబాయి ఆగస్టు 24—

అఖిల భారత మహాజనసభ బొంబాయిశాఖ సమావేశంలో "హిందూ కోడ్ సవరణ బిల్లును చర్చిస్తూ వుండగా 60 మంది కమ్యూనిస్టు మహిళలు అసమ్మతి సూచకంగా సభనుంచి బయటకు వెళ్ళిపోయారు

ఈ సభలో కమ్యూనిస్టు ప్రతినిధి శ్రీమతి అన్నపూర్ణ ... ప్రసంగించడానికి అధ్యక్షురాలు శ్రీమతి ఉర్మిళా మెహతా అనుమతి నిరాకరించడంతో వీరందరు అసమ్మతి సూచకంగా బయటికి వెళ్ళిపోయారు

ఈ తమాషాకూడా సభవారు యథాప్రకారం చర్చలు కొనసాగించారు

బొంబాయి ఆగస్టు 21—

సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ఉదయం కలకత్తానుంచి ఇక్కడికి వచ్చారు బొంబాయిలో ఆయన మూడువారాలదాకా వుండగలరని తెలుస్తున్నది.

1వ పేజి తరువాయి
మాస్కోతో మైత్రి

తరవాత సన్మాన సభకు అధ్యక్షతవహించిన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ప్రసంగిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్‌గారు మాస్కోలో ఇండియా రాయబారి పదవిని స్వీకరించడంతో ఉభయ దేశాలమధ్య రాయబారుల నియామకద్వారా నడిచే రాజకీయ సంబంధబాంధవ్యాల చరిత్రలో నూతన శకం ప్రారంభం కాగలదని వివరించారు

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"వర్తక వాణిజ్య రాజకీయ సంబంధబాంధవ్యాలలో తను దేశ శ్రేయస్సుకు ఏ విధంగాను దంగంగా ఉండా చూడడమే ఇంతవరకు రాయబారుల నిర్వహిస్తున్న విధి కాని నేడు రాయబారి నిర్వర్తించవలసిన విధులు విశేషంగా పెరిగిపోయినవి వారు అధికతరంగా భావనాపాటవాన్ని ప్రదర్శించవలసివున్నది నేడు రాయబారి తన దేశపు సంస్కృతి సంప్రదాయలకు నాగరికతకు పూర్తిగా ప్రాతినిధ్యం వహించవలసి వున్నది

డాక్టర్ రాధాకృష్ణన్‌గారు నేడు మాస్కోకు మన రాయబారిగా వెళుతున్నారంటే అప్పటివారికి తన తత్వజ్ఞానాన్ని బోధించి సంపూర్ణ పరస్పర సహకార భావంతో లోక కల్యాణం కొరకు కృషిచేయాలని ఏక ప్రపంచ వ్యవస్థరావన సాధ్యమయేటట్లు చేయడానికి వెళుతున్నారు ఆయన తనకార్యభారాన్ని జయప్రదంగా ముగించుకొని స్వదేశానికితిరిగి వచ్చినప్పుడు వమ స్వజాతులమధ్య సామరస్యాన్ని సాధించిన ఏకైక వ్యక్తిగా ఆయనకు మనం సగర్వంగా స్వాగతమిస్తాము

"సమస్త జాతులమధ్య సామరస్యాన్ని సాధించడంలో గాంధిమహాత్ముని తర్వాత అర్హతగల వ్యక్తి డాక్టర్ రాధాకృష్ణన్‌గారు గాంధీజీ ప్రబోధించిన ... భావాలనే తనతో మాస్కోకు గొని పోతున్నారు ఆయన ప్రపంచదార్శనికుల భారతదేశ గౌరవ ప్రతిష్ఠలను ఇనుమడింపజేసి, ఏక విధశాసనాలు ఏకైక పార్లమెంటుగల సమష్టి రాజ్యాలు సమాన భాగస్వాములుగా ఫెడరేషన్‌గా రూపొందిన ఒక అపూర్వ నూతన ప్రపంచ వ్యవస్థకు సైద్ధాంతికముగా అశేష యశస్సు నార్జించగలరు

'ఇండియా లక్ష్యాలకు, రష్యా లక్ష్యాలకు భేదంలేదు"

"ఆర్థికాభివృద్ధికై సమస్త ప్రజలకు సహాయంగా సాధనకు జాతి సమష్టికి సంబంధించినంతవరకు ఇండియా లక్ష్యాలు రష్యాలక్ష్యాలు ఒక్కటే అయితే ఆ లక్ష్యాల సాధనకై అవి అనుసరిస్తున్న విధానాలలో మాత్రమే భేదంవుంది"

ప్రధాని నెహ్రూను ఉద్దేశించి మవ్లాంకారు రాష్ట్రపతి ఇలా అన్నారు:

"నాగరికతాభివృద్ధికి ఏక ప్రపంచ లక్ష్యసాధనకు మీపై ఆశతో మీరు చేయగల కృషివల్లనే ప్రపంచం నేడు ... మా ఉన్నది అందుచేత మీకు రాయబారులుగా తగినవారిని ఎన్నుకొనడం అత్యవసరం

ఇండియా సకల విషయాలలో స్వతంత్రంగా దారిద్ర్యం లేకుండా సర్వసమృద్ధిగా సుభిక్షంగా వుండాలంటే ముఖ్య సాధనగా కృషిచేయవలసి వున్నదని ఈ విధంగా కృషిచేయగలిగినవాడు ప్రపంచ పురోభివృద్ధిలో వరకకానికి ఇండియా సైద్ధాంతికంగా కాగలదనికూడా రాష్ట్రపతి అన్నారు

కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాల మంత్రులు రాజ్యాంగపరిషత్తు సభ్యులు అనేకులు ఈ సభకు హాజరైనారు

"ఉపన్యాసాల విందు"

డాక్టర్ రాధాకృష్ణన్‌కు సన్మానం చేయడానికై నేడు జరిగినసభ ఒకవిధంగా అత్యంత ఆకర్షణీయమైంది

అకస్మాత్తుగా ఎవ్వరూ అనుకోకుండా ఈ సభకు పండిట్ నెహ్రూ వచ్చి అందరికి ఆశ్చర్యం కలిగించారు అయితే తరువాత సన్మానసభలకు పూర్తిగా విరుద్ధమైనవిధంగా ఈ సన్మానసభ ఏర్పాటు చేయబడ్డందుకు పండిట్ నెహ్రూ మరింత విశ్రాంతి చెందారు.

చివరకింది టీ కూడా దొరుకుతుందనుకొని ఆపోహతో నేను వచ్చాను అది కూడా పండిట్ నెహ్రూ అనేకులకు సభ్యులందరు గొల్లునవ్వారు

ఇది కేవలం ఉపన్యాసాల విందు మాత్రమేనని నాకు తెలియనేలేదు అని కూడా పండిట్ నెహ్రూ అన్నారు

రాజేంద్రబాబు జోహారు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు రాజ్యాంగ పరిషత్తు సభ్యత్వానికి పెట్టిన రాజీనామా తనకు అందినదని నేడు పరిషత్తు సమావేశంలో ప్రకటిస్తూ అధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇలా అన్నారు:

"రష్యాలో ఇండియా రాయబారి పదవిని నిర్వహించే నిమిత్తం డాక్టర్ రాధాకృష్ణన్‌గారు త్వరలోనే మాస్కోకు బయలుదేరి వెళుతున్నారు ఇంతటినుంచి ఆయన పరిషత్తు సమావేశాలలో పాలొనే భాగ్యం మనకు లభించదు మాట నిజమే అయినప్పటికీ ఆయన రష్యాకు రాయబారిగా వెళ్ళడంవల్ల మన దేశానికి విశేష లాభం చేకూరగలదని నా విశ్వాసం

"డాక్టర్ రాధాకృష్ణన్‌గారు గొప్ప పండితుడు తత్వవేత్త అగ్రగణ్యుడు ఇండియా అత్యంత సన్నిహిత సుహృద్భావ సంబంధాలను నెలకొల్పదలచుకొన్న రష్యాలో ఆయనరాయబారిగా నియమింపబడడంవల్ల మనదేశానికి అమిత లాభం చేకూరగలదని ఆశిస్తున్నాను

డాక్టర్ రాధాకృష్ణన్‌గారు తన నూతన పదవిని జయప్రదంగా నిర్వహించి పన్నెె తేవాలని కోరుతూ నా తరపున ఆయనకు అభినందనాలను అందజేస్తున్నాను. (సభలో విశేషంగా హర్షధ్వానాలు)

అధ్యక్షుడు చెప్పిన ప్రశంసా వాక్యాలకు ధన్యవాదాలర్పిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్‌గారు ఇలా సమాధానమిచ్చారు:

పరిషత్తు దర్శనంలో నేను ఆసీన స్థానాల కాలకోయినందుకు చింతిస్తున్నాను.

"గాంధిమహాత్ముని నాయకత్వంక్రింద మన ఆశయ లక్ష్యాలను రూపొందించుకున్నాము. వాటిని మనం సమ్యగంగా కౌశలంగా కార్యరూపంపొందించడానికి మన రచికత్వం ఉజ్జ్వలమంతమై ఎంటిర్లి గలదనడానికి కెప్తి సందేహంలేదు వాటిని మనం ఆచరణలోకి గొనవచ్చే విధానం పైనే సర్వం ఆధారపడివుంది

ఎక్కడైనా రాజకీయ సంక్షోభం ఏర్పడడానికి అప్పటి ఆర్థికపరిస్థితుల అసంతృప్తి కరంగా వుండడమే ముఖ్యకారణం మన వాయకుల ఈవిషయాన్ని మనస్సులో వుంచుకొని ఈ ఆశయ లక్ష్యాలన్నిటికి రాజ్యాంగంలో పొందుపరచగలరని ఆశిస్తున్నాను ఎంపు శ్రేయస్కర ప్రణాళికలను ఆచరణలోకి గొనిరావడంతో నిరంతం జరగనివ్వడం వాటిని నిరాకరించినట్లే కాగలదన్న విషయంమాత్రం విస్మరించరాదు"

మాస్కోలో రాయబారిగా తన నియామకాన్ని గురించి ముచ్చటిస్తూ ఆయన ఇలా అన్నారు:

"అంతర్జాతీయ రాజకీయరంగంలో వివిధ సమస్యలను ఎదుర్కొనడానికి రెండు ప్రధాన మార్గాలున్నవి. మొదటిది దండోపాయం; రెండవది సామోపాయం ఎదిరిపక్షవాదాన్ని చక్కగా అవగాహన చేసుకొని తన వాదాన్ని ఎదిరిపక్షానికి సామరస్య పూర్వకంగా నచ్చచెప్పడం

"ఈ రెండింటిలో రెండవదానిని అనుసరించదానికే మనం హృదయ పూర్వకంగా కాంక్షిస్తున్నాము

"ఈ నూతనానికి అనుకూలంగానే నా విధులను నిర్వర్తించడానికి నేను శంతతం కృషిచేయడానికి శ్రమిస్తున్నాను సభ్యులు నాకు తగు ప్రోత్సాహ ప్రోద్బలాలను చేకూర్చినందుకు నేను ఆనందానందముతున్నాను"

(యు పి ఐ.)

బర్మా అంతర్యుద్ధం:

తాంగ్యీ దగ్గర కరెన్ స్థావరాలపై ప్రభుత్వ విమానాలదాడి

రంగూన్ ఆగస్టు 24—

బర్మీస్ ప్రభుత్వ విమానాలు రంగూన్‌కు ఉత్తరంగా 300 మైళ్ళ దూరంలో తాంగ్యీ చుట్టూ వున్న కరెన్ల విప్లవకారుల స్థావరాలపై క్రిందుగా ఎగిరి కాల్పులు జరిపినవని ఈ సమయంలోనే తాంగ్యీ ఎడ్డంపైకి ప్రభుత్వసేనలు ముందుకు సాగిపోతున్నవని బర్మా ఆర్మీ రేడియో నేడు ప్రకటించింది

తావోయ్ ఆగస్టు 24—

సాయుధ పోలీసులు దేవాలయంచుట్టూ కాపలా వుండగా 25 మంది హిందూమహాసభ నేతలు ... సంగ్రామ ... దిశ్యాన్ని ... జరుపుకున్నారు

1వ పేజి తరువాయి
భారతరాజ్యాంగపరిషత్తు

వృద్ధులకోసం ఆందోళనచేయుటం వుచితం కాదని శ్రీ చంద్రికారామ్ (బీహార్) పేర్కొన్నారు కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి ఇంతకోసం ఎక్కువకృషి చేయలేదని విధ్యమైన ప్రతాతికలు రూపొందింపబడలేదని చెప్పారు సెకూ ద్వారా తరచుగా పెరుగుతూను వివారించి సంపాదించడానికి ఒక కమిటీని నియమించాలని దాని సిఫార్సులను ప్రభుత్వం అమలుజరపాలని ఆయన కోరారు

శ్రీ లాల్ నారాయణలాల్ శ్రీ చంద్రికారామ్ వాదనతో ఏకీభవించారు వదేశ్యాలుగా ఇతర కులాలతో సమానంగా పెరుగుతా తరగతులవారు అభివృద్ధి చెందగల విధంగా కేంద్రప్రభుత్వం విరిగా చర్యలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వాలనుకూడా ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు

శ్రీ ఉపేంద్రనాథ బర్మన్ మాట్లాడుతూ కాలపరిమితిని గురించి పెద్దమ్యాట తరగతుల సభ్యుల సందేహాలు నకారణలేనవి అగ్రవరాలు వెనుకబడిన జాతులపట్ల హృదయ పూర్వకమైన సానుభూతిని ప్రదర్శించకపోతే కాలపరిమితి ఎంత వున్నా కలిగే ప్రయోజనం వుండదన్నారు ఇండియా జనాభా వెనుకబడ్డ జాతుల సంఖ్య చాలాగలదని ఎంతో దృష్టి వుండగా ఇండియా పురోగమించడం సాధ్యం కాగలదా? అని ఆయన ప్రశ్నించారు. పమోజాన ఓటింగ్ అనుభులోకి రానున్నందున పెద్దమ్యాట తరగతుల వారు స్వశక్తిపైనే ఆధారపడి పురోగమించాలని ఆయన సూచించారు

పదేళ్ళ కాలపరిమితి అగ్రవరాల పరీక్షకోసమే ఏర్పాటుచేయబడినదని శ్రీ యదువంశ సహాయ్ (బీహార్) పేర్కొన్నారు.

ఈలోగా మహాత్ముని ఆదేశాలను హృదయ పూర్వకంగా అమలుపరచి వారిజనోద్ధరణకు కృషి చేయాలని కోరారు కాలపరిమితి లేకపోతే ఈ కృషి మందగించగలదన్నారు

అంతటితో ఖ్యాతంపై చర్చను ముగించాలని పరిషత్తు నిర్ణయించింది

చర్చకు సమాధానం యిస్తూ పదేళ్ళ పిమ్మట ఆంగ్లో ఇండియన్లకు ప్రతినిధి ఎవరిని నియమించరాదని పండిట్ భార్గవ ప్రతిపాదించిన సవరణను ఆమోదించకోరుతున్నామని డాక్టర్ అంబేద్కర్ చెప్పారు

మిర్ నజీరుద్దీన్ సవరణ—ఒక భాగం స్పష్టమైనదని సవరణలో కూడా కలదని అర్థం అమోదించడానికి అవకాశం లేదని ఆయన అన్నారు; కాలపరిమితి గురించి రాజ్యాంగచట్టం అమలులోకి వచ్చినప్పటినుంచి మొదటి కాలాన్ని లేక పదిసంవత్సరాలు ఎన్ని కలు జరిగినప్పటివరకు మొదటి కాలాలో యింకా నిర్ణయించవలసివుంది ఈవిషయం సభవారు పరిశీలించగలరని అవసరమైతే సార్లమెంటు ప్రతి సమావేశంలో ఈ కాలపరిమితి లెక్కింపబడాలని నిర్ణయించగలరని తెలియజేశారు కాలపరిమితిని పెంచడానికి పార్లమెంటుకు అధికారం వుండాలని శ్రీ వి జి ఖుర్ వ్యాఖ్యానించారు డాక్టర్ మన్మోహన్‌దాస్ ప్రతిపాదించిన సవరణను ఆమోదించడానికి వీలు కాదని ఆయన పేర్కొన్నారు

డాక్టర్ అంబేద్కర్ అంగీకరించిన క్లాజుతో 295 (ఎ) ఆర్టికల్ పరిషత్తు ఆమోదించిన పిమ్మట నేటికి సమావేశం విరమించారు.

ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య చేనేత వస్త్రాల ఎగుమతి వ్యాపారం

ఒడంబడిక వివరాలు

న్యూఢిల్లీ అగస్టు 24—

1949 డిసెంబర్ 31 వ తేదీ వరకు పరస్పరం చేనేత బట్టను సరఫరా చేసుకోవడంకోసం ఇండియా ప్రభుత్వం పాకిస్తాన్‌తో ఒక ఒడంబడిక చేసుకుందని—వాణిజ్యశాఖా మంత్రివర్గం నేడు ప్రకటించింది

ఈ ఒడంబడికను అనుసరించి 20 8 పై నంబర్ల నూలు ఇండియా 10 000 బేళ్ళవరకు వెంటనే ఎగుమతి చేస్తుంది 1949 జూన్‌లో కుదిరిన ఇండియా పాకిస్తాన్ వాణిజ్య ఒడంబడిక ననుసరించి పంపవలసిన దానికి తోడుగా ఇవ్వడే ఇరుకు పంపబడుతుంది.

ఇంగ్లీషు వగైరా రకాల చేనేతబట్ట 2000 బేళ్ల ఇండియానుంచి స్వేచ్ఛగా దిగుమతి చేసుకోవడానికి పాకిస్తాన్ అనుమతించ గలదు

ఈ సందర్భంలో ఇండియా ప్రభుత్వం చేసిన ప్రకటన పూర్తిపాఠం

"1949 డిసెంబర్ 31 వ తేదీవరకు పరస్పరం చేనేతబట్టలు సరఫరా చేసుకోవడానికి ఇండియా ప్రభుత్వం పాకిస్తాన్‌తో ఒకఒడంబడిక చేసుకొన్నది ఈ ఒడంబడిక షరతులే అమలులోకి వస్తుంది.

1949 జూన్ 24 వ తేదీని కుదుర్చుకున్న ఇండియా పాకిస్తాన్ వాణిజ్య ఒడంబడికలో పేర్కొనబడినదానికి పాయంగా మరి 10 000 బేళ్ళ నూలు (20 నెంబరుకు పైబడ్డ రకాలు) పాకిస్తాన్‌కు ఎగుమతి చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం వర్మిట్లుఇస్తుంది ఈ పదివేల బేళ్ళలోను ఏనంబరుకు ఎంతనూలుకావలెనో పాకిస్తాన్ ప్రభుత్వమే సూచించగలదు

పాకిస్తాన్‌నుంచి చేనేతబట్ట స్వేచ్ఛగా దిగుమతి చేసుకోవడానికి ఇండియా ప్రభుత్వం అనుమతించగలదు ఇండియానుంచి ఇంగ్లీషు దిగుమతి చేసుకోవడానికి పాకిస్తాన్ లైసెన్సులు ఇవ్వగలదు ఇతర రకాల చేనేతబట్టను 2000 బేళ్ళవరకు ఇండియానుంచి దిగుమతి చేసుకోవడానికి పాకిస్తాన్ అనుమతించగలదు

ఈ పైన పేర్కొనబడిన ఏర్పాటు 1949 డిసెంబర్ 1 వ తేదీవరకు అమలులో వుంటాయి భవిష్యత్తు ఇతర సరఫరాలను గురించి 1949 డిసెంబర్‌లో జరిగే చర్చలు కొనసాగుతాయి"

ఇండియాకు కెనడా రైల్వే ఇంజనుల సప్లయి

మాంట్రియల్ అగస్టు 23—

మాంట్రియల్ రైల్వే ఇంజన్ల కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సం ప్రెడరిక్ గార్డన్ వేదిక్కడ మాట్లాడుతూ కెనడా కంపెనీలకు ఇండియా ఇదివరకే 230 రైల్వే ఇంజనులకు ఆర్డరు యిచ్చిందని, ఇంకా కొన్ని కావాలని కోరుతున్నదని తెలియజేశారు

ఇండియాకు ఇంకా రైల్వే ఇంజనులు కావాలి పంపిన బ్యాంకునుంచి వాయిదా తీసుకున్న 340 లక్షలడాలర్ల అప్పు ఇప్పుడు కొన్నవాటికి వినియోగించవచ్చు లేదా కొత్తగా కొన్నింటిం ఆర్డరు ఇవ్వడానికి వ్యయ చేసికొనవచ్చు అధికూడా అన్నారు

ఇండియా పాకిస్తాన్ హైకమిషనర్ పదవినిత్వరలోనే మిర్జా ఎ. డబ్లియు ఖాన్ స్వీకరించవచ్చునని కరాచీ వార్త

చైనా కమ్యూనిస్టు సేనలు బర్మాను సమీపిస్తున్నవట

కాంటన్-హాంకాంగ్ రైలుమార్గానికి నూరు మైళ్లలో కమ్యూనిస్టు సైన్యాలు కలవట

రంగూన్ అగస్టు 24—

చైనీస్ కమ్యూనిస్ట్ సైన్యాలు బర్మా సరిహద్దులోగల ఆగ్నేయ చైనా రాష్ట్రం యూనాన్‌ను సమీపిస్తున్నవని, అయితే రాష్ట్రంలో ఇంకా ప్రవేశించలేదని బర్మా న్యూ టైమ్సు ఆంగ్ల దినపత్రిక నేడు ప్రకటించింది

యూనాన్ రాజధాని కున్మింగ్‌నుంచి ఇక్కడకు వస్తున్న ప్రయాణీకుల కథనాలను ఉదహరిస్తు యూనాన్ అధికారులు సరిహద్దులోని తమ గస్తీలాంఛు కనుగరిగి మెలగుతూ ఎంతకష్టపడి అయినప్పటికీ కమ్యూనిస్టులను తరిమివేయవలెనని నరిగా శత్రువు చేశారని కూడా ఈ పత్రిక ప్రకటించింది

కున్మింగ్‌లోని కమ్యూనిస్టులు తిరుగుబాటుచేసి ప్రభుత్వాధికారాన్ని హైవనం చేసుకొన్నట్లు వెలువడిన వార్తలు నిజం కావని అయితే నగరంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడివున్నదని కున్మింగ్‌నుంచి విన్న బయలుదేరి వచ్చిన ప్రయాణీకులు అన్నారు

టిబెట్ సరిహద్దులో కమ్యూనిస్టులకు దెబ్బ

కాంటన్ అగస్టు 24—

చైనీస్ నేషనలిస్టులు నేడు వాయవ్య చైనాలోని కన్సురాజధాని లాంచౌ దక్షిణ శివార్ల మీదుగా ముట్టడుల జరుపుతున్న రెండు కమ్యూనిస్టు సైనిక దళాలను వెనుకకు తరిమివేశామన్నా చైనీస్ నేషనలిస్టులు నేడు అంటున్నారు

టిబెట్ సరిహద్దులోని లాంచౌకు ఆగ్నేయంగా ప్రభుత్వ సైన్యాలతో సంఘర్షణకు తలపడ్డ దళాలు అధికంగా నష్టపడిన పిమ్మట ఉపసంహరించుకొన్నవని కాంటన్‌లోని ఒక నేషనలిస్ట్ ప్రతినిధి అన్నారు

దక్షిణచైనాలో క్వాంటుంగ్ పైపుగా పురోగమిస్తున్న కమ్యూనిస్టు సైనికులు కాంటన్-హాంకాంగ్ రైలుమార్గానికి 100 మైళ్ళదూరంలోని హాంగ్‌కాంగ్‌కు తాన్ నేమోన్ పైపుగా పురోగమిస్తున్నారు

నేషనలిస్టులచే బ్లాకేడ్ విస్తరణ

వచ్చే శనివారంనుంచి చైనాకోస్తాపై విధించిన బ్లాకేడ్ విస్తరింపబడగలదని చైనీస్ విదేశాంగ కార్యాలయం బ్రిటిష్ రాయబార కార్యాలయానికి తెలియజేసింది

పుకిన్ రాష్ట్రంలోని మిన్‌నదీ ముఖద్వారంనుంచి ఆమోయదగ్గరవున్న వెలో అఖాతం మధ్యనున్న 130 మైళ్ళ కోస్తాపొడుగున బ్లాకేడ్ వర్తించగలదని బ్రిటిష్ ఓడ కంపెనీలకు తెలియజేయవలసినదిగా చైనీస్ విదేశాంగ కార్యాలయం బ్రిటిష్ రాయబార కార్యాలయాన్ని కోరింది

ఆ హెవు హాంగ్‌కాంగ్‌కు ఈశాన్యంగా 160 మైళ్ళ దూరంలోవుంది దీనిని ఇట్టి కమ్యూనిస్టులు ఇటీవల ఆక్రమించుకున్న ప్రాంతానికి కూడా ఇది వర్తిస్తుందన్న మాట

దొంగనాణెములను తయారుచేస్తున్న ఒక ముఠాకు చెందిన 18 మంది ముద్దాయిలు కాళీమెజస్ట్రేటు వద్ద విచారింపబడనున్నారు ఈ ముఠాలో అనేక రాష్ట్రాలకు చెందినవా రున్నారు

లండన్‌లోని బల్గేరియా ఉద్యోగిపై ఆరోపణ

యుద్ధనేరస్థుడని గ్రీస్ ప్రకటన

లండన్, అగస్టు 23—

ఇక్కడలో బల్గేరియన్ ప్రభుత్వం ప్రచారకశాఖోద్యోగి బోరిస్ ఇమికోన్, తనపై గ్రీక్ ప్రభుత్వం చేసిన ఆరోపణలు నిరాధారమైన కట్టుకథలు అన్నారు

బోరిస్ ఇమికోన్ హత్యలు చేశాడని, ప్రజలను దేశాంతరం పంపించేవాడని హైకాఖానసరాలకై నాశనకరిమిల్లాలను వెంగళ్ల్యాడని గ్రీక్ పౌరుల ఆస్తి దోచుకున్నాడని ఆరోపణలు చెయ్యబడ్డాయి

ఇతడు యుద్ధనేరస్థుడని గ్రీక్ ప్రభుత్వం ప్రకటించింది

హేగ్ సమావేశ లక్ష్యాలపై ఇండొనీసియా రిపబ్లికన్, ఫెడరలిస్ట్ వర్గాల సమైక్యత

హేగ్ అగస్టు 24—

ఇండొనీసియా భావిపై జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశం సార్వత్రిక సంఘంవారు ప్రధాన సమావేశం ఎజెండాను తయారు చెయ్యడానికి నేడు సమావేశమైనారు

ఉపసంఘాల నిర్మాణం గురించికూడా యోచించిన సార్వత్రిక సంఘంవారు నేడు రెండున్నర గంటలసేపు చర్చలు జరిపారు

సార్వత్రిక సంఘంలో క్రింద పేర్కొనబడిన వారు సభ్యులుగా నియమింపబడ్డారు:

రిపబ్లిక్ ప్రతినిధులు—డాక్టర్ హాటా మహమ్మద్ రోయెమ్ ప్రింగోడిగ్డో

ఫెడరలిస్టు ప్రతినిధి—సక్సుతు బోర్నియో సుల్తాన్ హమిద్

డచ్ ప్రతినిధులు—విదేశాంగ మంత్రి స్టిక్కర్; విదేశస్థావరాల శాఖామంత్రి మార్సెవీన్; డాక్టర్ వాన్ రోయెన్

త్రైరాజ్య సంఘం ప్రతినిధులు—మెర్లీ కోక్రాన్; టి కె క్రిట్లీ రేమండ్ హెర్రెమన్స్

ఈ వారాంతంలో జరగగల కార్యకలాపాలు కష్టతరమైనవి. అందుచేత మిగిలిన సభ్యులు అందుకు సిద్ధంకావడానికి నేడు విశ్రాంతి తీసుకుంటున్నారు

రెండున్నర గంటల చర్చలపిమ్మట సార్వత్రిక సంఘ సమావేశం వాయిదా వెయ్యబడింది

సార్వత్రిక సంఘానికి ఈ వారంలో డచ్ విదేశ స్థావరాల శాఖామంత్రి మార్సెవీన్ ముందువారంలో డాక్టర్ మహమ్మద్ హాటా అధ్యక్షులుగా వుండడానికి అంగీకరింపబడింది

ముఖ్యమైన అయిదు ఉపసంఘాలకు తమతమ ప్రతినిధుల పేర్లను రేపు ఉదయంలోగా పంపవలసిందని ఆ విధంగాచెప్తే ఇవి శుక్రవారంనాడు పని ప్రారంభించ గలవని సార్వత్రిక సంఘంవారు నేటిరాత్రి అధికారరీత్యా ప్రకటించారు

అయిదు ఉపసంఘాల కార్యభారాన్ని సార్వత్రిక సంఘంవారు క్రిందివిధంగా వివ్వరించారు:

రాజకీయ సమస్యల ఉపసంఘ విధి:

యునైటెడ్ ఇండొనీసియా నాక్సాలిక రాజ్యాంగచట్టాన్ని రచించడం; సర్వాధికార ప్రదానం గురించిన ప్రకటనను తయారుచెయ్యడం; నెదర్‌లెండ్సు ఇండొనీసియన్ యూనియన్ నియమావళిని రూపొందించడం; ఒడంబడికలు అమలు జరగడాన్ని పరిశీలించడం; విదేశ వ్యవహారాలు మున్నగునవి నిర్వచించడం

ఆర్థిక సమస్యల ఉపసంఘ ఆర్థిక సమస్యలకు సంబంధించిన సమస్యల నన్నింటిని యోచించడం

సైనిక సమస్యల సంఘం: సైనికసమస్యలపై ఒడంబడికలను తయారుచెయ్యడం; ఇండొనీసియానుంచి డచ్ సైన్యాలు నిర్గమించడం గురించి నిర్ణయించడం

సాంస్కృతిక సంఘం: సంస్కృతికి సంబంధించిన విషయాలను పరిశీలించడం

పైన పేర్కొన్న ఉపసంఘాలకు డచ్ రిపబ్లిక్ ఫెడరలిస్టు సభ్యులు వరుసగా అధ్యక్షత వహించగలరు

సార్వత్రిక సంఘంవారు ఆదేశించినట్లయితే త్రైరాజ్యసంఘ సభ్యులుకూడా ఉపసంఘాల సమావేశాలకు హాజరు కాగలరు

రౌండ్‌టేబుల్ సమావేశం అత్యంత సామరస్యంతో ప్రారంభమైనదనీ ఇదే భావంతో చర్చలు సాగినట్లయితే సమావేశంవారికి మార్గం సుగమతరం కాగలదని విశ్వసిస్తున్నామనీ ప్రతినిధివర్గాల నాయకులు త్రైరాజ్యసంఘ సభ్యులు ఏకగ్రీవాభిప్రాయం వెలిబుచ్చారు

ఉపసంఘాలు ప్రతివేలుగా సమావేశంజరిపి నివేదికలను, నిర్ణయాలను సార్వత్రికసంఘంవారికి పంపగలరు

అనంతరం ఉపసంఘాల నిర్ణయాలను సార్వత్రిక సంఘం ధ్రువపరచవలసివుంటుంది: అది ధ్రువపరచకపోతే ఉపసంఘాలు తమ నిర్ణయాలను పునరాలోచించవలసి వుంటుంది

సార్వత్రికసంఘం ధ్రువపరచిన నిర్ణయాలు సర్వ సభ్య సమావేశంవారికి సమర్పింప బడగలవు

రిపబ్లికన్, ఫెడరలిస్టు ప్రతినిధుల ఏకాభిప్రాయం

రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటున్న రిపబ్లికన్ ఫెడరలిస్టు ప్రతినిధులు సర్వస్వతంత్ర యునైటెడ్ ఇండొనీసియన్ రిపబ్లిక్‌స్థాపన సందర్భంగా ప్రధాన రాజకీయ ఆర్థికసమస్యలపై ఏమైక్య విధానాన్ని అనుసరిస్తున్నారు

రిపబ్లికన్‌లకు ఫెడరలిస్టులకు గతజూలై నెలలో ఇండొనీసియాలో కుదిరిన ఒడంబడిక కను పారిక్కడకువచ్చినప్పటినుంచి ఆదరణలో పెరుగుతున్నారు

ఉభయప్రతినిధివర్గాల ప్రతినిధులలో అధికసంఖ్యాకులు పాలెస్ హోటల్‌లో మకాంచేస్తున్నారు అందుచేత ఒకరితోఒకరు యథేచ్ఛగా సంప్రతించుకోవడం ఇష్టాగోష్ఠి సంభాషణలకు పదేపదే కలుసుకోవడం జరుగుతున్నది

ఇండొనీసియన్ ప్రతినిధివర్గాల నాయకులు కమిటీ చర్చలలోనేమి, ప్రధాన సమావేశంలో నేమి అత్యంత సన్నిహితత్వాన్ని పాటించగోరి ఇంచుమించు అన్ని సమస్యలమీద ఎప్పటి కప్పుడు పరస్పరం సంప్రతించు కొంటున్నారు

సమావేశం కార్యకలాపాలలో ఈ రెండు ప్రతినిధి వర్గాలకు సమాన ప్రతిపత్తికలదు డచ్ ప్రభుత్వం డచ్ ప్రతినిధులు వీరందరిని సమాన గౌరవంతో చూస్తున్నారు

డచ్‌వారు ఫెడరలిస్టులు రెండు సంవత్సరాలుగా పరస్పరం సహకరించుకున్న కారణంగా ఇండొనీసియన్‌ల విషయంలో కాంతి వీరు ఒండొరుల వెలికి సులభంగా గ్రహించుకుంటున్నారు అయితే అన్ని సమస్యల సందర్భంలోను డచ్‌వారు ఇండొనీసియన్‌లను ఫెడరలిస్టులను సమానంగానే చూస్తున్నారు

సర్వ స్వాతంత్ర్యం సర్వాధికారం గురించిన ప్రధాన సూత్రాలలో ఇండొనీసియన్‌లు సంపూర్ణాంగీకారం తో వున్నప్పటికీ పరిపాలనా విధానంగురించిన వివరాలలో ఉభయుల విభిన్నాభిప్రాయాలు కలవు

ఇండొనీసియాలోని రిపబ్లిక్ ప్రాంతంపరిస్థితులకు ఫెడరలిస్టుప్రాంతం పరిస్థితులకు వ్యత్యాసం వుండడమే ఇందుకుకారణమని ఫెడరలిస్టులంటున్నారు

ఆర్థిక విషయాలలోకూడా ఉభయులకు అభిప్రాయభేదం కలదు

ఏమైనా డచ్‌ప్రభుత్వంనుంచి అర్థికసహాయం సందర్భంగా లాభదాయకమైన షరతులను పొందవలసివచ్చినప్పుడు ఈ ఉభయవర్గాలవారు ఏకాభిప్రాయంతో వుండడానికి నిశ్చయించుకున్నారు

ఇండొనీసియాలో విదేశాల పెట్టుబడుల సమస్యపైకూడా ఉభయులకు విభిన్నాభిప్రాయాలు కలవు

పీటన్నింటిపైనీటి ఉపసంఘాలలో చర్చలు మరుకుగా జరగగలవని భావింపబడుతున్నది

అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థిక వేత్తల సమావేశం

భారత ప్రతినిధుల ప్రయాణం

బొంబాయి అగస్టు 23—

ఇటలీలోని స్ట్రెసా నగరంలో జరిగే ఏడవ అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థిక వేత్తల సమావేశంలో పాల్గొనడానికి సర్ మణిలాల్ నానావతి నేడు విమానంలో బొంబాయినుంచి రోమ్ నగరానికి బయలుదేరి వెళ్ళారు మరొక యిద్దరు భారతప్రతినిధులు డాక్టర్ బి నటరాజన్ (మద్రాసు ప్రభుత్వం అర్థిక సలహాదారు) యంయల్ దంత్‌వాలా ప్రస్తుతం ఇటలీలోనే వున్నారు ఈ సమావేశం అగస్టు 21 నుంచి 28 వరకు జరుగుతుంది

భారతప్రతినిధులు విదేశాలలో వ్యవసాయాభివృద్ధిని పరిశీలించడానికి హాలెండు డెన్మార్కు బెల్జియం మున్నగు దేశాలనుకూడా సందర్శింపగలరని సర్ మణిలాల్ నానావతి ఏ టి ఐ విలేకరికి తెలియజేశారు

కామన్‌వెల్త్ రాజ్యాల సభ

న్యూఢిల్లీ అగస్టు 23—

సర్ బి నరసింహారావు (ఆంధ్ర?) శ్రీ బి శివరావు డాక్టర్ వి. కె ఆర్ వి రావు (పొలిటికల్?) యం ముత్తయ్య సెప్టెంబర్ 7 నుంచి 17 వ తేదీ వరకు కెనడాలో జరిగే కామన్‌వెల్తు రాజ్యాల సభలో పాల్గొనే ఇండియా ప్రతినిధివర్గంలో వుండగలరు

యుద్ధానంతరం కామన్‌వెల్తు రాజ్యాల స్థితిగతులను గురించి, వివిధ అంతర్జాతీయ సమస్యలను గురించి సమావేశంలో చర్చిస్తారు

సెప్టెంబర్ మొదటివారంలో హేగ్‌లో జరుగనున్న అంతర్జాతీయ రహదారి మార్గాల సమస్య పరిశీలనకు జరుగనున్న అంతర్జాతీయ సభలో ఇండియాకు ప్రాతినిధ్యం వహించడానికై ఎయిర్ ఇండియా అధ్యక్షుడు జె ఆర్ డి టాటా హైదరాబాదు ఎంజనీరుగారు ఈ నెల ...ఎరీ వచ్చేవారంలో బొంబాయినుంచి బయలుదేరుతారు.

నేటోనుంచి అట్లాంటిక్ సంధి అమలు: ఫ్రాన్సు, డెన్మార్క్, పోర్చుగల్, ఇటలీరాజ్యాల ధ్రువీకరణ

వాషింగ్టన్ అగస్టు 24—

ఫ్రాన్సు డెన్మార్కు, పోర్చుగల్ ఇటలీ ప్రభుత్వాలు తమ ధ్రువీకరణ పత్రాలను నేడు ఇక్కడ సమర్పించడంతో ఉత్తర అట్లాంటిక్ రక్షణ ఒడంబడిక నేడు అమలులోనికివచ్చింది

ఒడంబడికలు పాల్గొంటున్న 12 రాజ్యాలు కూడా తమలో దేనిపై శత్రు దండయాత్ర జరిగినప్పటికీ పరస్పరం సహాయంచేసుకోవలసివుంది

ఈఒడంబడికపై గత ఏప్రిల్ నాలుగవ తేదీని 12 రాజ్యాల విదేశాంగ మంత్రులు సంతకాలు చేశారు

బ్రిటన్ కెనడా బెల్జియం హాలెండ్ లగ్జెంబర్ నార్వే ఐస్‌లెండ్ యునైటెడ్ స్టేట్సులు ఇదవరకే దీనిని ధ్రువపరిచినవి అయితే ఒడంబడికను ఆదిలో తలపెట్టిన ఏడు ప్రధాన రాజ్యాలు ధ్రువపరిస్తేనేగాని ఇది అమలుకు రాదు ఇప్పటికి ఆరు ప్రధాన రాజ్యాలు ఈ ఒడంబడికను ధ్రువపరిచినవి ఏడవ రాజ్యం ఫ్రాన్సు నేడు తన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించింది

ఈ 5 ఐదిక ధ్రువీకరణపత్రాన్ని సమర్పిస్తూ వాషింగ్టన్‌లోని ఫ్రెంచి రాయబారి మ్యుర్ హెన్రీ బోనెట్ ఇలా అన్నారు:

ఇది భద్రతకు మహోదకమొట్టు ఈ ఒడంబడికపై సంతకాలు చేసిన 12 రాజ్యాల ఉత్తర అట్లాంటిక్ ప్రాంతంలో మరొక యుద్ధం అసంభవం కాదగు విధంగా బలంఏడి ప్రపంచ శాంతి పరిరక్షణాదర్శాన్ని సఫలం చేయ్యగలవు

ఒడంబడిక వెన్వెంటనే ఆచరణకోసికి రావడానికి ఇంకా మూడు దర్శలు తీసుకోవలసివుందని పున్నదని పరిశీలకులు భావిస్తున్నారు

మొదటిది: ఒడంబడికలో తొమ్మిదవ క్లాజు ప్రకారం సైనిక షరతులను అమలుజరపదగు ధర్మాలను సిఫారసుచెయ్యడంకోసం రక్షణసంఘాన్ని నియమించడం

రెండవది: ఒడంబడికలో పాలొంటున్న యూరోపియన్ రాజ్యాలకు సైనికంగా తోడ్పడానికి వీలుగా యునైటెడ్‌స్టేట్సు కాంగ్రెస్ ద్రవ్యాన్ని కేటాయించడం

మూడవది: ఒడంబడిక షరతులకు అనుగుణంగా ప్రాంతీయరక్షణ ఒడంబడికలను అమలు జరిపే పక్షంలో ఆ వేర్వేరుప్రాంతాలమధ్య సన్నిహిత సహకారం పొనగడగు ఏర్పాటుచెయ్యడం

రక్షణసంఘం నియమించే దార్శనికగల ఉత్తర అట్లాంటిక్ కౌన్సిల్ సమావేశానికి తగు ఏర్పాట్లు చెయ్యడంకోసం వినియోగించబడిన 12 గురు ప్రతినిధులు నిన్న సమావేశమైనారు

రక్షణ సంఘానికి తగిన ఏర్పాట్లు పూర్తి అయిన తర్వాతనే 12 రాజ్యాల విదేశాంగ మంత్రులుగాని వారి డిప్యూటీలు గాని పాల్గొనదగు ఉత్తర అట్లాంటిక్ కౌన్సిల్ సమావేశం కాదు

ఈ సమావేశం బహుశా సెప్టెంబర్ మాస మధ్యంలో జరగవచ్చు

ఏమైనప్పటికి వ్యాపకతాక సమన్వితమైన కేంద్రసంఘం అంటూ ఏదీలేకుండానే ప్రాంతీయ రక్షణ ప్రణాళికలతో వాగ్రూప వాగ్దానాలతోనే ఎంచివుండగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

విదేశాలకు అమెరికా ఆయుధాల తోడ్పాటు

సెనేట్ కమిటీ ఆమోదం

వాషింగ్టన్ అగస్టు 23—

అమెరికన్ సెనేట్‌లోని విదేశ వ్యవహార సాయుధబల సంఘాలు ఏకమై నేడు గ్రీస్ టర్కీ ఇరాన్ కొరియా ఫిలిప్పీన్సులకు ఆయుధాల నిమిత్తం 23 90 00 000 డాలర్లను ఆమోదించింది

ప్రెసిడెంట్ ట్రూమన్ తలపెట్టిన ఆయుధ సహాయ కార్యక్రమంక్రింద అట్లాంటిక్ ఒడంబడికలో పాలొంటున్న యూరోపియన్ రాజ్యాలకు ఎంత సైనికసహాయం చెయ్యాలనే విషయం ఈ వారంలో అటర్వాత నిర్ణయిస్తుంది

ఈ రెండు సంఘాలు గ్రీస్ టర్కీలకు 21 13 70 000; ఇరాన్ కొరియా ఫిలిప్పీన్సులకు 2 76 64 000 డాలర్లు ఆమోదించినవని సెనేటర్ టాంకోనల్లి అన్నారు

చైనాకు ఆయుధాలు

సెనేట్‌లోని మరొక సభ్యుడొకరు, కరం ఆగ్నేయ ఆసియాలోని కమ్యూనిస్టు వ్యతిరేక ప్రాంతాలకు చైనాకుకూడా సహాయంచెయ్యడం కోసం తీవ్రమైనకృషి చేస్తున్నది

విదేశాలకు ఆయుధసహాయం చేసే కార్యక్రమంలో చైనాకు 17 30 00 000 డాలరు విరాళం చెయ్యవలసినదిగా తాను ప్రతిపాదిస్తానని రిపబ్లికన్ సెనేటర్ విలియం నోలెండు అన్నారు

టిబెట్‌లో ఇండియా రాజకీయశాఖ అధికారి పర్యటన

న్యూఢిల్లీ అగస్టు 23—

సిక్కింలో ఇండియా రాజకీయశాఖ అధికారిగావుండే శ్రీ హెచ్ దయాళ్ టిబెట్‌లో అధికారపూర్వకంగా పర్యటనచేయబోతున్నారు ఈ సందర్భంలో ఇండియా విదేశాంగశాఖతో సంప్రదింపులు జరిపేందుకు ఆయన గతరాత్రి ఢిల్లీ వచ్చారు

టిబెట్ రాజధాని లాసాను సందర్శించనున్న ఇండియా రాజకీయ శాఖాధికారులలో శ్రీ దయాళ్ ప్రథములు అక్కడకు వెళ్ళడానికి మూడు వారాలు ప్రయాణంచేయవలసివుంటుంది లాసా చేరిన పిమ్మట ఆయన అక్కడ మూడు వారాలు వుండగలరని తెలుస్తున్నది

దర్జిలాంగుకు ఇండియా ప్రధాని ఎంపీ కానుకలను శ్రీ హెచ్. దయాళ్ తమతో తీసుకువెళతారు

రష్యాతో చర్చలకు టిటో సంసిద్ధత

ఉభయదేశాలమధ్య ఎట్టి వివాదాన్ని తాము కోరడంలేదని వివరణ

బెల్‌గ్రేడ్ అగస్టు 23—

రష్యా యుగోస్లావియాలమధ్య గల వివాదాలన్నింటిని పరిష్కరించుకొనే నిమిత్తం చర్చలు ప్రారంభించడానికి తాము సంసిద్ధంగా వున్నామని యుగోస్లావ్ ప్రభుత్వం నేడు సోవియెట్ ప్రభుత్వానికి తెలియజేసింది

ఇదివరకు ప్రపంచ యుద్ధాలలో ఉభయదేశాలమధ్య పొసగిన సహకార సామరస్య భావంతోనే ఈ వివాద పరిష్కారానికి గడంగాలని అన్నది

అగస్టు 18 వ తేదీన రష్యా అందజేసిన సందేశానికి సమాధానమిస్తూ యుగోస్లావ్ ప్రభుత్వ పరిపాలన నరళిపై సోవియెట్ ప్రభుత్వంతో ఏ వివాదంలోగాని చిక్కుకోవడం తమ తలంపు కాదన్నది.

"యుగోస్లావ్ ప్రభుత్వం దాని ప్రతినిధులు కూడా ఎప్పుడూ ఉభయ దేశాలమధ్య వివాదం ఏర్పడినప్పటికీ తత్పరిష్కార మార్గాల నన్వేషించడానికి సిద్ధంగావున్నట్లు అనేక తడవలు స్పష్టంగా ప్రకటించారని కూడా యుగోస్లావ్ ప్రభుత్వం తన సమాధానంలో తెలియజేసింది

ఉభయ దేశాలమధ్య ఎట్టి వివాదం తప్పన్నం కాగూడదనే అభిలాషతోనే తమ దేశంలో నిర్బంధించబడిన సోవియెట్ పౌరులను పొన్నమై అంత త్వరలో రష్యన్ అధికారులకు అప్పగించి వేయగలమనికూడా సూచించింది

రష్యా యుగోస్లావియాల మధ్య రేగిన కొత్త వివాదానికి సంబంధించిన టోగ్గ్రాను సోవియెట్ కమ్యూనిస్ట్ పత్రిక "ప్రావ్దా" నేటి సంచికలో ప్రధానంగా ప్రకటించడమేగాక మొదటిదాలో సంపాదకీయ వ్యాసంద్వారా టిటో యుగోస్లావియాలో పౌరహక్కుల్ని భంగం చెందుతున్నాడని నిందించింది

నిన్న అల్బేనియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘ కార్యదర్శి టెడ్రినేవాలు వ్రాసిన ఒకవ్యాసం ప్రకటిస్తూ అల్బేనియా ఆధారాల కొషే జోకోర్జేకు వ్యతిరేకంగా టిటో యుగోస్లావ్ ఉపప్రధాని అలెగ్జాండర్ రంకో విదేశాంగ పోలియో శాఖామంత్రి విలోవన్ డిజిలాస్‌కు పట్టాలని అన్నది

"మార్షల్ టిటోతో సహకరించడానే ఆరోపణపైనే అల్బేనియన్ ఉపప్రధాని గత జూన్ మాసంలో ఉరితీయబడినాడు

మధ్యప్రాచ్య రాజ్యాల ఆర్థిక సంపదలు

ఆరబ్ శరణార్థుల పునరావాసానికై పరిశీలించాలని అమెరికా సూచన

లాజాన్ అగస్టు 23—

అరబ్ శరణార్థుల సమస్యను త్వరితంగా పరిష్కరించడానికై మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన మధ్యప్రాచ్యం ఆర్థిక సంపదలను పరిశీలించాలని నేడు అమెరికా ప్రతిపాదించింది

మిత్రరాజ్యసమితి పాలస్తీనా సంఘం సంతాప సభలో అమెరికన్ కమిషనర్ పాల్‌పోర్టర్ ఫ్రెంచి టర్కిష్ ప్రతినిధులకు తన ప్రతిపాదన తెలియజేశాడు

అరబ్ శరణార్థుల సమస్యా పరిష్కారానికై పైన పేర్కొన్న పరిశీలన ఎంతవరకు ఉపకరించగలదో ఇంకా తెలియదు

జీవన ప్రమాణం

అభివృద్ధికి కొన్నిసూచనలు

లేక్‌సక్సెస్ అగస్టు2 —

టైగ్రిస్ యూఫ్రటీస్ నదీతీరాల ప్రక్కనగల పల్లపుభూములను శాస్త్రీయంగా అభివృద్ధి పరచినట్లయితే టర్కీ సిరియా ఇరాక్ ప్రాంతాలలోని 40 లక్షల మందికి ఉత్తమజీవన ప్రమాణాభివృద్ధిని కలిగించ వచ్చునని ఇరాకీ ఇరిగేషన్ నిపుణుడు వాహిద్ పెరియన్ మిత్రరాజ్య సమితి సమావేశానికి అందచేసిన ఒక పత్రంలో పేర్కొన్నాడు

పై రెండునదుల ప్రక్కగల భూములను అభివృద్ధిచేస్తే ప్రతిసంవత్సరం 80 00 000 టన్నుల గోధుమ బార్లీ పండగలవనీ ఇతోధికంగా ఎలక్ట్రిసిటీ ఉత్పత్తికాగలదనీ తత్ఫలితంగా ఇంకను ముందుకంటె ఎక్కువగా పెట్రోలును ఎగుమతి చెయ్యడానికి వీలుకాగలదని ఇతడు దానిలో పేర్కొన్నాడు

రెండు కోటలు గ్రీక్ ప్రభుత్వ సైన్యాల కైవసం

ఏథెన్సు అగస్టు 23 —

గ్రీక్ సైనికదళాలు అల్బేనియా సరిహద్దునవి రోవినా, ఫోర్పా మరాలను వశపరచుకొన్నవని గ్రీక్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది దీనితో ఈ ప్రాంతం ప్రభుత్వ సేనల వశమైనట్లే వచ్చినట్లే

ఈ రంగంలో నిర్జింపబడిన గెరిల్లాలు సరిహద్దు దాటి అల్బేనియాకు పారిపోయారు

గ్రీక్ గెరిల్లాలతరఫున గూఢచారులుగా వ్యవహరించినందుకుగాను విచారణ చెయ్యబడుతున్న 112 మందిలో నలుగురు గూఢచారులకు సామాజిక ఒక సైనిక న్యాయస్థానం నేడు మరణదండన విధించింది.



అతన్ని చక్కగా పోషించండి

సెలెక్ట్

మీగడతో నిండిన తీపి చేయబడ్డ కండెన్స్డ్ మిల్కుతోటి పోషించండి

అమ్మక ప్రతినిధులు
బెస్ట్ అండ్ కో., లిమిటెడ్,
పి బి 68 మద్రాసు

BZ-29 TE

హిందూదేశము! పేటెంటు మందులు!!

(ద్వితీయ భాగము)

421 రకముల పేటెంటు మందుల రహస్యమును తెలియజేయగల అమూల్యమగు పుస్తకము తగ్గింపు ధర 2-0-0 మాత్రమే:

సాతులూరు పోస్టు, గుంటూరు జిల్లా — మేనేజర్, సాహిత్య సదనము

ఆరోగ్య మందిరము

సత్యనారాయణపురం గవర్నరుపేట, బెజవాడ

ఇక్కడ రోగులు నివసించుటకు వసతి గలదు శ్రీ డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారు ఈనెల 26 వ తేదీమొదలు నెలాఖరువరకు బెజవాడలో నుండి రోగులను పరీక్షించి సలహా ఇచ్చెదరు

బెజవాడ 23 8 49 — మేనేజరు, ఆరోగ్యమందిరము

వాటర్‌ప్రూఫ్ గడియారములు

మేలురకం స్విస్ మెకానిజం సెయింట్‌లెస్ స్టీలుకేసు రేడియం డైయల్ 10½" సైజు

ఇప్పుడు 30% తగ్గింపు ధరలలో లభించును



	అసలుధర	ఇప్పటిధర
7 జ్యూయల్సు	రూ 55/-	రూ 38 8 0
15 "	రూ 85/	రూ 18 0 0
17 "	రూ 110/	రూ 77 0 0

పోస్టేజి ప్యాకింగ్ అదనం

YOUNG INDIA WATCH CO.,
Post Box 6744 Calcutta

కావలెను

టి బి 14 ట్రాక్టర్ రిపేరింగులోను ఓవర్ హాలింగులోను అనుభవంగల ఒక ట్రాక్టర్ మెకానిక్ కావలెను అర్హులు ట్రాక్టర్లు రిపేరింగు ఓవర్ హాలింగులో 5 సంవత్సరాల అనుభవం గలిగినవారై యోగ్యతాపత్రములతో ఎంత జీతం కావలసినది తెలియపరుస్తూ ఈ క్రింది అడ్రసుకు దరఖాస్తు పంపుకొనవలెను

బాక్సు నెం 389 కేరాఫ్ ఆంధ్రప్రభ

1 ఆపరేషనుకు ఉపయోగించుటకు 2 జంతి పాత్రలను సూపరింటెండెంటు గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ మద్రాసు వారికి 29 8 49 తేదీ ఉదయం 11 గంటలకు టెండర్లు దాఖలు చేసికోండను వివరములకు 18 8 1949 తేదీ ఫోర్టు సెంట్జార్జి గెజెట్ పార్టు 2 పేజీ 771 చూడండి

సూపరింటెండెంటు గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, మద్రాసు

పత్రికలు, ప్రజలు అపూర్వ చిత్రరాజమని పొగడుచున్నారు

విజయవంతమైన 3 వ వారము — చిత్రలో — మౌంట్‌రోడు - ఫోన్ 8125

ప్రతి దినము మూడు ఆటలు 3 15; 6 30; 9 30



తీయని పాటలు కలయిక
బొంబాయి, కలకత్తా, ఢిల్లీలలో ఘనవిజయం ప్రదర్శింపబడి, సువర్ణోత్సవమునకు చేరుకొనుచున్నది.

ఇకా— త్రీంస ప్రత్యేక ఏర్పాట్లు
2 8 0; 1 14 0 లకు ముందుగా బుకింగ్ ఏర్పాట్లు చేయబడినవి
28 వ తేదీ ఆదివారం ప్రత్యేకంగా ఉదయం 10 గంటలకు సామ్యూల్ గోల్డ్విన్‌వారి ప్రఖ్యాత ప్రయాణ చిత్రం
"అడ్వెంచర్స్ ఆఫ్ మార్కోపోలో"
గారీకూపర్ బాసిల్ రాత్‌బోన్ అండ్ సిగ్రిడ్ గూరీ నటించినది

వరిబీజము (బుడ్డ) లకు

ఆపరేషన్ లేకుండా, గ్యారంటీగా బాగుచేయబడును;

వివరములకు:

రే అండ్ కో., (రిజిస్టర్)

గాంధినగరం బెజవాడ

నిజాం జాగీర్లు

ప్రభుత్వవశం చెయ్యడానికి ప్రధానోద్యోగి నియమింపబడగలడట

హైదరాబాద్ ఆగస్టు 24 —

నిజాంలోని జాగీర్లను ప్రభుత్వ వశంచేసే కార్యకలాపాలను నిర్వహించే నిమిత్తం ఒక సంవత్సరంపాటు "జాగీర్ అడ్మినిస్ట్రేటర్" అనే ఒక ఉద్యోగాన్ని కల్పించడానికి హైదరాబాద్ ప్రభుత్వం నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది

భారత స్వాతంత్ర్య ద్వితీయ వార్షికోత్సవం నాడు జారీచేసిన జాగీర్దార్ల ఉత్తరువు ప్రకారం నిజాంలోని 25 000 చదరపు మైళ్ళ విస్తీర్ణంకల జాగీర్ల నిర్వహణాధికారం ప్రభుత్వవశం చేయబడింది

జాగీర్ అడ్మినిస్ట్రేటర్కు తోడ్పడే నిమిత్తం కొందరు అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటర్లు నియమింపబడుతారు

రెవిన్యూబోర్డు సభ్యునికిచ్చే జీతమే జాగీర్ అడ్మినిస్ట్రేటర్కుకూడా ఇవ్వబడుతుంది ఉభయులు సమానమైన హోదా కలిగి వుంటారు

జిల్లాల సివిల్ పరిపాలకులు ప్రత్యేకించిన కొన్ని విషయాలలో జాగీర్ అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటర్లుగా వ్యవహరిస్తారు జాగీర్ల రద్దు కార్యకలాప నిర్వహణకు సంస్థానంలోని 16 జిల్లాలలోను తాత్కాలికంగా కొందరు ఉద్యోగులను నియమించడానికికూడా ప్రభుత్వం నిర్ణయించింది

శాంతాక్రజ్ విమానాశ్రయాభివృద్ధి

బొంబాయి ఆగస్టు 24 —

శాంతాక్రజ్ విమానాశ్రయాన్ని అభివృద్ధిపరచడంలో సాధ్యమైనంత ఖర్చును తగ్గించాలన్న విషయాలను గురించి చర్చించాలని పౌర విమానయాన శాఖ డైరెక్టర్ జనరల్కు ప్రధాని పండిట్ నెహ్రూ తెలియజేసినాడని తెలుస్తున్నది

షోయెబుల్లా భద్రత సంఘంలో ఇండియా వైఖరిని సమర్థిస్తూ వాదన చేయగోరినాడట

—రజ్వీ విచారణలో హమీద్ ఆలీ వివరణ

హైదరాబాద్ ఆగస్టు 24 —

నిజాం ముస్లింలకు, రజాకార్ సంస్థకు విరుద్ధంగా రచనలు సాగించడమేకాక, భద్రతాసంఘంలో కాంగ్రెస్ తరఫున వాదించే నిమిత్తం లేక్సక్సెస్ వెళ్ళదలచాడనే కారణంపై షోయెబుల్లాఖాన్ను ఖాశిం రజ్వీ హత్య చేయించినట్లు స్పెషల్ ట్రిబ్యునల్ నేటి విచారణలో ప్రాసిక్యూషన్ సాక్షి హమీద్ఆలీఖాన్ వెల్లడించాడు

"ఇమ్రోజ్" పత్రికా సంపాదకుడు మిస్టర్ షోయెబుల్లా హత్య సందర్భంగా స్పెషల్ ట్రిబ్యునల్ నేడు కొనసాగించిన విచారణలో మాజీ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ హమీద్ ఆలీఖాన్ సాక్ష్యమిస్తూ రజాకార్ ప్రతికూల విధానాన్ని మార్చుకొనకపోయినట్లయితే షోయెబుల్లాకు ముప్పు తప్పదని రజాకార్ నాయకుడు ఖాశిం రజ్వీ క్రిందటి సంవత్సరం ఆగస్టులో హింగోలిలో సందర్శించినప్పుడు తనతో (సాక్షి) చెప్పినాడని తెలియజేశాడు సాక్షి హమీద్ ఆలీఖాన్ షోయెబుల్లా బంధువట.

రజ్వీ హింగోలీలో పర్యటించినప్పుడు హమీద్ ఆలీఖాన్ హింగోలీ సబ్ ఇన్స్పెక్టర్గా పని చేస్తున్నాడు.

షోయెబుల్లా ముస్లింలకు రజాకార్సంస్థకు తనకు (రజ్వీ) విరుద్ధంగా "ఇమ్రోజ్" పత్రికలో రచనలు సాగిస్తున్నాడని అంతేకాక కాంగ్రెస్ తరఫున భద్రతా సంఘంలో వాదించే నిమిత్తం లేక్సక్సెస్కు అతడు (షోయెబుల్లా) వెళ్ళనున్నాడని కూడా తన చెవిని పడిందని క్లిష్ట సమయంలో షోయెబుల్లా యిటువంటి వైఖరి అవలంబించకూడదని రజ్వీ తనతో చెప్పినట్లు సబ్ ఇన్స్పెక్టర్ హమీద్ ఆలీఖాన్ కోర్టువారికి తెలియజేశాడు

"అటువంటి దేశద్రోహికి బ్రతికే అధికారం లేదని కూడా రజ్వీ తనను హెచ్చరించినట్లు పేర్కొన్నాడు షోయెబుల్లాకు ఈ సంగతులు చెప్పి తన విధానం మార్చుకోవలసిందని చెప్పవలసిందిగా తనను రజ్వీ కోరినట్లు సాక్షి చెప్పాడు ఇది జరగనిపక్షంలో షోయెబుల్లా తల ముట్టించబడుతుంది"ని రజ్వీ తిరిగి హెచ్చరించాడు

యువకుడైన షోయెబుల్లా తన అభిప్రాయాన్నే వెల్లడించాడు అతనిపై దయతలచాలని రజ్వీని వేడుకొన్నాననీ అయినా షోయెబుల్లాతో మాట్లాడి మనసు మార్చివేయడానికి ప్రయత్నిస్తానని రజ్వీతో చెప్పినానని అన్నాడు

ఇంక క్రిందివిధంగా సాక్ష్యమిచ్చాడు:

"ఇంటికి వెళ్ళగానే నా భార్యకు కుమార్తెకు రజ్వీ చేసిన హెచ్చరిక తెలియజేశాను మేమంతా చాలా విచారించాము

షోయెబుల్లాకు లేఖ వ్రాసి [illegible] తర్వాత వారంరోజులకు నా అల్లుడు హింగోలీ వచ్చాడు రజ్వీకి నాకు జరిగిన సంభాషణను అతనికి వివరించాను హైదరాబాద్ వెళ్ళినప్పుడు షోయెబుల్లాను స్వయంగా కలుసుకొని ఈ విషయాలన్ని తెలియపరచి తన విధానం మార్చుకోవలసిందని లేదా స్వగ్రామమైన షెకపూర్ వెళ్ళిపోవలసిందని చెప్పవలసిందిగా అర్థించాను స్వగ్రామానికి పోదలచితే ఖర్చులు కూడా యిస్తానని చెప్పాను

"మరొక వారంరోజులకు ఘోరదురంతం జరగనే జరిగింది షోయెబుల్లా తండ్రికి నా సానుభూతి తెల్పడానికి హైదరాబాద్ వెళ్ళాను అని చెబుతూ సాక్షి వలవలా విలపించి గొంతుపెగలక కూలబడ్డాడు

తర్వాత కొంతసేపటికి తెప్పరిల్లి తిరిగి యిలా చెప్పాడు:

రజ్వీతో నేను జరిపిన సంభాషణలను షోయెబుల్లా తండ్రి హబీబుల్లాఖాన్కు వివరించాను ఖాశిం రజ్వీనే షోయెబుల్లాను హత్య చేయించాడని నా విశ్వాసం

డిఫెన్సు తరఫున వాదుల ప్రశ్నలకు జవాబు చెబుతూ రజ్వీ హింగోలీ వచ్చి వెళ్ళినట్లు ఆఫీసు డెయిరీలో వ్రాసినానని పేర్కొన్నాడు

అనంతరం కంట్రోలర్ ఆఫ్ బ్రాడ్కాస్టింగ్ కార్యాలయంలో ఉద్యోగి మిస్టర్ మహమ్మద్ అజాజుద్దీన్ సాక్ష్యమిస్తూ రెండవ ముద్దాయి అబ్దుల్ మునింఖాన్ తన యింటికి సమీపంగా నివసిస్తుండడం చేత అతనిని నా నెరుగుదునని పేర్కొన్నాడు. షోయెబుల్లా హత్యకు వెనుకటి రోజు సాయంకాలం తాను జమీరుద్దీన్ (పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్న ముద్దాయి) మక్బూం పెర్షీద్ అబ్దుల్ మునింఖాన్ (రెండవ ముద్దాయి) షికారుచేసి యింటికి తిరిగి వస్తుండగా లింగంపల్లి చౌరస్తా సమీపిస్తుండగా మునింఖాన్ జమీరుద్దీన్ను ప్రక్కకు తీసుకుపోయి రహస్యంగా మాట్లాడినాడని కొద్ది నిమిషాలు చూచి వారు ఉభయులు రాకపోయేసరికి తాము (మిగిలినవారు) యిళ్ళకు వెళ్ళిపోయినామని వెల్లడించాడు

తర్వాత టీ దుకాణదారు మహమ్మద్ ఇస్మాయిల్ సాక్ష్యమిచ్చాడు మునింఖాన్ టీ తీసుకొనే నిమిత్తం అప్పుడప్పుడు తన దుకాణానికి వస్తుండేవాడని షోయెబుల్లా హత్యకు ఒకటి రెండురోజులకు పూర్వం సాయంకాలం నాలుగైదు గంటలకు మునింఖాన్ తన దుకాణానికివచ్చి షోయెబుల్లాను [illegible] మాటలాడడం చెవులారా విన్నానని తెలియజేశాడు హత్య జరిగిన రెండునెలలకు పోలీసులు తనను కొన్ని ప్రశ్నలు వేశారని నుడివాడు

ఆ తర్వాత గులాం అబ్బాస్ అనే హెడ్కానిస్టేబుల్ సాక్ష్యమిస్తూ షోయెబుల్లాను హత్య చేయవలసిందని [illegible] ఆఫీసర్ [illegible] కోరినప్పటికీ ముస్తా అంగీకరించకపోవడం ఈ విషయాలను ముస్తా తన తెప్పటి కప్పుడు వివరించడం మున్నగు విషయాలను వెల్లడించాడు

షోయెబుల్లాను హత్యచేయుటకు తగదని ఆఫీసర్తో తాను వాదించగా ఈ వాదనలతో నాకు పనిలేదు హై కమాండ్ ఉత్తరువులను తుదదాకా పాటించవలసిందేనని ఆఫీసర్ సమాధానమిచ్చాడని పేర్కొన్నాడు

గులాం అబ్బాస్ పరీక్ష పూర్తి కాకముందే [illegible] రేపటికి (గురువారం) వాయిదా వేయబడింది.

నవభారత జాతీయ భాషా సమస్య

పరిషత్తు కాంగ్రెసు పార్టీలో ఇంకా చర్చ జరుగుతున్నదట

న్యూఢిల్లీ ఆగస్టు 24 —

ఇండియన్ రిపబ్లిక్ భాషా సమస్యను గురించి రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెసు పార్టీ సభ్యులు కూడా చర్చించారు కాని ఏ నిర్ణయం జరగనే లేదు ఈ తీర్మానాన్ని గురించి గురువారంనాడు కూడా [illegible] చర్చించగలరని తెలుస్తున్నది

దేవనాగరలిపిలో హిందూస్థానీ రాజభాషగా నిర్ణయించాలని ఉర్దూకు సంబంధించి తగు ప్రాధాన్యం యివ్వాలని మౌలానా అబుల్ కలాం ఆజాద్ నేటి సమావేశంలో సూచించినట్లు తెలుస్తున్నది

నేడు జరిగిన చర్చలలో డాక్టర్ రఘువీర్ పండిట్ కె ఎల్ మిత్రా శ్రీ దివాకర్ ప్రభృతులు ప్రసంగించినట్లు తెలుస్తున్నది

మౌలానా ఆజాద్ సూచన

దేవనాగరలిపిలో హిందూస్థానీ రాజభాషగా ఆమోదింప తగునని మౌలానా ఆజాద్ సూచించినట్లు తెలుస్తున్నది ఇండియా ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్య విషయాలు ఉర్దూలోకూడా ప్రకటించవలెనని యాచించాడట

ప్రపంచ మంతటా ఉపయోగించబడే అరబిక్ అంకెలను వినియోగించాలా లేక సంస్కృత అంకెలను వినియోగించాలా అనే సమస్యపైనే తీవ్రమైన వాదోపవాదాలు జరుగుతున్నవట

పరిషత్తు కాంగ్రెసుపార్టీ సభలు రేపు (గురువారం)కూడా సమావేశమై చర్చకొనసాగిస్తారు

నిన్నటి సమావేశంలో మొదటిమీద రాజ్యాంగ రచనా సంఘం సూత్రాన్ని సమర్థిస్తూ అంతర్జాతీయ సంఖ్యలను వుండాలనడాన్ని బాబు పురుషోత్తమదాస్ టాండన్ ప్రతిఘటించాడు

యు పి ప్రతినిధి మౌలానా మాట్లాడుతూ హిందూస్థానీ రాజభాషగా నిర్ణయించాలని అన్నాడు

నేడు పగలు రాజ్యాంగ పరిషత్తు హిందీ వాదుల భాషగావున్న ప్రాంతాలకు చెందిన సభ్యులు సమావేశమై ఒక ప్రత్యేక రాజ్యాంగ పరిషత్తు సమావేశం జరుగుతూ వుండగా దాని ప్రక్కనే వున్నగదిలో ఈ సమస్యను గురించి చర్చ జరిపారు

మద్రాసు రాష్ట్ర ప్రతినిధులు శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ తిరుమలరావు హనుమంతయ్యగారలు సూత్రాన్ని ఆమోదించారు

ఆగ్రా మెడికల్ కాలేజీలో దంత వైద్య విద్యాలయాన్ని స్థాపించడానికి యు పి ప్రభుత్వం నిర్ణయించిందని లక్నో వార్త

కడలూరు, వెల్లూరు జెయిళ్ళ సంఘటనలు

విచారించడం జరగబోదని మంత్రి మాధవమీనన్ వివరణ

మద్రాసు ఆగస్టు 24 —

"వెల్లూరు కడలూరు జైలు సంఘటనలను గురించి విచారణ జరుపవలసినంతటి సాక్ష్యమేదీ లేనందున ఈ సంఘటనలనుగురించి మద్రాసు ప్రభుత్వం విచారణ జరపదలచలేదు" అని నేడు డిటెన్యూల సహాయక సంఘం తరఫున తన వద్దకువచ్చిన రాయబారవర్గానికి జెయిళ్ళ శాఖా మంత్రి శ్రీ మాధవమీనన్ సమాధానమిచ్చారు

వివిధ జెయిళ్ళలోనువున్న డిటెన్యూలతో ఇంటర్వ్యూలు జరిపేందుకు డిటెన్యూల సహాయక సంఘంవారికి అవకాశమివ్వాలని వెల్లూరు కడలూరు జెయిళ్ళ సంఘటనలను గురించి విచారణ జరపడానికి అనధికారులు సభ్యులుగా ఒక సంఘాన్ని నియమించాలని ఈ రాయబారవర్గం కోరింది

డిటెన్యూల సంబంధించిన నిబంధనల ప్రకారం [illegible] ఇంటర్వ్యూ లివ్వడానికి వీలున్నదో వారికి తగు వసతులతో ఇంటర్వ్యూ లివ్వడం సాధ్యం కాదనికూడా మంత్రి అన్నారు

మద్రాస్ ప్రభుత్వంవారి "విప్" విధుల వివరణ

బాధ్యతలు పార్లమెంటరీ రంగానికి చెందినవే

మద్రాసు ఆగస్టు 23 —

పార్లమెంటరీ కార్యక్రమం సవ్యంగా జరగడంకోసం ప్రభుత్వం విప్పు విధులను ప్రభుత్వం నిర్వచించింది ఈ ప్రభుత్వ నిర్వచనాన్నిబట్టి ఈ విప్పు కార్యక్రమమంతా పార్లమెంటరీ రంగంలోనేకాని పరిపాలక వ్యవస్థలో ప్రభుత్వోద్యోగులతో ఈయనకు ఎట్టిపని వుండదని తెలుస్తున్నది

ప్రస్తుతంలో శ్రీ మాగంటి బాపినీడుగారు ఈ విప్పు పదవిని నిర్వహిస్తున్నారు

ఈ ఉత్తరువుల ప్రకారం ప్రభుత్వం విప్పు పార్లమెంటులో ప్రభుత్వం ఆమోదించిన ఇతర పార్టీల విప్పులతో కలిసి శాసనసభ్యుల సౌకర్యార్థం దృష్ట్యా జరగవలసిన ఏర్పాట్లుఅన్ని ఈయనద్వారా సమావేశంగా జరుగుతూ వుంటాయి

అసెంబ్లీలోను కౌన్సిలులోను తన విధులను నిర్వర్తించడంలో ఉభయ సభలలో సభా నాయకులకు ఈయన సహాయకుడుగా వుంటాడు

శాసనసభా కార్యక్రమాన్ని నిర్ణయించడంలో ఈయన క్రింది విధానాన్ని అనుసరించవలెనని ప్రభుత్వం యాదించింది: (1) ఆయా సమావేశాలలో అనుసరించవలసిన ప్రభుత్వ కార్యక్రమాన్ని గురించి తెలుసుకోవడంలో ఈయన ఆ సభకు సంబంధించిన సభానాయకుని ఆదేశాలను ముందుగా తెలుసుకోవాలి ఆ తరువాత కౌన్సిల్ అధ్యక్షుడు లేక స్పీకరుతో ఆ సభా కార్యదర్శితో పార్టీవిప్పులతో సంప్రతించిన మీదట సమావేశాలలో ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్ణయించడంలో సభానాయకులకు తగు సలహా చెప్పాలి.

గవర్నర్ ఆమోదానికి లోబడి సమావేశం ప్రారంభం తేదీలను నిర్ణయించడం ప్రతి అంశానికి ఎంతకాలం పట్టుతుందో నిర్ణయించడం ప్రతి సమావేశ కార్యక్రమాన్ని నిర్ణయించడంకూడా ఈయన విధులలోవే (8) ఇట్లు నిర్ణయించబడిన కార్యక్రమాన్ని ఆయా సభా కార్యదర్శులకు ప్రభుత్వ విప్పు అందచెయ్యాలి మద్రాసు అసెంబ్లీ కౌన్సిల్ రూల్సు 15 (1) ననుసరించి ప్రతిరోజు కార్యక్రమ వివరాలను సభ్యులకు అందచేయవలసిన బాధ్యత ఈయనదే

ఆయా సమావేశాల కార్యక్రమం అంద చెయ్యడానికి అందులో పేర్కొన్న ప్రతి అంశం ఎంతవరకు అయిందో తెలియపరచడానికి సంబంధించినంతవరకు ప్రభుత్వవిప్పు ఆయా సభా కార్యదర్శులతో సన్నిహితంగా వర్తించాలి

ఏదైనా అనివార్య పరిస్థితులలో మొదట అనుకున్న కార్యక్రమాన్ని అనుసరించడానికి వీలుకాకపోతే, సభాధ్యక్షులతో పార్టీవిప్పులతో సంప్రతించి వారిని అంగీకరింపచేసి ఆ మార్పులన్నింటిని సభా నాయకులకు, సభా కార్యదర్శికి తెలియపరచాలి

తుది క్షణంలో చేయవలసిన మార్పుల ఆమోదానికి ఏ కారణంచేతనైనా ప్రభుత్వవిప్పు లభ్యం కాకపోతే అందుకు సంబంధించిన కార్యదర్శి స్పీకరు ప్రెసిడెంటుతో పార్టీవిప్పులతోస్వయంగా సంప్రతించిన పిమ్మట సభానాయకుని ఆదేశాన్ని పొంది వీలైనంతవరకు వ్యవహరించవచ్చును

అసెంబ్లీలో ప్రతి అంశంపైన జరిగే ప్రతి చర్చలో ఏయేపార్టీ తరఫున ఎందరెందరు ప్రసంగించవలెనో ఆయాపార్టీ విప్పులతో సంప్రతించి ప్రభుత్వ విప్పు నిర్ణయించి సభాధ్యక్షునికి తెలియపరచాలి

సభా కార్యక్రమం సభ్యులందరికి అందేటట్లు చూడడం పార్టీ విప్పుల తోడ్పాటుతో సభ్యులందరు హాజరయ్యేటట్లు చూడడం ఆయా డిపార్టుమెంటులకు సంబంధించిన పార్లమెంటరీ కార్యక్రమానికి సంబంధించినంతవరకు ఆయాశాఖల మంత్రులతో ఈయన సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకొనడం ఇవన్నీ ప్రభుత్వ విప్పు కర్తవ్యాలని ఆ ఉత్తరువులో పేర్కొనబడింది

ప్రభుత్వ బిల్లుకాని ప్రయివేటు బిల్లుకాని ప్రజాభిప్రాయంకోసం ప్రచారం చేయవలసివచ్చినప్పుడు ఏయే వర్గాల అభిప్రాయాలను ఎవ్వరెవ్వరి అభిప్రాయాలను కనుగొనవలెనో ప్రభుత్వ విప్పు ఆయా ప్రభుత్వశాఖ కార్యాలయంవారికి వివరాలను అందజేయాలి

ఏదైనా బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపాలని నిర్ణయించినప్పుడు కమిటీ సభ్యులుగా ఎవరెవరిని నిర్ణయించాలన్న విషయమై ఈయన అందుకు సంబంధించిన ప్రభుత్వ మంత్రికి సలహా ఇవ్వాలి

పాకిస్థాన్తో త్వరలోనే [illegible] వాణిజ్య వ్యవహారాలు ప్రారంభించగలవని [illegible] వార్త.

విపణి-వీధి

నవరసు రేటు

మద్రాసు ఆగస్టు 25 —

అమ్మకం వస్తు	రు	అ	పై
నవరం దిల్లరధర	5	8	0
పొల్లా బంగారం	115	0	0
మూపా బంగారం	1 8	0	0
వెండి వందతులాలు	164	0	0
వెండి తులం	1-11	6	

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెయిన్ వరకు		
బజారు ధర	165 0 0	166 0 0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	381 0 0	382 0 0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గలదర్యా 16	34 8 9

ఆముదం

రువత్తూ "బిట" (600 పౌన్లు) బాకుక	300 0 0	300- 0.0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)		స్టాకులేదు
హాస్పేట (2 అందరు)		స్టాకులేదు
దిల్లర ధర) వీసె 1-3		1 9 0
దోరా (తెలుపు) (20 పౌనులు)		12 0 0
సుగర్ (క్యాండీ) ..		15 0 0
ప్లవర్ సుగర్ (క్యూబ్) ..		18- 8 0
కాన్పూర్ (2 అందరు)	108 0 0	10[illegible] 0 0
శ్యామనగర్ (2 అందరు)		19 0 0

న్యూయార్కు పత్తి [అక్టోబర్]

న్యూయార్కు ఆగస్టు 24 —

నేటి ఓపెనింగు	29 91
నేటి క్లోజింగు	29 96

1949 విరోధినామ సంవత్సర

భాద్రపద శుద్ధ తదియ

శుక్రవారం ఆగస్టు 26-వ తేదీ

తదియ రాత్రి 11 35 గంటలవరకు

ఉత్తర నక్షత్రం పగలు 1 38 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 9 11 మొదలు 10 37 గంటలవరకు

"దేశభక్తుని రచనలను ముద్రించడం మన కర్తవ్యం"

తెనాలి సభలో శ్రీ కొడాలి లక్ష్మీనారాయణగారి విజ్ఞప్తి

తెనాలి ఆగస్టు 22 —

తెనాలి బి యన్ ఎ క్లబ్ వారి యాజమాన్యాన మునిసిపల్ [illegible] శ్రీ అప్పం గోపాలకృష్ణమూర్తిగారి అధ్యక్షతన దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి స్మారకసభ ఏర్పాటు చెయ్యబడింది

సభలో అధ్యక్షులు ప్రసంగించిన తర్వాత ఆయన మరొకపనిమీద వెళ్ళిపోవలసి వచ్చినందున శ్రీ బ్రహ్మాండం నరసింహాంగారు అధ్యక్ష స్థానమలంకరించారు. సభలో శ్రీ కొడాలి లక్ష్మీనారాయణగారు (మెంబరు) దేశభక్త వెంకటప్పయ్యగారి జీవిత విశేషాలను గుణగణాలను ప్రకటిస్తూ మాట్లాడారు ఆయనచేసిన పెక్కు రచనలు అముద్రితంగా వున్నవనీ వాటిని ప్రచురించే బాధ్యత స్మారకసంఘంవారు వహించాలని చెప్పారు 1935 వరకు ఆయన రచించిన [illegible] రిపబ్లిక్ స్థాపన ఇటలీదేశ స్వాతంత్ర్య చరిత్ర వెంకటేశ్వర శివానందలహరి (పద్యకావ్యం) ఆంధ్ర ఆంగ్లభాషా నిఘంటువు (సుమారు 1 000 పేజీలుగలది) వేదాంత ప్రసంగాలు (గాంధిగారితో [illegible] కార్యక్రమంలో జరిపినవి) శ్రీ వెంకటప్పయ్యగారి రచనలలో ముఖ్యమైనవన్నారు

ఆయన కృష్ణాపత్రికకు స్థాపకులుగాను సంపాదకులుగానువుండి దేశీయఉద్యమంలోకూడా గొప్పస్థానమలంకరించారన్నారు పిమ్మట వేదాంతకవి డాక్టర్ వెంకటసూర్యనారాయణ డాక్టర్ [illegible] నరసింహారావు శ్రీ మల్లాది దేవేంద్రుడు పాతూరి మధుసూదనరావు భాగవతార్గార్లు ఉపన్యసించిన పిమ్మట సభికులందరు సంతాపం తెలియజేస్తూ కొంచెంసేపు నిలుచున్నారు

జమ్మూలో అధికాహారోత్పత్తి కృషి

జమ్మూ ఆగస్టు 24 —

ఇండియా సర్వసేనాని జనరల్ కరియప్ప ఆదేశానుసారం జమ్మూలోని భారత సైనికులు అధికాహారోత్పత్తి కృషిని ప్రారంభించారు

జమ్మూలోని తమ ప్రధాన సైనికావాస కార్యాలయం ఆవరణలో నేడు సైనికులందరూ అర్ధగంటసేపు దుక్కి దున్నారు

ప్రతి సైనికదళం తమకు అవసరమైన కూరగాయలను తామే పండించుకోడానికి త్వరలో కృషి ప్రారంభం కాగలదని తెలుస్తున్నది

భారతీయ విద్యార్థులు

ప్రాగ్ ఆగస్టు 24 —

బుడాపెస్ట్లో జరుగనున్న అంతర్జాతీయ విద్యార్థుల మహోత్సవాలకు హాజరు కావటానికై వెళుతున్న 20 మంది భారతీయ విద్యార్థులు తమ దేశాలకు వెళ్ళడానికి హంగేరి నిరాకరించినందున వారిక్కడ నిలిచి పోయినారు

యు పి ప్రభుత్వం జారీచేసిన ప్రజా శాంతి రక్షణ శాసనాన్ని విమర్శిస్తూ అలహాబాద్ యూనివర్సిటీకి చెందిన 25 మంది ప్రొఫెసర్లు కలిసి ఒక ప్రకటన చేశారు.

అన్ని కాలములకు మిషన్లకు అనువుగా ఉన్న [illegible] మా వద్ద దొరుకును.



ఎస్ జాఫర్ ఆలి అండ్ కంపెనీ
(ప్రభాత్ టాకీసు ప్రక్కన)
98 బ్రాడ్వే :: మద్రాసు



బాధ కలిగించు గడ్డలు "జెర్మెక్సు" తో నివారించవచ్చును

Germex

ఈ ఆంటి సెప్టిక్ మందు క్రిములను చంపి చర్మమును బాగుచేయును అంటువ్యాధి తప్పించి త్వరలో దెబ్బ తగిలిన భాగమును బాగుపరచును

ఇది క్రిములను చంపును
ఇది పుండును మాన్పును.

తయారుచేయువారు:
[illegible] ఓరియంటల్ [illegible] ఫార్మాస్యూటికల్ లిమిటెడ్
మద్రాసు - బొంబాయి - కలకత్తా

ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్టుమెంటు మదరాసు

(పరిశ్రమల వాణిజ్యశాఖ మద్రాసు)

సింగాణీ పాత్రలకు సంబంధించిన యీ క్రింది కోర్సులు ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్సు (కళలు వృత్తి విద్యలు) స్కూలు మద్రాసులో జరుపబడును దరఖాస్తులు కావలెను

1 రెండు సం||ల డిప్లొమా కోర్సు:

కనీసం కాలేజీలో చదువుటకు అర్హతగలిగి యస్ యస్ యల్ సి పరీక్ష ఆయివుండవలెను అక్టోబరు 1 వ తేదీకి వయస్సు 15 పైన 20 లోగా వుండవలెను 12 విద్యార్థులను తీసికొందురు అందులో 6 మందికి నెల 15 రు. ల వంతున సంవత్సరమునకు 11 నెలలు ఉపకారవేతనం యివ్వబడును సింగాణి ప్యాక్టరీలలో పనిచేయుచున్న వారికి ప్రత్యేకత చూపబడును

2 1 సం|| ఆర్టిసాన్సు కోర్సు:

దరఖాస్తుదారులు అదనం 5 సం|| ఫ్యాక్టరీ పద్ధతులందు అనుభవం కలిగి, అదే వృత్తిగలవారుగా వుండవలెను వయస్సు 16 పైన 30 లోపు 8 విద్యార్థులను తీసికొందురు ఒక్కొక్కరికి నెల 18 రూ 20 వంతున 11 నెలలు ఉపకారవేతనం యిస్తారు.

10 9 1949 లోగా దరఖాస్తులు గ్లాస్ టెక్నాలజిస్టు (ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు పి. బి 432 చేపాక్ మద్రాస్)కు నిర్ణీత ఫారములలో పంపుకొనవలెను.

దరఖాస్తు ఫారములు గ్లాస్ టెక్నాలజిస్టుద్వారా తిరుగు అడ్రసుగల పోస్టు కవరు పంపించి పొందవచ్చును.

యం టి రాజు,
డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు



మీ ప్రాణము ఆస్తి మానము దుండగీడుల నుండి క్రూరజంతువులనుండి కాపాడుకొండి

ఇంటివద్ద పిక్నిక్లో ప్రయాణంలో ఈ రివాల్వరు మీకు ప్రాణస్నేహితుడు [illegible] అమెరికన్ [illegible] వలె అమర్చియున్నది అది 15 లేక [illegible] 9 అం. పొడవుగలిగి ప్రేల్చగానే గొప్పశబ్దముతో అగ్నిజ్వాలలు వెదజల్లును [illegible]

తోటాలతో ఖరీదు:—

రకం నెం	222	333	444
రు	6 8 0	7 8 0	8 8 0

ప్రత్యేకం 4 డ తోటాలు రు 4 8 0
పిస్టల్ కేసుకో తోటాలు ఒకటి రు 5/-
ఇందుకు తపాలు రూ 1/

HINDUSTAN TRADERS,
P Box No 286 Kanpur

'ప్యాలుడ్రిన్' (ట్రేడ్ మార్కు)

మలేరియా నుండి రక్షణకు

ప్రవేశ పెట్టుచున్నాము



స్వల్పపు వెల కలిగిన ప్యాకెంగులో

'ప్యాలుడ్రిన్' క్రొత్త పెద్ద సైజు 0.3 గ్రాముల మాత్రలు ఇప్పుడు దొరుకగలవు ఈ క్రొత్త మాత్ర మలేరియా నుండి వారము రోజుల పాటు మిమ్మలను రక్షించగలదు మలేరియా జ్వరముతో బాధ పడునప్పుడు జ్వరము తగ్గే వరకు రోజుకు కొక మాత్ర తీసికొనుడు.

శీతోష్ణములకు చెడిపోకుండునట్లు శాస్త్రోక్తముగా ప్యాకింగు చేయబడిన 8 మాత్రల పాకెట్లు ఇప్పుడు దొరక గలవు



ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్

ICI

PH 18

గెలవండి! రూ. 25,000 గెలవండి!

గవర్నమెంటు రిజిస్టర్డు కంపెనీ నెం. 249 :: పోటీ నెం. ఏ 10

డిపాజిట్ల కీలు అన్నదు (ది ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) లో ఉంచబడినది మా కీలు అన్నదుతో సరిపోయే కరెక్టు సొల్యూషనుకు మొదటి బహుమతి రూ 12 000 లు మొదటి రెండువరుసలు కరెక్టుగా ఉన్నవాటికి రెండవ బహుమతి రూ 7 000 లు మొదటి వరుస కరెక్టుగా పంపినవాటికి మూడవ బహుమతి రూ 3 000 లు మొదటి మూడు సంఖ్యలు కరెక్టుగా పంపినవారికి నాలుగవ బహుమతి రూ 2 000 మొదటి రెండు సంఖ్యలు కరెక్టుగా నున్నవాటికి అయిదవ బహుమతి రూ 1 000 లు వరుస క్రమముగ యివ్వబడును

పోస్టు ముగింపు తారీఖు 5-9-49 ఫలితము: 19-9-49

ప్రవేశరుసుము 1 చతురముకు రూ 1/-, 6 చతురములకు రూ, 5/-

114

కనుపరచిన చతురములో 21 మొదలు 36 వరకుగల అంకెలను వాటి నిలువు అడ్డము మూలలుగా కూడినచో మొత్తం 114 రావలెను ప్రవేశరుసుము మనియార్డరు ద్వారాగాని, లేక క్రాస్చేసిన పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవచ్చును ఒక అంకెను ఒకేదఫా వాడవలెను మనియార్డరు రశీదు సొల్యూషనులతో గూడా జతపరచి పంపవలెను ఎన్ని చతురములైనను తెల్లకాగితములపై వ్రాసి పంపవచ్చును [illegible] Rainbow అనే ఇంగ్లీషు పక్ష పత్రికలో చూచుకొనవచ్చును దొరకనిచో 4 అణాల తపాలా బిళ్ళలను పంపినచో ఫలితాను పంపగలము మీ విలాసము దస్కూగా వ్రాయవలెను

THE RAINBOW COMPETITIONS, NO A—10 306|1, Mint Street, Madras 1

చెన్నపురి విభజన ప్రతిపాదన

తమిళుల ప్రతిఘటన

కోయంబత్తూరు ఆగస్టు 24—

చెన్నపురిపై ఆంధ్రుల హక్కులను ప్రతిఘటిస్తూ అది ఆంధ్ర తమిళ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా వుంచాలనిగాని లేదా దాని ఉత్తర భాగం భాగాలుగా విభజించాలనే యూచనగాని అక్రమమైనదని వివరిస్తూ కోయంబత్తూరులోని మద్రాసు తమిళ సంఘాధ్యక్షుడు శ్రీ యస్ కన్నప్పభూపతి మొదలియారు ఇండియా గవర్నర్ జనరల్ శ్రీ సి రాజగోపాలాచారిగారికి నేడొక తంతి ఇచ్చారు

చెంగల్పట్టుజిల్లా చెన్నపురి పూర్తిగా తమిళులకేనని తీర్మానించిన రాయబారు సంఘం వారి అభిప్రాయం అత్యంతకరంగా వున్నదని అది సమర్పించిన మెమోరాండమును వెంటనే ప్రకటించాలని కూడా ఈ టెలిగ్రాముతో శ్రీ మొదలియార్ కోరారు.

కార్యసమితి కోయంబత్తూరు వచ్చినప్పుడు కన్నపభూపతి మొదలియారు కూడా పాల్గొన్నారు

శ్రీ రామస్వామి నాయకర్ పై సోదరుని కుమారుని దావా

మద్రాసు ఆగస్టు 24—

ద్రావిడకజగం నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ ఆయన భార్య శ్రీమతి మణిఅమ్మయ్యార్ మీద శ్రీ ఇ వి కె సంపత్ శ్రీ రామస్వామినాయకర్ సోదరుని కుమారుడు నేడు ఇండియన్ పీనల్‌కోడ్ 500 సెక్షన్ ప్రకారం పరువు నష్టానికి దావావేశారు

జూలై 18 వ తేదీన విడుతలై పత్రికలో శ్రీ రామస్వామినాయకర్ సంతకంతో ప్రచురించబడిన ప్రకటనలో శ్రీ సంపత్‌ను కల్తుపుగా శ్రీ నాయకర్ చేర్చాలని కొందరు ప్రయత్నిస్తున్నారని వ్రాశారు

దానిని వ్రాసినందుకు శ్రీ రామస్వామినాయకర్ మీద, దానిని ప్రచురించినందుకు విడుతలై పత్రిక పబ్లిషర్ శ్రీమతి మణిఅమ్మయ్యార్ మీదను సంపత్ నేడు దావా దాఖలుచేశారు

పదివేలరూపాయల నష్టపరిహారం

ప్రభుత్వానికి నోటీసు

తిరుపతి ఆగస్టు 24—

శ్రీ మారంపూడి శ్రీ హరిరావుగారు (కాకినాడ) క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 80 వ సెక్షన్ క్రింద పదివేల రూపాయలు నష్టపరిహారం కోరుతూ మద్రాసు ప్రభుత్వానికి చిత్తూరుజిల్లా కలెక్టరు చిత్తూరుజిల్లాలోని సబ్ డివిజనల్ అధికారులకు నోటీసు యిచ్చారు

ప్రభుత్వం తమ్ము కమ్యూనిస్టుగా నిర్బంధించటానికి ఎన్నుకొనినందుకు తమ్ము అక్రమంగా నిర్బంధంలో వుంచినందుకు తనపై క్రిమినల్ కేసు మోపి విచారణ జరపకుండా కాలం గడుపుతున్నందుకు శ్రీ హరిరావుగారు నష్టపరిహారం కోరారు

రైలుక్రిందపడి టిక్కెట్టు చెకింగ్ ఇన్‌స్పెక్టర్ మరణం

ఏలూరు ఆగస్టు 23—

నిన్న మధ్యాహ్నం వాల్తేర్ ప్యాసింజర్ (నెం 9 డౌన్) రైలుబండిలో డ్యూటీచేస్తున్న శ్రీ కె కోదండరామన్ (టిక్కెట్టు చెకింగ్ ఇన్‌స్పెక్టర్) ఏలూరు స్టేషన్ ప్లాటుఫారంమీద నడుస్తున్న బండిలోనుంచి ప్రమాదవశాత్తు జారి పట్టాలకు ప్లాటుఫారమునకు మధ్య పడిపోయారు అతనికాళ్ళు రెండు తెగిపోయినవి వెంటనే అతనను ప్రభుత్వం హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రికి తీసుకుపోయారు ఆయన అక్కడ మరణించారు గతరాత్రి మద్రాసు మెయిలులో ఆయన శవాన్ని మద్రాసుకి తీసుకొని పోయినారు

ఏలూరు తాలూకాలో ధాన్యసేకరణ

ఏలూరు ఆగస్టు 23—

ఆగస్టు 18 వ తారీఖున సివిల్ సప్లయిస్ కమిషనర్ శ్రీ వి కె విజయరాఘవన్ అహారశాఖ డైరెక్టర్ శ్రీ ఆదుకూదలంగార్లు ఏలూరుకు వచ్చి గత రెండువారాలలో 783 బస్తాల ధాన్యం ఏలూరు తాలూకాలో సేకరించినట్లు అధికారులవల్ల తెలియవచ్చినది

ఈ సందర్భంలోనే విచారించగా ఏలూరు తాలూకాకు నిర్ణయించిన 88000 బస్తాల ధాన్యంపుకోటాను ఇదివరకే ఏలూరు తాలూకా పూర్తిచేసినదనికూడా తెలియవచ్చినది

పశ్చిమగోదావరిజిల్లాలో కలరా

ఏలూరు ఆగస్టు 23—

పశ్చిమ గోదావరిజిల్లాలో కలరా వ్యాధి బాగా ప్రబలుతున్నట్లు జిల్లా హెల్త్ ఆఫీసర్ శ్రీ ఆ వాలయ్యపంతులుగారివల్ల తెలియవచ్చినది ఆగస్టు 20 వ తేదీతో అంతమయ్యేవారంలో జిల్లాలో 25 గ్రామాలలో 70 మందికి కలరా తగిలింది వారిలో 33 మంది చనిపోయినారు అంతకు ముందువారంలో 49 గ్రామాలలో 136 గురికి కలరా తగిలిందని వారిలో 61 మంది చనిపోయినారు

ఉద్యోగులు

మద్రాసు ఆగస్టు 24—

సెలవునుంచి తిరిగి రాగానే శ్రీ యస్ కృష్ణమూర్తిగారు ఎక్సైజు సప్లయిస్ డిపార్టుమెంట్ అసిస్టెంట్ సెక్రటరీగా తిరిగి నియమించబడినారు

కో ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ వి కృష్ణయ్య ... ఆగస్టు 13 వ తేదీనుంచి మూడు నెలలపాటు సెలవుపై వెళ్ళడానికి అనుమతి ఇవ్వబడింది

తెలుగునాడు

యలమంచిలి

యలమంచిలి తాలూకా రైతు సమావేశం ఆగష్టు 22 వ తేదీని తాలూకా కచ్చేరిలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ అధ్యక్షతను జరిగింది సభకు జిల్లాలోని ఇంజనీర్ డెవిజనల్ అసిస్టెంటు ఇంజనీరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ యలమంచిలి అనకాపల్లి చోడవరం నియోజకవర్గాల శాసన సభ్యులు జిల్లా కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు తాలూకాలో ముఖ్యులు ఈ నాందారు రైతులు పెక్కుమంది హాజరైనారు తాలూకాలో ప్రవహిస్తున్న శారద వరహానదుల కాలువ కాల్వలు మరమ్మతులు లేక పనికితవులు ఎక్కువేనందున యింతవరకు భూములు సాగుచేయబడక పోయినవి అకుమళ్లు ఎండిపోవుచున్నవని తక్షణమే తగుచర్య తీసుకోవలసిందని కోరుతూ పలువురు ప్రసంగించారు రైతుల ఇబ్బందులను తగువిధంగా తొలగించగలనని కలెక్టర్ ఇంజనీరు తెలియజేశారు

బందరు

ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద మండలి గత వార్షిక సమావేశంలో చెయ్యబడ్డ తీర్మానం ప్రకారం బందరు పరిసరగ్రామాలలో ఉచితంగా సంచార వైద్యశాలలు నెలకొల్పబడినవి రాష్ట్ర మండలి అధ్యక్షులు శ్రీ అగ్నిహోత్రం విజయసారధి ఆచార్యులుగారి అధ్వర్యాన బందరు ఎరాసుపేటలో ఆయుర్వేద వైద్యులకు మూడు నెలకాలం పునశ్చరణ తరగతులు ఏర్పాటు చెయ్యబడ్డవి వీటవకు 30 మంది చొప్పున విద్యార్థులు తీసుకోబడుతారు వచ్చే సంవత్సరం మండలికి 25 సంవత్సరాలు పూర్తి అవుతవి రజతోత్సవం కూడా బందరులో వచ్చే ఫిబ్రవరిలో జరపడానికి దేశీయ ఆయుర్వేదవైద్య ప్రదర్శనం ఏర్పాటు చెయ్యడానికి మండలి అధ్యక్షులు మీదు ఇంగా పనిచేస్తున్నారు

నూజివీడు

ఇటీవల జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచేసిన అక్కినేని అయ్యకరాయుల్లు కొల్లేల్ అబ్బాపతి విజయానికై ప్రచారకార్యక్రమాన్ని నిర్ణయించడం నిమిత్తం 19 వ తేదీ సాయంకాలం పిర్కా కాంగ్రెసువారల సమావేశం జరిగింది దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులుగారి ఆత్మశాంతికై ప్రార్థనచేసినపిమ్మట సభ జరిగినది తాలూకా పట్టణ కాంగ్రెసు సంఘాల యాజమాన్యాన వుదుకుగా ప్రచారకార్యక్రమం నిర్వహించడానికి ఒక ప్రణాళికను తయారుచేశారు

బాపట్ల

18 వ తేదీ వుదయం శ్రీ చిత్తూరు వి నాగయ్యగారు బాపట్ల జాతీయ కళామందిర్ భవనానికి శంకు స్థాపన మహోత్సవం జరిపారు శ్రీయుతులు నాగయ్య స్థానం నరసింహారావు అయ్యంకి తాండవ కృష్ణగార్లను మోటారుకారులో మంగళ వాద్య సమేతముగ ఊరేగించారు సాయంకాలం బాపట్ల చిత్రకళా మందిరంలో జాతీయ కళామందిర్ వారి నాలవ వార్షికోత్సవం జరిగింది శ్రీ స్థానం నరసింహారావుగారు సభకు అధ్యక్షత వహించారు శ్రీ వేలవూరి సుబ్బారావు పంతులుగారు కార్యక్రమాన్ని ప్రారంభించారు శ్రీ చిత్తూరు నాగయ్యగారు మాట్లాడుతూ ప్రతికేంద్రంలోను కళాకేంద్రములు స్థాపించాలన్నారు శ్రీ అయ్యంకి తాండవ కృష్ణగారు నాట్యమును గూర్చి ఉపన్యసించారు శ్రీ కే వి శర్మగారు సాంవత్సరిక నివేదికను సమర్పించారు పిమ్మట జాతీయ కళామందిర్ వారు సోమంచియజ్ఞన్న శాస్త్రిగారు రచించిన "విశ్వం పెంచి వడ్లమూడి సీతారామారావుగారు వ్రాసిన విజాయితి అనే ఏకాంక నాటకలను ప్రదర్శించారు శ్రీ రామచంద్ర కాశ్యప్‌గారి వందనముతో సభ ముగిసింది శ్రీ కె వి శర్మగారు అతిథులకు విందును అల్పాహార విందుచేశారు

అనకాపల్లి

ఇటీవల ఇక్కడి గాంధీ ఆశ్రమంలో జరిగిన విశాఖజిల్లా కాంగ్రెసు కాంగ్రెసు అనుబంధ సంస్థల కార్యకర్తల సమావేశంలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్యరంగాగారు ఉపన్యసిస్తూ జాతీయ అంతర్జాతీయ ఆర్థిక రాజకీయ పరిస్థితులను వివరించారు కాంగ్రెస్ పట్ల నెహ్రూ పటేల్ నాయకత్వంపట్ల సంపూర్ణ విశ్వాసంకలిగి దౌర్జన్యశక్తులు సమూలంగా దేశానికి హానికలుగచెయ్యకుండా సంకల్పించినవారి ప్రయత్నాలను నిరోధించవలసిందిగా ఆయన హెచ్చరించారు సమావేశంలో 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు

నిడదవోలు

19వ తేదీని నిడదవోలు గోరి శంకరవిలాస హాలులో ఫిర్కా కాంగ్రెసు ఎన్నికలకార్యాలయానికి ప్రారంభోత్సవం జరిగింది ఈ సందర్భంలో సాయంత్రం శ్రీ కొమ్మరాజు వెంకట నరసింహారావు అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది శ్రీ అత్తూరి అమ్మిరాజుగారు జనాబ్ అహమదుల్లాఖాన్, అబ్దుల్ సత్తారు సాహెబ్‌లు ఉపన్యసించారు

తమిరిశగ్రామంపై పోలీసుల దాడి

గుడివాడ తాలూకా కాంగ్రెసు అధ్యక్షుని నిరసన

గుడివాడ అగస్టు 21—

గుడివాడ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొమ్మినేని లింగయ్యగారు ఈనెల 17 వ తేదీన తమిరిశ వెళ్ళి ఆ గ్రామంపై ఇటీవలజరిగిన పోలీసుల దాడినిగురించి విచారించి క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:—

"గుడివాడ తాలూకా తమిరిశ గ్రామంపై ఈ నెల 5 వ తేదీన గుడివాడ పోలీసులు దాడిచేసి కొందరు కమ్యూనిస్టుల ఇండ్లను సోదాచేశారు సదరు కమ్యూనిస్టుల యిండ్లతోపాటు దేశంకోసం ప్రాణార్పించిన కుటుంబానికి చెందిన కోనేరు రఘురామయ్యగారి యింటిపైకూడా దాడి జరిపి 2 000 రూపాయల విలువగల సామగ్రిని విరగగొట్టారు ఒకటిన్నర వరహా బంగారం 40 రూపాయలు రొక్కం తీసుకొని వెళ్లారు

రఘురామయ్యగారి భార్య అన్నగారు పదినెలలుగా జైలుకు వెళ్ళవద్దారు అనారోగ్య కారణంగా అన్నగారు పదినెలల భార్య మరణించారు అప్పటినుంచి రఘురామయ్యగారు కాంగ్రెస్ భక్తుడుగా వుంటూ సేవచేస్తున్నారు ప్రస్తుతం గుడివాడ తాలూకా రైతు కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తున్నారు అట్టి కుటుంబంమీద పోలీసు దాడి జరపడం ఎంత న్యాయమో ఏ కారణంచేత దాడి జరపవలసి వచ్చిందో విచారించవలసిన అవసరం

దేశంకోసం ప్రాణార్పించిన కాంగ్రెసువారి కుటుంబాలమీదకూడా పోలీసు వారు విచక్షణ రహితంగా దాడిచేయడం చాలా శోచనీయం ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ సంస్థకు కూడా పెద్ద కళంకమని చెప్పకతప్పదు సదరు రఘురామయ్యగారి యింటిలో సామానుకూడి విరగ్గొట్టబోయినారు ఇది కాంగ్రెస్ కొరకు ప్రాణార్పించిన కుటుంబమునకు సమర్పించిన బహుమానమా అని వీరు కార్యాలను చూసి కాంగ్రెస్ వాదులందరికి సిగ్గుచేటు ఇట్టి సంఘటనలు కాంగ్రెసు సంస్థపట్ల హేయభావం ప్రజలలో కలిగించడమే గాక కమ్యూనిస్టుపార్టీ బలం కలిగించడానికి దోహదమిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి దాడులకు దారితీసినవారిని తగువిధంగా శిక్షించి వారిపై చర్యతీసుకొని సదరు రఘురామయ్యగారికి కలిగిన నష్టాన్ని ఇప్పించి తిరిగి ఇట్టి సంఘటనలు జరగకుండా చూడవలసిందిగా కోరుతున్నాను"

వెలివోలు సంఘటన

కేసు విచారణ ప్రారంభం

బందరు అగస్టు 23—

వెలివోలుపై కమ్యూనిస్టులు దాడిచేసిన సందర్భంలో కమ్యూనిస్టులపై పెట్టబడ్డ కేసు విచారణ నిన్న బందర్ స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ జి వి కలంకరిరావుగారివద్ద ప్రారంభమైంది నిందితులలో 78 మందిపై కేసుసాగుతున్నది ఇంకా దాదాపు 16 మంది పట్టుపడవలసివున్నారు

ప్రాసిక్యూషన్ పక్షన 150 మంది సాక్షులున్నారు శ్రీ వి కనకవానయ్య చౌదరి (అసిస్టెంట పబ్లిక్ ప్రాసిక్యూటర్) గారు ప్రాసిక్యూషన్ నడుపుతున్నారు నిందితుల పక్షాన దాదాపు 21 మంది న్యాయవాదులు హాజరుఅవుతున్నారు

జూపూడి కమ్యూనిస్టులకేసు విచారణ

తెనాలి అగస్టు 23—

తెనాలి సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ జి రామమూర్తిగారివద్ద జూపూడి కమ్యూనిస్టులకేసు విచారణ 19 వ తేదీని ప్రారంభమైంది కేసులో 99 మంది ముద్దాయిలపై ఇండియన్ పీనల్‌కోడ్ 147 148 149 307 323 332 397 సెక్షన్‌ల క్రింద చార్జీలు మోపబడినవి

ప్రాసిక్యూషన్‌ను శ్రీ జి చౌదరి (పబ్లిక్ ప్రాసిక్యూటర్) శ్రీ వి నరసింహారావు (అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్) శ్రీ వేణుగోపాలమొదలియార్ (పోలీసు డిప్యూటీ సూపరెంటెండెంటు) శ్రీ సీతారామయ్య (సర్కిల్ ఇన్‌స్పెక్టర్)గార్లు నడుపుతున్నారు

ముద్దాయిల తరపున శ్రీ యస్ వి యల్ నరసింహం శ్రీ మన్నవ నరసింహారావు శ్రీ వి వి సుబ్బారావు శ్రీ వి యస్ రావు శ్రీ యస్ వీరబాబు శ్రీ శేషాద్రి శ్రీ గోపాలరావుచౌదరి శ్రీ ఎ గోపాలకృష్ణమూర్తిగారు వాదిస్తున్నారు 19, 20 తేదీలలో కొంతమంది సాక్షుల విచారించారు

తెనాలి మునిసిపల్ ఎన్నికలు

నామినేషన్‌లు దాఖలు చెయ్యవలసిన తేదీల మార్పు

తెనాలి అగస్టు 22—

మద్రాసు ప్రభుత్వంవారిని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి తెనాలి మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికల నామినేషన్లు వాయిదా వెయ్యవలసిందిగా రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి చేసిన విజ్ఞప్తి ననుసరించి ప్రభుత్వం వారు తాజాగా చేసిన ఉత్తరువు ప్రకారం నామినేషన్ తేదీలు అగస్టు 31 సెప్టెంబర్ 1 2 తేదీలకు పరిశీలన సెప్టెంబర్ 3 వ తేదీకి నిర్ణయించబడ్డవి

ఇదివరలో ప్రకటించబడిన అగస్టు 24 25 26 తేదీలు రద్దుచెయ్యబడినట్లు ప్రకటించబడింది ఎన్నికలు మాత్రమిదివరలో ప్రకటించబడ్డట్లు సెప్టెంబర్ 15 వ తేదీనే జరుగుతవి

యలమంచిలి పంచాయితీబోర్డు అధ్యక్షుని ఎన్నిక

యలమంచిలి అగస్టు 22—

యలమంచిలి పంచాయితీ బోర్డు అధ్యక్షుడుగా పనిచేస్తున్న శ్రీ ఓరుగంటి సోమసుందరంగారు తమపదవికి రాజీనామా యిచ్చిన కారణంగా ఖాళీ అయిన అధ్యక్ష స్థానానికి నేటి వుదయం శ్రీ సూరిసెట్టి సత్యనారాయణగారి అధ్వర్యాన జరిగిన బోర్డుసమావేశంలో శ్రీ బత్తి సూర్యారావు (అడ్వొకేటు) గారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు

గుంటూరు జిల్లాబోర్డు కాంగ్రెసు అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

తెనాలి అగస్టు 22—

గుంటూరు జిల్లాబోర్డు కాంగ్రెస్ అభ్యర్థులు 19 వ తేదీన తెనాలిలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశమై ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్ణయించుకొన్నట్లు తెలుస్తున్నది.

తమ్మిలేరు ప్రాజెక్టు నిర్మాణం

ఏలూరులో ప్రత్యేకశాఖ స్థాపన

ఏలూరు అగస్టు 21—

పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి తాలూకా లోని తమ్మిలేరు ప్రాజెక్టును పరిశీలించడానికై మద్రాసు ప్రభుత్వ పబ్లిక్‌వర్క్సు శాఖ సబ్‌డివిజన్‌ను స్థాపించారు

ఈ ప్రాజెక్టు ప్రకారం తమ్మిలేరుకు యరవలి గ్రామంవద్ద అడ్డకట్టకట్టి ఒక రిజర్వాయర్ ఏర్పాటుచేసి నీళ్ళను నిలువచేయడానికి అంచన జరుగుతున్నది ఈ విధంగా నిలువచేసిననీళ్ళతో చింతలపూడి తాలూకాలో సుమారు 15 000 యకరాల భూములు సాగు కింద తీసుకొనిరావచ్చునని అంచనా వెయ్యబడింది

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 40 లక్షల రూపాయలు ఖర్చు అగునని అంచనా వేయబడింది అనుమానంగా ఈ ప్రాజెక్టు పరిశీలన కార్యక్రమం పూర్తి కావచ్చునని తెలుస్తున్నది.

"కమ్యూనిస్టులను ప్రజలు పోలీసులకు అప్పగించాలి"

తూర్పుగోదావరిజిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షుని హెచ్చరిక

రాజమండ్రి అగస్టు 22—

"కమ్యూనిస్టులపైదాడి జరుపుతున్న సందర్భంలో పోలీసువారు కమ్యూనిస్టులతో సంబంధంలేని అమాయక ప్రజలనుకూడా బాధిస్తున్నారని తెలియచేస్తూ యువజన కాంగ్రెస్ కార్యాలయాలకు వస్తున్న ఉత్తరాలకు కొందరు ప్రజలు చేస్తున్న ఫిర్యాదులకు నా సమాధాన మేమిటంటే కొన్ని చోట్ల పొదలలో దాక్కొని పోతున్నప్పుడు దానిక్రింద రాళ్ల రప్పలతో మంచినస్తున్నపుడుకూడా ఒకప్పుడు సరిగా పోవటం కష్టసాధ్యం" అని నిన్న సాయంకాలం కాంపేట దేవాలయంవద్ద కాంపేట యువజన కాంగ్రెస్ పునర్నిర్మాణం జరిగిన సందర్భంలో ఏర్పాటుచేసిన బహిరంగసభకు అధ్యక్షత వహించిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ముద్దూరి సోమసుందరరావుగారు అభ్యర్థించారు

ఆయా ప్రాంతాలలోని కమ్యూనిస్టుల హింసాత్మక కర్మలను అణచడానికి తీవ్రంగా కృషిచేస్తున్న పోలీసువారికి అన్నట ప్రజలు సాయపడినయెడల ఎటి గందరగోళానికి తావే వుండదని ఆయన అన్నారు, ఇటీవల ఏదిస్తగ్రామం మునసబును నిజపున నరికి అంతటి ఘాతుక కృత్యానికి కమ్యూనిస్టులు ఒడిగట్టినప్పుడు పొరుగునవారు నసేమమత ఉందావుంటే వస్తే ఈ దేశంలో ప్రజలు శాంతిగా వుండడం పోలీసువారు ఆ వాతావరణాన్ని చక్కచేస్తారు కొన్ని పరిస్థితులలో తీవ్ర నిదానాన్ని అనుసరించవలసి వస్తుంది అట్టి వాతావరణం సృష్టించకుండా వుండేటట్లు చెయ్యవలసిన బాధ్యత ప్రజలమీద ఉన్నదని మన మందరం గుర్తించాలని చెప్పారు

శ్రీయుతులు కాకరాల కామేశ్వరరావు భాయపూడి రామకృష్ణారావు పిరవ కన్నయ్యారెడ్డి టి కె వి నరసింహారావుగార్లు మొదలగు యువకులు మాట్లాడారు వారు కమ్యూనిస్టులకు పోలీసుల అవసరంలేకుండా ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు

శ్రీ కనకం అప్పలస్వామిగారు కథతట మాట్లాడుతూ అగస్టు 10వ తేదీని కమ్యూనిస్టులు తలపెట్టిన కార్యక్రమాన్ని వివరిస్తూ ఒక కరపత్రాన్ని ప్రకటించారని తెలియజేశారు పోలీసు స్టేషన్‌లమీద దాడి జరపాలని కాంగ్రెసువారు ఒంటరిగా కనబడితే వారిని హత్యచెయ్యాలని ఎల్లప్పుడూ ప్రతి కమ్యూనిస్టు పొడవుకు కారం దగ్గర వుంచుకోవాలని కరపత్రంలో వివరించబడ్డదన్నారు

ఇత్తడి కార్మికుల అల్యూమినం కార్మికుల జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లో చేరుతున్నందుకు తమ ఉత్సాహాన్ని కనబరుస్తున్నందుకు వారిని ఆయన అభినందించారు

ఈ తాలూకా కాంగ్రెసు పక్షిస్తూ, కార్యకర్తల అభిమానుల అత్యవసర సమావేశం దుళ్ళపల్లి గ్రామంలో ఈ నెల 28 వ తేదీని పగలు 12 గంటలకు జరుగుతుంది

వయోజన విద్యకు తరగతులు

ఉన్నత పాఠశాలలలో అక్టోబర్ నెలనుంచి నడపడానికి ఏర్పాట్లు

తిరుపతి అగస్టు 22—

రాష్ట్రవిద్యా సలహాసంఘంవారు గత మార్చి నెలలో చెన్నపురిలో సమావేశమై రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలలవారు హైస్కూల్ ఎలిమెంటరీ యూనిట్‌లవారు వయోజన విద్యకుగాను తరగతులను నడపడానికి ఏర్పాటు చెయ్యవచ్చు నని సూచించారు

విద్యా శాఖాధికారులుకూడా ఈ విషయమై తమ ఆమోదన చెయ్యవలసిందని విద్యా శాఖాధికారులను కోరారు ఈ విషయమై వెంటనే చర్యతీసుకొని అక్టోబర్ నెలలో తరగతులు ప్రారంభించడానికి ఏర్పాట్లు చెయ్యవలసిందని యాచించారు

ఇండియా లంకల రెండింటికి స్వాతంత్ర్యం సిద్ధించడంచేత లోగడ ఈ రెండు దేశాల మధ్య వున్న సంబంధ బాంధవ్యాలకు ప్రోత్సాహం ... బౌద్ధ సంస్కృతి ఎనుకుద్దం ఇందుకు అని కృషి చేయాలని లంక రాయబారి ... మంగళవారం ... దిగిన ప్రముఖ డి ఫాన్ సేర అన్నారు

రేడియో

(శుక్రవారం, ఆగస్టు 26)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 7 0 గంటలకు తెలుగున వార్తలు; 7 15 రికార్డులు; 7 30 వీణ: టి లక్ష్మీనారాయణరావు 8 15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా-గ్యాలరావు శ్రవణం 8 30 పాట: పి చెల్లప్ప

మధ్యాహ్నం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; 1 0 గంటలకు రికార్డులు; 1-40 రికార్డులు; 1 50 తెలుగున వార్తలు; 2 0 గంటలకు రికార్డులు; 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు; 4 0 గంటలకు ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సాయంత్రం 5 30 సితార్: కె కనకరావు 6 10 నాదిక ప్రకటనలు; వాతావరణం; 6 20 రికార్డులు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7 0 గంటలకు తెలుగున వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7 30 రికార్డులు; 7 45 సహకార విధాన సౌకర్యసాధన: ప్రసంగం: ఎస్ సత్యనారాయణ 8 0 గంటలకు వీణ: టి లక్ష్మీనారాయణ 8 30 పాట: పి చెల్లప్ప 9 15 పాండవ సందేశం: హరికథా కాలక్షేపం: సైదారావు భాగవతార్ 10 0 గంటలకు ప్రసార సమాప్తి

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7 30 ఖురాన్ కలాముల్లా అనువాదంతో 7 45 నయాజ్ 7 55 స్థానిక వార్తలు; 8 20 పాట: ఓలేటి వెంకటేశ్వర్లు 8 40 పాట: డి శ్యామల 8 50 వార్తలు; 9 15 పిల్లల కార్యక్రమం 10 45 మహిళల కార్యక్రమం

మధ్యాహ్నం 12 30 పాట: మహ్మద్ గౌస్ అండ్ పార్టీ 12 45 హిందూ వీరో ప్రసంగం; 12 50 వార్తలు; 1 0 గంటకు పాట: డి శ్యామల 1 25 తెలుగులో ప్రసంగం; 1 30 వార్తలు 1 40 (రికార్డులు); 1 50 వార్తలు

సాయంత్రం 5.0 గంటలకు పాట: రామ్ లక్ష్మీబాయి 5 15 పాట: అలిదరణా 5 25 పాట: అహ్మద్ గౌస్ అండ్ పార్టీ, 5 40 పాట: రామ్ లక్ష్మీబాయి 5 55 స్థానిక వార్తలు; 6 30 తెలుగు కార్యక్రమం; 7 45 ప్రజాస్వామికం: తెలుగులో ప్రసంగం; 7 55 పాట: అనిక్కిరణా 8 0 గంటలకు వార్తలు; 8 30 పాట: రామ్ లక్ష్మీబాయి 8 45 పాట: మహ్మద్‌గౌస్ అండ్ పార్టీ, 9 0 గంటలకు వార్తలు; 9 15 పాట: అనిక్కిరణా 9 20 పాట: రామ్ లక్ష్మీబాయి 9 40 స్థానిక వార్తలు; 9 55 పాట: ఓలేటి వెంకటేశ్వర్లు 10 25 పాట డి శ్యామల, 10 45 పాట ఓలేటి వెంకటేశ్వర్లు;

మద్రాసు

211 8 31 28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7-30 పాట; కె రత్నాంబాళ్ 8-15 రికార్డులు

211 8 41 32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు; 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 30 పాశ్చాత్య సంగీతం: (రికార్డులు); 5 30 పాట: బాలా పద్మనాభన్ 6 10 సాయిక ప్రకటనలు, వాతావరణం వాణిజ్య వార్తలు; 6 20 పాట: టి వి జయరామన్ 7 30 రికార్డులు; 7 45 ఆంధ్ర సమ్మేళనం 8 0 గంటలకు వంపానాదం చారిత్రాత్మక రూపకం రచన: శ్రీ 8 30 గోటువాద్యం: ఎ నారాయణయ్యర్

41 32 మీటర్లలో ఉదయం 6 0 గంటలకు తెలుగున వార్తలు; 7 15 రికార్డులు; 8.30 క్లారనెట్: వి నాగేంద్రన్

31 78 మీటర్లలో మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; 1 50 తెలుగున వార్తలు: 2 గంటలకు సమాచారం: నిలయవిద్వాంసుడు; 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు; 2 45 రికార్డులు; 4 0 గంటలకు ప్రాథమిక విద్యార్థులకు

60 98 మీటర్లలో సాయంత్రం 6 20 రికార్డులు; 6 30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 గంటలకు తెలుగున వార్తలు; 7 15 గ్రామస్థుల కార్యక్రమం; 9 30 శ్రోతలు కోరిన పాటలు; (రికార్డులు); 10 0 గంటలకు భాగవతం ప్రయాగ నరసింహశాస్త్రి, 10.30 ప్రసార సమాప్తి

వివాహమహోత్సవాలు

(మన విలేకరి)

బందరు ఆగస్టు 23—

డాక్టర్ మరగంటి శేషాచార్యులుగారు తమ పెద్దకుమారై చిరంజీవి సౌభాగ్యవతి సౌభాగ్యవల్లి (బి యస్ సి యం బి బి యస్) ని శ్రీ ఎన్ కె ఆచార్య (బి ఏ ఎల్ ఎల్ బి) గారికి ఇచ్చి గొడుగుపేటలోని స్వగృహంలో వివాహం చేశారు

వరుడు శ్రీ నల్లంతీఘల్ నరసింహాచార్యులుగారి కుమారుడు బొంబాయి నుంచి వెలువడే ఆంగ్ల వార పత్రిక "ఫోరం" లో సహాయసంపాదకులుగా పనిచేస్తున్నారు

"ఫోరం" సంపాదకులు అల్లా దంపతులు టారిఫ్‌బోర్డు ప్రెసిడెంట్ శ్రీ బి వి నారాయణస్వామి నాయుడుగారు మద్రాసు ఎడ్జి జనరల్ కర్నల్ కె వి రమణారావుగారు మున్నగు ప్రముఖులు వధూవరులకు తమ శుభాకాంక్షలు తెల్పియున్నారు

మదనపల్లి ఆగస్టు 22—

మదనపల్లి కోపరేటివ్ టౌన్ బ్యాంకి సెక్రటరి శ్రీ ఎస్ వెంకోబారావుగారు తమ చెల్లెలు సౌభాగ్యవతి నాగమ్మను కందుకూరు శ్రీ హెచ్ శ్రీనివాసరావుగారి మనుమడు హెచ్ కె నాయుడేసమూర్తికి యిచ్చి వివాహం చేశారు

మద్రాసు ఆగస్టు 24—

మన విశేష శాఖా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు ఏలూరునుంచి తిరిగివచ్చారు

ఫ్రెంచి ఇండియా తరఫున పారిస్‌కు వెళ్ళిన రాయబారుల వర్గానికి నాయకులైన మున్సూర్ గౌబర్ట్ నేడు కారులో ఇక్కడినుంచి పుదుచ్చేరి వెళ్ళారు

ఏ పిల్లలకు కొత్త సౌఖ్యము

తెలిసిగల తల్లిదండ్రులకు తమ పిల్లలకు ఎలా సుఖోత్సాహం ఉండాలో తెలుసు తమ పిల్లల కాళ్ళకు ఫ్లెక్స్ షూస్ అవసరమని తెలుసు గట్టిది అయినా మెత్తని తేలికని రోజు తేదీ ట్రిప్ అడుగు గలది అందమయిన రంగుల రోజు నడుపు తెలుపు రోజు గడుపు వెంటనే ఫ్లెక్స్ తీసుకవచ్చ మానండి మంచిది తీసికోండి ఫ్లెక్స్ కొనండి

ఆంస్ట్రాంగ్-కెర్ డైరెక్టు కపుల్డ్ పంపుసెట్టులు

డైరెక్టు కపుల్డ్ పంపుసెట్టులు

5 హెచ్ పి ఇంజన్ డైరెక్టుగా 6" × 6 పంపుతో జోడించబడినది

8 హెచ్ పి ఇంజన్ డైరెక్టుగా 8 × 8" పంపుతో జోడించబడినది

డెలివరి (యథాస్థానం) యివ్వబడును

వెంటనే రూ 500/ అడ్వాన్సుగా పంపి రిజర్వు చేసికొనండి



ఏజంట్లు: కె. యస్. శివజీ & కో., 178/179 బ్రాడ్వే ,, మద్రాసు

గమనిక: మేము గ్రామాలలో యీ ఇంజనులు పెట్టించెదము ఒరిజినల్ విడిభాగములు మావద్ద తీసికొనే వద్దకొత్తే మా సర్వీసుకూడా అందించుదుము

"స్వాన్ బ్రాండ్" నెయ్యి

కాశీ పెన్నసు రసాయన శాస్త్రరీత్యా పరీక్షింపి పరిశుభ్రమైన పద్ధతులతో కాచి తయారుచేసిన నెయ్యి అన్ని సైజుల టిన్నులలో దొరకును

తయారు చేయువారు

ది ఇండియా క్యానింగు యిండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ

రెడీపాకుకు యీ క్రిందివారిని కలిసికొనుడు

సి యస్ ఆర్ రావు 275 లింగిచెట్టి వీధి, మద్రాసు—1

కేశవర్ధని ఆ 14; షాంపూ ఆ 14 అంతట డీలర్లవద్ద లభిస్తాయి లేక సౌత్ ఇండియా కెమికల్స్ క్రాస్‌కట్ రోడ్ కోయంబత్తూరుకు వ్రాయండి

ప్రకృతి వైద్యము

వలహా కావలసినవారు డా॥ పువ్వా వెంకటామయ్య శివశంకరపురం బకింగ్‌హామ్‌పేట పో॥ విజయవాడకు వ్రాయండి

అద్భుత నిదర్శన జ్యోతిషం

మీరు పుట్టినతేది టైము పంపిన మీ సంపూర్ణ జీవిత ఫలితం గ్రంథ ప్రమాణంతో వ్రాసి పంపెదము ధర్మం 2 00 వి పి ఖర్చులు వేరు జ్యోతిష నిలయం కోట పి ఓ కోటిపల్లి (తూ గో జిల్లా)

"ఆహారసమస్యా పరిష్కారానికి రైతు బాధ్యత వహించాలి"

—ఆచార్య యన్. జి. రంగా ఉద్బోధ

బారువ అగస్టు 23—

ఇక్కడ స్వాతంత్ర్యదిన వార్షికోత్సవం జరిగిన నాటికి స్వర్గీయ శ్రీ పుల్లెల శ్యామసుందరరావుగారి శిలావిగ్రహం ప్రతిష్ఠాపన చెయ్యడానికి బారువ పంచాయితీకోర్టు ఆఫీసులో శ్రీ గౌతు లచ్చన్న (యం యల్ ఏ) గారి చిత్రపటాన్ని ఆవిష్కరించడానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు ఆచార్య రంగాగారు యిక్కడికి వచ్చారు

ఉదయం 8 గంటలకు ఊరేగింపు జరిగినది శ్రీయుతులు గౌతులచ్చన్న శ్రీపూనారాయణదాసు కొత్తపల్లి పున్నయ్య, పుష్పాదరంగదాసు శ్రీపుదాస హరిహరరావు అబ్దుల్ రహ్మన్‌ఖాన్ సింధిరి రామస్వామి కెంది అప్పలనూరి కిల్లి అప్పలనాయుడు కొర్ల హరిశ్చన్ద్రచౌదరి పేడద శెట్టి నరసింహమూర్తిగార్లు మున్నగు కాంగ్రెసు ప్రముఖులు ఊరేగింపులో పాల్గొని ప్రతివీధిలో పతాకోత్సవం జరిపారు హరిజనపేటలను సందర్శించారు పాకీ వీధిని శ్రీ లచ్చన్నగారు మరి కొందరు ప్రముఖులు పరిశుభ్రం చేశారు

9 గంటలకు విద్యార్థులకు ఆటల పోటీలు జరపబడినవి మధ్యాహ్నం 2 గంటలకు ఏర్పాటు చెయ్యబడిన కాంగ్రెసు సేవకుల సమావేశంలో ఆచార్య రంగా ఉపన్యసిస్తూ ప్రస్తుత దేశపరిస్థితులనుచూచి కాంగ్రెసు సేవకులు నిరుత్సాహపడటం తగదన్నారు కాంగ్రెసువారు తమలోతమకు పరస్పరం ప్రేమాభిమానాలున్నపుడంతే నిరుత్సాహం వుండదన్నారు అధికారులతో నిమిత్తంలేకుండా సేవయే పరమావధిగా భావించాలని సన్నిహితప్పారు సేవాతత్పరతలేనివారు పదవులలో వుండడంవల్ల కాంగ్రెసుకు చెడ్డపేరువావడం అందువల్ల ప్రజల మధ్య విశ్వమా తిరుగుచుంటే క్రిందిసేవకులలో నిరుత్సాహం కలగడం సంభవిస్తున్నదన్నారు ఎప్పుడు కొత్తసేవకులు తయారు అవుతుండాలన్నారు.

అనవసరమైన విమర్శలతో కాంగ్రెసువారు తమ్ముతాము అగౌరవ పరచుకోవద్దని హెచ్చరించారు

ఆచార్యరంగాగారు ఈసందర్భంలో ఇంకా క్రింది విధంగా వివరించారు:

ప్రజాసేవకులకు జీవనోపాధి కల్పాలి అనేది పెద్దసమస్యగా వున్నది గోఖలే మహాశయుడు సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటి అనే సంస్థను స్థాపించినప్పుడు గౌరవ వృత్తిని గూర్చి ఆలోచించి ప్రతి ఒక్క సేవకునకు నెలకు 75 రూపాయలు జీతమిస్తూ వారి పోషణ పిల్లల చదువులకు ఏర్పాట్లు, వైద్యసహాయం ... ఏర్పాటు చేసినారు.

"గోఖలే శిష్యుడైన గాంధీజీ కూడా 1927 లోనే కాంగ్రెసు సేవకుల పోషణను గూర్చి ఆలోచించారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా నేను వచ్చిన తరువాత కాంగ్రెసు సేవకులకు కనీసపు జీవన వృత్తిని ఏర్పాటు చేశాను రెండు సంవత్సరాలు నెలకు 4,500 రూపాయలు ఖర్చు చేశాను రాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు ప్రజల దగ్గర వసూలుచేసిన రాష్ట్ర కాంగ్రెసువారికి పంపి వారి జీవనవృత్తికై తప్పక తీసుకొనవలెనని హెచ్చరించాము కాని రెండు సంవత్సరాల పాటు ఎవరు శ్రద్ధవహించలేదు కావుననే రాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు పరి జీతాలు యివ్వలేక పోయారు ఇప్పటికి ఆ యేర్పాటు వినియోగించుకొనుటకు అవకాశము వున్నది రాష్ట్ర కాంగ్రెసు సంఘ సహకారంతో కాంగ్రెసు సేవకులు తమకు తాముగా ఆర్థిక స్వాతంత్ర్యం కలిగించుకోవాలి ప్రజలలో తిరుగుతున్నప్పుడే నిరుత్సాహానికి అవకాశముండదు ప్రజల మధ్యకు పోయి వారి సందేశాన్ని వినిపింప చేయండి"

"రైతు సహకరిస్తేనే ప్రభుత్వం ప్రజలను పోషించగలదు"

6 గంటలకు బారువ పట్టణ కాంగ్రెసు రైతు కాంగ్రెసు తాలూకా కూలీ కాంగ్రెసు సంఘాల ఆధ్వర్యాన ఏర్పాటు చెయ్యబడిన స్వాతంత్ర్య దినోత్సవ మహాసభకు శ్రీ గౌతు లచ్చన్నగారు అధ్యక్షత వహించారు మహాసభ రెండువేల ప్రజానీకముతో క్రిక్కిరిసి పోయినది ఆచార్య రంగాగారికి కాంగ్రెసు హరిజన కాంగ్రెస్ సంఘాలవారు ఆర్యాశాంతిక సంఘమువారు స్వాగత పత్రాలను సమర్పించారు ఈ సందర్భంలో ఆచార్య రంగాగారు క్రింది విధంగా చెప్పారు:

"రైతులకు జమీందారీల బాధలు శాశ్వతముగా తొలగిపోయినవి కాని బాధలు తొలగిపోయినవి పరియైనదర వరలమునుతున్నవి ఇక తమకేమి బాధ్యతలేదని రైతులు పొరబాటున కూడా తలంచరాదు పౌరస్వాతంత్ర్యంతోపాటు బాధ్యతలు కూడా అధికతరములయినవి నేతా ఆదేశాన్ని అనుసరించి దానికి యిరోధంగా కృషి చెయ్యాలి

ఈ స్వాతంత్ర్య దినోత్సవమును ఆధికారోత్సవ దినోత్సవంగా రైతాంగమువరగణించాలి ప్రభుత్వమునకు అవసరమైన ధాన్యమిచ్చి ధాన్య సేకరణ విధానంపల ప్రదమయ్యేట్లు రైతులు పూనుకోవాలి లేనిచో ప్రజలను ప్రభుత్వమెలా పోషించగలదు: దొంగ మార్కెట్లలో రైతులు తమ ధాన్యాన్ని అమ్మరాదు అట్లుచేసి రైతులు తోపిడీ గుంపుక్రింద లెక్కించబడుతారు దోపిడి విధానము నిర్మూలించుటకు రైతాంగము కంకణము కట్టుకొన్నదని గుర్తించుకోవాలి రైతులు దొంగలని అపకీర్తి పాలుకావద్దు మనతాతతండ్రులు విశ్వాసముతో ప్రజలను పోషించారు మీరు గడించుకొన్న తెలివితేటలతో అంతకన్నమిన్నగా స్వార్థ రహితులుగా వ్యవహరించాలి

"కాంగ్రెసు రైతుల సంస్థ మాత్రమేకాదు రైతు కూలీ ప్రజలనందరి పాయికారీరైతులకు వ్యవసాయ కూలీలకు సంబంధించిన సంస్కరణలు గూర్చి రక్షణగూర్చి అఖిలభారత సంఘం వారు అప్పుడే ప్రణాళికలు సిద్ధంచేశారు 10 లేక 50 యకరాలకు మించి అధికంగా సవరికి భూమియుండరాదు. అతిరూపు గ్రామ ప్రంచాయితీల సహకార సంఘాలకు చెందుతుంది ఆ విధంగా వ్యవసాయ కూలీలకు భూవసతి చేకూరగలదు భూకామందునికరాదాయములో సగము మాత్రమే లభించగలదు మిగిలినది పాయికారి రైతులకు చెందగలదు పాయికారీ రైతులకు భూమిహక్కు 10 సంవత్సరములో లభించగలదు పొలముపై పనిచేయక పొట్టలు పెంచుకొంటూ పెత్తనము సాగించే భూస్వామ్యవిధానం రద్దు కాగలదు ఇది హెచ్చరిక తీసుకోవాలి

"తమ యిష్టంవచ్చిన కూలీ వ్యవసాయ కూలీకి యిస్తామంటే పనికిరాదు వ్యవసాయకూలీలకు ప్రభుత్వం కూలీ నిర్ణయం చెయ్యనున్నది ప్రభుత్వం నిర్ణయించినకూలీలు ఏరైతు యివ్వడో ఆ రైతుకు జరిమానా జైలుశిక్ష తప్పదు"

బారువ పంచాయితీ కోర్టు ఆఫీసులో శ్రీ గౌతు లచ్చన్నగారి తైలచిత్రపటాన్ని ఆచార్యరంగా గారు ఆవిష్కరిస్తూ తమ స్వస్థలం లోని నాయకులను ఈ విధంగా గౌరవించు కొంటున్నందుకు నాకెంతో సంతోషంగావున్నది ప్రతిగ్రామం వారు, పట్టణంవారు తమతమ స్థానిక నాయకుల పట్ల యిటువంటిగౌరవాన్ని ప్రదర్శించు కొనుచుండిన ఆంధ్రదేశం భారతరాజకీయ రంగంలో మకుటాయమానంగా వుండగలదు లచ్చన్న పేద కుటుంబంలో పుట్టి మహాత్ముని పిలుపునందుకొని దేశభక్తి ప్రపూరితులై సేవ్రతావీకమును చేసిం చుకుని పెక్కు విధాలుగా నిర్విరామంగా పాటు పడుతున్నారు" అని చెప్పారు

శ్యామసుందరరావు విగ్రహం ఆవిష్కరణ

తరువాత ఉత్తర విశాఖ జిల్లా కాంగ్రెసు జిల్లా రైతు కాంగ్రెస్ సంఘాలఆధ్వర్యాన ఏర్పాటు గావింపబడిన స్వర్గీయ పుల్లెల శ్యామ సుందరరావు గారి శిలావిగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం 4.30 గంటలకు జరిగింది. సభకు శ్రీ డి యస్ రెడ్డి గారు అధ్యక్షత వహించారు

ఆచార్య రంగాగారు తమ ఉపన్యాసంలో క్రింది విధంగా తెలియ జేశారు:

"శ్యామలాల విగ్రహ ప్రతిష్ఠాపన నాడే జరుగుతున్నందుకు అదృష్టవంతుణ్ణి నా శిష్యునిగా నా సహచరునిగా నాతోటిసేవకునిగా మిత్రునిగా బంధువుగా వ్యవహరించిన శ్యామ సుందరరావుని నేను మరచిపోలేను అఖిలభారత రైతు ఉద్యమాన్ని నేను ప్రారంభించిన రోజులలో నాకు సహకారమిచ్చిన కొద్దిమందిలో ముఖ్యులలో శ్యామ సుందరరావుగారొకరు ఆయన ప్రచార విధానాలు ప్రతి కాంగ్రెసు సేవకునకు ఆదర్శప్రాయం శ్యామ సుందరరావు కొమ్మారెడ్డి సత్యనారాయణగార్ల నాయకత్వాన ఇచ్ఛాపురం నుంచి మద్రాసువరకు కాలినడకను సాగింపబడిన రైతురక్షణయాత్ర చిరస్మరణీయం శ్యామలాలు ఆశించిన స్వరాజ్యము వచ్చినది జమీందారీ విధానము రద్దయినది ఆయన కాంక్షించిన రైతుకూలీ ప్రజారాజ్యం సుగమ మగుచున్నందుకు ఆయన ఆత్మకు శాంతి కాంతియే శ్యామ సుందరరావువిగ్రహము బారువలో మాత్రమే కాదు యావదాంధ్రదేశమునప్రతి పల్లెలో ఆంధ్రరైతాంగము ప్రతిష్ఠాపన చేసుకోవాలి"

అగ్నేశియా కరణార్థం సంఘంవారు సమర్పించిన మెమోరాండంకు సమాధానమిస్తూ ఆచార్యరంగా బర్మా మొదలగు దేశాలకు జీవనోపాధికై భారతయువకులు వెళ్ళరాదన్నారు.

శ్యామ సుందరరావుగారి శిలా విగ్రహాన్ని అతి నిపుణతతో, ... దాతుల్యంలో తయారుచేసిన విజయనగర వాస్తవ్యులు శ్రీ ఎ పైడిరాజు గారిని 816 రూపాయలు బహూకరించి సన్మానించారు.

కలకత్తా సమీపగ్రామంలో పోలీసు కాల్పులు

ఖర్దేశ్వర్ ప్రాంతంలో కర్ఫ్యూ అమలు

కలకత్తా అగస్టు 24— హుగ్లీజిల్లాలోని ఒక గ్రామంలో గుంపులను చెదరగొట్టడానికిగాను అగస్టు 19 వ తేదీన పోలీసులు కాల్పులు జరిపి ఎవరికి గాయాలు తగలలేదని పరిస్థితులు అదుపులో వున్నవని నేడు వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది

కమ్యూనిస్టుల నాయకత్వంక్రింద 400 మంది ఆయుధాలు పుచ్చుకొని వాసుదేవ ప్రహర్షి దోచుకొనడానికి వచ్చారు ఆ సమీపంలో కాపలాగా వున్న పోలీసులు ఆగ్రామానికి వెళ్ళి గుంపును వెనకకు మరల్చాలని యూరారు కాని పరిస్థితులు కృతిమించే సందర్భంలో తొమ్మిది దఫాలు తుపాకులు కాల్చి అనేకమందిని అరెస్టుచేశారు

తమిళ జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు అఖండ విజయం

సోషలిస్టులకు కొన్నిచోట్ల డిపాజిట్లు నష్టం

మద్రాను అగస్టు 24— తిరునల్వేలి రామనాడ్ మదురలలో జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసుకు అఖండ విజయం చేకూరింది మదుర జిల్లాబోర్డు స్థానాలు 52 ఇందు 40 స్థానాలు కాంగ్రెసుకు చేకూరినవి ఇంకా 9 స్థానాల ఎన్నిక ఫలితాలు ప్రకటించబడవలసివున్నది రామనాడ్‌లో 49 స్థానాలలోను 46 స్థానాలు కాంగ్రెసుకు వచ్చినవి

ఈ జిల్లాలోనే విశేషంగా సోషలిస్టుపార్టీ తన అభ్యర్థులను నిలబెట్టినప్పటికీ ఒక్కరుకూడా విజయంపొందకపోగా, అయిదుగురికి డిపాజిట్లు కూడా పోయినవి

తిరునల్వేలిజిల్లాలో 52 స్థానాలకు అన్నిటికి 30 మంది కాంగ్రెసు అభ్యర్థులు గెలిచారు ఇంకా 20 స్థానాల ఫలితాలు ప్రకటించబడవలసి వున్నది

అనంతపురం జిల్లా బోర్డు

తాడిపత్రి తాలూకాలో పోటీ లేకుండా నలుగురు కాంగ్రెసు అభ్యర్థుల ఎన్నిక

తాడిపత్రి అగస్టు 23— అనంతపురం జిల్లా బోర్డు ఎన్నికలలో యాడికి ఫిర్కాకు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన శ్రీ దుద్దికుంట నాగిరెడ్డిగారు తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన్నారు.

ఈ తాలూకాలో పోటీలేకుండా 4 స్థానాలు కాంగ్రెసుకు వచ్చినవి మిగిలిన రెండు స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులు కమ్యూనిస్టులు స్వతంత్రులు పోటీ చేస్తున్నారు

పోటీలేకుండా సోషలిస్టుఅభ్యర్థి ఎన్నిక

ఉరవకొండ అగస్టు 20— అనంతపురం జిల్లాబోర్డు ఎన్నికలలో వజ్రకరూర్ ఫిర్కాకు సోషలిస్టు అభ్యర్థి శ్రీ ఓ ఎ రామునగారు పోటీలేకుండా ఎన్నుకొనబడ్డారు

చిత్తూరు జిల్లాబోర్డు

చిత్తూరు, అగస్టు 25— చిత్తూరుజిల్లాబోర్డులోని 52 స్థానాలలో 18 జనరల్ స్థానాలు 9 రిజర్వుడు స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు

మిగిలిన 25 స్థానాలలో పుత్తూరు రాజా వడమాలపేటలో ఒక స్థానానికి, కాళహస్తిలో ఒక స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థులతో కమ్యూనిస్టులు పోటీ చేస్తున్నారు

తక్కినస్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులతో పోటీ చేస్తున్న వారందరు స్వతంత్రులు

చిత్తూరు జిల్లాబోర్డు 52 స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులు పోటీచేస్తున్నారు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు పోటీ జరుగుతున్న ప్రాంతాలలో పర్యటన చేస్తున్నారు మరికొన్ని స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నుకోబడవచ్చునని అనుకుంటున్నారు

పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు

పోటీలేకుండా మరొక కాంగ్రెసు అభ్యర్థి ఎన్నిక

తాడేపల్లిగూడెం అగస్టు 24— గణపవరం ఫిర్కా స్వతంత్ర అభ్యర్థి సాగి రాజు వీరరాజుగారు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన్నారు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చిమ్మలపల్లి వీరభద్రరావుగారు పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు

అక్టోబరు 31 వతేదీవరకు కాంగ్రెస్‌సభ్యులనుచేర్చవచ్చు

—రాష్ట్ర సంఘాలకు ఎ. ఐ. సి. సి. సర్క్యులర్

న్యూఢిల్లీ ఆగస్టు 24—

కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను చేర్పించే గడువును 1949 అక్టోబర్ 31 వ తేదీవరకు పెంచుతూ, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానించింది ఈ సంవత్సరాంతంలోగా గ్రామ పంచాయితీల—ప్రాథమిక సంఘాల— ఎన్నికలు పూర్తికావాలనికూడా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆదేశించింది

ప్రాథమిక సభ్యులను చేర్పించేగడువు విషయమై కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ నిర్ణయాన్ని వివరిస్తూ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకటావుగారు క్రింది సర్క్యులర్‌ను పంపించారు

"కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ మొన్న జరిగిన సమావేశమై కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను చేర్పించడానికి ఆఖరుగడువు అగస్టు 31 వ తేదీ అని నిర్ణయించింది ఈ గడువు ఇప్పుడు సమీపిస్తున్నది కాని ప్రాథమిక సభ్యులను చేర్పించే గడువును పెంచవలసిందని అనేక రాష్ట్ర కాంగ్రెసుసంఘాలు కాంగ్రెసు వర్కింగ్‌కమిటీని అభ్యర్థించాయి కాగా ఈ గడువును అక్టోబరు 31 వ తేదీవరకు పెంచడానికి కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఇప్పుడు నిర్ణయించింది ఈ సందర్భంలో ఈగడువు ఇక పెంచబడదని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ స్పష్టంచేయ దలచుకున్నది గ్రామ పంచాయితీల—ప్రాథమిక సంఘాల ఎన్నికలు డిసెంబర్ 31 వ తేదీలోగా పూర్తికావాలనికూడా కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ నిర్ణయించింది మిగతా కార్యక్రమ వివరాలన్నీ తరువాత ప్రకటిస్తాము

ఈలోగా కాంగ్రెస్ సంఘాలన్నీ వర్కింగ్ కమిటీ నిర్ణయాలను గమనించి తగు చర్యలు తీసుకొనగలవని ఆశిస్తున్నాను 1948 లో 89 లక్షల మంది ప్రాథమిక సభ్యులు చేరారు నిజానికి ఇప్పటివరకు ఇదే గొప్ప సంఖ్య ఈ సందర్భంలో కాంగ్రెస్ సంఘాలన్నీ ఉత్సాహంతో పట్టుదలతో కృషిచేస్తే ఈ సంఖ్యను కనీసం రెండు రెట్ల మందిని అయినా సభ్యులుగా చేర్పించవచ్చు.

ప్రాథమిక సభ్యులను చేర్చుకునేటప్పుడు అనుసరించవలసిన విధానాన్ని గురించి వివరించవలసిందని ఈ కార్యాలయానికి అనేక అభ్యర్థనలు చేరాయి జనవరి 10 వ తేదీని కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఆమోదించిన తీర్మానంలో 2500 మంది వయోజన ఓటర్లు లేక 5000 జనాభాగల గ్రామం లేక గ్రామాలకు ఒక ప్రైమరీ యూనిట్ చొప్పున ఏర్పరచవలసిందని రాష్ట్ర కాంగ్రెసు సంఘాలకు అధికారం ఇవ్వబడింది ఈ నియమం పట్టణ ప్రాంతాలకు వర్తించదు.

ప్రతి "ప్రైమరీ యూనిట్ తరఫున అడ్‌హాక్ కమిటీ ఏర్పరచబడుతుంది

ప్రాథమిక సభ్యులను చేర్చడం వగైరాకార్యక్రమం అంతా ఈ అడ్‌హాక్ సంఘాలదే అయితే ప్రజలెన్నుకొన్న ఈ "అడ్‌హాక్" సంఘాలే గ్రామ పంచాయితీ సంఘాలని పొరపడరాదు ప్రాథమిక సభ్యులను చేర్చడం అయిన తర్వాతనే ఈ గ్రామ పంచాయితీలు ఎన్నుకొనబడతాయి

కాంగ్రెసు నియమావళిలో మొదటి అంశం ముందుంచబడిన ప్రత్యేక నిబంధనలపై కూడా సభ్యులను చేర్చడానికి ఇప్పుడు అవకాశం కల్పించబడింది

రసీదు పుస్తకాలు లేకపోవడంచేత ఈ పుస్తకాలన్ని రద్దు చెయ్యవలసి వచ్చింది కాని ఇప్పుడు కాంగ్రెసు నియమావళిలో మొదటి అంశాన్ని ఒక కాగితం మీద వ్రాసి కాని, అచ్చువేసి కాని కాంగ్రెసు సభ్యులు కావలసిన వారందరు ఈ ప్రతిజ్ఞలకు ఒకరిక్రింద మరొకరు సంతకాలు చేయవచ్చు ఇందుకోసం కావలసిన ఫారాలన్నింటిని రాష్ట్ర కాంగ్రెసు సంఘాలు సాధారణంగా సరఫరా చేస్తూనే వుంటాయి అయినా ఎవరో ఒకరుగాని కొందరు కాని ఇలాంటి ఫారాలపైనే సంతకాలుచేసి, నిర్ణీతమైన గడువులోగా సభ్యులను చేర్పిస్తున్న యూనిట్‌కు అందచెయ్యవచ్చు అంటే ఏకాంగ్రెసువాడి అయినా తనంత తాను సభ్యులను చేర్పించడానికి పూనుకోవచ్చు కాని నిర్ణీతమైన గడువులోగా మాత్రం సభ్యులను చేర్పించే కార్యాలయానికి ఈ ఫారాలను అందచెయ్యాలి ప్రాథమిక సంఘాల విస్తీర్ణంలో ఎక్కడో సముగురికే అందుబాటులో ఉండే బహిరంగ ప్రాంతాలలోనే ఈ అడ్‌హాక్ కమిటీ కార్యాలయాలు ఏర్పరచ బడతాయి అనంతరం ప్రతిగ్రామంలో అందరికి తెలియపరచ బడుతుంది

ఈ ఏర్పాట్లపై తప్పే పేర్లాపులను నివారించడానికి రాష్ట్రకాంగ్రెస్ సంఘాలు తగు సిఫార్సులు ఏర్పరచగలవు

నిర్వాసుల ఆస్తి ఆర్డినెన్స్

మద్రాసు అగస్టు 24— నిర్వాసుల ఆస్తికి సంబంధించిన ఆర్డినెన్స్ మద్రాసురాష్ట్రానికి కూడా వర్తింపచేయబడినట్లు మద్రాసు ప్రభుత్వానికి నేడు సమాచారం చేరింది

ఈ విషయాన్ని పత్రికా విలేఖరులకు తెలుపుతూ ఈ రాష్ట్రంనుంచి పాకిస్తాన్‌కు వెళ్ళినవారు చాలా తక్కువని, ఈ ఆర్డినెన్స్ ద్వారా ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి ... అన్నారు.

26-8-49 వ తేదీ విడుదల

వసుందరా దేవి - బి ఎస్ సరోజ - జయమ్మ -
తవమణి దేవి - రాజా అయ్యంగారు - చార్లి -
బాలయ్య - రాజామణి - లలిత అండ్ పద్మిని నటించిన

★ నాట్యరాణి ★

ఈ దిగువ కేంద్రములలో:

జైహింద్	విజయవాడ	శ్రీ దేవి	ఏలూరు
బృందావన్	మచిలీపట్నం	శ్రీ వెంకటేశ్వరటాకీస్	తెనాలి
శ్రీ రామాటాకీస్	రాజమండ్రి	న్యూ టాకీస్	నెల్లూరు
పూర్ణా	కాకినాడ	స్టార్ టాకీస్	ఒంగోలు
మినర్వా	విశాఖపట్నం	శారద	అనంతపూర్

డిస్ట్రిబ్యూటర్స్: శ్రీ సీతారాం పిక్చర్సు - గాంధీనగరం - విజయవాడ

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the Indian Express Press. Old Madras Club Com pound "CLUB HOUSE" Mount Road, Madras.

Andhra Prabha, Madras — THE LARGEST CIRCULATED TELUGU DAILY — Regd No M. 3938

సంపుటి 12 — సంచిక 138
12 పేజీలు వెల :: రెండణాలు ::
మద్రాసు శనివారం
27-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్. నార్లవెంకటేశ్వర రావు 807434

స్టర్లింగ్: తిరిగి కామన్‌వెల్త్ రాజ్యాల చర్చలు

లండన్ ఆగస్టు 26—

స్టర్లింగ్ సమస్యనుగురించి చర్చించడానికి అక్టోబర్‌లో లండన్‌లో కామన్‌వెల్త్ రాజ్యాల సమావేశం ఏర్పాటుచేయడానికి సూచనజరిగింది అమెరికా వెళుతూ పండిట్ నెహ్రూ నాలుగురోజులు లండన్‌లో మకాం చేసినపుడు ఈ విషయమై ముఖ్యమైన చర్చలు జరుగవచ్చు ప్రెసిడెంట్ ట్రూమన్‌తో సంభాషించడానికి పూర్వం ఇట్టి సమాలోచనలు జరగడం పండిట్ నెహ్రూకు సముచితం యిష్టమనికూడా తెలుస్తున్నది (యు పి ఐ)

సెలవు

ఆగస్టు 27 వ తేదీ శనివారం వినాయక చతుర్థి "ఆంధ్రప్రభ" కార్యాలయానికి సెలవు అంచేత, ఆగస్టు 28 వ తేదీన పత్రిక వెలువడదు పునర్దర్శనం ఆగస్టు 29 వ తేదీ సోమవారం

మేనేజర్

ఆంధ్రరాష్ట్ర తక్షణ నిర్మాణావశ్యకతపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకాభిప్రాయం

చెన్నపురి భావి నిర్ణయమే ఇప్పటికీ ప్రతిబంధకమట

న్యూఢిల్లీ ఆగస్టు 26—

ఆంధ్రరాష్ట్ర నిర్మాణంపైనే ఇక్కడ సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు కొద్దిసేపు చర్చ జరిపారుకాని ఎట్టి నిర్ణయానికీ రాలేదు

ఆంధ్రజాతికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పరచవలసిన ఆవశ్యకతను వర్కింగ్ కమిటీ సభ్యులు గుర్తించారని ఈ విషయంపై వారికి ఏకాభిప్రాయం కలదని తెలుస్తున్నది అయితే, చెన్నపురి సమస్యపైనే పరస్పరాంగీకారం పొసగనందున మొత్తం సమస్యపై ఎట్టి నిర్ణయం చెయ్యలేదని అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు



ప్రధాని పండిట్ నెహ్రూకు, కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి విజయవాడ నిఖిలాంధ్ర మహాసభ చేసిన తీర్మానం ప్రకారం మెమొరాండం అందజేసిన ఆంధ్ర రాయబారవర్గానికి ఢిల్లీ ఆంధ్రుల సన్మాన చిత్రం.

చెన్నపురి విషయమై పెట్టబడిన షరతు

రద్దు కావచ్చునని సర్ కొండి రామమూర్తిగారి ఆశాభావం

మద్రాసు ఆగస్టు 26—

ఆంధ్రులు చెన్నపురిపై తమ హక్కులను వదులుకోవాలనే అగ్రనాయకత్రయ సంఘం షరతునైనా కాంగ్రెస్ హైకమాండ్ రద్దు చెయ్యగలదని తాను ఆశిస్తున్నానని ఇటీవలఢిల్లీ సందర్శించిన ఆంధ్రరాయబారవర్గం నాయకుడు సర్ కొండి వెంకట రామమూర్తిగారు నిన్న యిక్కడ "ఆంధ్రప్రభ" విలేకరికి ఒక ఇంటర్వ్యూలో చెప్పి ఉన్నారు

సర్ రామమూర్తిగారు నిన్న సాయంకాలమే ఢిల్లీనుంచి యిక్కడకు తిరిగి వచ్చారు

ఢిల్లీలో తాము జరిపిన రాయబారం గురించి ప్రస్తావిస్తూ ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూతో గంటకుపైగా సమాలోచనలు జరిపి ఆంధ్రరాష్ట్ర నిర్మాణంపై నిఖిలాంధ్రజాతి చేసిన తీర్మానాన్ని ఆయనకు వివరించామని తెలియజేశారు రాయబారం ఉద్దేశాన్ని అర్థం చేసుకొని తాము చెప్పిన విషయాలను పండిట్‌జీ శ్రద్ధగా ఆలకించారని చెప్పారు

చెన్నపురిపై ఆంధ్రులు హక్కు వదులుకోవాలనే షరతునైనా కాంగ్రెస్ హైకమాండ్ రద్దు చేయగలదని తాను ఆశిస్తున్నట్లు చెప్పి ఇందుకు అయినా వర్కింగ్ కమిటీ కొద్దిరోజులలో ఒక నిర్ణయం చేసేవరకు వేచివుండడం మంచిదని అన్నారు

ప్రస్తుతం ఆంధ్రజాతి పొందుతున్న అన్యాయం

ఆంధ్ర రాయబారవర్గం మెమొరాండం పూర్తిపాఠం

మద్రాసు ఆగస్టు 26—

ఇటీవల విజయవాడలో జరిగిన నిఖిలాంధ్ర మహాసభచే నియమించబడిన ఆంధ్రరాయబారవర్గం ప్రధాని పండిట్ నెహ్రూకు కాంగ్రెసు వర్కింగ్‌కమిటీకి సమర్పించిన మెమొరాండం పూర్తిపాఠం:—

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంగా జరగాలంటే మద్రాసు నగరంపై తమహక్కును ఆంధ్రులు పూర్తిగా వదులుకోవాలని వుంటుందని అగ్రనాయకత్రయసంఘం చేసిన సూచనను త్రోసిపుచ్చుతూ 1949 మే 10వ తేదీని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘం ఒక తీర్మానం ఆమోదించింది

ఇండియా యూనియన్ రాజ్యాంగం [illegible] క్రింద మద్రాసునగరం రాజధానిగా తక్షణం ఆంధ్రరాష్ట్రం స్థాపించబడాలని కోరుతూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం తీర్మానించింది అప్పటినుంచి ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యకు సంబంధించి దేశంలో ప్రకటించబడుతూవచ్చిన వివిధాభిప్రాయాలను పరిశీలించి సమగ్రంగా యోచించే నిమిత్తం ఆంధ్రదేశంలో గల వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులతో కూడిన మహాసభను ఏర్పాటుచేసిం

మహాసభకు ఈ క్రింది సంస్థల కార్యనిర్వాహక సభ్యులు ఇతర ప్రముఖులు ఆహ్వానించబడారు

(ఎ) (1) ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం
(2) ఆంధ్రమహాసభ
(3) రాష్ట్రీయ మహాసభ
(4) రాయలసీమ మహాజనసభ.
(5) రాయలసీమ మహాసభ.
(6) ఆంధ్రరాష్ట్ర జర్నలిస్టుల సంఘం.
(7) ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదకుల సంఘం
(8) ఆంధ్ర వాణిజ్యమండలి
(9) అఖిలభారత రాష్ట్రీయ శాస్త్రసమితి (ఆంధ్రశాఖ)
(10) ఆంధ్రసరిహద్దు సంఘం
(11) ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్.
(12) ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీకాంగ్రెస్
(13) ఆంధ్రరాష్ట్ర యువజనకాంగ్రెస్.
(14) చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల కాంగ్రెస్ కార్యవర్గంలోని ఆంధ్రసభ్యులు.
(15) ఆంధ్రరాష్ట్ర ఆదివాసుల కాంగ్రెస్
(16) జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఆంధ్రశాఖ)
(17) ఆంధ్రరాష్ట్ర ఉత్పత్తిదారుల సంఘం
(18) ఆంధ్రరాష్ట్ర ధనురువిత్తుల ఉత్పత్తిదారుల సంఘం
(19) ఆంధ్రరాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సంఘం
(20) ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘం
(బి) ఆంధ్రదేశంలోని జిల్లాకాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు
(సి) మద్రాస్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీలోని ఆంధ్రసభ్యులు
(డి) ఇండియా రాజ్యాంగపరిషత్తులోని ఆంధ్ర సభ్యులు.
(ఇ) ప్రత్యేకంగా ఆహ్వానించబడ్డ ఇతర ఆంధ్ర ప్రముఖులు

మహాసభకు హాజరైన ప్రతినిధులలో అనేకమంది విశ్వవిద్యాలయ సంఘంలో సభ్యులు అభిప్రాయాలను వ్యక్తం చేశారు అనేకమంది రాజకీయవేత్తలు వ్యాపారస్థులు, లాయర్లు ప్రభుత్వాధికారులు పత్రికారచయితలు ఉపన్యాసాలిచ్చారు ఈ చర్చల అనంతరం నిఖిల ఆంధ్రజాతి మహాసభలో ఈ క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది:

" ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయమై ఆంధ్రప్రజానీకం వ్యక్తపరుస్తున్న అభిప్రాయాన్ని నాయకులు గౌరవించగలరని ఈ మహాసభ సంపూర్ణంగా విశ్వసిస్తున్నది బొంబాయి నగరానికి సంబంధించినంతవరకు అది ఒక ప్రత్యేక రాష్ట్రంగా నిర్మించబడాలని జె.వి.పి. కమిటీ చేసిన సిఫార్సును ఆమోదించిన అగ్రనాయకత్రయ సంఘమే మద్రాసు నగరం విషయంలో " ఆంధ్రరాష్ట్రం స్థాపించబడాలంటే దానిని కోరుతున్న వారు మద్రాసు నగరంపై తమ హక్కును వదులుకోవాలి"ని అభిప్రాయం ప్రకటించింది ఈ ప్రతిపాదనకు ఆంధ్రప్రజాభిప్రాయం పూర్తిగా వ్యతిరేకంగా వున్నందున ఈ పరిస్థితి గురించి పునరాలోచించవలసిన అగత్యం ఏర్పడింది

"మద్రాసునగరం యావత్తు ఆంధ్రరాష్ట్రంలో చేర్చబడాలనే ఆంధ్రుల వాదాన్ని పునరుద్ఘాటిస్తూ ఈ మహాసభ ఆంధ్రుల కనీసపు కోర్కెను మన్నించే నిమిత్తం ఇండియా ప్రభుత్వ చట్టంక్రింద కూవంనదికి ఉత్తరపు వైపునగల మద్రాసు నగర ప్రాంతాన్ని చెంగల్పట్టుజిల్లాలోని తిరువళ్లూరు, పొన్నేరి సత్యవేడు పైనాపేట తాలూకాలలోగల మద్రాసు నగరానికి ఉత్తరంగావున్న ప్రాంతాలను ప్రస్తుతం కేవలం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యంక్రిందగల జిల్లాలను చేర్చి తక్షణం ఆంధ్రరాష్ట్రం నిర్మించబడాలని ఉద్ఘాటిస్తున్నది ఎవరిగ్రామమైన మద్రాసు నగర దక్షిణ ప్రాంతం ఉత్తర ఆర్కాటు చేలం జిల్లాలలోని తాలూకా మైసూరులోని కోలారు జిల్లా బళ్లారి ఒరిస్సాలోని గంజాం, కోరాపుట్ జిల్లా నిల్ గిరి [illegible] ప్రాంతాలు ఏయే రాష్ట్రాలకు చెందగలవనే విషయాన్ని నిర్ణయించేదాకా సమస్యను ఒక సరిహద్దు నిర్ణాయక సంఘానికి విడిచిపెట్టాలి

"పై తీర్మానాన్ని అనుసరించి తదతరపు రాయబారాలను జరపడానికి ఇంకా అవసరమైన యావత్తు చర్యను తీసుకోడానికి ఈ మహాసభ ఇందుమూలంగా ఒక రాయబారవర్గాన్ని నియమిస్తున్నది "

(మిగతా 2 వ పేజీలో)

చెన్నరాష్ట్రానికి మరింత ధాన్యం కోటా

మద్రాసు, ఆగస్టు 26—

చెన్నరాష్ట్రానికి ఈ సంవత్సరానికిగాను అదనంగా 2 లక్షల ఆహారపదార్థాలను కేటాయించడానికి ఇండియా ప్రభుత్వం ఆమోదించిందని నేడు పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ మద్రాసు ఆహారశాఖామంత్రి మిస్టర్ రాఘవయ్య నేడు వెల్లడించారు

[illegible] కేంద్రప్రభుత్వం కేటాయించిన నాలుగు లక్షల టన్నులు చాలవని మరొక రెండు లక్షల టన్నులు కేటాయించాలని మద్రాసు ప్రభుత్వం ఢిల్లీని అర్థించిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే

మిస్టర్ అట్లీతో కృష్ణమీనన్ చర్చ

లండన్ ఆగస్టు 26—

నేడు బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీతో ఇండియా హైకమీషనర్ శ్రీ కె మీనన్ 45 నిమిషాల సేపు సంభాషించారు.



మార్షల్ చాంగ్‌కై-షేక్‌కు నేటికీ అమెరికా సాయం

శాన్‌ఫ్రాన్సిస్కో ఆగస్టు 26—

చైనీస్ నేషనలిస్ట్ ప్రభుత్వానికి యునైటెడ్ స్టేట్సునుంచి ఇప్పటికీ సహాయం వచ్చిపడుతున్నదని రాకెఫెల్లర్ సంస్థ ఫార్మోసా ప్రతినిధి మిస్టర్ హార్లెండ్ తెలుపుతున్నారు

దక్షిణచైనాలోకి ప్రవేశించిన కమ్యూనిస్టుల దాడిని నిలుపుచేసేనిమిత్తం నేషనలిస్టులు ఫార్మోసాను కాపాడుకొనడం అసంభవమే అయినప్పటికీ 1948 వ సంవత్సరపు చైనీస్ సహాయ ఒడంబడిక ప్రకారం సైనిక తరఫున ఫార్మోసా దగ్గర ఇప్పటికీ ఓడలు వచ్చి దిగుతున్నాయని ఆయన అన్నారు

ఫార్మోసాలో యుద్ధ నిపుణులైన నేషనలిస్ట్ సైనికులు 5 00 000 మంది కలరు అమెరికన్ శిక్షణపొందిన విమానబలంకూడా వున్నది. అయితే ఈ విమానబలం ఇంతవరకు ఉపయోగించబడలేదు

పదవీచ్యుత ప్రభుత్వమంత్రి జనరల్ ఊ టె చెన్ ఏదేనికను వివరించి కౌమింటాంగ్ (ప్రభుత్వ) పార్టీ సుప్రీంకౌన్సిల్ రేపు సమావేశమౌతున్నది.

రెండు వారాల పూర్వం జనరల్ మెకార్థర్ సేనానితో సంప్రతించినపుడు చైనా—ఫిలిప్పీన్సు—కొరియాలు తలపెట్టిన కమ్యూనిస్టు వ్యతిరేక ఒడంబడికను గురించే చర్చించినట్లు చెప్పుకొంటున్నారు

క్వాంటుంగ్ తమ పరిస్థితి కష్టతరమైనప్పటికీ కమ్యూనిస్టులు దక్షిణ చైనాలో ఆ భాగంలోని క్వాంటుంగ్ రాష్ట్రంపై విరుచుకుపడకపోవచ్చునని ఒక నేషనలిస్ట్ ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు

క్వాంటుంగ్‌లోని తమ బలాన్ని స్థిరపరచుకున్న పిమ్మటనే కమ్యూనిస్టు బలాలు దక్షిణ చైనా సముద్రంపై తమ ముట్టడిని ప్రారంభించవచ్చునని ఇతడు సూచించాడు

క్యాంటన్‌ను కమ్యూనిస్టులు వశపరుచుకోవాలన్న తన్నుతామై ఇతరుల ధృవపరచలేదు.

కోమింటాంగ్ సుప్రీం కౌన్సిల్ సమావేశం

మెకార్థర్ సేనానితో చర్చపై జనరల్ ఊ నివేదిక

క్యాంటన్, ఆగస్టు 26—

ఇటీవల మెకార్థర్ సేనానితో సంప్రతించి

మంచూరియన్ ప్రజల కాంగ్రెస్ సభ

మాస్కో, ఆగస్టు 26—

మంచూరియన్ ప్రజాప్రభుత్వపు కౌన్సిల్‌ను ఎన్నుకొనడం కోసం మంచూరియా ప్రజల కాంగ్రెస్ ఆగస్టు 21 వ తేదీనుంచి ముక్డెన్‌లో ఆరురోజుల సమావేశం ప్రారంభించిందని పీకింగ్ నుంచి టాస్‌వార్తా సంస్థ నేడు ప్రకటించింది

ఇండియా పార్లమెంటులో ప్రతిపక్షం - ప్రొఫెసర్ కె. షా నాయకత్వాన

న్యూఢిల్లీ ఆగస్టు 26—

బొంబాయి ఆర్థికశాస్త్రవేత్త రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు ప్రొఫెసర్ కె టి షా నాయకత్వంకింద పన్నెండుమంది పార్లమెంటు సభ్యులు సోషల్ డెమోక్రాటిక్ పార్టీగా ఏర్పడి, ఇండియా పార్లమెంటులో మొదటి ప్రతిపక్షంగా వ్యవహరించడానికి నిర్ణయించుకున్నారు

కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చిన ముగ్గురుకాంగ్రెస్ సభ్యులు, ముస్లింలీగు మాజీసభ్యులు అయిదుగురు సోషలిస్టు సభ్యుడు సేఠ్ దామోదర స్వరూప్‌తో ఏర్పడిన "స్వతంత్ర ఇండియా మొదటి పార్లమెంటరీ ప్రతిపక్షం" నవంబరు21వతేదీనుంచి సమావేశం కాగలదని తలంచబడుతున్న పార్లమెంటు సమావేశంలో ప్రథమంగా వ్యవహరిస్తుంది రాజ్యాంగ పరిషత్తులో పార్టీలను గుర్తించడం జరగదన్న విషయం పాఠకులకు విదితమే

సోషల్ డెమోక్రాటిక్ పార్టీసభ్యులపేర్లు"

ప్రొఫెసర్ కె టి షా (నాయకుడు) శ్రీ లక్ష్మీనారాయణసాహు (ఒరిస్సా) సర్దార్ హుకుంసింగ్ (తూర్పుపంజాబు) కపుర్తలా హైకోర్టు మాజీజడ్జి (కపుర్తలా) కాజానయ్యుద్ కరీముద్దీన్ (సి పి) నయ్యద్ జఫర్ ఇమాం (బీహారు) మహ్మద్ తహిర్ (బీహారు) మౌలానాహజరత్ మోహానీ (యు పి) మహబూబ్ అలీబేగ్ (మద్రాసు) సారంగధర్‌దాస్ (ఒరిస్సా సంస్థానాలు) కె ఎమ్ జెడే (బొంబాయి) ఆర్ ఎస్ నలావడే (బొంబాయి) సేఠ్ దామోదర్ స్వరూప్ (యు పి)

త్వరలోనే మరి ఎనిమిదిమంది సభ్యులు ఈ పార్టీలో చేరగలరని సర్దార్ హుకుంసింగ్ కాజీకరీముద్దీన్‌గారు పత్రికా విలేకరులకు తెలియజేశారు

శ్రీ జెడే శ్రీ నలావడే శ్రీ సారంగధర్‌దాస్ గార్లు ఈ మధ్యనే అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా ఇచ్చారు.

పార్టీ కార్యనిర్వాహకవర్గ సభ్యుల ఎన్నికకు సెప్టెంబరు ఆరవతేదీన సమావేశం కానున్నది.

కపుర్తలా సర్దార్ హుకుంసింగ్ వివరించిన దానిని బట్టి ఈక్రింది ఆశయాలకోసం పార్టీ పనిచేస్తుందని తెలుస్తున్నది

పార్టీ ఆశయాలు

కీలక పరిశ్రమలను సత్వరం జాతీయం చేయడం ప్రజోపయోగకరమైన సంస్థలు, సాంఘికాభ్యుదయానికి ఉపకరించే "సర్వీసులు" కంట్రోలు మేనేజిమెంటు నగరాలను కూడా జాతీయంచేయడం: వీటిలో ప్రస్తుతం వ్యక్తుల కంట్రోలుకింద వున్నవాటిని ప్రభుత్వం అజమాయిషీకిందకు తీసుకోవడం

14 సంవత్సరాల వయస్సువున్న ప్రతిబిడ్డకూ ఉచిత, నిర్బంధ వృత్తి విద్యాబోధనకు సౌకర్యం పదిసంవత్సరాలలోగా దేశంలో నిరక్షరాస్యతనిర్మూలన అందరికి ఉచిత ఆరోగ్య సౌకర్యాలు నిర్దిష్ట పరిమితులలో ప్రజలందరికీ నిత్యజీవితావసరవస్తువులు ఆహారం గృహవసతి వస్త్రాలందజేయ అన్నిరకాల సివిల్ పౌరవ్యక్తులకు రక్షణపరిశ్రమలు వ్యవసాయంలో తగినంతమందికిని కలిగించడం జీవనప్రమాణాభివృద్ధికి కృషిచేసే శక్తికలిగిన ప్రతిఒక్కరికీ పనిచూపించడం

ప్రతిరంగంలోనూ కేంద్రీకరణను ప్రతిఘ

(మిగతా 2 వ పేజీలో)

4వ వారం
27 8 49 శనివారం నుండి
సినిమా సెంట్రల్‌లో
రక్షరేఖ (తెలుగు)
అంజలీదేవి భానుమతి నాగేశ్వరరావు శివరావు నటించిన చిత్రం
శుక్ర శని ఆదివారములు 3 ఆటలు:
3, 6 15, 9 30
ఇతర రోజులు 2 ఆటలు: 6 15, 9 30



గుంటూరు బళ్ళారి నర్సరావుపేట
ఏజంట్లు కావలెను
వసుస్త ఆయుర్వేద ఔషధములు దొరకును

మీ పాత టైర్లను మా ఫుల్ సర్క్యూల్ మౌల్డులో పై భాగములకు తిరుగా రబ్బరు పోతపోసి కొత్తవిగా తయారు చేయగలము
Calicut Tyre Retreading Co,
2nd Railway Gate, Calicut

కావలెను
కలకత్తా అనుభవంగల డిస్ట్రిబ్యూటర్లు మద్రాసు రాష్ట్రంలోను, హైదరాబాదు నగర ప్రతిష్ఠ ఉన్న మా శ్రేష్ఠమైన ఫినైల్స్ "(PHENYLES) కావలెను. వేయి రూపాయల వరకు షాపు ఉంచుకొన గలవారే దరఖాస్తు చేయవలెను

కావలెను
మా "ఫినైల్స్" (PHENYLES) అమ్మటకు చురుకుగలవారు హాషాదు అనుభవంగల ట్రావిలింగ్ ప్రతినిధులు జీతం కమీషన్ పద్ధతులపై కావలెను
ప్రసన్న లెబొరేటరీస్,
విజయవాడ 2.

ప్రకటన
నాయుడుపేట శ్రీ వినాయక రైసుమిల్లువారు తెలుపవలసినది నేను తే 25 8 49 ది ఉదయం ప్యాసింజరులో నెల్లూరునుండి నాయుడుపేటకు వచ్చిన ప్రయాణములో మిలుకు సంబంధించిన కొన్ని లెఖ్ఖ కాగితములు పుస్తకములుగల సంచి రైలులో పడిపోయినది గనుక దొరికినవారు వాటిని చేర్చిన రు 25 0 0 లు బహుమతి యివ్వబడును
25 8 49. దీవా కస్తూరయ్య

తరుగు ప్రాంతాలలో రేషనింగ్ అమలు తిరిగి వాయిదా

మద్రాసు అగస్టు 26—
తెన్నురాష్ట్రంలోని మిగులుజిల్లాలలోని తరుగు ప్రాంతాలలో రేషనింగ్ అమలు జరపడాన్ని, తిరిగి ఉత్తరువులు జారిచేసేవరకు వాయిదా వేయాలని నిర్ణయించబడిందని నేడు మద్రాసు ఆహార శాఖామంత్రి మిస్టర్ విక్టోరియా వెల్లడించారు

లోగడ రేషనింగ్ ను అమలు జరపడాన్ని 15 రోజులు వాయిదా వేయాలని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు చేసింది

ఇప్పుడు "ఉత్తరువులు జారి అయ్యేవరకు" రేషనింగ్ అమలును వాయిదా వేయాలని తిరిగి మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు వేయడంచేత మిగులు జిల్లాలలో రేషనింగ్ ను ప్రవేశపెట్టే విషయమై కేంద్ర ప్రభుత్వం ఆహారశాఖ ఇంతవరకు తన అభిప్రాయాన్ని తెలియజేయక పోవడమే కారణమని అంటున్నారు

రేషనింగ్ నియమాలు
తెనాంద్రకు అదనపు సౌకర్యం

మద్రాసు అగస్టు 26—
రేషనింగ్ కుసంబంధించినంతవరకు చేపలుపట్టే తెనాంద్రను కాయకష్టంచేసే కార్మికులలో చేర్చవలెనని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు చేసినట్లు నేడు మద్రాసు ఆరోగ్యశాఖమంత్రి మిస్టర్ రోష్ విక్టోరియా వెల్లడించారు

కాయకష్టంచేసే కార్మికులకు రోజుకు 16 ఔన్సుల రేషన్ యివ్వబడుతుంది

ఆంధ్రమహిళాసభలో గణపతి పూజ

మద్రాసు అగస్టు 26—
శనివారం సాయంకాలం నాలుగున్నర గంటలకు ఆంధ్రమహిళాసభలో వినాయకపూజ జరుగుతుంది ఆయిదు గంటలకు నాటకప్రదర్శన కూడా జరుగుతుందని ఆ సభ మహిళాదళంవారు తెలియజేస్తున్నారు

సర్ జఫ్రుల్లాఖాన్

కరాచి అగస్టు 25—
సెప్టెంబర్ 20 వ తేదీన ప్రారంభంకానున్న మిత్రరాజ్యసమితి జనరల్ ఆసెంబ్లీ చర్చ సమావేశానికి హాజరయ్యే పాకిస్థాన్ ప్రతినిధివర్గానికి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ నాయకత్వం వహించగలడని నేడు ప్రకటించబడింది

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 ఆగస్టు 27 శనివారం

విద్యా విధానం

మన దేశంలో విద్య బహుకొద్దిపాటి, ఆ కొద్దిపాటికూడా బహు లోపభూయిష్టం

ఇంచుమించు రెండువందల సంవత్సరాలు మనం పరదాస్యంలో గడప వలసివచ్చింది విద్యలో మనం తక్కిన దేశాలకు ఏడు వెనకలు కావడానికి ఈ పరదాస్యమే కారణం

రెండు వందల సంవత్సరాలకు పూర్వం ఏ దేశంలోను అంతగా విద్య లేదు ప్రతి పౌరునికి విద్య గరపడం ప్రభుత్వ విధ్యుక్తధర్మంగా గుర్తించబడింది నూరేళ్ళ ఈలోపలనే నిర్బంధప్రాథమిక విద్య అమలు జరిగిందికూడా నూరేళ్ళ ఈలోపలనే జనాభాలో నూటికి 75 వంతులు మొదలు 95 వంతులవరకు దొక్కశుద్ధిగల స్థితికి అనేక దేశాలు వచ్చిందికూడా నూరేళ్ళ ఈలోపలనే

సరిగా ఈ సమయంలో మన ప్రభుత్వం మన స్వాధీనంలో లేదు. మన జీవితా కి మనం అధినేతలము కాము మనకు ఏది మంచో ఏది చెడ్డో నిర్ణయించుకొనగల హక్కు మన చేతిలో లేదు అందువల్లనే ప్రజాబాహుళ్యంలో నూటికి 90 వంతుల మందికి పొట్టపొడిచినా అక్షరం ముక్కలేని హైన్యస్థితి ఏర్పడింది

విద్య విజ్ఞానాన్ని కూర్చుతుంది; విజ్ఞానం స్వస్వరూపజ్ఞానాన్ని పెంపొందించుతుంది; స్వస్వరూపజ్ఞానం పరదాస్యాన్ని దుస్సహం చేస్తుంది అయినప్పుడు పరప్రభుత్వం విద్యను ఎందుకు ప్రచారం చేస్తుంది? చేసినా, లోపరహితమైన విద్యను ఎందుకు ప్రచారం చేస్తుంది?

ఇందువల్లనే విజాతీయులైన బ్రిటిష్‌వారు వీరైనంత తక్కువగా విద్యకు ఏర్పాటుచేశారు ఆ ఏర్పాటు చేసిందికూడా గుమాస్తాగిరికి తగు పడేటట్టు జాగ్రత్తపడ్డారు

వ్యక్తిత్వాన్ని చంపడం, జాతీయ సంస్కృతికి దూరం చేయడం—ఇవే మనదేశ విద్యా విధానానికి సంబంధించినంతవరకు బ్రిటిష్‌వారు పెట్టుకొన్న రెండు ముఖ్య లక్ష్యాలు

విద్యార్థి అభిరుచు లేవి? అతని శక్తిసామర్థ్యాలు ఏపాటివి? ఏ విధమైన విద్య గరపితే అతడు పరిపూర్ణ వికాసాన్ని చెందుతాడు? ఏయే మార్గాలకు తిప్పితే, అతడు తనకేకాక తన సంఘానికి పూర్తిగా వినియోగపడతాడు?—ఈ ప్రశ్నలపైనే బ్రిటిష్‌వారు స్వదేశంలో విద్యావిధానాన్ని ఏర్పరుచుకున్నారు కాని, మన దేశంలో తమ విద్యావిధానానికి పూర్తిగా భిన్నమైనదాన్ని ప్రవేశపెట్టారు

అక్కడ తమ ఆదికవి ఛాసర్ కవిత్వాన్ని చెబుతారుగాని, ఇక్కడ మన ఆదికవి వాల్మీకి కావ్యాన్ని బోధించేవారు కాదు అక్కడ తమ ప్రఖ్యాత నాటకకర్త షేక్స్పియర్ నాటకాలను చెబుతారుగాని ఇక్కడ మన ప్రఖ్యాత నాటకకర్త కాళిదాసు నాటకాలను బోధించేవారుకాదు ఇదే ప్రతి విషయంలో వర్తించేది ఇందువల్లనే బ్రిటిష్‌వారి విద్యాలయాలలో విద్య నభ్యసించడం జాతీయ సంస్కృతికి అపరిచితమై పోవడంగా స్వదేశీయుల మధ్య విజాతీయుడుగా మిగలడంగా పరిణమించేది

ఇంతేకాక, జన్మసిద్ధమైన ప్రతిభనేమి, ప్రవృత్తిసిద్ధమైన అభిరుచుల నేమి పెంపొందించడానికి మారుగా వాటిని నాశనం చేయడమే లక్షించబడేది కూడా

భారత జాతీయ జీవన పునరుద్దీపనకో భారతదేశ ప్రతిష్ఠను పెంపొందింప జేయడానికో తోడ్పడినవారి జీవితాలను పరిశీలిస్తే, వారిలో విద్యార్థులుగా రాణించినవారి సంఖ్య బహు స్వల్పమని స్పష్టపడుతున్నది

గాంధీజీ మన దేశంలో చదివింది మెట్రిక్యులేషన్ వరకే ఆ పరీక్షలోనైనా ఆయన ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడు కాలేదు

రవీంద్రనాథ్ టాగోర్ అసలు ఏ విద్యాలయంలోను చదవలేదు చదివితే మాత్రం ప్రతి పబ్లిక్ పరీక్షలో ఎన్ని డింకీలు కొట్టేవాడో!

ప్రొఫెసర్ రామానుజం (గణితశాస్త్రవేత్తగా ప్రపంచాన్ని దిగ్భ్రమ చెందించిన మేధా సంపన్నుడు) ఇంగ్లీషు పేపర్‌లో మార్కులు రాలేదని ఇంటర్‌మీడియట్ పరీక్షలో తప్పిపోవలసి వచ్చింది

మరొక విషయాన్ని కూడా ఈ సందర్భంలో గమనించాలి ప్రతి సంవత్సరం కనీసం మూడు, నాలుగు వేలమంది మన విశ్వవిద్యాలయాలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులౌతున్నారు ఈ ఫలితానికి తగినట్టు జీవితంలో ప్రథమ శ్రేణిని వీరిలో ఎందరు అతిక్రమించ గలుగుతున్నారు? దీన్ని బట్టే మన చదువుకు మన బ్రతుకు సంబంధంలేదని స్పష్టం కావడం లేదా?

వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడక, జాతీయ సంస్కృతికి విద్యార్థులను దూరంచేసే ప్రస్తుత విద్యా విధానాన్ని వెంటనే కూకటివ్రేళ్ళనుంచీ పెకలించివేయాలి ఇందుకు డాక్టర్ యస్ రాధాకృష్ణన్ అధ్యక్షతను పనిచేసిన విశ్వవిద్యాలయాల విద్యా పరిశీలక సంఘం సమర్పించిన ప్రతిభాపూర్వక నివేదిక ఎంతెనా ఉపకరించగలదు

రాజ్యాంగ పరిషత్తు సమావేశాలు
సెప్టెంబరు ఆఖరువరకు జరిగే సూచనలు

న్యూ ఢిల్లీ అగస్టు 25—
ఇండియా రాజ్యాంగపరిషత్తు ఈ దఫా సమావేశాలు సెప్టెంబర్ 15 లోగా పూర్తి కావని బహుశా సెప్టెంబరు మూడవవారంలో కూడా సమావేశాలు జరగవచ్చునని ఆభివర్గాల సంభాషణ లనుబట్టి తెలుస్తున్నది

అప్పటికి ఇండియా రాజ్యాంగపరిషత్తులో క్లాజువారీ చర్చ సమాప్తం కాగలదని తిరిగి నవంబర్ 10 వ తేదీల ప్రాంతం జరిగే సమావేశంలో ఇండియారాజ్యాంగానికి తుది సమ్మతి తీసుకోవడం జరగగలదని తెలుస్తున్నది ఇండియా రాజ్యాంగానికి తుదిసమ్మతి సందర్భంలో కొంతమందిసభ్యులు మాత్రమే ఉపన్యాసాలు చేయగలరని కూడా భావించ బడుతున్నది

ఇంక ఇండియా పార్లమెంటు సమావేశం నవంబరు 21 వ తేదీన జరుగుతుందని అనుకుంటున్నారు ఈ సమావేశంలోనే ఇంకా చర్చించవలసిన ముఖ్యమైన క్లాజులున్నవి వాటిలో (1) నష్టపరిహారం చెల్లింపు (2) ఫెడరల్ భాష (3) కేంద్రం రాష్ట్రాలమధ్య ఆర్థికసంబంధాలు (4) ఎంప్లాయిస్ రాజ్యాంగం (5) కేంద్ర రాష్ట్రాలమధ్య అధికారాల పంపకం (6) తాత్కాలిక ఏర్పాట్లు మొదలైనవానికి సంబంధించిన క్లాజులు వున్నవి

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలమధ్య ఆర్థిక సంబంధాలకు సంబంధించినవారిలో అమ్మకం పన్ను విధింపు పనూలు ముఖ్యమైనది

ఈ పన్నువిధి పు పనూలు అధికారం రాష్ట్రాలకే వుండాలని కొన్ని రాష్ట్రప్రభుత్వాలు పట్టుదల చూపుతున్నవి ఇండియాఅంతటా ఒకే విధంగా అమ్మకంపన్ను విధింపుజరగడానికిగాను కేంద్రప్రభుత్వానికి ఈ పన్ను వసూలుచేసే అధికారంవుండాలని ఇండియాప్రభుత్వం అభిప్రాయపడుతున్నదని తెలుస్తున్నది

ఒకవేళ ఈ పన్నుపనూలు అధికారం కేంద్రానికివున్నా ఎసేట్ డ్యూటీల విషయంలోవలెనే అమ్మకం పన్నునుకూడా కేంద్రంవారు రాష్ట్రాలకు పంపిణీచేస్తుందని తెలుస్తున్నది.

కాంటన్‌కు 95 మైళ్లలో కమ్యూనిస్టు సైన్యాలు

హాంగ్‌కాంగ్ అగస్టు 26—
జనరల్ లియుపోచెంగ్ నాయకత్వంలోని కమ్యూనిస్ట్ సైన్యాలనుంచి కాంటన్‌కు ఈశాన్యంగా 95 మైళ్ళదూరంలోని పెంగ్‌వాంగ్ ను ప్రమాదం ఏర్పడ్డదని ఇక్కడకు చేరుతున్న ... వార్తలు తెలుపుతున్నవి. ఇవి ఇంతకుముందు చెనాన్ ను పట్టుకొన్నవి.

నగలకోసం కిరాతక చర్య

(మన విలేకరి)
గూడూరు అగస్టు 24—
నిన్నరాత్రి గూడూరు పట్టణంలో మూడు తోట్ల నిద్రపోతున్న స్త్రీల చెవులుకోసి వారు ధరించిన కమ్మలను బంగారు నగలను అపహరించడానికి కొందరు ప్రయత్నించారు కాని నిద్రపోతున్నవారు బాధకు తాళజాలక చేసిన రోదనానికి దుండగీండ్రు పారిపోయారు చెవి ముక్కలను డాక్టర్లు తిరిగి చెవులకు చేర్చి కుట్టివేశారు ఈ సందర్భంలో గూడూరు నివాసి వన్నం ఆళ్వారాన్ని పోలీసులు అరెస్టుచేసి గూడూరు సబ్ జైయిలులోవుంచారు పోలీసువారు కేసు దర్యాప్తు చేస్తున్నారు

1వ పెజీ తరువాయి

ఆంధ్రరాష్ట్రం

కాంగ్రెస్ హైకమాండ్‌కు ఇండియా ప్రభుత్వానికి ఈ తీర్మానాభిప్రాయాన్ని విశదీకరిస్తూ ఆంధ్ర రాయబారవర్గం ఈ క్రింది ప్రకటనను చేస్తున్నది:

మద్రాసు నగర సమిస్యానికి సంబంధించి అగ్రనాయక త్రయ సంఘం చేసిన నూతన సూచన ఆంధ్రులలో అమితోద్రేకాన్ని కలిగించింది ప్రత్యేక ఆంధ్రరాష్ట్రనిర్మాణం జరగాలని ఆంధ్రులు గత 30 సంవత్సరాలకుపైగా కోరుతున్నారు ఇందుకు శాసనసభలు ఆమోదించాయి

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం అవశ్యంగా జరగాలని 1947 నవంబర్‌లోనే ఇండియా ప్రధాని రాజ్యాంగ పరిషత్తులో ఆమోదించారుకూడా ఇన్ని జరిగినప్పటికీ ఇంతవరకు ఇంకా ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగకపోవడంవల్ల ఆంధ్రులలో విపరీతమైన నిస్పృహ ఎర్పడింది తమ జాతికొక ప్రత్యేక రాష్ట్రంవుండాలనే అభిప్రాయం లోనే కాకుండా ఇంకా అనేక ముఖ్య కారణాలవల్లకూడా ఆంధ్రులు ప్రత్యేకరాష్ట్ర స్థాపనను వాంఛిస్తున్నారు దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంతో ఆర్థికాభివృద్ధి కూడా జరగగలదని వారు ఆశించారు కేవలం ఆంధ్రదేశ ఆర్థికాభివృద్ధికై రూపొందించబడిన రామపాదసాగరం ప్రాజెక్టు నిర్మాణానికి ఇంతవరకు ప్రభుత్వం ఉత్తరువు చేయలేదంటే దానికికారణం టెక్నికల్ అభ్యంతరాలు ఆర్థికపు చిక్కులు కాని రాజకీయాల దృష్ట్యా వచ్చిన అభ్యంతరాలే ప్రధాన కారణమని మేము అభిప్రాయ పడుతున్నాము ఆంధ్ర ప్రజానీకం యావన్మంది ఏకగ్రీవంగా కోరుతున్న రామపాదసాగరం ప్రాజెక్టు సత్వరనిర్మాణమేమి రాయలసీమాభివృద్ధి ప్రణాళికలేమి కార్యరూపం పొందకుండా నిలిపివేయ బడడానికి రాజకీయ క్షోభిత కారణమే కారణమనడానికెటి సందేహంలేదు ఆర్థికాభి వృద్ధిపొందడానికి ముందు అవసరమైన స్వాతంత్ర్య సమరంలో పాల్గొనడంలో ఆంధ్రులు ఏ విధంగానూ ఇతరులకు తీసిపోక పోయినప్పటికీ ఆంధ్రుల ఆర్థికాభివృద్ధికై తలపెట్టబడిన కార్యక్రమాలు కార్యరూపం పొందకుండా ఈ విధంగా విరోధించబడ్డాయి ఇప్పుడు పేర్కొన్నది పెద్ద ప్రణాళికను గురించి మాత్రమే ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు అవరోధం కలిగినందున జనించిన అసంతృప్తి నిస్పృహకాంగ్రెస్‌పట్ల ఆంధ్రదేశంలోని అనేక మంది అభిమానులకు గల సద్భావం సన్నగిలి పోవడానికి కారణ మౌతున్నది

"రాయబార వర్గంలోని సభ్యులందరు కూడా కాంగ్రెస్ వాదులు కాంగ్రెస్‌అభిమానులే ఆంధ్రదేశంలో కాంగ్రెస్‌పట్ల భక్తివిశ్వాసాలు తగ్గిపోయి వ్యతిరేకభావం ఏర్పడకుండానివారించాలంటేనిఖిల ఆంధ్రజాతి మహాసభ ఏకగ్రీవంగా ప్రకటించిన కోరిక ప్రకారం తక్షణం ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించడమే దానికి ఏకైక మార్గమని వీరు కాంగ్రెస్ హైకమాండ్‌కు కాంగ్రెస్‌పార్టీచేత స్థాపించబడిన ప్రభుత్వానికి స్పష్టం చేయ దల్చుకున్నారు

"నిఖిల ఆంధ్రజాతి మహాసభ తీర్మానం 1949 మే 10 వ తేదీని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం ఆమోదించిన తీర్మానాన్ని విపులీకరించి దానిలో అవసరమైన సవరణను పొందుపరిచింది 1918 నుంచికూడా మద్రాసు నగరంపై తమిళనాడు కాంగ్రెసు సంఘంతోపాటు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి కూడా సమానమైన ఆధ్వర్యమే వుంటున్నది మద్రాసు నగరంపై ఆంధ్రులకుగల ఈ అస్తానికారాన్ని దాని సగం భాగంపై పూర్తి అధికారంగా మార్చ వలసిందిగా ఇప్పుడు కోరబడుతున్నది కూవంనది మద్రాసునగరాన్ని రెండు సమభాగాలుగా భాగిస్తున్నది ఉభయభాషా ప్రాంతమైన చెంగల్పట్టుజిల్లానుకూడా ఈ నది రెండు సమభాగాలుగా భాగిస్తున్నది కూవంనదికి ఉత్తరంగాగల మద్రాసు నగర ప్రాంతంతోపాటు పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా మద్రాసుకు ఉత్తరానగల చెంగల్పట్టు జిల్లాలోని ఉభయభాషా ప్రాంతాన్నీ కూవంనది పొడుగునా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘం ఆధ్వర్యంక్రిందగల నెల్లూరు చిత్తూరు జిల్లాల పరిహద్దులవరకుగల ప్రాంతాన్నికూడా కొత్త ఆంధ్ర రాష్ట్రంలో చేర్చవలసివున్నది లేకపోయినట్టయితే ఉత్తర మద్రాసు బర్లిన్‌లోని అంగ్లో అమెరికన్ మండలంవలె ఆంధ్ర రాష్ట్రంతో అతికకుండా వేరుగా వుండిపోవలసి వస్తుంది

"ఈ విధంగా నిఖిల ఆంధ్రజాతి మహాసభ తీర్మానం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘ తీర్మానం ప్రకారం మద్రాసునగరం ఆంధ్రరాష్ట్రానికి రాజధానిగా ఎందుకు వుండాలో వివరించడమే కాకుండా సహజంగా ఆంధ్రరాష్ట్రంలో చేరవలసివున్న ఉత్తర చెంగల్పట్టు జిల్లాకు సంబంధించినంతవరకు అనుసరించ వలసిన మార్గాన్ని యాటన్నన్నది

"మద్రాసును చేర్చుకుంటా తమిళులకు ఒక ... నిర్మించాలని కోరుతూ శ్రీ కంకర నాయర్ ప్రతిపాదించిన తీర్మానం నేటి కాన్పూర్‌లో 1926 మార్చి 15 16 తేదీలలో

బాల్కన్ రాజ్యాలలో కల్లోలం
గ్రీక్ గెరిల్లాలకు ఆల్బేనియా, బల్గేరియా, రుమేనియాలనుంచి విశేషంగా తోడ్పాటు
బాల్కన్ విచారణ సంఘం ఆరోపణ

లేక్‌సక్సెస్ అగస్టు 26—
గ్రీక్ గెరిల్లాలకు ఆల్బేనియా బల్గేరియాలు ఆదేపనిగా సహాయం చెయ్యడంవల్ల గ్రీక్ రాజకీయ స్వాతంత్ర్యానికి ప్రాదేశిక సమగ్రతకు ప్రమాదం ఏర్పడుతున్నదని మిత్రరాజ్య సమితి నియమించిన బాల్కన్ విచారణ సంఘం నేటి రాత్రి మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి అందజేసిన నివేదికలో పేర్కొన్నది

1948 అక్టోబర్‌నుంచి 1949 వరకు బాల్కన్ దేశాల పరిస్థితులగురించి ఈ విచారణ సంఘం చేసిన నిర్ణయాలలో ఇది ఒకటి

గ్రీక్ గెరిల్లాలకు యూగోస్లావియా చేస్తున్న సహాయం తగిపోయిందని బహుశా నిలిచిపోయి నట్లే చెప్పవచ్చునసికూడా ఈ విచారణసంఘం తన నివేదికలో తెలియజేసింది

ఆల్బేనియా బల్గేరియాలు అపారంగా యుద్ధసామగ్రిని సహాయం చెయ్యడంవల్లనే గ్రీక్ గెరిల్లాలు ప్రభుత్వంతో పోరాటం సాగించగలుగుతున్నవి ప్రస్తుత యుద్ధసామగ్రిని ముఖ్యంగా ఆల్బేనియాయే సహాయం చేస్తున్నదని గ్రీక్ ప్రభుత్వ సైన్యం తరిమినప్పుడల్లా తమ తమ భూభాగాలలోనికి పారిపోవడానికి అవకాశమిచ్చి కోడ్పడుతూ వస్తున్నదని విచారణ సంఘం అన్నది

ఇటీవల గ్రీక్ గెరిల్లాలకు రుమేనియా కూడా విశేషంగా తోడ్పడుతున్నదని కూడా ఈ విచారణ సంఘం అన్నది

శతగాత్రులైన గెరిల్లాలు అనువర్తులలో చికిత్స పొంది తిరిగి గ్రీస్‌కు వస్తున్న విధానం గెరిల్లా రేడియో రొమేనియానుంచి నిర్వహించడం వీటిని బట్టి రుమేనియా కూడా గెరిల్లాలతో చేతులు కలిపినదని స్పష్టమౌతున్నది

గెరిల్లాలనుంచి గ్రీక్ బాలబాలికలను స్వీకరించిన దేశాలు మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఆదేశానికి అనుగుణంగా ఆ బాలబాలికలను గ్రీస్‌లోని తమ కుటుంబాలకు చేరుకొనపీయలేదని కూడా విచారణసంఘం అన్నది.

జాతీయ భాషా సమస్యపై ఎట్టకేలకు రాజీ ప్రతిపాదన

న్యూ ఢిల్లీ అగస్టు 25—
ఇండియా జాతీయభాషకు సంబంధించి నూతన రాజ్యాంగంలో చేర్చవలసిన క్లాజుల తుదిపాఠంపై రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెసు పార్టీవారు నేడు దాదాపు మూడుగంటలసేపు చర్చజరిపారు

శ్రీ కె ఎమ్ మున్షీ శ్రీ ఎన్ గోపాలస్వామి అయ్యంగార్ కలిసి తయారుచేసిన పై క్లాజులలో ఇండియా రాజభాష దేవనాగరి లిపిలో హిందీవుండాలని ప్రసంశ ఆమోదం పొందిన భారతీయ సంఖ్యామానం అనుసరణీయమని వివరించబడింది ఇండియా నూతన రాజ్యాంగం అమలుజరిగిన తరువాత పదిహేను సంవత్సరాలవరకు యూనియన్ ప్రభుత్వం వ్యవహారాలకు ప్రస్తుతం వలెనే ఇంగ్లీషు భాషను వాడాలనికూడా వివరించబడింది

ఈ 15 సంవత్సరాలలోను యూనియన్ ప్రెసిడెంట్ కేంద్ర ప్రభుత్వం వ్యవహారాలలో పలానా విషయానికి ఇంగ్లీషు భాషతోపాటు హిందీనికూడా వాడవచ్చునని ఉత్తరువు జారీ చేయడానికి అధికారం కలిగించబడింది

నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఆయిదు సంవత్సరాలకు తిమ్మట ఆ తరువాత మరి పది సంవత్సరాలు గడిచిన పిమ్మట యూనియన్ ప్రెసిడెంట్ ఈ కింది షెడ్యూలులో పేర్కొనబడిన భాషా ప్రతినిధులతో ఒక కమిషన్‌ను నియమించి ఇంగ్లీషుభాషకుబదులు హిందీ భాషను రాజభాషగా ఉపయోగించడాన్ని గురించి రిపోర్టు తయారుచేయమని కోరడానికికూడా అధికారం కలిగించబడింది

[షెడ్యూలులో పేర్కొనబడిన భాషలు:— హిందీ ఉర్దూ పంజాబీ కాశ్మీరీ బెంగాలీ అస్సామీ ఒరియా, తెలుగు తమిళం మలయాళం కన్నడ మరాటీ గుజరాతీ ఇంగ్లీషు]

ఈ షెడ్యూలులో పేర్కొనబడిన 14 భాషలలోనూ హిందూస్థానీ ఇంగ్లీషు కూడా పేర్కొనడం గమనార్హమైనది

నేటిపార్టీ సమావేశానికి రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు ఇతర కేంద్ర మంత్రివర్గ సభ్యులు సభ్యులలో అధిక సంఖ్యాకులు ఈ సమావేశంలోపాల్గొన్నారు

పార్టీలోని అన్నివర్గాలకు సంతృప్తి కరంగా వుండేటు చూడ్డానికి అనేక క్లాజులను తయారుచేసి చర్చించి చూచారు కాని అంతిమ నిర్ణయం అంటూ ఏదీ జరగలేదు

ప్రస్తుతం శ్రీ మున్షీ శ్రీ అయ్యంగార్ తయారుచేసిన నేటి క్లాజులు అధికసంఖ్యాకుల ఆమోదాన్ని పొందడమేగాకుండా ప్రధాని పండిట్ నెహ్రూ ఆమోదాన్ని కూడా పొందగలిగినవని తెలుస్తున్నది

ఏ అంకెలను ఉపయోగించాలనే విషయాన్ని గురించి ముఖ్యంగా వాదోపవాదాలు జరిగినవని కొందరు సభ్యులు తమ అభిప్రాయాలను చాలా గట్టిగా నొక్కి చెప్పారని అందులోనూ దక్షిణాది ప్రతినిధులు దానికి సంబంధించిన తీర్మానం జరిగినా అది అమలుజరగనిదిగా వుండగలదని ఉద్ఘాటించారని తెలుస్తున్నది మూడుగంటలు తీవ్రంగా చర్చలు జరిగిన పిమ్మట ఎటి నిర్ణయం లేకుండా సమావేశం వాయిదాపడింది

ఈ క్లాజులకు పాలకసభ్యులు ప్రతిపాదించిన సవరణలపై రేపు వోట్లు తీసుకుంటారని అయితే అభిప్రాయభేదాలను చాలావరకు తగ్గింప చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని వార్తలు వచ్చినవి

జరిగిన చర్చఫలితంగా ఇండియా ప్రభుత్వం జారీచేసిన ప్రశ్నావళికి సానగల్ రాజా ప్రధానిగా వున్నప్పుడు మద్రాసు ప్రభుత్వం యిచ్చిన సమాధానంలో పేర్కొనబడిన శిఫార్సులలో ఈ తీర్మానం ఏకీభవిస్తున్నది 1945 లో మద్రాసు ప్రభుత్వమే పరిపాలనా సౌలభ్యంకోరకు చెన్నరాష్ట్రాన్ని ఉత్తర మద్రాసు దక్షిణ మద్రాసు రాష్ట్రాలుగా విభజించాలని తలపోసింది

ఈ తీర్మానాన్ని ఆంధ్రుల సహేతుకమైన కవిష్యు కోరికగా ఆమోదించబడగలదని విశ్వసిస్తూ ఈ ఆంధ్ర రాయబారవర్గం కాంగ్రెస్ వారిపట్ల ఆంధ్రుల ఆదరాభిమానాలు ఇనుమడించే విధంగా దీనిని తక్షణం ఆమోదించవలసిందిగా కాంగ్రెస్ హైకమాండ్‌ను కోరుతున్నది"

మైసూరుతో యూనియన్
లేదా కన్నడ ప్రాంతాలతో తక్షణమే రాష్ట్ర నిర్మాణం
వర్కింగ్ కమిటీకి కర్నాటక రాయబారం నివేదిక

న్యూ ఢిల్లీ అగస్టు 25—
కర్నాటక రాష్ట్రనిర్మాణాన్ని అర్థిస్తూ కర్నాటక కాంగ్రెస్ సంఘంతరఫున వర్కింగ్ కమిటీకి నివేదిక సమర్పించిన రాయబారవర్గ నాయకుడు శ్రీ టి యస్ దకార్ నేడొక ప్రకటనచేస్తూ మద్రాసు బొంబాయి రాష్ట్రాలలోని కన్నడ ప్రాంతాలను మైసూరు సంస్థానాన్ని చీఫ్‌కమిషనర్ రాష్ట్రంగా ఢిల్లీచే పరిపాలించబడుతున్న కూర్గ్‌ను కలిపి కర్నాటక రాష్ట్రంగా నిర్మించాలని ఈ రాయబారవర్గం కోరిందని అన్నారు:

ఈ ప్రకటనలో ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు:—

"రాష్ట్రాలకు సంస్థానాలకు మధ్యగల అన్ని వ్యత్యాసాలు, విభేదాలు అంతరించిపోయినది కనుక యూనియన్‌లోని కన్నడ ప్రాంతాలను మైసూరు సంస్థానాన్ని కలిపి మైసూరు మహారాజా రాజ్యాంగపెద్దగా ఒక కర్నాటక యూనియన్‌ను స్థాపించడానికి అభ్యంతర మేమీవుండబోదని ఈ రాయబారవర్గం కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి వివరించింది.

"ఈ విధంగా మైసూరుతో చేర్చి కర్నాటక యూనియన్‌ను నిర్మించదలుచుకుంటే ఒకపడం జరిక ద్వారా ఇండియన్ యూనియన్‌లోని కన్నడ ప్రాంతాలను మైసూరు సంస్థానానికి అప్పగించడమే కనుక అది సులభసాధ్యమైనదని కూడా వివరించబడింది

"ఒకవేళ కర్నాటక యూనియన్ నిర్మాణం సాధ్యంకానివకంలో ఇండియన్ యూనియన్‌లోని కర్నాటక ప్రాంతాలను ప్రత్యేకరాష్ట్రంగా విభజించి నూతన రాజ్యాంగంలో దానిని కూడా చేర్చాలని రాయబారవర్గం అర్థించింది. ఇండియన్ యూనియన్‌లోని కన్నడ ప్రాంతాలతో ఏర్పడగల కర్నాటక రాష్ట్రం స్వయంసమృద్ధముయి పరిపాలనా సౌలభ్యంకలిగివుండడమేగాక ఇతర ప్రాంతాలకు ఆహారపదార్థాలను సరఫరా చేయగలిగిన స్థితిలోకూడా వుండగలదని విశదీకరించబడింది"

భాషా రాష్ట్రాల నిర్మాణం గురించి లోగడ యిచ్చిన వాగ్దానాలకుఇంతవరకుకాంగ్రెసు అమలు జరుపనందుకు కర్నాటకలో ప్రబలివున్న అసంతృప్తిని వివరిస్తూ రాయబారవర్గం కిందివిధంగా నివేదించినట్లు ఈ ప్రకటనలో పేర్కొనబడింది:—

"అనేక దఫాలుగా కాంగ్రెసునంస్థ యిస్తూ వచ్చిన వాగ్దానాలను హామీలను ఇంతవరకు కార్యరూపంలో పెట్టనందుకు కన్నడులలో చాలా అసంతృప్తి ప్రబలింది పైసూచించిన మార్గాలలో ఏదో ఒక విధంగా ప్రత్యేక కన్నడరాష్ట్రం ఏర్పాటుచేయకపోతే వారిక నిరుత్సాహం ప్రబలగలదు కనుక అప్పుడు ఆ అవకాశాన్ని కాంగ్రెసు వ్యతిరేకశక్తులు వినియోగించుకొన గలవు అప్పుడు సందర్భంలో వచ్చే ఎన్నికలలో కన్నడ ప్రాంతాలలో కాంగ్రెసుకు అపజయం సంభవించవచ్చు

కన్నడ ప్రాంతాలకు పరిసరాలలోని తదితర ప్రాంతాలకుచెందిన కాంగ్రెసు సంఘాలతో తాత్కాలిక పరిహద్దులను సామరస్యపూర్వకంగా కర్నాటక కాంగ్రెసు నిర్ణయించుకోగలదని కూడా వర్కింగ్ కమిటీకి ఈ రాయబారవర్గ హామీనిచ్చినట్లు ఈ ప్రకటనలో శ్రీ నకార్ వివరించాడు

కలకత్తా అగస్టు 24—
రైల్వే ప్రయాణంలో దొంగతనాలు పెద్దగా జరగడానికి అవకాశంలేకుండా చేయడానికి ఈ ఇండియా రైల్వేవారు నూతనయూరాన్ని కనిపెట్టారని తెలుస్తున్నది విద్యుచ్ఛక్తిద్వారా రైలుబోగీలకు తాళాలువేసే పద్ధతిని కలకత్తాలో ఒక విద్యుజ్ఞుడు కనిపెట్టాడు.

1వ పెజీ తరువాయి

ప్రతిపక్షం

టించడం శాసనసభలపై కార్యనిర్వాహక వర్గాలు చెలాయించే నిరంకుశాధికారాలకు వ్యతిరేకించడం కేంద్రాలలోను రాష్ట్రాలలోని మంత్రివరాలు శాసనసభలకు బాధ్యతవహించి నిర్వహించే ట్లు చూడడం

రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారాలలో హక్కులు అధికారాలు స్థానికంగా సక్రమంగా పంపిణీ జరిగేట్టుచూసి ప్రభుత్వాలకు ఆర్థికస్వాతంత్ర్యం చేకూర్చి పరిపాలన సక్రమంగా జరిగేట్టుచూడడం కేంద్రప్రభుత్వం నిరంకుశాధికారాలు చెలాయించకుండా చేయడం

ప్రజల శాంతిసౌఖ్యాలకు దోహదం ఇవ్వడం విదేశ భారతీయులకు ఆ దేశవాసులతో సమాన ప్రతిపత్తి చేకూర్చడం కులమతవర్గ లింగ రంగు భేదంలేకుండా అందరికీ సమానావకాశాలు కలిగించడం

ప్రతివారికి అన్నిరకాల భీమా సౌకర్యాలు ప్రభుత్వ వ్యవహారాలలో సాశీకరదృష్టి బంధుప్రీతి లంచగొండితనం వగైరాలకు వ్యతిరేకంగా తీవ్రమైన ప్రచారం చేయడం

ఓ. జి. లైసెన్సురద్దు
ఢిల్లీ ప్రకటన

న్యూఢిల్లీ అగస్టు 25—
ఓపెన్ జనరల్ లైసెన్సు (15)ను ఇండియా ప్రభుత్వం రద్దుచేసినట్లు నేడు ప్రకటించబడింది ఈ రద్దు ఉత్తరువులు నేటినుంచి అమలుజరగగలదని కేంద్ర ప్రభుత్వ వాణిజ్యశాఖవారు ప్రకటించారు

ఈ లైసెన్సు ప్రకారం విదేశాలనుంచి ఇండియాకు దిగుమతిజరుగు చిన్నచిన్న సామగ్రులు, యంత్రాలు ఎలక్ట్రిమెడికల్ అపరేటస్‌లు వృస్తకాలుమాత్రం లైసెన్సు అవసరం లేకుండా దిగుమతి చేయడానికి అవకాశం కలిగిస్తాయి దీనికి గాను నూతనలైసెన్సు అమలు జరుగుతుందని ప్రకటించబడింది

ఇండో బ్రిటిష్ ఆర్థిక ఒడంబడిక దృష్ట్యా విదేశాలలో ఇండియా బాకీలు పరిశీలించి ఈ లైసెన్సు రద్దునుగురించి నిర్ణయించడం జరిగింది

చెకోస్లొవాకియాలో సోవియెట్ విద్యా విధానం

ప్రాగ్ అగస్టు 25—
చెకోస్లోవక్ విశ్వవిద్యాలయాలు మంచి అత్యుత్తమ అర్హతలనుగలిగి రాజకీయ చైతన్యంగల విజ్ఞాన సంతులను తయారు చెయ్యడం కొత్తపథకం లక్ష్యమని కమ్యూనిస్టు పత్రిక "బాడే ప్రావో" నేడు పేర్కొన్నది యూనివర్శిటీలలో సహన బాధ్యత యున్నగువాటిని ప్రవేశపెట్టడానికై ఒక కొత్త వైస్‌ఛాన్సిలర్ నియమింపబడగలడట

పండిట్ నెహ్రూ

కాన్పూర్ అగస్టు 25—
యు పి కాంగ్రెసు కమిటీ సమావేశంలో పాల్గొనడానికిగాను ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఆగస్టు 27 వ తేదీన కాన్పూర్ రాగలడని తెలుస్తున్నది ఇక్కడ రెండురోజులు వుంటాడు

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు అగస్టు 26—

	అమ్మకం పన్ను	రు అ పై.
సవరం బిల్లరదర		75 8.0
పాల్లా బంగారం		115 0.0
మూసా బంగారం		1 2 12 0
వెండి పందరులాలు		164 8.0
వెండి తులం		1.11 6

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ పరకు

బజారు దర	165 0 0	166 0 0
వేరుశెనగనూనె బజారు ద		
బజారు దర	393 0 0	94 0 0
(గ్యారంటీ)		400 0 0

ఆముదం

దవత్తు "తిరు" 500 పౌన్లు) రాదన	300 0 0	300 0.0

కొబ్బరినూన

(37 పౌన్లు) గలదబ్బా 15	34. 4 0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)		స్టాకులేదు
తాళ్ళోవ్యం (2 అందరు)		స్టాకులేదు
చిల్లర దర) ఎవె 1.3	1. 9.0	1 10.0
బోరా (తెలుపు) (30 పౌనులు)		12. 0 0
సుగర్ (క్యాండీ)	..	15. 0.0
ఫ్లవర్ సుగర్ (క్యాండీ)		16. 0 0
కాన్‌పూర్ (2 అందరు)	106 0 0	110 0.0
శివానగర్ (2 అందరు)		19 0 0

న్యూయార్కు పత్తి [అక్టోబర్]

న్యూయార్కు అగస్టు 25—

నేటి ఓపెనింగు	29 98
నేటి ముగింపు	29 94

1949 విరోధినామ సంవత్సర
భాద్రపద శుద్ధ చవితి
శనివారం ఆగస్టు 27-వ తేదీ

వినాయక చవితి రాత్రి 8.0 గంటలవరకు
హస్త నక్షత్రం ఎ ౹ 11 11 గంటలవరకు
వర్జ్యం రా॥ 6 27 మొదలు 7 54 గంటలవరకు

భువనేశ్వర్ - ఉత్కళ కళాలక్ష్మికి లాస్యరంగం

శ్రీ
ఆర్. రామనాథరెడ్డి

ఆంధ్ర రాష్ట్రానికి ఒరిస్సా ఉత్తర సరిహద్దుగా పరిగణించబడుతుంది హిందూ కళాకారులకది పుణ్యస్థలంకూడా భువనేశ్వర్ కొనార్కు దేవాలయాలలోని అపూర్వ శిల్పకళా వైభవాన్ని చూచినవారు తన్మయులవుతారు

తూర్పున బంగాళాఖాతం ఒడ్డునవున్న పూరీలో సుప్రసిద్ధమైన జగన్నాథుని ఆలయం కలదు మహోన్నతమైన దాని శిఖరం చూడదగినది. ఏటా లక్షలకొలది కళోపాసకులు యాత్రికులు ఇక్కడికివచ్చి ఆలయ గోపురాన్ని చూచి ముగ్ధులవుతుంటారు జులై నెల ఊరేగింపులు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి

జగన్నాథుని ఆలయం పంచుకనైక్యం దృష్ట్యా కూడా ప్రసిద్ధమైంది హిందువులలోని అన్ని కులాలవారు స్వామి దర్శనం చేసుకోవచ్చు ఇక్కడ కులవివక్షలేదు హరిజనులను సహితం ఇక్కడ అభ్యంతరం పెట్టరు యావన్మంది మానవులు భగవంతుని అనుంగు బిడ్డలని ఇక్కడివారి అభిప్రాయం

యాత్రికులకు పూరీ విశ్రాంతి స్థలంకూడా. సముద్రం చెంతనే వున్నందున స్నానాలకు అనుకూలంగా వున్నది. సముద్రతీరం విడిదిగా వుండి తమ్ములకు వంతుగవేస్తుంది ఇప్పుడు ఒరిస్సా గవర్నర్ ఇక్కడే వేసవిలో మకాంచేస్తుంటారు ఒరిస్సాకు రాజధానీ నగరమైన భువనేశ్వర్ లో దేవాలయాలు అనేకంగా వున్నవి. పెక్కు శతాబ్దాలుగా హిందూరాజులు భువనేశ్వర్ ను రాజధానిగా చేసుకున్నారు అప్పటికి కొంతదూరంలోగల ఖండగిరి ఉదయగిరి కొండలు చూడవేడుకగా వున్నవి. ఆ కొండల గుహలలోనే క్రీస్తు కు పూర్వం బౌద్ధ, జైన భిక్షువులు నివసించేవారు కళింగ యుద్ధానంతరం హింసాకాండకు రోసి ఈ కార్యానికి పశ్చాత్తప్తుడైన అశోక చక్రవర్తి అచ్చోటనే ఉపగుప్తుడనే బౌద్ధ భిక్షువువల్ల ఉపదేశం పొందాడు భువనేశ్వర్ కు కొంత దూరంలోనున్న "దయా"నది సమీపంలో ధౌలిఅనే పట్టణం ముందు అశోకుని శిలాశాసనాలు వున్నవి

ముఖ్యంగా శిల్పకళ దర్శించేవారు భువనేశ్వర్ సుదర్శించవలసిందే. అందువల్ల ప్రాచీన శిల్ప చరిత్ర ఒకింత బోధపడగలదు ప్రాచీన భారతీయ కళావైభవాన్ని భువనేశ్వర్ ద్యోతకం చేస్తుంది పరిసర ప్రాంతాలలో చిందర వందరగా వున్న గుహాలు మొదలుకొని మహానీయమగు రాజారాణీ ముక్తేశ్వరం దేవాలయాలవరకు ఒరిస్సా కళాకారుల కళాభిజ్ఞత కళాత్మకంగా నిర్మించిన కట్టడాలను చూచి పులకాంకితులు కానివారులేరు

హొయసాల్ దేవాలయం సముద్రంలో ప్రయాణం చేస్తున్న రథక ఆకృతిని బోలివుంటుంది పరశురామేశ్వర దేవాలయం కొంతవరకు వైశ్య ప్రపుల దర్శవి బోలివుంటుంది. ముక్తేశ్వర దేవాలయానికన్నా కూడా ఇదికి పొగరుగా వుంటుంది

వాయుముఖం (భువనేశ్వర్)

లింగరాజ్ రాజారాణి దేవాలయాలు చూచినవారికి ప్రాచీన ఒరిస్సా కళాకారులు శిల్పవిద్యలో ఎంతటి ప్రతిభావంతులో బోధపడగలదు

భువనేశ్వర్ లో ఎటుచూచినా దేవాలయాలేకదా! బ్రిటిష్ పరిపాలనలో నిర్మించబడినట్లు తోస్తుంది దేవాలయాలకు వెలుపల రకరకాల బ్రాటాలు కనబడుతవి వానిలో శిల్పకళలోని పెక్కురీతులు చూచి ఆనందించవచ్చు అన్ని పోట్లకంటె లింగరాజ్ అనేచోట దృశ్యం మరింత ఉల్లాసకరంగా వుంది అక్కడ లింగరాజ్ ఆలయం ఉన్నది కళాకారుల ప్రతిభయావత్తు యిక్కడ ప్రదర్శించబడిందా అనిపిస్తుంది

అన్ని దేవాలయాలలోకి లింగరాజు దేవాలయమే గొప్పదనవచ్చు

పూరీకి ఈశాన్యదిశగా 25 మైళ్ళలో భువనేశ్వర్ కు 35 మైళ్ళ దూరంలో సముద్రతీరం వద్ద శిలమైన కొనార్కు సూర్యదేవాలయం అన్నది మహోన్నతమైన శిఖరం క్రింద పడివున్నది పోర్చుగీసు సముద్ర దొంగలు శిఖరాన్ని విరగగొట్టారట దేవాలయం లోపలిభాగంలో పెద్దరాయి ఉన్నది దీనినిగురించి ఒక చిన్నగాథ ఉన్నది. ఆ రాయి సముద్రంలో ప్రయాణంచేసే ఓడలను ఆకర్షించి నాశనం చేసేది అందుచేత విదేశీయులకు దీనివల్ల తమకు తీరనినష్టం కలిగిందని భావించి మరపిరంగులతో దానిని పడగొట్టారట

సూర్యదేవాలయం ఏడిమిది గుర్రాలచే లాగబడుతున్న రథంవలె నిర్మించబడింది దేవాలయం వెలుపలిభాగం ప్రకృతి సౌందర్యం ఉట్టిపడుతున్నట్టుంటుంది అప్పటి దేవాలయాలన్నిటను ఇదే పెద్దది కళదృష్ట్యా యిది చాలా గొప్పది

అస్సాంలో వెనుకబడివున్న ప్రాంతాల పురోభివృద్ధి

గౌహతి ఆగస్టు 21.—

అస్సాం రాష్ట్రంలో వెనుకబడివున్న ప్రాంతాల పురోభివృద్ధికి తయారు చేయబడ్డ ప్రణాళికను అమలుపరచటాన్ని గురించి కేంద్రప్రభుత్వం అనుమతిని పొందేముందే త్వరలోనే ఆ ప్రణాళికను కేంద్ర ప్రభుత్వానికి అస్సాం సమర్పించగలదని తెలుస్తున్నది

కుంజరయూథం (భువనేశ్వర్)

రాష్ట్రపతి
డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య

దేశభక్తుడు

ఆంధ్రరాష్ట్రం - ఆయన సంతత ధ్యానం

మహాయుగం అన్నివిధాలా కుదరక నొందుతున్నదని విమర్శించడం ప్రపంచంలోపరిపాటి అయింది 70 సంవత్సరాలకు పైగా నా అనుభవం బట్టి చూడగా జనానులు కంద్రులకంటె నొన్నత్యం పొందుతున్నారు

ఒక తరంవారు క్రింద టితరం వారికంటె అన్ని విధాలా ఉత్తములు ప్రజాసేవకులు కొత్తిపద్దు ఉద్యోగులు దీర్ఘకాలం జీవించడం వారికి పెన్షన్లు యిచ్చేవారు తప్ప ఇతరులు చింతింపవలసి లేదు

నాకు అప్పుడు గౌరవనీయులు అయిన వెంకటప్పయ్య పంతులు దివంగతులు కావడం తల్చుకున్నప్పుడు 75 సంవత్సరాలు నిండిన మిత్రులు ఒక డజనుకుపైగా జ్ఞాపకానికి వస్తున్నారు ఈ మిత్రులలో కొందరికి వయస్సు 88 సంవత్సరాలు కూడా వీరు తమ తమ పరిమితులనుబట్టి ప్రజాసేవ చేస్తున్నవారు

నేను 1898 లో ఎఫ్ ఏ చదవడానికి (ఇంటర్మీడియట్ అని పిలవడం ఇప్పుడు కొత్త ప్రయోగం) మొట్టమొదట మచిలీపట్నం వెళ్ళినప్పుడు చూచిన కొండ వెంకటప్పయ్య పంతులుగారి ముఖవర్చస్సు ఏన్నేళ్ళ వర్షం నాకిప్పటికీ జ్ఞాపకం వున్నాయి

అప్పట్లో ఆయన చెడింది హనుమంతరావు పంతులుగారితో జాయింటుగా దారిలో ప్రాక్టీసు చేస్తున్నారు అప్పటికే ప్లీడర్లవృత్తి వ్యాపారంగా పరిణమిస్తున్నది ఈ యిద్దరు కూడా ప్లీడర్ల నైతికోద్ధరణకు పూనుకొన్నారు

కృష్ణాజిల్లా రెండుగా విభజించబడినప్పుడు ఈ సింహాశికోర్వద్యసుం కృష్ణా గుంటూరు జిల్లాల న్యాయవాద వృత్తిలోనేమి ప్రజాసేవలోనేమి నాయకత్వం వహించి తమ తమ ప్రాంతాలకు మూరన ఖ్యాతి వార్జించారు

కాలమాన పరిస్థితుల విహారాలను ఉభయులు ఎదుర్కొన్నారు బెంగాల్ విభజన ఫలితంగా వారిలో గల దేశభక్తి జ్యోతిలా వెలిగింది అటు పిమ్మట జరిగిన సంఘటనల ఫలితంగా బ్రిటిష్ వారితో పోరాటం సాగించడానికి ఆజ్యోతి మహాజ్వాలగా పరిణమించింది

హనుమంతరావుగారు గవర్నమెంటు ప్లీడరుగా వుంటూ జాతీయ జ్యోతిని దరించారు ఆజ్యోతికి వెంకటప్పయ్య పంతులుగారు అజ్యం పోసేవారు

అందుచేత కొండ వెంకటప్పయ్య పంతులుగారు 1903 లో తన సంపాదకత్వాన కృష్ణాపత్రిక ప్రారంభించారు అది నిరంతరాయంగా 46 సంవత్సరాలనుండి కొనసాగుతున్నది దానిద్వారా ఆయన ప్రతివారం తన రచనలతో వర్ధమానులైన యువకులలో భారత జాతీయ చైతన్యాన్ని రేకెత్తించారు

బెంగాల్ విభజనోద్యమం 1911 డిసెంబర్ 12 వ తేదీన విరమించబడింది అప్పటికే తన వృత్తినుంచి మనసు మరల్చుకుంటున్న వెంకటప్పయ్య పంతులుగారు ఆనాటినుంచి రాజకీయ రంగంలో పడుం దిగింపారు

బెంగాల్ విభజన విరమణవల్ల దానిలో బీహారు ఐక్యమత్యం నెలకొనక పోవడమే కాకుండా అంతకుముందు గల రెండు వరాలవారు మూడు వర్గాలుగా చీలిపోయారు తత్ఫలితంగా బీహార్ అస్సాం రాష్ట్రాలు భాషా ప్రయుక్తంగా తమ వారుగు ప్రాంతాలనుంచి విడగొట్టబడాయి

బీహార్ అస్సాం రాష్ట్రాల విభాజనలో ఆంధ్రులలో అణగివున్న ఉద్రేకం ఎలికి వచ్చింది. వెంటనే వారు తమ ప్రాచీన కవిపరేణ్యులను తత్వవేత్తలను సంగీత విద్వాంసులను ఋషి సత్తములను కళానైపుణ్యను స్మరణకు తెచ్చుకున్నారు అజంతా ఎల్లోరాలు ఆ ప్రాంతంవారు త్యాగరాజు సంగీతంలో వారికి దైవం తిక్కన, నన్నయ్య, పోతన ఆంధ్రుల ఏపాల కవులు వరాశరుడు కొండిన్యుడు వారి ఋషి పుంగవులు గోదావరి కృష్ణా వారి పుణ్యనదులు శ్రీశైలం ద్రాక్షారామం ఆయావారి దేవాలయాలు ఒప్పుకున్నారు కృష్ణదేవరాయలు వారి రాజులు విజయనగరం ఓరుగల్లు వారి సామ్రాజ్యాలు అందులు ఆసేతుహిమాచలపర్యంతం మగధవరకు వ్యాపించిన తమ సామ్రాజ్యాన్ని పాలించలేదా?

ఆంధ్రరాష్ట్రం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అఖిలాంధ్రసభ ఆంధ్ర బ్యాంకి ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ ఆంధ్ర సిమెంటు ఫ్యాక్టరీ ఆంధ్రజాతీయ కళాశాల ఆంధ్ర శారదా నికేతనం—ఇవన్నీ ఆంధ్రుల మనస్సుల నావాహించినవి ఆంధ్రోద్యమానికి ఇవే ప్రాతిపదిక ఆంధ్రోద్యమాన్ని ఆయన ముందు నిలిచి నడిపించారు.

ఆంధ్రమహాసభ సమావేశం 1913 లో బాపట్లలో జరిగింది వన్ బి. ఎన్ శర్మగారు అధ్యక్షత వహించారు కాని కొండాభట్ల ఆ మహాసభకు ప్రధాన ప్రోత్సాహకర్త

1913 లో ఆంధ్రమహాసభ తీర్మానాన్ని రచించి దేశ య్యే 1949 ఆగస్టు 15 వ నాటి ఉదయం వరకు ఆడింది

ఆయన 88 సంవత్సరాలపాటు తన ఆశయమైన ఆంధ్ర రాష్ట్ర సాధనకై కృషిచేశారు అసంపూర్ణమైన దానికంటె సంపూర్ణమైన ఆంధ్ర రాష్ట్రం కొరకై వేచివుండడం ఆయన అభిప్రాయం అందుచేత దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారు ఆంధ్రరాష్ట్ర విభాగాన్ని చూడకుండా దివంగతులయినారు

ఆయన 1914 లో న్యాయవాద వృత్తిని విరమించినప్పుడు ప్రజలు ఆయనకు "దేశభక్త" బిరుదును సమర్పించారు

మహాత్మాగాంధీ నాయకత్వం కిందకువచ్చినప్పుడు ఆయన జీవితంలో నూతనాధ్యాయం ప్రారంభమైంది

కొండ వెంకటప్పయ్య పంతులుగారి త్యాగశీలాన్ని సేవాశక్తిని అకమానుష ఉత్సాహాన్ని తెలుసుకొని గాంధీజీ అపరిమితానందపడ్డారు

గాంధీజీ పన్నుల నిరాకరణోద్యమాన్ని సత్యాగ్రహోద్యమాన్ని 1922 లో తలపెట్టినప్పుడు ఆయన పచ్చకామెరతో బాధపడుతున్నారు అయినప్పటికి ఆయన సబర్మతి ఆశ్రమానికి వెళ్ళి గాంధీజీకో వ్యాధయమిచ్చి మాట్లాడారు గాంధీజీ ఆయన యిచ్చిన ప్రోత్సాహానికి సంతోషపడడమేకాక తనకు ఆరోగ్యశక్తి సమకూరినట్లు భావించారు

కాంగ్రెసుకు విధేయులైపోవడంచేత వెంకటప్పయ్యపంతులుగారి సలహామీదనే గాంధీజీ కాంగ్రెస్ సభ్యత్వానికి నాలుగణాల రుసుము నిర్ణయించారు తగినంతమంది కాంగ్రెస్ సభ్యులు చేరినట్లయితే ధనం కొరత వుండదనికూడా వెంకటప్పయ్య పంతులుగారు సలహాయిచ్చారు అప్పటో అది ఊహాగానం అనిపించింది కాని మహాత్మాజీ అవిధంగా భావించివుండరు ఆ నాలుగణాల రుసుముకూడా రద్దు చేయ్యబడింది తన్మూలంగా దేశంలో కాంగ్రెస్ కమిటీలకు డబ్బు లేకపోవడం చూస్తున్నాము

1922 జనవరిలో అహమ్మదాబాద్ కాంగ్రెస్ మహాసభకు వెళ్ళి దేశభక్తుడు విపరీతమైన జ్వరంతో పచ్చకామెర్లతో ఇంటికి తిరిగి వచ్చారు అయితే అప్పటికే ఆంధ్రదేశం కూడా పన్నుల నిరాకరణోద్యమంలో పూర్తిగా పాల్గొనాలని నిశ్చయించబడింది గుజరాత్ లోని బార్డోలీ అనంద్ తాలూకాలు ఈ కొత్త ఉద్యమంలో వివేకోత్సాహంతో పాల్గొంటూవుండగా ఈ అగ్నిపరీక్షకై అత్యంత ప్రధాన తాలూకాలు సమకట్టదం దేశభక్తునకు అవంతెనా ఇష్టంలేదు అయితే గాంధిమహాత్ముడు చెంత ఏమంతేని విద్యయం పరిస్తూ 1922 ఫిబ్రవరి 10 వ తేదీని ఆంధ్రదేశంలో పన్నుల నిరాకరణోద్యమం విరమించబడింది కాని నాన్ కోఆపరేషన్ విషయంలో ప్రభుత్వం అవలంబించ దల్చుకున్న విధానంలో మాత్రం ఈ నిర్ణయంవల్ల ఏవీ మార్పు రాదని మార్చినెలలో దేశభక్తుని అరెస్టు చేయించారు ఒక సంవత్సరం కఠినశిక్ష విధించారు

ఆయన 1921 ఫిబ్రవరిలో కారాగారవిముక్తి పొందినప్పటి తిరిగి వచ్చేసరికి ఆయన ఆరోగ్యం బాగా చెడిపోవడమే కాకుండా ఆయన ద్వితీయ కుమార్తె క్షయ వ్యాధి పీడితయై మంచం పట్టివున్నది గృహ వ్యవహారాలు నానావిధములైన చిక్కులలోను పడివున్నవి

ఆయినప్పటికి లాభనష్టాలకు జయాపజయాలకు నిష్ఫలములకు కూడా అతీతమైన దీక్షతో కూడిన కార్యదీక్షతో స్వీయ లక్ష్యాభిముఖంగా ఆయన సాగించే పోరాటానికి ఇవి అంతరాయం కలిగించలేకపోయాయి ఇంతెందుకు? ఆనాటినుంచి కూడా సత్యాగ్రహ సమరానికి ఎప్పుడు పిలుపు వస్తే అప్పుడు దేశభక్తుడు ముందు హాజరయ్యేవారు ఆయన నాయకత్వం క్రింద తపోధనులయిన వాలంటీర్లు అమితోత్సాహంతో బయలుదేరి వెళ్ళేవారు

ఉప్పు సత్యాగ్రహం ప్రారంభమైనప్పుడు దానిని కడదాకా జయప్రదంగా సాగించడానికి దేశం సిద్ధంగా లేదేమో అని ఆందోళనతో దేశభక్తుడు కొంచెం తటపటాయించారు అయితే గాంధీజీ ఆయనకు నచ్చచెప్పిన పిమ్మట ఆయన ఇంకేమీ సందేహించకుండా సత్యాగ్రహంలో వ్యాకయుపూర్వకంగా పాల్గొన్నారు

1934 లో జైలునుండి తిరిగివచ్చేసరికి ఆయనకు 68 ఏళ్ళ నిండాయి అయితే ఆయనలో కార్యదీక్ష అణుమాత్రం తగలేదు తిరిగా అది ప్రవర్ధమానం కాజొచ్చిందికూడా ఆయన ఎన్నడూ ఉత్సాహానికి తప్పనిచేవి ఎరగరు

దర్మానికి పరాజయం సంభవిస్తూవుంటే చూచి ఆయన ఎన్నడూ సహించలేక పోయేవారు ఆయన ఎంతటి కార్యశూరుడో అంతటి నిర్మాణాత్మక

(మిగతా 5 వ పేజీలో)

రోజురోజుకిని ఇంక సుందరమైన చర్మము

రెక్సోనాలోని కేడిలే మీ చర్మమునకు క్రొత్త ఆరోగ్యమును, క్రొత్త స్వచ్ఛదనమును మరియు క్రొత్త అందమును తెచ్చును.

రోజుకి రెండుసార్లయినను రెక్సోనాను వాడండి కేడిల్ తోగూడిన దాని నురుగును మీ చర్మముమీద మెల్లగా రుద్ది తరువాత కడిగివేయండి మీ చర్మములో స్పష్టమైన మార్పును మీరు చూడగలరు — మీ చర్మము ఇంక స్వచ్ఛముగాను, మృదువుగాను, దృఢముగాను యుండును రెక్సోనాలోని కేడిల్ దానికి క్రొత్త ఆరోగ్యమును మరియు క్రొత్త అందమును తెచ్చును అది చర్మమును వేడిమి, చలి మరియు దుమ్మునుండి కూడ సుందరముగా నుంచును.

రెక్సోనా

కేడిల్ తోగూడిన సబ్బు ఇది ఒక్కటే

RP 49 206 TL



రుచికి సువాసనకు సాటిలేనివి

వి.ఎస్. అండ్ సన్సు పెప్పర్ మెంట్స్

Manufacturers.

THE SOUTHERN INDIA CONFECTIONERY FACTORY

PROPRS. V.S. & SONS

EXPRESS

ఉచితము!!
యు యస్ ఏ ఫౌంటెన్ పెన్!



స్విస్ మేడ్ గడియారము జ్యూయెల్సుగల లివరు రిసువాచీ రూ 13/ చాలా అందమైనది గిల్టి ఎనిబినము గలది పరిమైన టైమ్ చూపునది—ఏడు సంవత్సరముల గ్యారంటీ

8 జ్యూయల్సు క్రోమ్ కేసు రౌండు లేక స్క్వేరు ఆకారం రు 13/ బెస్ట్ రు 15/ స్పెషల్ అరు సెకండు రూ 16/ 5 జ్యూయల్సు ఫ్లాట్ షేప్ క్రోమ్ కేసు రూ 18/ బెస్టు రూ 20 0 0 15 జ్యూయల్సు క్రోమ్ కేసు రూ 28/ బెస్టు రూ 32/ 7 జ్యూయెల్స్ రెకాంగిలర్ లోనూ కర్వుషేప్ క్రోమ్ కేసు రూ 30/ బెస్టు రూ 32/ 7 జ్యూయెల్స్ రోల్డుగోల్డ్ (10 సం॥ గ్యారంటీ) రూ 33/ బెస్టు రూ 36/ 15 జ్యూయల్సు రోల్డుగోల్డు రూ 60/ బెస్టు రూ 80/ అలారం టైమ్‌పీసు రూ 14/ బెస్టు రూ 16/ పోస్టేజి 0 12 0 రెండు గడియారములు కొన్నవారికి ఒక ఉచితం తెప్పించిన ఒక యు యస్ ఏ ఫౌంటెన్ పెన్ పోస్టేజి ఉచితము

IMPERIAL WATCH CO (P)
Post Box No 12-20 Calcutta 5



వివరములకు ఉల్లాగు ఉచితము

కొక్కోకము

24 చిత్రపటములతో 190 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు 1 8-0 పోస్టేజీలు అ 6 రు 1-14 0 మనియార్డరు చేయవలెను వి. పి లేదు జై హింద్ బుక్ డిపో అరుణాచల మొదలియార్. 29 వీధి మద్రాసు

ఆరోగ్య మందిరము

పెర్కటను మైదానము గవర్నరుపేట బెజవాడ

అన్ని రోగములు వివరించుటకు దక్కని వనితలకు శ్రీ డాక్టరు అనంత లక్ష్మీపతిగారు ఈనెల 28 వ తేదీమొదలు నెలాఖరువరకు బెజవాడలో నుండి రోగులను పరీక్షించి సలహా ఇచ్చెదరు

బెజవాడ మేనేజరు
26 8 49 ఆరోగ్యమందిరము

నరిసిన వెంట్రుకలకు స్వస్తి

కంగులేని ఉపయోగించవద్దు ఆయుర్వేద శాస్త్రరీత్యా సిద్ధపరచిన మా సుగంధ తైలాన్ని వాడండి నరసిన వెంట్రుకలు నల్లబడతాయి ఇక నరిసిపోవు ఈ సుగంధ తైలం మెదడుకు శక్తినిస్తుంది మైకాన్ని తలనొప్పిని పోగొడుతుంది చూపుకు బలాన్నిస్తుంది కొంచెం నెరసివుంటే రు 2 8 0 వెలగల సీసాను వాడండి అంతకంటె ఎక్కువగా నెరసివుంటె రు 3 8-0 ఎసా తల పూర్తిగా నెరసివుంటే రు 5 0 0 ల సీసా గుణం ఇవ్వకపోతే డబ్బు వాపస్ వివరాలకు:

VISHWAKALYAN AUSHADHALOY (2)
Post Box No 789 Calcutta 12





4 మొదలు 20 హెచ్ పి వరకు హారిజాంటల్ కోల్డుస్టార్టు ఫోర్‌స్ట్రోక్ సింగిల్ సిలెండరు స్లోస్పీడు

నిర్మాతలు
మిట్సుబిషీ, జపాన్

ఇండియాకు సోల్ ఏజెంటు —
HONESTY TRADING CORPORATION
Beaumon Chamber Medows St
Fort BOMBAY

ఆంధ్రప్రభ "సీరియల్"

పరిత్యక్త

ఇంతవరకు జరిగిన కథ: మదరాస్‌లోని ఒక మోటార్ కార్ల కంపెనీలో కృష్ణస్వామి ఉద్యోగి ఒక పెండ్లి సందర్భంలో రాజ్యలక్ష్మి అనే యువతిని కలుసుకొంటాడు ప్రేమిస్తాడు పెండ్లి చేసుకొనగోరుతాడు ఆమె తనకు దేశం చూడాలని, స్వేచ్ఛగా, కులాసాగా హాయిగా కాలం గడపడం అభిమతమని చెబుతుంది ఆమె కోరికను నెరవేరుస్తానని చెప్పి వివాహం చేసుకొంటాడు ఇద్దరు పిల్లలుకూడా పుడతారు అయితే ఉద్యోగ బాధంవల్ల తీరిక వుండదు రోజులు, నెలలు ఎళ్లు—రాజ్యలక్ష్మి కోరిక తీరకుండానే కాలచక్రంలో తిరిగిపోతూవుంటాయి ఆ తర్వాతి కథాక్రమాన్ని ఈ ఘట్టం వివరిస్తుంది —ఎడిటర్

2

బయట హోరుమని వర్షం కురుస్తూవుంది కృష్ణస్వామి గది కిటికీలను మూసివేశాడు ఫాన్ తిరుగుతూవుంది తాను తనగదిలోని సోఫాపైన కూర్చొని సిగరెట్ కాలుస్తూ ఏదో పత్రికలోని పేజీలు తిరగవేస్తున్నాడు రాజ్యలక్ష్మి తనప్రక్కనే పైన వరుండి పత్రిక చూస్తున్నది మధ్యమధ్య ఆ పత్రికలోని వార్తలను పైకిచదువుతూ ఏవేవో వ్యాఖ్యానాలు చేస్తున్నదికూడా అయితే ఆ వ్యాఖ్యానాలు అతని చెవినపడటంలేదు ఉన్నట్లుండి అతడు వర్షాన్నంగా గోడమీది పటాలవంక ఒకసారి చూస్తున్నాడు మధ్య మధ్య కిటికీ తలుపుతెరిచి బయట ధారాపాతంగా కురుస్తున్న వర్షంవంక చూస్తున్నాడు ఒక్కొక్కసారి గదిలోనే అటుఇటూ పచారుచేస్తున్నాడు

అయితే తాను అడిగినప్రశ్నకు దేనికో అతడు సమాధానం చెప్పనంతవరకు ఆమె ఈ పరిస్థితిని గమనించలేదు

ఏమిటది వర్షాన్నమా లేక దీనిప్రశ్నలకు మనం సమాధానం చెప్పడమేమిటనే అని రాజ్యలక్ష్మి అగింది

అప్పటికే అతడు ఆమెవంక చూడలేదు

"ఇదిగో మిమ్మల్నే" అని గొంతు హెచ్చించింది

"అన్నీ వింటూనే వున్నానోయ్ కాని ఏదో ఆలోచనలో వుండిపోయాను అందుకని జవాబు చెప్పలేదు"

"అయితే నేను అడిగిన ప్రశ్నేమిటో చెప్పండి"

కృష్ణస్వామి తల గోక్కున్నాడు వివాదానికి అతడు ఆమె ప్రశ్నను వివరించుకోలేదు

"అః ఉండు అన్నా: ఇంతలోనే మరిచిపోయాను ఏమిటి మువ్వడిగింది అన్నాడు

"వర్షంలో అడుగువేసినట్లేనా" అని తల వక్ర నవ్వింది

"అదికాదు రాజ్యం నిజంగా ఒక ముఖ్య విషయాన్ని గురించి యోచిస్తున్నాను"

"ఆహా! అలాగా! ఏమిటి చెప్పు మీరు యోచించే అంతగొప్ప రాజకీయాలు!"

"మనకి రాజకీయా లేమున్నాయి మీకు తెలియదా ఏమి: తెల్లవారింది మొదలు, రాత్రి నిద్రపోయేవరకు ఉద్యోగమే మనకు సమస్త రాజకీయాలును ఇప్పుడు ఒకచిన్న చిక్కు వచ్చింది నేను పనిచేస్తున్న కంపెనీకి పోటీగా మరో కంపెనీ వుంది నేషనల్ మోటార్ కార్పొరేషన్ అది బాగా డబ్బున్న సంస్థ ఆ సంస్థ ఇప్పుడు ఈ కంపెనీని కొనివేయాలని చూస్తున్నది. ఉన్న కార్ల ఖరీదు స్టోర్సు ఖరీదుఅంతా ఇచ్చివేసి పైన రెండులక్షల రూపాయలు లాభమిస్తుందట మా డైరెక్టర్లంతా మెత్తబడ్డారు ఆ కంపెనీలో కూడా వీళ్లకి వాటా వుండటం వల్ల బాగా పైగా లాభం తగ్గుతుంది అని పేచీవాదం అయితే ఆరంభంనుంచి కష్టపడి ఇంత అభివృద్ధికి తీసుకువచ్చిన సంస్థను—కొత్త కంపెనీ చేతికిచ్చి తాను మళ్ళీ దానిలో ఏ జనరల్ మేనేజరుగానో దాస్యం చెయ్యడమూఅని మా మేనేజింగ్ డైరెక్టర్ బాధపడుతున్నారు అతని లాగే నేనూ అవస్థపడుతున్నాను ఇప్పుడు కంపెనీకి నేను సూపరింటెండెంటుగా వున్నా తరివాళ్ళ నన్ను తమయింట మనిషిగా భావిస్తారు మేనేజింగ్ డైరెక్టర్ వారివాలిట భగవంతుడే ఆయన నన్ను అడిగాడు కొత్త కంపెనీలో ఉండటానికి తయారేనా అని మీ అడుగు జాడల్లోనే నడుస్తానన్నాను

ఆయన మానివేస్తే నేనుకూడా మానివేస్తాను ఆయన వుంటే—ననమాట యోచించుకోవాలి ఇదే ఆలోచన

"బాగానే వుంది కాని నేను ఒకమాట అడుగుతాను చెప్పండి ఇప్పటికి ఈ ఉద్యోగంలోచేరి పదిహేడు సంవత్సరాలయింది మన అమ్మాయి పెళ్ళికోసారి అబ్బాయి పెళ్ళికోసారి ఎలాగైతేనేం నెలరోజులు సెలవు పెట్టారు ఇంక అప్పుడప్పుడు ఏ జ్వరమోవస్తే రెండేసి మూడేసిరోజులు పని మానుకొని ఇంట్లో కూర్చున్నారు కాని వట్టోమని పదిరోజులు విశ్రాంతి తీసుకోలేదు ఈకంపెనీని ఆ కంపెనీ కొనుక్కున్నా ఆ కంపెనీ మిమ్మల్ని అట్టేపెట్టుకున్నా ఆ యితే రూపా నవన్నా అంటే ఆరోజు తల ఊపినన్ను ఈ ఆనకండి ఏ నాడో మన పెళ్ళికి ముందు నేను అడిగిన కోరికను మరిచేపోయారా? నా జీవిత మంతా - మదరాసులో గడిపోవలసిందేనా? పదిరోజులు వాడు పుట్టింటికి వెళ్ళి వద్దామంటే కష్టం అదీ మదరాసు నే వుందయ్యో నా ప్రాణం విసిగిపోతోంది ఇప్పుడు ఉద్యోగం ఏ ఏదాదో సెలవు పెట్టేయ్యండి! పోయి దేశ మంతా తిరిగివద్దాం

"అమ్మో ఏదాదే ఏదో ఒకటి రెండు నెలలయితే అనుకోవచ్చు ఒక కంపెనీలో ఒక చోటను వచ్చినప్పుడు ఆ కంపెనీలో చివరి మెట్టు చేరుకొని అప్పుడు విశ్రాంతి తీసుకోవడం ఉద్యోగమే జీవనోపాధిగాగల వాళ్లకి గమ్యస్థానం ఇప్పుడిక్కడ సూపరింటెండెంటుగావుండి తిరిగి అక్కడ కూడా కొన్నేళ్ళ పాటు ఇదే ఉద్యోగముంటే వుంటే ఎదుగుబొదుగూ వుంటాయా అదిగాక అంతకు ముందు ఆ కంపెనీ అదినుంచి పనిచేస్తున్న వాళ్ళను కాదని మనల్ని పెకి రానిస్తారా! సరే ఏ సంగతి రేపు ఉదయం తేలిపోతుందిగా అప్పుడు నిర్ణయించుకొందాం ఏ రెండు మూడు నెల్లో తిరిగి వద్దాంలే దిగులు పెట్టుకోకు

"అః మరి అక్కడనే నాకు కోపంవస్తుంది రెణ్ణెల్లా! ఇక్కడ ఏం నాసిపోయిందనీ అంతవెగిరంగా తిరిగి వచ్చెయ్యడానికి! నీకు చక్కగా కావలసినంత కొంత దయ్యే అప్పుడేమో ఏకొంఘయిన ఉద్యోగం చేస్తున్నదయ్యే ఇక్కడ మనకోసం బెంగ పెట్టుకునే దెవరు? స్నేహితులా బంధువులా? వీళ్ళందరినుంచి ఒక్కసారి తప్పించుకుపోదామనే నా కోరిక అప్పుడే నాకు పండ్రెండేళ్లు ఎన్నాయి అందుకో

మనదేశంలోని ప్రస్తుతపు కాలమాన పరిస్థితుల్ని బట్టిచూస్తే ఆడాళ్ళ ఆయుర్దాయం ఈరోజుల్లో 50 ఏళ్ళకే చెల్లిపోతుంది ఈ ఏడికీ నాకు మూలనున్న ముసలమ్మలా మునిగి కూచోవాలని లేదు ఈ పదేళ్ల జీవితంలోని ఆనందాన్ని పూర్తిగా అనుభవించాలని వుంది నలభైఏళ్లు వచ్చేసరికే మనదేశంలో ఆడవాళ్లు అమ్మమ్మలు—నాయనమ్మలుఅయి లేవడానికికూడా ఓపికలేకుండా కూర్చుంటారు విదేశాల్లో చూడండి 40 ఏళ్ళ ప్రాయం నడివయస్సన్నమాట నలుగురిలోను కులాసాగా కలిసి మెలిసి తిరిగే వయస్సన్నమాట ఫిలింలో వేషాలువేసే హాలీవుడ్ తారల్ని చూడండి నలభైఏళ్ళ నారీమణి 25 ఏళ్ళ యౌవనవతిలా కనిపిస్తుంది

"అయితే మనం ఫిలిం తారలంకామే!

"తారలం కావాలనడంలేదు ఆ తారలకు మల్లే—జీవితాన్ని—అనుభవించి ఆనందించాలనే నేను మొత్తుకొనేది

అయితే ఆ సంపాదనలు వేరు ఆ కీర్తిప్రతిష్ఠలు వేరుకూడా"

కావచ్చు కాని వారిహృదయాల్లాంటివే మన హృదయాలూను వారి శరీరాల్లాంటివే మన శరీరాలూను వారు ఆరోగ్యం విషయంలో మనకంటె ఓ వెయ్యిరెట్లు శ్రద్ధగా వుంటారు సౌందర్య పోషణకు ఎంతో కృషిచేస్తూ వుంటారు"

"కృషికాదు—అవస్థ—బేదాబత"

"ఊరుకోండురూ ఏమన్నా హాస్యం పింకట్టేస్తారు ఒక్కొక్కసారి మనుష్యులో ఎంత మనసు లేగుతుందో మీకు తెలుసా! మీరు పుస్తె కట్టిననాటి మొదలు ఒక్కరోజైనా మనసివ్వి మాననువ్వుకొని. ప్రేమ, అనురాగం వెల్లివిరిసేమాట ఒక్కటి అడగా! ఓ కిక్కసారి కాశ్మీరుపోదాం లేదా—దగరవేవుండే ఊటీపోదాం అన్నారా! చివరికి ఏసీటికి వెళ్ళినా నేనొక్కతెనేకదా వెళ్ళడం ఎంతసేపు ఉద్యోగం డబ్బు సంపాదన ఇదే నా జీవితానికి పరమలక్ష్యం!"

"సంసారపక్షంలో జీవయాత్రచేసే వాళ్ళకు అంతే మధ్యతరగతి కుటుంబాలకు ఆపే తుది అక్కడ డబ్బు లేదా శక్తిలేదు డబ్బుకోసం వ్యాపారమో ఉద్యోగమో వుండితీరాల్సిందే వ్యాపారానికి పెట్టుబడివుండాలి. పెట్టుబడిలేకుండా డబ్బుసంపాదించాలి అంటే తమునును ఎవరి ఊడిగానికో కుదవపెట్టాలి ఇకమున్వన్నవి విలాసాల క్రింద లెక్క పంపన్నులే వీటికనోచుకొన్నారు మనవంటివాళ్ళుకూడా ఎక్కడికైనా ఎప్పుడైనా ఒక సారి రెండు మూడు మాసాలపాటు ఇక్కడి జీవిత వ్యయాన్ని మించిపోని పరిమితులకు లోబడి నువ్వన్నట్లు ఏఊటికో ఏకోడైకెనాల్కో కాలక్షేపం చేసిరావచ్చు తైజాల్ను మినహా ఇక్కడి వ్యయానికి అక్కడి వ్యయానికి అంత హెచ్చు వ్యత్యాసం ఉండకూడదు"

"ఇది మరి అసంగంగావుంది మీలాంటివారే సింది నెల్లం తీసుకునెళ్ళి పినతల్లి -పంతనునిన్నాడట ఎక్కడికైనా వెళ్ళి కాఫీ అయినా ఖర్చుపెట్టక ఏది తినక కొనక నోటిమీద చేతిమీద వాత పెట్టుకొని గడపడం మానవ మాత్రులకు సాధ్యంకాదు ఇక్కడనుంచి వెళ్ళాలంటే మనం ఇంతలో తిరిగి పోనఖర్మంలేదనే విశ్వాసంతోనే వెళ్ళాలి మనకు ఇష్టం వచ్చిన చోట మనకు నచ్చినంతకాలం వుండిపోవాలి అక్కడి ప్రజల జీవనసరళిని గమనిస్తూ వారిలో లీనమైపోవాలి కనీసం ఒకటి రెండు సంవత్సరాలైనా అలా గడిపితేగాని నాకు తృప్తికలగదు

"ఎలే అసాధ్యమైన కబురు చెబుతున్నావే ఇన్నేళ్ళలోను ఈ మాటలు ఎప్పుడు వినలేదే

అవును వినడానికి మీకు తీరికవుంటేగా! ఎంత సేపు మీకు కారు టోనెస్లు సన్ను ఫ్రంట్ వీల్స్ కాయిల్ స్ప్రింగ్స్ విండ్‌స్క్రీన్ ఇవేమీ జీతానికి అహర్నిశాలు పరిభాషైపోయె

"పరిభాష కాదు రాణీ జీవభాష సరిగా 11 30 అయింది క్రమంపద్ధాపు దీర్ఘోపన్యాసం దండి వరం బయటమంది సాదేలోలానాలవింటూ నిద్రపోని దరఖాస్తును గురించి రేపు ఆలోచిద్దాం

ఆలోచించారా ఈ పదిహేనేళ్ళనుంచి ఇంకా రేపు ఆలోచిస్తారు ఎంత అన్యాయం చేశారండీ నన్ను అంటూనే ముఖం అటుతిప్పి రాజ్యలక్ష్మి తలగడలో తలపెట్టుకొని వెక్కి వెక్కి ఏడవసాగింది

కృష్ణస్వామి కొంచెం తలవరవడి దగ్గరకు వెళ్ళి కూర్చుని ఆమెను నేను నయవాక్యాలతో బుజ్జగిస్తూ ఎలాగైనా వెడదాంలే ఏడవకు పిచ్చిదానా అని ఓదార్చాడు ఓదార్చిన కొలదీ ఆమెకు ఏడుపు ఉబుకుకు వచ్చింది

3

మరునాటి ఉదయం సరిగా తొమ్మిదిగంటలకల్లా కృష్ణస్వామి ఆఫీసుకు బయలుదేరాడు ఆఫీసు సమీపిస్తున్న కొలదీ అతని మనస్సులో ఏదో క్రొత్తగా తోచింది

"ఇవాళతో పదిహేను సంవత్సరాలపాటు ఈ కంపెనీకి చేసిన సేవ సమాప్తమౌతుంది ఇక కొత్త కంపెనీకోసరికే మళ్ళా జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమౌతుంది ఏమిటి బయ్యా! అని అతడు అంటోగాడు

గేటులో గూర్ఖా సలాము చెయ్యగానే అప్పుడే తమ తమ బల్లల ముందు యథాప్రకారం— గడియారాలకిమల్లే క్రమం తప్పకుండా పనులకు నద్దుకొంటున్న ఎవివాళ్ళు నమస్కరించపోగాడు ఇన్నాళ్ల ఈ నమస్కారాలన్నవే అయితే నేడు ఏమో అతనికి కొత్తగా తోచింది పనికంటే ఇన్నాళ్ళు తోచని విసుగు కలిగింది ఇక మనకు నాది అనుకొనే స్థితి" ఇక్కడ తొలగి పోయింది కొత్త కంపెనీలో ఉద్యోగ మనః ప్రారంభం జీతంమాట ఎలా వున్నా. నౌకరువాడితో పాటే అయిపోతాం ఇక ఆశ్రమ దాలు కొన్నాళ్ళపాటు ఏ నైనిటాల్కో క్వైటాకో సిమ్లాకోపోయి గడిపితేనేగాని నా రాజ్యలక్ష్మికి కూడా శాంతి సంతోషం కలగవు నిజం ఆమెకు అన్యాయమే చేశాను రాత్రి ఎంత ఉద్రేకంగా మాట్లాడింది నవనీత కోమలమైన ఆమె హృదయం ఎంత లో వ్రణకాశిర్యం వహించింది అను కున్నాడు

ఇంతలోనే నేషనల్ మోటార్ కార్పొరేషన్ ప్రతినిధులు వచ్చారు ఒక అరగంటసేపు చర్చలు జరిగిన పిమ్మట ప్రసంతకాలు పూర్తి అయినవి మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణస్వామికి కబురంపాడు నేషనల్ మోటార్సు డైరెక్టర్లకు పరిచయం చేశాడు ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వైద్యనాథన్ మిస్టర్ కృష్ణస్వామి! మీ కంపెనీని మేము కొన్నసంగతి తెలిసే వుంటుంది మీరు మీ ఉద్యోగాన్ని వదులుకో నక్కరలేదు మా నేషనల్ కార్సు మానేజర్ గా ఉండటానికి అభ్యంతరంలేదు ఇక్కడ ఉన్నంతకంటె మరో వందరూపాయలు ఇంక్రిమెంటు ఇస్తాము. ఏడాదికి ఒకనెల జీతం బోనస్ను మామూలు కాజువల్ ప్రివిలేజి సెలవులు ఎట్లాగూ వుంటాయి ఏమంటారు!" అని అడిగాడు

"అన్నీ బాగానే ఉన్నాయి కాని గత పదిహేను సంవత్సరాలనుంచి ఎప్పుడు నేను విశ్రాంతి తీసుకొని వుండలేదు నేను కనీసం నాలుగునెలలపాటు విశ్రాంతి తీసుకోవాలి ఆతర్వాత మీకు అభ్యంతరంలేకపోతే మీ కంపెనీలో చేరతాను అన్నాడు కృష్ణస్వామి మీ మేనేజింగ్ డైరెక్టరు మీరు కూడాలక్కరలేదుగదా ఆయనతోచెప్పలేదు మీరు నాలుగునెలలన్నారు అదేలే! అన్నాడు వైద్యనాథన్ కృష్ణస్వామి నవ్వి అదేమీలేదన్నాడు

విశ్రాంతి కావాలంటే తీసుకోవచ్చు కాని ఈ నాలుగునెలలకరవాతైనా మాకంపెనీలోనే పని చేస్తానని మాట ఇస్తారా?

అహా నేను పనిచేస్తే మీకంపెనీలోనే పని చేస్తాను మరెక్కడా చెయ్యను అన్నాడు కృష్ణస్వామి

ఆ దియా ఆటో మొబైల్సుకంపెనీలో అతనికి రావలసిన జీతం బోనస్ ప్రావిడెంట్ ఫండ్ అన్నిటికీ ఒక చెక్కుఇవ్వగా తీసుకొని కృష్ణస్వామి భారత్ ట్రావెల్ ఏజన్సీ కార్యాలయానికి బయలుదేరివెళ్ళాడు

అతని మనస్సులో నుంచి ఏదో బరువు తొలగినట్లయింది

"విశ్రాంతే కనక హృదయానికి ఆనందాన్ని ఇవ్వగలిగితే దానిని అప్పుడు పొందుతాను కొన్నాళ్ళపాటు విశ్రాంతిగా, దేశంలో పర్యటన చేసి అన్ని నగరులూ తెలుసుకొంటాను రాజ్యం అన్నట్టు బ్రతుకులో ముప్పాతిక మూడు పాళ్ళు గడిచేపోయింది మిగిలిన ఈ స్వల్ప వ్యవధిలో నైనా కొంత విశ్రాంతి అవసరంకాదా అనుకొన్నాడు కృష్ణస్వామి

దేశంలోని ప్రధాన నగరాలు శ్రీనగర్ సహా పర్యటన చెయ్యదగు కార్యక్రమాన్ని సిద్ధంచేసి, ప్రయాణపు ఏర్పాట్లు చెయ్యవలసినదిగా భారత్ ట్రావెల్ ఏజన్సీకి ఆదేశించి కృష్ణస్వామి ఇంటికివచ్చాడు

అప్పుడే ఏదో ఒక సభకు వెళ్ళి వచ్చిన కార్యసమాజం రాణిగారు నిన్న రాత్రి చాలా ఆగ్రహంగావుండి మూడు మళ్లీ వర్షించింది ప్రయాణానికి అన్నాడు

"నిజమే నిజమేననుండి చెప్పరూ" అని చిన్న పిల్లలా అడిగింది రాజ్యలక్ష్మి

"నిజం ముమ్మాటికి నిజం" అన్నాడు కృష్ణస్వామి

ఆమె ముఖమండలంలో ఆనందజ్యోత్స్న వెల్లి విరిసింది. అహా! ఎన్నాళ్ళకు నాకోర్కె తీరతోంది అంటూ ఆమె ఆదోమాదిరిగా చూసింది కృష్ణస్వామి ఆశ్చర్యపడ్డాడు

(సశేషం)

కలరా - ఇండియాను మాత్రమే పీడించుకు తింటున్న అంటువ్యాధి

—శ్రీమతి—
నంబూరి అన్నపూర్ణాదేవి

మన దేశంలో ప్రతి సంవత్సరం కలరావ్యాధి వల్ల వేలకొలది మరణిస్తున్నారు పాశ్చాత్య దేశాలలో దీనిని నామరూపాలు లేకుండా అరికట్టగలిగారు అర్థిక దుస్థితి కారణంగా మనదేశంలో అంత పెద్దఎత్తున ప్రయత్నం జరగలేదు ఆరోగ్యశాఖవారు ఇంజెక్షన్ల ద్వారాను, త్రాగే నీళ్ళలో బ్లీచింగు పౌడరు కలిపి వాంతి భేదుల రోగి క్రిములను కాల్చివేసి ఆహార పదార్థాలు ఈగలు వాలకుండ భద్రపరచి వ్యాధి వ్యాపించకుండా కొంతవరకు జాగ్రత్త తీసుకొంటున్నారు అయినా ఈ వ్యాధి చాలా గ్రామాలు ఒక్కసారిగా వ్యాపించినపుడు ఎక్కుంది దాదక వెంటనే అగుచర్య తీసుకోవడానికి అవకాశంలేకుండా వున్నట్లే ఎక్కువ సిబ్బంది కొరకు ప్రాసి తెప్పించే లోపుగానే ఈ వ్యాధి మంట వ్యాపించినట్లుగా వ్యాపించి అనేకమందిని బొట్టబెట్టుకొంటున్నది ఈ వ్యాధి వలన మన రాష్ట్రములో గత ఆరు సంవత్సరాలలో క్రింది విధంగా మరణాలు సంభవించాయి

1942	5[illegible] 380
1943	117 039
1944	18 [illegible]08
1945	8 494
1946	753
1947	12 48

మనదేశం మొత్తంలో ప్రతి సంవత్సరం ఒకలక్ష యాభై వేలమంది కలరావలన మరణిస్తున్నారు ఎక్కువగా మద్రాసు బెంగాలు బీహారు సి పి లలో ఈ వ్యాధి ఎక్కువగాను ఒరిస్సా యు పి లలో స్వల్పంగాను వ్యాపిస్తోవుంది

బెంగాలు మద్రాసులలో ముఖ్యంగా డెల్టాప్రాంతాలు ఈ వ్యాధికి శాశ్వతనిలయాలు ఇచ్చట ప్రతి సంవత్సరం ఒకే ఋతువులో ఈ వ్యాధి అంకురించి రాష్ట్రమంతా వ్యాపిస్తున్నది

ప్రస్తుతం ఆరోగ్యశాఖవారు చెయ్యన్న కృషి ఈ వ్యాధి నివారణకుచాలదు దీనివల్ల ప్రజలకు కలిగే భయాందోళనలు ప్రతియేటా ధననష్టం తొలగించాలంటే దీనిని శాశ్వతంగా రూపుమాపగల ఉపాయం అవలంబించడం అవసరం ఈ వ్యాధుల ద్వారా దీనికి తోడైన రక్తగ్రహణి ఎన్నిపాతర అను కూడా నివారించవచ్చు ఈ వ్యాధుల వలనకూడా మన రాష్ట్రంలో యేదాదికి 70 000 మంది మరణిస్తున్నారు ఈ వ్యాధులు మలమూత్రాల ద్వారా కలుషితమైన నీరు త్రాగుటచేత సంక్రమిస్తున్నాయి.

ప్రతి పట్టణంలోను గ్రామంలోను పరిశుభ్రమైన మంచి నీటివసతి మురుగునీర్మూలనకు తగిన ఏర్పాట్లు వుంటే కలరా గ్రహణి వగైరా వ్యాధు లద్దుకుపుతాయి 75000 గ్రామాలలో పైన చెప్పిన వసతుల ఏర్పాట్లు చేయడం సులభసాధ్యమైన విషయంకాదు అయినా పరిశుభ్రమైన నీరు జీవితానికి ముఖ్యావసరం గదా! గ్రామస్థులంతా సహకరిస్తే ఏ గ్రామానికా గ్రామం యీ వసతుల ఏర్పాటు చేసుకోవడం అసాధ్యంకాదు మన రాష్ట్రంలో నూతనంగా ప్రవేశపెట్టే పంచాయితీ చట్టంద్వారా అన్ని గ్రామాలకు ఎక్కువ ఫైనాన్సు ఏర్పడే అవకాశంకూడా వుంది.

కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆజమాయిషీ క్రింద గల గ్రామాలలో మంచి నీటివసతికై కొంత ధనం మంజూరుచేశారు దీనిని వినియోగించడంలో కలరాకు శాశ్వత నిలయాలుగావున్న ప్రదేశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి ఈ ప్రదేశాలలో నీటిసదుపాయం తొలగించడానికి మురుగుకాల్వ నిర్మాణానికి శ్రద్ధవహించాలి మలమును సరిగా పోగుచేసి చెత్తతో కలిపి కంపోస్టు చేస్తే మంచి ఎరువు తయారౌతుంది గ్రామాల గొడ్డుపూదోట్లు పెట్టకొంటాను మురుగుదొడ్లు ఏర్పాటుచేయవచ్చు ప్రభుత్వం వివిధాల ద్వారా ట్లల్లాం నీటివసతి మలనిర్మూలన ఏర్పాటుచేసే మన రాష్ట్రంలో ప్రతియేటా మనల్ని కలవరపరుస్తున్న కలరాను నివారించడం సాధ్యమవుతుంది

కలరా వ్యాప్తికి తిరునాళ్లు చాలా మంది కారణాన్ని కల్పిస్తున్నాయి ఎవరి ప్రదేశాలనుంచి వచ్చిన ప్రజలు ఒకచోట కూడుటచేత అచ్చట సరియైన నీటి సౌకర్యంలేక ఆచివరకే కలరా వున్న ప్రాంతాలనుంచి వచ్చిన యాత్రికుల ద్వారా ఈ వ్యాధి సులభంగా సమూలాలకు వ్యాపిస్తున్నది అందుకే ఈ మధ్య పెద్ద తిరునాళ్ళకు వచ్చే యాత్రికులందరికి ఇంజెక్షనువేస్తున్నారు ఈ విషయాన్ని విధిగా పాటిస్తే తిరునాళ్ళ మూలకంగా ఇతరప్రాంతాలకు కలరావ్యాప్తిని సులభంగా నిరోధించవచ్చు

మారుమూల గ్రామాలనుంచి కలరా టీకాలు దారాగానుచేరి హెల్తుయిన్స్పెక్టర్ గ్రామం చేరేసరికి కొన్నిచోట్ల అలస్యమయి సుఖపుగా నివారణలేక వీలులేనా చావా ంంచి మరణించడానికి కారణభూతమవుతున్నది గ్రామమున సబు దగర నీటిలో కలిపే బ్లీచింగు పౌడరు నిలవలు అసే ప్రోడ యేరియా మిక్స్చరు నిల్వవుంచి వాటితో ఆరోగ్యశాఖ సిబ్బంది వచ్చేలోపుగా అతడు ప్రథమ చికిత్సచేస్తే చాలావరకు మరణ సంఖ్యను తగ్గించవచ్చు

కలరా ఋతువులో అన్ని జిల్లాలలో

(మిగతా 10వ పేజీలో)

కుటుంబాని కంతటికి దక్కని ఆరోగ్యం ఒనగూర్చే పానీయం ఇదిగో! ఉదయమే ఒక గ్లాసు ఆండ్రూస్ లివర్‌సాల్ట్‌ను పుచ్చుకోండి రోజంతా మీకు హాయిగా వుంటుంది ఆనందోత్సాహంతో ఉప్పొంగిపోతారు ముందు ఆండ్రూస్ నోటిని శుభ్రపరచి అరుచిని పోగొట్టుతుంది అ. తర్వాత .. లివర్ను సక్రమస్థితిలో వుంచుతుంది తుదకు ... మంచి విరేచన మవుతుంది ఎప్పుడయినా సరే మీకు ఉత్సాహం కావాలంటే ఒక గ్లాసు నీళ్ళలో ఒక చెంచా ఆండ్రూస్ కలుపుకు త్రాగండి

ఆండ్రూస్
ANDREWS LIVER SALT
ఆదర్శప్రాయమైన విరేచన సాధనం
K.133

నమ్మకమైన డీలింగ్సు: గవర్నమెంటు రిజిష్టర్డ్ నెం 2097 కాంపిటీషన్ నెం 16

బహుమతులు రు. 9,000

(పూర్తి గ్యారంటీడ్)

ఆల్ కరెక్ట్ సొల్యూషన్ పంపిన ప్రతివారికి మొదటి బహుమతికాక 100 రూపాయలు చొప్పున అదనంగా మరొక బహుమతి యివ్వబడును

మొదటి బహుమతి: ఆల్‌కరెక్టుకు రు 5 000 గ్యారంటీడ్
రెండవ బహుమతి: మొదటి మూడు అంకెలు కరెక్టుకు రు 3 000 గ్యారంటీడ్
మూడవ బహుమతి: ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి రు 1 000 గ్యారంటీడ్

పోస్టుచేయుటకు కడపటితేదీ 10-9-1949 :: ఫలితము 22-9-1949
ప్రవేశరుసుము: ఎంట్రీ ఒకటికి 8 అణాలు 12 ఎంట్రీలకు 5 రూపాయలు

25

ఇక్కడ నాలుగు గళ్లు వున్నవి 3 మొదలు 7 వరకు గల అంకెలను కూడితే 25 మొత్తం వచ్చేటట్లుగా ఈ గళ్ళలో వెయ్యాలి కరెక్టుసొల్యూషన్ ప్రీమియర్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ మద్రాసులో డిపాజిట్ చేయబడివున్నది యెంట్రీలు మామూలుకాగితంమీద వేసి మీ పేరు చిరునామా స్పష్టంగా విడివిడి అక్షరాలతో ఇంగ్లీషులో వ్రాసి పంపవలెను ఎం ఓ రశీదులనుగాని బి పి ఓ లనుగాని మీ ఎంట్రీలతో చేర్చిపంపాలి అన్ని విషయాలలోను మేనేజర్ నిర్ణయమే తుదినిర్ణయము; నాలుగు అణాలు తపాలా బిళ్ళలు పంపితే బహుమతుల పట్టిక పంపబడుతుంది మీ పేరు మీ ఎంట్రీలను పైజాను తత్కింపి విలాసానికి పంపండి

COMPETITION NO 16
SPORTS POOLS (A) 11, Mclean Street, Madras 1





తగ్గింపు ధరలు
ఇనుప పెట్టెలు బీరువాలు
వగైరా
సుదర్శన్ కంపెని
హెడాఫీసు
హైదరాబాదు
బ్రాంచీలు:
ఏలూరు రోడ్డు
విజయవాడ గుంటూరు

అమృతాంజనం

నారసింహ లేహ్యము
(బంగారు చేరినది)

దేహములు నిక్కాక విస్తృతవ ఉత్సవము అతిమూత్రము పాలుమాలిక మొద లగువాని నివారించి మిక్కిలి బల మును వీర్యవృద్ధిని ధాతువుని కలిగించుటలో అత్యుత్తమమైనది 2 డబ్బీలు దాదాపు 20 తులములు డబ్బీ రు 4 4 0 వి పి ఛార్జి ప్రత్యేకం
పి సి ఏ అండ్ కంపెనీ,
ఆయుర్వేద వస్తుజం పెదవేని నెల్లూరు జిల్లా

గనోక్క్వీల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయి నను నిరపాయమైన ఋతు ప్రవర్తిని (గవర్నమెంటు రిజిస్టర్డు) సేవించినచో ఒక్క రోజులో తిరిగి యధాప్రకారము మొదలు పెట్టును రు 5 0 8 సంతాన నిరోధమునకు తర్పణి తాత్కాలికము రూ 1 ఎల్లకాలము రూ 6 0 0 వి పి అదనపు 14
(ఒరుబీజము) విస్పశాయవాపు బూర కాలు ఒరు బీజము వాతరోగము బి హెచ్ ఆయిల్‌తో వెంటనే నివారింపబడును మొద్దుబారుట నొప్పి వాపు శీఘ్రమే పోవును రు 3 లోనికి మందు రూ - వి ఎ అదనపు 0 14 0
KAVIRAJ R N CHAKRAVARTY (A M) Bhowanipore CALCUTTA 25
Stockists APPAH & CO 286 Netaji Subash Ch Bose Road or Esplanade MADRAS

శ్రీ కాళిదాసుగార్ని దర్శించుటకై వి ఎ వైద్యుల వల్ల కుదరని దీర్ఘవ్యాధులను మీ రోగపీడ నివారకములను మొదలగు దుష్టగ్రహ బాధలను పుచిత ముగా నయముచేసికొనుడు వారిచే విజయవాడలో కాళీదేవి గుడిని నిర్మింపబడియె నిత్యము దాని వలన చాలామంది ప్రజలు పైన చెప్పిన బాధలనుండి విముక్తులగుచుండిరి
ఆశ్రమం అడ్రస్సు :— శ్రీ కాళిదాసు తల్లి కల్లివారి బంగళా యెదుట యేలూరు రోడ్డు గవర్నరుపేట విజయవాడ ఇట్లు
యం జగన్నాధాచార్యులు

జండు
హెపో ఫెర్రమ్
జండు లివర్ యెక్ష్‌ట్రాక్టు ఐరన్ క్వార్టియం గ్లిజరో ఫాస్ఫేట్సు మొదలు గలవు రుచికర మైనది దీనిని సేవించుటవలన పాండువ్యాధిని తొలగించి నూతన రక్తమును బలమును శక్తిని కలుగజేయును
ధర 2 ఔన్సుల బుడ్డి రూ 2-0-0
ఆయుర్వేద చికిత్సాసార సంగ్రహం 1-8-0
జండు ఫార్మసీ ఏజంట్లవద్ద దొరుకును
దామోదర్ జండు కంపెని
118 తైయప్ప నాయకన్ వీధి, పి టి మద్రాసు - 3
బ్రాంచి: ఆఫ్రికన్ షాప్ బిల్డింగ్సు బెజవాడ
ZANDU

రొయ్యలు - బారెడు మీసాలవల్ల వాటికి బోలెడు లాభం

శ్రీ వి. పాల్ ప్రసాదరావు, యం యస్ సి
శ్రీమతి వి. హేమలత జాన్, యం యస్ సి (ఆనర్స్)


అమెరికా లాబ్స్టర్

జలం జంతుగణానికి చెందిన రొయ్యలు లాబ్ స్టరులు పీతలు వడికాళ్ళ జంతువులు వీటన్నిటికీ తలభాగం రొమ్ముభాగం కలిసి వుంటుంది పొట్టఅంతా గణుపులుగా వుంటుంది జీవదరి శాసదృష్ట్యా పీత దగ్గరకు వచ్చేసరికి ఈ గణుపులూ తగ్గుతాయి తోక కూడా తగ్గిపోతుంది వీటన్నిటికీ కాళ్ళ తరువాత అపెండేజెస్ అనే అంగాలు అతుకబడివుంటాయి ఇవి రొయ్యల్లో లాబ్‌స్టరులలో చాలా ఎక్కువ పీతలలో తక్కువ ఇవి జతలు జతలుగా వుండి అనేక విధాల ఉపయోగపడుతాయి ఒకజత పిల్లలోడి శంఖుల మీద సంపించడానికి అనువుగ వుంటుంది మరొక జత తెల్లవలె మారి ఈదడానికి తోడ్పడుతాయి మరికొన్ని గుడ్లు దాచే సంచులుగా ఏర్పడుయి మంచినీటి జంతువులలో అన్ని జీవదశలూ కనుపించవు గాని ఉప్పునీటివాటిలో గుడ్డు పాప పురుగు వగైరా పెద్ద దశలు కనుపిస్తాయి వీటిలో ఒక్కొక్కటి లక్షలకొలది గుడ్లు పెడుతుంది మరి ఈ సంతానమంతా వృద్ధిచెందుతుందా అని ఎవరికైనా సంశయం రావచ్చు

పాణం కోట్లాదిగా వుండే ఈ పిల్లలు తొలిదశలోనే చెపలకు ఇతర జంతువులకు ఎర అవుతవి తక్కినవి కప్పుమార్చి రెండవ దశకు వచ్చి మొదటి దశలోని పొలాలను కలిసొస్తాయి ఇంకా ఎదిగేందుకు వీటి సంఖ్య బహు పరిమితమవుతుంది వీటన్నిటికీ తొలిదశలో ఒంటి కన్నే ఆ తరువాత దశలో అంటు కలవు రెండు కాడలమీద పెరుగుతాయి వీటన్నిటికీ నోరుండి కొన్నిజతలదవుడలు వండ్ల ఎలకలుకూడా వుంటాయి ప్రేగులలో ఆహారాన్ని ముక్కలు చేయడానికి పళ్ళలు వుంటాయి వాటిని జల్లెడపట్టడానికి వెంట్రుకలనుబోలిన అవయవం ఒకటి వుంటుంది

మన దేశంలో చాల రొయ్యలను వెనుకభాగం వంగివుంటుంది మున్నుగొయ్యలు ఎక్కువగా రణంగా మన ప్రాంతాలలో దొరికేవే గుడ్డి రొయ్యలు సముద్రములో మాత్రమే దొరుకుతాయి ఐదారుపదమీటంలో గొలుసులు రూపంగోవుండే రొయ్యలు దొరుకుతాయి గాజురొయ్యలు కొన్ని కైశవ దశలు కొన్నిరొయ్యలలో చిన్నవాటి ఒంటి కన్ను ముందితిగం వచ్చిన కనుపిస్తుంది పుల్లరొయ్యలు కొన్ని అతి నెమ్మదిగా కదలుతూ సముద్రపు ఒడ్లమీద విహరిస్తూ వుంటాయి లోతు నీటిని వెతుకుతూ రొయ్యలు ఎదో ఒకరకం అవయవం మాస్కుతో దీనిటిచేసి దావిమేత అది వెతుక్కుంటుంది కొన్ని పచ్చరొయ్యలు మరి కొన్ని తెల్ల రొయ్యలు కూడా వున్నాయి రంగు మార్చే రొయ్యలు కూడా లేకపోలేదు వీటిలో నలుపు రొయ్యరకాలు కూడా వున్నాయి అటుగు పొరవుండే రొయ్యలు అరుదుకాదు ఎయాసిప్ అనే రొయ్య తిమింగలాన్నిపట్టి ఆతుక్కుపోతుంది దీనిని తిమింగలపు పేలంటారు ఇది జీవితకాలమంతా వదన్న ఘుక్కుగానే బ్రతుకుతుంది రొయ్యలు శంఖుపదలనే కాక కాళ్ళ మొదలు పెరిగే పసిపొత్తైట అనే శ్వాసకోశంతో శ్వాసన్ని ఉత్పత్తిచేసుకొంటాయి దీనితో నడకకు వినిపడానికి ఒక ప్రత్యేక అవయవం వుంటుంది అది ఒక సంచి దానిలో నీరు ఇసుక కలసి వుంటుంది రొయ్యవున్న చోటని బట్టి ఆ ఇసుక రేణువులు ఆ ప్రక్కనున్న నున్నితపు వెంట్రుకలకు తగులుతాయి ఆ వెంట్రుకల తోడ్పాటుతో నాడులద్వారా తోయేతీరువుండే పోకడ ఎలచే విధి ఇది కనుక్కుంటుంది ఇక రొయ్య మీసాలసంగతి తెలియని వారు వుండరు

లాబ్‌స్టర్స్ అనేవాటిని జలపు రొయ్యలన వచ్చు వీటిలో చిన్నవాటిని క్రే ఫిష్ అంటారు ఇవి నదుల ఒడ్డున రంధ్రాలు చేసుకొని నివసిస్తాయి పగలు నీటిలో దాగి రాత్రి వేళలాడుతాయి ఇవి ఎక్కువగా నివసించే ప్రాంతాలలో గట్టువిరిగి పడడం వరదలు రావడం కూడా కద్దు లకంలో ఇవి లేని చోటే లేదు ఇవి రుచ్యమైన ఆహారం చూడడానికి రొయ్య కన్నా ఏండ్ల పీతకు దగ్గర చున్నాయి ఇవి ఆయ దారు అంగుళాల పొడుగుకు మించవు వీటిని దాగా పట్టి క్రిందపెడితే బిగుసుకుపోతాయి ఆ తరువాత కొద్దికాలానికి కని మామూలు దోరణిలో పడవు భయంవల్ల ఈ జంతువు సమాధిలోకి పోతుంది వీటిని ఎన్నో విధాలుగానో పట్టుకుంటారు ఇంగ్లాండులో దీపం చూపించినప్పుడు అవి బెదిరిపోయి పారిపోతుంటే వలవేసి పట్టుకుంటారు అమెరికాలో కుంకసూతికి చల పెట్టి ఒండలో కుళ్ళిన చేపలు వేసి నదిఒడ్డున లేక అడుగున వుంచుతారు అంతట ఆ జలపు రొయ్యలు తిండికని వాటిలో దూరి చిక్కుపడుతాయి ఈ విచిత్రమైన తిండితిన్నా ఈ రొయ్యలు రుచికరమైనవని చౌటలు వెనుకుంటూ తినేవారు ఎంతో చాలా ఎక్కువేనంటే అది అతిశయోక్తి కాదు నీటిలో పెద్ద వాటిని రంగువాటిని ఉదమైన కవచముగ్నవాటిని లాబ్‌స్టర్ అంటారు ఈ పెద్ద రొయ్య — పీతలు ఆగస్టులో దొరుకు రెండు గుల పొడవుదాకా పెరుగుతాయి వీటిని వన్నప్పుడేవస్తే గిరులు దవి ఒంటున రంగురంగుల వనిరి బొటుకు ఎంచు చేసుకుని వెంచుతూ ఆ నీళ్ళలో ఎదపు రంగువి పీలపు తంటవి గుంపు

ఎంతలేగా తిరి పాదం యుద్ధాలు దానస్తు నటించడం వరల విడిపోయేటట్టు కనపడు తూ చూసేరకు ఎంతో వినోదాన్ని కలిగిస్తాయి నాల్వే ఆకారాలలో అతుక్కుపు తుంటపు రొయ్య - పీతలు దొరుకుతాయి ఇన్నన్నీ పైన కప్పును మొదటి సంవత్సరంలో ఎక్కువసార్లు దాను రాను తక్కువసార్లు మారుస్తాయి కప్పుమార్చినప్పుడు మెత్తగ జలజల వుంటాయి వీటికి బహుఎక్కువ కాలంలోనే కప్పు గట్టిపడుతుంది ఇందువాటిల్లో కొన్ని జంతువులు సున్నపుగుణాలను పదిలిన కప్పును మరికొన్ని తెల్లటి నల్లపు మోసి ముల్లు ఫలహారముచే దేహానికి కావలసిన లవణాలను సంగ్రహిస్తాయని ప్రతీతి

వదికాళ్ళ పురుగులన్నిటిలో పీతలకు ఇతర ప్రపంచం ఎంగతిని గ్రహించే శక్తి ఎక్కువ వీటిదేహం బల్లపరుపుగా కోలగా వుంటుంది ఈ దేహానికి చిప్పవుతుంది రెండుజతల మీసాలు పైకి కనిపిస్తు వుంటాయి ఇందులో మధ్యవుండే మీసాలు చివరలు వసనమాడటానికి ఉపకరిస్తాయి బయట జత తడిమి తెలుసుకోవడానికి అనుగుణంగా వుంటాయి రెండు స్తంభాలమీద రెండు కండ్లు వుంటాయి దీనికి కండ్లు అంటే బలుపు ఆకారపు కటకసముదాయమే ఏపాటి దూరాన్ని ఆయినా గుర్తించటానికి ఇవి వీలుగా వుంటాయి మగవాటికి రెండుజతల అడుకుడు అవయవాలు వుంటే ఆడువాటికి నాలుగుజతలు వుంటాయి వీటి కున్న చిన్న ముండ్లు లతలాడి గుడ్లను అతికించుకుంటాయి వీటికి చిప్పపడ లడంతోనే శరీరంమెత్తగా వున్నప్పుడే సంపర్కం జరుగుతుంది ఆక్రీడల వీర్యాన్ని తనకీరణం

కుంటుంది వీటి ఎనాటమీ ... మనకెంతో పాపైతే చిప్పలను బలకించుకుంటానికి అనువుగా యుంటుంది అటుకుడు అంగాలా వుండవు ఈ పాటు మెత్తగా వుంటుంది చిప్పలోనుంచి ముందుకాళ్ళ మీసాలు తలభాగ ద్రవకుపెనే నడుస్తుంది ఎవరన్నా కనుపిస్తే దాపురించుకొంటుంది ఇవి తిం డోటు దీనినాడుకుని ఎర్రలానే చిన్న జీవాలు నివసిస్తు కొన్నిరకాలు ఉన్నా దాగుకొనేపోటు చాలవని ఎముదపు పుర్వాలను చిన్న చెట్లను పీపుమీద అమర్చుకుంటుంది ఈ చెట్లు పీతవదలిన మురుతింటూ పీతదగంకు వచ్చిన శత్రువులను కుడుతూ కాలయి గడుపుతుంది దీనివే అలయుంటారు ఇందువల్ల రెండుజీవులు అనుకూలంగా బతుకు తెరువు గడుపుకుంటాయి ఈ పీతల రంగు ఎరుపుకాషాయి కొన్ని లేత నలుపు లేనూ ... వుంటాయి అన్ని ప్రాంతాలలో కనుపిస్తాయి ఇవి కొత్త ఎవ్వు అవలంబనలో కొన్నినాళ్ళ అమితసాహసం


రాతి పీత


దొంగ పీత


సాలీడు పీత

చూపిస్తాయి పెరుగుతున్నకొంది చిప్పమార్చాలి మరొక ఖాళీచిప్ప చూచుకుని చిప్పుక్కున మారుతుంది తక్కిన పీతలు కప్పుమార్పు అనే కప్పు ఒకటి ప్రత్యేకి కలేకే వన్యాపీతలు కప్పు మార్చుకుని ఇల్లు మార్చుకు రెండిటికీ అర్థం చెల్లించాలి వీ దాంపత్య రహస్యాలు అంతగా బయటికిరాలేదు ఇవి గుడ్లు పాపా మొదలగు అవసరమిందే వయంవని ఊహ తక్కిన దేశాలలోని వన్యాపీతలు ఒక ప్రక్కనే ఒరిగి పెరిగితే మనదేశంలో విని కొన్ని (వన్యా పీతలు) ఇరుప్రక్కల సమానంగానే పెరుగుతాయి మరి వాటితోకల విషయమె ఈ సమస్య తీరవిది వన్యా పీతతోకలు మెత్తగావుండడంవల్ల గుల్లలో ముడుచుకుందా లేక చిప్పలోదాస్తే తోక మెత్తగిల్లిందా అన్నది పెద్ద సమస్య

అండమాను దీవులో అకుగు పొదవుపీత ఒకటుంది ఇది సముద్రప్రాంతాన కొబ్బరి చెట్ల దగ్గర రంధ్రాలు త్రవ్వి నివసిస్తుంది లేక కొబ్బరి పీచుతో గూడేర్పరచుకుంటుంది కొబ్బరి చెట్లెక్కి కొబ్బరికాయలను కోసి వాటి కన్నులగుండా గిట్టలతో రంధ్రాలుచేసి కొబ్బరిని పీక్కుని లాగేస్తుంది దీనికి పొట్టక్రింద ఎంతో కొవ్వు పేరుకొనివుంటుంది అక్కడివారు వీటిని తింటారు ఇవి సింహళప్రాంతపు కొబ్బరితోపులకు ప్రమాదకరంగా తయారైనవి మన ఆంధ్రాలో దొంగపీతలని పేర్కొంటారు కాకుంటే వీటిని దొంగపీతలని పేరుస్తారు కాకుంటే టీయాలనే పీతకుడివృత్తంగా పెరుగుతుంది ఈ చిప్ప పోయిలు దొంతులు దొంతులుగా కనుపిస్తాయి కాబ వన్యం కండ్ల కర్రలను లోపలికి ముడుచుకుంటుంది చూడాలనుకున్నప్పుడు కండ్లెత్తి చూస్తుంది అవసరము లేనప్పుడు కండ్లను లంచిగా దాచుకుంటుంది కొన్ని పీతలకు ఒక గిట్ట అమితంగా పెరుగుతుంది ఇది మగవాటి


గిట్ట పీత

మోకరోపా

దావివుండుకొని తగ్గాని గుడను తలవంతం చేస్తుంది ఇది గర్భధారణ సమయంలో పీత ఎక్కువగ తినకుండా దేహంలోవున్న కొవ్వునే వలనే ఉపయోగించుకుంటుంది ఈ గుడ్లు పక్వమై పిల్లలు వస్తే వీటిని జోయాయంటారు ఇవన్నీ ఒంటికన్నువే వీటితో కళాగం రొడు గుగా వుంటుంది వీపుమీద ముళ్లువుంటుంది అకారము రొయ్య జ్ఞాపకంచేస్తుంది తల్లి ఈ పిల్లలను నీళ్ళలో వదిలిపెట్టడం ఒక విచిత్రం పాయం కాలంలో వీటి ప్రాణానికెళ్ళి నీటిలోకిదిగి తోకముందుకూ వెనక్కు అనిస్తా వెనుక రెండు కాళ్ళతో సంతానాన్ని నీటిలోకి విసిరివేస్తుంది అప్పటినుంచి ఇక వాటి బ్రతుకు వాటిదే తింటే తింటూ కప్పు మార్చుకుంటూ కొంతకాలం గడిపి రూపుమార్పు చెంది మోగలిపా అవుతుంది ఈ స్థితిలో దీనంత తిండిశక్తి ఇదేకాని మరొంటి లేదు కనపడ్డదంతా తింటుంది చూడడానికి పీతలాగనే వుంటుంది అయితే కొన్నిమార్పులు లేకపోలేదు

పొట్టభాగం తగి తోకభాగం ముడతపడి పీత వలె తయారవుతుంది ఇరువెక్కి నీటిక్రిందికి వచ్చి ఒడ్డుకు ప్రాకిపోతుంది భూమిమీదనే తనకు వసతి ఏర్పరచుకుంటుంది ఇందులో కొన్ని రకాలు దూరప్రాంతాలకు వలసపోతాయి కాని పిల్లలు పెట్టే సమయానికి మాత్రం నీరు చూచుకుంటవి మొదటి సంవత్సరం జీవితంలో ఎనిమిదిసారు ఇది కప్పు వదులుతుంది రాను రాను ఆయిదారు సంవత్సరాలకు, మగవి రెండేండ్లకొకసారి ఆడవి మూడేండ్లకొకసారి కప్పు వదలుతాయి రొయ్యలు తలభాగమునుంచి కప్పువదలితే పీతలు వెనుకభాగమును చి కప్పు వదులుతాయి కప్పు వదలడానికి పూర్వం ఇవి దాగా చిక్కిపోతాయి తోకనుంచి మొదలుపెట్టి కాళ్ళ గిట్టలతో వదిలి పీపు భాగము నెత్తివచ్చితే ముక్కప్పుకు ఒక్కగాదిగ ఇక విడి పేస్తుంది. స్వయంవిచ్ఛేదన పీతలో ఎక్కువగ చూడదగా కనుపిస్తుం వాటికి పొసుగు కాళ్లు ఒకవిధమునా సహాయకారులే కాని కొన్ని సమయాలలో ఆటంకంగా తయారౌతాయి పరాయి, ఒకో, లేక ఏ శత్రువు నోటనో కాలుచిక్కితే ఆకాలును కీలు దగ్గర తుంచేసి చిత్రంగా ప్రాణరక్షణ చేసుకుని తప్పించుకుపోతుంది ఆ విరుచుకున్న చోట రక్తము కారదు వదులు ... కాలు పెరుగుతూ ... గనే పెరుగుతాయి ... అయిపోతుంది

పీతలలో గట్టి దివ్య కటక సన్నిదమైన తోకలు కలవి ... దానికి ... ఒగ్గి దిప్పైతే ... ఎంతో ఉపయోగకరం


గుడ్డి రొయ్య


పీత

జోయా


సన్న కరీరపు కా పీత

తోనే తింటుందంటాయి ఈ గిట్ట పోట్లాటకు కూడా పనియోగిస్తుంది లేకో తెలియదుగాని గిట్టను చూపి బెదిరించడానికి ... గిట్టను తియ్యడా పోయివెంచాలి లే అయితే ... మాన ... తెరవడానికి ... కొండలు ... మన సముద్ర ప్రాంతాల ఎక్కువగా తిను

24 సంవత్సరాల తర్వాత...

బొంబాయి ఆగస్టు 25—

ఒక ఉపాధ్యాయునికి ఇరవైనాలుగు సంవత్సరాల క్రితం విధించబడిన రెండు రూపాయల జరిమానా సెరు రద్దుచేయబడినది

బొంబాయి కార్పొరేషన్‌కు చెందిన ఒక ప్రాథమిక విద్యాలయంలో ఉద్యోగం చేస్తున్న ఈ ఉపాధ్యాయుడు 1925 వ సంవత్సరంలో క్లాసులో హార్మోనియం వాయిస్తూ వుండగా అది తప్పిదంగా ఎంచబడినందువల్ల ఈ జరిమానా విధించబడింది

ఆ రోజున ఒక పద్యం బోధిస్తున్నానని విద్యార్థులకు ఆసక్తి కలిగించేందుకై హార్మోనియంపై ఆ పద్యాన్ని తాను పాడినానని అందుచేత తనను క్షమించవలసిందని ఆ ఉపాధ్యాయుడు (మిస్టర్ మగ్బుల్ అహమ్మద్) విన్న కార్పొరేషన్‌కు చెందిన విద్యాలయాల వ్యవహారాల పరిశీలక సంఘానికి దరఖాస్తు పెట్టుకున్నాడు ఉపాధ్యాయుని సంజాయిషీని ఆమోదిస్తూ జరిమానాను రద్దుచేసి ఆయన సర్వీసు రికార్డులోని బ్లాక్ మార్కును కొట్టివెయ్యడానికి తీర్మానించారు

5 వ పేజీ తరువాయి

శ్రీ కొండ వెంకటప్పయ్యగారు

సంస్కరణాభిలాషి కూడా 1925 నుంచి 1929 వరకు ఆయన ఆంధ్రదేశంలో ముఖ్యంగా చికాకోల్ ప్రాంతంలో ఖద్దరు ప్రచారానికి అధ్యక్షతం నిర్వహించారు ఈ ప్రాంతంలోనే ఇండియా కంతటికీ అతి ఖ్యాతమైన ఖద్దరు తొరిపొందిగా ఉత్పత్తి చేయబడింది అయితే ఇతర రాష్ట్రాలనుంచి వచ్చిన ఖాగ్యవంతులైన పెట్టుబడిదార్లు ధనాశచూపిన ఫలితంగా ఖద్దరు ఉత్పత్తిదారులు కలితీ సరుకును తయారుచేయడం ప్రారంభించారు ఈ లోపాన్ని నివారించడానికి శ్రీ శంకరలాల్ బ్యాంకర్‌తో కలిసి దేశభక్తుడు విశేషంగా కృషిచేశారు చేనేత పారిశ్రామికులను అధర్మమార్గాలనుంచి తప్పించే నిమిత్తం ఆయన నిరశనవ్రతం పూనారు కూడా

1941 లో జైలుకు పోవలసి కోరినప్పుడు దేశభక్తునకు అది మిక్కిలి కష్టమనిపించింది ఏమైతేనేమి 1942 నుంచి 1945 వరకు ఆయన తిరిగి జైలులోనే గడిపారు 1946 లో కాంగ్రెస్ శాసనసభ్యత్వం విషయంలో ఆయన మిక్కిలి శ్రద్ధతీసుకున్నారు కొంతమంది అల్ప అస్థిర విషయమై ఆయన పార్లమెంటరీ బోర్డుతో వాదించి వారిని ఒప్పించారు

చరమదశలో 80 సంవత్సరాలు వయస్సు నిండిన వెనుకకూడా భారతరాజకీయాలలో ఆయన శ్రద్ధాసక్తులు అణుమాత్రంకూడా సన్నగిలలేదు మద్రాసు రాజకీయాలలో బయలుదేరిన వాదోపవాదాలలో ఆయన విశేషంగా పాల్గొన్నారు కూడా

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంబంధించి ఇటీవల చేయబడిన సిఫార్సులను ఆయన సమ్మతించలేదు మద్రాసు నగరం ఆంధ్రరాష్ట్రంలో అంతర్భాగంగా వుండితీరాలని ఆయన గట్టిగా పట్టుపట్టారు

దేశభక్తుడు ఉద్రేకస్వభావుడు ఆయన ఎన్నడూ విశ్రాంతి తీసుకొని ఎరుగడు తన ఆరోగ్యం సంగతి ఎప్పుడూ ఆలోచించే వాడు కాడు కోపి ఆయన భాగ్యవంతుడేమో అనుకుంటే అదీ లేదు

ఆయన ధనవంతుడని ఆంధ్రదేశంలో అనేకమంది అపోహపడతారు కాని, నెలకు రెండు వందల రూపాయల ఆదాయం దేశభక్తునివంటి వ్యక్తికి ఒక పెద్ద ఆదాయం అనడానికి వీలులేదు అయినా తనకుగల ఆర్థిక స్తోమత స్వల్పమైనదని చూడకుండా నిర్మాణాత్మక కార్యక్రమ ప్రచారానికి ఆయన పెదపాలెంలో మిషనరీల బంగళాలను కొని ఒక ధర్మసంస్థను స్థాపించడానికి యత్నించారు కాని ఈ రోజుల్లో ఇటువంటి చిన్న ధర్మసంస్థలు వర్ధిల్లడం కష్టం

దేశభక్తుని వాక్కు అపర్యాప్తము రాజకీయవాదూ ధర్మపత్ని అని చెప్పవలసి వున్నది ఆయన మాటను ఎన్నడూ జవదాటి ఎరుగదు జాతీయోద్యమ ప్రచారాల అనేకవిధాల ఆయనకు తోడ్పడుతూ వుండేది కాని ఆమె ఎక్కువ కాలంలో కొన్ని సంవత్సరాలు ముందుగనే ఆయనకంటే ముందుగానే మరణించింది ప్రతి హిందూపత్ని కోరుకొనే పుణ్యస్త్రీ మరణాన్ని పొందింది దేశభక్తునకు పుత్రులు లేరు ఆయన కుమార్తెలు ఎందుకైనా వారందరు మహాత్మా కార్యకలాపాలలో వారు వారి తోడ్పడుతూ వుంటారు పిరిదిగ వారిలో విశేషంగా తండ్రి అడుగుజాడలలో నడుస్తూ ఎంతో సేవ చేస్తున్నది

వెనుకబడిన ప్రజా సేవకులు చేస్తున్న కృషి సంపూర్ణోదయానికి దారి సాగిస్తున్న అవిరళ కృషి ఎంతముఖ్యమైనది కాగండో చరిత్రమే చాటాలిగాని ఇప్పుడు చెప్పడంకష్టం కులకులవరి వర్ణనం చెందుతున్న మార్పును అభిలషిస్తున్న మానవజాతి వేటి ప్రజాసేవకుల మహత్తరకృషిని సరిగా అంచనా వేయజాలక పోవచ్చు కడితర ప్రజాసేవకులతోపాటు దేశభక్తుడు కూడా అనేక కష్టాలను అనుభవించారు ఆయన జీవితం పరిపూర్ణమైనది.

ఏకాగ్ర చిత్తంతో ప్రజాసేవతప్ప అన్యచింత లేకుండా ఆయన తనజీవితాన్ని గడిపారు

సహాయ నిరాకరణోద్యమం ప్రారంభమైనప్పుడు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఆయన సభ్యుడుగా వున్నారు అయినప్పటికీ అమిత సంతోషంగా తన పదవికి రాజీనామాచేసి శాసనసభల బహిష్కరణోద్యమంలో అందరికి మార్గదర్శకుడైనాడు.

బిరుదులపై ఆయన కెన్నడూ వ్యామోహం లేదు అయితే తాను సోదర ప్రజానీకానికి చేసిన సేవలనుగురించి తనంత భారతదేశం ఇవ్వజూపిన బిరుదును ఆయన నిరాకరించలేకపోయారు

ధనమంటే ఆయనకు తృణప్రాయం కుని అడిగిన వారికల్లా లేదనకుండా రెండు చేతులా ఇవ్వడానికి తగినంత ధనం ఆయనవద్ద ఎన్నడూ వుండేదికాదు అందుకు ఆయన విచారించేవారు కూడాను.

భోజనం పెడితే ఆయనే పెట్టాలి ఆయన హృదయం అతి విశాలమైనది ద్వేషభావానికి దానిలో ఎక్కడా తావులేదు

ఆయన సర్వదా సముచిత నిర్ణయాలను చేయలేకపోయే వాడంటే దానికికారణం ఉప్పొంగే ఆవేగమేగాని ఒకరిపై విద్వేషంగాని అసహనంగాని పక్షపాతంగాని కాదు

పట్టాభికోట ప్రజానీకంలోను ఒక్కరిమీద కూడా ద్వేషభావం లేకుండా అందరి ఎడ్ల సమభావంతో అనేకులక ప్రేమతో సంవత్సరాలు మాతృదేశానికి నిర్విరామంగా ఏకాగ్రచిత్తంతో అవిరళోత్సాహంతో మహోద్వేగంతో, అనుపమ ధైర్యసాహసాలతో సేవచేసిన సమస్త భారతీయుల ప్రేమాభిమానాలను చూరగొన్న ఈ దేశభక్తుని తరతరాలవారు గౌరవ ప్రపత్తులతో సంస్మరిస్తూ వుంటారు

భారతీయ విద్యార్థినికి ఓహియో అసెంబ్లీ సన్మానం

కొలంబో (ఓహాయో) అగస్టు 24—
ఓహియో అసెంబ్లీలో నేడు భారతీయ యువతి కుమారి శ్రీమతి రాజమ్మాళ్ దేవదాస్ నేడు ఉపన్యసించింది ఈ అసెంబ్లీలో విదేశీయ విద్యార్థిని ఉపన్యసించడం ఇదే మొదటిసారి

స్పీకర్ ఆహ్వానంపై ఇండియా ఆర్థిక సాంఘిక వ్యవహారాలను గురించి ఆమె ఉపన్యసించింది ఉపన్యాసానంతరం ఆమెకు ధన్యవాదాన్ని చెల్లిస్తూ అసెంబ్లీ ఒక తీర్మానం చేసింది

ఓహియో యూనివర్సిటీలో పురవరమైన సమాజాలను గురించిన శాస్త్రంలో డిగ్రీ పొందడానికి ఆమె చదువుతున్నది.


అన్ని ఋతువులకు
ఉపయోగించే
సుప్రసిద్ధమైన
గుడ్ ఇయర్
నమూనా
వెండి చారలుగల
సైకిల్ టైర్ ఇదే

స్వదేశీగోల్డు కవరింగు నగలు
10 సం॥ గ్యారంటీ



కంపెనీలో మార్పు చెందిన వస్తువులు తీసుకొని
క్రొత్తవస్తువులు మరలా యివ్వబడును
600 ఆభరణముల కేటలాగు వుచితము
ప్రతి వస్తువుమీదు స్టాంపులు కావలెను
స్వదేశీ గోల్డు కవరింగు వర్క్సు,
పోస్టుబాక్సు నెం 1
చిలకలపూడి పోస్టు కృష్ణాజిల్లా

(Yanmar & Daihatsu Engines)
యాన్మర్ అండ్ డైహట్సూ ఇంజనులు
సిద్ధముగా నున్నవి
దినేషనల్ ఇంజనీరింగు కో,
మద్రాసు-1
పి బి నెం 1616 - - టెలిఫోను 55188

కోరింత దగ్గుకు
గుర్తును మరచిపోకండి
(అన్ని మందుల దుకాణాలలోను దొరుకుతుంది)
మాన్యుఫ్యాక్చరర్సు:
జి. యస్. స్టీర్సు అండ్ కంపెని
మద్రాసు-1

Latest
IRP
MODELS



మాడల్ 476యు/వి 6 వాల్వు 8 బ్యాండు ఆల్‌వేవ్ ఎ సి/డి సి డ్రై బ్యాటరీతో కలిసిన పవర్ హెడ్—ధర రు 360/-

మాడల్ ఆల్ ఇండియా—4 వాల్వు 2 బ్యాండు షార్టు అండ్ మీడియం వేవ్ డ్రై బ్యాటరీ పవర్ హెడ్—ధర రు 225/ బ్యాటరీ ప్రత్యేకం—ధర రు 30/

మాడల్ 496 వి—6 వాల్వు 8 బ్యాండు ఆల్‌వేవ్ డ్రై బ్యాటరీ పవర్ హెడ్ ధర రు 360/- బ్యాటరీ ప్రత్యేకం—ధర రు 30/



మాడల్ 495 యు—5 వాల్వు 3 బ్యాండు ఆల్‌వేవ్ ఎ సి/డి సి పవర్ హెడ్ ధర రు 236/-

SOLE AGENTS
KAR & CO.
2 THAMBU CHETTY ST MADRAS

(1) పశ్చిమగోదావరి కృష్ణాజిల్లాలకు వి ఆర్ వి అండ్ కో గుడివాడ
(2) గుంటూరుజిల్లా ఆంధ్రా ఎలెక్ట్రికల్ హౌసు తెనాలి
(3) చిత్తూరుజిల్లా డి గురుమూర్తి అండ్ కో మదనపల్లి
(4) రాయచోటితాలూకా గుప్తావోర్సు రాయచోటి
(5) కడపతాలూకా ఏ వి దేశాయి కడప
(6) కాదిపత్రి తాలూకా వి ఎస్ వాచ్ ట్రేడింగ్ కో కాదిపత్రి

సంజీవి బారు సబ్బు

SANJEEVI SOAP CO ,
(SANJEEVI HOUSE)
Telegrams IMMORTAL Post Box No 37
KAKINADA (East Godavari District)

కరాచీలో భారతీయ ప్రతినిధి కార్యాలయం

ఆగష్టు 15 జాతీయ పతాక ప్రతిష్ఠాపన



ప్రస్తుత పరీక్షా విధానం దోష భూయిష్ఠం

జాతీయ సంస్కృతితో విద్యకు సంబంధంలేదు కూడా

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

"ప్రస్తుత పరీక్ష విధానం ఈ దేశానికి పెద్ద పీడగా పరిణమించిందని మేము భావిస్తున్నాము ఈ పద్ధతి పూర్తిగా దోషభూయిష్ఠం ఇది పనికిరానిది ఇది వస్తుతః గ్రంథస్థ విషయాలకు మాత్రమే సంబంధించినది విద్యార్థుల దీక్షాశక్తులను తెలుసుకోవడానికి ఈ పద్ధతి సాధనంకాదు విద్యార్థుల తెలివితేటలను, అర్హతలను నిర్ణయించడానికి సరియైన పద్ధతులను అవలంబించవలసి వున్నదనే మేము గట్టిగా సిఫారసు చేశాము" అని, విశ్వవిద్యాలయాల కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు గురువారం ఉదయం న్యూఢిల్లీలో పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ తమ కమిషన్ సూచించిన విప్లవాత్మక విధానాలను వివరించారు.

తమ నివేదికలోని అంశాలను వివరిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్‌గారు అన్నారు:

"ప్రభుత్వోద్యోగులకు విశ్వవిద్యాలయాల డిగ్రీ పొందడం అవసరమనే భావం ఉండరాదని కూడా మేము సిఫారసు చేశాము ఏ వ్యక్తిఅయినా హైస్కూలు తరగతులలో ఉత్తీర్ణుడైతే ఐ ఎ యస్ ఐ పి యస్ ఉద్యోగాలకుకూడా పోటీచెయ్యడానికి అవకాశం వుండాలి" విశ్వవిద్యాలయం డిగ్రీలకు విశేషప్రాధాన్యం ఇవ్వడంవల్ల విద్యావిధానం దారుణంగా క్షీణించిపోయిందని"

తమ నివేదికలోని సిఫారసులకు కమిషను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారనే అంశాన్ని నొక్కిచెప్తూ డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు: మన దేశ పరిస్థితులకు విశేషం అనుగుణంగా వుండేటట్లు చెయ్యాలనే ప్రధాన దృక్పథంతో ఈనివేదిక తయారుచేయబడింది ప్రస్తుత విద్యావిధానం భారతీయ సంస్కృతికి జీవిత విధానాలకు అనుగుణ్యంగాలేదని చెప్పక్కరలేదు విమర్శించారు

ఆ మాట వినగానే మన విశ్వవిద్యాలయాలలో షేక్స్పియర్ మిల్టనులను గురించే భారతీయ మహా రచయితలకన్న అధికంగా బోధించబడుతున్నది.

మీరు విదేశాలకు వెళ్ళినప్పుడు ఆయాదేశాల సంస్కృతికి అనుగుణ్యంగా అక్కడి విద్యాబోధన జరుగుతుంది గ్రేట్‌బ్రిటన్‌లో బ్రిటిష్ సంస్కృతి మాతృకను గురించి విద్యార్థులలో వసనపోకుండా రేకెత్తించాలనే దృష్టితో గ్రీక్ లాటిన్ హీబ్రూ భాషల అధ్యయనాన్ని ప్రోత్సాహిస్తారు

అమెరికాలో అమెరికా చరిత్ర జీవన పద్ధతులు ప్రాతిపదికగా సర్వవిజ్ఞాన బోధింపబడుతుంది కాని మనదేశంలో మాత్రం భారతీయ దృక్పథం ఏమీ లేకుండానే విద్యాబోధన జరుగుతున్నది

అందువల్ల భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు అనుగుణంగా వుండేటట్లు మన విద్యా విధానాన్ని సంస్కరించడమే మా లక్ష్యం

విశ్వవిద్యాలయాల కమిషన్ నివేదికలో రెండవ అంశం మన విద్యావిధానం మనదేశ అవసరాలకు తగినట్టుగా వుండడం ఏ విద్యావిధానాన్ని అయినా దేశ అవసరాలకు తగినదిగా ఆధునిక పద్ధతులలో సంస్కరించడం అత్యవసరం

మన దేశప్రజలలో నూటికి 70 వంతులమంది వ్యవసాయదారులే అయినా మనం పొట్ట నింపుకోవడంకోసం మనదేశ అవసరాలకు చాలినంత ఆహార ధాన్యంకోసం విదేశాలపై ఆధారపడి వుండవలసి వస్తున్నది

ఇక అమెరికా ప్రజలలో నూటికి 13 వంతులు మందిమాత్రమే వ్యవసాయదారులు అయినా (ఎగుమతుల)అవసరాలలో నూటికి 60 వంతులు ఆహారధాన్యాలు ఆ దేశంలోనే పండుతున్నాయి

విద్యార్థుల అర్హతలను నిర్ణయిస్తున్న ప్రస్తుత పరీక్ష పద్ధతిని గురించి ప్రస్తావించి డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు పరీక్షలు ఈ దేశానికి ఒక పీడగా పరిణమించాయి మా అభిప్రాయం ఉదాహరణకు డాక్టర్ రామానుజం సంగతి చూడండి ఆయన ఇంటర్ పరీక్షలో ఫెయిల్ అయిపోయారు అయినా గణిత శాస్త్రంలో అద్భుతమైన గణిత శాస్త్రవేత్తకి ఆయన పెట్టిన భిక్ష గణనీయమైంది. అయినా ఇంగ్లీషులో పాస్ మార్కులు రాకపోవడంతో ఎంత ప్రతిభావంతుడు అయితేనేమి—ఇంటర్ పరీక్షలో ఉత్తీర్ణుడు కాలేకపోయాడు అందువల్లనే ఈ పద్ధతిలో తీవ్రమైన మార్పులురావాలని మేము సిఫారసు చేశాము తమ సిఫారసులను వివరిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు: "ఏదో ఒక ప్రత్యేక విషయంలో కొన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయించి విద్యార్థి ఉత్తీర్ణుడయ్యాడని ప్రకటించడంకంటె ఉపాధ్యాయుడు విద్యార్థిని అనేకసార్లు పరిశీలించి ఏయే విషయాలపట్ల ఈ విద్యార్థి ఎక్కువ అభిరుచిని ప్రదర్శిస్తున్నాడో గమనించాలి"

ఇక విద్యాబోధన భాషను గురించి ప్రస్తావించి డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు: హైస్కూలు దశవరకు విద్యార్థి మాతృభాషలోనే విద్యను నేర్వాలి కాని కళాశాలలో మాత్రం ప్రాంతీయ భాషలో విద్యను నేర్వాలని మా కమిషన్ సిఫారసు చేసింది

కళాశాలల్లోను పెద్దతరగతులలోను ఇంగ్లీషు భాషాబోధనను తొందరపడి విరమింపచెయ్య వద్దని కూడా మేము సిఫారసుచేశాము స్వతంత్ర భారత రాజభాష ఇంగ్లీషు స్థాయికి అభివృద్ధి చెందేవరకు తొందరపడి ఎట్టి మార్పు చెయ్య వద్దనికూడా మేము సిఫారసు చేశాము

ఈ రోజుల్లో ఇంగ్లీషు భాషాధ్యయనంపట్ల ప్రజలలో అనక్తి పెరుగుతున్నది మాస్కో వరుసకు రష్యా విద్యార్థులు ఇంగ్లీషు ఫ్రెంచి జర్మన్ భాషలలో ఏదో ఒకటి నేర్చుకొనవచ్చు కాని అక్కడి విద్యార్థులలో నూటికి 90 వంతులమంది ఇంగ్లీషు భాషను నేర్చుకోవడానికే ఎక్కువ ఆసక్తిని ప్రదర్శింపారు

ఈ విషయాన్ని ఇంకా వివరిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు:

విశ్వవిద్యాలయాలలో చదవ దలచుకొన్న వారికి యూడపిహారంనుంచి ఆ ఇంగ్లీషును నేర్వాలనే మేము అభిప్రాయపడ్డాము అందువల్ల విశ్వవిద్యాలయాలలో చదవదలచుకొన్నవారికి ప్రభుత్వ భాషను అరేళ్ళపాటు అభ్యసించగల అవకాశం లభిస్తుంది

అయితే మనం యూరొప్తాల సరిహద్దులలో వుండే ద్వీపాలా ప్రాంతాలనుగురించి ఆలోచించవలసివున్నది

ఇక్కడ ప్రాంతీయ భాష విద్యార్థి మాతృభాష కన్నా భిన్నంగావుండవచ్చు ఇలాంటి సందర్భాలలో సైతం ఒకానొకదశవరకు మాతృభాషలోనే విద్యాబోధ జరగాలి ఆ సమయంలో ఈ విద్యార్థులు రాజ భాషను సైతం అభ్యసించవలసివున్నదని ఈ సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాషాంతరీకరణ సంఘాలను నెలకొల్పాలని మేము సిఫారసు చేశాము

వైద్యం ఇంజనీరింగువంటి వృత్తి విద్యలు ఇండియా అవసరాలకు తగినట్టుగా సంస్కరించవలసి మేము సిఫారసు చేశాము మొదటి ఉదాహరణకు వ్యవసాయం సంగతి చూడండి ఇండియాలో ఎటువంటి శాస్త్రీయ పద్ధతిలేకుండా అనాదినుంచి వస్తున్న పాతపద్ధతులలోనే సేద్యం జరుగుతున్నది ఇక ఇండియా అవసరాలకు అత్యంత ఆధునికమైనవని, ఆధునిక దృక్పథంలో వాటిని పరిశీలించవలసి వున్నది ఇక న్యాయశాస్త్రాధ్యయనం వైద్యం వగైరా విద్యల బోధనకు సంబంధించికూడా మా కమిషన్ కొన్ని సిఫారసులుచేసింది ఇండియాలో ప్రతిభావంతులయిన న్యాయవాదులకు కొరత ఏమీలేదు అయినా న్యాయశాస్త్రాభివృద్ధికి వారు చేసిన కృషి ఏమంత చెప్పుకోదగినది కాదు మనం దేశంలో అత్యంత అధునిక పద్ధతులలో మొదటి తరగతి వైద్యపరిశోధక సంస్థను శిక్షణను నెలకొల్పవలసిన అవసరం ఎంతైనా వున్నది"

ఆహారపద్ధతిని గురించి ప్రస్తావించి డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు:

"ప్రాథమిక పాఠశాలలోను కళాశాలలోను సహవిద్య విధానాన్ని ప్రోత్సహించవచ్చునని మేము సిఫారసు చేశాము కాని సెకండరీ విద్యను అభ్యసించే తరుణంలో—మానసికశక్తుల వికాసానికి సంబంధించినంతవరకు బాలబాలికలమధ్య తేడా విశేషంఏమీ లేని వృత్తికి—వారికి వేర్వేరు విద్యాసంస్థలు నెలకొల్పడం అవసరమని మేము భావించాము. ఈ సమయంలోవారికి ప్రత్యేక శిక్షణగరపవలసి రావడమే ఇందుకు కారణం

శాంతినికేతనం జామియా మిలియా సంస్థలను బోలిన గ్రామీణ విశ్వవిద్యాలయాలను విశేషంగా మన దేశంలో స్థాపించవలసిన అవశ్యకత ఎంతైనా వున్నది నిజం చెప్పాలంటే గ్రామీణ విద్యను పెంపొందింప చెయ్యడానికి శాంతినికేతనాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకొని కృషి ప్రారంభించవచ్చు

మా కమిషన్ వార్తా విద్యావిధానం ప్రాతిపదికగా కూడా కొన్ని సిఫారసులు చేసింది. కలకత్తాలోను, బొంబాయిలోను ఒక్కొక్క కళాశాలలో 6 000 మంది విద్యార్థులు వున్నారు కాని ఆ కళాశాలలో 1 500 మందికి మాత్రమే వసతి సౌకర్యాలు వున్నాయి అందువల్ల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మధ్య ఇతోధిక సన్నిహిత సహకారం పెంపొందడానికి వీలుగా ఏ కళాశాలలోను 1 500 మందికి మించి విద్యార్థులు ఉండరాదని మా కమిషన్ సిఫారసు చేసింది

ఇక విరుపేదలకు విద్యాబోధన విషయంలో ఇండియాలో అపారమైన కృషి జరుగవలసి వున్నది గ్రేట్ బ్రిటన్ అమెరికావంటి దేశాలలో మొత్తం ఆదాయంలో నూటికి 12 వంతులు విద్యకోసం ఖర్చుపెట్ట బడుతున్నది

ఇక మన దేశంలోనో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రెండూకలిసి ఖర్చుచేస్తున్న మొత్తం అంతా కలిసి నూటికి అయిదు వంతులను మించ లేదు ఉన్నత విద్యను అభ్యసించడానికి ధనాభావం కారణంగా అవకాశం లేకపోవడంచేత అనేకమంది తరగారంగా గుమ్మమైనా (తొక్కి) చూడకుండా వెనకకు తిరిగిపోవలసి వస్తున్నది అందువల్ల ఎందరో మేధావులు విరిక్తంగా అజ్ఞాతంగా బ్రతకవలసివస్తున్నది కళాశాలలనుంచి కాకుండా ఇతర ఖర్చులకు సైతం చాలినంత విద్యార్థి వేతనాన్ని ప్రభుత్వం ఇవ్వడం ద్వారా ఈ మేధావులకు తగు ప్రోత్సాహం లభించవచ్చు కాని దేశం ఆర్థిక పరిస్థితిపై ఇది ఎక్కువగా ఆధారపడివుంటుంది"

దేశంలో ఉపాధ్యాయుల హోదాను గురించి ప్రస్తావించి డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు ఉపాధ్యాయులకు చాలినంత జీతం లభ్యం కాకపోవడంచేతను ఏమో సమర్థులు లభించడం కొంచెపియము

ఎక్కువ జీతాలు ముఖ్యంగా కమక ప్రజలకు ప్రభుత్వోద్యోగాలంటే మోజు ఎక్కువగా ఉంది ఇటువంటి ఉపాధ్యాయులు ఇతర ప్రభుత్వోద్యోగాలతో సమానంగా వుండేటట్లు చెయ్యడంకోసం వీటికి జీతాలను పెంచవలసిందని మేము సిఫారసు చేశాము

పాఠశాలలో కమ్యూనిస్టు సిద్ధాంతాలను ప్రచారం చేయడానికి ప్రభుత్వానికి ఏమైనా అభ్యంతరం వుంటుందా? అన్న ప్రశ్నకు జవాబు చెపుతూ డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు: మన ప్రభుత్వం ప్రజాస్వామ్య ప్రభుత్వం అయినందువల్ల ఏ రకం అభిప్రాయాలనైనా ప్రచారం చేసుకోవచ్చు. వారికి అభ్యంతరం ఉండకూడదు కాని దౌర్జన్యపూరితంగా మాత్రం ప్రచారం జరుగుతూవుంటే ప్రభుత్వం దానిని తప్పక అరికట్టుతుంది.

విద్యానంస్థలలో మైనార్టీ/స్పెన్సర్ వంటి ముఖ్య వరదులకు ఎన్నికల ప్రవేశం వుండకూడదు అందువల్ల విశ్వవిద్యాలయాల నిర్వహణలో సంపర్కం తప్పదు బ్రిటన్‌లో మైస్ ఛాన్సెలర్‌లను యావజ్జీవ పర్యంతం నియమిస్తారు లేకపోతే వంతులప్రకారం నియమిస్తూవుంటారు

కార్మికులకు ఇతర వృత్తులలోని ప్రజలను సాయంకాలం కళాశాలలకు ఏర్పాటుచేయవలసి వున్నది

ఇంతకీ ప్రతీ విద్యాసంస్థానానికి ఒక లక్ష్యం వుంటుంది సోవియెట్ పద్ధతిలో ఒక ప్రత్యేక సమాజ నిర్మాణమే దీని లక్ష్యం అమెరికా పద్ధతి సమసరించి విద్యార్థులకు అమెరికా రాజ్యాంగ సూత్రాలు బోధింపబడడంతోపాటు అమెరికా రిపబ్లిక్ పౌరులుగా తయారవుతున్నారు. అలాగా మన విధానం కూడా మన రాజ్యాంగం లక్ష్యాలకు అనుగుణంగా వుండాలి కేవలం పరిస్థితులకు అనుగుణంగా బ్రతకడమేకాకుండా కొత్త పరిస్థితులను సైతం తయారుచేసే శక్తి సామర్థ్యాలను మన విద్యార్థులకు ఈ విద్యావిధానంవల్ల లభించాలి సంఘ సంస్కరణలకు ఇది దోహదమిచ్చేదిగా వుండాలి మన జాతీయసరాకలంలోని చరిత్రం ప్రపంచ పురోగతికి అనుగుణంగా మనం సైతం పురోగమించవలసిన మనకానికి మంచి విద్యాధనం ఈ ప్రపంచంలో బ్రతకడమేకాకుండా వర్తమానకాలా ప్రపంచంతో పాటు పురోగమించాలి మన రాజ్యాంగంలో పొందుపరచబడిన మహోన్నత లక్ష్యాల సాధనకు తగు ఉత్సాహాన్ని మనవిద్యార్థులలో రేకెత్తించడమే విశ్వవిద్యాలయ విద్యా ప్రగతి లక్ష్యం

ఉస్మానియా నాగపూర్ విశ్వవిద్యాలయాలు మాత్రం తమ సిఫారసును వెల్లడించిన అంటు పరిరక్షకు ఎవ్వరూ నని డాక్టర్ రాధాకృష్ణన్ మరొక ప్రశ్నకు జవాబు చెప్పారు

కళాశాలలలో పాఠశాలలలో మత విద్యాబోధనను గురించి ప్రస్తావించి డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు:— ఇండియా మత ప్రమేయంలేని నవీన ప్రజాస్వామ్య రాజ్యం కాబోతున్నది అందువల్ల మేము మత విద్యాబోధనను అంతగా ప్రోత్సహించలేదు ప్రభుత్వం నిర్వహిస్తున్న పాఠశాలలో అంత విద్యాసాధన్ని పెంపొందింప చెయ్యవిషయంలో మతవిద్యను బోధించవచ్చునని డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగపరిషత్తులో ప్రకటించాడు

విజ్ఞానానికి ప్రతిరోజూ విద్యార్థులంగా ప్రార్థనతో తరగతులలో కార్యక్రమాన్ని ప్రారంభించవచ్చునని మేము సిఫారసు చేశాము

పైగా గౌతమబుద్ధుడు కన్ఫ్యూషియస్ సోక్రటీస్ మహమ్మదుప్రవక్త ప్రవక్తల సురాశికాలను పాఠశాలలలో విద్యార్థులచే చదివించ వచ్చునని కూడా సిఫారసు చేశాము

దూరప్రాచ్యంలో అమెరికా విధానం

రిపబ్లికనుల తోడ్పాటుకై అచిసన్ విజ్ఞాపన

వాషింగ్టన్ ఆగస్టు 24—

దూరప్రాచ్యం విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని బలపరచవలసినదిగా యునైటెడ్ స్టేట్స్ విదేశాంగ మంత్రి మిస్టర్ డీన్ అచిసన్ నేడు రిపబ్లికన్ పార్టీకి విజ్ఞాపన చేశారు

ఇటీవల చైనా విషయమై విదేశాంగ శాఖ ప్రకటించిన వైట్ పేపరుపై రేగిన విమర్శలను గురించి వ్యాఖ్యానిస్తూ దూరప్రాచ్య రాజ్యాల ఎడ్ల అమెరికా అనుసరిస్తున్న విధానం ఇప్పుడు పునర్విమర్శింపబడుతున్నదని రిపబ్లికన్ డెమోక్రాటిక్ పార్టీలకు సమ్మతం కాగల విధానాన్ని తయారుచేయడానికి ఇప్పుడు యత్నాలు జరుగుతున్నాయని మిస్టర్ అచిసన్ అన్నారు

విదేశాంగ శాఖ కొన్ని భాగాలను వైట్‌పేపర్ చేర్చలేదన్న మాట నిరాధారమైనదని కూడా ఆయన అన్నారు.

తూర్పు ఆఫ్రికాకు ఇండియా చేయగల సహాయం

పీటర్ కోయినాన్స్ వివరణ

నాగపూర్ ఆగస్టు 4—

తూర్పు ఆఫ్రికా జాతీయ నాయకుడు మిస్టర్ పీటర్ కోయినాన్స్ నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఇండియా ఆఫ్రికాల మధ్య స్నేహబాంధవ్యాలను పెంపొందించడానికి వీలుగా గృహపరిశ్రమలలో తూర్పు ఆఫ్రికా భారతీయులకు శిక్షణ ఇవ్వడానికి భారతీయులను పంపడం మంచిదని సూచించారు

తూర్పు ఆఫ్రికా వాసులలో చాలామందికి వ్యవసాయమే ప్రధాన వృత్తి అని వారు పాతపద్ధతులకు స్వస్తిచెప్పి కొత్త పద్ధతులను నేర్చుకుంటున్నారని వివరించాడు

తూర్పు ఆఫ్రికాలో రాజకీయ పరిస్థితులను గురించి చర్చిస్తూ, అక్కడ ఆఫ్రికనులకు భారతీయులకు మధ్య వైరుధ్యం సంఘర్షణలు ఏమీ లేవని అన్నాడు

కెన్యాలో కల్లా పెద్ద రాజకీయ సంస్థ కెన్యా ఆఫ్రికా సంఘం తూర్పుఆఫ్రికా భారతీయ కాంగ్రెసుతో సన్నిహితంగా సహకరిస్తున్నదని వివరించాడు

నిర్దోషినని కోర్టులో మాన్‌స్టీన్ వాదన

హిట్లర్ యుద్ధతంత్ర కార్యాలయ ప్రధాని

హాంబర్గ్ ఆగస్టు 24—

హిట్లర్ యుద్ధతంత్ర కార్యాలయ ప్రధాని పీల్డు మార్షల్ ఫ్రిట్జ్ ఎరిక్ వాన్ మాన్‌స్టీన్ పోలెండ్‌లో నాజీలు చేసిన అక్రూరకృత్యాలలో ప్రధానపాత్ర వహించాడని ప్రాసిక్యూటర్ నేడు కోర్టులో నేరారోపణ చేశాడు

గోధుమవర్ణం సూట్ ధరించిన మాన్‌స్టీన్ డాక్‌లో కూర్చుని తనపై చెయ్యబడిన ఆరోపణలను విన్నాడు.

ప్రాసిక్యూటర్ వర్ ఆఫీసర్ ఇతడిపై 17 యుద్ధ నేరారోపణలు చేశాడు

మాన్‌స్టీన్ నిర్దోషినని వాదించాడు. అతడి భార్య ప్రేక్షకుల స్థానంలో కూర్చున్నది

వివిధ జాతీసంస్థలకు హారమ్ ప్రూవర్లకు గెస్టాపోలకు మిలిటరీ పోలీసులకు ఉత్తరు లివ్వగల కీలకస్థానంలో మాన్‌స్టీన్ వుండేవాడని ప్రాసిక్యూటర్ పేర్కొన్నాడు.

విచారణ వాయిదా వెయ్యబడింది.

మాస్కో వ్యతిరేకుడైన కమ్యూనిస్టు అరెస్టు

బెర్లిన్‌లోని ఫ్రెంచిమండల సైన్యాధ్యక్షుని ఉత్తరువు

బెర్లిన్ ఆగస్టు 24—

పశ్చిమ బెర్లిన్‌లో సోవియెట్ వ్యతిరేక స్వతంత్ర కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు కార్ల్ హైన్జ్ పౌర్జ్‌ను అరెస్టు చెయ్యవలసిందని బెర్లిన్‌లోని ఫ్రెంచి సైన్యాధ్యక్షుడు జనరల్ జీన్ జేన్‌వల్ ఉత్తరువు చేశాడు

"కమ్యూనిస్ట్ వ్యతిరేకపక్షం" అనే పేరుతో ఒక సంఘాన్ని స్థాపించడానికి లైసెన్సు యివ్వవలసినదిగా గతమార్చినెలలో పౌర్జ్ కోరగా పశ్చిమ బెర్లిన్ సైన్యాధ్యక్ష సంఘంవారు నిరాకరించారు

అప్పటినుంచి పౌర్జ్ రాజకీయాలలో పాల్గొనలేదు గత ఆదివారంనాడు ఇతడు "స్వతంత్ర కమ్యూనిస్టుపార్టీ అనే పేరుతో ఫ్రెంచిభాగంలో బహిరంగసభ జరిపాడు

సైన్యాధ్యక్ష సంఘంవారి ఉత్తరువును అతిక్రమించినందుకు తన అరెస్టుకు ఉత్తరువు జరిగిందనిభావిస్తున్నాడు

గ్రీక్ గెరిల్లాలపై బెల్‌గ్రేడ్ రేడియో విమర్శ

బెల్‌గ్రేడ్ ఆగస్టు 24—

యూగోస్లావ్ సైనికదళాలు సరిహద్దు మీదుగా తమపై ముట్టడులు జరిపినవని యూగోస్లావియా గ్రీక్ ఫాసిస్టు రాజరిక వాదులకు తోడ్పడుతున్నదని ఆరోపిస్తూ స్వతంత్ర గ్రీక్ రేడియో (గెరిల్లాల రేడియో) చేసిన ఆరోపణలనే బెల్‌గ్రేడ్ రేడియో నేడు అరగంట ప్రకటించి ఈ వార్తలు పూర్తిగా నిరాధారమైనవని విమర్శించింది.

ఆస్ట్రియా శాంతి సంధి

లండన్ ఆగస్టు 24—

ఆస్ట్రియా శాంతి సంధిపై అగ్రరాజ్యవిదేశాంగ మంత్రుల డిప్యూటీల చర్చలలో అభివృద్ధి కానవచ్చినదనీ ఇంచుమించు ఒడంబడిక కుదిరినట్లేనని తెలుస్తున్నది

ప్రపంచమంతటికీ మిక్కిలి ఆధారమైన బ్యాటరీలు-ఎందువలన-
1 తయారు చేయు సమయమున సామగ్రిని పెట్టుటకు శ్రేష్ఠత పరీక్షింపబడుటకు నూటికిపై చిలుకు పరీక్షలు చేసెదరు.
2 శిక్షణను చేసు కట్టుబాటులో నుండి బడిన పరిశోధక శాలలందు ప్రతి బట్టు నుండి కొన్నిమచ్చు బ్యాటరీలను తక్కువగా వసతేయుచున్నారు తేడా తెలిసికొనుటకు పరీక్ష చేసెదరు
3 ఏబది సంవత్సరములకు పైగా అనుభవము గండు గనుక నేషనల్ కార్బన్ కంపెని వారికి బ్యాటరీలను తయారు చేయు విధానము బాగుగ తెలియును
4 కంపెని యొక్క ప్రపంచమంతటముగల ఆసియా యొక్క ఆఫ్రికాయ మీద ఇండియాలోని ఫ్యాక్టరీ ఆధారపడి యున్నది

EVEREADY
TRADE MARK
ఫ్లాష్‌లైట్ బ్యాటరీలు
నేషనల్ కార్బన్ కంపెనీలో తయారైనవి

ఏజెంట్లు కావలెను — నెం 1 టిక 200—15—350 జీతం దినము 1 టికి రు 5/- వంతున బట్టాలోని కమీషన్ పద్ధతిమీద మా విదేశ ఫౌంటెన్ పెన్నులు చవుక అద్దములు, ప్లాస్టిక్ సామానులు రోల్డుగోల్డు సామానులు అమ్ముటకు ఏజెంట్లు కావలెను
LALIT IMPORT SERVICE
Sadar Bazar Delhi

చెవుడు

"చెవుడుపోగొట్టినది" చెవుడుగాని చెవికి సంబంధించిన మరియే జబ్బుయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అమృతమైన క్రొత్తమందు ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను విస్మయముగా పోవును చెవిటివారు స్వచ్ఛముగా వినుదురు చెవుడు కొంచెమైనను ఎక్కువగానున్నను పూర్తి చెవుడైనను తీరనిచెవుడైనను జ్వరమువలనగాని నరముల బలహీనతవలనగాని గొంతు నిసవలన గాని ముక్కు మరి యే యితర అవయవము వల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును దీనిని కారుటకూడ ఆగును మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈ ఔషధము చేసినవారు చెవిటివారు బాగుగా వినగలుగుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు.
ఏజంట్లు:—అప్పా అండ్ కంపెనీ 286 తెనాబజార్ రోడ్డు మద్రాసు

మీకు నచ్చిన
నాతిస్ మిల్క్ చాకొలెట్
సాతీ
బిస్కట్ & చాకొలెట్
కంపెనీ లిమిటెడ్
పూనా 2

కుసార
వాడండి ఈ సర్వ చర్మ వ్యాధుల ...
రిజిస్టర్డు
లక్ష్మీ అండ్ కో
హెడ్డాఫీసు - వాల్తేరు ఆర్ యస్ పోష్టు

ఆటో
మోహిని
అనేక పుష్ప సౌరభముల సముదాయం
★
మల్లెల నూతన సువాసనల ఆనందించండి
"నిరుప"
పేరుబడిన తలచమురు కొనుట మంచిది
★
"వెడికోల్"
మా ఎనగల మహా భృంగరాజ ఆయిల్ పూర్తిగా ఆయుర్వేద పద్ధతులలో తయారైనది వెంట్రుకలకు మెదడుకు మంచి ఉపయోగకారి
★
డిస్ట్రిబ్యూటర్లు:
మహాతా ఫాన్సీ స్టోర్సు
రాజమండ్రి: తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలకు
పా ప్రతాప్‌మల్
అమోలక్ చంద్ కో
విజయవాడ: కృష్ణా గుంటూరు జిల్లాలకు

NOW Available
CENTRE SECOND
15 JEWELS • NICKLED
Rs.55/- only
ROLLED GOLD
Rs 64/- only
WATER PROOF
Rs 72/- only
5 YEARS GUARANTEE
STORES SUPPLY AGENCY
(IMPORTERS)
POST BOX NO 6760 • CALCUTTA, 7

ప్రజాస్వామ్యం: నిరంకుశత్వం

— శ్రీ —
మామిడిపూడి వెంకటరంగయ్య

ప్రపంచ చరిత్రను పరిశీలించినయెడల ప్రజాస్వామ్యము సాధారణ పరిస్థితులయందే సాధ్యము కాగలదనియు పరిస్థితులు విపరీతమైనప్పుడు సాధ్యముకాజాలదనియు తెలియుచున్నది. దేశము ప్రమాదస్థితిలో నున్నప్పుడు నిరంకుశ ప్రభుత్వము అవసరమగుచున్నది. ప్రజల ఆమోదమున్నదా లేదా అని ఎన్నికల మూలమున తెలిసికొనుటకూడా సాధ్యము కాకపోవచ్చును. సామాన్యముగ రాజకీయ విప్లవముల సంభవించుకాలములో ఇట్టి అసాధారణ పరిస్థితులేర్పడి నిరంకుశ ప్రభుత్వమునకు తప్పక దారితీయును.

క్రిందటి శతమును లేవదీసినవారు ప్రజాస్వామ్యమే ఉత్తమ విధానమని నమ్మినవారు. ఇంగ్లీషు విప్లవమును లేవదీసిన 17 వ శతాబ్దపు నాయకులుకూడ ఇట్టివారే. కాని ఇంగ్లాండులో క్రాంవెల్ నిరంకుశత్వము, ఫ్రాన్సులో నెపోలియన్ నిరంకుశత్వము తప్పినవికావు. రష్యాలో 1917 లో జరిగిన విప్లవము ఫలితముగ లెనిన్, స్టాలిన్ నిరంకుశత్వము స్థాపితము లయ్యెను. ఇట్టి ఉదాహరణములెన్నో వున్నవి.

మనదేశము కొంతవరకు ప్రస్తుతము విప్లవావస్థలోనున్నది. బ్రిటిష్ పరిపాలనము తొలగిపోవుటయు స్వరాజ్యము సంస్థాపిత మగుటయు దీనికి లక్షణము. ఇదియే విప్లవము. అయితే ఈ విధముగ లభించిన అధికారమును ఎవరు అనుభవింపవలెను? ఏ విధముగ వినియోగింపవలెను? దీనికి ఫలితముగ మన ఆర్థిక విధానము సాంఘిక విధానము పూర్తిగ మారిపోవలెనా? అన్న విషయములను గురించి ఏకాభిప్రాయము కుదురలేదు. కుదురుటకూడ సాధ్యముకాదు.

కనుక అధికారమును సంపాదించుటకును దాని మూలమున సాధింపదగిన ప్రయోజనములను నిర్ణయించుటకును రాజకీయపక్షముల మధ్య తీవ్రమైన పోటీ జరుగు పరిస్థితులు ఏర్పడుచున్నవి. ప్యాక్టరీలలో సమ్మెలు వీటికిమాటికి జరుగుట దేశములో శాంతిభద్రతలకు భంగము కల్గించువారి సంఖ్య అధికమగుట బలాత్కారముగ భూములను వశపరచుకొనుట — ఇవన్నియు విప్లవ చిహ్నములు. శాంతిభద్రతలను స్థాపించుటకు ప్రజాక్షేమ చట్టములను కొన్నిటిని కాంగ్రెసు ప్రభుత్వములవారు అమలులో పెట్టుచుండుట ఈ విప్లవ పరిస్థితులను ఎదుర్కొనుటకే. ఇట్టి ప్రమాదావస్థలో ప్రజాస్వామ్యము నిలబడునా లేక ఏ రాజకీయ పక్షమో నిరంకుశ ప్రభుత్వము స్థాపించుట అవసరమగునా? అన్న సంశయము కలుగుచున్నది. పరిస్థితులు అసాధారణములై ప్రమాదములను అగుచున్నవన్న మాటను మరువకూడదు.

ఆర్థిక దుస్థితి

సాధారణముగ ప్రజాస్వామ్యము ఆర్థికముగ ముందుకు వచ్చిన దేశములందే సాధ్యమయ్యెను గాని వెనుక బడినవానిలో సాధ్యముకాలేదు. దీనికి అనేక కారణములున్నవి. వెనుకబడిన దేశములలో దరిద్రుల సంఖ్య అత్యధికము. సాధారణముగ వారికి వ్యవసాయమే ప్రధాన జీవనము. ఇట్టివారు కోరునది కడుపునిండ ఆహారము, ఒంటినిండ బట్టలు, తలదాచుకొనుటకు ఇల్లు. పరిపాలనా విధాన మెట్టిదైననువరే దాని మూలమున వారి ప్రధాన అవసరములు తీరగలిగిన యెడల వారు తృప్తిపడిపోదురు.

ఇదివరకు రైతులు సాధారణముగ పూర్వాచారాభిమానులు. ప్రభుత్వ విధానములో మార్పులను కాంక్షించువారుకారు. ఇతరుల నాయకత్వమును అంగీకరించువారు. కనుక ఇట్టి దేశములలో ప్రజాస్వామ్యము వెనుకబడియున్నది. యూరపు ఖండములోని తూర్పుదేశములలోను రష్యాలోను చైనాలోను విప్లవానంతరము ప్రజాస్వామ్యము స్థాపితము కాకపోవుటకు ఇదియే ప్రధాన కారణము. ఈ సందర్భమున ఇంకొక విశేషము కూడ గమనింపవలెను.

వెనుకబడిన దేశములలో ముఖ్యముగ జరుగవలసినది ఆర్థిక పునర్నిర్మాణము. వ్యవసాయము ద్వారా పంటలు అభివృద్ధి గాంచుట పరిశ్రమలు అభివృద్ధి యగుట వీని ఫలితముగ ప్రజల జీవిత ప్రమాణము హెచ్చు అగుట. ఇవి అట్టి దేశములో ఎక్కువ అవసరములు. ఇవి జరిగిన గాని ప్రజలకు తృప్తి ఉండదు. కాని ఇది జరుగుటకు ఎక్కువ మూలధనము పెట్టుబడి కావలసియున్నది. మన దేశము వెనుకబడి యుండుటకు మూలధనము మనకు మిక్కిలి తక్కువగ నుండుటయే ప్రధాన కారణమని అందరికి తెలిసిన విషయమే.

ప్రకృతి సంపద లోటును మనకులేదు. దానిని ఉపయోగించి ధనమును సంపాదించుటకు కావలసిన అంగబలము మనకు అపరిమితముగనున్నది. కాని మనకు కావలసినది యంత్రసామగ్రి. దీనికి మూలధనము అవసరము. ప్రజలు అవసరములకు (ఆహారము బట్టలు మొదలగు వానికై) ఖర్చుపెట్టు ద్రవ్యమును తగ్గించుకొని పొదుపుగ జీవించుచు ఆదాయములో కొంతభాగమును చేర్చి ఉంచుకొనుటయే మూలధనమును సంపాదించుటకు మార్గము. లేదా విదేశములనుండి మనము అప్పులు తెచ్చుకొనవలెను. విదేశములవారు మనకు కావలసినంత మూలధనము అప్పుగియ్య సిద్ధపడరు. అందుచేత మనమే పొదుపుగ జీవించి మూలధనమును సమకూర్చుకొనిన గాని పారిశ్రామికముగ వృద్ధి పొందుట సాధ్యముకాదు. ఇప్పటి గొప్ప సమస్య ఇదియై యున్నది.

ప్రజలు తమకుగల తమ అవసర ఖర్చులను తగ్గించుకొని మూలధనమును కూడబెట్టెదరా? దారిద్ర్య బాధను అనుభవించుచుండు వారు ఐచ్ఛికముగ ఇట్లు చేయుటకు సిద్ధపడరు. నిర్బంధము చేయవలసి వచ్చునప్పుడే ఇది జరుగును. ప్రజలు ఆమోదించినను ఆమోదించకపోయినను నిర్బంధముగ వారి అవసర ఖర్చులను తగ్గించి, దేశముకొరకు ఆదాయములో చాల భాగమును మూలధనముక్రింద వినియోగించగల ప్రభుత్వమున్నప్పుడే ఇది జరుగును.

రష్యాలో 1917 తర్వాత ఇట్లే జరిగెను గదా? వెనుకబడిన దేశము ఆర్థికముగ వృద్ధియగుటకు కావలసిన మూలధనమును సమకూర్చుటకు నిరంకుశప్రభుత్వము అవసరమగునట్లు కనుపించుచున్నది. ప్రజలెన్నుకొనిన ప్రభుత్వములు ఇట్టి నిరంకుశత్వమును అనుసరించుటకు సాహసింపజాలవు. ప్రజలకు ఇష్టములేని పనులను చేసినయెడల తిరిగి ఎన్నికలలో తమకు అధికారము లభించునో లభించదో అన్న భయము వారిని బాధించుచుండును. అందుచేత సాధారణముగ విప్లవముతర్వాత ఆ దేశములు ముందుకువచ్చుటకు కొంత నిరంకుశత్వము తప్పనట్లు చెప్పవచ్చును. మన దేశము ప్రస్తుతము ఇదే స్థితిలోనున్నది.

అమెరికావంటి విదేశములు మనకు కావలసిన అప్పును ఇచ్చినచో నిరంకుశత్వము గల ప్రభుత్వము స్థాపితమైనగాని ఆర్థికముగ మనము ముందుకు రాజాలమను అనుమానము కలుగుచున్నది. ప్రజాస్వామ్యము సాధ్యముకాదేమో యని శంకించుట కిదియొక కారణము.

ప్రపంచ స్థితిగతులు

ప్రపంచ పరిస్థితులుకూడ ప్రజాస్వామ్యస్థాపనకు పూర్తిగ అనుకూలించి యుండలేదు. ప్రస్తుతము ప్రపంచములో రష్యాకును అమెరికాకును మధ్య గొప్ప సంఘర్షణ జరుగుచున్నది. ప్రపంచనాయకత్వముకై ఈరెండు అగ్రరాజ్యములు పోటీ చేయుచున్నవి. ఈరెంటిలో ఏది గెలుచునో ఏది ఓడిపోవునో చెప్పుటకు సాధ్యముకాదు. ఏదియు పూర్తిగ గెలుచుటగాని పూర్తిగ ఓడిపోవుటయుగాని జరుగదేమో! కాని దీనివలన మన దేశములోనేగాక తక్కిన దేశములలో ప్రజాస్వామ్యము సాధ్యమగుటయో కాకపోవుటయో నిర్ణయమగును.

సాధారణముగ ప్రపంచములో ఒక్కొక్క యుగమున ఒక్కొక్క పరిపాలనా విధానమునకు ప్రతిష్ఠ ఎక్కువగనేర్పడును. ఆ విధానమును అనుసరించు రాజ్యములలో ప్రతిష్ఠగాంచిన రాజ్యమేదైనయుండినయెడల దానినిబట్టి ఆ విధానమునకుకూడా ప్రతిష్ఠకలుగును. ఇంగ్లండులో 19 వ శతాబ్దమున ప్రజాస్వామ్యము నందు అగ్రరాజ్యము. అన్నిటిలో ప్రథమ స్థానమును వహించియుండినందున ప్రజాస్వామ్యమునకు ఎక్కడలేని పేరు ప్రతిష్ఠలు వచ్చినవి.

ఇతర దేశములవారుకూడా ఇంగ్లాండును అనుకరించి ప్రజాస్వామ్యమును స్థాపించుకొనిరి. వేషభాషలందు అనుకరణమునకు ఎంతటి ప్రభావమున్నదో అనుభవమును బట్టి మనకు తెలియుచున్నది. అదే విధముగ పరిపాలనా విధానములు ప్రపంచ మందు వ్యాపించుటలో కూడా అనుకరణమున కలిగేశ్చ ప్రభావము కలదు. 19 వ శతాబ్దమునను 20 వ శతాబ్ది తొలిభాగమునను ఇంగ్లీషు వారు ఏమిచేసిన ఇతరులు కూడా దానిని చేయుట సర్వసాధారణముగ నుండెను. ప్రపంచమున కంతకు వారు మార్గదర్శులుగనుండిరి. ఇప్పుడు వా రావదవిని కోల్పోయిరి. వారి స్థానమున అమెరికా, రష్యాదేశములు సహించియున్నవి.

ప్రపంచములో కొందరు అమెరికాను మరి కొందరు రష్యాను అనుకరించుట మామూలుగ వున్నది. రష్యాను అనుకరించు వారు నిరంకుశత్వమునాధారము చేసికొను కమ్యూనిజ విధానమును అవలంబించుచున్నారు. అమెరికాను అనుకరించు వారు ప్రజాస్వామ్యమును వరించుచున్నారు. రాబోవు ఐదారు పదిసంవత్సరములమధ్య రష్యాకు పలుకుబడి అధికమైన యెడల ప్రజాస్వామ్యముగల దేశము లనేకములు దానిని విడనాడుట విపరీతము కాజాలదు. కనుక ప్రపంచ పరిస్థితులను బట్టికూడ కొంతవరకు మన దేశములో ప్రజాస్వామ్యము సాధ్యమగుటయు, కాకపోవుటయు నిర్ణయమగును.



న్యూయార్క్‌లో మిత్రరాజ్యసమితి కార్యాలయంకొరకు నిర్మించబడుతున్న భవనాన్ని ప్రజలు తండోపతండాలుగా వచ్చి చూస్తున్నారు. ఈ కట్టడానికి వెనుకభాగంలోవున్న దాని నమూనాను శ్రద్ధగా పరిశీలిస్తున్నవారిని చిత్రంలో చూడవచ్చు. 39 అంతస్థు లుండే ఈ భవనంలో 2 700 గదు లుంటవి

గవర్నర్-జనరల్ భవనం ఆవరణలో జొన్నపంట

న్యూఢిల్లీ ఆగస్టు 24 — రెండున్నర వేలకింద గవర్నమెంట్‌హౌసు ఎస్టేటులో చల్లినమొక్కజొన్న పంటను గవర్నర్ జనరల్ శ్రీ సి రాజగోపాలాచారిగారు నేడు పరిశీలించారు.

ఇండియా ప్రభుత్వం అధికాహారోత్పత్తి ప్రచారం ప్రారంభించడంలో గవర్నమెంట్‌హౌస్ ఆవరణలో 243 ఎకరాలలో మొక్కజొన్న గోధుమ ఎర్రజొన్న విత్తులు చల్లారు.

సుమారు ఎనిమిది ఎకరాల విస్తీర్ణంగల మొక్కజొన్న చేనులో నేడు 24 మణుగుల పంట తేలింది.

గవర్నర్ జనరల్ మొక్కజొన్న లను సమీపించారు. మొక్కజొన్న ధర ఎలావుందే మిటీ పంట ఎంత తేలిందని ప్రశ్నించారు. మొక్కజొన్న ధర మణుగు సుమారు ఎనిమిది రూపాయలు వుంటుందని ఆయన చెప్పారు. ఇండియా ఆహారశాఖ మంత్రికూడా అప్పుడు అక్కడ వున్నారు.

మధ్యభారత్‌లో మాంటిస్సోరి విధానంలో పనిపాపలకు విద్యాబోధ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించినందున గ్వాలియరులో అక్టోబర్‌నుంచి ప్రారంభంకానున్న ఉపాధ్యాయుల శిక్షణ కాలంలో శిక్షణ పొందడానికి 40 మంది ఉపాధ్యాయులు పంపించబడుతున్నారు

9 వ పేజీ తరువాయి

రైలు కథ

ఒకటి వున్నది. ఈ రైలుమీద చాలాదూరం వరకు ఆగకుండా అవిచ్ఛిన్నంగా గబగబా వెళ్లే రైలు నడుస్తూవుంటుంది. పేడింగ్టన్ స్టేషన్‌లో ప్రతిరోజూ పదిన్నరకు ఒకరైలు బయలుదేరి రెండు వందల ఇరవై అయిదు మైళ్ళుదూరం ఇంచుమించు నాలుగు గంటల వేగంతో వెళ్ళిపోతుంది.

అలాగే దక్షిణ రైల్వేలో కూడా ఎన్నో ఎక్స్‌ప్రెస్‌లు వున్నాయి కాని ఇవ్వి స్టేషన్లు వస్తూవుండడంచేత అంత గబగబా వెళ్ళడానికి వీలులేకపోతున్నది. బ్రైటన్‌బెల్లి అనే రైలు లండన్‌కు బ్రైటన్‌కు మధ్య ఒక గంటలో 51 మైళ్ళ దూరం అనాయాసంగా దొర్లిపోతుంది.

ఈ పసిఫిక్ ఇంజన్‌లకంటె ఎక్కువచక్రాలు కట్టుకొని తిరిగే ఇంజన్ రకాలు చాలా వున్నాయి. ఇందులోకొన్నింటికి ఎనిమిదిచక్రాలు మరికొన్నింటికి పదిచక్రాలు. మరీ దయ్యం ఇంజన్‌కు 12 చక్రాలు. అంటే ఇది పసిఫిక్ ఇంజనుకి రెట్టింపు వుంటుందన్నమాట. దీనిని గ్రేట్ అమెరికన్ రైల్వేలో ఉపయోగిస్తూవుంటారు.

ఇప్పుడు టర్బైన్ ద్వారా నడపడానికి బ్రిటన్‌లో సరికొత్తరకం ఎక్స్‌ప్రెస్ ఇంజన్‌ను నిర్మించారు.

దీనికిఅడుగుతల డ్రైవింగ్‌చక్రాలు వుంటాయి. ఇది చూడడానికి అంతా తలక్రిందుగా వున్నట్లు కనపడ్డా గంటకి 75 మైళ్ళ దూరం పరుగెత్తుతుంది. అన్నింటి కంటె గమ్మత్తు ఏమంటే గుప్పుగుప్పుమంటూ రొప్పుకోవడం వుండదు ఈ ఇంజనుకి.

ఇక మనదేశంలోను దక్షిణాదినుంచి ఉత్తరదేశానికి బొంబాయినుంచి కలకత్తాకు సరాసరిగా అమితవేగంతో నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్ళు అనేకం వున్నాయి. మన మద్రాసునుంచి ప్రతిరోజూ ఢిల్లీకి బయలుదేరు ఎక్స్‌ప్రెస్‌లు అయినా బయలుదేరుతూ వుంటాయి. ఇంచుమించు "ఎక్స్‌ప్రెస్" మాదిరిగానే మెయిలుబళ్ళుకూడా నడుస్తూవుంటాయి. ఈ రెండింటికీ నూ ఉపాయం వుంపిన్నారు. ఇవి రెండూ కూడా దూరప్రయాణం చేసేవాళ్ళకి ఎక్కువ సౌకర్యంగా వుంటాయి. తేలిక బళ్ళు కావడంచేత గబగబా వెళ్ళడమే కాకుండా చిన్న చిన్న స్టేషన్లలో ఆగకపోవడంచేతకూడా కావలసినంత కాలం కలిసివస్తుంది."

"అందుకనే కాబోలు "ఎక్స్‌ప్రెస్"లో వెళ్ళడమే సుఖమని అమ్మ చెప్పింది"

ఆసియా ఆర్థిక నాయకత్వం

ఇండియా నిర్వహించవలసిన కృషి

బొంబాయి ఆగస్టు 23 — ఆసియాకు గల అపార ప్రకృతి సంపదను బట్టి ఆసియాకు అది ఆర్థికంగా నాయకత్వం వహించగలదని ఇండియాకు రాజకీయ స్వాతంత్ర్యం సిద్ధించింది గనుక మన ఆర్థిక సంపదను పూర్తిగా వినియోగించవలెను. ప్రపంచంలో ఆర్థిక రంగంలో ఇండియానూ అమెరికా, రష్యా, బ్రిటన్ లతో సమానంగా వ్యవహరించేటట్టు చేయాలనే అభిప్రాయాన్ని మిస్టర్ దావూద్ హాజీ నస్సీర్ వెలిబుచ్చారు. ఆయన ఇండియా ప్రభుత్వం ఏర్పరుస్తున్న వర్తకసంఘం మాజీ సభ్యుడు ఆఫ్రికా విదేశీయ వాణిజ్యమంత్రి మాజీ అధ్యక్షుడుకూడా.

అమెరికాకువున్నా శక్తిసంపదలు ఆసియాలో ఇండియాకువున్నవి. ఇండియా సంపదలు అపారమైనవి గనుక నేటినుంచి వాటి ఉపయోగానికి మనం పూనుకోవాలి. ఎగుమతులు హెచ్చించే దేశ ఆర్థిక సౌష్ఠవం పెంపొందచేయడం మన ఆశయం కావాలి అనికూడా ఆయన ఉద్ఘాటించారు.

మధ్యప్రాచ్య దేశాలలో మూడు నెలలు పర్యటనచేసి ఆ దేశాల ఉద్యోగులు వాణిజ్యవేత్తలు విపణులను కనుగొని ఆయన నేడే బొంబాయి వచ్చారు.

ఇండియా ప్రభుత్వం మధ్యప్రాచ్య దేశాలకు వాణిజ్య రాయబారవర్గాలను పంపించాలని కూడా మిస్టర్ హాజీ సూచించారు.

తమక్లాసుకు ఇంగ్లీషు ఉపాధ్యాయుని నియమించలేదన్న కారణంపై గత సోమవారంనాడు స్థానిక సెకండరీ స్కూల్‌లో సమ్మె సాగించిన విద్యార్థులకు ఉపాధ్యాయుని నియమించగలమని మునిసిపల్ అధికారులు హామీయివ్వడంచేత బుధవారంనాడు సమ్మె విరమించబడింది



దంతములను దుర్వాసనను శుభ్రపరచును



ప్రతిరోజు ఉదయము నను భోజనమయిన పిమ్మటను కాల్గేట్ డెంటల్ క్రీమునే వాడుడు.

శ్రీ కన్నన్ ట్రేడింగ్ కో.,

ఇప్పుడు ప్రింటింగు ప్రెస్‌కు కావలసిన కేసులు స్టాండులు సర్వవిధ సామానులు విక్రయించబడును
4/8, చూలై హైరోడ్డు, మద్రాసు 7.

కళాశాస్త్రము
ప్రాచీన అనల గ్రంథము కొద్ది ప్రతులే కలవు పోసు ఖర్చులతో సహా రూ 1-8-0 నేడే రూ 1-8-0 మనియార్డరుద్వారా పంపండి. వి పి లేదు. వి వి జగన్నాథ్ అండు కంపెనీ, 26 వీటు ... మద్రాసు 1

30 దినములలో హిందీ
హిందీ తెలిసిన సర్వసాధారణ భాష గురుపు లేకుండా నేర్చుకొనుడు. రోమన్ లిపిలో గల హిందీ పుస్తకము ఇంగ్లీషు అభిమానులకు చాలా ఉపయోగము. ఇంగ్లీష్-హిందీ 1050 పేజీలు రు 5/ పోస్టేజి ప్రత్యేకం. ఇంగ్లీషులో వ్రాయాలి
IMPERIAL TRADING CO
95 Gandhi Market Sadder Bazar Delhi

తుష్టు ★ బొల్లి
కర్నైలా మహవర్తులు, తెగ, వవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: వ్యాబులాగు ఉచితం. జి వి రెడ్డి, ప్రొప్రయిటరు, వి రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం తూర్పుగోదావరి జిల్లా

శబ్దార్థదీపిక రూ 4/-
(15,000 పదములు గల 660 పుటల తెలుగు పాకెట్ డిక్షనరీ)
శ్రీ వెంకటశాస్త్రి అండ్ సన్సు రాజమండ్రి

గ్రామ కరణము, మునసబ్, సర్వే పరీక్ష పుస్తకములు తెప్పించుకొనువారు ఈ క్రింది చిరునామాకే ఆర్డర్లు పంపవలెను: నా పేరిట గుంటూరు ప్రయాణదరు కాలేపు నాగభూషణరావు (S/o Late Lakshminarasimham) కాలేపు రు పోస్టు గుంటూరు జిల్లా

బెలూన్లు — మద్రాసు రబ్బరు ఫ్యాక్టరీవారి బెలూన్లకు సంబంధించిన వ్యాపార వివరములకు వెంటనే యంగ్ ఇండియా పేర్ల — 331 ... వీధి జి టి మద్రాసు వారికి వ్రాయవలెను

నిజంగా ఒక ప్రశాంతమైన సిగరెట్టు
పాసింగ్ షో
PASSING SHOW

4 అణాలకు 10 స్థానిక పన్నులు సవరణంత మాత్రమగును.
PSC/128

AT HALF PRICE! Special Independence Sacrifice

3 YEARS GUARANTEE
For each Time-piece and Wrist Watch for Accuracy and Durability

ALARM TIME PIECE–
4 dial – Rs 2/ Rs 13/8
5 dial (Repeater Alarm) Rs 30/ Rs.18/-
WRIST WATCH (13 Size)
Nickel case Rs 35/ Rs 12/8
Gol Rs 32/ Rs 16/-
Centre Second Rs. 32/ Rs 18/8
Golden Case R 14 Rs. 22/-
Postage Extra.
YOUNG INDIA WATCH CO
Post Box 6144 Calcutta 7

ఐజేటమ్
అన్నినేత్రరోగములకు అమోఘమైనకాటుక
అప్టిమర్ మెడికల్ కో సాలూరు. బి.ఎన్.రైల్వే

రాజా బిరాస్ పాన్ మసాలా
వస్తువులే కావాలని పట్టుబట్టండి
మహావసగల మేలిరకం ఏలకులు ఇండియన్ లీఫ్
జైంట్ ఖారా మసాలా
మసాసన (ఎలచిదాన)
సువాసనగల శ్రేష్ఠమైన వక్కలు
మేలిరకం విప్పరమెంట్లు
అన్ని స్టోర్సులోను దొరకుతుంది
LILASHANTRAJ CORPORATION
NO 1 LAKE TERRACE CALCUTTA 29

మంచిరకము
సోడా బుడ్లకు
(గోలీ సీసాలు కార్కు సీసాలు)
తగ్గింపు ధరలకు అమ్మబడును
వివరములకు —
THE SOUTH INDIA TRADE EXPANSION COMPANY
8, Sembudoss Street Madras—1
Phone 4745

5 రోజులు పరిమితమునలచును
మార్ధవాన్ పెంటు
ఉయ్యూరు-దేవరపల్లి వారి ... విశాఖపట్నం ... గోదావరి జిల్లా

హిందీ నేర్చుకొండి:
మీరు చదవను వ్రాయను మాటాడను ట్యూటరు లేకుండానే "Self Hindi Teacher" ను చదివి సులభముగా హిందీ నేర్చుకొనవచ్చును ఖరీదు రూ 3/- పోస్టేజి అణాలు 0 7 0
ఆర్డర్లు ఇంగ్లీషులో పంపవలెను
DEEN BROTHERS ALIGARH 17



బొరొటాల్క్ - బేబీ
బొరొటాల్క్ టాల్కమ్‌పౌడరు అద్దుకోవడం ప్రతి పిల్లలకు బహు సరదా
బొరొటాల్క్ పౌడర్‌వాడి ప్రతి శిశువు అందంగా వుండే అవకాశం చేకూర్చండి
శిశువులే కాదు మాతకూడా ఆ పౌడరు అద్దుకొని చాలా హాయి అనుభవించవచ్చు

THE NATIONAL TRADING CO., BOMBAY 2
391, MINT ST., MADRAS

ఆచారాలు తెచ్చిపెట్టే ఆర్థికదాస్యం

శ్రీ కె. "సభా"

తెలుగుదేశంలో వరకట్నాల ప్రాబల్యం కొద్దిగా తగినా ఇతువుకట్నాలు పెరిగిపోతున్న వైనం చాలమంది గమనించటంలేదు

జరుగుతున్న పెళ్ళిళ్ళ వ్యవహారాలను పరిశీలిస్తే ఆ పూట కావూల గంజికి లేని కూలీలు వారి గుడిసెల్లో కాపురం చే పేద రైతులు వారి వారి జీతాలు పుచ్చుకుంటున్న ఐదివందల ప్రతిపెళ్ళికి కనీసం వది నవరసుల బంగారాన్ని కొంటున్నారు ఈ పవ నలు ముట్టచెబితేనే గాని అమ్మాయిలతరపువారు ఊరుకోవడం లేదు ఈ బంగారంకోసం తాతలు సంపాదించి పెట్టిన పొలాలను తెగనమ్ముడమో తాకట్టు పెట్టడమో ఈ రెండూ కాని ఎక్కువ వడ్డీకి ధనికుండగ్గర అప్పుచేసి జీవితాంతంవరకు వారికి దాకిరీ చేయడమో చాలచోట్ల జరుగుతున్నది ఈ లాంటి వ్యవహారాలు రెండు సంవత్సరాలనుండి మరీ విపరీతంగా కనబడుతున్నది

ఒకపెళ్ళికొడుకు మామగారు అడిగిన నగలన్నీ పెట్టాడట పెండ్లి ముగిశాక విశేష ముహూర్తం నాడు ఎడకిటంటలో కిక్కురుమన కుండా ఎడుకున్నాట్ల ఈ షయం మామగారికి తెలిసి విచారిస్తే మీ కుమార్తెను ఆభరణాలతోనే ఏకోకో మనంది అంటూ పెళ్ళి పోయాడట వరికి నగల నిచ్చిలేసి ఒలి పెట్టాక పెళ్ళాన్ని ఎందుకు పోయాడట

ఒక పెళ్ళి జరుగుతున్నది తాళి గట్టకముందు అంపశయ్య చూసుకొని పెళ్ళికొడుకును వెలుపలికి తీసుకొచ్చి అడుగో అప్పు ధరి కనబడుతున్నదా అన్నాట్ల అవునా పెళ్ళికి చేసిపెట్టిన అప్పు అయిదు ఎందలు మా ఇంటి స్పష్టంగా కనపడుతున్నదని పెళ్ళికొడుకు జవాబు చెప్పాడట ఈ లాంటి తమాషాలు మన పెద్దాళ్ళు ఎన్నైనా చెబుతారు కాని పెళ్ళి సమయాన మాత్రం ఇచ్చివుంగా అరువులవద్ద హంగామా చేయటానికి సిద్ధపడుతారు

ఎరువు సొమ్ములు

ఆ ధరలు అర్పించలేని అమ్మాయి చిక్కదు కాబట్టి సమయానికి ఏ ఎరువు నగలో తెచ్చిపెట్టినా పెళ్ళి ముగిశాక వాటిని వ్యంతదారులకు ఒలిచి ఇవ్వటాన్ని ఒక యెత్తుగా ఎవియోగించుకుంటున్నారు కొందరు అంత అమ్మాక చేసే దేమీలేక నడువువతంవాళ్ళు ముక్కులు చీదుకొని పూరుకుంటారు యిలాంటి సంఘటనలు యామూలు క్రిందికి ఎన్నున్నై ఒక్కొక్కసారి ఈ వ్యవహారం ముదిరి చాలా ప్రమాదాలకు కూడా దారితీస్తున్నది ఎరువు దొరక ఎరువు నగలు పుచ్చుకున్నారుగాని కొన్ని రోజులు గడవిందే అది ఎరువునగలతో తల్లిగారింటికి అమ్మాయిని పంపించారు పుంటి వారు ఆ నగలను జ్ఞులంగా ఒలుచుకొని తల్లిగారు పెట్టి పంపిన సొమ్ములన్ని దోచుకొని ఆమెను భర్త తరిమివేసినట్లు కోర్టులో దావా పడవేశారట

మన్యం తరగతి ప్రజల పరిస్థితిలాలా ఆహోంతంతో పేరల వంగిరి యింకా విషాదంగా వుంటుంది వర్షలో భార్యాభర్తలు పట్ల దాకిరీచేసే పాలెళ్ళలో ఎగం మందికి పైగా తమ పెళ్ళిళ్ళకోసమో తలిదండ్రుల ఉత్తరక్రియలు తీర్చటం కోసమో చేసిన అప్పును తీర్చటానికి చాకిరీ చేస్తున్నట్లు తెలుసుకోవచ్చు

ఉన్నవాళ్ళు ఆడంబరంగా పెళ్ళి చేసుకోడాన్ని ఓ విధంగా ఒప్పుకొన్నా అందు ఎప్పే ముప్పేదీ లేదు కానీ ఏదో శాశ్వతంగాపాదించి చెప్పి ఎకరా ఎకరన్నర పొలాలను తెగనమ్మి భోజుడు మేళాలు ఊరేగింపు దర్జాలకు వృధాబద్ధులు అభరణాలకు తగలెట్టేవారిని చూస్తే విచారం కలుగుతుంటుంది

ఆ కాస్త పొలంగూ లేక అప్పుచేసి పెళ్లి చేసుకొనే వార్తి ఎరి అభ్యాసన్నం వచ్చే సంపాదనతో క్రొత్తగా కాపురానికి వచ్చిన పెళ్ళాన్ని పోషించడం కష్టమౌతుంటే ఆ పెళ్ళాంకోసం చేసిన అప్పు సంగతేమిటి కూడా కుంటుంది ఆనాటి నుండి వారి జీవితం మృగ్యంగా పరిణమించి చివరికి తెచ్చుకున్నఆర్థిక దాస్యంలో వారి దాంపత్యం వమాది చేయబడుతుంది అంతేకాదు ఆ అప్పు తీర్చటానికి ఆ దంపతుల సంతానం కూడా చాకిరీ చేయవలసివుంటుంది

దేశంలో వుండే అప్పులగ్రాలలలో వటి కలిగించడం జరిగితే అందులో చాలభాగం పెళ్ళి కొసం తీసుకున్నది తేలుతుంది రిజర్వుబాంకు అఫీసులో దర్యాప్తుచేస్తే జీవితం పాతిక వంతులు అయినా పెళ్ళిఖర్చులకోసం అమ్ముకున్నట్లో తనఖా పెట్టినట్లో బుజువవుతుంది

ఇక పెళ్ళిళ్లలో వాడేవస్తువుల ధరలు ఆకాశాన్నందుకున్నప్పటికి వాటిని తప్పనిసరిగా కొనితీరవలసిందే ఎప్పులేవి పెళ్లి ఉప్పులేని కూర వివ్వరి యోజన మంటారు అత్తవారు చేయకుండా ఆ తగారికి ప్రమాదమంటారు పరమాన్నంలేని పెళ్లి పాసువడ్ల దేవాలయం రెండూ శూన్యమే నంటారు

పెళ్ళిళ్లలో ఆడంబరాలుగా జరిగే భోగం మేళాలు నిషేధించినప్పటికి ఏదినిమాతాలతోనో గాన కచ్చేరీల యేదేదో జరిగిపోతున్నవి వక్కాకులేని పెళ్ళిళ్ళు వుండవు వీటి సేవటీలు ఆక్రమించినా చివరికి వీటిలు ప్రత్యేకమైన అనుకున్నంత లాభం కలగడంలేదు

ఇలాంటి కొత్తబట్టలు తెప్పిన దంగురాగా ఒక ఆచారం వం రెని శృంగారించడం వాటికోసం డబ్బుల్ని వెచ్చించడం గూడా ఎరివటి

బంతి భోజనాలు

ప్రతిపెళ్ళి కనీసం ఐదురోజులైనా జరగాలంటారు తాతలనాడు తొమ్మిది రోజులు జరిగేవట కమేణా ఏడు రోజులై చివరికి ఐదురోజులై ఈనాడు మూడుపూటలైంది ఈ రేషన్ రోజుల్లో మూడురోజులకే గరిసెలన్ని ఖాళీచేశాయి లేవనాడు ప్రభుత్వం యిచ్చే నాలుగుశేర్ల బియ్యంతో పాటు ఎవరెవరి కాళ్ళుచేతులో పట్టుకొని తెచ్చి కొన్ని నూకల్ని సమర్పించి చివరికి తేలకళ్ళు వేస్తున్నారు

ఇన్ని ముగిశాక పెళ్ళికుమార్తె తండ్రికి ఒక పెద్దగండం యెదురౌతుంది ఆనాడు తనకు కావలసినగలు మామకోరినందుకు ప్రత్రిక్రియ చేయడానికి అల్లునికి దే మంది అనను కావడంవల్ల ఉగాది కింకా మూడు మాసాలున్నదనగానే తనకు కావలసిన అలంకారాల జాబితాను ఎప్పుడూ నోటీసు అందజేస్తాడు ఈ ఉగాదికి యిటిసంగా ఉప్పి పంపినప్పటికీ అయుడుగారి ఆశకు అంతు ఒడదు

ప్రతి ఉగాదికి దీపావళికి జరిగే ఆచారాలకు అంతూ ఒమూ వుండదు సంతోషంతో శ్రీళ్ళలో జరిగే ఆచారాలకు అవ్వులు చేసినక్షే వ్యథా అప్పులు పెట్టినప్పే దాపులకు గూడా జరుగుతుంది

ఉన్నవాడు సువర్ణదానాలు చేసినా వచ్చే ప్రమాదములేదు కానీ అదొక విధిగా విర్పంపంగా లేనివాళ్ళు ఎవాతం దాపులకోసం ఉత్తరక్రియలు తీర్చటం కోసం అప్పులు చేయటం కద్దు

చెవులు కుట్టటానికి అన్నప్రాశనాలకు నామకరణాలకు భార్య గర్భంగా వున్నవుడు జరిపే సీమంతాలకు గృహప్రవేశాలకు ఎరిటి స్నానాలకు తదితర అనవసర సందర్భాలకు గూడా సాంఘికాచారాల ఇట్టి బలపెద్దల వలకు ఐదికి బయలుదేరి పేదప్రజ తెక్కువగా అప్పుల పాలవడం జరుగుతున్నది ఈ అనవసర వ్యయాలను నివారించుకున్నపుడు పేదలకు ఋణబాధ చాలవరకు తగిపోవడమే కాదు భౌతుగా వుండవని చెప్పడం గూడా అతిశయోక్తి కాదేమో

కూత్పుసంజాబల్ ఉక్కు ఇనుము వర్కిట్లు దుర్వినియోగం చేసిన కొన్నిసందల వ్యక్తులపైకేసులు బనాయించబడినవని వంగ ...సంగాపాంవారు పిరల్ వత్తయి కాథామంత్రి అందాలాకో వెల్ల డించారు

కొత్త పత్రికలు

చందమామ (వాండి): నంకలన కర్తలవారి వెల 0 6 0 సంవత్సర చందా 4 8 0 బి ఎన్ కె (వెస్‌వారు పిల్లలకోసం తెలుగులో తమిళంలో కన్నడంలో ఇదివరకే మనోరంజకంగా పత్రికలు ప్రచురిస్తున్నారు వీటి ఐహళ ప్రచారం తప్పంది కూడా ఇప్పుడు హిందీలో నెలం ఈ పత్రికను ప్రచురింప పూనుకొన్నారు దక్షిణాదినుంచి ఒకటి రెండు తప్ప వాండిలా ప్రచురితమయ్యే పత్రికలలేనేలేవు అలాంటప్పుడు దక్షిణాదినుండి మరొక వాండీ పత్రికను—పిల్లల పత్రికను—ప్రకటించడానికి పూనుకోవడం ఎంతైనా అభినందించదగు విషయం ఇది కేవలం వాండీ పిల్లలకే కాకుండా క్రొత్తగా హిందీభాషను అభ్యసించేవారికి కూడా బాగా ఉపకరిస్తుంది

సందేశం ఆంధ్ర అభ్యుదయ వారపత్రిక సంపాదకులు శ్రీ గోపాలరావుగారు 16 పేజీలు వెల నాలుగు అణాలు సంవత్సర చందా 11 0 0 ప్రకులకు సందేశం 34 ఆదాంపస్ వీధి మద్రాసు 1 అనే చిరునామాకు వ్రాయాలి

విప్పన్న చెప్పిందే వేదం సుభాషితాలు దేశ సమాచారం చిన్నకథ రెండు ప్రసంగాలు బొంరాతి ముద్రలు ఆర్థిక విషయాలు ప్రజాభిప్రాయం ఎనిమా గలిసుమారం కార్మిక ప్రపంచం యువలోకం జగత్పరిణామం మొదలు వగైరా శీర్షికలతో ఈ తొలిసంచికలో వున్నాయి అభ్యుదయ భావాలను ప్రతిబింబింప వ్యంగ్యచిత్రాలతో వ్యాసాలతో సంచిక ఆకర్షణీయంగానే వున్నది

కర్షక జాతీయ వారపత్రిక గుంటూరు స్వాతంత్ర్యోత్సవ ప్రత్యేక సంచిక 20 పేజీలు వెల నాలుగు అణాలు శ్రీ వాసిరెడ్డి వెంకయ్యగారి సంపాదకత్వాన వెలువడుతున్న ఈ పత్రిక స్వాతంత్ర్యోత్సవ సంచిక మా కార్యాలయానికి చేరింది

సింధురాష్ట్రంలోని హైదరాబాద్‌లో వన్ను ఎక్కువ చేయబడినందుకు నిరసనగా గురువారం నుంచి మొగ్గసాగించడానికి మోటారుబస్సుల యజమానుల నిర్ణయించుకోగా అట్టి బస్సులను ప్రభుత్వ పరంచేయాలని కలెక్టర్ జారీచేసిన ఉత్తరువుపల్ల బాధవారంనాడు సమ్మె ప్రారంభింప బడింది.

గ్రహస్థితి:

కర్కాటకంలో కుజుడు సింహంలో సూర్య శనులు; కన్యం బుధ శుక్ర కేతువులు ధనుస్సులో గురువు; మీనంలో రాహువు తులా వృశ్చిక ధనుస్సులు చంద్రుడు.

ఈ వారం బంగారుధర వారం మొదట భాగంలో కన్నా రెండవ భాగంలో తేజీ కనబడుతుంది. కొనటంకన్నా అమ్మకం మేలుగాఉండే సూచనలున్నవి.

వేరుసెనగ నప్పు నూనెధరలు గత వారంలో కన్నా కొద్దిగా పెరుగుతవి కాని వారాంతంలో హఠాత్తుగా తగ్గే సూచనలు కనబడుతున్నవి కాబట్టి జాగ్రత్తగా ఉండండి

పసుపుధర పెరుగుదల చూస్తుంది

తారాబలం చంద్రబలం

[ఆగస్టు 28 వ తేది ఆదివారంనుంచి సెప్టెంబర్ 3 వ తేదీ శనివారంవరకు]

మేషం [అశ్విని భరణి కృత్తిక 1 వ పా]
కుటుంబ విషయాలలో వచ్చే కొద్దిరోజులు అనుకూలమైనవికావు. ఏపైపు చూసినా అశాంతి ఎదురుగా ఉంటుంది వ్యాపారంతో ఎరోధాలు ప్రబలుతాయి ఆవుల కార్యకలను పైన వేసుకొనకు తప్పదివే పరిస్థితులు యేర్పడుతవి అయితే ఆ భంగా పైన వేసుకొనటమే ఒక దోషంగా పరిణమిస్తుం దానివలన కలిగే అపకారం ఋది చూడటానికి కూడా యెంతోకాలం ఎట్టదు వృత్తి వ్యాపారాలలో యితరులను కూడా చేర్చు కొనటం ఇప్పుడు యుక్తంకాదు అంతే గాకుండా ఫలితం ఏమవుతుందో తెలియని సాహస ప్రయత్నాలు చేయ ద్దు విలా సానందాలకోసం విపరీతంగా డబ్బు ఖర్చవుతుంది ఆరోగ్యం బాగుండదు రాజకీయాలలో ప్రోత్సాహం లభిస్తుంది కోర్టు కచేరీలలో అనుకూల సూచనలు 8 31 లలో అకస్మాత్తుగా ప్రయాణాలు; పుణ్యకార్యాలు; ధనవ్యయం

వృషభం [కృత్తిక 2, 3 4 పా రోహిణి మృగశిర 1 2 పాదాలు]
గత వారంలో ప్రారంభించిన బాధ్యత గల పెద్ద పనులు ఈ వారంలో తృప్తి కరంగా నెరవేరుతవి ఆ సందర్భంలో యింతవరకూ ఉంటూ వచ్చిన ఆటంకాలు ఈ వారం రెండవభాగంలో తొలగిపోతవి డబ్బును గురించిన యిబ్బందులు ఉండవు స్థిరాస్తి కొనటం లేదా పెద్ద డబ్బు వెచ్చించి వృత్తి వ్యాపారాలు ఆరంభించటం–ఈ మొదలయిన పనులు ఈ వారం సులభంగా నెరవేరుతవి శుభకార్యాలు శ్రమలేకుండా జరిగిపోతవి ప్రయాణాలు యెక్కువగా చేయవలసి వస్తుంది కుటుంబంలో సంతోషం కనబడుతుంది హోదా గౌరవాలు గల మిత్రుల సహాయం లభించి అది కారణంద్వారా కార్యానుకూలత కలుగుతుంది అప్తులలోని స్త్రీకి అనారోగ్యం చేసే సూచనలున్నవి స్పెక్యులేషన్ వంటి పనులు లాభంలేదు 1 3 లలో బుద్ధి బలం తగి పొరపాటు పనులుచేసి వాటివల్ల ధనహాని పొందటం; తీర్థకోశంలో అనారోగ్యం వృత్తులలో శ్రమాధిక్యత.

మిథునం [మృగశిర 3 4 పా ఆర్ద్ర ...]
మాటనేర్పుతో కాని పనులు కూడా నెరవేరుతవి విరసపు మాటలతో కానున్న పనులు కూడా భంగమౌతవి మీకు అనేకమంది ఉత్తమ స్నేహితులు సాయంచేస్తారు ఉద్యోగ వ్యాపారాలలో ఉడుకుడాటు పెరుగుదల వచ్చే సూచనలు కనబడునవి. అయితే ఈ సందర్భంలో మీ మాటలవల్లనే మీ అభివృద్ధికి ఆటంకాలు కలిగే సూచనలుకూడా కొన్ని కనబడుతున్నవి. మీరు

కర్కాటకం [పునర్వసు 4 పా పుష్యమి ఆశ్లేష]
దైవ్యంచెదిరితే ఎమలు భంగమవుతవి ధైర్యం ఉంటే ఎంత అసాధ్యమయిన పని అయినా సులభ సాధ్యం అవుతుంది ఈ కాలంలో మీకు శుభగ్రహబలం చాలా అనుకూలంగానే ఉంది మీ బుద్ధి బలంవల్ల యీ సమయంలో వృత్తి ఉద్యోగాలలో గొప్పవృద్ధి ధనాదాయవృద్ధి గలతి లభిస్తుంది అధికారులు మొదలయిన వారు మీ ఎట్ల అనుకూలమానాలు కలిగి ఉండటం వల్ల కచేరీలలోని పనులు సులభంగా నెరవేరుతవి కుటుంబంలో శుభ పుణ్యకార్యాలు తృప్తికరంగా నెరవేరుతవి. ఆడంబరాలకు పోవద్దు క్రొత్త పెద్దమనుష్యులమైత్రి యేర్పడుతుంది ఈ వారం మొదటిభాగంలో శ్రమ ప్రయత్నమూ లేకుండా విలువయిన ఆస్తి లభించే సూచనలున్నవి 30 31 లలో అనారోగ్యం; ధనలాభం; శుభవార్త; వ్యవహార జయం

సింహం [మఖ పుబ్బ ఉత్తర 1 పా]
మీ శ్రమలు ఫలించి గౌరవం లాభం పొందే కాలమిది వృత్తి ఉద్యోగాలలో పలుకుబడితో పాటు ధనాదాయం కూడా యెక్కువగా పెరుగుతుంది; ఆ సందర్భంలోనే స్థానం గ్రామం మార్పులు కూడా ఏర్పడే సూచన ఉన్నవి కుటుంబంలో శాంతి సౌఖ్యాలు బాగా నెలకొంటవి శుభకార్యాలు మనస్సుకు తృప్తికరంగా నెరవేరుతవి ఎంత ఆరోగ్యం కొద్దిగా చెడే సూచనలు కనబడుతున్నవి కనుక జాగ్రత్తగా ఉండండి భూములు మొదలయిన స్థిరాస్తి వ్యవహారాలలోను యంత్రాల మూలంగా ధనార్జన ప్రయత్నాలలోను ప్రస్తుతం అంతగా అనుకూలంగా ఉండదు ధనవ్యయం యెక్కువ; పనులు నెరవేరవు హృదయ వాద ప్రదేశంలో బాధలు ప్రీలమూలంగా అసంతృప్తికరవర్తనలు దళ్లా వ్యాపారంవంటివాటిలో దిగరాదు 30 31 లలో వృథాఖర్చులు దుర్వార్త; బంధువుల మూలంగా నష్టసూచనలు

కన్య (ఉత్తర 2 3 4 పా హస్త చిత్త 1 2 పా]
మీ ప్రయత్నమూ దైవ అనుకూలత ఒకే దోవన నడిచేటప్పుడు మీ కష్టాలు చేసే ప్రతి కూల ప్రయత్నాలు మిమ్మల్ని బాధించవు మీకు సహాయం చేయవలసినవారే కొందరు మీకు అపకారం తలపెట్టే పెద్దమనుష్యులతో చేయిరావు అయినా భయంలేదు వీరలకు అనారోగ్యం చేసే సూచనలున్నవి; జాగ్రత్తగా చూసుకోండి ఈ వారం మొదలుపెట్టిన ప్రయాణాలు అనుకూలం

తుల (చిత్త 3 4 పా స్వాతి విశాఖ 1 2 3 పా)
వృత్తి ఉద్యోగాలలో గౌరవం పెరుగుతుంది; అయితే శ్రమకు తగినంతగా ఆదాయంపెరగదు కొన్ని సందర్భాలలో న్యాయంగా రావలసిన ధనంకూడా చేతికి రాకుండా పోవచ్చు అధికారుల తోను ఇతర పెద్దలతోను విరోధాలు వస్తవి కుటుంబంలోని ఆప్తులకు అనారోగ్యం చేసేటట్లు కనబడుతుంది నగలు వస్త్రాలు మొదలయిన వాటి మూలంగా ధనహాని కలుగుతుంది శుభకార్యపు ఆలోచనలు నెరవేరవు రెండు మూడు దూరప్రయాణాలు నెరవేరుతవి లాటరీ గుర్రపు పందెముల వంటి పనులలోదిగితే లాభం ఉండదు పెద్దగా డబ్బు అవసరమయ్యేబాధ్యతలు పైన పెట్టుకోవద్దు స్త్రీలతో వివాదాలు యేర్పడుతవి 30 31 లలో ప్రయాణాలు; విలువగల వస్తువులజాగ్రత్తగా కాపాడుకొనండి వృత్తిలో కలహాలు

వృశ్చికం (విశాఖ 4 పా అనూరాధ జ్యేష్ఠ)
ఈ వారం గ్రహబలం అయ్యప్రదంగా ఉంది డబ్బులోపం ఉండదు మీరు తలపెట్టే పనుల కన్నిటికీ తగిన పెద్ద మనుష్యులసాయం యేర్పడుతుంది వ్యాపార ఉద్యోగాలలో ప్రస్తుతం అంతగా పెరుగుదల కనబడదు కాని యింతవరకు మీరు చేస్తున్న ప్రయత్నాలు వృథాపోవు విదానంగ అనుకూలం మవుతవి కుటుంబంలో శుభకార్యాలు నెరవేరుతవి కాని ఆ సందర్భంలో కలహాలు యేర్పడకుండా జాగ్రత్తగా గడుపుకోనటం మంచిది కోర్టు కచేరీ వ్యవహారాలలో జయం కలుగుతుంది అపారం పానాలలో జాగ్రత్తగా ఉండటం చాలా అవసరం; ఈ వారం మీకు అనారోగ్యంచేసే సూచనలుకనబడుతున్నవి శకునులచేతిలో ఉన్న మీధనం సులభంగా చేతికి వస్తుంది. స్థిరాస్తి వాహనాలు మొదలైనవి కొనటానికి యిది మంచికాలం 2 3 లలో శుభకార్యాలు ధనలాభం; అధికారుల సాయంవల్ల కార్యానుకూలత

ధనుస్సు [మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 పా]
మీరు విపరీతపు ఆలోచనలు భేయకుండా ఉంటే ఇది యోగ దాయకమయిన కాలమే కుటుంబ విరోధులు తొలగడం బాగుపడుతుంది ఉద్యోగాలలో మీ వృద్ధి ... ప్రయత్నంమూలంగా యింతకు ముందు యిబ్బందుము తొలగి లేని అభివృద్ధి కలుగుతుంది నావి పెరుగుతుంది ... పేరుకొని విలువైన నగలు, వాహనాలు మొద

లైనవి కొనగలుగుతారు డబ్బు యిబ్బందులుంటవు అధికారులవంటి పెద్దమనుష్యులు మీకు అండగా నిలుస్తారు. కొద్ది ప్రయత్నంతో పెద్ద పనులు సాధించగలరు వారం చివరలో పెద్దగా ధనలాభం కలిగే సూచనలున్నవి బంధుమిత్రుల నిమిత్తం విశేషంగా ఖర్చవుతుంది 1 2 లలో కుటుంబంలో చిన్నకలతలు అనారోగ్యం; డబ్బు శ్రమ

మకరం [ఉత్తరాషాఢ 2 3 4 పా శ్రవణం ధనిష్ఠ 1 2 పా]
మీ మీదనే అనగా ప్రయత్నాలమీదనే మీకు గట్టినమ్మకం కుదరక మీరుచేసే అస్థిర ఆలోచన మూలంగా మీ పనులకు యిబ్బందులు యేర్పడుతవని కనబడుతుంది. మీకు ఎదురు చూడని ధనలాభం కూడా చేతికి అందేటట్లు కనబడదు ఈ వారం ప్రయాణాలు యెక్కువ; కాని ప్రయోజనం ఏమీఉండదు శుభకార్యాలు పుణ్యకార్యాలు నెరవేరటానికి చాలాఆటంకాలు యేర్పడేటట్లు కనబడుతుంది ఈ వ్యతిరేక కాలంలో ఒకరిద్దరు మిత్రులు మీరు కోరకుండానే మీకు సాయంచేయటానికి సిద్ధపడతారు మీరు అనవసరాన్ని పోగొట్టుకొనవద్దు స్థిరాస్తులు క్రొత్త యంత్రకాలు మొదలయినవి ప్రారంభించటం యిటువంటి పనులలో తలపెట్టవద్దు 28 29 లలో యితరుల తోడ్పాటు క్రొత్త ధనార్జన ప్రయత్నాలు చిన్న ప్రయాణాలు; గౌరవం

కుంభం [ధనిష్ఠ 3 4 పా శతభిషం పూర్వాభాద్ర 1 2, 3 పా]
ఈ వారం అనుకోకుండా అనేకపనులు శ్రమయేమీలేకుండా జరుగవస్తవి వృత్తి ఉద్యోగాలలో లొగడ యేర్పడియున్న చికాకులు తొలగిపోయి ధనాదాయంలోను; హోదాలోను పెరుగుదల యేర్పడుతుంది శుభకార్యాలు నెరవేరటానికి ఇంకా కొద్దిగా ఆలస్యం అవుతుంది కోర్టు వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది మీ ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండండి కుటుంబంలో డబ్బుఖర్చు లోగడకన్నా కొంత యెక్కువగా ఉంటుంది ప్రయాణాలు నెరవేరిన వాటివల్ల అనుకూలత ఉండదు మిత్రులవల్ల విశేషసహాయం లభించి సంఘంలో గౌరవవృద్ధి కలుగుతుంది ఈ వారంయొక్క రెండవభాగంలో అనేకరకాలుగా పెద్ద మొత్తాలలో ధనం చేతికి వస్తుంది విలాసానందాలు అనుభవిస్తారు వాదప్రతివాదాలలో జయం 1 2 లలో ఒక అప్పు గురించి అప్రియవార్త డబ్బు విషయంలో యిబ్బంది కనబడి వెంటనే తీరిపోతుంది

మీనం [పూర్వాభాద్ర 4 పా ఉత్తరాభాద్ర రేవతి]
డబ్బువరిస్థితి అంతకృప్తికరంగా ఉండదు కాని ఒకరిద్దరు ఆప్తమిత్రుల సహాయ ఎవటంవల్ల అవసరం సమయంలో యిబ్బంది పడవలసిన అవసరంలేకుండా గడిచిపోతుంది దూర ప్రయాణాలు సుఖంగా నెరవేరుతుంది; అయితే తలపెట్టి కొనిపోయినపనులు చెడవు కాని మరికొంత కాలంవరకు వాయిదా పడుతవి పాటివారిలో గౌరవవృద్ధి కలుగుతుంది వృత్తి ఉద్యోగాలలో కొన్ని ఎగుడు దిగుడు పరిస్థితులు యేర్పడుతవి అయినా పెద్దమనుష్యులను గురించి చింతపెట్టటానికి యిది అనుకూలకాదు పిల్లల ఆరోగ్యం బాగుండదు దైవకార్యాలు జరుగుతవి ... వ్యాపారాలు వారాయణం చేసుకోవటం మంచిది ఆ వారాలకు పోవద్దు 2 9 లలో అనారోగ్యం మనస్సుకు ఎలకత తక్కువ; కుటుంబంలో ఖర్చులెక్కువ

—పాయూరి సుబ్బరాయశాస్త్రి.

ఉబ్బసం
30 సెకండ్లలో బాధానివారణ



ఒక్క ఇఫాజోన్ టేబ్లెట్‌తో ఉబ్బసం వ్యాధిపీడితులకు ఊపిరి సలపకపోవడం గొంతు అణుచుకుపోవడం మున్నగు బాధలు తక్షణం నివారణ చేయబడును వేసుకున్న అర నిముషంలో బాధ నివారణ చేయును శ్వాసనాళాలను అడ్డుకునే శ్లేష్మపదార్థాలను కరిగించివేస్తుంది ముందు తిరిగి అట్టి బాధ లేకుండా చేస్తుంది నేడే చికిత్స ప్రారంభించండి. పిచ్చికారి ఇంజెక్షన్ కాని అనవసరం ఆస్తమా నివారణకు బ్రాంకైటిస్ బ్రాంకైయల్ కటారాలకుకూడా ఇఫాజోన్ సాటిలేని మేటి ఔషధం

అన్ని కెమిస్టులవద్ద దొరకును ఎక్కడా దొరకనిచో ఈ క్రిందివిలాసానికి వ్రాయండి: జె ఎల్ మారిసన్ సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్. పి. ఓ. బాక్సు 266, కలకత్తా పి. ఓ. బాక్సు 387, మద్రాసు పి. ఓ. బాక్సు 1876.

అజీర్ణమువలన అస్వస్థత...





సేల్సు డిపోలు

బెంగుళూరు సిటీ	మద్రాసు	దేవాంగిరి	మధుర
అవెన్యూ (శివాజీ రోడ్డు	14 ప్రింగ్సు వీధి బ్రాడ్వే	మండిపేట నెం 13	తాళ్లకోట్ల స్ట్రీట్
చిక్కపేట	హైదరాబాద్ (దక్కన్)	మెంగళూరు	కొచ్చిన్
0/125 కాంపస్ వీధి	బి బ్లాక్ 4 షాహమ్ సుల్తాన్ బజార్	20/160 ఎపెక్ వాంబు రోడ్డు	కళ్ళికోట

నూతన జీవితము నాకెట్లు లభించినది

డాక్టరు హోల్డరుగారిట్లు తెలుపుచున్నారు: నా ముఖ బలహీనతవలన శారీరకబలహీనత్వము కలిగి దాదాపుగా ఎన్నెండ్లు సంవత్సరములవరకు నేను అనేక ఔషధములు సేవించితిని కాని యే మందువలనగూడా నాకు లాభము కలుగలేదు. యౌవనశక్తి సంపూర్ణముగ కోల్పోయి నిరాశ చెందితిని. తుదకు నా ఒక మిత్రుని సలహా ప్రకారము మీకు ఉత్తరమువ్రాసి డాక్టరు బోహన్ గవర్నమెంటు రిజిస్టర్డుగారి ప్రత్యేక చికిత్సను పొంద ప్రయత్నించుకొంటిని. నాంపల్లి టీ.యస్ (హైదరాబాద్) ఎయిర్వే యాపీసుకు ఎదురుగా ఉన్న ఇలెక్ట్రిక్ మెడికల్ హాలులోనికి వెళ్లి డాక్టరు గారితో కలిసి నా ఆరోగ్యమును పరిక్షింపించుకొంటిని. వారిచ్చిన మందులు వాడుటచే నాకు బాగుగా నయమయినది. నా ఆరోగ్యమునకు అద్భుతమగు మార్పు కలిగినది. వారి మందులు నా శరీరమును దృఢపరచి నూతనోత్సాహమును కలిగించినది. యుక్తాహారపూరితమగు నూతన జీవితమును ప్రసాదించినది. డాక్టరు బోహన్ గారికి నేను సర్వదా కృతజ్ఞుడను.

ఇట్లు

డాక్టర్ శేషువెంకటేశ్ హోల్డర్

ఎం బి బి యస్ హెచ్

కాండూరుస్టేషన్

మార్వాడి లేన్

బిన్ యస్ ఆర్.

ఉచితము

జ్యోతిశ్శాస్త్ర ప్రవచనమును, మన మహర్షుల జ్ఞానజ్యోతిని వెల్లడించుటకై మంత్రమీమాంసా కంకిత-జ్యోతిషరత్న జ్యోతిషాచార్య యం. వి. విద్యానాథశాస్త్రిగారు ఒక సంవత్సరము మానవాని ఫలములుగాని 3 ప్రశ్నలకు సమాధానములుగాని వ్రాసియిత్తురు. పోస్టేజి క్రింద రు 1/- పంపుచూ జాతకం వ్రాయుటకుగాని జన్మ తేదీ కాలముగాని మాకు వ్రాయుకాలము పుష్పం పేరుగాని పూర్తి చిరునామాతో వ్రాయండి

శ్రీ శారదా విద్యాపీఠం ఏలూరు

60 పుస్తకాలు

అమ్ముడవని మ్యాస్ యేజెంట్లు ఆక్కడ వెళ్లక్కర్లేదని సెషనరీ పుస్తకాలు ఆర్డర్ ఇచ్చుకొంటాము. మాత్రమే 60 పుస్తకములు 6 రూ 6 అ వి పి గా పంపబడును. పోస్టుఖర్చు ఉచితం మీ షాపు అడ్రసుతో ఈ క్రింది విలాసానికి వ్రాయండి

ప్రకాష్ పబ్లిషింగ్ హౌస్ మైలాపూరు మద్రాసు

రు. 500/- బహుమానం

అద్భుతమైన సృష్టి

మ్యాజిక్ ఉంగరం

ఇంద్రజాలం మెస్మరిజం శక్తుల ప్రభావంతో ఉంగరం తయారైనది. ఇది దుష్టగ్రహ బాధల నుండి మిమ్ము రక్షిస్తుంది దీనిని ధరించినవారికి అత్యద్భుతశక్తి చేకూరుతుంది. ప్రేమ, ధనా దేవీల అరోగ్యం ఐశ్వర్యాభివృద్ధుల విజయంతో విజయం చేకూరుతుంది. ఒక్క రాత్రి దీనిని ధరించి చూడండి. ఈ ఉంగరానికి గల అద్భుత మహిమను గురించి మీకే తెల్సుకుంటారు

ఉంగరం ఒకటికి ధర రు 3-8-0

మూడు ఉంగరాల ధర రు 5-0-0

ప్రతి విషయంలోను ప్యాకింగ్ పోస్టేజి అదనం

MAHAKALI ASHRAM,
No. 247, KANPUR

వ్యాపార వర్తకములకు ఒక ధనికుడు ఋణము లిచ్చుటకు అంగీకరించుచున్నాడు ఇంగ్లీషులో మీ అవసరములు, వ్యాపార స్వభావం వ్రాయండి

పోస్టుబాక్సు నెం 934, కలకత్తా—1

ప్రకటన

పెక్కుటి గ్రామం కాపురస్తులున్నూ ప్రస్తుతం కోటబొమ్మాళి ఆర్. ఎస్ లో శాశ్వతికముగా నివసించుచున్న జంకాల రంగన్నగారి ద్వితీయ కుమారుడు అయిన జంకాల రామమూర్తిగారు ఇందు మూలముగా తెలియజేయునదేమనగా నేను నా తమ్ముడు వెంకటరావుగారు మా యిరువురికి తండ్రిగారయిన రంగన్నగారున్నూ వివక్తులము వెంకటరావుగారి మూడవ భార్య కుమారుడయిన జానకిరాం గుప్తా అను పిల్లవానిని నేను దత్తత చేసుకొన్నట్లు తే 18-8-49 దీ గల ఆంధ్రపత్రికలో వరదు వెంకటరావుగారు ప్రకటించియున్నారు. వరదు జానకిరాం గుప్తాను నేను ఎన్నడూ దత్తత చేకొనియుండలేదు. వరదు పిల్లవానికి నా ఆస్తులయందు ఎట్టి హక్కున్నూ లేదు. నా ఆస్తులను క్షీకరించే ఉద్దేశంతో దురాశాపరుడయిన నా తమ్ముడు వెంకటరావుగారు అన్యాయపు హంకముతో నేను ఆతని కుమారుని దత్తత చేసికొన్నట్లు ప్రకటించియుండిరి. అదాయములో నా వాటాకువచ్చిన హక్కు అనుభవములోవున్న యావదాస్తుల యందు నాకు సంపూర్ణమయిన హక్కులు కలవు

కోట బొమ్మాళి ఆర్ ఎస్ — 8—1949 | జంకాల రామ మూర్తిరావు

“తెనుగు”, “తెలుగు” పదాల వ్యుత్పత్తి

> ప్రాకృతం క్షీణించిన పిమ్మట ఉత్తర హిందూస్థానంనుంచి వలన వచ్చిన ఆర్యజనులకు ఒదిగి మెదిగి తమ్ముర్పులిచ్చిట వ్యవహరించినట్లే వారి భాష సయితం తల్లిచాటు పిల్లలాగ ఏ విధంగా పెరుగుతూవచ్చిందో ఈ వ్యాసంలో శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు వివరించారు

రచన

శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ

ప్రజలకు రాజులు చూపిందే త్రోవ "యథా రాజా తథా ప్రజా" అన్న లోకోక్తి పుట్టింది. రాజులూ రాజుల మన్ననలకు పాత్రులయిన విద్వాంసులూ సంస్కృతాన్నే ఆదరించి దాని లోనే వ్యవహారం జరుపుతూ వచ్చేసరికి ఇతరులూ రాజకీయ ఉద్యోగివర్గమూ సంస్కృతాన్ని ఆదరించడం, అభ్యసించడం ఒక ఆచారమయింది

సాధారణంగా సామాన్యజను లెప్పుడూ అన్ని విషయాలను ఉన్నత వర్గాలను, విద్యాధికులను ఆదర్శంగా తీసుకుని అనుకరిస్తూ వుంటారు. లోకానికి వరవడి దిద్దగలవారందరూ సంస్కృతాన్ని చేపట్టి దానిలోనే వ్యవహారం జరిపేసరికి సంస్కృతం అభ్యసించడం సంస్కృత పురాణ కావ్యాలు అధ్యయనం చేయడం అర్థం చెప్పించుకొని వినడం క్రమంగా ఒక విలాసమూ ఆభాసమూ అయింది

ఈవిధంగా ఎవ్వరికి తెలియకుండానే గాలిలో పెట్టిన కర్పూర ఖండంలాగ ప్రాకృతం ప్రాధాన్యం హరించుపోయింది. ప్రాకృతం ఎప్పటి నుంచి క్షీణించి ఎప్పుడంతరించిందంటే నికరంగా ఎవ్వరూ చెప్పలేరు

సంస్కృత భాషా శాసనాలలోకూడా ఊళ్ల పేరులు దేశీయమైనవి చాలా కనబడుతవి. ఈ క్రిందనిచ్చిన ఊళ్ళ పేరులన్నీ మొట్టమొదటి సంస్కృతభాషా శాసనాలలోనుంచి గ్రహించినవే చూడండి:

కుందూరు
రాయూరు
కేయూరు
క్రొయ్యూరు
పైంటూరు
జజ్జూరు
ఇడియూరు (ఈడూరు)
ఉకయూరు (ఉలూరు)
పులొంబూరు (పొలమూరు)
విదెనూరు
ఉప్పుటూరు
కుముటూరు
పొంబులూరు (పామేలూరు)
పొగుకూరు (వాపులూరు)
మ్రొంతుకూరు (మోదుకూరు)
చెందలూరు (చెండలూరు)
నెమ్మకూరు నెమ్మలూరు)

ఇటువంటి పేర్ల నెన్నటినయినా ఉదాహరించవచ్చును. పైవాటిలో అనుస్వార పూర్వకములయిన "బు"వర్ణములన్నీ ఇప్పుడు "మ" వర్ణముగా మారినవి. "పొంబులూరు" పామూలూరు "పులొంబూరు" "పులోమూరు" "పొలమూరు" అయినవి. పైమాట లన్నీ ఊరు పదాంతములే. వీటిలోని మూలప్రకృతులు సాధారణముగా ఒకే అక్షరముగలవి. రెండక్షరములు గల వీని వీటిలోని ప్రాతిపదిక (మూలప్రకృతి) ఏదో సరిగా విడదీసి చెప్పడం కష్టం. "కాండూరు" అన్న దానిలో "కాం" మూలప్రకృతో "కాండ్" అన్నది మూలప్రకృతో తెలియరాదు

ద్రావిడ భాషలలో ఊళ్ళపేర్లు ఏర్పడే మరి కొన్ని విధము లున్నవి సాధారణంగా దేశీయమైన తెగలవారి అధివాసములు పేర్లు "పర్రు" "కుర్రు" "కుంట" "కొండ" "కుదురు" "కోడు" "కొలను" "చెరువు" "చేను వాడ పూండి" "రేవు "బావి", "గట్టు" "మెట్ట" వల్ల ఊరు మొదలైన ప్రత్యయాంతదేశ ప్రాతిపదికలకు కలపగా ఏర్పడుతవి

ఉదాహరణము: "పొంబర్రు" "విడుంబర్రు" "కోంబర్రు" "వంగిపర్రు" "పెణుకపర్రు" "కప్పకుర్రు" "ముదకర్రు" "మొంతుకుర్రు" "కోడుకొండ" పాలకొలను "కాండివాడ" "కాకండివాడ" "కురువాడ" కారం చేడు "పరాచేడు", "కడాకుదురు" పెనుబూండి" "రావిపూండి", వందంపూండి" పాటూరు" "మరిపూండి మొదలైనవి

పీటికి ఆర్యభాషాకుటుంబంలోని సంస్కృతం పాడ ఏమీ తగలలేదనే విషయం వాటి మొహం చూస్తేనే తెలిసిపోతుంది

ఆర్యజనులు ఉత్తర హిందూస్థానంనుంచి ఇక్కడికి వచ్చే నాటికే ఇక్కడ నివసిస్తూవచ్చిన తెగలవారివల్ల ఏర్పడిన వారి భాషకు చెందిన పేర్లివి ఇట్టి పేర్లను పెట్టుకుంటున్న భాషే ఈ దేశంలో వ్యవహారంలో వుండేది. ఆర్యకులాలు వారి పరిపాలనలో తమ్ముర్పు లిచ్చినవారు వారికి ఒదిగి వుంటూవచ్చినట్లే వారి భాషకూడా ఆర్య భాషలు—సంస్కృత ప్రాకృతాల ఒద్దికలో తల్లి చాటు పిల్లలాగ పెరుగుతూవచ్చింది

అంతేకాదు చాలా విషయాలలో వైవిధ్యంగల దేశీయులు ఆర్యరాజవంశాలవారి పాలనలో ఒదిగిన ఆర్యాచారములను సంప్రదాయాలను అవలంబించి ఆర్యజాతీయులకు సన్నిహితులై హిందూమతావలంబ ప్రవిష్టులైనారు. ఉభయులూ రాజులద్వారా ప్రజావంతేత ఏకైకలక్ష్యమూ సంప్రదాయమూ గల ఏకైకసమాజంగా దిద్దుకొంటూ వారు

ఆర్యజాతీయులు దేశీయులతోను దేశీయులు ఆర్యజాతీయులతోను ద్వైభాష్యవ్యవహారం జరపడంలో ఒక మిశ్రభాష రూపొందింది

కుమారిల భట్టాచార్యులవారు ఈ భాష ద్రావిడ భాషకంటె భిన్నమైనదనిన్నీ మ్లేచ్ఛభాష అనిన్నీ చెప్పినారు సంస్కృతపండితులు దీని మ్లేచ్ఛభాష కాక ఆర్యభాష ఎట్లా అవుతుంది: ఈ కారణం చేతనే నాటికాలంలో అప్పర వివాద ద్రావిడ భాషలతోపాటు ఈ యంధ్రదేశభాషను ఆంధ్రమును-ఎంతమాత్రమూ వాడరాదని తన నాట్యశాస్త్రంలో భరతమహాముని అనుశాసించాడు

అవును ఇది ప్రాకృతమూ కాదయ్యె సంస్కృతమూ కావయ్యె: ఇతోర మిశ్రభాష. దేశీయులయిన ద్రావిడభాషాకుటుంబానికి చెందింది దీని పేరంతా ఆర్యభాషాకుటుంబానికి చెందిన సంస్కృత ప్రాకృతభాషలవల్ల కలిగింది ఇదే తెనుగు —"తెలుగు"

"తెలుగు — తెనుగు" అనేది భాషపేరు ఆంధ్రదేశంలోని ఆంధ్రులూ ఆంధ్రేతరులూ కూడా తెనుగు మాటాడేవారు ఆంధ్రదేశంలో వ్యవహారంలోవున్న భాష గనుక అది ఆంధ్రభాష; కాని ప్రధానంగా అది తెనుగే

తెనుగు"— తెలుగు" అనే పదాలు ఏకకాలంలోనే కానవచ్చినప్పటికి తెనుగు అనేది శాసనాలలోను తెనుగు అనేది వాఙ్మయంలోను కనబడుతుంది

పశ్చిమ చాళుక్య చక్రవర్తులున్నూ, కర్ణాట దేశాధీశ్వరులున్నూ అయిన త్రైలోక్య మల్లదేవ సోమేశ్వర త్రిభువన మల్ల విక్రమాదిత్యులు పూర్వాంధ్ర దేశంమీదికి ఎన్నోమారులు దండెత్తి వెళ్ళి దానిని వశంచేసుకొని తమ సామ్రాజ్యంలో కలుపుకోడానికి వీర్యప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో వారు కొంతవరకు సఫలీకృత మనోరథులయినప్పటికి పూర్వాంధ్రదేశం అతి శీఘ్రకాలంలోనే వారి దాస్య శృంఖలాలను ఛేదించుకొని విముక్తమయింది. పశ్చిమ చాళుక్య దండయాత్రల సందర్భంలోనే పశ్చిమ చాళుక్య మహారాజుల శాసనాలలో "తెలుగు" పదం కానవస్తుంది. ఈ కాలంనాటి కన్నడ శాసనాలలో మన దేశానికి "తెలుంగణా"డనీ ఆంధ్రులను విర్దించిన వీరకోలుడికి "తెలుంగదమల "తెలరమారి అనీ ఆంధ్రనృపులకు "తెలుంగ భూపాలు లనీ వ్యవహారం కనబడుతుంది. పశ్చిమ చాళుక్య వంశజుడయిన విక్రమాదిత్య మహీపతి విక్రమమును అభివర్ణించే పద్యమిది:—

> " చోళక లాళ గౌళ మలెయాళ
> తెలుంగ కళింగ వంగ వం
> గాళ తురుష్క గూర్జర ఉజాహాత
> మాళవ కొంకణాది భూ
> పాళకరంజి దేర్పె నెనతెయ్యే
> ధరిత్రియనేక చక్రదిం
> పాళిని విక్రమాంకనెనెపం
> విభు పెర్మెయ పెర్మెయూర్జితం "

ఈకన్నడపద్యంలో దేశంపేరు "తెలుంగ"అనే వుంది. వీనినన్నిటినిబట్టి చూడగా తెలుంగ పదమే ప్రాచీనమయినదిగాను తెనుగే దాని అర్వాచీనరూపంగాను తోస్తుంది. ఆంధ్రదేశానికి తెలుగనాడనీ ఆంధ్రదేశీయులకు తెలుంగరనీ అంటే తెలుగవారనీ క్రీస్తుశకం పదకొండవ శతాబ్దినాటికి బాగా వాడుక కలిగింది

అప్పటికి ఆంధ్రులూ తెలుగువారూ కలిసిపోయి ఒక్కటయినారు

అనాటికి మొట్టమొదట భాషావరంగా వచ్చిన పేరు ఆ భాష మాటాడేవారికి వా రుండే దేశానికి కూడా అనువర్తించడం జరిగింది. అప్పటినుంచి ఆంధ్ర—తెలుగు పదాలు పరస్పరము పర్యాయపదములై దేశానికీ, భాషకూ కూడా పేరులైనవి

అంతకుపూర్వం క్రీస్తుశకం ఆరంభ శతాబ్దులలో మన దేశానికి ఆంధ్రదేశమనీ రాజులకు ఆంధ్రాధీశ్వరులని ఆంధ్ర భూపకులనే కాని తెలుగనాడనికాని తెలుంగ భూపాలురనికాని వ్యవహారమేలేదు. తెలుగుభాష పెంపుచెందిన బలపడినకొద్దీ దేశంలో కలిగిన మార్పిడి సంపూర్ణమయిన ఈ పరిణామం కలిగేనాటికి ఆంధ్రదేశంలోని జనులందరూ ఏకైక లక్ష్య ఆహార సంప్రదాయ విజ్ఞతలైన హిందువులుగా ఏకైక సామాజికులుగా పెంపొందినారు

ఇక మన మూలోచింప వలసింది ఈ భాషలు తెలుగనీ తెనుగనీ ఎందుకు పేరువచ్చిందనే విషయం. తెలుగు తెనుంగు అనే పదాలలో తెలుగే ప్రాచీనంలా కనబడుతుందని ఇదివరకే చెప్పాను

కళింగ' వంటిదేకమే " తెలుంగ " ము అంగ వంగ కళింగదేశాలపేర్లు ఆకారాంతాలుగానే ఉ దంతాల్లై మనదేశం పేరుకూడా అకారాంతమై "తెలుంగ గానే ఉండాలి తెలుంగ అనే దేశాన్ని క్రీస్తుశకం పదకొండవ, పన్నెండవ శతాబ్దులనాటి ముసల్మాను చరిత్రకారులు మునిముల దక్షిణదేశ దండయాత్రల సందర్భంలో తిలింగ్ అని తమ చరిత్రలలో పేర్కొన్నారు. కాగా ఈదేశం తిలింగ తెలుంగ అనే పేర్లతో వ్యవహరింప బడుతూవున్నట్లు కనిపిస్తుంది

ఈ రెండు రూపాలలో ఏది సరియైనదో నిర్ణయించడం కష్టం. ఎదునాలుగవ శతాబ్దినాటి కొందరు కూడా ఈ దేశాన్ని తిలింగదేశమనీ ఆదేశవాసులను త్రిలింగులనీ వర్ణిస్తున్నవి. సాధారణంగా ఒక తెగననుసరించి ఒకజాతి ననుసరించే ఒక దేశానికి పేరువస్తుందనే సూత్రాన్ని పురస్కరించు కొని ఆలోచిస్తే అసలు తిలింగ - తెలుంగ అనేది ఆంధ్రదేశాని కంతకూకాక మొట్ట మొదటి దానిలోని ఏదో కొంత పరిమిత దేశానికి వర్తించి వుంటాలని ఆ పేరుగల దేశీయులలోని ఒక తెగవారిని బట్టి ఆ దేశానికి ఆపేరు వచ్చివుండాలని తోస్తుంది

ప్రాచీన చోళమహారాజుల అరవ శాసనాలలో ఆంధ్రులకు వడుగరులనీ ఆంధ్రభాషేదేశికి వడుగవష్టు అని పేరు. వడుగరులనగా ఉత్తరాదివారు తమిళుల కుత్తరమున ఉండడంచేత ఆంధ్రులు తమిళులకు ఉత్తరాది వారయినారు; వారి దేశం వడుగవష్టు-ఉత్తరాపథం అయింది

"తెలుంగ నామాంచితమయిన దేశం తమిళులకు సమీపంలోనే ఉండివుంటే మనం వారికి తెలుంగరులమే అవుదుమేమో

ఇక మనలను తెలుంగరులని వ్యవహరించిన వారు కన్నడులు—హైదాబాదులోని కల్యాణ ప్రాంతంవారు ఈ కన్నడులు మనకు పడమట ఉన్నవారు. ప్రాయికంగా ఈ తిలింగ తెలుంగ నామాంకితమయిన దేశం కన్నడ దేశానికి దగ్గరగా దానికి దక్షిణాన ఉండాలని తోస్తుంది. అది మంతెన ప్రాంతమై ఉండవచ్చును

మంతెన ప్రాంతంలో తెలుగజాతి-తెలుగ తెగ—బ్రాహ్మణులు, తెలగాణ్యులే ఇప్పటికీ అధికంగా ఉండడమే ఆ ప్రాంతం అసలు తెలుగనాడయి వుండునని ఊహకు కారణం: అయితే ప్రత్యేకంగా "తెలుగునాడు —"తెలగాణం అనేది ఒక ప్రత్యేక పరిమిత దేశంగా ఇంతవరకుపి శాసనాలలోను కానరాలేదు

మంతెన ప్రాంతం ఆక్రమించుకొన్న తెలుగ వారు దేశీయులలోని తెలుంగ తెగవారి కావచ్చునేమో. ఆ తెలుంగ తెగననుసరించే ఆ ప్రాంతానికి తెలుంగ" పేరు వచ్చివుండాలి. ఈ తెలుంగ"— తిలింగ విషయం ప్రాచీన ఆర్య జనపదాలకు మధ్యస్థంగా నడి బొడ్డులో ఉండడం వల్ల ఆర్యులయిన ఆంధ్రులకూ దేశీయులలోని తెలుంగ తెగవారికి సంసర్గం ఎక్కువగా ఇక్కడే కలిగివుంటాది. పాలకులయిన ఆంధ్ర జాతివారివల్ల ఈ దేశానికి ఆంధ్రమనే పేరు కలిగినా వారు దేశీయులు నివసిస్తూవచ్చిన ప్రాంతాన్ని తమకు సన్నిహితమయిన తెగపేర "తెలుంగ" — "తిలింగ అనే వ్యవహరించి వుంటారు. ఈ విధంగా పరిమిత దేశానికి పేరయిన "తెలుంగ" ఆర్యాంధ్రుల వ్యవహారంతో కృష్ణా గోదావరీ తీరస్థ ప్రాంతాన నివసించిన దేశీయుల దేశానికంతకూ పేరయింది. ఆర్యాంధ్రులు తెలుంగ తెగవారితో వ్యవహారం జరిపిన భాషనే తెలుగని వ్యవహరించి వుంటారు. పరిమిత దేశానికి వర్తించిన తెలుంగనామం కాలక్రమాన అఖిలాంధ్రదేశానికి వర్తించినట్లే ఆంధ్ర - తెలుంగుల వ్యావహారిక భాషానామం తెలుగు అఖిలాంధ్రదేశ వ్యావహారిక భాషకూ వర్తించింది. తిలింగ దేశీయులూ ఆంధ్రులూ ఒక్కటిగా కలిసిపోయేసరికి "ఆంధ్ర", "తెలుగు" పదాలు వారు నివసించిన దేశానికి వారు దుకయులూ నిత్య వ్యవహారం జరిపేకొనే భాషకూ పర్యాయపదాలయినవి

తెలుగు సంస్కృతక ప్రాకృతాల సాంకర్యంతో పెరిగిన దేశీభాష. ఈ కాలంలోనే నేటి మన ప్రాచీన వైయాకరణులు అప్పకవి తెలుగు భాషకు సంస్కృతం అన్యప్రకృతి, ప్రాకృతం ద్వితీయ ప్రకృతి అని



రచన
“భాస్కరాచార్య”

పట్టాభి: "ఎక్స్ప్రెస్ ఎప్పుడైనా ఎక్కావా"

"అప్పుడు మనం బెజవాడనుంచి మద్రాసు వచ్చింది గ్రాండ్ట్రంక్ ఎక్స్ప్రెస్‌లోనేగా"

"అవును"

"మరి ఈ ఎక్స్ప్రెస్"లు ఇతరదేశాలలో ఉన్నాయా"

ఓ అన్నిదేశాలకన్న బ్రిటన్‌లో ఎక్స్ప్రెస్ బండ్లు ఎక్కువ. ఈ ఎక్స్ప్రెస్ మెయిల్ బండు అంటే ఏమిటో మీకు తెలుసునుకుంటాను. అని ఇతర రైళ్ళకంటె గబగబా పరుగెత్తుతాయి. చిన్న స్టేషన్‌లలో ఆనవే ఆగవు. పెద్ద స్టేషన్లలో కొంచెంసేపుమాత్రమే ఆగుతాయి

అప్పుడప్పుడు కొన్నికొన్ని దేశాలలో కొత్తరకం ఇంజన్లు కట్టి ఇదివరకటి వాటికంటె గబగబా నడిచే ఏర్పాట్లు చేశామని చెప్పుకుంటూ వుంటారు. కాని బ్రిటన్‌లో నడిచే గబగబా నడిగేత్తే రైళ్ళు ఇన్నివున్న దేశం మరొకటి లేదు. ఇందుకు బ్రిటన్‌లో సహజ సౌకర్యాలు కొన్ని వున్నాయి. ముదు సంగతి దేశం చిన్నది. అందుకోసం రైలురోడ్లులు దూరంకూడా తక్కువ. మన దేశంలో ఒక్కటిన్నుంది మద్రాసుకే వెయ్యిమైళ్ళు పై చిలుకుదూరంవుంది. రెండోది బ్రిటన్‌లో రైలు ద్రోవలన్నీ తక్కువ ఎత్తు పల్లాలకు తగినట్టు నిర్మించబడ్డాయి. రెండో ఎంగతి మనదేశంలోలాగ రాతినేలగు కావలంటే ఏహాడునుంచి కాక ఇందుమించు అతి దగ్గరలోనే రైలు నడపడానికి ప్రశస్తమైన నాణ్యమైన బొగ్గు కావలసినంత దొరుకుతుంది

మనదేశంలో అతివేగా నడిచే రైలుపేరు అంటే పంజాబు మెయిల్ అని వెంటనే జవాబు వస్తుంది. అలాగే బ్రిటన్‌లో గబగబా నడిచే రైలు ఏదంటే ఫ్లయింగ్ స్కాట్స్‌మన్ అనే ఎక్స్ప్రెస్ గత డబ్బై సంవత్సరాలుగా ఇది కింగ్స్ క్రాస్ స్టేషన్‌నుండి ప్రతిరోజూ పొద్దున్న పది గంటలకు బయలుదేరుతుంది. ఎడింబరోదాకా వెళ్లే ఈరైలు మొదట్లో చాలా చిన్నదిగావుండేది. ఒక సింగిల్ డ్రైవర్ ఇంజన్ రెండుమూడు పెట్టెలు ఉండేవి. అంతే. మరి ఇప్పుడో! పాతరైలుకు పదిరెట్లయినా వుంటుంది ఈ బండి.

బ్రిటన్‌లో రైల్వే ఇంజన్ నిర్మాణవిషయమైన ఇంజనీర్లలో స్టర్లింగ్ చాలా గొప్పవాడు. ఈయన మొదటి ప్రపంచ మహాయుద్ధం వచ్చిందనగా చనిపోయాడు. ఈయన నుంచి అందమైన ఇంజను కట్టి దానితో లండన్‌నుంచి ఎడింబరోకు ఎనిమిది గంటలలో వెళ్ళవలెననుకున్నాడు. ఈ ఇంజన్ పేరు నెం 215 దు ఇలాంటి ఇంజన్లు అతర్వాత నిర్మించబడలేదు. ఇవి ఇంతకాలం వుండలేదు. లండన్‌నుంచి ఎడింబరోకు ఎనిమిది గంటలలో ప్రయాణం అంటే రైల్వేల్లకు ఇష్టం లేకపోయింది. పైగా ఇంత త్వరగా ప్రయాణం చెయ్యడానికి ప్రజలు అంతగా ఇష్టపడరని. ఒకవేళ మనం రైళ్లు నడిపినా మన పోటీదారులు ఇంతకన్నా వేగంగా నడపడానికి ప్రయత్నించగలరని ఈ పోటీకి అంతమేమిటని వాదించడం ప్రారంభించారు

ఆ తరువాత 1870 ప్రాంతంలో అన్ని ఇంజన్లలోకి అందమైనది ఎమ్మనది "ఎయిస్ పుట్స్" ఇంజనును స్టర్లింగ్ నిర్మించారు. వీటికి ఈ పేరు రావడానికి కారణం వీటి చక్రాల వ్యాసం ఎనిమిది అడుగులు వుండేది. మనం కావలంటే మొట్టమొదట నిర్మించబడిన ఈ ఇంజను ఇప్పటికీ వుంది వెళ్ళి చూడవచ్చు. 1926లో రైల్లు నడిపెని నూరేళ్ళయిందున శత వార్షికోత్సవం జరిపారు. అప్పుడు దీనిని కూడా ప్రదర్శించారు. ఇప్పుడిది యార్క్ రైల్వే ప్రదర్శనశాలలో జాగ్రత్తగా వుంది

ఈ "ఫ్లయింగ్ స్కాట్స్‌మన్" రైలును నడపడంలో ఈ సింగిల్ డ్రైవర్" ఇంజన్లు ముప్పై ఏళ్ళపాటు ఎంతోదాకా పని చేశాయి

రానురాను డైనింగ్ సెలూన్ స్లీపింగ్ సెలూన్‌వంటి బరువుపెట్టెలు నిర్మించి ప్రయాణీకులకు హెచ్చు సౌకర్యాలు చేయడం ఎక్కువయ్యే సరికి ఈ బరువును ఈ ఇంజనులు లాగలేక పోయేవి. ఆ తరువాత క్రమంగా వాటి వాడకం పూర్తిగా తగిపోయింది

వీటికి బదులుగా "అట్లాంటిక్" రకం ఇంజను వాడుకలోకి వచ్చాయి. వీటికి చిన్నకొట్ట బాయిలర్ చాలా పెద్దదిగా వుండడమే కాకుండా నాలుగేసి చక్రాలనుకలిపి రెండు పైపులా తగిలించేవారు. మరికొన్ని రోజులు పోయేసరికి ఈ బలమైన ఇంజన్లకు పైకం ఈ రైలుపెట్టెలు కట్టిమించిన బరువు లయ్యాయి. అప్పుడు పసిఫిక్ రకం ఇంజన్లు నిర్మించారు. వీటికి పాతవాటికి తేడాఏమిటంటే అందులో నాలుగు చక్రాలను కలిపితే ఇందులో ఆరు చక్రాలను కలిపారు. అయితే కొన్నికొన్ని విషయాలలో ఈమూడు ఇంజనులూ ఒకలాగేవుండేవి

ఇంక ఈ పసిఫిక్ ఇంజన్లు చాలా బలంగా వుండేవి. ఎంత బలంగా వుండేవో మామూలుగా చెప్పడం చాలా కష్టం. ఒక్క మాట చెపుతాను చూడండి. అవి వందల టన్నుల బరువుని ఇవి అమాంతంగా ఈడ్చి పారవేస్తాయి. అంటే మామూలుగా ఇంతబరువు వాటి నెత్తిని దుడుకానివారు. ప్రతిరైలు అయిదు వందల టన్నుల బరువుకు రాగానే రెండురైళ్ళుగా నడుపుతారు

ఈ ఫ్లయింగ్ స్కాట్స్‌మన్‌ను లండన్ నార్త్ ఈస్టు రైల్వే కంపెనీవాళ్ళు నడుపుతున్నారు. అలాగే పశ్చిమ తీరాన మరొక స్కాట్స్‌మన్ కూడా నడుస్తోంది. కాని, అది అంత వేగంగా వెళ్ళకపోవడం చేత దీనికి అంత పేరు రాలేదు. ఈ రెండో రైలుకూడా ఎడింబరో వెళ్ళుతుంది కాని చుట్టూ తిరిగి వెళ్ళడం చేత ఎక్కువసేపు ప్రయాణం చెయ్యవలసి వస్తున్నది

ఇలాగే గబగబావెళ్ళే రైలు మరొకటి వుంది. దాని పేరు "చెల్టెన్ ఫ్లయర్"ఇది కొంతదూరం ఇంగ్లండు మధ్యనుంచి వెళ్లి ఆ తరువాత సముద్రతీరం వెంబడే చాలాదూరం ప్రయాణం చేస్తుంది. ఇప్పుడు దాని పేరు బ్రిస్టల్ కోస్ట్ ట్రెయిన్ "

లండన్ మిడ్‌లాండ్ స్కాటిష్ గ్రేట్ వెస్టర్న్ రైల్వేలన్నీ లండన్ బర్మింగ్‌హాముల మధ్య రెండు గంటలసేపు నడిచే ఎక్స్ప్రెస్ బళ్ళను నడిపిస్తున్నవి

ఈ బళ్ళు ఇంజనులు ఎంతో చక్కగా గబగబా పరుగెత్తుతాయి. వేళకు ఆయా స్టేషన్లకు చేరుకోవడం కోసం ఈ ఇంజన్లు ఏమసాపికో మైలుచొప్పున పరుగెత్తుతూవుంటాయి. లివర్‌పూల్ నుంచి మాంచెస్టర్ కుకూడా అమిత వేగంతో పరుగెత్తే ఎక్స్ప్రెస్‌లు వెళుతూవుంటాయి

ఆతరువాత కేవలం గబగబావెళ్ళడంకోసమే బ్రూనెల్ నిర్మించిన గ్రేట్ వెస్టర్న్ రైల్వే

(మిగతా 7 వ పేజీలో)

వేదము వెంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్

4 మల్లికేశ్వరస్వామి గుడివీధి, జార్జిటౌను, మద్రాసు 1

సంస్కృత గ్రంథములు

మేఘసందేశము సంజీవనీవ్యాఖ్య తెలుగుప్రతిపద టీకాతాత్పర్యములు పదప్రయోజనతర్క అనేక సమాధానములు, ఉపాధ్యాయులు శిష్యులు అభ్యసింపవచ్చును రు 2 8 0
కుమార సంభవము ప్రైవసికకు రు 3 0 0
రఘువంశము ప్రైవసికకు రు 1 8 0
సాహిత్యదర్పణము మూలమాత్రము
పాఠక్రమ అ 6
సంకలనం... దిటో 0 12
దశకుమార చరిత్ర దిటో 0 6
ప్రతాపరుద్రీయ 4 మూడు ప్రకరణములు అ 12
ప్రియదర్శికానాటక తెలుగు తీర్పు అను
గద్యపద్యముగా ఆంధ్రీకరణము రు 1-4-0
శ్యామలాండి వర్ణనాతుదుపాయవ శతక
మంజరుల పారక్రమం అ 4
ఆముక్తమాల్యద సంజీవనీవ్యాఖ్య రు 14 0 0
విజయవిలాసము టీకతో రు 3 8 0
జ్ఞానవాసిష్ఠ రామాయణము రు 1 8 0
కథాసరిత్సాగరము 6 భాగములు రు 12 0 0
కావ్యాలంకార చూడామణి పూర్తి రు 1 8 0
అలంకార సార సంగ్రహము అ 12
ఛందస్సు విద్యార్థులకుపయోగము అ 4
తెలుగు కైవారము (ఆంధ్రశబ్దరత్నము) 1 4
శేషగిరి శాస్త్రిగారు రచించినది ఆరవము కన్నడము మరాఠాము తెనుగు మున్నగు భాషలతో పోల్చి ఆంధ్రవ్యాకరణము సంపూర్ణముగా దర్శింప బడియున్నది రెండు భాగములు రు 3 0 0
అర్ధానుస్వార తత్వము పీఠికే అ 8
దరిత్ర తరగ-1వ భాగము చరిత్ర తరగనయనగా నేమి, సాధన సామగ్రి ఎట్టిది అనువిషయము లను చర్చించి శాతవాహన పల్లవ చాళుక్య చోళుల చరిత్రము ఇందు శ్రీ నేలటూరు వెంకట రమణయ్యగారు రచించియున్నారు రు 2-0-0
అక్కన్న మాదన్నల చరిత్రము రు 2 0 0
శ్రీ కృష్ణరాయ విజయ నాటకము అ 8
పూర్తి లిస్టుకొరకు వ్రాయుడు
ఆర్డరుతో సగము సొమ్ము అడ్వాన్సు పంపవలెను

నపుంసకత్వం

మా "శుక్రశక్తి" వాడడంవల్ల శాశ్వతంగా నివృత్తిఅవుతుంది వీర్యదౌర్బల్యానికి వరదౌర్బల్యానికి అత్యుత్తమ ఔషధం. పెద్దసైజు వెల రు 6 0 0 చిన్నసైజు వెల రు 4/ వి పి ఛార్జీలు 0 14 0

ఉదరము నకు సంబంధించిన సమస్త వ్యాధులు, అజీర్తి అగ్ని మాంద్యము మొదలైనవాటినన్నిటిని మా "అగ్నిరాత్" నిర్మూలిస్తుంది. వెల రు. 3/- వి పి. ఛార్జీలు

ఉత్తర ప్రత్యుత్తరాలు రహస్యంగా వుంచబడును

డక్కా ఔషధాలయ లిమిటెడ్

(A P M)

66 సి లిటన్ స్ట్రీట్ కలకత్తా

స్టాకిస్టులకు ధారాళమైన షరతులు

రూపవాణి

చలన చిత్రాలలో మనస్తత్వం

హాలీవుడ్ నుంచికాని, బ్రిటన్ నుంచిగాని ఎప్పుడైనా వచ్చే ఉత్తమచిత్రం వస్తే మన ప్రేక్షకులు చూసి "అబ్బా! ఎంతబాగుంది" అని ప్రశంసించడంతో సరిపెట్టరు

"అలాంటి చిత్రాలు మనదేశంలో తయారు కావాలంటే—కనీసం వెయ్యి సంవత్సరాలైనా గడిచిపోవాలి" అని బహు సులభంగా వ్యాఖ్యానిస్తారు

మన దేశంలోమట్టుకు ఉత్తమచిత్రాలు—హాలీవుడ్ చిత్రాలను నయితం సవాల్ చెయ్యదగినట్టివి తయారుకావడంలేదా మన ఫిలిం స్టూడియోల నుంచి తరచుగా కొన్ని అపూర్వచిత్రాలు తయారవుతూనే వున్నవి. కాని "ఎన్ని?" అని ప్రశ్నిస్తే "కొన్ని" అనే చెప్పగలరు

మన చిత్రాలు ఏమి బాగుండవనేది అక్రమ విమర్శ కాకపోదు కాని అన్ని బాగుంటున్నాయని చెప్పలేము కాని విదేశాలనుంచి ఇటీవలవచ్చిన రెండు చలన చిత్రాలను చూసినవారు "నిజం చెప్పండి ఇలాంటి చిత్రాలను మన నిర్మాతలు తయారు చెయ్యడం మానె కనీసం ఊహించనైనా ఊహించగలరా అని అడిగితే పెదవి విప్పరింక తలనిప్పుతుంది.

ఈ మధ్యనే మన దేశంలోని ప్రధాన కేంద్రాలలో "స్నేక్ పిట్" అనే చిత్రం విడుదల చెయ్యబడింది ఇది ఎక్కడ చూపబడితే అక్కడ అసాధారణ సంచలనం కలిగింది అద్భుతమైన విజయాన్ని పొందింది

ఒక ఉన్మాదిని కథ యిది అమెరికాలోని ఒక పిచ్చిఆసుపత్రి ఈచిత్రంలోని కథకు బాక్ గ్రౌండ్ "టెక్నికల్ గా హాలీవుడ్ స్టుడియోల ప్రతిభ అడుగడుక్కీ ద్యోతకమైంది దానినిమించి మన ప్రశ్న" పరిణామ వివరణలో డైరెక్టర్ లిట్వాక్ చూపిన కౌశలం అప్రతిహతం అమోఘం అవశ్యం ఈ చిత్రాన్ని నేను చూడ్డానికి వెళ్ళినప్పుడు నాకు ఒకప్రక్కను ఒక యువక డైరెక్టర్, ఒకప్రక్క ఒక విద్యార్థినులు కూర్చున్నారు వారు నేనుకూడా ఫిలించూసి విభ్రాంతులమైనాం. ఇంటర్వెల్ లోకూడా మాకు బయటకు పోవాలనే కోరిక కలగలేదు.

విద్యార్థినులు "అహో! ఎంత బాగుందండీ ఇకి మనదేశంలో—" అన్నారు

నేను ప్రక్కనున్న డైరెక్టర్ 'కేసి చూశాను 'ఫిలిం పూర్తికా నివ్వండి మాట్లాడదాం' అన్నారు ఫిలిం పూర్తి అయింది.

"నిజం అయన అన్నమాట నిజం. మన దేశంలో ఇంతమాత్రం గొప్ప చిత్రం తయారు కావడం అసంభవం మన నిర్మాతలు మానవ మనస్తత్వాన్ని గురించి తెలుసుకోవడం—దానిని చిత్రంలో ప్రవేశపెట్టడానికి పూనుకోవడం అసంభవమే పోనీ ఎవరైనా 'స్నేక్ పిట్' చిత్రం క్రమాన్ని అందుకొనకపోయినా దీనికి చేరువగా వుండగల మంచి చిత్రాన్ని ఒక ఉత్సాహవంతుడైన డైరెక్టర్ తయారుచేసి యిస్తానన్నా అందుకు ఆమోదించే నిర్మాతలేరు ఇకచూడండి ఈ చిత్రంపేరు ప్రతిష్ఠలు నష్టం కలిసే ఎన్ని ఇమిటేషన్లు తయారౌతాయో" అన్నారు

నిజం మనం నిత్యం చేసేపనులు,యోచనలు మన వచనాలు — వీటికి మనస్తత్వమే ఒరవడి తెలుసూ వుంటుంది.

"మన స్తత్వం శిఖరంలోని కళ రక్తి కట్టడానికి ఎంతో తోడ్పడుతుంది చిత్రం వాతావరణాన్నే మార్చివేస్తుంది 'స్నేక్ పిట్' చిత్రంలోని పర్లీవియా కవింగ్ హామ్ పాత్రే దీనికి తార్కాణం

ఇదికాక మరొక చిత్రం కానీ చెలిందా ఈ రెండు చిత్రాలు చూసినవారు — హాలీవుడ్ నిర్మాతలు—డబ్బు సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకొని చిత్రాలు తయారు చేస్తారనే గాక చలనచిత్రం మానవ నాగరికతను సంస్కృతిని ఎన్ని యోజనాలపాటు ముందుకు తీసుకువెళ్ళగలిగేదీ మానవ విజ్ఞాన వికాసానికి చలనచిత్రాలు ఎలా దివ్య జ్యోతులుగా ఉపకరించగలిగేదీ అతి వివేకంగా గ్రహించారనే విషయానికి రాగలుగుతాం

మన నిర్మాతలు ఇకనైనా విజ్ఞానోత్తేజాలను కలిగించగల ఇటువంటి చిత్రాలను నిర్మించబూనడం ఏంతైనా అవసరం

మిల్టన్ కవి అన్నట్లు మనమనసే, నరకాన్ని స్వర్గధామంగాను, స్వర్గాన్ని నరకకూపంగాను మార్చగలదు "

చిత్రజగతి

బొంబాయి డైమండ్ పిక్చర్స్ వారు 'నైరాశ్య' అనే రష్యన్ చిత్రాన్ని హిందూస్థానీ భాష డబ్ చేసి విడుదల చేస్తున్నారు సోవియెట్ రష్యాలో విద్యా ప్రారంభాన్ని సూచిస్తుంది ఈ చిత్రం

నూ థియేటర్స్ వారి 'అంజన్ గఢ్' చిత్రం మదరాస్ సాగర్ టాకీసులో విడుదల చెయ్యబడింది శ్రీమతి సునంద అజయ్ కుమార్ హీరాలాల్ ముగ్గురువారు నటించారు ఈ చిత్రంలో

ఇండియా డాక్యుమెంటరీ చిత్రానికి బహూకృతి

న్యూఢిల్లీ అగస్టు 26—

చెకోస్లోవాకియాలోని మెరియాన్స్కీలాజెన్ దగ్గర జరిగిన అంతర్జాతీయ చలనచిత్ర ప్రదర్శనకు ఇండియా పంపిన డాక్యుమెంటరీ చిత్రాలలో ఒకటైన 'ట్రీ ఆఫ్ వెల్త్' చిత్రం అత్యుత్తమంగా వున్నందుకు బహూమతి ఇవ్వబడింది ప్రకృతి సంపదల సద్వినియోగాన్ని గురించిన తక్కచిత్రమని ఇది ప్రకంసించబడింది

ఆంధ్రకేసరి

తెలుగునాట జన్మదినోత్సవం

విజయవాడ అగస్టు 28— ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు గారి జన్మదినోత్సవ సందర్భంలో విజయవాడ సత్యనారాయణ పురంలో ఆంధ్ర కేసరి సేవాదళ్ యాజమాన్యాన బీదలకు అన్నదానం జరిగింది అన్నదాన సమాజసదనంలో సూత్రయజ్ఞంలో పోటీయ సర్దార్ గొల్లపూడి సీతారామశాస్త్రిగారి సర్వలేకల క్రింద జరిగినవి.

మధ్యాహ్నం కార్మిక గ్రంథాలయమునుంచి శ్రీ రాంపిళ్లనయ్యర్ అప్పం స్వామిగారి నాయకత్వాన బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. 78 జతల ఎడ్లకొట్టిన రథంపై ప్రకాశంగారి ఛాయాచిత్రాన్ని ఊరేగించారు విటీకన్వీనియన్సు లేబర్ యూనియన్ జాతీయ క్వారీవర్కర్స్ యూనియన్ సిటీసిర కేంద్ర కాంగ్రెసు సర్కార్ల కమిటీ మొదలయిన ప్రజాసంస్థలు ఉత్సవంలో పాల్గొన్నాయి

దివ్యజ్ఞాన సమాజభవనంలో డాక్టర్ ప్రకాశ చంద్రశేఖరరావు వ్రాసిన "దేశమునీ గాంధీజీ" అనే గ్రంథాన్ని తల్లావఝ్ఝుల శివశంకర శాస్త్రిగారి అధ్యక్షతను జరిగిన ఎభలో శ్రీ ప్రకాశంగారికి అంకిత మిచ్చారు గ్రంథకర్త కొన్ని భాగాలను చదివి వినిపించాక శ్రీ ఆదిరాజు శ్రీ దేవల్లి అప్పారావు శ్రీ రాయప్రోలు ... రామయ్యగార్లు గ్రంథకర్తను అభినందిస్తూ ఉపన్యసించారు

గాంధీజీ మునిసిపల్ హైస్కూల్ లో జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు అన్నవ రాజగోపాల కృష్ణయ్య ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి కందుల ఓబులరెడ్డి కలవరి ఎ సదాశివరావుగారు ఆంధ్రకేసరి జీవితఘట్టాలను గుణగణాలను ప్రశంసిస్తూ ఉపన్యసించారు. శ్రీ సీతారామశాస్త్రిగారు సభకు అధ్యక్షత వహించారు

భగత్సింగ్ చౌక్ లో శ్రీ అప్పలస్వామిగారి అధ్యక్షతను జరిగిన మరొకసభలో పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సిరిపురపు కోటేశ్వరావు; శ్రీ మల్లెల శ్రీరామమూర్తి శ్రీ వల్లె కొండలరావు గార్లు ప్రకాశంగారి దేశసేవానిరతి త్యాగశీలాలను గూర్చి ఉపన్యసించారు శ్రీమతి రాజరత్నం శ్రీ చిరంజీవి ఆంధ్రకేసరిపై రచించబడ్డ పద్యాలు చదివారు దేవాలయంలో మసీదులో చర్చీలలో శ్రీ ప్రకాశంగారికి ఆయురారోగ్యాలు ప్రసాదించవలసిందిగా కోరుతూ పూజలు ప్రార్థనలు చేశారు

తణుకులో "ఆంధ్ర రాజకీయాలకు ఆంధ్ర నాయకులు ఏటికొకరు కోటకొకరు లాగి పడిపోవ్వా మోహం లో ఆంధ్రదేశాన్నికూడా అమ్మటకు సిద్ధంగావున్న ప్రస్తుత విపరీత పరిస్థితిలో ఆంధ్రకేసరినాయకత్వం లేకపోతేఆంధ్రులగతి ఏమయ్యేందెడిదో" అని 28 వ తేదీని గాంధీచౌకులో జరిగిన ఆంధ్రకేసరి 78 వ జన్మదినోత్సవ సందర్భంలో జరిగిన బ్రహ్మాండసభలో ప్రముఖులు ఉపన్యసించారు పెద్దఎత్తున ఏర్పాటు చేయబడిన వేదికపై ఆంధ్రకేసరి పటము త్రివర్ణపతాకములతో అందముగా అలంకరింపబడింది సభకు సర్వోదయ సమాజ సభ్యులు శ్రీకల్లగడ నారాయణమూర్తిగారు అధ్యక్షతవహించిరి శ్రీ ముదిగంటి జగన్నశాస్త్రిగారు ప్రకాశం పంతులుగారు త్యాగరాజ భోగరాజుకాదని చెబుతూ ఆయనతో గడిపిన జైలు జీవితముగూర్చి ముచ్చటించారు ఉత్పత్తి కొనుగోలు సహకారసంఘ కార్యదర్శి శ్రీ అల్లవరపు సుబ్బారావుగారు ఇటువంటి సంఘాలు ప్రజలకు ఎంత ఉపకారంచేసేనదీ ఎవరించారు పండిత పెన్మెత్స సత్యనారాయణరాజుగారుకూడా మాట్లాడారు తర్వాత పట్టణ కాంగ్రెస్ కన్వీనర్ డాక్టర్ అయ్యగారి వీరేశ్వరరావుగారు మాటాడారు శ్రీ చెరుకువాడ నరసింహం పంతులుగారు మాట్లాడుతూ ప్రకాశంపంతులుగారు ప్రజల ప్రేమాభిమానములకు పాత్రుడు కాగలగడానికి ఆయనలో అద్భుతశక్తులు కొన్నిగలవన్నారు తర్వాత డాక్టర్ గాదేపల్లి సూర్యనారాయణ తెన్నేటి కోదండరామయ్య కోడూరి రామనాయన్ని వై రామారావుగారు మాటాడారు పానుగంటి రమణమూర్తిగారు పద్యాలు చదివారు సాయంత్రం బాలసరస్వతీ సమాజములో ప్రార్థనలు చేశారు సమాజములో జరిగిన సభలో శ్రీమతులు చొప్పెల్ల మహాలక్ష్మమ్మ కొండేపూడి సత్యవతిగార్లు శ్రీ కామరాజు నరసింహమూర్తిగారు ప్రకాశం పంతులుగారినిగూర్చి ఉపన్యసించారు

తాడేపల్లిగూడెంలో 28 వ తేదీ సాయంత్రం గాంధీ సేవాసమితివారు శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి 78 వ జన్మదినోత్సవ సందర్భంలో శ్రీ దండూరి రామమూర్తిగారి అధ్యక్షతను సభజరిపారు ఈ శుభసమయంలో శ్రీ శేషగిరి రాజేశ్వరరావుగారు సదస్యులకు అల్పాహార విందు చేశారు ఆంధ్రకేసరి జీవితములోని రసవత్తర ఘట్టాలనుగూర్చి శ్రీమతి దామోజీపురపు లక్ష్మీనరసమ్మగారు శ్రీయుతులు వి సత్యనారాయణరెడ్డి యు వెంకటరత్నం. కే సత్యనారాయణమూర్తి డి యల్ సత్యనారాయణయ్యగార్లు ఉపన్యసించారు "రాష్ట్రాభ్యుదయానికి దేశాభ్యుదయానికి మానవాభ్యుదయానికి సేవచేస్తున్నందుకు ఆంధ్రకేసరికి ఎంపూర్ణాయురారోగ్యాలు ప్రసాదించవలసిందిగా భగవంతుని ప్రార్థించారు" విజ్ఞానసమితి వారు శ్రీ యద్దనపూడి వెంకటరత్నంగారి అధ్యక్షతను సమావేశమై ఆంధ్రకేసరి జన్మదినోత్సవం జరిపారు

విస్సాకోడేరులో 28 వ తేదీ రాత్రి 8 గంటలకు గాంధీచౌకం శ్రీమతి దాసినాళ్ళ లక్ష్మీనర్సమాంబగారి అధ్యక్షతను శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి 78 వ జన్మదినోత్సవం మహావైభవంగా జరుపబడింది శ్రీమతి పెండ్యాల అవి సూర్యాదేవిగారు మంగళాచరణంచేస్తూ. ఆంధ్రకేసరి ప్రకంసిస్తూ మాట్లాడారు ఉపనిషద్వాక్యాలతోవేదాశీస్సులతోప్రకాశంగారి ఆయురారోగ్యాలు కోరగా నరిగింది శ్రీ వంకిన రామచంద్రరావుగారు శ్రీ పోణూరి భోగయ్యగారు ఆంధ్రకేసరి గురించి ప్రసంగించారు అధ్యక్షురాలి ప్రసంగానంతరం దేశభక్తుని వస్తుంపాగరంగారి స్మృతికి సంతాపం తెలియజేశారు వారి ఆత్మకు శాంతి కలుగుగాకయని భగవంతుని ప్రార్థించారు కుటుంబాలకు సానుభూతిచెప్పుతూ తీర్మానించారు చెరుకువాడ వెంకటసుబ్బారావుగారి అభివందనలతో వందేమాతరం గీతంతో సభ సమాప్తమైంది

కొణకంచిలో గ్రామ కాంగ్రెసు యాజమాన్యాన శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి జన్మదినోత్సవం జయప్రదంగా జరుపబడింది జాతీయ తెంగాలతో సేవాదళంవారు పూరేగింపు జరిపారు గాంధీ మైదానంలో శ్రీ ముదిగొండ పున్నయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ అనుముల రామగోవిందశర్మగారు ప్రకాశంగారి జీవితమును గూర్చి, ప్రస్తుత దేశపరిస్థితులగూర్చి జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల విజయమునకు ప్రజలు తోడ్పడవలసిన అవసరములనుగూర్చి ఉపన్యసించారు శ్రీ కోదండరంగనాయకులుగారు వందనసమర్పణ చెల్పిన పిమ్మట సభ ముగింపబడెను

ఒంగోలులో ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ డాక్టర్ జి రామనాథయ్యగారు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి దైర్యసాహసాలను త్యాగాన్ని ప్రశంసిస్తూ 28 వ తేదీ సాయంత్రం యిక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసించారు సభకు అధ్యక్షత వహించిన శ్రీ మందవెంకట పున్నయ్య పంతులుగారు ప్రకాశంగారి జీవిత విశేషాలను గురించి ప్రసంగించారు శ్రీ ప్రకాశంగారు 120 సంవత్సరాలు జీవించి ప్రజలకు సేవచేసేటట్లు చెయ్యవలసిందని భగవంతుని ప్రార్థించారు సభకు శ్రీ యస్ సీతారామయ్యనాయుడు (కాంగ్రెసు మున్సిపల్ పీస్ విప్పు)గారు పురప్రముఖులు పలువురు హాజరైనారు సభికులకు అల్పాహారవిందు చెయ్యబడింది

బందరులో నేషనల్ సర్వీస్ లీగ్ భాషాభివృద్ధి సమితి తూర్పుకృష్ణాశాఖ సంయుక్త యాజమాన్యాన 28 వ తేదీని ఈ పట్టణంలో ఆంధ్రకేసరి జన్మదినోత్సవం "ఆంధ్రకేసరి భవనం ఆవరణలో జరుపబడింది పూజ భజనలతో కార్యక్రమం ప్రారంభమైంది సూత్రయజ్ఞంకూడా జరుపబడింది శ్రీ భోగి వెంకటప్పయ్యగారు (అఖిలభారత చరఖా సంఘం) శ్రీ ప్రకాశంగారి జీవిత విశేషాలనుగురించి ప్రసంగించారు

తిరుపతిలో 28 వ తేదీ ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి జన్మదినోత్సవం జరుపబడింది ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభలో శ్రీ సూరంపూడి శ్రీహరిరావుగారు శ్రీ ప్రకాశంగారి సేవను గుణగణాలను వివరిస్తూ ప్రసంగించారు

గుంటూరులో భాషా రాష్ట్రసమితి (ఆంధ్రశాఖ గుంటూరు జిల్లా) వారి యాజమాన్యాన 28 వ తేదీన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి 78 వ జన్మదినోత్సవ సందర్భంలో గుంటూరు అండర్ పేటల బహిరంగసభ జరుపబడింది సభకు శ్రీయామర్తి బుచ్చిరామయ్య పంతులుగారు అధ్యక్షత వహించారు ఆంధ్రకేసరి జీవితాన్నిగురించి రాజకీయ దృష్ట్యా పలువురు ఉపన్యసించారు శ్రీయుతులు వేరి చలపతిరావు బుద్ధ్యాల సీతారామశాస్త్రి రామరాజు సుందరి శాఖసంఘ జిల్లా సమితి కార్యదర్శి శిరిపురపు శేషమాధవరావుగారు మొదలగువారలు ప్రసంగించారు సభలో సంతోషాహారము పంచి పెట్టబడినది ఈ సభవారు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులుగారి 78 వ జన్మదినోత్సవ దినమున శ్రీవారికి ఆయురారోగ్యములు నొసంగవలెనని భగవంతుని ప్రార్థించుచూ ఆంధ్రరాష్ట్ర నిర్మాణము సత్వరము చేసి ఆంధ్రులను కృతార్థుల చేయగలరని అభినందించుచున్నారు. అని తీర్మానించారు.



రెండు

ఎటర్నా

గడియారాలు

పురుషులకు

గుండ్రటి గడియారం ఎటర్నా — నెం 9042 స్టీలు క్యాసు గలిగిన అందమయిన రోల్డుగోల్డు గడియారం వాటర్ ప్రూఫ్ షాక్ ప్రూఫ్ సెంటర్ సెకండు హాండ్ అమర్చినది రు 222/



చతురస్రం గడియారం ఎటర్నా నెం 9578 స్టీలు కేసు వెండిపూతవేసిన ఎత్తు నెంబర్లు ముల్లులు గలది ఇది ఆరబిక్ నెంబర్లు లోను గలదు రు 213 ఇతర రకాల ఎటర్నా పురుషులకు ఫ్రీంకు గలవు కేటలాగ్ చిక్కును

FAVRE-LEUBA

ఫేవర్ - లూబా అండ్ కంపెనీ లిమిటెడ్ - బొంబాయి అండ్ కలకత్తా

కమ్యూనిస్టులు పోలీసు కానిస్టేబిల్ తుపాకిని అపహరించిన వైనం

23 మంది అరెస్టు

(మన విలేఖరి)

ఒంగోలు అగస్టు 25—

ఈ నెల 21 వ తేదీ రాత్రి అంకూరాదు మ్యూనిస్టులు కొందరు ఒక పోలీసు కానిస్టేబిల్ వద్దవున్న తుపాకిని బలాత్కారంగా లాక్కున్నట్లు వార్త వచ్చింది

ఈలా పోలీసు సూపరింటెండెంటు డిప్యూటీ సూపరింటెండెంటు సర్కిల్ ఇన్స్పెక్టర్ కొంత మంది రిజర్వు పోలీసులతో అక్కడికి వెళ్ళారు

ఇంతవరకు 23 మంది అరెస్టు చెయ్యబడ్డారు వివరాలు యింకా తెలియలేదు

దొంగసొత్తు స్వాధీనం: ఏడుగురి అరెస్టు

(మన విలేఖరి)

బందరు అగస్టు 28—

ఇటీవల బందరులోను చుట్టుప్రక్కల గ్రామాలను జరిగిన అనేక దొంగతనాలు కాజేసిన వెండి బంగారు పాత్రలు కరిగించిన వెండి కడ్డీలు నగలు వ్యాపార సామగ్రి వస్త్రాలు మున్నగునవి స్థానిక పోలీసుల పట్టణంలో ఏనాడులు నివసించే కొన్ని స్థలాలను సోదాచెయ్యగా దొరికినవి

ఏడుగురు ఏనాదులు అరెస్టు చెయ్యబడ్డారు ఈ సందర్భంలో స్థానిక షరాబులు కొందరిని నిన్న సాయంకాలం స్టేషనుకు పిలిపించి దర్యాప్తు జరిపినట్లు తెలుస్తున్నది దర్యాప్తు జరుగుతున్నది

పాకిస్థాన్ సోవియెట్ రష్యాల మధ్య దౌత్యసంబంధాలను వృద్ధిచేయడానికై కరాచీలో గురువారంనాడు ఒక ఎంపుం నియమించబడింది

రేడియో

శనివారం (ఆగస్టు 27)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 0 గంటలకు తెలుగున వార్తలు; 7 15 రికార్డులు; 7 30 చిప్పాడ చిత్తయ్య: కారినెట్; 8 15 శ్రోతలు కోరిన పాటలు; 8 30 ఎం జనార్దనరావు

మధ్యాహ్నం 1 0 గంటకు రికార్డులు; 1.40 రికార్డులు; 1 50 తెలుగున వార్తలు; 4 0 గంటలకు బొమ్మరిల్లు ; 4.30 ప్రసార సమాప్తి

సాయంత్రం 5 30 చిప్పాడ చిత్తయ్య కారినెట్; 6 10 స్థానిక ప్రకటనలు; వాతావరణం; 6 20 రికార్డులు; 6 30 గ్రామస్థుల కార్యక్రమం; 7 0 గంటలకు తెలుగున వార్తలు; 7 15 గ్రామస్థుల కార్యక్రమం; 7 30 ఉద్యమకారులోపరి; 7 45 వీణ: వి దొరైస్వామి అయ్యంగార్ (మద్రాసునుంచి రిలే); 9 15 ఆంధ్రదేశపు జానపదకోయిముల పాట్లు దర్శన: ఆదివి బాపిరాజు; 9 30 రికార్డులు; 9 5 పాట: కలలా చంద్రబాబు (మద్రాసునుంచి రిలే); 10 0 గంటలకు ప్రసారసమాప్తి

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7 30 పాట షాజహాన్ ఖాన్ 7 55 స్థానిక వార్తలు; 8 0 పాట: టి వరలక్ష్మి 8 30 వార్తలు; 9 15 నుంచి 9 30 పాట: క్వాజీ మహ్మద్ బేగ్

మధ్యాహ్నం 12 30 రికార్డులు; 12 45 వాండ్మూ ఏసి ప్రసంగం; 1 0 గంటకు పాట: టి వరలక్ష్మి 1 25 తెలుగులో ప్రసంగం; 1 30 వార్తలు 1 40 రికార్డులు; 1.50 వార్తలు

సాయంత్రం 5 0 గంటలకు పాట మాధవరావు 5 15 పాట: షాజహాన్ ఖాన్ 5 35 క్వాజా మహ్మద్ బేగ్ 5 50 స్థానిక వార్తలు; 6 30 తెలుగు కార్యక్రమం; 7 40 వాండ్మూ ఏవిల ప్రసంగం; మీర్ హామిద్ మొరాదిన్ 7 55 పాట: మాధవరావు 8.0 గంటలకు వార్తలు 8 45 పాట: టి వరలక్ష్మి 9.0 గంటలకు వార్తలు; 9.15 పాట: షాజహాన్ ఖాన్ 9 30 పాట: రాజేంద్రరావు 9 40 స్థానిక వార్తలు 9 55 పాట: మాధవరావు 10 10 క్వాజా మహ్మద్ బేగ్ 10 25 పాట రాజేంద్రరావు 10 40 పాట: షాజహాన్ బేగ్

మద్రాసు

211 8 31 28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7 30 ఆర్ కమలం; 8.15 రికార్డులు; 9 0 గంటకు ప్రసార సమాప్తి

211 8 41 32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు; 4 30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు) 5 0 గంటలకు ప్రసార సమాప్తి. 5 30 పళయూర్ కనకసభాపతి అయ్యర్; 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణం వార్తలు; 6 20 అనంతలక్ష్మి నాగరాజన్: క్యాథాకాలక్షేపం: 7 0 గంటలకు ఎస్ కళ్యాణరామన్; 7 30 రికార్డులు; 7 45 వి దొరైస్వామి అయ్యంగార్: వీణ; 10 0 గంటలకు పాశ్చాత్య సంగీతం (రికార్డులు); 10.40 ప్రసారసమాప్తి.

41 32 మీటర్లలో ఉదయం 7 0 గంటలకు తెలుగున వార్తలు; 7 15 రికార్డులు; 8.30 కాలానందం

31 78 మీటర్లలో మధ్యాహ్నం 1 0 గంటకు మహిళామండలి కార్యక్రమం; 1 50 తెలుగున వార్తలు: 2 0 గంటలకు వేణు: విజయ విద్యాంసుడు

60 98 మీటర్లలో సాయంత్రం 6 20 రికార్డులు; 6 30 గ్రామస్థుల కార్యక్రమం; 7 0 గంటలకు తెలుగున వార్తలు; 7 15 గ్రామస్థుల కార్యక్రమం; వివిధదేశాలలో రైతు జీవిత విశాసము ఆఫ్రికాలో—ప్రసంగం మోహనసుబ్రహ్మణ్య శాస్త్రి; 9 30 రికార్డులు; 9 45 కలలా చంద్రబాబు ఎ బి ఆర్ అర్కెస్ట్రాసహా 10 0 గంటలకు రికార్డులు; 10 30 ప్రసార సమాప్తి.

చెరుకు పంటకు సకమమైన ధర

మద్రాసు ప్రభుత్వానికి ఢిల్లీ సూచన

మద్రాసు అగస్టు 25—

వంచదారకర చెరుకుపంటను అరికట్టడానికి తీసుకొనవలసిన చర్యలను సూచించవలసిందని మద్రాసు ప్రభుత్వం ఢిల్లీగాంవ్యా కేంద్రప్రభుత్వానికి తెలియజేసిన వర్తమానానికి సమాధానం వచ్చిందని పందదార చెరుకు ధరను సక్రమంగా వుండడానికి పైన్నైన చర్యలు తీసుకోవలసిందని ఇండియా ప్రభుత్వం సూచించినట్లు తెలుస్తున్నది

కొత్త చెరుకు పంటను ఫ్యాక్టరీలు సాధ్యమైనంతవరకు ఉపయోగించుకొనడానికి వీలుగా చెరుకు గానుగ ఆడే సీజన్ను ఒకనెల పొడిగింపు చేయాలనికూడా కేంద్రం సూచించింది

ఈ సూచనలకు అనుగుణంగా తగుచర్యలు తీసుకోవాలని మద్రాసుప్రభుత్వం ఆలోచిస్తున్నది

పంచదార చెరుకుధరలకు తగ్గించ చేయడానికి తీసుకోవలసిన చర్యలనుగురించి వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ బి షెట్టి చెరుకుఉత్పత్తిదారులతో సమాలోచనలు జరుపుతున్నారు

శ్రీ జి వి సుందరరెడ్డిగారి నాయకత్వం కింద కొందరు చెరుకు ఉత్పత్తిదారులు వ్యవసాయ శాఖ మంత్రిని కలుసుకున్నారు

రేవెల అగస్టు 21—

స్వాతంత్ర్యోత్సవ సందర్భంగా ఆరెస్టు చెయ్యబడ 41 మంది ఖైదీ శిక్షలపై విడుదల చెయ్యబడారు

(4 వ పేజీ తరువాయి)

ప్లేడింగు పొడకు కలిపితే ఈ వ్యాధి గ్రామాలందరికీ రాకుండా నివారించవచ్చు

కలరా టైఫాయిడ్ ప్లేగ్ మశూచి మన దేశంలో అధికంగా వ్యాపిస్తూ వుంటుండటంవల్ల మన దేశమునుంచి విదేశాలకు వెళ్ళవలసివస్తే ఇంజెక్షనులు వేసుకుంటేనేగాని దేశం దాటడానికి వీలు లేదు ఇది మన కవమానకరమైన విషయంకాదా

నవ నవోజ్జ్వల మహోజ్జ్వల రామాయణ మహాగాథ

అశోకా ఫిలింస్ వారి

వాలిసుగ్రీవ

అనుమాన నటనటీ సమ్మేళనం - అమరగాన మాధుర్యం
ఆంధ్రుల కథిమాన చిత్రరాజం - అతి త్వరలో విడుదల

నటవర్గం:
ఎస్ వరలక్ష్మి జి వరలక్ష్మి సి యస్ ఆర్ - రాజారావు నాయుడు - ఎ వి సుబ్బారావు ...
డైరెక్షన్ జంపన | కెమెరా శ్రీధర్ | స్టూడియో నెప్ట్యూన్
ప్రొడ్యూసర్ ప్రగళ్ళపాటి వెంకట్రాజు

వివరాలకు: అశోకా ఫిలిమ్స్ ట్రస్ట్, 7, కృష్ణరావునాయుడు స్ట్రీట్, మద్రాస్ 17
డిస్ట్రిబ్యూటర్సు: ఆంధ్రా - రాయలసీమ - చిత్తూరు - ఒరిస్సాలకు
గోకుల్ కృష్ణా ఫిలిమ్స్ కంపెనీ - విజయవాడ

కుటుంబ అనురాగముల చిత్రము
ఈ చలనచిత్ర నాటకము చూచినమీదట
మీరు యిప్పటివలె నుండరు
ఫేమస్ పిక్చర్సు
బారీ బెహన్ (హిందీ)
సురయ్య, రెహమాన్, వుల్లాస్, గీతాబాలి నటించినది
త్వరలో

హైద్రాబాదు	దీపక్ మహల్
బెంగుళూరు	ప్రభాత్
విజయవాడ	మారుతి
కాకినాడ	పూర్ణ
మైసూరు	ప్రభ

మద్రాసులో ఇంకా అనేక ఇతర కేంద్రాలలో
తెదికై నిరీక్షింపుడు
డిస్ట్రిబ్యూటర్లు —
ఫేమస్ పిక్చర్సు
టెలిగ్రాం ఫేమస్ ఫిలిమ్స్. ఫోను 2663.

భారతదేశ స్వతంత్ర పౌరులారా
మీరు పరీక్షకు గురియైయున్నారు
రాజకమాల్ కళామందిర్
"నమ్నాడు" (తమిళం)
పాట యం యల్ వసంతకుమారి
"అప్నాదేశ్" (హిందీ)
అన్నిచోట్ల దేశభక్తి పరాయణుల హృదయముల
నిప్పుడు ఆకర్షించుచున్నది
డిస్ట్రిబ్యూటర్లు
ది అలంకార్ చిత్రా లిమిటెడ్
బెంగుళూరు - 2
టెలిగ్రామ్: ALANKAR ఫోన్ 2663

శ్రీ వెంకటేశ్వర మర్కంటైల్ చిట్ ఫండు (రిజిస్టర్డు)

ఇంగా పంతులుగారు—రాజమండ్రి

సంపాదించిన సొమ్మును దాచిపెట్టుకొనే విధానం తెలియకనే యిందరెందరో హీనమైన జీవితాంతం దుఃఖంలో పడుతున్నారు అట్టి కష్టాలు రాకుండా చేయుటకై మా చిట్ ఫండు యొక్క ఆశయం ప్రధానంగా మా పూర్వమున స్థాపించిన నమ్మకమైన మా ఫండు అభిమానంతో దయచేయండి—

ఇట్లు,
స్వతంత్రాభివందనములతో ఏడిద రామచంద్రమూర్తి

వివిధ సంస్థానాల స్థితిగతులు

సర్దార్ పటేల్‌తో శ్రీ వి పి మీనన్ చర్చ

బొంబాయి ఆగస్టు 25—

ఇండియా ప్రభుత్వం సంస్థాన శాఖ సలహాదారు శ్రీ వి పి మీనన్ నేడు కూడా సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను కలుసుకొని పెక్కు విషయాలపై చర్చ సాగించారు

కూచ్‌బిహార్ త్రిపుర సంస్థానాల సమ్మేళనం గురించి నేడు కూడా చర్చలు జరుగుతూ వుంటాయని భావించబడుతున్నది

శ్రీ మీనన్ నిన్న పటేల్‌ను కలుసుకొన్నప్పుడు వింధ్య ప్రదేశ్ సంస్థాన యూనియన్ల ముఖ్యంగా రాజస్థాన్‌లోని రాజుల పరిస్థితుల గురించి చర్చించారని తెలుస్తున్నది

ఇండియా ప్రభుత్వం విదేశ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు ఈ విషయం పర్ల చేసి చర్చ జరుపుకొన్నారు అనంతరం ఢిల్లీ పయనమై వెళ్ళారు

కలకత్తాలో సోదా

ఒక యింటిలో 25 బాంబులు, 1,500 తూటాలు పట్టుబడినవట

కలకత్తా ఆగస్టు 25—

మధ్య కలకత్తాలో పోలీసులు నేడు ఉదయం ఒక యింటిని సోదాచెయ్యగా 25 బాంబులు 1500 రివాల్వర్ మరతుపాకి తూటాలు దొరికినవి

దొంగ రేషన్‌కార్డులు అచ్చువేసే సందర్భంలో సోదా చెయ్యగా ఈ మందుగుండు సామగ్రి బైట పడింది

ఆ యింటిలో పురుషులు వినా ఎవ్వరూ నివసించలేదు పోలీసులు వచ్చేలోగా వారు పారిపోయినారట

డాక్టర్ లోహియా రష్యా ప్రయాణం

లక్నో ఆగస్టు 24—

స్టాక్‌హోంలో జరుగుచుండిన ప్రజా ప్రతినిధుల కాంగ్రెస్ ముగింపుకాగానే ఇండియాలోని పరిస్థితులు అనువుగావుంటే తాను మాస్కోకు కూడా వెళ్ళి రాగలనని సోషలిస్టు నాయకుడు డాక్టర్ లోహియా నేడు తెలియజేశారు ఆగస్టు 26 వ తేదీన ఢిల్లీనుంచి విమాన మీద బయలుదేరి స్వీడెన్ వెడుతున్నారు

బొంబాయి ఆగస్టు 23—

ఇండియా జాతీయ ఆదాయం ఉపసంఘ సభ్యుడు డాక్టర్ వి కె ఆర్ వి రావు నేడు విమానంలో బొంబాయినుండి లండనుకు పయనమైవెళ్లారు కేంబ్రిడ్జిలో ఆగస్టు 29 వ తేదీన జరిగే జాతీయ ఆదాయ విషయాల అంతర్జాతీయ సభాసమ్మేళనంలో ఆయన పాల్గొంటారు ఈ సమావేశంలో వివిధ దేశాలనుంచి 80 మంది ప్రతినిధులు పాల్గొని జాతీయ ఆదాయ సమస్యలను గురించి చర్చిస్తారు ఈ సమావేశంలో ముగిసిన పిమ్మట పారిస్ వెళ్లి వ్యవహారాలలో పాల్గొనడంకోసం డాక్టర్ రావ్ ఫారెంలో వెళతారు

సర్ రామమూర్తిగారు

మద్రాసు ఆగస్టు 26—

ఇటీవలనే ఢిల్లీ వెళ్ళిన ఆంధ్ర రాయబారవర్గం నాయకుడు సర్ గొంటి వెంకటరామమూర్తిగారు ఢిల్లీనుంచి నేటి సాయంకాలం విమానంలో చెన్నపురి తిరిగివచ్చారు

కాశిం రజ్వీ కేసు:

ముద్దాయి మునీంఖాన్ వివరించిన హత్యోదంతం

స్పెషల్ ట్రిబ్యునల్‌కు గులాం అజ్ఞానీ నివేదన

హైదరాబాద్ ఆగస్టు 25—

షోయెబుల్లా హత్య సందర్భంగా స్పెషల్ ట్రిబ్యునల్ జరుపుతున్న విచారణలో మిస్టర్ గులాం అజ్ఞానీ అనే పోలీసు కానిస్టేబిల్ నేడు సాక్ష్యమిస్తూ రెండవ ముద్దాయి మిస్టర్ మునీంఖాన్ తనకు వెల్లడించిన హత్యోదంతాన్ని వివరించాడు

విప్లవానంతరం తనను విడుదలచేసిన మరువాడు అఫ్సర్ అఫీసు గృహానికి వెళ్ళానని కిందటి సంవత్సరం రంజాన్ పండుగ చివరి శుక్రవారం నాడు చప్పల్‌బజార్ మసీదులో ఒక బాలుని చెందివున్నవాయంచి హింసించింది అబ్దుల్ మునీంఖాన్ అని రజాకార్ వర్గాలకు బయలుదేరిన గుంపులను అఫీసు తెలియజేశాడని గులాం అజ్ఞానీ నేడు సాక్ష్యమిస్తూ చెప్పాడు

హంతకులను గుర్తువట్టే నిమిత్తం పోలీసు అధికారులు జరిపిన పెరేడ్ సందర్భంగా తనను ఎన్నుకొన్నారని కోర్టువారికి తెలియజేశాడు

నేను చెప్పిన వృత్తాంతాన్ని అఫీస్ ఆలకించి ఈ విషయంలో తీసుకొనవలసిన చర్యను సయ్యద్ కాశిం రజ్వీనుంచి తెలుసుకోవాలని తనతో చెప్పినాడని వెల్లడించాడు

ఆరోజు సాయంకాలమే అబ్దుల్ మునీంఖాన్‌ను కలుసుకొన్నానని "షోయెబుల్లాను హత్యచేసింది నిజమేనని బయలుదేరిన వదంతి" సత్యమేనా అని నేను అడుగగా "షోయెబుల్లాను హత్య యొనరించింది నేనేనని వెల్లడించబడిన విషయం నిజమే" అని అతడు ఎదురుత్తరం చెప్పాడని తెలియజేశాడు

తనకా సంగతి తెలియదని వెల్లడించి "పి వార్డ్ మజ్లిస్ మత సంబంధాలవర్గం అధ్యక్షుడైన తనకు చెప్పకుండా హత్యాకాండ ఎలాజరిపావని తాను ప్రశ్నించానని సాక్షి చెప్పాడు

అజ్ఞానీ ప్రశ్నకు మునీంఖాన్ యిలా సమాధానమిచ్చాడు:

"అఫీస్ గృహానికి నేను వెళ్ళినప్పుడు అజ్ఞానీ పంపినట్లయితే మీరు లోపలికిరావచ్చు అని నాకొకడు స్వాగతమిచ్చాడు అందుచేత నీకివిషయాలన్ని తెలుసనుకొన్నాను"

హత్యాకాండ సాగించడానికి మునీంఖాన్‌ను తాను ఎన్నుకోలేదని సాక్షి గులాం అజ్ఞానీ వక్కాణించాడు హత్యకు కొద్దిరోజులపూర్వం తన్వీర్ ఇజాఫ్ మజ్లిస్ కార్యాలయంలో అఫీస్ షోయెబుల్లాను తుద ముట్టించడానికి వేసిన ప్లానును వివరించాడని అప్పుడు అఫీస్‌కు తనకు అభిప్రాయ భేదాలు వచ్చినవని మునీంఖాన్‌కు తాను తెలియజేసినట్లు సాక్షి చెప్పారు

అఫీస్‌కు ఆనాడు జరిగిన సంభాషణను వివరిస్తూ "ఏ వార్డు రజాకార్ల దుర్భరాలు ఎందుకు పనికిరావు" అని అఫీస్ ఎత్తిపొడవగా హైకమాండ్ ఆజ్ఞలను శిరసావహించడంలో ప్రాణాలైనా అర్పించే ఒకవర్గం తన కింద కలదని తాను సమాధానమిచ్చి ఉదాహరణగా మునీంఖాన్ మరికొందరు పేర్లు చెప్పానని అజ్ఞానీ అన్నాడు

అంతే షోయెబుల్లాను చంపడానికి వారిలో ఎవ్వరినీ వదలవని హెచ్చరించానని కూడా పేర్కొన్నాడు

తాను మునీంఖాన్‌ను మారింతగా ముసీం త్రెక్షరి అని అతని ద్వారా హైకమాండ్ తరుపున అమలు జరిపించగలననే ధైర్యం కొద్దీ అఫీస్ మునీంఖాన్‌ను హత్యాకాండ జరపటానికి ఎన్నుకొనివుండ వచ్చునని అన్నాడు

హత్యకు సంబంధించిన విషయాలు ఎవరికీ బైట పెట్టనని అఫీస్ ముందు తనవద్దనుంచి ప్రమాణం గైకొన్నాడని పిమ్మట ఒక పిస్టల్ తనకిచ్చి మొషిన్‌రజా (మూడవ ముద్దాయి) అనే ఒక రజాకార్‌ను తనకు పరిచయం చేశాడని హత్యోదంతాన్ని వెల్లడించిన సందర్భంలో మునీంఖాన్ తెలియజేశాడని సాక్షి అన్నారు మునీంఖాన్ యింకా క్రిందివిధంగా వివరించాడని చెప్పాడు:—

"పిస్టల్ నాచేతికిచ్చిన రెండు మూడు రోజుల వరకు అదనుకోసం చూస్తూవచ్చాను

"హత్య జరిగినరాత్రి కాచిగూడా స్టేషన్‌నుంచి వస్తున్న ఇస్ముద్దీన్ అనే పిల్లవాని కూడా నావెంట తీసుకొని వెళ్ళాను (అప్పుడతడు పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడట) మేమంతా చౌరస్తావద్ద మాటువేశాము రాత్రి షోయెబుల్లా తన పత్రికా కార్యాలయంలో పని ముగించుకొని తన బావమరిది ఇస్మాయిల్ ఖాన్‌తో తిరిగి వస్తున్నాడు మేము వారిని ముట్టడించాము

నేను షోయెబుల్లాపై పిస్టల్ పేల్చాను మొషిన్‌రజా పారిపోయాడు అతడి కత్తితో ఇస్ముద్దీన్ ఇస్మాయిల్ ఖాన్‌పై పడ్డాడు నా పిస్టల్ దెబ్బకు గురికే షోయెబుల్లా కిందపడ్డాడు కాని నా కుడిచేతిని గట్టిగా పట్టుకొన్నాడు ఇస్ముద్దీ షోయెబుల్లా చేతులను నరికివేశాడు

"ఈ కంపులాటలో నా కుడికాలు మడిమకు గాయం తగిలింది

"అనంతరం మేము అఫీస్ ఇంటికి వెళ్లాము అతనికి పిస్టల్ ఇచ్చివేశాము"

విడుదల నంతరం ఒకరోజు సాయంకాలం అజ్ఞానీ అఫీస్‌ను కలుసుకున్నప్పుడు మునీంఖాన్ ఇస్ముద్దీలను అలంపూర్‌కు పంపివేయాలని కాశిం రజ్వీ ఆదేశించినట్లుగా సాక్షి వెల్లడించాడు

డిఫెన్సు తరపు న్యాయవాదుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ షోయెబుల్లాను హత్యచేసింది చప్పల్ బజార్ మసీదులో ఒక పిల్లవానిని బాధించింది తానేనని మునీంఖాన్ ఒప్పుకొన్నాడని పేర్కొన్నాడు

మునీంఖాన్ కుడికాలు మడిమ గాయపడి వుండటం తాను చూచి "ఎందుకు గాయం తగిలింది" అని ప్రశ్నించగా షోయెబుల్లాను హత్య చేసినపుడు ఆ కొట్లాటలో దెబ్బతిన్నానని అతడే చెప్పినాడని అన్నాడు

మరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ షోయెబుల్లా హత్య చేయబడకపూర్వం తాను నమ్మనే లేదని అందుచేతనే షోయెబుల్లావద్ద పనిచేస్తున్న తన సోదరుడికి హత్యాప్రయత్నాల సంగతే చెప్ప లేదని సాక్షి అన్నాడు అంతేకాక మజ్లిస్ రహస్యాలు ఎవరికీ చెప్పేవారము కాదని కూడా నుడివాడు

అనంతరం శ్రీ రామశంకరప్రసాద్ (ప్రస్తుతం ఈయన హైదరాబాద్ ప్రభుత్వం హోంశాఖ సహాయ కార్యదర్శి గడచిన ఆగస్టులో హైదరాబాద్‌లో సిటీ మేజిస్ట్రేటుగా పనిచేశారు) సాక్ష్యం తీసుకోబడింది

ముద్దాయిలను గుర్తువట్టే నిమిత్తం తన ఆధ్వర్యాన జరిగిన పెరేడ్‌గురించి రెండవ ముద్దాయి మునీంఖాన్ తనంతటతాను తప్పును ఒప్పుకొంటూ యిచ్చిన వాఙ్మూలం గురించి వివరాలను తెలియజేశారు

ఈయన క్రాస్‌పరీక్ష పూర్తికాకముందే నేటికి విచారణ ముగించబడింది

ఒరిస్సా ఆంధ్రులు

నాల్గవ తరగతినుంచి ప్రాంతీయభాష అభ్యసించాలట

విద్యాశాఖామంత్రి ప్రకటన

కటక్ ఆగస్టు 24—

ఒరిస్సా విద్యాశాఖామంత్రి పండిట్ లింగరాజ్ మిశ్రా నేడిక్కడ మాట్లాడుతూ ఏకభాషా రాష్ట్రంగావున్న ఒరిస్సావంటి రాష్ట్రంలో ఒకటి కంటే హెచ్చు ప్రాంతీయ భాషలు వుండటానికి అవకాశం లేదని అన్నారు

ఒరిస్సా జనాభా కోటి 47 లక్షలని ఒరిస్సాలో మూడు లక్షలమంది ఆంధ్రులు వున్నారని మిగిలిన మైనారిటీలుకూడా చాల తక్కువ అని కూడా అన్నారు

వివిధ రాష్ట్రాలలో భాషల రీత్యా మైనారిటీగా వున్నవారి విషయంలో ఈ ఏడాది న్యూఢిల్లీ విద్యాశాఖామంత్రుల సమావేశం చేసిన తీర్మానాన్ని వివరిస్తూ పండిట్ లింగరాజ్ పై ప్రకటన చేశారు

దక్షిణ ఒరిస్సాలోని గుణుపూరు జయపురం వంటి ప్రాంతాలలోని సెకండరీ స్కూళ్లలో మొత్తం విద్యార్థులలో మూడవవంతు మంది అన్యభాషావారున్నంతే (న్యూఢిల్లీ తీర్మాన ప్రకారం) వారి మాతృభాషలోనే సెకండరీ విద్యాబోధనకు మేము అవకాశం కలిగించవలసి వుంటుందని వీరికి చెందిన ప్రత్యేక పాఠశాలలను ప్రభుత్వం రికగ్నైజ్ చేసి గ్రాంటులు యివ్వవలసి వుంటుందని వివరించారు అదిగాక వారు మాతృభాషతోపాటు ప్రాంతీయ భాషనుకూడా నిర్బంధంగా నేర్చుకొనక తప్పదని ఎందువల్లనంటే వారు ఆ రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగాలు చేయాలన్నా వర్తక వాణిజ్యం చేసుకోవాలన్నా ఆ రాష్ట్రభాషను తెలుసుకొనవలసి వుంటుందని తెలియజేశారు

ఒక ప్రాథమిక పాఠశాలలో కనీసం 40 మంది విద్యార్థులు అన్య భాషా ప్రాంతీయులుంటే ఆ విద్యార్థులకు మాతృభాషలోనే విద్యాభ్యాసం జరగవలసివుంటుందని ఒరిస్సాలో ఈ సంఖ్య ప్రస్తుతము ముఖ్యంగా వున్నదని, వీరిని సంతృప్తిగా పెంచాలా లేదా అనేవిషయాన్ని గురించి ప్రభుత్వం ప్రస్తుతం ఆలోచిస్తున్నదని పేర్కొన్నారు

ఈ విషయంలో నాల్గవ తరగతి లోనే ప్రాంతీయభాష అభ్యసించ చేయడం జరుగుతుందని సెకండరీ పాఠశాలలో అంటే ఆరవతరగతినుంచి ఈ భాషను అర్థం చేసుకొనగలిగి దానిలో విద్యాభ్యాసం కొనసాగించగలగడానికి సమర్థతను కలుగజేయడమే దీని ఆశయమని కూడా వివరించారు

ఒక విలేఖరి ప్రశ్నకు శ్రీమిశ్రా సమాధానమిస్తూ విశ్వవిద్యాలయాల ప్రాంతీయాధికారాలు ప్రస్తుతంవలెనే వుండగలవని ఒక రాష్ట్రంలోని సంస్థ మరొకరాష్ట్రంలోని విశ్వ విద్యాలయానికి అనుబంధం కావడమనే సమస్య జరగదనికూడా అన్నారు

మద్రాసు-విజయవాడ రైల్వే ప్రయాణం

గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రత్యేక ఏర్పాటు

మద్రాసు ఆగస్టు 25—

మద్రాసు విజయవాడ నాగపూర్ ప్రయాణీకుల సౌకర్యార్థం గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో రెండు మూడవ తరగతిపెట్టెలను ఎమ్ ఎస్ ఎమ్ రైల్వేవారు ఏర్పాటుచేశారు మద్రాసు విజయవాడ మధ్య ఏర్పాటుచేయబడిన మూడవ తరగతి పెట్టెలో 167 మంది ప్రయాణం చేయడానికి అవకాశం వుంటుంది

ఇరాన్‌వాసుల నమోదుగడువు

న్యూఢిల్లీ ఆగస్టు 25—

తమపేర్లు నమోదుచేయించుకోకుండా ఇంకా ఇండియాలోగల ఇరాన్‌వాసులకు నమోదుచేసుకొనేగడువు నవంబర్ 15వ తేదివరకు పొడిగించబడినట్లు నేడు ఇండియాప్రభుత్వం హోంశాఖ ప్రకటించింది

"హిందూ నామా"

నిజాం ప్రజానాయకులు సమర్పించిన స్వాతంత్ర్యోత్సవ సంచిక

హైదరాబాదు ఆగస్టు 24—

స్వతంత్ర భారత ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో హైదరాబాదు ప్రజా నాయకులు తయారుచేసిన "హిందూ నామా" అనే పుస్తకం చాలా ఆకర్షణీయంగనూ పొగడదగినదిగానూ వున్నదని ప్రధాని పండిట్ నెహ్రూ చెప్పారు

ఇండియా గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి ప్రధాని పండిట్ నెహ్రూ సర్దార్ పటేల్ మౌలానా ఆజాద్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌గార్లకు ఈ పుస్తకం అంకితం చేయబడింది

దీనిని తయారుచేయడానికి ఏర్పడిన కోడుగా స్వామి రామానందతీర్థ శ్రీ బూరుల రామకృష్ణారావు మిర్జా అబ్దుల్ హస్సన్ సయ్యద్ అలీ పండిట్ వంజాయి పండిట్ ఆ రామాచారగార్లు ఉన్నారు

మైనారిటీ వర్గాల సంస్కృతి రక్షణ

విద్యా శాఖామంత్రుల నిర్ణయ ప్రాధాన్యం వివరణ

కలకత్తా ఆగస్టు 25—

ఇటీవల ఢిల్లీలో విద్యాశాఖామంత్రులు చేసిన నిర్ణయంవల్ల అన్నిరాష్ట్రాలలోని మైనారిటీవర్గాలకు చెందిన విద్యార్థులు ప్రాథమిక విద్యాలయాలలోనే గాకుండా సెకండరీ విద్యాలయాలలో కూడా మాతృభాషలో విద్య నభ్యసించడానికి అవకాశం చేకూరిందని పశ్చిమ బెంగాల్ విద్యాశాఖామంత్రి రాయ్ హరేంద్రనాథ్ చౌధురి నేడు పత్రికావిలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు

వివిధభాషలకు చెందిన అనేకజాతులమధ్య సామరస్యాభివృద్ధికి దోహదమివ్వగలదని కూడా అన్నారు

ఇది చారిత్రాత్మకమైన నిర్ణయంకాగలదని మైనారిటీల సంస్కృతి రక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వబడిన రాజ్యాంగ విధాన రీతి మూలాశయ ప్రకారమే ఈ నిర్ణయం జరిగిందని కూడా శ్రీ చౌధురి అన్నారు

డాక్టర్ రాధాకృష్ణన్

న్యూఢిల్లీ ఆగస్టు 25—

మాస్కోలో ఇండియా రాయబారిగా నియమింపబడ్డ డాక్టర్ రాధాకృష్ణన్ నేటి ఉదయం విమానంలో బొంబాయికి బయలుదేరారు మాస్కోకు వెళ్ళే ముందు ఆయన లండన్‌ను సందర్శించగలరని తెలుస్తున్నది 1949 సెప్టెంబరు రెండవ తేదీకి ఆయన మాస్కోకు వెళ్ళి రష్యాలో ఇండియా రాయబారి పదవిని స్వీకరించగలరని తెలుస్తున్నది

విశ్వవిద్యాలయాల కమిషన్ నివేదిక

ప్రధాని నెహ్రూ, విద్యామంత్రి ఆజాద్‌కు సమర్పణ

న్యూఢిల్లీ ఆగస్టు 25—

విశ్వవిద్యాలయాల కమిషన్ తన నివేదికను నిన్న ఇండియా ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి మౌలానా ఆజాద్‌కు కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ అందజేశారు

ఈ నివేదికను విద్యామంత్రికి అందచేస్తూ ఇది ఏకగ్రీవమైన నివేదిక అని అనుకున్నదానికంటె చాలా త్వరగానే తమ నివేదికను ప్రభుత్వానికి అందచేయగలిగినందుకు తాము ఎంతో సంతోషిస్తున్నామని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు

ఏకగ్రీవమైన నివేదికను అందచేయగలిగినందుకు కమిషన్ సభ్యులను మౌలానా ఆజాద్ అభినందించారు

ఈ నివేదికలోని సిఫారసులను సాధ్యమైనంత త్వరలో పూర్తిగా అమలు జరపడానికి ప్రభుత్వం ప్రయత్నించగలదని మౌలానా ఆజాద్ హామీ ఇచ్చారు

అనంతరం ఈ కమిషన్ సభ్యులందరు ప్రధాని నెహ్రూను సందర్శించి ఆయనకు కూడా తమ నివేదిక ప్రతిని అందజేశారు

కమ్యూనిస్టుపార్టీపై ఆంక్షరద్దు సమస్య

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సలహానివ్వడానికి ఢిల్లీ వైముఖ్యం

మద్రాసు ఆగస్టు 24—

కొంతకాలనుంచి విధ్వంసకమైన కార్యక్రమాన్ని అనుసరించి హింసా చర్యలకు ఒడిగట్టుతూ దేశంలో కల్లోలం రేకెత్తించడానికి ప్రయత్నిస్తున్న కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించవలసిందిగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వం సలహా నివ్వజాలదని ఇండియా ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి శ్రీ హెచ్ వి ఆర్ అయ్యంగార్ శ్రీ ఎ కె పిళ్లెకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు

ఇటీవల మద్రాసులోజరిగిన పౌరస్వాతంత్ర్య మహాసభకు శ్రీ ఎ కె పిళ్లెగారు అహ్వానసంఘాధ్యక్షుడు త్వరలో జరుగనున్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో అది పోటీ చేయడానికి వీలుగా కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగించవలసిందిగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సలహా నివ్వవలసిందిగా కోరుతూ ప్రధాని పండిట్ నెహ్రూకు ఇటీవల శ్రీ ఎ కె పిళ్లె ఒక లేఖ వ్రాశారు

ఇందుకు సమాధానమిస్తూ పైవిధంగా ఇండియా ప్రభుత్వహోంశాఖాకార్యదర్శి శ్రీ హెచ్ వి ఆర్ అయ్యంగార్ వ్రాశారు ఆ లేఖలో శ్రీ అయ్యంగార్ ఇంకా ఇలా పేర్కొన్నారు

"కమ్యూనిస్టుపార్టీపై నిషేధాన్ని ప్రకటించింది పశ్చిమబెంగాల్ ప్రభుత్వమే కనుక ఆ నిషేధాన్ని తొలగించవలెనో లేదో నిర్ణయించుకోవలసింది ఆ రాష్ట్రప్రభుత్వమే ఇండియా ప్రభుత్వం కేవలం సలహా మాత్రమే యివ్వగలదు ప్రజాస్వామిక మార్గాలద్వారా రాజ్యాంగవిధానానికి లోబడి ఎన్నికల ద్వారా లక్ష్యసాధనకై కృషిచేయాలని అభిప్రాయానికి కమ్యూనిస్టులు వచ్చినట్లు సూచనగానైనా తెలిస్తే ఈ విషయమై సలహా యివ్వడానికి ఇండియా ప్రభుత్వం సిద్ధపడేదే నిజానికి కమ్యూనిస్టుపార్టీలో ఇటువంటి గోచరించినయెడల పశ్చిమబెంగాల్ ప్రభుత్వమే స్వయంగా నిషేధాన్ని తొలగించివుండేది

దురదృష్టవశాత్తు దేశాన్ని అస్తవ్యస్తం చేయాలనే తలంపుతో హింసావిధానాన్ని అవలంబిస్తు విధ్వంసకచర్యలకు అది ఒడిగట్టుతున్నది కాగా ఇటువంటి పరిస్థితులలో కమ్యూనిస్టుపార్టీపై నిషేధాన్ని తొలగించవలసిందిగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వం సలహానివ్వజాలదు

కమ్యూనిస్టుపార్టీ లక్ష్యం అది అనుసరిస్తున్న విధానం మీకు పూర్తిగా తెలిసినంతవరకు ఆ పార్టీపై నిషేధం తొలగింపు మీరు సూచించినట్లుగా ఉండదని ఇండియా ప్రభుత్వం విశ్వసిస్తున్నది"

విద్యార్థులలో కమ్యూనిస్టుపార్టీ విషప్రచారం

మంత్రి శ్రీ మాధవమీనన్ వివరణ

మద్రాసు ఆగస్టు 26—

"రహస్యంగా లౌక్యంగా నిగూఢ ప్రచారం ద్వారా విద్యార్థులలో కమపార్టీపై ఆసక్తి కలిగించి వారిని కమపార్టీ కార్యక్రమనిర్వహణకు వినియోగించుకోవడానికిగాను కమ్యూనిస్టులకు ఒక నిశ్చిత కార్యక్రమం కలదని మద్రాసుప్రభుత్వానికి తగు సాక్ష్యం దొరికింది" అని నేడు పత్రికా విలేకరులతో మద్రాసుమంత్రి శ్రీ కె మాధవమీనన్ అన్నారు

సాధారణంగా విద్యార్థులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోరాదని ఒకవేళ అట్టి చర్యలు తీసుకొనవలసి సంభవిస్తే ఆ విద్యార్థుల తల్లి తండ్రులు అందుకు బాధ్యత వహించగలరని కమ్యూనిస్టుల అభిప్రాయమని వివరిస్తూ "కమ్యూనిస్టుపార్టీ ఇట్టి విశృంఖలచర్యలను అవలంబించడం దురదృష్టకరం" అని మంత్రి శ్రీ మాధవమీనన్ అన్నారు

కమ్యూనిస్టుల చర్యలను నిరోధించడానికి ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసికొనవలెనని ప్రశ్నించగా జాగ్రత్తగా మెలగవలసిందని పత్రికలద్వారా విద్యార్థులను వినతిచేయడమే సముచితమైన మార్గమని మంత్రి అన్నారు

ఇటీవల చెన్నరాష్ట్రంలో చెదురుగా అక్కడక్కడ జరిగిన సంఘటనలు తిరిగి తన చర్యలు ప్రారంభించడానికి కమ్యూనిస్టుపార్టీ ప్రయత్నిస్తున్నదనడానికి నిదర్శనాలేనని కూడా మంత్రి అన్నారు

కృష్ణాజిల్లాలో శాంత పరిస్థితులు

మద్రాసు ఆగస్టు 26—

మద్రాసు ప్రభుత్వానికి వచ్చిన రిపోర్టులనుబట్టి గత 20 రోజులుగా కృష్ణాజిల్లా పరిస్థితి మామూలు స్థితికివచ్చిందని తెలుస్తున్నదని మంత్రి శ్రీ మాధవమీనన్‌గారు నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు

పశ్చిమ బెంగాలు ఎన్నికలు

వెనుకటి నిర్ణయాన్ని ధ్రువీకరిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం

రాష్ట్రాలలో రాష్ట్రపతి పర్యటన సంభవమట

న్యూఢిల్లీ, ఆగస్టు 25—

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ నేడు కొద్దిసేపు మాత్రమే సమావేశం జరిపింది

పశ్చిమ బెంగాల్ పరిస్థితి, శాసనసభాధిక మంత్రి వర్గం ఏర్పరచడం ఎన్నికలు జరపడంవిషయమై అక్కడి కాంగ్రెస్‌వర్గం అభిప్రాయాలను నేటి సమావేశంలో సమీక్షించినట్లు తెలుస్తున్నది ఈ విషయాలపై లోగడతాము చేసిన నిర్ణయాన్ని ఆమోదించడానికే వర్కింగ్ కమిటీ నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

ఎన్నికలకు సర్వసన్నాహాలు చెయ్యవలసిందిగా పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ సంఘం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించబడినట్లు తెలియవచ్చింది

పశ్చిమబెంగాల్ పరిస్థితిపై ఆ రాష్ట్ర ప్రధాని డాక్టర్ బి సి రాయ్‌తో సమాలోచించడానికి సెప్టెంబర్‌లో సాధ్యంకాగలదు కాబట్టి వర్కింగ్ కమిటీ తిరిగి సెప్టెంబర్ మాసమధ్యంలో సమావేశం కావచ్చునని తెలుస్తున్నది.

మైసూరుకు ప్రత్యేకంగా రాష్ట్ర కాంగ్రెస్ సంఘం నిర్మించబడాలా అనే విషయంపైకూడా చర్చించి ప్రస్తుతానికిది అవసరంలేదని నిర్ణయించడమైనది ప్రస్తుతం మైసూరు యిప్పుడు కర్నాటక రాష్ట్ర కాంగ్రెస్ సంఘం జూరిస్‌డిక్షన్‌కింద వున్నది. పార్లమెంటరీ కార్యక్రమాలకు సంబంధించినంతవరకు మైసూరు కాంగ్రెస్‌కు స్వయం నిర్ణయాధికారం వుండవచ్చునని వర్కింగ్‌కమిటీ భావించింది

కాంగ్రెస్‌వ్యవస్థ ఆర్థిక స్థితిగతులు గురించి కూడా చర్చించబడినవి కాంగ్రెస్‌కు విరాళాలు సేకరించే నిమిత్తం రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రాలలో పర్యటన ప్రారంభించవచ్చునని తెలుస్తున్నది

"రాయలసీమ ఫేమస్ నర్సరీ"

మీకు పూల ఫలముల (టీవి మామిడి వగైరా) తోటలు పెంచతలచినారా? అట్లయినచో ఈ క్రిందివారితో సంప్రదించండి. మీకు తోటకలకు గ్యారంటీపై సంపగలము

కె. పి. గురెడ్డిపాల్యం — పో. ఓ. కర్నూలు జిల్లా

షరా:—కేటలాగు ఉచితముగా పంపబడును మీరు ఆర్డరు యిచ్చు ధరలో 1/4 భాగం రైల్ చార్జీలో వసూలు చేయబడును

నేషనల్ ఇండియన్

లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్

సర్ రాజేంద్రనాథ్ ముఖర్జీ కె సి ఐ ఇ, కె సి వి ఓ వారివల్ల స్థాపించబడినది.

ప్రాస్పెక్టస్ లేక ఏజన్సీ కావలెను అప్లికేషన్లకు వ్రాయుడు:

మేనేజరు

9 లాల్‌బజారు మర్కంటైల్ బిల్డింగ్స్, కలకత్తా

బెజవాడ ఆఫీసు: బిసెంట్ రోడ్ బెజవాడ మద్రాసు ఆఫీసు: 34 తంబుచెట్టి వీధి జి టి మద్రాసు

టుటికొరిన్ ఆఫీసు: 238 గ్రేట్ కాటన్ రోడ్ టుటికొరిన్

హైదరాబాదు ఆఫీసు: 1101, సుల్తాన్ బజార్ హైదరాబాద్ (దక్కన్)

మధుర ఆఫీసు: వెస్ట్ ఆవణి వీధి మధుర

మెసర్స్ కె రామనన్ అండ్ కో (1916) 228 పూనమల్లి హైరోడ్డు, పి టి మద్రాసు

శుభ వార్త

ఔషధములు, ఆపరేషన్లు, ఇంజక్షనులతో నిమిత్తము లేకుండా సమస్త వ్యాధులు నివారణ గావింపబడును

వివరములు కోరువారు 0-12-0 పోస్టు బిళ్లలు పంపిన ఆశ్రమ నివేదిక పంపబడును

శ్రీ యోగాశ్రమము

(వయా) రేపల్లె :: గుంటూరు జిల్లా

FIRE BRICKS & CLAY

(DALMIA BRAND)

కొలిమి ఇటుకలు ఇందు కుపయోగించు బంకమన్ను

(డాల్మియా బ్రాండ్)

సేవనరీ అండ్ రోటరీ ఫర్నేసులకు

రకము పైన మీకు కోరిన మేరకు సప్లై చేయబడును

VYAPARI LTD. 110-111, ARMENIAN STREET MADRAS-1, PHONE: 2480

ఇవిగో ఇక్కడున్నవి!
క్రొత్త
ఫోర్డు బోనస్ బిల్ట్ ట్రక్కులు
గరిష్ఠకాలంపనిచేసేందుకు
బలిష్ఠతరంగానిర్మింపబడినవి!
49s



జార్జి ఓక్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు మద్రాసు
బ్రాంచిలు: బెంగుళూరు - బెజవాడ - కోయంబత్తూరు - మధుర - ఉదకమండలం
డీలర్లు: * కాలికట్ తలచ్చేరి పి సి ఆటోమోబైల్స్ లిమిటెడ్ * గుంటూరు బెజవాడ మోటార్ స్టోర్స్ * మంగుళూరు మెర్కారా: టి వి పాయ్ అండ్ కో * నెల్లూరు టి ఎస్. ఆటోమోబైల్స్ * త్రివేంద్రం, కొట్టాయం తిరువూర్ ఆర్ ఎస్ ఏ రామకృష్ణ చెట్టియార్ * తిరునెల్వేలి: అరనన్ అండు కో, * తిరుచినాపల్లి, కుంబకోణం, పుదుక్కోట: లారి అండ్ లార్డ్
ప్రత్యేక బస్సు ప్రయాణమునకు [illegible]

యునైటెడ్ ఇండొనీసియా రాజ్యాంగ చట్టం రచన

రిపబ్లికన్, ఫెడ్రలిస్ట్ వర్గాల ప్రతినిధులు హేగ్‌లో సామరస్యపూర్వకంగా పనిచేస్తున్నారట

హేగ్ ఆగస్టు 26—

రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటున్న రిపబ్లికన్, ఫెడరలిస్ట్ ప్రతినిధులు సాధ్యమైనంత త్వరలో, యునైటెడ్ ఇండొనీసియా రిపబ్లిక్ రాజ్యాంగ చట్టం నిశ్చితపాఠాన్ని సిద్ధపరచడాన్ని లక్షిస్తున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది

రాజకీయ సంఘంవారు శేపటినుంచి తమ పని ప్రారంభిస్తారు ఇండొనీసియన్ ప్రతినిధి వర్గాలు రెండూ కూడా ఈ సంఘానికి రాజ్యాంగచట్టం సందర్భంగా తమ సూచనలను పంపగలరు

ఉభయ వర్గాల ప్రతినిధులు కూడానేను ప్రత్యేకంగా చిక్కులు రాగలవని మేము అనుకోవడం లేదు అని అన్నారు

ఒక ప్రత్యేక ఇండొనీసియన్ సంఘం కొంత కాలంనుంచి ఇండొనీసియాకు తాత్కాలిక రాజ్యాంగచట్టం పాఠాన్ని తయారు చెయ్యడానికి పనిచేసింది

రిపబ్లికన్ ఫెడరలిస్ట్ ప్రతినిధి వర్గాలవారు క్రింది విషయాన్ని ఒప్పుకుంటున్నారు:

ఇండొనీసియాలో ఎట్టి ప్రభుత్వానికి సర్వస్వాతంత్ర్య ప్రదానం జరగగలదో డచ్ పార్లమెంటుకు తెలియగలందుకు రాజ్యాంగచట్టం పాఠాన్ని అందచెయ్యాలని డచ్‌వారు కోరడం న్యాయమే"

గత సంవత్సరం సవరించబడిన నెదర్లెండ్స్ రాజ్యాంగచట్టంలో నెదర్లెండ్స్ ఇండొనీసియన్ యూనియన్ నిర్దుష్టంగా పరిపాలించబడగలదనే గ్యారంటీలు వుండాలని పేర్కొనబడింది.

యూనియన్ స్థాపన సందర్భంగా కొన్ని విషయాలపై రిపబ్లికన్‌లకు ఫెడరలిస్టులకు విభిన్న దృక్పధాలు కలవు.

ఇటీవల జోగ్జకార్తా బటేవియాలలో జరిగిన అఖిల ఇండొనీసియన్ సమావేశంలో యూనియన్ స్థాపన సందర్భంగా వివాదాలు పూర్తిగా పరిష్కరించబడలేదు.

అన్నారు మిగిలిన చర్చలు ప్రస్తుతం హేగ్‌లో తిరిగి ప్రారంభించబడ్డాయి రాజకీయ సంఘంలో కూడా వీటిపై చర్చలు జరుగగలవు.

నూతన వ్యవస్థ

మొత్తంమీద యూనియన్ స్థాపన సందర్భంగా ఉభయ ఇండొనీసియన్ ప్రతినిధివర్గాలకు ప్రధానాంశాలపై ఇదివరకే సమాధానం కుదిరింది నెదర్లెండ్స్‌రాణి యూనియన్‌కు నాయకురాలుగా వుండాలనే మాత్రాన్నికూడా ఉభయులు ఏకగ్రీవంగా కోరారు.

రాజ్యాంగచట్టం పాఠంపై డచ్‌వారితో ఒడంబడిక కుదిరిన వెంటనే తమ తమ ఇండొనీసియన్ ప్రాంతాల పరిపాలనా వ్యవహారాలను ప్రారంభించాలని ఉభయ ఇండొనీసియన్ వర్గాలవారు తలపోస్తున్నారు.

రిపబ్లికన్లు, ఫెడరలిస్టులు రిపబ్లిక్ ప్రెసిడెంటును ఎన్నుకోవడం ప్రథమ కర్తవ్యాలలో ఒకటి "వ్యవధి కలిసివచ్చినంతవరకు హేగ్‌లోనే ప్రెసిడెంటును ఎన్నుకోగలము" అని నేడొక రిపబ్లికన్ ప్రతినిధి అన్నారు

ఎన్నుకోబడిన ప్రెసిడెంట్ ముగ్గురు మంత్రులను నియమించగలరు వారు ముగ్గురు కలిసి ఇంకొకయిద్దరిని చేర్చుకొని అంతర్మంత్రివర్గంగా ఏర్పాటు కాగలరు ఈ అయిదుగురు మంత్రులు రక్షణ విదేశ కోశాంగ ఆర్థిక వ్యవహారాల పోర్టు ఫోలియోలను నిర్వహించగలరు

ఆపిమ్మట మిక్కిలి రవాణా సాంఘిక వ్యవహారాలు మున్నగువాటికి ఇతర మంత్రులు నియమించబడగలరు

అంతర్మంత్రివర్గంవారు ఆ శాఖలలో నిర్ణయాలను చేస్తూవుంటారు ప్రధాన మంత్రివర్గం చేసే నిర్ణయాలవలెనే వారి నిర్ణయాలుకూడా బద్ధమైనవిగా చెల్లగలవు

యునైటెడ్ ఇండొనీసియా ప్రెసిడెంట్ మంత్రివర్గం నియమించబడగానే సర్వస్వాతంత్ర్య స్వీకరణకు అది సంసిద్ధమై వుండగలదు

జనరల్ ఎన్నికలు

యునైటెడ్ ఇండొనీసియా స్థాపన సర్వస్వాతంత్ర్య ప్రదానం జరిగిన వెంటనే ఉభయ ఇండొనీసియన్ ప్రతినిధివర్గాలనుంచి వలుగురేసి సభ్యులతో ఒక అసెంబ్లీ స్థాపించబడుతుంది

అవసరమైతే తాత్కాలిక రిపబ్లికన్ పార్లమెంటు సభ్యులతో ఇది విస్తృతం చెయ్యబడుతుంది

జనరల్ ఎన్నికలుజరిగి పార్లమెంటు స్థాపన జరిగేవరకు మంత్రివర్గంవలెనే ఇది అధికారంలో వుండగలదు, సర్వస్వాతంత్ర్యం జరిగిన ఆరు నెలల తరువాత, తొమ్మిదినెలలలోపున జనరల్ ఎన్నికలు జరగగలవు

ఎన్నికలు జరిగేవరకుగల మధ్యకాలంలో యునైటెడ్ రిపబ్లిక్ పరిపాలనలో అనేక సమస్యలు ఉత్పన్నం కాగలవని గుర్తించబడింది కాని రిపబ్లికన్లు, ఫెడరలిస్టులుకూడా ఎన్నికలవరకు ఉభయపక్షాలు సామరస్యంతో వ్యవహారం సాగించుకోగలరని వారికి విశ్వాసంకలదు

యునైటెడ్ రిపబ్లిక్ గురించిన ప్రధాన నిబంధనలను ఉభయ ఇండొనీసియన్ ప్రతినిధి వర్గాలవారు ఇదివరకే తయారు చేసుకున్నారు. విదేశాలతో వాణిజ్యం వల్ల రాగలలాభాలను ఇండొనీసియాలోని వివిధ ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వం మధ్య పంపకం ఫెడరల్‌సైన్యం పోలీసు అసెంబ్లీ మున్నగువాటిని గురించి పత్రాలు తయారు చెయ్యబడ్డాయి

పశ్చిమ బెంగాల్ ప్రెస్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షునికి కలకత్తాలో గురువారంనాడు జరిగిన వ్యవసాయకూలీల మహాసభలో రక్షణకై రాజకీయ ఖైదీలను విడుదలచేసి పౌరస్వాతంత్ర్యాలను పునరుద్ధరించి వయోజనులందరికి ఓటింగ్ అధికారం కల్పించబడాలని తీర్మానించబడింది.

"కాశ్మీర్‌లో రక్షణ సన్నాహాలు సడలించము"

పాకిస్థాన్ ప్రధాని ప్రకటన

లాహోర్ ఆగస్టు 26—

పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ కాశ్మీరును బలవంతంగా ఎవ్వరూ ఆక్రమించుకోడాన్ని పాకిస్థాన్ సహించదనే విషయాన్ని నేడిక్కడ పునరుద్ఘాటించారు

మిస్టర్ లియాకత్ అలీ ఇక్కడ జరిగిన బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ ఏమిజరిగినప్పటికీ పాకిస్థాన్ మాత్రం "ఏవైపునుంచికూడా దురాక్రమణ ప్రమాదంలేదని ప్రస్తవమువరకు" తన రక్షణ సన్నాహాలను ఏ మాత్రం సడలించదని కూడా చెప్పారు

షరియత్ సూత్రాలకు అనుగుణంగానేవి ఏ సంస్కరణలను పాకిస్థాన్ ప్రభుత్వం తలపెట్టదనే హామీనికూడా ఇచ్చారు

సమావేశ ప్రారంభంలో పశ్చిమ పంజాబు ముస్లింలీగు అధ్యక్షులు అబ్దుల్ బారీ ప్రసంగిస్తూవున్నప్పుడు అక్కడ సమావేశమైనవారిలో కొందరు వ్యతిరేక నినాదాలు చేశారు

తన ఉపన్యాసంలో లియాకత్‌అలీ ఇలా చెప్పారని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి తెలియజేస్తున్నారు:—

32 లక్షల కాశ్మీర్ ముస్లింలను వారివారి కర్మంవారిని విడిచిపెట్టలేము శాంతియుతంగా కాశ్మీర్ సమస్య పరిష్కారం కావాలని పాకిస్థాన్ కోరుకుంటున్నది కాశ్మీర్ ముస్లింలకు స్వయం నిర్ణయాధికారం లేకుండా ఎవ్వరూ చేయలేరు కూడా

గత ఏడాదినుంచి పాకిస్థాన్ మిలిటరీ బలం ఎంతో పెరిగిందనికూడా ఆయన వివరించి చెప్పారు

ముస్లింసభ విపరీత లంచగొండితనం

న్యూఢిల్లీ ఆగస్టు 26—

కాశ్మీర్‌లోని పాకిస్థాన్ ఆక్రమిత ప్రాంతాలనుంచి వచ్చిన వార్తావాహినులుబట్టి ముస్లింసభ లంచగొండితనం నానాటికి హెచ్చి దీని అభ్యుదయ వ్యతిరేక దృక్పథం బయటపడుతున్నదని తెలుస్తున్నది

ఇదివరకే అనేకదఫాలు పునర్నిర్మాణంచేయబడిన ఆజాద్ కాశ్మీర్ ముస్లింసభ వర్కింగ్ కమిటీ గత సోమవారంనాడు తన కార్యదర్శి [illegible] బర్తరఫ్ చేయాలనే నిర్ణయంతో మరొక ముఖ్యమైన మార్పు జరుగుతున్నదని తెలుస్తున్నది.

పాకిస్థాన్ ఆక్రమిత ప్రాంతాలలోని కాశ్మీర్ కరణాస్తులు ఈ ముస్లింసభకు వ్యతిరేకంగా మరొక సంస్థను నిర్మాణం చేస్తున్నారని కూడా వార్తలు వస్తున్నవి

కాశ్మీర్ కమిషన్ చర్చలు

శ్రీనగర్ ఆగస్టు 26—

కాశ్మీర్‌కమిషన్ నేను తాలాపేర్పు సమావేశమై దీర్ఘంగా చర్చలు జరిపింది కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి తాను ఇంక అనుసరించవలసిన కార్యక్రమాన్ని నిర్ణయించడానికి దాదాపు మూడున్నర గంటలసేపు సంప్రదించుకొనిపారు

కమిషన్ అనుసరించబోవు విధానాన్నిగురించి వచ్చేవారం ప్రారంభంలోగాని తెలియదట

తల నొప్పులచే దిగ్భ్రమ చెందిన అకౌంటెంటు



క్రుషెన్ మూం హేకువవు పారద్రోం నంతవరకు

కర్మా ఒక యోగ్యమైన అకౌంటెంటు తలనొప్పులబాధచేత తన పనియందు అశక్తుడాయెను తన పని విషయమై పెద్ద ఆక్షేపించింది వందుకు నిజకారణమును అతనికి తెలియజేసెను ప్రతి ఒకయము క్రుషెన్ వాడి చూడుమని అతని పెద్ద మంచి సలహో యిచ్చెను అట్లు వాడుట కారంభించిన రెండు వారములలోనే కర్మా ఒక నవవ్యక్తి అయెను—ఆతురత చురుకుదనము తిరిగివచ్చి తన పనియందు నిపుణుడాయెను ఆరునెలలలోనే తలనొప్పులు పాత కథపలె అంతు ఉన్నత స్థితిని సంపాదించి హెచ్చు జీతమును పొందెను

తలనొప్పులకు కారణం సామాన్యముగా క్రమ తప్పిన కడుపు; అట్టి కడుపులోని మలము మొదలైన మలినములు బద్ధకమై బయటపడక మనకు తెలియకనే విషముగామారి రక్తమును పాడుజేయును ఈ విషమును నివారింపుము

మళ్ళీ ఏర్పడనట్లు ఆపుకొమ్ము—అనంతరము ఎట్టి తొందర పడనక్కరలేదు ఈ రీతినే క్రుషెన్ త్వరగాను నమ్మకంగాను తలనొప్పులను నివారించును దేహమందలి హానికరమైన రసములను వాతరోగములు మొదలైన వ్యాధులను కలుగజేయు రసములను—పారద్రోలి కుదిపరుచుటకు ప్రకృతికి క్రుషెన్ తోడ్పడును ఈనాడే క్రుషెన్ తెచ్చుకొండి మందుల వ్యాపారు లందరివద్దనూ ఎనుపురంగు కార్టనులలో అమ్మబడుచున్నది వెల రూ 1 10



మీరు కూడ ఆ
క్రుషెన్ సేవనానుభవము పొందుడు

యాన్ మర్
హారిజాంటల్ క్రూడు ఆయిల్ ఇంజనులు
స్టాకులో సిద్ధముగా వున్నవి
3 హెచ్ పి, 4 హెచ్ పి, 6 హెచ్ పి, 10 హెచ్ పి, 16 హెచ్ పి
వివరములకు:
జై హింద్ హార్డ్‌వేర్ అండ్ జనరల్ మెషినరీ స్టోర్సు,
మెయిన్ రోడ్ — — — — — — కాకినాడ

కె. రంగప్పాగారి ప్రపంచ ప్రసిద్ధమైన
మూడు అగరువత్తి రత్నములు
ఉత్సవాలకు, పూజలకు బాగా ఉపయోగించబడగిన అత్యుత్తమరకానికి చెందినవి



మైసూరు [illegible] పో.బా.నెం.47 - బెంగుళూరు సిటీ.

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్
హెడ్డాఫీసు,—విజయవాడ
బ్రాంచీలు —గవర్నరుపేట [విజయవాడ] నూజివీడు మంగళగిరి, కొవ్వూరు ఏలూరు తణుకు తెనాలి
మూడు మాసముల సీజన్ డిపాజిట్లు
వందరూపాయలకుపైన అంగీకరించబడును
నం॥ నూటికి రు 4—0—0 చొప్పున వడ్డి యివ్వబడును
రు 10 000 లు అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేటులు యివ్వబడును
యం. సూర్యనారాయణ,
మేనేజింగ్ డైరెక్టరు

15 ఆగస్టు 1949 ఆనందదాయకమైన యీ శుభసమయంలో
మా ఖాతాదారులకు, అభిమానులకు శుభాకాంక్షలు
శ్రీ లక్ష్మీగణపతి ఆయుర్వేద నిలయము
శాస్త్రీయ ఆయుర్వేదౌషధములు తయారుచేయు సంస్థ
కొత్తపల్లి (వయా) పిఠాపురం ఎం ఎస్ ఎం
తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాలలో ముఖ్యపట్టణములందు బ్రాంచీలు గలవు

ఇదిగో "ఎనాసిన్" బిళ్ళ
ANACIN
TRADEMARK REGISTERED

అతి శక్తివంతముగా సహకార గుణముతో పనిచేయు ఈ ఆశ్చర్యకరమగు బిళ్ళలో ఫెనాసిటిన్, కెఫీన్, నిజమైన క్వినైన్, అసిటిల్ సాలిసిలిక్ ఆసిడ్ శాస్త్రీయముగా మిశ్రమం చేయబడినవి



ఈ ప్యాకెట్లలో అమ్మబడును

ఈ జాడీలో నుంచి తీయబడి వర్తకులందరివద్ద దొరకును

ఎనాసిన్" అనగా ఏమి?

"ఎనాసిన్" అంటే అస్ప్రిన్‌కు మారుపేరు గాదు అనేక సంవత్సరముల శాస్త్రపరిశోధనంతరము వైద్యులు వాడుటవలనను శ్రద్ధముగా పరీక్షచేయబడిన ఎనాసిన్ బిళ్ళలో ఫెనాసిటిన్ కెఫీన్ నిజమైన క్వినైన్ అసిటిల్ సాలిసిలిక్ ఆసిడ్ సమముగు పరిమాణములలో కలుపబడినవి బాధను నివారించు లక్షణములుండుటచే అమెరికాలోను కట్టవైద్యశాలలలోను, దంతవైద్యులవద్దను ఇది పేరు పొందినది

"ఎనాసిన్" ఏమి చేస్తుంది?

శాస్త్రీయముగా సమపరిమాణములలో ఈ నాలుగు ఔషధములు కలుపబడిన "ఎనాసిన్" మీ నరములమీద సహకార గుణముతో పనిచేసి బాధ నిక, శరీరకక్రమంచే కల్గిన ఉద్రేకమునకు ఉపశమనమిచ్చి ఆరోగ్యమును కలుగజేయును అతి త్వరగా కరగిపోవు గుణమునలన ఈ బిళ్ళ వెంటనే పనిచేయును ఎనాసిన్" మీకు ఉపశమనము నిశ్చయముగా ఇచ్చును

"ఎనాసిన్" ఎట్లు పనిచేస్తుంది?

తీసికొనబడిన కొద్ది సెకండ్లలోనే "ఎనాసిన్" బిళ్ళలు మీ కడుపులో కరగిపోవును బాధను అతి కష్టు ద్రవ్యములు తక్షణమే విడుదలచేయబడి మీ శరీరమంతటా త్వరలోనే వ్యాపించును ఈ ఔషధుల మిశ్రమము జాగ్రత్తగ సమకూర్చుటచే, వాంతులు మలబద్ధకము మందమ్ము మొదలగు దుర్లక్షణములు ఉండవు ఎనాసిన్ "లో గల అప్రతిహతమయిన శక్తితో బాధ పోటీ చేయ లేదు

వాటియొక్క వేర్వేరు నిశ్చయ గుణముల నిచ్చు యీ నాలుగు ఔషధముల సమ్మేళనముతో మీకు

'ఎనాసిన్'

ఇచ్చుచున్నాము



"ఎనాసిన్"లో మిశ్రమమైన ఔషధములయొక్క గుణములు అమెరికాలోని మన వైద్యులచే ఈ క్రింది ప్రకటనలో విశదీకరించబడినవి—

ఫెనాసిటిన్: ఇది బాధను జ్వరమును పోగొట్టుటకు ఎక్కువగా కోరదగిన నివారిణి అని వైద్యానుభవము వలన తెలియుచున్నది ఇది విశ్రాంతి నిచ్చు సమ్మోహనౌషధముగా పరిగణించవచ్చును ముఖమందలి నరముల బాధకు కూడ ఇది బాగా పనిచేసి కొన్ని కొన్ని జ్వరములలో నమ్మకముగా ఉష్ణతను తగ్గించును ఇది అనేక వ్యాధులకు ప్రయోజనకారి మరియు యీ జాతి ఔషధములలో ఉత్కృష్టమైనది

కెఫీన్: మాంద్యముకు, బలహీనత గలవారికి కొంచెము ఉత్సాహము కల్గించుటకు వాడుచున్నారు క్రమవయుటవలన కలుగు తలనొప్పికి కంటి నరముల బాధలకు కెఫీన్ తరుచుగా వెంటనే ఉపశమనమిచ్చును అతి తీవ్రమైన తలనొప్పులకు కూడా ఇది మిక్కిలి ఉపయోగమైనది

క్వినైన్: నవీన వైద్యమునందు కలుపైన టానిక్కుగాను జ్వర నివారిణిగాను ఉపయోగింపబడుచున్నది కొంతవరకు బాధను తగ్గించు లక్షణములను కూడా కలిగియున్నది. తీవ్రమైన నడుటి నొప్పులు, ముఖమందలి నరములబాధలు చిన్న మోతాదుల చేతనే నివారణకాబడుచున్నవి దీనియొక్క నివారణ శక్తిప్రభావము అందరికి తెలిసినదే యున్నది

అసిటిల్ సాలిసిలిక్ ఆసిడ్: తలనొప్పి, నరములబాధ మొదలగు బాధకరవ్యాధులకు విశేషముగా వాడబడుచున్నది బాధను జ్వరమును తగ్గించు లక్షణములను కలిగియుండుటచే ఇది మిక్కిలి ఉపయోగకరమైన ఔషధము ఇతర మందులు పనిచేయని అనేక సమయములలో గూడా ఇది ఉపశమనమిచ్చును

ఈ క్రింది వ్యాధులకు ఉపశమన మిచ్చును
తల నొప్పులు, రొంప, జ్వరములు, పళ్ల నొప్పి, కండరముల నొప్పి, కీళ్ల నొప్పులు, ముఖమందలి నరములబాధ
బొంబాయి - కలకత్తా - మదరాసు - ఢిల్లీ

ఇండియాలో తయారుచేయువారు: జియోఫ్రీ మేనర్సు అండ్ కంపెని లిమిటెడ్ వైట్‌హాల్ ఫార్మకల్ కంపెని న్యూయార్క్, యు ఎస్ ఎ వారివద్దనుండి లైసెన్సు పొందియున్నారు

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the Indian Express Press, Old Madras Club Com pound "CLUB HOUSE", Mount Road, Madras.

Andhra Prabha Madras
★ ★ ★
THE LARGEST CIRCULATED TELUGU DAILY
Regd No M. 3938

సంపుటి 12 సంచిక 139
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
29-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్ నార్ల వెంకటేశ్వర రావు
807435

రైళ్లలో తిరిగి పాతక్లాసులు?

న్యూఢిల్లీ ఆగస్టు 27—
ప్రయాణీకులను ఎక్కువగా ఆకర్షించేందుకై ఎయిర్-కండిషన్డ్ పెట్టెలకు చార్జీలు తగ్గించాలని రైల్వేబోర్డు ఆలోచిస్తున్నది. ఈ పెట్టెలలో ప్రయాణం చేయడానికి మైలుకు 30 పైసలు మామూలు పస్ట్‌క్లాసులో ప్రయాణం చేయడానికి మైలుకు 24 పైసలు చార్జీ నిర్ణయించాలని, కొత్తగా స్పెషల్ సెకండ్‌క్లాసును ఏర్పాటుచేసి దానికి మైలుకు 14 పైసలు ఇప్పటి సెకండ్‌క్లాసుకు మైలుకు ఇప్పటివలెనే 10 పైసలు చార్జీ నిర్ణయించబడవచ్చు.

సర్దార్ పటేల్

సెప్టెంబర్ 7 వ తేదీన ఢిల్లీకి పునరాగమనం

న్యూఢిల్లీ ఆగస్టు 27—
సర్దార్ వల్లభాయిపటేల్ సెప్టెంబర్ 7 వ తేదీన బొంబాయినుంచి ఢిల్లీకి తిరిగిరాగలరని తెలుస్తున్నది. ఆయన చాలా వేగంగా కోలుకుంటున్నారని ఇంతవరకు ఆయన నిర్వహిస్తున్న శాఖల బాధ్యతలను పునర్వ్యవస్థీకరించ వలసిన అవసరం లేదని వివిధ వర్గాలవారు అంటున్నారు.

తక్షణమే భూస్వామ్య సంస్కరణ జరగాలని నెహ్రూ హెచ్చరిక

లేనిచో దేశం కల్లోలాన్ని ఎదుర్కొనవలసివస్తుందని కాన్పూర్ సభలో ప్రసంగం

కాశ్మీర్ కమిషన్ కొత్త సూచన

ఢిల్లీ, కరాచీలకు త్వరలో ప్రతినిధుల రాక

సంయుక్త సమావేశాన్ని జరపడానికి తిరిగి రాజీ మార్గం?

శ్రీనగర్ ఆగస్టు 27—
కాశ్మీర్ యుద్ధవిరమణ ఒండిపై ఇండియా పాకిస్థాన్‌లచేత సంతకాలు పెట్టించడానికిగాను తమ ఆయుధ విరమణ కొత్త ప్రతిపాదనను ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలకు అందజేయడానికై ఢిల్లీ, కరాచీలకు ఇద్దరు సభ్యులుగల ప్రతినిధివర్గాన్ని పంపించడానికి కాశ్మీర్ కమిషన్ నేడు తీర్మానించింది.

ప్రస్తుతం కాశ్మీర్ కమిషన్ అధ్యక్షుడైన డాక్టర్ ఆల్ఫ్రెడ్ లైబ్, ఎదువర్డ్ ఎరిక్ కాల్బన్ కలసి స్పెషల్ విమానంలో సోమవారం ఉదయాన కరాచీ వెళ్లి అక్కడినుంచి వారు ఢిల్లీ చేరగలరు. మొత్తంమీద కరాచీ ఢిల్లీ నగరాలలో పనిముగించుకొని వారు నాలుగు రోజులలో తిరిగి శ్రీనగర్ చేరగలరని భావించబడుతున్నది.

కొత్త ప్రతిపాదనను తీసుకొని కాశ్మీర్ కమిషన్ అధ్యక్షుడే కరాచీ ఢిల్లీ నగరాలకు వెళ్ళనిశ్చయించడం ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలు కొంగరూ [illegible] చేయడమే కారణమై వుంటుందని ఊహించబడుతున్నది.

కాశ్మీర్ కమిషన్ ప్రతిపాదించిన కొత్త ప్రతిపాదన అత్యంత రహస్యంగా వుంచబడుతున్నప్పటికీ యుద్ధవిరమణబంధి గురించి చర్చించడానికి ఇండియా పాకిస్థాన్ ప్రతినిధులతో సంయుక్త సమావేశాన్ని ఏర్పరచడానికిగాను ఒక రాజీ మార్గాన్ని అది సూచించినట్లు అక్కడి అభిజ్ఞవర్గాలవారు విశ్వసిస్తున్నారు.

నిన్న కమిషన్ సభ్యులందరూ సమావేశమై కాలాసేపు చర్చించిన పిమ్మట ఈ ప్రతిపాదన నిర్ణయించబడింది.

జమ్మూలో విమానదాడి రక్షణ శిక్షణ

జమ్మూ పౌరులందరికీ త్వరలో విమానదాడి నుండి రక్షణ శిక్షణ యివ్వబడగలదని యిక్కడి సివిల్ మిలిటరీ నిపుణులు ఈ శిక్షణ గరపగలరని తెలుస్తున్నది. ఈ సందర్భంలో అవసరమైన అన్ని సదుపాయాలను కాశ్మీర్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

"సంధి అసంభవం కావచ్చు"

సర్దార్ బలదేవ్‌సింగ్ అభిభాషణ

అమృతసర్ ఆగస్టు 28—
నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ కాశ్మీర్ సమస్యపట్ల పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానం పూర్తిగా అక్రమమైనదని బహుశా ఈ సమస్యపై ఇండియా పాకిస్థాన్‌ల మధ్య ఎటి ఒడంబడిక కుదరకపోవచ్చునని అయినప్పటికీ ఇండియానుంచి కాశ్మీర్‌ను వేరుచేయగల శక్తి ఈ ప్రపంచంలోనే లేదని ఇండియా రక్షణశాఖామంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్ ఉద్ఘాటించారు.

శరణార్థుల సమస్య ప్రసక్తివస్తే ఈ విషయమై ఎంత కష్టమైనా సహించడానికి అంతవరకు ఇండియా సిద్ధమైవున్నదని ఇకముందు కూడా సిద్ధమేనని చెబుతూ ఇండియా పొందినన్ని సానుభూతి పరిహార మిచ్చినదాకపోతే పాకిస్థాన్‌తో సౌమనస్యం అసంభవం కావచ్చునని కూడా సర్దార్ బలదేవ్‌సింగ్ అన్నారు.

సిల్హెట్ బీహార్ జిల్లాలలో రెండు పర్వేక్షణా కేంద్రాలను బొంబాయి ప్రభుత్వం ప్రారంభించిందని ఇదేవిధంగా రాష్ట్రమంతటా ఇటీ కేంద్రాలు త్వరలో స్థాపించబడగలవని బొంబాయి వార్త.

"ఈ సమస్య ఇండియాకేగాక ఆసియా మొత్తానికి ప్రధానమైనది"

కాన్పూరు ఆగస్టు 27—
ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ యు పి రాష్ట్రీ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో జమీందారీల రద్దు తీర్మానంపై ప్రసంగిస్తూ నేడు నిఖిల ఆసియాఖండం ఎదుర్కొనవలసిన ముఖ్యసమస్య భూమిసమస్య మాత్రమే అని, అది సవ్యంగా పరిష్కారమైననాడు ఇతర సమస్యలన్నీ వాటంతట అవే పరిష్కారం కాగలవని ఇప్పుడు ఇండియాలో నైతికంగా ఈ సమస్యను తక్షణమే పరిష్కరించవలసిన ఆవశ్యకత ఏర్పడిందని దీనిని పరిష్కరించకపోతే మనమార్గం కంటకావృతం కావడమే కాకుండా మనం ప్రజాసేవకు దూరులం కాగలమనికూడా హెచ్చరించారు.

ఈ సమస్య ప్రాతిపదికగా ప్రజలలో చైతన్యాన్ని రేకెత్తించి రాష్ట్రంలో జమీందారీల రద్దు సమస్యలు పరిష్కరించడమే కాకుండా, కాంగ్రెస్ సంస్థను నైతికంగా పునరుజ్జీవింప చెయ్యవలసిందని కాంగ్రెస్‌వాదులందరికీ ఆయన విజ్ఞప్తి చేశారు.

జమీందారీలరద్దు భూమి సంస్కరణల బిల్లును తయారుచేసినందుకు పండిట్ నెహ్రూ యు పి ప్రభుత్వాన్ని అభినందించారు. ప్రజాసామాన్యం సమస్యలను పరిష్కరించడానికి జమీందారీల రద్దు ఒక కీలకమైన ఆయుధంగా ఉపకరించగలదని కాంగ్రెసువాదులకు ఇది కరిక [illegible] కాంగ్రెస్ వాదులు సవ్యంగా ఉపయోగించుకునేటట్లయితే ఇతర సమస్యల పరిష్కారం ఎటూ ఉత్సాహాన్ని రేకెత్తించగలదని పండిట్ నెహ్రూ అన్నారు. ఇందువల్ల యాదవ్ కర్తవ్యంతో తమ జీవిత ప్రమాణాన్ని పెంపొందించుకొని ప్రజలను కార్యరంగంలో ఉత్సాహపరచవచ్చునని కూడా ఆయన వివరించారు.

తాను రాష్ట్రకాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని చాలాకాలమైందని క్రిందటిసారి సమావేశం జరిగినప్పుడు తాను ఏదేశాలకు వెళ్లడం చేత హాజరుకాలేకపోయానని పండిట్ నెహ్రూ అన్నారు.

రాష్ట్రీ కాంగ్రెసు సమావేశాలు తరచుగా జరగడం లేదని ఏడాదికి రెండుసార్లు అయినా కలుసుకొని తమ ఉద్యమాలను చర్చించుకోవడం మంచిదని పండిట్ నెహ్రూ రాష్ట్రీకాంగ్రెస్‌కు సలహా ఇచ్చారు. గత రెండుమూడు సంవత్సరాలుగా కాంగ్రెస్ పనిచేస్తున్న తీరు అంతసంతృప్తికరంగా లేదని పండిట్ నెహ్రూ అన్నారు.

"ఈ దేశంలో రాజకీయాధికారాన్ని స్వాధీనం చేసుకోవడానికి మహత్తరమైన పని చాల వాగింది సంస్థ ఇదేనా? అని దేశవిదేశాలలో ప్రజలందరూ ఆశ్చర్యపోతున్నారు. అంతే కాంగ్రెస్ సంస్థ నిర్వీర్యమైపోయిందనికాదు. అలంకోయిందని మాత్రమే నా విశ్వాసం" అని పండిట్ నెహ్రూ ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నారు: "ఎన్ని గొప్ప కష్టాలు వచ్చినా ఎంతటి క్లిష్టపరిస్థితులు ఏర్పడినా లెక్కచెయ్యకుండా విజయం సాధించి మనకు కట్టబెట్టిన మహత్తర శక్తి ఏది? గాంధీ మహాత్ముడు మనకు చూపిన ఆదర్శాల కార్యాచరణ పద్ధతి మాత్రమే ఆ శక్తిని ప్రసాదించింది. మనం రోజూ అనేక పర్యాయాలు మహాత్మా జామ సంస్మరణం చేస్తున్నాము. ఢిల్లీలో అనేకమంది రాజఘాట్‌కు వెళ్లి ఆయన సమాధిని సందర్శించి భక్తి ప్రపత్తులతో పుష్పహారాలు సమర్పించి వస్తూ వుంటారు. కాని ఇవి చాలవు. గత ఇరవైఏళ్లుగా ఆయన మనముందు వుంచిన మహదాదర్శాలనుండి మనం ఏమైనా క్రిందికి దిగజారామా? అన్న సంగతిని మనం ఇప్పుడొకమారు పర్యాలోచన చేసుకోవలసి వున్నది.

నిజానికి ఇది మనకు కఠినపరీక్షా సమయం. ఇంతవరకు మనం గత సంపాదనపై ఆధారపడి కాలం గడుపుకుంటూవచ్చాము. కాని ఎల్లకాలమూ ఈ పద్ధతి సాగదు.

కాంగ్రెసుకు ఇదివరలో ప్రజలలో అపారమైన పలుకుబడి వచ్చిందంటే దానికి కారణం తాము పెట్టుకున్న లక్ష్యాలకు అనుగుణంగా కాంగ్రెస్‌వారు త్యాగాలు చేసి ఎంతకష్టమైనా ప్రజాసేవకు సంసిద్ధులు కాగలగడమే. ఇదివరలో త్యాగమే ప్రధాన లక్ష్యంగా ప్రజాసేవయే వ మూలధనం మనం వర్తించాము. ఇప్పుడు కూడా మనం ఈ త్యాగనిరతిని అనుసరించకపోతే గతంలో మనం చేసిన సేవను ప్రజలు విస్మరించగలరు.

1920-21 సంవత్సరాలను చూడని ప్రజలు అనేకమంది ఇప్పుడు మనదేశంలో వున్నారు. కాని వారినిగురించి శరిత్ర పుస్తకాలలో చదువుకున్నారు. కాని కేవలం గ్రంథకరణం కన్న స్వయంగా చూడడంవల్లనే అవి ఎక్కువగా అర్థమవుతాయి. ఇదివరలో చేసినట్లే మనం ప్రజాసేవ చెయ్యకపోతే మనలో ప్రజలకు విశ్వాసం వుండదు.

కాంగ్రెసువాదులలో నానాటికీ పెచ్చు పెరిగిపోతున్న కక్షలను వ్యక్తిగత ద్వేషాలను ఖండిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు: "ఇతరులను నిందించడంవల్ల ఇవి పరిష్కరించబడవు. గాంధీజీ ఎప్పుడూ చిన్నచిన్న లోపాలను ఎంచకుండా గత సత్ప్రవర్తనను గురించి మాత్రమే ప్రస్తావించేవారు. అందువల్ల సత్ఫలితం కావలెనని ఎదిరిని ప్రోత్సహించ గలిగేవారు. మనం కూడా ఈ పద్ధతులనే అనుసరించాలి. లేకపోతే ఈ మహోన్నత ప్రయోగం కీడించిపోతుంది.

గ్రామీణలో మారుమూల గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు ఇండియాపేరు తెలియకపోయినా గాంధీజీ పేరుమాత్రం తెలియునని మన రాయబారి కార్యాలయంవారు నాకు తెలియపరిచారు. అక్కడికి మనదేశనులు ఎవ్వరు పోయినా మీరు గాంధీదేశస్థులా అని అడగటం అప్రజలకు పరిపాటి అయిపోయింది.

గాంధీ మహాత్ముని ఆశయాలతో గత 25 సంవత్సరాలుగా మహాత్ముని ఆదర్శాలను అనుసరించిన మనం ఇప్పుడు వాటిని విస్మరిస్తున్నాము. [illegible] ఇదివరలో ఎంతశక్తివంతమైన సాధనం అయ్యారో ఇప్పుడు వాటిని విస్మరించడంవల్ల ఏవిధంగా బలహీనులమవుతున్నామో మనకు స్పష్టంగా గోచరిస్తున్నది. గత అనుభవాలనుబట్టి మనం ఇప్పుడు లాభం పొందలేకపోతే భవిష్యత్తు మనం ఎట్లా వ్యక్తులాగలం?

ఇండియాలో మహావిప్లవం జరిగింది. విప్లవం అంటే లాఠీచార్జీలు తుపాకి కాల్పులు కాదు. విప్లవం అంటే ప్రజల జీవిత విధానంలో గొప్ప మార్పు రావడం అన్నమాట. ఇప్పుడు ఈ విప్లవం జరిగింది. కనుక హాయిగా కూర్చొని స్వాతంత్ర్యఫలాలను పొందడానికి అదను వచ్చిందని భావిస్తే మనం చాలా పొరపాటు చేసినవాళ్ళమౌతాము. మనం విశృంఖలంగా అర్థరహితమైన పని చేసినా దీనిని నుంచి కొత్తశక్తులు పుట్టి మనలను వెనుకకు త్రోసివేస్తాయి.

ఇదివరలో మనం మన ప్రాణాన్ని అంకితంగా పాటించేవాళ్ళం. కాని మన కలాలాలకు నైతికం ఎక్కువైంది. స్వరాజ్యంకోసం తీవ్రంగా పోరు సాగించాము. ఇంతవరకు మనం అనుసరించిన త్రోవను ఇప్పుడు విస్మరిస్తే మనగతి అధోగతి కాక తప్పదు.

ఈ స్వల్ప విభేదాల సంగతి వింటూ వినివిని నాకు ఎంతో విసుగు పుట్టుతున్నది. కాంగ్రెసువాదులను చూసి ఎంతో గర్వపడేవాణ్ణి. ముఖ్యంగా యు పి కాంగ్రెసువాదులను చూసి మరీ గర్వపడేవాణ్ణి. కాని వీరిమధ్యకూడా విభేదాలు కలగడంవల్ల నాకు ఆశాభంగం కలిగింది. స్వల్పమైన ఈ విభేదాలుచూచి నేను అంతగా భయపడడంలేదు. కాని చివరికి కాంగ్రెస్ కార్యక్రమం దెబ్బతింటున్నది. కాని గత కొంది మాసాలలోను మనం ఏమి చేసినట్లు? నిర్మాణ కృషిని సాగించడంలేదా? మనలో మనం కీచులాడుకుంటున్నాము. కాని వేరులేదు.

రైతులలో కృషి చెయ్యడంద్వారా నేను

(మిగతా 2 వ పేజీలో)

పశ్చిమ బెంగాల్ మంత్రులపై ఆరోపణలు — పండిట్ నెహ్రూ తీర్పు

"చాలాభాగం నిరాధారమైనవే"

కలకత్తా ఆగస్టు 27—
పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంపై కొందరు కాంగ్రెసు అసెంబ్లీ సభ్యులు చేసిన ఆరోపణలకు సమాధానంగా తనకు చేరిన సంజాయిషీ చాలావరకు సంతృప్తికరంగా వున్నదని వివరిస్తూ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ పంపిన లేఖను తాత్కాలిక ప్రధాని శ్రీ యస్ ఆర్ సర్కార్ నేడు ప్రకటనార్థం విడుదల చేశారు.

పండిట్ నెహ్రూ లేఖలో ఇలా పేర్కొన్నారు: మొత్తం 17 ఆరోపణలు చేయబడినాయి. ఇందులో కొన్ని వ్యక్తిగతమైనవి. ఈ ఆరోపణలను లేఖపై నాకు అందజేయబడిన సంజాయిషీని జాగ్రత్తగా పరిశీలించాను. కొన్ని ఆరోపణల సందర్భంలో సంజాయిషీ సంతృప్తికరంగా వున్నదని భావించాను.

"ఏదైనా ఒక పర్య వివేకసంపన్నమైనదా కాదా అనే విషయంపై భిన్నాభిప్రాయాలు వుండవచ్చు. అధికార ఎవరువు వున్నవారు తమ విచక్షణాధికారాన్ని వినియోగించి తీసుకున్న కొన్ని చర్యల వలన కొన్ని వేళల సంతోషకరంగా వుండకపోవచ్చు. నేను విచారించవలసిన దల్లా విచక్షణాధికారం దుర్వినియోగం చేయబడిందా? అని మాత్రమే."

మొత్తం 17 ఆరోపణలకోసం 12 ఆరోపణల విషయంలో సంజాయిషీ సంతృప్తికరంగా వున్నదని పండిట్ నెహ్రూ పేర్కొన్నారు. ఆయన లేఖ క్రింది విధంగా వున్నది.

క్రిందటినెలలో కలకత్తా వెళ్లినపుడు మంత్రివర్గానికి ప్రతికూలురైన కొందరు శాసనసభ్యులను కలుసుకొని సంభాషించాను. సమావేశం అనంతరం శ్రీ బి సి గుప్త మంత్రివర్గంపై ... అందజేశారు. అప్పుడు 17 ఆరోపణలు వున్నాయి. ప్రభుత్వ వర్గాల పరిశీలనద్వారా ఈ ఆరోపణలను గురించి విచారించాలని అంతకు ముందే వేరే విచారణ అంటూ ఏమీ జరపనక్కరలేదని శ్రీ బి సి గుప్తకోరారు. అందుకు నేను అంగీకరించాను.

పిమ్మట కాపీని తాత్కాలిక ప్రధాని శ్రీ యస్ ఆర్ సర్కార్‌కు యిచ్చి ఆరోపణలకు సంబంధించిన ప్రభుత్వ పత్రాలను అధికారులను విచారించాలని అవసరమని భావించిన విషయాలలో తగినవి నాకు పంపవలసినదిగా కోరాను.

ఢిల్లీలో జరిగిన ప్రధానుల సమావేశానికి వచ్చినపుడు శ్రీ యస్ ఆర్ సర్కార్ తన సమాధానాలను వ్యాఖ్యలను నాకు అందజేశారు. కొన్ని విషయాలలో ఆయా అధికారుల లిఖితపూర్వక మైన అభిప్రాయాలనుకూడా అందజేశారు. కార్యభారంవల్ల ఈ కాగితాలు వచ్చిన జాగ్రత్తగా పరిశీలించడానికి ఆలస్యము జరిగిందని తెలియజేస్తున్నాను.

ఇప్పుడు నేను కాగితాల వచ్చినటని చదివాను. చాలా కేసులలో సమాధానాలు సంతృప్తికరంగానే వున్నాయి. కొన్ని కేసుల విషయంలో మాత్రం నాకు అందజేయబడిన వివరాలు ఏ స్పష్టమైన నిర్ణయానికి రావడం నాకు సాధ్యం కాలేదు.

"అస్పష్టమైన ఆరోపణలను గురించి విచారించడం చాలా కష్టమైనదని ఒక వ్యక్తిని ఏదైనా పదవికి నియమించినపుడు విచక్షణాధికారం సక్రమంగా వినియోగింప బడినదా లేక అధికారం పక్షపాతం ప్రదర్శించబడినదా అనివిచారించడం చాలా కష్టం. ఒకవ్యక్తిని ఉద్యోగానికి ఎంపికచేసే అప్పుడు ఒకరకమైన పక్షపాతం లేక అన్యక్తిలో గల దగర పరిచయం కొంతవరకు అందుకు కారణం కావచ్చు. ఇలా తరుచు జరుగుతుంది కూడా. అంతమాత్రాన పూర్వకమైన పక్షపాతంతో ఆ నియామకం జరిగిందనడానికి వీలేదు. ఒక నియామకం అక్రమంగా జరిగిందని లేక అందు పక్షపాతం ప్రదర్శించబడినదని స్పష్టమైన ఆధారం వుండటం అవసరమవుతుంది.

ప్రజాపాలన కార్యాలలో ముఖ్యంగా ప్రభుత్వం వినియోగించే సంపర్కాలలో ప్రభుత్వ నాయకులు చాలా జాగ్రత్తగా వుండటం అవసరం. దానితోపాటు వివిధాంశాలైన అస్పష్టమైన ఆరోపణలు చేయడంకుండాకూడా చూడాలి. అధికార పదవులలో వున్నవారికి ప్రతికూలంగా ఇలాంటి అస్పష్టమైన ఆరోపణలు చేయడం పరిపాటి అవుతున్నది. ప్రజలందరు ఇలాంటి అవలంబించకుండా నిరోధించడం తేలికకాదు. కాని నాయకులు కార్యాచరణకు నాయకుడు

"ప్రజాభిప్రాయం నుంచి అభిపిరిని యితర దురలవాటులను నిర్మూలించడాన్ని ప్రోత్సహించవలసినదే. కాని దుర్బుద్ధితో ఆరోపణలు పత్రికలలో ప్రకటించబడినప్పుడు దుర్నీతిని నివారించడమే ప్రకటించినవారి ఉద్దేశమని భావించడానికి వీలులేదు. ఒక వ్యక్తిగతమైన యుతానో సంస్థనో అప్రతిష్టపాలుచేయడమే ఇలాంటి ప్రకటనల పుద్దేశమని సహజంగా భావించవలసి వస్తుంది."

ఆరోపణల వివరాలు

పశ్చిమ బెంగాలు మంత్రులపై చేయబడిన ఆరోపణలు క్రిందివిధంగా వున్నాయి.

1 పశ్చిమ బెంగాల్ ప్రధాని ప్రోత్సాహంతో ఆయన భాగస్వామియైన డైరెక్టరుగాను వున్న ఒక ఫర్మ్ ప్రభుత్వం ఒక విమానం కొన్నది.

2 విభజనకు పూర్వంనుంచి ప్రభుత్వ విమానాల నిర్వహణకార్యం నిర్వహిస్తున్న కంపెనీని తొలగించి ప్రధానికి ఎక్కువ సంబంధం గల మరొకరికి ఎటి ఆ పని యివ్వబడినది.

3 ప్రభుత్వం జమ్ములస్పాగారం కోసం 80 బిఘాల (19 ఎకరాల) భూమి సరిపోతుందని మొదట నిర్ణయించబడినప్పటికీ అందుకు బదులుగా 110 బిఘాలు (37 ఎకరాలు) కొనడానికి ప్రధాని ఉత్తరువు యివ్వడమే కాక ఆ భూమికి సంబంధించిన దస్తావేజులను పరిశీలించకుండానే రు 10,00,000 లను ఆ స్వామ్యానికి ఇవ్వాలని ఉత్తరువు చేశారు.

పర్మిట్లు

4 అంతకుపూర్వం అనుభవరోగల ప్రభుత్వం ఉత్తరువులకు విరుద్ధంగా వినిమయాలు నిర్మాణం కోసం సివిల్ సప్లైస్ మంత్రివర్గం ఎక్కువ సిమెంటు పర్మిట్లు జారీచేసింది.

5 కలకత్తాలోని విజయనగరం రాజభవనాన్ని తక్కువ ధరకు ఒక్కో గుజు విడిపించే భాగాలుగా మార్చాలనే పేరుతో ప్రభుత్వం అదుపు చేసింది. ఈ రాజభవనం అలా మార్చడానికి వీలైనది కాదు.

6 చిరకాలంనుంచి వ్యాపారం చేస్తున్న సంస్థలను కాదని సిమెంటు వ్యాపారానికి సంబంధించిన ఒక వ్యవహారంలో ఒక వ్యక్తికోసం తాత్కాలిక ప్రధాని శ్రీ యస్ ఆర్ సర్కార్ బ్యాంకిలో రూ 50,00,000 లకు హామీ వున్నారు.

7 ఒక హైకోర్టు జడ్జి తనపదవిని విరమించి డాక్టర్ రాయ్ మంత్రివర్గంలో చేరడానికి విశ్వసించారని ప్రకటించారు. ఆయనను మంత్రిగా నియమించడం సాధ్యం కానందున ఒక విచారణ సంఘం అధ్యక్షుడుగా తీసుకోబడిన నియమించారు.

8 పోలీసు కాల్పులు

9 ఎల్లిక్ పర్సిన్ కమిషన్ విచారణలను ఆపవలెనని అయిన జరగకుండా చేయుటకు

10 ఒక మాజీమంత్రిని మెకంజి ... పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ప్రతినిధిగా నియమించి

(మిగతా 2 వ పేజీలో)

ఇండొనీసియా తాత్కాలిక రాజ్యాంగం: తొలుత రచించబడాలని రిపబ్లికన్‌ల కోరిక

హేగ్ రౌండ్ టేబుల్ సభలో ఆర్థిక సంఘం చర్చలు

హేగ్ ఆగస్టు 27—
ఇండొనీసియా భావిపై చర్చలు జరుపుతున్న రౌండ్‌టేబుల్ సమావేశం రాజకీయ సంఘంలో యునైటెడ్ ఇండొనీసియా తాత్కాలిక రాజ్యాంగ చట్టాన్ని తొలుత చర్చించాలని తమ ప్రతినిధులు కోరుతున్నారని నిన్నరాత్రి రిపబ్లికన్‌లు అన్నారు.

తాత్కాలిక రాజ్యాంగచట్టం సమస్య పరిష్కారమైన పిదప మిగిలిన అంశాలు ఈ క్రిందివరసలో చర్చించబడాలని కూడా రిపబ్లికన్‌లు కోరుతున్నారు:

ఒకటి—సర్వాధికార ప్రదానం ప్రణాళిక
రెండు—నెదర్లాండ్స్ ఇండొనీసియన్ స్థాపన
మూడు—ఒడంబడికలు అమలు జరగడం పరిశీలన.
నాలుగు—విదేశీ వ్యవహారాలు
ఐదు—స్వపరిపాలనాధికారం.
ఆరు—స్వపరిపాలనాధికారంగల ప్రాంతాలతో ఒడంబడికలు
ఏడు—జాతీయ పౌరసత్వ సమస్యలు
ఎనిమిది—హైకమిషనర్ల ను నియమించుకొనడం

మిత్రరాజ్యసమితి త్రైరాజ్య సంఘసభ్యులు కూడా హాజరుకావడానికి వీలుగా రౌండ్‌టేబుల్ సమావేశం ఉపసంఘాల సమావేశాలు సాధ్యమైనంతవరకు వేర్వేరు సమయాలలో జరపవలెను.

రిపబ్లికన్ ప్రతినిధుల కోరికపై ఆర్థిక సంఘం సమావేశం ఒక్క గంట వాయిదాగా జరుపబడింది. త్రైరాజ్య సంఘసభ్యులుకూడా హాజరు కావాలని రిపబ్లికన్‌లు పట్టుపట్టడంవలన ఈ విధంగా జరిగింది.

అయితే త్రైరాజ్య సంఘసభ్యులెవరూ హాజరు కాలేదు.

బటేవియాలోని ప్రెసిడెంట్ సోకర్నో భవనం

రిపబ్లికన్‌లకు తిరిగి స్వాధీనం

బటేవియా ఆగస్టు 26—
ప్రెసిడెంట్ సోకర్నో లోగడ బటేవియాలో నివసించిన గృహాన్ని డచ్ అధికారులు నేడు ఒక రిపబ్లికన్ రాయబారవర్గానికి తిరిగి స్వాధీనం చేశారు.

1945 ఆగస్టు 17 వ తేదీని ఇండొనీసియా రిపబ్లిక్ అవతరించినట్లుగా ప్రెసిడెంట్ సోకర్నో ప్రకటించింది ఈ గృహంలోనే.

క్రిందటి రిపబ్లికన్ స్వాతంత్ర్య దినోత్సవం నాడు డచ్ అధికారులు ఈ భవనాన్ని స్వాధీనం చేసుకొన్న విషయం పాఠకులకు విదితమే.

లయొనెల్ లీచ్‌కి ప్రీవీ కౌన్సిలర్ పదవి

మాజీ మద్రాసు ఛీఫ్ జస్టిస్

లండన్ ఆగస్టు 26—
మద్రాసులో 1937 నుంచి 1947 వరకు ఛీఫ్ జస్టిస్‌గా పనిచేసిన సర్ ఆల్‌ఫ్రెడ్ లయొనెల్ లీచ్ ప్రీవీ కౌన్సిలర్‌గా నియమించబడ్డారని నేటి రాత్రి ప్రకటించబడింది.

ఈయన ప్రీవీ కౌన్సిల్‌లోని జుడిషియల్ కమిటీలో వుండడానికి అర్హులగుదురు.

జనరల్ ఫ్రాంకోతో అబ్దుల్లా సమావేశం

శాన్‌సెబాస్టియన్ ఆగస్టు 28—
జోర్డాన్ రాజా అబ్దుల్లా ముందు నెల ప్రారంభంలో స్పెయిన్‌కు రాగలడని జనరల్ ఫ్రాంకో ఆతడికి స్వాగతం యిస్తాడని స్పానిష్ విదేశాంగమంత్రి ప్రకటించారు.

బర్మా అంతర్యుద్ధం:

ప్రభుత్వ సైన్యాలచే తాంటచిన్ పునరాక్రమణ

రంగూన్‌కు 25 మైళ్ళలోని కరెన్ స్థావరం

రంగూన్ ఆగస్టు 12—
బర్మీస్ ప్రభుత్వ సైన్యాలు రంగూన్‌కు వాయవ్యంగా 25 మైళ్ళ దూరాన ఉన్న తాంటచిన్‌ను ... రంగూన్‌కు ఎదురుగా నది అవతలి గట్టుతో [illegible] ప్రభుత్వ కమ్యూనిస్టుల ...

మధ్య బర్మాలో మాండలేకు దక్షిణంగా క్యాక్సే జిల్లాలో కమ్యూనిస్టు విప్లవకారులకు ప్రభుత్వ సైనికులకు మధ్య పెక్కు సంఘర్షణలు జరిగిన వనికూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

తాంగ్యీలోని భారతీయులు

4,000 మందిని ఖాళీచేయించడానికి యత్నం

రంగూన్ ఆగస్టు 28—
దక్షిణ షాన్ రాష్ట్రాలలో చిక్కుబడిపోయిన విదేశీయులను ఖాళీచేయించడంకోసం రంగూన్‌లోని విదేశాల రాయబారులు నేడు యుద్ధరంగానికి చేరువగావున్న హెహోలో సమావేశమయ్యారు.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం తీసుకొని తాంగ్యీలోనికి వెళ్లి అక్కడి కరెన్ సేనానితో సంప్రదించి రాయబారులతో సమావేశం ఏర్పాటు చెయ్యడానికి విహార్‌సింగ్ అనే అతడు ఒప్పుకొన్నాడు.

తాంగ్యీలో 4,000 మంది భారతీయులున్నారు. వీరిలో 400 మంది మధ్య బర్మానుంచి ఆశ్రయం చేరుకొన్నారు. 3,600 మంది పాకిస్థానీలు 72 మంది అమెరికనులు, 600 మంది చైనీయులు, ఎనిమిదుగురు బ్రిటిషువారు.

కరాచీలో ముస్లిమేతరుల బ్యాంకి నిలవలు

"నిర్వాసితుల ఆస్తి"గా పరిగణించడం వార్త నిరాధారమట

కరాచీ ఆగస్టు 27—
కరాచీలో కొంతమంది ముస్లిమేతరుల బ్యాంకి నిలవలను స్వాధీనంచేసుకుని పాకిస్థాన్ ప్రభుత్వం వాటిని "నిర్వాసితుల ఆస్తి"గా పరిగణిస్తున్నదన్న వార్త నిరాధారమని పాకిస్థాన్ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి తెలియజేసినట్లు తెలుస్తున్నది.

నాగపూర్ హైకోర్టు జడ్జి జస్టిస్ బిజయ్ నారాయణ సేన్ గురువారం రాత్రి హృద్రోగంవల్ల మృతిచెందారు.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు
రాజమండ్రి (M.S.M.RY)
మాడు 500 రకముల శాస్త్రీయౌషధములను
మా ఆయుర్వేదమందులను మా గ్రంథములను మా వద్దను
మా ఏజంట్లు అందరి వద్దను ఎల్లప్పుడు సిద్ధముగనుండును
మాకు ఆంధ్రదేశమందు సుమారు 100 ఏజన్సీలుకలవు

సాటిలేని హోమియోపతి గ్రంథములు

1 హోమియోపతి తత్త్వశాస్త్రము వెల రూ 5/ అభ్యాసమునూర్తి తెలిసికొనగోరు ప్రతివారు తప్పక చదువవలసిన గ్రంథము

2 ఆంధ్ర హోమియోపతి ఔషధ విజ్ఞానము వెల రూ 12/ తెలుగున ఇట్టి గ్రంథములు నేటివరకు వెలువడి యుండలేదని నాటి నాయకులైన ఎం వి (ఎడిన్) కర్నూల్ శ్రీ రమణారావు బి ఎమ్ ఎస్ మున్నగు ప్రముఖులు పత్రికలు ప్రశంసించిరి కొలది ప్రతులు మాత్రము గలవు

గ్రంథకర్త: వేమవరపు వేంకటరమణశర్మ, కొత్తపేట పో గోదావరిజిల్లా

ఈ పుస్తకములు హోమియోపతి షాపులందు గాని గ్రంథకర్తవద్దగాని లభ్యమగును

ఎం అండ్ ఎస్ ఎం అండ్ ఎస్ ఎం రైల్వేల గ్రైన్‌షాపులకు సరకులు సప్లయి చేయుటకు

టెండర్లు

ప్రతి సరకుకు వేరువేరుగా రెండు రైల్వేలకు వేరువేరుగా యీ క్రింది సరకులు గ్రైన్‌షాపులకు సప్లయి చేయుటకు సీలు కవర్లలో టెండర్లు కావలెను. ఈ టెండర్లు తే 8 9 1949 న 15 0 గంటలవరకు ఛైర్మన్ జాయింటు పర్చేసింగ్ బోర్డు, కవరన్ గ్రూవ్ రోడ్ మూసరెంతెంతెంటు (జి. ఎస్) ఎం. అండ్ ఎస్ ఎం. రైల్వే పార్కుటౌను, మద్రాసు వారు చేసికొందురు.

ఎం అండ్ ఎస్ ఎం. రైల్వే గ్రైన్‌షాపులకు కావలసిన సరకులు:—

1 నువ్వులనూనె
2 ఉప్పు

ఎస్ ఐ రైల్వే గ్రైన్‌షాపులకు కావలసిన సరకులు

1. కంబిపప్పు,
2 మినపప్పు
3 నువ్వులనూనె
4 కొబ్బరినూనె,
5 ఉప్పు

టెండరు పంపదలచుకొన్నవారు నిర్ణీతఫారములో పంపుకొనవలెను. పదరు ఫారము షెడ్యూలు వగైరాలతో ఫారము 1 టికి రూ 1/ వంతున పేమాస్టరు అండ్ క్యాషియర్ ఎం అండ్ ఎస్ ఎం రైల్వే, పార్కుటౌన్ మద్రాసుకు చెల్లించి యీ దిగువ సంతకముచేసినవారి ఆఫీసులో పొందవచ్చును. టెండరు ఫారము ఇతరులకు మార్చకూడదు. ఇందుకు కట్టినడబ్బు వాపసు రాదు.

షరా:— ఈ టెండరు పిలిచినది ఎం అండ్ ఎస్ ఎం అండ్ ఎస్ ఐ రైల్వేల జాయింటు పర్చేసింగ్‌బోర్డు తరపున మూసరెంతెంతెంటు (జి ఎస్) ఎం అండ్ ఎస్ ఎం రైల్వేవారు ఆమోదించబడిన టెండరు ఆఫీసరు యిన్‌ఛార్జి (గ్రైన్‌షాప్స్) వారికి ఆయా రైల్వేలకు ప్రత్యేకముగా కంట్రాక్టులని యివ్వబడునని తెలిసికొనవలసియున్నది

ఎం అండ్ ఎస్ ఎం రైల్వే చైర్మన్
పార్కుటౌన్ మద్రాసు జాయింట్ పర్చేసింగ్‌బోర్డు
తే 25 8.49 ది (ఎం అండ్ ఎస్ ఎం ఎస్ ఐ అండ్ ఐ ఎస్ రైల్వేలు)

కావలెను

సలుకుబడిగల యువకులు (స్త్రీలు పురుషులు) తూర్పు పశ్చిమ గోదావరి విశాఖపట్నం, కృష్ణా జిల్లాలలో యేజంట్లు స్పెషల్ యేజంట్లు ఆర్గనైజర్లు, ఇన్‌స్పెక్టర్లుగా కమీషన్ లేక జీతం పద్ధతులపై పనిచేయుటకు దరఖాస్తులు కావలెను. నమ్మకముతో దరఖాస్తు చేయండి. ది మానేజర్ బ్రాంచి మేనేజరు, ఉత్తర సర్కార్ల బ్రాంచి ఆఫీసు, పెద్దాపురం యస్ ఐ

మద్రాసు కార్పొరేషన్

టెండరు నోటీసు

తండియార్పేట తెరియమ్మన్ కోయిల్ వీధిలో 14 తగురకం మధ్యతరగతి ఇండ్లు కట్టుటకు, తేలరు కంట్రాక్టరులుగా పిలవబడిన టెండర్లు తే 6 9 1949 న మధ్యాహ్నం 3 గంటలవరకు మద్రాసు కార్పొరేషన్ కమిషనరు గారికి దాఖలు చేసికొందురు. ఈ పనియొక్క సుమారు యెస్టిమేటు రూ 15,000/ సెటు 1 కి రు 2/ వంతున ఒకటి టెండరు షెడ్యూలు ఫారములు మద్రాసు కార్పొరేషన్ ఇంజనీరు ద్వారా పొందవచ్చును

ప్రతి టెండరుకోటి కార్పొరేషన్ ఖజానాలో డిపాజిటు క్రింద రూ 400/ లు జమ కట్టిన రశీదు జతపర్చవలెను. చెక్కులు ఇతర అడ్వాన్సు మెంట్లు అంగీకరింపబడవు

రిప్పన్ బిల్డింగ్స్ వి నరసింహం
25 8 1949 కమీషనరు

మద్రాసు కార్పొరేషన్

నోటీసు

చిల్లకవనుల ఇంటాకు నెం 260 మురుగు పీటి మూరము కట్టుట వగైరాలు — టౌను ప్లానింగ్ స్కీము రోడ్డు ఏపి సెయింట్ జ్యార్జి కథిడ్రల్ రోడ్డు— బార్డు మైలాపూరు యేరియా

పై మరమ్మతుకుంచిన కంట్రాక్టుకు 14 9 1949 బుధవారం మధ్యాహ్నం 3 గంటలవరకు సీలు టెండర్లు రిప్పన్ బిల్డింగ్స్‌లో కార్పొరేషన్ కమీషనరుగారు దాఖలు చేసికొందురు. టెండర్లు నిర్ణీత ఫారములలోనే పంపుకొనవలెను. పదరు ఫారము కాపీ రూ 3/ చెల్లించి స్పెషల్ ఇంజనీరు ద్వారా పొందవచ్చును. టెండరు వెంట కార్పొరేషన్ ఖజానాలో రూ 5 000/ డిపాజిటు క్రింద జమకట్టిన రశీదు జతపర్చవలెను

రిప్పన్ బిల్డింగ్స్, వి నరసింహం
24 8 1949 కమీషనరు

శ్రీ సూరంపూడి శ్రీ హరిరావుగారిపై కేసు

తిరుపతి అగస్టు 24—

తిరుపతి పోలీసువారు శ్రీ సూరంపూడి శ్రీహరిరావుగారిని గత సెప్టెంబరు నెలలో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 153 వ సెక్షన్ క్రింద అరెస్టుచేసి జామీనుపై విడుదలచేశారు. ఆయనపై మోపబడ్డ కేసు ఇంకా విచారణ చెయ్యబడలేదు. సెప్టెంబరు 1 వ తేదీకి విచారణ వాయిదా వెయ్యబడింది.

కాంగ్రెసు అభ్యర్థులతో పోటీ చేస్తున్న కాంగ్రెసు వాదులపై చర్య

ఆంధ్ర కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

విజయవాడ అగస్టు 28—

జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులతో వ్యక్తిగతంగా పోటీ చేస్తున్న కాంగ్రెసు వాదులు దరిని మూడేండ్లవరకు కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వంనుంచి బర్తరఫ్ చేస్తూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ కడియం ఓబుల రెడ్డిగారు నేడొక ప్రకటన చేశారు.

ఆ ప్రకటన సారమిది:—

జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులతో పోటీచేస్తున్న కాంగ్రెసువాదులందరు అగస్టు 28 వ తేదీలోగా ఉపసంహరించుకోవాలని వేసు లోగడ హెచ్చరించియున్నప్పటికీ చాలా మంది కాంగ్రెసువాదులు ఇంకా అవిరతంగా పోటీనుంచి వైదొలగలేదు. అందుచేత కాంగ్రెసుసంస్థ శ్రేయస్సుదృష్ట్యా క్రమశిక్షణచర్య తీసుకోక తప్పింది కాదు. అందుచేత కాంగ్రెసుసంస్థలో లోగడ పదవులు నిర్వహిస్తూ ఇప్పుడు కాంగ్రెసు అభ్యర్థులు పోటీచేస్తున్న కాంగ్రెసువాదులందరిని మూడేండ్లవరకు కాంగ్రెసు ప్రాథమిక సభ్యులుగా చేరడానికి వీలులేకుండా బర్తరఫ్ చేస్తున్నాను. కాంగ్రెస్ టిక్కెట్టుకోసం దరఖాస్తు పెట్టివారికి ఆ సందర్భంలో వారుయిచ్చిన హామీకి విరుద్ధంగా కాంగ్రెసు నిర్ణయించిన అభ్యర్థిపై కొందరు కాంగ్రెసువాదులు పోటీ చేస్తున్నారు. వారుకూడా మూడేండ్లవరకు కాంగ్రెస్ ప్రాథమికసభ్యత్వానికి అనర్హులుగా బర్తరఫ్ గావించబడినారు"

గుంటూరు జిల్లాలో ఆచార్యరంగాగారి పర్యటన

విజయవాడ అగస్టు 28—

గుంటూరు జిల్లాబోర్డుకు కాంగ్రెసు అభ్యర్థుల ఎన్నికల ప్రచార సందర్భంలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య రంగాగారు ఈ నెల 29 30 తేదీలలో క్రింది కార్యక్రమం ప్రకారం పర్యటన చేస్తారు

అగస్టు 29 వ తేదీ ఉదయం 7 గంటలకు మంగళగిరి; 8.15 పెదకాకాని; 9 గంటలకు కొలకలూరు; 9 30 దుగ్గిరాల; 10 15 నంది వెలుగు 11 గంటలకు తెనాలి; 11,30 కొల్లూరు (భోజనం విశ్రాంతి)

మధ్యాహ్నం 2 గంటలకు భట్టిప్రోలు; 2.30 వల్లిగోన; 2 45 రేపల్లె 3.30 జూపిన పూడి; 4 15 గూడవల్లి; 4 30 చెరుకుపల్లి 5 గంటలకు ఇంటూరు; 5 30 చందోలు, 6 గంటలకు బాపట్ల; 6.30 జాపట్ల; 8 గంటలకు వేటపాలెం; 9.30 కారంచేడు (భోజనం)

30 వ తేదీ ఉదయం 7 గంటలకు పరుచూరు 8 గంటలకు చిలకలూరిపేట; 9 గంటలకు నర్సరావుపేట; 10 గంటలకు వినుకొండ; 11 గంటలకు పిడుగు; 11.30 గంటలకు కారెంపూడి; మధ్యాహ్నం 2 గంటలకు అడిగొప్పల; 2 30 గంటలకు దుర్గి; 3 గంటలకు మాచెర్ల; 4 గంటలకు రెంటచింతల; 5 గంటలకు గురజాల; 6 గంటలకు దాచేపల్లి; 7 గంటలకు పిడుగురాళ్ళ; 8 30 గంటలకు సత్తెనపల్లి; 10 30 గంటలకు విడుప్రోలు.

గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ

రేపల్లె అగస్టు 28—

రేపల్లె, జూపూడి పాలెం ఫిర్కాలకు శ్రీ యార్లగడ్డ కోటీశ్వరరావుగారు దూళిపూడి చెరుకుపల్లి ఫిర్కాలకు శ్రీ ఘంటా సీతారామయ్యగారు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు

జాతీయభాషా సమస్య

రాజ్యాంగ పరిషత్తు వచ్చేవారంలో నిర్ణయిస్తుందట

న్యూఢిల్లీ అగస్టు 28—

ఇండియాయూనియన్ రాజ్యాంగపాఠంలో జాతీయభాషను గురించి రాజ్యాంగ పరిషత్తు అసెంబ్లీ పార్టీ నేడుకూడా చర్చించింది కాని ఎట్టి నిర్ణయం జరుగలేదు. ఈ విధంగా చర్చించడం నేటికి నాలుగోరోజు

అంతర్జాతీయంగా వాడుకలోఉండే అంకెలను రాజ్యాంగపాఠంలో ప్రస్తావించాలా అక్కరలేదా అన్న సమస్యపై సభలో ఇరుపక్షలవారి బలాబలాలు సమానంగా వున్నట్లు తెలుస్తున్నది

బ్రిటిష్ రాజ్యాంగంలో మాదిరిగా ఏ అంకెలను గురించి ప్రస్తావన ఉండకూడదని ఒకవర్గంవారు సూచిస్తున్నారు

చాలామంది దక్షిణాది ప్రతినిధులు గుజరాత్ మహారాష్ట్ర బెంగాలీ ప్రతినిధులలో చాలామంది అంతర్జాతీయ సంఖ్యల వాడకానికే అనుకూల్యం చూపించారని కాని యు పి సి పి బిహార్ సభ్యులు మరికొందరు బాబూ టాండన్ నాయకత్వాన హిందీ అంకెలకోసం పట్టుదల వహిస్తున్నారని లాబీవర్గాలనుంచి తెలుస్తున్నది

నేడు మొదట్లో ఓటింగ్ తీసుకోగా ఎక్కువమంది అంతర్జాతీయ సంఖ్యలకే అనుకూలంగా వున్నారని తిరిగి సభలో కలకలం జరుగుతుండగా తిరిగి ఓటింగ్ తీసుకోగా 74 మంది అంతర్జాతీయ సంఖ్యలకు 75 మంది నాగరీఅంకెలకు అనుకూలంగా ఓటుచేశారని తెలుస్తున్నది

అయితే పార్టీనాయకుడు పండిట్ నెహ్రూ ప్రసంగిస్తూ ఇలాంటి ముఖ్యసమస్యలను ఇంత స్వల్ప మెజారిటీతో నిర్ణయించడం తగదని హెచ్చరించినట్లు తెలుస్తున్నది. ఏమైనా ఈ సమస్యపై తుదినిర్ణయం వచ్చేవారం ప్రారంభంలో జరుగగలదని తెలుస్తున్నది.

అంబాలా జైలుకు తిరుగుబోతు కవానికి నేరం ఆరోపించి విచారణకు అంబాలా జైలులో వుంచబడివున్న 19 సంవత్సరాల ఒక దొమ్మరి యువతికి గురువారం రాత్రి ఇద్దరు ఖయిదీలు కనలు అన్నించి ఒక గంటసేపు ఆయన నిమ్మల మరణించారు

ఇండియన్ రిపబ్లిక్ తొలి ప్రెసిడెంట్ - రాజ్యాంగ పరిషత్తే ఎన్నుకొనగలదా?

న్యూఢిల్లీ అగస్టు 27—

నూతన రాజ్యాంగంపాఠం తుదిసారిగా (మూడవతూరి) ఆమోదించబడి రాజ్యాంగపరిషత్తు రద్దు అయ్యేముందుగా ఇండియన్ రిపబ్లిక్ తుది అధ్యక్షుని రాజ్యాంగ పరిషత్తే ఎన్నుకొనగలదని లాబీవర్గాలద్వారా తెలుస్తున్నది

బహుశా అక్టోబర్ చివరివారంలోగా డిసెంబర్ తొలిపారంలోగాని ప్రెసిడెంటు ఎన్నిక జరుగవచ్చు. అయితే ఇలా ఎన్నుకొనబడగల ప్రెసిడెంట్ పదవి తాత్కాలికమైనదే కాగలదు. వయోజనులకు ఓటింగ్ అధికారంపైనా నూతన రాజ్యాంగం ప్రకారం కొత్త పార్లమెంట్ ఎన్నుకొనబడేవరకు తాత్కాలిక ప్రెసిడెంట్ అధికారంలో వుంటాడు. బహుశా ఈ తాత్కాలిక ప్రెసిడెంటుకు రెండు మూడేండ్ల అధికారం వుండవచ్చునని లాబీవర్గాలవారు అంటున్నారు

1950 జనవరి 26 వ తేదీకి గవర్నర్ జనరల్ పదవి రద్దుకావచ్చు. ఆ రోజున ఇండియన్ రిపబ్లిక్ అవతరించ ముందదమే దీనికి కారణం. ఆ రోజునే తాత్కాలిక ప్రెసిడెంట్ అధికారాన్ని స్వీకరించవచ్చు

తాత్కాలిక ప్రెసిడెంట్‌గా ఎన్నుకొన జరగల వారి పేర్లలో ముఖ్యంగా శ్రీ సి రాజగోపాలాచారి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ల మాత్రమే ఉదహరింపబడుతున్నారు. పార్లమెంట్ సమావేశం తిరిగి ఎప్పుడు ప్రారంభమయ్యేది వికరంగా తెలియలేదు

అక్టోబర్ 6 వ తేదీన ఢిల్లీనుండి బయలుదేరి పండిట్ నెహ్రూ అమెరికా వెళతారు. బహుశా నవంబరు 10 వ తేదీవరకు ఆయన తిరిగి రాకపోవచ్చు.

ఆయన బయలుదేరి వెళ్ళేముందు నూతన రాజ్యాంగం తుది ఆమోదం జరుగవచ్చు. ఆ వెంటనే పార్లమెంట్ సమావేశంకూడా ప్రారంభం కావచ్చు

---

1 వ పేజీ తరువాయి

భూస్వామ్య సంస్కరణలు

నా ప్రజాహిత జీవితం ప్రారంభించాను. అరైతులతో మనసు విప్పి మాట్లాడటం నాకు ఎంతో సుఖప్రదంగా వుండేది. కిసాన్ సమస్యలంటే నాకు ఎంతో అభిరుచి.

జమీందారీల రద్దును గురించి మొట్టమొదటగా దర్శించగల గౌరవం యు పి రాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి దక్కింది. జమీందారీ రద్దు బిల్లును పెట్టు కమిటీదగ్గరకు తీసుకురాగలిగినందులకు మన ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. దీన్ని ప్రతిపాదించడంలో చాలా విలంబన జరిగింది. ఆయన గత రెండు సంవత్సరాలుగా మన దేశం ఎదుర్కొనవలసివచ్చిన విషమ పరిస్థితుల లో ఈ విలంబన అనివార్యం కావచ్చు. ఇప్పుడు మనం యావత్తు ఆసియా సమస్యలను పరిశీలిస్తే భూమి సమస్య ప్రధాన సమస్యగావున్న సంగతి స్పష్టమవుతుంది. ఈ సమస్యపైనే 38 సంవత్సరాల క్రితం చైనాలో మహావిప్లవం బయలుదేరింది.

మంచూరాజవంశం పతనమైంది. మంచూరాజులస్థానే పరిపాలనకు వచ్చినవారు ఈ సమస్యను పరిష్కరించలేకపోయారు. దాంతో వారు విపత్తును ఎదుర్కొనవలసి వచ్చింది

జమీందారీ బిల్లులోని అంశాలలో పొందుపరుపబడివున్న ప్రధాన సూత్రాలను నేను ఇదివరకే ఆమోదించాను. ఈ బిల్లు నిర్మాతలు దూరదృష్టితోనే వ్యవహరించారని చెప్పవలసి వున్నది. జనవరి 26 వ తేదీనాటికి ఈ బిల్లు ఆమోదం పూర్తికాగలదని ఆశిస్తున్నాను

ఇరవైనాలుగు గంటలలో ఈసమస్య పరిష్కరించబడగలదని కొందరు ప్రకటించారు. కాని ఇది అంత వివేకవంతమైన ప్రకటనకాదు. ఈ శాసనాన్ని ఆమోదించడానికి చిటికె వేసినంత కాదు. అయితే ప్రజలు దానిని అర్థం చేసుకొని ఎంతవరకు ఆచరణలో పెట్టగలరన్నది పెద్ద సమస్య. నష్టపరిహారం లేకుండా జమీందారీలను రద్దు చెయ్యాలని వాదించే విమర్శకులకు జవాబు చెబుతూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"ఈ సమస్యను అన్ని దృక్పథాలనుంచీ జాగ్రత్తగా పరిశీలించవలసి వున్నది

మనం ఇప్పుడు జమీందారులను శిక్షించడం లేదు. రైతుల శ్రేయస్సుకు వ్యతిరేకంగావున్న వారి హక్కులను మనం స్వాధీన పరచుకోవటం వున్నది.

ఇంకకి మనం ఈ సందర్భంలో ఏవంత రొక్కాలన్నది ముందుగా నిర్ణయించుకోవలసి వున్నది

పరిహారం ఇవ్వకుండా జమీందారీలను స్వాధీనం చేసుకోవడం రైతులకు లాభదాయకమయ్యేటట్లయితే నేను ఆ పనే చేసేవాణ్ణి. ఈ సందర్భంలో ప్రజాశ్రేయస్సే మనకు ప్రధాన లక్ష్యంగా వుండాలి. ఈ జమీందారీ రద్దు కార్యక్రమాన్ని జమీందారులందరూ దౌర్జన్యం ప్రదానంగా ప్రతిఘటించదలచుకుంటే వారిఎవరి ఆయిష్టప్రకారి ఇందువల్ల దేశానికి అనర్థం చాలా ఎక్కువ

ఈ సందర్భంలో శాంతి సామరస్య విధానాలను అనుసరించడంవల్లనే బహుళ ప్రయోజనాలను సాధించవచ్చు

ఈ పద్ధతులను అనుసరించడంవల్లనే అరబ్బంది సంస్థానాలు ఇండియాలో లీనం చెయ్యబడ్డాయి. ఈ సమస్యపై ఈ సంస్థానాధీశులు పోరు సాగించినయెడల వారివని అయిపోయే సేదన దానికి సందేహం అక్కరలేదు

కాని ఇలాంటి ముఖ్యతరుణంలో వారు ప్రతిఘటించారంటే మనపని ఎంతో ఇబ్బంది అయిపోయేది. అందువల్ల మేము రాజీమార్గాన్ని అనుసరించాము. మామూలుగా తన్న వారికి ఎక్కువ వ్యవధి ఇవ్వాము. ఈ పద్ధతివల్ల దేశంఅంతా కల్లోలభూయిష్ఠం కాకుండా రక్షించగలిగాము

పంజాబు విభజనవల్ల అక్కడ శాంతిభద్రతలు భంగమైపోయాయి. అందువల్ల నేటుత్పత్తి దెబ్బతింది. ఉనకోమనం కలహించుకోవడంవల్ల ఉత్పత్తి దెబ్బతింటుంది. కిసానులపై ఎక్కువ భారం పడుతుంది

ప్రజల జీవిత ప్రమాణాన్ని పెంపొందించాలంటే ధనికుల జేబులనుండి డబ్బుతీసి పంచిపెట్టడంవల్ల అది సాధ్యంకాదు. ఉత్పత్తిద్వారానే ఈ సమస్యను పరిష్కరించడం సుసాధ్యం

మన ఆధీనంలో ఎక్కువ సంపద లేకపోతే ప్రజల జీవిత ప్రమాణాన్ని మనం పెంపొందించజాలము. ఇప్పుడు ప్రజల మధ్య పంచిపెట్టబడినది ఏమీలేదు. ఉత్పత్తి ఒక్కటే ఇప్పుడు మన ప్రధాన లక్ష్యం కావాలి

కాంగ్రెసువాదులందరు ఈ సమస్యను రెండు దృక్పథాలతో పరిశీలించవలసి వున్నది. మొదటిది ఈ బిలుపట్ల ప్రజలలో అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం. రెండవది జమీందారీల రద్దువల్ల రైతులలో ఉత్సాహాన్ని రేకెత్తించడం. మహాయుద్ధానికి మనం ఎలాగ సన్నద్ధులమవుతామో అలాగే ఇందుకూ సన్నద్ధులంకావాలి

హైదరాబాదుపై పోలీసు చర్య అంతా జాగుపూర్తిఅయింది. అయితే దానికి పూర్వం ఎంతపని జరిగిందో ప్రజలకు తెలియదు. ముందుగా ఎంతో ప్రయత్నం చెయ్యవలసివచ్చింది. విజయం తేలికగా లభ్యమైంది. అలాగే ఏయుద్ధానికైనా ముందుగా పెద్ద ఎత్తున సన్నాహం జరగడం అవసరం. ఇప్పుడు మనం ఈ పోరాటం ప్రజల సోమరితనపైన.

మనలను ప్రతిఘటించే ప్రజలు కొందరు వుండవచ్చు. ఈరోజులలో కాంగ్రెసును ప్రతిఘటించడం ఒక ఆచారం అయిపోయింది. ఒకప్పుడు ఒకరికొకరు బద్ధశత్రువులుగా వున్నవారందరూ ఇప్పుడు కాంగ్రెసును ఎదిరించడంలో ఏకమవుతున్నారు.

మొన్న కలకత్తా వెళ్ళినప్పుడు నవలు కమ్యూనిస్టులు, కిసాన్ మజ్దూర్ పార్టీవారు అవశ్యవిరించవలసిందని విజ్ఞప్తి చేశారు. 25 సంవత్సరాలకు పైగా తోనుకుంటున్నవారు కమ్యూనిస్టులు అంటారు వున్నారు

ఇండియాలో ఇప్పుడు నామమాత్రం కాంగ్రెసును శిక్షారోక్షించడమన్నమాట ఇంక దానికి ఒక సిద్ధాంతం అక్కరలేదు. అతివాదపక్ష అవరాళను కలిగివుండడం మంచిదే కాని ఇండియాలో మాత్రం వారు వాస్తవ విషయాలను విస్మరించినట్లు కనపడుతుంది

ఈ మహా కార్యనిర్వహణలో ఇండియా ప్రధానిగా మీఅందరి సహకారాన్ని ఆశిస్తున్నాను. ఒకప్పుడు కాంగ్రెసును తీవ్రంగా విమర్శించిన వారు నైతం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగావున్నారు. మనతో సహకరిస్తున్నారు. లేక మనలను విమర్శిస్తున్నారా అన్న విచక్షణ లేకుండా ప్రజలందరి సహకారాన్ని మనం పొందవలసివున్నది''

బాబూ టాండన్ ప్రసంగం

యు పి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు బాబూ పురుషోత్తమదాస్ టాండన్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ వాదులలో కలతలవల్ల కాంగ్రెస్‌సంస్థ విచ్ఛిన్నం కావచ్చునని హెచ్చరించారు

రాష్ట్రకాంగ్రెసు నేటి సమావేశానికి ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ యు పి ప్రధాని పండిట్ గోవిందవల్లభపంత్ శ్రీ మోహనలాల్ సక్సేనా యు పి ప్రభుత్వ మంత్రులు 200 మంది రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు హాజరయ్యారు

బాబూ పురుషోత్తమదాస్ టాండన్ తన ప్రారంభోపన్యాసంలో ఈ కొమ్మిది మాసాలలో రాష్ట్రంలో జరిగిన సంఘటనల్ని ంటిని సింహావలోకనం చేశారు, ఈ కొమ్మిది మాసాలలో కాంగ్రెసును అన్నిరంగాలవారు ముఖ్యంగా కమ్యూనిస్టులు తీవ్రంగా ఎదుర్కొన్నారని కాంగ్రెసుప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టడంకోసంవారు విసుగు విరామం లేకుండా పనిచేస్తున్నారని బర్మాలో కమ్యూనిస్టులకు కొంతవరకు చిక్కులంటలో వెంటాడిన సైతం వారికి ప్రోత్సాహం లభిస్తున్నదని బాబూ టాండన్ అన్నారు

యు పి లో కమ్యూనిస్టులకు పలుకుబడిఏమీ లేదని కాంగ్రెసు కాంగ్రెస్ ప్రభుత్వాలే తమకు నిజమైన సేవ చేస్తున్నవని ప్రజలకు తెలుసునని బాబూ టాండన్ అన్నారు

కమ్యూనిస్టులు పోషకులులంటే తన కేమీ భయంలేదని కాంగ్రెసువాదులలో కలతలే తనకు ఎంతో చింత కలిగిస్తున్నవని ఈ విద్వేషాలు ఇలాగే వుండేటట్లయితే కాంగ్రెస్ సంస్థ విచ్ఛిన్నమై పోగలదని బాబూ పురుషోత్తమదాస్ టాండన్ అన్నారు

జమీందారీలరద్దు అధికారహోత్పత్తి సమస్యలను చర్చించడానికి ఈ సమావేశం జరుగుతున్నదని బాబూ టాండన్ వివరించారు. యు. పి అసెంబ్లీ ఆమోదించనున్న జమీందారీ రద్దుబిల్లువల్ల దున్నేవారికే భూమిపై హక్కులు దఖలు పడుతున్నాయని దీనిప్రభావం ఒక్క యు. పి లోనే కాకుండా యావత్తు దేశంలోను కానరాగలదని శ్రీ టాండన్ వివరించారు

దేశంలో ఉన్న కొరతను తీర్చడానికి అధికోత్పత్తిని సాగించవలసిందిగా కృషిచేయాలని కోరవలసిందని

పండిట్ నెహ్రూ చేసిన విజ్ఞప్తితో బాబూటాండన్ ఏకీభవించారు

వచ్చే డిసెంబరులో జరుగనున్న మునిసిపల్ ఎన్నికలను గురించి ప్రస్తావించి ప్రతిపట్టణంలోను ఎన్నికల కమిటీలను నియమించవలసిందిగా రాష్ట్రకాంగ్రెస్ సర్క్యులర్ పంపిందని ఆయన అన్నారు

బాబూ టాండన్ ప్రసంగానంతరం సమావేశంవారు అఖిల భారత కాంగ్రెసు సంఘానికి అయిదుగురు సభ్యులను ఎన్నుకున్నారు

అనంతరం శ్రీమతి సరోజినీనాయుడు శ్రీ కొండా వెంకటప్పయ్య బి యస్ వర్మ ప్రభృతుల మరణానికి సంతాప తీర్మానాలు ఆమోదించారు

అనంతరం పాలనసత్యత్వాన్ని పునరుద్ధరించవలసిందని వర్కింగ్ కమిటీకి సిఫారసు చేసే తీర్మానాన్ని శ్రీ బాలకృష్ణశర్మ ప్రతిపాదించగా యు పి మంత్రి సి బి గుప్త బలపరిచారు. ఇది అధికసంఖ్యాకులచే ఆమోదించబడింది

జమీందారీల రద్దు తీర్మానం శ్రీ విశ్వంభర్ దయాళ్ త్రిపాఠి ప్రతిపాదించారు. అజిత్ ప్రసాద్ జైన్ బలపరిచారు. పండిట్ నెహ్రూ పండిట్ గోవింద వల్లభ పంత్ తదితరులు ఈ తీర్మానాన్ని బలపరిచారు. పండిట్ పంత్ వివరణ అనంతరం ఈ తీర్మానం హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఆమోదించబడింది. అంతటి సభ మర్నాటికి వాయిదాపడింది

"అపవాదులను తుడిచిపెట్టుకోవాలి"

రాష్ట్రీయ స్వయంసంఘ సేవకులకు గోల్వాల్కర్ ఉద్బోధ

అంబాలా అగస్టు 27—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం రహస్యంగా వ్యవహరించేసంస్థ కానేకాదని నేడిక్కడ జరిగిన సభలో ఉపన్యసిస్తూ సంఘం సర్ సంఘచాలక్ శ్రీ యం యస్ గోల్వాల్కర్ ఉద్ఘాటించారు

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం నిగూఢంగా వ్యవహరిస్తూ ఎధ్వంసక చర్యలకు ఒడిగొట్టుతున్నదని వివరితమైన అంకోళన జరిగేవరకు ప్రభుత్వ వ్యవహారాలను నిర్వహిస్తున్నవారు ఎంత మాత్రం అనుమానపడలేదని కాగా ఇప్పుడు తమ సంస్థ ఎంతమాత్రం ప్రమాదకరమైనది కాదని నిరూపించుకోవడం రాష్ట్రీయ స్వయంసంఘ సేవకుల విద్యుక్త ధర్మమని అన్నారు

ప్రజల అభిమానాన్ని చూరగొనడానికిగాను ఆర్థిక రాజకీయ కార్యక్రమం ఏదీలేకుండానే ప్రజలలో ఐక్యమత్యాను రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సాధించగలిగిందని అందుచేత సంఘం లక్ష్యంద్వారా భారతీయుల సమైక్యతను సాధించవచ్చుననికూడా అన్నారు

ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను స్వార్థపరత్వం లేకుండా క్రమశిక్షణలో ప్రజలకు సేవచేసే తమ సభ్యులే పరిష్కరించగలరని అన్నారు

శరణార్థుల సమస్య ప్రసక్తితెచ్చి దాని పరిష్కారానికి నిర్ణీతమైన కార్యక్రమం లేనందుకు విచారం వెలిబుచ్చుతూ రెండేండ్లకింద వున్నట్లే నేనుకూడా ఆ సమస్య వుండడం శోచనీయమని అన్నారు

హిమాచల ప్రదేశ్ పాటియాలా తూర్పు పంజాబు స్టేట్స్ యూనియన్ శాఖలకు చెందిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యుల సమావేశంలో ఉపన్యసిస్తూ స్వాతంత్ర్య సంపద్దితో తమపై పడిన బాధ్యతలను గుర్తించి స్వల్ప తగాయిదాలతో స్వార్థపరత్వంతో పతనమిపనుపుకూపుండక శాంతియుత మార్గాలద్వారా అభ్యున్నతిని సాధించేందుకు తూర్పు పంజాబు ప్రజలు కృషిచేయాలని అన్నారు

ప్రజలలో విద్యాప్రచారం ద్వారా హిందూ సంస్కృతిని పునరుద్ధరించాలని వివరిస్తూ సంస్కృతి పునరుద్ధరణద్వారా ప్రపంచరాజ్యాలలో ఇండియా కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింపచేయడమే సంఘం ఆశయని కూడా శ్రీ గోల్వాల్కర్ అన్నారు

బాహ్యాళియంనుంచి కన్యాకుమారి అగ్రంవరకు దుర్మాక్రమణనుంచి మాతృదేశాన్ని రక్షించేందుకై భారత ప్రజానీకం సమైక్యం కాగలవని ఆశిస్తూ శ్రీ గోల్వాల్కర్ తన వ్యాసం విరమించారు

నిన్న జయపూర్‌లో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యుల సమావేశంలో ఉపన్యసిస్తూ స్వాతంత్ర్య సంపద్దితో తమపైబడిన బాధ్యతలను నిర్వర్తించేందుకు తగిన శక్తిసామర్థ్యాలను యువకులకు చేకూర్చడమే రాష్ట్రీయ స్వయంసేవక సంఘం లక్ష్యమని శ్రీ యం. ఎస్ గోల్వాల్కర్ అన్నారు.

శతవృద్ధు మృతి

దక్షిణాఫ్రికా భారతీయుడు

జోహాన్స్‌బర్గ్ అగస్టు 2—

డర్బన్‌లాండ్ పేటలో ఇదివరకు వర్తకవర్తకుడు చెంగల్వరాయ ముదలియార్ బినోని‌లో (ట్రాన్స్‌వాల్) తన 105 వ ఏట మృతిచెందారు

చెంగల్వరాయ ముదలియార్ తమిళనాడులో జన్మించారు. ఆయనకి 16 మంది సంతానం 70 మందికితాత 38 మందికి ముత్తాత, ఆయన నేటాల్‌కు 71 సంవత్సరాలపూర్వం వచ్చారు

బీహార్‌లో జమీందార్లకు నష్టపరిహారం

నాలుగుకోట్ల రూపాయలట

బీహారు జమీందారీ రద్దు చట్టంక్రింద అర కోటి రూపాయలకు పైగా ఆదాయమువచ్చే జమీందారీలను స్వాధీనం చేసుకునేందుకు బీహారుప్రభుత్వం నాలుగుకోట్ల రూపాయలు ప్రత్యేకించినట్టు తెలుస్తున్నది

ఏ తేదీనుంచి ఈ చట్టం అమలులోకి రానున్నది బీహారు మంత్రివర్గం ఇంకా నిర్ణయించవలసివున్నది.

---

1 వ పేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ వ్యవహారాలు

ఆకస్మాత ఆయనను పశ్చిమబెంగాలులోనే ప్రచార శాఖను మినహాయించి సమాచారశాఖ డైరెక్టర్‌గా నియమించారు

11 కలకత్తాలో దుర్గాపూర్‌రైలుమార్గం నిర్మించడం సాధ్యంకాగలదేమో పరిశీలించడానికి ఫ్రెంచి నిపుణులను నియమించడం. అధికాహారోత్పత్తి ప్రణాళికను ప్రచారం చేయడంకోసం సంగీతం ప్రాధాన్యంగల పిక్చర్లను తీయాలని ప్రయత్నించడం

12 డాక్టర్ బి సి రాయ్ విదేశయాత్రా సన్నాహాలకోసం రు 10 000 లు అడ్వాన్సుగా యివ్వాలి. ఇందుకోసం ప్రభుత్వ నిబంధనలు మార్చబడినవి

ఈ పన్నెండు ఆరోపణలకు సంబంధించి నంతవరకు తనకు అందజేయబడిన సంజాయిషీ సంతృప్తికరంగా వున్నదని పండిట్ నెహ్రూ లేఖలో పేర్కొనబడినది. ఏ నిర్ణయంచేయడానికి సాధ్యంకాని మిగతా అయిదు ఆరోపణలు కింది విధంగా వున్నాయి

1 బిర్లా బ్లాక్ మార్కెటుకు సంబంధించిన ఒక కేసులో పశ్చిమ బెంగాల్‌ప్రధాని జోక్యం కలిగించుకున్న కారణంగా కేంద్రప్రభుత్వపు పోలీసు అధికారి దర్యాప్తు విరమించారు

2 పశ్చిమ బెంగాల్ ప్రధాని సిఫారసుమీద ఆయనకు అనుకూలమైన వ్యక్తికి కేంద్రప్రభుత్వం ఉప్పు రవాణాకోసం వాగెను ఏర్పాటు యిచ్చింది

3 ఇండియాలో ప్రఖ్యాతి చెందిన ఒక కంపెనీ అవినీతిగాను కేసుపెట్టడానికి తగిన ఆధారాలు వుండి అవినీతి నిర్మూలన శాఖ ప్రధానాధికారి కేసుపెట్టాలని పట్టుపట్టినప్పటికీ ప్రధాని ప్రోత్సాహంపై కేసుపెట్టడం వాయిదా వేయబడింది

4 పారిశ్రామిక వస్తువుల సేకరణ సంపకం కోసం నెలకొల్పబడిన రాష్ట్ర సహకార సంఘ వ్యవహారాలు

5 ఈ సంఘం చేసే వస్తువుల సేకరణలో ప్రభుత్వ ద్రవ్యం దుర్వినియోగం చేయడం

ఇందులో మొదటి ఆరోపణ విషయంలో ఇవ్వబడిన సమాధానం జరిగానే వున్నప్పటికీ ఆ కంపెనీని పోనాచేసే విల్లలను తెలుసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం పోలీసు అధికారులకు అనుమతి ఎందు కివ్వబడలేదో తన కష్టం కావడంలేదని పండిట్ నెహ్రూ పేర్కొన్నారు. ఈ పోరాటంలో కంపెనీ నిరోధిత్వం యింకా కాపనానికి అవకాశం వుండేది. ఆ కంపెనీ ఆర్థాంకు ఎంపించ అంపట్రాయి పంపినానని హామీ ఇచ్చిననదనే కారణంతో ఈ సోదాను నిలుపు చేయడం దురదృష్టకరం. కంపెనీకి దురుద్దేశం లేదని సంతృప్తికలిగినప్పటికీ విచారణకు సంబంధించిన మామూలు కార్యకలాపం యావత్తు జరిపుంచే ఉత్తమంగావుండేది. లేకపోతే ఇవ్వచ్చిన నేరారోపణను చేయుంచే అవకాశం వుంటుంది. ఏమిచ్చినట్లక సమాధానంయిచ్చినట్లు సుబద్ధంకాదు" అని పండిట్ నెహ్రూ పేర్కొన్నారు.

రెండవ ఆరోపణ విషయంలో డాక్టర్ బి సి రాయ్‌కి ఏమీసంబంధంలేదని తమకు అందజేయబడిన నివేదికద్వారా స్పష్టమయినది. కాని ఈ ఆరోపణకు సంబంధించిన మరికొన్ని విషయాలపై సంతృప్తికలగలేదని లోతుకుదిగి విచారించడానికి తగిన రుజువు లభించలేదని పండిట్ నెహ్రూ వివరించారు.

మూడవ ఆరోపణను గురించి ఆ కంపెనీకి చెందిన కొందరు ఏజెంట్లపై కేసునువిరమించడం దురదృష్టమని ఆ కంపెనీ ఉద్యోగులు దేశంలోని యాత్రా ప్రాంతాలకు వివిధ ప్రాంతాల నుండి తిరుగుతూ అయిన సిమెంటు క్రింద దలాలుకి చేయడానికి ప్రయత్నించారని వారిపై కేసును విరమించడం పొరపాటేకాని దురుద్దేశంతో మాత్రం కాదని నెహ్రూ పేర్కొన్నారు. ఇది చాలా తీవ్రమైన అక్రమమని ఆ కంపెనీ తన భవిష్యత్తు ప్రవర్తనను గురించి హామీ యిచ్చి ధరలేనాలు వాపసుయిచ్చినంత మాత్రాన కేసు ఉపసంహరించడం సరికాదని ఆయన సూచించారు. కంపెనీ తన నిర్దోషిత్వాన్ని కోర్టు లో రుజువు చేసుకోవలసి వుండవలసినదని ఈ మాదిరి విషయాలలో కేసు తగినంత బలంగా లేకపోయినా కోర్టు ద్వారానే అవి పరిష్కరింపబడాలని లేకపోతే ప్రజలకు అనవసరమైన సందేహాలు కలిగే ప్రమాదం కలదని ఆయన వివరించారు

దేశంలో పేరు ప్రతిష్ఠలుగల కంపెనీకి చెందిన దర్యాప్తులో ప్రభుత్వం ఎంతమాత్రం జోక్యం కలిగించుకోకూడదని ఈ విషయంలో కేసు విరమించబడటం విచారకరమేనని ఇండియా ప్రధాని లేఖలో పేర్కొనబడినది. ఈ కేసుకు సంబంధించిన ప్రభుత్వ పత్రాలు కనపడటం లేదని తనకు తెలిసివచ్చిందని ఎలాగైనా ఆ పత్రాలను సాధించి తీరాలని పండిట్ నెహ్రూ ఆదేశించారు

శ్రీ యస్ ఆర్ సర్కార్ ప్రకటన

పండిట్ నెహ్రూ లేఖను ప్రకటనార్థం విడుదలచేస్తూ పరిశ్రమలను ప్రజలంతా సహేతుక దృష్టితో అర్థం చేసుకోవాలని కోరారు. ప్రజాసేవే ఏకైకలక్ష్యంగా తాము కృషిచేసుదలిచామని పి శాఖలోనైనా ఆ ఫీసు ఇందు పక్షపాతం ప్రజలు రుజువు చేయగలిగితే అవ సమైన చర్యలు తీసుకోడగలవని ఆయన పేర్కొన్నారు. పారిశ్రామిక సేకరణ సహకారసంఘం పరిపాలనలో కొన్ని అక్రమాలు వున్నమాట నిజమేనని ఆ సంస్థను పునర్నిర్మించడానికి చర్యతీసుకోబడగలదని ఆయన వివరించారు

బర్మాలో మరొక భారతీయ వర్తకుని అపహరణ

రంగూన్ అగస్టు 26—

మహమ్మద్‌హాషీం ఇస్మాయిల్ అనే సంపన్న భారతీయ వర్తకుని అగస్టు అయిదవతేదీని ఎత్తుకపోయి పదిలక్షల రూపాయలిస్తేనేగాని వదిలిపెట్టమని బెదరించిననందర్భంలో విన్నరాత్రి ముగ్గురు ఖయిదీలు అరెస్టయారని తెలుస్తున్నది.

రేడియో

సోమవారం (అగస్టు 29)

విజయవాడ

457 1 మీటర్లలో ఉదయం 7 0 గంటలకు తెలుగులో వార్తలు; 7 15 గానసుధ; 7 30 చెంబోలు వెంకటశాస్త్రి (వీణ) 8 15 గీతావళి ఎం వి నాగరాజా (గాత్రపాట); 8 30 రాయప్రోలు జానకిదేవి (గాత్రపాట)

మధ్యాహ్నం 12 30 మూడ్యంక పాఠశాలా విద్యార్థులకు; 1 0 గంటకు తానావతం 1 40 వాద్య సంగీతం; 1 50 తెలుగులో వార్తలు 2.0 గానసుధ; 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు; 2 45 ప్రసార సమాప్తి 4 0 గంటలకు ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు; 4.30 ప్రసార సమాప్తి

సాయంత్రం 5 30 చేబోలు వెంకటశాస్త్రి (వీణ); 6 10 పాడిక ప్రకటనలు; వాతావరణం; 6 20 గీతావళి ఎమ్ వి నాగరాజా; 6 30 గ్రామస్థుల కార్యక్రమం; 7 0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7 30 చిత్రావళి 7 45 కొన్ని సామాన్యరోగాలు; కె. సి వెంకటాద్రి ప్రసంగం; 8 0 గంటలకు హరిహరసుబ్రహ్మణ్యం హరి అమ్మకరాముశాస్త్రి (వయోలిన్) 8 30 రాయప్రోలు జానకిదేవి (గాత్రపాట) 9 30 హరిహరసుబ్రహ్మణ్య హరి అమ్మకరామశాస్త్రి (వయోలిన్); 10 0 గంటలకు ప్రసారసమాప్తి

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7 30 క్రేమద్భగవద్గీతా పఠనం; 7 45 కన్యాలాల్ (గాత్రపాట) 8 35 రికార్డులు; 8 50 వార్తలు; 9 15 నుంచి 9 30 వరకు గాజానాయ్ (గాత్రపాట)

మధ్యాహ్నం 12 30 రికార్డులు; 1.0 గంటకు రికార్డులు; 1 25 తెలుగులో ప్రసంగం; 1 30 వార్తలు; 1 40 అంతరపర్యోకనం; 1.50 నుంచి 2 0 గంటలవరకు వార్తలు

సాయంత్రం 5 0 గంటలకు మహిళామండలి; 5 45 కన్యాలాల్ (గాత్రపాట); 5 50 ప్రాథక వార్తలు; 6 0 గంటలకు పిల్లల కార్యక్రమం 6 30 తెలుగు కార్యక్రమం; 7 0 గంటలకు వార్తలు 7 45 జానపద వాఙ్మయం (తెలుగు ప్రసంగం); 7 55 మనోరమాదేవి (గాత్రపాట); 8 0 గంటలకు వార్తలు 8 50 కె. లక్ష్మీనరసమ్మదేవి (గాత్రపాట) 9 15 గాజానాయ్ (గాత్రపాట); 9 30 మనోరమాదేవి (గాత్రపాట); 9 55 కన్యాలాల్ (గాత్రపాట); 10 25 దక్కన్ రేడియో ఆర్కెస్ట్రా; 10 30 గాజానాయ్ (గాత్రపాట); 10 50 నుంచి 11 0 గంటల వరకు కన్యాలాల్‌బాయ్ (గాత్రపాట).

మద్రాసు

211 3 31 23 మీటర్లలో ఉదయం 7 గంటలకు వ్యాఖ్యానం; 7 30 కలకాసాగరత్నం (గాత్రపాట), 8 0 గంటలకు అంగముడు 8.10రికార్డులు; 9 0 గంటకు ప్రసార సమాప్తి

211 3 41 32 మీటర్లలో మధ్యాహ్నం 1 40 సినిమా సంగీతం; 3 30 ఎస్ మనోన్మణి (గాత్రపాట) 6 20 అర్ విన్నుపతి (వీణ) 7 30 సినిమాసంగీతం; 7 45 అంతరపర్యోకనం 8 30 బి కృష్ణయ్యంగార్ (గాత్రపాట); 10 0 గంటలకు సినిమాపాటలు;

41 32 మీటర్లలో ఉదయం 6 0 గంటలకు తెలుగులో వార్తలు; 7 15 ఎస్ జి కిట్టప్ప (రికార్డులు); 8 30 కె. ఎ. బాలసుబ్రహ్మణ్యం (గాత్రపాట)

31 3 మీటర్లలో మధ్యాహ్నం 12 30 మాధ్యమికపాఠశాలా విద్యార్థులకు 1 50 తెలుగులో వార్తలు; 2 45 కదంబం; సాయంత్రం 4 0 గంటలకు ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం

60 93 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7 15 గ్రామస్థుల కార్యక్రమం; 8 0 గంటలకు కె. లక్ష్మీ శ్రీ సరస్వతి (గాత్రపాట) 9 30 ఎస్ వెంగల్వారాయన్ (వయొలిన్); 10.30 ప్రసార సమాప్తి.

1949 విరోధినామ సంవత్సర భాద్రపద శుద్ధ షష్ఠి సోమవారం అగస్టు 29-వ తేదీ

షష్ఠి పగలు 2 55 గంటలవరకు
స్వాతి నక్షత్రం ఉ 7 5,
విశాఖ తె 5 41 గంటలవరకు
వర్జ్యం: ప 12 21 మొదలు 1 51 గంటలవరకు

పిడుగువల్ల స్త్రీ మరణం

నెల్లూరులో సంఘటన

నెల్లూరు అగస్టు 28—

గతరాత్రి ఈ పట్టణంలో పిడుగుపడ్డ సందర్భంలో ఒక స్త్రీ మరణించింది. మరి ఇద్దరికి స్పృహతప్పిపోయింది

ఈ పట్టణంలోని చుట్టుపక్కల గ్రామాలలోను కుంభవృష్టి కురిసిన సమయంలో పిడుగు పడ్డది

పనికవ్వుకు వెళ్ళిపెట్టే పిడుగు నేలలోనికి పోయింది

అనుపులకు కోల్పోయిన స్త్రీ చేతిలోవున్న అరునెలల బిడ్డకు ఎట్టి ప్రమాదం కలుగకపోవడం కడు ఆశ్చర్యం

ఈ సంఘటన జరిగిన యింటికి పౌరులు గుంపులు గుంపులుగా వెళ్ళి చూస్తున్నారు

మద్రాసు అగస్టు 28—

కోతులయిన నమ్ముదలలో చేపలుపట్టే విషయమై మద్రాసు ప్రభుత్వం తయారుచేస్తున్నదానికి మద్రాసు ప్రభుత్వం తయారుచేసిన ప్రణాళికను ఆమలుజరపడానికిగాను తగినన్ని ట్రాలర్ నౌకలను సరఫరా చేయాలని ఇండియా ప్రభుత్వాన్ని మద్రాసు ప్రభుత్వం అర్థించింది.

కాంటన్‌పై కమ్యూనిస్టుల ద్విముఖ విజృంభణ

కోమింటాంగ్ రాజధానికి 130 మైళ్లలో జనరల్ పోచెన్ సేనల చేరిక

మరి మూడు రంగాలలో కూడా విజయాలు

హాంగ్‌కాంగ్ ఆగస్టు 28—

చైనీస్ కమ్యూనిస్టులు నాలుగు రంగాలలో నేడు ముట్టడులు ప్రారంభించిన సమయంలో జనరల్ లియూపోచెన్ క్రింది కమ్యూనిస్ట్ అగ్రగామి సైనిక దళాలు నేషనలిస్టుల రాజధానీ నగరం కాంటన్‌కు 130 మైళ్ల దూరంవరకు చొరబడినవని తెలియవస్తున్నవి

జనరల్ లియూ సేనలు దక్షిణకియాంగ్సీనుంచి క్వాంటుంగ్‌లోనికి ద్రుతముగా పురోగమిస్తున్నందున కాంటన్‌కు ఉత్తరదిశనుంచిగాక, ఈశాన్యదిశనుంచే ముఖ్యంగా ప్రమాదం ఏర్పడుతూ వుంది

జనరల్ లియూ నాయకత్వంలోని కొమ్మిది సైన్యాలలోను నాలుగుసైనాలు ఈ ముట్టడిలో పాల్గొంటున్నవి మరిరెండు సైన్యాలుకూడా త్వరలో వీటిలో పాల్గొనవచ్చు. ఒకటిలం ఉత్తర క్వాంటుంగ్‌లోని హోపింగ్ వాంగ్ టియాన్ల వైపుగా పురోగమిస్తున్నవి. టీవిబిట్టి ఉత్తరాన హాంకౌ-కాంటన్ రైలుమార్గంనుంచి దిగువకు వస్తున్న సైన్యంనుంచిగాక ఈశాన్యదిశనుంచి చొచ్చుకవస్తున్న సైన్యాలనుండే కాంటన్‌కు అధిక ప్రమాదం ఏర్పడుతున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు

జనరల్ లియూ సైన్యం మార్గంలో నేషనలిస్టుల 12 వ సైన్యం 13 వ సైన్యాలకు చెందిన సైనికులు సుమారు 20 000 మంది వున్నారు వారిపై నేలాదిగావున్న కమ్యూనిస్ట్ గెరిల్లాలు అప్పుడే ముట్టడులు సాగించి విజయపరుస్తున్నారు

జనరల్ పోచెన్ నాయకత్వంలో 14 వ సైన్యానికి చెందిన 2 000 మంది కమ్యూనిస్టు సైనికులు క్వాంటుంగ్ రాష్ట్రంలో ప్రవేశించి వాంగ్ టింగ్ నగర సర్వలు జరుపుతున్న గెరిల్లాలో మిలాఖత్ కావటానికి యత్నిస్తున్నవి

వాంగ్‌టింగ్ కాంటన్‌కు ఈశాన్యంగా 100 మైళ్ళ దూరంలో వున్నది.

లాంచౌలో కమ్యూనిస్టు సేనల ప్రవేశం

ఇతర యుద్ధరంగాలనుంచి నేడు ఇక్కడకు చేరినవార్తలివి

జనరల్ పెంగ్‌తే హువే సైన్యాలు నాయకత్వ కైనారాజధాని లాంచౌలో ప్రవేశించాయి అక్కడి ప్రభుత్వోద్యోగులు పలాయనం చిత్తగించారు

హ్యూనాన్ రాష్ట్రంలో క్రిందటివారం నేషనలిస్టు దళాలు హాంకౌ—కాంటన్ రైలుమార్గానికి ఇరుప్రక్కల వశపరుచుకొన్న పెక్కు నగరాలను జనరల్ లిన్‌పియావో సేనలు పునరాక్రమించుకొన్నవి

జనరల్ చెన్‌యీ సైన్యాలు అమోయ్‌వైపు అప్రతిహత పురోగమనంసాగిస్తున్నవి. అమోయ్‌కి ఉత్తరదిశను 45 మైళ్ళదూరంలోని కొన్ని పట్టణాలలో ప్రవేశించినవికూడా

దక్షిణ కియాంగ్సీలోని ట్సింగ్నాన్ దగ్గర కమ్యూనిస్టు గెరిల్లాలు జనరల్ లియూపోచెన్ క్రిందిదళాలతో చేతులుకలిపి తూర్పు క్వాంటుంగ్ రాష్ట్రంలోని పెక్కు పట్టణాలను వశపరుచుకొన్నారు

ఈ ప్రాంతంలో రక్షణకు అనేక సౌకర్యాలు వున్నప్పటికీ నేషనలిస్ట్ సైనికులు కమ్యూనిస్టుల విజృంభణను అరికట్టజాలరని అనుకొంటున్నారు

కాంటన్‌కు ఉత్తరంగా 120 మైళ్ళ దూరాన హాంకౌ రైలుమార్గానగల కుకోంగ్ దగ్గర కాకలుదీరిన నేషనలిస్టు యోధులు జనరల్ లియూపోచెన్ దళాలను కాయికత్తుల ఎదిరించి పోరుతున్నారు

పీకింగ్ హైనాన్ దీవినుంచి హాటాహాటిగా వచ్చినవారుకూడా పెక్కుమంది కలరు

ఇక్కడకు ఇంకా ఉత్తరదిశన నేషనలిస్టులకు విమానాశ్రయాలు నౌకాశ్రయాలు కల చూషాన్ దీవులకు దగ్గరగావున్న అన్‌షాన్ దీవిలోని నేషనలిస్టుల శిక్షిక్షణను తెలుసుకొనడం కోసం కమ్యూనిస్టులు ముట్టడులు ప్రారంభించారు

కమ్యూనిస్టు చైనాపై బ్లాకేడ్ కొనసాగించటానికి నేషనలిస్టు సైన్యాలకు సహాయంగా కమ్యూనిస్టు సేనలపై విమానదాడులు జరపటానికి నేషనలిస్టులకు ఉపకరిస్తున్నవి.

అన్‌షాన్ దీవిపై కమ్యూనిస్టులు జరిపిన తొలి ముట్టడులను నేషనలిస్టు దళాలు చెదరగొట్టినవని వార్తలు వస్తున్నవి.

కన్సు రాజధాని లాంచౌ నగరానికి ఆయువానికి సందుగుండు సామగ్రి నేషనలిస్టు సేనలకు కొరవడటమే కారణమని అదనపు సరఫరాల కోసం జనరల్ మాపుఫాంగ్ మాహాంగ్‌లు చేసిన యత్నం ఫలించలేదని తెలియవస్తున్నది

ప్రాకార పరివేష్టితమైన లాంచౌ నగరాన్ని ప్రథమ ప్రజావిమోచక సైన్యాలు ఆక్రమించుకొన్నవని నగరానికి ఉత్తరంగావున్న ఎల్లో

నంతెనను కూడా తమ అదుపులో పెట్టుకొన్నవని పీపింగ్ కమ్యూనిస్టురేడియో నేడు ప్రకటించింది

పార్మోజాను అమెరికా ఆక్రమించుకొనబోదు

వాషింగ్టన్ ఆగస్టు 26—

పార్మోజాను అమెరికా వశపరచుకొనబోతున్నట్లు కాయుంగ్‌పావో ప్రకటించినవార్త నిజంకాదని అమెరికన్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది

మకావో రక్షణకు బ్రిటన్ తోడ్పాటు

పోర్చుగీస్ సేనానితో ఫెస్టింగ్ సమావేశం

మకావో, ఆగస్టు 27—

హాంగ్‌కాంగ్ సేనాని జనరల్ ఎఫ్ డబ్ల్యు ఫెస్టింగ్ పోర్చుగీస్ కాలనీ మకావో గవర్నర్ అల్బియానో వాలిరిరాలమధ్య జరిగిన రహస్య సంభాషణలను బట్టి మకావోకు ప్రమాదం సంభవించే పక్షంలో బ్రిటన్ తోడ్పడగలదని తెలుస్తున్నది

బ్రిటన్ పోర్చుగల్ ప్రభుత్వాలు సంతకాలు చేసిన అట్లాంటిక్ రక్షణ సంధి ప్రకారంనే బ్రిటన్ తోడ్పాటునరగగలదు

మకావోలోని పోర్చుగీస్ సైనికుల సంఖ్య 6 000 కు హెచ్చించబడగలదుకూడా

ఇది హాంగ్‌కాంగ్‌కు 40 మైళ్ళ దూరంలో కాంటన్‌నదీ ముఖద్వారపు పశ్చిమ భాగంపై ఆధిపత్యం వహిస్తుంది

కమ్యూనిస్టులు అజయదికుస్తున్న విజయోత్సవాలవల్ల కమ్యూనిస్టు పాలించినప్పుడే ఏ ప్రమాదమైనా సంభవించవచ్చునని తక్షణ ప్రమాదం ఏమీలేదని పరిశీలకులు తెలుపుతున్నారు

కమ్యూనిజం నిరోధానికి అంతర్జాతీయ సైన్యం

చైనా ప్రధాని సూచన

హాంగ్‌కాంగ్ ఆగస్టు 27—

చైనాలో కమ్యూనిజం వ్యాప్తిని నిరోధించటానికి ఒక అంతర్జాతీయ సైన్యాన్ని ఏర్పాటుచెయ్యవచ్చునని చైనీస్ నేషనలిస్ట్ ప్రధాని ఎన్ సి షాన్ నేడు అన్నట్లు సెంట్రల్‌న్యూస్ ఏజన్సీ ప్రకటిస్తున్నది

కోమింటాంగ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి అమెరికా ప్రకటించిన వైట్ పేపర్‌లోని అంశాలు దాలాపట్లకు నిజమేనని అయితే ఇప్పటికీ అమెరికా స్నేహాన్ని నేషనలిస్ట్ ప్రభుత్వం అపేక్షిస్తున్నదని కూడా ఆయన అన్నారు



ఆ దుర్దా అనవసర వ్యయం

తప్పించుకొనండి రైలుమీద పంపే సామాన్లు దెబ్బతినటంవల్ల, పోవటంవల్ల, ప్రజలకూ, రైల్వేలకూ చాల అనవసర వ్యయప్రయాసలు కలుగుతున్నవి సామాన్లను బందోబస్తుగా ప్యాక్ చేసి, వాటికి స్పష్టంగా లేబిల్ వేసి, మార్కు చేస్తే అవి రవాణాలో దెబ్బలు తినటం, పోవటం తప్పుతుంది సామాన్లు పంపేవారికి అవి చేరవలసినవారికీ ఆదుర్దా తప్పుతుంది రైల్వేలకు, ఇలాంటి నష్టపరిహారపు క్లెయిముల క్రింద ఏటేటా చెల్లిస్తున్న రెండుకోట్ల రూపాయిలు కలిసిరావటానికి వీలవుతుంది

మీ సామాన్లకు ప్యాకింగ్ లేబిల్ మార్కు—శ్రద్ధ ఇవ్వండి

భారత ప్రభుత్వ రైల్వేలచే ప్రకటించబడినది

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ

సెప్టెంబర్ సభకు అధ్యక్షుడుగా జనరల్ రోములో ఎన్నిక సర్వవిధాల తథ్యమట

లేక్‌సక్సెస్ ఆగస్టు 27—

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ సమావేశానికి అధ్యక్షుడుగా ఫిలిప్పీన్స్ ప్రతినిధి జనరల్ కార్లోస్ పి రోములో ఎన్నిక తథ్యమని అనేకులు భావిస్తున్నట్లు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి తెలుపుతున్నారు

అసెంబ్లీవక అధ్యక్షుని ఎన్నిక సెప్టెంబర్ 20 వ తేదీని అసెంబ్లీ సమావేశమైనప్పుడు జరగగలదు

రోములోగాక అధ్యక్షపదవికి మరి ఇద్దరిపేర్లు సూచించబడగలవని తెరవెనక చర్చలలో వినవస్తున్నది.

వీరిలో ఒకరు పాకిస్థాన్ ప్రతినిధివర్గ నాయకుడు సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్, మరొకరు ఇరాన్ ప్రతినిధి నస్రులాఎంటేజాం

అయితే జనరల్ రోములో వీరు ఉభయులకూ పోటీచెయ్యరనే అనేకులు విశ్వసిస్తున్నారు

ఇది అసెంబ్లీ అయిదవ సమావేశం జనరల్ రోములో మిత్రరాజ్యసమితి 1946 లో సంస్థాపించబడినప్పటినుంచికూడా ఫిలిప్పీన్స్ ప్రతినిధి అసెంబ్లీ కార్యకలాపాలలో పాల్గొంటున్నారు

క్రిందటి సంవత్సరం అసెంబ్లీ రాజకీయ సంఘం సంఘానికి అధ్యక్షుడుగాకూడా వున్నారు

ఇటీవల కమ్యూనిజానికి వ్యతిరేకంగా పసిఫిక్ యూనియన్ ఏర్పాటు చెయ్యటానికి జనరల్ రోములో కృషిచేస్తున్నందున ఐరోపా తూర్పు యూరప్ రాజ్యాలనుంచి ప్రాతికూల్యం సంభవించవచ్చునని ఆయన అభిమానులు అంటున్నారు ఇతడు నేడే మనిలానుంచి లేక్‌సక్సెస్‌కు బయలుదేరి వెళ్లారు

ఆస్ట్రియా శాంతి ఒడంబడిక చర్చలు

డిప్యూటీల సమావేశంలో మరికొన్ని అంశాలపై సమాధానం

లండన్ ఆగస్టు 27—

ఆస్ట్రియా శాంతిఒడంబడికను గురించి చర్చిస్తున్న అగ్రరాజ్య విదేశమంత్రుల డిప్యూటీల మధ్య నేడు మరికొంత సమాధానం కుదిరింది

పారిస్‌లో విదేశాంగ మంత్రుల మధ్య కుదిరిన ఒడంబడికకు విరుద్ధమని పాశ్చాత్యరాజ్యాల డిప్యూటీలు ఇంతవరకు భావిస్తున్న రెండు సవరణ ప్రతిపాదనలను రష్యన్ ప్రతినిధి ఉపసంహరించటానికి అంగీకరించారు

రష్యా చేసిన ప్రతిపాదనలు ఆర్మీనియా రష్యాకు రావలసిన నష్ట పరిహారాలకు చెందినవి

ఆస్ట్రియాకు రష్యానుంచి తిరిగి ఇవ్వబడగల యంత్రాలకు పరిహారం మినహాయిస్తే ఆస్ట్రియా చెల్లించవలసిన 15 కోట్ల డాలర్లను అది నలతంగా మారగల కరెన్సీలో చెల్లించాలనే విషయంమీద కూడా సమాధానం కుదిరింది

అమెరికాపై జపాను ముట్టడి పూర్వచరిత్ర

1933 లోనే అమెరికాకు హెచ్చరిక చెయ్య బడిందట

వాషింగ్టన్ ఆగస్టు 27—

అమెరికాపై జపాను ముట్టడి జరపవలెనిందని దూర ప్రాచ్యంలోని అమెరికన్ రాయబారులు 1933 లోనే హెచ్చరించారని నేడు విదేశాంగ కార్యాలయంవారు కొన్ని పత్రాలను ప్రకటించారు

1933 లో అమెరికా విదేశ సంబంధ బాంధవ్యాలను గురించి విదేశాంగశాఖవారు ప్రచురిస్తున్న అయిదు సంపుటాలలోని మొదటిదానిలో పైన పేర్కొన్న పత్రాలు వివరించబడ్డాయి

కాని తన రాయబారుల హెచ్చరికలను అమెరికా అలక్ష్యంచేసి జపానుపై ఆంక్షలను ప్రయోగించడానికై జరిగిన ప్రయత్నాలను ప్రతిఘటించడని కూడా వీటిలో వివరించబడింది

యూరప్ అసెంబ్లీలో జర్మనీ ప్రవేశం

త్వరలోనే సంభవమని స్పాక్ సూచన

స్ట్రాస్‌బర్గ్ ఆగస్టు 26—

యూరప్ అసెంబ్లీలో జర్మనీకి త్వరలో సభ్యత్వం లభించగలదని తాను భావిస్తున్నానని అసెంబ్లీ అధ్యక్షుడు మూస్యూ పాల్ హెన్రీ స్పాక్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నారు

ఈ సందర్భంలో అసెంబ్లీ వోటుద్వారా ఒక నిర్ణయంచేసి విదేశాంగమంత్రుల సంఘానికి సిఫారసు చెయ్యగలదన్నారు

యూరోపియన్ దేశాలు తన తన కృతజ్ఞత చూపడంలేదని బ్రిటన్ భావించరాదని బ్రిటన్ సమస్యలను యూరోపియన్ రాజ్యాలు తమ సమస్యగా భావించి తోడ్పడగలవని కూడా మ్యూస్యూర్ స్పాక్ అన్నారు

ఇండొనీసియాలోని డచ్ సైనికులు

ఆంస్టర్‌డాం ఆగస్టు 25—

డచ్ సైనిక వాహనౌక గ్రోటీస్ ఇండొనీసియానుంచి నేడిక్కడకు వచ్చింది దానిలో 1700 మంది డచ్ సైనికులు వచ్చారు మూడు సంవత్సరాల క్రింద ఇండొనీసియాకువెళ్ళిన డచ్ వాలంటీర్ సైనికుల కడపటిదళం కూడా దీనిలో వచ్చారు.

రాజకీయంగా యూరప్ స్వరూపం మార్చడానికి అసెంబ్లీ ఉపసంఘాల సూచన

స్ట్రాస్‌బర్గ్ ఆగస్టు 27—

యూరప్ రాజకీయ స్వరూపాన్ని మార్చివేయదగు చర్యలు నేడు ఉపసంఘాలుగా ఏర్పడి రహస్య సంభాషణలు సాగిస్తున్న యూరప్ అసెంబ్లీలో గ్రహించబడినవి

అసెంబ్లీ ఉపసంఘాలలో ముఖ్యమైన యూరప్ కౌన్సిల్ నేడు ఈ సందర్భంలో రెండు నిర్ణయాలు చేసింది

ఒకటి: యూరోపియన్ దేశాలమధ్య రాజకీయంగా ఇతోధిక సాన్నిహిత్యం సంపాదించే ఒక ప్రణాళికను సిద్ధంచేసి వచ్చే ఏప్రిల్‌లోపుగా విదేశాంగ మంత్రుల సంఘానికి అందజేయాలి

రెండవది: యూరప్ ప్రణాళిక కింద కౌన్సిల్‌లోని 12 రాజ్యాలు తమతమ జాతీయ స్వాతంత్ర్యాల హానికాకుండ ఎద్దంచెయ్యడంపై 1? రాజ్యాల మధ్యకూడా తొలి ఒడంబడిక కుదిరింది

మొదటి నిర్ణయం జనరల్ కమిటీ సభలో జరిగింది ఈ నిర్ణయంపై వోటింగ్ సభ్యే వారం జరుగుతుంది ఆ తర్వాత అసెంబ్లీ సభలో ప్రవేశపెట్టబడుతుంది

12 రాజ్యాలలోని రాజకీయ పరిస్థితులను ఈ ఉపసంఘం పరిశీలించడమేగాక యూరప్ సమైక్య సాధనకు జరిగిన ప్రతిపాదనలను ఏప్రిల్‌నెల లోపుగా పరిశీలిస్తుంది పన్నెండు యూరోపియన్ రాజ్యాలతోను ఫెడరేషన్ స్థాపించాలనే ప్రతిపాదనకూడా దీనిలో కలదు

ఈ ప్రతిపాదనం పరిశీలనలో జనరల్ కమిటీ నిపుణుల సలహాలనుకూడా పొందుతుంది

రాజకీయ సమైక్యసాధనకు వీలుగా ఏ దేశాలు తమ విధానాలను సవరించుకోవలెననేది సూచిస్తూ ఒక నివేదిక సిద్ధంచేసి సెప్టెంబర్ 30 వ తేదీలోపుగా అసెంబ్లీ అధ్యక్షునకు అందజేస్తుంది

అసెంబ్లీ అధ్యక్షుడు దానిని విదేశాంగ మంత్రుల సభకు పంపిస్తారు

విదేశాంగమంత్రులు ఈ ప్రణాళికను ఆమోదిస్తే 12 రాజ్యాల పార్లమెంటులకు చర్చనిమిత్తం పంపబడుతుంది

మానవస్వత్వాలను గురించిన నిర్ణయం న్యాయ పరిపాలనా సమస్యల ఉపసంఘంలో జరిగింది

స్టర్లింగ్-డాలర్ సమస్య

వాషింగ్టన్ చర్చలలో బ్రిటన్ వైఖరి వివరణ

వాషింగ్టన్ ఆగస్టు 27—

నేడిక్కడ సంభాషణలు ప్రారంభించిన బ్రిటిష్ కెనడియన్ అమెరికన్ ఆర్థిక నిపుణులు తమ చర్చలను రహస్యంగా వుంచటానికి నిర్ణయించుకున్నారు

ఈ మూడు రాజ్యాల ఆర్థిక, విదేశాంగ మంత్రులు సెప్టెంబరు 7 వ తేదీన చర్చలు ప్రారంభించేవరకు తమ సంభాషణలను రహస్యంగా వుంచాలని వీరనుకున్నారు

నేడిరాత్రి వెలువడిన ప్రకటనలో క్లుప్తంగా మాత్రం పేర్కొనబడింది:

"నేడు ఆర్థిక నిపుణులు అమెరికన్ ఉప విదేశాంగ మంత్రి వెబ్ అధ్యక్షతక్రింద రెండుసార్లు సమావేశమయారు సమావేశాలు ముందునాడు కూడా సాగగలవు"

సెప్టెంబరు 7 వ తేదీన బ్రిటిష్ కోశాంగ విదేశాంగశాఖామంత్రులు సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఎర్నెస్ట్ బెవిన్‌లు అమెరికన్ కోశాంగ విదేశాంగ మంత్రులు జాన్ స్నైడర్ డీన్ అచిసన్‌లు కెనడా కోశాంగ విదేశాంగశాఖమంత్రులు లెస్టర్ పియర్సన్ డగ్లస్ అబట్‌లు సమావేశంకాగలరు

సెప్టెంబరు 13 వ తేదీన అంతర్జాతీయ ద్రవ్యనిధిలోని రాజ్యాల ప్రతినిధులుకూడా డాలర్ స్టర్లింగ్ సమస్యగురించి చర్చించగలరని భావించబడుతున్నది

ఈ మూడు సమావేశాలవారు యోచించే ప్రధాన సమస్య ఒకటే బ్రిటన్ స్టర్లింగ్ ప్రాంతం రాజ్యాలు అమెరికన్ వస్తువులను కొనడానికై డాలర్లను ఎక్కువగా సంపాదించేనిమిత్తం స్వల్పకాలిక దీర్ఘకాలిక చర్యలను తీసుకొనడంగురించిన పథకాన్ని తయారు చెయ్యడమే పైన పేర్కొన్న ప్రధాన సమస్య

అమెరికాకు స్టర్లింగ్ రాజ్యాలు ఎక్కువగా ఎగుమతులను అమ్మడం ద్వారానే అమెరికా అప్పు యివ్వడం ద్వారానే స్టర్లింగ్‌రాజ్యాలకు ఎక్కువ డాలర్లు లభ్యంకావటానికి వారు యోచించగలరు

సెప్టెంబరులో జరగగల సంభాషణల ద్వారా బ్రిటన్ డాలర్ కొరత వత్వరమే తగ్గిపోగలదని ఈ సంభాషణలలో పాల్గొంటున్న అధికారులనుకొనటం లేదు

ఏప్రిల్ మే జూన్‌నెలలో బ్రిటన్‌కు వ్యయమైనన్ని డాలర్లు తరువాతి మూడునెలలలోకూడా వ్యయమౌగాగలవని భావించబడుతున్నది

సెప్టెంబరు సమావేశంనుండి బ్రిటన్ పొందదలచిన లాభాలు యివి:

ఒకటి—మార్షల్ ప్రణాళిక విధినుండి బ్రిటన్ ప్రస్తుతంకంటె ఎక్కువభాగాన్ని పొందడానికై అమెరికా మద్దతును పొందటం

రెండు—డాలర్లను బ్రిటన్ పొదుపైనంత పొదుపుగా వాడుకోడానికి అమెరికా సమ్మతిని గ్రహించడం

మూడు—బ్రిటిష్ వస్తువులపై టారిఫ్‌సుంకాల విషయంలో మరికొంత ఔదార్యాన్ని చూపేటట్లు చెయ్యడం

నాలుగు—స్టర్లింగ్ ప్రాంతం వస్తువులను అమెరికా అధికంగా కొనేటట్లు చెయ్యడం

అయిదు—మలయావంటి దేశాల రబ్బరుపై అమెరికా విధించిన నిర్బంధాలను సడలింప చెయ్యడం

సంభాషణలలో క్రిప్స్‌కు విశేషాధికారం

బ్రిటిష్ మంత్రివర్గం ఇవ్వగలదట

లండన్ ఆగస్టు 27—

సెప్టెంబరు 7 వ తేదీన వాషింగ్టన్‌లో జరగగల డాలర్ సంభాషణలలో బ్రిటన్ తరపున సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌కు విశేషాధికారం యివ్వడానికై సోమవారంనాడు బ్రిటిష్ మంత్రివర్గం సమావేశం కాగలదు

బ్రిటిష్ కోశాంగ శాఖామంత్రికపై సంభాషణలలోనేకాక అంతర్జాతీయ ద్రవ్యనిధిలోని రాజ్యాల సంభాషణలలో కూడా అవలంబించగల విధానాన్ని బ్రిటిష్ మంత్రివర్గం ఖరారు చేగలదు

జర్మన్ యంత్రాలను విడగొట్టడం పట్ల మిత్రరాజ్యాల విధానం

న్యాయమైనదని బ్రిటన్ సమర్థన

లండన్, ఆగస్టు 27—

జర్మన్ యంత్రాలయాలను విడగొట్టడంలో పాశ్చాత్య రాజ్యాలు అనుసరిస్తున్న విధానాన్ని ఉప విదేశాంగమంత్రి హెక్టర్ మెక్‌నీల్ నేడు సమర్థిస్తూ జర్మనీలో ఇందువల్ల ఏర్పడే నిరుద్యోగ సమస్య అతి స్వల్పమని లెక్కచెయ్యతగ్గది కాదని అన్నారు

పార్లమెంటులో కార్మికపక్షం సభ్యుడు హ్యార్న్ ప్రాసినలేఖకు మెక్‌నీల్ ప్రత్యుత్తరమిస్తూ ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నారు:

కేవలం ఆయుధాలను నిర్మించే జర్మన్ యంత్రాలయాలమాత్రమే మిత్రరాజ్యాలు యుద్ధ పరిహారం మినహాయిస్తే స్వీకరించినట్లయితే నాజీలు యుద్ధ నిర్వహణకై స్థాపించిన ఇతర యంత్రాలయాలన్నీ జర్మనీలోనేఉండిపోగలవు ఈ యంత్రాలయాలు తాలూకు జర్మనీ ఆర్థిక వ్యవస్థకు అవసరమైనట్టివికావు

కార్యయంత్రాల రూపంలో జర్మనీనుంచి మనం నష్ట పరిహారాలను పొందటం దానికి ఎంతమాత్రం హాని కరంకాదని మనం సదా విశ్వసిస్తున్నాము

"జర్మనీలో యంత్రాలయాలను విడగొట్టే కార్యక్రమం ఎందుకు ఆపడానికి రెండు కారణాలు కలవు వీటిలో మొదటిది, మనం జర్మన్ యంత్రాలను విడగొట్టి పట్టుకొనిపోవడం వల్ల జర్మనీలో ఉత్పత్తులు తగ్గిపోరాదు ఇది చూచుకొంటూ యంత్రాలను విడగొడుతూ వుంటాని

మిత్రరాజ్యాల భద్రతకు అవసరమైన వాటికంటె ఎక్కువగా యంత్రాలను విడగొట్టరాదు ఇది రెండవకారణం

జర్మనీలోని ఇనుము ఉక్కు యంత్రాలను కృత్రిమ మానెలను ఉత్పత్తిచేసే యంత్రాలను విడగొట్టడం వివేకవంతమైన విధానం కాదంటూ హ్యార్న్ తనలేఖలో పేర్కొన్నారు

బ్రిటిష్ ప్రభుత్వం వ్యయకర్తనం

నూటికి అయిదువంతులు జరగాలని ప్రభుత్వం ఉత్తరువు

లండన్ ఆగస్టు 25—

ప్రభుత్వశాఖ లిన్నింటిలో వ్యయాన్ని తగ్గించవలసిందని బ్రిటిష్ ప్రభుత్వం నేడు ఉత్తరువు జేసింది అదనం నూటికి అయిదువంతులైనా వ్యయాన్ని తగించాలని ప్రభుత్వం అశ్యం

డాలర్ ప్రాంతంనుంచి కెనడా వైదొలగదట

అట్టావా ఆగస్టు 26—

సెప్టెంబరు 7 వ తేదీన జరగగల వాషింగ్టన్ సంభాషణల ఫలితం ఏమైనప్పటికీ అమెరికాకు పక్కలోనే వుండగల స్టర్లింగ్‌కూటమిలో చేరటానికై కెనడా డాలర్ కూటమితో తన సంబంధాన్ని వదులుకొన జాలదని ఒక కెనడా ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రతినిధి అన్నారు

కామన్వెల్త్ రాజ్యాలలో అయుదేరిన వదంతి నిరాధారమని చెప్పడానికి పైప్రకటన చేస్తున్నానని కూడా అతడన్నారు

ఇండియా ప్రభుత్వం నెలకొల్పిన ఇండియా మెంట్ ఎక్సేంజి ట్రెయినింగ్ కేంద్రాల ప్రాధాన్యతను లాభాలను ఇంతవరకు సంస్థానాలు సంస్థానాల యూనియన్‌లు గ్రహించలేదని మద్రాసులో బ్రాడ్‌కాస్ట్‌చేస్తూ స్టేట్స్‌శాఖా కార్యదర్శి శ్రీ యం కె. వెల్లోడీ అన్నారు



రాజాగోల్డు కవరింగ్ కంపెనీ. కంటోన్‌మెంటురోడ్ మచిలీపట్టణం.

నీలగిరి కాఫీ సీజన్

ప్రారంభ మయిందని తెలియపర్చుటకు సంతసించుచున్నాము. మేము నాణ్యకదార్లకు మేలు రకం కాఫీపొడి ఇస్తాము. ఇది నాణ్యమైన గింజలతో తయారైనది రుచికి వాసనకు రకము నకు ప్రఖ్యాతము

ప్రత్యేక పద్ధతిలో వేయించిన గ్యారంటీ పౌను 1 6 రూ 2 4 0

పెండిలికి ప్రత్యేక రకము .. 1-14 0

ఏలం రకము 1 8 0

అనలు ధర గూడ్సుద్వారా ఉచితడెలివరీ ఆర్డరు 25 పౌనులకు తగ్గకూడదు ఆర్డర్ను తప్పక అవసరం, 0 4 0 పోస్టేజి పంపితే శాంపిల్స్ పంపుతాం అడ్వాన్సు పంపని ఆర్డర్లు నిరాకరించబడును

KARTHIKA & CO ,
Post Box No 233,
Coimbatore

మరియు స్వచ్ఛమైన గ్యారంటీ నరుకు వర్తకుల చేయునట్టి యూకలిప్టస్ ఆయిల్ తేనె అగరుబత్తి, సంజాలి తైలం సుగంధ సరకులు సరిగ్గా అందుబాటు. వనముల నరసమైన ధరలు — వివరములకు వ్రాయండి

వాటర్‌ప్రూఫ్ గడియారములు

మేలురకం స్విస్ మెకానిజం రెయిన్‌లెస్ స్టీలుకేసు రేడియం డైయల్ 10½" సైజు

ఇప్పుడు 30% తగ్గింపు ధరలలో లభించును



	అసలుధర	ఇప్పటిధర
7 జ్యూయల్సు	రూ 55/-	రూ 38 8 0
15 "	రూ 85/-	రూ 58-8-0
17 "	రూ 110/	రూ 77 0-0

రెండవ రకము 5/ అదనం
పోస్టేజి ప్యాకింగ్ అదనం

YOUNG INDIA WATCH CO
Post Box 6744, Calcutta

ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్టుమెంటు మదరాసు

(కర్మక్రమం వాణిజ్యశాఖ మద్రాసు)

సింగాణి పాఠశాలకు సంబంధించిన యీ క్రింది కోర్సులు అర్ట్స్ అండ్ క్రాఫ్ట్సు (కళలు, వృత్తి విద్యలు) స్కూలు మద్రాసులో చదువుటకు దరఖాస్తులు కావలెను

రెండు సం॥ల డిప్లొమా కోర్సు:

కనీసం కాలేజీలో చదువుటకు అర్హత గలిగి యస్ యస్ యల్ సి పరీక్ష ప్యాసయినవారు. అక్టోబరు 1 వ తేదీకి వయస్సు 15 పైన, 20 లోగా వుండవలెను 12 విద్యార్థులను తీసికొందురు అందులో 8 మందికి నెల 1 కి రు 30 వంతున సంవత్సరమునకు 11 నెలలు ఉపకారవేతనం యిస్తారు. సింగాణి ఫ్యాక్టరీలలో పనిచేయుచున్న వారికి ప్రత్యేకత చూపబడును.

2 1 సం॥ ఆర్టిసాన్స్ కోర్సు:

దరఖాస్తుదారులు అదనం 5 సం॥ కమ్మరి వృత్తియందు అనుభవం కలిగి అదే వృత్తిగల వారుగా వుండవలెను వయస్సు 18 పైన 30 లోపు 8 విద్యార్థులను తీసికొందురు ఒక్కొక్కరికి నెల 1 కి రూ 20 వంతున 11 నెలలు ఉపకారవేతనం యిస్తారు

10 9 1949 లోగా దరఖాస్తులు గ్లాస్ సెక్షను ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు పి బి 432 చేపాక్ మద్రాస్‌కు నిర్ణీత ఫారములలో పంపుకొనవలెను

దరఖాస్తు ఫారములు గ్లాస్ సెక్షను ఆఫీసుద్వారా రెండు అణాలు పోస్టు కవరు పంపించి పొందవచ్చును

యం టి రాజు,
డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు

వర్కింగ్ అవకాశం - కాఫీ వ్యాపారస్థులకు

ఇండియన్ చికోరి

మేలురకం హామ్బర్గు గంబు బాక్సు నెం 400 లోనూ అంధ్రదేశ గమనిక: ఈ వ్యాపారములో వున్నవారు అవసరమున్నవారే వ్రాయవలెను

కావలెను

ఒక తెలుగు పైస్కూలు ఐ యడి గాని యల్ టి గాని బి యస్ సి గాని తెలుగులో కావలెను. లోకలుబోర్డు స్కేలు గవర్నమెంటు డి ఎ యిరాయబడును వివరములతో దరఖాస్తులు క్రింది చిరునామాకు అందజేయవలెను.

(సం) ముప్పర్తి వెంకటరత్నం,
కరెస్పాండెంటు ఎ ఎఫ్ డి బి హైస్కూలు,
మరికిపురం (వయా) నర్సాపురం, గోదావరిజిల్లా

కోరాపుట్టి, గంజాంలలో ప్రాంతీయ భాష

ఒరిస్సా విద్యామంత్రి ధోరణికి ఆంధ్ర సంస్థల నిరసన

బరంపురం అగస్టు 27—

అగస్టు 24 వ తేదీన పత్రికా విలేకరుల గోష్ఠిలో మాటాడుతూ ఒరిస్సా విద్యాశాఖా మంత్రి శాస్త్రి విద్యాశాఖా మంత్రుల తీర్మానంపై చేసిన వింత వ్యాఖ్యానాన్ని నిరసిస్తూ బరంపురంలోనూ ఆంధ్ర కాంగ్రెసు సంఘం రాష్ట్రీయ ఆంధ్ర మహాసభ మున్నగు అనేక ఆంధ్ర ప్రజా సంస్థలు ఇండియా విద్యాశాఖా మంత్రి మౌలానా ఆజాద్ ప్రధాని పండిట్ నెహ్రూ రాష్ట్రపతి డాక్టర్ ఆచార్య యన్ జి రంగా రాజేన్‌బాబుగారలకు వేరు వేరు తెలిగ్రాములు పంపినవి

ద్విభాషా ప్రాంతాలయిన గంజాం, కోరాపుట్ లలో తెలుగును ప్రాంతీయభాషగా గుర్తించకుండ పడవేసే ధోరణిలో ఆలోచన ఒరిస్సా విద్యాశాఖ మంత్రి అన్న సంగతి ఆంధ్రప్రజ పాఠకులకు విదితమే

ఈ ప్రాంతాలలో పది లక్షల మంది ఆంధ్రులు వున్నారని తెలుగులో విద్యాబోధనకుగాను ప్రత్యేకం అక్కడ తగిన హైస్కూళ్ళతో ప్రత్యేక సెక్షనులు ప్రారంభించవలెనేవరకు విద్యాలయాలో విద్యార్థుల సంఖ్య పెరగబోదని, ఇందుకు ఒరిస్సా ప్రభుత్వం విద్యావిషయంగా అవలంబిస్తున్న విధానమే కారణమని అందుచేత ఒరిస్సా ఆంధ్రుల విషయమై ప్రాంతీయభాషా సమస్యలను వైఖరిని తెలియజేయాలని ఈ తంతిలో కోరబడింది.

ఆంధ్రరాష్ట్ర సమస్య

సత్యాగ్రహం సాగగలదని ప్రధాని నెహ్రూకు తంతి

విజయవాడ, అగస్టు 26—

ఆంధ్రరాష్ట్రసమస్యపై సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించడానికి శాయ శక్తుల ప్రయత్నాలు చేస్తున్నామని ఆంధ్రరాష్ట్ర చాందా మహాసభ తక్షణం శ్రీ వంద్రంగి శేషగిరిరావుగారు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు తెలిగ్రాం పంపిరి తాము ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణసమస్యను పరిష్కరించవలెనందని కోరుతూ ప్రధాని పండిట్ నెహ్రూ అంగీకారముండు నిరశనవ్రతం పూనదలచినగారు రాష్ట్రీయాంధ్ర మహాసభ అధ్యక్షులు శ్రీ బి సదానందమూర్తిగారు ఢిల్లీ వెళుతున్నారు (యు పి ఐ)

ఇండియాకు మరి మూడున్నరకోట్లడాలర్లు

ప్రపంచ బ్యాంకి మంజూరు చెయ్యనున్నదా?

బొంబాయి అగస్టు 26—

దాదాపు మూడు దాలార్లు ఇండియాకు ప్రపంచ బ్యాంకి రెండవదఫా కింద కొంత మొత్తం మంజూరు చెయ్యనున్నదని లండన్ నుంచి విమానంలో నేటి సాయంకాలం బొంబాయి తిరిగి వచ్చిన శ్రీ వి పి మీనన్ (ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖ కార్యదర్శి) పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించారు

ఈ మొత్తం మంజూరు చేయించుకొనే నిమిత్తం ఆర్థికశాఖ ఉపకార్యదర్శి శ్రీ కె రాయ్ యిప్పుడు వాషింగ్టన్‌లో బ్యాంకి ప్రతినిధులతో చర్చలు సాగిస్తున్నారని వెల్లడించారు. రెండవ దఫా కింద యిచ్చే మొత్తం ట్రాక్టర్లు యితర వ్యవసాయ పనిముట్లు కొనడానికి వినియోగించబడుతుంది

మూడవదఫా కింద మరికొంత మొత్తాన్ని బ్యాంకి మంజూరు చెయ్యగలదనికూడా వెల్లడించారు. (యు పి ఐ)

ప్రపంచబ్యాంకి అధ్యక్షుడు మిస్టర్ యూజెని బ్లాక్ నేడు లండన్‌లో పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాటాడుతూ ఇండియాకు రెండవ దఫాకింద రెండుకోట్ల 20 లక్షల డాలరు మూడవ దఫాకింద ఒకకోటి 15 లక్షల డాలరు (మొత్తం మూడుకోట్ల 70 లక్షలు) మంజూరుచెయ్యడం గురించి భారత ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరుగుతున్నవని వెల్లడించాడని రాయిటర్ విలేకరి వ్రాస్తున్నారు

గంగానది వరదలు

కాన్పూరుజిల్లాలో ప్రమాద స్థితి

కాన్పూర్ అగస్టు 24—

గంగానది వరదలు తగ్గు ముఖంపట్టిన సూచనలు కన్పడుతున్నప్పటికి కాన్పూరు జిల్లాలోగల ఉపనదులు ప్రమాదకరంగా వున్నట్లు వార్తలు వస్తాయి చీటికల్ల బిల్‌హౌర్ తాలూకాలో ఉబన్ గ్రామాలపైగా వెల్లువలు ఆ ప్రాంతంలోని గ్రాండ్‌ట్రంక్ రోడ్డు దాదాపుమైళ్ళమేర నీటిలో మునిగిపోయింది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి

నిరుద్యోగ సమస్య అతిక్లిష్టరూపాన్ని ధరించిన ప్రాంతాలకు మరి అరవై రెండింటిని అసాధికా ప్రభుత్వం ప్రకటించింది

మిత వ్యయం, జీత భత్యాల తగ్గింపుద్వారా బడ్జెట్ లోటు భర్తీచేసే విషయమై యోచన

ఢిల్లీలో అగ్రవర్గాల సమాలోచనలు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ అగస్టు 26—

తమ బడ్జెట్‌లో ఆయవ్యయాలను సరిపెట్టే నిమిత్తం తీసుకొనదగు చర్యలు గురించి ఇండియా ప్రభుత్వంవారు ఉన్నతాధికారులతో మూడురోజులనుంచి సుదీర్ఘ సంభాషణలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది

ఉద్యోగుల జీతభత్యాల తగ్గింపుకు, వివిధశాఖల వ్యయం తగ్గింపుకుకూడా తుది నిర్ణయాలు జరగగల సూచనలు యిప్పుడే కానవస్తున్నవి

ఇండియా ప్రభుత్వం బడ్జెట్‌లో దాదాపు 35—40 కోట్లరూపాయలలోటు ఏర్పడగలదని అంచనావెయ్యబడింది

పురోభివృద్ధి ప్రణాళికల వ్యయంలో నూటికి 20 పాళ్ళు వివిధ శాఖల వ్యయంలో నూటికి 20 పాళ్ళు ఉద్యోగుల జీత భత్యాలలో మరి పదుపాళ్ళు తగ్గింపు సంభవమని లాబీ రాబద్వారా తెలుస్తున్నది

ఇవి కాక మరికొన్ని విధాలుగా ఖర్చు తగ్గింపు గురించి కూడా పరిశీలన జరుగగలదు త్వరలోనే సవివరంగా మరికొన్ని ప్రతిపాదనలు పరిశీలించబడగలవని తెలుస్తున్నది తాత్కాలికపు ఉద్యోగులను తగ్గించి కొన్ని అలవెన్సుల లేదా కొంతకాలం జీతాల తగ్గింపు విచారించడం మున్నగు విషయాలపై ఆలోచన జరుగగలదు

ఇప్పటి అంచనాల ప్రకారం ఏర్పడగల దాదాపు 40 కోట్ల రూపాయల లోటును భర్తీ చెయ్యడానికి ప్రభుత్వం తలపెట్టవచ్చు వచ్చే ఆరు నెలలలో మితవ్యయం ద్వారా కొంత ఆదాచెయ్యవచ్చు కాని ఆ మొత్తం చాలా కొద్దిపాటిదే కావచ్చునని ఊహించబడుతున్నది

వివిధ శాఖలు సాధారణంగా అయ్యే ఖర్చులో దాలు గింటు ఒక ఎంత తగ్గించుకోవలసిందిగా ప్రభుత్వం అప్పుడే ఉత్తరువులు జారీ చేసినట్లు తెలుస్తున్నది అయితే ఇందువల్ల ఆదా అంతగా వుండదని కారణంచేత పెద్ద పద్దులే చాలా వరకు తగ్గించబడుతవని తెలుస్తున్నది

ధరల తగ్గింపు కృషి

ఈ చర్యలతోపాటు జీవన వ్యయం తగ్గించడానికై తీసుకొనదగు చర్యలను గురించి కూడా ఆలోచనలు జరుగుతున్నవి

వచ్చే అక్టోబర్ నాటికి అన్ని వస్తువుల ధరలు 1939 లో వున్న ధరల ప్రమాణానికి కాకపోయినా న్యాయమైన లేదా మామూలు ప్రమాణానికి కొదిరాబడుతవని ఇండియా పార్లమెంట్‌లో పదే పదే హామీ యివ్వబడిన సంగతి పాఠకులకు విదితమే

చక్కెరవంటి కొన్ని పదార్థాల ధరలు పెరిగిపోతుండడం ఈ సందర్భంలో గమనించదగింది చక్కెర ధర తగ్గింపుకు తీసుకొనదగు చర్యలు యిప్పటికీ నిర్ణయించబడలేదు

దిగుమతుల తగ్గింపుకు చేసిన నిర్ణయం ఫలితంగా దిగుమతి సుంకాలద్వారా వచ్చే ఆదాయం చాలావరకు తగ్గిపోతుంది అందుచేత వివిధశాఖల వ్యయాన్ని తగ్గించడం ఉద్యోగుల జీత భత్యాల తగ్గింపేకాక సిబ్బంది తగ్గింపు అనివార్యమని తెలుస్తున్నది

ఏమయినా ఈ విషయాలపై ప్రభుత్వప్రకటన వెలువడడానికి కొంతకాలం పట్టవచ్చునని పరిశీలకులు అంటున్నారు

కొత్త నాణెముల స్వరూపం: ఇండియాప్రభుత్వంనిర్ణయాలు

న్యూఢిల్లీ అగస్టు 26—

వచ్చే జనవరి 26 వ తేదీని ఇండియన్ రిపబ్లిక్ అవతరించే సందర్భంగా విడుదల చేయ దలచిన కొత్తనాణెముల డిజైన్లను గురించి ఇండియాప్రభుత్వం ప్రస్తుతానికి కొన్ని నిర్ణయాలు చేసినట్లు తెలుస్తున్నది

ఇప్పటి నాణెములపై వుండే బ్రిటిష్‌రాజు బొమ్మకు బదులు నాలుగుసింహాలు అశోకస్తంభం ఉపరిభాగం పైముద్రించడానికి నిర్ణయించబడింది రెండవవైపున అలంకార ప్రాయంగా వుండే ధాన్యపుగింజలు కాని నెమలి వృషభాలు ఇత్యాదులు కాని ముద్రించబడుతవని రెండవ వైపున దేనిని ముద్రించాలనే విషయంపై యిప్పుడు పరిశోధనలు జరుగుతున్నవి

నాణెములకు డిజైన్‌లను సూచించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం యిదివరలో ఒక సంఘాన్ని నియమించిన సంగతి పాఠకులకు విదితమే ఈ సంఘం యిచ్చిన సలహానే ప్రభుత్వం యిప్పుడు పాటిస్తున్నది బొంబాయి టంకశాలలోని మ్యాస్టర్ ఆఫ్ ది మింట్ ప్రిన్సిపాల్ ఆర్థికశాఖ ప్రతినిధులు రిజర్వ్‌బ్యాంకి గవర్నర్ బొంబాయి కళాశాలల అధినేతలు ఈ సంఘంలో సభ్యులు

చిల్లికాసికి స్వస్తి

ఇకమీదట చిల్లికాసులు ముద్రించబడవు అయితే అదే పరిమాణంలో కాసులు ముద్రింపబడతవి

అప్పటిదనేదేరూపాయి అర్ధరూపాయి పావలా నాణెములు నికెల్ లోహంతోను రెండణాలు అణా అర్థణా నాణెములు (రాగి నికెల్ కలిసిన మిశ్రమ) లోహంతోను ముద్రించబడుతవి

ఇప్పుడు వెండి నాణెములు ముద్రించబడటం లేదు వెండి ధర విపరీతంగా పెరిగిన కారణంగా వెండి నాణెములు ముద్రించవద్దని 1946 లో ప్రభుత్వం ఉత్తరువు చేసింది 1947 లో పార్లమెంట్ ఇండియా నాణెముల చట్టాన్ని సవరించి ఏ లోహంలోనైనా నాణెములను ముద్రించడానికి ప్రభుత్వానికి అధికారమిచ్చింది

కొత్త నాణెముల తయారీ త్వరలో ప్రారంభించబడగలదని తెలుస్తున్నది ప్రస్తుతం చెలామణిలో వున్న నాణెములను తెప్పించు కోవాలని ప్రభుత్వం తలపోయడంలేదు తగినన్ని కొత్త నాణెములు ముద్రించబడడానికి కొంతకాలం పట్టుతుంది కాబట్టి పాత నాణెములు కొంతకాలం చెలామణీ కావచ్చునని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది

వేర్వేరు విలువలలో తొలిసారిగా ముద్రించబడే నాణెములు ఇండియన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్‌కు సమర్పించబడవచ్చునని తెలుస్తున్నది పూర్వం బ్రిటిష్ రాజుకి గవర్నర్ జనరల్‌కు తొలిసారిగా ముద్రించబడే కొత్త నాణెములను సమర్పించడం ఆచారం

శ్రీ వి.పి. మీనన్

బొంబాయి అగస్టు 26—

సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో చర్చలు జరిపిన పిమ్మట ఇండియా ప్రభుత్వం స్టేట్సుశాఖ రాజకీయ సలహాదారు శ్రీ వి పి మీనన్ నేటిఉదయం విమానంలో ఢిల్లీ వెళ్ళారు

సర్దార్ పటేల్‌తో చర్చ జరపడానికై అగస్టు 24 వ తేదీన శ్రీ మీనన్ ఇక్కడికి వచ్చారు.

పంజాబ్ నదీజలాల వినియోగం

జాయింట్ కమిషన్ విషయమై ఢిల్లీకి-కరాచీ లేఖ

న్యూఢిల్లీ అగస్టు 25—

పంజాబ్ కాల్వల నీటి పంపిణీ సమస్యపై ఇండియా పాకిస్తాన్ ప్రతినిధుల సమావేశం మూడు వారాలకిందట ఎట్టి నిర్ణయం చేయకుండా వాయిదా పడిన పిమ్మట పాకిస్తాన్ ప్రభుత్వం న్యూఢిల్లీకి ఒక లేఖ పంపింది

న్యూఢిల్లీ సమావేశం సమాప్తమైన తరుణంలో ఒక మెమొరాండాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి పంపించిందనే వార్త అగస్టు 8 వ తేదీన పాకిస్తాన్ పత్రికలు ప్రకటించడం గమనించదగివుంది అలాగే అగస్టు 12 వ తేదీ వేసవున్న పాకిస్తాన్ ప్రభుత్వం సమాధానం కరాచీలోని ఇండియా హైకమిషనర్ కార్యాలయానికి అగస్టు 20 వ తేదీన అందజేయబడింది ఈ తేదీల యథార్థ విషయాలను తెలియచేస్తున్నా సింధు మైదానంలోని నదీజల వినియోగానికి ఒక జాయింట్ కమిషన్ స్థాపన జరగాలనే ఇండియా సూచనపై పాకిస్తాన్ తన సమాధానంలో కొన్ని వ్యాఖ్యానాలు చేసిందని ఇది ఇండియా ప్రభుత్వం నిర్మాణం చేయతలచిన ప్రాజెక్టులకు చిక్కులు కలిగించేవిగా వున్నవని తెలుస్తున్నది

ఈ సందర్భంలో జరుగు విషయాల పరిశోధన వ్యయాన్ని పూర్తిగానే గాకుండా అర్థవరంగా చేయవలసిన ఇంజినీర్ ఏర్పాట్ల వ్యయభారాన్నికూడా ఇండియా భరించాలని పాకిస్తాన్ కోరుతున్నట్టు తెలుస్తున్నది

సూక్ష్మంగా చెప్పాలంటే పాకిస్తాన్ వాదన ఇలావుంది

1947 అగస్టు 15 నాటికి తన ప్రాంతాలకు వస్తున్న నదీజలాలపై తమకు పూర్తి హక్కు వున్నదని ఇంక వివాదాల విషయంలో ఏమాత్రమైనా జరిగినా, దాని వ్యయం ఇండియా ప్రభుత్వమే స్వీకరించాలి అయితే దీనికి ఇండియా ప్రభుత్వం అంగీకరించడం అంగీకరించబోవడం లేదుకూడా

నదీజల వివాదాన్ని నదీజలాల వినియోగంపై తమకు వున్న హక్కును ధ్రువపరచుకొనడానికి పాకిస్తాన్ అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించాలని పాకిస్తాన్ పత్రికలు సూచిస్తున్నవి

అయితే మొన్నను పాకిస్తాన్ లేఖ అంత వేసిన లేఖలో ఈ విషయం సూచించబడలేదు

అయితే అంతర్జాతీయన్యాయస్థానానికి నివేదించడం విషయంలో తన స్వరూపాన్ని తయారు చేయమని అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి డీన్ ఎచిసన్‌కు భాగంవున్న ఒక అమెరికన్ న్యాయవాదుల సంఘంతో పాకిస్తాన్ సంప్రదిస్తున్నదని తెలుస్తున్నది

అదిగాక ఇండియా ప్రభుత్వం నిర్మించదలచిన ప్రాజెక్టులకు భాక్రానాగల్ ప్రాజెక్టువంటి వాని నిర్మాణంవలన పాకిస్తాన్‌కు ఆటంకం కలుగుతుందనే ఆక్షేపణలో ప్రపంచ బ్యాంకి ఇండియాకు అప్పులివ్వడాన్ని అధికారికంగా అభ్యంతరం తెలియజేసిందని కూడా తెలుస్తున్నది.

సోవియెట్ రష్యాతో స్నేహబాంధవ్యం

ఇండియా లక్ష్యమని డాక్టర్ రాధాకృష్ణన్ ప్రకటన

అయితే, అన్యదేశాలతో ఇందునిమిత్తమై విరోధం తెచ్చుకోబోదని వివరణ

లండన్ అగస్టు 27—

"ఆంగ్లో అమెరికన్ రాజ్యాలకు సోవియట్ యూనియన్‌మధ్య ప్రస్తుతం వున్న ఉద్రిక్త వాతావరణాన్ని తొలగించడంలో దేశదైనందనదరకు సహాయం చేయగల అవకాశం ఏవిధమైన అభిప్రాయాలు లేకుండా నిష్కల్మష హృదయంతో నేను మాస్కో వెళుతున్నాను" అని, రష్యాలో ఇండియా రాయబారి పదవిని స్వీకరించడానికి వెళుతున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు నేడు వుద్ఘాటించారు

"ప్రపంచ శాంతి వివిధదేశాలమధ్య సామరస్యం ఆదినుంచీ నా లక్ష్యం నేటికి అదే నా లక్ష్యం" అని కూడా ఈ సందర్భంలో డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు

సోవియెట్ రష్యాతో స్నేహ సంబంధాన్ని పెంపొందించుకోవాలని ఇండియా ప్రభుత్వమేమి ప్రజానీకమేమి వాంఛిస్తున్నారని వివరిస్తూ అయితే అందుకోసం ఇతర దేశాలతో స్నేహాన్ని విడనాడ్డం వారికి ఎంతమాత్రం యిష్టంలేదని స్పష్టపరిచారు

మాస్కో వెళుతూ డాక్టర్ రాధాకృష్ణన్ ఇక్కడికి రాగానే లార్డ్ డార్విన్ నాయకత్వాన బ్రిటిష్ జాతీయ శాంతి సంఘంతరపున ఒక ప్రతినిధివర్గం ఆయనను కలుసుకొన్నది

సోవియెట్ రష్యాలో ఇండియా రాయబారిగా తన నియామకానికి ఆ రాయబారవర్గం సంతోషాన్ని వెల్లడించిందని లేబర్ పార్టీ సభ్యులతో సహా అనేక మంది బ్రిటిష్ ప్రజలు రష్యా చేస్తున్న ప్రతిపని తప్పిదంలేదని విశ్వసిస్తున్నారని రష్యాతో స్నేహాన్ని అర్థిస్తున్నారని ఆ రాయబారవర్గం తనకు హామీ యిచ్చిందని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

మంగళవారంనాడు డాక్టర్ రాధాకృష్ణన్ ఇక్కడినుంచి బయలుదేరి స్టాక్‌హోమ్ వెళ్ళి అక్కడినుంచి శుక్రవారంనాడు బయలుదేరి మాస్కో వెళతారు

12 రోజులు మాస్కోలోవుండి, తన నియామక దిప్లొమలు సోవియెట్ ప్రభుత్వానికి సమర్పించి తిరిగి పారిస్‌వచ్చి మిత్రరాజ్య సమితి తాలూకు విజ్ఞాన సమితి సమావేశానికి హాజరవుతారు

ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రాచ్యమతంశంసాలను గురించి ఆయన ప్రొఫెసర్‌గా వున్నారు. ప్రస్తుతం ఆయనకు ఒక ఏడాది సెలవు యివ్వబడింది

నేటి ఉదయమే బొంబాయి నుండి డాక్టర్ రాధాకృష్ణన్ లండన్ చేరారు

బొంబాయిలో రాధాకృష్ణన్

బొంబాయి అగస్టు 26—

"సోదరు రాజ్యమైన రష్యాతో సద్భావం నెరపుకొనడమే వారికి కర్తవ్యం" అని రష్యాలో ఇండియా రాయబారిగా నియమింపబడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరికి ఇంటర్వ్యూ చేయగా చెప్పారు

డాక్టర్ రాధాకృష్ణన్ బొంబాయినుండి నేటి మధ్యాహ్నమే విమానంలో లండన్ మీదుగా మాస్కోకు పయనమై వెళ్ళారు లండన్‌లో రెండు రోజులు మకాంచేసి మాస్కోకు ఆయన చేరుతారు

1949 సెప్టెంబర్ 6 వ తేదీ ఆయన మాస్కోకువెళ్ళి రష్యాలో ఇండియారాయబారి పదవి స్వీకరించగలరని తెలుస్తున్నది

61 సంవత్సరాల వయస్సుగల కాశీ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాధాకృష్ణన్ వెంట ఆయన ప్రైవేట్ సెక్రటరీ శ్రీ ఆర్ టి కపూర్ కూడా వెళ్లారు

క్రెమ్లిన్‌కు ఆయన అధికార పత్రాలు పేశేటీన అందజేసేదీ త్వరలో ప్రకటించబడగలదని తెలుస్తున్నది

మాస్కో చేరినతరువాత సెప్టెంబర్ 16 వ తేదీన పారిస్‌లో సమావేశంకానున్న అంతర్జాతీయ విజ్ఞానసమితి కార్యనిర్వాహకవర్గ సమావేశానికి అధ్యక్షతవహించడానికి వస్తారు సెప్టెంబర్ 19 వ తేదీన జరిగే విజ్ఞానసమితి జనరల్‌కాన్ఫరెన్స్ సమావేశంలో ఇండియా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారుకూడా

సర్దార్ వల్లభాయ్‌పటేల్‌తో సమావేశం

బొంబాయి అగస్టు 26—

రష్యాలో ఇండియా రాయబారిగా నియమించబడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడు సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను కలుసుకొన్నారు

త్వరగా సర్దార్ పటేల్‌కు స్వస్థత చేకూరుతున్నదని నేటిరాత్రి తెలియవచ్చింది బరోడా మహారాజా సర్ కోవాజీ జహంగీర్ సర్ పురుషోత్తందాస్ ఠాకూర్‌దాస్ సర్దార్ పటేల్‌ను నేడు దర్శించారు

వాషింగ్టన్ యూనివర్శిటీలో ఇండియాపై ఉపన్యాసాలు

భారతీయ ఆచార్యుని నియామకం

న్యూయార్క్ అగస్టు 24—

కొలంబియా యూనివర్శిటీలో ఆచార్యుడు ఎన్ ఆర్ దేశ్‌పాండే వాషింగ్టన్‌లోని జార్జి టౌన్ యూనివర్శిటీలో ఇండియా గురించి ఉపన్యాసాలు యివ్వడానికి నియమింపబడ్డారు

దేశ్‌పాండే పూనాలోని ఫెర్గుసన్ కాలేజి విద్యార్థి అమెరికాలో హిందూ విద్యార్థి సంఘాధ్యక్షులు.

హైదరాబాద్ సంస్థానం భవిష్యత్తు

స్వామిజీ వివరణ

అలహాబాద్ అగస్టు 27—

పోలీసుచర్య అనంతరం హైదరాబాద్ సంస్థానంలో పూర్తిగా శాంతి ఏర్పడిందని ఇప్పుడు ప్రతి వ్యక్తి పౌరసత్వాలను అనుభవిస్తున్నారని నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ నిజాం స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ అన్నారు

ప్రస్తుతపు ఇండియా నాయకులకు తోడ్పడు అర్పిస్తూ వారివల్ల విశ్వాసంతో ప్రవర్తించాలని ప్రజలకు సలహాయిచ్చారు

హైదరాబాద్ సంస్థానం భవిష్యత్తు ప్రశక్తి తెచ్చి, వయోజనులకు వోటింగ్ అధికారంపై ప్రజాప్రభుత్వం నిర్మాణాన్ని నిజాం సంస్థానవాసులు ఆశిస్తున్నారని స్వామీజీ అన్నారు.

ఇండియాలో భాషాప్రయుక్త రాష్ట్రాలు నిర్మించబడినప్పుడు హైదరాబాద్ సంస్థానాన్ని విభజించి దానిలోని మూడు ప్రాంతాలను ఇండియన్‌యూనియన్‌లోని పరిసర ప్రాంతాలలో విలీనం చేయడం సంభవించవచ్చునని కూడా అన్నారు

కమ్యూనిస్టు ఆర్ యస్ యస్ సంస్థలను గురించి ముచ్చటిస్తూ ఇటీవలి ప్రభుత్వంగట్టిచర్య తీసుకోవడంవల్ల వారిప్రమాదం చాలవరకు తగ్గిపోయిందని ప్రస్తుతం వ్యవసాయ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా సంస్థానంలో కమ్యూనిస్టుల పలుకుబడి పూర్తిగా నమ్ముకాగలదని స్వామీజీ అన్నారు

భవిష్యత్తులో ఇండియాను సక్రమమైన మార్గాన నడిపించ గలిగినశక్తి ఒక్క కాంగ్రెసుకే కలదని వివరిస్తూ కాంగ్రెసు నాయకులతో సంపూర్ణంగా సహకరించడం ప్రతిపౌరుని విధ్యుక్త ధర్మమని కూడా అన్నారు

స్వామీజీ రేపు ఉదయం ఇక్కడినుంచి బయలుదేరి ఢిల్లీ వెళుతున్నారు

నిజాం సంస్థానంలో కార్మిక శాసనాలు

ఇండియాకోవలె సవరించడానికి ఆలోచన

సికిందరాబాద్ అగస్టు 27—

ఇండియా ప్రభుత్వం ఫ్యాక్టరీల (1948) చట్టాన్ని, కనీస వేతనాల (1948) చట్టానికి అనుగుణంగా హైదరాబాద్ సంస్థానంలోని ఫ్యాక్టరీల చట్టాలను కార్మికుల చట్టాలను సవరించడానికి నిజాం ప్రభుత్వం కృషిచేస్తున్నది

కార్మికుల భద్రతకు రక్షణకు సంబంధించిన నియమాలు ప్రభుత్వం అమలులోనికి తేదలచిన చట్టాలలో వుండగలవు

పదిమంది కార్మికులతో ఎలక్ట్రిసిటీని ఉపయోగిస్తున్న ఫ్యాక్టరీలనుండి ఎలక్ట్రిసిటీ లేకపోయినా 20 మంది కార్మికులు పనిచేస్తున్న ఫ్యాక్టరీలనుండి ఈ కొత్త చట్టాలు వర్తించబడగలవు

వారానికి 48 గంటలకుమించి పనిచేయించరాదని ఈ చట్టంలో పేర్కొనబడ్డదనిపెరాక ఫ్యాక్టరీలలో నియమించబడదగు బాలుర వయస్సును 12 నుంచి 14 సంవత్సరాలకు పెంచడానికికూడా ఈ కొత్త చట్టాలలో నియమంవున్నది

ఇండియాప్రభుత్వం అమలులోకి తెచ్చిన కనీసపు వేతనాలచట్టాన్ని పోలిన చట్టమింకారా పూర్తిఅయింది ఇక అది ప్రభుత్వామోదం పొందడమే తరువాయి ఈ చట్టంకూడా అమలులోకి వచ్చినప్పుడు హైదరాబాద్ సంస్థానంలో చాలా కాలంనుంచి కార్మికులుకోరుతున్న కోర్కెలు కొంతవరకు తీర్చబడగలవు (యు పి ఐ)

'పోలీసు చర్య' పిమ్మట ఖైదీల పరారీ

సికిందరాబాద్ జైలు అధికారులకు శిక్ష విధింపు

సికిందరాబాద్ అగస్టు 26—

నిజాంపై "పోలీసు చర్య" జరుగునాగా సికిందరాబాద్ జైలునుంచి విచారణలోవున్న 90 మంది ఖైదీలు తప్పించుకు పారిపోయిన కారణంగా విధి నిర్వహణలో అజాగ్రత్త చూపిన నేరానికి సికిందరాబాద్ జైలు అధికారులపై తగు చర్య తీసుకోబడినట్లు తెలుస్తున్నది

హైదరాబాద్ సోషలిస్టు పార్టీకార్యవర్గసమావేశం

శ్రీ అశోకమెహతా ప్రభృతులు హాజరు కాగలరట

సికిందరాబాద్, అగస్టు 26—

సోషలిస్టు నాయకుడు శ్రీ అశోకమెహతా అగస్టు 28 వ తేదీని హైదరాబాద్ రానున్నారు

విద్యుచ్ఛక్తి శాఖ పనివారల వాంఛితాల విషయమై విచారణ జరిగే నిమిత్తం హైదరాబాద్ ప్రభుత్వం నియమించిన సంఘం సమక్షంలో శ్రీ మెహతా సాక్ష్యమిస్తారు

బీహార్ సోషలిస్టు నాయకుడు శ్రీ రామానంద మిశ్రాకూడా అగస్టు 29 వ తేదీని హైదరాబాద్ వస్తున్నారు

విరుభయులు అగస్టు 29 వ తేదీని జరిగే హైదరాబాద్ సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశంలో పాల్గొనగలరని తెలుస్తున్నది

జాల్నా కార్మిక నాయకుని అరెస్టు

సికిందరాబాద్ అగస్టు 26—

జాల్నా కార్మిక నాయకుడు శ్రీమున్వార్ రావుశర్మ గతవారంలో అరెస్టుచెయ్యబడినట్లు యిప్పుడిపుడు వెల్లడైనవార్తలవల్ల తెలుస్తున్నది.

పండు వివా జీవితం ఆఖరివరకు ఫలితం చెప్పును



పితురార్జితం స్వార్జితం ఉత్తర ప్రాప్తి సంప్రాప్తయోగం, శాయిలా గండములు మొన్ని వివాహాల వివరం సంతాన సంప్రాప్తం బంధుమిత్ర శత్రు కారణాలు భూములు గృహయోగ ఆకములు విద్య వుద్యోగ వివరం బిజినెస్ లేక ఇతర వృత్తులు ధనలాభకనూలు జాతకము దశాపా కయోగ దేశాంతరప్రఖ్యాతి స్థానం మార్పు వివరములతో తిరుమానం అంత్యం పొందవరకు భూత భవిష్యత్ వర్తమానంలో తెలుసుకొనగోరితే వెంటనే ఒక కార్డుపై మీకు యిష్టమగు ఒకపండు పేరును మీ యింటిపేరు తండ్రిపేరు మీ పేరు పుమారు వయస్సువేసి కార్డు పై సెంట్రవ్రాసి మీ వరియగు అడ్రసుతో పంపితే 3 రోజులలో మీ జాతకము వ్రాసి పంపుతాను ఇందుకు చార్జీ వి పి తో సహా రు 1.8.0 లు మీరు పంపిన కోగట్టా సరిలేనిచొరలు పైకము వాపసు ఒకసారి పరీక్షించి చూడుడు

మరియు నవగ్రహశాంతిగల సబత్తు వశీకరం

కొందరికి దుష్టనవగ్రహములవల్ల దశమద్యంతరిగి వస్తుపనుల యిష్టప్రకారం జరగక విద్య విఘ్నం ఉద్యోగ చిక్కులు బిజినెస్ నష్టములు తాయింట్ అవకాశం లావాదేవీ లుల కారణం సర్కార్ వ్యవహార చిక్కులు అంతకముల వృత్తుల చెడిపోవడం, బంధువులలో ఇతరులలో చేసే పనులలో శత్రువులు పై సమంధ అధికారులక వ్యతిరేకములు అవసర ఖర్చులు త్రిప్పలు కలకుటున్న యింట్లోవారికి శరీరదోషములు ముఖంపోయే తగ్గి విచారములు ఇతరులతో అనవసర ఆలోచనలు గృహవృద్ధిక్షగ్గి అన్ని కీడుపలు కలిగిపుంటాను యిలాంటి అర్మదోషములు గలవారికి యీ మహాఖాపనమంద అమరియాన్‌వల్ల 41 రోజుల సాధనతో తయారు చేయబడిన లీల అక్షరములుగల నవగ్రహశాంతిగల సబత్తు వశీకరం పై దోషములు గాను 3 సంవత్సరములు గ్యారంటీగా శాంతిపర్చి మంత్రశాస్త్రం చేతబడి ప్రయోగం సాగక పై దోషములకు పనిచేయును యిందుకు చార్జీ శాయిత్తు వి పి తో సహా రు 7.10 0 లు అటవారికి గ్రహ రక్షకానేరి దోషంకు వచ్చు మొగపిల్లవారికి ఆడపిల్లలకు మోహాని దోషంకు పంటినిద్దలకు. బాలగ్రహకు గ్యారంటీ తావీజులు వున్నవి కోరేవారికి వివరములు తెల్పుతాను

20 సం॥ నుంచి గుంటూరులో ప్రఖ్యాతిగాంచిన— ఇట్లు,

M IBRAHIM KHAN

Astrologer Pothurivari Thota Guntur (M & S M Ry)



వరిబీజము (బుడ్డ) లకు

ఆపరేషన్ లేకుండా, గ్యారంటీగా బాగుచేయబడును.

వివరములకు:

రే అండ్ కో., (రిజిస్టర్)

గాంధీనగరం బెజవాడ



దగు, జలుబు ఇన్ఫ్లుయెంజా జాల నివారణకు పెప్స్ మీకు ముఖ్యావసరం

రుచ్యమైన పెప్స్ టేబ్లెట్సును చప్పరించగానే దాని సారం మీ శ్వాసతో చేరి బాధను తొలగిస్తుంది వెంటనే దగ్గు తగ్గుతుంది ఇది కఫాన్ని కోసివేసి వాపు పోగొట్టి క్రిములను సంహరించి రొమ్ముకు గొంతుకు తక్షణం మేలు చేకూర్చుతుంది

PEPS

పెప్స్ ఆంటిసెప్టిక్ త్రోట్ అండ్ చెస్ట్ టేబ్లెట్స్

ఏజెంట్లు: మెసర్స్ దాదా అండ్ కో., నైనియప్ప నాయక్ స్ట్రీట్ ... మద్రాసు

లితో ప్రింటింగ్

అగిపెట్టెలు సబ్బులు తేయాకు కాఫీ సోడా పెర్ఫ్యూమరీ సామగ్రి మున్నగువాటికి అన్నిరకాల కలర్ లేబిల్స్

సినిమాలకు ఇతర సర్కస్‌లకు అవసరమైన కలర్‌లో కావలసిన

వాల్ పోస్టర్లు

షో కార్డులు

ముద్రణ నిపుణులచే నిర్వహిస్తాము.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే (హిందీ విలాసానికి వ్రాయాలి)

ది కారనేషన్ లితో వర్క్స్

పోస్ట్ బాక్స్ నం 3 ... ఎస్ ... ఆర్

హిందీ నేర్చుకోండి:

మీరు తరవను వ్రాయకు మాస్టారును ట్యూటర్ లేకుండానే "Self Hindi Teacher" ను చదివి సులభముగా హిందీ నేర్చుకొనవచ్చును వెల రూ 3/- పోస్టేజి అణాలు 7.0

ఆర్డర్లు ఇంగ్లీషులో పంపవలెను

DEEN BROTHERS ALIGARH 25

ఉచితము

ప్రసిద్ధి చెందిన క్లాక్ ఆయిల్ నెం 555 ... పేరు ప్రతిష్ఠలు వెలసిన మరియు నాణ్యతంగా పరిశుభ్రతకు తెలుపురాదు ... అందమైన నిదుపాటి ఉంగరాల జుట్టు పెరగడానికి తోడ్పడుతుంది ... కలను నివారించును మెదడుకు చల్లదనాన్ని చేకూర్చుతుంది. సువాసన కలది. ఒక సీసా వెల రు 1 12.0 లు



మూడు సీసాలు రు 6 8.0 లు ఈ నూనెను గురించి ప్రజలలో ప్రచారం చెయ్యడంకోసం ప్రతి సీసాతోబాటు ఒక ఫ్యాన్సీ రిస్టువాచ్ (10 సంవత్సరాలు గ్యారంటీ చెయ్యబడింది) ఒక లండన్ ఫ్యాక్టరీ ఉంగరం ఉచితంగా ఇవ్వడానికి నిర్ణయించారు

షరా: తరువు నమ్మకలేనివారు మూడు సీసాలు ఒక్కసారి కొనేవారికి పోస్టేజి ఖర్చు లేకుండా ... 4 గడియారాలుకూడా ఉచితంగా పంపబడును వెంటనే త్వరపడండి. ఈ అవకాశం మొదటి మళ్లీరాదు ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రం జరపండి

INDO BRITISH COMMERCIAL Co.
HALKA 22—AMRITSAR

టెండరు నోటీసు

1949—50 సంవత్సరమునకు కడప జిల్లా బోర్డు ఎలిమెంటరి పాఠశాలల వస్తువులకొరకు కావలసిన క్రింద కనపరచిన మూడు సామానులు సప్లయికిగాను సీల్డుటెండర్లు తేది 20—9—49 సాయంకాలము 5 గంటల వరకు స్వీకరింపబడును

(1) 1949—50 సంవత్సరమునకు బోర్డు ఎలిమెంటరి పాఠశాలల సప్లయికిగాను కొయ్యసామానులు సప్లయిచేయుట

(2) 1949—50 సంవత్సరమునకు కండలేవరి బోర్డు ఎలిమెంటరి పాఠశాలలకు సప్లయి చేయుటకు 4 రకముల స్లేటువలకలు సప్లయిచేయుట

(3) 1949—50 సంవత్సరమునకు బోర్డు ఎలిమెంటరి పాఠశాలలకుగాను గడియారములు సప్లయిచేయుట (అనగా "యస్" క్రేమువార్కు క్రోమియంరేకు —రేకుమొక్క ఫైటిపైకి 1½ అంగుళములు 30 గంటలు పనిచేయునవి—పరునగా అలారము కొట్టునవి)

షరా:— టెండరుసారము షరతులతో సహా (1) వ అయిటముకు రూ 100 పేజి చెల్లింపు (2) (3) అయిటములకు పుచిసుంగాను ఈ ఆఫీసునకు వాని తెప్పించుకొనవచ్చును

కడప జిల్లాబోర్డు ఆఫీసు

23—8—1949 ప్రెసిడెంటు ఆదేశము.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd No M. 3938

సంపుటి 12 సంచిక 140
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
30-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్. నార్ల వెంకటేశ్వర రావు 807436

జమీందారీల అస్తమయం

1950 ఆగస్టు 15 వ తేదీనాటికి సంపూర్తి

మద్రాసు ఆగస్టు 29—
చెన్నరాష్ట్రంలోని జమీందారీల నన్నింటిని 1950 ఆగస్టు 15 వ తేదీలోగా మద్రాసు ప్రభుత్వం వశపరుచుకోగలదని రెవిన్యూ మంత్రి శ్రీ హెచ్ సీతారామరెడ్డిగారు నేడు పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ అన్నారు

అబిసీనియా కార్మిక నాయకునికి ఉరిశిక్ష

ఫ్రెంచి రైల్వే కార్యాలయంపై ముట్టడి జరిపించాడట

అస్మారా (ఎరిట్రియా) ఆగస్టు 27—
ఈ వారంలో దిరేదావాలోని ఫ్రాంకో ఎథియోపియన్ కంపెనీ కార్యాలయంపై వత్యుపాపులంపై ముట్టడి జరిపిన 600 మంది రైల్వే కార్మికుల నాయకుని ఉరితీయ అబిసీనియా చక్రవర్తి హెయిలీ సెలాసీ అనుజ్ఞ యిచ్చారు.

"ఆర్థికంగా దేశ పునర్నిర్మాణమే అన్నింటిని మించిన సమస్య"

విదేశీయులనుంచి కంటె, మన బలహీనతవల్లనే అధిక ప్రమాదం కలుగవచ్చునని పండిట్ నెహ్రూ హెచ్చరిక

పసిఫిక్ ప్రాంతంపై ప్రాబల్య సాధనకు సమగ్ర ప్రణాళిక

—త్వరలోనే పీపింగ్‌లో కమ్యూనిస్టుల సభ

సింగపూర్ ఆగస్టు 29—
పసిఫిక్ ప్రాంతంపై ప్రాబల్యసాధనకు తిరుగులేని ఒక సమగ్ర ప్రణాళికను (మాస్టర్ ప్లాన్)రూపొందించే నిమిత్తం నవంబర్ 16 వ తేదీని పీపింగ్‌లో జరగదగు సమావేశానికి రావలసినదిగా చైనీస్ కమ్యూనిస్టులు ఆసియా, ఆస్ట్రేలియా, పోలినీసియా మైక్రోనీసియాలలోని కమ్యూనిస్ట్ నాయకులను ఆహ్వానించారని సింగపూర్ పత్రిక సండే ట్రిబ్యూన్' నేడు ప్రకటిస్తున్నది

ఆగ్నేయ ఆసియా అంతట విప్లవాలు లేవదీసినదిగా భో యెుట్ ప్రతినిధులు రహస్యంగా ఉత్తరువుచేసిన గత సంవత్సరపు కలకత్తా సమావేశంలో వలెగాక, ఈసారి కమ్యూనిస్టులు తమ సంకల్పాన్ని గోప్యంగా ఉంచిపెట్టడానికి యత్నించలేదని ఈ పత్రిక వ్రాసింది

కమ్యూనిస్టుల అధినక్కలంలోని ప్రపంచ ట్రేడ్‌యూనియనుల ఫెడరేషన్ అధ్వర్యాన అప్పుడే సమావేశపు ఏజెండాతోసహా కమ్యూనిస్ట్ నాయకులకు ఆహ్వాన పత్రాలు వెళ్ళినవనికూడా ఈ పత్రిక అన్నది.

ప్యాస్‌పోర్టులను ప్రయాణానుమతి పత్రాలను పొందడంలో చిక్కులు ఏర్పడ వచ్చుననీ అంతకతప్పని అయినప్పటికీ సమావేశానికి రావడానికి ప్రయత్నించి తీరవలసినదనీ చైనీస్ కమ్యూనిస్టులు వేర్వేరుదేశాల ప్రతినిధులను హెచ్చరించారని చెబుతూ ఈ పత్రిక ఇంకా ఈ విధంగా వ్రాసింది:

ఆహ్వానాలు అప్పుడే అంగీకరించిన కమ్యూనిస్టుపార్టీలలో ఒకటి ఆస్ట్రేలియన్ కమ్యూనిస్టుపార్టీ ఈ పార్టీ ప్రతినిధులు ప్రాగ్‌మీదుగా మాస్కోకు వెళ్ళి అక్కడనుంచి పీపింగ్ వెడతారని అనుకొంటున్నారు

"మలయా, సయాం, ఇండోనేషియాల ప్రతినిధులు రహస్య భూతల మార్గాల మీదుగా ప్రయాణాలు చేసి చైనా చేరవచ్చు వేసవిలోనుల భ్లాకేడ్‌ను ఏమరించి ఏ కోస్తా నావలలో నా వెళ్ళవచ్చు లేదా దడీనప్పుడు లేకుండా హాంగ్‌కాంగ్ మీదుగా దళ్లగా చైనాలో ప్రవేశించవచ్చు

"ఆస్ట్రేలియా ఆసియాలలోని కమ్యూనిస్టు పార్టీల కార్యకలాపాలను గురించిన నివేదికలపై చర్చకూడా ఎజెండాలో వున్నట్టు వ్యక్తమౌతున్నది

"పాశ్చాత్య రాజ్యాలలో తమవుకొన్న చైనీస్ కమ్యూనిస్టు కార్మికోద్యమ నాయకుడు లియూషావ్‌చీ గత సమాఖ్యం ఎజెండాను వివరిస్తూ ఈ వారంలోనే పీపింగ్ రేడియోలో ఒక ప్రకటనను బ్రాడ్‌కాస్ట్ చేశారు ఈ సకల సమావేశం విప్లవాత్మక లక్ష్యాలను పూర్తిగా వ్యక్తీకరించింది

గ్రీస్ వివాద పరిష్కారం

రష్యా సూచనలకు గెరిల్లాల ఆమోదం

ఏథెన్స్ ఆగస్టు 28—
గ్రీస్ వివాద పరిష్కారానికి రష్యాచేసిన ప్రతిపాదనలు ఆమోదించడానికి సిద్ధంగా వున్నామని స్వతంత్ర గ్రీక్ (గెరిల్లా) తాత్కాలిక ప్రజాస్వామిక ప్రభుత్వం నేడు మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వేలీకి తెలియజేసినట్లు గ్రీక్ గెరిలా రేడియో నేడు నేడు ప్రకటించింది

స్వతంత్ర గ్రీక్ ప్రభుత్వం శాంతిస్థాపనకోసం ప్రయత్నించగా ఏథెన్సు ప్రభుత్వం దాని విదేశ రక్షకులు కూడా ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని నిర్మూలించే తలంపుతో యుద్ధాన్ని పొడిగింపజూస్తున్నారని గెరిల్లా ప్రభుత్వం మిస్టర్ ట్రిగ్వేలీకి తెలియజేసింది

గ్రామోస్ కొండలవద్ద ప్రభుత్వసేనల విజయం

గెరిల్లాల ప్రతిఘటన పూర్తిగా నిలిచిపోయినట్లే

ఏథెన్స్, ఆగస్టు —
గ్రీక్ ప్రభుత్వసేనలు అల్బేనియా సరిహద్దులోని గ్రామోస్ పర్వతశ్రేణిలోని పెద్దమిట్టను వశపరుచుకొన్నవనీ ఈ పర్వతశ్రేణికి ఉత్తర దిశను గెరిల్లాల ప్రతిఘటన పూర్తిగా నిలిచిపోయినట్లేనని గ్రీక్ ప్రభుత్వ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది

అల్బేనియాలో స్వాతంత్ర్యోద్యమం

సహాయానికి గ్రీస్ వాగ్దానం

ఏథెన్స్ ఆగస్టు 28—
అల్బేనియాలో కమ్యూనిస్ట్ వ్యతిరేక జాతీయ స్వాతంత్ర్యోద్యమం తనకు సర్వ ప్రజావక్క ప్రతినిధియుక్తమైన ప్రభుత్వాన్ని స్థాపించగోరితే గ్రీక్ ప్రభుత్వం తోడ్పడగలదని ప్రధాని అలెగ్జాండర్ డియోమిడిస్ నేటిరాత్రి సూచించారు

సాయుధ గ్రీకుల అరెస్టుకు అల్బేనియా ఉత్తరువు

గ్రీక్ గెరిల్లాలైనా సరే ప్రభుత్వ సైనికులైనా సరే అల్బేనియా భూభాగంపై అడుగుపెడితే వారిని నిరాయుధులుగాచేసి అరెస్టుచెయ్యవలసినదిగా అల్బేనియన్ ప్రభుత్వం నేడు ఉత్తర్వు చేసింది.

ఆచార్య వినోబాభావే

బొంబాయి ఆగస్టు 28—
ఆచార్య వినోబా భావే నేటి ఉదయం కల్యాణ్‌కు విచ్చేయగా వారికి కాంగ్రెసువాదులు నాయకులు బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చారు

అనంతరం శ్రీ వినోబా భావే కల్యాణ్‌లోని ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు ఇక్కడ ఆయన రెండురోజులపాటు ఉండగలరని తెలుస్తున్నది.

స్లోవక్ విప్లవ వార్షికోత్సవం

ప్రాగ్ ఆగస్టు 29—
1944 సంవత్సరంలో సంభవించిన స్లోవక్ విప్లవ వార్షిక దినోత్సవంలో పాల్గొనడానికి రష్యా నుంచి పరిసరరాజ్యాలనుంచి కమ్యూనిస్టులు నేడు ఇక్కడకు వచ్చారు స్లోవక్, చెక్ కమ్యూనిస్టుపార్టీల సభ్యులు పాల్గొన్న ఈ ఉత్సవంలో ఉపన్యసించడానికి ప్రెసిడెంట్ గోట్వాల్డు ప్రధాని ఆంటోనిన్ జాపోటోకీ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి రోడోల్ఫ్ స్లాన్స్కీ రావున్నందున జ్వోలెన్ బాన్‌స్కా బిస్ట్రికాలనుంచి వున్న రోడ్డు మార్గాల పొడుగున సాయుధ పోలీసు సైనికదళాలు బందోబస్తు హెచ్చించబడింది

సర్దార్ పటేల్ ఆరోగ్యాభివృద్ధి

బొంబాయి ఆగస్టు 28—
ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయిపటేల్ నేడు ఒక గంటసేపు సముద్రతీరంవెంట కారులో ప్రయాణం చేసినారని ఆయన కార్యదర్శి ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో అన్నారు

ఆయన ఆరోగ్యం కుదుటపడుతున్నదనికూడా అన్నారు

చికిత్సకోసం ఆగస్టు ఆరవతేదీన సర్దార్ పటేల్ బొంబాయి వచ్చారు సెప్టెంబర్ మొదటి వారంవరకు ఆయన బొంబాయిలో వుండవచ్చు

బొంబాయి వచ్చినప్పటినుంచి సర్దార్ పటేల్ ఆరోగ్యంలో కానవచ్చిన అభివృద్ధి యథాతథంగా వున్నదని ఢిల్లీనుంచి వచ్చిననాటికంటె ఇప్పుడు బాగా వున్నారని ఆయన పరివారంలోని వారు అన్నారు.

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం, కమ్యూనిస్టు పార్టీల చర్యలు దేశారిష్టములని నిరసన

కాన్పూర్ ఆగస్ట్ 28—
"ఆర్థికంగా చితికిపోయిన మన దేశం తిరిగి ఏ విధంగా కోలుకోవడ మనేదే ఈ తరంవారిని చికాకుపరస్తున్న అత్యంత విషమ సమస్య" అని ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ జరిగిన బ్రహ్మాండమైన ఒక బహిరంగ సభలో వక్కాణించారు

విదేశీయులు దురాక్రమణ సల్పుతారనే భయం తన కెన్నడు లేదనీ, ఆర్థిక సౌష్ఠవం లేక దేశం బలహీనమై వుండడమే తనను ఎక్కువ కలవర పరుస్తున్నదనీ ఆయన తెలియజేశారు

కమ్యూనిస్టుపార్టీ, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం అనుసరిస్తున్న విధానాలను గురించి ప్రస్తావిస్తూ ఇండియా కనుక వారి విధానాలను అనుసరించినట్లయితే, కోరి కోరి నెత్తికి చేతులు తెచ్చుకోవడమే కాగలదని పండిట్ నెహ్రూ హెచ్చరించారు

ఎన్నికలలో పోటీచెయ్యడం ద్వారా అధికారంలోకి రావడం కమ్యూనిస్టులకు గిట్టదనీ వారి హింసాత్మక విధానాలను దేశం అనుసరించే టట్లయితే సర్వనాశనం తప్పదనీ నెహ్రూ వక్కాణించారు

అలాగే రాష్ట్రీయ స్వయంసేవక సంఘం కూడా ప్రజలలో సంకుచిత భావాలు వ్యాపింప జేస్తున్నదనీ దాని చర్యలన్నీ భారత సంస్కృతికి విరుద్ధములనీ ఆయనఅన్నారు ప్రాచీనసంస్కృతి ప్రధాన లక్ష్యాలు చెక్కు చెదరకుండా ప్రపంచంలో వ్యాపిస్తున్న నూతన విప్లవభావాలనుకూడా పుణికి పుచ్చుకొంటూ భారతదేశం అభ్యుదయ పథాన పురోగమించాలని ఆయన అన్నారు.

ఈ సభకు రెండులక్షల మందికిపైగా హాజరయ్యారు పండిట్ నెహ్రూ దాదాపు 90 నిముషాలసేపు ఉపన్యసించారు తన ఉపన్యాస క్రమంలో ఆయన ఇలా అన్నారు:

"నేను కాన్పూర్ వచ్చి రెండు సంవత్సరాలయింది అప్పటినుంచీ అనేక సంఘటనలు జరిగినాయి మనం ఇంతవరకు అనుసరించిన మార్గానికి విరుద్ధమైన సంఘటనలుకూడా కొన్ని జరిగినాయి

"30 సంవత్సరాలకిందట మహాత్ముడు జాతీయ క్షేత్రంలో అవతరించి మనకు నూతన మార్గం నిర్దేశించాడు ఇది జరిగి ఎంతో కాలమైనట్లుగా నేను భావిస్తూవుంటాను

"మన దేశ భవిష్యత్తును ఎలా తీర్చి దిద్దుకోవాలనే విషయాన్ని మనం నిర్ణయించుకోవాలి మనకు ఇంతవరకు ఉత్తేజమిచ్చి పురోగమింప ప్రోత్సహించింది ఎవరు?

"బ్రిటిష్ ఇంపీరియలిస్టులు వైదొలగిపోవడంతో ఒక ఘట్టం గడచిపోయింది తిరిగి ఇప్పుడు ఎన్ని మజిలీలు గడచినాయో లేదా ఇంకా ఎన్ని మజిలీలు దాటాలో మనం నిర్ణయించుకోవలసి వున్నది.

"పేరు పొందిన కాంగ్రెస్‌ను విమర్శించడం కొందరికి అలవాటయిపోయింది. అసలు ఏమి చెయ్యాలనే విషయమై వారికేమీ తెలియదు దేశంలో వున్న లోపాలను ఎత్తిచూపడం మాత్రమే వారికి తెలుసు మా లోటుపాట్లను గురించి తెలియజెయ్యడం నా కిష్టమే అంతా సవ్యంగానే వున్నదని తృప్తిపడడం మాకు ఇష్టంలేదు కాని, దేశంలోని ప్రస్తుత పరిస్థితులను పరిశీలించేటప్పుడు మరి కొన్ని విషయాలను వారు జ్ఞాపకముంచుకోవాలి కాంగ్రెసు ప్రభుత్వాలు సాధించిన విజయాలనుకూడా విమర్శకులు గుర్తించాలి ఇతర దేశాల పరిస్థితులను కూడా వారు గ్రహించాలి.

"గడచిన రెండు సంవత్సరాలలోను కాంగ్రెసు ప్రభుత్వాలు చేసిన పనిని ఇక్కడ కానీ విదేశాలలో కానీ ఏ ప్రభుత్వం కూడా చెయ్యగలిగేది కాదని నా అభిప్రాయం ఇది పాక్షికమయిన అభిప్రాయం అయితే అవవచ్చు

అసలు ఇటీవలి విషమ సమస్యలు మరొక ప్రభుత్వాన్ని కనుక యెదుర్కొన్నట్లయితే అది ఈపాటికి శంకరగిరి మాన్యాలు పట్టివుండేదే మాకు చేతనైనదంతా చస్తూనేవున్నాము 30 కోట్ల మంది సమస్యలను పరిష్కరించడం అంత సులువైనవనికాదు గతప్రపంచ సంగ్రామ పర్యవసానంగా ఆసియా యూరప్‌లు దెబ్బతిని వున్నవని మనం విస్మరించరాదు దాని ఫలితాలు మనదేశంలోకూడా కనబడుతున్నాయి

"శత్రుప్రమాదం లేదు"

విదేశీయులనుంచి శత్రుభయం దురాక్రమణ ప్రమాదంలేదని చెబుతూ పండిట్ నెహ్రూ యిలా అన్నారు

"ఈ విషయంలో ప్రతిదేశంకూడా బాహ్యప్రమాదం వున్నట్టు భావించి సాయుధబలాల ఆవశ్యకతతో వున్నదికాదా అయితే మరిరెండు ముఖ్య విషయాలుకూడా వున్నవి మొదటిది— దేశానికి గర్వించగల ఆర్థిక సంపద, రెండవది— దేశస్థుల అభిప్రాయాలు 30 సంవత్సరాల కిందట మనం ఒక మహా సామ్రాజ్యంతో పోరు ప్రారంభించాము అయితే ఆ పోరాటాన్ని మనం నిరాయుధంగానే సాగించాము ఎన్నో దురవస్థలు పడ్డాము తుదకు విజయం సాధించాము ప్రజలు దానిని విస్మరిస్తున్నారు మనకు ఇంతబలం ఎలా వచ్చిందో కూడా వారు విస్మరిస్తున్నారు

"పారిస్‌లో జరిగిన మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగిస్తూ నేను చెప్పాను సైనికంగా మాది బలిష్ఠమైనదేశం కాకపోయినప్పటికీ ప్రపంచంలో మరి ఏ బలాఢ్యదేశం ఏ దేశాన్ని చూచికూడా మేము భయపడడంలేదని

"మాపై ఎవరైనా దండయాత్ర చేస్తే మాకు గల బలసంపదతో వారిని ప్రతిఘటించి తీరతాము గతంలో మనం నిరాయుధంగానే బ్రహ్మాండమైన ఒక సామ్రాజ్యంతో తలపడ్డాము జయం పొందాము అందువల్ల ప్రజల మనోబలమే ధైర్య సాహసాలే చివరకు దేశాన్ని రక్షించగలవు

"మన సాయుధబలాలను అధికం చెయ్యాలని కొందరు సూచిస్తున్నారు కాని కేవలం ఆయుధబలాలను అధికం చేసినంతమాత్రంచేత మనం బలవంతులంకాము ప్రజలు అధికోత్పత్తిని సాధించి దేశాన్ని స్వయంసమృద్ధం చేసినప్పుడు కాని దేశం శక్తివంతం కాజాలదు

"ప్రపంచ శాంతిసాధనకు ఇండియా తప్పక పాటుపడుతుంది మరొక యుద్ధమే సంభవిస్తే ప్రపంచంలో చాలాభాగం ధ్వంసమై పోతుందనీ తనకుకూడా ఆ దుర్గతి అనివార్యమేననీ ఇండియాకు విశ్వాసం కుదిరింది

నానాత్వంలో ఏకత్వం

"మనకు వారసత్వంగా సంక్రమించిన ప్రాచీన సంస్కృతి చాలా వున్నది దాని ప్రధాన ఆశయాలను మనం చెక్కుచెదర నివ్వకూడదు కాని ఈ ఆధునాతన ప్రపంచంలో సంస్కృతి అనేది కేవలం ఒకదేశానికి చెందింది మాత్రమే కాదని మనం గ్రహించాలి పారిశ్రామిక విప్లవంవల్ల ఉద్భవించిన నూతన సంస్కృతిని మనం అంగీకృత్యం చేసికోక పోయినట్టయితే మన ప్రాచీన సంస్కృతిని మనం పరిరక్షించుకోలేము నూతన భావాలను స్వీకరించడం వల్లనే మన సంస్కృతి సుసంపన్నమౌతుంది కాని గతంలోవలె ఇప్పుడుకూడా మనం తక్కిన ప్రపంచంనుండి వేరుపడి వుండేటట్టయితే ఎదుగుబొదుగులేక మనం వెనకబడిపోతాము

"మన సంస్కృతిలోగల మరొక ముఖ్యాంశాన్ని కూడా మనం గుర్తించాలి: కాశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకు మన సంస్కృతి వైవిధ్యంతో భాసిస్తున్నది అయితే ఈ నానాత్వానికి అడుగున ఏకత్వం కూడా వున్నది

"శాంతి సామరస్యాలతో మనం జీవించడం ఎలాగో గాంధిమహాత్ముడు మనకు బోధించాడు ప్రజలు ముఖ్యంగా కాంగ్రెస్‌వాదులు ఆ బోధను విస్మరించారు కొందరు ఎప్పుడూ సంఘ...

(మిగతా 2 వ పేజీలో)

ఎన్నికలలో మతావేశానికి స్వస్తి

యు. పి. సముచితచర్య

(మన విలేకరి)

అలహాబాద్, ఆగస్టు 28—
మత, కుల తత్వ ప్రచారంచేసి, రాబోవు ఎన్నికలలో ఎవరైనా గెలుపొందడం సంభవిస్తే అట్టి ఎన్నిక రద్దుచేయబడగలదని తెలుస్తున్నది

ఎన్నికల ప్రచారంలో మత కులావేశాలను రెచ్చగొట్టి గెలుపొందగల అభ్యర్థిని అనర్హుడుగా నిర్ణయించడానికి తగినరీతిని యు పి ప్రభుత్వం ఓటర్ల జాబితాలను సవరిస్తున్నది

ఆర్థిక రాజకీయ సమస్యలపైనే ఎన్నికలు జరగాలిగాని, మత సమస్యలపై కాదని, యు పి ప్రభుత్వం భావిస్తున్నది

మౌలానా ఆజాద్

కలకత్తా ఆగస్టు 28—
ఇండియా విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ నేటి సాయంత్రం ఢిల్లీ నుండి ఇక్కడికి వచ్చారు విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ తారాచంద్ విద్యాశాఖ సలహాదారు ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్‌కూడా ఆయన వెంట వున్నారు.

రేపు సాయంత్రం గవర్నమెంట్ హౌస్‌లో చిత్రకళా ప్రదర్శనానికి ఆయన ప్రారంభోత్సవం జరుపుతారు

"ఆహారధాన్యాల కొరత తీరనంతవరకు కంట్రోల్స్ రద్దు జరగబోదు" - పండిట్ నెహ్రూ

కాన్పూర్, ఆగస్టు 27—
ఇండియాలో ఆహారం కొరత తీరనంతవరకు ధాన్యాలమీద కంట్రోల్ తొలగించాలని కేంద్ర ప్రభుత్వం తలపోయడంలేదని ప్రధాని పండిట్ నెహ్రూ నేడిక్కడ ప్రకటించారు

యు. పి. కాంగ్రెస్ కమిటీ సమావేశంలో అధికాహారోత్పత్తి ఆవశ్యకతను గురించి చేసిన తీర్మానాన్ని పండిట్‌జీ బలపరుస్తూ వెనుకటివలె తిరిగి ఆహారంపై కంట్రోల్సును ఉపసంహరించు కొని, ప్రభుత్వం మరొక తప్పిదం చేయదలచ లేదని, వెనకటిదఫా కంట్రోల్సు తొలగించినప్పుడు అధికంగా ధరలు పెరిగిపోవడంలో కొన్నివర్గాలు కోట్లకొలది రూపాయల లాభం పొందినా ప్రజలుమాత్రం విపరీతంగా నష్టపడ్డారని పేర్కొన్నారు.

విదేశాలనుంచి ఇప్పటివలె ఆహారధాన్యాలను దిగుమతిచేస్తూ కోట్లకొలది రూపాయలు వెచ్చించడంలో కొంతకాలానికి ఇండియా దివాలా తీయగలదని హెచ్చరికచేశారు నేడు యుద్ధమే సంభవిస్తే విదేశాలనుంచి ఆహారం దిగుమతి అసాధ్యంకాగలదని ఉద్ఘాటించారు కనక ఆహారం విషయంలో దేశం స్వయంపోషకం కావాలని పేర్కొన్నారు

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పారిశ్రామికంగా విశేషంగా అభివృద్ధి పొందిన బ్రిటన్‌కూడా తాను తయారుచేసిన వస్తువులను ఎగుమతిచేసి తనకు అవసరమైన ఆహారపదార్థాలను తెప్పించుకోగలిగినప్పటికీ ఇప్పుడు సాధ్యమైనంత అధికతరంగా ఆహారాన్ని ఉత్పత్తి చేయించడానికి నిర్విరామకృషిని కొనసాగిస్తున్నది దీని ఫలితంగా బ్రిటన్ గత రెండుమూడు సంవత్సరాలలోను తన ఆహారోత్పత్తిని నూటికి దాదాపు 25 పాళ్ళవరకు హెచ్చించుకొనగలిగింది.

"ఇండియా వ్యవసాయప్రధానమైనదేశం కనుక ఆహారోత్పత్తిని అధికం గావించడం విషయంలో మనంకూడా అవిధంగా అవిరళ కృషి సాగించనిచో మనకు ఉపద్రవకరపరిస్థితి సంభవించగలదనడానికి కొట్టి సందేహంలేదు యుద్ధానంతర సమయంలోవలె మనదేశం ఇప్పుడు ఇంకా అనేక క్లిష్ట సమస్యలను ఎదుర్కోవలసి వస్తున్నది ఈ సమస్యలు ఇంద్రజాలంవల్ల పరిష్కరించబడజాలవు మన మిప్పుడు ప్రారంభిస్తున్న పెద్దపెద్ద అభివృద్ధికరప్రణాళికల ఫలితంగా 15 20 సంవత్సరాల అనంతరం పరిస్థితులు అనుకూలంగా మారగలవన్నమాట నిజమే ఈలోగా పరిస్థితులను చక్కబరచు కొనే నిమిత్తం మనం కష్టించి నిర్మాణాత్మకమైన కృషిని కొనసాగించవలసి వున్నది"

పారిశ్రామిక వేత్తల వైఖరి

వ్యాపారస్తుల పారిశ్రామికవేత్తల వైఖరిని గురించి ముచ్చటిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు

"అవసరవస్తువుల విషయంలో ఏర్పడిన కొరత ఇంతవరకు తీరలేదు. ఇటీవల యు. పి. లోని చక్కెర ఉత్పత్తిదార్ల సంఘం (సుగర్ సిండికేట్) తీసుకొన్న కొన్ని చర్యల ఫలితంగా పంచదార ధర హెచ్చిపోయింది దీనిని తగ్గింపడానికి ప్రభుత్వం తగు చర్యలను తీసుకోవలసి వచ్చింది కూడా

"మన దేశంలో తక్కిన అన్ని వస్తువులధరలు గోధుమధరలపై ఆధారపడి వున్నవి కనుక విపరీతంగా పెరిగిపోయిన ఈ గోధుమ ధరలను తగింపజేయడం ఎలాగ అని ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నది ఈ సందర్భంలో ఒక ముఖ్య విషయం గుర్తునందుంచుకోవలసివున్నది ఇదివరలో వ్యావసాయక ఉత్పత్తుల ధరలు మందంగా వున్న కాలంలో రైతులు విశేషంగా కష్టపడ్డారు గ్రామసీములు దారిద్ర్యానికి నానావిధములైన ఇబ్బందులకు గురియైనవి అందుచేత గ్రామసీమలలోని పరిస్థితులను చక్కబరచడానికి వెంటనే తగు చర్యలను తీసుకొనక పోయినట్టయితే గ్రామసీములను విడిచి పట్టణాలకు వలసవస్తున్న ప్రజలను ఆ విధంగా రాకుండా చేయడానికి సాధ్యం కాదు

"మన స్వాతంత్ర్యాన్ని భద్రంగా రక్షించుకోవాలంటే విదేశాల పలుకుబడికి మనం లొంగకుండా వుండాలంటే మనకు అధికాహారోత్పత్తి అత్యంత అవసరమని నేను వేరే చెప్ప నవసరం లేదు ప్రస్తుతం మనదేశం ఎదుర్కోవలసి వస్తున్న ఆర్థిక సమస్యలన్నీ కూడా మన ఆహార సమస్యలనుంచి ఉత్పన్నములౌతున్నవే

"మనదేశానికి అవసరమైన బియ్యం గోధుమ ఉత్పత్తి ఇప్పుడు నూటికి 10 వంతులు తక్కువగా వుంటున్నది కనుక మనం ఆహారధాన్యాల ఉత్పత్తిని నూటికి కనీసం 15 వంతుల వరకైనా హెచ్చింపజేయవలసివుంటుంది ప్రపంచంలోని కంతటికి ఎకరంకు సగటున పంట మన దేశంలో వున్నంత తక్కువగా మరే దేశంలోను లేదు దీనిని అభివృద్ధిపరచడానికి మన మిప్పుడు దీక్షతో కృషిచేయవలసివున్నది అధికాహారోత్పత్తి మనం తీసుకోదల్చుకున్న ధ్యేయాలను ఎంత శ్రీఘ్రంగా అమలుపరిస్తే అంతమంచిది

"గత ద్వితీయ ప్రపంచ మహాయుద్ధకాలంలో మాదిరి మనదేశాన్ని పరిపాలించిన విదేశీయులు వారితో ప్రజలు సహకరించకపోయినప్పటికీ తమకు కావలసిన పనులన్నిటినీ అవలీలగా చేయించుకొనగలిగారు ఇప్పుడు మన ప్రభుత్వం మన ప్రజలదే గనక అధికాహారోత్పత్తి కృషిలో మనం తప్పక లక్ష్యసిద్ధిని పొందగలమని నేను ఘంటాపథంగా చెప్పగలను"

న్యూయార్క్‌లో జాత్యహంకార ప్రదర్శనం - నీగ్రో నాయకునికి వ్యతిరేకంగా

పీక్‌స్కిల్ (న్యూయార్క్) ఆగస్టు 28—
నిన్నరాత్రి ఇక్కడ ఒక వినోదం సందర్భంలో మూడుగంటలసేపు తీవ్రంగా కొట్లాట జరిగిన ఫలితంగా పదముగ్గురు గాయపడ్డారు ప్రఖ్యాత నీగ్రో గాయకుడు పాల్‌రోబ్సన్ విందుకు రానుండగా మూడు సంస్థలకుచెందిన మాజీ సైనికులు అల్లరిచెయ్యడంతో కలహం బయలుదేరింది

మొత్తం 5 000 మంది కలహించారు దెబ్బలవల్ల కత్తిపోటులవల్ల 13మందికి బలంగా గాయాలు తగిలాయి

జనసమూహంలో అధిక సంఖ్యాకులు శ్వేత జాతివారు అయితే నీగ్రోలుకూడా చాలామంది కలరు

మాజీ సైనికులు ఒకగంట ముందుగానే స్టేజి వద్దగల దారిని కాచారు వారు కమ్యూనిస్టు వ్యతిరేక నినాదాలుగల అట్టలను పట్టుకొని నిలబడారు రష్యాతో యుద్ధంసంభవిస్తే పాల్గొనజాలనని రోబ్సన్ ఇటీవల ఒక సందర్భంలో ప్రకటించాడు

జనసమూహం రావడం ప్రారంభం కాగానే పోరాటం మొదలైంది అసెంటనే మాజీసైనికులు స్టేజిమీదపడి దానికి నిప్పుపెట్టారు వరుసస్థలిలోని కుర్చీలను తగలబెట్టారు

ఈ కలహంలో అనేక మోటార్లు ధ్వంసం చెయ్యబడ్డాయి

ఇక్కడ కలహం జరుగుతున్నదని తెలియడంతోనే రోబ్సన్ రావడం మానివేశారు

నీగ్రోలను హింసించడమే విధానంగా గల క్లూక్లక్స్‌క్లాన్ సభ్యులవలె మాజీసైనికులు ప్రవర్తించారని సివిల్ రైట్స్ కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటించారు.

పౌరస్వత్వాలు గురించిన ఫిల్ముపై నిషేధం

నీగ్రోలపట్ల ఔదార్యం ప్రదర్శించాలని ఉపదేశిస్తూ హాలివుడ్‌లో తియ్యబడిన లాస్ట్ బౌండరీస్ అనే ఫిల్మును టెన్నెస్సీలోని మెంఫిస్‌లోను అట్లాంటాలోని అట్లాంటా హోంలోను సెన్సార్ అధికారులు నిషేధించారు ఈ రాష్ట్రాలు రెండు కూడా అమెరికా దక్షిణభాగంలోనివి

"ఈ ఫిల్ము ప్రజాక్షేమానికి భంగకరం" అని వారు కారణం చెబుతున్నారు

క్వాంటుంగ్ రాష్ట్రంలో యుద్ధం

కాంటన్ వైపుగా మూడు దిశలనుంచి కమ్యూనిస్ట్ సైనికదళాల పురోగమనం

హాంగ్‌కాంగ్ ఆగస్టు 29—
దక్షిణ చైనాలోని ప్రధాన రాష్ట్రం క్వాంటుంగ్‌కోసం యుద్ధం ప్రారంభమయింది కమ్యూనిస్ట్ సేనాని లియూపోచెన్ బలాలు నేడు మూడు స్థానాలలో కియాంగ్సీనుంచి సరిహద్దును దాటి క్వాంటుంగ్ రాష్ట్రంలో ప్రవేశించాయి

జనరల్ పోచెన్ దళాలలో పశ్చిమ దిశనుంచి పురోగమిస్తున్నదళం ఉంగ్కాన్ సెంగ్యాన్ రహదారి మీదుగా విజృంభిస్తూ కాంటన్‌కు ఈశాన్యంగా 140 మైళ్ళ దూరంలోని చిహింగ్‌ను వశపరుచుకొంది ప్రధానదళంలోని 20 000 మంది సైనికులు టింగ్నాన్‌నుంచి ఆగ్నేయ దిశగా హోపింగ్‌ను వశపరుచుకొనడానికి పురోగమిస్తూ కాంటన్‌కు ఈశాన్యంగా 125 మైళ్ళ దూరంలోని యుంగ్‌చువాన్‌ను సమీపిస్తున్నది

మూడవదళం హ్వైచాంగ్‌నుంచి కాంటన్‌కు ఈశాన్యంగా 200 మైళ్ళదూరంలోని పింగ్‌వాన్ వైపుగా చొచ్చుకపోతున్నది అయితే ఈ దళం పింగ్‌వాన్‌ను వశపరుచుకొన్నట్లు వెలువడిన వార్త ఇంకా ధ్రువపడలేదు

ఉత్తర క్వాంటుంగ్‌లోని నాన్‌షియోంగ్ దగ్గర నేషనలిస్ట్ సైన్యాలు దృఢ ముట్టడిచేసవని ఒక వార్త తెలుపుతున్నది ఇది కాంటన్‌కు 150 మైళ్ళ దూరంలో వుంది

ఈ కమ్యూనిస్టు సైన్యాలు జనరల్ చెన్ యీ నాయకత్వంలో అమోయ్‌పై ముట్టడికి సమీపిస్తున్నవని మరొక వర్తమానం తెలియజేస్తున్నది అమోయ్ పతనం ఇక తథ్యమనే అనుకొంటున్నారు

తైవాన్ (ఫార్మోజా)పై ముట్టడికి కమ్యూనిస్టు బలాలు సిద్ధపడుతున్నాయని ఫార్మోజాపై దండయాత్రకు చుంగ్‌కింగ్ యుద్ధ నౌకతో కమ్యూనిస్ట్ చైనాకు పారిపోయిన కెప్టెన్‌టెంగ్ షావోసియాంగ్ వ్యూహాలను సిద్ధం చేస్తున్నదని అంటున్నారు

ఫార్మోజా ఆక్రమణ విషయంలో అమెరికన్ విదేశాంగశాఖ తన వైఖరిని అధికారపూర్వకంగా ప్రెసిడెంట్ లీసుంగ్‌జెన్‌కు తెలియచేసినట్లు తకుంగ్‌పావో పత్రిక ప్రకటించింది

శాసనసభాధ్యక్షుల సమావేశం

బెంగుళూరు ఆగస్టు 28—
సెప్టెంబరు 7 8 తేదీలలో ఇండియాలోని వివిధ రాష్ట్రాల అసెంబ్లీ అధ్యక్షుల కౌన్సిల్ ప్రెసిడెంట్ల ఢిల్లీలో సమావేశం అవుతారు మైసూరు కౌన్సిల్ ప్రెసిడెంటు మైసూరు అసెంబ్లీ స్పీకరు ఈ సమావేశానికి హాజరు కాగలరని తెలుస్తున్నది

నంజనగూడు పండ్లపొడి
1914 ఔషధయుక్తమైనది
దినసరి వాడుటకు ఉత్తమమైనది
పంటినొప్పి నెత్తురుకారుట ఇంకను ఇతర
పండ్ల వ్యాధులను పోగొట్టి రాకుండ చేయును
బాలురకు ఔషధములు
కాస్మస్ కస్తూరి మాత్రలు
కరజన్ గోరోజన మాత్రలు
బాలక్స్ విరేచన మాత్రలు
యునైటెడ్ కెమికల్ వర్క్స్, బందరుపేట, మద్రాసు
బ్రాంచి సత్యనారాయణపురం బెజవాడ

నాయకుల ఫోటోలు

మహాత్మాగాంధి నెహ్రూ సుభాష్ పటేల్ రాజేంద్ర ప్రసాద్ ఆజాద్ రాజాజీ పట్టాభి ప్రకాశం రంగా సత్యమూర్తి గోఖలే కస్తూరిబాయి సరోజినీదేవి రామకృష్ణ పరమహంస వివేకానంద ఠాగూరు భారతలక్ష్మి సరస్వతి శివ ఏసుక్రీస్తు బుద్ధుడు వినాయకుడు సుబ్రహ్మణ్య స్వామి మొదలైన లైఫ్ సైజు బొమ్మలు 20"×14 సైజు ఆర్టుపేపరుపైన గోల్డు బోర్డరుతో ఏదైనా 8 కాపీలు రు 5/ లు 25 కాపీలు రు 10 ఇండియాలో కాయితం క్వాలిటీలో బొమ్మలు ప్రచురించుట యిదే ప్రథమం. గోల్డెన్ పిక్చర్ కంపెనీ 20 వెంకటేశ గ్రామణి స్ట్రీట్, చింతాద్రిపేట మద్రాసు

ప్రతి పట్టణములోను పై కంపెనీకి ఏజెంట్లు కావలెను వివరములకు వ్రాయుడు.

టాకీ మిషను అమ్మకానికి

బివర్ స్టాండర్డు 5

సినీప్రొజెక్టరు, ఒరిజినల్
అంప్లిఫయర్, స్పీకర్లుగల కేబిను
ఎక్విప్‌మెంటు మంచి రన్నింగు
ఆర్డరులో నున్నది
వివరములకు:
C/o ప్రీమియర్ ఎలక్ట్రిక్ కంపెనీ
రామచంద్రపురం తూర్పుగోదావరి జిల్లా

సిద్ధముగా నున్నవి

ఆ 113 బ్రాండ్ 31 BHP డీజల్ ఇంజన్ రస్టన్ 28/31 BHP PIMR బ్లాక్‌స్టోన్ 3 HP లిస్టర్ 5 HP
వివరములకు: పీటర్ మిషనరీ మార్టు
2/11 ఎర్రబాలుచెట్టివీధి జి టి మద్రాసు

650 కొత్త సైకిళ్లు, మితమయిన బాడుగ కాకట్టు పెట్టినవారి జవాబుదారీమీద బ్యాంకివారి వుత్తరువుల ప్రకారం తే 6 9 1949 ఆదివారం ఉదయం 10 గంటలకు నెం. 24 జనరల్ పేటర్సురోడ్డు మౌంటురోడ్డు మద్రాసు లోని మా వేలం అమ్మకం హాలువద్ద అమ్మ బడును వివరములుగల అచ్చువేయు నోటీసులు తప్పు చెల్లింపులకు షరతులు, వగైరాలు యేలం పాటదార్లగు గారి అండ్ కో 24 జనరల్‌పాటర్సు రోడ్డు మౌంటురోడ్డు, మద్రాసు వారిద్వారా పొంద వచ్చును

కావలెను

మగ్గురు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు కావలెను జీతము (స్కేలు) రు 5/ లు కరువు భత్యము నెలవారీ ఇవ్వబడును అప్లికేషనులు ఈ క్రింది ఎడ్రసుకు పంపవలెను
(బి ఓ) బి కృష్ణమూర్తి
అడ్రసు: చిర్రపూరి పెదవెంకన్న మేనేజరు
ఎస్ వి వి ఎ హెచ్ ఇ స్కూలు
సీతానగరం రాజమండ్రి తాలూకా

రాత్రిపూట మెరిసే కర్రముక్క

న్యూఢిల్లీ అగస్టు 27—

పశ్చిమ పాకిస్తాన్ కరణార్థి ఒకడికి హరిద్వార్‌లో గంగానదిలో ఒక కర్రముక్క దొరికింది ఇది రాత్రిపూట వివరీతంగా ప్రకాశిస్తూ వుంటుందని ఇక్కడికి చేరిన సమాచారంవల్ల తెలుస్తున్నది

దీని తౌరవు తీరంగులు: దరిది ఒక అంగుళం సూర్యాస్తమయం కాగానే కాంతులు వెదజల్లడం ప్రారంభిస్తుంది సూర్యోదయం కాగానే కాంతి పోతుంది రాత్రిపూట కాంతులు వెదజల్లుతూవున్నపుడు దాని మీద నీళ్లుపోస్తే మరింతగా ఆ కర్రముక్క మెరుస్తుంది

పగటిపూట చీకటి గదిలో పెట్టినప్పటికీ మామూలుగానే వుంటుందిగాని కొద్దిపాటి కాంతి కూడా వుండదు

ఈ కర్రముక్క డేరాడూన్‌లోని అటవీశాఖకు చూపించబడిందట గాని ఈ విచిత్ర మేమిటో అక్కడి అధికారులు నిర్ణయించలేకపోయినారట

అమృతసర్ అగస్టు 28—

రాష్ట్రీయ స్వయం సేవక సంఘం సార్వసంఘ చాలక్ శ్రీ యం యస్ గోల్వాల్కర్ నేటిఉదయం అమృతసర్‌కు వచ్చినపుడు ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వబడింది

ఆంధ్రపత్రిక
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 ఆగస్టు 30 మంగళవారం

కూడలి

చెన్నపురి బొంబాయి నగరాల భవితవ్యం విషయమై థార్ కమిటీ చేసిన సూచనే సర్వోత్తమమైనట్టిది

భౌగోళికంగా ఇవి ఏదో ఒక భాషా ప్రాంతంలో లేవు చారిత్రకంగా వీటిని అభివృద్ధి పరచినవారు ఏదో ఒక భాషా ప్రాంతంవారు కారు సాంస్కృతికంగా ఇవి ఏదోఒకభాషకు చెందినవికావు ఏదృష్టితో చూచినా ఇవి "ఉమ్మడి సొత్తుగా" పరిగణించదగు నగరాలు, అందువల్ల వీటిని ఉమ్మడిగా మిగల్చడమే—దీన్నే మరొకవిధంగా చెప్పాలంటే కేంద్రం పరిపాలించగల ప్రాంతాలుగా మిగల్చడమే—సర్వోత్తమం

అయినా, బొంబాయి విషయమై థార్ కమిటీ సూచనను ఆమోదించి చెన్నపురి విషయంలో అగ్రనాయకత్రయం దాన్ని త్రోసిపుచ్చడం వంత వించింది

ఇంతేకాదు చెన్నపురిపై ఆంధ్రులు తమ హక్కులను పూర్తిగా వదులుకొన్న పక్షంలోనే ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగగలదని చెప్పడంకూడా తటస్థించింది

ఇది సహజంగా ఆంధ్రజాతికి ఆగ్రహకారణమైంది అందుమీదట 'చెన్నపురిలో సగం మాకు భాగం పెట్టవలె'నన్న ఆందోళన వయితం బలపడింది

మేము ఇదివరలోనే ఒక సంపాదకీయంలో వివరించినట్టు, చెన్నపురిని పంచుకొనడం ఒక ఆస్తిని రెండు సగాలు చేసుకొనడం కాబోదు, ఒక శరీరాన్ని రెండు ముక్కలు చేసుకొనడమే కాగలదు

ఇంతేకాక, చెన్నపురి ఆంధ్రరాష్ట్రానికి రాజధాని కావడం ఎంత శ్రేయస్కరమో, తమిళనాడుకు రాజధాని కావడంకూడా అంత అరిష్టదాయకమని నయితం మేము వివరించివున్నాము.

వేరొక విషయాన్నికూడా మేము పేర్కొని వున్నాము అది యిది రాజకీయంగా, ఆర్థికంగా, పారిశ్రామికంగా ప్రస్తుతం ఉత్తరాది ప్రాబల్యం వహిస్తున్నదని; దక్షిణాదివారికికూడ లిగా చెన్నపురి వినియోగపడకపోతే వారిలో సంఘీభావం పెంపొందకపోతే, వారిది ఎప్పటికీ కింది చెయ్యే కాక తప్పదని

మేము చేసిన ఈ చివరి వాదన చారిత్రక దృష్ట్యాకూడా సమర్థనీయమైనదని ఒక ఉత్తరాది ప్రముఖుడే అంగీకరిస్తున్నాడు

శ్రీ యస్ యస్ ధవన్ "నేషనల్ హెరాల్డ్"లో రాజభాషా సమస్యపై ఒక వ్యాసాన్ని వ్రాస్తూ, కిందివిధంగా పేర్కొన్నాడు —

"శ్రీరాముడు రావణుని వధించి అతని రాజ్యాన్ని క్విస్లింగ్ విభీషణునికి అప్పగించిన నాటినుంచీ దక్షిణాదిపై పెత్తనం చెలాయించడం ఉత్తరాదికి పరిపాటి అయిపోయింది ఆనాటినుంచి, ఈ నాటివరకు ఇండియా ఎప్పుడు ఏకరాజ్యమైనప్పటికీ పరిపాలకవర్గం ఉత్తరాదికి చెందినట్టిదే

"యుధిష్ఠిరుడు భారతదేశాధినాథుడుగా అశ్వమేధయాగం చేసినప్పుడు దక్షిణాది ఆయనకు పాదపూజ చేసింది అశోకుడు భారతచక్రవర్తిగా నున్నప్పుడు బౌద్ధమతపీఠం ఉత్తరాదిలోనే కలదు మొగల్ సామ్రాజ్య కాలంలో పరిపాలకవర్గ నివాసం ఉత్తరాదిలోనే ఇండియాను జయించడం దక్షిణాదినుంచి ప్రారంభించినప్పటికీ బ్రిటిష్‌వారు ఉత్తరాదిలోనే రాజధాని ఏర్పాటుచేసుకున్నారు కాంగ్రెస్ సుదీర్ఘ చరిత్రలో దానికి అధ్యక్షులు కాగలిగిన దక్షిణాది వారు నలుగురు మాత్రమే

ఉత్తరాది ప్రముఖుడు వ్రాసిన ఈ విషయాలను చూచిన తర్వాతనైనా, దక్షిణాదివారు కళ్లు తెరవకపోతే, తమలోని వివాదాలను చంపుకొని సంఘీభావాన్ని సాధించుకొనకపోతే వారిది 'అగస్త్యభ్రాత' బ్రతుకు కాక తప్పదు

దక్షిణాదివారిలో సంఘీభావాన్ని పెంపొందించడానికి చెన్నపురి అవిభక్తంగా—ఆంధ్ర, తమిళ కర్ణాటక, కేరళ జాతులకు కూడలిగా—మిగలడం విశేషంగా తోడ్పడగలదు

ఈ కారణాన్ని పురస్కరించుకొని కాకపోయినప్పటికీ, చెన్నపురిని ఆంధ్రులను వదులుకొనమనడం కాని, తమిళులకు దాన్ని కట్టబెట్టడాన్ని కాని చేయక, ప్రత్యేక రాష్ట్రంగా చేయడానికే ప్రస్తుతం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ముముక్షంగా నున్నట్టు అభిజ్ఞవర్గాలద్వారా తెలియ వస్తున్నది నిజమైతే మాత్రం ఇది మొత్తం దక్షిణాదికే శుభోదర్కపరిణామం

చెన్నపురిని ప్రత్యేకరాష్ట్రంగా చెయ్యడమే తటస్థిస్తే ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ప్రస్తుతం కానవస్తున్న తుది ప్రతిబంధకంకూడా తొలగిపోగలదు

చెన్నపురి విషయమై ప్రస్తుతం జరిగినట్టిది తాత్కాలిక నిర్ణయమట ఇది నిరాటంకంగా ధ్రువపడగలదనే ఆశించవచ్చునా? లేక, సమస్య మళ్ళీ మొదటికి రాగలదా?

1 వ పేజీ తరువాయి

దేశ పునర్నిర్మాణం

వీటి గురించి మాట్లాడుతూ వుంటారు కాని వారి చేతలకూ సంస్కృతికీ ఏమీ సంబంధం వుండదు

"ఇండియాను ఏకమతస్థుల దేశంగా మార్చాలని కూడా కొందరు తలపోస్తున్నారు వారి భావాలకు ఆ మోడిండ్ ఆధారాలూ రాష్ట్రీయ స్వయంసేవకసంఘం విధానాలను కనుక దేశం అనుసరించినట్టయితే సర్వనాశనం తప్పదు కమ్యూనిస్టుల ఆదర్శంతో నాకు వైరుధ్యంలేదు కాని వారి కార్యాచరణ విధానం నాకు గిట్టదు. వారి విధానంవల్ల దేశానికంతకు విపత్తు కలుగుతుంది

"బ్రిటిష్ ఇంపీరియలిస్టులతో భారతీయులు నిరాయుధంగా పోరు సాగించారు కాని తీరా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇప్పుడు వారిలో నే వారు కలహించుకొంటున్నారు —

"ఎన్నికలలో పోటీచేసి అధికారంలోకి రావడం తమకు సాధ్యంకాదని కమ్యూనిస్టులకు తెలుసు అందువల్లనే వారు దౌర్జన్య విధానాలకు దిగుతున్నారు స్వల్ప సంఖ్యాకులైన కమ్యూనిస్టులు గృహదహనాలు దోపిడీలు మున్నగు అరాజక కృత్యాలకు పాల్పడుతున్నారు కార్మికులంచే వారు దుష్టవిరుద్ధమైన సమ్మెలు చేయిస్తున్నారు సమ్మె చేసే హక్కు కార్మికులకు కలదని ప్రభుత్వం గుర్తిస్తున్నది కాని, చట్టవిరుద్ధమైన సమ్మెల వల్ల నష్టంకలిగేది కార్మికులకే

రష్యాతో వైరంలేదు

"కమ్యూనిస్టుల విధానాలను మనం ప్రతిఘటిస్తాము రష్యాతో మనకు వైరంలేదు ఇటీవలనే ప్రముఖ భారతీయుడైన డాక్టర్ రాధాకృష్ణన్‌ను రష్యాకు రాయబారిగా పంపించాము చైనా విషయంలో కూడా ఇంతే

"మనకు ఏదేశంతోను వైరభావంలేదు ఇతర దేశాల వ్యవహారాలలో మనం వేలుపెట్టము అలాగే మన వ్యవహారాలలో ఇతరులు జోక్యం చేసుకోవడము ఎంతైనా సరే ఇక్కడకు వచ్చి తమ పనులను చక్కబెట్టుకోడానికి స్వేచ్ఛవున్నది కాని యీదేశంలో సంఘర్షణలను రేకెత్తించడానికి ప్రయత్నిస్తే ఎవరినైనా సహించము

1947 వ సంవత్సరంలో ముష్కరుల దాడినుంచి ఢిల్లీని రక్షించడానికి ఇండియా ప్రభుత్వం తమ్ము ఆహ్వానించిందని రాష్ట్రీయ స్వయం సేవక సంఘం ప్రచారంచేస్తున్నట్టు ఇటీవలనే నేను విన్నాను

ఇది ఎంతమాత్రం నిజంకాదు రాష్ట్రీయ స్వయంసేవక సంఘం విధానాలన్నీ నాకు వద్దు కూడా నాటిని నేను ఖండిస్తున్నాను

దేశంలోకల ఆహార పదార్థాల కొరతను గురించి ప్రస్తావిస్తూ పండిట్ నెహ్రూ యిలా అన్నాడు.

పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి పొందిన బ్రిటన్‌కూడా నేడు ఆహారపదార్థాల కొరతను యెదుర్కొంటున్నది ధన వంతులకుకూడా దాలి నాలి భోజనమే కాని ఈ సంవత్సరంలో బ్రిటిష్ ప్రజలు ప్రదర్శిస్తున్న క్రమశిక్షణ మాత్రం అత్యద్భుతం

ఇందుకు ఉదాహరణగా ఒక చిన్నఉదంతాన్ని పేర్కొనవచ్చు. నేను బ్రిటన్ వెళ్ళినప్పుడు లార్డు మౌంట్ బాటెన్ ఇనవలో కొన్నాళ్ళు గడిపాను ఆయన పుత్రికలు నన్ను డబ్లిన్‌నుంచి తెన్నతెచ్చిపెట్టమన్నారు వారింట్లో – వెన్న తక్కువగా వున్నది.

గవర్నర్—జనరల్ ఇనవలోను పెద్దపెద్ద విందులు జరుగుతున్నట్టు మీరు పత్రికలలో చూడవచ్చు కాని ఆ విందులలో తిను బండారాలు లేవిపెట్టరు కాఫీ టీలను, ఇతర తేలిక పానీయములను మాత్రమే సరఫరా చేస్తారు"

పండిట్ నెహ్రూ తన ఉపన్యాసాన్ని ముగిస్తూ పండాలుతీరాజ్యాన్ని స్థాపించినందుకు యు. పి. ప్రభుత్వాన్ని అభినందించాడు.

నేటి సమావేశంలో లౌడ్‌స్పీకర్లు చెడిపోవడం వల్ల, 20 నిముషాలసేపు ఉపన్యాసానికి ఆటంకం కలిగింది

ప్రకృతి వైచిత్ర్యం

శిశువుకు కొమ్ములు

(మన లేఖరి)

నెల్లూరు అగస్టు 29—

నెల్లూరుకు రెండు మైళ్ళ దూరంలోవున్న చింతారెడ్డిపాలెంలో ఆగస్టు 22 వ తేదీన వరుమాపు సుబ్బమ్మ అనే ఒక హరిజన యువతికి తలమీద కొమ్ములుగల ఒక బిడ్డ జన్మించినట్లు, ఆ శిశువు జనించిన రెండు గంటలలోనే మూడు సంవత్సరాల వయస్సుగల శిశువుగా ఒళ్లు చేసినట్టు, శిశువు కులాసాగా వున్నట్టు తెలుస్తున్నది

ఇండియా, నేపాల్ సన్నిహితత్వం

మహారాజా శుభసందేశానికి

పండిట్ నెహ్రూ సమాధానం

రాక్సాల్ అగస్టు 28—

ఇండియా స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా తనకు పంపిన శుభసందేశానికి సమాధానంగా నేపాల్ మహారాజాకు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ఈ కిందివిధంగా ఒక టెలిగ్రాం పంపించారు:—

"మా స్వాతంత్ర్య దినోత్సవంనాడు స్నేహపూర్వకంగా మీరు పంపిన శుభసందేశానికి ధన్యవాదాలు మన దేశాలను సమైక్యం చేయగల స్నేహసంబంధాలు వృద్ధిపొందాలన్న మీ ఆశయాన్ని నేను హృదయపూర్వకంగా హర్షిస్తున్నాను

అలహాబాదు రేడియో మూగవోయిన వైనం

అలహాబాద్ అగస్టు 28—

స్థానిక విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రం నుంచి రేడియో స్టేషన్‌కు విద్యుచ్ఛక్తి సరఫరా మార్గాలు చెడిపోవడంచేత అక్టోబర్ 27వ తేదీ సాయంత్రం నుంచి అలహాబాదు రేడియో స్టేషన్ పనిచేయడం లేదు నగరంలో దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా అయ్యేమార్గాలు చెడలేదు అయితే రేడియో స్టేషన్‌తోపాటు కాన్పూర్‌కు వెళ్లే కెంబిల్ కమ్యూనికేషన్స్ (ట్రంక్ టెలిఫోను మార్గాలుకూడా చెడిపోయినవి.

బాలబాలికలతో నెహ్రూ కాలక్షేపం

కాన్పూర్, అగస్టు 28—

ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేటి ఉదయం బాలబాలికలతో అతుకుంటూ అతి ఉల్లాసంగా గడిపాడు

బాలబాలికల ఆరోగ్యాభివృద్ధికై కృషిచేస్తున్న స్థానికసంస్థలు బాలసభ, ఆద్యవ్యాయామశాలలు కలసి ఏర్పాటుచేసిన ప్రదర్శనానికి పండిట్‌జీ హాజరైనాడు

బాలబాలికల మానసిక సాంస్కృతికాభివృద్ధికి కృషిచేస్తున్న బాలకవారి సంస్థ ఏర్పాటుచేసిన ప్రదర్శనంలో బాలబాలికల నుద్దేశించి కొంచెం సేపు పండిట్ నెహ్రూ ఉపన్యసించాడు

భవిష్యత్తులో తమపైపడగల బాధ్యతలను స్వీకరించడానికి తగినట్లు మానసికంగా శారీరకంగా బాలబాలికలు పొందవలసిన అభివృద్ధిని ఈ సందర్భంలో ఆయన వివరించాడు

విద్యాలయాలలో విద్య నభ్యసించినంత మాత్రంచేత ఇది సాధ్యంకాదని ఇందునిమిత్తమై వ్యాయామ కేంద్రాలలోను తదితర ఆటపాటల లోను బాలబాలికలు విశేషంగా పాల్గొంటూ వుండాలని హెచ్చరించాడు

బాలకవారి సంస్థ ఏర్పాటుచేసిన ప్రదర్శనానికి సమోజకులు విశేషంగా రావడంచేత అక్కడికి బాలబాలికలే ఎక్కువగా వస్తారని తాను ఆశించానని సమోవృద్ధులువచ్చి తన కార్యక్రమాన్ని పాడుచేశారని పండిట్‌జీ అన్నాడు

ఆ తరువాత లేబర్‌కెమ్స్, సమాచారశాఖల అధ్వర్యాన నిర్వహింపబడుతున్న బ్యూరోను పండిట్‌జీ సందర్శించాడు

కాన్పూర్‌నుంచి అలహాబాదు ప్రయాణం

కాన్పూర్ అగస్టు 29—

ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేటిఉదయం ఇక్కడినుంచి విమానంలో అలహాబాద్ వెళ్లాడు దగ్గరి విమానాశ్రయంవద్ద యు పి మంత్రి శ్రీ లాలా బహదూర్‌శాస్త్రి ఇంకా అనేకమంది ఉద్యోగులు, కాంగ్రెసు ప్రముఖులు పండిట్‌జీకి వీడ్కోలు యిచ్చారు

అలహాబాదుకు మూడుగంటలసేపువుండి నేడే తిరిగి అక్కడినుంచి బయలుదేరి ఆయన ఢిల్లీ చేరగలడు

యు పి కాంగ్రెసు సంఘ సమావేశంలో పాల్గొనడానికి పండిట్ నెహ్రూ మొన్న కాన్పూర్ వచ్చిన సంగతి "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

ప్రపంచ శాంతి, సుభిక్షాలకు ట్రూమన్ చతుస్సూత్రప్రణాళిక

ఫిలడల్ఫియా అగస్టు 29—

ప్రెసిడెంట్ ట్రూమన్ నేటి రాత్రి ప్రపంచ ఆర్థిక సమస్యలపై ఉపన్యసిస్తూ ప్రజాస్వామిక రాజ్యాలు పరస్పరం అంతరంగిక రాజకీయాలలో జోక్యం కలిగించుకోరాదని సూత్రీకరించాడు

ప్రపంచంలో ప్రస్తుత ఆర్థిక క్లిష్టసమస్యల పరిష్కారానికై ట్రూమన్ నాలుగు సూత్రాలను పేర్కొంటూ అమెరికా విధానాన్ని వివరించాడు

ప్రపంచ ఆర్థిక పరిస్థితిపట్ల అమెరికా ప్రధాన విధానాన్ని ట్రూమన్ వివరిస్తూ వాషింగ్టన్‌లో బ్రిటన్ కెనడాలతో జరగగల ఆర్థిక సంభాషణలు మైత్రిపూర్వకంగా జరగగలవని చర్చించబడగల సమస్యలు ఈ మూడు దేశాలకు సంబంధించినవని అన్నాడు

అమెరికన్ లీజియన్ కన్వెన్షన్‌లో మాట్లాడుతూ ప్రపంచం ఆర్థికపు చిక్కులను పరిష్కరించడానికి ఈ క్రింది నాలుగు సూత్రాలను ప్రాతిపదికగా తీసుకోవాలన్నాడు:

ఒకటి—విధ్వస్త ఆర్థిక వ్యవస్థ విస్తృతం అవుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రపంచశాంతి సుభిక్షాలకు అవసరం

రెండు—వ్యాపార ప్రాతిపదికపై సరుకులను సర్వీసులను వినిమయం చేసుకొనడంపై ఆధారపడ్డ విధ్వస్త అభివృద్ధికర సంబంధ బాంధవ్యాలు ప్రపంచ రాజ్యాల మధ్య నెలకొనాలి

మూడు—స్వతంత్ర రాజ్యాలు నిరంతరం పరస్పర సహకారంతో ఒండొరులకు సౌకర్యాలు ఒనగూర్చుకోవాలి

నాలుగు—ప్రజాస్వామిక రాజ్యాలు పరస్పరం అంతరంగిక రాజకీయాలలో జోక్యం కలిగించుకొనరాదు

నాలుగవ సూత్రాన్ని ట్రూమన్ క్రిందివిధంగా వివరించాడు:

ప్రపంచరాజ్యాలలో వ్యాపారరీతులు వేర్వేరు విధాలుగా కలవు ఒకేవిధమైన ఆర్థికలక్ష్యాల సాధనకై వేర్వేరు ప్రభుత్వాలు విభిన్న పద్ధతులు అనుసరిస్తున్నవి

ప్రెసిడెంట్ ట్రూమన్ ఈ సందర్భంలో బ్రిటిష్ కార్మికప్రభుత్వం పేరును ఉదహరించక పోయినప్పటికీ బ్రిటిష్ సోషలిజంపై అమెరికన్ పత్రికలలోను కాంగ్రెసులోను జరుగుతున్న విమర్శనలను దృష్టిలో వుంచుకొని పైవిధంగా అన్నాడని పరిశీలకులు భావిస్తున్నారు

ట్రూమన్ ఇంకా క్రిందివిధంగా చెప్పాడు:

"యుద్ధం ముగిసిన కొత్తలో ప్రపంచ ఆర్థిక జీవనం ఎవరూ అనుకోనంత తీవ్రంగా విచ్ఛిన్నమైంది.

"ప్రపంచ పునరుద్ధరణకు సోవియట్ యూనియన్ విద్రోహం సందర్భంగా అనుసరిస్తున్న దురాక్రమణ పూరితవిధానం మరికొన్ని చిక్కులు తెచ్చిపెట్టింది ప్రపంచ పునరుద్ధరణకు ఆటంకపడగలదనిగా అది భయసందేహాలను కలిగించింది

"స్వతంత్ర రాజ్యాలు ఒకరి ఆర్థికాభివృద్ధికొరకు ఒకరు ఇతరుల సహాయం కలిగించడమే రష్యా వరానంగా తలపోస్తున్న ధనదానికి అన్నివైపుల నిదర్శనాలు కలవు

"ఆర్థిక వ్యవస్థ సందర్భంగా అమెరికా ప్రపంచంనుండి వేరుపడరాదని హెచ్చరిస్తున్నాను

"ఇకరితరంగా ప్రపంచ వాణిజ్యాభివృద్ధికేమి మార్కెట్టుల విస్తరణకేమి మనం దేశంలోను ఇతర దేశాలలోను వ్యాపారాభివృద్ధికేమి మనం అన్ని విధాలా చర్యలు తీసుకోవాలి

"విదేశాలతో వాణిజ్యం లేకపోతే మన పరిశ్రమలలో అనేకం దెబ్బతినగలవు పరమాణుశక్తి వినియోగంలో పరిశ్రమలను నడపడం అనుకొన్నంత అసాధ్యం కాకపోయినా, కష్టతరం కాగలదు

ఆర్థికమైన చిక్కులను తొలగించుకోడానికి ట్రూమన్ పేర్కొన్న స్వల్పకాలిక దీర్ఘకాలిక ప్రణాళికలు ఇవి

ఒకటి—రానున్న మూడు సంవత్సరాలలో అత్యవసరమైన కొరతలనుతీర్చేనిమిత్తం యూరపియన్ పునరుద్ధరణ కార్యక్రమాన్ని సాగించడం

రెండు—విదేశాలలో పరిశ్రమల అభివృద్ధికై అమెరికన్ వ్యాపారస్తులు పెట్టుబడులు పెట్టడానికై ప్రోత్సాహమివ్వడం

మూడు—అమెరికా పారిశ్రామిక వ్యాపారిక సహాయ విధానాలద్వారా వెనుకబడి దేశాలలోని ప్రజల అభివృద్ధికి సహాయపడడం

నాలుగు—వాణిజ్యవరోధాలను తొలగించుకొని ఉత్పత్తులను అధికం చెయ్యడానికై వివిధ రాజ్యాలమధ్య ప్రాంతీయ సంబంధ బాంధవ్యాలు సన్నిహితం కావడానికి ప్రోత్సాహమివ్వడం

కేంద్రం పరిపాలించగల వివిధశాఖలు: ఆరుసూత్రాలకు రాజ్యాంగ పరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ అగస్టు 29—

నూతన రాజ్యాంగంలో కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే శాసన నిర్మాణాధికారం వుండగల అంశాలపై రాజ్యాంగపరిషత్తు నేడు చర్చ జరిపింది ఈ యూనియన్ లెజిస్లేటివ్ లిస్ట్‌కు సంబంధించిన ఏడవ షెడ్యూల్‌లో గల 91 అంశాలలోను ఆరింటిని మాత్రమే నేడు పరిషత్తు ఆమోదించింది

పరిషత్తు నేడు గంటన్నరసేపుమాత్రమే సమావేశమయింది. రాజ్యాంగరచనా సంఘం ప్రతిపాదించిన సవరణలను పరిశీలనకు తమకు వ్యవధిచాలదని సభ్యులు తెల్పినందున నేటి సమావేశం త్వరగా వాయిదాపడింది.

మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ ప్రతిపాదించిన రెండు సవరణలను గురించి డాక్టర్ అంబేడ్కర్ ప్రస్తావిస్తూ, మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ దిమ్మెటూర్తి కావడంవల్ల అట్టి సవరణలను ప్రతిపాదించాడని విమర్శించగానే కొంత దుమారం లేచింది

దుర్బుద్ధివల్ల దురభిమానంవల్ల డాక్టర్ అంబేడ్కర్ వివేకాన్ని కోల్పోతున్నాడని మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ నొక్కి వక్కాణించాడు

ఇట్టి అభిప్రాయాలను పరిషత్తు ప్రకటించకూడదని అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ రూలింగ్ యిచ్చాడు

సమావేశాన్ని అధ్యక్షుడు రేపటికి వాయిదా వేస్తూ సభ్యులు ప్రతిపాదించగల సవరణలన్నీ నేటి సాయంత్రం అయిదు గంటలకే తనకు చేరాలని తెలియజేశాడు

కేవలం కేంద్రప్రభుత్వానికి మాత్రమే అధికారం వుండగల అంశాలు పేర్కొనబడిన ఏడవ షెడ్యూల్‌పై పరిషత్తు నేడు పరిశీలన ప్రారంభించింది

ప్రారంభంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రసంగిస్తూ సవరణలు ప్రతిపాదించబడని సూత్రాలకుపై ప్రసంగాలు అనవసరమనీ సభ్యులు ఒక్కొక్కరు అయిదేసి నిముషాలకంటె ఎక్కువసేపు ప్రసంగించకూడదనీ అలా కాకపోతే ఈ షెడ్యూల్‌పై పరిశీలన జరపడానికి చాలాకాలం పడుతుందనీ అన్నాడు

సభ్యులలో చాలామంది రాజ్యాంగ రచనా సంఘం ప్రతిపాదించిన సవరణలను పరిశీలించలేదనీ కాని దురదృష్టవశాత్తు తాను మాత్రం వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వచ్చాననీ మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ అన్నాడు.

డాక్టర్ ప్రసాద్ ఇతర సభ్యులు సవరణలను పరిశీలించలేదని మిస్టర్ అహమ్మదు భావించడానికి తగు కారణమేమీ కన్పించదు

మిస్టర్ అహమ్మద్: కొంతమంది ప్రముఖ సభ్యులే నాకు ఆ విషయాన్ని చెప్పారు

ఇండియా రక్షణను గురించీ యుద్ధసమయం లోను తదనంతరముకూడా తీసుకోదగు చర్యలను గురించి వివరించే మొదటి అంశాన్ని పరిషత్తు ఆమోదించింది.

నిర్బంధ సైన్యసమీకరణను గురించి సైనిక శిక్షణ గురించీ కూడా స్పష్టంగా పేర్కొనవలసిందిగా డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్ (సి పి) ఒక సవరణను ప్రతిపాదించాలని అనుకొన్నాడు కాని తుదకి విషయాన్ని డాక్టర్ అంబేడ్కర్ విజ్ఞతకే విడిచిపెట్టాడు

రెండవ అంశానికి డాక్టర్ అంబేడ్కర్ ఒక సవరణ ప్రతిపాదించాడు అవరాధ పరిశోధక కేంద్ర సంస్థను యూనియన్ లిస్ట్‌లో చేర్చడానికి ఈ సవరణ వుద్దేశించబడింది

దేశంమొత్తంపై ఒకేవిధమైన అపరాధములను చేస్తున్నవారి విషయమై పరిశోధనలు సల్పి తమకు చేరిన రిపోర్టుల వర్తమానం కాక తెలిసికోడానికి ఇండియా ప్రభుత్వానికి కేంద్రపరిశోధక సంస్థ ఒకటి వుండాలని డాక్టర్ అంబేడ్కర్ అన్నాడు అప్పుడే వివిధప్రాంతాలలో జరుగుతున్న నేరాలనుగురించి రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజెయ్యడానికి కేంద్రప్రభుత్వానికి వీలుంటుందని కూడా ఆయన అన్నాడు

మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ దీనికి రెండు సవరణలు ప్రతిపాదించాడు

"సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇంటెలిజెన్స్ అండ్ ఇన్వెస్టిగేషన్ అనే పదాలలో చెయ్యతగు మార్పులకు సంబంధించినవి—ఈ సవరణలు

మిస్టర్ అహమ్మద్ ఇలా అన్నాడు:

"ఒకే విషయాన్నిగురించి రెండు విధాలుగా పరిశోధన జరగడం అభిలషణీయంకాదు అటు కేంద్రప్రభుత్వంగానీ, ఇటు రాష్ట్రప్రభుత్వాలు కానీ ఈ విధంగా పరిశోధన చెయ్యాలి రాష్ట్రాల అధికారాన్ని పంచుకుందడానికి కేంద్రప్రభుత్వం మరొకసారి యత్నిస్తున్నది. అధికారాన్ని యావత్తు తనవద్దనే నిలిపించుకోడానికి కేంద్రప్రభుత్వం ఆరాటపడుతున్నది దాని ఆకలికి అంతు వున్నట్టు లేదు"

మిస్టర్ అహమ్మద్ సవరణలను ప్రతిఘటిస్తూ డాక్టర్ అంబేడ్కర్ ఇలా అన్నాడు:

మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్‌ది పుట్టు జిద్దు కావడంవల్ల ఆయన ఈ సవరణలను ప్రతిపాదించినట్టు తోస్తుంది

ఈ మాటవినగానే కొంతమందిసభ్యులు హర్షధ్వానాలు చేశారు కాని అట్టిప్రయోగాలను వాడవద్దని అధ్యక్షుడు డాక్టర్ అంబేడ్కర్‌కు తెలియజేశాడు

మిస్టర్ అహమ్మద్ సవరణలు త్రోసివెయ్యబడినాయి.

తర్వాతి అంశానికి మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ ఒక సవరణ ప్రతిపాదిస్తూ ఇలా అన్నాడు:

డాక్టర్ అంబేడ్కర్ అంటే నాకు చాలా పూజ్యభావం నాది పుట్టుజిద్దు అయితే అవవచ్చు కాని దుర్బుద్ధిపూర్వకం మాత్రం లేదు ఆయన చేసిన ప్రయోగం పరిషత్తు గౌరవానికి భంగకరం. కాని నేనుమాత్రం ఆయనను అనుసరించదలచుకోలేదు నా అభిప్రాయాలను తెలియజెయ్యడానికి నాకు హక్కున్నది దుర్బుద్ధివల్ల వివేకాన్ని కోల్పోయిన అంబేడ్కర్‌కు నేనేమీ తెలియజెయ్యను ఒక సభ్యుడు మరొక సభ్యుని 'పుట్టుజిద్దు' అని నిందిస్తే కొంతమందికి ఎలా నవ్వొచ్చిందో నాకు అర్థంకావడంలేదు ఇది నాకు చాలా విచారం కలిగించింది

డాక్టర్ ప్రసాద్—ఈ విషయమై నేను అప్పుడే డాక్టర్ అంబేడ్కర్‌కు తెలియజేశాను

డాక్టర్ అంబేడ్కర్ సమాధానమిచ్చిన తర్వాత మిస్టర్ అహమ్మద్ సవరణ త్రోసివెయ్యబడింది

డాక్టర్ అంబేడ్కర్ సవరణతో మూడవ అంశం ఆమోదించబడింది.

బావోడైతలకు బహుమానం

బ్రతికివుంటే లక్ష నాణ్యాలు.

మృతకళేబరమైతే 50,000 నాణ్యాలు

సైగాన్ అగస్టు 28—

కొత్త వియత్నాం ప్రభుత్వ నాయకుడు బావోడైని బ్రతికివుండగా పట్టుకొని వచ్చినా లక్ష పియస్త్రీలు మృతకళేబరాన్ని అప్పగిస్తే 50 000 పియస్త్రీలు బహుమతి యిస్తామని సైగాన్, చొలాన్‌లలోని వియత్‌మిన్ కమిటీలు నేడు ప్రకటించిన కరపత్రాలు సైగాన్ వీధులలో నిన్న రాత్రి విరజిమ్మబడి వున్నవని తెలుస్తున్నది

వియత్‌మిన్ విప్లవాన్ని త్వరలోనే అణచగలమని బావోడై ప్రభుత్వం చేసిన ప్రకటనపై ఇటువంటి హెచ్చరిక చేయబడింది మరణానికి తెగించి వియత్‌మిన్ స్వాతంత్ర్యంకోసం పోరే వలంటీర్లను ఉద్దేశించే ఈ ప్రకటన జరిగింది

బర్మా ఆంతర్యుద్ధం:

లాషియో కరెన్‌లవశం

రంగూన్ అగస్టు 28—

కరెన్ విప్లవకారులు నిన్నరాత్రి ఉత్తర షాన్ రాష్ట్రాల రాజధానీనగరం లాషియోను ఆక్రమించుకున్నారని నేడు అధికారపూర్వకంగా ప్రకటించబడింది

రంగూన్‌కు వాయువ్యంగా 40 మైళ్ళదూరంలోని తైక్కీదగరవున్న విప్లవకారుల స్థావరాలపై ముట్టడించిన ప్రభుత్వ సైన్యాలు వారిని అధికంగా నష్టపరిచినవనికూడ ఈ ప్రకటన తెలుపుతున్నది

ఈ పోరాటం వరసన్నాపు అయిదు గ్రామాలు అగ్నిదగ్ధమైనవట

దక్షిణ షాన్ రాష్ట్రాల రాజధానీనగరం టాంగ్గీలో ప్రభుత్వ సైన్యాలు ప్రవేశించినవనీ ఈ నగరంలో ఇప్పుడు తీవ్రం పోరాటం జరుగుతున్నదనీ కూడా ప్రభుత్వప్రకటన తెలియజేస్తున్నది

మద్రాసు మంత్రుల రాజీనామా వదంతులు

నిరాధారమైనవని ప్రధాని వివరణ

శ్రీ ప్రకాశంగారి నివేదికను పరిశీలించగలనని ప్రకటన

మద్రాసు అగస్టు 29—

కొందరు మంత్రులపై జరిగిన ఆరోపణలను గురించి వచ్చిన రిపోర్టులపాటు అధికార పత్రాలను పరిశీలించిన పిమ్మట శ్రీ టి ప్రకాశంగారిచే తయారు చేయబడిన నివేదికను మద్రాసు ప్రధాని శ్రీ పి కుమారస్వామిరాజాగారు పరిశీలించి త్వరలోనే కాంగ్రెసు హైకమాండుకు పంపగలరు

శ్రీ ప్రకాశంగారు తయారుచేసిన నివేదికలోని అంశాలను "నిర్ధారణ చేసుకొనే నిమిత్తమయి ప్రధాని కుమారస్వామిరాజాగారుకూడా ఆ నివేదికను జాగ్రత్తగా పరిశీలించుతూ అవసరమైన చోట్ల తన అభిప్రాయాలనుకూడా వివరిస్తారు.

శ్రీ ప్రకాశంగారి నివేదికలో పేర్కొనబడిన అంశాలనుగురించి తనకు శ్రీ ప్రకాశంగారికి భేదాభిప్రాయం పొడచూపినపుడే ఇద్దరూ వేరు వేరు నివేదికలను సమర్పించడం జరుగుతుందని భేదాభిప్రాయాలులేకపోతే ఆ ప్రవక్త కుతారని వేరు సత్రాల విలేకరులతోను ప్రధాని శ్రీ కుమారస్వామి రాజాగారు అన్నారు

కాంగ్రెసు వర్కింగ్ కమిటీచే నియమించబడిన అగ్రనాయకత్రయ సంఘానికి సమర్పించే నిమిత్తమై తమ నివేదికను కాంగ్రెస్ కార్యదర్శికి పంపించగలమనికూడా మద్రాసు ప్రధాని అన్నారు

ఈ ఆరోపణలకు గురియైన కొందరు మంత్రులు రాజీనామా చేసినారని వ్యాపించిన వదంతులను గురించి ప్రశ్నించగా వాటిని ప్రధాని ఖండించారు స్వార్థపరులైన కొందరు చేస్తున్న దుష్ప్రచారం ఫలితంగానే ఇట్టి వదంతులు వ్యాపిస్తున్నవనికూడా ఆయన అన్నారు

ఈ సందర్భంలోనే ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు:—

"ప్రస్తుతం ఎవరూ రాజీనామా చేయవలసిన అవసరమేలేదు ఇంతవరకు మంత్రులపై ఆరోపణలు చేసినవారు తాము విన్నదానిమీద ఆధారపడి ఆ ఆరోపణలు చేశారు ఇప్పుడు కాంగ్రెసు హైకమాండ్ సూచనలపై తమ ఆరోపణలు ఎంతవరకు సత్యమైనవో నిరూపించుకోడానికి ఆరోపణలు చేసినవారికి అందుకు సదవకాశం చిక్కింది అధికార పత్రాలు చూపించబడినవి. ఇప్పుడు వారు అధికారపత్రాలు పరిశీలించి తమ నివేదికను సమర్పించారు ఆ నివేదికను పరిశీలించిన పిమ్మటనే నాటిమీద ఒక తర్కం తీసుకోదలచినవారు ఆ ఆరోపణలకు గురియైన మంత్రులు రాజీనామా చేయవలెనా లేదా అన్న సమస్య ఉత్పన్నమవుతుంది"

ఏదిస్వపరిపాలనలేనిప్రాంతం?

నిర్వచన సందర్భంలో ఇండియా ప్రతినిధి సూచనకు మిత్రరాజ్యసమితి ఉపసంఘం సమ్మతి

లేక్ సక్సెస్ ఆగస్టు 29—

"స్వపరిపాలనాధికారం లేని ప్రాంతం" ఏదో నిర్ణయించగల అర్హత మిత్రరాజ్య సమితికి చెందిన (రాజకీయ సంఘానిది) మాత్రమేనని ఇండియన్ ప్రతినిధి బి శివరావు చేసిన సూచనను మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సంఘంవారు నేడు ఆమోదించారు ఈ విషయాన్ని జనరల్ అసెంబ్లీవారికి తెల్పడం సమంజసమని కూడా శ్రీ శివరావు పేర్కొన్నారు

ఇండియా ప్రతినిధి శివరావుఇంకా క్రింది విధంగా ప్రతిపాదించారు:

"స్వపరిపాలనాధికారం లేని ప్రాంతాల నిర్వచన సమస్యను ప్రత్యేక సంఘంవారు ఒక నివేదిక ద్వారా జనరల్ అసెంబ్లీకి తెల్పాలి. మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో ఈ సమస్యను పరిష్కరించడానికి ఏదయినా ప్రతిపాదించగలరు"

ప్రపంచ ప్రణాళికలోని 73 (ఇ) సూత్రాన్ని బట్టి స్వపరిపాలనాధికారంలేని 63 ప్రాంతాల ప్రస్తుత స్థితిగతులపై మిత్రరాజ్య సమితికి నివేదికలు అందజేయగా వాటిని ప్రత్యేక సంఘంవారు పరిశీలిస్తున్నారు

ప్రత్యేక సంఘంవారి పట్టికలోగల ప్రాంతాల పేర్లలో ఇండొనీసియా ఒకటి

కొన్ని ప్రాంతాల్ని ప్రపంచ ప్రణాళికలోని 73 (ఇ) సూత్రాన్ని బట్టి స్వపరిపాలనాధికారం లేని ప్రాంతాలుగా పరిగణించరాదని అందుచేత వాటి ప్రస్తుత స్థితిగతులను గురించి ఎట్టి సమాచారం పంపనవసరంలేదని ఆ ప్రాంతాలపై యాజమాన్యంగల రాజ్యాలు అంటున్నవి. అందుచేత ప్రత్యేక సంఘం ఎజెండాలో స్వపరిపాలనాధికారంలేని ప్రాంతాల నిర్వచనం ఒక అంశం

ఈజిప్షియన్ ప్రతినిధి అహమ్మద్ మహమ్మద్ తర్రగీ క్రిందివిధంగా అన్నారు:

స్వపరిపాలనాధికారంలేని ప్రాంతం సంపూర్ణంగా స్వపరిపాలనను పొందిన పిమ్మట దాని ... జనరల్ అసెంబ్లీకి ఎటువంటి ఆధారం పంపక పోయినా సమంజసం కాగలదు కాని దానిపై యాజమాన్యంగల రాజ్యం ఆ ప్రాంతాన్ని అన్యప్రాంతం చేసుకున్నప్పుడు సమాచారాన్ని పంపక పోవడం సక్రమం కాజాలదు

"ప్రత్యేక సంఘంవారి పనికి సౌలభ్యం కలగ జాలిస్తే "స్వపరిపాలనాధికారంలేని ప్రాంతాలు" అనే పదప్రయోగాన్ని నిర్వచించడం మంచిది అయితే ఈ సంఘంవారి విధినిర్వహణలో ఆ విషయం లేదు గనుక జనరల్ అసెంబ్లీవారికి ఈ పదవు వారు సిఫారసు చెయ్యాలి"

బ్రిటిష్ ప్రతినిధి ఫ్లెచర్ కుక్ క్రిందివిధంగా అన్నారు:

"స్వపరిపాలనాధికారంలేని ప్రాంతాల ఆర్థిక సాంఘిక విద్యా పరిస్థితుల గురించిమాత్రమే తెల్పాలనే షరతుపై వాటిమీద యాజమాన్యంగల రాజ్యాలు ప్రపంచ ప్రణాళికపై సంతకం చేశాయి ఈ విధంగా ఆ రాజ్యాలు సమాచారాన్ని పంపుతూ వుండగలవు ఇంతకు మినహా ఆ రాజ్యాలు ప్రత్యేకసంఘంవారికిగాని ధర్మకర్తృత్వ సంఘంవారికిగాని జనరల్ అసెంబ్లీకిగాని ఎట్టి హామీ పడనవసరంలేదు"

ఇండియా సూచన

ఈజిప్షియన్ ప్రతినిధి సూచనతో ఇండియా ప్రతినిధి శివరావు అంగీకరించారు పైరగి తెల్పిన సమస్యను ధర్మకర్తృత్వ సంఘంవారు యోచించడం సమంజసంగా వుండగలదనికూడా అన్నారు.

శివరావు ఇంకా క్రిందివిధంగా అన్నారు:

"స్వపరిపాలనాధికారంలేని ప్రాంతాలపై యాజమాన్యంగల రాజ్యాలు ప్రపంచ ప్రణాళికలోని 11 వ అధ్యాయానికి విస్తృత వ్యాఖ్యానం చేస్తున్నాయి స్వపరిపాలనాధికారంలేని ప్రతి ప్రాంతం మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంపొందగల అర్హతను సంపాదించేవరకు ఈ సంఘంవారు కృషిని విరమించరాదు"

ఫ్లెచర్ కుక్ మాట్లాడుతూ, శివరావు చేసిన సూచనకు అంగీకరించారు మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం పొందాలని విఫలయత్నం చేస్తున్నలంక సమస్య శివరావు పేర్కొన్న దానికి ఒక ఉదాహరణ అని ప్రపంచ ప్రణాళికలోని 73 వ సూత్రానికి జనరల్ అసెంబ్లీ చేసే నిర్వచనంవల్ల అనేక చిక్కులు ఉత్పన్నం కాగలవని అన్నారు

ప్రత్యేక సంఘంవారు చర్చించడానికి కూడా అర్హతలేని సమస్యలను జనరల్ అసెంబ్లీకి సిఫారసు చెయ్యవచ్చునా అని బెల్జియన్ ప్రతినిధి పీరీ రిచ్‌మండ్ ప్రశ్నించారు

బ్రిటిష్ ప్రతినిధి అభిప్రాయాన్ని క్రింది ప్రతినిధి గూడా సమర్థించారు ఈజిప్షియన్ ప్రతినిధి చేసిన సూచనపై చర్చించడానికి రాజకీయ సంఘానికిగాని జనరల్ అసెంబ్లీకిగాని అధికారం లేదని ఆస్ట్రేలియన్ ప్రతినిధి ఎల్ టి ఎల్ హుడ్ అన్నారు

"స్వపరిపాలనాధికారం లేని ప్రాంతం" అనే పదప్రయోగాన్ని నిర్వచించడమే ఈ ప్రత్యేక సంఘంవారి విధినిర్వహణ కర్తవ్యమని స్పష్టపడుతున్నదంటూ వెనిజులా ప్రతినిధి కార్లోస్ ఎద్వర్డ్ అన్నారు

ఇంకా చర్చలు జరిగినపిమ్మట, ఇండియా ప్రతినిధి శివరావు సూచన ఆమోదించబడింది.

ఇండొనీసియా సమస్య

మిత్రరాజ్య సమితికి 1949 సంవత్సరం గురించి అందజేసిన సమాచారాల సారాంశాలకు పరిపాలకరాజ్యాలు ప్రత్యేక సంఘంవారికి సంపాదు వాటిపై చర్చలు ప్రారంభించడానికి ముందు ప్రత్యేక సంఘంవారు, పైన పేర్కొన్న సమాచారాలు వచ్చిన తేదీలు తదితరవిషయాలు గురించి యోచించారు

ఇండొనీసియా గురించి నెదర్లాండ్స్ ప్రభుత్వం పంపిన సమాచారాలను సోవియట్ యూనియన్ ప్రతినిధి ఎస్ కోల్డకోవ్ విమర్శించారు

అతడింకా క్రింది విధంగా అన్నారు:

"ఇండొనీసియన్ ప్రజలు స్థిరసంకల్పం తరింగా ఇండొనీసియా రిపబ్లిక్ స్వాతంత్ర్యం పొందినది

సోవియట్ ప్రతినిధితో ఇండియా ప్రతినిధి శివరావు ఏకీభవించారు

ఇండొనీసియా అంతటిపై నెదర్లాండ్స్ సర్వాధికారం కలదని ఇండొనీసియాకు స్వాతంత్ర్య ప్రదానంగురించి ప్రస్తుతం హేగ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతున్నదనీ డచ్ ప్రతినిధి ఏ స్పిట్స్ వాదించారు

కొలూన్ ఇంకా కొన్ని ప్రాంతాలపై సర్వాధికారం చైనాకు కలదని చైనీస్ ప్రతినిధి లీతే చెంగ్ అన్నారు హాంగ్‌కాంగ్ గురించి బ్రిటిష్ ప్రభుత్వం పంపిన సమాచారంలో కొలూన్ మున్నగు పరిసర ప్రాంతాలు కూడా హాంగ్‌కాంగ్‌లో చేరినవే నని పేర్కొనబడింది

పిమ్మట సమాచారాలను పరిశీలించడం ప్రారంభించి నప్పుడు స్వపరిపాలనాధికారంలేని ప్రాంతాల వ్యవసాయ సమస్యలను గురించి ప్రత్యేక సంఘంవారు చర్చించారు

వ్యవసాయాభివృద్ధికి చెందిన సమస్యలు స్వతంత్ర అస్వతంత్ర ప్రాంతాలకు సమానంగానే కలవనీ అందుచేత అస్వతంత్ర ప్రాంతాల సమస్యలను వేరుగా యోచించరాదనీ పీరీ రిచ్‌మండ్ అన్నారు

ప్రెసిడెంట్ ట్రూమన్ చతుస్సూత్ర ప్రణాళిక దృష్ట్యా దీనిని యోచించాలని కూడా అన్నారు

కొంతసేపు చర్చలు పిమ్మట ఈ సమస్య మరొకనాటి సమావేశానికి వాయిదా వెయ్యబడింది.

బుద్ధుని పాదముద్రలు

సయాంలో రెండు కానవచ్చినవట

సింగపూర్, ఆగస్టు 26—

గౌతమబుద్ధునిదని ప్రజలు భక్తిపూర్వకంగా పూజిస్తున్న ఒక "పాదముద్ర" వర్షక్రంకొండ దిగువన కానవచ్చిందనీ ఈ కొండ ఆ పూర్వన్ పొంగ్‌రో వుందనీ బాంకాక్ నుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి

ఈ "పాదముద్ర" వద్దకు యాత్రికులు అప్పుడే వెడుతున్నారని థోంకాయెన్ ప్రధాన మఠగురువు అన్నారు కొత్తగా కనిపించిన పాదముద్ర సుమారు మూడడుగుల పొడవు ఒకటిన్నర అడుగుల వెడల్పు కలిగివున్నదట

బుద్ధుని పాదముద్రలలో మరొకటి సయాంలో సారబురిలో కానవచ్చిందట

సర్దార్ వల్లభాయ్ పటేల్ పూనికపై ఇటీవల తిరువాన్కూర్ తమిళ కాంగ్రెసు సంఘం కేరళ యూనియన్ కాంగ్రెసులమధ్య జరిగిన రాయబారాలు విఫలమైనట్టుగా ఆదివారంనాడు కేరళ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి ప్రకటించారు

గొప్ప విడుదల 8-9-1949 నాడు

బ్రాడ్వే, గైటీలో

అపూర్వ సాంఘిక చిత్రం

స్వతంత్రవారి

ద్రోహి (తెలుగు)

వరలక్ష్మి, లక్ష్మీరాజ్యం, ప్రసాద్‌రావు, శివరావు నటించినది

డైరెక్షన్ ప్రసాద్

"ఏకులం పెడితే బుట్ట చిరగదు: తిండి తింటే పొట్ట పగలదు"

బొంబాయి ఆగస్టు 28—

జాకర్ (బరోడా)లో ఒక సత్రంలో విందు ఏర్పాటు చేయబడింది రేషనింగ్ అధికారికి ఇన్‌స్పెక్టర్‌కు అనుమానంతోచి సత్రంపై దాడిచేసి అక్కడ రెండు మణుగుల ఆహారపదార్థాలు సిద్ధం చేయబడివున్నందున విందు ఏర్పాటుచేసినవారిని ప్రాసిక్యూట్ చేయడానికి సిద్ధపడ్డారు

విందు చేస్తున్నవారు రేషనింగ్ నిబంధనల ప్రకారం 34 మందికి విందు చేయవచ్చునని తాము చేసిన పదార్థాలు, రేషనింగ్ నియమాల ప్రకారం 34 మందికి మాత్రమే సరిపోగలవని, తాము నియమావళిని ఎంత మాత్రం ఉల్లంఘించలేదని తెలియజేశారు

అసలు సంగతేదో చూద్దామని రేషనింగ్ అధికారులు అక్కడే కాయిందారు ఇంతలో 18 మంది మాత్రమే వచ్చి రుచ్యములైన ఆ పదార్థాలను నిమిషంలో భుజించి బ్రేవున త్రేన్చారు రేషనింగ్ అధికార్లు సంభ్రమాశ్చర్యచకితులై ఏమి చేయడానికి తోచక వెంటనే అక్కడ నుంచి వెళ్ళిపోయారు ఈ సందర్భంలో ఎవరిమీదా నేరారోపణ చేయబడలేదు

మలయా కమ్యూనిస్టులలో ముసలం పుట్టిందట

సింగపూర్, ఆగస్టు 27—

మలయా కమ్యూనిస్టులలో ఐకమత్యం నశించినదనీ, వారు తమ నాయకులను ధిక్కరిస్తున్న నిదర్శనాలుకూడా కలవనీ ఒక ప్రముఖ విప్లవ కారునివద్ద పట్టుపడిన లేఖద్వారా తెలుస్తున్నది.

ఈవిషయం గురించి ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి సింగపూర్‌నుంచి ఇంకా క్రిందివిధంగా తెల్పుతున్నారు:

"పైన పేర్కొన్నలేఖ ఒక విప్లవకారుని వద్ద పట్టుబడింది ఇతడిపై గూఢాచారచర్యలు చెయ్యగా మరణించాడు. మలయాప్రభుత్వం ఈ లేఖను ప్రచురించింది

ఎర్రదళాలతో చైనాభాషలో లేఖ వ్రాయబడింది

విప్లవకారులకు సహాయం పడడానికి ప్రజలు భయపడుతున్నారనీ వారు తమ యిళ్ళకు రాకడం గాని వాటిప్రక్కనుంచి వెళ్ళడంగాని చెయ్యక పోతే బాగుండు ననుకుంటున్నారనీ లేఖలో పేర్కొనబడింది కమ్యూనిస్టు పార్టీని అనేకమంది దిగనాడినందున ప్రజలలో అనేక వదంతులు వ్యాపించినవని కూడా దీనిలో ఉదహరించబడింది

లేఖలో ఇంకా క్రింది వివరాలు తెల్పబడ్డాయి:

"కమ్యూనిస్టులకు ఆర్థిక సహాయం ఆహారం లభించడం పెద్ద సమస్యగా పరిణమించింది

"ఆదినుంచి కమ్యూనిస్టుల దండాలలో కొందరిని పనులకు వినియోగించి కొంత డబ్బుకూడా మిగల్చగలిగే వాళ్ళం కాని మా ప్రాంతంలో ఇప్పుడు ఖర్చులకు ఎయిరం డబ్బు సరిపడడం లేదు

"పైగా కొన్నిప్రాంతాలపై మనకు కంట్రోల్ పూర్తిగా నశించింది మరొక రెండు ప్రాంతాల నుంచి కామ్రేడ్స్ సహాయం అంపవలసిందని నన్నుకోరుతూ ఉత్తరం వ్రాశారు వారికి తిండి కూడా సరిగా దొరకడంలేదు ఇవన్నీ మిక్కిలి చిక్కులు కలిగిస్తున్నవి

కమ్యూనిస్టులకు ఆహార పదార్థాల సప్లయి కావడం గురించి ఈ లేఖలో క్రిందివిధంగా రహస్య హెచ్చరిక చెయ్యబడింది:

"కరువు మాడుతూవుంటే రాజకీయాలవల్ల లాభంలేదు రోడ్లమీద మేము ఆహారపదార్థాల లారీలను ఆపినప్పుడు, మన అనుచరులు క్రమశిక్షణ చూపడంలేదు

"పట్టుబడిన ఆహార పదార్థాలతో కామ్రేడ్స్ విందారగిస్తున్నారు ఆటుపిమ్మట ఉప్పు బియ్యం తినవలసి వచ్చినప్పుడు తమకు ఆహారపదార్థాలులేవని ఫిర్యాదు చేస్తున్నారు.

మన కామ్రేడ్స్ మధ్య సోదరభావం ఐకమత్యం లేదని ఒక కామ్రేడ్‌నుంచి లేఖ వచ్చింది వీరు వెనుకనుంచి గోతులు త్రవ్వుతున్నారట నాయకులు పార్టీ సభ్యులకు పనులను వినియోగించడంలో పక్షపాతం చూపుతున్నారనీ అందుచేత వారిని సభ్యులు ధిక్కరిస్తున్నారనీ పాకులు చెబుతున్నారు

చాలామంది కామ్రేడ్స్‌కు తమ నాయకులలో విశ్వాసం గిటించినది వారు తమ నాయకుల చర్యలను అనుమానించి పరిశీలిస్తున్నారు కూడా."

అఖిల ఆసియా మహిళాసభ

యూరప్‌రాజ్యాల నుంచి కూడా సుహృద్భావ ప్రతినిధులు రాగలరట

పారిస్ ఆగస్టు 27—

పెకింగ్‌లో ఈ సంవత్సరం డిసెంబరులో జరగగల అఖిలఆసియా మహిళాసభకు బ్రిటన్ ఫ్రాన్సు హాలెండ్ అమెరికా రష్యాలనుంచి 200 మంది సుహృద్భావ ప్రతినిధులు హాజరు కాగలరని నేడిక్కడ ప్రపంచప్రజాస్వామిక రాజ్యాల మహిళాసంఘంవారు ప్రకటించారు

మిత్రరాజ్యసమితిలో ఇండియా ప్రతినిధివర్గం సలహాదారుడు

నియోర్క్ ఆగస్టు 27—

కాశ్మీర్ మిత్రరాజ్యసమితి కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ అనూప్‌సింగ్ మిత్రరాజ్యసమితిలో ఇండియా ప్రతినిధి వర్గానికి తాను సలహాదారుడుగా నియమించబడినట్లు నేడు ప్రకటించారు

డాక్టర్ అనూప్‌సింగ్ సెప్టెంబరు 8 వ తేదీన లేక్‌సక్సెస్‌కు బయలుదేరగలరు.

కరాచీ, ఢిల్లీలకు కాశ్మీర్ కమిషన్ ప్రతినిధుల ప్రయాణం

కొత్త రాజీ ప్రతిపాదన సమర్పించగలదట

శ్రీనగర్ ఆగస్టు 29—

కాశ్మీర్ కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆల్ఫ్రెడ్ ... మిత్రరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వే ... అంతరంగిక ప్రతినిధి ఎరిక్ కోల్బన్ నేటి ఉదయం స్పెషల్ విమానంలో ఇక్కడినుంచి బయలుదేరి కరాచీ వెళ్ళారు

కమిషన్ కొత్త ప్రతిపాదనను పాకిస్థాన్ ప్రభుత్వానికి సమర్పించి రేపు వారు కరాచీనుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళి రేపు సాయంత్రమే ఇండియా ప్రభుత్వానికి కూడా ఆ ప్రతిపాదన అందజేయగలరు

వీరిరువురు తిరిగి గురువారంలోగా శ్రీనగర్ చేరి ఆనాడుజరుగుతున్న కమిషన్ సమావేశంలో కొత్త ప్రతిపాదనపట్ల ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాల వైఖరిని సభ్యులకు వివరించగలరు

ఇరాక్‌కు అప్పు

వివిధ ప్రాంతాలనుంచి 150 లక్షల పౌనులు

బాగ్దాద్ ఆగస్టు 28—

ఇటీవల లండన్ వెళ్ళిన ఇరాక్ ప్రధాని నూరిస్ సయ్యద్ 150 లక్షల స్టర్లింగ్ అప్పును సంపాదించ గలిగినాడని నేడు అధికార ప్రకటన వెలువడింది

లండన్‌నుంచి 30 లక్షలు అంతర్జాతీయ బ్యాంకినుంచి 45 లక్షలు మిగతా మొత్తాన్ని ఇరాక్‌లో పెట్రోలు పొకర్యాన్ని పొందుతున్న కంపెనీలనుంచి అప్పుడు ఇరాక్ ప్రధాని సంపాదించగలిగినాడని ఈ ప్రకటనలో వివరించబడింది

సైప్రస్ కమ్యూనిస్టు పార్టీ సమావేశం

గ్రీస్‌తో యూనియన్ తమ లక్ష్యమని ప్రధాన కార్యదర్శి ప్రకటన

నికోషియా (సైప్రస్) ఆగస్టు 27—

ఆరవ సాంవత్సరిక సమావేశం సందర్భంగా రెండురోజులు చర్చలు జరపడానికై ఇక్కడ ప్రారంభమైన సైప్రస్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి క్రిందివిధంగా ప్రకటించారు:

మనపార్టీ ఏకైకలక్ష్యం గ్రీస్‌తో యూనియన్‌గా చేరడమే ఇందుకు భిన్నంగా బ్రిటన్ మనకు ఎట్టిరాజ్యాంగ పట్టాన్ని ప్రసాదించినా దానిని ప్రతిఘటించగలము

నొక్రాషీ పాషా హంతకుని విచారణ ప్రారంభం

కైరో ఆగస్టు 27—

ఈజిప్షియన్ ప్రధాని నొక్రాషీ పాషాను 1948 డిసెంబరులో హత్య కావించిన విద్యార్థి అబ్దుల్ మెజిద్ అహమ్మద్ హసన్ విచారణ నేడు సుప్రీం సైనిక న్యాయస్థానంలో ప్రారంభమైంది మెజిద్ పయిన్ని 2' సంవత్సరాల ప్రధాని హత్యకై కుట్రచేశారనే ఆరోపణపై ఇంకా 14 మంది యువకులు కూడా పోలీసు పెట్టబడ్డారు.

మంచూరియాలో ప్రజా ప్రభుత్వ సంస్థాపన – పీపింగ్ రేడియో ప్రకటన

శాన్‌ఫ్రాన్సిస్కో ఆగస్టు 29—

ముక్డెన్‌లో ఆరురోజుల పాటు జరిగిన కాంగ్రెస్ సమావేశానికి పిమ్మట మంచూరియన్ ప్రజా ప్రభుత్వం స్థాపించబడినదని పీపింగ్ రేడియో నేటి రాత్రి ప్రకటించింది

కావో కిన్ పింగ్ నాయకత్వాన 41 మంది సభ్యులతో ఏర్పడ్డ ప్రభుత్వపు కౌన్సిల్ ఇక మంచూరియాను పాలించగలదని ఈ ప్రకటన తెలుపుతున్నది.

చైనీస్ రిపబ్లిక్ సంస్థాపకుడు కీర్తిశేషులైన సన్ యెట్ సేన్ సతి మదాం సన్ యెట్ సేన్ నేడు షాంగ్‌హైనుంచి పీపింగ్‌కు వచ్చినదని కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మోసె-టుంగ్ ఇతర కమ్యూనిస్టు నాయకులు ఆమెకు స్వాగతమిచ్చారని కూడా ఈ పీపింగ్ రేడియో అన్నది

ముక్డెన్‌లో జరిగిన ప్రజా కాంగ్రెస్ సమావేశంలో ఒక ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు ఉపన్యసిస్తూ కొత్త మంచూరియన్ ప్రభుత్వం చైనా విమోచన యుద్ధంలో తోడ్పడగల విధంగా మంచూరియా ఆర్థిక వ్యవస్థను బలపరచడానికి దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెయ్యడానికి ప్రయత్నించగలదని అన్నారు

ఈ సందర్భంలో రష్యన్ అధికార వార్తా సంస్థ "టాస్" ఈ విధంగా ప్రకటించింది

మంచూరియా ప్రజాప్రభుత్వం ఇప్పుడు ఏర్పడినందున ఇంతవరకు దేశాన్ని పాలిస్తూ వచ్చిన కౌన్సిల్ రద్దయినట్లే

టిటోపై రష్యా సాగిస్తున్న దుష్ప్రచారం: బ్రిటిష్ మంత్రి మెక్‌నీల్ నిరసన

గ్రినోక్ (స్కాట్లెండ్) ఆగస్టు 28—

బాల్కన్ రాజ్యాలపై నిరంకుశాధికారం చలాయించి, యుద్ధం ప్రేరేపించడమే లక్ష్యంగా యూగోస్లావియాలోని టిటో ప్రభుత్వంపై దుష్ప్రచారాన్ని సాగిస్తున్నందుకు సోవియెట్ ప్రభుత్వాన్ని నిరసిస్తూ బ్రిటిష్ విదేశాంగ ఉపమంత్రి మిస్టర్ హెక్టర్ మెక్‌నీల్ నేటి రాత్రి ఒక ప్రకటన చేశారు

ఈ చర్య ఒకదేశం స్వాతంత్ర్యానికి ముప్పు తెచ్చిపెడుతూ శాంతిని భంగపర్చదగు రాజ్యంగా రష్యాను నిరూపిస్తున్నదని మిస్టర్ మెక్‌నీల్ అన్నారు

బాల్కన్ రాజ్యాలలోని పరిస్థితి సమస్య శాంతి ప్రియ రాజ్యాలకు ఆందోళన కలిగించక తీరదని చెప్పి మిస్టర్ మెక్‌నీల్ ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నారు:

"యూగోస్లావియా సరిహద్దులలో తన సైన్యాలను రష్యా కేంద్రీకరించినట్లు వదంతులు విన వస్తున్నవి ఇవి నిజమని నేను నమ్మకుకాని వాటి వ్యాపకాన్ని వారించడానికి రష్యా ఎంతమాత్రం యత్నించడం లేదు

ఎందుకో తెలియదు ఈ వదంతులను సమర్థిస్తూ సోవియట్ పత్రికలు రేడియోకూడా తీవ్రప్రచారం సాగిస్తున్నవి ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామానికి పిమ్మట రష్యా మహా తీవ్రమైన ప్రచారం సాగించడానికి ఇదే మొదలు గ్రీస్ ఫిన్లాండ్ నార్వే టర్కీలపై రష్యా సాగించిన ప్రచారంతో కనక యూగోస్లావియాకు వ్యతిరేకంగా సాగుతున్న ఈప్రచారాన్ని పోల్చిచూస్తే అది ఒక లెక్కలోనిది కానేకాదని తట్టకమానదు

"రష్యా ప్రచారంకంటె దానిఉపగ్రహరాజ్యాల దుష్ప్రచారం మరీ మితిమీరిపోతున్నది రష్యా దేశంలో వాళ్లు ముసోలినీకి పట్టిన దుర్గతే టిటోకుకూడా పడుతుందని అని అంటున్నవి.

సాయుధజోక్యం జరగకపోవచ్చు

యూగోస్లావ్ ప్రభుత్వంపై సాగిస్తున్న బెదిరింపులను పురస్కరించుకొని రష్యా సాయుధజోక్యం కలిగించుకొనక పోవచ్చునని లండన్‌లో పలువురు తలపోస్తున్నట్లు వెర్నన్‌బార్ట్‌లెట్ వ్రాస్తున్నారు

అయితే ఏదో ఒక మైనారిటీ వర్గానికి చెందిన వారమని చెప్పుకొంటూ అనేకులు దేశంలో ప్రవేశించదగు ప్రమాదం లేకపోలేదని కూడా ఇతడు తెలుపుతున్నారు

టిటోపై చైనీస్ కమ్యూనిస్టుల నిరసన

శాన్‌ఫ్రాన్సిస్కో ఆగస్టు 28—

మార్షల్ టిటోను తీవ్రంగా విమర్శించడం ద్వారా చైనీస్ కమ్యూనిస్టులుకూడా నేడు రూసో-యూగోస్లావ్ వివాదంలో ప్రవేశించారు

చాంగ్‌కై షేక్ నడిచిన త్రోవనే మార్షల్ టిటో అనుసరించారు ఇప్పటికీ అనుసరిస్తున్నాడు " అని పీపింగ్ రేడియో నేడు అన్నది

బొలీవియన్ సైన్యాల తిరుగుబాటు

బ్యూనోస్ ఐర్స్ ఆగస్టు 27—

బొలీవియా సైనికులు తిరుగుబాటు చెలరేగినదని అర్జెంటినా విదేశాంగ కార్యాలయం వర్గాల ద్వారా తెలుస్తున్నది లాపాజ్‌నుంచి వచ్చిన ప్రభుత్వ సమాచారాన్ని ఉదహరిస్తున్నారు కూడా

ఉత్తర చిలీలోని ఆంటొఫగస్తానుంచి వచ్చిన షార్ట్ వేవ్ రేడియో వర్తమానం క్రింది విధంగా తెల్పుతున్నది:

బొలీవియాలో సైనికుల తిరుగుబాటు జరుగుతున్నది జాతీయ విప్లవోద్యమంవారుకూడా దానిలో పాల్గొంటున్నారు

సైనికుల విప్లవం ఒకేసారి మూడు నగరాలలో ప్రజ్వరిల్లినదట

ఆస్ట్రేలియా ప్రభుత్వ చర్యను రద్దుచేస్తూ హైకోర్టు ఉత్తరువు

సిడ్నీ, ఆగస్టు 27—

ఆస్ట్రేలియానుంచి 36 మంది చైనావారిని పంపివెయ్యాలని ప్రభుత్వం చేసిన ఉత్తరువును రద్దు చేస్తూ హైకోర్టు జడ్జీలు ఒక జడ్జీయింటిలో సమావేశమై ఉత్తరువు చేశారు ఈ చైనావారిని హాంగ్‌కాంగ్‌కు పంపివెయ్యడానికై విన్న ఆఫీసరులు ఒక విమానాన్ని సిద్ధంచేశారు

యు పి సెంట్రల్ వర్క్‌షాపును సందర్శించడానికి ఆదివారం నాడు పండిట్ నెహ్రూ వచ్చినందుకు చిహ్నంగా ఆ వర్క్‌షాప్‌లో పని చేస్తున్న పెద్ద మంది వారి జీతం ఒక రోజు సెలవు అదనంగా ఇవ్వబడింది.

స్వతంత్ర సమైక్య లిబియా స్థాపనకు పాకిస్థాన్ సూచన

కరాచీ ఆగస్టు 27—

మిత్రరాజ్యసమితి జనరల్‌అసెంబ్లీ వచ్చే సెప్టెంబరులో సమావేశమై పూర్వపు ఇటలీవలసలను గురించి చర్చించినప్పుడు సమైక్య స్వతంత్ర లిబియాను వెనువెంటనే స్థాపించవలసినదిగా తానుప్రతిపాదించగలనని పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ నేడు ఇక్కడ అంతర్జాతీయ వ్యవహారాల సంఘ సమావేశంలో అన్నారు

ఎరిట్రియా ప్రజల అభిమతాన్ని అనుసరించే దాని భవితవ్యం నిర్ణయించవలసినదిగాకూడా తాను కోరుతానని సర్ జఫ్రుల్లాఖాన్ అన్నారు

ఇటలీ వలసల విషయంలో పాకిస్థాన్ తన పూర్వపు వైఖరిని మార్చుకొనబోదని ఈ వైఖరి ఇటలీ ప్రభుత్వం ప్రజలు భావిస్తున్నట్లుగా విరుద్ధమైనదికాదని ఒకవేళ లిబియా ముస్లిముల ఉన్నప్పటికీ తమ వైఖరి ఇదేవిధంగా వుండేదని కూడా సర్ జఫ్రుల్లాఖాన్ అన్నారు

విచ్ఛిన్నసామ్రాజ్యాన్ని పడగొట్టుకొనే వుద్దేశంతో పూనా పోలీసులు సోమవారం ఉదయం నగరంలో పెక్కుచోట్ల సోదాలుజరిపారు అనుమతి లేనిదే ముద్రించబడిన పెక్కుపత్రాలు దొరికినట్లు తెలుస్తున్నది

ఆస్ట్రేలియాకు ఆసియా ప్రజల వలస

ప్రభుత్వ మంత్రిచే అర్హతల వివరణ

సింగపూర్ ఆగస్టు 28—

ఆస్ట్రేలియన్ ప్రభుత్వ ఇమిగ్రేషన్‌శాఖ మంత్రి మిస్టర్ ఏ ఏ కాల్వెల్ శ్వేత ఆస్ట్రేలియా విధానాన్ని నేడు వివరిస్తూ ఆస్ట్రేలియాకు ఆసియా పౌరులు అనుమతి పత్రాలు పొందిన మీదటతప్ప వర్తక వ్యాపారంచేస్తూ జీవించవచ్చునని పేర్కొన్నారు

అయితే ఆ వ్యాపారం విదేశవాణిజ్యమై వారానికి 10 పౌనుల అమ్మకం ఆయినా వుండటం అవసరమని మిస్టర్ కాల్వెల్ అన్నారు

వ్యాపారంలో స్థిరపడ్డతర్వాత ఆసియా పౌరులు తమ భార్యలను గొనిరావచ్చుననీ వ్యాపారంలో 50 పౌనులు లాభంతిరిగితే ఆసియా నుంచి ఒక అసిస్టెంటును రప్పించుకోవచ్చునని మిస్టర్ కాల్వెల్ అన్నారు

ఈ సందర్భంలో మిస్టర్ కాల్వెల్ ఇంకా ఇలా అన్నారు:

ఆస్ట్రేలియన్ ప్రభుత్వం ఏదో ఒకసాకుచెప్పి తమ్ము దేశం నుండి పంపివేస్తుందని ఆసియా పౌరులు భయపడ నక్కర్లేదు ఆస్ట్రేలియాకు వచ్చిన ఆసియా పౌరుల భార్యలు వారి పిల్లలు ఆస్ట్రేలియన్ పౌరులుగా పరిగణించబడగలరు వారిని దేశంనుంచిబహిష్కరించడానికి వీలులేదు

"ఆసియా ప్రజల పట్ల విషయంలో ఆస్ట్రేలియన్ ప్రభుత్వం జాతివిభేదం పాటించడంలేదు ఆస్ట్రేలియన్ పౌరుల జీవన ప్రమాణాన్ని యథాతథంగా కాపాడడమే మా కోరిక ఆసియానుంచి అసంఖ్యాకంగా కార్మికులు వలస రావడంవల్ల ఈ ప్రమాణం తగ్గిపోగలదు

"ఆసియా పౌరులు విద్యార్థులుగా యాత్రికులుగా వ్యాపారస్థులుగా రావచ్చు

యుద్ధకాలంలో తాత్కాలిక రక్షణకోసం ఆస్ట్రేలియాకువచ్చిన శరణార్థులు పెక్కుమంది వెళ్ళిపోయారు ఇంకా కొందరు మిగిలారు వీరు ప్రభుత్వాన్ని ఏమరించ జూస్తున్నారు కానిఆస్ట్రేలియన్ పౌరుల యోగక్షేమాల దృష్ట్యా వీరిని వుండనీయబోము

దక్షిణాఫ్రికా కర్తవ్యం

శ్వేత జాత్యాధిపత్యం నిలబెట్టుకొనే సందర్భంలో

వాటికన్‌సిటీ ఆగస్టు 28—

శ్వేతజాతి ఆధిపత్యం విశేషంగాగల స్వతంత్ర రాజ్యంగా దక్షిణ ఆఫ్రికాను రూపొందించడానికి అక్కడి యూరోపియన్ జనాలను హెచ్చించడం అవసరమని సూచిస్తూ జోహాన్స్‌బర్గ్ నుంచి వచ్చిన ఒక వ్యాసాన్ని వాటికన్ పత్రిక "అబ్జర్వేటోర్ రోమానో" నేడు ప్రకటించింది

1950 లో ఆస్ట్రేలియాలో జార్జి రాజు పర్యటన?

సిడ్నీ ఆగస్టు 27—

జార్జిరాజ దంపతులు మార్గరెట్ రాజకుమారి ముందు సంవత్సరంలో ఆస్ట్రేలియాకు రాగలరని నేడు "సండే హెరాల్డ్" పత్రిక ప్రకటించింది

బకింగ్‌హాం భవనం వర్గాలవారితో సన్నిహితులైన వారిద్వారా ఈ సంగతి తెలిసిందని సండేహెరాల్డ్ లండన్‌విలేఖరి వ్రాశారు

అద్భుత శక్తి

శ్రీ టి ఎల్, నరసింహదాసుగారు కృష్ణాజిల్లా, అన్నవరం నుండి యిలా వ్రాస్తున్నారు.

"తమరు దయతో పంపిన శాంపిల్‌పొట్లాలు అందినవి తేళ్ళు వాడిచూచినాను రెండు తేళ్ళు కాటిన 15 నిముషములలో కట్టినచోటనుగూడా లేకుండా బాధ పూర్తిగా తగ్గిపోయినవి మీ తేలుమందు అద్భుత శక్తిని చూచిన గ్రామస్థులందరును ఆశ్చర్యపడినారు కని విని ఎరుగనట్టి యీ తేళ్ళమందును వర్ణించవలనికాదు తేలుకుట్టి ఎంతోబాధతో వున్నమనిషి 15 నిముషములలో సంతోషముతో తన పనికొనికి వెళ్లనట్లుచేయగల అద్భుతమహిమగల యీ మందును తయారు చేసినందుకు వందనములు విరివిగా ప్రచారముచేసి సోదర ప్రజానీకానికి సులువుగా అందజేసి వారి కృతజ్ఞత పొందగలరని ఆశిస్తాను 36 బిళ్ళలుగల సీసాలు 2 పంపవలెను ప్రార్థన



6 బిళ్లల పాకెట్టు 0 2-6 36 బిళ్లల సీసా 0 14-0

గమనిక

(1) 1-3 సీసాలకుగాని డజను పాకెట్లు పెట్టెలకుగాని పాకింగు పోస్టేజి రు 1-0-0 అదనం 4-6 కు 1-8-0 అదనం

(2) గ్రోసు పాకెట్లు, డజను సీసాలూ అంతకుపైగా అన్ని ఖర్చులూ మేమే భరించి పంపుతాం

(3) డజను పాకెట్టులోపు వి పి లేదు 0-3-0 స్టాంపులు పంపితే శాంపిలు పంపుతాం

ఆకర్షణీయమైన వ్యాపార ధరలకూ నియమాలకూ అడగండి. ఇప్పటివరకూ లేనిచోట్ల స్టాకిస్టులు కావాలి

హెచ్చరిక

"నిజాం సంస్థానంలో ఇండియా పోస్టాఫీసులు లేనందున పరులు తెప్పించుకోవడం అసాధ్యంగావుండుట మా కార్యాలయానికి అనేకమంది తెలుపుతుండుటచే ఈ తేదీనుండి ఒక వారం రోజులవరకూ సికింద్రాబాదు హైదరాబాదు నగరాలలోనూ తరువాత వరంగల్లువగైరా ప్రదేశాలలో విరివిగా ప్రచార ప్రదర్శనాలకు ఏర్పాటుచేశాం సంస్థాన సోదర ప్రజానీకం ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవలసిందిగా మా హెచ్చరిక

నిజాంస్టేట్ కాంగ్రెసుకు స్వామీజీ నాయకత్వం - ఖండనమండనలు

(మన విలేకరి)

హైదరాబాదు ఆగస్టు 8—

హైదరాబాదు సంస్థాన కాంగ్రెసుకు స్వామి రామానందతీర్థ నాయకత్వం ఇక ఏమాత్రం పనికిరాదని సంస్థానంలోని ఇరవైమంది ప్రముఖ కాంగ్రెసు వాదులు ఒక ప్రకటన చేశారు. ఈ ప్రకటన చేసినవారిలో మహబూబు నగర్ జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ సి. హనుమంతరావు ఆదిలాబాదు మెదకు నిజామాబాదు జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు శ్రీ రామచంద్రరావు పాయ్‌కాజీ శ్రీ జయరాం రెడ్డి శ్రీ హనుమంతరెడ్డిగార్లు కూడా వున్నారు.

స్వామీజీనే తిరిగి సంస్థాన కాంగ్రెసు అధ్యక్షునిగా ఎన్నుకోవాలని కోరుతూ తెలంగాణ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు సర్దార్ జమలాపురం కేశవరావు మున్నగువారు చేసిన విజ్ఞప్తిని వీరు తీవ్రంగా విమర్శించారు. ఆ విజ్ఞప్తి సంస్థాన ప్రజాభిప్రాయాన్ని వ్యక్తీకరించడంలేదని పేర్కొని కొంత కాలం క్రితం అధ్యక్షపదవికి పోటీచేయవద్దని స్వామీజీని కోరిన శ్రీ జమలాపురం కేశవరావుగారే తమ వైఖరిని మార్చుకొన్నందుకు ఆశ్చర్యం ప్రకటించారు.

సంస్థాన కాంగ్రెసు పోరాటాన్ని స్వామీజీ జయప్రదంగా నడిపిన విషయాన్ని ప్రకటన కర్తలు అంగీకరించారు. కాని ప్రస్తుతం విప్లవ వివాదాలతో అవసరం తీరిపోయినందున స్వామీజీ నాయకత్వం ఇక పనికిరాదని, నిర్మాణాత్మకమైన సామర్థ్యం గలిగి ఆదరణార్హమైన రాజకీయ విధానాలను అమలు జరపగలవారి నాయకత్వం ప్రస్తుతం అవసరమని ప్రకటనలో పేర్కొన్నారు. స్వామీజీ నాయకత్వాన్ని అంగీకరిస్తే సంస్థాన కాంగ్రెసులో ఒకే ముఠా ప్రాబల్యంవహించగలదని ఆయన నాయకత్వమే లోగడ సంస్థానంలో కమ్యూనిజాన్ని ప్రోత్సహించినదని ప్రకటనలో ఆరోపిస్తూ వది సంవత్సరాలనుంచి ఆయన సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడుగా వున్నాడని ప్రస్తుతం నిర్మాణాత్మకమైన శక్తిసామర్థ్యాలు ప్రదర్శించడంటానికి వీలుగా నాయకత్వం మారవలసిన అగత్యం కలదని ప్రకటనలో వివరించారు.

ఈ ప్రకటనతోపాటు సంస్థాన ప్లీడర్ల నిరసన సంఘంవారు గురువారంనాడు సమావేశమై ఒక తీర్మానం చేశారు. సంస్థాన కాంగ్రెసులోని కొన్ని విచ్ఛిన్నకరశక్తుల కర్మల ఫలితంగా కాంగ్రెసు ప్రతిష్ఠ భగ్నమవుతున్నదని పానుకదృష్టం వారించ వానికి వీలులేని తెండు ముఠాలుగా తిరిగి కాంగ్రెసు చీలిపోయిందని కాంగ్రెసు వ్యవహారాలు సక్రమ పద్ధతిలో నిర్వహించ బడని కారణంగా నాయకులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని ఈ తీర్మానంలో పేర్కొనబడినది.

స్వామి రామానందతీర్థ శ్రీ బూరుగుల రామకృష్ణారావుగార్లు యిరుపురు కలిసి ఒక నిర్మాణాత్మకమైన ప్రణాళికను రూపొందించాలని అందువలన అధ్యక్షపదవికి అనవసరమైన పోటీ లేకుండటమే కాక త్వరలో తాత్కాలిక మంత్రివరాన్ని ఏర్పరచడం కూడా సాధ్యంకాగలదని వివరించారు.

స్వామీజీ నాయకత్వం

తెలంగాణా నాయకుల విశ్వాసం

హైదరాబాదు ఆగస్టు 28—

"భారతజాతీయ కాంగ్రెస్ విధానాలకు అనుగుణంగా అభ్యుదయ దృక్పథంతో సంస్థాన ప్రజలను సక్రమమార్గాన్ని నడిపించడానికి స్టేట్ కాంగ్రెస్ పూనుకోవాలి. సంస్థానంలోని కొన్ని ప్రాంతాలలో ప్రస్తుతంవున్న కమ్యూనిస్టుల కలత దృష్ట్యా స్టేట్ కాంగ్రెస్ అవిచ్ఛిన్నంగాను నిర్విరామంగాను కృషి సాగించాలి" తెలంగాణా కాంగ్రెస్ నాయకులు 14 మంది నేరొక సమష్టి ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యికా ఈ విధంగావున్నది:

గత అనుభవాలనుంటి నిజాం ప్రభుత్వ తుంలోనూ అంతకుముందూ స్టేట్ కాంగ్రెస్ నాయకులు అవలంబించిన పద్ధతి సక్రమంగానూ సమంచితంగానూ వున్నదని విశారణ అయింది. అయితే స్టేట్ కాంగ్రెస్‌లక్ష్యం ఇంకా సిద్ధించలేదు. కనక ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రస్తుత నాయకత్వాన్నే బలపరచడం అత్యవసరం. అనేక క్లిష్ట సమస్యలు మనకు ఎదుర్కొంటున్న సందర్భంలో అనుభవంగల నాయకత్వం అత్యవసరం. అందులోనూ అనుభవం గలిగిన స్వామిరామానందతీర్థ మనకు నాయకత్వం వహించడంతో మన కష్టాలు తొలగగలవు. అందుచేత తెలంగాణా ప్రజలు అందునా కాంగ్రెస్ సేవకులు పరిస్థితులను సమగ్రంగా అవగాహనం చేసుకొని వచ్చే కాంగ్రెస్ ఎన్నికలలో తమనాయకులను ఎన్నుకొనగలరని ఆశిస్తున్నాము."

స్టేట్‌కాంగ్రెస్ అధ్యక్షపదవి ఎన్నికలకుగాను నేషనలు అక్టోబరు ఏడవతేదీలోగా దాఖలు కావలసివుంది.

న్యూఢిల్లీలో స్వామీరామానందతీర్థ

న్యూఢిల్లీ ఆగస్టు 28—

హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థ నేడు అలహాబాదునుండి ఇక్కడకు వచ్చారు. మూడు నాలురోజులు వరకు ఆయన ఇక్కడ వుంటారు.

ఈలోగా ప్రధాని పండిట్ నెహ్రూను సంస్థాన రాజ్యాంగ వలహాదారు శ్రీ వి. పి. మీనన్‌ను, కార్యదర్శి శ్రీ ఎం. కె. వెల్లోడిని కలుసుకుంటారు.

హైదరాబాదు నగరంలో చెదురుగా కొందరికి ప్లేగువ్యాధి సోకినట్లు ప్రభుత్వానికి వార్తలు చేరాయి. వ్యాధి తీవ్రంగా వ్యాపించే సూచనలు కలవని ప్రభుత్వం ప్రజలను హెచ్చరించింది.

తెలంగాణాలో శాంత పరిస్థితి

అధికారవర్గాల ప్రకటన

సికిందరాబాదు ఆగస్టు 28—

ఆగస్టు 24 వ తేదీతో అంతగు వారంరోజులలోనూ నల్గొండ వరంగల్లుజిల్లాలలో పరిస్థితులు శాంతంగా వున్నవని నేడు అధికారికంగా ప్రకటించబడింది. వరంగల్లు—ఖమ్మంమెట్టు రోడ్డుమీద ఒక పోలీసు లారీమీద కాల్పులు జరగడం మినహా మరెక్కడా ఆందోళనకరమైన సంఘటనలు జరగలేదని చెప్పబడుతున్నది. నిజాం సైనికులు పోలీసులు సమిష్టిగా చర్యలు తీసుకోవడంవల్లనే పరిస్థితులు శాంతస్థితికి వచ్చినట్టు పేర్కొనబడుతున్నది.

ఈ వారంలో తీసుకొనబడిన పోలీసుల గస్తీచర్యల ఫలితంగా మహబూబాబాద్‌లో మల్లమేరకర్ అనే ఆయన మరి ఇద్దరు అనుయాయులతో అరెస్టు చేయబడ్డారు. పాదంకిలో పావకారియుల్లయ్య అనే కమ్యూనిస్టు గూడవారి పట్టుబడ్డారు. నాజీకొండ కొండలమీదపోలీసులదాడి చేసినప్పుడు తుపాకులను పూనివున్న ఇద్దరు అరెస్టు చేయబడ్డారు. వీరి నాయకు తుపాకిమందు కరపత్రాలు వగైరాలుకూడా పట్టుబడినవి. పాల్వంచలో జరిగిన దాడిలో ఒకరు మరణించారు కూడా.

హుగ్లీ - హౌరాజిల్లాలో రాష్ట్రీయ స్వాభిమానం

గతవారంలో జరిగిన సంఘర్షణలకు కారణమా?

కలకత్తా ఆగస్టు 25—

హుగ్లీ హౌరాజిల్లాలో ఈ మధ్య జరిగిన కొన్ని సంఘర్షణలు అందులకు కారణమైన రాష్ట్రీయ తత్వాన్ని ఎదుర్కొనడానికి పశ్చిమ బెంగాలు ప్రభుత్వం తగుచర్యలు తీసుకొనడానికి ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వం తీసుకోనదలచిన చర్యలు అమలు జరగడానికిముందు రాష్ట్రంలోని అనేకపార్టీల ఎరాల నాయకులకు ఒక విజ్ఞప్తి చేయడం జరుగుతుందని రాష్ట్రీయ తత్వ ప్రమాదాన్ని ఎదుర్కొనడంలో ప్రభుత్వానికి సహాయం చేయాలని కోరగలరనికూడా తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాలు గవర్నరు డాక్టర్ కైలాస్‌నాధ్‌కట్జూ హోంశాఖామంత్రి శ్రీ కాళీపాద ముఖర్జీ ఎవిల్ సప్లయిలమంత్రి శ్రీ పి. సి. సేన్ ప్రభృతులతోకలిసి మొన్న సాయంకాలం హుగ్లీజిల్లాలో గత ఆదివారం అనేక సంఘటనలు జరిగిన బ్యాంక్‌దని భద్రేశ్వర్ ప్రాంతాలను సందర్శించివచ్చారు.

భద్రేశ్వర్‌లో జరిగిన సభలో వీరు ఉపన్యసిస్తూ ప్రజలంతా ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రాంతంలోని అనేక వరాల మధ్య సన్నిహిత సంబంధం నెలకొల్పడానికి సుహృద్భావ ప్రచారక దళాలు నెలకొల్పబడినవికూడా.

అధికారపూర్వక సైమూడు ప్రభుత్వం తయారుచేసిన శ్రీ పత్ర ప్రణాళికను ఇండియా ప్రభుత్వం ఆమోదించినట్టు తెలిసిందని బెంగుళూరు వార్త.

చెన్నపురి చీఫ్ కమీషనర్ రాష్ట్రం కాగలదా? కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సుముఖత్వం

(మన విలేకరి) విజయవాడ ఆగస్టు 28—

చెన్నపురిని చీఫ్ కమిషనర్ రాష్ట్రంగా ఏర్పాటుచేసి, దాని పరిపాలనను కేంద్ర ప్రభుత్వం స్వీకరించాలని ఇంతేకాక ప్రస్తుతం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అజమాయిషీ కిందవున్న ప్రాంతాలతో 1935 నాటి ఇండియా ప్రభుత్వ చట్టంలోని 290 వ సెక్షన్ ప్రకారం ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించి దానిని నూతన రాజ్యాంగచట్టం షెడ్యూలులో చేర్చాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యను గురించి చెన్నపురిపై ఆంధ్రుల హక్కులను గురించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తాత్కాలిక నిర్ణయానికి వచ్చిందని. ఈ నిర్ణయం ప్రకారమే ఈసారి జరిగే సమావేశంలో తీర్మానం జరుగగలదని తెలుస్తున్నది.

ఇటీవల ఆంధ్రనాయకులు రాయవారవరంలో కలిసి పండిట్ నెహ్రూతోను కాంగ్రెసు వర్కింగ్‌కమిటీతోను సంబంధించిన చర్చలసందర్భంలో "ఆంధ్రప్రజల పాతకులకు విదితమే. ఈ రాయబారవర్గం కృషి ఫలించగలదని స్థానిక కాంగ్రెసు నాయకులు ఆశిస్తున్నారు. చెన్నపురి పోను మిగతా వివాదగ్రస్త ప్రాంతాల భవితవ్యం నిర్ణయించేందుకై సరిహద్దు నిర్ణాయకసంఘం నియమించబడవచ్చు కూడా.

పశ్చిమ బెంగాల్ పునరుజ్జీవనం

శ్రీ జయప్రకాశ్ సూచనలు

బొంబాయి ఆగస్టు 27—

యుద్ధకాలంలో క్షామం తర్వాత మిద్నాపూర్ తుపాను రాష్ట్రవిభజన మున్నగు దారుణఘటనల ఫలితంగా పశ్చిమబెంగాల్ తీవ్రమైన దుస్థితిలో వున్నదని ప్రజలలో విరాళా విస్ఫూరము వ్యాపించాయని తన పశ్చిమ బెంగాల్ పర్యటనను భవాలను వివరిస్తూ సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరితో అన్నారు. కాంగ్రెసు అధిష్ఠానవర్గం పశ్చిమ బెంగాలును నిర్లక్ష్యభావంతో చూస్తున్నారని ప్రజలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ఆ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రతరమైనదని వ్యవసాయం స్తంభించిపోయి వ్యాపారం పరిశ్రమలు అధ్వాన్నంగా వున్నాయని కండదుర్భలమన్న పరిష్కారాల వసరమున్నాగు జటిల సమస్య ఎన్నోగలవని వీటన్నిటిని ప్రజల ప్రభుత్వం కలిసి వెంటనే పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజలు సహకారంతో పరిష్కరించగల... రాజకీయపక్షాలు సమష్టిగా కృషిచేసినపుడే రాష్ట్ర పునరుజ్జీవనం సాధ్యంకాగలదని అన్నారు.

సోషలిస్టు ఆశయాలకు కమ్యూనిస్టుల ఆశయాలకు భేదంలేదని అందుచేత ఆ ఆశయాలు పశ్చిమ బెంగాల్ ప్రజలందు సానుభూతి వుండవచ్చు కాని, తమ లక్ష్యసాధనకు కమ్యూనిస్టులు అనుసరిస్తున్న విధానాలవల్ల వారితోమాత్రం సామరస్యం లేదని ఆయన అన్నారు. పోలీసు చర్యల ద్వారా మాత్రమే కమ్యూనిస్టు ప్రమాదాన్ని నివారించడం సాధ్యం కాదని సాంఘిక దురాచారాలకు స్వస్తిచెప్పి ప్రజలఆర్థిక పరిస్థితిని అభివృద్ధిచేయడంతోపాటు కమ్యూనిస్టుల విచ్ఛిన్నకర సిద్ధాంతాలకువిరుద్ధంగా ప్రచారం చేసే వారు ప్రజల నిరసనకు పాత్రమయ్యేటట్టు చెయ్యాలని ఆయన సూచించారు. ఈ మాదిరి ప్రచారాన్ని కాంగ్రెస్ ఎంతమాత్రం కొనసాగించజాలదని ఒక్క సోషలిస్టుపార్టీ మాత్రమే దీనిని జయప్రదంగా కొనసాగించగలదని ఆయన స్పష్టం చేశారు. సోషలిస్టుపార్టీ బలంగా వున్న చోట్ల కమ్యూనిస్టుల ఆటలు సాగడంలేదనేది యదార్థ మన్నారు.

పార్లమెంటులో సోషలిస్టు ప్రత్యామ్నాయ పక్షం నెలకొల్పబడినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు.

నేపాల్‌లో తిరిగి సత్యాగ్రహోద్యమం

ప్రభుత్వ దమననీతిపై శ్రీ కొయిరాలా ప్రకటన

పాట్నా ఆగస్టు 27—

నేపాల్ జాతీయ కాంగ్రెస్ నాయకుడు శ్రీ బి. పి. కొయిరాలా నేడు పత్రికా విలేఖరులతో మాటాడుతూ నేపాల్‌లో తిరిగి సత్యాగ్రహోద్యమం ప్రారంభించాలా? అన్న విషయం ఆలోచించవలసివున్నదని పేర్కొన్నారు.

నేపాల్ ప్రభుత్వం దౌర్జన్య విధానాలను ఉపయోగిస్తున్నదని అరెస్టుల ద్వారా అస్తులను స్వాధీనం చేసుకోవడంతో రాజకీయ ఖైదీలయెడల క్రూరంగా వ్యవహరిస్తూ ప్రతిపక్షంవారిని అణచివేయాలని చూస్తున్నది. ఇంతవరకు శాంతిమార్గాన్ని అవలంబించాలని నేపాల్ జాతీయ కాంగ్రెస్ ఆశిస్తున్నది. ఈ విధానానికి పూర్తి బాధ్యత నాదే. కాని ఇకముందు నేపాల్ ప్రభుత్వం దౌర్జన్య విధానాలకు పూనుకుంటే శాంతి ధోరణిలో రాజీ పంథా అనుసరించాలనే విధానానికి మేము ఇంక కట్టుబడివుండటం జరగదు.

"గత జూన్ నెలలో ప్రారంభించ వలసిన సత్యాగ్రహోద్యమం నా సలహావలనే వాయిదా వేయబడింది. రాజకీయ ఖైదీల విడుదల జరుగుతుందని రాజకీయ సంస్కరణలు ప్రవేశపెట్టబడగలవని వాగ్దానంచేయడంవల్ల నేను జైలులో నిరశన వ్రతాన్ని విరమించాను. కాని నేపాల్ ప్రభుత్వం తన వాగ్దానాలను మరచిపోయి ద్వంద్వంతో ప్రజాస్వామిక దృక్పథంలోవున్న ప్రజలను అణచివేయాలని చూస్తున్నది. కనక నేటి పరిస్థితులకు అనుగుణంగా నేపాల్ కాంగ్రెస్ విధానంలో మార్పు జరగవలసివుంది" అని కూడా ఆయన చెప్పారు.

ఆగస్టు 18 వ తేదీన తాను బీరట్‌నగర్ (నేపాల్) చేరినప్పుడు తనను వెంటనే వెళ్ళిపోవలసిందనే నోటీసు జారీచేశారని కాని అప్పటికే తాను తలంపుంచిన కొన్నిరోజులు అక్కడ వుండటానికి అధికారులు అనుమతించారని కూడా తెలియజేశారు.

అడ్వర్‌టైజ్‌మెంట్లపై పన్ను

కేంద్రం వసూలు చేస్తుందా?

పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ చర్చ

న్యూఢిల్లీ ఆగస్టు 28—

పత్రికలలోని అడ్వర్‌టైజ్‌మెంట్లపై పన్ను విధించే హక్కు కేంద్రానికి వుండాలా లేదా అన్న సమస్యపై రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ నేడు కొంతసేపు చర్చ జరిపింది. చర్చ పూర్తి కాకుండానే సమావేశం వాయిదావడింది.

ఈ ప్రతిపాదన ఆమోదించబడం జరిగితే కేంద్ర ప్రభుత్వమే అడ్వర్‌టైజ్‌మెంట్ పన్నును వసూలుచేసి రాష్ట్రాలకు పంచి పెడుతూ ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఇష్టంవచ్చినంత పన్ను విధించడానికి వీలులేకుండా చేస్తుందట.

జాతీయభాషా సమస్య

పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ అంతిమ నిర్ణయం చేయలేదని ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 28—

దేవనాగరి లిపిలో హిందీ జాతీయభాషగా వుండాలని రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందనే వార్త సత్యంకాదని పరిషత్తు కాంగ్రెస్ పార్టీ సభ్యుడు శ్రీ కృష్ణస్వామి భారతి (మద్రాసు) నేడు తెలియజేశారు.

అసలు భాషాసమస్యపై ఇంతవరకు చర్చ జరగలేదని, శ్రీ మున్షీ—అయ్యంగార్ ప్రతిపాదనను గురించి ఇంకా పార్టీ ఆలోచిస్తున్నదని ఆయన తెలియజేశారు.

కర్నూలుజిల్లాబోర్డు

పోటీలేకుండా కాంగ్రెసు మెజారిటీ

కర్నూలు, ఆగస్టు 27—

కర్నూలుజిల్లాబోర్డు ఎన్నికలలో ఇంతవరకు కాంగ్రెసు సభ్యులు 30 మంది పోటీలేకుండా ఎన్నుకోబడినారు. మొత్తంమీద 52 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ జరిగే ప్రాంతాలలో సెప్టెంబర్ 14 వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

మెంబర్ల వైద్యసంఘమువారు ప్రతి ఆదివారం తమ డిస్పెన్సరీలను మూసివుంచడానికి ఆగస్టు 28 వ తేదీన నిర్ణయించినట్లు తెలియజేశారు.

కాశింరజ్వీపై మరొక కేసు దాఖలు - బీబీనగర్‌లో దౌర్జన్యం, దోపిడి

హైదరాబాద్ ఆగస్టు 29—

హైదరాబాద్ అడ్వకేట్ జనరల్ మిస్టర్ శ్రీ ఖండే నేడు కాశిం రజ్వీపై మరొక అభియోగాన్ని స్పెషల్ ట్రిబ్యునల్‌కు దాఖలు చేశారు.

1948 జనవరి 10 వ తేదీన కాశిం రజ్వీ మరి ఇరువైమంది కలిసి హైదరాబాద్ జిల్లాలోని బీబీనగర్ పట్టణాన్ని దోచుకున్నారని ఇందు నిమిత్తం కుట్రపన్నారని చార్జిషీటులో ఆరోపించబడింది. ఈకేసులోని ముద్దాయిలలో ఇంతవరకు ఏడుగురు మాత్రమే పోలీసులకు దొరికారు. మిగతా 14 మంది పరారీలో వున్నారు.

నేడు దాఖలు చేసిన చార్జిషీటు వివరాలు ఇలా వున్నవి:—

"152 మంది రజాకార్లు సైనికదుస్తులతో సాయుధులై భువనగిరినుంచి మోటారుబండ్లలో వచ్చి కాశిం రజ్వీ నాయకత్వంకింద జనవరి 10 వ (1948) తేదీన హైదరాబాదుకు వస్తున్నారు. సాయంకాలం ఐదు గంటలకు బీబీనగర్ స్టేషన్‌మీదుగా పోతూ నిజాం జిందాబాద్ ఆజాద్ హైదరాబాద్ వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. వారి నినాదాలు వినగానే స్టేషన్ ఆవరణలోని కొంతమంది ప్రజలు మహాత్మా గాంధీకిజై అని ఎదురు నినాదాలు చేశారు. వెంటనే రజాకార్లు తమ కారులను ఆపి కొన్ని ముఠాలుగావిడి స్టేషన్ ఆవరణలోనూ బీబీనగర్‌లోనూ కాశిం రజ్వీ ఆజ్ఞప్రకారం ప్రవేశించారు. ఆ ఆస్త్రోలని అనేకమందిని నానా హింసలు పెట్టారు.

"స్టేషన్ ఉద్యోగులను కొట్టి దాని దోచుకొని అనేకమందిని గాయపరచారు. ఉద్యోగుల ఇండ్లలో దొరబడి దోపిడీలుచేశారు. ఒకరి ఇంటికి నిప్పు పెట్టి, గాయపడినవారి ఒంటిమీదవున్న వస్త్రాలను ఆ మంటలలో పారవేశారు. నగదు వస్త్రాలు నగలు దాదాపు 31,268 రూపాయల విలువగలవి దోచుకున్నారని అంచనావేయబడింది.

ఈ దాడిచేసిన రజాకార్ ముఠాలో 21 మంది పేర్లుమాత్రమే తెలుస్తున్నవని కేసు దర్యాప్తు జరిగినప్పుడు ఏడుగురు అరెస్టుచేయబడి ఐ. పి. సి. 355 326 331 436 149 201 సెక్షన్ల ప్రకారం కేసు పెట్టబడిందని వివరణ జరిగింది కూడా.

88 మంది సాక్షుల పేర్లను కూడా ప్రాసిక్యూషన్‌వారు దాఖలుచేశారు. వీరిలో హైదరాబాదు షెడ్యూల్డు తరగతుల అధ్యక్షుడు శ్రీ జె. హెచ్. సుబ్బయ్య అనేకమంది పురప్రముఖులు కాంగ్రెసు నాయకులుకూడా వున్నారు.

ఈ కేసులో మొదటి ముద్దాయి కాశిం రజ్వీ. కొడుకు ఖ్యాట్ రజ్వీ ఇంకా పరారీలోనేవున్నారు.

ఈ కేసులో ముద్దాయిలుగావున్న మరి 14 మంది ఇంకా పరారీలోనేవున్నారు. ఇంక పోలీసు అరెస్టులో వున్న మిగిలిన ముద్దాయిలు ఏడుగురు పేర్లు:—

సయ్యద్ మహ్మద్ కాశిం (ఇత్తెహాద్‌ముస్లిమీన్ ఉపాధ్యక్షులు) అమీర్‌ఖాదిర అలీఖాన్ (జాగీర్దారు) నజీ అలీ (తాల్లుక్‌దార్) మెహబూబ్ ఖాన్ హమీద్‌ఖాన్ మహ్మద్‌ఖాన్ అండే అలీఖాన్ (రజాకార్లు)

సాక్షులుగా పేర్లు ఇవ్వబడినవారిలో హైదరాబాదు హైకోర్టు మాజీజడ్జి శ్రీ లక్ష్మీరెడ్డి శ్రీ మాధవరావు అన్వాలీ శ్రీ కె. రాధాకాంత మొదలగు ప్రముఖులు కూడా వున్నారు.

షోయెబుల్లా హత్యాభియోగం విచారణ

సికిందరాబాద్ ఆగస్టు 28—

రెండురోజులకిందట వాయిదాపడిన షోయెబుల్లా హత్యాభియోగం విచారణ తిరిగి నేటి వుదయం ప్రారంభమైనప్పుడు డాక్టర్ కాశిం హుస్సేన్ సాక్ష్యాన్ని ట్రిబ్యునల్‌వారు రికార్డు చేశారు.

శ్రీ శంకర ప్రసాద్ క్రాస్ ఎగ్జామినేషన్ సోమవారంనాడు జరుగుతుంది.

ప్రాసిక్యూషన్‌వారి ప్రశ్నలకు డాక్టర్ కాశిం హుస్సేన్ సమాధానం చెబుతూ షోయెబుల్లా హత్య జరగడానికి గల కారణాలను తాను పరిశీలించి పోలీసులకు రిపోర్టు అందజేశానని అన్నారు.

ఆయన తయారుచేసిన రిపోర్టు కోర్టులో చూపగా గుర్తుపట్టారు.

తను పరిశీలించిన పిమ్మట షోయెబుల్లా శవాన్ని పోస్టుమార్టంకు పంపించడం జరిగిందని తెలియజేశారు.

పిమ్మట కాశిం రజ్వీ ప్లీడరు అడిగిన ప్రశ్నలకు డాక్టర్ హుస్సేన్ సమాధానం చెబుతూ షోయెబుల్లా శవాన్ని తాను పరిశీలించినప్పుడు షోయెబుల్లా తండ్రి దగ్గరవున్నాడని, కాని హత్యకు సంబంధించిన సమాచారం చెప్పలేదని తెలియజేశారు. షోయెబుల్లా తండ్రి హబీబుల్లా తనకు ఒక వాఙ్మూలం ఇచ్చాడని దానిని రికార్డుచేశానని అన్నారు. షోయెబుల్లాను హత్య చేసారని వివరిస్తూ వ్రాయబడిన ఆకాశరామన్న లేఖ కోర్టులో చదవబడింది.

ఆ రాత్రి దెబ్బలుతిన్న ఇస్మాయిల్‌ఖాన్ వాఙ్మూలాన్ని తాను రికార్డు చేయలేదని షోయెబుల్లా శవ పంచాయితీసందర్భంలో కొందరు పోలీసు ఉద్యోగులు అక్కడవున్నా ఎవరూ పంచాయితీలో పాల్గొనలేదని తెలియజేశారు.

తరువాత షోయెబుల్లా శవాన్ని పోస్టుమార్టం చేసిన డాక్టర్ మక్బూల్ అలీ సాక్ష్యంచెప్పారు. హంతకులు షోయెబుల్లాపై చేసిన గాయాలను ట్రిబ్యునల్‌వారికి వివరించి చెప్పారు. కంఠంమీద పొట్టమీద భాతిమీద తలమీద కత్తిపోట్లు హెచ్చుగావున్నవని ఎడమచెయ్యి నరికివేసిన జాడలుండని తలమీద తగిలినగాయం ఒకటి మెదడుకంటా తగిలిందని తెలియజేశారు. మరణాన్ని కలిగించే అటువంటి గాయాలవలన ఆయన మరణించాడని తాను సర్టిఫికెట్ యిచ్చానని కూడా అన్నారు.

నిజాం బొగ్గుగనుల కార్మికులకు గృహవసతి

ప్రత్యేక పరిశీలక సంఘనియామకం

సికిందరాబాదు ఆగస్టు 28—

బొగ్గుగనుల కార్మికులు 25,000 మందికి తగు గృహవసతి కలిగించడానికిగాను, పరిస్థితులను పరిశీలించి తగు ప్రణాళిక తయారు చేయవలసిందని నిజాంప్రభుత్వం యిగురు సభ్యులతో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ సభ్యులుగా చీఫ్ ఇంజనీర్ శ్రీ పి. పాపయ్య, మినరల్ మారెట్, శ్రీ పాండురంగ రామకృష్ణ వదూకరాం నియమించబడ్డారు.

కరాచీ ఆగస్టు 24—

ఖాన్ ముస్లిం శరణార్థులకు సంబంధించి మరి నాలుగు కంపెనీలకు శరణార్థుల అసిరతులగాల ఉద్యోగి 23 24 ఆగస్టు తేదీలలో సీల్లువేశారు. ఈ కంపెనీలో ఈ క్రిందివి వున్నవి.

మెరీనాహోటల్ గిడ్డంగులు; సార్నిహోటల్ క్లాటన్ రోడ్‌లోని ఒక సారాదుకాణం; ఖాన్ ముస్లిం వర్తకులకి సంబంధించిన పాత్రసామగ్రి దుకాణం దాని గిడ్డంగి ఇంకపోతే ప్రిన్స్ హోటలు విషయం విచారణలో వున్నది.

విజయవాడ ఆగస్టు 28—

రాయలసీమతో సామరస్యసాధనకు ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుల నిర్ణయానికి ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య యన్. జి. రంగాగారిచే నియమించబడిన రెండు ఉపసంఘాల నుంచి వాటిలో ఎన్నుకైన ఆంధ్ర వ్యవహార పార్టీ అధ్యక్షుడు శ్రీ గుమ్మిడిదల సుబ్బారావుగారు రాజీనామా చేశారు.

ఇటీవల విజయవాడలో జరిగిన విశాలాంధ్ర ప్రజాపరిషత్తుకు కాంగ్రెస్‌తో సంబంధంలేని ఇతర ప్రజానంస్థలను ఆహ్వానించినందువలనే తాను ఈ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు శ్రీ సుబ్బారావుగారు ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షునికి పంపిన లేఖలో ఉదహరించారు. (యు. పి. ఐ.)

కొత్త రైలుమార్గాల నిర్మాణం

రైల్వేబోర్డు చర్చించగలదట

న్యూఢిల్లీ ఆగస్టు 28—

యుద్ధానంతరం పునర్నిర్మాణ కార్యక్రమం కింద కొత్త రైలుమార్గాల నిర్మాణం గురించి లోగడ యుద్ధకాలంలో బీహార్ రాష్ట్రంలో ఎత్తివేయబడిన రైల్వేమార్గాల పునరుద్ధరణ గురించి చర్చించే నిమిత్తమై కేంద్ర రైల్వేబోర్డు ఆగస్టు 30 వ తేదీన న్యూఢిల్లీలో సమావేశం కాగలదని తెలుస్తున్నది.

ఈ బోర్డు సమావేశానికి రైల్వేశాఖ మంత్రి శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్ అధ్యక్షత వహించగలరు.

కరాచీ కాల్పుల విచారణ

సెప్టెంబర్ 6 వ తేదీనుంచి ప్రారంభం

కరాచీ ఆగస్టు 28—

ఆగస్టు 15 వ తేదీన ఇండియా హైకమిషనర్ కార్యాలయం ముందు భారత జాతీయ పతాకను దించవేయాలని కొందరు దుండగులుచేసిన ఆందోళన ఫలితంగా జరిగిన పోలీసు కాల్పులను గురించి విచారించడానికై పాకిస్థాన్ ప్రభుత్వంచే ఏర్పాటుచేయబడిన కోర్టువారు సెప్టెంబర్ 6 వ తేదీన విచారణ ప్రారంభించగలరని నేడు అధికార ప్రకటన వెలువడింది.

ఈ విచారణలో పూర్తిగా పహకరించడానికి ముస్లింలీగ్ నిర్ణయించింది. పోలీసు కాల్పులను గురించి కోర్టువారికి ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయడంలో వారికి సహాయపడేమి ఒక న్యాయవాదుల సంఘాన్ని అది నియమించగలదని తెలుస్తున్నది.

తూర్పు ఇండియా రైల్వే

నష్టపరిహారములకాఖ వికేంద్రీకరణ

చిల్లర నష్టపరిహారముల-త్వరితగతి పరిష్కారము

చిల్లర నష్టపరిహారములలో త్వరగా పరిష్కరించు నిమిత్తం కొందరు స్టేషన్ మాస్టర్లు గూడ్సు ఇన్‌స్పెక్టర్లు వగైరాలకు 1-1-1949 తేదీ నుండి తగిన అధికారము ఇవ్వబడియుండినది. ఇప్పుడు 1-8-1949 తేదీనుండి ఇతర ముఖ్యమైన స్టేషన్ల స్టేషన్ మాస్టర్లు గూడ్సు ఇన్‌స్పెక్టర్లు కొన్ని స్టేషన్ల క్లెయిమ్సు ఇన్‌స్పెక్టర్లు కమర్షియల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లకు రూ. 50/-ల వరకుగల క్లెయిములను మాత్రం పరిష్కరించుటకు అధికార మివ్వబడుటకు నిర్ణయించబడినది. కాబట్టి వరకు తెలియములు ఇకమీదట క్లెయిమ్సు ఆఫీసులో చూడబడవనియు ఈ కింద వివరించిన లిస్టు ప్రకారం ఆయా ఆఫీసర్లకు దాఖలు చేయవలసినదనియు తెలియపర్చడమైనది.

ఇండియా డొమినియన్‌లోని ఈ రైల్వే శాఖకు స్టేషన్‌నుండిగాని వారు బుకిచేయు స్టేషన్‌కు పంపబడిన రూ. 50/- లు సామానుల తాలూకు క్లెయిములు పరిష్కారము చేయుటకు అధికారముగల ఆఫీసర్ల పట్టీ—

గూడ్సు సూపర్‌వైజర్లు—సీల్డా (ఈ) కాశీపూర్ రోడ్ (ఈ) (చిట్‌పూర్ కుగూడ (ఈ) కంకినార (ఈ అండ్ పి) హౌరా (ఈ).

గూడ్సు ఇన్‌స్పెక్టర్లు—మొకమీఘాట్ (ఈ అండ్ పి) అలహాబాదు (ఈ) కాన్పూరు సి. ఐ. (ఈ) ఢిల్లీ (ఈ) బిలాన్‌గంజ (ఈ) లక్నో (ఈ)

యార్డుమాస్టర్లు:—ఓండాల్ (ఈ అండ్ పి) ఖుసుండ (ఈ అండ్ పి) పతారజిహ (ఈ అండ్ పి)

స్టేషన్ సూపరెంటెండెంట్లు:—సీల్దా (ఈ) నైహటి (ఈ అండ్ పి) అసెన్‌సోల్ (ఈ అండ్ పి) మొఘల్‌సరాయి (ఈ అండ్ పి) ఢిల్లీ (పి) లక్నో (పి)

స్టేషన్ మాస్టర్లు —

ఎవ్డా డివిజన్:—రాణాఘాట్ (ఈ అండ్ పి) బడ్జిబడ్జి (ఈ అండ్ పి) టిటాఘుర్ (ఈ అండ్ పి) బారిగంజ్ (ఈ అండ్ పి) బాంగోన్ (ఈ అండ్ పి)

హౌరా డివిజన్:—బర్ద్వాన్ (ఈ అండ్ పి) జమల్‌పూర్ (ఈ అండ్ పి) భగల్‌పూర్ (ఈ అండ్ పి) బండెల్ జంక్షన్ (పి) షాహెబ్‌గంజ్ (ఈ అండ్ పి) రాంపూర్‌హాట్ (ఈ అండ్ పి)

అసన్‌సోల్ డివిజన్ —సీతారాంపూర్ (ఈ అండ్ పి) ధనబాద్ (ఈ అండ్ పి) గోమా (ఈ అండ్ పి) మధుపూర్ (ఈ అండ్ పి) రాణిగంజ్ (ఈ అండ్ పి) గిరిధ (ఈ అండ్ పి)

దినపూర్ డివిజన్ —మూఘ (ఈ అండ్ పి) పాట్నా జంక్షన్ (ఈ అండ్ పి) మొకమేహ జంక్షన్ (ఈ అండ్ పి) పాట్నా సిటీ (ఈ అండ్ పి) [పాట్నాఘాట్‌కుకూడా (ఈ)] దినపూర్ (ఈ అండ్ పి) గయా (ఈ అండ్ పి) కియూల్ (పి) లఖిసరాయికికూడా (ఈ అండ్ పి)

అలహాబాద్ డివిజన్:—మిర్జాపూర్ (ఈ అండ్ పి) అలహాబాద్ (పి) కాన్పూరు సెంట్రల్ (పి) తూండ్ల (ఈ అండ్ పి) అలిఘర్ (ఈ అండ్ పి) ఫతేయాబాద్ (ఈ అండ్ పి) ఆగ్రాకంటోన్‌మెంటు (ఈ) మీరట్ సిటీ (ఈ అండ్ ఈ) ఎటావా (ఈ అండ్ ఈ) బియోకి (సైనిక్) (ఈ అండ్ పి) జయుత్ర (బిర్జీ) (ఈ అండ్ పి)

లక్నో డివిజన్:—బెనారస్ కంటోన్‌మెంటు (ఈ అండ్ పి) కాశీ (ఈ అండ్ పి) ప్రతాప్‌ఘర్ (ఈ అండ్ పి) ఫైజాబాద్ (ఈ అండ్ పి) బారబంకి (ఈ అండ్ పి)

మొరాదాబాద్ డివిజన్:—షహజహాన్‌పూర్ (ఈ అండ్ పి) బరేలీ (ఈ అండ్ పి) నజీబాబాద్ (ఈ అండ్ పి) మొరాదాబాద్ (ఈ అండ్ పి) డెహ్రాడూన్ (ఈ అండ్ పి) లాక్సార్ (ఈ అండ్ పి) ధాంపూర్ (ఈ అండ్ పి) హాపూర్ (ఈ అండ్ పి) హార్ద్వార్ (ఈ అండ్ పి).

సూపర్‌వైజర్సు:—ఖాస్రా బజార్ బుకింగ్ ఆఫీసు (పి) షేరీ‌స్టేషన్ సిటీ బుకింగ్ ఆఫీసు (పి) మన్సూరీ అవుట్ ఏజెన్సీ (ఈ అండ్ పి)

క్లెయిమ్సు ఇన్‌స్పెక్టర్లు:—చార్టీ ప్రత్యక్ష-స్టేషన్ల కమర్షియల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు నేపులో డెలివరీయిచ్చి డెలివరీకొరకు తాలూకు నష్టపరిహారం నిర్ణయించి. తీర్మానించు స్టేషన్ ఆకు—

షరా —

(ఈ) గూడ్సుకు గుర్తు

(పి) పార్సిల్సుకు గుర్తు

క్లెయిమ్సు:— (1) పాకిస్థాన్ రైల్వేల మీదుగాను రైల్వేలమీదుగా బుక్కుచేసినవి (2) మొత్తము వరకు డెలివరీ కాని వరుకుల వదరు వదులు విలువయెంతైనను యిదివరకుండు మాదిరి క్లెయిమ్సు ఆఫీసులో చూడబడును.

డెలివరీ కాలములో వరకు తీసికొనువారు క్లెయిమ్సు దరఖాస్తుపారమును భర్తీచేసి వారి తాలూకు ఒరిజనల్ "బిలిక్" దాఖలుచేసికొనవలెను క్లెయిమ్సు అప్పుపారములు స్టేషన్‌లలో ఉచితముగా యివ్వబడును. ఇందుకు సంబంధించిన ఆఫీసర్లు గూడ్సు తీసికొని పోయిన 8 రోజులలోగా ఎంత మొత్తం యివ్వవలెనని నిర్ణయించి "పే ఆర్డర్" జారీచేసేవారు. ఈ "పే ఆర్డర్" అలవ్యంకాకుండా క్యాషు చేసికొనవలెను.

పైనుదహరించిన స్టేషన్‌లలో 200 వరకు గల క్లెయిములు (50/- వరకుగల క్లెయిములుకాదు) (1) పాకిస్థాన్ రైల్వేలనుండిగాని లేక రైల్వేలనుండిగాని (2) పూర్తి వరకు డెలివరీ యివ్వబడినచో: స్టేషన్ మాస్టర్లకు నష్టం కట్టియిచ్చు అధికారంలేదుగాను, డెలివరీ తీసికొనువారి సౌకర్యార్థం స్టేషన్‌మాస్టర్ అప్పుపారములను దరఖాస్తు తయారుచేయించి, దానిని చీఫ్ కమర్షియల్ మేనేజరు ఆఫీసుకు తన రిపోర్టు తోడు పంపవలెను.

కాబట్టి ప్రజలు వారి మేలుకొరకు ఈ నూతన పద్ధతిని వినియోగించుకొని మితిమీరిన క్లెయిములున్న 5/- లకు లోబడిన క్లెయిములున్న చేయవద్దు; రైల్వే అధికారులు విల్వసామన్న క్లెయిములన్నిటిని సాధ్యమయినంత త్వరలో పరిష్కరించుటకు శ్రమ తీసుకొనుచున్నారు. కాబట్టి ప్రజలు అధికారులవద్దనుండి అట్టు జవాబు వచ్చువరకు వారి లోగడ క్లెయిములకు దావాలువేయకుండుట మంచిది.

జనరల్ మేనేజర్

సంతోష వార్త—మా ఖాతాదార్లకు

ఇప్పుడు అందమైన పెకైలలో అమర్చబడి మీకు Free Delivery గా వచ్చులు చేయబడును. ఇదివరల్లో మా ఏజంటు ద్వారా మీకు వచ్చులు చేయబడిన

యంబ్రాయిడరీ జేబురుమాళ్ళు, వులెన్ మఫ్లర్లు

ఇప్పుడు మీకు ప్యాకింగ్ రైల్వేఖర్చులు మేము భరిస్తూ మీకు Free Deliveryగా వచ్చగలము. ధరలు లోగడ మీరు చెల్లించిన ధరలే. యిదివరలో యేజంటు ఇవ్వడు కాబట్టి నావులను, మీరు వెంటనే ఆర్డర్లు మాకు వ్రాయండి. మీకు అన్ని వసతులు సాయాలు వదుపాద్బడినవి.

ది ఇండియా డ్రస్ మ్యాను ఫాక్చరింగ్ కంపెనీ - రాజమండ్రి



అనుభవహోమోపతివైద్యచింతామణి

ఇందు రోగనిదానము ఎప్పుడు చికిత్సావిధానము ఇంతేనే వైద్యవిధానము అనుభవ చికిత్సలు అనుభవపద్ధతులు వ్రాయబడినవి. ఈ గ్రంథ సహాయముచే ప్రతివారు వైద్యము చేసుకొనవచ్చును నిరపాయకరముగు ఔషధములు స్వల్పవ్యయము ఇప్పుడు హోమోపతి వైద్యశాలావారి పాఠ్యగ్రంథము. దీని వెల రు 8/- లు తృతీయ ముద్రణము వెలువడినది.

హోమోపతి మెడికల్ హాల్

కింతాళ కోటపాడు పోస్టు, చోడవరం S O విశాఖపట్నం జి

ఆంధ్ర భీష్మ - తెలుగునాట దేశభక్తుని దశాహం

విజయవాడ ఆగస్టు 28—

నిన్న ఇక్కడికి కొనిరాబడిన దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి అస్థికల పాత్ర అందరు చూడడానికి వీలుగా ఆంధ్రరత్న భవనంలో ప్రదర్శింపబడింది

నేటి ఉదయం అస్థికల పాత్రను శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు (ఎం ఎల్ ఏ) ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్ కోటేశ్వరరావుగారు మరికొందరు కాంగ్రెసువాదులు కృష్ణానదికి ఊరేగిస్తూ తీసుకెళ్ళారు అక్కడ వేదోక్తంగా అస్థినిమజ్జన కార్యక్రమం జరిగింది

రాష్ట్రీయ ఆదేశానుసారం దేశభక్తునిదశాహం విజయవాడలో పట్టణకాంగ్రెసు ఆధ్వర్యాన జరుపబడింది. స్థానిక కాంగ్రెసు వాదులు కృష్ణానదిలో స్నానంచేసి దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారికి తర్పణాలువదిలారు

అనంతరం డాక్టర్ టి వి. ఎస్ చలపతిరావు (విజయవాడ మునిసిపల్ చెయిర్మన్) గారి అధ్యక్షతను జరిగిన సభలో దేశభక్తుని ఆత్మశాంతికి సంతాపం, ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానాలుచేశారు

దేశభక్తుని చిరకాల వాంఛితమైన ఆంధ్రరాష్ట్రాన్ని వెంటనే నిర్మింపవలసిందిగా కాంగ్రెస్ హైకమాండ్‌ను కోరుతూ తీర్మానించారు

శ్రీ కె భావనారాయణగారి అధ్యక్షతను విజయవాడ మునిసిపల్ కౌన్సిలర్లు సమావేశమై దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి ఆత్మశాంతికి సంతాప తీర్మానం చేశారు

దేశభక్తుని పేర ఒకరోజు మునిసిపల్ సంస్థ అన్నింటిని మూసివెయ్యడానికి ఆమోదిస్తూ మరొక తీర్మానం చేశారు

గుంటూరులో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు ఆచార్య రంగాగారి విజ్ఞప్తి ననుసరించి దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి దశాహం సందర్భంలో గాంధీ పార్కులో బహిరంగసభ జరిగింది శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావుగారు సభకు అధ్యక్షత వహించారు శ్రీయుతులు ఏకా అంజనేయులు, జాగర్లమూడి వెంకటప్పారావు వేమూరి అంజనేయశర్మ, చిలకమర్తి నారాయణరావు ఏ కాళేశ్వరరావు ప్రసాదరావు బేడి వెంకటాచలపతిరావు గొల్లపూడి సీతారామశాస్త్రిగార్లు ఇంకా అనేకమంది ప్రముఖులు శ్రీ వెంకటప్పయ్య పంతులుగారి జీవితాన్ని గురించి ఉపన్యసించారు

ఉదయం కల్లచెరువు కట్టవద్ద అనేకమంది మంది ధర్మోదకాలు వదిలారు సాయంత్రం జరిగిన సభలో క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు

యావద్భారతదేశమునకును ముఖ్యముగా ఆంధ్రప్రాంతమునకును దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారు చేసిన అపారమయిన సేవకు ఈ సభవారు తమ హృదయపూర్వక కృతజ్ఞతను తెల్లచేయుచున్నారు ఆయన కుటుంబమునకు తమ సానుభూతిని తెలుపుచున్నారు

దేశభక్త పేరిట యావద్భారత స్మారకనిధిని పెద్ద పదిలక్షల రూపాయలను వసూలుచేయవలయునని కాంగ్రెసు హైకమాండువారికి ఈ సభవారు విజ్ఞప్తి చేయుచున్నారు. భారతీయులందరు ఈనిధికి తమ శక్తికొలది విరాళములను పంపవలెనని ఈ సభవారు కోర్చరించుచున్నారు

దేశభక్తుల అత్యంతప్రియతరమైన ఆంధ్రరాష్ట్రమును ఆయన పుట్టిన దినమగు విరోధినామ సంవత్సర మాఘ బహుళ సప్తమినాడు అనగా 1950 వ సంవత్సరం ఫిబ్రవరి 8 వ తేదీలోగా స్థాపింపవలయునని ఈ సభవారు కేంద్రప్రభుత్వమును కోరుచున్నారు

ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు కృషి సల్పుటకై ప్రయత్నములుచేయుట అవసరమని ఈ సభవారు తలంచి కనీసము 10 000 మంది ఆంధ్రులు తమ దాని సంపాదనకు దీక్షగొనవలెనని ఈసభవారు ఆంధ్రులను హెచ్చరించుచున్నారు

యలమంచిలిలో: 19 వ తేదీన శ్రీ మారిశెట్టి సత్యానారాయణుగారి అధ్యక్షతను జరిగిన యలమంచిలి పంచాయితి బోర్డు సమావేశమునందు దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి మరణానికి సంతాపం ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానం చేశారు ఆయన ఆత్మకు శాంతిని ప్రసాదించవలసిందని కోరుతూ భగవంతుని ప్రార్థించారు

రాజమండ్రిలో దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి అస్థినిక్షేపం పావనగౌతమీ జలాలలో 28 వ తేదీ ఉదయం కోటిలింగాలవద్ద జరిగింది— విజయవాడ వాస్తవ్యులు శ్రీ వేదాంతం కంఠశాస్త్రిగారు అస్థికలను గుంటూరునుంచి ఇక్కడకు ఉదయం ప్యాసింజరులో తీసుకొనివచ్చారు అస్థికపాత్రను పుష్పంలో అలంకరించి ఊరేగింపుతో రాజమండ్రినుంచి కోటిలింగాల రేవునకు తీసుకొనిపోయారు పట్టణ యువజన కాంగ్రెస్ వలంటీర్లు జీవకారుణ్య సంఘంవారు ఇంకా పురప్రముఖులు పెక్కుమంది ఊరేగింపులో పాల్గొన్నారు శ్రీ వేదాంతం కంఠశాస్త్రిగారు ఆ అస్థికలను పుణ్యగోదావరిలో కలిపారు ఈకార్యభారమంతా ఇచ్చట మునిసిపల్ చైర్మన్ డాక్టర్ ఏ బి నాగేశ్వరరావుగారు వహించారు

పార్వతీపురంలో రాష్ట్రీ కాంగ్రెసు అధ్యక్షులవారి ఆదేశానుసారం 24 వ తేదీని "దేశభక్త" కొండ వెంకటప్పయ్య పంతులుగారి దశాహం పార్వతీపుర పట్టణ కాంగ్రెసు యాజమాన్యాన జరిగింది ఉదయం దేవాలయంలో పూజలు ప్రార్థనలు సాయంత్రం బోర్డు హైస్కూలులో బహిరంగ సమావేశము జరిగినవి దేశభక్తుని జీవిత విశేషాలను ఆయన చిరకాల వాంఛ అయిన ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గురించి వక్తలు ఉపన్యసించారు

సిరసనంబేడులో చిత్తూరుజిల్లా సిరసనంబేడు గ్రామంలో శ్రీ యడవర్తి నారాయణరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన సమావేశంలో దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి ఆత్మకు శాంతి ప్రసాదించవలసిందిగా కోరుతూ తీర్మానంచేశారు శ్రీ గుడ్డేటి వీరసుబ్రహ్మణ్యం దేశభక్తుని జీవితవిశేషాలను గురించి ప్రసంగించారు

పెద్దాపురంలో పెద్దాపురం చెరుకుసంఘదారుల సహకారసంఘ కార్యవర్గంవారు 21 వ తేదీన సమావేశమై శ్రీ సారా రామచంద్రరావుగారి అధ్యక్షతన సమావేశమై దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి నిర్యాణం సందర్భంలో శ్రీ వారి ఆత్మకు శాంతిని కలిగించుటకు పరమేశ్వరుని ప్రార్థిస్తూ వారి కుటుంబమునకు సానుభూతి తెలియజేస్తూ తీర్మానించారు

22 వ తేదీని పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్‌వారు సమావేశమై దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి అస్తమయానికి సంతాపం ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానం చేశారు

యలమంచిలిలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు ఆచార్య యన్ జి రంగాగారి ఆదేశానుసారం 24 వ తేదీ ఉదయం 8 గంటలకు యలమంచిలి బోర్డు హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు స్కూలు ఆవరణలో సమావేశమై దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి దశాహ సందర్భంలో ప్రార్థనలు చేశారు శ్రీ అప్పల్ల వీరభద్రంగారు పంతులుగారి జీవిత విశేషాలనుగురించి ప్రసంగించిన పిమ్మట దేశభక్తునికి ఆత్మకు శాంతి భగవంతుడు దొసగుగాక యని ప్రార్థించారు

తిరుపతిలో 24 వ తేదీ రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి విజ్ఞప్తి మేరకు తిరుపతిలో దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి "దశాహం" జరుపబడింది ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో శ్రీ మూరంపూడి శ్రీ హరిరావుగారు ప్రసంగిస్తూ దేశభక్తుని సేవను కొనియాడారు శ్రీ కొండ వెంకటప్పయ్యగారి ఆత్మశాంతికి సభలోనివారు ఒకనిమిషం నిశ్శబ్దంగా ప్రార్థనచేశారు తరువాత సంతాపతీర్మానం చేశారు

ఖర్గపూర్ యువజనసంఘం సంతాపం

ఖర్గపూర్ ఆగస్టు 24—

20 వ తేదీ సాయంత్రం ఆంధ్రయువజన సంఘంవారు ఖర్గపూర్ పాఠశాలలో డాక్టర్ కారం చేటి సత్యనారాయణగారి అధ్యక్షతను సమావేశమై క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు

"దేశభక్త శ్రీకొండ వెంకటప్పయ్య పంతులుగారు ఆగస్టు 15 వ తేదీని తమ భౌతిక దేహమును విడనాడి, స్వర్గధామమలంకరించిరని తెలసి ఈ సభవారు తమ సంతాపమును తెలియజేయుచు పరమేశ్వరుడు వారిఆత్మకు శాంతి నొసంగుగాక యని ప్రార్థించుచున్నారు"

"దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి స్మారకచిహ్నంగావారి చిత్రపటమును శ్రీ కె వి సుబ్బయ్యపంతులుగారిచే ఆవిష్కరించి ఆంధ్రపాఠశాల నలంకరింపవలెను"

పిమ్మట అధ్యక్షులు శ్రీ సత్యనారాయణగారు దేశభక్తుని జీవిత విశేషాలను తెలియజేస్తూ ప్రసంగించారు

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి జోహార్లు

నెల్లూరు ఆగస్టు 28—

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి అస్తమయాన్ని గురించి దిగువ ప్రకటన చేస్తున్నారు:

"దేశభక్త కొండ వెంకటప్పయ్యగారు ఆదివాసుల శ్రేయస్సును అభిలషించువారిలో ప్రముఖులు జీవితం తుదివరకు స్వార్థరహితమైన ప్రజాసేవయందే నిమగ్నులై ప్రాణములు విడిచిన



మీ పసి బిడ్డకు ఆయురభివృద్ధి కలిగించండి

పిల్లల లివర్ స్ప్లీను వ్యాధులంతు వ్యాధులుమరి కుదురుట కష్టము అని నిరూపితమైన అవసరంలోకూడ కుదురుతుంలో కే తెల్పిక గత్నమై జమ్మివారి లివర్ క్యూర్ మాత్రమే. అది వైద్యం సంపూర్ణ నమ్మకము పొందియున్నది.

జమ్మివారి లివర్ క్యూర్

కాలేయ లివర్ స్ప్లీను వ్యాధి నివారణకు అగర్విశ్యాతమైనది.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

మైలాపూరు మద్రాసు (ఫోన్ నం 8139)

పాంప్‌ఫార్టు రోడ్డు బొంబాయి 4 (ఫోన్ నం 41593)

ఈ బ్రాంచిలు: లక్నో బెంగుళూరు తిరుచునాపల్లి

L 837 Telugu

తెలుగునాడు

సత్తెనపల్లి

ఈ యల్ టి డి కంపెనీ బ్రాంచిమేనేజర్ శ్రీ ఏ వి కృష్ణయ్య పంతులుగారు ఇచటనుంచి కొవ్వూరు బ్రాంచికి బదిలీచెయ్యబడ్డ సందర్భంలో ఆయన గౌరవార్థం ఇచటి ప్రముఖ లోకుల్లాస సంఘం 21 వ తేదీ సాయంత్రం అల్పాహార విందుచేశారు స్థానిక అధికార అనధికారులందరు విందుకు హాజరైనారు శ్రీ కృష్ణయ్యపంతులుగారు ఈ గ్రామవాస్తవ్యులకు చిరపరిచితులై అనేక సంస్థలకు నిరాటంకముగా ఇచట బాధ్యతాకాలంలోనే సంకల్పించిన విషయం ఆయనచేసిన సహాయం ముఖ్యంగా గ్రామ ప్రజలేగాక కాలూకా ప్రజలు గూడ మరువజాలరని ఇచటి వ్యాపారస్థులు రైతులు వారి సహాయంవల్ల విశేషంగా అనుభవం సంపాదించారని వారి ఆందరునాయకులు ఇచట నెలకొల్పబోవుచున్న విద్యాసంస్థల ప్రజానంస్థల స్థాపకులు వారి బదిలీకారణంగా చాలా నిరుత్సాహపడుచున్నారని సభలో అనేకమంది మాటాడారు హరికథాకాలక్షేపముతో కార్యక్రమము ముగిసింది శ్రీ కృష్ణయ్యగారు ఇచటనుండి గాంధీజీ పేరిట బాలుర వసతిగృహానికివెళ్ళి వారిగృహనిర్మాణానికి కొంతసహాయం తప్పకచేస్తానన్నారు

గుంటూరు

గుంటూరులో రేషనింగ్ అమలు జరపడాన్ని ప్రస్తుతానికి వాయిదావేస్తూ ప్రభుత్వం ఉత్తరువు లను జారీచేసిన సందర్భంలో జిల్లాకలెక్టర్ శ్రీ టి ప్రభాకరరావు నాయుడుగారు 19 వ తేదీని రేషనింగ్ ఉద్యోగులను సమావేశపరచి బియ్యం యితర ఆహార పదార్థాలను ప్రజలందరికి సక్రమంగా పంపకం చెయ్యడం విషయమై తర్కించారు బియ్యం డిపోలలోని బియ్య పరుకులను శ్రద్ధగా తనిఖీ చేస్తుండ వలసిందని ప్రజలతో మర్యాదగా వ్యవహరించ వలసిందని ఆయన వారికి సూచించారు

మదనపల్లి

రాయలసీమ దివ్యజ్ఞాన సమాజం 48 వ వార్షిక సమావేశం 20 21 వ తేదీలలో నిచెంట జరిగాయి. 20 వ తేదీన శ్రీ సోమంచి లింగయ్యగారి అధ్యక్షతన సభలో శ్రీ సోమంచి లింగయ్యగారి అధ్యక్షతన జరిగింది ఉదయం ధారక సమాజపూజ జరిగింది శ్రీ లింగయ్యగారి పూజా విధానాన్ని గురించి ప్రసంగించారు శ్రీ సి ఎస్ శంకరరావుగారు సనాతన వర్షంలో దివ్యజ్ఞాన సమాజంచేసిన సేవను వివరిస్తూ మాట్లాడారు శ్రీ రావుబహదూర్ మన్నెం సంకర్రామయ్యగారు "శాంతిలో యుద్ధం" అనే విషయాన్ని గురించి ముచ్చటించారు సమావేశానికి బళ్ళారి అనంతపురం కడప కర్నూలు చిత్తూరు కడకర ప్రాంతాలనుంచి దాదాపు 50 మందికిపైగా ప్రతినిధులు హాజరైనారు శ్రీ యు ఆర్ రంగనాథం మొదలియార్ కూడా ఉపన్యసించారు పిమ్మట ప్రొ జి యన్ సుబ్రహ్మణ్యంగారి అభినందనలతో సభ ముగిసింది

రాజమండ్రి

ఆగస్టు 21 వ తేదీ మధ్యాహ్నం కృష్ణరావు పేట యువజన కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభోత్సవం రాయపూడి రామకృష్ణరావుగారు జరిపారు జాతీయ జెండాను పాలాటి అప్పారావుగారు ఎగురవేశారు వర్కర్స్ సమావేశంలో వి వెన్నాపిరావుగారిని అధ్యక్షులుగాను కానూరి సోమన్నగారిని కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు సాయంకాలం ఊరేగింపు జరిగింది తరువాత శ్రీ గొర్విడి లింగరాజుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది మునిసిపల్ చైర్మన్ శ్రీ నాగేశ్వరరావుగారు ఉపన్యసించారు మట్నూరి సోమసుందరం, లంకరాముడుగార్లు మున్నగువారు ఉపన్యసించారు శ్రీ పాలాటి అప్పారావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది

కేసరీ పిండిపై నిషేధం

284 బస్తాల జప్తు

ఒంగోలు, ఆగస్టు 28—

స్థానిక హెల్త్ ఆఫీసర్ శ్రీ టి లక్ష్మణాచార్యులుగారు ఈ నెల 18 వ తేదీన నల్లమల్లి వెంకట సుబ్బారావుగారివద్ద 24 బస్తాల కేసరి పిండిని స్వాధీనం చేసుకొన్నారు ఒంగోలు రైల్వే గిడ్డంగిలోవున్న 210 బస్తాల కేసరి పిండిని కూడా స్వాధీనం చేసుకొని నిన్న సాయంకాలం మేజిస్ట్రేటు కోర్టుకు బండ్లమీద చేర్చారు ఈ సరకు ఖరీదు 12 000 రూపాయలని అంచనా వెయ్యబడింది

ఒంగోలు మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ 22 వ తేదీని ఒంగోలు మేజిస్ట్రేటు కోర్టులో పువ్వాడ కృష్ణస్వామి అండ్ సన్సువారిమీదను నల్లమల్లి వెంకట సుబ్బారావుగారి మీదను మద్రాసు పబ్లిక్ హెల్త్ చట్టం (108—1 బి) క్రింద చార్జిషీట్లు దాఖలుచేశారు

ఒంగోలులో "ఇండియన్ లాంగ్ ఫ్లోర్" అనే పేరుతో కేసరి కాల్ ను అమ్ముతున్నట్లు తెలుస్తున్నదని కేసరిపిండిని మద్రాసు ప్రభుత్వం వారు ప్రజారోగ్యానికి హానికలిగిస్తుందని నిషేధిస్తుందని ఈ పిండి ప్రజలు వాడకూడదని హెల్త్ ఆఫీసర్ కరపత్రంద్వారా తెలియజేశారు

ఈ మహనీయునివంటి త్యాగమూర్తులు మళ్ళ ఆంధ్రులలో పుడతారు లేరు

"గత జూలై 8 వ తేదీన గుంటూరులో జరిగిన ఆంధ్రరాష్ట్ర ఆదివాసి సమావేశంలో విస్మరింపరాని దేశభక్తుడైన శ్రీ పంతులుగారినే రాష్ట్ర ఆదివాసి సంఘానికి ప్రథమ అధ్యక్షులుగా ఎన్నుకున్నాము ఏందుమీరికూడా ఆయన ఆదివాసి సమస్యలలో ఎంతో శ్రద్ధవహించి వారి శ్రేయస్సుకై పాటుపడ్డారు

"నేను కడసారి సందర్శించిన జూలై 8 వ తేదీన గుంటూరు తాలూకాను వసులు నుంచి వర్తకులు నిరిపివేసిన విషయం ఆయనను హెచ్చుగ ఆందోళన పరచింది నన్ను ఈ విషయంలో కలుగజేసుకోవలసిందిగా కోరుతూ పూనుగ్రుచ్చినట్లు ఆ వ్యవహార వివరాలను నాతో చెప్పసాగారు ఇటువంటి పవిత్రమైన వ్యక్తి మరొకరు ఆంధ్రులకు లభించుటకు చాలాకాలము పట్టగలదు

"భారతీయ ఆదివాసి సేవకసంఘం తరపున ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాను"

దేశభక్తుని రచనల ప్రచురణ సన్నాహం

గుంటూరు ఆగస్టు 26—

మొన్న మధ్యాహ్నం 3 గంటలకు స్వర్గీయ దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి భవనంలో శ్రీ సీతారాంగారి అధ్యక్షతన ఆంధ్రరాష్ట్ర వాంఛీ ప్రచారసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం జరిగింది దేశభక్తుని స్థానమున శ్రీ ఉంగుటూరి ప్రకాశంపంతులుగారు అధ్యక్షులుగ ఎన్నుకొనబడ్డారు శ్రీ వెంకటప్పయ్య పంతులుగారి ఆత్మకు పరమాత్మురు శాంతిని ప్రసాదించుగాక యని తీర్మానం చేశారు

దేశభక్తుని తైల చిత్రము తయారుచేయించి సంఘ కార్యాలయమున నివ్వ అంగీకరించిన శ్రీ యెర్నేని లక్ష్మీనారాయణ చౌదరిగారికి ధన్యవాదము అర్పించి దేశభక్తుని రచన అన్నింటిని సంఘంతరపున ప్రచురించడానికి తీర్మానించారు ఇందులకు అంగీకరించిన శ్రీ పంతులుగారి కుమార్తెలు శ్రీమతి లింగంకుంట బుచ్చి లక్ష్మమ్మ శ్రీ కొండ పార్వతీదేవిగార్లకు ధన్యవాదము లర్పింపబడినవి

(1) స్వీయ చరిత్రము (2) సృష్టి విచారము (3) ఆత్మ విచారము (4) ఆంగ్ల పంచప్రకృతి ఆంధ్ర వివరణము (5) శ్రీ వెంకటేశ్వర సేవా సంపలహరి (6) డచ్చి రపబ్లిక్ (అనువాదము) 7 (పేరు పెట్టని) రచనలను దేశభక్తుడు రచించారు ఇవి అన్నీ అచ్చువడవలసివున్నవి.

నూనెపరిశ్రమల పరిశోధన సంస్థ

అనంతపురంలో శంకుస్థాపన

(మన విలేకరి)

అనంతపురం ఆగస్టు 28—

నూనెపరిశ్రమల పరిశోధన కేంద్ర నిర్మాణానికి అనంతపురంలో నేటి సాయంకాలం మద్రాసు ప్రభుత్వం రెవిన్యూశాఖ మంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు శంకుస్థాపన చేశారు ఈ సభకు పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ సి పెరుమాళ్‌స్వామి రెడ్డిగారు అధ్యక్షత వహించారు

అక్కడ సమావేశమైన సభ్యులను ఉద్దేశిస్తూ రెవిన్యూమంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు ఈ పరిశోధన సంస్థవలన రాష్ట్రప్రజలు తగు లాభాన్ని పొందగలరని ఆశిస్తున్నామన్నారు ఆర్థిక పురోభివృద్ధికి పారిశ్రామిక అభ్యుదయానికి ఇలాంటి సంస్థలు ఎక్కువగా స్థాపింప బడాలని కూడా ఆయన తన ఉపన్యాసంలో పేర్కొన్నారు

అనంతపురంలో స్థాపింపబడుతున్న ఈ కేంద్రంలో చెన్నరాష్ట్రం విద్యార్థులకే గాకుండా ఇతర రాష్ట్రాల సంస్థాగాల అభ్యర్థులకు కూడా తర్ఫీదు ఇవ్వబడుతుందని తెలియజేస్తూ దేశంలో ని నూనె పరిశ్రమ లన్నింటికి ఈ సంస్థ తోడ్పడేట్లుగా చేయడంలో పారిశ్రామిక వేత్తలందరూ తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు

భూమి తగాదా సందర్భంలో కొట్లాట

ఇద్దరికి ప్రమాదకరంగా గాయాలు

(మన విలేకరి)

నిడుబ్రోలు ఆగస్టు 26—

ఇచ్చటికి మూడుమైళ్ళ దూరంలోవున్న ఆరెమండ గ్రామంలో భూసంబంధమైన తగాదావచ్చిన సందర్భంలో చెన్నుపాటి వెంకయ్య, మరిశెట్టి వీరయ్య అనే ఇద్దరిని ఆ గ్రామస్థులు 1 వ తేదీ మిట్ట మధ్యాహ్నం పొలంచారట గాయపడ్డవారు ఆసుపత్రిలో చేర్చబడ్డారు వీరిద్దరి తలమీద,వంటి మీద ఐదిపెరోట్లు గొడ్డలి దెబ్బలు వున్నవి

వీరిద్దరి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదని వారు స్వప్రహరా లేనందున వీరివద్దనుంచి వాఙ్మూలములు తీసుకొనుటకు అవకాశంలేదని తెలుస్తున్నది కాగా కొండాపూడి కాంతారామయ్య పున్నయ్య అక్కా నరసయ్య, విజేవరపుఅనేవారికి గాయాలు తగిలినవి వీరు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ సందర్భంలో మనుషులు పున్నయ్య తిక్కిశెట్టి వెంకట రత్తయ్య మరి కొంతమందిమీద పొమ్మారు పోలీసువారు కేసు రిజిష్టరుచేసినట్లు యింకా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది

ఆకుమళ్ళకు ఎలుకలపీడ

నివారించడానికి గుంటూరు జిల్లారైతులు అనుసరించిన విధానం

గుంటూరు ఆగస్టు 21—

వరి ఆకుమళ్ళకు ఎలుకలపీడ నివారించడాన్ని గురించి గుంటూరుజిల్లాలోని రైతులు చాలా ఆందోళన చెందారు మద్రాసు వ్యవసాయ శాఖవారు వెంటనే ఈ అంశాని కనిపెట్టి జింక్ ఫాస్ఫయిడ్ అనేమందు అన్నంలోకలిపి ఎలుక లకు ఎరపెట్టమని ఊరూరా ప్రచారము సాగించి మందు పంచిపెట్టారు ఈ మందువల్ల కోటాను కోట్లు ఎలుకలు చచ్చిపోయినవి

తర్వాత అన్నానికిబదులు వరి పెసర ఉలవలు ఉపయోగించి రైతులు వాటి ప్రయోగంలో మంచి గ్రామాలకు నూనెలో వేయించి ఉల్లిపాయ ముక్కలతో ఎండుచేపముక్కలతో రొయ్యపొట్టు అన్నంలో మందుతోపాటు కలపడంవల్ల యింకా అనేక ఎలుకలు తినడం కనిపించింది.

ఆంధ్రకేసరి జన్మదినోత్సవం

బందరులో 24 వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఆంధ్రకేసరి పత్రిక కార్యాలయం నుంచి శ్రీ ప్రకాశంపంతులుగారి చిత్రపటాన్ని జాతీయ నినాదములతో పట్టణములోని వీధులలో పూరేగించారు శ్రీ బొప్పన కోటయ్య చౌదరిగారు టౌన్‌హాలు ఆవరణముందర పతాకోత్సవం జరిపారు

పురమందిరంలో శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది శ్రీయుతుల పెనుమర్తి లక్ష్మీనరిశాస్త్రి ("ఆంధ్రకేసరి సంపాదకులు) వావిలాల అప్పయ్యశాస్త్రి దుల్లా శారదాదేవి వలివేటి సూర్యకుమారయ్య విన్న కోట ఉదయభానురాజు (వకీలు) డాక్టర్ పి ఎస్ చలపతిరావు తోగి వెంకటప్పయ్య తిరువీధి రమణయ్య కొడాలి అంజనేయులు మల్లిమడుగుల కోదండ రామస్వామిగార్లు ప్రకాశం పంతులుగారి దేశసేవను గురించి ఉపన్యసించారు

"ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి 78 వ జన్మదినోత్సవ సందర్భమున బందరుపౌరులు అభినందనములు అర్పించుచూ వారికి సర్వేశ్వరుడు సంపూర్ణ ఆయుర్దాయ మొసంగి జాతీయ అంతర్జాతీయ ప్రాముఖ్యత ప్రసాదించవలెనని ప్రార్థించుచూ వారి కృషి ఫలితంగా త్వరలో ఆంధ్రరాష్ట్రం అవతరణ జరుగునని ఆశించుచున్నారు" అనే తీర్మానం చేశారు

రాజమండ్రిలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి 78 వ జన్మదినోత్సవ సందర్భంలో యిచ్చట సుబ్రహ్మణ్య మైదానంలో పట్టణ యువజన కాంగ్రెస్ సంఘ యాజమాన్యాన బహిరంగసభ జరిగింది శ్రీ గొర్విడి లింగరాజుగారు సభకు అధ్యక్షత వహించారు శ్రీయుతులు మట్నూరి సోమసుందరం పునులూరి కోదండ రామయ్య పైడిమర్రి సత్యనారాయణగార్లు ఉపన్యసిస్తూ పంతులుగారు ఆంధ్రదేశానికి ఏకైక నాయకుడనీ, స్వాతంత్ర్యపోరాటంలో మహాత్యాగి అని చెప్పారు ఆయన ఆయురారోగ్యం నిమిత్తం సర్వేశ్వరుని ప్రార్థించారు కాలోచిత పయోజన కోటంగురుకోరైనా నిజమైన ప్రజా ప్రభుత్వం స్థాపించుటకు తగు కృషి సల్పుటకు మరణాంతం పంతులుగారికి తోడ్పడవలసిందిగా అధ్యక్షుడు ఉద్బోధించారు

హిందూపురంలో 23 వ తేదీన శివానందాశ్రమ సారస్వత సంఘంవారిచే శ్రీ ప్రకాశం పంతులుగారి 78 వ జన్మదినోత్సవం జరుపబడింది సేవామందిర పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ వి రాజగోపాల శాస్త్రిగారి అధ్యక్షతను సాయంకాలము 4 గంటలకు సభ జరిగింది పంతులుగారి జీవితాగమములను జీవితమును గూర్చి పలువురు ఉపన్యసించిరి తర్వాత శ్రీవారికి ఆయురారోగ్యములనిచ్చి దేశసేవచేయు అధిక శక్తినొసంగ దేవుని ప్రార్థించారు

పాతపట్నం తాలూకాలో శిస్తు తగ్గింపు

రెవిన్యూబోర్డు సభ్యునివద్దకు రాయబారం

మద్రాసు ఆగస్టు 26—

ఇటీవల పాతపట్నం రైతుల తరపున శ్రీయుతులు గేదెల చంద్రయ్య, తాతయ్యను ఊటలాపు లక్ష్మణదాసు బోయిన అప్పలస్వామి నెంది కూర్మన్నగార్లు పాతపట్నం తాలూకాలో శిస్తు తగ్గింపువిధానం విషయమై జరిగిన అన్యాయాన్ని గురించిఅప్పీలు పిటీషన్ను రెవిన్యూ బోర్డు సభ్యుడు హెచ్‌మాడీ మెదట దాఖలుచేశారు వారు రైతులకు జరిగిన అన్యాయాలను హెచ్‌మాడీకి వివరించారు

హెచ్‌మాడీ వారు చెప్పినదంతా సావకాశంగావిని అందుకు పంబంధించిన రికార్డులు తెప్పించి చూస్తానని అవసరమైతే పాతపట్నం తాలూకాకువచ్చి స్వయంగా తెలుసుకుంటానని రైతులు ఎట్టిఆందోళన చెందనవసరం లేదనీ తెలియజేశారు తాలూకాలోని 90 ఈనాం గ్రామాలకు జరిగిన అన్యాయమునుగురించి కూడా పూర్తివిచారణ చేస్తానని మాట యిచ్చారు

కొందరు డిటెన్యూల విడుదలకు ఉత్తరువు

మద్రాసు ఆగస్టు 28—

మద్రాసు ప్రజాశాంతి రక్షణ చట్టం (1947) కింద డిటెన్షన్‌లో వుంచబడిన క్రింది కమ్యూనిస్టులను విడుదల చెయ్యవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది:

శ్రీ మోటూరు వీరాస్వామి కడిరి జిల్లా వడమొదల అప్పల నరసయ్యగారలు (విశాఖజిల్లా) శ్రీ పటవాజమొదలి (ఉత్తర ఆర్కాడ్) శ్రీ కోల నరసింహారావు (చిత్తూరుజిల్లా)

రేపల్లెతాలూకాలో ఆహార సంఘం నియామకం

రేపల్లె ఆగస్టు 28—

రేపల్లెతాలూకా ఆహార సంఘానికి మెంబర్లుగా పెరుగుపేరు శ్రీయుతులు చుక్కా ఆదెయ్య వేమూరు నారయ్య, నాగెళ్ళ శివరామకృష్ణయ్య కొల్లూరు పాలంపూర్తి సీతారామ యోగిని యాల్లగడ్డ వెంకట సుబ్బయ్యగార్లు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు

బాలిరెడ్డిగ్రామంలో పోస్టాఫీసు

బాలిరెడ్డిపాలెం ఆగస్టు 24—

గూడూరు తాలూకా బాలిరెడ్డిపాలెం గ్రామంలో జూలై 23 వ తేదీన నూతనంగా పోస్టాఫీసును పెంచి బాలిరెడ్డిపాలెం బుర్లావారిపాలెం మొలగమూరు అన్నంపాలెం గంగనపాలెం పుచ్చలపల్లి వాలమేరు వాంమేడు కొత్తపాలెం గ్రామాలను ఈ పోస్టుక్రింద చేర్చారు.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు ఆగస్టు 29—

అమ్మకం వస్తు	రూ	అ	పై
సవరం చిల్లరధర	75	8	0
స్టాండర్డు బంగారం	114	8	0
మూపా బంగారం	112	8	0
వెండి వందతులాలు	168	0	0
వెండి తులం	1	11	6

వేరుశెనగ గింజలు

(661 పౌనులు) పెనిన్ సరకు

బజారు ధర	186 0 0	186 0 0
వేరుశెనగనూనె బజారు ధర		
బజారు ధర	393 0 0	
(గ్యారంటి)	400 0 0	

ఆముదం

రుస్తుం"తిరు"		
(600 పౌన్లు) రాబడ	800 0-0	886-0-0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	స్టాకులేదు	
వాల్తేరు (2 అందరు)	స్టాకులేదు	
చిల్లర ధర) వీపె 1-3	1-9-0	1 10 0
బోరా (తెలుపు) (25 పౌనులు)	12-0 0	
సుగర్ (క్యాండీ)	15 0-0	
ఫ్లవర్ సుగర్ (క్యాడీ)	16-0 0	
కాన్‌పూర్ (2 అందరు)	106 0-0	108-0-0
శివానగర్ (2 అందరు)	19 0 0	

1949 విరోధినామ సంవత్సర భాద్రపద శుద్ధ సప్తమి మంగళవారం ఆగస్టు 30-వ తేదీ

సప్తమి పగలు 1 2 గంటలవరకు

అనూరాధ నక్షత్రం తె॥ 4 51 గంటలవరకు

వర్జ్యం: ప॥ 9 38 మొదలు 11 6 గంటలవరకు

"పులికొండ" ప్రాజెక్టు నిర్మాణం

ప్రభుత్వంవద్దకు ఒంగోలుతాలూకా ప్రజల రాయబారం

కారుమంచి ఆగస్టు 23—

గుంటూరుజిల్లా ఒంగోలుతాలూకా కారుమంచి గ్రామ కాపురస్థులు శ్రీ కంజుల వెంకట సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై పులికొండ ప్రాజెక్టును నిర్మించవలసిందిగా తీర్మానించారు ఈ విషయమై ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్ళడానికి శ్రీయుతులు కాకుమాను వెంకట సుబ్బారెడ్డి కందికొల్ల సుబ్రహ్మణ్యం కంజుల వెంకటశేషారెడ్డి మల్లవరపు రామిరెడ్డి వల్లంరెడ్డి బాలారెడ్డి కంజుల వెంకటసుబ్బారెడ్డి తోకల వెంకటాద్రిగార్లతో ఒక కమిటీ నియమింపబడింది

నిడమలూరు గ్రామస్థులు శ్రీ కాకుమాను శ్రీరాములుగారి అధ్యక్షతను సమావేశమై పులికొండ ప్రాజెక్టును నిర్మింపవలసిందని ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానించారు గ్రామస్థులతరపున ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్ళడానికి 15 మంది సభ్యులతో ఒక కమిటీ నియమింపబడింది

పొందూరు రావిపాడు గ్రామాలలోకూడా ప్రాజెక్టును నిర్మించవలసిందిగా అభ్యర్థిస్తూ సభలు చేసి ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్ళడానికి కమిటీలో నియమించారు.

పోలీసు లారీ ప్రమాదం

జమేదార్ మరణం

పలువురు కానిస్టేబుల్స్‌కు తీవ్రంగా గాయాలు

రాజమండ్రి ఆగస్టు 25—

ఈ నెల 23 వ తేదీ ఉదయం కమ్యూనిస్టులను వ్యాపోదం నిమిత్తం వెళ్లి తిరిగి కాకినాడకు వస్తున్న పోలీసు సిబ్బందిగలఒకలారీ రామచంద్రపురం తాలూకాలోని పెద బ్రహ్మదేవం అనే గ్రామంవద్ద బోల్తాపడ్డది

ఈ సందర్భంలో బాష్పవాయు ప్రయోగంలో ప్రవీణుడనిపేరు పొందిన జమేదార్ వీరవెంకన్న చనిపోయినారు స్పెషల్‌బ్రాంచి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి గోవిందరాజులు నాయుడుగారికి మెడమధుజంలోని ఎముకవిరిగి ప్రమాదమైన గాయం తగిలింది మరికొందరు రిజర్వు పోలీసు కానిస్టేబిల్స్‌కు తీవ్రమైన గాయాలు తగిలినవి

రేషనింగ్‌కు పెద్దాపురం పౌరుల ప్రాతికూల్యం

పెద్దాపురం ఆగస్టు 24—

పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు ఈనెల 22 వ తేదీని సమావేశమై ఈప్రాంతంలో రేషనింగ్‌ను అమలు జరిపితే పేదప్రజలకు చాలా యిబ్బంది కలుగగలదని అందుచేత పెద్దాపురం మునిసిపల్ పరిహద్దులలో రేషనింగ్‌ను అమలుజరపవద్దని ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు

పెద్దాపురం పౌరులు స్థానిక సంస్థలవారు ఈ ప్రాంతంలో ధాన్య సేకరణను గురించి ప్రభుత్వానికి తెలియజేసిన లెక్కలు వివరాలు సరియైనవి కాదని అలెక్కలను ఆధారంచేసుకొని ఈ ప్రాంతంలో రేషనింగ్‌ను అమలు జరపడం యుక్తంకాదనీ తాలూకా వ్యవసాయ శాఖవారివద్ద ఉన్న లెక్కల వివరాలు సరియైనవనీ నిష్పాక్షికంగా యిక్కడి ఆహార పరిస్థితిని గురించిన లెక్కలు విషయమై విచారణ జరిపి చలించవనీ రేషనింగ్‌ను యిక్కడ అమలు జరపవద్దనీ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ మెమోరాండంలో సమర్పించారు

స్వదేశీగోల్డు కవరింగు నగలు

10 సం॥ గ్యారంటీ



రంగులో మార్పుచెందిన వస్తువు తీసుకొని క్రొత్తవస్తువులు మరలా ఇవ్వబడును

800 ఆభరణముల కేటలాగు పుచితము

ప్రతి పట్టణమందు స్టాకిస్టులు కావలెను

స్వదేశీ గోల్డు కవరింగు వర్క్సు.

పోస్టుబాక్సు నెం 1

చిలకలపూడి పోస్టు కృష్ణాజిల్లా

రైఫిల్ గుండా? నిమ్మ తొనలా?

మీకు నచ్చినవాటిని ఏరుకొనండి మరి ఇతర రకములను కూడా చూడండి మా సరకు అతి శుభ్రమైనదని, శ్రేష్ఠమైనదని మీ రుచియే చెప్పగలదు.

దేశమంతా ఆదరించబడిన

సావరిన్ స్వీట్సు

కె సి పి కన్‌ఫెక్షనరీ, (మద్రాసు) లిమిటెడ్ మద్రాసు 24

"స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు"

[1949 మే 1 నుంచి ధరల తగ్గింపు]

గ్యారంటీయైన మేలురకం ఎల్లప్పుడూ తళతళలాడుతూ వుంటవి

ఆకర్షణీయమైన అనేకరకముల పాత్రకు తగ్గ తూకం, సరసమైన ధర

I.M.M.C MADRAS

మాన్యుఫాక్చరర్స్ షో రూముకు ఒకసారి రండి.

ఇండియన్ మెటల్ & మెటలర్జికల్ కార్పొరేషన్

(1) 498 మింట్ స్ట్రీట్ మద్రాసు 3

(2) 22/572 బిగ్‌బజార్‌స్ట్రీట్ కోయంబత్తూరు

(3) నెం 169/1429 30 మెయిన్‌రోడ్ రథం వద్ద శివపేట సేలం

(4) (శ్రీ అగస్త్య ఏజెన్సీ) 67 సౌత్ కార్ స్ట్రీట్ చిదంబరం

(5) ఇండస్ట్రియల్ సర్వీసెస్ 12 ఏ మీనాక్షి కోయిల్‌స్ట్రీట్ (ఈస్ట్ చిత్రా స్ట్రీట్ సౌత్ ఎక్స్టెన్‌షన్) మధుర

(6) ది కన్నడ కమ్మర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్ 61 టాంక్ బండ్ రోడ్, రామకృష్ణపురం బెంగుళూరు సిటీ

మా సరకుల అమ్మకాల రందరివద్ద తగ్గింపు ధరలకు దొరకును

కాల్గేట్ టూత్ పౌడరు



దంతములు మెరియుచు మిక్కిలి పరిశుభ్రముగా యుండును.

పెద్ద సైజును కొనుక్కొన్నచో పొదుపగును

చెన్నపురి

దక్షిణ భారతముస్లిం విద్యాసంఘంవారు మిస్టర్ జస్టిస్ బషీర్ అహమ్మద్ గౌరవార్థం శుక్రవారం నాడు రాయపేటలోని తమ కార్యాలయావరణలో విందుచేశారు

• • •

దక్షిణభారత ఉపాధ్యాయ సంఘం మాజీ అధ్యక్షుడు ఆచార్య ఎస్. ఎస్ నటేశన్ ఆదివారం ఉదయం త్యాగరాయనగర్‌లోని తన గృహంలో మరణించినారు. ఆయనవయస్సు 82 సంవత్సరాలు.

• • •

మద్రాసు వ్యవసాయ విజ్ఞానీకరణ బిల్లు రాష్ట్రపరిస్థితులకు అనుగుణంగాలేదని బిల్లును అమలుపరచడం సాధ్యంకాదని ఒకవేళ అమలు పరచినా కీడే సంభవించగలదని శనివారం గోఖలే హాలులో జరిగిన మద్రాసు వ్యవసాయ వాణిజ్య మండలి వర్షసభ సమావేశంలో శ్రీ ఎస్ ముత్తయ్యమొదలియార్ ప్రత్యేకంగా ప్రసంగించారు

• • •

ఆదివారం ఉదయం గోఖలేహాలులో బ్యాంకి ఉద్యోగుల సమావేశమై శ్రీ టి ఎస్ రామానుజం అధ్యక్షుడుగా రాష్ట్రబ్యాంకి ఉద్యోగుల ట్రేడ్ యూనియన్‌ను నెలకొల్పారు 1926 ఇండియన్ ట్రేడ్ యూనియన్ శాసనం క్రింద దీనిని రిజిస్టరు చేయడానికి అఖిల భారత బ్యాంకి పనివారల ఫెడరేషన్‌కు అనుబంధ సంస్థగా దీనిని చేర్చడానికి తీర్మానించారు

విశాఖపట్టణం కార్మిక వివాదం

ట్రిబ్యునల్ తీర్పు

మద్రాసు అగస్టు 27—

విశాఖపట్టణంలోని హిందూస్తాన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ యజమానులకు కార్మికులకు ఉత్పన్నమైన వివాదంపై విజయవాడ ట్రిబ్యునల్ తీర్పు చెబుతూ కార్మికులకు క్రిందటి సంవత్సరం జులై 15 వరకుగల ఎనిమిదవ తొమ్మిదవ తేదీలకు పూర్తి వేతనాలను మంజూరు చెయ్యాలని నిర్ణయించింది

హీరాలాల్ అనే వర్గంవారికి మూకుమ్మడిగా తిరిగి ఉద్యోగం ఇవ్వవలసిన అవసరం లేదని కూడా ప్రకటించింది. కార్మికుని ప్రవర్తన శక్తి సామర్థ్యాలను ఆధారంగా తీసుకొని యజమానులు ఇంక్రిమెంట్లు మంజూరు చేసారని అంచేత ఎవరికయినా ఇంక్రిమెంట్ ఇవ్వకపోతే వారు ఫిర్యాదు చేసుకోవలసిన పనిలేదని స్పష్టం చేసింది

ఈ తీర్పును ఉభయపక్షాలవారు ఒప్పుకొంటేనే ఒక సంవత్సరంపాటు ఈ నిర్ణయం అమలులో వుంటుంది

సామర్లకోట వివాదంపై తీర్పు

సామర్లకోటలోని జయలక్ష్మీ ఆంజనేయ యూనివర్సల్ కక్కప్ సైకిల్ వర్క్స్ యజమానులకు కార్మికులకు ఉత్పన్నమైన వివాదంపైకూడా విజయవాడ ట్రిబ్యునల్ తననిర్ణయాలను ప్రకటించింది.

నిత్యజీతగాళ్ళు కార్మికులలో మగవారికి రోజుకు 12 అణాలు స్త్రీలకు ఎనిమిది అణాలు బాలురకు ఆరణాలు కనీసవేతనంగా నిర్ణయించింది వీరందరికి నెలకు 15 రూపాయలు కరువు బత్తెం క్రింద మంజూరుచెయ్యాలని ఉత్తరువు చేసింది ఈ వేతనాలు 1948 డిసెంబర్ ఒకటవ తేదీనుండి లెక్కకట్టియివ్వాలి నిపుణులైన కార్మికులకు ఇతరులకు నెలసరి జీతాల కరువు బత్తెం క్రింద 15 రూపాయలు మంజూరుచెయ్యాలనికూడా నిర్ణయించింది చెలవు దినములలో కూడా కొన్ని నిబంధనలు చేసింది

ఉభయపక్షాలవారు ఏడాదిపాటు ఈ తీర్పును ఒప్పుకొని వుండాలి

విద్యాసంస్థల బిల్లు

సెలెక్టుకమిటీ మార్పులు

మద్రాసు అగస్టు 28—

విద్యాసంస్థల ఆస్తులస్వాధీనం బిల్లు (1948) పరిశీలనకు మద్రాసు శాసనసభలచే నియమింపబడిన సెలెక్టుకమిటీ తన కార్యక్రమాన్ని పూర్తిచేసింది. ఈ కమిటీవారు ఈ క్రిందిమార్పులు జరగాలని సూచించారని తెలుస్తున్నది

విద్యాసంస్థల మేనేజిమెంటును మొదటి దఫా ఒక సంవత్సరం అవసరమైతే మరొక ఏడాది వరకు ఈ కాలపరిమితి పొడిగింపచేయడానికి ప్రభుత్వానికి అధికారంఇవ్వాలని సూచించబడింది

అసలు బిల్లులో ఈ విషయం నిర్ధారణగా సూచితం కాలేదు మ్యానేజిమెంటు సామగ్రులు రికార్డులు భూములు వగైరా సామగ్రులన్నిటినీ ఆవాసకాల రిక్విజిషన్‌ను ప్రభుత్వం రద్దు చేసినవెంటనే స్వాధీనంచేసుకొని ఆ పాఠశాల విద్యార్థుల విద్యాభ్యాసం ముగింపచేయించడానికి అవకాశం కలిగించాలని పేర్కొనబడింది

ఈ సందర్భంలోనే కమిటీవారు మరొక సూచన చేశారు ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే విద్యాసంస్థను సమర్థతతో నిర్వహించ తగినవారు (ఏజన్సీ) వున్నప్పుడు అనంతకాలాన సామాగ్రులు పనిముట్లు వగైరాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న వినాలకే స్వాధీనం చేయవలసి వుంటుందని అసూచన సారాంశం

అసలు బిల్లులో కొద్ది మార్పులు జరిగినవిగనుక దానిని పునః ప్రచురణ చేయవలసిన అవసరంలేదని కూడా తీర్మానించడం జరిగింది

వినోదాల చట్టం సవరణబిల్లు ప్రకటన

మద్రాసు అగస్టు 28—

1888 వ సంవత్సరపు మద్రాసు వినోదాల చట్టానికి ప్రభుత్వం ఒక సవరణబిల్లును ప్రకటించింది దీనిప్రకారం మున్సిపాలిటీలలోను మేజరు పంచాయతీలలోను వైశాల్యం ఎంత వున్నప్పటికీ ఒక ఆవరణగల ప్రదేశాన్ని శకంటేని పందెము పోటీలకోసంగాని వినియోగిస్తే ముందుగా లైసెన్సు పొందవలసి వుంటుంది

1888 వినోదాల చట్టంలో ఇలా పందెంకోసం వినియోగించేస్థలం 500 చదరపు అడుగులకు తక్కువగాని వైశాల్యం వుంటేనే లైసెన్సు తీసుకోవాలి ఈ సందుచూచుకొని చాలామంది 500 చదరపు అడుగుల కంటె తక్కువ వైశాల్యంగల ప్రదేశం చూసి లైసెన్సు పొందకుండానే పందెము సాగిస్తున్నట్టు ప్రభుత్వానికి తెలిసినందున ఈ సవరణ బిల్లు ప్రకటింపబడినదని ఒకపోర్టులో విశదీకరించబడింది.

అస్సాం రాష్ట్రంలో కమ్యూనిస్టుల చర్యలు

రాజీనామాపెట్టిన కమ్యూనిస్టుపార్టీ సభ్యుని విశదీకరణ

కరింగాన్ అగస్టు 26—

అస్సాంలో కమ్యూనిస్టుల ఎత్తుగడలు తగిపోతున్నదని పార్టీనుంచి ఈ మధ్యనే రాజీనామా పెట్టిన ప్రముఖ కార్యకర్త శ్రీ కాళీ ప్రసన్నదాస్ విశదీకరించారు. ఆయన ఇంకా క్రింది విషయాలు తెలియజేశారు:

కమ్యూనిస్టు కార్యకర్తలలో నాలుగింట మూడు వంతుల మంది గ్రామాలలోనే పనిచేస్తున్నారు కామరూప్ నౌగాంగ్ గోల్పారా సిల్చార్ ప్రాంతాల రైతులలో వారికి చాలాబలం వుంది లక్ష్మీపూర్ ప్రాంతంలో తేయాకు తోటలలో కూడా వారు కొంతవరకు బలంగానే వున్నారు రైల్వే కార్మికులు కమ్యూనిస్టుల ఎత్తులను గ్రహించి వారికి రైల్వేలలో స్థానంలేకుండా బయటకు నెట్టుతున్నారు

"అస్సాంలో తెలంగాణా మార్గాన్ని అనుసరిస్తున్నది రైల్వే కార్మికులు కాదు రైతులు కొండజాతి ప్రజలు ఆ మార్గాన్ని అనుసరిస్తున్నారు మణిపూర్ సంస్థానంలోను గోల్పారా కచార్ గారో ప్రాంతాలలోను నివసించే కొండజాతి ప్రజలు వారి తీవ్రతరమైన ప్రచారం కొనసాగిస్తున్నారు

"అస్సాంలో కమ్యూనిస్టులు ఆదర్శాలతో కూడిన తీవ్ర విద్వేషప్రచారం ప్రభుత్వానికి ప్రతికూలంగా కొనసాగిస్తున్నారు పోలీసు చర్యం ద్వారా దీనిని అరికట్టడం సాధ్యంకాదు జాతీయ ప్రతివాదం ద్వారానే దీనిని నిరోధించాలి

"డిబ్రుగఢ్ తిన్‌సుకియాలలో జనవరిలో జరిగిన రైల్వే సమ్మె సందర్భంలోను మార్చిలో జరపాలనుకున్న అఖిలభారత రైల్వే సమ్మె సమయంలోను కాంగ్రెసు పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలాబలాలు తేల్చుకోవాలని కమ్యూనిస్టులు ప్రయత్నించి విఫలులయ్యారు. చివరకు జులై 16 17 తేదీలలో కొంతమంది ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా ఒక ప్రదర్శనచేశారు"

ఈ చివరి ఘటన సందర్భంలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ మరణించారు తర్వాత డిబ్రుగఢ్ రైల్వే కాలనీ పోలీసు దాడి జరిపింది ఈ సందర్భంలో 408 మంది కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టుచేశారు శ్రీ ప్రసన్నదాసు బెంగాల్ అస్సాం రైల్వేలోని ఆల్‌డింగ్‌వద్ద రైల్వే కార్మికులలో కమ్యూనిస్టు కార్యకర్తగా పనిచేస్తుండేవారు.

మైసూర్ సంస్థానం రాజ్యాంగ విధానం

చిత్తు ప్రతి తయారుచేయబడినదట

(మన విలేఖరి)

బెంగుళూరు అగస్టు 28—

భారత రాజ్యాంగంలో సంస్థానాల రాజ్యాంగ విధానానికి సంబంధించిన భాగం విరచించబడి యిప్పుడు సిద్ధంగా వున్నదని మైసూరు ప్రధాని శ్రీ కె సి రెడ్డిగారు నేడు "ఆంధ్రప్రభ విలేఖరి"కి ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు సంస్థానాల రాజ్యాంగ విధానం ముసాయిదా సెప్టెంబర్ మొదటివారంలో బెంగుళూరుకు అందజేయగలదని కూడా వెల్లడించారు. మైసూరు రాజ్యాంగపరిషత్తు దానిపై చర్చ సాగించి తగు సవరణలతో ఆమోదించవలసియున్నదని పేర్కొన్నారు

శ్రీ కె సి రెడ్డిగారు నేటి సాయంకాలమే న్యూఢిల్లీనుంచి యిక్కడకు తిరిగివచ్చారు

అధికంగా మైసూరు సంస్థానాన్ని ఇండియాలో విలీనం చెయ్యడంగురించి ప్రశ్నించగా వచ్చే ఏప్రిల్ నుంచి రక్షణశాఖలతోపాటు మరికొన్ని శాఖలపై అధికారం కేంద్రానికి అప్పజెప్పబడుతుందని వెల్లడించారు "ఆకాశవాణి" రేడియో స్టేషన్‌ను మాత్రం త్వరలో ఆలిండియా రేడియో స్వాధీనం చేసుకొని హైపవర్ స్టేషన్‌గా దానిని అభివృద్ధి పరుస్తుందని తెలియజేశారు.

మైసూరు సంస్థానానికి మరి 20 వేల టన్నుల ఆహార ధాన్యాలను (పీటలో పదివేల టన్నుల గోధుమ తక్కినది బియ్యం) ఢిల్లీ పంపనున్నదని తెలియ వచ్చింది సంస్థానంలో యిప్పుడు వున్నకోటా అక్టోబర్ మాసాంతంవరకే వస్తుందట మైసూరుకు ఢిల్లీలోగల లక్ష టన్నుల ఆహార ధాన్యంను ప్రత్యేకించిన విషయం పాఠకులకు విదితమే

అధికాహారోత్పత్తి కృషికి మైసూర్ ప్రభుత్వం తలపెట్టిన త్రివర్ష ప్రణాళికకు ఢిల్లీ తగువిధంగా గ్రాంట్లు మంజూరు చెయ్యవచ్చునని శ్రీ రెడ్డిగారు సూచించారు

ఇప్పుడు పనిపాటలు లేకుండావున్న దేశీయ మరమగ్గాల కార్మికుల వినియోగార్థం జపాన్ ఇటలీలనుంచి త్వరలో లక్ష టన్నుల ముడిపట్టు దిగుమతి కానున్నదని కూడా వెల్లడించారు మైసూరుకు పబ్లిక్‌సర్విస్ కమిషన్ త్వరలో ఏర్పాటు చెయ్యబడుతుందని వక్కాణించారు.

మద్రాసు అగస్టు 28—

యుద్ధంలో పనిచేసినవ్యక్తుల క్రింది అర్థాలను తమ డిస్చార్జి సర్టిఫికేట్లలో లేదా మ్యాన్యువల్ సర్టిఫికేట్లలో అక్రమంగా మార్పులుచేసిన నేరానికి ఏ ప్రభుత్వ శాఖలోనూ పనిచెయ్యరాదని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు చేసింది:

శ్రీ ఎన్ రామకృష్ణన్ అలియస్ గఫర్ ని హెచ్ వెంకటరావు, సూర్యనారాయణ గారలు

గోదావరి కోటిలింగాల క్షేత్రంలో కీర్తిశేషుడు శ్రీ కొండ వెంకటప్పయ్యపంతులుగారి అస్తినిమజ్జన దృశ్యం. శ్రీ వేదాంతం శంభుప్రసాదశాస్త్రిగారు కర్మకాండ జరిపారు

గుడివాడ సమీప గ్రామంపై కమ్యూనిస్టుల ముట్టడి

—2,000 రూపాయల నగల అపహరణ

(మన విలేఖరి)

గుడివాడ అగస్టు 28—

సాయుధులైన కమ్యూనిస్టులు సుమారు 200 మంది ఈ నెల 26 వ తేదీ రాత్రి గుడివాడ సమీప గ్రామమైన జనార్దనపురంపై దాడిచేశారు వారు స్థానిక కాంగ్రెసువాది శ్రీ కొండపల్లి రామదాసు రెడ్డిగారి యింటిని ముట్టడించి తలుపులు బద్దలుకొట్టి లోపల ప్రవేశించి రామదాసుగారిని ముందుగానే నిర్బంధించుకొని వచ్చిన మరి నలుగురు కమ్యూనిస్టువ్యతిరేకులను కొట్టారు

దాడి జరిగినప్పుడు వారందరు దావలిలో నిద్రపోతున్నారట

శ్రీ కృష్ణారెడ్డిగారు తుపాకితోను, మరికొందరు బల్లెములతోను కమ్యూనిస్టులతో తీవ్రంగా పోరాడారు కాని ప్రయోజనం లేకపోయింది దుండగీండ్రు రెండువేల రూపాయల ఖరీదుగల నగలను ఎత్తుకొనిపోయినారు

గుడివాడ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రసాదరావుగారు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు కొంతమంది పోలీసులతో కమ్యూనిస్టులు దాడిజరిపిన గ్రామానికి వెళ్లారు కృష్ణాజిల్లా కలెక్టర్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు మిస్టర్ పి కె ఇ పింటో కూడా దాడిజరిగిన చోటికి వెళ్ళారు

రామదాసుగారి యింటివద్ద కనబడుతున్న నెత్తురు మరకలనుబట్టి దుండగీండ్రలో ఒకరికి తీవ్రంగా గాయాలు తగిలివుండవచ్చునని వారిని వారు ఎత్తుకొనిపోయి వుంటారని ఊహించబడుతున్నది క్షతగాత్రుడైన కమ్యూనిస్టుజాడ తెలుసుకోడానికి చురుకుగా ప్రయత్నం చెయ్యవలసిందిగా చుట్టుపట్ల పోలీసుస్టేషన్‌వారికి ఉత్తరువులు జారీచేశారు

ఈ సందర్భంలో పోలీసువారు మురిరెడ్డి కోటిరెడ్డి ఎం సుబ్బారెడ్డి సంగపాటి బసిరెడ్డి కొండపల్లి వరకురామిరెడ్డి కొల్లిరెడ్డి రాధాకృష్ణరెడ్డి మరిరెడ్డి బాపిరెడ్డి నారపరెడ్డి గాదిరెడ్డి వేణుగోపాలరెడ్డిలను అరెస్టుచేశారు వీరు పెన్ననాగపాడు రామపురం, పెద్దలింగాల తమిరిశ తోలికపాడు లింగవరం గ్రామాలకుచెందిన కమ్యూనిస్టులని తెలుస్తున్నది

దాడి వివరాలను తెలియజేస్తూ ప్రభుత్వానికి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు నివేదిక పంపుతున్నారు

గుడివాడతాలూకా కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

గుడివాడ అగస్టు 27—

గుడివాడ తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఉప్పుగంటి లింగయ్యగారు 27 వ తేదీన జొన్నపాడు (జనార్దనపురం) వెళ్ళి విచారించి క్రింది ప్రకటన చేస్తున్నారు:—

"26 వ తేదీరాత్రి 3 గంటలకు గుడివాడ తాలూకా జొన్నపాడు (జనార్దనపురం) గ్రామకాపురస్తుడు కొండపల్లి మాధవదాసు రెడ్డిగారి యింటిపై కమ్యూనిస్టులు దాడి జరిపారు ఆ సమయంలో సదరు యింటిలో కొండపల్లి మాధవదాసురెడ్డి కొండపల్లి త్రివిక్రమారెడ్డి (గ్రామరైతు కాంగ్రెస్ అధ్యక్షుడు) కొండపల్లి కృష్ణారెడ్డి (మాజీ ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షుడు) సరిపల్లి సీతారామిరెడ్డి (గ్రామకాంగ్రెస్ అధ్యక్షుడు) మరిరెడ్డి రామకృష్ణారెడ్డి (గ్రామమునసబు)గార్లు పండుకొని వున్నారు

"జొన్నపాడు లింగవరం తమిరిశ పెన్నన పూడి రామాపురం, పెదలింగాల వానపాముల మహేశ్వరపురం గ్రామాల కమ్యూనిస్టులు పిస్తోళ్లు బల్లెములు వగైరాలతో సుమారు 200 మంది దాడిచేసి యింటి తలుపులు వగైరాలు బద్దలుకొట్టి లోపలవున్న వారిమీద పిస్తోళ్లు కాల్చారు ధైర్యంగా అది గుర్తించినవి లోపలవున్న కాంగ్రెస్ వారిలో కొండపల్లి కృష్ణారెడ్డిగారు తుపాకితో వారిపై కాల్చగా ఒకరికి గాయం తగిలినట్లు తెలుస్తున్నది మొత్తంమీద కాంగ్రెస్‌వారు ధైర్యంతో తుపాకి బల్లెంతో ఎదుర్కొనగా కమ్యూనిస్టులు యావన్మంది పరారైనారు. సదరు మాధవదాసుగారి యింటిలో వెయ్యిరూపాయల సామానుపాడుచేసి రెండువేల రూపాయల నగలు ఎత్తుకొనిపోయినారు జొన్నపాడు కాంగ్రెసువాదులు కొండపల్లి కృష్ణారెడ్డిగారి సహాయంతో పూర్తిగా కమ్యూనిస్టుల దాడిని ఎదుర్కొని విజయం పొందారు.

ప్రతి గ్రామంలోని కాంగ్రెస్‌వాదులు కమ్యూనిస్టు దాడులను ఎదుర్కొని వారి చర్యలను అరికట్టవలసినదిగా కోరుతున్నాను 27 వ తేదీన గుడివాడ డిప్యూటీ సూపరింటెండెంటు గుడివాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌వచ్చి విచారణ జరిపారు కొద్దిమందిమాత్రం అరెస్టు చెయ్యబడ్డారు.

పోలీసు శిబిరంపై కమ్యూనిస్టుల దాడి

కొకు బారులో జరిగిన సంఘర్షణలో ఒక కమ్యూనిస్టు మృతి

(మన విలేఖరి)

భద్రాచలం అగస్టు 25—

కొకునూరులో పోలీసు శిబిరంపై అగస్టు 21 వ తేదీన కమ్యూనిస్టులు దాడి జరపారని పోలీసులు వారిపై కాల్పులు సాగించగా ఒక కమ్యూనిస్టు మరణించాడని తెలుస్తున్నది

కమ్యూనిస్టులవద్దనుంచి పోలీసులు ఒక తుపాకి కొంత మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకొన్నారట

జూపూడి సంఘటన : మరొక కమ్యూనిస్టు అరెస్టు

నిడుబ్రోలు అగస్టు 25—

జూపూడి పోలీసు స్టేషన్‌మీద జరిగిన దాడి సందర్భంలో కావలసిన కమ్యూనిస్టు కంభర్ల రత్తయ్య అనే జూపూడి నివాసి తెనాలి రైల్వే స్టేషనుమీద అనుమానాస్పదంగా తారట్లాడుతుండగా జూపూడి సబ్ ఇన్‌స్పెక్టర్ మాణిక్యాలరావుగారు అరెస్టు చేశారు ఇతను రిమాండు చేయబడినాడు

తిరుమెళ్ల గ్రామంలోని కమ్యూనిస్టుల ఇళ్ళ సోదా

నెల్లూరు అగస్టు 26—

కోవూరు తాలూకాలో కమ్యూనిస్టు కేంద్రమైన తిరుమెళ్లగ్రామాన్ని నిన్న పోలీసువారు ముట్టడించి గ్రామంలోని ప్రతియిల్లు సోదాచేశారని అనంతరం జిల్లా బోర్డు ఎన్నికలకు సంబంధించిన పోస్టర్లు కరపత్రాలు దొరికినవని తెలుస్తున్నది

మైసూరు సంస్థానంలో హిందుమజ్దూర్‌సభ నిర్మాణం

వివిధ సమస్యలపై సంస్థానకార్మికుల మహాసభలో తీర్మానాలు

బెంగుళూరు అగస్టు 28—

ఇక్కడ శ్రీ అశోకమెహతా అధ్యక్షతను జరిగిన మైసూరు సంస్థాన కార్మికుల మహాసభలో శ్రీ కె యస్ యం రామచంద్రశెట్టి అధ్యక్షుడుగా హిందుమజ్దూర్ సభ మైసూరుశాఖను నెలకొల్పారు రెండురోజులు సమావేశమై నేటితో పూర్తియైన ఈ మహాసభలో ఇండియా అంతటా ఒకే విధమైన కార్మికశాసనాలను అమలు జరపవలసిన అగత్యం కలదని, కార్మిక శాసనాలను తయారుచేయడానికిగాను కార్మిక సంస్థలకు కూడా ప్రాతినిధ్యం గల కమిటీని మైసూరు ప్రభుత్వం నియమించాలని తీర్మానించారు

దేశంలో విపత్కర పరిస్థితులు లేనప్పటికీ సామాన్య పౌరస్వత్వాలకు భంగకరంగా కాంగ్రెసు ప్రభుత్వాలు అమలుజరుపుతున్న ఆక్రమచట్టాలను ప్రజలందరూ ఐక్యంగా ప్రతిఘటించాలని కోరుతూ సభలో తీర్మానించారు రక్షణ సంస్థలలో ఉద్యోగులను పనినుంచి తగ్గిస్తున్నందుకు ఆందోళన వెలిబుచ్చుతూ వారికి వేరే పనులు చూపెట్టగలిగే వరకు ప్రభుత్వం ఈ తగ్గింపును నిలుపుచేయాలని కోరారు

60 000 మంది కార్మికులకు ప్రాతినిధ్యం వహించే 38 సంఘాలనుంచి 120 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొన్నారు బొంబాయి రేవు కార్మికుల నాయకుడు మిస్టర్ డిమెల్లో మహాసభను ప్రారంభిస్తూ ఉపన్యసించారు

కార్మికోద్యమం విచ్ఛిత్తికి మొదట కమ్యూనిస్టులు పిమ్మట కాంగ్రెసు కారణమైనాయని శ్రీ అశోకమెహతా తమ అధ్యక్షోపన్యాసంలో విమర్శించారు యు పి లో ఏర్పడవచ్చిన జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నియమించిన వ్యక్తులు మినహా కార్మికులు తమంతటాము మధ్యవర్తికి నివేదించుకోవడానికి వీలు లేదని బొంబాయిరాష్ట్రంలో కూడా కార్మిక సంబంధాల చట్టం ద్వారా కార్మికుల ప్రజాస్వామిక హక్కులు భంగం కావించబడినవని శ్రీ అశోకమెహతా వివరించారు.

రేడియో

మంగళవారం (ఆగస్టు 30)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 7 0 గంటలకు తెలుగులో వార్తలు; 7 15 రికార్డులు; 7 30 ఎ వీరాస్వామి: నాగస్వరం; 8 15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 8 30 వోలేటి వెంకటేశ్వర్లు పాట

మధ్యాహ్నం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; 1 0 రికార్డులు; 1 40 రికార్డులు; 1 50 తెలుగులో వార్తలు; 2 0 రికార్డులు; 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు; 4 0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సాయంత్రం 6 30 ఎ వీరాస్వామి: నాగస్వరం; 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణం; 6 20 రికార్డులు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7 0 గంటలకు తెలుగులో వార్తలు; 7 15 గ్రామస్థుల కార్యక్రమం; 7 30 సువర్ణ శివరాం; పాట 7 45 ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు: విలయ విద్వాంసులు; 8 0 పద్యాలు; రూపకము రచన: పిలలమర్రి వెంకటహనుమంతరావు; 8 30 వోలేటి వెంకటేశ్వర్లు పాట; 9 15 మహారాజపురం విశ్వనాథఅయ్యర్ పాట; 10 0 ప్రసార సమాప్తి

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7 30 పాట మాంకీబాయ్ 7 45 పాట; లక్ష్మయ్య 7 55 స్థానిక వార్తలు 8 20 పాట ఎస్ లక్ష్మీనరసింహశాస్త్రి 8 50 వార్తలు; 9 30 పాట; గులామ్ మహమ్మద్‌ఖాన్

మధ్యాహ్నం 12-30 వార్తలు; 12 45 హిందూస్థానీలో ప్రసంగం, మధ్యాహ్నం 1 0 రికార్డులు; 1 25 తెలుగున ప్రసంగం; 1-30 వార్తలు

సాయంత్రం 6-0 గంటలకు పాట: మాంకీబాయ్ 6-15 పాట: లక్ష్మయ్య 6 25 పాట: గులామ్ మహమ్మద్ ఖాన్, 6-50 స్థానిక వార్తలు; 6 30 తెలుగు కార్యక్రమం; 7-0 వార్తలు; 7-45 "రేషనింగ్ ప్రసంగం": ఇంగ్లీషు రేషనింగ్ డైరెక్టర్ మేజర్ గురుస్వామి; 7 55 పాట: లక్ష్మయ్య 8-0 వార్తలు; 8 30 పాట: మాంకీబాయ్ 8 40 పాట: అయూబ్, ఖాద్రా 9 గంటలకు వార్తలు: 9 15 పాట: మాంకీబాయ్ 9 25 పాట: గులామ్ మహమ్మద్ ఖాన్ 9 40 స్థానిక వార్తలు; 9-55 రికార్డులు

మద్రాసు

211 3 31 25 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7-30 టి ఎ కృష్ణమూర్తి భాగవతర్ పాట; 8-15 రికార్డులు

211 3 41 32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు; 2 45 రికార్డులు; 4 30 రికార్డులు

సాయంత్రం 5 30 దారుకాలు; వయొలిన్; 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణము వాణిజ్య వార్తలు; 6 20 వి రాజంఅయ్యర్ పాట; 7 30 రికార్డులు; 10 0 రికార్డులు; 10 30 ప్రసార సమాప్తి

41 32 మీటర్లలో ఉదయం 7 0 తెలుగులో వార్తలు; 7 15 రికార్డులు; 8-30 కౌసల్య పాట

31 28 మీటర్లలో మధ్యాహ్నం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; 1 0 మహిళామండలి కార్యక్రమం; 1-50 తెలుగులో వార్తలు సారంగి: విలయవిద్వాంసుడు; 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు.

సాయంత్రం 4 గంటలకు ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

60 98 మీటర్లలో సాయంత్రం 6.30 రికార్డులు; 6 30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7 15 గ్రామస్థుల కార్యక్రమం; 9 30 తిరువాడి ఎస్ కృష్ణమూర్తి పాట 10-30 ప్రసార సమాప్తి

దిగుమతుల తగ్గింపు

వదంతుల ఖండన

న్యూఢిల్లీ, అగస్టు 27—

విదేశీకంపెనీ ఈ యేడు 129 కోట్ల రూపాయల విలువగల దిగుమతులు తగ్గిపోగలవనే వార్త అధికారవర్గాలద్వారా ప్రకటింపబడలేదని, మొత్తం దిగుమతుల విలువను ఇప్పుడే అంచనా వేయడానికి వీలులేదని ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖ నేడొక ప్రకటనచేసింది

ఇండియా ప్రభుత్వం ఈ మధ్యనే "ఓపెన్ జనరల్ లైసెన్సు" వర్తించగల వస్తువుల జాబితాను సవరించింది 1949 జులైనుండి డిసెంబరువరకు ఈ లైసెన్సు వర్తించదని సరుకుల దిగుమతికోసం వేరే లైసెన్సులు జారీ చేయడానికి కూడా ఒక ప్రణాళిక సిద్ధంచేశారు త్వరలోనే వర్తకులు లైసెన్సులకోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించగలదు తర్వాత కొన్ని కృషి పరిస్థితులను పునర్విచారించి ఈ సంవత్సరాంతంలోగా 1950 మొదటి ఆరునెలలకు అవలంబించవలసిన విధానం నిర్ణయించబడుతుంది అప్పటికిగాని మొత్తం దిగుమతుల పూర్తివివరాలు తెలియవు అందుచేత ఈ ఏడు దిగుమతుల విలువ ఏ మేరకు తగ్గేది ఇప్పుడే ప్రకటించడం సాధ్యంకాదు విదేశీ కంపెనీ ఈ యేడు 129 కోట్ల రూపాయల విలువగల దిగుమతులు తగ్గగలవని పత్రికలలో ప్రకటింపబడిన వార్తలలో అధికారవర్గాలకేమీ సంబంధంలేదని ప్రకటనలో వివరించబడినది

శ్రీ కుమారస్వామిరాజా

మద్రాసు అగస్టు 28—

మద్రాసు ప్రధాని శ్రీ పి ఎస్ కుమారస్వామిరాజా మంత్రి శ్రీ భక్తవత్సలం ఈ రోడ్ నుంచి నేటి ఉదయం చెన్నపురి తిరిగివచ్చారు

ఆయిదేళ్లకాలపరిమితి చేకూర్తేందుకు ఈ సే ప్రజాస్వామికం కాజాలదని ఆయన చెప్పారు నిరుద్యోగం అధికవరలు సాంఘిక భద్రత మున్నగు సమస్యల పరిష్కార మార్గాలను సూచించడానికి మహాసభ తోడ్పడగలదని ప్రభుత్వ యాజమాన్యంక్రిందగల పారిశ్రామిక సంస్థలలో బలం సంపాదించడానికి ముఖ్యంగా కార్మికోద్యమం కృషిచెయ్యాలని ఆయన సూచించారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express Press Old Madras Club Compound "CLUB HOUSE" Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd No M. 3938

సంపటి 12 సంచిక 141
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
31-8-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్. నార్లవెంకటేశ్వర రావు 807437

స్త్రీలకు మరొక హక్కు

మద్రాసు అగస్టు 30—

సబ్-రిజిస్ట్రార్ పదవికి మహిళల నియామకంపై ప్రస్తుతం అమలులోగల నిషేధాన్ని మద్రాసు ప్రభుత్వం తొలగించిందని నేడు పత్రికా విలేకరులకు ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు చెప్పారు

త్రిపురాసంస్థానం

ఢిల్లీస్వాధీనం చేసుకుంటుందా?

న్యూ ఢిల్లీ అగస్టు 29—

ఇండియాప్రభుత్వం సంస్థానాలశాఖ రాజ్యాంగ సలహాదారు శ్రీ వి పి మీనన్ నేడు త్రిపురా మహారాణిని కలుసుకొని సంస్థాన పరిస్థితులను గురించి వివరంగా సంప్రతింపులు జరిపారు. ఇప్పటికి వస్తున్న వార్తలనుబట్టి ఈ సంస్థానాన్ని కేంద్రం స్వాధీనం చేసుకుంటుందని తెలుస్తున్నది

విశాఖ నౌకకేంద్రాన్ని కొనివేయడానికి భారత ప్రభుత్వ నిర్ణయం

"ఇప్పటికైనా తగు పోషణ లేకపోతే మన ప్రాచీనకళలు అంతరించిపోతాయి"

—మౌలానా ఆజాద్ హెచ్చరిక

కలకత్తా అగస్టు 31—

అమూల్య వారసత్వంగా మనకు సంక్రమించిన సంస్కృతీ, సంప్రదాయాలను పరిరక్షించుకొని పోషించుకొంటూ వాటిని మరింత సుసంపన్నం చేసికోనిపక్షంలో అసలు అవి పూర్తిగా నశించిపోగల ప్రమాదం ఏర్పడిందని ఇండియా ప్రభుత్వం విద్యాశాఖామంత్రి మౌలానా ఆజాద్ నేడిక్కడ ప్రారంభమైన అఖిలభారత చిత్రకారుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ వక్కాణించారు

స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట వివిధ భారతీయ సంప్రదాయాల పోషణకు ప్రోత్సాహ మివ్వవలసిన అవసరం అధికమయిందని కూడా ఆయన అన్నారు

"నేషనల్ మ్యూజియమ్" నొకదానిని నెలకొల్పాలని ఇండియా ప్రభుత్వం తలపోస్తున్నదని కూడా మౌలానా ఆజాద్ ప్రకటించారు. అద్భుతమైన భారతీయ కళాఖండములను సేకరించి ఆ మ్యూజియమ్‌లో భద్రపరుస్తారట. మనదేశం నుంచి కొనిపోబడి విదేశాలలో భద్రపరచబడిన శిల్ప చిత్రసముదాయములనుకూడా తిరిగి ఈ దేశంలో తెప్పించడానికి ప్రయత్నాలు జరుగుతాయి

కళోపాసకులకు ప్రజాసామాన్యానికి మధ్య సాన్నిహిత్యం అధికం కావాలని ఉద్ఘాటిస్తూ మౌలానా ఆజాద్ ఇలా అన్నారు:

"ప్రజాసామాన్యపు అభ్యుదయాన్ని బట్టే కళలు ఎంతవరకు అభివృద్ధి చెందినదీ ఈ విషయం నిర్ణయించవలసి వుంటుంది ప్రజాసామాన్యం పేదరికంలో వుంటే వారిలో కళాభిరుచి మృగ్యమైతే గొప్ప కళోపాసకులు వృద్ధిచెందడం అసంభవం అందువల్ల ప్రజాసామాన్యాన్ని విద్యావంతం చెయ్యడంలో కళోపాసకులు పూర్తిగా పాల్గొనాలి మ్యూజియమ్ కళామంటపాల సందర్శన ద్వారా, ప్రదర్శనముల మున్నగు వాటిద్వారా ఈ ఆశయాన్ని సాధించాలని ప్రభుత్వసంకల్పం

వృత్తిమూలకమైన క్రియాకలాపంతో ప్రసిద్ధులైన కళోపాసకులకు మాత్రమే సభ్యత్వముండే అట్టి కళాసమితి ఒకటి నెలకొల్పబడినట్లయితే బాగుంటుందని హర్షిస్తానని మౌలానా ఆజాద్ అన్నారు.

మౌలానా ఆజాద్ తన ప్రసంగక్రమంలో ఇలా అన్నారు:

ఇప్పటి విద్యావిధానం ప్రకారం ప్రజల ప్రజ్ఞ అన్నివిధాల అభివృద్ధిచెందడానికి అవకాశం లేకుండావున్నది కేవలంభాషలో మాత్రమే ప్రావీణ్యంలభించే విధానమిది దీనిలో మనకళలకు ఎక్కడా ప్రాముఖ్యం లేకపోవడం విచారకరం

భావనా పటిమను వృద్ధిచెయ్యడానికి ఉపకరించని విద్యావిధానంవల్ల మనకు ప్రయోజనంలేదు లలిత కళలపట్ల అభిరుచిని ప్రజలు పోషించుకోడానికి వలయు సౌకర్యాలను కల్పించడం ద్వారా దీనిని సాధించవచ్చు లలితకళలలో శిక్షణ నివ్వడంద్వారా మానవునిలో గర్భితంగా వుండే శక్తిసామర్థ్యాలను వికసింపచెయ్యాలి. ఇందువల్ల జ్ఞానేంద్రియాల శక్తులను వికసింపచెయ్యడానికి జీవితాన్ని పెంపొందించడానికి కూడా ఇది వుపకరిస్తుంది అందువల్ల మానవుని భావనాపటిమను వృద్ధిచెయ్యాలన్నా వృత్తిశాత్మకమైన శక్తులను వికసింపచెయ్యాలన్నా విద్యావిధానంలో కళలకుగల ప్రాధాన్యాన్ని వొక్కిచెప్ప నక్కఱలేదు

"ప్రజలందరు కళాభిరుచి కలిగి వున్నవారే సంఘం పరిపుష్టమై వున్నట్టు లెక్క. ఈ కళకు జనతకు సాన్నిహిత్యం పోయినందుకే, సంఘం నేడు ఇన్నివిధాల విచ్ఛిన్నమై సంపూర్ణంగా కొట్టు మిట్టాడుతున్నది

లలితకళలు, వృత్తివిద్యలు

"పూర్వకాలంలో లలితకళలకు వృత్తి విద్యలకు భేదం వుండేది కాదు పారిశ్రామిక విప్లవం వల్లనేమి పెట్టుబడిదారీ విధానం ప్రకారం ఉత్పత్తి కొనసాగడం వల్లనేమి లలితకళలకు వృత్తివిద్యలకు సంబంధం లేకుండాపోయింది దీని ఫలితంగా నేటి వృత్తి విద్యలలో వున్నవారిని కళోపాసకులు కేవలం కర్మకారులుగా మాత్రమే భావిస్తున్నారు సరకులను ఉత్పత్తి చేసే కార్మికులు కూడా కళోపాసకుల నెవ్వరిని ఆర్తి హీనులని శంకిస్తూ వచ్చారు ఇందువల్ల ఉభయులు దెబ్బతిన్నారు కార్మికులు చేసే ఉత్పత్తి, వారి కార్యకలాపంలో ఆనందం మృగ్యమవుతుంది

ఈ విధంగా ఒకదానినుంచి ఒకటి వేర్పడిపోయిన రెండు పనులకు తిరిగి సాన్నిహిత్యం కల్పించే బాధ్యత చాలావరకు కళోపాసకుల మీనే వున్నది, తగిన పోషణ లేనందు వల్లనే కళోపాసకులు నేడు పేదరికపువుంటున్నారు సంఘంలో వారు తిరిగి సాన్నిహిత్యం నెరపుకోగానే వారికి తిరిగి స్థాయి దక్కుతుంది కళోపాసకులకు కార్మికులకు ప్రజాసామాన్యానికి కూడా అది శ్రేయోదాయకం

కళోపాసకుని పాత్ర

"ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందడంతో కళోపాసకులకు, ప్రజాసామాన్యానికి సాన్నిహిత్యం అధికం కావలసిన అవసరం ఎక్కువయింది ప్రజాసామాన్యానికి గల అభ్యుదయాన్ని బట్టే సంఘాభ్యుదయం నిర్ణయించబడుతుంది ప్రజాసామాన్యం పేదవడివుంటే—వారిలో కళాభిరుచి మృగ్యమైతే—కళాభివృద్ధి జరగడం అసంభవం అందువల్ల ప్రజాసామాన్యాన్ని విద్యావంతం చెయ్యడంలో కళోపాసకులు ప్రముఖ పాత్రవహించాలి మ్యూజియమ్‌లు సంచార కళా ప్రదర్శనములు కళామంటపాలు మున్నగు వాటి ద్వారా ఈ ఆశయాన్ని ఎలా సాధించవచ్చునో సూచించవలసిన బాధ్యత ఈ సమావేశంపై వున్నది

కళాసమితి సంస్థాపన

"ప్రపంచ ప్రఖ్యాతమైన "ఫ్రెంచి అకాడమీ" వంటి కళాసమితి నొకదానిని నెలకొల్పాలని నా కోర్కె. ప్రతిభాశాలురైన కళావేత్తలకు అర్హసత్కారం లభించడానికి అప్పుడు వీలకలుగుతుంది ఆధునాతన ప్రపంచంలో—అంకురించు ప్రజాస్వామిక వ్యవస్థలో—ప్రతిభ ఉన్నకళావేత్తలు ప్రభుత్వపోషణపైనే ఆధారపడవలసివుంటుంది అయితే అత్యంత ప్రతిభాశాలురైన కళావేత్తలకు అర్హసత్కారం లభించకపోయే ప్రమాదంకూడా ఇందులో లేకపోలేదు కళాభిరుచి కల సంపన్నులే కళావైదగ్ధ్యాన్ని దర్శించగలరు అట్టివిభూతి నేడు మన ప్రజలందరిలోను కానరాదు

అందువల్ల మనదేశంలో కళా సమితి నొకదానిని స్థాపిస్తే బాగుంటుందని నా అభిప్రాయం దీనిలో 30 మందికంటె మించి సభ్యులుండరు వృత్తిశాత్మకమైన క్రియాకలాపంలో పాల్గొంటూ ప్రసిద్ధులైన వారుమాత్రమే దీనికి సభ్యులౌతారు దీనికి ఇప్పుడే కనుక మనమీ సమితిని నెలకొల్పినట్లయితే 12 మందికంటె ఎక్కువమంది సభ్యులు ఈ సమితికి ఎన్నుకోబడుతారని నాకు తోచదు ఇలా ఎంతమంది ఎన్నుకోబడినప్పటికీ వారికిమాత్రమే తమతోటి సభ్యులను ఎన్నుకోడానికి హక్కు వుంటుంది

ఈ విధంగా నిర్దిష్టసంఖ్య వచ్చిన పిమ్మట కొత్తవారెవరు ఇక నియమించబడరు ఉన్న సభ్యులలో ఎవరైనా మరణించినాకాని లేదా రాజీనామా చేసినాకాని కొత్తవారిని నియమించడం జరగదు

ఈ విధంగా కళాసమితి నెలకొల్పబడినట్లయితే కళాక్షేత్రంలో అద్భుత కృషి జరగడానికి ప్రోత్సాహం కలుగుతుంది

మ్యూజియం

"నేషనల్ మ్యూజియమ్ నొకదానిని నెలకొల్పాలని ఇండియా ప్రభుత్వం భావిస్తున్నది అద్భుతములైన భారతీయ కళాఖండములు సేకరించబడుతాయి "అమృత షెర్గిల్స్" చిత్రాలన్నిటినీ ప్రభుత్వం కొన్నది ఇవికాకుండా ఇతర వ్యక్తులు ప్రయివేటుగా సేకరించిన కళాఖండాలనుకూడా ప్రభుత్వం కొంటున్నది. అయితే కొన్ని కొన్ని అత్యద్భుత శిల్పవిధానములు ఇది వరకే మన దేశంనుంచి కొనిపోబడినాయి వీటిలో కొన్ని విదేశాలలోని మ్యూజియమ్‌లలో వున్నవి వీటిని తిరిగి తెప్పించడం కష్టసాధ్యమే—కాదు అసంభవమే అయినా విదేశాలలో మన భారతీయ కళాఖండాలు ఎక్కడెక్కడ వున్నవో అన్వేషించి తెలుసుకోవలసిందని విదేశాలలోని మన రాయబారులకు వ్రాశాము ఈ విషయం గురించి తగిన సలహా లివ్వడానికి ఈ సమా

(మిగతా 2 వ పేజీలో)

డాక్టర్ ముఖర్జీ ప్రకటన

వర్తక, వ్యాపారాలకే కాకుండా దేశరక్షణకు అమూల్యమైన సంస్థ

కలకత్తా అగస్టు 29—

విశాఖపట్టణంలోని నౌకానిర్మాణ కేంద్రాన్ని కేంద్రప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నిర్ణయం జరిగిందని ఇండియా ప్రభుత్వం పారిశ్రామిక శాఖ మంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ నేడిక్కడ ప్రకటించారు

ఇండియా నౌకా నిర్మాణ పరిశ్రమను సమష్టిగా వచ్చే కొన్ని సంవత్సరాలలోనూ అభివృద్ధి చేయాలని ఇండియా ప్రభుత్వం ఆశిస్తున్నదని కూడా ఆయన తెలియజేశారు

"ఇండియన్ ట్రేడర్" అనే నౌకమీద ఇండియా స్టీమ్ షిప్ కంపెనీవారు ఏర్పాటుచేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ డాక్టర్ ముఖర్జీ పై ప్రకటన చేశారు

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఒకటిన్నర శతాబ్దికాలం విదేశ పరిపాలనలో మనం పొందిన ప్రయోజనాలు సంతోషించదగినవే ఇదేకాలంలో ఏదేశమైనా గర్వించదగిన కొన్ని ముఖ్య సంపదలనుకూడా మనం పోగొట్టుకున్నాము. విదేశ పరిపాలకులు తమ రాజకీయ వాణిజ్య ప్రయోజనాలకోసం వాటిని అపహరించారు ఈ విషయంలో ఇండియా క్షేమాన్ని వారెంతమాత్రం పాటించలేదని మనకు తెలుసు

"తిరిగి నేడు మనం పోగొట్టుకొన్నవాటిని సంపాదించవలసివుంది వందలకొలది సంవత్సరాలకు పూర్వమే మహాసముద్రాలలో భారత నౌకలు విహరించాయి శ్రీ వుయిష ప్రయాణీకులను, సరుకులను సముద్రాలమీదుగా వివిధ దేశాలకు చేరవేస్తుండేవి (అపొల్లొర్) యుద్ధంలో ఇండియన్ కలవలో ఇప్పటి తయారైన నౌకలు పాల్గొన్నాయి ఇంకేకాదు ప్రపంచంలోని వివిధ భాగాలలో భారతీయుల యాజమాన్యంకిందగల నౌకలు భారత నావికుల సహాయంతో అనేకసంవత్సరాలకాలం సముద్రాలపై సర్వాధిపత్యం వహించి వుండేవి

సాధ్యమైనంత త్వరలో విదేశాలలో మన కోసం నిర్మించబడిన నౌకలపైనేకాక ఇండియాలో నిర్మించబడిన నౌకలపైనకూడా ప్రభుత్వానికి పూర్తి అధికారం వుండేవిధంగా నౌకా నిర్వహణసంస్థలు నిర్మాణసంస్థలు పరిపాలింపబడాలని ఇండియా ప్రభుత్వం భావిస్తున్నది నౌకా నిర్వహణేకాక నౌకా నిర్మాణంకూడా మన చేతులలో వుంటేనేగాని మనకు సంతృప్తి కలగదు ఈ కార్యం సాధించాలంటే ఆర్థికంగాను సాంకేతికంగాను తదితర విధంగాను మనకు చాలా ఇబ్బందులున్నమాట కూడా నిజమే.

"బలంకలవాడే బ్రతకగలిగిన రోజులివి ఈ రోజులలో ఎన్నో అంతర్జాతీయ విధి నిషేధాలకు కట్టుబడవలసిన అవసరంవుంది నూరు సంవత్సరాలకు పూర్వం ఇప్పటి బ్రిటిష్ పరిపాలనపై అంతర్జాతీయ విధి నిషేధాల ప్రాబల్యం వుండివుంటే మన వస్త్రపరిశ్రమగాని నౌకా నిర్మాణ పరిశ్రమగాని అంతరించి వుండేవికావు

ఈ రోజులే వేరు ప్రస్తుతం ఇతర రాజ్యాలకు సహనీయంకాని పనులుచేయడం సాధ్యం కాదు అందుచేత అంతర్జాతీయ బాధ్యతల దృష్ట్యానే మనం ఏమైనా చేయవలసివుంటుంది సక్రమమైన కార్యకలాపాలలో వ్యక్తులను అటి నిరుత్సాహపరచడం ప్రభుత్వ విధానంకాదు కాని ఇండియా తన గమ్యాన్ని సాధ్యమైనంత త్వరలో చేరుకొనడానికి ప్రభుత్వం ప్రైవేటు సంస్థలు కలిసి పనిచేయడం సాధ్యమే

కొన్ని మాసాలనుంచి విశాఖపట్నం నౌకా నిర్మాణసంస్థ వ్యవహారాలను నేను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాను దేశభక్తి పూరితమైన మహోద్యమమే ఈ మహాసంస్థ నెలకొనడానికి కారణం కాని ఈ సంస్థను సమర్థవంతంగా అభివృద్ధి చేయడం తమవల్లకాదని సింధియా కంపెనీ తెలియజేసినందున ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి నిర్ణయించింది

కొన్ని నెలలనుంచి కొందరు విదేశనిపుణులు విశాఖపట్నం రేవు పరిస్థితులను సాకల్యంగా పరిశీలించారు సరియైన పద్ధతులపై అభివృద్ధిచేస్తే రాబోయే సంవత్సరాలలో ప్రపంచంలోని ఉత్తమ నౌకా నిర్మాణ కేంద్రాలలో ఒకటిగా యిది తయారుకాగలదని వారు భావించారు ఈ నౌకా నిర్మాణ కేంద్రం యావద్దేశానికి లాభకరమైనదని నా భావం అందుచేత దీనిని దేశం అంతా కలిసి పోషించి పెద్దది చేయాలి

"జాతీయక్షేమం దృష్ట్యా! కోస్తా వ్యాపారానికి గాని అంతర్జాతీయ వ్యాపారానికిగాని ఇకొపికంగా నౌకలను సేకరించడమే ప్రభుత్వ విధానం రాబోవు కొలది సంవత్సరాలలో సాధ్యమైనన్ని నౌకలను అధికంగా నిర్మించవలసివుంది చాలా సంవత్సరాలవరకు ఈ విషయంలో ఇండియా స్వయంసమృద్ధం కాకపోవచ్చు. కాని, కొంత గమ్యాన్ని చేరుకోడానికి కార్యసాధకత ఉపక్రమించి పురోగమించవలసి వుంది

"కేవలం జాతీయ ప్రతిష్ఠను పెంపొందింపడానికి వ్యాపార ప్రయోజనాలను సాధించడానికి ఈ సంస్థ ఉపయోగపడగలదని భావించరాదు యుద్ధసమయాలలో ఏ దేశంకాని స్వీయసంపదలపైనే ఆధారపడవలసివుంటుంది స్వంతనౌకలనే ఉపయోగించవలసివుంటుంది అప్పుడు పెద్దపెద్ద నౌకానిర్మాణ కేంద్రాలు వుండటం చాలా అవసరం

"విమానాలు మోటారుకారులు మున్నగు వాటినికూడా మనం స్వయంగా నిర్మించుకొని అవసర సమయాలలో మన కాళ్ళపై మనమే నిలవడానికి ప్రయత్నించాలి ఇందుకుగాను కొన్ని సంవత్సరాలవరకు సాంకేతికంగాను, ఆర్థికంగాను విదేశాల సహాయంపై ఆధారపడివుండక తప్పదు మనతో కలిసి పనిచేయడానికి సిద్ధమైన విదేశాలకు మన సహకారం లభించగలదని తెలియజేశాము మన ఈ జాతీయ పరిశ్రమను అభివృద్ధిచేయడానికి మనతో కలిసి పనిచేయగల విదేశ నిపుణులను ఆహ్వానించాము సంకుచిత దృష్టితో వారు యిచ్చటకు రాబోవడంలేదు ఇండియాకోసమేకాక యావత్తు ప్రపంచం అభివృద్ధి దృష్ట్యా ఈ కార్యనిర్వహణం జరగగలదన్న భావంతో ఇండియాతో సహకరించడానికి వారు ముందుకురావాలి

"బ్రహ్మాండమైన ప్రకృతి సంపదలు గలిగిన ఇండియా ప్రపంచంలో తిరిగి స్థానాన్ని ఆక్రమిస్తున్నది మనతోపాటు అభివృద్ధిచెందిన ఇతర దేశాల సహాయంతో ఇండియా తన సంపదలను సక్రమంగా వినియోగించుకొనగలిగితే లక్షలాది భారతప్రజల శ్రేయస్సును సాధించగలగడమేకాక సకల నాగరిక ప్రపంచంలోను శాంతి అభివృద్ధుల రక్షణకు పెట్టనికోటగా తయారుకాగలదు

సాధ్యమైనంత త్వరలో శాంతియుత సాంకేతిక విద్యలలో శిక్షణ పొందాలి ఇందువలన ఇంజనీర్లు తదితర సాంకేతిక విద్యానిపుణులు మనకు తగినంతమంది లభిస్తారు నౌకా నిర్వహణలోను ప్రాక్టికల్ నిర్మాణంలోను మన ఇంజనీర్లనే ఉపయోగించుకొనడానికి వీలవుతుంది ఇందుకోసం ఇండియాలోని విశ్వవిద్యాలయాలు కొన్నైనా నౌకా నిర్మాణంలో నిపుణులైన ఇంజనీర్లను ఇతర సాంకేతిక నిపుణులను తయారుచేయడానికి పూనుకోవాలి ఇందుకు సంబంధించిన పరిశోధనలు కొనసాగించాలి అయిదారు సంవత్సరాలలో మన విశ్వవిద్యాలయాలు ఈ కార్యాన్ని నిర్వహిస్తే మన కార్యకలాపాలన్నీ భారతీయుల ద్వారానే నిర్వహించుకొనడానికి వీలవుతుంది

ఇంతవరకు దేశంలో జరిగిన పారిశ్రామిక అభివృద్ధికి వ్యక్తుల త్యాగబుద్ధి సాహసధైర్యాలే కారణమని అంగీకరించడానికి నేను ఎంతమాత్రం సంకోచించను పారిశ్రామికాభివృద్ధికి ఇంతవరకు ప్రభుత్వం చేసింది చాలా స్వల్పం భవిష్యత్తులో ఏమిజరగనున్నా ఇండియా పారిశ్రామికాభివృద్ధికి వ్యక్తులుచేసిన మహత్తర కృషిని గుర్తించాలి

"కాని పారిశ్రామికవేత్తలు ఒక విషయం గుర్తులో వుంచుకోవాలని నా కోరిక ప్రస్తుతం ఇండియా గడ్డుపరిస్థితులలో వుంది అన్ని పరిశ్రమలలోను ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోతున్నాయి ఇతరదేశాలలో సరుకులధరలు తగ్గుతుంటే ఇక్కడ పెరిగిపోతున్నాయి ఈ దుస్థితి తొలగి దేశానికి పరిశ్రమలకు శ్రేయస్కరంగా వుండేరీతిగా ఉత్పత్తి ఖర్చులు ధరలు తగ్గవలసివుంది ఇందుకోసం పరిశ్రమల యజమానులంతా కలిసి ఏయే పంథాలలో తక్కువ ఖర్చులు సాధించడానికి వీలుంటుందో పరిశీలించాలి

"ఉత్పత్తి ఖర్చులు పెరగడంతోపాటు వస్తువుల ధరలు కూడా తగిన ధరలు పెరిగిపోతే ఎంతసామర్థ్యంవున్నా పరిశ్రమలను రక్షించడం ఎవరికీ సాధ్యంకాదు

తరువాత ఇండియా స్టీమ్‌షిప్ కంపెనీ డైరెక్టర్ బోర్డుఅధ్యక్షుడు శ్రీరామస్వామి మొదలియారు ఉపన్యసిస్తూ ఇండియాకు అధికంగా నౌకలు వుండవలసిన అవసరం గుర్తించబడినందుకు అందరు సంతోషించగలరని పేర్కొన్నారు ఇండియా స్టీమ్‌షిప్‌కంపెనీ లాభాపేక్షతోకాక ఇండియా ఔన్నత్యానికి తోడ్పడేందుకే ఈ సంస్థను నెలకొల్పబడిందని అన్నారు.

కాశ్మీర్ కమిషన్ కొత్త ప్రతిపాదనలు

కరాచీలో సంప్రతింపులు ముగింపు

కరాచీ అగస్టు 29—

కాశ్మీర్ యుద్ధవిరమణ సంధికి కమిషన్ తయారు చేసిన నూతన ప్రతిపాదనలు నేటి సాయంకాలం పాకిస్థాన్ ప్రభుత్వానికి అందజేయబడినవి కమిషను అధ్యక్షుడు డాక్టర్ ఆల్ఫ్రెడ్ మిస్టర్ కోల్బన్ నేడు పాకిస్థాన్ విదేశాంగ మంత్రి మహ్మద్ జఫ్రుల్లాను సెక్రటరీ జనరల్ మిస్టర్ మహ్మద్ అలీని కలుసుకొని తమ ప్రతిపాదనలు అందజేశారు

నేటి సమావేశంలో దాదాపు రెండు గంటలసేపు సంప్రతింపులు జరిగిన తరువాత అవి సమాప్తమైనవి ఇంక కమిషన్ సభ్యులు మంగళవారం ఉదయం న్యూ ఢిల్లీకివచ్చి ఇండియా ప్రభుత్వానికి కూడా తమ ప్రతిపాదనలు తెలియజేస్తారు

కమిషన్ నూతన ప్రతిపాదనలను పాకిస్థాన్ మంత్రివర్గం పరిశీలించిన పిమ్మట తన సమాధానం కమిషన్ కార్యాలయానికి అందజేస్తుందని తలంపబడుతున్నది

బ్యూనస్ ఎయిర్స్ అగస్టు 29—

11 గంటలసేపు తీవ్రమైన చర్చ అనంతరం అర్జంటీనా డిప్యూటీల సభ నేడు బ్రిటిష్ - అర్జంటీనా వాణిజ్య ఒడంబడికను 96-28 ఓట్లతో ఆమోదించింది

ప్రపంచం బ్యాంకివారినుంచి ప్రాజెక్టులకోసం 810 లక్షల డాలర్ల ఋణంకోసం యత్నం

—ఇండియా ప్రభుత్వం కృషి

న్యూ ఢిల్లీ అగస్టు 29—

దామోదర్‌లోయ ప్రాజెక్టుకై 220 లక్షల డాలర్లను, తూర్పు పంజాబ్‌లోని బహాక్రా, నంగాల్ ప్రాజెక్టులకు మరొక 590 లక్షల డాలర్లను అప్పుగా యివ్వవలసిందిగా ఇండియా ప్రభుత్వం ప్రపంచ బ్యాంకిని కోరుతున్నట్లు తెలుస్తున్నది

ఇదికాక ఒరిస్సా రాష్ట్రంలోని హీరాకుడ్ ప్రాజెక్టు నిర్మాణానికై ప్రపంచ బ్యాంకిని మరికొంత మొత్తాన్ని అప్పు కోరడం విషయమై ఇండియా ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని కూడా తెలుస్తున్నది

మనదేశంలో నిర్మింపబడుతున్న కొన్ని నదీలోయ ప్రాజెక్టులను తనిఖీచేసే నిమిత్తం గత మాసంలో ఇక్కడకు వచ్చిన ప్రపంచబ్యాంకి ఉన్నతోద్యోగి మిస్టర్ ఎ డి స్పాట్‌వుడ్ తన పరిశీలన పర్యటనను ముగించుకొని రేపు బుధవారంనాడు అమెరికాకు తిరిగి వెళుతున్నారు

మిస్టర్ స్పాట్‌వుడ్ గొప్ప ఇంజనీర్‌కూడా ఆయన ఈ నెల రోజులలోను దామోదర్ హీరాకుడ్ బహాక్రా నంగాల్ ప్రాజెక్టులు నిర్మింపబడవలసిన స్థలాలను తనిఖీచేసి ఆయా ప్రదేశాలలో పనిచేస్తున్న నిపుణుల అభిప్రాయాలను తెలుసుకున్నారు

ప్రపంచ బ్యాంకి సమావేశం

రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సర్ బి రామారావు ఇక్కడనుంచి సెప్టెంబర్ 2 వ తేదీని బయలుదేరి లండన్‌మీదుగా వాషింగ్టన్ వెళుతున్నారు ఆయన వాషింగ్టన్‌లో సెప్టెంబర్ 13 వ తేదీనుంచి ప్రారంభమయే ప్రపంచ బ్యాంకి గవర్నర్లబోర్డు చతుర్థ వార్షిక సమావేశానికి హాజరౌతారు

ఈ సమావేశంలో ఈ క్రింది ముఖ్యవిషయాలపై చర్చ జరుగుతుంది: అవి నాలుగవ వార్షిక నివేదిక; ఆర్థిక నివేదికలు సంవత్సరాంతాన జరిగే ఆడిట్ నివేదిక; బ్యాంకి కార్యకలాపాలకు సంబంధించిన ఆయవ్యయ పట్టిక; తృతీయ వార్షిక సమావేశంలో నియమించబడిన గవర్నర్ల యాక్షన్ కమిటీ నివేదిక జీతాల సంఘ నివేదిక వచ్చే వార్షిక సమావేశానికి స్థలకాల నిర్ణయం; కార్యవర్గం ఎన్నికలు

సెప్టెంబర్ 13 వ తేదీనే వాషింగ్టన్‌లో ప్రారంభమయే అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక సమావేశానికి హాజరయే నిమిత్తం ఇండియా ప్రతినిధి సర్ సి డి దేశముఖ్ బ్రిటన్‌నుంచి ఈనెల 31 వ తేదీన స్టీమర్‌పై అమెరికాకు బయలుదేరి వెళుతున్నారు ఆయన సెప్టెంబర్ 5 వ తేదీకి వాషింగ్టన్ చేరగలరు.

ఇండియాకు తిరిగివచ్చేటప్పుడు లండన్‌లో కొద్దిరోజులపాటు ఆగదలిచానని సెప్టెంబర్ 22 25 తేదీలమధ్య ఇండియాకు తిరిగిరాగలనని సర్ రామారావు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరికి తెలియజేశారు

ట్రూమన్ చతుస్సూత్ర ప్రణాళికలో ఇండియాకు ప్రథమ స్థానం

—డెయిలీ ఎక్స్‌ప్రెస్ విలేకరి కథనం

లండన్, అగస్టు 29—

ప్రెసిడెంట్ ట్రూమన్ చతుస్సూత్ర ప్రణాళిక ప్రకారం అమెరికా ప్రభుత్వం ఇండియాకు తగినంత హెచ్చుసహాయం చేస్తుందని డెయిలీ ఎక్స్‌ప్రెస్ వాషింగ్టన్ విలేకరి వ్రాస్తున్నాడు

ఇండియాలో రైల్వేలు, ఇతర పారిశ్రామిక ప్రాజెక్టుల నిర్మాణానికి అమెరికన్లు హెచ్చు మొత్తాలు పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగావున్నారని కూడా ఆ విలేకరి వ్రాస్తున్నాడు

బ్రిటన్ డాలర్ క్లిష్టత సందర్భంలో వాషింగ్టన్‌లో చర్చలు ప్రారంభం కావడాన్ని గురించి ఈ పత్రిక విలేకరి వ్రాస్తూ బ్రిటిష్ కామన్వెల్తులో అమెరికన్ పెట్టుబడులు హెచ్చుగాగల అవకాశాలు ఎక్కువగావున్నవని తెలియజేస్తున్నాడు.

పాలస్తీనా శరణార్థుల సమస్య

సామరస్య సాధన సంఘానికి ఆరబ్ రాజ్యాల సమాధానాలు

లూసాన్ అగస్టు 29—

పాలస్తీనా శరణార్థులకు జీవనవృత్తి కల్పించడంలో తాను చేయవలసిన ఖర్చుకు పరిహారంగా మిత్రరాజ్యసమితి ఇచ్చేదిగాక ఏప్రాంతాలనుంచి శరణార్థులు వచ్చారో ఆప్రాంతాలనుంచి కూడా తమకు నష్టపరిహారం రావలసిన విధానాన్ని నేడు ఆరబ్‌రాజ్యాలు వివరించినవి

పాలస్తీనా విభజనకు మిత్రరాజ్య సమితి తయారుచేసిన ప్రణాళిక ప్రకారం పాలస్తీనానుంచి తమకు యివ్వబడిన ప్రాంతంకంటె ఈ నష్టపరిహారంకింద ఎక్కువ ప్రాంతాన్ని ఆరబ్ రాజ్యాలు కోరుతున్నట్లు తెలుస్తున్నది

ఈ విషయమై పాలస్తీనా సామరస్య సాధన సంఘం తయారుచేసిన ప్రశ్నావళికి ఆరబ్ రాజ్యాలు సమాధానాలను నేడు పంపినవి ఈ సమాధానాలద్వారా ఆరబ్‌దేశాల అభిప్రాయం వెల్లడిఅయింది

ఈ సమాధానాలలో దాదాపుగా అన్నింటిని ఈజిప్ట్ సిరియా జోర్డాన్ లెబనాన్లు అనుమోదించినట్లు పేర్కొనబడింది

జెరూసలెంను తదితర పుణ్యక్షేత్రాలను అంతర్జాతీయ ప్రాంతాలుగా నిర్ణయించాలని ఆరబ్ రాజ్యాలు అన్నీ కోరినవి

ఈ ప్రశ్నావళికి ఇజ్రాయెల్ సమాధానం సామరస్యసాధన సంఘానికి రేపు అందవచ్చు

పాలస్తీనాతో ఇజ్రాయెల్ ఈజిప్ట్ ట్రాన్స్ జోర్డాన్ సిరియాలకు శాంతిసాధనకై ఇంతవరకు లూసాన్‌లో కృషిచేస్తున్న సామరస్య సాధన సంఘం జెరూసలేంకు వెళ్ళగలదని ఈ సమస్య మిత్రరాజ్యసమితికి పంపబడగలదని నిన్న యిక్కడి అభిజ్ఞవర్గాలద్వారా తెలిసింది.

ఆలిండియా రేడియో ఎక్స్టర్నల్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ పి సి దత్తా కలకత్తా కేంద్రానికి డిప్యూటీ డైరెక్టరుగా నియమింపబడినట్లు ఆ.డి.ఆ. ప్రకటించింది.

పాకిస్తాన్‌కు శృంగభంగం

పదేపదే అబద్ధమాడి ఒక్కరినికూడా నమ్మించ లేకపోయిన వైనం

(మన విలేకరి)

న్యూఢిల్లీ అగస్టు 28—

కాశ్మీర్ సంస్థానంలో క్షామప్రమాదం ఏర్పడినట్లు ఇటీవల పాకిస్థాన్ ప్రారంభించిన దుష్ప్రచారం కేవలం ఇండియా ప్రభుత్వంపై కాశ్మీర వాసులలో విద్వేషం రగుల్కొల్పాలన్న దుర్బుద్ధి ప్రేరితమేనని ఉచితంగా ఆహారపదార్థాలను పరపరా చేయగలరనే పేరుతో సంచమాంగదకాన్ని ఆ సంస్థానానికి పంపడానికి అది ఆలోచిస్తూ వుండవచ్చునని కూడా ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

అయితే పాకిస్థాన్ ఎత్తులు ఏమాత్రం పారలేదు తన రెడ్ క్రాస్‌ద్వారా ఆహారపదార్థాలను కాశ్మీరులో పంచిపెట్టించగలనని కాశ్మీర్ కమిషన్‌ను పాకిస్థాన్ అర్థించగా తుదకు ఆ కమిషన్ కూడా దానిని నమ్మలేదు

నాలుగు నెలలపాటు ఈ నాటకం ఆడి తన ఎత్తులు పారకపోగా తూర్పు పాకిస్థాన్‌లో రోజురోజుకు బియ్యం ధర పెరిగిపోతూ క్షామ ప్రమాదం అతి సన్నిహితమవుతున్నా తనవద్ద అదనపు ఆహార పదార్థాలు కలవని పాకిస్థాన్ ప్రకటించి మెదలకుండా ఊరుకోవడం విచిత్రంగానే వున్నది

కాశ్మీర్‌లో క్షామప్రమాదం గురించి పాకిస్థాన్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అభూత కల్పనయని అధికారవర్గాలవారు అంటుండారని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నారు

తూర్పు యూరప్‌కు "మార్షల్ పథకం"

సోఫియాలో సమావేశం

మాస్కో అగస్టు 29—

తూర్పు యూరోపురాజ్యాల ఆర్థిక పరస్పర సహాయకసంఘం గురువారంనుంచి శనివారం వరకు సోఫియాలో జరిగిందని సోవియట్ వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటించింది

ఈ సమావేశంలో తూర్పు యూరప్ రాజ్యాల మధ్య ఆర్థిక సహకారం సాగించదగు ప్రణాళిక (మార్షల్ ప్రణాళిక వంటిది) చర్చించబడింది.

ఈ సమావేశంలో ఆల్బేనియా బల్గేరియా, హంగెరీ పోలెండ్ రుమేనియా చెకొస్లోవాకియా, రష్యాలు పాల్గొన్నవి

క్రిందటివారం సోఫియాలో అన్నిదేశాల ప్రతినిధులు కలిసికొనగానే కోమిన్‌ఫారం సమావేశం జరుగుతున్నదని అనేకులు తలపోశారు

లాపాజ్ (బొలీవియా), అగస్టు 29—

బొలీవియన్ ప్రభుత్వ విమానాలు నిన్న కోచబాంబా విమానాశ్రయంపై బాంబులువేశాయి గత శనివారంనాడు ఇక్కడ సైనికులు తిరుగుబాటు జరిపారు బాంబుల ప్రయోగంలో పెట్రోలు గిడ్డంగులు దగ్ధం చేయబడినవి

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారిసన్సు
రాజమండ్రి (M.S.M.RY)
మా 250 రకముల శాస్త్రీయ ఔషధములును
మా అనుపానమందులును మా గ్రంధములును మావద్దను
మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగనుండును
మాకు ఆంధ్రదేశమందు సుమారు 100 ఏజన్సీలుకలవు

ఉచితము! ఉచితము!

మీ కార్యములలో తప్పక విజయముకలుగు

[illegible] ఒక పువ్వుపేరు వ్రాసి [illegible] 11 మాసములకు మీ జీవితమును గురించి తెలిసికొండి [illegible]

[illegible] మాసములవరకే

SHIV BHANDAR (AP)
P B 373, DELHI

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 ఆగస్టు 31 బుధవారం

నౌకా పరిశ్రమ

మన ప్రాచీన పురాణేతిహాసాలే కాక, నాణెములు, గుహాలయాలు శిలాశాసనాలు మొదలైనవన్నీ కూడా మనది ఒకనాడు నౌకాయానానికి పాటిలేని దేశమని చాటుతున్నాయి

సీతాన్వేషణకు సుగ్రీవుడు తన వానరబలగాన్ని పెక్కు ఇతర ప్రాంతాలతోపాటు సువర్ణ జావా ద్వీపాలకు పెక్కుమన్నట్లు రామాయణం పేర్కొంటున్నది

మౌర్య సామ్రాజ్యానికి నౌకాదళ మున్నట్లు కౌటిల్యుని అర్థశాస్త్రం సూచిస్తున్నది

నౌకా నిర్మాణాన్ని గురించి తమిళంలో ఒక ప్రాచీనగ్రంథమే కలదు (దీన్ని మద్రాసు ప్రభుత్వం అచ్చు వేయించబోతున్నది)

కృష్ణాజిల్లా ఘంటసాలలో యజ్ఞశ్రీ శాతకర్ణి కాలంనాటి (క్రీస్తు పుట్టుకకు పూర్వంనాటి) సీసపునాణెం దొరికింది దానిపై రెండు తెరచాప లున్నాయి ఘంటసాలలోని బౌద్ధ స్తూపం కట్టించింది ఒక మహానావికుడు

అజంతా గుహలలో విజయభూపాలుడు పెద్దపెద్ద ఓడలలో లంకకు ప్రయాణమై వెళుతున్నట్లు ఒక చిత్రం కలదు ఈ ఓడలలో గజాశ్వబలాలు నయితము వున్నట్లు చూపబడింది లంకకు సింహళమనే పేరుపెట్టింది ఈ విజయభూపాలుడే అని ప్రతీతి కలదు కూడా

జాతక కథలలో సముద్రయానాన్ని పేర్కొనేవి అనేకం క్రీస్తు పుట్టుకకు అయిదారు శతాబ్దాల పూర్వమే సువర్ణ జావా ద్వీపాలకు మన ఓడలు వెళ్ళివస్తుండేవని ఈ కథలు పేర్కొంటున్నాయి

ఈమధ్య ఉత్తర మలయాలో సంస్కృత భాషలోగల కొన్ని శిలాశాసనాలు కనబడ్డాయి ఇవి క్రీస్తుశకం అయిదవ శతాబ్దంనాటివి భద్రగుప్తుడనే మహానావికుని ప్రశంస వీటిలో కలదు ఇతడు వంగదేశానికి చెందినవాడట ఇతడు అనేక దానధర్మాలను చేసినవాడట.

ఒక పురాతనపు సంస్కృత గ్రంథంలో ఓడలు ఎన్నివిధాలైనవో వివరించబడింది నదులలో ప్రయాణం చేసేవి పదిరకాలవి, సముద్రయానం చేసేవి పదిహేను విధాలవి దేనికి, దానికే విడిగా ఒక పేరుండేదికూడా

ఈ ఓడలలో కొన్ని చాలా పెద్దవని మన పురాణేతిహాసాలే కాకుండా, చైనావారి గ్రంథాలు నయితం తెలుపుతున్నవి మార్కో పోలో (ఇటాలియన్ దేశస్థుడు క్రీస్తుశకం పదమూడవ శతాబ్దంలో చైనావరకు ప్రయాణం చేసినవాడు) ఇండియాలో ఓడలలో చిన్న పెద్దలను అవి వేసుకు పోగల మిరియాల బుట్టల సంఖ్యను బట్టి నిర్ణయించేవారని వ్రాశాడు అయిదారువేల మిరియాల బుట్టలను వేసుకువెళ్ళే పెద్ద ఓడలకు రెండు వందలకుపైగా నావికులు కావలసి వచ్చేవారట

వంగ కళింగ ఆంధ్ర పల్లవ చోళ, చేర రాజ్యాలన్నీ ఒకప్పుడు సముద్రాంతర దేశాలతో విరివిగా వ్యాపారాన్ని కొనసాగించినట్టివే

పశ్చిమాన రోమ్ గ్రీస్, ఈజిప్ట్ బాబిలోనియా మొదలైన దేశాల వరకు, తూర్పున చైనా, ఫిలిప్పీన్స్ ఇండొనీసియా ఇండో — చైనా, మలయా, బర్మా మొదలైన దేశాల వరకు మన నౌకలు రాకపోకలు సాగిస్తుండేవి

ప్రాచీనకాలపు రోమన్ నాణెములు ఆంధ్రదేశంలో కడప, నెల్లూరు, వినుకొండ, గుడివాడ ఘంటసాల మున్నగు అనేక ప్రదేశాలలో దొరికాయి ఇక, ఇవి మలబార్ కోస్తాలోను, మధుర మొదలైన తమిళ పట్టణాలలోను కుప్ప తిప్పలుగా కనబడ్డాయి ఒక చోట అయిదుగురు కూలీల తలకెత్త దగినన్ని బంగారు నాణెములు కుప్పగా దొరికినవట ఇవి వంగ కళింగ ప్రాంతాలలోకూడా పెక్కుచోట్ల దొరికాయి

వివిధ ప్రాంతాలలో దొరికిన ఈ నాణెములు రోమన్ చక్రవర్తులలో మొదట అయిదుగురి పరిపాలన కాలంనాటివి వీటిలో ఒకటి రోమన్ చక్రవర్తి క్లాడియన్ బ్రిటన్‌పై తన దిగ్విజయ చిహ్నంగా జారీచేయించినట్టిది.

జెరూసలెంలో మహాదేవళాన్ని నిర్మిస్తున్న తన మిత్రుడు సోలమన్ రాజుకు ఉపాయనంగా పంపించడానికి బంగారం, వజ్రవైడూర్యాలు, ఏనుగుదంతం, నెమళ్ళు, కోతులు వగైరాలను తీసుకురావలసిందిగా టైర్ రాజ్యాధినాధుడు హిరామ్ రెడ్‌సీ తీరంలోని ఎజియాన్—జెబర్ రేవునుంచి తన ఓడలను ఓఫిర్ రేవుకు పంపించినాడని బైబిల్‌లో (ఓల్డ్ టెస్టమెంట్‌లో) ఒక కథ కలదు ఈ ఓఫిర్ నిజానికి (ఇప్పుడు బొంబాయి సమీపంలోగల సపారా) కావచ్చునని కొందరు చరిత్రకారులు ఊహిస్తున్నారు ఏమైనా బైబిల్‌లో పేర్కొనబడిన వాణిజ్య వస్తువులు (క్రీస్తు పుట్టుకకు పది శతాబ్దాల పూర్వంనాటివి) విశేషంగా మన దేశంలో లభ్యమయ్యేవే ప్రాచీనపు హీబ్రూ భాషలో నెమలిపేరు తమిళంలో నెమలిపేరును పోలినదే గ్రీక్, ఇంగ్లీషుభాషలలో బియ్యం అల్లం, మిరియం (రైస్, జింజర్, పెప్పర్) పేర్లు తమిళభాషనుంచి తీసుకోబడినవే

క్రీస్తుశకం రెండవ శతాబ్దంనాటి ఒక గ్రీక్ హాస్యనాటకం ప్రతి ఈజిప్టులో దొరికింది ఇండియా పశ్చిమ తీరంలో తన నౌక భగ్నమై పోగా చిక్కుపడిన ఒక గ్రీక్ యువతి ఈ నాటకానికి కథానాయిక ఆ ప్రాంతపు భారతీయ మహీపాలుడు తన పరివారంతో సాగించిన సంభాషణ కొంత ఈ నాటకంలో కలదు మొదట ఈ భాగం అగమ్యగోచరంగా తోచింది కాని, పరిశీలించి చూడగా అది ఒక గ్రీక్ రచయిత కన్నడ భాషలో సాగిన సంభాషణను నమోదు చేయడానికి జరిపిన ప్రయత్నం

ఆ ప్రాచీనకాలంలో ఆంధ్రావనిలో కృష్ణానది సమీపంలోని మైసోలియా, కృష్ణానది ముఖద్వారంలోని కొంటాకశైల విదేశ వ్యాపారానికి ప్రధాన కేంద్రాలని గ్రీక్ భూగోళ శాస్త్రజ్ఞుడు టోలమీ (క్రీస్తుశకం 140) పేర్కొన్నాడు గ్రీక్ నావికుడు హిప్పాలస్ (క్రీస్తుశకం ఒకటవ శతాబ్దం) మసోలియా అనే ఓడరేవు తూర్పు తీరంలో కలదని వ్రాశాడు మసోలియా అన్నప్పటికీ, మైసోలియా అన్నప్పటికీ అది మచిలీపట్నమని కొందరు చరిత్రకారుల అభిప్రాయం ఇది కాదని వాదించేవారు కొందరున్నారు

అప్పటికాలంలో చోళరాజ్యంలో అన్నింటికంటె పెద్ద ఓడరేవు — పుహార్, ఇది కావేరినది ముఖద్వారంలో కలదు

గంగానది ముఖద్వారంలోని తామ్రలిప్తి కళింగతీరంలోని పాలూరా మొదలైనవన్నీ ఒకనాడు పేరందిన పెద్ద ఓడరేవులే

క్రీస్తుశకం ఏడవశతాబ్దంలో చెన్నపురి సమీపంలోగల మామల్లపురం (మహాబలిపురం) దక్షిణాది ముత్తకే పెద్ద ఓడరేవు ఇక్కడినుంచే ద్వీపదేశాలకి [illegible] చైనా యాత్రికుడు హుయాన్‌సాంగ్ ఆరో చించాడు

ప్రాచీన భారతదేశపు నౌకాచరిత్ర వైభవోన్నతిని ఇంతగా పేర్కొనడం — ఈనాడు నౌకానిర్మాణంలో నేమి, నౌకాయానంలోనేమి మనం ఎంత అధోస్థితిలో నున్నామో తెలపడానికే

ఈనాడు విదేశాలతో మనం జరప గలుగుతున్న నౌకా వాణిజ్యం నామమాత్రం సరిగదా, మన కోస్తా వ్యాపారమైనా పూర్తిగా మన చేతిలో లేదు

సముద్రయానం చేసేపాటి నౌకలను నిర్మించగల నౌకా నిర్మాణ కేంద్రం మనకు ఒకేఒకటి కలదు అదీ మన విశాఖపట్నంలో ఇటీవల నిర్మించబడినట్టిదే దాన్ని సయితం దాని సంస్థాపకులు ప్రయోజనవంతంగా తమకు తామై మరి నిర్వహించలేనిస్థితి ఏర్పడింది

ఈ పరిస్థితిలో విశాఖపట్నం నౌకా నిర్మాణ కేంద్రం మూసివేయబడకుండా, దాన్ని కొనివేయడానికి భారత ప్రభుత్వం నిర్ణయించడం ముదావహం

నౌకా నిర్మాణం జరగనిదే, నౌకా వ్యాపారం వృద్ధికానిదే, మనదేశ స్వాతంత్ర్యాన్ని నిలుపుకోనడం దుస్తరం. ఆదిలో ఎన్ని కష్టనష్టాలు వచ్చినాసరే ఈ పరిశ్రమలో మన దేశం ప్రధానస్థానాన్ని సాధించి తీరవలసిందే

వరహారవ శతాబ్దంలో మొగల్ సామ్రాజ్యం నౌకా నిర్మాణ ప్రాధాన్యాన్ని గుర్తించలేకపోయింది అది శిథిలంకావడానికి ఇదొక ముఖ్య కారణం పంధొమ్మిదవ శతాబ్దంలో జపాన్ నౌకా నిర్మాణ ప్రాధాన్యాన్ని గుర్తించగలిగింది అది ఆసియాలో కొంతకాలం తిరుగులేని రాజ్యం కావడానికి ఇదొక ముఖ్య కారణం

కాంటన్‌కు మరింత ప్రమాదం

70 మైళ్ళలో గెరిల్లా చర్యలు

హాంగ్‌కాంగ్ ఆగస్టు 30— కమ్యూనిస్టు సేనావాహినులకు అగ్రగామి దళాలుగా కృషిచేస్తున్న 3000 మంది గెరిల్లాలు కాంటన్‌కు ఈశాన్యంగా 70 మైళ్ళదూరంలోవున్న ముఖ్యమైనకోమింటాంగ్ కేంద్రం లంగ్ మెన్‌ను స్వాధీనంచేసుకున్నారని ఇక్కడికి వచ్చిన వైశా వార్తలవల్ల తెలుస్తున్నది.

కాంటన్‌కు తూర్పుగా 80 మైళ్ళదూరంలో వున్న పెన్ లింగ్ పట్టణం వీరి తరువాత లక్ష్యమని తెలుస్తున్నది

ఉత్తరాన హాంకౌ కాంటన్ రైల్వే మార్గాన్ని ఉత్తరించాలనే లక్ష్యంతో కమ్యూనిస్టు జనరల్ చెంగ్‌కాంగ్ జాదెన్‌నుంచి అన్నాకు సేనలతో పురోగమించారని తెలుస్తున్నది

స్వాటౌకు బ్రిటిష్ కాన్సలేట్ రేవు మూసివేయబడగలదని కాంటన్‌నుంచి వచ్చిన ఒక వార్తవల్ల తెలుస్తున్నది

సిరియన్-ఇజ్రాయలీ యుద్ధ విరమణ సంధి

చర్చలలో ప్రతిష్టంభన?

రాస్పొంజా (సిరియా ఇజ్రాయలీ సరిహద్దు) ఆగస్టు 28— సిరియన్ ఇజ్రాయలీ యుద్ధవిరమణ సంధిని గురించి చర్చించే నిమిత్తమై నియమించబడిన సంఘం ఇక్కడికి సమీపంలోగల ప్రాంతంలో సమావేశమైందని ఆ యందే చర్చించబడిన సమస్యలలో ఒక్కదాన్నికూడా పరిష్కరించలేకపోయిందని ఇజ్రాయలీ ప్రతినిధి నేటి రాత్రి వెల్లడించాడు తిరిగి ఈ సంఘం సెప్టెంబర్ 6 వ తేదీన సమావేశమౌతుంది

జోర్డాన్‌కు పడమరగానున్న ప్రాంతాలనుంచి యుద్ధ విరమణసంధి ప్రకారం సిరియా సేనలు ఉపసంహరించబడవలసివున్నది ఈ సమస్యపై చర్చలలో పేచీవచ్చిందని, కొంతవ్యవధి కావాలని సిరియన్లు కోరినారని అయితే అందుకు ఇజ్రాయల్ ఆమోదించవచ్చునని విశ్వసనీయమైన వర్గాలవారు అంటున్నారు

ఇంగ్లండులోని వివిధ సాంకేతిక కళాశాలలోను రెండు సంవత్సరాలనుంచి విద్య నభ్యసిస్తున్న 63 మంది భారతీయవిద్యార్థులు నేడు స్పెషల్ విమానంలో లండన్‌నుంచి బొంబాయికి బయలుదేరారు

కేంద్ర ప్రభుత్వాధికారాల నిర్వచనం: దాదాపు 50 అంశాలకు రాజ్యాంగ పరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ ఆగస్టు 30— యూనియన్ పార్లమెంటుకే శాసనాధికారంగల అంశాల జాబితాలో పేర్కొనబడిన 50 అంశాలను నేడు రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది నిన్న ఎనిమిది అంశాలు ఆమోదింపబడినాయి వీటిలో ఆయుధాలు మందుగుండుసామగ్రి, అణుశక్తి, ఖనిజసంపదలు, విదేశవ్యవహారాలు దేశంలోపల నడపబడే నౌకాయానం కోశీ, అలిఘర్ విశ్వవిద్యాలయాలు మున్నగు అంశాలుకలవు

యూనియన్ పార్లమెంటు చట్టాలు చేయగల అంశాలపై నేడు రాజ్యాంగపరిషత్తులో చర్చ తిరిగి [illegible] ప్రాంతాల సరిహద్దులను నిర్ణయించే పార్లమెంటు చట్టాలుచేయవచ్చునని పేర్కొనే ఏడవ అంశాన్ని డాక్టర్ అంబేడ్కర్ వవరణలో సరిహద్దు ఆమోదించింది దీనిప్రకారం కంటోన్మెంటు ప్రాంతాలలో స్థానిక స్వపరిపాలన కంటోన్మెంటు అధికార వర్గ నిర్మాణం అధికారాలు అద్దెం కంట్రోలు గృహవసతిని క్రమపరచడం మున్నగు విషయాలపై పార్లమెంటుకు చట్టాలు చేసే అధికారం వుంటుంది

స్థానిక స్వపరిపాలన అనేదానికి బదులు "స్థానిక ప్రభుత్వం" అని చేర్చాలని శ్రీ టి. టి. కృష్ణమాచారి ఒక సవరణ ప్రతిపాదిన్నూ ఇందుకు డాక్టర్ అంబేడ్కర్ ఒప్పుకున్నారని తెలియవచ్చినది

గృహవసతి అద్దెం కంట్రోలు కేంద్రప్రభుత్వం చేతిలో వుండరాదని కోరుతూ శ్రీ మహావీర్‌త్యాగి రెండు సవరణలను ప్రతిపాదించారు కంటోన్మెంటు ప్రాంతాలలో చాలామంది సివిల్ ప్రజలు నివసిస్తున్నారని పట్టణాలలోను కంటోన్మెంటులోను భిన్నమైన శాసనాలుఅమలుపరిస్తే పౌరులకు చాలా ఇబ్బందులు కలగగలవని ఆయన అన్నారు

శ్రీ ఆర్ కె సిధ్వా ఈ సవరణలను వ్యతిరేకించారు సరిహద్దులను నిర్ణయించే అధికారం రాష్ట్రప్రభుత్వం చేతిలో వున్నపుడే యూనియన్ ప్రభుత్వానికి అద్దెంకంట్రోలును తొలగించడానికి సాధ్యం అవుతుందని ఆయన చెప్పారు

గృహవసతిని క్రమపరచడానికి కేంద్రప్రభుత్వానికి అధికారం వుండవచ్చునని అంగీకరించినపుడు అద్దెంకంట్రోలుకు అభ్యంతరం చెప్పనక్కరలేదని డాక్టర్ అంబేడ్కర్ సమాధానమిచ్చారు

విమ్మట 8 9 10 11 అంశాలను చర్చ లేకుండానే పరిషత్తు ఆమోదించింది ఆయుధాలు తుపాకులు వగైరా మందుగుండు సామగ్రి (పేలుడువస్తువులు) పరమాణుశక్తి అందుకు అవసరమైన ఖనిజ ద్రవ్యాలు, విదేశవ్యవహారాలు [illegible] కార్యాలయాలు వాణిజ్య వ్యవహారాలు మున్నగు విషయాలలో విదేశాలతో జరిగే సకల వ్యవహారాలు ఈ అంశాలపై నిన్న ప్రతిపాదించబడిన మూడు సవరణలు చెందనేరవని అన్యక్షుడు త్రోసివేశారు.

12 వ అంశాన్ని కొంతగించాలని శ్రీ సిబ్బన్‌లాల్ సక్సేనా ప్రతిపాదించారు అయితే ముఖ్య రాజ్య సమితో చర్చించి "కేర మరెక్కడా అతకర్తానియ సంస్థ" అని చేర్చాలని శ్రీ కామత్ సూచించారు ప్రస్తుత మిత్రరాజ్యసమితి భగ్నమై మరొక అంతర్జాతీయ సంఘం నెలకొల్పబడే అవకాశం లేకపోలేదు కనక ఈ సవరణ అవసరమని ఆయన పేర్కొన్నారు

అధ్యక్షుడు: "పదమూడవ అంశం అందుకు అవకాశం యివ్వడం లేదా?"

శ్రీ కామత్: "అలా అయితే 12 వ అంశంలో అవసరమేలేదు అయినా 12 వ అంశంలో సభ్యత్వం విషయం పేర్కొనబడగా 13 అంశంలో అయ్యాసంస్థల కార్యకలాపాలలో పాల్గొనే విషయం మాత్రం ప్రస్తావించబడింది"

డాక్టర్ అంబేడ్కర్ సమాధానం యిస్తూ విదేశవ్యవహారాలు అనే అంశంక్రింద ఏ అంతర్జాతీయ సంస్థలోనైనా సభ్యులుగా చేరగల అవకాశం కలదన్నారు అంతర్జాతీయ సంస్థల కార్యాకలాపాలలో పాల్గొనేందుకు మరొక అంశంకూడా కలదని ఈ పరిస్థితిలో శ్రీ కామత్ సవరణ అనవసరమని ఆయన పేర్కొన్నారు ఇంతకీ ఈ అంశాలకు సంబంధించిన విషయాలలో పార్లమెంటుకు చట్టాలు చేసే అధికారం ప్రసాదించబడుతున్నదేకాని ఈ అంశాలే సర్వమూననీ ఎవరూ భావించరాదని ఆయన వివరించారు ఈ సవరణను ఆమోదించినప్పటికీ తప్పే ప్రమాదం ఏమీలేదని సభ్యులు ఉపసంహరించినట్లు [illegible] పుచ్చునని ఆయన సూచించారు

తర్వాత పరిషత్తు సవరణను నిరాకరించి 12 వ అంశాన్ని ఆమోదించింది 13 14 అంశాలుకూడా పరిషత్తుచే ఆమోదింపబడినాయి

పాకిస్తాన్ "చలువ"

"ఆజాద్ కాశ్మీర్" ప్రజలు గడ్డితో జీవిస్తున్న వైనం

న్యూఢిల్లీ ఆగస్టు 29— ప్రస్తుతం పాకిస్తాన్ ఆక్రమణలోవున్న గిల్గిట్, కాశ్మీరు సంస్థాన ప్రాంతంలోని కృష్ణ గంగ తీరవాసులు ఆహార పదార్థాలు దొరక్క కరువైనందున ఒక రకం పచ్చగడ్డి తింటున్నారని అక్కడి విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది పాకిస్తాన్ సిపాయిలు తీరికలేని రాకపోకల వల్ల ఈ ప్రాంతానికి చేరవేస్తున్నవని అయితే సరఫరా చాలకపోవడంవల్ల ఆ ప్రాంతవాసులు గడ్డితినక తప్పటం లేదని కూడా తెలుస్తున్నది.

1 వ పేజి తరువాయి

భారత కళలు

దేశం ఒక చిన్నఉపసంఘాన్నికూడా నియమించాలని నా సూచన.

"భారత జాతీయ సంస్కృతీ పీఠ మొకదానిని నెలకొల్పాలని బెంగాలులోని రాయల్ ఏషియాటిక్ సొసైటీవారు ద్విశతసంవత్సరాంకితమున ప్రతిపాదించారు భారతీయ సంస్కృతిని వివిధరూపాలలో అభివృద్ధిపరచడమే ఈ సంస్థ లక్ష్యం కావాలి ఈ పీఠానికి నాలుగుకోట్ల రూపాయలమూలధనం అవసరం కాగలదని అంచనా

కేంద్రప్రభుత్వ విద్యాశాఖకు సంబంధించిన సలహాసంఘం ఈ ప్రతిపాదనను పరిశీలించిన పిమ్మట ఈ విధిలో నగదుగాన్ని కేంద్రప్రభుత్వమిచ్చావలసి, తక్కినదాన్ని రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలు ఇవ్వాలని సిఫారసు చేసింది

"ఇండియా ప్రభుత్వం ఈ సిఫారసులను ఆమోదించటం ఈ సంస్కృతీ పీఠాన్ని త్వరలో సాధించడానికి అప్పుడే సన్నాహాలు చెయ్యబడుతున్నాయి ఈ సందర్భంలో ప్రాథమిక కార్యకలాపాలు నిర్వర్తించడానికి కొంత దబ్బు మంజూరు చేయ్యబడింది

ఈ సంవత్సరం మూడు మహాసభలు — కళాపాసకుల ప్రతినిధులతో ఒకటి సారస్వత ప్రవీణులతో ఒకటి నృత్యగానాది కళలలో నిపుణులైన వారి ప్రతినిధులతో మరొకటి జరపడానికి నిర్ణయించబడింది ఈ కార్యక్రమం ప్రకారమే ఈ సమావేశం యేర్పాటు చెయ్యబడింది

"ప్రపంచ వైజ్ఞానిక సమితితో సహకరించే నిమిత్తం జాతీయ సంఘమొకటి నియమించబడింది దేశంలో సంస్కృతిని కళలను వికసింపజేసే కార్యక్రమాన్ని సంస్కృతీ పీఠానికి అప్పగించి భారతజాతీయ సంఘానికి అప్పగించి — ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలనడం మాత్రం ముఖ్యవిషయం

హిందూస్థానీ సంగీతాన్ని కర్ణాటక సంగీతాన్ని అభివృద్ధి పరచడానికి లక్నో మద్రాసులలో రెండు కళాశాలలు నెలకొల్పబడ్డాయి స్కాలర్ షిప్‌ల వితరణం ద్వారా, యువకులైన చిత్రకారులను శిల్పులనుకూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. ఎమ్యూజియం కళాపోషకులు సంచారానికి సౌకర్యాలు కలుగజేసే నిమిత్తం 1,00,000 రూపాయలు మంజూరు చెయ్యబడినాయి ఈ దశ్యం తీసుకొన్నంత మాత్రంచేతనే అధిక ప్రయోజనం కలుగదని నాకు బాగా తెలుసు కాని ప్రస్తుతం మనం యెదుర్కొంటున్న ఆర్థికపు చిక్కులవల్ల ఇంతకంటె ఏమీ చేయలేకపోతున్నాము

ఈ సమావేశం సముచిత నిర్ణయాలు చేయ్యగలదనే ఆశిస్తున్నాను"

పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కైలాస్‌నాథ్ కట్జూ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, 5000 సంవత్సరాలపాటు అవిచ్ఛిన్నంగా ప్రవహించిన భారతసంస్కృతి నానావిధ మూర్తి భారతీయులందరికి గర్వం తవచ్చునని వక్కాణించారు సంఘ వ్యవస్థలోను ఆర్థిక వ్యవస్థలోను కలుగుతున్న మార్పులు కళోపాసకులకు గలిగించిన అనసామాన్య క్షీణతను సంపన్నం చ్యడానికి ప్రయత్నించాలని కూడా ఆయన ఉద్బోధించారు

తీర్మానాలు

వివిధప్రాంతాలలో కలదు వస్తుతం కోశను దాని చిత్రలేఖనాన్ని ప్రారంభించాలని ఇండియాలో అనుసరించవలసిన విధానాలను గురించి నమూనాలనుగురించి గ్రంథాలను ప్రకటించాలని నేటిక్కడ ప్రారంభమైన అఖిలభారత చిత్రకళల ప్రాథమిక సమావేశం తీర్మానం చేసింది

కొత్త సంస్థాన ప్రభుత్వాలు మునిసిపల్ సంఘాలు యూనివర్సిటీలు మున్నగునవి తాజా యువ కళోపాసకులను ప్రోత్సహించవలెనని కోరుతు, జాతీయ విద్యావిధానంలో కళకు స్థానం లేకపోవడంవల్ల ప్రజలలో కళాభిరుచి తగిపోతున్నందుకు ఈ సమావేశం విచారాన్నికూడా ప్రకటించింది

సారస్వత మహాసభ

ప్రముఖులైన పాశ్చాత్య పెత్తలు వివిధ పాశ్చాత్య పరిషత్తుల ప్రతినిధులు సెప్టెంబర్ నెలాఖరుకు ఢిల్లీలో సమావేశమౌతారు ఇండియా ప్రభుత్వం తరపున ప్రపంచ వైజ్ఞానికసమితితో సహకరించేనిమిత్తం నియమించబడిన భారతజాతీయసంఘం ఈ సభను యేర్పాటు చేస్తున్నది

తంజావూరు సరస్వతీమహల్ లైబ్రరీ ఇన్‌ఛార్జి తరపున డాక్టర్ ఆర్ ఎస్ దండేకర్ ఈ సారస్వత సభలో పాల్గొంటారు

ఎనిమిదిమంది చిత్రకారులకు స్కాలర్ షిప్పులు

కలకత్తా ఆగస్టు 25— భారతగ్రామీణ జీవితాన్ని చిత్రించినందుకు స్కాలర్‌షిప్పులను బహూకరించేనిమిత్తం ఎనిమిది మంది ఉత్తమ చిత్రకారులను ఎన్నడానికి నియమించబడిన సంఘం — ఆ అభ్యర్థుల పేరును నేడు ప్రకటించింది 25 సంవత్సరాలలోపు వయస్సుగల చిత్రకారులు మాత్రమే ఈ పోటీలో పాల్గొన్నారు దేశంమొత్తంమీద దాదాపు ఎంబదిమంది పాల్గొన్నారు

గెలుపొందిన అభ్యర్థుల పేర్లు:— శ్రీ ఎస్ హెచ్ రాజా, శ్రీదేబేంద్రనాథ్ చట్టర్జీ, శ్రీ ఎల్. ఎ. జోన్స్, శ్రీ గోపీక్రొప్పడు, శ్రీ ఎస్ వి వాల్ప్‌కార్, శ్రీ మతిలాల్ జైన్, శ్రీ ఎ ఎ పర్వేన్, శ్రీ సమీర్ గుహ [illegible]

హరీంద్రనాథ్ ప్రదర్శనం

భారతీయ సంస్కృతీ కళలను వికసింపజేయుటకు కృషిచేసే "జనమంచ్" అనే సంస్థకు చెందినవారు నిన్న రాత్రి మద్రాసులో హావభావ ప్రదర్శనం జరిపారు శ్రీ హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ, శ్రీమతి సుచిత్రా బెనర్జీ శ్రీమతి స్నేహలతా మోతీ కులకర్ణి మాధవన్ మున్నగువారు ఈ ప్రదర్శనంలో పాల్గొన్నారు ప్రదర్శనమైన పిమ్మట శ్రీ హరీంద్రనాథ్ ఛటో పాధ్యాయను సభికులు ప్రశంసించారు

మీ కల్యాణము మద్రాసు కాపురస్థులు శ్రీ గద్దె రంగయ్య నాయుడుగారి కుమారుడు రామచంద్రమూర్తిగారి ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం [illegible]

ప్రకటన

మా కక్షిదారులు [illegible] శ్రీ గద్దె రంగయ్య నాయుడుగారి [illegible]

షెడ్యూలు:

(1) మద్రాసు జార్జిటౌను పెరియాల్ కోయిల్ వీధిలో ప్రాత సర్వే 7674 నంబరు కీ సర్వే 1612 వ నంబరు సుమారు 695 5/6 చదరపు అడుగుల విస్తీర్ణముగల స్థలములో 40/41 డోరు నెంబరుగల మేడ

(2) మద్రాసు జార్జిటౌను తయ్యప్పముదలి వీధిలో ప్రాత సర్వే 7511 నంబరు కీ సర్వే 1619 నంబరు సుమారు 672 చదరపు గజముల విస్తీర్ణముగల స్థలమున్నూ అందులో 1 వ డోరు నెంబరుగల మేడ

మద్రాసు 29 8 1949 — కొనతాల సూర్యనారాయణ అడ్వకేటు

ప్రకటన

[illegible] లబ్బిపేటలోని ఎస్ బి ఎస్ [illegible] 6035 [illegible] స్థలమును నేను అబ్దుల్ హమద్ [illegible] సాహెబుగారి వలన 14 7 49 వ తేదీన [illegible] వారసులకు బదలాయించిన [illegible] యెందు [illegible] తెలియజేయడమైనది.

గాంధీనగరం విజయవాడ
26.8 49 — బొడ్డపాటి సత్యనారాయణ బి ఏ

స్టాక్కులో సిద్ధముగా నున్నది
ఇటాలియన్ పోర్టులాండు సిమెంటు
వివరములకు:—
మెస్సర్సు జోన్స్ బ్రదర్సు,
మద్రాసు 12

ప్రకటన

[illegible] వెంకటరత్నం పశ్చిమగోదావరిజిల్లా [illegible] గ్రామంలో మా దినపత్రికలు అమ్ముటకు ఏజెంటుగా యీ దినము మొదలుకొని యేర్పాటు చేయబడినారు

మేనేజర్
"ఆంధ్ర ప్రభ"

స్వరాష్ట్ర సాధనకు సత్యాగ్రహోద్యమం

మరికొన్ని నెలలు ఆగి ఆంధ్రులు ప్రారంభించగలరని శ్రీ కాశేశ్వరరావుగారి హెచ్చరిక

విజయవాడ ఆగస్టు 29— త్వరలో ఆంధ్రరాష్ట్రం సిద్ధించకపోతే దానిని గాలించేందుకు నిమిత్తమై ఆంధ్రదేశం మొత్తంలో పెద్ద యెత్తున సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించ వలసి వుంటుందని నేడు యిక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు హెచ్చరించారు.

చెన్నపురి సమేతంగా ఆంధ్రరాష్ట్రాన్ని తక్షణమే నిర్మించాలని కోరుతూ చెన్నపురి విషయమై ఆంధ్రులకు తమిళులకు ఏకాభిప్రాయం కుదరకపోతే [illegible] సమర్పించబడిన వివాదాన్ని [illegible] చెన్నపురి సమస్యను పరిష్కరించడానికి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ కృషిచేయాలని [illegible] శ్రీ కాళేశ్వరరావుగారు అన్నారు.

ఆహారోత్పత్తికి రైతుల కోటాలు

యు పి ప్రభుత్వ ప్రకాశిక

లక్నో ఆగస్టు 29— ఆహార పదార్థాలను పండించేవారైనా వాణిజ్యపు పంటలు పండించేవారైనా ప్రతి తను కోటాగా నిర్ణయించబడిన ఆహార ధాన్యాన్ని ప్రభుత్వానికి యివ్వవలసివుంటుందని నేడు ప్రకటించబడిన రాష్ట్రప్రభుత్వ ప్రకాశికలో వివరించబడింది.

భూమి వ్యవసాయాన్ని బట్టికాక రాబడిని బట్టికాక పంటలని సమ్మనుంచి ప్రభుత్వానికి రైతు యివ్వవలసిన ధాన్యం కోటా నిర్ణయించబడుతుంది (యు పి ఐ)

స్కూళ్ళలో సంస్కృత విద్యాబోధ

పూర్వమున్న ప్రాధాన్యం యివ్వబడుతుందని మంత్రిహామీ

మద్రాసు ఆగస్టు 30— మిడిల్‌స్కూల్ హైస్కూల్ తరగతులలో సంస్కృత భాషాబోధనకు నాలుగైదేండ్ల క్రితమున్న ప్రాధాన్యమే వచ్చే ఏడాదినుంచి యివ్వబడుతుందని మద్రాస్ విద్యాశాఖామంత్రి శ్రీ టి మాధవమీనన్ నిన్న సాయంకాలం మైలాపూర్ (చెన్నపురి) సంస్కృత కళాశాలలో జరిగిన ఒక సభలో సూచించారు.

సంస్కృత విద్యాబోధ ద్వారా నాస్తికవాదాన్ని నిర్మూలించి మన సంస్కృతిని పునరుద్ధరించవలసిన సమయ మాసన్నమైనదని ఆయన వక్కాణించారు

పండిట్ నెహ్రూతో రామానందతీర్థ చర్చ

గంటసేపు సంభాషణ

న్యూఢిల్లీ ఆగస్టు 30— నేటి ఉదయం కౌన్సిల్ ఛేంబర్‌లో ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూను కలుసుకొని ఆయనతో దాదాపు ఒక గంటసేపు నిజాం స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ సంభాషించారు

విదిరుపురు హైదరాబాద్ సంస్థాన పరిస్థితులను గురించి చర్చించి పునరావాస ఛాలెంజ్‌లకు కున్నతి హైదరాబాద్ రాజ్యాంగ పరిషత్తు ఉన్నతి నుంచి ఏ విధంగా పనిచేయాలనే విషయంకూడా వీరు చర్చించి వుండవచ్చు (యు పి)

కొండ విరిగిపడగా 15 మంది దుర్మరణం

తిరువాన్కూర్‌లో పంటలకు విశేషనష్టం

కొట్టాయం ఆగస్టు 30— కుంభవృష్టి కారణంగా గడచిన శనివారం నాడు కొట్టాయంకు సమీపానవున్న దాటా కొండ చరియలు కూలిపోయి కనీసం 15 మంది మరణించి నట్లు తెలుస్తున్నది ఇప్పటివరకు 18 శవాలు దొరికినవి తీవ్రగాయములైన 12 మంది ఆసుపత్రిలో చేర్చబడినారు

నిలువ నీడలేని దాదాపు 150 మందికి స్కూలు భవనంలో ఆశ్రయ మివ్వబడింది

వది వదురవుల్కు విస్తీర్ణంలోని కొండ తడిసి కూలిపోగా ఎనిమిదిమైళ్ళ పొడవున వరి పంట పెద్దకాలువపై ఏ దెబ్బతినదని [illegible] ప్రవాహంలో కొట్టుకొని పోయినవి మూడవపుల వరి పొలాలను పూర్తిగా ముంచేసింది వరి పంటకు దబ్బరు కొబ్బరి విశేషనష్టం సంభవించింది

ఉన్నత ప్రభుత్వోద్యోగులు ప్రమాద ప్రాంతాలను సందర్శించి సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు

గడచిన శనివారంనాడు తొడుపుజవద్ద ఒక కొండగుట్ట కూలిపోయి ఎక్కువగా ఆస్తి ప్రాణ నష్టం కలిగించింది 28 యిండ్లు నేల మట్టమై [illegible] కూరుకుపోయి పెక్కుమంది దుర్మరణం పాలైనారు ఇప్పటివరకు 11 శవాలు దొరికినవి.

పావలా సభ్యత్వం

పునరుద్ధరణకు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ వైముఖ్యం

లక్నో ఆగస్టు 29— యు పి కాంగ్రెసు కమిటీకి డబ్బు కొరత తీర్చడానికై కాంగ్రెసు పావలా సభ్యత్వాన్ని పునరుద్ధరించడానికి అనుమతించవలసిందిగా ఆ రాష్ట్ర సంఘం పంపిన అభ్యర్థనను కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తిరస్కరించినట్లు నేడు రాష్ట్ర సంఘానికి కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు తెలియజేశారు

కరాచీ ఆగస్టు 30— పాకిస్తాన్ ముస్లింలీగ్ కార్యవర్గం నిన్నటి సమావేశంలో పాకిస్తాన్‌లో జమీందారీలను జాగీర్దారీలను పూర్తిగా రద్దుచేయాలని తీర్మానించింది

నానిక ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా జమీందారీలను జాగీర్దారీలను రద్దుచేయాలని సిందూ రాష్ట్రప్రభుత్వాలను కార్యవర్గం హెచ్చరించింది.

విశ్రమ ప్రభుత్వంలో సోషలిస్టుల ప్రవేశం

శ్రీ జయప్రకాశ్ వైఖరి

నూతన రాజ్యాంగంపై నిశితవిమర్శ

బొంబాయి అగస్టు 29—

ప్రస్తుతం అధికారాన్ని చెలాయిస్తున్న కెబినెట్ ప్రభుత్వ యంత్రాలు యథాతథంగా వున్నంతకాలం కాంగ్రెస్‌తో మిశ్రమప్రభుత్వంలో సోషలిస్టు పార్టీ చేరబోదని నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి ఇంటర్వ్యూ చేయగా సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా సెలవిచ్చారు—

"ప్రస్తుతం అధికారాన్ని నిర్వహిస్తున్న కాంగ్రెసుపార్టీ సోషలిస్టుపార్టీతోగాని మరొక పార్టీతోగాని మిశ్రమమంత్రివర్గాన్ని స్థాపించాలనే సూచననైనా చేయలేదుగాన, ఆ ప్రశ్నే రాబోదు. అందుచేత ఇప్పటి ప్రశ్న ఎంతో అకాలంకేను. ఒకసమయాన్ని పురస్కరించుకొని ప్రస్తుతం మనదేశాన్ని ఎదుర్కొంటున్న క్లిష్టసమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెసుతోనేమి ఇతరులతోనేమి సహకరించడానికి సోషలిస్టు పార్టీ సర్వదా సంసిద్ధంగానే వున్నది అయితే ప్రస్తుతం అధికారాన్ని నిర్వహిస్తున్న కెబినెట్ ప్రభుత్వ యంత్రాలు యథాతథంగా వుండగా కాంగ్రెసుతో మిశ్రమ ప్రభుత్వంలో అది చేరబోదు.

శాసనసభలలో కాంగ్రెసుకు నిరంకుశమైన మెజారిటీ వుండడంచేత సోషలిస్టుపార్టీకి అసలు ప్రాతినిధ్యమే లేకపోవడంచేత మిశ్రమ ప్రభుత్వంలో చేరితే సోషలిస్టులకు అవకాశంగానైనా సంభవించి వుండదు

తదనంతరం రాజ్యాంగపరిషత్తు తయారుచేస్తున్న నూతన రాజ్యాంగవిధానాన్ని గురించి ముచ్చటిస్తూ అది ప్రజాస్వామ్యానికంటె నియంతృత్వానికే దగరగా వున్నదని శ్రీ జయప్రకాశ్ అన్నారు

నూతన రాజ్యాంగాన్ని సోషలిస్టుపార్టీ ఎంత మాత్రం హర్షించలేదని వివరిస్తూ రాజ్యాంగ విధానాన్ని సవరించడానికి తగు అవకాశం సోషలిస్టుపార్టీకి చేకూరినవాడు వయోజనులకు ఓటింగ్ అధికారంపై ఎన్నుకొనబడిన రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచేసి సంపూర్ణ ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణంగా కొత్తరాజ్యాంగాన్ని అది తయారు చేయించగలదనికూడా అన్నారు

ఇండియా ఆర్థిక విధానంగురించిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ఇండియా ప్రభుత్వానికి ఆర్థిక విధానమంటూ ఏదీ లేదనడమె సముచితము. ప్రస్తుతం దేశంలో గల సమస్త సాధన సంపత్తి ప్రజల అవసరాలను సరిగా తెలుసుకొని సమగ్రంగా ఆర్థికపురోభివృద్ధికి ప్రణాళిక తయారుచేయవలసి వున్నదని శ్రీ జయప్రకాశ్ అన్నారు (యు పి ఐ)

ప్రపంచానికి ఇండియా మార్గదర్శకత్వం

సంస్కృతీ పునరుద్దీపనకు చేయగల సహాయం వివరణ

మాంట్రియెన్ (స్విట్జర్లెండ్) అగస్టు 28—

నైతిక పునరుజ్జీవన సమస్యను గురించి తర్కించడానికై ఇక్కడ సమావేశమైన ప్రపంచ అసెంబ్లీలో ప్రతినిధుల నుద్దేశించి ఇండియా తన ఐక్యతను పాదించడానికి దోహదమిచ్చిన మూల్యాలను ప్రచారం చేయడంలో సహాయం చేయాలని పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి సి రాయ్ ఉద్బోధించారు

అనేక నాగరికతలు ప్రపంచంలో కల్లోలితమైపోయినవని, ప్రపంచ సంస్కృతీ పునరుద్దీపనకు నేడు ఇండియా సహాయం చేయగలదని నైతిక పునరుజ్జీవనమే దానికి మార్గమని కూడా డాక్టర్ రాయ్ అన్నారు

బర్మా ప్రతినిధి మిస్ హెగెటిన్ టట్ ఉపన్యసిస్తూ ఇలా అన్నది:—

"ప్రాక్, పశ్చిమ ప్రపంచాల సంగమస్థానంలో వున్న బర్మా సర్వజాతుల ప్రపంచ రాజ్యం సమైక్యతకు ఈ సర్వజాతుల విజ్ఞానం ఈ సర్వశ్రేష్ఠులైన జాతులన్నీ సమైక్యతను సాధించడానికి నా మూర్తి కలసిమెలసి దేశాలన్నీ అనంతరం కృషి చేయాలి

మిస్ హెగ్ గత సంవత్సరం హత్య గావించబడిన బర్మా విదేశాంగమంత్రి యు టిన్ టట్ కుమార్తె

డాక్టర్ కేస్కర్

ఆఫ్ఘన్‌రాజుతో హాజాపు గంటసేపు చర్చ

న్యూఢిల్లీ అగస్టు 28—

ఇండియా విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి డాక్టర్ బి వి కేస్కర్ అగస్టు 26 వ తేదీ ఉదయం ఆఫ్ఘనిస్థాన్ రాజును సందర్శించారని దాదాపు 60 నిమిషాలసేపు సంభాషించారని ఇక్కడికి వచ్చిన సమాచారంవల్ల తెలుస్తున్నది ఆఫ్ఘనిస్థాన్ స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో ఇండియా ప్రభుత్వం ఇండియా ప్రజల శుభసందేశాన్ని ఆఫ్ఘన్‌రాజుకు డాక్టర్ కేస్కర్ స్వయంగా అందజేశారు

ఆ సాయంత్రం ఆఫ్ఘనిస్థాన్ ఆర్థిక శాఖ మంత్రి అబ్దుల్ మజీద్ కాంటన్‌కు 20 మైళ్ళ దూరంలో వున్న రాయల్ గార్డెన్స్‌లో డాక్టర్ కేస్కర్ గౌరవార్థమై ఒక విందుచేశారు

అధికంగా సంస్థానాల విలీనీకరణం సమస్యను గురించి సంస్థానాల ప్రతినిధులతో సంభాషించడానికి సౌరాష్ట్ర ప్రజా శ్రీ ధేబర్ సెప్టెంబరు 3 వ తేదీన ఢిల్లీ వెంగాలు

డాక్టర్ సోకర్నో

ఇండొనేసియా యునైటెడ్ స్టేట్స్ తొలి అధ్యక్షుడు కానున్నాడట

హేగ్ అగస్టు 29—

త్వరలో ఏర్పడనున్న ఇండొనేసియా యునైటెడ్ స్టేట్స్‌కు మొదటి అధ్యక్షుని ఎన్నిక విషయమై ఇండొనేసియన్ రిపబ్లికన్‌లకు, ఫెడ్రలిస్టులకు మధ్య సంప్రతింపులు ప్రారంభమైనట్లు నేటి రాత్రి తెలుస్తున్నది

రిపబ్లిక్ తాత్కాలిక మంత్రిసభ నిర్మాణాన్ని గురించి కూడా ఈ సంభాషణలు జరుగగలవని తెలుస్తున్నది అంతర మంత్రివర్గాన్ని ఏర్పరచడానికి వీలుగా ముగ్గురు నాయకులను తొలుదొలుత అధ్యక్షులు నిర్ణయించాలి ఈ ముగ్గురూ మరి ఇద్దరిని కలుపుకొని అంతర మంత్రివర్గాన్ని ఏర్పరుస్తారు ఈ అంతర మంత్రివర్గమే ఆ తరువాత పూర్తి మంత్రివర్గంగా విస్తరిల్లుతుంది

ఈ మంత్రివర్గంలో రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ హాటా పొంటియానక్ సుల్తాన్ రెండవ హమీద్ తూర్పు ఇండొనేసియా ప్రధాని మిస్టర్ అనోక్‌గంగ్, జోగ్యకర్తా సుల్తాను రిపబ్లికన్ నాయకుడు సూతాన్ షహీర్ సభ్యులుగా వుండవచ్చునని తెలుస్తున్నది బహుశా డాక్టర్ హాటా ప్రధానిగా వుండవచ్చునని తెలుస్తున్నది

ప్రస్తుతం ఇండొనేసియా రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో ఇండొనేసియన్ యునైటెడ్ స్టేట్స్ తొలి అధ్యక్షుడుగావుండడానికి ఉభయ ప్రతినిధివర్గాలవారు సమ్మతించినట్లు తెలుస్తున్నది

అధ్యక్ష ఎన్నిక సందర్భంలో అనుసరించవలసిన కార్యక్రమం త్వరలోనే నిర్ణయించబడగలదని తెలుస్తున్నది

హేగ్‌రౌండ్ టేబుల్‌సభలోరాజకీయసంఘంలోని ఇండొనేసియన్ రిపబ్లిక్ ఫెడరల్ ప్రతినిధివర్గాల సభ్యులు ఒక ముఖ్యవిషయాన్ని గురించి చర్చలు జరుపుతున్నారని ఒక ప్రతినిధి వివరించారు ఈ కమిటీ రేపటి సమావేశంలో చర్చకు రాగల విషయాలనుగురించి వారు నేడు చర్చిస్తున్నట్లు తెలుస్తున్నది నెదర్లెండ్స్ ఇండొనేసియన్ యూనియన్‌కు అధికార ప్రదానపత్రం రేపటి ఎజెండాలో మొదటి అంశాలు

సర్వాధికారాలు డచ్ వారినుంచి ఇండొనేసియనులకు బదిలీ చెయ్యడం అత్యవసరమనే అంశాన్ని ఉభయులూ అంగీకరిస్తున్నారు దీనికై ఇందుకు సంబంధించిన వివరాలను గురించి ఉభయ ప్రతినిధివర్గాలు చాలవరకు ఏకీభవించారని తెలుస్తున్నది

యూనియన్ నిర్మాణాన్ని గురించి మాత్రమే వారు ఉభయులలో ఏకాభిప్రాయం విశేషంగా కుదరలేదని తెలుస్తున్నది

ప్రకృతంలో ఇండియా బ్రిటన్‌లకున్న సంబంధబాంధవ్యాలను పోలిన సంబంధబాంధవ్యాలుండవలెనని రిపబ్లికన్లు సూచిస్తూ వుండగా డచ్‌వారుకోరిన పద్ధతిలో నెదర్లెండ్స్‌తో అతిసన్నిహిత సంబంధం వుండవలెనని ఫెడ్రలిస్టులు వాదిస్తున్నట్లు తెలుస్తున్నది

ప్రధానాంశాలకు ప్రాధాన్యం ఇస్తూ మిగతా అంశాలు ఆయా పరిస్థితులకు అనుగుణ్యంగా మారగలవనేది రిపబ్లికన్ల ప్రతిపాదన ముఖ్యాంశం ఇక ఫెడ్రలిస్టులు సూచించే పద్ధతిలో వివరవరకు రాజకీయమైన అన్ని సంగతుల అన్ని వివరాలు ముందే తయారు చేయబడుతాయి

ఇలాగే డచ్‌వారిలో సైతం రెండు పక్షాలు ఏర్పడినవి

ప్రొఫెసర్ కారల్ రోమ్ నాయకత్వాన కరడు కట్టినకన్సర్వేటివ్‌లందరూ ఫెడ్రలిస్టుల వైఖరిని బలపరుస్తూ వుండగా మిగతా వారు కార్మిక నాయకుడు మిస్టర్ వాన్ వెటర్స్ నాయకత్వాన రిపబ్లికన్ పద్ధతిని ఆమోదించడానికి ఇష్టపడుతున్నారు ప్రస్తుత డచ్ ప్రతినిధివర్గంలో ఫెడరలిస్ట్ పక్షాల వాదానికి అనుకూలురు ఎక్కువగా వున్నట్లు కనబడుతున్నది ఈ వివరాలనుగురించి మరింతగా పట్టుబట్టినట్టయితే ఈ సమావేశానికి అడుగులోనే హంసపాదు పడగలదని ఇక్కడ అందరూ గుర్తిస్తున్నారు ఈ యూనియన్ నిర్మాణం ఉభయులకూ సంతృప్తికరంగా వుండేటట్లు జరగవలసివున్నదనే అంశాన్ని గుర్తించవలసిందిగా ప్రధానమంత్రి అందరికి విజ్ఞప్తి చెయ్యబడింది

స్వతంత్ర ప్రజాసంతో డచ్ వలసరాజ్య విధానానికి భరతవాక్యం పాడగలదని రిపబ్లికన్లు భావిస్తుండగా అప్పటినుంచి కొత్త సంబంధబాంధవ్యాలు ఏర్పడగలవని ఫెడ్రలిస్టులు డచ్ వారు భావిస్తున్నారు

యూనియన్ నిర్మాణాన్ని గురించి ఈ రౌండ్ టేబుల్ సభకు హాజరవుతున్న వివిధ ప్రతినిధివర్గాలలో ప్రముఖంగా వున్న ఈ అభిప్రాయాలన్నీ రేపు రాత్రి వీరందరికీ డచ్ విదేశాంగ మంత్రి మిస్టర్ స్టిక్కర్ చేయనున్న విందులో స్పష్టంగా ఒక రూపానికి రాగలవని అభిజ్ఞులు భావిస్తున్నారు ముగ్గురు అధ్యక్షుల ప్రతినిధుల మధ్య నేడు జరిగిన సంభాషణలు ముగిసిన వెంటనే రౌండ్ టేబుల్ సభ ఆర్థిక సంఘం రేపు మధ్యాహ్నం సమావేశం కగలదని నేటిరాత్రి ఇక్కడ ప్రకటించబడింది

రేపు జరుగనున్న రెండవ సమావేశానికి ఇప్పటినుంచి సన్నద్ధమవడానికి వీలుగా పైదీకోవ సంఘం సభ్యులుకూడా నేడు ఇష్టాగోష్ఠిగా చర్చలు జరిపారు

గత శనివారంనాడు ఇక్కడికి తన ప్రతినిధివర్గ సభ్యులతో సహా వచ్చిన రిపబ్లికన్ మిలిటరీ కమిటీ నాయకుడు డాక్టర్ లెమినా డచ్ సైనిక నిపుణులతో ఫెడరల్ సైనిక నిపుణులతో ఇండొనేసియానుంచి డచ్‌సేనల ఉపసంహరణ ప్రణాళికలను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది

బ్రిటిష్‌వారు తమ సైనికులను ఇండియా నుంచి ఉపసంహరించుకున్నప్పుడు ఎట్టి పరిస్థితి ఏర్పడిందో తెలుసుకోవడానికి డాక్టర్ లెమినా ఇటీవల ఇండియాకు వెళ్ళారని రిపబ్లికన్ ప్రతినిధి ఒకరు నేడు వివరించారు అయితే ఇండియా పరిస్థితికి ఇండొనేసియా పరిస్థితికి ఎంతో తేడా వున్నదని డాక్టర్ లెమినా ఆయన సహచరులు గుర్తించారని కూడా ఈ ప్రతినిధి వివరించారు

న్యూగినీ భావి

తూర్పు ఇండొనేసియా వాదం

బటేవియా అగస్టు 29—

తూర్పు ఇండొనేసియా అధ్యక్షుడు సుకావటి నేడు పత్రికా విలేకరులతో సంభాషిస్తూ ప్రస్తుత హేగ్ సమావేశం తరువాత డచ్ న్యూగినీపై సర్వాధికారాలు తూర్పు ఇండొనేసియాకు సంక్రమించవలసి వున్నదని అన్నారు

డచ్ న్యూగినీపై ఆస్ట్రేలియాకు కర్మకర్తృత్వాధికారం వుండాలని ఆస్ట్రేలియన్ పత్రికలలో ప్రచురించబడ్డ వార్తలకు జవాబుచెబుతూ ప్రకృతంలో డచ్ న్యూగినీ తూర్పు ఇండొనేసియాలో చేరివున్నదని హేగ్ సభానంతరం కూడా అట్లే ఉండడం సముచితమని ఆయన అన్నారు

అయితే డచ్ న్యూగినీ భావిని గురించి డచ్ అధికారులు తమ వైఖరిని ఇంతవరకు వివరించలేదు

న్యూగినీలోని కొంతమంది పెద్దలు మిస్టర్ జోహాన్ ఆరిక్స్ నాయకత్వాన డచ్ న్యూగినీని ఇండొనేసియన్ యునైటెడ్ స్టేట్స్‌లో చేర్చకుండా స్వతంత్ర రాజ్యంగా పరిగణించవలెనని జూలియానా రాణికి డచ్ ప్రధానికి ఒక విజ్ఞప్తి పంపించారు

డాక్టర్ ఆరిక్స్‌ఆర్జీని ప్రతిఘటిస్తూ మరికొందరు న్యూగినీ ప్రజలు పంపిన దరఖాస్తు ఒకటి డాక్టర్ సోకర్నోకు చేరినట్లు జోగ్యకార్తానుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది

డచ్ రాజరికంతో సన్నిహిత సంబంధాలు వుంచుకోవాలని వాదించే వారి తరఫున ఒక ప్రతినిధివర్గం రేపు హేగ్‌నగరానికి బయలుదేరనున్నది

డచ్‌సైన్యంలో మొదటి రెండు బ్రిగేడ్లు త్వరలో హాలెండ్‌కు బయలుదేరగలవని డచ్ సైనిక ప్రతినిధులు ప్రకటించారు

ఆసియా దూరప్రాచ్య దేశాల ఆర్థికసంఘం

ఇండొనేసియా ప్రతినిధులకు పాస్‌పోర్టుల నిరాకరణ

బాంగ్‌కాక్ అగస్టు 29—

ఆసియా దూరప్రాచ్యదేశాల ఆర్థికసంఘం బాబూకు జరుగు ఉక్కు ఉపసంఘ సమావేశం నేడు ఇక్కడ జరిగింది బటేవియాలోని నెదర్లెండ్స్ అధికారులు పాస్‌పోర్టులు ఇవ్వడానికి నిరాకరించడంతో ఇండొనేసియా ప్రతినిధివర్గం ఈ సమావేశానికి హాజరుకాలేకపోయింది అప్పుడు డాక్టర్ సారసోను ఈ కమిటీ ఇండొనేసియా తరఫున ప్రత్యమ్నాయ ప్రతినిధిగా ఆమోదించింది

శ్రీ బోహాజా ప్రసంగిస్తూ బీహారుకోసం ఏప్రిలు ఇండియా ప్రభుత్వం ఉక్కు కర్మాగారాలను నిర్మించడానికి పూనుకుందని సభవారికి తెలియపరిచాడు అంతట సభ మర్నాటికి వాయిదా పడింది

విదేశాలలో జపాన్ కాన్సలేట్ కార్యాలయాలు

త్వరలో స్థాపించబడగలవట

టోకియో అగస్టు 28—

యుద్ధం ముగిసినప్పటినుంచి మందకొడిగా వుంటున్న జపాన్ విదేశాంగ కార్యాలయం ఇక నుంచి ముందుగా అమెరికాలోను ఆ తరువాత ఇతర దేశాలలోను జపాన్ కాన్సలేట్ కార్యాలయాలను స్థాపించడానికి అమెరికా స్టేట్ శాఖ ఆదేశానుసారం కృషి చెయ్యగలదని "జిజి షింపో" పత్రిక వ్రాసింది

ఈ ఏడాది లోగా న్యూయార్క్, శాన్ ఫ్రాన్సిస్కో లాస్ ఏంజిల్స్ చికాగో న్యూఆర్లియన్స్ డెనవర్ సీటిల్ హానోలూలూ వగైరా నగరాలలోను ఆ తరువాత సావోపాలో బ్యూనస్ ఎయిర్స్ శాంటియాగో మెక్సికో ఆటావా బొంబాయి కలకత్తా న్యూఢిల్లీ కరాచీ కొలంబో రంగూన్ బాంగ్‌కాక్ సేపుల్ వగైరా నగరాలలోను ఆ తరువాత లండన్ పారిస్ అలెగ్జాండ్రియా హాంగ్‌కాంగ్ సింగపూర్ హనోయ్ నగరాలలోను స్థాపించడానికి ప్రయత్నించగలదని ఈ పత్రిక వ్రాస్తున్నది

డెన్మార్క్ ఆత్మరక్షణ చర్యలు

కోపెన్‌హాగెన్ అగస్టు 28—

డెన్మార్క్‌మీద దండయాత్ర జరిగితే నిరోధించడానికి డేనిష్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో ఆటంబాంబు దాడినుంచి రక్షణ చర్యలు కూడా చేరివున్నవని డేనిష్ విమానదాడి రక్షణ నిపుణుడు నేడు వెల్లడించాడు

అట్లాంటిక్ ఒడంబడిక లక్ష్యాలను అనుసరించి దీర్ఘకాలిక రక్షణ ప్రణాళికను డేనిష్ ప్రభుత్వం తయారుచేస్తున్నట్లు తెలుస్తున్నది.

డాలర్ పరిస్థితిపై వాషింగ్టన్‌లో చర్చలు

క్రిప్స్ సూచనలకు బ్రిటిష్ మంత్రివర్గం ఆమోదం

లండన్ అగస్టు 29—

డాలర్ విషమపరిస్థితిపై వచ్చేవారం వాషింగ్టన్‌లో జరిగే ఆంగ్లో అమెరికన్ కెనేడియన్ ఆర్థిక సంభాషణలలో ఈ సమస్యాపరిష్కారార్థం బ్రిటన్ తరఫున ప్రతిపాదించే నిమిత్తం సర్ స్టాఫర్డ్ క్రిప్స్ రూపొందించిన సూచనలను నేడు బ్రిటిష్ మంత్రి వర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది

ఈ విషయమై ఇంక మంత్రివర్గ సమావేశాలు జరగబోవు

బ్రిటిష్ కోశాంగమంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ విదేశాంగమంత్రి ఎర్నెస్ట్ బెవిన్ రేపు బుధవారం నాడు వాషింగ్టన్‌కు బయలుదేరి వెళుతున్నారు అక్కడ ఆర్థిక సంభాషణలు సెప్టెంబర్ 7 వ తేదీని ప్రారంభమౌతాయి

అగ్రనాయకత్రయం—సర్ స్టాఫర్డ్ క్రిప్స్ (బ్రిటన్) మిస్టర్ జాన్ స్నైడర్ (అమెరికా) మిస్టర్ డౌగ్లస్ అబట్ (కెనడా)—డాలర్ విషమ పరిస్థితిని తొలగించడానికి అమెరికా కాంగ్రెస్ అనుమతిని పొందవలసిన అవసరం లేకుండానే అవలంబించడానికి వీలయే చర్యలేవి ఏ చర్యలకు దాని అనుమతి తప్పనిసరిఅవుతుంది' అనే విషయాలను ముందు నిర్ణయించవలసి వుంటుంది

డాలర్ విషమపరిస్థితిని తొలగించడానికి తాత్కాలిక చర్యలను తీసుకొనడమే అత్యంత వాంఛనీయమని ఇప్పటి పరిశీలకవర్గాలవారు విశ్వసిస్తున్నారు వివాదగ్రస్తమైన విషయాలను కాంగ్రెస్‌లో చర్చకు ప్రతిపాదించి సభ్యుల అభిప్రాయాలను సేకరించి వానిపై తగు చర్యతీసుకోవాలంటే కనీసం వచ్చే వేసవికాలంవరకూ అయినా వ్యవధికావలసి వస్తుంది

అమెరికా కాంగ్రెస్ అనుమతి పొందనవసరం లేకుండా ఈ సందర్భంలో ఈ క్రింది చర్యలను తీసుకోడానికి సాధ్యం కాగలదని తెలుస్తున్నది: అవి ప్రస్తుతం అమలులోవున్న అమెరికన్ రక్షణ సుంకాల విధానంలో అవసరమైన మార్పులను తీసుకు రావడం; స్టర్లింగ్ ఎగుమతిదార్ల పరిస్థితి తక్కువదేవిధంగా కస్టమ్స్ సుంకాలు ఏర్పాటుచేయడం ప్రస్తుతం అమెరికా స్టర్లింగ్ ప్రాంతంనుంచి ఖరీదుచేయడంలేని ముడిఎన్నువులను నిలవచేయడం బ్రిటన్‌కు సామ్రాజ్య ప్రాంతాలనుంచి యూరప్‌నుంచి వచ్చే దిగుమతులకు అమెరికానుంచి వచ్చే దిగుమతులకు వివక్షత పాటించరాదని విధిస్తున్న 1946 వ సంవత్సరపు ఆంగ్లో అమెరికన్ అప్పు ఒడంబడికలోని 9 వ క్లాజును తాత్కాలికంగా రద్దుగావించడం

పాత ఆంగ్లో-అమెరికన్ అప్పు ఒడంబడిక

నిబంధనల కాఠిన్యాన్ని అమెరికా సడలిస్తుందట

వాషింగ్టన్ అగస్టు 28—

1946 వ సంవత్సరపు ఆంగ్లో అమెరికన్ అప్పు ఒడంబడికలోని నిబంధనల కాఠిన్యాన్ని తాత్కాలికంగా కొంతవరకు సడలించి అమెరికానుంచి ఎగుమతి అయేవస్తువుల విషయంలో వివక్షత చూపడానికి బ్రిటన్‌కు అమెరికా అనుమతి ఈయవచ్చునని ప్రస్తుతం ఆర్థిక దుస్థితి ఎదుర్కొంటున్న బ్రిటన్‌కు కొంత సహాయం కలగవచ్చునని ఇప్పటి ప్రభుత్వ వర్గాలవారు తల్పుతున్నారు

ఈ అధికారులు ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న ఆంగ్లో అమెరికన్ ఆర్థిక సంభాషణలు జరుపుతున్న ప్రతినిధివర్గాలకు అత్యంత సన్నిహితులు

1946 వ సంవత్సరపు ఆంగ్లో అమెరికన్ అప్పు ఒడంబడిక ప్రకారం అమెరికానుంచి వచ్చే దిగుమతుల విషయంలో కూడా తక్కిన సామ్రాజ్య దేశాలనుంచి యూరప్‌నుంచి వచ్చే దిగుమతుల విషయంలో చూపబడే సదుపాయాలనే బ్రిటన్ చూపేపద్ధతిని అమెరికా బ్రిటన్‌కు 375 కోట్ల డాలరు అప్పుగా యిచ్చింది

అమెరికన్ ఎగుమతుల విషయంలో పైన పేర్కొనబడిన నిబంధనను ఇప్పుడు అమెరికా బ్రిటన్ కోరికపై తాత్కాలికంగా సడలించవలసి వుంటుంది

ఈ చర్యకు అమెరికా కాంగ్రెస్ అనుమతి పొంద నవసరంలేదని కూడా వీరు తెల్పుతున్నారు

బ్రిటన్‌కు సహాయంచేసే ఉద్దేశంతో అప్పు ఒడంబడికలోని నిబంధనలను సడలించడానికి అమెరికాకు ఇది మొదటిసారి కాదు కూడా

ఈ ఏర్పాటు ఫలితంగా అమెరికాలో ప్రత్యేకంగా తయారుచేయబడే ఫౌంటెన్ పెన్‌లు మున్నగువాటిని ఖరీదు చేయడానికి బ్రిటన్ వర్తకులు బ్రిటన్ లైసెన్సులను నిరాకరించి వారిచేత ఇటాలియన్ పెన్‌లను దిగుమతి చేయించడానికి సాధ్యపడుతుంది ఇటాలియన్ పెన్‌లకు మూల్యం స్టర్లింగ్‌లో చెల్లించవచ్చు

బ్రిటిష్ ఉత్పత్తి పెరుగుదల

డాలర్ సంభాషణలు ఇంక ప్రారంభమౌతాయనగా తయారుచేయబడిన బ్రిటిష్ ఉత్పత్తుల లెక్కలు బ్రిటన్ ఎదుర్కోవలసివచ్చిన ఆర్థిక క్లిష్టపరిస్థితికి దాని డాలర్ స్టర్లింగ్ నిల్వలమధ్య ఏర్పడుతున్న వ్యత్యాసమే ప్రధానకారణమని నిరూపిస్తున్నవి

గత మే మాసంలో బ్రిటన్‌లో ఉత్పత్తులు 1946 మే నెలలో జరిగిన వాటికంటె నూటికి 33 పాళ్ళు హెచ్చినట్లు వైట్‌హాల్ నిపుణులు తయారుచేసిన లెక్కలు విశదం చేస్తున్నవి

"బ్రిటన్ డాలర్లను హెచ్చుగా సంపాదించుకోవాలి"

అమెరికా అధికారుల హెచ్చరిక

వాషింగ్టన్, అగస్టు 28—

అమెరికా చేయగలసహాయం క్రమంగా తగ్గుతు వుండడంచేత బ్రిటన్ తన డాలర్లను హెచ్చుగా సంపాదించుకోవలసిన ఆవశ్యకతను గురించి

యాటంబాంబువల్ల 2,40,000 మంది మరణించారట

న్యూయార్క్ అగస్టు 29—

1945 అగస్టు 6 వ తేదీన హిరోషిమాపై యాటంబాంబు ప్రయోగించబడినప్పుడు దాదాపు 2 40 000 మందిదాకా మరణించి వుంటారని నేడు రేడియోలో ప్రసంగిస్తూ హిరోషిమా మేయర్ షిన్‌జో హమాయ్ వెల్లడించారు

90 వేల మంది లోపునే ఈ దాడిలో మరణించివుంటారని అమెరికా అధికారులు అంచనా వేశారు

యాటంబాంబు ప్రయోగానికి పూర్వం తదనంతరంకూడా సరఫరాచేయబడిన రేషన్ కార్డులనుబట్టి ఈ అంచనా వేయబడిందని ఈ దాడిలో 30 వేల మంది సైనికులుకూడా మరణించారని మేయర్ అన్నారు

ఈ బ్రాడ్‌కాస్ట్ ప్రసంగం హిరోషిమాలో రికార్డు చేయబడింది

జనరల్ కరియప్పకు అమెరికన్ అధ్యక్షునిచే పతక ప్రదానం

న్యూఢిల్లీ అగస్టు 28—

ఇండియా సర్వసేనాధ్యక్షుడు జనరల్ కరియప్పకు అమెరికన్ అధ్యక్షుడు "చీఫ్ కమాండర్" బిరుదాంకితమైన ప్రత్యేక పతకాన్ని సమర్పించడానికి నిశ్చయించారు ఈ నెల 31 వ తేదీన న్యూఢిల్లీలోని ఇర్విన్ స్టేడియంలో జరిగే ప్రత్యేక మహోత్సవంలో ఇండియాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ లాయ్ హెండర్సన్ తమఅధ్యక్షుని తరఫున ఈపతకంతో జనరల్ కరియప్పను అలంకరిస్తారు ఆ సమయంలో ఇండియా ప్రభుత్వం ఉన్నతాధికారులు అమెరికా ఇండియా దేశాల సాయుధబలాల ప్రతినిధులు ప్రత్యేకంగా ఆహ్వానించబడిన అతిథులు సమావేశంలో పాల్గొంటారు

సాధారణంగా అమెరికన్ కాంగ్రెసు ప్రత్యేకానుమతితో పనిలేకుండా ప్రసాదించదగిన పతకాలలో జనరల్ కరియప్పకు ప్రసాదించిన పతకం గొప్పది

యుద్ధసమయంలో మధ్యప్రాచ్యం బర్మా ఇండియాలలోని మిత్రరాజ్య సైన్యాలతో జనరల్ కరియప్ప సన్నిహిత సంబంధం కలిగివుండేవారు అప్పుడు జనరల్ కరియప్ప సామర్థ్యాన్ని అమెరికా గుర్తించినందుకే ఈ పతక ప్రదానంవల్ల స్పష్టమవుతున్నదని పేర్కొంటున్నారు

సంస్థానాలలోను సంస్థానాల యూనియన్లలోను గల అసెంబ్లీ స్పీకర్ల సమావేశం ఢిల్లీలో సెప్టెంబరు ఒకటవతేదీన ప్రారంభమై మూడవతేదీ వరకు జరగగలదని తెలుస్తున్నది

నేడు అమెరికా ప్రభుత్వాధికారు ఒక హెచ్చరిక చేశారు మార్షల్ ప్రణాళికద్వారా ఆర్థిక సహాయం పొందుతున్న దేశాలకు ఈ సంవత్సరం అందజేయబడే సహాయం గత సంవత్సరం దానికంటె నూటికి 30 వంతులు తగ్గగలదనికూడా వీరు స్పష్టం చేస్తున్నారు

ఈ లోటు తీర్చుకొనే విధంగా తన డాలర్ల సంపాదనను వృద్ధి గావించుకొనక పోయినట్లయితే బ్రిటన్ దిగుమతులను ఇతోధికంగా తగ్గించుకోవలసి రావచ్చుననికూడా వీరు స్పష్టం చేశారు

విషమ పరిస్థితి

ఇటీవల శరవేగంతో తరిగిపోతున్న బ్రిటన్ డాలర్ నిల్వల పరిస్థితిని గురించి తర్కిస్తూ ఈ వర్గాలవారు ఇలా అన్నారు:

ఈ విషమపరిస్థితి ప్రభావం ఫలితంగా బ్రిటిష్ సామ్రాజ్యంలోను మొత్తం ప్రపంచ మంతటిలోనుకూడా ఎంతటి క్లిష్టపరిస్థితి ఏర్పడగలదో వేరేపేర్కొన నవసరంలేదు

"ఇటీవల లండన్ వెళ్ళినప్పుడు అమెరికా కోశాంగమంత్రి మిస్టర్ స్నైడర్ ఈ విషమపరిస్థితిని ఎదుర్కొనడానికి బ్రిటన్ సాగిస్తున్న నిర్విరామ కృషిని పరిశీలించి ముగ్ధుడైనాడు అయితే ఈ పరిస్థితి రానురాను అదివరకు అంచనా వేయబడిన దానికంటెకూడా క్లిష్టతరంగా పరిణమించింది"

"బ్రిటన్ వ్యయాన్ని ఇంకా తగ్గించుకోవలసి రావచ్చు"

డాలర్ పరిస్థితిపై "న్యూయార్క్ టైమ్స్" వాఖ్య

వాషింగ్టన్ అగస్టు 29—

బ్రిటన్ తన వ్యయాన్ని మరికొంత తగ్గించుకోవడం తన సౌఖ్యాన్ని బ్రిటిష్ ప్రజలు మరింతగా త్యాగంచేయడం తప్పని సరికాగలదని వచ్చేవారం ఇక్కడ ప్రారంభమయే డాలర్ స్టర్లింగ్ సంభాషణలపై వ్యాఖ్యానిస్తూ "న్యూయార్క్‌టైమ్స్" పత్రిక పేర్కొన్నది

ఈ వ్యాసంలో ఇంకా యిలా వివరించబడింది

"వచ్చేవారం జరగబోయే డాలర్ సంభాషణల పర్యవసానంవల్ల అధికారవర్గాలలో ఆశాభావం ప్రకటించబడుతున్నప్పటికీ బ్రిటిష్ డాలర్ విషమ పరిస్థితి తొలగించడానికి వచ్చేవారంలోనే ఒక మార్గం రూపొందించబడగలదని ఆశించడానికి వీలులేదు ఇది అంతతొందరగా తీరే సమస్య కాదు ఏమైనా బ్రిటిష్‌ప్రజలు తమ సౌఖ్యాన్ని మరికొంత త్యాగంచేయవలసిన ఆగత్యం ఏర్పడగలదనడం మాత్రం తథ్యం అమెరికానుంచి వచ్చేదిగుమతుల విషయంలో బ్రిటన్ విధించే నిషేధానికి అమెరికా అభ్యంతర పెట్టకపోవచ్చును

ఇప్పుడు బ్రిటన్ అమెరికా కెనడాలమధ్య ప్రారంభమయే ఆర్థిక సంభాషణలు ప్రాపంచిక ఆర్థిక పునర్నిర్మాణానికి మూలమైనవిగా భావించవలసివున్నది"

మార్షల్ ప్రణాళికరీత్యా బ్రిటనుకు 96 కోట్ల డాలర్ల కేటాయింపు

పారిస్ అగస్టు 29—

బ్రిటన్‌కు 1949 50 సంవత్సరానికి 96 కోట్ల డాలర్లు కేటాయించబడాలని యూరప్ పునర్నిర్మాణానికై ఆర్థికసహాయ మందజేసేనిమిత్తం ఏర్పడిన మార్షల్ సహాయకసంస్థ అధ్యక్షుడు సెక్రటరీ జనరల్ కూడా సూచించారని ఇక్కడ విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది

అయితే యూరోపియన్ ఆర్థిక సహకారసంస్థ వారుగాని బ్రిటిష్ ప్రతినిధివర్గంవారు గాని ఈ విషయాన్ని నేడు ధ్రువపరచలేదు

తన పునర్నిర్మాణ కార్యక్రమాంతై రెండవ సంవత్సరానికి 151 కోట్ల 80 లక్షల డాలర్లను బ్రిటన్ అదివరలో కోరివున్నది పిమ్మట ఇరు రాజ్యాల ప్రతినిధులతో కూడిన కార్యవర్గం ఈ మొత్తాన్ని 94 కోట్ల 27 లక్షల డాలర్లకు తగ్గించింది అంతట బ్రిటిష్ ప్రతినిధి వర్గనాయకుడు సర్ ఎడ్మండ్‌హాల్ ఈ మొత్తాన్ని బ్రిటన్ ఆమోదించజాలదని స్పష్టంచేశాడు

తూర్పు యూరోపియన్ రాజ్యాల మార్షల్ ప్రణాళిక'

సోఫియాలో సమావేశం

జరిగినట్లు "టాస్" ప్రకటన

మాస్కో అగస్టు 29—

పశ్చిమయూరోపియన్ రాజ్యాల సహాయం కొరకు ఏర్పడిన మార్షల్ ప్రణాళికవలెనే తూర్పు యూరోపియన్‌రాజ్యాల సహాయార్థం స్థాపించబడిన ఆర్థిక పరస్పర సహాయకసంఘం సమావేశం గత గురువారంనుంచి శనివారంవరకు సోఫియా (బల్గేరియా) లో జరిగిందని సోవియట్ అధికార వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటించింది

ఈ సమావేశంలో అల్బేనియా బల్గేరియా హంగరీ పోలెండ్ రుమేనియా చెకోస్లావేకియా సోవియట్ యూనియన్ ప్రతినిధివర్గాలు పాల్గొన్నవి

తూర్పు యూరోపియన్‌రాజ్యాల నాయకులనేకమంది గతవారం సోఫియాలో కానరావడంవల్ల అక్కడ కొమిన్‌ఫారం సమావేశం జరుగుతున్నదని వార్తలు బయలుదేరాయి

అమెరికాకు అప్పుకై యూగొస్లావియా దరఖాస్తు

ఎక్స్‌పోర్ట్ – ఇంపోర్ట్ బ్యాంకిని 250 లక్షల డాలర్లు కోరిందట

వాషింగ్టన్ అగస్టు 29—

యూగోస్లావియా అప్పుకై అమెరికన్ ఎక్స్‌పోర్ట్ ఇంపోర్ట్ బ్యాంకికి దరఖాస్తుచేసిందని నేటి రాత్రి ఇక్కడ ప్రభుత్వాధికారులు విశదంచేశారు

సుమారు 15 మాసాలక్రిందట మాస్కోతో వివాదం ఏర్పడిన పిమ్మట ఆర్థికసహాయంకొరకు మార్షల్ టిటో నేరుగా అమెరికాకు విజ్ఞప్తిచేయడానికి ఇదే ప్రథమం

రష్యా దాని ఉపగ్రహరాజ్యాలు కలిసి విధించిన ఆర్థికదిగ్బంధంనుంచి యూగోస్లావియా విముక్తిచెందేనిమిత్తం మార్షల్ టిటోకు సహాయం అందజేయడమే భావ్యమని అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ ఆచిసన్ బలపరుస్తున్నాడని కూడా తెలుస్తున్నది.

తన దేశంలో రాగి తుత్తునాగం గనుల పరిశ్రమకు అవసరమైన యంత్రసామగ్రిని అమెరికా నుంచి తెప్పించుకొనే నిమిత్తం 250 లక్షల డాలర్లు అప్పుగా యివ్వవలసిందిగా యూగోస్లావియా ప్రభుత్వం కోరిందని అధికార వర్గాలవారు తెల్పుతున్నారు

రాజస్థాన్ హైకోర్టు

జోధ్‌పూర్ అగస్టు 29—

రాజస్థాన్‌లో చేరివున్న వివిధ సంస్థానాలకు చెందివుండగల హైకోర్టుకు నేడు రాజప్రముఖ్ జయపూర్ మహారాజా ప్రారంభోత్సవంజరిపారు

గనోక్వీన్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

కుష్ఠు ★ బొల్లి
వగైరా సెహమచ్చలు తెగ, వదాయ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం బి వి. రెడ్డి (ప్రొప్రయిటరు) బి రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం తూర్పుగోదావరి జిల్లా

దిండ్లకు పడకలకు మాత్రా ఇంటిలకు మిషన్లు తుడుచుటకు మీకు కావలసిన వస్త్రమేన్నను ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి
వాటర్ ఫీల్డు అండ్ కంపెని
5 య బజారు

"బ్రేపిన్స్"—దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది కస్తూరి బంగారు హిమాలయ పర్వత వనమూలికలతో మిళితము లోకమునకు లేకుండచేయ శక్తికలిగిన ఎంతిక్తిపెట్టెకు కనిపించిను 60 మాత్రలు సీ 5 0 0 అన్నునేడు దాశి ఎ వన్ మూర్తి చికాకోల్

కావలెను గజ 10 8 0 లు కిట్టుచీరలు (నమ్మదగిన రంగుల) మాదిరి బట్టలు చౌక్కాలు చీరలు అనేక అందమైన రంగులలో గలవి అమ్ముటకు ఏజెంట్లు కావలెను నమూనా చీర 46" X 6 గజ 1 టి రూ 10 8 0
KRISHNA W G F
Kottar P O Travancore
Telegrams — SWAMY CO

మద్రాసు కార్పొరేషన్ నోటీసు
1 16 9 49 వ తేదినుండి 31 3 1950 వరకు కావలసిన వరిగడ్డి పురవలు సప్లయిచేయుటకు సీలు కవరులో టెండర్లు మద్రాసు కార్పొరేషన్ కమీషనరు 16 9 49 వ మధ్యాహ్నం 3 గంటల వరకు దాఖలు చేసికొందురు
1 సుమారు 28 00 000 పౌనుల మంచి ఎండుగడ్డి - కనవర్ వెన్‌వీ ఎకరం డిపోకు కావలసినది
2 సుమారు 7 00 000 పౌనుల శుభ్రమైన పురవలు కనవర్ వెన్ వీ ఎకరం డిపోకు
వివరములు షరతులుగల టెండరు ఫారములు సెట్టు 1 టికి రూ 1/- చెల్లించి మద్రాసు కార్పొరేషన్ హెడ్డాఫీసు ద్వారా పొందవచ్చును టెండరు ఫారములో నిర్ణయించిన డిపాజిట్టు కార్పొరేషన్ ఖజానాలో చెల్లించి రసీదు టెండరుకు జతపరచి పంపుకోవలెను
ఆమోదింపబడిన టెండరరు సైనరుల విలువలో 1/10 (పదవవంతు) క్యాషు సెక్యూరిటీ క్రింద జమకట్టి కంట్రాక్టు క్రమముగా నడిపించుటకు అగ్రిమెంటు వ్రాసియివ్వవలెను
చెక్కులుగాని ఇతర అర్జునమెంట్లు టెండరు డిపాజిట్టు క్రింద ఆమోదింపబడవు
ఇతర వివరములు హెడ్డాఫీసు ద్వారా తెలిసికొనవచ్చును
రిప్పన్ బిల్డింగ్స్ 26 8 1949 — నరసింహం కమీషనరు

విశాఖపట్నం మునిసిపాలిటీ
18 8 49 తేదీన సూచు అన్‌వాటిక్ కాంట్రాక్ట్ రోడల టెండరు ది 1 9 49 లోగా పంపుకొనవలసినదిగా ప్రకటించబడిన తేదీని 20 9 49 తేదీ సాయంత్రం 4 గంటల వరకు పొడిగించడమైనది
శ్రీ మోహనరావు కమీషనరు

అన్నిచోట్ల సబ్ డిస్ట్రిబ్యూటర్లు కావలెను

ఆర్షరసాయనశాల-ముఖ్యాల (కృష్ణా)
(బాంబే — వరంగల్లు — బెజవాడ)
మా వైద్యశాల ప్రధానవైద్యులు శ్రీ వేటూరి శంకరశాస్త్రి ఎ ఎం ఎ సి గారు సెప్టెంబరు నెల 1 వ తేదీ గురువారం బెజవాడ మా బ్రాంచి వైద్యశాలయందును. 2 వ తేదీ శుక్రవారం వరంగల్లు మా బ్రాంచి వైద్యశాలయందును ఉదయం 8 గంటల మొదలు రాత్రి 8 గంటలవరకు రోగులను చూచెదరు వారి సలహా పొందగోరువారు పై స్థలములలో ఆయా తేదీలయందు వారిని కలుసుకో గోరినాము
మేనేజరు ఆర్షరసాయనశాల

తిరుచునాపల్లి జిల్లా బోర్డు ఎన్నికలు

స్వతంత్ర అభ్యర్థులకు మెజారిటీ

తిరుచ్చి, ఆగస్టు 29—

తిరుచునాపల్లి జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ లేకుండాపోయింది.

రిటర్నింగ్ ఆఫీసరుదగ్గరనుంచి వచ్చిన రిపోర్టుల ప్రకారం, మొత్తం 62 సీట్లలోనూ కాంగ్రెస్‌కు 28 సీట్లు స్వతంత్ర అభ్యర్థులకు 27 సీట్లు, పోషకవర్గాలకు మూడుసీట్లువచ్చినవి

ఒక కాంగ్రెస్ అభ్యర్థి డిపాజిట్ కూడా పోయింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాజీ కార్యదర్శిని స్వతంత్ర అభ్యర్థులు అధిక సంఖ్యాక మెజారిటీతో ఓడించారు

స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 47 సీట్లకు పోటీచేశారు 27 సీట్లు గెల్చుకొన్నారు మూడు చోట్ల డిపాజిట్లు కోల్పోయారు

పోషకులు పన్నెండు సీట్లకు పోటీచేశారు. మూడుచోట్ల గెలిచారు మూడుచోట్ల డిపాజిటు కోల్పోయారు

తంజావూరు జిల్లాలో కాంగ్రెసు విజయం

తంజావూరు జిల్లాబోర్డు ఎన్నికలలో మొత్తం 62 సీట్లలోనూ కాంగ్రెస్ అభ్యర్థులకు 36 సీట్లు వచ్చినవి. 15 మంది స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు ఒక పోషకుడు అభ్యర్థిమాత్రమే వచ్చారు

తూర్పు పంజాబులో పండిట్ నెహ్రూ పర్యటన

సిమ్లా ఆగస్టు 29—

సెప్టెంబరు 17వ తేదీనుంచి ప్రారంభించి తూర్పు పంజాబులోని ఫిరోజ్‌పూర్ లూధియానా అంబాలా జిల్లాలలో ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ పర్యటన చేయగలరని తెలుస్తున్నది.

ఆస్ట్రేలియన్ హైకమీషనర్

మద్రాసు ఆగస్టు 29—

ఇండియాలోని ఆస్ట్రేలియన్ హైకమీషనర్ మిస్టర్ హెచ్ ఆర్ గొలన్ నేడు విమానంలో యిక్కడకువచ్చి, మద్రాసు ప్రధాని శ్రీ కుమారస్వామిరాజాను కలుసుకుని ఆయనతో కొంతసేపు సంభాషించారు

శ్రీ అశోకమెహతా

సికిందరాబాదు ఆగస్టు 29—

నిజాం విద్యుచ్ఛక్తి వల్లణు కార్మికోద్యోగుల కష్టనష్టాలను గురించి శ్రీ అశోకమెహతా నేడు ప్రభుత్వం నియమించిన పరిశీలక కమిటీ ముందు సాక్ష్యంచెబుతూ వర్కులకు నిర్వాహకులు కార్మికులతో సంప్రతింపులు జరపడం అవశ్యకమని అన్నారు

హైదరాబాద్ సంస్థానానికి భారత రాజ్యాంగపరిషత్తులో ప్రాతినిధ్య సాధన యత్నం

—స్వామి రామానంద కృషి

న్యూఢిల్లీ ఆగస్టు 29—

హైదరాబాదు రాజ్యాంగ పరిషత్తుకు సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు జరిపించవలసిందిగా ఇండియా రాజ్యాంగపరిషత్తులో నిజాం ప్రజలకు తగు ప్రాతినిధ్యం కలిగించవలని కేంద్రప్రభుత్వం స్టేట్స్ శాఖవారికి నచ్చచెప్పడానికే తాను ఢిల్లీ వచ్చానని స్వామి రామానందతీర్థ యునైటెడ్ ప్రెస్ విలేకరి ఇంటర్వ్యూ చెయగా అన్నారు

"రాజకీయంగా అన్ని సంస్థానాలకు వలె ఇండియన్ యూనియన్‌లో హైదరాబాదుసంస్థానం ఆచరణలో విలీనమైనా ఇండియా రాజ్యాంగ పరిషత్తులో నేటివరకు ఈ సంస్థానానికి మాత్రమే ప్రాతినిధ్యంలేదు అని కూడా స్వామీజీ చెప్పారు

మొన్ననే ఇక్కడకు వచ్చిన స్వామీరామానందతీర్థ నేటి మధ్యాహ్నం రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని కలుసుకొన్నారు నిజాంసంస్థానంలోని నేటిస్థితిగతులను గురించి స్వామీజీ రాష్ట్రపతికి వివరించారని తెలుస్తున్నది

తరువాత సంస్థానాలశాఖ రాజ్యాంగ సలహాదారు శ్రీ వి పి మీనన్‌ను కార్యదర్శి శ్రీ ఎమ్ కె వెల్లోడిని కలుసుకున్నారు రేపు ప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకొనగలరని తెలుస్తున్నది

తరువాత సర్దార్ పటేల్‌ను సందర్శించడానికి గాను న్యూఢిల్లీనుంచి విమానంమీద బొంబాయి వెడతారట

సెప్టెంబరు ఒకటవతేదీకి ఆయన తిరిగి హైదరాబాదుకు తిరిగి వెళ్ళగలరని తెలుస్తున్నది

"జనవరినాటికి మిలిటరీ గవర్నర్ పరిపాలనకు స్వస్తి"

స్వామి రామానందతీర్థ అభిభాషణ

అంతాబాదు ఆగస్టు 29—

వచ్చే ఏడాది ప్రారంభంలో నిజాం రాజ్యాంగ పరిషత్తు సమావేశమయిన వెంటనే హైదరాబాదులో తాత్కాలిక ప్రభుత్వ స్థాపన జరగగలదని స్వామీ రామానందతీర్థ నిన్న ఇక్కడనుంచి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళడానికిముందు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు నిజాం పరిపాలనా బాధ్యతలను తాత్కాలిక ప్రభుత్వానికి అప్పగించి పెట్టాలనే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం మొదటి నుంచి అనుసరిస్తున్నదనికూడా తెలియజేశారు దీనికి సంబంధించిన అధికార ప్రకటన అద్యతన కాలంలో జరగగలదని తాను ఆశిస్తున్నానని వచ్చే జనవరినాటికి మిలిటరీ ప్రభుత్వం రద్దు జరగగలదని తాను అభిప్రాయపడుతున్నానని కూడా వివరించారు.

"హైదరాబాదులో కమ్యూనిస్టుల బెడదను మిలిటరీ ప్రభుత్వం చాలావరకు అణచివేసింది కాని మిలిటరీ చర్యలవలన కమ్యూనిస్టు ప్రమాదం తొలగదు. దానికి మూలకారణాలను లేకుండా చేయాలి రైతులను దోచుకొనకుండా ఆమీందారులను అరికట్టాలి నల్లగొండ వరంగల్లు జిల్లాలలోని కొన్ని ప్రాంతాల దేశముఖ్‌లను తొలగించాలి" కూడా స్వామీజీ ఉద్ఘాటించారు

వచ్చే కొన్ని నెలలలోనే కమ్యూనిస్టుల బెడద పూర్తిగా తొలగింపబడగలదని కమ్యూనిస్టులకు ఇంకా రాజకీయ ఎత్తులు అనేవి లేకపోగా కాంగ్రెస్‌వాదులను వారి అనుయాయులపై దౌర్జన్యాలకు పూనుకొనే "దండు"గా వారు వ్యవహరిస్తున్నారని అన్నారు

హైదరాబాదులో కమ్యూనిస్టుల భూమి పంపిణీ విధానాన్ని గురించి ప్రస్తావిస్తూ ఈ పంపిణీ అనేది విపరీతంగా జరగలేదని వరంగల్లు నల్గొండ జిల్లాలలోని భూస్వాములు వారి భూములను స్వాధీనం చేసుకోవడంలో "పెద్దచిక్కు" అనేది ఏమీ వుండబోదని తెలియజేశారు

కమ్యూనిస్టు ప్రమాద నివారణకు సక్రమ భూమిపంపిణీ విధానమే చక్కని మార్గమని కూడా తన అభిప్రాయం తెలియజేశారు

మిలిటరీ ప్రభుత్వం తలపెట్టిన భూస్వామ్య సంస్కరణలు రైతులకు ఎంతవరకు సహాయం చేయగలవనే ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆ సంస్కరణలు రైతులకు పూర్తి విముక్తి కలిగించవు; కాని కొంత మేలు చేకూర్చగలవు అన్నారు

నూతన పరిస్థితులలో సంస్థాన ముస్లింల వైఖరి గురించి ప్రస్తావిస్తూ ప్రజాస్వామిక పద్ధతులకు అనుగుణంగా వ్యవహరించాలనే భావం ముస్లిం ప్రజానీకంలో హెచ్చుగావుందని కాని అభిప్రాయం ఇంకా స్పష్టపడలేదని అంటూ 10 000 మంది ముస్లింలు కాంగ్రెస్ సభ్యులుగా చేరారని తెలియజేశారు ముస్లింల పునరుద్ధరణకు వారి మన్నన పొందడానికి స్టేట్ కాంగ్రెస్ తీవ్రంగా కృషి చేస్తున్నదని కూడా ప్రకటించారు.

"పిలువని పేరంటం"

అల్లామా మష్రికీ చర్య.

మహమ్మద్ ఇస్మాయిల్ ఖండన

మద్రాసు ఆగస్టు 29—

ఇండియాలోని ముస్లిములు చెప్పనలవికాని కష్టనష్టాలను గురి అవుతున్నారని మిత్రరాజ్య సమితికి అల్లామామష్రికీ ఫిర్యాదు చెయ్యడంపై ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు మిస్టర్ మహమద్ ఇస్మాయిల్ నేడు ఒక ప్రకటన చేస్తూ ముస్లిములకు తెలియకుండానే వారిని ఉద్ధరించడానికి మష్రికీ కంకణం కట్టుకొనడం తన కార్యక్రమం కలిగిందని పేర్కొన్నారు ఇంకా ఆయన క్రింది విధంగా అన్నారు:

"మా కష్టసుఖాలు గురించి మేము చూసుకొనగలం ప్రభుత్వంవారితో సమాలోచించి మాకష్టాలను తీర్చుకొనగలం స్వశక్తిపైనే ఆధారపడి వుండగలము మా విషయమై ఎవరు ఈ విధంగా శోకం కల్పించుకొనడం మా ఆత్మగౌరవానికే భంగం ఇండియన్ ముస్లిములపట్ల అల్లామాకు నిజంగా గౌరవాభిమానాలు వున్నట్లయితే ఇండియా పాకిస్థాన్‌ల మధ్య సుహృద్భావం పెంపొందాలని హృదయపూర్వకంగా వాంఛిస్తున్నట్లయితే ఆయన తన కార్యవిధానాన్ని పూర్తిగా మార్చుకోవాలి

పత్రికలపై-పన్ను విధింపు

యూనియన్ అధికారంగా వుండాలని 105 మంది పరిషత్తు సభ్యుల వాదన

న్యూఢిల్లీ ఆగస్టు 29—

పత్రికల మీద పన్ను విధింపు అడ్వర్‌టైజ్‌మెంట్లమీద పన్ను వసూలుతో సహా కేంద్రం అధికారంకింద వుండాలని కోరుతూ సూచన రాజ్యాంగంలోని శాఖలకు 105 మంది రాజ్యాంగపరిషత్తు సభ్యులు సవరణ ప్రతిపాదించవలెనని నోటీసు ఇచ్చారు.

ఈ సవరణ ఆవశ్యకతను గురించి పరిషత్తు కాంగ్రెస్ పార్టీ పరిశీలన జరుపుతున్నది కూడా

నిజాంలో ధాన్యం లెవీ వసూలు పద్ధతి

"బొంబాయి రాష్ట్రాన్ని అనుసరించాలి"

ఆహార సలహాసంఘం సూచన

హైదరాబాదు ఆగస్టు 29—

నిజాం రైతులవద్ద అదనంగావున్న ధాన్యాలను సేకరించడంలో బొంబాయిలో అమలులో వున్న లెవీ పద్ధతిని అనుసరించాలని ప్రభుత్వం చేసిన సూచనకు హైదరాబాదు ఆహార సలహాసంఘం నేడు ఆమోదించింది.

హైదరాబాదు కో ఆపరేటివ్ కమ్మర్షియల్‌ను ప్రభుత్వ డిపార్టుమెంటుగా మార్చివేయడం జరిగితే దానిలోనిలో పాలనువదలించి సహకార సంఘంగా దానిని నడపడానికి కృషిచేయాలని కూడా ఈ కమిటీవారు సూచించారు ఈ సంస్థ భవిష్యత్తు కార్యక్రమ నిర్ణయానికిగాను విపులంగా ఒక సంఘాన్ని నియమించాలని కూడా ప్రభుత్వానికి ఈ కమిటీవారు విజ్ఞప్తిచేశారు

కాయధాన్యాల ఎగుమతుల దిగుమతులపై ప్రస్తుతంవున్న నిషేధాలను పోదిగించాలని కూడా ప్రభుత్వానికి సలహాయిస్తూ ఒక తీర్మానం చేశారు పప్పులు వేరుసెనగ గింజలు ఆముదపుగింజలు వగైరాల ఎగుమతి మీదవున్న నిషేధాన్ని తొలగించాలని కోరుతూ నెయ్యి మీగడ ఉల్లిపాయలు చింతపండు వగైరాల ఎగుమతి నిషేధించాలని కూడా సూచించారు

అంతకుముందు శ్రీ పి హెచ్ కృష్ణారావుగారు కమిటీని ప్రారంభోత్సవం చేశారు

వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ రాజాగారు ఆహార ధాన్యాల రవాణా పూర్తి కంట్రోలు వుండాలని చెప్పారు

హైదరాబాద్ జాగిర్ల నిర్వహణ

శ్రీ యల్ యన్. గుప్తా నియామకం

హైదరాబాద్ ఆగస్టు 29—

జాగీర్ల నిర్వాహకాధికారిగా హైదరాబాద్ ప్రభుత్వం ఆర్థిక శాఖా కార్యదర్శి శ్రీ యల్ ఎన్ గుప్తా నియమించబడినట్లు నేడు మిలిటరీప్రభుత్వం ప్రకటించింది.

ప్రభుత్వానికి చెందిన భూములలో జాగీర్లు లీనం చేయడంవల్లను వాటిమీద అజమాయిషీ చేయడమే ఈ నిర్వాహకునిపని దాదాపు 21 600 చదరపుమైళ్ళ విస్తీర్ణం గల జాగీర్ భూములు యిప్పుడు ప్రభుత్వం [illegible] వచ్చినవి

షోయెబుల్లా హత్యాభియోగం

ఇద్దరు ముద్దాయిలచే నేరం ఒప్పుందం

హైదరాబాదు ఆగస్టు 29—

షోయెబుల్లా హత్యకేసులో ప్రత్యేక విచారణ సంఘం నేడు తిరిగి సమావేశం కాగానే సిటీ మేజిస్ట్రేటు శ్రీ శంకరప్రసాద్‌ను ముద్దాయిల పక్షం క్రాసు పరీక్ష ప్రారంభించారు

నేడు కోర్టుకు చాలామంది ప్రేక్షకులుగా వచ్చారు

ముద్దాయిల పక్షం ప్రశ్నలకు సమాధానం చెబుతూ ముసింజాను చీఫ్ మేజిస్ట్రేటు ఉదయం 10 గంటలకు తన కోర్టుకు పంపించారని అదే రోజున మధ్యాహ్నం ఒంటి గంటకు నేరాన్ని అంగీకరిస్తూ అతనిచ్చిన స్టేటుమెంటు తీసుకొనవలసిందిగా చేయబడినదని శ్రీ శంకరప్రసాద్ వివరించారు. చీఫ్ మేజిస్ట్రేటు పంపిన ఉత్తరంపైన కొంతెం తాతీ ముద్దాయిని కోర్టుకు హాజరు పరచాలని తాను వ్రాసినట్లు తెలియజేశారు స్టేటుమెంటు తీసుకునే అప్పుడు పోలీసు అధికారి ఎవరూ దగ్గరలేరని ఈ మాదిరి స్టేటుమెంట్లు తీసుకొనవలసిన విధానాన్ని గురించి హైకోర్టు సర్క్యులర్‌లో పేర్కొనబడిన సూచనలన్నిటిని తు చ తప్పకుండా అనుసరించానని ఆయన అన్నారు నేరాన్ని అంగీకరించడమంగాని, మానుకోవడంగాని ముద్దాయి యిష్టంపైనే ఆధారపడివున్నదని ముందుగా స్పష్టపరచబడినదని చెప్పారు

గుర్తింపు పెరేడ్ జరపడానికి చీఫ్ మేజిస్ట్రేటు ఉత్తరువులపై తాను షోయెబుల్లాఖాన్ నాపనుండి ఇస్మాయిల్‌ఖాన్‌వద్దకు ఉస్మానియా ఆసుపత్రికి వెళ్ళానని సాక్షిచెప్పారు ఆ సమయంలో సాక్షికి సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు అధికారములుకూడా వున్నందున హత్యకారణాలను విచారించడానికి కూడా అధికారంకలదని భావించారు

తర్వాత రెండవసిటీ మేజిస్ట్రేటుగా పనిచేసిన శ్రీ దిగంబరప్రసాద్ సాక్ష్యమిస్తూ చీఫ్ మేజిస్ట్రేటు ఉత్తరువుపై సూచన ముద్దాయి మోసిన్ రజానుంచి నేరాన్ని అంగీకరించే స్టేటుమెంటు తీసుకున్నానని చెప్పారు ముద్దాయి పక్షం చేసిన ప్రశ్నలకు ప్రత్యుత్తరంయిస్తూ ముద్దాయిని తాను ప్రశ్నించి అతను యిచ్చిన సమాధానాలు స్టేటుమెంటుగా వ్రాశానని వివరించారు

చీఫ్ మెజిస్ట్రేట్ ఉత్తరువు ప్రకారం తాను ఈ వాఙ్మూలం తీసుకున్నానని ఆగస్టు 24వ తేదీ మధ్యాహ్నం తనవద్దకు ముద్దాయిలు కొని రాబడినారని రెండు గంటలవరకు ఆలోచించుకొనవలెనని అవకాశమిచ్చిన తరువాత వాఙ్మూలం రికార్డుచేసి ప్రతి పేజీమీద వారిచేత సంతకాలు చేయించానని చెప్పారు

ముద్దాయిలు ఏదడు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ తానుమూడు వాఙ్మూలాలు రికార్డు చేయడానికి రెండుగంటలసేపు పట్టిందని తెలియజేశారు

తరువాత కాంగ్ హెడ్ అనే హెడ్‌కానిస్టేబుల్ సాక్ష్యం చెప్పడం ప్రారంభించారు షోయబుల్లా హత్యకు సంబంధించిన మొదటి రిపోర్టును ఆయనే తయారు చేశారు

తాను కాచిగూడ పోలీసుస్టేషన్‌లోవుండగా హత్య వార్త తెలిసిందని వెంటనే సబ్ ఇన్స్‌పెక్టరుకు ఈ విషయం తెలియజేసి ఆయన సహా ప్రకారం హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించానని తెలియజేస్తూ షోయెబుల్లాఖాన్ ఇస్మాయిల్‌ఖాన్ ఏవిధంగా గాయాలతో తమ ఇంటి వసారాలో పడివున్నది వివరించారు

ఇస్మాయిల్‌ఖాన్ తనకు చెప్పిన వాఙ్మూలాన్ని వివరించారు వెంటనే తాను సర్కిల్ ఇన్స్‌పెక్టర్ దగ్గరకువెళ్ళి వివరాలు తెలియజేశానని అన్నారు

ఏమ్మట కోర్టువారు ఫలహారానికి లేచారు.

ఫలహారం అనంతరం జరిగిన సమావేశంలో తిరిగి తన సాక్ష్యాన్ని ప్రారంభిస్తూ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి హత్య జరిగిన ప్రాంతానికి వచ్చి షోయెబుల్లాఖాన్ బిడివెళ్ళు, పరిశీలించడం ఎడమచెయ్యి ఇంకా ప్రేలాడుతూ వుండటం చూశానని అన్నారు ఇస్మాయిల్ ఖాన్ ఎడమచెయ్యి పరిశీలించబడివుండటం సంబంధిత గాయాలు చూశానని అన్నారు ముగ్గురు తనను క్రిస్టోళ్ళు కత్తులతో ఎదుర్కొని చేతులు నరికి వేశారని ఇస్మాయిల్‌ఖాన్ తెలియజేశారని కూడా అన్నారు ఈ ముగ్గురిలో గులాం ఒ నగిరి ఇద్దరు సోదరులలో ఒకరువున్నారని తాను చూసినట్లు ఇస్మాయిల్‌ఖాన్ చెప్పారు

వెంటనే ఒక అంబ్యులెన్సుకారులో, తగిన పోలీసు బందోబస్తుతో వీరిని ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి పంపించారని, తనను మరికొంత మందిని అక్కడేవుండి రోడ్డు కాపలాకాయమని సబ్ ఇన్స్‌పెక్టరు ఉత్తరువుచేశారని అన్నారు

ఉదయం హత్యజరిగిన ప్రాంతంలో సోదా చేయగా ఒక పిస్టోలుగుండు, వగైరాలు దొరికినవని అన్నారు

ముద్దాయిల ప్లీడర్ బాదూఖాన్ అడిగిన ప్రశ్నలకు సమాధానంచెబుతూ తాను హత్యజరిగిన స్థలంజగరకు వచ్చేటప్పటికే షోయబుల్లా కుటుంబానికి చెందిన అయిదారుగురు అక్కడ కూర్చున్నారని షోయెబుల్లా తండ్రికూడా అక్కడకువచ్చి శవాన్ని ఆసుపత్రికి పంపించేవరకు అక్కడే వున్నాడని అయితే ఆ ప్రాంతంలో పోలీసు కావలా వుండలేదని అన్నారు

ట్రిబ్యునల్ ప్రెసిడెంటు అడిగిన ప్రశ్నలకు సమాధానంచెబుతూ తనముందర ఈ విషయం పోలీసు డైరీలో వ్రాయలేదని అన్నారు

తరువాత ట్రిబ్యునల్ సమావేశం రేపటికి వాయిదా పడింది

బీబీనగర్ దురంతంకేసు

సికిందరాబాదు ఆగస్టు 29—

బీబీనగర్ దురంతం కేసు సందర్భంగా సయ్యాద్ కాశింరజ్వీతోసహా ఆరుగురు ముద్దాయిలు నేడు స్పెషల్ ట్రిబ్యునల్ ముందు హాజరు పెట్టబడ్డారు

వారిని కేసులో [illegible] సెప్టెంబరు మూడవ తేదీకి కోర్టుకు హాజరు పెట్టవలసిందని ఉత్తరువులు జారీ చేయబడినవి

ఏడవముద్దాయి నకిలీ కోర్టుకు హాజరుపెట్టబడలేదు ప్రస్తుతం జాండీస్ జైలులోవున్నాడు మరికొన్ని కేసులు కూడా వున్నవని మూడవ తేదీనాటికి ఈ ముద్దాయిని కూడా హాజరు పెట్టవలసిందని కోర్టువారు ఉత్తరువు చేశారు మిగిలిన 15 మంది ముద్దాయిలు ఇంతవరకు పట్టుబడలేదు

తప్పు తెలుసుకున్న జమ్ము ప్రజాపరిషత్తు నాయకుని విడుదల

జమ్ము ఆగస్టు 29—

ఈనడుమ జమ్ములో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలకు నిర్వహించిన జమ్ము ప్రజాపరిషత్తు ప్రధాన నాయకుని శ్రీ రూపచందినందాను రెండు మాసాల నిర్బంధం అనంతరం శనివారంనాడు పెరోల్‌పై విడుదల చేశారు విడుదలకు పూర్వం సంస్థానంలో జరుగుతున్న ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు సంతాపం వెల్లడిస్తూ కాశ్మీర్ ఉప ప్రధానికి శ్రీ నంజా ఒక లేఖ వ్రాశారని కాశ్మీర్ హోంశాఖ కార్యదర్శి నిన్న పత్రికా విలేకరులకు తెలియజేశారు

ప్రభుత్వ వ్యతిరేక చర్యలు పాకిస్థాన్‌కే లాభించగలవని తాను తెలుసుకోగలిగానని పరిస్థితులు సరిగా అవగాహనచేసుకొకపూర్వం విచ్చిన్న చర్యలలో సంబంధం పెట్టుకున్నందుకు తాను విచారిస్తున్నానని ఆయన లేఖలో పేర్కొన్నారు విచ్ఛిన్నకర్తలను విరోధించడంలో తాను ఇక ప్రభుత్వానికి తోడ్పాటగలనని కూడా తెలియజేశారు

కాశ్మీర్ జాతీయ మహాసభ

సెప్టెంబర్ 24 వ తేదీన వార్షిక సమావేశం

శ్రీనగర్ ఆగస్టు 29—

జమ్ము-కాశ్మీర్ జాతీయ మహాసభ వార్షిక సమావేశం సెప్టెంబరు 24వ తేదీన ప్రారంభమై నాలుగురోజులపాటు జరుగుతుంది. ఈ సమావేశానికి ప్రతినిధులుగా 600 మంది సంస్థానంలోని వివిధ ప్రాంతాలలో ఎన్నుకొనబడ్డారు.

కాశ్మీర్ ఇండియన్ యూనియన్‌లో విలీనకరణ శాశనాన్ని గురించి గత అక్టోబరు సమావేశంలో చేసిన తీర్మానం ఈ సమావేశంలో విలీకరణ జరుగుతుంది

ఇటీవల షేక్ అబ్దుల్లా ప్రభుత్వం తలపెట్టిన భూస్వామ్య సంస్కరణలు అధికారుల కృషి మొదలగు సంస్థాన ఆర్థిక సమస్యలను గురించి కూడా ఈ సమావేశంలో చర్చ జరగగలదని తెలుస్తున్నది.

చెన్నరాష్ట్రానికి ధాన్యం అదనం కోటా

21 వేల టన్నులేనట

మద్రాసు ఆగస్టు 29—

ఇండియా ప్రభుత్వాన్ని మద్రాసు ప్రభుత్వం అదనంగా రెండులక్షల టన్నుల ఆహార ధాన్యాలను కోరగా 21 000 టన్నులను మాత్రమే ప్రత్యేకించిందని రెండు లక్షల టన్నులను ఢిల్లీ కేటాయించిందన్న వార్త సత్యదూరమని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది

ఢిల్లీ ప్రత్యేకించిన కోటాలో 5000 టన్నులు అప్పుడే చేరినవని తెలుస్తున్నది

ఆహారధాన్యాల వాడకంలో పొదుపరితనం

ఢిల్లీ చెయ్యనున్న ఆదేశాలు

మద్రాసు ఆగస్టు 29—

హెూటళ్లకు వడ్డన సంస్కారాలకు 50 మందికి మించి, ఇతర కార్యాలకు 25 మందికి మించి భోజనాలు పెట్టరాదని ఉత్తరువు చెయ్యడానికి ఇటీవల ఢిల్లీలో జరిగిన సభలో తాత్కాలికంగా నిర్ణయించి చెయ్యబడినట్లు తెలుస్తున్నది

దేశమంతటా ఆహారధాన్యాలను పొదుపుగా వాడాలనే లక్ష్యంతో ఈ చర్య తీసుకొనబడుతుంది.

న్యూఢిల్లీ ఆగస్టు 29—

ఇండియా అమెరికా రాయబారి లాయ్ హెండర్సన్ అనిప్రభుత్వం చేసిన సూచనప్రకారం సెప్టెంబరునెల ప్రారంభంలో అమెరికా వెళ్ళగలరని తెలుస్తున్నది.

ఏకాకి కొరతలో విదేశాలలోని అమెరికన్ రాయబారులు తమ ప్రభుత్వాలతో సంప్రతింపులు జరపడానికి వెళ్ళడమనేది ఆచారమని అమెరికా రాయబారి కార్యాలయం [illegible] ప్రకటనచేసింది తిరిగి నవంబరునెలలో ఆయన న్యూఢిల్లీ చేరగలరట

కాశిం రజ్వీపై మూడవ కేసు

గుల్బర్గాలో దాఖలు

సికిందరాబాద్ ఆగస్టు 29—

రజాకార్ నాయకుడు కాశిం రజ్వీపై మూడవ కేసు గుల్బర్గాలో దాఖలు చేయబడినట్లు నేడు తెలిసింది

గుల్బర్గా జిల్లాలోని ఆలంద్‌లో జరిగిన హత్యలతో రజ్వీకి సంబంధం కలదని ఈ కేసులో ఆరోపించబడింది

ప్రస్తుతం షోయెబుల్లాఖాన్ హత్య కేసును బీబీనగర్ దురంతాల కేసును కాశింరజ్వీ ఇతరులను విచారిస్తున్న స్పెషల్ ట్రిబ్యునల్‌కే ఈ మూడవ కేసునుకూడా అప్పగించవచ్చునని తెలుస్తున్నది. (యు పి ఐ)

మీ సామాన్లు క్షేమంగా రవానా అవటానికి

ప్రార్థనతో



పనిలేదు.

"ధరణీవ్రజ లూహాచేసెకి దానికన్న
పెక్కు విషయాలు ప్రార్థన చక్కబరచు"

టెన్నిసన్ మహాకవి పై విధంగా వ్రాసినప్పుడు, రైలుమీద పంపేసామాన్లు భద్రంగా రవానా అవటమన్న విషయం నిశ్చయంగా అతడి మనసులో ఉండియుండదు రైలుమీద పంపే సామాన్లు చేరవలసినవారికి సరైన వేళకు సరైనస్థితిలో నిశ్చయంగా చేరాలంటే అది వాంఛామాత్రంచే కాదు, ప్యాకింగ్ లేబిల్ మార్కు శ్రద్ధతీసికొనడంవల్ల సాధ్యపడుతుంది.

మీ సామాన్లకు ప్యాకింగ్ లేబిల్ వగైరాల్లో శ్రద్ధ ఇవ్వండి

భారత ప్రభుత్వ రైల్వేలచే ప్రకటించబడినది

దగుసు ఆపుటకు సుఖకర మార్గము

సిరోలిన్ 'రోష్'ని వాడుడు పౌష్టికరము, రుచికరము

SIROLIN 'ROCHE'

రోష్ తయారు

బహిష్టు

ఏ కారణం వలన ఎంత కాలంగా నిలిచిపోయినా "దంతకి రేవని"ని ఉపయోగిస్తే 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహిష్టు అవవచ్చు అమోఘంగా పని చేస్తుంది కాంట్రాక్టుప్రాతిపత్రము గవర్నమెంటు రిజిష్టర్డ్ గ్యారంటీడ్ రు 5 0 0

"దంపతీ వశ" మీ ఇచ్ఛానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది నిరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు 1 4 0 తాత్కాలిక గుణమిచ్చేది రు 1-0 0

వి పి ఖర్చు 14 అణాలు ప్రత్యేకం

శక్తి మదన విలాస్ రసాయన్ వీర్య స్తంభన నరాల బలహీనత హీనత మందగొట్టుతనం మున్నగువాటిని అత్యద్భుతంగా పారద్రోలుతుంది 7 రోజులు ఉపయోగిస్తే చాలు దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి వెల రు 1 8 0

KAVIRAJ M KABYATIRTHA
70 Cornwalis Street, Calcutta

దగ్గు : ఆయాసం

ధాత్రీత్రయ

బిగపట్టుటు గుండెదడ మానును 20 దినములకు సీసా రు 6-0-12-0

చరకాశ్రమం-పోష్టుబాక్సు 93
42 టౌన్ పోలీసుస్టేషన్ వద్ద-బెజవాడ 1.

ప్రాంతీయ గుంటూరు [illegible] ఏజంట్లు కావలెను

[illegible] ఆయుర్వేద ఔషధములు దొరకును.

శబ్దార్థదీపిక రూ 4/-

(15 000 పదములు గల 680 పుటల తెలుగు పాకెట్ డిక్షనరీ)

[illegible] వెంకటరామ్ అండ్ సన్సు రాజమండ్రి.

నూతన జీవితము నాకెట్లు లభించినది

డాక్టరు చోహాన్‌గారికి కృతజ్ఞతలు తెలుపుచున్నాను: నరముల బలహీనతవలన శారీరకపటుత్వము తగి బాధపడుచు పన్నెండు సంవత్సరములవరకు నేను అనేక ఔషధములు సేవించితిని కాని యే మందులవలనగూడా నాకు లాభము కలుగలేదు యౌవనశక్తి సంపూర్ణముగ పోయిన నిరాశ చెందితిని హితుడగు ఒక మిత్రుని సలహా ప్రకారము పునశ్శక్తి నిపుణులగు డాక్టరు చోహాన్ గవర్నమెంటు రిజిష్టర్డుగారి ప్రత్యేక చికిత్సను పొంద నిశ్చయించుకొంటిని నాంపల్లి కమాన్ (హైదరాబాద్) సమీపముగా ఎదురుగా నున్న హుకర్‌డిక్ మెడికల్ హాలులోనికివెళ్ళి డాక్టర్ గారితో కలిసి నా బలహీనతను గూర్చి చెప్పి నేను స్వయముగ డాక్టరు వద్దను తెలిపితిని డాక్టరుగారు నా శరీరమును బాగుగా పరీక్షించి వెంటనే చికిత్స ప్రారంభించిరి ఆశ్చర్యము: రెండవవారములోనే వారిమందు అద్భుతముగా పనిచేసినది నా ఆరోగ్యము గొప్పమార్పుకలిగినది వారిమందులు నా శరీరమును దృఢపరచి నూతనోత్తేజమును కలిగించి యుత్సాహపూరితమగు నూతన జీవితమును ప్రసాదించినది డాక్టరు చోహాన్‌గారికి నేను సర్వదా కృతజ్ఞుడను.

ఇట్లు

డాక్టర్ శేషవెంకటేశ్ హోర్డర్
ఎం బి బి యస్ హెచ్.
కాంట్రాక్టు స్టేషన్
మార్వాడి లేన్
ఎస్ యస్ ఆర్.

సహజ సౌందర్యం



వేలకొలది స్త్రీలు ప్రతిదినం కామినియా ఆయిల్ ఉపయోగించి తమ జుట్టు సౌందర్యాన్ని పెంపొందింపజేసుకుంటున్నారు అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది మెదడుకు బలమిస్తుంది బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది

కామినియా ఆయిల్ (రిజిష్టర్డ్)

ఉచిత సాంపిల్ సీసాకు ఒక అణా స్టాంపు పంపండి

ఆటో దిల్ బహార్ (రిజిష్టర్డ్)

మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా చాలాకాలం నిలిచివుంటుంది ఉచిత సాంపిల్ సీసాకు 4 అణాల స్టాంపు పంపండి

అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను కెమిస్టులవద్దను అమ్మబడుచుండి.

సోల్ ఏజెంట్లు

ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2

కావలెను

అనుభవంగల హిందూ నర్సు ఆరునెలల బిడ్డను పోషించుటకు కావలెను బిడ్డలంటే ప్రేమించే అనుభవంగల ఆయాలుకూడా దరఖాస్తు చేయవచ్చును ఖాయమైన ఉద్యోగము అన్ని సౌకర్యములు గలవు వివరములకు: పోస్టుబాక్సు నెం 401 కేరాఫ్ ఆంధ్రప్రభ మౌంటురోడు మద్రాసు

ఉచితము



ప్రసిద్ధి చెందిన క్లాక్ ఆంబర్ నెం 666 రు రిమ్ము వాడకంవల్ల నెరసిన జుట్టు శాశ్వతంగా నల్లబడుతుంది జుట్టు రాలిపోవడం ఆగుతుంది అందమైన పొడుగాటి ఉంగరాల జుట్టు పెరగడానికి తోడ్పడుతుంది. ఇట్టి ఫలము నివారించును మెదడుకు బల్లదనాన్ని చేకూర్చుతుంది సువాసన కలది ఒక సీసా వెల రు 2 12 0 లు పూర్తి కోర్సు మూడు సీసాలు రు. 6 8 0 లు ఈ నూనెను గురించి ప్రజలలో ప్రచారం చెయ్యడంకోసం ప్రతి సీసాతోపాటు ఒక స్ప్రాప్ఫీ రిస్టువాచ్ (10 సంవత్సరాల గ్యారంటీ చెయ్యబడింది) ఒక లండన్ న్యూగోల్డు ఉంగరం ఉచితంగా ఇవ్వడానికి నిశ్చయించాము

షరా: సరకు నచ్చకపోతే తర పూర్తిగా వాపసు చేస్తాము మూడు సీసాలు ఒక్కసారి కొనేవారికి పోస్టేజీ ఉచితం పైగా నాణ్యమైన ఉంగరాలు 4 గడియారాలుకూడా ఉచితంగా వస్తాయి వెంటనే త్వరపడండి ఈ అవకాశం మించితే మళ్లీరాదు ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రం జరపండి

INDO BRITISH COMMERCIAL CO
MALKA 22 (A R) AMRITSAR

జమీన్ రైతు విమోచనదినం

సెప్టెంబర్ 7 వ తేదీ తెలుగునాట జరపాలని శ్రీ ఓబులరెడ్డిగారి విజ్ఞప్తి

విజయవాడ అగస్టు 28—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ కల్లూరు ఓబులరెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

భారతదేశంలో ప్రథమంగా మా కొద్దీ జమీందారీ పోందు అనే నినాదాన్ని లేవదీసిన ఆంధ్ర రైతాంగానికి సెప్టెంబర్ 7 వ తేదీ ఒక పర్వదినం జమీందారీల రద్దుకు ఆచార్య రంగాగారి నాయకత్వాన 30 ఏళ్లగా జరుగుతున్న ఆందోళన ఆనాడు ప్రారంభమైంది

"మొదట్లో జమీందారీ విధానము రద్దు కావాలని ఆచార్య రంగాగారు ఆందోళన ప్రారంభించినపుడు పలువురు పరిహసించారు కాని ఆ నినాదంలోని విప్లవ శక్తాన్ని గాంధీజీ 1931 లో నే గుర్తించి జమీందారీ విధానము రద్దుకావలసిందే అని వెంకటగిరి సభలో ఉద్ఘాటించడంతో దేశమంతా మేల్కొంది మాకొద్దీ జమీందారీపోందు అనే నినాదాన్ని లేవదీశారు కడకు కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో జమీందారీ విధానాన్ని రద్దు చెయ్యడం ఒక ప్రధాన అంశంగా నిర్ణయించింది

1946 లో కాంగ్రెసు మంత్రివర్గాలు ఏర్పడిన నాటినుంచి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు జమీందారీ విధానమును రద్దు పరచుటకు చర్యలుతీసుకుంటున్నారు ఆయా రాష్ట్రాల పరిస్థితులను అనుసరించి వివిధ రాష్ట్రప్రభుత్వాలు తమ తమ రాష్ట్రాలలో జమీందారీరద్దు శాసనాలుగూడ తీసుకువచ్చాయి

"మద్రాసు ప్రభుత్వంగూడ 1937 లో జమీందారీ విధానం రద్దుకు తొలిచర్య ప్రారంభించి ఇటీవలనే జమీందారీ రద్దు శాసనం చేసింది ఈ జమీందారీ రద్దు శాసనం రైతులకు సంపూర్ణంగా సంతృప్తికరము కాకపోయినా ఏదోవిధంగా జమీందార్ల పాలన తొలగిపోతున్నదిగదా అనే సంతోషాన్ని మాత్రం కలిగించగలదు సెప్టెంబర్ 7 వ తేదీని 33 జమీందారీలను మద్రాసు ప్రభుత్వం స్వాధీనంచేసుకోబోతున్నది ఏమైనా రెండువందల సంవత్సరాలనాటి జమీందారీ దుష్టపాలన అంతమందటం ప్రారంభం కానున్న దినం నిజంగా జమీన్ రైతుల విమోచన దినము

"కావున ఆనాడు జమీన్ రైతుల విమోచన దినము కావున ఆనాడు జమీన్ రైతుల విమోచన దినము"ను రాష్ట్ర మంతటా జరుపగోరుతున్నాను జమీన్ రైతులవలెనే బాధపడుతున్న ఈనాం రైతులుగూడ యీదేవిధంగా ఈనాందారీ రద్దుబిల్లువచ్చి వారి విమోచన దినంగూడ త్వరలో జరగాలని ఆశిస్తూ తెలుగు సంఘం ఐక్యతను ప్రకటించగోరుతున్నాను జమీందారీలరద్దు అనంతరం జరగవలసిన వ్యవసాయ సంస్కరణలవిషయమై ఆంధ్రరాష్ట్ర రైతుకాంగ్రెసు చేసిన సూచనలను శీఘ్రంగా రూపకంగా జరపవలగోరుతున్నాను"

పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు

పోటీలేకుండా కాంగ్రెసు అభ్యర్థి ఎన్నిక

తాడేపల్లిగూడెం అగస్టు 28—

పశ్చిమ గోదావరిజిల్లా బోర్డుకు తాడేపల్లిగూడెం తాలూకా గణపవరం ఫిర్కాకు పోటీచేసిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ సాగిరాజు వీర్రాజుగారు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన్నందున కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కుమ్మరపల్లి వీరభద్రరావుగారు పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు

వివాహ మహోత్సవం

కాళహస్తి అగస్టు 29—

శ్రీ కందగడ్డం చెంగల్వ శెట్టిగారు (మద్రాసు ప్రముఖ జవుళివర్తకులు) 26వ తేదీన చిరంజీవి రామచంద్రయ్యను దత్తుచేసుకున్నారు. నేటి ఉదయం ఆతనికి చిరంజీవి సౌభాగ్యవతి కమలత అమ్మను యిచ్చి వివాహం చేశారు.

వివాహసందర్భంలో శ్రీ చెంగల్వరాయ శెట్టి ఉచిత ధర్మసత్ర నిర్మాణానికి 1 116 రూపాయలు విరాళమిచ్చారు

THE CANARA INDUSTRIAL AND BANKING SYNDICATE LTD

ది కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్

స్థాపితం 1926

మద్రాసు ఆఫీసు 13/14, సెకండ్ లైన్ బీచి, మద్రాసు

"ఇన్ ఫ్లేషన్"- మనమంతా ఏకమై దీనిని నిర్మూలిద్దాం

ఇన్ ఫ్లేషన్ నిర్మూలన ఒకరి పనికాదు అందరి పనీని దీనిని నిర్మూలించవలెనంటే మనం అందరం ఎంతో కొంత కృషి చెయ వలసివున్నాం బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్న మేము ప్రజావసరాలను ఇతోధికంగా తీర్చే ఉత్పత్తి వ్యాపారాలకు సాధ్యమైనంత ఎక్కువగా ద్రవ్యం సమకూర్చడానికి యత్నిస్తున్నాము ఈ సందర్భంలో మీరు చెయ్యవలసినదిది: మీరు నిజంగా ఎంత అవసరమో అదే న్యాయమైన ధరలకు కొనుక్కోండి మీ అంత మీరు సేవింగ్స్ బ్యాంకి అకౌంట్లు ఏర్పాటుచేసుకొనడమే గాక మీకుటుంబంలోని సభ్యు లందరి పేర్ల కూడా అకౌంట్లు పెట్టి క్రమంగా డబ్బు నిలవ చేసుకోండి

టి. ఏ. పాయ్, జనరల్ మేనేజర్

"స్వాన్ బ్రాండ్" నెయ్యి

రాజా నెయ్యను రసాయన శాస్త్రరీత్యా పరీక్షించి పరిశుభ్రమైన పద్ధతులలో కాచి తయారుచేసిన నెయ్యి అన్ని సైజుల టిన్నులలో దొరకును

తయారు చేయువారు

ది ఇండియా క్యానింగు యిండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ

రిడీ నాకులు యీ క్రిందివారిని కలిసికొనుడు

సి యస్ ఆర్ రావు 275 లింగిచెట్టి వీధి మద్రాసు—1

తెలుగునాడు

నిడుబ్రోలు

నిడుబ్రోలు వ్యవసాయదారుల అమ్మకపు కొనుగోలు సహకారసంఘ (ఉత్పత్తి కొనుగోలుదార్ల సంఘం) ద్వితీయ సర్వసభ్య సమావేశం 20వ తేదీన ప్రకాశ్ థియేటర్సు హాలులో అధ్యక్షుడు శ్రీ పాములపాటి బుచ్చినాయుడు అధ్యక్షతన జరిగింది ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకార సంఘాలు స్థాపన అయిననాటినుంచి నామినేటెడ్ సంఘాలు అయినందునకొత్తగా డైరెక్టర్ల అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు జరపటానికి ఈ సమావేశం జరిగింది ఇంతకాలమువరకు ఈ సంఘం జరిపిన వ్యాపార వివరాలను కార్యదర్శి శ్రీ గోగినేని శ్రీమన్నారాయణగారు వివరించారు జమాఖర్చు లెక్కలు ఆమోదింపబడినవి అనంతరం నూతన డైరెక్టర్ల ఎన్నిక జరిగింది శ్రీయుతులు గోవాడ పురంధరమయ్య అధరాపురపు శేషగిరిరావు కొప్పాక వెంకయ్య అలపాటి సుబ్బారావు పాములపాటి బుచ్చినాయుడు ముద్దబోయిన వెంకయ్య పేకెండ నాగయ్యలు డైరెక్టర్లుగా ఎన్నుకోబడినారు వీరిలో నూతన అధ్యక్షుడుగా పాములపాటి బుచ్చినాయుడుగారు ఉపాధ్యక్షుడుగా) అధరాపురపు శేషగిరిరావుగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు కార్యదర్శి అభినందనలతో సభ సమాప్తి చెందినది—

మదనపల్లి

మదనపల్లి శ్రీ గిరిరావు థియసాఫికల్ పాఠశాలను స్థాపించిన శ్రీ గిరిరావుగారి దినోత్సవమును శ్రీ కె రంగరావు (అడిషనల్ ధర్మకర్త, మేజస్ట్రేటు)గారి అధ్యక్షతను బిసెంటు భవనంలో వైభవంగా జరుపబడింది. వినాయకుని పూజతో కార్యక్రమం ప్రారంభింపబడిరి శ్రీ సుబ్బారావు (హెడ్మాస్టర్)గారు అధ్యక్షునికి సభికులకు స్వాగతం చెప్పారు ఉపాధ్యాయుల తరపున శ్రీ ఇ. యన్ సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ శ్రీ ఆర్ గిరిరావుగారు సెకండరీ విద్యావిధానానికై రాయలసీమలో చేసిన సేవను కొనియాడారు శ్రీయుతులు ఆర్ లక్ష్మణరావు ఎ నంజుండప్ప ఆర్ శేషగిరిరావు ఎ శివరామకృష్ణన్ జి వెంకటరమణ కె కృష్ణమూర్తిగార్లు గిరిరావుగారి సేవను గూర్చి ప్రసంగించారు అధ్యక్షులు గెలుపొందిన విద్యార్థినులకు విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు శ్రీ గోవిందసెట్టిగారు ఇచ్చిన శ్రీమతి దేశముఖ్ బంగారు పతకాన్ని పాఠశాలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలైన జి లక్ష్మీనారాయణశర్మగారికి బహూకరించారు విద్వాన్ జి నరసింహశర్మగారి రజిత పతకమును తెలుగులో ప్రథమ శ్రేణి ఉత్తీర్ణులైన ఆచారి సూర్యనారాయణకు బహూకరించారు

నెల్లూరు

28 వ తేదీ ఉదయం నెల్లూరుజిల్లా రాజకీయ బాధితుల సంఘసంయుక్త సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్ యస్ మలయప్పన్ అధ్యక్షతను కలెక్టరు ఆఫీసులో జరిగింది రాజకీయ బాధితుల సంఘ కార్యదర్శి శ్రీ వేమూరు లక్ష్మయ్యగారు బాధితులకు మంజూరు చెయ్యబడిన భూములను వారికి స్వాధీనమయ్యే సందర్భంలో బాధితులకు పోలీసు సహాయం యివ్వవలసిందని కలెక్టరును కోరగా వారు అందుకు సమ్మతిస్తూ ఆయా పోలీసు సబ్ ఇన్స్పెక్టర్లకు ఉత్తరువు చేశారు ఈ నెల 24 25,26 తేదీలలో కోవూరు తాలూకాలోని నార్నికు పూరిత మొదలగు చెరువులోని భూములకు కలెక్టర్ తనిఖీ చేయాలన్నారు ఈ సమావేశంలో శ్రీ పాములపాటి సుబ్రహ్మణ్యంగారు రాజకీయ బాధితుడని అంగీకరించారు

నిడదవోలు

మద్రాసుప్రభుత్వ విప్ (ఆంధ్రరాష్ట్ర) హరిజన సేవక సదహృదయుడు శ్రీ మాంగటి బాపినీడుగారు 22 వ తేదీని యిక్కడకువచ్చి పి డబ్ల్యు డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కలుసుకొని జిల్లాలో అధికాహారోత్పత్తి ఏర్పాటునుగురించి సుమారు ఒకగంటసేపు చర్చించారు అధికాహారోత్పత్తి ధ్యేయంతో జిల్లాలో అమలుపరచవలసిన కొత్త స్కీములు ప్రాజెక్టులనుగురించి సాకల్యముగా చర్చించి కొన్ని సలహాలు యిచ్చారు పిమ్మట శ్రీ మాంగటి బాపినీడుగారిని స్థానిక కెమికల్స్ లిమిటెడువారు ఆహ్వానించి పరిశ్రమాగారంలో జరుగుతున్న కార్యక్రమాన్ని చూపారు శ్రీ బాపినీడుగారు సాదరంగా కంపెనీ కర్మాగారంలో జరుగుతున్న పనినంతను పరిశీలించారు

బొంతలకోడూరు

ఇక్కడ 24 వ తేదీ సాయంత్రము 5 గంటలకు పెద్దవీధిలో శ్రీ తెరియ్యర నన్నగారి అధ్యక్షతను సమావేశమై గ్రామ సేవా సంఘాన్ని నెలకొల్పారు సంఘానికి డాక్టర్ వి కొమ్మరాజుగారు అధ్యక్షులుగాను శ్రీ అల్లం శెట్టి సత్యన్నారాయణగారు ఉపాధ్యక్షులుగాను శ్రీ మాదుగుల సత్యన్నారాయణగారు ప్రధాన కార్యదర్శిగాను శ్రీ బెహరా నరసింహమూర్తిగారు సహాయ కార్యదర్శిగాను శ్రీ అల్లంశెట్టి సీతారామస్వామిగారు కోశాధికారిగాను మరికొందరు సభ్యులుగా కార్యవర్గం ఎన్నుకోబడింది ఆహ్వాన సంఘ కార్యదర్శి ముమ్మ నారాయణమూర్తిగారి అభివందనములతో సభ ముగిసింది

ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరుతాలూకా కాంగ్రెసు సంఘ సమావేశం 23వ తేదీని శ్రీ మందాల కృష్ణయ్యగారి అధ్యక్షతను జరిగింది దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్యపంతులుగారి నిర్యాణానికి సంతాప తీర్మానంచేశారు మైదుకూరు ఫిర్కాకు శ్రీ కె జి బ్బన్నగారిని చాపాడు ఫిర్కాకు శ్రీ యస్ జి పెద్దనాగిరెడ్డిగారిని సభ్యులుగా ఎన్నుకొనుచూ జిల్లాబోర్డు ఎన్నికల ఎంపికలో ప్రతి ఫిర్కాలోని కాంగ్రెసు సభ్యుడు తన ఫిర్కాలోని కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించడానికి అన్ని విధాల సహాయం చేయవలసిందని కాంగ్రెసు అభ్యర్థుల ఎకి ప్రచారం చెయ్యడానికిగాను జిల్లా కాంగ్రెసు కమిటీవారు కొంత ద్రవ్య సహాయము చేయవలెనని గట్టిగా కోరుతూ తీర్మానాలుచేశారు.

యలమంచిలి

యలమంచిలి తాలూకా కాంగ్రెసు సేవకుల సమావేశం 22 వ తేదీ మధ్యాహ్నం జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వనుము వీరభద్రస్వామి (ఎమ్ ఎల్ సి) గారి అధ్యక్షతను జరిగింది దేశభక్త కొండ వెంకటప్పయ్యగారి మరణానికి సంతాప తీర్మానంచేశారు అద్దరుకత్తు తిప్పె విధింపబడ్డ నిర్బంధలై వెన్ను విధానాలను తొలగించి ఇష్టదు వ్యక్తి ప్రభుత్వం తోడ్పడవలెనని కోరారు ప్రస్తుతం ప్రభుత్వమిస్తున్న నూతుల సబ్సిడీలవలన చిన్నరైతులకు అధికాహార ఉత్పత్తికి ఉపయోగించలేదని సదరు సొమ్ము కాల్వలు చెయ్యటం మరమ్మతులకు వినియోగించవలసిందని ప్రభుత్వానికి సూచించారు

బందరు

స్థానిక కాస్మాపాలిటన్ క్లబ్ సభ్యులు 21వ తేదీని సమావేశమై క్లబ్ స్థాపకుడు శ్రీ పిల్లారిశెట్టి సుబ్బారావు నాయుడుగారి మృతికి సంతాపం తెలియజేస్తూ తీర్మానం చేశారు ఆయన స్మృతి చిహ్నంగా ఏటేటా బాడ్మింటన్ టోర్నమెంటు జరుపుటకు తగు ఏర్పాట్లు చెయ్యటం నిమిత్తం ఒక ఉపసంఘం నియమించబడింది

తాడేపల్లిగూడెంలో క్షయరోగచికిత్సాలయం

స్థలం మంజూరుచేయవలసిందిగా విజ్ఞప్తి

ఏలూరు అగస్టు 27—

పశ్చిమ గోదావరిజిల్లా క్షయరోగ నివారణ కమిటీ సమావేశం కలెక్టర్ ఆఫీసులో నిన్న సాయంకాలం జిల్లా కలెక్టర్ జనాబ్ షేక్ అహమ్మద్ సాహెబ్ అధ్యక్షతను జరిగింది

కమిటీ కార్యదర్శి జిల్లా మెడికల్ ఆఫీసర్ జిల్లాలో ఇంతవరకు జరిగిన పనినిగూర్చి వసూలు ఆయిన చందాలనుగూర్చి తయారుచేసిన నివేదికను చదివి ఆమోదిస్తూ ప్రతితాలూకా తహసీల్దార్లు తాము వసూలుచేసిన చందాలను బ్యాంకి డ్రాఫ్టుమూలకంగా కేంద్ర సంఘానికి పంపుతూ తమతమ తాలూకాలలో జరిగిన కృషి ఫలితాన్ని ప్రతినెల 10 వ తేదీ నాటికి తప్పకుండా తెలియజేయాలని కోరుతూ ఒక తీర్మానం చేశారు

జిల్లా కమిటీవారు స్థాపింపబోయే క్షయరోగ నివారణ చికిత్సాశ్రమానికి తాడేపల్లిగూడెంలో విమాన ఆశ్రమానికి చెందిన స్థలంనుంచి 360 యకరాల స్థలాన్ని కేంద్ర ప్రభుత్వానికి ప్రావిన్సు మంజూరు చేయించవలసిందిగా మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు

"జాతివైభవానికి గీటురాయి కళాసంపదే"

ఆంధ్రరాష్ట్ర పారిశ్రామిక సభలో ప్రముఖుల ఉద్బోధ

(మన విలేకరి)

ఏలూరు అగస్టు 24—

ఆంధ్రరాష్ట్ర శిల్ప పారిశ్రామిక తృతీయ మహాజనసభ నిన్న సాయంకాలం ఏలూరులో వాండ్రు యువజనసంఘ భవనంలో రాయలసీమ ప్రముఖ ఆంధ్రశాసన విద్యావేత్త శ్రీ వి వీరబ్రహ్మంగారి అధ్యక్షతను జరిగింది

సభకు ఆంధ్రదేశంలోని నలుమూలలనుండి అనేకమంది ప్రతినిధులు వచ్చారు వారిలో ముఖ్యులు శ్రీయుతులు పెద్దిరాజు సూర్యనారాయణరావు పట్నాల గోపాలస్వామి బిటి కోటీశ్వరరావు చిట్రా పూరి నాగభూషణాచార్యులు దివిల సత్యనారాయణ దండినాద స్వామిలింగం కడలి జగ్గారావు డాక్టర్ రాజాబత్తుల సూర్యప్రకాశరావు శిరోమణి వేంకట రామాచార్యులు చోరా చంద్రశేఖరరావు వెల్లంకొండ హనుమంతరావు యర్రోజు మాధవాచార్యులుగార్లు

మదరాసు ప్రభుత్వ గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు సభను ప్రారంభోత్సవం చేశారు మంత్రిని సభికులకు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ఎరుకపరచారు

ఆహ్వాన సంఘాధ్యక్షులు డాక్టర్ ఎ. వి. సత్యనారాయణగారు సభకు వచ్చిన పెద్దలకు ప్రతినిధులకు స్వాగతమిస్తూ క్రిందివిధంగా చెప్పారు:

"దేశం ఎంతో ఔన్నత్యం చెందిందో దాని నాగరికత ప్రతిష్ఠ ఔన్నత్యం తెలిపేదంటే దేశంలోని శిల్పకళలు శిల్పనైపుణ్యం ఉద్ధరించబడి పోషింపబడాలి

"అజంతా ఎల్లోరా గుహాల శిల్పాలు అనాటి దేశ ఔన్నత్యాన్ని ఈ నాటికి ప్రతిబింబిస్తున్నవి మనదేశమిప్పుడు స్వతంత్రమైంది ప్రజా ప్రభుత్వాలు నెలకొల్పబడినవి మరల భారత దేశాన్ని ప్రాచీన ఔన్నత్యానికి గౌరవప్రతిష్ఠలకు తేవాలంటే ఆ బాధ్యత ప్రభుత్వం మీద ప్రజల మీదకూడా ఉన్నది ఒక్కడు చేసే కృషివల్ల ఫలితం ఉండదు కావున వివిధ సంఘాలవారు వివిధ వృత్తులవారు వివిధ కళోపాసకులు సంఘీభావంతో తమతమ దీక్షతలను కేంద్రీకరించవలెను

ఈ సంకల్పంతోనే ఆంధ్రరాష్ట్ర శిల్ప పారిశ్రామిక సభవారు వివిధ ప్రాంతాలలో మహాజన సభలను జరుపుచున్నారు ఇప్పుడు వివిధ శిల్ప పారిశ్రామిక విద్యాసంస్థ కాంగులు సమావేశమైనారు కాలానుగుణంగా జరపవలసిన కార్యక్రమాన్ని గురించి ప్రణాళికను గూర్చి మీరంతా ఆలోచించాలని కోరుచున్నాను సంస్థలను పోషించండి మూర్ఛనుండి తప్పిరిల్లజేయు నదిసంజీవి సర్వం ఉద్ధరింపగలవారు పీఠంగంగల విషయ మూర్ఛానష్టరావు పున్న శిల్పములను ఉదరించుటకు మేము శిల్ప సంఘములకు సహాయంచేయు సమర్థులు సంజీవరెడ్డిగారు వారిని ఈ సభను ప్రారంభించవలసినదిగా కోరుచున్నాను

మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు సభను ప్రారంభోత్సవంచేస్తూ తాను శిల్పకళావని శిల్పాన్నిగురించి శిల్ప పారిశ్రామికులను గూర్చి తనకు బాగా తెలియదని దేశంలోగల శిల్పవాస్తులను అందులో ముఖ్యంగా దక్షిణాదినిగల దేవాలయ శిల్పాలు చూస్తే తనకు కలుగలేదని చెప్పారు శిల్పకళాభివృద్ధికి ప్రభుత్వం సహాయం చెయ్యగలదని ఆ ఉద్దేశ్యంతోనే మద్రాసు ప్రభుత్వం ఇటీవలనే ఆస్థాన కవులను నియమించి సత్కరించిందని, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల వలన ప్రభుత్వం శిల్ప కళలకు ఎక్కువగా సహాయం చెయ్యలేక పోతున్నదని తెలియజేశారు

తరువాత అధ్యక్షులు శ్రీ వి వీరబ్రహ్మంగారు తమ అధ్యక్షోపన్యాసంలో క్రిందివిధంగా తెలియజేశారు:

అధ్యక్షోపన్యాసం

"కళలు మానవ సంస్కృతికి నిదర్శనములు ఒకదేశం నాగరికత సంస్కృతి ఆదేశంలో నెలకొన్న కళలనుబట్టి కొంతవరకు చెప్పవచ్చు మన భారతదేశం అనాదిగా విజ్ఞానానికి కళలకు ప్రఖ్యాతి వహించినది హైందవులు శిల్పకళలందు సిద్ధహస్తులు క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నుంచి క్రీస్తుకు వెనుక ఏడవ శతాబ్దంవరకు కొన్నిశతాబ్దాలు అజంతా చెంతనున్న కొండలపై గుహా హర్మ్యములు తొలిచినారు మానవ శక్తికి అతీతమగు ఈ సహజ నిర్మాణము అందలి శిల్పకళ విదేశీయుల ప్రశంసకు పాత్రమైనవి అజంతా ఎల్లోరా కారి ఎలిఫెంటా మొదలగు హైందవ బౌద్ధ శిల్పాలు ఢిల్లీ ఆగ్రా మొదలగు రాజపుత్ర శిల్పాలు దక్షిణభారత శిల్ప లోహ విగ్రహాలను చూచి తీరాలి

శిల్ప కళాభివృద్ధికి మనకొరకు శిల్ప పారిశ్రామిక సంఘ మొకటిని అవసరం అందు ప్రతిభ ఉపాసకునికి కుల మత జాతి వివక్షత లేకుండా స్థాన మివ్వాలి విద్య నేర్పవిడి ఎంకటి హస్తకళా నైపుణ్యమైనను రాజించడ శిల్ప పారిశ్రామికులకు ఆకరాన్యత ప్రధానం వదులుకవిద్య ఎక్కువగా అభివృద్ధి కావాలి ఉన్నత సాంకేతిక కళాశాలలో శిల్ప పారిశ్రామికుల బిడ్డలకు ఉచిత విద్యా సౌకర్యం కలుగ జేయ్యాలి శిల్ప పారిశ్రామికులకు కావలసిన శిల్పవాఙ్మయం లేదు ప్రాచీన శిల్పగ్రంథములను సేకరించి వాటిని ముద్రింపించి విరివిగ సభ్యులకు అంది గ్రాహ్యములగునట్లు చెయ్యాలి శిల్ప విద్యకు ప్రత్యేక స్థానమిచ్చే పాఠ్య ములు నెలకొల్పాలి

"ప్రభుత్వం శిల్పులయందు కళాభిమానముగల అనుభవశీల సామర్థ్యం గడించిన ప్రాచీన కాలపు శిల్పు లుద్దండ పండితులున్నారు ప్రభుత్వ ప్రణాళికలను అమలుపరచడంలో వీరికి కూడా అవకాశమివ్వాలి వీరికి పునశ్చరణ తరగతులను ఏర్పాటు చెయవచ్చు ప్రాథమిక ఉన్నత కళాశాలలు మొదలగు విద్యాప్రణాళికలలో శిల్పవిద్యకు ఇతోధిక ప్రాధాన్యమివ్వాలి"

తుదుపరి శ్రీ మద్దిరాల సూర్యనారాయణ శర్మ శ్రీ పెట్ల పూర్ణయాచార్యులు సాంఘిక వీర శ్రీ పెద్దిరాజు సూర్యనారాయణరావు సర్దార్ పట్నాల గోపాలస్వామి శిల్ప శిరోమణి శ్రీ పట్నాల రామలింగాచారిగార్లను సన్మానించారు జరిగినవి.

మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారికి ఏలూరు శిల్ప పారిశ్రామికసంఘంవారు వినతిపత్రం సమర్పించారు

కార్యదర్శి శ్రీ వంకాటి సూర్యప్రకాశరావుగారి వందన సమర్పణతో నిన్నటి కార్యక్రమము పూర్తియాయెను

దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులు పండిత మహర్షి దంతెనాల నాగేశ్వరరావు నకనాకవి సార్వభౌమ కొమర్రాజు నంగమేశ్వరకవి కోసూరి సుబ్బారావుగార్ల మరణాలకు సంతాపం వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించారు:

సమర్థతగలిగి విద్యాబోధ చెయ్యగల శిల్ప పారిశ్రామికులను ప్రభుత్వ డిప్లొమాలు లేకపోయినప్పటికీని ప్రభుత్వ టెక్నికల్ విద్యాసంస్థలలో బోధకులుగా తీసుకొనవలెనని కోరారు

ఆంధ్రరాష్ట్ర శిల్పపారిశ్రామిక మహాసభను ప్రభుత్వం ఆమోదిస్తూ శిల్పపారిశ్రామిక విషయాల వారితో సంప్రతించాలని కోరారు

దేశీయశిల్పాలను గురించి విచారించి వాటి అభివృద్ధికి చేయవలసిన విధానాలను సూచించడానికిగాను ఒక కమిటీని నియమించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు

ఎక్కువ ధరకు సిమెంటును అమ్మినందుకు కంట్రాక్టర్ అరెస్టు

ఏలూరు అగస్టు 26—

కంట్రోల్ ధరకంటే ఎక్కువ ధరకు ఒక సిమెంటు బస్తాను అమ్మినందుకు ఏలూరు మైనర్ ఇరిగేషన్ ఓవర్సీరు పద్దన పనిచేస్తున్న కంట్రాక్టర్ పూరి వెంకటనారాయణను సి ఐ డి బ్రాంచి సబ్ ఇన్స్పెక్టర్ మిస్టర్ యం ఏ అన్సారీ అరెస్టు చేసినట్లు తెలియవచ్చినది

ఉనికిలి గ్రామంలో పోస్టాఫీసు

ఉనికిలి అగస్టు 24—

పశ్చిమగోదావరిజిల్లా తణుకుతాలూకా ఉనికిలి గ్రామంలో తణుకు సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ యస్ సుబ్రహ్మణ్యంగారు 11 వ తేదీన పోస్టాఫీసు స్థాపించారు.

విపణి వీథి

నవరను రేటు

మద్రాసు అగస్టు 30

అమ్మకం పెరుగు	రూ అ పై	
నవరం దిల్లరరక	75 0 0	
పాత్త బంగారం	114 0 0	
మాపా బంగారం	1 2 0 0	
వెండి పలకలు	16/ 6	
వెండి తులం	1.11 0	

వేరుశెనగ గింజలు

561 పౌనుల మెసిన్ పరకు		
బజారు ధర	165 0.0	166 0 0
వేరుశెనగనూనె బజారు ధర		
బజారు ధర		382 0 0
(గ్యారంటీ)		400 0 0

కొబ్బరినూనె

37 పౌన్లు) గలడబ్బా 18	44. 4 0

ఆముదం

మదరాసు తిరు 500 పౌన్లు) లావుక	300 0 0	301. 0.0

పంచదార

తుమ్మూరు (2 అంవరు)		స్టాకులేదు
హాస్పేట (2 అంవరు)		స్టాకులేదు
పిల్లర ధర) పి పి 1.1	1. 0.0	1 10 0
డోలా (తెలుపు) (20 పౌనులు)		12 0 0
షుగర్ (క్యాండీ)		16 0.0
ఫ్లవర్ షుగర్ (క్యాండీ)		16 0 0
కానపూర్ (2 అంవరు)	106 0.0	107 8 0
శివనగర్ (2 అంవరు)		16 0 0

న్యూయార్క్ పత్తి [అక్టోబర్]

న్యూయార్క్ అగస్టు 29—

నేటి ఓపెనింగు	29 66
నేటి క్లోజింగు	29 78

1949 విరోధినామ సంవత్సర భాద్రపద శుద్ధ సప్తమి మంగళవారం ఆగష్టు 30-వ తేదీ

అష్టమి పగలు 11.37 గంటలవరకు

జ్యేష్ఠ నక్షత్రం తె 4 32 గంటలవరకు

వర్జ్యం: ప 10 22 మొదలు 11.57 గంటలవరకు

రేడియో

బుధవారం (అగస్టు 31)

విజయవాడ

367 1 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగున వార్తలు; 7.15 రికార్డులు; 7 30 వాగ్గేయకారుల సంగీతం (పాట); 8 15 గీతావళి: ఎ నరసింహారావు; 8 30 బి రామారావు: వయోలిన్

మధ్యాహ్నం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; 1 గంటకు రికార్డులు; 1 40 రికార్డులు; 1 50 తెలుగున వార్తలు; 2 గంటలకు రికార్డులు; 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు; 4 0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సాయంత్రం 6 30 బి రామారావు: వయోలిన్; 6 10 ఏక ప్రకటనలు బాలానందము 6 20 గీతావళి: ఎ నరసింహారావు; 6 30 గ్రామస్థుల కార్యక్రమము: 7 గంటకు తెలుగున వార్తలు: 7 15 గ్రామస్థుల కార్యక్రమము 7 30 రికార్డులు; 7 45 సందర్శనం: భాగవతము హరికథ ప్రసంగము: శ్రీపాద కృష్ణమూర్తి 8 0 కె వి సూర్యనారాయణరావు: వీణ; 8 30 వాగ్గేయకారుల సంగీతం (పాట) 9 15 రికార్డులు; 9 30 కె వి సూర్యనారాయణరావు: వీణ; 10 గంటలకు ప్రసార సమాప్తి

మద్రాసు

211 9 31 28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7 30 ఎ సుందరతయ్యార్: వీణ; 8 15 రికార్డులు

211 3 41 37 మీటర్లలో 1 40 రికార్డులు; 4 0 పాల్ఘాట్ సంగీతము (రికార్డులు)

సాయంత్రం 5 30 కంకరి ఘోష్ (పాట) 6 10 స్థానిక ప్రకటనలు బాలానందము వాణిని వాణి 6 10 ఎస్ అరుణాచలమ్మాళ్; 7 గంటలకు ఎమ్ రంగారావు వీణ; 7 30 సీతా రామమూర్తి (పాట); 8 30 ఎస్ శంకరన్ (పాట); 10 0 రికార్డులు; 10 30 ప్రసార సమాప్తి

41 32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగున వార్తలు; 7 15 రికార్డులు; 8 30 ఎస్ కళ్యాణరామన్ (పాట)

మధ్యాహ్నం 12 0 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; 1 00 తెలుగున వార్తలు; 2 0 గోమనావ్యము: విలయ విద్యాలయము; 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు; 2 40 రికార్డులు 4 గంటలకు (పాఠము) పాఠశాలా విద్యార్థులకు

60 98 మీటర్లలో 6 10 రికార్డులు; 6 30 గ్రామస్థుల కార్యక్రమము; 7 0 తెలుగున వార్తలు; 7 15 గ్రామస్థుల కార్యక్రమము; 8 0 కథను చెప్పేవ రహస్యం నాటకము రచన: శ్రీ శ్రీ; 9 30 పి ఎల్వేనాతరావు: వేణువు; 10 30 ప్రసార సమాప్తి

పెనుగొండలో నలుగురు కమ్యూనిస్టుల అరెస్టు

తణుకు అగస్టు 24—

పెనుగొండ సబ్ ఇన్స్పెక్టర్ స్వాతంత్ర్య వార్షికోత్సవ సమయంలో ప్రభుత్వాన్ని విరుద్ధ కార్యకలాపాల కోసం మీర అరెస్టు చేసిన షేక్ మీరా సాహెబ్ అల్లూరి వెంకట్రామరాజు పెనుమత్స లక్ష్మీనారాయణరాజు దరిసెట్టి జగన్నాథరాజు అనే కమ్యూనిస్టులను అరెస్టుచేశారు.

అతన్ని చక్కగా పోషించండి



సెలెక్ట్

మీగడతో నిండిన తీపి చేయబడ్డ కండెన్స్డ్ మిల్కు-తోనే

పోషించండి

అమ్మక ప్రతినిధులు

బెస్ట్ అండ్ కో, లిమిటెడ్, పి. బి 68 మద్రాసు

52-2070

బహిష్టు: "బుతూదయానిని"

వాడిచూడండి బుతు స్రావం యథాతథ స్థితిలో జరుగుతుంది 4/5 మాసాలనుండి నిలిచిపోయిన రేమైనా ఇంకా ఏ ఇతర కష్టాలైనా 24 గంటలలోగా అద్భుతంగా నివృత్తి పొందగలరు గ్యారంటీ రు 4/- వి. పి. ఖర్చు 0.14 0 (స్ట్రాంగ్) రు 15/- వి. పి. ఖర్చు రు 1 8-0

వరిబీజము శీఘ్రస్ఖలనం గీలక అర్పితన విషాకర తైలాన్ని" సెప్తాలు ఉపయోగించుకునేవల్లను లోపలకు పోయే జాద్యాన్ని పోగొట్టి శాశ్వతంగా ఉపకరిస్తుంది గ్యారంటీ వెల రు 5/- వి పి ఖర్చు 0.14 0

Kaviraj S K Chakravorty (A.P)
126/2, Hazra Road Calcutta—26
Stockist — Milton and Miller 180 Broadway Madras.

5 రోజులుపరిమళమునిలచును

మాధవపాన్ సెంటు

6-10-0

దేవరకొండ సత్యనారాయణశాస్త్రి & కో పిఠాపురం తూ.గో.జిల్లా

హిందీ నేర్చుకోండి.

మీరు చదవను వ్రాయను మాటాడను ట్యూటరు లేకుండానే Self Hindi Teacher" ను చదివి సులభముగా హిందీ నేర్చుకొనవచ్చును ఖరీదు రూ 3/- పోస్టేజి అణాలు 0 7 0

అడ్రస్సు ఇంగ్లీషులో పంపవలెను

DEEN BROTHERS ALIGARH 17

మొటిమల నివారణ

8 రోజులలో క్రిమి వినాశనం

నిక్సోడర్మును (NIXODERM) మొదటిసారి ఉపయోగించేవరకే మొటిమలన్నీ అద్భుతంగా మాయమైపోతాయి నేటిరాత్రి నిక్సోడర్మను (NIXODERM) ఉపయోగించండి మీ చర్మత తేరిగి మృదువుగా పరిశుభ్రంగా తయారౌతుంది క్రొత్తగా సృష్టించబడిన ఈ నిక్సోడర్మ్ (NIXODERM) చర్మంమీద నివసించి మొటిమలు కురుపులు పుండ్లు తీట తామర వాపు మున్నగు వాటికి కారణభూతమైన క్రిములను సంహరిస్తుంది మీ చర్మంలో సూక్ష్మ రంధ్రాలలో నివసించే సూక్ష్మ క్రిములను మీరు పారదోలినప్పుడే మీకు చర్మవ్యాధులనుంచి విముక్తి కలుగుతుంది కాబట్టి నేడే మీ కెమిస్టునుండి నిక్సోడర్మ్ (NIXODERM) ను సంపాదించండి నిక్సోడర్మ్ (NIXODERM) మొటిమలను పోగొట్టి మీ చర్మాన్ని మృదువుగా నున్నగా చేయగలదన్న హామీ పై అమ్మబడుతుంది గుణం కనిపించనిచో ఖాళీ ప్యాకేజీ తిప్పి పంపితే సొమ్ము వాపసు చేయబడుతుంది.

Nixoderm చర్మ వ్యాధులకు

నిక్సోడెర్మ్

వ్యాపార, వర్తకములకు ఒక ధనికుడు ఋణములు నిచ్చుటకు అంగీకరించుచున్నాడు ఇక్కడనో ఏ అవసరమైనా వ్యాపార స్వభావం వ్రాయండి

పోస్టుబాక్సు నెం 31. పూనా—1,

చెన్నపురి

దక్షిణ భారతముస్లిం విద్యాసంఘంవారు మిస్టర్ జస్టిస్ బషీర్ అహమ్మద్ గౌరవార్థం శుక్రవారం నాడు రాయపేటలోని తమ కార్యాలయావరణలో విందుచేశారు

• • •

దక్షిణభారత ఉపాధ్యాయ సంఘం మాజీ అధ్యక్షుడు ఆచార్య ఎస్. ఎస్. నటేశన్ ఆదివారం ఉదయం త్యాగరాయనగర్‌లోని తన గృహంలో పరమపదించారు. ఆయనవయస్సు 62 సంవత్సరాలు.

• • •

మద్రాసు వ్యవసాయ సంస్కరణల బిల్లు రాష్ట్రపరిస్థితులకు అనుగుణంగాలేదని బిల్లును అమలుపరచడం సాధ్యంకాదని ఒకవేళ అమలుపరచినా కీడే సంభవించగలదని శనివారం గోఖలే హాలులో జరిగిన మద్రాసు వ్యవసాయ వాణిజ్య మండలి సర్వసభ్య సమావేశంలో శ్రీ ఎస్. ముత్తయ్యమొదలియార్ ప్రసంగిస్తూ ప్రసంగించారు

• • •

ఆదివారం ఉదయం గోఖలేహాలులో బ్యాంకి ఉద్యోగులు సమావేశమై శ్రీ టి ఎస్ రామానుజం అధ్యక్షుడుగా రాష్ట్రబ్యాంకి ఉద్యోగుల ట్రేడ్ యూనియన్‌ను నెలకొల్పారు 1926 ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఆక్టుకింద దీనిని రిజిష్టరు చేయడానికి అఖిల భారత బ్యాంకి పనివారల ఫెడరేషన్‌కు అనుబంధ సంస్థగా దీనిని చేర్పడానికి తీర్మానించారు

విశాఖపట్టణం కార్మిక వివాదం

ట్రిబ్యునల్ తీర్పు

మద్రాసు అగస్టు 27—

విశాఖపట్టణంలోని హిందూస్థాన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ యజమానులకు కార్మికులకుఉత్పన్నమైన వివాదంపై విజయవాడ ట్రిబ్యునల్ తీర్పు చెబుతూ కార్మికులకు క్రిందటి సంవత్సరం జులై 15 నవంబర్ ఎనిమిదవ తొమ్మిదవ తేదీలకు పూర్తి వేతనాలను మంజూరు చెయ్యాలని నిర్ణయించింది

హీరాలాల్ అనే వర్తకునికి మూకయ్య మూకన్నలకు తిరిగి ఉద్యోగం యివ్వవలసిన అవసరం లేదని కూడా ప్రకటించింది కార్మికుని ప్రవర్తన శక్తి సామర్థ్యాలను ఆధారంగా తీసుకొని యజమానులు ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తారని అంచేత ఎవరికయినా ఇంక్రిమెంట్ యివ్వకపోతే దాని కోసం సమ్మె చేయవలసిన పనిలేదని స్పష్టం చేసింది

ఈ తీర్పును ఉభయపక్షాలవారు బద్ధులైవుండాలి ఒక సంవత్సరంపాటు ఈ నిర్ణయం అమలులో వుంటుంది

సామర్లకోట వివాదంపై తీర్పు

సామర్లకోటలోని జయలక్ష్మి ఆంజనేయ యూనివర్సల్ వర్కుషాప్స్ యజమానులకు కార్మికులకు ఉత్పన్నమైన వివాదంపైకూడా విజయవాడ ట్రిబ్యునల్ తనవిర్ణయాలను ప్రకటించింది.

నిపుణులుకాని కార్మికులలో మగవారికిరోజుకు 12 అణాల ప్రకారం ఎనిమిది అణాల బొనసు జరుగుతూ వచ్చినవేతనంగా నిర్ణయించింది వీరందరికి నెలకు 15 రూపాయలు కరువు ఉత్తేజకంద మంజూరుచెయ్యాలని ఉత్తరువు చేసింది ఈ వేతనాలకు 1948 డిసెంబర్ ఆరవ తేదీనుండి శిక్షణకట్టియ్యాలి నిపుణులైన కార్మికులకు ఇతరులతో సమానంగా కాక కరువుభత్యకింద 18 రూపాయలు మంజూరుచెయ్యాలనికూడా నిర్ణయించింది సెలవు విషయంలో కూడా కొన్ని నిర్ణయాలు చేసింది

ఉభయపక్షాలవారు ఏడాదిదాకా ఈ తీర్పును బద్ధులై వుండాలి

విద్యాసంస్థల బిల్లు

సెలెక్టుకమిటీ మార్పులు

మద్రాసు అగస్టు 28—

విద్యాసంస్థల అస్తులస్వాధీనం బిల్లు (1948) పరిశీలనకు మద్రాసు శాసనసభలో నియమించబడిన సెలెక్టుకమిటీ తన కార్యక్రమాన్ని పూర్తిచేసింది. ఈ కమిటీవారు ఈ కిందిమార్పులు జరగాలని సూచించారని తెలుస్తున్నది

విద్యాసంస్థల మేనేజిమెంటును మొదటి దఫా ఒక సంవత్సరం అవసరమైతే మరొక ఏడాది వరకు ఈ కాలపరిమితి పొడిగింపుచేయడానికి ప్రభుత్వానికి అధికారంఇవ్వాలని సూచించబడింది

అసలు బిల్లులో ఈ విషయం విస్తారంగా సూచితం కాలేదు స్కూలు భవనాలు సామగ్రులు రికార్డులు భూములు తదితర సామగ్రులన్నింటినీ అవాశకాల సెక్షన్ను ప్రభుత్వం రద్దు చేసినవెంటనే స్వాధీనంచేసుకొని ఆ పాతకాల విద్యార్థుల విద్యాభ్యాసం ముగింపుచేయించడానికి అవకాశం కలిగించాలని పేర్కొనబడింది

ఈ సందర్భంలోనే కమిటీవారు మరొక సూచన చేశారు ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే విద్యాసంస్థను సమర్థతతో నిర్వహించ గలిగినవారు (ఏజన్సీ) వున్నప్పుడు అనంతకాలం సామగ్రులు పనిముట్లు వగైరాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న విధులకే స్వాధీనం చేయవలసి వుంటుందని అనూదన సారాంశం

అసలు బిల్లులో కొద్ది మార్పులు జరిగినవి గనక దానిని ప్రచురణ చేయవలసిన అవసరంలేదనికూడా తీర్మానించడం జరిగింది

వినోదాల చట్టం సవరణబిల్లు ప్రకటన

మద్రాసు అగస్టు 28—

1888 వ సంవత్సరపు మద్రాసు వినోదాల చట్టానికి ప్రభుత్వం ఒక సవరణబిల్లును ప్రకటించింది దీనిప్రకారం మున్సిపాలిటీలలోను మేజరు పంచాయతీలలోను వైశాల్యం ఎంత వున్నప్పటికీ ఒక అవరణగల ప్రదేశాన్ని లేక ఇంటిని వంటెను కోసంగాని, పోటీలకోసంగాని వినియోగిస్తే నుండుగా శైలెన్సు పొందవలసి వుంటుంది

1888 వినోదాల చట్టంలో ఇలా వంటెలకోసం వినియోగించేస్థలం 500 చదరపు అడుగులకు తక్కువగాని వైశాల్యం వుంటేనే లైసెన్సు తీసుకోవాలి ఈ సందుమూపుకొని చాలామంది 500 చదరపు అడుగుల కంటే తక్కువ వైశాల్యం గల ప్రదేశం చూసి లైసెన్సు పొందకుండానే వంటెను సాగిస్తున్నట్టు ప్రభుత్వానికి తెలిసినందున ఈ సవరణ బిల్లు ప్రకటించ బడినదని అధికారులతో విదితంకబడినది.

అస్సాం రాష్ట్రంలో కమ్యూనిస్టుల చర్యలు

రాజీనామా పెటిన కమ్యూనిస్టుపార్టీ సభ్యుని వివరణ

కరీంగాన్ అగస్టు 28—

అస్సాంలో కమ్యూనిస్టుల ఎటువంటి కగిపోతున్నదని ప్రాంతంలో ఈ మధ్యనే రాజీనామా పెట్టిన ప్రముఖ కార్యకర్త శ్రీ కాళీ ప్రసన్నదాస్ విశదీకరించారు. ఆయన ఇంకా కింది వివరాలు తెలియజేశారు:

కమ్యూనిస్టు కార్యకర్తలలో నాలుగింట మూడు వంతుల మంది గ్రామాలలోనే పనిచేస్తున్నారు కామరూప్ నొగాంగ్ గోల్పరా సిల్చార్ ప్రాంతాల రైతులలో వారికి చాలాబలం వుంది లక్ష్మీపూర్ ప్రాంతంలో తేయాకు తోటలలో కూడా వారు కొంతవరకు బలంగానే వున్నారు రైల్వే కార్మికులు కమ్యూనిస్టుల ఎత్తులను గ్రహించి వారికి రైల్వేలలో స్థానంలేకుండా అయుటకు నెట్టుతున్నారు

"అస్సాంలో తెలంగాణా మార్గాన్ని అనుసరిస్తున్నది రైల్వే కార్మికులు కాదు రైతులు కొండజాతి ప్రజలు ఆ మార్గాన్ని అనుసరిస్తున్నారు మణిపూర్ సంస్థానంలోను గోల్పరా కచార్ గారో ప్రాంతాలలోను నివసించే కొండజాతి ప్రజలు వారు తీవ్రతరమైన ప్రచారం కొనసాగిస్తున్నారు

"అస్సాంలో కమ్యూనిస్టులు అదన్నాలతో కూడిన తీవ్ర విద్వేషప్రచారం ప్రభుత్వానికి ప్రతికూలంగా కొనసాగిస్తున్నారు పోలీసు దర్యాప్తు ద్వారా దీనిని అరికట్టడం సాధ్యంకాదు రాజకీయ ప్రతివాదం ద్వారానే దీనిని నిరోధించాలి

"డిబ్రుగర్ తిన్‌సుకియాలలో జనవరిలో జరిగిన రైల్వే సమ్మె సందర్భంలోను మార్చిలో జరపాలనుకున్న అఖిలభారత రైల్వే సమ్మె సమయంలోను రెండు సార్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలాబలాలు తేల్చుకోవాలని కమ్యూనిస్టులు ప్రయత్నించి విఫలులయ్యారు. చివరకు జులై 16 17 తేదీలలో కొంతమంది ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా ఒక ప్రదర్శనచేశారు "

ఈ చివరి ఘటన సందర్భంలో ఒక పోలీసు సబ్‌యిన్‌స్పెక్టర్ మరణించాడు తర్వాత డిబ్రుగర్ రైల్వే కాలనీ పోదాచేయబడింది ఈ సందర్భంలో 408 మంది కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టుచేశారు కాళీ ప్రసన్నదాసు బెంగాల్ అస్సాం రైల్వేలోని లమ్‌డింగ్‌వద్ద రైల్వే కార్మికులలో కమ్యూనిస్టు కార్యకర్తగా పనిచేస్తుండేవాడు.

మైసూర్ సంస్థానం రాజ్యాంగ విధానం

చిత్తు ప్రతి తయారుచేయబడినదట

(మన విలేఖరి)

బెంగుళూరు అగస్టు 28—

భారత రాజ్యాంగంలో సంస్థానాల రాజ్యాంగ విధానానికి సంబంధించిన భాగం విరచించబడి యిప్పుడు సిద్ధంగా వున్నదని మైసూరు ప్రధాని శ్రీ కె సి రెడ్డిగారు నేడు "ఆంధ్రప్రభ విలేఖరి ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు సంస్థానాల రాజ్యాంగ విధానం ముసాయిదా సెప్టెంబర్ మొదటివారంలో బెంగుళూరుకు పంపబడగలదని కూడా వెల్లడించారు. మైసూరు రాజ్యాంగపరిషత్తు దానిపై చర్చ సాగించి తగు సవరణలతో ఆమోదించవచ్చునని పేర్కొన్నారు

శ్రీ కె సి రెడ్డిగారు నేటి సాయంకాలమే న్యూఢిల్లీనుంచి యిక్కడకు తిరిగివచ్చారు

అధికంగా మైసూరు సంస్థానాన్ని ఇండియాలో విలీనం చెయ్యడంగురించి ప్రశ్నించగా వచ్చే ఏప్రిల్‌నుంచి రక్షణాలతోపాటు మరికొన్ని శాఖలపై అధికారం కేంద్రానికి అప్పచెప్పబడుతుందని వెల్లడించారు "ఆకాశవాణి" రేడియో స్టేషన్‌ను మాత్రం త్వరలో ఇండియా రేడియో స్వాధీనం చేసుకొని హై పవర్ స్టేషన్‌గా దానిని అభివృద్ధి పరుస్తుందని తెలియజేశారు.

మైసూరు సంస్థానానికి మరి 20 వేల టన్నుల ఆహార ధాన్యాలను (వీటిలో సగమే బియ్యం గోదుమ తక్కినవి బియ్యం) ఢిల్లీ పంపనున్నదని తెలియ పరిచారు సంస్థానంలో యిప్పుడు వున్నకోటా అక్టోబర్ మాసాంతందాకా వస్తుంటుందట మైసూరుకు ఢిల్లీలోగడ లక్షటన్నుల ఆహార ధాన్యాలను ప్రత్యేకించిన విషయం పాఠకులకు విదితమే

అధికాహారోత్పత్తి కృషికి మైసూర్ ప్రభుత్వం తలపెట్టిన త్రివర్ష ప్రణాళికకు ఢిల్లీ తగువిధంగా గ్రాంట్లు మంజూరు చెయ్యవచ్చునని శ్రీ రెడ్డిగారు సూచించారు

ఇప్పుడు పనిపాటలు లేకుండావున్న దేవేశ మరమగాల కార్మికుల వినియోగార్థం జపాన్ ఇటలీలనుండి త్వరలో లక్ష టన్నుల మూడిపత్తి దిగుమతి కానున్నదని కూడా వెల్లడించారు మైసూరుకు ఎలిక్‌సర్విస్ కమిషన్ త్వరలో ఏర్పాటు చెయ్యబడుతుందని వక్కాణించారు.

మద్రాసు అగస్టు 28—

యుద్ధంలో పనిచేసిపచ్చిన క్రింది అధ్యాపకుల తమ డిస్చార్జి సర్టిఫికేట్లలో లేదాస్కూలు సర్టిఫికేట్లలో అక్రమంగా మార్పులుచేసిన నేరానికి ఏ ప్రభుత్వ శాఖలోనూ పనిచెయ్యరాదని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు చేసింది:

శ్రీ ఎస్ రామకృష్ణన్ అబిల్ గఫర్ వి హెచ్ వెంకటరావు, మార్కండేయులు గారలు

గోదావరి కోటిలింగాల క్షేత్రంలో కీర్తిశేషుడు శ్రీ కొండ వెంకటప్పయ్యపంతులుగారి అస్తినిమజ్జన దృశ్యం. శ్రీ వేదాంతం శంభుప్రసాదశాస్త్రిగారు కర్మకాండ జరిపారు

గుడివాడ సమీప గ్రామంపై కమ్యూనిస్టుల ముట్టడి

—2,000 రూపాయల నగల అపహరణ

(మన విలేఖరి)

గుడివాడ అగస్టు 28—

సాయుధులైన కమ్యూనిస్టులు సుమారు 200 మంది ఈ నెల 26 వ తేదీ రాత్రి గుడివాడ సమీప గ్రామమైన జనార్దనపురంపై దాడిచేశారు వారు స్థానిక కాంగ్రెసువాది శ్రీ కొండవల్లి రామదాసు రెడ్డిగారి యింటిని ముట్టడించి తలుపులు బ్రద్దలు కొట్టి లోపల ప్రవేశించి రామదాసుగారిని ముందుగానే నిర్బంధించుకొని వచ్చిన మరి వలుగురు కమ్యూనిస్టువ్యతిరేకులను కొట్టారు

దాడి జరిగినప్పుడు వారందరు దాబడిలో నిద్రపోతున్నారట

శ్రీ కృష్ణారెడ్డిగారు తుపాకితోను, మరికొందరు బల్లెములతోను కమ్యూనిస్టులతో తీవ్రంగా పోరాడారు కాని ప్రయోజనం లేకపోయింది ముందుగింట్లు రెండువేల రూపాయల ఖరీదుగల నగలను ఎత్తుకొనిపోయినారు

గుడివాడ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రసాదరావుగారు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు కొంతమంది పోలీసులతో కమ్యూనిస్టులు దాడిజరిపిన గ్రామానికి వెళ్లారు కృష్ణాజిల్లా కలెక్టర్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు మిస్టర్ వి జె ఇ వింటో కూడా దాడిజరిగిన చోటికి వెళ్ళారు

రామదాసుగారి యింటిగుమ్మంవద్ద కనపడుతున్న నెత్తుటి మరకలనుబట్టి దుండగీండ్రలో ఒకరికి తీవ్రంగా గాయాలు తగిలివుండవచ్చునని వానిని వారు ఎత్తుకొనిపోయి వుంటారని ఊహించబడుతున్నది ఘతగాత్రుడైన కమ్యూనిస్టుజాడ తెలుసుకోడానికి చురుకుగా ప్రయత్నం చెయ్యవలసిందిగా చుట్టుపట్ల పోలీసుస్టేషన్‌వారికి ఉత్తరువులు జారీచేశారు

ఈ సందర్భంలో పోలీసులు హరిరెడ్డి కోటిరెడ్డి ఎం సుబ్బారెడ్డి సంగపాటి బసిరెడ్డి కొండవల్లి వరదరామిరెడ్డి కొల్లిరెడ్డి రాధాకృష్ణరెడ్డి మలిరెడ్డి భాస్కరరావున్న నారపరెడ్డి గాదిరెడ్డి వేణుగోపాలరెడ్డిలను అరెస్టుచేశారు వీరు వెన్ననగపాడు రామపురం, పెద్దలింగాల తమిరిశ కోరినపాడు లింగవరం గ్రామాలకుచెందిన కమ్యూనిస్టులని తెలుస్తున్నది

దాడి వివరాలను తెలియజేస్తూ ప్రభుత్వానికి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు విపేదికను పంపుతారు

గుడివాడతాలూకా కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

గుడివాడ అగస్టు 27—

గుడివాడ తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తుమ్మగంటి లింగయ్యగారు 27 వ తేదీన జొన్నపాడు (జనార్దనపురం) వెళ్ళి విచారించి క్రింది ప్రకటన చేస్తున్నారు:—

"26 వ తేదీరాత్రి 3 గంటలకు గుడివాడ తాలూకా జొన్నపాడు (జనార్దనపురం) గ్రామ కాపురస్తులు కొండవల్లి మాధవదాసు రెడ్డిగారి యింటిపై కమ్యూనిస్టులు దాడి జరిపారు ఆ సమయంలో సదరు యింటిలో కొండవల్లి మాధవదాసురెడ్డి కొండపల్లి త్రివిక్రమారెడ్డి (గ్రామరైతు కాంగ్రెస్ అధ్యక్షులు) కొండవల్లి కృష్ణారెడ్డి (మాజీ ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షులు) సరిపల్లి సీతారామరెడ్డి (గామకాంగ్రెస్ అధ్యక్షులు) మలిరెడ్డి రామకృష్ణారెడ్డి (గ్రామమునసబు)గార్లు పండుకొని వున్నారు

"జొన్నపాడు లింగవరం తమిరిశ వెన్ననపూడి రామాపురం, పెదలింగాల వానపాముల మహేశ్వరపురం గ్రామాల కమ్యూనిస్టులు పిస్తోళ్లు బల్లెములు కటుగులతో సుమారు 200 మంది దాడిచేసి యింటి తలుపులు వగైరాలు బ్రద్దలుకొట్టి లోపలవున్న వారిమీద పిస్తోళ్లు కాల్చారు తైవికంగా అవి గురితప్పినవి లోపలవున్న కాంగ్రెస్ వారిలో కొండవల్లి కృష్ణారెడ్డిగారు తుపాకితో వారిపై కాల్పగా ఒకనికి గాయం తగిలినట్లు తెలుస్తున్నది మొత్తంమీద కాంగ్రెస్‌వారు ధైర్యంతో తుపాకి బల్లెములతో ఎదుర్కొనగా కమ్యూనిస్టులు యావన్మంది పరారైనారు సదరు మాధవదాసుగారి యింటిలో వెయ్యిరూపాయల సామానుపాడుచేసి రెండువేల రూపాయల నగలు ఎత్తుకొనిపోయినారు జొన్నపాడు కాంగ్రెసువాదులు కొండవల్లి కృష్ణారెడ్డిగారి సహాయంతో పూర్తిగా కమ్యూనిస్టుల దాడిని ఎదుర్కొని విజయం పొందారు.

ప్రతి గ్రామంలోని కాంగ్రెస్‌వాదులు కమ్యూనిస్టు దాడులకు ఎదుర్కొని వారి దమ్ములను అరికటవలసినదిగా కోరుతున్నాను 27 వ తేదీన గుడివాడ డిప్యూటీ సూపరింటెండెంటు గుడివాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌వచ్చి విచారణ జరిపారు కొద్దిమందిమాత్రం అరెస్టు చెయ్యబడ్డారు.

పోలీసు శిబిరంపై కమ్యూనిస్టుల దాడి

కొకుమారులో జరిగిన సంఘర్షణలో ఒక కమ్యూనిస్టు మృతి

(మన విలేఖరి)

భద్రాచలం అగస్టు 25—

కొకుమారులో పోలీసు శిబిరంపై అగస్టు 21 వ తేదీని కమ్యూనిస్టులు దాడి జరపారని పోలీసులు వారిపై కాల్పులు సాగించగా ఒక కమ్యూనిస్టు మరణించాడని తెలుస్తున్నది

కమ్యూనిస్టులవద్దనుంచి పోలీసులు ఒక తుపాకి కొంత మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకొన్నారట

జాపూడి సంఘటన: మరొక కమ్యూనిస్టు అరెస్టు

విజయవాడ అగస్టు 25—

జాపూడి పోలీసు స్టేషన్‌మీద జరిగిన దాడి సందర్భంలో కావలసిన కమ్యూనిస్టు కందర్ల కత్తయ్య అన్ జాపూడి నివాసి తెనాలి రైల్వే స్టేషన్‌పారంభీద అనుమానాస్పదంగా తారట్లాడుతుండగా జాపూడి సబ్ ఇన్‌స్పెక్టర్ మాణిక్యారావుగారు అరెస్టు చేశారు ఇతను రిమాండు నందుంచబడినాడు

తిరుమెళ్ల గ్రామంలోని కమ్యూనిస్టుల ఇళ్ళ సోదా

నెల్లూరు అగస్టు 26—

కోవూరు తాలూకాలో కమ్యూనిస్టు కేంద్రమైన తిరుమెళ్ళగ్రామాన్ని నిన్న పోలీసువారు ముట్టడించి గ్రామంలోని ప్రతియిల్లు సోదాచేశారని ఆ సందర్భంలో జిల్లా బోర్డు ఎన్నికలకు సంబంధించిన పోస్టర్లు కరపత్రాలు దొరికినవని తెలుస్తున్నది

మైసూరు సంస్థానంలో హింద్ మజ్దూర్‌సభ నిర్మాణం

వివిధ సమస్యలపై సంస్థానకార్మికుల మహాసభలో తీర్మానాలు

బెంగుళూరు అగస్టు 28—

ఇక్కడ శ్రీ అశోకమెహతా అధ్యక్షతన జరిగిన మైసూరు సంస్థాన కార్మికుల మహాసభలో శ్రీ కె యస్ యం రామచంద్రశెట్టి అధ్యక్షుడుగా హింద్‌మజ్దూర్ సభ మైసూరు శాఖను నెలకొల్పారు రెండురోజులు సమావేశమై నేటితో పూర్తియైన ఈ మహాసభలో ఇండియా అంతటా ఒకే విధమైన కార్మికశాసనాలను అమలు జరపవలసిన అగత్యం కలదని, కార్మిక శాసనాలను తయారుచేయడానికిగాను కార్మిక సంఘాలకు కూడా ప్రాతినిధ్యం గల కమిటీని మైసూరు ప్రభుత్వం నియమించాలని తీర్మానించారు

దేశంలో వివత్కర పరిస్థితులు లేనప్పటికీ సామాన్య పౌరస్వత్వాలకు భంగకరంగా కాంగ్రెసు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆక్రమచట్టాలను ప్రజలంతా ఖండించాలని కోరుతూ సభలో తీర్మానించారు రక్షణ సంస్థలలో ఉద్యోగులను పనినుండి తగ్గిస్తున్నందుకు అందోళన వెలిబుచ్చుతూ వారికి వేరే పనులు చూపెట్టగలిగేవరకు ప్రభుత్వం ఈ తగ్గింపును విరమించేయాలని కోరారు

50 000 మంది కార్మికులకు ప్రాతినిధ్యం వహించే 88 సంఘాలనుంచి 120 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొన్నారు బొంబాయి రేవు కార్మికుల నాయకుడు మిస్టర్ డిమెల్లో మహాసభను ప్రారంభిస్తూ ఉపన్యసించారు

కార్మికోద్యమం విచ్ఛిత్తికి మొదట కమ్యూనిస్టులు పిమ్మట కాంగ్రెసు కారణమైనాయని శ్రీ అశోకమెహతా తమ అధ్యక్షోపన్యాసంలో విమర్శించారు యు పి లో ఏ తగవువచ్చినా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నియమించిన వ్యక్తులు మినహా కార్మికులు తమంతట ఎవరికి నివేదించుకోవడానికి వీలులేదని బొంబాయి రాష్ట్రంలో కూడా కార్మిక సంబంధాల చట్టం ద్వారా కార్మికుల ప్రజాస్వామిక హక్కులు భంగం కావింపబడినవని శ్రీ అశోకమెహతా వివరించారు. అయితేకొకపాటి చేయూత వంటిదే ప్రజాస్వామికం కాజాలదని ఆయన చెప్పారు నిరుద్యోగం అధికదరలు సాంఘిక భద్రత మున్నగు సమస్యల పరిష్కార మార్గాలను సూచించడానికి మహాసభ తోడ్పడగలదని ప్రభుత్వ యాజమాన్యంక్రింద గల పారిశ్రామిక సంస్థలలో బలం సంపాదించడానికి ముఖ్యంగా కార్మికోద్యమం కృషిచెయ్యాలని ఆయన సూచించారు.

రేడియో

మంగళవారం (అగస్టు 30)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 7 0 గంటలకు తెలుగులో వార్తలు; 7 15 రికార్డులు; 7 30 ఎ వీరాస్వామి: నాగస్వరం; 8 15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 8 30 వోలేటి వెంకటేశ్వర్లు పాట

మధ్యాహ్నం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; 1 0 రికార్డులు; 1 40 రికార్డులు; 1 50 తెలుగులో వార్తలు; 2 0 రికార్డులు; 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు; 4 0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సాయంత్రం 6 30 ఎ వీరాస్వామి: నాగస్వరం; 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణం; 6 20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7 0 గంటలకు తెలుగులో వార్తలు; 7 15 గ్రామస్థుల కార్యక్రమం; 7 30 మునర్ల శివరాం: పాట 7 45 ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు: విజయ విద్యాంసులు; 8 0 వక్పులు: రూపకము రచన: పిలలమ ర్రి వెంకటహనుమంతరావు; 8 30 వోలేటి వెంకటేశ్వర్లు పాట; 9 15 మహారాజపురం విశ్వనాథఅయ్యర్ పాట; 10 0 ప్రసార సమాప్తి

హైదరాబాద్

411 మీటర్లలో ఉదయం 7 30 పాట మాంకివాయ్ 7 45 పాట; లక్ష్మయ్య 7 55 స్థానిక వార్తలు 8 20 పాట ఎన్ లక్ష్మీనరసింహశాస్త్రి 8 50 వార్తలు; 9 30 పాట: గులామ్ మహమ్మద్‌ఖాన్

మధ్యాహ్నం 12-30 రికార్డులు; 12 45 హిందూస్థానీలో ప్రసంగం, మధ్యాహ్నం 1 0 రికార్డులు; 1 25 తెలుగున ప్రసంగం; 1.30 వార్తలు

సాయంత్రం 5.0 గంటలకు పాట: మాంకివాయ్ 5.15 పాట: లక్ష్మయ్య 5 25 పాట: గులామ్ మహమ్మద్ ఖాన్, 5.50 స్థానిక వార్తలు; 6 30 తెలుగు కార్యక్రమం; 7.0 వార్తలు; 7.45 "లేషనింగ్ (ప్రసంగం): ఇంగ్లీషు రేషనింగ్ డైరెక్టర్ మేజర్ గురుస్వామి; 7 55 పాట: లక్ష్మయ్య 8.0 వార్తలు; 8 30 పాట: మాంకివాయ్ 8 40 పాట: అయూల్, ఖాద్రా 9 గంటలకు వార్తలు; 9 15 పాట: మాంకివాయ్ 9 25 పాట: గులామ్ మహమ్మద్ ఖాన్ 9 40 స్థానిక వార్తలు; 9.55 రికార్డులు

మద్రాసు

211 3 31 25 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7.30 టి ఎ కృష్ణమూర్తి భాగవతర్ పాట; 8.15 రికార్డులు

211 3 41 32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు; 2 45 రికార్డులు; 4 30 రికార్డులు

సాయంత్రం 5 30 బాలురకు: వయోలిన్; 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణము వాణిజ్య వార్తలు; 6 20 వి రామంఅయ్యర్ పాట; 7 30 రికార్డులు; 10 0 రికార్డులు; 10 30 ప్రసార సమాప్తి

41 32 మీటర్లలో ఉదయం 7 0 తెలుగులో వార్తలు; 7 15 రికార్డులు; 8.30 కౌసల్య పాట

31 28 మీటర్లలో మధ్యాహ్నం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; 1 0 మహిళా మండలి కార్యక్రమం; 1.50 తెలుగులో వార్తలు సారంగి: విలయవిద్వాంసుడు; 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు.

సాయంత్రం 4 గంటలకు ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

60 98 మీటర్లలో సాయంత్రం 6.20 రికార్డులు; 6 30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7 15 గ్రామస్థుల కార్యక్రమం; 9 30 తిరువాది ఎస్ కృష్ణమూర్తి పాట 10.30 ప్రసార సమాప్తి

దిగుమతుల తగ్గింపు

వదంతుల ఖండన

న్యూఢిల్లీ, అగస్టు 27—

విదుటికంటె ఈ యేడు 129 కోట్ల రూపాయల విలువగల దిగుమతులు తగ్గిపోగలవనే వార్త అధికారవర్గాలద్వారా ప్రకటింపబడలేదని, మొత్తం దిగుమతుల విలువను ఇప్పుడే అంచనా వేయడానికి వీలులేదని ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖ నేడొక ప్రకటనచేసింది

ఇండియా ప్రభుత్వం ఈ మధ్యనే "ఓపెన్ జనరల్ లైసెన్సు" వర్తించగల వస్తువుల జాబితాను సవరించింది 1949 జులైనుండి డిసెంబరువరకు ఈ లైసెన్సు వర్తించని వస్తువుల దిగుమతికోసం వేరే లైసెన్సులు జారీ చేయడానికి కూడా ఒక ప్రణాళిక సిద్ధంచేశారు త్వరలోనే వర్తకులు లైసెన్సులకోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించగలదు తర్వాత కొన్ని కొత్త పరిస్థితులను పునర్విచారించి ఈ సంవత్సరాంతంలోగా 1950 మొదటి ఆరునెలలకు అవలంబించవలసిన విధానం నిర్ణయించబడుతుంది అప్పటికిగాని మొత్తం దిగుమతుల పూర్తివివరాలు తెలియవు అందుచేత ఈ ఏడు దిగుమతుల విలువ ఏ మేరకు తగ్గేది ఇప్పుడే ప్రకటించడం సాధ్యంకాదు విదుటికంటె ఈ యేడు 129 కోట్ల రూపాయల విలువగల దిగుమతులు తగ్గగలవని పత్రికలలో ప్రకటింపబడిన వార్తలతో అధికారవర్గాలకేమీ సంబంధంలేదని ప్రకటనలో వివరించబడినది

శ్రీ కుమారస్వామిరాజా

మద్రాసు అగస్టు 28—

మద్రాసు ప్రధాని శ్రీ పి ఎస్ కుమారస్వామిరాజా మంత్రి శ్రీ భక్తవత్సలం ఈ రోడ్ నుంచి నేటి ఉదయం చెన్నపురి తిరిగివచ్చారు

సోల్ డిస్ట్రిబ్యూటర్స్: జయోత్రీ మూనర్స్ అండ్ కో, లిమిటెడ్. బొంబాయి - కలకత్తా - మద్రాసు - ఢిల్లీ



Edited Printed and Publi hed by NARLA VENKATESWAR RAO at the Indian Express Press Old Madras Club Com pound "CLUB HOUSE" Mount Road, Madras.